ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

** Regd. No. A-4

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802626

సంపుటి : 29 సంచిక : 8 విజయవాడ 8-1-1964 బుధవారం 6 పేజీలు: 8 న. పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—85	2—90
3 నెలలకు	7—95	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

బాలునిగా మారిన బాలిక

చికాగో, జనవరి 7:— తన 13 వ ఏట ఎంతో అందంగా వున్న అమ్మాయిలో అబ్బాయి లక్షణాలు కనిపించడంతో డాక్టర్ బ్రౌన్ శస్త్రచికిత్స చేశారు. శస్త్రచికిత్సకు పిదప ఆ అమ్మాయి అబ్బాయిగామారి పెద్దవాడై నాడనీ. పెళ్లి చేసుకొని ఒక ఆడపిల్లను కూడా కన్నాడని "సర్జరీ, జెనికోలజీ, అబ్‌స్టెట్రిక్స్" అనే పత్రిక ప్రకటించింది.

ప్రాథమిక సభ్యుల అర్హతలపై కాంగ్రెస్ విషయ నిర్ణయసభలో చర్చ

కేంద్ర పార్లమెంటరీబోర్డు సభ్యుల సంఖ్యను 7 వరకు పెంచడానికి అంగీకారం

క్రియాశీలక సభ్యులు విధిగా ఖద్దరు ధరించాలనే నిబంధనకు ఆమోదం

గోపబంధునగర్, జనవరి 7:—

కాంగ్రెస్ నియమావళికి సంబంధించిన పెక్కు సవరణలను నేడిక్కడ విషయనిర్ణయసభ ఆమోదించింది. ఈ సవరణలలో ఎక్కువభాగం వర్కింగ్‌కమిటీ ప్రతిపాదించినవే.

క్రియాశీలకసభ్యులు, ప్రాథమికసభ్యులు, వోటరు, అభ్యర్థుల అర్హతలు, జిల్లా, ప్రదేశ్, అఖిలభారత కాంగ్రెస్‌కమిటీల స్వరూపం, ఎన్నికల యంత్రాంగం మున్నగువాటికి సంబంధించిన సవరణలు ఇవి.

కేంద్ర పార్లమెంటరీబోర్డు సభ్యుల సంఖ్యను ప్రెసిడెంట్ కాక 6 మంది 7 వరకు పెంచడానికి సభవారు అంగీకరించారు.

నేడు ఆమోదించిన సవరణలు జనవరి 9న జరిగే బహిరంగ సమావేశానికి సమర్పించబడగలవని అధ్యక్షులు శ్రీ కామరాజ్, విషయ నిర్ణయ సభకు తెలియజేశారు.

నియమావళి సవరణలపై చర్చ దాదాపు మూడున్నర గంటలపాటు కొనసాగింది. అయితే చర్చ చప్పగా ఉన్నట్లు కనుపించింది.

ప్రధాని నెహ్రూ రాజ్‌భవన్‌లో విశ్రాంతి తీసుకుంటున్నందున నేడు సమావేశానికి హాజరు కాలేదు.

క్రియాశీలక సభ్యులు చేతితో వడికిన ఖద్దరు బట్టలనే ధరించాలన్న నియమావళిలోని పాతనిబంధనను అలాగే అట్టిపెట్టడానికి సభ ఆమోదించింది.

క్రియాశీలక సభ్యుడు ఖాదీని ధరిస్తానని తన అంగీకారం ప్రకటిస్తే చాలునన్న వర్కింగ్‌కమిటీ సిఫార్సును పాత నిబంధనకు అనుకూలంగా సభవారు త్రోసిపుచ్చారు.

సభ్యుల అర్హతలు

అధికార తీర్మానాలు ప్రతిపాదిస్తున్న శ్రీ యస్. కె. పాటిల్ ఈ మార్పును అంగీకరిస్తూ, ఈ నిబంధన గతంలోలాగానే వివిధ రకాల వ్యాఖ్యలకు తావు ఇస్తుందని అన్నారు. యువకులు చేరాలని కాంగ్రెస్ అభిలషించేటట్లయితే, వారు ఖాదీ ధరించడమే అలవాటుగా కలిగి ఉంటారని ఆశించరాదని ఆయన తెలియజేశారు. ఖాదీ వస్త్రాలు ధరిస్తామని వారు తమ అంగీకారాన్ని ప్రకటిస్తే చాలునని, అయితే ఈ మార్పుపై సభ్యులు పట్టుపట్టుతున్నారు కనుకదీనిని తాము ఆమోదిస్తున్నామని ఆయన వివరించారు.

ప్రతి క్రియాశీలక సభ్యుడినుండి ఏటేటా వసూలుచేసే రు. 12 లను పంపిణీచేసే విషయానికి సంబంధించిన నిబంధనకు మరొక సవరణను కూడా శ్రీ పాటిల్ ఆమోదించారు. సవరణ చేసిన ప్రకారం ఈ సొమ్ములో ఒకరూపాయి బ్లాక్ కమిటీలకు పోవలసి ఉంటుంది.

క్రియాశీలక సభ్యులనుండి కాంగ్రెస్ ఎన్నికల నిధికిగాను ఏడాదికి రు. 50 లక్షలు వసూలు చేయబడగలవని శ్రీ పాటిల్ ఉజ్జాయింపుగా అంచనావేసి చెప్పారు. సాధారణ సభ్యులకు వోటింగ్ హక్కు లేకుండా చేయడంవల్ల పార్టీ సభ్యులలో నిరుత్సాహం ప్రబలుతుందని కొందరు సభ్యులు చేసిన వాదాన్ని ఆయన అంగీకరించలేదు. సాధారణ సభ్యులు అనగా నాలుగణాల సభ్యులు ఎన్నికల కాలంలో అభ్యర్థులచేత ప్రధానంగా వోట్లకోసం

[మిగతా 3 వ పేజీలో]

చిత్రజగత్తుం!

'నెహ్రూగారు మోటారుకారుల ధర తగ్గేలా చూస్తారుట! కానీ, సైకిళ్ళే పట్టని యిరుకుసందుల్లో వుండే మనం కార్లు ఎక్కడ పెట్టుకుంటాం?...'
'ఒరేయ్ కారుకొనే పెద్దమనిషీ! ఇవాళ ఇంట్లో బియ్యంవున్నాయా...?'

ఉత్తర బోర్నియోలో సాయుధ సంఘర్షణ

పదిమంది ఇండొనేసియన్ల మరణం

జెస్సెల్టన్, జనవరి 7:— ఉత్తరబోర్నియోలోని సాబా తూర్పుతీరంలో అక్రమంగా ప్రవేశించిన ఇండొనేసియన్లపై మలేసియా రక్షణ బలాలు దాడిచేసి కాల్పులు సాగించాయి. ఈ సందర్భంలో పదిమంది ఇండొనేసియన్లు మరణించారు.

ఇప్పటికే సాయుధసంఘర్షణలు కొనసాగుతూనే వున్నవని టవాపగరం అధికారి హెచ్. జార్జి ప్రకటించారు.

టవాపగరంనుండి సాబా రాజధాని జెస్సెల్టన్‌కు గాయపడిన ఇండొనేసియన్లను తీసికొని సైనిక విమానాలు వచ్చాయి.

గోపబంధునగర్‌లో ప్రధాని శ్రీ నెహ్రూ, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నాడార్

ఖుల్నా జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి

ఢాకా, జనవరి 7:— కొత్త సంఘటనలు ఏమీ జరిగినట్టు తెలియకపోయినప్పటికీ, తూర్పు పాకిస్తాన్‌లోని ఖుల్నా జిల్లాలో పరిస్థితి నేడుకూడా ఉద్రిక్తంగానే ఉన్నది.

ఖుల్నాలో జరిగిన అల్లరుల ఫలితాల ప్రభావం మంగ్లా ప్రాంతంలో కనిపించిందని, కొందరు మరణించినట్టు తెలిసిందని, అయితే అక్కడ పరిస్థితి అదుపులోకి తేబడిందని జస్సోర్ డిప్యూటీ కమిషనర్ ధ్రువపరిచారు.

అల్లరి జరిగిన ప్రాంతాలలో ప్రశాంతత నెలకొల్పబడిందని, ఖుల్నాలో కర్ఫ్యూ సడలించబడిందని అధికారవర్గాలద్వారా తెలిసింది. సైనిక, పోలీసు గస్తీ చర్యలు కొనసాగుతున్నాయి.

ఖుల్నా, జెస్సోర్‌లలో దాదాపు మూడువందల ముప్పై ఏడుమంది అరెస్టు అయినట్టు వార్త అందింది.

నష్టపడ్డ రాజాపూర్ — చాందీనీమహల్ ప్రాంతాలను కేంద్రమంత్రి శ్రీ సుబర్‌ఖాన్ సందర్శించారట.

ఖుల్నా సంఘటనను తూర్పు పాకిస్తాన్‌లోని పెక్కు విద్యార్థుల సంఘాలు సంయుక్తంగా నిరసించాయి.

"దేశపు రోగతికి సోషలిజమే మార్గం"

విషయనిర్ణయసభలో శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఉద్ఘాటన

శ్రీ మాలవీయాచే ప్రత్యామ్నాయ తీర్మానం ప్రతిపాదన

గోపబంధునగర్, జనవరి 7.—

భారతదేశ పురోగతికి, దేశాభ్యుదయ సాధనకు ప్రజాస్వామ్య సోషలిజం ఒక్కటే మార్గమని, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి విషయనిర్ణయ సభలో సారధ్యసంఘం తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఉద్ఘాటించారు నేటి సాయంత్రం 3-20 గంటలకు ప్రారంభమయిన విషయనిర్ణయసభలో సోషలిజం - ప్రజాస్వామ్యం తీర్మానంపై చర్చ ప్రారంభమయింది.

కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్య సోషలిజం కొత్త ఎంతమాత్రం కాదని, కరాచీ కాంగ్రెస్ మహాసభలోనే సాంఘిక, ఆర్థిక లక్ష్యాలకు ప్రాధాన్యం యిస్తూ 'స్వరాజ్య' తీర్మానం ఆమోదించబడిందనీ, అంతకు ముందు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఈ విషయమై స్పష్టంచేశారని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వివరించారు.

కాని, యింతవరకు కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం 'సోషలిస్టు సమాజ స్థాపన' అని పార్టీ నిబంధనావళిలో నిర్వచించలేదని అన్నారు. స్వాతంత్ర్యానంతరం సోషలిస్టు లక్ష్య సాధనకు కాంగ్రెస్ పార్టీ అనేక చర్యలు తీసుకున్నదనీ, భువనేశ్వర్ మహాసభలో 'సోషలిస్టు లక్ష్యాన్ని' తిరిగి స్పష్టంగా నిర్వచించడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

మొత్తం 60 నిముషాలపాటు సాగిన శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రసంగాన్ని ప్రతినిధులు నిశ్శబ్దంగా విన్నారు. ప్రజాస్వామ్యం, సోషలిజంపై సారధ్యసంఘం తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి యింకా యిలా అన్నారు.

"సారధ్యసంఘం ప్రజాస్వామ్యం, సోషలిజంపై రూపొందించిన నివేదికలో కార్యవర్గ సభ్యుల అభిప్రాయాలు ప్రతిబింబిస్తున్నాయి. సోషలిజం, ప్రజాస్వామ్యం తీర్మానానికి సంబంధించిన అంశాలపై వివరణలో విభేదాలు వుండవచ్చు. కాని, మొత్తంమీద ప్రజాస్వామ్య పద్ధతులద్వారా సోషలిస్టు సమాజ స్థాపన జరగాలన్న లక్ష్యాన్ని ఆమోదించారు.

భిన్నాభిప్రాయాలు

"సోషలిజంపై భిన్నాభిప్రాయాలు వున్నమాట నిజమే. వర్గ సంఘర్షణ, వర్గపోరాటం ద్వారా నియంతృత్వం, కేంద్రీకృత ప్రభుత్వ విధానాల ద్వారా సోషలిజాన్ని సాధించవచ్చు. కొన్ని దేశాలలో

[మిగతా 3 వ పేజీలో]

పాకిస్తాన్‌లో మైనారిటీ వర్గాలపై అత్యాచారానికి ఇండియా తీవ్రాందోళన

న్యూఢిల్లీ, జనవరి 7:—

తూర్పు పాకిస్తాన్‌లో మైనారిటీవర్గాలకు వ్యతిరేకంగా జరుగుతున్న అల్లరు, అత్యాచారాలపట్ల భారతప్రభుత్వం తీవ్రాందోళన చెందుతున్నదని విదేశాంగశాఖప్రతినిధి నేడు తెలియజేశారు.

పాకిస్తాన్ ప్రభుత్వం, శాంతిభద్రతలు నెలకొల్పేనిమిత్తం తక్షణం సమర్థమైన చర్యలు తీసుకొనగలదని, మైనారిటీవర్గాల ధన ప్రాణాలను పరిరక్షించగలదని విదేశాంగశాఖప్రతినిధి ఆశాభావం ప్రకటించారు.

స్త్రీలు బాలలతోసహా తూర్పుపాకిస్తాన్‌లో ఖుల్నా, తదితర ప్రాంతాలలో కొంతమందిని అల్లర్లలో చంపివేసినట్లు వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ విదేశాంగశాఖప్రతినిధి అక్కడ గృహదహనాలు, లూటీలు, మరణాలు చాలా సంభవించినట్లు, మైనారిటీవర్గాల ధన ప్రాణాలకు ప్రాపు కరవైనట్లు తెలియజేశారు. పాక్ నాయకులు, పత్రికలు ప్రజలను రెచ్చగొట్టే విధంగా చేసిన ప్రకటనలే ఈ అల్లర్లు జరగడానికి కారణమని ఆయన వివరించారు.

ఇండియా పాకిస్తాన్‌కు ఇండియాపై అధిక్షేపణ తెలుపగలదా అని ప్రశ్నించగా, తాము జరుగుతున్న సంఘటనలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని, బాసిలో ఏమిజరుగుతున్నదీ చూచికాని ఏ చర్య ఇండియా తీసుకోబోయేది ఆ ప్రతినిధి తెలిపారు.

ప్రధాని నెహ్రూకు రక్తపుపోటువల్ల అస్వస్థత

నిరవధికంగా అన్ని కార్యక్రమాలు రద్దు: పూర్తిగా విశ్రాంతి అవసరమని వైద్యుల సలహా

భువనేశ్వర్, జనవరి 7:—

ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ రక్తపోటువల్ల అస్వస్థులై చాలా బలహీనంగా ఉన్నారని, ప్రస్తుతానికి సర్వ కార్యక్రమాలు రద్దు చేసుకుని పూర్తిగా విశ్రాంతి తీసుకోవలసిందిగా వైద్యులు సలహా యిచ్చారని ఇక్కడ ప్రధాని భవనుంచి నేడొక ప్రకటన వెలువడింది.

భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభకు సైతం శ్రీ నెహ్రూ హాజరు కావలసిన కార్యక్రమంకూడా రద్దు చేయబడింది.

ఆయన త్వరలో స్వస్థతనందగలరనే విశ్వాసాన్ని ఆయనను పరీక్షించిన వైద్యులు ప్రకటించారు.

శ్రీ నెహ్రూ ఉల్లాసంగాను, ఉత్సాహంగాను ఉన్నారని కూడా ప్రకటింపబడింది.

కొన్నివారాలుగా శ్రీ నెహ్రూ విపరీతమైన శ్రమకులోనై రాత్రివేళలలో చాలా ప్రొద్దుపోయేవరకు పనులు చూచుకొనడంవల్ల చాలా అలసిపోయి బలహీనంగా ఉన్నారని ఆయనను పరీక్షించిన డాక్టర్లు తమ ప్రకటనలో పేర్కొన్నారు. విపరీతమైన శ్రమవల్ల ఆయనకు రక్తపుపోటు అధికమైన సూచనలు కానవచ్చాయని ఆయన వ్యాధిశక్తికిసైతం ఎప్పుడుతిరిగి వెళ్లగలిగేదీ తెలియకుండా వున్నదని తెలుస్తున్నది.

ఈ సాయంకాలం 6—30 కు ఇక్కడ ప్రధాని భవనుంచి వెలువడిన ప్రకటన ఇది— "కొన్నివారాలుగా విపరీత కార్యభారానికి గురిఅయి శ్రీ నెహ్రూ చాలాశ్రమకులోనైనారు. అందువల్ల ఆయనకు రక్తపుపోటు ఎక్కువైన సూచనలు కానవచ్చాయి. ఈ ఉదయం ఆయన చాలా బలహీనంగాను, అలసటగాను ఉన్నట్లు కనుపించారు."

అందుపై ఢిల్లీలో ఆయనను నిరంతరం పరీక్షచేస్తున్న డాక్టర్లను తక్షణం పిలిపించాలని నిర్ణయించబడింది.

వారు వచ్చిచూచిన త్వరలో ఆయన కోలుకోగలరనే ఆశాభావం ప్రకటించారు. రెండువారాలపాటు అన్నికార్యక్రమాలను పూర్తిగా రద్దుచేసుకోవలసిందని డాక్టర్లు సలహాయిచ్చారు.

ప్రధాని ఉత్సాహంగాను, ఉల్లాసంగాను ఉన్నారు.

ప్రధాని భవనుంచి ఆటుతర్వాత వెలువడిన మరొకప్రకటనలో 'రెండు వారాలు' అనేమాటకు బదులు 'ప్రస్తుతానికి' అన్ని కార్యక్రమాలు పూర్తిగా రద్దుచేసుకొని విశ్రాంతి తీసుకోవలసిందని డాక్టర్లు సలహాయిచ్చినట్లు పేర్కొనబడింది.

సోమవారం మధ్యాహ్నం తికర్‌పారా, తాల్చేరు ప్రాంతాలకు వెళ్లి హెలికాప్టర్‌లో భువనేశ్వర్‌కు రాగానే శ్రీ నెహ్రూ చాలా అలసిపోయి, నీరసంగా ఉన్నారని, హెలికాప్టర్‌నుంచి తాముగాదిగలేకపోగా శ్రీ పట్నాయక్‌తోసహా నలుగురుపట్టి దించవలసివచ్చిందని, ఎన్. సి. సి. దళం సమర్పించిన గౌరవ వందనం అతికష్టంపై స్వీకరించగలిగారని, తరువాత అక్కడ చేరిన బాలల సమూహాన్ని చూడగానే ప్రకాశవాన వదనులైనారని తెలుస్తున్నది. హెలికాప్టర్ ప్రయాణం ఆయనకు చాలా అలసట కలిగించింది. ఆయన ముఖంలో అలసట, బలహీనత ప్రస్ఫుటంగా కానవచ్చింది. ఇంత అలసటతోనే మూడుగంటలపాటు జరిగిన సారధ్యసంఘం సమావేశంలోను, మధ్యాహ్నం విషయనిర్ణయ సభ సమావేశంలోను నాలుగుగంటలపాటు పాల్గొన్నారు.

ఢిల్లీనుంచి ఆయన డాక్టర్లబృందం ప్రత్యేక విమానంలో భువనేశ్వర్‌కు హుటాహుటిని రావింపబడ్డారు.

విషయనిర్ణయ సభలో శ్రీ శాస్త్రి ప్రకటన

68. వ. కాంగ్రెస్‌మహాసభ విషయనిర్ణయ సభ సమావేశంలో శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు ప్రధాని నెహ్రూ అస్వస్థతపై ప్రత్యేకంగా ఒకప్రకటన చేశారు.

'పండిట్జీ నేడు విషయనిర్ణయసభసమావేశానికి హాజరుకాలేకపోయారు. కాంగ్రెస్ అధ్యక్షులు పండిట్జీ ఆరోగ్యంవిషయమై మాకు తెలుపమన్నందున ఈ ప్రకటన చేస్తున్నాను.

శ్రీ శాస్త్రి ప్రధాని భవనుంచి వెలువడిన ప్రకటన పూర్తిపాఠాన్ని చదివి ప్రతినిధులకు వినిపించారు.

"శ్రీ నెహ్రూ ఇక్కడకు రావాలని చాలా ఆదుర్దాపడుతున్నారు. కాని ప్రస్తుతానికి అన్నికార్యక్రమాలు విరమించుకొనవలని ఇక్కడకు రావలదని మేమందరం వారికి విజ్ఞప్తిచేశాము"

(మిగతా 3 వ పేజీలో)

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యత్వాలు

ఏడింటికి పదిహేడు నామినేషన్ల దాఖలు

గోపబంధునగర్, జనవరి 7:— కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీకి ఎన్నిక కావలసిన సభ్యత్వస్థానాలకు ఏడింటికి 17 నామినేషన్లు అందినట్లు ఎ. ఐ. సి. సి. కార్యదర్శి శ్రీ కె. కె. షా. నేటి సాయంకాలం ప్రకటించారు.

నామినేషన్లు ఈ క్రిందివారు దాఖలుచేశారు. డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్, శ్రీ దర్బారాసింగ్, హరేకృష్ణమెహతాబ్, ఎం. సి. దావర్, శ్రీమతి ఇందిరాగాంధి, వై. బి. చవన్, బిజూపట్నాయక్, జి. రాజగోపాలన్., మోహన్‌లాల్‌సుఖాడియా, సాదిక్‌అలీ, కె. డి. మాలవీయ, మహావీర్ త్యాగి, గురుముఖ్‌సింగ్‌ముసాఫిర్, సి. బి.గుప్త, కె. హనుమంతయ్య, సి. యం. స్టీఫెన్, ఎన్. ఎస్. మిశ్రా.

రేపు ఉదయం నామినేషన్ల పరిశీలన జరుగుతుంది.

ప్రజాస్వామ్య సోషలిజానికి శ్రీపాటిల్ సమర్థన

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఆశ్చర్యం

గోపబంధునగర్, జనవరి 7:— ప్రజాస్వామ్యసోషలిజాన్ని సమర్థిస్తూ శ్రీ యస్. కె. పాటిల్ కాంగ్రెస్‌కార్యవర్గ సమావేశంలో ప్రసంగించడం తనకు 'కొంత ఆశ్చర్యాన్ని' కలిగించిందని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి విషయనిర్ణయ సభలో నేడు ప్రసంగిస్తూ అన్నారు.

ప్రజాస్వామ్యం, సోషలిజంపై తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, శ్రీ పాటిల్ శ్రీ మీనూ మసాని లకు లో భేదంలేదని, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అన్నారు. ప్రజాస్వామ్యపద్ధతులద్వారా సోషలిజాన్ని సాధించడం కాంగ్రెస్‌లక్ష్యమని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అన్నారు.

శ్రీ పాటిల్ వైఖరిని ప్రస్తావించి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి సైనిధంగా అన్నప్పుడు ప్రతినిధులు హర్షధ్వానాలు చేశారు.

సుభాస్ బోసు జ్ఞాపకార్థం తపాలా బిళ్ళలు

ఢిల్లీ, జనవరి 7:— శ్రీ నేతాజీసుభాస్ చంద్రబోస్ 67 వ జన్మదినోత్సవ సందర్భంగా తంతి—తపాలాశాఖవారు జనవరి 23వ తేదీన ప్రత్యేకంగా రెండు తపాలాబిళ్లలను విడుదలచేయబోతున్నారు. రెండింటిలో ఒకటి 55 నయాపైసలబిళ్ళ, మరొకటి 15 నయాపైసల బిళ్ళ.

బ్యారన్ పొగాకు క్యూరింగులో రైతు తీసుకోవలసిన జాగ్రత్తలు!

1. ఆకు బాగా పంటకు వచ్చిన తరువాతనే విరువవలెను. ఇట్లు చేసిన ఎక్కువ భాగము మంచి గ్రేడ్ పొగాకు దిగుబడి వచ్చును. పసరు రాదు. సిగరెట్టు ఉత్పత్తిదారులకు నచ్చుతుంది.
2. ఆకు విరుపు పనుము అయిన తరువాతనే కొమ్ము కొట్టవలెను.
3. విరచిన ఆకును బ్యారనులో లోడు చేసేవరకు పుట్టి, దుమ్ము తగులకుండా జాగ్రత్త తీసుకొన వలయును. పచ్చి ఆకును బండ్లలో తీసుకొని వచ్చేటప్పుడు త్రొక్కరాదు.
4. బ్యారనులో ఆరంజి రంగుకోసము ఎక్కువ కాలము అంటే 150—160 డిగ్రీల పెంపరేచరు వరకు ఉంచరాదు.
5. క్యూరింగు పసరులో దించరాదు.
6. సహజమైన నీడలో మండెయందు మాగిన పొగాకు శ్రేష్టమైనది. ఇట్టి పొగాకుకు మంచి ధర వచ్చును.
7. నీటితో స్ప్రే చేసిన పొగాకు చెడిపోవును. సిగరెట్టు ఉత్పత్తిదారులు తీసుకొనుటకు అంగీకరించరు. వ్యాపారస్థులు కొనరు. అట్లుచేసిన రైతులు నష్టపడుదురు. కాబట్టి పొగాకును ఏ పరిస్థితిలోను, ఏ సమయమునందును నీటితో స్ప్రే చేయరాదు.
8. ఒక ఏరియా పొగాకును మరియొక ఏరియా పొగాకుతో కలుపకూడదు.
9. మేలురకము పొగాకును పండించిన ఎల్లప్పుడూ మంచిధర వచ్చును.

ఇట్లు
రైతు శ్రేయోభిలాషి.
ది ఇండియన్ టుబాకో అసోసియేషన్,
గుంటూరు.

సంక్రాంతి శుభసమయాన
చేనేత వస్త్రధారులకు, అభిమానులందరికీ
'కోప్ ఫాబ్రిక్స్' శుభాకాంక్షలు
'కోప్ ఫాబ్రిక్స్' చేనేత వస్త్రాలు
కుటుంబంలో అందరికి తగినవి.
పక్కా రంగులు
ఎక్కువ మన్నిక
సరసమైన ధరలు
సంక్రాంతికి ప్రత్యేక రిబేటు
తే 8-1-64 నుండి 14-1-64 వరకు
రూపాయికి 10 న. పై. స్పెషల్ రిబేటు
ఆంధ్రప్రదేశ్ అంతటను ఇతర రాష్ట్రాలలోగల మా విక్రయ శాలలన్నిటిలో ఇవ్వబడును.
ఆంధ్ర చేనేత సహకార సంఘము లిమిటెడ్
విజయవాడ-3.

నూర్జహాన్
సెంట్స్, హెయిరాయిల్స్, బ్రిలియన్‌టైన్ & టాల్కం పౌడరు.

అమ్మకము

1959 వైకింగ్ షెవర్లెట్—ఫుల్ ఫార్వర్డ్ కంట్రోలు బస్సు, 1960 లో రిజిస్టరు కాబడినది. ప్రశస్తమైన కండిషన్‌లో ఉన్నది. మా రూటుమీద నడుస్తున్నది. అమ్మకమునకు కలదు. సీటింగ్ కెపాసిటీ 45 ప్లస్ 2-తక్షణం డెలివరీ—వ్రాయండి: రేవతి ట్రాన్స్‌పోర్ట్స్ (ప్రై) లిమిటెడ్., 5, చెర్రీ రోడ్డు, సేలం—7, మద్రాసు స్టేట్.

ఉపేంద్రకుమార్ అండ్ కంపెనీ
ఖోస్లా ఎలెక్ట్రికల్ పరికరాలకు
&
Kotakite CABLES

సంస్మృతి

8-1-63 న కాలధర్మము నొందిన శ్రీ ఎస్. వెంకటయ్య, మాజీ ఎం.ఎల్.ఏ., మరియు జనరల్ మేనేజరు, నైజామ్ షుగర్ ఫ్యాక్టరీ, షక్కర్‌నగర్, గారి ప్రథమ వార్షికవర్ధంతి.



శోకతప్తులైన ఏ భార్య, పుత్రులు, పుత్రికలు అల్లుడుచే ప్రకటింపబడినది.

ఇంటికి వచ్చేటప్పుడు Parry's పారీస్ మిఠాయిలు మరచిపోవద్దు

పిల్లలకెంతో ఇష్టము పారీస్ మిల్క్ టాఫీ
తయారీ. పారిస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు
JWT/PRS-2267

షెడ్యూల్డ్ తరగతులపట్ల రాష్ట్రప్రభుత్వం వివక్షత

భువనేశ్వర్ కాంగ్రెస్‌లో నాయకులకు విజ్ఞప్తి

గోపబంధునగర్, జనవరి 7:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్డ్ తరగతులపట్ల, షెడ్యూల్డ్ జాతులపట్ల రాజకీయంగా ఎన్నడూ ఎరుగని అన్యాయాన్ని చేస్తున్నదని, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఫెడరేషన్ నేడిక్కడ కొంతమంది కాంగ్రెస్ నాయకులకు అందజేసిన విజ్ఞప్తిపత్రంలో ఫిర్యాదుచేసింది.

ప్రస్తుతం కాంగ్రెస్ శాసనసభాపార్టీలో అధికారవర్గానికి, అసంతృప్తిచెందిన వర్గానికి మధ్య రాజకీయమైన పరిష్కారం కుదరడంవల్ల ఈ వివక్షత తొలగగలదని విజ్ఞప్తిపత్రంలో పరిష్కారానికి ఒక మార్గంగా సూచించబడింది.

కాంగ్రెస్ పాలక సభ్యత్వాన్ని రద్దుచేయాలని, పార్టీ శాసనసభ్యులేకాక, ప్రజలందరిచేత ముఖ్యమంత్రి ఎన్నుకోబడాలని, ఈవిధంగా ప్రాతినిధ్యం సవరింపబడాలని విజ్ఞప్తిపత్రంలో సూచించబడింది.

గోవా విలీనీకరణపై ముఖ్యమంత్రి విధానం

గోమంతక్ పార్టీ సమర్థన

పాంజిమ్, జనవరి 7:— గోవాలోని సుమారు మూడువందల మహారాష్ట్రవాది గోమంతక్‌పార్టీ కార్యకర్తలు గతరాత్రి ఇక్కడ సమావేశమై మహారాష్ట్రలో గోవా విలీనీకరణ విషయమై ముఖ్యమంత్రి శ్రీ బందోద్కర్ విధానాన్ని సమర్థిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

శ్రీ బందోద్కర్ సభకు అధ్యక్షత వహించారు. పార్టీవిధానానికి వ్యతిరేకంగా జరిగే ప్రచారానికి లోనుకావద్దని ఒక తీర్మానంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ శోభకృత్‌నామసంవత్సర మార్గశిర-పుష్య బహుళ నవమి
1964 జనవరి 8, బుధవారం
బహుళ నవమి: ప. 2—14 వరకు స్వాతి పూర్తి.
వర్జ్యం ప. 10—40 ము. 12—25 వరకు.

సమన్వయ దృష్టి

ఒకటే మతం, ఒకటే ప్రవక్త, ఒకటే అవతారం,—అనే భావం సరియైనది కాదు. దివ్యసందేశాల నందిచ్చిన ఈ మహనీయుల జీవిత చరిత్రలను మనం జాగ్రత్తగా పరిశీలించినట్లయితే, వీరంతా ఒక్కొక్క పాత్రను నిర్వహించడానికి వచ్చినట్లు కనిపిస్తుంది. అన్ని పాత్రలనూ సమన్వయించి చూచుకోడ మనేది చాలా అవసరం. —శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1964 జనవరి 8, బుధవారం

ఆత్మవంచనకారాదు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ తమ రాష్ట్రంలో మద్యనిషేధ శాసనాన్ని సాహసంతో సడలించ బూనుకోడం దేశంలో విచిత్ర సంచలనాన్ని కలిగించింది. మైసూరు, గుజరాతు, మధ్యప్రదేశములలోకూడా ప్రభుత్వాలు ఈ శాసనాన్ని సడలించే ఆలోచనలో ఉన్నట్టు ఒకవైపున వార్తలు వినిపించగా, వేరొకవైపున కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఈ పరిణామాలకు చాలా కలవరపాటు చెందినట్టు తెలుస్తున్నది.

మద్యనిషేధంపట్ల తీవ్రమైన అభినివేశం కలవాడు శ్రీ నందా. అందుచేత ఆయన కిది ఆందోళన కలిగించడం సహజమే. అందులో కేంద్రప్రభుత్వంలో హోంమంత్రి హోదాలో ఉన్న కారణంచేత, ఆ ఆందోళన ఆయనను ప్రతిక్రియకు కూడా ప్రేరేపించింది. మద్యనిషేధం అమలును గురించి విచారించడానికై కేంద్రప్రభుత్వంచే లోగడ నియమించబడిన టేక్‌చంద్ కమిటీ తన నివేదికను సమర్పించి దానిపై తగిన నిర్ణయాలు గైకొనబడే పర్యంతం రాష్ట్రప్రభుత్వాలు స్వతంత్రించి ఈ విధానంలో ఎటువంటి మార్పులూ చెయ్యరాదని భువనేశ్వర్‌లో కాంగ్రెసు వర్కింగు కమిటీ ఆదేశించడం దీని పర్యవసానమే.

మద్యనిషేధంవంటి ముఖ్యమైన శాసనం విషయంలో దేశమంతటా ఒకే విధానం అమలు జరగడం చాలా అవసరమే. ఏ రాష్ట్రానికా రాష్ట్రం అడ్డగోలుగా ఈ విధానాన్ని తన ఇష్టంవచ్చినట్లు అనుసరింపజూస్తున్నందువల్ల దీని కొక దారీ, తెన్నూ లేకుండాపోయింది. ఒక రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాల్లో ఈ నిషేధం అమలులో వుండడం, కొన్నింటిలో లేకపోవడం దీనిని మరింత గందరగోళంపాలు చేసింది. ప్రజలు ఈ సంస్కరణంపట్ల ఉత్సాహం చూపక పోవడంతో దీనిని అమలుజరిపే ప్రయత్నాలు కేవలం హాస్యాస్పదాలుగా, అత్యంతప్రమాదకరాలుగాకూడా తయారైనాయి.

కేంద్రం నియమించిన టేక్‌చంద్ కమిటీ నివేదిక బయటపడే పర్యంతం రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంలో తొందరపడకుండా వుండడం మంచిదే. నివేదికపై అఖిలభారతస్థాయిని చర్చలు జరిగిన అనంతరం అఖిలభారత స్థాయిలోనే ఒక సమగ్రవిధానాన్ని రూపొందించి సర్వత్రా అమలుజరపడంకూడా అవసరమే. టేక్‌చంద్ కమిటీ సిఫారసులు ఏ విధంగా వుండబోతాయో ఇప్పు డేమీ చెప్పలేము. కాని, ఈ విషయమై తుది నిర్ణయాలు గైకొనేటప్పుడు ప్రభుత్వం ఆత్మవంచనకు లోనుగాక, జాగరూకత వహించవలసిన ఆవశ్యకతమాత్రం ఎంతైనా ఉన్నది.

మద్యనిషేధం చాలా గొప్ప సంస్కరణ అనేమాట నిజమే. కాని, సరిగా అమలు జరిగినప్పుడే, అమలు జరుపగలిగినప్పుడే దాని గొప్పదనం నిలుస్తుంది. సరిగా అమలు జరపాలనే ప్రయత్నాలన్నీ విఫలమైపోయేటప్పుడు, వికటిస్తున్నప్పుడు, ఈ సంస్కరణను గురించి సంతోషించేది ఏమున్నది? నామమాత్రమైన మద్యనిషేధశాసనం ఉండి ఎవ్వరినీ ఉద్ధరించదు. కోట్లకొలది ఆదాయం ప్రభుత్వానికి నష్టం. మద్యనిషేధం సక్రమంగా అమలు జరిగితే ఈ నష్టాన్ని గురించి చింతించేవారెవ్వరూ ఉండరు. మద్యనిషేధపు సత్ఫలితాలను ప్రజానీకం చక్కగా అనుభవించగలుగుతూ వుంటే నిజంగా అంతకంటె కావలసింది లేదు.

కాని, ఆసేతు హిమాచలం ఎక్కడెక్కడ ఈ శాసనం ప్రవేశపెట్టబడినా జరుగుతూవున్న దేమిటి? శాసనాన్ని మన్నిస్తున్నవారు ఎవ్వరూ కనిపించడంలేదు. శాసనం చాటున అవినీతి మరింత పెచ్చుపెరిగిపోయింది. పట్టణాలలో పల్లెల్లో, దొంగసారాకాపు కుటీరపరిశ్రమగా హద్దూపద్దూ లేకుండ సాగిపోతున్నది. దీనిని అరికట్టేపేరట జరిగే తంతంతా ఒక ప్రహసనాటకం. శిక్షలు నిక్కమైన దోషులకు పడవు. వారితరపున జైళ్లకు పోయేవారు కొందరుంటారు. దొంగదాటువ్యాపారం మరల యథేచ్ఛగా సాగిపోతూ వుంటుంది. దీని నరికట్టడం లేదని పోలీసువారిని నిందించడం కూడా అన్యాయమే.

పైనుంచి విధించబడిన వట్టి శాసనాలవల్ల ఈ సంస్కరణం విజయవంతం కానేరదని అనుభవంవల్ల బాగా వ్యక్తమైపోయింది. సంస్కరణంపట్ల ప్రజలలోనుంచి అభినివేశం పుట్టుకొనిరావాలి. అందునిమిత్తమై విస్తృతమైన ప్రచారం జరిగి ప్రజాహృదయాల నందుకు సుముఖం చెయ్యాలి. ఈ పునాది ఏమీలేకుండానే మద్యనిషేధశాసనాలు ఎన్ని అమలు జరుపజూచినా వట్టి పేకమేడలవలె కూలిపోవలసినవే. పైపెచ్చు, దొంగసారాకాపు విపరీతంగా ప్రబలిపోవడంతో ప్రజలిప్పుడు పోషిస్తూ విషపానం చేసినవారవుతున్నారు. ఇది మరీ ఘోరం! మద్యనిషేధం పేరట ఈ వైపరీత్యం ఇలా కొనసాగవలసిన దేనా?

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దీనిని కొంత చక్కదియగోరి మద్యనిషేధ శాసనంలో కొన్ని మార్పులు సంకల్పించారు. అఖిలభారత స్థాయిలో తగిన విధానం రూపొందించడంకోసం వాటి నిప్పుడు నిలుపుదల చెయ్యడం సముచితమే. కాని, ఈ విషయాన్ని ఎల్లరూ ఆత్మవంచనకు, ప్రజావంచనకు లోనుగాకుండా శ్రద్ధగా ఆలోచించి తగిన నిర్ణయాలు గైకొనవలసిన సమయం ఆసన్నమయిందని మాత్రం గుర్తించక తప్పదు. మన రాష్ట్రంలోవలె, తీపికల్లు పేరట పులికల్లును విచ్చలవిడిగా ఒకవైపున సర్వత్రా ఓలలాడింపజేస్తూనే, మద్యనిషేధాన్ని అమలు జరుపుతున్నట్లు సంతృప్తిచెందడంలో మాత్రం ఏమి ఘనత ఉన్నది?

ఇండోనీషియాలో ఇండోనేసియన్ రాయబారి

జకార్తా, జనవరి 7:— ఇండియాలో ఇండోనేసియా రాయబారిగా శ్రీ సుస్కో నియమింపబడినట్లు నిన్న ప్రకటించబడింది.

ఆయన యింతవరకు బర్మాలో ఇండోనేసియన్ రాయబారిగా వున్నారు.

ఢాకా, జనవరి 7:— జమాయత్ ఇస్లామీ పార్టీని చట్టవిరుద్ధమైన సంస్థగా గతరాత్రి తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది.

సాహిత్య అకాడమీ వ్యవహారాలు:

'కార్యవర్గం పూర్తిగా మారవలసిందే'

శ్రీ గోపాలరెడ్డి ప్రకటనపై శ్రీ అబ్బూరి, శ్రీ కృష్ణశాస్త్రిగార్ల వ్యాఖ్యలు

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, జనవరి 6:—

ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీలో తలెత్తిన వివాదాలన్నీ సమసిపోవాలంటే ముందు యిప్పుడున్న కార్యవర్గం పూర్తిగా మారిపోవాలని నేడిక్కడ మా విలేఖరితో జరిగిన ఇంటర్వ్యూలో శ్రీ అబ్బూరి రామకృష్ణారావు పేర్కొన్నారు.

'కామరాజ్ పథకం' వంటి విధానం ఆంధ్రసాహిత్య అకాడమీపట్లకూడా అవలంబించబడాలని సుప్రసిద్ధ కవి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగా రన్నారు.

శ్రీ అబ్బూరి యిలా అన్నారు: "అకాడమీ సభ్యులే పత్రికాముఖంగా వాదోపవాదాలకు దిగకుండావుంటే బాగుండేది. కాని అధ్యక్షులు గోపాలరెడ్డిగారే రాబోయే సర్వసభ్య సమావేశంతో నిమిత్తం లేకుండా తమ అభిప్రాయాలను వ్యక్తం చెయ్యటమూ, దీనికి సమాధానంగా డా. గిడుగు సీతాపతి ప్రభృతులు కొన్ని సూచనలు చెయ్యటమూ జరిగింది.

ఈవిధంగా ప్రారంభమైన చర్చ, అకాడమీ ఉత్తమలక్ష్యాల కనుకూలంగా, రాగద్వేషాలు లేకుండాపోగితే, వివాదగ్రస్తమైన విషయాలన్నీ 18, 19 తేదీలలో జరగబోయే సమావేశంలో సామరస్యంతో పరిష్కరించుకొని సముచితమైన, అందరికీ హితమైన నిర్ణయాలు తీసుకోటానికి దారితీస్తుందని భావింపాలి.

ఇప్పుడున్న కార్యవర్గం—చాలావరకు కాదు—పూర్తిగా మారిపోతే, వివాదాలన్నీ సమసిపోతాయని నా విశ్వాసం. నే నెరిగినంతవరకు యిప్పటి కార్యవర్గ సభ్యుల్లో తమ సభ్యత్వాన్ని నిలకట్టుకుందామనే పట్టుదలగలవా రొక్కరూలేరు. కొత్త అకాడమీ సభ్యుల్లో గోపాలరెడ్డిగారు చెప్పిన మోటూరి సత్యనారాయణ, పాలగుమ్మి పద్మరాజు, పింగళి లక్ష్మీకాంతంగార్లతోబాటు నోరి నరసింహశాస్త్రి, నిడదవోలు వెంకటరావు, పురిపండా అప్పలస్వామి, యశోదారెడ్డి, ఖండవల్లి లక్ష్మీరంజనం, పోతుకూచి సాంబశివరావు, గుర్రం జాషువా, దాశరథి కృష్ణమాచార్యులు, తాపీ ధర్మారావు, శివశంకరస్వామి, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, విద్వాన్ విశ్వం, రమేశ్ చౌదరి మొదలైన వారెందరో ఉన్నారు. ఇప్పటి కార్యవర్గ సభ్యులందరినీ మినహాయించినా, గోపాలరెడ్డిగారి సారథ్యంలో అకాడమీలక్ష్యాలను దక్షతతో సాధించగలిగిన పటిష్ఠమైన కార్యవర్గాన్ని నిర్మించటం కష్టసాధ్యం కాదు. ప్రస్తుతకార్యవర్గ సభ్యులసహకారం ఎప్పుడూ వుండనే వుంటుంది.

పరిషద్వారకులనుంచి అకాడమీ కార్యక్రమాలకు పూర్తి సహకారం లభించగలదు. కొత్త కార్యవర్గం ఏర్పడితే పెద్ద సమస్యగా భావించవలసిన అవసరంలేదు. అగిన పదవీయుతర క్షేత్రం దొరకడం అంతకష్టంకాదు. అలాంటప్పుడు పరిషత్తువారికి కూడా అనుకూలంగా వుంటుం దనుకుంటాను.

ఆధునికాంధ్ర సాహిత్యాన్ని గురించి, అకాడమీ సభ్యులుకాని యితరవిద్వాంసుల సహకారాన్ని గురించి చేసిన సూచనలను అకాడమీ నూతన కార్యవర్గం తప్పక పరిశీలించగలుగుతుంది''.

నిజానికి సభ్యులలో ప్రతి ఒక్కరికీ అకాడమీ నాది అనే భావం కలిగేటట్టు చూడాలి.

ప్ర: అకాడమీ సభ్యులుకానివారిలోనే వారు సభ్యులు కాకపోబట్టే— అకాడమీ వ్యవహారంలో అసంతృప్తి ఉందని అంటున్నారు. మీరేమంటారు?

జ: ఆమాట న్యాయంకాదు. సభ్యులుగా ఉన్నవారికీ, అంతా బాగానే కనిపిస్తుంది. లోపాలు తెలియనకనుకొస్తారు అంటే బాగుంటుందా? అదీ న్యాయంకాదు. సభ్యులుకానివారు దూరంగా ఉండటంవలన లోపాలు బాగా చూడ గల్గుతారు.

అందుకే అకాడమీవంటి ప్రజా సంస్థలలో కాంగ్రెసులో ఉన్న కామరాజ్ పథకం వంటిది అమలులో పెడితే బాగుంటుంది. ఏమైనా గోపాలరెడ్డిగారు పూనుకొంటే దీనిని అందరికీ సంతృప్తికరంగా సర్దుబాటు చేయగలరని నా విశ్వాసం.

ప్ర: ప్రభుత్వం కొందరు సభ్యులను నామినేట్ చేస్తుందికదా, ఆపద్ధతి బాగున్నదా?

జ: నామినేషన్ పద్ధతి ఎప్పుడూ సక్రమంగానూ, సంతృప్తికరంగానూ ఉండటం కష్టం. నామినేట్ చేసేవారితో వివిధవిధంగా పలుకుబడిఉన్నవాళ్ళే ఎక్కువగా రావడానికి వీలవుతుంది. ఏదెలా జరిగినా అకాడమీ మనందరిదీను. సభ్యులకూ, సభ్యులుకాని వారికీ కూడా అది చెందుతుంది. అది సక్రమంగా కార్యకలాపాలు నిర్వహించడానికి అందరూ సహాయపడాలి.

అకాడమికికూడా కామరాజ్ పథకంవంటిది అనుసరణీయం

కాంగ్రెసులో అమలు జరిపిన కామరాజ్ పథకం వంటిది ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వంటి ప్రజాసంస్థలన్నిటిలో అమలు జరపాలని ప్రముఖ కవి శ్రీ దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి నేడిక్కడ 'ఆంధ్రప్రభ' విలేఖరితో ముచ్చటిస్తూ అన్నారు.

అకాడమీ యింతవరకూ చేసిన పనిలో లోపాలు వున్నాయని పత్రికలలో వచ్చిన విమర్శలను గురించి శ్రీ కృష్ణశాస్త్రిగా రిలా అన్నారు:

''ఇదివరకు అకాడమీ కార్యనిర్వహణలో కొన్నిలోపా లున్నాయని కార్యనిర్వాహకవర్గం వారే అంగీకరించారు. వాటిని ఎలా సవరించుకోవాలో, కార్యకలాపాలను ఎలా నిర్వహించుకోవాలో కొత్త కార్య నిర్వాహక వర్గమే నిర్ణయించుకోంటే బాగుంటుంది. ఎందుకంటే, కొత్త కార్య నిర్వాహక వర్గమే ఒక తటస్థ దృష్టితో యింతవరకూ జరిగే కార్యకలాపాలను పరిశీలించగలదు.''

ప్ర: కొత్త కార్యవర్గస్వరూపం ఎలా ఉండా లంటారు? ఎన్నిక యుండాలా? లేక అధ్యక్షుడే నామినేట్ చేయవచ్చునా?

జ: అకాడమీకి మళ్లీ బెజవాడ గోపాలరెడ్డిగారే అధ్యక్షులుగా ఉంటే బాగుంటుందని నా అభిప్రాయం. ఆయనపట్ల అందరికీ మిక్కిలి ప్రీతి, గౌరవమూ, ఆయుతీ, యిదివరకు అంతా ఏకీభవించి అధ్యక్షునికి కార్యవర్గాన్ని నిర్ణయించుకునే అధికారమిచ్చారు. ఇప్పుడు కూడ అలాంటి అధికారమిచ్చినా వారు కొత్తవారితో కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తారని నా అభిప్రాయం. ఎందుకంటే సభ్యులలో కొంతమందికీ, సభ్యులుకానివాళ్లలో చాలమందికీ కార్యనిర్వాహక వర్గం మారాలి అనే అభిప్రాయం ఉన్నట్లు కనబడుతున్నది. గోపాలరెడ్డిగారు ఈ అభిప్రాయభేదాలన్నిటినీ మనస్సులో ఉంచుకొనితీరుతారని వారితోగల పరిచయాన్నిబట్టి చెప్పగలను. అయినప్పటికీ, మేము కార్యవర్గాన్ని ఎన్నుకొంటామని సభ్యులంటే గోపాలరెడ్డిగారు ఒప్పుకుంటారు. అది సబబే. ఇంతకూ, పాత వాళ్ళుయింకా తామేకార్యవర్గంలో ఉండాలని పట్టుబడ తారనుకోను. పాతలో కొందరు యీ పదవులకు అతీతులు. పెద్దలు, ఆరు సంవత్సరాలు ఉన్నారు. అందువలన తామే ఉండాలని పట్టుబట్టే స్వార్థపరులు కాదు. వారు సౌమ్యంగా వదలు కొంటారు.

ఇదేగాక, కొత్తవారినీ కార్యవర్గంలో ప్రవేశపెట్టి అకాడమీతో అందరికీ సన్నిహితసంబంధం ఉండే అవకాశం యివ్వాలికూడా.

'క్రమశిక్షణతో కూడిన సేవ'

గోపబంధునగర్, జనవరి 7:— క్రమశిక్షణతో కూడిన సేవ వెనుకటికంటె ఇప్పుడు మరింత అవసరమని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు పేర్కొన్నారు.

68 వ కాంగ్రెస్ మహాసభ సందర్భంగా వెలువడిన కాంగ్రెస్ సేవాదళ్ సావనీర్‌కు అందజేసిన సందేశంలో సేవాదళం స్థాపించినప్పటినుంచి ఎన్నికష్టాలు ఎదురైనా దాని కార్యక్రమాలు సక్రమంగానే నిర్వహింపబడుతున్నాయని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

''ప్రముఖ కార్యక్రమాలు సేవాదళ్ నిర్వహించవలసి ఉన్నదని నా విశ్వాసం. దానిని మనమందరం మరింత పటిష్ఠవంతం చేయాలి.

'క్రమశిక్షణతో కూడిన సేవ చేయడమే సేవాదళ్ ఆశయం. ఇప్పుడట్టి సేవ మరింత అవసరం'' అని శ్రీ నెహ్రూ వివరించారు.

జోహాన్స్‌బర్గు, జనవరి 7:— ట్రాన్స్‌వాల్ భారతీయకాంగ్రెస్ కార్యాలయంపై దక్షిణాఫ్రికా పోలీసులు దాడులజరిపి అనేకముఖ్యమైన కరపత్రాలను స్వాధీనంచేసుకొన్నారు. పోలీసుల స్వాధీనంచేసుకొన్నవానిలో యూరోపియన్ల అడ్రసులకు వ్రాసిన ఉత్తరాలు వున్నాయి.

స్వర్ణకారులకు ఉపాధిసౌకర్యాలు

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి ద్వారా కల్పించాలని రాష్ట్రప్రభుత్వాదేశం

హైదరాబాద్, జనవరి 7:—

బంగారం కంట్రోలు ఉత్తర్వువల్ల రాష్ట్రంలో వృత్తికోల్పోయిన స్వర్ణకారులకు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిద్వారా వృత్తి కల్పించవలసిందిగా రాష్ట్రప్రభుత్వం ఆదేశించింది. స్వర్ణకారులు ఈ ఆదేశంవల్ల ముందుగా ఆయా ఉద్యోగాలలో నియమింపబడతారు.

వృత్తికోల్పోయిన స్వర్ణకారులకు శీఘ్రంగా పునరావాససౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం చాలా చర్యలు తీసుకుంటున్నది. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీద్వారా వారికి వృత్తి కల్పించడం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో ఒకటి. ఈ సందర్భంగా గుర్తింపు సర్టిఫికెట్లు జారీచేయడానికి రెవిన్యూ శాఖలో తాసిల్‌దారు, డిప్యూటీ తాసిల్‌దారు హోదాకు తగ్గని ఉద్యోగులకు ప్రభుత్వం అధికారం సంక్రమింపజేసింది.

స్వర్ణకారులచే పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పాటుచేయించడానికి పరిశ్రమల వాణిజ్యశాఖ డైరెక్టరు శ్రద్ధవహిస్తున్నారనీ ఈ కార్యక్రమానికి గాను ప్రతిజిల్లాకు అరవై వేల రూపాయలు కేటాయింపబడినవనీ తెలుస్తున్నది.

స్వర్ణకారులు కుట్టుయంత్రాలు కొనుక్కునేందుకు అప్పులు మంజూరు చేయుడానికి నాలుగులక్షల రూపాయలను కూడా ప్రభుత్వం కేటాయించింది. ఈ అప్పులపై నూటికి నాలుగు రూపాయల వంతున వడ్డీ వసూలు చేయబడుతుంది. అయిదు సంవత్సరాలలో అప్పులను తిరిగి చెల్లించవలసివుంటుంది.

విజయనగరంలో పోతయినుముతో పనిముట్లు తయారుచేసే కేంద్రం, పశ్చిమగోదావరి జిల్లాలో ఉక్కుతో వ్యవసాయ పరికరాలు తయారుచేసే కర్మాగారం, కడపలో తగరపు వస్తువులు తయారుచేసే కర్మాగారం, వరంగల్‌లో సర్వే పరికరాలు తయారుచేసే కేంద్రం, కరీంనగర్‌లో వెండి వస్తువుల తయారీ కేంద్రం స్వర్ణకారులకు పునరావాస సౌకర్యాలు కల్పించేనిమిత్తం ఆరు లక్షల రూపాయల ఖర్చుతో నెలకొల్పడానికి కూడా ప్రభుత్వము సంకల్పించింది.

కేంద్రప్రభుత్వం సవరించిన బంగారం కంట్రోలు నిబంధనల ననుసరించి పదునాలుగు కారెట్లకంటె హెచ్చువన్నెగల బంగారు నగలను మార్చి తయారుచేయడానికి అవకాశం కల్పిస్తూ స్వర్ణకారులకు సర్టిఫికెట్లు జారీచేయడానికి రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లకు అధికారం ఇవ్వబడినది.

'ఆధ్యాత్మిక చింతన భారతీయులకు వెన్నెముక'

వివేకానందుని సందేశం చిరస్మరణీయమని బేలూర్ మఠం వద్ద ప్రముఖుల ఉద్బోధ

కలకత్తా, జనవరి 7:—

దేశంలో సర్వత్రా సంవత్సరం పొడుగునా జరిగిన స్వామి వివేకానంద శతజయంత్యుత్సవాలు పరిసమాప్తమవుతున్న సందర్భంగా నిన్న ఇక్కడ బేలూరు రామకృష్ణ మఠంలో స్వామికి శ్రద్ధాంజలి ఘటించడానికి రెండులక్షలమందికి పైగా భక్తులు తండోపతండాలుగా వచ్చారు.

ఉదయంనుంచీ మఠానికి భక్తులు జనప్రవాహంలా రావడం మొదలు పెట్టారు.

మంగళహారతులతోను, వేద మంత్ర పఠనంతోను, ప్రత్యేక పూజలతోను, కఠోపనిషత్తుపై ప్రసంగాలతోను మఠంలో ఉత్సవాలు ప్రారంభమైనాయి.

పావన గంగానదికి అభిముఖంగా ఉన్న స్వామిగది, అందులో అట్టిపెట్టి ఉంచిన ఆయన స్వంత వస్తువులు భక్తులు దర్శించడానికి వీలుగా తెరచి ఉంచబడినాయి.

వివిధ భాషలలో రామకృష్ణ వివేకానందుల సాహిత్య ప్రదర్శన కూడా ఒకటి మఠం ఆవరణలో ఏర్పాటు చేయబడింది. రామకృష్ణమఠం, మిషన్ అధ్యక్షుడు స్వామి మాధవానంద ఉదయం ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిపారు.

తరవాత మధ్యాహ్నం ఒక బహిరంగసభ జరిగింది. ఈ సభకు విశేషంగా ప్రజలు, విదేశాలనుంచి కూడా భక్తులు విచ్చేశారు.

హాలివుడ్‌లో రామకృష్ణ [illegible] స్వామి ప్రభవానందజీ ఈ సభకు అధ్యక్షత వహించారు. ఆధ్యాత్మిక విలువల ప్రాధాన్యతను గురించి ఆయన తమ ప్రసంగంలో నొక్కి వక్కాణించారు. ఆధ్యాత్మిక చింతన భారత జాతికి వెన్నెముక అని వివేకానందులు ఇచ్చిన సందేశాన్ని జ్ఞప్తియందుంచుకోవలసినదిగా ఆయన ప్రజలను కోరారు.

స్వామి యుక్తానంద ప్రసంగిస్తూ విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని జీవన లక్ష్యంగా పెట్టుకోవాలని, స్వామి వివేకానందుల ఉపదేశాలను మననం చేసుకోవాలని తెలియజేశారు.

''ఈశ్వరునికి ప్రపంచానికి భేదం లేదన్న విషయం గ్రహించేటంతవరకూ సర్వత్రా స్త్రీ, పురుషులకు నేను ఉత్తేజమిస్తాను. వారికి ఉద్బోధిస్తాను—అని వివేకానందులు చెప్పారు. ఆయన ఉద్బోధలనుండి మనం ఉత్తేజితులం కావాలి'' అని ఆయన వివరించారు.

కలకత్తా రామకృష్ణమిషన్ ఇన్‌స్టిట్యూట్ ప్రధాన కార్యదర్శి స్వామి రంగనాథానంద మాట్లాడుతూ, స్వామి వివేకానందుని బోధలు దేశ, కాలాలకు రాజకీయ, మత విషయాలకు అతీతమైనవని తెలియజేశారు.

అంతకుముందు ఉదయం పశ్చిమ బెంగాల్ విద్యామంత్రి శ్రీ హరేంద్రనాథ్ రాయ్‌చౌధరి, రామకృష్ణ మిషన్ విద్యామందిరం కేంద్ర భవనానికి, ఈ సందర్భంలో ఒక వస్తు ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపారు.

విద్యామందిరం తాలూకు విశుద్ధానంద విజ్ఞాన భవనానికి రామకృష్ణమఠం, మిషన్ ఉపాధ్యక్షుడు స్వామి యతీశ్వరానంద ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంగా నగరమంతటా పలుచోట్ల పటు ఉత్సవాలు జరిగాయి. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిన్న సెలవు దినంగా ప్రకటించింది.

నే నెరిగిన పెద్దలు:

శ్రీ ప్రకాశం

ప్రతి పెరటా ఒక బతుకుబడియే అనుకుంటాం చిన్నతనంలో. అలానే ప్రతిబందిఖానా ఒక విద్యాలయమే అనుకోవలసి వస్తుంది.

తిరుచినాపల్లి జైలు 1941 లో ఒక మహా విద్యాలయంగానే వెలసినది.

ఒకప్రక్క రాజాజీ తులసీరామాయణం తరగతులు, మరొక ప్రక్క ప్రకాశంగారి వాల్మీకి రామాయణం తరగతులు, ఇంకొక ప్రక్క నాగిరెడ్డి, వెంకటరామన్‌ల మార్క్సిస్టు తరగతులు, ఇంకా ఒకప్రక్క గోపాలరెడ్డిగారి బెంగాలీ తరగతులు—ఇలా ఒకేతడవ ఎన్నెన్ని పాఠప్రవచనాలో జరిగిపోతూ ఉండినవి.

నేను ఆ ఆగస్టులో ఆలీపురం కాంపు జైలునుంచి తిరుచినాపల్లికి మారాను—కాదు మార్చారు. నిజానికి మిస్టర్ హెచ్ అది శిక్షగా భావించి మార్చాడు. కాని, నా కది 'ప్రమోషన్'గానే పరిణమించింది.

స్నానంచేసి చదువుకుంటూ వుండగా శ్రీ అనంతశయనం అయ్యంగార్ వచ్చి వాల్మీకి రామాయణం చదువుతున్నాం రమ్మన్నారు. వెళ్ళాను.

ప్రకాశంగారూ, శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, కోలవెన్ను రామకోటేశ్వరరావు, రామకృష్ణరాజు, బి. ఎస్. మూర్తి మొదలైనవారు ఆసీనులై ఉన్నారు. ఒక్కొక్కరి ముందూ వాల్మీకి రామాయణం ప్రతి ఉన్నది. శ్రీ కె. వరదాచారి చదువుతున్నారు: శ్రీ అనంతశయనం అయ్యంగార్ అర్థం చెప్తున్నారు.

రేపో ఎల్లుండో తాను విడుదలవుతున్నందువల్ల ఆ అర్థం చెప్పే భారం నన్ను తీసుకొమ్మన్నారు అనంతశయనం అయ్యంగార్. సరే నన్నాను.

అప్పటికి అయోధ్యాకాండలో భరతుడు రామదర్శనార్థం అడవికి బయలుదేరబోతున్న ఘట్టం నడుస్తున్నది.

వ్యాఖ్యానం అంటే ప్రతిపదార్థంతోపాటూ మొదలుపెట్టాను. అంతా విన్నారు. వరదాచారిగారే తమ మృదుమధుర కంఠంతో చదివారు.

అంతా విని ప్రకాశంగారు సంస్కృతం చాలా బాగా వచ్చే అన్నారు. అసలు చదువుకున్నది అదే అన్నాను నేను. ఆ రోజునుంచి అక్టోబరు 21 నేను విడుదలయ్యేలోగా సాంతం వాల్మీకి రామాయణం పూర్తి చేశాను. ఆఖరున పట్టాభిషేకఘట్టంనాడు చిన్న పార్టీ అదీ జరిగింది. రాజాజీ వచ్చారు.

ఆయన ప్రకాశంగారు వాల్మీకిగానూ, నేనూ, విశ్వనాథం కుశలవులుగానూ కానవస్తున్నారని చమత్కరించి ఉపన్యాసం కూడా చేశా రా రోజు.

అప్పుడు తెలిసింది ప్రకాశంగారు కేవలం రణరంగ శూరులే కాదు, పరమోత్తమ కవితాహృదయం చవిగొని పరవశులు కాగల సహృదయ సామ్రాట్టని.

పైన కనిపించే మనిషి వేరు, లోని మనిషి వేరు. కొన్ని ఘట్టాలలో ఆయన కనుల నీరు చిప్పిల్లుతున్నప్పుడూ, గాద్గద్యం ఏర్పడుతున్నప్పుడూ నిజంగా ఎంత మృదు హృదయులో అనిపించేది.

రావణాసురుని విందు తర్వాత ఎక్కడివా రక్కడ అలసి సొలసి పడిపోతు వుండగా హనుమ చూస్తాడు. అక్కడి వర్ణనా అదీ విని నిజంగా ఇలాగే నేటి పాశ్చాత్యుల విందుల రాత్రులుంటాయనేవారు. హైక్ క్లబ్బుల్లోనూ ఇంతే అని నవ్వేవారు.

అలాగే అప్పు డాయన బైబిలూ అవీ చదివేవారు. పైగా ఆత్మకథలోని ఘట్టాలూ వ్రాసుకునేవారు.

ఆ జైలుగదిలో రోజూ ఆ విద్యుచ్ఛక్తి పెట్టెలోనుంచి విద్యుత్ప్రసారంతో జవసత్వాలు నింపుకునేవారు. నాకూ జైల్లో బాగా జబ్బులే వచ్చినవి. అప్పు డాయన స్వయంగా ప్రతిదినం కొన్నాళ్ళు నా కా చికిత్స చేశారు.

బందిఖానా అయినా ఎన్నో విందులూ వినోదాలూ గోష్ఠులూ అవీ కొనసాగేవి. రాజాజీ మొదలుకొని అందరూ వచ్చేవారు. కాని శ్రీ ప్రకాశం, కేశవ్వలు మాత్రం వచ్చేవారుకాదు. అది గాంధేయ మార్గానికి భిన్నమని వారిభావం. కాని, వారికి అరికట్టేవారు మాత్రం లేరు.

ఉక్కుపిండం అంటే ఉక్కుపిండం కదావారు. గుండెలుతీసిన బంటు—లాంటి మాటలు కూడా వారి అప్రతిహతప్రతాపాన్ని పూర్తిగా వెల్లడించలేవు కదా!

ఆయనతో ఉన్నంతసేపూ ఏవో ఎన్నెన్ని సరిఘటనలో, ఎన్నెన్ని కథలూ గాథలో వినవచ్చేవి. కాని అణువణువునా అలా జాతీయతతో అంకితమైపోయినవా రెందరున్నారు? ఎప్పుడూ అదే ధ్యేయం, అదే ధ్యాస.

శ్రీకాకుళంలో కారులో బయలుదేరి బళ్ళారిలో తేలేవారు. తిరిగి అనంతపురం వచ్చి గోదావరికి వెళ్ళేవారు. అహరహం దేశాటనమే. అదొక్కటే బందిఖానాలోతప్పిపోయిన అలవాటు.

రెండు చేతులా సంపాదించారు, అలాగే నాలుగు చేతులా వెచ్చించారు. బందీగావున్నా ఎవరో గుప్తంగా వారి ఖాతాలోకి డబ్బు జమకడుతూనే వుండేవారు. అక్కడినుంచి ఎవరో అడిగినా పంపుతూనే వుండేవారు.

ఆంధ్రకేసరి రేమిటి? ఆయన ఆంధ్రశరభం, ఆంధ్ర గండభేరుండం.

ముమ్మూర్తులా ఆంధ్రు లాయన. ఆయన రాకే జాతీయోద్యమప్రజ్వలనంలో ఇంధనంగా ఏ గ్రామంలోనైనా కానవచ్చేది. ఆయన పాటలే మహామంత్రాలుగా యువదేశభక్తులను ఉద్రూత ఊగించేవి. పిటకండ అంటే ఏమిటో ఆయన శబ్దకోశంలోనే లేదు. శిక్కాపత్రం తనకూ లేదు, తనవానికి లేదు. తానే దేశం అనే ప్రజా—ప్రజే తానూ, దేశమే తానూ, అంతగా దేశంతో ప్రజతో సాయుజ్యముక్తి నందినవా రెందరున్నారు?

ఏ విషయంలోనైనా అనుకున్నది ధైర్యంగా ఆచరించే సాహసం ఆయనలోవలె ఆ శ్రేణిలోని వారిలోనే అంతటా కానరాదు.

ఆయన జగజెట్టి, ఆయన మహాసాహసి, ఆయన అపూర్వజాతీయవాది, ఆయన మూర్తీభవించిన దేశభక్తి, ఆయన సాహిత్య వైజ్ఞానిక పాశ్చాత్యనిధిలోనూ కొమ్ముకాసిపొగల సునిశిత ప్రతిభ, సంస్కృతహృదయం కలవారు. తిరుగులేని కలిమి కాని, అంటే పాటిలోనూ ఆయన ఎంతగా 'పేరు కెక్కేవారో'.

ఆయన నాపై నెరపిన ప్రేమాభిమానాలను నే నెన్నటికీ మరచిపోలేను. అందులోనూ ఆయన దండితనం అపూర్వమైనదే మరి!

—విద్వాన్ విశ్వం.

శ్రీ బక్షిచే మహమ్మద్ శిరోజం సందర్శనం

శ్రీనగర్, జనవరి 7:— మహమ్మద్ ప్రవక్త శిరోజాపహరణ భారతదేశానికి, కాశ్మీర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన రాజకీయకుట్రతప్ప మరేమీ కాదని, జమ్మూకాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్సు అప్రతిష్ఠపాలు చేయడానికే ఇది జరిగినదని శ్రీ బక్షి గులాం మహమ్మద్ నేడిచ్చట ప్రకటించారు.

కాశ్మీర్ ప్రభుత్వం, దోషులను పట్టుకొని చట్టంప్రకారం శిక్షించాలని ఆయన అన్నారు. చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తున్న శక్తులనుంచి ప్రజలకు ప్రభుత్వం రక్షణకల్పించాలని, భారతదేశవ్యతిరేకశక్తుల, సాంఘికవ్యతిరేకశక్తుల చర్యలను అరికట్టాలని ఆయన ప్రకటించారు.

కాశ్మీర్ ప్రజలు ఉద్రేకపూరితులుకాక, మామూలుగా శాంతియుతంగా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రశాంతంగా వుండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నిన్న ఆయన ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చిన వెంటనే మహమ్మద్ ప్రవక్త శిరోజాన్ని సందర్శించారు.

గత మున్నైసంవత్సరాలుగా తాను పవిత్రశిరోజాన్ని దర్శిస్తూ వున్నానని, ఇది మహమ్మద్ ప్రవక్త శిరోజమే అని ఆయన స్పష్టీకరించారు.

కృశ్చేవ్ సూచనకు శ్రీ నెహ్రూ హర్షం

త్వరలో సమాధానాన్ని పంపే సూచన

ఢిల్లీ, జనవరి 6:— ప్రాదేశిక వివాదాలను, సమస్యలను పరిష్కరించుటలో బల ప్రయోగానికి దిగరాదని స్పష్టంచేస్తూ ప్రపంచ దేశాలన్నీ ఒక ఒడంబడికను కుదుర్చుకోవాలని సోవియట్ ప్రధాని చేసిన నూతనపద్ధతి హర్షాన్ని వెలిబుచ్చుతూ ప్రధాని నెహ్రూ కృశ్చేవ్‌కు సమాధానాన్ని త్వరలో పంపవచ్చునని తెలుస్తున్నది.

జనవరి 4 వ తేదీన కృశ్చేవ్ లేఖ భారత ప్రభుత్వానికి అందినది. ప్రభుత్వాల మధ్య సంభాషణకు ప్రాధాన్యం యివ్వాలని భారత ప్రభుత్వం తన సమాధానంలో స్పష్టంచేయగలదని తెలుస్తున్నది.

నాటక సంఘాలకు తగ్గింపు రైల్వే చార్జీలు

మద్రాసు, జనవరి 7:— నాటకాల, సంగీత సంఘాలకు తగ్గింపుచార్జీల సౌకర్యాన్ని పునరుద్ధరించడానికి రైల్వేమంత్రిత్వశాఖ నిర్ణయించింది. రైల్వే డిప్యూటీమంత్రి శ్రీ యస్. వి. రామస్వామి మద్రాసులో విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర సంగీత నాటకఅకాడమీ లేక రాష్ట్ర సంగీత నాటక అకాడమీల ఆధ్వర్యాన జరిగే ఉత్సవాలలో పాల్గొనే బృందాలకు, అయిదుగురికంటె సభ్యులున్నసమయంలో తగ్గింపుచార్జీల సౌకర్యాన్ని యివ్వాలని నిర్ణయించినట్లు తెలియజేశారు.

ఈ సౌకర్యం 400 కిలోమీటర్లపైబడి ప్రయాణంచేయవలసి వచ్చినప్పుడే వుండగలదు. భవిష్యత్తులో మరికొన్ని సౌకర్యాలను కలిగించే విషయం ఆలోచనలో వుంది.

ఆఫ్రికన్లకు కఠిన శిక్షలు

జోహాన్స్‌బర్గ్ న్యాయస్థానం తీర్పు

జోహాన్స్‌బర్గ్, జనవరి 7:— పాన్ ఆఫ్రికన్ కాంగ్రెస్‌లో సభ్యులయిన నేరానికి 19 మంది ఆఫ్రికన్ యువకులకు తీవ్రమైనశిక్షలను న్యాయస్థానం విధించింది. అయిదుమొదలుకొని రెండు సంవత్సరాలవరకు వీరిలో శిక్షలుపొందినవారు వున్నారు.

గతరాత్రి ప్రిటోరియాలో ఆఫ్రికన్‌పేటలపై పోలీసులు దాడులుజరిపి 14 మందిని అరెస్టుచేశారు.

"హనుమాన్‌పేట శంకరమఠం బదిలీమాట యథార్థం కాదు"

ట్రస్టీ ప్రకటన

విజయవాడ, జనవరి 7:— ఇక్కడ హనుమాన్‌పేటలోని శంకరమఠాన్ని తిరుపతి దేవస్థానం వారి నిర్వహణకు అప్పగించినట్లు సదరు మఠం ట్రస్టీలు యింతవరకు యెట్టి తీర్మానంగాని నిర్ణయంగాని చేసియుండలేదని శ్రీ నండూరు వీరభద్రరాయశర్మ పాకయాజి (శంకరమఠం మేనేజింగు ట్రస్టీ) తెలియజేస్తున్నారు.

'చిత్రపరిశ్రమ ప్రగతికి రంగస్థల ఉద్ధరణమే చక్కని రాజమార్గం

—శ్రీ బి. యస్. రెడ్డి ఉద్ఘాటన

విజయవాడ, జనవరి 6:— ఆంధ్ర చలనచిత్ర పరిశ్రమకు ప్రతిభావంతులైన యువకుల అవసరం ఎంతో కలదని, నాటకరంగస్థల పునరుద్ధరణమే వినూత్న ప్రతిభను విశేషంగా ఉత్పన్నం గావింపగలదని సుప్రసిద్ధ ఆంధ్ర చలనచిత్ర నిర్మాత, దర్శకుడు శ్రీ బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి నేడిక్కడ వక్కాణించారు.

జిల్లాకు ఒకటిచొప్పున తెలుగునా డంతటా నాటకప్రదర్శనశాలలను నెలకొల్పవలసిందిగా ప్రభుత్వానికి నచ్చజెప్పడానికి తాము శాసనమండలి సభ్యులుగా శాయశక్తులా కృషిచేశామని ఆంధ్ర ఫిలింవాణిజ్యమండలి తమకుచేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ శ్రీ బి. యన్. రెడ్డి వివరించారు. అయితే, ఈవిషయంలో కలిగిన ఫలితాలనుబట్టి తమకృషి విఫలమైనదని చెప్పక తప్పదని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లో నెలకొన్న అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ శ్రీ కె. వి. గోపాలస్వామి ప్రభుత్వానికి నాటకకళల అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకతనుగూర్చి ఎప్పటికప్పుడే సూచనలు చేయగలరనే ఆశాభావం ఆయన ప్రకటించారు.

"ఉత్పత్తివ్యయాలు తగ్గనిదే చలనచిత్ర నిర్మాణంలో నూతన ప్రయోగాలకు ఆస్కారం ఉండదు. ఈ విషయంలో ఫిలిం వాణిజ్యమండలి పరిశోధన జరిపి వివిధచిత్రాల సగటురాబడిని బట్టి వ్యయమెంతవ్వాలో చిత్రాలు నిర్మించగల రీతిని నిర్మాతలకు తెలియజేయాలి. రంగస్థలం పునరుద్ధరణ జరిగేవరకు వినూత్నప్రతిభావంతుల ఆవిర్భావానికేమి, నిర్మాణవ్యయం తగ్గుదలకేమి అవకాశంలేదు. 'రవీంద్రభారతి' ఇందుకే ఏర్పడింది. అది హైదరాబాద్‌తోనే ఆగిపోయింది" అని శ్రీ బి. యన్. రెడ్డి వివరించారు.

అఖిలభారతస్థాయికి, అంతర్జాతీయ విపణిలోనికి కూడా తెలుగుచిత్రాలను తీసుకొని రాదగు అవకాశాలు కలవని, అయితే ఇవి ఇంకా సాధించవలసే ఉన్నదని, మితిలేని నిర్మాణవ్యయమే దీనికి అడ్డంకిగా ఉన్నదని శ్రీ రెడ్డి వెల్లడించారు.

శ్రీ బి. యన్. కు అధ్యక్షుడు శ్రీ డి. సత్యనారాయణ పూలమాలవేశారు. శ్రీ కె. నరసయ్య తెలుగుచిత్రప్రదర్శనప్రముఖకేంద్రంగా హైదరాబాద్ త్వరితగతిని రూపొందుతున్నదన్నారు.

సభకు హాజరయిన శ్రీ కె. వి. గోపాలస్వామి మాట్లాడుతూ రంగస్థల పునరుద్ధరణోద్యమ ప్రగతికి తాము కృషిచేయగలమని హామీయిచ్చారు. నాటకాలకు, సినిమాలకు ఏర్పడిన ప్రతిభాదారిద్ర్యాన్ని రంగస్థలం అంతరింపజేయగలదనే విషయంలో శ్రీ రెడ్డి గారి [illegible] తమకు తెలిసినంతవరకు సినిమాలలో కానరాకున్నా తెలుగునటుల ప్రతిభపట్ల ఉత్తరభారతదేశంలో గౌరవాదరాలు కలవన్నారు.

కార్యదర్శి శ్రీ ఎం. సి. గంగ్వాల్ వందన సమర్పణ చేశారు. అంతకుముందు మొగల్రాజపురంలో శ్రీ బి. యన్. రెడ్డికి నవయుగ ఫిలింస్‌వారు విందుచేశారు.

శ్రీ రెడ్డి 'పూజాఫలము' విడుదల సందర్భంలో ఇక్కడకు విచ్చేశారు.

గోరింటలో అగ్ని ప్రమాదం

హైదరాబాదు, జనవరి 6:— తూర్పు గోదావరిజిల్లా, పెద్దాపురంతాలూకా గోరింట గ్రామంలో నిన్న సంభవించిన అగ్నిప్రమాదంలో ఐదుసంవత్సరాలబాలుడు ఒకడు మరణించాడు., మరొక ముగ్గురు గాయపడ్డారు. గాయపడిన వారిలో ఒకరు ఆసుపత్రికి తీసుకొని వెడుతుండగా మార్గంలో మరణించారు.

ఈ అగ్నిప్రమాదంలో 16 పూరిండ్లు దగ్ధమైనట్లు అధికారికవార్తల ననుసరించి తెలుస్తున్నది.

అగ్నిప్రమాద కారణాలనుగూర్చి పెద్దాపురం సర్కిల్‌ఇన్‌స్పెక్టరు దర్యాప్తు జరుపుతున్నారు.

కొడాలిలో అగ్నిప్రమాదం

ఒక బాలుని మరణం

హైదరాబాదు, జనవరి 6:— కృష్ణాజిల్లా, చల్లపల్లి పోలీసుస్టేషన్ పరిహద్దులలోని కొడాలి గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదంలో ఒక పసిబాలుడు మరణించాడు. ఐదుఇళ్ళు దగ్ధమయాయి.

కాంగ్రెస్ నియమావళిలో ఖాదీ అంశం పునరుద్ధరణ

(మన విలేఖరి)

గోపబంధునగర్, జనవరి 6:— ఏ. ఐ. సి. సి. లోని మెజారిటీ సభ్యుల అభిప్రాయాన్ననుసరించి కాంగ్రెసు నిబంధనావళిలో ఇదివరకున్న ఖాదీధారణ అంశాన్ని కాంగ్రెసు అధిష్ఠానవర్గం తిరిగి పునరుద్ధరించగలదని భావిస్తున్నారు.

నేడు విషయనిర్ణయసభలో పార్టీనిబంధనావళికి సవరణను ప్రతిపాదించిన శ్రీ యస్. కె. పాటిల్ రేపు విషయనిర్ణయసభ తిరిగి సమావేశమైనపుడు ఈ నిర్ణయాన్ని ప్రకటించగలరని తెలుస్తున్నది.

పూర్వం ఈ అంశంలో ఖాదీ ధరించేవారే కాంగ్రెసు సభ్యులుగా చేరేందుకు అర్హత కలిగివుండేవారు. ఇప్పుడు సారథ్యసంఘం సూచించే సవరణ ననుసరించి "ఖాదీ ధరిస్తానని అంగీకరిస్తే" సరిపోతుంది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, జనవరి 7:—

నిన్నటి క్లోజింగ్	33.65
నేటి ఓపెనింగ్	33.63

ప్రాథమిక సభ్యుల అర్హతలు

(1 వ పేజీ తరువాయి)

...ను విశేషంగా చర్చింపడం జరుగు తున్నట్లు, ఒకవిధంలో తెలుస్తున్నదని దీనివలన పరోక్షంగా దొంగ సభ్యత్వం ఉండే అవకాశం ఏర్పడుతున్నదని ఆయన వివరించారు.

ఈ క్లాజును ఆమోదించడానికి ముందు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఉపసవరణలను చివరకు కాంగ్రెస్ మహాసభ ఆమోదించవలసిఉన్నదని, అంచాత కొందరు సభ్యులు సూచించినట్లుగా పేపరు మూడింట రెండువంతుల వోట్ల మెజారిటీతో ఆమోదించవలసిన అగత్యం లేదని 'రూలింగ్' ఇచ్చారు.

ప్రాథమిక సభ్యులకు వోటింగ్ హక్కు ఉండరాదనే ఈ ముఖ్యసవరణపై శ్రీ మదనగోపాల్ అగర్వాల్ (మహారాష్ట్ర) మాట్లాడిన పిదప శ్రీ యస్. కె. పాటిల్ ఈ విషయంలో ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అభిప్రాయాలను కోరడం జరుగుతుందని, ఈలోగా ఈవిషయంలో ప్రస్తుతపరిస్థితే కొనసాగగలదని ప్రకటించారు. అందువలన ఈ విషయంలో ఇక ఎక్కువ చర్చ జరగలేదు. శ్రీ పాటిల్ ప్రకటనకు సభ్యులు తమ హర్షాన్ని ప్రకటించారు.

బ్లాక్ కమిటీలు

బ్లాక్, పట్టణ లేక వార్డు కాంగ్రెస్ కమిటీల ఏర్పాటుకు సంబంధించిన తరవాత సవరణపై సమావేశం చర్చించింది.

శ్రీ పి. ఆర్. చక్రవర్తి మాట్లాడుతూ, ఇంతకుముందు సవరణ ప్రకారం ఈ విషయాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అభిప్రాయసేకరణకై పంపడం జరిగింది కనుక ఇక ఇప్పుడు చర్చించవలసిన పనిలేదని తెలియజేశారు.

వెంటనే శ్రీ కామరాజ్, శ్రీ పాటిల్, శ్రీ చంద్రికి, ఇంకా ఇతర ప్రముఖులైన సభ్యులు [illegible] వారు పావుగంట సేపు పరస్పరం సంప్రతించుకున్నారు. తర్వాత శ్రీ పాటిల్, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలకు పంపిన సవరణ, ఇంకా ప్రతిపాదించదలచిన అనేక ఇతర సవరణలకు కూడా సంబంధించి ఉండవచ్చునని, కనుక ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అభిప్రాయాల దృష్ట్యా అలాంటి భాగాలను తిరిగి రచించడానికి వర్కింగ్ కమిటీకి అధికారం ఉండాలని, ఆపిదప తరవాత ఆమోదం నిమిత్తం ఏ. ఐ. సి. సి. కి ప్రత్యేక సమావేశానికి సమర్పించడం జరగగలదని వివరించారు.

అంతట సభ్యుల సవరణలన్నీ ఉపసంహరించుకోబడినాయి. అధికారికంగా ప్రతిపాదించిన క్లాజు ఎట్టిమార్పులేకుండా ఆమోదించబడింది.

కేంద్ర పార్లమెంటరీబోర్డు స్వరూపం

కేంద్ర పార్లమెంటరీ బోర్డు స్వరూపానికి సంబంధించిన మరొక క్లాజుపై శ్రీ మహావీర్ త్యాగి, శ్రీ యస్. యన్. మిశ్రా, శ్రీ కేదార్ పాండేలతో సహా కొందరు సభ్యులు ఒక సూచన చేశారు.

కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యులందరినీ ప్రస్తుతం వర్కింగ్ కమిటీ నామినేట్ చేయడం జరుగుతున్నదని, అలాకాక బోర్డులో కనీసం సగం మంది సభ్యులు ఎన్నుకోబడాలని వారు సూచించారు.

ఈ ప్రధానమైన సమస్యపై మాట్లాడడానికి ఇంకా ఎక్కువమంది సభ్యులకు అవకాశం ఇవ్వాలని శ్రీ యన్. వి. గాడ్గిల్ కోరారు.

బోర్డులో కొందరు సభ్యులను ఎన్నుకోడం వలన అనిశ్చిత, అయోమయపరిస్థితికి తావీయవలసిన అవకాశం కలదని, కొందరు సభ్యులకు వర్కింగ్ కమిటీ, మరికొందరు సభ్యులకు ఏ. ఐ. సి. సి. బాధ్యత వహించవలసిన పరిస్థితి వస్తుందని శ్రీ పాటిల్ తెలియజేశారు. బోర్డు నిర్మాణ స్వరూపంలో ఎట్టిమార్పుయినా తెచ్చేముందు సభ్యులు ఈ విషయాలన్నీ జాగ్రత్తగా పరిశీలించాలని ఆయన కోరారు. అధ్యక్షుడు కాక బోర్డులో సభ్యులసంఖ్య 5 నుండి 7 కు పెంచాలన్న ప్రస్తుత అధికార సవరణను సభవారు 'ఆమోదించడం ఉచితమని ఆయన సూచించారు.

ఈ విధంగా సవరించబడిన కాంగ్రెస్‌నియమావళి, జనవరి 9 న ప్రారంభమయ్యే కాంగ్రెస్ బహిరంగ సభకు సమర్పించబడుతుంది.

సమావేశం మధ్యాహ్నానికి వాయిదా

కాంగ్రెస్ నియమావళికి సంబంధించిన సవరణలు ఆమోదించిన అనంతరం నేటి మధ్యాహ్నం 1 గంటకు విషయ నిర్ణయసభ వాయిదాపడింది.

తిరిగి సభవారు మధ్యాహ్నం 3—30 గంటలకు సమావేశమవుతారు. ప్రజాస్వామ్యం—సోషలిజంపై తీర్మానాన్నిగురించి చర్చిస్తారు.

సైప్రసుకు సమితి పరిశీలకుడు

నికోసియా, జనవరి 6:— సైప్రసుకు మిత్రరాజ్య సమితి పరిశీలకుని పంపాలనే ప్రతిపాదనను ప్రెసిడెంట్ మకారియోస్ ఆమోదించినట్లు ప్రెసిడెంట్ ప్రతినిధి ఒకరు అన్నారు.

ఈ నిర్ణయం సమితి కార్యదర్శి ఉథాంట్‌కు త్వరలో తెలియజేయబడగలదని కూడా ఆయన అన్నారు.

కాంగ్రెసు మహాసభాప్రాంగణంవద్ద గోపబంధు విగ్రహం

అవినీతి నిర్మూలనకు చర్యలు

రాష్ట్ర ముఖ్యమంత్రులతో శ్రీ నందా సమావేశం

గోపబంధునగర్, జనవరి 7:— ప్రభుత్వంలో 'ఉన్నతస్థాయిలో' గల అవినీతిని గురించి రాష్ట్ర ముఖ్యమంత్రులతో హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా చర్చించారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

విషయ నిర్ణయసభ వేదిక వెనుక 60 నిముషాలపాటు ఈ సమావేశం నేడు జరిగింది.

ఉన్నత స్థాయిలో అవినీతి నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలను గురించి శ్రీ నందా సూచించగలరని తెలుస్తున్నది. అవినీతి నిర్మూలనపై అనధికార తీర్మానం ప్రతిపాదించినప్పుడు చర్చతో ఐక్యం కల్పించుకొని శ్రీ నందా ఈ సూచనలు చేయవచ్చునని తెలుస్తున్నది.

అధికారులలో అవినీతిని నిర్మూలించడానికై పర్యవేక్షక సంఘాలను నెలకొల్పుటకు యింతవరకు తీసుకున్న చర్యలను నేటి సమావేశంలో సమీక్షించారు. మంత్రులతో సహా, ఉన్నత స్థాయిలోగల అవినీతిని నిర్మూలించడానికి ఏర్పాట్లు అవసరమని, ప్రజలతో ఎక్కువ ఆందోళన కలదని కేంద్ర హోంశాఖ ఈ సమస్యను పరిశీలించిందని శ్రీ నందా అన్నారు.

శ్రీ నందా వైఖరిని రాష్ట్రముఖ్యమంత్రులు చాలవరకు బలపరిచారని తెలుస్తున్నది.

భువనేశ్వర్‌లో శ్రీ కృష్ణమాచారికి అటకాయింపు

గోపబంధునగర్, జనవరి 7:— విషయ నిర్ణయ సభ జరిగే ఆవరణలో ద్వారంవద్ద ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని లోనికి వెళ్ళకుండా 'సేవాదళ్ వలంటీర్లు అటకాయించారు. వెంటనే శ్రీ టి. టి. కె. తన పారపాటును గుర్తించి జేబులోని బాడ్జిని చూపించాడు. దానితో ఆయన లోనికి పోగలిగారు.

"ఇలాంటిది సాధారణంగా జరుగుతున్నదే. జీవితభీమా కార్పొరేషన్ కార్యాలయం వద్ద కూడా ఒకసారి నన్ను అటకాయించారు" అని అన్నారు శ్రీ టి. టి. కె.

తమిళనాడు కమ్యూనిస్టు కార్యవర్గంనుండి శ్రీరామమూర్తి రాజీనామా

(ఆంధ్రప్రభ విలేఖరి)

విజయవాడ, జనవరి 7:— మద్రాసు, రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బలపరచడానికి కమ్యూనిస్టుపార్టీ చేసిన నిర్ణయానికి నిరసనగా తమిళనాడు కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గసభ్యత్వానికి శ్రీ పి. రామమూర్తి రాజీనామాయిచ్చారు. జనవరి 12 వ తేదీన ఢిల్లీలోజరిగే పార్టీకార్యవర్గ సమావేశంలో ఈ రాజీనామానుగురించి చర్చిస్తారు.

పార్టీ ప్రస్తుతం అనుసరిస్తున్న రాజకీయ విధానాన్ని ఒక్కజాతీయసమితికి మాత్రమే మార్చడానికి అధికారం కలదని, రాష్ట్రసంఘానికి పార్టీ విధానాన్నిమార్చే అధికారంలేదని శ్రీ రామమూర్తి వాదిస్తున్నారు. మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెసును బలపరచడానికి నిర్ణయించేముందు సాధారణసభ్యులనుకూడా సంప్రదించలేదని శ్రీ రామమూర్తి భావిస్తున్నారు.

కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం పాలకపక్షానికి తోకగా తయారుకావడానికి తోడ్పడగలదని శ్రీ పి. రామమూర్తి భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఢిల్లీకి నేటి సాయంత్రం గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో శ్రీ పి. రామమూర్తి, శ్రీ ఎ. కె. గోపాలన్ బయలుదేరివెళ్ళారు.

మద్రాసు, జనవరి 7:— భారతదేశంలో పర్యటించేనిమిత్తం విదేశ పత్రికారచయితలను చాలమందిని ఇండియా ప్రభుత్వం ఆహ్వానించింది.

అమెరికా, బ్రిటన్, జపాన్ దేశాలకు చెందిన పత్రికారచయితలు ఫిబ్రవరిలో మద్రాసుకు రాగలరు.

దేశపురోగతికి సోషలిజమే

(1 వ పేజీ తరువాయి)

ప్రజాస్వామ్య పద్ధతులద్వారా సోషలిజాన్ని సాధించారు."

"సోవియట్ యూనియన్‌లో హింస, దౌర్జన్య పద్ధతులతో కూడిన విప్లవం వచ్చింది. దీనిఫలితంగా ప్రపంచ ప్రజలకు సన్నిహితంగా లేకుండా స్టాలిన్ ప్రభుత్వకాలం ఆ దేశం గురించి ఎవరికీ తెలిసేది కాదు. కానీ, రష్యాలో సాంఘిక వ్యవస్థ సిద్ధాంతాలను రక్షిస్తూనే ప్రపంచ ప్రజలతో తన దేశానికి సన్నిహిత సంబంధాలను కల్పించడానికి క్రుశ్చెవ్ ప్రయత్నించినందుకు అభినందించాలి. కృశ్చెవ్ విధానం అటు రష్యాకు, ఇటు ఇతర దేశాలకుకూడ ఉపయోగకరం. నేడు అమెరికా, రష్యాలు రెండూ పరస్పరం సహకరించుకునే నిమిత్తం మార్గాలు కొనసాగిస్తున్నాయి."

పరిణామాత్మక విప్లవం

"కాంగ్రెస్‌పార్టీ నేడు ఒకవిధమైన పరిణామాత్మక విప్లవానికి గురి అవుతూవుంది. పేదవారి పద్ధతికంటే ఇది చాలా మెరుగు. మార్క్సు సిద్ధాంతాలను మరోవిధంగా నిర్వచించడం వీలుపడదని వాదించడం అర్థంలేనిది. కాని, మొత్తం మీద మన విధానం ప్రత్యేకమైనది. మనం అనుసరిస్తున్న విధానం పోలిన పద్ధతి గత 15 సంవత్సరాలలోను ఏ దేశం అవలంబించలేదు."

"వర్గ విద్వేషానికి తావులేకుండా భారతదేశంలో సాంఘిక, ఆర్థిక రంగాలలో మార్పు అను ప్రవేశపెట్టడానికి ప్రధాని నెహ్రూ నాయకత్వాన కాంగ్రెస్‌పార్టీ కృషిచేస్తున్నది. భారతదేశంలో జరుగుతున్న మహత్తర పరిశోధనల కార్యక్రమం ఇతరదేశాలకు మార్గదర్శకంగా వుంది."

రాజకీయ, సాంఘిక సమస్యలపై మార్క్సు సిద్ధాంతాలు ప్రతిభావంతములైనవని ప్రజలు అంగీకరించినా, అంగీకరించకపోయినా, ఆనాటి సాంఘిక పరిస్థితులను శాస్త్రీయ దృక్పథంతో మార్క్సు పరిశీలించగలిగారని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అన్నారు. కాని, దారిద్ర్యాన్ని, దోపిడీని తొలగించుటకు వర్గ సంఘర్షణ, కార్మిక నియంతృత్వం తప్ప మరొక విధానం గురించి కారల్ మార్క్సు వూహించలేదనీ, మార్క్సు సూచించిన విధానం ఈనాటి పరిస్థితులకు సరిపోకపోవచ్చునని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వివరించారు.

ప్రజాస్వామ్య విధానం భారతదేశ లక్ష్యం

భారతదేశం సోషలిజాన్ని స్థాపించడానికి ప్రజాస్వామ్య విధానాన్ని అనుసరించగలదని, శ్రీ శాస్త్రి అన్నారు. సోషలిజం ప్రజాస్వామ్యములపై తీర్మానం కార్యవర్గ సభ్యుల భిన్నాభిప్రాయాల 'సమ్మేళనం' అయినప్పటికీ, వివరాల జోలికి పోకుండా సోషలిస్టు సమాజ స్థాపన లక్ష్యాన్ని ఆమోదించుటకు తీర్మానం స్పష్టమైన ఆదేశంగా ప్రతినిధులు పరిగణించాలని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

ఆహారోత్పత్తిని పెంచాలని, ఆదాయాలపైన, ఆస్తులపైన పరిమితులు అవసరమని, ప్రభుత్వ రంగానికి ప్రాధాన్యం ఇస్తూనే ప్రైవేట్, ప్రభుత్వ రంగాలను రెండింటిని అభివృద్ధి పరచాలని తీర్మానంలో స్పష్టంగా పేర్కొన్నట్లు శ్రీ శాస్త్రి చెప్పారు.

జాతీయకరణ సమస్య

పరిశ్రమలు, బ్యాంకులు మొదలైనవానిని జాతీయం చేయాలన్న ప్రతిపాదనను ప్రస్తావించి, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి యిలా అన్నారు:

"జాతీయం చేయడం అన్నది మన ప్రధాన లక్ష్యంగా భావించరాదు. బ్రిటన్‌లో లేబర్‌పార్టీ అధికారంలో వున్నప్పుడు అనేక పరిశ్రమలను జాతీయం చేశారు. కన్సర్వేటివ్ పార్టీ అధికారంలోకి వచ్చినతరువాత కూడా ఈ పరిశ్రమలు అభివృద్ధి పొందసాగాయి. ఒక్క ఉక్కు పరిశ్రమను మాత్రం తిరిగి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం జరిగింది. కన్సర్వేటివ్ ప్రభుత్వం యిప్పటికి జాతీయం చేయబడిన పరిశ్రమలను నిర్వహిస్తున్నది. అయినప్పటికీ ఆ దేశం ప్రభుత్వాన్ని కమ్యూనిస్టు ప్రభుత్వమని ఎవరూ విమర్శించడం లేదు."

"కాని, భారతదేశంలో ప్రభుత్వ రంగాన్ని విస్తృతం చేయాలని కాంగ్రెస్ పార్టీ వాదించినప్పుడు కమ్యూనిస్టు విధానమని ఆరోపించడం జరుగుతున్నది."

దేశానికి అవసరమైన వస్తువు లన్నింటిని ప్రైవేటు రంగంలో ఉత్పత్తి చేయడం వీలుకాదని, అందుచేత ప్రభుత్వ రంగం విస్తరణ అనివార్యమని, ఇండియాలో మొత్తంమీద ప్రభుత్వరంగం పరిశ్రమలు చక్కగా నిర్వహించబడుతున్నవని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వివరించారు. ప్రభుత్వ ఆర్థిక విధానాన్ని ప్రైవేట్ పెట్టుబడిదారులు విమర్శిస్తున్నారని, కాని, ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ప్రైవేట్ పరిశ్రమలలో చాలాభాగం తమ వాటాలపై డివిడెండ్లను చెల్లించడం లేదని విమర్శించారు.

ప్రభుత్వ రంగం విస్తరణ వల్ల దేశంలో ప్రభుత్వ బాధ్యతలు పెరిగే అవకాశం వున్నప్పటికీ ఈ విధానంవల్ల గుత్తపెట్టుబడిదారీ అవలక్షణాలను తొలగించడం వీలుకాగలదని అన్నారు.

ఆర్థికసంపద కేంద్రీకరణ ఫలితాలు

కొద్దిమంది చేతుల్లో ఆర్థిక సంపద కేంద్రీకరణ రాజకీయరంగంలో దుష్ఫలితాలకుదారితీయగలదని వివరిస్తూ శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి యింకా యిలా అన్నారు:

"ప్రభుత్వ రంగం విస్తరణ, జాతీయాకరణ విధానం ఫలితంగా సంపద కేంద్రీకరణ, గుత్తపెట్టుబడిదారీ విధానాన్ని అరికట్టవచ్చు. దేశంలో వివిధ వర్గాలమధ్య ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించడానికి ఈ విధానం తోడ్పడగలదు."

"సంపదపైన, ఆదాయాలపైన పరిమితి అధికార దుర్వినియోగాన్ని తగ్గించడం, రైసుమిల్లుల స్వాధీనం మొదలైన సోషలిస్టు లక్ష్య సాధనకు అవసరమని తీర్మానం వివరిస్తున్నది. ఈవిధానంసత్ఫలితాలకు దారితీయడం తథ్యం."

ప్రభుత్వ పరిపాలనను సంస్కరించడానికై తగిన చర్యలుఅవసరమని సారథ్యసంఘం సూచించినట్లు శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అన్నారు.

శ్రీ ఎన్. ఎ. గాడ్గిల్ ప్రసంగిస్తూ విషయనిర్ణయసభలో 64 సవరణలు ప్రతిపాదించినట్లుగా భావించి, తీర్మానంపై సమగ్రమైన చర్చ జరగాలని సూచించారు.

శ్రీ పట్నాయక్ తీర్మానాన్ని బలపరుస్తూ, దేశంయొక్క ఆర్థిక విధానం లక్ష్యాన్ని నిర్వచించడం చాలా అవసరమని ఆర్థికదాస్యం నుంచి విముక్తికొరకు ప్రజలు పరితపిస్తున్నారనీ త్వరితగతిని సోషలిజం లక్ష్యాన్ని సాధించనిపక్షంలో దేశంలో విప్లవం తప్పదని హెచ్చరించారు.

పరిపాలనా యంత్రాంగాన్ని సంస్కరించడం ద్వారానే ఆర్థిక దాస్యంనుండి ప్రజలను విముక్తి చేయాలన్న లక్ష్యాన్ని సాధించవచ్చునని శ్రీ పట్నాయక్ పేర్కొన్నారు. సోషలిస్టు సమాజ స్థాపనకు ప్రస్తుత ప్రభుత్వ యంత్రాంగం సరిపడదని స్పష్టం చేశారు.

ప్రభుత్వోద్యోగులలో అవినీతిని గురించి, అవినీతి నిర్మూలనకు ఏర్పరచే నిఘాసంఘాల గురించి జరుగుతున్న ప్రచారాన్ని ప్రస్తావించి ప్రభుత్వ స్థాయిలో నిర్ణయాలు ఆలస్యంగా జరగడమే అవినీతికి ఉదాహరణలనీ, త్వరితగతిని నిర్ణయాలు తీసుకుని అమలు జరిపినప్పుడు అవినీతికి అవకాశం వుండదని పేర్కొన్నారు.

బ్యాంకుల జాతీయం

బ్యాంకులను జాతీయం చేయాలన్న సమస్యను కార్యవర్గం కూలంకషంగా చర్చించిందని, దేశంలో ఏరపతి విధానాన్ని కంట్రోలు చేయడం అవసరమనే నిర్ణయానికి కార్యవర్గం వచ్చినదని శ్రీ పట్నాయక్ అన్నారు.

దేశంలో గుత్తపెట్టుబడిదారీ వ్యవస్థ రూపొందడానికి బ్యాంకులు కొద్దిమంది అధీనంలో వుండడమే కారణమని కార్యవర్గ సభ్యులు అభిప్రాయపడుతున్నట్లు శ్రీపట్నాయక్ ప్రకటించారు. బ్యాంకులు కొద్దిమంది కంట్రోలుక్రింద వుండడం ఆర్థికాభివృద్ధికి ఆటంకమని, ఇదేవిధంగా ప్రైవేటు రంగం అభివృద్ధికికూడా అవరోధాలు కల్పిస్తున్నదని వివరించారు.

బియ్యంమిల్లులను, ఆహారపదార్థాలను తయారుచేసే ఫ్యాక్టరీలను స్వాధీనంచేసుకోవాలన్న సూచన,రైతులకు గిట్టుబాటుధర లభించడానికి ఉద్దేశించబడిందని, బియ్యంమిల్లులను స్వాధీనం చేసుకోవడంతప్ప మరొకమార్గంలేదని కార్యవర్గ సభ్యులు అభిప్రాయపడుతున్నారని శ్రీ పట్నాయక్ అన్నారు.

సోషలిస్టుసమాజ నిర్మాణానికై తీవ్రచర్యలు తీసుకోవాలని సూచిస్తూ శ్రీ అబిద్‌అలీ అనేక సవరణలను ప్రతిపాదించారు. దేశంలో ఆర్థిక వ్యత్యాసాలను నిర్మూలించవలసిన అవసరం కలదని అన్నారు.

దేశంలో ప్రజాస్వామ్యవిధానం అమలు జరుగుతున్నపద్ధతి నిస్పృహాకరంగా లేదని మైసూరుసభ్యుడు శ్రీ రామిరెడ్డి అన్నారు. సోషలిస్టులక్ష్యాన్ని అందుకోడానికి నిర్దిష్టమైన ఒక కార్యక్రమాన్ని రూపొందించవలసిన సమయం ఆసన్నమయినదని శ్రీ ఆర్. జి. దూబే అన్నారు.

బ్యాంకులను ఎప్పుడు జాతీయంచేయాలో కేంద్రప్రభుత్వానికి సలహాయిచ్చేనిమిత్తం ఏడుగురుసభ్యులతో కమిటీని ఏర్పరచాలని బీహార్ సభ్యుడు శ్రీ శీలభద్రయాజీ సూచనచేశారు.

మైసూరుసభ్యుడు శ్రీ కె. హనుమంతయ్య ప్రసంగిస్తూ తీర్మానాన్ని ఆమోదించినంత మాత్రాన చాలదని, నిరాడంబరమైన జీవితాన్ని గడపడంద్వారా జాతీయనాయకులు ప్రజలకు మార్గదర్శకం కావాలని విజ్ఞప్తిచేశారు. ప్రతి కుటుంబానికి కనిష్ఠ ఆదాయాన్ని నిర్ణయించి, మిగిలినది ప్రభుత్వానికి అప్పగించాలని అన్నారు.

ప్రత్యామ్నాయ తీర్మానం

కేంద్ర మాజీమంత్రి శ్రీ కె. డి. మాలవీయా ప్రత్యామ్నాయ తీర్మానాన్ని ప్రతిపాదించారు. అధికార తీర్మానంలో దేశంలో వెంటనే తీసికోవలసినచర్యల ప్రస్తావనలేదని శ్రీ మాలవీయా అన్నారు.

బ్యాంకులను వెంటనే జాతీయంచేయాలని, ఆహారోత్పత్తిని పెంచడానికి తీవ్రచర్యలు అవసరమని విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వ ఆర్థికవిధానాన్ని మార్చుకోవడం అవసరమని, లేనిపక్షంలో సోషలిస్టులక్ష్యాన్ని అందుకోవడం సాధ్యంకాదని అన్నారు. ప్రపంచంలోను, భారతదేశమంతటా గల పరిస్థితులను ప్రస్తావించి, సోషలిజం పురోగమనాన్ని ఏ కొద్దిమందో అరికట్టడం అసాధ్యమని స్పష్టంచేశారు.

సోషలిస్టువిధానాలకు అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సంస్కరించడం అవసరమని, ప్రభుత్వరంగం విస్తరణకు త్వరితగతిని చర్యలు తీసికోవడం అవసరమని సూచించారు.

ఆహారధాన్యాల టోకువ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనంచేసుకొని వ్యవసాయోత్పత్తుల ధరలను నిర్ణయించాలని, అస్థిరకాల ఆదాయాలపై పరిమితి అవసరమని శ్రీ పట్నాయక్ ఉద్ఘాటించారు.

కొద్దిమంది చేతుల్లో సంపద కేంద్రీకృతం అవుతున్నదని చాలకాలంగా కాంగ్రెస్‌వాదులు విమర్శిస్తున్నప్పటికీ, ఈ లోపాన్ని తొలగించడానికి సమర్థవంతమైనచర్యలు తీసికోవడం అవసరమని అన్నారు. బ్యాంకులు జాతీయంచేయడానికి కాంగ్రెస్‌వాదులు ఎవరూవ్యతిరేకించడంలేదని అన్నారు.

బీహార్‌ప్రతినిధి శ్రీ భగవత్‌ఝా ఆజాద్ మాట్లాడుతూ బ్యాంకులు, పంచదార, టెక్స్టైల్ పరిశ్రమలనుజాతీయంచేయాలని కోరారు. బ్యాంకులలో డబ్బును దుర్వినియోగపరుస్తున్నారని ఆయన అన్నారు.

తీర్మానంలో కుటుంబ నియంత్రణం గురించి ప్రస్తావించకపోవడం విచారకరమని మైసూరుప్రతినిధి శ్రీ యమ్. వి. కృష్ణప్ప అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 17 సంవత్సరాలయినప్పటికీ వ్యవసాయకార్మికులు, ఉద్యోగుల పరిస్థితి అధ్వాన్నంగా వున్నదని శ్రీ భగవత్‌ప్రసాద్‌సాహి విమర్శించారు.

బొంబాయిప్రతినిధి శ్రీబాబూరాయ్‌చినాయ్ ప్రసంగిస్తూ తీర్మానానికి అనేకసవరణలను ప్రతిపాదించారు. పరిశ్రమలకంటె వ్యవసాయానికి ప్రాధాన్యం అవసరమని శ్రీ చినాయ్ సూచించారు. బ్యాంకులను జాతీయంచేయడంతగదని శ్రీ చినాయ్ వాదించారు.

తరువాత రేపటికి విషయనిర్ణయసభ సమావేశం వాయిదాపడింది.

పదిరోజుల హర్తాళ్ తరువాత శ్రీనగర్‌లో తిరిగి ప్రశాంతత

సంఘవిద్రోహశక్తుల అపప్రచారాలపై భారత హోంశాఖ ఖండన

శ్రీనగర్, జనవరి 7:— గత డిసెంబర్ 26 వ తేదీని మహమ్మద్ ప్రవక్త పవిత్ర శిరోజం అపహరించబడిననాటినుంచి పదకొండు రోజులపాటు జరిగిన ప్రదర్శనలు, హర్తాళ్ అనంతరం తిరిగి ఈ ఉదయంనుంచి ఇక్కడ పూర్తి ప్రశాంతత నెలకొన్నది.

రాత్రి అంతా దట్టంగా మంచుకురుస్తున్నా తెరువవలసిందన్న పిలుపునందుకుని దుకాణాలు, వాణిజ్యసంస్థలన్నీ తెరిచారు. కార్యాచరణసంఘం పిలుపునందుకుని ప్రజాహితసంస్థలన్నీ మామూలుగా తెరువడం జరిగింది.

కేంద్ర హోంశాఖకార్యదర్శి శ్రీ విశ్వనాథన్ హర్తాళ్ నిలిపివేసినందుకు హర్షం ప్రకటించారు. ఈ గొడవలలో క్రితంనెల ఆహారం, ఇంధనాలు పొందలేనివారు 10 వ. తేదీవరకు రేషన్‌కార్డుల ద్వారా వాటిని పొందవచ్చునని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది.

హజరత్‌బాల్‌మసీద్‌లో దొరికిన శిరోజం ప్రవక్తదికాదని జరుగుతున్న ప్రచార ప్రయత్నాలు దురూహ,దుర్బుద్ధులతో జరుగుతున్నవని హోంశాఖ నేడు ప్రకటించింది.

స్వార్థపరులు, సంఘవిద్రోహశక్తులు ఇంత త్వరలో పవిత్రశిరోజం దొరకడంతో ఆశ్చర్యపడి ఈ అపప్రచారం ప్రారంభించడానికి విదేశీవర్గాలతో చేతులు కలిపి ప్రయత్నాలు చేస్తున్నవని వివేచనగలవా రీసంగతి గుర్తించగలరని హోంశాఖ ప్రకటన చేసింది.

శ్రీమతి అరుణా అసఫ్ ఆలీ అధ్యక్షతన సమావేశమైన కాశ్మీర్‌కమిటీ పవిత్ర శిరోజం దొరకడంపట్ల తృప్తిని ప్రకటించింది.

నెహ్రూ ఆరోగ్యం

(1 వ పేజీ తరువాయి)

అని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రకటించారు.

నేటి సాయంకాలం ఒకరోజు విశ్రాంతి తీసుకున్న అనంతరం శ్రీ నెహ్రూ కొంతస్వస్థత పొందినట్లు ఇక్కడ 'రాజభవన్'నుంచి ఒక ప్రకటన వెలువడింది. ఆయన విశ్రాంతి తీసుకుంటున్నట్లు ఆ ప్రకటనలో ఉంది.

శ్రీ నెహ్రూ ఉల్లాసంగా,ఉత్సాహంగా ఉన్నారని విషయనిర్ణయసభలో శ్రీ శాస్త్రి ప్రకటించగానే సభ్యులందరు హర్షధ్వానాలు చేశారు.

ఆయన త్వరలో కోలుకోవాలని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, తదితర నాయకులు ఆకాంక్ష వెల్లడించారు.

నేటి మధ్యాహ్నం శ్రీగుల్జారీలాల్ నందా, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి కొంతసేపు శ్రీ నెహ్రూచెంతనే ఉన్నారు. ఉదయం సమావేశానికి హాజరయిన శ్రీమతి ఇందిరాగాంధీ మధ్యాహ్నం తండ్రిగారి చెంతనే ఉన్నారు.

ప్రదీప్ రేవువద్ద ఆయన రాకకోసం గంటల తరబడి వేచియున్న మహాజనానికి ఆయన అస్వస్థత కారణంగా రావడంలేదనే విషయం తెలియజేయబడింది.

ASP/HAM.P.18 TEL.

ఆమె వారానికి ఒకసారి బజారు వెళ్తుంది కారణం—విశాలమైన

విశాలమైన గది లాంటి రిఫ్రిజిరేటరు ... చక్కగా అమర్చబడిన లోపలి భాగం ... ఆల్విన్ ప్రెస్టకోల్డ్‌లో వారానికి సరిపడ సరుకులు ఉంచుకోవచ్చు. భోజనాల తర్వాత మిగిలిన వాటిని ఉంచడం కోసం చాల చోటు వుంటుంది.

వెల రు. 1,500 (ఎక్సైజు సుంకము, పన్నులు అదనము)

పూర్తి ఆహార పరిమాణం: 7.5 కి.గ్రా.—ఐస్ చేసే పరిమాణం: 1.38 కి.గ్రా./[illegible]—8 అల్యూమినియం ఐస్-క్యూబ్ ట్రేలు—పెద్ద చిల్ ట్రే—3 విశాలమైన అల్యూమినియం అరలు—గాజు మూతగల పెద్ద క్రిస్పేటరు—8 గ్రుడ్లు పట్టే అర—వెన్న అర—2 తలుపు అరలు—దానంతట అదే వెలిగే లోపలి లైటు.

హైదరాబాదు ఆల్విన్ మెటల్ వర్క్స్ లి., సనత్‌నగరు, హైదరాబాదు.

వివిధ రకముల ఆల్విన్ రిఫ్రిజిరేటర్లను ఎప్పుడైనా సరే యీ క్రింది ఎడ్రసు వద్ద చూడగలరు:

షో రూం, 216, గన్‌ఫౌండ్రి, హైదరాబాదు.

డీలర్లు:

చిత్తూరు: యుటిలిటి ఏజన్సీస్, హైరోడ్డు, చిత్తూరు. భారత్ ఇంజనీరింగ్ కార్పొరేషన్, సూరారబాగ్, విశాఖపట్టణం. మహమ్మద్ ఇబ్రహీం అండ్ కం. ప్రైవేట్ లిమిటెడ్, 5—8—522, అబిద్‌రోడ్డు, హైదరాబాద్. యూడీ లండ్ కంపెనీ. 4—3—377, బ్యాంక్‌స్ట్రీట్ సుల్తాన్ బజార్, హైదరాబాద్. ఫ్యూజీ అండ్ కం., రాజమండ్రి. పద్మజ కమర్షియల్ కార్పొరేషన్, రాజగోపాలాచారివీధి, హె. ఆ. గవర్నర్‌పేట, విజయవాడ—2. పద్మజ కమర్షియల్ కార్పొరేషన్, కొత్తపేట, మెయిన్ బజార్, గుంటూరు. పద్మజ కమర్షియల్ కార్పొరేషన్, పి. పి. రోడ్డు, మెయిన్‌బజార్, భీమవరం.

మీ కిర్లోస్కర్ ఎంజిన్‌లకు దీర్ఘకాల జీవితము





అసలైన విడి భాగములు

మీరు కిర్లోస్కర్ విడిభాగములు కొన్నారంటే మీ ఇంజన్‌లకు దీర్ఘకాల జీవితం, నిరాటంకమైన పని, నిశ్చయం. మీ అవసరములకు విడి భాగములకు, మీ సమీప కిర్లోస్కర్ డిస్ట్రిబ్యూటరు మీ సేవ సర్వసిద్ధం.

కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్, లి.
ఎల్‌ఫిన్‌స్టన్ రోడ్, పూనా-3 (ఇండియా)

TOM & BAY/KOEL/TL-10/64

తెలంగాణాకు అధికారము పొందిన డిస్ట్రిబ్యూటర్లు: గుంటి అండ్ కం., ప్రైవేట్ లిమిటెడ్, 128, మహాత్మా గాంధీ రోడ్డు ఉత్తరం, సికిందరాబాద్, హైదరాబాద్—3 (ఆం. ప్ర.). నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు అధికారము పొందిన డిస్ట్రిబ్యూటర్లు: హాఠీ అండ్ కం., లిమిటెడ్, సికిందరాబాద్, హైదరాబాద్—3 (ఆం. ప్ర.) తెలంగాణా, నెల్లూరు, చిత్తూరు జిల్లాల మినహా ఆంధ్రప్రదేశ్‌కు అధికారము పొందిన డిస్ట్రిబ్యూటర్లు: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, 338/2 అండ్ 3 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్, హైదరాబాద్—3 (ఆం. ప్ర.)

సంగ్రహ ప్రకటనలు

అప్పులు

మేము తాకట్టు లేకుండా నెలసరి వాయిదాలలో తీర్చుకొనునట్లు అప్పు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయండి

CITIZEN TRADERS (A.P.),
BOMBAY-54.

ఖాళీ స్థలము

విజయవాడ, సత్యనారాయణపురం, గిరి రోడ్డులో 660 చ. గ. ముల ఖాళీ స్థలము అద్దెకు దొరకును. వివరములకు: బాక్సు నెం. 1968 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.

ఏజెంట్లు కావలెను

మా వెనిస్ వాచీలు, టైంపీసులు వగైరా లు వారీ 1 కి రు. 20-ల కమీషనుమీద ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. ఉచితపు క్యాటలాగ్‌కు, కమిషన్ షరతులకు వ్రాయండి:

VENICE WATCH SERVICE,
Post Box No. 3623,
GIRGAON, BOMBAY-4.

అమ్మకము

20 ఎకరముల పెల్లపుభూమి, 12 హార్సు పవర్‌యింజను, 6'' పంపుతోసహా ఏకస్థాలు, రెండుపంటలు పండుచున్నది. కరప—కొంగోడు గ్రామములకు చెందినది. వివరములకు:

వి. సూర్యనారాయణ,
ఆంధ్రపత్రిక ఏజంటు, కాకినాడ.

కావలెను

స్పిన్నింగు మిల్లులో అనుభవముగల స్పిన్నింగు మైడర్లు, రీలర్లు వెంటనే కావలయును. తిరుపతి పరిసరములనుండు వారిని అప్రెంటీసులుగా తీసుకొనబడును. నేరులో రావలయును.

శ్రీ వెంకటాచలపతి మిల్సు, లిమిటెడ్,
పద్మావతి నగరు, తిరుపతి, ఆంధ్రప్రదేశ్.

గ్రంథములు

శ్రీరామ సాముద్రికము

రచన:

ప్రొఫెసర్ అయ్యగారి విశ్వేశ్వరరావు.

ప్రాచ్యశాస్త్ర సంప్రదాయముల సమ్మేళనముతో 194 చిత్రములతో, వివర్ణ ముఖచిత్రముతో, విపులముగా, సరళముగా, రచింపబడి, సుందరముగా ముద్రింపబడిన సాముద్రిక గ్రంథము. క్యాలికోబైండు 1/8 క్రౌన్ 360 పుటలు. వెల రు 6 —, ప్రాప్తిస్థానము: శ్రీరామా బుక్ డిపో, మెయిన్‌రోడ్, కాకినాడ.

విద్యావిషయములు

COLLEGE OF ENGINEERING TECHNOLOGY.
Office: 5A, Egmore High Road,
MADRAS-8.

దిగువ కోర్సులకు ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారము రు. 1/- రొక్కముగ లేక మనియార్డరు లేక పోస్టల్ ఆర్డరు రూపేణా చెల్లించి డైరెక్టరుగారి వద్దనుంచి పొందవచ్చును.

1. A.M.I.E. (India) EXAMINATION
బి. ఇ., డిగ్రీకి సమానమైనదిగ ప్రభుత్వముచే గుర్తింపబడినది. చార్టర్డు ఇంజనీర్లు అగుటకు అపూర్వావకాశము. కనీసార్హత ఎస్. ఎస్. ఎల్. సి. గ్రాడ్యుయేట్లకు, డిప్లమా హోల్డర్లకు కొద్ది కాలపు కోర్సు.
2. AUTOMOBILE ENGINEERING DIPLOMA COURSES.
ఆటోమొబైలు ఇంజనీర్లు, అప్రెంటిసర్లు, టెక్నీషియన్లు అగుటకు చక్కటి అవకాశం. ఎస్. ఎస్. ఎల్. సి., ప్యాసైనవారైనను తప్పినవారైనను అర్హులు.

హాస్టలు వసతులు కలవు. జనవరి సెషనుకు విద్యార్థులు ఇప్పుడు చేర్చుకొనబడుచున్నారు.

ఎం. ఎ కృష్ణస్వామి,
డైరెక్టర్.

టెండరు నోటీసు

సాలూరు మునిసిపాలిటి

ఈ దిగువ సుదహరించిన బట్టలు మున్సిపలు సిబ్బందికి వస్త్రయి చేయు నిమిత్తము తే. 10—1—1964 దీ 4 గం. లోగా టెండర్లు రు 50 —లు డిపాజిట్టుతోటి మున్సిపలు ఎగ్జిక్యూటివు అథారిటీచే కోరబడుచున్నవి. ఆటు తరువాత వచ్చిన టెండర్లు స్వీకరించబడవు. టెండర్లు అదేరోజున 4—30 గం. తెరువబడును.

1. చేనేతచీరలు 40 కౌంటుగలవి 7 గ. పక్కా రంగుచీరలు (రంగులలో) 78 చీర్లు.
2. 40 కౌంటుగల (రంగులలో) చేనేత(1½ గ.వెన్నాగలది) జాకెట్టుగుడ్డ. 75 మీటర్లు.
3. బిస్నికాక్రిడిల్లు బి 11 సి 800—400 మీటర్లు.
4. బిస్నికాకిపేటీ బి డి 401 సి. 800—400 మీటర్లు.
5. వైట్సుడ్రిల్లు డబ్లిబి 11—80 మీటర్లు.

ఇతర టెండర్లషరతులు మున్సిపలు ఆఫీసు పనిచేయు దినములలో దరఖాస్తుపై తెల్పుకొనవచ్చును.

కమీషనరు ఇన్-ఛార్జి.

హోమియోపతి

డా. ఆర్. సి. ఘోష్, ఇంటర్నేషనల్ కన్సల్టు, హోస్పిటల్ (టెయినింగు యిచ్చి)మొండివ్యాధులకు సలహా యిచ్చెదరు. వివరములకు 33—53, దాక రేలేన్, కలకత్తా —14.

కావలెను

విజయవాడలో ఒక పెద్ద కంపెనీకి మంచి అనుభవంకల ఆటోమొబైల్ ఎలెక్ట్రీషియన్ కావలెను. అనుభవము, అర్హతను బట్టి జీతం యివ్వబడును. వివరములకు: బాక్సు నం. 1967 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.

టెండరు నోటీసులు

కంచికచర్ల పంచాయతీ

ROC. No. 257/63 dated 4-1-64

కృష్ణాజిల్లా, నందిగామతాలూకా, కంచికచర్ల పంచాయతీ తాలూకు రోడ్లురిపేరుచేయుట మరియు క్వారీరబ్బిష్‌రోడ్లు నిర్మించుటకు సీలు వేయబడిన టెండర్లు తిరిగి ది. 17—1—64 వ తేదీ శుక్రవారము-సాయంత్రం 3—00 గంటల వరకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే లేక వారి అధికారము పొందినవారిచే స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రం 3—30 గంటలవరకు హాజరైన టెండరుదారుల సముక్షమున తెరువబడును. ప్రతి టెండరుదారు నూటికి రు. 5—00 లు టెండరు డిపాజిటు చెల్లించి టెండరుతో దాఖలుచేయవలెను. తదితర వివరములు, షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

ఎస్టిమేటు విలువ మొత్తము : రు. 9280.

(సం) బి. వరదరాజులు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

మార్కాపురం పంచాయతీ

కర్నూలు జిల్లా.

కర్నూలు జిల్లా మార్కాపురం పంచాయతీకి సంబంధించిన యీ క్రిందసహాదైన పనులకు 16—1—64 వ తేదీ గురువారం సాయంత్రము 4 గంటలవరకు సీలువేయబడిన టెండర్లు పంచాయతీ కార్యాలయములో పంచాయతీ కార్యనిర్వహణాధికారిచే తీసుకొనబడును. అదే రోజు సాయంత్రము 4—30 గంటలకు తెరువబడును. టెండరు షరతులు ఎస్టిమేటు వివరములు పంచాయతీ పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. క్రొత్త మార్కెట్టులో షెడ్డు వేయుట.
ఎస్టిమేటు. రు. 3,800—
ధరావత్తు. రూ. 190—
2. 1963—64 సం. నకు స్టేషనరీ సామానులు సప్లయి చేయుట.
ధరావత్తు. రు. 30—

(సం) జి. ఎస్. ఆర్. ఆంజనేయగుప్త,
కార్యనిర్వహణాధికారి.

ప్రకటన

గుంటూరు అడిషనల్ సబ్ కోర్టులో

ఓ. ఎస్. 132/63

వాదులు

1. వేమూరి సత్యనారాయణ.
2. పొన్నూరు లక్ష్మీనరసమ్మ.
3. దరిసి పిచ్చయ్య.
4. మద్ది పానకాలు.
5. కొంజేటి లక్ష్మీ ఎల్లారావు.
6. వందలూరు నరసింహులు.
7. అడ్డగాళ్ళ రాధాకృష్ణ మూర్తి.
8. అడ్డగాళ్ళ కుమారస్వామి.
9. గుద్దేటి కొండప పేరయ్య.
10. తూనుగుంట్ల సుబ్బావధానం.
11. తూనుగుంట్ల బాల రాధాకృష్ణమూర్తి.
12. వాశం కోటమ్మ.

ప్రతివాదులు

1. కందగట్ల సాంబశివరావు.
2. కందగట్ల నరసింహారావు మైనరు అయినందువ గార్డియన్ అన్న 1 వ ప్రతివాది.
3. కందగట్ల పుర నరసింహారావు మైనరు అయినందున గార్డియన్ అన్న 1వ ప్ర. వాది.
4. కందగట్ల వేద్రాద్రి నరసింహారావు.
5. కందగట్ల రామనరసింహారావు.
6. కందగట్ల నిర్మల రామలక్ష్మీ కుమారి.
7. కందగట్ల ప్రభావతి 4—5—6 ప్రతివాదులు మైనర్లు అయినందున గార్డియన్ తల్లి 7 వ ప్రతివాది.
8. వూనె వెంకటస్వామి.
9. జొన్నలగడ్డ సత్యనారాయణ.
10. మాధుం వెంకటనారాయణ.
11. బచ్చు వెంకట్రామయ్య.

పై నెంబరు దావాను వాదులు తరపున యున్న, లేటు కందగట్ల లక్ష్మీనారాయణగారి యొక్క రుణదాతల, అందరితరపున రిప్రజంటేటివు కెపాసిటీతో దావా గ్రంథమును పైనలుగా తీర్మానం అయ్యేవరకూ జరుపుకొనుటకు పర్మిషన్ యివ్వించమని వాదులు ఐ. ఎ. 6/64 నెంబరున పిటిషన్ దాఖలు చేసుకొనగా సదరు పిటిషన్‌పై ప్రతివాదులయొక్క ఆక్షేపణ నిమిత్తం ది. 17—1—64 తేదీకి వాయిదా వేయబడినది. సదరు వాయిదాకు ప్రతివాదులు కోర్టుకు హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకొననిచో ప్రతివాదుల పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజరచటమైనది.

పెమ్మరాజు సత్యనారాయణ పంతులు,
వాదుల తరపు అడ్వకేటు, గుంటూరు.

కాంగ్రెస్ సేవాదళ్ వలంటీర్ల మధ్య సంఘర్షణ

కొద్దిమందికి స్వల్పగాయాలు

గోపీబంధునగర్, జనవరి 7:— నిన్న రాత్రి ఇక్కడ కాంగ్రెస్ సేవాదళ్ శిబిరంలో ఒరిస్సా సేవాదళ్ వలంటీర్లలోని ఇరువర్గాలవారి మధ్య సంఘర్షణ సంభవించిన ఫలితంగా శాంతి, భద్రతలు కాపాడడానికి పోలీసులు జోక్యం కలిగించుకోవలసివచ్చింది.

సేవాదళ్ వలంటీర్లలోని ఇరువర్గాలవారు ఒకరిపై ఒకరు రాళ్ళురువ్వుకున్న కారణంగా ఒక బాలికతోసహా కొద్దిమంది వలంటీర్లు గాయపడ్డారు. వారికి ప్రథమచికిత్స చేయడంజరిగింది.

ఇరువర్గాలవారి మధ్య లోలోపల ఉడుకుతూ పైకిపొంగిన ఆవేశాలవల్ల ఈ సంఘర్షణ సంభవించిందని కాంగ్రెస్ సేవాదళ్ వర్గాలవారుతెలియజేశారు.

జమ్ము-కాశ్మీర్‌లో పనిచేయడానికి ముగ్గురు పోలీసు ఉన్నతాధికారులు

భారత ప్రభుత్వం పంపినట్లు ప్రకటన

శ్రీనగర్, జనవరి 7:— అగ్రశ్రేణికి చెందిన ముగ్గురు పోలీసు అధికారుల సేవలను జమ్మూ—కాశ్మీర్ ప్రభుత్వం వినియోగించుకోడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది.

వారిని అక్కడికి పంపించినట్లు నేడు అధికారరీత్యా ప్రకటించబడింది.

ఈ ముగ్గురు ఉన్నతాధికారుల పేర్లు ఇవి : శ్రీ మెరాజుద్దీన్ అహమద్, పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్, ఈయన కాశ్మీర్ రేంజ్ అడిషనల్ డి. ఐ. జి. గా ఉంటారు. శ్రీ యం. యల్. భనాట్, శ్రీసురేంద్రనాద్—నీరిరువురూ పోలీసు సూపరింటెండెంట్లు. వీరిరువురూ కాశ్మీర్ రేంజ్ అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్లుగా ఉంటారు.

తూర్పు పాకిస్తాన్‌లో హిందువుల దీనస్థితి

కలకత్తా, జనవరి 6:— తూర్పుపాకిస్తాన్‌లో ఖుల్నా తదితర ప్రాంతాలలో శుక్రవారం మొదలుకొని పెద్దఎత్తున గృహదహనాలు, దోపిడీలు జరిగిన అనంతరం ఢాకాలోని భారత హైకమిషనర్ కార్యాలయంవద్దకు 'భయకంపిత' హిందువులు చాలమంది వస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. వీరందరూ ఇండియాకు రావడానికి అనుమతి పత్రాలను కోరుతున్నారట.

ఢాకా, దాని పరిసర ప్రాంతాలలో ఎట్టి సంఘటనలు జరుగలేదు. కాని మొత్తంమీద తూర్పుపాకిస్తాన్ అంతటా హిందువులు తమ ప్రాణాలను గుప్పిటలో పెట్టుకొని జీవిస్తున్నారని తెలుస్తున్నది.

నంగల్ ఫ్యాక్టరీలో ఎరువుల ఉత్పత్తి

నిర్ణీత లక్ష్యాలు సాధించిన వైనం

న్యూఢిల్లీ, జనవరి 7:— నంగల్‌వద్దనున్న ఎరువులు, బాలోదకం ఉత్పత్తి ఫ్యాక్టరీలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోగల తొమ్మిది నెలల్లోను జరిగిన ఉత్పత్తి ప్రమాణాన్నిబట్టి చూసినట్లయితే 1963—64 సంవత్సరానికి నిర్ణయించుకున్న ఉత్పత్తి లక్ష్యాలు నిర్ణీతకాలానికి ముందుగానే సాధించినట్లు తెలుస్తున్నది.

1963 లో ఈ ఫ్యాక్టరీలో 280,435 టన్నులవరకు ఎరువులు ఉత్పత్తి చేయబడ్డాయి. నిర్ణయించుకొన్న లక్ష్యం 370,000 టన్నులు బాలోదకం ఉత్పత్తికి నిర్ణయించుకున్న లక్ష్యం 11,500 కిలోగ్రాములుకాగా, జరిగిన ఉత్పత్తి 8,779.55 కిలోగ్రాములు.

గడచిన తొమ్మిది నెలల్లోను ఈ ఫ్యాక్టరీ నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు జరిగిన ఎరువుల ఎగుమతులు గరిష్ఠ స్థాయి నందుకొన్నాయి.

ప్రణాళికా సంఘం విధుల పునర్విభజన

ఈ ఏడు మరింత ఆర్థికాభివృద్ధి సాధించగలమని శ్రీ అశోక్ మెహతా ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 7:—

ప్లానింగ్‌కమిషన్‌కు సంబంధించినకృషి శీఘ్రంగా, చక్కగా జరగడానికి వీలుగా ప్లానింగ్‌కమిషన్ బాధ్యతలు పునర్విభజింపబడి సభ్యులకు అప్పగింపబడినట్లు తెలియవచ్చింది.

శ్రీ అశోకమెహతా ఉపాధ్యక్షుడు కావడంతో ప్లానింగ్‌కమిషన్‌కు సంబంధించిన పని, సభ్యుల మధ్య పునర్విభజింపబడింది. ఆర్థిక విధానం, అభివృద్ధి, కార్యక్రమ నిర్వహణ, సమాచారం, ప్రచారం శ్రీ మెహతాకు అప్పగించబడ్డాయి. శ్రీ శ్రీమన్నారాయణ్ వ్యవసాయాన్ని, శ్రీ టి. ఎన్. సింగ్ పరిశ్రమలను చూస్తారు.

ప్రొఫెసర్ థాకర్, సహజవనరులు, నీటి పారుదలలు, గృహనిర్మాణం, విద్యుచ్ఛక్తి, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, మానవశక్తి వినియోగం మున్నగునవి అప్పగించబడ్డాయి.

ప్రజల సహకారం, పథక స్వరూపాలు, మద్యనిషేధం శ్రీ జి. ఎల్. నందా చూస్తారు. శ్రీ వి. కె. ఆర్. వి. రావు విద్య, ఆరోగ్యం, కార్మికుల ఉద్యోగాలు, సాంఘిక సంక్షేమం, విదేశ సహాయం, అంతర్జాతీయ వ్యాపారం, నిర్మాణ కార్యక్రమం నిర్వహిస్తారు.

శ్రీ తర్లోక్‌సింగ్, రవాణా సౌకర్యాలు, పబ్లిక్ పరిపాలన, ప్రొఫెసర్ మహలనోబిస్ ప్లానింగ్‌లను చూస్తారు.

కమిషన్‌లో ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి, వ్యవసాయమంత్రి శ్రీ స్వరణసింగ్, ప్లానింగ్ శాఖ మంత్రి శ్రీ భగత్ ఉన్నారు.

ఆర్థికంగా 1963 కంటె 1964 ప్రోత్సాహకరంగా వుంటుందని, శ్రీ అశోకమెహతా భావిస్తున్నారు. 64 లో వ్యవసాయోత్పత్తులు, పారిశ్రామికోత్పత్తులు ఎక్కువ కాగలవని, అభివృద్ధి ప్రణాళికలు దేశమంతట అమలుజరగగలవని ఆయన ఆశిస్తున్నారు.

ఉక్కు ఫ్యాక్టరీలు బాగా పనిచేస్తున్నాయని, బొగ్గు ఉత్పత్తి చెప్పుకోతగినదిగా వున్నదని, 64 వ సంవత్సరం ఆర్థికాభివృద్ధిని మరింత సాధించగలదని ఆయన విశ్వసిస్తున్నారు.

బియ్యం సేకరణ ధరలు పెంచాలని మైసూర్ సూచన

బెంగుళూరు, జనవరి 7:— వ్యవసాయదారులకు గిట్టుబాటైన ధరలను ముట్టజెప్పడానికి వీలుగా ఆహార ధాన్యాల సేకరణ ధరలను పెంచడం సముచితమని కేంద్రానికి మైసూర్ ప్రభుత్వం నివేదించిందని నిన్న ఇక్కడ కేంద్ర ఆహారమంత్రి శ్రీ థామస్ చెప్పారు. ఈ విషయంలో తాము అన్ని సమస్యలను జాగ్రత్తగా పరిశీలించవలసి ఉంటుందని అంతకంటె ఇప్పట్లో ఏమీ చెప్పలేనని అన్నారు.

మైసూర్ రాష్ట్రంలో ఆహార పరిస్థితిని గురించి అధికారులతో చర్చించానన్నారు.

వచ్చే ఏడాదికి సేకరించవలసిన కోటాను ఆంధ్రప్రదేశ్, మద్రాసు ప్రభుత్వాలు నిర్ణయించిన వన్నారు.

వచ్చే రెండుమూడేళ్లలో సుమారు అరమైలక్షల టన్నుల ఆహార ధాన్యాలను కేంద్రం నిల్వచేయవలసి ఉన్నదని శ్రీ థామస్ పేర్కొన్నారు.

మైసూర్ వచ్చే రెండేళ్లలో పదహారుకోట్ల రూపాయలను చిన్న నీటివనర్ల పనులకు ఖర్చుపెట్టవచ్చని కేంద్ర మంత్రి చెప్పారు.

శ్రీ కనుంగో ఎడమకాలికి దెబ్బ

ఆదివారం సంభవించిన కారుప్రమాదంలో

గోపబంధునగర్, జనవరి 7:— కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో ఆదివారం కారుప్రమాదంలో ఎడమ కాలిపిక్క ఎముకకు దెబ్బతగిలింది.

కటక్‌లో నిన్న సాయంకాలం రెండవసారి జరిగిన ఎక్స్—రే పరీక్షలో ఈ సంగతి తేలింది.

మంత్రి ఎడమకాలుకు ప్లాస్టర్ వేశారు. కాంగ్రెస్ మహాసభకు ఆయన హాజరుకాలేరు. కటక్‌లో జనలోనే ఆయన ఇప్పుడు ఉంటున్నారు.

అగ్నిప్రమాదంలో తండ్రి, కొడుకు మృతి

వరంగల్, జనవరి 7:— వరంగల్ జిల్లా వరంగల్ గ్రామమైన పాపిబుగ్గలో శుక్రవారం సంభవించిన అగ్నిప్రమాదంలో గాయపడిన అడవల్లి చంద్రయ్య, అతని కుమారుడు మరిపోయారు.

చంద్రయ్య భార్యకూడా గాయపడింది. ఆమె పరిస్థితి ప్రమాదకరంగావున్నట్లు చెప్పబడుతున్నది. ఆమె గాంధిమెమోరియల్‌హాస్పిటల్‌లో చికిత్సపొందుతున్నది. చంద్రయ్యఇల్లు పూర్తిగా తగులబడిపోయింది.

దొండపాడు గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా పథకం

హైదరాబాద్, జనవరి 7:— నల్గొండజిల్లా హుజూర్‌నగర్ తాలూకా దొండపాడు గ్రామానికి ఉద్దేశించిన విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణ పథకాన్ని విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీరు ఆమోదించారు. ఈ పథకానికి రు. 85,800లు ఖర్చు కాగలదని అంచనా వేశారు.

జనవరి 9న బంగారం వర్తకుల హర్తాళ్

హైదరాబాద్, జనవరి 7:— బంగారం కంట్రోల్ ఉత్తర్వును ఉపసంహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ జనవరి 9 న రాష్ట్రంలోని బంగారం, వెండి దుకాణాలవారు హర్తాళ్ జరుపుతారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బంగారం, వెండి, వజ్రాల వ్యాపారస్థుల సంఘం ఆదేశాన్ని ఇచ్చింది. ఆరోజున ప్రతి దుకాణంపైనా నల్ల జెండాలను ఎగురవేయాలని కూడా సూచించారు.

జనవరి తొమ్మిదిన ఇక్కడ సాయంకాలం నాలుగు గంటలకు ప్రతాప గిర్జీ కోటిలో ఈ సంఘంవారు బహిరంగసభను ఏర్పాటు చేస్తున్నారు.

అనాస్ స్టేషన్‌వద్ద ఫ్రాంటియర్ మెయిల్‌కు ప్రమాదం

ఎవరూ గాయపడనట్టు వార్త

బొంబాయి, జనవరి 7:— అనాస్ స్టేషన్ సమీపాన గతరాత్రి సుమారు పదకొండు గంటలకు బొంబాయికివచ్చే ఫ్రాంటియర్‌మెయిల్ ఇంజన్, ఏడు పెట్టెలు పట్టాలు తప్పాయని, ఇక్కడ ఉన్న పశ్చిమ రైల్వే కేంద్ర కార్యాలయానికి సమాచారం అందింది.

ఎవరూ గాయపడలేదని తెలిసింది.

అనాస్‌నుంచి బొంబాయికి ఒక డూప్లికేట్ ఫ్రాంటియర్ మెయిల్‌ను నడుపుతున్నారు. ఈ రోజున ఇక్కడకు అర్రైలు దాదాపు పది గంటలు ఆలస్యంగా చేరుతుంది.

రైలుపెట్టెలను తిరిగి పట్టాలపైకి తెచ్చే కార్యక్రమం చురుకుగా జరుగుతున్నది. పశ్చిమ రైల్వే జనరల్ మేనేజర్, తదితర ఉద్యోగులు కలిసి ఈ సంఘటన జరిగిన స్థలానికి వెళ్లారు.

అదనపు భూమిశిస్తు సమస్య :

ప్రతిపక్షాల ప్రత్యక్ష చర్యలపట్ల ఔదాసీన్యం వహించేది లేదు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

హైదరాబాదు, జనవరి 7:—

అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా ప్రత్యక్షచర్యను ప్రారంభించడానికి యత్నిస్తున్న ప్రతిపక్షపార్టీలకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఒక హెచ్చరిక చేశారు. అట్టి చర్యలను ప్రభుత్వం హర్షించదన్నారు.

'ఆంధ్రప్రదేశ్' అధికార పత్రికలో ముఖ్యమంత్రి వ్రాసిన లేఖ పాఠం నేడిక్కడ విడుదల చేయబడింది. శ్రీ సంజీవరెడ్డి ఇలా వివరించారు: ''ఈ సందర్భంగా శాసనం చేయబోయేముందు, బిల్లు పరిశీలన సందర్భంగా, చట్టం ఆయిన తర్వాత ఈ ప్రతిపాదనలను సమర్థిస్తూ, సముచిత విమర్శలకు సమాధానమిస్తూ వచ్చేదే చెబుతూనే వస్తున్నాము. రాష్ట్రంలో సత్వర పురోభివృద్ధి సాధనకై జరుగుతున్న కృషికై, అదనపు భూమిశిస్తు విధించవలసివచ్చిందని నేను, ఇతర మంత్రులు పదేపదే వివరిస్తూనే ఉన్నాము. ప్రణాళికాకార్యక్రమాలను జయప్రదంగా కొనసాగిస్తూ వస్తున్నాము. రెండవ ప్రణాళిక కేటాయింపులను పూర్తిగా ఖర్చు చేశాము. తృతీయ ప్రణాళిక పథకాలను విజయవంతంగా అమలుపరుస్తున్నాము. నానుమూత్రపు కోత జరిగినా, వచ్చే ఏటికి మనం కోరిన కేటాయింపును అంతనూ ప్లానింగ్ కమిషన్ మంజూరుచేసింది. ఈ కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహించాలంటే, మన రాష్ట్రంలో అవసరమైన ఆర్థిక వనరులను మనం సమకూర్చుకోవలసిన కర్తవ్యం మనమీద ఉన్నది. అదనపుశిస్తును లెజిస్లేచర్ మంజూరు చేసింది. ప్రణాళిక కార్యక్రమాలు జయప్రదం కావడానికి రాష్ట్రంలోని శ్రేయోభిలాషులు అందరూ తోడ్పడాలి.

అదనపు భూమిశిస్తు చట్టానికి వ్యతిరేకంగా కొందరు సత్యాగ్రహం చేస్తామని, ప్రత్యక్ష చర్యకు దిగుతామని బెదరిస్తున్నందున నేను ఈవిధంగా వివరించవలసివస్తున్నది. అటువంటి చర్యలపట్ల ప్రభుత్వం ఉదాసీనైఖరిని వహించి ఉండజాలదు.''

పరిపాలనా వ్యవహారాలను మరింతగా మెరుగుపర్చడానికి, ప్రజలతో ఇతోధికంగా ప్రత్యక్ష సంబంధాన్ని నెలకొల్పుకోడానికి 'ప్రతిజిల్లాలో ఒక వారం' గడపదలచానని ముఖ్యమంత్రి తన నిర్ణయాన్ని పునరుద్ఘాటించారు.

ముఖ్యమంత్రిపదవిని చేపట్టినప్పుడు సమర్థవంతమైన, నిర్దుష్టమైన పరిపాలనను అమలులోకి తెస్తానని వాగ్దానంచేసిన సంగతి తెలిసిందేనని, తదనుగుణంగా చర్యలు తీసుకొంటున్న సంగతి విదితమేనని ఆయన పేర్కొన్నారు. సీనియర్, అనుభవజ్ఞులైన అధికారులను జిల్లాలకు పంపడం ఈ సందర్భంగా జరిగిన చర్యలలో ఒకటని, ఆ అధికారులు ఈ బదిలీల ప్రధానోద్దేశాన్ని సక్రమంగా ఆకళింపు చేసుకున్నారని చెప్పడానికి గర్విస్తున్నానని, తన కొత్త కార్యక్రమానికి కూడా వారు తగువిధంగా సహకరించగలరని విశ్వసిస్తున్నానని అన్నారు.

ఈదేశంలోని వివిధ పార్టీల ఆశయాలు, విధానాలు ఏమైనప్పటికీ, ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్యానికి విధేయులై ఉండాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఆసియాలో పెద్ద ప్రజాస్వామికదేశంగా మన దేశం పరిగణింపబడుతున్నదని, మన రాజ్యాంగ ఆదేశాలను, మన శాసనసభల అధికారాన్ని మనం గౌరవించితీరాలని అన్నారు. మన రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమికహక్కులకు అనుగుణంగా ఏ సమస్యపైనైనా ఎంతకాలమైనా మనం చర్చించవచ్చు, వాదించవచ్చునని, ప్రధాన సమస్యలపై శాసనసభలు నిర్ణయాలను చేసిన పిమ్మట, శాసనం ఆయిన తర్వాత అట్టి చట్టాన్ని అమలుపర్చకుండా ఆందోళన పద్ధతులద్వారా నిరోధించడానికి బెదిరించడం ప్రజాస్వామిక పద్ధతి కానేకాదని ముఖ్యమంత్రి స్పష్టీకరించారు. అయితే, అట్టి చట్టాలను మార్చడానికిగాని, కొత్తవాటిని చేయడానికిగాని పార్లమెంటరీ పద్ధతులలో సర్వయత్నాలు చేయవచ్చని, అలా జరిగేవరకూ వేచి ఉండాలిగాని ఈలోగా ఆ చట్టాన్ని అమలుజరపకుండా అవరోధించడం అనుచితమని, అట్టి చర్యలు ప్రజాస్వామ్యానికే ప్రమాదకరంగా రూపొందగలవని శ్రీ సంజీవరెడ్డి స్పష్టీకరించారు.

ప్రణాళికా పథకాలు యథాతథంగా కొనసాగించడానికే మనం కృషిచేయవలసి ఉన్నదన్నారు. ప్రజావసరాలకై మనం పది, పది హేనేళ్లలో సాధించవలసిన అభివృద్ధి అవసరమైన సాధన సంపత్తిని గురించి యోచించవలసి ఉన్నదని అన్నారు.

దాదాపు రు. 450 కోట్ల ఖర్చు కాగల గ్రామీణ విద్యుదీకరణ పథకాన్ని గురించి యోచిస్తున్నామని, దీనిద్వారా అయిదవ ప్రణాళికాంతానికి రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయ వీలవుతుందన్నారు. మన వ్యవసాయదారులు అనావృష్టి సమయంలో కూడా వారి ప్రధాన వృత్తులను కొనసాగించుకోడానికి విద్యుచ్ఛక్తి ఎంతగానో తోడ్పడగలదన్నారు.

''గ్రామాలకు సంబంధించినంతవరకు ప్రణాళిక, విద్యుచ్ఛక్తి ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తాయి. మరో నీటిఆధారంలేని వెనుకబడిన ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాము. రాష్ట్రంలో ప్రతి రైతుకు సాగుకు ఉపకరించే బావి ఉండాలి. దానికి అవసరమైన విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలి.

గ్రామీణ ప్రాంతాలలో అవసరాలకు హెచ్చు శ్రద్ధవహిస్తున్నందున పట్టణ ప్రాంతాలలో అవసరాలను నిర్లక్ష్యంచేస్తున్నామని భావించకూడదు. పట్టణప్రాంతాల సమస్యలను గురించి నేను, నాసహచరులు ఎల్లప్పుడూ యోచిస్తూనే ఉన్నాము. పట్టణాలు, నగరాలలో పరిస్థితి వేరు. పట్టణాలలో విద్యావంతులు, విజ్ఞానవంతులైన నాయకులు హెచ్చుమంది ఉంటారు. ఆయా వ్యవహారాలను వీరు చక్కబరచడానికి తగు చర్యలు తీసుకోగలరు'' అని వివరించారు.

భాషా లేక తదితర అల్పసంఖ్యాక సమస్యలు మనరాష్ట్రంలో లేవనే చెప్పవచ్చునని, మహిళా అభ్యర్థులు ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు ప్రయివేటుగా వెళ్లవచ్చునని ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వుకు అల్పసంఖ్యాక లేక అధిక సంఖ్యాకవర్గాలకు ఎట్టి సంబంధంలేదనిఅన్నారు.

మద్రాసు, జనవరి 7:—లక్కదీవి, మినికాయ్ అమినోదీవిలలో పర్యటనచేసివచ్చిన కేంద్రడిప్యూటీ మంత్రి శ్రీమతి మరగతం చంద్రశేఖర్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ దీవులన్నిటిని నాలుగవ ప్రణాళిక ఆఖరుకల్లా విద్యుదీకరణ చేయడం జరుగుతుందన్నారు.

కంబోడియాకు హెచ్చుగా ఫ్రెంచి సైనిక సహాయం

—ప్రిన్స్ సిహనౌక్ ప్రకటన

నాంపెన్, జనవరి 5:—

ఫ్రెంచిసామ్రాజ్యంలో ఒకనాడు అంతర్భాగంగాఉన్న కంబోడియాకు 18 విమానాలు, 100 సాయుధ కవచశకటాలతో సహా తగినంత సైనిక సహాయాన్ని అందజేయడానికి ఫ్రాన్స్ వాగ్దానంచేసినట్లు అధికారరీత్యా నిన్న ఇక్కడ ప్రకటించారు.

కంబోడియాలో పర్యటనార్థమై వచ్చిన ఫ్రెంచి సాయుధబలాల మంత్రి శ్రీ పియరీ మెస్‌మెర్‌తో సంభాషణల అనంతరం రాజప్రాసాదంనుంచి ప్రిన్స్ నరోడమ్ సిహనౌక్ రేడియోలో ఒక ప్రకటన చేస్తూ ఈ విషయం వెల్లడించారు.

కంబోడియాలో ఉన్నత విద్యా పాఠశాలలను, ఒక వ్యవసాయ పాఠశాల, సాంకేతిక శిక్షణ కళాశాలను నెలకొల్పడానికి కూడా ఫ్రాన్స్ వాగ్దానం చేసిందని ఆయన అన్నారు.

నాంపెన్‌నుంచి సిహనౌక్ విల్ (కాంపోంగ్ సామ్) రేవువరకు రైలుమార్గాన్ని నిర్మించే నిమిత్తం స్వల్పవడ్డీతో తగినంత ఋణ సహాయాన్ని అందజేసే విషయాన్ని కూడా పరిశీలించగలమని ఫ్రాన్స్ వాగ్దానం చేసిందని ఆయన పేర్కొన్నారు. గత శనివారం ఇక్కడికి వచ్చిన ఫ్రెంచి సాయుధ బలాల మంత్రి శ్రీ మెస్‌మెర్, ఆయన వెంట ఉన్న ప్రతినిధులు నిన్న సిహనౌక్‌విల్ రేవును దర్శించి వచ్చారు.

ప్రిన్స్ సిహనౌక్‌కు ఇటీవల అమెరికా అందజేస్తున్న సహాయాన్ని పూర్తిగా నిలిపివేసిన సంగతి పాఠకులకు విదితమే. కంబోడియా అనుసరిస్తున్న సమగ్ర తటస్థ విధానానికి ఇది విఘాతం కలిగించగలదని అనేక ప్రకటనల్లో ఆయన స్పష్టం చేశారుకూడా.

టాస్ ప్రకటన

మాస్కో, జనవరి 7:— కంబోడియాకు పెద్ద యెత్తున సైనిక, సాంకేతిక సహాయాన్ని అందజేయడానికి ఫ్రాన్స్ వాగ్దానం చేసినట్లు ప్రిన్స్‌సిహనౌక్ చేసిన ప్రకటనను సోవియెట్ వార్తాసంస్థ టాస్ నేడు ఉదహరించింది.

కంబోడియాకు ఆధునాతనమైన 100 సాయుధకవచ శకటాలను, 18 విమానాలను, అనేకటాంకులను అందజేయగలని ఫ్రాన్స్ వాగ్దానం చేసినట్లు కంబోడియా జాతీయ కాంగ్రెస్‌లో ప్రసంగిస్తూ ప్రిన్స్ సిహనౌక్ వెల్లడించారని టాస్ వివరించింది.

పంచాలమర్రి పంచాయతి

టెండరు నోటీసు

ఈ దిగువ కనుపరచిన పనులు చేయుటకు సీలువేయబడిన టెండర్లు పంచాలమర్రి పంచాయతీ ఆఫీసులో 15—1—64 తేదీ సా. 3 గంటలవరకు తీసికొనబడును.

పని వివరం		ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు	పని పూర్తిచేయవలసిన కాలము
పంచాలమర్రి పంచాయతి పిరియాలో పేకలవారిపల్లి వీధులకు బండలు పరచుట	వీధినం. 1	రు. 1,800/—	రు. 90/—	6 నెలలు
	వీధి నం. 2	రు. 1,000/—	రు. 50/—	6 నెలలు
	మొత్తం	రు. 2,800/—	రు. 140/—	

సదరు పనికి డిపాజిట్టు పైన కనినప్రకారం కట్టవలయును. సదరు డిపాజిట్టు పంచాలమర్రి పంచాయతీ నిధికి జమకట్టబడును.

పంచాలమర్రి పంచాయతి,
5—12—63.

(సం.) పి. మద్దిరెడ్డి,
ప్రెసిడెంటు.

టెండరు నోటీసు

ఏప్రిల్ 1964, 1 వ తేదీనుండి, మార్చి 1965, 31 వ తేదీవరకూ సరిగా 1 సం. కాలము ఈ దిగువ సుదహరింపబడిన సరకులు సరఫరా చేయుటకుగాను, డైరెక్టరు, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ హైదరాబాద్‌వారిచే జనవరి ఇరువది రెండవతేదీ మధ్యాహ్నము 3 గంటల లోగా సీలుచేయబడిన టెండరులు స్వీకరించబడును.

టెండరు సరకుల ధరల్ని సాధారణ విక్రయపు పన్నులతో కలసి మార్కెట్టు ధరలకు మించక సదరు కార్యాలయ ఆవరణలోనికి చేర్చునటుల యుండవలయును.

వివిధ వస్తువులు :—

'అ' ల్యాబరేటరీ జంతువులు :—	1. (ఆడ ఆవు మరియు బర్రె దూడలు). గొర్రెలు, గినీ పందులు, తెల్ల ఎలుకలు, పావురములు మొదలగునవి.
'ఆ' ఆహారపు సరుకులు :— (జంతువుల ఆహారము)	లూసరిన్ గడ్డి, ఎండుగడ్డి, పచ్చిగడ్డి, సెనగలు, ప్రత్తిగింజలు, చున్నీ, గోధుమ పిండి, పాలపొడి, వగైరా.
'ఇ' వంటచెరకు :—	కట్టెలు, కిరసనాయిలు, క్రరబొగ్గు.
'ఈ' ల్యాబరేటరీ సామగ్రి :—	(కోడిగ్రుడ్డులు. ఎముకలులేని మాంసము, ఎద్దు గుండె ఐస్ (బరఫ్) వగైరా.
'ఉ' ఇతర సామగ్రి :—	మేకులు, బకెట్లు, చీపుర్లు, కాళీ బూరుగు పెట్టెలు వగైరా.

టెండరుఫారములు మరియు ఇతర వివరములకు రు. 2— (రెండురూపాయలు) రుసుము స్టేటుబ్యాంకులో ''మేజరు హెడ్ XXIII మెడికల్ మిసిలేనియస్ (Major Head XXIII Medical Miscellaneous) క్రింద చెల్లించి దిగువకార్యాలయమునుండి పొందవచ్చును.

షరా:—(1) ప్రతి టెండరునకు 1963 అక్టోబరు ఒకటవ తారీఖునగాని, తరువాతగాని, తహశీల్దారుగారివద్దనుండి పొందినటువంటి ''సాల్‌వెన్సి'' సర్టిఫికేటు జత పరచవలయును.

లేక.

అట్టి సర్టిఫికేటు నకలును ఏ ఇతర గజెటెడు ఆఫీసరుచేతగాని సంతకము చేయించి జతపరచవచ్చును.

(2) రెండవ మరియు అయిదవ నంబరు గ్రూపులక్రింద వచ్చు వస్తువులకు అట్టి సాల్‌వెన్సీ సర్టిఫికేటు పదివేల రూపాయల రొక్కమునకు తక్కువకాకుండా యుండవలయును.

మరియు.

మిగిలిన ఏ ఒక్క గ్రూపుకైనా లేక ఒకటి, మూడు, మరియు నాల్గవ గ్రూపులకు అయిదువేలరూపాయలకు తక్కువ కాకుండా యుండవలయును. మరియు అన్ని గ్రూపులకు కలసి మొత్తము పదునైదువేల రూపాయలకు తక్కువ కాకుండా యుండవలయును.

(3) ప్రతి టెండరు, ఆదాయపు పన్ను మరియు విక్రయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికేట్లు, టెండరుదారులు చేసిన తదుపరి పదిహేనురోజులలోగా దాఖలు చేయవలెను.

నోటు:—(1) టెండరుఫారములు ఆఫీసు పనిదినములలో 10—1—64 నుండి 18—1—64 వరకు పొందవచ్చును.

(2) టెండరులు 23—1—1964 మధ్యాహ్నము 4 గంటలకు తెరువబడును. కావున టెండరులు దాఖలు చేసినవారు హాజరుకావలయును.

డాక్టర్ కె. వి. సుబ్బారావు, డైరెక్టరు,
ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్,
నారాయణగూడ, హైదరాబాద్.
Ad. 12/64-1.

ప్రకటన

జమ్మలమడుగు పంచాయతీవారి, క్రింద తెలిపిన పనులు చేయుటకు ఈ నెల 24—1—64 తేదీ ఉదయం 10 గంటలమంచి సాయంత్రం 4 గంటల వరకు సీల్డువేసిన టెండర్లు, కంట్రాక్టర్లవద్దనుంచి కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదే దినము సాయంత్రము 4—30 గంటలకు హాజరైన కంట్రాక్టర్ల సమక్షములో శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని తెరువబడును. నిర్ణయించిన డిపాజిట్టు కట్టక వచ్చు టెండర్లు, సకాలములో రాని టెండర్లు నిరాకరించబడును. టెండరు కండిషనులు వగైరాలు ఈ ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

వ. నం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తము	చెల్లించవలసిన డిపాజిట్టు పైకము	కాల పరిమితి
1.	గుబురు చెట్టువద్దనుంచి స్మశానము వరకు మెటలురోడ్డు వేయుట.	రు. 1800	రు. 90	31—3—64
2.	రెండవ వార్డు హనుమంతాచార్యుల వీధిలో బండలచప్పట వేయుట.	రు. 1500	రు. 75	ఓటో
3.	రెండవవార్డు హనుమంతాచార్యుల వీధిలో గేడీరాయి పరుపు వేయుట.	రు. 1900	రు. 95	ఓటో
4.	చిమ్మనివాండ్ల వీధిలో కాలువ త్రవ్వుట.	రు. 1050	రు. 50	ఓటో
5.	రెండవవార్డు దిడ్డివాండ్లసందులో బండలు చప్పట వేయుట.	రు. 1250	రు. 60	ఓటో
6.	శ్రీ నారాపురస్వామి దేవాలయమునకు పోవు రస్తా మెటలురోడ్డు వేయుట.	రు. 1900	రు. 95	ఓటో
7.	శ్రీ అరిగెల రంగప్ప ఇంటినుండి ఎలక్ట్రిక్ స్తంభము వరకు (బిల్లాల వీధిలో) చప్పట వేయుట.	రు. 1780	రు. 90	ఓటో
8.	శ్రీ అరిగెల రంగప్ప ఇంటినుండి గొల్ల సుబ్బన్న ఇంటివరకు ఎన్. సుబ్బన్న ఇంటి ద్వారా మెటలురోడ్డు వేయుట.	రు. 1800	రు. 90	ఓటో
9.	బిల్లాలవాండ్ల వీధిలో ఎలక్ట్రిక్ స్తంభమునుండి బలిమిడి రంగప్ప ఇంటివరకు బండల చప్పట వేయుట.	రు. 1230	రు. 60	ఓటో
10.	శ్రీ గొల్ల సంజన్న ఇంటినుండి ఆర్. డి.ఓ.ఆఫీసు వరకు గేడీరాయివేయుట.	రు. 760	రు. 40	ఓటో
11.	శ్రీ రామచార్యుల ఇంటినుండి శ్రీ కె. వెంకట సుబ్బయ్య ఇంటి వరకు బండల చప్పట పరుపు వేయుట.	రు. 2000	రు. 100	ఓటో
12.	నాలుగవవార్డు బైసానివాండ్ల వీధిలో బండల చప్పట పరుపు వేయుట.	రు. 1800	రు. 90	ఓటో
13.	ప్రొద్దటూరు రోడ్డు, కరుమూరు లక్ష్మమయ్య ఇంటివద్ద క్రొత్తగా బావి త్రవ్వించుట.	రు. 4700	రు. 235	ఓటో
14.	పంచాయతీవారి కంపోస్టు యార్డులో క్రొత్తగా బావి త్రవ్వుట.	రు. 4200	రు. 210	ఓటో

(సం.) వి. నరసింహయ్య, బి. ఎ.,
కార్యనిర్వహణాధికారి.

రేడియో

గురువారం-జనవరి 9
శక 1885 పుష్య 19

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ఈ మాసపుపాట, 7—30 భక్తిరసంగీతం: కె. సరళాదేవి, 7—40 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, మ:12—30 కార్మికుల కార్యక్రమము వినోదతరంగిణి, 1—30 లలిత సంగీతం: కె. సరళాదేవి, 1—50 తె.వా., 2—00 హైదరాబాద్ బి వలె. 2—20 హైదరాబాద్ బి వలె: సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—15 ప్రస్తుతాంశం 7—00 తె. వా. 7—30 హైదరాబాద్ బి వలె, 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే), 8—40 విరామ సంగీతం, 8—45 ఎల్. రామస్వామి ... నెల్. 10—00 హిందూస్తానీ ఆర్కెస్ట్రా సరస్వతీ రతే: ఖయాల్, సంతకుమార్: ...

హైదరాబాద్ - బి 89.42 మీ

మ:12—30 హైదరాబాద్ ఎ వలె 1—00 ఎ. వాణీకృష్ణ: వీణ, 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, ఎ. వాణీకృష్ణ: వీణ. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జరుగుతున్న సంఘటనల సమీక్ష గోరాశాస్త్రి, 7—40 విరామ సంగీతం, 7—45 హైదరాబాద్ ఎ వలె, 8—45 జక్కుని ఎరుకు, పదం, లలితసంగీతం, 9-25 విరామసంగీతం

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం 6—35 ప్రసార విశేషాలు 6—45 భక్తిరంజని: మైసూర్ వాసుదేవాచార్య కృతులు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా. 7—15 చతురంగం కదంబ కార్యక్రమము, 7—30 టి. ఆర్. సుబ్రహ్మణ్యం, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 సుందరపల్లి సూర్యనారాయణమూర్తి: క్లారినెట్, 1—00 సుందరపల్లి సూర్యనారాయణమూర్తి: క్లారినెట్, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—50 తె. వా., 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము శివాజీ బుర్రకథ, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—40 విరామ సంగీతం, 7—45, రాగం, తానం, పల్లవి, (మద్రాసునుండి రిలే,) 8—40 లలితసంగీతం 9—25 లలితసంగీతం, 10—00 సంగీతరూపకములనుండి పాటలు చెంబైఖాన్ 10—15 సరిదరచన—హరినాగభూషణం కృతులు.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—30 ఎ. గణేశన్: వయొలిన్, 8—30 మధురగీతం 12—30 మాతృమిక పాఠశాలలకు, 1—00 మహిళా మండలి స్త్రీల కార్యక్రమము, 1—30 గానమంజరి, 1—50 వాతావరణసూచన గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, 5—30 ఎస్. కె. స్వామినాధ పిళ్ళె నాదస్వరం, 8—15 గీతమంజరి, 8—40 వాద్య సంగీతం, 9—00 అలితాభాను, 9—30 సంగీతామృతం ఎస్. డి. రామనాథన్, 10—30 వాతావరణ సూచన,

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, 12—00 కార్మికుల కార్యక్రమము, 12—30 మద్రాస్ ఎ వలె, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె.వా., 2—00 మధుర గీతం, 2—10 మద్రాస్ ఎ వలె, సాయంత్రము: 6—35 ఎ. కె. గణేశన్: వయొలిన్, 7—00 తె. వా., 7—15 వేటువు: క్లారినెట్, 7—30 ఎమ్. ఎస్. పద్మ, 7—45 రాగం, తానం, పల్లవి:.

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, జనవరి 7:—

వెండి 1 కిలోగ్రాం	254—00
" విస్తర 10 గ్రాములు	3—55

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ కెర్నల్సు కోటిపాన్	72—00
... టర్ పీనట్సు	
... ఎక్స్ ... ఎక్స్‌పోర్ట్	
మద్రాసు గోడవును ఎక్స	174—00
తిరువత్తూరు ఆముదపు ...	
మద్రాసు గోడవున్	140—00
కొబ్బరినూనె (16.06 కె.జి.ఎస్)	50—00
రాజా ఆయిల్	49—00
వేరుశనగ కేక్	27—36

రాకపోకల సౌకర్యాలకు ప్రత్తిపాడు సమితి కృషి

రాజానగరం, జనవరి 4:— ప్రత్తిపాడు సంపాదుతీసమితికి వెంకటనగరం గ్రామస్థుడు శ్రీ ఆర్. వై. వెన్నయ్యచౌదరి సమితి అధ్యక్షుని సంఘ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

అనవంతు ప్రజాపరిపాలనతో గ్రాండ్ ట్రంక్ రోడ్డునుంచి పేరవరంవరకుగద్దు రోడ్డుకుమెటలు వేసేందుకు రు. 18,500 లు సమితి మంజూరు చేసింది.

ఒమ్మంగి—ఉత్తర కంచి రోడ్డును జిల్లాలో ముఖ్యమైన రోడ్డుగా గుర్తించి వెంటనే దానిని కంకర రోడ్డుగా ఏర్పాటు, సుమారు 16 గ్రామాల ప్రజల రాకపోకలకు అనుకూలం చేయవలసినదిగా తూర్పు గోదావరిజిల్లా పరిషత్తును కోరాలని కూడా సమితి తీర్మానించింది.

నకిలీ మందుల అమ్మకాన్ని నిరోధించాలి

— డ్రగ్గిస్టుల సభలో రాష్ట్ర డైరెక్టరు సలహా

(మా విలేఖరి) భీమవరం, జనవరి 5:—

బజారులకు విరివిగా సరఫరా అవుతూ అమ్ముడవుతున్న "నకిలీ" మందులను అరికట్టడం చాలా అవసరమని, మొన్న యిక్కడ జరిగిన పశ్చిమ గోదావరిజిల్లా 'కెమిస్టు - డ్రగిస్టు' సంఘం 12 వ వార్షికోత్సవ సభలో రాష్ట్ర మెడికల్ సర్వీసుల డైరెక్టరు డాక్టరు ఎ. టి. యం. అబ్దుల్ ఖాదిర్ ఉగ్గడించారు.

ఈ పని సాధించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పనిచేసే సంస్థ యేర్పడడం అవసరమని ఆయన వక్కాణించారు. అట్టి సంస్థ యేదయినా యేర్పడి కార్య కలాపాలను సక్రమంగా నిర్వహించి ప్రజాదరణను ప్రభుత్వ మన్ననను పొందగలిగితే, ఆ సంస్థకు తన కిప్పుడుంటున్న అధికారాలు బదిలీ చేయడానికి ఏమాత్రం వెనుకాడనని కూడా ఆయన పేర్కొన్నారు.

'కెమిస్టులు' 'డ్రగ్గిస్టులు' అంతా ఏక సంఘంగా ఏర్పడి తమ కోర్కెలను ప్రభుత్వానికి తెలియజేయడం అవసరమని ఆయన సూచించారు.

చట్టాలఉత్పత్తిని సంఘంపై ప్రయోగిస్తే కార్య కలాపాలు సక్రమంగా సాగకలవనే విశ్వాసం తనకులేదని, సంఘమే తన బాధ్యతలను గుర్తించి సక్రమ మార్గంలో, అభ్యుదయ పంథాలో, నీతి నియమాలతో, పురోగమింపగలిగిన నాడు చట్టాలకు, ధర్మ పన్నాలకు తావేలేదని ఆయన నొక్కివక్కాణించారు.

ఆదిలో శ్రీయుతులు యం. నాగేశ్వరరావు జి. బి. విఠల్ ఆయనకు, సభాగతులకు స్వాగతం చెప్పారు.

శ్రీ జి. జె. అగస్టయిన్‌కు సన్మానం

ఈవార్షికోత్సవసమయంలో సంఘ కార్యదర్శి శ్రీ జి. జె. అగస్టయిన్‌కు సన్మానం జరిగింది.

సంఘ కార్యదర్శిగా రెండుదశాబ్దాలు సంస్థకు ఆయన చేసిన అమూల్యసేవను డాక్టరు ఖాదర్ ప్రశంసించారు. రాష్ట్ర రాష్ట్రాంతరాలలోకూడా తన సంఘానికి శ్రీ అగస్టయిన్ సంపాదించిపెట్టిన కీర్తిని ఆయన విరివిగా ప్రశంసించారు.

సన్మానసంఘం తరఫున రు 3001—లనిధిని శ్రీ అగస్టయిన్‌కు శ్రీ ఖాదర్ అందించిబహూకరించారు.

శ్రీ అగస్టయిన్‌కు నూత్న వస్త్రాలను శ్రీ అచ్చయ్య సమర్పించారు.

శ్రీయుతులు రత్నాలగుప్త, డి. వి. కృష్ణమూర్తి, వి. మాధవరావు, కృష్ణమూర్తి, 'మందుల' పరిశ్రమకు శ్రీ అగస్టయిన్ చేసిన సేవా సౌభాగ్యాన్ని ఉగ్గడించి ప్రత్యేకంగా జిల్లాసంఘానికి ఆయన చేసిన సేవను అభినందించారు.

శ్రీ అగస్టయిన్ ఉచితరీతిని కృతజ్ఞత చెప్పారు.

తీర్మానాలు

సభలో యీ క్రింది తీర్మానాలు జరిగాయి.

అఖిలభారత కెమిస్టు, డ్రగ్గిస్టుల ఫెడరేషన్ (న్యూఢిల్లీ) కి తమసంఘాన్ని అనుబంధించేయాలి.

అవసరమైన మందులకు శీతల సౌకర్యాలు రవాణా సమయంలో రైల్వే అధికారులు కల్పించాలి.

మందులకు సంబంధించిన అన్ని చట్టాలను సమన్వయపరచి, రాష్ట్ర ప్రభుత్వం ఒకే చట్టంగా, రూపొందించాలి. మందులతయారీ, దిగుమతి, సరఫరా, అమ్మకం, రవాణా వగైరాలకు సంబంధించిన చట్టాలను, నిబంధనలను అమలుపరచే కార్యభారం ఆరోగ్యమంత్రి శాఖకు వశంచేయాలి.

చిల్లరగా అమ్మడానికి మందుల తయారీ కంపెనీలు, నిర్ణయించిన ధరలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాలి.

ఆస్పత్రి సందర్శన

స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని శ్రీ ఖాదర్ సందర్శించారు. డాక్టరు తిరుమలరావు డాక్టరు యం. ఎస్. శాస్త్రి ఆయనకు స్వాగతంచెప్పారు.

ఆస్పత్రిలో లేడీడాక్టరు నియమించాలని గురించి శ్రీ నాచు వెంకట్రామయ్య (ఎం. ఎల్. ఎ) డైరెక్టరును కోరారు.

ఈ విషయం తప్పక పరిశీలించ కలనని డైరెక్టరన్నారు.

విశాఖ మున్సిపల్ వైస్-ఛైర్మన్‌కు సన్మానం

విశాఖపట్నం, డిసెంబర్ 31:— విశాఖ గాంధీతత్త్వప్రచార కేంద్రంలో శ్రీ గాంధీ బాలానందసంఘ అధ్వర్యాన ఇటీవల విశాఖ పురపాలకసంఘానికి ఏకగ్రీవంగా ఉపాధ్యక్షులుగా ఎన్నుకొనబడిన శ్రీ బాబూలాల్ పురుఫ్ ఫరీద్ ఉల్ జమాకు ఘనసన్మానం జరిగింది.

ఆచార్య శ్రీ దిగుమర్తి రామస్వామి సభకు అధ్యక్షతవహించారు. కుమారి పి. భానుమతి, సి.వి. రాధారాణి సర్వోదయ ప్రార్థనచేశారు. శ్రీ కర్రి రామమూర్తి సదస్యులకు స్వాగతం చెప్పారు. అధ్యక్షులు శ్రీ బాబూలాల్ మూడు దశాబ్దాలుగా దేశానికి చేస్తున్నసేవను కొనియాడారు.

శ్రీ గాంధీ బాలానందసంఘం తరపున కుమారి అంతోని శోభారాణి, గాంధీ హిందీ విద్యామందిర్ తరపున, శ్రీ కె. వసంతసుబ్బారావు జాతీయసేవామండలి తరపున శ్రీ ఎంవి సాంబశివమూర్తి సన్మానపత్రాలు శ్రీ బాబూలాల్‌కు సమర్పించారు.

మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ జాషిసెట్టి యల్లాజీరావు, జిల్లాసర్వోదయప్రతినిధి శ్రీ హీరాలాల్ జైన్, శ్రీ పోకపుల్‌డడిచి శ్రీ బాబూలాల్ పూజ్యబాపూజీ సిద్ధాంతములను ఎట్లు ఆచరిస్తున్నదీ తెలియచేశారు.

శ్రీ గాంధీబాలానందసంఘ బాలబాలికలు "పిల్లల స్వరాజ్యం", "గాంధిభక్తి", "చైనా దురాక్రమణ"—మున్నగు నృత్యనాటికలు ప్రదర్శించారు.

శ్రీ బాబూలాల్ విశాఖపట్నంలో గాంధీ తత్వప్రచారకేంద్ర విస్తృత కార్యకలాపములకు స్థలము అవసరమని, అందుకుకృషిచేసి గాంధీ సిద్ధాంతములు ప్రచారముచేయగలనని చెప్పారు.

అధ్యక్షులు ప్రజాసేవాతత్పరుడు శ్రీ బాబూలాల్ మున్సిపల్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకొనబడుట హర్షింపతగినవిషయమని వక్కాణించారు.

విజయవాడ రోటరీక్లబ్ సమావేశం

శ్రీ సేన్‌గుప్త ప్రసంగం

విజయవాడ, జనవరి 6:— స్వామి వివేకానంద గొప్పమానవతావాది అని, దైవాంశసంభూతుడనీ ఆకాశవాణి విజయవాడ కేంద్రం డైరెక్టర్ శ్రీ సేన్‌గుప్త నేటి సాయంత్రం రోటరీ క్లబ్‌లో 'స్వామి వివేకానందబోధలు' అనేవిషయంమీద ప్రసంగిస్తూ అన్నారు.

క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వి. జి. కృష్ణారావు అధ్యక్షత వహించారు.

శ్రీ డి. ఎస్. దత్ ఉపన్యాసకుని పరిచయం చేశారు.

గన్నవరంలో ఫ్లయింగ్‌క్లబ్ ఏర్పాటుచేయాలనే ప్రతిపాదనను ప్రకటించారు.

డాక్టర్ చాగంటి సూర్యనారాయణ అభినందనలు తెలిపారు.

జలగండంనుంచి ముదుసలిని కాపాడిన విద్యార్థి

పామర్రు, జనవరి 4:— చిరంజీవి, కనగాల రత్నభాస్కరరావు అను యిక్కడి విద్యావనం విద్యార్థి (12) నిన్న ఉదయం నాదెళ్లరంగమ్మగారు అనునొక వృద్ధురాలు విద్యావనం సమీపాన ఉన్న పుల్లేటిలో స్నానంచేస్తూ కాలుజారి మునిగిపోయి ప్రవాహములో కొట్టుకొని పోతూవుండగా సాహసంతో ఈదుకొని వెళ్లి ఒడ్డునకు జేర్చి ఆమె ప్రాణాలు రక్షించాడు.

గుంటూరునుంచి పెదపరిమికి బస్సు సర్వీసు

తాడికొండ, జనవరి 3:— రోడ్డు ట్రాన్సుపోర్టు సంస్థ మొన్నటినుంచి ఒక బస్సును గుంటూరునుండి పెదపరిమికి తాడికొండమీదుగా నడుపుతున్నది. తాడికొండకు, ఎగువన నాలుగుమైళ్ల దూరంలో పెదపరిమి గలదు. ప్రస్తుతం రాత్రిపూట బస్సును తాడికొండలో ఉంచడానికి బదులు, పెదపరిమిలో ఉంచే ఏర్పాటు చేసినట్లు చెప్పబడుతున్నది.

ఏలూరు గృహనిర్మాణ సంఘ సంతాపం

ఏలూరు, జనవరి 3:— ఏలూరు సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. సీతారామయ్య మృతికి సంఘ సభ్యులు సంతాపం ప్రకటించే నిమిత్తం గత 27 వ తేదీని సమావేశమైనారు. సంతాప తీర్మానం చేసిన తరువాత విచారసూచకంగా మరునాడు సంఘ కార్యాలయం మూసివేశారు.

పెదపాలెంలో రైతుదినోత్సవం

తెనాలి, జనవరి 2:— పెదపాలెంలోని పసుపు పరిశోధనా కేంద్రంలో మొన్న ఆరవ రైతు దినోత్సవం జరుపబడింది. ఉదయం రైతుల వ్యవసాయ పరిశోధనా క్షేత్రం సందర్శించారు. తరువాత పెదపాలెంపంచాయతిబోర్డు అధ్యక్షుడు శ్రీ వాసిరెడ్డి శ్రీయుఃపతిరావు అధ్యక్షతన రైతుల సదస్సు జరిగింది.

చుట్టుపట్ల గ్రామాలనుంచి అనేకమంది రైతులు ఉత్సవంలోను, సదస్సులోను పాల్గొన్నారు.

పసుపు పరిశోధకుడు శ్రీ ఎస్. సంగమేశ్వర శర్మ రైతులకు కేంద్రంలోని కార్యకలాపాలను, పరిశోధనలను, ఫలితాలను, వివరించి, ఆ పరిశోధనా ఫలితాలను ఎక్కువ నాణ్యమైన పసుపును ఉత్పత్తి చేయుడానికి వినియోగించుకోవలసిందిగా సలహా యిచ్చారు.

శ్రీ శ్రీయుఃపతిరావుతమ అధ్యక్షోపన్యాసంలో పరిశోధనా కేంద్రాలలో రైతు దినోత్సవాల ఆవశ్యకతను, దానికి రైతులు విరివిగా హాజరు కావలసిన అవసరాన్ని తెలియజేశారు. పరిశోధనా కేంద్రం సలహాలతో అధికోత్పత్తి సాధించవలసిందిగా రైతులను కోరారు. (మ.వి.)

ఫుట్‌బాల్ శిక్షణశిబిరం

విశాఖపట్నం, జనవరి 4:— ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఫుట్‌బాల్ ఆటగాండ్రకు శిక్షణశిబిరం నిర్వహింప నున్నది. ఈ శిబిరం విశాఖపట్నంజిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ యాజమాన్యాన నడుపబడుతుంది.

శిబిరంలోచేరి శిక్షణపొందగోరేవారు జనవరి 10వ తేదీలోగా జిల్లా సంఘంకార్యదర్శి శ్రీ బోను సత్యనారాయణకు వ్రాయవచ్చునట.

సభలు-సమావేశాలు

భారత జాతీయ పంచదార అభివృద్ధి సభ సమావేశము యీ నెల 10 వ తేదీని యీతాలూకాకు చెందిన ఏటికొప్పాక సహకార పంచదార ఫ్యాక్టరీ ఆవరణలో జరుగుననియు, న్యూఢిల్లీ కేంద్రప్రభుత్వ ఆహార, వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ శంకర్ (ఐ. సి. ఎస్) సంయుక్త కార్యదర్శి శ్రీ రాజవాడి (ఐ. సి. ఎస్.) చెరకు కమిషనర్లు, ప్రముఖులు సభకు హాజరు కాగలరనియు రూఢిగా తెలియుచున్నది. సదరుకార్యదర్శులు ఇరువురును ఆంధ్రప్రదేశ్ సుగర్ కమిషనర్ల యలమంచిలిలో వున్న పంచదార పరిశోధనా, ప్రచార కేంద్రమును 9 వ తేదీని దర్శించుదురనియు తెలియుచున్నది.

వేటపాలెంసమితి భవనానికి ప్రారంభోత్సవం

మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డిచే

చీరాల, జనవరి 4:— వేటపాలెంలోని పంచాయతీ సమితి నూతన భవనానికి ప్రణాళికా శాఖామంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. పంచాయతీబోర్డు భవనానికి కూడా ఆయన శంకుస్థాపన చేశారు. సిబ్బంది వసతి గృహాలకు జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ కె. వెంగళరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

సాయంకాలం మంత్రికి చీరాల మునిసిపల్ కౌన్సిల్ పౌరసన్మానంచేసింది. మంత్రి సన్మానానికి సమాధానమిస్తూ ప్రణాళికల సాఫల్యం చాలావరకు ప్రజాసహకారంపై ఆధారపడివుంటుందని వక్కాణించారు. ప్రణాళికలకు కావలసిన ధనంకోసం అదనపు భూమిశిస్తులు విధించక తప్పదన్నారు. అదనపు పన్నుల విధింపును విమర్శించే వారి వైఖరిని మంత్రి ఖండించారు.

శ్రీ సి. హెచ్. రామారావు వందనసమర్పణం చేశారు.

వేటపాలెంలో శ్రీ ఆర్. నారపరెడ్డి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో వేటపాలెం సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. రామస్వామిరెడ్డి మంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి స్వాగతపత్రం సమర్పించారు. శాసనసభ్యుడు శ్రీ జె. ఖుబ్. యస్. చౌదరి మంత్రికి మెమొరాండం సమర్పించారు. గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి పంచాయతీరాజ్‌లో భాగంగా పరిగణించి, ప్రోత్సహించవలసిందిగా మెమొరాండంలో విజ్ఞప్తి చేయబడింది.

పంచాయతీగానే వుంచడానికి వాగ్దానం

వేటపాలెం పంచాయతీ సమర్పించిన స్వాగతపత్రానికి మంత్రి సమాధానం చెబుతూ వేటపాలెం పంచాయతీని మునిసిపాలిటీ కాకుండా పంచాయతీగానే వుంచడానికి శాయశక్తులా ప్రయత్నించ గలమన్నారు.

మంత్రి కొత్త పంచాయతీ బిల్లును గూర్చి ప్రసంగిస్తూ ప్రజలలో వికేంద్రీకరణ భావాన్ని ప్రోత్సహించడం బిల్లు ముఖ్యోద్దేశ మన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుతోనే నిర్మించ బడుతున్నందువ ఇతర అభివృద్ధి ప్రణాళికలకు ఆటంకం కలుగుతున్న దన్నారు. రాష్ట్రావసరాలకు కేంద్రం చేయగల సహాయం గూర్చి తెలుపవలసిందిగా ప్రధాని నెహ్రూ ముఖ్యమంత్రికి లేఖ వ్రాసిన విషయం మంత్రి తెలియజేశారు. సమితుల సిబ్బంది హెచ్చుగా వున్నదనీ, సిబ్బందిని తగ్గించే ఉద్దేశంకూడా ఆలోచనలో కలదని ఆయన అన్నారు.

ఉత్తమ పంచాయతీలకు మంత్రి బహుమతు లిచ్చారు. గుంటూరు జిల్లాలో ఉత్తమ పంచాయతీగా నిర్ణయించబడిన వేటపాలెం పంచాయతీకి అయిదువేల రూపాయలు, కారంచేడు పంచాయతీకి వెయ్యిరూపాయలు బహూకరించ బడినవి. వేటపాలెం సమితిలో కారంచేడు ఉత్తమ పంచాయతీగా నిర్ణయింపబడింది.

గంజాయి కేసులో ఖైదు, జుల్మానా శిక్షలు

ఒంగోలు, జనవరి 3:— శ్రీ పి. బుచ్చిరాజు (అడిషినల్ మునిసిఫ్ మేజిస్ట్రేటు) గంజాయి కేసులో తీర్పు చెప్పుతూ గంజాయి స్వాధీనమునందు వుంచుకొన్న నేరానికియన్. పెదనాగూరు, యు. రాఘవయ్య అనువారికి చెరి ఆరునెలలు కఠిన శిక్ష విధించారు. యు. వెంకట సుబ్బయ్యకు 200 లు జరిమానా విధించారు.

జనాబ్ మహమ్మద్ ఇబ్రహీం (ప్రొహిబిషన్ సబ్‌ఇన్స్పెక్టరు) ఛార్జిషీటు దాఖలు చేశారు. (మ. వి.)

గుడివాడలో శ్రీ రమణమహర్షి జయంతి

గుడివాడ, జనవరి 2:— శ్రీ రమణ మహర్షి 84—వ జయంతి వైభవంగా జరిగింది. శ్రీ రమణుల సర్వమత సమరసమునకు సూచనగా శ్రీ గఫూర్ షరీఫ్ సాహెబ్ ఖురాన్, శ్రీ యం. సింహాచలం బైబిల్, శ్రీ గుడిపాటి శర్మ వేదముపఠించారు. శ్రీ యలమంచలి, సత్యనారాయణస్వామి శ్రీ రమణ గీతములను పాడారు. శ్రీ కాళ్లకూరి సీతారామయ్య శ్రీరమణ మహర్షిని గురించి ప్రసంగించారు. శ్రీ గుడిపాటి శర్మ శ్రీ హంఫ్రీస్ రచించిన శ్రీ రమణ మహర్షి అనుగ్రంథాన్ని ఆవిష్కరించారు.

• • •

పాలకొల్లు, జనవరి 2:— శ్రీ రమణ మహర్షి జయంతి జిన్నూరు గ్రామంలో డాక్టర్ యర్రమిల్లి నరసింహారావు అధ్యక్షతను జరిగింది.

శ్రీయుతులు బి. వి. ఎల్. ఎన్. రాజు, పి. ఎస్. రాజు రమణ మహర్షి జీవిత విశేషాలను గూర్చి చెప్పారు.

బ్యాంకు డెవలెప్‌మెంటు ఆఫీసరు శ్రీ కె. రామభద్రిరాజు పిల్లలకుబహుమతులు పంచిపెట్టారు. అల్పాహారవిందు జరిగింది.

రావెల ఉత్తమ పంచాయతీగా నిర్ణయం

తాడికొండ సమితిలోని రావెల పంచాయతీని 1962—63 సంవత్సరానికి ఉత్తమ పంచాయతీగా నిర్ణయించారు.

ఈ సందర్భంలో సమితి అధ్యక్షుడు శ్రీ గోగినేని కనకయ్య రు. 1000ల చెక్కు సమితి సమావేశంలో రావెల పంచాయతీబోర్డు అధ్యక్షునికు యిచ్చారు.

గోకుల్ మాంటిసోరి మండపం

హైదరాబాద్, జనవరి 7:— ప్రతాపగిరి కాశీలో నిన్న ఇక్కడ గోకుల్ మాంటిసోరి బాలల మండపానికి విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్తా ప్రారంభోత్సవం జరిపారు. వివిధ మాంటిసోరి పాఠశాలలకు చెందిన ఉపకరణాలను ఈ మండపంలో ప్రదర్శించారు.

కుమారి కె. ఇ. తారాపోర్వాలా, కుమారి ఆలిస్ రాబర్ట్స్, శ్రీమతి విమల గోస్వామి, ప్రభృతులు వివిధ ఉపకరణాలను చక్కగా మండపంలో అమర్చారు.

ఎగుమతి బియ్యానికి గరిష్ఠధర

ప్రభుత్వం త్వరలో ప్రకటించగలదని మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి అభిభాషణ

నెల్లూరు, జనవరి 6:—ఇతరరాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి అనుమతింపబడిన నూటికి 60 వంతుల బియ్యానికి, ధాన్యానికి గరిష్ఠధర విధింపడానికి ప్రభుత్వం నిశ్చయించినదని, నాలుగయిదు రోజులలో ధర ప్రకటింపబడగలదని వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి మొన్న ఇక్కడ చెప్పారు.

గత అనుభవాన్ని పురస్కరించుకొని ఈ నిర్ణయం తీసుకోబడిందని, యిదివరకువలె ధరలు విపరీతంగా పెరిగిపోకుండావుండడంకోసం, గరిష్ఠ ధరకు మించినధర ఎవరూ అమ్మకుండా మితిమీరిన లాభాలుఎవ్వరూ తీసుకోకుండా ఈ చర్య తీసుకో బడుతున్నదని మంత్రి అన్నారు.

ఈ జిల్లామిల్లర్లు, బియ్యంటోకు వ్యాపారులు మంత్రి వద్దకు రాయబారం వెళ్లగావారితో ఆయన పైని పే ... విధంగా చెప్పారు.

ప్రభుత్వం నూటికి 40 వంతులు నిర్బంధంగా సేకరించడం తమకు మితిమీరిన భారమని, దానిని నూటికి 20 వంతులకు తగ్గించవలసినదని ప్రస్తుతం నూటికి పదివంతులే ప్రభుత్వానికి యిచ్చి మిగిలినది మద్రాసుకు ఎగుమతి చేయడానికి అనుమతించవలసిందని మిల్లర్లు, బియ్యం వ్యాపారస్థులు మంత్రికి విజ్ఞప్తిచేశారు.

లోగడఇచ్చిక సేకరణ విధానంవిషయంలో మిల్లర్లు, టోకు వ్యాపారులు వాటా దక్కించుకోలేక పోయినారని, గత సంవత్సరం 20 వేల టన్నుల బియ్యానికి మూడు వేల టన్నులు మాత్రమే యిచ్చారని, యిప్పటివిధానం వారు చేతులార కొనితెచ్చుకున్నదేనని, దీనినుంచితప్పించుకోడం పొసగదని మంత్రి చెప్పారు. లోగడ మాటనిలుపుకున్నవారి విషయంలో ఏమైనా మార్పు చేయవలెనేమో ఆలోచించగలనని ఆయన అన్నారు.

మంత్రి శ్రీ గురుమూర్తికి కమిషన్‌వర్తకుల సన్మానం

తెనాలి, జనవరి 6:— కార్మిక, రవాణా శాఖామాత్యులు శ్రీ బి.వి. గురుమూర్తి ఇటీవల తెనాలి వచ్చిన సందర్భంలో స్థానిక కమిషన్‌వర్తకుల పక్షాన ఆయనకు సన్మానం చేసింది. సభకు, గుంటూరు వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ రావుపూడి వెంకటసుబ్బారావు అధ్యక్షత వహించారు. సంఘకార్యదర్శి శ్రీ కొళ్ళపూడి జాలరావు శ్రీ గురుమూర్తికి సన్మానపత్రం సమర్పించారు. విజయవాడ వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ పర్చూరులును వెంకట సుబ్బారావు, తెనాలిమునిసిపల్ ఛైర్మన్ శ్రీ తప్పెట్ల శ్రీరాములు, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. లోకయ్య శాసనసభ్యులు శ్రీ నన్నపనేని వెంకట్రావు ప్రసంగించారు. వ్యాపారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గూర్చి వక్తలు తెలియజేశారు. మంత్రి ఉచితరీతిని సమాధానమిచ్చారు. అనంతరం విందు జరిగింది.

వెమ్మూరు, జనవరి 7:— స్కాలర్‌షిప్‌ల సొమ్మును తగ్గించినందుకు నిరసనసూచకంగా నిన్న హైస్కూలు విద్యార్థులు తరగతులకు హాజరు కాలేదు. ఊరేగింపు జరిపారు. వారికోరికలు ఈడేరేవరకు సమ్మెనుకొనసాగించడానికిసభలో విద్యార్థు లీర్మానించారు.

పాలయొక్క గుణములుగలిగినది...



క్యాడ్‌బరీస్ మిల్క్ చాక్‌లెట్
మిఠాయిని మించినది... ఆహారము!

బెంగాల్
కాలిఘాట్ పల్లుపొడి



దంతములను శుభ్రపరచి యిగుళ్లను బలపరచును.
యూనివర్సల్ కెమికల్ ఇండస్ట్రీస్, మదరాస్-7

భారత్ ఎలెక్ట్రానిక్స్ లిమిటెడ్

(ఒక భారత ప్రభుత్వ సంస్థ)

జలహల్లి పో. ఆ. బెంగుళూరు-13.

2—1—1964 తేదీ టెండరు నం. PUR-E/12473/A03

మొత్తం అంచనా ఖరీదు రు. 75,000 కు టేకు కొయ్య ఆఫీసు కుర్చీలు. మేజాలు 8 ఐటంలు సెప్లయి చేయుటకు సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

(రాయునుగుంటో పూర్తి స్పెసిఫికేషన్లు, సప్లయి షరతు నిబంధనలు వగైరా కలిగిన టెండరు ఫారములు కావలసినవారు భారత్ ఎలెక్ట్రానిక్స్ లిమిటెడ్ కు చెల్లించబడునట్లు క్రాస్ చేయబడిన పోస్టల్ ఆర్డర్ రూపేణా మాత్రమే రు. 10 (పదిరూపాయలు) చెల్లించి దిగువ సంతకముదారు ఆఫీసునుండి పొందవచ్చును.

టెండర్లు 4—2—1964 తేదీ మ. 2—00 గంటల వరకు తీసికొనబడి ఆ వెనువెంటనే హాజరైయుండగోరు టెండరర్ల సమక్షమున తెరువబడును.

2—1—1964 కె. సి. నంబియార్, సప్లయిల మానేజరు.

చౌకపారుకు లోభించితే-చాలా దుఃఖం నిక్కం!



'లంగర్ గుర్తు' ప్లైవుడ్ ఉపయోగించేవారికి ఈ వాక్యం అనువర్తించదు! ఇంత శ్రేష్ఠమైన ప్లైవుడ్ ఇంతకు ముందెప్పుడూ మనం చూచియుండలేదు. దీని దృఢత్వం, మన్నిక, అత్యంత సొగసు, పొగడ శక్యంకాదు. దీనితో ఏ సామానునైనా, అతి సులభంగాను, అనుకూలంగాను నిర్మించవచ్చు. ఎన్ని సంవత్సరాలు వాడుకలో నున్నప్పటికి, దాని సొగసు చెక్కు చెదరదు. అందుచేతనే మా ఖాతాదారులు సర్వదా సంపూర్ణ సంతుష్టిబొంది మా వనితనాన్ని వేనోళ్ళ పొగడుదురు.

'లంగర్ గుర్తు' ప్లైవుడ్ ప్రతి పలకయున్ను చదునుగాను, తిన్నగాను వుంటుంది — చక్కని ముగింపు గలిగిస్తుంది—పనిచేయుటకు సులభం — మేజాబల్లలు, కుర్చీలు, మంచములు, పార్టిషన్ హద్దులు, ప్యానెల్లింగ్, డ్రెస్సింగ్ బల్లలు, బీరువాలు, మొదలైనవి నిర్మించుటకు దివ్యమైనది. అత్యంత పొదుపును, అధిక లాభాలను గలిగిస్తుంది.

'లంగర్ గుర్తు' ప్లైవుడ్‌తో నిర్మించబడిన ప్రతి సామానూ. చాలా మంచిది, మన్నికైనది.

ది ఇండియన్ ప్లైవుడ్ మేన్యుఫేక్చరింగ్ కంపెనీ లిమిటెడ్, 8, వల్లాస్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి-1

బ్రాంచి ఆఫీసు: బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, కెంపెగౌడ రోడ్డు, బెంగుళూరు—9.

డిస్ట్రిబ్యూటర్లు: వెన్స్ అండ్ కం. ప్రైవేటు లిమిటెడ్, పోస్టు బాక్సు నం. 41, 183/184, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్—3, టెలిఫోన్: 7484 హార్బర్ ఎప్రోచ్ రోడ్డు, విశాఖపట్నం. టెలిఫోన్: 715. 15/5801, లింక్ వీధి, కాకినాడ, టెలిఫోన్: 39, 22/235, శివాలయం రోడ్డు, గవర్నరుపేట, బకింగ్‌హాంపేట పో. ఆ., విజయవాడ—2. టెలిఫోన్: 885.

తయారీ: మే అండ్ బేకర్ లిమిటెడ్ డిస్ట్రిబ్యూటర్లు: మే అండ్ బేకర్ (ఇండియా) ప్రైవేట్ లి బొంబాయి · కలకత్తా · గౌహతి · మద్రాస్ · న్యూఢిల్లీ



మీకు నమ్మకమైన నీలగిరితైలం కావాలంటే
కేమిల్ బ్రాండ్‌వాడండి
అది కల్తీలేనిది

సంక్రాంతి పండుగకు

మా చేనేత గుడ్డ, హైకో బట్టలకు

8-1-64 నుంచి 14-1-64 వరకు చిల్లర అమ్మకములమీద రూపాయకు 10 న.పై. ప్రత్యేక రిబేటు యివ్వబడును.

ఆంధ్ర ఏరియా, కటక్, హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలోని అన్ని సేల్సు ఎంపోరియలోను, హైదరాబాదు, 1964 అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో నం. 65, నుంచి 67 స్టాల్సులోను గుడ్డలు అమ్మబడును.

మా అభిమానులు ఈ అవకాశమును వినియోగించుకొనవలసినదిగా కోరబడుతున్నారు.

ప్రకటించినది:

హైదరాబాద్ హాండ్‌లూం వీవర్సు సెంట్రల్ కో-ఆపరేటివు అసోసియేషన్ లిమిటెడ్, హైదరాబాద్.

రైల్వే ఎక్విప్‌మెంట్ మొబైల్ షోరూమ్

దిగుమతి చేయబడిన లేక దేశంలో సప్లయి తక్కువగా ఉన్న రైల్వే యంత్ర సామగ్రియొక్క శాంపిళ్ళతో చక్రాలమీద అమర్చబడిన ఒక మూడు కోచీల మీటర్ గేజి మొబైల్ షోరూమ్ దక్షిణరైల్వేలో 1964 జనవరి 30 వ తేదీన గిండీనుంచి ప్రారంభించి, 1964, మే 12 వ తేదీన విజయవాడవద్ద ముగింపబడునట్లు దిగువ స్టేషన్లవద్ద ప్రదర్శింపబడును. ఈ స్టేషన్ల వద్ద ఈ షోరూమ్ ఆగు సరైన తేదీలు ముందు ముందు ప్రకటింపబడును.

గిండి, సెంటుతామస్, కుంభకోణం, తంజావూరు జంక్షన్, తిరుచ్చిరాపల్లి జంక్షన్, డిండిగల్, పాలఘాట్, మధురై, విరుధునగర్, తిరునల్వేలి, కోయిలన్, తిరువేంద్రం, చంగనూర్, కొట్టాయం, ఎర్నాకుళం, చిత్తూరు, తిరుపతి తూర్పు, అనంతపురం, బెంగుళూరుసిటీ, శ్రీరంగపట్నం, మైసూరు, హాసన్, కడూర్, షిమోగాటౌన్, హరిహర్, హుబ్లి, బెల్గాం, గుంటకల్లు, నంద్యాల, గుంటూరు, విజయవాడ.

జారీచేసినది, సెక్రెటరీ.

రీజనల్ రైల్వే ఎక్విప్‌మెంట్ అడ్వయిజరీ కమిటీ మద్రాసు అండ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు, దక్షిణ రైల్వే, మద్రాసు.

రాష్ట్ర శాసనసభలలో సదాచారాలు నెలకొల్పాలి

లోకసభ స్పీకరు సర్దార్ హుకుంసింగ్ విజ్ఞప్తి

పాట్నా, జనవరి 6:— సదాచారాలు, సత్సాంప్రదాయాలు తొలిదశలోనే నెలకొల్పడానికి రాష్ట్ర శాసనసభల స్పీకర్లు, శాసనమండలుల అధ్యక్షులు శ్రద్ధ వహించాలనీ, తద్వారా నిజమైన ప్రజాస్వామ్యం అలవడి, ప్రతినిధుల సంస్థలపట్ల ప్రజలకు గౌరవం కలుగుతుందని లోకసభ స్పీకరు సర్దార్ హుకుంసింగ్ నేడు విజ్ఞాపన చేశారు.

భారతదేశంలో శాసనసభల స్పీకర్ల, శాసనమండలుల అధ్యక్షుల వార్షిక సమావేశంలో సర్దార్ హుకుంసింగ్ ప్రసంగించారు. పార్లమెంటు గౌరవ ప్రతిష్ఠలు దేశంలో దినదినాభివృద్ధి చెందడం శుభసూచకమని ఆయన పేర్కొన్నారు.

"దేశంలో ఏ ప్రముఖ సంఘటన జరిగినా అది పార్లమెంటులో ప్రతిధ్వనిస్తుంది. అంటే పార్లమెంటులోను, రాష్ట్ర శాసనసభలలోను ప్రజలకు విశ్వాసం కలుగుతున్నది. తమ సాధక బాధకాలు ప్రకటించే చోట్లు ఇవేనని ప్రజలకు నమ్మకం కుదురుతున్నది.

ప్రజాస్వామ్య యంత్రాంగాన్ని సమర్థతతో నిర్వహించడం మనం నేర్చుకున్నాము. అయినప్పటికి ప్రజాస్వామ్య పద్ధతిలో మెలగడానికి ప్రజలు యింకా అలవాటు పడాలి. క్రమశిక్షణను అలవరుచుకోవాలి. నియమ నిబంధనలకు కట్టుపడాలి. ప్రజాక్షేమమే తన క్షేమంగా ప్రతి పౌరుడూ హృదయపూర్వకంగా విశ్వసించి తదనుగుణంగా వ్యవహరించాలి'' అని సర్దార్ హుకుంసింగ్ వివరించారు.

భారతదేశం చాలా పెద్దదేశమనీ, చాలా విభిన్న భావాలుండడం సహజమేననీ, అయితే ఇతరుల యోగక్షేమాలను లెక్కచేయక ఎవరికి వారు తమ క్షేమానికి పాటుపడడం తగదనీ, స్వార్థం దేశ భద్రతకు భంగకరమనీ లోకసభ స్పీకరు వివరించారు. స్వార్థప్రవర్తన ప్రజాస్వామ్య మనిపించుకోదని వక్కాణించారు.

మృగరాజుల మూకదాడి

జునాఘడ్, జనవరి 6:— గిర్ అడవులలో నేడు పదిహేడు సింహాలయూథం దున్నపోతుల గుంపుపై మూకఉమ్మడి అఘాయిత్యానికిపాల్పడి పదకొండు ఎనుబోతులను చంపివేశాయి. పదింటిని గాయపరచాయి. ఇక్కడకు 35 మైళ్లదూరంలో గల దివాలియేన్స్‌పెద్ద ఈ సంఘటన జరిగింది. అసహాయశూరత్వంతో మృగరాజులు ఎనుబోతులను అప్పుడప్పుడు ఎదుర్కొనడంకద్దు. కాని మూకఉమ్మడి దాడిజరుపడమంటూ వినడం ఇదేమొదలు.

యూనిట్ ట్రస్టు

వచ్చేనెలనుంచీ పని ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 6:— పరిశ్రమలలో లాభదాయకంగా పెట్టుబడి పెట్టడానికివీలుగా మధ్యరకం ప్రజలలో చిన్నమొత్తాల సేకరణకై ఏర్పాటు చేస్తున్న 'యూనిట్ ట్రస్టు' వచ్చేనెలనుంచి పని ప్రారంభిస్తుంది. ఈ ట్రస్టులో పెట్టుబడులు సంవత్సరానికి 7 నుంచి 9 శాతంవరకూ లాభాలురాగలవని భావించబడుతున్నది.

ఈ ట్రస్టును ఏర్పాటు చేయడం ఇండియాలో ఇదే మొదటిసారి. దీనిని ఏర్పాటు చేయడానికి అవసరమైన బిల్లును గత శీతాకాలపు సమావేశంలో పార్లమెంటు ఆమోదించింది.

ఈ ట్రస్టు ప్రధాన కార్యాలయం బొంబాయిలో వుంటుంది.

మాంగళూరు, జనవరి 7:— బెంగుళూరులో జనవరి నాలుగున జరిగిన పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపాలని సౌత్ కనరా ఆటోమొబైల్— ఇంజినీరింగ్ వర్కర్ల యూనియన్ కార్యదర్శి, మైసూర్ ప్రభుత్వాన్ని కోరారు.

పాకిస్తాన్‌తో నేపాల్ వాణిజ్యం

ఇండియా అవరోధంకలిగిస్తున్నదన్న ఆరోపణ ఖండన

ఖాట్మండూ, జనవరి 7:— పాకిస్తాన్‌తో వాణిజ్యాన్ని కొనసాగించుకోడానికి నేపాల్‌కు అన్ని సౌకర్యాలను కలుగజేయడానికి భారతీయ అధికారులు తమ సంసిద్ధతను తెలియపర్చారని, ఈ విషయంలో గందరగోళ పరిస్థితిని కల్పించడానికి ఎవరైనా యత్నించడం అనుచితం కాగలదని మొన్న ఇక్కడ నేపాల్ ప్రభుత్వ వాణిజ్య ప్రతినిధి తెలియజేశారు.

ఈ విషయంలో ఇండియా నిస్సహాయ వైఖరిని అనుసరిస్తున్నట్లు కొన్ని పత్రికలలో చేయబడిన ఆరోపణలకు ప్రతినిధి స్వస్తి చెప్పారు. పాకిస్తాన్‌నుంచి నేపాల్‌కు ఒక పార్సిల్ పంపడానికి భారతీయ అధికారులు అంగీకరించలేదన్న ఆరోపణ యదార్థంకాదని ఆయన స్పష్టీకరించారు.

గిడ్డంగీలు, ఇతరఏర్పాట్లు కొరత కారణంగా నేపాల్— పాకిస్తాన్ మధ్య సరుకులరవాణాకు విస్మైన ఇబ్బందులు ఉత్పన్నమయే పక్షంలో, భారతీయ అధికారులతో పరస్పర సంప్రదింపుల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకో గలమని ప్రతినిధిచెప్పారు.

ఇండియాలోని సదుపాయాలను వినియోగించుకుని పాకిస్తాన్‌తో సహా ఏదేశంతోనైనా స్వేచ్ఛగా నేపాల్ వాణిజ్యాన్ని చేసుకోవచ్చని శుక్రవారం నాడు భారతీయ దౌత్య కార్యాలయం స్పష్టీకరించింది. ఈ సందర్భంగా నేపాల్ ఎట్టి అనుమతిని పొందవలసిన పనిలేదని పేర్కొనబడింది.

అభివృద్ధి బ్యాంకు స్థాపన

పార్లమెంటు బడెట్ సమావేశంలో బిలును ప్రతిపాదించే సూచన

న్యూఢిల్లీ, జనవరి 6:— దేశంలోని పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడగల అభివృద్ధి బ్యాంకు ఏర్పాటుకు సంబంధించిన బిల్లు పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టగలదని తెలుస్తున్నది. పారిశ్రామిక ఆర్థిక సంస్థను అభివృద్ధి బ్యాంకుగా రూపొందించాలని మొదట అనుకున్న ప్రతిపాదన ఇప్పుడు విరమించబడింది.

పారిశ్రామిక ఆర్థికసంస్థ కూడా, అభివృద్ధి బ్యాంకుతోబాటు ఇప్పుడు పనిచేస్తుంది. తర్వాత పారిశ్రామిక ఆర్థికసంస్థ అభివృద్ధి బ్యాంకులో విలీనం అవుతుంది.

ప్లానింగ్ కమిషన్ సభ్యులశాఖల విభజన

అశోక్ మెహతాకు ప్రణాళికా సమన్వయశాఖ

న్యూఢిల్లీ, జనవరి 6:— ప్లానింగ్‌కమిషన్ సభ్యులమధ్య వివిధశాఖలను నేడు పునర్విభజించారు.

ప్లానింగ్‌కమిషన్ డిప్యూటీ ఛైర్మన్ శ్రీ అశోక్‌మెహతా ప్రణాళికా సమన్వయం, పరిపాలన, ఆర్థికవిధానం, సమాచార ప్రచారశాఖలు పరిశోధన కార్యక్రమాలు చూస్తారు.

శ్రీ శ్రీమన్నారాయణ్ వ్యవసాయశాఖసభ్యుడుగా వుంటారు. గ్రామీణ కార్యక్రమాలు, సమాజాభివృద్ధి, సహకారం, భూసంస్కరణలు, స్థానిక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

శ్రీ టి. ఎన్. సింగ్ గ్రామపరిశ్రమలు, లఘుపరిశ్రమలు, నూనెలు, ఖనిజాలు నిర్వహిస్తారు.

శ్రీ పి. సి. మహలానోబిస్ గణాంకవివరాలు, సర్వే, శాస్త్రీయపరిశోధనలు నిర్వహిస్తారు.

శ్రీ ఎం. ఎస్. థాకర్ సహజవనరులు, శాస్త్రీయవిజ్ఞానం, సాంకేతిక వ్యవహారాలు, విద్యుచ్ఛక్తి, సేద్యపునీరు వ్యవహారాలు చూస్తారు.

శ్రీ తార్‌లోక్‌సింగ్ రవాణా, కమ్యూనికేషన్లు, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మొదలైన విషయాలు చూస్తారు.

శ్రీ జి. ఎల్. నందా, ప్రజా సహకారం, ప్రణాళికా గోష్ఠులు, మద్యనిషేధం వ్యవహారాలు నిర్వహిస్తారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి ఆర్థికవనరులు, డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు మానవశక్తి వినియోగం, విద్య, ఆరోగ్యం, కార్మిక, సాంఘిక సంక్షేమం మొదలైన గ్రూపులు చూస్తారు. ప్రణాళికామంత్రి శ్రీ బి. ఆర్. భగత్ పార్లమెంటరీ వ్యవహారాలు చూస్తారు.

తిరువణ్ణామలై రంగనాథ దేవాలయంలో చోరీ

మద్రాసు, జనవరి 6:— తిరువణ్ణామలై వద్దగల ఒక కొండక్రిందవున్న రంగనాథ దేవాలయంలోని అమ్మవారిబంగారు గొలుసు, విగ్రహాన్ని ఎవరో నిన్న పట్టపగలు ఎత్తుకుపోయారు.

ఈ బంగారంగొలుసు రత్నాలు పొదిగినది. దీనివిలువ రు. 5,500 లు దాకా వుంటుందని అంచనా వేయబడింది.

మద్యనిషేధ విధానంలో మార్పుకు ఎట్టి అవకాశంలేదు

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ వివరణ

గోపబంధునగర్, జనవరి 6:— మద్యనిషేధం సమస్య విషయంలో తాము టేక్‌చంద్ సంఘ నివేదిక వచ్చేవరకు వేచిఉంటామని నిన్న ఇక్కడ గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా తెలియజేశారు.

మద్యనిషేధాన్ని సడలించే సందర్భంగా మహారాష్ట్రను గుజరాత్ అనుసరిస్తుందా అని ప్రశ్నించగా, శ్రీ మెహతా పైవిధంగా చెప్పారు.

మద్యనిషేధ పోలిక విధానానికి సంబంధించి నంతవరకూ మార్పుకు ఏవిధ అవకాశం లేదన్నారు. జాతిపిత మనకు ఆవిధానాన్ని అందించి పోయారని, రాజ్యాంగంలోని ఆదేశసూత్రాలలో అది ఒకటిగా రూపొందించబడిందని, ఎంతో కాలంగా కాంగ్రెసు ఆవిధానానికి కట్టుబడి కృషి చేస్తున్నదని శ్రీ మెహతా అన్నారు.

బెంగుళూరులో బస్సులు

బెంగుళూరు, జనవరి 7:— శనివారంసమ్మెను ప్రారంభించిన నగర రవాణాశాఖ సిబ్బందితిరిగి పనిలో చేరడంతో నిన్న పబ్లిక్ రవాణావ్యవస్థ యథాతథంగా కొనసాగుతున్నది. బస్సులు అన్నీ నడుస్తున్నాయి.

కాంగ్రెస్ మహాసభ ఆడంబరపు ఏర్పాట్లు

శ్రీ మహావీర్ త్యాగి నిరసన

గోపబంధునగర్, జనవరి 6:— కాంగ్రెస్ మహాసభలు భారీయెత్తున అపారమైన ఆడంబరాలతో జరుపడం, పెద్దపెట్టున ఖర్చులతో, ఏర్పాట్లు చేయడంపట్ల శ్రీ మహావీర్‌త్యాగి నేడు తన తీవ్రనిరసన తెలియజేశారు. విషయ నిర్ణయ సభలో మాట్లాడుతూ శ్రీ త్యాగి— ముఖ్యంగా ఆత్యయికపరిస్థితిలో ఇట్టి ఏర్పాట్లు చేయడం తగదన్నారు. నోట్లు యిచ్చేవారిని తప్ప వోట్లిచ్చే గ్రామీణులను కాంగ్రెస్ నాయకులు లక్ష్యంచేయడమేలేదని శ్రీ త్యాగి తమ విచారం ప్రకటించారు.

కీళ్ళ నొప్పిని సోగొట్టుకోండి ఇదుగో

అమృతాంజనము

క్షేమం కలిగించే 10 రకాల ఔషధాలు చేరి ఉండడంచేత అమృతాంజన్ అమోఘమైన శీఘ్ర నివారిణి. అతి నాజూకుగా ఉపయోగించుకోవచ్చు కాబట్టి ఒక సీసా నెలల తరబడి వస్తుంది. 70 ఏళ్ళు కీర్తిపొందిన నమ్మకమైన ఇంటిమందు. అమృతాంజన్ కండల నొప్పులకు, బెణుకు, తలనొప్పి, గుండె జలుబు ఇతర నొప్పులు జలుబులు బాధలకుకూడా అమోఘమైనది. సంసార తాపత్రయాలు వాతావరణపు మార్పులు నొప్పులు, జలుబులు ఇతర బాధలు, కలిగిస్తాయి. అవసరానికి అనువుగా ఒక అమృతాంజన్ సీసా ఉంచండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు

అమృతాంజన్ క్రొత్తగా అట్ట పెట్టెలో వస్తుంది. సీసా 'అలూ' క్యాపుతో సీలు చేసి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్

మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

JWT AM-2230



సులభ పద్ధతిని కొత్త

ఫార్గో

కొనండి



కొత్త ఫార్గో లారీ చాసీలను కొనేందుకు సుందరమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు రూ. 25,000/-లు వరకు ముదరానిచ్చి సహకరిస్తారు. ఆ సొమ్ము 30 మాసాలలో చెల్లించవచ్చు. మొదటి చెల్లుబడి ఇన్‌వాయిసింగ్ తేదీనుంచి 60 దినాల తరువాత ప్రారంభమౌతుంది. మిగతా సొమ్ము 28 మాసవారీ వాయిదాలుగా చెల్లించవచ్చు ఈ 60 దినాల గడువు ఒక అదనపు సౌకర్యము. ఇంతకుముందు ఇది 30 దినాలే ఉండేది.

ఇతర వివరాలకు వ్రాయండి:

TVS

టి. వి. సుందరమ్ అయ్యంగార్ [illegible] ప్రైవేట్ లిమిటెడ్

మధురై - తిరుచ్చి - తిరునల్వేలి - [illegible] - కోయంబత్తూరు - తిరువేంద్రమ్

సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్

మద్రాసు - బెంగుళూరు

JWT TVS F 2443

మీకు యిష్టమైన **సాఠె గ్లూకోజ్- లేక్టీన్** బిస్కట్లు ఆకర్షణీయమైన క్రొత్త ప్యాకింగ్‌లో లభిస్తున్నాయి!

SBC-207 TEL

సాఠె బిస్కట్ అండ్ చాకోలెట్ కంపెని లి., పూనా - 2

శీఘ్రంగాను! భద్రంగాను! పొదుపుగాను!

మీ సరుకులు రవాణా అయేందుకు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ వారి

రాత్రి పార్సెల్ సర్వీసులో మీ పార్సెళ్ళు బుక్ చేయండి.

ఈ రోజు బుక్ చేస్తే - మరునాడు ఉదయం బట్వాడా.

దిగువ చోట్ల బుకింగు, డెలివరీ: హైదరాబాద్, విజయవాడ, నిజామాబాద్, నరసాపూర్, తాడేపల్లిగూడెం, మచిలీపట్టణం

అన్ని రోజులలో ఉ॥ 9 గం॥ నుంచి రాత్రి 7 గం॥ వరకు

రేట్లు: కి. గ్రా. 0-08 న. పై; 80 నుంచి 100 కి. గ్రా. రు. 6-40 న. పై.

100 అంతకుపై కి. గ్రా. లకు బేసిక్ రేటుమీద 20% కన్సెషన్.



వెండితెర నవల వెల ఒక రూపాయి పోస్టేజీ 20 న. పై. మధు బుక్సు, విజయవాడ-2.

Printed and Published by S. V.SWAMY, B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at AndhraPrabha Press and Published atVijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

★ ★ Regd. No. A-4

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802627

సంపుటి : 29 సంచిక : 9 విజయవాడ 9-1-1964 గురువారం 6 పేజీలు: 8 న. పై.

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD.

ప్రకటన

కృష్ణాజిల్లా, పామర్రు గ్రామములోని శ్రీ కోటేశ్వర రైసుమిల్లు ది. 1—2—64 నుండి 31—11—65 వరకు లీజు హక్కు ది.24—1—64 సా. 2 గం.కు పై మిల్లు ఆవరణలో యీ దిగువ వారివలన బహిరంగముగా వేలము వేయబడును. పాట షరతులు ఏగ్రైరా యీ దిగువవారినుండి తెలుసుకొనవచ్చును.

మచిలీపట్టణము, 4—1—64. గుండా [illegible] నాయకులు, అడ్వకేట్ (లంక్ రిసీవరు బందరు సబ్‌కోర్టు పైలు O.S 6/60)

...యి వచ్చిన ప్రాణం

మాస్కో, జనవరి 8:— ...రల్స్‌లోని రెనెకి అనే చిన్న పట్టణంలో 35 ఏళ్ల ప్రాయంగల తాతి ...నా పొర్డెవా అనే స్త్రీ పదిరోజులపాటు జీవన్మరణాల మధ్య సతమతమై, 45 నిమిషాలపాటు ''మరణించి'' బ్రతికి బయటపడింది. డాక్టర్ మొరజోవ్ శస్త్రచికిత్సకు పెదవ ఆమెలో 45 నిమిషాలు చలనంలేదు. విద్యుచ్ఛక్తి ద్వారా గుండెకు ఒత్తిడి కలిగించినమీదట అవి తిరిగి కొట్టుకొనసాగాయి. పోయిన ప్రాణం తిరిగి రాగా ఇప్పుడామె 'నవజీవనం' ప్రారంభించింది.

తక్షణమే బ్యాంకులను, రైస్‌మిల్లులను జాతీయం చేయడం తగదు

పటిష్ఠమైన యంత్రాంగంలేనిదే జాతీయకరణకూడదని విషయనిర్ణయసభలో పాటిల్ హెచ్చరిక

—: x :—

బ్యాంకులను జాతీయం చెయ్యకపోతే ప్రజలే ఆ లక్ష్యసిద్ధికై ఇతర మార్గాలను అనుసరించగలరని ప్రతిపక్ష వాదం

గోపబంధునగర్, జనవరి 8:—

నిర్వహణకు తగిన సమరవంతమైన యంత్రాంగం లేనందున, బ్యాంకులను, రైస్‌మిలులను వెంటనే జాతీయం చేయడం తగదని నేడిక్కడ కేంద్ర ఆహార మాజీమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ 'ప్రజాస్వామ్యం-సోషలిజం' తీర్మానంపై ప్రసంగిస్తూ హెచ్చరించారు.

ఈ తీర్మానంపై నేడు జరిగిన రెండవనాటి చర్చలో బ్యాంకులను, చక్కెరపరిశ్రమలను జాతీయంచేసి తీరాలని శ్రీ కేదార్ పాండే, శ్రీ కమలాపతి పటేల్ సూచించారు. సోషలిస్టు లక్ష్యసాధనకు వీలుగా రాజ్యాంగంలోని 19. 31 సూత్రాలను సవరించాలని శ్రీ పటేల్ సూచించారు.

సోషలిస్టు కార్యక్రమాన్ని సక్రమంగా అమలు పర్చడం అవసరమని డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్, శ్రీమతి రేణుకారే ప్రభృతులు నొక్కి వక్కాణించారు.

పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్ఠం చేయాలని పెక్కుమంది సభ్యులు సూచించారు.

సోషలిస్టు సమాజ స్థాపనకు జరిగే కృషిని సమీక్షించడానికి ఒక సంఘాన్ని వేయాలని శ్రీమతి రేణుకారే సూచించారు.

అవసరమైతే ఈరాత్రి కూడా చర్చ కొనసాగగలదని ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రిక్ ప్రకటించారు.

ప్రజాస్వామ్యం — సోషలిజం తీర్మానంపై ఈరోజున ఇక్కడ విషయనిర్ణయ సభలో చర్చ తిరిగి ప్రారంభమైనాయి.

దేశం ప్రజాస్వామ్యం—సోషలిజంవైపు పురోగమించాలంటే, సంఘవ్యతిరేక శక్తులను అవసరమైతే కఠినతర శాసనాలద్వారానైనాసరే అణచివేయడం ముఖ్యమని శ్రీ ప్రఫుల్లగోస్వామి (అస్సామ్) అన్నారు. వరుసగా మూడు జనరల్ ఎన్నికలలో కాంగ్రెసును అధికారానికి ప్రజలు ఎన్నుకున్నారని, బ్లాక్‌మార్కెట్‌కు, అధికలాభార్జనకు, ఆహారకల్తీకి బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకోడానికి ఎందుకు బిడియపడాలని ప్రశ్నించారు. ఈరోజున కాంగ్రెసు గట్టిచర్యలు తీసుకోలేకపోయేపక్షంలో, సంఘవ్యతిరేకశక్తులు క్రమేపీ బలపడి, ప్రజాస్వామ్యానికి—సోషలిజానికి ప్రమాదకరంగా రూపొందగలవన్నారు.

గ్రామాలలోని ప్రజలు వారి దైనందిన అవసరాలను గురించే ఎక్కువ ఆలోచిస్తున్నారని, ఆ ప్రాంతాలవారి సమస్యలపట్ల కాంగ్రెసు నాయకులు ఎక్కువ శ్రద్ధ వహించాలని, వారికి తగువిద్య గరపనిచో ఇండియా సక్రమంగా పురోభివృద్ధి చెందజాలదని శ్రీ రామ్‌సహాయ్‌పాండే (మధ్యప్రదేశ్) చెప్పారు. రైతుల పిల్లలకు సాంకేతిక శిక్షణా సౌకర్యాలు కలుగజేయాలని వక్కాణించారు. పారిశ్రామిక సంస్థల యాజమాన్యంలో కార్మికులకు కూడా అవకాశం కలుగజేయాలని, అప్పుడే వారు మరింత శ్రద్ధగా, సమర్థవంతంగా పనిచేయుడానికి వీలుపడుతుందని అన్నారు.

సోషలిజం ప్రధానాశయమైన పంపిణీకి తీర్మానంలో తగుస్థానం ఇవ్వడం జరుగలేదని శ్రీ కేదార్ పాండే (బీహార్) అన్నారు. బ్యాంకులనూ, పరిశ్రమలను జాతీయం చేయాలని వాదించారు. ఈ ప్రధానమైన వాటిని వెంటనే జాతీయము చేయకపోతే, ప్రజలు మీకై వేచిఉండరని, వారి లక్ష్య సాధనకు మరొక మార్గాన్ని కనుగొనగలరని నాయకులకు ఆయన హెచ్చరించారు.

శ్రీ పాటిల్ ప్రసంగం

ఈ తీర్మానాన్ని సమర్థిస్తూ, ప్రయివేట్ బ్యాంకులను వెంటనే జాతీయం చేయాలన్న సూచనను, అన్ని రైస్‌మిల్లులను ప్రభుత్వం స్వాధీనపర్చుకోవాలన్న సూచనను శ్రీ ఎస్. కె. పాటిల్ వ్యతిరేకించారు.

దేశంలోని 43 వేలకు పైగా ఉన్న రైస్ మిల్లులను నడపడానికి సమర్థవంతమైన యంత్రాంగం లేకుండగా ఒక్కసారిగా వాటిని ప్రభుత్వం స్వాధీనపర్చుకో జాలదన్నారు.

ప్రయివేట్ బ్యాంకులలోని రు. 1300 కోట్ల డిపాజిట్ సొమ్మును వాటిని జాతీయం చేయుడంద్వారా రైతులకుపంచవచ్చని బ్యాంకులను జాతీయం చేయాలని వాదించేవారు తలపోస్తే, అట్టివారి ఆశలు అడియాసలు కాగలవన్నారు.

ఈ అంశాలనన్నిటినీ శ్రద్ధగా పర్కింగ్

(మిగతా 3 వ పేజీలో)

ఒరేయ్! రోడ్డుమీదికి పోవద్దని నీకు లక్షసార్లు చెప్పాను!'

'నువ్వు రోడ్డుమధ్యగా నుంచొని వచ్చే పోయే కార్లనీ, లారీలనీ, మనుషుల్నీ ఇంచక్కా చూస్తూ హాయిగా ఈలవేస్తూ ఆడుకుంటావు! నేనెక్కడ ఆడుకో...

సోమవారంనాడు 68 వ కాంగ్రెసు మహాసభ విషయనిర్ణయసభలో ప్రధాని నెహ్రూ

ప్రధాని నెహ్రూకు రక్తపుపోటు క్రమేపీ తగ్గుదల

వామపార్శ్వంలో బలహీనతకూడా తగ్గుతున్నట్లు వైద్యుల ప్రకటన

భువనేశ్వర్, జనవరి 8:—

ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకు రక్తపుపోటు తగ్గి, ఇప్పుడు 'తృప్తికరమైన స్థాయికి' దిగినటు నేటిరాత్రి 9-30 గంటలకు వైద్యనిపుణులు ఒక ప్రకటన చేశారు.

ఆయన మామూలుగా రాత్రిభోజనంకూడా చేశారని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ఎడమపార్శ్వమంతా కానవచ్చిన బలహీనత కూడా కొంచెంతగ్గి పరిస్థితి కొంతమెరుగయినదని వైద్యులు ప్రకటించారు.

నేటి రోజంతా శ్రీ నెహ్రూ పూర్తిగా విశ్రాంతి తీసుకున్నారని మామూలుగా భోజనం కూడా చేశారని వారువివరించారు.

ఈ ప్రకటనపై శ్రీ నెహ్రూను నిన్నటినుంచి రీక్షచేస్తున్న డాక్టర్ కె. యల్. విగ్, కల్నల్ ఎం. ఎస్. రావు, డాక్టర్ బలదేవ్‌సింగ్ డాక్టర్ ఎస్. బి. రాయ్ సంతకాలు చేశారు.

ఆయన మామూలుగా ఉల్లాసంగావేఉన్నారని కొంతసేపు చదువుతూ గడిపారని అన్నంతినాలనే ఇచ్ఛనుకూడా ప్రకటించారని వారా ప్రకటనలో వెల్లడించారు.

వైద్యనిపుణుల రాక

భువనేశ్వర్, జనవరి 8:— ప్రధాని నెహ్రూ అస్వస్థతనుంచి క్రమంగా కోలుకొంటున్నారని, ఉల్లాసంగావే ఉన్నారని నేటిరాత్రి 8—30 కు ఇక్కడ రాజభవన్‌వర్గాలు ప్రకటించాయి.

ఢిల్లీనుంచి కార్డియాలజిస్టు డాక్టర్ రాయ్ న్యూరాలజిస్టు డాక్టర్ బలదేవ్‌సింగ్ నేడు శ్రీ నెహ్రూను పరిశీలించేనిమిత్తం రావింపబడ్డారు.

శ్రీ నెహ్రూ ఆరోగ్యపరిస్థితిలో 'చెప్పుకో

(మిగతా 3 వ పేజీలో)

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యత్వాలకు నామినేషన్లు

ముగ్గురు ఉపసంహరించుకున్నట్లు రిటర్నింగ్‌ఆఫీసర్ ప్రకటన

గోపబంధునగర్, జనవరి 8:— కాంగ్రెసు వర్కింగ్‌కమిటీకి ఎన్నుకోవలసిన ఏడు సభ్యత్వ స్థానాలకు దాఖలైన పదిహేను నామినేషన్ పత్రాలు సరిగానే ఉన్నవని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ కె. కె. షా ప్రకటించారు.

పోటీ ఉండే పక్షంలో పోలింగ్ గురువారం నాడు జరుగుతుంది.

నామినేషనులను దాఖలు చేసిన పదిహేడు మందిలో క్రిందపేర్కొన్న ముగ్గురు వారి అభ్యర్థిత్వాలనుఉపసంహరించుకొన్నారు. శ్రీ దర్బారాసింగ్ శ్రీ గియానీ గురుముక్‌సింగ్ ముసఫిర్, శ్రీ స్టీఫెన్.

ఢిల్లీ, జనవరి 8:— జనవరి 10 నుండి 21 వరకు జరిగే ఎన్నికలలో నాగరాష్ట్రంలోని 120000 మంది నాగజాతీయులు పాల్గొంటారు. శాసనసభలోని 40 స్థానాలలోను ఇప్పటికి 13 స్థానాలకు పోటీలేకుండా అభ్యర్థులు ఎన్నికయ్యారు.

మిగిలిన 27 స్థానాలకు 93 మందిఅభ్యర్థులు పోటీచేస్తున్నారు.

అంతర్జాతీయ వాణిజ్య శాఖలో మార్పులు

శ్రీ కనుంగోకు టెక్స్‌టైల్ విభాగం అప్పగిస్తూ ప్రెసిడెంట్ ఉత్తరువు

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఢిల్లీ, జనవరి 8:— శ్రీ నిత్యానందకనుంగో నిర్వహిస్తున్న పరిశ్రమలశాఖకు అంతర్జాతీయ వాణిజ్యశాఖ, ఉక్కు గనుల, భారీఇంజనీరింగ్ శాఖలకు చెందిన మరికొన్ని విభాగాలను చేర్చడానికి అనుమతిస్తూ ప్రెసిడెంట్ కార్యాలయంనుండి నేడు ఉత్తరువు వెలువడింది.

అంతర్జాతీయ వాణిజ్యశాఖ క్రిందగల టెక్స్‌టైల్స్, చేనేతపరిశ్రమ, జనపనార పరిశ్రమ విభాగాలను ఉక్కుగనులశాఖనుండి సిమెంటు పరిశ్రమను పరిశ్రమలశాఖకు అప్పగించడం జరిగింది.

తానునిర్వహిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య శాఖనుండి మరికొన్ని విభాగాలను ఇతరులకు అప్పగించడంపట్ల వ్యతిరేకిస్తూ ప్రధానికి శ్రీ మనూభాయ్‌షా ఇటీవల లేఖ వ్రాసిన విషయం తెలిసినదే. తన శాఖబాధ్యతలను తగ్గించడానికంటె వేరొకశాఖను నిర్వహించడానికి తాను సిద్ధంగా వున్నట్లు ప్రధానికి శ్రీ మనూభాయ్‌షా తెలియజేశారు.

తన బాధ్యతలను తగ్గించినప్పుడు రాజీనామా చేయగలనని శ్రీ మనూభాయ్‌షా ప్రధానికి తెలియజేయలేదు. ప్రెసిడెంట్ ఉత్తరువువుప్పుడు శ్రీ మనూభాయ్‌షా అంతర్జాతీయ వాణిజ్యశాఖను యికముందు నిర్వహించగలరో లేదో తెలియడం లేదు.

కేంద్ర మంత్రివర్గ కార్యదర్శి శ్రీ యస్. యన్. ఖేరా సిఫార్సుల మేరకు ప్రభుత్వ శాఖలలో ఈ మార్పులను ప్రవేశపెట్టారు. ప్రధాని నెహ్రూ స్వయంగా శ్రీ ఖేరాను ప్రభుత్వ శాఖలలో మార్పులు గురించి సూచనలు యివ్వాలని కోరినట్లు తెలుస్తున్నది.

టెక్స్‌టైల్స్ విభాగాన్ని తరలించడం వల్ల తన శాఖను సమర్థవంతంగా నిర్వహించడం కష్టంకాగలదని ప్రధానికి కొద్దిరోజుల క్రిందట శ్రీ మనూభాయ్ షా సూచించారట. నేడు జరిగిన మార్పుల దృష్ట్యా శ్రీ మనూభాయ్ షా రాజీనామా యివ్వనున్నారో లేదో తెలియడంలేదు. ఆయనకు మరొకశాఖను యిచ్చే విషయం కూడా తెలియదు.

భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభకు బయలుదేరే ముందు శ్రీ మనూభాయ్‌షా ప్రధానిని కలుసుకొన్నారు.

మద్రాసు, జనవరి 8:— ప్రధాని నెహ్రూ అస్వస్థతకారణంగా 18, 19, 20 తేదీలలో మద్రాసు పర్యటన కార్యక్రమం రద్దయినదని రాష్ట్రప్రభుత్వం అధికారరీత్యా నేడుప్రకటించింది.

తుంబానుండి మరొక రాకెట్ ప్రయోగం

త్రివేండ్రమ్, జనవరి 8:— వాతావరణం పై పొరలను పరిశోధించే నిమిత్తం తుంబా కేంద్రంనుండి రెండవసారి రాకెట్‌ను నేటి సాయంత్రం ప్రయోగించారు.

సాయంత్రం 6—40 గంటలకు సరిగా తుంబాకేంద్రంనుండి రెండుఅంచెలనైక్ అపచె రాకెట్ ఆకసంలోకి దూసుకొని పోయింది. అమెరికా రోదసీయాన సంస్థవారు ఈ రాకెట్‌ను సరఫరా చేశారు.

సమితి రోదసీ వ్యవహారాల సంఘానికి చెందిన ఆరుగురు విదేశ శాస్త్రజ్ఞులు రాకెట్ ప్రయోగాన్ని తిలకించారు. వాతావరణ పరిశోధనలో సహకరించగలమని ఇండియా చేసిన ప్రతిపాదన ఫలితంగా ఈ శాస్త్రజ్ఞులు ఇక్కడికి వచ్చారు.

15 మైళ్ల దూరంలోవున్న త్రివేండ్రంలో ప్రజలకు ఎంపితిలో పయనిస్తున్న రాకెట్ కనిపించింది. త్రివేండ్రమ్ ప్రజలు గుంపులు గుంపులుగా గుమిగూడి రాకెట్ పయనించిన మార్గంలో ఆరెంజిరంగుతో కూడిన సోడియమ్ వాయువును చూడగలిగారు.

తుంబా సమీపంలో 34 మైళ్లమీద సముద్ర ప్రాంతంలో నౌకలు, పడవలు, విమానాలు లేకుండా జాగ్రత్త తీసికొన్నారు.

రేపు మరొక రాకెట్‌ను ప్రయోగిస్తారు. గత నవంబరులో తుంబానుండి మొదటిరాకెట్‌ను ప్రయోగించారు.

సమితి రోదసీ వ్యవహారాల సంఘానికి చెందిన విదేశ శాస్త్రజ్ఞులు, భారతీయ శాస్త్రజ్ఞులు రాకెట్ ప్రయోగం ''జయప్రదంగా'' జరిగిందని ప్రకటించారు. మూడవ రాకెట్‌ను రేపు ప్రయోగించ మన్నామని భారతీయ రోదసీ పరిశోధనల సంఘం అధ్యక్షుడు డాక్టర్ విక్రమ్ శరాభాయ్ విలేఖరులతో మాట్లాడుతూ ప్రకటించారు.

తుంబా కేంద్రం వద్ద, కన్యాకుమారి, కొట్టాయం, కొడైకనాల్ కేంద్రాలలో వాతావరణం నేడు చాల బాగున్నది. వెనుకటికంటె ఈసారిజరిగిన రాకెట్ ప్రయోగం ముఖ్యమైనది. వాతావరణం పైభాగంలో ఉష్ణోగ్రతను కొలవడానికి కన్యాకుమారివద్ద కొన్ని పరికరాలను ప్రెంచి శాస్త్రజ్ఞులు ఏర్పాటు చేశారు.

రాష్ట్రంలో బియ్యం సేకరణధరలహెచ్చింపు

—కేంద్రప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, జనవరి 8:—

ఆంధ్రప్రదేశ్‌లో అన్నిరకాల బియ్యం సేకరణ ధరలను కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

మార్కెట్‌ధర యిప్పటికే ఎక్కువగా వున్నందున బియ్యం సేకరణ ధరను మరికొంత పెంచాలన్న రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించింది.

ఆంధ్రప్రదేశ్ బియ్యం ధరల కంట్రోలు వుత్తరువు వెంటనే కృష్ణా, గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, నిజామాబాదు, వరంగల్, నెల్లూరు, మెదక్, కరీమ్‌నగర్, మహబూబ్‌నగర్ జిల్లాలలో అమలులోకి రాగలదు. 1963 లో నిర్ణయించిన బియ్యంసేకరణ కంటె ప్రతి క్వింటాల్‌కు అదనంగా 2—68

మిగతా 3 వ పేజీలో

జ్యోతి

అత్యుత్తమ మైనది...

జ్యోతి యూనిబిల్ట్ పంపు! ఏవిధంగానైనా పరిశోధించి చూడండి నిర్మాణ నైపుణ్యంలో శ్రేష్ఠం-కార్యాచరణలో విశిష్టం మరియు విద్యుచ్ఛక్తి బిల్లులో అమిత ఆదాయం!

సైజు: 1" x 1" నుండి 6" x 6" వరకు

కార్యాచరణ శక్తి: గంటకు 58,000 గ్యాలన్‌ల వరకు

210 అడుగుల ఎత్తువరకూ తోడగలవు.

Quality is our Creed • Manufactured according to ISS

జ్యోతి లిమిటెడ్ బరోడా-3

JY-885-TL EVEREST

బ్రాంచి: 69 పి. రాష్ట్రపతి రోడ్డు, కింగ్స్‌వే, సికింద్రాబాద్, ఫోన్: 74605.

మధ్య, ఉత్తర, ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్. ఇండియన్ కమర్షియల్‌కంపెనీ (ప్రైవేట్) లిమిటెడ్, జిన్‌వాలాబిల్డింగు, మహాత్మాగాంధీరోడ్డు, సికింద్రాబాద్, ఫోన్: 73774.



కాంగ్రెస్ సభలో కామరాజ్, సంజీవరెడ్డి

తంతి: "నూర్జహాన్" రిజిష్టరు నెం. 160691

మా ఖాతాదారులకు, అభిమానులకు మా సంక్రాంతి శుభాకాంక్షలు!

-: నూర్జహాన్ పరిమళ ద్రవ్యములు :-

నేడే కొని వాడండి

ప్రతీ షాపులోను దొరకును

పరిమళ పరిపూర్ణతకు పూర్తి హామీ!

★ నూర్జహాన్ సెంట్సు ★ నూర్జహాన్ హెయిరాయిల్సు ★ నూర్జహాన్ టాల్కం పౌడరు ★ నూర్జహాన్ బ్రిలియన్‌టయిన్ ★ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్ ★ ఆమ్లా ఆయిల్ ★ పెర్‌ఫ్యూమ్డ్ కోకోనట్ ఆయిల్.

తయారీదార్లు, ప్రొప్రయిటర్లు: దేవరపల్లి సత్యనారాయణరావు అండ్ సన్సు

నూర్జహాన్ సెంట్సు కంపెనీ, పిఠాపురం, ఆంధ్ర.

NARAYANA
GOOD SCREWS N GOOD SCREWS
మద్రాసు, మైసూరు, ఆంధ్ర స్టేట్లకు
సోల్ సెల్లింగ్ ఏజంట్లు:
మెస్సర్స్. ది బాంబే కంపెనీ
(ప్రైవేట్) లిమిటెడ్,
పోస్టుబాక్సు నం 109. : మద్రాసు-1.
—Chari

మెడికల్ రిజిస్ట్రేషన్
కొద్ది సమయం మాత్రమే గలదు.
GOVT. OF WEST BENGAL మెడికల్ ఏక్రిడిటేషన్, మా ద్వారా సులభంగా పొందు ర్యాట్లు గలవు. వివరములకు రు. 2/- పంపండి. డా. డి. హనుమంతరావు, ఆర్. ఎం. పి. 1767, మహంకాళి స్ట్రీటు, సికింద్రాబాద్.


బ్రాస్ రాడ్స్
సులభముగా కోయుటకు మర వేయుటకు ప్రసిద్ధిచెందినవి.
అన్ని రూపములలోను లభించును.
తయారు చేసినవారు:
ఆక్మీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్, షెడ్ B-4, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, మద్రాసు-32.

విద్యాబోధకుల రిక్రూట్ మెంటు

భారత వైమానిక దళంలో విద్య బోధకుల (Education Instructors) రిక్రూట్ మెంటు 1964, జనవరి 13 ఉ. 8—00 గంటలకు ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు, నం. 1, ట్రాన్స్‌పోర్ట్ ట్రెయినింగ్ వింగ్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్, బేగంపేట, హైదరాబాద్—19 వద్ద జరుపబడును.

విద్యార్హతలు: ఒక పరిగణింపబడిన విద్యా సంస్థలో కనీస కాలము 9 నెలల బోధనానుభవం కలిగినట్టి గ్రాడ్యుయేట్లు.

వయసు: 21 నుండి 25 సంవత్సరములు. బి. టి. లో. గ్రాడ్యుయేట్లయినవారికి, అనర్సు లేక మాస్టర్సు డిగ్రీ కలిగినవారికి 28 సంవత్సరముల వరకు సడలింపబడవచ్చును. 1964, మార్చి 19 నాటికి వయసు మీరు అభ్యర్థులు టెస్టుకు హాజరగుటకు అర్హులౌతారు.

అభ్యర్థులు పైన తెలిపిన తేదీన, చోట ఉ. 8—00 గంటలకు జనరల్ నాలెడ్జి లోను, మాథమాటిక్స్ లోను లిఖిత టెస్టులకు కూర్చొనవలసి యుండురు. అభ్యర్థులు తమ విద్యార్హతలు, బోధనానుభవము, వయసుల రుజువుగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకు రావలెను. వారు ఫౌంటెన్ పెన్ వంటి తమ స్వంత వ్రాత పరికరములను, మాథమాటిక్స్ టెస్టుకు ఇన్స్ట్రుమెంట్ బాక్సును కూడా తెచ్చుకొనవలెను. కడపటి సెలెక్టు కాబడిన అభ్యర్థులు 2 వ తరగతి ఎయిర్ క్రాఫ్ట్ మన్‌గ 2 గ్రూపులో ఎన్‌రోల్ చేయబడెదరు. ట్రెయినింగు విజయవంతముగ పూర్తి చేసిన పిమ్మట పరుసొర్జంటురాంకుకు ప్రమోట్ చెయ్యబడెదరు.


ఆల్కా
బ్లేక్ టూత్ పౌడర్
— ఒక ఆయుర్వేద ఉత్పత్తి —
క్లను గట్టిపరచును మరియు ఎదిగే పిల్లలకు మంచిది.
అఫాలి ఫార్మసుటికల్స్ లిమిటెడ్ స్టేషన్ రోడ్, అహమద్‌నగర్
1964-APL-3442 A TEL

శ్రీ శోభకృత్‌నామసంవత్సర
మార్గశిర-పుష్య బహుళ దశమి
1964 జనవరి 9, గురువారం
ఒహాళ దంపు: సా. 4—12 వరకు
స్వాతి ఉ. 6—50 వరకు
వర్జ్యం ప. 1—1 ము. 2—47 వరకు.

దేవుడు, దయ్యం

దేవుడికి దయ్యానికీ భేదం ఎక్కడ వున్నది? స్వార్థరాహిత్యం, స్వార్థపరత్వం—ఈ రెండింటి లోనే ఉన్నది, ఇంకెక్కడనూ లేదు.
—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1964 జనవరి 9, గురువారం

ఖుల్నా దురంతాలు

పాకిస్తాన్‌లో హిందూ మైనారిటీ వర్గాలకు ఈనాటికీ రక్షణలేదు; రక్షణ ఇవ్వాలనే సత్సంకల్పం పాకిస్తాన్ ప్రభుత్వాధికారులలో కనిపించదు తలచుకొన్నకొద్దీ ఇది మనస్సుకు మిక్కిలి ఆందోళన కలిగించే విషయం.

పశ్చిమపాకిస్తాన్‌లో హిందూ మైనారిటీవర్గ మనేది దాదాపు అంతరించనే అంతరించింది. తూర్పు పాకిస్తాన్‌లో ఇంకా కొంత ఉన్నది గాని, ఎడనెడ దానికి వాటిల్లుతూన్న విపత్తు లిన్నన్ని కావు. గత వారం ఖుల్నాలో ప్రారంభమైన దారుణ హింసాకాండ ఇందుకు సరిక్రొత్త నిదర్శనం.

ఈ ఘోర సంఘటనలు మొదలైన తీరు చాలవిపరీతంగా ఉన్నది. కాశ్మీరులో హజరత్‌బాల్ మసీదులోని మహమ్మదు ప్రవక్త పవిత్రకేశం అవహృతం కావడాన్ని పురస్కరించుకొని ముసిములు కొందరు ఒక పెద్ద ఊరేగింపు బయలు దేరదీశారు వీరు తూర్పు పాకిస్తాన్ నివాసులు కారనేది ఇచట ముఖ్యంగా గమనించవలసివుంది. హఠాత్తుగా వీరు చెలరేగి హిందువుల ఇండ్లకు, అంగళ్లకు నిప్పంటించి దోచుకొనడం మొదలు పెట్టారు. కొంత ప్రాణనష్టం కూడా కలిగింది.

ఇది ఇంతటితో సమసిపోలేదు. చుటువట్ల ప్రాంతాలకు కూడా ఈ దౌర్జన్యకాండ విస్తరించింది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి అధికారులు చేసిన ప్రయత్నాలు అంతంత మాత్రంగానే ఉండడం విషాదకరం ఇప్పటికీ అచటి స్థితిగతులు చాల భయంకరంగానే ఉన్నాయంటే, హిందువుల రక్షణ విషయమై ప్రభుత్వాధికారుల శ్రద్ధ ఎటిదో ఊహించుకోవచ్చు.

హిందువులు దారుణహింసల పాలవుతున్న సందర్భంలో తోటి బెంగాలీ ముస్లిములు కొందరు సానుభూతితో వారికి రక్షణ ఇవ్వడానికి ప్రయత్నించికూడా తుదకు ఏమీ చెయ్యలేక ఊరకున్నారట. కాశ్మీరులో జరిగిన ఒక దుస్సంఘటనను అవకాశంగా తీసుకొని, కేవలం రాజకీయప్రయోజనాలు సాధించుకోడానికి కొందరు దుష్టులీరీతిగా చెలరేగినారనేది సుస్పష్టం.

కాశ్మీరులో మహమ్మదు ప్రవక్త పవిత్రకేశాపహరణం కూడా ఇట్టి క్షుద్రబుద్ధితో జరిగినదే. దీనివలన కాశ్మీరంతా కల్లోలితమై హిందూముస్లిం సంఘర్షణ తీవ్రస్థాయినందుకోగలదని ఆ దుర్మార్గుల ఆశయం. కాని, కాశ్మీరు హిందూ ముసిములు ఐకమత్యంతో ఈ విపత్తు నెదుర్కొని వారికి తీరని ఆశాభంగం కల్పించారు కాశ్మీరు పాకిస్తాన్ వంటిదికాదు. కాశ్మీరీ ముస్లిములు పాకిస్తానీ ముస్లిముల వంటివారుకాదు. హిందూముస్లిం సమైక్యభావం కాశ్మీరులో చక్కగా ప్రదర్శించబడిరది. ఇది భారతదేశానికి ఎంతైనా గర్వకారణం.

ప్రవక్త పవిత్రకేశం తిరిగి దొరికినందువల్ల కాశ్మీరులో పరిస్థితులు కుదుటబడ్డాయి. కాని, ఆ దొంగిలించినవారెవ్వరో, ఎటువంటి కుట్ర దీనివెనుక దాగివున్నదో, ఇంకా బయటపడవలసివున్నది. పాకిస్తాన్ ప్రేరణ చే, పాకిస్తానీ ఏజెంట్లే ఈ కుటిలనాటకమంతా ఆడారనేది వివిధ సందర్భాలను బట్టి శదమౌతూనేవున్నది.

ప్రవక్త కేశాపహరణం కారణంగా హిందువులపై కాశ్మీరులో జరగవలసిన హింసాకాండ తూర్పుపాకిస్తాన్‌లో జరగడం మరీ విడూరం. భారతదేశంపై ద్వేషంకొద్దీ కల్లోలాలు కల్పించడమే పనిగా పెట్టుకొని పాకిస్తాన్ కూర్చున్నంతకాలం యిటువంటి వైపరీత్యాలు తప్పవు. కాని, ఈ కిష్ట పరిస్థితులలో ఘోర యాతనల పాలౌతున్నది పాకిస్తాన్‌లోని హిందూ మైనారిటీ వర్గం.

ఈ దురంతాలు ఇలా యథేచ్ఛగా కొనసాగి పోవలసినదేనా? పాకిస్తానీ హిందూ మైనారిటీల రక్షణకు ఉపాయం ఏమీ లేదా? ప్రభుత్వ స్థాయిలోనే దీని విషయమై ఏదో గటి చర్య తీసుకోవలసిన అవసరం ఉన్నది భారత ప్రభుత్వం తన బాధ్యతను గుర్తించి తగు విధానం అనుసరించగలదనే ఆశిస్తున్నాము.

విశాఖపట్టణంలో జింక్ ఫ్యాక్టరీ

—కేంద్ర ప్రభుత్వం నెలకొల్పే సూచన

హైదరాబాదు, జనవరి 8:—

ముడి ఖనిజాన్ని కరిగించి 600 టన్నుల జింక్ తయారుచేసే కర్మాగారాన్ని కేంద్ర ఆధ్వర్యంలో విశాఖపట్టణంలో నెలకొల్ప దానికి కేంద్రప్రభుత్వం యోచిస్తున్నది.

విశాఖపట్నంలో ఈ కర్మాగారాన్ని నెలకొల్పేందుకుగల అవకాశాలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులను కొందరిని నియమించినదని నేడు ఆంధ్రప్రభ విలేఖరితో ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. ఆ ఉద్యోగులు రాష్ట్ర పరిశ్రమలశాఖ ఉద్యోగులతో చర్చలు జరిపారు. రేపు వారు విశాఖపట్నానికి బయలుదేరనున్నారు.

ఈ కర్మాగారానికి కావలసివచ్చే స్థలం, జలం, విద్యుచ్ఛక్తి మొదలగు వాటిని రాష్ట్రప్రభుత్వం సమకూరుస్తుందని ఆ ప్రతినిధి వివరించారు.

మద్యనిషేధం సమస్య

వర్కింగ్ కమిటీ నిర్ణయానికి బద్ధులమై ఉండగలమని శ్రీ నిజలింగప్ప ప్రకటన

గోపబంధునగర్, జనవరి 7:— మద్యనిషేధం విషయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఎటువంటి నిర్ణయం చేసినా మైసూరు ప్రభుత్వం దానికి కట్టుబడి ఉండగలదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నిన్న ఇక్కడ పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ అన్నారు.

"టేక్‌చంద్ కమిటీ నివేదికకోసం మేము ఎదురుచూస్తున్నాము" అని అన్నారు ఆయన.

టేక్‌చంద్‌కమిటీ నివేదిక అందినతర్వాత వర్కింగ్‌కమిటీ ఈ సమస్యపై చర్చజరుపుతుంది.

కాంగ్రెస్ సార్వత్రికసభ సమావేశంలో సోమవారంనాడు మద్యనిషేధ సమస్యపై జరిగిన చర్చలను గురించి వ్యాఖ్యానించడానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నిరాకరించారు.

తమ రాష్ట్రంలో మార్పులేవైనా అవసరం ఉంటే టేక్‌చంద్‌కమిటీ నివేదిక అందినతర్వాతనే వాటిని తలపెడతామని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా అన్నారు.

మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు సమస్య

నెహ్రూ సమక్షంలో ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులచర్చలు

గోపబంధునగర్, జనవరి 8:— మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు నిన్న ప్రధాని నెహ్రూసమక్షంలో ఉభయ రాష్ట్రాలకు సంబంధించిన సరిహద్దు సమస్యను గురించి చర్చలు జరిపారు. కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ నందా కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

భువనేశ్వర్‌లోని రాజభవన్‌లో దాదాపు ఒక గంటసేపు ఈ చర్చలు జరిగాయి.

ఈ సమస్యపై తిరిగి చర్చలు జరపడానికి తేదీ నిర్ణయించలేదు.

పసిఫిక్‌లో ఫ్రాన్స్ అణ్వస్త్ర పరీక్షలు

సిడ్నీ, జనవరి 8:— ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రభుత్వాలు అభ్యంతరం తెలిపినప్పటికీ పసిఫిక్‌లో అణ్వస్త్ర పాటవ పరీక్షలను అనుకున్న ప్రకారం కొనసాగించడానికే ఫ్రాన్స్ నిర్ణయించుకొన్నదని ఫ్రెంచి రక్షణశాఖ మంత్రి శ్రీ పియరీ మెస్‌మర్ నేడు ఇక్కడ అన్నారు.

సైప్రస్ విభజననే టర్కీ—సైప్రియట్లు కోరేపక్షంలో...

తాను లండన్ సమావేశంనుంచి వెళ్లిపోగలనని మకారియోస్ ప్రకటన

నికోసియా, జనవరి 8:— సైప్రస్‌ను విభజించాలని లండన్ సమావేశంలో టర్కిష్ సైప్రియట్లు కోరేపక్షంలో తాను ఆ సమావేశంనుంచి వెళ్లిపోగలనని సైప్రస్ ప్రెసిడెంట్ ఆర్చిబిషపు మకారియోస్ నిన్న ప్రకటించారు.

విభజన పరిష్కారమార్గం కాబోదనేసంగతి యావత్ప్రపంచానికి తెలుసునని ఆయన అన్నారు.

"సైప్రస్ ప్రజాస్వామిక రాజ్యాంగంగల స్వతంత్రదేశం. అక్కడ మైనారిటీల హక్కులు గుర్తించబడ్డాయి" అని శ్రీ మకారియోస్ అన్నారు.

వచ్చే సోమవారం ప్రారంభంకాగల వనుకొంటున్న ఈ చర్చలు విఫలమైతే తాను మిత్రరాజ్య సమితికి ఫిర్యాదు చేస్తానని ప్రెసిడెంట్ మకారియోస్ అన్నారు.

ప్రజాస్వామికమార్గాలద్వారా సవరించబడే వరకు ప్రస్తుత రాజ్యాంగం అమలులో వుండగలదని ఆయన అన్నారు.

టర్కిష్ సైప్రియట్లు తాను రాజ్యాంగాన్ని మార్చదలచుకొన్నానని నిందిస్తూ, టర్కీ నవో యానికి విజ్ఞాపన చేశారని కూడా శ్రీ మకారియోస్ పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నారు.

రష్యాకు అదనపు గోధుమలు

అమెరికానుంచి

వాషింగ్టన్, జనవరి 8:— సోవియట్ యూనియన్‌కు అదనంగా 40 మిలియన్ల డాలర్ల విలువమేరకు, బల్గేరియాకు 9 మిలియన్ల డాలర్ల విలువ మేరకు గోధుమలు ఎగుమతి చేయడానికి అమెరికా వాణిజ్య శాఖ నిన్న లైసెన్సులు జారీచేసింది.

రైలుపెట్టెలో ప్రేలుడు ప్రమాదం

న్యూఢిల్లీ, జనవరి 8:— డెహ్రాడూన్ రైల్వే స్టేషన్‌వద్ద నిన్నటిదినం ప్రేలుడు వస్తువులతో నింపబడిన ఒక రైలుపెట్టె ప్రేలిపోయి ఇద్దరు పోర్టర్లు చనిపోయారు. ఈ ప్రమాదానికి దారితీసిన కారణాలను దర్యాప్తుచేయుటకుగాను రైల్వే శాఖ ఉపమంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్, రైల్వే బోర్డు సభ్యుడు శ్రీ కృపాల్‌సింగ్ నేటి ఉదయం డెహ్రాడూన్ కి వెళ్లారు.

కాంగోలో సమితి సైన్యం

5,471 మందికి తగ్గింపు

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, జనవరి 8:— కాంగోలోని మిత్రరాజ్యసమితి సైనికుల సంఖ్య 5,471 కి తగ్గించబడినట్లు నేడు యిక్కడ ప్రకటించబడింది.

క్రిందటివారంలో 400 మంది భారతీయులు పాకిస్తానీ సైనికులు స్వదేశానికి పంపివేయబడ్డారు.

జూన్‌మాసాంతంవరకు 5350 మంది సైనికులను కాంగో ప్రభుత్వం అభ్యర్థనపై అట్టేపెట్టడానికి సమితి అంగీకరించింది.

మాస్కోకు కృశ్చేవ్ తిరిగిరాక

మాస్కో, జనవరి 8:— పోలెండ్‌లో శ్రీ వ్లాడిస్లావ్ గోముల్కాతోను, తదితర పోలిష్ కమ్యూనిస్టు నాయకులతోను రహస్య సంభాషణలు పూర్తిచేసుకొని ప్రధాని కృశ్చేవ్ నిన్నరాత్రి ఇక్కడికి తిరిగి వచ్చినట్లు టాస్ వెల్లడించింది.

హైదరాబాద్, జనవరి 8 :— ఆరోగ్య, వైద్యశాఖల విలీనీకరణ వాదాన్ని త్రోసిపుచ్చాలని నిన్న తాండూర్ ఆరోగ్య, వైద్య, టి. బి. క్లినిక్ సిబ్బంది, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని కోరారు. తాండూర్ ఐ. ఎస్. టి. యు. సి. శాఖకు శ్రీ బి. గోపాల్ చైర్మన్‌గా, శ్రీ మహమ్మద్ ఖాజా ఉపాధ్యక్షుడుగా, శ్రీ ఎస్. ఎమ్. హస్సన్ కార్యదర్శిగా ఎన్నికైనారు.

(7 వ కాలం తరువాయి)

నెమ్మదిగా తన నిరసన సూచించారేతప్పస్పష్టంగా నిరసించలేదు.

అమెరికానుంచి తనకు ఆర్థిక సహాయం అందగలదనే ఇండోనేసియా ఇప్పటికీ ఆశిస్తున్నది. ఇక సైనిక సహాయానికి ఇండోనేసియా రష్యాపై ఆశలు పెట్టుకొన్నది. సోవియట్ రష్యా, ఇండోనేసియాకు ఎక్కువ ఆయుధాలు సప్లయ్‌చేయడానికై ఇండోనేసియా విదేశాంగమంత్రి కొత్తగా ఒక ఒప్పందం చేసుకొన్నారు. ఈ ఒడంబడిక ప్రకారం, ఇండోనేసియా సైనిక ఉద్యోగులు మరికొంతమందికి రష్యా శిక్షణ ఇస్తుంది. బాంబర్లు, ఆధునిక ఆయుధాలు కొన్ని నౌకలు, జలాంతర్గాములు సప్లయ్‌చేస్తుంది. వీటికి బదులుగా రబ్బరు కుస్సాగు ముడివస్తువులను ఇండోనేసియా రష్యాకు చెల్లిస్తుంది.

అయూబ్ ఖాన్‌కు తూర్పుపాకిస్తాన్ నాయకుని హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 8:— తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌లకు రాష్ట్రీయ స్వయంపరిపాలనాధికారాన్ని దత్తంచేయాలన్న తన కోరికను అంగీకరించకపోయినట్లయితే దేశవ్యాప్తంగా పెద్ద ఉద్యమాన్ని ప్రారంభించగలనని తూర్పుపాకిస్తాన్ నాయకుడు శ్రీ మౌలానా భాషానీ పాక్ ప్రభుత్వానికి నిన్న హెచ్చరికచేశారు.

స్వయంపరిపాలనాధికారాలకై తూర్పుపాకిస్తాన్ సాగిస్తున్న ఉద్యమం ఇటీవల ఉధృతరూపం ధరించింది. ఈ నినాదాన్ని సమర్థిస్తూ అవామీ లీగ్ అనుచరులు, విద్యార్థుల నాయకత్వంక్రింద కొద్దిరోజులుగా పెద్దయెత్తున ప్రదర్శనలు జరుగుతున్నాయి.

శ్రీ భాషానీ నిన్న ఢాకాలోని ఉరుదూ పత్రిక 'జంగ్' విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రాష్ట్రీయ దురహంకారం అనే విషానికి స్వయంపరిపాలన ఒక్కటే సరియైన విరుగుడు అని అన్నారు.

గత మూడేళ్లుగా జైళ్లలోఉన్న రాజకీయ ఖైదీలందర్నీ విడుదల చేయాలనికూడా ఆయన అన్నారు.

విదేశ వ్యవహారాలలో పాకిస్తాన్ తటస్థవిధానాన్ని అనుసరించాలని శ్రీ భాషానీ ఇటీవల ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు సమర్పించిన మెమొరాండమ్‌లో సూచించారు.

భూదానంగా కేశవపురం సమర్పణ

హైదరాబాద్, జనవరి 8:— అనంతపురం జిల్లా కేశవపురం గ్రామంలో ముప్పది తొమ్మిది కుటుంబాలు తమ గ్రామాన్ని భూదానోద్యమానికి పరాతంగా సమర్పించాయని రాష్ట్ర సర్వోదయ మండల్ కార్యదర్శి శ్రీ సి. వి. చారి నేడు తెలియజేశారు. ఈ గ్రామం ప్రభాకర్‌జీ జన్మస్థలం. ప్రభాకర్‌జీ గాంధీజీ సహచరుడు, సర్వోదయ మండలి అధ్యక్షుడు.

హైదరాబాద్‌లో కళాప్రదర్శనం

హైదరాబాద్, జనవరి 8:— అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో కళాభిమానులను ఆకర్షించే ప్రత్యేక ఆకర్షణలుకూడా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ వారు కళా ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు. అందులో దాదాపు 84 పెయింటింగ్‌లు ఉన్నాయి. సిటీలో లలితకళా అకాడమీ, హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ కళాఖండాలు కూడా ఉన్నాయి.

మునిసిపాలిటీల బిలు సంయుక్త పరిశీలకసంఘం

హైదరాబాద్, జనవరి 7:— 1963 ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల బిల్లు సంయుక్త పరిశీలక సంఘం, అసెంబ్లీ భవనంలో 1964 జనవరి 27 న సమావేశమౌతుంది. 28, 29 వ తేదీలలో కూడా ఈ సంఘం సమావేశమవుతుంది.

రాష్ట్రంలో కలరా కేసులు

హైదరాబాద్, జనవరి 7:— ఆదిలాబాద్, కడప, తూర్పుగోదావరి, హైదరాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్ జిల్లాలలో 1963 నవంబరు నెలలో అక్కడక్కడా 102 మందికి కలరా తగిలింది. 37 మంది మరణించారని ఆయా జిల్లాలనుంచి వచ్చిన నివేదికలు తెలుపుతున్నవి.

పశ్చిమ ఆసియాలో ప్రమాదకర పరిస్థితి

—ఉ థాంట్ హెచ్చరిక

న్యూయార్క్, జనవరి 8:—

సోవియెట్ యూనియన్, అమెరికాలు, సైనికవ్యయం తగ్గింపుకై కావించుకొన్న నిర్ణయాలు నూతన సంవత్సరానికి శుభసూచకమే అయినప్పటికీ, అంతర్జాతీయ పరిస్థితుల ప్రతిష్టంభన తొలగడానికి చక్కటి అవగాహన కుదిరిన స్వర్ణయుగం ప్రారంభమైనట్లు చెప్పజాలమని మిత్రరాజ్యసమితి ప్రధానకార్యదర్శి ఉ థాంట్ నిన్న యిచ్చట ప్రకటించారు.

మధ్యప్రాచ్య పరిస్థితులు "ప్రమాదకరంగా" వున్నవని, మధ్యప్రాచ్యప్రాంత సమస్యలపట్ల మిత్రరాజ్యసమితి 1964 లో పెక్కుసార్లు తన దృష్టిని కేంద్రీకరించవలసిన అగత్యం ఏర్పడవచ్చునని ఆయన హెచ్చరించారు.

మధ్యప్రాచ్య పరిస్థితులను గురించి ఆయన ఇంతకుమినహా, ఇంకేమీ వివరించలేదు. కాని ఆయన "ఇజ్రాయిల్, అరబ్ రాజ్యాల సంఘర్షణను దృష్టిలో పెట్టుకొని పైవిధంగా హెచ్చరించి వుంటారని, జోర్డాన్‌నది నీటిని మళ్లించడానికి జోర్డాన్ నిశ్చయించుకొనడం, ఆయన దృష్టిలో వున్నదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

మిత్రరాజ్యసమితి ఆర్థికపరిస్థితి "నిరుత్సాహకరంగా" వున్నదని, 1340 లక్షల డాలర్ల కొరతరావడంతోపాటు, రెండేళ్ల అంతకుమించి బకాయిపడిన రాజ్యాలకు జనరల్ అసెంబ్లీలో వోటింగ్‌హక్కు వుండదని ప్రణాళికలో నిర్దేశింపబడడంవల్ల, బకాయిపడిన దేశాలలో సోవియెట్ యూనియన్ వుండడంవల్ల గడ్డుపరిస్థితులు ఏర్పడినవని ఆయన ప్రకటించారు.

వివిధ దేశాలలో శాంతిపరిస్థితులను నెలకొల్పడానికి మిత్రరాజ్యసమితి గతంలో కావించిన చర్యలవల్ల కొన్నిదేశాలకు అభిప్రాయభేదాలున్నప్పటికీ, వాటిని విస్మరించి మిత్రరాజ్య సమితి 1964 లో ఆర్థికంగా తనకాళ్లమీద తాను నిలబడడానికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

సమితి మాజీ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ హామర్‌షెల్డ్ స్మృత్యర్థం కొలంబో విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేయబడిన సమావేశానికి ఉద్దేశింపబడిన ఉపన్యాసంలో, సమితి కార్యదర్శి ఉ థాంట్ పైవిధంగా ప్రకటించారు.

జాతివిచక్షణ విధానాన్ని ఖండిస్తూ, గత నెల మిత్రరాజ్యసమితి సర్వసభ్య సమావేశం కావించిన ప్రకటనను ఆయన ప్రశంసించారు. దక్షిణాఫ్రికా పేరు ఎత్తకుండా ఆయన అచ్చటి జాతివిచక్షణ విధానాన్ని నిరసించారు. ఒకానొక దేశంలో జాతివిచక్షణ, ప్రభుత్వ విధానంగా ఉన్నదని, ఈ విధానంపట్ల ప్రపంచంలో కలిగిన అభిప్రాయాలు, జాతివిచక్షణ విధానాన్ని అనుసరిస్తున్న దేశ వైఖరిని మార్చగలవని తాను ఆశిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

ఇటీవల మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో సోవియెట్ ప్రతినిధులు, పశ్చిమ రాజ్యాల ప్రతినిధులు చేసిన సామరస్యపూర్వక ప్రకటనలు అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించే ధోరణినే ప్రదర్శించినవని ఆయన అన్నారు. అయితే అణ్వస్త్రయుద్ధం సంభవిస్తే, రాకెట్లను ప్రయోగించకుండా ఒప్పందం చేసుకోవడం—ఒక్కటే నిర్దిష్టమైన విజయంగా పేర్కొనవచ్చునని ఆయన అన్నారు.

వేర్వేరురాజ్యాల మధ్య విభేదాలు తొలగి 'స్వర్ణయుగప్రాయులు' పొడచూపనప్పటికీ 'ఆశాకిరణాలు' మబ్బులకు దోతకమౌతున్నవని ఆయన అన్నారు.

అమెరికన్, సోవియెట్ ప్రభుత్వాలు తమ సైనికవ్యయాన్ని తమకుతామై తగ్గించుకోవడాన్ని గురించి ప్రస్తావిస్తూ, శాంతిసామరస్యాలపై ప్రజలువడుతున్న తపాతపను గమనించే ఆ దేశాలు ఈవిధంగా చేసివుండవచ్చునని ఆయన అన్నారు.

అనుకూలపరిస్థితులు ఏర్పడినపుడు ముందుకు సాగకపోతే తిరిగి అననుకూల పరిణామాలు సంభవించి యుద్ధప్రమాదాన్నే ఎదుర్కొనవలసి రావచ్చునని శ్రీ ఉ థాంట్ హెచ్చరించారు.

మానవజాతి మనుగడ సాధ్యంకావాలంటే అణ్వస్త్ర నిర్మాణంలో పోటీ నిలిచిపోవాలనీ, ప్రపంచంలోని మానవుల మధ్య, దేశాల మధ్య సహనం నెలకొన్నపుడే ప్రపంచ వైవిధ్యానికి, అభ్యున్నతిని కాపాడగలమనీ శ్రీ ఉ థాంట్ వక్కాణించారు.

హిందూమహాసముద్రంలో సోవియెట్ నౌకలు ప్రవేశించే సూచన

సింగపూర్, జనవరి 8:—

హిందూమహాసముద్రంలో అమెరికా సప్తమ నౌకాదళం ప్రవేశ ప్రతిపాదనపట్ల భయాందోళనలకు గురిఅవుతున్న ఆసియా దేశాలకు ధైర్యం కలిగించడానికై సోవియెట్‌యూనియన్ తన నౌకాదళాన్ని హిందూమహాసముద్రంలోనికి ప్రవేశపెట్టవచ్చునని పశ్చిమ దేశాల అభిజ్ఞులు భావిస్తున్నారు.

ఇటీవల కొన్నిసంవత్సరాలలో సోవియట్ యూనియన్ తన నావికాదళ బలాన్ని విస్తృతపరచుకొన్నది. అణుశక్తితోనడిచే జలాంతర్గాములు, రాకెట్‌లతోకూడిన డిస్ట్రాయర్లు, పశ్చిమ దేశాల నౌకల సంచలనాన్ని పసిగట్టగల రహస్య నౌకలు రష్యాకు చాలకలవని చెప్పబడుతున్నది. జకార్తా కోరికపై ఇప్పుడు రెండు నౌకలు ఇండోనేసియా సముద్రప్రాంతంలో తిరుగాడుతున్నట్లు చెప్పబడుతున్నది.

గ్రహాంతరవేదులు అమర్చబడిన 20 జలాంతర్గాములను సంసిద్ధం చేసుకోవాలని సోవియట్ రష్యా నిశ్చయించుకొన్నదని, కూడా తెలియవచ్చింది. ఇప్పుడు రష్యాకు విమానాలురకానికి చెందిన జలాంతర్గాములు 450 కలవని, గస్తీనౌకలకు మిసిలీలు ఏర్పాటుచేయబడ్డాయని, అణ్వస్త్రాలుగల నౌకలు సంసిద్ధంగా ఉన్నాయని ఎరుకపడుతున్నది.

పశ్చిమదేశాలు ఇటీవల క్రొత్తగా కనిపెట్టిన హెచ్చరిక పద్ధతులను ఎదుర్కొనడానికి రష్యా "టాప్‌శిర్ల" నౌకలను తయారుచేసినదని, ఆ ప్రాంతీయజలాలలోనికి ప్రవేశించవలసిన కుండానే చాలదూరంనుంచి నౌకల రహస్య సంచలనాన్ని ఇవి కనిపెట్టగలవని తెలియవచ్చింది.

ఈమధ్య ఇండోనేసియా సైనిక కార్యాలయాధ్యక్షుడు జనరల్ నాసుషన్, హిందూమహాసముద్రంలో అమెరికా నౌకల ప్రవేశ ప్రతిపాదనను గురించి, సోవియట్ సైనిక ప్రముఖులతో చర్చించినట్లు తెలియవచ్చింది. సోవియట్ యూనియన్ తన నౌకాబలాన్ని పటిష్టం చేసుకొంటున్నదని, కనుక అమెరికా నౌకాదళ ప్రవేశాన్ని గురించి ఇండోనేసియా భయపడనవసరంలేదని సోవియట్ సైనిక నాయకులు ఆయనకు అభయమిచ్చారట.

రష్యా తమకీవిధంగా అభయం ఇవ్వడంవల్ల, ఇండోనేసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో, హిందూమహాసముద్రంలోనికి అమెరికన్ నౌకల ప్రవేశానికి నిరసన తెలియచేయలేదని తెలియవచ్చింది. తమ నౌకాదళం, హిందూమహాసముద్రంలోనికి ప్రవేశించ దలుచుకున్నట్లు అమెరికా ఉపసర్వసేనాని అడ్మిరల్ రికెట్సు, ఇండోనేసియా విదేశాంగమంత్రికి తెలియచేయగా, దానికి ఆయన నిరసన ప్రకటించక, మలయాసియాను దిగ్బంధం చేయాలనే ఇండోనేసియా విధానంలో తోడ్పడవలసినదనే మాత్రమే అమెరికా ఉపసర్వసేనాని వద్దనుంచి వాగ్దానం తీసుకున్నారు. అడ్మిరల్ రికెట్సు జకార్తానుంచి వెళ్లిపోయినపిదప, ఇండోనేసియా ప్రెసిడెంటు సుకర్నోసైతం, ప్రసక్తానుప్రసక్తంగా, అమెరికా నౌకాదళ ప్రవేశంపట్ల చాలా

(మిగతా 4 వ కాలంలో)

కరాచీ ఒప్పందాన్ని పాకిస్తాన్ ఉల్లంఘించింది

సమితి సైనిక ప్రధాన పరిశీలకుని తీర్పు

న్యూఢిల్లీ, జనవరి 8:— కాశ్మీర్ యుద్ధ విరమణరేఖవద్ద ఛాక్‌నాట్ ప్రాంతంలో భారత దేశం తన సైనికులను కేంద్రీకరించలేదని, అచ్చటగల మిత్రరాజ్యసమితి సైనిక ప్రధాన పరిశీలకుడు స్పష్టీకరించారని ఈ విషయాన్ని భద్రతాసంఘం దృష్టికి తీసుకురావాలని కోరుతూ, సమితిలోని ఇండియా శాశ్వత ప్రతినిధి భద్రతాసంఘం అధ్యక్షునికి లేఖవ్రాశారు.

ఆయన వ్రాసిన ఉత్తరం నిన్న ఇచ్చట విడుదల చేయబడింది.

ఛాక్‌నాట్‌లో సైనిక కేంద్రీకరణ గురించి మిత్రరాజ్యసమితి ప్రధాన పరిశీలకుడు ప్రకటించిన అభిప్రాయాన్నికూడా మన శాశ్వత ప్రతినిధి తన లేఖలో జతపరిచారు.

ఛాక్‌నాట్‌వద్ద పాకిస్తాన్ తన సైనికులను కేంద్రీకరించినదని ఇండియా కావించిన ఫిర్యాదుపై సమితి పరిశీలకులు అప్పుడు సమగ్రంగా పరిశీలన జరిపారని, కరాచీ ఒప్పందానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ ప్రభుత్వం అప్పుడు తన సైనికులను కేంద్రీకరించినదని, కనుక పాకిస్తాన్ దీనిని ఉల్లంఘించినట్లు తాను చెప్పకలవుదని ప్రధాన సైనికపరిశీలకుడు తన తీర్పులో ప్రకటించారు.

ఛాక్‌నాట్‌వద్ద భారత ప్రభుత్వం తన సైనికులను కేంద్రీకరించినదని పాకిస్తాన్ ప్రభుత్వం కావించిన ఫిర్యాదును గురించి సమితి పరిశీలకులు ఛాక్‌నాట్‌వద్ద సమగ్రంగా పరిశీలన జరిపారని, కాని ఆ ప్రాంతంలో ఎప్పటికీ భారతసైనికుల కేంద్రీకరణకు సంబంధించిన జాడ కానరాలేదని, ఇండియా కరాచీ ఒప్పందాన్ని ఉల్లంఘించలేదని సమితి ప్రధానపరిశీలకుడు తన తీర్పులో స్పష్టీకరించారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో పాడిఅభివృద్ధికి కృషి

మహబూబ్‌నగర్, జనవరి 8:— ఈ జిల్లాలోని ఉత్తర ప్రాంతంలోని పాలసరఫరా పథకం క్రింద ఉన్న ప్రతి గ్రామం రోజుకు వెయ్యి సీసాల పాలను ఉత్పత్తి చేయవలసి ఉన్నది. అక్కడ మొత్తం 820 గ్రామాలు ఉన్నవి.

షాద్‌నగర్, కొండ్రగ్, అమంగల్ బ్లాక్‌లలోని మూడు గ్రామాల సంఘాలు 700 పాలు [illegible] చేసేరకంపాడి పశువులకొనుగోలుకు రు. [illegible] కేటాయించబడింది.

హైకోర్టులో రవి మని సర్క్యులేషన్స్ రివిజన్ పిటిషన్ దాఖలు

హైదరాబాద్, జనవరి 8:— రవి మని సర్క్యులేషన్స్ పెట్టుకున్న రివిజన్ పిటిషన్‌ను హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ మీర్జా నిన్న దాఖలు చేసుకున్నారు.

పిటిషనర్లు క్రిందటి డిసెంబరు 23 వ తేదీవరకు స్వీకరించిన మని ఆర్డర్ ఫారాల నన్నిటినీ ఆరవసిటీ మేజిస్ట్రేటు కోర్టుకు అందజేయవలసినదిగా పోస్టల్ అధికారులను ఆదేశిస్తూ చీఫ్ సిటీ మేజిస్ట్రేటు జారీచేసిన ఉత్తర్వును న్యాయమూర్తులు నిలుపుదలచేశారు.

పూర్వజన్మ వృత్తాంతం తెలిసిన సునీల్

బుదాన్ పట్టణం చూచివచ్చిన పిమ్మట బాలునిలో కలిగిన మార్పు

బారిల్లీ, జనవరి 8:— సునీల్ ఉల్లాసంగా లేడు. ఇతని వయస్సు నాలుగు సంవత్సరాలు. బారెల్లీ నివాసి శ్రీ చాదమ్మాలాల్ సక్సేనా కుమారుడు. ఇతని పూర్వజన్మలో బూదావ్‌లో తన సహచరుని గురించి ఇప్పుడు ఉత్సాహంతో ప్రవర్తించడంలేదు. అక్కడి గృహం, భార్య, అనేక మంది నౌకర్లు, చాకర్లను గురించి కూడా ఇప్పుడు సంతోషంతో అతను సంభాషించడంలేదు.

మూడురోజులపాటు ఈబాలుడు బూదావ్‌లో ఉండి తిరిగి వచ్చాడు. అక్కడ 1951 లో మరణించిన సేట్ శ్రీకృషన్ తానేనని గుర్తులు చూపెట్టాడు.

అక్కడినుంచి తిరిగివచ్చిన తరువాత బాలునిలో ఉత్సాహంతగ్గి ఈ మార్పు వచ్చినదని అతని తండ్రి శ్రీ చాదమ్మాలాల్ సక్సేనా తెలియజేశారు.

ఇప్పుడతడు ఎప్పుడో ఒకసారి మాట్లాడుతున్నాడు. బూదావ్‌పట్టణం పేరు చెప్పేసరికి నిస్పృహచెందుతున్నాడు. ఎంతో ఇష్టంతో ఇదివరకు పాలుతాగేవాడు. ఇప్పుడు పాలనుకూడా ముట్టడంలేదు.

సునీల్ తన పూర్వజన్మను సరిగా జ్ఞాపకం ఉంచుకున్నాడు. పైకేమో ఆ బాలుడు ఇతర సామాన్య బాలునివలెనే ఉంటాడు. 1959 అక్టోబరు 7 వ తేదీన సునీల్ జన్మించాడు. అతనికి ఇంతా సరిగా మాట్లాడటమైనా చేతకాదు.

పునర్జన్మలో విశ్వాసం ఉన్నవారు సునీల్ పూర్వజన్మలో సేట్ శ్రీకృషన్ అని అతను చెప్పిన విషయాలను పురస్కరించుకుని నమ్ముతున్నారు. ఇక పునర్జన్మలో విశ్వాసం లేనివారికి చాలా అసంగతాలు కనుపిస్తాయి.

సేట్ శ్రీకృషన్ మరణించినప్పుడు ఆయన ప్రక్కను ఆయన మూడవభార్య, ఆయన కుమారుడు (ఏకపుత్రుడు) మాత్రం ఉన్నారు.

డిసెంబరు 28 వ తేదీన సునీల్ సేట్ శ్రీకృషన్ మూడవభార్య నివసిస్తున్న గృహానికి వెళ్ళాడు. ఆమె వయస్సు ముప్పది ఆరు సంవత్సరాలు. సునీల్ ఆమెగృహాన్ని సందర్శించడానికి వచ్చినప్పుడు ఆమెకు కలిగిన అనుభవాన్నివ్యక్తం చేసేందుకు మాటలకోసం ఆమె తడుముకోవలసి వచ్చింది.

1943 లో ఆమె సేట్ శ్రీకృషన్‌ను పెండ్లి చేసుకున్నది. అప్పటికి ఆమె వయస్సు పదహారు సంవత్సరాలు. సేట్ వయస్సు యాభై సంవత్సరాలకు పైగా ఉంటుంది. "నేను తిరిగి జన్మిస్తాను" అని సేట్‌జీ తనతో చెపుతూ ఉండేవాడని ఆమె తెలియజేసింది.

"సేట్ జీ తలపాగ"

అబ్బాయి హాయింటికివచ్చి [illegible]మాగడిపోయాము. నన్ను చూడడంతోటే ఆబాలుడు విలపింపసాగాడు. నాగదిలోకి తనను తీసుకుపొమ్మని కోరాడు. ఒక పెట్టెను గురించి నన్ను ఆబాలుడు ప్రశ్నించాడు. దానిని వెంటనే గుర్తుపట్ట గలిగాడు. బాలుడు అడుగగా ఆపెట్టె మూత తీశాను. సేట్‌జీ ధరిస్తూ ఉండే తలపాగా దాంటో ఉంది. ఆయన ధరిస్తూ ఉండేదుస్తులలో ఇది ఒక్కటే మిగిలింది. దానిని ఆబాలుడు బయటికి లాగాడు. తలకు చుట్టుకోడానికి ఆదిఉద్దేశింపబడినదని బాలుడు చెప్పాడు", అని ఆమె వివరించారు.

ఆబాలుడు సేట్‌జీ అవునా కాదా అని ప్రశ్నింపగా "నేనుగాని మరొకరుగాని అవును కాదని ఎలా చెప్పగలం. బాలునకు కొన్ని సంస్కారాలు ఉండి ఉండవచ్చు" అని ఆమె సమాధానమిచ్చారు.

సేట్‌జీ ఏకపుత్రుడు శ్రీరాం ప్రకాశ్ ఇలా చెప్పాడు. ఈయన వయస్సు ఇరవై ఎనిమిది సంవత్సరాలు.

"పూర్వజన్మలో ఈ బాలుడు నా తండ్రి అని పత్రికలలో ప్రకటించిన వార్త చదివి కలవరపడ్డాను. ఈ బాలుడు సామాన్య బాలునివలెనే ఉన్నాడు. విశేషం ఏదీ నాకు అతనిలో కనుపించడంలేదు."

సేట్‌జీ కుమారునికి అప్రతిష్ఠ కలుగజేయడానికి ఈ పన్నాగం పన్ని ఉంటారని సేట్‌జీ మాజీ మేనేజరు శ్రీ గోపీరాంజీ తెలియజేశారు. బాలుడు పూర్వజన్మ వృత్తాంతాన్ని జ్ఞాపకం ఉంచుకున్నాడనే సూచనతో ఈయన ఏకీభవించలేదు.

సేట్‌జీ జీవితంతో సన్నిహిత సంబంధం ఉన్న ఇరువురు భిన్నాభిప్రాయాలను ప్రకటించినప్పటికీ సునీల్ చెప్పిన విషయాలు బూదావ్ వాసులకు వింతగా కనుపించడంలేదు. పూర్వజన్మ వృత్తాంతం తెలిపిన బాలలు ఇంతక్రితం ఈ జిల్లాలో ఉద్భవించినందున సునీల్‌కథ ఈ ప్రాంతీయులకు విడ్డూరంగా కనుపించడంలేదు.

పూర్వజన్మ వృత్తాంతం తెలిపిన పిల్లలు చెప్పిన ఆధారాలననుసరించి కొంతమంది తలిదండ్రులు భూమిలో దాచిన ధనాన్ని కనుగొనగలిగారు.

సేట్ శ్రీకృషన్ బూదావ్‌లో పేరు ప్రఖ్యాతిగన్న పెద్ద మనిషి.

సేట్‌జీ మరణానంతరం అతని ఆస్తిపాస్తులు తరిగి పోతున్నాయి.

విభిన్నభావాలకు కారణం

సేట్ శ్రీకృషన్ అనేక గొప్పకార్యాలు ఉదారబుద్ధితో నిర్వహించారు. సేట్‌జీ ఔదార్యం వల్లనే శ్రీకృషన్ ఇంటర్‌మీడియేట్ కళాశాల స్థాపించబడినది. ఉత్తరప్రదేశ్‌లో ఈ ప్రాంతంలో నిరక్షరాస్యత హెచ్చు.

సేట్‌జీ మూడవభార్య ఇప్పుడొక సామాన్య గృహంలో నివసిస్తున్నది. ఈమె సవతికొడుకు శ్రీ రాంప్రకాశ్. సవతితల్లి సవతి కొడుకు మధ్య మనస్పర్థలున్నాయి. అందువలన సునీల్ ఉదంతంలో ఉభయులు చెప్పిన విషయాలలో ఏది సత్యమో, ఏది అసత్యమో చెప్పడానికి వీలులేదు. అయితే ఆప్రాంతంలో వారందరూ ఈ ఉదంతాన్ని విశ్వసిస్తున్నారు.

లడఖ్ నుండి మనాలి వరకు రోడ్డు నిర్మాణం
—కేంద్రప్రభుత్వ నిర్ణయం

ఢిల్లీ, జనవరి 7:— లడఖ్‌లోని లేనగరం నుండి హిమాచలప్రదేశ్‌లోని మనాలివరకు పర్వతప్రాంతాలలో ఒక రోడ్డును నిర్మించాలని భారతప్రభుత్వం నిర్ణయించింది. 60 మైళ్ల పొడవున్న ఈ రోడ్డును నిర్మించడానికి రెండు లేక మూడుసంవత్సరాలు పట్టగలదు.

రోడ్డునిర్మాణం పూర్తి అయినప్పుడు ఉత్తర సరిహద్దులలో అన్ని ఋతువులలోను సైనిక సామగ్రిని తరలించడానికి వీలుండగలదు.

గత సంవత్సరం మేనెలలో కొందరు అమెరికన్ ఇంజనీర్లు భారతీయ ఇంజనీర్లతో కలిసి శ్రీనగర్ నుండి లేనగరంవరకు రోడ్డును సర్వేచేశారు. అమెరికాలో అలాస్కా, తదితర పర్వతప్రాంతాలలో రోడ్డునిర్మాణంలో బాగా అనుభవంవున్న అమెరికన్ ఇంజనీర్లు లడఖ్ ప్రాంతంలో రోడ్డునిర్మాణానికి కొన్నిసూచనలు చేశారు.

లేనగరంనుండి మనాలివరకు రోడ్డును నిర్మించుటకు ఈ సూచనలు తోడ్పడగలవు.

చలికాలంలో హిమాలయపర్వత ప్రాంతాలలోని జోజిల్లా, తదితర లోయప్రాంతాలలో మంచును తొలగించడానికి ఉపయోగపడే రోటరీ నాగళ్లను, బుల్‌డోజర్లను ఇండియాకు సరఫరా చేయడానికి అమెరికా అంగీకరించింది. కొన్ని అమెరికన్ బుల్‌డోజర్లు ఇదివరకే సరఫరాచేయడం జరిగింది.

లడఖ్‌లోని సరిహద్దు రహదార్లను అభివృద్ధి పరచడానికి, వెడల్పుచేయడానికి ఈ బుల్‌డోజర్లు బాగా ఉపయోగపడినాయి.

సరిహద్దురహదార్లను అభివృద్ధిపరచడానికి, వంతెనలను బాగుపరచి సైనిక సామగ్రి రవాణాకు ఉపయోగపడునట్లుచేయడానికి సరిహద్దురహదార్ల నిర్మాణసంస్థ గట్టిగా కృషిసాగిస్తూవుంది.

సప్తమ నౌకాదళం రాక
మార్చిలో సంభవమట

వాషింగ్టన్, జనవరి 8:— హిందూమహాసముద్రంలో అమెరికన్ సప్తమ నౌకాదళం విన్యాసాలు మార్చిలో జరిపించడానికి తాత్కాలికంగా నిర్ణయించబడింది.

ప్రొటోకోల్ లాంఛనాలు, తదితర కారణాలవల్ల ఈ సందర్భంలో అధికారపూర్వకంగా ప్రకటనకు విలంబన జరుగుతూవుంది. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని దేశాల ప్రభుత్వాలకు ఈ సంగతి తెలియజేయబడ్డదని, కొన్ని ప్రభుత్వాలనుంచి జవాబులు ఇంకా రావలసివున్నదని తెలుస్తున్నది.

విహారపు [illegible] ఆమోదించే అధికారం ప్రెసిడెంట్‌కు వున్నది కాని ప్రముఖ కాంగ్రెస్ నాయకులు కూడా దీనికి తమ సుముఖత్వం వెలిబుచ్చారు.

ఖుల్నాలో నేటికీ ఉద్రిక్త పరిస్థితి
అదనంగా పోలీసుదళాలతరలింపు

ఢాకా, జనవరి 8:— తూర్పుపాకిస్తాన్‌లోని ఖుల్నా, తదితర ప్రాంతాలలో యిప్పటికీ భీతావహ పరిస్థితి వున్నదని, వార్తలువస్తున్నాయి. ఖుల్నాకు 37 మైళ్లదూరంలోవున్న రంబాలబజార్‌కు కొందరు దుండగులు నిప్పంటించారు.

గతవారం ఖుల్నా, దాని పరిసర ప్రాంతాలలో మైనారిటీవర్గాల ప్రజలపై దర్జన్యచర్యలు జరిగినవిషయం తెలిసినదే. నేటికీ ఖుల్నాలో కర్ఫ్యూనిబంధనలు అమలులోవున్నాయి. పరిస్థితిని అదుపులో తీసికొనిరావడానికై అదనంగా పోలీసులను ఖుల్నాకు పంపడం జరిగింది.

ఢాకాలో జనవరి 11 నుండి ప్రారంభం కావలసిన మైనారిటీవర్గాల మహాసభ కాలనిర్ణయంలేకుండా వాయిదాపడింది.

బియ్యం సేకరణ...
(1 వ పేజీ తరువాయి)

రూపాయలవేరకు బియ్యంసేకరణను పెంచడానికి కేంద్రం అంగీకరించింది. దీనికిమించి బియ్యంసేకరణ ధరనుపెంచాలన్నరాష్ట్రప్రభుత్వ విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించింది.

కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎ. యమ్. థామస్ రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి మధ్య ఇటీవలజరిగిన సంప్రతింపుల ఫలితంగా బియ్యంసేకరణ ధరలను నిర్ణయించారు.

నెల్లూరునుండి మద్రాసునగరానికి బియ్యం రవాణాను నిరోధిస్తూ నెల్లూరు జిల్లాకలెక్టర్ తీసికున్నచర్యనుగురించి మద్రాసుప్రభుత్వం తిరిగి కేంద్రానికి విజ్ఞప్తిచేసింది. 40 శాతం నిర్బంధలెవీని వసూలుచేసినపిమ్మట బియ్యం రవాణాను అనుమతించవలసిందని నెల్లూరు జిల్లాకలెక్టర్‌కు రాష్ట్రప్రభుత్వం టెలిగ్రామ్ ద్వారా ఆదేశాలను పంపింది.

ఈ క్రిందిరకాల బియ్యానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించినధరలు క్రిందివిధంగా వున్నాయి: కృష్ణా, గుంటూరు, వరంగల్, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, మెదక్, నిజామాబాదు, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలలో ధరలు అమలులోకివచ్చాయి. 74.6 కిలోగ్రాముల బస్తా బియ్యానికి క్రిందివిధంగా ధరలునిర్ణయించడం జరిగింది.

మంచిరకం. (సన్నకుసుమ) రు. 48—23, ఢిల్లీభోగాలు. (పంకసన్నాలు) రు. 49—57, సన్నాలు. రు. 49—57, సన్నకృష్ణకాటుకలు, రు. 54—25, కిచలీసంబా రు. 55—59

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, జనవరి 8:—

నిన్నటి క్లోజింగ్	33.65
నేటి ఓపెనింగ్	33.63

పాటిల్ హెచ్చరిక
(1 వ పేజీ తరువాయి)

కమిటీ పరిశీలించిందని, సహకార యాజమాన్యం క్రింద రైస్‌మిల్లులు, ఇతర ప్రాసెసింగ్‌సంస్థలు పనిచేయాలని ఏకగ్రీవంగా కార్యవర్గం నిర్ణయించిందన్నారు. అన్ని సందర్భాలలో అలా చేయడానికి వీలుపడేవరకూ, వాటి నిర్వహణను "క్రమేపీ" ప్రభుత్వం తీసుకోవచ్చని కూడా నిర్ణయించడం జరిగిందన్నారు, ప్రయివేటు బ్యాంకుల యాజమాన్యాన్ని స్వాధీనపర్చుకోవడంకంటే, పరపతి వ్యవస్థను అదుపులో ఉంచడానికి ప్రభుత్వంపూనుకోవాలనికూడా నిర్ణయించడంజరిగిందని అన్నారు.

తీర్మానోద్దేశాన్ని సక్రమంగా వివరించిన శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని, శ్రీ పాటిల్ అభినందించారు.

సోషలిజ నిర్వచన తీర్మానాన్ని అమలు పరుస్తున్న ఈ భువనేశ్వర్ ఎంతోకాలంగా స్ఫురణలో ఉంచగలదని, నినాదాలద్వారా, ఆశయాలద్వారా మనం సోషలిజాన్ని సాధించజాలమని, అధికోత్పత్తిసాధనావసరాన్ని ఈ తీర్మానం నొక్కివక్కాణిస్తున్నదని, దారిద్ర్యాన్ని పంచడం సోషలిజం లక్ష్యం కాదని అధికోత్పత్తిని సాధించి మిగులును సక్రమంగా పంచడమే సోషలిజ ఉద్దేశమని శ్రీ పాటిల్ వివరించారు.

రష్యాలోగానీ, అమెరికాలోగానీ, ఇండియాలోగానీ వ్యక్తులకు తగు ప్రోత్సాహం ఇచ్చినప్పుడే వ్యవసాయోత్పత్తిలో పెంగుదలను సాధించవీలు పడగలదని సువ్యక్తమయిందని, రష్యాలో కూడా తగుప్రోత్సాహం లభించిన ప్రయివేటుక్షేత్రాలు సమిష్టిక్షేత్రాలకంటే ముప్పైశాతం ఎక్కువ ఉత్పత్తిని సాధించగలిగినవని, ఉత్పత్తిని పెంచడానికి రష్యాలో సోషలిజం అమలులో కూడా తగు సర్దుబాట్లు చేసుకోవడం జరిగిందని, త్వరితగతిని ఏనాడో ఈ ప్రపంచంలో సోషలిజం అన్నది గతంలోలాగే యధాతథంగా ఇప్పుడూ కొనసాగాలని అభిలషించడం తగదన్నారు.

ఉత్పత్తి 'సోమత' ఆధారంగా పరపతి సౌకర్యము నిర్దేశించబడాలన్న ఆశయం సర్వోత్తమమైనదే అయినా, అవి అమలుపర్చడానికే అంతగా అనువైనవి కావనే సత్యాన్ని గ్రహించాలన్నారు.

రైస్‌మిల్లులను, ఇతర ప్రాసెసింగ్ సంస్థలను 'క్రమేపీ' ప్రభుత్వం స్వాధీనపర్చుకోవచ్చునందుకు శ్రీ పాటిల్ హర్షాన్ని వెలిబుచ్చారు. ఈ 43 వేల రైసుమిల్లులను స్వాధీన పర్చుకోడానికి కావలసింది డబ్బుకాదని, వాటిని సమర్థవంతంగా నిర్వహించే వ్యక్తులు కావలసి ఉన్నదని అన్నారు. తగు యంత్రాంగం లేకుండా వీటిని స్వాధీనపర్చుకోవడం జరుగుతే, నరుకును సవ్యంగా పంపిణీ చేయలేకపోతే, రైతులకు శిక్షపడడం తథ్య[illegible]మన్నారు.

ఇటువంటి కష్టనష్టాలతో కూడిన సాహసానికి దిగడంకంటే, 'చిన్నస్థాయిలో' రైస్ మిల్లులను ప్రభుత్వం నిర్వహించిగానీ, సహకార యాజమాన్యం క్రింద నడిపిగానీ చూడవచ్చని సూచించారు. అత్యయిక పరిస్థితిలోలాగానే ఉత్పత్తి స్థాయినుంచి వినియోగదార్ల స్థాయి వరకూ ధరలను నిర్ణయించవచ్చన్నారు.

ఈ సంస్థలను సక్రమంగా నడపడానికి సహకార సంస్థలే తుది పరిష్కార మార్గమనే సూత్రాన్ని అంగీకరిస్తూ, వర్తకులు, ధనికులు డైరెక్టరులుగా ఉంటున్న ప్రస్తుత కొన్ని సహకార సంఘాలుగా మాత్రం ఉండరాదని, రైతులకు 'ధరల సబ్సిడీ' ఇవ్వవచ్చని కూడా శ్రీ పాటిల్ చెప్పారు.

తాను చేసిన "హెచ్చరికల"ను చూచి తాను తీర్మానానికి వ్యతిరేకినని అపార్థం చేసుకోరాదని సక్రమ నిర్వాహణకు ఏపద్ధతి అనుసరిస్తే బాగుంటుందో వివరిస్తున్నానని అన్నారు.

ఈ తీర్మానం రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు, ఆస్తిహక్కులకు సంబంధించిన 19, 31 సూత్రాలకు విరుద్ధంగా ఉన్నదని శ్రీ కమలాపతి పటేల్ (గుజరాత్) చెప్పారు. రాజ్యాంగాన్ని సవరించవలసి ఉన్నదన్నారు. అయిదు, పదేళ్లలోగాని, ఈ రోజునేగానీ ధనిక వాదానికి స్వస్తిచెప్పాలన్నారు.

పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్టం చేయాలన్నారు.

కంట్రోళ్ళవల్ల ప్రయోజనం లేదని శ్రీ పురుషోత్తం ఆర్ పటేల్ (గుజరాత్) చెప్పారు. వ్యవసాయోత్పత్తులకు సకాలంలో గిట్టుబాటయే కనీస ధరలను నిర్ణయించాలన్నారు.

తీర్మానంలో సహకార సంఘాలకు ఆధికతర ప్రాధాన్యం ఇవ్వాలని శ్రీ పరాశర్ (మధ్యప్రదేశ్) కోరారు.

డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ (ఒరిస్సా) తీర్మానాన్ని హృదయపూర్వకంగా సమర్థించారు. ఇక సిద్ధాంతాలపై చర్చలకు తావివ్వకుండా అమలుపర్చే విషయంలో ఆసక్తిని చూపుతారని ఆశిస్తున్నామన్నారు.

ప్రజాస్వామ్యం—సోషలిజం అన్నవి కాంగ్రెస్‌కేమీ కొత్త ఆదర్శాలు కావని, అయితే ఈ సందర్భంగా కొంతకాలంగా వివాదం తలెత్తడం జరిగిందని, సంశయాలకు ఆస్కారం లేకుండా చేయడం మంచిదనేని ఆయన పేర్కొన్నారు.

సామాన్య మానవుని దృష్టిలో నిడుకొని, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని ఎంతవరకు సాధించగలిగామో నిర్ణయించుకోవాలని ప్రజలకు తగిన ఫలితాలను ఇవ్వగలగడమే ప్రధానంగా మనం వ్యవహరించాలని అన్నారు,

కాంగ్రెసు పార్టీని పునరుజ్జీవింపజేయడం కూడా అవసరమని, నాయకులు ప్రజలకు ఆదర్శకంగా వ్యవహరించాలని, మనం ప్రజాస్వామ్యం—సోషలిజంను గురించి మాట్లాడుతున్నప్పటికీ, జీవన ప్రమాణాలలోని అంతరాలను తగ్గించడానికి మనం యత్నిస్తున్న సూచనలేవీ కనిపించడం లేదని డాక్టర్ మెహతాబ్ పేర్కొన్నారు.

పార్టీ నాయకత్వంలో 'అధికార—అనధికార వర్గాలంటూ' ఉన్నట్లు పేర్కొనే వాదాన్ని ఖండిస్తూ, మనమంతా ఒకే కుటుంబానికి చెందినవారమేననీ, ఆవిధంగానే వ్యవహరించాలని వక్కాణించారు.

శ్రీమతి రేణుకారే (పశ్చిమ బెంగాల్) ఈ తీర్మానంలో ఆశయాల అమలుకు సంబంధించిన భాగం కొంత ఉండాలన్న డాక్టర్ మెహతాబ్ వాదతో ఏకీభవిస్తున్నానన్నారు. దేశంలోని పరిపాలనా యంత్రాంగాన్ని పునర్నిర్మించడానికి తగు చర్యలు తీసుకోనందుకు విచారాన్ని వెలిబుచ్చారు.

దేశంలో సాధించిన పురోభివృద్ధిని పరిశీలించడానికి ఉన్నతాధికార సంఘాన్ని వర్కింగ్ కమిటీ నియమించాలని సూచించారు.

ప్రతి వ్యక్తికీ జీవితావసరాలను సమకూర్చడానికి యత్నించాలని శ్రీ విభూతిమిశ్రా (బీహార్) సూచించారు. పరిశ్రమలను జాతీయం చేయాలన్నారు.

వార్తాపత్రికల పరిశ్రమలో 'గుత్తాధికార ధోరణులను' నివారించడానికి చర్యలు తీసుకోవాలని శ్రీమతి రేణుకారే, శ్రీ మిశ్రా కోరారు.

శ్రీ వి. బి. రాజు ప్రసంగం

ఈ తీర్మానంలో పేర్కొన్న లక్ష్యాలను నిర్ణీత వ్యవధిలో సాధించడానికి అనువుగా, రాష్ట్రాలలో, కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వాలు పనిచేసే తీరును అప్పుడప్పుడు పరిశీలించేందుకు ఒక శాశ్వత సంస్థను వర్కింగ్ కమిటీ ఏర్పాటుచేయాలని ఈసభవారు కోరాలని శ్రీ వి. బి. రాజు (ఆంధ్ర) సూచించారు. వార్షిక నివేదికలను ఆసంస్థ ఏ. ఐ. సి. సి.కి అందజేయాలని అన్నారు.

ఈ తీర్మానంలో పవిత్రమైన భావాలను ప్రకటించడం మాత్రమే సరిపోదని, ప్రత్యక్ష[illegible] ఆచరణకు ఈనిర్ణయాలను ఇందులో నిర్దేశించాలి లేకపోతే భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభ నుంచి మనం పొందే ప్రయోజనం ఏమీ ఉండదని శ్రీ రాజు అన్నారు.

ముగ్గురు వర్కింగ్ కమిటీ సభ్యులు కేవలం ఆశయాలను మాత్రమే పునశ్చరణ చేయడం జరిగిందన్నారు.

మహిళల పురోభివృద్ధి కార్యక్రమాల అమలుకు నిర్దిష్టలక్ష్యాలను నిర్ణయించాలని శ్రీమతి సీతాయుదవీర్ (ఆంధ్ర) సూచించారు. సాంఘికాభివృద్ధి కృషితో మహిళలకు ప్రోత్సాహం లేనిదే, హరి పరిస్థితి అభివృద్ధి చెందదన్నారు.

సోషలిజంసాధనకు వీలుగా పరిపాలనా యంత్రాంగాన్ని విద్యా వ్యవస్థను రూపొందించాలని శ్రీ గోవిందసాహా (యు. పి.) అన్నారు. సోషలిజం పేరుతో ఫాసిజంతలెత్తకుండా కాంగ్రెసు జాగ్రత్తపడాలని హెచ్చరించారు.

సాయంత్రం 3—30 గంటలకు విషయ నిర్ణయసభ సమావేశం ప్రారంభ మయిన తరువాత మాజీమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ప్రసంగించారు. ప్రజాస్వామ్యం, సోషలిజంపై సారథ్య సంఘం తీర్మానం సరియైనదని, స్వాతంత్ర్యం సమానత్వం, సోషలిజం ఆధారంగా నూతన సమాజస్థాపనకు యిది ఆదేశంగా పరిగణించాలని శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు. తీర్మానాన్ని అమలు జరపడానికి కొన్ని పాత సాంప్రదాయాలను వదలుకోవలసి వుంటుందని పేర్కొన్నారు.

కార్యవర్గ సభ్యుల అభిప్రాయా లన్నిటికి తీర్మానంలో స్థానం యిచ్చినందున, కొంతవరకు పరస్పర విరుద్ధమైన అంశాలు కలవని శ్రీ జగజీవన్‌రామ్ అంగీకరించారు. దేశంలో ప్రస్తుతం వున్న సాంఘిక వ్యవస్థ కలకాలం వుండజాలదని, సాంఘిక, ఆర్థికరంగాలలో వ్యత్యాసాలను నిర్మూలించడం తక్షణ కర్తవ్యమని తీర్మానంలో స్పష్టంగా పేర్కొనబడినట్లు తెలియజేశారు.

ఆర్థికసంపద పంపిణీకంటె, అధికోత్పత్తికి ప్రాధాన్యం యివ్వాలన్న వాదంతో తాను ఏకీభవించజాలనని, అధికోత్పత్తి సాధనతోపాటు, సక్రమంగా సంపిణీకి తగిన చర్యలు తీసికోవాలని శ్రీ జగజీవన్‌రామ్ సూచించారు.

సోషలిజాన్ని 1929 లోనే కాంగ్రెస్ అంగీకరించినందున ఈ సమస్యపై వాదోపవాదాలు అనవసరమని బెంగాల్ ప్రతినిధి శ్రీ కె. కె. చటర్జీ స్పష్టం చేశారు. ఆర్థిక వ్యత్యాసాలను తొలగించే విషయమై ప్రస్తావించినప్పటికీ, ఆదాయాలపై పరిమితిని గురించి తీర్మానంలో పేర్కొనకపోవడం విచారకరమని ఆయన అన్నారు.

తీర్మానానికి శ్రీ మురార్జీ సమర్థన

మాజీ ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించారు. సారథ్య సంఘం రూపొందించిన తీర్మానం మహాత్మా గాంధీజీ వూహించిన "సర్వోదయ సమాజ స్థాపనకు" ఇది ప్రథమ చర్య కాగలదని మాజీ ఆర్థికమంత్రి అన్నారు.

సోషలిస్టు సమాజ స్థాపనకు ఖచ్చితమైన చర్యలను తీర్మానంలో సూచించలేదని కొందరు సాగిస్తున్న విమర్శలను ప్రస్తావించి శ్రీ మురార్జీ యిలా అన్నారు.

"ప్రజాస్వామ్యం, సోషలిజం అంటే ఏమిటో స్పష్టంగా నిర్వచించడం కష్టం. ఇది ఎవరికీ సాధ్యం కాదు. ఆయా సాంఘిక పరిస్థితుల ననుసరించి సోషలిజం, ప్రజాస్వామ్యం గురించి మనం వూహించగలం. దేశంలో ఈ నాడు పటిష్టమైన ప్రభుత్వం వుండడానికి, కారణం కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టంగాచెబుతున్నాను"

"కాంగ్రెస్‌పార్టీకి ఏ ఒక్క వర్గానికి చెందిన తీవ్రవాదులు నాయకులుగా లేకపోవడం మన అదృష్టమని అంగీకరించాలి. కాంగ్రెస్‌సిద్ధాంతాలలో విశ్వాసం లేనివారు పార్టీనుండి వదలిపోవడం నేను చూశాను. పార్టీ సిద్ధాంతాలలో విశ్వాసం లేనివారిని బలవంతంగా తొలగించవలసిన అవసరం లేదు. ఇది కాంగ్రెస్ బలహీనతకు, బలానికి కూడా చిహ్నమని అంగీకరించాలి."

బ్యాంకులను, జనరల్ ఇన్సూరెన్సు సంస్థలను, ఫిల్ము పరిశ్రమను జాతీయం చేయాలన్నవారిని ప్రస్తావించి, ఈ చర్యలవల్ల ప్రజలకు ఉపయోగమని భావించే పక్షంలో ఈ ప్రతిపాదనను సమర్థించే వారిలో తాను మొదటివాడినని శ్రీ మురార్జీ స్పష్టం చేశారు.

శ్రీ కమలదేవ్ నారాయణ్ సిన్హా ప్రసంగిస్తూ అధికాహారోత్పత్తి సాధనకు సమర్థవంతమైన చర్యలు తీసికోవడానికి దున్నేవాడికే భూమిపై యాజమాన్యం కల్పించాలని సూచించారు.

"కులవ్యవస్థను నిర్మూలించాలి"

ప్రజాస్వామ్యం—సోషలిజం నిబంధనలకు కులవ్యవస్థ పూర్తి వ్యతిరేకమని, అందుచేత దీనిని వెంటనే నిర్మూలించాలని మహారాష్ట్ర ప్రతినిధి శ్రీ పి. యన్. రాజభోజ్ స్పష్టం చేశారు. వర్ణాంతర వివాహాలను ప్రోత్సహించాలని, కులాన్ని సూచించే పేర్లను నిషేధించాలని శ్రీ రాజభోజ్ సూచించారు.

శ్రీ యన్. వి. గాడ్గిల్ మాట్లాడుతూ సారథ్య సంఘం తీర్మానం బాగున్నదని, కాని గత పదిహేను సంవత్సరాలుగా కృషి జరిగినప్పటికీ దారిద్ర్య నిర్మూలన సాధ్యం కాలేదని అన్నారు. ఉత్పత్తి సాధనాలు, పంపిణీ సంస్థలను ప్రభుత్వం కంట్రోలు చేసినప్పుడే ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచడం సాధ్యం కాగలదని అన్నారు.

శ్రీ మహావీర త్యాగి ప్రసంగిస్తూ "తీర్మానాన్ని మనఃపూర్వకంగా" బలపరుస్తున్నానని ప్రకటించారు. భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభ పవిత్రాత్మకమైనదని, కాంగ్రెస్ వాదులందరు తీర్మానాన్ని పాటించే పక్షంలో దేశంలో నిజమైన సమైక్యత ఏర్పడగలదని వివరించారు.

రైసు మిల్లులను స్వాధీనం చేసుకోవాలన్న ప్రతిపాదన విషయంలో జాగ్రత్త అవసరమని, హెచ్చరిక చేశారు. రైసుమిల్లులను స్వాధీనం చేసుకొన్నప్పుడు, పంచదార మిల్లులను, ఇతర సంస్థలను ఎందుకు స్వాధీనం చేసుకోరాదన్న ప్రశ్న ఉత్పన్నం కాగలదని, అన్నారు. మహాసభ ఆమోదించిన తీర్మానం ఎట్టి దయినా రాజీ లేకుండా గట్టిగా అమలు జరపాలని శ్రీ త్యాగి స్పష్టం చేశారు.

శ్రీ త్యాగి ప్రసంగం తరువాత సమావేశం రాత్రి 9 గంటలకు వాయిదా పడింది.

భువనేశ్వర్ సభలలో కాంగ్రెసు అతిరథ, మహారథులు

శ్రీ సి. సుబ్రహ్మణ్యం, వై. బి. చవన్, యు. యన్. ధేబర్, ఇందిరాగాంధి, మురార్జీ దేశాయ్, సుచేతా కృపలానీ, జగ్‌జీవన్‌రామ్, నిజలింగప్ప, (వెనుకవైపున) జవహర్‌లాల్ నెహ్రూ.

దేవస్థానాల ఆధీనంలో వున్న బస్సురూట్లు
జాతీయం చేయకుండా మినహాయించే సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, జనవరి 8:— రాష్ట్రంలో బస్సుల జాతీయకరణ కార్యక్రమంనుండి దేవస్థానాల ఆధీనంలోకల బస్సురూట్లను మినహాయించేసమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రాష్ట్ర కార్మిక, రవాణాశాఖలమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు ప్రకటించారు.

పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ దేవస్థానాల క్రిందగల బస్సురూట్లను జాతీయం చేయరాదని శాసనసభ్యులు, ప్రజలు, దేవస్థానం అధికారులనుండి విజ్ఞప్తులు అందినవని, శ్రీ గురుమూర్తి పేర్కొన్నారు.

కాని రాష్ట్రరోడ్డురవాణా కార్పొరేషన్‌కు ఎట్టి ఆదేశాలు యిచ్చేఅధికారం ప్రభుత్వానికి లేదని న్యాయశాఖసలహాయిచ్చిందని, కాని దేవస్థానాలక్రింద గలబస్సురూట్లతోసహా తాము జాతీయంచేయదలచిన బస్సురూట్లనుగురించి రాష్ట్ర రోడ్డురవాణా కార్పొరేషన్ ప్రతిపాదనను సమర్పించినప్పుడు, ప్రభుత్వం తనకు తోచిన బస్సురూట్లను జాతీయంచేయకుండా విడిచిపెట్టవచ్చునని మంత్రివివరించారు.

శ్రీశైలందేవస్థానం నిర్వహించే మూడు బస్సురూట్లను జాతీయంచేసిన విషయం తెలిసినదే. ఈ సమస్యను తిరిగిపరిశీలించడం సాధ్యంకాదని మంత్రి విచారాన్ని వెలిబుచ్చారు.

రోడ్డురవాణా కార్పొరేషన్ ఇకముందు బస్సురూట్లజాతీయానికి రెండవదశ కార్యక్రమాన్ని ప్రకటించినప్పుడు, దేవస్థానాలక్రిందగల బస్సురూట్లను ప్రభుత్వం మినహాయించే అవకాశం కలదని మంత్రి గురుమూర్తి తెలియజేశారు.

నెహ్రూ ఆరోగ్యం
(1 వ పేజీ తరువాయి)

దగిన' అభివృద్ధి కానవస్తున్నదని కేంద్ర ఆరోగ్య శాఖమంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ ప్రకటించారు.

తొలివార్తలు

భువనేశ్వర్, జనవరి 8:— ప్రధాని నెహ్రూకు "రక్తపుపోటు ఇంకా హెచ్చుగానే ఉన్నదనీ, అయితే ఆయన శరీర సాధారణ పరిస్థితి చాల సంతృప్తికరంగా ఉన్నదనీ" నేటి మధ్యాహ్నం డాక్టర్లు ప్రకటించారు.

ప్రధాని ఉల్లాసంగా వున్నారని, వార్తాపత్రికలు చదువుకొంటున్నారని, డాక్టర్ల ప్రకటన తెలియచేసింది.

డాక్టర్ల ప్రకటన పూర్తిపాఠం :

"ప్రధాని రాత్రి బాగా నిద్రపోయారు. నేటి ఉదయం ఆయన్ని డాక్టర్లు పరీక్షించారు. ఆయనకు రక్తపుపోటు హెచ్చుగా వున్నప్పటికీ ఆయన శరీరసాధారణపరిస్థితి చాల సంతృప్తికరంగా వుంది. ఆయన ఎడమపార్శ్వంలో కొద్దిగా నీరసంగావున్నదికాని ఆ నీరసం ఇప్పుడు కొద్దిగా తగ్గి అభివృద్ధికనిపించింది.

ప్రధాని ఉల్లాసంగా ఉన్నారు. వార్తాపత్రికలు చదువుకొంటున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేటి ఉదయం ఆయన్ని కలుసుకున్నారు."

శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటన

గోపబంధునగర్, జనవరి 8:— ప్రధాని నెహ్రూ ఆరోగ్యపరిస్థితి నేడు కొంత మెరుగుపడినదని, నేటి ఉదయం ఆయన కొంతసేపు చదువుకోగలిగారని, కాంగ్రెస్ అధ్యక్షునితోసహా కొంతమంది అతిథులతో కొంతసేపు సంభాషించగలిగారని, శ్రీమతి ఇందిరాగాంధి నేటి ఉదయం విషయనిర్ణయసభసమావేశంలో ప్రకటించారు.

ఆయన్నికలుసుకొని ఆయన ప్రశాంతతను భంగపుచ్చరాదని నిన్న డాక్టర్లు కావించిన ఆదేశం పాటించబడవలసిన అవసరం కలదా అని ప్రశ్నించగా దానిని తుచ తప్పక పాటించనవసరంలేదని, ప్రధానిని ఇతరులతో సంభాషించడానికి అవకాశం కలిగించి, ఆయనకు అలసట కలిగించడం డాక్టర్లకు యిష్టంలేదని, కొంతమంది స్నేహితులు ఆయన్ని చూడడానికి వచ్చినప్పుడు ఈ నియమం అనుసరింపబడదని, నేటి ఉదయం శ్రీ కామరాజ్ నాడార్, ప్రధాని నెహ్రూను చూడడానికిరాగా ఆయనతో చర్చించడానికి ప్రధాని నెహ్రూ ఉద్యుక్తులైనారని, కాని శ్రీ కామరాజ్ తాను విషయనిర్ణయసభకు అర్జంటుగా వెళ్లవలసి వున్నదనే కారణంతో తెలివితేటలుగా ఈ చర్చను తప్పించారని శ్రీమతి ఇందిరాగాంధి తెలియజేశారు.

ప్రధాని నెహ్రూ ఆరోగ్యపరిస్థితి "చాల బాగున్నదని" నేటి ఉదయం ఒక కాంగ్రెస్ నాయకుడు అన్నారని ఒక విలేఖరి చెప్పగా "చాల బాగున్నదని" తాను చెప్పలేనని, బాగాఉన్నదని స్పష్టంగా చెప్పగలనని ఆమె తెలియచేశారు.

నేటిఉదయం డాక్టర్లు, ప్రధాని నెహ్రూను పరీక్షించారని, డాక్టర్ల అభిప్రాయాలనుబట్టి మనం ఎదురుచూడడం మంచిదని ఆమె అన్నారు. ఢిల్లీకి ప్రధాని నెహ్రూ త్వరలో చేరడానికి అవకాశంకలదా అని ప్రశ్నించగా ఈ విషయమై ఇంకా నిర్ణయం చేయలేదని ఆమె సమాధానమిచ్చారు.

నాయకుల విజ్ఞప్తి

ప్రధాని నెహ్రూ నేటి ఉదయం చాల ఆరోగ్యవంతంగాను ఉల్లాసంగాను ఉన్నారని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేటి ఉదయం ప్రధాని నెహ్రూను సందర్శించి వచ్చినపిమ్మట ప్రకటించారు.

కాంగ్రెస్ మహాసభకు విచ్చేయవలదని తాము ప్రధాని నెహ్రూను అభ్యర్థించామని, ఆయనకు అలసట కలిగించడం మంచిదికాదని, కనీసం ఆయన పూర్తిగా రెండురోజులు విశ్రాంతి తీసుకోవలసి వుంటుందని, శ్రీ కామరాజ్ తెలియజేశారు.

నిన్నరాత్రి ప్రధాని నెహ్రూకు బాగా నిద్రపట్టినదని, నిన్నటికంటె నేటి ఉదయం ఆయన బాగా ఉన్నారని, ఎక్కువ ఉత్సాహంగా ఉన్నారని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అన్నారు. ప్రధాని నెహ్రూ ఎప్పుడు ఢిల్లీ చేరుకోగలరని ప్రశ్నించగా, ఆ విషయం ఒకటి రెండురోజులలో నిర్ణయింపబడగలదని, కాంగ్రెస్ మహాసభకు హాజరు కావాలని ప్రధాని నెహ్రూ ఎంతో ఉత్సాహపడుతున్నప్పటికీ, మహాసభకు హాజరై అలసటచెందవలదని తామెల్లరు ఆయన్ని అభ్యర్థించామని శ్రీ శాస్త్రి తెలియచేశారు.

నేటిఉదయం శ్రీ కామరాజ్, ప్రధానినెహ్రూను చూచివచ్చారని, ప్రధాని నెహ్రూ చాల ఆరోగ్యవంతంగా చాల ఉల్లాసంగా ఉన్నారని నేడిచ్చట విషయనిర్ణాయక సంఘం సమావేశంకాగానే శ్రీ విజయానంద పట్నాయక్ ప్రకటించారు.

బయటకురావాలని ప్రధాని నెహ్రూ ఉత్సాహపడుతున్నారని, కాని కనీసం ఇంకొక రోజైనా విశ్రాంతి తీసుకోవలసినదిగా కాంగ్రెస్ అధ్యక్షునితోసహా డాక్టర్లు ఆయన్ని అభ్యర్థించారని శ్రీ పట్నాయక్ తెలియచేశారు.

సామాన్యుని జీవనమెట్లిది?

గోపబంధునగర్, జనవరి 8:— గతబడ్జెట్ ప్రతిపాదన తరువాత సామాన్యుని జీవనమెట్లిది?

మాజీ పంజాబ్ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి అయిన శ్రీ ఎన్. వి. గాడ్గిల్ నే డిక్కడ ప్రజాస్వామ్యం, సోషలిజం తీర్మానంపై ప్రసంగిస్తూ తనకు గడవడమేకష్టంగా ఉందన్నారు. క్రితంసారి బడ్జెట్ ప్రవేశపెట్టినతర్వాత జీవిక తనకుసైతం కష్టంకాగా ఏదో వ్రాసుకుని, ఇతరపనులు చేసుకుని సంపాదించుకోవలసి వస్తున్నదన్నారు. 'నా వంటివాడికే ఈ పరిస్థితి తప్పడం లేదంటే ఇక సామాన్యుని ఈతిబాధ లెటువంటివో ఎవరైనా ఇట్టే గ్రహించవచ్చు' అని ఆయన అన్నారు.

గ్రామోద్యోగుల ప్రత్యక్ష చర్య
ఫిబ్రవరి 7 నుండి ప్రారంభం

(ఆంధ్రప్రభవిలేఖరి)

ఎలమంచిలి, జనవరి 8:— తమకోర్కెలను ప్రభుత్వంచేత అంగీకరింపచేయడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయినందున ఫిబ్రవరి 7 వ తేదీనుండి ప్రత్యక్షచర్యతీసికోవాలని రాష్ట్ర గ్రామోద్యోగులసంఘం నిర్ణయించినట్లు రాష్ట్రగ్రామోద్యోగులసంఘం అధ్యక్షుడు శ్రీ కె. వీరభద్రరావు నిన్నయిక్కడ ప్రకటించారు.

జనవరి 25 వ తేదీన తాడేపల్లిగూడెంలో జరిగేసర్వసభ్య సమావేశంలో ఇకముందు అమలు జరిగే కార్యక్రమంపై తుదినిర్ణయం తీసికోగలమని శ్రీ వీరభద్రరావు తెలియజేశారు.

ప్రధానికి పనిభారం తగ్గించాలి
శ్రీ బల్వంతరాయ్ మెహతా సూచన

భువనేశ్వర్, జనవరి 8:— ఇకముందు ప్రధాని నెహ్రూకు పనిభారం కలిగించరాదని, ఈ మధ్య ఆయన చాల పనిచేసి ఎంతో అలసిపోయారని, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా నేడిచ్చట పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ సూచించారు.

ప్రధాని నెహ్రూకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు మొన్నగు సభలకు ఆహ్వానించి ఆయనకు అలసట కలిగించడం మంచిదికాదని, రాష్ట్ర ముఖ్యమంత్రులు సమావేశమై ఒక నిర్ణయానికి రావడం సమంజసంకాదా అని ఒక విలేఖరి ప్రశ్నించగా ఇట్టి నిర్ణయానికి రావడానికి అందరు సమావేశం కావాలా అని, ప్రధాని ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా ఆయన్ని ఆహ్వానించే వారు ఈ విషయాన్ని ఆలోచించుకోలేరా అని శ్రీ మెహతా సమాధానమిచ్చారు.

ప్రధాని, కొన్ని ప్రదేశాలను చూడాలని, ప్రజలను కలుసుకొని ప్రజల భావాలను తనకు తానుగా తెలుసుకోవాలని ఉత్సాహపడుతూ వుంటారని, అలాంటప్పుడు ఆయనకు ఎక్కువ కార్యక్రమాలు ఏర్పరచి మనం ఆయనకు అలసట కలిగించడం మంచిది కాదని శ్రీ మెహతా అన్నారు.

నెహ్రూ అస్వస్థతకు లండన్‌లో ఆందోళన

లండన్, జనవరి 7:— ప్రధాని నెహ్రూ అస్వస్థతనుగురించినవార్తలనులండన్‌లోని వార్తాపత్రికలన్నీ తొలిపుటలలో ప్రముఖంగా నేటి సాయంకాలం ప్రకటించాయి.

స్కాట్లండ్‌లోని తన నియోజకవర్గంలో పర్యటిస్తున్న బ్రిటిష్‌ప్రధాని సర్ ఎలెక్‌డగ్లస్ హ్యూమ్‌కు ఈ వార్త హుటాహుటిని అందజేయబడింది.

"మహారాష్ట్రలో గోవా విలీనం చేయాలి"
కామరాజ్‌కు గోవా ప్రతినిధుల విజ్ఞప్తి

గోపబంధు నగర్, జనవరి 8 :— మహారాష్ట్రలో గోవాను విలీనం చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను గోవా కాంగ్రెస్ ప్రతినిధులు కలుసుకుని నేడు విజ్ఞప్తి చేశారు. గోవా ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఆంథోనీ డిసౌజా నాయకత్వాన ప్రతినిధివర్గం శ్రీ కామరాజ్‌ను కలుసుకొన్నది.

ప్రధాని నెహ్రూను కలుసుకొని ఈ సమస్యను పరిశీలించగలనని శ్రీ కామరాజ్ హామీ యిచ్చారు.

బెంగుళూరు న్యాయ కళాశాల మూసివేత

బెంగుళూరు, జనవరి 8:— రేపటినుంచి స్థానిక ప్రభుత్వన్యాయకళాశాలను నిరవధికంగా మూసివేయనున్నట్లు మైసూర్ విద్యామంత్రి శ్రీ ఎస్. ఆర్., కాంతి విలేఖరులకు తెలియజేశారు. ఈ వారాంతానికి విద్యార్థుల సమ్మె పరిస్థితి మెరుగుకానిపక్షంలో ఇతర కాలేజీలన్నీకూడా మూసివేయగలమని ఆయన హెచ్చరించారు. ఇది ఇలా ఉండగా మామూలుగా కాలేజీకువచ్చి స్వధర్మం నిర్వహించవలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్స్ అందరూ విద్యార్థులకు విజ్ఞప్తిచేశారు.

జర్మెక్స్
చర్మ వ్యాధులకు


ఎగ్జిమా, ఏనుగు దురద, తామర, మొటిమలు, ఉడుకు బొబ్బలు, పుండు నివారించగలదు.
విటిల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు.

CASTOPHENE
CHOCOLATE LAXATIVE
మీ మలబద్ధ జబ్బులన్నింటికీ నిరపాయమైన, శీఘ్రంగా గుణమిచ్చు అమోఘ చికిత్స.
కాస్టోఫేన్ మాన్యుఫాక్చరింగ్ కం.
వర్లి, బొంబాయి—18.



మొహమెద్ అబూబేకర్ అండ్ కంపెనీ
95. తంబుచెట్టి వీధి, మదరాసు-1.
84. తూర్పు వెలి వీధి, మధుర. 65/11-12. [illegible] రోడ్డు, కలకత్తా. [illegible] రోడ్డు, [illegible]

సఫలసిద్ధపురుషులకు
సొగసైన బట్ట
మఫత్‌లాల్
గ్రూప్
సూటింగులు
MAFATLAL GROUP
మఫత్‌లాల్ గ్రూప్
న్యూ శోరక్ (శోరక్) అహమదాబాద్ . న్యూ శోరక్, నడియాద్ . స్టాండర్డ్, బొంబాయి . స్టాండర్డ్ (న్యూ చైనా), బొంబాయి : స్టాండర్డ్ దేవాన్ . సాస్సూన్, బొంబాయి . సాస్సూన్ (న్యూ యూనియన్) బొంబాయి , సూరత్ కాటన్, సూరత్ . మఫత్‌లాల్ ఫైన్, నవసారి.
Aiyar's MGS. 436 TL

సాంకేతిక విద్యాశాఖ, హైదరాబాద్
నోటిఫికేషన్

ఇందుమూలముగ తెలియపరచున దేమనగా సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, యింజనీరింగ్ సర్టిఫికెట్టులలో లోయర్, హ్యూయర్ గ్రేడు పరీక్షల ప్రవేశమునకు అభ్యర్థులను తయారుచేసే యింజనీరింగ్ ఇన్‌స్టిట్యూషనులకు పరిగణన (recognition) యివ్వబడును. ఆ ఇన్‌స్టిట్యూషనుల ప్రిన్సిపాల్సు తమవిషయంలో యింకను వివరములకు వెంటనే హైదరాబాద్, టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరు ఆఫీసుకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

డైరెక్టరు,
టెక్నికల్ ఎడ్యుకేషన్,
ఏ. పి. హైదరాబాద్.

కొత్త ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు
ఈ సంవత్సరాంతానికి రెండు నెలకొల్పబడే సూచన

న్యూఢిల్లీ, జనవరి 7:— ప్రధానంగా మందుగుండు ఉత్పత్తికై దేశంలో కొత్తగా నెలకొల్పనున్న ఆరు ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలోను బ్రిటన్, అమెరికాల సహకారంతో రెండు ఫ్యాక్టరీలు ఈ సంవత్సరాంతానికి నిర్మించబడవచ్చునని తెలుస్తున్నది.

సెయింట్ లూయీస్‌లోని అమెరికా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకి సంబంధించిన సామగ్రి భారత దేశానికి బదిలీ చేయబడవచ్చునని లోగడ వార్తలు వ్యాపించాయి. మూడు, నాలుగు నెలల్లో ఈ సామగ్రి రావచ్చునని అనుకుంటున్నారు.

సంగ్రహ ప్రకటనలు

సంస్మృతి

నా దత్తత తండ్రిగారయిన కీ. శే. శ్రీ తోట వెంకటసుబ్బయ్యగారు,ఉపాధ్యాయులు కవరింగ్‌పర్క్ర ప్రథమ సాంవత్సరికము 11—1—64 తేదీన మా స్వగృహం ఉమామహల్‌లో జరుపుటకు నిశ్చయించడమైనదని ఖాతాదారులకు, బంధుమిత్రులకు తెలియచేయడమైనది.

తోట కామేశ్వరరావు,
మచిలీపట్టణం, 9—1—64.

పుస్తకములు

హస్తప్రతులను స్థాపించండి. 300 జపానీస్ గృహపరిశ్రమల పుస్తకం చదవండి. ధర రు 10.
K. MANUBHAI & CO.
Anand (S.G.)

PROFESSIONAL

సంఖ్యా శాస్త్రజ్ఞుడు పండిట్ ప్రభాకర్‌గారి గొప్ప శిక్షణ్ ఛార్ట్. ఆరంభ మరియు ముగింపు మార్కెట్ రేట్లను సూచించును. మిక్కిలి ఖచ్చితమైనవి. లాభదాయకమైనది. గ్యారంటీతో అమ్మబడును. వెల రు. 12— అన్ని మార్కెట్లకు వెసరి రిపోర్టులు కూడా లభించును. S. P. NAIK—MORVI (Saurashtra).

వైద్యము
ఉబ్బసం మందు

ఢిల్లీజర్ ఉబ్బసం హిమాలయన్ మూలిక క్షీరవిలియనంతో 28—1—64 పౌర్ణమినాడు పుచ్చుకుంటే ఉబ్బసం,దమ్ము,పడిశం,పూపిరాడక పోవటం మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Sidh Baba Seva Ashram, P.O., Chitrakot, U.P.

వేలము ప్రకటన

గుడివాడ ప్రిన్సిపలు డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
OS 177/55 EP 241/59.
పిట్లూరి వెంకటేశ్వర్లు : డిక్రీహోల్డర్,
పురిటి కోటయ్య వగైరా జడ్జిమెంటు డెటర్లు

ఈ క్రింది దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. 27—1—64 తేదీ పగలు 11 గంటలు లగాయతు పై కోర్టువారి యెదుట బహిరంగముగా వేలం వేయబడును.

షెడ్యూలు

కృష్ణాజిల్లా, గుడివాడ సబు రిజిష్ట్రారువారి యిలాకా గుడివాడ పలివర్తిపాడు గ్రామంలోని యీ వెంబరు డిక్రీబాకీక్రింద హామీగా యుండి వేలము కావలసిన జడ్జిమెంటు డెటర్ల తాలూకు స్థిరాస్తి వివరం.

రీ సర్వే 230 రు యు. 7—35 సెంట్లలో ఉత్తరవుపైపు యు. 0—8 సెంట్లు మెర్క యిందులోని బిల్డింగులు వగైరాలకు హద్దులు : మునిసిపలు అసెస్మెంటు వెం. 11583 రు డోరు వెంబరు 11/92 రు తూర్పు నూజివీడు రోడ్డు మార్జిను అ. 41 లు. దక్షిణం కనికరం వీరాస్వామి స్థలం. అ 86 లు అం 6 లు, పడమర విస్సకోట వెంకటసుబ్బయ్య స్థలం అ 40 అం 9 లు, ఉత్తరం పువ్వుల నారాయణం స్థలం అ 79 లు యీహద్దులమధ్య 375 2/3 చతురపు గజముల స్థలమున్నూ, యిందులోని బిల్డింగులు, ప్రహరీ గోడలు, మెషినరీ వగైరా యావత్తు సామానులు సహా షుమారు కిమ్మత్తు రు. 3,000—00 భూమిశిస్తు యకరం 1 కి రు. 18—50 న. పై. లు వంతున చెల్లుతున్నది. మునిసిపల్ పన్ను అర్ధసంవత్సరమునకు రు. 144—39 న. పై. చెల్లుచున్నది.

జడ్జిమెంటు డెటర్సుకు పూరా హక్కులు కలవు.

ఇ. సి. దాఖలా లోబడవలసిన అన్యాక్రాంతములు లేవు.

జేడిఆర్ కిమ్మత్తు 80,000

గుడివాడ సబుకోర్టు ఫైలు ఎ. ఎస్. 33/61 రు లో తీర్పు ప్రకారం పదరు కోర్టు కిమ్మత్తు రు. 40,000.

గుడివాడ డి. మునసబు కోర్టువారి Upset price రు. 8,000

డి. హెచ్. ఆర్. కిమ్మత్తు 3,000

వేలంకాబడు ఆస్తిమీద 10—9—62 తేదీగల లీజు డీడు ప్రకారము కిమ్మత్తు 4,250

వేలం కాబడుఆస్తిమీద 10—1—1957 తేదీ గల లీజు డీడు ప్రకారం కిమ్మత్తు 4,000

(సం) ఎం. వెంకటేశ్వరరావు.
డిపోజిట్ తరపు అడ్వకేటు, గుడివాడ.

వేలం

మెర్సిడిజ్ బెన్జ్ బస్సులు, కొత్త పార్టు గేర్‌బాక్సు, క్రస్ ఆక్సిల్ మరి ఇతర స్పేర్సు క్రొంపేట స్టేట్ ట్రాన్సుపోర్టు వర్కుషాపు వద్ద 17—1—64 ఉ. 10—30 గంటలకు వేలము వేయబడును. మ్యురేస్, మద్రాస్—1.

నోటీసు

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, నల్కన్ ఇన్సూరెన్సు కంపెని లిమిటెడ్ బ్రాంచి ఆఫీసు 1—1—64 నుంచి విజయవాడలో పనిచేయడంలేదు. అందువల్ల మాఖాతాదారులందరు తమ ఉత్తర ప్రత్యుత్తరములను దిగువ అడ్రెసుకు పంపవలసిందిగా కోరుతున్నాము. నల్కన్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, నం. 73, వీర్‌నారిమన్ రోడ్డు, చర్చిగేటు, స్టేషన్ ఎదుట పోర్టు, బొంబాయి.

వి. సి. పెథల్వాడ్,
జనరల్ మేనేజరు.

నోటిఫికేషన్
గుడివాడ మునిసిపాలిటి

దిగువనికి పేర్ల టెండర్లు గుడివాడ మునిసిపాలిటి కమీషనరుచే, మునిసిపల్ ఆఫీసులో 20—1—64 తేదీ-సా. 4—30 గం. వరకు చేరులాగున కోరబడుతున్నవి. టెండరుదాఖ్యమెంట్లు గుడివాడ మునిసిపల్ ఆఫీసులో ఒక్కొక్కటి రు 5 — వంతున ఆఫీసువేళలలో 16—1—64 వరకు అమ్మబడును. మిగతా వివరములు మునిసిపల్ యింజనీరునుంచి ఆఫీసు వేళలలో తెలుసుకొనవచ్చును. ఒక్కొక్క టెండరుతో ఒక్కొక్కపనికి ధరావతుసొమ్ము క్రింద చెల్లించిన మునిసిపల్ రశీదు జతపరిచి పంపవలెను. టెండర్లు 20—1—64 తేదీ సా. 4—45 గం. కు తెరవబడును.

షెడ్యూలు

1. గుడివాడ మునిసిపాలిటీకి తక్కువ ఆదాయం గలవారికి గృహనిర్మాణ పథకంక్రింద 9 టెనెమెంట్సు నిర్మాణము.

ఎస్టిమేటు	రు. 35,770 —
డిపాజిట్టు	రు. 4,289 —

కమీషనరు.

తాళ్ళరేవు పంచాయతీ సమితి
నిట్ టెండరు నోటీసు నెం. 1/63—64

దిగువ పనులకు రిజిస్టర్డు కంట్రాక్టరుల నుండి విడివిడిగా సీలువేసిన టెండర్లు తాళ్ళరేవు పంచాయతిసమితి బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే ది. 20—1—64 మధ్యాహ్నము 3 గం. వరకు కోరబడుచున్నవి. టెండరుషరతులు ఇతరవివరములకు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరుగార్కి వ్రాసితెలుసుకొనవచ్చును.

1. తాళ్ళరేవు పంచాయితీసమితిఆఫీసు భవన నిర్మాణము
   ధరావత్తుసొమ్ము రు. 1213.
2. తాళ్ళరేవు కి విలేజిసెంటరు భవననిర్మాణము.
   ధరావత్తుసొమ్ము రు. 175.
3. గురజనాపల్లిస్కూలు భవన నిర్మాణము.
   ధరావత్తుసొమ్ము రు. 300.
4. పి. మల్లవరం స్కూలుభవనము మరామత్తులకు.
   ధరావత్తుసొమ్ము రు. 125.

ఆర్. వి. ఎస్. సూర్యనారాయణరాజు,
బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు, తాళ్ళరేవు.

టెండరు నోటీసు
భీమవరం మునిసిపాలిటి

1963—64 వ సంవత్సరమునకు మున్సిపలు సిబ్బందికి యూనిఫారం సప్లయి చేయు నిమిత్తము యీ క్రింది వివరములతో చీరెలు, జాకెట్లు గుడ్డలు, కాకిడిల్లు, కాకీమేటి సప్లయి చేయుటకుగాను ది. 15—1—1964 వ తేదీ సాయంకాలము గం. 4—00 ల వరకు సీలువేసిన టెండర్లు మున్సిపలు కమీషనరు గారిచే తీసుకొనబడును. టెండరు దాఖలుచేయువారు ఈ మున్సిపల్ ట్రెజరీలో రు. 50—లు ధరావతు చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

1. 60×60 నెం. 7 గ పొడవు, 48'' పన్నాగల పక్కారంగు నేత చీరలు. 158
2. 60×60 నేత జాకెట్టు గుడ్డ (పన్నా తెలుపుతూ రేటు యివ్వవలెను) 158 గజములు
3. బిన్నీ కంపెనీ కాకి డ్రిల్లు 765 గజములు
4. బిన్నీ కంపెనీ కాకి మ్యాట్ లేక ట్విల్లు 525 గజములు.

సయ్యద్ హుస్సేన్,
మున్సిపల్ కమీషనరు.

క్రీడాలోకం

దక్షిణమండలం ఓటమి: బెల్లియప్పచే సెంచరి

హైదరాబాద్, జనవరి 8:— గత మూడు రోజులనుంచి ఇక్కడ జరిగిన యం. సి. సి. దక్షిణమండలాల మధ్యజరిగిన క్రికెట్ పోటీలో యం. సి. సి. జట్టు ఇన్నింగ్సు, 27 పరుగుల తేడాతో గెల్చింది.

మొదటిరోజు ఆటలో దక్షిణమండలం 140 పరుగులు మాత్రమే చేసింది. యం. సి. సి. జట్టు తన మొదటి ఇన్నింగ్సులో 480 పరుగులు చేసింది. విల్సన్, బారింగ్టన్‌లు సెంచరీలు సాధించారు.

ఈ రోజు ఆట ప్రారంభమయ్యేసరికి, దక్షిణ మండలంజట్టు ఓటమి తప్పించుకోటానికి తన 2 వ ఇన్నింగ్సులో 341 పరుగులు చేయవలసి ఉంది. ఆట ప్రారంభంలోనే, ఒక్కపరుగు రాకముందే, హబీబ్ అహమ్మద్ వికెట్టు పోయింది. మరి ఆరుపరుగులు తర్వాత, అబ్బాస్ అలీబేగ్ వికెట్టుకూడా పోయింది. (దీనితో యం. సి. సి. జట్టుమీద టెస్టులలో ఆడే అవకాశం పోయిందని చెప్పవచ్చు.) కేప్టెన్ జయసింహా రంగంలోకి వచ్చాడు. పరిస్థితిని అదుపులో పెట్టాలని ప్రయత్నించాడు. దీనికి దూకుడుపద్ధతి అవలంబించాడు. వేగంగా పరుగులు సాధించటం ప్రారంభమయింది. 31 పరుగులు (6 బౌండరీలు) చేసిన తర్వాత జయసింహా వికెట్టు కోల్పోయాడు.

తర్వాత వచ్చిన బాట్స్‌మెన్ అందరూ ఇదే పద్ధతి అవలంబించారు. ఆటరక్తి కట్టింది. జయాపజయాల ప్రసక్తే లేనట్టు ఆటసాగింది.

జయసింహా తర్వాతవచ్చిన మిల్కాసింగ్ మొదట్లో జాగ్రత్తగా ఆడాడు. లంచ్‌ముందు జోరుచేశాడు. 2 బౌండరీలు చేసిన తర్వాత, మూడవబౌండరీచేయబోగా బౌండరీవద్ద ఎడ్రిక్ బంతిని పట్టేశాడు. మిల్కా చేసిన పెద్దస్కోరు ఇది. వెనువెంటనే క్రిపాల్ (0) వికెట్టు కూడా పడ్డది. లంచ్ విరామసమయానికి స్కోరు 5 వికెట్లకు 111 పరుగులు. ఇప్పటి వరకూ, ఎట్టిచలనం లేకుండా, శాంతంగా ఓపెనింగ్‌బాట్స్‌మన్‌బెలియప్ప ఆటలో ఉన్నాడు.

లంచ్ తర్వాత ఆట కఠినం వహించింది. బాట్సుమెన్ అందరూ ఇంకా జోరుగా పరుగులు చేశారు. అశోక్ ఆనంద్ 44 పరుగులుచేశాడు 'టీ' విరామసమయానికి బెలియప్ప 95 పరుగులతో ఆడుతునే ఉన్నాడు. అప్పటికి 6 వికెట్లు పడ్డాయి. 'టీ' విరామం తర్వాత, బెలియప్ప 104 పరుగులుచేసి, వికెట్ పోగొట్టుకొన్నాడు. ఈ 104 పరుగులలో 18 బౌండరీలు ఉన్నాయి. దీన్నిబట్టే 'లంచ్' తర్వాత ఆటలో ఎంతమార్పు వచ్చిందో మనం ఊహించవచ్చు. మహేంద్రకుమార్ (48) హబీబ్‌ఖాన్ (21) పరుగులు చేశారు. ఆట ఇంకా అయిదునిముషాలుంది. తొమ్మిదివికెట్లు పడి ఉన్నాయి. కుమార్, థామస్‌లు ఆడుతున్నారు. వీరిద్దరూ ఈ అయిదు నిముషాలు జాగ్రత్తగా ఆడాలనే ప్రయత్నించారు. దురదృష్టవశాత్తు "రన్ ఔట్" జరిగింది. ఇది వారి ఆడుట్లాకు నిదర్శనం.

తప్పగా ప్రారంభమయినపోటీ, ఇంతరసవత్తరంగా ముగియటం గొప్పసంగతి. యం. సి.సి. జట్టువారు విజయానికి అభినందనీయులు.

స్కోరు: దక్షిణమండలం: 140, 313 పరుగులు.

యం. సి. సి: 480 పరుగులు.

సాహిత్య అకాడమీ వ్యవహారాలు :
కార్యవర్గ నిర్మాణంలో ప్రాతక్రొత్తల కలయిక
శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి సూచన

విజయవాడ, జనవరి 7:— సాహిత్య అకాడమీ కార్యవర్గ నిర్మాణం ప్రాత క్రొత్తల మేలు కలయికగా వుండాలని అభిప్రాయపడుతూ శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రిగారు యిలా సూచన చేస్తున్నారు :

"జనవరి 18 వసమావేశం కాబోయే ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిలుకు ప్రాతకార్యవర్గాన్నే ఉంచేందుకుగాని, లేదా పూర్తిగా క్రొత్త కార్యవర్గాన్నే ఎన్నుకునేందుకుగాని లేదా కొందరు ప్రాతవారినీ, కొందరు క్రొత్తవారినీ ఎన్నుకునేందుకుగాని హక్కు ఉన్నది. కాని వెలువడే ప్రకటనలు మంచి వాతావరణాన్ని సృష్టించడంలేదు—ఇది విచార్యం.

పూర్తిగా ప్రాతకార్యవర్గమే ఉండాలంటే క్రొత్తవారి కవకాశంలేకుండాపోతుంది. పూర్తిగా క్రొత్త కార్యవర్గమే కావాలనిప్రచారంచేస్తే ప్రాతవారిని బుద్ధిపూర్వకంగా నిషేధించినట్లవుతుంది. ప్రాత క్రొత్తల మేలుకలయిక న్యాయముగా కన్పిస్తున్నది.

ఒక టరము సభ్యత్వం కలవారుకాని, రెండు టరముల సభ్యత్వం కలవారుకాని, వారి సభ్యత్వ కాలంలో ప్రాతకార్యవర్గం తిరిగిఎన్నుకోబడడానికి వీలులేనంత అపచారం చేసిందని పత్రికాముఖంగా గాని, సభాముఖంగాగాని చెప్పినట్లు కనబడదు. అంతేకాకుండా కార్యవర్గ తీర్మానాలన్నీ ప్రతిసంవత్సరం ఆమోదిస్తూనే ఉన్నారు. కార్యవర్గ సభ్యులు అకృత్యాలు చేస్తున్నారుకనుక, మేము సభ్యత్వానికి రాజీనామా నిస్తామనికాని, అసమ్మతిని తెలియపరుస్తామనికాని చెప్పలేదు. కార్యవర్గ సభ్యులలో దోషంఉంటే ఆ తీర్మానాలను ఆమోదించిన జనరల్ కౌన్సిల్ కూడా ఆ దోషాల నుండి తప్పించుకొనడానికి వీలులేదు.కనుక ప్రాత జనరల్ కౌన్సిల్‌లో ఉన్నవారు ఈ జనరల్ కౌన్సిల్‌లో ఉండడానికి వీలులేదని కూడా ఎవరయినా అనవచ్చు.

రెండు టరములు కార్యవర్గ సభ్యులుగా ఉన్నవారు నైతికంగా క్రొత్తవారికి అవకాశమివ్వాలంటారా—అదేసూత్రం జనరల్ కౌన్సిల్‌కుకూడా వర్తింపచేయవచ్చు. క్రొత్తవారికి అవకాశం ఇవ్వేపక్షంలో, కార్యనిర్వాహకవర్గంలో పనిచేయడానికి అన్నదాదులం సంసిద్ధంగానే ఉన్నాం. అయితే—క్రొత్తవారికవకాశం కల్పించేధోరణిలో, ప్రసంగించడం వేరు. ప్రాతవారిని నిషేధించే ధోరణిలో ప్రసంగించడంవేరు.ఒకరు ప్రాత కార్యవర్గం పనికిరాదంటే, మరియొకరు ప్రాత అధ్యక్షులు పనికిరారంటారు — ఎందుచేతనంటే కార్యనిర్వాహకవర్గాన్ని ఏర్పరచుకొని బాధ్యతను స్వీకరించినవారు అధ్యక్షు లేకనుక.

కార్యవర్గ సభ్యులలో ఏకొందరిపైనైనా సప్రమాణంగా పత్రికాముఖంగా నేడు ప్రకటనచేసే సభ్యులు దోషారోపణంచేస్తే, ఆ ఆరోపణలలోని యాథార్థ్యాన్ని ఎన్నికలలోపుగా సభ్యులమయిన మేము విచారించుకొని, అవి నిజమయేపక్షంలో ఆట్టివారిని ఎన్నుకోవడం మానివేస్తాం. అంతేకాని ఒకరిపై నొకరు నిషేధాజ్ఞ లిచ్చుకుంటే, అసహనం ద్వేషంగా మారి రచయితలమైన మనం గౌరవం కోల్పోతాం. అకాడమీలోకి ముఠాతత్వాలు తీసికొనివస్తే, అది రచ్చకెక్కి, ముఠాముక్కలవుతుంది. ప్రభుత్వమువారికి దీనియందసహ్యం కలిగితే తత్పరిణామాలందరికీ తెలుసు. లోగడ కృషి మట్టిపాలవుతుంది.

ఈ వివాదాలకు సభ్యులందరకూ సంబంధం లేకపోయినా ఫలితమాత్రం అందరకూ సమానమే. ఈ టరముకు ఇంచుమించుగా సగము మంది క్రొత్తవారు వచ్చారు. వారుకూడా దీనికి బాధ్యులే అవుతారు. ప్రభుత్వం భూరివిరాళమిచ్చినా సాహిత్య కార్యక్రమాలను నిర్వహించుకోలేని అప్రయోజకులుగా సభ్యులు బుజాపు వేసికొనకుందురుగాక!

నిజానికి క్రొత్త అధ్యక్షుడినీ, క్రొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం అనుచితంకాదు. కాని అది ప్రాతవారిపైగల అయిష్టం కారణంగామాత్రం జరగరాదు. స్వస్తి.

27 వ అంతర్జాతీయ ప్రాచ్య విజ్ఞానమహాసభ
అమెరికాలో జరపడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 8:— అంతర్జాతీయ ప్రాచ్యవిద్యావంతుల మహాసభ వచ్చేసంవత్సరం అమెరికాలో జరపడానికి నిన్న ఇక్కడ 26 వ మహాసభ సర్వసభ్య సమావేశం నిర్ణయించింది. వెనకటి మహాసభల కార్యదర్శులు, కార్యాచరణ కమిటీ నియమించిన సభ్యుడు సమావేశస్థలాన్ని నిర్దేశించి, ఏర్పాటులను గురించి స్థానికాధికారులతో చర్చిస్తారు.

జర్నలిసులచే తూర్పు పాక్ అసెంబ్లీ కార్యక్రమాలు బహిష్కరణ

ఢాకా, జనవరి 7:—అసెంబ్లీ కార్యక్రమాల వార్తలపై ఆచరణ యోగ్యంగాని నిర్బంధాలను అమలు పర్చినందుకు నిరసన సూచకంగా తూర్పు పాకిస్తాన్ అసెంబ్లీ కార్యక్రమాలకు నిన్నవార్తాపత్రికల రిపోర్టర్లు హాజరుకాలేదు.

పరిస్థితి చక్కబడే వరకూ ఈ బహిష్కరణ కొనసాగుతుంది.

అలంపూర్ తాలూకాలో వేరుసెనగకు సాంద్రవ్యవసాయం

మహబూబ్‌నగర్, జనవరి 7:— అలంపూర్ తాలూకాలో రాజోళిబండ మళ్ళింపుపథకంక్రింద వేరుసెనగపంటకు సాంద్రవ్యవసాయ కార్యక్రమాన్ని అమలుపరుస్తున్నారు. వేరుసెనగ వేసే రైతులకు అప్పులు మంజూరుచేస్తారు. దీనికిగానులక్ష రూపాయలు కేటాయింపబడ్డాయి.

నల్గొండజిల్లాకు ప్రదర్శనలకమిటీ

నల్గొండ, జనవరి 7:— జిల్లాస్థాయి ప్రదర్శనలు ప్రతిసంవత్సరం జరపడానికి జిల్లా ఆఫీసర్లసమావేశంలో నిర్ణయింపబడినది. కలెక్టరు శ్రీ కె. బి. లాల్ అధ్యక్షత వహించారు. ప్రదర్శనల కమిటీనికూడా సమావేశం ఏర్పాటు చేసింది. 1964 ఏప్రిల్‌లో మొదటిప్రదర్శన జరపడానికి కమిటీ నిర్ణయించింది.

గుల్బర్గా, జనవరి 7:—కుష్ఠురోగ నిరోధక తాలూకాలలో సహాయక కార్యక్రమాలకు లక్ష రూపాయలను మైసూర్ ప్రభుత్వం కేటాయించింది.

కాకినాడలో ఎన్. సి. సి. ప్రదర్శనలు

కాకినాడ, జనవరి 7:—ఆరవ ఆంధ్ర బి. ఎన్. ఎన్. సి. సి. (వాల్తేర్) సమావేశం మొన్నటికి పూర్తి అయింది. నాటి ప్రధాన అతిథి కలెక్టర్ డాక్టర్ రాం. కె. వేపా.

ఆహూతులకు శిబిరం కమాండెంటు మేజర్ రమణ స్వాగతం పలుకుతూ ఈ శిక్షణ ప్రయోజనంగూర్చి చెప్పారు. ఎన్. సి. సి. కేడెట్లు బయొనెట్ ప్రయోగం, సమరక్రీడ ప్రదర్శింపబడినవి.

భారత సైనిక సంప్రదాయాలను పున్నింపవలసిందిగా కేడెట్లను డాక్టర్ వేపా ప్రబోధించారు. డాక్టర్ వేపా సతీమణి బహుమతులు పంచిపెట్టారు.

కెప్టెన్ రామారావు వందనసమర్పణ చేశారు.

హైదరాబాద్, జనవరి 8:— వ్యవసాయ కూలీల (మగవారి) వెలసరి జీతం రు. 50 నుంచి రు. 75 కు, (ఆడవారి) జీతం రు. 45 నుంచి రు. 70 కు పెంచాలని ప్రభుత్వాన్ని నిన్న ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ ఫారం పనివారల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఏ. బాలరెడ్డి కోరారు. గత ఆగస్టు నెలలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ సిఫార్సు చేసిన వేతనాలను కూడా అమలుపరచ్చడం జరుగలేదన్నారు.

దక్షిణ రైల్వే
నోటీసు

తుని, గుల్లిపాడు రైల్వేస్టేషనుల మధ్య వామవరం క్రాసింగ్ స్టేషను 15—1—64 నుంచి దక్షిణరైల్వే అంతటికి లోకల్ బుకింగులో ప్యాసెంజరు ట్రాఫిక్కుకు, వారి లగేజికి ప్రారంభించబడును. బండి నం. 48, 76 ఎగువవైపునున్ను, నం. 75, 47, 71 దిగువవైపునున్ను పబ్లిక్ ట్రాఫిక్కుకు యిచట ఆగును. ప్రజలకు టిక్కెట్లు యివ్వబడు మొట్టమొదటి బండి నం. 48 పూరీ—హైదరాబాద్ ప్యాసెంజరు ఈ స్టేషనువద్ద 15—1—64 తేదీ ఉ. 9—53 గం. కు చేరును.

విజయవాడ, అనుమతిని
6—1—64. డివిజనల్ సూపరింటెండెంటు.

దక్షిణ రైల్వే
నోటీసు

మనుబోలు—వెంకటాచలం రైల్వేస్టేషన్ల మధ్య కొమ్మరపూడి క్రాసింగు స్టేషను 15—1—64 నుంచి దక్షిణరైల్వే అంతటికీ, లోకల్ బుకింగులో ప్యాసెంజరు ట్రాఫిక్కుకు వారి లగేజికి ప్రారంభింపబడును. బండి నం. 72, 440, 80 ఎగువవైపున్ను, నం. 79, 439, దిగువవైపున్ను, పబ్లిక్ ట్రాఫిక్కుకు ఇక్కడ ఆగును. ప్రజలకు టిక్కెట్లు జారీచేయబడు మొదటిబండి 440 బి. ఎ. జి. ఆర్. జి.డి.ఆర్. ప్యాసెంజరు ఈ స్టేషనుకు 15—1—64 తేది ఉ. 8—40 గం.కు చేరును.

విజయవాడ, అనుమతిని,
3—1—64. డివిజనల్ సూపరింటెండెంటు.

టెండరు
పసలపూడి గ్రామపంచాయతీ

తూర్పు గోదావరిజిల్లా పసలపూడి గ్రామ పంచాయతీ ఏరియాలో యీ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు ది. 20—1—1964 మధ్యాహ్నము గం. 2 ల వరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడును. ఆఫీసు సప్లయిచేయు టెండరుఫారం పూర్తిచేసి, డిపాజిట్టు కట్టిన రశీదు జతపరచి పంపుకొనవలెను. హాజరైన టెండరుదారుల సమక్షములో ఆరోజుననే గం. 2—30 లకు తెరువబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

పని పేరు.	ఎస్టిమేటు.	డిపాజిట్టు.
1. సుబ్బారాయుడు గుడివీధి స్త్రీల పాయిఖానా చొడ్డికి గోడలు పెట్టుట.	రూ. 2100—00	రూ. 105—00
2. ఆది ఆంధ్ర పేటలో స్త్రీల పాయిఖానా చొడ్డికి గోడలు కట్టుట.	రూ. 1430—00	రూ. 72—00
3. దేవాంగుల పేటలో స్త్రీల పాయిఖానాచొడ్డికి గోడలు కట్టుట.	రూ. 2950—00	రూ. 148—00
4. హరిజన పేటలో స్త్రీల పాయిఖానాచొడ్డికి గోడలు కట్టుట.	రూ. 1000—00	రూ. 50—00
5. వరాలవారి పాలెంలో నుయ్యి త్రవ్వుట.	రూ. 680—00	రూ. 34—00

పసలపూడి, (సం.) యం. యన్. మూర్తి,
4—1—1964. ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

దక్షిణ రైల్వే
వేలం నోటీసు

గుంటూరునుంచి విజయవాడకు 25—6—63 తేదీ నం. 29 ఇన్‌వాయిసు క్రింద బుక్కు చేయబడిన ఇంటికిప్పు పెంకులు, రిడ్జెస్ కలిగిన సి. ఆర్. సి. జి—24260 నంబరుగల సరుకులు డెలివరీ తీసుకొనబడక విజయవాడ బ్రాడ్‌గేజి గుడ్సుషెడ్డువద్ద పడివున్నవి. పదరు సరుకులు విజయవాడ, బి. జి. గుడ్సుషెడ్డువద్ద, 20—1—64 సోమవారము ఉ. 10 గం.కు వేలము వేయబడును.

వేలం వివరములకు, షరతులకు దయచేసి విజయవాడ స్టేషన్ సూపరింటెండెంటును కలుసుకొనండి.

విజయవాడ. డివిజనల్ సూపరింటెండెంటు.

టెండరు నోటీసు
నిడుబ్రోలు పంచాయతీ

గుంటూరు జిల్లా, నిడుబ్రోలు పంచాయతీ యేరియాలో యీ దిగువ నుదహరించిన పనులు చేయుటకు యీ పంచాయతీ యొక్క రిజిష్టర్డు కంట్రాక్టర్లవద్ద నుండి మాత్రమే సీలువేయబడిన టెండర్లు నిడుబ్రోలు పంచాయతీ ఆఫీసులో ది. 18—1—64 తేదీ సాయంత్రం 4 గంటలవరకు యీ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రము 4-30 గం. లకు తెరువబడును. తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును.

వ. నెం.	పని వివరము.	ఎస్టిమేటు మొత్తం.	ధరావత్తు.
1.	డఫ్‌పేటలోని నన్నాసాహెబు వీధికి మేసనరీ డ్రైను నిర్మించుట.	రూ. 2400—00	రూ. 120—00
2.	డఫ్‌పేటలోని అసిస్టెంటు కరణం వీధికి మేసనరీ డ్రైను నిర్మించుట.	రూ. 5000—00	రూ. 250—00
3.	డఫ్‌పేటలోని మొదటి క్రాసు వీధికి పక్కా మేసనరీ డ్రైను నిర్మించుట.	రూ. 2500—00	రూ. 125—00
4.	డఫ్‌పేటలోని రెండవ క్రాసు వీధికి పక్కా మేసనరీ డ్రైను నిర్మించుట.	రూ. 4250—00	రూ. 215—00
5.	డఫ్‌పేటలోని పినపాల వాగభూషణం వీధికి పక్కా మేసనరీ డ్రైను నిర్మించుట.	రూ. 3400—00	రూ. 170—00

పంచాయతీ ఆఫీసు, (సం.) యమ్. నాగేశ్వరరావు. బి. కాం.,
నిడుబ్రోలు తే. 6—1—64. కార్యనిర్వహణాధికారి. నిడుబ్రోలు పంచాయతీ.

టెండరు నోటీసు
డోకిపర్రు పంచాయతీ

కృష్ణాజిల్లా డోకిపర్రు పంచాయతీ తాలూకు యీ క్రింద వివరింపబడిన పనులు చేయుటకుగాను పంచాయతీ కార్యనిర్వహణ అధికారిచే ది. 16—1—64 వ తేదీ మధ్యాహ్నం 2—0 గంటలలోగా సీల్డు టెండర్లు తీసుకొనబడును. సదరు టెండర్లు అదేతేదిన 2—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ప్రతిటెండరుదారు 5% డిపాజిట్టు చెల్లించి రసీదు టెండరుతో జతపరచవలయును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పనిపేరు	ఎస్టిమేటు మొత్తము రు.	ధరావతు రు.
1. విలేజిసరీ కేవిలేజి సబ్‌సెంటరు భవన నిర్మాణము.	9000—	450—
2. శ్రీ జి. నందయ్యగారి యింటివద్దనుండి శ్రీ డి. రామమోహనరావుగారి యింటివరకు మెటలురోడ్డు రిపేరు	1250—	65—
3. రావిచెట్టు వద్దనుండి శ్రీ వి. భూషయ్యగారి యింటివరకుగల రోడ్డు రిపేరు, క్వారీరబ్బిసుతో	900—	45—
4. శ్రీహరిరావుపేటలో జోగి ఏడుకొండలు యింట వద్దనుండి శ్రీ జి. అక్కమ్మయ్యగారి యింటివరకు రబ్బిసుతో రిపేరుచేయుట.	630—	32—
5. శ్రీ విడియాల సూర్యేశ్వరలింగం యింటివద్ద నుండి వి. సుబ్బారాయుడు యింటివరకుగలరోడ్డు రబ్బిసుతో రిపేరుచేయుట.	630	32—
6. పెదమాలపల్లిలోని మురుగుకాలువనుండి శ్రీ ... యింటివరకు మట్టితో లెవెలు పెంచి తుకకేయుట.	900—	45—
7. పంచాయతీ ఆఫీసు కుడిప్రక్కగలరోడ్డు శ్రీ పోలవరపు ధర్మరాజుగారి యింటివద్ద నుండి, శ్రీ పోలవరపు సుబ్బారావుగారి యింటివరకు రబ్బిసువేయుట.	2000—	100—
8. లంకాదొడ్డిలో శ్రీ రామాలయము నుండి మంతినీడు గుంటవరకుగల రోడ్డు క్వారీరబ్బిసు వేయుట.	2800—	140—

(సం.) యి. నాగేశ్వరరావు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, విలేజి పంచాయతీ, డోకిపర్రు, గుడివాడ తాలూకా.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు - ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు
కొత్తగూడెం థెర్మాల్ స్కీము

TENDER NOTICE NO: CEC/KTS/1/Dt. 6-1-64.

దిగువ తెలిపిన పనులకు సీల్డు టెండర్లు హైదరాబాద్, 5—9—261 కింగ్‌కోటి రోడ్డు, ఆంధ్రప్రదేశ్‌స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు చీఫ్‌యింజనీరు,సివిల్,చే ఆయనఆఫీసులో 31—1—64 మ. 3 గం. వరకు తీసుకొనబడును.

పనిపేరు.	లక్షల రూపాయలలో పనుల సుమారు విలువ.	టెండరు ఖరీదు.	ధరావతు సొమ్ము డిపాజిట్టు.	పనులు ముగింపవలసిన కాలము.
1. కొత్తగూడెం తాలూకా పాల్వంచలో హాస్టల్ నిర్మాణము.	1.90	10—00	4750—	30—6—64
2. పాల్వంచలో రెస్టు హౌసు నిర్మాణము.	1.07	10—00	2675—	30—6—64

2. కంట్రాక్టు ఫారం — లంప్సం.

3. టెండర్లు పెట్టదలచినవారు వివిధ బిల్డింగులకు అవసరమైనన్ని టెండరు స్పెసిఫికేషనులు లిఖితపూర్వకమైన దరఖాస్తుమీద తాము ఏ బిల్డింగుకు టెండరు పెడుతున్నది నిర్దేశిస్తూ, 16—1—64 నుంచి ఆఫీసు వేళలలో హైదరాబాద్—1, కింగ్‌కోటి రోడ్ 5—9—261, సివిల్, చీఫ్ యింజనీరునుంచి పొందవచ్చును. ఒక్కొక్క టెండరు స్పెసిఫికేషన్ ఖరీదుక్రింద పైన తెలిపిన సొమ్ముకు, కొత్తగూడెం తాలూకా, పాల్వంచ, కొత్తగూడెం తెర్మాల్ స్కీం, సివిల్, సూపరింటెండింగ్ యింజనీరుపేర, క్రాసుచేసిన డిమాండు డ్రాఫ్టు, దరఖాస్తుతో జతపరిచి పంపవలెను. క్రాసుచేసిన డిమాండు డ్రాఫ్టు హైదరాబాద్ స్టేట్ బ్యాంకుకుగాని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాకుగాని, ఏ యితర షెడ్యూల్డు బ్యాంకుకుగాని చెందివుండి కొత్తగూడెం, హైదరాబాద్ స్టేట్‌బ్యాంకులో చెల్లింపబడదగి వుండవలెను. సేల్సుటాక్సు క్రింద 20 న. పై. విడిగా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులోగాని, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, ఆంధ్రప్రదేశ్‌లో ఏ ట్రెజరీ ఆఫీసులోగాని "XIII—Other taxes and duties' అకౌంటు హెడ్ క్రింద చెల్లించి సదరు చలాను జతపరచవలెను. సేల్సుటాక్సు, స్పెసిఫికేషను కొరకు దరఖాస్తుతో కలిపి పంపవచ్చును. పై డిమాండు డ్రాఫ్టు, చలాను లేకుండ టెండరు స్పెసిఫికేషనుకు పంపే దరఖాస్తు గమనింపబడదు. మణి ఆర్డర్లుగాని చెక్కులుగాని అంగీకరింపబడవు.

4. టెండరుదారు ధరావతు సొమ్ము కొత్తగూడెం, హైదరాబాద్ స్టేట్‌బ్యాంకులో చెల్లింపబడేట్లు, పాల్వంచ, కొత్తగూడెం తెర్మాల్ స్కీం, సివిల్, సూపరింటెండింగ్ యింజనీరు పేర డిమాండు డ్రాఫ్టు తీసుకొని దానిని టెండరుతో జతపరిచి పంపవలెను.

5. టెండర్లు 31—1—64 మ. 4 గం. కు దిగువ సంతకందారుచేగాని ఆయన నామినీచేగాని హాజరైన టెండరుదారుల లేదా అధికారము పొందినవారి ప్రతినిధుల సమక్షమున తెరవబడును.

Telegram: HYDRAULICS.
Tele Phone: 33954.

కే. ఏ. శ్రీనివాసరావు,
చీఫ్ యింజనీర్ (సివిల్).

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్
అడ్వర్‌టైజుమెంటు (నెం. 31) 1963-64
పోటీ పరీక్ష - బి.ఏ., ప్రీ యూనివర్శిటీ కోర్సు ప్రమాణములలో- కొన్ని ఉద్యోగములకు రిక్రూటుమెంటు నిమిత్తం

దిగువ ఉద్యోగములకు డైరెక్టు రిక్రూట్‌మెంటు నిమిత్తం పోటీపరీక్షకు దరఖాస్తులు 6—2—64 సా. 5 గం. వరకు కోరబడుచున్నవి.

గ్రూపు—2—ఏ—సర్వీసులు—బి. ఏ (పాసు) ప్రమాణం పరీక్ష

ఉద్యోగం పేరు—సర్వీసు	ఖాళీలసంఖ్య
1. ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ సబార్డినేట్ సర్వీసులో కో ఆపరేటివు సొసైటీల సీనియర్ ఇన్‌స్పెక్టర్లు	22
2. ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసులో ప్రొహిబిషన్ రివిన్యూ ఇన్‌స్పెక్టర్లు	20
3. ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కమీషనర్సు సబార్డినేటు సర్వీసులో 3 వ గ్రేడు మునిసిపల్ కమీషనర్లు	2
4. ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ సబార్డినేట్ సర్వీసులో రిజర్వు సబ్‌రిజిస్ట్రారులు	5
5. ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ అండ్ అకౌంట్సు సబార్డినేటు సర్వీసులో లోకల్‌ఫండ్ అకౌంట్సు డిస్ట్రిక్టు ఇన్‌స్పెక్టర్లు	1

గ్రూపు 3 సర్వీసులు—ప్రీ యూనివర్శిటీ కోర్సు లేదా హైయ్యర్ సెకండరీ సర్టిఫికెట్ (మల్టీపర్పస్) ప్రమాణం పరీక్ష

1. ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివు సబార్డినేట్ సర్వీసులో (షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు, వెనుకబడ్డ తరగతులకు మాత్రమే) సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్	28
2. ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ సబార్డినేట్ సర్వీసులో జూనియర్ ఇన్‌స్పెక్టర్స్ ఆఫ్ కో ఆపరేటివు సొసైటీస్	50
3. ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ సబార్డినేట్ సర్వీసులో (షెడ్యూల్డు కులాలకు మాత్రమే) రిజర్వు సబ్‌రిజిస్ట్రార్స్	1

నోటు: 1. ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ సబార్డినేటు సర్వీసులో కో ఆపరేటివు సొసైటీల సీనియర్ ఇన్‌స్పెక్టర్సు 50 ఖాళీలలో 30, మరియు జూనియర్ ఇన్‌స్పెక్టర్సు ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్ 50 ఖాళీలలో 30, గ్రేడు 3 మునిసిపల్ కమీషనర్ల రెండు ఖాళీలు తెలంగాణా ఏరియాలో 15 సంవత్సరాల డామిసైల్ అర్హతగల అభ్యర్థులచే మాత్రమే భర్తీచేయబడుటకు రిజర్వుగావుంపబడి యున్నవి.

వయఃపరిమితి, యితర అర్హతలను గురించి పూర్తివివరములు, దరఖాస్తుఫారము 'హైదరాబాద్—దక్కన్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీసు కమిషన్ సెక్రటరీ' నుండి పొందవచ్చును. ఇందుకుగాను ఉద్యోగము పేరు తెలుపుతూ, లిఖితపూర్వకముగా రిక్విజిషన్ పంపవలెను. స్వంత అడ్రసు వ్రాసి 20 న. పై. పోస్టేజి అంటించిన 25 సెం. మీ×10 సెం. మీ. సైజు కవరున్ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీసు కమిషన్ అసిస్టెంటు సెక్రటరీకి చెల్లింపబడేటట్లు 50 న. పై. లకు క్రాసు చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరున్ను రిక్విజిషనుకు జతపరచిపంపవలెను. సక్రమమైన ఫారములోలేని రిక్విజిషనులు గమనింపబడవు.

ప్రీయూనివర్శిటీ కోర్సు ప్రమాణములో 3 వ గ్రూపు సర్వీసుల ఉద్యోగములకు దరఖాస్తులు పెట్టుకొను అభ్యర్థులు తమకు ప్రీ యూనివర్శిటీకోర్సు ప్రమాణం పరీక్షకు 3 వ గ్రూపు సర్వీసులకు దరఖాస్తుఫారములు కావలెనని నిర్దిష్టముగా తెలుపవలెను.

KAP AUTO-PARTS

కే ఏ పి ఆటో భాగములు
భద్రతకు మీ నిరంతర
సహచరులు

A-I.

ఉన్మాద చికిత్స

ఒక రోజు మందు ఎంత లాభము కలుగును
వది రోజుల మందు వెల రు. 25/- మెంటల్ ఆయిల్ వెల రు. 8 —
ఠాణాపై ద్వా. వం. మనోహర్‌లాల్ మిశ్రా
హాస్పిటల్, ఉన్మాద చికిత్సాలయం,
చౌక్ మైదాన్ ఖాన్, చార్మినార్
హైదరాబాద్ — ఆం. ప్ర.



తూర్పు గోదావరిలో అల్యూమినం ఫ్యాక్టరీ

త్వరలో స్థాపింపబడగలదని మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రకటన

(మన విలేఖరి) అమలాపురం, జనవరి 7.—

రవాణాశాఖమంత్రి శ్రీ బి వి. గురుమూర్తి తూర్పుగోదావరి జిల్లాలో అల్యూమినంఫ్యాక్టరీ త్వరలోనే ప్రారంభంకాగలదని నిన్న ఉదయం ఇక్కడ చెప్పారు.

మంత్రికి ఇక్కడ పౌరసన్మానం జరిగింది. మున్సిపల్ ఛైర్మన్ శ్రీ రవణం రామచంద్రరావు సన్మానపత్రం సమర్పించారు.

కాసుమిక్కి స్వర్ణకారులసంఘం అధ్యక్షుడు శ్రీ యం. సుబ్బారావు, తాలూకా కాంగ్రెసుకు చెందిన శ్రీ ఎస్. యం. ఖాన్, తాలూకా మిల్లర్ల వర్తకుల తరుపున శ్రీ నల్ల శ్రీరాములు విజ్ఞాపనపత్రాలు మంత్రికి సమర్పించారు. కోనసీమలో రాకపోక సౌకర్యాలు అభివృద్ధి చేయాలని మంత్రిని అభ్యర్థించారు.

స్వర్ణకారుల సౌకర్యార్థం శ్రీ కృష్ణమాచారి తీసుకువచ్చిన సంస్కరణలకు కృతజ్ఞత చెప్పి, స్వర్ణకారుల పరిస్థితిని మెరుగు పరచవలసిందని స్వర్ణకారుల సంఘం మంత్రిని అర్థించింది.

ఆరోగ్యం, అందం తొణికిసలాడేటట్లు పట్టణాన్ని రూపొందించేందుకు మున్సిపాలిటీ కృషిచేయాలని మంత్రి సలహా యిచ్చారు.

మురుగు నివారణ విషయంలోను, పారిశుద్ధ్యశాఖ సిబ్బందికి గృహవసతి విషయంలోను ఆయన పూర్తిగా సహకరించగలనని మాట యిచ్చారు.

జిల్లాలో నిర్మింపనున్న అల్యూమినం ఫ్యాక్టరీ స్వర్ణకారుల కష్టాలను తొలగింపగలదని ఆయన వచించారు.

శ్రీ డి. యం. సోమయాజులు (బాబాయి) చీఫ్‌విప్ శ్రీ సుబ్బరాజు, శ్రీ ఆర్. రామలింగరాజు (జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు), శ్రీ కె. సూర్యనారాయణ, శ్రీ సి. హెచ్. సింగిసెట్టి (యం. ఎల్. ఎ.) శ్రీయుతులు యస్. డి. వరహాలరాజు, ఎ. చిట్టబ్బాయి, బోళ్ళ సత్యనారాయణమూర్తి, (అమలాపురం, భీమనపల్లి, నగరం సమితుల అధ్యక్షులు) శ్రీ నడింపల్లి రామభద్రరాజు, శ్రీ వి. వెంకటేశ్వరరావు (ఆర్. డి. ఓ.) కూడా సభలో వున్నారు.

నెల్లూరు జిల్లాలో క్షామ పరిస్థితులు

శ్రీ ఆనం సంజీవరెడ్డి వివరణ

నెల్లూరు, జనవరి 7:— నెల్లూరు జిల్లా [illegible] జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి తెలియజేశారు. ఆయన జిల్లాలోని సమితుల అధ్యక్షులతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో పర్యటించివచ్చి అచ్చటి పరిస్థితులను గురించి తన అభిప్రాయాలు ప్రకటించారు. బియ్యం ధరలు విపరీతంగా పెంచవద్దని ఆయన రైస్‌మిల్లర్లకు, ఆహారధాన్యాలవర్తకులకు విజ్ఞప్తి చేశారు.

రెవిన్యూ శాఖలోని చిన్న ఉద్యోగులలో లంచగొండితనం ప్రబలివున్నదని చెప్పారు. తరుగు ప్రాంతాలలో యిదివరకే పొకడిపోలు నెలకొల్పడానికి కలెక్టర్ చేసిన ప్రయత్నానికి రెవిన్యూ ఉద్యోగులు విఘాతం కలిగించారని కూడా ఆయన ఆరోపించారు. లంచగొండి ఉద్యోగులపై చర్య తీసుకోవలసిందిగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గ్రామాలలో పర్యటించి, అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన పరిషత్ ఛైర్మన్ శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి ప్రజాసేవాసక్తిని శ్రీ సంజీవరెడ్డి ప్రశంసించారు.

ఇంతకుముందు శ్రీ సంజీవరెడ్డి పెమ్మారెడ్డి పాళెంలో పశువైద్య ప్రథమచికిత్సా కేంద్రానికి, వీధి దీపాలకు చింతవేరికలో సహకార సంఘం గిడ్డంగులకు ప్రారంభోత్సవం చేశారు.

స్వతంత్రపార్టీయందు అభిమానంగలవారు అధ్యక్షులుగాగల సమితుల పరిపాలనను పరిశీలించవలసిందిగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు ఇ. కుమారస్వామిరెడ్డి, ఆర్. దశరథరామిరెడ్డి, పి. వెంకటస్వామిరెడ్డి, కె. రఘునాథరెడ్డి, (నాయుడుపేట, వెంకటాచలం, వెంకటగిరి, పొదలకూరు సమితుల అధ్యక్షులు. కె. రామయ్య చౌదరి (యం. ఎల్. ఎ.) పి. వెంకటరెడ్డి (యం. ఎల్. ఎ.) కె. చిన్నయ్య (జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి) మాట్లాడారు.

కొవూరు సమితి అధ్యక్షుడు శ్రీ కె. శ్రీనివాసులురెడ్డి వందనసమర్పణ చేశారు.

శ్రీ చంద్రశేఖరరెడ్డి తాటియాకుల దిబ్బలో వీధిదీపాలకు ప్రారంభోత్సవం చేశారు. చింతవేరిక సమితి ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఆరోజునే ఆయన పెమ్మారెడ్డి పాళెంలో మంచినీటి పథకానికి ప్రారంభోత్సవం చేశారు.

వెంకటగిరి సమితి అధ్యక్షుడు శ్రీ పి. వెంకటస్వామి రెడ్డి చింతవేరికలో దీపాలకు ప్రారంభోత్సవం చేశారు. వెలిగంట్ల సమితి అధ్యక్షుడు శ్రీ పి. వెంకటరెడ్డి (యం. ఎల్. ఎ.) పెమ్మారెడ్డి పాళెంలో గ్రామసహాయ సేవ శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు.

నూజివీడులో రామకోటి వార్షికోత్సవాలు

నూజివీడు, జనవరి 7:— నూజివీడులోని శ్రీ సీతారామమందిరంలో శ్రీ సీతారామ నామ సంకీర్తనా వార్షికోత్సవాలు మొన్న ప్రారంభమైనవి. ఇవి ఈనెల 11 వ తేదీవరకు జరుగుతవి.

ప్రతిరోజూ ఆధ్యాత్మరామాయణ గానం, గీతోపన్యాసం, ఉపన్యాసం, హరికథ, సంగీత కార్యక్రమం, పూజలు జరుగుతున్నవి.

నర్సాపురం సమితిలో రోడ్ల అభివృద్ధికి ధనం మంజూరు

ఏకగ్రీవంగా కొత్త బడ్జెట్ ఆమోదం

నర్సాపురం, జనవరి 2:— నర్సాపురం పంచాయతీ సమితి 1964—65 సంవత్సరంబడ్జెట్టు, గత 30 వ తేదీన సమితి సాధారణ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

సమితిలోని రవాణా సౌకర్యాలు అభివృద్ధి చేయుటకుగాను రు. 50,000 లు 63—64 సంవత్సరంలోను, రు. 65,000 లు 64—65 సంవత్సరములోను ఖర్చుపెట్టుటకు కేటాయించబడినవి.

సదరు సొమ్ముతో నరసాపురం ప్రక్కిలంక రోడ్డు నుండి వినుగువానిలంక రోడ్డు, మట్టి రోడ్డు 4 మైళ్ళును, 6 ఫర్లాంగులు కంకర రోడ్డు, వేరేడుమిల్లి పెదజిరోడ్డులు రు.7,000లు ఖర్చుపెట్టి గుర్రాలకోడు మీద వంతెన వేయబడినవి. మేడపాడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనమునకు గాను రూ. 38,000 లు కేటాయించ బడినవి. దొడ్డిపట్ల గ్రామములో లైబ్రరీ నిర్మించుటకు రు.12,000,లు, ఎలమంచిలి వినుగువానిలంక, కాజ గ్రామములలో కార్యాలయభవనాలకు రు.16,000లు. ఆడవిపాలెం గ్రామంలో లైబ్రరీ నిర్మించుటకు రూ. 4,000 లు, మంచినీటి చెరువు బాగుచేయుటకు రూ. 11,000 లు, ప్రాథమిక పాఠశాలలు మేడపాడు, కొంతేరు గొంది, నరసాపురం, కుమ్మరపాలెంలో కట్టుటకుగాను రు. 64,000 లు కేటాయింపబడినవి.

రైతులకు అప్పులు యిచ్చుటకుగాను రు.30,000 లు కేటాయించబడెను. సమితికి 1964—65 కు మొత్తం జమలు రు.9,52,455 మొత్తంఖర్చు రు.9,11,335

మచిలీపట్నం—హైదరాబాద్ ఆర్. టి. సి. బస్సు వేళలు

విజయవాడ, జనవరి 6:— మచిలీపట్నం—హైదరాబాద్, మచిలీపట్నం—తిరుపతిమార్గంలో రాత్రి పూట నడిచే ఎక్స్‌ప్రెస్ బస్సుల వేళ నుంచి ఈ క్రిందివేళల ప్రకారం నడుస్తాయని కృష్ణా డివిజనల్ కంట్రోలరు ప్రకటించారు:

హైదరాబాద్‌లో రాత్రి 9 గంటలకు బయలుదేరే బస్సు విజయవాడకు ఉదయం 4—30 గంటలకు వస్తుంది. తిరిగి 4—45 గంటలకు బయలుదేరి మచిలీపట్నం ఉదయం 6—30 గంటలకు చేరుతుంది.

మచిలీపట్నంలో రాత్రి 7 గంటలకు బయలుదేరే ఎక్స్‌ప్రెస్‌బస్ విజయవాడకు 8—45 గంటలకు చేరి తిరిగి 9—15 గంటలకు బయలుదేరి హైదరాబాద్‌కు ఉదయం 4—45 గంటలకు చేరుతుంది.

తిరుపతి—మచిలీపట్నం బస్సు తిరుపతిలో సాయంత్రం 6—30 కు బయలుదేరి విజయవాడకు ఉదయం 5—30 కు చేరుకుంటుంది. తిరిగి 5—30 కు బయలుదేరి మచిలీపట్నం 7—10 గంటలకు చేరుకుంటుంది. మచిలీపట్నంలో సాయంత్రం 5—30 కు బయలుదేరి విజయవాడ రాత్రి 7—15 గంటలకు చేరి, తిరిగి 7—45కు బయలుదేరి తిరుపతికి ఉదయం 6—30 కు చేరుతుంది.

బడిపిల్లలకు మధ్యాహ్న భోజనవసతి

తాడికొండ, జనవరి 2:— ''కేర్'' సంస్థ ఆధీనత్వాన నడుపబడుతున్న బడిపిల్లల మధ్యాహ్న భోజనాలు, గత నవంబరు 2 వ వారంనుండి అమరావతి, తాడికొండ, పొన్నెకల్లు, రావెల, రాయపూడి, లచ్చనగుడిపూడి, నిడుముక్కల గ్రామాలలో ప్రారంభించి నడుపబడుతున్నవని (పంచాయతిసమితి విద్యావిస్తరణ శాఖాధికారి) శ్రీ స్వర్ణ ఆయోధ్యరామయ్య 'ఆంధ్రప్రభ' విలేఖరితో చెప్పారు.

ఈ పథకానికి తాడికొండ పంచాయతీసమితి, ఆయా పంచాయతీలు ఉమ్మడిగా ద్రవ్య సహాయం చేస్తున్నట్టు చెప్పబడింది. (మ. వి)

నేతాజీ జన్మదినోత్సవం

ఏలూరు, జనవరి 2:— ఏలూరు బోస్ శిబిరంలో శ్రీ అముదాల అప్పలస్వామి అధ్యక్షతను నేతాజీసుభాస్‌చంద్రబోసు జన్మదినోత్సవాలు జనవరి 22, 23, 24 తేదీలలో వైభవంగా జరుపుటకు ఏర్పాట్లుచేయడమైనది. ఈ ఉత్సవాలకు కేంద్రప్రభుత్వ ఉద్యోగశాఖ ఉపమంత్రి డాక్టర్ కర్నల్ డి. యస్. రాజ (బోస్ పర్సనల్ డాక్టరు) రాష్ట్రన్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు లెజిస్లేటరుకౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ జి. యస్. రాజు సినీనటులు శ్రీ కె. జగ్గయ్యలు ఆహ్వానింపబడుతున్నారు అని శ్రీ తాడి గురుమూర్తి వ్రాస్తున్నారు.

మరణవార్త

బందరు, జనవరి 2:— స్థానిక మున్సిపాలిటీలో ఎలక్ట్రికల్ సూపర్‌వైజరుగా పనిచేసి రిటైరైన శ్రీ జ్ఞానం హనుమంతరావు (57) కొంతకాలంగా రక్తపుపోటు వ్యాధితో బాధపడుతూ మొన్నరాత్రి స్వర్గస్థులైనారు. ఈయనకు భార్య, అయిదుగురు పుత్రులు, ఇద్దరు పుత్రికలు కలరు.

ఎఫిలియేటెడ్ కాలేజీల ప్రతినిధుల సమావేశం

వాంఛనీయమని సూచన

అమలాపురం, జనవరి 7.— అమలాపురం కాలేజి సంక్షేమసంఘ సమావేశం శ్రీ కె. సూర్యనారాయణ అధ్యక్షతను 1 వ తేదీని జరిగింది.

గత రెండు సంవత్సరాలలో ఈ కాలేజీ ఎదుర్కొన్న ఒడుదుడుకు పరిస్థితులను ఎదిరించినందుకు ప్రభుత్వానికి, విద్యామంత్రికి, విద్యాశాఖ డైరెక్టరుకు కృతజ్ఞత తెలియ జేశారు.

కాలేజిపరిస్థితులను చక్కబరచడానికి క్రొత్త ప్రిన్సిపాల్ శ్రీ కె. ఎ. వి. సుబ్బరాజు కృషిని బలపరచడానికి తీర్మానించారు.

కార్యవర్గానికి దిగువ పేర్కొన్న వారు ఎన్నుకోబడ్డారు. శ్రీ జి. వి. సుబ్బారావు అధ్యక్షుడు, శ్రీ జి. భాస్కరరామమూర్తి కార్యదర్శి, — శ్రీ జి. ధర్మారావు, కోశాధికారి, శ్రీ కె. సూర్యనారాయణ, శ్రీ కె. ప్రకాశం సభ్యులు.

విశ్వవిద్యాలయం రూపొందించిన క్రొత్త నియమ నిబంధనావళి దృష్ట్యా ఎఫిలియేటెడ్ కాలేజిల పరిస్థితిని గూర్చి సమావేశంలో చర్చించారు. ఈ విషయమై చర్చించడానికి ఎఫిలియేటెడ్ కాలేజిల మేనేజిమెంట్ల సమావేశం ఏర్పాటు చెయ్యవలసినదని సూచించారు.

అరుణోదయ సంగీత నాట్యమండలి వార్షికోత్సవాలు

జనవరి 16 న

విజయవాడ, జనవరి 8:— అరుణోదయ సంగీత నాట్యమండలి 18 వ వార్షికోత్సవ ఆహ్వానసంఘం మొన్న శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు అధ్యక్షతన సమావేశమై దిగువ కార్యక్రమం నిర్ణయించడమైనది.

కృష్ణాజిల్లా రైస్ అండ్ ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో 16 వ తేదీని డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతను సభ జరుగుతుంది. మధ్యనిషేధశాఖమంత్రి శ్రీ యం. ఆర్ అప్పారావు సభను ప్రారంభిస్తారు.

శ్రీయుతులు జమ్మలమడక మాధవరావు శర్మ, జంధ్యాల పాపయ్యశాస్త్రి, గుంటూరి వెంకటేశ్వరరావు ఉపన్యసిస్తారు. సాయంత్రం 6—30 గంటలకు ర. స. న. సమాఖ్య ''వెంకన్న కాపురం'' డి. వేణుగోపాల్ అండ్ పార్టీ (మద్రాస్) భరతనాట్య ప్రదర్శనం ప్రఖ్యాతసినీనటులు శ్రీ కె. జగ్గయ్య, సంగీత దర్శకులు శ్రీ పెండ్యాల నాగేశ్వరరావు, నృత్యదర్శకులు శ్రీ డి. వేణుగోపాల్ లకు సన్మానం జరుగుతవి.

ఇంగ్లీషు మీడియం స్కూలు

గుంటూరు, జనవరి 4:— గుంటూరు—నల్లపాడు రోడ్డుమీద గుంటూరుకు నాలుగున్నరమైళ్ళదూరంలో ఇంగ్లీషుబోధనభాషగా ఒక పబ్లిక్‌స్కూలు స్థాపించడానికి జెసుయిట్ ఫాదర్స్ (మద్రాస్ ప్రావిన్స్) నిశ్చయించారు.

ఇట్టిస్కూలులేక యిక్కడి వారు చాలా కాలంగా యిబ్బంది పడుతున్నారు. ఈ స్కూలు ఈ ప్రాంత ప్రజల చిరకాలవాంఛను తీర్చ గలదు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ స్కూలుకు జనవరి 29 వ తేదీని శంకుస్థాపన చేస్తారు. జూన్‌లో ఈ స్కూలు ప్రారంభింప బడగలదు. ఇది రెసిడెన్షల్ స్కూలు.

సహకార రంగంలో మరికొన్ని పరిశ్రమలు

6 నూలు మిల్లులు, 6 చక్కెర ఫ్యాక్టరీలు నెలకొల్పే ప్రతిపాదనగలదని శ్రీ యం. పి. కరియప్ప ప్రకటన

గుంటూరు, జనవరి 7:— త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో ఆరు నూలుమిల్లులు, ఆరు సహకార చక్కెర ఫ్యాక్టరీలు స్థాపించాలనే ప్రతిపాదనలు ఆలోచనలో వున్నవని కో—ఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రార్ శ్రీ యం. పి. కరియప్ప నిన్న యిక్కడ చెప్పారు.

ఆయన నిన్న మధ్యాహ్నం జిల్లాపరిషత్ సర్వసభ్యసమావేశంలో ప్రసంగించారు. సమావేశానికి పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. వెంగళరెడ్డి అధ్యక్షతవహించారు.

శ్రీ కరియప్ప మన రాష్ట్రంలో సహకారోద్యమ చరిత్రను సమీక్షించారు. మన రాష్ట్రంలో 29,000 సహకార సంఘాలున్నవి. గ్రామాలలోని కుటుంబాలలో నూటికి 45 వరకు ఈ సంఘాల క్రిందికి వచ్చినవి. స్వల్పకాలపు పరపతి సౌకర్యాలకు సుమారు 200 కోట్ల రూపాయలు కావలసి వుంటుందని ఆయన అన్నారు. మూడవ ప్రణాళికాంతానికి ఈ మొత్తం మరి 35 కోట్లకు పెరగగలదని ఆయన అన్నారు.

రసాయనిక ఎరువుల వాడకం రైతులకు అలవాటు అయినది. ఎరువుల నిల్వలూ వున్నవి. కాని, ధనాభావంచేత రైతులు ధారాళంగా ఎరువులు వాడుకోలేకపోతున్నారని కూడా ఆయన అన్నారు.

'ఆర్జన, అనుభవం అన్యులకు సాయం'

అమెరికనుల ఆదర్శమని గోపన్నపాలెంలో ప్రసంగం

ఏలూరు, జనవరి 6:— యువకులు ఉత్సాహముతో దేశియాభ్యుదయ కార్యక్రమములు చేబట్ట వలెనని, దీనికి యువకార్యకర్తలు దృఢవిశ్వాసముతో పనిచేయ వలెనని శ్రీ డి. ఎల్. ఆనందరావు (యూత్ ప్రోగ్రాముల డైరెక్టరు) గోపన్నపాలెం యువకార్యకర్తల సమావేశంలో నిన్నను మాట్లాడుతూ అన్నారు.

శ్రీ సి. ఎస్. శాస్త్రి డిప్యూటీ ఎగ్రికల్చరు డైరెక్టరు మాట్లాడారు. అమెరికాలో ఆయన చూసిన యువజన సంఘాల ఆశయాలను, కృషిని గురించి ఆయన ప్రసంగించారు. అచ్చటి వారు ప్రత్యేకంగా అధికాహారోత్పత్తికి ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నారని, బాగా సంపాదించుకొని సుఖంగా బ్రతుకు; పదిమందికి సేవ చెయ్యి అనేదివారి ఆదర్శమని అన్నారు. మనం కూడా దానిని అనుసరించాలని ఆయన గట్టిగా సలహాయిచ్చారు.

శ్రీ చింతామణి (ప్రిన్సిపాల్) గత ఎనిమిది రోజులనుండి జరిగిన కార్యక్రమమును సింహావలోకనముచేసి, యువకార్యకర్తలు జరిపిన కార్యక్రమములను మనసులో పెట్టుకొని అధికాహారోత్పత్తి విషయంలో వారివంత కృషి చేయవలెనని అన్నారు. (మ. వి)

'క్రొత్తవిశ్వవిద్యాలయస్థాపనకు గుంటూరు అనువైన ప్రాంతం'

—శ్రీ కె. వి. గోపాలస్వామి సూచన

గుంటూరు, జనవరి 7:— గుంటూరులో విశ్వవిద్యాలయం నెలకొల్పడానికి కావలసిన సౌమత అన్నివిధాల ఉన్నదని, ఇక్కడ విద్యాసంస్థలు చాలా ఉన్నందున గుంటూరు, విజయవాడలమధ్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చెయ్యదగునని ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ శ్రీ కె. వి. గోపాలస్వామి తన కిక్కడ మునిసిపల్ కౌన్సిల్ చేసిన పౌరసన్మానానికి సమాధానమిస్తూ సూచించారు.

ఛైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య స్వాగత పత్రం చదివారు.

యుద్ధకాలంలో తాత్కాలికంగా ఆంధ్ర యూనివర్సిటీని గుంటూరులో పెట్టుకోడానికి ఆశ్రయమిచ్చినందుకు శ్రీగోపాలస్వామిగుంటూరు పౌరులకు కృతజ్ఞత ప్రకటించారు. గుంటూరు చేసిన ఈ ఉపకారానికి ప్రత్యుపకారంగా గుంటూరులో బి. ఇడి. ట్రెయినింగ్ కాలేజీ స్థాపనకు, ఇతర కోర్సులు పెట్టుకోడానికి యూనివర్సిటీ అనుమతించిందని కూడా ఆయన అన్నారు.

ఇక్కడ కొత్త యూనివర్సిటీ స్థాపించే పక్షంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం తన ఆదాయం కోసం ఇతర మార్గాల నన్వేషించుకోవలసి వుంటుందన్నారు.

శ్రీ యం. ఏ. సలాం వందన సమర్పణ చేశారు.

హిందూకాలేజిలో

ఇంతకుముందు శ్రీ గోపాలస్వామి కాలేజీ నాటకసంఘం యాజమాన్యాన ఏర్పాటు చెయ్యబడిన హిందూకాలేజీ విద్యార్థుల సభలో ప్రసంగించారు. ఆంధ్రలో నాటకకళాభివృద్ధికి గుంటూరు ప్రముఖ పాత్రవహించిన దన్నారు. ఇందులో హిందూకాలేజీ వహించిన పాత్ర ప్రశంసనీయమన్నారు.

ఆక్టింగ్ ప్రిన్సిపాల్ శ్రీ పి. వి. రమణరావు ప్రధాన అతిథికి స్వాగతం చెప్పారు. నాటకసంఘం అధ్యక్షుడు శ్రీ బి. రామమోహనరావు, విద్యార్థి సంఘం తరఫున శ్రీ బి. సత్యనారాయణ శ్రీ గోపాలస్వామికి స్వాగతపత్రాలు సమర్పించారు.

శ్రీ యం. ఏ. రెడ్డి వందన సమర్పణ చేశారు.

తరువాత శ్రీ గోపాలస్వామి అమెరికన్ సంస్కృతి కేంద్రంలో ప్రసంగించారు. ఈరోజుల్లో సంస్కృతి ఏ ఒకవర్గం సొత్తుకాదని, శిరికగలవారికి మాత్రమే సంస్కృతి పరిమితం కాదని అభిభాషించారు.

కేంద్రం డైరెక్టర్ శ్రీ సి. జనార్దనం స్వాగతం చెప్పారు.

శ్రీ వి. భాస్కరరావు వందనసమర్పణ చేశారు. ''ది సోర్డ్ అండ్ ది ఫ్లూట్'' ఫిల్ము ప్రదర్శింపబడింది.

పిమ్మట రోటరీ, లయన్స్ క్లబ్‌ల సంయుక్త యాజమాన్యాన జరిగిన సభలో శ్రీ కె. వి. గోపాలస్వామి ఉపన్యసించారు.

సభకు రోటరీక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సి. రామన్ అధ్యక్షత వహించారు.

లయన్స్ క్లబ్ ప్రెసిడెంటు శ్రీ యం. పి. సుదర్శనం శ్రీ గోపాలస్వామిని సభికులకు పరిచయంచేశారు. శ్రీ పి. వి. నరసింహారావు (రోటరీ కార్యదర్శి) ప్రధాన అతిథి విద్యా ప్రావీణ్యంగూర్చి చెప్పారు.

అమరావతి రోడ్డున నడుపబడుతున్న అంధ, బధిరపిల్లల స్కూలుకు 250 రూపాయలకు చెక్ లయన్స్‌క్లబ్ తరఫున శ్రీ గోపాలస్వామి డాక్టర్ సి. సుశీలాదేవికి బహూకరించారు.

లయన్స్‌క్లబ్ కార్యదర్శి శ్రీ బి. తాతయ్య చౌదరి వందనసమర్పణ చేశారు.

గుంటూరు జిల్లా తెలగ మహాజనసంఘం అధ్యక్షుడు శ్రీ వై. అబద్ధయ్య శ్రీ గోపాలస్వామికి విందుచేశారు.

నూలుధరల తగ్గుదలకు విజ్ఞాపన

మంగళగిరి, జనవరి 3:— మంగళగిరి చేనేత సంఘం యాజమాన్యాన హనుమాన్ చౌకులో నిన్న శ్రీ చిమ్మన వాగభూషణం (కార్యదర్శి) అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

రాష్ట్రసంఘం చేనేత నాయకులు శ్రీయుతులు మెట్ల వీరయ్య, పుల్లల సత్యనారాయణ, వేములపల్లి శ్రీకృష్ణ, యం. ఎల్. ఏ., నూలు ధరలు, ఆహారపదార్థాల ధరలు హెచ్చు అయి పారిశ్రామికులు పలుబాధలు పడుతున్నారని ధరలను అదుపులో ప్రభుత్వం పెట్టి పారిశ్రామికుల యిబ్బందులు తొలగించవలసిందిగా కోరారు.

శ్రీ సి. హెచ్. వాగభూషణం అభివందన చెప్పారు. (మ. వి.)

రేడియో

శుక్రవారం-జనవరి 10
శక 1885 పుష్య 20

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని: ఇంద్రకృత శ్రీ స్తోత్రం, 6—55 సూక్తి ముక్తావళి: ఖురాన్ ఎ— షెరీఫ్, 7—00 తె., వా., 7—15 గాంధీ మార్గము, 7—30 గాత్రకదంబం, 7—45 బెంగాలీబాయ్: ఖయాల్, 8—15 దేశభక్తి గీతాలు, 8—30 గోనపీడు షేక్ హుస్సేన్ సాహెబు: నాదస్వరం, 9—00 వాతావరణసూచన. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—10 ఉ. వా., 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రము: 6—00 స్థానికప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రమృతాంశం, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె, 7—45 కర్నాటక సంగీతకచేరి, 9—30 రాగవలయు నాటిక, 9—45 బెంగాలీబాయ్: ఖయాల్, 10—35 వాతావరణ సూచన, జనగణమన.

హైదరాబాద్ - బి 89.42 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం: 2—00 వాతావరణ సూచన వగైరా సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 జయభేరి, 7—45 హైదరాబాద్ ఎ వలె, 9—25 విరామసంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె, 9—45 గోనపీడు షేక్ హుస్సేన్ సాహెబు: నాదస్వరం, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ - 357.1మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 గాంధీమార్గము, 7—30 ఎస్. వి. ఎస్. నారాయణన్, 8—15 హైదరాబాద్ వలె, 8—30 హైదరాబాద్‌వలె, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము కొలిమి రవ్వలు కథానిక, 1—00 వనితావాణి, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, లలితసంగీతం, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, బావగారి కబుర్లు, 7—30 జయభేరి రూపకం, 7—45 సంగీత కచేరి, 9—25 స్వరలహరి, 9—30 నాటిక, 9—45 ఎస్. వి. ఎస్. నారాయణన్, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45మంగళగానం, 7—00 గాంధీ అంజలి, 8—00 మధురగీతం, మధ్యాహ్నము: 1—00 హిందుస్థానీ సంగీతం, 1—30 గానమంజరి, సాయంత్రము: 7—45 మద్రాస్ బి వలె, 8—55 విరామసంగీతం, 9—00 వార్తా గోష్ఠి, 9—15 కదంబం, 9—45 సంగీతామృతం, 10—00 చిత్రగానం.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, మధ్యాహ్నం: 12—30 విరామసంగీతం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 7—00 మధురగీతం, 2—40 విరామసంగీతం, 2—45 పిల్లలకు (తెలుగు) ప్రపంచ చరిత్ర కథలు, విశ్వాస ఘాతకుడు, దేశాభిమాని ప్రసంగం, టి. ఎల్. నరసింహారావు, వింతగొలిపే ఖగోళము: చంద్రగోళము, ప్రసంగము సాయంత్రము 6—35 లక్ష్మీసూర్యనారాయణ, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 జయభేరి రూపకం, 7—45 ఎస్. బాలచందర్: వీణ, గురువాయూర్ దొరై: మృదంగం, 9—40 విరామసంగీతం.

భక్త పురందరదాస్ చతుశ్శతజయంతి ఉత్సవాలు

జనవరి 11 నుంచి 18 వరకూ

ఆకాశవాణి ప్రత్యేక కార్యక్రమాలు

హైదరాబాద్, జనవరి 8:— భక్త పురందరదాసు చతుశ్శత జయంతి ఉత్సవాల సందర్భంగా జనవరి 11 నుంచి 18 వరకూ పాటలను, నాటకాలను, ప్రసంగాలను ఆకాశవాణి ప్రసారం చేస్తుంది. భక్తిరంజనిలో ప్రతి ఉదయం పురందరదాసు పాటలను వినవచ్చు. పద్నాలుగవ తేదీ రాత్రి హైదరాబాద్ కేంద్రం నుంచి పురందరదాసు జీవితానికి సంబంధించిన శ్రీ బి. రజనీకాంతరావుగారి 'వరదవేది' అనే సంగీతరూపకాన్ని ప్రసారం చేస్తారు. 15 న శ్రీ పి. కుప్పుస్వామిగారి సంగీత రూపకాన్ని రిలేచేస్తారు. 17 న శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు ''కర్ణాటక సంగీత పితామహ పురందరదాస్'' అనే ప్రసంగాన్ని చేస్తారు.

ఎన్ బిసి బేరింగులు
చక్రాలను త్రిప్పుచూ పరిశ్రమల మరియు



బండ్ల చక్రాలను తిరిగేలా చేస్తాయి.
NBC బేరింగులు
★ హెచ్చు తగ్గులు లేకుండా చేయబడ్డాయి
★ శాస్త్రీయ పద్ధతిని నాణ్యతను పరీక్షించి మరీ చేయబడ్డాయి
★ శ్రేష్ఠమైన కార్బన్ క్రోమ్ స్టీల్‌తో చేయబడ్డాయి
★ మంచి దృఢమైన డిజైన్
ఉత్పత్తి చేయువారు: నేషనల్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ లిమి. (బేరింగ్ డివిజన్) జైపూరు
సేల్స్ ఆఫీసులు
ఇండియా ఎక్స్చేంజి బిల్డింగ్, కలకత్తా-1 టి/3. ఎస్ప్లనేడ్. 12-ఎ. ర్యాక్‌లే రిక్లమేషన్, ఫోర్‌షోర్ రోడ్, బొంబాయి. ఎ-337, డిఫెన్స్ కాలనీ, న్యూఢిల్లీ. అమర్ నివాస్, 56, మహిళా రోడ్, అమృతసర్. ట్రిచీ రోడ్, కోయంబత్తూరు.
దేశాన్ని పటిష్ఠం చేయండి - జాతీయ రక్షణ పత్రాలను కొనండి
ఆంధ్ర, మద్రాసు, కేరళ, మైసూరు, గుజరాతలకు
ముఖ్య డీలర్లు:
కళింగ కార్పొరేషన్, 28, అపోలోవీధి, బొంబాయి-1.

'వేకప్'తో దేశం మేల్కొంటుంది!



30 గంటలు-ఏకధాటిగా నడుస్తుంది:
4"ల- మందమైన క్రోమ్‌ప్లేట్ కేస్
రేడియమ్ డయల్ - ఇంపైన అలారమ్
పరిపూర్ణముగా పరీక్షింపబడినది
తయారుచేయువారు:
హారాలజీ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రై. లిమిటెడ్
యూధనా (సూరత్ - గుజరాత్ స్టేట్)
మధురమైన 'వేకప్' అలారమ్‌తో మేల్కొండి!

హిందూస్తాన్ మెషిన్ టూల్సు లిమిటెడ్,

జాలహల్లి, బెంగుళూరు-13.

(హెచ్.ఎం.టి.-వి. హైదరాబాద్ ప్రాజెక్టు)

(ఇండియా గవర్నమెంటు సంస్థ)

No. HMT/AD/Hyd.R/002

కావలెను

ఎంప్లాయిమెంట్ ఆఫీసర్:

జీతం స్కేలు: రు. 500—30—860

వయస్సు: 40 సం. మించకూడదు

అర్హతలు: గ్రాడ్యుయేటు అయివుండి, సోషల్ వెల్‌ఫేరులో డిగ్రీకాని, డిప్లమో కాని పొందివుండవలెను. లేదా, విదేశములలోగాని, ఇండియాలోగాని పరిగణింపబడిన యూనివర్సిటీలో లేదా ఇన్‌స్టిట్యూషనులో పర్సనల్ అడ్మినిస్ట్రేషనులో డిగ్రీ కాని, డిప్లమో కాని పొందివుండవలెను.

సైకలాజికల్ టెస్టింగులో స్పెషలైజేషనుతో సైకాలజీలో మాస్టర్స్ లేదా ఆనర్సు డిగ్రీ: సైకోమెట్రిక్ పద్ధతుల వినియోగంలో పరిజ్ఞానం కలిగివున్నవారికి ప్రాధాన్యమివ్వబడును.

అనుభవము: పేద్దైనా పెద్ద ఇంజనీరింగు పరిశ్రమలో అప్టిట్యూడ్ టెస్ట్సు, ఎడ్మినిస్ట్రేషన్, క్రియేషన్, రిక్రూటుమెంటులోను, టి. డబ్ల్యు. ఐ. ట్రెయినింగు కోర్సులలోను కనీసము 5 సం.ల అనుభవముండవలెను. అభ్యర్థులు తెలుగు, ఉర్దూ క్షుణ్ణంగా తెలిసివుండవలెను.

నోటు:
1. ప్రత్యేక అర్హతలు, మరియు లేదా ఎక్కువ అనుభవము గల అభ్యర్థులకు కంపెనీ యిష్టానుసారము హెచ్చుగా ప్రారంభజీతం అనుమతింపబడును.
2. ఇతర విషయము లన్నియు సమానంగా ఉన్నచో షెడ్యూల్డు కులాలకు, తెగలకు ప్రాధాన్యమివ్వబడును.
3. ప్రత్యేక అర్హతలు కలిగివున్న అభ్యర్థుల విషయంలో వయస్సు, అనుభవము వగైరా నిర్బంధములు సడలింపబడును.
4. వయోనిరూపణము స్కూలు లేదా, కాలేజీ అధికారులచే రిజిష్టరు చేయబడినదికాని, కంపెనీ మెడికల్ ఆఫీసరుచే నిర్ణయింపబడినదికాని అంగీకరింపబడును.
5. కావలసిన కేవలం అనుభవకాలం ఒక్కటే అర్హతకు నిరూపణగా అంగీకరింపబడదు. దరఖాస్తుదారునికి అనుభవం, ట్రెయినింగు రికార్డు, వారికి వప్పగించిన డ్యూటీ పూర్తిగాచేయగల శక్తిసామర్థ్యములు గలవని చూపవలెను.

దరఖాస్తు ఫారములు జాయింటు జనరల్ మేనేజరు, హిందూస్తాన్ మెషిన్‌టూల్సు లిమిటెడ్., (హెచ్. ఎం. టి. వి. హైదరాబాద్ ప్రాజెక్టు), జలహళ్ళిపోస్టు, బెంగుళూరు—13 నుంచి పొందవచ్చును. ఇందుకుగాను స్వంత అడ్రసువ్రాసి స్టాంపు అంటించిన కవరున్నూ, రూ. 1 కి క్రాసుచేసిన పోస్టల్ ఆర్డరున్నూ 16—1—64 గురువారంగాని, ఆలోపలగాని పంపవలెను. సక్రమంగాపూర్తిచేసిన దరఖాస్తు ఫారములు దిగువ సంతకముదారుకు 31—1—64 శుక్రవారంగాని అంతకు లోపుగాని చేరవలెను.

ఇండియా గవర్నమెంటు, లేదా క్వాసీ—ఇండియా గవర్నమెంటు సర్వీసులోగాని, ఇండియా గవర్నమెంటు ఇండస్ట్రియల్ సంస్థలలోగాని పనిచేస్తున్నవారు తమ దరఖాస్తులను వారి ఆయా డిపార్టుమెంటుల ప్రధానాధికారిద్వారా పంపవలెను.

ఇంటర్‌వ్యూకు సెలక్టు చేసుకొనబడిన బయటివాళ్ళు అభ్యర్థులకు కంపెనీ రూల్సు ప్రకారం రానుపోను రైలుచార్జీలు యివ్వబడును.

జాయింటు జనరల్ మేనేజరు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

అడ్వర్‌టైజ్‌మెంటు నం. (32) 1963—64

ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సబార్డినేటు సర్వీసులో డైరెక్టురిక్రూటుమెంటుద్వారా చేయబడు యిద్దరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగములకు 6—2—64 సా. 5 గం. వరకు దరఖాస్తులు కోరబడుతున్నవి. రెండు ఖాళీలు ఆంధ్రప్రదేశ్‌తో విలీనమైన తెలగడ హైదరాబాద్ స్టేటు ప్రాంతములో 15 అంతకు మించిన సంవత్సరములు నివాసమున్న అభ్యర్థులకు రిజర్వుచేయబడినవి.

అర్హతలు: సెంట్రల్ యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్‌చే పరిగణింపబడిన యూనివర్సిటీలో డిగ్రీపొంది వుండవలెను. మరియు, తెలుగుగాని, ఉర్దూగాని బాగా తెలిసివుండవలెను.

శరీరప్రమాణము: ఎత్తు 5'—5'' తక్కువ కాకుండ వుండవలెను. గాలి పూర్తిగా పీల్చినప్పుడు ఛాతీకొలత 32'', ఛాతీవిస్తరణ కనీసము 2''.

వయస్సు: 1—7—1963 తేదీకి 18 సం. పైన 25 సం. లోపు వుండవలెను.

గరిష్ఠ వయఃపరిమితిలో సౌకర్యమివ్వబడిన వ్యక్తుల తరగతులు కమిషన్‌వారి "Instructions, etc., to Candidates" లో నిర్దేశింపబడినవి.

రుసుము: చెల్లించవలసిన రుసుము రు 15/- యుద్ధంసర్వీసు (ఐ. ఎ. ఎ. ఉద్యోగులుసహా) చేసినవారు, షెడ్యూల్డుకులాలకు, షెడ్యూల్డు తెగలకు, వెనుకబడినతరగతులకు, ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ఏరియాలోని ఆనాది జాతులకుచెందిన అభ్యర్థులు రుసుముచెల్లింప నవసరంలేదు.

జీతము: జీతంస్కేలు రు 180—7½—210—10—320.

పూర్తివివరములు, దరఖాస్తుఫారము, హైదరాబాద్—దక్కన్, ఆంధ్రప్రదేశ్, పబ్లిక్‌సర్వీస్ కమిషన్, సెక్రెటరీ నుంచి పొందవచ్చును. ఇందుకుగాను ఉద్యోగం పేరు తెలుపుతూ, లిఖిత పూర్వకముగా రిక్విజిషన్ పంపవలెను. స్వంత అడ్రసు వ్రాసి, 20 న. పై. పోస్టేజి అంటించి-25×10 సె. మీ. సైజు కవరున్ను, ఆంధ్రప్రదేశ్, పబ్లిక్ సర్వీస్‌కమిషన్, అసిస్టెంట్ సెక్రెటరీకి చెల్లింపబడేటట్లు 50 న. పై. కు క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరున్నూ రిక్విజిషనుకు జతపరచి పంపవలెను. సరైన ఫారములో లేని రిక్విజిషనులు గమనింపబడవు.

సహకార పరపతి సంఘాలకు డిపాజిట్టు ఇన్సూరెన్సు పథకం

వర్తింపచేయడానికి వీలుగా రిజర్వుబ్యాంక్ చట్టాన్ని సవరించాలని యోచన

న్యూఢిల్లీ, జనవరి 7:— సహకార పరపతిసంఘాలను డిపోజిట్ ఇన్సూరెన్స్ పథకంక్రిందకు తీసుకురావడానికి వీలుగా రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టాన్ని సవరించడానికై కొన్ని ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వాలకు అంద జేయబడినట్లు తెలియవచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను ప్రాతిపదికగా స్వీకరించి, ఈ చట్టం సవరించ బడుతుంది.

ఇప్పుడు సహకార బ్యాంకులు కంపెనీ బ్యాంకులు, ఎక్కువ ఉపయోగాన్ని పొందు తున్నందున ఈ ఉపయోగం, సహకార బ్యాంకులకుకూడా కలుగ చేయాలనే భావంతో, డిపాజిట్ ఇన్సూరెన్స్ పథకం, సహకార సంఘాలకు వర్తింప చేయాలని నిర్ణయింప బడింది.

నిన్న ఇక్కడ జరిగిన ప్లానింగ్ కమిషన్ సమావేశం ఈ సమస్యనుగురించి దీర్ఘంగా చర్చించి, సహకార సంస్థలకు ఈ అవకాశాన్ని కలిగించాలని అభిప్రాయ పడింది.

సమావేశానికి రిజర్వు బాంక్ ప్రతినిధులు హాజరయ్యారు. రిజర్వు బ్యాంక్ ప్రతిపాదనలకు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయని కాని, సహకార సంస్థలను రద్దు చేయడానికి కొన్నింటిని కలపడానికి రిజర్వుబ్యాంకుకు అధికారం వుండాలనే ప్రతిపాదనలను మద్రాస్ పశ్చిమబెంగాల్ మున్నగు కొన్ని ప్రభుత్వాలు బలపరచవడం లేదని, వారు తెలియచేశారు.

సహకార పరపతి సంఘాల పరపతిని హెచ్చించడానికి, పరపతి పెరుగుదలకు ఆటంకాలను తొలగించడానికి వీలున్న మార్గాలనుగురించి నిన్న ఇచ్చట ప్లానింగ్ కమిషన్ చర్చించింది.

తృతీయ ప్రణాళికాకాలం ఆఖరునాటికి రు. 530 కోట్ల అప్పులు ఇవ్వడానికి నిర్ణయింపబడగా ఇది రు 435 కోట్లకంటే హెచ్చు దని, ప్లానింగ్ కమిషన్ అంచనా వేసింది.

నిన్నటి సమావేశానికి కమిషన్ సభ్యులు ఆహార వ్యవసాయశాఖ, సహకారశాఖ, రిజర్వ్‌బ్యాంక్ ప్రతినిధులు హాజరయ్యారు.

అప్పుపుచ్చుకొనేవాని ఇతర ఆస్తులను కాక, అతనికిగల వ్యవసాయ ఉత్పత్తి అవసరాలను ప్రధానంగా దృష్టిలో వుంచుకొని అప్పులు ఇవ్వాలని సమావేశం నిర్ణయించింది.

సాంద్ర వ్యవసాయం బాగా జరిగేచోట్ల నిర్దేశింప బడినపంటలకేకాక, పంటలన్నింటిపై అప్పులు ఇవ్వాలని నిర్ణయింపబడింది. అప్పులు ఇచ్చే పద్ధతి, మార్కెటింగ్ పద్ధతికి అనుబంధింప బడాలని, రిజర్వు బ్యాంక్ అప్పు ఇచ్చేటప్పుడు సానుభూతితో ఉదారదృష్టితో వ్యవహరించాలని చెప్పబడింది.

సహకార సంఘాలు ప్రతిఏటా అప్పులు ... అవసరమైన ధనంలో నూటికి 20 వాటాధనం సమకూర్చుకోవాలని, దీనికి అనుగుణంగా వ్యక్తులకు ఇచ్చే అప్పులలో నూటికి 5 వంతులు వాటా ధనంగా మినహాయించాలని అంగీకరింప బడింది.

సమితి స్థాయిలో సిబ్బంది కౌన్సిళ్ల ఏర్పాటుకై విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 8:— సమితి స్థాయిలో సంయుక్త సిబ్బంది మండలులను ఏర్పాటు చేయాలని శనివారం మొమిన్‌పేటలో జరిగిన ఉపాధ్యాయుల సభ తీర్మానించింది.

సీనియారిటీ ప్రాతిపదికగా హెడ్‌మాస్టర్లను నియమించాలని, 'పే బిల్లు' కేంద్రాలలో పనిచేసే హెడ్‌మాస్టరులకు అలవెన్సును మంజూరు చేయాలని, మెట్రిక్, మాధ్యమిక ట్రయినింగ్ ఉపాధ్యాయులకు ఎక్కువ జీతాలు ఇవ్వాలని కూడా కోరారు.

శ్రీ వసంతరావును అధ్యక్షుడుగా, శ్రీ నారాయణరెడ్డిని ఉపాధ్యక్షుడుగా, శ్రీ ఎస్. బన్నయ్య కార్యదర్శిగా, శ్రీ వై. బాస్కర్‌రావు కోశాధికారిగా ఎన్నికైనారు.

శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం, శ్రీ రామయ్య, శ్రీ సంజీవరావు ప్రభృతులు మాట్లాడారు.

మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి సభకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ రాఘవాచారి అధ్యక్షత వహించారు.

ఆదర్శ ప్రాథమిక పాఠశాల పథకాన్ని శ్రీయుతులు ఎన్. కృష్ణారావు, ఎ. లక్ష్మారావు, పి. వి. రామకృష్ణారావు గోష్ఠిలో సమర్పించారు. శ్రీ ఖ్వామారుద్దీన్ అధ్యక్షత వహించారు.

అధ్యాపక మందిరానికి శ్రీ రాఘవాచారి శంకుస్థాపన చేశారు. సమితి అధ్యక్షుడు శ్రీ లాల్‌రెడ్డి విద్యా ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ సచ్చిదానందమూర్తి రచించిన తెలుగు కావ్యావిష్కరణ జరిగింది. డాక్టర్ అవధాని ఆ పుస్తకాన్ని గురించి మాట్లాడారు.

వికారాబాద్‌లో అధ్యాపక మందిరాన్ని తెరుస్తామని సమితి అధ్యక్షుడు శ్రీ వీర మల్లన్న ప్రకటించారు.

చర్చిలో ప్రేలుడు ప్రమాదం సంభవించి 20 మంది మృతి

మెక్సికోలో దుర్ఘటన

మెక్సికోనగరం, జనవరి 8:— సుమారు 100 కిలోమీటర్ల దూరంలో వున్న కొటెపెక్ గ్రామంలోని చర్చిలో ప్రేలుడు ప్రమాదం సంభవించి 20 మంది మరణించారు, 40 మంది గాయాలకు గురి అయినట్లు ఒక మెక్సికన్ వార్తాపత్రిక వెల్లడించింది.

పండుగల సందర్భంలో బాణసంచా కాల్చడానికి చర్చిలో ఉంచిన ప్రేలుడు పదార్థాలు ప్రేలి ఈ ప్రమాదం సంభవించింది. ఎవరో ఒక వ్యక్తి పొరపాటున సిగరెట్టుతూ చర్చిలోకి రావడం వచ్చి ఈ ప్రేలుడు పదార్థాలు దాచిన స్థలంలో పడిందని, దీనిఫలితంగా సంభవించిన ఈ ప్రమాదంలో చర్చియావత్తు ధ్వంసమైపోయిందని ఈ పత్రిక వ్రాసింది.

ప్రమాదం జరిగిన సమయంలో చర్చినిండా జనం కిటకిటలాడుతున్నారట.

ప్రెసిడెంట్ బ్రెజ్నెవ్‌కు పోప్‌పాల్ సందేశం

మాస్కో, జనవరి 8:— క్రిస్మస్ పండుగ సందర్భంలో పోప్‌పాల్ సోవియట్ ప్రెసిడెంట్ శ్రీ బ్రెజ్నెవ్‌కు ఒక సందేశం అందించినట్లు సోవియట్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న ప్రకటించారు.

సందేశంలోని వివరాలను ఆయన వెల్లడించలేదు.

క్రిస్మస్ పర్వదిన సందర్భంలో ప్రపంచంలోని వివిధ దేశాధినేతలకు, మత, రాజకీయ నాయకులకు పోపు పంపిన సందేశాలలో ఇది కూడా ఒకటి.

ప్రముఖ హిందీరచయిత జీవితంపై డాక్యుమెంటరీ ఫిలిం

ఝాన్సి, జనవరి 7:— ప్రముఖ హిందీ రచయిత డాక్టర్ బృందావన్‌లాల్‌వర్మ జీవితానికి సంబంధించిన డాక్యుమెంటరీ ఫిలింను తీయడానికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి తొమ్మిదికి ఈ రచయితకు ఏళ్లు 7.

తెలుగు, ఉర్దూ పండితులకు ట్రెయినింగ తరగతులు

జంటనగరాల ఉపాధ్యాయుల అభ్యర్థన

హైదరాబాద్, జనవరి 8:— ప్రతి హైస్కూలులో ఒకటున్న గ్రేడ్ పండితుల ఉద్యోగం ఒకటి, ప్రతి మాధ్యమిక పాఠశాలలో రెండవ గ్రేడ్ పండిట్ ఉద్యోగం ఒకటి ఉండేటట్లు చూడాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ జంట నగరాల దేశ భాషా ఉపాధ్యాయులు తీర్మానించారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ వి. పి. రాఘవాచారి సభకు అధ్యక్షత వహించారు.

రెండు ప్రాచ్య భాషా అర్హతలు గల వారికి మూడు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ట్రయినింగ్ కానివారిని శిక్షణాకాలంలో పూర్తి జీతం ఇస్తూ ట్రయినింగ్‌కు పంపాలని ప్రభుత్వానికి సభవారు సూచించారు.

బి. ఏ. ప్యాసయిన ట్రయిన్డ్ పండితులను అయిదుమాసాల బి. ఇడి. కోర్సులు చదువుకొనడానికి అనుమతించాలని కూడా కోరారు. జంట నగరాలలో తెలుగు, ఉర్దూ భాషల ఉపాధ్యాయులకు ట్రయినింగ్ తరగతులు ఏర్పాటు చేయాలని, 1956 నవంబర్ ఒకటి తర్వాత నియమించిన ఉపాధ్యాయుల ఉద్యోగాలను ఖాయపర్చాలని కోరారు.

పండితుల సమస్యల పరిష్కారానికి సమిష్టంగా కృషిచేయడం అవసరమని శ్రీ రాఘవాచారి నొక్కి వక్కాణించారు. రాష్ట్రంలో ట్రయిన్డ్ ఉపాధ్యాయుల కొరతను తీర్చడానికి ప్రభుత్వం గట్టి చర్యలను తీసుకోవాలన్నారు.

రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. యోగేంద్ర, శ్రీ రాఘవరాజు, శ్రీ వెంకటేశ్వరశాస్త్రి తదితరులు ప్రసంగించారు.

కన్వీనర్ శ్రీ సి. హెచ్. నరసింహమూర్తి వందన సమర్పణ చేశారు.

సిక్కింలో టిబెట్ కాందిశీకుల అక్రమ ప్రవేశం

అయిదుగురి అరెస్టు

గాంగ్‌టోక్, జనవరి 8:— వాయువ్య సరిహద్దు దాటి సిక్కింలోకి ప్రవేశించిన అయిదుగురు టిబెటన్ కాందిశీకులను పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. వీరివద్ద సక్రమమైన ప్రయాణ పత్రాలేవీ లేవు.

ఇతర వివరాలు ఇంకా వెల్లడికాలేదు.

1964 లో సిక్కింలో ప్రవేశించిన టిబెటన్ కాందిశీకుల మొదటిజట్టు ఇదే.

గతయేడాది 163 మంది టిబెటన్ కాందిశీకులు సిక్కింలో ప్రవేశించారు. 1960 లో 140 మంది వచ్చారు.

సిక్కిం అధికారులకు గతంలో ఈ కాందిశీకులు చెప్పిన సమాచారం ప్రకారం చైనా ఆక్రమణక్రిందగల టిబెట్‌లో జీవనపరిస్థితులు దుర్భరంగా ఉండడమే వీరిరాకకు ప్రధానకారణం.





VIJAYA PUBLICITIES.

Printed and Published by S. V.SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

★ ★ Regd. No A-4

సంపుటి : 29 సంచిక : 10 విజయవాడ 10-1-1964 శుక్రవారం 8 పేజీలు: 8 న. పై.

ఈగలకు కూడా రాగద్వేషాలు

న్యూయార్క్, జనవరి 9:- ఈగలు, చిన్న చిన్న కీటకాలు కూడా రాగద్వేషాలు, భయం, బాధ కూడా అనుభవిస్తూ వుంటాయని వాటి మెదడులపై పరిశోధనలు జరిపిన పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయాధ్యాపకుడు డాక్టర్ విన్సెంట్ డెతీయార్ అనే వైజ్ఞానిక శాస్త్రవేత్త కనిపెటాడు.

వర్గ సంఘర్షణకు అవకాశంలేని సోషలిస్టు నవసమాజ సంస్థాపన

భారతదేశంలో సుసాధ్యమేనని కాంగ్రెస్ మహాసభ అధ్యక్షపీఠంనుంచి శ్రీ కామరాజ్ ఉద్ఘాటన

వర్కింగ్ కమిటీకి శ్రీమతి ఇందిరాగాంధి ప్రభృతుల ఎన్నిక

గోపబంధునగర్, జనవరి 9:— కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ సాదిక్ ఆలీ, ప్రభృతులు ఏడుగురు ఎన్నికయ్యారు. మిగిలిన 13 మందిని అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నాడార్ నామినేట్ చేస్తారు.

వర్కింగ్ కమిటీకి ఎన్నికయిన వారి పేర్లని, బ్రాకెట్లలో అభ్యర్థులకు వచ్చిన వోట్ల వివరాలను యివ్వడం జరిగింది.

శ్రీమతి ఇందిరాగాంధి (347) శ్రీ సాదిక్ ఆలీ (324) శ్రీ జి. రాజగోపాలన్ (318) డాక్టర్ రామసుభగ్‌సింగ్ (318) శ్రీ వై. బి. చవన్ (313) శ్రీ బిజయినట్నాయక్ (293) శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా (268).

ఎన్నికయినవా రందరు హైకమాండు బలపరచినవారే.

పోటీలో మొత్తం 13 మంది పాల్గొన్నారు. వోడిపోయిన మిగిలిన అభ్యర్థుల పేర్లవి. వారికి వచ్చిన వోట్ల వివరాలు బ్రాకెట్లలో యివ్వడం జరిగింది.

శ్రీ పి. బి. గుప్త (160) శ్రీమతి వీర్‌త్యాగి (109) శ్రీ కె. డి. మాలవియా (107) శ్రీ యస్. యన్. మిశ్రా (105) డాక్టర్ హెచ్. కె. మెహతాబ్ (88) శ్రీ కె. హనుమంతయ్య (78).

నేడు ఎన్నికయినవారిలో శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ చవన్, శ్రీ రాజగోపాలన్, డాక్టర్ రామసుభగ్‌సింగ్, శ్రీ సాదిక్ ఆలీ, వెనుకటి వర్కింగ్ కమిటీలో కూడా సభ్యులే.

శ్రీ సుఖాడియా, శ్రీ పట్నాయక్ వర్కింగ్ కమిటీకి కొత్తగా ఎన్నికయ్యారు.

అందరికంటె శ్రీమతి ఇందిరాగాంధికి ఎక్కువ వోట్లు వచ్చాయి. కాంగ్రెస్ అధిష్ఠానవర్గం విధానాలు తీవ్రంగా వ్యతిరేకించే శ్రీ మహావీర త్యాగి, శ్రీ యస్. యన్. మిశ్రా, శ్రీ హనుమంతయ్య, శ్రీ హరేకృష్ణ మెహతాబ్‌లకు ప్రాలు...

(మిగతా 3 వ పేజీలో)

ఖుల్నాలో దురంతాలకు 29 మంది ప్రజల ఆహుతి

అల్లరులను తక్షణం అరికట్టడం అవసరమని పాకిస్తాన్‌కు ఇండియా హెచ్చరిక

ఢాకా, జనవరి 7:—

గత శుక్ర, సోమవారాలమధ్య ఖుల్నాలోను, పరిసర ప్రాంతాలలోను జరిగిన దురంతాలలో మొత్తం 29 మంది మరణించారని నేడు అధికారికంగా తెలియజేయబడింది.

29 మందిలోను 10 మంది పాత ఖుల్నా నగరంలోను, నలుగురు ప్రక్కనేవున్న దౌలత్‌పూర్‌లోను, 14 మంది ఎంగ్లా గ్రామంలోను, ఒకరు ఇల్లా ఇలక్‌పూర్‌లోను మరణించారని తెలుస్తున్నది.

తాలివార్తల ప్రకారం మొత్తం 19 మంది మరణించారని తెలియవచ్చింది.

లూటీలు, గృహదహనాలు, హత్యలు ఖుల్నాలో తొలుత ప్రారంభమై అటుతర్వాత మంగ్లా, బాగర్‌హాట్ ప్రాంతాలకు వ్యాపించాయి. ఆ ప్రాంతాలలో ఇప్పుడు ప్రశాంతంగానే ఉన్నదని అధికారులు ప్రకటిస్తున్నారు.

సైన్యాలను మర్దత్తుగావుంచి ఖుల్నాలో కర్ఫ్యూ విధించారు.

ఖుల్నా దురంతాలకు ఇండియా ఆందోళన

పాక్ హైకమీషనర్‌కు నివేదన

న్యూఢిల్లీ, జనవరి 9:— తూర్పుపాకిస్తాన్‌లోని ఖుల్నా ప్రాంతంలో జరుగుతున్న అల్లర్లు, అత్యాచారాలపట్ల ఇండియా నేడు తన తీవ్ర ఆందోళనను పాకిస్తాన్‌కు తెలియజేసింది. పాక్ హైకమిషనర్ శ్రీ ఎం. అర్షద్ హుసేన్‌ను నేడు విదేశాంగశాఖ కార్యాలయానికి పిలిపించి కామన్వెల్తు వ్యవహారాల కార్యదర్శి శ్రీ సి. యస్. ఝా ఇండియా ఆందోళనను తెలియజేశారు.

మైనారిటీవర్గాలలో భయం, రక్షణలేదనే ఆందోళన, ప్రాణనష్టంకూడా కలిగినవని శ్రీ ఝా వివరించారు. పాక్ ప్రభుత్వం తక్షణం తగుచర్యగైకొని మైనారిటీవర్గాలకు రక్షణ కల్పించడం అవసరమని శ్రీ ఝా పాక్ హైకమిషనర్‌కు వక్కాణించి చెప్పారు.

రాష్ట్రంలో ఉపఎన్నికల తేదీలు

ఎన్నికల కమీషనర్ నిర్ణయం

హైదరాబాద్, జనవరి 9:— రాష్ట్రంలో కల్వకుర్తి, కంకిపాడు, వాయల్పాడు నియోజక వర్గాలలో ఉప ఎన్నికల తేదీలను ఎన్నికల కమీషనర్ నిర్ణయించాడు. కల్వకుర్తిలో ఫిబ్రవరి 19 వ తేదీన, కంకిపాడు, వాయల్పాడు నియోజక వర్గాలలో ఫిబ్రవరి 16 వ తేదీన ఎన్నికలు జరుగుతాయి.

మూడు నియోజక వర్గాలలో ఎన్నికల కార్యక్రమం వివరాలివి: నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి ఆఖరుతేదీ—జనవరి 17. నామినేషన్ పత్రాల పరిశీలన—జనవరి 20. ఉపసంహరణకు గడువు—జనవరి 23.

ఫిబ్రవరి 16 వ తేదీ ఆదివారం కాబట్టి కంకిపాడు, వాయల్పాడు నియోజక వర్గాలలో సెలవును ప్రకటించ వలసిన అవసరం లేదు.

ఫిబ్రవరి 19 వ తేదీన కల్వకుర్తిలో సెలవును ప్రకటిస్తారు.

స్వామి వివేకానంద శతజయంతి అనుబంధం 5, 6 పేజీలు

కాంగ్రెసు మహాసభాధ్యక్షుడు శ్రీ కామరాజ్ నాడార్

ప్రధాని నెహ్రూ ఆరోగ్యం సంతృప్తికరం

మామూలుగా తమ పనులు తాము చూచుకుంటున్న స్థితి

భువనేశ్వర్, జనవరి 9:—ప్రధాని శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూకు 'రక్తపుపోటు' అగ్గి తృప్తికరమైన స్థితిలో ఉన్నదని, వాపపోస్వ్యంలో నిన్నటిపై మరింత తగ్గి ఆరోగ్యపరిస్థితి బాగా మెరుగుయినదని నేటిరాత్రి 9. గంటలకు వైద్యులు చేసిన ప్రకటనలో పేర్కొనబడింది.

కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ ప్రధాని నేడు స్నానంచేశారని ఆయన యథాస్థితిలో బలంగా, ఉల్లాసంగా ఉన్నారని ప్రకటించారు.

వైద్యులుచేసిన ప్రకటన పాఠమిది:

'ప్రధాని నెహ్రూ నేడు సుఖంగా గడిపారు. మేడపై ఒకగంటసేపు ఆయన కూర్చున్నారు. నేడు చాలాసేపు ఆయన పుస్తకాలు చదవడంలో గడిపారు. రక్తపుపోటు తృప్తికరమైనస్థితికి తగ్గింది. వాపపోస్వ్యపుబలహీనత తగ్గి ఆరోగ్య పరిస్థితిలో మరింత అభివృద్ధి కలిగింది.'

ఢిల్లీనుంచి శ్రీ నెహ్రూను చూడవచ్చిన డాక్టర్లు ఇద్దరు కల్నల్ ఎం. ఎస్. రావు, డాక్టర్ బలదేవసింగ్ ఢిల్లీకి నేడు తిరిగి వెళ్లారు.

దేశం నలుమూలలనుంచి శ్రీ నెహ్రూ ఆరోగ్యం గురించి వాకబుచేస్తూ వంద ఉత్తరాలు నేడు రాజభవన్‌కు వచ్చాయి. వీటిలో శ్రీ నెహ్రూ తోబుట్టువులు శ్రీమతి విజయలక్ష్మి పండిట్, శ్రీమతి కృష్ణాహతీసింగ్ వ్రాసిన లేఖలు కూడా ఉన్నాయి.

తమ ఆరోగ్యాన్ని గూర్చి ఆందోళన చెందవలసిన దేమీ లేదని వాటిలో కొన్నిటి కయినా జవాబులు పంపవలసిందని శ్రీ నెహ్రూ శ్రీమతి ఇందిరాగాంధికి చెప్పారు.

చంపారన్, మోతిహారి, ముజఫర్‌పూర్‌ల సందర్శన కార్యక్రమం రద్దు చేసుకొన వలసి వచ్చినందుకు విచారం ప్రకటిస్తూ బీహార్ ప్రజలకు శ్రీ నెహ్రూ ఒక సందేశం పంపించారు.

డంకన్ శాండిస్ సందేశం

లండన్, జనవరి 9:—కామన్వెల్తు వ్యవహారాల కార్యదర్శి డంకన్ శాండిస్, ప్రధాని నెహ్రూకు ఈ విధంగా సందేశం పంపించారు.

''మీకు ఆరోగ్యం సరిగా లేదని తెలుసుకొని నేను చాల విచారపడ్డాను. త్వరలోనే మీరు ఆరోగ్యాన్ని కోలుకోగలరని ఆశిస్తున్నాను.''

గుత్తాధికార సంస్థల ప్రాబల్యాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పరచాలని సూచన

గోపబంధునగర్, జనవరి 9:—

భారత దేశంలో వ్యక్తిస్వేచ్ఛకు భంగం కలుగని, వర్గసంఘర్షణకు, నియంతృత్వానికి అవకాశంలేని సోషలిస్టు నవసమాజాన్ని స్థాపించడం సుసాధ్యమేనని, సామ్యవాద, ప్రజాస్వామ్య సిద్ధాంతాలలో విశ్వాసంగలవారంతా ఈ లక్ష్యసాధనకు పరస్పరం సహకరించి సమైక్య కృషి సాగించాలని 68 వ అఖిలభారత కాంగ్రెస్ మహాసభ బహిరంగ సమావేశంలో అధ్యక్షోపన్యాసంగావిస్తూ శ్రీ కామరాజ్ నేడు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌సంస్థను నే డెదుర్కొంటున్న సమస్య సోషలిజం భారతదేశానికి మంచిదా, కాదా అన్నది కాదని, భారతదేశం ఈ సిద్ధాంతాన్ని ఏ నాడో ఆమోదించిందని, శాసనరీత్యాను, పరిపాలన రీత్యాను ప్రభుత్వం గైకొంటున్న చర్యలు ఈ లక్ష్యసాధనకు ఎంతవరకు దోహదంచేస్తున్నవన్నదే ప్రధానసమస్య అని శ్రీ కామరాజ్ ఉద్ఘాటించారు.

సోషలిజానికి, ప్రజాస్వామ్యానికి పొత్తు కుదురదని, ఈ రెండు సిద్ధాంతాల మధ్య స్వతస్సిద్ధమైన అంతస్సంఘర్షణకలదనే వాదాన్ని శ్రీ కామరాజ్ త్రోసిపుచ్చారు.

స్వాతంత్ర్య సముపార్జనకై పోరాటం సాగిస్తున్న కాలంలో హింసామార్గాన్ని అవలంబించకుండా స్వాతంత్ర్యాన్ని సాధించలేమని చాలామంది భావిస్తూవచ్చారని, కాని ఎటువంటి హింసాకాండగాని, రక్తపాతంగాని జరుగకుండానే మనం స్వాతంత్ర్యం పొందగలిగామని శ్రీ కామరాజ్ అన్నారు.

ఇదేవిధంగా సోషలిజాన్ని నిరంకుశత్వంద్వారా గాని సాధించలేమని మనలో కొందరు ఇప్పుడు భావిస్తున్నారని, ఇది కేవలం అపోహమాత్రమే కాదని, ఎటువంటి వర్గసంఘర్షణలకు అవకాశం లేకుండా శాంతియుతపద్ధతులద్వారా భారతదేశంలో సోషలిజాన్ని మనం తప్పనిసరిగా స్థాపించగలమని ఆశిస్తున్నానని, సోషలిస్టు వ్యవస్థలో వ్యక్తిస్వేచ్ఛ అంతరిస్తుందనే అభిప్రాయానికి తావులేనివిధంగా ఈ నవసమాజ నిర్మాణం జరుగగలదని విశ్వసిస్తున్నానని శ్రీ కామరాజ్ అన్నారు.

గుత్తాధికారం

దేశ ఆర్థికాభివృద్ధి కృషిలో భారతదేశం నిస్సందేహంగా అనేకగణనీయమైన విజయాలు సాధించినప్పటికీ, ఆర్థికవ్యవస్థ నిర్వహణంలో కలవరపాటు కలిగించే కొన్ని దోరణులు ఈ అభ్యుదయానికి అడ్డుతగులుతున్నవని, ఉదాహరణకు జాతీయ సంపత్తి సాధనాలు, ఆర్థిక అధికారం దేశంలోని కొందరి వ్యక్తుల చేతులలో కేంద్రీకృతమై ఉన్న ఫలితంగా కొన్ని పరిశ్రమలు గుత్తాధికారానికి అది దారితీసిందని శ్రీ కామరాజ్ అన్నారు.

''సోషలిజం మనం లక్ష్యం కనుక జాతీయ ఆర్థికసంపత్తి కొందరి వ్యక్తుల చేతులలో కేంద్రీకరించబడి, ఒకతరం తర్వాత మరొక తరానికి ఈ గుత్తాధికారం సంక్రమించడాన్ని మనం అంగీకరించేయడానికి వీలులేదు. ఈ గుత్తాధికార్యాన్ని నిశ్శంఖలంగా ఇలాగే కొనసాగనిచ్చినట్లయితే దేశాభ్యుదయానికి తప్పనిసరిగా అది అవరోధంగా పరిణమిస్తుంది. ధనికులు మరింత ధనవంతులు కావడానికి దారితీయవచ్చు'' అని అన్నారు ఆయన.

ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి శ్రీ కామరాజ్ ప్రధానంగా రెండు చర్యలను సూచించారు.

(1) ప్రభుత్వ రంగంలో విరివిగా అనేక మధ్యతరగతి పరిశ్రమలను స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ఇతోధిక ప్రోత్సాహం, (2) సహకార రంగం విస్తృతీకరణ.

దేశంలో గుత్తాధికార సంస్థల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు అజమాయిషీచేసి, ఈ సంస్థల పెరుగుదలను నిరోధించడానికి 'బ్రిటిష్ మోనాపలీస్ కమిషన్' పద్ధతిలో ప్రభుత్వం ఒక సంస్థను నెలకొల్పడానికి త్వరలోనే చర్యలు గైకొనవలసిఉంటుందని కూడా ఆయన సూచించారు.

[మిగతా 2 వ పేజీలో]

ఢిల్లీకి రక్షణాశాఖమంత్రి పయనం

గోపబంధునగర్, జనవరి 9:— కేంద్ర రక్షణామంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు ఇక్కడనుంచి ఢిల్లీకి వెళ్లారు.



సోషలిజం లక్ష్యసిద్ధికి పార్లమెంటరీ బోర్డు శ్రద్ధ

ప్రజాస్వామ్యం-సోషలిజం తీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ శ్రీ లాల్‌బహదూర్ ప్రకటన

గోపబంధునగర్, జనవరి 9:—

"ప్రజాస్వామ్యం-సోషలిజం" తీర్మానాన్ని నేడిక్కడ కాంగ్రెస్ విషయ నిర్ణయసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఆరవై నాలుగు సవరణలలో ఒకటి మాత్రం వోటుకు పెటబడింది. అత్యధిక మెజారిటీ వోట్లతో వీగిపోయింది. మిగతా సవరణల నన్నిటినీ ఉపసంహరించడం జరిగింది.

తీర్మానంపై జరిగిన చర్చకు అరవై నిమిషాలపాటు సమాధానమిస్తూ శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి సోషలిజం లక్ష్యసిద్ధికై కార్యక్రమాన్ని అమలు పర్చేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోబడేటట్లు అధిష్ఠానవర్గం చూడగలదని సభ్యులకు హామీ ఇచ్చారు.

పార్టీలోని వివాదాల పరిష్కారమే ప్రధాన కర్తవ్యంగా ఇంతవరకు కేంద్ర పార్లమెంటరీ బోర్డు వ్యవహరించేదని, ఇకముందు వివాదాల పరిష్కారంతోనే తృప్తిపడి వూరుకోకుండా పార్టీ కార్యక్రమం అమలుకు కూడా బాధ్యతవహిస్తుందని శ్రీ శాస్త్రి స్పష్టీకరించారు.

శ్రీ శాస్త్రి హామీ ఇవ్వగానే ప్రతినిధులు, తదితరులు ఒక్కసారి మిన్ను ముట్టేటట్టు హర్షధ్వానాలు చేశారు.

అనుసరించవలసిన పార్టీ కార్యక్రమం ఎలా అమలు జరుగుతున్నదీ, ఎప్పటికప్పుడు పరిశీలించడానికి ఒకపార్టీ సంఘాన్ని ఏర్పాటుచేసి, వారు తమ నివేదికను ఏ. ఐ. సి. సి. కి. అందజేయగలరని శ్రీ శాస్త్రి చెప్పారు.

సవరణలను ఉపసంహరించుకుని, తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. సోషలిజం స్థాపనకు సత్వరకృషి జరగ...

(మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!



'మన కరణంగారికీ, మునసబుగారికీ అంత పెద్దపగ అయినప్పటికీ, పెనుడెంటుగారు వాలేరుని కొత్తపెటలికి తీసుకొచ్చిరూ ఒక్కటైనారు! మడుసులంటే అట్టాగుండాలి!..'

'ఓరి నన్నాసి! అది మీ షావలేరు మీది ప్రేమనాదురా! ప్రెసిడెంటుగారంటే ఈ ఇద్దరికీ పడదు! పగ!!...'

బ్యారన్ పొగాకు క్యూరింగులో రైతు తీసుకోవలసిన జాగ్రత్తలు!

1. ఆకు బాగా పంటకు వచ్చిన తరువాతనే విరువవలెను. ఇట్లు చేసిన ఎక్కువ భాగము మంచి గ్రేడ్ పొగాకు దిగుబడి వచ్చును. పసరు రాదు. సిగరెట్టు ఉత్పత్తిదారులకు నచ్చుతుంది.
2. ఆకు విరుపు పనులు అయిన తరువాతనే కొమ్మ కొట్టవలెను.
3. విరచిన ఆకును బ్యారనులో లోడు చేసేవరకు పట్టి, దుమ్ము తగులకుండా జాగ్రత్త తీసుకొన వలయును. పచ్చి ఆకును బండ్లలో తీసుకొని వచ్చేటప్పుడు త్రొక్కరాదు.
4. బ్యారనులో ఆరంజి రంగుకోసము ఎక్కువ కాలము అంటే 150—160 డిగ్రీల టెంపరేచరు వరకు ఉంచరాదు.
5. క్యూరింగు పసరులో దించరాదు.
6. మాజాప్పైన వెమ్ముతో పండెయుండు మాగిన పొగాకు శ్రేష్ఠమైనది. ఇట్టి పొగాకుకు మంచి ధర వచ్చును.
7. పిటితో స్ప్రే చేసిన పొగాకు చెడిపోవును. సిగరెట్టు ఉత్పత్తిదారులు తీసుకొనుటకు అంగీకరించరు. వ్యాపారస్థులు కొనరు. అట్లు చేసిన రైతులు నష్టపడుదురు. కాబట్టి పొగాకును ఏ పరిస్థితిలోను, ఏ సమయమునందును పిటితో స్ప్రే చేయరాదు.
8. ఒక ఏరియా పొగాకును మరియొక ఏరియా పొగాకులో కలుపకూడదు.
9. మేలురకము పొగాకును పండించిన ఎల్లప్పుడూ మంచిధర వచ్చును.

ఇట్లు,
రైతు శ్రేయోభిలాషి,
ఇండియన్ టుబాకో అసోసియేషన్,
గుంటూరు.

ప్రత్యేకతతో తయారు:
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT. (P) 631 Greens' Advtg.

తప్పక వాడండి
నూర్జహాన్
సెంట్స్, హెయిరాయిల్స్, బ్రిలియన్‌టైన్స్ & టాల్కంపౌడరు.

అమ్మకము

1959 వైకింగ్ ఛెవరలెట్—ఫుల్ పార్వర్డ్ ట్రైపు బస్సు, 1960 లో రిజిష్టరు కాబడినది. ప్రశస్తమైన కండిషన్‌లో ఉన్నది. మా రూటుమీద నడుస్తున్నది. అమ్మకమునకు కలదు. సీటింగ్ కెపాసిటీ 45 ప్లస్ 2-తక్షణం డెలివరీ—వ్రాయండి: రేవతి ట్రాన్స్‌పోర్ట్సు (ప్రై) లిమిటెడ్., 5, చెర్రీ రోడ్డు, సేలం—7, మద్రాసు స్టేట్.





నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)

Tenter Notice No. 26 TS/CC II
Dt. 5-1-64.

దిగువవానికి సీల్డు టెండర్లు ఆంధ్రప్రదేశ్ నల్గొండజిల్లా, విజయపురి నార్తు, నాగార్జునసాగర్ డాం, కన్‌స్ట్రక్షన్ సర్కిల్ నం. 2, సూపరింటెండింగ్ యింజనీరుచే 10—2—64 సా. 4 గం. వరకు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్, సెంట్రల్ గవర్నమెంటు లేదా ఏయితరస్టేట్ రిజిష్టర్డు (బి) తరగతి కంట్రాక్టర్లనుంచి తీసికొనబడి అదేరోజు సా. 4—15 గం. కు తెరవబడును.

టెండరుషెడ్యూల్సు, యితర డాక్యుమెంట్లు ఒక్కొక్క సెట్టుకు రు. 10—20 చెల్లించి 18—1—64 నుండి 8—2—64 వరకు ఆఫీసువేళలలో ఈ ఆఫీసునుంచి పొందవచ్చును. కంట్రాక్టు స్వభావము కే—2. పని 3 నెలలలో పూర్తిచేయవలెను. ధరావతుసొమ్ము డిపాజిట్టు రు 4,477.

పనిపేరు : 530,00 నుంచి 560.00 వరకు చైను 75.00 నుంచి 85.00 వరకు: స్పిలువే ఆర్మ్డాం నిర్మాణము.

కే. రామబ్రహ్మం,
సూపరింటెండింగ్ యింజనీర్,
కన్‌స్ట్రక్షన్‌సర్కిల్, 2— ఎన్. ఎస్. డాం

విదేశాలలో పర్యటించే పారిశ్రామిక వేత్తలకు విదేశ మారక ద్రవ్యం

మంజూరు చేయుటకు రిజర్వుబ్యాంకు సమ్మతి

మద్రాసు, జనవరి 9:— ఎగుమతులను ప్రోత్సహించడానికై పారిశ్రామిక వేత్తలు ఎక్కువగా విదేశాలలో పర్యటించుటకు అవసరమైన విదేశ మారకాన్ని మంజూరు చేయడానికి రిజర్వు బ్యాంకు అంగీకరించింది. గత రెండు మూడు సంవత్సరాలలోను 20 లక్షల రూపాయలకు తక్కువ కాకుండా ఎగుమతులుచేసిన పారిశ్రామిక సంస్థల ప్రతినిధులకు విదేశాలలో పర్యటనకు అవసరమైన విదేశమారక ద్రవ్యం సౌకర్యాన్ని యివ్వగలమని అంతర్జాతీయవాణిజ్యశాఖ ప్రకటించింది.

ఈ పథకం క్రింద వివిధ పారిశ్రామిక సంస్థలు 12 నెలలలో విదేశాలలో తమ ప్రతినిధులు ఎందరు పర్యటించ గలరో వివరాలను రిజర్వు బ్యాంకుకు సమర్పించవలసివుంది.

శ్రీ తిమ్మారెడ్డి రాజీనామాకు ప్రభుత్వం ఆమోదం

హైదరాబాద్, జనవరి 9:— ఖాదీగ్రామ పరిశ్రమలబోర్డు అధ్యక్షపదవికి శ్రీ తిమ్మారెడ్డి చేసిన రాజీనామాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించింది. ఇది ఈ నెల 4 వ తేదీ నుండి అమలులోకి వచ్చింది.

చిత్తూరుజిల్లా వాయల్పాడు అసెంబ్లీ నియోజకవర్గం ఉపఎన్నికలలో పోటీచేయడానికి వీలుగా శ్రీ తిమ్మారెడ్డి ఖాదీపరిశ్రమలబోర్డు అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చారు.

శ్రీ శోభకృతునామసంవత్సర మార్గశిర-పుష్య బహుళ ఏకాదశి
1964 జనవరి 10, శుక్రవారం
బహుళ ఏకాదశి సా. 6—23 వరకు
విశాఖ ప. 9—21 వరకు
వర్జ్యం ప. 1—47 ను. 3—33 వరకు

సంసిద్ధి

ఇప్పుడు మనకు ఏది ప్రపంచంగా కనిపిస్తున్నదో అదే పరబ్రహ్మంగా గోచరిస్తుంది. మనకు వెలుపల ఉన్నట్లుగా భావిస్తూవచ్చిన ఆ పరబ్రహ్మయే మన లోపల, మన ఆత్మ స్వరూపమై ఉన్నట్లుగా చూడుకోగలుగుతాము. అదియే సంసిద్ధి. —శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1964 జనవరి 10, శుక్రవారం

నెహ్రూ నాయకత్వం

ప్రధాని నెహ్రూ ఆకస్మికంగా అస్వస్థత చెందడం దేశాన్నంతనీ కలవరపరచింది. త్వరగా ఆయన తిరిగి కోలుకొంటున్నాడన్న మాట వినిపించడం ఆనందదాయకం. అచిరకాలంలోనే ఆయన మరల స్వస్థుడై, దేశానికి ఏడుగడగా తమ కార్యక్రమాలను ఎప్పటివలె నిర్వహించుకొ గలిగేటట్టుగా భగవంతు డనుగ్రహించునుగాక.

జవాహర్‌లాల్ నెహ్రూ నిజంగా కారణజన్ముడు. స్వరాజ్య సిద్ధికి పూర్వమందు. పరమందు కూడా ప్రముఖపాత్ర నిర్వహించవలసిన యోగజాతక మాయనిది. ఆయన ఆధిపత్యం స్వతంత్ర భారతానికి ఎనలేని ఘనతను, సుస్థిరత్వాన్ని చేకూర్చింది. క్రొత్తగా స్వతంత్రములైన ఇతర రాజ్యాల పరిస్థితులలో మన దేశ పరిస్థితులను పోల్చి చూచుకుంటే, నెహ్రూ నాయకత్వం మన కెంత అండగా ఉంటూవచ్చిందో బోధపడుతుంది.

భారతప్రజను నెహ్రూ అపారంగా ప్రేమించాడు. భారతప్రజ కూడా నెహ్రూను అంత అపారంగానే ప్రేమించింది. ఈ ఉభయుల అన్యోన్యానుబంధం అత్యంత మనోజ్ఞం. కనుకనే భారతదేశంపై చైనా విజయవంతంగా కొనసాగించిన దురాక్రమణం భారతీజనతాహృదయపీఠంనుండి నెహ్రూను భ్రష్టుని చేయజాలకపోయింది. భారతదేశ గౌరవప్రతిష్ఠలు ఆయనలో మూర్తిగైకొన్నాయి.

పరస్పరం స్పర్ధించుకొనే ఏ సైనికకూటంలోనూ చేరనొల్లక అన్నిరాజ్యాలతో మైత్రిసాధన చేయగోరిన భారతదేశాన్ని చైనా వెన్నుపోటు పొడువజూచింది. శ్రీ నెహ్రూ కిది నూతనసమస్యను తెచ్చిపెటినమాట వాస్తవం.కాని, ఈ సమస్యను ఎదుర్కోడానికి ఆత దేమాత్రం వెనుదీయలేదు. భారతదేశం సైనికంగా కూడా ఇకమీద బలిష్ఠం కావలసివుంది. భారతప్రజల ఆర్థికాభ్యుదయ ప్రణాళికలకు భంగం రాకుండానే సాధింపవలసిన మహాకార్య మిది.

మన దేశచరిత్రలో ప్రస్తుతం ఈ ఘట్టమే నడుస్తున్నది. ఈమహాసంకల్పమే భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభలో ఉచ్చైస్వరంతో మార్మోగుతున్నది. భారతప్రజల క్షేమాభ్యుదయాలను కాంక్షించి కాంగ్రెసు మహాసభ ఎట్టికార్యక్రమాన్ని రూపొందించినా చిత్తశుద్ధితో, ధర్మదీక్షతో దానిని నిర్వహించడమే ఇక కావలసినది దీనికి శ్రీ జవహర్లాలు అధినేతృత్వం ఎంతైనా అవసరం.

ఆయన వ్యక్తిత్వం ఏ వెలితీనీ ఇప్పుడు మనకు గోచరింపనీయడం లేదు. దాని అండదండలు మన కింకా కొంతకాలంపాటు ఉండితీరాలి. భారత భాగ్యవిధాతయైన దైవసంకల్పంకూడా ఇదేయని భావించవచ్చు. శ్రీ నెహ్రూ నాయకత్వం కిందనే దేశం ఆత్మగౌరవాన్ని కోల్పోకుండా, ఆర్థిక సౌష్ఠవాన్ని సాధించుకోవాలి.

అయితే, ఆయనను మనం చాలా భద్రంగా కాపాడుకోవలసివున్నది. ఎక్కువ కార్యభారాన్ని ఆ తనువు ఇక మోయలేదు. [illegible] పెరిగిగిన అనుయాయులు ఆ బరువును [illegible] పంచుకొని, ఏ లోటూ రానీకుండా పరిపాలన కొనసాగిస్తూ ఆయనకు మనశ్శాంతి కల్పించినప్పుడే ఆయన మరింత ఉత్సాహంతో కోలుకొని పెక్కేండ్లు మనకింకా ఏడుగడ కాగలుగుతారు. దేశంలో అట్టి శుభవాతావరణమే ఏర్పడాలని ఆశిస్తున్నాము.

శ్రీశైలానికి బస్సు రూట్లు

బస్సుల జాతీయకరణ కార్యక్రమం నుంచి దేవస్థానాల ఆధీనంలో వుండే బస్సురూట్లను మినహాయించే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రాష్ట్ర రవాణా శాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి చేసిన ప్రకటనకు సంతోషిస్తున్నాము.

ప్రజలకు మనశ్శాంతిని చేకూర్చి, వారి నైతిక సంపదను పెంపొందించే విషయంలో దేవాలయాలు తోడ్పడగలవనే నమ్మకమున్న ఏ ప్రభుత్వమైనా పుణ్యక్షేత్రాలపట ఈపాటి శ్రద్ధాభక్తులను ప్రదర్శించడం సహజమే. అయితే, పిడుగుకూ బియ్యానికీ ఒకే మంత్ర మన్న పామెతగా ప్రతి విషయానికీ జాతీయకరణ సూత్రాన్ని వర్తింపజేయడానికి ప్రయత్నం జరుగుతున్న ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం ఈ మాత్రం వివక్షణను కనపరచడం కూడా మెచ్చదగ్గ విషయమే.

తిరుపతి శ్రీనివాసునికివలె శ్రీశైలమల్లికార్జున స్వామికి భక్తుల కానుకలవల వచ్చేఆదాయ మంతగా లేదు. శతాబ్దాల తరబడి ఉపేక్షించబడిన శ్రీశైలక్షేత్ర పునరుద్ధరణ మిప్పుడిప్పుడే కొనసాగుతున్నది. ఈ పరిస్థితులలో జాతీయకరణ పేరిట రాష్ట్ర ప్రభుత్వం బస్సురూటవల్ల వచ్చే రాబడిని కోల్పోజేసి. పునరుద్ధరణ కార్యక్రమానికి అంతరాయం కల్పించరాదు.

రాష్ట్ర రవాణాశాఖామంత్రి శ్రీ గురుమూర్తిగారు వెలడించిన అభిప్రాయం కేవలం సూచనగా మిగిలిపోక, ఆచరణలోకూడా వాస్తవం కాగలదనే ఆశిస్తున్నాము.

రాష్ట్రంలో 14 క్యారెట్ల బంగారం తయారు చేయుటకు ఏర్పాట్లు

18 శుద్ధి ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి నిర్ణయించినట్లు ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, జనవరి 9:— రాష్ట్రంలో 18 బంగారం శుద్ధి ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి కేంద్రం అనుమతించిందని, త్వరలోనే వీని స్థాపనకు లైసెన్సులు జారీచేయగలమని ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించారు. 14 క్యారెట్ల బంగారాన్ని తయారు చేయడానికి ఈ ఫ్యాక్టరీలు వినియోగపడుతాయి.

స్వంత వృత్తులు కోల్పోయిన స్వర్ణకారుల సహాయార్థం ప్రభుత్వం రూపొందించిన పథకాలు అమలు జరుగుతున్నవని, కేంద్ర ప్రభుత్వం ఈ పథకాలను అమలు జరపడానికై 20 లక్షల రూపాయలను, రాష్ట్ర ప్రభుత్వం 14 లక్షల రూపాయలను మంజూరు చేసినవని ప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

ఇది కాక అదనంగా 37 లక్షల రూపాయలను అప్పుగా యివ్వడానికి కేంద్రం అంగీకరించిందని స్వర్ణకారుల సహాయార్థం అవసరమైన పథకాలను రూపొందిస్తున్నామని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

విజయనగరంలో 1.58 లక్షల రూపాయల ఖర్చులో పోత ఇనుము ఫ్యాక్టరీని స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఇది కాక పశ్చిమ గోదావరిలో 40 వేల రూపాయల ఖర్చులో నాగళ్లు తయారుచేసే ఫ్యాక్టరీని, కడపలో 1.41 లక్షల రూపాయలతో వ్యవసాయ పరికరాల ఫ్యాక్టరీని, వరంగల్‌లో 1.47 లక్షల ఖర్చుతో సర్వే పరికరాల ఫ్యాక్టరీని నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కరీంనగరంలో 14 క్యారెట్ల బంగారం ఆభరణాలను తయారు చేయడానికి ఒక పథకం రూపొందించ బడింది.

కాంగ్రెస్ మహాసభలో శ్రీ కామరాజ్ ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

శ్రీ కామరాజ్ తమిళంలో ప్రసంగించారు. ఆయన తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

ఆర్థిక వ్యత్యాసాలు

"పన్నులద్వారా ప్రజలలో వ్యత్యాసాలను తొలగించవచ్చునని గతంలో మనలో చాలామంది విశ్వసించాము. అయితే ఇది తగినంత సమర్థనీయమైన సాధనంగా కనపడలేదు కనుక, ఈ విషయాన్ని పునః పరిశీలించి, మనం ఆశిస్తున్న లక్ష్యాన్ని సాధించడానికి అనువుగా పన్నుల విధానంలోను, తదితర విధానాలలోను అవసరమైన సర్దుబాట్లు చేసుకోవాలి.

"ఉదాహరణకు ప్రభుత్వ ఆధ్వర్యంలో కొన్ని నిర్దిష్టమైన పరిశ్రమలను స్థాపించడం మన విధానం. ఈ సందర్భంలో రాష్ట్రప్రభుత్వాలకు తమ తమ ప్రాంతాలలో ప్రభుత్వరంగంలో విరివిగా అనేక మధ్యతరగతి పరిశ్రమలను నెలకొల్పడానికి ఇతోధికమైన ప్రోత్సాహం ఇవ్వడం అవసరమని నేను భావిస్తున్నాను.

"రాష్ట్ర ప్రభుత్వాలు, సంకల్పించే అటువంటి పరిశ్రమల నిర్మాణం త్వరితగతిని ఉత్సాహంతో జరగడానికి వీలుగా వరపలి, ఆర్థిక సహాయ సంస్థలనుంచి స్వేచ్ఛగా తగినంత సహాయాన్ని పొందే అవకాశం కల్పించాలి."

దేశంలో ప్రస్తుతం ప్రైవేట్ పరిశ్రమలు నిర్వహిస్తున్న ఉత్పత్తి రంగాలలో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎందుకుఅడుగుపెట్టరాదో సమర్థనీయమైన కారణం కనపడడంలేదని, దేశంలో ప్రైవేట్ రంగం, ప్రభుత్వ రంగం రెండూ కూడా కలసిమెలసి కృషిచేయడానికి ఎంతో అవకాశం ఉన్నదని, దానిఫలితంగా ఉత్పత్తి మరింత పెరుగగలదని శ్రీ కామరాజ్ అన్నారు.

కీలక పరిశ్రమలు

కీలక పరిశ్రమలను గురించి ప్రస్తావిస్తూ ప్రైవేట్ రంగం వీటిని భారీయెత్తున చేపట్టడానికి ఎట్టివిధమైన అవకాశం లేదని శ్రీ కామరాజ్ అన్నారు.

"దేశానికి ప్రాధాన్యమైన ఈ కీలక పరిశ్రమల నిర్మాణ భారాన్ని ఒక ప్రభుత్వం మాత్రమే నిర్వహించగలుగుతుంది. ఈ పరిశ్రమల స్థాపనకు అవసరమైన పెట్టుబడులు, సంపత్తి సాధనలను ప్రభుత్వం మాత్రమే సమకూర్చుకొనగలుగుతుంది" అని అన్నారు ఆయన.

సహకార రంగం

సహకార సంస్థలను గురించి మాట్లాడుతూ, ఈ సంస్థల యాజమాన్యం ప్రజాస్వామ్య పద్ధతులలో నిర్వహించబడుతుందని, ఈ సంస్థలలో వాటాదార్లు విస్తృతమైన పరిధిలో ఉంటారని, ఈ సంస్థల డివిడెండ్లపై 'కంట్రోలు ఉంటుందని, ఈ కారణాన్నిబట్టి దృష్ట్యా జాతీయ సంపత్తి కేంద్రీకరణను అరికట్టడానికి సహకార రంగం ఎంతైనా తోడ్పడగలదని శ్రీ కామరాజ్ అన్నారు.

అయితే, కాంగ్రెస్‌పార్టీ అనుసరిస్తున్న విధానాలు ప్రైవేట్ రంగానికి వ్యతిరేకమైనవికావని శ్రీ కామరాజ్ ఈ సందర్భంలో స్పష్టం చేశారు.

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి లక్ష్యసాధనపట్ల విశ్వాసం కలిగి, ఈ సమిష్టి కృషిలో పాలుపంచుకొనడానికి ఉత్సాహంతో, చొరవతో ముందుకు వచ్చే వ్యక్తులు ప్రైవేట్‌రంగాన్ని నిర్వహిస్తున్నంతకాలం కాంగ్రెస్‌పార్టీ విధానాలు దానికి ఎంతమాత్రం అవరోధంగా ఉండబోవని ఆయన స్పష్టపరిచారు.

ప్రయివేటు పరిశ్రమలు

"జాతి సంక్షేమంకోసం ఉత్పత్తి కృషిలో పాల్గొనడానికి చొరవతో ముందుకు వచ్చే ప్రతిభావంతులందరికి ఇతోధికమైన ప్రోత్సాహం ఇవ్వబడుతుంది. అయితే ప్రభుత్వ కంట్రోలు క్రింద లేకుండా పెద్ద పెద్ద కార్పొరేషన్‌లు తలయెత్తడానికి అవకాశం ఇవ్వడంమాత్రం మన లక్ష్యం కాదు" అని అన్నారు ఆయన.

శ్రీ కామరాజ్ ఈ సందర్భంలో ఇండియా ఆర్థికాభివృద్ధి కృషిలో ప్రైవేట్‌రంగం ప్రముఖమైన పాత్ర వహించడానికి అవకాశం ఇవ్వాలని విదేశాలలో కొందరు వెలిబుచ్చుతున్న అభిప్రాయాన్ని ప్రస్తావించి ఇలా అన్నారు:

"వారికి నేను చెప్పేది ఒక్కటే. ఇతర దేశాలలో పరిస్థితులు వేరు. భారతదేశంలో పరిస్థితులువేరు. సంపత్తి సాధనలలో విస్తృతమైన వ్యత్యాసాలు భారతీయ తత్వానికి అనుగుణ్యమైనవి కాదు.

"భారతదేశం ఎంతో పెద్ద దేశం. జనాభా కూడా ఎంతో ఎక్కువ. ప్రజల జీవన ప్రమాణాలు సరాసరి స్థాయికంటె ఎంతో తక్కువగా ఉన్నాయి. సమాజంలో భిన్న భిన్న తరగతుల మధ్య క్రమానుగతంగా కనిపించే వ్యత్యాసాలను కొనసాగనిచ్చినట్లయితే దేశంలో ప్రజాస్వామ్య నిర్వహణం దుర్లభం కాగలదు.

"ఆయాదేశాల దృష్టిలో ఉంచుకొని, లేక తమ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని గాక, భారతదేశాన్ని భారత దృక్కోణంనుంచి చూడవలసిందిగా విదేశాలలోని మిత్రులకు నేను విజ్ఞప్తిచేస్తున్నాను."

విదేశీ పెట్టుబడులు

భారతదేశంలో పరిశ్రమల నిర్మాణ కార్యక్రమంలో విదేశ భాగస్వామ్యానికి ప్రభుత్వం యథాప్రకారంగా ఎటువంటి పక్షపాతం లేకుండా ప్రోత్సాహం ఇవ్వగలదని శ్రీ కామరాజ్ అన్నారు. దేశంలో పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సాహం ఇవ్వాలనే విషయం అంతా గుర్తించినదేనని, విదేశ మారక ద్రవ్యం అవసరాల దృష్ట్యా విదేశ ప్రభుత్వాలనుంచి, సంస్థలనుంచి పెట్టుబడులు, సాంకేతిక విజ్ఞానం రూపంలో అవసరమైన సహాయ, సహకారాలు లభింపజేసుకొవడం సముచితమని భావించియున్నాం అని శ్రీ కామరాజ్ వివరించారు.

ఇటువంటి విదేశ భాగస్వామ్యానికి గతంలో హామీ ఇవ్వబడిందని, ఇదేప్రకారం ఇకముందు కూడా ఉభయ పక్షాలకు అంగీకారపూర్వకమైన షరతులపై సరసమైన ధోరణితో సిప్పాక్షికంగా విదేశ భాగస్వామ్యానికి ప్రభుత్వం తగువిధమైన ప్రోత్సాహం ఇవ్వగలదని ఆయన అన్నారు.

దేశాన్ని పీడిస్తున్న రుగ్మతలు

ఆర్థిక సంపత్తిపై గుత్తాధికారంతోపాటు దేశ ఆర్థిక జీవనాన్ని పట్టిపీడిస్తున్న మరికొన్ని రుగ్మతలను కూడా శ్రీ కామరాజ్ తమ ప్రసంగంలో వివరించారు. పన్నుల ఎగవేత, నిత్యజీవితావసర వస్తువులలో బ్లాక్‌మార్కెటింగ్, ఆహార పదార్థాలకల్తీ, వ్యాపారసంస్థల నిర్వహణంలో అవినీతి—మొదలైనవి భయంకరరూపం ధరించి అంటువ్యాధులవలె దేశాన్ని దొలిచివేస్తున్నవని, వీటినినిర్మూలించడానికిసమర్థవంతమైన చర్యలు గైకొనాలని శ్రీ కామరాజ్ హెచ్చరించారు.

"క్రమబద్ధమైన సంఘజీవనాన్ని అల్లకల్లోలం చేయడానికి ముందే ఈ రుగ్మతలనుంచి సమాజాన్ని పూర్తిగా ప్రక్షాళితం చేసుకోవాలి" అని అన్నారు ఆయన.

సంఘవిద్రోహకరశక్తుల కార్యకలాపాలను అరికట్టడానికి అవలంబించే విధానాలు, వినియోగించే సాధనాల విషయంలో అభిప్రాయభేదాలకు—ఆస్కారంఉంటే ఉండవచ్చు. కాని ఈ దుష్టశక్తులను శాశ్వతంగా నిర్మూలించాలన్న విషయంలో కాంగ్రెస్‌వాదులలో భిన్నాభిప్రాయానికి తావులేదని శ్రీ కామరాజ్ అన్నారు.

భూసంస్కరణలు

భూసంస్కరణలకు సంబంధించిన చట్టాలు సోషలిస్టు మార్గంలో ప్రభుత్వం గైకొంటున్న శాసనబద్ధమైన చర్యలకు ప్రత్యక్షమైన ఉదాహరణమని వర్ణిస్తూ శ్రీ కామరాజ్ ఇలాఅన్నారు:

"ఈ చట్టాలలోని అనేక అంశాలను దేశంలో ఇంకా అనేక ప్రాంతాలలో అమలుపర్చకపోయి ఉండవచ్చు. ఇటువంటి సందర్భాలను మనం జాగ్రత్తగా కనిపెట్టిచూడాలి. ఈ చట్టాలవల్ల ఎవరికి ప్రయోజనాలు చేకూర్చడానికి సంకల్పించామో వారికి ఆ ప్రయోజనాలన్నీ సిద్ధించేటట్లు ద్విగుణీకృతంగా మనం కృషిచేయాలి."

దీనికిగాను భూసంస్కరణలకు సంబంధించిన చట్టాల పరిమితిని, ఆ యా రాష్ట్రాలలో ఆ చట్టాల నిర్వహణస్థాయిని పరిశీలించేనిమిత్తం ప్రతి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేయాలని శ్రీ కామరాజ్ సూచించారు. ఈ ఉపసంఘాలు తమ పరిశీలనలో సేకరించినఅంశాలను అఖిలభారతకాంగ్రెస్ కమిటీకి తెలియజేస్తూ నివేదికలు సమర్పిస్తాయి. ఆ నివేదికలను ఆధారంచేసుకొని వివిధ రాష్ట్రాలలో భూసంస్కరణలకు సంబంధించిన అభివృద్ధిని అఖిలభారతకాంగ్రెస్‌కమిటీ ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంది.

సాంఘికసంక్షేమ కార్యక్రమాలు

సాంఘిక సంక్షేమ కార్యకలాపాలను గురించి ప్రస్తావిస్తూ వృద్ధాప్యపు పింఛన్ పథకాలను మరింత విస్తృతం చేయాలని, సెకండరీదశ వరకు బాలబాలికలకు ఉచితవిద్యాసౌకర్యాలను కల్పించాలని, విద్యావంతులైన నిరుద్యోగులకు 'వర్క్‌సెంటర్లు' నెలకొల్పాలని రాష్ట్రప్రభుత్వాలకు శ్రీ కామరాజ్ విజ్ఞప్తిచేశారు.

"వృద్ధాప్యంలోగాని, లేక పనిపాట్లు చేయగల శక్తి లోపించినప్పుడుగాని తమకు సాంఘికభద్రత లేదనే భయంనుంచి ప్రజల్ని రక్షించడానికి మనం ఇంకా ఎంతో సుదీర్ఘమైన కృషి సాగించవలసి ఉన్నది. ఇటీవల కొన్ని రాష్ట్రాలు వృద్ధాప్యపు పింఛన్ పథకాలను ప్రవేశపెట్టాయి. అయితే వీటిని ఇంకా మరింత విస్తృతమైన పరిధిలో, హేతుబద్ధమైన ప్రాతిపదికపై రూపొందించడానికి ప్రయత్నాలు జరగాలి.

"అంటే, వృద్ధులైనవారిని, పనిపాట్లు చేయగలశక్తి ఉడిగినవారిని ప్రభుత్వమే పోషించాలి."

ఉచిత విద్యాసౌకర్యాలను గురించి మాట్లాడుతూ, ఒకేసారి హఠాత్తుగా ఈ వ్యయభారాన్ని మోయగలిగినంత ఆర్థికస్తోమతు అన్నిరాష్ట్రాలకులేకపోయినప్పటికీ,సెకండరీదశవరకు 'ప్రయారిటీ' ప్రాతిపదికపై ఉచితవిద్యాసౌకర్యాలను క్రమేణా ప్రవేశపెట్టడానికి అన్నిరాష్ట్రాలు కృషిచేయాలని ఆయన అన్నారు.

యువజనులకు ఉపాధి కల్పన

విద్యావంతులై నిరుద్యోగులుగా ఉన్న యువజనులలో వృత్తిజీవనంపట్ల అభిరుచి కలిగించడానికి, వివిధ రకాలైన ఉత్పత్తులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చడానికి 'వర్క్‌సెంటర్'లు నెలకొల్పాలన్న విషయాన్ని రాష్ట్రప్రభుత్వాలు శ్రద్ధగా పరిశీలించాలని శ్రీ కామరాజ్ విజ్ఞప్తి చేశారు. దేశంలో అనేకమంది యువకులకు పరిశ్రమలలోను, వాణిజ్య సంస్థలలోను ఉద్యోగాలు లభింపజేయడమేగాక, యువకులు స్వతంత్రంగా వృత్తిజీవనాన్ని సాగించడానికి ఈ సెంటర్లు తోడ్పడగలిగేటట్లుగా ఉండాలని ఆయన అన్నారు.

వివిధరకాలైన వృత్తులలో యువజనులు స్వేచ్ఛగా, స్వతంత్ర జీవనాన్ని గడపడానికి, స్వయం పరిపోషకులైన వృత్తికళాకారులుగా, సాంకేతిక ప్రవీణులుగా వారు అభివృద్ధి చెందడానికి అన్నిరకాలైన సదుపాయాలు కల్పించాలని ఆయన అన్నారు.

మురికిపేటల నిర్మూలనం

మురికిపేటల నిర్మూలనాన్ని గురించి మాట్లాడుతూ దేశంలో ప్రతి పట్టణాన్ని, ప్రతి పరిపాలకుడిని ఈ సమస్య ప్రధానంగా ఎదుర్కొంటున్నదని, ఒకవిధంగా చెప్పాలంటే గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగం మితిమీరి పెరిగిపోతున్నందువల్లనే ఈ సమస్య ఉత్పన్నమౌతున్నదని శ్రీ కామరాజ్ అన్నారు.

ఒక గుడిసెను నిర్మూలిస్తే దాని స్థానంలో వెంటనే మరొక గుడిసె ప్రత్యక్షమౌతున్నది. జీవనోపాధి సౌకర్యాలు మృగ్యమైపోయి పొట్టకూటికోసం గ్రామీణ ప్రాంతాలనుంచి ఏరోజు కారోజు అనేకమంది ప్రజలు ప్రవాహంలా వచ్చిపడుతుండడమే దీనికి కారణమని ఆయన వివరించారు.

అయితే, గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పరిస్థితులను అభివృద్ధి చేసినంతమాత్రంలో ఈ సమస్య పరిష్కారం కాదని తాను భావిస్తున్నానని, రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా కొత్త కొత్త ప్రాంతాలలో కొత్త పరిశ్రమలను నెలకొల్పాలని ఆయన సూచించారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి

గ్రామాలలోను, చిన్న చిన్న పట్టణాలలోను జీవన పరిస్థితుల విషయంలో కూడా శ్రద్ధ వహించాలని, ప్రత్యేకించి పారిశుద్ధ్యం, మంచినీటి సౌకర్యాలు మొదలైన సమస్యలను పరిష్కరించడంలో ఎక్కువ శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. స్థానికాభివృద్ధి పథకాలను దీనికోసం విస్తృతం చేయాలని, వెనుకబడిన ప్రాంతాల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ గైకొనాలని ఆయన అన్నారు.

"వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిమిత్తం బ్రిటన్‌లో ఒక ప్రత్యేక మంత్రివర్గ శాఖ ఏర్పాటు చేయబడినట్లు విన్నాం. మనదేశంలో కూడా అటువంటి ఏర్పాటు జరగాలి" అని అన్నారు ఆయన.

సోషలిజం-కాంగ్రెసు

శ్రీ కామరాజ్ తమ ప్రసంగంలో సోషలిస్టు సిద్ధాంతాలను కాంగ్రెస్ ఏవిధంగా అనుసరిస్తూ వచ్చినదీ దానికి సంబంధించిన చరిత్రనంతటిని వివరించారు. స్వాతంత్ర్యోద్యమానికి గాంధి మహాత్ముడు నాయకత్వం వహించిననాటినుంచి కాంగ్రెస్‌పార్టీ ఈ సిద్ధాంతాలను అనుసరిస్తూ వచ్చిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ అప్పటి వరకు కేవలం రాజకీయ స్వాతంత్ర్యంమీదనే తన దృష్టిని కేంద్రీకరిస్తూ వచ్చిందని, స్వాతంత్ర్య నినాదాన్ని దేశం నలుమూలలకు విస్తరింపజేయడమేగాక గాంధి మహాత్ముడు ప్రజలలో దారిద్ర్య నిర్మూలనాన్ని గూర్చి కూడా శ్రద్ధ వహించి, ఆ విషయంపై తమ దృష్టిని కేంద్రీకరించారని శ్రీ కామరాజ్ అన్నారు.

1929 లో లాహోర్‌లో జరిగిన 44 వ కాంగ్రెస్ మహాసభలో కాంగ్రెస్ అధ్యక్షుడుగా ప్రధాని నెహ్రూ అప్పుడు తమ ప్రసంగంలో చెప్పిన మాటలనుకూడా శ్రీ కామరాజ్ గుర్తుకు తెచ్చారు. "సోషలిస్టు సిద్ధాంతాల ప్రభావం క్రమ క్రమేణా ప్రపంచ పరివ్యాప్తమౌతున్నది. వివాదగ్రస్తమైన విషయమల్లా ఆ లక్ష్యాన్ని ఎప్పుడు, ఏవిధంగా, ఏ పద్ధతులలో సాధించాలన్నది మాత్రమే. భారతదేశంకూడా తన ప్రజల్ని ఎదుర్కొంటున్న దారిద్ర్యాన్ని, అసమానత్వాన్ని నిర్మూలించుకోవాలంటే ఆ మార్గాన్ని అనుసరించక తప్పదు. లక్ష్యసాధనకు అవలంబించే పద్ధతులు వేరుకావచ్చు. భారత ప్రజల తత్వానికి అనుగుణ్యమైన పద్ధతులనే అవలంబించవచ్చు. అయినప్పటికీ ఈ మార్గాన్ని మాత్రం అనుసరించక తప్పదు."

శ్రీ నెహ్రూ అన్న ఈ మాటలను శ్రీ కామరాజ్ తమ ప్రసంగంలో పునరుద్ఘాటించారు.

తర్వాత 1931 లో కరాచీలో జరిగిన మహాసభలో కాంగ్రెస్ ఆమోదించిన ప్రాథమిక హక్కుల తీర్మానాన్ని గురించి శ్రీ కామరాజ్ ప్రస్తావించారు. భారీ పరిశ్రమలు, ఖనిజ సాధనాలపై ప్రభుత్వ యాజమాన్యం ఉండాలనే సూత్రం అందులో అత్యంత ప్రధానమైనది.

తర్వాత ఇటీవల కాలంలో ఆవడిలో జరిగిన మహాసభ సోషలిస్టు పద్ధతి సమాజాన్ని స్థాపించడం కాంగ్రెస్‌పార్టీ తనలక్ష్యంగా ప్రకటించింది.

"ఇది జరిగిన తర్వాత దేశంలో రెండుసార్లు జనరల్ ఎన్నికలు జరిగాయి. భారత జాతీయ కాంగ్రెస్ ప్రకటించిన ఈ లక్ష్యానికి భారత ప్రజానీకం తన ఆమోదం ప్రకటించింది" అని అన్నారు శ్రీ కామరాజ్.

ఇదిగాక, భారత రాజ్యాంగంలో ప్రభుత్వ విధానాన్ని నిర్దేశిస్తూ పొందుపర్చబడిన సూత్రావళిలో అనేక ప్రధానమైన విషయాలతోపాటు దేశంలోని ప్రజలందరి సమిష్టి సంక్షేమానికి దోహదం చేసేవిధంగా, జాతీయ సంపత్తి, ఉత్పత్తి సాధనలు కొందరి చేతులలో కేంద్రీకృతం కాని పద్ధతిలో జాతీయ ఆర్థిక వ్యవస్థను నిర్వహించడానికి హామీఇస్తూ, దేశ ప్రజల పరిపూర్ణ వికాసానికి, ప్రజల మధ్య సమానత్వానికి కృషిచేయాలని, జాతిసంపత్తి సాధనాలపై కంట్రోలు, యాజమాన్యం పంపిణీ జరగాలని పేర్కొంటున్న అంశాలను కూడా శ్రీ కామరాజ ఈ సందర్భంలో ఉదాహరించారు.

నాయకుల త్యాగనిరతి

కాంగ్రెస్‌సంస్థ నిర్మాణ బాధ్యతలను గురించి ప్రస్తావిస్తూ కొన్నినెలల క్రితం తాను రూపొందించిన పథక స్వభావాన్ని శ్రీ కామరాజ వివరించారు. పార్టీ నిర్మాణ కార్యకలాపాలలో పాల్గొనడానికై కొందరు అగ్రనాయకులు తమ మంత్రి పదవులను పరిత్యజించారని ఆయన పేర్కొన్నారు.

స్వాతంత్ర్యపోరాటం కొనసాగినదినాలలో, కాంగ్రెస్ నాయకులందరు కాంగ్రెస్‌సంస్థ బలపడడానికై అనేక విధాలుగా సేవచేశారని, స్వాతంత్ర్యానంతరం, కేంద్రంలో రాష్ట్రాలలో ప్రభుత్వాలేర్పడడంవల్ల కొందరు నాయకులు వాటికై తమకాలాన్ని వెచ్చించవలసిన అవసరం కలిగినదని, ప్రభుత్వ బాధ్యతలను కాంగ్రెస్ అగ్రనాయకులు కొందరు స్వీకరించడంవల్ల దేశం పటిష్టమైన పునాదిపై నిలువగలిగినదని, కాని దీనివల్ల కొందరు కాంగ్రెస్ అగ్రనాయకులు పార్టీనిర్మాణంలో, పాల్గొనడానికి అవకాశం లేకపోయినదని ఆయన వక్కాణించారు.

ప్రభుత్వ యంత్రాంగంలో, పార్టీయంత్రాంగంలో కృషిచేస్తున్న కాంగ్రెస్ నాయకులు పరస్పరం బాధ్యతలుమార్చుకోవడం అభిలషణీయమని, తాను అభిప్రాయపడినట్లు ఆయన వివరించారు.

ఈవిధంగా ఉభయ యంత్రాంగాలలో బాధ్యతలను పంచుకొని అప్పుడప్పుడు నాయకులు మార్చుకొనడంవల్ల, పార్టీ శాఖలలో, శాసనసభ పార్టీలో వర్గాలు ఏర్పరిచేధోరణి క్రమక్రమంగా తగ్గిపోగలదని ఆయన వాక్రుచ్చారు.

సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తమ మంత్రిపదవులను త్యజించాలని ఇటీవల అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కావించిన నిర్ణయానికి కాంగ్రెస్‌వాదులు స్వాగతమివ్వడం చాల సంతోషకరమని స్వాతంత్ర్యపోరాటదశలో కాంగ్రెస్‌వారు అనుసరించిన త్యాగదీక్ష, ఇప్పటికీ అవంచలంగా వున్నదని, ఈ సంఘటన స్పష్టపరచినదని దేశంయొక్కపిలుపును స్వీకరించినప్పటికీ తాము తమ పదవులను త్యజించడానికి సిద్ధంగా ఉన్నట్లు కాంగ్రెస్‌వాదులు రుజువుచేశారని ఆయన ప్రశంసించారు.

పార్టీకావించిన నిర్ణయాలను నిరసించడం, నెగడడం ఎవరికీ క్షేమంకాదని, ఈ ధోరణిని సృష్టిచెప్పడం అవసరమని, కాంగ్రెస్‌వాదులందరు "సుశిక్షిత సైనికులవలె" మెలగాలని ఆయన ఉద్బోధించారు.

కాంగ్రెస్‌పార్టీలో క్రమశిక్షణరాహిత్య ధోరణులు తలఎత్తడం విచారకరమని, ఒకప్పుడు ఎంతో క్రమశిక్షణతో వ్యవహరించిన కాంగ్రెస్ వాదులు ఇప్పుడు దానిని పాటించకపోవడం దురదృష్టకరమని, క్రమశిక్షణ లోపించిపోతున్నట్లు ధోరణులు కనిపిస్తున్నవని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌వాదులు ఒకరినొకరు విమర్శించుకోవడం, ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోయడం తగదని, పార్టీ నిర్ణయాలకు తీర్పులకు అందరు బద్ధులుకావాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెస్‌పార్టీలో అభిప్రాయభేదాలను చర్చించడానికి, పూర్తిగా విరుద్ధమైన అభిప్రాయాలను సైతం వ్యక్తీకరించడానికి పూర్తి అవకాశం ఇవ్వబడగలదని, అయితే ఈ స్వాతంత్ర్యాన్ని ఎవరూ దుర్వినియోగం చేయక, ఒకసారి పార్టీకావించిన నిర్ణయాలకు విధేయులుగా వుండాలని ఆయన స్పష్టీకరించారు.

కాంగ్రెస్‌పార్టీ ఒకసారి తనవిధానాన్ని నిర్వచించి ఆమోదించినపిమ్మట, దానికి విపరీత వ్యాఖ్యానాలు కావిస్తూ అనేకగొంతుకలతో మాట్లాడడంవల్ల, ఒకరినొకరు విమర్శించుకొనడంవల్ల ప్రజలు గందరగోళ పరిస్థితులలో పడిపోతారని, ప్రజలను గందరగోళపరచక కాంగ్రెస్‌వాదులు జాతీయాభ్యున్నతినే దృష్టిలోపెట్టుకొని, క్రమశిక్షణగల సైనికులవలె నడుచుకోవాలని ఆయన వక్కాణించారు.

పార్టీ నిర్మాణ సౌష్ఠవం

కాంగ్రెస్‌పార్టీ నిర్మాణాన్ని పటిష్ఠంచేయడానికి, అనేక సూచనలుకావిస్తూ పార్టీ చేపట్టిన కార్యక్రమాలు ఎంతవరకు ఫలప్రదమైనవో సమీక్షించుకొనడానికి ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీల కార్యనిర్వాహకవర్గాలు సమావేశమవుతూవుండాలని ఆయన సలహా ఇచ్చారు.

ప్రతిగ్రామంలోను గ్రామకాంగ్రెస్‌కమిటీలు ఏర్పడాలని, ఈ కమిటీలు ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకొనడానికి చక్కగా ఉపకరించగలవని ఆయన సూచించారు.

గ్రామీణప్రాంతాల ప్రజలశక్తిని, పరిమైన త్రోవకు మళ్లించి సత్ఫలితాలను సాధించాలని, దీనికి అవసరమైన సుశిక్షితులు పార్టీలో లేకపోవడం చాలలోపమని, అందువల్ల కనీసం ప్రతిబ్లాకుకు ఒక కాంగ్రెస్ కార్యకర్త ఆయినా వుండడం అవసరమని ఆయన సూచించారు. పార్టీ కార్యకర్తలను ఎక్కువగా తరిఫీదు చేయాలని, ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీలు స్వీకరించాలని ఆయన ఆదేశించారు.

ప్రజలవద్దనుంచి స్వల్పమొత్తాలను స్వీకరించి పార్టీకి విరాళాలను సేకరించాలని, ప్రజలమధ్యకు వెళ్లి వారికి జాగ్రత్తగా అన్నివిషయాలు బోధపరచి నచ్చచెప్పినట్లయితే, కాంగ్రెస్‌పార్టీకి వారు విరాళాలు ఇవ్వడానికి ఉత్సాహపడగలరని, ఈ విధంగా సామాన్యప్రజలమధ్య మసలడంవల్ల, కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రజలసమస్య లేమిటో ప్రత్యక్షంగా అర్థంకాగలవని, ప్రజల సమస్యలను అర్థంచేసుకొని వాటిని పరిష్కరించడానికి వీలు కలుగుతుందని ఆయన ఉద్ఘాటించారు.

అంతర్జాతీయ సమస్యలు

భారతదేశం ఎదుర్కొంటున్న అంతర్జాతీయ సమస్యలను గురించి ప్రస్తావిస్తూ, చైనా దురాక్రమణను ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు. భారతదేశంవంటి మిత్రదేశంపై చైనా నమ్మకద్రోహంగా ప్రవర్తించి, దాడిచేయడంవల్ల,—విశ్వాసఘాతుకత్వమంటే అందరికి తెలిసివచ్చినదని ఆయన అన్నారు. తమ భారతదేశాన్ని—రక్షించుకొనడానికి సరిహద్దు పోరాటంలో అసువులర్పించిన భారత సైనికులకు ఆయన జోహారు లర్పించారు.

తమ మాతృదేశానికిచెందిన ఏ ఒక్కఅంగుళం భూమినైనావరే, ఆక్రమించుకొనడానికి తాము సమ్మతించబోమని, దురాక్రమణదారులను అన్నివిధాల ప్రతిఘటించడానికి తాము సంసిద్ధంగా ఉన్నామని యావద్భారతదేశ ప్రజలు ఆచరణలో స్పష్టపరిచారని ఆయన వక్కాణించారు.

భారతదేశం తనను తాను రక్షించుకొనడానికి సర్వవిధాల సమాయత్తమవుతూనే, న్యాయమైన గౌరవప్రదమైన పరిష్కారం కుదుర్చుకొనడానికి ఎల్లవేళల సంప్రతింపులకు సంసిద్ధంగా వుంటుందని ఆయన ప్రకటించారు.

తాను ఆక్రమించుకొన్న భారత భూభాగాలనుంచి చైనా వైదొలగాలని కొలంబో ప్రతిపాదనలు సూచించాయని, కొలంబో ప్రతిపాదనలను ప్రాతిపదికగా చేసుకొని,సంప్రతింపులు ప్రారంభం కావాలంటే, దురాక్రమణదారులు వైదొలగాలని ఆయన స్పష్టీకరించారు.

భారతదేశం క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటున్న తరుణంలో, తన స్వప్రయోజనాలను సాధించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, తనకు ఎట్టి అధికారమూలేని ప్రాంతాలకు సంబంధించి పాకిస్తాన్ చైనాతో ఒక ఒడంబడిక చేసుకొనడం, చైనాతో ఎక్కువ పొత్తు పెట్టుకొనడం, ఈ అవకాశవాదాన్నే నిరూపిస్తున్నవని ఆయన పేర్కొన్నారు.

పాకిస్తాన్‌తో, పాకిస్తాన్ ప్రజలతో స్నేహంగా శాంతిగా వుండాలని భారతదేశం ఎప్పుడూ వాంఛిస్తున్నదని, ఈ వాంఛతోనే ఇటీవల పాకిస్తాన్‌తో మంత్రులస్థాయిలో సంప్రతింపులు జరిపినదని, కాని పాకిస్తాన్ పెడసరితనంవల్ల ఈ సంప్రతింపులు ఫలించక నిరర్థకమైనవని ఆయన వక్కాణించారు.

మనం చాచిన స్నేహహస్తాన్ని తాత్కాలికమైన ఏదో ప్రయోజనాన్ని ఆశించి హ్రస్వదృష్టితో పాకిస్తాన్ నిరాకరించబోదని తాను ఆశిస్తున్నానని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

అంతర్జాతీయ వ్యవహారాలలో ఇండియా అనుసరిస్తున్న తటస్థవిధానం, ప్రత్యక్షంగా ఋజువైనదని, చైనా దురాక్రమణవంటి అనేక అగ్నిపరీక్షలకు తట్టుకొని నిలబడగలిగినదని ఆయన పునరుద్ఘాటించారు.

చైనా, ప్రపంచ దేశాలనుంచి మాత్రమేకాక, నిన్నటివరకు కమ్యూనిస్టు రాజ్యాలనుంచిసైతం వేరుపడి, ఏకాకి అయినదని, విభిన్న సిద్ధాంతాలతో కల్లోలితమవుతున్న ప్రపంచంలో తటస్థవిధానమే సరియైనదని స్పష్టపడినదని ఆయన పేర్కొన్నారు.

ప్రపంచ ఉద్రిక్తతను సడలింపచేయడానికి కొనసాగుతున్న ప్రయత్నాలకు స్వాగతంచెబుతూ, ప్రపంచమంతట నిరాయుధీకరణ జరగనిదే,—సంపూర్ణ నిరాయుధీకరణకై అంతర్జాతీయ ఒడంబడికపై అన్నిదేశాలు సంతకం కావించనిదే ప్రపంచశాంతిని సాధించజాలమని ఆయన ఉద్ఘాటించారు. నిరాయుధీకరణను సాధించడానికి, జెనీవాలో నిరాయుధీకరణఉపసంఘం సమావేశం చాల బాధ్యతలను నిర్వర్తించవలసి వుంటుందని ఆయన అన్నారు.

ఈ జటిల సమస్య పరిష్కరింపబడడానికి మనం చాల తోడ్పడ్డామని, ఇకముందు కూడా అన్నివిధాల సహాయపడగలమని ఆయన ప్రకటించారు.

కొత్తగా స్వాతంత్ర్యంపొందిన జాంజిబార్, కెన్యా, ఆఫ్రికా దేశాలకు ఆయన శుభాకాంక్షలు అందచేశారు.

అన్నిదేశాల సార్వభౌమాధికారాన్ని ప్రజల స్వాతంత్ర్యాన్ని ఇండియా, మిత్రరాజ్య సమితి సమావేశాలలో ఇతరత్రా, బలపరుస్తూనే ఉన్నదని, ఆసియా ఆఫ్రికా దేశాలు స్వాతంత్ర్యం పొందడం ఇండియాకు ఎంతో సంతృప్తికరంగా ఉన్నదని ఆయన ప్రకటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్, తమ అధ్యక్షోపన్యాసం ప్రారంభిస్తూ స్వర్గీయ డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ బి. సి. రాయ్, శ్రీ పురుషోత్తమదాస్‌టాండన్, శ్రీ కన్నంవార్ లకు అమెరికా అధ్యక్షుడు స్వర్గీయ కెన్నెడీకి జోహారులర్పించారు.

సాయంత్రం 4—35 గంటలకు సరిగా భారత జాతీయ కాంగ్రెస్ 68 వ మహాసభ ప్రారంభ మయింది.

ప్రముఖ కాంగ్రెస్ నాయకులు వెంటరాగా బ్యాండు వాయిద్యాలతో కాంగ్రెస్ సేవాదళ్ బృందం ముందు నడువగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌నాడార్ బహిరంగ వేదికను సమీపించగానే హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

త్రివర్ణ పతాకాలతో అలంకరించబడిన 18 అడుగుల వేదిక ముందు లక్షమందికి పైగా ప్రజలు హాజరయ్యారు. తెల్లని ఖద్దరు వస్త్రాలను ధరించిన శ్రీ కామరాజ్ వేదికపైకివచ్చి ప్రజల అభినందనలను స్వీకరించారు. శ్రీ కామరాజ్‌వెంట హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ పట్నాయక్, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రా, తదితర సారథ్యసంఘం సభ్యులు పురోగింపులో పాల్గొన్నారు.

స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్ మహాసభలో ప్రధాని నెహ్రూ పాల్గొనకపోవడం ఇదే మొదటిసారి. రాజభవన్‌లో ప్రధాని విశ్రాంతి తీసుకొంటున్నారు.

బహిరంగసభ ప్రారంభంకావడానికి కొన్ని గంటలకు ముందే వేలాది ప్రజలు సమావేశం ఆవరణలో గుమిగూడడం ప్రారంభించారు. వీరిలో చాలమంది స్త్రీలు, పిల్లలు, ఆదివాసులు వున్నారు. ఒరిస్సా నలుమూలలనుండి మహాసభలో పాల్గొనడానికి ప్రజలు వచ్చారు.

ఎట్టి అవాంతర పరిస్థితులు ఏర్పడకుండా పోలీసులు, కాంగ్రెస్ సేవాదళ్ సభ్యులు జాగ్రత్త తీసుకున్నారు.

బహిరంగసభ వేదికను త్రివర్ణ పతాకాలతో చక్కగా అలంకరించారు. ఒరిస్సా రాష్ట్రంలో సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించే చిత్రాలు యిందులో అమర్చారు.

'వందేమాతరం' గీతాలాపనతో సమావేశం ప్రారంభ మయింది. శ్రీపట్నాయక్ బాలికలతో కలిసి వందేమాతరం గీతాలాపనలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షునకు స్వాగతం చెబుతూ ఒరియాలోను, ఇంగ్లీషులోను స్వాగత వచనాలు పఠించిన అనంతరం శ్రీ కామరాజును శ్రీ పట్నాయక్ పూలమాలతో అలంకరించారు. వెంటనే ప్రజలు దిక్కులుపిక్కటిల్లేటట్లు "కామరాజ్ నాడార్" అని నినాదాలు యిచ్చారు.

తరువాత శ్రీ కామరాజ్ తమిళంలో ప్రసంగాన్ని కొనసాగించారు. ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రా ఒరియా భాషలో ప్రసంగపాఠాన్ని చదివారు. తన ప్రసంగాన్ని 'జైహింద్' తో శ్రీ కామరాజ్ ముగించగానే ప్రజలు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

[మిగతా 3 వ పేజీలో]

రాష్ట్రంలో బంగారం వ్యాపారస్థుల హర్తాళ్

కంట్రోల్ నిబంధనల ఉపసంహరణకై విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 9:—

బంగారం కంట్రోలు నిబంధనలను రద్దుచేయవలసిందిగా కోరుతూ నేడు జంటనగరాలలోని బంగారం, వెండి, నగలు, వజ్రాల దుకాణాలు అన్నీ మూసివేశారు.

రాష్ట్రంలో 72 చోట్ల ఇటులనే హర్తాళ్ జయప్రదంగా సాగినదని రాష్ట్ర షరాబు వర్తకుల సంఘ ప్రతినిధి తెలియజేశారు.

జంటనగరాలలో దాదాపు వెయ్యిమంది వ్యాపారస్థులున్నారనీ,ఇక రాష్ట్రంమొత్తంమీద ఇరవైవేలమంది ఉన్నారనీ ఆ ప్రతినిధి తెలియజేశారు.

హర్తాళ్ జయప్రదంగా నెరవేరినదనీ, ఒక్కదుకాణాన్ని కూడా తెరవలేదనీ ఆ ప్రతినిధి తెలియజేశారు.

దేశంలో లెక్కలోకిరాని సొమ్ము వెయ్యికోట్లు

ధరల పెరుగుదలకు ప్రధానంగా ఈమొత్తమే కారణమని శ్రీ కృష్ణమాచారి వివరణ

గోపబంధునగర్, జనవరి 8:— 68 వ కాంగ్రెసు మహాసభ విషయనిర్ణయసభ ప్రజాస్వామ్యం — సోషలిజం తీర్మానంపై కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి ప్రసంగించిన అనంతరం నేటి రాత్రి గం. 1—5 లకు ముగిసింది.

శ్రీ కృష్ణమాచారి ప్రసంగిస్తూ ప్రస్తుతం బ్యాంకులను జాతీయం చేయనవసరం లేదనే తమ వైఖరిని పునరుద్ఘాటించారు.

బ్యాంకులు ప్రైవేటు వ్యక్తుల అధీనంలో వుండటం గాక, లెక్కలోకి రాకుండా వున్న పెద్దమొత్తం సొమ్ము విషయం తనకు పెద్ద సమస్య అయిందని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

ఆవిధంగా దేశంలో లెక్కలోకి రాకుండా వున్న సొమ్ము వెయ్యికోట్ల రూపాయల వరకు వుంటుందని కేంద్ర ఆర్థికమంత్రి అంచనా వేశారు. ఈ సమస్యను పరిష్కరించనిది దేశంలో పరపతివద్ధతి పై పూర్తి కంట్రోలు తనకు సాధ్యం కాదని ఆయన అన్నారు.

లెక్కలోకి రాకుండా వున్న ఈ సొమ్ము ఆరాకు తీసుకువచ్చే సందర్భంలో తాను అవలంబించే వైఖరిని ఇప్పుడే వెల్లడించజాలమని ఆయన అన్నారు.దేశంలోధరల పెరుగుదలకుకూడాఈ సొమ్మే కారణమని ఆయన అన్నారు.

రాష్ట్రాలచే పరిశ్రమల స్థాపన

పారిశ్రామికవిధాన తీర్మానా న్ననుసరించి ప్రైవేటురంగానికి కేటాయించబడిన వినియోగదారుల పరిశ్రమలను రాష్ట్రప్రభుత్వాలు నెలకొల్పటం కేంద్రప్రభుత్వం ప్రోత్సహిస్తుందని కేంద్ర ఆర్థికమంత్రి అన్నారు.

సహకార రంగంలో కంటె రాష్ట్ర ప్రభుత్వాలే సరాసరి పరిశ్రమలను నెలకొల్పేయెడల లోపాలకు తావుండదని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్యం—సోషలిజం తీర్మానంపై విషయనిర్ణయసభలో జరిగినచర్చలోపాల్గొంటూ శ్రీ యస్. యస్. మిశ్రా (బీహార్), సోషలిస్టు సమాజస్థాపన జరగాలంటే కాంగ్రెస్‌సంస్థ, ప్రభుత్వ పరిపాలనావ్యవస్థ ఇవి రెండూకూడా నిర్దుష్టంగాను, పటిష్ఠంగాను ఉండడం అవసరమని పేర్కొన్నారు.

జయపూర్ ఎ. ఐ. సి. సి. సమావేశం అనంతరం ప్రజలు ఆశించినంతగా ఇప్పుడీ తీర్మానం లేదనే అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు.

శ్రీ రతీలాల్‌తన్నా (గుజరాత్) తీర్మానాన్ని సమర్థించారు. అయితే సోషలిజం ప్రధాన సూత్రాలలో ఒకటైన క్షుద్బాధా నివారణ అని, ఆ విషయంలో తగినంతగా యోచించడం జరగలేదని ఆయన పేర్కొన్నారు.

ఆహార సమస్యకు అత్యధిక ప్రాధాన్యత

ఆహారసమస్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని దేశం దిగుమతులపై ఆధారపడకుండా ఉండేటట్లు చూడాలని ఆయన కోరారు.

పంజాబ్ హోంమంత్రి శ్రీ మోహన్‌లాల్ మాట్లాడుతూ, ఆహారధాన్యాల అమ్మకాన్ని ప్రభుత్వం సాగించడం జాతీయవిధానంగా స్వీకరించాలని తెలియజేశారు. ప్రజలకు సక్రమమైన ధరలకు ఆహారధాన్యాలు అందేటట్లు చూడాలని స్వేచ్ఛావ్యాపారం ఉంటే ఇది జరగదని ఆయన అన్నారు.

శ్రీ వి. బి. వైద్యా (మహారాష్ట్ర) ప్రసంగిస్తూ ఆహారధాన్యాల విషయంలో ప్రజలకు పూర్తిసౌకర్యాలు కలిగించాలని సూచించారు.

డాక్టర్ హెన్రీ ఆస్టిన్ (కేరళ), శ్రీ జగత్ నారాయన్‌లాల్ (బీహార్) చర్చలో పాల్గొంటూ, దేశంలో సోషలిజంస్థాపనకు సత్వరచర్యలు గైకొనాలని తెలియజేశారు.

శ్రీ ఆర్. డి. తోష్నా (మధ్యప్రదేశ్) మాట్లాడుతూ, సాంఘిక వ్యతిరేకవర్గాల కార్యకలాపాలను తక్షణం అరికట్టాలని కోరారు.

వెనుకబడ్డ కులాల వెనుకబడ్డ తెగల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని శ్రీ నరసింహారావు (ఆంధ్ర) సూచించారు.

శ్రీ కె. జయరామ్ (తమిళనాడు) మాట్లాడుతూ, రైస్‌మిల్లులను ప్రభుత్వం స్వీకరించాలనే సూచనను వ్యతిరేకించారు. దీనివలన వ్యాపారదారులు ఉత్సాహాన్ని కోల్పోగలరని అన్నారు.

శ్రీ పి. షంసద్దీన్ (కేరళ) మాట్లాడుతూ, విద్య, నీటిసరఫరాల అభివృద్ధికి ఇతోధికంగా నిధులు కేటాయించాలని చెప్పారు.

ఇప్పుడు అభివృద్ధి మందంగా ఉన్నదని కనుక ప్రజల కనీస అవసరాలను సాధించాలన్న లక్ష్యం రెండు ప్రణాళికలకాలానికి విస్తృతంచేయాలని శ్రీ గదాధర్‌దత్తా (ఉత్కళ్) సూచించారు.

తీర్మానంలో పేర్కొన్న వివిధ చర్యలను సత్వరం అమలుపరచాలని శ్రీ దీప్‌నారాయణ్ మణిత్రిపాఠి (యు. పి.) కోరారు.

బ్యాంకులు, సాధారణబీమా, దిగుమతి వర్తకం జాతీయం చేయాలని శ్రీ శివచరణ్ గుప్తా (ఢిల్లీ) సూచించారు.

పరిపాలనా వ్యవస్థను పునర్నిర్మించడానికి ఒక ఉన్నతాధికారసంఘాన్ని నియమించాలని శ్రీ రామకృష్ణ (పంజాబ్) సలహాఇచ్చారు.

శ్రీ సురేంద్రమహంతి (ఒరిస్సా) మాట్లాడుతూ, ప్రయివేటు బ్యాంకులను, స్టాక్ ఎక్స్చేంజిలను ప్రభుత్వం వశపరుచుకోవాలని అన్నారు.

సోషలిస్టువ్యవస్థను స్థాపించుకోడానికి సహకార పరిశ్రమలను ప్రోత్సహించాలని, ప్రభుత్వరంగంలో మధ్యతరహా పరిశ్రమలను నెలకొల్పాలని, కేంద్రంనుండి తగిన ఆర్థిక సహాయం లభించాలని మద్రాసు పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ తెలియజేశారు.

రాష్ట్రాలలో ప్రభుత్వరంగంలో లేదా సహకారరంగంలో ప్రారంభించతగు కొత్త పరిశ్రమల విషయమై పరిశీలించడానికి కాంగ్రెస్ ఒక సంఘాన్ని నియమించాలని ఆయన సూచించారు.

అస్సాం ప్లానింగ్, పరిశ్రమలమంత్రి శ్రీ కె. పి. త్రిపాఠీ చర్చలో పాల్గొంటూ ప్లానింగ్ కమిషన్ స్వభావం మార్చాలని, విధానం విషయంలో మంత్రిత్వశాఖలను అదుపులోపెట్టి, ఆదేశించే అధికారం ప్లానింగ్ కమిషన్‌కు ఉండాలని తెలియజేశారు.

శ్రీ జె. అల్వా (మైసూరు) మాట్లాడుతూ వార్తాపత్రికలలో గుత్తాధికార ధోరణులను అరికట్టాలని కోరారు.

అంతట రాత్రి గం. 1—5 ని.లకు సభ వాయిదాపడింది.

రాజమండ్రి పేపరుమిల్లు సమస్య

ప్లానింగ్ కమిషన్‌కు నివేదించుటకు ప్రధాని నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి)

కాకినాడ, జనవరి 9:— రాజమండ్రి పేపరు మిల్లు సమస్యను ప్లానింగ్ కమిషన్‌కు నివేదించడానికి ప్రధాని నెహ్రూ నిర్ణయించినట్లు తనకు లేఖ అందినదని శాసనసభ్యుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ తెలియజేస్తున్నారు. ప్రధాని కార్యదర్శి సంతకంతో ఈ లేఖ శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్‌కు అందినది.

ప్రధాని నిర్ణయం ఫలితంగానే జనవరి రెండవ తేదీన సమావేశ మయిన ఆంధ్ర మంత్రివర్గం పేపరుమిల్లుపై నిర్ణయాన్ని వాయిదా వేయడానికి అంగీకరించింది. 1963 నవంబరు 26 వ తేదీన మహమ్మద్ ఇస్మాయిల్ వ్రాసిన లేఖకు సమాధానంగా డిసెంబరు 30 న ప్రధాని కార్యదర్శినుండి సమాధానం వచ్చింది.

ప్రధాని కార్యదర్శి లేఖ వివరాలివి:

''ఆంధ్ర పేపర్ మిల్లుపై 1963 నవంబరు 26 వ తేదీన మీరు వ్రాసిన వుత్తరం అందినట్లు ప్రధాని నాకు తెలియజేశారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తెలియజేయబడింది. దీనికి ఆంధ్రప్రభుత్వం సుదీర్ఘమైన సమాధానాన్ని పంపింది. ఈ పరిస్థితులలో ప్లానింగ్ కమిషన్ సలహా నిమిత్తం పేపరుమిల్లు సమస్యను నివేదించడానికి ప్రధాని నెహ్రూ నిర్ణయించారు.''

ఈ ఉత్తరంపై ప్రధాని నెహ్రూ అంతరంగిక కార్యదర్శి శ్రీ పి. యన్. సాహ సంతకం చేశారు.

నవంబరు 26 వ తేదీన ప్రధానికి వ్రాసిన లేఖలో పేపరుమిల్లును ప్రైవేట్ సంస్థకు అప్పగించడం దేశంలో సోషలిజాన్ని వెనక్కు మరలించడమే కాగలదని శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

కామరాజ్ ఉద్ఘాటన

(2 వ పేజీ తరువాయి)

తరువాత శ్రీ రాజేంద్రప్రసాద్, శ్రీటాండన్, శ్రీ బి. సి. రాయ్, కన్నంవార్ తదితర కాంగ్రెస్ నాయకుల మృతికి సంతాపాన్ని తెలుపుతూ సమావేశం తీర్మానించింది. ప్రెసిడెంట్ కెన్నెడీ హత్యకు సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా తీర్మానాన్ని ఆమోదించారు.

చైనీస్ దురాక్రమణను ప్రతిఘటిస్తూ నేలకొరిగిన భారత సైనికులకు జోహార్లు అర్పిస్తూ తీర్మానం ఆమోదించబడింది

విషయ నిర్ణయసభ ఆమోదించిన రీతిగా కాంగ్రెస్ నిబంధనావళికి సవరణలను శ్రీ యస్. కె. పాటిల్ ప్రతిపాదించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతితో సోషలిస్టు సమాజ స్థాపన కాంగ్రెస్ లక్ష్యమని తొలిసారిగా నిబంధనావళిలో స్పష్టంగా పేర్కొంటున్న సవరణను ప్రతినిధులు ఆమోదించారు.

కాంగ్రెస్ సభ్యుల ఉద్యోగాలకు సంబంధించిన మరొక సవరణను కూడా ప్రతినిధులు ఆమోదించారు.

శ్రీ పాటిల్ మాట్లాడుతూ నియంతృత్వ విధానంతో కూడిన సోషలిస్టు పద్ధతిని భారతదేశం అనుసరించదని, పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానాన్ని ఇండియా అనుసరిస్తున్నదని వివరించారు. కాంగ్రెస్ పార్టీని పటిష్ఠం చేయడానికి సవరణలు ఉద్దేశించబడినవని ఆయన అన్నారు.

శ్రీ యస్. వి. గాడ్గిల్ తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించారు. కాంగ్రెస్‌పార్టీ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించాలని, లేనిపక్షంలో పార్టీ నశించగలదని హెచ్చరిక చేశారు. శ్రీ గాడ్గిల్ ప్రసంగం తరువాత సవరణలను ప్రతినిధులు ఆమోదించారు.

తరువాత 'ప్రజాస్వామ్యం సోషలిజంపై' శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ తీర్మానాన్ని ప్రతిపాదించారు. తీర్మానంలో కనీస కార్యక్రమం రూపొందించబడిందని , కాంగ్రెస్‌పార్టీ, ప్రభుత్వం తీర్మానాన్ని అమలుజరపని పక్షంలో ప్రజలు క్షమించబోరని శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ హెచ్చరిక చేశారు.

ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించడానికి చర్యలు తీసికోవాలని, అధికవ్యవసాయోత్పత్తి సాధనకు కృషి చేయాలని, భారతీయ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం ప్రధానమైనది కాబట్టి దానికి అధిక ప్రాధాన్యం యివ్వాలని తీర్మానంతో స్పష్టం చేయబడింది.

ప్రణాళిక విధానాన్ని అనుసరించి దేశ స్వరూపాన్ని మార్చివేయాలని కాంగ్రెస్‌పార్టీ ప్రయత్నిస్తున్న సమయంలో , కొద్దిమంది పెట్టుబడిదారులు దీనిని వ్యతిరేకిస్తున్నారని శ్రీ జైన్ అన్నారు.

జాతీయకరణ విధానంపై విషయ నిర్ణయ సభలో తీవ్ర వాదోపవాదాలు జరిగినవని పేర్కొంటూ, పరపతి సంస్థలపై తీవ్ర నిర్బంధాలు అవసరమని, ప్రజల ప్రయోజనాలకొరకు అవసరమయితే ప్రధాన పరిశ్రమలను జాతీయంచేయా దానికి ప్రభుత్వం వెనుకాడబోదని శ్రీ జైన్ హెచ్చరిక చేశారు.

శ్రీ సి. యమ్. స్టీఫెన్ తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించారు. కాంగ్రెస్ వాదులు మారుమూల ప్రాంతాలకు కూడా సోషలిస్టు సిద్ధాంతాల గురించి ప్రచారం చేయాలని కోరారు.

శ్రీ స్టీఫెన్ ప్రసంగం అనంతరం రాత్రి 8—15గంటలకు సమావేశం వాయిదాపడింది. రేపుఉదయం9—30గంటలకు తిరిగి సర్వసభ్య సమావేశం ప్రారంభం అవుతుంది. ప్రతినిధులు సమావేశం ఆవరణనుండి వెళ్లిపోయేసమయంలో పెద్దఎత్తున బాణసంచా కాల్చారు.

సోషలిజం తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

లిన్న యువకుల దృక్పథాన్ని తాము హర్షిస్తున్నామని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

గుత్తాధిపత్యాలను నివారించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను గురించి ప్రస్తావిస్తూ బ్యాంకులతోసహా గుత్తాధిపత్యాలపై నిర్బంధాలను కట్టుదిట్టంచేస్తూపోతే, బ్యాంకులను జాతీయం చేయకుండానే వాటిపై పూర్తి కంట్రోల్ ప్రభుత్వంచేతిలోకి రాగలదని శ్రీ శాస్త్రి వివరించారు.

జాతీయకరణవిషయంలో పిడివాదం పనికిరాదని, ఏదశలోనైనా ఒకపరిశ్రమను జాతీయం చేయవలసిన అవసరంకలిగితే వెనుకాడేది లేదని, మనం తీసుకునే చర్యలు నిర్దుష్టమైన వైనా కట్టుదిట్టంగా అమలు వర్చాలన్నదే మనలక్ష్యమన్నారు.

సంస్థలయాజమాన్యంలో కార్మికులు పాల్గొనాలన్నసూత్రం మంచిదేనని, ప్రోత్సహించవలసిందేనని, అయితే కొన్ని పెద్ద ట్రేడ్ యూనియనులే దానిని అంగీకరించలేదని, వారిస్వేచ్ఛకు అవరోధంగా రూపొందగలదని వారు అభిప్రాయపడ్డారని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

ఆహారధాన్యాలలో వాణిజ్యాన్ని జయప్రదంగా నిర్వహించేస్థితిలో ప్రభుత్వంగానీ, పార్టీగానీ లేదని భయపడుతున్నానని, తనతో తన సహచరులు ఏకీభవిస్తారో లేదో తనకు తెలవదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గతానుభవం ఏమంత తృప్తికరంగా లేదన్నారు.

ఉత్తరప్రదేశ్, ఢిల్లీలలో చక్కెర కంట్రోల్ వల్ల ప్రజలు ఎలా ఇబ్బంది పడుతున్నదీ ప్రతి ఒక్కరికీ తెలిసిందేనని వివరించారు.

కట్టుదిట్టమైన పద్ధతితో నిర్వహించబడే రంగంలోమాత్రమే ప్రభుత్వ వాణిజ్యాన్నిప్రవేశపెట్టాలని అన్నారు.

ప్రణాళికా బద్ధమైన ఆర్థికవ్యవస్థలో కంట్రోల్‌వంటి పద్ధతులకు శ్రీ కృష్ణమాచారి అనుకూలురేనని, జీవితం 'లాజిక్'కాదు,'మాజిక్' కాదు అన్నారు.

ప్రధానంగా ఆహారధాన్యాల విషయంలో, ప్రభుత్వ వాణిజ్యాన్ని ప్రవేశపెట్టేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు.

ఈ సమస్యను ఎదుర్కోడానికి ప్రభుత్వం సంసిద్ధం కానంతవరకూ, ప్రభుత్వ వాణిజ్యం, అవినీతికి, ప్రజల ఇబ్బందికి తోడ్పడ వచ్చునని హెచ్చరికచేశారు.

పార్టీ కార్యక్రమాలు కట్టుదిట్టంగా అమలుపర్చే విషయంలో వర్కింగ్ కమిటీ చాలాశ్రద్ధ వహించాలని వొక్కి వక్కాణించారు.

ఈ సందర్భంగా పార్టీ శాశ్వత కమిషన్‌ను నియమించాలన్న సూచనను అంగీకరించ జాలనని, అయితే ఈ విషయంలో అధిష్ఠానవర్గం నిర్ణయించగలదని చెప్పారు.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అమలుజరిపే కార్యక్రమాల పరిస్థితిని కేంద్ర పార్లమెంటరీ బోర్డు జాగ్రత్తగా కనిపెడుతూ ఉండవలసి ఉన్నదని శ్రీ శాస్త్రి వక్కాణించారు.

ప్రజానీకంతో సన్నిహితంగా ఉండే దిగువ స్థాయిలలో ప్రధానంగా పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్ఠం చేయాలని, పార్టీకార్యకర్తలకుతగు శిక్షణ ఇవ్వాలని అన్నారు.కాంగ్రెసు సంస్థ ఈనాడు నువ్వానేనా అనే స్థితిలో సమస్యలను చర్చించగల స్థితిలోలేదని, ఈ పరిస్థితి మెరుగు పర్చడం అవసరమని అన్నారు.

దేశ లక్ష్యాన్ని సాధించే ఏకైకసంస్థ కాంగ్రెసేనని, ప్రజలను తన వెనుక నడిపించుకొంటూ పురోగమిస్తున్నపార్టీ ఇదేనని, దేశ సమైక్యత చెక్కు చెదరకుండా చూడవలసిఉన్నదని శ్రీ లాల్ బహదూర్ స్పష్టీకరించారు.

నదీజలాల పంపిణీపై త్వరలో అంగీకారం

కుదరగలదని మహారాష్ట్రముఖ్యమంత్రి ఆశాభావం

గోపబంధునగర్, జనవరి 9:— కృష్ణా, గోదావరి నదీజలాల పంపిణీపై పొరుగు రాష్ట్రాలయిన ఆంధ్రప్రదేశ్, మైసూరులతో త్వరలో ఒక అంగీకారం కుదరగలదనే ఆశాభావాన్ని మహారాష్ట్రముఖ్యమంత్రి శ్రీ వసంతరావ్ పి. నాయక్ నే డిక్కడ వెల్లడించారు.

మహారాష్ట్రంలో విద్యుదుత్పాదనకు కృష్ణాజలాలను పశ్చిమంగా మళ్లించడానికి బదులు ప్రత్యామ్నాయమైన సూచనకోసం ఢిల్లీవెళ్లి కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖలమంత్రితో శ్రీ నాయక్ చర్చించగలరని తెలుస్తున్నది.

ఇటీవల శ్రీ నాయక్ ప్రధాని నెహ్రూను కలుసుకుని నదీజలాల పంపిణీవ్యవహారం చర్చించారని, మహారాష్ట్రకు అన్నిపథకాలకు సరిపోయేటంతగా 400 శతకోటి ఘనపుటడుగులకు మించి నీరు లభించగలదని శ్రీ నెహ్రూ లేఖమూలకంగా హామీయిచ్చారని తెలుస్తున్నది. కృష్ణాజలాలను పశ్చిమంగా మళ్లించేవిషయం పున:పరిశీలించవలసి ఉంటుందని, ప్రత్యామ్నాయ ఉపాయాలను సైతం ఆలోచించవలసి ఉంటుందని శ్రీ నెహ్రూ తెలియజేశారట.

ఇక్కడ ఈ మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య సంప్రతింపులేమీ జరుగలేదు.

విమాన ప్రమాదం

బ్యూనోస్ ఏయిరీస్, జనవరి 9:— ఇక్కడకు నూరుమైళ్ల దూరంలో ఈశాన్య దిక్కున అర్జెంటీనా విమానం ఒకటి కూలిపోయిందని ఇక్కడకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది. ఇందులోని 26 మంది ప్రయాణికులు చనిపోయి వుంటారని కూడా ఈ సమాచారంవల్ల తెలుస్తున్నది.

తూర్పు పాకిస్తానలో అల్పసంఖ్యాకులపై హింసా దౌర్జన్యాలకు నిరసన

అంతర్జాతీయ వ్యవహారాలపై తీర్మానానికి విషయనిర్ణయ సభ ఆమోదం

గోపబంధునగర్, జనవరి 9:

తూర్పు బెంగాల్‌లోని ఖుల్నా జెస్సూర్‌లలో అల్ప సంఖ్యాక వర్గాల ప్రజలపై జరిగిన అత్యాచారాలు అత్యంత ఆందోళనకరమైనవని, వీటిని అరికట్టకపోతే, తీవ్ర ఫలితాలు కలుగగలవని, కనుక తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం వీటిని నిరోధించడానికి తగిన చర్యలు తీసుకోగలదని తాను భావిస్తున్నానని కేంద్ర మాజీ మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నే డిద్చట విషయ నిర్ణయసభలో అంతర్జాతీయ పరిస్థితులపై తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఉద్ఘాటించారు.

అంతర్జాతీయ వ్యవహారాలపై తీర్మానాన్ని నే డిక్కడ విషయనిర్ణయ సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

''ఖుల్నా, జెస్సూర్‌లలో తటస్థించిన సంఘటనలు మనలను ఎంతో కలవరపరిచాయి. ఈరకమైన సంఘటనలను అణచిపెట్టకపోతే, చాల చెడు ఫలితాలకు దారితీయగలవని పాకిస్తాన్ ప్రభుత్వం గుర్తించవలసి వుంటుంది. కాశ్మీర్‌లో జరిగిన ప్రవక్త శిరోజం అపహరణ సంఘటనను పాకిస్తాన్‌లోని కొన్ని శక్తులు, స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకొనడానికి ప్రయత్నించడం దురదృష్టకరమని'' ఆయన అన్నారు.

ఇండియాకు ఏదోరకమైన కష్టాన్ని కలిగించడానికి, అవకాశాలను వినియోగించుకొనడమే పాకిస్తాన్ ప్రభుత్వం తన విధానంగా పెట్టుకొన్నట్లు కనిపిస్తున్నదని, చైనాతో పొత్తు పెట్టుకొనడం దీనికొక ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు.

''పాకిస్తాన్‌తో శాంతిగా వుండాలని మనం వాంఛిస్తున్నాం. నిర్యుద్ధ సంధి చేసుకోవాలని మనం అనేకసార్లు ప్రతిపాదించాం. పాకిస్తాన్‌తో మనకుగల వివాదాలన్నింటిని సౌహార్ద్ర పూర్వకంగా పరిష్కరించుకోవాలని మనం వాంఛిస్తున్నాం. ఏదో ఒకరోజున పాకిస్తాన్ ప్రభుత్వం వివేకం తెచ్చుకొని తాను అనుసరిస్తున్న వైఖరి ఎంత దోషమైనదో గ్రహించగలదని, మనం చాచిన 'స్నేహ హస్తాన్ని' స్వీకరించగలదని మనం ఆశిస్తున్నాం'' అని ఆయన ప్రకటించారు.

శాంతి, నిరాయుధీకరణ ఈనాడు కేవలం వాంఛనీయం మాత్రమే కాక మానవాళి మనుగడకు అత్యవసరమని శ్రీ మురార్జీ వక్కాణించారు.

ఈ రెండు లక్ష్యాల సాధనకు ఇండియా మొదటినుంచి సమర్థిస్తూనే ఉన్నదని ఆయన తెలియజేశారు.

''ఇండియా శాంతిని అభిలషిస్తున్నప్పుడు తన సాయుధ బలాలను పెంచుకోడం దేనికని ఎవరైనా ప్రశ్నించవచ్చు. కానీ ఈ రెండు విషయాలు పరస్పరం విరుద్ధమైనవి కావని నా అభిప్రాయం. మనం మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవలసి ఉన్నది'' అని ఆయన ఉద్ఘాటించారు.

స్వదేశ వ్యవహారాలలో ఇండియా ప్రజాస్వామిక సోషలిస్టు విధానం అనుసరిస్తున్నదని విదేశ వ్యవహారాలలో శాంతి, మైత్రి విధానం అవలంబిస్తున్నదని శ్రీదేశాయ్ స్పష్టంచేశారు. ఇవి రెండు ఒకదానితో ఒకటి పెనవేసుకుని ఉన్నవని, ప్రపంచంలో శాంతి లేకపోతే ఇండియాలో సోషలిస్టు సమాజ నిర్మాణం సాధ్యం కాదని ఆయన విశదీకరించారు.

తటస్థ విధానాన్ని గట్టిగా సమర్థిస్తూ శ్రీ దేశాయ్, మాస్కోలో జరిగిన అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధపు ఒడంబడిక పూర్తి నిరాయుధీకరణకు త్రోవచూపగలదని పేర్కొన్నారు.

తీర్మానానికి కృష్ణమీనన్ సమర్థన

తీర్మానాన్ని సమర్థిస్తూ శ్రీ వి. కె. కృష్ణమీనన్,చైనా, పాకిస్తాన్‌లు ఇండియాపై దురాక్రమణ జరుపుతున్న రెండు వేరు వేరు దేశాలని భావించరాదని, అవి రెండూ ఒక్కటేనని, అంటే ఆ రెండుదేశాల ఎత్తుగడలు, వ్యూహాలు ఒకేవిధంగా ఉంటున్నవని తెలియజేశారు.

ఖుల్నా, జెస్సూర్‌లలో జరుగుతున్న సంఘటనలను గురించి శ్రీ మీనన్ పేర్కొన్నారు. ఇది కేవలం దురాక్రమణకాదని, ఇది ఒక నికృష్టమైన, అనాగరకమైన యుద్ధమని, అమాయకులైన ప్రజలను ఎత్తుకుపోయి వారిని హింసించి, బెదరించి, దోచుకుంటున్న యుద్ధమని ఆయన అభివర్ణించగానే సభ్యులు 'సిగ్గు' 'సిగ్గు' అని హర్షధ్వానాలు చేశారు.

ఇండియా ఎల్లప్పుడూ శాంతి విధానానికే కట్టుబడి ఉన్నదని, అయితే మన భూభాగంపై మరొకరు దురాక్రమణ జరిపినప్పుడు మన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను కాపాడుకోడానికి, దురాక్రమణదారును గెంటివేయడానికి మనం దృఢసంకల్పులం కావలసి వచ్చిందని శ్రీ మీనన్ చెప్పారు.

పాకిస్తాన్ ఒకవైపు పశ్చిమ రాజ్యాలతో మైత్రిగానే ఉంటూ, మరొకవైపు చైనాతో ఒడంబడికలు చేసుకుని, కపట విధానాన్ని అనుసరిస్తున్నదని ఆయన విమర్శించారు. దెబ్బకొట్టి పారిపోయే కుయుక్తులను పాకిస్తాన్ పన్నుతున్నదని ఆయన ఆరోపించారు.

కృశ్చేవ్ ప్రతిపాదనలకు సమర్థన

ప్రాదేశిక, సరిహద్దు వివాదాలను పరిష్కరించుకోడంలో బలప్రయోగానికి స్వస్తిచెప్పి, శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ ఇటీవల చేసిన ప్రతిపాదనకు శ్రీ మీనన్ తమ హర్షాన్ని వెలిబుచ్చారు. ఈ సమావేశంలో మనం హర్షించదగ్గ నూతన విషయాలలో ఇది ఒకటి అని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంలో ఆయన, నిర్యుద్ధ సంధి చేసుకోవలసిందిగా పాకిస్తాన్‌ను ఇండియా ఏనాడో కోరిందని తెలియజేశారు.

తటస్థ రాజ్యాల మహాసభ నొకదానిని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను కూడా శ్రీ మీనన్ సమర్థించారు. దీనివలన ఎంతో మేలు కలుగగలదని ఆయన అన్నారు.

స్వదేశంలో సోషలిజం స్థాపన, విదేశ వ్యవహారాలలో శాంతి—ఇదే మన విధానమని, ఈ రెండు విషయాలు నేటి తీర్మానంలో పొందుపరచబడి ఉన్నవని, ఇవి రెండు ఒకదాని నుండి ఒకటి వేరు చేయజాలమని ఆయన వివరించారు.

తటస్థ విధానం సాధించిన విజయాలను గురించి శ్రీ మీనన్ సుదీర్ఘంగా ఉపన్యసించారు.

''మనం స్థూలంగా తటస్థ విధానాన్ని, శాంతియుత సహజీవనాన్ని అనుసరించాం. మానవ హక్కులను, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను సమర్థించాం. శాంతియుత సహజీవనం లేకపోతే ఇక మిగిలేది యుద్ధమే'' అని శ్రీ మీనన్ ఉద్ఘాటించారు.

తటస్థ విధానం చైనాను దౌత్య సంబంధాల నుంచి వేరు చేసిందని ఆయన పేర్కొన్నారు.

తటస్థ విధానం, సమ ఉజ్జీ సిద్ధాంతానికి సరిగ్గా వ్యతిరేక విధానమని శ్రీ మీనన్ వక్కాణించారు.

వర్కింగ్ కమిటీ

(1 వ పేజీ తరువాయి)

తక్కువ వోట్లు వచ్చాయి. అతివాద వర్గానికి చెందిన శ్రీ మాలవీయా కూడా వోడిపోవడం గమనార్హం.

వర్కింగ్ కమిటీలోని మిగిలిన 13 స్థానాలకు శ్రీ కామరాజ్‌నాడార్ సభ్యులను నామినేట్ చేస్తారు. ఒకటి రెండు రోజులలో తన కార్యదర్శులను కూడా శ్రీ కామరాజ్ నామినేట్ చేస్తారు.

ఎన్నికల ఫలితాలను రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ కె. కె. షా ప్రకటించగానే ప్రతినిధులు సుదీర్ఘహర్షధ్వానాలు చేశారు. శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ పట్నాయక్ పేర్లను చదివినప్పుడు ప్రతినిధులు చాలసేపుహర్షధ్వానాలు చేశారు.

ఎన్నికల ఫలితాలు తనకు ఆశ్చర్యంకలిగించలేదని శ్రీ మహావీరత్యాగి వ్యాఖ్యానించారు. హైకమాండు ప్రతిపాదించిన జాబితానువ్యతిరేకించి కొందరు ఎన్నికలలో పోటీచేయగలిగారని, దీన్ని బట్టి పార్టీలో యిప్పటికీ స్వతంత్రంగా వ్యవహరించే వారుకొందరు కలరని భావించవలసి వుంటుందని అన్నారు. వర్కింగ్‌కమిటీసభ్యత్వానికి పోటీచేసి వోడిపోయినవారిలో శ్రీ త్యాగి ఒకరు.

న్యూయార్కు ప్రతి

న్యూయార్కు, జనవరి 9:—

నిన్నటి క్లోజింగ్	33 67
నేటి ఓపెనింగ్	33.66

WELLWORTHY

వెల్‌వర్దీ పిష్టనులు మరియు లైనరులు, పవర్-ప్యాక్ రింగులు మరియు పిన్నులు

ఆటోమొబయిల్ ఇంజనులకు విశిష్టకరమైన పరికరాలు



తయారుచేయువారు: ఇండియా పిష్టన్స్ లిమిటెడ్, మద్రాసు

మద్రాసు, ఆంధ్రా, కేరళా మరియు మైసూరు రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు:

మద్రాసు ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు - బెంగుళూరు

AVT MAS/2547

25 సంవత్సరాల నిరంతర అభివృద్ధి

దేనా బ్యాంక్

అనుమతించిన మూలధనము	రెండు కోట్ల రూపాయలు
విరాళములు మరియు చెల్లింపులు	ఒక కోటి రూపాయలు
రిజర్వ్ ఫండులు	ఒక కోటి పదిలక్షల రూపాయలు
డిపాజిట్లు	ఏభయి తొమ్మిది కోట్ల రూపాయలు
వర్కింగ్ ఫండ్లు	అరవై ఐదు కోట్ల రూపాయలు
మొత్తము ఎక్కౌంటులు	మూడు లక్షలు
మొత్తము ఆఫీసులు	129
మొత్తము సేఫ్ డిపాజిట్లు, వాల్ట్‌లు	40

మా సేవలు కరంట్ ఎక్కౌంటు • సేవింగ్స్ ఎక్కౌంటు – వడ్డీ 3% • మైనర్ల సేవింగ్స్ స్కీము – వడ్డీ 3% • ఫిక్స్‌డ్ డిపాజిట్లు – వడ్డీ 4% నుండి 5% వరకు ఐదు సంవత్సరాల. క్యాష్ సర్టిఫికెట్ – వడ్డీ 4½% • విదేశ మారక సేవ • పెట్టుబడి సేవ • ఎక్సిక్యూటర్ మరియు ట్రస్టీ సేవ • సొంత అప్పు స్కీము • గిఫ్ట్ చెక్కులు మరియు వెండి కమ్మీలు.

దేవ్‌కరణ్ నాన్‌జీ బ్యాంకింగ్ కంపెనీ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీస్: దేవ్‌కరణ్ నాన్‌జీ బిల్డింగ్స్., 17, హరిమన్ సర్కిల్, బొంబాయి.

జనరల్ బ్యాంకింగ్ మరియు విదేశ మారక వ్యాపారము చేస్తాము.

ప్రవీణ్‌చంద్ర వి. గాంధి, మేనేజింగ్ డైరెక్టర్.

DB/TEL/109

బిన్నీ వారు తయారుచేసిన కొత్త బట్టలతో సంక్రాంతి చేసుకోండి

మీకు మీ కుటుంబానికి కూడా సంక్రాంతికి బిన్నీ బట్టలు కొనుక్కోండి.—పిల్లలకు ముద్దులొలికే రంగురంగుల బట్టి శ్రేష్ఠమైన నూలు షర్టింగులు, డ్రిల్లులు, టస్సూరులు మరియు సూటింగులు, అందమైన అసలు శిల్కు చీరలు మరియు షర్టింగులు. బిన్నీబట్టలు ఎంత అందమైనవో అంత మన్నేవి కూడా - ఏళ్ళు తరబడి మన స్ఫూర్తిగా ధరించవచ్చు.

చేనేత బట్టను బిన్నీవారి రంగు దిగక చాలా కాలం మన్నే అందమైన బిన్‌టెక్స్ బట్టలు ఒకసారి చూడండి — చీరలు, గళ్ళ షర్టింగులు, దోవతులు వగైరా.

BINNY'S FABRICS

మీకు కావలసిన బిన్నీ బట్టలు మరియు బిన్‌టెక్స్ చేనేత బట్టలు కంట్రోలు ధరలకు మా అనుమతి పొందిన ఈ సినిమా బొమ్మను ప్రదర్శించే బిన్నీ వ్యాపారస్తులవద్ద కొనండి.

ది బకింగ్‌హామ్ అండ్ కర్నాటక్ కంపెనీ లిమిటెడ్. ది బెంగుళూరు ఉలెన్, కాటన్ అండ్ శిల్కు మిల్స్ కంపెనీ లిమిటెడ్. బిన్నీ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసువారి శాఖలు.

JWT-BY-2125

యావద్భారత ప్రజలకు సాంఘిక, ఆర్థిక న్యాయం

—: x :—

సాధించుటలో నేటి సమావేశం మార్గదర్శకం కాగలదని శ్రీ పట్నాయక్ ఉద్ఘాటన

గోపబంధునగర్, జనవరి 9:—

నేడిక్కడ భారత జాతీయ కాంగ్రెస్ 68 వ మహాసభ బహిరంగ సమావేశానికి విచ్చేసిన ప్రతినిధులకు, ఇతరులకు హృదయ పూర్వకంగా స్వాగతం ఇస్తూ ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ బిజూ పట్నాయక్, చరిత్రాత్మకమైన నేటి సమావేశంలో జరిగే సమాలోచనలు ప్రజలకు సాంఘిక, ఆర్థిక న్యాయం చేకూర్చడానికి త్రోవ చూపడమే కాక, వారిలో బ్రహ్మాండమైన చైతన్యాన్ని సృష్టించగలవనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

శ్రీ పట్నాయక్ తమ స్వాగతోపన్యాసాన్ని ఒరియా భాషలో చదివారు.

వర్తక వాణిజ్యాలలో కళ, సంస్కృతులలో, వాస్తు, శిల్ప శాస్త్రాలలో ప్రాచీనకాలంనుంచీ ఒరిస్సాకు గల వైభవాన్నిగురించి ఆయన వర్ణించారు. అయితే ఒకప్పుడు మహావైభవంతో అలరారిన ఒరిస్సా కాలక్రమేణా అనేకవార్పులకు లోనై ప్రజలశక్తి,సామర్థ్యాలుక్షీణించినవని,దారిద్ర్యం ఈతిబాధలు సర్వత్రా పాదుకొన్నవని ఆయన తెలియజేశారు. అయినప్పటికీ కాలచక్రంతోపాటు ప్రజలు ఈ ఆటు—పోటులను తట్టుకుంటూ వచ్చారని, నుమన్స్థ్యవస్థనుండి మేల్కొంటున్నారని, ఇకమీదట వారు నిరుపేదలై ,నిస్సహాయులై ఉండబోరని,వారు తమశక్తి సామర్థ్యాలు ఎట్టివో గ్రహించుకుని వాటిని సద్వినియోగపరచుకోడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన వివరించారు.

ఈ పోరాటంలో ఒరిస్సా ప్రజలు మార్గదర్శకత్వంకోసం, సానుభూతికోసం తక్కిన భారత సోదరులవంక చూస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ప్రజలకు సాంఘిక,ఆర్థికన్యాయంచేకూర్చిదేశాన్ని సుందరంగా తీర్చిదిద్దే జాతీయ కాంగ్రెస్ ఆదేశాలకు ఎదురుచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

ప్రాచీనకాలంలోపూరీ, భువనేశ్వర్,కోణార్క్ లలో నిర్మించబడిన సుందరదేవాలయాలను గురించి కూడా శ్రీ పట్నాయక్ తమ స్వాగతోపన్యాసంలో పేర్కొన్నారు. ప్రజలు ఇప్పుడు తిరిగి శాస్త్రవిజ్ఞానం, డామ్‌లు, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు, ఫ్యాక్టరీలు, సౌకాశ్రయాలు అనే నూతన ఆలయాలు నిర్మించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

ఆధునికయుగంలో సౌభాగ్యవంతమైన సమాజనిర్మాణానికి శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలు మూలసాధనాలన్న విషయం ప్రజలు గ్రహించారని ఆయన తెలియజేశారు.

ఒరిస్సా ప్రాచీనవైభవాన్ని గురించి వివరిస్తూ శ్రీ పట్నాయక్ ఇంకా ఇలా అన్నారు :

''ఇక్కడికి సుమారు మూడుమైళ్ళలో ధవళగిరి అను చిన్నకొండగుట్ట ఉన్నది. దాదాపు 2,500 సంవత్సరాలక్రితం అశోకచక్రవర్తి అక్కడే కళింగులతో యుద్ధంచేశాడు. అదే ఆయన కడపటియుద్ధం. చరిత్రప్రఖ్యాతిగన్న కళింగయుద్ధంలో సుమారు 100 వేలమంది కళింగయోధులు నేలకు ఒరిగారు. అయితే వారు అలా వీరవిక్రమంతో పోరాడి ప్రాణాలు అర్పించాలేకాని సమరంలో వెన్నుచూపలేదు. కానీ విజయుడైన అశోకచక్రవర్తి లొంగిపోవలసి వచ్చింది. ఆయనకు జ్ఞానోదయం అయింది. ఎంతగానో పశ్చాత్తాపించాడు. శత్రువులను చండాడే అశోకుడు ధర్మాశోకుడయినాడు. పంచశీలచరిత్ర ప్రారంభమైంది.''

మన సరిహద్దులలో పొరుగువారు మనలను నమ్మకద్రోహం చేసినప్పుడు కూడా ఈ సంఘటనలు మనకు జ్ఞాపకంవచ్చి మానవజాతి శాశ్వత విలువలను మనం గుర్తుంచుకునేటట్లు చేశాయని శ్రీపట్నాయక్ వక్కాణించారు.

ఒరిస్సాప్రాంతంలోని ప్రసిద్ధ కాంగ్రెస్ వాదులను గురించి కూడా ఆయన పేర్కొన్నారు.

''ఒకప్పుడు ఇక్కడనుంచి మనుషులు,నౌకలు కూడా మలయా, సుమిత్రా, బలి ద్వీపాలకు వెళ్ళి అక్కడ సామ్రాజ్యాలు స్థాపించారు. ఒక ప్పుడు క్రూరుడు, హింసకుడుగాఉన్న అశోక చక్రవర్తిని మహనీయునిగామార్చిన ఈ పవిత్ర భూమికి నా స్నేహితులు, సహచరులు అయిన మీ అందరికీ స్వాగతంఇచ్చే సుహృద్భాగ్యం నాకు కలిగింది. ఇందుకు నే నెంతో సంతోషిస్తున్నాను'' అని శ్రీ పట్నాయక్ తమ స్వాగతోపన్యాసం ముగించారు.

గోపబంధునగర్‌లో ఇద్దరు దొంగల అరెస్టు

గోపబంధునగర్, జనవరి 9:—ఇక్కడ కాంగ్రెస్ మహాసభ ప్రారంభమైన తరువాత అనేక దొంగతనాలు జరిగిన సందర్భంగా ఒరిస్సా పోలీసులు ఇరువురిని అరెస్టుచేశారు.

వీరిరువురు కలకత్తాలో ఒక దొంగల ముఠాకుచెందినవారని తెలుస్తున్నది.

దొంగల బారికి గురియైనవారిలో పార్లమెంటు సభ్యుడు శ్రీ కమల్ చౌధురి (మీరట్) ఒకరు. ప్రతినిధుల శిబిరంలోని బసలో ఆయనవి వెయ్యి రూపాయలు పోయాయి.

ఈ దొంగలు ఏదో పొడరుతెచ్చి తాముదోచుకోదలచినవ్యక్తి మీదపై చల్లుతారని, అంతట ఆవ్యక్తికి దురదపుట్టి చికాకుపడతాడని,ఆతను ఆగోడవలో ఉండగా దొంగలు చల్లగా సొమ్ము కాజేసి జారుకుంటారని తెలుస్తున్నది.

ఈ దొంగలిద్దరినీ అరెస్టుచేసినప్పటినుండి ఇక్కడ దొంగతనాలు కొంత తగ్గినవని పోలీసులు తెలియజేశారు.

ప్రజాస్వామ్యం- సోషలిజం మురార్జీ ఆంగ్లప్రసంగం

విషయనిర్ణయ సభలో

గోపబంధునగర్, జనవరి 8:— ప్రజాస్వామ్యం—సోషలిజంపై విషయనిర్ణయసభలో శ్రీ మురార్జీదేశాయ్ నేడు ఇంగ్లీషులో ప్రసంగించారు. 'దీనిపై నామనస్సులోను, ఇతర మిత్రుల మనస్సులోను కొంత అస్పష్టత వుండండంవల్ల దానిని తొలగించడానికి విస్పష్టంగా మాట్లాడడానికి నేను ఇంగ్లీషులోనే ప్రసంగిస్తాను' అని శ్రీ దేశాయ్ వివరించారు.

ఆయనను హిందీలో మాట్లాడమని కొందరు సభ్యులు కోరగా రేపు అంతర్జాతీయవ్యవహారాలపై తీర్మానం ప్రతిపాదించినప్పుడు హిందీలో మాట్లాడగలనని, ప్రజాస్వామ్యం సోషలిజం విషయంలో మాత్రం ఇంగ్లీషులోనే మాట్లాడక తప్పదని శ్రీ మురార్జీదేశాయ్ వివరించారు.

దక్షిణభారత హిందీ ప్రచారసభ అధ్యక్ష పదవి

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఎన్నిక

మద్రాసు, జనవరి 9:— దక్షిణ భారత హిందీ ప్రచారసభ అధ్యక్షుడుగా శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

దీనికి ముందు కీర్తిశేషులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ హిందీ ప్రచారసభ అధ్యక్షుడుగా వ్యవహరించేవారు.

రాష్ట్రానికి సిమెంటు కోటా

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, జనవరి 9:— జనవరినుండి మార్చి వరకు రాష్ట్రానికి అవసరమైన సిమెంటు వెనుకటి కోటాను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించింది. దీనివల్ల రాష్ట్రానికి 69,900 టన్నుల సిమెంటు లభించగలదు.

రాష్ట్రంలో సిమెంటు పరిస్థితి చక్కబడిందని, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కోటాలో ప్రాజెక్టులకు అవసరమైన సిమెంటు చేరలేదని ప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

రు 119 లక్షల ఋణానికి విశాఖ మునిసిపాలిటీ అభ్యర్థన

హైదరాబాద్, జనవరి 9:— విశాఖపట్టణం మునిసిపాలిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని 119 లక్షల రూపాయల మేరకు అప్పును యివ్వాలని కోరింది.

తాటిపూడి రిజర్వాయర్ పథకాన్ని అమలు జరిపే నిమిత్తం విశాఖపట్టణం మునిసిపాలిటీ ఈ ఋణాన్ని కోరినట్లు తెలుస్తున్నది.

తటస్థరాజ్యాల ద్వితీయ మహాసభకుసన్నాహాలు

—: x :—

వివిధ దేశాల రాజధానులలో సంప్రతింపులు ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 9:—

తటస్థరాజ్యాల ద్వితీయమహాసభ ఏర్పాటుచేయడానికి ప్రపంచదేశాల రాజధానులలోసంప్రతింపులుప్రారంభ మైనట్లు తెలియవస్తున్నది.

మహాసభ చర్చించవలసిన సమస్యలను నిర్దేశించడానికి, సన్నాహసంఘం సమావేశం కాగలదని, ఇది విదేశాంగమంత్రుల స్థాయిలో జరుగగలదని కూడా ఎరుకపడుతున్నది. అయితే మహాసభ సన్నాహక సంఘం సమావేశం ఎప్పుడు ఎక్కడజరిగేది ఇంకా నిర్ణయంకాలేదు.

ఆఫ్రో—ఆసియన్ దేశాలమధ్య ఆర్థిక సహకారం, శాంతి సహజీవనం, నిరాయుధీకరణ, వలసపరిపాలన నిర్మూలనం, మున్నగు సమస్యలకు తటస్థ రాజ్యాల మహాసభ ప్రాధాన్యం ఇవ్వగలదు.

యూరోప్ సమష్టిమార్కెట్టువల్ల ఆఫ్రికా—ఆసియా దేశాలలో కలిగిన ఫలితాలను మహాసభ సమీక్షిస్తుంది.

"బియ్యం సేకరణ ధరలు పెరగలేదు"

విజయవాడ, జనవరి 9:—''1963వ సంవత్సరంలో ప్రభుత్వం సేకరించిన బియ్యానికు చెల్లించిన ధరలను పెంచినట్లుగా కొందరు భావిస్తున్నారు. అది సరికాదు. 6గురే క్వింటాలుకు రెండు రూపాయలు బోనస్‌యిచ్చారు. ప్రస్తుతం ఆ బోనస్‌ను రద్దుచేసి దానిస్థానే క్వింటాల్‌ధర రు 2—63 పెంచారు. కనుక వాస్తవంగా పెరిగినది క్వింటాల్‌కు 68 నయాపైసలు మాత్రమే'' అని రాష్ట్రరైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రోశయ్య వ్రాస్తున్నారు.

''నేటి దిన పత్రికలు కొన్నింటిలో ధరలు పెంచినట్లుగా వార్తలు వచ్చినవి. తగ్గించినబోనస్ విషయమైనా ప్రస్తావనలేదు. అందుచే వ్యాపారులు— రైతులు ఇంకొక రకంగా భావించే అవకాశం కలుగుతున్నది. ''ఆంధ్రప్రభ'' లో74.6 కిలోగ్రాములుగల బస్తా ధరలు అని ప్రచురింపబడినధరలు క్వింటాల్ ధరలు అయివున్నవి. కనుక మిల్లర్లు తెలుసుకొని వ్యవహరింపగోరుచున్నాను'' అనికూడా ఆయన తెలియజేస్తున్నారు.

గోవా అసెంబ్లీ తొలి సమావేశం ప్రారంభం

పాంజిమ్, జనవరి 9:— గోవా అసెంబ్లీ తొలి సమావేశం ఈ ఉదయం ఇక్కడ ప్రారంభమైనది. శ్రీ అనంతరఘునాథ్ టొప్లే తాత్కాలికంగా అధ్యక్షతవహించారు.

స్పీకర్ ఎన్నిక శుక్రవారం జరపడానికి నిర్ణయించారు.

ఈ సమావేశం జనవరి 15 వరకూ జరుగుతుంది. లెఫ్టినెంట్ గవర్నర్ సోమవారం సభలో ప్రసంగిస్తారు.

కేంద్రప్రభుత్వ చర్యకు ఆమోదం

గోవాఅసెంబ్లీ సమావేశం ఎనుబది నిమిషాలసేపు సాగింది. పోర్చుగీస్ ఆక్రమణనుంచి గోవా, డయ్యు, డామణభూభాగాలను విముక్తిచేయడానికి భారత ప్రభుత్వం తీసుకున్న చర్యను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. భారత ప్రభుత్వంపట్ల, ప్రధాన మంత్రిపట్ల, గోవా ప్రజల భక్తిని ప్రకటిస్తూ ఒక తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది.

జీతాల చెక్కుల నిరాకరణ!

గుంటూరు పరిషత్ టీచర్ల ఆశాభంగం

విడుద్రోలు, జనవరి 9:—ఎనిమిది ప్రాథమిక పాఠశాలలకు చెందిన 70 మందికిపైగా ఉపాధ్యాయులకు 6,775 రూపాయలకు గుంటూరుజిల్లా పరిషత్ అధికారులు యిచ్చిన చెక్‌లు బాపట్ల సబ్ ట్రెజరీలో నిరాకరింపబడినవి.

బాపట్ల సబ్ ట్రెజరీలో గుంటూరు జిల్లా పరిషత్ ప్రాథమిక విద్యానిధికింద ఉన్న నిల్వ రు 93—49 నయాపైసలు మాత్రమేనట. చెక్‌లను ప్యాస్ చెయ్యడానికి యిది చాలదు.

ప్రభుత్వం ట్రెజరీనుంచి గుంటూరుజిల్లా పరిషత్ ఓవర్‌డ్రాఫ్ట్ చేయడం యిది అయిదవ పర్యాయం.

సంక్రాంతి పండుగకు డబ్బుచేతికందుతున్నదికదాఅని ఉత్సాహపడుతున్న ఉపాధ్యాయులు ఆశాభంగం నిట్టూర్పులు విడువవలసిన వారయినారు.

తూర్పు బెంగాల్‌లో హిందువుల పరిస్థితులు

కలకత్తా, జనవరి 9:— తూర్పుబెంగాల్‌లో హిందువుల పరిస్థితులను రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌దృష్టికి తెస్తూ నిన్న భారతీయ జనసంఘాధ్యక్షుడు శ్రీ దేవప్రసాద్‌ఘోష్ ఒక టెలిగ్రామ్ పంపారు.

న్యూఢిల్లీ, జనవరి 8:— నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్రపతి రాధాకృష్ణన్, అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ శ్రీ నాసర్ పరస్పరం సందేశాలు అందజేసుకున్నారు.

క్రీడాలోకం

ఆరవ హాకీ టెస్టులో ఇండియా విజయం

కలకత్తా, జనవరి 8:— నిన్నసాయంత్రం ఇప్పట జరిగిన ఇండియా — బ్రిటన్‌లమధ్య 6 వ హాకీటెస్ట్‌లో, ఇండియా 8—2 గోల్సులో గెల్చింది. విరామసమయానికి స్కోరు 5—1 గోల్సు.

మొదటిటెస్టుతర్వాత పెద్దవిజయం ఇదే. ఆటప్రారంభమయిన తొమ్మిదవనిముషంలో జోగిందర్‌సింగ్, పలువురి ప్రత్యర్థులనుండి నేర్పుగా బంతిని తప్పించి, మొదటిగోలు చేశాడు. అంతే. 22వ నిముషంవరకు మరి గోలులేదు. అప్పుడు పెనాల్టీకార్నర్ వచ్చిన రెండవగోలు ధరమ్‌సింగ్ చేశాడు. ఆటుతర్వాత బ్రిటన్ రక్షణ కుంటువడ్డది. పటేల్ ఒక గోలు, మేటి హర్బిందర్‌సింగ్ 2 గోల్సు వరుసగా చేశారు. ఇంత ఒత్తిడిలోను బ్రిటన్ గోలుచెయ్యాలని పట్టుదలవీడలేదు. విరామసమయానికి ముందు పెప్‌ద్వారా ఒక గోలుచేసింది.

విరామసమయం తర్వాత, బ్రిటన్ దాడులు చేయడం సాగించింది. కాని గోల్సురాలేదు. దీంతో రెచ్చకొట్టబడిన, ఇండియా ఫార్వర్డులు విజృంభించారు. వరుసగా జోగిందర్, (1) హర్బిందర్‌సింగ్ (2) గోల్సుచేశారు. మొదట్లో మాదిరి బ్రిటన్ చివరిలో ఒకగోలు చేయగల్గింది.

ఇప్పటివరకు జరిగిన పోటీల ఫలితాల దృష్ట్యా చూస్తే, ఇండియా హాకీజట్టులో ఒకస్థిరత్వం కన్పిస్తుంది. టోకియో ఒలింపిక్ పోటీలకు ఎంపకడేజట్టును సూచించవచ్చు. ఒకటి రెండుస్థానాలకు తప్ప, మిగతా వాటికి పోటీదార్లు ఉండరు. వీరుకాక, 3—4 రిజర్వులను ఎన్నిక చేయటంలోఅంతపెద్దసమస్యఉండదనితోస్తుంది.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

రు. 50/-కు ట్రాన్సిస్టర్

తయారుచేయుపద్ధతిని, రేడియో ఇంజనీరింగ్ పూర్తికోర్సును నేర్చుకొనండి. 600 పటములు వెల రు. 10— పి.పి. పోస్టేజి రు. 2—

RAJCO (AP) BOX. 1494. DELHI.

వైద్యము

ఉబ్బసం మందు

చిత్రకూట కొండ మూలిక 28—1—64, పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం)తో తీసికుంటే ఉబ్బసం, రొమ్మునొప్పి, దగ్గు, పూర్తిగానయమౌటం మొదలైనవి నివారణ సగును. జాబులు యింగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O. Chitrakot, U.P.

కావలెను

మూడెలరకం అద్దకపుసిల్కు చీరలకు, సిల్కు జంపకానాలకు, కాటన్ కార్పెట్లకు గట్టిపాయ దుప్పట్లకు ఏజంట్లు కావలెను. జి.కె.ఎం. పెక్కు పెట్టు,భవానిపోస్టు (వయా)ఈరోడ్డు.ద.ఇం.

ఈ దిగువ హైస్కూలులో జూనియర్ తెలుగు పండితునిగా పనిచేయుటకు పూర్తి అర్హత కలిగిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు నకలును డి.ఇ.ఓ. గుంటూరుకు పంపవలయును.

టి. గంగయ్య, కరస్పాండెంటు,
SRI RAMA HIGH SCHOOL,
Motadaka Guntur Tq.

స్పిన్నింగు మిల్లులో అనుభవముగల స్పిన్నింగు స్పైడర్లు, రీలర్లు వెంటనే కావలయును. తిరుపతి పరిసరములనుండు వారిని అప్రెంటీసులుగా తీసుకొనబడును. నేరులో రావలయును.

శ్రీ వెంకటాచలపతి మిల్సు, లిమిటెడ్, పద్మావతి నగరు, తిరుపతి, ఆంధ్రప్రదేశ్.

వేలం ప్రకటన

గుంటూరు తాలూకా నెక్కల్లు గ్రామ పంచాయతీ బోర్డు నెక్కల్లు గ్రామ పంచాయతీ బోర్డువారి తాలూకు MURRA BREEDING BULL (దున్నపోతు) ను ది 21—1—64 వ తేదీ సాయంత్రం గం 3—00 ల నుండి బహిరంగముగా నెక్కల్లు గ్రామపంచాయితీ ఆఫీసువద్ద వేలంవేయబడును. షరతులు పాటకాలమందు తెలియపరచబడును.

రామినేని వెంకట్రావు,
ప్రెసిడెంటు.

టెండరు నోటీసు

కోటిపల్లి పంచాయతీ. తూ. గో. జిల్లా.

ROC. 289/63 Dt. 31-12-1963.

తూర్పుగోదావరిజిల్లా కోటిపల్లి పంచాయతీ యొక్క ఈ క్రింద పుదహరించిన పనిచేయుటకు సీలువేసిన టెండర్లు పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచేగాని లేక వారి అధికారము పొందిన వారి యొకరిచేగాని పంచాయతీకార్యాలయములో ది 21—1—64 తేది సాయంత్రం 4 గం. వరకు స్వీకరించబడి అదేరోజ సాయంత్రం 4—30 కు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయుకాలమందు తెలుసుకొనవచ్చును.

1. శెట్టిబలిజపావరంపుంతరోడ్డుకు గ్రావెలు వేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 1600 —
చెల్లించవలసినధరావతు రు. 80 —

(సం) వి. వి. రామరాజు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

అద్దెకు

అద్దెకు ఇవ్వబడును

ఆకర్షణీయమైన ప్రదేశము మంచి కూడలిలో వ్యాపారమునకు అనువైన 1800 చ. గ. స్థలము, అందులోని షెడ్డులతోసహా విజయవాడలో ఏలూరురోడ్ వాహినీ పిక్చర్స్ ఆఫీసు పడమరనై వునగలదు. వివరములకు :

గాడె రామయ్య, కలపవ్యాపారం రాజమండ్రి లేక కొల్లిపర సత్యనారాయణ, కలప వ్యాపారం, ఫోన్ నం. 923, విజయవాడ—2.

ప్రకటన

సెకండరీగ్రేడు ట్రైనింగ్ అయి రిజైరు అయిన బ్రాహ్మణటీచరు ప్రైవేటు చెప్పుటకు కావలెను. ఉచితవసతి నెలకు రూ.60— జీతము. క్రమ క్రమముగా రూ 100—వరకు జీతము హెచ్చింపబడును. వివరములకు

పైడిపర్తి శివాజీ,
కాట్రేనపాడు, రాజోలు తాలూకా.

టెండరు నోటీసులు

అవిడి పంచాయతీ

తూర్పుగోదావరిజిల్లా, కొత్తపేట తాలూకా అవిడి పంచాయతీరోడ్డు పనులు 3. వాటిమొత్తం ఎస్టిమేట్లు విలువ రూ. 10500— మాటికి రు 5— లు చొ. వ ధరావత్తు చెల్లించి పనులు చేయుటకు సీల్డు టెండర్లు కార్యనిర్వాహక అధికారి గారిచే ది. 20—1—64 తేదీ సోమవారము మధ్యాహ్నము 3 గం.లోగా తీసుకొనబడి అదేరోజ మధ్యాహ్నము 4 గం. లకు హాజరైన టెండరు దార్ల సమక్షమందు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

సి. సత్యనారాయణ,
ఎగ్జిక్యూటివ్‌ఆఫీసరు.

ది గుంటూరు జిల్లా కో ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, తెనాలి

గుంటూరుజిల్లా కో ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, గుంటూరు బ్రాంచియొక్క ఆఫీసు భవన నిర్మాణమునకు ది.18. 1. 64 తేది సాయంత్రము 3 గంటల లోపుగా యీ దిగువ ఫారములో టెండర్లు దాఖలు చేయుటకు కోరబడుచున్నది.

భవనము ఖరీదు (ఎస్టిమేటు)
రు. 35,000—00

దరఖాస్తుదారు టెండరు ఫారముతోసహా రు. 1000—00 లు యినిషియల్ డిపాజిట్టు గుంటూరు బ్రాంచిలోగాని, తెనాలి హెడ్‌ఆఫీసులో గాని, ముందుగా చెల్లించి రసీదు టెండరుతో గుచ్చి తెనాలిహెడ్ ఆఫీసులో దాఖలు చేయవలెను.

బ్యాంకు డ్రాఫ్టు గానీ, చెక్కులు గానీ చెల్లనేరవు.

గెలుపొందిన టెండరుదారు మిగతా ఎర్నెస్టు డిపాజిటు క్రింద రు. 1000—00 లు చెల్లించవలెను.

టెండరు ఫారము:—

1. దరఖాస్తుదారునిపేరు:—
2. చిరునామా:—
3. టెండరు డిపాజిట్టుక్రింద చెల్లించినతేదీ మొత్తం:—
4. టెండరు దాఖలుచేసిన తేదీ:—

వర్క్ షెడ్యూలులో కొటేషన్లు యివ్వవలెనది. టెండరు షరతులకు లోబడి టెండరు దాఖలు చేయవలెనది.

దరఖాస్తుదారు సంతకము.

షరా:—వర్కు షెడ్యూలు కాపీ ఒకటికి రు 5— చెల్లించి, తీసుకోవలెను. అవసరమైన వారికి స్టాంపుగూడా రు. 10—ఖరీదుతో సప్లయి చేయబడును. మిగతా విషయములు తెలుసుకొనగోరువారు ఆఫీసు పనివేళయందు— హెడ్డాఫీసు—తెనాలి—శక్రటరీగారిని కలుసుకొని సంప్రదించవచ్చును.

ప్రెసిడెంటు.

టెండరు నోటీసు

అవనిగడ్డ పంచాయతీ

దివి తాలూకా అవనిగడ్డ పంచాయితీయేరియాలో ఈ దిగువ చూపబడిన పనులు వర్కులు చేయుటకు సీలువేయబడిన టెండర్లు ది. 18—1—64 తేదీశనివారము సాయంత్రము 4 గంటలకు ఈ దిగువ సంతకముచేసినవారిచేగాని వారిచే అనుమతి పొందినవారిచేగాని తీసుకొనబడును. సదరు టెండర్లు హాజరైన టెండరుదార్ల సమక్షమున ఆదేరోజు సాయంకాలము 4-30 నిముషములకు తెరువబడును. సీలువేయని, ధరావతు చెల్లించని, సకాలములోరాని టెండర్లు అంగీకరింపబడవు. ధరావతు చెల్లించి రసీదు టెండరుతోపాటు జతపర్చవలయును. ఇతరవిషయములు ఆఫీసుపనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనియొక్కవివరము	ఎస్టిమేటు మొత్తము. రు. న. పై.	చెల్లించవలసిన ధరావతు రు. న. పై.
1.	9 వ బ్లాకులో బందరు నాగాయలంక రోడ్డునుండి శ్రీరామాలయంవరకుగలరోడ్డును మెటల్‌తో రిపేర్చుచేయుట.	1,860—00	95—00
2.	5 వ బ్లాకులో భట్టిప్రోలు రాధాకృష్ణమూర్తి గారి ఇంటినుండి గుర్రప్పదెర్వు మెటల్‌రోడ్డు కలియువరకు మెటల్ రోడ్డువేయుట.	3,400—00	170—00
3.	2 వ బ్లాకులో ఫ్యాక్టరీలరోడ్డుకు మెటల్‌తో రిపేర్చుచేయుట.	1,750—00	90—00
4.	10, 11 బ్లాకులలో ప్రస్తుతమున్న మెటల్ రోడ్డునుండి కరకట్టవరకు మెటల్‌రోడ్డువేయుట.	5,000—00	250—00
5.	7 వ బ్లాకులో బందరు నాగాయలంక రోడ్డునుండి వీరంకి సోమయ్యగారి ఇంటివరకు మెటల్‌రోడ్డు వేయుట.	3,800—00	190—00
6.	8 వ బ్లాకులో పులివర్తివారి ఇంటినుండి స్కూలు వరకు మెటల్‌రోడ్డువేయుట.	3,000—00	150—00
7.	6 వ బ్లాకులో పోస్టాఫీసురోడ్డుకు మెటల్ వేయుట.	5,000—00	250—00
8.	సంతబజారురోడ్డుకుమెటల్‌వేయుట.	3,800—00	190—00
9.	ఈ పంచాయితీకి ఒక ఎద్దుతోలాగు ట్రైర్ రబ్బీషుబండి సప్లయిచేయుటకు	——	25—00
10.	పంచాయితీకి చేతితో లాగు నైట్‌సాయిల్‌కార్టు సప్లయిచేయుటకు. (with drums)	——	10—00

(సం) జి. ఉమాకాంతయ్య, బి కాం.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

చిట్ టెండరు నోటీసు

నెల్లూరు జిల్లాపరిషత్తు ఎగ్జిక్యూటివ్ యింజనీరువారిచే వారి కార్యాలయములో తే 22—1—64 ది సాయంత్రము 4 గంటలవరకు సీలువేయబడిన టెండరులు యీ దిగువ కనుపరచిన పనులకు తీసుకొనబడును,.

నం.	పని వివరము	టెండరు ధరావతు సొమ్ము	అగ్రిమెంటు ఫారము	టెండరు ఫారముఖరీదు అమ్మకపు పన్ను (వాపసుకాబడనిది)	పనిచేయు కాల పరిమితి
1.	ఆత్మకూరు — సోమసిల రోడ్డులో బొగ్గేరుపైన కాజువే కట్టుటకువెంటెడ్ పోర్షను.	రు. 1500—	లంప్సమ్	రు. 15—30	ఒకసంవత్సరము.
2.	ఆదురుపల్లి — పెంచెల కోన రోడ్డుపైన కల్లేరు వాగుకు కాజావే కట్టుట.	రు. 500—	లంప్సమ్	రు. 10—20	ఒక సంవత్సరము.

టెండరు ఫారములు సదరు కార్యాలయములో తే 17—1—64 ది నుండి తే 21—1—64 ది వరకు అమ్మబడును. యితర వివరములు ఆఫీసు కార్యాలయము మేనేజరు వద్ద నుండి తెలిసికొన గలరు.

(సం) టి. సచ్చిదానందరావు,
ఎగ్జిక్యూటివు ఇంజనీరు—నెల్లూరు.

ది ఆంధ్రషుగర్స్ లిమిటెడ్, తణుకు

(1947 ఆగస్టు 11 వ దినమున స్థాపింపబడినది)

ఇది ప్రకటన మాత్రమే, ప్రాస్పెక్టసు కాదు

ఈ ఇష్యూకు కేంద్ర ప్రభుత్వపు అనుమతి పొందబడినది.

1956 కంపెనీల్ ఆక్టుయొక్క 60 వ సెక్షను ప్రకారము 1,00,000ఈక్విటీ షేర్ల ఇష్యూకుగాను ప్రాస్పెక్టసు కాపీ ఒకటి రిజిస్ట్రార్ ... ప్రదేశ్, హైదరాబాదుకు అందజేయబడియున్నది.

కంపెనీయొక్క ప్రిఫరెన్సు షేర్లు, ఈక్విటీషేర్లు ప్రస్తుతము మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజిమీద అఫిషియల్‌గ కోట్ చేయబడుచున్నవి. కంపెనీయొక్క ఈక్విటీషేర్ల ప్రస్తుతపు ఇష్యూలో వ్యవహరించుటకు అనుమతికిని, వీటియొక్క అఫిషియల్ కొటేషన్ కొరకును మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజికి దరఖాస్తు చేయబడును.

రు. 3/— ప్రీమియం మీద షేరు 1కి రు. 10/—ల 1,00,000 ఈక్విటీ షేర్లయొక్క ఈ ఇష్యూ విషయమున చందాలిస్టు 20—1—1964 నాడు పనివేళల ప్రారంభమున తెరువబడి, 25—1—1964న పనివేళల ముగింపువేళనుగాని, 22—1—1964న వ్యాపారము ముగించుటకు ముందుగ మాత్రముకాకుండ, డైరెక్టర్ల అభిప్రాయానుసారము ఆ తరువాతగాని, ముగించబడును.

షేరు మూలధనం

ఆధికారముపొందిన మూలధనం:

ఒక్కొక్కటి రు. 100/—ల చొప్పున 30,000—9.3% క్యుములేటివ్ రిడీమబుల్ ప్రిఫరెన్సు షేర్లు.	రు. 30,00,000
ఒక్కొక్కటి రు.10/—చొప్పున7,00,000 ఈక్విటీషేర్లు.	రు. 70,00,000
మొత్తం.	రు. 1,00,00,000

జారీచేయబడిన మూలధనం:

ఒక్కొక్కటి రు. 100/— చొప్పున 30,000—9.3% క్యుములేటివ్ రిడీమబుల్ ప్రిఫరెన్సు షేర్లు.	రు. 30,00,000
ఒక్కొక్కటి రు. 10/—ల చొప్పున 5,00,000 ఈక్విటీషేర్లు.	రు. 50,00,000
మొత్తం.	రు. 80,00,000

చందావేయబడి, చెల్లింపబడిన మూలధనం:

ఒక్కొక్కటి రు. 100/—ల చొప్పున 30,000—9.3% క్యుమ్యులేటివ్ రిడీమబుల్ ప్రిఫరెన్సు షేర్లు.	రు. 30,00,000
ఒక్కొక్కటి రు.10/—లచొప్పున4,99,667ఈక్విటీషేర్లు.	రు. 49,96,670
మొత్తం.	రు. 79,96,670

ప్రస్తుతపు ఇష్యూ

ఒక్కొక్కటిరు. 10/—ల చొప్పున 1,00,000 ఈక్విటీషేర్లు, షేరు 1కి రు. 3/—ల ప్రీమియంకు ప్రజలకు ఇవ్వజూపబడుచున్నవి.	రు. 10,00,000

1956 కంపెనీస్ ఆక్టు 81వ సెక్షను యొక్క ప్రొవిజన్ల ననుసరించి ఈ కంపెనీ వర్వసభ్యసమావేశములో ఒక ప్రత్యేక తీర్మానంవల్ల ప్రజలకు 1,00,000 ఈక్విటీషేర్ల ప్రస్తుతపు ఇష్యూను అధికార పరచియున్నది. ఈ ఇష్యూకు షేరు 1 కి రు. 3/—ల ప్రీమియము కంట్రోలర్ ఆఫ్‌కాపిటల్ ఇష్యూస్‌చే నిర్ణయింపబడినది.

ఒక్కొక్కటి రు. 10/—ల చొప్పున 1,00,000 ఈక్విటీ షేర్లు ఈ కొత్త ఇష్యూ 1963 సెప్టెంబరు 30వ తేదీతో అంతమైన సంవత్సరమునకు ప్రకటింపబడదగిన డివిడెండుకు తప్ప అన్నివిషయములలోను ఇప్పుడున్న ఈక్విటీ షేర్లతో సమస్థితమైన (PARI PASSU) హోదా కలిగియుండును. 1963—64 ఎకౌంటింగ్ సంవత్సరపు లాభములనుండి ఇవి హక్కు కలిగియుండు డివిడెండు విషయమున, దరఖాస్తు డబ్బు మీద అలాట్‌మెంట్ తేదీనుండి మరియు అలాట్‌మెంట్, కాల్‌మనీల చెల్లుబడి తేదీలనుండి వరుసను, చెల్లింపబడిన మూలధనముకు దామాషా (prorata) గ చెల్లింపబడును.

దరఖాస్తు, చందాలు, చెల్లింపు షరతులు

ప్రజల చందాకు ఇవ్వజూపబడిన 1,00,000 ఈక్విటీషేర్లకు దరఖాస్తులు కనీసము 50 షేర్లకు లేక 50 యొక్క గుణితములకు (multiples) అయియుండవలెను. ప్రీమియంతో సహా షేరు డబ్బు దిగువ తెల్పినట్లు చెల్లింపబడవలెను:

1. దరఖాస్తుమీద షేరు 1కి రు. 2—50 చొప్పున మరియు షేరు 1కి రు. 3/—ల ప్రీమియం మొత్తము.
2. అలాట్‌మెంట్ తేదీనుండి ఒక నెలలోపున షేరు 1కి రు. 2—50, మిగిలిన మొత్తము రు. 5/—లు ఒక్కొక్కటి రు. 2—50 చొప్పున రెండు సమాన వాయిదాలలో డైరెక్టర్లచే పిలువబడినప్పుడు.

బోర్డు ఆఫ్ డైరెక్టర్లు

1. శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజు (చైర్మన్) తణుకు.
2. శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్, ఎం. ఎల్. ఏ. తణుకు.
3. శ్రీ వేగేశన కనకదుర్గా వెంకట సత్యనారాయణరాజు, పొందువ్వ.
4. శ్రీ జవ్వాది లక్ష్మయ్య, పెనుగొండ.
5. శ్రీ ఎం. ఎ. కృష్ణమాచారి, మద్రాసు.
6. శ్రీ నిడదవోలు సురేంద్రనాథ్ చౌదరి, తణుకు.
7. శ్రీ బొల్లాబుల్లి రామయ్య, తణుకు.
8. శ్రీ నూతక్కి భానుప్రసాద్, హైదరాబాద్.

మానేజింగ్ ఏజంటు

మెస్సర్స్ రంగారావ్ అండ్ కంపెనీ, తణుకు.

సెక్రటరీ

శ్రీ కె. అంజనేయులు

రిజిస్టర్డు ఆఫీసు

వెంకటరాయపురం
ఖండపాక లిమిట్స్,
తణుకు.
(పశ్చిమ గోదావరి జిల్లా).

బ్యాంకర్లు

1. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, తణుకు.
2. ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, తణుకు.
3. ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్, తణుకు.
4. బ్యాంక్‌ఆఫ్ బరోడా లిమిటెడ్, మద్రాసు.

ఆడిటర్లు

మెస్సర్స్ బ్రహ్మయ్య అండ్ కంపెనీ, విజయవాడ.

అండర్ రైటర్లు:

బొంబాయినందలి మెస్సర్స్. పి. ఆర్. సుబ్రహ్మణ్యం, మద్రాసు నందలి మెస్సర్స్. సోమయాజులు అండ్ కం., జాయింటుగను, ఒక్కొక్కరుగను రు. 3/—ల ప్రీమియం మీద 1,00,000 ఈక్విటీషేర్ల యావత్తు ఇష్యూను షేర్లయొక్క ముఖ విలువమీద 2½% అండర్‌రైటింగ్ కమిషనుకు అండర్‌రైట్ చేసియున్నారు.

అఫిషియల్ బ్రోకర్లు

1. మెస్సర్స్. పి. ఆర్. సుబ్రహ్మణ్యం,
70—ఎ, స్టాక్ ఎక్స్ఛేంజి బిల్డింగ్,
అపోలో వీధి, ఫోర్టు,
బొంబాయి—1.

2. మెస్సర్స్ సోమయాజులు అండ్ కంపెనీ,
337, తంబుచెట్టి వీధి,
ఆంధ్ర ఇన్సూరెన్సు బిల్డింగు,
మద్రాసు—1.

3. మెస్సర్స్. పి. ఆర్. సుబ్రహ్మణ్యం.
''శ్రీ శివ'',
24, నాల్గవవీధి,
విల్సన్‌గార్డన్ రోడ్డు,
బెంగుళూరు—6.

ఇప్పుడు జరుపుతున్న, తలపెట్టబడిన కార్యకలాపములు.

ఈ కంపెనీ ఇప్పుడు (ఎ) రోజుకు 1250 టన్నుల చెరకు ఆడగల కెపాసిటీ కలిగిన పంచదార ఫ్యాక్టరీని, (బి) రోజుకు 50 టన్నులు ఉత్పత్తి చేయగల సల్ఫ్యూరిక్ ఆసిడ్ ప్లాంటును, (సి) రోజుకు 150 టన్నులు ఉత్పత్తి చేయగల సూపర్ ఫాస్ఫేట్ ప్లాంటును, (డి) రోజుకు 3000 గ్యాలన్లు ఉత్పత్తి చేయగల ఇండస్ట్రియల్ ఆల్కహాల్ ప్లాంటును, మరియు (ఇ) రోజుకు 8టన్నులు ఉత్పత్తిచేయగలఅసిటిక్‌ఆసిడ్‌మరియుఅసిటిక్‌ఎన్‌హైడ్రైడ్‌ప్లాంట్లునునడుపుచున్నది.

ఈ కంపెనీ ఇప్పుడు కొవ్వూరులో

(1) పొలుకు 9900 టన్నుల కాస్టిక్‌సోడా ప్లాంటు,
(2) పొలుకు 6330 టన్నుల క్లోరిన్ ప్లాంటు, మరియు
(3) పొలుకు 2600 టన్నుల హైడ్రోక్లోరిక్ ఆసిడ్ ప్లాంటు నెలకొల్పుచున్నది.

ఈ యావత్తు కొత్త ప్రాజెక్టు యొక్క మొత్తము ఖరీదు రు. 2,14,17,000/—లుగ అంచనా వేయబడినది. ఈ మొత్తము ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుంచి రు. 1,40,00,000/— అప్పువల్లను, రు. 28,75,000/—లు అలస్యపు (డెఫర్డ్) చెల్లుబడుల వల్లను, మిగిలినది స్వంత రాబడుల (Internal resources) నుంచియు, 30% ప్రీమియం మీద ప్రస్తుతపు రు. 10 లక్షల ఇష్యూ, అనగా రు. 13 లక్షల నుంచియు సర్దుబాటు చేయబడును.

కాస్టిక్‌సోడా, క్లోరిన్ ప్లాంట్లు అప్పుడే నిర్మాణంలో ఉన్నవి. ఇవి 1964లో ఉత్పత్తి ప్రారంభించగలవని ఎంచబడుచున్నది.

డివిడెండ్లు, వగైరాలను గురించిన ఇతర భోగట్టా ప్రాస్పెక్టసు నుంచి లభించును.

దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టసు కాపీలు కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు నుంచి, బ్యాంకర్ల, అధికారము పొందిన బ్రోకర్లు, అండర్ రైటర్లవద్దనుంచి పొందవచ్చును.

NVKR'S

స్వామి వివేకానంద శతజయంతి మహోత్సవ అనుబంధము

నాస్తికులను ఆస్తికులుగా మార్చిన వివేకానందుని దివ్యసూక్తులు

ప్రపంచ చరిత్రలోనే ఒక మహత్తర సంఘటనముగా పేర్కొనదగిన వివేకానందస్వామి జన్మమును పురస్కరించుకొనియవము నేడు ఈయుత్సవమును జరుపుకొనుచున్నాము. వివేకానందస్వామి అవతారములో ప్రాచ్యపాశ్చాత్య దేశములు మరింత సన్నిహితము లగుటయే గాక, పాశ్చాత్యులకు ప్రాచ్యదేశవాసులపై నంతకు మునుపు ఉండిన చిన్నచూపు తొలగిపోయినది. వివేకానందస్వామి మహాసమాధినొందుటకు ముందు ప్రేమానందు డనే సోదరశిష్యుడు వింటుండగా ''వివేకానందుడేమి యొనర్చెనో మరియొక వివేకానందు డుండిన గ్రహించి యుండెడివాడు'' అని తనలో తాను గొణుగుకొనినాడట ! అటువంటప్పుడు వివేకానందస్వామి సాధించిన మహత్కార్యములను గూర్చి ఆయన జీవిత విశేషములనుగూర్చి ఆయన ప్రపంచమున కిచ్చిన సందేశమునుగూర్చి తెలియజెప్పడం అంత సులభమైన పని కాదు.

వివేకానందస్వామి జీవితంలో చెన్నపురి ప్రధానస్థానము ఆక్రమించిన దనడంలో యెటువంటి

శ్రీ తిమ్మావఝ్ఝల కోదండరామయ్య

సందేహమూ లేదు. కన్యాకుమారినుండి స్వామి చెన్నపురి వచ్చి యిక్కడనే చికాగో నగరములో జరుగబోవు విశ్వమతమహాసభలో భారతదేశము పక్షమున పాల్గొనుటకు తన గురువైన పరమహంస అనుమతి కొరకై నిరీక్షించుచుండెనాడు. ఆ సందర్భములోనే చెన్నపురిలోని ఆస్తికులు, భక్తులు, జిజ్ఞాసువులు, నాస్తికులుకూడా ఆయనను సందర్శించి తమ తమ సందేహములను నివృత్తి చేసుకొనినారు. అప్పటి ఒకటి రెండు ముచ్చటలను మాత్రం యిక్కడ పేర్కొంటాను.

ఒక భక్తుడు వివేకానందస్వామిదగ్గరకు వచ్చి సంధ్యావందనము చేయుటకు తనకు తీరిక చిక్కలేదని పలుకగా, స్వామి వెంటనే ''ప్రాచీన మహర్షులు అరుణోదయం మొదలుకొని రాత్రి పొద్దుపోయేదాకా యెన్నో వైదిక కార్యకలాపాలలో నిమగ్నులయియుండికూడా సంధ్యావందనము చేయుటకు ఎట్లో తీరిక కలిగియుండగా, మనకు తీరిక లేకపోవడ మేమిటి ?'' [illegible] వెళ్ళిపోయినాడు.

మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో ప్రకృతిశాస్త్రాధ్యాపకుడుగా నున్న సింగారు వేలుమొదలి పరమ నాస్తికుడు. ఆయన స్వామి దర్శనార్థము వచ్చి వాదములో వివేకానందస్వామిని జయింపలేక ఆయనకు అత్యంత ప్రియశిష్యులలో నొకడుగా మారిపోయినాడు. ఒక యువకుడు ''భగవంతు డన నేమి''? యని స్వామిని ప్రశ్నింపగా, ''ప్రకృతి శాస్త్రజ్ఞులు వచించు ''శక్తి'' యన నేమో? చెప్పు'' మని వివేకానందస్వామి యెదురు ప్రశ్న వేసి, అతనిని ఆలోచనా నిమగ్నుని గావించెను. ఈ విధముగా స్వామి చెన్నపురిలో నుండు సమయములో అనేకులు ఆయన యుపదేశముచే తరించి భక్తులయినారు. ఇదిగాక మదరాసులోని ఆస్తికులందరును కలసి అయిదు వందల రూపాయలను ప్రోగుచేసి స్వామిని విశ్వమత మహాసభకు పోవలసినదిగా ప్రార్థించినారు. కాని, అప్పటికి పరమహంస దగ్గరనుండి ఆయనకు అనుమతి లభించక పోవుటచే తిరిగి కొంతకాలము దేశాటనము చేసి, ఆ తర్వాత పరమహంస అనుమతితో విదేశములకు ప్రయాణమై పోయినాడు. కనుక, విశ్వమత మహాసభలో పాల్గొనుటవలన స్వామి భారతదేశముయొక్క కీర్తి ప్రతిష్ఠలి నినుమడింపచేసినా డన్నచో ఆ పుణ్యములో చాలభాగము చెన్నపురి పౌరులకే దక్కవలసి యున్నది. ఇందుచేతనే చెన్నపురిస్వామి జీవితములో ప్రధానస్థానము నాక్రమించినదని గట్టిగా చెప్పవచ్చును.

విశ్వమత మహాసభ మనకు రెండు ఫలితములను సాధించిపెట్టినది. అంతవరకు భారతదేశముపై పాశ్చాత్యుల కుండిన చిన్నచూపు తొలగిపోయి, ఆధ్యాత్మికముగాభారతదేశము చాలా గొప్పదేశ మను భావము వారికి కలిగినది. అది మొదటి ఫలితము. స్వామికి అక్కడి సంపదను, వైభవోపేతమైన అక్కడి వారి జీవితమును చూచిన వెంటనే భారతదేశముయొక్క దీనావస్థ బోధపడినది. అప్పుడే 'దరిద్ర నారాయణసేవ' అను భావము వారి మనస్సులో పొడచూపినది. ''నా దేశములో ఒక్క కుక్కయైనను పస్తుతో నుండునంతవరకు నాకు నెమ్మది లేదు'' అని ఆయన అప్పుడే ఒక నిశ్చయమునకు వచ్చినాడు. స్వామిలో దరిద్రనారాయణ సేవాభావము కలుగుట యన్నది విశ్వమత మహాసభ సాధించిన రెండవ ఫలితము.

భారతదేశముయొక్క ఆధ్యాత్మిక సంపదను తెరుక పరచి పాశ్చాత్యులకు కనువిప్పు కలిగించిన విశ్వమత మహాసభను గురించి ఒకటి రెండు మాటలు చెప్పుట అప్రస్తుతము కాదు. వేలకొలది మంది మతాచార్యులు కూడియున్న ఆ సభలో ఉపన్యసించుటకు వివేకానందస్వామికి మొదట భయము వేసినది. ఆయనకు ఆ సభలో మాటాడుటకు అయిదు నిముషములు మాత్రమే వ్యవధి యొసగబడినది. తొలుత భయపడి ఒకటి రెండుసార్లు తనవంతురాగా తరువాత మాటాడెదనని అధ్యక్షునితో చెప్పి యెప్పటి కప్పుడు తప్పించుకొనుచుండినాడు. కాని తుదకు ఆయన వంతు వచ్చినది. అధ్యక్షుడు ఆయనతో సంప్రదించకయే ఆయన ఉపన్యసించునని ప్రకటించినాడు. అప్పుడు వివేకానందస్వామి తప్పనిసరిగా లేచి నిలుచుండి ఉపన్యసింప దొడగినాడు.

బ్రహ్మవర్చస్సు తేజరిల్లుతూవున్న ముఖమండలమూ, సాంసారిక జీవిత సన్న్యాసమును తెలుపుతున్న ముండితశిరస్సు,హృదయ మొక్కటి మాత్రమేకాక శరీరములో ప్రత్యణువు అనురాగరంజితమని తెలుపుతున్న కాషాయ వస్త్రమూ, లోక సంగ్రహార్థము తనకు ప్రేమయే అవలంబమని తెలుపుతున్న యోగదండమును బోలిన దండమూ, సాలప్రాంశువైన దివ్యమూర్తి కలిగిన స్వామి విగ్రహము చూడగానే అక్కడి మతాచార్యుల హృదయములలో ఒక గౌరవభావము ఏర్పడినది. 'అమెరికా సోదర సోదరీమణులారా' అని మంద్రగంభీరస్వరముతో సంబోధించుటతోడనే స్వామి అక్కడివారి హృదయములనెల్ల ఒక్కసారిగా ఆకర్షింపగలిగినాడు. పిదప తన కొసగబడిన వ్యవధిలో అనర్గళమైన ధారతో ఉపన్యసించినాడు. ఆ ఉపన్యాస విషయముకూడా విలక్షణమైనది. అంతకు మునుపు విశ్వమత మహాసభలో పాల్గొన్న మతాచార్యు లందరును ప్రపంచములో అన్నిమతములకంటె తమ మతమే గొప్ప దని ఉపన్యసింపగా, స్వామి తన ఉపన్యాసములో

(మిగతా 6 వ పేజీలో)

స్వామి వివేకానంద
1893 లో చికాగోలో తీసిన ఛాయాచిత్రం

వైతాళిక గీతి

వంగదేశయశస్సుమవాటి విరిసి
భరతవర్షమ్ము ముంచెను పరిమళములు
జాతిజడిమ విదల్చి - విశ్వాసమూదె
ధర్మసంస్కృతీ తరలకేతనము మెఱసె.

ఒక సింహగర్జతో నుజ్జూతిలూగించి
జాతీయతారేఖ సవదరించె
ఒక నవోల్లాస ముత్సుకతను రేపంగ
దండడించెను భారతమ్ము మిపుల
ఒక మూర్తి విస్ఫూర్తి - యున్నతోన్నత గౌర
వమ్ము పండించె హృద్వనములందు
ఒక చూపుతీపులో - నుదయరాగప్రభల్
తులకించె జాతి నుత్తుంగరక్తి

ఒక మహాతేజ మూర్విపై నుండి పొడమి
నిటనిలువున నిలుచుండి మున్నె దివిని
సారతరకీర్తి ! ధీరగంభీరమూర్తి !
కోటిరతనాల వజ్రకిరీట మతఁడు.

ఒక శివభావనాపరత యుజ్జ్వలమై -
హృదయమ్మునందు మౌ
క్తికములు రాశివోసినటు - గీతిక
లాలపనమ్మొనర్చు పో
లికనయి - రమ్యరాగమధు లిప్తములైన
నమస్సుమాంజలుల్
ప్రకటన సేతు పుణ్యపరిపాక
సమంచిత వాగ్విలాసతన్.

గీర్వాణభాష జిగీషతో నేర్చిన
పండితాఖండల భాసురుండు
పాశ్చాత్యతత్త్వభావముల లోఁతులుపట్టి
కదముఁజూచిన కర్మయోగి !
వేదవిద్యారహస్యాదికమ్ము గ్రహించి
ధార్మికోన్నతి గన్న తత్త్వవేత్త !
వంగభాషాకావ్యవార్ధిని చుళకించి
యాపోశనము గొన్న యమలమౌని

భాస లననేల ; జగతిసర్వస్వ మతఁడు
చూచి, పసికట్టి, గుర్తించి యాచె; వీచె
భారతీయతావిభవసమీర మెలమి,
జాజిపూలవాసనవోలె సాఁగి దెసల.

సుందర సాహితీ విభవసూక్తులతో -
రసగుంఫనమ్ముతోన్ -
డెందము ప్రేమభాఁడమయి
నిల్చెడి తీరున - భద్రముద్రతో
విందులుగూర్చ వీనులకు విన్చిన
వక్తవు - నార్షధర్మముల్
చిందినవయ్య ! నీ యధర
సీమల శారదహాసరాసులై.

అమరపద మందుకొన్న మహాయశస్వి !
ఆర్షధర్మవైతాళికా ! అందుకొనుము
ఆంధ్రజనతకై మోడ్చు ప్రహర్షఫణితి
మఱపురానిమనీషి ! నిర్మలమనస్వి !

— శ్రీ పోచిరాజు శేషగిరిరావు

1896 లో లండన్‌లో వుండగా స్వామి వివేకానందుని ఛాయాచిత్రం

మతమే మానవుని పరమావధి
—వివేకానంద ప్రబోధం

ఈ యింద్రియమయజగత్తు, ఈ విజ్ఞానజగత్తు యొక్క అద్యంతములు వాచామగోచరుడగుపరమేశ్వరుడేయని గ్రహింపవలయును. ఈ యాత్మానాత్మవివేకమే మతమునకు పునాది. మతము ఇంద్రియాతీత స్థితియందావిర్భవించును. తర్కమునకును, నిశ్చయజ్ఞానమునకును అది అతీతస్థితి. ఇంద్రియాతీతుడగు ఆ పరమేశ్వరుని గ్రహించు దివ్యస్మృతియే మతము. ఈ పరిశోధన యనంతకాలమునుండి జరుగుచున్నది. అండ పిండాండములు ఒక తీరుగా గమనము చేయుచున్నవి.

మతములకుపునాది బాహ్యముగాక, అంతరంగమై యున్నది. మానవుని నిర్మాణమునందే మతమునకు పునాదిగలదు. మానవుడు తన మనస్సును, శరీరమును, ప్రాణమును, భావములను విడిచిపెట్టుట ఎంతయసాధ్యమో,మతమునుగూడ విడుచుట యంత యసాధ్యకార్యము. ఈ పునాదిపైననే యనేక మతములు ఏర్పడినవి. కాని వీనియందలి సమష్టితత్త్వమును విమర్శనకుశలురగువారు గ్రహింపగలరు.

సృష్టి యొక్క యాద్యంతములు పరమేశ్వరుడే యగుచో ఆ పరమేశ్వరునకై ఏల కృషి చేయవలయును? ఈ యింద్రియమయ జగత్తుతో ఏల తృప్తినొందరాదు? ఆహార నిద్రాదులతోడను, ఏదియో కొద్దిగా పుణ్యకర్మ చేసి యద్దానితోడను ఏల తృప్తిగాంచ గూడదు? ప్రపంచమునకే కొద్దియో మంచిని చేయుటయే మతము. అతీతవస్తువునకై ఏలయత్నముచేయవలయును?

ఈ కనబడు బాహ్యజగత్తు, ఇంద్రియాతీతమగు తత్త్వముయొక్క యంశమై యున్నది. ఆధ్యాత్మిక జగత్తు యొక్క బాహ్యస్వరూపమే యీ బాహ్యజగత్తు.

ఏథెన్సుపట్టణమునం దుపన్యసించుచు, సోక్రటీసు, గ్రీసుదేశమునందు పర్యటించుచున్న యొక బ్రాహ్మణునితో మానవునియొక్క నిజతత్త్వమును గ్రహించుటయే చదువులలోకెల్ల చదువు అని నుడివెను. అంత బ్రాహ్మణుడు: ''దేవుని గ్రహింపనిదే, మానవుని దెలియు టెట్లు?'' అని ప్రశ్నించెను. ఈ జీవితమునకు గాని, యీ బాహ్యజగత్తునకుగాని యథార్థస్వరూపము నామరూపరహితుడగు పరమాత్మయే యని గ్రహింపవలయును. ఏ శాస్త్రమును మనముపూర్తిగా విమర్శించినను, స్థూలరూపము నుండి సూక్ష్మతత్త్వములోనికి పరిణామమును పొందగలదు.

ఈవిధముగా మానవుడు భగవంతుని తత్త్వమును గ్రహింపవలసిన వా డాయెను. ఈ ప్రస్తుతస్థితితో తృప్తినొందరాదా యనిన అవు, కుక్క మొదలగు పశువులవలె ఈ వర్తమానస్థితితో తృప్తినొందరాదు. మానవునకును, పశువునకును ఈ మతజిజ్ఞాసయే భేదకారణము. మతధ్యానములేనిచో ఈ మానవజన్మవృథా. జీవరాశియందొక్క మానవునకే యూర్ధ్వదృష్టి గలదు.

ఈ యూర్ధ్వదృష్టియే మతము,లేకమోక్షస్థానము, మానవుని పరమావధిని చూపుచున్నది. నీవుయెంతధనమును దాచియుంచితివో, యెట్టి గృహమందు వసించుచుంటివో దానిపై నీమోక్షస్థితి యాధారపడియుండదు. ఈ మతమందలి యాసక్తి వలననే, మానవజాతి యభివృద్ధి నొందగలదు.

మతమువలని ప్రయోజనమేమి? అది మానవుని దారిద్ర్యమును పోగొట్టగలదా? యని యడుగవచ్చును. ఇది చిన్నపిల్లలడుగుప్రశ్న వంటిది. పాఠశాలయందుపాధ్యాయుడునేయు శాస్త్రప్రయోగములనుగాంచి విద్యార్థి దీనివలన మాకు శాంతిబిస్కత్తులు లభ్యమగునా యని ప్రశ్నించిన ఎట్లుండునో యారీతిగా మతమునుగూర్చిప్రశ్నింపరాదు.

మతజిజ్ఞాస మానవుని భూత భవిష్యత్వర్తమానస్థితులకు సంబంధించిన ధర్మమై యున్నది. అది శాశ్వతతత్త్వము. శాశ్వతతత్త్వమును ఐహిక ధర్మములతో తులదూపరాదు. శాశ్వతధర్మముతోడనే పోల్చవలయును. మతమువలన లాభముగలదు. అది మానవునకు శాంతి చేకూర్ప గలదు. ప్రస్తుత జీవితమునకు మతమే పునాది. మానవుని దేవునిగా చేయునది మతము. మానవ సంఘము నుండిమతమును తుడిచివైచిన, పశుగణములకును, మానవజాతికిని వ్యత్యాసం ఉండనేరదు. ఇంద్రియ సుఖము మానవుని యాదర్శముగాదు.జ్ఞానమేయాతనియాదర్శము. ఇంద్రియ సౌఖ్యము కంటె విద్యానందము, అంతకంటె ఆధ్యాత్మికానందము గొప్పది. ఇట్టి బ్రహ్మానందము మత జిజ్ఞాస ఫలితము. మిగిలిన యానందములు దీనిలో పాలిక భాగమునకైనను సరిరావు.

ప్రపంచము యొక్క గమ్యస్థానమేది? ఎచ్చటను ఏదియును లేదా? ఒక బుజురేఖను పొడగించినచో అది వృత్తాకారముగా బయలుదేరిన స్థానమునకు వచ్చి కలయుదా? అదేరీతిగా మనము భగవంతుని యందు జనించి యనంత కాలమునకు ఆయననే చొచ్చు చున్నాము.

మత ధర్మపథమునందు క్రొత్త విషయము గాంచవలసిన పనిలేదు. వివిధధర్మములయందు గలసమష్టితత్త్వమును గ్రహించుటయే జ్ఞానము. సమస్తమైన పదార్థముల యొక్క మూలతత్త్వమొక్కటియే యని గ్రహించుటయే మత జిజ్ఞాసయొక్క ఫలితము.

పూర్వము నుండియు, ఈ మూలతత్త్వము నరయుటయందు హిందువులు చాల పరిశోధనలు చేసి దిగ్విజయమును గాంచియుండిరి. కపిలుని సాంఖ్య సిద్ధాంతము, వేదాంతుల అద్వైతము ఈ పరిశోధనా విజయ స్తంభములే.

అనువాదం: శ్రీ పిన్నింటి సుబ్బారావు

బలమే జీవము: బలహీనమే మరణము
-స్వామి వివేకానంద

పాపమువనది ఒకటికలదని వేదాంతము అంగీకరింపదు. పొరపాట్లు ఉండునని మాత్రము అది అంగీకరించును. దానిప్రకారము పొరపాటు లన్నిటిలో నిక్కిలి హేయమైనది ''నేను దుర్బలుడను, నేను పాపిని, నేను నీచుడను, నేను శక్తిహీనుడను, నాకీ పని చేయు సమర్థత లేదు, ఆ పని చేయ సమర్థతలేదు'' అని పల్కుటయే.

భగవంతుని ఉనికియందు విశ్వాసములేనివాడు నాస్తికుడని ప్రాచీన మతములు పలికినవి. స్వశక్తియందు విశ్వాసము లేనివాడు నాస్తికుడని ఈ నవీనమతము పలుకుచున్నది.

బలమే జీవనము, బలహీనతయే మరణము, బలమే సుఖము — నిత్యమును, మరణములేనట్టిదియునగు జీవము, బలహీనత నిరంతర శ్రమము, దుఃఖము. బలహీనతయే మరణము. మిక్కిలి పసితనమునుండియు నీ బుద్ధిలో అభివృద్ధికరములు, బలప్రదములు, లోకోపకారకములు నగు భావములనే ప్రవేశింపనిండు.

బలాఢ్యుడవై ధైర్యశాలివై నిలువుము. బాధ్యతనంతయు నీమీదనే పెట్టుకొనుము. నీ విధికి నీవే కారణభూతుడవని యెరుగుము. నీకు వలయు శక్తియంతయు, సహాయ్యమంతయు నీయందే కలదు. కావున నీ భవిష్యత్తును నీవే నిర్మించుకొనుము.

మనము విలపించి విలపించి చాలిచెందినాము. ఇప్పటికైనను, విలపనములు మాని, అన్యాధారమపేక్షింపక, పౌరుషము చూపుదుముగాక! మనకిప్పుడు కావలసినది మానవత్వమును నిర్మించు మతము, మానవత్వమును నిర్మించు సిద్ధాంతములు, సర్వతోముఖముగా మానవత్వమును నిర్మించు విద్య. సత్యమును గుర్తించు టెట్లందురా ? శారీరికముగాను, వైజ్ఞానికముగాను, పారమార్థికముగాను, మీకు దుర్బలత కలిగించునదంతయు విషప్రాయమైనది. దానిని విసర్జింపుడు. అది ప్రాణరహితమైనది—సత్యము కాజాలదు. సత్యముబలవర్ధకము, సత్యము,నిర్మలము, సత్యము సర్వజ్ఞానమయము. సత్యము బలప్రదమై, జ్ఞానోద్దీపకమై, శక్త్యుత్సాహదాయకమై ఉండవలయును.

ఆదర్శపరుడొక పేయి తప్పులు చేసినచో, ఆదర్శరహితుడు ఏబదివేల తప్పులు చేయుననుట నిస్సంశయము. కావున ఆదర్శము కలిగియుండుట మంచిది.

సేవ

వ్యాకోచమే జీవము. సంకోచమే మృతి. ప్రేమయంతయు వ్యాకోచము, స్వార్థపరత్వమంతయు సంకోచము. కావున ప్రేమయొక్కటియే జీవమును పరిపాలించు ధర్మము. ప్రేమాన్వితుడు బ్రదికియుండును. స్వార్థపరుడు మరణించుచున్నాడు. కావున ప్రేమకు లక్ష్యము ప్రేమగనే ఉండవలెను. ప్రేమయేగదా ఏకైక జీవధర్మము.

లోకోపకార మొనర్పగోరువారు తమ కష్టసుఖములను, పేరు ప్రతిష్ఠలను, తమకు ప్రసక్తిగల సర్వమును, గైకొని కట్టకట్టి సముద్రములో పారవేసి, ఆపిదప భగవంతుని సన్నిధికి రావలెను. మహాపురుషులందరును బోధించునదిదియే, చేసినదియు ఇదియే.

దయాబుద్ధివలన ఇతరులకు మేలుచేయుట మంచిదేకాని, సర్వజీవులను, భగవత్ స్వరూపములుగా భావించి సేవించుట ఇంకను మంచిది.

మానవసేవ — ఎంత కొద్దిపాటిదైనను— హుక్కా (తాగువానికి పొగాకు'చిల్లము' తయారుచేసి యిచ్చుటసైతము — కోట్లాది ధ్యానముల కన్న అత్యంత శ్రేష్ఠము. ఇది గ్రహించు తరుణము ప్రతివానికి ఎప్పుడో ఒకప్పుడు వచ్చును.

నీ తోడ్పాటు లేనిచో ఒక చీమయైన చచ్చునని తలంచుచున్నావా ? ఎంత ఘోరాపచారము. ప్రపంచమునకు నీతో అక్కరయే లేదు. భగవత్కార్యము నొనర్చు భాగ్యము మనకు ప్రసాదింపబడుటచేత మనము ధన్యులమైతిమి. ''సహాయ్యము'' అను మాటను నీ మనస్సునుండి తొలగింపుము. నీవు ''సహాయ్యము'' చేయజాలవు. చేయగలుగుదు ననుకొనుట అపచారము. నీవు చేయునది ''ఆరాధనము'',''సేవ'' సర్వజగత్తునెడ పరిపూర్ణ భక్తిభావముతోని వినమ్రుడవై నిలువుము. తత్ఫలముగా సమగ్రమగు నిష్పంగత్వము నీకు ప్రాప్తించును.

మన కెల్లరకును భగవంతుడు తండ్రియని మన ప్రార్థనలలో అంగీకరించుచు, నిత్యజీవితమున సర్వజనులను మన సోదరులుగా చూడకున్నచో ఏమిప్రయోజనము ?

ఆత్మ నిగ్రహము

మానవుడు తన్ను తా నెప్పుడు ద్వేషించుకొన నారంభించునో, అప్పుడే అతని పతనము ప్రారంభించినది. వ్యక్తి మానవుల విషయమునేకాక జాతుల విషయమునుగూడ నిది నిజమే. ఆత్మద్వేషరహితులమై యుండుట మన ప్రథమ కర్తవ్యము. మొదట ఆత్మవిశ్వాసము, పిదప భగవద్విశ్వాసము. ఇవి రెండును మానవుని పురోభివృద్ధి కత్యావశ్యకములుగదా!

ప్రస్తుతకాలమున హిందూదేశమున చెలరేగుచుండు ఘోరపాతకము — వెంటనే పరిహార్య

(మిగతా 6 వ పేజీలో)



1886 లో కాశీపూర్ గార్డెన్‌హౌసులో తీసిన స్వామి వివేకానందుని ఛాయాచిత్రం

భారతోద్ధరణకు మూలపురుషుడు స్వామి వివేకానందుడు

రచన:
శ్రీ ఋతజానందస్వామి

శ్రీ వివేకానందస్వాములవారు శరీరత్యాగము గావించి యిప్పటికే అరువది సంవత్సరములు పూర్తికానున్నవి. ఆ ప్రచండమారుతాభము లగు నుపన్యాసములన్నియు నాడేమ్రోగినవి. అవియన్నియు దర్పణమునందలి ప్రతిబింబము వలె నేడు ప్రకటింపబడి యెల్లయెడల నెల్లరకును లభించుచున్నవి. కాని అవి యెంతటి ప్రాచీనములయినను నేడును నవ పాఠకలోకమునకు నిత్యనూతనములై యపూర్వోత్సాహ సంధాయకములై యున్నవనుట నిర్వివాదాంశము. వారి యుపన్యాసములేమి, వారి వ్యాసరాజములేమి, లేఖలేమి చదివినంతటనే శ్రీవారిహృదయము నుండి వెలువడినట్లు గోచరించి శ్రీవారి వ్యక్తిత్వమును సాక్షాత్కరింపజేయుచున్నవి. దేశభక్తులా గ్రంథపఠనమున ఇట్టి దాదేశభక్తి యని గుర్తింపగలుగుచున్నారు. హిందూమత విశిష్టత నరయగోరెనచో వారి గ్రంథములమూలమున హిందూమతాశయములు, ధర్మములు మున్నగు సర్వవిషయములును విపులముగ మనకు దెలియగలవు.సాంఘికదురాచారములను సర్వమును బట్టబయలుగా కనుబరచి మన హీనదీనావస్థలకు మనమే యెంతో బాధ్యులమైయున్నా మన్న విషయము స్పష్టముగావించుచున్నని ఆ గంభీర వాక్కులు. శ్రీవారినిమించినవారుకాకున్నను వారితో సమానులగు దేశభక్తులు న భూతో న భవిష్యతి.దానికితోడు శ్రీవారుత్యాగమూర్తులు, ఎందరో త్యాగపురుషులు, ఆత్మముక్తికై సాధనలుగావించువారు—ఇతరులముక్తిని లక్ష్యపెట్టని వారు, చివరకు మాటలాడుటయు పతనహేతువని మౌనముద్రను ధరించినవారు—మనదేశమున తండోపతండములుగానెలసియుండిరి,యున్నారు, ఉండగలరు. కాని శ్రీ వివేకానంద స్వాములవారు వీర సన్యాసి. హిందూ దేశము మూలమూలలందును వీరపురుషులతో వీరరమణీమణులతోడను నిండి యుండ వలయు ననుటయే వారి కోరిక యైను. ''అన్నింటికంటెను శ్రేష్ఠమయి నది బలము,వీర్యము వీరుడవుకమ్ము.దుష్టుడయినను వీర్యమును, బలమును ప్రకటింప గలిగినచో వానిని నేను గౌరవింతును. ఏలనన వాని యొద్ద శక్తి యున్నది. ఎప్పుడో ఒకనాడు ఆశక్తి నాతనిదౌష్ట్యమును నశింప జేయగలదు, స్వార్థ పరాయణత్వ రూపుమాపి ఎన్నటికైన నతని నిస్వార్థపరునిగా పరిణింప జేయగలదు'' అన్న గంభీర వాగ్ఝరియే శ్రీ వారి నిర్భయస్వభావమును ప్రకటింప గలదు.

శ్రీ వారి శరీర సౌష్ఠవమును వీరావేశమునకును వీర బోధనమునకును శ్రీవారే తగిన నాదని నిరూపించు చున్నది. అందువలననే వారు ఏ సమయమున, ఏ విషయమున నెట్టి దోషము సంఘటిల్లినను వీరావేశముతో నిర్భయముగ యెవరి తప్పిదముల వారి యెదుట కండ్లకు గట్టినట్లు స్పష్టము చేయు చుండెడివారు. శ్రీ వారితో వాగ్వాదన గావించి జయించుట కల్ల. సత్యమునాశ్రయించిన వారి యందు భయమెట్లు పొడచూపగలదు?ఆత్మజ్ఞానికిభయము లేదని యుపనిషత్తులు ఘోషించు చున్నవి గదా! భారత దేశమునకు పునరుద్ధరణ కల్పింపనెంచిన మహాత్ముడు— పరుల వంశమర్యాదలను, ఐశ్వర్యమును చూచి వారియందలి దోషముల వెలిబుచ్చుటకు సంకోచించినచో నిక దేశముగతి యేమి? తన ఉద్యమఫల మేమి? సర్వత్యాగులగు సన్యాసులకి దేశోద్ధరణపరాయణత యేల యని మనము తలంపవచ్చును. శ్రీవారి జీవితానుసారము విమర్శించినచో 'ఈ విషయమున కొన్ని ధర్మసూక్ష్మములు విస్పష్టముగా గోచరింపగలవు. తమ గురుదేవులగు శ్రీ రామకృష్ణులవారి నిర్యాణానంతరము శ్రీవారి దేశపర్యటన నారంభించిరి. నాడు శ్రీవారి జీవితసౌధమున వివిధములగు సంతప్తుల యందున్న వారిని కలసికొని భారత దేశపు నిజస్థితి నరయ గలిగిరి. పండితులు, పామరులు, మహారాజులు, దీనులు, నిమ్నులు—అందరను జాచి కలిసికొని వారి వారి జీవిత సంధా ఎట్లు నడచుచున్నదో చక్కగా గుర్తించిరి. ఇట్లు ఆసేతు హిమాచలము తిరిగి, కన్యాకుమారి జేరి శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవాలయము నెదుటనున్న భారతదేశీయ పరమావధి యనదగు చిట్టచివరి గట్టున గూరున్న శ్రీ వారికి సమస్త భారతావనియు దాని ఇతిహాసమును ఛాయాచిత్రమువలె గోచరించెను. భారతదేశ పురాతన [illegible] ''ఆహా ! ఎందరో మహానుభావులను మహా పురుషులను ప్రభవింపజేసినది ఈ భారతదేశము. సమస్త ప్రపంచమునకు శాంతికి శంఖుస్థాపన గావింపగల ధార్మిక గ్రంథములకు పుట్టినిల్లు ఈ భారత దేశము. [illegible] వెదజల్లినది ఈ భారతదేశము. ఇంతటి ఔన్నత్యము,సౌజన్యము, సౌహార్దము కలిగియున్నను ఈ దేశమున కిట్టి పతనావస్థ సంభవించినదిగదా ! మహాఋషుల సంతానము క్రిమికీటకతుల్య మయ్యెగదా ! వారి నుద్ధరింపగలవా రొక్కరు లేరా?'' అని తలచిన కొలదియు వారి దుఃఖము అనివార్యమయ్యెను. శ్రీవారి హృదయమంతయు విశ్వమానవప్రేమతో పరిపూర్ణ మయ్యెను. ఇదియేకదా భారతదేశీయ ఆధ్యాత్మిక జీవన లక్షణము ! ఆత్మ సాక్షాత్కారము గాంచినవాని హృదయము వైశాల్యము నందును. న్యూనాధిక్యతలు గోచరింపని యాతని ప్రేమ సమస్త ప్రపంచము నందును సమానముగ వర్షించును. పూర్ణావతారుడగు శ్రీకృష్ణ భగవానుడు గీతయందు ''సర్వభూతములయందును దన్ను (భగవానుని) గాంచువాడే జ్ఞాని'' యని యెన్నిసార్లు ఉద్ఘోషింపలేదు ? అవతార పురుషుల జీవితములే పరికింపుడు. వారి అపార ప్రేమ అత్యంత కష్టభూయిష్ఠులై యల్లాడు దీనులయందు ఎంతగా స్నిగ్ధము కాలేదు ? ఋష్యంశసంజాతుడనియు నరనారాయణాంశజుడనియు శ్రీ రామకృష్ణ గురుదేవునిచే పొగడ్త గాంచిన శ్రీ వివేకానందస్వాములవారి కిట్టి అపార అవ్యాజ ప్రేమ పొడముట స్వాభావికమేకదా! ఒక్క తమ సంక్షిప్త జీవితకాలమున ఈ సర్వప్రపంచమునందలి దీనులకష్టముల బాపుట దుష్కరమని గమనించిన శ్రీవారు ఆ యా పట్టములందు ఆ యా మార్గములందు పూర్ణ గమనమునకు, పరిపూర్ణతకు వలయు కార్యవిధాన పథకమును తయారుచేసియున్నారు. తమ యనుచరులు కానింపవలయు కార్యప్రణాళికను శ్రీవారు తమ యుపన్యాసములందు పదేపదే వివరించియున్నారు. మన భారతదేశము పూర్వపు ఔన్నత్యమును బడయవలయు నన్నచో తమ స్వార్థ మానవత్వమును సంపూర్ణముగ నడచిచి, ఎల్లరును సకుతుల్యులు క్రిమికీటకప్రాయులు నగు నధఃపతితులను సముద్ధరింపబూనవలయును. నేటి భారతీయులం దధికసంఖ్యాకులకు విద్యయున్న. ఆహారము సంతృప్తము లేదు. దానిని సంపాదించు మార్గమును వా రెరుంగరు. వారియందు దేశభక్తినే లేక నిశ్చలమగు దైవభక్తినో ఆకాంక్షించుట వ్యర్థము. ఇట్టివా రందరకును మానవత్వమును గర్భింపవలయును. తద్వారా వారికి తమ స్వశక్తిని నిరూపించి లోకశ్రేయమునకు దారితీయవలయును. ఈ విషయమున శ్రీ వివేకానందసూక్తులు మానవహృదయముల బ్రవేశించి, రేకెత్తించి ఉద్యమప్రాప్తికి మార్గదర్శకము లగునుగాక !

"ప్రతి వ్యక్తిలో నిద్రాణమైన దేవత్వాన్ని మేల్కొల్పుడు!" -వివేకానందుని దివ్యవాణి

హే! భారత జననీ ! నీ సతీత్వాదర్శము సీత సావిత్రి—దమయంతి— యనుమాట మరువకుము—సర్వసంగ పరిత్యాగియు, యతీశ్వరుడునగు శంకరుడు — ఉమామహేశ్వరుడు — నీ కారాధ్య డనుమాట మరువకుము — నీ వివాహమునకు, నీ ధనమునకు, నీ జీవితమునకు, ఐహికార్థము తుచ్ఛ విషయసుఖము గాదనుమాట, వ్యక్తిగత భోగము గాదనుమాట మరువకుము — యజ్ఞనారాయణున కాహుతియగు నిమిత్తము జన్మించితివనుమాట మరువకుము— నీ సమాజ మనంత జగన్మాతృత్వమునకు ప్రతిబింబమనుమాట మరవకుము — నిమ్నజాతులు, దీనులు, దరిద్రులు, అజ్ఞులు, నిరక్షరాస్యులను నీ తనూభవులను మాట మరువకుము. ఓ వీర భారతపుత్రా ! ధైర్యము విడనాడకుము ! ఓ వీరభారతపుత్రా ! ధైర్యము వీడకుము ! "నేను భారతీయుడ" నని గర్వింపుము, "నేను భారతీయుడను. ప్రతి భారతీయుడును నా సహోదరుడు" అని గర్వముగా ప్రకటింపుము ! "అజ్ఞ భారతీయుడు, దీన భారతీయుడు, బ్రాహ్మణ భారతీయుడు, చండాల భారతీయుడు నా సహోదరుడని ప్రకటింపుము ! జీర్ణవస్త్రధారివగు — కటిమాత్రవస్త్రధారివగు—నీవును సగర్వముగా ఎలుగెత్తి ఘోషింపుము : "భారతీయుడు నా సోదరుడు. భారతీయుడు నా ప్రాణము, భారతీయ దేవతలే నా దైవతము, భారతసంఘము నా బాల్య డోలిక, యవ్వన నందనవనము. వార్ధక వారణాసి" సోదరా ! ఇట్లు చాటుము : "భారత భూమి నామహోన్నత స్వర్గము, భారత శ్రేయమే నా శ్రేయము" అహర్నిశ మిట్లు ప్రార్థింపుము. "ఓ మహేశ్వరా ! ఓ లోకేశ్వరీ ! నాకు మానవత్వమును ప్రసాదింపుడు. నా దౌర్బల్యమును తొలగింపుము, నన్ను ధీరు నొనర్పుడు !"

ఉద్దేశము లందును, ఆశయములందును, భారత దేశీయ సంస్థలను మించిన సంస్థలతో గూడిన దేశము ప్రపంచమున వేరొకటి లేదని సదా జ్ఞప్తి నుంచుకొనుడు. ఇంతుమిందుగా ప్రపంచమున ప్రతిదేశమునందును జాతులను నేను గాంచియున్నాను. కాని వాని విధానమును, ఉద్దేశమును నిచటి జాతులవిధానోద్దేశములంతటి మహనీయమైనవికావు. జ్యాతివ్యవస్థ యిట్లు నివార్యమై యున్నచో,వాళ్ళపై (అనగాదనముపై) నాధారపడియుండుటకంటె త్యాగ వైరాగ్య విజ్ఞానములపై నాధారపడియుండునదియే నాకు విశేష వాంఛనీయము. గావున నిందాలాపములు వాడకుడు. మౌనము వహించి విశాలహృదయ ద్వారమును దెరచుకొనుడు. మీలో ప్రతివ్యక్తియు భారమంతయు డనపై నున్నదని భావించి భారతదేశ విముక్తిని యావత్ప్రపంచ విముక్తిని సాధింపుడు. వేదాంత జీవన వికాశముల నింటింటికిని గొనిపోయి ప్రతి వ్యక్తియందును నిద్రాణమై యున్న దేవత్వమును మేల్కొల్పుడు. అపుడు మీ రేపాటి విజయమును సాధించినను, ఒక మహోద్యమము నిమిత్తమై జీవించి, కృషి యొనర్చి, మరణించితిమను సంతృప్తి నొందగలరు. ఎట్లు సాధింపబడుగాక! యీ యుద్యమ విజయమునకే మానవకోటి యిహపరశ్రేయమంతయు నెలకొని యున్నది.

సాంఘిక, రాజకీయాశయములను భారత దేశమున వ్యాప్తి చేయుటకు ముందు పారమార్థిక శాఖములచే దేశము నాప్లావిత మొనర్పుడు. మన ప్రథమ కర్తవ్య మిది. మన యుపనిషత్తులలో మన వేదశాస్త్రములలో, మన పురాణములలో

భారత పునరుద్ధరణకు ప్రధాన సూత్రములు

1. వర్ణములలోని శాఖల నంతర్వివాహములు జరుపుకొనవలయును. వివాహములకు గొంత మితియనునది యుండవలయును. ప్రతి వ్యక్తియు పెండ్లికై యుబలాటపడి దేశమున మరి పదుగురు బానిసలను గనుటవలన ప్రయోజనము లేదు.
2. తత్త్వబోధకులకు ముందన్నపానములను సమకూర్చి జనసామాన్యస్థితిని బాగుచేయవలయును. ఇందులకై జనులలో విద్యావ్యాప్తి చేయు టత్యావశ్యకము. బ్రాహ్మణులను, పండితులను నిందింపరాదు. ఏలన భారతీయ విజ్ఞాన ఖనులను వేదశాస్త్రములను నిలువబెట్టినవారు బ్రాహ్మణులే. వారు లేనిచో భారతదేశమున సంస్కృత మీపాటి కంతరించెడిదే.
3. దేశములో తగురీతిన సంస్కృత విద్యావ్యాప్తి జరుగవలయును.
4. బలిష్ఠులను, మేధానిధులను వెలువడజేయు జాతీయ విశ్వవిద్యాలయములు స్థాపింపబడవలయును.
5. భారతదేశీయ చరిత్రను భారతీయులే వ్రాయవలయును.
6. త్యాగము, సేవ,— ఇవియే మహోత్తమాదర్శములని భారతీయులు గుర్తింపవలయును.
7. అంతఃకలహములను బోనడచి జనులలో నైకమత్యమును బెంపొందింపవలయును.
8. స్త్రీలను, నిమ్నజాతులను ఉద్ధరింపనిదే మన భారతాంబ మేల్కొనదు.
9. సనాతన ధర్మతత్త్వములను పాశ్చాత్యులకు బోధించుటకును, వారి పారిశ్రామిక విద్యలను నేర్చుకొనుటకును యువకులకు దగు శిక్షణ గరపి పంపవలయును.

నిమిడియున్న యద్భుత తత్త్వములను గ్రంథములనుండి వెలికి గైకొనివచ్చి, మఠములనుండి యీవలకు దీసికొనివచ్చి, యరణ్యములనుండి పైకి గొనివచ్చి, ప్రత్యేక సమాజముల యధీనమునుండి బయటికి లాగుకొనివచ్చి, దేశమందంతటను — ఉత్తరమునుండి దక్షిణము వరకును, తూర్పునుంచి పడమర వరకును, సింధునదినుంచి బ్రహ్మపుత్రా నదివరకును, ఆసేతు హిమాచలము—వ్యాప్తి చేయవలయును.

భారతవర్షము నశించెనా, ప్రపంచమందలి పారమార్థికత యంతయు నశించును. నైతిక పరిపూర్ణత యంతయు నశించును. దివ్యానంద సంధాయకమగు మత సానుభూతి యంతయు నశించును. ఆదర్శ జీవనమంతయు నశించును. వాని తావున ధనము పురోహితునితో, స్పర్ధ వంచనా బలాత్కారములను సహచరములతో, మానవాత్మయను బలితో కాను భోగము లనెడి స్త్రీ పురుష దేవత లేలుబడి సాగింతురు. కాని యట్టి దెన్నడును జరుగజాలదు. కార్యశక్తి కంటె గష్టసుఖసహశక్తి కోటిరెట్లు ఘనతరము. ద్వేష శక్తికంటె ప్రేమశక్తి కోటిరెట్లు ఘనతరము.

వత్సలారా ! ధీరోదారులారా! సహృదయులారా! ఉజ్జ్వల దీక్షా దక్షులు కండు. ఆశయ సాఫల్యము నకుగాను సృష్టిచేయుడు. కార్యక్రమమును కొనసాగింపుడు, పేరు ప్రతిష్ఠలనుగాని, మరి యే మూర్ఖతనుగాని యాసింపకుడు, స్వార్థమును బారద్రోలి కార్యాంగమున నురుకుడు. గడ్డిపోచలను పేని వెంటిగా చేసినచో వానితో మదించిన యేనుగును బంధింపవచ్చునని జ్ఞప్తి నుంచుకొనుడు. సర్వేశ్వరుడు మిమ్మందర ననుగ్రహించుగాక ! సర్వేశ్వరశక్తి మీ యందర యందును వెల్గొందుగాక! వెల్గొందుచున్నదనియే నా నమ్మకము. "ఉత్తిష్ఠత, జాగ్రత, ప్రాప్యవరాన్ని బోధత!" (ఉపనిషత్తు)— లెండు, మేల్కొనుడు, పరమపదప్రాప్తి పర్యంతము సాగవలెనని వేదము ఉద్ఘోషించుచున్నది. లెండు ! దీర్ఘ నిశీథము పటాపంచలగుచున్నది. ప్రభాతము సమీపించుచున్నది. ఉత్సాహ తరంగము బయల్వెడలినది. తత్ప్రభావము నెవ్వరు నరికట్టజాలరు. ధైర్య సాహసములు ! ప్రేమ, నాయకులారా ! విశ్వమానవ ప్రేమ, విశ్వాసము, ఆత్మ విశ్వాసము, ఇక భయము లేదు ! భయమే మహా పాతకము !

మన కార్యములు జరుగవలసి యున్నవి. భావి భాగ్యోదయముత్తోపొచ్చుచాచిన చోనీయల్పవిజయ మేపాటిది ? ఎమ్ముడు నా మాట — భారతదేశ ముద్ధారణ నొంది తీరును. జనసామాన్యము

అనువాదం :
శ్రీ చిరంతనానందస్వామి

స్వామి వివేకానంద
1901 లో షిల్లాంగ్‌లో తీసుకున్న ఛాయాచిత్రం

వజ్రాయుధ ఘాతమునకైనను వెరువకుడు, సుస్థిరులై, కృషి సాగింపుడు !

ప్రాచీన భారత వర్షము మహత్తరమైన దనుటకు సందియము లేదు. కాని, భావిభారత వర్షమింకను విశేష మహిమోపేతమై వెలయునని నా నిశ్చయము.

దీర్ఘనిశీథము పటాపంచలగుచున్నది. దుస్సహ యాతన తుదముట్టుచున్నది. మృతప్రాయమగు కళేబరము చైతన్యవంతమగుచందమున బొడకట్టుచున్నది. చరిత్రగాని, యితిహాసము గాని, కని విని యెరుగని ప్రాచీనకాలమునుండి యొక దివ్యవాణి భారతవర్షము నుండియే, భక్తి జ్ఞాన కర్మముల కనంత హిమాలయ మనదగు మనమాతృభూమియందుండియే—మారుమోగుచు శాంతమయ్యునువిస్పష్టస్వరకల్పితమై, దినములు గడచినకొలదియు, గంభీరమై, యొకదివ్య వాణి వినవచ్చుచున్నది. అదిగో, విద్రిత మేల్కాంచుచున్నది. మందమలయానిలము చందమున నా దివ్యవాణి చైతన్యరహితమగు స్నాయువులను అస్థులను ప్రాణవంత మొనర్చుచున్నది. అలసత గతించుచున్నది. మన భారతాంబ తన దీర్ఘనిద్రనుండి మేల్కాంచుచున్నది. అంధులు కనజాలకుందురుగాక, కుత్సితమతులు కననొల్లకుందురుగాక : ఆమె నెవ్వరు నిక ప్రతిఘటింపజాలరు. మన భారతమాత మరల నిద్రపోబోవదు. ఏ బాహ్యశక్తియు నామె నిక నిరోధింపజాలదు. అఖండ భారతశక్తి విజృంభించుచున్నది.

పిడలను సుఖవంతు లొనర్ప వడితీరెదరు — ఇది విధాయకము . ఈశ్వరాజ్ఞ. అసందింపుడు .... ఆధ్యాత్మికవాహిని బయల్వెడలినది. అపారము, అప్రతిహతము, సర్వాప్లావమునై యీ దివ్యవాహిని మాతృభూమిపై ప్రవహించుట నాకు ప్రత్యక్షమై భాసించుచున్నది. ప్రతి వ్యక్తియు ముందున కేగ, ప్రతిశక్తియు తత్ప్రభావము నుద్దీప్తి మొనర్ప, ప్రతిమానవుడును దన్మార్గమును రాజమార్గ మొనర్ప దోడ్పడుడు! జయ! పరమేశ్వర ! వత్సలారా ! ముందంజ వేయుడు ! లోకమున కంతకును వికాశ మత్యావశ్యకమై యున్నది. దానికై లోకము వేచియున్నది. భారత దేశమునకే యీ వికాశము — జ్ఞానతేజము — కలదు. ఇంద్రజాలమునకా ? కాదు, మంత్రతంత్రములందా? కాదు,పరమార్థవైభవ బోధనమున—మహోన్నత తాధ్యాత్మిక తత్త్వబోధనమున నయ్యది వెల్గొందుచున్నది. ఇందువలననే సమస్త విఘాతములనుండియు భారతజాతిని విధాత కాపాడి, నేటివరకును నిలిపి యున్నాడు. ఇప్పుడా సమయము వచ్చినది. వత్సలారా! ధీరులారా! మీ రందరును ఘనకార్యము లొనర్పుటకు జన్మించితిమని నమ్ముడు ! శ్వానగర్జనములకు, మూర్ఖప్రతిఘటనములకు — జడియకుడు,

వివేకానందుడు

ప్రాగ్వేదాంతవిపంచితంత్రులను సంపద్దివ్యనాదమ్ముతో
వాగ్విభుల్ రణితమ్ములె కదలఁగా బల్కించి, విశ్వేశు నీ
దృగ్వీథిన్ దిలకించి విశ్వమతసాదృశ్యంబుభావించి, యా
ఋగ్వేదాది సమస్త వాఙ్మయ లసద్రీతిన్ ప్రపంచించితే.

హేవాకాంబుధి వీవు, పశ్చిమదిశాహీనప్రభాత త్త్వమున్
భావంబందున మెచ్చి, ప్రాజ్మధురిశోభాత త్త్వమై శిష్యమున్
దీపై హాయన కాంతిగోళములు సందీపింప సంధిల్లిన
ప్లైవాక్రుచ్చితి, విశ్వమానవలసద్భ్రాతలభ్యప్రేమమున్.

బుద్ధదేవుని దివ్యబోధామృతమ్ములో
జినపాథుపలుకులజిలుగులోన
ఆ శంకరుల సచ్చిదానందవీథిలో
రామానుజుల భక్తిరక్తిలోన
మధ్వమహాచార్య మహనీయశక్తిలో
మామాదుసుద్దుల మహిమలోన
క్రీస్తుప్రవక్త వాక్చిత్రసూత్రమ్ములో
రామకృష్ణస్వామి ప్రేమలోన
ఏ మహోజ్జ్వల దివ్యసంహితలు గాంచి
ఒక్క పరతత్వ మన్నావొ నిక్కువముగ
అద్ది విశ్వంభరాకంఠహార మగుచు
శతజయంత్యుత్సవమ్ముల సాగుసాగను.

— 'వారణాసి'

వివేకానందుని దివ్యసూక్తులు

(5 వ పేజీ తరువాయి)

"ఆకాశాత్పతితం తోయం
యథా గచ్ఛతి సాగరం
సర్వదేవనమస్కారః
కేశవం ప్రతి గచ్ఛతి."

అన్న శ్లోకభావమును వివరించి యెవరు యే మతమును అవలంబించి భగవదారాధన చేసినా మోక్షప్రాప్తి లభిస్తుంది అని సర్వమతసమన్వయమును సూచించి అదే భారతదేశములోని సనాతన మతము యొక్క లక్ష్యమని ఉద్ఘోషించినాడు. ఈ ఉపన్యాసము యొక్క విలక్షణత అక్కడివారి నందరినీ ఆకర్షించి వారికోరికపై మరికొంతసేపు స్వామి ఉపన్యసించుటకు వ్యవధి యొసగబడినది. ఈ విధముగా స్వామి షికాగోలో సనాతనమత విజయభేరి మ్రోగించినాడు.

ప్రపంచమునకు స్వామి యొసంగిన సందేశమేమి ? ఆయన ప్రతిపాదించిన మతధర్మముల స్వరూప మెట్టిది ? అని మనము ఆలోచించినప్పుడు ఆయన ద్వైత అద్వైత విశిష్టాద్వైతములకు మాటికి సమన్వయమునూ, ప్రాచీనాధునాతన సమన్వయమునూ సాధించినాడని మనకు తెలియగలదు. మతవిషయమై స్వామిది సర్వసమన్వయదృష్టియే. అయినప్పటికీ ప్రధానముగా ఆయన అద్వైతమతమును ప్రతిపాదించినాడు. ఒకటే సూర్యబింబము కుండలలోని నీళ్ళలో వేరువేరుగా అగుపడినట్లే ఒక్కడే భగవంతుడు అనేకజీవులలో భిన్న భిన్నముగా అగపడునని అద్వైతమతసారము. మహమ్మదీయ మతగ్రంథమైన ఖురానుకూడా యీ అద్వైతమునే ప్రతిపాదించుచున్నది.

కస్తూరి మృగము తన నాభిలో పుట్టిన కస్తూరి పరిమళమును తెలుసుకొనలేక పచ్చిక పట్టు అంతటా కలయవెదికినట్టుగా తన హృదయములోనే యుండు భగవంతుడు తెలుసుకొనలేక, భగవంతుడు యెక్కడో వున్నాడని మానవుడు అంగలారుస్తాడు అని ఖురానులోని ఒక ప్రవచనము మనోహరముగా తెలుపుతున్నది. ఈ అద్వైతమతమును గూర్చిన అనుభూతిని పరమహంసకడ పొంది దానినే ప్రపంచమునకు వివేకానందస్వామి చాటగల్గినాడు.

"ఉత్తిష్ఠత, జాగ్రత, ప్రాప్య వరాన్నిబోధత" అన్నదే ప్రపంచమునకు స్వామి యొసగిన సందేశము—"లెండు, మేలుకొనుడు, లక్ష్యమును సాధించుదాక విశ్రమింపవలదు" అన్నదే ఆయన సందేశముయొక్క సారము. స్వామి తన సందేశమునుగూర్చి యొకప్పుడు "ఈ శరీర మేమైననేమి ? జనులకు నయినైదు వందల సంవత్సరముల పర్యంతము ఆచరింపదగిన సందేశము నొసగియున్నాను" అని చెప్పియున్నాడు. ఆయన నా డొసగిన సందేశము నేటికిని ఆచరణీయముగనే యున్నది.

వివేకానందస్వామి తన జీవితకాలములో నాచరించి చూపిన ఉపదేశము దరిద్రనారాయణసేవ. ఈ ఉపదేశమునే రామకృష్ణమఠమువారు నేటికినీ అనుసరించి స్వామియెడల తమకు గల భక్తిప్రపత్తులను ప్రదర్శించుకొనుచున్నారు. రాయలసీమలో క్షామ మేర్పడినప్పుడును, గోదావరివరదలు వచ్చినప్పుడును, యీ-వల వేదారణ్యములో తుఫాను వచ్చి గ్రామములకు గ్రామములు ముంచుకొనిపోయినప్పుడును, రామకృష్ణమఠమువారు చేసిన సేవ అసామాన్యమైనది. వివేకానందస్వామి జన్మదిన మహోత్సవ సందర్భములో మనము ఒక్క విషయమును మాత్రము గుర్తుంచుకొనవలయును. ఆయన ఉపదేశించిన 'దరిద్ర నారాయణసేవ ' చేయుటకు రామకృష్ణమఠము వారున్నారనీ, మనకు ఆధ్యాత్మికశక్తిని సంపాదించుటకు ఎవరో పైవారు రావలెననీ అనుకొనక, మనకు సాధ్యమయినంతవరకు మనశక్తికి లోపము లేకుండా దరిద్రనారాయణసేవ చేయవలెనని నిశ్చయించుకొనవలెను. ఈ నిశ్చయముతో మన మిండ్లకు మరలునప్పుడే నిజముగా మనము వివేకానందస్వామియెడల కృతజ్ఞతచూపినవార మగుదుము.

బలమే జీవము: బలహీనమే మరణము

[5 వ పేజీ తరువాయి]

వలసియుండునది — ఏది యనగా, ఈ దాస్య బుద్ధియే — ప్రతివానికిని అధికారము చెలాయించు కోరికయే. విధేయుడై ప్రవర్తింప గోరువా డెవ్వడును లేడు. పూర్వకాలపు అద్భుత బ్రహ్మచర్యాశ్రమ విధాన మిప్పుడు లేకపోవుటయే ఇందుకు కారణము. ఆజ్ఞాపరిపాలనము (విధేయత) మొదట నేర్చుకొనుము. ఆజ్ఞాపించుట తనంతట తానే వచ్చును. సేవకుడై యుండుట ప్రథమమున నభ్యసింపుము. అంతట నీవధికార పదవి కర్హుడవై యుందువు.

ఆదుపులోలేక, సరియైన మార్గమున నడుపబడకయుండు బుద్ధి మనలను శాశ్వతముగా అధోమార్గమునకు లాగును,చీల్చివేయును, నాసిల జేయును. అదుపులోనుండి చక్కగా నడుపబడుచున్న బుద్ధియే మనలను రక్షించును, విముక్తుల నొనర్చును.

ఇతరులందు దౌష్ట్యము కలదని యెన్నడును తలపవలదు. నిజమున కది అజ్ఞత, దౌర్బల్యము.

ద్రవ్యము, పేరుప్రతిష్ఠలు, పాండిత్యము, ఇవన్నియు నిష్ప్రయోజనములు. ప్రేమయొక్కటియే ఫలప్రదము. కష్టము లనెడు వజ్ర కఠినములగు గోడలనుకూడ ఛేదించుకొని త్రోవ కల్పించుకోగలది శీలమొక్కటే.

త్యాగము

హిందూదేశమున కిప్పుడు కనీస మొక వేయి మంది లేబ్రాయపు పురుషుల ఆహుతి కావలసి యున్నది. "పురుషుల" అని జ్ఞప్తిపెట్టుకొనుము. "పశువుల" కాదుసుమా!

ధనికులయెడ గురుత్వము చూపనారంభించిన మతసంప్రదాయములయొక్క పతనము ప్రారంభించినట్టే.

స్వార్థపరమైనదంతయు నీతిబాహ్యము, అస్వార్థమైనది నైతికము.

అస్వార్థతయే ఎక్కువ ఫలప్రదము. కాని నభ్యసించుటకు వలయు ఓర్పు మానవులకు లేదు.

శ్రద్ధ

ప్రతి జాతియొక్క చరిత్రమును పరిశీలించినచో ఆత్మవిశ్వాసము గలవారికి మాత్రమే ఉన్నతియు,బలాఢ్యతయు లభించెనని తెలియవచ్చును.

మృతులు మరలరారు. గతరాత్రములు తిరుగరావు. అడగిపోయిన మహాకల్లోలములు మరల పొటుచూపవు. విసర్జించిన శరీరమునకు మానవు డెన్నడును తిరిగిరాడు. కావున ఓ నరుడా! మృతమైన పురాతన కాలము నేల అర్చించెదవు ? సజీవమగు ఈ వర్తమానకాలము నర్చింపుము. గతచర్యలను స్మృతికి తెచ్చుకొని చింతాక్రాంతుడవై యేల యుండెదవు ? ప్రస్తుతకాలపు కార్యకలాపమునందు పాల్గొనుము. విధ్వస్తములై నశించిన తొల్లిటి నడ్రతోవలను గురుతించుటకై యేల వ్యర్థపరిశ్రమ మొనర్చెదవు ? సమీపస్థములగు ఈ నూత్న నిర్మిత విశాల రాజమార్గములకు రమ్ము. బుద్ధిశాలురెల్లరును ఇది గ్రహింతురుగాక!

నీవు పేదవనియు, నీకు మిత్రులు లేరనియు తలంపవలదు. ధనము మానవులను కల్పించునా, మానవులు ధనమును కల్పింతురా ? మానవ పరిశ్రమమువలన, కార్యోత్సాహ శక్తివలన, శ్రద్ధాశక్తివలన, ఈ జగత్తంతయు కల్పింపబడినది గదా!

వితండవాదుల బుద్ధితీవ్రతయు, భౌతికవాదుల బుద్ధివైశాల్యమును కూడియుండవలెను. మనకు వలయు హృదయము సముద్రమువలె గంభీరమై అఖండాకాశమువలె విశాలమై యుండవలెను.

సత్యము, శౌచము, అస్వార్థత—ఇవి కలవానిని అణగద్రొక్కగలశక్తి ముల్లోకములందెవ్వరికిని లేదు. జగత్తంతయు మారొడ్డి నిలచినను ఈ గుణములుకలవాడు ఒంటరిగా వారినందరిని ఎదిర్చి నిలువగలుగును.

లెమ్ము! నిద్దుర మేలుకొమ్ము! గమ్యమును చేరుదనుక ఆగకుము!

రాఘవ కళానిలయం కృషికి అభినందనలు

నిడదవోలులో వార్షికోత్సవం

నిడదవోలు, జనవరి4:— స్థానిక రాఘవకళా నిలయం చతుర్థవార్షికోత్సవం ఒకటవ తేదీని మహిళాసమాజం ఆవరణలో జరిగింది. సభకు రాజమండ్రి లలితకళానికేతన్ అధ్యక్షుడు శ్రీ తన్నీరు బుల్లయ్య అధ్యక్షత వహించారు.

ప్రఖ్యాత చలనచిత్ర దర్శకుడు శ్రీ బి.ఎన్. రెడ్డి, బహూకరించిన "బళ్ళారి రాఘవ" ఛాయాచిత్రాన్ని ఆంధ్రయూనివర్సిటీ స్టేజి డైరెక్టరు నటరాజ శ్రీ కె. వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. బళ్ళారి రాఘవతో తనకు గల పరిచయాన్నిగురించి ఆయన చెప్పారు. పిమ్మట సినిమా నేపథ్యగాయకుడు శ్రీ ఎం. ఎస్. రామారావుకు నూతన వస్త్రములతో సన్మానం జరిగింది. ప్రముఖ సినిమా, రంగస్థల నటుడు శ్రీ కోడూరి అచ్చయ్య "నాటక కళ"ను గురించి ప్రసంగించారు. డాక్టరు బి. వి. ఎల్. ఎన్. రాజు (ఆంధ్రప్రదేశ్ శాంతి సంఘకార్యదర్శి) మాట్లాడుతూ దినదినాభి వృద్ధి చెందుతున్న రాఘవకళానిలయం కృషిని ప్రశంసించారు.

పిమ్మట "అన్వేషణ" నాటిక ప్రదర్శించబడింది. శ్రీ కె. వెంకటేశ్వరరావు "గిరీశం" ఏకపాత్రాభినయం చేశారు. శ్రీ ఎం. ఎస్. రామారావు గానకచేరీచేసి సభికులను ముగ్ధులనుచేశారు.

రాఘవకళానిలయం అధ్యక్షుడు శ్రీ వచ్చిపులుసు అప్పారావు ప్రారంభంలో సభికులకు స్వాగతంచెప్పగా, కార్యదర్శి శ్రీ జవ్వాది రామారావు నివేదికను చదివారు. (మ. వి)



మేన్స్‌ఫీల్డ్
MRF
మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
(మేన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బరు కంపెనీ,
యు.ఎస్.ఏ. వారి సహకారముతో)
టైర్-నిర్మాణములో 50 సంవత్సరముల అనుభవము)



మా కుటుంబము ఆడుతూ పాడుతూ వుంటుంది...
దూత్‌పాపేశ్వర్ ఔషధముల
సహాయముతో నా కుటుంబము స్వస్థతగా నుండును.

అభ్రలోహ: పాలిపోవుట, క్షీణించుట, ప్రసవానంతరము కలుగు అన్ని బాధలను పోగొట్టుటకు సహాయపడును. తల్లులకు పాలను అధికము చేయుటకు కూడా సహాయపడును. ఇది దీర్ఘశక్తిని పెంపొందించే టానిక్.

స్వామలా: ఇది ఉత్తమమైన మరియు ప్రభావమైన టానిక్. ఇది శారీరకమైన మరియు నరముల దుర్బలత్వమును దూరము చేసి శక్తినిచ్చును.

బ్రాహ్మి ఆమ్లా హెయిర్ ఆయిల్: తల వెంట్రుకలను, మెదడును మరియు చర్మమును ఆరోగ్యముగా నుంచును. మానసిక అలసటను తగ్గించుటకు కూడా చాలా ఉపయోగపడును.

దూత్‌పాపేశ్వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్., పన్వేల్ బొంబాయి

91 సంవత్సరముల నుండి ఆయుర్వేద ఔషధములను తయారు చేయుటలో అగ్రగణ్యులు!

బ్రాంచి : సుల్తాన్ బజార్, హైదరాబాద్.
డిస్ట్రిబ్యూటర్లు : మెసర్స్ జైన్ మెడికల్ స్టోర్సు, ఆదోని
పద్మ ఏజన్సీస్, గుంటూరు

రేడియో

శనివారం-జనవరి 11
శక 1885 పుష్య 21

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—30 అనంత నారాయణకవి గీతా శంకరాష్టపదులు, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 రేడియో వ్యాపారం, 1—30 సిహారిక: వాద్యచిత్రం వినియోగ వ్యాసములు, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వశి, 2—20 హైదరాబాద్ బి వశి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—15 కె. ఎస్. నాగ్: పుఖశి, 7—40 విశేషము, 8—10 హైదరాబాద్ బి వశి, 8—40 విరామ సంగీతం, 8—45 పరివయకత్రం, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము, బిస్మిల్లా ఖాన్, బృందం శహనాయ్, (ఢిల్లీనుండి వశి).

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 2—00 వాతావరణ సూచన, ఎన్. ఎల్. ఎన్. శాస్త్రి: వయొలిన్, 3—30 బాలానందం మర్యాద రామన్న: నాటిక రెండవ భాగం సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వశి, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—40 హైదరాబాద్ ఎ వశి, 8—0 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయొలిన్, 9—25 విరామ సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వశి.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తి రంజని: శ్రీవేంకటేశ్వర సుప్రభాతం, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 వాద్య బృందం, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 వి. బి. కనకదుర్గ, మధ్యాహ్నం: 1—30 భారతదేశం: చైనా భూభాగం 1—50 తె. వా., 2—00 వాతావరణసూచన, బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, గ్రామలక్ష్మి, గ్రామీణ స్త్రీల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 ఆంధ్ర దేశంలో గ్రంథాలయోద్యమ ప్రగతి ప్రసంగం పాతూరి నాగభూషణం, 7—40 గాన సుధ, 8—00 కల్పన, శ్రోతలు కోరిన పాటలు, 8—40 లలిత సంగీతం, 9—25 పల్లెపాట, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము, బిస్మిల్లా ఖాన్, బృందం: శహనాయ్ (ఢిల్లీనుండి వశి).

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 రాజేశ్వరీ రంగనాథన్, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: 1 [illegible] కదంబం, 1—[illegible] గానమంజరి, సాయంత్రం: 5—30 టి. ఎ. హరిహరన్: వేణువు, 7—30 సేలం, జి. దేశికన్ టి. కేశవులు: వయొలిన్ కుంభకోణం ఎమ్. రాజప్ప: మృదంగం, శీర్కాళి వి. ఎ. సుందరం: మటం, 8—40 వీణ, క్లారినెట్, 9—00 చిత్రగానం, (9—30 నుండి 10—30 వరకు షార్ట్‌వేవ్ పైగూడా) 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం (బిస్మిల్లాఖాన్, బృందం: శహనాయ్ ఢిల్లీనుండి వశి).

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వశి, 7—00 తె. వా., 7—15 సుప్రభాతం, సంస్కృత కార్యక్రమము: కాళిదాసువిశ్లోకాలు పఠనం: టి. రుక్మిణి 7—30 మద్రాస్ ఎ వశి, మధ్యాహ్నం: 1—00 మద్రాస్ ఎ వశి, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రం: టి. ఎ. హరిహరన్: వేణువు 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 8—30 ఎస్. సురభి, 9—40 విరామ సంగీతం

విజయనగరంలో శ్రీ త్యాగరాజోత్సవం

విజయనగరం, జనవరి 6:—శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవం యీ మూడవతేదిని స్వర్గీయ ద్వారం నరసింగరావు నాయుడున్నత్తి చిహ్నంగాయిక్కడ నిర్వహింప బడుతున్న సంగీత పాఠశాలలో జరిగింది.

ఉదయం త్యాగబ్రహ్మ అర్చనతరువాత ఆ మహనీయుని భక్తితత్వం, జీవిత విశేషాలగురించి శ్రీ టంకాల సత్యనారాయణ ప్రసంగించారు. ఆటు తరువాత ఈ సంగీత పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు గానకచేరీలు జరిపారు.

పాఠశాల ప్రధాని శ్రీ బెంబోలు వెంకట శాస్త్రి కృతజ్ఞత చెప్పారు.

శ్రీరంగపురం కొల్వాలో యువకుని శవం

నిడుబ్రోలు, జనవరి 6:— నిడుబ్రోలు వాస్తవ్యులు శ్రీ మొవ్వ వెంకటప్పయ్య కుమారుడు రంగయ్య (22) శవం గురువారం పుదయం కలవ ఆడిలిదగ్గర శ్రీ రంగపురం కాల్వలో కనుగొనబడింది.

పొన్నూరు పోలీసులు శవపంచాయతీ జరపగా తువ్వాలుతో గొంతుబిగించుకొని చనిపోయి వట్లు నిర్ణయించబడింది. పరీక్ష నిమిత్తం శవం స్థానిక ప్రభుత్వం హాస్పిటల్‌కు పంపబడింది. సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ ఆకుండి వేంకటశాస్త్రి మృతి

కాకరపర్రు, జనవరి 7:—సుప్రసిద్ధ పండితులు శ్రీ ఆకుండి వెంకటశాస్త్రి గత 31 వ తేదీని పరమపదించారని తెల్పుటకు చింతిల్లుచున్నాము. వీరు శ్రీ ఆకుండి వ్యాసమూర్తి శాస్త్రులు కుమారులు. తిరుపతి దేవస్థానము హైస్కూలు మొదలగు పెక్కు చోట్ల ఉపాధ్యాయులుగ పనిచేసి విశ్రాంతి నందినారు. వీరివయస్సు 64. సూర్యప్రభువు, రుక్మిణీ, వీరగాథలు, పశ్చాత్తాపము మొదలగు గ్రంథములు రచించినారు.

వీరికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలుగలరు.

'బి' క్లాస్ నగరంగా విశాఖపట్టణం అప్‌గ్రేడ్

మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికి అభ్యర్థన

విశాఖపట్టణం, జనవరి 7:— విశాఖపట్టణాన్ని కనీసం 'బి' గ్రేడ్‌నగరంగానయినా అప్‌గ్రేడ్ చెయ్యవలసిందిగా ఈ పట్టణంలోని కార్మిక సంఘాలు యూనియన్ ప్రభుత్వ ఆర్థికశాఖా మాత్యులు శ్రీ టి. టి. కృష్ణమాచారికి విజ్ఞప్తి చేసినవి.

మంత్రిని కలుసుకున్న కార్మిక సంఘాల ప్రతినిధులలో శ్రీయుతులు బి. యస్. మల్లికార్జునరావు, ఎస్. సోమయాజులు (యం.యల్.సి), బి. జి. యం. ఎ. నరసింగరావు, యం. వి. భద్రం, బి. వి. యస్. మూర్తి, భద్రమూర్తి శర్మ కలరు.

మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి భువనేశ్వర్‌కు విమానంలో వెడుతూ నిన్న యిక్కడికి వచ్చారు. ఆయన రేవు, నౌకాసంస్థలు చూశారు.

ఆసమయంలో ఆయనకు మెమొరాండం సమర్పించబడింది. హద్దుపద్దు లేకుండా విపరీతంగా వస్తువుల ధరలు పెరిగిపోతున్నందుకు ఈ కుటుంబాలు ఆందోళన చెందుతున్నవని మెమొరాండంలో పేర్కొనబడింది. ఈ ప్రాంతంలో నివసిస్తున్న కార్మికులసంఖ్య హెచ్చు అని, ముందుముందు కొత్తకొత్త పరిశ్రమలు ఈ పట్టణంలో నెలకొల్పబడనున్నందున కార్మిక జనాభా యింకా ఎక్కువకాగలదని, దీనికి ఇతర ప్రాంతాలనుంచి వస్తూపోతూండే జనాభా ఏర్పడునని మెమొరాండంలో వివరించబడింది.

భద్రాచలానికి నీటికొళాయిల మంజూరు

ప్రభుత్వం ఉత్తరువు

భద్రాచలం, జనవరి 6:—ఇక్కడి ఇండ్లకు నీటి కుళాయిలు ఉచితముగా యిచ్చుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయిస్తూ, ఆసంబంధమైన శాఖను వెంటనే చర్య తీసుకోవలసినదిగా ఆదేశాలు యిచ్చింది.

భద్రాచలంలో సుమారు అయిదు లక్షల రూపాయలవ్యయంతో మంచినీటి సరఫరాకు సుమారు నాల్గు సంవత్సరముల క్రిందట పూర్తి కాబడి కేవలం 12వ వీధి కుళాయిలు మాత్రమే పనిచేయుట పాఠకులకు విదితమే.

ఇండ్లకు యిచ్చుటకు కనెక్షన్ ఒక్కింటికి రు 250—లు కట్టవలెనని ఆదేశాలు యివ్వగా స్థానికపాజీ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ విశ్వనాథం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకునుమంత్రి శ్రీ అలపాటికిని రు 250—లు కట్టే నిర్బంధం లేకుండా యివ్వవలసినదని కోరగడ కోరారు. దాని ఫలితం [illegible] యిస్తున్నట్లు యీ [illegible] కొళాయి శాఖాధికారివద్ద ఒక నెల రోజులలో పంపులు ఇండ్లకు యివ్వబడగలవని తెలియు చున్నది. నెల ఒకటికి అయిదురూపాయలు కట్టవలసివున్నది. (మ. వి)

సంగీతంలో పోటీల నిర్వాహణ

విశాఖలో త్యాగరాజోత్సవం

విశాఖపట్నం, జనవరి 7:— ఇక్కడ సీతారామస్వామి ఆలయంలో స్థానిక శ్రీ విజయ త్యాగరాజ సంగీతసభ ఆధ్వర్యాన శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు జరిగాయి.

ఈ సందర్భంలో జరిగిన సభకు సభ అధ్యక్షుడు డాక్టరు ఎ. అలహసింగరి అధ్యక్షత వహించారు. శ్రీ త్యాగరాజ జీవితాన్ని గురించి సంగీత విద్యా విశిష్టతను గురించి విశాఖ ఆకాశవాణికి చెందిన శ్రీ మర్ల సూర్యనారాయణమూర్తి ప్రసంగించారు.

శ్రీమతి బిజోలీరౌత్ సంగీత పోటీలలో నెగ్గిన దీసవ పేరొన్న వారికి స్వర్ణపతకా లందించారు.

బహుమతులు వచ్చినవారు:—

జూనియర్లు:—

కుమారి జె. శారద (గాత్రం) విశాఖ, (విశాఖ వర్తకసంఘం స్వర్ణపతకం), కుమారి బి. ఆనంద రాజ్యలక్ష్మి, వీణ, చిట్టివలస అవ్వలభట్ల కామేశ్వరమ్మ, కుమారి కావలి జోగులాంబ, గాత్రం, (విశాఖజిల్లా కమ్యూనిటి స్వర్ణపతకం).

సీనియర్లు:— శ్రీమతి ఎస్. వసుంధరాదేవి, విశాఖ; (శ్రీ త్యాగరాజస్వామి స్వర్ణపతకం, (పంచరత్న కీర్తనలు పాడినందుకు) (మ. వి.)

శ్రీకాకుళంజిల్లాలో నూలుమిల్లు స్థాపన

త్వరలో జరగగలదని మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య ప్రకటన

శ్రీకాకుళం, జనవరి 8:— శ్రీకాకుళం జిల్లాలో 12,000 మరకదుళ్లలో నూలుమిల్లు త్వరలోస్థాపింపబడగలదనివరిశ్రమలశాఖామంత్రి డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య యిక్కడ ప్రకటించారు.

ఆయన భువనేశ్వరంవెడుతూ యిక్కడికి వచ్చారు. రాష్ట్రంలో ఆరు నూలుమిల్లులు స్థాపించడానికి ప్రభుత్వం నిశ్చయించిందని— వాటిలో ఒకటి శ్రీకాకుళంజిల్లాలో నెలకొల్పబడ గలదని మంత్రి చెప్పారు.

ఇక్కడ ప్రజల పరిస్థితులు చూసినమీదట శ్రీకాకుళంజిల్లా ఆర్థికంగా వెనుకబడినప్రాంతమనడానికి ఇవకెట్టి సందేహం లేదన్నారు. ప్రజల స్థితిగతులు బాగుపడడానికి పరిశ్రమలు అవసరమన్నారు.

మంత్రివెంట పరిశ్రమలశాఖ జాయింటు డైరెక్టర్ శ్రీ నరసింహరావు, అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ కిషన్ వున్నారు. మంత్రి యిటనుంచి ఇచ్ఛాపురం వెళ్లారు. నూలుమిల్లు స్థాపనకు ప్రధానప్రోత్సాహకులు శ్రీ కె. బసవరాజు మంత్రికి విందుచేశారు.

దేశ రక్షణశక్తి అభివృద్ధికి చతుస్సూత్ర కార్యక్రమం

—: x :—

రక్షణశాఖ మాజీకార్యదర్శి పుల్లారెడ్డి సూచన

హైదరాబాద్, జనవరి 9:— దేశరక్షణ శక్తిని మరింతగా అభివృద్ధిచేయుడానికి చతుస్సూత్ర కార్యక్రమాన్ని రక్షణశాఖ మాజీ కార్యదర్శి శ్రీ ఒ. పుల్లారెడ్డి నిన్నరాత్రి ఇక్కడ సూచించారు.

దృఢమైన సుశిక్షిత సైన్యం, సమయానుకూలంగా మార్చుకు వీలయే యుద్ధతంత్రం, సమైక్య కృషి, దేశ ఆధారాలను సంపూర్ణంగా వినియోగించడం, ఇవి నేటి పరిస్థితికి అవసరమని ఆయన వివరించారు.

ఇక్కడ హైదరాబాద్ రోటరీ క్లబ్బులో ఆయన ప్రసంగించారు. గత రెండువేల సంవత్సరాల భారతదేశ చరిత్రను శ్రీ పుల్లారెడ్డి సింహావలోకనం చేశారు. దేశంలో సమైక్యత లేనందునా, విచ్ఛిన్నకరశక్తులు ప్రబలినందునా విదేశాలు భారతదేశంపై దండయాత్రలు సాగించ గలిగినవని ఆయన వ్యాఖ్యానించారు.

• చైనా ఇటీవల జరిపిన దురాక్రమణను గురించి ప్రస్తావిస్తూ మెల్ల మెల్లగా అస్సాం లోని మానె గనులను కాజెయ్యడానికి ఆదేశానికి దుర్బుద్ధి కలిగినదని శ్రీ పుల్లారెడ్డి వ్యక్తం చేశారు.

ఒకవైపున రష్యా చైనా దేశాల మధ్య విభేదాలు, మరొకవైపున ఇండియా మిత్రదేశాలు సకాలంలో చేసిన సహాయం చైనా ఎత్తుగడలకు అడ్డు తగిలిన వన్నారు. అందువలన చైనా సైన్యం వెంటనేతిరోముఖంపట్టినవనిచెప్పారు.

అమెరికా సప్తమనౌకాదళం

హిందూమహాసముద్రంలో అమెరికా సప్తమనౌకాదళం జరుపదలచిన విన్యాసాలను గురించి శ్రీ పుల్లారెడ్డి ప్రస్తావిస్తూ "ఈ ప్రాంతంలో భారతదేశానికి చెందిన దీవులు చాలా ఉన్నా యనే సంగతి మనం విస్మరించరాదు. ప్రస్తుతం ఈ నౌకాదళం చాలా చిన్నది అయినప్పటికీ దీని విన్యాసాలు ఇతరదేశాలు చెప్పగొట్టే అవకాశం ఉంది. ఇటువంటి నిరపాయ ప్రతిపాదనలపట్ల మనం జాగరూకతతో మెలగవలసి ఉంటుంది" అని హెచ్చరించారు.

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్తా అభినందనలు తెలిపారు. శ్రీ ఇ. జె. తారాపోర్ అధ్యక్షత వహించారు.

శ్రీ చిలకలపూడి వెంకటేశ్వరశర్మకు సత్కారం

జగదీశగురుకులంలో త్యాగరాజోత్సవం

విజయవాడ, జనవరి 6:— శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవములు స్థానిక శ్రీ జగదీశ్ గురుకుల విద్యాలయంలో శ్రీశిష్ట్ల సత్యనారాయణ రాజశేఖరం అధ్యక్షతను వైభవంగా జరిగాయి. విద్యాలయం అధ్యక్షులు శ్రీ మాజేటి రామమోహనరావు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ ఎ. జి. కృష్ణమూర్తి శ్రీ చిలకలపూడి వెంకటేశ్వర శర్మకు సన్మానపత్రం సమర్పించి, పండిత శాలువ, నూతన వస్త్రము లిచ్చి సత్కరించారు.

శ్రీ వెంకటేశ్వరశర్మ రామామాత్యుని "స్వరమేళకళానిధి" సోమనాథుని "రాగవిబోధ" అహోబలుని "సంగీత పారిజాతము" తెనిగించినందుకు కృతజ్ఞత చెప్పారు.

సభాధ్యక్షులు మాట్లాడుతూ, శ్రీ త్యాగరాజ ఆరాధన ఉత్సవముల సందర్భమున శ్రీ శర్మకు సన్మానం చేయడం చాలా సముచితమన్నారు.

శ్రీ మల్లెల శ్రీరామమూర్తి (ఎడిటరు, విజయవాణి) శ్రీ శర్మకు నూతన వస్త్రములిచ్చి సత్కరించారు. శ్రీ యండమూరి సత్యనారాయణ, శ్రీ మద్దులపల్లి లక్ష్మీ నృసింహశాస్త్రి, శ్రీ శర్మ ప్రతిభను కొనియాడిరి. శ్రీ త్యాగరాజ స్వామి రచనలలోని అంతరార్థమును సోదాహరణముగా వివరించారు.

తదనంతరం ప్రభుత్వ సంగీత కళాశాల విద్యార్థులచే సంగీత కచేరీ జరిగింది. విద్యాలయంవారు శ్రీ త్యాగరాజ చరిత్రను ప్రచురించి అందరకు ఉచితముగా పంచిపెట్టారు.

శ్రీశైలక్షేత్రంలో మైసూరు మహారాజా

శ్రీశైలం, జనవరి 7:— మైసూరు మహారాజా తమ ఆంధ్రదేశ పర్యటనలో గత నెల శ్రీశైల క్షేత్రమునకు వచ్చారు. స్టీం లాంచిమీద పాతాళగంగకు సకుటుంబముగా స్నానమునకు వెళ్ళారు. తరువాత దేవాలయమునకు వచ్చారు. దేవాదాయశాఖ కమీషనరు శ్రీ పైడి లక్ష్మయ్య ఆలయ మర్యాదలతో సుస్వాగత మిచ్చారు. శ్రీ మల్లికార్జున దేవాలయములోను, భ్రమరాంబికా దేవాలయములోను, పూజలను గావించి స్వామికి బంగారు శాలువలు, అమ్మవారికి పట్టు చీరెలు సమర్పించారు.

శ్రీవారిని ముఖమంటపమున ఆసీనులంచేసి, శ్రీ దీవి నరసింహాచార్యులు ఘనమఖక్కలతో వేదాశ్శీర్వాదములను చేశారు. సాయంత్రం సభామంటపమున సన్మానసభ జరుపబడింది. కమీషనరు స్వాగతగీతి పంచరత్నములను సమర్పించారు. జీర్ణోద్ధరణ సంఘము తరపున ఆంగ్లములో వివేదికను సమర్పించారు.

శ్రీ దీవి నరసింహాచార్యులు సంస్కృతములో సన్మానపత్రమును చదివి సమర్పించారు. శ్రీ మహారాజా ఆచార్యులవారికి పండితశాలువ బహూకరించారు. శ్రీశైల మహాత్మ్యమును హరికథాగానం చేసిన ఇందిరాదేవికి బంగారు పతకమును బహూకరించారు.

సంక్రాంతికి రేడియో ప్రత్యేక కార్యక్రమం

విజయవాడ జనవరి 9:—సంక్రాంతిసందర్భంగా ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రంనుంచి 13వ తేదీ పుదయం 4—30 గంటలనుంచి 6—30 గంటవరకు శ్రీ షేక్ చినమౌలా సాహెబ్ నాగస్వరం, వేదగానం, సూర్యస్తుతి, "సంక్రాంతి" నాటిక (రచన—శ్రీ పండూరి సుబ్బారావు) ప్రసారం చెయ్యబడుతవి.

అసెంబ్లీ లీడరుగా శ్రీ బ్రహ్మానందరెడ్డి

వ్యవహరిస్తారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్ జనవరి 9:—ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర అసెంబ్లీ నాయకులుగా వ్యవహరిస్తారని ప్రభుత్వప్రధాన కార్యదర్శి నిన్న వెలువడిన అసాధారణ గెజిటులో ప్రకటించారు.

తెలంగాణాలో మునిసిపాలిటీల స్థాయి పెరుగుదల

హైదరాబాద్, జనవరి 9:— మెదక్‌జిల్లా సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్, నల్గొండ జిల్లా సూర్యాపేట, ఎరంగల్‌జిల్లా జనగాం, ఆదిలాబాద్‌జిల్లా మంచిర్యాల్, సిర్‌పూర్ పట్టణమునిసిపాలిటీలు సిటీ మునిసిపాలిటీలుగా మార్చబడినట్లు నిన్న ఇక్కడ వెలువడిన గెజిటులో ప్రకటించబడినది.

స్వతంత్రపార్టీ సభ్యుల జాబితాలు

ప్రధాన కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, జనవరి 9:— స్వతంత్ర పార్టీలో ఇప్పటివరకు జీవిత సభ్యులుగాను, సాధారణ సభ్యులుగాను చేరినవారి జాబితాలను జనవరి 15వ తేదీకి హైదరాబాదుకు పంపవలసిందిగా జిల్లా కార్యదర్శులందరినీ స్వతంత్ర పార్టీ రాష్ట్రశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ జి. హనుమంతరావు కోరుతున్నారు.

ఖాజీపాలెం హెడ్మన్‌పై దౌర్జన్యం: ఆరుగురిపై ఛార్జిషీటు

నిడుబ్రోలు, జనవరి 6:— ఇక్కడికి సమీపంలోగల ఖాజీపాలెం గ్రామనాయకుడు (హెడ్‌మన్) శ్రీ మెండు నాగయ్యపై జరిగిన దౌర్జన్యాన్ని పురస్కరించుకొని చందోలు పోలీసుసబిన్‌స్పెక్టర్ శ్రీ రంగనాథరావు ఆ గ్రామంలోని ఆరుగురిపై జుడిషల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ దగ్గర ఛార్జి షీటు దాఖలు చేశారు.

ముద్దాయిలు అక్రమంగా ప్రవేశించి గత ఆగస్టు 29వ తేదీరాత్రి గ్రామ నాయకునిపై దౌర్జన్యం చేసినట్లు ఇండియన్ పీనల్‌కోడ్— 147, 447,323 సెక్షన్లక్రింద ఛార్జి షీటు దాఖలు చేయడమైనది.

సభలు-సమావేశాలు

సంక్రాంతి శ్రీ త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు అనపర్తి గ్రామంలో ఈనెల 11వతేదీ నుంచి 17వ తేదీ వరకు జరుగుతవి. సంగీత కచేరీలు, ఉపన్యాసాలు, హరికథలు ఉత్సవాలతో ఏర్పాటు చెయ్యబడుతున్నవి.

• • •

విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం జనవరి 11వతేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుంది.

• • •

విశాఖజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ 6వ మహాసభ విశాఖపట్టణంలో జనవరి 19,20 తేదీలలో జరుప నిశ్చయించబడింది. విశాఖ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ రాజాసాగి సీతారామరాజు ఆహ్వానసంఘ అధ్యక్షుడు.

వివరాలకు: శ్రీ వేపా వేంకటేశ్వర్లు, హెడ్మాస్టరు, శ్రీ రామాజేసిక్ పాఠశాల, చెంగలరావుపేట, విశాఖపట్నం—1 అని వ్రాయవచ్చునట.

బాలబాలికలకు సంగీత నాటకపోటీలు

విశాఖజిల్లాలో

విశాఖపట్నం, జనవరి 7:—వివిధ విద్యాసంస్థల మధ్య జిల్లావ్యాప్తంగా యిక్కడ ఆదివారం నిర్వహింపబడిన సంగీత నాటకపోటీలలో భీమునిపట్నం హైయర్ సెకెండరీ స్కూలు జట్టుకు ప్రథమ బహుమతి లభించింది. ఈ జట్టు 'ధర్మరథం' అనే నాటకం ప్రదర్శించి మన్ననలనందింది.

కోట ఉరట్లలోని ప్రభుత్వ బేసిక్ స్కూలు జట్టుకు ద్వితీయ బహుమానం లభించింది. ఈ జట్టు "త్యాగభూమి" అనే నాటకాన్ని చక్కగా ప్రదర్శించింది.

ధర్మరథంలో 'శిబు' పాత్ర శ్రీ యం. కోటేశ్వరరావు ధరించారు, ఉత్తమ నటన బహుమతి ఆయనకు వచ్చింది. ఆదేనాటకంలో 'శ్యామల' (స్త్రీపాత్ర) ధరించిన శ్రీ యం. వి. వి. ఎస్. ప్రసాదరావుకు ఉత్తమ నటిబహుమతి వచ్చింది.

సంగీతంలో ప్రథమ బహుమతి మిస్ ఎ. వి. ఎన్. కాలేజి విద్యార్థిని కుమారి యం. శాయికుమారికి లభించింది. బృందగానంలో బహుమతి ఎ. వి. ఎన్. కాలేజి బాలబాలికలకు వచ్చింది. ఇదే కాలేజీలోని మరొక విద్యార్థి బృందం త్యాగభూమి అనే నాటకంలో నటించి ప్రత్యేక బహుమతి అందుకొన్నారు.

ఈ సభను కలెక్టరు శ్రీ కె. జి. విద్యాసాగర్ ప్రారంభించారు. జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ సాగి సీతారామరాజు అధ్యక్షత వహించారు. శ్రీమతి లీలావిద్యాసాగర్‌బహుమతులందించారు. శ్రీయుతులు రాచకొండ విశ్వనాథశాస్త్రి, బి. అచ్యుతరామరాజు జడ్జీలుగా వున్నారు.

ఈ పోటీలలో నెగ్గిన పార్టీ కాకినాడలో జరుగబోయే జోనల్ పోటీలలో పాల్గొంటారు.

జిల్లా ప్రజాసంబంధాల అధికారి శ్రీ జి. నాగేశ్వరరావు కృతజ్ఞత చెప్పారు. (మ. వి.)

ప్రాథమిక విద్యావిధానంపై దేబర్ కమిటీ సూచనలు

అమలుజరపాలని విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, జనవరి 7:— ప్రాథమిక విద్యను నిర్వహించేబాధ్యతను కేంద్రం స్వీకరించాలని, దేశమంతటా నిర్బంధప్రాథమికవిద్యను ప్రవేశపెట్టడానికి, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా దేశమంతటా ఒకేపద్ధతిలో ప్రాథమిక విద్యావిధానాన్ని రూపొందించడానికి ఈ చర్య అవసరమని అఖిలభారత ప్రాథమికోపాధ్యాయుల ఫెడరేషన్ కార్యవర్గం నేడు తీర్మానించింది. రెండురోజులుగా ఈ కార్యవర్గం సమావేశాలు హైదరాబాదులో జరుగుతున్నాయి.

ప్రాథమికోపాధ్యాయులు రాజకీయాలకు దూరంగా వుండాలని, ఢిల్లీలో ఫెడరేషన్ కార్యాలయాన్ని నెలకొల్పుటకై 20 లక్షలరూపాయలను సేకరించాలని ఫెడరేషన్ కార్యవర్గం ఉపాధ్యాయులకు విజ్ఞప్తిచేసింది.

ప్రాథమికవిద్యపై శ్రీ దేబర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కేంద్రసలహాబోర్డు స్థాయిసంఘం అందజేసిన తాత్కాలిక నివేదికలోని సిఫార్సులను అమలుజరపాలని మరొక తీర్మానాన్ని ఆమోదించారు.

ప్రాథమికోపాధ్యాయుల కోర్కెల దినోత్సవాన్ని జరపాలన్న ప్రతిపాదనను వాయిదావేశారు.

లిమా, పెరూ, జనవరి 8:— దక్షిణ పెరూలో క్యుజా, అరెక్విపా పట్టణాల మధ్య ఒక బండి గడ్డకొట్టుకుపోయిన మంచుకు డీ కొనడం ఫలితంగా 15 మంది మరణించి, 30 మంది గాయపడ్డారు.

అధికారము పొందిన డిస్ట్రిబ్యూటర్లు:
మెస్సర్స్. హింద్ ఆటో ఇంజనీరింగ్ కం.,
రాష్ట్రపతి రోడ్డు, పో. బా. నం. 83 సికింద్రాబాద్



వ్యాపారములో భాగస్వామి

వ్యవధి పరిమాణాల లక్ష్యాలతో స్టాకులను నిర్వహించిన నాడు పెట్టుబడి ఖర్చు తగ్గి అధిక లాభాలకు దారితీస్తూ త్వరితగతిలో ఉత్పాదనలు కలుగక మానవు. సదరన్ రోడ్‌వేస్ వారు మద్రాసు, ఆంధ్ర, మైసూరు మరియు కేరళ రాష్ట్రాలను ఆవరించుకొని తమ లారీ స్టేషనులను ఏర్పరచి తయారీదారులకు డిస్ట్రిబ్యూటర్లకు మరియు చిల్లర వర్తకులకు కూడా దినసరి లెక్కలను అదుపులో ఉంచడానికి వకాల సేవను కలిగిస్తున్నారు. వీరు సకాలంలో తగిన పనిని నిర్వహించడానికి సాధన సంపత్తితోపాటు తర్ఫీదును కూడా పొందియున్నారు. అందుచేతే సదరన్ రోడ్‌వేస్‌వారు మీ వ్యాపారంలో భాగస్వాములనిపింపజేస్తారు. ఉపయోగదారులు కొతాదారులు దశాబ్దాలుగా ప్రకటిస్తూన్న మనస్సంతృప్తే సదరన్ రోడ్‌వేస్‌వారి అభ్యుదయ ప్రవృద్ధికి కారణము.



సదరన్ రోడ్‌వేస్ వారిచే మీ
సరకులను పంపండి

సదరన్ రోడ్‌వేస్
ప్రైవేట్ లిమిటెడ్, మధురై

మీరు అన్ని చోట్లను తక్కువ అలసటతో ఎక్కువ సుఖంగా చేరుకోగలరు



అన్ని రకాల, అన్ని పరిస్థితుల రోడ్లను తెలిసిన వివేకవంతులైన మోటారిస్టులు భద్రతను, సౌఖ్యాన్ని సమకూర్చేందుకు ఎల్లప్పుడూ కెనరా స్ప్రింగులమీద ఆధారపడతారు. ఒక దీర్ఘ ప్రయాణం, అది దూరాన ఉన్న హిమాలయ పర్వతాల ఆనంద సందర్శనార్థమైతే, సఫలమైన అనుభవంగా ఉండగలదు. మరి కారులో ప్రయాణంవల్ల నారదేశంలో విచిత్ర దృశ్యాలను అధికంగా దర్శించవచ్చును. కెనరా స్ప్రింగుల పై స్వారివల్ల విశ్రాంతతోకూడిన సౌఖ్యం సులభంగా సమకూరుతుంది. బండి ఏదైనా—నిరంతర సౌఖ్యానికి—స్ప్రింగులు కెనరాపై నుండాలి.



కెనరా స్ప్రింగులు



కెనరా వర్క్‌షాప్స్ లిమిటెడ్
ఫ్యాక్టరీలు: మెంగుళూర్ & నాగపూర్.

CW-555

యుద్ధరహిత ప్రపంచమే అమెరికా అంతిమ లక్ష్యం

ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్ ఉద్ఘాటన

వాషింగ్టన్, జనవరి 8:— యుద్ధరహితమైన ప్రపంచ నిర్మాణమే అమెరికా అంతిమ లక్ష్యమని నేడు అమెరికన్ కాంగ్రెస్‌లో అధ్యక్షహోదాలో చేసిన తొలి ప్రసంగంలో శ్రీ లిండన్ జాన్సన్ ఉద్ఘాటించారు.

'దృష్టిపథ వైవిధ్యానికి వాసయోగ్యము, క్షేమకరము అయిన ప్రపంచాన్ని మనం నిర్మించుకోవాలి. విభిన్న మానవులందరూ, వారి ఎన్నికలు, మనోభావాలు అన్నీ సరిహద్దులు దాటి నిరవధికంగా స్వేచ్ఛగా మెలగుతూ, సంచరించగల ప్రపంచం మనకు కావాలి' అని ప్రెసిడెంట్ జాన్సన్ అభిభాషించారు.

తొలుతనే తయారు చేసుకుని వచ్చిన తమ ప్రసంగపాఠం చదువుతూ 'ఇప్పుడే ఇక్కడే ఎట్టి షరతులు లేకుండా అమెరికాలో దారిద్ర్య నిర్మూలనకై సమరం ప్రారంభించాలి' అని ప్రెసిడెంట్ జాన్సన్ సూచించారు.

వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఈ ఏడాదికన్న 50 కోట్ల డాలర్లు తక్కువ బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నట్లు ప్రకటించి ఆయన కాంగ్రెస్‌ను ఆశ్చర్యంలో ముంచెత్తారు. ఈ సంవత్సరం 9840 కోట్ల డాలర్లు ఖర్చుకాగా వచ్చే ఆర్థిక సంవత్సరం 9790 కోట్ల డాలర్ల మేరకే బడ్జెట్ ప్రతిపాదించ గలవున్నారు.

ఈతూరి బడ్జెట్ లక్షకోట్ల డాలర్లు లేదా 10300 కోట్ల డాలర్లు ఉండగలదని అంతా భావించారు.

సైనిక బడ్జెట్ వ్యయం 5930 కోట్ల డాలర్లు కావాలని కోరగా 4973 కోట్ల డాలర్లకు దానిని తగ్గించినట్లు తమ ప్రసంగానికి రెండు గంటల ముందు విలేఖరులకు స్వయంగా ప్రెసిడెంట్ జాన్సన్ తెలియజేశారు.

'డెమోక్రాటిక్ సోషలిజం' మిథ్య

జనసంఘంసభలో విమర్శ

తెనాలి, జనవరి 7:— కాంగ్రెస్ ప్రభుత్వం 15 సంవత్సరాలై ఈ దేశంలో ప్రారంభమయింది. ఈ కాలంలో సాధింపబడిన విధియాలు, మంత్రులనిమిత్తం పరిపాలన కార్యకలాపాలలో అయ్యే ఖర్చుల పెరుగుదల, దీనితో పాటు ఇంకా దేశంలో అవినీతి, లాగుడు, వ్యభిచారం, ఆశ్రితపక్షపాతం పెరుగుదల' అని ఆంధ్ర రాష్ట్ర జనసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జె. యజ్ఞనారాయణ మొన్న యిక్కడ ప్రసంగించారు. తెనాలి మండల భారతీయ జనసంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగం 17 వ సవరణకు నిరసన సూచకంగా స్థానిక వివేకానంద చౌకులో హిరంగ సభ జరిగింది.

ఈ సభకు శ్రీ ఎల్. వి. పి. ఆర్. విశ్వేశ్వర శర్మ అధ్యక్షతవహించారు. కార్యదర్శి శ్రీ ఎ. ఎన్. ఎన్. స్వాగతం పలికారు.

ఎడతెగకుండా లోటుబడ్జెట్‌నే కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ చూపుతూవుండడంవలన రూపాయివిలువ మూడణాలకు దిగజారిపోయిందని శ్రీ యజ్ఞనారాయణ విమర్శించారు.

ప్రణాళికలు అమలులోకివస్తున్నకొలదీ ఆహార వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయని అన్నారు.

17 వ సవరణ అమలులోకివస్తే జనాభాలో 72 శాతంవరకువుంటున్న రైతులంతా ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడగలరని ఆయన వక్కాణించారు.

'ప్రజాస్వామ్య సోషలిజం' అనే కొత్తనినాదాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం లేవదీసిందనీ అయితే 'ప్రజాస్వామ్యం' 'సోషలిజం' అనేవి రెండును పరస్పర విరోధమైన ఆదర్శాలుకలవికాన సిటికి సమన్వయం యేలాలభింపకలదో తనకు అర్థం కావడంలేదని ఆయన విమర్శించారు.

ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యం వుంటుంది, సోషలిజంలో సర్వం జాతీయకరణ చేయబడి అన్నిటిపైన ప్రభుత్వ అధికారమే చలామణి అవుతుంది. కాగా 'డెమొక్రటిక్ సోషలిజం' అనేమాట కేవలం 'మిథ్య' ('భ్రాంతి') ఆ రెండూ సరిపడని సంగతులు అని శ్రీ యజ్ఞనారాయణ వొక్కిచెప్పారు.

వ్యక్తి ఆస్తికి సరిపోయిన ముదరా యిచ్చి ప్రజోపయోగానికి ప్రభుత్వం తీసుకోవచ్చునని 1863 భూమి అక్విజిషన్‌చట్టంలో వుందని, ఆయన అన్నారు. రాజ్యాంగచట్టం వ్యక్తి ఆస్తులకు భంగం వుండరాదని ఘోషిస్తూవున్నా, ఖర్చులేకుండా, కోర్టుల అధికారాలనుకూడతప్పించి వ్యక్తులఆస్తులను కైవసంచేసుకొనడమే ప్రభుత్వం నేడు తలపెట్టిన 17 వ రాజ్యాంగసవరణ ఆశయమనికూడ శ్రీ యజ్ఞనారాయణ తీవ్రంగా విమర్శించారు.

శ్రీయుతులు ఆవుల గోపాలకృష్ణమూర్తి, టి. రామాచార్యులు, కె. రాఘవరావుచౌదరి కూడా ప్రసంగించారు.

సుభాష్‌వాది జనతా వలంటీర్ల యాత్ర

పాట్నా, జనవరి 9:— 'నేతాజీ సజీవంగా ఉన్నారు', 'ఢిల్లీచలో' నినాదాలు చేస్తూ నిన్న నగరవీధులలో సుభాష్‌వాది జనతా వలంటీర్లు యాభై అయిదుమంది వూరేగింపుగా వెళ్లారు. నేతాజీపటాన్ని వారివెంట తీసుకువెళ్లారు.

నేతాజీ జయంతి ఉత్సవాలలో జనవరి 23 న ఢిల్లీలో పాల్గొనడానికి వీరు గౌహతినుంచి వెడుతున్నారు.

ఇండియాసందర్శనకు కెన్యాటా సమ్మతి

ఆగ్రా, జనవరి 8:— భారతదేశాన్ని దర్శించవలసిందని ప్రధాని నెహ్రూ అందజేసిన ఆహ్వానాన్ని కెన్యాప్రధాని కెన్యాటా అంగీకరించారు. బహుశా త్వరలోనే ఇండియాకు ప్రధాని కెన్యాటా రావచ్చునని కెన్యాటా కూతురు మార్గరెట్ తెలియజేశారు.

ఇండియాలో త్వరలోనే ఒక హైకమిషనర్ కార్యాలయాన్ని కెన్యాప్రభుత్వం నెలకొల్పగలదని మార్గరెట్ ప్రకటించారు.

నిన్నసాయంత్రం కుమారి కెన్యాటా ఆగ్రా చేరుకొన్నారు. నగరంలోని తాజ్‌మహల్, ఫతేపూర్‌సిక్రి, ఇతరచారిత్రక ప్రదేశాలను కుమారి మార్గరెట్ దర్శించారు.

అంతర్జాతీయ తమిళ పండితుల సంస్థ

న్యూఢిల్లీ, జనవరి 9:—భారతదేశం విశ్వవిద్యాలయాలలో, 14 విదేశ విద్యాలయాలలో పని చేస్తున్న తమిళ భాషాపండితులు, తమిళభాషా పరిశోధనకై ఒక అంతర్జాతీయ సంఘాన్ని నిన్న ఇచ్చట ఏర్పరిచారు.

26వ అంతర్జాతీయ ప్రాచ్య విజ్ఞానమహాసభకు హాజరైన, తమిళ పండితులు, పై నిర్ణయాన్ని తీసుకొన్నారు.

ఫ్రాన్స్‌కు చెందిన ప్రొఫెసర్ జాన్ ఫిలియోజాట్, ప్రేగ్‌కు చెందిన ప్రొఫెసర్ కమిల్ జాయిరిలు అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకోబడ్డారు.

ప్రాచ్య విజ్ఞాన మహాసభ సందర్భంగా నిన్న శ్రీ జి. డి.సి. పాల్, ఆయుర్వేదంలో శస్త్రచికిత్సనుగురించి ఒక వ్యాసాన్ని పఠించారు.

ఆఫ్రికన్ సంస్కృతినిగురించి డాక్టర్ సునీతి కుమార్‌చటర్జీ, ఒక పరిశోధన వ్యాసాన్ని అందచేశారు వేదకాలంనాటి యుద్ధ పద్ధతులను గురించి శ్రీ యస్. డి. సింగ్ వివరించారు.

శ్రీ అశోక మెహతాను పి.యస్.పి. నుంచి తొలగించే అవకాశం

పార్టీ ప్రధానకార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 9.— ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్, ప్రజాసోషలిస్టుపార్టీ వ్యవస్థాపక సభ్యుడు అగు శ్రీ అశోకమెహతాను పార్టీ సభ్యత్వంనుండి పి. యస్. పి. జాతీయ కార్యవర్గం తొలగించవచ్చునని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్‌భాసిన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

గత నెలలో బొంబాయిలో కార్యవర్గం గైకొన్న నిర్ణయం ప్రకారం పార్టీనుండి రాజీనామా చేయవలసిందని కోరుతూ శ్రీ ప్రేమ్‌భాసిన్ వ్రాసిన లేఖకు శ్రీ మెహతా ఇదివరకే సమాధానం ఇచ్చారు.

బొంబాయిలో కార్యవర్గం ఇట్టి నిర్ణయం చేసిన వెంటనే శ్రీ మెహతా ఒక ప్రకటన చేయడం జరిగింది. ఆ ప్రకటనకు నకలే ఆయన వ్రాసిన సమాధాన లేఖ అని తెలుస్తున్నది.

కార్యవర్గం ఇట్టి నిర్ణయం కావించడం చాలా దురదృష్టకరమైన విషయమని శ్రీ మెహతా తమ ప్రకటనలో అభివర్ణిస్తూ పార్టీనుండి రాజీనామా చేయడానికి నిరాకరించారు.

శ్రీ ప్రేమ్‌భాసిన్ నిన్న పార్టీ ప్రధాన కార్యాలయంవద్ద ఒక పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, శ్రీ మెహతా ప్లానింగ్ కమిషన్‌లో పదవిని అంగీకరించడంవల్ల, పార్టీ నుండి ఉపసంహరించుకోవలసినదిగా ఆయనను గట్టిగా ఒత్తిడి చేయవలసి వచ్చిందని వివరించారు. ప్లానింగ్ కమిషన్‌లో ఒక నిపుణుడుగానో లేక సలహాదారుగానో శ్రీ మెహతా ఉండి ఉన్నట్లయితే పార్టీ అందుకు అభ్యంతరం తెలిపి ఉండకపోవచ్చునని, అలాకాక ఆయన పార్టీ విధానానికి భిన్నంగా ప్రభుత్వంతో లేక కాంగ్రెస్‌తో పొత్తు కుదుర్చుకుని ప్లానింగ్ కమిషన్‌లో ఒక పదవిని స్వీకరించడంవల్లనే పార్టీ అభ్యంతరం తెలుపవలసి వచ్చిందని ఆయన తెలియజేశారు.

ఋణభారంతో క్రుంగిపోతున్న గ్రామీణ ప్రజలు

నూటికి 62 కుటుంబాలకు అప్పులున్నట్లు రిజర్వుబ్యాంకు సర్వేలో వెల్లడి

బొంబాయి, జనవరి 8:—గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికి నూటికి 62 కుటుంబాలు ఋణభారంతో క్రుంగిపోతున్నవని రిజర్వుబ్యాంకు జరిపిన సర్వేవల్ల వెల్లడయింది. ప్రతి వ్యవసాయదారు కుటుంబానికి సరాసరి 719 రూపాయల ఋణం కలదని భూమిలేని కుటుంబాలకు సరాసరి 429 రూపాయలవరకు అప్పుగలదని ఈ సర్వేవల్ల వెల్లడయింది.

గ్రామీణ ప్రాంతాలప్రజల ఋణభారంపై రిజర్వుబ్యాంకు సర్వేజరపడం ఇది రెండవసారి. 1961—62 సంవత్సరంనాటి పరిస్థితులపై జరిగిన ఈ సర్వేవివరాలను నేడు ప్రకటించారు.

1951—52 లో రిజర్వుబ్యాంకు గ్రామీణ ప్రాంతాలప్రజల ఋణభారంపై మొదటిసారి సర్వేని నిర్వహించింది. దేశమంతటా అన్ని రాష్ట్రాలలో సుమారు 2057 గ్రామాలలో 1961 జూలై నుండి 1962 జూన్‌వరకురెండవ సారి ఈసర్వే కొనసాగింది. 80 వేలకుటుంబాలను సంవత్సరంలో రెండుసార్లు కలుసుకొని ఋణభారం గురించి, ఆదాయంగురించిన వివరాలను రిజర్వు బ్యాంకు ఉద్యోగులు సేకరించారు.

మొత్తంమీద గ్రామీణ ప్రాంతాలలో నూటికి 62 కుటుంబాలకు సరాసరి 429 రూపాయలవంతువ ఋణభారంవున్నట్లు ఈ సర్వేవల్ల తేలింది.

గ్రామీణప్రాంతాలలోని కుటుంబాల సరాసరి ఆస్తివిలువ 5328 రూపాయలు. ఇది మొత్తం దేశానికి సంబంధించినసంఖ్య. కాని పంజాబులో సరాసరి గ్రామీణ కుటుంబం ఆస్తివిలువ 10482 రూపాయలు. అన్ని రాష్ట్రాలకంటె ఇది చాలఎక్కువ. రాష్ట్రాలన్నిటికంటె అస్సాం గ్రామీణ కుటుంబాల ఆస్తివిలువ చాలతక్కువ. అస్సాంలో గ్రామీణ కుటుంబం ఆస్తివిలువ 3115 రూపాయలు మాత్రమే. ఒరిస్సాలో 3500 రూపాయలు, మధ్యప్రదేశ్, బెంగాల్ రాష్ట్రాలలో నాలుగువేల రూపాయిలవరకు గ్రామీణ కుటుంబాల సరాసరి ఆస్తివిలువ వున్నట్లు పరిశీలనలో తేలింది.

మిగిలిన రాష్ట్రాలలో సరాసరి గ్రామీణ కుటుంబాల ఆస్తులవిలువ అయిదునుండి పది వేలరూపాయలవరకు వున్నట్లు తేలింది.

ఆయితేవ్యవసాయదార్ల కుటుంబాల సరాసరి ఆస్తివిలువ (దేశంమొత్తంమీద) 6696 రూపాయలు కాగా, భూమిలేని గ్రామీణ కుటుంబాల ఆస్తుల సరాసరివిలువ 1671 రూపాయలు మాత్రమేనని రిజర్వుబ్యాంకు పరిశీలనలో వెల్లడయింది.

రైతులపై ఋణభారం

భూమిలేని వారికంటె, భూమివున్నవ్యవసాయదార్ల కుటుంబాలలో ఋణభారం ఎక్కువగా వుంది. భూమిలేనివారిలో నూటికి 52.1 శాతం కుటుంబాలు ఋణభారం కలిగివుండగా, వ్యవసాయదార్లలో నూటికి 62 శాతం కుటుంబాలకు ఋణాలువున్నాయి.

పంజాబు, రాజస్థాన్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో గ్రామీణ కుటుంబాలపై ఋణభారం ఎక్కువగావుంది. పశ్చిమబెంగాల్, కేరళ, ఒరిస్సా, అస్సాం, కాశ్మీర్ రాష్ట్రాలలో ఋణభారం తక్కువ.

రైతులవద్దగల భూమివిలువతో అప్పులను పోల్చినప్పుడు మద్రాసు రాష్ట్రంలో ఋణభారం ఎక్కువ. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్, కేరళ, [illegible] రాష్ట్రాలు వస్తాయి ఈ రాష్ట్రాలలో [illegible] అప్పులు [illegible] రూపాయలుపైగా ఋణం [illegible] ప్రదేశ్, రాజస్థాన్, [illegible] గ్రామీణ కుటుంబాలపై [illegible]

కమ్యూనిస్టు పార్టీలో ఉభయవర్గాలకీచులాట

ఈ నెల 12 వ తేదీన కార్యనిర్వాహక సంఘం సమావేశంలో అటో ఇటో తేలిపోగలదట

న్యూఢిల్లీ, జనవరి 9 — ఈ నెల 12 వ తేదీన ఇచ్చట ప్రారంభంకానున్న కమ్యూనిస్టు పార్టీ కేంద్ర నిర్వాహకసంఘం సమావేశంలో, ఒకరిపై ఒకరు కత్తులు దూసుకొనడానికి కమ్యూనిస్టుపార్టీలోని జాతీయవర్గం అతివాదవర్గం, ఆయత్తమౌతున్నట్లు తెలియవస్తున్నది.

రానున్న సమావేశంలో నోడిపోయినవర్గం పోటీపార్టీని నెలకొల్పడానికి అవకాశం వున్నట్లు ఉభయవర్గాలు చెప్పడంలేదు కాని, అటో ఇటో తేల్చివేయగల యుద్ధంమాత్రం జరుగగలదని ఉభయవర్గాల నాయకులు పేర్కొంటున్నారు.

ఒక వర్గాన్ని త్రోసివేయడానికి ఏ వర్గానికి బలం చాలదుకనుక, ఐక్యత అనే ముసుగులో ఈ ఉభయవర్గాల గ్రుద్దులాట కొనసాగుతూనే వుంటుందని భావించడానికి వీలుంది. పార్టీ ఆమోదించిన తీర్మానాన్ని విధానాన్ని బాహాటంగా వ్యతిరేకిస్తూ అతివాదవర్గం, దానికి ఎక్కడికక్కడ తూట్లు పొడుస్తూనేవుంది పెకింగ్ మీద దింపుడుకళ్లెం ఆశలు పెట్టుకొన్న ఈ వర్గానికి శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ నంబూద్రిపాద్, శ్రీ సుందరయ్య ప్రభృతులు నాయకత్వం వహిస్తున్నారు. చైనా దురాక్రమణను ఖండిస్తూ పార్టీ కావించిన తీర్మానాన్ని ఎదిరిస్తున్న ఈ అతివాదవర్గాన్ని పార్టీనుంచి బహిష్కరించాలని కోరినట్లయితే, తనవర్గానికి చెందిన ఎంతమంది సభ్యులు తనను బలపరుస్తారో తెలియని పరిస్థితులలో శ్రీ డాంగే అవస్థపడుతున్నారు. అతివాదులకంటే శ్రీ డాంగేవర్గానికి కొద్ది మెజారిటీ వుండడమే దీనికి కారణం.

కార్యనిర్వాహకవర్గం మొత్తం సభ్యులు 31 మందిలో శ్రీ డాంగేవర్గానికి చెందిన సభ్యుల సంఖ్య 17, 9 గురు అతివాదవర్గానికి చెందిన సభ్యులు, మిగిలిన 5 గురు సభ్యులు మధ్యేమార్గాన్ని అనుసరిస్తున్నామని చెప్పుకొంటూ అతివాదులను సమర్థించే బాపతుకు చెందిన వ్యక్తులు.

ఉభయవర్గాలకు సిద్ధాంతపరమైన విభేదాలు స్వల్పమైనవికావు., మార్క్సిజం మూలస్వభావం పట్ల, జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపట్ల ఈ ఇరువర్గాలకు తీవ్రమైన అభిప్రాయభేదాలు తలఎత్తాయి.

కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల కమ్యూనిస్టుపార్టీ ఎట్టి విధానాన్ని అనుసరించాలనే సమస్యపై 1947 నుంచి ఇరువర్గాలకు అభిప్రాయభేదాలు వున్నాయి. భారతదేశం స్వాతంత్ర్యాన్ని సంపాదించిన పిమ్మట, దేశానికి నిజంగా స్వతంత్రం వచ్చిందని కొందరు చెప్పగా, దేశానికిస్వాతంత్ర్యం రాలేదని మరికొందరు సిద్ధాంతీకరించారు.

ప్రధాని నెహ్రూ, సోషలిస్టు కారని, కాంగ్రెస్‌లోవున్న అన్నివర్గాలను సంతృప్తి పరచడానికే ఆయన ప్రయత్నిస్తున్నారని, ఇంతకుమించి ఆయన ఏదో ఒరగబెడతారని ఆశించరాదని, దేశంలో నిజమైన సోషలిజం వాంఛిస్తున్నది తామే అన్నట్లు కమ్యూనిస్టుపార్టీలోని అతివాదులు చెప్పుకొంటున్నారు. సోషలిజంపట్ల శ్రీ నెహ్రూకు విశ్వాసం లేదుకనుక, ఆయన ప్రభుత్వాన్ని సమర్థించరాదని అతివాదులు వాదిస్తున్నారు.

దీనికి భిన్నంగా శ్రీ డాంగేవర్గం భావిస్తున్నది. కాంగ్రెస్‌లో నిజమైన సోషలిస్టు శక్తులు ఉద్భవించడానికి వాస్తవికమైన అవకాశాలు కలవని, కాంగ్రెస్‌లో అభివృద్ధిని నిరోధించేశక్తులను స్వతంత్ర, జనసంఘంవంటి సోషలిస్టువ్యతిరేక శక్తులను పెరగనీయకుండా అరికట్టాలంటే కాంగ్రెస్‌లోని సోషలిస్టు శక్తులను కమ్యూనిస్టు పార్టీ బలపరచాలని శ్రీ డాంగే అభిప్రాయపడుతున్నారు.

కాంగ్రెస్‌తో కమ్యూనిస్టు పార్టీ కలసి పనిచేయరాదని, దానిపాడ అంటే కిట్టని అతివాదులు తీవ్రంగా ఈ విధానాన్ని ప్రతిఘటిస్తున్నారు. కాంగ్రెస్‌తో సహకరించినిచేసినట్లయితే, కమ్యూనిస్టుపార్టీలోని విప్లవస్వభావపు మోతాదు తగ్గిపోతుందని వీరు వాదిస్తున్నారు.

జాతీయవిధానంలోనేకాక, అంతర్జాతీయ విధానంలో కూడా ఈ ఇరువర్గాల దృక్పథాలు పరస్పరం భిన్నంగా వున్నాయి. అణ్వస్త్ర పాటవ పరీక్షలు, క్యూబాసమస్య, శాంతియుత సహజీవనం మున్నగు అంతర్జాతీయ విధానాలలో శ్రీ డాంగేవర్గం రష్యావైఖరిని సమర్థిస్తున్నది., అతివాదవర్గం పెకింగ్‌ను బలపరుస్తున్నది.

ఇండియా - చైనాల సరిహద్దులలో ఉద్రిక్తత సడలడంతో తమవర్గానికిచెందిన డిటెన్యూలు విడుదల కావడంతో, కమ్యూనిస్టుపార్టీలోని అతివాదవర్గం బలంపుంజుకొన్నది. కనుక బలాన్ని సమీకరించుకొని, డాంగేవర్గాన్ని ఎదుర్కొనడానికి ఇప్పుడు ఆయత్తమవుతున్నది.

పశ్చిమబెంగాల్‌లో పార్టీ యంత్రాంగమంతా అతివాదుల పలుకుబడిలోనేవుంది. కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో అధికారపార్టీని స్తంభింపచేయడానికి అవసరమైన బలం, అతివాదులకు వుండడంవల్ల అచ్చట క్లిష్టపరిస్థితులు ఏర్పడ్డాయి.

తమ ఎత్తుగడలను రూపొందించుకొనడానికి అతివాదవర్గం ఈనెల 18 వ తేదీన పార్టీ కార్యనిర్వాహకవర్గం సమావేశంకాకముందే, సమావేశం జరుగగలదని, ఆనాడు అఖిలభారత కిసాన్‌సభ కార్యనిర్వాహకవర్గం సమావేశం కూడా జరుగుతుందని తెలియవస్తున్నది.

చెకొస్లొవేకియా మంత్రి రాక

బొంబాయి, జనవరి 9:— చెకొస్లొవేకియా న్యాయశాఖమంత్రి డాక్టర్ [illegible] ఈ ఉదయం ఇక్కడకు ప్రేగ్‌నుంచి విమానంలోవచ్చి వెంటనే ఢిల్లీకి వెళ్లారు ఇండియాలో పదిరోజులు పర్యటిస్తారు.

ఈ రాష్ట్రాలలో గ్రామీణ కుటుంబాల ఆస్తుల విలువలో [illegible] పైగా అప్పులువున్నాయి. రిజర్వుబ్యాంకు సర్వేజరిపిన సంవత్సరంలో ప్రతి కుటుంబం [illegible] రూపాయలు [illegible] చెల్లించింది. దీనికి రెట్టింపుమొత్తం [illegible] కుటుంబం అప్పుచేయవలసివచ్చింది.

ఉజబెక్‌స్థాన్‌లోని ప్రాచీన వ్రాతప్రతులు

శ్రీ హుమయూన్ కబీర్‌కు సమర్పణ

న్యూఢిల్లీ, జనవరి 9:— ఉజబెక్‌స్థాన్‌లో ఇటీవల కనుగొనబడిన అపురూప వ్రాతప్రతుల ఫోటో నకళ్లను, సోవియెట్ రాయబారి బనిడిక్టోవ్, కేంద్రమంత్రి శ్రీహుమయూన్ కబీర్‌కు నిన్న ఇచ్చట సమర్పించారు. బ్రాహ్మిలిపిలో వున్న ఈ వ్రాతలు 1961—62లో సోవియెట్ యూనియన్ చారిత్ర పరిశోధకశాఖ కనుగొన్నది.

భారత జానపద సాహిత్య సర్వస్వం

తయారు చేయడానికి యత్నం

న్యూఢిల్లీ, జనవరి 9:— నిన్న ఇక్కడ విజ్ఞాన భవన్‌లో ఏర్పాటు చేయబడిన ఒక సభలో దాదాపు 60 మంది విద్వాంసులు 'భారత జానపద సాహిత్య సర్వస్వం' ఒక దానిని తయారు చేయడానికి ఉత్సుకతను చూపారు.

ఈ సభను ఏర్పాటు చేసిన డాక్టర్ బి. కె. బారువా (గౌహతి) మాట్లాడుతూ, సంస్కృతంలోను, ఇంకా ఇతర భారతీయ ఆధునిక భాషలలోను గాథల సూచిక నొకదానిని సంకలనం చేయడమే ఇందలి ఉద్దేశమని, ఈ విషయంలో భారత ప్రభుత్వం ఆసక్తిని కనుపరుస్తున్నదని తెలియజేశారు. ఇందుకు అవసరమైన వివరాలను సేకరించవలసినదిగా ఆయన విద్వాంసులను కోరారు.

సమావేశంలో పాల్గొన్న శ్రీ నార్మన్ బ్రౌన్ (అమెరికా) మాట్లాడుతూ, 'భారత జానపద సాహిత్య సర్వస్వాన్ని, తయారు చేయాలనే ఆలోచన మొదట స్వర్గీయ ప్రొఫెసర్ మారిస్ బ్లూమ్‌ఫీల్డ్‌కు కలిగిందని తెలియజేశారు.



తిరుపతి దేవస్థానం కొత్త ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఛార్జితీసుకున్న శ్రీ బి. నరసింగరావు

అకాలీదళ్ నాయకుల సమైక్యసాధనా చర్చలు

అమృతసర్, జనవరి 9 :— అకాలీదళ్ ఇరు వర్గాల నాయకులమధ్య నిన్న ఇక్కడ సమైక్యసాధనా చర్చలు రహస్యంగా జరిగాయి.

జనవరి 20 న తిరిగి చర్చలుజరపడానికి నాయకులు నిర్ణయించుకున్నారని తెలుస్తున్నది.

సమైక్యకృషికి జరిగే ప్రయత్నాలకు దోహదం చేయాలని, నిందారోపణలకు సంబంధించిన ప్రసంగాలు చేయరాదని అకాలీ నాయకులు సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

మహారాష్ట్రలో మద్యనిషేధం

గోపబంధునగర్, జనవరి 9:— మద్యనిషేధ ఉత్పత్తి పంపిణీ విషయంలో తీసుకో దగిన చర్యలను నిలుపుదలచేయాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్‌కు, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ సూచించారు.

ఈ విషయంలో టేక్‌చంద్ కమిటీ నివేదిక వచ్చేవరకూ వేచిఉండగలరని ఆశిస్తున్నానని నేడు శ్రీ నాయక్‌కు కాంగ్రెసు అధ్యక్షుడు లేఖ వ్రాశారని తెలిసింది. కాంగ్రెసు వర్కింగ్ కమిటీ త్వరలో మద్యనిషేధం సమస్యను పరిశీలించగలదని వ్రాసినట్టు తెలుస్తున్నది.

మూడున్నరశాతం ఆల్‌కహాల్‌కు మించని పానీయాల ఉత్పత్తి పంపిణీని ఏప్రిల్ ఒకటి నుంచి జరిపే ప్రతిపాదన వాయిదా వేయబడగలదని శ్రీ నాయక్ తెలియజేశారు. ఇతర మార్పులు, ఏప్రిల్ ఒకటికి పూర్వమే అమలు పర్చబడగలవన్నారు.

న్యూఢిల్లీ, జనవరి 9.— దూరప్రాచ్యవైమానిక దళానికి చెందిన ఎయిర్‌మార్షల్ సర్ హెక్టర్ మెక్‌గ్రెగార్ సతీసమేతంగా ఈనెల ఇరవైన ఇక్కడకువస్తారు. ఇండియాలో వారం పాటు పర్యటిస్తారు.

బందరు - బృందావన్ టాకీస్
దిగ్విజయమైన రెండవ వారము
ఎం. జి. ఎం. వారి
బెన్ హర్
రోజూ రెండు ఆటలు.
గం. 6.00 — 10.00 లకు.
ఆదివారం అదనంగా ఉ. గం. 9—00 లకు

''అణుయుద్ధమువలన మానవాళికి సంభవించు ఘోర విపత్తు కళ్ళకు కట్టినట్లు విశదీకరించు ఉత్తమ చిత్రరాజం'' అని ప్రధాని నెహ్రూచే ప్రశంసింపబడినది.
విజయవాడ - శ్రీ లీలామహల్‌లో
నేడే చూడండి
రోజూ 3 ఆటలు. 12, 13, 14, అండ్ 15 ఉదయం ఆటలు కూడకలవు.
ది లాస్ట్ వార్
సినిమాస్కోప్ కలర్
త్వరలో: శ్రీ లీలా మహల్
గుంటూరు, నెల్లూరు. వైజాగ్
SUVARNA

నేడే విడుదల!
విజయవాడ - శ్రీనివాస్ మహల్లో
విశాఖపట్నం - పూర్ణా థియేటర్‌లో
ఉత్తర భారతావనినంత ఆనంద డోలికల నుర్రూతలూగిస్తున్న సంగీత, హాస్యరస ప్రధాన చిత్రం

నజీర్ హుస్సేన్ ఫిలింస్‌వారి పూర్తి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం
ఫిర్ ఒహీ దిల్ లాయాహూఁ
పాటపాటకు పరవశించేటి, మిమ్ములను వంతపాడించే 'ఓ. పి. నయ్యర్' కూర్చిన 8 ముచ్చటైన పాటలు. కాశ్మీర్ సుందర దృశ్యముల మధ్య 'షికారా' విహారం ఒక ప్రత్యేక ఆకర్షణ''. అన్నిటిని మించి యువ కథానాయకి - నాయకుల నటన, నృత్యములు మిమ్ములను నవ్వించి, కవ్వించి, గిలిగింతలు పెట్టును
మీ అభిమాన తారలు
ఆశాపరేఖ్, జాయ్‌ముఖర్జీ, ప్రాణ్, వాస్తి, వీణా, రాజేంద్రనాథ్, నటించిరి.
— ఈస్టిండియా రిలీజ్





కొద్ది ఎకరాల నీటి పారుదలకు దివ్యమైనది
కిర్లోస్కర్
ఇంజన్ పంపింగ్ సెట్
మీ పంట ఏదైనా సరే! దానికి నీటి పారుదల కార్యకలాపం కిర్లోస్కర్ ఇంజన్ పంపింగ్ సెట్‌కు విడువండి. అవి దృఢమైనవి మరియు మన్నికైనవి. అతి వేగంగా పని పూర్తి చేయును, ప్రభుత్వ టాగై అప్పు పద్ధతిని కూడా అవి లభించుచున్నవి.
కిర్లోస్కర్ ఏవి-1, (5 హెచ్.పి.) పంపింగ్ సెట్
వివరములకోసం వ్రాయండి:
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, కిర్లోస్కర్ వాడ్, (జిల్లా, సాంగ్లి)

Printed and Published by S. V.SWAMY B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS
THE LARGEST CIRCULATED TELUGU DAILY
ఉదయం
★ ★
Regd. No. A-4

పట్టుచీరలు
కంచి, ధర్మవరం, బెంగుళూరు, బెనారస్, ఆరణి, కొళ్లేగాల్
కుంభకోణం, మైసూర్ పట్టుచీరలు
యిప్పుడే అనేక సర్క్రొత్త చీరలు వచ్చియున్నవి.
ఒకసారి మా షాపును సందర్శించండి.
లక్ష్మీ జనరల్ స్టోర్సు,
గవర్నరుపేట, విజయవాడ.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య
సంపుటి : 29 సంచిక : 11 విజయవాడ 11-1-1964 శనివారం 8 పేజీలు: 8 న. పై

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD.
302629

శరీరంపై భూమ్యాకర్షణశక్తి ప్రభావం

పశ్చిమ బెర్లిన్, జనవరి 10:— శరీరంపై భూమ్యాకర్షణశక్తుల ప్రభావంపనిచేసేవిధాలు నిజమని పశ్చిమ బెర్లిన్ భౌతిక శాస్త్రాచార్యుడు డాక్టర్ గుంథర్ బెకర్ ప్రయోగాత్మకంగా రుజువుచేశాడు. మనిషి ఒక దిక్కులో శయనించినప్పుడు అతని నరాలు విశ్రాంతి తీసుకోలేవని చూపాడు. కీటకాలమీద నూగ్నెటిక్కులు ప్రయోగించి ఫలితాలు తెలిపాడు. దీనివల్ల నరాల వ్యాధిగ్రస్థులైనవారికి చికిత్సామార్గం కానవచ్చింది. అమెరికా మానసిక రోగుల ఆసుపత్రులలో ఈ పద్ధతులను అప్పుడే ప్రవేశపెట్టారు. (యు. పి. ఎస్.)

చరిత్రాత్మకమైన భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభ విజయ పరిసమాప్తి

సోషలిస్టు సిద్ధాంతాలలో విశ్వాసంకలవారు కాంగ్రెస్‌లో చేరాలని శ్రీ కామరాజ్ ఆహ్వానం

ప్రజాస్వామ్యం - సోషలిజం, అంతర్జాతీయ వ్యవహారాలపై తీర్మానాలకు ఏకగ్రీవామోదం

గోపబంధునగర్, జనవరి 10:—

ప్రజాస్వామ్యం. సోషలిజంపైన, అంతర్జాతీయ వ్యవహారాలపైన తీర్మానాలను ఆమోదించిన అనంతరం నేటి సాయంత్రం 7-25 గంటలకు భారతజాతీయ కాంగ్రెస్ 68 వ మహాసభ పరిసమాప్తమయింది.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నాడార్ సమావేశాన్ని ముగిస్తూ సోషలిస్టు సిద్ధాంతాలలో విశ్వాసం వున్నవారందరు ఈ లక్ష్యసాధనకు సమైక్యకృషిని సాగించడానికై కాంగ్రెసులో చేరవలసిందని విజ్ఞప్తి చేశారు.

సోషలిజం, ప్రజాస్వామ్యంపై తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించగానే ప్రతినిధులు, ప్రజలు దిక్కులు పిక్కటిల్లునట్లు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

జాతీయరంగంలో సోషలిస్టు విధానాన్ని, అంతర్జాతీయ వ్యవహారాలలో శాంతిరక్షణకు వీలుగా తటస్థవైదేశికనీతిని అనుసరించడానికి భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభ చరిత్రాత్మకమైన నిర్ణయాలను చేసింది.

సోషలిస్టు సమాజస్థాపనకు కాంగ్రెస్‌పార్టీ సాగిస్తున్న కృషిలో భువనేశ్వర్ మహాసభ నూతనాధ్యాయాన్ని ప్రారంభించింది.

వారంరోజులుగా భారత ప్రజల దృష్టిని ఆకర్షించిన కాంగ్రెస్ మహాసభలో ప్రధాని నెహ్రూలేని వెలితి స్పష్టంగా కనిపించింది. అస్వస్థతకారణంగా మహాసభలో శ్రీ నెహ్రూ పాల్గొనకపోవడం అందరకూ విచారాన్ని కలిగించింది.

ప్రధాని నెహ్రూ తన రాజకీయ జీవితంలో కాంగ్రెస్ మహాసభలో పాల్గొనకపోవడం ఇదే మొదటిసారి.

భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభ ఆమోదించిన తీర్మానాలన్నిటిలోను సోషలిజంపైన, అంతర్జాతీయ వ్యవహారాలపైన ఆమోదించిన తీర్మానాలు ముఖ్యమైనవి. దీనితో ''దేశీయ వ్యవహారాలలో సోషలిస్టు సమాజస్థాపన, అంతర్జాతీయ రంగంలో శాంతిరక్షణ'' కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమని స్పష్టంచేయబడింది.

మహాసభలో ప్రధాని నెహ్రూ ప్రసంగాలను వినడానికై వచ్చిన ప్రతినిధులకు, ఒరిస్సా ప్రజలకు ఆశాభంగం కలిగింది.

శ్రీ కామరాజ్ నాడార్ మహాసభను ముగిస్తూ సోషలిస్టుసిద్ధాంతాలలో విశ్వాసం వున్నవారందరూ ఈ లక్ష్యసాధనకు సమైక్యకృషి సాగించడానికై కాంగ్రెస్‌పార్టీలో చేరవలసిందని విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెస్‌వాదులు వెనుకటి విభేదాలను విస్మరించి, సమైక్యంగా వ్యవహరించవలసిన సమయం ఆసన్నమయినదని శ్రీ కామరాజ్ హెచ్చరికచేశారు.

కాంగ్రెస్ కార్యకర్తలనందరిని కలుసుకొనడానికై రాష్ట్రాలన్నిటిలో పర్యటించడం తన అభిమతమని శ్రీ కామరాజ్ అన్నారు.

సోషలిస్టు సమాజలక్ష్యాన్ని అమలుజరిపే విషయమై ప్రస్తావించి ''మనంవేసే ప్రతి అడుగు విషయంలో జాగ్రత్త తీసికోవాలి. మనం తీసికొనే ప్రతిచర్య 43 కోట్ల ప్రజలకు సంబంధించినది కావడంవల్ల జాగ్రత్త అవసరం'' అని కాంగ్రెస్ అధ్యక్షుడు హెచ్చరికచేశారు.

శ్రీ కామరాజ్ యింకా యిలా అన్నారు :

''దేశంలో యిప్పటికీ అసంఖ్యాక ప్రజలు దారిద్ర్యం, అజ్ఞానంలో మునిగివున్నారు. వీరి జీవన ప్రమాణాన్ని పెంచడం మన ప్రథమ కర్తవ్యం. త్వరితగతిని పరిశ్రమలను స్థాపించడం ద్వారానే సంపదను పెంచి, ప్రజల జీవనస్థాయిని ఎక్కువచేయడానికి వీలవుతుంది.''

కాంగ్రెస్ మహాసభ చివరి సమావేశానికి సుమారు 20 వేలమంది ప్రజలు మాత్రమే వచ్చారు. శ్రీ కామరాజ్ ప్రసంగాన్ని వీరందరు శ్రద్ధతో ఆలకించారు. శ్రీ సుబ్రహ్మణ్యం కాంగ్రెస్ అధ్యక్షుని ఉపన్యాసాన్ని ఇంగ్లీషులో అనువదించారు.

సోషలిస్టు సమాజస్థాపన లక్ష్యాన్ని అమలు జరపడంలో ఆలస్యమయినమాట నిజమే అయినప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఆలస్యం జరుగలేదని శ్రీ కామరాజ్ స్పష్టంచేశారు.

నూతన సమాజస్థాపనలో తొందరపడి చర్యలు తీసికోరాదని, ఈ సందర్భంలో కాంగ్రెస్ అధ్యక్షుడు హెచ్చరికచేశారు.

ఈ సందర్భంలో శ్రీ కామరాజ్ యింకా యిలా అన్నారు :

''విమర్శలను కాంగ్రెస్‌పార్టీ ఎల్లవేళలా ఆహ్వానిస్తుంది. విమర్శలు పార్టీ కార్యక్రమాన్ని అభివృద్ధిపరచడానికి తోడ్పడగలవు. కాని జాగ్రత్తగా ఆలోచించినమీదట ప్రజాస్వామిక సోషలిస్టు సమాజస్థాపన తన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది.

''గత 15 సంవత్సరాలుగా అనేక చర్యలు తీసికొన్నఫలితంగా జాతీయసంపద పెరిగింది. కాని జాతీయాదాయం పెరుగుదలలో ఎక్కువభాగాన్ని సమాజంలో ఉన్నతవర్గాలవారు చేజిక్కించుకోగలిగారు. జాతీయసంపదను సక్రమంగా ఎంతవరకు కాంగ్రెస్ పంపిణీ చేయగలదను సమస్యపై నూతన సమాజస్థాపన ఆధారపడింది.''

కాంగ్రెస్‌వాదులు తమ వెనుకటి విభేదాలను విస్మరించాలని, విభేదాలు ఒక్క కాంగ్రెస్ పార్టీలో మాత్రమే కలవని భావించరాదని శ్రీ కామరాజ్ అన్నారు.

శ్రీ వినోబానందరభా వందన సమర్పణ అనంతరం ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ పట్నాయక్ ప్రసంగించారు.

భువనేశ్వర్‌లో జరిగిన మహాసభలో చాలా సారిగా కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమేమిటో స్పష్టంగా నిర్వచించబడిందని శ్రీ పట్నాయక్ ఉద్ఘాటించారు.

ప్రధాని నెహ్రూ కాంగ్రెస్ మహాసభలో పూర్తిగా పాల్గొనలేదు. ఆరవతేదీ సభలో కాని స్వల్ప సమయంలోమాత్రం కొంతసేపు ప్రసంగించారు.

అంతర్జాతీయ వ్యవహారాలపై ఏకగ్రీవంగా కాంగ్రెస్ మహాసభ ఆమోదించింది. విదేశవ్యవహారాలలో తటస్థవిధానాన్ని ఇండియా అనుసరించాలని ఈ తీర్మానంలో స్పష్టంచేయబడింది.

శ్రీమతి ఇందిరాగాంధీ అంతర్జాతీయ వ్యవహారాల తీర్మానంపై మాట్లాడుతూ అంతర్జాతీయ

(మిగతా 8 వ పేజీలో)

గోపబంధునగర్‌లో 68 వ కాంగ్రెసు విషయనిర్ణయసభలో గత బుధవారం నాడు శ్రీ మురార్జీదేశాయ్, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీ టి. టి. కృష్ణమాచారి ఏదో ఒక విషయంపై చర్చిస్తున్న దృశ్యం

పార్టీ సేవకు శ్రీ కామరాజ్ దీక్ష

గోపబంధునగర్, జనవరి 10:— పార్టీ కార్యక్రమాలకు న్యాయం కలుగచేయడానికై తాను నెలకు 10 రోజులు ఢిల్లీలో, 10 రోజులు మద్రాసులో గడపగలనని, మిగిలిన 10 రోజులు దేశంలో వివిధ ప్రాంతాలలో పర్యటించగలనని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేడిచ్చట తెలియచేశారు.

చిత్రజగత్తు!

'ఆఫీసు చిన్నదైనా బాగానేవుంది! కాని, గోడౌను ఎక్కడుందీ ?...'
'వేరే గోడౌన్ ఎందుకూ ? ఆ రోడ్డే మన గోడౌను! ఎంత సరుకుఅయినా హాయిగా పెట్టుకోవచ్చు !!...'

జపాన్‌లో భూకంపం తాకిడి

(ఆంధ్రప్రభ విలేఖరి)

బొంబాయి, జనవరి 10:— బొంబాయికి సుమారు 4711 మైళ్ళదూరంలోని హొక్కైడో కు తూర్పుగా భూకంపం తాకిడి సంభవించినట్లు కొలాబా అబ్జర్వేటరీలోని సిస్మోగ్రాఫ్ యంత్రాలు రికార్డు చేశాయి.

నాగభూమిలో శాంతి పునరుద్ధరణ

ఫిజోతో సంప్రతింపులకు అంగీకరించినట్టు శ్రీ షిలూ ఆవో ప్రకటన

దిమాపూర్, జనవరి 10:—

నాగభూమిలో శాంతిభద్రతల పునరుద్ధరణ నిమిత్తం అవసరమైన మార్గాలను అన్వేషించే విషయంపై తిరుగుబాటు నాయకుడు ఫిజోతో సంప్రతింపులు జరపడానికితాను అంగీకరించినట్టు నాగభూమి ముఖ్యమంత్రి శ్రీ షిలో ఆవో నిన్న ఇక్కడ ప్రకటించారు.

తనతో సంప్రతింపులు జరపడానికి అవకాశం ఇవ్వవలసినదిగా ఫిజో విజ్ఞప్తి చేశాడని, విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జమీర్‌ద్వారా పంపిన విజ్ఞాపనపత్రం తనకు అందజేయబడిందని శ్రీ ఆవో అన్నారు.

తన సహచర మంత్రులతో చర్చించిన పిదప జనవరి 17 వ తేదీన ఫిజోతో సంభాషణలు జరపడానికి తాను అంగీకరించానని కూడా శ్రీ ఆవో తెలియజేశారు.

అయితే ఫిజో వైపునుంచి ఇంకా సమాధానం రాలేదని, దానికోసం ఎదురు చూస్తున్నామని ఆయన అన్నారు.

శ్రీ ఆవో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ విషయాలు వెల్లడించారు.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్
(రిజిష్టర్డు ఆఫీసు : 11/526, కంటోన్‌మెంట్ రోడ్, మచిలీపట్నం)
సెంట్రల్ ఆఫీసు : హైదరాబాద్ (ఏ. పి.)
★
త్వరలో మా బ్రాంచి
ఆదోనిలో
తెరువబడును
కె. యస్. దత్ — చేర్మన్
టి. ఆర్. భగవత్ — జనరల్ మేనేజరు

24 పరగణాల జిల్లాలో 7 పట్టణాలలో కర్ఫ్యూ

నాలుగుప్రాంతాలలో పోలీసు కాల్పులు: 500 మంది అరెస్టు

కలకత్తా, జనవరి 10:—

ఇరవై నాలుగు పరగణాలకు చెందిన మూడు సబ్-డివిజన్ పట్టణాలు బన్‌గాన్, బరాసెత్, హబ్రాలలో సాయంత్రంనుంచీ ఉదయం వరకు నేటి సాయంత్రం జిల్లా మెజిస్ట్రేట్ కర్ఫ్యూ విధించారు.

ఇరవై నాలుగు పరగణాల జిల్లాకుచెందిన బన్‌గాన్ సబ్-డివిజన్‌లో మూడు ప్రదేశాలలో రెండువర్గాలకుచెందిన ప్రజలమధ్య సంఘర్షణ జరిగినఫలితంగా నేటి మధ్యాహ్నం పోలీసులు కాల్పులు జరిపినటుకూడా నేటి సాయంత్రం ఇక్కడ పోలీసు ప్రధానకార్యాలయానికి అందిన అధికారవార్తలనుబటి తెలియవచ్చింది.

జాదవ్‌పూర్, టిల్జలా, మహేష్‌తలా, సోనార్‌పూర్ పోలీసు స్టేషన్ ప్రాంతాలలో కూడా రాత్రి 10గంటలనుంచి ఉదయం 5గంటల వరకు కర్ఫ్యూ విధించబడింది.

కర్ఫ్యూ విధించబడిన వేళలలో ప్రజలెవరూ బయట తిరుగరాదని, మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు.

తూర్పు పాకిస్థాన్‌లోని ఖుల్నా, జెస్సోర్‌లలో అల్పసంఖ్యాక వర్గాల ప్రజలపై పెద్దపెట్టున దౌర్జన్యాలు సాగి, మాన ధన, ప్రాణాలకు నష్టం సంభవించిన ఫలితంగా కలకత్తాలోను, ఆ పరిసర ప్రాంతాలలోను అనేక అల్లర్లు బయలు దేరాయి.

లూటీలు, దౌర్జన్యాలు, మందుగుండు ప్రేలుడులు, చెదురు చెదురుగా కొన్ని సంఘటనలు సంభవించిన కారణంగా మేజిస్ట్రేట్ కర్ఫ్యూ నిర్బంధాలు విధించవలసి వచ్చింది.

కొందరు దుండగులు దోపిడులు, గృహదహనాలు, ముస్సగు దౌర్జన్య చర్యలకు ఒడిగట్టినందున పోలీసులుకాల్పులుజరుపవలసిందిగాసత్వరం బెంగాల్ ప్రభుత్వం ఆదేశించవలసి వచ్చింది.

ముఖ్యంగా 24 పరగణాల జిల్లాలోను, నడియా ప్రాంతంలోను పెక్కు సంఘటనలు జరిగాయి. చెదురు చెదురుగా సంఘర్షణలు, లూటీలు, గృహదహనాలు కొనసాగిన ఫలితంగా పోలీసులు కాల్పులు జరుపవలసిన పరిస్థితి ఏర్పడింది.

బాటానగర్, మహేష్‌తలాలమధ్య ఒక ప్రదేశంలో సంఘర్షణకు దిగిన రెండు వర్గాల ప్రజలను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు.

పోలీసు కాల్పులలో కనీసం ఎనిమిది మంది కైనా గాయాలు తగిలి ఉంటాయని వార్తలు తెలుపుతున్నాయి.

సారుగున వున్న తూర్పు పాకిస్థాన్‌లోని ఖుల్నా జెస్సోర్‌లలో మత కలహాలు ప్రజ్వరిల్లి అక్కడ అల్పసంఖ్యాక వర్గాల ప్రజలపై దౌర్జన్యకాండ సాగిన ఫలితంగా కలకత్తా పరిసర ప్రదేశాలయిన బన్‌గార్, మహేష్‌తలా, బాటానగర్ ప్రాంతాలలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిందని, అంతట ఈ ప్రాంతాలలో పెక్కుమందిని అరెస్టు చేయడం జరిగిందని పోలీసులు తెలియజేశారు.

తూర్పు పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతమైన బన్‌గాన్‌లో సాయంత్రం నుండి ఉదయం వరకు నిన్ననే కర్ఫ్యూ విధించబడింది.

అధికారులతో ముఖ్యమంత్రి సేన్ చర్చలు

భువనేశ్వర్ నుండి మధ్యాహ్నం యిక్కడకు తిరిగి వచ్చిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ తక్షణమే అధికారుల సమావేశం ఏర్పాటు చేశారు.

ముఖ్య కార్యదర్శితోను పోలీసు యిన్‌స్పెక్టర్ జనరల్ తోను, ఇంకా యితర ఉన్నతాధికారులతోను, ఒక సమావేశం జరిపి పరిస్థితిని గురించి సమగ్రంగా చర్చలు జరిపారు.

తరువాత ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ—దోపిడులు, గృహదహనాలు, దౌర్జన్యాలు—మున్నగు వాటిని అరికట్టడానికి అవసరమగు చర్య లన్నిటినీ గైకొనడానికి ప్రభుత్వం సంకల్పించుకున్నదని తెలియజేశారు. శాంతిభద్రతల నిమిత్తం ఇంత వరకూ కలకత్తాలో 120 మందిని, తదితర ప్రాంతాలలో 380 మందిని అరెస్టు చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

బాటా నగర్, బన్‌గాన్, బారాసత్, హాబ్రా ప్రాంతాలలో చెదురు చెదురుగా కొన్ని సంఘటనలు జరిగినట్లు తెలియవచ్చిందని ముఖ్యమంత్రి వివరించారు.

కల్లోల ప్రాంతాలలో పోలీసు దళాలు ఉంచబడినవని, ఆ యా ప్రదేశాలలో ఇప్పుడు పరిస్థితి అదుపులోకి వచ్చిందని, కొన్ని ప్రాంతాలకు అదనపు సాయుధ పోలీసు దళాలను కూడా పంపడం జరిగిందని ఆయన తెలియజేశారు.

శ్రీ నెహ్రూ ఆరోగ్యంలో ఎక్కువ అభివృద్ధి

గ్రంథ పఠనంలో ఎక్కువకాలం గడుపుతున్నట్టు వార్త

భువనేశ్వర్, జనవరి 10:—

నిన్నరాత్రి ప్రధాని నెహ్రూకు చక్కగా నిద్రపట్టినదని, నేటి ఉదయం స్నానించేశారని, మధ్యాహ్నం చాలసేపటివరకు తన గదిలో విశ్రాంతి తీసుకొంటూ చదువుకొంటున్నారని ఆయన ఆరోగ్యం బాగా అభివృద్ధిచెందుతున్నదని డాక్టర్లు ప్రకటించారు.

ఆయన్ని పరీక్షించిన అనంతరం ఆయన ఆరోగ్యం బాగా అభివృద్ధిచెందుతున్నదని తప్ప అంతకుమించి డాక్టర్లు వివరాలు ప్రకటించలేదు.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి, శ్రీ జె. బి. కృపలానీలు, ప్రధాని నెహ్రూ ఆరోగ్యం ఎలావున్నదీ తెలియగోరుతూ లేఖలు వ్రాశారు.

గత మూడురోజులుగా ప్రధాని నెహ్రూ విశేషంగా చదువుకొనగలిగారని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిచ్చట పత్రికా విలేఖరులకు తెలియచేశారు.

స్వదేశ, విదేశ ప్రముఖులు—కొన్ని స్వదేశ విదేశ పత్రికలను ప్రధాని నెహ్రూ పఠించినట్లు ఆమె ఎరుకపరిచారు.

ప్రధాని నిన్నరాత్రి బాగా నిద్రపోయారని, ఆయన చక్కగా ఆరోగ్యాన్ని కోలుకొంటున్నారని ఇచ్చట రాజభవనంనుంచి కట్టళంగా ఒక ప్రకటన వెలువడింది.

భారతప్రధాని త్వరలో తిను ఆరోగ్యాన్ని కోలుకోవాలని కాంక్షిస్తూ నేపాల్ మంత్రిమండలి ఉపాధ్యక్షుడు సూర్యా బహదూర్ థాపా, నేడు ఖాట్మండూనుంచి ఒక సందేశం పంపారు.

నాసర్ ఆందోళన

కయిరో, జనవరి 9 :— ప్రెసిడెంట్ నాసర్ నేడు ప్రధాని నెహ్రూ ఆరోగ్య విషయమై చాలా ఆదుర్దాతో వాకబు చేశారు.

ఎయిర్ మార్షల్ ఏ. ఎం. ఇంజనీర్ భారత రాయబారి శ్రీ అలీ హుస్సేన్‌తో జరిపిన గోష్ఠిలో శ్రీ నాసర్ ప్రధాని నెహ్రూ త్వరలో కోలుకోవాలని తాము శుభాకాంక్ష తెలియజేశారు.

గురునాధరెడ్డి ఎన్నిక రద్దు

ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పు

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, జనవరి 10:— నల్లగొండ జిల్లాలో చిన్నకొండూరుని యోజకవర్గానికిచెందిన కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ కొండవీటి గురునాధరెడ్డి ఎన్నిక చెల్లనేరదని ఎలక్షన్ ట్రిబ్యునల్ నేడు తీర్పుయిచ్చింది. 1962 ఫిబ్రవరిలో జరిగిన జనరల్ ఎన్నికలలో మాజీమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీని శ్రీ గురునాధరెడ్డి ఓడించారు.

ఎన్నికలలో అక్రమచర్యలకు శ్రీ గురునాధరెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలు బుజువైనట్లు ఎలక్షన్ ట్రిబ్యునల్‌కు చెందిన న్యాయమూర్తి శ్రీ కె. ఉమాపతిరావు స్పష్టంచేశారు.

ఈ సందర్భంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీపై దాఖలు చేసిన పిటీషన్‌ను న్యాయమూర్తి త్రోసిపుచ్చారు.

విచారణ సమయంలో మొత్తం 188 మంది సాక్షులను పరిశీలించారు. వీరిలో పిటీషనర్ల తరఫున 113 మంది, శ్రీ గురునాధరెడ్డి తరఫున 69 మంది సాక్షులను విచారించడం జరిగింది.

శ్రీ గురునాధరెడ్డి ఎన్నికలలో అక్రమచర్యలకు పాల్పడ్డారని చిన్నకొండూరు నియోజకవర్గానికి చెందిన ఇద్దరు వోటర్లు శ్రీ వి. శేషయ్య, శ్రీ జి. అనంతరెడ్డి దాఖలుచేసిన పిటీషన్‌పై విచారించి ఎన్నికల ట్రిబ్యునల్ ఈ తీర్పు చెప్పింది.

పిటీషనర్‌దారులకు వేయి రూపాయిలు, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీకి 500 రూపాయలను శ్రీ గురునాధరెడ్డి చెల్లించాలని ట్రిబ్యునల్ తీర్పుయిచ్చింది.

పోలింగు రెండురోజులలో జరుగనున్నదనగా శ్రీ గురునాధరెడ్డి వివిధ కులాల నాయకులను కలుసుకున్నారని, తనకు వోట్లు వేయవలసిందని 60 రూపాయలు యిచ్చారని తీర్పులో పేర్కొనబడింది.

కయిరో, జనవరి 10:— సోమవారంనాడు ప్రారంభం కానున్న అరబ్ రాజ్యాల శిఖరాగ్రసభకు వచ్చే అరబ్ నాయకులతో ముందుగా ఎమెన్ ప్రెసిడెంట్ శ్రీ సలాల్ రాగలరని తెలుస్తున్నది.

తంతి : "నూర్జహాన్"
రిజిష్టరు నెం. 160699
మా ఖాతాదారులకు, అభిమానులకు మా సంక్రాంతి శుభాకాంక్షలు!
-: నూర్జహాన్ పరిమళ ద్రవ్యములు :-
నేడే కొని వాడండి

ప్రతీ షాపులోను దొరకును
పరిమళ పరిపూర్ణతకు పూర్తి హామీ!
★ నూర్జహాన్ సెంట్సు ★ నూర్జహాన్ హెయిరాయిల్సు ★ నూర్జహాన్ టాల్కం పౌడరు ★ నూర్జహాన్ బ్రిలియన్‌టయిన్
★ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్ ★ ఆమ్లా ఆయిల్ ★ పెర్‌ఫ్యూమ్డ్ కోకోనట్ ఆయిల్.
తయారీదార్లు, ప్రొప్రయిటర్లు: దేవరపల్లి సత్యనారాయణరావు అండ్ సన్సు
నూర్జహాన్ సెంట్సు కంపెనీ, పిఠాపురం, ఆంధ్ర.

ఈద్ అభినందనలు

అవర్ణనీయమైన డిజైన్లలో అనేక రంగుల ఫోటో ఆఫ్‌సెట్ ప్రింటు కంజాన్ ఈద్ అభినందనలు అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి. వివరములకు:
FATHIMA LITHO PRESS
Post Box No. 146.
Meera Hussain Street, Sivakasi

నోటీసు

ఈ దిగువ సంతకము చేసిన వారిచే కొంత కాలముగా వాడిన 45 గాలన్ల పరిమాణముగల 800 ఖాళీ పీపాలు అమ్మబడును. కావలసినవారు అవును అంగీకారముగల మొత్తము ధరను తెలియపరచుచూ, సీలు వేసిన టెండర్లు 31-1-64 తేదీలోగా పంపవలెను.

మిగత వివరములకు దిగువ అడ్రసుకు వ్రాయవలెను.

మెడికల్ ఆఫీసరు,
ఎన్. ఎమ్. సి. పి. యూనిట్, రామచంద్రపురం
తూర్పు గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్.

ఆగ్నేయ రైల్వే- టెండర్లు

వాల్తేరు డివిజన్‌లోని సంబల్‌పూర్—టిటిలాఘర్ సెక్షన్‌లో ట్రాఫిక్ కదలిక నందు ఋమున రాయుపుడవద్ద (1) 58 యూనిట్లు టైపు II, (2) 20 యూనిట్లు టైపు I క్వార్టర్లను నిర్మించుటకు సీలు వేయబడిన టెండర్లు దిగువ తెల్పిన వారిచే కోరబడుచున్నవి.

అంచనాలు (1), (2) కు ధరావతు సొమ్ము వరుసను రు. 5,000—లు, రు. 2,000—లు.

టెండర్లు దిగువ తెల్పినవారిచే వారి ఆఫీసులో 15—2—1964 సా. 3 గంటల వరకు తీసికొనబడును.

పూర్తి వివరములతో టెండరు ఫారములు (ఒకరికి మరొకరికి మార్చుకొను వీలుగాదు) సెట్టు 1కి రు. 5—లు (వాపసు చేయబడదు) లెక్కముగ చెల్లించి డివిజనల్ ఇంజనీర్ (ఓపెన్‌లైన్), ఆగ్నేయరైల్వే, వాల్తేరు వారి ఆఫీసునుంచి 16—1—1964 నుండి ఆఫీసుపనిచేయు పనిదినములన్నిటను పొందవచ్చును.

టైపు 2, మరియు టైపు 1 క్వార్టర్లకు టెండర్లు వేరువేరుగ పంపవలెను.

టెండరు ఫారములు టెండర్లు తెరచురోజున జారీచేయ్యబడవు. ధరావతుసొమ్ముచెల్లించకుండా పేయు ఏ టెండరుగాని నిరాకరింపబడదగియుండును.

డివిజనల్ సూపరింటెండెంటు,
(ఇంజనీరింగు) వాల్తేరు.

విశాఖపట్నం రేవు

టెండరు నోటీసు

పిచ్‌బోడర్ ట్రాకుకు పునాదులు— ఛానెల్ సెక్షన్లు, లైటుల మరుకూర్పు వెలకొల్పుటకు అనుభవముగల కంట్రాక్టర్లవద్దనుంచి పిన్నితోపాటు ముద్రితో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి టెండర్లు విశాఖపట్నం రేవు చీఫ్‌ఇంజనీరుగారిచే 1964 జనవరి 23 గురువారం మ. 12—0 గంటల వరకు తీసుకోబడును. టెండర్లు, టెండరు కమిటీచే అదేరోజు మ. 12—30 గంటల తరువాత హాజరైయుండు టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు, స్పెసిఫికేషన్లు పొందుటకు టెండరు ఫారముల సెట్టు 1కి రు. 2—లు చొప్పున ఆఫీసు పనిచేయు పనిదినములన్నిటను చీఫ్ ఎక్కౌంటెంట్ (పోర్టు)కు లెక్కముగ చెల్లించి ఆ వసూలు రసీదును టెండరుఫారములు వర్తింపుకొరకు విశాఖపట్నం రేవు, చీఫ్ ఇంజనీర్ గారికి పంపు దరఖాస్తులో చేర్చి పంపవలెను.

టెండర్లు పెట్టదలచినవారు రు. 43,000—లకు తక్కువ కానిరూగాని ఈ పనిపై విలువ గత మూడు సంవత్సరములలో చేపట్టియున్నట్లు దాఖలా ఇవ్వవలెను. అట్టి దాఖలాలు టెండరు ఫారములకొరకు పంపు దరఖాస్తుతో చేర్చి పంపవలెను. లేనియెడల టెండరు పేరుర్లు జారీచేయబడవు.

టెండరు ఫారములు వద్దకైరా పోస్టు ద్వారా పంపబడగోరు టెండరుదార్లు ప్యాకింగు, పోస్టల్ ఛార్జీల కొరకు రు. 2—లు (రెండు రూపాయలు మాత్రమే) అదనముగ పంపవలెను.

అంచనా వేయబడిన మొత్తం రు. 42,650—

చీఫ్ ఇంజనీర్.

చిలకలూరిపేటలో

భగవద్గీతా జయంతి

చిలకలూరిపేట, జనవరి 7:—చిలకలూరి పేటయందలి శ్రీ గ్రంథాలయమున గత 26వ తేదీన గీతాజయంతి శ్రీ ధూళిపాళ వెంకటసుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరుపబడింది. అధ్యక్షుడు గీతాబోధలకు, మానవ జీవిత విధులకు గల సంబంధమునుగూర్చి చెప్పారు.

శ్రీ శాస్త్రి వెంకటనరసయ్య శర్మ, భక్తి, జ్ఞానయోగములకున్న పరస్పర సంబంధమును తెలియజేశారు. ప్రపంచ మానవజాతి క్షేమము గీతాసందేశము మార్గదర్శకముగా నున్నదని సోదాహరణముగా చెప్పారు. తాను గీతపై వ్రాసిన సంస్కృతాంధ్ర కవితలను చదివారు.

శ్రీ చల్లా వెంకటలక్ష్మీ నరసింహారావు శ్రీకృష్ణపరమాత్మ బాల్యమున యశోదకు, రాయబార సమయమున ధృతరాష్ట్రాదులకు, గీతాబోధ సమయమున అర్జునునకు—మొత్తము మూడు సారులు విశ్వరూపమును చూపించిరని చెప్పి గీతను ప్రశంసించారు. శ్రీ సింగయూరు వెంకటేశ్వరరావు మాట్లాడారు.

హైదరాబాద్, జనవరి 9:— అఖిలభారత పుష్పోత్సవాన్ని వరుసను హైదరాబాద్‌లో మార్చి 14 నుంచి నాలుగురోజులపాటు ఆంధ్ర దేశ సంగీత నాటక అకాడమీ ఏర్పాటు చేసింది.

శ్రీ శోభకృతునామసంవత్సర మార్గశిర-పుష్య బహుళ ద్వాదశి
1964 జనవరి 11, శనివారం
బహుళ ద్వాదశి రా. 8—50 వరకు
అనూరాధ ప. 11—58 వరకు
వర్జ్యం సా. 5—57 ను. 7—43 వరకు

స్వాతంత్ర్య వాంఛ

మన అందరిలోనూ స్వాతంత్ర్య వాంఛ అనేది ఉన్నది. ఈ దేహాన్ని మనస్సుకూడా వెనుక ఏదో ఉన్నాదని దీని బట్టి గ్రహించవచ్చు. అదే ఆత్మ. అది స్వతంత్రం. మనలో స్వాతంత్ర్య వాంఛను రేకెత్తిస్తూ వున్నది అదే.
—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1964 జనవరి 11, శనివారం

భువనేశ్వర్ కాంగ్రెసు సిద్ధాంతాలు

1

భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభ దేశచరిత్రలో ఒక విశిష్ట స్థానాన్ని ఆక్రమించగలదని చెప్పవచ్చు. ప్రజాస్వామ్య సోషలిజం పై దీర్ఘచర్చల అనంతరం సునిశ్చిత తీర్మానమొకటి రూపొందడమే దీనికి ముఖ్యకారణం. సాధించవలసిన లక్ష్యాన్ని మరింత స్పష్టంగా నిరూపించుకొని, దాని కొరకు ఇతోధిక దీక్షతో కర్తవ్య పరాయణం కావడానికి కాంగ్రెసును, తద్వారా భారతజాతిని ప్రేరేపించే తీర్మానమది.

సోషలిస్టు లక్ష్యం కాంగ్రెస్‌కు ఇప్పుడు కొత్తగా ఏర్పడినదికాదు. స్వరాజ్యసిద్ధికి పూర్వంనుంచీ కూడా ఇది కాంగ్రెస్ చింతనలో కదిలాడుతూనే వుంది. స్వరాజ్యసిద్ధి అనంతరం ఇది తొలుత సోషలిస్టుపద్ధతి సమాజ నిర్మాణంగా పేర్కొనబడి, తరువాత సరాసరిగా సోషలిస్టు సమాజ నిర్మాణంగానే వర్ధిల్లుతూ వచ్చింది. కానీ, దీని స్వరూపస్వభావాలు మాత్రం ఇదమిత్థంగా నిర్వచించబడలేదు.

సోషలిజం అనేది పాశ్చాత్య దేశాలలో ఏయే అర్థాలలో ఉపయోగించబడుతూ వున్నప్పటికీ, అది భారతదేశంలో ఇచటి పరిస్థితులకూ, సంప్రదాయాలకూ అనుగుణంగా స్వతంత్రపద్ధతిని వికాసం పొందాలనే ఆశయమే ఇలా నిర్వచనం చెయ్యకపోవడానికి కారణం. అయితే, ఇంతవరకూ నడిచిన కార్యక్రమం ఏమిటి? సోషలిస్టులక్ష్యం భారతదేశంలో ఏరీతిగా వికాసం చెందుతున్నది? ఈ విధమైన ప్రశ్నలకు సమాధానాలు రావడం అవసరం. రెండు పంచవర్ష ప్రణాళికలు అమలుజరిగి, మూడవ పంచవర్ష ప్రణాళికలో సగం నడిచింది. దేశం అనేకవిధాల అభివృద్ధి చెందుతున్నట్లు ఒకప్రక్క కనిపిస్తూ వున్నా వేరొక వైపున పెక్కు క్లిష్టసమస్యలు ఈ అభివృద్ధి నంతనీ అపహసిస్తున్నట్టుగా వున్నాయి. సోషలిజం అమలుజరగవలసిన తీరు ఇదేనా?

ఈ పరిస్థితిలోనే కాంగ్రెసులోని కుడి, ఎడమపక్షాలు పరస్పరం తీవ్రంగా సంఘర్షించుకొన్నాయి. సోషలిస్టు సిద్ధాంతాలను గట్టిగా అమలు జరపకపోవడమే నేటి వైఫల్యాలకు హేతువనీ, ఇకనైనా వీటిని నిక్కచ్చిగా అమలుజరిపి తీరాలనీ వామపక్షీయులు కొందరు పట్టుపట్టారు. బ్యాంకులను జాతీయం చెయ్యడం, బియ్యపు మిల్లులు, పంచదారమిల్లులు మొదలైనవాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోడం మొదలైనవి వీరు వాంఛించిన పద్ధతులు.

జాతీయకరణ మనేది సోషలిస్టువిధానంలో ముఖ్యాంశమనే మాట నిజమే. ప్రజాశ్రేయస్సునుపలక్షించి దేశంలోని మూల పరిశ్రమలను ప్రభుత్వమే నిర్వహించడం చాలా అవసరం. ఇంకా ఇతర వ్యాపారాలనుకూడా అవసరాన్నిబట్టి ప్రభుత్వమే చేపట్టడం తప్పు కానేరదు. అయితే, తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ లాల్‌బహాదూర్ శాస్త్రి నుడివినట్టు, జాతీయకరణం దేశాభ్యుదయానికొక సాధనమేగాని అదే అంతిమలక్ష్యం కాదు. దాని అవసరం ఎంతవరకు ఏర్పడిందో అనేది పరిశీలించుకోవాలి కేవలం సిద్ధాంతం కోసమే జాతీయకరణ మనేది అపేక్షణీయం కాదు.

దేశంలోని బ్యాంకులపై కంట్రోలు ప్రస్తుతం పటిష్ఠంగానే ఉన్నది గనుక, బ్యాంకులను జాతీయం చేయవలసిన తొందర ఇప్పుడేమీ లేదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిచెప్పారు కాని, వామపక్షీయులు తుదివరకూ ఈ విషయమై హోరాహోరి పోరాడుతూనే ఉన్నారు తుట్టతుదకు, బ్యాంకుల జాతీయకరణానికి ఇప్పుడు తొందర లేదనే వాదమే నిలిచింది.

బియ్యపు మిలులు వగైరాలను ప్రభుత్వం వశంచేసుకొనే విషయంలో కూడా ఈ సూత్రమే వర్తిస్తుంది. ప్రభుత్వానికి ఎంతో పటిష్ఠమైన వ్యవస్థవుంటే తప్ప వీటిని స్వాధీనపరచుకొని సక్రమంగా నడపడం సాధ్యపడదు అపేక్షించిన ఫలితాలు సిద్ధించకపోగా, విపరీత ఫలితాలు కలిగి ప్రజలు మరింతగా చిక్కుల పాలుచేయడమౌతుంది. అయితే, ప్రయివేటు యాజమాన్యంలో ఈ మిల్లులు ప్రజాశ్రేయస్సుకు భిన్నంగా నిర్వహించబడుతున్నట్లు రుజువైనప్పుడు, వీటిని స్వాధీనపరచుకోక తప్పనిపరిస్థితి ఏర్పడవచ్చు.

నూతన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ తన అధ్యక్షోపన్యాసంలో నుడివినట్టు, దేశంలోని ప్రయివేటు రంగంకూడా సోషలిస్టు లక్ష్యానికనుగుణంగా తన నడవడికను తీర్చిదిద్దుకోవలసి వుంటుంది ప్రజాశ్రేయస్సును విస్మరించి తన సొంతలాభాలకు మాత్రమే అది ప్రాధాన్యమిచ్చుకొనే పక్షంలో, భారతాభ్యుదయ సాధనలో తనకుగల సముచిత స్థానాన్ని భ్రష్టపరచుకొన్నదే అవుతుంది. కాలగతిని గమనించి, సోషలిస్టులక్ష్యానుసారమైన ధర్మదీక్షతో ప్రయివేటురంగంకూడా ప్రవర్తిల్లనేర్చిన కొలదీ, దాని అభివృద్ధిసైతం సమాజాభ్యుదయానికి కావలసినదే.

శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు

కంకిపాడు ఉపఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థిగా ప్రదేశ్ కాంగ్రెసు బోర్డు సిఫార్సు

విజయవాడ, జనవరి 10:— కంకిపాడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జరుగనున్న ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు పేరును ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సిఫారసు చేసింది. పార్లమెంటరీ బోర్డు సమావేశం భువనేశ్వర్‌లో జరిగింది.

ఈ సిఫారసును అఖిలభారత కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఆమోదించవలసి వుంటుంది. శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు, స్వర్గీయ చెన్నుపాటి రామకోటయ్యకు సోదరుడు. శ్రీ రామకోటయ్య మృతివల్ల ఇప్పు డీఖాళీ ఏర్పడింది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య భువనేశ్వర్‌నుంచి ఈనెల 12 వ తేదీన హౌరా ఎక్స్‌ప్రెస్‌లో ఇచ్చటకు రానున్నారు.

ఎన్నికల కార్యక్రమానుసారం, ఈ నియోజకవర్గానికి ఈనెల 17 వ తేదిలోపున నామినేషన్లు దాఖలుచేయాలి. ఆ మర్నాడు స్క్రూటినీ జరుగుతుంది. నామినేషన్‌లు ఉపసంహారణకు ఆఖరుతేదీ ఈనెల 23 వ తేదీ. పోలింగ్ ఫిబ్రవరి 16 వ తేదీన జరుగుతుంది.

మద్రాసు రాష్ట్రంలో బియ్యం సేకరణకు నిర్బంధ లెవీ పద్ధతి

మద్రాసు, జనవరి 9:— మద్రాసు రాష్ట్రంలో రైస్ మిల్లర్ల నుండి, టోకు వర్తకులనుండి నిర్బంధంగా బియ్యాన్ని సేకరించడానికి ఉద్దేశించిన ఉత్తర్వు నేటినుండి అమలులోకి వచ్చింది. 1962 లో మద్రాసు రాష్ట్రంలో లక్ష టన్నుల వరకు బియ్యాన్ని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

జాతిమనుగడకు సోషలిస్టులక్ష్యం సాధించడమే ఏకైకమార్గం

కాంగ్రెస్ మహాసభలో కృష్ణమీనన్ ఉద్ఘాటన

భువనేశ్వర్, జనవరి 10:— భారతదేశం స్థిరస్థాయిగా నిలబడాలంటే సోషలిజాన్ని సాధించితీరాలని, సంపదల కేంద్రీకరణను రద్దుకావించాలని, వ్యవసాయోత్పత్తుల విధానంలో ప్రస్తుత మాంద్యాన్ని తొలగించే నిమిత్తం గ్రామీణ ప్రాంతాలలో పారిశ్రామికీకరణ ప్రారంభం కావాలని నేడిచ్చట కాంగ్రెస్ మహాసభలో "ప్రజాస్వామ్యం: సోషలిజం" తీర్మానంపై ప్రసంగిస్తూ మాజీ రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ఉద్ఘాటించారు.

దేశంలో సిరిసంపదలు ఎంతో అభ్యుదయం కొన్ని పెద్ద చేతులలోనే కేంద్రీకృతం కావడమే ఆని, దీనివల్ల కొద్దిమంది వ్యక్తులు అప్పులు ఇవ్వడానికి ఆశ్రయమిచ్చి పోషింపడానికి అవకాశం కలుగుతుందని, ఆయన వివరించారు.

ప్రస్తుతం వ్యవసాయోత్పత్తుల విధానం స్తంభీభూతమై వున్నదని, ఈ ప్రతిష్టంభనను తొలగడానికి గ్రామీణ ప్రాంతాలలో బృహత్తర పారిశ్రామిక విధానం ప్రారంభం కావాలని ఆయన వక్కాణించారు.

పార్లమెంటరీ ప్రభుత్వం ప్రాతిపదికగా, రాజ్యాంగ బద్ధ పద్ధతులద్వారా సోషలిజం స్థాపించబడగలదని, కాంగ్రెస్ నియమావళిలో స్పష్టీకరించడం వల్ల, శాంతియుత పరివర్తనకు అది హామీ ఇస్తున్నదని ఆయన ప్రకటించారు.

"ప్రజాస్వామ్యం, సోషలిజం" తీర్మానంపై నేటి ఉదయం మహాసభలో ప్రసంగించిన వక్తలందరూ, పార్టీ కావించిన ఈ తీర్మానాన్ని శీఘ్రగతిని అమలు జరుపడానికి దీక్ష వహించాలని వొక్కి వక్కాణించారు. ఈ తీర్మానం ఏవిధంగా అమలు జరుగుతున్నది పరిశీలించడానికి ఒక సంఘాన్ని కూడా నియమించాలని కొందరు వక్తలు సూచించారు.

శ్రీ మాలవియా ప్రసంగం

సంపదలు, ఏకొద్దిమందిచేతులలో కేంద్రీకృతమైనవని, పదిమంది లేదా పన్నెండుగురు వ్యక్తులు, ఇంకు మించి "పోటీ ప్రభుత్వాన్ని" నడుపుతున్నారని, దేశం, సామ్యవాదం వైపుకు పురోగమించాలంటే, ఇది నిరోధింపబడాలని, నేడిచ్చట కాంగ్రెస్ మహాసభ 68 వ విస్తృత సమావేశంలో "ప్రజాస్వామ్యం—సోషలిజం" తీర్మానాన్ని బలపరుచుతూ, మాజీకేంద్రమంత్రి శ్రీ మాలవియా ఉద్ఘాటించారు.

విషయ నిర్ణాయక సంఘం ఆమోదించిన ఈ తీర్మానాన్ని తాను సమర్థిస్తున్నానని, కాని వ్యవసాయోత్పత్తులకు సరియైనధరలుఆహార ధాన్యాల విక్రయం, పంపిణీ ముఖ్యమైనవని క్రమబద్ధంగా సాగనిదే, ఈ తీర్మానం ఆమోదించి ప్రయోజనం లేదని ఆయన వక్కాణించారు.

పరిపాలన శాఖలలో సంస్కరణలు అవసరమని, అప్పుడే ఈ తీర్మానానికి అనుగుణమైన విధానాన్ని అమలు జరుపవచ్చునని ఆయన స్పష్టీకరించారు.

ప్రజాస్వామ్యంసోషలిజంతీర్మానంపై నిన్నటి చర్చను పునః ప్రారంభిస్తూ మద్రాసు ప్రతినిధి శ్రీ సి.వి.కారుతిరుమన్, తీర్మానాన్నిసమర్థించారు. ఆహారధాన్యాల ఉత్పత్తిలో భారతదేశం స్వయం సమృద్ధంగా వుండాలంటే భూమిని దున్నుకొంటున్న రైతులకు ఆహార ధాన్యాల ధరలను కిట్టుబాటుగా వుండేటట్లు నిర్ణయించాలని, భారతదేశం ఏనాడో 70 ఏండ్లకున్న రైతుల అభివృద్ధికి తగువిధంగా ప్రయత్నించకపోవడం విచారకరమని ఆయన అన్నారు. పంపకాలు ప్రజాశ్రేయస్సుకు తగినట్టు వుండాలని



పెర్ని ప్రణాళికలవల్ల పల్లె ప్రజలు మాత్రమే లాభించారని, నగరవాసులు తమ జీవనవ్యయం సూచిక విషయాన్ని పెరిగినప్పటికీ పెద్దగా ఆందోళన చేయలేదని 1946 వ సంవత్సరం కంటె ఇప్పుడు గ్రామాలలో రైతుల జీవన వ్యయం విపరీతంగా పెరిగిపోయినదని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రతినిధి శ్రీమతి సుశీల సెంఫి ప్రసంగిస్తూ ఈ తీర్మానం ప్రజలకు ఏదో కొన్ని నిర్దిష్టమైన వాగ్దానాలు కావిస్తుందని తాను ఆశించానని, స్వాతంత్ర్యం వచ్చి 16 సంవత్సరాలైనప్పటికీ పెక్కు గ్రామాలలో పారశాలలే లేవని, ఈ తీర్మానాన్ని అమలు జరపాలని మనం వాంఛిస్తున్నట్లయితే, తీర్మానంలో ఉన్న "చేయబడవ" అనే పదానికి బదులు "చేసితీరాలి" అనే పదాన్ని చేర్చాలని సూచించారు.

మధ్యప్రదేశ్ ప్రతినిధి శ్రీ గోపికృష్ణ విజయవర్గియా మాట్లాడుతూ, ఆహార ధాన్యాల వ్యాపారంలో దళారీలను తొలగించాలని టోకు వ్యాపారం రద్దు కానిదే, ఆహారధాన్యాల ధరలు తగ్గవని, సోషలిజం తీర్మానం అమలు జరగడానికి రాష్ట్రాలు కేంద్రం మధ్య సహకారం అవసరమని, దేశంలో భూసంస్కరణలకు కేంద్రం ఎక్కువ అధికారాలను స్వీకరించాలని సూచించారు.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా ప్రసంగిస్తూ, ప్రజాస్వామ్యం, సోషలిజం తీర్మానాన్ని పార్టీ పూర్తి కార్యక్రమంగా భావించరాదని, ఈ తీర్మానాన్ని సమర్థిస్తున్న వారికి, వ్యతిరేకిస్తున్న వారికి అభిప్రాయ భేదాలు వాటిల్లినవి అని, ఇప్పుడు కావలసినదల్లా ఆచరణ మాత్రమే అని వివరించారు.

బ్యాంకులను జాతీయం చేయడం అవసరాన్ని గురించి చాలమంది వివరించారు. తాను ప్రతిపాదనకు మద్దతునివ్వనని, బ్యాంకుల జాతీయకరణవల్ల దేశానికి మేలు కలుగుతుందని, అయితే బ్యాంకుల జాతీయకరణకు సంబంధించి ఇప్పుడే ప్రకటించవలసిన అవసరం లేదని, తగిన సమయం వచ్చినప్పుడు తదనుగుణంగా వ్యవహరించడానికి ప్రభుత్వానికి ఆవకాశం విడిచిపెట్టబడినదని వక్కాణించారు.

బ్యాంకులజాతీయకరణను సూత్రప్రాయంగా వ్యతిరేకించే అంశం ఏదీ ఈ తీర్మానంలో లేదని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి స్పష్టం చేసినందుకు ఆనందంతో సంతోషిస్తున్నానని ఆయన అన్నారు.

మహారాష్ట్ర ప్రతినిధి శ్రీ డి. ఎస్. కామత్ ప్రసంగిస్తూ కాంగ్రెస్‌పార్టీ క్రేడర్‌యూనియన్ శాఖను పటిష్టం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని, ప్రతిపక్షాలు కాంగ్రెస్ బలహీనతను ఆసరాగా తీసుకొని, కార్మికులలో బలాన్ని పుంజుకుంటున్నాయని అన్నారు.

ఉత్తర ప్రదేశ్ ప్రతినిధి శ్రీమతి సుభద్రా జోషి ప్రసంగిస్తూ ఎన్నికలలో ధన ప్రాబల్యాన్ని అరికట్టడానికి తీవ్ర చర్యలు గైకొనాలని, కొంత పరిమితికి మించి ధనంగల కాంగ్రెస్ వాదులను ఎన్నికలలో పార్టీ అభ్యర్థులుగా నిర్ణయించరాదని, సూచించారు. పయస్సు మళ్ళి అలసిపోయిన కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో నిర్లక్ష్యం చేస్తున్నారని, ధనం పలుకుబడి గల వ్యక్తుల అధికారాన్ని, పదవులను ఆక్రమించుతున్నారని ఆమె అన్నారు. బ్యాంకింగ్ పరిశ్రమలు వీధిగా జాతీయం చేయాలని చెబుతూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులందరూ, ఈ ప్రతిపాదనను బలపరిచినట్లు ఒక అగ్రనాయకుడు ప్రకటించారని, అలాంటప్పుడు దీనిని ఎందుకు అంగీకరించరాదనిఆమె ప్రశ్నించారు.

కొందరు వ్యక్తులు, గాంధీజీ పేరును వినియోగించుకొంటూ కాంగ్రెస్ పార్టీలో "అతివాదులు, మితవాదులు" అనే సాకుతో, దేశాన్ని వెనుకబడిన యుగానికి తీసుకుపోవడానికి ప్రయత్నిస్తున్నట్లున్నదని ఆమె విమర్శించారు.

బొంబాయి ప్రతినిధి శ్రీ పి. ఎస్. శుక్లా ఉపన్యసిస్తూ పరిశ్రమల యాజమాన్యంలో కార్మికుల పాత్రకు సంబంధించి ఈ తీర్మానం చాల అస్పష్టంగా వున్నదని, యాజమాన్యంలో కార్మికులకు సగానికి సగం ప్రాతినిధ్యం వుండాలని స్పష్టంగా నిర్దేశించాలని, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అనదగిన కార్మికవర్గానికి తగినగౌరవం, సరపతి ఇవ్వడానికి ఇది అవసరమని సూచించారు.

ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ బిజయ్‌కుమార్ పాణి ప్రసంగిస్తూ మాజీ సంస్థానాధీశులకు భరణాలు రద్దు చేయాలని గట్టిగా వాదించారు. మాజీ సంస్థానాధీశులకు వారి బంధువులకు భరణాలు ఇచ్చి, ధనికవర్గాన్ని మనం పోషిస్తున్నామని, అవన్నీ సోషలిజానికి పూర్తిగా విరుద్ధమని ఆయన పేర్కొన్నప్పుడు సభలో కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి.

పశ్చిమ బెంగాల్ ప్రతినిధి శ్రీ సురేంద్రమోహన్ ఉపన్యసిస్తూ ధరల స్థిరీకరణకు కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించాలని సూచిస్తూ ధరలు స్థిరీకరింప బడకపోతే, మనం ఊహించుకొంటున్న ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజం రూపురేఖలు నశించిపోగలవని హెచ్చరించారు.

పరిపాలన సంస్కరణల సంఘాన్ని కూడా నియమించాలని, ధనికులపై ప్రత్యేక పన్నులను హెచ్చించాలని, లఘుపరిశ్రమలకు కుటీర పరిశ్రమలకు ప్రభుత్వం పెద్దఎత్తున సహాయం చేయాలని ఆయన సూచించారు.

పంజాబ్ ప్రతినిధి శ్రీ చౌదరీ చందరామ్, మాట్లాడుతూ, సోషలిస్టు కార్యక్రమ అమలుకు నిర్దిష్టమైన నిర్మాణయుతమైన చర్యలు అవసరమని, ఇట్టి చర్యలు తీసుకొనడానికి కాంగ్రెస్‌లో పటిష్టమైన యంత్రాంగం లేదని, కాని కమ్యూనిస్టు పార్టీలో ఇట్టివాటికి "కంట్రోలు కమిషన్లు" కలవని పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్ ప్రతినిధి శ్రీ తారాచంద్ మహేశ్వరి ప్రసంగిస్తూ అన్ని స్థాయిలలో యంత్రాంగం సంస్కరింపబడాలని పార్టీ కార్యక్రమాలు అమలుజరుగుతున్న తీరును పరిశీలించడానికి ఒక కమిటీని నియమించాలని సూచించారు.

ఒరిస్సా ప్రతినిధి శ్రీ రాధానాథ్‌రథ్ ప్రసంగిస్తూ గత పదిహేనేళ్ళల్లో దేశం సాధించిన అభ్యుదయం అద్భుతమని, కాని గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువమంది ప్రజలు అర్థాకలితో జీవితాన్ని గడుపుతున్నారని, పెద్ద ప్రాజెక్టులకు డబ్బు పూరకే ఖర్చు అయిపోతున్నదని, అయినప్పటికీ, ఆదివాసులు వెనుకబడిన తరగతుల ప్రజలు రెండుపూటలా తిండి తినడానికి నోచుకోలేదని ఉన్నారు.

భూ సంస్కరణల విషయంలో సాధించినది చాల స్వల్పమని, దీనివల్ల ఉత్పత్తి పెరగలేదని, పెద్దపెద్ద తీర్మానాలంటే ప్రజలకు నమ్మకం లేదని, అందువల్ల ఈ తీర్మానం సరిగా అమలు జరిగేటట్లు నాయకులు బాధ్యత వహించాలని ఆయన కోరారు.

ఉత్తరప్రదేశ్ ప్రతినిధి శ్రీ నరేంద్ర శర్మ మాట్లాడుతూ, ఆర్థికంగా కిట్టుబాటుకాని కమతాలను సమీకరించాలని, భూమి బంజరు భూములుగా విభజింపబడకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఉత్తరప్రదేశ్ ప్రతినిధి శ్రీ బనార్సీ ప్రసాద్ మాట్లాడుతూ, ఉత్పత్తి పెంచడానికి రైతులకు అన్ని విధాల ప్రోత్సాహమివ్వాలని, భూమి శిస్తులను తగ్గించాలని సూచించారు.

దేశంలో దోపిడీవ్యవస్థను నిర్మూలించి సోషలిజాన్ని స్థాపించడం జాతిమనుగడకు అత్యవసరమనే తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీ కృష్ణమీనన్ స్పష్టంచేశారు. పార్టీ నిబంధనావళిలో 'సోషలిస్టు లక్ష్యాన్ని' పొందుపరుస్తూ పార్టీమహాసభ నిన్న ఆమోదించడంతో కాంగ్రెస్ పార్టీ ప్రపంచంలో అన్నిటికంటె పెద్ద సోషలిస్టుపార్టీగా అవతరించినదని శ్రీ కృష్ణమీనన్ పేర్కొన్నారు.

ప్రజల సాంఘిక పరిస్థితులను అనుసరించే రాజకీయ, సాంఘిక ప్రతిపాదనలు నిర్ణయించవచ్చునని, ఒకన్యాయవాదిగా వాటిని అంగీకరించే స్థితిలో తీర్మానాన్ని అర్థంచేసుకోరాదనిసన్నని అన్నారు శ్రీ కృష్ణమీనన్ యింకా యిలా అన్నారు.

"మానవుణ్ణి మానవుడు దోచుకొనడానికి అవకాశమిచ్చే పరిస్థితిని తొలగించడానికి సోషలిజం ముఖ్యం".

"ప్రైవేట్ ఆస్తిని సాంఘిక ఆజమాయిషీ క్రిందకుతీసికొని రావడమే మన ఆశయం".

"స్వాతంత్ర్య సాధనతో రాజకీయనిష్లవం పరిసమాప్తమయింది. కాని దీనితో ప్రజలలోని విత్యమైన అనేకశక్తులు మేల్కొన్నాయి. సాంఘిక, ఆర్థికరంగాలకు ప్రజా స్వామ్య విధానాన్ని విస్తృత పరచనిదే ప్రజాస్వామ్యం మనుగడ సాధ్యంగాదు"

"మనదేశంలో ఉన్నది పెట్టుబడిదారీవ్యవస్థ. కొద్ది సంవత్సరాలు పెట్టుబడిదారీ వ్యవస్థ పునాదులను తొలగించడానికి కొంతవరకు ప్రయత్నించిన మాటనిజమే. గాని ఇప్పటికీ మనం పెట్టుబడిదారీ వ్యవస్థలోనేనివసిస్తున్నాము"

"మనం మన బలహీనతను కప్పిపుచ్చుకొనడానికై "మిశ్రమ ఆర్థిక విధానం" పేరుతో దీనిని సమర్థిస్తూవుంటాము.

"సమాజంలో వస్తువుల కొరతను సృష్టించడం సోషలిజం లక్ష్యంకాదు. ప్రజలకు కావలసిన వస్తువులను సమృద్ధిగా ఉత్పత్తి చేయడమే సోషలిజం ఆశయం. ప్రతియేటా మనదేశంలో ఉత్పత్తి పెరుగుతూవుంది. ఉత్పత్తి అధికమయ్యేకొద్దీ పంపిణీవిధానం మరింత క్లిష్టమవుతూవుంది".

"భారతదేశంలో వ్యవసాయరంగంలో మార్పులు తీసికొనివానిదే సోషలిస్టు సంబంధమైన మార్పులు ప్రవేశపెట్టడం అసాధ్యం. వ్యవసాయరంగంలో గణనీయమైన అభివృద్ధి సాధ్యంకాలేదు."

ఆర్థిక వ్యత్యాసాలు

సమాజంలో చిట్టచివరి పదిశాతానికి చెందిన ప్రజలు, ఉన్నతస్థానంలోని 10 శాతం ప్రజల ఆదాయాల మధ్య విపరీతమైన వ్యత్యాసం కలదని శ్రీ కృష్ణమీనన్ అనేక ఉదాహరణలు యిచ్చారు. గ్రామీణ ప్రాంతాలలోను, పట్టణాలలోను ఈ వ్యత్యాసం కలదని ఆయన అన్నారు.

కొద్దిమంది చేతుల్లో ఆర్థిక సంపద కేంద్రీకృతం కావడం, గుత్తాధికారం ప్రబలం కావడం ఆర్థిక వ్యత్యాసాలు కొనసాగడానికి ఒక కారణమని శ్రీ కృష్ణమీనన్ అన్నారు. కొద్దిమంది చేతులలో ఆర్థికసంపద కేంద్రీకరణ ప్రమాదాన్నియుని అందుకుంటున్నదని తన వాదాన్ని సమర్థించడానికి కాంగ్రెస్ కార్యదర్శుల నివేదికలను శ్రీ మీనన్ ఉదహరించారు.

ఈ సందర్భంలో శ్రీ కృష్ణమీనన్ యింకా యిలా అన్నారు:

"కొద్దిమంది చేతుల్లో ఆర్థికసంపద కేంద్రీకృతం కావడం సమాజజీవితాన్ని విచ్ఛిన్నం చేయగలదు. చివరకు జాతి పతనానికి ఇది దారితీయగలదు"

"మేనేజింగ్ సంస్థలద్వారా, పెట్టుబడి, పరపతి సంస్థలపై ఆధిపత్యం కలిగివుండడంద్వారా ఇండియాలో గుత్తాధికారం ప్రబలమవుతూ వుంది. ఉదాహరణకు 331 కంపెనీలకు చెందిన 1502 డైరెక్టర్లు ఇతర కంపెనీలలో 7366 డైరెక్టర్ పదవులను కలిగివున్నారు. ఇందులో

[మిగతా 3 వ పేజీలో]

ఉత్తమ సాధనాలు

భువనేశ్వర్, జనవరి 10.- నిరాడంబర జీవితం, మానవ సేవానిరత అనే రెండు ఉత్తమ సాధనాలతో మనం కలలు గంటున్న భారతదేశాన్ని రూపొందించగలమని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నాడార్ నిన్న ఇక్కడ కాంగ్రెసు మహాసభలో వక్కాణించారు.

నిరాయుధీకరణ సాధనకు షట్సూత్ర పథకం

—శ్రీ హెరాల్డ్ విల్సన్ ప్రతిపాదన

బెల్ఫాస్ట్, ఐర్లండ్, జనవరి 10:— నిరాయుధీకరణసాధనకు ఆరు సూత్రాలను సూచిస్తూ బ్రిటిష్ లేబర్ వార్టీ నాయకుడు శ్రీ హెరాల్డ్ విల్సన్ నిన్న నొక పథకాన్ని ప్రకటించారు.

ఆ పథకంలోని అంశాలు ఇవి:

(1) పైనిక వ్యయంలో అదనపు హెచ్చింపును ఒకటివేస్తూ, అంతర్జాతీయంగా ఒక ఒప్పందం జరగాలని బ్రిటన్ ప్రతిపాదించాలి.

(2) తూర్పు, పశ్చిమ జర్మనీలలోను, పోలెండు చెకోస్లవేకియాలలోను అణ్వస్త్రాల ఉనికిని అదుపులో పెట్టాలి.

(3) ఈ కార్యక్రమాన్ని అమలుజరుపుతూనే ఆకస్మిక దాడి ప్రమాదాన్ని గురించి హెచ్చరిక చేయడానికిగాను తనిఖీ కేంద్రాలను నెలకొల్పాలి.

(4) అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధ సంధిని పురస్కరించుకొని అణ్వస్త్రాల వ్యాప్తిని నిరోధిస్తూ కొత్తగా మరొక ఒప్పందాన్ని సాధించడానికి వెంటనే సంప్రతింపులు ప్రారంభించాలి.

(5) అన్నిరకాల అణ్వస్త్ర పరీక్షలను నిషేధించే విషయంపై కూడా ఒప్పందాన్ని సాధించడానికి తిరిగి ప్రయత్నాలు జరగాలి.

(6) నిరాయుధీకరణ సమస్యపై విస్తృతమైన ఒప్పందంలో ఒక అంతర్భాగంగా నాటో, వార్సా కూటాలకు చెందిన దేశాల మధ్య నిర్యుద్ధ సంధి విషయంలో రష్యా చేసిన ప్రతిపాదనను గురించి చర్చించడానికి పశ్చిమ రాజ్యాలు సిద్ధంగా ఉండాలి.

జెనీవాలో జరుగుతున్న నిరాయుధీకరణ సభకు కమ్యూనిస్టు చైనాను కూడా ఆహ్వానించాలని శ్రీ విల్సన్ సూచించారు.

1962 మార్చి నుంచి ఈ సమావేశాన్ని బహిష్కరించిన ఫ్రాన్సు ఏదో ఒకవిధంగా నచ్చచెప్పి జనవరి 21 వ తేదినుంచి తిరిగి ప్రారంభం కానున్న సమావేశానికి హాజరయ్యేటట్లు ప్రయత్నించాలనికూడా ఆయన అన్నారు.

పైనికవ్యయంలో పెంపుదలను నిరోధించడానికి, అణ్వస్త్రరహిత మండలాల ఏర్పాటుకు, అణ్వస్త్రవ్యాప్తిని అరికట్టడానికి శ్రీ హెరాల్డ్ విల్సన్ ఈ పథకాన్ని ప్రతిపాదించారు.

ఆయనకేం — అసలే 1702

కాలం మారుతున్నకొద్దీ .. వేష భాషల్లో కూడా అనేకమార్పులువస్తూవుంటాయి. వేషాలు ఎలావున్నా ఫరవాలేదనుకోవడం వుండదు....... వాటిల్లో ఫాషన్లు కావలసివస్తాయి. వస్త్రాలలో అనేక తరహాలు... ఒక్కొక్కరకం కొంతకాలం మోజు కల్పించి తప్పుకొంటూ వుంటుంది. కాని ఆఫాషన్ వున్నంతకాలం వాటి ప్రభావం వర్ణించడానికి వీలులేకుండా వుంటుంది.

నావిన్నతనంలో ప్రతివాళ్ళూ గ్లాస్కో చొక్కా, గ్లాస్కో పంచే— ఇవి వుండితీరా లనుకొనేవారు. అవి ధరించినవాళ్ళు చాలా హుందాతనం గలవాళ్ళ క్రింద జమవడుతూవుండేవారు. తర్వాత తర్వాత గ్లాస్కో పంచెలకు అంచులంటూ వచ్చాయి. ఆ రోజుల్లో 'తాను' చించి కాలంపసింది పేసుకోవడమే ...అంచులు లేని పంచెలే అందం :

ఈ గ్లాస్కో కూడా 1702 నెంబరుండేది. కొట్టుకుపోయి అడగడం 1702 పదిగజా లిలా వడెయ్యి అని అడగడమే...డాంట్లోనే లాల్చీ— అక్కంది పంచె. పల్చటి ఈ చొక్కా క్రిందనూ— చిక్కుల బనీను ఉండేవి. అవే కొనేవారు— చక్కగా బయటికి కనపడాలని. ఆయనకేంబా గొప్పవాడుఅనో, షోకిల్లాఅనోచెప్పడానికి "ఆయన అసలే 1702— ఇంకా వేరే చెప్పాలా!" అనేవారు. 1702 ప్రచారం అంతగా వుండే దా రోజుల్లో. పురుషుల్ని మాచి మాచి సహించలేక, ఆడవాళ్ళు కూడా గ్లాస్కో రవికెలు తొడగడం ప్రారంభించారు. పిల్లలకు అవే కావలసివచ్చేవి. చివరకు ఇంట్లో బట్టలు కావాలంటే '1702 తానొకటి తెచ్చి పారేస్తే సరిపోయె' అనుకోవడం జరుగుతూ వుండేది.

ఉత్తరీయాలు కూడా అప్పుడు అందరికీ సామాన్యంగా ఒకరకమే వుండేవి. పసుపు వచ్చ రంగులో సిల్కులు వచ్చేవి. అవి లేనివాడంటూ వుండేవాడు కాడు ఎక్కడా! పెళ్ళిళ్ళల్లో అలాటి ఉత్తరీయం పెట్టితీరవలసిందే! — అందాకా ఎందుకు పెద్దలైటూళ్ళుపోయేటప్పుడుపెట్టుకొంటూ వుండేవారు—"పంటలు రాగానే పచ్చ ఉత్తరీయం కొనుక్కోవాలి" అని. తిర్నాల సమయంలో వచ్చిన మామూళ్ళతో కర్షులు, మునసబులు వెళ్ళి ఉత్తరీయం కొనుక్కొనేవారు.

ఎవరైనా ఎవరు ఆ ఉత్తరీయం కొనుక్కోకపోతే భార్యలు "పూరంతా కొనుక్కుంటే మీరు రూరుకున్నారేం! ఒకటి తెచ్చుకోండి..... వేసుకొంటే చూడాలని వుంది" అని గొడవ చేసేవారు. ఆ పచ్చసిల్కుకి అంత ప్రతిష్ఠ వుండే దా రోజుల్లో.

ఎర్రసిల్కు— పెళ్ళి ఉత్తరీయాలు

అటు తర్వాత, మరొరకం ఎర్రటి పట్టు ఉత్తరీయాలు — మచ్చుని వచ్చాయి... వీటి ప్రభావం కొన్నాళ్ళుండేది. ఇవి బజార్ల లేందే ఎవరూ పెళ్ళికి వెళ్ళేవారు కాదు. కొన్ని పూళ్ళలో ఎవరికో ఒకరికో, ఇద్దరికో మాత్రం వుండేవి—ఈ ఉత్తరీయాలు. ఎవరైనా పెళ్ళికి వెళ్ళాలంటే— ముందుగా ఆ ఉత్తరీయండారుని ఇంటికివెళ్ళి "ఏమండీ రేపు బుధవారం ఒకసారి మీ ఉత్తరీయం ఇవ్వాల. మావాళ్ళ ఇంట్లో పెళ్ళివచ్చింది. మళ్ళా శుక్రవారంనాడు ప్రొద్దుపొడిచేటప్పటికల్లా తెచ్చి ఇస్తా"—

"నేనివ్వనయ్యా .. ఇప్పటికే బోలెడు నలిగిపోయింది" అని ఉత్తరీయండారుడు వలిగేవాడు.

"నేనేం నలగ్గొట్టను...అగ్గండగ్గిర ఒక్క గంటా, పల్లకీముందో గంటా! అదైనా మడత పూడదీయను. ఎట్లాపున్నది అట్లా తెచ్చి ఇస్తా" అనేవాడా అభ్యర్థి.

"ఇలా వేధిస్తే ఎలాగయ్యా..నిన్ననే వచ్చిందింటికి...పున్నయ్య పట్టు కెళ్ళి ఆరురోజులకి తెచ్చాడు. మళ్ళా ఆదివారం నాకో పెళ్ళివుంది..."

"శుక్రవారం తెల్లారేటప్పటికి సీవది మీ కిచ్చేస్తా...కొంచెం పరువు నిలపాలి"—

"సరే ఏంచేస్తాం తీసుకెళ్ళు" అయినా ఒకటి కొనుక్కోరాదూ...లేనివాడివా? షోకు కావాలిగాని ఖర్చుండకూడదూ—"

"వచ్చే పేసంకాలం కొంటా... ఐనుము అమ్మినడబ్బుతో కొంటా..అందాకా చేతులు సాగవు..." అని వెళ్ళగా ఆ ఉత్తరీయం తీసికొని ఒక్క పరుగెత్తేవాడు ఒక్క ఉత్తరీయం పందలాది పెళ్ళిళ్ళు చేయించి వచ్చేది...పల్లకీ ముందు మాత్రం అందరికీ—బొట్టిల్లాగా ఒకేరకం ఉత్తరీయాలు కనిపించేవి. వాటిని చాలామంది పెళ్ళి ఉత్తరీయాలనేవారు.

ఆ తర్వాత ట్వీల్లుచొక్కాలొచ్చాయి. ఇక ప్రతివారికీ అవే!.... కలెక్టరు దగ్గిరనుంచి కాంపౌండరు దాకా ట్వీల్లుషర్టులే!... ఇంటిగా షర్టుల ప్రపంచం మిల్లుల్లోనుంచి ట్వీల్లుల్లోకి ఉరికింది...ఏకొట్లో చూసినా ఆ తానులే!... ట్వీల్లు లేని ఇల్లుండేది కాదు. ఒకాయన కూతురికి సంబంధం చూసివచ్చి భార్యను వారి హోదా చెప్పమని "వాళ్ళు కేం శుభ్రంగా వున్నారు. ఇంటిల్లపాదీ ట్వీల్లు చొక్కాలేతొడుగుకొన్నారు... ఇస్త్రీ మాయకుండా తిరుగుతున్నారు" అని. అలా ఆయన గారు తృప్తి పడ్డారు పిల్లనివ్వడానికి.

ఈ చొక్కాల కాలంలోనే ఎర్రగళ్ళ పుత్తరీయాలు దిగాయి... చెక్కల్లాగా వుండేవి. చదరంగం గళ్ళంత గళ్ళుండేవి. పీటిమీద పడింది మోజు....పెళ్ళిళ్ళలో ఇవి తప్పకుండా పెట్టేవారు అల్లుడికి. ఇవి చాలా వుపయోగపడేవి. పైన వేసుకోడానికి, కప్పుకోడానికి, అవసరమైతే పట్టుబట్టక్రింద కట్టుకొని భోజనం చెయ్యడానికి. ఒక పట్టాన నలిగేవి కావు. ఇవి చాలాకాలం ప్రచారంలో వున్నాయి...

పదిహేనుబస్తాల ఉత్తరీయం

తర్వాత అత్త కోడలంచుల పట్టు పుత్తరీయాలు వచ్చాయి. పట్టు బట్టతోపాటు, పెళ్ళిలో ఈ ఉత్తరీయం పెట్టేవారు. ఇవి వచ్చి పెనకటి ఫాషలన్నిటిని వెనక్కి నెట్టేసాయి. ఆరోజుల్లోనే ఇవి సరిహద్దురూపాయల దాకా వుండేవి... 1930 ప్రాంతంలో వజ్రధరలుపడిపోయినాయి... ఒకాయన కా సమయంలో అత్తకోడలంచుల మీదికిపోయింది మనస్సు...పుట్టినప్పుడ వడ్లమ్మి అది పట్టుకొచ్చాడు. మువారు రెండు నెలలు ప్రతిరోజూ అదివేసుకొని రామాలయం దగ్గర కూర్చునేవాడు.

వచ్చేవాళ్ళకూ, పోయేవాళ్ళకూ చూపించి "పదిహేను బస్తాలు" అంటూవుండేవాడు. "అమ్మో అంత ఖరీదు ఉత్తరీయమే" అని చూచిన వాళ్ళు గుండెలు బాదుకొనేవారు. మా పూరు మునసబు గారు, బడివంతులూ ఒకసారి అడిగివేసుకొని అలా చెరువుదాకా వెళ్ళి వచ్చి ఇచ్చేస్తూ వుండేవారు... ఈ అత్తా కోడలు అంచులు ఎన్ని పెత్తనాలో చేశాయి సమాజంలో. ఇవి చివరికి చీరఅంచుల్లోకి కూడా వచ్చాయి. అవే పట్టు బట్టలక్రింద కూడా పుపయోగపడుతూ వుండేవి. ఇప్పటికి అలాంటి ఉత్తరీయాలు కొన్ని అక్కడక్కడా కనపడుతూనేవున్నాయి.

మా బంధువుల్లో ఒకాయన వున్నాడు— ఆయన దగ్గర పైన చెప్పిన రకం పుత్తరీయాలన్నీ వున్నాయి ఇంకా. ఆయన వాటిని భద్రంగా వుంచుతాడు. పైన వేసుకోడొక్కనాడు కూడా! ఆయనకి యాభై ఏళ్ళుంటాయి. వాటిని చూపిస్తూ ఇది పెళ్ళికి పెట్టింది... అంటే ముప్పయిఏళ్ళయింది. ఇది కార్యానికిపెట్టింది— పాతిక ఏళ్ళు. ఇది మొదటివాడి బారసాలకి!— ఇరవై రెండేళ్ళు. —అని వరుసగా చెపుతాడు.

అప్పట్లో ఆరోజుల్లో "సన్‌ప్రూఫ్" కోట్లు చాలా ప్రచారంలో వుండేవి. చాలా ఖరీదు. అదివరలో వుండే "ఆల్‌పేకా" కోట్లను వెనక్కి తన్ని ఇవి వచ్చాయి. నల్ల ఆల్‌పేకాలు గోధుమ రంగు ఆల్‌పేకాలు వుండేవి. పీటిలో సూట్లు కూడా తయారు చేసుకొనేవారు.

ఆమెవి ఆల్‌పేకా చెక్కాట్లు

మా హెడ్మాష్టరు గారు ఆల్‌పేకా కోటు తప్ప మరొకటి వేసుకొనేవాడే కాదు. ఎంతో హోదాగా వుండేవాడాయన. ఉద్యోగస్థులందరికీ అవే వుండేవి. నల్ల ఆల్పేకాకోటు ప్లీడర్లు వుతక్కుండా పదేళ్ళు తొడిగేవారు. అవి ఎంత మాసినా మెత్తగా వుండేవి. గోధుమ రంగువి మరీ అందంగా వుండేవి. ఆరోజుల్లో ఒక రచయిత.. ఒక వధువును వర్ణిస్తూ—ఆమెవి ఆల్ పేకా చెక్కిళ్ళు—అని వర్ణించాడు. అటుపిమ్మట వచ్చాయి 'సన్‌ప్రూఫులు' — ఇవి ప్రతివారు ధరించేవారు. గ్లాస్కో పంచ, సన్‌ప్రూఫుకోటు, అత్త కోడలంచు ఉత్తరీయం కొన్నాళ్ళపాటు ఆంధ్రుల ఆహర్య ఆహార్యమైంది.

తర్వాత వచ్చిన చొక్కాలు 'పాపులేన్సు'— వీటిలో చాలా రకాలు వుండేవి. వెడల్పు చారలు, వాటిలో పువ్వులు... ఇంట్లోనుంచి బయటికి రావాలంటే—ఆ చొక్కాలు వుండి తీరవలసిందే! మా బంధువులో ఒక సాహెబు గారికి ఇట్టుల కొట్టుండేది...ఆయనకు పూళ్ళో సగంమంది స్నేహితులు. ముఖ్యంగాఆఫీసర్లు అందరూ ఆక్కడికి వచ్చేవారు. అందరి కొలతలూ ఆయన దగ్గర వుండేవి. ఆయనే పాపులేను తానులు చించి, అదే ప్రకారం తలో చొక్కా కుట్టించి వుంచేవాడు. వాళ్ళు బజారు రాగానే పిలుచుకొచ్చి ఆ చొక్కా ఇచ్చేవాడు.

'ఇదేమిటి! ఇంత ఖరీదు చొక్కా నాకెందుకు'? అని ఎవరన్నా అంటే "పోవయ్యా ఖరీదంటావు! పాపులేను లేకుండా ఎలా బజారొస్తావు!.... నీకీ అందంమీద బుద్ధిలేదు. ఆఫీసరువు...చీటీ బట్టలు కుట్టిస్తావు? నాకీ డబ్బు ఎప్పుడన్నా ఇయ్యి. సాకు ఏకీ చూసుకో" అనే వాడు.

నాక్కూడా ఇలాటిఅనుభవం జరిగిందొకసారి. కాలేజీలో వుండగా నాలుగు రకాల పాపులేన్ చొక్కాలు పొట్లాంకట్టి చేతి కిచ్చాడు. "డబ్బు ఎలా!" అన్నాను. 'అరేభాయి! కాలేజి చదువు డబ్బుకి గాబరా పడతావేం— మీ నాన్నయ్య వచ్చాడులో రాసాను... చొక్కాల్ తొడిగి అద్దంలో తొంగి చూడు—' అన్నాడు.

ఇప్పుడు 'టెర్లిన్'— నైలానుల యుగం వచ్చింది. వీటిని గురించి మరొసారి.

—రావూరు

హైదరాబాద్ కార్పొరేషన్‌కు లోటుబడ్జెటు : మంచినీటి సరఫరాపథకం నిర్వహణపై సందిగ్ధావస్థ

హైదరాబాద్, జనవరి 10:—

1964-65 సంవత్సరపు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్‌లో రు 74,84,158 లు లోటు కనిపిస్తున్నది. ఆదాయం రు 2,25 45,'60లు వుంటుందని అంచనా వేయగా ఖర్చు రు 3,10,29,518 లుగా అంచనా వేయబడింది.

స్థాయీసంఘం చైర్మన్ శ్రీ సి. బలరాం నేడు జరిగిన కార్పొరేషన్ ప్రత్యేక సమావేశంలో బడ్జెటును ప్రవేశపెట్టారు.

మేయర్ శ్రీ బనార్సిలాల్‌గుప్త అధ్యక్షత వహించారు.

ఆదాయంలో గత నాలుగు సంవత్సరాలకన్న అభివృద్ధి క్రమంగా కనిపిస్తున్నవి.

శ్రీ అజిత్‌సింగ్ 1963లో హైదరాబాద్ కార్పొరేషన్ కమీషనర్‌గా వచ్చినప్పటి నుంచీ కార్పొరేషన్ వివిధ శాఖల అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. ఫిక్సెడ్ డిపాజిట్‌లో నిరుపయోగంగా ఉన్న ఒక కోటి రూపాయలను కరెంటు అక్కౌంటులో ఉన్న రు 75 లక్షలనూ, ఉపయోగ పరచడానికి ఆయన కొన్ని సూచనలు చేశారు

కార్పొరేషన్ కు అవసరమైన ఖర్చులకు కావలసిన సొమ్మును బడ్జెట్‌లో స్థాయీసంఘం కేటాయించింది.

విజ్ఞానతో కూడిన కార్యక్రమాలకుగాను, అనగా, చౌక మందుల దుకాణాలు, చౌక డిపోలు, కుష్టురోగుల చికిత్సాగృహం, భిక్షుక గృహం నిర్వహణకు అవసరమైన సొమ్మును కూడా కేటాయించారు

మంచినీటి సరఫరాను కార్పొరేషన్ నిర్వహించాలనే ప్రతిపాదన యింకా సందిగ్ధంగానేఉంది

హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్‌లకు 2·1 నిష్పత్తిపై ఒక కోటి రూపాయల రుణం సేకరించాలని ప్రతిపాదించబడింది

రు. 49 లక్షల వరకూ బకాయిలను రద్దు చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది స్థానిక స్వపరిపాలనాశాఖ సిబ్బంది వాస్తవమైన ఖర్చును మాత్రమే ఇందులో కేటాయించారు.

ప్రతిపథకానికి ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేకంగా సొమ్మును కేటాయించడం ఈ బడ్జెట్‌లో మరొక ప్రత్యేకత.

ప్రజారోగ్యం విషయంలో నిరోధక చర్యలు మాత్రమే తీసుకోవడానికి ప్రభుత్వం సహాయం ఇచ్చినందున, స్థాయీసంఘం కొత్త వైద్యశాలలు వెలకొల్పే విషయంలో ఏ సూచనలూ చేయలేదు. ఈ సౌకర్యం లేని ప్రాంతాలలో వైద్యశాలలు వెలకొల్పవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఆస్తి పన్నుల విషయంలో కొన్ని మినహాయింపులు చేశారు

హుస్సేన్ సాగర్‌లో సంచార ఫలహారశాలను నెలకొల్పడానికి, హౌస్ బోట్లకు రూ. 5 లక్షలు కేటాయించారు.

నౌబత్ పహాడ్‌లోనూ, కలా పహాడ్‌లోనూ, విశ్రాంతి సౌకర్యాలు కలుగ జేసేందుకు మరొక రు. 1.5 లక్షలు బడ్జెట్‌లో కేటాయించారు.

హుస్సేన్ సాగర్‌వద్ద వినోద యాత్రా సౌకర్యాల అభివృద్ధికి గాను కేంద్రప్రభుత్వం తగినంత సొమ్ము గ్రాంటుగా ఇవ్వగలదని కూడా కార్పోరేషన్ భావిస్తున్నది.

మున్సిపల్ ఆఫీసులో పని సమర్ధవంతంగానూ, త్వరగానూ జరిగేటట్లు చేయడానికి పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించబడింది.

ఈ పథకం క్రింద మరొక రెండు అదనపు సబ్ డివిజనులు ఏర్పాటు అవుతాయి.

న్యూయార్కు ప్రతి

న్యూయార్క్, జనవరి 10:—

నిన్నటి క్లోజింగ్	33 68
నేటి ఓపెనింగ్	33 66

కాంగ్రెస్ మహాసభ పరిసమాప్తి

(1 వ పేజీ తరువాయి)

రంగంలో ఉటస్థాధానానికి ఎలుకుబడి ఎక్కువ అవుతూవున్న సమయంలో, సైనిక కూటాలలో చేరిపోయే సభాసం బలహీనమవుతున్నదని పేర్కొన్నారు.

ఆఫ్రికన్ దేశాలతో స్నేహసంబంధాలను పటిష్ఠం చేసుకోవాలని శ్రీమతి ఇందిరాగాంధి విజ్ఞప్తిచేశారు.

అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించడానికి ''బలప్రయోగ విధానానికి'' స్వస్తిచెప్పాలన్న సోవియట్ యూనియన్ ప్రతిపాదనపట్ల ఈ తీర్మానం హర్షాన్ని వెలిబుచ్చింది. అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించుటలో భారతదేశం వైఖరి ఏమిటో, పాకిస్తాన్ విషయంలో చేసిన 'నిర్యుద్ధ ఒడంబడిక' ప్రతిపాదనలో గోచరిస్తున్నదని, ఇండియావిధానం ప్రపంచరాజ్యాల ఆమోదం పొందుతున్నదని తీర్మానంలో స్పష్టం చేయబడింది.

తీర్మానంపై చర్చజరిగినప్పుడు, తూర్పు పాకిస్తాన్‌లో ఖుల్నావద్ద జరిగిన సంఘటనలపట్ల ప్రతినిధులు ఆందోళన వెలిబుచ్చారు.

భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభలో పార్టీ లక్ష్యం 'సోషలిస్టు సమాజస్థాపన' అనిస్పష్టంగా నిబంధనావళిలో పేర్కొనబడింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై ప్రసంగిస్తూ, సోషలిస్టు సమాజస్థాపనకు శాంతియుతంగా ఇండియా పురోగమించునున్నప్పటికీ ప్రజాస్వామిక వ్యవస్థ వుండగలదని చాలమంది సభ్యులు వివరించారు.

నేటి మధ్యాహ్నంనుంచి మహాసభ ఆవరణలో ప్రజలు చాలమంది గుమిగూడారు. ఒకసమయంలో ప్రతినిధులు కూర్చొన్నస్థలంవద్దకు ప్రజలు బలవంతంగా ముందుకు చొచ్చుకొని రావడంవల్ల చర్చలను మధ్యలో నిలిపివేయవలసివచ్చింది

గోపబంధునగర్‌లో తంతి సౌకర్యాలు

గోపబంధునగర్, జనవరి 10:— 1,38,724 మాటలుగల టెలిగ్రాములను నిన్నటి వరకూ కాంగ్రెసు శిబిర టెలిగ్రాఫ్ ఆఫీసు పంపిందని అధికారరీత్యా తెలియజేశారు.

భువనేశ్వర్ టెలిగ్రాఫ్ ఆఫీసువారు పగటున రోజుకు 15,000 మాటలుగల టెలిగ్రాములను పంపుతూ ఉండేవారు. కాంగ్రెసు సభల సందర్భంగా రోజుకు 48,000 మాటలకు పైగా గల టెలిగ్రాములను పంపవలసివస్తున్నది. సిటీలో గోపబంధునగర్ ఆఫీసువారు రోజూ 25,000 మాటలుగల టెలిగ్రాములను పంపుతున్నారు.

వార్తాపత్రికలు, ఇతర పత్రికా సంస్థలు వార్తలు వేరే పంపుకునే ఏర్పాటు ఉన్నాయి అవి వీటిలో చేరలేదు.

కలకత్తా, న్యూఢిల్లీ, బొంబాయి, మద్రాసు, కటక్, భువనేశ్వర్‌లకు సరాసరి టెలిప్రింటర్ సర్క్యూట్లను తంతితపాలాశాఖ ఏర్పాటుచేసింది. ఢిల్లీకి, బొంబాయికి రెండు సరాసరి దేవనాగరి టెలిప్రింటర్ సర్క్యూట్లను ఏర్పాటుచేశారు.

కలకత్తా, ఢిల్లీ, బొంబాయిలకు రేడియో టెలిప్రింటర్ సర్క్యూట్లను కూడా ప్రత్యేక పరిస్థితులలో వాడకం నిమిత్తం ఏర్పాటుచేశారు

శిబిర కార్యాలయం చాలా తృప్తికరంగా పని చేస్తున్నదని కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ భగ్వతి తెలియజేశారు.

ఖుల్నాలో ప్రశాంత పరిస్థితి

ఢాకా, జనవరి 10:— గత వారంరోజుల పాటు తీవ్రమైన అల్లర్లు చెలరేగిన ఖుల్నాలోను, పరిసర ప్రాంతాలలోను ప్రశాంతపరిస్థితి నెలకొనినట్టు అధికారవర్గాల వార్తలు తెలుపుతున్నాయి.

ఈ ప్రాంతాలలో నిన్నటినుంచి ఎట్టి సంఘర్షణలు జరుగలేదు.

తూర్పు పాకిస్తాన్‌లో మైనారిటీ వర్గాలకు చెందిన ముగ్గురు శాసన సభ్యులు నేడా ప్రకటన చేస్తూ ఈ అల్లర్లను అదుపులో పెట్టడంలో జిల్లా అధికారులు విఫలమైనందుకు తీవ్రంగా విమర్శించారు. అధికారుల అలక్ష్యంవల్లనే ఈ అల్లర్లు చెలరేగినవని వారు ఆరోపించారు కూడా.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి శ్రీ త్రిపాఠి చర్చలు

గోపబంధునగర్, జనవరి 10:— ఉత్తర ప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి మాజీ డిప్యూటీమంత్రి శ్రీ బహుగుణ నిన్న శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని కలుసుకొని పార్టీ వ్యవహారాలను గురించి చర్చించారు.

వచ్చేనెలలో యు.పి.లో జరుగనున్నకాంగ్రెస్ ఎన్నికలు పూర్తిఅయ్యేవరకు మంత్రిపదవికి తన రాజీనామాను ఆమోదించాలని శ్రీ త్రిపాఠి పట్టుబట్టబోరని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రకటించారు.

యు. పి. కాంగ్రెస్ ఉపాధ్యక్షపదవిని తన చేతిలో అట్టేపెట్టుకొనే నిమిత్తం మంత్రిపదవికి శ్రీ త్రిపాఠి రాజీనామా ఇచ్చిన విషయం తెలిసినదే.

విషయ నిర్ణాయకసభలో ఎక్కువసేపు పాల్గొనకుండా ప్రధాని నెహ్రూ చెంతనేవున్న లాల్ బహదూర్ శాస్త్రి తనవలెనే ఆందోళన పడుతున్న శ్రీమతి ఇందిరాగాంధీతో మాట్లాడుతున్నప్పటి చిత్రం.

కాంగ్రెసు మహాసభలో సోషలిజం తీర్మానం

(2 వ పేజీ తరువాయి)

53 శాతం డైరెక్టర్ పదవులు పది పెద్దకంపెనీల చేతుల్లో వున్నాయి మన సాంఘికవ్యవస్థలో నీరు ఒకభాగం మాత్రమే శాంతియుత పద్ధతులద్వారా ఈ పరిస్థితిని చక్కదిద్దనిపక్షంలో దేశానికి ప్రమాదపరిస్థితి ఏర్పడగలదు''

ప్రత్యామ్నాయ ప్రభుత్వం

''గుత్తాధికారం ఆర్థికరంగంలో ప్రబలం కావడంవల్ల ప్రజలలో చొరవకు అవకాశంలేకుండాపోయింది. ఒకవిధంగా దేశంలో ''ప్రత్యామ్నాయ ప్రభుత్వంగా'' గుత్తసంస్థలు వ్యవహరిస్తూవున్నాయి. ఈ గుత్తాధికారాన్ని తొలగించడం, ఆర్థికవ్యత్యాసాలను సరిచేయడం చాలఅవసరం''

బ్యాంకులను జాతీయం చేయాలని స్పష్టంగా శ్రీ కృష్ణమీనన్ తన ప్రసంగంలో సూచించలేదు కాని సోషలిస్టు వ్యవస్థలో పరపతి సంస్థలపై ప్రభుత్వ అజమాయిషీ తప్పనిసరిగా అవసరమని స్పష్టం చేయడంతో శ్రీ కృష్ణమీనన్ వైఖరి విశదమయింది.

''జాతీయం చేయడంవల్ల ఏవో అనర్థాలు రాగలవని ప్రజలలో భయాందోళనలు కలిగించడానికి ప్రచారం జరుగుతూవుంది. ఎవరో కొద్దిమంది సివిల్ అధికారులను పై పదవులలో నియమించడం మాత్రమే జాతీయం చేయడం అనిపించుకోదు. ఆ యా పరిశ్రమలలో పనిచేసేవారి సహకారంతో జాతీయకరణ విధానాన్ని కొనసాగించాలి'' అని అన్నారు శ్రీ కృష్ణమీనన్.

శ్రీ శంకరనాథ్ విద్యార్థి (బీహార్) ప్రసంగిస్తూ నాయకులు వ్యర్థప్రసంగాలను కొనసాగించే పక్షంలో ప్రజలు కాంగ్రెస్‌పార్టీలో విశ్వాసాన్ని కోల్పోగలరని హెచ్చరికచేశారు

శ్రీ గంగాధర్ మహాపాత్ర (ఒరిస్సా) మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ సూచించినవిధంగా దేశంలో నిజమైన సోషలిజాన్ని సాధించడానికై సమర్థవంతమైన చర్యలు తీసికోవాలని విజ్ఞప్తిచేశారు. కాంగ్రెస్ నాయకులు నిరాడంబరజీవితాన్ని కొనసాగించాలని శ్రీ సీతారామ్‌కేసరి సూచించారు.

శ్రీమతి రామదులారిసిన్హా (బీహార్) ప్రసంగిస్తూ కాంగ్రెసువాదులు ముఠాతగాదాలను విస్మరించాలని విజ్ఞప్తిచేశారు.

పెనామా కాలువ మండలంలో విద్యార్థుల అల్లర్లు

ఆరుగురు మృతి; అమెరికాతో దౌత్య సంబంధాల తెగత్రెంపులు

బల్బోవా, పెనామా కాలువమండలం, జనవరి: 10—

అమెరికా అజమాయిషీక్రిందనున్న పెనామాకాలువమండలం సరిహద్దులపై నిన్నరాత్రి వేలాది పెనామా విద్యార్థులు పెద్దయెత్తున దాడులు జరిపారు.

ఈ సందర్భంగా అవసరమైన చర్యలు గైకొనడానికి అమెరికన్ సేనలు నేడు సర్వసన్నాహమై నిలిచి ఉన్నాయి.

ఈ అల్లర్లలో ఆరుగురు పెనామా విద్యార్థులు చనిపోయారని, ఒక్క అమెరికన్‌తోసహా 30 మందికి గాయాలు తగిలినవని పెనామా రేడియో ప్రకటించింది.

పెనామా కాలువ మండలంలోని కొన్ని పాఠశాలలపై అమెరికన్ విద్యార్థులు పెనామా పతాకం లేకుండా కేవలం ఒక్క అమెరికన్ పతాకాన్ని ఎగురవేసినందుకు నిరసన సూచకంగా పెనామా విద్యార్థులు నిన్న మండలం సరిహద్దులపై పెద్ద పెట్టున విరుచుకుపడ్డారు.

ఉభయదేశాల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం పెనామా కాలువ మండలంప్రాంతంలో పెనామా, అమెరికా పతాకాలు రెండింటినీ కలిపి ఒకదాని సరసన మరొకదాన్ని ఎగురవేయాలి.

సరిహద్దు ప్రాంతంలో అమెరికా వైపున గల మూడు భవనాలను విద్యార్థులు తగులబెట్టారుకూడా.

కాలువ మండలాన్ని ఆనుకొని ఉన్న పెనామా పట్టణంలోని పాన్ అమెరికన్ ఎయిర్‌వేస్ కార్యాలయం తగులబడిపోయినట్టు కూడా వార్తలు తెలుపుతున్నాయి. ప్రదర్శకులు ఈ భవనంలోకి ప్రవేశించి ఒక పెట్టెను ఎత్తుకుపోయారట. తర్వాత దానికి నిప్పంటించారు. అమెరికా సమాచారశాఖ కార్యాలయం కూడా దెబ్బతిన్నట్టు తెలుస్తున్నది.

పరిస్థితిని అదుపులో పెట్టే నిమిత్తం సేనలను పంపవలసినదిగా పెనామా కాలువ మండలం తాత్కాలిక గవర్నర్ కల్నల్ డేవిడ్ పార్కర్ విజ్ఞప్తి చేసినట్టు వాషింగ్టన్‌లోని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు వెల్లడించారు. కరిబియన్ ప్రాంతానికి సర్వసేనాని అయిన జనరల్ ఆండ్రూ ఒనేరా నాయకత్వం క్రింద పెనామా కాలువ ప్రాంతంలో 2 వేల మంది అమెరికన్ సైనికులు ఉంచబడ్డారు.

గత యేడాది జనవరిలో జరిగిన ఒప్పందంలో పెనామా కాలువ ప్రాంతంపై పెనామా సార్వభౌమాధికారాన్ని అమెరికా గుర్తించింది. పెనామా కాలువకు ఇరువైపులా 5 మైళ్ళ వరకుగల ఈ ప్రాంతాన్ని అమెరికా శాశ్వతంగా కౌలుకు తీసుకున్నది.

అమెరికాతో పెనామా దౌత్య సంబంధాల తెగతెంపులు

న్యూయార్కు, జనవరి 10:— పెనామా కాలువ మండలంలో జరిగిన ఈ అల్లర్లను పురస్కరించుకొని పెనామా ప్రభుత్వం నేడు అమెరికాతో దౌత్య సంబంధాలు త్రెంచివేసుకున్నట్టు నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ ప్రకటించింది.

పెనామా ప్రెసిడెంట్ శ్రీ రాబర్టో చియారీ రేడియోలో ఒక ప్రకటన చేస్తూ ఈ విషయం వెల్లడించారట.

భద్రతా సంఘానికి, అమెరికన్ రాజ్యాల సంస్థకు ఈ విషయాన్ని గురించి ఫిర్యాదు చేయడానికి పెనామా ప్రభుత్వం తగు చర్యలు గైకొంటున్నట్టు కూడా తెలుస్తున్నది.

తుంబా వద్ద రాకెటు కేంద్రానికి సమితి ఆర్థిక సహాయం

—సమితి శాస్త్రజ్ఞుల బృందం సిఫారసు

త్రివేండ్రం, జనవరి 10:—

తుంబా. రాకెట్ ప్రయోగ కేంద్రానికి మిత్రరాజ్యసమితి, సమితి ఉపసంఘాలు ఆర్థికసాంకేతికసహాయం చేయదగునని మిత్రరాజ్యసమితి సారధ్యపరిశీలక నిపుణలసంఘం సిఫారసు కావించింది.

సారధ్య సంఘం నిపుణులు,తుంబా కేంద్రాన్ని స్వయంగా పరిశీలించి, రెండవసారి రాకెట్ ప్రయోగాన్నికూడా వీక్షించారు. మిత్రరాజ్య సమితి పనుపున ఇచ్చటకు వచ్చిన శాస్త్రజ్ఞులు తుంబా రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని పరిశీలించిన పిదప నిన్న రెండు పుటల నివేదికను రూపొందించి, పై విధంగా సిఫారసుచేస్తూ, దానిపై సంతకాలు కావించారు.

మేనెలలో జెనీవాలో సమావేశం కానున్న మిత్రరాజ్య సమితి ఉపసంఘం పరిశీలనార్థం ఈ నివేదిక అందచేయబడగలదని, నిన్న ఇచ్చట జాన్‌టౌన్ సెండ్ తెలియచేశారు. రోదసిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించుకొనే అవకాశాలను గురించి జెనీవాలో సమావేశం కానున్న సమితి సాంకేతిక ఉపసంఘం చర్చిస్తుంది

శాంతియుత ప్రయోజనాలకు రోదసిలో ప్రయోగాలు జరపడంకోసం తుంబా రాకెట్ కేంద్రాన్ని, మిత్రరాజ్య సమితి ఆధ్వర్యంక్రింద ఉంచగలనని ఇండియా ప్రభుత్వం కావించిన ప్రతిపాదనను పురస్కరించుకొని, మిత్రరాజ్య సమితికి చెందిన విజ్ఞానవేత్తలు తుంబా రాకెట్ స్థావరాన్ని పరిశీలించారు.

తుంబా కేంద్రంలో రాకెట్ ప్రయోగానికి అవసరమైన సాధనాలు ఇంచుమించు పూర్తి అయినవని, రాకెట్ ప్రయోగ స్థావరం పూర్తి చేయబడినదని, సమితి శాస్త్రజ్ఞుల నివేదిక తెలియజేసింది

అహమ్మదాబాద్, ట్రాంబే, బొంబాయిలలో వున్న లేబరెటరీలను,సమితి శాస్త్రజ్ఞుల బృందం పరిశీలించింది.

తుంబా వద్ద రాకెట్ ప్రయోగ కేంద్రం ఇండియా, ఫ్రాన్స్, అమెరికాల సహాయంతో నిర్మింపబడుతున్నది. ఇచ్చట ఇండియా, అమెరికా, రష్యాల సహకారంతో కొన్ని పరిశోధనలు ప్రారంభమైనట్లు సమితి శాస్త్రజ్ఞుల నివేదిక వివరించింది.

సమితి శాస్త్రజ్ఞుల బృందం, ఈనెల 13 వ తేదీన బొంబాయికి వెళ్లి పిమ్మట రెండు మూడు రోజులలో ఇండియానుంచి బయలుదేరుతుంది

ఈలోపున శాస్త్రజ్ఞుల బృందం కొడైకెనాల్‌ను సందర్శిస్తుంది

జమ్మూ దేవాలయం విగ్రహాలు

పోలీసులకు 7 దొరికినటు వార్త

జమ్మూ, జనవరి 9 :— కొన్ని రోజుల క్రిందట ఎత్తుకొని పోబడిన జమ్మూలోని ఒక దేవాలయానికి చెందిన దేవతావిగ్రహాలకై పోలీసులు గాలిస్తున్న సందర్భంగా 7 హిందూ దేవతావిగ్రహాలు వారికి దొరికాయి.

ఈ దేవతావిగ్రహాలు ఎవరివైనదీ దేవాలయంలోని భక్తులు ఎవరూ గుర్తించలేరు.

దేవతావిగ్రహాల దొంగతనాల సందర్భంగా జమ్మూ పోలీసులు సుమారు రెండువందల మందిని నిర్బంధించారు.

ఇది ఇట్లా వుండగా, నిన్న యిక్కడ జరిగిన అఖిల పక్షసమావేశం విగ్రహాలను వెంటనే కనుగొనాలని కోరుతూ తీర్మానించింది. నగరంలోని హిందువులు ఒకరోజు హర్తాళ్ జరిపారు.

హైదరాబాద్ - పూరీ ప్యాసింజరుపై గ్యాంగ్ కూలీల అఘాయిత్యం

ఎర్రుపాలెం, జనవరి 9:— జంట రైలు మార్గం నిర్మిస్తున్న రైల్వే గ్యాంగు కూలీలు సుమారు 400 మంది హైదరాబాద్ —పూరీ ప్యాసింజరుపై అఘాయిత్యానికిదిగి రాళ్లు రువ్వారు. ప్రయాణీకులు ప్రొ సెక్షన్ పోలీసులు, తణిఖీ సిబ్బంది పలువురు గాయపడ్డారు. గాజు తలుపులు బద్దలయినాయి. గాయపడినవారిలో గార్డు శ్రీ లక్ష్మీనారాయణ, అసిస్టెంటు కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ పసుపులాల్, పార్లమెంటు మాజీ సభ్యుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ ప్రభృతులు వున్నారు.

ప్రతిరోజూ వందలాది రైల్వే కూలీలు విజయవాడ — డోర్నకల్‌ల మధ్య టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేస్తూ ప్రయాణీకులకు అసౌకర్యం కలుగచేస్తున్నారు.

విజయవాడలో చౌకడిపోలు

తెరవాలని జిల్లా కలెక్టరుకు కృష్ణాజిల్లా ఐ.ఎన్ టి యు సి విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 9 — భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కృష్ణాజిల్లా కౌన్సిల్ కార్యవర్గ నిర్ణయానుసారం నేడు జిల్లా కౌన్సిల్ ప్రతినిధివర్గం జిల్లాకలెక్టరుగారిని విజయవాడలో కలుసుకొని చౌకడిపోలు తెరువవలసిన అవసరంగురించి, కార్మికుల జీవన పరిస్థితులుగురించి తెలియజేశారు. ప్రతినిధివర్గంలో శ్రీయుతులు సయ్యద్ అప్పలస్వామి, కొల్లోయిన రాఘవరావు, పోతిన చిన్న, యన్ నాగేశ్వరరావుగార్లు గలరు. ప్రతినిధివర్గ విజ్ఞప్తికి జిల్లాకలెక్టరు సమాధానమిస్తూ, త్వరలో కార్మిక పరిశ్రమలలో చౌకడిపోల నిర్మాణమునకు తగిన కృషిచేయగలమని హామీ ఇచ్చారు.

మొదటి టెస్టులో కుందేరమ్‌చే సెంచరీ

మద్రాస్, జనవరి 10·—ఇండియా—యం. సి సి క్రికెట్ జట్టుల మధ్య మొదటిటెస్టు నేడిచ్చట కార్పొరేషన్ గ్రౌండ్‌లో ప్రారంభమైంది. ఈ పోటీ 5 రోజులపాటు (ఒకరోజు విరామంకాక) జరుగును.

జట్టులపేర్లు : యం సి. సి. : స్మిత్ (కెప్టెన్), స్టీవర్ట్, బోలస్, షార్పే, బారింగ్టన్, విల్సన్, పార్క్స్, టిట్‌మస్, మార్టిమోర్, నైట్, లార్టర్.

ఇండియా పటాడినవాబ్ (కెప్టెన్), విజయమెహ్రా, కుందేరమ్, సార్దేశాయ్, జయసింహా, మంజ్రేకర్, కృపాల్‌సింగ్, బోర్డే, నాదకర్ణి, సలీందురానీ, రంజానె, సుర్తీ (12వ ఆటగాడు) వికెట్‌కీపర్ ఇంజినీర్‌కు దెబ్బతగిలినందున, కుందరమ్ అతనిస్థానే తీసుకురాబడ్డాడు.

పటాడి టాస్‌గెల్చి, ఇండియాజట్టును బాటింగ్‌లో ప్రవేశపెట్టాడు. విజయమెహ్రా, కుందరమ్‌లు బాటింగ్ ప్రారంభించారు. లార్టర్, నైటులు బౌలింగ్‌మీద మొదట్లో పరుగులు చేయటం సాధ్యంకాలేదు. లార్టర్ వేగంగానూ, నైట్ గురిగానూ బంతులు వేయటంలో స్కోరింగ్ కష్టమయింది. మెహ్రా నిదానంగా బాటంగు చేయగా, కుందరమ్ విజృంభించాడు. మొదట్లో నైట్‌పైద 3, 4 బంతులనుంచి, అదృష్టవశాత్తు వికెట్‌పోకుండ నిలబడింది. అటుతర్వాత కుందేరమ్ బౌండరీలద్వారానే, ఎక్కువపరుగులు సాధించాడు. మొదటిగంటలో 31 పరుగులు మాత్రమే చేయబడినప్పటికి లంచ్‌విరామసమయం సమీపించేటప్పటికి స్కోరు 85 పరుగులయింది. కుందేరమ్ 65 పరుగులు, విజయమెహ్రా 17 పరుగులు చేశారు. అప్పుడు మెహ్రా వికెట్టు పోయింది. సార్దేశాయి అతని స్థానే వచ్చాడు. లంచ్‌విరామసమయానికి స్కోరు ఒక వికెట్టుకు 94 పరుగులు.

విరామసమయం తర్వాత కుందేరమ్, సార్దేశాయిలు జాగ్రత్తగా బాటింగ్ చేయ ప్రారంభించారు. ఇండియా స్కోరు 145 పరుగులయినప్పుడు, కుందరమ్ 99 పరుగులు చేశాడు. 4 బంతులను జాగ్రత్తగ ఆడి, 5 వ బంతిని బౌండరీకేసి, 103 పరుగులతో కుందరమ్ మొదటి సెంచరీ సాధించాడు.

ఆట కొద్దినిముషాలపాటు ఆపుచేయవలసివచ్చింది. ప్రేక్షకులు రంగస్థలంలో ప్రవేశించి, కుందరమ్‌ను అభినందించారు. కుందరమ్ తన సెంచరీని 195 నిముషాలలో 17 బౌండరీలతో సాధించాడు.

టీ విరామసమయంవరకు ఆట నిదానంగా సాగింది. తర్వాత, సార్దేశాయి చక్కగా బాటింగ్ చేశాడు. 225 పరుగులు (ఒక వికెట్టుకు) వచ్చాయి. దీంతో, ఇంగ్లండ్‌మీద టెస్టులలో రెండవవికెట్టుకి చేయబడినపరుగులకు (140) ఒక కొత్తరికార్డు స్థాపించబడ్డది. సార్దేశాయి స్కోరు అప్పుడు65 పరుగులు (9బౌండరీలు) కొద్ది నిముషాలకే ఇతని వికెట్టు టిట్‌మస్ పడగొట్టాడు. కుందరమ్ 141 పరుగులతో ఆటలో ఉన్నాడు. విజయమంజ్రేకర్ తర్వాత బాట్స్‌మన్. కొత్తబంతిని బౌలింగుకు స్మిత్ తీసుకొన్నాడు. నైట్ బౌలింగు ప్రారంభించాడు, మంజ్రేకర్ జాగ్రత్త చూపటంతో ఆట బాగుంది. కుందరమ్ బంతిని ఎదుర్కొన్నప్పుడు ఆట రసకందాయంలోపడ్డది. నైట్ విసిరిన బంతులను మూడింటిని వరుసగా బౌండరీకి పంపి తన స్కోరును 154కు తెచ్చాడు.

చివరి అర్ధగంటలో ఆట చాల నిదానంగా సాగింది. దీనికి మంజ్రేకర్ ముఖ్యకారకుడు. ఎట్టి అనవసరపు ఛాన్స్ తీసుకోకుండా బాటింగ్ చేయడం జరిగింది. బహుశా రేపటి ఉదయం వరకు మంజ్రేకర్ ఆటనుతొందరచేయనవసరం లేదని భావించి ఉండాలి.

ఈ రోజు ఆట ఆఖరయ్యేసరికి స్కోరు 2 వికెట్లు నష్టానికి 277 పరుగులు.

స్కోరు వివరం :

మెహ్రా	17 పరుగులు
కుందేరమ్	170,, (ఔట్ కాలేదు)
సార్దేశాయి	65 పరుగులు.
మంజ్రేకర్	20,,(ఔట్ కాలేదు)
ఎక్స్ట్రాలు	5 పరుగులు.

బెంగాల్‌లో దౌర్జన్యాలు

బన్‌గాన్ బస్తీలో కర్ఫ్యూ: ప్రస్తుతం ప్రశాంత పరిస్థితి

కలకత్తా, జనవరి 9 :— ఇక్కడకు 37 మైళ్ళ దూరంలో 24 పరగణాల జిల్లాకు చెందిన బన్‌గాన్ బస్తీలో నేటిరాత్రి అంతా కర్ఫ్యూ విధించబడింది. తూర్పు పాకిస్తాన్ సరిహద్దున గల బన్‌గాన్‌లో కత్తిపోట్లు, దౌర్జన్యాలు అక్కడక్కడ చెలరేగిన కారణంగా ఈ చర్యలు తీసుకోవలసి వచ్చింది.

ఈ ప్రాంతంలో పరిస్థితి ఇప్పుడు అదుపులోకి వచ్చిందని పోలీస్ అధికారవర్గాలు వెల్లడించాయి.

ఇది ఇలా ఉండగా, కలకత్తా నగరంలోను, చుట్టుపట్ల పేటలలోను అక్కడక్కడ చెలరేగిన అల్లరులలో కొందరికి ఇటుక రాళ్ళతో గాయాలు తగిలాయి. గత కొద్దిరోజులుగా ఖుల్నా ప్రాంతంలోని మైనారిటీ వర్గాలపై జరుగుతున్న అత్యాచారానికి నిరసనగా విద్యార్థులు జరిపిన వూరేగింపుపై ఒక గుంపు దాడి జరుపడంతో ఈ సంఘటనలు జరిగాయని పోలీసుశాఖ వివరించింది. పోలీసులు రాగానే అల్లరి మూక చెల్లాచెదరై పారిపోయింది. సాయంత్రానికి అంతా ప్రశాంతంగానే వున్నట్లు తెలుస్తున్నది.

పోలీసుగస్తీ ముమ్మరంగా ఏర్పాటుచేయడం వంటి జాగరూక చర్యలు తీసుకొనడం జరిగింది

150 మంది అరెస్టు

నగరం చుట్టుప్రక్కల నేడు జరిగిన సంఘటనల సందర్భంగా నేటిరాత్రి 150 మంది అరెస్టు చేయబడినట్లు పోలీసులు తెలియజేశారు.

నేటి అర్ధరాత్రి సమయంలో సీల్దా స్టేషన్‌కు చేరిన బారిసాల్ ఎక్స్‌ప్రెస్ రైలు చుట్టూ మూగిన ఒక గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జీలు జరిపారు.

ఇక్కడకు 25 మైళ్ళ దూరంలోగల తూర్పు రైల్వేలోని బన్‌గాన్ సెక్షన్‌లోని హబ్రా వద్ద జరిగిన మరొక సంఘటనలో టెలిఫోన్ తీగెలు త్రెంచివేయబడినాయి. పోలీసుదళాల రాకతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

కాశ్మీరులోయలో ప్రశాంత పరిస్థితి

న్యూఢిల్లీ, జనవరి 9:— మహ్మద్ ప్రవక్త పవిత్రకేశం దొరికిన తర్వాత కాశ్మీరులోయ అంతటా పూర్తిగా ప్రశాంతపరిస్థితి ఏర్పడినదని ఇక్కడకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

శ్రీనగర్‌లో ప్రచురణను నిలిపివేసిన వార్తాపత్రికలు నిన్నటినుంచి వెలువడుతున్నాయి.

నదీజలాల పంపిణీ సమస్య

చర్చలకుఎల్లప్పుడూ తానుసంసిద్ధమని ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రకటన

గోపబంధునగర్, జనవరి 10:— కృష్ణా, గోదావరి జలాల పంపిణీ విషయంపై చర్చలు జరపడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండగలనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు ఇక్కడ అన్నారు.

ఈ సమస్యపై ప్రస్తుత పరిస్థితి ఏమిటని పత్రికా విలేఖరులు ప్రశ్నించిన సందర్భంలో శ్రీ సంజీవరెడ్డి పై విధంగా అన్నారు.

దేశ ప్రయోజనాల నిమిత్తం ఈ నదీజలాలను గరిష్ఠస్థాయిలో వినియోగించాలని అందరూ కోరుతున్నారని, ఈ సమస్యను ఒక వివాదంగా తాను భావించడంలేదని ఆయన అన్నారు.

విద్యుదుత్పాదన నిమిత్తం కృష్ణా జలాలను పశ్చిమ దిక్కుగా మళ్లించే విషయంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాదన తీవ్రమైనా చేసినట్లయితే వాటిని శ్రద్ధతో పరిశీలించగలనని ఆయన అన్నారు.

అనధికార తీర్మానాలు వర్కింగ్ కమిటీకి నివేదన

గోపబంధునగర్, జనవరి 10:— విషయనిర్ణయసభ ఈ రాత్రి ఇక్కడ పరిశీలించవలసిన అనధికార తీర్మానాలపై చర్చ జరుగదు. వాటన్నిటినీ వర్కింగ్ కమిటీకి పంపుతున్నామని ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్నాథరావు చంద్రికీ ప్రకటించారు.

బ్యాంకులను, ఫిలిం పరిశ్రమను జాతీయం చేయాలని మొదలగు అంశాలకు సంబంధించిన తీర్మానాలు వీటిలో ఉన్నాయి.





పథకాల అమలులో శ్రీకాకుళంపై శీతకన్ను

తగదని పరిశ్రమలమంత్రి సూచన

శ్రీకాకుళం, జనవరి 10:— పరిశ్రమల మంత్రి డాక్టర్ యం. ఎస్. లక్ష్మీనరసయ్య యిక్కడకు మొన్న వచ్చారు. ఆ సందర్భంలో ఆయనకు ప్రజలు ఘనమైన స్వాగతమిచ్చారు.

ఆయనకు బాపువ పంచాయతీ పౌరసన్మానం జరిపింది. ప్రణాళికా కార్యకలాపాల అమలు విషయంలో అగ్రస్థానం వహింపవలసిన శ్రీకాకుళం జిల్లా వెనుకబడి వుండటం సమంజసం కాదని ఆయన వాకొన్నారు. గాంధీజీ కలలుకన్న రామరాజ్యస్థాపనకు ప్రజలంతా దృఢదీక్ష వహించాలని మంత్రి వక్కాణించారు.

పన్నులపెంపు విషయమై ప్రసంగిస్తూ దేశం ఆర్థికాభ్యున్నతికోసం బృహత్ప్రణాళికలు సాధింపబడాలని అట్టి సాధనకు యిట్టి పన్నుల పెంపు విధానం తప్పనిసరి అని మంత్రి వక్కాణించారు.

ఈ సభకు స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న అధ్యక్షత వహించారు. వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధి సాధనకు, విపరీతమైన అవకాశాలు వున్నా శ్రీకాకుళం జిల్లా దరిద్రావస్థలోనే వుండిపోయిందనీ, అలనాడు మద్రాసు ప్రభుత్వం, యీనాడు ఆంధ్ర ప్రభుత్వం రెండూ కూడా యీ జిల్లాపైన శీతకన్ను వేశాయని, రాష్ట్రంలో వారు మూలను యీ జిల్లా పడి వుండడమే దీనికి కారణమని శ్రీ లచ్చన్న విమర్శించారు. జిల్లాలో పరిశ్రమాభివృద్ధి సాధనకు కృషిచేయాలని మంత్రిని ఆయన అభ్యర్థించారు.

రోజు రోజూ పెరిగిపోతున్న పన్నులభారానికి బీదప్రజలు తట్టుకోలేకపోతున్నారని కూడా శ్రీ లచ్చన్న నొక్కిచెప్పారు.

ఆ పిమ్మట మంత్రి కొబ్బరిపీచు పరిశ్రమ కేంద్రాలను చూశారు. పరిశ్రమ జాయింటు డైరెక్టరు, అసిస్టెంటు డైరెక్టరు కూడ మంత్రితో వున్నారు.

లక్షా యాభైవేల రూపాయిలు మంజూరు చేయబడిన నారతివాసీలు నేత వగైరా పథకం ఏప్రెల్ నెలనాటికి పూర్తికావాలని అసిస్టెంటు డైరెక్టరు శ్రీ కృష్ణన్‌తో మంత్రి అన్నారు.

అంతకుపూర్వం పీచు పరిశ్రమ కార్మికుల సంఘం, మత్స్య పరిశ్రమ సంఘం, కాంగ్రెసు సంఘాలు మంత్రికి స్వాగత పత్రాలు సమర్పించాయి.

మనిలా, జకార్తాలమధ్య సంఘర్షణలలో బ్రిటన్ జోక్యం: టాస్ వార్తాసంస్థ ఆరోపణ

మాస్కో, జనవరి 10:—

మలేసియా, ఇండోనేషియాల మధ్య సైనిక సంఘర్షణలను ప్రజ్వరిల్ల జేయడమే బ్రిటన్ అభిమతమని, ఆ ప్రాంతంలో తన ప్రాబల్యాన్ని ఇంకా బలపరుచుకొనడానికి, ఎక్కువగా జోక్యం పెట్టుకొనడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఈ సంఘర్షణలను సాకుగా తీసుకొన్నదని సోవియెట్ న్యూస్ ఏజన్సీ టాస్ పేర్కొన్నది.

బ్రిటిష్ రక్షణమంత్రి శ్రీ పీటర్ థార్నీ క్రాఫ్ట్ మలేసియా సందర్శించడం వల్లను, ముఖ్యంగా ప్రధాని శ్రీ టుంకు అబ్దుల్ రహమాన్‌తో సంభాషణలు తరపడంవల్లను ఈ విషయం స్పష్టమైనదని టాస్ అన్నది.

ఆగ్నేయ ఆసియా ప్రాంతంలో తన సైనిక ప్రాబల్యాన్ని హెచ్చించుకోవాలని బ్రిటన్ ఆలోచిస్తున్నదని యిదే సమయంలో తన సాయుధబలాలను, హెచ్చించుకోవలసినదిగా మలేసియా కోరుతున్నదని వార్తాసంస్థలు ప్రకటిస్తున్న వార్తలు సూచిస్తున్నవని 'టాస్' అన్నది.

ఏమైనప్పటికీ తన సైనిక సాహసాలలో ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌లను ఇరికించడానికి బ్రిటన్ ఆలోచిస్తున్నదనీ, శ్రీ థార్నీ క్రాఫ్ట్ సింగపూర్‌లో వుండగా ఇండొనేసియాపై 'ప్రతిచర్యలకు' సంబంధించిన పెక్కు సైనిక సమస్యలను గురించి చర్చించారనీ 'టాస్' వివరించింది.

ఆగ్నేయ ఆసియా ప్రాంతంలో తన ప్రాబల్యాన్ని హెచ్చించుకొనేఅభిప్రాయంతోనే బ్రిటిష్ రక్షణ మంత్రి ప్రయాణం జరిగివుంధవచ్చునని కూడా 'టాస్' అన్నది.

అమెరికా రక్షణ శాఖ ఉపమంత్రి రాస్‌వెల్ రాజీనామా

ప్రెసిడెంటు జాన్సన్ ఆమోదం

వాషింగ్టన్, జనవరి 10:— రక్షణశాఖ ఉపమంత్రి రాస్‌వెల్ గిల్ పాట్రిక్ తన పదవికి ఇచ్చిన రాజీనామాను ప్రెసిడెంట్ జాన్సన్ ఆమోదించారు. ప్రెసిడెంటు జాన్సన్ పరిపాలనయంత్రాంగం నుంచి తప్పుకొన్న మొదటి సీనియర్ ఉద్యోగి ఈయనే. ఈయన రాజీనామా ఈనెల 20 వ తేదీనుంచి అమలులోకి వస్తుంది.

తాను తన పదవికి రాజీనామా ఇచ్చి లా ప్రాక్టీస్‌కు మరలగలనని రాస్‌వెల్ గత సంవత్సరమే ప్రెసిడెంటు కెన్నెడీకి తెలియ చేశారు.

రాస్‌వెల్ స్థానంలో సైనికశాఖ కార్యదర్శి సైరస్‌వాన్స్‌ను వాన్స్ స్థానంలో సైనికశాఖ ఉప కార్యదర్శి స్టీవెన్ ఎయిర్స్‌ను ప్రెసిడెంటు జాన్సన్ నామినేటు చేశారు.

ఖమ్మంలో సప్తాహదీక్షగా శ్రీస్తంభాద్రి లక్ష్మీ నృసింహస్వామి షోడశ వార్షికోత్సవం వైభవోపేతంగా నిర్వహింపబడింది. ఈ ఉత్సవముల నిర్వహణ, పర్యవేక్షకులుగా డాక్టర్ శ్రీ పరాశరం లక్ష్మీ నారాయణాచార్యులు వున్నారు శ్రీ స్వామి సమక్షంలో ఈ వారంరోజులు వైకుంఠ దర్శనా ద్యలంకారము కనులపండువుగ నెలకొన్నది.

స్వదేశీ పరిశ్రమలకు ఇతోధిక ప్రోత్సాహం

విజయనగరం, జనవరి 7:— మనదేశ పరిశ్రమలను నిర్లక్ష్యంచేసి విదేశవస్తువులను ప్రోత్సహించడం శుద్ధ అవివేకమని యం. ఆర్. కాలేజీ కెమిస్ట్రీ లెక్చరర్ శ్రీ కె. వి. రమణమూర్తి యిక్కడ రోటరీక్లబ్‌లో ప్రసంగిస్తూ హెచ్చరించారు. రసాయనిక పరిశ్రమలను గూర్చి ఆయన ప్రసంగించారు.

ఇప్పుడు మనదేశ పరిశ్రమలలో ఉత్పత్తి అవుతున్న వస్తువుల నాణ్యం పెరగడం చాలా ముఖ్యమని ఆయన వక్కాణించారు. బొగ్గుగనులు, ఖనిజ సంపద విశేషంగాగల భారతదేశం పరిశ్రమలలో ప్రముఖ స్థానం వహించగల సామర్థ్యంగలదన్నారు.

సభకు శ్రీ యం సూర్యప్రకాశరావు అధ్యక్షత వహించారు

పోటీలో గెలిచిన భజనపరులకు బహుమతులు

విజయవాడ, డిసెంబరు 31 :— వైకుంఠ ఏకాదశిసందర్భమున స్థానిక శ్రీదుర్గాఫార్మసీ ఆవరణలో శ్రీ పరమహంసపరివ్రాజకాచార్యవర్య శ్రీ చిదానంద సరస్వతీ స్వామి ఆధ్వర్యామున స్థానిక శ్రీ దుర్గామల్లేశ్వర భక్తసమాజం జరిపిన ఏకాహమునకు భజన పోటీలో పాల్గొని గెలుపొందిన భక్తులు విజయవాడ వాస్తవ్యులు శ్రీ అబ్బూరి శ్రీరాములు, గడ్డిపాడువాస్తవ్యులు, చోడవరపు వెంకటరామయ్య, ఈడుపుగల్లు వాస్తవ్యులు శ్రీ సి ఎస్ ఆర్ కామయ్య చౌదరి లకు శ్రీ దుర్గా ఫార్మసీ తరపున శ్రీ స్వామిజీ శాలువలు బహూకరించారు. ఏకాహమునకైన ఖర్చులుకూడా ఆయనే భరించారు. శ్రీ వేదాంతకవి నాల్గు పర్యాయములు ప్రత్యేక పర్యవేక్షణ జరిపి ఏకాహం జయప్రదం కావించారు.

సమాజం కార్యదర్శి ఎం ఎల్. నారాయణ రావు వందన సమర్పణ చేశారు

పూర్వజన్మ వృత్తాంతంతెలిసిన నాలుగేళ్ల బాలుడు సునీల్ సక్సేనా

గోవా విలీనీకరణపట్ల తొందరపాటు తగదు

అక్కడి ప్రజలు ఏకగ్రీవంగా కోరినప్పుడే అది సాధ్యంకాగలదని పార్లమెంటరీబోర్డు వివరణ

(మన విలేఖరి) గోపబంధునగర్, జనవరి 10:—

ఇండియాలో గోవాను విలీనీకరించే విషయంలో తొందరపాటు కూడదనే అభిప్రాయాన్ని కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు వ్యక్తపరిచింది. గోవా ప్రజలలో దాదాపు ఏకగ్రీవాభిప్రాయం కుదిరినప్పుడే ఆపని జరగాలని స్పష్టీకరించబడింది.

గోవా ప్రదేశ్ కాంగ్రెసులోని భిన్నవర్గాలను కలుపుకుని, విభేదాలను విస్మరించి సమైక్యంగా వ్యవహరించాలని వారికి బోర్డు విజ్ఞప్తిచేసింది. విలీనీకరణ సమస్య వివాదంపై తమ కాలాన్ని వృధాగా వెచ్చించకుండా, నిర్మాణ కార్యక్రమం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని గోవాకాంగ్రెసు వాదులకు సలహా ఇచ్చారు. గోవా ఆర్థికాభివృద్ధి పట్ల వెన్వెంటనే కేంద్రం శ్రద్ధ వహిస్తుందన్నారు.

గోవా పి. సి. సి. అధ్యక్షుడుగా ప్రస్తుతానికి శ్రీ కకోడ్కరే ఉంటారని బోర్డు నిర్ణయించింది. గోవాలో పరిస్థితులను స్వయంగా తెలుసుకొడానికి శ్రీ ఎస్. కె. పాటిల్‌గానీ, వర్కింగ్‌కమిటీలోని మరొకసభ్యుడుగానీ త్వరలో గోవా వెడతారు.

పార్లమెంటరీ బోర్డు సమావేశానికి శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ సంజీవయ్య, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ పాటిల్, శ్రీ జగ్జీవన్‌రామ్, హాజరైనారు. శ్రీ నందాకూడా చర్చలలో పాల్గొన్నారు.

గోవా విలీనీకరణ పని వెంటనే జరగాలని శ్రీ డిసౌజా నాయకత్వాన గోవా కాంగ్రెసు వాదులలో కొందరు కోరారు. ఎన్నికలలో పార్టీకి తోడ్పడనివారికి గోవా ప్రజల తరపున మాట్లాడే అర్హత ఉందా అని శ్రీ కకోడ్కర్ ప్రశ్నించారు. కొంకణి సంస్కృతిని గురించి వాదించేవారు గోవా ప్రత్యేకంగా ఉండాలని అభిప్రాయపడుతున్నారు.

గోవా ప్రత్యేకంగా ఉంటేనే అభివృద్ధి చేయడానికి కేంద్రానికి తేలికవుతుందని నిన్న శ్రీ కకోడ్కర్ ప్రభుతులకు ఆర్థిక మంత్రి పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

శ్రీ యలవర్తి ఆంజనేయశాస్త్రి స్మరంతి స్వర్ణోత్సవాలు

నూజివీడు, జనవరి 8:— యావజ్జీవితం, సంఘశ్రేయమునకై పాటుబడి చివరకు తమ సర్వస్వం ధర్మంచేసి తెనాలిపట్టణమున సంస్కృత పాఠశాల స్థాపించిన పండిత శ్రీ యలవర్తి ఆంజనేయశాస్త్రి 50 వ స్మరణత్యుత్సవములు నూజివీడులో యిటీవల వైభవంగా జరిగినవి.

శ్రీ కామాక్షి దేవాలయమున పూజాదికములు జరిగిన పిమ్మట, శ్రీ ఆంజనేయశాస్త్రి ఛాయాచిత్రమును వారి యుద్యమమునకు సహకారమొసర్చిన శ్రీ వెల్లటూరి శేషాచలావధానులు, శ్రీ యర్రోజుశోభనాద్యాచార్యులు ఛాయాచిత్ర ... రథంపై శ్రీ శాస్త్రి సమాధిగగ్గరకు గొనిపోయినారు. అక్కడ సువర్ణ పుష్పపూజ, తీర్థప్రసాద వినియోగము తరువాత శ్రీ స్వర్ణసుబ్రహ్మణ్యకవి అధ్యక్షతక్రింద సభజరిగినది.

శ్రీ చివుకుల సత్యనారాయణశాస్త్రి,మంగళాపురపు దాక్షిణామూర్తి, ఫణిసపు మార్కండేయులు, దురిశేటి వేంకట రామాచార్యులు, ఎర్రోజుమాధవాచార్యులు శ్రీ ఆంజనేయశాస్త్రి సదాశయములు, సదాచారములు, పాండిత్యము, సేవాభిలాష, వితరణము, తపస్సు, మున్నగు సద్గుణములను గూర్చి ప్రసంగించారు. శ్రీ శాస్త్రి పాఠశాలోపాధ్యాయుడు శ్రీ పామర్తి నాగభూషణశర్మ వందన సమర్పణ చేశారు.

గుడివాడ ట్యుటోరియల్ ఇన్‌స్టిట్యూట్ వార్షికోత్సవం

గుడివాడ, జనవరి 8 :— గుడివాడ ట్యుటోరియల్ ఇన్‌స్టిట్యూట్ దశమ వార్షికోత్సవం యిటీవల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కటారి సత్యనారాయణరావు అధ్యక్షతను శ్రీ వెంకటేశ్వర కళామందిరంలో జరిగింది. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు, శ్రీ ఏగాంటి అంకినీడు సభా ప్రారంభము గావించారు. శ్రీ బి. ఏ. నరసింహారావు శ్రీ జి. ఎస్. ఆర్. ఆంజనేయులు, శ్రీ యర్రోజు మాధవాచార్యులు ఇన్‌స్టిట్యూట్ విద్యాబోధనను, ప్రిన్సిపాల్ శ్రీ నిడమర్తి సత్యనారాయణమూర్తి కృషిని ప్రశంసిస్తూ ప్రసంగించారు.

ప్రిన్సిపాల్ పాఠశాల నివేదికను సమర్పించారు. శ్రీ హెచ్. ఆర్. కె. శర్మ నిర్వహించిన ఆటల పోటీలో గెలిచినవారికి మునిసిపల్ చైర్మన్ శ్రీ కోగంటి రాజబాపయ్య బహుమతులు పంచిపెట్టారు.

కుమారి లక్ష్మి సుదర్శనం నిడమర్తి మంగళాదేయి గేయాలు పాడారు. పాఠశాల విద్యార్థులు పెద్దలకంటె బుద్ధిమంతులు నాటిక ప్రదర్శించారు. శ్రీ సి. ఆర్. దాసు వందన సమర్పణ చేశారు. ప్రారంభంలో తేనీటి విందు చేశారు.

గోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పి. భద్రాచలం అధ్యక్షతను కుటుంబనియంత్రణ సభలు జరిగినవి.

శ్రీ ఎస్. అప్పారావు సభను ప్రారంభించారు. శ్రీ పి. వెంకటనారాయణరెడ్డి జెండాప్రతిష్ఠ చేశారు. హెల్త్‌విజిటర్లు పలువురు ఉపన్యసించారు.

బంగారం వర్తకుల హర్తాళ

హైదరాబాద్, జనవరి 9:—

హైదరాబాద్ ప్రతాపగిరి కోఠీవద్ద హర్తాళ్ సందర్భంగా జరిగినసభకు శ్రీ జూలూరి వీరేశలింగం అధ్యక్షతవహించారు.

బంగారం కంట్రోల్ ఉత్తర్వులు దొంగ బంగారం రవాణానునిరోధించలేక పోయాయనీ, ఆ ఉత్తర్వులు అమలుజరిపిన ఆశయం నెరవేరలేదనీ, వ్యాపారస్తులు, స్వర్ణకారులు విపరీతంగా దెబ్బతిన్నారనీ ఈ సమావేశం తీర్మానించింది.

రాజమండ్రిలో

రాజమండ్రిలో నల్లజండాలు ధరించి బులియన్ వ్యాపారస్తులు వూరేగింపు ప్రదర్శనలు జరిపారు. సాయంత్రం శ్రీ ఎం. వెంకటరాజు అధ్యక్షతన సభజరిగింది. బంగారం కంట్రోలు ఉత్తర్వులను నిరసిస్తూ తీర్మానించారు.

విశాఖలో

బంగారం వర్తకులు నిన్న యిక్కడ, బంగారం నిబంధనలకు నిరసనసూచకంగా సంపూర్ణ హర్తాల్ జరిపారు. (మ. వి.)

విజయనగరంలో

విజయనగరం, జనవరి 10:— ఇక్కడున్న స్వర్ణకారులు, తత్సంబంధమైన కార్యకలాపాలు సాగించేవారంతా నిన్న తమ దుకాణాలు, కార్యకలాపాలు విరమించి నల్లబాడ్జీలు ధరించి పూర్తి హర్తాళ్ జరిపారు. బొంబాయిలోని అఖిలభారత సంఘం ఆదేశానుసారం యీ హర్తాళ్ జరిగింది.

బంగారం నిబంధనలను నిరసించి వాటిని వెంటనే ప్రభుత్వం రద్దుచేయాలని కోరుతూ, శ్రీ ఎస్. విశ్వనాథం ప్రసంగించారు. ఆయన అధ్యక్షతను నిన్నటి సాయంత్రం బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు టి. రామాచారి (జనసంఘం తెనాలి), ఎస్. శ్రీనివాసరావు (వర్తక సంఘం), వి. రామారావు, (జనసంఘం), డి. నరసింగరావు కూడా బంగారం కంట్రోలును నిరసిస్తూ ప్రసంగించారు. (మ. వి.)

పార్వతీపురంలో

బంగారం కంట్రోలు నిబంధనలకు తమ నిరసన సూచకంగా నినాదాలుచేస్తూ యిక్కడి కలెక్టరు ఆఫీసు వద్దకు వూరేగుతూ స్థానిక నగలవర్తక సంఘం సభ్యులు నిన్న వెళ్లారు.

తమ జీవితాలకే దెబ్బతీసిన బంగారం కంట్రోలు పద్ధతిని రద్దుచేయాలని కోరుతూ, కలెక్టరుకు వినతిపత్రం సమర్పింపబడింది.

సంఘాధ్యక్షుని ప్రకటన

హైదరాబాద్, జనవరి 9:—బంగారం కంట్రోల్ ఉత్తర్వుప్రవేశపెట్టినతర్వాత,ఈదేశంలోకిబంగారందొంగరవాణా,ధరలుపెరిగినవని నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఆంధ్రప్రదేశ్ బంగారం, వెండి, జూయలరీ, వజ్రాల వ్యాపారస్తుల సంఘాధ్యక్షుడు శ్రీ బూరుగు జగదేశ్వరయ్య పేర్కొన్నారు.

బంగారం వ్యాపారస్థులు ఈ ఏడాదిలో చేతినిండా పనిలేకుండానే ఉన్నారని 14 వన్నె బంగారం ఆభరణాలను ఎవరూ కొనడంలేదనిఆయన అన్నారు.

కంట్రోల్ నిబంధనలు ప్రవేశపెట్టినతర్వాత చాలామంది వృత్తినికోల్పోయారని, నష్టపడినవారి శ్రేయస్సుకై తగు చర్యలను ప్రభుత్వం సమకూర్చలేక పోయిందని సంఘాధ్యక్షుడు, తదితర సభ్యులు తెలియజేశారు. ఈ ఉత్తర్వు అమలులోకివచ్చిననాటినుంచి అఖిలభారత సరఫా సంఘం, రాష్ట్ర సంఘాలు శాంతియుత సద్పద్ధతులద్వారా ఎలా ఆందోళనచేస్తూ వచ్చిందీ వివరించారు.

బంగారం వ్యాపారంలోస్తబ్ధత ఏర్పడడంతో, అమ్మకం పన్ను, ఆదాయంపన్ను మొదలగువాటి ద్వారా ప్రభుత్వానికివచ్చే ఆదాయంకూడా బాగా తగ్గిందని వివరించారు.

ఈ ఉత్తర్వును అత్యవసరచర్యగా శ్రీమురార్జీ ప్రవేశపెట్టగా, శ్రీ కృష్ణమాచారి శాశ్వతంగా కొనసాగించడానికై శాసనం చేయదలిచారని ఆయన పేర్కొన్నారు.

శ్రీ కామరాజ్ భువనేశ్వర్‌కు వెళ్లేటప్పుడు జనవరి నాలుగున గుంటూరు వ్యాపారస్థులు,వారి సాధక బాధకాలను గురించి వివరిస్తూ ఒకవిజ్ఞాపనను అందజేశారన్నారు.

బొంబాయిలో ఈనెల18, 19 తేదీలలో అఖిలభారత సరఫాసంఘం సమావేశమై భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందిస్తుండన్నారు. ఆంధ్రప్రదేశ్‌నుంచి కేంద్రసంఘ కార్యవర్గసభ్యుడైన శ్రీ సంపత్‌కుమార్ (రాజమండ్రి) ఆ సమావేశానికి హాజరవుతారన్నారు. కోటిమందిసంతకాలతో పార్లమెంట్‌కు ఫిబ్రవరి పదిన కేంద్రసంఘం ఒక విజ్ఞాపనను సమర్పిస్తుందన్నారు. ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ సంఘం పదిలక్షలసంతకాలను సేకరించిందని, ఇంకాసంతకాల ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు.

ఇతర ప్రాంతాలలో

బొంబాయి, జనవరి 10:— బంగారం కంట్రోలు ఉత్తర్వును రద్దుచేయ వలసినదిగా కోరుతూ నిన్న ఇచ్చట స్వర్ణకారులు, నగల వ్యాపారులు "నిరసనదినం" జరిపారు.

మద్రాసులో

ఈనగరంలో నగల వ్యాపారస్థులు నిన్నహర్తాళ్ చేశారు. రెండువందల యాభైకిపైగా నగలకొట్లు మూసివేశారు. పరిసర పట్టణాలలో కూడ హర్తాళ్ జరిగింది.

తిరుచిరపల్లిలో

తిరుచిరపల్లిలో బంగారం కంట్రోలు ఉత్తర్వుకు నిరసనగా నగల వ్యాపారస్థులు, స్వర్ణకారులు హర్తాళ్ జరిపారు.

మధురైలో

మధుర, జనవరి 9:— మధురై నగలవర్తకులు, బులియన్ వ్యాపారస్థుల సంఘం హర్తాళ్ జరిపారు. బంగారం కంట్రోల్ ఉత్తర్వును రద్దు చేయాలని కోరుతూ తీర్మానాన్నిచేశారు.

• • •

ఇదే కోరికను పురస్కరించుకొని క్విలన్‌లో నిన్న హర్తాళ్ జరిగింది. నగరంలో వున్న 25 దుకాణాలు మూసివేయ బడ్డాయి. బళ్లారిలో కూడా హర్తాళ్ జరిగింది.

నెలాఖరులోగా స్వర్ణకారులకు సర్టిఫికెటు

హైదరాబాద్, జనవరి 9:— స్వయంగా బంగారం పనులను చేసుకోదలచిన స్వర్ణకారులకు సర్టిఫికెట్లను జారీచేస్తామని నిన్న ఇక్కడ బంగారం కంట్రోల్ ఆఫీసు ప్రతినిధి ఒకరు చెప్పారు.

జనవరి పదిహేనులోగా పోస్టాఫీసుల నుంచి దరఖాస్తు ఫారాలను పొందవచ్చుననీ, ఈనెలాఖరులోగా రెవిన్యూ ఇనస్పెక్టరులు, సర్టిఫికెట్లను ఇవ్వగలరని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

నేపాల్ ప్రాంతంలో పడవ ప్రమాదం

ఖాట్మండూ, జనవరి 10:— ఫత్తా వమీ సానదిలో నిన్న ఒక పడవ తలక్రిందులైన ఫలితంగా ముగ్గురు కనిపించడం లేదని తెలిసింది.

హైదరాబాద్, జనవరి 9:— ముషీరాబాద్ ప్రాంతంలో బసవయ్య (30) అనే వారు బుధవారంనాడు విద్యుదాఘాతంవల్ల మృతి చెందాడు.

దక్షిణ రైల్వే గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నం. 88

గుంతకల్లు, దక్షిణరైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్సు) (బ్రాంచి) దిగువ పనులకు వేరువేరుగ సీలువేయబడిన టెండర్లను 22—1—1964 సా. 4—00 గంటలవరకు కోరుచున్నారు.

వరుస నం.	వివరణ	పనియొక్క సుమారు విలువ రు.	ధరావతు సొమ్ము రు.	టెండరు ఫారంఖరీదు రు.
1.	హాస్పేట — మూడవ తరగతి వెయిటింగ్ హాలు, బుకింగ్ ఆఫీసుకు తలపెట్టబడిన అభివృద్ధి పనులు.	38,230—	956—	10—

గుంతకల్లు, దక్షిణరైల్వే, డివిజనల్ పే మాస్టరుకు టెండరు ఫారము ఖరీదు చెల్లించుటకు కడపటి తేదీ, వేళ.	21—1—64 ఉ. 11—00 గం. లు.
గుంతకల్లు, దక్షిణరైల్వే, డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్సు) (బ్రాంచి) చే టెండరు ఫారము జారీచేయబడుటకు కడపటి తేదీ, వేళ.	21—1—64 మ. 12—00 గం. లు.
గుంతకల్లు, దక్షిణరైల్వే, డివిజనల్ పే మాస్టరువద్ద ధరావతు సొమ్ము చెల్లించుటకు కడపటి తేదీ, వేళ.	21—1—64 సా. 3—00 గం. లు.
టెండర్లు తెరచు తేదీ	22—1—64 సా. 4—05 గం. లు.

ఇతర వివరములు, టెండరు ఫారము (ఒకరిది మరొకరికి మార్చుకొనగూడదు) టెండరు ఫారము ఖరీదును గుంతకల్లు, దక్షిణ రైల్వే, డివిజనల్ పే మాస్టరుకుగాని, దక్షిణ రైల్వేలోని ఏ స్టేషన్‌మాస్టరుకుగాని చెల్లించి ఆ రసీదును హాజరుపెట్టి గుంతకల్లు, దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్సు) (బ్రాంచి) వద్దనుంచి పొందవచ్చును.

పిడుగురాళ్ళ పంచాయతీ సమితి

టెండరు నోటీసు

Rc. 15/64A dated 8-1-64.

పిడుగురాళ్ల పంచాయతీ సమితిలో రిజిస్టరు అయిన కంట్రాక్టర్ల వద్దనుండి యీ దిగువ వుదహరించబడిన పనికిగాను నిర్ణీత ఫారంలో శీలువేసి టెండర్లు పిడుగురాళ్ల పంచాయతీ సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే సదరు పంచాయతీసమితి ఆఫీసులో ది 18-1-1964 తేదీ సాయంత్రము 4—00 గంటలకు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 5—00గంటలకు ఆ టెండరుదార్ల సమక్షములో ఆ టెండర్లు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే తెరువబడును.

టెండరు ఫారంలు, స్పెసిఫికేషనులు పిడుగురాళ్ల పంచాయతీ సమితి ఆఫీసు పనిచేయు కాలములో ది 15—1—64 నుండి 17—1—64 తేదీ వరకు అమ్మబడును. టెండరుఫారం ఖరీదు మొత్తమును పిడుగురాళ్ల పంచాయతీ సమితి జనరల్ ఫండున్నకు కట్టిన చలానాను అప్లికేషన్‌తో జతపరచి టెండరు ఫారంలు పొందవచ్చును. యీ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు,సాల్‌వెన్సి సర్టిఫికెటు, ప్రథమ ధరావత్తు కట్టిన చలానా టెండరుతో జతపరచ వలయును. సకాలములో చేరని టెండర్లు పరిగణించబడవు.

వ. నం.	పనిపేరు.	ఎస్టిమేటు మొత్తము	కంట్రాక్టు పద్ధతి	టెండరు ఫారం ఖరీదు	ప్రథమ ధరావతు	చేయవలసిన ప్రదేశము	కాలపరిమితి
1.	జూలకల్లు గ్రామములో పిడుగురాళ్ల పంచాయతీ సమితి హాయ్యర్ ఎలిమెంటరీ పాఠశాల మరమ్మతు	7800—	యల్. యస్.	5—10	195—	జూలకల్లు	నాల్గు మాసములు

(సం) యం. తిరుపతిరాయుడు,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు - ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు

కొత్తగూడెం థెర్మల్ స్కీము

TENDER NOTICE NO: CEC/KTS/1/Dt. 6-1-64.

దిగువ తెలిపిన పనులకు సీల్డు టెండర్లు హైదరాబాద్, 5—9—261 కింగ్‌కోటి రోడ్డు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు చీఫ్‌యింజనీరు,సివిల్,చే ఆయనఆఫీసులో31—1—64 మ. 3 గం. వరకు తీసుకొనబడును.

	పనిపేరు.	లక్షల రూపాయలలో పనుల సుమారు విలువ.	టెండరు ఖరీదు.	ధరావతు సొమ్ము డిపాజిట్టు.	పనులు ముగింపవలసిన కాలము
1.	కొత్తగూడెం తాలూకా పాలొంచలో హాస్టల్ నిర్మాణము.	1.90	10—00	4750—	30—6—64
2.	పాలొంచలో రెస్టు హౌసు నిర్మాణము.	1.07	10—00	2675—	30—6—64

2. కంట్రాక్టు ఫారం — అంప్సం.
3. టెండర్లు పెట్టదలచినవారు వివిధ బిల్డింగులకు అవసరమైనన్ని టెండరు స్పెసిఫికేషనులు లిఖితపూర్వకమైన దరఖాస్తుమీద తాము ఏ బిల్డింగుకు టెండరు పెడుతున్నదీ నిర్దేశిస్తూ, 16—1—64 నుంచి ఆఫీసు వేళలలో హైదరాబాద్—1, కింగ్‌కోటి రోడ్ 5—9—261, సివిల్, చీఫ్ యింజనీరునుంచి పొందవచ్చును. ఒక్కొక్క టెండరు స్పెసిఫికేషన్ ఖరీదుక్రింద పైన తెలిపిన సొమ్ముకు, కొత్తగూడెం తాలూకా, పాలొంచ, కొత్తగూడెం థెర్మల్ స్కీం, సివిల్, సూపరింటెండింగ్ యింజనీరుపేర, క్రాసుచేసిన డిమాండు డ్రాఫ్టు దరఖాస్తుతో జతపరిచి పంపవలెను. క్రాసుచేసిన డిమాండు డ్రాఫ్టు హైదరాబాద్ స్టేట్ బ్యాంకుకుగాని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాకుగాని, ఏ యితర షెడ్యూల్డు బ్యాంకుకుగాని చెందివుండి కొత్తగూడెం, హైదరాబాద్ స్టేట్‌బ్యాంకులో చెల్లింపబడదగి వుండవలెను. సేల్సుటాక్సు క్రింద 20 న. పై. విడిగా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులోగాని, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, ఆంధ్రప్రదేశ్‌లో ఏ ట్రెజరీ ఆఫీసులోగాని "XIII—Other taxes and duties' అకౌంటు హెడ్ క్రింద చెల్లించి సదరు చలాను జతపరచవలెను. సేల్సుటాక్సు, స్పెసిఫికేషను కొరకు దరఖాస్తుతో కలిపి పంపవలెను. పై డిమాండు డ్రాఫ్టు, చలాను లేకుండ టెండరు స్పెసిఫికేషనుకు పంపే దరఖాస్తు గమనింపబడదు. మణి ఆర్డర్లుగాని చెక్కులుగాని అంగీకరించబడవు.
4. టెండరుదారు ధరావతు సొమ్ము కొత్తగూడెం, హైదరాబాద్ స్టేట్‌బ్యాంకులో చెల్లింపబడేట్లు, పాలొంచ, కొత్తగూడెం థెర్మల్ స్కీం, సివిల్, సూపరింటెండింగ్ యింజనీరు పేర డిమాండు డ్రాఫ్టు తీసుకొని దానిని టెండరుతో జతపరిచి పంపవలెను.
5. టెండర్లు 31—1—64 మ. 4 గం. కు దిగువ సంతకందారుచేగాని ఆయన నామినీచే గాని హాజరైన టెండరుదారుల లేదా అధికారము పొందినవారి ప్రతినిధుల సమక్షమున తెరవబడును.

Telegram: HYDRAULICS.
Tele Phone: 33954

కే వి. శ్రీనివాసరావు.
చీఫ్ యింజనీర్ (సివిల్).

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

7 హెచ్. ఆర్. రష్టన్ ఆయిల్ ఇంజను 45 హెచ్. పి. మంచి కండిషన్‌లో, వడుచున్నది. వివరములకు ఎ. ఆర్. నరసింహన్, కాక్ స్ట్రీట్, మధురాంతకం.

ఆశ్వా పొగాకు వరివిత్తనాలు ఎస్.ఎల్. నెం 19 (తోకసన్నాలు), ఎస్.ఎల్.నెం. 16 (ఎర్ర వడ్లు), మరియు GAINT NAPIER గడ్డి కటింగ్స్ కూడ దొరకును.
కావలసిన వారు:—
కొటగడ్డ మోహనదాస్,
పటమట, విజయవాడ—6.

ఏజంట్లు కావలెను

అడ్వర్టయిజింగ్ కాగితపు విసినకర్రల ఆకర్షణీయమైన డిజైన్లు ఆవేకరకాలలో లభిస్తున్నవి. ఆసక్తిగలవారు, అనుభవముగల ఏజంట్లు దయచేసి ఇంగ్లీషులో వ్రాయండి.
Chitralaya Printing Corporation,
Sivakasi, S. India.

మా వెనిస్ వాచీలు, క్లైంపీసులు వగైరా కు వాచి 1 కి రు. 20-ల కమీషనుమీద ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. ఉచితపు క్యాటలాగ్‌కు, కమీషన్ షరతులకు వ్రాయండి
VENICE WATCH SERVICE,
Post Box No 3623,
GIRGAON, BOMBAY-4

చిట్ టెండరు నోటీసు

టి. నెం. 7/63—64
గుంటూరు జిల్లా పరిషత్
ఇంజనీరింగ్ యూనిట్, గుంటూరు—4.

ది. 29—1—64 సాయంత్రము గం. 3—00 లకు జిల్లా పరిషత్ రోడ్లు, స్కూళ్ళు భవనముల తాలూకు రిపేర్లు పిలువబడిన టెండర్లు గుంటూరు జిల్లాపరిషత్ కంట్రాక్టర్లనుండి తీసుకొనబడును. ఆరోజు సాయంత్రమే గం. 3—30 లకు తెరువబడును.

టెండరు షెడ్యూలు ఖరీదు "గుంటూరు జిల్లా పరిషత్ జనరల్ ఫండ్స్" (టెజరీలోగాని లేక గుంటూరు స్టేటు బ్యాంకులోగాని చలానా కట్టి, దరఖాస్తులు పెట్టినవారలకు (ఆఫీసు పని చేయు కాలములో) ది. 18—1—64 నుండి ది. 28—1—64వరకు టెండరు షెడ్యూలు యివ్వబడును.

టెండరు ఫారముతో గత సం. తాలూకు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు కూడా జతపర్చవలెయును. టెండరు పిలువబడు పనుల వివరములు, ప్రతి టెండరు షెడ్యూలు వెల మొదలగు వివరములు తెలుసుకొనుటకు ఆఫీసు నోటీసు బోర్డు చూచుటగాని, లేక టెండరు నోటీసు బోర్డు చూచుటగాని, లేక టెండరు నోటీసు కాపీ పంపవలసినదిగా అభ్యర్థిస్తూ దరఖాస్తులు పెట్టుకొనుటగాని చేయవలయును.

(సం) ఎం. వి. జి. శాస్త్రి,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
జిల్లాపరిషత్, గుంటూరు.

పుస్తకములు

తెలుగులో కొత్తకాటేజి ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్న తరహా లాభసాటి పరిశ్రమలు వివరించబడ్డవి. 854 పేజీలు. రు 13— ఇంగ్లీషులో రు 12—50పోస్టేజి రు. 1—61
COTTAGE INDUSTRY (P.N. 74)
P.B. 1262, Jumna Road, Delhi.

అమ్మకము

లారీ వేలం అమ్మకము

వరంగల్ జిల్లా మానుకోటలో 20—1—64 కిలారి వెంకట సుబ్బయ్య గారి యింటి వద్ద లారీ అమ్మబడును. లారీ నంబరు. ఏ పి. కె 2465, మోడల్ 1942 ఫోర్డు, పెర్కిన్సు డీసెలు యింజను 6 కొత్తవి టైర్లు మంచి కండిషనులో వున్నది. పాటకొలమందు రు. 1000 డిపాజిట్టు చేసి పాట తరువాత ¼ వంతు సొమ్ము కట్టవలెను మిగతా పైకం 30 తేదీలోగా చెల్లించిఅండి తీసుకపోవలెను
కిలారి వెంకటసుబ్బయ్య

టెండరు నోటీసు

ది గుంటూరు జిల్లా కో ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, తెనాలి

గుంటూరుజిల్లా కో ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, గుంటూరు బ్రాంచియొక్క ఆఫీసు భవన నిర్మాణమునకు ది.18 1 64 తేది సాయంత్రము 3 గంటల లోపుగా యీ దిగువ ఫారములో టెండర్లు దాఖలు చేయుటకు కోరబడుచున్నది

భవనము ఖరీదు (ఎస్టిమేటు)
రు 35,000—00

దరఖాస్తుదారు టెండరు ఫారముతోసహా రు. 1000—00 లు యినిషియల్ డిపాజిట్టు గుంటూరు బ్రాంచిలోగాని, తెనాలి హెడ్‌ఆఫీసులోగాని, ముందుగా చెల్లించి రసీదు టెండరుతో గుచ్చి తెనాలిహెడ్ ఆఫీసులో దాఖలు చేయవలెను.

బ్యాంకు డ్రాఫ్టు గానీ, చెక్కులు గానీ చెల్లనేరవు.

గెలుపొందిన టెండరుదారు మిగతా ఎర్నెస్టు డిపాజిటు క్రింద రు. 1000—00 లు చెల్లించవలెను.

టెండరు ఫారము:—

1. దరఖాస్తుదారునిపేరు:—
2. చిరునామా:—
3. టెండరు డిపాజిట్టుక్రింద చెల్లించినతేది మొత్తం:—
4. టెండరు దాఖలుచేసిన తేది:—

వర్కు షెడ్యూలులో కొటేషన్లు యివ్వడమైనది. టెండరు షరతులకు లోబడి టెండరు దాఖలు చేయుడమైనది.

దరఖాస్తుదారు సంతకము.

షరా:—వర్కు షెడ్యూలు కాపీ ఒకటికి రు 5— చెల్లించి, తీసుకోవలెను. అవసరమగు వారికి ప్లానుగూడ రు. 10—ఖరీదుతో సప్లయి చేయబడును. మిగతా విషయములు తెలుసుకొన గోరువారు ఆఫీసు పనివేళయందు— హెడ్డాఫీసు—తెనాలి—శక్రటరీగారిని కలుసుకొని సంప్రదింపవచ్చును.

ప్రెసిడెంటు.

అంతరిక్షంలోకి మానవుడు ప్రయోగించిన వస్తుతతి

కృత్రిమ ఉపగ్రహాలతోసహా ప్రస్తుతం400పైగా భూమిచుట్టూ పరిభ్రమిస్తున్నవట

లండన్, జనవరి 10.—మానవుడు సృష్టించిన కృత్రిమ ఉపగ్రహాలు, తదితర వస్తువులు అనేకం 400 లకు పైగా ఇప్పుడు అంతరిక్షంలోకి భూమిచుట్టూరా పరిభ్రమిస్తూనా యి.

వాటిలో అనేక వస్తువులు 100 సంవత్సరాలకు పైగా నిర్ణీత కక్ష్యలలోకి పరిభ్రమిస్తూ ఉండవచ్చునని బ్రిటిష్ విమానయాన విజ్ఞానానికి సంబంధించిన పత్రిక 'ఫ్లైట్' నేడు ఒక వ్యాసంలో పేర్కొనది.

1957 అక్టోబర్ 4 వ తేదీన సోవియెట్ యూనియన్ తొలిసారిగా ప్రయోగించిన స్పుట్నిక్ మొదలుకొని ఇంతవరకు జరిగిన అంతరిక్ష ప్రయోగాల జాబితాను వివరిస్తూ కృత్రిమ ఉపగ్రహాలతో సహా పేలిపోయిన రాకెట్ల చివరిదశ ఖాళీ విభాగాలు, అనేక లోహశకలాలు అనేకంఅంతరిక్షంలో తిరుగాడుతున్నవని ఈ పత్రిక వ్రాసింది.

అంతరిక్షంలోకి మానవుడు ఇంతవరకు ప్రయోగించిన వస్తువులు దాదాపు 750 వరకు ఉన్నవని, అయితే ఉపగ్రహాలలో ఎక్కువభాగం అంతరిక్షంలో చాలా తక్కువ ఎత్తుకు ప్రయోగించడంవల్ల వాతావరణం ఒత్తిడికి గురియై అతిత్వరలోనే అవి పేలిపోయినవని ఈ పత్రిక వ్రాసింది.

అంతరిక్షంలో తిరుగాడుతూ, మరుగున పడిపోయిన ఈ లోహశకలాలు చంద్రలోకానికి ప్రయాణంచేసే నౌకలను ఢీకొనే ప్రమాదం ఉన్నదేమో కనుగొనడానికి భవిష్యత్తులో ఒక అన్వేషక ఉపగ్రహం ప్రయోగించబడవచ్చునని ఈ పత్రిక వ్రాసింది.

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, జనవరి 10.—

వెండి 1 కిలోగ్రాం	255—00
" చిల్లర 10 గ్రాములు	2—60

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ కెర్నల్సు కోరమాన్ టెండర్ పీనట్సు)	72—50
వేరుశనగనూనె ఎక్స్ట్రా పన్నుతో మద్రాసు గోడవును వద్ద	175—00
తిరువత్తూరు అముదము ఎక్సు) మద్రాసు గోడవున్	140—00
కొబ్బరినూనె (16.06 కె జి.ఎస్)	49—75
రాజా ఆరోస్	48—75
వేరుశనగ కేక్	28—25

కొయ్యలగూడెంలో కుటుంబనియంత్రణ ప్రచారం

కొయ్యలగూడెం, జనవరి 6 :— కొయ్యలగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ అమలేశ్వరరావు అధ్యక్షతను కుటుంబ నియంత్రణ సభలు జరిగినవి.

శ్రీతానికి వెంకటరత్నంసభను ప్రారంభించారు. హెల్త్ విజిటర్లు పలువురు కుటుంబ నియంత్రణ గురించి ఉపన్యసించారు.

ప్రేమ్‌బాసిన్ ప్రకటనపై వ్యాఖ్యానానికి శ్రీ మెహతా నిరాకరణ

బొంబాయి, జనవరి 9:— ప్రజాసోషలిస్టు పార్టీనుంచి తనను తొలగించే అవకాశం కలదని నిన్న న్యూఢిల్లీలో ప్రధానకార్యదర్శి శ్రీ ప్రేమ్‌బాసిన్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించడానికి ప్లానింగ్‌కమిషన్‌ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్‌మెహతా నేడు నిరాకరించారు.

బట్టల పరిశ్రమకు రెండవ వేజ్‌బోర్డు

బొంబాయి, జనవరి 8:— కాటన్‌మిల్లు పరిశ్రమకు రెండవ వేజ్‌బోర్డును నియమించడానికి అఖిలభారత కాటన్ మిల్లులపై ఫెడరేషన్ సూత్రప్రాయంగా అంగీకరించింది. మొదటి వేతన నిర్ణాయకసంఘం, 1960 లో కొన్ని కేంద్రాలలో కార్మికులకు ప్రాథమిక జీతాలను 6 రూపాయలు ఎక్కువచేసింది.

టెండరు నోటీసు

నాయుడుపేట పంచాయతీ

నెల్లూరు జిల్లా, నాయుడుపేట పంచాయతీకి చెందిన ఈ దిగువ పనులకుగాను టెండర్లు 17—1—64 తేది సాయంత్రము 4 గంటలవరకు పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే గాని, వారిచే అధికారము పొందినవారిచేగాని తీసికొనబడును. అదే తేదీన సా. 4—30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. డిపాజిట్టు చెల్లించి రసీదుపొంది, ఆ రసీదును టెండరు ఫారమునకు జతపరచి పంపవలెయును. ఇతర వివరములను పంచాయతీ పనిచేయు వేళలలో తెలిసికొనవచ్చును.

ప. నెం.	పని వివరములు.	ఎస్టిమేటు మొత్తం.	కట్టవలసిన డిపాజిట్టు
1.	శ్రీ యం. కోటిలింగం సెట్టిగారి ఇంటి నుండి మెయిన్ డ్రైన్‌లో కలిసికొనునట్లు డ్రైన్ కట్టుట —	రు. 400—	రు. 20—
2.	దండువారి వీధిలోని మెయిన్ డ్రైన్‌నుండి చీమకుర్తి కస్తూరమ్మ ఇంటివరకు డ్రైన్ కట్టుట —	రు. 500—	రు. 25—
3.	శ్రీ గెరికి వెంకయ్య ఇంటినుండి ముత్త రాజుపాలెం బావివరకు 9'' — డ్రైన్ కట్టుట.	రు. 600—	రు. 30—
4.	3 వ వార్డులో షేక్ ఖాశిం ఇంటినుండి కటారి చెంగయ్య ఇంటివరకు 9'' — డ్రైన్ కట్టుట —	రు. 600—	రు. 30—
5.	5 వ వార్డులో గోవిందమ్మ ఇంటినుండి నాస్పగరం సుబ్బరామయ్య ఇంటివరకు 9''—డ్రైన్ కట్టుట.	రు. 700—	రు. 35—
6.	3 వ వార్డులో కవసానివారి సందులోగల పంచాయతీ బావినుండి మెయిన్ డ్రైన్ వరకు డ్రైన్ కట్టుట —	రు. 700—	రు. 35—
7.	2 వ వార్డులో మహమ్మదీయపాలెంలోని పంచాయతీ బావినుండి శ్రీ దేవతా వేణు గోపాల్‌సెట్టి ఇంటివరకు 9''— డ్రైన్ కట్టుట —	రు. 700—	రు. 35—
8.	(బోర్డుమ్యాల్ సందులో) చీమకుర్తి కస్తూరమ్మ ఇంటినుండి బ్రాహ్మణ వీధి మెయిన్ డ్రైన్‌వరకు డ్రైన్ కట్టుట—	రు. 700—	రు. 35—
9.	యల్. రాంసింగ్ ఇంటినుండి పఠాన్ బడేసాహెబు ఇంటివరకు 9''—డ్రైన్ కట్టుట.	రు. 800—	రు. 40—
10.	చుండూరు కేశవులు ఇంటినుండి (దేవాలయం సందులో) బ్రాహ్మణ వీధి మెయిన్ డ్రైన్‌వరకు డ్రైన్ కట్టుట —	రు. 900—	రు. 45—
11.	సినిమాహాలు కల్వర్టునుండి మెయిన్ డ్రైన్‌వరకు 9''— డ్రైన్ కట్టుట—	రు. 900—	రు. 45—
12.	పైట్లవారి సందులోని పంచాయతీ బావినుండి షేక్ దస్తగిరి సాహెబ్ అంగడి వరకు డ్రైన్ కట్టుట —	రు. 900—	రు. 45—
13.	కొటూరు అల్లయ్య ఇంటినుండి కొటూరు వెంగయ్య ఇంటివరకు 9''— డ్రైన్ కట్టుట —	రు. 900—	రు. 45—
14.	సినిమాహాలు కల్వర్టునుండి షేక్ కరీం సాహెబ్ ఇంటివరకు 9''— డ్రైన్ కట్టుట —	రు. 1000—	రు. 50—
15.	6 వ వార్డులో ఆర్. కోదండరామయ్య ఇంటినుండి మెయిన్ డ్రైన్‌వరకు 9''— డ్రైన్ కట్టుట —	రు. 1000—	రు. 50—
16.	3 వ వార్డులో పంచాయతీ బావినుండి గునుపూటి వరమ్మ ఇంటివరకు 9'' — డ్రైన్ కట్టుట —	రు. 1100—	రు. 55—
17.	దండువారి వీధిలోని, పంచాయతీ బావి నుండి దేవిసెట్టి చినవెంకటసుబ్రహ్మణ్యం అంగడివరకు 9''—డ్రైన్ కట్టుట —	రు. 1200—	రు. 60—
18.	5 వ వార్డులో కరీంబాయిగారి సుబ్బన్న ఇంటినుండి అంకమ్మ గుడివరకు 9''— డ్రైన్ కట్టుట —	రు. 1200—	రు. 60—
19.	3 వ వార్డులో యం. సీతాపతి ఇంటినుండి కంపౌండర్ మస్తాన్ ఇంటివరకు 9''— డ్రైన్ కట్టుట —	రు. 1200—	రు. 60—
20.	5 వ వార్డులో సినిమాహాలు నుండి వల్లభొట్ల నాగరత్నం ఇంటివరకు 9'' డ్రైన్ కట్టుట —	రు. 1300—	రు. 65—
21.	బి. డి. ఒ. ఆఫీసువద్దనున్న పంచాయతీ బావినుండి మెయిన్ డ్రైన్‌వరకు 9''— డ్రైన్ కట్టుట —	రు. 1300—	రు. 65—
22.	4 వ వార్డులో గుంటూరు ఆదిశేషయ్య ఇంటినుండి హెడ్‌మాస్టరు బాబు జాకబ్ ఇంటివరకు 1'—6''—డ్రైన్‌కట్టుట-	రు. 1400—	రు. 70—
23.	వారిసెట్టి యానాదమ్మ ఇంటినుండి బజారులోని శ్రీరామమందిరం వరకు 9''—డ్రైన్ కట్టుట —	రు 1600—	రు. 80—
24.	3 వ వార్డులో పిల్లారి గుడినుండి పోలీసు స్టేషన్‌వరకు 1'—0''—డ్రైన్‌కట్టుట-	రు. 2000—	రు. 100—
25.	4 వ వార్డులో పార్థసారధి ఇంటినుండి గుంటూరు ఆదిశేషయ్య ఇంటివరకు 1'—0''—డ్రైన్ కట్టుట —	రు. 2600—	రు. 130—
26.	పంచాయతీ కూరగాయల మార్కెట్టు నుండి వినవాల కాలువ కల్‌వర్టువరకు 1'—0'' డ్రైన్ కట్టుట (తూర్పుప్రక్క)	రు. 3700—	రు. 185—
27.	పంచాయతీ కూరగాయల మార్కెట్టు నుండి వినవాల కాలువ కల్‌వర్టు వరకు 1'-0''-డ్రైన్‌కట్టుట (పడమరప్రక్క)	రు. 3700—	రు. 185—
28.	శ్రీ అల్లాడి ఆదినారాయణ ఇంటినుండి పంచాయతీ బావినుండి 1'—0''-డ్రైన్ శ్రీరామమందిరం వరకు డ్రైన్‌కట్టుట—	రు. 3800—	రు. 190—
29.	గాంధి మందిరంనుండి సినిమాహాలు వరకు మెటల్ రోడ్డు వేయుట.	రు. 1800—	రు. 90—
30.	6' పంచినీటి బావిని కుమ్మర వీట్లవద్ద కట్టుట —	రు. 1700—	రు. 85—
31.	రాజగోపాలపురం నాల్గవ వీధిలో గ్రావెల్ రోడ్డు వేయుట —	రు. 2000—	రు. 100—

(సం) ఎస్ రామకృష్ణారెడ్డి.
ఎగ్జిక్యూటివు ఆఫీసరు

ట్యునీసియాలో చైనా ప్రధానికి చుక్కెదురు

చైనా వైఖరితో అన్నిటా తాము ఏకీభవించడం లేదని ప్రెసిడెంట్ బౌర్గిబా ప్రకటన

కర్తాగ్, జనవరి 10:— ట్యునీసియా, చైనాల స్నేహమంటే చైనా వైఖరితో ట్యునీసియా అన్నిటా ఏకీభవిస్తున్నట్లు అర్థం చెప్పుకొనరాదని ట్యునీషియా ప్రెసిడెంటు హబీబ్ బర్గ్విబా నొక్కి వక్కాణించారు.

చైనా ప్రధాని చౌ ఎన్—లై గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో ఆయన ప్రసంగిస్తూ "స్నేహభావంతోనే ముక్కుసూటికి ఎట్టి దాపరికంలేకుండా తా నొక విషయం స్పష్టం చేయదలిచానని, చైనాతో ట్యునీషియా స్నేహం వాంఛిస్తున్నదీ అంటే దాని అర్థం చైనా విధానా లన్నింటితో ట్యునీషియా ఏకీభవిస్తున్నదని భావించరాదని స్పష్టీకరించారు. సరిహద్దు వివాదాలను బలప్రయోగంద్వారా పరిష్కరించుకొనే విధానానికి, మానవజాతికి ఆశాజ్యోతిగా ఉన్న అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధాన్ని వ్యతిరేకించడానికిట్యునీషియాసమ్మతించజాలదని ట్యునీషియా ప్రెసిడెంటు నొక్కి వక్కాణించారు.

ఆయనిలా ప్రకటించడంతో తబ్బిబ్బుపడిన చైనా ప్రధాని తాను అంతకుముందు సిద్ధం చేసుకొన్న ఉపన్యాసాన్ని చదవడం మానుకొని ఇలా సమాధాన మిచ్చారు:

"అన్ని సమస్యలపై మనం ఏకీభవించడం లేదని మీా రంటున్నమాట నిజమే, మాస్కో ఒప్పందం తదితర విషయాలపట్ల మనం ఏకీభవించడం లేదనే మాట సత్యమే. కాని మనం ప్రత్యక్ష సంబంధంద్వారా ఉభయులకు సంబంధించిన సమస్యలను గురించి చక్కగా అవగాహన చేసుకోగలం."

ఆల్బేనియానుంచి విమానంలో చైనాప్రధాని ఇచ్చటకు వచ్చారు. ఆయనవెంటచైనా విదేశాంగమంత్రి చెన్‌యీా ఉన్నారు. చౌ ఎన్—లై ట్యునీషియా నాయకునితో రాజకీయ సంప్రదింపులు జరిపారు.

గోవా సమస్య

పి. ఎస్. పి. ఛైర్మన్ వివరణ

పాంజిమ్, జనవరి 9:— మహారాష్ట్రలో గోవా విలీనీకరణను వ్యతిరేకించే వేర్పాటువాదులను బలపర్చే ఎట్టి చర్యకు తమపార్టీ పాల్పడదని నిన్నరాత్రి ఇక్కడ ప్రజాసోషలిస్టుపార్టీ ఛైర్మన్ శ్రీ జోషీ స్పష్టీకరించారు.

ఈ గోవా రాజకీయభవిష్యత్‌ను నిర్ణయించడానికి తిరిగి ఎన్నికలు జరిపే అవకాశం ఇండియా ప్రభుత్వానికి ఇవ్వడం జరుగదని, మహారాష్ట్రలో గోవాను కలిపివేయడానికే గోవాప్రజలు ఈమధ్య జరిగిన ఎన్నికలలో తీర్పుచెప్పారన్నది విస్పష్టమే నన్నారు.

మహారాష్ట్రవాది గోమంతక్‌పార్టీకి, పి. ఎస్. పి.కి మధ్యతలెత్తినక్లిష్టసమస్యను పరిష్కరించడానికి శ్రీ జోషీ బొంబాయినుంచి వచ్చారు.

శ్రీ జోషీ ముఖ్యమంత్రి బసకువెళ్లి చర్చలు జరిపారు

గోవా అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక

పాంజిమ్, జనవరి 10:— మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ సభ్యులు శ్రీ పి. పి. షిరోద్కర్, గోవా, డామన్, డయ్యూ అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నుకోబడ్డారు. ఈ పదవికి ఆయనొక్కరే నామినేషన్ దాఖలు చేశారు.

ప్రాచ్యవిజ్ఞానమహాసభపట విదేశప్రతినిధుల సంతృప్తి

న్యూ ఢిల్లీ, జనవరి 10:— అంతర్జాతీయ ప్రాచ్య విజ్ఞాన మహాసభ అద్భుతంగా ఫలప్రదంగా జరిగినదని మహాసభకు హాజరైన విదేశ ప్రతినిధులు నిన్న ఇచ్చట విలేఖరుల గోష్ఠిలో తమ సంతృప్తిని ప్రకటించారు. తూర్పు జర్మనీ ప్రొఫెసర్ దియమ్ ప్రసంగిస్తూ అన్ని విషయాలను చర్చించడానికి ఎంతో అవకాశం కలిగినదని, చర్చలు సంతృప్తికరంగా కొనసాగడమే కాక, సత్ఫలితాలు చేకూరాయని అన్నారు.

ఈ మహాసభలో అనేక నూతన విషయాలు చర్చకు వచ్చాయని, ప్రాచీన భారతదేశం ప్రాచీన ఈజిప్టు దేశాల ప్రజలకుగల సంబంధాలను గురించి సాకల్యంగా చర్చ జరిగిందని ఆరబ్ రిపబ్లిక్ ప్రతినిధి అన్నారు.

నిరుడు మాస్కోలో జరిగిన మహాసభకు ఈ ఏడు ఢిల్లీలో జరిగిన మహాసభకు గల పోలికలను వివరించుతూ, నిరుటి మహాసభలో ప్రస్తుత సమస్యలకు, ఈఏటి మహాసభలో సంప్రదాయానికి ప్రాధాన్యం ఇవ్వబడినదని, సోవియెట్ ప్రతినిధుల పరిశీలనలో రాజకీయాభిమానం కనిపించినప్పటికీ, వా రీసారి నిర్వర్తించిన పాత్ర అద్భుతంగా ఉన్నదని బ్రిటిష్ ప్రతినిధి బాషా అన్నారు.

పరిగంగానదిలో పడవకు అగ్నిప్రమాదం

ఢాకా, జనవరి 9:— 60 మంది పీపాలు, పెట్రోలియం మోసుకు వెడుతున్న ఒక దేశవాళీ పడవ అగ్నిప్రమాదానికి గురిఅయి పరిగంగానదిలో గతరాత్రి మునిగిపోయింది.

ఈ ప్రమాదంలో 26 మంది గాయపడ్డారు. అందులో 6 గురికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

వేలాది ప్రజలు ఈ పడవ తగలబడటం ఒడ్డునుంచి నిస్సహాయులై చూశారు. పీపాలు ఒకటి తర్వాత ఒకటి బాంబులు మాదిరిగా పైకి లేచి బద్దలు అయినాయి.

అగ్నిమాపకదళం మూడు గంటలసేపు పనిచేసి మంటలను అదుపులోకి తెచ్చింది.

దేశానికి అంతటికీ ఒకే సాంఘిక న్యాయశాస్త్రం

అవసరమని శ్రీ ఛాగా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 10:— దేశాని కంతటికీ, ఏకైక సాంఘిక న్యాయ చట్టాలుండడం అవసరమని, నిన్న ఇచ్చట అంతర్జాతీయ ప్రాచ్య విజ్ఞాన సదస్సులో కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

"ముస్లిం న్యాయశాస్త్రంలో మార్పులు" అనే విషయంపై ఏర్పాటైన సదస్సుకు అధ్యక్షత వహిస్తూ ఇండియావంటి సెక్యూలర్ రాజ్యాంగంతో, సాంఘిక న్యాయం అంతట ఒకేరీతిగా వుండాలని, బహుభార్యాత్వం నిషేధించాలని ఆయన వక్కాణించారు.

టర్కీ రాయబారి ప్రసంగిస్తూ ఇండియాలో ముస్లింలు చాల సంవత్సరాలనుంచి అనేక మార్పులు చెందుతున్నదని, 1926 లో బహుభార్యాత్వం నిషేధింపబడినదని, ఇవి ఖురాన్‌కు వ్యతిరేకమని భావింపబడినదని అన్నారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ రాయబారి ప్రసంగిస్తూ 1923 లో ఈజిప్టు ముస్లిము న్యాయశాస్త్రానికి సంబంధించి అనేక మార్పులు తీసుకు వచ్చిందని, అన్నారు.

నడిసముద్రంలో భారతీయులను రక్షించిన రష్యన్ నౌక

టాస్ ప్రకటన

మాస్కో, జనవరి 9:— హిందూమహాసముద్రంలో పదిమంది భారతీయులను ఒక సోవియెట్ నౌక రక్షించినట్లు 'టాస్' వార్తాసంస్థ ప్రకటించింది. రక్షించబడిన వారిలో ఒక స్త్రీకూడా వున్నది.

శిథిల బోటుమీద ప్రాణాలను గుప్పిటలో పెట్టుకొని యీ పదిమంది భారతీయులు నడిసముద్రంలో వుండగా సోవియెట్ నౌకాధికారులు రక్షించారు. వీరందరు మాల్దీవులకు చెందిన భారతీయులని, వీరిలో ఎవరికి ఇంగ్లీషు కాని, ఏ ఒక్క యూరోపియన్ భాషకాని రాదని 'టాస్' వెల్లడిచేసింది.

ఇండియాకు ఆశాజనకమైన భవిష్యత్

గోర్ బూత్ విశ్వాసం

జోధ్‌పూర్, జనవరి 10:— భవిష్యత్ ఆశాజనకంగా వుండగలదని విశ్వసించడానికి 1963 లో కొన్ని సంఘటనలు జరిగినవని, 1962 లో అత్యవసర పరిస్థితినుంచి ఇండియా తట్టుకొని 1963 లో ఆశాజనకంగా ప్రవేశించినదని, ఇండియాలోని బ్రిటిష్ హైకమీషనర్ పాల్‌గోర్ బూత్ నిన్న ఇచ్చట అన్నారు.

ఏటా 6 వేలకోట్ల రూపాయల విలువగల వస్తువులను బ్రిటన్ దిగుమతి చేసుకొంటున్నదని, ఇండియా ఎగుమతులలోహెచ్చుభాగం ఏవంతుపరకు బ్రిటన్ దిగుమతి చేసుకొంటున్నదని వర్తకాన్ని పెంపొందించుకోవడమే బ్రిటన్ అభిమతమనీ ఆయన అన్నారు.

భోపాల్ ఫ్యాక్టరీవద్ద పికిటింగ్

భోపాల్, జనవరి 10:— యజమానులు కార్మికుల కోరికలు నెరవేర్చనందున నిన్న ఇచ్చట భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీవద్ద,కార్మికులు శాంతియుతంగా పికెటింగ్ ప్రారంభించారు ఫ్యాక్టరీ ద్వారాలవద్ద ఇద్దరు నిరసనవ్రతం మొదలుపెట్టారు. కార్మికుల కోరికలు నెరవేరకపోతే వచ్చేనెల 13 వ తేదీన జనరల్‌సమ్మె జరుగుతుందని ప్రతినెల నిరసనవ్రతాలు జరుగగలవని కార్మిక సంఘం ప్రకటించింది.

బెల్లం రవాణాపై నిర్బంధాల సడలింపు

ఉత్తర ప్రదేశ్, గుజరాత్ ఉన్నతాధికారాలు చర్చించగలరట

గోవిందపురగర్, జనవరి 10:— బెల్లం రవాణాపై నిర్బంధాలను సడలించే విషయమై చర్చించడానికి త్వరలో ఢిల్లీలో ఉత్తరప్రదేశ్, గుజరాత్ ప్రభుత్వాల ఉన్నతాధికారులు సమావేశం కాగలరని భావిస్తున్నారు.

కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు తాపీగా నిర్ణయం తీసుకున్నదని తెలుస్తున్నది

టెహరాన్, జనవరి 9:— టెహరాన్‌కు నైరుతి దిశను 87 మైళ్ల దూరంలోని సావే వద్ద ఒక ప్రయాణీకుల బస్సు తిరగబడి నీట పోవడంతో 11 మందిమాతులైనారు. తొమ్మండుగురు తీవ్రంగా గాయపడ్డారు.

పెకింగ్ ప్రభుత్వానికి ఫ్రాన్సు పరిగణన సమస్య

అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి వ్యాఖ్య

వాషింగ్టన్, జనవరి 10:— కమ్యూనిస్టు చైనాను ఫ్రాన్స్ గుర్తించడంవల్ల అమెరికాకు గాని, ఇతర స్వతంత్ర దేశాలకుగాని మేలు చేకూరుతుందని తాను భావించడంలేదని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ వ్యాఖ్యానించారు.

పెకింగ్ ప్రభుత్వాన్ని ఫ్రాన్స్ గుర్తించాలని సూచిస్తూ ఫ్రెంచి మాజీ ప్రధాని శ్రీ ఎడ్గార్ ఫారే ఇటీవల ఒక వార్తా పత్రిక ఇంటర్వ్యూలో వెల్లడించిన అభిప్రాయాలను గురించి పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ విదేశాంగశాఖ ప్రతినిధి పైవిధంగా వ్యాఖ్యానించారు.

విదేశాంగశాఖకు తెలిసినంతవరకు శ్రీ ఎడ్గార్ ఫారే సాధారణ పౌరుని హోదాలో ఈ అభిప్రాయాలను వెల్లడించినట్టు తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

అమెరికా ఖండాంతర క్షిపణులు

శక్తివంతమైనవి కాదని శ్రీ గోల్డ్‌వాటర్ చేస్తున్న ప్రకటనల ఖండన

వాషింగ్టన్, జనవరి 10:— అమెరికా ఖండాంతర క్షిపణులు తగినంత శక్తివంతమైనవి కాదని పేర్కొంటూ రిపబ్లికన్ పార్టీ సెనేటర్ శ్రీ బారీగోల్డ్ వాటర్ ఇటీవల చేసిన ప్రకటన పూర్తిగా అసంబద్ధమైనదని, రాజకీయంగా బాధ్యతారహితమైనదని, దేశభద్రతకు భంగం కలిగించేదిగా ఉన్నదని అమెరికా రక్షణమంత్రి శ్రీ రాబర్ట్ మెక్‌నమారా ఆరోపించారు.

అమెరికా రక్షణ వ్యయాన్ని తగ్గిస్తూ ప్రెసిడెంట్ జాన్సన్ ఇటీవల ప్రకటించిన ప్రతిపాదనలు అమెరికా తన రక్షణ విషయంలో ఖండాతర క్షిపణులపై ఎక్కువగా ఆధారపడవలసిన పరిస్థితిని తెచ్చిపెట్టగలవని సెనేటర్ గోల్డ్‌వాటర్ ఇటీవల ఐకప్రకటనలో పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

ఈ ఖండాంతర క్షిపణులు తగినంత శక్తివంతమైనవి కాదని, వీటిపై అంతగా ఆధారపడడానికి వీలులేదని కూడా ఆయన అన్నారట. వచ్చే ఎన్నికలలో ప్రెసిడెంట్ పదవికి పోటీ చేయడానికి శ్రీ గోల్డ్‌వాటర్ నామినేషన్‌కోసం ప్రచారం సాగిస్తున్న సంగతిపాఠకులకు విదితమే.

సమితికి ఇండొనీసియా ఫిర్యాదు

బ్రిటన్, మలేసియాలు దురాక్రమణ జరిపినవని

మిత్రరాజ్యసమితి,న్యూయార్క్, జనవరి 9— తమ భూభాగంపై బ్రిటన్, మలేసియాలు దురాక్రమణ జరిపినవని ఆరోపిస్తూ ఇండొనీసియా నిన్న తన ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ లాంబెర్టస్ పాలార్ద్వారా సమితి సెక్రెటరీ జనరల్ శ్రీ ఉ థాంట్‌కు ఒక లేఖను అందజేసింది.

బ్రిటిష్, మలేసియన్ విమానాలు ఇండొనీసియన్ వ్యోమతలాన్ని అతిక్రమించినవని, అలా అతిక్రమించిన విమానాలలో నాలుగు కూల్చివేయబడినవని ఇండొనీసియన్ ప్రతినిధి అన్నారు.

ఇండొనీసియన్ విమానాలు తమ భూభాగంపై దాడులు జరిపినట్లు మలేసియన్ ప్రతినిధివర్గ నాయకుడు దాతోహోంగ్ యార్—లిన్ క్రిందటివారం ఆరోపణలు చేసిన ధోరణిలోనే ఈ ఆరోపణలు చెయ్యబడినవి.

ప్రెసిడెంట్ మకాపాగల్‌కు సుకర్నో సూచన

మలేసియా విషయంలో జోక్యం పెట్టుకోవలదని

మనిలా, జనవరి 9:— మలేసియాపట్ల తన ప్రతిఘటన విధానాన్ని వదులుకోవలసినదిగా ఇండొనీసియాకు నచ్చచెప్పడానికి ప్రయత్నించవలదని ప్రెసిడెంట్ సుకర్నో ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ మకాపాగల్‌కు తెలియజేసినట్లు ఒక విశ్వసనీయ ఫిలిప్పీన్ వర్గంవారు అన్నారు.

ఇండొనీసియన్ ఫిలిప్పీన్ సంభాషణలు నేటి ఉదయం ప్రారంభమైనపుడు "మీారు మాకు ఈ విషయంలో ఏమీా చెప్పవద్దు ప్రతిఘటనను మాకు వదలివేయండి" అని శ్రీ సుకర్నో చెప్పారట.

జోర్హాట్ ప్రాంతం గ్రామంపై నాగాల దాడి

లక్షరూపాయలు నష్టం

జోర్హాట్, జనవరి 9 — జోర్హాట్‌నాగభూమి సరిహద్దు గ్రామమైన హాంచోహపై సాయుధులైన నాగాలు దాడిచేసి 83 ఇండ్లనూ, 20 ధాన్యగిడ్డంగులనూ, ఒక ప్రాథమికపాఠశాల భవనాన్ని తగులబెట్టి సర్వనాశనం చేసివేశారు వారు ఒక దేవాలయాన్నికూడా ధ్వంసం చేశారు.

జనవరి 7 వ తేదీన జరిగిన ఈ దురంతాన్ని గురించి అధికారపూర్వకమైన ప్రకటన ఒకటి నేడు ఇక్కడ అందింది. ఈ దాడివల్ల ఒకలక్ష రూపాయలు నష్టంవుంటుందని అంచనా వేయబడింది.

ఆ గ్రామాన్ని సందర్శించిన పి. టి. ఐ. విలేఖరి ఆ గ్రామంపూర్తిగా తగులబడిపోయిందని తెలియజేస్తున్నాడు. గ్రామస్తులను తుపాకులతో బెదరించి వారి ఇండ్లను, ధాన్యాగారాలను నాగాసైన్యదోహులు తగులబెట్టారని కూడా ఆ విలేఖరి తెలియజేస్తున్నాడు.

ఆల్బేనియాలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం

కూలద్రోయడానికి టిటో యత్నిస్తున్నట్లు చైనీస్ ప్రధాని చౌ ఎన్-లై ఆరోపణ

బెల్‌గ్రేడ్, జనవరి 9:— చైనీస్ ప్రధాని శ్రీ చౌ ఎన్-లై ఆల్బేనియారాజధాని తిరానాలో నిన్న రాత్రి ప్రసంగిస్తూ యుగోస్లావ్ నాయకుడు టిటో ఆల్బేనియన్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన్ని కూలద్రోయగోరుతున్నాడని అన్నట్లు తిరానానుంచి యిక్కడ రేడియోలో వినిపించినవార్త తెలుపుతున్నది.

అమెరికన్ సామ్రాజ్యవాదుల కోవకే చెందిన "టిటోముఠా" ఆల్బేనియాలోని కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంనుంచి ఎన్వర్‌హోద్జాను తప్పించాలని, ఆల్బేనియా స్వరూపాన్నే మార్చివేయాలని వాంఛిస్తున్నదని శ్రీ చౌ అన్నారు.

ఆధునిక రివిజనిస్టులు ఆల్బేనియాపై పైనికంగా ఒత్తిడితెచ్చిపెడుతున్నారని, అయితే ఈ ప్రయత్నాలన్నీ విఫలంకాక తప్పదని శ్రీ చౌ అన్నారు.

జోక్యం పెట్టుకొనేవారేవి, రివిజనిస్టులేమి ఇంపీరియలిస్టులవలెనే కాగితంతో తయారు చేసిన "పులిబొమ్మల" వంటివారని, అంతర్జాతీయ కార్మికోద్యమంలో ఏర్పడిన విభేదాలనుంచి లాభం పొందాలనే 'సామ్రాజ్యవాదులు' అభిలషిస్తున్నారని, అయితే వారి చర్యలు కూడా పరాజయంపొందక తప్పదని చైనీస్ ప్రధాని అన్నారు.

తిరానా ప్రభుత్వాన్ని చైనా సమర్థించగలదని కూడా ఆయన అన్నారు.

"సోషలిస్టు శిబిరం"లోని నైఋతిపార్శ్వాన్ని ఆల్బేనియా దృఢంగా రక్షిస్తున్నదనీ, "ఏ సామ్రాజ్యవాది' దేశమైనా దండయాత్ర జరిపితే 'చావుదెబ్బ' తీయగలదనీ చైనీస్ ప్రధాని శ్రీ చౌ ఎన్—లై అన్నట్లు పారిస్ రేడియోలో వినిపించిన న్యూచైనా న్యూస్ ఏజెన్సీ తెలుపుతున్నది.

మార్క్సిజం, లెనినిజంల పవిత్రతను ఆల్బేనియా అచంచలదీక్షతో కాపాడుతున్నదని శ్రీ చౌ అన్నారు.

మలేసియాపట్ల ఇండొనీసియా ఫిలిప్పీన్సు విధానం

మనిలా, జనవరి 9:— మలేసియాపట్ల అనుసరించ వలసిన విధానంపై ఇండొనీసియా, ఫిలిప్పీన్స్ ప్రభుత్వాల మధ్య ఒడంబడిక కుదిరిందని ఫిలిప్పీన్స్ విదేశాంగశాఖ అధికారులు ప్రకటించారు.

ఇండొనీసియా, ఫిలిప్పీన్స్ దేశాల యూనియన్‌లో చేరవలసిందని మలేసియా పొరుగు దేశాలను ఆహ్వానించడం; బ్రిటన్ పలుకుబడి నుండి బయటపడిన తరువాత మలేసియాను తిరిగి ఆహ్వానించడం మొదలైన అంశాలు ఒడంబడికలో చేర్చడం జరిగింది.

ఇంతవరకు మలేసియాను ఇండొనీసియాలో ఫిలిప్పీన్స్ దేశాలు గుర్తించలేదు.

ప్రెసిడెంట్ సుకర్నో నిన్న ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మకాపాగల్‌ను కలుసుకొని రెండు గంటలసేపు మాట్లాడారు.

యుద్ధప్రమాద నివారణకు ఏకైక మార్గం

నిరాయుధీకరణయేనని శ్రీ ఆర్. కె. నెహ్రూ ఉద్ఘాటన

కాన్పూర్, జనవరి 9:— ప్రస్తుత పరిస్థితులలో అంతర్జాతీయ అజమాయిషీక్రింద, నిరాయుధీకరణతప్ప శాంతికి మరొకమార్గం లేదని, నిరాయుధీకరణ గురించి సదసులో ప్రసంగిస్తూ ఇండియా ప్రతినిధి శ్రీఆర్. కె. నెహ్రూ నొక్కి వక్కాణించారు.

అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటైన "నిరాయుధీకరణ, దాని అభివృద్ధి" పై సదస్సులో చర్చను ప్రారంభిస్తూ ప్రపంచాన్ని నామరూపాలు లేకుండా తుడిచిపెట్టగల అణ్వస్త్రయుద్ధ ప్రమాదాన్ని నివారించడం ప్రధానమని, ఈ సమస్య మానవజాతిని వేధిస్తున్నదని ఆయన ఉద్ఘాటించారు.

జాతీయ, సిద్ధాంత సంఘర్షణలు ప్రపంచమంతటా ఆవరించి ఆయుధాల పోటీని ఎక్కువ చేసినవని, ఏమాత్రపు చిన్నసంఘర్షణ తలఎత్తినప్పటికీ, అది ప్రపంచమంతటిని అలముకొనగలదని ఆయన హెచ్చరించారు.

తటస్థరాజ్యాల ప్రయత్నాలవల్ల నిరాయుధీకరణ అవసరమని అగ్రరాజ్యాలు కూడా అంగీకరించాయని, ఇంకొక మహాప్రమాదకరమైన యుద్ధం రాకుండా చేయాలంటే నిరాయుధీకరణతప్ప అన్యమార్గం లేదని ఆయన అన్నారు.

ప్రపంచంలో ఆయుధబలాన్ని కలిగివున్న రాజ్యాలు, యుద్ధప్రమాదాన్ని తెచ్చిపెట్టకుండా వుండాలంటే నిరాయుధీకరణ అవసరమని ఆయన వక్కాణించారు

టాంగన్యీకాలో ప్రభుత్వోద్యోగాలు

నియెరెరె ప్రకటనకు ఆసియన్ నాయకుల హర్షం

నైరోబీ, జనవరి 9.— టాంగన్యీకాలో యిటుపైని ప్రభుత్వోద్యోగాలు, సివిల్‌సర్విస్ ఉద్యోగాలు జాతితో నిమిత్తం లేకుండా అందరు పౌరులకు యివ్వబడగలవన్న ప్రెసిడెంట్ నియెరెరె ప్రకటనను ఆసియన్ నాయకులందరు హర్షించారు.

కెన్యా పార్లమెంటు దిగువసభ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ ఎఫ్ ఆర్ ఎస్. డిసోజా నిన్న సాయంత్రం ఒక ప్రకటనచేస్తూ "కెన్యాలో మనం యిప్పుడు యీచర్యను గైకొనాలి." అన్నారు.

సైప్రస్ పరిస్థితిపై భద్రతా సంఘానికి బ్రిటన్ నివేదిక

లండన్, జనవరి 10:— సైప్రస్‌లో శాంతి స్థాపనకు బ్రిటిష్ ప్రభుత్వం తీసుకొన్న చర్యలకు సంబంధించిన నివేదిక భద్రత సంఘం అధ్యక్షునకు అందజేయబడింది యిక్కడి బ్రిటిష్ ఉద్యోగులు నేడు అన్నారు

క్రిస్మస్‌కు పూర్వం సైప్రస్‌లో రేగిన కల్లోలానికి సంబంధించిన వాస్తవిక పరిస్థితులను బ్రిటన్ ఈ నివేదికలో వివరించింది

న్యూయార్క్‌లోని సమితి ప్రధాన కార్యాలయం దీనిని నేటి మధ్యాహ్నం ప్రకటించవచ్చునని సనుకొంటున్నారు.

సైప్రస్‌లో పరిస్థితిని తాత్కాలికంగానైనా చక్కబరచాలనే వుద్దేశంతో బ్రిటన్ తీసుకొన్న చర్యలు విశేషంగా సఫలించినవని ఈ నివేదిక పేర్కొన్నది.

టర్కీలో యిటీవల సంభవించిన పరిణామాలతో గర్భితమైన ప్రమాద పరిస్థితిని తగ్గించడానికి కూడా ఈ చర్యలు దోహదమిచ్చినవని బ్రిటిష్ ప్రతినిధివర్గంతాత్కాలికనాయకుడు శ్రీ రోజర్ జాక్లింగ్ భద్రతాసంఘం అధ్యక్షుడు సినార్ రెనాన్ కాస్ట్రిల్లో జస్టియానో (బొలీవియా) కు అందజేసిన నివేదిక వివరించింది.

సైప్రస్ విదేశాంగమంత్రి ప్రకటన

ఏథెన్స్, జనవరి 10:— సైప్రస్ సమస్యా పరిష్కార మార్గాన్ని బలపరచడానికి మూడు షరతులపై గ్రీస్ అంగీకరించిందని గ్రీక్-సైప్రియట్ విదేశాంగమంత్రి శ్రీ స్పైరో కిప్రియాండో నిన్న పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ఆ షరతులివి: సైప్రస్ కామన్వెల్తు సంపూర్ణ స్వతంత్ర రాజ్యంగా వుండాలి. గ్రీక్-సైప్రియట్ మెజారిటీయే సైప్రస్‌ను పాలించాలి. సైప్రస్‌లోని టర్కిష్ సైప్రియట్ మైనారిటీ హక్కులను పూర్తిగా కాపాడాలి.

సైప్రస్ విభజనకు టర్కీచేస్తున్న సూచన మాకేమీ అనిష్టంగా ఆదిపరిష్కారమార్గం కాద'ని ఆయన అన్నారు.

తటస్థదేశాల సమావేశం

శ్రీమతి సిరిమావో వైఖరి

కొలంబో, జనవరి 9:—తటస్థదేశాల సమావేశాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన, సింహళ ప్రభుత్వం ఉపసంహరించుకోబోదని ఆ ప్రభుత్వం ఐక్య అరబ్‌రిపబ్లిక్ ప్రభుత్వానికి అధికారరీత్యా తెలియజేసింది.

సింహళ ప్రభుత్వ వైఖరిని స్పష్టీకరిస్తూ శ్రీమతి సిరిమావో శ్రీ ఆలీసబ్రీకి ఇటీవల ఒక సందేశం అందజేసింది

జాంజిబార్‌లో ఇండియా హైకమిషనర్

న్యూ ఢిల్లీ, జనవరి 10— నైరోబీ భారతీయ కమిషనర్‌గా ఉంటున్న శ్రీ రాజ్ కృష్ణ టాండన్ జాంజిబార్‌లో కూడా ఇండియా హైకమిషనర్‌గా వ్యవహరించగలరని అధికార ప్రకటన వెలువడింది.

మరొక ఆగ్నేయ ఆసియా రాజ్యాల శిఖరాగ్ర సభ

డాక్టర్ సుబాండ్రియో సూచన

మాస్కో, జనవరి 9:— ఆగ్నేయఆసియా రాజ్యాలమధ్య మరొక శిఖరాగ్ర సమావేశం జరిగితే ఇండొనీసియాకూడా చేర్చబడగలదని డాక్టర్. సుబాండ్రియో తన ప్రకటనలో సూచించాడని యిక్కడి పరిశీలకులు అన్నారు.

ప్రెసిడెంట్ సుకర్నో, ప్రెసిడెంట్ మకాపాగల్ నేడు తొలిసమావేశం జరిపినతర్వాత డాక్టర్‌సుబాండ్రియో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ 'ఇద్దరితో ప్రారంభమైన సమావేశం, ముగ్గురితో ముగియగలదనే ఆశిస్తున్నాము.' అన్నారు

మలేసియాను ఉభయదేశాల ప్రెసిడెంట్లు గుర్తించరు. వీరు రెండున్నర గంటలసేపు సంభాషించి బయటకు వచ్చినపుడు "ఫలితాలేమైనా సాధించారా?" అని పత్రికా ప్రతినిధులు ప్రశ్నించగా "సరిగాం ఎప్పుడూ వుంటుంది" అన్నారు.

దగ్గు నివారించబడును

నా దగ్గు కరించ కేవలం ఎక్కువైంది నేను పరిమైన కని చేశాను. గొంతు మరియు గుండె చిరకైన పెప్స్ పేసా కోసం నవారి నా మందుల వ్యాపారి వద్దకు వెళ్లాను. ఈ రుచియైన పెప్స్ బిళ్లలను దగ్గు రిందుకుండగా, నా దాక మాయమైంది.

అందరి కమనకర ఆవిరులు క్రిములను నిర్మూలించిది. ఇప్పుడు నేను గొంతు మరియు గుండె బిళ్ల కైన పెప్స్‌ను ఎల్లప్పుడూ దగ్గి వుంచుకొంటున్నాను.

పెప్స్

గొంతు మరియు గుండె కిళ్లకు దగ్గుకు, రొమ్ము పడిశెముకు, గొంతు నొప్పులు, జలుబులకు. మందుల వ్యాపారులందరి వద్దను దొరకును.

సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,

ఆంధ్ర ప్రదేశ్ ... డిస్ట్రిబ్యూటర్లు. మెసర్స్, వినోద్ అండ్ కంపెనీ, హైదరాబాదు—12.

నాణ్యతను చెప్పకోవలసినప్పుడు...

రామ్ డ్రెసెస్

పేరు మందుంటుంది

ఎందువల్లనంటే ఉన్నతశ్రేణికి చెందిన శాన్ఫొరైజ్డ్ బట్టలు-100% టెరిలీన్ ఉపయోగించబడుతాయి రామ్ డ్రెసెస్ వాటిఖరీదుకు తగ్గ విలువన యదార్థంగా కలిగినవి

వాటకోసం మీ వూళ్లోవున్న రెడీమేడ్ దుస్తుల వ్యాపారిని అడగండి.

తయారుచేయువారు:

ఎస్. బి. రామ్ అండ్ కో.

21/1 ఇండస్ట్రియల్ ఏరియా, ఆజామాబాద్, హైదరాబాద్.

సంక్రాంతికి అధునాతన డిజైనులు

మజిలాన్, శాటానూట్స్, ఫ్రాక్, ఫులెన్ ..., మేజోళ్లు

సేల్స్ అండ్ షోరూమ్

సుల్తాన్ బజార్ క్రాస్, హైదరాబాద్

కొత్తగా తెరువబడినది

7-2-652, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

(A A)

కాకినాడ యంగ్‌మెన్స్ హాపీక్లబ్ ఆధ్వర్యాన జరిగిన నాటిక పోటీలలో వి. ఎ. డి. అసోసియేషన్ (విజయవాడ) ప్రదర్శించిన 'పల్లె పెళ్లి' లో ఉత్తమ నటుడుగా ఎన్నికైన శ్రీ నందూరి వెంకటేశ్వరరావు

సోంపేటలో అగ్నిమాపక కేంద్రం

హైదరాబాద్, జనవరి 10:— సోంపేట, శ్రీశైలంలోని అగ్నిమాపక కేంద్రాలు శాశ్వతంగా పనిచేయగలవని నిన్న ఇక్కడ రాష్ట్ర అగ్నిమాపక దళశాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎస్. హసన్ తెలియజేశారు.

స్కౌటుశిక్షణ ఆవశ్యకత

కాకినాడ, జనవరి 9:— బాలభట శిక్షణ వల్ల ఆత్మవిశ్వాసం కలగాలనిచెబుతూ వైస్‌అడ్మిరల్ ఆర్. డి. కటారి యిక్కడ బాలభట శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు..

కలెక్టర్ డాక్టర్ రాం. కె. వేపా స్వాగతం చెప్పారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ పైడా వెంకట నారాయణ రెండువేలమంది స్కౌట్లను గైడ్లను ఆహ్వానించడానికి కాకినాడ గర్విస్తున్నదన్నారు.

పిమ్మట వైస్ అడ్మిరల్ కటారికి గౌరవాధ్యక్షపదవి యివ్వబడింది. రాష్ట్ర స్కౌటుకమిషనర్ శ్రీమతి రఫీజీ ప్రమాణ స్వీకారం చేయించారు.

స్కౌట్లు, గైడ్ల మార్చిపాస్టు జరిగింది. వైస్ అడ్మిరల్ కటారి వందనం స్వీకరించారు. సుమారు అర్ధచదరపు మైలు మేరలో అనేక గుడారాలు వేయబడినవి.

కోయంబత్తూరు, జనవరి 9:—శ్రీ పురందరదాస్ చతుశ్శతజయంతి ఉత్సవాలు కోయంబత్తూరులో ఈ నెల 12 నుంచి 17 వరకూ జరుగుతాయి.

CABLES FOR EVERY PURPOSE



F.I.A. Approved on D.G.S. & D.'s Rate Contract

BRAIDED & COMPOUNDED
TOUGH RUBBER SHEATHED
H.S.O.S. WEATHER-PROOF FLEXIBLES
ARC WELDING TRAILING
FLAME RETARDING AERIAL

Kotakite CABLES
IN RUBBER & P.V.C.

MADE IN COLLABORATION WITH BRITAIN'S TOPNOTCH CABLE MAKERS ENFIELD CABLES LIMITED
Manufacturers:
ASIAN CABLES CORPORATION LTD.
Sole Distributors:
The Asian Machinery & Equip. Pvt. Ltd.
Navsari Bldg., 240 D. N. Road, Bombay-1. Phone: 263331

మద్రాసు, కేరళ, మైసూరు, ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు:
భూపేంద్రకుమార్ అండ్ కంపెనీ,
22 గోవిందప్పనాయకన్‌వీధి, మద్రాసు—1

'వ్యవసాయోత్పత్తి తగ్గుతున్నది'

శ్రీ యం. పి. పాయ్ వివరణ

కాకినాడ, జనవరి 9:— ఆంధ్రప్రదేశ్ వ్యవసాయోత్పత్తి సగటు 15 సంవత్సరాలకంటె నేడుతక్కువ అని చీఫ్‌సెక్రెటరీ శ్రీ యం. పి. పాయ్ అన్నారు.

ఆయన తూర్పుగోదావరి జిల్లాపరిషత్ సమావేశంలో ప్రసంగిస్తూ వ్యవసాయోత్పత్తులను అధికం చేయడానికి సర్వప్రయత్నమూ చేయాలని వక్కాణించారు.

పరిషత్‌చైర్మన్ శ్రీ తోట రామస్వామి శ్రీ పాయ్‌కి స్వాగతం పలుకుతూ జిల్లాలోని సమితులను పరిశీలించడంకంటె ముఖ్యసేవికలు, పంచాయతీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ల ఉద్యోగాలను రద్దుచేయతగునని ప్రభుత్వానికి సలహా యివ్వతగునని అన్నారు. పరిషత్‌దృష్ట్యా ఈ విషయం ఆలోచించవలసిందిగా ఆయన చీఫ్‌సెక్రెటరీని కోరారు.

కలెక్టర్ డాక్టర్ రాం. కె. వేపా అతిథికి ఆదర్శపంచాయతీలుగా ఎన్నికగన్న రంగంపేట రాయవరం పంచాయతీల అధ్యక్షులను పరిచయం చేశారు.

రంగంపేట పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వి. వి. లక్ష్మీపతిరావుకు 15 వేలరూపాయలు, రాయవరం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వి. సత్యనారాయణకు అయిదువేలరూపాయలు అవార్డు లివ్వబడినవి.

పెద్దాపురంలో కాలేజీ స్థాపనకు విరాళం

ఆర్ట్సుకాలేజీస్థాపనకు జిల్లాపరిషత్ పెద్దాపురం పత్రం నిధులనుంచి మూడులక్షలరూపాయలు మంజూరు చేసింది. ఈ కాలేజీ పెద్దాపురం సమీపంలో స్థాపింపబడగలదు. కాలేజీ శ్రీ రాజావత్సవాయి బుచ్చిసీతాయమ్మరాణి బహదూర్ అని పేరుపెట్టబడగలదు.

తీర్మానాన్ని శ్రీ రాజాకృష్ణంరాజు బహదూర్ (యం. యల్. ఏ.) ప్రతిపాదించారు. శ్రీ ఇస్మాయిల్ తీర్మానాన్ని బలపరుస్తూ కాలేజీ సామర్లకోట, పెద్దాపురమధ్య స్థాపింప బడాలన్నారు.

సెంట్రల్‌డెల్టాలో పాలిటెక్నిక్‌సంస్థ స్థాపించడానికి కొడగట్లపల్లి స్వతంనిధి నుంచి లక్ష రూపాయలు పరిషత్ మంజూరుచేసింది. ప్రాథమికపాఠశాలా భవనాలకు పదిలక్షలరూపాయలు కేటాయించబడినవి.

బాలభట శిక్షణశిబిరం

పైలుపడవున స్కౌట్లు, గైడుల వూరేగింపు కాకినాడ ముఖ్యవీధులలో జరిగింది. శ్రీ దంటు భాస్కరరావు(యం. యల్. ఏ.), జిల్లా గైడ్‌కమిషనర్ శ్రీమతి చంద్రవేపా,రాష్ట్ర స్కౌట్స్‌కమిషనర్ శ్రీ వాక్స్ వూరేగింపునకు నాయకత్వం వహించారు.

తరువాత జరిగినసభలో జిల్లా స్కౌట్స్‌కమిషనర్ శ్రీమతి కె.సుబ్రహ్మణ్యేశ్వరి స్వాగతవాక్యాలు పలికారు. సభకు శ్రీ వాక్స్ అధ్యక్షత వహించారు.

సోమవారం జరిగినసభలో స్కౌట్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంటుకమిషనర్ శ్రీ జమీల్ అహ్మద్‌బర్నీ స్వాగతం చెప్పారు.

చేతి వస్తుప్రదర్శనకు శ్రీ పైడా వెంకట నారాయణ ప్రారంభోత్సవం చేశారు.

మధ్యాహ్నం క్లబ్‌సభకు గైడ్స్‌కమిషనర్ శ్రీమతి జడ్. ఆర్. రంజీ అధ్యక్షత వహించారు. శ్రీమతి చందర్‌వేపా సభికులకు స్వాగతంచెప్పారు. శ్రీ రామకృష్ణయ్యచౌదరి వందన సమర్పణ చేశారు.

భారత స్కౌట్లు, గైడులశిబిరానికి ఆదివారం శ్రీ ఆర్. డి. కటారి (రోడ్డురవాణా కార్పొరేషన్ అధ్యక్షుడు) ప్రారంభోత్సవం చేశారు. కలెక్టర్ డాక్టర్ రాం. కె. వేపా శ్రీ కటారిని సభికులకు పరిచయం చేశారు. శ్రీ వెంకట నారాయణ స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ కటారి తన ప్రసంగంలో స్కౌటింగ్‌వల్ల క్రమశిక్షణ కలగడమేకాక సత్పౌరులు తయారు కావాలన్నారు.

వరంగల్ లయన్స్‌క్లబ్ ప్రజాసేవ

వరంగల్, జనవరి 8:— లయన్స్ ఉద్యమం వేగేగదేశాలలో వ్యాపిస్తున్నదని వరంగల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ నరేంద్రస్వరూప్ 5 వ తేదీని పారిటెక్నిక్‌లో జరిగిన క్లబ్‌సమావేశానికి అధ్యక్షతవహించిన సందర్భంలో చెప్పారు.

లయన్స్‌క్లబ్ స్థాపింపబడిన తరువాత ఇనాక్యులేషన్, కుటుంబ నియంత్రణ ప్రచారం, పేదలకు పుస్తకాలు, ఔషధాల పంపకంవంటి ప్రజాసేవా కార్యక్రమాలు విరివిగా జరుగుతున్నవని ఆయన ఉదహరించారు.

డాక్టర్ డి. రాజారాం తన ప్రసంగంలో లయన్స్‌క్లబ్ ధర్మసూత్రాలను సభ్యులెల్లరు మన్నించవలసిందిగా ప్రబోధించేశారు. పేదలకు సహాయపడ్డంలో ఇతోధిక శ్రద్ధవహించవలసిందిగా ఆయన విజ్ఞప్తిచేశారు.

హెచ్చుధరలకు నిరసన

హైదరాబాద్, జనవరి 10:— హెచ్చు ధరలకు నిరసనగా మొన్న రాత్రి ఇక్కడ హైదరాబాద్ హొటల్ కంగార్ యూనియన్‌వారు వూరేగింపు జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ హొటల్ పనివారల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కె. ఎల్. మహేంద్ర, శ్రీ సలావ్ సాహెదీ, డాక్టర్ రాజబహదూర్ గౌర్ ప్రసంగించారు.



ఖమ్మంలో శ్రీ వివేకానంద ప్రకృతి వైద్యశాల ప్రారంభోత్సవం సందర్భంగా తీయబడిన చిత్రం శ్రీయుతులు శ్రీ జలగం వెంగళరావు, హీరాలాల్ మోరియా, గెల్లా కేశవరావు, ప్రభృతులను చిత్రములో చూడవచ్చును

భద్రాచలం రైతులకు ఇతోధిక సౌకర్యాలు

వ్యవసాయశాఖ డైరెకర్ వివరణ

భద్రాచలం, జనవరి 10:— రైతులకు కావలసిన సహాయం చేసేనిమిత్తం కొత్తగూడెంలోని సస్యరక్షణ శాఖాధికారి భద్రాచలంలో నియమించ బడగలరని వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ విశ్వనాథరెడ్డి ఇక్కడ చెప్పారు.

ఆయన మిర్చి పండించే ప్రాంతాలలో పర్యటిస్తూ యిటకు వచ్చారు. ఆయన వెంట డిప్యూటీ డైరెక్టరు శ్రీ డి. ఆర్. వైద్య (వరంగల్) జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ జలగం వెంగళరావు, గిరిజన వ్యవసాయశాఖ అధికారి శ్రీ బి. రామచంద్రారెడ్డి, శ్రీ టి. వెంకటప్పయ్య, డిప్యూటీ కలెక్టరు శ్రీ జి. వెంకటరెడ్డి ఉన్నారు.

శ్రీ విశ్వనాథరెడ్డి, పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెర్లలో మిర్చిపంట బాగానే ఉన్నదన్నారు. క్రిమిసంహారక ఔషధాన్ని రైతులు సకాలంలోనే చల్లుతున్నారన్నారు.

రైతులకు అద్దెకు రెండు ట్రాక్టర్లన్నాయి చేయిస్తానని ఆయన అన్నారు. పోతనపల్లిలోని గిరిజనుల ప్రచార వ్యవసాయ కేంద్రాలను తునికి చెరువులో ఏర్పాటు చేయబడగలవన్నారు. కృష్ణసాగర్‌లో 300 యకరాల మేరలో విత్తనాల క్షేత్రం ఏర్పాటుచెయ్యబడింది. వచ్చే సంవత్సరం యీ క్షేత్రంలో పని ప్రారంభం కాగలదు. వ్యవసాయోత్పత్తి పెంపుదలకుజిల్లాకు ఇద్దరు అధికారులు నియమింపబడగలరు.

గుణదల బాలగంగాధర సేవాసహకార పరపతిసంఘం

గుణదల బాలగంగాధర సేవా సహకార పరపతి సంఘానికి కార్యవర్గం ఎన్నుకోబడింది: శ్రీ డి. సత్యనారాయణ అధ్యక్షుడు, శ్రీ యం. పెద వెంకయ్య ఉపాధ్యక్షుడు, శ్రీ ఏ. అప్పయ్య కార్యదర్శి, శ్రీయుతులు జి. వెంకయ్య, జి. యర్రయ్య యం. చినఅప్పయ్య, సభ్యులు, ఈ ఎన్నిక సమావేశానికి శ్రీ పి. మాధవరావు అధ్యక్షత వహించారు.

భద్రాచలం మార్కెటింగ్ సొసైటీ

భద్రాచలం సహకార మార్కెటింగ్ సొసైటీకి దిగువ పేర్కొన్నవారితో కార్యవర్గం ఎన్నుకోబడింది: శ్రీ పి. మాధవరావు అధ్యక్షుడు, శ్రీ ఆర్. సత్యనారాయణ కార్యదర్శి శ్రీమతి వాణి రమణారావు, శ్రీయుతులు వెంకటాద్రి, కె. రాఘవయ్య, ఎస్. గోపాలరావు డైరెక్టర్లు.

కొత్త పోస్టాఫీసులు

పోస్టల్ ఇనస్పెక్టరు శ్రీ యస్. వి. శేషగిరిరావు తుంబాక, కుంటూరు, రాణిబాడెంలలో గతవారం బ్రాంచి పోస్టు ఆఫీసులకు ప్రారంభోత్సవం చేశారు.

టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం

గుంటూరు, జనవరి10:— ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్పుకు, పట్టణ టోర్నమెంట్సుకు నిన్న కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి ఎల్. వి. ఆర్. అండ్ సన్స్ క్లబ్‌లో ప్రారంభోత్సవం చేశారు.

టోర్నమెంట్సు కమిటీ అధ్యక్షుడు శ్రీ టి. యం. రాధాకృష్ణన్‌నాయర్ అతిథులకు స్వాగతం చెప్పారు.

బేబీ ఎస్. లక్ష్మి ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైంది.

హైస్కూలుదశనుంచి టెన్నిస్‌లో శిక్షణ యివ్వడం అవసరమని శ్రీ శ్రీనివాసాచారిఅన్నారు. ఆటగాండ్రందరు సహృదయంతో సరసలతో క్రీడ క్రీడగానే పరిగణించి పోటీలో పాల్గొనవలసిందని ఆయన హితవు పలికారు.

సంయుక్త కార్యదర్శి శ్రీ టి. ఎస్. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

హైదరాబాద్, జనవరి 9.—కేంద్రదేశీయ వ్యవహారాలశాఖ, పరిపాలనాజాతీయ అకాడమీ డైరెక్టర్ శ్రీ ఎస్. కె. దత్తా నిన్న ఇక్కడికి వచ్చారు.



శ్రీ యరమిల్లి నారాయణమూర్తి చిత్రపటాన్ని గోలవానితిప్ప సర్కారు అగ్రికల్చరల్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫీసుభవనంలో శ్రీ అల్లూరి బాపినీడు ఆవిష్కరించినప్పటి చిత్రం

హైదరాబాద్‌లో సంక్షేమ సంఘం

నగర కాంగ్రెస్‌కమిటీచే ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 10:— హైదరాబాద్ నగర కాంగ్రెసు కమిటీ కార్యవర్గం నిన్న ఇక్కడ ఒక ఆర్థిక సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసింది. ప్రజల సమస్యలను పరిశీలించి, కాంగ్రెసు ఆర్థిక విధానాల దృష్ట్యా వాటిని పరిష్కరించడానికి అనువైన మార్గాలను వీరు రూపొందిస్తారు.

ఈ సంఘానికి, నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి రావ్‌దేవ్ చైర్మన్‌గా ఉంటారు. శ్రీ ఇ. సత్యనారాయణ కన్వీనర్‌గా ఉంటారు. శ్రీ వాసుదేవనాయక్, శ్రీ నర్సింగ్ పర్‌షాద్ జైస్వాల్, శ్రీ కేవ్ పర్‌షాద్ మిశ్రా, శ్రీరాములు ముదిరాజ్ సభ్యులుగా వ్యవహరిస్తారు.

ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పురోభివృద్ధికై ఉద్దేశించబడిన పథకాలు సక్రమంగా అమలు పర్చబడేటట్లు కమిటీ చూస్తుంది. స్వర్ణకారుల సౌకర్యార్థం ప్రభుత్వం రూపొందించిన పథకాల పరిశీలనకు ఒక విభాగాన్ని కూడా కార్యవర్గం ఏర్పాటు చేసింది. సహాయాన్ని అపేక్షించే స్వర్ణకారులు ఈ విభాగ కన్వీనర్‌ను కలవవచ్చని విజ్ఞప్తి చేశారు.

మోసగించారనే ఆరోపణపై ఇద్దరి అరెస్టు

హైదరాబాద్, జనవరి 10:— దొంగ రైల్వే రసీదులను సృష్టించడంవంటి చర్యలద్వారా గోవా, మద్రాసు, మహారాష్ట్ర, ఒరిస్సాలలోని నలభైకి పైగా వ్యాపార సంస్థలను మోసగించారనే నేరారోపణలపై కర్నూలు జిల్లాలోని కంభంలో ఇద్దరు వ్యక్తులను రాష్ట్ర సి. ఐ. డి. క్రైమ్‌శాఖ అరెస్టుచేసింది.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కాకినాడ నాటకసాహిత్య సమాఖ్య కార్యవర్గం

కాకినాడ, జనవరి 6:— స్థానిక నాటక సాహిత్య సమాఖ్యకార్యవర్గం ఎన్నికలు జరిగాయి. డాక్టరు పి. ఎన్. రావు : అధ్యక్షుడు, డాక్టర్, కె. యం. ముకుందరావు : ఉపాధ్యక్షుడు శ్రీయుతులు రామకృష్ణ భరద్వాజ, ఎస్. కోటేశ్వరరావు కార్యదర్శులు, డాక్టరు హెచ్. సుమిత్రారావు : కోశాధికారి, ఎస్. జానకిరామశాస్త్రి, కె. వెంకటేశ్వరరావు, యం. చంద్రశేఖరరెడ్డి, ఆర్. ఎన్. ఆర్. ఆచార్య, జె.ఎస్. రామారావు, రమాకాంతరావు, పి. నరసింహారావు సభ్యులు.

సత్యాగ్రహం తేదీ వాయిదా

తాడేపల్లిగూడెం, జనవరి 8:— స్వతంత్రపార్టీ సత్యాగ్రహోద్యమం వాయిదాగూర్చి రాష్ట్రపార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న యిక్కడ చెబుతూ సత్యాగ్రహ సంకల్పం విరమించలేదని స్పష్టీకరించారు.

పార్టీ క్రమశిక్షణ, ఇతర నిబంధనలదృష్ట్యా పార్టీ కేంద్రసంఘం, సత్యాగ్రహానికి ఆమోదం అవసరం. కేంద్రసంఘం ఈ విషయమై ఫిబ్రవరి 2 వ తేదీని చర్చిస్తుంది.

సత్యాగ్రహం ఏతేదీని ప్రారంభించడం అనే విషయమై ఆలోచన జరుగుతున్నదేకాని సత్యాగ్రహం జరిపే విషయమై సందేహం లేదన్నారు.

మటిదిబ్బ కూలగా ఇదరు బాలికల మృతి

హైదరాబాద్, జనవరి 10:— విశాఖపట్టణానికి దక్షిణంగా రోలుగుంట గ్రామం పొలిమేరలో ఇద్దరు బాలికలు వయస్సు (10 ఏళ్ళు, 11 ఏళ్ళు) అలుగుకోడం నిమిత్తం ఒక మట్టిదిబ్బ త్రవ్వుతుండగా దిబ్బ విరిగి వారిపై బడింది. బాలికలు మరణించారు.

సభలు-సమావేశాలు

గుంటూరుజిల్లా గ్రంథాలయ 27 వ మహాసభ,పుస్తకప్రదర్శనం వేటపాలెంలో ఈనెల 11, 12 తేదీలలో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయాలశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. రఘువరెడ్డి సభకు ప్రారంభోత్సవం చేస్తారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావు సభ కధ్యక్షత వహిస్తారు. గుంటూరుజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ చైర్మన్ శ్రీ కె. ఉమామహేశ్వరరావు పుస్తక ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ శరణు రామస్వామి చౌదరి షష్టిపూర్త్యుత్సవం 12 వ తేదీని జరుగుతుంది.

* * *

ఆంధ్రప్రదేశ్ 29 వ విద్యార్థిమహాసభలు జనవరి 18, 19 తేదీలలో విజయవాడలో జరుగుతవి.

ఏలూరులో మెడికల్ కాలేజీ

స్థాపించతగునని శ్రీ కె వి. గోపాలస్వామి సూచన

ఏలూరు, జనవరి 9:— ఏలూరులో అన్ని హంగులు, సదుపాయాలతో మంచి ఆసుపత్రి ఉన్నది కనుక యిక్కడ మెడికల్‌కాలేజీ స్థాపించడం బాగుంటుందని ఆంధ్రవిశ్వవిద్యాలయం మాజీరిజిస్ట్రార్ శ్రీ కె. వి. గోపాలస్వామి తనకిక్కడ మునిసిపల్‌కౌన్సిల్ చేసిన పౌరసన్మానానికి సమాధానమిస్తూ సూచించారు. మెడికల్‌కాలేజీ స్థాపనకోసం పట్టణప్రముఖులెల్లరు కృషి చెయ్యవలసిందన్నారు.

చైర్మన్ శ్రీ ఎస్. సూర్యనారాయణ శ్రీ గోపాలస్వామికి సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ గోపాలస్వామి న్యాయవాదసంఘసమావేశంలోను, సి. ఆర్. కాలేజీ విద్యార్థులసభలోను ప్రసంగించారు.

'జాతి సంసిద్ధత'

హైదరాబాద్, జనవరి 10:— 'జాతి సంసిద్ధత' ప్రదర్శనాన్ని మొన్న ఇక్కడ శ్రీ బూర్గుల రామకృష్ణారావు సందర్శించి, ప్రదర్శనంలో ఏర్పాట్లు చాలా బాగున్నవనిపేర్కొన్నారు.

శ్రీ సి. అన్నారావు ఉద్యోగవిరమణ

తిరుపతి, జనవరి 9:— తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సి. అన్నారావు మంగళవారం రిటైర్ అయినారు. ఈయన దేవస్థానంలో 30 సంవత్సరాలు పనిచేశారు.

కొత్త ఎగ్జిక్యూటివ్‌ఆఫీసర్ శ్రీ బి. నరసింగరావు. ఈయనకు శ్రీ అన్నారావు ఛార్జి అప్పగించి బెంగుళూరు వెళ్ళారు. ఈయన తన నివాసం అక్కడే ఏర్పాటుచేసుకున్నారు.

తిరుపతి దేవస్థానం ఉద్యోగులు, శ్రీ అన్నారావుకు ఘనమైన వీడ్కోలుయిచ్చారు. అనేక ఇతరసంస్థలవారుకూడా ఆయనకు వీడ్కోలు యిచ్చారు.

రంగంపేటసమితిలో రైతులకు రు. 40 వేల ఋణసహాయం

రాజానగరం జనవరి 6:—రంగంపేట పంచాయతీ సమితి ఒకటవ, ఐదవ స్థాయి సంఘాలు జనవరి రెండవ తేదీన సమితి అధ్యక్షుడు శ్రీ వుండవిల్లి వీర వెంకట లక్ష్మీపతిరావు అధ్యక్షతన సమావేశమై విస్తృత ఋణసహాయక పథకం క్రింద 20 మంది రైతులకు రు. 40,000లను మంజూరు చేశాయి. వ్యవసాయాభివృద్ధి ఋణాల క్రింద మరొకపదిమందిరైతులకు రు. 20 వేలు, మేలుజాతి వేరుశనగ విత్తనాల సరఫరాకు రు. 20,000 లు ఈ సమావేశంలో మంజూరు చేయబడినాయి. (మ. వి.)

ఎండబండినుంచి జారిపడగా వెంటనే మరణం

రాజమండ్రి, జనవరి 8:— ధవళేశ్వరం నుంచి రాజమండ్రివస్తున్న ఇటుకలబండితోలుచున్న వేమగిరి గ్రామవాస్తవ్యుడు నాగన్న(40) తాట్లో నిద్రపోతూ బండినుంచి పడగా బండి చక్రాలు అతని తలమీదుగా పోయినవి. అతను నుగ్గునుగ్గు అయి వెంటనే మరణించాడు.

కొవ్వూరులో మెయిలు నిలుపుదల

కొవ్వూరు, జనవరి 9:— కొవ్వూరులో హౌరామెయిలు నిలుపుదల విషయమై ఈనెల 3, 4 తేదీలలో జోనల్ టైంటేబిల్‌కమిటీ మద్రాసులో చర్చించింది.

150 మైళ్ళకుమించినదూరం ఎయిర్ కండిషన్డ్ పెట్టెలలోగాని, ఫస్ట్‌క్లాస్‌పెట్టెలలోగాని ప్రయాణం చేసేవారి సౌకర్యంకోసం కొవ్వూరులో మద్రాసు—హౌరామెయిలు ఆపడానికి రైల్వేఅధికారులు నిర్ణయించారు.

చీరాలలో మెయిలు ఆపడానికి కలుగజేసిన సౌకర్యం వంటి సౌకర్యమే కొవ్వూరులో కూడా కలుగజేయబడగలదు.

1959 వ సంవత్సరం ఏప్రిల్ 1 వ తేదీ నుంచి మెయిలు నిలుపుదల రద్దుచేయబడింది.

నెల్లూరు కలెక్టర్‌కు వీడ్కోలు

నెల్లూరు, జనవరి 9:— ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా నియమితులయిన నెల్లూరు జిల్లాకలెక్టర్ శ్రీ యం. వి. రాజగోపాల్‌కు వెంకటాచలం పంచాయతీసమితి వీడ్కోలు యిచ్చింది.

ఈ సందర్భంలో సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి ప్రసంగిస్తూ నెల్లూరుజిల్లాకు శ్రీ రాజగోపాల్ చేసినసేవను ప్రస్తుతించారు.

శ్రీ రాజగోపాల్ ఈ జిల్లాలో సమితులు చేస్తున్న కృషికి సంతృప్తి ప్రకటించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషిచెయ్యవలసిన అవసరం కలదని ఆయన వక్కాణించారు.

ప్రజాభిరుచులకు అనుగుణంగా సంగీతంలో మార్పు

ఏలూరు త్యాగరాజ ఉత్సవాలలో సూచన

ఏలూరు, జనవరి 8.— ఇక్కడ త్యాగరాజ గానసభ అధ్వర్యాన త్యాగరాజ వార్షికోత్సవాలను వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ సి. పి శాస్త్రి ప్రారంభించారు.

సభకు శ్రీ వల్లూరి జగన్నాథరావు అధ్యక్షత వహించారు.

పంచరత్నాల బృందగానంతో ఉత్సవం ప్రారంభమైంది.

శ్రీ శాస్త్రి తన ప్రసంగంలో లలితసంగీతం, సినిమా సంగీతం అధికాధికంగా ప్రజా హృదయాన్ని ఆకర్షిస్తున్నదన్నసంగతి మనం గమనించాలన్నారు. ఈ దృష్ట్యా శాస్త్రీయసంగీతంలో ఏమైనా మార్పులు అవసరమేమో గాయకులు, సంగీతశాస్త్రవేత్తలు ఆలోచింప దగునన్నారు. కాలగతిననుసరించి ఆధునిక అభిరుచుల కనుగుణంగా చెయ్యతగు మార్పులనుగూర్చి పరిశీలించడం అవసర మన్నారు.

శ్రీ జగన్నాథరావు త్యాగరాజ కృతులలోని విశేషాంశాలనుగూర్చి ప్రసంగించారు.

శ్రీ ఎ. ఎస్. రంగాచారి, శ్రీమల్లాది శ్రీరామమూర్తి త్యాగరాజునుగూర్చి తాము వ్రాసిన పద్యాలు చదివారు.

మొదటిరోజున శ్రీ శిష్టు సర్వశాస్త్రి (రాజమండ్రి) శ్రీశిష్టు బ్రహ్మయ్యశాస్త్రి (బందరు) కలసి వయొలిన్ వాయించారు.

శ్రీ కె. వి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

హెచ్చువేతనాలకు బొగ్గుకార్మికుల అభ్యర్థన

కొత్తగూడెం, జనవరి 8:— సింగరేణి బొగ్గుగని కార్మికుల సంఘం యిల్లెందుశాఖ సమావేశం శ్రీ టి. బి. విఠల్‌రావు అధ్యక్షతను జరిగింది. సమావేశానికి హాజరైనవారిలో సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వర్మా సత్యనారాయణ (యం. యల్. ఏ) కూడా కలరు.

సింగరేణి బొగ్గుగనుల యజమానులు సిబ్బంది వేతనాలను 61 లక్షల రూపాయల నుంచి 41 లక్షలకు తగ్గించారని శ్రీ విఠల్‌రావు చెప్పారు. ఈవిధమైన వైఖరివల్ల అభివృద్ధి కుంటుపడగలదని, హెచ్చువేతనాలకు కార్మికులు ఆందోళన చెయ్యవలసిందని ఆయన సలహా యిచ్చారు.

యిల్లెందు—అమ్మంగోడ్డు పూర్తిచేయడంలో విలంబన జరుగుతున్నందుకు సభ్యులు అసంతృప్తి ప్రకటించారు.

కార్మికులున్నచోట వీధిదీపాలు త్వరగా వేయించవలసిందని మేనేజిమెంటును సమావేశం అభ్యర్థించింది. చాలినంతగా నీరు సరఫరా చేయించవలసిందని కూడా కోరింది. హాస్పిటల్‌లో మంచాలసంఖ్య 15 నుంచి 25 వరకు పెంచవలసిందని విజ్ఞాపనచేసింది.

యిల్లెందులోని వంతెన చాలా అధ్వాన్నంగా వుందని వెంటనే దానిని మరమ్మతు చేయించవలసిందని కోరింది.

ఒంగోలులో త్యాగరాజోత్సవాలు

ఒంగోలు, జనవరి 6:— ఒంగోలు తాలూకా గాన కళాకారుల యాజమాన్యమున, స్థానిక పి. వి. ఆర్. మునిసిపల్ సెకండరీ స్కూలులో త్యాగరాజ ఆరాధన మహోత్సవాలు మూడవ తేదీని ముగిశాయి.

పాటకచ్చేరీలు, హరికథలు, యీ మూడు రోజుల కార్యక్రమములో జరుప బడినాయి.

ఈ త్యాగరాజ ఆరాధన మహోత్సవాలకు శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ (మునిసిపల్ కమీషరు) అధ్యక్షత వహించారు.

సమక్క—సారలమ్మదేవి జాతర సదుపాయాలు

వరంగల్, జనవరి 9:— త్వరలో మేదరంలో జరుగనున్న శ్రీ సమక్క—సారలమ్మదేవి జాతరకు రమారమి నాలుగులక్షలమంది రాగలరని వరంగల్ జిల్లాకలెక్టర్ శ్రీ కె. సుబ్బారావు అంచనా వేశారు.

నర్సంపూర్‌లో జరిగిన జాతరకమిటీకి ఆయన అధ్యక్షత వహించిన సందర్భంలో ఈ విషయం చెప్పారు. జాతరకువచ్చే యాత్రికులకు సాధ్యమైన సర్వసౌకర్యాలు చెయ్యడానికి కమిటీనిర్ణయించింది. పస్రానుంచి మేదరంవెళ్లేరోడ్డు బాగుచేయాలనేవిషయం, మంచినీటిసరఫరా మున్నగువిషయాలనుగూర్చి కమిటీచర్చించింది.

ఈ జాతర రెండు సంవత్సరాల కొకసారి జరుగుతుంది. జాతరకు వచ్చేవారిలో చాలామంది గిరిజనులు.

ఉయ్యూరులో ఓపెన్ థియేటర్ ప్రారంభోత్సవం

ఉయ్యూరు, జనవరి 6:— ఉయ్యూరు శ్రీ లలితకళాసమితి ఓపెన్‌థియేటర్‌కు తోట్లవల్లూరు పంచాయితీసమితి అధ్యక్షులు శ్రీ గుత్తా రాజారావు 4 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. సభకు కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మాగంటి అంకినీడు అధ్యక్షత వహించారు. శ్రీ లలిత కదానమితి అధ్యక్షులు డాక్టర్ కె. రంగారావు, శ్రీ రాజారావు, శ్రీ అంకినీడు ఓపెన్‌థియేటర్ల ఆవశ్యకతను గూర్చి ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీ శివరావు పిమ్మట అభివందనలతో సభ ముగిసింది. సభానంతరం విజయవాడ ర.స.న సమాఖ్యవారు 'కీర్తిశేషులు' నాటకం 'వెంకన్న కాపురం' నాటిక ప్రదర్శించారు. విశాఖపట్టణాను వాస్తవ్యులు శ్రీ యం. వి. శర్మ 'అల్లూరి సీతారామరాజు' ఏకపాత్రాభినయం చేశారు.

స్వామి చిదానంద హైదరాబాద్ కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 10:— డివైన్ లైఫ్ సొసైటీకి చెందిన స్వామి చిదానంద ఈనెల 14 ఇక్కడకు వస్తారు.

మద్యనేరానికి నలుగురి అరెస్టు

76 గ్రాముల సారా స్వాధీనం

భద్రాచలం, జనవరి 7:— భద్రాచలం కూనవరం రహదారిపై అక్రమంగా సారా రవాణా చేస్తున్న బండిని స్థానిక యువజన కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ మారిరెడ్డి వెంకటేశ్వరరావు ప్రభృతులు పట్టుకున్నారు.

షుమారు 76 గాలన్‌ల 32 డ్రాముల సారాయిని 15 కారుట్యూబులద్వారా కుంట—(బస్తరుగ్రామం) నుండి రవాణా చేయబడుతున్నది.

స్థానిక అసిస్టెంటు ప్రోహిబిషన్ అధికారి బండిని, ఎడ్లను సారాయిని జప్తుచేసి, అక్రమరవాణా చేస్తున్న తుర్రం ముత్తయ్య, ఎర్రం లక్ష్మయ్య, బత్తుల నారాయణలపై కేసు నమోదుచేశారు. (మ. వి)

శ్రీ రాజరాజేశ్వరీ పేపర్ మిల్లుకు కొత్త డైరెక్టర్లు

ఏలూరు, జనవరి 9:— శ్రీ రాజరాజేశ్వరి పేపర్‌మిల్లు సర్వసభ్యసమావేశం ఏలూరులోని దాని రిజిస్టర్డ్‌ఆఫీసులో శ్రీ జె. మదన్‌మోహన్ అధ్యక్షతను జరిగింది.

కంపెనీ మొదటిచైర్మన్ శ్రీ వడ్లపట్ల సూర్యనారాయణ చిత్రపటాన్ని ఈసారి చైర్మన్‌గా ఎన్నికయిన శ్రీ మదన్‌మోహన్ ఆవిష్కరించారు.

క్రొత్తసంవత్సరం డైరెక్టర్లుగా శ్రీయుతులు జె. మదన్‌మోహన్, వడ్లపట్ల మల్లికార్జునరావు, డాక్టర్ వి. వి. గోపాలకృష్ణ ఎన్నుకోబడ్డారు.

నాణ్యమైన సరకును ఉత్పత్తి చెయ్యడానికి డైరెక్టర్లు నిర్ణయించారు.

900 టన్నులపల్పు, 900 టన్నుల కాగితం ఉత్పత్తిచేయడానికి 1963 మార్చిలో కంపెనీ లైసెన్సుపొందినది.

నిరసన ప్రదర్శనంలో పాల్గొనడానికి స్వర్ణకారుల సంఘం నిరాకరణ

విజయవాడ, జనవరి 9:— రాష్ట్ర నగల వర్తకసంఘం ఏర్పాటుచెయ్యనున్న నిరసన ప్రదర్శనంలో పాల్గొన కూడదని ఆంధ్రప్రదేశ్ స్వర్ణకారసంఘకార్యవర్గం నిర్ణయించింది.

స్వర్ణకార సంఘవార్షికసమావేశం ఫిబ్రవరి కడపటి వారంలో గుంటూరులో జరపడానికి తీర్మానించడమైనది.

ఇరువురు విద్యార్థుల మృతి

బందరు, జనవరి 8:— బందరులోని ఆంధ్ర జాతీయకళాశాలవిద్యార్థులు కొక్కిలిగడ్డ రవీంద్రబాబు (బి. ఏ. 3 వ సంవత్సరం), కందుల వెంకట సుబ్బారావు (పి. యు. సి.) మరణించారు. వీరిమృతికి కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతాపం ప్రకటించి వారి కుటుంబాలకు సానుభూతిని తెలియచేశారు. చనిపోయిన వారి ఆత్మలకు శాంతి ప్రసాదించవలసిందిగా భగవంతుని ప్రార్థించారు. (మ. వి)

వేతనాల పెంపు

మంత్రి శ్రీ గురుమూర్తికి రాజమండ్రి కార్మికుల విజ్ఞాపన

రాజమండ్రి, జనవరి 8:— ఆంధ్ర పేపర్ మిల్లుకార్మికులు, మునిసిపల్, స్థానికసంస్థల జాతీయకార్మికసంఘం రాజమండ్రి శాఖసభ్యులు కార్మికశాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తికి గత వారం తమసాధకబాధకాలను తెలియజేస్తూ మెమొరాండం సమర్పించారు.

కార్మికులందరికి ఇంటిఅద్దె అలవెన్సు యివ్వాలి. గతంనుంచి లెక్కకట్టి స్త్రీకార్మికులకు కనీసవేతనా లివ్వాలి. కార్మికులను నిపుణులుగా, మధ్యరకం నిపుణులుగా, నైపుణ్యంలేనివారుగా వర్గీకరించాలి. ఫినిషింగ్ సెక్షన్‌లో వున్నఖాళీలలో స్త్రీకార్మికులను నియమించాలి. గ్రాట్యూటీస్కీము అమలుపరచాలి. జీపిక్ జీతం వృద్ధిచెయ్యాలి. కరువుభత్యం జీపిక్ జీతంలో విలీనంచెయ్యాలి అని పేపర్‌మిల్లు కార్మికులు కోరారు.

మునిసిపల్ కార్మికులు నెలంటినెల 54 రూపాయలు కనీసజీతంగా అమలుపరచాలని, ప్రభుత్వ సెలవుదినాలలో, ఆదివారాలలో జీతమివ్వాలని ఖాళీలలో క్రొత్తవారినికాక, సీనియర్ పనివారిని నియమించాలని కోరారు.

నిడుబ్రోలులో కృత్రిమ పిండోత్పత్తి కేంద్రంస్థాపన

నిడుబ్రోలు, జనవరి 9:— ఆంధ్రప్రదేశ్‌లో పశుసంపదను పెంపొందించే నిమిత్తం నిడుబ్రోలులో ప్రభుత్వం కృత్రిమపిండోత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పింది. ఈ కేంద్రం పని చేయడం ప్రారంభమైనది.

పశుపోషణ, కృత్రిమగర్భోత్పత్తి మున్నగు విషయాలలో రాష్ట్రంలోని వెటర్నరీ అసిస్టెంటు సర్జన్‌లకు, పశుపోషణశాఖ ఇన్‌స్పెక్టర్లకు ఈ కేంద్రంలో సూచనలు, సలహాలు యివ్వబడును.

ఈ శిక్షణకేంద్రంలో ఆధునిక పరికరాలతో లేబరేటరీ ఏర్పాటుచేయబడగలదు. ఈ లేబరేటరీ అద్దెయింట్లోవుంటుంది. ఏటా ఈకేంద్రానికి 35 వేలరూపాయలఖర్చుకాగలదు.

ఒక్కొక్క పర్యాయం 12 మందికి ఆరు వారాలపాటు శిక్షణ యివ్వబడుతుంది.

ఈ కేంద్రంలో డాక్టర్ హెచ్. వెంకటస్వామి లెక్చరర్ ఛార్జి తీసుకున్నారు. (మ. వి)

గుంటూరు పరిషత్ సమావేశం వాయిదా

గుంటూరు, జనవరి 8:— గుంటూరు జిల్లాపరిషత్ సర్వసభ్యసమావేశం మొదట అనుకున్నప్రకారం జరగలేదు. హైదరాబాద్‌లో క్రికెట్ క్రీడోత్సవసందర్భంలో ప్రభుత్వం సెలవుప్రకటించడమే అందుకు కారణం.

మొన్నటిసమావేశంలోనే ఎజెండాలోని కార్యక్రమం చాలావరకుపూర్తిచేయబడింది. బడ్జెట్టు విషయం మాత్రమే వాయిదా వేయబడింది. శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య(యం. ఎల్. ఏ.) హైదరాబాద్‌లో జరుగుతున్న ఆటలకు రాష్ట్రమంతటా సెలవివ్వడంహాస్యాస్పదమన్నారు.

మీరు పెట్టే డబ్బుకు తగిన విలువ
కొనండి KG మార్కు మేలిరకం జిప్ ఫాజెనర్సు
నాణ్యత : అత్యధునాతనమైన యంత్రాలపై, ఎక్కువ ఖరీదు పెట్టి దిగుమతిచేసిన మేలిరకం ముడి పదార్థాలతో మా సర్వీసులోగల విదేశీయ సాంకేతిక నిపుణులు తమ విశేషానుభవంతో "కెజి" జిప్‌లు తయారుచేస్తుండడమే దేశంలో అవి ఎక్కువగా అమ్ముడు పోవడానికి కారణం.
ధర ; "కెజి" జిప్‌లు ఇతర వాటికంటే కొద్ది వయాపైనలు ఎక్కువ దర కలిగి వుండవచ్చు. చౌకబారువి కొనబోకండి. అవి చిరకాలం మనవు కనుక వాటికి మొత్తంమీద ఎక్కువ ఖర్చు పెట్టవలసి వస్తుంది.
"కెజి" జిప్పర్ ఫ్యాక్టరీ,
6, రాబర్ట్ రోడ్, డమ్ డమ్, కలకత్తా-28
దక్షిణ ఇండియా ఏజంట్లు
మెస్సర్స్. కె. ఆర్. అండ్ కం.,
16, స్ట్రింగర్ వీధి, మొదటి అంతస్తు, జార్జ్‌టౌన్, మద్రాసు—1.
KALPANA.TEL.

ASP/LIC-Ed-7
న్యాయవాదులు జీవిత భీమా ఎక్కువగా ఎందుకు చేస్తారు?



జీతాలు తెచ్చుకొనే వారికి వుండే ప్రావిడెంటు ఫండు, పెంషను గ్రాట్యుయిటీ మొదలగు వృద్ధాప్య పథకాల ప్రయోజనాలు న్యాయవాదులకు వుండవు. దీనిని గ్రహించే న్యాయవాది సాధారణంగా తనరాబడులో అధిక భాగాన్ని జీవిత భీమాలో పెట్టుబడి పెడ్తాడు. అతడి వృద్ధాప్యంలో ఆదాయం రావడమేకాక, యీ లోగానే అతడు మరణిస్తే అతడి కుటుంబానికి పెద్ద మొత్తం లభిస్తుంది

వారి పోషణకు తాను లేని పక్షంలో తనకుటుంబానికి కలిగే లోటును యీ విధంగా తీరుస్తాడు తాను బ్రతికివుంటే వృద్ధాప్యంలో సుఖంగా గడపవచ్చు. ఈ విధంగా రెండు విధాల ప్రయోజనాన్ని చేకూర్చే పొదుపు పద్ధతి మరొకటి లేదు.

జీవిత భీమాకు ప్రతిగా మరొకటి లేదు

రేడియో

ఆదివారం-జనవరి 12
శక 1885 పుష్య 22

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—45 కె. ఎస్. బేగ్: తుమ్రీ, 8—15 దేశభక్తి గీతాలు: బృందగానం, 8—30 సుగమ సంగీత్, 8—45 పిల్లలకు పాటలు, మధ్యాహ్నం: 12—30 చిత్రజగత్, 1—00 అంబర్లి స్త్రీల కార్యక్రమము మీమీ వంటిల్లు తెలుసుకుందాం: ఖైరతాబాద్ స్త్రీల సంక్షేమ కేంద్రం సంక్రాంతి పాటలు ప్రస్తుల ప్రసంక్రర సలహాలు. 1—30 తె. వా., 2—00 వాతావరణ సూచన, ప్రాదేశిక్ సుగమ సంగీత్, 2—20 బాల ఎపిసోడ్, 3—00 రేడియో సంక్షిప్త విశ్వవిద్యాలయం, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు 6—15 గ్రామస్తులకు, 6—20 వనితావాణి, 7—00 తె. వా., 7—45 చిత్రసీమ, 8—25 పిల్లల సంగీతం, 8—30 కె. ఎస్. బేగ్: తుమ్రీ, 9—45 హైదరాబాద్ వి ఎం.

హైదరాబాద్ - బి 311.47 మీ

ఉదయం: 8—30 వి. సరస్వతి: వీణ, ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం, మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 ఎస్. సి. వసంతకోకిలం, 2—20 హైదరాబాద్ ఎ వలె సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 8—30 సంగీత రూపకముల నుండి పాటలు కైవల్య సోపానాలు, 9—25 వినోద సంగీతం, 9—45 సంగీతామృతం అరియక్కుడి రామానుజ అయ్యంగార్ మదురై ఎస్. కృష్ణన్.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 సమాచార విశేషాలు, 6—45 భక్తిరంజని: గురు పురందరదాసు స్తుతి కీర్తనలు, 6—55 సూక్తిముక్తావళి: బైబిల్ పఠనం, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 సంస్కృతి కార్యక్రమము క్షేమేంద్ర కావ్యే—సమాజ వ్యవస్థావలోకనం ప్రసంగం, 7—45 త్యాగరాయకృతిసప్తావాహ్యాయం: టి. బృంద, టి. ముక్త, 8—15 దేశభక్తిగేయాలు, 8—30 పాలపల్లి, మధ్యాహ్నం: 12—30 తిరుపతి పొన్నారావు: వయొలిన్, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, వాద్య సంగీతం, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సేటి విశేషము, 6—20 గ్రామస్థుల కార్యక్రమము పిల్లలకు కిరిదువిత్తడం ఆకురాతి వెంకటేశ్వర్లు, బృందం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం తాజావార్తలు, 7—30 అభిజ్ఞుల అభిప్రాయం, 7—45 ఎస్. సి. ..., 8—40 ఫ్లూట్ సంగీతం, 9—25 ఈ వెల పాట, 9—45 బి. దేవేంద్రప్ప: పురందరదాస కృతులు (బెంగుళూరునుండి రిలే), 10—35 బి. దేవేంద్రప్ప (బెంగుళూరునుండి రిలే).

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—30 చిత్రగానం, 8—15 మద్రాస్ బి వలె, మధ్యాహ్నం: 12—35 కీర్తనమాల, 1—00 హిందూస్థానీ సంగీతం, 1—30 గానమంజరి, సాయంత్రం: 5—30 జాహ్నవి రంగనాథన్, 7—30 జానకి నాథన్: వీణ, 8—00 చిదంబరం ఎస్. రాజారామన్, 9—00 చిదంబరం ఎస్. రాజారామన్, 9—45 పురందరదాసు నాల్గవ శతవార్షిక వర్ధంతి పురందరదాసుని జీవితం—హరికథ పి. సరస్వతీబాయి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 చిత్తూర్ గోపాలకృష్ణన్: వయొలిన్, 8—15 పురందరదాసు నాల్గవ శతవార్షిక వర్ధంతి ప్రత్యేక సంగీత కచేరి సంధ్యావందనం శ్రీనివాసరావు, మధ్యాహ్నం: 12—30 వినోద సంగీతం, 1—00 వాద్యగోష్ఠి, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం సాయంత్రం: 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు(ఆంగ్లం), 6—35 శ్రోతలుకోరిన పాటలు, 7—00 తె. వా., 7—15 వీణ, గోటువాద్యం, 10—35 బి. దేవేంద్రప్ప.

రాజమండ్రి స్పిన్నింగ్ మిలుబోర్డు కార్యవర్గం

మంగళగిరి, జనవరి 6:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజమండ్రి కో ఆపరేటివ్ స్పిన్నింగు మిల్లుబోర్డు చైర్మన్‌గా శ్రీ దామర్ల రమా కాంతరావు(యం.యల్.సి.)ను, మరి కొందరను బోర్డు డైరక్టర్లుగాను, పరిశ్రమలశాఖ డైర క్టరును సలహాదారుగా నియమించినట్లు ఆంధ్ర ప్రభ ప్రతినిధితో ఆర్థిక శాఖామంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి చెప్పారు. (మ. వి.)

పబ్లిక్ హెల్తు ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నికలు

విజయవాడ, జనవరి 9:— పబ్లిక్ హెల్తు ఎంప్లాయీస్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో నూతన సంవత్సరానికి ఈ క్రింది పాలక వర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షుడు శ్రీ ఎస్. చింపరయ్య, ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. సుబ్బారావు, కార్యదర్శి శ్రీ పి. వీరన్న, కోశాధికారి శ్రీ వి. ఎస్. నారాయణరావుగార్లు.

విశాఖపట్నం రేవు కలాసీల సమ్మె వాయిదా

విశాఖపట్నం, జనవరి 9:—తొమ్మిదిగాంగు లతో కూడిన విశాఖపట్నం రేవుకలాసీలసంఘం (పోర్టు షేడ్ యూనియన్) ఇప్పటినుంచి సమ్మెచేయాలని లోగడ చేసుకున్నసిర్ణయాన్ని ఈ నెల 25వ తేదీకి వాయిదా వేసింది.

కర్ణాటక సంగీతకళ ఆరాధకులకు సన్మానం

మహారాజపురం విశ్వనాథయ్యర్, కుంభకోణం రాజమాణిక్యంపిళ్లై

తిరువయ్యారు, జనవరి 6:— ఎప్పే విద్యావిశేషసంపంచి ఉన్న పాఠశాలలలో సంగీతం కూడా అధివాసవిద్యగా ప్రవేశపెట్టబడుతుందనీ, త్వరలోనే సంగీత కళాశాలను ప్రారంభించే పథకంకూడా ప్రభుత్వ దృష్టిలో ఉన్నదనీ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం తిరువయ్యారులో మూడవతేదీని ప్రసంగించారు.

కర్ణాటకసంగీతంలో ప్రముఖ విద్వాంసులైన శ్రీ మహారాజపురం విశ్వనాథయ్యర్, శ్రీ కుంభకోణం రాజమాణిక్యంపిళ్లైలకు అర్ధ శతాబ్దిగా సంగీతంలో వారిరువురు చేస్తున్న సేవకు యిక్కడ సభ జరిపి వారిని సన్మానించారు.

శ్రీయుతులు సెమ్మంగుడి శ్రీనివాసయ్యర్, అప్పాస్వామి భాగవతార్, జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం, ఎస్. బాలచందర్ ప్రభృతులు వారిరువురి ప్రజ్ఞావిశేషాలను ప్రశంసించారు.

సభా ప్రారంభంలో శ్రీమతి యం. యస్. సుబ్బలక్ష్మి ప్రార్థనగీతం పాడారు. శ్రీ ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్ సభాగతులకు స్వాగతం పలికారు.

మహారాజపురం విశ్వనాథయ్యర్ 1896 సెప్టెంబరు 15వ తేదీని తిరుకోడికవల్ సమీపంలోవున్నమహారాజపురం అనేగ్రామంలోజన్మించారు. ఈయనతండ్రిరామయ్యర్ ఆయనప్పుడం గంవాద్యంలో ప్రవీణుడు.

శ్రీ విశ్వనాథ అయ్యర్ త్యాగరాజస్వామి శిష్యుడు. పెక్కు సంగీత సభలలో యీయన కీర్తి సంపాదించడమే కాక, 1935లో 'సంసార్' సినిమాలో 'పేదహర్' గాకూడ నటించారు. 1945లో మద్రాసు సంగీత అకాడమీ సంగీత కళానిధి' బిరుదు నిచ్చి యీయనను సత్కరించింది. 1955లో భారత రాష్ట్రపతి యీయనను సన్మానించారు.

శ్రీ సెమ్మంగుడి శ్రీనివాసఅయ్యర్ యీయన సిరువు.

ప్రముఖ ఫిడేలు విద్వాంసుడు శ్రీ కుంభకోణం రాజమాణిక్యంపిళ్లై 1898 మార్చి అరువ తేదీని తంజావూరుజిల్లాలోని అలంగుడిలో జన్మించారు.

మాయవరం గోవిందరావుపిళ్లై యీయన గురువులలో ప్రథముడు. 1930లో మైసూరు రాజపోషణను రాజ మాణిక్యంపిళ్లై పొందారు. 1933 లో తిరువనంతపురం రాజాస్థాన విద్వాంసుడయారు. సంగీత కళానిధి'' బిరుదును 1948 మద్రాసు అకాడమీ వీరికిచ్చింది.

1959లో వీరికి రాష్ట్రపతి బహుమతి లభించింది.

త్యాగరాజస్వామి 1175 ఆరాధనోత్సవం యిక్కడి వారి సమాధివద్ద జరిగింది.

ఆయన సమాధివద్ద అభిషేకం, ఆయన్ను యింటివద్ద శ్రాద్ధకర్మ నిర్వహింపబడింది.

శ్రీ స్వర్ణలతా నాట్యమండలి వార్షికోత్సవం

విజయవాడ, జనవరి 7:—శ్రీ స్వర్ణలతా నాట్యమండలి ప్రథమ వార్షికోత్సవం మొన్న శ్రీ శిరావు మోహన లైబ్రరీ హాలులో శ్రీ శివశంకర జనవయ్యశాస్త్రి అధ్యక్షతను వైభవోపేతంగా జరిగింది. శ్రీ సుంకర కనకారావు ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ ఆర్థికసంఘ సభ్యులు సభను ప్రారంభించి వార్షిక సంచికను ఆవిష్కరించారు.

శ్రీ తుర్లపాటి కుటుంబరావు, శ్రీ క్రొవ్విడి సూర్యప్రకాశరావు, శ్రీ చుండూరి మధుసూదనరావు నాట్యకళను గురించి ఉపన్యసించారు.

సభా ప్రారంభంలో నాట్యమండలి వ్యవస్థాపకులు డాక్టర్ పి. రంగారావు తమ నివేదికలో నాట్యమండలి సాగించిన కార్యకలాపాలను తెలియజేశారు.

శ్రీయుతులు యం. ఆర్. అప్పారావు, తుమ్మ్రోజు మాధవాచార్యులు, బసవరాజు అప్పారావు ప్రభృతులు పంపిన సందేశాలను, శుభా కాంక్షలను శ్రీ డి. భాస్కరబాబు చదివి వినిపించారు.

రాత్రి శ్రీ స్వర్ణలతా నాట్యమండలివారు 'భక్త రామదాసు' నాటకం ప్రదర్శించారు. కుమారి సుగుణ, స్వర్ణ, డి. విజయపార్టీ పృత్య ప్రదర్శనములు డాక్టర్ పి. రంగారావు జానపద గేయములు, మాస్టర్ ప్రసాద్ లలిత సంగీతం నాటక మధ్య కాలంలో జరిగాయి.

క్రొత్త కార్యవర్గం

ఉదయం శ్రీ క్రొవ్విడి సూర్యప్రకాశరావు అధ్యక్షతను నాట్యమండలి నూతన కార్యవర్గం ఎన్నిక అయింది:

డాక్టర్ పి. రంగారావు అధ్యక్షులు, శ్రీ కె. సత్యనారాయణ ఉపాధ్యక్షులు, శ్రీ వైద్యుల శ్రీనివాసరావు కార్యదర్శి, శ్రీమతి కాంచనలత కోశాధికారి. శ్రీ బొడ్డపాటి రామకృష్ణారావు, శ్రీ వెంకట సూర్యనారాయణ, శ్రీ టి. వి. నరసింహారావు, శివాన్ యస్ బి. యస్. ఆచార్య, శ్రీ క్రొవ్విడి సూర్యప్రకాశరావు, శ్రీ డి. భాస్కరబాబు, శ్రీ కె. సీతారామ్ సభ్యులు. కార్యదర్శి వైద్యుల శ్రీనివాసరావు ప్రవేశపెట్టిన తీర్మానములను సభికులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు.

శ్రీ కె. రోశయ్యకు, శ్రీ త్రిపురమల్లు నరసింహంకు సన్మానం

తెనాలి, జనవరి 6:—రాష్ట్ర అమ్మకంపన్ను సలహా సంఘ సభ్యులుగా నియుక్తులైన శ్రీ కె. రోశయ్యకు, పట్టణ గౌరవ బెంచి మేజిస్ట్రేటుగా నియమింపబడిన శ్రీ త్రిపురమల్లు నరసింహంకు తెనాలి పట్టణ కమీషన్‌వర్తకులసంఘం యిటీవల సన్మానంచేసింది. సన్మానసభకు జిల్లా కలెక్టరు శ్రీ పి. శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు. సన్మానసభకు అధ్యక్షతవహించారు. శ్రీ రోశయ్యకు, శ్రీ నరసింహంకు సంఘ కార్యదర్శి శ్రీ కోళ్ళపూడి జాలరావు సన్మానపత్రాలు సమర్పించారు. సభకుస్థానిక ప్రముఖ న్యాయవాది శ్రీ మాధవపెద్ది నాగభూషణం ప్రారంభించారు. సభలో శ్రీ తమ్మా శ్రీరాములు(మునిసిపల్ చైర్మన్), శ్రీ రెడ్డి బత్తులరామిరెడ్డి, శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య ప్రసంగించారు. సన్మానితులు ఉచితరీతిని సమాధానమిచ్చారు. అనంతరం అల్పాహారవిందు జరిగింది.



నాగార్జునసాగర్ వద్ద నటరాజ రామకృష్ణబృందం వారు ఈ నెల 2 న నాట్యప్రదర్శనాలు ఇచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డితో కలిసి తీయించుకున్నప్పటి చిత్రం

అణ్వస్త్రయుద్ధ నిషేధానికి రెడ్‌క్రాస్ దీక్షవహించాలి

శతవార్షికోత్సవంలో సూచన

నెల్లూరు, జనవరి 6:— ప్రపంచ శాంతి దృష్ట్యా అణ్వస్త్ర యుద్ధ నివారణకు రెడ్‌క్రాస్ సొసైటీ దీక్షతో కృషిచేయవలసిందని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. అనంతరామయ్య యిక్కడ సూచించారు. ఆయన రెడ్‌క్రాస్ సంస్థ శతవార్షికోత్సవంలో ప్రసంగిస్తూ ఈ సూచన చేశారు.

సభకు కలెక్టరు శ్రీ రాజగోపాల్ అధ్యక్షత వహించారు.

యుద్ధంలో తుపాకుల ప్రయోగం పోయి, అణ్వస్త్రాలవినియోగం జరిగితే రెడ్‌క్రాస్ సంస్థలు గాయపడ్డవారికి చేయగల సేవ అంతగా ఉండదని శ్రీ అనంతరామయ్య అన్నారు. కనుక, మానవ వినాశహేతువైయున్న అణ్వస్త్ర యుద్ధాన్ని నివారించడానికి రెడ్‌క్రాస్ దీక్షతో కృషిచెయ్యాలని ఆయన విజ్ఞాపన చేశారు.

అధ్యక్షులు తన ప్రసంగంలో నెల్లూరులోని రెడ్‌క్రాస్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమం చూసిన తరువాత ఆ సంస్థ యందు తనకు విశ్వాసం అధికమైనదన్నారు.

ఈ సంస్థ శతవార్షికోత్సవాలను నెల్లూరు వి. ఆర్. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి ప్రారంభించారు.

సంస్థ స్థాపకులు కార్యదర్శి శ్రీ జి. విశ్వనాథరావు నర్సరీ స్కూలులోపాటు శిశు సంక్షేమ కేంద్రాన్ని స్థాపించవలసిందిగా కార్యవర్గానికి సూచించారు.

నర్సరీ స్కూలు పేరెంట్స్‌డే చక్కగా జరుపబడింది. స్కూలు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కమలమ్మ నివేదిక చదివారు.

నాటి ఉదయం కలెక్టరు సతీమణి శ్రీమతి జయలక్ష్మి రాజగోపాల్ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. సాయంకాలం ఆటల పోటీలలో సాంస్కృతికకార్యక్రమాల పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు బహుమతులు పంచిపెట్టారు.

స్వర్ణకారుల సమావేశం

నెల్లూరు స్వర్ణకారుల సంఘ సమావేశం శనివారం శ్రీ జి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షతను సమావేశమై బంగారం కంట్రోలు విషయంలో ప్రభుత్వంతో సహకరించడానికి తీర్మానించింది.

గడువులోగా బంగారం కంట్రోలు నిబంధనల క్రింద లైసెన్సులు తీసుకోడానికి తీర్మానించింది. సమావేశంలో శ్రీ వి. సుబ్బారాయుడు ప్రసంగించారు.

గ్రామీణవైద్యశాల

ఇక్కడికి పదివేమైళ్ళ దూరంలోఉన్న రామరాజు పేటలో పాలకొల్లుటపేన గ్రామీణ ఆయుర్వేద డిస్పెన్సరీకి శ్రీ రాజగోపాల్ ఆదివారం ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ వేమారెడ్డి పెరికరెడ్డి (ఎం.ఎల్.ఏ.) అధ్యక్షత వహించారు. కోవూరు సమితి అధ్యక్షుడు శ్రీ కోడూరు శ్రీనివాసులు రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరించారు. రామనపాలెం పంచాయితీ అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

కాకినాడలో యం. బి. టి. గిడ్డంగుల ప్రారంభం

కాకినాడ, జనవరి 5:—ఇక్కడి శ్రీ పాద నరసింహం సోదరుల భవనాలవద్ద యం. బి. టి. ఏర్పాటైన గిడ్డంగులకు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనరు శ్రీ జి. ఎల్. బాలకృష్ణారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలోజరిగినసభకు మాజీ లోకసభ సభ్యుడు శ్రీ పైడా వెంకటనారాయణ అధ్యక్షతవహించారు.

రాష్ట్రాంతర రవాణాయిప్పటికంటే సుఖతరంగా జరగడానికి పెద్దయెత్తున విరివిగా త్వరగా, సరకులను లారీలు రాష్ట్రాంతర భాగాలకు కూడా కొనిపోయేందుకు వీలు కల్పింపబడ కలదని డిప్యూటీ కమీషనర్ ఉగ్గడించారు.

ప్రస్తుతం అంతర్‌రాష్ట్ర వ్యాపారానికనుమతింపబడిన లారీలు చాలా పరిమితంగా వున్నాయి.

ప్రజా సౌకర్యార్థం తమ కంపెనీ చేస్తున్న కృషినిగురించి యం. బి. టి. కంపెనీ ప్రత్యేకోద్యోగి శ్రీ పి. ఎల్. ఎగర ప్రసంగించారు.

బ్రాంచి మేనేజరు శ్రీ పి. ఎస్. శాస్త్రి కృతజ్ఞతచెప్పారు. (మ.వి)

వివేకానంద ప్రకృతిచికిత్సాలయం ప్రారంభోత్సవం

ఖమ్మం, జనవరి 7:—శ్రీ వివేకానంద ప్రకృతి చికిత్సాలయానికి ఖమ్మం జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ జలగం వెంగళరావు శాంతి నగర్ కాలనీలో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో శ్రీ గెల్లా కేశవరావు డాక్టర్ పెండ్యాల పుండరీకాక్షరావు, శ్రీ సండూరి సుబ్రహ్మణ్యంశర్మ ప్రకృతి చికిత్సా విధానంగురించి చెప్పారు. (మ.వి.)

ఆకివీడు పంచాయతీబోర్డు అధ్యక్షురాలుగా ఎన్నికైన శ్రీమతి పిల్లా నారాయణమ్మ

గ్రామలక్ష్మీ శిక్షితులకు యోగ్యతాపత్ర బహూకరణ

రేపల్లె, జనవరి 6:— రేపల్లె పంచాయతీ సమితి వారు 14 రోజులపాటు నడిపిన గ్రామ లక్ష్మల శిక్షణ శిబిరం మొన్నటితోపూర్తి అయింది.

సమితి అధ్యక్షుడు శ్రీ ఉప్పల చింపయ్య మొదటి రోజున శిక్షణ శిబిర ప్రారంభోత్సవం చేశారు. స్త్రీ సంక్షేమశాఖ అసిస్టెంటు ఆఫీసరు శ్రీమతి జానకీదేవి మహిళా సంక్షేమ కార్యక్రమాలను గూర్చి చెప్పారు.

రెవిన్యూ డివిజనలు ఆఫీసరు శ్రీ ఆకెళ్ళ సత్యనారాయణమూర్తి సంఘజీవితంలో స్త్రీ కర్తవ్యం గూర్చి చెప్పారు. జిల్లా ఆరోగ్య శాఖాధికారి శ్రీ నాగేశ్వరరావు కుటుంబ నియంత్రణ, దాని అవసరం, ఉపయోగాలనుగూర్చి ప్రసంగించారు.

శిక్షణ కాలంలో కుటీరపరిశ్రమలు, వ్యవసాయం, పశుపోషణ, సహకారం, విద్య, సాంఘిక విద్య, మహిళా శిశుపోషణ వగైరాలను గూర్చి ఆ యా శాఖల సమితి అధికారులు శిక్షణ యిచ్చారు.

సభకు సమితి అధ్యక్షుడు శ్రీ ఉప్పల చింపయ్య అధ్యక్షత వహించారు. శిక్షితురాండ్రు ఉద్యోగరీత్యా గాక, 'సేవాదృష్టితో గ్రామసౌభాగ్యానికి గ్రామాలలో సేవ చెయ్యాలని అందుకు వారు పొందిన శిక్షణ పూర్తిగా వినియోగపడుతుందని కొన్ని హితవచనాలు పలికినారు. అనంతరం యోగ్యతా పత్రాలు శిక్షితులకు బహూకరించారు.

అల్పాహారవిందు జరిగింది.

గూడూరులో ఆరోగ్యకేంద్రం స్థాపన

గూడూరు, జనవరి 6:— బందరు బ్లాకు ఆధ్వర్యంలో గూడూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జిల్లా మెడికల్ ఆఫీసరు డాక్టరు హెచ్. ఎం. రావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ రావు ఇది పదునాల్గవ కేంద్రం. ఇంకా రెండు కేంద్రాలు ఏర్పాటుచేయవలసి ఉన్న దన్నారు. వలంటరీ సోషల్ ఆర్గనైజేషన్ ఒకటి ఉండాలన్నారు. ఈ కేంద్రాలు బాగా పనిచేయాలంటే ప్రజల సహకారం చాల ముఖ్యమని వక్కాణించారు.

సభకు అధ్యక్షతవహించిన శ్రీ ఎస్. టి. టి. వరదాచార్యులు మాట్లాడుచూ దేవాలయాలవలె వైద్యాలయాలుకూడామనకు చాలముఖ్యమన్నారు.

పంచాయితీసమితి అధ్యక్షుడు శ్రీ బి. నిరంజనరావు ''ఆరోగ్యకేంద్ర ప్రారంభం ఆలస్యం కావటానికి అనేక కారణాలున్నాయి. ప్రజాసహకారం చాలినంతగాలేదు. మా అధికారంలోనున్న కేంద్రాలలో ఇది నాల్గవది. మీ కేంద్రానికి కావలసినవన్నీ యివ్వటానికి మేము సిద్ధంగా నున్నాము. 'సేవాతత్పరతతో పనిచేస్తాం'' అని చెప్పారు.

హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. మార్కండేయులుఆరోగ్యకేంద్రాల ప్రయోజనాలనుగూర్చి ప్రసంగించారు. గూడూరు పంచాయితీ అధ్యక్షుడు వై. వి. రాఘవరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

పొలమూరులో మధ్యాహ్నభోజన పథకం తనిఖీ

పొలమూరు, జనవరి 6:— తణుకు తాలూకా పొలమూరు గ్రామంలో 500 మంది ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ''కేర్''సంస్థ సహాయంతో నిర్వహింపబడుతున్న ఉచిత మధ్యాహ్నభోజన పథకాన్ని జిల్లా పంచాయితీ ఆఫీసరు తనిఖీ చేశారు. పంచాయితీ అధ్యక్షుడు శ్రీ కె. పి. ఎస్. రాజు విద్యార్థులకు అనేక వస్తువులను విరాళంగా సేకరించామని చెప్పారు. సొంపూరు పంచాయితీ గత సంవత్సరం పన్నులు పూర్తిగా వసూలు చేస్తున్నందుకు అభినందించారు.

విజయవాడలో సాంఘిక వ్యతిరేక శక్తులపై పోలీసుల దాడి

గత మూడురోజులుగా విస్తృత చర్యలు

విజయవాడ, జనవరి 9:— సంఘ విద్రోహకర శక్తులపై గత మూడురోజులుగా పోలీసులు విస్తృతంగా చర్య తీసుకుంటున్నారు. అసిస్టెంటు సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు శ్రీ జగన్మోహనరావు నాయకత్వంలో పోలీసులు విజయవాడలోని లాడ్జింగ్‌ల పైనా, వ్యభిచార గృహాలపైనా జూద గృహాలపైనా దాడులు జరిపి 59 మంది స్త్రీలను అవినీతి నిరోధక చట్టం క్రింద, 61 మంది పురుషులను గేమింగ్ చట్టం క్రింద గత మూడు రోజులలోనూ అరెస్టు చేశారు.

వీరందర్నీ కోర్టులో హాజరు పరచగా కోర్టు వారు జుల్మానాలు విధించారు.

ప్రభుత్వ 'లెవీ'విధానం

విజయవాడ వాణిజ్యమండలి విమర్శ

విజయవాడ, జనవరి 9:— ప్రభుత్వం ప్రస్తుతం అమలు జరుపుతున్న బియ్యం 'లెవీ' విధానం చేరదు తీయాలని విజయవాడ వాణిజ్య పరిశ్రమల మండలి కార్యవర్గ తీర్మానించింది.

ఈ విధానం, బియ్యం వ్యాపారానికి, మిల్లు పరిశ్రమలకు 'గొడ్డలిపెట్టు' అని కూడా ఈ సమావేశం తెలియ జేసింది.

అధ్యక్షులు శ్రీ పి. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

కొత్త అమ్మకం పన్ను విధానంపై జనవరి 19వ ఒక గోష్ఠిని నిర్వహించాలని కూడా ఈ సమావేశం నిర్ణయించింది.

నూతన సంవత్సరానికి శ్రీ పి. వి. సుబ్బారావు అధ్యక్షుడుగానూ, శ్రీ పి. అంజయ్య, శ్రీ జి. లక్ష్మణస్వామిగార్లు ఉపాధ్యక్షులుగానూ శ్రీ ఎస్. ఆంజనేయులు కార్యదర్శిగానూ, శ్రీ జె. సీతారామాంజనేయులు సహాయ కార్యదర్శిగానూ, శ్రీ ఎం. రామమోహనరావు కోశాధికారి గానూ ఎన్నికైనారు.

'అంటరానితనం, దాని నిర్మూలన'

రచయితలకు విజ్ఞాపన

విజయవాడ, జనవరి 9:—ఆదిమాంధ్ర సారస్వత విజ్ఞానమండలి గౌరవ కార్యదర్శి శ్రీ ఆర్. నల్లయ్య ఇలా వ్రాస్తున్నారు.

''గాంధిజీ వర్ధంతి (జనవరి 30వ తేదీ) సందర్భంగా 'అంటరానితనం పోవాలంటే'' శీర్షిక క్రింద ప్రత్యేక సంచిక ప్రచురించదలిచాము. అస్పృశ్యత, దానినివారణగూర్చి అభిమానులచే సంచికకు వ్యాసాలు వ్రాయించ సంకల్పించాము. ఈ విషయమందు ఆసక్తి గలవారు ఈ విషయమై వ్యాసం వ్రాసి ఈనెల 25వ తేదీ దాటకుండా నాకు (ఎ. ఎస్. వి. మండలి, విజయవాడ) చిరునామాకు పంపవలసిందిగా కోరుతున్నాను.''

వరంగల్ పరిషత్ కార్యక్రమాలు

మందకొడిగా సాగుతున్న తీరు

వరంగల్, జనవరి 7:—వరంగల్ జిల్లా గ్రామములలో గత మూడు సంవత్సరాలలో రోడ్లు వేయడానికి, ప్రాంతీయ తెలంగాణా సంఘం 22,58,000 రూపాయలు మంజూరు చేసింది.

పంచాయితీ సమితులలో 125 మైళ్ళ మేరకు 85 రోడ్డు పనులు పరిషత్ ప్రారంభించింది. కాని, రోడ్డు పనులు పూర్తి చెయ్యడానికి ప్రయత్నం జరగలేదు. పరిషత్ పరిపాలనానివేదిక ప్రకారం జీపులో పయనించడానికి వీలుగా 91 మైళ్ల మేరకే పని జరిగింది.

ప్రాంతీయసంఘం ప్రోత్సాహంతో తలపెట్టిన పనులు మందకొడిగా జరుగుతున్నవి. సెకండరీ స్కూలు భవనాలకు ప్రాంతీయ సంఘం పదిలక్ష రూపాయలు మంజూరుచేసింది. ఈ విషయంలో పని చురుకుగా జరగడంలేదు.

అప్పగింపబడిన పనులు త్వరలో పూర్తి చెయ్యడానికి చర్య తీసుకోవాలనే పరిషత్ సభ్యులు అభిప్రాయ పడుతున్నారు. రహదారులు, విద్యా సౌకర్యాలుకూడా అభివృద్ధి చెయ్యాలనే అభిప్రాయం వారు ప్రకటించారు.

విశాఖపట్టణంలో మెడికల్ అసోసియేషన్ సమావేశం

విశాఖపట్నం, జనవరి 7:— ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్థానికశాఖ సర్వసభ్య సమావేశం శనివారం నాడు ఇక్కడ కింగ్‌జార్జి ఆస్పత్రి కిన్నికల్ హాలులో డాక్టరు వి. ఎస్. రఘునాథన్ అధ్యక్షతను జరిగింది.

డాక్టరు ఎ. బాపిరాజు కార్యదర్శి నివేదిక చదివారు. న్యూయార్కులో జానీమధ్య ప్రతినిధిగా హాజరయిన ప్రపంచ మెడికల్ సభ విశేషాలను గురించి ఆయన ప్రసంగించారు.

డాక్టరు ఎన్. శ్రీనివాసరెడ్డి, డాక్టరు (శ్రీమతి) లావణ్యముఖర్జీ, డాక్టరు కె. కృష్ణమూర్తి తమ తమ వార్డులలో యీమధ్య తాము చూసిన విచిత్రమైన కేసులను గురించి సోదాహరణంగా ప్రసంగించారు.

ఆతర్వాత జరిగిన గోష్ఠిలో ఆయా వార్డులకు సంబంధించిన డాక్టర్లు ఆయా విషయాలను విశదీకరించారు. డాక్టరు యం. డి. రావ్ వందన సమర్పణ కావించారు. (మ. వి.)

పాలకొల్లులో "ఎస్సో" పెట్రోలు పంపు ప్రారంభం

పాలకొల్లు, జనవరి 4 —

పాలకొల్లుపట్టణంలో విన్న ఎస్సోపెట్రోలు పంపు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ చోడిసెట్టి వర్రరాజు స్థాపించారు.

''ఎస్సో'' కంపెనీ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. కట్టయ్య (రాజమండ్రి) ప్రారంభోత్సవంగావించారు. ఉత్సవానికి పట్టణ ప్రముఖులు చాలా మంది వచ్చారు. అల్పాహారవిందు జరిగింది. శ్రీ సి. హెచ్. వి వి.పి. రంగారావు స్వాగతం చెప్పారు. (మ వి)

విజయనగరంలో ఉచితవైద్యాలయం

విజయనగరం, జనవరి 6:— అంతర్జాతీయ లైన్స్‌క్లబ్ స్థానిక శాఖ ఆధ్వర్యంలో బీదలకు ఉచిత వైద్య సౌకర్యం అందజేయటం ఆశయంగా సంస్థ సభ్యులు శ్రీ వెల్లా గున్నయ్య గృహంలో నిన్న 'క్లినిక్' కు ప్రారంభోత్సవం జరిగింది.

అనేక రకాలమందులు, ఇంజక్షన్లు, చికిత్సాలయంలో వినియోగించుటకు ప్రముఖ ఫార్మస్యూటికల్ కంపెనీలు విరాళంగా యిచ్చాయి.

ఈ సంస్థ సభ్యుడు డాక్టర్ ఎస్. సత్యనారాయణనాయుడు దర్శకత్వంలో ఈ చికిత్సాలయం నిర్వహింప బడుతుంది. డాక్టర్ టి.వి. సంజీవరావు క్లినిక్‌కు ప్రారంభోత్సవం చేశారు.

హైదరాబాద్‌కు ప్రపంచ శిశుసంక్షేమనిధిసంస్థ ప్రతినిధుల రాక

హైదరాబాద్, జనవరి 9:— ప్రపంచ శిశుసంక్షేమనిధికి చెందిన ఏడుగురు సభ్యులబృందం నేడు యిక్కడకు వచ్చింది. ఈ బృందంలో ఆంధ్రప్రదేశ్‌లో తమ సంస్థ చేస్తున్న సహాయం ఎంతవరకు ఉపయోగపడిందీ పరిశీలిస్తుంది.

ఈ బృందానికి బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్ర ప్రజారోగ్యశాఖ డైరెక్టరు గులాం అహ్మద్, వైద్యశాఖ డైరెక్టరు డాక్టర్ ఎ. టి. ఎం. అబ్దుల్ ఖాదర్ ప్రభృతులు స్వాగతంచెప్పారు.

నెల్లూరు పరిషత్ పరిపాలన: ప్రభుత్వ సూచనలు

నెల్లూరు, జనవరి 7:— నెల్లూరు జిల్లాపరిషత్ 1961—62 సంవత్సరం పరిపాలనా నివేదికను ప్రభుత్వం సమీక్షించి పరిషత్ స్కూళ్లలో ఉపాధ్యాయుల బోధనలో అభివృద్ధి కలగడం చాలా అవసరమని సూచించింది. స్కూలు ఫైనల్‌పరీక్షలో నూటికి 48 మంది విద్యార్థులు తప్పిపోవడం గమనార్హమని పేర్కొనబడింది.

మొన్న జరిగిన పరిషత్ సమావేశంలో ప్రభుత్వం చేసిన సూచన రికార్డు చేయబడింది. సమావేశానికి పరిషత్ చైర్మన్ అధ్యక్షత వహించారు.

చిన్న పరిశ్రమలను ప్రోత్సహించడానికి, వ్యవసాయోత్పత్తి పెంపుదలకు పరిషత్ తీసుకున్న చర్యలు సవివరంగా నివేదికలో పేర్కొనబడలేదనికూడా ప్రభుత్వం సమీక్షలోసూచింపబడింది.

మంచినీటిసరఫరాకూడా సంతృప్తికరంగాలేదు, కొత్తబావులు త్రవ్వలేదు. డ్రెయినేజీ సౌకర్యం గ్రామాలకువిస్తరింపబడలేదు. గ్రామాలలో మంచి నీటి సరఫరాకు సర్వకృషి జరగాలిఅని ప్రభుత్వం సూచించింది.

రోడ్ల నిర్వహణకు యింకా ఎక్కువ గ్రాంటులు కావాలి అని పరిషత్‌కోరగా, యింతవరకు తీసుకున్న గ్రాంటులు ఆర్థికసంవత్సరంలో వినియోగించడం మొదట జరగవలసినపని అని సమాధానమివ్వడమైనది. కాలదోషంపట్టని గ్రాంటులు వినియోగించడంలో జాప్యంచేసే ప్రవృత్తిని నిరోధించాలని కూడా సూచింపబడింది.

అభివృద్ధి పథకాలకు ప్రజలు చేస్తున్న సహకారం తృప్తికరంగా లేదు. ఇతోధికంగా ప్రజలు తోడ్పడాలని కూడా సలహాయివ్వబడింది.

కలెక్టర్‌కు వీడ్కోలు

ప్రభుత్వ సివిల్ శాఖాధికారి ప్రజాసంరక్షకుడుగా వ్యవహరించాలని నెల్లూరుజిల్లా కలెక్టర్ శ్రీయం. వి. రాజగోపాల్ తన కిక్కడ జిల్లాపరిషత్ అధ్వర్యాన వీడ్కోలు యిచ్చిన సందర్భంలో సమాధానమిస్తూ అన్నారు.

''జిల్లా మేజిస్ట్రేట్‌కోర్టు అంటే ప్రజలకు కొంతభయం. మధ్యయుగంనాటి దమననీతి వాతావరణం ఆ కోర్టుతో వుంది. అది గతయుగ లక్షణం.

''ఇట్టి కోర్టులవల్ల ప్రజల భావాలను అడచి వేయడమే ఆనాటి ప్రభుత్వ ఉద్దేశం'' అని కూడా ఆయన చెప్పారు.

వీడ్కోలు సభకు శ్రీ ఎ. సంజీవరెడ్డి (ఎం. ఎల్. ఏ) అధ్యక్షత వహించారు. అనేక మంది రాజకీయ నాయకులు సాధించలేకపోయిన కార్యాలను మన కలెక్టర్ సాధించారని అధ్యక్షులన్నారు.

పరిషత్ చైర్మన్ శ్రీ ఎస్. చంద్రశేఖర రెడ్డి, శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం కలెక్టర్ శ్రీ రాజగోపాల్ చేసిన కృషికి అభినందించారు.

ఎన్. సి. సి. నౌకాదళ శిక్షణ శిబిరం

విశాఖపట్టణం, జనవరి 6:—ఎన్. సి. సి. నౌకాదళం వీడియర్ డివిజన్ వార్షికశిక్షణ శిబిరం డిసెంబర్ 22వ తేదీనుంచి జనవరి 4వ తేదీవరకు యిక్కడ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో నిర్వహింపబడింది. భారత నౌకాదళం కమాండర్, కమాండర్ ఆర్.ఎన్.మెహతా ఆజమాయిషీని ఈశిబిరం నిర్వహింపబడుతున్నది.

ఈ శిబిరంలో ఆంధ్రప్రదేశ్ మద్రాస్, పశ్చిమ బెంగాల్‌నుంచి 80 మందికేడెట్లు, 12 మంది ఆఫీసర్లు పాల్గొన్నారు. నౌకా శిక్షణకు సంబంధించిన వివిధ విషయాలలో కేడెట్లకు విశేషమైన తర్ఫీదు యివ్వడమైనది.

భారత నౌకాదళం కమాండర్ శ్రీ బి. ఎన్. రెడ్డి ఎయిర్—కమోడోర్ పి.సత్యనారాయణ కేడెట్ల శిక్షణకు సంతృప్తి ప్రకటించారు.

శిబిరం ముగింపు ఉత్సవంలో కమాండర్ మెహతా అహూతులకు స్వాగతంచెప్పారు. కమాండర్ బి. యస్. రెడ్డి బహుమతి ప్రదానంచేశారు.

తూర్పు కృష్ణాజిల్లా స్కూళ్ళ క్రీడోత్సవాలు

బందరు, జనవరి 4:— తూర్పు కృష్ణాజిల్లా స్పోర్ట్సు అసోసియేషన్ మొన్ననోబుల్ హైస్కూలు హాలులో శ్రీమతిఎన్.సీతారామమ్మ (డి. ఇ. ఒ.) అధ్యక్షతను సమావేశమైనది. ఈసంవత్సరం అంతర్‌స్కూళ్ళ ఆటల పోటీలు జనవరి 3, 31 తేదీలలో జరుపుటకు నిర్ణయం జరిగింది.

బాలురకు ఘంటసాల జిల్లాపరిషత్ స్కూలులోను, బాలికలకు కొడాలి జిల్లాపరిషత్ స్కూలులోను పోటీలు జరుగుతవి. బహుమతి ప్రదానోత్సవం మురుటసాలలో జరుగుతుంది. (మ. వి.)

హైవేస్ శాఖకు జిల్లా రోడ్లు బదిలీ

పశ్చిమగోదావరిపరిషత్తు తీర్మానం

(మన విలేఖరి)

ఏలూరు, జనవరి 7:— లోగడ జిల్లాబోర్డు క్రిందవుంటూ పరిషత్తుకు బదిలీ అయిన కొన్ని రోడ్ల నిర్వహణ కోసం రు. 10,26,700లు మంజూరయినట్టు జిల్లా కలెక్టరు శ్రీ జి. ఆర్. నాయరన్నారు. ఈ విధి జిల్లాబోర్డు తాలూకు నిర్వహణ గ్రాంటునుంచి చెల్లింపబడునని కూడా ఆయన వచించారు. ఈ రోడ్ల మరమ్మత్తు విలంబన జరుగరాదని జిల్లాకలెక్టరు ఎగ్జిక్యూటివు ఇంజనీరు శ్రీ పి. ఎతిరాజులును కోరారు.

నాల్గవ స్థాయి సంఘం నిన్న ఇక్కడ శ్రీ నాయర్ అధ్యక్షతను సమావేశమై మంచిలిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనాల నిర్మాణార్థం రు. 38,000—లును, అత్తిలిలో వసతి భవనాలు కట్టడానికి రు. 46,000—లు మంజూరు చేసింది.

మామిడూరు గ్రామం రోడ్డు మరమ్మత్తులకై రు. 60,000—లు మంజూరు చేయాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. ఈ ఖర్చు మరమ్మత్తుకోసం అత్తిలి సమితి వాల్గవవంతు ఖర్చు భరింపకలదు.

ఆరవల్లి రైలు స్టేషనునుంచి చలిపేంద్ర చెరువువరకు కంకరరోడ్డు వేయడానికి రు. 48,000—లు మంజూరు చేయబడినాయి.

హైవేస్ శాఖకు 147 మైళ్ళుగల జిల్లాపరిషత్తు రోడ్లను సుమారు 20 వరకు బదిలీ చేయడానికి సమావేశం నిర్ణయించింది.

గ్రామీణ ప్రజాశక్తిని వినియోగించుకొనడానికి వరుసగా బుట్టాయగూడెం, కొయ్యలగూడెం, కామవరపుకోట, గోపాలపురం, పోల్లవర్ల, మొగల్తూరు, భీమడోలు, దెందులూరు బ్లాకులలో ప్రత్యేక ఏజెంట్లను ప్రారంభించడానికి సమావేశం నిర్ణయించింది.

ఆనాకోడేరు మురుగు కాల్వకూ కొమరాడ నుంచిబోండాడవరకువున్న రోడ్డుకు కంకరవేయుడానికి రు. 60,000 మంజూరు కనుమతించాల్సి ప్రభుత్వాన్ని సమావేశం కోరింది.

నిడదవోలులో పశువైద్యశాల ప్రారంభం

నిడదవోలు, జనవరి 7:— పశ్చిమ గోదావరి జిల్లా పశువైద్యాధికారి డాక్టరు టి. సుబ్బారావు ఒకటవ తేదీని యిక్కడ చిరకాలంనుంచికోరతగా వున్న పశు వైద్యశాలకు ప్రారంభోత్సవంచేశారు. ఈ పశువైద్యశాల భవన నిర్మాణానికి నిడదవోలు పంచాయతీ పదివేల రూపాయలను మంజూరు చేసినందుకు జిల్లా పశు వైద్యాధికారి తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంలోజరిగిన బహిరంగసభకు శ్రీ తాడిమేటి సూర్య కుటుంబశాస్త్రి అధ్యక్షత వహించారు.

నిడదవోలు పంచాయతీ ఉపాధ్యక్షుడు జనాబ్ షేక్ మహబూబ్ మొహిద్దీను మాట్లాడుతూ ఈ పట్టణానికి 50 పడకలతో కూడిన ఒక జనరల్ ఆసుపత్రి అవసరమనీ, ప్రభుత్వం ఇందుకు తగు కృషి చేయాలనీ అన్నారు. పెండ్యాలపంచాయతీ అధ్యక్షుడు శ్రీ చేకూరి వెంకటపతిరాజు, డాక్టరు పి. భాస్కరనారాయణకూడా ప్రసంగించారు.

నిడదవోలు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎన్. వి.వి. సూర్యనారాయణరాజు, డాక్టరు పరబ్రహ్మం, డాక్టరు వి. రమణరావు (బ్లాకు పశు వైద్యశాఖాధికారి) నిడదవోలు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు మొదలగువారు సభలో పాల్గొన్నారు. (మ. వి.)

భీమవరంలో ఎన్.సి.సి శిబిరం ముగింపు

భీమవరం, జనవరి 7:— ఇక్కడి ఎన్. సి. సి. వార్షిక శిక్షణశిబిరం ఆదివారం సమాప్తమైంది. డబ్ల్యు. జి. బి. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఇ. లక్ష్మీకాంతరావు ఆఫీసర్లను, కేడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు. తరువాత ఆయన బహుమతులు పంచిపెట్టారు.

కాలేజీ అధికారులు అన్నింటిలో ఘనంగా విజయం సాధించిన కేడెట్‌కు రోలింగ్‌ట్రోఫీ బహూకరించారు. ఏలూరులోని సి. ఆర్. ఆర్. కాలేజీ మేనేజిమెంటు అన్నివిధాల ఘనంగా గెలుపొందినకంపెనీకి రోలింగ్‌ట్రోఫీ బహూకరించింది.

మేజర్ షరీఫ్ శిబిరం నిర్వహించారు.

వంటచెయడం ఆహ్లాదకరంగా ఉంటుంది

కాల్‌గాస్‌తో -గృహిణులకు ఒక వరప్రసాదం

ఇంటివద్ద డెలివరీచేసే సర్వీసు లభించును. మీ ఆర్డర్లు వెంటనే పంపండి.

వంట యింటిలో కాల్‌గాస్ అమర్చుకొని వంట చేయడం ఎంత ఆహ్లాదకరంగా ఉంటుందో తెలుసుకోండి. — కాల్‌గాస్ వాడటం చాల సులభం—ఒక క్షణంలో అంటుకొంటుంది—వెంటనే వేడెక్కుతుంది—అందుచే మీ వంటకాలము అనేక గంటలు కలిసివస్తుంది—గంటలకొద్దీ అది కాల అవసరంలేదుకూడ—అది చాల పొదుపుకూడ—కాల్‌గాస్ శుద్ధంగా ఉంటుంది — మసిపట్టదు — పొగ ఉండదు —తోమి కడగవలసిన శ్రమ లేదు.

కాల్‌గాస్ సురక్షితమైనది అది మీకు భద్రమైన స్టీల్ సిలెండర్లలో ప్రత్యేక సేఫ్టీ హొట్సులో అందచేయబడుతుంది. దీనివలన గాస్ వృథాగా బైటికిపోదు. పొరపాటుగా వాడటం అనేది ఉండదు. అనగా నిరు నిర్భయంగా, సురక్షితంగా వంట చేసుకొనవచ్చును.

సోల్ డిస్ట్రిబ్యూటరు: **ఈస్టుకోస్టు గాస్ కంపెనీ** విశాఖపట్టణం.

బ్రాంచిఆఫీసు: ఈస్టుకోస్టు గాస్‌కంపెనీ, 48/9/5, కోఆపరేటివుకాలనీ, విశాఖపట్టణం 4 * విశాఖపట్టణం ఏజెంటు: ముప్పిడి ఆటో మొబైల్సు, సూర్యబాగ్, విశాఖపట్టణం—2, ఫోన్: 879. * విజయవాడ ఏజెంటు: విజయవాడ గాస్‌కంపెనీ, ప్రకాశంరోడ్, గవర్నరుపేట సెంటర్, విజయవాడ-2. ఫోన్: 2411 * మద్రాసు ఏజెంటు: మద్రాస్ సిలిండర్ గాస్ కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్, 37 తిరువెంకటంవీధి, మద్రాసు—28— ఫోన్: 71853—74448 మరియు కనెమెర అనెక్సి, మౌంట్‌రోడ్, మద్రాసు—2. ఫోన్: 82882—82883. * మేనేజింగ్ డైరెక్టర్—రామనాథన్ కృష్ణన్.

గుంటూరు, కాకినాడలో త్వరలో డిస్ట్రిబ్యూషన్ ప్రారంభించెదము.

క్రీడాలోకం

వెల్‌కం క్రికెట్ టోర్నమెంట్

శ్రీ రామా క్రికెట్ క్లబ్ ఓటమి

విజయవాడ, జనవరి 9 :— నేటి వెల్‌కం క్రికెట్ టోర్నమెంట్‌లో నుంగంబాకం స్పోర్ట్స్ క్లబ్ 'ఏ' మద్రాస్, శ్రీ రామా క్రికెట్ క్లబ్ ఏలూరుపై గెలుపు సాధించి సెమీఫైనల్ ఘట్టం చేరుకున్నారు. బలమైన శ్రీ రామా క్రికెట్‌క్లబ్ ఓడిపోవడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. నేటితో ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ అందరికన్నా ఎక్కువగా బ్యాటుచేసి 8 బౌండరీలతో 56 పరుగులు చేశారు. 3 వ వికెట్టుకు బలరామన్ మరియు రఘునాథన్ కలిసి 79 పరుగులు చేయుట, 5 వ వికెట్టుకు మహదేవన్, చంద్రశేఖరన్ కలిసి 55 పరుగులు చేయుట, వారి జట్టు 5 వికెట్లకు 170 పరుగులు సాధించడానికి ఉపయోగపడినది. స్వాంచి ఆరంభంలో మెల్లగా ఆడినప్పటికీ భోజన విరామ సమయం తరువాత మిగిలిన 5 వోవర్లలో 32 పరుగులు సాధించడం వీరి జట్టు విజయానికి ముఖ్య కారణమైంది. పరాజితులలో మేటి ఆటగాళ్ళు త్వరగా ఔటవడంవల్ల వారి చివరి బ్యాట్స్‌మెన్‌లకు నిరుత్సాహము కలిగినది. అట్టి క్లిష్టపరిస్థితులలో జట్టు నాయకుడు సుధీర్ ధైర్యముగా నిలబడి 38 పరుగులు సాధించగలిగారు. కాని, చివరి బ్యాట్స్‌మన్‌లు నరసింహారావు, శేషు, శాస్త్రిలు ఒక సమయంలో 7 వికెట్లకు 78 పరుగులున్న స్కోరును సునాయాసంగా 146 పరుగుల వరకు తీసుకుని పోయిగారు. కాని, మద్రాసువారి బౌలింగ్ ధాటికి ఆగలేక పరాజయము చవిచూడక తప్పలేదు.

నుంగంబాకం స్పోర్ట్స్ క్లబ్ : ఏ : 5 వికెట్లకు 170 (45 వోవర్లలో) బలరాం 56, రఘునాథ్ 40, మహదేవన్ 33, చంద్రశేఖరన్ 31, ఎం. ఏం. కుమార్ 3 కి 50.)

శ్రీ రామా క్రికెట్‌క్లబ్ : 146 (సుధీర్ 38, శేషు 30, వై. ఎస్. ఆర్. శాస్త్రి 21, నరసింహారావు 19, చంద్రశేఖరన్ 3 కి 31, శంకర్ 2 కి 16, శేషాద్రి 2 కి 53).

కోబాల్ట్ చికిత్సాపద్ధతిలో పుట్టకురుపు నివారణ

హైదరాబాద్, జనవరి 9:— కోబాల్ట్ చికిత్సా పద్ధతివల్ల పుట్ట కురుపులు చాలా నయమవుతున్నాయని లండన్ విశ్వ విద్యాలయంలో వైద్య శాఖాధిపతి ప్రొఫెసర్ బి. విండీయర్ ఇక్కడ వక్కాణించారు. ఉస్మానియా వైద్యకళాశాలలో జరిగిన వైద్య విజ్ఞానసంస్థ సభ్యుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఇంతక్రితం ఈ కురుపు నయం చేయడం కష్టంగాఉండేదనీ, కోబాల్ట్ చికిత్సావిధానం పుట్టకురుపుతో బాధపడే రోగులకు కల్పతరువువంటిదనీ ఆయన పేర్కొన్నారు.

సికిందరాబాద్‌లో ఈతకొలను నిర్మాణం

—:x:—

అదనపు మొత్తాన్ని కేటాయించడానికి హైదరాబాద్ కార్పొరేషన్ నిర్ణయం

హైదరాబాద్, జనవరి 10:— సికిందరాబాద్‌లోని సర్దార్ పటేల్ రోడ్డు దగ్గర "ఈతకొలను" నిర్మించడానికి లోగడ కేటాయించిన రు. 75,000లో పాటు, మరి రు.1,88,700 కేటాయించాలన్న స్టాండింగ్ కమిటీ సూచనను నిన్న ఇక్కడ హైదరాబాద్ కార్పొరేషన్ ఆమోదించింది.

గత ఏడాది "ఈతకొలను"కు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శంకుస్థాపనచేసినప్పుడు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా కొలను నిర్మించబడాలని వారు అన్నారని స్టాండింగ్ కమిటీ చైర్మన్ శ్రీ బలరామ్ చెప్పారు.

'ఈతకొలను' ... నిర్మాణం పూర్తయ్యేందుకు నిలుగా 3,127 చదరపు గజాల ఖాళీ స్థలాన్ని మంజూరుచేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం, కార్పొరేషన్‌కు తెలియజేసింది. ప్రవరించిన అంచనాలతో ఈ కొలనువద్ద ఆధునిక సౌకర్యాలన్నీ ఏర్పడతాయి.

సికింద్రాబాద్‌లో ఈతకొలను నిర్మాణానికి సంబంధించిన స్టాండింగ్ కమిటీ తీర్మానాన్ని శ్రీ ఎజీరుద్దీన్ అహ్మద్ సమర్థిస్తూ, జంట నగరాలలోని చిన్న ఈతకొలనులపట్ల ఉదాసీనత వహించరాదని హెచ్చరికచేశారు.

హైదరాబాద్‌లో మరి ఒక ఈతకొలనును ఏర్పాటుచేసే విషయాన్ని కార్పొరేషన్ పరిశీలించాలని సూచించారు.

అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఈతకొలనులను నిర్మించాలంటే చాలా ఖర్చు కాగలదని శ్రీ జీలాని అన్నారు.

హైదరాబాద్ డివిజన్స్ కౌన్సిలర్లకు రాకపోకల అలవెన్సు చెల్లించడానికి అదనపుగ్రాంటును కార్పొరేషన్ ఆమోదించింది. సర్దార్ మహల్ భవనాన్ని తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరే స్టాండింగ్ కమిటీ తీర్మానంతో సహా మూడు తీర్మానాలను ఆమోదించారు.

కార్పొరేషన్ రిజిస్ట్రార్‌కు అసిస్టెంట్ సెక్రటరీ హోదాను ఇస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును అడ్‌హాక్ కమిటీకి నివేదించారు.

కార్పొరేషన్‌తో ముందుగా సంప్రదించకుండా ఇట్టి ఉత్తర్వును ప్రభుత్వం చేసి ఉండవలసింది కాదని కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ జయాచారి పేర్కొన్నారు.

సర్వసభ్యసమావేశంతో సంప్రదించిన పిమ్మటనే ఆధికారులహోదాలలో మార్పు జరగాలని కార్పొరేషన్ చట్టంలో స్పష్టీకరించ బడిందని శ్రీ పండరీనాథ్ అన్నారు.

ఈ సమస్యను అడ్‌హాక్ కమిటీ పరిశీలనకు పంపడం మంచిదని శ్రీ జయాచారి సూచించారు. శ్రీ వేద్‌ప్రకాశ్ దుసాజ్ సమర్థించారు.

మొహరం పండుగరోజున కార్మికులకు పూర్తి సెలవు ఇవ్వాలన్న ఆరోగ్య వ్యవహారాల కమిటీ సిఫార్సును ఆమోదించారు.

ఉర్దూ భాషలో కూడా ఓటర్ల జాబితాను సిద్ధం చేయించాలన్న శ్రీ సయ్యద్ షంసుద్దీన్ సూచనకు సంబంధించిన ప్రతిపాదనను వాయిదా వేశారు.

ప్రతిపాదనను శ్రీ సలాఉద్దీన్ ఒవాసీ బలపరుస్తూ, కార్పొరేషన్‌లో ఉర్దూ భాషను ప్రవేశపెట్టగలమన్న వాగ్దానాన్ని అధికారులు పాటించలేదని అన్నారు.

అధ్యక్షత వహించిన మేయర్ శ్రీ బనార్సీలాల్ గుప్త ఈ విషయాన్ని వచ్చే సమావేశంలో చర్చించవచ్చని సూచించారు.

పురపాలక ఎన్నికల విషయంలో ద్విసభ్య నియోజకవర్గాల రద్దుకు సంబంధించిన శ్రీ మీర్జా జమీల్ అహ్మద్ బేగ్ ప్రతిపాదనను అడ్‌హాక్ కమిటీకి నివేదించారు.

జంటనగరాలలోని రిక్షా స్టాండ్ల వద్ద షెడ్డుల నిర్మాణానికి సంబంధించిన శ్రీ ఎస్. అహ్మద్ ప్రతిపాదనను సర్క్యులర్‌కమిటీకి నివేదించారు. శ్రీ సలా ఉద్దీన్ ఒవాసీ బలపర్చారు.

ప్రతినియోజకవర్గంలో పాలకేంద్రాన్ని తెరవాలన్న శ్రీ జె. ఏ. ఖాన్ లఫ్సర్ సూచనను ఆరోగ్య కమిటీకి పంపారు.

అట్టి కేంద్రాలు అవసరమని శ్రీ బి. ఎస్. రాజు పేర్కొన్నారు.

గవర్నర్ శ్రీ శ్రీనగేశ్ ఢిల్లీ కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 10:— గవర్నర్ శ్రీ శ్రీనగేశ్ ఈనెల 14 న ఢిల్లీకి బయలుదేరుతారు. అక్కడ స్టేట్ అతిథి గృహంలో 16 నుంచి 25 వరకూ ఉంటారు. 25 న బయలుదేరి 27 కు ఇక్కడకు చేరుకుంటారు.

జనవరి 30 న తిరుపతి ప్రయాణం నిమిత్తం గూడూరుకు బయలుదేరుతారు. ఫిబ్రవరి ఒకటిన శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ స్నాతకోత్సవ సభకు తిరుపతిలో అధ్యక్షత వహిస్తారు. మర్నాడు హైదరాబాద్‌కు బయలుదేరి, ఫిబ్రవరి మూడున ఇక్కడకు తిరిగి వస్తారు.

హైదరాబాద్, జనవరి 10:— వరంగల్ తాలూకాలోని సోమిడి గ్రామంలో వ్యవసాయదారులకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే ప్రతిపాదనను ఎలక్ట్రిసిటీ బోర్డు చీఫ్ ఇంజనీర్ ఆమోదించారు.

రాష్ట్రంలో టెక్స్‌టైల్ మిల్లుల స్థాపన

18 లైసెన్సుల మంజూరు

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, జనవరి 9:— మహబూబ్‌నగర్ జిల్లాలో అలంపూర్ వద్ద రెండు లక్షల టన్నుల ఉత్పాదక శక్తిగల సిమెంటు ఫ్యాక్టరీని నెలకొల్పడానికి శ్రీ వి. వి. రావుకు లైసెన్సు మంజూరు చేయబడింది.

1964సంవత్సరాంతానికి రెండు టెక్స్‌టైల్ మిల్లులు ఉత్పత్తి ప్రారంభించ గలవని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించారు.

టెక్స్‌టైల్ మిల్లుల స్థాపనకు 18 లైసెన్సులు జారీచేశామని, ఈ లైసెన్సులు అన్ని సక్రమంగా అమలు జరుగుతున్నవని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

నాటా ధనాన్ని సేకరించడానికి గడువును పొడిగించాలని రిపబ్లిక్ ఫోర్జి కంపెనీ కోరిందని ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించేశారు.

శ్రీ సంజీవరెడ్డి కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 10:— ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి 12వ తేదీన వాల్తేరుకు వస్తారు. మర్నాడు కాకినాడకు బయలుదేరి, 14న కరపలో సమితి భవనాలకు ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడనుంచి రాజమండ్రివెళ్ళి, తొర్రిగడ్డ పంపింగ్ పథకానికి ప్రారంభోత్సవం చేస్తారు. రామచంద్రపురం, అమలాపురం వెడతారు. మర్నాడు రాజమండ్రికి తిరిగివస్తారు. కొవ్వూరు వెళ్ళి గూటాల పంపింగ్ పథకానికి శంకుస్థాపన చేస్తారు. నల్లజెర్లలో బ్లాక్ భవనాలకు ప్రారంభోత్సవం చేస్తారు. 16 న హైదరాబాద్‌కు ఆయన తిరిగివస్తారు.

వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి 15 న నిర్మల్‌కు వెడతారు. మర్నాడు కేసల్‌పూర్ ఆదిలాబాద్ సందర్శిస్తారు. 17 మెవాల, కడం మొదలగు ప్రాంతాలను సందర్శిస్తారు. మర్నాడు దబోలి ప్రాంతాలను సందర్శిస్తారు. 19న మంచిర్యాల, కాగజ్‌నగర్, మర్నాడు సిర్పూర్ పేపరు మిల్స్, సిర్‌సిల్క్ మిల్స్ సందర్శించి 21కి ఇక్కడకు తిరిగి వస్తారు.

శబ్దానుశాసన ఆంధ్రభాషానిలయం అధ్యక్ష కార్యదర్శులు

వరంగల్, జనవరి 8.— శబ్దానుశాసన ఆంధ్రభాషానిలయానికి అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీ రామకోటయ్య, డాక్టర్ సుప్రసన్న ఎన్నుకోబడ్డారు. ఈ సంస్థ సర్వసభ్యసమావేశం 5 వ తేదీని జరిగింది. సమావేశానికి శ్రీ ఎ. సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. కార్యవర్గానికి తొమ్మిదిమంది ఎన్నుకోబడ్డారు.

సిండికేటులో తిరుపతి ట్రస్టుబోర్డుకు ప్రాతినిధ్యం

—:x:—

బోర్డు అధ్యక్షుడు శ్రీ కల్లూరి చంద్రమౌళి సూచన

తిరుపతి, జనవరి 9:— శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంసిండికేట్‌లో తిరుపతిదేవస్థానం ధర్మకర్తలబోర్డుకు సరియైన ప్రాతినిధ్యం అవసరమని బోర్డు నూతన అధ్యక్షుడు శ్రీ కల్లూరుచంద్రమౌళిమంగళవారంనాడు ప్రకటించారు.

ప్రతి నెలలోను తిరుపతి దేవాలయంగురించి, లేదా మతసంబంధమైన ఏదో ఒక అంశంగురించి చిన్నగ్రంథాన్ని ప్రచురించాలని బోర్డు నిర్ణయించినట్లు శ్రీ చంద్రమౌళి తెలియజేశారు.

వెంకటేశ్వర సంగీత నృత్యకళాశాలలో గాత్ర సంగీతా చార్యునిగా సంగీతకళానిధి శ్రీ చిత్తూరు సుబ్రహ్మణ్యపిళ్లైను నియమించాలని ధర్మకర్తల బోర్డు నిర్ణయించింది. శ్రీ సుబ్రహ్మణ్యంపిళ్లై నియామకానికి అనుమతించాలని ప్రభుత్వాన్ని అర్థించేనిమిత్తం శ్రీయుతులు కె. వెంకటశెట్టి, కె. యస్. నారాయణ, వై. ఆదినారాయణరెడ్డి గార్లను పంపడానికి బోర్డు నిర్ణయించింది.

శ్రీ వెంకటేశ్వర పాడికేంద్రాన్ని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, బోర్డు అధ్యక్షుడు పరిశీలించిన తరువాత పాడికేంద్రంగురించి ధర్మకర్తలబోర్డు చర్చించగలదు.

దేవస్థానం రవాణాశాఖకు మరికొన్నిబస్సులను కొనాలన్న ప్రతిపాదన బోర్డుసమావేశంలో వచ్చినప్పుడు, యాత్రికుల రద్దీసమయంలో ఎదుర్కొనే చిక్కులుగురించి పరిశీలించడానికి టి. వి. యస్. సంస్థకు చెందిన యుద్ధరునిపుణుల సహాయాన్ని కోరాలని బోర్డు సభ్యుడు శ్రీ భగవాన్‌దాస్ గోయంకాగారు సూచించారు. దేవస్థానం బస్సులనిర్వహణ సరిగాలేదని ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున ఈ పనిచేయడం మంచిదని శ్రీ గోయంకా అన్నారు.

రెండవరోజు బోర్డుసమావేశంలో ధర్మకర్తలబోర్డు తరపున ప్రచురించిన గ్రంథాన్ని శ్రీ వెంకటేశ్వరస్వామికి బోర్డుఅధ్యక్షుడు అంకితంచేశారు. తరువాత గ్రంథం మొదటికాపీని శ్రీ అన్నారావుకు సమర్పించారు.

ధర్మకర్తలబోర్డు ఇదివరకే రెండుకోట్ల రూపాయలఖర్చుతో కూడిన పథకాలను ఆమోదించిందనీ, కొత్తవాటిని అమలుజరిపేముందు, మంజూరుచేసిన పథకాలను పూర్తిచేయడం మంచిదని శ్రీ చంద్రమౌళి సూచించారు. విరాళాల పథకంక్రింద భవనాల నిర్మాణానికి కూడా ఇది వర్తించగలదని అన్నారు.

బోర్డుసమావేశానికి శ్రీ చంద్రమౌళి అధ్యక్షతవహించారు. శ్రీయుతులు పి. సంగమనాయుడు, కె. వెంకటశెట్టి, సి. దాసు, రాజాసాగి సూర్యనారాయణరాజు, వై. ఆదినారాయణరెడ్డి, కె. యస్. నారాయణ, పి. జగన్నాథం, భగవాన్‌దాస్ గోయంకా, జె. వి. సోమయాజులు శ్రీమతి యస్. యల్. దేవి సమావేశానికి హాజరయ్యారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పదవినుండి విరమిస్తున్న శ్రీ సి. అన్నారావు,కొత్త ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ బి. నరసింగరావు తిరుపతి పేష్కార్ శ్రీ టి. దేవరాజు తిరుమల పేష్కార్ శ్రీ వి. పి. కుప్పయ్యచెట్టి సమావేశంలో పాల్గొన్నారు.

బోర్డు అధ్యక్షుడు, సభ్యులు పూరేగింపుతో వెళ్లి శ్రీ వెంకటేశ్వరస్వామికి అర్చనకావించారు. తరువాత సమావేశంలో పాల్గొన్నారు.

భూస్వాధీన వ్యవహారాల కమిటీ ఏర్పాటు

హైదరాబాద్,జనవరి 9:—భూస్వాధీనవ్యవహారాలకమిటీని ప్రభుత్వంఏర్పాటు చేసింది. దిగువ సుదహరించినవారు ఆకమిటీ సభ్యులుగా వ్యవహరిస్తారు:—

రెవిన్యూ, పరిశ్రమలు, వ్యవసాయశాఖల డిప్యూటీ కార్యదర్శులు, శాసనసభ్యుడు శ్రీ కృష్ణరాజబహదూర్ (తూర్పు గోదావరి), శ్రీ లోహడే (వాణిజ్య మండలి)

రెవిన్యూశాఖ భూస్వాధీన వ్యవహారాల డిప్యూటీ కార్యదర్శి ఈ కమిటీ అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు. రెవిన్యూశాఖ భూస్వాధీన వ్యవహారాల అసిస్టెంట్ సెక్రటరీ ఈ కమిటీ కార్యదర్శిగా వ్యవహరిస్తారు. అనధికార సభ్యులు రెండు సంవత్సరాలపాటు సభ్యులుగా ఉంటారు.

భూ స్వాధీనానికి సంబంధించిన విషయాలపై ఈకమిటీ ప్రభుత్వానికి సలహాయిస్తుంది.

పెద్దషాపూర్‌లో రైల్వేస్టేషన్‌కై అభ్యర్థన

హైదరాబాద్, జనవరి 10:— పెద్దషాపూర్‌లో రైల్వే స్టేషన్‌ను తెరవాలని రాజేంద్రనగర్ బ్లాక్‌లోని పెద్దషాపూర్ అధ్యక్షుడు శ్రీ లోకేశ్వర్‌నాయక్ కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా మంత్రికి, సెంట్రల్ రైల్వే ఆధికారులకు విజ్ఞాపనను సమర్పించామని, ఆ స్థలపరిశీలనకు ఇంజనీర్లు వచ్చారని తెలియజేశారు.

అమ్మకంపన్నునుంచి మినహాయింపు

హైదరాబాద్, జనవరి 10:— 'మలకతాడును' అమ్మకం పన్నునుంచి రాష్ట్ర ప్రభుత్వం మినహాయించింది.

ఏథెన్స్, జనవరి 9:—గ్రీకు పార్లమెంటును రద్దుచేస్తూ కింగ్‌పాల్, డిక్రీపై సంతకం పెట్టారు. కొత్త ఎన్నికలు వచ్చేనెల 16వ తేదీన జరుగుతాయి. కొత్త పార్లమెంటు మార్చి 19న సమావేశమౌతుంది.

హైద్రాబాద్‌లో మరొక ఫిల్ము స్టూడియో

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, జనవరి 9:— హైదరాబాద్ నగరంలో రెండవ ఫిల్ము స్టూడియో త్వరలో పని ప్రారంభించడానికిఏర్పాట్లుపూర్తిఅయ్యాయి. అంబర్‌పేటలో హైదరాబాద్ ఫిల్ము స్టూడియోస్ పేరుతో నెలకొంటున్న ఈ స్టూడియోలో తెలుగు, హిందీ సినిమాలను తీయడానికి వీలుండగలదని స్టూడియో అధినేత శ్రీ మహవీర్ సింగ్ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ స్టూడియోకు అవసరమైన సహాయాన్ని అందజేయుచున్నదని శ్రీ మహావీర్‌సింగ్ వెల్లడిచేశారు.

హైదరాబాదు ఫిల్ము స్టూడియో కొన్ని సంవత్సరాల క్రిందట వరకు పనిచేస్తూ వుండేది. తరువాత దానిని మూసివేశారు. తిరిగి ఈ స్టూడియోను తెరవడంవల్ల హైదరాబాద్ నగరంలో చలనచిత్ర నిర్మాణానికి అవసరమైన స్టూడియోల కొరత తీరిపోయినట్లు భావించవచ్చు. ప్రస్తుతం హైదరాబాద్‌లో సారథి స్టూడియో వున్నది.

స్టూడియోలను పరిశీలించే నిమిత్తం, మద్రాసు, బొంబాయి నగరాలకు శ్రీ మహవీర్ సింగ్ బయలుదేరి వెళ్లారు. తిరిగి వచ్చిన తరువాత తన స్టూడియోకు శ్రీ మహవీర్‌సింగ్ తుది మెరుగులు దిద్దగలరని తెలుస్తున్నది.

గాలిపటాల నిషేధం

హైదరాబాద్, జనవరి 10:— రోడ్లపైనా, బహిరంగ స్థలాలలో గాలిపటాలను ఎగురవేయడాన్ని పోలీసు కమిషనరు నిషేధిస్తూ నిన్న ఇక్కడ ఉత్తర్వు చేశారు.

శ్రీ కపాలేశ్వర్ గానసభ
మదరాసు—1.
ఈరోజే-గోఖలేహాల్‌నందు సా. 6-30 గం. లకు
గొప్ప సంగీత కచ్చేరి
'గానసుధాకర' శ్రీబాలమురళీకృష్ణ...గాత్రం
శ్రీ ఎం. ఎస్. గోపాలకృష్ణ ... వాయులీనం
శ్రీ టి. వి. గోపాలకృష్ణ ..... మృదంగం
టిక్కెట్లు: రు. 10, 5, 3, 2, 1
13—1—64 న రాజా అన్నామలై హాల్‌నందు సా. 6—30 గం. లకు.
కుమారి యామినీ కృష్ణమూర్తిచే
భరతనాట్యం, కూచిపూడి డాన్సులు
టిక్కెట్లు : రు. 15, 10, 5, 3, 2
ప్లాన్లు తెరువబడియున్నవి.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు-17


హోరాల్డు సి. బ్రౌనుగారు

ఎల్లరకు ఆహ్వానము
క్రైస్తవ మహాసభలు
అంతర్వేదిపాలెం, తూర్పుగోదావరిజిల్లా
జనవరి
11-15 తేదీలు 1964
ప్రపంచ ప్రఖ్యాతి నొందిన ప్రసంగీకులు:
1. డాక్టరు పి. యం. సామ్యేలుగారు. విజయవాడ.
2 డాక్టరు పి. యం ఫిలిప్పుగారు. కేరళ.
3. డాక్టరు హోరాల్డు సి. బ్రౌనుగారు, యు. ఎస్. ఎ.
రోగులకు స్వస్థత ప్రార్థనలు చేయబడును : ఎల్లరకు సుస్వాగతము.
ఇట్లు ఆహ్వాన సంఘము తరపున,
పాస్టరు పి. యల్. పరంజ్యోతి; కార్యదర్శి ... ఆశీర్వాదము.

హాల్డా విశిష్టత ఖచ్చితము యాదృచ్ఛికమైనవి కావు !

మిస్టర్ జి. ఫ్రైడెన్‌ఫెల్ట్ ఇంజనీరు, హాల్డా, స్వీడన్, ఫ్యాక్టరీ లేబొట్ మరియు మెషినరీ సంస్థాపన అధికారి 1956–1958, 2 సంవత్సరాల పైగా.

మిస్టర్ ఓర్లే హోల్మ్‌స్ట్రామ్- అసెంబ్లీ లైన్-ఇన్స్పెక్షియన్. భారతీయ పనివారలకు అసెంబ్లీ శిక్షణ నిచ్చినవారు, 1956–1957 2 సంవత్సరాల పైగా

మిస్టర్ ఇ. దోన్ గ్రేన్- మెషిన్‌షాప్ ట్రెయినింగ్‌కు ప్రత్యేక అధికారి. 1958–59. ఒక సంవత్సరము పైగా.

మిస్టర్ సి. ఎ. బెర్గ్‌మెన్- ల్యాబొరేటరీ అధికారి, ఏబీ అట్విడాబెర్గ్స్ ఇండస్ట్రియర్. స్వీడన్. ఎలక్ట్రోప్లేటింగ్ మరియు హార్డెనింగ్ సంస్థను సంస్థాపించి శిక్షణను ఇచ్చినారు, 1959. ఆరు మాసాలకు పైగా

మిస్టర్ యస్ ఇన్‌బెర్గ్ - టూల్ రూమ్ మరియు శిక్షణ అధికారి 1957–

మిస్టర్ యస్ ధులిన్- కో ఆర్డినేటింగ్ డిపార్ట్‌మెంటల్ ఆపరేషన్స్ చీఫ్ ఇంజనీరు, 1961–62 ఒక సంవత్సరము పైగా.

మిస్టర్ ఎ. జి. విల్సన్- టూల్ డెజైనరు మరియు టూల్ అప్రెంటిస్సుల ఇన్‌స్ట్రక్టరు, 1962, ఒక సంవత్సరము

మిస్టర్ బి. మున్థర్- టూల్‌మేకింగ్ స్పెషలిస్ట్ ప్రెసిషన్ టూల్‌మేకింగ్ శిక్షణాధికారి, 1963—

మిస్టర్ యస్ స్వాన్‌బెర్గ్- టూల్‌మేకింగ్ స్పెషలిస్ట్, ప్రెసిషన్ టూల్‌మేకింగ్ శిక్షణాధికారి, 1963—

మిస్టర్ ఇ. బెర్న్‌ట్రాప్- టెక్నికల్ డైరక్టర్, ఎబి అట్విడాబెర్గ్స్ ఇండస్ట్రియర్, స్వీడన్. ఫ్యాక్టరీ అభివృద్ధి సూపర్‌వైజ్ చేసి సలహానిచ్చి మార్గమును చూపిరి.



ఫేసిట్ సాంకేతిక అధికారులు, ఇంజనీరులు మరియు ఇతర కార్మికులు భారతీయ ఇంజనీరులతో సాంకేతిక కార్మికులతో చేరి ఏళ్ల తరబడి సన్నిహిత సహకారోద్యమాన్ని కొనసాగించారు. దీని ఫలితంగా ఉత్తమ రకపు హాల్డా టైపు రైటర్లను తయారు చేసి అమ్ముటకు రాయలా వారికి ఈ ఉద్యమము ఎంతో సహకరించినది.

ఈ ప్రవృత్తి అడుగడుగునా అప్రమత్తమైన ప్రణాళికా బద్ధతను, విచక్షణతైన అనుభవజ్ఞుల పర్యవేక్షణను భారతీయ ఉద్యోగుల సాంకేతికత యొక్క ఉత్కృష్టమైన అవిరళ శిక్షణ విద్యలతోపాటు విశిష్ట ప్రమాణాల నియంత్రణను గురియైనది.

విరళతయమైన సాంకేతిక నైపుణ్యముతో ప్రపంచ ప్రఖ్యాతిగన్న స్వీడన్ దేశపు ఉక్కు యొక్క జయప్రదమైన సమ్మేళనా ఫలితమే హాల్డా. హాల్డా అపూర్వ విశిష్టత, ఖచ్చితమైన నిర్మాణము నమ్మకమైన పనితనము యాదృచ్ఛికములు కావు.

హాల్డా

భారతదేశంలో తయారు చేయువారు:
ది రాయలా కార్పొరేషన్
ప్రైవేట్ లిమిటెడ్
25-ఎ, మౌంటురోడ్డు, మద్రాసు-32
మెస్సర్స్ ఎబి. అట్విడాబెర్గ్స్ ఇండస్ట్రియర్, స్టాక్‌హామ్ స్వీడన్ వారి సాంకేతిక సానుభూతితో

మెయిన్ డిస్ట్రిబ్యూటర్లు:
వెస్టర్న్ ఇండియాకు: లాథామ్ అబెర్ క్రాంబి & కంపెనీ లిమిటెడ్ ఫార్‌బెస్ బిల్డింగ్, హోమ్స్ స్ట్రీటు, బొంబాయి-1.
ఈస్టర్న్ ఇండియాకు: సిసికో ఆఫీస్ మెషీన్స్ ప్రైవేట్ లిమిటెడ్ 300, బెపిన్ బెహారీ గంగూలీ స్ట్రీటు. కలకత్తా-12.
సదర్న్ ఇండియాకు: ది రాయలా కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, 25-ఎ, మౌంటురోడ్డు, మద్రాసు-32.

IWT RC H-2159

Printed and Published by S. V.SWAMY B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED from VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

Regd. No. A-4

సంపుటి : 29 సంచిక : 12 విజయవాడ 12-1-1964 ఆదివారం 10 పేజీలు: 13 న. పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

అమెరికాలో కొత్తరకం సినిమాలు

న్యూయార్క్, జనవరి 11:— అమెరికాలో యిటీవల నిర్మించబడిన సినిమా థియేటర్లలో ఒకే సమయంలో ప్రేక్షకులు విడివిడిగా రెండుచోట్ల కూర్చుని రెండు చిత్రాలను చూడవచ్చు. 1963లో యిటువంటివి 500 థియేటర్లు నిర్మించబడినవని, కార్లలో కూర్చునే సినిమాలుచూసే 'ఓపెన్ ఎయిర్ డ్రైవ్ ఇన్' పద్ధతికూడా పెక్కు సినిమాలలో కలదని తెలుస్తున్నది.

కలకత్తా నగరంలో శాంతిభద్రతల రక్షణకు సైనికుల తోడ్పాటు

రెండురోజుల సంఘర్షణలలో 60 మందికి పైగా మరణించినట్టు ముఖ్యమంత్రి ప్రకటన

అజాద్ కాశ్మీర్ రాజధానిలో లాఠీచార్జి

20 మందికి గాయాలు

రావల్పిండి, జనవరి 11:— పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీరం "ఆజాద్‌కాశ్మీర్" రాజధాని ముజఫరాబాద్‌లో ప్రదర్శనకారులపై పోలీసులు లాఠీచార్జి చేసారని యిక్కడ అందింది. లాఠీచార్జిఫలితంగా 20 మందికి గాయాలు తగిలాయి.

హజరత్‌బాల్ మసీదునుండి ఇటీవల మహమ్మద్ ప్రవక్త కేశం అపహరించడం పట్ల నిరసన తెలుపుతూ ప్రదర్శనలు జరిగాయి. ప్రదర్శన సమితి యిచ్చిన పిలుపు ప్రకారం ఊరేగింపుగా వెళ్ళుతూండగా పోలీసులు అడ్డగించారు. కాని ప్రదర్శకులు వెనక్కి వెళ్ళడానికి నిరాకరించారు.

సమితి సభ్యులు కార్యాలయంలోకి కొందరు ప్రదర్శకులు వెళ్ళడానికి అధికారులు అనుమతించారు.

రావల్పిండిలో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌ను అజాద్‌కాశ్మీర్ అధ్యక్షుడు ఖుర్షీద్ కలుసుకున్నారు. ఇటీవల పోలీసులు గత 10 రోజులుగా ప్రారంభమైన ప్రచారంలో ఖుర్షీద్ పాల్గొంటున్నారు.

ఎర్రుపాలెంవద్ద 12 మంది అరెస్టు

(ఆం. ప్ర. విలేఖరి)

హైదరాబాదు, జనవరి 11:— ఎర్రుపాలెం వద్ద గురువారంనాడు హైదరాబాదు పూరీ ప్యాసెంజర్ రైలుపై రాళ్ళు రువ్విన సంఘటన సందర్భంగా విజయవాడ రైల్వేపోలీసు సూపరింటెండెంటు 12 మందిని అరెస్టు చేశారు. జంట రైలుమార్గం నిర్మాణంలో పాల్గొంటున్న కూలీలు, కార్మికులు పదేపదే గొలుసులాగి రైలును నిలుపుతున్నందున రైళ్ళలో ప్రత్యేకంగా పోలీసులను ఏర్పాటు చేశారు.

ఎర్రుపాలెం వద్ద సంఘటనపై దర్యాప్తు నిమిత్తం సికిందరాబాదు పోలీసులకు అప్పచెప్పారు.

ఢిల్లీ, జనవరి 11:— జనవరి 12 వ తేదీన మార్గరెట్ కెన్యాటాలో జరిపిన ఇంటర్వ్యూను ఢిల్లీ ఆలిండియా రేడియో కేంద్రంనుండి ప్రసారం చేస్తారు.

నగరం శివార్లలో కర్ఫ్యూ: ఊరేగింపులపై నిషేధాజ్ఞ

పశ్చిమబెంగాల్ పౌరుల రక్షణకు హోంమంత్రి శ్రీ నందా హామీ

కలకత్తా, జనవరి 11:—

తూర్పుపాకిస్తాన్‌లో ఖుల్నా, జెస్సోర్ జిల్లాలలో క్రిందటివారం చెలరేగిన సంఘర్షణలకు వెంబడినే గత రెండురోజులలోను కలకత్తానగరంలోనూ, శివార్లలోనుకూడా దౌర్జన్యాలు ప్రజ్వరిల్లడంతో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వాధికారులకు తోడ్పడే నిమిత్తం నేడు నగరంలోని వేర్వేరు భాగాలలో సైనికులు నిలబడ్డారు.

దీనికిముందు పరిస్థితి విషమస్వరూపం ధరించడంతో పోలీసులు కఠినచర్యలు తీసుకోవలసివచ్చింది. లూటీలు చెయ్యడానికి రోడ్డుప్రక్కలనున్న దుకాణాలను ఇళ్ళను దగ్ధం చెయ్యడానికి పూనుకొనబోతున్న గుంపులను చెదరగొట్టడానికి పోలీసులు కనీసం ఆరుసార్లు కాల్పులు జరపవలసివచ్చింది.

ముఖ్యమంత్రి ప్రకటన

కలకత్తా, జనవరి 11:— గతవారంలో తూర్పుపాకిస్తాన్‌లో మతకల్లోలాలు ప్రజ్వరిల్లిన సందర్భంగా గురువారంనుంచి కలకత్తాలోను, పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని తదితర ప్రాంతాలలోను అల్లర్లు ప్రారంభమై అనేకసంఘటనలు జరిగిన ఫలితంగా ఇంతవరకు 60 మందికిపైగా మరణించారని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేటిసాయంత్రం ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

మరణించినవారిలో ముగ్గురు సాయుధ పోలీసులు కూడా ఉన్నారని, నిన్న 24 పరగణాలలో బన్‌గాన్ సబ్—డివిజన్‌కు చెందిన గెయిఘాటాలో సుమారు 5 వేలమంది ప్రజలుగల అల్లరిమూక దౌర్జన్యంజరిపినఫలితంగా వీరుమరణించారని ఆయన వివరించారు.

అల్లరిమూక పోలీసుబృందాన్ని చుట్టుముట్టి వారివద్ద రైఫిళ్ళను లాక్కున్నదని, వారిలో ముగ్గురు మరణించారని ఆయన అన్నారు.

నగరవీధులలో సైనికదళాలు కావలా కాస్తున్నవని, బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్‌లనుండి రెండు పటాలాల పోలీసుదళం రప్పించబడిందని ముఖ్యమంత్రి ప్రకటించారు.

జిల్లాలలో నేడు సెరాంపూర్‌వద్ద అయిదుగురు, హౌరా—బామన్‌గాచీలో ముగ్గురు కత్తిపోటులకు గురియై మరణించారని ఆయన పేర్కొన్నారు.

అంతకుముందు ఉదయం ముఖ్యమంత్రి శ్రీ సేన్, బెంగాల్ ప్రాంతపుసేనాని మేజర్ జనరల్ యం. జి. డెవాన్‌తోను, ఇంకా ఉన్నత పోలీసు అధికారులతోను ప్రస్తుతపరిస్థితిని గురించి సంప్రతింపులు జరిపారు.

ట్రాముల, బస్సుల రాకపోకలు రద్దు

నగరంలోని కొన్నిప్రాంతాలలో తీవ్రమైన కల్లోలపరిస్థితి ఏర్పడటం దృష్ట్యా సాయంత్రం 6 గంటలనిమిషాలు కొద్ది సేపటికి హౌరా, కలకత్తా నగరవీధులలో ట్రాముల, స్టేట్‌బస్సుల రాకపోకలు రద్దుచేయబడినాయి.

కలకత్తాలోను, పరిసరాలలో కొన్ని జిల్లాలలోని బస్తీలలోను, కళాశాలల, పాఠశాలలవిద్యార్థులు నేడుతరగతులకు గైరుహాజరైనారు. వారు తమతమ కళాశాలలో సభలు, సమావేశాలు జరిపి, గిరియా ప్రాంతంలో నిన్నరాత్రి తుపాకి గుండ్లు తగిలి మరణించిన ఒక విద్యార్థికి తమశ్రద్ధాంజలి ఘటించారు.

హౌరా ప్రాంతంలో కర్ఫ్యూ విధింపు

హౌరా ప్రాంతంలో పెక్కుచోట్ల జిల్లా మేజిస్ట్రేట్ నేటి సాయంత్రం కర్ఫ్యూవిధించారు.

కర్ఫ్యూ ఉత్తర్వు నేటిరాత్రి 8 గంటలనుండి రేపు ఉదయం 6 గంటలవరకు అమలులో ఉంటుంది. ఈ కర్ఫ్యూ ఉత్తర్వు హౌరా, బాలీ, జొగాఛా, సంక్రేయిల్ మునిసిపల్‌ప్రాంతాలన్నిటికీ, షిబ్‌పూర్, బాలీలలోని మునిసిపాలిటీకి చెందని ప్రాంతాలకు వర్తిస్తుంది.

ఈ ప్రాంతాలన్నిటిలో రేపటి ఉదయం

(మిగతా 3 వ పేజీలో)

సరిహద్దు ప్రాంతాలలో యిప్పుడు చలి విపరీతంగావున్నా మనజవానులు తమ మామూలు విధులనుఅచంచలంగాకొనసాగిస్తూనేఉన్నారు. ఒక గస్తీ దళం మంచులో ముందుకు సాగిపోతున్నప్పటి చిత్రం

కాంగ్రెస్ కార్యవర్గానికి పదిమంది నియామకం

శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్యలకు స్థానం

గోపబంధునగర్, జనవరి 11:—

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీకి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీ మురార్జీదేశాయ్ ప్రభృతులను పదిమందిని నామినేట్ చేసినట్లు శ్రీ కామరాజ్ ప్రకటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నామినేట్ చేసిన సభ్యుల పేర్లివి:

(1) శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, (2) శ్రీ మురార్జీ దేశాయ్, (3) శ్రీ జగజీవన్‌రామ్, (4) శ్రీ ఎస్. కె. పాటిల్, (5) శ్రీ సంజీవయ్య, (6) శ్రీ సంజీవరెడ్డి, (7) శ్రీ అతుల్య ఘోష్, (8) శ్రీ ఫకురుద్దీన్ ఆలీ అహమ్మద్, (9) శ్రీ నిజలింగప్ప, (10) శ్రీ గుల్‌జారీలాల్ నందా.

మిగిలిన ముగ్గురు పేర్లను తరువాత ప్రకటిస్తారు.

శ్రీ జి. రాజగోపాలన్‌ను ప్రధాన కార్యదర్శిగాను, కోశాధికారిగా శ్రీ అతుల్య ఘోష్‌ను శ్రీ కామరాజ్‌నాడార్ నియమించారు.

వర్కింగ్ కమిటీకి నామినేట్ చేయవలసిన మిగిలిన ముగ్గురు సభ్యులు కాక, ఎ. ఐ. సి. సి. ప్రతినిధులు ఈ క్రింది ఏడుగురు సభ్యులను ఎన్నుకున్నారు.

(1) శ్రీమతి ఇందిరాగాంధి, (2) శ్రీ సాదిక్ ఆలీ, (3) శ్రీ వై. బి. చవన్, (4) శ్రీ జి. రాజగోపాలన్, (5) శ్రీ యస్. యన్. సుఖాడియా, (6) శ్రీ పట్నాయక్, (7) శ్రీ రామ్‌సుభాగ్‌సింగ్. వర్కింగ్ కమిటీలో 21 మంది సభ్యులు కాంగ్రెస్ అధ్యక్షునితో కలసి వుంటారు.

హోంమంత్రి శ్రీ గుల్‌జారీలాల్ నందా, అస్సాం ఆర్థికమంత్రి ఫకురుద్దీన్ ఆలీ అహమ్మద్ వర్కింగ్ కమిటీ సభ్యులలో కొత్తవారు. మిగిలినవారందరు పాతవారే.

నెహ్రూతో శ్రీ కామరాజ్ చర్చలు

గోపబంధునగర్, జనవరి 11:— కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ప్రధాని నెహ్రూను నేడు కలుసుకొని మాట్లాడారు. తరువాత విలేఖరులతో మాట్లాడుతూ ప్రధాని ఉల్లాసంగా కనిపించారని శ్రీ కామరాజ్ పేర్కొన్నారు.

ఢిల్లీకి ప్రధాని ఎప్పుడు రాగలరని ప్రశ్నించగా తనకావిషయం తెలియదని శ్రీ కామరాజ్ సమాధానమిచ్చారు.

రష్యాకు అమెరికన్ గోధుమలు

వాషింగ్‌టన్, జనవరి 11:— సోవియట్ యూనియన్‌కు లదనంగా 10.4 కోట్ల డాలర్ల విలువగల గోధుమలను అమ్మడానికి అమెరికా ప్రభుత్వం లైసెన్సులను మంజూరు చేసింది. దీనితో రష్యా, దాని మిత్రరాజ్యాలకు 30 కోట్ల డాలర్ల విలువగల గోధుమలను అమెరికా సరఫరా చేయడానికి అంగీకరించినట్లు అయింది.

ఉపఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

ప్రదేశ్ కాంగ్రెసు ఎలక్షన్ కమిటీ సిఫారు

హైదరాబాద్, జనవరి 11:—రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఉపఎన్నికలలో వాయల్పాడు నియోజకవర్గం నుంచి శ్రీ పి. తిమ్మారెడ్డి, కర్నూలు కుర్తి నుంచి శ్రీమతి శాంతాబాయ్, కంకిపాడునుంచి శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు కాంగ్రెసుఅభ్యర్థులుగా పోటీ చేయగలరని భువనేశ్వర్‌లో జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల కమిటీ సిఫారుచేసింది.

ఈకమిటీ నిర్ణయాన్ని ఆయా అభ్యర్థులకు తంతిద్వారా పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య తెలియజేశారు. ఈ పేర్లను కేంద్ర పార్లమెంటరీబోర్డు ఆమోదించవలసి ఉన్నది.

కంకిపాడునియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి

శ్రీ మైనేని లక్ష్మణస్వామి

విజయవాడ, జనవరి 11:— కంకిపాడు నియోజకవర్గంనుంచి పోటీచేయడానికి శ్రీ మైనేని లక్ష్మణస్వామిని అభ్యర్థిగా నిర్ణయించినట్లు జిల్లా కమ్యూనిస్టుసమితి ప్రకటించింది.

శ్రీ లక్ష్మణస్వామి గతజనరల్ ఎన్నికలలో కాంగ్రెసుఅభ్యర్థి శ్రీచెన్నుపాటి రామకోటయ్యతో పోటీచేసి ఓడిపోయారు.

కంబోడియా సూచనకు థాయ్‌లెండ్ తిరస్కృతి

బాంగ్‌కాక్, జనవరి 11:— ఉభయ సరిహద్దులను నిర్ణయించే విషయంలో సిహనూక్ సూచనను తిరస్కరించడానికి సిద్ధమని కంబోడియా ప్రభుత్వం చేసిన సూచనను థాయిలెండ్ ప్రభుత్వం తిరస్కరించింది. గత బుధవారంనాడు కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ సిహనూక్ ఈ ప్రతిపాదన చేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ నందా, టి.టి.కె.లచే ప్రధానమంత్రి శాఖలు తాత్కాలికంగా నిర్వహణ

—శ్రీ నెహ్రూ అనారోగ్యకారణంగా ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 11:—

విదేశాంగ వ్యవహారాలశాఖను మినహాయించి కేంద్రమంత్రివర్గంలో ప్రధాని నెహ్రూ ఆధ్వర్యాన గల శాఖలన్నిటిని హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా చూడగలరని ప్రధాని అనారోగ్యకారణంగా తాత్కాలికంగా ఈ ఏర్పాటు జరిగిందని నేడిక్కడ తెలియవచ్చింది.

విదేశాంగశాఖ 'ఫైళ్లు' ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి పరిశీలించగలరని తెలుస్తున్నది.

ప్రధాని తిరిగి మామూలుగా తనశాఖలను ఆరోగ్యం కుదుటపడి చూడడం ప్రారంభించేవరకు ఈ తాత్కాలికమైన ఏర్పాటు అమలులో ఉంటుంది.

శ్రీ నందా, శ్రీ కృష్ణమాచారి, శ్రీమతి సుశీలా నయ్యర్ నేడు భువనేశ్వర్‌నుంచి న్యూఢిల్లీకి తిరిగివచ్చారు.

శ్రీ నందా, కృష్ణమాచారి ప్రభృతులు అవసరమైనప్పుడు డల్లా ప్రధానితో తరచు ఈ శాఖల నిర్వహణ విషయంలో సమాలోచనలు జరిపి, ఆయన సలహా తీసుకొన గలరు.

విలేఖరులతో మాట్లాడుతూ ప్రధాని ఆరోగ్యం కుదుటపడుతున్నదని శ్రీ నందా వివరించారు.

రాజధానికి ప్రధాని ఎప్పుడు తిరిగి రాగలరని ప్రశ్నించగా ఆయనే ఆవిషయం నిర్ణయించగలరన్నారు.

ప్రతిరోజూ శ్రీ నెహ్రూ మామూలుగా నిద్ర పోసుకుంటున్నారని ఆయన చెప్పారు. రోజూ ఎరండాలో ఎండలో కూర్చుని వెచ్చదనంతో పుస్తకాలు, వార్తాపత్రికలుచదువుకుంటున్నారన్నారు.

తూర్పు పాకిస్తాన్ అల్లర్ల కారణంగా పశ్చిమ బెంగాల్‌లో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితిపై ఆరోగ్యశాఖ ముఖ్యమంత్రితో కలకత్తాలో మాట్లాడినట్లు శ్రీనందా తెలియజేశారు.

ఇప్పటికి రానానే శ్రీ నందా ప్రభుత్వం సీనియర్ అధికారులతో మాట్లాడారు.

శ్రీ నెహ్రూ ఆరోగ్యం

భువనేశ్వర్, జనవరి 11:— ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ గతరాత్రి ప్రశాంతంగా నిద్రపోయారని ఈ ఉదయం మరింత ఉల్లాసంగా వున్నారని రాజ్‌భవన్ వర్గాలద్వారా తెలిసింది.

శ్రీ నెహ్రూ ఢిల్లీకి ఎప్పుడు వెళ్లేదీ ఇంకా నిర్ణయించబడలేదు.

ప్రధానమంత్రి ఆరోగ్యం బాగా అభివృద్ధి చెందుతున్నదని ఈ ఉదయం పదకొండు గంటలకు రాజభవన్‌నుంచి ఒక ప్రకటన చేయబడింది.

(మిగతా 3 వ పేజీలో)

ఆంధ్రప్రభ సంక్రాంతి సంచిక

11—1—64 తేదీ ఆంధ్రప్రభ సంక్రాంతి సంచిక 16 పేజీలకు తక్కువకాకుండ వెలువడుతుంది.

కాపి ధర 15 నయాపైసలు

పాఠకులు తమకు కావలసిన కాపీలకు మా ఏజంట్లవద్ద ముందుగా రిజర్వు చేసుకొనవలసిందిగా కోరబడుచున్నారు.

మేనేజరు,
ఆంధ్రప్రభ, విజయవాడ.

త్రిపుర సరిహద్దులలో పాక్ సేనల సమీకరణ

అక్కడ కొందరు చైనీస్ సైనికాధికారులు కూడా వున్నట్లు వార్తలు

కలకత్తా, జనవరి 11:—

త్రిపుర సరిహద్దులలోని వివాదగ్రస్తప్రాంతం జలయావద్ద ఫేనీ నదీతీరంలో పాకిస్తాన్ భారీయెత్తున సాయుధసేనలను సమీకరించినట్లు నేడిక్కడకు వార్తలు వచ్చాయి.

అందిన సమాచారాన్నిబట్టి పాక్ సైనిక సిబ్బంది రోజూ వివాదగ్రస్తమైన ఈ ప్రాంతంపై కన్నువేసి ఉంచి భారతజాతీయులకు చెందిన భూములను సాగుకై పాకిస్తానీలకు పంచిపెడుతున్నారని తెలుస్తున్నది.

త్రిపురజిల్లా మేజిస్ట్రేటు, చిట్టగాంగ్ పర్వత ప్రాంతపు ఉపసేనానుల మధ్య సంప్రతింపులు జరగాలన్న త్రిపుర ప్రభుత్వ సూచనను పాకిస్తాన్ ఇంతవరకు సమాధానం చెప్పనేలేదు.

అత్యాధునిక యుద్ధ తంత్రం పాక్ సైనికులకు నేర్పేటందుకు కొందరు చైనీస్ సైనికాధికారులు కూడా ఆప్రాంతంలో ఉన్నారని ఈవార్తవల్ల తెలుస్తున్నది.

జైపూర్, జనవరి 11 — రాజస్థాన్‌లో క్షామపరిస్థితుల నివారణ నిధికి ప్రధాని శ్రీ నెహ్రూ నిధినుంచి 50,000 రూపాయలు రాజస్థాన్ ప్రభుత్వానికి అందజేయబడింది.

కంబోడియాకు సుకర్నో రాక

నాంపెన్, జనవరి 11:— ఇండొనేసియా ప్రెసిడెంట్ సుకర్నో కంబోడియా రాజధాని నాంపెన్ చేరుకున్నారు. దూరప్రాచ్య వ్యవహారాలపై ప్రిన్స్ సిహనాక్‌తో చర్చల నిమిత్తం సుకర్నో యిక్కడకు వచ్చారు.

కంబోడియా తాటస్థ్య విధాన రక్షణకై సమావేశాన్ని జకార్తాలో ఏర్పరచాలని సుకర్నో సూచించినట్లు అంతకుముందు ప్రిన్స్ సిహనాక్ ప్రకటించారు. ఈ సమావేశానికి హాజరు కావడానికి బ్రిటన్ అంగీకరించింది.

తిరుచిరాపల్లి, జనవరి 11:—రైస్ మిల్లుల జాతీయం చేయాలన్న ప్రతిపాదనను కాంగ్రెసు విరమించాలని నిన్న తిరుచిరాపల్లిలో మిల్లు యజమాన్య మండలి అభ్యర్థించింది.

చిత్రజగత్తు!



"ఇవ్వన్నీ మా పత్రికకి వచ్చిన కావ్యలేఖలు! మా ఎడిటర్‌గారు భరించరేక, నన్ను తీసుకుపొమ్మన్నారు. రేపు భోగిమంటకు పనికొస్తాయని తీసుకువచ్చేశాను!"

మీ కేశముల సహజ సౌందర్యము కనపడేలా చేయుటకు
కాల్గేట్
పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్ ఉపయోగించండి

మీరు ఏ విధముగా తలదువ్వు కొన్నా, ఒత్తుగా మరియు ఎక్కువ అందముగా కేశముల పెరుగుదలకు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ మర్దనము చేయుట ఎంతో ముఖ్యము!

స్నానమునకు ముందు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ తలకు మరియు కేశములకు క్రమము తప్పకుండా మర్దనము చేయడము అనేకాది కుటుంబములలో వేరు పరిపాటి అయింది. ఈ కేశిక్షైన మనిషి అత్త ఒత్తుగా, పొడుగ్గా పెరుగుతుంది, కేశములు నిగనిగలాడుతూ కోరిన వేశాన్నయినా చూపులో మీ అందమునకు అమరం ఉంటవు.

కాల్గేట్‌తో కనపడే మీ కేశముల సహజ సౌందర్యము అందరూ మెచ్చుకొంటారు.

దాని మనోరంజకమైన పరిమళము మీ కుటుంబములో అందరికి నచ్చుతుంది!

కాల్గేట్
పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్

రుచికి, ఆరోగ్యమునకు
బాలాజీ బ్రాండ్
మైదా - సూజి - అట్టా
వాడండి! (రవ్వ) (గోధుమపిండి)
ఏకు గ్రానముకు ఉపయోగించు
గోధుమ తప్పడు మరియు సూజ దొరకును
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్స్ (ప్ర) లిమిటెడ్, తాడిపత్రి.

మీకు తెలుసునా?
యుద్ధ రంగములో ఒక్క జవానుకి సరిపడే సామగ్రిని ఉత్పత్తి చేయడానికి గృహ రంగములో
50 నుండి 100 మంది వరకూ పనిచేయవలసి వుంటుంది
'పటిష్ఠమైన రక్షణ శక్తికి స్థిరనిశ్చయముతో పనిచే

తప్పక వాడండి
నూర్జహాన్
సెంట్స్, హెయిర్‌ఆయిల్స్, బ్రిలియన్‌టైన్ & టాల్కం పౌడరు.

అమ్మకము

1959 వైకింగ్ ఫ్లీట్—ఫుల్ ఫార్వర్డ్ కంట్రోల్ బస్సు, 1960 లో రిజిస్టరు కాబడినది. ప్రశస్తమైన కండిషన్‌లో ఉన్నది. మా రూటుమీద నడుస్తున్నది. అమ్మకమునకు కలదు. సీటింగ్ కెపాసిటీ 45 ప్లస్ 2- అన్నింట జెనివరి— వ్రాయుండి: దేవి ట్రాన్స్‌పోర్ట్స్ (ప్రై) లిమిటెడ్, 7, చెర్రీ రోడ్డు, సేలం—7, మద్రాసు స్టేట్.

దీర్ఘకాలశూలలకు దివ్యౌషధము
పరిణామశూలహారి
250 రకముల శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములకు
అంబేశ్వర ఆయుర్వేద ఫార్మశీ
మూర్తేరు- ప.గో.జిల్లా ఆంధ్రప్రదేశ్
తెనాలిలో మా బ్రాంచి జనవరి 25నుండి ప్రారంభము.

విద్యలో అంతర్జాతీయ స్థాయిని సాధించాలి

శ్రీ కొఠారీ సలహా

జబ్బల్పూర్, జనవరి 11:— అత్యున్నత శిక్షణ అంతర్జాతీయ విద్యాస్థాయిని చేరుకొనడానికి భారత విశ్వవిద్యాలయాలు ప్రయత్నించాలని, నేడిచ్చట విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవసభలో ప్రసంగిస్తూ యూనివర్సిటీ గ్రాంట్సుకమిషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ డి. ఎస్. కొఠారీ సలహా ఇచ్చారు.

విద్యావిధానంలో స్థానిక లేదా ప్రాంతీయ విలువలంటూ ఏవీ వుండవని, అలా వుండ వీలులేదని, స్వభావరీత్యా విద్యాస్థాయి అంతర్జాతీయప్రమాణం కలిగివుంటుందని, [illegible] తక్కువస్థాయిని సాధించినట్లయితే విద్యా[illegible]గా మనం పురోగమించలేమని ఆయన [illegible]ంగా పేర్కొన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం స్కాలర్‌షిప్పులు, ఫెలోషిప్పులు సంపాదించడం కష్టమన్నది ఆయన అన్నారు. జ్ఞానమన్నది అంతర్జాతీయస్వభావం కలిగిన సంపద అని, దీనిని సమున్నతంగా పెంపొందించుకొనడానికి భారతదేశం తన విద్యాస్థాయిని పెంపొందించుకోవాలని ఆయన సలహా ఇచ్చారు.

పట్టపగలు ఇనుపపెట్టె తెరచి 30 కాసుల నగల చోరీ

(మన విలేఖరి)

నిడుబ్రోలు, జనవరి 11:—ఇక్కడ శ్రీఅన్నపునేని వెంకట్రాయుడు కుమారుడు శ్రీ సుబ్బారావు ఇంటిసింహద్వారం తాళంకప్ప పగలకొట్టి లోపల ప్రవేశించి ఇనుపపెట్టెను తెరచిదాంట్లో వున్న 30 నవరసుల బంగారు వస్తువులను, రు.140 లు నగదు దొంగలు శుక్రవారం పట్టపగలు కాజేసినట్లు తెలియవచ్చింది.

పొన్నూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఫిలింబ్యాలట్ నిర్వహణ

జనవరి 14 వ తేదీ

విజయవాడ, జనవరి 11:— ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్సు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు:

''ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్సు అసోసియేషన్ ఆధ్వర్యాన జనవరి 14 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఫిలిం బ్యాలట్ జరుగనున్నది. ఆరోజున ప్రతి ఆటకు ఆయా థియేటర్లలో బ్యాలట్ పేపర్లు యివ్వబడుతాయి. 1963 లో విడుదలైన చిత్రాలలో ఉత్తమ చిత్రాన్ని, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు మొదలైన వారిని పేర్కొంటూ బ్యాలట్ పేపరును పూర్తిచేసి, థియేటరులోని బ్యాలట్ పెట్టెలో వేయాలి. బ్యాలట్ల లెక్కింపు జనవరి 19వ తేదీన జరుగుతుంది.

''ఈ సందర్భంలో పోస్టలు బ్యాలటుకూడా ఏర్పాటు చేయబడింది. పోస్టలు బ్యాలటు కావలసినవారు పదిపయాపైసల తపాలా బిళ్ళను కవరులో పెట్టి, ''ప్రధానకార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్సు అసోసియేషన్, బకింగ్‌హామ్‌పేట పోస్టు, విజయవాడ—2'' అనే చిరునామాకు వ్రాయాలి. పోస్టలు బ్యాలటు మా కార్యాలయానికి చేరవలసిన ఆఖరు తేదీ జనవరి 18:

''ఈ కార్యక్రమంలో థియేటరు యజమానులు ప్రేక్షక మహాశయులు సహకరించి జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము'',

శ్రీ శోభకృత్‌నామసంవత్సర మార్గశిర-పుష్య బహుళ ద్వాదశి
1964 జనవరి 12, ఆదివారం
బహుళ త్రయోదశి రా. 10—34 వరకు
జ్యేష్ఠ ప. 2—30 వరకు
వర్జ్యం లేదు

భక్తి యోగం

భగవానుడియందు [illegible] అన్వేషణే భక్తియోగం. అది ప్రేమతో పుట్టి, ప్రేమతోనే పెరిగి, తుదకు ప్రేమతోనే అంతమౌతుంది. భగవానునియందు తీవ్రమైన ప్రేమోన్మాదం ఒక్క క్షణమైనా మనం పొందగలిగితే, మనకు సంసారబంధంనుండి శాశ్వతముక్తి యేకదా!

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1964 జనవరి 12, ఆదివారం

భువనేశ్వర్ కాంగ్రెసు నిశ్చితార్థాలు

II

సోషలిస్టు లక్ష్యానుసారమైన ధర్మదీక్షతో ప్రయివేటు వ్యాపారస్తులు నడుచుకోవాలని చెప్పినప్పుడు, ఈ బాధ్యత ప్రభుత్వ యాజమాన్యాన నడిచే సంస్థలకు మరింతగా ఉంటుందనేది వేరుగ చెప్పనక్కరలేదు. సోషలిజం ప్రభుత్వ యాజమాన్యం ఉన్నంత మాత్రాన నే ఉటిపడేది కాదు. అలసతనం, అసమర్థత, దుబారా మొదలైన అవలక్షణాలను తలయెత్తనీక, ఉద్దిష్టమైన సమాజ శ్రేయస్సును ప్రభుత్వసంస్థలు జాగరూకతతో సాధిస్తూ వున్నప్పుడే ఆ ప్రయివేటు సంస్థలకు కూడా మార్గదర్శకములు కాగలుగుతాయి.

ఇంతకూ ఇదొక నూతనధర్మమనే అవబోధం జాతికంతకూ కలగాలి. శుష్కమైన ఆర్థిక వ్యాపారప్రవృత్తులు, ప్రభుత్వయాజమాన్యాన నడిచేవి కానీ కాకపోనీ, జాతిని ఉత్తేజపరచి ఉద్ధరింపజాలవు. కనుక, ఈ ఆర్థిక వ్యాపారాలను ఉత్తమ కర్మయోగంగా మార్చివేసుకొడం నేర్చుకోవాలి. ధర్మం, కర్మయోగం ఇవి మన జాతి సంప్రదాయంలో జీర్ణించి వున్నాయి. సోషలిజంను నవయుగ ధర్మంగా నిరూపించి, దాని వొక పరమార్థసాధనగా ప్రజకు అందించగలిగే పర్యంతం, సోషలిస్టు సమాజస్థాపనకై మనం చేసే ప్రయత్నాలు నిస్సారములవక తప్పదు. సోషలిజం ధ్యేయంగా పెట్టుకున్న కాంగ్రెస్ వాదులు దీనిని గుర్తించాలి.

ఇన్నేళ్లనుంచీ జరిగిన కృషిలో ప్రధాన లోపం ఇదే. అభ్యుదయంపేరిట పథకాలపై పథకాలు అమలుజరుగుతున్నా ధర్మదృష్టి లోపించింది. దీనికి బాధ్యత ముఖ్యంగా కాంగ్రెసే వహించవలసి వుంటుంది. కాంగ్రెసుసంస్థ, కాంగ్రెసు మంత్రివర్గాలు ఆదర్శప్రాయంగా నడచుకోలేదనడానికి అధికార వ్యామోహపూర్వకమైన ముఠాతగాదాలే ప్రత్యక్షసాక్ష్యం. ఉపఎన్నికల్లో ఇటీవల కొన్ని గట్టిదెబ్బలు తిన్నమీదట, కామరాజ్ పథకంపేరిట ఇప్పుడిప్పుడే ఈ విషమపరిస్థితులను చక్కజేయాలన్న ప్రయత్నం ఆరంభమయింది. దీనిని ఇంతటితోనే వదలివేయడం జరిగితే మరల ఎప్పటి ఆటే తప్పదు.

అదృష్టవశాత్తూ ఈ పర్యాయం కామరాజ్ పథకానికి మూలమైన శ్రీ కామరాజే కాంగ్రెసుఅధ్యక్షుడైనాడు. విద్యాధికుడు కాకపోయినా అసాధారణమైన లోకజ్ఞానం, కార్యదీక్ష కలిగి, జనానురంజకుడై, తన యావజ్జీవితాన్ని కాంగ్రెసు సేవకై అంకితం చేసికొని, రాజాజీ అంతవానినిసయితం ఎదిరించి నిలిచి తమిళనాడు కాంగ్రెసుకు మకుటంలేనిరాజై, మద్రాసు రాష్ట్రంవంటి ప్రముఖ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగాకూడా పనిచేసి, పిమ్మట తనంతటతానే ఆ పదవిని అవలీలగా వదలిపెట్టిన ఆ కర్మయోగి నిజంగా కాంగ్రెసువారెల్లరికి ఆదర్శం కాదగినవాడు. కాంగ్రెసు అధ్యక్షత ఆయనకు సముచితగౌరవం అనేమాట అలావుండగా, ఆయన అధ్యక్షత కాంగ్రెసుకు అపూర్వశోభ చేకూర్చినదనిన్నూ చెప్పవచ్చు.

శ్రీ కామరాజ్ చేతలవాడు కాని మాటలవాడు కాదు. భువనేశ్వర్ కాంగ్రెసు అధ్యక్షపీఠం నుండి ఆయన ఇచ్చిన ఉపన్యాసమే ఇందుకు తార్కాణం. కాంగ్రెసు ఆశించే సోషలిస్టు వ్యవస్థానిర్మాణానికీ, కాంగ్రెసు సంస్థను పటిష్ఠంగా నిర్వహింపజెయ్యడానికీ ఆయన అనుభవపూర్వకమైన చక్కని సూచనలు కొన్ని చేశాడు. పదవీవ్యామోహానికి అతీతుడైన ఆ విక్కమైన ప్రజాసేవకునిఆధ్వర్యంలో కాంగ్రెసుసంస్థ ఇకమీద ఎన్నో క్రొత్త ఒరవడులు నేర్చుకోగలుగుతుందని ఆశించవచ్చు.

భారతదేశంలో సోషలిజం పార్లమెంటరీ ప్రజాస్వామ్యపు పునాదిపై శాంతిపద్ధతులలో నిర్మాణం కావలసివున్నది. వ్యక్తిస్వాతంత్ర్యరహితమైన ప్రభుత్వ నిరంకుశత్వం, వర్గసంఘర్షణలు, సోషలిస్టువ్యవస్థానిర్మాణానికి అనివార్యములనే భావంలోకంలో వ్యాపించివున్నది. కాని, శ్రీ కామరాజ్ తన అధ్యక్షోపన్యాసంలో నుడివినట్లు, ఈ వైపరీత్యాలకు తావీయకుండానే భారతదేశంలో సోషలిజం స్థాపించడం సాధ్యం కాకపోదు. లోకంలో సర్వసామాన్యంగా అనుసరించబడే హింసామార్గాన్ని వర్జించి, అపూర్వమైన అహింసాపద్ధతిలో దేశస్వాతంత్ర్యం సాధించగలిగిన భారతజాతి సోషలిజంను మాత్రం శాంతిమార్గాన స్థాపించలేకపోతుందా? కాని, ఆధ్యాత్మికసత్వసంపత్తితో కూడిన నాయకత్వం, ధార్మికోత్సాహం ఆ స్వాతంత్ర్యోద్యమానికి ఒనగూడినట్లే ఈ నవ సమాజనిర్మాణ ప్రయత్నానికి కూడా కావలసివుంటుంది.

గాంధీమహాత్ముని బోధలను మనం శ్రద్ధగా తిరిగి మననం చేసుకోడం ఈ సందర్భంలో ఎంతైనా అవసరం. వర్గ సంఘర్షణ కాక, వర్గ సామరస్యం ఆయన మనకు లక్ష్యంగా చూపాడు. ద్వేషానికి బదులుగా ప్రేమను ఉపాసించడం ఎలాగో నేర్పాడు. కాని, దురదృష్టవశాత్తూ ఆ బోధలను మనం మరచిపోయినాము. పెదవులతో ఆయనను కీర్తిస్తూనే మనసులలో ఆయన కూడదన్న భావాలకు ప్రోదిచేస్తున్నాము. ఈ పరిస్థితి మారనంతవరకూ మన సోషలిస్టుసమాజ నిర్మాణప్రయత్నం వెర్రితలలువేస్తూ వుండక తప్పదు. తుదకిది, మనం ఆశించని విపరీత పరిణామాలకు దారితీసినా తీయవచ్చు.

సోషలిస్టు లక్ష్యం సామాన్య మానవుని జీవనప్రమాణాభివృద్ధికి ప్రాధాన్యమిస్తుంది కుల, మత, జాతి, వర్గ విభేదరహితంగా ఎల్లరకూ సమానావకాశాలు కల్పించి, వారి వ్యక్తి వికాసానికి దోహదం చేయ నభిలషిస్తుంది. సమాజంలో ఆర్థిక వ్యత్యాసాలను తొలగించవలెనని. ఎల్లరకూ కూడు, గుడ్డ, వసతి, విద్య, వైద్య సౌకర్యం తప్పక అమరేటట్టు చేయడానికి కృషిచేస్తుంది. అన్ని రంగాలలోనూ ఉత్పత్తి విరివిగా కొనసాగితే తప్ప ఈ లక్ష్యం చక్కగా నెరవేరదు. ఉత్పత్తి సాధనాలను ప్రభుత్వం కైవసం చేసుకోదలచడంలోని ఆంతర్యం ఇదే. ఉత్పత్తులు కుంటువడితే సమాజం ఒడుదుడుకులపాలు గాక తప్పదు.

ఏ సోషలిస్టు ప్రణాళికనైనా ఉత్పత్తులకు దెబ్బతగలని విధంగానే ఆచరణలో పెట్టవలసి వుంటుంది. సమాజానికి అపకారకమైన ప్రవృత్తులను చెలరేగనివ్వరాదు. సుమారుగా ఏ వెయ్యి కోట్ల రూపాయలదట్టో లెక్కల లోకి రాకుండా చాటుగా దేశంలో చలామణి అవుతూవుందనే ఇటువంటిదే. దీనివెలాగైనా అరికట్టితే తప్ప దేశానికి క్షేమం లేదు. సోషలిస్టులక్ష్యం సిద్ధించడానికి ఇదొకగొప్పప్రతిబంధకం. సోషలిస్టు ధర్మాన్ని ఈ చీకటి వ్యాపారస్థులుకూడా తమంతట తాము గుర్తిస్తే బాగానేఉంటుంది గాని, అంతటి చిత్తసంస్కారం వీరు ప్రదర్శించగలరా?

పి. ఎస్. పి. లో అశోకమెహతా సభ్యత్వం

(మన విలేఖరి)

బొంబాయి, జనవరి 11:— ప్రజాసోషలిస్టుపార్టీలో తన ప్రాథమిక సభ్యత్వాన్ని శ్రీ అశోకమెహతా పునరుద్ధరింపజేసుకున్నారు.

శుక్రవారం ఢిల్లీకి బయలుదేరే ముందు శాంతాక్రజ్ విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ శ్రీ మెహతా పై విషయాన్ని తెలియజేశారు.

పార్టీనుంచి సభ్యుడు ఎవరైనా వెళ్ళిపోదలిస్తే మినహా, సభ్యత్వం దాని కదే పునరుద్ధరింపబడుతుందని శ్రీ మెహతా అన్నారు. తమకు తెలిసినంతవరకూ, తనసభ్యత్వం మామూలుగానే పునరుద్ధరించబడిందని, పి. ఎస్. పి. నుంచి రాజీనామా చేయాలనే సంకల్పం తనకు లేదని అన్నారు.

శ్రీ మెహతా పార్టీనుంచి రాజీనామా చేయకపోతే, ఆయనను పార్టీనుంచి బహిష్కరించగల మన్న పి. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్ భాసిన్ ప్రకటనను ఆయన దృష్టికి తేగా, 'బహిష్కరించదలిస్తే, చేయనివ్వండి' అని మెహతా పేర్కొన్నారు.

దేశంలోని రాజకీయ పరిస్థితిపై తమ అంచనా సరైనదనే తమ విశ్వాసమని ఆయన స్పష్టీకరించారు.

కెన్నెడీ హత్యకు సిద్ధపడ్డ విద్యార్థి?

కేసు పెట్టడానికి ఫెడరల్ న్యాయస్థానం నిరాకరణ

ఆమరిల్లో (టెక్సాస్), జనవరి 11

ప్రెసిడెంట్ కెన్నెడీ హత్య యొక్క కొన్నిగంటలకు జరుగుతున్నప్పుడు తాను ఆయనను హత్య చెయ్యడానికి తుపాకి ఛేబూని వేచివున్నానని క్లాన్ విద్యార్థి రస్సెల్ డబ్ల్యు. మెక్లారీ అన్నట్టు సాక్ష్యులు చెప్పినప్పటికీ కేసు పెట్టడానికి ఫెడరల్ న్యాయస్థానం నిరాకరించింది.

మెక్లారీకి, శ్రీ కెన్నెడీ హంతకుడుగా చెప్పబడుతున్న లీ హార్వే ఆస్వాల్డ్‌కు మధ్య సంబంధం వున్నట్లు ఏవిధంగాను రుజువుకాలేదని కోర్టు నిర్ణయించింది.

తాను పరిహాసానికే అలా అన్నానని మెక్లారీ అన్నాడు.

''ప్రెసిడెంట్ చంపివేయబడినందుకు నేను గర్విస్తున్నాను. — కాదు — సంతోషిస్తున్నాను'' అని, అతడు అన్నట్లు రహస్య పోలీసు అధికారి అన్నారు.

ప్రాంతీయ అభివృద్ధి పథకాలు

హైదరాబాద్, కొత్తగూడెం గుంటూరు పట్టణాలకు

హైదరాబాద్, జనవరి 11:— హైదరాబాద్‌కు కొత్తగూడానికి, గుంటూరుకు ప్రాంతీయ అభివృద్ధి పథకాలు రూపొందించబడ్డాయని, క్రమవిధానంలో ఆ ప్రాంతాలు అభివృద్ధి అయేందుకు ఈ పథకాలు ఉద్దేశింపబడ్డాయనీ పట్టణ ప్రణాళికా వ్యవహారాలశాఖ డైరెక్టరు శ్రీ వెంకటరమణారెడ్డి ఆంధ్రప్రభ విలేఖరికి నేడు తెలియజేశారు. ఇటువంటి పథకమే ఒకటి విశాఖ పట్టణానికి రూపొందిస్తామని చెప్పారు. పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధికే ఈ పథకాలు ముఖ్యంగా ఉద్దేశింపబడ్డాయని ఆయన చెప్పారు.

పట్టణ పరిహద్దులోని, పట్టణ పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఈ పథకాలు రచింపబడ్డాయనీ, రామచంద్రపురం ప్రాంతంకూడా హైదరాబాద్ అభివృద్ధి పథకంలో చేరుతుందనీ, ఇటులనే కొత్తగూడెం పథకంలో బొగ్గుగనుల ప్రాంతం, నెలకొల్పదలచిన థర్మల్ స్టేషన్ ప్రాంతం చేరుతాయనీ, గుంటూరు పథకంలో గుంటూరు—విజయవాడ—తెనాలి ప్రాంతం చేరుతుందనీ డైరెక్టరు వివరించారు.

ఈ పట్టణాలలో జనాభా పెరుగుదల, ఆదితర అవసరాలననుసరించి పథకాలు తయారయాయనీ, ప్రాంతీయ అభివృద్ధి పథకాలు ఆమోదం కోసం ప్రభుత్వానికి సమర్పించబడ్డాయనీ శ్రీ రెడ్డి వివరించారు.

వివిధ రంగాలలో డాక్టర్ మున్షీ చేసిన సేవ

మద్రాసు, జనవరి 11:—సాహిత్య, రాజకీయ సాంస్కృతిక రంగాలలో డాక్టర్ కె. ఎం. మున్షీ చేసిన విశిష్టసేవను నిన్న ఇక్కడ ప్రశంసించారు. మద్రాసులోని భారతీయ విద్యాభవన్ కేంద్రంలో వ్యవస్థాపక దినోత్సవం జరిగింది.

ఈ ఉత్సవాలలో శాసనమండలి సభ్యుడు శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యఅయ్యర్ ప్రసంగించారు. భారతీయవిద్యాభవన్ బొంబాయిలో స్థాపించినప్పటినుంచీ డాక్టర్ మున్షీ ఈసంస్థకు ఎంతో సేవచేశారని ఆయన కొనియాడారు.

★ రాజధాని విశేషాలు ★

మా ప్రత్యేక ప్రతినిధి

మన మంత్రిమండలి...

మంత్రులూ, ఇతర రాజకీయవేత్తలూ—అంతా భువనేశ్వర్ కాంగ్రెసుకు వెళ్ళడంవల్ల—హైదరాబాదునగరం మామూలు హార్మోనియం లాగావుంది. ఒకరిద్దరు మంత్రులున్నా వారికి నగరంలో కార్యక్రమా లేమీ లేవు. ముఖ్యమంత్రి అక్కడనుంచే రాష్ట్ర పర్యటనకు బయలుదేరుతారు. తక్కిన మంత్రులు వచ్చినా భువనేశ్వర్ తీర్మానాలను సమాలోచించడంతో తమ కార్యక్రమాలను కొంత తగ్గించుకోవచ్చు.

అయితే సంజీవయ్యగారు అధ్యక్షపదవినుంచి విముక్తులయ్యారు. వారికేమి పదవి అప్పగిస్తారో తెలియదు. వారు రాష్ట్రానికి ప్రస్తుతం తిరిగి రావడం జరుగుతుందిగనుక... రాజకీయంగా కొంత సంచలనం బయలుదేరవచ్చు ననుకొంటున్నారు—ఒక వర్గంవారు. శ్రీ కామరాజ్ నాడారు కాంగ్రెసు అధ్యక్షపదవి నలంకరించారు గనుక... ఇదివరకటిలాగా ఇక్కడ ప్రతిపక్షవర్గానవారికి కొంచెం బలంతగ్గి, మంత్రిమండలి మాట ఎక్కువ పాటించడం జరుగుతుందని మరికొందరు భావిస్తున్నారు.

శ్రీ కామరాజ్ అనుమతితో మంత్రివర్గంలో మరి ఒకరిని చేర్చుకోవచ్చునని కూడా తెలుస్తున్నది. ముఖ్యమంత్రి సంచార కార్యక్రమం ఎక్కువగా పెట్టుకొన్నారు. గనుక—మంత్రిని నియమించే అవకాశం ఎక్కువగా కనిపిస్తుంది అంటున్నారు. తిమ్మారెడ్డిగారు బాధితోర్కు అధ్యక్షపదవికి రాజీనామా ఇచ్చి ఉపఎన్నికలో విజయంపొందడంతో ఆంతర్యం మంత్రిస్థానంకోసమేనని కూడా చాలామంది అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం, బ్రహ్మానందరెడ్డిగారు, తిమ్మారెడ్డిగారి వద్ద పోర్టుఫోలియోలు ఎక్కువగా వుండటంవల్ల— వాటిని సరిగా పర్యవేక్షణ చేయడంకూడా అవసరమేననిపిస్తుంది. అందువల్ల, కొన్ని మార్పులు జరగడం అవసరం కావచ్చు.

నిజలింగప్ప ప్లస్ సంజీవరెడ్డి

శ్రీ కామరాజ్ నాడారు అధ్యక్షపదవి అలంకరించడం — దేశానికి చాలా మంచిదని, వారు కాంగ్రెసును బలపరుస్తారని ఆశిస్తున్నారు. ముఖ్యంగా దక్షిణ ఇండియాలో— ఆశాభావంతో, ఐకమత్యం జరిగే సూచనలున్నాయి. శ్రీ కామరాజ్, శ్రీ సంజీవరెడ్డి చాలాకాలంగా ఉభయ రాష్ట్రాల మధ్య సామరస్యం బాగా పెంపొందించారు. శ్రీ భక్తవత్సలం వచ్చినా అలాటి బంధుత్వమే నిలబెట్టుకొగలరని విశ్వసిస్తున్నారు. పొరుగు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పకూ, శ్రీ సంజీవరెడ్డికీ సోదరభావం వుంది. ఇటీవల శ్రీ నిజలింగప్ప హైదరాబాదులో ప్రసంగిస్తూ ''సంజీవరెడ్డి అంటే ప్లస్ నిజలింగప్ప, నిజలింగప్ప అంటే ప్లస్ సంజీవరెడ్డి'' అన్నారు. తాము హైదరాబాదులో ప్రసంగిస్తున్నా — మైసూరులో ప్రసంగిస్తున్నట్లే ఉన్నదన్నారు. ఇలాటి ఐకమత్యంతోనే ఇకముందు రాష్ట్రాలవారు వ్యవహారాల్లు చక్కదిద్దుకోగలరని విశ్వాసం గోచరిస్తుంది. కామరాజ్ గారి ఆధ్వర్యాన దక్షిణ రాష్ట్రాలు ఒక్క ప్రాంతీయతకు తావీయక, కాంగ్రెసును పటిష్ఠపరచే అవకాశాలు ఎక్కువగా వున్నట్లు అభిజ్ఞులు భావిస్తున్నారు.

మన ఖనిజ సంపదలు

ఆంధ్రరాష్ట్రంలో ఖనిజసంపద అపరిమితంగా వుంది. కాని వాటిని సక్రమంగా ఉపయోగించడానికి తగినంత విధాన మింకా ఏర్పాటుకాలేదు. కాని క్రమంగా అలాటి పరిణామం జరుగుతున్నది. గతసంవత్సరం రు.35,71,124 విలువగల ఖనిజాలు ఉత్పత్తి అయినాయి. జిల్లాలవారీగా ఆ లెక్కలు గమనిద్దాం:

		రూపాయలు
1	ఆదిలాబాద్	12,61,803
2.	అనంతపురం	27,960
3.	చిత్తూరు	1,01,168
4.	కడప	8,107
5.	తూర్పుగోదావరి	100
6.	పశ్చిమగోదావరి	19,833
7.	గుంటూరు	1,62,020
8.	హైదరాబాదు	81,777
9.	కరీంనగర్	513
10.	ఖమ్మం	11,11,339
11.	కృష్ణా	10,60,003
12.	కర్నూలు	2,28,116
13.	మహబూబ్‌నగర్	749
14	మెదక్	—
15.	నల్గొండ	—
16.	నెల్లూరు	3,97,645
17.	నిజామాబాదు	6,925
18.	శ్రీకాకుళం	1,61,459
19.	విశాఖ	9,143
20.	వరంగల్	1,316

ఈ సంపదల్ని మరింతగా పెంపొందించడానికి జియాలాజికల్ శాఖవారు పరిశోధనలు చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా రాగిగనులు కనిపెట్టబడినాయి. త్వరలో అవి ఉత్పత్తిస్థితికి రావచ్చునంటారు. జగ్గయ్యపేటవద్దగల [illegible] ఉత్పత్తి అవుతున్నది. దీనితో ఒక ప్రత్యేకమైన సిమ్మెంటు ఫ్యాక్టరిస్థాపించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

మనకు హోంబుత్సాపురం, వెల్దుర్తి, గండికోలలో ముడిఇనుము దొరుకుతున్నది. ప్రస్తుతందంతా జపానుకు పంపుతున్నారు. దీనికిగాను జపానువారు విశాఖపట్నంనుంచి బస్తరుకువెళ్ళే రైలుమార్గం వెయ్యడానికి కావలసిన పట్టాలు వగైరాలు ఇవ్వడానికి సమ్మతించినట్లు తెలుస్తుంది. కాని ముడిఇనుము రవాణా, పట్టాల దిగుమతి కష్టతరమవుతున్నది. కనుక ఒక ఇనుముఫ్యాక్టరీ ఆంధ్రప్రదేశ్‌కి అవసరమని భావిస్తున్నారు. మైసూరుకూడా మనం బొగ్గిస్తే, [illegible] ఇనుము ఫ్యాక్టరీ పెడుతుందని నిజలింగప్పగారు చెప్పారు. ఈవిధంగా చెయ్యడం ఎంతో అవసరం. ఒక పారిశ్రామికవేత్త చెప్పారు ''అతిత్వరలో మనం అనుమైనన్ని, పరిశ్రమలు నెలకొల్పకపోతే మన రాష్ట్రంలో — నిరుద్యోగసమస్య తీరగడం అసాధ్యం. ముందుముందు ఇంకా కొందరు నిరుద్యోగులు బయలుదేరుతున్నారు. పెద్దఎత్తున వ్యాపారం చేయడానికి తగినవ్యక్తులు కూడా వున్నారు. జాగీరుదారుల్లో చాలామందికి వృత్తి కావలసివస్తున్నది.—వారింతా తగిన వ్యాపారం చూపించకపోతే, ఒరువైకూర్చునే అవకాశాలున్నాయి. కనుక వీలైనన్నిపరిశ్రమలు నెలకొల్పడం అవసరం. కేవలం ప్రాతకోతల ఉద్యోగాలు ఎందరికి ఇవ్వగలరు?'' అని ఆయన ప్రశ్నించారు.

రాష్ట్రంలో, వివిధమైన పరిశ్రమలు నెలకొల్పడానికి ప్లానింగ్ కార్పొరేషన్‌వారు—ప్రయత్నిస్తున్నారు. ప్రజలుకూడా ముందుకు వస్తున్నారు. ఇది ఎంతో ఆనందింపతగ్గ విషయం.

1963 లో నాటకరంగం...

1963 లో జంటనగరాలలో అనేక నాటక ప్రదర్శనాలు జరిగినాయి. ఆంధ్ర నాటక కళాపరిషత్ ఉత్సవాలూ, అంతర్కళాశాల ఉత్సవాలూ అనేక ప్రదర్శనలకు తావు కల్పించాయి. అత్యయిక పరిస్థితిమీద కొన్ని నాటకాలు ప్రత్యేకించి వ్రాయడం, ప్రదర్శించడం జరిగింది. చీనావిజయం, వందేమాతరం, అగ్గిగుండెలు.. వగైరా నాటకాలు ఈకోవకు చెందినవి. అత్యయికపరిస్థితిమించిన జాతీయావశ్యకత మరొకటి వుండదు గనుక— ఈ నాటకాలకు చక్కటి ఆహ్వానం లభించింది—వాటి ప్రయోజనం గుర్తించబడింది.

పోతే—మామూలుగా నాటకరంగానికి అవసరమైన ప్రోత్సాహ ప్రోద్బలాలు కూడా కొంతవరకు లభించాయి. ఇవి నాటకరంగంలో క్రమపరిణామానికి దోహదం కల్పించాయనడంలో సందేహంలేదు. కాని, నాటకరంగం ఆదర్శప్రాయమైనస్థితికి రావడంకోసం చెయ్యవలసిన కృషి ఎంతో వుంది. ఓహారి సాహారిగా ప్రవహించే ఔత్సాహిక సంఘుతరంగాల్ని చక్కటిమార్గంలోకి మళ్లించే అవకాశాలు కావాలి.

ఈ నాటక సంఘాలు — తమ నాటకాలను, ప్రదర్శనలు గమనించి, సలహా అందించగల పెద్దలతోకూడిన 'సలహాసంఘాల్ని' నియమించుకోవడం సముచితం. ఆవిధంగా ప్రదర్శనలకు విమర్శకులురూరంగా చేసుకోవడమేగాక...స్థాయిని పెంపొందించుకొని నాటక కళాభివృద్ధికి దోహదం కల్పించే అవకాశం కూడా ఏర్పడుతుంది. నాటక కళాభివృద్ధికి చెయ్యబడుతున్న సూచనలు అనేకం వున్నాయి. అందులో మంచి నాటకాలను సంపాదించడ మనేది అతిముఖ్యమైంది. ఆధునిక నాటకాలతో, నాటకరంగం అభివృద్ధి చెందడం సాధ్యంకాదనిపిస్తుంది. దీనికిగాను, కొన్ని మేలుకటి నాటకాలను కూడా ప్రదర్శించడం అవసరం.

మాస్కో థియేటరువంటి సంస్థకూడా—తమ నాటకాలతోపాటు, కొన్ని క్లాసికల్ నాటకాలు ప్రదర్శించిందనేసంగతి అందరెరిగిందే! షేక్సుపియర్, ఇబ్సన్ మొదలైన ప్రముఖుల నాటకాలను వారాహ్వానించారు. వాటిని ప్రదర్శించడంలో కొంత ప్రతిభ, ప్రాగల్భ్యం, సంపాదనా లభ్యమైనాయి.

మన నాటకరంగం కూడా — ప్రాచీనమైన కొన్ని నాటకాలను ప్రదర్శించడానికిపూనుకోవడం వల్ల కొంతమేలు జరుగుతుంది. ఇటీవల ఒకరు సూచించినట్లు — ఒక భాషలోగల ఉత్తమ నాటకాన్ని, భారతదేశంలోగల అన్నిభాషల్లోకి అనువదించాలి. అందువల్ల — కొన్ని ఉత్తమ నాటకాలు సమకూరగలవు. వాటితోపాటు పౌరాణిక, చారిత్రాత్మక నాటకాలు కొన్నిటిని స్వీకరిస్తే... నాటకాలకు కరవు వుండదు. వీటికి తోడు ఆధునికులు రచించిన నాటకాలు మరి కొన్ని వుంటాయి. అటుపిమ్మట ప్రదర్శన విషయం ఆలోచించుకోవచ్చు.''

ఇటీవల జంటనగరాలలోగల సంస్థలు సూచించిన 'కోఆర్డినేషన్' ప్లానుతో రవీంద్రభారతి కొన్ని నాటకాలు ప్రదర్శించాలనీ, అందులో చారిత్రాత్మక నాటకం ఒకటి వుండాలనీ సూచించారు. ఇది కార్యరూపంలోకి రావడం అవసరం.

జై భవానీ: యశోధర, శాకుంతల...

గతసంవత్సరం రవీంద్రభారతిలో క్రొత్తగా వ్రాసిన కొన్ని పౌరాణిక నాటకాలు ప్రదర్శింపబడినాయి. అందులో దాశరథి, రమాదేవి రచించిన యశోధర, జగన్నాథ్‌గారు రచించిన జైభవానీ, చిల్లర భావనారాయణ గారు రచించిన శాకుంతల వున్నాయి. చివరి రెండు నాటకాలకు సెట్టింగులు, ఆహార్యం, సంగీతం విషయంలో ఎంతో కృషిచేశారు.

భావనారాయణగారు వ్రాసిన శాకుంతల నాటకాన్ని 'గీతాంజలి థియేటర్స్'వారు ప్రదర్శించారు. రంగాలంకరణ ఎంతో హృద్యంగా వుంది. సంగీతం చక్కగావుంది. ఆహార్యం సముచితం. దీనికి డి. రాజేశ్వరరావుగారు దర్శకులు. ఒక ఔత్సాహిక నాటక సమాజం ఇంత ఖర్చుపెట్టి ఒక నాటకాన్ని ప్రదర్శించడం ముదావహం. వీరు త్వరలో ఆంధ్రదేశమంతటా ప్రచారం చేస్తారని తెలుస్తున్నది. భావనారాయణగారు కాళిదాసు రచనను వదిలి క్రొత్తపుంతలు—త్రొక్కారు. పెద్దల సలహాలతో వాటిని సరిదిద్దుకొంటే — వారి కృషి మరింత ప్రకాశిస్తుంది.

ఈ క్రొత్త సంవత్సరంలో నాటకరంగానికి మరికొన్ని క్రొత్త నాటకాలు — సాంఘిక, చారిత్రాత్మక, పౌరాణికాలు — లభించగలవని, — అవి శైలిస్థాయిని మరింత పెంపొందించగలవని ఆశించవచ్చు.

పెనామా అల్లర్లు

(3 వ పేజీ తరువాయి)

ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న పెనామా పరిస్థితిని గురించి, రాజకీయసలహాదారులతో, సైనిక సలహాదారులతో టెలిఫోన్ద్వారా సంప్రతింపులు జరిపారు.

కాలువమండలంలో పెనామా పౌరులకు, అమెరికన్ సైనికులకు జరిగిన సంఘర్షణకు సంబంధించిన అన్ని వివరాలు ఆయనకు తెలియచేయబడ్డాయి.

అల్లర్లవల్ల ఇంతవరకు 11 గురు పెనామా పౌరులు, 3 గ్గురు అమెరికన్ సైనికులు చనిపోయారని 125 మంది పెనామా పౌరులు 34 గురు అమెరికన్ సైనికులు గాయపడ్డారని నేషనల్ బ్రాడ్కాస్టింగ్ కంపెనీ విలేఖరి తెలియచేశారు. అమెరికన్ సిబ్బందికి చెందిన చాలమంది కనిపించడంలేదని, కనుక అమెరికన్లు ఇంతకంటె ఎక్కువమందే చనిపోయి వుంటారని అంచనా వేయబడింది.

నిన్న ఉదయం, కాలువమండలానికి పెనామాకు మధ్యగల సరిహద్దు మూసివేయబడింది. అచ్చట తిరిగి హింస ప్రజ్వరిల్లకుండా అమెరికన్ సైనికులు కాపలా వున్నారు.

దౌత్య సంబంధాలు రద్దు

అమెరికాతో దౌత్యసంబంధాలను తెగత్రెంపులు చేసుకొంటూ, పెనామా అధ్యక్షుడు చియారీ నిన్నరాత్రి ఒక ప్రకటన కావించారు. ఈఅల్లర్లనుగురించి అమెరికన్‌రాజ్యాలసంస్థకు పెనామా ఫిర్యాదుచేసినదనీ, అమెరికా పెనామాపై దురాక్రమణ కావించిన సంఘటనలను దర్యాప్తుచేయవలసినదిగా తాము అభ్యర్థించినట్లు ఆయన నిన్న రేడియోలో ఒక ప్రకటన కావించారు.

పెనామాకాలువమండలంలోతిరిగి కాల్పులు ప్రారంభం కావడంవల్ల, పెనామా అధ్యక్షుడు చియారీ కాల్పులను విరమించవలసినదిగా అమెరికన్ సైనికులకు విజ్ఞప్తి చేశారని న్యూయార్క్‌లో తెలియవచ్చింది.

పెనామాలో అమెరికా దౌత్య కార్యాలయం

పెనామాలోని అమెరికా రాయబారి కార్యాలయాన్ని ఖాళీచేయవలసినదిగా అమెరికా విదేశాంగశాఖ తన ఉద్యోగులకు ఆదేశించినదని నిన్న ఇచ్చట తెలియవచ్చింది.

రాయబారకార్యాలయంలో ముఖ్యపత్రాలను అమెరికన్ ఉద్యోగులు నిర్మూలిస్తున్నట్లు సమాచారం అందింది.

కార్యాలయాన్ని ఖాళీచేసేముందు రహస్య పత్రాలన్నింటినీ ధ్వంసంచేయవలసినదిగా ప్రెసిడెంటు జాన్సన్ రాయబారకార్యాలయోద్యోగులకు ఆదేశించినట్లు ప్రభుత్వవర్గాలు తెలియచేశాయి.

నిన్న ఉదయం అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్‌తో, ముఖ్య ఉద్యోగులతో జరిపిన సమాలోచనాంతరం ప్రెసిడెంటు జాన్సన్ ఈ ఉత్తర్వు కావించారు.

పెనామా కాలువమండలంలో పరిస్థితిని అదుపులో పెట్టడానికి చాలినంతగా, అచ్చట అమెరికన్ సైనికులు కలరని, వైట్‌హౌస్ ప్రతినిధి తెలియచేశారు.

పెనామాకాలువమండలంలో 9 వేలమంది అమెరికన్ సైనికులు కలరని, నిన్నటి పరిస్థితికి సంబంధంలేకుండానే అంతకుముందే బయలుదేరిన 1,800 నౌకలు పెనామాకాలువకు చేరుకొన్నాయని వైట్‌హౌస్‌వర్గాలు ఎరుకపరిచింది.

పెనామా మండలంలో తిరిగి అల్లర్లు

పెనామాకాలువమండలంలో సరిహద్దు రేఖవద్ద తిరిగి నిన్న ఉదయం సంఘర్షణ తలఎత్తినట్లు సమాచారం చేరింది. అయితే ఈ మండలానికి పసిఫిక్ప్రాంతంచివర ప్రాంతంలో ఏట్టి అల్లర్లు జరుగలేదని, దానిపై అజమాయిషీవహిస్తున్న అమెరికాసేనాని ఆండ్రూ ఫే. ఓ. మీరా ప్రకటించారు. నిన్నరాత్రి సివిలియన్ ఉద్యోగులనుంచి ఆయన ఈ ప్రాంతంపై కంట్రోలు స్వీకరించారు. నిన్నటి సంఘర్షణలలో ముగ్గురు అమెరికన్ సైనికులు చనిపోయారని, 34 మంది గాయపడ్డారని, కొంతమంది కనిపించటంలేదని ఆయన తెలియచేశారు.

ఏడుగురుఅమెరికన్‌సైనికులు మరణించారని, 100 మంది గాయపడ్డారని పెనామావర్గాలు తెలియచేశాయి. నిన్న కాలువమండలంలో పాఠశాలలన్నీ మూసివేయబడ్డాయి.

ఈ మండలంలో నౌకలన్నీ మామూలుగా పనిచేసుకొంటున్నాయని ప్రకటించబడింది. కాని, నిన్నఉదయం పనికివెడుతున్న బ్రిటిష్‌కంపెనీల పనివారిపై రాళ్లు రువ్వబడినట్లు వార్త చేరింది. పరిస్థితి అదుపులోనే వున్నదని, అమెరికన్‌సేనాని కార్యాలయం ప్రకటించింది.

పెనామాలోని కొడక్‌భవనంపై దాడి జరిగిందని, కిటికీలు ధ్వంసంచేయబడ్డాయని, భవనానికి నిప్పు అంటించబడిందని, ''అమెరికన్లారా, ఇక నిష్క్రమించండి'' అనే నినాదాలతో విద్యార్థులు పూరేగింపు జరిపారని తెలియవచ్చింది.

ఈ విధ్వంసంవల్ల చాల ఆస్తి నష్టపడింది. నిన్నటి విధ్వంసాన్ని నిలుపచేయడానికి పెనామా నేషనల్ గార్డ్సు ప్రయత్నించకపోయినప్పటికీ, కాలువమండలంలోనికి వెళ్లడానికి అమెరికన్ కుటుంబీకులకు సహాయపడ్డారు. పరిస్థితి ఈ వారాంతానికి కుదుటబడగలదని సైనిక కార్యాలయం అంచనావేసింది.

అనేక పాఠశాలలలో పెనామా పతాకాన్ని మినహాయించి ఒక్క అమెరికా పతాకాన్నే ఎగురవేసినందుకునిరసనగా నిన్నపెనామా విద్యార్థులు సరిహద్దు రేఖవద్ద గుమిగూడారు. ఈ రెండు పతాకాలు ఎగురవేయడానికి ఉభయప్రభుత్వాలు ఇదివరకు అంగీకరించాయి.

నిన్న అమెరికన్ సైనికులు గుమిగూడిన పెనామా విద్యార్థులను చెదరగొట్టడానికి మొదట బాష్పవాయువు ప్రయోగించారు. పిమ్మట బాంబులు, షెల్సు ప్రయోగించారు.

విద్యార్థులు పెక్కు భవనాలకు నిప్పు అంటించి మోటారుకారులను తల్లక్రిందులు చేశారు. అమెరికన్ దుకాణాలను ధ్వంసంచేశారు. అంతట అమెరికన్ పోలీసులు అమెరికన్ సైనికులసహాయాన్ని అభ్యర్థించారు. అమెరికన్ సేనాని వెంటనే అచ్చటకు సైనికులను రావించి, సరిహద్దు పొడుగునా కాపలా పెట్టారు.

ఈ సంఘర్షణలో ఎంతమంది చనిపోయినదీ అధికారులు ప్రకటించలేదు. కాని 65 గురు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారని పెనామా ఆస్పత్రి అధికారులు ప్రకటించారు.

పరిహద్దులవద్ద సంఘర్షణలో 150మంది గాయపడివుంటారని నిన్నఅర్ధరాత్రివరకు సంఘర్షణ జరుగుతూనే ఉన్నదని తెలియవచ్చింది.

మిత్రరాజ్య సమితికి ఫిర్యాదు

పెనామా కాలువమండలంలో జరిగిన అల్లర్ల వల్ల నష్టపడిన ఆస్తులకు అమెరికా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి, క్షమాపణ తెలియచేయాలని, మిత్రరాజ్యసమితిలో పెనామా ప్రతినిధి నిన్న యిచ్చట ప్రకటించారు. ఈ సంఘటనలను గురించి ఫిర్యాదు చేయడానికి ఆయన నిన్న న్యూయార్కు చేరుకొన్నారు.

పొరుగురాజ్యమైన పెనామాలోని కాలువ మండలంలో 30 వేలమంది అమెరికన్‌లున్నారని, పెనామా ప్రజల దారిద్ర్యాన్ని ఆసరాగాతీసుకొని వీరు వారిని దోచుకొంటూ, పెనామామండలాన్ని తమగుప్పెట పెట్టుకొన్నారని ఆయన విమర్శించారు.

నిన్న జరిగిన సంఘటనలు అసాధారణమైనవని, అవి దురాక్రమణచర్యలని, అమెరికా ప్రజాస్వామ్యంపేరు ఎత్తడానికే తాను సిగ్గుపడుతున్నానని, పెనామాలో తమకు ప్రజాస్వామ్య ప్రభుత్వం కలదని, తాము అమెరికాతో సన్నిహితంగానే వుంటున్నామని, పెనామా ప్రభుత్వ అభిప్రాయాలను గురించి అమెరికన్‌లకు సరిగా చెప్పబడడంలేదని పరిష్కారం కుదర్చవలసిన బాధ్యత అమెరికా ప్రభుత్వంపై కలదని ఆయన అన్నారు.

పెనామా కాలువ యాజమాన్యంపై న్యాయమైన ఒప్పందం కుదరడానికై సంప్రతింపులు ప్రారంభంకావాలని ఆయన ప్రతిపాదించారు. దీనికి అనుగుణంగా తగిన చర్యలు సమితి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అమెరికాతో పెనామా తిరిగి దౌత్య సంబంధాలు నెలకొల్పుకొనడానికి మూడు షరతులు పాటింపబడాలని పెనామా అధ్యక్షుని కార్యదర్శి స్పష్టీకరించారు. ఈవిధంగా వాటిని వివరించారు. (అ) పెనామా కాలువ మండలిపై పెనామా సార్వభౌమాధికారాన్ని అమెరికా గుర్తించడం, (ఆ) కాలువతో రాకపోకలద్వారా పెనామా రాబడిని హెచ్చించడం, (ఇ) అమెరికా యాజమాన్యంలో వున్న నౌకాకంపెనీలలో అమెరికన్‌లతో పాటు పెనామా ఉద్యోగులకు సరిసమానంగా జీతాలు చెల్లించడం.

పెనామా కాలువ మండలంపై టైటిల్‌కు సంబంధించిన పెనామా సార్వభౌమాధికారాన్ని అమెరికా గుర్తించినది కనుక ఇక దీనిపై సంప్రతింపులు అనవసరమని వాషింగ్టన్ అభిప్రాయపడుతున్నది. అమెరికన్ కంపెనీలలో పెనామా ఉద్యోగులకు అమెరికన్ ఉద్యోగులతో సమానంగానే జీతాలు చెల్లించబడుతున్నవని, ఒక్క అలవెన్సులలోనే తేడా ఉన్నదని కనుక దీనిని గురించి చర్చించ నవసరం లేదని కూడా వాషింగ్టన్ భావిస్తున్నది.

పెనామా కాలువకు 2 మిలియన్ల డాలర్ల రాబడిలో 430 వేల డాలర్లు కంపెనీలే ఇస్తున్నాయని, వాటి లాభం 2.3 మిలియన్ల డాలర్లే అని, వారు పేర్కొంటున్నారు.

ప్రజాస్వామ్యం—సోషలిజం లక్ష్యాల ప్రచారావశ్యకత

యువజన కాంగ్రెసు వాదులకు శ్రీమతి ఇందిరాగాంధీ సలహా

భువనేశ్వర్, జనవరి 11:—కాంగ్రెసులక్ష్యాలైన ప్రజాస్వామ్యం— సోషలిజం సిద్ధాంతాలను గ్రామీణప్రజలు బాగా అవగాహన చేసుకొనేలాగా ప్రచారం చేయవలసిన బాధ్యత యువకులపై కలదని నేడిక్కడ శ్రీమతి ఇందిరాగాంధీ వక్కాణించారు.

ఉత్తరప్రదేశ్ యువజన కాంగ్రెసు సభావేశంలో ప్రసంగిస్తూ, ఇంకా ఎంతో అభివృద్ధిని సాధించవలసిఉన్నప్పటికీ, గత పదేళ్లలో ఎంతో పురోభివృద్ధిని సాధించడం జరిగిందని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు. శతాబ్దాలుగా వంటపట్టిన మూఢనమ్మకాలను గ్రామ ప్రజలనుంచి తొలగించనిపక్షంలో, దేశాభివృద్ధి నిరోధించబడగలదని అన్నారు. అందువల్ల కాంగ్రెసు విధానాలను, కార్యక్రమాలను ప్రజలకు యువజన కాంగ్రెసు సభ్యులు వివరించి చెప్పడం అవసరమన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలలో రైతులు విరివిగా పాల్గొనేటట్లు చూడాలన్నారు.

ఇండియా శాంతియుత, తటస్థ విధానాన్ని విదేశాలు హర్షిస్తున్నవని శ్రీమతి గాంధీఅన్నారు.

దేశ సమస్యలను జయప్రదంగా పరిష్కరించడానికి ప్రజల సహాయసహకారాలు ఎంతైనా అవసరమన్నారు.

శ్రీ విజయ్ కుమార్ పాణి ప్రభృతులు ప్రసంగించారు.

హైద్రాబాద్ కాలిబాట వ్యాపారస్థుల సాధకబాధకాలు

మేయర్‌కు నివేదన

హైదరాబాద్, జనవరి 11:—కాలిబాటలపైనుంచి తొలగించినందుకు నిరసనగా కార్పొరేషన్ ఎదుట ప్రదర్శనానికై నిన్న ఇక్కడ దాదాపు రెండు వందలమంది కాలిబాట వ్యాపారస్థులు పూరేగింపుగా వెళ్లారు.

సంఘాధ్యక్షుడు శ్రీ గోవిందసింగ్ నాయకత్వాన వీరందరూ కార్పొరేషన్‌కు వెళ్లి, వారి సాధక బాధకాలను వివరించే విజ్ఞాపనను మేయరుకు సమర్పించారు.

కమిషనర్‌ను మెప్పు శ్రీ గోవిందసింగ్, శ్రీ అంజయ్య కలుసుకుని, ప్రత్యామ్నాయఏర్పాట్లు జరిగేవరకూ కాలిబాటలపై ఉండనీయాలని విన్నవించారు.

ఈసమస్య చాలా తీవ్ర రూపాందాల్చే ప్రమాదం కలదన్ని జంటనగరాలలో మరికొందరు నిరుద్యోగులను సృష్టించ గలదని శ్రీగోవింద్‌సింగ్ పేర్కొన్నారు. కాలి బాటలపైనుంచి ఈ వ్యాపారస్థులను తొలగించడానికే కార్పొరేషన్ అధికారులు పట్టుబట్టే పక్షంలో ఆందోళన సాగించగలమని, నిరశన దీక్షకు పూనుకోవడంకంటె వారికి వేరే గత్యంతరం లేకపోవచ్చునన్నారు.

వృత్తులు కోల్పోయిన స్వర్ణకారులకు భూములు

ఇవ్వాలని కేంద్రం నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, జనవరి 11:—

స్వంత వృత్తులు కోల్పోయిన స్వర్ణకారులకు ఉపాధి ల్పించే నిమిత్తం భారత ప్రభుత్వం ఒక సమగ్రపథకాన్ని రూపొందించింది. ఈ పథకాన్ననుసరించి స్వర్ణకారులకు వ్యవసాయంలో స్థిరపడడానికి లేదా లఘుపరిశ్రమల స్థాపనకు ప్రభుత్వంనుండి సహాయం లభించగలదు.

రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను తెలుసుకునే నిమిత్తం ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు పంపింది.

బంగారం కంట్రోలు నిబంధనలు అమలులోకి వచ్చిన 1963 జనవరి 10 తేదీకి ముందు కనీసం ఒక సంవత్సరం స్వర్ణకార వృత్తిలో వున్నవారికి ఈ పథకం క్రింద సహాయం పొందడానికి అర్హత వుంది.

వృత్తులు కోల్పోయిన స్వర్ణకారులకు ఉద్యోగాల విషయంలో వయస్సు, విద్యార్హతల నిబంధనలను సడలిస్తారు. భూములులేని ఇతర వర్గాల ప్రజలతోపాటు స్వర్ణకారులు కూడా భూమిని ప్రభుత్వంనుండి సంపాదించుకోవచ్చు. ఇదికాక ఇతర వృత్తులలో స్థిరపడడానికి కూడా ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయాన్ని అందివ్వగలదు.

స్వర్ణకారుల పునరావాస పథకాలను తయారుచేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం కోరింది.

స్వర్ణకారుల పిల్లల విద్యాభ్యాసానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నది. స్వర్ణకారుల పిల్లలకు ఇతర వృత్తులలో సాంకేతిక శిక్షణ కూడా యిస్తారు.

కలకత్తా అల్లర్లు

(1 వ పేజీ తరువాయి)

మరి కొన్ని నిర్బంధాలు అమలులో ఉంటాయి. సాయంత్రం 6 గంటలనుండి ఉదయం 5½ గంటలవరకు కర్ఫ్యూ ఉంటుంది.

అయితే హౌరా రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం ప్రాంతాలలోను దాని కుడి, ఎడమభాగాలలోను ఈ కర్ఫ్యూ ఉత్తర్వు వర్తించదు.

144 వ సెక్షన్ జారీ

హౌరా పారిశ్రామిక ప్రాంతాలలో 144 వ సెక్షన్ కూడా జారీచేయబడింది.

ఈ ఉత్తర్వు ప్రకారం అయిదుగురులేక అంతకంటె ఎక్కువమంది ఒకచోట గుమికూడరాదు. ఆయుధాలు పట్టుకుని తిరగరాదు. సభలు, సమావేశాలు, ఊరేగింపులు జరపరాదు.

24 పరగణాలలో పరిస్థితి

24 పరగణాలలో ఏవో కొన్నిమారుమూల ప్రాంతాలలో తప్ప తక్కినచోట్ల పరిస్థితి నేడు కొంతమెరుగ్గానే వున్నట్లు తెలుస్తున్నది.

చెదురు ముదురుగా కొన్నిసంఘటనలు జరిగినప్పటికీ పోలీసుల కాల్పులు జరగలేదని జిల్లా అధికారులు తెలియజేశారు.

నదియా జిల్లాలోని తెహట్టా, ఫరీద్‌పూర్ పోలీసుస్టేషన్ ప్రాంతాలలో సాయంత్రంనుంచి ఉదయంవరకు నేడు కర్ఫ్యూ విధించబడింది.

కలకత్తాలోను, పరిసరప్రాంతాలలోను ఈ సంఘటనలవల్ల 60 మందికిపైగా మరణించి ఉంటారని ముఖ్యమంత్రి శ్రీ సేన్ తెలియజేసినప్పటికీ, మొత్తం గాయపడిన వారిసంఖ్య ఎంతో ఆయన చెప్పలేకపోయారు. అయితే నేటి మధ్యాహ్నంవరకు గాయపడినవారు 300 మంది దాకా ఉంటారని అనధికార అంచనాలనుబట్టి తెలుస్తున్నది.

శ్రీ నందా హామీ

న్యూఢిల్లీ, జనవరి 11:—కలకత్తాలోనూ పశ్చిమబెంగాల్‌లోని ఇతర ప్రాంతాలలోనుగల పౌరులందరికీ పూర్తి రక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సంకల్పించు కున్నదని కేంద్ర హోంమంత్రి శ్రీ జి. యల్. నందా నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ నందా నేడిక్కడ ఒక ప్రకటనచేస్తూ "పౌరులందరి ధన, మాన, ప్రాణాలకు పూర్తి రక్షణ కల్పించడానికి ఎట్టితీవ్రమైన చర్యలు తీసుకోడానికైనాసరే వెనుదీయము" అని తెలియజేశారు.

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ తాము ఫోనులో మాట్లాడుతూ పరిస్థితినిగురించి తెలుసుకుంటున్నామని, ఆయన కోరిన సహాయం యావత్తూ అందజేశామని, ఇంకా ఎట్టిసహాయం కోరినా అందజేయగలమని శ్రీ నందా తమప్రకటనలో వివరించారు.

ఉద్రిక్తపూరితమైన ఎట్టిదౌర్జన్యచర్యలకూ దిగవద్దని, ప్రశాంతంగా ఉండవలసిందని ఆయన పశ్చిమబెంగాల్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

పశ్చిమబెంగాల్‌లో పరిస్థితినిగురించి నిన్న శ్రీ నందా తమప్రకటనలో ఇంకా ఇలా తెలియజేశారు.

"తూర్పుపాకిస్తాన్‌లో చెలరేగిన మతకలహాలను పురస్కరించుకుని పశ్చిమబెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలలో దురదృష్టకరమైన సంఘటనలు కొన్ని జరిగాయి. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు నష్టంసంభవించింది. ఇందుకుగాను అవసరమైన చర్యలన్నిటినీ పశ్చిమబెంగాల్ ప్రభుత్వం వెంటనే తీసుకున్నది. ఈ కార్యకలాపాలను అంత మొందించడానికి, శాంతి, భద్రతలు కాపాడడానికి అవసరమైన చర్యలను ఇంకా తీసుకొంటుంది."

కలకత్తాశివార్లలోని జాదవ్‌పూర్, బడ్జిబడ్జి, మహేష్‌టోలా, సోనవూర్‌లలో రాత్రి పదిగంటలనుంచి ఉదయం అయిదుగంటల వరకు కర్ఫ్యూ విధించబడింది.

కలకత్తానగరం పోలీసు కమిషనర్ క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 144 సెక్షన్‌క్రింద నగరంలో ఊరేగింపులు జరగరాదని ఉత్తరువు చేశారు. ఈ నిషేధాజ్ఞ తిరిగి తెలియజేసేవరకు అమలులో వుండగలదన్నారు.

పశ్చిమబెంగాల్ ప్రభుత్వంకోరికపై కలకత్తా నగరంలో శాంతిరక్షణకు ప్రభుత్వాధికారులకు

బొంబాయివద్ద భారత నౌకకు ప్రమాదం

సరుకులతో మునిగినట్లు వార్త

బొంబాయి, జనవరి 11:— యాత్రికులను ఎక్కించుకుని 'సుశీలా' అనే భారత నౌక ఈవాళ మొదట్లో బొంబాయి హార్బర్‌కు 10 మైళ్ల దూరంలో అరేబియా సముద్రంలో ప్రమాదవశాత్తూ మునిగిపోయింది.

భారత ప్రభుత్వం 'మర్కంటైల్ మెరీన్' శాఖవారు ఈ విషయం నేడిక్కడ వెల్లడించారు.

అయితే జననష్టమేమీ లేనట్లు తెలుస్తున్నది.

పన్నెండుగురు నావికులు బోటులో వచ్చి ఒడ్డు చేరారు. సరుకులన్నీ సముద్రంపాలయింది.

ఈ ప్రమాదాన్ని గురించి 'మర్కంటైల్ మెరీన్' శాఖవారు ప్రాథమిక విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది.

కబీర్‌తో కువాయిట్ ప్రతినిధుల సమావేశం

నూనెదిగుమతిపై చర్చలు

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఢిల్లీ, జనవరి 11:— కువాయిట్ నుండి వచ్చిన ముగ్గురు ప్రతినిధులు కేంద్ర పెట్రోలియమ్, రసాయనిక పరిశ్రమల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్‌ను నేడు కలుసుకున్నారు. కువాయిట్‌నుండి నూనె దిగుమతి గురించి, భారతదేశం కువాయిట్‌లో పెట్రోలియమ్ నిమిత్తం అన్వేషణ సాగించే సమస్య గురించి వీరు చర్చలు సాగించారు.

కువాయిట్ ప్రతినిధులు దేశంలో నూనె శుద్ధి కేంద్రాలను దర్శిస్తారు.

తృతీయ ప్రణాళికకు భారత సహాయసంస్థ

దేశాల ఋణం

64-65 లో 100 కోట్ల డాలర్లను ఇండియా కోరగల యోచన

న్యూఢిల్లీ, జనవరి 10:— తృతీయ ప్రణాళిక చివరిరెండు సంవత్సరాలలో, 1964-65 లో భారత ఆర్థిక సహాయ సంస్థ దేశాలనుండి 100 కోట్ల డాలర్లమేరకు సహాయాన్ని ఇండియా కోరవచ్చునని తెలుస్తున్నది. మార్చి నెల మధ్యభాగంలో పారిస్‌లో జరిగే భారత ఆర్థిక సహాయదేశాల సమావేశంలో ఇండియా ఈ ప్రతిపాదన చేసే అవకాశం వుంది.

ఒకటి రెండు రోజులలో ప్రపంచ బ్యాంకు ఆర్థిక శాస్త్రవేత్త పీటర్ రైట్ ఢిల్లీకి వచ్చి ఇండియాకు అవసరమైన ఆర్థిక సహాయం గురించి భారత ప్రభుత్వం అధికారులతో సంప్రదింపులు సాగించనున్నారు. తృతీయ ప్రణాళిక మిగిలిన రెండు సంవత్సరాల కాలంలో ఇండియాకు అవసరమైన సహాయం గురించి చర్చిస్తారు.

గత సంవత్సరం నవంబరులో ఢిల్లీకి వచ్చినప్పుడు పీటర్ రైట్ భారత ప్రభుత్వాధికారులతో ప్రాథమిక సంభాషణలు జరిపారు. 63-64 లో ఇండియాకు అందజేసిన సహాయం తక్కువగా వుంది. 1964-65 లో ఆర్థిక సహాయాన్ని నిర్ణయించే సమయంలో దీనిని దృష్టిలో పెట్టుకుంటారు.

వాషింగ్టన్‌లో ఫిబ్రవరిలోనే భారత ఆర్థిక సహాయసంస్థ దేశాల సమావేశం జరగవలసివుంది. కాని ఇండియా సూచనపై ఈ సమావేశాన్ని పారిస్‌లో జరపడానికి నిర్ణయించారు.

ఇండియా ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ యల్. కె. ఝా పారిస్ సమావేశానికి హాజరవుతారు.

గతంలో వలెనే ఈసారి కూడా ఇతరదేశాలన్నిటికంటె అమెరికా సహాయం హెచ్చుగ వుండగలదు. ఇండియాకు అదనంగా ఆర్థిక సహాయాన్ని అందజేసే విషయమై అమెరికా ఆలోచిస్తూ వుంది. అమెరికా ఎగుమతి దిగుమతుల బ్యాంకు అధ్యక్షుడు హెరాల్డ్ లిండన్ వచ్చే నెలలో ఇండియాను దర్శిస్తారు.

ప్రపంచ బ్యాంకు యింత వరకు 130 కోట్ల రూపాయల మేరకు 1957 వరకు ప్రైవేటు సంస్థలకు సహాయం చేసింది. 1957 లోనే మొదటిసారిగా భారత ప్రభుత్వానికి ప్రపంచ బ్యాంకు ఋణాలను మంజూరుచేసింది.

లిండన్ ఇండియాకు వచ్చిన తరువాత అమెరికా ఎగుమతుల దిగుమతుల బ్యాంకు నుండి ఇండియాకు అదనంగా సహాయం లభించే అవకాశం వుంది. గతంలో ఎగుమతి దిగుమతుల బ్యాంకు ఋణాలు ప్రైవేటు సంస్థలకు మాత్రమే లభించేవి. ఇక మీదట ప్రభుత్వ రంగంలో పరిశ్రమలకు కూడా సహాయం లభించగలదు.

హిందూమహాసముద్ర ప్రాంతంలో స్థావరాలు

ఏర్పాటుకు తాము ఏ దేశాన్ని కోరలేదని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటన

వాషింగ్టన్, జనవరి 11:—

హిందూమహాసముద్రంలో ఈ ఏడు అమెరికన్ నౌకల విన్యాసాలకు యిప్పుడు పథకాలను రూపొందించుకొంటున్న అమెరికా ఆ ప్రాంతంలోని ఏ దేశాలను తమకు స్థావరాలను ఏర్పాటు చెయ్యవలసినదిగా కోరివుండలేదని విదేశాంగశాఖ నిన్న అన్నది.

ఈ విన్యాసాల విషయంలో అమెరికా సిద్ధం చేసుకొన్న తాత్కాలిక పథకాలసంగతి క్రిందటి నెలలో వెల్లడించబడినప్పుడు ఇండోనేసియా, మరి ఒకటి రెండు దేశాలు ఆక్షేపణ తెలిపినవి.

హిందూ మహాసముద్రంలో అమెరికన్ నౌకల విహారంలో కొత్త విశేషం ఏమీలేదని, యిదివరలో అమెరికన యుద్ధనౌకలు ఆ ప్రాంతాన్ని పెక్కుసార్లు దర్శించినవని అమెరికన్ విదేశాంగశాఖ చేసిన కొత్త ప్రకటన తెలుపుతున్నది.

"ఆ ప్రాంతంలోని అన్నిదేశాలతోను స్నేహపూర్వకమైన సంబంధాలను పెంపొందించుకొనడానికి, శాంతిరక్షణకు అవి దోహదమిచ్చినవని మేము భావిస్తున్నాము. ఈ సంవత్సరం ఆ ప్రాంతంలో అమెరికన్ నౌకల విన్యాసాలకు సంబంధించిన పథకాలు ఇంకా పూర్తిగా రూపొందించబడలేదు. అయితే మేము లోగడ ప్రకటించిన లక్ష్యాలనే కొనసాగిస్తాము" అని విదేశాంగ శాఖ ప్రతినిధి శ్రీ రిచర్డ్ ఫిలిప్స్ అన్నారు.

ఆ ప్రాంతంలోని ఏదేశాన్ని స్థావరాలహక్కులు కోరివుండలేదనీ, ద్వితీయ ప్రపంచ సంగ్రామం నాటినుంచీ పర్ష్యన్ సింధుశాఖలో అమెరికా ఒక సీప్లేన్ టెండర్‌ను, రెండు డిస్ట్రాయర్‌లను వుంచిందనీ, అది హిందూమహాసముద్ర ప్రాంతంలో విస్తృతంగా విన్యాసాలు జరుపుతూ వుంటాయనీ అప్పుడప్పుడు ఇతర అమెరికన్ నౌకలు కూడా హిందూ మహాసముద్ర ప్రాంతం దర్శించినవనీ, ఉదాహరణకు బాన్‌హోమీ రిచర్డ్ అనే విమానవాహకనౌక 1960 లో బొంబాయికి వచ్చినప్పుడు ఎక్కువ ఆదరణ పొందిందని శ్రీ ఫిలిప్స్ అన్నారు.

1958 ప్రిన్‌టన్ అనే విమానవాహకనౌక హిందూమహాసముద్రంలో కొన్నాళ్లుండి సింహళ వరదబాధితులకు సహాయ కార్యక్రమంలో పాల్గొన్నదనీ, క్రిందటి నవంబర్‌లో 'ఎసెక్స్' అనే విమానవాహకనౌక కరాచీ కోస్తాప్రాంతంలో విన్యాసాలు జరిపినదనీ కూడా ఆయన అన్నారు.

స్థావరానికి అమెరికా అభిలాష

వాషింగ్టన్, జనవరి 11:— అమెరికన నౌకామంత్రి శ్రీ పాల్‌నిట్జ్ వాషింగ్టన ప్రాంతంలోని నౌకాదళాధికారులతో ప్రసంగిస్తూ హిందూ మహాసముద్రం ప్రాంతంలో స్థావరం సంపాదించుకొనడానికి ప్రస్తుతం అవకాశం లేనప్పటికీ విమాన వాహక నౌకా బలాలపైనే ఆధారపడవలసి వున్నప్పటికీ ఆ ప్రాంతంలో స్థావరం సంపాదించుకోవాలనే అమెరికా అభిలషిస్తున్నదని అన్నారు.

మద్రాసుకు రెండువేల టన్నుల ఉప్పుడు బియ్యం

మధ్యప్రదేశ్ నుంచి తరలింపు

మద్రాసు, జనవరి 11:— మద్రాసు రాష్ట్రంలో పంపిణీకి రెండువేల టన్నులఉప్పుడు బియ్యాన్ని కేంద్రం కేటాయించిందని నేడిక్కడకు ఢిల్లీనుంచి వచ్చిన కేంద్రమంత్రి శ్రీథామస్ చెప్పారు. ఈ నిల్వలు రెండు, మూడు రోజులలో ఇక్కడకు మధ్యప్రదేశ్‌నుంచి చేరగలవన్నారు.

శ్రీ థామస్ ఆదివారం తిరిగి కేంద్రంకు బయలుదేరి వెడతారు.

శ్రీ కామరాజ్ ప్రతిభ

శ్రీ కృష్ణమీనన్ ప్రశంస

గోపీబంధునగర్, జనవరి 11:—మద్రాసుకు చెందినవాడవడంవల్ల, విషయాలను తూచి అంచనావేయడంలో శ్రీ కామరాజ్ అందెవేసిన చెయ్యి అని నిన్న ఇక్కడ కాంగ్రెసు మహాసభలో శ్రీ వి.కె. కృష్ణమీనన్ అభివర్ణించారు.

కామరాజ్ అధ్యక్షోపన్యాసంనుంచి మనదేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినభాగాన్ని చదువుతూ గుత్తాధికార ప్రమాదాన్నిగురించి తాను చెప్పిన సంగతినే శ్రీ కామరాజ్ మరి కొంత సరళమైన భాషలో చెప్పడం జరిగిందని శ్రీ మీనన్ పేర్కొన్నారు.

పెనామా మండలంలో అల్లర్లు అదుపులో పెట్టడానికి నిర్ణయం

ప్రెసిడెంట్ జాన్సన్, చియారీల అంగీకారం

వాషింగ్టన్, జనవరి 11:—

పెనామా కాలువమండలంలో దౌర్జన్యచర్యలు నిలిపివేయబడాలని అమెరికా ప్రెసిడెంటు జాన్సన్, పెనామా ప్రెసిడెంటు రాబర్టు చియారీలు నిన్నరాత్రి టెలిఫోనుద్వారా పదిహేను నిమిషాల సేపు సంభాషించిన ఫలితంగా అంగీకరింపబడింది

నిన్నరాత్రి పెనామా ప్రెసిడెంటు, బలూబారేడియోద్వారా ఒక ప్రకటనకావిస్తూ అమెరికాతో పెనామా దౌత్యసంబంధాలను తెగతెంపులు చేసుకొంటున్నట్లు తెలియజేశారు

పెనామా ఒల్లరులను గురించి మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు చేయడానికై సమితిలో పెనామా ప్రతినిధి సినోర్ క్వెలినో నిన్న రాత్రి న్యూయార్క్‌కు చేరుకొన్నారు.

పెనామాకాలువ మండలంలో పరిస్థితి ఎలా వున్నదీ స్వయంగా చూచి తెలుసుకొనవలసినదిగా ప్రెసిడెంటు జాన్సన్, అమెరికా వ్యవహారాల శాఖ ఉపమంత్రి థామస్ మాన్‌కు ఆదేశించినట్లు కూడా వైట్‌హౌస్ ప్రకటించింది.

నిన్న మధ్యాహ్నం ప్రెసిడెంటు జాన్సన్, పెనామా ప్రెసిడెంటు చియారీకి ఫోన్‌చేసి పెనామా కాలువ మండలంలో జరిగిన అల్లరులను గురించి 15 నిమిషాలసేపు సంభాషించారు. అచ్చట అల్లరులను ఆపివేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఉభయనాయకులు అంగీకరించినట్లు వైట్‌హౌస్ ప్రతినిధి తెలియచేశారు.

పెనామామండలానికి ఉపమంత్రి మాన్‌ను, మరికొందరు ఉద్యోగులను వెంటనే పంపిస్తున్నట్లు ప్రెసిడెంటు జాన్సన్, పెనామా అధ్యక్షునకు తెలియచేశారు.

పెనామా మండలంలో శాంతియుత పరిస్థితులను నెలకొల్పడానికి ప్రజలు సహకరించవలసినదిగా పెనామా అధ్యక్షుడు కావించిన విజ్ఞప్తిని గమనించిన ప్రెసిడెంటు జాన్సన్ ఇదేవిధంగా పెనామా పౌరులకు విజ్ఞప్తిచేస్తున్నారని శ్వేతభవనం ప్రకటించింది.

హింస దౌర్జన్య పద్ధతులద్వారాకాక, శాంతి సుహృద్భావాలవల్లనే పరిష్కారం కుదరగలదని వైట్‌హౌస్ ప్రకటించింది.

పెనామా మండలంలో శాంతిభద్రతలు తిరిగి నెలకొనడానికి, తనశక్తి కొలదీ ప్రయత్నించవలసినదిగా అచ్చటగల అమెరికన్ సేనాని జనరల్ అడ్వుర్యా ఓనీరాకు ప్రెసిడెంటు జాన్సన్ ఆదేశించినట్లు వైట్‌హౌస్ ప్రకటన తెలియచేసింది. పెనామాకాలువ మండలంలో అల్లరుల వల్ల కొంతమంది పెనామాపౌరులు అమెరికన్‌లు మరణించినందుకు అమెరికా ప్రభుత్వం వాల విచారిస్తున్నదని వైట్‌హౌస్ ప్రకటించింది. (మిగతా 2 వ పేజీలో

శ్రీ తిమ్మారెడ్డి సేవకు ఖాదీబోర్డు ప్రశంస

హైదరాబాదు, జనవరి 11:— రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు సభ్యుల సమావేశంలో 18 నెలలుగా అధ్యక్ష పదవిని నిర్వహించిన శ్రీ పి. తిమ్మారెడ్డి సేవను ప్రశంసించారు. బోర్డు సభ్యుడు శ్రీ యస్. రామభద్రరాజు శ్రీ తిమ్మారెడ్డి సేవను ప్రశంసిస్తూ ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించారు.

చిత్తూరు జిల్లాలో వాయల్పాడు నియోజకవర్గంలో ఉపఎన్నికలో పోటీచేయడానికై శ్రీ పి. తిమ్మారెడ్డి ఖాదీబోర్డు అధ్యక్ష పదవికి రాజీనామా యిచ్చిన విషయం తెలిసిందే.

నేడు జరిగిన బోర్డు సమావేశానికి శ్రీ మేడూరు నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఖాదీబోర్డు మేనేజింగ్ కమిటీ సమావేశానికి కూడా శ్రీ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

కలకత్తాలో శ్రీ కామరాజ్ పర్యటన రద్దు

కలకత్తా, జనవరి 11:— కలకత్తానగరంలోని పరిస్థితుల కారణంగా ఆదివారం ఇక్కడకు రావలసిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ తన పర్యటనను రద్దుచేసుకున్నారని పశ్చిమ బెంగాల్ ప్రదేశ్‌కాంగ్రెసు కమిటీ వర్గాలు తెలియజేశాయి.

ఢిల్లీ, జనవరి 11:— కరాచీనుండి వెలువడే "మస్లిమ్‌వరల్డ్" అను వారపత్రికను చేరదీసిన గత అక్టోబరు అయిదవ తేదీ సంచికను, భారత ప్రభుత్వంనిషేధించింది. ఈపత్రికలో దేశరక్షణ నిబంధనలకు వ్యతిరేకమైన అంశాలువున్నవట.



'సెకండరీ విద్యాప్రమాణం అభివృద్ధికి ఉపాధ్యాయులకు సమగ్రమైన శిక్షణ ఇవ్వాలి'

—కేంద్ర విద్యామంత్రి శ్రీ ఛాగ్లా సూచన

కలకత్తా, జనవరి 11:—

సెకండరీస్థాయిలో విద్యాప్రమాణాలు మెరుగుపరచాలంటే ఉపాధ్యాయులకిచ్చే శిక్షణపట్ల శ్రద్ధ వహించవలసిన అగత్యం కలదని కేంద్ర విద్యాశాఖమంత్రి శ్రీ ఎమ్. సి. ఛాగ్లా సూచించారు.

సెకండరీవిద్య మెరుగు పరచకపోతే యూనివర్సిటీ విద్య, పాలిటెక్నిక్ విద్యకూడా దెబ్బ తినగలవని ఆయన హెచ్చరించారు.

నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ మనకు కావలసినది అధిక సంఖ్యాకులైన ఉపాధ్యాయులు కాదని, విద్యాబోధన కళలో సుశిక్షితులయినవారు మాత్రమేనని శ్రీ ఛాగ్లా సూచించారు. ఇది జరగాలంటే శిక్షణా కేంద్రాలు శిక్షణ కళాశాలలు ఎక్కువగా కావాలి. విద్యార్థులకు సీట్లు లభ్యం కావచ్చు. చాలామంది విద్యార్థులు చేరవచ్చు. కాని సుశిక్షితులయిన ఉపాధ్యాయులు లేనిదే విద్యలో ప్రగతి సాధించడం అసాధ్యం అందుకే ఉపాధ్యాయుల శిక్షణకు అధికతర ప్రాధాన్యం యివ్వాలి' అని శ్రీ ఛాగ్లా వివరించారు.

ఇటీవల మూడేళ్ల డిగ్రీకోర్సు తొలగించి పాత పద్ధతినే అనుసరించాలని పశ్చిమ బెంగాల్ కళాశాలల ప్రిన్సిపాల్స్ చేసిన సూచనను తాను శ్రద్ధగా పరిశీలించ గలనని శ్రీ ఛాగ్లా వెల్లడించారు. 'క్రొత్త పద్ధతి నిష్ప్రయోజనం అని తేలితే దానిని రద్దు చేయడానికి నేను అంగీకరిస్తాను' అని ఆయన వక్కాణించారు.

ఉపాధ్యాయుల జీవనస్థితి మెరుగుపరుస్తే విద్యా ప్రమాణాలు వృద్ధి కాగలవన్న సూచనతో శ్రీ ఛాగ్లా ఏకీభవిస్తూ ప్రావిడెంటుఫండు, పెన్షన్ పథకాలు వారికి వర్తింపజేసి, వారి పిల్లలకు ఉచితంగా విద్య గరపడం కూడా జరుగుతున్నదని వారి వృత్తిని ఆకర్షణీయంగా చేయడానికి తగు చర్యలన్నీ తీసుకుంటున్నామని శ్రీ ఛాగ్లా వివరించారు. ఉపాధ్యాయ వృత్తి స్వీకరణకు సరియయిన వారు లేనప్పుడు విద్యారంగానికి భవితవ్యం లేదని ఆయన వక్కాణించారు.

'ఇండియాలో నేడు సెకండరీ విద్య ప్రధా చర్చనీయాంశంగా వున్నది. హయ్యర్ సెకండరీ స్కూళ్లు, మూడేళ్ల డిగ్రీకోర్సు విషయాలలో కేంద్రం నిర్ణయాన్ని దురదృష్టవశాత్తు కొన్ని రాష్ట్రాలు ఆమోదించలేదు. యూనివర్సిటీ, పాలిటెక్నిక్, వైజ్ఞానిక విద్యలకు సెకండరీ విద్య ద్వారం వంటిది గనుక ఇది ఎంతో ముఖ్యమైనది' అని శ్రీ ఛాగ్లా వివరించారు.

హైదరాబాదు, జనవరి 11:— ఢిల్లీలో 13న జరిగే కేంద్ర ప్రావిడెంటుఫండ్ ట్రస్టీల బోర్డు సమావేశానికి హాజరవడానికి శ్రీ బి. ఎస్. మూర్తి... బయలుదేరి వెళ్లారు. జనవరి 17న తిరిగివస్తారు.

శ్రీ కామరాజ్

మద్రాసు, జనవరి 11:— కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ రేపు మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో మద్రాసు చేరుకుంటారు. కలకత్తా కార్యక్రమాన్ని రద్దుచేసుకొని ఒకరోజు ముందుగానే శ్రీ కామరాజ్ మద్రాసుకు వస్తున్నారు.

న్యూయార్కు, జనవరి 11:— పెనామా కాలువ ప్రాంతంలో నేడు తిరిగికాల్పులు ప్రారంభమయినవని అమెరికా నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ ప్రకటించింది.

తొమ్మిదేనిమిత్తం నేటిమధ్యాహ్నంనుంచి సైనికులు పూనుకోగలరని, అలా సైనికులను పంపడానికి మిలిటరీ అధికారులు అంగీకరించారనీ ప్రకటించబడింది.

ఉత్తరభాగంలోని నెర్కెల్‌డాంగా, మానిక్‌టోలాలలోను, నగర మధ్యభాగంలోని ఇంటాలీ ప్రాంతంలోను కొన్నిచోట్ల లూటీలకు, విధ్వంసనకు పూనుకొన్న గుంపులను చెదరగొట్టడానికి పోలీసులు మూడువాలుగుసందర్భాలలో కాల్పులు జరిపారు.

నేటి అరుణోదయకాలంనుంచి కలకత్తాలో పరిస్థితి మొత్తంమీద శాంతంగా వుంది. నగరంలోని కొన్నిప్రాంతాలలో బస్సులు మున్నగునవి తిరుగుతున్నాయి. నిన్నరాత్రి అల్లర్లు జరిగిన ప్రాంతంలోసైతం యివి తిరగడంలేదు.

నగరంలోని వేర్వేరు ప్రాంతాలలో నేటి మధ్యాహ్నంనుంచి సైనికులు తమ స్థానాలను ఆక్రమించుకొంటారట.

ఇంటాలీ, బెలియాఘాట్ ప్రాంతాలలో కర్ఫ్యూ

ఇంటాలీ, బెలియాఘాట్, బెనియాపుకుర్ పోలీస్‌ఠాణాల అజమాయిషీకి చెందిన ప్రాంతాలలో నేటి సాయంత్రం ఆరుగంటలనుంచి రేపు ఉదయం ఆరుగంటలవరకు పోలీసు కమిషనర్ కర్ఫ్యూ విధించారు.

నగర మధ్యభాగంలోని సీల్డా పోలీసుస్టేషన్ ప్రాంతం మొత్తంలో నేటిరాత్రి పదినుంచి ఉదయం అయిదువరకు కర్ఫ్యూ ప్రకటించారు.

ప్రధాని నెహ్రూ ఆరోగ్యం

(1 వ పేజీ తరువాయి)

షేక్ అబ్దులా ఆసక్తి

భువనేశ్వర్, జనవరి 10:—

నెహ్రూ ఆరోగ్యం ఎలా ఉందో తెలియజేయమని కోరుతూ, షేక్ అబ్దుల్లా రెండు లేఖలు వ్రాశారు. అందులో ఒకటి ప్రధాని నెహ్రూకు, రెండవది శ్రీమతి ఇందిరా గాంధీకి ఉద్దేశింపబడ్డాయి. ఆయన శ్రీమతి ఇందిరా గాంధీకి వ్రాసిన లేఖలో ఆయన వైద్యులు చెప్పిన సలహాలు బాగా అమలుజరుపవలసిందిగా కోరారు.

శ్రీ నెహ్రూ భువనేశ్వర్‌లో మరికొన్నాళ్ళు విశ్రాంతి తీసుకోగలరని శ్రీ నందా ప్రకటించారు.

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటన

గోపీబంధునగర్, జనవరి 10:— ప్రధాని నెహ్రూ ఒకటి, రెండు రోజులలో పూర్తిగా కోలుకోవచ్చునని ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ కాంగ్రెస్ ప్రతినిధులకు తెలియజేశారు.

ఈ ప్రకటన ప్రతినిధులకు ఎంతో ఆనందాన్ని కలిగించింది.

అయితే, ప్రధాని నెహ్రూ మామూలు పనులన్నీ చూచుకోడానికి ఇంకా కొద్దికాలం పట్టగలదని, ఇప్పుడాయన అతి ముఖ్యమైన కాగితాలు మాత్రమే చూచుకుంటున్నారని, ఇప్పుడప్పుడే ఇతరులు ఆయనను కలుసుకుని మాట్లాడరాదని శ్రీమతి ఇందిరా గాంధి వివరించారు.

మహాసభకు హాజరు కాజాలకపోయినందుకు శ్రీ నెహ్రూ ఎంతో విచారపడుతున్నారని, ప్రతినిధులకు శుభాకాంక్షలు అందజేయవలసిందిగా కోరారని ఆమె అన్నారు.

ప్రధాని భువనేశ్వర్ విమానాశ్రయంలో దిగేటప్పటికే చాలా అలసట చెంది వున్నారని, ఆయనకు నిర్విరామమైన భారీ కార్యక్రమం ఏర్పాటు చేయబడిందనీ, ఇంతటి కార్యక్రమం ఏర్పాటు చేయడం శ్రీ పట్నాయక్ దే కొంత తప్పని, దానిని అంగీకరించడం పండిట్‌జీది కూడా తప్పేనని ఆమె పేర్కొన్నారు.

"ఇన్ని పనులు ఒక్కసారిగా పెట్టుకోవద్దని నేను చెప్పాను. కాని నాన్నగారు నా మాట వినలేదు. దాని ఫలితంగానే ఇప్పుడీ అస్వస్థత వచ్చింది." అన్నారు శ్రీమతి ఇందిరా గాంధీ.

వైద్యుల సలహాపై ప్రధాని నెహ్రూ ఇక్కడనుంచి బయలుదేరి ఢిల్లీ ఎప్పుడు వెళ్ళగలిగేదీ తాము చెప్పజాలమని, ప్రస్తుత పరిస్థితిని బట్టి చూస్తే, ఆయనకు ప్రయాణం చేసే శక్తి రావడానికి మరో రెండు, మూడు రోజులు పట్టవచ్చునని ఆమె వివరించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్ సింగ్ ఉప నాయకుడు శ్రీ సురేంద్ర మోహన్ ఘోష్, శ్రీ మహావీర్‌త్యాగి, నేడిక్కడ ఒక ప్రకటన చేశారు.

"భువనేశ్వర్ విడిచి వెళ్లేముందు కాంగ్రెస్ వాదులమైన మనమంతా మన ప్రియతమ నాయకుడైన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అస్వస్థతనుంచి సత్వరంకోలుకోవాలనిమనంప్రార్థించాలని, వారు తమ ప్రకటనలో కోరారు.

"మనలోమనంఅల్పమైనఅసూయా,ద్వేషాలు మొదలైనవాటికి తావివ్వక ఆయన రూపొందించిన విధానాలకు,కార్యక్రమాలకు కట్టుబడి ఉంటామని, ప్రజాస్వామ్యం సోషలిజంపై కాంగ్రెస్ నిర్ణయాన్ని అమలుపరచడానికి శాయశక్తులా కృషిచేయగలమని మనం ప్రతిజ్ఞ గైకొనవలసి వున్నది. అలా చేస్తే అదే ఆయనకు ఒక మంచి టానిక్‌లా పనిచేస్తుంది.ఆయన అనతికాలంలో మంచి సత్తువ కోలుకుంటారు" అనివారు ప్రకటనలో వివరించారు.

వాషింగ్టన్, జనవరి 10:— ప్రధాని నెహ్రూ త్వరలో తన ఆరోగ్యాన్ని కోలుకొనగలరని అమెరికాలోని ఇండియా స్నేహితులందరూ వాంఛిస్తున్నట్లు వాషింగ్టన్‌పోస్టు పత్రిక నేడు ప్రకటించింది. ప్రపంచంలోని ఏదేశంలోనూ కూడా ప్రజలు ఒక వ్యక్తిపై ఇంతటి ప్రేమాభిమానాలు కనబర్చడంలేదని ఆ పత్రిక వ్రాసింది. గత 16 సంవత్సరాలుగా ఆయన ... ప్రధానమంత్రిగా చేసిన కృషి ... ఆ పత్రిక ప్రకటించింది.

నేపాల్ పరిశ్రమలకు చైనా శుష్కవాగ్దానాలు

ప్రజలను మభ్యపెట్టడానికే అని నేపాలీ పత్రిక హెచ్చరిక

ఖాట్మండూ, జనవరి 11:—

నేపాల్ పారిశ్రామికీకరణకు తాను సహాయపడగలనని చైనా శుష్కవాగ్దానాలను కావించినందుకు, "నేపాలీ" దినపత్రిక నిన్న తన సంపాదకీయంలో నిశితంగా విమర్శించింది.

సోవియట్ యూనియన్‌తో కయ్యానికి కాలుదువ్వుతున్నంతకాలం చైనా తనంతటతానుగా భారీ పరిశ్రమలను ప్రారంభించలేదనే విషయం జగద్విదితమని, నేపాలీపత్రిక తేటపరిచింది.

నేపాల్‌లో సిమెంటు, పేపరుమిల్లులు నెలకొల్పడానికి తాను సహాయం చేయగలనని రెండేళ్లక్రితం వాగ్దానంచేసినచైనా, ఇప్పుడు వాటిని విరమించుకుని, ఇటుకలు, పెంకులు మున్నగు పాత్రల నిర్మాణ కర్మాగారాన్ని ప్రారంభించడానికి సహాయం చేయగలనని చెబుతూ నేపాల్‌లో సర్వేకూడా చేస్తున్నదని, చైనా, కమ్యూనిస్టు రాజ్యాల సహాయంపై ఆధారపడకుండా, తనంతట తానుగా తనకై భారీ పరిశ్రమలు ప్రారంభించ జాలదని సమాచారం అందుతున్నదని, ఇలాంటి పరిస్థితులలో "తనకు దూరదనికి కంత లేదు. మెడలో డోలుకట్టి" అన్న సామెతగా, నేపాల్‌కు సహాయం చేయగలనని శుష్కవాగ్దానం కావించినదని నేపాలీపత్రిక వ్రాసింది. ఈ విధంగా లేనిపోని ఎరచూపి, నేపాల్ ప్రజలను బుజ్జగించేయడానికి చైనా ప్రయత్నిస్తున్నదని, నేపాల్‌కు అందచేయనున్న సహాయం కొండంతలున్నట్లు ప్రచారం కావించుకొంటున్నదని నేపాలీ పత్రిక పేర్కొన్నది.

చైనా, ఇదివరకు సిమెంటు పేపరుమిల్లుల నిర్మాణంపేరట, అనేక ప్రాంతాలను సర్వే చేయించి నేపాల్ ప్రభుత్వంచేత, విపరీతంగా డబ్బు దండుగ పెట్టించినదని, ఇక ఇప్పుడు ఇటుకలు పెంకులు మిల్లులపేరట,ఏళ్లతరబడి సర్వే చేస్తూ మరికొంతడబ్బు బూడిదలో పోయించడమేకాక, నేపాల్‌కు తానేదో ఒరగబెడుతున్నట్లు ప్రచారం చేసుకోగలదని, నేపాలీ పత్రిక హెచ్చరించింది.

పాక్ ప్రభుత్వంచే తూర్పు సరిహద్దుల మూసివేత

కలకత్తా, జనవరి 10:— తూర్పుపాకిస్తాన్‌లోని అల్ప సంఖ్యాకవర్గాలకు చెందిన ప్రజలు సరిహద్దులను దాటి ఇండియాలోకి వెళ్ళకుండా పశ్చిమ బెంగాల్ — తూర్పు పాకిస్తాన్‌ల మధ్యగల సరిహద్దులను, పాకిస్తాన్ ప్రభుత్వం మూసివేసినట్లు తెలియవచ్చింది.

ఈ వార్తను అధికార వర్గాలవారు ధృవపరచకపోయినప్పటికీ,సరిహద్దులలో సాయుధ పోలీసు బందోబస్తు చాలా భారీ ఎత్తున కొనసాగుతున్నట్లు రహస్య పోలీసు శాఖవారినుండి వచ్చిన వార్తలు సూచిస్తున్నాయి.

ఇది ఇలా ఉండగా, కల్లోల ప్రాంతాలను సందర్శించి తక్షణం పరిస్థితిని పరిశీలించవలసిందిగా డాకాలోని డిప్యూటీ హైకమిషనరును ఆదేశించమని రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

పాలిటెక్నిక్ సంస్థలలో కొత్త డిప్లొమా కోర్సుల పాఠ్యక్రమం

రూపొందించడానికై ఎనిమిది సంఘాల ఏర్పాటు

హైదరాబాదు, జనవరి 11:—పాలిటెక్నిక్ సంస్థలలో కొత్తడిప్లొమా కోర్సుల పాఠ్యక్రమాన్ని నిర్ణయించేనిమిత్తం రాష్ట్రప్రభుత్వం, సాంకేతిక విద్యావ్యవహారాలబోర్డు సలహామేరకు ఎనిమిదిసంఘాలను నియమించింది. ఈ ఎనిమిది కమిటీలలోను నగంమంది ప్రైవేటుసంస్థలకు చెందిన ఇంజనీర్లు వున్నారు.

ప్రస్తుతం ఎనిమిదిసంఘాలు సమావేశమై టెక్నికల్‌కోర్సుల పాఠ్యక్రమాన్ని తయారుచేస్తున్నారు. ఈ కమిటీలు సమర్పించే నివేదికలను రాష్ట్రసాంకేతిక విద్యావ్యవహారాలబోర్డు సమావేశంలో పరిశీలించి తుదినిర్ణయంచేస్తారు.

69 వ కాంగ్రెసు మహాసభ

గోపీబంధునగర్, జనవరి 10:— వచ్చేసారి కాంగ్రెస్ మహాసభను పశ్చిమ బెంగాల్‌లో జరుపవలసిందిగా పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆహ్వానించింది.

నేడిక్కడ 68 వ కాంగ్రెస్ మహాసభ ముగిసేముందుగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ ఈ విషయాన్ని ప్రకటించారు.



శ్రీ కపాలీశ్వర్ గాన సభ (రిజిస్టర్డు)
మద్రాసు—1.
13—1—64 రాజా అన్నామలై హాలునందు సా. 6—30 గం. లకు.
కుమారి యామినీ కృష్ణమూర్తిచే
భరతనాట్యం, కూచిపూడి డాన్సులు.
టిక్కెట్లు: రు. 15, 10, 5, 3, 2.
సభా హాలువద్ద ఉ. 9 గం. నుంచి లభించును.

ఆంధ్రప్రభ, విజయవాడ
ప్రకటన
కృష్ణాజిల్లా నూజివీడులో ఆంధ్రప్రభ దినపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సండే స్టాండర్డ్, ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక, స్క్రీన్ ల ఏజన్సీ తేదీ 10.1.64 నుంచి శ్రీ కె. ... గారి పేరట ... నియమించినాము.
సర్క్యులేషన్ మేనేజరు.
ఆంధ్రప్రభ, విజయవాడ.

ఆంధ్రప్రభ, విజయవాడ
ప్రకటనలు
... ఆంధ్రప్రభ దినపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ... ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, స్క్రీన్ ల ఏజన్సీ 10. 1.64 నుంచి శ్రీ వై. ఎన్.కే. మూర్తి ... పేరట ఏజన్సీ ...
సర్క్యులేషన్ మేనేజరు.
ఆంధ్రప్రభ, విజయవాడ.

చెవిటివారికి శుభవార్త
స్పెషికల్ హియరింగ్ కరెక్టర్, సైంటిఫిక్ ఫిటింగులు.
ముక్కుకు సరిపోయే స్పెక్టకిల్ ఎయిడ్స్,చెవి వెనుక ఎయిడ్స్, ఇతర ట్రాన్సిస్టర్ నమూనాలతో మీ వినికిడి సమస్యలను అధిగమించండి. మా వినికిడి సాధన సలహాదారు **శ్రీ వి. వి. రమణ** 1964, జనవరి 13, 14, 15 వ తేదీలయందు (15వ తేదీ మ. 12—30 గం. ల వరకు మాత్రమే) **విజయవాడ** (కృష్ణాజిల్లా) లో ఉంటారు. వారిని విజయవాడ గాంధీనగర్, వెల్కంహోటల్‌లో కలుసుకొనండి. మీ వినికిడి లోపాలను పరీక్షించుటానికి వీరివద్ద ఆడియోమీటర్ ఒకటి ఉన్నది. ఇంకా వివిధమైన వినికిడి సాధనాలు ఉన్నవి. వీటి ఉపయోగాన్ని నిరూపించి చూపి మీకు సరిగా ఉపయోగించే సాధనాన్ని వీరు మీకు తెల్పగలరు.
మాడరన్ రేడియో కంపెనీ,
మద్రాసు—10.

అనంతపురం ఫారెస్టు డివిజన్
వేలం నోటీసు
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, అనంతపురం ఫారెస్టు డివిజనుకు సంబంధించిన కలప (తాటిచెట్లు) వంటచెరకులకూపులున్ను, ధర్మవరం, గుత్తి రేంజీలలోని లేత చెక్కయున్ను, 1964—65సం.నకు వారిసాను ... ఆఫ్‌రిజర్వులలోని తంగేడుచెక్క 1964-66సం. లకుగాను అనంతపురం జిల్లా ఫారెస్టు ఆఫీసరు వేలావి లేక వారిచే నియమించబడే వారిచేతని అనంతపురంజిల్లా ఫారెస్టు ఆఫీసు ఆవరణయందు 10—2—1964 తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం వేయబడును. షరాలుదోక్కా ఇతర వివరములకు అనంతపురం జిల్లా ఫారెస్టు ఆఫీసులోగాని లేక రేంజి ఆఫీసులోగాని నేరుగా లేక పోస్టుద్వారా తెలుసుకొనవచ్చును.
కె. శేఖరరెడ్డి,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు
AD 28/64-1

ఆగ్నేయ రైల్వే - టెండరు
వాల్తేరు డివిజన్‌లోని సంబల్‌పూర్—టిటిలాఘర్ సెక్షన్‌లో (ట్రాఫిక్ కదలిక సందర్భమున రాయఘడవద్ద (1) 58 యూనిట్లు టైపు II, (2) 20 యూనిట్లు టైపు I క్వార్టర్లను నిర్మించుటకు సీలు వేయబడిన టెండర్లు దిగువ తెల్పిన వారిచే కోరబడుచున్నవి.
అంశములు (1),(2) కు ధరావతు సొమ్ము వరుసగా రు. 5,000—లు, రు. 2,000—లు.
టెండర్లు దిగువ తెల్పినవారిచే వారి ఆఫీసులో 15—2—1964 సా. 3 గంటల వరకు తీసికొనబడును.
పూర్తి వివరములతో టెండరు ఫారములు (ఒకరివి మరొకరికి మార్చుకొన కూడదు) పెట్టు 1కి రు. 5—లు (వాపసు చేయబడదు) రొక్కముగ చెల్లించి డివిజనల్ ఇంజనీర్ (ఓపెన్‌లైన్), ఆగ్నేయరైల్వే, వాల్తేరు వారి ఆఫీసునుంచి 16—1—1964 నుంచి ఆఫీసుపనిచేయు ఏదినమునవైనను పొందవచ్చును.
టైపు 2, మరియు టైపు 1 క్వార్టర్లకు టెండర్లు వేరువేరుగ పంపవలెను.
పా. విజయ టెండరు ఫారములు టెండర్లు తెరచురోజున నా. ప్రొద్యుటబడవు. ధరావతు సొమ్ము చెల్లించనికుండా పంపిన ఆపై టెండరులుగాని నిరాకరింపబడును.
కార్యక్రమ
(పశ్చిమ **పబ్ సూపరింటెండెంటు,** ం చేయుచలసిఉంటునిరింగు) వాల్తేరు.

రేడియో
సోమవారం - జనవరి 13
శక 1885 పుష్య 23

హైదరాబాద్ - ఎ 405.4 మీ
ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరం, 6—45 భక్తిరంజని,పురందరదాస కృతులు. 6—50 సూక్తిముక్తావళి ధర్మపదం వంటి, 7—00 తె. వా., 7—15 రాజలక్ష్మి శ్రీనాథ్, 8—15 సంక్రాంతి పాటలు: ... సమర్పణ: ఎస్. శ. రావు, 8—30 ఎన్. ఎస్. సెట్టి... మ: 1—00 ఎన్. ఎస్. సెట్టి: ఖయాల్, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ వి. పత్రి, 2—20 హైదరాబాద్ వి పత్రి,సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం.వా., 6—15 గ్రామస్థులకు, 6—20 విజయ నగర్ కదంబ కార్యక్రమము ప్రజాస్వామ్య రాజకీయ చైనాలో జీవితం సంగీతం, 7—00 తె. వా., 7—15 ... 9—30 బాబర్ మహమ్మద్.

హైదరాబాద్ - బి 89.42 మీ
మ: 2—00 వాతావరణసూచన, రాజలక్ష్మి శ్రీనాథ్: సాయంత్రం: 6—00 హైదరాబాద్ వి. పత్రి, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 కర్ణాటకసంగీత కచేరి (విజయవాడనుండి రిలే)

విజయవాడ 357.1 మీ
ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 వరంగల్ కదంబ కార్యక్రమము, 7—30 చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్లై, 12—30 కార్మికుల కార్యక్రమము జయం ... రవాణా పరికరాల తయారీ ప్రసంగం, 1—00 చిత్తూర్ సుబ్రహ్మణ్యపిళ్లై, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—50 తె. వా., 2—00 వాతావరణసూచన, వీణా సంగీతం, 2—10 పునర్నవ్య సంక్షిప్త చిత్రం (మద్రాస్‌నుండి రిలే). 5—00 వనితావాణి స్త్రీల సంక్రాంతి ప్రత్యేక కార్యక్రమము వైజయంతి ... రేడియో నాటకంగా కూర్చిన మాగజైన్ కార్యక్రమము, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—15 నేటి విశేషం; 6—20 గ్రామస్థుల కార్యక్రమము బాలోత్సవం సంగీత నాటిక, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్, ద్వారం మంగతాయారు: వయొలిన్, దండమూడి రామమోహనరావు: మృదంగం, 8—40 ద్వారం వేంకటస్వామినాయుడు: వయొలిన్, 9—25 వార్తా వ్యాఖ్య, 9—40 వీణా సంగీతం, 9—45 ఆకాశవాణి సాహిత్య కార్యక్రమము వ్యాఖ్యానం ... 10—00 ప్రబోధం ... రచన: టి. ఎస్. పార్థసారథి.

మద్రాస్ - ఎ 418.7 మీ
ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వార్తా సంగీతం, 7—30 వి. సద్గురు... 8—00 మధురగీతం, 1—30 నామసంకీర్తన, 2—10 పునర్నవ్య సంక్షిప్త చిత్రం(తెలుగు) 5—30 ... 8—00 కల్యాణి వరద రాజన్. 8—40 ... 9—00 కదంబం.

మద్రాస్ - బి 211.3 మీ
ఉదయం: 6—45 ... 7—00 తె. వా., 7—15 వార్తలు, 7—30 మద్రాస్ ఎ పత్రి, 1—00 కదంబం. 1—40 గీతమంజరి. 1—50 తె. వా., 6—35 కల్యాణి వరదరాజన్, 7—00 తె. వా., 7—15 సంగీత నాటకం, 7—30 తాళవాద్యకచేరి, 7—50 ఆంగ్ల దేశపు జానపదగేయాలు, 8—00 శ్రోతలు కోరినపాటలు, 8—30 మునక్కాల్ ఎన్. ... రాజ అయ్యర్, 9—30 రాధాకృష్ణ (శ్రీపాద) గంటి లక్ష్మీ నరసింహారావుగారి నాటకమునకు రేడియో అనువాదం

సంక్షేమ సమావేశాలు
ఆలంకారసిద్ధి శ్రీ కుందుర్తి సత్యనారాయణ మూర్తి (బి. ఏ., బి. కాం.,) గారికి విజయవాడ పౌర సన్మానమునకు 12—1—1964 ఆదివారం సా. 4 గంటలకు సన్మానము, ఊరేగింపు ప్రధానము జరుపబడును. ఈ సభకు ఆంధ్ర సభ ప్రధాన సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకట శేషయ్యగారు అధ్యక్షత వహించెదరు. విజయవాడ ... శ్రీ ... మూర్తిగారు సభా ... సమర్పించెదరు.

• • •

సంక్రాంతి సందర్భంగా 13న సాయంకాలం 4—30 గంటలకు విజయవాడ ప్రజాశక్తి నగర్ కామ్రేడ్ కల్చరల్ అసోసియేషన్ కార్యాలయంలో సాహిత్యగోష్ఠి శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరుగుతుంది. డాక్టర్ జి. వి. కృష్ణారావు ఉపన్యసిస్తారు. 'కావ్యానుభూతి—సాహిత్య భవితవ్యము' ప్రసంగాంశంగా ఉంటుంది.

• • •

విజయవాడ తాలూకా, కొండపల్లిలో శ్రీ రామానంద యోగాశ్రమంలో ప్రతి ఆదివారము సాయంత్రం గం. 3 నుంచి 6 గంటలవరకు శ్రీ రామానంద పరమహంసవారు, "భగవద్గీత—అద్వైతము" అను విషయములగురించి ఉపన్యసిస్తున్నారు. భక్తులు ఈ సదవకాశం వినియోగించుకొన వచ్చును.

• • •

విశాఖజిల్లా పరిషత్తు ఆసెంబ్లీ హాలుకు 12 న తేదీ సాయంకాలం గం. 6 లకు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రారంభోత్సవం చేస్తారు.

హైదరాబాద్, జనవరి 11:— 1962—1963 కు బోనసు చెల్లించాలని, కరువుభత్యం, గ్రాట్యుటీ ఇవ్వాలని కోరుతూ డి.పి.ఆర్. మిల్స్ వర్కర్స్ యూనియన్ మొన్న సికింద్రాబాద్‌లో ప్రారంభించిన మహాసభ ఈ రోజున ...
శ్రీ అమాల్‌కర్, శ్రీ ఎస్. సాంబమూర్తి, శ్రీ య్యల్యయ్య మాట్లాడారు.

వీరోచిత పర్యాలకు అశోక చక్రం

బహూకరణకు రాష్ట్రపతి అనుమతి
న్యూఢిల్లీ, జనవరి 11: మేజర్ పి. ఎస్. గిల్, (పంజాబ్ రెజిమెంట్) హవల్దార్ భాగ్ సింగ్ (రాజపుటానా) నాయక్ ... (మరణానంతరం వీరోచితంగా మరణించారు.) వీరికి మూడవతరగతి అశోకచక్రాన్ని బహూకరించడానికి రాష్ట్రపతి అంగీకరించారు.
రెండవతరగతి అశోకచక్రం బహుమతి
శ్రీ ఎ. జె. సోర్, శ్రీ ఎన్. కె. రాయ్, శ్రీ ఎం. కె. కుమార్, శ్రీ ఎ. పి. మున్షి, శ్రీ ఎన్. పి. కపూర్, శ్రీ ఆర్. ఎన్. గంగూలీ, శ్రీ హెచ్.సి. మల్హోత్రా శ్రీ కె. ఎల్. ఖనాల్, శ్రీ ఎస్. దత్తా (వీరంతా వీరోచితంగా మరణించినవారే) వీరందరికీ రెండవ తరగతి అశోకచక్రాన్ని బహూకరించడానికి రాష్ట్రపతి ఆమోదించారు.
మహావీర చక్రం
లెఫ్టినెంట్ కర్నల్ విజయ్ మోహన్ భటాచార్జీకి, రెండవ లెఫ్టినెంట్ కర్నల్ భగవాన్‌సింగ్‌కు మహావీర చక్రాలను, ఇంకో తొమ్మిదిమందికి వీరచక్రాలను ప్రసాదించడానికి కూడా రాష్ట్రపతి ఆమోదించారు.
శ్రీ ఆర్. సోపు అంగామికి రెండవతరగతి అశోకచక్రం బహూకరించడానికి రాష్ట్రపతి అంగీకరించారు.

సుకర్నోకు మకాపాగల్ సూచన

మలేసియాపట్ల దురాక్రమణ విధానం తగదని
సింగపూర్, జనవరి 11:— ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ మకాపాగల్ ప్రెసిడెంట్ సుకర్నోకు పూర్తిగా అనుకూలంగా, ... ఆగ్నేయ ఆసియాలో శాంతిని కోరుకొనేవారైతే మలేసియాపట్ల దురాక్రమణ విధానాన్ని అవలంబించడం ఆపివేయాలని ప్రెసిడెంట్ సుకర్నోకు చెప్పదల్చుకొన్నట్లు కనిపిస్తుంది.
ఇద్దరు నాయకుల మధ్య జరిగిన సంభాషణలకు సంబంధించి విలేకరులకు ... ప్రకటనను బట్టి ఇతర దేశాల జోక్యంలేకుండా మలేసియాతో శాంతియుత పరిష్కారానికి వీరు అభిలషిస్తున్నారని, అంతేగాక ... అంతర్జాతీయంగా ... కంటే తొందరపడవలసిన అగత్యం లేదని కూడా ...

త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశం

ఫిలిప్పీన్స్ యత్నాలను తాను బలపరుస్తున్నట్లు సుకర్నో సూచన
సెబూ సిటీ (ఫిలిప్పీన్స్), జనవరి 11:— మలయా, ఫిలిప్పీన్స్, ఇండోనేషియాల మధ్య సామరస్యం నెలకొల్పడానికై త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశం జరిపించడానికి ఫిలిప్పీన్స్ చేస్తున్న యత్నాలను తాను బలపరుస్తున్నట్లు ప్రెసిడెంట్ సుకర్నో నిన్న సూచించారు.
తాను, ప్రెసిడెంట్ మకాపాగల్, టుంకూ అబ్దుల్ రహమాన్‌లు ఎప్పుడు సమావేశమవుతారని ప్రతినిధులు ప్రశ్నించగా "మీ విదేశాంగమంత్రి శ్రీ లోపెజ్ నడగరాదా?" అని సుకర్నో అన్నారు.
ఆ సమయంలో అక్కడేవున్న ఫిలిప్పీన్స్ విదేశాంగమంత్రి శ్రీ లోపెజ్ "అటువంటి ఏర్పాటు చెయ్యడానికే నేను ప్రయత్నిస్తున్నాను" అన్నారు.

ట్యునీసియా చైనాల మధ్య దౌత్యసంబంధాలు

నెలకొల్పుకొనడానికి ఉభయదేశాల అంగీకారం
ట్యునిస్, జనవరి 11:— ట్యునీషియా, చైనాలు పరస్పరం దౌత్య సంబంధాలను నెలకొల్పుకోవాలని, నిన్న ఇచ్చట ట్యునీషియా ప్రెసిడెంటు బోర్గిబా, చైనా ప్రధాని చౌ ఎన్—లైలు సంయుక్త ప్రకటన జారీచేశారు.
చైనా ప్రధాని చౌ ఎన్—లై నిన్న రాత్రి ఇచ్చట ప్రసంగిస్తూ "శాంతియుతంగా, పరస్పర అవగాహనతో ఆఫ్రికా దేశాలు తమ వివాదాలను ముందు ఎట్టి షరతులు విధించకుండా సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలని, శక్తినైనా విధానమని, చైనా విధానంలో ఏట్టి మార్పులేదని పునరుద్ఘాటించారు.
సరిహద్దులకు కూర్చున్నప్పుడు వివాదానికి సంబంధించిన ఆ సమస్యలను వర్జించవచ్చునని ఆయన ... పాటిస్తామని ...
చైనా విదేశాంగమంత్రి చెన్‌యీ ప్రసంగిస్తూ, చైనాను (తైవాన్) గుర్తించవలసి వుంటుందని, ఆయినప్పటికీ ఆఫ్రికాఖండంలో చైనాకు భవిష్యత్తును తాము నిర్మించుకోగలమని అన్నారు.

హైదరాబాద్, జనవరి 11:— ఆర్కెట్ పల్లి బ్లాక్ అభివృద్ధికమిటీ సభ్యులు ... కళ్లక్టర్ శ్రీ లాల్ ప్రారంభోత్సవం చేశారు.
... ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ల సభలో శ్రీ లాల్ ప్రసంగిస్తూ "గ్రామీణ యంత్రాంగాన్ని మెరుగు పర్చాలని అధికారులకు ... కలదన్నారు.

ఇరిగేషను సభనుండి శాసనసభ్యుల నిష్క్రమణ

పశ్చిమగోదావరి కలెక్టరు చర్యకు అసంతృప్తి

(మన విలేఖరి)
ఏలూరు, జనవరి 11:— పశ్చిమ గోదావరి జిల్లాలో రెండవపంటకు అనువైన విస్తీర్ణాన్ని 1373 ఎకరాలకు నిర్ణయించుటకుగాను సెప్టెంబరు పెదవేగి, ఏలూరులోని శ్రీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయంలో మొన్న ఉదయం 11 గంటలకు పశ్చిమ గోదావరి జిల్లా ఇరిగేషను సమావేశం జరిగింది.
సభకు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ జి. ఆర్. నాయర్, సూపరింటెండింగ్ ఇంజనీరు (ధవళేశ్వరం), సెక్షన్ పేటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డిప్యూటీకలెక్టరు, ఆయా సర్కిళ్ల మొదలగు ఉద్యోగులు, శాసనసభ్యులు పంచాయతీసమితి అధ్యక్షులు, అనేకమంది రైతులు వచ్చారు.
సభ మధ్యలో కొందరు శాసనసభ్యులు, పంచాయతీ సమితి అధ్యక్షులు బయటకు వచ్చి, వేరే సమావేశమై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి, శాసనసభానాయకునకు, ఇరిగేషను రెవిన్యూ మంత్రులకు రెండవపంటను నిర్ణయించడంలో జిల్లా కలెక్టరు ఒక నిర్దిష్ట పద్ధతిని అనుసరించలేదని, శాసనసభ్యులయిన తమ ఉద్దేశాలను పట్టించుకోలేదని ... ద్వారా తెలియజేశారు. ఏ తీర్మానము ... చేశారు.
ఆ తీర్మానంలో సంతకములు చేసిన శాసనసభ్యులు: శ్రీయుతులు నాదెండ్ల వెంకట కృష్ణయ్య (భీమవరం), ఎ. కృష్ణమూర్తిరావు (తాడేపల్లిగూడెం), పరకాల శేషావతారం (నరసాపురం), వంకా సత్యనారాయణ (పెనుగొండ), ఎస్. ఆర్. దాట్ల (ఉండి), ... (ఆచంట), పంచాయతీ సమితి అధ్యక్షులు: శ్రీ సి. హెచ్. వి. హెచ్. రామకోటయ్య (నర్సాపురం), ఎం. రామిరెడ్డి (పెనుగొండ), ఎస్. వి. జనార్ధనరావు (ఆచంట) ఎ. తిరుపతిరాజు (పాలకొల్లు)

హెచ్చుధరలకు నిరసన
హైదరాబాద్, జనవరి 11:— హెచ్చుధరలకు నిరసనగా నగరంలోని ... యూనియన్, ఆల్ ఇండియా యూనియన్ కాంగ్రెస్ అధ్వర్యాన మొన్న ... సభ జరిగింది.
శ్రీ మహేంద్ర, శ్రీ ... ప్రసంగించారు.

వి పణి వీధి

మద్రాసు బులియన్ మార్కెట్
మద్రాసు, జనవరి 11:—
వెండి 1 కిలోగ్రాం	255 00
" పది 10 గ్రాములు	2 60

మద్రాసు మార్కెట్ ధరలు
వేరుశనగ కెర్నల్సు కోరమండల్	73—00
కాంటర్ పీనట్సు	
వేరుశనగనూనె ఎక్స్‌పెల్లర్ ఎమ్మెటో మద్రాసు గోడవును వద్ద	175—00
తిరువత్తూరు ఆముదపుగింజలు మద్రాసు గోడవున్	140—00
కబ్బరిమాగా (16.06 కె.జి.ఎస్)	49—75
రాజా ఆరోన్	48—75
వేరుశనగ కేక్	28—00

విద్యుచ్ఛక్తిశాఖ కార్మికుల ప్రదర్శన
హైదరాబాద్, జనవరి 11:— విద్యుచ్ఛక్తిశాఖ ఆపరేషన్ డివిజన్ కార్మికులు నిన్న సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆఫీసువద్ద, అధికారుల చర్యలకు నిరసనగా ప్రదర్శన జరిపారని (హింద్ మజ్దూర్‌సభ) ఎలక్ట్రిసిటీ వర్కర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ భవానీ, కార్మికులు చెప్పిన సంగతులను శ్రద్ధగా విన్నారని, ఈ విషయంలో తగుచర్య తీసుకోగలమని ఆయన హామీ ఇచ్చారని తెలిపింది.



ప్రథమ ఆంధ్రప్రదేశ్
శ్రీ తిరుమల పశు ప్రదర్శనములు
గుంటూరులో శ్రీరామనవమితో ప్రారంభించబడును.
బండి, బండిలాగుడు, అందములు (అన్నిసైజులలో) మొదలగునవి పోటీలు జరుగును.
కరస్పాండెంట్. ప్రెసిడెంటు.
కుమసగిరి సీతారామయ్య. కనకాస్త్రియల అంకమ్మనాయుడు.
పూర్తి వివరములకు:—
రామా ప్రెస్, జిన్నాటవరువద్ద, గుంటూరు.





సంగ్రహ ప్రకటనలు

అమ్మకము
ఫిలిప్స్ ట్యూబులైట్లు, బల్బులు ది. 15—1—64 లోపు కొనువారికి అతి తగ్గింపు ధరలకు అమ్మబడును. వివరములు:
మూర్తి అండ్ కో., ఫోన్: 369.
బీసెంటురోడ్ — విజయవాడ—2.

ఆంధ్రప్రదేశ్, గాంధీనగర్, కాకినాడ పోర్టువద్ద ఒక ప్లాటుస్థలము వెంటనే అమ్మకానికి కలదు. సుమారు 400 చ. గ. లు ఒక యిల్లుకూడ కలదు. నిర్మింపబడిన ఇంటి ఏరియా సుమారు 1000 చ. అ. లు. ఆర్. సి. సి. స్లాబు వేయబడింది.
వివరములకు: బాక్సు నం. 1963, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ-3.

ప్రకటన
నాడీ జ్యోతిషం జన్మకాలం, జన్మతేదీ నుంచి ... మీ వ్రాయు ... ఏంపుడు. నాడీ గ్రంథములద్వారా పూర్వజన్మలతోను, మీ జాతకం, పూర్తి నాడీజాతకం రు. 15/- లు, ప్ర. ఫలితం రు. 5. ఆ. వి. శాస్త్రి, గూడవల్లి వారి వీధి, గవర్నరుపేట, విజయవాడ—2.

అప్పులు
ప్రామిసరీనోటుల తాకట్టు లేకుండా వెలసిరి వాయిదాలలో తీర్చు పద్ధతిన అప్పు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయుండి
CITIZEN TRADERS (A.P.), BOMBAY-54.

పుస్తకములు
హస్తశాస్త్రము స్వయంగా నేర్చుకొనండి. 300 జపానీస్ స్త్రీ పురుషుల ... పుస్తకం చదవండి. ధర రు 10.
K. MANUBHAI & CO., Anand (S.G.)

ఎలెక్ట్రిక్ సామానులు
ఎల్లోరా, కె, ఫ్యాన్ల పరికరములు, ఓడిస్పాన్ బల్బులు, ట్యూబులైట్లు, అన్నిరకాల వైర్లు, ఫిట్టింగులు, షేడ్సు, మా అవసరాలకు వ్రాయండి.
ఆర్. ఆర్. ట్రేడింగ్ కంపెనీ,
8, గోవిందప్పనాయక్ వీధి, మద్రాసు—1.
A-2.

పుస్తకములు
హిందీ గైడ్సు 1964
1. ప్రాథమిక	గైడు	2—00
2. మధ్యమ	,,	3—00
3. రాష్ట్రభాష	,,	4—00
4. ప్రవేశిక	,,	8—00
5. విశారద పూర్వార్థ		8—00
6. విశారద ఉత్తరార్థ		12—00

లక్ష్మీ హిందీ విద్యాలయం, గుంటూరు-1

విద్యావిషయములు
COLLEGE OF ENGINEERING TECHNOLOGY.
Office: 5A Egmore High Road, MADRAS-8.
దిగువ కోర్సులకు ప్రాస్పెక్టసును, దరఖాస్తు ఫారమును రు. 1/- లోక్కముగ లేక మనీయార్డరు లేక పోస్టల్ ఆర్డరు రూపేణా చెల్లించి డైరెక్టరుగారి వద్దనుంచి పొందవచ్చును.
1. A.M.I.E. (India) EXAMINATION
బి. ఇ. డిగ్రీకి సమానమైనదిగ ప్రభుత్వముచే గుర్తింపబడినది. చార్టర్డు ఇంజనీర్లు అగుటకు అపూర్వావకాశము. కనీసార్హత ఎస్. ఎస్. ఎల్. సి. గ్రాడ్యుయేట్లకు, డిప్లొమా హోల్డర్లకు కొద్ది పాఠాలు కోరు.
2. AUTOMOBILE ENGINEERING DIPLOMA COURSES.
ఆటోమొబైల్ ఇంజనీర్లు, అప్రెంటిస్లు, సెక్షన్లకు సరియగు అనుభవం. ఎస్. ఎస్. ఎల్. సి., పాసైనవారైనను అప్లై చేయవచ్చు.
హాస్టలు వసతులు కలవు. జనవరి సెషనుకు విద్యార్థులు తొందరగా చేరుకొనవలెను.
ఎం. ఎ. కృష్ణస్వామి,
డైరెక్టర్

వైద్యము
ఉబ్బసం మందు
రిజిస్టర్డు ఉబ్బసం హిమాలయన్ మూలిక క్రిందిపాయసంతో 28—1—64 పౌర్ణమినాడు పుచ్చుకుంటే ఉబ్బసం, దగ్గు, గురక, పూర్తిగా పోవటం మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Sidh Baba Seva Ashram, P.O., Chitrakot, U.P.

ప్రకటన
కలం స్నేహితులు
స్వదేశ, విదేశీయ కలం స్నేహితులు, వ్యక్తి స్నేహితులు, స్త్రీలు గాని, పురుషులుగాని కోరువారు FRIENDS' WORLD లో చేరండి. 35 న. పై. స్టాంపులు పంపుడు ఇంగ్లీషులో వ్రాయండి:—
MISS KIRAN MESWANI, Post Box 708, Calcutta.

వేలం అమ్మకం
త్రిమూర్తివీధి (ఇప్పుడు నేతాజీ రోడ్డు), వార్డు నం. 16, డోర్ నం. 351 ఇల్లు, జాగా— తిరుపతిటవున్, గోవిందరాజస్వామి రథం వీధియందు సావు నం. లు. 52, 53, 53—ఎ, 54 1962 సి. ఎ. పి. నం. 46 విషయమున, మద్రాస్ హైకోర్టు అఫిషియల్ అసైనీవారి నుండి ఇన్‌స్ట్రక్షన్ల క్రింద 1964 జనవరి 17, శుక్రవారం సా. 4—30 గంటలకు ఆవరణవద్ద మెసర్స్ సైట్ అండ్ కంపెనీ, మద్రాసు-3 వారిచే అమ్మబడును.

కావలెను
P.U.C., H.S.C., S.S.L.C. and Matric Pass or fail (boys and girls) నెలకు 120రూ: జీతముతో ప్రారంభపు కాగల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, అసిస్టెంట్ స్టేషను మాస్టర్లుగను, ఉద్యోగములకు ట్రెయినింగ్‌పొందుటకుకావలెను. 50న.పై. లు ఎం.ఓ. పంపిన ప్రాస్పెక్టస్ పంపబడును. Principal,
B.T. & T.T. College, Brodipet, Guntur-2

నోటీసు
అమలాపురం మునిసిపాలిటీ
1964—66 సం:లకు అమలాపురం మునిసిపలు మార్కెట్టు రోడ్డు, బండ్లు, రిక్షా స్టాండు ల రోజు, మరియు కబేళాలోను, ఫీజులవసూలు చేయుహక్కును ది. 27—1—64 సోమవారం మధ్యాహ్నము 2 గం:లనుండి అమలాపురం మునిసిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలము వేయబడును. నోటిఫికేషన్లోని షరతులకు లోబడి, సాటి సాధనలలోను. నోటిసుకేషను కాపీలు కావలసినవారు మునిసిపల్ ఆఫీసు నుండి పొందవచ్చును.
(సం) జి. వీరయ్య,
కమీషనరు.

ప్రకటన
బొబ్బిలి డి॥ మునసబు కోర్టులో
ఓ. ఎస్. 160 ఆఫ్ 63
అల్లవర్తి సుబ్రహ్మణ్యము: — వాది:
1. పంతం చిన్నారావు, 2. శ్రీ శ్రీనివాస (సాడక్స్) రిజిస్టర్డ్ బైయింగు మేనేజింగు పార్ట్నరు పంతం చిన్నారావు, మద్రాసు. — ప్రతివాదులు:
వాదీ తరపున ప్రచురింపబడిన ప్రకటన
పై ... రు 4676—80 ... ది. 15—1—1964 తేదీకి వాయిదాలలో వున్నది. సదరు వాయిదారోజు ఉదయం 11 గం టలకు పై కోర్టుకు హాజరై అభ్యంతరములున్నవారు తెలుపు కొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును. వాయిదా ది: 15—1—1964.
(సం) పులిపాక సీతారామశర్మ,
వాది తరపు అడ్వకేటు, బొబ్బిలి.

అద్దెకు
ఇల్లు అద్దెకు ఇవ్వబడును
గాంధీనగరంలో మ్యునిసిపల్ కాలనీలో అన్ని వసతులుగల పెంకుటిల్లు అద్దెకివ్వబడును. వివరాలకు: డాక్టరు జి. సమస్యరాయ, విజయవాడ 3.

పుస్తకములు
రు. 50/-కు ట్రాన్సిస్టర్
తయారుచేయుపద్ధతిని, రేడియో ఇంజనీరింగ్ పూర్తికోర్సును నేర్చుకొనండి. 600 పటములు వెల రు. 10— వి.పి. పోస్టేజి రు. 2—
RAJCO (AP) BOX. 1494, DELHI.

వైద్యము
నత్తి యుందా? డా. సూరత్‌కర్ "ఆంటీ స్టామర్ సెట్టు" వాడి చక్కగా మాటాడండి. ఆ ... ... రు. Ramakant Bros. 480 Shahwarapeth Poona-2 ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

పుస్తకములు
జగద్గురు బోధలు
శ్రీ కంచి కామకోటి జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి ఆంధ్రానువాదము: "విశాఖ" పరిశోధకులు శతావధాని శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారు, శ్రీ స్వామివారి ఉపదేశాలు బహువిధ శోకసంతప్తులకు నేటి ప్రపంచానికి శిరోమనోత్కర్ష. సర్వపీఠపరాపాలకు దుఃఖాలకు నివృత్తికరమైన ఆత్మసాక్షాత్కారానికి రాజమార్గం. అందరు చదివి ఆచరణలో పెట్టతగినవి. సరళమైన భాష. మంచి గ్లేజు కాగితం. క్రౌను. 250 పేజీలు. రు. 2—50 కొలది ప్రతులే ముద్రించితిమి.
సాధన గ్రంథ మండలి,
తెనాలి.

టెండరు నోటీసులు
చెరుకుపల్లి పంచాయతీ
గుంటూరుజిల్లా, చెరుకుపల్లి పంచాయతీకి ఎస్టిమేటు షెడ్యూలు ప్రకారం ఎలక్ట్రికల్ వైరింగు పనులు చేసి పంచాయతీ ఆఫీసు భవనమునకు వైరింగ్ చేయుటకుగాను 23.1.64 తేదీ సాయంత్రం 3—00 గంటలవరకు ఈ దిగువ సంతకము చేసినవారిచే లేక వారితరఫు కోరబడు పొందినవారిచేగాని సీల్డు టెండర్లు తీసుకొనబడును. ఆదేరోజు సాయంత్రం 4—00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున వచ్చిన టెండర్లు తెరవబడును. ప్రతి టెండరుకు టెండరు డిపాజిట్ రు 100—లు చెల్లించవలెను. ... టెండర్లు తీసుకొనబడవు. ఎస్టిమేటు వివరములు, టెండరు షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.
(సం) వి. బసవయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
పంచాయతీ, చెరుకుపల్లి.

పబ్లిక్ నోటీసు
నా మామగారు శ్రీ వల్లభనేని మల్లికార్జునరావున్ను, సన్ ఆఫ్ కోటయ్య, కృష్ణాజిల్లా, విజయవాడ, హిల్ బంగళాలనివాసము) నా భావగారు శ్రీ వి. రామచంద్రరావున్ను, లేటు నా భర్త శ్రీ వి. కమలాకరరావు తరఫ్ తాతారావున్ను పక్షాన ... జాయింటు కుటుంబమునకు సదరు నా మామగారు మేనేజరుగా వుంటూ, ఆస్తిలో నావంతు నాకు రాకుండ, ... అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నిస్తున్నట్లు నాకు తెలియవచ్చినది. సదరు నామామగారు శ్రీ వి. మల్లికార్జునరావుగారికి సదరు జాయింటు కుటుంబమునకు చెందిన ఆస్తులు కొన్నుగాని, కౌలుకుగాని, తాకట్టుగాని ఎవరైనా తీసుకొన్న ఆ వారి స్వంత బాధ్యతగా తీసుకొనవలెను. అట్టి అగ్రిమెంటులుగాని అన్యాక్రాంతములుగాని నన్ను ఏమాత్రము బాధించునవి కావని తెలియజేయడమైనది.
వల్లభనేని విజయలక్ష్మి: (పాటు)
... వీధి, సూర్యారావుపేట, విజయవాడ.

నోటీసు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్
పాత చేసిస్ మరియు దిగువ తెలిపిన తయారీలబండ్లు ఉన్నవి వున్నట్లుగా అమ్మకానికి లభించును. కొనదలచినవారు బండ్లను 15—1—64 లోగా తనిఖీ చేయవచ్చును.
లేలాండ్ హిప్పో	34
అల్బియన్ సి×9	35
పాత అల్బియనులు	54
కామర్ వానులు	10
లేలాండ్ లయన్	1
అల్బియన్ వాల్కిరీ	2
కారులు	14
లారీ చెవర్‌లెట్	1

ఖాళీ టెండరు ఫారములు రు. 5/— లు చెల్లించి, హైదరాబాద్, ముషీరాబాద్, పర్చేజి ఆఫీసరు (జనరల్) నుంచి పొందవచ్చును. టెండరుఫారములు 15—1—64 15—2—64 మధ్య జారీ చేయబడును. పూర్తి చేసిన టెండర్లు ఆయనచే 22—2—64 మ. 2—30 గం. వరకు తీసుకొనబడి అదేరోజు మ. 3 గం. కు తెరవబడును. టెండరుదారులుగాని, వారి ప్రతినిధులు గాని, టెండర్లు తెరచు సమయమున హాజరుకావచ్చును.
ముషీరాబాద్, వి. పి. రామారావు, ఐ ఏ.ఎస్.
హైదరాబాద్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

తోట్లవల్లూరు పంచాయతీ సమితి
కృష్ణాజిల్లా, విజయవాడ తాలూకా
టెండరు ప్రకటన
ఈ దిగువ సుదహరించిన పనులు పూర్తిచేయుటకు సీలు వేయబడిన టెండర్లు ది. 17—1—64 వ తేదీ సాయంత్రము 4 గంటల వరకు ఈ దిగువ సంతకము చేసినవారిచే పంచాయతీ సమితి ఆఫీసు వద్ద తీసుకొనబడి, అదేరోజు 4 గం. 30 ని. లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు షెడ్యూళ్ళు ది. 15—1—64 మరియు 16—1—64 తేదీలలో ఆఫీసు పనిచేయు కాలములో దరఖాస్తుదార్లు పనుల కెదురుగా చూపబడిన ఖరీదు చెల్లించి పొందవచ్చును. సెక్యూరిటీ డిపాజిట్లు ప్రతిపనికి వేరువేరుగా విజయవాడ సబ్ ట్రెజరీలో తోట్లవల్లూరు పంచాయతీ సమితి జనరల్ ఫండ్సుకు జమకట్టి చలానాను టెండరు ఫారమునకు జతపరచవలెను.

వ. నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	సెక్యూరిటీ డిపాజిట్	కంట్రాక్టు విధము	పనిపూర్తి చేయు కాలము	టెండరు ఫారము ఖరీదు
1.	కంకిపాడు, రొయ్యూరు రోడ్డుకు 1963—64 సం. నకు సంరక్షణ మరమ్మత్తులు	రు 5000	రు 250	ఎల్. ఎస్. పరసంఖ్యేజి	20-3-64	రు.న.పై. 5.10
2.	ఎం.వి. రోడ్డు నుండి కె.జి రోడ్డు వరకు కోలవెన్ను ద్వారాకర రోడ్డు 63-64సం. సంరక్షణమరమ్మత్తు	3,200	160	డిటో	20-3-64	5.10
3.	పెనమలూరు చోడవరం రోడ్డు, చోడవరం గ్రామ సరిహద్దులలో 63—64 సం. నకు సంరక్షణ మరమ్మత్తు	3,200	160	డిటో	డిటో	డిటో
4.	కోమటిగుంట లాకునుండి తెన్నేరు తిలజగలరోడ్డు 63—64 సం.కు సంరక్షణ మరమ్మత్తు	3,500	175	డిటో	డిటో	డిటో
5.	పునాదిపాడు, పెదపారుపూడి రోడ్డుకు 63—64 సం. నకు సంరక్షణ మరమ్మత్తు	5,000	250	డిటో	డిటో	డిటో

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు,
తోట్లవల్లూరు.

కళా సాహిత్య విజ్ఞాన వేదిక

గాంధీపథం
ప్రభాకరజీ డైరీనుంచి

కూరల నీళ్లు, స్నానం నీళ్లు

జీవితానికి సంబంధించిన విషయాలు లెక్కలేనన్ని ఉన్నాయి. ఇందులో కొన్ని లౌకికమైనవీ, కొన్ని పారలౌకికమైనవిన్నీ. ప్రాపంచికవిషయాలను గూర్చి ఆలోచించ నేర్చినవారు ఆధ్యాత్మిక విషయాలపట్ల ఉదాసీనులు కావటం, ఆముష్మిక విషయాలను గూర్చి యోచించగలిగినవారు ఐహిక విషయాలను నిర్లక్ష్యంచెయ్యడం పరిపాటి. ఐహికాముష్మికాలను రెండిటినీ రెండు కన్నులుగా చూచిన సమగ్రద్రష్ట బాపూజీ. ఐహికవిషయాలను ఆలోచించే టప్పుడు నీతి అవినీతులతో లాభనష్టములను కూడా జోడించి చూడ గలిగిన వ్యక్తి ఆయన. జీవితానికి సంబంధించిన అల్పాతి అల్ప విషయము కూడా ఆయన పరీక్ష నుండి తప్పి పోలేదు.

కూరలు కడిగిన నీళ్ళూ, స్నానం చేసిన నీళ్ళూ పారబోయటాన్నిగూర్చి ఒకసారి ప్రభాకర్‌జీ బాపూజీని ప్రశ్నించారు.

ఆశ్రమవాసులు తినే కూరలన్నీ ఆశ్రమంలోనే పండిస్తారు. పాలకూర, కొయ్యతోటకూర, బీరకాయలు, పొరకాయలు, గుమ్మడికాయలు—ఇవి అక్కడ పండించే కూరలు. ఆశ్రమంలో ప్రతి ఒక్కరూ 30 తులాల కూరలు తినాలనే నియమం ఉంది. దీనిని బట్టి చూస్తే ఆశ్రమ వాసులు అన్నం కంటే కూరలే ఎక్కువ తినేటట్టు తోస్తుంది. ఆట్టే భోజనవ్యయం లేకుండ శరీరాన్ని ఆరోగ్యవంతంగా, శక్తివంతంగా పోషించ కలిగిన ఆహార విధానం ఇదొక్కటే.

అక్కడ ఒక్కొక్కరు, మనం మామూలుగా నలుగురైదుగురము తినేటంత కూర తింటారన్నమాట. ఆశ్రమ వాసులందరికీ అంతంత కూర కావాలంటే పూట పూటా చాలా కూర వండాలి. రెండు పూటలా ఇద్దరు ముగ్గురు ప్రత్యేకంగా కూరలు తరిగే పనిమీదనే ఉంటారు. మురుద్దు పరీక్షార్థంగా కడిగి గాని తరుగరు. ఆకు కూరలలో క్రిమి కీటకాలుండవచ్చును. కనుక, నీటిలో ఒకటి రెండు చుక్కలు పొటాసియం పర్మాంగనేట్ ద్రావకంవేసి, ఆ నీటిలో ఆకు కూరలు ముందు కడుగుతారు. తర్వాత మంచి నీటిలో కడుగుతారు. ఇలా కూరలు కడిగిననీరు — బాటలమీద పోస్తారు. 'నీరు పోస్తే దుమ్ము అణిగి పోతుంది. ఇది ఆరోగ్యకరమైనపనే. పైగా నీరు చల్లితే దారులు గట్టిపడి చక్కగా ఉంటాయి కూడాను.

బాపూజీ రోజూ ఉదయం వేళ తొట్టెలో స్నానం చేస్తారు. ఈ నీళ్ళు కూడా తెచ్చి రస్తాల మీద పోస్తారు.

ఈ రెండు రకాల నీళ్లు ఈ విధంగా పారబోయటం మంచిదా కాదా? ప్రభాకర్‌జీకి సందేహం కలిగింది. ఈ రెండు పనులు పరిశుభ్రతను పోషించే బదులు నష్టం కలుగుస్తున్నాయేమో! 27—1—42వ తేదీన ప్రభాకర్‌జీ తన డైరీలో బాపూజీని రెండు ప్రశ్నలడిగారు.—

(మిగతా 9 వ పేజీలో)

సంక్రాంతి
సంతోష సమయమున
మీ ఇండ్లకు
లినోలియం
ఫ్లోర్ కవరింగు పరిపించండి

★

అతి ప్రకాశవంతంగాను,
ఆహ్లాదకరంగాను ఉంటుంది.

★

ఇండియా లినోలియమ్సు లిమిటెడ్
14, రాధా బజార్ లేన్, కలకత్తా.

★

ఆంధ్రప్రదేశ్ కు డిస్ట్రిబ్యూటరు:
మోడరన్ ట్రేడ్ ప్రమోటర్సు,
గాంధినగర్, విజయవాడ. (ఫోన్ నెం. 457)

హైదరాబాద్ కు సబ్ డిస్ట్రిబ్యూటర్లు:
ఆర్. ఎం. త్రివేది అండ్ సన్స్,
3364, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు.

చలనచిత్ర పరిశ్రమకు హైదరాబాద్ కేంద్రం: దానితోపాటు ఆంధ్ర నాటకరంగ పునరుద్ధరణం

[శ్రీ బి. యన్. రెడ్డితో 'ఆంధ్రప్రభ' ప్రతినిధి గోష్ఠి]



'తెలుగు చలనచిత్ర రంగానికి హైదరాబాద్ కేంద్రమైతే నాకంటె సంతోషించేవా రుండరు. హైదరాబాద్ అఖిలభారత చలనచిత్రసీమకే ఆలవాలం కావాలనినాఆకాంక్ష' అనిప్రసిద్ధ ఆంధ్ర చలనచిత్ర దర్శక నిర్మాత శ్రీ బి. ఎన్. రెడ్డి సాటినయనాలు కళాకారుని నిర్మల హృదయాన్ని ప్రతిఫలించగా నాకు తెలియజేశారు.

ప్రశ్న: రాష్ట్రప్రభుత్వం హైదరాబాదులో స్టూడియోలు నిర్మించే యిద్దరు నిర్మాతలకు చెరి అయిదు లక్షలు సబ్సిడీగా యివ్వాలని నిర్ణయించింది. మరి యిక తెలుగు చలనచిత్రరంగం క్రమేణా ఆంధ్ర రాజధానికి తరలిరాగలదని ఆశించవచ్చునా?

సమా: స్టూడియోలు నెలకొనడం వేరు. చలనచిత్రరంగమంతా తరలిరావడంవేరు. ఇది చాలా పెద్ద సమస్య. చలన చిత్రపరిశ్రమ విజయానికి మంచి చిత్రాలు తయారు కావడం ప్రాథమికమైన అవసరం. అలాగే మంచి స్టూడియోలు కూడా అవసరం. చిత్రపరిశ్రమ విజయహేతువులలో స్టూడియో ఒకటి కాని, అదే ఏకైక విజయకారణం కాదు. చలనచిత్ర పరిశ్రమ పంచప్రాణాలలో స్టూడియో ఒక ప్రాణం. అదే పంచప్రాణాలు కాదు. స్టూడియోలు నెలకొనగానే చిత్రరంగమంతా వెలియగలదా? విశాఖలో పూర్వం శ్రీ జగన్నాథరాజుగారు ఆంధ్ర సినీటోన్ నిర్మించలేదా? శ్రీ సి. పుల్లయ్యవంటి దర్శక నిర్మాతలు రాజమండ్రిలో స్టూడియో నెలకొల్పలేదా? అవి ఎందుకు క్షీణించాయి? అందాకా ఎందుకు? హైదరాబాద్‌లో నిర్మించిన సారథీ స్టూడియోస్ సర్వ సామగ్రి, సన్నివేశాలు, హంగులు కలదేకదా? అది ఎందుకు విజయవంతం కానట్టు? ఈ ప్రశ్నలలోనే మనకు కావలసిన సమాధానం కూడా ఉన్నది.

ప్రశ్న: అదేమిటో సెలవిస్తారా?

సమా: చిత్రనిర్మాణానికి అన్ని బృహత్ పరిశ్రమలకు వలెనే అనుబంధ పరిశ్రమలు (Allied industries) ముందుగా నెలకొనాలి. 1937 లో ద్వితీయ ప్రపంచ సంగ్రామానికి ముందు కొత్తగా నేను చలనచిత్ర వాహినికి అంకురార్పణ చేసినప్పుడు మాకు కావలసిన 'ఎక్స్‌ట్రా' ల కోసం తెనాలి, బెజవాడ వచ్చేవాళ్ళం. వస్తుసామగ్రికయినా పూర్తి పాడా గాలించవలసి వచ్చేది. ఇళ్ళనుంచి ఎరువు తెచ్చేవాళ్ళం. ఇక జంత్ర వాద్యాలకేమి, వాద్యప్రవీణుల కోసమేమి, నిరంతరాన్వేషణమే. బండ్లు, గుర్రాలు రథాలు, కావలసివస్తే పరేసరి — ఆ బాధ ఒక పెద్ద గాథ. నిర్మాతలనే వారు వీటన్నిటిని సృష్టించగలరా? వీటన్నిటినీ సకాలంలో పోని సేకరించగలరా? హైదరాబాదులో స్టూడియోలు ఏర్పాటు కాగానేమరి వీటిమాటేమిటి? వీటికోసం నిర్మాతలు మద్రాసుకు పరుగులు పెట్టాలి. ఈ పరుగులతో పాలు త్రాగడంకన్న అక్కడే(హైదరాబాద్‌లో)నిలబడి నీళ్ళుత్రాగడం మంచిది. అక్కడ నిర్మాత నిలబడాలి అంటే అనుబంధ పరిశ్రమలు ఏర్పడాలి. ఇది క్రమేణా కొంతకాలానికి గాని సాధ్యం కాదని నా మనవి.

అయిదారు భాషలలో చిత్రాలు నిర్మిత మవుతున్న మద్రాసులో స్టూడియోలకు అనుబంధ పరిశ్రమలకు, సంస్థలకూ ఎంతో గిరాకీ ఉంది. ఒక సామూహిక నాట్యం (Group dance) చిత్రీకరించాలనుకోండి. మద్రాసులో ఎక్స్‌ట్రాలకు, నాట్యం తెలిసిన యువతీ యువక కళాకారులకు కొరత లేదు. ఇతర సామగ్రికి, హంగుకు కొరత లేదు. ఇదే హైదరాబాదులో అయితే? మద్రాసులో నిర్మాతలకు కావలసిన ఆర్టిస్టులూ దొరుకుతారు, ఆర్టిస్టులకు జీవనోపాధి దొరుకుతుంది. యథాతథంగా ఇవిరెండూ హైదరాబాదులో రెండుమూడు స్టూడియోలు నెలకొనగానే సాధ్యంకాదు.

ప్రశ్న: సబ్సిడీలు యివ్వడంవర్లా ప్రభుత్వం ఆశించినట్లు చలనచిత్ర రంగాన్ని హైదరాబాదుకుతరలించడం సాధ్యంకాదని మీ భావమా?

సమా: అసాధ్యమని కాదు నా భావం. దీనికి కొంత 'టైం' తీసుకుంటుందని, కేవలం సబ్సిడీలు యివ్వడంతో మాత్రం ఇది పూర్తిగా సాధ్యం కాదని మాత్రమే నా భావం.

ప్రశ్న: అయితే ప్రభుత్వం ఇంకా ఏమిచేయాలని మీ అభిప్రాయం?

సమా: ప్రభుత్వమే ఏదో చెయ్యాలని నేననను. ప్రభుత్వం 3 స్టూడియోలు ప్రస్తుతం హైదరాబాదులో ఉండాలని వాంఛిస్తున్నట్లున్నది. అయి దయిదు లక్షల సబ్సిడీలతో రెండు, రెండున్నర లక్షల సహాయంతో మరొక 'ఫ్లోర్' నిర్మించుకుని సారథి స్టూడియో విలసిల్లాలనేది ప్రభుత్వం లక్ష్యం. బాగానే వుంది. కాని నిర్మాతలకుకూడా స్వకీయమైన బాధ్యత ఉందిసుమా. నిర్మాతలే దేశభక్తి ప్రపూరితులై తెలుగుతనం, తెలుగు సాంప్రదాయం, జాతి, దేశం అనే అభిమానంతో హైదరాబాదుకు తరలివచ్చి అగ్రేసరులై స్టూడియోలు నిర్మించడానికి కలసిమెలసి పనిచేస్తే అవసరమైనవారు ప్రభుత్వం ఇచ్చే ఈ అయిదు లక్షలు స్వీకరించినా స్టూడియోలు నిర్మించడంతో పాటు చిత్రపరిశ్రమను అక్షరాలా కొంతవరకు తెలుగు దేశానికి రావించిన వారే అవుతారు. కృషిలో సదవగాహన, సమన్వయం వుంటే అయిదారుగురు కలసి ఒక స్టూడియో తదనుబంధ సంస్థలు రాజధానిలో నెలకొల్పడం కడు తేలిక. ఇక యిట్టి నిర్మాతలకు ప్రభుత్వం ఇతరత్రా సహాయాలు చేయవచ్చు. విదేశద్రవ్యంతోగల అవసరాలను ప్రభుత్వం తీర్చవచ్చును. స్టూడియో స్థలసేకరణలో తోడ్పడవచ్చును.

నాటక రంగోద్ధరణ

అన్నింటినీ మించి అయిదేండ్లక్రితం శాసనమండలిలో చిత్రపరిశ్రమ ప్రతినిధిగా నేను చేసిన సూచన తిరిగి ప్రభుత్వానికి చేయుదల సమంజసమనుకుంటాను.

అదేమి టంటారేమో —

చిత్ర పరిశ్రమను నెలకొల్పడంతోపాటు అది శాశ్వతంగా నెలకొని ప్రవర్ధమానం కావడానికి ఆంధ్ర నాటక రంగస్థలం పునరుద్ధరించటం ప్రాణావసరం. ఈపని ప్రభుత్వం చేయాలి.

ప్రశ్న: సూచన సూక్తిమాత్రంగా పునరుచ్చరిస్తే కాదు, అదేమిటో టీకా టిప్పణితో సహా మీరే చెప్పండి. అది ప్రస్తుతం ఎంతో అవసరం కావచ్చు.

సమా: అలాగే చెబుతాను. చెప్పేవారికి అడిగేవారంటే మక్కువ. ఇది ప్రభుత్వం శ్రద్ధగా పునరాలోచించగలదనే విశ్వసిస్తున్నాను.

నిర్మాతలకు నిజమైన ప్రయోజనం ప్రభుత్వంవారిచ్చే చిట్టిపొట్టి సబ్సిడీలలో లేదు. నాటక రంగస్థలపునరుజ్జీవనములోవుంది. జిల్లా కొకటి వంతున మన 20 జిల్లాల ప్రధాన నగరాలలోను

[మిగతా 6 వ పేజీలో]

పెడమార్గం పట్టిన చైనీస్ సాహిత్యం

శ్రీ దండమూడి మహీధర్

ఇటీవల చైనాలో మావోసేటుంగ్ రచించిన గ్రంథాలను విధిగా చదవాలనే ఉద్యమమొకటి బయలు దేరింది. ఈ ఉద్యమ నాయకులు ప్రతినగరం, ప్రతిపట్టణం, ప్రతిగ్రామం తిరిగి మావో రచించిన గ్రంథాల ఉత్కృష్టతను గురించి ప్రచారంచేస్తున్నారు. ఈ ప్రచార ఉద్యమానికిగాను క్వీన్ అనే ప్రాంతంలో ప్రత్యేకంగా రెండువేల తొమ్మిది వందలమంది యువకజట్టులకు తర్ఫీదు యిచ్చారట. గత ఆరుమాసాలనుంచి ఈ ఉద్యమం చాలా ముమ్మరంగా సాగుతున్నదట. ప్రారంభంలో ఈ వుద్యమాన్ని గ్రామాలవరకే పరిమితం చేశారు. కాని క్రమేపి పట్టణాలకు, నగరాలకు కూడా దీనిని వ్యాపింపజేశారు.

ఈ ఉద్యమంతోపాటు 'లీఫెంగ్ నుంచి నేర్చుకోండి' అనే మరొక ఉద్యమ ప్రచారం కూడా ముమ్మరంగా సాగుతున్నది. 'లీఫెంగ్' అనే యువకుడొకడు మావో సే టుంగ్ రచనల నన్నింటినీ అక్షరశః పఠించి వాటిని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించాడట! గత సంవత్సరం అక్టోబరు మాసంలో భారతదేశంమీద చైనా దాడి జరిపిన కొంతకాలానికి ఆ వీరుడు వీరమరణం చెందాడట! నేటి చైనాయువకులందరికీ అతడు ఆదర్శమైన దేశభక్తుడని, మావో ప్రేమపాత్రుడైన నిజమైన సాహిత్యపిపాసి అని చైనా నాయకులు ప్రచారం చేస్తున్నారు.

ఇటీవల 'లీఫెంగ్ నుంచి నేర్చుకోండి' అనే కళాప్రదర్శనం ఒకటి పెకింగ్‌లో జరిగిందట! ఆ ప్రదర్శనంలో మనిషి ఎత్తు లీఫెంగ్ చిత్రాన్ని ప్రదర్శించారు. ఆచిత్ర పార్శ్వభాగంలో రెడ్ ఆర్మీకి చెందిన ఇద్దరు సైనికులు నవ్వుతూ నిలబడి బీరువాలోనుంచి మావో వ్రాసిన గ్రంథాలను బయటికి తీస్తున్నట్టుగా చిత్రించడం జరిగింది. ఆచిత్రం క్రింద యిలా వ్రాయబడి వున్నదట: ''లీఫెంగ్ ఆదర్శాన్ని ఆచరణలో పెట్టడానికి ఉద్యమించిన ఇద్దరు సైనికులు'' అని!

మావో భజనపరుల దృష్టిలో మావోసే టుంగ్‌కు మించిన మహారచయిత చైనాలో మరొకరు లేరు! ఈయన సృష్టించిన సాహిత్యం ఏమిటా అని మనం అధ్యయనం చేయగానికి [illegible] యుద్ధాన్ని గురించి [illegible] పుస్తకాలు [illegible], యుద్ధాలనుగురించి ఈయన సృష్టించినంత సాహిత్యం మరే రచయితనిన్నూ నాయకుడూ సృష్టించలేదని చెప్పవచ్చును. ఎలుకలను, పిచ్చుకలను, ఈగలను, దోమలను ఎలా హతమార్చాలో పథకాలు సిద్ధపరచడంతోపాటు మానవసంహారానికి సంబంధించిన అనేక యుద్ధతంత్రాలను గురించి అనేక శాస్త్రాలు లిఖించాడు. గెరిల్లా యుద్ధతంత్రంలో ఈయనకు ఈయనే సాటి! ఆయన ఈరకమైన యుద్ధతంత్రంలో సరికొత్త సూత్రాన్ని కనిపెట్టిన ఖ్యాతి ఈయనకే దక్కింది.

యుద్ధం అనేది అనివార్యమని మావో సిద్ధాంతము. అందుకే చైనా నాయకులు పాక్షిక అణ్వాస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందంపై సంతకంచేయడానికి నిరాకరించారు. అణు యుద్ధం ఉత్తమసమాజనిర్మాణాన్ని సృష్టిస్తుందట! అణ్వాస్త్రయుద్ధంవలన ప్రపంచ జనాభాలో సగంమంది మరణించినా తమ కేలోటు అభ్యంతరం లేదట! నశించిపోయిన సామ్రాజ్యవాద శిథిలాలమీద సుందర భవితవ్యాన్ని నిర్మించుకోవచ్చు నని వారివాదన! దీనినిబట్టి చైనానైఖరి ఎంతటి రాక్షసత్వంతో కూడుకున్నదో వూహించవచ్చును.

''అణుయుద్ధం ఉత్తమ సమాజాన్ని సృష్టిస్తుందనే తన విధానాన్ని దృష్టిలో వుంచుకొనే భారతదేశంతో సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకొనడానికి చైనా నిరాకరిస్తున్న''దని రష్యా అధికారపత్రిక ప్రకటించింది.

చైనీస్ నాయకులు ఎంత వత్తిడి చేసినా, శాంతి, సోషలిజాలను యుద్ధంకోసం పణంగా పెట్టజాలమని, అణ్వాస్త్రయుద్ధాన్ని నివారించడానికి శాంతియుతసహజీవన సిద్ధాంతాన్ని అనుసరించడానికే తాము నిర్ణయించుకొన్నామని రష్యా నాయకులు ప్రకటించారు.

భారత ప్రధానమంత్రి శ్రీ నెహ్రూగారు 'పంచశీల'పై సంతకంచేసి, ఆతరువాత భారతదేశంపై దాడిజరపడం అమానుషమే కాక, యావత్ ప్రపంచానికే ఆశ్చర్యం కలిగించినదని కూడా వారు పేర్కొన్నారు.

చైనాలో మహారచయితగా చెలామణి అవుతున్న మావోకు ఒక్క చైనాభాషతప్ప మరొకటి తెలియదు. ఈయన జీవితకాలంలో సోవియెట్ రష్యాకు మినహా మరొకదేశానికి ప్రయాణము చేసి ఎరుగడు. ఏదేశం ఎక్కడున్నదో కూడా ఈయనకు సరిగా తెలియదు. ఈయనకు బాగా తెలిసిందల్లా ప్రపంచంలో తామూ, అల్బేనియన్లూ తప్ప మరెవ్వరూ నిజమైన మార్క్సిస్టులు కారని కూడా బుకాయించడం.

ఇకపోతే—చైనీస్ రచయితలు మావో గీచే గీతలను అతిక్రమించరాదు. 1942 లోనే మావో రచయితలుఅనుసరించదగు నియమాలను గురించి ఒక బిల్లు వ్రాసు చేయించాడు. ఆబిల్లు ప్రకారం ప్రతిరచయిత ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం రచనలు కొనసాగించాలి. పిల్లలకోసం రచించబడే రచనలలో సైతం మావో సిద్ధాంతాలను గురించి, యుద్ధాన్ని గురించి వర్ణించి చెప్పాలి. బాంబులు ఎలా వుంటాయో, వాటిలో ఎన్నెన్నిరకాలున్నాయో, యుద్ధనౌక ఉపరితలాగా లేమిటో—వీటినిగురించి కిండర్ గార్టెన్‌లో చదివే పిల్లలకు సైతం అర్థమయ్యేట్టు వివరించాలి.

మనం విద్యార్థులకు విషయమిచ్చి కాంపోజిషన్ వ్రాయించినట్టుగానే చైనాలో రచయితలకు మావో ఏఏ విషయాలమీద ఎలా వ్రాయాలో నిర్ధారిస్తాడు.

ఇటీవల చైనాలో తయారవుతున్న సాహి

(మిగతా 6 వ పేజీలో)



అలంపూరు మ్యూజియంలో అందమైన శిల్పం

భావసంకీర్తనము

నామేలుకొలుపులే నీ మేలుకొలుపులై హితకరశ్రీలు నా కిమ్ముగాక!
నా పల్కుబడులె నీనామ మంత్రములై పరమార్థములు నాకు బంచుగాక!
నా ప్రవర్తనములె నీ ప్రదక్షిణములై స్థిరభావములు నాకు దెచ్చుగాక!
నేజేయు కృత్యాలె నీనిత్యపూజలై, చిరకృతుల్ నా కందజేయు గాక!
నాదు భోజనంబె నీదు నైవేద్యమై సుప్రసాదమహిమ జూపుగాక!
నాదునిద్ర నీ శయనతచిన్ముద్రయై మాయ నాకు దొలగజేయుత ప్రభు!

★

తొక్కుపల్కులనాడె తోడ మాటాడితి. చనుబాల దొంగరు మోవిని గదించి
ప్రక్కకొత్తిలునాడె మక్కువజూపితి. నునుగేలు చిన్ని వెన్నున గదించి
ప్రాకజూచిననాడె పడకుండబట్టితి, తెలిపట్టు వల్వ పొత్తిట గదించి
తప్పటడుగులనాడె, తమిబట్టి నిల్పితి. చిగురునెమ్మేన దోసిలిగదించి
అలరు ప్రాయంబునాడె నన్నాదరించి, దిద్దితీరిచికొంటి నందితగదించి
తల్లివై ప్రోచితివి నాడు తండ్రివగుచు నేడు రక్షింపు మనుట నానేరమె ప్రభు?

★

బొమ్మపెండిలి నీవె పుస్తెగట్టితివన్న నాకథ లాలించినావో లేదొ?
ఏనాటి ప్రతినయో యీవె నాపతియన్న నా విన్నపము లందినావో లేదో?
నాదన్న దాదినే మీదుగట్టితి నన్న నాకూర్చి దెలిసికొన్నావో లేదో?
ఎవరికై యీ బొంటె నేమందు ననుకొన్న నాయవస్థల నెంచినావో లేదో?
తలపు పెడద తంతులలోన విలిచికొంటి, జీవభావరావములలోన జెప్పికొంటి
ఊరుగాడ్పులలో వచ్చి నన్నొమ్ము మంటి, పేర్మిబ్రదుకు కిది నీచేత బెట్టెద ప్రభు!

★

ఆకాశ మొకపదం బవని రెండవపదం బట్టులే యుంటి నా కటుకథల
చుట్టాల కర్థంబు. నూరుల కర్థంబు, పంచిపెట్టితిని నా ప్రాణకథల
వికృతుల భావంబు. సుకృతుల భావంబు వివరించు కొంటి నావింతకథల
జీవున కొకబాట దేవున కొకబాట చేసియుంచితిని నా చిత్ర కథల
ఏ ప్రకృతు లెట్లు నవ్వ నా కేమికాని, నవ్వుచుందువు నీవును నవ్వుకొనుము
నవ్వుకొను మోయి!నేను నీ నవ్వులోనె నవ్వుకొనుదాక గలకలనవ్వుము ప్రభు!

★

ఒకరూపమైన నీ కున్నదే యంటినా? ఆదివిరాణ్మూర్తి వంటిగాని
ఒకపెత్తనము కల్గియుంటివేయంటినా అఖిలేశ్వరుండ వంటిగాని
ఒకపల్కుబడియు నీకున్నదే యంటినా? అన్నమాటలె శ్రుతు లంటిగాని
ఒకయింటివాడవై యుంటివే యంటినా అఖిలలోకకుటుంబివంటిగాని
మింటివంటినా నా కంద వంటి గాని, కుంటి వంటినా పద మాడవంటిగాని
కొంటె వంటినా నను బ్రోవవంటిగాని, ఒంటి వంటినా జంట నేనుంటిని ప్రభు!

—శ్రీ బాలాంత్రపు వెంకటరావు

విజ్ఞాన వేదాంత శాస్త్రాల మధ్య పరస్పర సన్నిహిత సంబంధం

రచన:
శ్రీ కాజ శ్రీనివాసమూర్తి

సమస్త శాస్త్రాలను నేడు మానవుడు తన మాన్యములు గావించుకొనగలవాక్కు నొక పిడికిట బట్టినాడు. సర్వవిజ్ఞానమును తనసొమ్ము చేసి కొనజాలుశక్తి రెండవగుప్పిట బూనినాడు. ఇరువదవ శతాబ్దపు నాగరకత వైజ్ఞానికంగా పరాకాష్ఠ నందుకొన్నది. యుగయుగాలుగా మానవునికి తెలియని మహత్తర విషయాలు వెలుగులోనికి వచ్చినవి. అంతేయని సాటిలేని శతాబ్ద మన్నమాట. ఈ విశ్వము విశాలమైనది. అంతులేని విశ్వంలో అనంతకోటిజీవరాసు లున్నవి. ఈ ప్రకృతిలో మానవసృష్టి చిత్రవిచిత్రమైనది. మనుష్య జీవనము బహుముఖములు గలది. మనుజుడు నిర్వహింపవలయు క్రియలు వివిధములు. అనగా బ్రహ్మాండమైన ప్రకృతిలో మానవుడు జీవితాన్ని సక్రమంగా గడపటం క్లిష్టమైన సమస్య. ఈ సమస్యను పరిష్కరించి జీవితాన్ని సమన్వయించుటకుగాను వివిధ శాస్త్రనిర్మాణం జరిగింది. అందులో మానవజీవితావసరములను సమకూర్చటానికి విజ్ఞానశాస్త్రం నిర్మింపబడ్డది. మనుష్యహృదయమునందలి దివ్యశక్తులను అవ్వల విజృంభింపజేయు అద్భుతశక్తియే విజ్ఞానశాస్త్రము. తన అంతరంగమందలి మహత్తర భావరాశిని మానవు డెరుగడు. ఎరుగుటకు అతనికి అంతరంగికదృష్టిఆవశ్యకమైనది. ఈ దృష్టిని సంపాదించుకొని, లోని గంభీరరత్నాకరమును గుర్తించు జిజ్ఞాసువు అతుల విజ్ఞాన విభూతి కధిపతి అగును. తన గుండెయందు కాపురముచేయు అద్భుతశక్తి చేతులు మోడ్చును. దాని వెలుగునందే, దినమణి తేజమున తేజరిల్లు తామరవలె ప్రఫుల్లజీవి యగును. ఆతని నిమిత్తమాత్రుని గావించుకొని వీనిచే నది అద్భుతక్రియలు చేయుంచును. అద్భుతక్రియలు అద్భుతభావనముద్భూతములు. ఈ భావములు విజ్ఞానశాస్త్రమందు పండినపంటయే కదా! అనగా విజ్ఞానశాస్త్రము మానవునిలోని మహత్తరజిజ్ఞాసకు ప్రతినామ మన్నమాట.

మానవునిలోని మహత్తరజిజ్ఞాస కేవలము జీవితావసరములను తీర్చుకొనుటతో తృప్తిచెందలేదు—ప్రకృతిలోనిలోతుపాతులనువిజ్ఞానశాస్త్రరీత్యా తెలిసికున్నది ప్రకృతినేస్వాధీనపరచుకొనుటకు ప్రయత్నిస్తున్నది.కొంతవరకు ప్రయత్నం సఫలమైనదికూడ. సృష్టికి ప్రతిసృష్టి సలుపుతున్నది. ఈ విజ్ఞానశాస్త్రం మానవునిలోని మహత్తరకాంక్షకు గీటురాయి. ఇంతే కాదు, మానవుని అంతరాత్మపైగూడ తన ప్రభావాన్ని ప్రసరించింది. తత్ఫలితంగా విజ్ఞానశాస్త్రం సత్యాన్ని అవగాహన చేసికొనుటలో ముఖ్యమార్గామి అయింది.

కాని విజ్ఞానశాస్త్రం ప్రకృతియొక్క నిజస్థితినిపూర్తిగా బోధించలేదు. విజ్ఞానశాస్త్రపు ప్రకృతం చాలాచిన్నది. అది ఒక ప్రత్యేకమైన మార్గంపై ఆధారపడియుంది. శాస్త్రం ప్రకృతి సౌందర్యాన్ని అర్థమయ్యేటట్లు చేయలేదు. విజ్ఞానశాస్త్రంలో ప్రావీణ్యత సంపాదిస్తే శాస్త్రకారుడు పరిపూర్ణుడు కాలేడు. సంపూర్ణజ్ఞాని కావాలంటే ప్రకృతిని సంపూర్ణంగా అర్థంచేసుకొనుట అవసరం. ప్రకృతి నర్థముచేసికొని సత్యాన్ని తెలిసికొనుట నాలుగు విధాలు. కేవలము ప్రకృతి సౌందర్యారాధన, కళారూపకమైన ఆరాధన విజ్ఞాన వేదాంత శాస్త్రములద్వారా, ఆత్మసంబంధముద్వారా ఈ నాలుగు విధానాలలోను విజ్ఞాన వేదాంత శాస్త్రములద్వారా సత్యాన్ని బడయుట హిందూదేశ సంప్రదాయము.

పైపైన జూచేవారికి విజ్ఞానశాస్త్రానికి వేదాంతశాస్త్రానికి సంబంధం లేనట్లే కనబడుతుంది. లోతుపాతులు తరచిచూచేవారికి ఈ రెండు శాస్త్రాలకు సంబంధం చాలా సన్నిహితమని తెలుస్తుంది. ప్రత్యక్షరూపంలో ఈ రెండు శాస్త్రాలు భిన్నమే. కాని వాటి దృక్పథం ఒక్కటే. విజ్ఞానశాస్త్రం మానవునిలో బుద్ధి వికాసాన్ని కలిగిస్తుంది. ఇదే వేదాంతశాస్త్రంలో జ్ఞానయోగమనిపిలువబడుతున్నది. అంటే జ్ఞాని జ్ఞానయోగసంబంధమే. విజ్ఞానశాస్త్రజ్ఞుడు విజ్ఞానశాస్త్రముల మధ్య గోచరించును.

''ఇదం శరీరం కౌన్తేయ
క్షేత్ర మిత్యభిధీయతే
ఏత ద్వేదితు మిచ్ఛామి
జ్ఞానం జ్ఞేయంచ కేశవ.''

ఈ శరీరము క్షేత్రమని చెప్పబడుతున్నది. క్షేత్రమయిన ఈ శరీరము నెవ్వడు తెలిసికొనుచున్నాడో వాడే క్షేత్రజ్ఞుడని ఆత్మస్వరూప వేత్తలు వచింతురు. అనగా క్షేత్రము ప్రకృతి, క్షేత్రజ్ఞుడు పురుషుడు.

''ప్రకృతిం పురుషంచైవ
విద్ధ్యనాదీ ఉభా వపి''

ప్రకృతి పురుషుడును అనాదినుండియు పరస్పర సంపర్కము కలిగియున్నారు. వీరిద్దరి మధ్య ఎట్టి సంబంధము గలదో అట్టి సంబంధమే విజ్ఞాన శాస్త్రమునకు శాస్త్రకారునియొడ కూడ కలదని నిర్ణయము చేయవచ్చును.

ప్రతిజీవి ప్రతిపదార్థము ఒకేపదార్థముతో నిర్మింపబడ్డాయనివిజ్ఞానశాస్త్రంచెప్పుతున్నది. ఐతే పదార్థముల ఆకారపరిమాణములలో భిన్నత్వమెట్లు వచ్చినదని అడుగవచ్చును. దీనికి సమాధానము పదార్థమునందు పరమాణువుల కలయికలోని భిన్నత్వము. నూతన పదార్థ సృష్టి ఎట్లు అసంభవమో అట్లే పదార్థ వినాశముగూడ అసంభవము. ప్రతి జీవి యందును జీవపదార్థ మొక్కటే.

''నైనం ఛిన్దన్తి శస్త్రాణి
నైనం దహతి పావకః
నచైనం క్లేదయ న్త్యాపో
న శోషయతి మారుతః.''

జీవాత్మ తత్వములన్నిటియందును వ్యాపించియున్నది. అది యీ తత్వములన్నిటికంటెను సూక్ష్మమయినది. ఆయుధము లేవియు దీనిని ఖండింపజాలవు. అది అగ్నివలన దహింపబడదు. ఉదకమువలన దడుపబడదు. గాలికి శోషిల్లదు. అనగా జీవికి కూడ నూతన సృష్టి వినాశములు లేవన్నమాట. పైగా సర్వజీవరాసులలోను పదార్థతత్వ మొక్కటని వేదాంతశాస్త్రం చెబుతున్నది. అందలి ఆత్మకూడ సృష్టి వినాశము లేనిది.

''అచ్ఛేద్యోయ మదాహ్యోయ
మక్లేద్యో శోష్య ఏవచ
నిత్య స్సర్వగతః స్థాణు
రచలో యం సనాతనః.''

పదార్థనిర్మాణం అణుపరమాణువుల కలయికతో నేర్పడ్డది. పరమాణువుయొక్క భౌతిక విభేదమే బ్రహ్మాండమైన అణుశక్తికి మూలకారణము. ఈ అణుశక్తి స్వరూపాలే హైడ్రోజను, ఆటంబాంబులు.

పైన చెప్పబడిన శక్తి మానవాతీతమైన శక్తి. శ్రీకృష్ణుడు జ్ఞాన యోగములో యిట్టిదే బోధించాడు. జీవుడు అణుమాత్రుడు అంటే అణుమాత్రుడు జీవి. అణువులోని శక్తి పరమాత్మ. పరమాత్మ సర్వాంతర్యామి అనగా అణుశక్తి సర్వవ్యాప్తమైన దన్నమాట. పరమాత్మకు జననమరణములు లేవు. పరమాత్ముడు శక్తిస్వరూపుడు, సూక్ష్మరూపుడు, పరమాణుస్వరూపుడు.

''నీవారశూకవ త్తన్వీ
పీతా భాస్వ త్యణూపమా
తస్యాః శిఖాయా మధ్యే
పరమాత్మా వ్యవస్థితః''

పరమాత్మ సూక్ష్మ స్వరూపుడు. అణు శక్తే పరమాత్మ. భగవంతుడు, సాక వచ్చును. శక్తే శక్తికి భగవచ్ఛక్తి అణుశక్తే భగవ సర్వానికి మూలాధ శాస్త్రరీత్యా అణు నిర్మాణానికి మూలా

(మిగతా

ముసునూరి నాయకులు

'సత్యాన్వేషి'

కాకతీయ సామ్రాజ్య పతనానంతర మాంధ్రదేశము తురుష్కులచేత నాక్రమింపబడినది అట్లు పారతంత్ర్యపంకనిమగ్నమైన యాంధ్రదేశము నుద్ధరించినవారిలో కొలని రుద్రదేవుడు, అన్నమంత్రి, ముసునూరి ప్రోలయ నాయకుడు, ప్రోలయవేమారెడ్డి, రేచర్ల సింగము నాయకుడు, కొప్పుల ప్రోలయ నాయకుడు, మంచికొండ గణపతి నాయకుడు ముఖ్యులు. యవనులను పారద్రోలుటకు ప్రారంభింపబడిన ప్రజోద్యమమునకు ముసునూరి ప్రోలయ నాయకుడు అధిపతియై విశిష్టమైన పాత్రను వహించెను. ప్రోలయనాయకుని యనంతర మాతని తమ్ముడగు కాపయనాయకుడు నాయకత్వమును స్వీకరించెను. ఈ ముసునూరి నాయకులు సాధించిన మహాకార్యములు పూజ్యులు, సుప్రసిద్ధ చరిత్రజ్ఞులు శ్రీ. శే. మల్లంపల్లి సోమశేఖరశర్మగారు 1945 లో రచించిన "ఏ ఫర్గాటెన్ ఛాప్టర్ ఆఫ్ ఆంధ్ర హిస్టరీ" అను గ్రంథమున విపులముగ చర్చింపబడినవి. ముసునూరి నాయకులు ప్రతాపరుద్రుని యనంతరము(1326—1368) దాదాపు 42 సంవత్సరములు ఆంధ్రదేశమునకు నాయకత్వము వహించినట్లు తెలియుచున్నది. ఏలన, కలువచేరు, గణపేశ్వరము, ప్రోలవరము, అక్కలపూడి, పిల్లలమర్రి శాసనములందు ముసునూరి నాయకులకు సంబంధించిన విషయము లున్నవి. విలస శాసన మన్నిటికంటె ముఖ్యమైనది. ఈ శాసనము వెలుగులోనికి తెచ్చి శ్రీ. శే. మల్లంపల్లి సోమశేఖర శర్మగారు తెలుగుల కనలేని మేలు చేసిరి. హైందవమతమును నాశనము చేయుటకు పూనుకొనిన యవనసేనావాహిని వెదుళ్ళగొని భారతీయసంస్కృతిని పునరుద్ధరించుటలో తెనుగుప్రజలకు నాయకులై నిలిచి ప్రోలయ నాయక, కాపయ నాయకులు సాధించిన మహాకార్యము విలసశాసనమందు స్పష్టముగ వర్ణింపబడినవి. ఈ ముసునూరి నాయకులు వహించిన ప్రముఖపాత్రకు భారతదేశ చరిత్రయందే ప్రత్యేకమైన స్థానము నీవలసియున్నది. సోమశేఖరశర్మగారి "ఏ ఫర్గాటెన్ ఛాప్టర్ ఆఫ్ ఆంధ్ర హిస్టరీ" లో ముసునూరి నాయకులకు సంబంధించిన సర్వవిషయములు చర్చింపబడినవి. కాని, ప్రోలయనాయక కాపయ నాయకులే కులమునకు సంబంధించినవారో స్పష్టముగా నిర్ణయింపబడలేదు. విలస శాసనమునందు వీరు చతుర్థకులజులని మాత్రమున్నది. ఆ శాసనమునందే 41, 74 పంక్తుల యందు ముసునూరి నాయకుల వర్ణము 'కలికాల వర్జ్యం' అని పేర్కొనబడియున్నది. ఈ పదమును బట్టి వారివర్ణము కలికాలమందు శ్రేష్ఠమైనదని తెలియుచున్నదేకాని, వారే కులమునకు సంబంధించినవారో తెలియుట లేదు. "కలికాలవర్జ్యం" అను విశేషణమును చతుర్థకులము నందున్న ఒకానొక ప్రత్యేకవర్ణమునకే వాడు సంప్రదాయమును లేదు. శాసనమువేయించినవారు తమ వర్ణము శ్రేష్ఠమైనదని వ్రాయించుకొనుట సహజమే కావున, తమ వర్ణము కలికాలవర్జ్యమని చెప్పుకొనుట జరిగియుండవచ్చును. సోమశేఖరశర్మ గారు తమ గ్రంథమున 33 వ పుటలో ముసునూరినాయకుల కులముగురించి వ్రాయుచు 'కృష్ణా,గుంటూరుమండలములందు నేటికిని ముసునూరి గృహనామము కలిగియున్నవారు కమ్మవారిలో నుండిరి కాబట్టి ముసునూరి ప్రోలయ, కాపయ నాయకులు కమ్మ కులమునకు సంబంధించినవారు కావచ్చు" ననియు కావచ్చునని వ్రాయుటచేత పై అభిప్రాయము శర్మగారి నిశ్చితనిర్ణయము కాదనియే తెలియుచున్నది.

గృహనామసామ్యమునుబట్టి కులమును నిర్ణయించుటకు చరిత్రజ్ఞులు సమ్మతింతురా? విభిన్నకులములందు ఒకే గృహనామ ముండవచ్చును. అట్లే ముసునూరి గృహనామము రెడ్డి, పద్మనాయక, కాపు కులములం దుండవచ్చును గదా! మల్లంపల్లి సోమశేఖరశర్మగారే 1957 వ సంవత్సరమున వ్రాసిన రంగనాథ రామాయణ పీఠికలో గోనబుద్ధ భూపతిని గురించి చర్చించుచు, "చతుర్థకులజులే యైనచో గోనవారు ఒక్క రెడ్లలోనేకాక, ఇతరకులములలోను నుండ వచ్చునుగదా ?" యనిరి. ఇట్లనుటచేత విభిన్నకులములందు ఒకే గృహనామ ముండుటను శర్మగా రంగీకరించినట్లు స్పష్టమగుచున్నది. "ఫర్గాటెన్ ఛాప్టర్" రచించిన 12 సంవత్సరముల తర్వాత నీ పీఠిక వ్రాయబడినది కాబట్టి శర్మగారి యూహలో మార్పు వచ్చినట్లు సహృదయులు గుర్తింతురుగాక ! విభిన్నకులములందు ఒకే ఇంటిపే రుండుటకు ఉదాహరణముగా "మేకా" గృహనామము రెడ్డి, పద్మనాయక, కమ్మ, కాపు కులములం దుండుట తెలియనగును. ఇట్లే అనేకోదాహరణము లీయవచ్చును.

తెలుగువారి యిండ్లపేర్లు నివసించిన గ్రామములబట్టి, ఉద్యోగములనుబట్టి, వంశమునందలి ప్రసిద్ధులైన వ్యక్తులనుబట్టి మరికొన్ని యితర కారణముల వలన నేర్పడుచుండును. ఇట్లేర్పడిన గృహనామము లప్పుడప్పుడు మార్పు చెందుటయు, చరిత్రవలన మనము స్పష్టమగును. అందుచేత 5, 6 వందల సంవత్సరముల క్రితమొక కులమునం దున్న గృహనామ మిప్పుడు కూడా అదే వర్ణమునం దుండవలె నను సిద్ధాంతము లేదు. బలీయమైన యితర ఆధారములనేక మున్నప్పుడు ఇంటిపేరు నొకానొక ఆధారముగ తీసికొనవచ్చునేమోగాని కేవలము గృహనామమును బట్టి కులనిర్ణయము చేయరాదు. గృహనామసామ్యముకాక, మరి యే యితరమైన ఆధారములను లభింపలేదు కాబట్టి ముసునూరి నాయకులు [illegible] రనుట పొసగదు.

[illegible] ప్రభాకరశాస్త్రిగారు, శ్రీ [illegible]గారు, శ్రీ కుందూరి [illegible]దారు తమ్మయ్యగారు, [illegible]రమణయ్యగారు, శ్రీ [illegible]గారు, మొదలగు [illegible] "రెడ్డి సంచిక" [illegible]947 లో ఆంధ్ర దేశీ [illegible] ప్రచురించిరి. ఈ [illegible] వారి యను తమ వ్యాస [illegible] వద్దాది అప్పారావు [illegible] కాపయ నాయ

కుల రెడ్లు. వీరి యింటిపేరు ముసునూరివారు' అని స్పష్టముగా వ్రాసిరి. ఈ నిర్ణయము చేయుటకు వారే ఆధారములను స్వీకరించిరో తెలియజేయబడలేదు. ముసునూరి ఇంటిపేరు కలిగిన పంటరెడ్డి కులీనులు నేడు నెల్లూరి మండలమున నున్నారు. బహుశః ఇది గ్రహించియే శ్రీ వద్దాది అప్పారావుగారు పై నిర్ణయమును చేసియుండవచ్చును. అయితే, కేవలముగృహనామసామ్యమును బట్టి కుల నిర్ణయము చేయుటకు వీలులేదని సోపపత్తికముగ ముందుగనే మనవి చేసి యుంటిని.

కాపయ నాయకుడు తన చెల్లెలి కుమార్తెను మంచికొండ రెడ్లవంశమునకు సంబంధించిన ముమ్మడి నాయకునకిచ్చి స్వయముగా వివాహము చేసినట్లు అక్కలపూడి శాసనములోని ఈ క్రింది శ్లోకము వలన తెలియుచున్నది.

"ప్రఖ్యాతాంధ్ర సురత్రాణః
స్వయం కాపయ నాయకః
తస్మై స్వసుస్సుతాం
ప్రాదాన్ముమ్మడీంద్రాయ భూభుజే."

రెడ్డియైన ముమ్మడి నాయకునకు తన చెల్లెలి కుమార్తె నిచ్చి వివాహము చేయుటచేత కాపయ నాయకుడు కూడ రెడ్డియై యుండవచ్చునని యూహ పొడముట సహజమే! కాని, రాజవంశముల మధ్య వివాహాది కార్యములు జరుగుటకు కులము ప్రధానపాత్ర వహించినట్లు గత చరిత్ర వలన మనకు తెలియుట లేదు. అవి కేవలము రాజకీయముగా బలమును సంపాదించుట కుద్దేశింపబడినవే. అందుచేత కాపయ నాయక ముమ్మడి నాయకుల మధ్యనున్న బంధుత్వము కారణముగ కాపయ నాయకుడు రెడ్డి కులీనుడని నిర్ణయింప జాలము. ఇందుకు మనదేశ చరిత్ర నుంచి చాల నుదాహరణముల నీవచ్చును. "పల్నాటి వీర చరిత్ర" యందు సంతానము కలుగకముందు అనుగురాజుచే బ్రహ్మనాయని అన్నరయుగు పెద్దన్న పెంచుకొనబడిన క్షత్రియుడును, కంచర్ల పురాధీశుడు నైన కృష్ణగంధర్వుని కూతును లతాంబను పెండ్లాడెను. ఈ వివాహము కారణముగా పద్మనాయకులైన రేచర్ల బ్రహ్మనాయుడు, మొదలగువారు క్షత్రియు లగుదురా ? వీరు క్షత్రియులు కారనుటకు బ్రహ్మనాయని కుమారుడగు బాలచంద్రుడు స్వధర్మ నిరూపణంబు చేయు సందర్భమున

"నరవి నాలవజాతి జననంబు మాకు
వెలమల మైత్రిమి వీరజీవనత,
విప్రుల సేవింప విజ్ఞాన మొదవు
క్షత్రియ సేవచే శౌర్యంబు గలుగు"

అని చెప్పుకొనినాడు. సుక్షత్రియుడగు కాకతి గణపతిదేవ చక్రవర్తి అనేక కులములవారితో వివాహ సంబంధములు నెరపెను. అందుచే గణపతిదేవుడా యా కులములకు సంబంధించినవాడగునా ? ఇట్లే ప్రతాపరుద్రుని పినతల్లిని బ్రాహ్మణుడగు అన్నమంత్రికిచ్చి వివాహము చేసినట్లు తెలియుచున్నది. ఈ వివాహ కారణముగా క్షత్రియుడగు కాకతి ప్రతాపరుద్ర చక్రవర్తి భూసురు డగునా ? అందుచేత విభిన్న రాజవంశకులమధ్య జరిగిన వివాహములను బట్టి కుల నిర్ణయము చేయుట ప్రమాదభూయిష్ఠము.

ఒకవేళ పై కారణముల చేతనే ముసునూరి నాయకులు రెడ్లనినచో వే శాసనమునందును వారి పేర్ల చివర రెడ్డి శబ్దము ప్రయోగింపబడ లేదు. సర్వసాధారణముగ రెడ్ల పేర్ల చివర రెడ్డియను నుపపదము వాడబడును. కాని రెడ్డి శబ్ద విరహితముగ కూడ రెడ్ల పేర్లు ప్రాచీన కాలమునందును వ్యవహరింపబడుట కలదు. ఉదాహరణముగ ముమ్మడి నాయకుడు రెడ్డి కులీనుడైనను అతని పేరుతో "రెడ్డి" పదము ప్రయోగింపబడలేదు. ఆధునికులలో సహితము రెడ్లలో కొంతమంది రెడ్డి శబ్దమును తమ పేరునకు చివర చేర్చుకొనుట లేదు. కొండవీటి రెడ్డిరాజుల కొన్ని సంస్కృత శాసనములందు ఆ యా రాజుల పేర్లతో బాటు రెడ్డి శబ్దము ప్రయోగించబడక 'నరేశ్వర' 'నృపాల' 'నాయక' శబ్దములే ప్రయోగింపబడుట చూడనగును. సంస్కృత శాసనములందు దేశ్య శబ్దమగు "రెడ్డి" శబ్దము పరిహరింపబడుట సముచితమే యగును. ముసునూరి నాయకులను పేర్కొనిన శాసనములలో పిల్లలమర్రి, గణపేశ్వరము శాసనములు తప్ప, తక్కిన శాసనములు సంస్కృత భాషలోనే ఉన్నవి. అందుచేత నా శాసనములందు వారి పేర్లతోబాటు రెడ్డిశబ్దము ప్రయోగింపబడలేదని చెప్పవచ్చును. ఇక ముసునూరువారిశాసనములందు స్పష్టముగా వారి వర్ణము పేర్కొనబడి యున్నదా ? అను ప్రశ్న వచ్చినచో, లేదనియే సమాధానము. అదియునుగాక శాసనములందు తప్పనిసరిగా కులవర్ణన ముండవలెననియు లేదు. ముసునూరి నాయకుల పేరుతోబాటు 'రెడ్డి' శబ్దము నుంచకపోయినను, వారు రెడ్లని శాసనములందు చెప్పబడకపోయినను ముసునూరి గృహనామమును బట్టియు, ముమ్మడి నాయకునితో నున్న బంధుత్వమును బట్టియు వారు రెడ్లేయని నిర్ణయింపవచ్చుననినచో నిందుకు అనితల్లి కలువచేరు శాసన ముఖ్యంతరమై నిలచుచున్నది. ప్రతాపరుద్ర చక్రవర్తి యనంతరము త్రిలింగ దేశమును ముసునూరి ప్రోలయనాయక, కాపయ నాయకులు పరిపాలించినట్లు చెప్పిన తర్వాత చివరకు వేమారెడ్డి పేరు పై శాసనమందు పేర్కొనబడినది. వేమనరేశ్వరుని గూర్చి చెప్పునప్పుడు మాత్రము "శ్రీమ త్పంటకులోద్భవ" అని యాతని వర్ణమును పేర్కొనుట జరిగినది. కాని, అదే శాసనములో ముందుగా చెప్పబడిన ప్రోలయనాయక, కాపయ నాయకులను గురించి చెప్పునప్పుడు వారి వర్ణము నభివర్ణించుట జరుగలేదు. ముసునూరి నాయకులు కూడ రెడ్లే అయినచో వేమనరేశ్వరుని గూర్చి చెప్పినట్లుగనే వారును పంటకులోద్భవులని చెప్పుట జరిగియుండెడిదిగదా ?

ఇక ముసునూరి నాయకులు పద్మనాయకు లగుదురేమో యోచించవలసి యున్నది. ఈ యూహకు పిల్లలమర్రి శాసనమునందని కాపయ నాయకుని బిరుదములు ప్రధానాధారములగుచున్నవి. ఈ శాసనము లక్ష్మణరాయ పరిశోధక మండలి, హైదరాబాదువారు ప్రచురించిన "తెలంగాణా శాసనములు" మొదటి సంపుటమున 163 వ పుటలో నిట్లున్నది. "స్వస్తి సకల గుణాలంకార ! ఆంధ్రదేశాధీశ్వర ! పరనారీ సహోదర ! అనుమనంగంటి పురవరాధీశ్వర! చోడరాయ స్థాపనాచార్య ! కాంచీ రక్షపాలక ! విషమ దాడి పంచాల ! ఇదువెత్తుగండ ! గండగోపాల ! మూరురాయ జగదళ ఇత్యాది బిరుదాంకితులైన కాపయనాయ్నంగారి ... ..." రాజవంశముల చరిత్ర నెరుంగుటకు చరిత్రజ్ఞులా యా రాజ వంశముల బిరుదముల కత్యధిక ప్రాధాన్యము నిచ్చెదరు. పై పిల్లలమర్రి శాసనమునందు పేర్కొనబడిన బిరుదములన్నియు, కాకతి గణపతి దేవ చక్రవర్తి కాలమునుండియు చారిత్రక ప్రసిద్ధిని పొందియున్న పద్మనాయక కులీనులగు రేచర్ల గోత్రజుల కున్నవి. "అనుమనంగంటి పురవరాధీశ్వర" బిరుదము రేచర్ల గోత్రజులకు మాత్రమే సంబంధించినదని చరిత్రజ్ఞు లెల్లరు కూడ నిశ్చయించి యుండిరి. అట్లగుచో అనుమనంగంటి పురవరాధీశ్వర బిరుదము కాపయ నాయకుని కుండుట యెట్లు పొసగును ? రెండు రాజవంశములవారు ఒకే బిరుదమును వహించుట సర్వసాధారణముగ జరుగదు. కాని, ఆ రెండు వంశములవారు నొకే కుదురునకు సంబంధించిన వారైనచో వా రిరువురు నొకే బిరుదము నుపయోగించుటలో విప్రతిపత్తి యుండదు. అనగా అనుమనంగంటి పురవరాధీశ్వర బిరుదమును కలిగియున్న కాపయ నాయకుడు కూడా రేచర్ల గోత్రజుడగుపద్మనాయకు డగుచున్నాడు. యుద్ధమునం దొక రాజు మరొక రాజును జయించి నప్పుడు వోడిపోయినవాని బిరుదములను జయించినవారు గ్రహించుసంప్రదాయముకూడనున్నది అట్లగుచో కాపయ నాయకుడు రేచర్ల వారిని జయించి పై బిరుదములను తాను గ్రహించి యుండకూడదా ? అని ప్రశ్న వచ్చును. ఇట్లనుటకు వీలు లేదు. ఎందుచేత ననగా కాపయనాయకుడు రేచర్ల వారిని జయించిన ట్లాధారము లేదు. పైగా "వెలిగి మా ముత్తాత సింగక్షితిశుండు కాప భూపతిని గెల్చె కదనమునను" అను పద్యభాగమును ఆధారముగా తీసుకుని మల్లంపల్లి సోమశేఖరశర్మగారు రేచర్ల సింగము నాయకుడు కాపయ నాయకుని వోడించినట్లు "ఏ ఫర్గాటెన్ ఛాప్టర్ ఆఫ్ ఆంధ్ర హిస్టరీ" లో 74 వ పుటలో వ్రాసిరి. ఇట్లు యుద్ధములో నోడిపోయిన కాపయ నాయకునియొక్క పిల్లలమర్రి గణపేశ్వరము, శాసనములందు అనుమనంగంటి పురవరాధీశ్వర బిరుద ముండుట పొసగదు కాబట్టి 1346 సంవత్సరము ప్రాంతమున నెప్పుడో కాపయ నాయకుడు తిరిగి రేచర్ల సింగము నాయకుని వోడించి పై బిరుదములను గ్రహించి యుండవచ్చునని శర్మగారు తమ పుస్తకమున 75 వ పుటలో వ్రాసిరి. కాపయ నాయకుడు అనుమనంగంటి పురవరాధీశ్వర బిరుదము వహించుటను సమర్థించుటకే ఈ రెండవ యుద్ధముకల్పింపబడినదికాని, యితరమైన ఏయొక్క ఆధారమును పురస్కరించుకొని ఈ నిర్ణయము చేయబడలేదు. రేచర్ల సింగమ నాయకుడు, కాపయ నాయకుడు, వొకేవంశమునకు చెందినవా రగుటచేత వంశక్రమాగతమైన అనుమనంగంటి పురవరాధీశ్వరబిరుదమును కాపయనాయకు డుపయోగించినట్లు తలంచినచో పై యుద్ధమును కల్పింప నవసర ముండదు. ముసునూరి నాయకులకు అనుమనంగంటి పురవరాధీశ్వర బిరుదము వంశ క్రమాగతముగ వచ్చినదని చెప్పినచో నీ బిరుదము విలసశాసనమం దుండవలెను కదా యని సందేహము కలుగవచ్చును. కాని విలస శాసనమందు ముసునూరి నాయకుల బిరుదము లేమియు (ఒక్కటి కూడ) పేర్కొనబడలేదు. అందుచేత విలస శాసన మివ్విషయమున సహాయకారి యగుట లేదు. పై కారణములచేత కాపయ నాయక, సింగమ నాయకులు ఒకే వంశమునకు సంబంధించినవా రగుచున్నారు. అనగా, వీరు రేచర్ల గోత్రమునకు సంబంధించిన విభిన్న గృహనామములు కలిగినవా రగుచున్నారు. ఒకే గోత్రమునందు అనేక గృహనామము లుండుట మనకు తెలిసిన విషయమే. పద్మనాయకుల 77 గోత్రములలో నొకటియైన రేచర్ల గోత్రమునందు 36 గృహనామములు కలిగియున్నవా రున్నారు. అందు ముసునూరివారి గృహనామ మొకటి కావచ్చును. పై పిల్లలమర్రి శాసనమునందలి బిరుదములందు కొన్ని పద్మనాయకుల 77 గోత్రములలో మరి కొంతమంది కున్నట్లు కనిపించుచున్నవి. కాని "అనుమనగంటి పురవరేశ్వర" అను బిరుదము మాత్రము రేచర్ల రెడ్డి నాయకులు రుద్రదమ దేవికాలమువరకు వహించినట్లు అన్నవరము, సోమవరము మొదలగు శాసనములనుబట్టి తెలియుచున్నది. "అనుమనగంటి పురవరేశ్వర" "అనుమనంగంటి పురవరాధీశ్వర" బిరుదములొకటేయని ఒకవేళ తలంచినప్పటికి క్రీ. శ. 1235 సంవత్సరముతర్వాత మాత్రము అనుమనగంటిపురవరేశ్వర బిరుదము రెడ్డినాయకులకున్నట్లు ఏశాసనాధారమువలనను తెలియుటలేదు. అందుచేత క్రీ.శ 1235 సంవత్సరముతర్వాత అనుమనంగంటి పురవరాధీశ్వరబిరుదము రేచర్లగోత్రజులైన పద్మనాయకులకు మాత్రమే కలదని సిద్ధాంత మగుచున్నది. నాటినుండి రేచర్ల నాయకులు అనుమనంగంటిపురవరాధీశ్వరులై వర్ధిల్లిరి. "అనుమనగల్లను ఘనమైనపురమున ననుమనగంటి గోత్రస్వయుండు" అను పద్యభాగమునుబట్టి రేచర్ల వారికి అనుమనగల్లు స్వస్థలమని స్పష్టమగుచున్నది. దీనినిబట్టికూడ రేచర్ల నాయకులకు ప్రత్యేకముగ అనుమనంగంటి పురవరాధీశ్వర బిరుదము స్థిరపడి యుండవచ్చును. అందుచేత అనుమనంగంటి పురవరాధీశ్వర బిరుదము కలిగియున్న కాపయనాయకుడు రేచర్ల గోత్రజుడైన పద్మనాయకుడని తలంపవచ్చును. కాపయ నాయకుడు పద్మనాయక కులీనుడుకాక పోయినచో అనుమనంగంటి పురవరాధీశ్వర బిరుదమునెట్లు వహించును?

ముసునూరి కాపయ నాయకుడు, రేచర్ల సింగము నాయక అనపోతా నాయకులు పద్మనాయకులే అగుచో విరోధభావములనూని యుద్ధము లెట్లు చేసిరి? అని ప్రశ్నింపవచ్చును. రాజ్యకాంక్షతో తండ్రి—కొడుకులమధ్య, సోదరుల మధ్య, యుద్ధములు జరుగుట దేశచరిత్రయందు మన మెరుగని విషయముకాదు. కొండవీటి రెడ్డిరాజులలో సుప్రసిద్ధుడగు పెదకోమటి వేమారెడ్డి తన బంధువగు కాటయ వేమారెడ్డి మరణమునకు కారణమయ్యెను. ఇట్లే శ్రీ: శే: వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ప్రకటించిన "చాటుపద్య మణి మంజరి"లో గవి తిమ్మానాయకుడు తమకు తీసులైన పొట్లపల్లి, చింతపట్ల గృహనామములు గల నాయకులను జయించినట్లు స్పష్టముగ నున్నది. ఇట్లనేకోదాహరణములనీవచ్చును. విరోధభావములవాని ముసునూరి కాపయనాయకునితో సింగమ నాయక, అనపోతానాయకులు యుద్ధములు చేసిరికాబట్టి వారేకవర్ణస్థులు కారను నభ్యంతరము నిలువ జాలదు.

ప్రాచీనకాలమున తెలుగువారి నామములను బట్టి వారే కులమునకు సంబంధించినవారో తెలిసికొనుటకు వీలుండెడిది. కాలక్రమమున ఆ సంప్రదాయము లోపించి పోయినది. అనుచితానుకరణ ధోరణిలో కర్నాట రాజులను, మహారాష్ట్రులనుచూచి మంత్రి, అమాత్య, భట్ట, వరులు, మొదలగువానిని విడిచి బ్రాహ్మణులురాయులు, రావులు, పంతుళ్లు అయిన దశలో వెలమలు సహితము తమ నాయుడు శబ్దాన్ని వదలి రావులు నాయనింగారు అనేదాన్ని వదలి రాయనింగార్లు, అయినట్లు కనబడుచున్నది" అని మహా పండితులు శ్రీ: శే: అక్కిరాజు ఉమాకాన్త విద్యాశేఖరులు పల్నాటి వీరచరిత్ర ద్వితీయ భూమికలో 76వ పుటలో వ్రాసిరి. దీనినిబట్టి పూర్వము పద్మనాయకులకు నాయుడనియు, నాయనింగారనియు వారి పేర్ల చివర నుండెడి దని స్పష్టమగుచున్నది. ఇప్పుడు పిల్లలమర్రి, గణపేశ్వరము, శాసనములందున్న 'కాపయనాయ్నంగారు' పేరును బట్టి కూడ పద్మనాయక వెలమ కులీనుడగుచున్నాడు. ఆ కాలమునందలి ఇతర పద్మనాయక శాసనములందుకూడ నాయనింగారు అను శబ్దము కనిపించుచున్నది. పద్మనాయకుల శాసనమని నిర్ణయింపబడిన బూరుగుగడ్డ శాసనమున అనపమనాయనింగారు, భీమానాయనింగారు అను పేర్లు కనుపించుచున్నవి. ఇట్లే శాయంపేట శాసనమందు "పెదఅనపోతానాయనింగారి పౌత్రులై, పెదశింగమనాయనిగారి పౌత్రులై, పినఅన్నమనాయనిగారి పుత్రులై శింగమాంబా గర్భశుంభోదయులైన రావు ధర్మానాయని గారు" అని యున్నది. ఇట్లనేక శాసనములందు పద్మనాయక వెలమల, పేర్లతోబాటు నాయనింగారు అను నుపపదము కనిపించుచున్నది. పిల్లలమర్రి గణపేశ్వరము శాసనములు కాక ముసునూరి నాయకులు పేర్కొనబడిన యితర శాసనములందు ప్రోలయ నాయక, కాపయ నాయకులని మాత్రమేయున్నది, నాయనింగారను పదములేదు. పిల్లలమర్రి గణపేశ్వర శాసనములుతప్ప తక్కిన శాసనములు సంస్కృత భాషయందున్నవి. అందుచేత వాటియందు నాయనింగారను దేశ్యపదముగాక నాయక శబ్దమే వాడబడుట సముచితము. పై కారణములచేత ముసునూరి నాయకులు పద్మనాయకులని సిద్ధాంతమగుచున్నది.

కాకతి ప్రతాపరుద్ర చక్రవర్తి మరణానంతరము యవనాక్రాంతమై ఆంధ్రదేశ మల్లకల్లోలమైనప్పుడు తురుష్కులను దేశమునుండి తరిమివేసి, తెనుగు ప్రజలకు తిరిగి స్వాతంత్ర్యమును ప్రసాదించిన ముసునూరి ప్రోలయ నాయక, కాపయ నాయకులు చిరస్మరణీయులు.

"ముచ్చట్లు"—వారణాసి

ఆంధ్ర నాటక రంగ పునరుద్ధరణం

(5 వ పేజీ తరువాయి)

నాటక ప్రదర్శనశాలలు ప్రభుత్వం నిర్మించాలి. లేదా జిల్లాపరిషత్తుల ద్వారానో, పురపాలకసంఘాల ద్వారానో, నిర్మింపజేయాలి. దీనివల్ల నవచైతన్యం నిత్యం చిత్రకళారంగంలో తాండవిస్తుంది. ఈనాడు కొత్త సంస్థలు, కొత్త ప్రతిభ, కొత్త రచనలు, కొత్తదనం చిత్రకళాశాఖ లన్నింటా వెల్లివిరియవలసిన అవసరం ఉంది. చలనచిత్రం మనుగడకేమి, విజయానికేమి కొత్తదనం చాలా అవసరం. నాటకశాలలు (థియేటర్లు) నెలకొల్పడంవల్ల నాటక రచయితలకేమి, నటులకేమి, ఇతర సాంకేతిక నిపుణులకేమి, ప్రోత్సాహం లభిస్తుంది. ఏ జిల్లాలో ఉన్నవారు ఆ జిల్లా నాటకశాలలో తమ తమ ప్రతిభా వ్యుత్పత్తులు విద్యా వికాసానికి వలసిన 'స్పర్ధ' లూపుని కొత్తదనంగల ప్రతిభతో నాటకాలు వ్రాసి, ప్రదర్శించి రాటుదేలి, ఇతర జిల్లాలకుకూడా వెళ్ళి ప్రదర్శనలిస్తారు. కళావాహిని తిరిగి సజీవ స్రవంతి అయి ప్రతిభా వ్యుత్పత్తులు పుష్కలంగా పండుతాయి. దీనితోపాటు చలన చిత్రాలకు కావలసిన ప్రజారంజకమైన కొత్త కథలు, కొత్త నటులు, రచయితలు, పాటకులు, సంగీత రచయితలు, ఇతర సాంకేతిక నిపుణులు, కొల్లలుగాలభిస్తారు. అప్పుడు కళ, సాంకేతిక ప్రతిభా దారిద్ర్యం చలనచిత్ర నిర్మాతలకు తొలగిపోతుంది. ఎటు చూచినా సదవకాశాలు చిత్రజీవులందరికీ 'తరము గాని యొండవేళ కల్పతరువు నీడ' దొరికినట్లు, చిత్ర పరిశ్రమ మూడు పూవులు, ఆరు కాయలై మరిన్ని ఫలాల నందిస్తుంది.

కళకు డబ్బుకంటే విలువైనది సృజనాత్మక ప్రతిభ. నేను తొలుత ప్రభుత్వానికి యిలా విన్నవించినప్పుడు రాజధానిలో 'రవీంద్ర భారతి' సర్వ సుందరంగా వెలసింది. ఆ వెలయింపు కదే మొదలు. అదే తుది కూడా అయింది. అంత పెద్ద యెత్తున కాకున్నా, కీలక నగరా లన్నింటా నాటక ప్రదర్శన శాలలు సాధారణమైనవైనా ఏర్పడేటట్లు ప్రభుత్వం చూడాలి. లలిత కళలకు ప్రభుత్వమిచ్చే ప్రోత్సాహానికి రంగస్థలం నాంది. అదే ప్రస్తావన. తరువాత భరతవాక్యం వరకు భారమంతా కళాకారులది.

ఏటా అయిదు థియేటర్ల వంతున ప్రభుత్వం ఏర్పాటు చేయడం వారికీ వీలు—మనకూ మేలు. చిత్ర పరిశ్రమ భివృద్ధి కదే చాలు.

ప్రశ్న: పోనీ ఈ సబ్సిడీలవల్ల స్టూడియోలు కొన్నిలయినా ఏర్పడేఅవకాశంఉంటుం దంటారా ?

సమా : అయ్యా ! నిర్మాతలలోను, స్టూడియోలలోను వారు వాటిలో తీసే చిత్రాలలోను కూడా రకాలుంటాయి. అంతరాలుంటాయి. నిజం నిష్కర్షమైతే ఆ తప్పు వారిదికాదు. తాత్కాలికంగా ఒక పిక్చర్ తీసి, అందుకో కంపెనీ పెట్టి, అలా ఒకటి రెండు తీసిగాని తీయకగాని నిర్మాతృత్వం కోల్పోయే నిర్మాత లుంటారు. దానికి అనుబంధంగా శాశ్వతంగా స్టూడియో ఏర్పాటు చేసుకుని పది కాలాలపాటు పరిశ్రమకు అంటిపెట్టుకునిఉండేవా రుంటారు. ఈ సబ్సిడీలు తాత్కాలికంగా నిర్మాతృత్వం వహించేవారికి చేయూత కావచ్చు. నాలుగు తగరపుషెడ్లు వేసి యిదే స్టూడియోఅంటే కాకపోదు. అందుకైనా నేల కావాలి. నేలవిడచినసాము ఇందులో అసాధ్యం కదా. ఇలాంటి లఘు అర్థసాధకమైన స్టూడియోలు నెలకొల్పడాని కయినా (3, 4, ఫ్లోర్లు కలవి) ఒక్కొక్కదానికి కనీసం 15,20 లక్షలు కావలసి ఉంటుంది. మామూలుగా సాధారణమైన ఫ్లోర్ ఒక్కటి నిర్మించాలన్నా సర్వసామగ్రితోను కలిపి సునాయాసంగా దాదాపు 10 లక్షలు ఖర్చు అవుతుంది. వస్తు, సాంకేతిక సామగ్రినే ఫ్లోర్ తయారుచేయడానికే రెండున్నర లక్షలవుతుంది. అన్ని హంగులతో భవనాలతో, సాధారణమైన స్టూడియో నిర్మించడానికే 15, 20 లక్షలు కాగలదని నేను ఘంటాపథంగా చెప్పగలను.

ఇంత వ్యయానికి సమాయత్తమైన నిర్మాతకీ, అయిదు లక్షలు ప్రభుత్వం ఇవ్వవలసిన అవసరం మామూలుగా ఉండకపోవచ్చు. ఈ సహాయం ధనరూపేణా కాక స్థలసేకరణ, సామగ్రి కొనుగోలుకు కేంద్రం నుంచి విదేశద్రవ్యం సమకూర్చడం, లోగడనే భవనాలు ఉన్న స్థలాలను కేటాయించడం పారిశ్రామిక ఋణాలు తేలిక అంచెలలో తీర్చే పద్ధతిని యివ్వడంవంటి చర్యల ద్వారా ప్రభుత్వం సహాయం చేయడం మేలు.

చలనచిత్ర రథాన్ని కృష్ణానదీ తీరం నుంచి మూసీకినారే చేర్చే ప్రక్రియలో, ప్రయత్నంలో వైయక్తికచింతను మనం విస్మరించాలి. విసర్జించాలి. ప్రయత్నపు అంతిమ ఫలాలనే మనం ఆశించాలి. అర్రులు జాచాలి. ఈ ప్రయత్నం ఎవరిది? ఎవరు చేస్తున్నారు? వారు మనవారా? పెరవారా? అన్నచింత చింతాకంతైనా రానీయరాదు. ఇది నా సలహాకాదు. సవినయమైన సూచన. పురోగాములై నిలచి పరిశ్రమ శ్రమదమాలకోర్వగల నిర్మాతలు ఒకటిగా నిలబడితే ఇది ఎంతమాత్రపు పని ?

ప్రశ్న : వైయక్తిక చింత విసర్జించడం — అంటే ఈ సందర్భంలో ఏమిటి? స్పష్టీకరించండి.

సమా : అనవసర విషయాలకు ప్రాధాన్యం యివ్వకపోవడమే, చిత్ర పరిశ్రమ బాగోగులపైననే మన మేలుకీళ్లు ఆధారపడి వున్నవనే నిశ్చిత జ్ఞానం, పరిశ్రమలో విశ్వాసం, కళ ప్రగతిపట్ల ఆశ కలిగి అదే తదేకలక్ష్యంగా క్రమశిక్షణతో ఆ అంతిమ లక్ష్యంకోసం పాటుపడడం. ఎవరు చేస్తున్నారని కాక ఏమిచేస్తున్నారని చూడడం. వ్యక్తినిగాక విషయాన్ని ప్రధానంగా ఎంచడం, ఎవరు చేసినా అందరికోసమే కదా — సంఘీభావం ప్రధానం. అవసరం.

ప్రశ్న : మరి మీ మనోరథం ఏమిటి? మీరు కూడా ఈసబ్సిడీల పథకం వినియోగించుకుని పోనీ మీ అంతట మీరే అసహాయశూరులై భాగ్యనగరానికి వాహినీ సౌభాగ్యం కలిగించే ఉద్దేశ్యం ఉందా ? సంభవమా ?

సమా : తేట తెలుగులో చెప్పాలంటే My plan of starting a studio at Hyderabad is now a possibility. నేను, నా తమ్ముడు నాగిరెడ్డి, అక్కినేని నాగేశ్వరరావు ఇటీవల ఈ విషయం చర్చించాం.

నేను, మా తమ్ముడు నాగిరెడ్డి ఈ మధ్య ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మద్రాసు వచ్చినప్పుడు కూడా కృష్ణంగా ఆయనతో ఆలోచించాం.

భారత చలనచిత్ర పరిశ్రమకే కేంద్రం కాగల బహుళార్థ సాధకమైన స్టూడియో స్థాపనావకాశాలను గూర్చి చర్చించాము. 'రేపు'ను దృష్టిలో ఉంచుకుని స్టూడియో నెలకొల్పాలని మా సంకల్పం.

ప్రశ్న : ఆ 'రేపటి దృష్టి' ఏమిటో ఇవాళ సెలవిస్తారా ?

సమా: రేపు మనకు అంతర్జాతీయసహకారం చలన చిత్ర పరిశ్రమలో అధికం కాగల అవకాశాలు బాగా ఉన్నాయి. అమెరికా, సోవియెట్ యూనియన్ వంటి పురోగామి దేశాల చేయూతతో ఇండియాలో కలర్, సినిమా స్కోపు చిత్రాలు నిర్మించే వసతి ఏర్పడనున్నది. ఇది అనివార్యం. కలర్ను 75ఎం.ఎం. కూడా తీసే అవకాశాలు రానున్నాయి. నలుపు తెలుపు చిత్రాలు రేపు రాకపోవచ్చు. కనుక ఆ నూతన చిత్రాల నిర్మాణానికి అనువైన అత్యాధునికమైన స్టూడియో నెలకొల్పడం అవసరం. ఇది తెల్లవారేసరికి సాధ్యమని భావించేటంత అవివేకిని కాను నేను. బెంగుళూరులో చిత్ర నిర్మాణ కేంద్రం ఒకటి నెలకొల్పాలని మైసూరు ప్రభుత్వం అభిలషిస్తున్నది. అట్టి స్టూడియో ఒకటి అక్కడ నెలకొల్పమని నాగిరెడ్డిని ఆరాష్ట్ర ప్రభుత్వం కోరిందని చెప్పడం అప్రస్తుతం కాదనుకొంటాను.

ఆంధ్రులముగా మా సోదరులమిద్దరం మన రాజధానిలో ముందు అటువంటి మహత్తరమైన స్టూడియోను నెలకొల్పాలని ఉత్సాహపడుతున్నాము. అది సాధించడం కన్న గర్వకారణం, ఆనందకరం మాకు మరొకటి ఏముంటుంది?

జనవరి 16, 17 తేదీలలో శ్రీ బ్రహ్మానందరెడ్డి భువనేశ్వర్నుంచి తిరిగి రాగానే మేము ముగ్గురమూ కలుసుకోవాలని అక్కడ స్టూడియో నిర్మాణం విషయం ఆలోచించాలని అనుకున్నాము.

హైదరాబాద్లో స్టూడియో లు ప్రభుత్వ సహాయంతో నెలకొల్పనున్న నిర్మాతలతో మాకు ఎట్టి పోటీలేదు. వారు విజయులు కావాలని నేను హార్దికంగా శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

ప్రశ్న : రాజధానిలో నిర్మితమైన ఉత్తమ తెలుగు, హిందీ చిత్రాలకు 50 వేల బహుమానం యివ్వాలన్న ప్రభుత్వ నిర్ణయంపై తమ అభిప్రాయం ?

సమా : హైదరాబాద్లో నిర్మించిన తెలుగు చిత్రానికే అంటే భావ్యంకాదు. ఉత్తమ తెలుగుచిత్రం ఎక్కడనిర్మించినా మనదే. దాని ఉన్నతిమనదే. 'హైదరాబాద్లోనిర్మితమైన' అనే క్లాజు తీసేస్తే బాగుంటుంది.

హైదరాబాదు చిత్రానికి కావాలంటే మరోరూపంలో పారితోషికం యివ్వవచ్చు.

ప్రశ్న : మీ సందేశం తెలుగు చిత్రలోక వర్ధిష్ణువులకు ఆదేశం వంటిది. సందేశం మరేమీ యివ్వరూ ?

సందేశం : సందేశం, ప్రసంగం, అభిప్రాయం, సూచన, ఇవన్నీ ప్రస్తుతం నాకు ఒక్కటే. రంగస్థలాన్ని పునరుద్ధరించండి. నాటక కళకు జీవం పోయండి. నాటక రంగస్థలం సజీవము, సచేతనము, సర్వసంపన్నము అయినందుననే బెంగాల్లోను, మహారాష్ట్రం లోను ఎంతో తక్కువ ఖర్చుతో, ఎంతో ఎక్కువ విలువగల చిత్రాలు తయారవుతున్నాయి. ప్రతి సంవత్సరం అవార్డులు, సువర్ణ, రజత పతకాలు పొందుతున్నవి.

చలనచిత్ర కళను ప్రోత్సహించి తెలుగు నాట దానికి వెలుగుబాట వేయాలనే మన ప్రభుత్వ సంకల్పానికి కూడా రంగస్థల పునరుద్ధరణమే బలం. ఫలం.

చైనీస్ సాహిత్యం

(5 వ పేజీ తరువాయి)

త్వంలో ప్రచారం తప్ప మరొకటి కన్పించడం లేదు. హెూఫీ అనే చైనీస్ రచయిత రాసిన 'ఏ బిగ్ ఫామిలీ' అనే నవలలో కమ్యూన్ల జీవితాన్ని పొగడడం వినా మరొకటి లేదు. ఆ నవలలో ఆయన చివరకు తేల్చిన నీతి ఏమిటంటే— The commune is one big doing family అని !

ఇటీవల మరొక రచయిత 'Love' అనే నవల రాశాడు. దీనిలో కూడా ఆ రచయిత మావో చెప్పిన చిట్కాలను తు. చ. పాటించాడు. ఆ చిట్కాలలో కొన్ని: 'ఆడపిల్లలు 18 సంవత్సరాల లోపు ఎవ్వరినీ ప్రేమించకూడదు. 23—25 సంవత్సరాలలోపు పెళ్ళి చేసుకోకూడదు. 26—27సంవత్సరాలలోపు పిల్లల్ని కనకూడదు, పిల్లలుకూడా ఇద్దరికంటె ఎక్కువ వుండకూడదు.' ఇవీ చైనాలో సృష్టించబడే నేటి సాహిత్యానికి కథావస్తువులు !

చీమకు అవసానదశ సంప్రాప్తించినప్పుడు రెక్కలు వస్తాయట! వినాశకాలం వచ్చినప్పుడు విపరీతబుద్ధులు పుడతాయి. అలాగే మావో చైనీస్ సాహిత్యాన్ని పెడమార్గాలను పట్టించి దానికి చేయవలసిందంతా చేస్తున్నాడు. ఎప్పటికైనా మావోకు వివేకోదయం కలుగుతుందేమో వేచిచూద్దాం !

అత్యంత ప్రతిభాశాలి హానిమన్ జీవితగాథ

డాక్టర్ శామ్యూల్ క్రిష్టియన్ ఫ్రెడరిక్ హానిమన్ జర్మనీలో మానెస్ నగరంలో 10—4—1775 తేదీన జన్మించారు. ఆయన తండ్రి పింగాణిపాత్రల చిత్రకారుడు. స్వయముగా పరిశీలిస్తే తప్ప ఏ విషయమూ విశ్వసించ వద్దని ఆయన తన కుమారునికి బోధించాడు. శాయశక్తులా యితరులకు మేలుచేయవలసిందని ఆదేశించాడు. హానిమన్కు బాల్యంనుంచి ప్రకృతి పరిశీలన వెన్నతో పెట్టిన విద్య. చిన్న చిన్న మొక్కలన్నా, మూలికలన్నా అతని కెంతో ఇష్టం. స్వయంగా వేర్వేరు మూలికలతో ఒక చిన్న తోటకూడ రూపొందించుకొన్నాడు. 12 సంవత్సరాల వయస్సులోనే, హానిమన్ ఉపాధ్యాయుడు ముల్లర్ అతనిని మిగిలిన విద్యార్థులకు గ్రీకుభాష బోధించవలసిందని ఆదేశించాడు. ఇదే సమయంలో తండ్రి హానిమన్ను పొలంలో పనిపాటలలో ప్రవేశపెట్టాలని అనుకున్నాడు. కాని ముల్లర్ దీని కంగీకరించలేదు. హానిమన్ జీతం అక్కరలేకుండానే చదువుకునే ఏర్పాటు చేశాడు. ఇందువల్ల హానిమన్ చదువు కొక అడ్డంకి తొలగిపోయింది. అర్ధరాత్రిదాకా అదే పనిగా చదవడంవల్ల నూనె ఎక్కువవగాకాలుతున్నదని ఒకసారి తండ్రి హానిమన్ను మందలించాడట. అప్పైన హానిమన్ మట్టితో ఒక చిన్న లాంతరు తయారుచేశాడు. ఆ యింట్లో ఎక్కడో మారుమూల కూచుని అలాగే తన చదువు సాగించేవాడట. లీప్జిగ్లో విద్యాభ్యాసం కొనసాగించిన రోజుల్లో హానిమన్ పగలంతా ఉపాధ్యాయులసన్నిధిలోనే గడిపివేసేవాడు. రాత్రి వేళ ఆంగ్లంలోనుంచి జర్మనీభాషలోకి అనువాదాలు కొనసాగించేవాడు. ధనవంతుల కుమారులకు జర్మన్, ఫ్రెంచి భాషలు నేర్పేవాడు.

డాక్టర్
పి. ఎస్. కృష్ణమూర్తి

హెర్మాన్స్టెడ్లో విద్యాభ్యాసం ముగించేసరికి హానిమన్ గ్రీకు, లాటిన్, ఇంగ్లీషు, హిబ్రూ, ఇటాలియన్, అరబిక్, స్పానిష్ మొదలయిన భాషలలో అనన్యసామాన్య వైదుష్యం సంపాదించుకొన్నాడు. అప్పటికి అతని వయస్సు 24 సంవత్సరాలు మాత్రమే. 1779 ఆగస్టు 10 వ తేదీన ఎర్లాన్గెన్లో జరిగిన పరీక్షలో తాను ప్రతిపాదించిన వినూతనశాస్త్రీయ సిద్ధాంతం మిక్కిలి చాకచక్యంతో సమర్థించుకొని డిప్లొమా సంపాదించుకొన్నాడు. దేసోలో ఉన్నప్పుడు హానిమన్ మనస్సు రసాయనశాస్త్రం మీదికి తిరిగింది. ఆ తరువాత ఆ శాస్త్రంలో ఆయన ఎన్నెన్నో పరిశోధనలు కొనసాగించి మహావిద్వాంసుడనిపించుకొన్నాడు. ఇదే సమయంలో ఆయన గనుల వ్యవహారాలనుగురించి, లోహాల ద్రవీకరణలను గురించి పరిశోధనలుచేసి కొన్ని గ్రంథాలు రచించాడు. దేసోలో ఉన్నప్పుడే హానిమన్కు జాన్ హెన్నెట్టాలియసాల్డెన్కుచ్లర్తో పరిచయం కలిగింది. ఆమె కుచ్లర్ అన్న వైద్యుని కుమార్తె. ఆ తరువాత వారిద్దరికీ దేసోలో 1782 డిసెంబరులో వివాహం జరిగింది. ఆ రోజుల్లో వైద్యంలో పట్టి మోటు పద్ధతులు అమలులో వుండేవి. తార్కిక దృక్పథం కల హానిమన్ కా పద్ధతులు బొత్తిగా రుచించలేదు. ఇందుచేత తనకు గుణాలు తిన్నగా తెలియని ఔషధాలేవీ ఆయన రోగుల కిచ్చేవాడు కాదు. 1790 లో హానిమన్ ఆంగ్ల భాషలోనించి ఒక ఔషధ లక్షణగ్రంథం అనువదించాడు. ఇది రచించినవాడు సుప్రసిద్ధ స్కాచ్ వైద్యుడు విలియమ్ కల్లెన్. ఆ గ్రంథం అనువదించే కాలంలో దానిలోని కొన్ని సూత్రాలననుసరించి హానిమన్ క్వినైన్ను గూర్చి తన శరీరం మీద కొన్ని పరిశోధనలు కొనసాగించాడు. ఇలాంటి మరికొన్ని కొత్త పరిశోధనలతో హానిమన్ కొన్ని నూతన విషయాలు కనుగొన్నాడు. ఇదే విధంగా ఆరోగ్యవంతుల శరీరాలలో కొన్ని ఔషధాలు, విష పదార్థాలు కలిగించిన పరిణామాలు కూడా పరిశీలించాడు.

కోనింగ్ స్లట్టర్లో ఉన్న కాలంలో హానిమన్ ఆయా మందులను గురించి కొన్ని పరిశోధనలు చేసి వాటి ఫలితాలు ఆ కాలంలో సుప్రసిద్ధమయిన ఒక పత్రికలో ప్రచురించాడు. వాటితోబాటు కొన్ని క్రొత్త సిద్ధాంతాలు కూడా ప్రతిపాదించాడు. ఈ పత్రికలోనే మొట్ట మొదటగా సారూప్యౌషధ సిద్ధాంత సూత్రం ప్రతిపాదించాడు.

హానిమన్ టోర్గోలో ఉన్న కాలంలో ఆయా ఔషధాలమీద చేసిన పరిశోధనలను గురించి లాటిన్ భాషలో ఒక గ్రంథం ప్రచురించాడు. దానిపేరు ఫ్రాగ్ మెంటాడో విరిబస్. ఈ ప్రకటన 1805 లో జరిగింది. ఆ పైన అయిదు సంవత్సరాలు గడిచిన తరువాత ఆర్గనన్ వెలువడింది. దానిలో హెూమియోపతీ సిద్ధాంత సూత్రాలన్నీ విపులంగా వ్యాఖ్యానించాడు. దానిలోనే మొట్ట మొదట హానిమన్ 'హెూమియోపతీ' అన్న పదం సృష్టించాడు.

1829 ఆగస్టు 10వ తేదీన హానిమన్ తన 50వ ఏట పట్టభద్రతా స్వర్ణోత్సవం జరుపుకొన్నాడు. అతని దగ్గర చదువుకొన్న విద్యార్థులనేకులావాడు ఆయనకుఅమూల్యములైన కానుకలెన్నో బహూకరించారు. ప్రపంచంలో గల ప్రఖ్యాత వైద్యులు చాలామంది ఉత్సవంలో పాల్గొన్నారు. హానిమన్ నిరంతర పరిశ్రమశీలి. 90 మూలికల గుణగణా లాయన తన శరీరం మీదనే పరిశోధించాడు. రసాయనశాస్త్రంలో ఆయన 70 గ్రంథాలు రచించాడు. ఇంగ్లీషుభాషనుంచి ఆయన 15 శాస్త్రీయ వైద్యగ్రంథాలు అనువదించాడు. ఫ్రెంచి భాషనించి 6 గ్రంథాలు భాషాంతరీకరించాడు. ఇటాలియన్ భాషనించి ఒక గ్రంథము, లాటిన్నుంచి మరొక గ్రంథము అనువదించాడు. వైద్యము, రసాయన శాస్త్రము, వ్యవసాయము ఈ గ్రంథాలలో ప్రధాన విషయాలు. మరికొన్నింటిలో సారస్వతమే ప్రధాన విషయము. 'హిస్టరీ అండ్ ది క్యూర్ ఆఫ్ వెనిరల్ డిసీజెస్' అన్న గ్రంథం సారస్వతదృష్ట్యా చాలా ముఖ్యమైనదని విమర్శకులు పేర్కొన్నారు.

హానిమన్ ప్రాక్టీస్ చాలాగొప్పది. చాలామంది రోగుల రోగా లాయన లేఖల మూలకంగానే పరిశీలించి వైద్యం చేసేవాడు. హానిమన్ ఒక మహావైద్యుడే కాదు 'గొప్ప సంఘ సంస్కర్త' రసాయన శాస్త్రవేత్త, విద్వాంసుడు, విమర్శకుడు, ఖగోళశాస్త్రంలో భూగోళ శాస్త్రంలో ఉల్కా శాస్త్రంలో గొప్ప పాండిత్యం సంపాదించుకొన్నాడు.

75 వ ఏట ఆయన జియోహెవ్ నగరంలో ఉండేవాడు. ఆ వయస్సులోకూడా ఆయన తన రసాయనశాస్త్ర పరిశోధన విరమించలేదు. సాలెపురుగుల అలవాట్లను గురించి జాగ్రత్తగా పరిశీలించేవాడు. ప్రపంచంలోగల వైద్య శాస్త్ర పరిశోధకులందరితోను ఉత్తరప్రత్యుత్తరాలు కూడ సాగించేవాడు.

80 వ ఏట హానిమన్ తనఆస్తి యావత్తు

(మిగతా 9 వ పేజీలో)

బాక్లా
భారత ప్రభుత్వ రిజిస్టర్డ్ నం. 168344
అజీర్ణము, ఆకలిలేమి మొదలుగు వాటికి అమోఘంగా పనిచేస్తుంది. ఆహ్లాదిత్వతకు, ఉదరరోగాల, లివరులో నొప్పి, పుల్లత్రేపులు, కడుపుబ్బు, కడుపులో త్రిప్పుట, అజీర్ణం, కడుపులో మంట, ఆకలిలేమి మొదలగు వాటికి అమోఘంగా పనిచేస్తుంది.
384 గ్రాముల తప్పా వెల రూ. 3/-. ఒకేసారి 3 డబ్బాలు కొంటే రూ. 8-50. తపాలా ఖర్చులు వేరు. టోకు వ్యాపారస్థులకు ప్రత్యేకమైన రేట్లు. దయచేసి ఉత్తర ప్రత్యుత్తరాలను ఇంగ్లీషు హిందీలలో వ్రాయండి.
ది బాక్లా ఔషధాలయం 149 మహాత్మా గాంధీ రోడ్ కలకత్తా-7

ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక
క్రోధి ఉగాది నవలల పోటీ
మొదటి బహుమతి రు 2,000 లు
రెండవ బహుమతి రు 1,000 లు
మూడవ బహుమతి రు 500 లు
పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు :
1. రచన 250 పావుతావు కాగితాలకు మించరాదు.
2. సిరాతో, కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
5. బహుమతి పొందని నవలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభసచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. రచన పంపేటప్పుడు కవరుమీద 'ఉగాది నవలల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురణార్హం కానివాటిని త్రిప్పి పంపే నిమిత్తం తగుమాత్రం తపాలా బిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరిచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని త్రిప్పి పంపడం జరుగదు.
8. చిరునామా 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, మద్రాసు'కు పంపాలి.
బహుమతి పొందిన నవలల ప్రచురణ ఉగాది ప్రత్యేక సంచికలో ప్రారంభం అవుతుంది
ఉగాది నవలల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది 1964 ఫిబ్రవరి 29

నా వేట అనుభవాలు

శ్రీ కతారు నరసింహారావు

[illegible]

షికారీలు ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. కాని చిక్కుముడి తాతుకుంటూనే వుంది. [illegible] జంతువును పట్టేసినపుడు [illegible]

[illegible] సాయంత్రం మూడు గంటలయింది.

ఆ రాత్రి స్నేహితులిద్దరు [illegible] షికారీలు చేసిన ప్రయత్నాల వివరాలు కొంత వరకు తెలుసుకున్నా. [illegible]

[illegible] ఐదు రోజులలో [illegible] ఆ రోజు చాలా [illegible] వుంది.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసులో తాలూకా లోని చాలామంది రైతులకు కావలసినవనిలో తిరుగుతూ వున్నా. అంతవరకు భోజనంకూడా చేయలేదు.

[illegible] సిద్ధం చేయమని ముందు పంపా.

రైతులను తెసుకొచ్చేసరికి సాయంత్రం నాలుగు గంటలయింది. ఆ రోజుకు హోటల్లో ఫలహారమే ఆహారంగా సరిపుచ్చుకుని బయలుదేరా.

ఆ గ్రామం వెళ్లేసరికి చీకటి పడుతూ వుంది. స్నేహితులు భోజనానికి తొందర పెట్టారు. లోగడ షికారీలు యీ పొరపాటు కూడా చేశారు. [illegible]

[illegible] వెళ్లేప్పటికి [illegible]

చిరుతపులి దగ్గరకు వచ్చేసరికి జమ్ముని తేలిపోయి [illegible] కాని తినడానికి ఇంకా ఆహారం [illegible]

ఆశ్చర్యం వేసింది. [illegible]

వారిని వెనుకకు రమ్మని జంతువు వెళ్ళిన జాడ కనిపెట్టి [illegible]

[illegible]

ఎంతసేపైతే చిరుతపులి చేలో దూరిందో [illegible] ఆశ్చర్యం వేసింది. [illegible]

జవాన్ని అక్కడే వుండమని చెప్పి ఒకరిని మాత్రము వెంట తీసుకొని వెళ్ళా. పిల్లల వద్దకు. వెళ్లి చేస్తునా ఆడిగాం. ఎక్కడ అని. ఇందాక ఇక్కడే వుందని ఏది గజాల్లోమావుతూ వాళ్ళ జవాబు.

వాళ్ళ ప్రక్కనా వెళ్ళి వాళ్ళు చూపిన దిశగా జొన్నలో వెతికి చూస్తే, ఆ జొన్న పొళ్ళలో ఏది గజాల్లోనే అడ్డంగా పడుకోనుంది. పులి [illegible]

[illegible]

ఇక్కడ ఒక సందేహం రావచ్చు. పిల్లలిద్దరూ అంతసేపు కనుపించి వున్నప్పటికీ ఏమనని చిరుత పులి పెద్దవాళ్ళ అలికిడి విని దూకటానికి ప్రయత్నించటం.

మనం ఊహించుకోవలసింది ఒక్కటే. [illegible]

[illegible]

యీ కోత జంతువులబాధ అర్థం చేసుకుంటు [illegible]

[illegible] ఆ విధంగా ఒకకసారి పంథా తొక్కుతాడు. [illegible]

వేటలో కూడా మన అలోచనలు ఒకొకసారి జంతువులు భంగపరుస్తై.

దెబ్బతో పడిపోతే శ్రమ లేదనీ, [illegible]

ఒకసారి [illegible] చిరుత పులికొరకు ఎదురు చూస్తున్నాం. [illegible]

[illegible]

వేరొకపులి [illegible]

[illegible]

ఈ జంతువు రోగికంపను జంకుతుంది! [illegible]

పెద్దపులి, చిరుతపులి [illegible]

1—1—64 నుంచి 10—2—64 వరకు హైదరాబాదులో జరుగు అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో మా సం. 57, 58 స్టాలును సందర్శించండి.



[illegible]
శ్రీ. ఏ. వరకురాం అండ్ కంపెనీ,
[illegible], హైదరాబాద్.



అనంతశాయి—విష్ణుమూర్తి. (హంపిశిల్పానికి ప్రతిచిత్రం) —పెల్లటూరి పూర్ణానందశర్మ.

కర్షకుల సంప్రదాయక విజ్ఞానం:

పశువులు - వాటి లక్షణాలు

వ్యవసాయం ప్రపంచానికి జీవనాధారం. వ్యవసాయానికి పశువులు ప్రాణాధారం. అట్టి పవిత్రమైన పశు సంపదను గురించి వేదకాలంనుండి [illegible] శ్రుతి స్మృతులలో, ధర్మాధర్మాలను, సంహితలలో పూజలూ, దానాలూ, పురాణాలలో మహాత్మ్యాలూ, సంరక్షణాలూ, ఏహిపులూ, దానధర్మాలూ, శుభాశుభలక్షణాలూ వర్ణించబడ్డాయి. కాని ప్రత్యేకించి పశుశాస్త్రాలు మన ప్రాచీనులు రచించినట్లు కనబడుటలేదు. భరద్వాజమహర్షి మాత్రం "వృషభ లక్షణాలు" అనే సంస్కృత గ్రంథం రచించాడు.

ఋగ్వేదం, స్కందపురాణం, భావప్రకాశిక, రాజనిఘంటువు, పద్మపురాణం, అగ్నిపురాణం, దేవీపురాణం, మహాభారతం, బ్రహ్మపురాణం, విష్ణుధర్మోత్తర పురాణం, భవిష్యత్పురాణం, వరాహపురాణం, లింగపురాణం, బృహత్పరాశరసంహిత, వరాహమిహిర సంహితాది మహాగ్రంథములలో పైన పేర్కొనబడిన విషయాలు ఆయా సందర్భాలలో రచించబడివున్నాయి.

సహదేవ పశువైద్యంలనే సంస్కృత గ్రంథము నారాయణుని పశువైద్యమనే ఆంధ్రగ్రంథము ప్రస్తుతం లభ్యమగుచున్నాయి. "మునిభావబోధిని" అను గ్రంథములో దంతులూరి నారాయణరాజుగారు అనేక విషయాలు అనేక గ్రంథాలలోనుంచి సంకలనం చేసి ప్రచురించారు. [illegible] పశువులను గురించి [illegible] రచించారు. ఇదే యిప్పటికి చెప్పుకోదగిన ప్రశస్తమైన పశుశాస్త్రం.

మన కర్షకులు పూర్వంనుంచి యీశాస్త్రము ఏమీ చదువలేదు. వారి పూర్వుల అనుభవాలను తాము గమనించుకొంటూ, తమ అనుభవాలను పూర్వుల అనుభవాలతో మేళవించుతూ వచ్చే తరంవారి కందించుతూ ప్రాచీనకాలం నుంచీ యిప్పటివరకూ అనుశ్రుతంగా యీశాస్త్రాం కొంత వ్యాప్తిచేస్తూ వున్నారు. దీనినే "కర్షక సంప్రదాయక విజ్ఞానం" అంటారు. రైతులకు లక్ష్మీస్థానం "ఆవు". అందుకేనారు పశువులను కొనబోయేవారితో "పంటమేరిగి పని తనా, వన్నెమేరిగి పశువునూ కొనాలి" అనే సూక్తిని ఉటంకిస్తారు. అనగా "తన యింటికి కోడలుగా తెచ్చుకోనే అమ్మాయి పుట్టింటివారి మంచీ చెడ్డలూ, తన దొడ్డికి తెచ్చుకొనే పశువు సుడిసాపులూ, [illegible]" అని వారి భావం.

"ఏడ్దే తండ్రి, ఆవే తల్లి" అనే సూక్తి రైతులకు పశువులయందుండే అపార భక్తికి నిదర్శనం. [illegible]

పశువుల సుడిసాపులు

[illegible]

అవయవ లక్షణాలు

"అంటురోమ్మా అవులల ఎద్దుకూ, జాదు రోమ్మా [illegible] అవుకూ" ఈ రైతు సూక్తి ప్రకారం, ఎద్దుకు అవులయూ, అంటు [illegible] బన్నుని మంచి ఉండుట సంపద ప్రదమని భావించాలి.

[illegible]

"ఏడు కుంచలు దూసి ఎద్దును కొన వన్నాడు" అంటారు. [illegible] కొమ్ములు, పొడగలవ, [illegible] కాళ్ళు, శిష కురచలుగాపున్న యెద్దు వ్యవసాయపనులు బాగుగా చేస్తుండదు.

"మొండితోకయెద్దు రాగేరుతుంది. గుడ్డి గొడ్డు పోగేరుతుంది". ఎద్దునకు మొండి తోక వుంటే పశుసంపదలను పెంపగేరుతుందనియూ గుడ్డికంటిదైతే పశుసంపదను వశింపజేస్తుందనియూ రైతులు చెప్పుతుంటారు.

ఎద్దుకు రకరకాల కొమ్ములుంటాయి. మూడి కొమ్ములు, దుంపకొమ్ములు, వాలుకొమ్ములు, జారుకొమ్ములు, మిట్టకొమ్ములు, లేడికొమ్ములు, గొర్రెకొమ్ములు. ఈ కొమ్ములను గురించి ఫలాలు చెప్పరు కాని "చప్పికొమ్ముల యెద్దును చెప్పకుండాకొను" అను సూక్తి చెప్పుతూ, చప్పి [illegible]

శ్రీ నేదునూరి గంగాధరం

కొమ్ముల యెద్దుకు ఏసుడి పాపు చూడనక్కర లేదనియు, ఆయెద్దు శుభప్రదమైనదనియూ, కర్షకులంటుంటారు. చప్పికొమ్ములనగా చెమ్మ కాయలవలె వలచగా వుంటాయి.

ఎడ్లకు

[illegible]

[illegible] పాలు కుడిచినాపుంటాయి. [illegible]

"ఎరవైయరు పెండిపెంటలూ, అపుడుపటిలో పున్నాయి." ఈ సామెతను అవుపాలయొక్క ప్రాశస్త్యాన్ని తెలుపుటకు కర్షకులు వాడుతూ వుంటారు.

ఎద్దుకుండే సుళ్లు

"ఎద్దుకు ఏభైయ్యైదు సుళ్ళుంటాయి". ఈ రైతుసూక్తి ప్రకారం ఎద్దుకు ఏభై అయిదు సుళ్ళూ పోల్చిచెప్పేవారు, ఫలాఫలాలు చెప్పేవారు కనబడుటంలేదు. ఒక్కొక్క ప్రాంతాన్ని ఒక్కొక్క పేరుతో ఒక్కొక్కసుడిని చెప్పుతున్నారు. ఒక సుడినే వివిధ ప్రాంతాలలో వివిధ పేరులతో చెప్పుతున్నారు. కొమ్ములకు దిగువలో ముఖం మీద వుండే సుడిని, నెత్తిసుడి, స్థానపుసుడి, బ్రహ్మసుడి, తాపుసుడి, లక్ష్మీసుడి—ఈవిధంగా ఆయా ప్రాంతాలవారు చెప్పుతున్నారు.

మన రైతులు ముఖ్యంగా మూడు సుళ్ళు చూస్తారు. కొందరు బాగుగా తెలిసినవారు [illegible] పదినుళ్ళు చూస్తారు. [illegible]

1. రెండుకళ్ళకూ మధ్యను కొంచెం పైగా, కొమ్ములకు దిగువగా, [illegible] "బ్రహ్మసుడి" అంటారు. [illegible]

2. మూపురం వెనుకాల [illegible] "విష్ణుసుడి" అంటారు. [illegible]

3. తోక [illegible] "మహేశ్వరసుడి". [illegible]

4. పాలసుడి. కొమ్ముల [illegible] "పాలసుడి".

5. మూపురమునకు వెనుకగాని, ముందుగాని, [illegible] "మూపుసుడి" అందుచురు.

6. ముందరి కాళ్ళ ప్రక్కను ఉండునది "కావణి" సుడి.

7. నెత్తిలో రెండు సుళ్ళు ఒకే ప్రక్కగా వంటిరేఖతో సరిగా వుంటే "విభూతిసుడి."

8. గంగడోలునకు కొంచెముపైన మెడకొక ప్రక్కనుంటే "లక్ష్మీసుడి"

9. బ్రహ్మసుడికి క్రిందిగాని, [illegible] "దొంతరసుళ్ళు"

10. [illegible] "ఆసనపు సుడి" అంటారు.

ఈ పది సుళ్ళును శుభకరమయినవిగా కర్షకులు చెప్పుతుంటారు.

చెడ్డ సుళ్లు

1. [illegible]

2. [illegible]

3. [illegible] "సిరకసుడి"

4. [illegible]

5. [illegible]

6. [illegible] 'సంకెళ్ళసుడి'.

7. [illegible]

8. [illegible]

9. [illegible]

10. [illegible]

[illegible]

[illegible] పశువులు పుట్టినింటను, మెట్టినింటను.



స్వీకారం

శ్రీ వైఖానస గ్రంథమండలి పొన్నూరు వారి ప్రచురణలు:

1. [illegible] వెల: రు 2—00, 2. [illegible] మూల్యం: రు 1—50, [illegible] వెల: రు 1—00.

VAIKHANASAVIJAYA
By Sri Uttamur T. Viraraghavacharya, Published by: Sri U. V. P. B. Srinivasaraghavacharya (alias) Kalyanam Iyengar Tirupati.

శ్రీ రమణాభ్యుదయము
[పద్య కావ్యము]
[illegible] రు 1—50, [illegible]

రాజయోగి (బ్రహ్మంగారి నాటకం)
రచన: అంబటిపూడి లక్ష్మీనరసింహం, [illegible] అన్నంబొట్లవారిపాలెం (పొన్నూరు) గుంటూరు జిల్లా, వెల రు 1—25.

సందేశము:
రచన: 'కవిరాజ' కందూరు, 19/6 వసంతపేట కడప జిల్లా, వెల: రు 2—00

74th year Birthday present to Pandit Jawaharlal Nehruji History of Moparru (in Telugu) By K. L. Narayana, B.A. Price: 0.50 nP.: Copies can be had from: Anupama Publications, Tenali.

శ్రీ శంభులింగేశ్వర శతకం:
రచన: "కర్మశ్రీ" వెల: 30 న. పై. [illegible] శ్రీ వెంకటేశ్వర బుక్‌డిపో మెయిన్‌బజార్, కొత్తగూడెం.

స్తోత్ర పంచకము
[టీకా తాత్పర్య సహితము]
[illegible] వెల: రు 1—00. [illegible] వెల్లూరు 2.

బులుసు వెంకటేశ్వరులు వారి రచనలు:
[illegible]

రేపటి దారి:
[illegible] వెల: రు 3—00. [illegible] విజయవాడ—2.

సీత స్వాగతాలు:
[illegible] వెల: రు 2—00. [illegible] ఏలూరు.

పంజరంలో పక్షులు:
[illegible]

రాబందుల రాజ్యం:
[illegible] రు 1.25 [illegible] తెనాలి.

ఋగ్వేద సన్ధ్యావసన ప్రయోగము
[illegible]

[illegible]

నాటక ప్రచురణలు [illegible] వెల: రు. [illegible]

శ్రీ వెంకటేశ్వర ప్రచురణ [illegible]

అమెరికన్ జీవితం

మూలం: బ్రాడ్‌ఫోర్డ్ స్మిత్. [illegible] అనువాదం శ్రీ [illegible] 'ది ఆమెరికన్ వే ఆఫ్ లైఫ్' [illegible] 368 పేజీలు [illegible] అడ్డేపల్లి అండ్ కో. [illegible] రాజమండ్రి.

హానిమన్ జీవితగాధ

(6 వ పేజీ తరువాయి)

[illegible] హానిమన్ రెండవ భార్య [illegible] ప్రాక్టీసు బాగా పెరిగింది. జర్మనులో ఉన్న తన ఆస్తి అంతా ఆయన ఆత్మీయులందరికీ పంచిపెట్టాడు. ఇక పారిస్‌లో ఉన్న ఎనిమిది సంవత్సరాలలోను ఆయన 40 లక్షల ఫ్రాంకులు సంపాదించాడు. ప్రపంచంలో అన్ని దేశాల నుంచి రోగులు రాయనను సందర్శించేవారు.

మరి కొంతకాలానికి వృద్ధాప్యం మహమ్మారిని తన వెన్నంటి తోడుకొని పోయింది. 1784 జూలై 2 వ తేదీ ఆదివారం ఉదయం ఆయన స్వర్గను [illegible] అప్పటి ఆయన వయస్సు 83 సంవత్సరాలు. 'నాజీవితం వ్యర్థం కాలేదు' అన్న మాటలో తుదిక్షణంలో ఆయన ముఖతః ప్రతిధ్వనించాయి.

బొడ్డి మహాపాద దర్ఘచర్మవ్యాధులకు
ప్రత్యేక చికిత్స
కేట్లాగు సలహా... ఉచితం.
జి. వి. రెడ్డి & కో
గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును.

ది వర్మా ఫార్మసీ ప్రైవేట్ లి. పూనా-4
6313 TEL

శుభాశుభాలు వాటి అవయవలక్షణాలనుబట్టీ, సుడులను బట్టీన్నీ కల్గుతుంటాయని మన జానపదుల గట్టినమ్మకం. అందుచేతనే "పంట మెరిగి పనితనా, వన్నె మెరిగి పశువునూ తెచ్చుకోవాలి" అన్న సామెత [illegible] అదే చెపుతున్నది.

సర్వే జనాస్సుఖినో భవంతు.

వసంతకుసుమాకరము
మధుమేహము, అతిమూత్రవ్యాధులకు దివ్యౌషధము
పూర్ణచంద్రోదయం మాత్రలు
నరములకు పటుత్వము, బలము కలిగించును.
ఏకోత్తరవృద్ధి మహాలక్ష్మీ విలాసరసము
క్షయ, శ్వాసకాసలు, ఉబ్బసము పోగొట్టును.
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం
చింతలూరు
ఆలమూరుపోష్టు • తూర్పుగోదావరి జిల్లా.
ఆంధ్రదేశమంతటను బ్రాంచిలు, ఏజన్సీలు కలవు.
హైదరాబాద్ బ్రాంచి 712, సుల్తాన్ బజార్
సికింద్రాబాద్ బ్రాంచి 3517, హిల్స్ గార్డెన్

రూపవాణి

"పూజాఫలం" చిత్రంలో ఎల్. విజయలక్ష్మి

దొంగను పట్టిన దొర

తమిళనాడంతటా విజయోత్సవంగా ప్రదర్శింపబడిన "వీడికి పిన్‌పాశం" తమిళచిత్రాన్ని దేవిప్రొడక్షన్స్‌వారు "దొంగనుపట్టిన దొర" అను నామకరణంతో తెలుగులో ఆవేగంలో అనువదిస్తున్నారు. ఇందులో బి. సరోజాదేవి, కన్నాంబ, ఎస్. వి. రంగారావు, ఎం. జి ఆర్, నంబియార్, ఎం. ఆర్. రాధా, అశోకన్ ప్రభృతులు నటించారు. మాటలు, పాటలు : అనిసెట్టి, సంగీతం : పామర్తి, నిర్మాత - తోట సుబ్బారావు. నవరసభరితమైన ఈ చిత్రాన్ని పూర్ణావారు ఫిబ్రవరినెల ఆంధ్రదేశమంతటా విడుదలచేస్తారు.

చిత్ర సమీక్ష:

ఆత్మబలం

చిత్రంలోని కథ సంగ్రహంగా యిది: ఆనంద్ (శ్రీ నాగేశ్వరరావు) జగదీశ్వరీ పంచదారమిల్లు ఇంజనీరుగా వుంటూ అందరిచేత బహుమంచి వాడనిపించుకొన్నవాడు. మంచి లంచ్ కట్టని మిల్లు మేనేజరు మంగపతి. (శ్రీ రమణారెడ్డి) మిల్లు యజమానురాలు జగదీశ్వరి (శ్రీమతి కన్నాంబ) ఈ సంగతి గుర్తించి మంగపతిని మిల్లు మేనేజరుపనినుంచి తొలగించి ఇంట్లో వుంటూ ఎస్టేటుపని చూడమంది. ఆనంద్‌తో జయకు (బి. సరోజాదేవి) ఫ్యాక్టరీ వ్యవహారాలు పరిచయం చెయ్యమంది.

జయ, ఆనంద్‌ల మనస్సులలో అంతకు ముందున్న స్నేహసాన్నిహిత్యాలు అనురాగంగా పరిణమించాయి. జగదీశ్వరిగారి అనుమతిపొంది పెళ్లిచేసుకోవాలని నిర్ణయించుకొన్నారు.

కాని ఉన్న ఒక్కకొడుకు కుమార్ (శ్రీజగ్గయ్య) ఆసుపత్రినుంచి పారిపోయాడని తెలియగానే జగదీశ్వరి గుండె బద్దలైంది. కుమార్ పిచ్చిసంగతి ఆనంద్‌కు చెప్పి తనకు లప్పగించవలసిందని బతిమాలింది. ఆనంద్ అనుక్షణం ఆత్మహత్యో, హత్యో తలపెట్టే స్థితిలో వున్నాడు. ఆనంద్ అతణ్ణి తిరిగి తీసుకువచ్చాడు.

జయనుచూసి, ఆమె అందానికీ, ఆటపాటలకూ ముగ్ధుడై ఆమెనే పెళ్లాడతా నన్నాడు. జగదీశ్వరి ఆనంద్‌ను బతిమాలింది. అతడు త్యాగానికి సిద్ధపడ్డాడు. జయకు నచ్చచెప్పి వెళ్లిపోయాడు.

కుమార్‌కు ఆనంద్, జయల ప్రణయం సంగతి మంగపతి తంత్రంవల్ల తెలిసింది. అసూయతో మండిపడినాడు. హింసోన్మత్తత విజృంభించింది. ముందు కుమార్‌ను, తరువాత జయను హత్యచెయ్యడానికి యత్నించి చివరకు తానే ఆత్మహత్య చేసుకున్నాడు.

ఆనంద్ అరెస్టయినాడు. ఉరిశిక్ష విధించబడింది. కుమార్‌కు చికిత్స చేసిన వైద్యునకు, జగదీశ్వరికి మాత్రమే నిజం తెలుసు, కుమార్ ఆత్మహత్య చేసుకొన్నాడని. కాని ఋజువు చెయ్యలేరు. ఆనంద్‌ను కాపాడేభారం మంగపతిచేతిలో వుంది.

ఆనంద్ ముఖానికి ముసుగు కప్పారు. ఉరి త్రాడు తగిలించబోతున్నారు.

ఆనంద్, జయల ఆత్మబలం, పవిత్రవిశ్వాసం వారిని కాపాడాయా అన్నదే పతాక సన్నివేశం.

ప్రేమికుడుగా, త్యాగిగా శ్రీ నాగేశ్వరరావు ప్రతిభావంతంగా నటించారు. బి. సరోజాదేవి నటన, నృత్యాలు బాగున్నవి.

కుమార్‌గా శ్రీ జగ్గయ్య, 'విలన్' మంగపతిగా శ్రీ రమణారెడ్డి బాగా నటించారు

శ్రీమతి కన్నాంబ జగదీశ్వరిగా తన పాత్రను సమర్థతతో పోషించారు.

గిరిజ, రేలంగి, రమణారెడ్డి, సూర్యకాంతం హాస్యం అందించారు.

శ్రీ నాగయ్య, గుమ్మడి, వై. వి. రాజు, చదలవాడ కుటుంబరావు, మాస్టర్ బాబు (చిన్న కుమార్‌గా) హేమలత తదితరులు తమ పాత్రలకు న్యాయంచేశారు.

ఆచార్య ఆత్రేయ మాటలు, పాటలు, శ్రీ మహదేవన్ సంగీతం రసభరితంగా, మనోహరంగా వున్నాయి.

వాణిఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేసిన ఈ చిత్రం యిప్పుడు రాజకుమారిటాకీస్‌లో ప్రదర్శించబడుతూవుంది.

నిర్మాణం : జగపతిపిక్చర్స్.
నిర్మాత : శ్రీ రాజేంద్రప్రసాద్.
దర్శకుడు : శ్రీ వి. మధుసూదనరావు.
కథమూలం : అగ్నిసంస్కార్ బెంగాలీనవల
మాటలు, పాటలు : ఆచార్య ఆత్రేయ.
సంగీతం : శ్రీ కె. వి. మహదేవన్.
ఛాయాగ్రహణం : శ్రీ సి. నాగేశ్వరరావు.
కళ : శ్రీ జి. వి. సుబ్బారావు.
స్టూడియో : శ్రీ సారథి, (హైదరాబాద్)
నటీనటులు : శ్రీ నాగేశ్వరరావు, సరోజాదేవి, జగ్గయ్య, కన్నాంబ, రేలంగి, రమణారెడ్డి, గిరిజ, సూర్యకాంతం, హేమలత, చదలవాడ కుటుంబరావు, నాగయ్య, గుమ్మడి (గెస్టు) తదితరులు.

"పూజాఫలం" చిత్రంలో జమున

హిందీ చిత్రాలు

మీరాబాయిగా వైజయంతీమాల

వైజయంతీమాల తొలిసారిగా భక్తిరస ప్రధానమైన 'మీరా' భూమికను ధరించబోతున్నది. మహేశ్వరీ పిక్చర్స్‌వారు ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న 'రాజ్‌రాణి మీరా' లో ఆమె నటిస్తుంది. శ్రీ నితిన్‌బోసు ఈచిత్రాన్ని డైరెక్టు చేస్తారు. రోషన్ సంగీతదర్శకుడు.

"ఆత్మబలం" చిత్రంలో నాగేశ్వరరావు, బి. సరోజాదేవి

చిత్ర సమీక్ష:

ఫిర్ ఓహీ దిల్ లాయాహూఁ

శ్రీ నజీర్ హుస్సేన్ ఈసారి ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన "దిల్ వోహీ" నేత్ర, శ్రవణ సందకరమైన చిత్రమని చెప్పవచ్చు. కథకంటె దృశ్యసౌందర్యం, సంగీతం ప్రేక్షకులను విశేషంగా ఆకర్షిస్తాయంటే అత్యుక్తి కాదేమో! కేవలం వినోదంకోసం, కులాసాగా రెండున్నరగంటలు గడపడంకోసం తప్పక చూడదగ్గ ఈ చిత్రంలో నజీర్‌హుస్సేన్ యింతకుముందు నిర్మించిన 'దిల్ దేకే దేఖో' వంటి చిత్రాలలోవలెనే అందమైన అబ్బాయికి, అంతకంటె అందమైన అమ్మాయికి ప్రధానపాత్రలు యిస్తూ వారి చుట్టూ ఒక కథ అల్లాడు.

అబ్బాయిపేరు మోహన్ (జయ్‌ముఖర్జీ) బాల్యంలోనే కోటీశ్వరుడైన తండ్రినుంచి వేరైపోయాడు. తల్లి పెంచింది. అబ్బాయి మాంచి అందమైన యువకుడుగా తయారైనాడు— తండ్రిని కలుసుకోవడానికిగాని, ఆయనతో సమాధానపడడానికిగాని ఆత్రపడలేదు. ఇంతలో మోహన అన్నేఅందమైన అమ్మాయిని హోటల్‌లో కలుసుకొన్నాడు. ప్రథమసందర్శనంలోనే ప్రణయోదయమైంది. ఆమెను మోహన్ తండ్రి పెంచాడు. ఇతడు ఆ కోటీశ్వరుని కుమారుడే అని ఆమెకు తెలియదు—తెలియనిస్థితిలోనే అతణ్ణి వలచింది.

ఆ సంపన్నుడు కర్నల్ మహేంద్రనాథ్ (వాస్తి) భార్య జమునను అకారణంగా అనుమానించి వదిలివేశాడు. ఆమె కపూర్ అనేవానికి తననగలన్నీ యిచ్చి, తన కుమారుని రప్పించుకొని పెద్దవానిని చేసింది కాశ్మీర్‌లో నివసిస్తూ. అతడు రమేష్ అనే పేరుతో పెరిగాడు.

ఇది ఇలావుండగా ఒక దొంగలముఠా ఒకవ్యక్తిని (ప్రాణ్) తెచ్చి, చిన్ననాడుతప్పిపోయిన మీ కుమారరత్నం వీడేనుండీ అని ఆ కోటీశ్వరునకు చెప్పి 'టోపీ' వేయడానికి చూస్తారు. ఈ కుతంత్రం వల్ల ప్రేమికులైన మోహన, మోహన్‌లు చిక్కుల్లోపడిపోతారు. కాని మోహన్ చివరకు దొంగల అక్రమాన్ని బయటపెట్టి తానే చిరకాలంగా వేరైపోయిన కుమారుణ్ణని నిరూపించుకొంటాడు తల్లి సహాయంతో.

లోగడ 'తుంసా నహీదేఖా', 'దిల్ దేకే దేఖో', 'జబ్సే ప్యార్ కియాహైతాహై' చిత్రాలను జయప్రదంగా నిర్మించిన నజీర్‌హుస్సేన్ ఈ చిత్రంలో కూడా నాటిలో అనుసరించిన 'బాక్సాఫీస్ సూత్రాలనే' అవలంబించాడు. అయితే ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించాడు కనక ఆ రంగుల అందం, కాశ్మీర్ దృశ్యాల చిత్రీకరణలో మరింత అందంగా మనోహరంగా కనిపించి కనుల పండుగ చేస్తుంది.

నాయికగా ఆశాపరేఖ చక్కగా ఫోటోగ్రాఫ్ చెయ్యబడింది. ఆమె అందచందాలు, నాట్యం బాగున్నవి. అయితే కథక్ నృత్యంలో నిపుణురాలని ప్రసిద్ధిపొందిన రాణీతోగాక మరెవరితో నైనా నృత్యంపోటీకి నిలిపివుంటే ఆమె నాట్య కళావైదగ్ధ్యం మరింతగా ప్రేక్షకుల నాకర్షించి వుండేది.

రాణినాట్యం అద్భుతంగా వుందని వేరుగా చెప్పనక్కరలేదు కదా!

మోహన్‌గా జయ్‌ముఖర్జీ చక్కగా నటించాడు.

లండన్‌నుంచి తిరిగివచ్చి, మోహనను పెండ్లి చేసుకొనడానికి ఉద్యుక్తుడైన 'ఫ్యాషన్ కాన్షస్' యువకుడుగా రాజేంద్రనాథ్ పాత్రపోషణ—హాస్యంగా వున్నప్పటికీ హాస్యంకోసం చిన్నపిల్లలు ధరించే దుస్తులు లపీ ధరించడం కొందరికి ఎబ్బెట్టుగా తోస్తుందేమో.

దొంగలముఠా 'కోటీశ్వరునికొడుకు' అని తెచ్చి చూపిన "దొంగమోహన్"గా ప్రాణ్ 'విలన్'గా మామూలు ధోరణిలోనే నటించాడు

మోహన్ తల్లిగా వీణ, డాన్స్ టీచర్‌గా తబస్సు. మోహన్ తండ్రిగా వాస్తి, మోహన్ మిత్రుడుగా రావ్‌అవతార్, తదితరులు తమ పాత్రలకు న్యాయంచేశారు.

ఓ. పి. నయ్యార్ సంగీతం ఈ చిత్రానికి ప్రత్యేకాకర్షణ అని చెప్పవచ్చు. మజ్రూ సుల్తాన్‌పురీ పాటలకు మనోహరమైన బాణీలుకూర్చాడు చిత్రంలోని పాటలలో 'దేఖో బిజ్లీ డోలే హిం బాదల్' 'అంచల్‌సే సజాలేనా కరియాఁ' అనే పాటలు హిట్సవావచ్చు.

నృత్యాలురమణీయంగా వున్నాయి. సాంకేతిక విలువలు ఉన్నతస్థాయిలో వున్నాయి. కాశ్మీర్ దృశ్యాల చిత్రీకరణ కమనీయంగా వుంది. చక్కని వినోదాత్మక చిత్రం కనక తప్పక చూడదగ్గది. ఈస్ట్రండియావారు విడుదల చేసిన ఈ చిత్రం యిప్పుడు విజయవాడలోని శ్రీనివాసమహల్‌లో ప్రదర్శించబడుతూవుంది.

—రాధాకృష్ణయ్య.

నిర్మాణం : నజీర్‌హుస్సేన్ ఫిలిమ్స్.
నిర్మాత, దర్శకుడు,
కథకుడు : నజీర్ హుస్సేన్.
కథ భావం : అనిస్‌బాజ్మీ.
పాటలు : మజ్రూసుల్తాన్‌పూరీ.
నృత్యం : గోపీకృష్ణ, అయుషాఖాన్.
ఛాయాగ్రహణం : మార్షల్ బ్రాగంజా.
పాటల రికార్డింగ్ : మినూకత్రక్, హసనాలీ.
నటీనటులు : జయ్‌ముఖర్జీ, ఆశాపరేఖ్, ప్రాణ్, రాజేంద్రనాథ్, వాస్తి, వీణ తబస్సుం, రావ్‌అవతార్, ఇందిరాబన్సాల్, కాంచనమాల మున్నగువారు.

బాబూభాయ్‌మిస్త్రీవారి 'మహాగురుసమలు' చిత్రం జనవరి చివరివారంలో శ్రీఫిలింస్‌ద్వారా విడుదల కావచ్చునని తెలుస్తున్నది.

"గుడిగంటలు" చిత్రంలో జగ్గయ్య, వాసంతి

తెలుగు చిత్రాలు

'ఛాయాచిత్ర' అనే పేరుతో వెలసిన ఒక కొత్తసంస్థ శ్రీ కె. ప్రత్యగాత్మ దర్శకత్వాన ఒక చిత్రం నిర్మించబోతున్నది.

* * *

రాజశ్రీఫిలింస్‌వారి 'అమ్మా—నాన్న' చిత్రంలో ఆరురీళ్లు ఇప్పటికి పూర్తయినవి. శ్రీ కాంతారావు రాజనాల, హరనాథ్, చదలవాడ, బాలకృష్ణ, జ్ఞానలోచనరావు, రాజశ్రీ, ఛాయాదేవి, బేబి బాలసరస్వతి మున్నగువారు నటిస్తున్నారు

శ్రీ యుండవల్లి లక్ష్మీనారాయణ ఈ చిత్రం దర్శకుడు ఆయనే రచయితకూడా. సంగీత దర్శకుడు శ్రీ టి. వి. రాజు.

చంద్రకాంత స్వంత చిత్రం

దక్షిణభారత చలనచిత్రరంగంలోని నటి చంద్రకాంత స్వంతంగా రాధాపిక్చర్స్ పేరుతో ఒక సంస్థ స్థాపించి, ముత్తురామన్ నాయకుడుగా తను నాయికగా ఒక చిత్రం నిర్మిస్తున్నది.

అమెరికా పశ్చిమ రాష్ట్రాలలోని 'రెడ్ ఇండియన్' యుద్ధాన్ని ట్వంటియత్ సెంచరీ ఫాక్సువారు "ది డే కస్టర్‌ఫెల్" అనే పేరుతో చిత్రిస్తున్నారు



"పూజాఫలం" చిత్రంలో సావిత్రి, గుమ్మడి

చిన్న కథ

ఆడి తప్పని మాట

గుంతాన్ని చివరిభాగంలో స్కాట్లండులో "ఎడెర్‌బరో స్క్వేర్స్" అనేపట్టణం ఉండేది స్కాట్లండుదేశాన్ని పాలించినవారి దగ్గరనుంచి రక్షించడమే దాని ఆశయం. వీరిలోనే పిల్లవాన్ని లేవదీసే ఒకగుంపులోనుంచి బయలుదేరింది. వారి చెడుపనులనిబట్టి ఎంత కఠినమైన శిక్ష అనుభవించేందుకైనా ఎట్టుపడ్డ నలుగురు సైనికులు ధైర్యంగా విచారణకు ఒప్పుకొన్నారు. వారు న్యాయవిచారణకై ఎడిన్‌బర్గ్ భవనానికి తీసుకుపోబడ్డారు. వారిలో ఒకసైనికుడు తనని తీసుకువెడుతున్న సైనికాధికారితో తన వాపుకుమందుగా గ్లాస్గోలోని స్నేహితునితో తీర్చుకోవలసిన ఎన్నెంటని తెలియచేశాడు. తను తన అదృష్టానికి కట్టుబడి వున్నానని తెలిపాడు. తన మిత్రునితో అవసరం తీర్చుకోకపోతే తనకు శాంతిలభించ దన్నాడు. తనని కొద్దిగంటలసేపు విడిచిపెడితే తన మిత్రునితో పనిముగించుకొని, యథావిధిగా ఎడిన్‌బర్గ్ దోషులతో చేరతానని ప్రార్థించాడు.

అతడు ఇంకా యిలా అన్నాడు: "మీరు నన్ను చిన్నతనంనుంచీ ఎరుగుదురు. మీకు ఏవిధమైన అపవాదురానివ్వనని తెలుసు. పై అధికారులనుంచి మీకేవిధమైన అప్రతిష్ఠ రానివ్వను". అధికారి విని ఆశ్చర్యపడ్డాడు. కాని సైనికుని మాటలయందు అధికనమ్మిక వుండుటచే అతని కోరికని మన్నించాడు. సైనికుడు ఆ రాత్రే గ్లాస్గోకు తిరిగివచ్చి, తన పని ముగించుకొని తెల్లవారగానే, తన మాట నిలుపుకొనేందుకు బయలుదేరాడు. తను పారిపోయాడని అనుకొంటారని, దూరమని సంకోచించకుండా నిర్జనమైన ప్రదేశాలలోంచి ప్రయాణం చెయ్యసాగాడు.

కాని అనుకొన్న సమయానికి అతను రాలేకపోయాడు. ఎడిన్‌బర్గ్ ప్రక్కవూరికి సైనికాధికారి చేరుకొనేసరికి అతని ఆందోళన చెప్పనలవి కాదు. కాలాన్ని పొడిగించటానికి అతను నెమ్మదిగా వెళ్ళసాగాడు. కానిసైనికుడు రాలేదు. కాని యింక ఆలస్యం చెయ్యడానికి వీలులేక అతను న్యాయసభను చేరుకొన్నాడు. దోషులను వప్పగించడానికి సిద్ధంగా ఉండగా సైనికుడు తన ఉపకారికి ఏమైన అపకారం జరుగుతుందేమో నన్నభయంతో పరుగెత్తుకొంటూ వచ్చిపడ్డాడు.

ముందు న్యాయసభ నలుగురు సైనికులను కాల్చేయమంది. కాని ఒక్కరి శిక్ష మిగిలిన వాళ్ళని మారుస్తుందని, ఎక్కువ నేరంచేసిన వానినిమాత్రం తరువాతకాల్చమంది. కాని ఇతడు అన్నమాట నిలబెట్టుకొన్నందుకు మిగిలినవారితో అతనిని కూడా న్యాయాధికారులు వదిలివేశారు.

—అన్నంగి శ్యామలరావు, విజయవాడ—3.

రామకృష్ణపరమహంస సుభాషితాలు

ఈశ్వరభక్తియనునమృతమును సంపూర్ణముగా గ్రోలిన సత్పురుషుడు త్రాగుబోతువంటివాడు. అందుచేతనతడు సామాన్యపుమర్యాదల నెరుగక వర్తించుచుండును.

ఒంటిగా నున్నప్పుడు, అనగా—తాను చేసెడు దుష్కార్యము చూచి నిందించువారెవరు లేనప్పుడు సహితము నెవడు తప్పుగాని పాపముగాని చేయడో యతడే సాధువు, అతడే యోగి.

చేటయొక్క లక్షణ మేమనగా—చెడు పదార్థమును త్రోచివైచి, మంచిపదార్థమును నిలుపుటయే. సజ్జనుల స్వభావము నిట్టిదే.

నీభక్తివిశ్వాసములు నీలోనే యుంచుకొనుము అవి నీకడ గలవని చాటుకొనవద్దు. అట్లు చాటుకొందువేని నీకు మిక్కిలి నష్టము కలుగును.

ఇతరులెట్లు నడుచుకోవలయునని నీవుకోరుదువో ముందుగా నీ వట్లు నడచుకొనుము.

సూర్యుడు ప్రపంచమునకు వేడి, వెలుతురు నీయగలడు. గానిమబ్బుక్రమ్మినప్పుడు సూర్యుడు ప్రకాశింపజాలడు. అలాగే యహంకార మాత్మలో నుండునంతవరకూ భగవంతుడు హృదయము మీద ప్రకాశింపజాలడు.

గర్వము చెత్తవంటిది. బూడిదవంటిది. నీరు దానిమీద పడగానే యునికి పోవును. గర్వపూరితమైన హృదయముమీద ధ్యానములు ప్రార్థనలు పనిచేయవు

సేకరణ : కాశీ గురురాజారావు.
అనంతపురం.

మీకు తెలుసా ?

1. ప్రపంచములోకెల్ల పెద్ద గ్రంథాలయము ఎచ్చటకలదు ?
2. చైనీస్ ఏ సంవత్సరంలో ఒలింపిక్ గేమ్సులో చేర్చ బడెను ?
3. ఉపయోగములోనికి వచ్చిన మొట్టమొదటి టైపురైటరు ఏ కంపెనీ చేసినది ?
4. యూరపులో అన్నిటికంటె పెద్దదైన నది ఏది ?
5. మహమ్మదుయొక్క సమాధి ఏనగరములో ఉన్నది ?

జవాబులకు చివరికాలం చూడండి

బందరుశాఖ సమావేశం

డిశంబరు 29 వ తేదీ సాయంత్రము 3 గం.కు అడవి బాపిరాజు ఆర్ట్సు స్కూలులందు శ్రీ కె. ఎల్. నారాయణరా అధ్యక్షతన సమావేశము జరిగింది. ఉపాధ్యక్షులు శ్రీ జి. కె. సాయిబాబా గారు ఎల్లులను పరిచయము చేసినారు. కార్యదర్శి శ్రీ వి. రామారావు గారు కార్యవర్గ తీర్మానము ప్రవేశపెట్టినారు. జనవరి 26 వ తేదీన "శారద" అను లిఖితపత్రిక ఆవిష్కరింపబడును కె. ఎల్. నారాయణరావు, జి. ఎస్. రామారావు, పి. మల్లిఖార్జునరావు, ఎస్. అప్పయ్య, సోమేశ్వరరావు, ఎస్. వి. సుబ్రహ్మణ్యం, కుమారి బి. వి. ఎల్. వతి, గార్లతో సంపాదకవర్గ మేర్పడినది.

జనవరి 19 వ తేదీ మధ్యాహ్నము 2 గం కు కాంగ్రెసు భవనమునందు సమావేశము జరుగును. సభ్యులందరు సమావేశమునకు హాజరుకావాలి.

బాలవిహారం

నిదానమే ప్రధానం

(గత ఆదివారం సంచిక తరువాయి)

అప్పుడు వీరాచారి యధార్థం తెలుసుకొని పశ్చాత్తాపపడి అంతకు యిటువంటి ప్రజ్ఞావతి అయిన భార్య లభించినందుకు సంతోషించి ఆమెతో "మనకు యిక్కడే యింత ఆలస్యమైపోయింది చీకటిపడేలోగ మనం మీ తల్లిదండ్రుల వూరు చేరుకోవడం సాధ్యంకాదు. రాత్రి అడవుల్లో వుండే యే క్రూరమృగాలైనా మనను చంప వచ్చు. అందువల్లయిప్పుడు తిరిగి యింటికిపోయి మరొకమారు యెప్పుడైనా వెళ్దాము" అని చెప్పి యింటికి బయలుదేరారు. ఈమారు వారిదగ్గర చాలా బరువు వుండడంచేత యింటికి వెళ్లేటప్పటికి చీకటిపడింది. ఇల్లు సమీపిస్తుండగా అతను భార్యతో "నీవు పెరటిగుమ్మంనుండి యింట్లోకి వెళ్ళు. నేను వీధిద్వారంగుండావెళ్ళి మా తండ్రికి యీ బంగారం —వజ్రాలు మాణిక్యాలు చూపించి అన్నిసంగతులు తెలియచేస్తాను" అని చెప్పాడు. ఆ ప్రకారంగానే ఆమె పెరటిగుమ్మం నుండి యింట్లోకి వచ్చింది. సరిగా అదేసమయంలో నాగాచారి చేతిలో పెద్ద సమ్మెట పట్టుకొని యింట్లోకి ఏదో పనిమీద వచ్చాడు. ఆమెను చూడగానే అతను భయాశ్చర్యాలతో పుగ్గుడై యీ రాక్షసి తనకొడుకును చంపి తిని తననుకూడా చంపేందుకు వచ్చిందని తలచి తన చేతిలోని పెద్ద సమ్మెటతో ఆమె తలమీద బలంగా కొట్టాడు. ఆమె వెంటనే క్రిందపడి చనిపోయింది. ఈలోగా వీరాచారి లోపలకువచ్చి యీ దృశ్యంచూచి దిగ్భ్రాంతిచెంది కూలబడ్డాడు. తర్వాత నాగాచారి కూడా నిజంసంగతి తెలుసుకొని నిష్కారణంగా నిరపరాధి అయిన మంచికోడలిని చంపినందుకు చాల పశ్చాత్తాపపడ్డాడు.. కాని ఏమిలాభం ..

అందుకని మహారాజ మీరు తెలిపినవ్యక్తికి శిక్షవిధించేముందు అతను నిజంగా దోషియేనా అనేవిషయం పూర్తిగా విచారించటం అవసరము" అని విజయవర్మ తన తండ్రితో చెప్పి తన స్థావరానికి వెళ్ళిపోయాడు.

తర్వాత శాంతివర్మ విక్రమవర్మను పిలిపించి "కుమారా! నా గౌరవప్రతిష్ఠలను సంరక్షించమని బాధ్యత వప్పగించబడిన వ్యక్తి విశ్వాసఘాతుకుడై ద్రోహము తలపెట్టిన యెడల అతని కెలాటి శిక్ష విధించాలో నిస్సంకోచంగా నీ అభిప్రాయం చెప్పు" మని అడిగాడు.

విక్రమవర్మ కొంచెంసేపు ఆలోచించి "మహారాజా! అలాంటి వ్యక్తికి నిస్సందేహంగా శిరచ్ఛేదన చేయటమే తగినశిక్ష. కాని ఆశిక్ష విధించేముందు అతను నిజంగా ద్రోహియో కాదో బాగా విచారించటం శ్రేయస్కర" మని జవాబు చెప్పాడు.

"నీ అభిప్రాయాన్ని విశదంగా చెప్పు" మని శాంతివర్మ కోరాడు. అప్పుడు విక్రమవర్మ "రాజా! తొందరపాటువలన పూర్వము ఒక రాజు తన ప్రాణదాతని హతమార్చి తర్వాత పశ్చాత్తాపపడి చాలా విచారం చెందాడు. ఆవిషయం విన్నవిస్తాను. మీరు సావధానంగా వినండి" అని చెప్పసాగాడు.

"పూర్వం వైశాలరాజ్యాన్ని శూరసేనుడనే రాజు పరిపాలించుతూ వుండేవాడు. అతనికి ప్రజాపాలనయందుకంటె అడవి జంతువులను వేటాడుటయందే యెక్కువ అభిలాష వుండేది. అందుచేత ఆయన తరచు రాజ్యవ్యవహారబాధ్యతలను మంత్రులకు వప్పగించి తనఅనుచరులను తీసికొని అరణ్యాలకువెళ్ళి చాలా రోజులు వేటలో గడుపుతూవుండేవాడు. ఆతనివద్ద 'ధవళాశ్వ'మనే చక్కని గుర్రముండేది. అదికూడా వేటయందలి మెలకువలు బాగా గ్రహించి ఎంత క్రూరమృగాలు ఎదుర్కొనినా భయపడక శూరసేనునికి చాలా సహాయకారిగా వుండేది. తీక్షణమైన గ్రహింపుశక్తి కలిగివుండి రాజుగారిని అది చాలాసార్లు ఆపదలనుండి కాపాడింది.

ఒకమారు శూరసేనుడు ఆవిధిగా వేటకు వెళ్లి తన అనుచరులతో దట్టమైన అడవిలో ప్రవేశించాడు. అక్కడ అనేకరకాల పక్షులను, జంతువులను వేటాడి అలసిపోయాడు. ఇక విశ్రాంతి తీసుకోదలచి తన గూడారానికి వస్తుండగా ఆయనకు కొద్దిదూరంలో బాగా బలిసిన భయంకరమైన అడవిపంది కనపడ్డది. దానిని చూసినతర్వాత శూరసేనుడు ఆకలి, బడలికలనే మరచి దానిని చంప నిశ్చయించుకొని బాణం వేశాడు. అది గురితప్పింది. సరిగా పందికి తగలక తప్పించుకొని పారిపోయింది. దాని వెంట శూరసేనుడుకూడా ధవళాశ్వము నెక్కిపోయాడు. కాని ఆ పంది పొదలు, గుబుర్లు గుండా జొరబడి కీకారణ్యంలో ప్రవేశించింది. శూరసేనుడికి పట్టుదల, కోపము పెరిగి దాని ననుసరించి తనఅనుచరులకు దూరంగాపోయాడు. కాని చివరకు అది చిక్కకుండా ఎక్కడో మాయమైంది. శూరసేనుడు బాగా అలసిపోయాడు. ఎండ చాలా తీవ్రంగా వుంది. ఆయనకు ఆకలి, దాహం అపరిమితంగా వేయసాగాయి. కానిదగ్గరలో పూరుగానీ ఏరుగానీ వున్నజాడ కనపడలేదు. గుర్రంకూడా డస్సిపోయి దప్పికతో నడవలేకపోయింది. నీటికోసం శూరసేనుడు వెదుకసాగాడు కాని ఆయనకు కొలనుగాని మడుగుగాని, చివరకు కొండవాగు అయినా కనపడలేదు. ఇక్క తిరగా రేక ఆయన నిరాశచెంది ఒక పెద్ద చెట్టు క్రిందకు వెళ్ళి ధవళాశ్వంనుండి దిగి విశ్రమించసాగాడు. ఆ చెట్టు ... శూరసేనుని అంటుకొని ఏవో బిందువులు పడ్డవి. ఆయన తలెత్తి చూడగా పైనుండి యేదో స్వచ్ఛమైన ద్రవం కారుతుండటం కనపడింది. అది చూసి ఆయన చెట్టుపై కొమ్మలలోని యేదైనా ఒక తొర్రలో వాననీరు నిలచివుండి అదే యిప్పుడు ఒక్కొక్క చుక్కగా కారుతున్నదేమో అని భావించాడు. ఇరుకోకుండా యీ విధంగా నీరు దొరికినందుకు సంతోషించి దోసిలినిండిన తర్వాత త్రాగవచ్చుననే వుద్దేశంతో దోసిలిపట్టాడు. కొంచెం సేపటికి దోసిలి నిండిపోయింది. నిజానికి ఆకారుతున్న ద్రవము వర్షజలము కాదు. చెట్టుపైన ఎక్కడో ఒక పెద్ద త్రాచుపాము ఏదో కోపంతో తన కోరలను ఆ చెట్టుకొమ్మలకు వేసి కొట్టుతుండగా దాని కోరలనుండి కారుతున్న విషం యీవిధంగా బొట్లు బొట్లుగా పడుతున్నది. ఆ చెట్టుకు కొమ్మలు ఆకులు దట్టంగా వుండడంవల్ల ఆ విషసర్పం శూరసేనుడికి కనపడలేదు. అందువలన ఆయన అది వర్షజలమని భావించాడు. కాని ధవళాశ్వానికి మాత్రం అసలు సంగతి తెలిసిపోయింది.

రచన :
శ్రీ మానూరు రామకృష్ణారావు

ఏలాగైనా తన యజమాని ప్రాణాలను రక్షించాలని నిశ్చయించింది. అందుకని శూరసేనుడు సరిగ్గా తన దోసిలిలోని ద్రవము త్రాగుదామని చేతులు నోటివద్దకు తీసుకొని పోతుండగా ఒక్కమారు ఎగిరి ముందరకాళ్ళతో దూకింది. ఆకదలికకు శూరసేనుడు ముందుకు పడబోయి రెండు చేతులతో దాని కళ్లెం పట్టుకొన్నాడు ఆ సందర్భంతో అతని దోసిలిలోని ద్రవమంతా నేలపాలయిపోయింది. విపరీతమైన దాహం—బడలికతో వున్న శూరసేనుడికి ధవళాశ్వంయొక్క యీ చేష్టకు అపరిమితమైన కోపం వచ్చింది. ఒళ్ళు తెలియని కోపంతో అతని వివేచనాజ్ఞానం పూర్తిగా నశించిపోయి తనవద్దవున్న కత్తితో దాని మెడ నరికివేశాడు. వెంటనే అది చనిపోయింది. శూరసేనుడు మళ్ళా ఆ చెట్టు దగ్గరకు వెళ్ళి చూశాడు. ఇంకా ఆచెట్టుపైనుండి ద్రవము కారుతూనే వుంది. అది ఎక్కడినుండి కారుతున్నదోనని యీమారు అతను కొంచెం పరీక్షించి చూశాడు బ్రహ్మాండమైన కాలసర్పం కోరలనుండి సంతతధారగా స్రవిస్తున్న విషము ఆవిధంగా బొట్లుబొట్లుగాపడుతున్నదని ఆయన గ్రహించాడు. అప్పుడు ధవళాశ్వము ఆకస్మాత్తుగా చేసిన వింతచేష్టలోని అంతరార్థము గ్రహించాడు అది ఆవిధంగా చేసివుండనియెడల ఆయన ఆ విషమునే నీళ్ళని తలచి త్రాగివుండేవాడు. తన ప్రాణాన్ని కాపాడేందుకే ధవళాశ్వం ప్రయత్నం చేసినందుకు, తాను అవివేకంగా దానిని చంపినందుకు శూరసేనుడు చాలా విచారించాడు. కాని జరిగిపోయినదానిని గురించి విచారించి మాత్ర మేమి ప్రయోజనం వుంటుంది. కాబట్టి మహారాజా ఏవిషయాన్నైనా బాగా పూర్వాపరాలను విచారణచేయనిదే శిక్షించటం ధర్మంకాదని నాఅభిప్రాయము" అని విక్రమవర్మ చెప్పి తన స్థావరానికి వెళ్ళిపోయాడు.

* * *

తర్వాత శాంతివర్మ తన మూడవ కుమారుడైన వినయవర్మను పిలిపించి "కుమారా! నా గౌరవప్రతిష్ఠలను సంరక్షించమని బాధ్యత వప్పగించబడిన వ్యక్తి విశ్వాసఘాతుకుడై ద్రోహము తలపెట్టినయెడల అతనికి యెలాంటి శిక్ష విధించాలో నిస్సంకోచంగా నీ అభిప్రాయం చెప్పు" మని అడిగాడు.

వినయవర్మ తండ్రికి నమస్కరించి "మహారాజా! అలాంటి వ్యక్తికి నిస్సందేహంగా శిరచ్ఛేదన చేయటమే తగినశిక్ష. కాని ఆశిక్ష విధించే ముందు అతను నిజంగా ద్రోహియో కాదో బాగా విచారించటం శ్రేయస్కర" మని జవాబుచెప్పాడు.

"నీ అభిప్రాయము విశదంగా చెప్పు" మని తిరిగి శాంతివర్మకోరాడు. అప్పుడు వినయవర్మ "రాజా! పూర్వం ఒకరాజు తొందరపాటువలన తన ప్రాణసముద్దైన మిత్రుని హతమార్చి తర్వాత పశ్చాత్తాపపడి చాలా విచారం పొందాడు. ఆ విషయం విన్నవిస్తాను మీరు సావధానంగా ఆలకించండి" అని చెప్పసాగాడు.

పూర్వం కన్యాకుబ్జ రాజ్యాన్ని వీరసింహ మహారాజు ఏలిపాలిస్తూ వుండేవాడు. ఆయన సర్వప్రాణులను సమదృష్టితో చూసి ధర్మప్రభువని ఖ్యాతిపొందాడు ఆయన అంతఃపురంలో శుకసంతతికి చెంది అసాధారణ జ్ఞానసంపన్నత కలిగిన శుకరాజను ఒక చిలుక వుండేది. అది బహుభాషలలో మాట్లాడ నేర్చి గిరిగి తన వాక్చాతుర్యంతో వీరసింహుని ఎల్లప్పుడు ఆనంద పరుస్తూ వుండేది ఒకరోజు శుకరాజు ఏదో కార్యార్థం దూరంగా పొలములకు వెళ్ళగా అక్కడ దానికి తన తలిదండ్రులు కనపడ్డారు. బహుకాల వియోగానంతరం తమకుమారుని కలుసుకోవటంవల్ల వారు చాలాసంతోషించి శుకరాజును తమతో వచ్చి కొంతకాలం గడుపవలసినదిగా కోరారు. అందుకు శుకరాజు పూజ్యులారా! మీతో సంతోషంగా కొంతకాలం వుండటం నాకు కూడా యిష్టమే కాని నేను రాజాజ్ఞ లేనిది ఏమాత్రం యెక్కడకూ రాను. అందుకని నేను ఈరోజునే వారి సెలవుతీసుకుని రేపు వుదయం వస్తాను. మీరు కూడా రేపు యీ స్థలము దగ్గరకేరం" డని చెప్పి రాజనగరుకు వెళ్ళిపోయింది.

ఆ రోజు రాత్రి శుకరాజు వీరసింహునితో తన కోరిక తెలియబరచి తన తలితండ్రులతో వెళ్ళుటకు అనుమతి కోరింది. వీరసింహునికి శుకరాజు మీద అసాధారణ అనురాగముండుటవలన దీనిని వదలివుండటం యేమాత్రం ఇష్టంలేదు. కాని దాని కోరికను కాదనలేక అనుమతించాడు. మరునాడు శుకరాజు తన తలితండ్రులను కలుసుకొని వాళ్ళ దూరంలోవున్న వారి నివాస స్థలందగ్గరకు వెళ్ళింది. అక్కడ యీ మూడుపక్షులు ఆనందంగా కాలక్షేపంచేస్తూ సంతోషంతో గడుపుతున్నాయి. పదిహేనురోజుల తర్వాత శుకరాజు తన తలితండ్రులతో "పూజ్యులారా! నేను యిక నేరు కావలసిన సమయం వచ్చింది. మారాజుగారు నాకు పదిహేను రోజులు మాత్రమే సెలవు ఇచ్చారు. రేపు ఉదయం నేను రాచనగరుకు బయలుదేరాలి" అని చెప్పింది. వారు మారుమాట చెప్పలేక సమ్మతించి రాజుగారికి తమ జ్ఞాపకార్థమేదైనా ఒక అమూల్యమైన కానుక యివ్వదలచి అక్కడవున్న అమరవృక్షపు మధురఫలమొకదానిని తెచ్చి యిచ్చారు. ఈ ఫలము తిన్నవారు దేవతలలాగా యెప్పటికీ యౌవనవంతులై రూపలావణ్యాలతో వుంటారు. మరునాడు శుకరాజు అమరఫలం తీసుకుని, తలితండ్రులవద్ద సెలవుపొంది రాజనగరుకు బయలుదేరింది. లేత నోట పెద్దబరువుండటంవల్ల శుకరాజు ఆ రోజు రాజనగరుకు చేరుకొనలేకపోయింది. అందుచేత ఆరోజురాత్రి తన ప్రయాణం నిలుపుకొని ఒక పెద్దచెట్టుమీద విశ్రమించింది. కాని తన వద్దనున్న యీ అమూల్య అమరఫలాన్ని యెలా భద్రపరచాలో తెలియక ఆలోచిస్తుండగా దానికి ఆచెట్టులో ఒక పెద్ద తొర్ర కనిపించింది. ఆ ఫలాన్ని అందులోవుంచి అది కొమ్మమీద విశ్రమించింది. కాని ఆతొర్రలో ఒక పెద్ద త్రాచుపాము వుంటున్న సంగతి శుకరాజుకు తెలియదు. మంచి సువాసన వస్తున్న ఆఫలాన్ని తినదలచి ఆ పాము తన కోరలను అందులో గుచ్చింది. దానికి అది సాధ్యంకాలేదు. కాని దాని విషం ఆఫలమునిండా వ్యాపించుకొని పోయింది. ఈవిషయం శుకరాజుకు తెలియలేదు. (ఇంకా వుంది.)

మేము

జాబిలం వెర జాబిలం
రాణులం రేరాణులం
భావులం కలువభావులం
వయ్యారి భామలం గొల్లభామలం :
మెరిసే తారలం
ఇంట వెలిగే జ్యోతులం
లోకంలోని శాంతులం
చిన్న చిన్న వారలం :
గగనవీధిలో తిరుగాడుతాం
మెరుపులం, మేం పురుషులం
ఇంటనుండే దీపికలం
గోకులములోని గోపికలం :
మనసులోని మమతలం
కంటిలోని పాపలం
రకరకాల వింతలం మేం
కళ్ళలోని కాంతులం :
తోటలోని పూవులం
పువ్వులోని రేకులం
దేశంలోని వెలుగులం మేం
వెలుగు చూపే జిలుగులం :
పాప మెరుగని పాపలం
భయములేని బాలలం
పాటపాడే కోయిలలం
మాటలాడే చిలుకలం
అహింస చాటే హంసలం
రాయంచలం
శాంతికోరు సత్య మార్గులం
మేం ధర్మ చింతనిరతులం
గాంధి తాత శిష్యులం
దేశమాత భక్తులం :
ఆంధ్రమాత పుత్రికలం
మేం దేవదేవుని దాసులం.

—'శాంతిశ్రీ'
పిట్టలవారి పాలెం.

"నీకు ప్రయిజు వచ్చిందంటే ఆశ్చర్యం లేదు నాన్నా"

ఆరోగ్యబాలల ప్రదర్శనంలో ఫస్టుప్రయిజు పొందిన ఎస్. విజయశ్రీచౌదరి - రాజమండ్రి

'దీపపాత్రాభినయం'లా వుండే!

చిరంజీవి వెంకటేశ్వర్ - వారణాసి

మీకు తెలుసా జవాబులు

1. వాషింగ్టన్‌లో (యునైటెడ్ స్టేట్స్ లైబ్రరీ ఆఫ్ కాంగ్రెసు.)
2. 1924 లో.
3. ఇ. రిమింగ్టన్ అండ్ సన్సు ఇలియన్, న్యూయార్కు.
4. వాల్గా (సుమారు 12300 మైళ్ళు).
5. మదీనా.

—సేకరణ: ముళ్ళమూడి సత్యనారాయణరావు, విజయవాడ-7

తారాబలం-చంద్రబలం

12—1—1964 మొదలు 18—1—1964 వరకు

గ్రహస్థితి

మిథునంలో రాహువు, ధనుస్సులో బుధ కేతువులు, ధనుర్మకరాలలో సూర్యుడు, మకరంలో కుజ శనులు, కుంభంలో శుక్రుడు, మీనంలో గురుడు, వృశ్చిక ధను ర్మకర కుంభాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు

ప్రత్తి, నూలు వస్త్రములు—తేజీ, నూనెలు విత్తనములు — నిలుకడ, పసుపు—పెరుగుదలకు సూచన, కొనతగు సమయం.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ఏ విషయంలోను తొందర పనికిరాదు. ఆవేశాలకు లోనైతే ఆటుపైన పశ్చాత్తాపపడవలసి వస్తుంది. వ్యవహారిక రాజకీయ రంగాలలో మీ మాటకు గౌరవం లభిస్తుంది. సహవాస దోషాన కొన్ని నిందలను కూడా భరించవలసి వస్తుంది. చెడ్డవారియందు అభిమానం, స్వజనముందు భేదభావం తగదు. వయోధికులగు మాతాపితరులలో ఒకరి ఆరోగ్యం అంత బాగుండకపోవచ్చు. ఉద్యోగంలో మంచి మార్పులు రాదగు సమయం. వ్యాపారంలోనిదానం మంచిది.పోటీకనుపిస్తుంది. పట్టుదలలకు, ప్రతీకారాలకు సమయంకాదు. నూతన మార్గాలలో ధనాదాయ ప్రయత్నాలు శుభకార్యాలోచనలు సుఖంగా సాగుతవి.

వృషభం

(కృత్తి. 2,3,4పా., రోహి, మృగ.1, 2 పా.)

మధ్య మధ్య ఏవో ఆలోచనలను, ఆశలను కల్పించుకొనుచు మీపనులకు భంగం కలిగించుకోవద్దు. స్నేహితులవల్ల మీరు ఆశించినంతగా ఫలితం లభించదు. మీ శ్రమ ఫలితమే మీకు అక్కరకు వస్తుంది. వృత్తిమార్గాలలో గౌరవము, ఘనత లభిస్తవి. సాహితీ మార్గాలలో మీ సమర్థతకు తగిన అవకాశములు,పూజ్యత లభిస్తాయి. ఆదాయము పెద్దగా పెరుగకపోయినా అవసరములకు లోటుండదు. కుటుంబవిషయాలలో సుఖము, శాంతి లభిస్తవి. బంధు మిత్రులతో కలసి శుభ సంతోష కార్యాలలో పాల్గొంటారు.

మిథునం

(మృగ. 3, 4 పా. ఆరు, పున 1, 2, 3, పా.)

పరిస్థితులు ఆశాజనకంగా కనుపిస్తవి. కాని మీ అనుమానాలు, ఆత్మీయుల అభ్యంతరాలు కలిసి ముందుకు సాగనీయవు. చేయునది లేక అందివచ్చిన అవకాశాలను కూడా జారవిడువవలసి వస్తుంది. అందువలన కలిగే కష్టనష్టాలు ఏమీ ఉండవు ఉద్యోగ వ్యాపారములన్నియు యథాక్రమంలో సాగిపోవుచునే ఉంటవి. సంఘంలో మర్యాద మన్ననలు, మాట చలామణి బాగుంటవి. ఆదాయం పెద్దగా పెరుగకపోయినా అవసరములకు లోటుండదు. సాధ్యమైనంతవరకు ఇతరుల వ్యవహారాలలో మిత్రంగా యుండి గౌరవం దక్కించుకోవటం మంచిది. కుటుంబ విషయాలలో సుఖము శాంతి లభిస్తుంది.

కర్కాటకం

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

గ్రహస్థితి అనుకూలిస్తుందని తోచదు. మీ మనస్సులో కొన్ని యోచనలున్నా అవకాశంకొరకు ఎదురుచూడవలసివస్తుంది. మీ జాగ్రత్తవలన వ్యావహారికంగా రాబోవు చిక్కులను ముందుగా తొలగించుకోకలుగుతారు. వృత్తి వ్యాపారాలలో ఎదురు చూడని ఆటంకాలు సిద్ధమవుచు కార్యభారం పెరుగుచుంటుంది. ఉద్యోగంలో కొందరికి బదిలీకాగల సూచనలున్నవి. అధికారులతో వాదనలకు దిగటం మంచిదికాదు. ఎన్ని అవాంతరములు సిద్ధమవుచున్నా దైవానుగ్రహముచే తొలగిపోతవి. ఏదోవిధంగా ఆదాయం సమకూరి అవసరములు తీరుతవి. కుటుంబంలో పిల్లల ఆరోగ్యం అంత బాగుండదు.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ప్రతివిషయంలోనూ ముందుకు కొంత సాహసించి కార్యరంగంలోనికి దిగవలసివస్తుంది. మధ్యలో ఎన్ని ఆటంకాలు ఎదురవుచున్నా నిగ్రహించి ముందుకు పోకలుగుతారు. ఖర్చులు,శ్రమ విశేషంగా తోచినా తగు ప్రయోజనం పొందకలుగుతారు. సాధ్యమైనంతవరకు ఋణభారం పెరుగకుండా చూచుకొనటం మంచిది. నూతన వ్యాపార పరిశ్రమాభివృద్ధిని గూర్చిన పనులలో అనుకూలత లభిస్తుంది. ఉద్యోగములో అధికారము పెరిగే సూచన లున్నవి. సాహిత్యమార్గాలలో ధనాదాయము అందివస్తుంది. కుటుంబంలో శుభ సంతోష కార్యాలు నెరవేరుతవి. సంఘంలో అధికారవర్గంలో మీమాటకు గౌరవం లభిస్తుంది.

కన్య

(ఉ.ఫ. 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2, పా.)

గ్రహస్థితి కొంత అనుకూలతను సూచిస్తుంది. ఆర్థికస్థితి పెద్దగా పెరుగదు కాని, పేరు ప్రతిష్ఠలు బాగుంటవి. మీ శక్తి సామర్థ్యములు వినియోగించి బంధుమిత్రులకు అన్ని విధాల సాయం చేయకలుగుతారు. వ్యవహారరంగంలో మీమాటకు గౌరవం లభిస్తుంది. మీచేతికి విశేషంగా ధనంవచ్చి ఖర్చు అవుతుంది. సంతోష వార్త లందుతవి. శుభములగూర్చి ప్రయాణాలు సాగుతవి. ఉద్యోగ వ్యాపారాలలో క్రమాభివృద్ధి కనుపిస్తుంది. కుటుంబ విషయాలలో నిష్ఠుర మార్పిన సమస్యలు మనస్సును చీకాకుపరుస్తవి.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

ప్రస్తుతం మీపైనగల కార్యభారం నిర్వహించడం కొంచెం శ్రమగా తోస్తుంది. మధ్య మధ్య ఆరోగ్యలోపం ఆర్థిక లోపం కూడా అందుకు కారణమవుచుంటవి. ఉద్యోగంలో మీ మంచి తనాన్ని ఆధారం చేసుకుని శ్రమను కల్పించేవారుంటారు. యజమానులను మెప్పించటం కష్టం. సర్వ అవసరం. వ్యాపారంలో ప్రోత్సాహం లభిస్తుంది. అభివృద్ధికి చేయు యోచనలలో నిదానం తప్పదు. రాబడికి మించి ధనవ్యయమవుతుంది. ఇతరులకు ధనరూపంలో సహాయపడటం వంటి బాధ్యతలు తప్పనిసరి అవుచుంటవి. కుటుంబములో శుభ సంతోష కార్యాలు నెరవేరుతవి. సంఘ కార్యాలలో గౌరవం లభిస్తుంది.

వృశ్చికం

(విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)

రకరకాల ఆలోచనలతో మీ మనస్సును వ్యాకుల పరచుకోవద్దు. క్రమంగా అన్ని వ్యవహారాలు ఒక దారికి వస్తవి. నూతనప్రయత్నములకు అనుకూలత, అధికారుల ఆదరణ లభిస్తుంది. నూతనోద్యోగములు ప్రాప్తిస్తవి. రాబడి ఖర్చులు కూడా విశేషంగా ఉంటవి. బంధువుల శుభ సంతోష కార్యాలలో పాల్గొనవలసివస్తుంది. ఉద్యోగ, వ్యాపారాలు ప్రోత్సాహంగా సాగిపోతవి. ఆదాయం పెద్దగా పెరుగదు కాని, గౌరవస్థితి మాత్రం ఘనంగా ఉంటుంది. కుటుంబ విషయాలలో సుఖము, శాంతి లభిస్తవి. సంతోష వార్తలు అందుతవి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఏ విషయంలోను తొందరపడి ఒక నిర్ణయానికి రాకూడదు. సమయోచితంగా వ్యవహరించుట మంచిది. ఈ సమయంలో మీరు యథార్థం మాట్లాడినా ఇతరుల దృష్టిలో విరుద్ధంగా తోచి, విరోధాలకు దారితీస్తవి. ఉద్యోగ, వ్యాపారాలు ప్రోత్సాహంగాసాగి పోతుంటవి. హోదా అధికారాలు బాగుంటవి. రాబడికి మిట్టిలోపంలేకపోయినా, ఖర్చులు మీ శక్తిని పరీక్షిస్తుంటవి. బయటపడకుండా ఏదోవిధంగా సమర్థించుకొనుచు ముందుకు పోకలుగుతారు. తలవనితలంపుగా ద్రవ్యము సమకూరి తొందరలు తీరుతవి. సంతోషవార్తలు తెలుస్తవి. కుటుంబంలో అనవసర విషయాలపై చర్చలు పెరిగి అశాంతికి దారితీస్తవి. ఆరోగ్యం శ్రద్ధగా చూచుకొనుచుండాలి.

మకరం

(ఉ. షా. 2,3,4 పా., (శవ., ధని. 1,2 పా.,)

కొంత ప్రతికూల వాతావరణం కనుపిస్తున్నా మీస్థితికి ఏవిధంగాను భంగం ఉండదు. సాధ్యమైనంతవరకు ఇతరుల వ్యవహారములలో జోక్యం కలిగించుకోవద్దు. ప్రస్తుతం వృత్తి మార్పుకుగాని స్థిరమార్పుకుగాని తలపెట్టకండి. ఉద్యోగవ్యాపారాలలో ఒకదానికి ఒకటి సంబంధించక కార్యభారం పెరుగుతుంది. కాని ఫలితం బాగుంటుంది. తలవనితలంపుగా ద్రవ్యము సమకూరి తొందరలు తీరుతవి. కుటుంబంలో దైవకార్యాలు నెరవేరుతవి. యంత్రములను వాహనములను ఉపయోగించుకొనుటలో జాగ్రత్త అవసరం. కుటుంబంలో పెద్దల ఆరోగ్యం అంతబాగుండదు.

కుంభం

(ధని. 3,4 పా., శత., పూభా. 1,2,3 పా.)

అన్నివిధాలా జాగ్రత్త చూపవలసిన సమయం అవకాశం చూచుకోకుండా భారమైన పనులకు దిగవద్దు. ఇతరులకు అప్పులిచ్చుట హామీలుండుట మంచిదికాదు. డబ్బులిచ్చి విరోధం కొని తెచ్చుకోవద్దు. ఉద్యోగములో విరోధులను ఒకకంటకనిపెట్టుచూ ఉండాలి. వ్యాపారం లాభదాయకంగానే వుంటుంది. అత్యాశకు మాత్రం పోకండి. క్రొత్తవారిస్నేహం, కోరిన సాయం లభిస్తుంది. శుభవార్త లందుతవి. ప్రయాణసూచన లున్నవి. ప్రస్తుతం మీసరిస్థితులలో ఎట్టి మార్పులుతలపెట్టకండి. దుబారా ఖర్చులను తగ్గించటం — ఆరోగ్యంశ్రద్ధగా చూచుకొనటం ముఖ్యం. కుటుంబవిషయాలలో కొంత అసంతృప్తి తోస్తుంది.

మీనం

(పూర్వాభాద్ర 4 పా., ఉత్తరాభాద్ర, రేవతి)

ఎవరినీ అతిగా నమ్మవద్దు. మీజాగ్రత్తలో మీరుండాలి. అనుకోనని విధంగా ద్రవ్యము సమకూరుతుంది. తలచిన పనులు, ప్రయాణాలు జయప్రదంగా నెరవేరుతవి. భాగస్వామితో (భాతృవులతో) ధనసంబంధంగా కలహ ప్రసంగాలు రాగల సూచన లున్నవి. ఓర్పు మిగుల అవసరం. నూతననిర్మాణాదికార్యకలాపాలలో, వ్యాపార పరిశ్రమాభివృద్ధిని గూర్చిన పనులలో మీధనాన్ని విశేషంగా వినియోగింపవలసివస్తుంది. తగినప్రయోజనం పొందకలుగుతారు. ఉద్యోగాభివృద్ధి, నూతనోద్యోగప్రాప్తి. కుటుంబంలో శుభసంతోషకార్యాలు నెరవేరుతవి.



ప్రాతినిధ్యంలేని ప్రదేశాలలో స్టాకిస్టులు, ఏజెంట్లు కావలెను.
రాజా నిట్టింగ్ కంపెనీ, పో. బా. నం. 24, తిరుపూర్, ద. ఇం.

గాంధీపథం

(5 వ పేజీ తరువాయి)

(1) "కూరలు నీళ్లలో కడుగుతారు కదా? ఆనీ మనుష్యులు తిరిగే దారులంపై పోయవచ్చునా?

(2) "మీరు తొట్టిలో స్నానం చేస్తారు ఆ నీటిని మనుష్యులు తిరిగే రస్తాపై పోయవచ్చునా?"

బాపూజీ వ్రాశారు.

(1) "కూరలు కడిగిన నీళ్లలో కాస్తో కూస్తో మట్టి అంటిఉంటుంది. అందుచేత ఆ నీళ్లు రస్తా మీద పోయటం మంచిదికాదు. చెట్లకు పోయవచ్చును. ఎందుకంటే, వాటికి ఎరువు లభిస్తుంది.

(2) "నేను స్నానంచేసిన తొట్టినీటిలో ఏమీ ఉండదు. నిస్సందేహంగా రస్తాపై పోయవచ్చును."

తప్పు టైము

గాంధీజీ ఒక్క నిమిషం సమయాన్నయినా వీరు పోనివరు. ప్రతి నిమిషం లెక్కప్రకారం గడుపవలసిందే. ఆయనసమయంవిలువ అలాటిది. కాలం ఆయనకు దైవస్వరూపం. అందుచేతనే కాలం విషయంలో ఆయన కంత పట్టుదల, పూజ్యభావమున్నూ. వీరులు ఖడ్గం ధరించినట్లు బాపూజీ ఎల్లప్పుడూ మొలలో గడియారం ధరిస్తారు. అది ఒక లిప్త తేడాకూడా రాకుండానడుస్తుంది. ఈగడియారంపైనే ఆశ్రమ సమయం నడుస్తుంది. ప్రతిదినం బాపూజీ గడియారాన్నిబట్టే ఆశ్రమం గోడగడియారం దిద్దుతారు. ప్రతిరోజు ఆశ్రమసమయాన్ని ఈ విధంగా సరిదిద్దే బాధ్యత ఆచార్య భన్సాలీజీకి అప్పగించారు.

ఆచార్య భన్సాలీజీ పైవిశిక్షణకు మించిన క్రమపద్ధతి కలవాడు. ఆయనసూర్యుని యంత తీక్ష్ణమైనవాడూ, అంతక్రమంతప్పని స్వభావం కలవాడున్నూ. నిత్యం తెల్లవారు జామున నాలుగు గంటలకు గంటకొట్టి ఆయన ఆశ్రమాన్ని మేల్కొల్పుతారు. నాలుగుగంట అంటే నాలుగు గంటలే. ఒక క్షణం అటు ఇటు కాదు.

సాయంత్రం ప్రార్థనం రోజూ 7—45గంటలకు ఆవాహ్నమవుతుంది. ప్రార్థన కాగానే బాపూజీతోబి ఎకాయెకి కుటీరానికి వెళ్తారు. దాదాపు తొమ్మిది గంటల దాకా ఆశ్రమ వాసులతో మాట్లాడుతూ కూర్చుంటారు. బాపూజీ కుటీరానికి చేరగానే భన్సాలీజీ, చేత అలారం గడియారం పట్టుకొని, అక్కడకు వస్తారు. కమాండరు ఎదుట సిపాయి నిలిచినట్లు లీవిగా, నిరరుగా నిలుస్తారు. అక్కడ ఉన్న వారెవరో ఒకరు బాపూజీకి చెబుతారు. అప్పుడప్పుడు బాపూజీయేవారి రాకను చూస్తారు. బాపూజీ కూడా నడుము సిరారుగా నిలిపి, లొంటిని ఉన్న గడియారం పంక చూస్తారు. ఎనిమిదికి పది నిమిషాలు తక్కువనో, ఐదునిమిషాలు తక్కువనో, అప్పుడెంత టైమైతే అంత చెబుతారు. భన్సాలీజీ టైము సరిదిద్దుకొని వెళ్లి పోతారు. ఆదివాస్ వందలి గోడ గడియారంకూడా అదే ప్రకారం దిద్దుతారు. తాను సరి దిద్దుకొన్న అలారం గడియారం టైము ప్రకారం తెల్లవారు జామున సరిగా నాలుగు గంటలకు గంట మ్రోగించి ఆశ్రమాన్ని మేలు కొల్పుతారు.

ఏ కారణం చేతనోగాని, ఒకనాడు, టైము దిద్దుకోవటానికిభన్సాలీజీ, బాపూజీ దగ్గరకు వెళ్లటం పడలేదు. టైముచూచి రావలసిందని ప్రభాకర్‌జీకి చెప్పి పంపారు. కాకాజీ ఆజ్ఞను శిరసావహించి ప్రభాకర్‌జీ బాపూజీ కుటీరానికి వెళ్లారు. బాపూజీ అప్పుడెవరితోనో మాట్లాడుతున్నారు. మైమరగి వారిసంభాషణ భంగం చెయ్యటమెందుకని ప్రభాకర్‌జీ, బాపూజీని సమీపించి, వంగి, వారి లొంటినవ్రేలాడుతున్న గడియారం చూచారు. అప్పుడు ఎనిమిది గంటలకు పది నిమిషాలు తక్కువగా ఉంది. ప్రభాకర్‌జీ భన్సాలీ కాకాజీ దగ్గరకు వచ్చి టైము చెప్పారు. "ఎనిమిది గంటలకు ఇరవై నిమిషాలు తక్కువ" అన్నారు. అదే ప్రకారం భన్సాలీజీ గడియారం దిద్దుకొన్నారు. ఆదివాస్‌లోని గోడగడియారం కూడా దిద్దారు.

తమ గడియారం టైము ప్రకారం మరునాటి వేకువ వేళ భన్సాలీజీ మేలు కొలుపు గంట కొట్టారు.

గంట కొట్టగానే, బాపూజీ, లేచి మంచం మీద కూర్చుంటారు. కాని, అంతకుముందే ఆయన మేలుకొని ఉంటూ ఉన్నట్లు ప్రభాకర్‌జీ చాలా పర్యాయాలు కనుగొన్నారు. అలాగే పడుకొని, వారు ఏమి ఆలోచిస్తుండేవారో! ఆశ్రమమంతా మైమరచి నిద్రిస్తున్న ఆ సమయంలో, ఆయన ఆలోచనలు ఏ దివ్యపథాలలో సంచరిస్తూ ఉండేవో!

ఎన్ని ఆలోచనలలో ఉన్నా కాలం యొక్క స్పృహ ఆయనను విడువదు. గంట ఆలస్యంగా కొట్టినట్లు గుర్తించే గుర్తించారు. గంటవిని వారి చుట్టు పడుకొన్న ఆశ్రమ వాసులు లేచారు. "ఈ టైము పది నిమిషాలు వెనుక ఉంది" చిరునవ్వునవ్వుతూ బాపూజీ వారితో అన్నారు. ప్రభాకర్‌జీ ఈ మాట విన్నారు. అప్పుడు గుర్తు తెచ్చుకొన్నారు. తాను బాపూజీ గడియారాన్ని చూచి నప్పుడు, ఎనిమిదికి పది నిమిషాలు తక్కువగా ఉంది. తాను, భన్సాలీజీతో ఎనిమిదికి ఇరవై నిమిషాలు తక్కువని చెప్పారు. ఆ పది నిమిషాల తేడాయే ఇది.

ఆనాడు 24—7—1941 తేదినాడు తాను బాపూజీకి పంపిన డైరీలో ఈ పదినిమిషాల పొరబాటును ప్రస్తావించి, అది తనపొరపాటు వలననే జరిగిందని ప్రభాకర్‌జీ వ్రాశారు. ఒక్కొక్కనాడు తీరిక ఉండక, ఆశ్రమవాసుల డైరీలను బాపూజీ చూడరు. డైరీలు ఆశ్రమవాసులకు వాపసు వస్తాయి. మళ్లీ ఆరోజు వ్రాసి పంపుతారు. ఇలా అవి వెళ్తూ వస్తూ ఉంటాయి. ఒకరోజు చూడకపోయినా, మరొక రోజు, క్రిందటి అన్ని రోజుల దిన చర్య బాపూజీ చదివి, తాము చెప్పవలసిందేమైనా ఉంటే వ్రాస్తారు లేకుంటే సంతకం చేసి పంపుతారు. 1941జులై నెల 24, 25 తేదీలలో బాపూజీ ఆశ్రమ వాసుల డైరీలు చూడలేదు. 26వ తేదీని చూచారు. ఆ తేదీ సంతకంతో ఇలా వ్రాశారు.

"స్థితప్రజ్ఞుడు కాదలచినవాడు, ప్రతి విషయంధ్యానపూర్వకంగా చేయవలసివుంటుంది. ఒకని మరపువల్ల సమాజం మొత్తంపై చెడు ప్రభావం కలుగుతుంది. ఏది నీవు తప్పని చెబుతున్నావో అది జరుగ కూడదు"

—శ్రీ ఊట్ల కొండయ్య

పుస్తక పరిచయం:

అమృత సంతానం

[గోపీనాథ మహాంతి ఒరియా నవలకు పురిపండా అనువాదం]

ప్రచురణ—(1963) సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ, పక్షమున అల్లేడ్పల్లి అండ్ కో వారు నిర్వహించినది. పుటలు:600. వెల:రు 7—50 నయాపైసలు.

శ్రీ హరేకృష్ణ మెహతాబ్‌గారు, ఈ పుస్తకానికి పరిచయ వాక్యాలువ్రాస్తూ "ఒడియా సాహిత్యంలో ఇది సర్వోత్కృష్టమయిన రచన అని వేరే చెప్పనక్కరలేదు. ... 'అమృతసంతానం' భారత దేశంలోని, నేటి ఉత్కృష్ట నవలల్లో ఒక్కటి అనే నా అభిప్రాయం. సాహిత్య అకాడమీ మన్ననకు యిది యెంత అయినా తగివున్నది" అన్నారు.

ఈ నవలను గురించి మెహతాబ్‌గారుచెప్పిన దాంట్లో అతిశయోక్తి ఏమాత్రమూ లేదు. నిజానికి ఆయన ఎంతో ముఖమాటముతో కనిసపుపాగడ్తనే వ్రాశారు. "ప్రపంచ సాహిత్యములో ఉత్తమ శ్రేణికి చెందిన నవలల్లోఒకటి" అని అంటే ఈ నవలకి న్యాయం జరిగేది.

నవలలో అసాధారణమయిన కథ అంటూ ఏమీ లేదు. లోకోత్తరమయిన పాత్రలు ఏమీ లేవు. అద్భుత సంఘటనలేమీ లేవు. యిది కొండ కోనల్లో నివసించే "కోదు" జాతి అనాగరికుల జీవిత యాత్రను వర్ణించే నవల. అమెరికాలో రెడిండియనులనుగురించీ, ఆఫ్రికాలోనీగ్రో జాతులను గురించీ, ఉత్తర ధ్రువంలో వుండే "ఎస్కిమో"లను గురించీ—ఆంగ్ల సాహిత్యంలో అనేక నవలలు వచ్చాయి. ఆ కోవకు చెందినదే ఈ నవలకూడాను.

రాతియుగపు మానవుడు, తిండికోసం వేటాడుతూ, పచ్చిమాంసం తింటూ, తనూ తన సంసారమూతప్ప యితర ధ్యాస లేకుండా, ఉండే మనస్తత్వంలోంచి, — "మొహెంజోదారో"—"హ్యాటభాసెన్" యుగాల పట్టణనిర్మాణ నాగరికతకు మారే లోపుగా,—మధ్యమెట్టుగా,—కొండజాతి సంఘ జీవనానికి కట్టుబడ్డాడు—ఈ సంఘ జీవన విధానం భూమండలంలో అక్కడక్కడ నిలబడిపోయింది. పరిమితమైన తెగలలో, బాహ్య ప్రపంచకంతో సంబంధంలేని ప్రదేశాల్లో ఈ సంస్కృతి శాశ్వతమయిపోయింది. చుట్టుప్రక్కల ప్రదేశాల్లో నాగరికత వృద్ధిపొందినా, ప్రభుత్వాలు మారినా, వాటన్నిటినీ, నిర్లక్ష్యంచేసి, ప్రతిఘటించి ఈ మధ్యయుగపు సంఘ నియమాలనే మన్నిస్తూ వచ్చాయి కొన్ని జాతులు. వాటిల్లో "కోదు" జాతి ఒకటి. ఒడిశా (ఒరిస్సా) దక్షిణప్రాంతంలోవున్న కొండల దొంతరుల మధ్యచిన్న చిన్న పల్లెలలో నివసిస్తున్న జాతి అది. అగాధమయిన లోయల్లో—సముద్రానికి 3000 అడుగుల ఎత్తున, కీకారణ్యం అంచుని గుడిసెలు కట్టుకుని, గోచీలుపెట్టుకుని, చలినీ వానినీ లెక్కపెట్టకుండా జీవిస్తున్న జాతి అది. అరణ్యానికి అగ్ని పెట్టి—కొండ చరియలమధ్యమధ్య కాస్తమట్టి ప్రదేశం చేసి, నాగలిలేని ధాన్యాన్ని గుంజ ... జాతి అది. అడవిలో నిత్యమూ ఎదురుపడే పులినీ, అప్పుడప్పుడు ఊడిపడే "ఫారెస్టు" అధికారినీ—పూజలు చేసి అంచాలుపోసి వెనక్కి వెళ్ళ గొట్టగలిగినజాతి. "ధర్తనీమాత" (ధరిత్రీ మాత)నీ, "ధర్ము" (సూర్యుడు) దేవుణ్ణీ ఆరాధించే జాతి. భీముదేవుడికీ (వర్షదేవుడు) ఇన దేవతకీ పూజలు చేసే జాతి.

"మనిషి జీవితం నీటి బుగ్గ. గంభీరంగా జీవనం ముందు నిలబడితే, తలతిరిగిపోతుంది—'సూర్యుణ్ణి చూసి మనిషి తేజోభిక్ష అడుగుతాడు. గాలిని బలం కోరతాడు. మట్టినించి ఓర్పు అర్థిస్తాడు"—మనిషికి మర్యాదా, మాటకి విలువా కలిగిన జాతి. ఎంతటి కుగ్రామానికయినా ఒక కుల పెద్ద (సావోంతా) వుంటాడు. అతని మాటకు తిరుగు లేదు. అయితే అతనువుప్పుడూ నియంత కాలేదు—సంఘంలో చాలామంది అంగీకరించేలాగవుండేది అతని నిర్ణయం.నిష్పక్షపాతంగా వుండేది అతని తీర్పు. సంప్రదాయం స్మరంగావుండేది అతని జీవనం—అతను విరామం ఎగా ఏనాడూ మాటాడలేదు. అతడు సంఘానికి మార్గదర్శి—కాని సంఘం అతను ఏదేవుపడవాలో సూచిస్తూనే వుండేది. అతను ఆ సూచన పాటిస్తూనే వుండేవాడు. సంప్రదాయమే అతనికి సర్వ దేవతలూను. "ప్రాచీనతముందు తలవంచి గౌరవమును భావిస్తాడతడు. జీవనం కంటే సంస్కృతే గొప్పదని భావిస్తాడు—జీవనం ఒక్క మనిషిది, సంస్కృతి అక్షయమైనది. గోష్ఠికి చెందినవాడతడు. అతడి వెనక ఒకజాతితాలూకు సంస్కృతి చరిత్రవుంది. దానికిముందు అతడున్నాడు."

"పెళ్ళిళ్లల్లో పెద్దవాళ్ళ జోక్యం వుంటుంది—కాని వధూవరులలో ఎవరిష్టపడక పోయినా పెద్దవాళ్ళు నిర్బంధించరు. మగవాడు వేటగాడు—బలవంతుడు—కొండని పిండి ధాన్యం పండిస్తాడు. బల్లెం పుచ్చుకుని పులిని ఎదిరిస్తాడు. ఆడదాన్ని బలవంతంచెయ్యడు. పెళ్లి అయిన తర్వాత కూడా, ఆడది—"నా కిష్టంలేదు" అని విడాకులు గౌరవంగా సంపాయించుకోగలదు. అయినా ఆ సంఘంలో స్వేచ్ఛావృత్తి లేదు. "కోదు నిఘంటువులో 'వేశ్య'అనడానికి మాట లేదు." ఆ పదానికి అవసరం కలగలేదు—"ఎర్రకంకర రోడ్డూ, బాహ్యప్రపంచపు సభ్యతా" ప్రవేశించిన చోట్లమాత్రం వేశ్యఅనే పదమూ, దాని తాలూకు "జాతిని నాశనం చేసే అగ్గిలాంటి రోగమూ" ప్రవేశించాయి. కానీ కోదులు తమరకాన్ని నిష్కల్మషంగా వుంచుకున్నారు. ఈ భావాలు మనుష్యులజీవితాలను గురించిన దీ నవల.

శ్రీ గోపీనాథమహాంతిగారు సంవత్సరాలు తరబడి వీరి మధ్య తిరిగి, వారి అలవాట్లనీ, విరుమాలనీ, మనస్తత్వాలనీ, అత్యంతసానుభూతితో అర్థంచేసుకుని ఆ సంఘాన్నీ, ఆ వ్యక్తుల్నీ ఈ నవలలో చిత్రించారు.

ఉరికే ఉబుసుపోక ఎక్కడినో ఏది పేజీలు చదివినా, యాదాలాపంగా వున్న చదువరిక్కూడా ఎక్కడో కొండలమధ్యవున్నట్లనిపిస్తుంది. చుట్టుప్రక్కల నెమళ్లు ఆడుతుంటాయి. ఆ పల్లెల్లో వున్న ధాండా (పెళ్లికాని యువకులూ, ధాంఙీ (పెళ్లి కావలసిన యువతులు) పరాచకపు పాటలు పాడుకుంటూ నాట్యం చేస్తుంటారు. "దివుడు సావోతా" పరాయివూరినుంచి వచ్చిన అతిథులకు విందుచేసి, కల్లు అందిస్తూంటాడు. ఎక్కడి కక్కడికి, ఏ పేజీ కాపేజీ కనికట్టుచేసిచదువరిని కొండల మధ్య దింపేస్తుంది. వేటకి వచ్చిన కోదు, అతని కళ్లబడిన మృగాలూ చదువరికి కనిపిస్తూంటాయి. "కొంచెం మలుపు తిరిగితే చాలు. అనేక రకాల జంతువులు కనిపిస్తాయి. అందులో కొన్ని మనుషులకడుపుల్లోకి వెళ్ళిపోతాయి. కొన్ని మనుషుం మనుషుల్లో వుండిపోతాయి."

ఇంతటి అద్వితీయమైన రచనని, భాషాంతరీకరణంచెయ్యడం సులభం కాదు. దాదాపు అసాధ్యం—కాని శ్రీ పురిపండా అప్పలస్వామిగారు ఈ దుస్సాధ్యమయిన కార్యాన్ని విజయవంతంగా సాధించారు. ఆయన మహాభారతాన్ని తెనిగించడంకంటె, ఈ నవల తెనిగించడంవల్లే ఎక్కువ ప్రజా సేవ చేశారు. సాధారణంగా తర్జుమాలలో భాష హింసపడుతుంది. మూలంలోని భావంలో అంతో యింతో తరుగువస్తుంది. కాని ఈ నవలలో ఏదీ జరగలేదు. పైగా అతి మధురమయిన తెనుగు పడికారంలో, ఆదికావ్యంలో వున్నకవితాగాంభీర్యం నిలబడింది. యిదే, యింగ్లీషులో ఇంతటి సమర్థమయిన అనువాదం జరిగివుంటే—ప్రపంచసాహిత్యంలో బహుమతి సందుకునే పుస్తకం అయివుండేది.

సాధారణంగా వర్ణనలు నవలల్లో కథాగమనానికి అడ్డువస్తాయి. అప్రస్తుతంగా, అసందర్భంగా వుంటూంటాయి. కానీ ఈ నవలలో ప్రతివాక్యమూ పాత్రపోషణకీ, పరిస్థితి వివరణకీ తోడ్పడుతూంటుంది. పైగా, అది సంస్కృతసమాసప్రదర్శనమాత్రమయిన వర్ణన కాదు. జీవ మున్న కవిత్వం. కథా గమనానికి అతిముఖ్యమయిన హంశాలవివరణ, మనస్తత్వాల విశదీకరణ—యివన్నీటికి, నవలలో వర్ణన ఏ తీరుగ వుండాలో ప్రమాణికప్రాయంగా అమిరిం దీ నవలలో.

ఆరువందలపేజీ లున్న ఈ గ్రంథంలో కవిత్వ ధోరణిలేని ప్రకరణం లేదు. పేజీ లేదు.

ఉదా:"సరుబు సావోతా" వూరి పెద్ద, వూరిపెద్దబుర్ర, సర్దారు: అన్నీ—అంచేత 'సావోతా' అతడు. తన గోష్ఠిలో 500 మంది కోదు లున్నారు. ఇంతమందికీ వీరుల తలమానికం 'సరుబు సావోతా'. అతడు రాజువాడు, రైతు: కాని కోదుల సర్దారు, 'సావోతా' అతడు గోచీ పెడతాడు.....అయినా బతికించాలన్నా, చంపెయ్యాలన్నా అతడుసర్దారు. కోదుల నమ్మిక ప్రకారం రైతు దరిద్రుడేఅవుగాక, రాజుకంటె అతడి ఆభిజాత్యం అధికం.

రాజు తమ్ముడు—కోదు అన్న. రైతుఅన్న: అన్న గుర్రం ఎక్కడంకోసం రువ్వ విరిచి తేవడానికి వెళ్లాడు. యింతలో తమ్ముడు గుర్రం ఎక్కి ఉడాయించాడు. ఆనాటినుంచీ అతడు రాజయాడు. తమ్ముడు దగాకోరు. అన్నకి న్యాయంగా రావలసిన రాజ్యం లాక్కున్నాడు, గద్దె ఎక్కి కూచున్నాడు. అన్న రైతు. అన్న కోదు. అన్న సరుబుసావోతా. రాజైన తమ్ముడి విరోధం క్షమించడం నేర్చుకొన్నాడు. తమ్ముడంటే అంతా యింతా ప్రేమ కాదు. మన్యం కొండలాగ ఉన్నత మయినవాడు కోదన్న, ఆకాశంలాగ ఉదారుడు.

కాలం గడిచిపోతూవుంది. కోదన్న తనకొండ మీద కూలిపోతున్న గుడిసెలో కూచుని ఏడ్చేవాడు. అతడి వీపుమీద నిప్పువాతలు. మనసులో పుండు. కడుపులో ఆకలి. కాని వోర్చు కోవడం నేర్చుకున్నా డతడు. అన్నీ సహించే 'ధర్తనీమాత' పెద్దకొడుకు కోదన్న—"

ఇదీ వర్ణనల విశిష్టత.

"పుయు" (పువ్వు) అనే స్త్రీ కొండమీదికి చితుకు లేరడానికి వెళ్లింది. నిండు చూలాలు, నొప్పులొచ్చాయి—ఒక నీడని ఒడిపుండి ఒంటరిగా పిల్లాణ్ని కంటుంది. కొన్నిగంటల 'అయోజ్ఞ' పాకరంవచ్చి ఆ నెత్తురుముద్దని చూసుకుంటుంది. ఒక రాయి పెకిలి బొడ్డుకోస్తుంది. నదితో మునిగి స్నానం చేసుకుంటుంది. ఊళ్లోకి ప్రవేశించడానికి ఓపిక కలిగేటందుకు ఒకచోట కూర్చుని విశ్రాంతి తీసుకుంటుంది, పిల్లాణ్ణి ఒళ్లో పెట్టుకుని.

"కొండమీద చావుతో ఎప్పుడు పోరాడిందో 'పుయు'కి జ్ఞాపకం లేదిప్పుడు. అది ఏ యుగాల మాటో? సూర్యుడిలా ఎర్రగా వుండే కొడుకు ముఖంచూసిం దామె. ఇదే తన బతుకులో ఉదయం. కొడుకుతల్లి తాను, సౌభాగ్యవతి. ఇవాళ తాను ఒక పిల్లాడితల్లి. ఆమె ధర్తనీ, ధర్ము తన ఒళ్లో వున్నాడు"

ఐహికంగా గాని, ఆముష్మికంగా గాని యింతకంటె గంభీరమయిన ఆలోచన ఏం వుంది? ఇంతకంటె స్వభావసిద్ధమైన వర్ణన సాధ్యమా?

ఇద్దరు రచయితలూ, నిజంగా పరకాయప్రవేశం చేశారా అనిపిస్తుంది.

మరోచోట, 'పుబులి' అన్న అమ్మాయి—యింకో పల్లెలోవున్న యువకుణ్ణి వరించి అతనితో వెళ్ళిపోతుంది. రాక్షసవివాహం వాళ్ల సంప్రదాయంలోవుంది. "కోదు ప్రేమ వాళ్లది. బలిష్టమయిన దేహాలు వాళ్లవి. ఆడది సంతానం కంటుంది. పులీ, చలీ, పున్న వాళ్ల దేశంలో నేల దున్ని మనుషులపతాకం నిలబెట్టడంకోసం యిద్దరూ కలసి సంతతి నిలబెడతారు."

"మిణిఆకా(వంశంపేరు)పొకీనా(పిల్లాడిపేరు), సరుబుసావోతా (తాతగారిపేరు), వంశధరుడు మానవసంతాన మతడు. దుఃఖం, దైన్యం రోగం పరాధీనతా అన్ని విషాలు కలిసిన అమృతం అతడు. అన్నీ అతడు అరిగించుకుంటాడు."

"ఇన్ని దుర్దినాల్లో ప్రకృతి యింత విరోధిస్తున్నాకూడా, మానవుడి అజేయమయిన మనస్సు మేలుకునే వుంటుంది. అతడి కల్పనా, అతడి ప్రాణమూ జాగరూకతతోనే వుంటాయి. మనిషి రుషి, స్థితప్రజ్ఞుడు."

ఒక్కొక్కవూరికి ఒక్క "డిసారి" వుంటాడు. అతడు నక్షత్రాల వేపు చూసి యోగం నిర్ణయిస్తాడు. ఊరికి జ్యోతిషు డతను. అతను యోగం నిర్ణయించకపోతే ఏపనీ జరగదు. ఒక రోజున అమితవ్యాకులంతోవున్న "పుయు"ని చూస్తాడు.

"మనస్సు మార్చుకో, మరిచిపో, ఆనందం కోసమే మన జన్మ. స్వయంగా కలిగించుకోకపోతే మనకి బాధ కలిగించటం ఎవరి తరమూ కాదు. లోకంలో దుఃఖంలేదు."

"మరిచిపో, దుఃఖంలేదు"—అతనిమాటేనా యిది? నిజమేనా?— చుక్కలమాట అది. ఆకాశంమీది మాట—అంతే!. రక్తమూ, మాంసమూ వున్న మనిషి నోటిమాట కాదిది—

• • •

"ఉదయిస్తూన్న సూర్యుడివేపు చూస్తూ మెల్లిగా తనలోతను గొణుక్కుం దామె.

"జీవనంలో రుచివుంది—చావులేదు, దుఃఖం లేదు—"

• • •

ఇదీ "అమృత సంతానం" అన్న నవల—సార్థకం!

సాహిత్య అకాడమీకి, పురిపండా అప్పల స్వామిగారికి జోహార్లు!!!

విజ్ఞాన వేదాంత శాస్త్రాలమధ్య...

(5 వ పేజీ తరువాయి)

'మయా సర్వ మిదం ప్రోక్తం
సూత్రే మణిగణా ఇవ'

జగత్తులోని సృష్టికి సంధానకర్త పరమాత్మ. పూలదండకు దార మెట్లు ఆధారమో అట్లే పరమాత్మ సకలజీవులకు ఆధారభూతుడు. శాస్త్రకారుడు అణువునందలి అవ్యక్తశక్తిని వ్యక్తపరుస్తాడు. కాని ఆశక్తిలో ఐక్యము పొందుటలేదు. ఆ శక్తియందేఐక్యము పొందినచో అదేముక్తి, అదే మోక్షము. ఈ ఐక్యము విజ్ఞాన వేదాంత శాస్త్రముల సహాపాత్యములుగా గ్రహించినప్పుడే సంభవిస్తుంది.

విజ్ఞానశాస్త్రాన్ని అధ్యయనం చేసినవాడు దివ్యజ్ఞానం కలిగియుంటాడు. అట్టివానికే మనఃపరిపక్వత యుంటుంది. ఆతని ఆలోచనాశక్తి అద్భుతమయినది. ఆతని దివ్యజ్ఞానము ఉత్కృష్టమైనది. శాస్త్రకారుడు ప్రాపంచిక విషయాలతో అట్టే సంబంధం ఏర్పరచుకొనడు. సుఖదుఃఖ జయాపజయాలతో ఆతనికి సంబంధములేదు. ఆతడు ద్వంద్వాతీతుడు. వస్తుపరిశోధనయే ఆతనిపరమావధి. అతనికి యితర శ్రమలైన ఆలోచనలేవియు వుండవు. అంటే శాస్త్రజ్ఞుడు కర్మయోగి. ఆతని పరిశోధన కర్మభూయిష్టమైనది. శాస్త్రజ్ఞుడు నిష్కామ కర్మ చేయును. ఫలాపేక్ష శూన్యము. ప్రత్యక్ష కర్మయందే ఆతని బుద్ధి లగ్నమైయుండును.

"కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు"

శాస్త్రకారుడు గూడ కర్మయోగివలె కేవల కర్మయందే అధికారము కల్గియుండును. ప్రతి విజ్ఞాన శాస్త్రవేత్త ఒక వేదాంతి. మోక్షమార్గములో సర్వోత్తమ మయినది కర్మమార్గము. అందువలన శాస్త్రజ్ఞుడు మోక్షము పొందుటకు కర్మమార్గాన్ని అనుసరిస్తాడు. అంటే విజ్ఞాన వేదాంతశాస్త్రాలమధ్య అవినాభావ సంబంధమున్నదన్నమాట.

'యే యథా మాం ప్రపద్యంతే
తాం స్తథైవ భజా మ్యహం'

ఎవ్వరు ఏవిధముగా భజిస్తే వారి కావిధంగా పరమాత్మ ప్రత్యక్ష మవుతాడు. పరమాత్మ ప్రత్యక్ష మవటమంటే సత్యము బోధపడుట. కాబట్టి విజ్ఞానశాస్త్రరీత్యా ప్రకృతి సత్యాన్ని గ్రహించుట సులభసాధ్యము.

కాని నేటి మానవుడు తత్వశాస్త్రమును తరిమితరిమి కొట్టుచున్నాడు. నేటి శాస్త్రజ్ఞుడు ఆకసమునందు మేడలను మిద్దెలను నిర్మించాడు. ఫిరంగులను తయారొనరించాడు. విషవాయువులను ప్రయోగించినాడు. అపూర్వ ఆగ్నేయాస్త్రములను సిద్ధమొనరించినాడు. ప్రపంచముచుట్టు తన బాహువులను పెనవేసియుంచినాడు. రాసులు రాసులుగా ధనమును ప్రోగొనరించినాడు. ఈ రాసులను గొలబోయునది స్వార్థము. ఈ రాసులనుండియే యిపుడు గుండుదెబ్బలు వెడలుచున్నవి! వీనిని గుండెలందిముడ్చుకొనిన సౌధములు పేలిపోతున్నాయి, మను చున్నవి! బాహ్యాంతరంగిక వాతావరణము విషవాయువులతో,కారుపొగలతోనిండియున్నది. ఈ విద్యారపునాగరకత తన్నుచూచి తానులికిపడుటలేదా?నేటిశాస్త్రజ్ఞుడు మానవ కల్యాణానికంటె మానవజాతినాశనానికి తోడ్పడుతున్నాడని గ్రహించుటలేదా? నేటి రాజకీయపు టలజడులు ప్రజలలో అస్థిరత్వము, యుద్ధభయము, శాస్త్రజ్ఞానిలో ఆధ్యాత్మికభావములేదని చెప్పుటలేదా? ఈ ప్రవాహాన్ని అడ్డగించకపోతే మానవ జాతే నాశనమయ్యే ముప్పున్నదని గ్రహించుటలేదా? మానవుడు తన జ్ఞానాన్ని సక్రమమైన మార్గములో నుపయోగించుటకు గాను మానవ సంబంధమైన, ప్రకృతి సంబంధమైన, భగవత్సంబంధమైన జ్ఞానము అవసరమని తెలియదా?

విజ్ఞానశాస్త్రం మానవకల్యాణానికి ఉపయోగపడాలి. ప్రాచీన కాలమునుండి భారతీయుడు తత్వమయుడు. కావుననే ఎన్నెన్ని సీలుగు లాతనినెడబట్టి సులుముచున్నను తన యాత్మను పరమాత్మకు సంధించి, తన మహత్త్వమును కాపాడుకొనుచున్నాడు. భారతీయుడు విజ్ఞానశాస్త్రమునకు చేయుదగు కృషి ఆధ్యాత్మికకృషి. దీనికి నేటి మానవునిలో వక్రబుద్ధి నశించాలి. స్వార్థపరత్వము నాశన మవ్వాలి. శాస్త్రస్వతంత్ర్యాన్ని కల్గించుటానికి ఒక దివ్యపురుషుడు ఉండాలి. పరమాత్మయే విజ్ఞాన వేదాంత శాస్త్రజ్ఞానములగల దివ్యపురుషుడుగా అవతారమెత్తి, శాస్త్రవేత్తలను మానవుని సక్రమమార్గమున నడిపించి, లోక వినాశనానికి తోడ్పడు దుష్టశక్తులను లణచు నని జ్ఞానయోగములో చెప్పబడింది.

పరిత్రాణాయ సాధూనాం
వినాశాయచ దుష్కృతామ్
ధర్మసంస్థాపనార్థాయ
సంభవామి యుగే యుగే.

వెన్నెల నీడ

(సాంఘిక నవల)

రచన: శ్రీవిడియాల చంద్రశేఖరరావుగారు, ప్రచురణ: (1963) నవ్యకళావని పబ్లికేషన్సు, మచిలీపట్టణం,

పుటలు: 152—వెల:250 నయాపైసలు.

నవలలంటే చెవికోసుకునేవాళ్లు— యిది చదివితే రెండు చెవులూ కోసేసుకుంటారు. నవలలంటే పథ్యపు మెతుకులలాగా కలికేవాళ్ళకి కూడా యీ నవల చదివితే, రుచిపుట్టుకొస్తుంది.

152 పేజీలలోయింతమంచి కథవ్రాయడం సులభం కాదు. కథ ఆరంభించటం, ఎంతో అమాయకంగా— యిద్దరు మెడికల్ కాలేజీ స్టూడెంట్సు ప్రేమించుకోవటంతోటే ఆరంభిస్తుంది. కాని వాళ్ల శీలానికి శీలు చెడదు. ఈ పవిత్రత అస్వాభావికంగా వుండదు. ఆ తర్వాత అన్నీ అపూర్వ సంఘటనలే? ప్రతి వ్యక్తీ చదువరి కుతూహలాన్ని రేకెత్తించేలాగ మాట్లాడతాడు. ప్రవర్తిస్తాడు.

అష్టకష్టాలూపడి, వెసులుబాటు లేకపోయినా, అప్పులు చేసి, కూతుర్ని మెడికల్ కాలేజీలో ప్రవేశ పెట్టిన తల్లి—కూతురికిన్నిల్లెని లెక్కచెయ్యకుండా, ఆమె ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకోనివ్వడు సరికదా, 'తను నిశ్చయించిన వరుణ్నే పెళ్లి చేసుకోమని నిర్బంధిస్తుంది. వన్నాగాలు వస్తుంటుంది. అంతవరకూ మమకారమే పోలకపోసిన తల్లి యిలా మూర్ఖంగా ప్రవర్తించటం అర్థంకాదు—ఆశ్చర్యం కలిగిస్తుంది—ఒక్కొక్కప్పుడు అస్వాభావికం అని కూడా అనిపిస్తుంది. ఆ సమయంలో ఆవిడ కథానాయకకి కన్నతల్లి కాదని చదువరికి వ్యక్తమవుతుంది. అంచేత ఆవిడంటే రోతపుడుతుంది. కాని అంతట్లో మరో సంగతి బయట పడుతుంది. ఆవిడ కన్నతల్లి కాకపోయినమాట నిజమేకాని, కన్నతల్లికి ప్రాణ స్నేహితురాలు. ఆవిడకి మరణ సమయంలో కూతుర్ని కాపాడతానని ప్రమాణం చేసిన ఆప్తురాలు. ప్రేమించి పెళ్లి చేసుకుని, పేదరాలుగా వుండిపోయి అష్ట కష్టాలు పడ్డ తల్లి బ్రతుకే కూతురికి ప్రాప్తించకుండా వుండటానికని, ప్రేమవివాహానికి తన అంగీకారం నిరాకరిస్తుంది.

అప్పుడు మళ్లీ ఈ పెంపుడు తల్లిమీద చదవరికిసాను భూతి కలుగుతుంది.

యిట్లాగే ప్రతి పాత్ర విషయమూకూడాను. కథా గమనములోనూ, శిల్పములోనూ, ఏకక్షణాని కాక్షణం క్రొత్త క్రొత్తమెలికలు అతిలాఘవంగా సాధించారు రచయిత. సాంఘిక నవలలో డిటెక్టివ్‌నవలలోవుండేటంత వేగం పుట్టించారు.

సినిమాలకి కథలకోసం—క్లైమాక్సుకోసం సప్తసముద్రాలూ గాలించేవారు, ఈ నవల చదివితే చాలా వుపయోగం కలగ వచ్చు.

దేవానాం ప్రియ

(నాల్గు యవనికల నాటకం)

రచయిత:శ్రీ కె. వి. ఆచార్య:ప్రచురణ: (1963) ప్రజ్ఞాసాహితి, కడప:76 పేజీలు, వెల:రెండు రూపాయలు.

అశోక చక్రవర్తి, కళింగ ప్రభువుని యుద్ధములో పడించినిమ్మట, మనఃపరివర్తనమును పొందిన యితివృత్తము. శ్రీ తిరుమలరామచంద్రగారు పీఠికలో వివరించినట్లు, ఈ ఘట్టము యిదివరలో అనేక పర్యాయములు నాటక యితివృత్తమయినదే. అయినప్పటికీ, శ్రీ కె.వి. ఆచార్యగారు మరియొకసారి రచించారు. అది ఆయన తెనుగవగా గాకుండా, చదువరుల భాగ్యంగా రూపొందింది. ఈ రోజుల్లో అపురూపంగా గాని కనిపించని భాషా మాధుర్యము, ఉదాత్తత ఈ నాటకానికి గౌరవం తీసుకొచ్చాయి. చదువుకోవటానికి, రంగస్థల ప్రయోగానికి కూడా అనువుగావుంది. అర్థమవుతుంది. పైగా గంభీర్యగావుంది. యిందు 7గురు పురుష పాత్రలు. స్త్రీ పాత్రలేదు. అయినా నాటకం రసవంతంగా ఉద్వేగంగా వుంది.

ఆధునిక రంగస్థల సాంకేతిక సదుపాయాలను ఉపయోగించుకోవడానికి వీలుగా దృశ్యాలని సూచించారు. సంగీతమూ, దృశ్యమూ పరస్పర సహకారముతో భక్తి కన్నెట్టేలాగా రచించారు.

అశోకునిలో మొదటనున్న నిర్దయ, అహంకారమూ బౌద్ధ సిద్ధాంత ద్వేషమూ, క్రమేణా ఒక్కొక్క అనుభూతి ఏర్పడినకొద్దీ, మాయమయిపోయి, ఆయనలో అహింసా భూత దయా ప్రతిష్ఠించుకుంటాయి.

చదివిన వాళ్లకి చూడాలనీ, చూసినవాళ్లకి చదవాలనీ ఆసక్తి కలిగించే బహుకొద్ది నాటకాలలో యిది ఒకటి.

గాడితప్పిన జీవితాలు

(కథల సంపుటి)

రచయిత: శ్రీవుల్లాభొట్ల వెంకటేశ్వర్లు, ఎం. ఏ. బి. ఇడి., ప్రచురణ విజ్ఞానప్రవంతి: ఖమ్మం, పేజీలు 98. వెల:రూ 1—50న.పై.

యిందులో మూడు కథ లున్నాయి. ఒకదానికంటె ఒకటి బాగున్నాయి. మొదటి కథప్రారంభంలోనే ఔత్సుక్యతను రేపుతుంది. రెండవ కథ ముగింపు ఆశ్చర్యాన్ని పుట్టిస్తుంది. 3వ కథ ఆద్యంతమూ రసవత్తరంగా వుంది.

వుల్లాభొట్లవారు పదినంవత్సరాలుగా అనేక రకాలయిన గద్యసాహిత్యరచనలు వ్రాశారు.నవలా రచనలో సిద్ధహస్తులని ఈ చిన్న కథలో కూడా వ్యక్తమవుతుంది. అయినా కథానికల ప్రత్యేక శిల్పాన్ని ఆకళింపుచేసుకుని, అందులోనూ ఉత్తేజిత సాధించాలనే పట్టుదల, ప్రయత్నమూ కనిపిస్తున్నాయి. "గురు దంపతులు" అన్న 3వ కథలోఆయన అసాధారణ ప్రతిభ ప్రదర్శించారు యిందులో ప్రతి పాత్రా, ప్రతి వాక్యమూ, తెనుగు తనాన్నీ, ఆధునిక జీవితాల్లో వుంటున్న సమస్యలనీ, అతిస్వాభావికంగా చిత్రించారు. కథ చదువుతుంటే కొంచెం సేపటిలో చదువరిపాత్రలతో ఐక్య మయి పోతాడు. యింతకంటె రచయిత సాధించగలిగిన విశిష్టత ఏముంటుంది?

యితర భాషలలోకి తర్జుమా చెయ్యటానికి తెలుగు కథల కోసం వెతికేవారు. యిది ఒకసారి చదవటం అవసరమే!

ప్రచారకులు, ఈచిన్న పుస్తకం వేసి, సరసమైన ధరలో తెలుగు చదువరులకు అందచేయటం శ్లాఘించవలసిన విషయం.

—జగన్నాథ్

జ్యోతిర్బిందువు

జ్యోతిర్బిందువు ఆధునిక రష్యన్ నవల. రచన: వ్లాడిమిర్ డుడిన్ట్సెవ్, తెలుగు సేత: బి.వి. సింగరాచార్య, ప్రకాశకులు: కల్యాణ ప్రచురణలు, 16/17 గుజరాతీలా లేక్, మద్రాస్—5 వెల:రూపాయి.

నేటి రష్యాలోని కఠోర జీవన నీతిని ప్రస్ఫుటించు ఈ చిన్ననవల, మానవజాతిశ్రేయో కథా పరిణామాన్నిగురించి,భవిష్యత్తునుగురించీ కొన్ని కొత్త సిద్ధాంతాలను కూడా నిర్వహించింది. తెలిసినవాడికి తెలియదు., తెలియనివానికి తెలును అన్న మన ప్రాచీన పారమార్థసత్యాన్ని, ఈ నవలలో డుడిన్ట్సెవ్ సూత్రప్రాయంగా ధ్వనింప చేస్తాడు. కర్తవ్య నిర్వహణ చేస్తున్నానన్న భ్రమలో తొందరపడుతున్న ఒక రష్యన్ సైంటిస్టు కథ ఇది. అతడు లంతాలం క్రింది,చెప్పుకోతగినది ఏమిచేయలేక పోయినానని, వలవల ఏడుస్తాడు. ఎప్పుడయినా ఒక మానవుడు అతనిచేయిపట్టుకొని గుండెకుదురు తప్పేలాగు కరచాలనంచెయ్యాలని, మరి మరీ అతడుకోరు కుంటాడు.

పాఠకులస్థాయినిబట్టే,ఒక్కొక్కరికి ఒక్కొక్క విధమయిన ధ్వని స్ఫురిస్తూఉండడం, ఈ నవలలోని విశేషం. ఇందులో రెండుపాత్రలు ప్రధానంగా కనుపిస్తాయి. అనేక దుష్కార్యాలను చేసి, తరువాత మానవజీవితాన్ని ఉజ్వలమయం చేయడానికి, ఉదాత్తమార్గానికి దిగిన గజదొంగ ఒకడు. గతంలోచేసినపాపాలకుపరిహారంగా,మంచిగా గావారిని- కమ్యూనిస్టు నాయకులను ఇతడు స్ఫురింపజేయవచ్చు. రెండవపాత్ర, మృత్యువుకు సాంకేతిక మయిన గుడ్లగూబపాత్ర.

ఈ నవలలో ఇంతకుముందు పాశ్చాత్యంలో కూడ సామాన్యం కానిబిక క్రొత్తశిల్పాన్ని డుడిన్ట్సెవ్ వాడుకచేశాడు. తెలుగు అనువాదంకూడా చక్కటి శైలిలో తృప్తికరంగా ఉంటుంది. ఈనవలను తెలిగించిన శ్రీ బి. వి.సింగరాచార్యులు, ఈ పుస్తక ప్రచురణకు సహకరించిన దక్షిణ భాషా పుస్తక సంస్థవారూ, అందరూ కడు అభినందనీయులు. చదువదగినినవల జ్యోతిర్బిందువు.

—ఆ. గో.

పుల్‌వరు చరిత్ర

వినా బ్రౌన్ బేకర్ రచించిన నికిర్స్ అండ్ డైక్సుకు శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి బి. ఏ అనువాదం. క్రౌన్ సైజు 128 పేజీలు. వెల రూపాయిన్నర. ప్రాప్తిస్థానం : అద్దేపల్లి అండ్ కో, సరస్వతీ పవర్ ప్రెస్, రాజమహేంద్రవరం.

నారసింహా లేహ్యం

శీఘ్రస్ఖలనము — మేహము, నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బలమును, శక్తివృద్ధి కలిగించును. 20 తు. రు. 3—50.

రోజాపుష్ప లేహ్యం

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. రు. 1—25, పోస్టేజి ప్రత్యేకం. క్యాటలాగు ఉచితం. పి. సి. ఏ. అండ్ కో, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, వెల్లూరు.

మెషీన్లు

త్రిగేసేకులు, గుంజీలు, దువ్వెన్లు, పెయింటు, సిరా, ఆటవస్తువులు, సబ్బు, మెంటు బిళ్లలు, బిస్కట్లు, అట్ట, టిన్—కంటైనర్లు, వాష్‌లైన్ ఉండలు, ఫార్మస్యూటికల్ బిళ్లలు, ఆయింట్‌మెంట్లు, పౌడర్లు, చర్మసాఫు లేత్లు, షేపింగ్, డ్రిల్లింగ్ మరియు బుక్‌బైండింగ్, కొద్దవని మెషిన్లు, కుమ్మరి మెషిన్లు,కాన్‌ఫెండింగ్ మెషిన్లు, బెలింగ్ పెన్, మోటారు ఇంజన్లు, పంపులు వగైరా లభించును.

ORIENTAL MACHINERY
P-12, Mission Row Extn., Calcutta.

సొగసైన కురులు

రీటా
ఎపుగా, అందంగా జుట్టును పెంచుతుంది

ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి.

వీటో కంపెనీ, మద్రాసు.

R-20 TG



ఫిలిప్స్

PHILIPS

నోవోసోనిక్
రేడియోలు

అందమైనవి
నమ్మకమైనవి
నాణ్యమైనవి

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు:
వెహాడెన్ ఆటో స్టోర్సు
విజయవాడ-1.

బ్రాంచి:
విజయవాడ-2.
...గుడివాడ.

సోషలిజం తీర్మానంపై ప్రజలలో ప్రచారం

కాంగ్రెస్ సభ్యులకు శ్రీ నందా విజ్ఞప్తి

గోపబంధునగర్, జనవరి 10:— ప్రజాస్వామ్యం, సోషలిజంపై కాంగ్రెస్ మహాసభ ఆమోదించిన తీర్మానంపట్ల ప్రజలలో అనుకూల వాతావరణాన్ని కల్పించడానికై కాంగ్రెస్ సోషలిస్టు సమితి సభ్యులు ఇప్పటినుంచి కృషిచేయాలని హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ సోషలిస్టు సమితి సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రజలనుండి వస్తున్న లేనిపోని దేశంలో సోషలిజం పురోగమించే అవకాశాలు పుష్కలమని శ్రీ నందా స్పష్టంచేశారు.

మహాసభ ఆమోదించిన తీర్మానాన్ని పరిశీలించి ఇప్పుడు దేశంలో సోషలిస్టు సమాజ స్థాపనకు అవసరమైన వాటినన్నిటిలో అందులో పేర్కొనబడినట్లు తెలియగలదని శ్రీ నందా అన్నారు.

సోషలిస్టు కార్యక్రమాన్ని అమలుజరపడానికి పలుగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సంస్కరించాలని మిశ్రమసిద్ధాంతములు చాలమంది సభ్యులు సూచించారు. ప్రభుత్వోద్యోగులు మొదలైనవారు ఇప్పటికీ సోషలిస్టు పద్ధతిలోవారు ఆలోచించడం లేదని అందుచేత ప్రజలు అప్రమత్తులై ... సభ్యులు సూచించారు.

సోషలిస్టు సమాజంలో ప్రతివ్యక్తి మొత్తం సమాజం శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని స్వయంగా ఆలోచించాలని, ఏకాగ్రతతో అందులో స్థానం లేదని, దేశంలో సోషలిస్టు భావాల వ్యాప్తికై సభ్యులు కృషిచేయగలరని ఆశిస్తున్నానని శ్రీ నందా తన ప్రసంగంలో పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రజలకు విజ్ఞప్తి

గోపబంధునగర్, జనవరి 10:— నిష్ప్రయోజనము, నిరర్థకము అయిన అల్లర్లు జరుగకుండా చూడవలసిందని కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడురాత్రి పశ్చిమ బెంగాల్ ప్రజలకు ఒక విజ్ఞప్తి చేశారు.

శ్రీ నందా పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ, పరిస్థితిని గురించి ఎప్పటికప్పుడు తాము పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని అడిగి తెలుసుకుంటున్నామని తెలియజేశారు.

"పోలీసు సహాయంకాని, మరెట్టి సహాయం కాని చేయడానికి మేం ప్రయత్నిస్తున్నాం" అన్నారాయన.

పశ్చిమ బెంగాలులో అల్లర్లు త్వరలోనే అంతం కాగలవని తాము అనుకుంటున్నామని, ప్రజలు తమ అభ్యర్థనను విని వీటిని విరమిస్తారని ఆశిస్తున్నామని, తూర్పు పాకిస్థాన్‌లో పరిస్థితిని చక్కదిద్దడానికి మార్గం ఇది కాదని ఆయన పక్కాణించారు.

పశ్చిమ బెంగాలులో పోలీసు కాల్పులనుగురించి ప్రశ్నించగా, అందుకు శ్రీ నందా, రాష్ట్ర ప్రభుత్వం అట్టి చర్యలకు పూనుకోవలసిన పరిస్థితి వచ్చిపడిందనీ, ప్రజలు ప్రశాంతంగా ఉండేటట్లు చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన కలదని పేర్కొన్నారు.

అధికధరలకు వ్యతిరేకంగా కార్మికుల ఆందోళన

శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రకటన

హైదరాబాద్, జనవరి 10:— నిత్యజీవితావసర వస్తువుల ధరలను పెరగనీయని విధంగా తగిన చర్యలు ప్రభుత్వాన్ని కోరుతూ నేటినుంచి 12 వ తేదీవరకు దేశవ్యాప్తంగా కార్మికులు ప్రదర్శనలు జరుపుతారు అని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి ప్రకటించారు.

ఆ ఉద్యమంలో ఈ మూడు రోజుల ఉద్యమంలో అన్ని రంగాల కార్మికులు ఆందోళన సాగించగలరని శ్రీ సత్యనారాయణరెడ్డి అన్నారు. జీవన వ్యయ సూచికతో కరువుభత్యాన్ని ముడిపెట్టాలని ఢిల్లీ వెళ్ళిన నిర్ణయంపట్ల శ్రీ సత్యనారాయణరెడ్డి హర్షం వెలిబుచ్చారు.

అధికధరలకు వ్యతిరేకంగా దేశమంతటా అంటోన్న ఆందోళన సమయంలో రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ప్రదర్శనలు జరపడానికి ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కౌన్సిలు సభ్యులు నియమించింది.

శ్రీ సత్యనారాయణరెడ్డి, పార్లమెంటుసభ్యుడు శ్రీ పి. లక్ష్మణదాసు నిన్న కార్మికమంత్రి శ్రీ ... కార్మికుల కోర్కెలు గురించి చర్చించారు. ఇటీవలనే మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ఏర్పాటు ముగించుకొని వచ్చిన ఏమంతరం ఉన్నతస్థాయితో సమావేశాన్ని ఏర్పరచి ఈ సమస్యను పరిష్కరించగలనని శ్రీ గురుమూర్తి కార్మిక ప్రతినిధులకు హామీయిచ్చారు.

వినోదపుపన్నునుండి మినహాయించబడే నాటక సంఘాలు

సిఫార్సుకై అకాడమీకి అనుమతి

హైదరాబాద్, జనవరి 10:— వినోదపుపన్నునుండి మినహాయించడానికి వీలయిన నాటక సంఘాలను, సభలను సిఫార్సు చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రదేశ్ సంగీత నాటక అకాడమీకి అనుమతి యిచ్చింది.

జనవరి 31 నాటికి రాష్ట్రంలోని రిజిస్టరయిన నాటక సంఘాలు, సభలు అకాడమీకి దరఖాస్తులు పంపుకోవచ్చు.

రాష్ట్రంలో బలవర్ధక ఆహార పదార్థాలు

ఆర్థికసహాయానికై శిశుసంక్షేమనిధి అధికారులతో చర్చలు

హైదరాబాద్, జనవరి 10:— రాష్ట్రంలో బలవర్ధకాహార పథకాలను అమలుజరపడానికి అవసరమైన సాంకేతిక సహాయం నిమిత్తం రెండున్నరలక్షల డాలర్లమేరకు సహాయాన్ని పొందడానికై సమితి శిశుసంక్షేమనిధి అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రతింపులు కొనసాగిస్తున్నది. హైదరాబాద్‌లో వున్న ఏడుగురు శిశుసంక్షేమనిధిసంస్థ అధికారులు ఈ చర్చలలో పాల్గొంటున్నారు.

గత మూడుసంవత్సరాలుగా అమలుజరుగుతున్న బలవర్ధకాహార పథకాలను రాష్ట్ర ప్లానింగ్ మంత్రి శ్రీ చెన్నారెడ్డి,యితర ప్రభుత్వాధికారులు సమీక్షించారు.

ఎపంజిలికల్ చర్చిల సమైక్యత

సికింద్రాబాద్ సభలో నంద్యాల బిషప్ సూచనలు

హైదరాబాద్, జనవరి 10 :— ఉత్తర భారతప్రాంతం, పాకిస్థాన్, సింహళంలలోని ఎవంజిలికల్ చర్చీలన్నీ దక్షిణభారతంలోని చర్చి ఆఫ్ సౌత్ ఇండియావలె ఒకే చర్చిగా ఏర్పాటు చేయనగునని నంద్యాల బిషప్ రెవరెండ్ వెంకట రామయ్య తన ఆశాభావాన్ని ప్రకటించారు.

ఇందుకు అవరోధాలు చాలావున్నా, ఇది చాలా సునిశితమైన విషయం అయినప్పటికీ ఐకమత్యం సాధించి ఒకే చర్చిని ఏర్పాటుచేయడం సాధ్యం కాగలదని ఆయన తన విశ్వాసాన్ని తెలియజేశారు.

ఇండియా చర్చి తొమ్మిదవ మత విషయిక సమావేశంలో ప్రసంగిస్తూ పై విషయాలు పేర్కొన్నారు. సికిందరాబాద్ వెస్లీ బాలికాపాఠశాలలో ఈ సమావేశం జరిగింది.

దక్షిణ ఇండియానుంచి, విదేశాలనుంచి ప్రతినిధులు వచ్చారు.

బిషప్ ప్రిన్స్ ప్రతినిధులకు స్వాగతంచెబుతూ దక్షిణ భారతదేశం అంతటా ఒకే చర్చి ఏర్పాటు ... నిర్మాణాత్మకమైన సంగతిగా వివరించారు.

మెథడిస్టు మిషన్ సొసైటీ కార్యదర్శి రెవరెండ్ బిల్స్ ప్రభృతులు ప్రసంగించారు.

మెదక్ జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం

హైదరాబాద్, జనవరి 10:— మెదక్‌జిల్లా కమ్యూనిస్టుపార్టీ సమితి సమావేశం నరసాపూర్ తాలూకాలోని కౌడిపల్లిలో జనవరి 6,7 తేదీలలో జరిగింది. సమావేశానికి శ్రీ సిరాజుద్దీన్ అధ్యక్షత వహించారు.

రాష్ట్రపార్టీ సెక్రటేరియట్ సభ్యుడు శ్రీ వై. వి. కృష్ణారావుగారు అధికపు ధరలకు వ్యతిరేకంగా ఆందోళన సాగించడానికి జరుగుతున్న ప్రయత్నాలను వివరించారు.

సత్యాగ్రహోద్యమంలో పాల్గొనడానికి ఇంతవరకు వేయిమంది కంటేక్కువ తమ సంసిద్ధతను తెలియజేశారు.

హైదరాబాద్, జనవరి 10:— నేత కో—ఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్లు పనిచేసేటందుకు ... ప్రభుత్వం హైకోర్టుకు ... పరిష్కరించవలెనని ప్రభుత్వం పంపించింది.

జంతువధకు దోహదం చేసే వృత్తులకు ప్రోత్సాహం తగదు

ప్రభుత్వ పద్ధతులపై జాతీయ శాఖాహార సభ విమర్శ

భోపాల్, జనవరి 10:— జంతువధకు సంబంధించిన వ్యాపారాలను పెంచేవిషయంలో కేంద్రం, రాష్ట్రప్రభుత్వాలు, మునిసిపాలిటీలు అనుసరించే ధోరణులను నిరసిస్తూ తొలి జాతీయ శాఖాహార మహాసభ ఖండించింది.

ఈ మహాసభ నేటితో ముగిసింది. శాఖాహారానికి సంబంధించిన పది తీర్మానాలను ఆమోదించారు. కబేళాల విస్తృత వ్యాపారం వాలా "క్రూరత్వం"గా ఖండించారు.

ఈ మహాసభకు భోపాల్ ముస్లిం లీగ్, ఇండియన్ వెజిటేరియన్ కాంగ్రెసు, ఆలిండియా యూనియన్ వెల్‌ఫేర్ ఆసోసియేషన్, భోపాల్ వెజిటేరియన్ సొసైటీ వారు కలిసి ఏర్పాటుచేశారు.

కసాయి దుకాణాల సౌకర్యాలను పెంచడం ద్వారా జంతువధను ప్రోత్సహించరాదని ఫౌండ్లీ కార్పొరేషన్‌ను వారు కోరారు. విద్యాలయాల భోజన ఏర్పాటులో, శరణాలయాలలో, జైళ్ళలో, ఆతిథిర సంస్థలలో శాఖాహారాన్నే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని, ఇతర సంస్థలను కోరారు. మతం పేరుతోగానీ మరే పేరుతోగానీ జరిగే జంతుబలిని నిషేధించాలని కోరారు.

ఇంతవరకు జంతువుల వధ్యల బలులను నిషేధించే చట్టాన్ని అనుసరించగా ఆంధ్రప్రభుత్వం సవరించినందుకు సభవారు హర్షాన్ని వెలిబుచ్చారు.

జాతీయ ఆరోగ్యం, సౌభాగ్యం, నైతిక శ్రేయస్సుకై శాఖాహార పద్ధతిని అన్నివిధాలా ప్రచారంలోకి తేవాలని సిఫార్సు చేశారు.

శాఖాహార పద్ధతికి అహింసా సూత్రమే ప్రాతిపదికయనికాకాసాహెబ్ కలేల్‌కర్ అన్నారు. డాక్టర్ కైలాస్, డాక్టర్ జగన్నాథ, చిత్రభాను మహారాజు, ప్రసంగించారు.

శ్రీమతి రుక్మిణీదేవి అరండేల్ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ శ్రీప్రకాశ ప్రసంగం

మాంసాహారం మాత్రమే పుష్టిని, దీర్ఘాయుస్సును కలుగజేయగలదనే, భావాన్ని ప్రజల మనోఫలకంనుంచి తుడిచివేయడం అవసరమని మొన్న ఇక్కడ శ్రీ శ్రీప్రకాశ జాతీయ శాఖాహార మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు. ఆరువందలకు పైగా ప్రతినిధులు వచ్చారు. పదిహారుమంది విదేశీ శాఖాహారులు వచ్చారు.

ఇండియాలో క్రమేపీ మాంసాహారంపట్ల ఆసక్తి పెరుగుతూ ఉండడం విచారకరమైన విషయమన్నారు. భూతదయ, నిస్స్వార్థం శాఖాహారానికి మూలమని శ్రీ శ్రీప్రకాశ అన్నారు. కసాయిశాలలను ఒక్కసారి మాంసాహారులు సందర్శిస్తే, చాలామంది ఆ ఆహారాన్ని ముట్టరని విశ్వసిస్తున్నామన్నారు.

తొలినాటి మహాసభకు అధ్యక్షత వహించిన డాక్టర్ రామస్వామి అయ్యర్ ప్రసంగిస్తూ, మానసిక, శారీరక పుష్టికి మాంసాహారం అవసరమనే పొరబాటు అభిప్రాయం గల పట్నణవాసుల భావాలలో మార్పు తేవడానికి శాఖాహారులు యత్నించాలన్నారు. మాంసాహారం కంటే, శాఖాహారమే బాగా పుష్టికరమైన ఆహారమని ప్రజలకు నచ్చచెప్పడానికి యత్నిస్తే, చాలామంది విద్యాధికులు శాఖాహారానికి మారగలరన్నారు. ఈ సందర్భంగా బాగా ప్రచారం, ప్రదర్శనలు జరగాలన్నారు.

స్వామి చంద్రప్రభ సాగర్జీ మహాసభను ఆశీర్వదిస్తూ, ఆధ్యాత్మిక పురోభివృద్ధికి శాఖాహారమే చాలా తగినదన్నారు.

శ్రీమతి సోఫియా వాడియా, పండిట్ శివశర్మ, ప్రొఫెసర్ వకీల్ ప్రసంగించారు. శ్రీమతి రుక్మిణీదేవి స్వాగతం చెప్పారు.

నాగభూమిలో ఎన్నికలు ప్రారంభం

ఏడు నియోజకవర్గాలలో 80 శాతం పోలింగు జరిగినట్లు వార్త

దిమాపూర్, జనవరి 10:— ఇండియాలో 16 వ రాష్ట్రం అయిన 'నాగభూమి' లో నేడు మొట్టమొదటిసారిగా పోలింగు జరిగింది.

రాష్ట్ర శాసనసభకు తమ ప్రతినిధులను ఎన్నుకోడానికి కోహిమాజిల్లాలో ఏడు నియోజకవర్గాలలో జరిగిన పోటింగ్‌లో నేడు 25 వేలమంది వోటర్లు పాల్గొన్నారు. ఇక్కడ 80 శాతం వోట్లు పోలైనాయని అంచనా వేయబడింది.

ఎన్నికల ప్రధానాధికారి శ్రీ కె. వి. సుందరం గత మూడురోజులుగా కోహిమాలో వుండి ఏర్పాట్లు చేశారు.

నేడు పోలింగ్‌జరిగినది నాపూర్, దినాపూర్ టౌన్, పెరెన్ పశ్చిమ అగామి, ఉత్తరఅగామి, టిస్పేమన్యూ, ఫత్‌సిరో నియోజకవర్గాలలో ముఖాముఖి పోటీ జరిగింది.

ఎన్నికలకమీషన్ పార్టీ చిహ్నాలుఏమీగుర్తించలేదు.

ప్రవక్త పవిత్ర శిరోజం పునఃప్రతిష్ఠ

హజరత్‌బాల్ మసీదులో నేడు జరిగిందని హోంశాఖ కార్యదర్శి ప్రకటన

శ్రీనగర్, జనవరి 10:— మహ్మద్ ప్రవక్త పవిత్రశిరోజం హజరత్‌బాల్ మసీదులో యథాస్థానంలో నేడు తిరిగి పునఃప్రతిష్ఠించబడినట్లు కేంద్రప్రభుత్వ హోంశాఖ కార్యదర్శి శ్రీ విశ్వనాథన్ ప్రకటించారు.

"మహాపర్వదినమైన 1964 జనవరి 10-వ తేదీ శుక్రవారంనాడు ప్రవక్త శిరోజాన్ని యథాస్థానంలో పునఃప్రతిష్ఠింపబడిన విషయాన్ని ప్రకటించడానికి నేను చాలాసంతోషపడుతున్నా" నని శ్రీ విశ్వనాథన్ ప్రకటించారు.

ఈ పవిత్రశిరోజం గత డిసెంబరు 26 వ హజరత్‌బాల్ మసీదునుంచి ఎత్తుకుపోబడింది.

గోవా శాసనసభలోని పి. ఎస్. పి. సభ్యులు

గోమంతక్‌పార్టీతో కలిసి పనిచేస్తారని శ్రీ జోషి ప్రకటన

పాంజిం, జనవరి 10 :— గోవా రాష్ట్ర శాసనసభలోని ఇరువురు ప్రజా సోషలిస్టు సభ్యులకు అధికారపక్షం అయిన మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీలమధ్య వచ్చిన భేదాభిప్రాయాలు సమసి పోయాయని పి. ఎస్. పి. చైర్మన్ శ్రీ ఎస్. ఎం. జోషీ నేడిక్కడ ప్రకటించారు.

ఇకమీదట పి. ఎస్. పి. సభ్యులు ఇద్దరును గోవా శాసనసభలోని మహారాష్ట్ర వాది గోమంతక్‌పార్టీ సభ్యులతో కలిసిమెలిసి పనిచేస్తారని ఆయన విలేఖరులకు తెలియజేశారు.

తుంబా రాకెట్ కేంద్రంవద్ద విదేశ శాస్త్రజ్ఞులు

శాశ్వతంగా ఉండగలరని శ్రీ శంకర్ ప్రకటన

మద్రాసు, జనవరి 10:— త్రివేండ్రం సమీపంలోని తుంబా రాకెట్ కేంద్రంవద్ద ప్రయోగాలు జరిపే పరిశోధన కేంద్రంలో విదేశాలనుండి శాస్త్రజ్ఞులు శాశ్వత ప్రాతిపదికపై వుండగలరని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ నేడు యిక్కడ ఇంటర్వ్యూలో ప్రకటించారు.

ప్రస్తుతం తమ రాష్ట్రంలో నిరుద్యోగ పరిస్థితి మెరుగయిందని,ఎర్నాకులంవద్ద నెలకొల్పనున్న హిందూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ వచ్చేయేడాది ఉత్పత్తి ప్రారంభించగలదని శ్రీ ఆర్. శంకర్ అన్నారు.

రెండవ నౌకానిర్మాణ కేంద్రాన్ని, మానవశక్తి కర్మాగారాన్ని ఏర్పాటు చేయడంవల్ల కేరళలో నిరుద్యోగపరిస్థితిని తగ్గించగలదని శ్రీ శంకర్ అన్నారు.

పాల్ఘాట్‌లో యంత్ర పరికరాల కర్మాగారం

ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, జనవరి 10:— కేరళ రాష్ట్రంలోని పాల్ఘాట్‌లో సోవియెట్ సహకారంతో నెలకొల్పే యంత్రపరికరాల ఉత్పత్తి కర్మాగారంపై నివేదికను, వివరాలను తయారు చేసేందుకు అవసరమైన కాంట్రాక్టుపై నేడు ఇక్కడ సంతకాలు జరిగాయి.

కేంద్ర ప్రభుత్వానికి ఇదివరకు సోవియెట్ ప్రభుత్వం ఇచ్చిన సొమ్ములోంచి ఇందుకు కావలసిన సాంకేతిక సహాయం ఇవ్వబడుతుంది.

ప్రభుత్వరంగంలో సోవియెట్ సహాయంతో భారతదేశంలో పనిచేసే యంత్రపరికరాల కర్మాగారాలలో పాల్ఘాట్ ప్రాజెక్టు రెండవది కాగలదు.

ఈ రెండు ప్రాజెక్టులూ పని ప్రారంభిస్తే సంవత్సరానికి మనకు రు. 20 కోట్లమేరకు విదేశీద్రవ్యం పొదుపుకాగలదు.

కామన్వెల్తు వ్యవహారాల కార్యదర్శితో పాక్ హైకమిషనర్ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 10 :— ఇండియాలోని పాకిస్థాన్ హైకమిషనర్ శ్రీ అర్షద్ హుస్సేన్ నేడిక్కడ భారత విదేశాంగశాఖ, కామన్వెల్తు వ్యవహారాల కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝాను కలుసుకున్నారు.

పాకిస్థాన్ హైకమిషనరు అభ్యర్థనపై ఈ సమావేశం ఏర్పాటు చేయబడినట్లు తెలుస్తున్నది.

తూర్పు పాకిస్థాన్‌లోని ఖుల్నా ప్రాంతంలో అల్లర్లు, అత్యాచారాలు వ్యాపించిన సందర్భంగా పాక్ హైకమిషనర్ శ్రీ అర్షద్‌ను నిన్న విదేశాంగకార్యాలయానికి పిలిపించికామన్వెల్తువ్యవహారాల కార్యదర్శి శ్రీ ఝా, ఇందుకు ఇండియా తీవ్రంగా ఆందోళన చెందుతున్నదని తెలియజేశారు.

నేడు శ్రీ హుస్సేన్ శ్రీ ఝాను కలుసుకున్నప్పుడు ఖుల్నాలో సంఘటనలు ఎంతమాత్రం మత సంబంధమైనవి కావనీ, శ్రీనగర్‌లో హజ్రత్‌బాల్ మసీదునుంచి ప్రవక్త పవిత్ర శిరోజం అపహరింపబడిన సందర్భంగా జరిగిన సంఘటనలని తెలియజేసినట్లు విశ్వసించబడుతున్నది.

మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు శుభవార్త

... 'సిరెండర్ హెడ్' ... బ్యాంకులు ... నూతన ... త్వరితముగా, ... సవినయముగా విన్నవించుచున్నాము.

మా ... ఈ ... ఉపయోగించుకొని ... కోరుచున్నాము.

బి. శేషగిరిరావు అండ్ సన్స్,
... బందర్‌రోడ్డు, విజయవాడ-2.
ఫోను: 670 ... 2481
TAMERBENZ

ది వైశ్య బ్యాంక్ లిమిటెడ్
హె. ఆ. బెంగుళూరు సిటీ

సీజన్ డిపాజిట్లు
4 నుంచి 6 నెలలకు
రు. 5,000/- లు,
ఆపై మొత్తములకు
సాలుసరి 4¼% నుంచి 5% వడ్డీకి
అంగీకరించబడును.

సేవింగ్సు బ్యాంక్ డిపాజిట్లుమీద
సాలుసరి 3¼%
వడ్డీ ఇవ్వబడును

క్రుషెన్ సాల్టుల ప్రభావమైన *7-విధముల పని మిమ్ము స్వస్థతగా నుంచును'

క్రుషెన్ తీసుకోండి దినచర్య ప్రారంభించండి!



నికోలాస్‌వారి తయారు



డిస్ట్రిబ్యూటర్లు:
శ్రీ భాస్కర ఆటోమోబైల్స్ అండ్ జనరల్ ఏజెన్సీస్,
"శ్రీ రామదాస్ బిల్డింగ్స్"
పి. బి. నెం. 72
కాకినాడ-1
SWASTIK

అండమాన్‌దీవులకు ప్రత్యేక ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం

గోపబంధునగర్, జనవరి 10:— అండమాన్ నికోబార్ దీవులకు ప్రత్యేకంగా ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేయాలని అండమాన్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ గణేశ్, కాంగ్రెస్ అధ్యక్షుని కోరారు.

ఆ ప్రాంతం కాంగ్రెస్‌సంస్థ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ పి. ఎస్. రాజభోజ్ కూడా శ్రీ గణేశ్‌తోబాటు, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను కలుసుకున్నారు.

శ్రీ కామరాజ్‌ను ఆ దీవులలో పర్యటించవలసినదిగా వారు ఆహ్వానించారు.

వారు కేంద్ర హోం మంత్రి శ్రీ నందాను కూడా కలుసుకుని, ఆ ప్రాంతం సమస్యలను వివరించారు.

వ్యవసాయ కార్యక్రమాలపై చర్చలకు ప్రాంతీయ సమావేశాలు

గోపబంధునగర్, జనవరి 10:— వ్యవసాయ ఉత్పత్తుల కార్యక్రమాలను గురించి చర్చించడానికి మండల ప్రాతిపదికగా రాష్ట్ర ముఖ్యమంత్రుల , వ్యవసాయ మంత్రుల సమావేశాలను కేంద్ర ఆహారమంత్రి ఏర్పాటు చేస్తున్నారు.

తొలి సమావేశం జనవరి 14 వ న్యూఢిల్లీలో జరుగుతుంది. ఉత్తర మండలానికి సంబంధించిన సమావేశం ఇది. ఆ సమావేశంలో చక్కెర, బెల్లం ఉత్పత్తి, రవాణా సమస్యలు కూడా చర్చకు రావచ్చు.

తూర్పు మండల సమావేశం 24 వ కలకత్తాలో , పశ్చిమ మండల సమావేశం 29 వ బొంబాయిలో, దక్షిణమండల సమావేశం ఫిబ్రవరి మూడున త్రివేండ్రంలో జరుగుతాయి. కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ రావ్‌సుభాగ్‌సింగ్ ఈ సమావేశాలలో పాల్గొంటారు.

విజయవాడలో తొమ్మిదేండ్ల బాలిక హరికథ

విజయవాడ, జనవరి 10:— విశాఖపట్నం జిల్లా, గోదావరంవాస్తవ్యురాలు చిరంజీవి రఘునాథభట్ల అన్నపూర్ణమ్మ అనే బాలిక కొత్తగుళ్ళలో గత శనివారంనాడు ధనుర్మాస సందర్భముగా సుందరకాండ హరికథాగానం చేసింది.

ఈ బాలిక వయస్సు 9 సంవత్సరాలు. ఈ బాలికకుహాజరిని భక్తబృందంవారు రు. 204 లు ఇచ్చి సత్కరించారు.

రవి మనీ సర్క్యులేషన్సు కేసు వ్యవహారం

హైదరాబాద్,జనవరి11:—రవిమనీసర్క్యులేషన్సువారు దాఖలు చేసుకున్న దరఖాస్తునహైకోర్టులో న్యాయమూర్తి శ్రీ మీర్జా తీసుకుని, ఆరవపేటీ మేజిస్ట్రేట్‌వద్దగల కేసు విచారణ సందర్భంగా తాత్కాలికంగా 'స్టే' ఇచ్చారు.

దరఖాస్తుదారుల తరఫున శ్రీ ఓ. రామచంద్రారెడ్డి, ... శ్రీ పి. ఎస్. ప్రకాశం, శ్రీ ఎస్. సూర్యనారాయణ హాజరైనారు.

పంజాబ్ ముఖ్యమంత్రిపై ఆరోపణల విచారణ

దాస్ కమిషన్‌కు కైరాన్‌న్యాయవాది సూచన

న్యూఢిల్లీ, జనవరి 10:— పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌పై కొందరు ఫిర్యాదుదారులు చేసిన ఆరోపణలలోని అంశాల నిజానిజాలను కమిషన్ ముందుగా తేల్చినతర్వాతనే విజ్ఞప్తిదార్లు డాక్యుమెంట్లు తనిఖీచేసేందుకు అనుమతి ఇవ్వాలని ప్రతాప్‌సింగ్ కైరాన్‌తరఫు న్యాయవాది శ్రీ జైగోపాల్‌సేతీ నేడు దాస్ కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు.

ఫిర్యాదుదారులు ఫిర్యాదులకు సంబంధించిన డాక్యుమెంట్లు మినహాయించి ఇతర ఫైళ్ళను చూడటానికి వీలులేదని ఆయన వాదించారు.

మాస్టర్ తారాసింగ్, శ్రీ దేవీలాల్, అబ్దుల్ గనీ—మొదలైన ప్రతిపక్ష నాయకులు రాష్ట్రపతికి గతసంవత్సరం జూలై 13 న పంజాబ్ ముఖ్యమంత్రిపై చేసిన ఆరోపణలను దాస్ కమిషన్ విచారించుతున్నది.

విప్లవకారులకు బర్మీస్ ప్రభుత్వం సూచన

రంగూన్, జనవరి 10:— జనవరి 31 వ తేదీవరకు గల క్షమాభిక్షావకాశాన్ని వినియోగించుకొని లొంగిపోవలసిందని బర్మీస్ ప్రభుత్వము నేడు తిరుగుబాటుదారులకు, ఇతర రహస్యోద్యమాలకు సూచించింది.

తిరుగుబాటును విరమించి, లొంగిపోయేవారిపై విచారణ తీసుకొనక క్షమించి వదలివేయగలమని గతసంవత్సరం ఏప్రిల్ మొదటితేదీని బర్మీస్ విప్లవసంఘం అధ్యక్షుడు జనరల్ నెవిన్ ప్రకటించారు.

లండన్, జనవరి 10:— బ్రిటన్‌లో కొత్త భారత హైకమీషనర్‌గా నియమించబడిన డాక్టర్ జీవరాజ్‌మెహతా నేడు బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ ఆర్. ఎ. బట్లర్‌ను కలుసుకొన్నారని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటించారు.

లాతితిల్లా ప్రాంతంలో భారత - పాకిస్థాన్‌లమధ్య సరిహద్దు ఏర్పాట్లు

ఉభయదేశాల సర్వేయర్ జనరళ్ళ సంభాషణలు వైఫల్యం

న్యూఢిల్లీ, జనవరి 10:— లాతితిల్లా, దుమాబారి ప్రాంతంలో భారత—పాకిస్థాన్‌ల మధ్య సరిహద్దు ఏర్పాట్లపై ఉభయదేశాల సర్వేయర్ జనరళ్ళ మధ్య సంభాషణలు విఫలమైనవని, అందుచేత సంభాషణలు ముగిసినవని తెలుస్తున్నది.

గతనెలలో ఢాకాలో ప్రారంభమైన ఈ సంభాషణలు ఇక్కడ డిసెంబరు 8 వ తిరిగి కొనసాగించబడినాయి.

చర్చలు విఫలమైన కారణంగా పాకిస్థాన్ సర్వేయర్—జనరల్, పాక్ ప్రతినిధివర్గంలోని ఇతర సభ్యులు నేడు తిరిగి లాహోరుకు వెళ్ళిపోయారు.

భారత సర్వేయర్—జనరల్, సరియైన సరిహద్దు విషయంలో పత్రాలు, నిదర్శనాలు చూపారని, అయితే పాకిస్థాన్ సర్వేయర్ జనరల్ విషయాన్ని చర్చించడానికి మారుగా పాక్ ప్రభుత్వపు వాదాన్నే అంగీకరించవలసినదిగా పట్టుపట్టారని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

నరంజానదిపై రెగ్యులేటర్ వంతెన

హైదరాబాద్, జనవరి 10:— మెదక్‌జిల్లాలోని నరంజానదిపై రెగ్యులేటర్ వంతెన నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం రు. 24,00,000 మంజూరుచేసింది.



ఓవోమాల్ట్
పుష్టినిచ్చే ఆరోగ్యకర ఆహార పానీయము

ఇదే సరికొత్త ఓవోమాల్ట్-పుష్టినిచ్చే రుచికరమైన పానీయం. బలవర్ధక వస్తువుల సారం. రోజంతా పనిచేసిన తరువాత కలిగేనీరసాన్ని పోగొట్టి మరింత సత్తువ చేకూరుస్తుంది. విటమిన్లు సమృద్ధిగా వున్నందువల్లా, ఇట్టే జీర్ణించుకోగల విధంగా ప్రీ-డైజెస్ట్ చేసినందువల్లా, జబ్బుపడి లేచినవారు సత్వరంగా కోలుకోడానికి సంజీవినిలా పనిచేస్తుంది. ఓవోమాల్ట్ మీకు ఉల్లాసాన్ని శక్తినీ ప్రసాదిస్తుంది.

ఫుడ్స్ ఫ్యాట్స్ & ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్
67, ... మద్రాసు-1 ... తాడేపల్లిగూడెం ...

సాధనా వారి...
తోబుట్టువులు
డైరెక్షన్: C.V.రంగనాథ్‌దాస్ మ్యూజిక్: మోహన్‌దాస్..
డిస్ట్రిబ్యూటర్: ఆంధ్ర: మహాలక్ష్మి+ సీడెడ్: వెంకటేశ్వర+నైజాం: రాజశ్రీ

Printed and Published by S. V. SWAMY. B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

Regd No A 4

సంపుటి : 29 సంచిక : 13 విజయవాడ 13-1-1964 సోమవారం 6 పేజీలు: 8 న. పై.

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD
302631

ఆంధ్రప్రభ చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో రు. న. పై.	పోస్టుద్వారా రు. న. పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

కచ్‌లో ప్రాచీన నగరం

భుజ్, జనవరి 11: — పశ్చిమ కచ్‌లో దేశల్పూర్ గుంట్లీ అనే గ్రామంవద్ద ప్రస్తుతం త్రవ్వకాలు జరుగుతున్న సందర్భంలో ఒక ప్రాచీన నగరం బయలుపడింది అది నాలుగువేల ఏండ్లనాటి నగరమై వుండాలనుకొంటున్నారు కొన్ని ప్రాచీన మృణ్మయ పాత్రలు ఇటీవల బయల్పడడంతోనే అక్కడ త్రవ్వకాలు ప్రారంభమైనాయి.

కలకత్తానగర పరిసరాలలో మొత్తం 3000 దుండగుల అరెస్టు

కర్ఫ్యూ అమలులోవున్నా పలుతావులలో లూటీలు, గృహదహనాలు జరిగినట్లు వార్తలు

—: x :—

అల్లరిమూకలపై 50 సార్లకు పైగా మిలిటరీ, పోలీసులచే తుపాకులు ప్రయోగం

(మన విలేఖరి) కలకత్తా, జనవరి 12:—

కలకత్తా నగరంలో శాంతిభద్రతల రక్షణలో ప్రభుత్వానికి సాయ చేసే నిమిత్తం సైనికులను రప్పించి, కర్ఫ్యూ విధించినప్పటికీ నగరంలోని వేర్వేరు భాగాలలో నిన్నరాత్రి, నేటి ఉదయంకూడా కత్తిపోటులు, గృహదహనాలు, లూటీలు కొనసాగాయి.

అయిదుపోలీసుస్టేషనులవద్ద నిన్నవిధించబడిన కర్ఫ్యూ పొడిగించబడింది.

పోలీసులు దుండగులను అరెస్టుచేస్తున్నారు. ఇప్పటికి కలకత్తాలోను, శివార్లలోను 3000 మందికిపైగా అరెస్టులు జరిగాయి.

నగరంలోని పెక్కుప్రాంతాలలో బస్సులు, ట్రాములుమున్నగు వాటి రాకపోకలు నిలిచిపోయాయి.

జిల్లాలనుంచికూడాఅక్కడక్కడ దౌర్జన్యాలు చెలరేగినట్లు వార్తలువచ్చాయి.

రేపుకూడా కర్ఫ్యూ అమలులో వుంటుంది. ఉదయం 7 గంటలనుంచి 9 గంటలవరకూ మాత్రం కర్ఫ్యూనిబంధనలు సడలిస్తారు. ఈ ప్రాంతంలో నిన్నసాయంత్రం 6 గంటలనుంచి 12 గంటలసేపు కర్ఫ్యూ అమలుజరిపారు.

కలకత్తా కేంద్రప్రాంతంలోని తలతల్లా పోలీసుస్టేషన్ ప్రాంతంలో రాత్రి 10 గంటలనుంచి ఉదయం 5 గంటలవరకూ కర్ఫ్యూ వుంటుంది.

నిన్న అర్ధరాత్రి జరిగిన అల్లర్లవిషయమై సరైనసమాచారం అందకపోయినప్పటికీ అనేక బస్తీలు, రోడ్డుప్రక్క దుకాణాలూ తగలపెట్టి, లూటీచేసినట్లుగా తెలుస్తున్నది.

నేటి ఉదయంకూడా ఇలాంటి సంఘటనలు జరిగినట్లు సమాచారం అందింది.

మరికొన్ని వివరాలు

నగరంలోని వివిధప్రాంతాలలో అత్యాచారాలు, కత్తిపోటుసంఘటనలు జరిగినట్లుగా వార్తలు వచ్చాయి. ఈ అల్లర్లకు ఎక్కువగా స్థావరాలైన ఎంటాలీ, బెనియాపూర్ పోలీసుస్టేషన్ ప్రాంతాలలో దుండగీండ్రు లూటీ, గృహదహనాలు హెచ్చుగా జరిపారు. మిలిటరీ, పోలీసు అధికార్లు 50 సార్లకుపైగా నేటి ఉదయం కాల్పులు జరిపారు.

కాల్పులలో గాయపడినవారి వివరాలు వెంటనే తెలియలేదు. పోలీసులు, ప్రజలను అల్లరులు జరిగిన ప్రాంతాలనుంచి సురక్షితప్రాంతాలకు చేరవేయడంలో పూర్తిగా నిమగ్నులైవున్నారు.

అలరులుజరిగిన ప్రాంతంలో ముఖ్యమంత్రి శ్రీ సేన్ పర్యటన

కలకత్తా, జనవరి 12:— పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, రాష్ట్ర పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ వెంటరాగా నేటి ఉదయం అల్లరులు జరిగిన ప్రాంతంలో పర్యటించారు.

ఆయన ఆటుతర్వాత పోలీసు కంట్రోలు గదికి వెళ్లికొంచెంసేపువుండి నగరంలోని పరిస్థితిని గమనించారు.

స్కూళ్ల మూసివేత

నగరంలో సంఘర్షణలు కారణంగా పాఠశాలలను,కళాశాలలను రేపు ఎల్లుండి మూసివేయాలని విద్యాశాఖ డైరెక్టరు ప్రకటించారు.

తూర్పు పాకిస్తాన్‌లో మత కలహాలు

బక్షీ గులాంమహ్మద్ నిరసన

శ్రీనగర్, జనవరి 12:— తూర్పుపాకిస్తాన్‌లో చెలరేగిన మతకలహాలను కాశ్మీర్‌లో అధికారపక్షం అయిన జాతీయమహాసభ అధ్యక్షుడు బక్షీ గులాంమహమ్మద్ నిరసించారు. జాతీయమహాసభ ఏర్పాటుచేసిన సమావేశంలో నిన్న ఇక్కడ ప్రసంగిస్తూ ఈ కల్లోలాలు తమకు ఎంతో బాధనుకలిగించాయని ఆయన అన్నారు.

హజరత్‌బల్ మసీదునుంచి ప్రవక్త పవిత్ర శిరోజం మాయమైన పరిస్థితులు కాశ్మీర్ ప్రజలకు పరీక్షాసమయంవంటివనీ, కాశ్మీర్ ప్రజల పూర్వీకులు మహాఋషులు,మహాభక్తులు, ప్రాజ్ఞులు అయివున్నందున ఈ క్లిష్టపరిస్థితిని ప్రజలు ధైర్యంతో ఎదుర్కొనగలిగారని ఆయన అన్నారు.

హిందువులు, ముస్లింలు, సిక్కులు మనమంతా మనవిభేదాలు మరచిపోయి పవిత్ర శిరోజం దొరికిన సందర్భంగా కృతజ్ఞతాపూర్వకమైన ప్రార్థనచేద్దాం' అని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్రప్రభుత్వ అపరాధ పరిశోధకశాఖ ప్రవక్త పవిత్రశిరోజాన్ని తిరిగి కనుగొనడంలో చేసిన కృషికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

న్యూఢిల్లీకి ప్రధాని నెహ్రూ పునరాగమనం

తనకు స్వస్థత చేకూరినట్లు వివరణ

న్యూఢిల్లీ, జనవరి 12:—

ప్రధాని నెహ్రూ నేడు భారత వైమానికదళానికి చెందిన ఒక ప్రత్యేక సూపర్ కాన్‌స్టెలేషన్ విమానంలో తిరిగి ఢిల్లీకి విచ్చేశారు.

ప్రధాని ప్రయాణంచేసిన విమానం పాలం విమానాశ్రయంవద్ద నేటిమధ్యాహ్నం 12 గం. 45 ని. లకు ఆగింది.

విమానం ఆగినప్పుడు పత్రికావిలేఖరులు, పత్రికా ఫోటోగ్రాఫర్లు ఎవరూ విమానాశ్రయంలోకి ప్రవేశించడానికి అనుమతించబడలేదు.

అయినప్పటికీ విమానాశ్రయం వెలుపల, రోడ్డుప్రక్కన శ్రీ నెహ్రూ కారు నిలబడింది. అక్కడ అనేకమంది కెమెరామెన్‌లు, పత్రికా విలేఖరులు గుమికూడారు.

ఒక విలేఖరి మీ ఆరోగ్యం ఎలా ఉందని ప్రశ్నించగా అందుకు శ్రీ నెహ్రూ 'ఓ! హాయిగా, కులాసాగా ఉన్నాను' అని బదులుచెప్పారు.

ఆయన ఎంతో ఉల్లాసంగా ఉన్నారు. మందస్మితవదనారవిందులై అగుపించారు.

శ్రీ నెహ్రూ, తెల్లనిజుబ్బాపై కాఫీరంగు వెయిస్ట్‌కోటు ధరించి, బొత్తాం రంధ్రంతో ఒక ఎర్రగులాబీపుష్పాన్ని తురుముకున్నారు.

ప్రధాని నెహ్రూ ఎడమప్రక్కన ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీ ఆసీనులైనారు.

ఫోటోగ్రాఫర్లు కెమేరాలు 'క్లిక్' మనిపించిన పిమ్మట వారి కారు మెల్లగా వారి నివాసభవనం వైపుకు సాగిపోయింది.

కారుబయలుదేరి వెళ్ళేముందు ఒక విలేఖరి "తమరెలా ఉన్నారండీ?"—అని అడిగాడు.

"ఓ! నేను కులాసాగా ఉన్నాను" అని ప్రధాని సమాధానంచెప్పారు. అయితే ఆయన కంఠస్వరం బలహీనంగా ఉంది.

రోడ్డుప్రక్కన జనసమూహం పోగుకాకుండా తగుజాగ్రత్తలు తీసుకోబడినాయి. ఆఖరుకు పైలట్‌కారుకూడా లేదు.

ప్రధాని తమ నివాసభవనంలోకి ప్రవేశిస్తుండగా అక్కడ అక్కడ పెక్కుమంది వార్తాచిత్రాలవారు, స్టిల్ కెమేరామెన్‌లు పోగై ఆయన బొమ్మ తీసుకున్నారు. కారు కొద్దిసెకండ్లపాటు ఆగి, తరవాత భవనంలోపలికి వెళ్ళింది.

కాంగ్రెస్‌మహాసభ సందర్భంగా భువనేశ్వర్‌కు వెళ్ళిన ప్రధాని నెహ్రూ, స్వల్ప అస్వస్థత కారణంగా వారంరోజుల తరవాత తిరిగి రాజధానికి చేరుకోడం జరిగింది.

భువనేశ్వర్‌నుంచి పయనం

భువనేశ్వర్, జనవరి 12:— ప్రధాని నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీతో కలిసి నేటి ఉదయం ఇక్కడనుండి హెలికాప్టర్‌లో బయలుదేరి చర్బాటియాకు వెళ్ళారు. అక్కడనుంచి ఆయన విమానంలో ఢిల్లీ వెడతారు.

నేటి ఉదయం రాజభవన్ నుండి ముందున్న ముఖమంటపంలోనికి చక్రాలబండిమీదరావడానికి ప్రధాని నిరాకరించారు. ఆయన ఒకాఒకి నడిచి వచ్చి కారులో ఎక్కారు. కారులో మైదానాలలోనికి వెళ్ళి అక్కడ తమకై వేచిఉన్న హెలికాప్టర్‌లో ఎక్కారు.

అంతకుముందు ఉదయం, కొంతశ్రమకులుగు

(మిగతా 3 వ పేజీలో)

ప్రధానినెహ్రూ ఆరోగ్యం పూర్తిగా సంతృప్తికరం

వైద్యుల ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 12:— ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఆరోగ్యంపూర్తిగా సంతృప్తికరంగా ఉన్నట్లు నేటిసాయంత్రం గం 6 లకు వైద్యులు చేసిన ప్రకటనలో పేర్కొనబడింది.

రక్తపుపోటు సంతృప్తికరమైన స్థాయిలోనేఉన్నట్లు కూడా పేర్కొనబడింది.

నేటి సాయంత్రం ప్రధానమంత్రిని పరీక్షించిన డాక్టర్లలో శ్రీయుతులు కె. యల్. విగ్, కర్నల్ యం. యస్. రావ్; యస్. బి. రే,బల్దేవ్ సింగ్, పి. సి. సికందే,జె. యస్. గులేరియాలు ఉన్నారు.

వైద్యులుచేసిన ప్రకటనలో ఇలాఉంది! "ప్రధానమంత్రి నేటి మధ్యాహ్నం ఢిల్లీకి తిరిగివచ్చారు. ఆయన ప్రయాణం శ్రమను బాగా తట్టుకోగలిగారు. రక్తపుపోటు సంతృప్తికరమైన స్థాయిలోనేఉన్నది.

ఆయన సాధారణ ఆరోగ్యపరిస్థితిలోపూర్తిగా అభివృద్ధి కలిగింది."

ప్రధానమంత్రి ఆరోగ్య పరిస్థితిపై ప్రతిరోజూ ఒకసారి మాత్రమే వైద్యుల ప్రకటన వెలువడు తుంది. అది పత్రికలవారికి సాయంత్రం గం 6—30 లకు అందజేయబడుతుంది.

ప్రధానమంత్రి బసకు అసంఖ్యాకప్రజానీకం పుష్పాలు తీసుకొని విచ్చేశారు గాని వారెవరినీ ప్రధానిని సందర్శించేందుకు అనుమతించలేదు. వారు ప్రధానికి సమర్పించడానికిగొనివచ్చిన పుష్పాలను ప్రధాని సెక్రటేరియట్ సిబ్బందికి అప్పగించివెళ్లారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉపరాష్ట్ర పతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ రేపు ప్రధానమంత్రిని సందర్శిస్తారు.

నేడు ప్రధానమంత్రిని ఆయన బసలో ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలా నయ్యరుఒక్కరు మాత్రమే సందర్శించగలిగారు.

ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రధాని బసకు విచ్చేసి శ్రీమతి ఇందిరాగాంధీతోను, డాక్టర్లతోను నెహ్రూ ఆరోగ్యాన్నిగూర్చి సంప్రతించారు.

"ఏమిటమ్మా! అలా చిక్కిపోయ్యావ్?"
"ఎబ్బే... బయలుదేరినప్పుడు బాగానే వుందండీ అత్తయ్యగారూ! మరి, రైలు ప్రయాణం కదండీ..."

కలకత్తా కల్లోలిత ప్రాంతాలపై సైన్యాం పూర్తి ఆధిపత్యం

—హోం మంత్రి నందా ప్రకటన

కలకత్తా, జనవరి 12:—

కలకత్తాలోని కల్లోలిత ప్రాంతాలపై సైన్యం వెంటనే పూర్తి ఆధిపత్యం వహిస్తుందనీ, వారు తమ విద్యుక్త ధర్మాలను నిర్వర్తించేందుకు న్యాయసంబంధ తదితరమైన సర్వ సదుపాయాలు కలిగించబడతాయనీ భారత హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నేడు ఇక్కడ తెలియజేశారు.

నేడు ఇక్కడకు విచ్చేసిన కేంద్రహోంమంత్రి శ్రీ నందా, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌తోరాష్ట్రంలో పరిస్థితినిగూర్చి చర్చించిన తరువాతలాల్ బజార్‌లోని పోలీసు కేంద్ర కార్యాలయంలో పత్రికా విలేఖరులసమావేశంలో పై విధంగా ప్రకటించారు.

కేంద్ర న్యాయశాఖమంత్రి శ్రీ ఏ. కె. సేన్ కూడాఈ సమయంలో హాజరయ్యారు.

సైన్యం జరిపేకృషిలో వారిపనులకు ఎట్టి అవరోధం కలిగించకుండా వారు తమకు అప్పగించబడిన కార్యాన్ని అత్యంత త్వరితంగాసాధ్యమైతే ఒకే రోజులో సాధించాలని ప్రభుత్వం వాంఛిస్తున్నదని శ్రీ నందాఅన్నారు.

భువనేశ్వర్‌లో జరిగిన కాంగ్రెసు మహాసభ సమయంనుంచీ తాను పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రితో సంప్రతించానీ, ఆయన కోరిన సహకారమంతా సాధ్యమైనది పూర్తిగాఅంగజేయబడిందనీ శ్రీ నందాఅన్నారు.

ప్రస్తుతంకలకత్తాలోఉన్న పరిస్థితినిబట్టి, ప్రజాసహకారం సమీకరించుకోవలసిన అవసరమెంతైనా వుంటుందని ఆయనఅన్నారు.

చేసేపనిని నిష్పయోజనకరంగా చేసే బదులు దానిని పూర్తిగా కట్టుదిట్టంగా చేయవలసి ఉంటుందని అన్నారు.

జాంజిబార్‌లో తిరుగుబాటు

—ప్రభుత్వం పతనమైనట్లు వార్తలు

టాంగనీకా, జనవరి 12:—

జాంజిబార్ ప్రభుత్వం పతనమైపోయిందని, సాయుధులైన అనేకమంది అజ్ఞాతవ్యక్తులు నేటి ఉదయం హఠాత్తుగా దాడులుజరిపి జాంజిబార్‌లోని పోలీస్ స్టేషన్‌లను, విమానాశ్రయాన్ని, రేడియో, కేబిల్ కేంద్రాలను వశపర్చుకున్నారని అమెరికన్ రాయబార కార్యాలయానికి చెందిన ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ వెల్లడించారు

జాంజిబార్ నుంచి టెలిఫోన్‌ద్వారా అందిన సమాచారాన్నిబట్టి తిరుగుబాటుదార్లతో పోలీసులు పోరాటాన్ని విరమించినట్టు, జాంజిబార్ ప్రభుత్వం పతనమైపోయినట్టు తెలియ వచ్చిందని ఆయన వెల్లడించారు.

ఈ దాడులలో ఆచేకమంది వ్యక్తులు చనిపోయారు. పెక్కుమందికి గాయాలు తగిలాయి. నష్టపడినవారిలో యూరపియనులు ఎవరూ లేరని, అజ్ఞాతవ్యక్తులు వారి జోలికి వెళ్లనట్లు కనిపిస్తున్నదని అమెరికన్ ఎంబసీ ప్రతినిధి వివరించారు.

ప్రభుత్వం పతనమైనట్టు తాను భావించడంలేదని, ప్రస్తుత మంత్రులు ఇంకా అధికారంలోనే ఉన్నారని జాంజిబార్ పోలీసు కమిషనర్ శ్రీజె.ఎమ్.సుల్లివాన్ టెలిఫోన్‌ద్వారా ఇక్కడికి సమాచారం అందజేసిన కొద్దిసేపట్లోనే ఈ వార్త అందింది.

"పరిస్థితి క్లిష్టంగానే ఉంది. అయినప్పటికీ ఓడరేవు ప్రాంతంలో మేము నిలద్రొక్కుకునే ఉన్నాము" అని అన్నారు ఆయన.

ప్రభుత్వంపై జరిపిన ఈ దాడులలో రెండు ముఠాలు పాల్గొన్నవని, వీరి సంఖ్య దాదాపు 640 వరకు ఉంటుందని ఆయన తెలియజేశారు.

సహాయానికై బ్రిటన్‌కు విజ్ఞప్తి

వెంటనే తగు సహాయాన్ని అందజేయవలసినదిగా జాంజిబార్ ప్రభుత్వం బ్రిటన్‌ను కోరిందని, ఈ విషయాన్ని పరిశీలిస్తున్నామని లండన్‌లోని కామన్వెల్తు సంబంధాల కార్యాలయం అధికారి ప్రకటించారు. ప్రస్తుతానికి సేనలను పంపడం లేదని రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధి వెల్లడించారు.

చేత తుపాకులు ధరించి ఈ ముఠాలకు చెందిన వ్యక్తులు జాంజిబార్ వీధులలో గస్తీ తిరుగుతున్నారని, రైఫిల్స్, ఆటోమాటిక్ ఆయుధాలతో చెదురుమదురుగా అప్పుడప్పుడు కాల్పులు వినవస్తున్నవని రాయిటర్ విలేఖరి తెలియజేస్తున్నాడు.

వీధులలో పెద్ద యెత్తున కాల్పులు జరిగా

[మిగతా 3 వ పేజీలో]

ఖుల్నాలో కర్ఫ్యూ పొడిగింపు

ఢాకా, జనవరి 11:—ఖుల్నాలోనూ, దవులత్‌పూర్‌లోనూ, ముందుజాగ్రత్తకోసం కర్ఫ్యూను పొడిగించారని నేడు ప్రకటించారు. వారం రోజులక్రిందట జరిగిన అల్లరులు కారణంగా కర్ఫ్యూవిధించబడింది.

ఢాకా, జనవరి 12:— పాకిస్తాన్, భారతదేశాలలో పూర్తిగా శాంతినెలకొనాలని పాకిస్తాన్ జర్నలిస్టులసంఘం అధ్యక్ష కార్యదర్శులు ఇక్కడ ప్రచురిస్తున్న వార్తా పత్రికల సంపాదకులూ సంయుక్తంగా ఒక ప్రకటనచేశారు.

తక్షణమే కాల్పుల విరమణకు పెనామా అమెరికాల సమ్మతి

—: x :—

భద్రతాసంఘం అధ్యక్షుని విజ్ఞాపన ఫలితంగా

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, జనవరి 12:—

అమెరికా తనపై దురాక్రమణ జరిపిందన్న ఆరోపణను విచారణ చెయ్యడానికి నేడు అత్యవసరంగా సమావేశమైన భద్రతాసంఘం పెనామాకాల్వ మండలంలో తక్షణం కాల్పులు విరమించవలసినదిగా రెండురాజ్యాలకు విజ్ఞప్తిచెయ్యవలసినదిగా సంఘంఅధ్యక్షుని కోరింది.

పెనామాలో పరిస్థితి పరిశీలనకు అమెరికన్ రాజ్యాలసంస్థ పంపిన విచారణసంఘం నివేదిక అందేలోపుగా తాత్కాలికచర్యగా రెండురాజ్యాలకు విజ్ఞప్తి చెయ్యాలని బ్రెజిల్ చేసిన సూచను భద్రతాసంఘం ఆమోదించింది.

దీనికి రెండురాజ్యాలు సమ్మతించాయి.

అమెరికా రాజ్యాలసంస్థలో సభ్యత్వంలేని బొలీవియా ప్రతినిధి సీనార్ రెగన్‌కాస్ట్రెల్లో జస్టినియానో ఈ నెలలో భద్రతాసంఘం అధ్యక్షుడుగా వున్నాడు.

ఈ సంవత్సరంలో భద్రతాసంఘం తొలిసారిగా నిన్నసమావేశమైనప్పుడు పెనామా ప్రతినిధివర్గనాయకుడు, డాక్టర్ అక్విలనో బోయిడ్ ఒక ప్రకటనచేస్తూ పెనామాభూభాగంపైన, ప్రజలపైన అమెరికా సాయుధదురాక్రమణ జరిపిందని ఆరోపించాడు.

అమెరికా ఆదుపులోవున్న కాల్వమండలంలో గత రెండురోజులుగా జరిగిన సంఘర్షణలలో 20 మంది నిహతులైనారని,కొన్నివందలమంది గాయపడ్డారనీ అన్నారు.

కాల్వను యిప్పుడున్నవిధంగా అమెరికా తన ఆదుపులో పెట్టడం కొనసాగరాదనీ, దానిని జాతీయంచెయ్యడమో, అంతర్జాతీయం చెయ్యడమో జరిగినపుడే పెనామాకు తృప్తికలగదనీ అన్నారు.

అమెరికన్ ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ సంఘర్షణలపట్ల విచారం వెలిబుచ్చారు. కాని దురాక్రమణ జరిగిందన్న ఆరోపణ నిజంకాదన్నారు.

అమెరికా రాజ్యాలసంస్థద్వారానే ఈ సమస్య తీరవలసివుందని ఆయన అన్నారు.

కాల్వమండలంలో తిరిగి కాల్పులు

న్యూయార్క్, జనవరి 11:— కాలువ మండలంలో తిరిగిపోరాటం సంభవించిందని పెనామానుంచి నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ ప్రకటించింది. కంపెనీ విలేఖరి రిచర్ వెలెరియన్ కాల్వమండలంనుంచి తన నివేదికను పంపుతూ రాత్రి నిశ్శబ్దంగా గడిచినపిమ్మట సరిహద్దులో పెనామావైపునుంచి వాటునపొంచివుండి కాల్పులు కొనసాగించబడినవన్నారు.

జాన్సన్ కొత్త ఆదేశాలు

వాషింగ్టన్, జనవరి 11:—పెనామా ప్రెసిడెంట్ రాబర్టో చియారీతో నేటిరాత్రి మరొక సమావేశం జరపనున్న పెనామా సిటీలోని తన ప్రత్యేకప్రతినిధి శ్రీ థామస్ మాన్‌కు ప్రెసిడెంట్ జాన్సన్ కొత్త ఆదేశాలనందజేశారని వైట్‌హౌస్ ప్రకటించింది.

తనప్రతినిధినుంచి ప్రెసిడెంట్ జాన్సన్‌కు యింతకుముందే పెనామా కాల్వమండలంలో పరిస్థితిపై విపులమైన నివేదిక అందింది.

అమెరికా రాజ్యాలసంస్థ ప్రతినిధులు నేడు పెనామా ప్రెసిడెంట్‌తోను, యితర ఉద్యోగులతోను సమావేశంజరిపి ప్రెసిడెంట్ ప్రాసాదంనుంచి వెడుతున్నపుడు సుమారు 200 మంది పెనామాపౌరులు హర్షధ్వానాలు చేశారు.

కాల్వ మండలంలో సేనల ఉపసంహారణ

పెనామా సిటీ, జనవరి 12 :— అమెరికా పెనామాల మధ్య కుదిరిన ఒడంబడిక ఫలంగా అమెరికన్ సేనలు సరిహద్దు శ్రేణినుంచి కాల్వ మండలంలో కొంతదూరం వరకూ ఉపసంహరించుకోవలసిందని అమెరికా రాష్ట్రాల శాంతిసంఘం వర్గాలవారు అన్నారు.

ఈ ఒడంబడిక ఫలంగా పెనామా జాతీయ రక్షణ దళాలే సరిహద్దులో గస్తీ చర్యలు జరుపుతారు.

ఎన్‌క్రుమాతో చౌ ఎన్-లై చర్చలు

అక్రా, జనవరి 12:— చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్—లై నేడు ఘనా అధ్యక్షుడు శ్రీ క్వామే ఎన్‌క్రుమాతో మూడున్నరగంటలసేపు సంభాషణలు జరిపారు.

ఘనా అధ్యక్షుడు నివాస భవనంలో ఈ సంభాషణలు జరిగాయి.

ఉభయ నాయకులకు ఆసక్తిదాయకమైన పెక్కు విషయాలపై చర్చలు జరిగినవని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

విజయవాడ మునిసిపల్ సిబ్బందికి ఉడుపుల బహూకరణ

విజయవాడ, జనవరి 12:—స్థానికమున్సిపాలిటీ నిర్వహిస్తున్న ప్రసూతి శిశు సంక్షేమ కేంద్రాలలో పనిచేసే 16 మంది ఆయ్యాలకును, ఆరోగ్యశాఖకు సంబంధించిన 357 మంది స్త్రీలకును, మున్సిపల్ కమిషనరు శ్రీ యం. ఎ. ఆలీ జాకెట్టుగుడ్డలు చీరలు పంచారు.

ప్రతి స్త్రీకి నాలుగుచీరలు, నాల్గుజాకెట్టు గుడ్డలు పంచబడ్డాయి. ఈ పంపకం గతరెండు సంవత్సరాలనుంచి జరగడంలేదు. ఈ వస్త్రాల మొత్తం ధర రు 20,020—లు.

ఇదే విధంగా మున్సిపాలిటీలోని ప్రజారోగ్యశాఖలో పని చేస్తున్న సిబ్బందికిని, శానిటరీ సిబ్బంది పురుషులకు యూనిఫారములుబహూకరింపబడినాయి. ఈ దుస్తులు ధర రు30,000 బీస్ని కాకీలభింపని కారణంగా యీ బహూకరణ యిదివరలో జరిగివుండలేదు.

నాగా విద్రోహులచే కరాంగ్ బ్రిడ్జి కూల్చివేత

కోహిమా - ఇంఫాల్‌లను కలిపే ఏకైకరోడ్డు మార్గంపై వారధి

కోహిమా, జనవరి 12:—

నాగాప్రాంతంలోని కోహిమాను, మణిపూర్ రాష్ట్ర రాజధాని అయిన ఇంఫాల్‌ను కలిపే కరాంగ్ బ్రిడ్జిని గత రాత్రి నాగావిద్రోహులు కూల్చివేశారు.

ఈ కరాంగ్ బ్రిడ్జి, మణిపూర్—కోహిమా రహదారిపై ఇక్కడకు 49 మైళ్ళ దూరంలో ఉంది. ఇది దిమాపూర్‌నుండుగా మిగతా దేశంతో మణిపూర్‌ద్వారా కలిపే ఏకైక రోడ్డుమార్గం.

గతరాత్రి ప్రయాణికుల బస్సులు, సరకుల శకటాలు, తదితర రాకపోకలను దిమాపూర్‌నుంచి కోహిమావరకు రక్షణ దళాలు కాపలాతో తరలివెళ్ళిన చాలాసేపటికి మణిపూర్ ప్రాంతములో ఉన్న ఈ బ్రిడ్జిని డైనమైట్‌తో పేల్చివేసినట్లు సమాచారం అందింది.

ప్రాణనష్టమేమీ సంభవించలేదు.

ఈ బ్రిడ్జి కూల్చివేతను గూర్చి దర్యాప్తు జరపడానికి రక్షక దళాలు వెంటనే పంపబడ్డాయి.

నేడు ఆదివారమైనందున ఇరువైపులనుంచి ఎలాంటి రవాణా జరుగలేదు. వివరాలకోసం ఎదురుచూస్తున్నారు.

తంతి : "నూర్జహాన్" రిజిష్టరు నెం. 160699

మా ఖాతాదారులకు, అభిమానులకు మా సంక్రాంతి శుభాకాంక్షలు !

-: నూర్జహాన్ పరిమళ ద్రవ్యములు :-

నేడే కొని వాడండి



ప్రతీ షాపులోను దొరకును

పరిమళ పరిపూర్ణతకు పూర్తి హామీ!

★ నూర్జహాన్ సెంట్సు ★ నూర్జహాన్ హెయిరాయిల్సు ★ నూర్జహాన్ టాల్కం పౌడరు ★ నూర్జహాన్ బ్రిలియన్‌టయిన్
★ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్ ★ ఆమ్లా ఆయిల్ ★ పెర్‌ఫ్యూమ్ కోకోనట్ ఆయిల్.

తయారీదార్లు, ప్రొప్రయిటర్లు: దేవరపల్లి సత్యనారాయణరావు అండ్ సన్సు
నూర్జహాన్ సెంట్సు కంపెనీ, పిఠాపురం, ఆంధ్ర.

ఆంధ్రప్రభ, విజయవాడ

ప్రకటన

కృష్ణాజిల్లా గన్నవరంలో ఆంధ్రప్రభ దినపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సన్‌డే స్టాండర్డ్, ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక, స్క్రీన్ తన బాధ్యతమీద విక్రయించుటకు 10.1. 64 నుంచి శ్రీ కే. నాగభూషణం బదులు శ్రీ గార్లపాటి వెంకట సుబ్బయ్యచౌదరి వారు న్యూస్‌పేపర్ ఏజెంటుగా నియమింపబడెను.

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, విజయవాడ.

సెక్సిటాల్

నరముల బలహీనతకున్నూ, రక్త శోషణకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.

8 జా సీసా 5-75 పోస్టేజి 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్,
విజయవాడ-2.

సంగ్రహ ప్రకటనలు

సవరణ

ఆంధ్రప్రభ 8—11—63 తేదీ 4 వ పేజీ 3 వ కాలములో చివర ప్రచురింపబడిన ప్రకటనయందు 9 వ అయిటం "శ్రీ వేంకటేశ్వర ఖాదీ అండ్ విల్లేజి ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు అసోసియేషన్ పెద్దమల్ల" బదులు "శ్రీ వేంకటేశ్వర ఖాదీ అండ్ విల్లేజి ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు అసోసియేషన్, పెద్దమల్లెల" అని చదువుకొనవలెను.

వైద్యము

ఉబ్బసం మందు

చిత్రకూట కొండ మీదను 28—1—64, పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం)తో తీసికొంటే ఉబ్బసం, రొమ్ముపడిశం దగ్గు, పూర్తిగా పోవును. వివరాలకు పై అడ్రసుకు వ్రాయండి.

Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O., Chitrakot, U.P.

అమ్మకము

ఫిలిప్స్ ట్యూబులైట్లు, బల్బులు ది 15—1—64 లోపు కొనువారికి అతి తగ్గింపు ధరలకు అమ్మబడును. వివరములు :

మూర్తి అండ్ కో., ఫోన్ : 369.
బిసెంటురోడ్ — విజయవాడ—2.

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు

No. AA 2/350/62 dated 6-1-64.

వాల్తేరు, ఆంధ్ర యూనివర్సిటీ లైబ్రరీ ఆవరణలో పూలమొక్కలు పెంచుటకు సిర్వించడానికి సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్రయూనివర్సిటీ రిజిస్ట్రారుచే 22—1—64 సా. 4 గం. వరకు తీసుకొనబడును. షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదుక్రింద రు 2 —లు చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రారునుంచి పొందవచ్చును.

ఏ. ఎస్. సీతారామయ్య,
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు), యూనివర్సిటీఆఫీసు, వాల్తేరు.

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు

No. AA 6/9697/63 dated 7-1-64.

ఆంధ్ర యూనివర్సిటీ, ఫిజిక్సు డిపార్టుమెంటుకు ఫర్నిచరు సప్లయిచేసేనిమిత్తం సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్రయూనివర్సిటీ రిజిస్ట్రారుచే 22—1—64 సా. 4 గం. వరకు తీసుకొనబడును. షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లు వాటి ఖరీదుక్రింద రు 4 — చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రారునుంచి పొందవచ్చును.

ఏ. ఎస్. సీతారామయ్య,
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు), యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

టెండరు నోటీసు

మదనపల్లి మునిసిపాలిటీ

మదనపల్లి మ్యునిసిపాలిటీలో రోడ్డు, కట్టడము, మురుగునీటి పనులకు (షుమారు రు. 30,000 —లు ఖరీదుగలవి) సీలువేయబడిన టెండర్లు 20—1—64 సా. 4—00 గం. ల వరకు దిగువసంతకముదారుచే కోరబడుచున్నవి. వివరములు ఆఫీసుదినములలో పనిదినముననైనను ఆఫీసువేళలలో మ్యునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు నిర్ణీత షెడ్యూలుప్రకారము లతో పంపవలెను. ఈ ఫారము మ్యునిసిపల్ ట్రెజరీలో రు 1/— చెల్లించి పొందవచ్చును.

షెడ్యూల్సు కొనుటకు కడపటి తేదీ: 19—1—64.

టెండరు దాఖలుచేయుటకు కడపటితేదీ: 20—1—64.

(సం) సి. ఎస్. రాజశేఖరన్,
కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్
మదనపల్లి మ్యునిసిపాలిటీ.

ఆరోగ్య పరిరక్షణ ఆవశ్యకత

బందరు, జనవరి 8:— స్థానిక లయన్స్ క్లబ్ యాజమాన్యాన, 5 వ తేదీని జరిగినసభలో (డా. గిరి హౌస్‌లో) గుంటూరు ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీ కె. కోదండరామయ్య—ఎవారి శరీరమును మోటారుకు పోల్చి యీ యంత్రమును జాగ్రత్తగా కాపాడుకోవలసినఆవసరాన్ని గూర్చి హెచ్చరించారు.

శ్రీ కామరాజ్ విశాఖ రాక

ప్రజల ఆశ్చర్య సంతోషాలు

(ప్ర. స. విలేఖరి)

విశాఖపట్నం, జనవరి 12:— ఎవరూ అనుకోకుండా కాంగ్రెస్ అధ్యక్షుడు భువనేశ్వర్ నుంచి బయలుదేరి యిక్కడి విమానాశ్రయంలో విమానంనుంచి దిగడం అందరినీ సంతోషాశ్చర్యాలలో ముంచెత్తింది.

రేపు యిక్కడ ఫ్యాక్టరీకిఒకదానికి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి శంకుస్థాపనోత్సవం జరుపవలసివుంది. ఆయన కూడా యీ విమానంలో యిక్కడకు వచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, మంత్రులు శ్రీ పి. వి. జి. రాజు, శ్రీ యం. లక్ష్మీనరసయ్య కూడా యిక్కడకు ఈ విమానంలో వచ్చారు.

మామూలుప్రకారమే ధోవతిని, షర్టును ధరించిన శ్రీ కామరాజ్ మున్ముందుగా విమానం నుంచి దిగారు. అతర్వాత శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి వచ్చారు.

ముఖ్యమంత్రినుంచి ముందుగానే టెలిఫోన్ వార్త అందినందున, శ్రీ కామరాజ్‌కు, శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రికి స్వాగతం చెప్పడానికి ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి విమానాశ్రయానికివచ్చారు.

శ్రీ జి. బ్రహ్మయ్య (రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు) కూడా వారితో వున్నారు.

ముఖ్యమంత్రి ఆహ్వానంపై శ్రీ కామరాజ్ యిక్కడదిగారు. ఇక్కడ పురమందిరంలో జరుగనున్న కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొంటారు. ఈ సమావేశంలో శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి కూడా పాల్గొంటారు.

ఇక్కడిసర్క్యూట్‌హౌస్‌లో శ్రీ కామరాజ్ నాడార్ బసచేస్తున్నారు. ఆయన రేపు సాయంత్రం విమానంపై మదరాసు వెడతారు.

మద్రాసుకు శ్రీ కామరాజ్ రాక రేపటికి వాయిదా

మద్రాసు, జనవరి 12:— భువనేశ్వర్‌నుంచి మద్రాసుకు నేడు తిరిగిరావలసిన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ ఇక్కడికి రేపు రాగలరని తెలుస్తున్నది.

ఇక్కడ తమిళనాడు కాంగ్రెస్‌కమిటీ కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి శ్రీ కామరాజ్ నేడు విశాఖపట్నంలో ఆగారు. రేపు ఉదయం ఆయన ప్రత్యేకవిమానంలోబయలుదేరి మద్రాసు చేరుకుంటారు.

శ్రీ కామరాజ్ కార్యక్రమంలో మార్పుజరిగిన కారణంగా ఆయన నేడురానందువల్ల ఆయనకు శుభాకాంక్షల అందజేద్దామని నేడు మీనంబాకం విమానాశ్రయానికి వచ్చిన వందలాది కాంగ్రెస్ వలంటీర్లు ఈ సమాచారంవిని ఆశాభంగంతో వెనుకకుమరలారు.

పోలీసుబందోబస్తు ఏర్పాట్లుకూడా చివర నిముషంలో రద్దుచేయబడినాయి.

మోటార్ వాహనాల చట్టం సవరణ

చిత్తు నిబంధనల ప్రకటన

హైదరాబాద్, జనవరి 12:— మద్రాసు మోటారు వాహనాల చట్టం, 1940 ని సవరించి 148—ఎ నిబంధనకు అదనంగా ఒక సవరణను ప్రతిపాదిస్తూ నేడు ప్రజాభిప్రాయం నిమిత్తం చిత్తు నిబంధనలను ప్రభుత్వం నేడు ప్రకటించింది.

దీనిప్రకారం 1962 ఏప్రిల్ 16 నుంచి ముందు రాష్ట్ర ట్రాన్సుపోర్టు అథారిటీ ఎదుటగల అప్పీళ్ళను ట్రాన్సుపోర్టు కమిషనర్ అయన నామినేట్ చేసే మరో ఇద్దరు రాష్ట్ర ట్రాన్సుపోర్టు అథారిటీ సభ్యులు విచారణకు బదిలీ అవుతాయి.

అలాగే 1956 వ సంవత్సరపు హైదరాబాద్ మోటారు వాహనాల చట్టం 151—ఎనికూడా సవరించడానికి ప్రభుత్వం ఉద్దేశించింది.

బిచ్చగాండ్ర నిరోధక చట్టం ముసాయిదా నిబంధనలు

గెజెట్‌లో ప్రకటన

హైదరాబాద్, జనవరి 12:— ప్రధాన వీధులవెంట, బస్సుస్టాండులలో, తదితర యాత్రా కేంద్రాలలో తిరుగుతూ ఉండే బిచ్చగాండ్రను అరెస్టుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వంగట్టిచర్యలు తీసుకున్నది.

ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ 1350 వ ఫసలీ బిచ్చగాండ్ర నిరోధచట్టాన్ని (తెలంగాణా ప్రాంతం) విస్తరింపజేసేందుకు ముసాయిదా నిబంధనావళిని నేడు ప్రభుత్వం గెజెట్‌లో ప్రకటించింది. జంటనగరాల మునిసిపల్ హద్దులలో ఈ నిబంధనలు అములులోకివస్తాయి.

ప్రతి బిచ్చగాండ్రసంస్థలో బిచ్చగాండ్రకు విద్యాసాంకేతిక విద్యాసౌకర్యాలు, భోజనవసతులు సమకూర్చబడతాయి. వికలాంగులు, అశక్తులు అయిన బిచ్చగాండ్రు, ప్రవేశపెట్టుకోవాలని కోర్టు ఉత్తర్వుజారీచేసిన వారిని ఈ సంస్థలో చేర్చుకుంటారు.

ఈ సంస్థ నిర్వహణకు ఒక కమిటీ మేయర్ అధ్యక్షతను నెలకొల్పబడుతుంది.

శ్రీ భ్రమరాంబా మల్లేశ్వరునకు సహస్రాధిక శతపత్రార్చన

విజయవాడ, జనవరి 12 :— విజయవాడ పాత శివాలయంలో 13 వ తేదీ మాసశివరాత్రినాడు శ్రీ స్వామివారికి రుద్రాభిషేకములు, సహస్ర కమలములతో అర్చన, సా. 6 గం. కు మంగళగీత వాద్య త్రిస్పష్టి వాచకములతో ఆలయ ప్రదక్షిణలు జరుగును.

మాచవరం శ్రీ దాసాంజనేయ ఉత్సవం

ఇక్కడ మాచవరంలోని శ్రీ దాసాంజనేయ స్వామివారికి అధ్యయన ఉత్సవ సందర్భమునా లోహోత్సవం 13, 14, 15 తేదీలలో జరుగుతుంది.

విశాఖ కౌన్సిల్ స్థాయిసంఘాల అధ్యక్షుల నియామకం

విశాఖపట్టణం, జనవరి 10:— విశాఖపట్టణ మునిసిపల్ కౌన్సిల్ మొన్న చైర్మన్ శ్రీ టి. ఎస్. ఎన్. రాజు అధ్యక్షతను సమావేశమై స్థాయి సంఘాలకు అధ్యక్షుల నెన్నుకొన్నది. చైర్మన్ తనపదవినిబట్టి ఆర్థికస్థాయీసంఘానికి అధ్యక్షుడు. మిగిలిన సంఘాల అధ్యక్షులు :

శ్రీ కె. అప్పారావు—వర్క్సు. శ్రీ పి. విలియమ్స్—విద్య. శ్రీ జి. వి. రమణ—నీటి సరఫరా. శ్రీ డి. జగన్నాథరావు—టౌను ప్లానింగు. డాక్టర్ ఆర్. అచ్యుత రామయ్య— ప్రజారోగ్యశాఖ. శ్రీ జి. నాగరాజా డెవలప్‌మెంటు. శ్రీ కె. జానకిరామయ్య—మార్కెట్లు, సత్రాలు.

టౌనుప్లానింగు, విద్య సంఘాలకు తక్క మిగిలిన సంఘాల అధ్యక్షుల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినవి.

తాటిపూడి రిజర్వాయర్

విశాఖపట్టణం మునిసిపాలిటీ తాటిపూడి రిజర్వాయర్ పథకానికి కోటి 19 లక్షల రూపాయల ఋణం ప్రభుత్వాన్ని కోరింది.

యావద్భారత నృత్య ప్రదర్శనోత్సవం

రాష్ట్ర సంగీత నాటక అకాడమీ వారు 14 వ తేదీ నుంచి నాలుగురోజులు ఈ పట్టణంలో అఖిలభారత నృత్య ప్రదర్శనోత్సవాలు ఏర్పాటు చెయ్యనున్నది.

కూచిపూడి, ఒడిస్సీ, కథక్, భరతనాట్యం, పదాభినయం, మణిపురి, కథావళి ప్రదర్శనాలలో ప్రముఖులు పాల్గొనగలరని భావింపబడుతున్నది.

నృత్యవిద్యపై విద్వద్గోష్ఠి కూడా జరుగుతుంది.

ఆంధ్రకు వన్నెలు దిద్దే అందాల రాణిగ విశాఖ

త్వరలోనే రూపొందగలదని ఆర్థికమంత్రి ఆశాభావం

(పంస విలేఖరి) విశాఖపట్నం, జనవరి 12:— పారిశ్రామిక సౌభాగ్యం విస్తృతంకాగా, సౌఖ్యం, సదుపాయం పెనకొనగా, సముద్రతీరం శుభగ సౌందర్యం చిందించగా

అలతి కాలంలోనే ఆంధ్రరాష్ట్రానికి విశాఖపట్నం అందాల నగరిగా అవతరించగలదని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆశించారు.

మరెక్కడనో కాక ఈ విశాఖలోనే సముద్ర ఉక్కు కర్మాగారాన్ని వార్షిక ప్రణాళిక కాలంలో స్థాపించడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషిచేస్తున్నదని ఆయన వక్కాణించారు.

ఇక్కడ తంతి తపాలాశాఖ నూతన భవనానికి ఆయన ప్రారంభోత్సవం కావించారు.

ఈ పట్టణాభివృద్ధికి సమస్త విధాలా సాయపడాలని ప్రభుత్వం దీక్షవహించిందని ఆర్థిక మంత్రి వాకొన్నారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు రాష్ట్ర తంతి తపాలాశాఖ పోస్టు మాస్టరు జనరల్ శ్రీ ఎం. బి. సారంగపాణి అధ్యక్షత వహించారు.

ప్రభుత్వంపైన, కార్యాలయాలను గురించి అర్థరహితమైన ఫిర్యాదులు చేయడం ప్రజలు విరమించాలన్న శ్రీ సారంగపాణి మాటను మంత్రి సమర్థించారు. ఇంతకుపూర్వం ప్రసంగిస్తూ, ప్రజలు తమ శాఖ కార్యకలాపాలపట్ల త్వరపడలేదని, అయినా, సమస్త విధాలా తమ శాఖ విధి నిర్వహణ విధానాలు సహా అభివృద్ధి పరచుకొంటున్నదని శ్రీ సారంగపాణి ఉగ్గడించారు.

చీటికి మాటికి చిన్న చిన్న విషయాలలోకూడ అర్థరహితంగా ప్రజలు ఫిర్యాదులు చేస్తుంటే సిబ్బంది పనిపాటలకు తరచు అంతరాయం ఏర్పడడం, పని జరుగకపోవడం, విలంబన మాత్రమే చివరకు మిగులుతున్నదని, లోటుపాట్లు మాత్రం అలాగే నిలిచిపోవలసివస్తున్నదనికూడా ఆయన విమర్శించారు.

భవనం

ఈ భవనం 7,500 చతురపు గజాల స్థలంలో పది లక్షల రూపాయల ఖర్చుతో నిర్మింపబడింది. ఈ భవనంలో తంతి తపాలాశాఖకు సంబంధించిన అన్ని వర్గాల కార్యాలయాలు ఉంటాయి. పనిచేసే సిబ్బందికి, పని నిమిత్తం వచ్చే ప్రజానీకానికి కూడా వీలు, సౌకర్యాలు ఈ భవనంలో కల్పింపబడ్డాయి.

అసలు ఈ భవనం ప్రారంభోత్సవం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జరుపవలసింది కాని, ఆయన భువనేశ్వరంనుంచి సకాలంలో రాజాలకి పోయారు.

ఈ భవన నిర్మాణంలో అనేక అంతరాయాలను ఎదుర్కొనవలసి వచ్చిందని శ్రీ సారంగపాణి పలించారు. ప్రజలు చేయూతనిచ్చి, సిబ్బంది కార్యకలాపాలకు ఇతోధిక సేవాసౌలభ్యానికి తోడ్పడవలసిందని ఆయన అభ్యర్థించారు.

ఆటోమాటిక్ యంత్రం

నూతన భవనంలో పట్టణ పెద్ద పోస్టాఫీసు, కేంద్ర తంతితపాలా కార్యాలయం సోమవారం నుంచి పనిచేయకలదని శ్రీ సారంగపాణి పేర్కొన్నారు.

టెలిఫోను ఎక్ఛేంజి ఆరు నెలల లోపున పూర్తిచేయబడునని అప్పటికి ఆటోమేటిక్ యంత్రం స్థాపన కూడాపూర్తికాగలదని ఆయన వక్కాణించారు.

అప్పుడు 2,400 ఆటోమాటిక్ లైన్సుండగల వన్నారు. ప్రస్తుతం వేయి లైన్లను పనిచేస్తున్నాయి.

మొదట్లో సీనియర్ పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ హెచ్. రాజేంద్రప్రసాద్ వచ్చిన వారికి స్వాగతం పలికారు. ఏజన్సీ ప్రాంతంలో తపాలా, తంతి సౌకర్యాలు కల్పించడం ఎంత అవసరమో, పట్టణ ప్రాంతాలలో ఉంటున్నవారికి సమర్థంగా సేవచేయడం సకూడ అంత అవసరమే అనీ ఆయన వక్కాణించారు.

తంతిశాఖ సబ్ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఆంజనేయులు వందన సమర్పణ చేశారు.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 12:— రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ వర్క్సుశాఖామంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి జనవరి 14 న రాజమండ్రి నుంచి గోపాలపురం వస్తారు. అక్కడనుంచి గూటాల వెళ్ళి, గూటాల పంపింగుప్రాజెక్టు ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అటు తర్వాత నిడదవోలు వెళ్ళి అక్కడనుంచి విజయవాడ వెడతారు.

మైలవరం పంచాయితీ సమితి లోని కనిమెర్ల చెర్వు పథకం ప్రారంభిస్తారు.

వైద్యంలో కొత్త పరిశోధన పథకాలు

విశాఖపట్టణంలో భారతవైద్య పరిశోధన మండలి పరిశీలిస్తుందని వార్త

హైదరాబాద్, జనవరి 12:— ప్రస్తుతం అమలుపరుస్తున్న పరిశోధనా కార్యక్రమాల అభివృద్ధి సమీక్షించడానికి, వచ్చే సంవత్సరానికి కొత్త ప్రాజెక్టులు పరిశీలించడానికి భారత వైద్య పరిశోధనమండలి రేపు విశాఖపట్టణంలో సమావేశ మవుతున్నది. ఈ సమావేశం ఏడురోజులపాటు సాగుతుంది.

వివిధ విషయాలపై నిపుణుల పరిశీలక బృందాలు పరిశోధనలకు రూపొందించిన ప్రతిపాదనలను ఈ మండలి పరిశీలిస్తుంది.

చతుర్థ పంచవర్ష ప్రణాళికలో పరిశోధనకు తాత్కాలిక కార్యక్రమాన్ని తయారుచేశారు. ఈ కార్యక్రమాన్ని మండలి ఆమోదించవలసి ఉన్నది. ఈ పద్దుక్రింద చతుర్థ ప్రణాళికా కాలం అంతటికీ పదికోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనావేశారు.

వైద్యం, వైద్యానికి సంబంధించిన విషయాలపై ఈ పరిశోధన మండలి విధానాన్ని నిర్ణయిస్తుంది. ఈ విషయాలలో ఇదే ఉన్నత సంస్థ.

ఏ యే విషయాలలో పరిశోధనలు జరుపాలో ఈ మండలి నిర్ణయిస్తుంది. ఆ యా పథకాలు అమలుపరచాలని సూచిస్తుంది. పరిశోధకుల శిక్షణకు ఏర్పాట్లుచేస్తుంది.

వివిధ సమస్యలను పరిష్కరించడానికి ఈ మండలి ఆధ్వర్యాన భారతీయ శాస్త్రజ్ఞులు చెప్పుకోతగినంత అభివృద్ధి సాధించగలిగారు.

వీరి పరిశోధనలను వివరించే సమగ్రపత్రం త్వరలో ప్రచురించాలనే ప్రతిపాదన కలదు.

మాస్కోలో బడిపిల్లల ఫ్యాక్టరీ

మాస్కో, జనవరి 12:— మైక్రో ఎలెక్ట్రిక్ ఇంజన్లు, చిన్న రేడియోసెట్లకు భాగాలు ఉత్పత్తిచేసే ఒక ఫ్యాక్టరీ 2,500మంది బడిపిల్లలు పనివారుగా త్వరలో యిక్కడ ప్రారంభం కానున్నదని 'టాస్'వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

దీనిపేరు 'చైకా' ఫ్యాక్టరీ. బడి పిల్లలు నడిపేఫ్యాక్టరీ ప్రపంచంమొత్తం మీదఇది ఒక్కటే. పిల్లలు వారానికి ఒకసారివంతున రెండుసార్లు మూడు స్వరగంటలువంతున పనిచేస్తారు. చిన్నపిల్లలు ఆటవస్తువులు తయారీలోను, పెద్దపిల్లలు రేడియో, ఎలెక్ట్రానిక్స్ కర్మాగారాలలోను పనిచేస్తారు.

ఖాదీ బోర్డుకు నూతన భవనం

రు. 10 లక్షలతో నిర్మించుటకు నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, జనవరి 11:— పదిలక్షల రూపాయల ఖర్చుతో రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు కార్యాలయాన్ని హైదరాబాద్‌లో నిర్మిస్తున్నారు. ఈ నూతన భవనాన్ని గాంధిభవన్ సమీపంలోనే నిర్మించాలని నిర్ణయించబడింది.

భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని, అయిదులక్షల రూపాయలను గ్రాంటుగాను యివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతను తెలియజేసింది. ఖాదీబోర్డు అధ్యక్ష పదవినుండి విరమిస్తున్న శ్రీ తిమ్మారెడ్డి నూతన భవన నిర్మాణం గురించి ప్రకటించారు.

బోర్డు సిబ్బంది తనకు వీడ్కోలు యివ్వడానికి ఏర్పాటు చేసిన సన్మానానికి శ్రీ తిమ్మారెడ్డి కృతజ్ఞతను వెలిబుచ్చారు.

ఆంధ్ర ప్రభుత్వం ఖాదీకి మూడు లక్షల రూపాయలు మాత్రమే కేటాయించగా, మద్రాసు ప్రభుత్వం 18 లక్షల రూపాయలను కేటాయించిందని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

అల్జీరియాప్రభుత్వంపైకుట్ర

బెన్ బెల్లా ఆరోపణ

అల్జీర్స్, జనవరి 12:— తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా విదేశ రాజ్యాల తోడ్పాటు కొందరు చేసిన కుట్ర సంగతి కనుగొన్నామని అల్జీరియా ప్రెసిడెంట్ శ్రీ అహమ్మద్ బెన్‌బెల్లా నిన్న పేర్కొన్నారు.

కొంతమంది రాజకీయ నాయకులు అధికారాన్ని కైవశం చేసుకోవాలనే అభిప్రాయంతో తాము వెనుకనుండి ఈ కుట్రను జరిపిస్తున్నట్లుఅమకుసమాచారంఅందినదనిఆయనఅన్నాడు

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా యునైటెడ్ ఫ్రంట్

అవసరమని లోహియా సూచన

గోండా, జనవరి 11:— కాంగ్రెస్‌పార్టీ విధానాలను ప్రతిఘటించే నిమిత్తం ప్రతిపక్ష పార్టీలు అన్నీ ఏకం కావాలని సోషలిస్టుపార్టీ నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా నిన్న సూచించారు. భారత ప్రభుత్వ ఆర్థిక, విదేశాంగ విధానాలను శ్రీ లోహియా యిక్కడ జరిగిన బహిరంగసభలో తీవ్రంగా విమర్శించారు.

దేశంలోని ఆర్థిక వ్యత్యాసాలను తొలగించడానికి సోషలిస్టు పద్ధతిని అనుసరించాలని శ్రీ లోహియా సూచించారు. ఇండియా మూఢ గంపై చైనీస్ విమానాలు ప్రయాణాలు చేయడానికి అనుమతించడంపట్ల తాను వ్యతిరేకినని ఆయన అన్నారు.

కొట్లాటలో 7 మందికి గాయాలు: 32 మంది అరెస్టు

నెల్లూరు, జనవరి 10:— ఇక్కడకు తొమ్మిది మైళ్ళలోవున్న ఇందుకూరుపేటలోని పూసమర్రిపాలెంలో పల్లెకాపులలోని రెండు వర్గాలమధ్య కొట్లాటజరిగిందనీ, శ్రీ పి. వేలాయుధం, శ్రీమతి వనమ్మ యింకా అయిదుగురికి గాయాలు తగిలాయని తెలియవచ్చింది.

పోలీసులు 32 మందిని అరెస్టుచేసి రిమాండులో వుంచారు.

పడవే మార్గం విషయంలో దాయాదుల మధ్య వచ్చిన వివాద ఫలితంగా యీ కొట్లాట జరిగిందని తెలుస్తున్నది. (ప. వి)

లండన్, జనవరి 12:— పెకింగ్ ప్రభుత్వాన్ని (ఫ్రాన్సు గుర్తించ నున్నందున త్వరలోనే ఉన్నతపదవిలోవున్న ఒకఉద్యోగికి దౌత్యమంత్రిగా ప్రెసిడెంట్ డిగోల్ త్వరలోనే పంపవచ్చునని బ్రిటిష్ పత్రిక 'సండే టెలిగ్రాఫ్' ప్రకటించింది.

ప్రవక్త శిరోజం పరిరక్షణకు మరింత కట్టుదిట్టమైన ఏర్పాట్లు

కేంద్ర హోంశాఖ కార్యదర్శి వివరణ

శ్రీనగర్, జనవరి 12:— అపహరింపబడిన ప్రవక్తమహమ్మద్‌పవిత్రశిరోజం శ్రీనగర్‌లోని హజరత్ బాల్ మసీదులో తిరిగి ప్రతిష్ఠించబడిన సందర్భంలో దానిని భద్రంగా పరిరక్షించుకోడానికి మరింత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయబడుతున్నాయి.

కొత్తగా తీసుకుంటున్నరక్షణచర్యల ప్రకారం పవిత్ర శిరోజం మసీదులో ఒక ఇనప్పెట్టెలో భద్రపరచటం జరుగుతుంది.

కేంద్ర హోంశాఖ కార్యదర్శి శ్రీ విశ్వనాథన్ పవిత్ర శిరోజం భద్రతకు కొన్ని చర్యలను సూచించారు. మసీదు గోడలు, తలుపులు, మరింత గట్టిగా, దృఢంగా ఉండేటట్లు చూడాలని, పవిత్ర శిరోజం భద్రపరచిన ఇనప్పెట్టె జిల్లా మేజిస్ట్రేటు ఆధీనంలో ఉండాలని దాని తాళపు చెవులు మాత్రం పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ వద్ద ఉండాలని ఆయన తెలియజేశారు.

పవిత్ర శిరోజం ఏ విధంగాను అపహరింపబడే అవకాశం లేకుండా తగిన జాగ్రత్తలన్నీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ తీసుకోవాలని, మసీదువద్ద కాపలా ఏర్పాట్లే కాక, అ ప్రక్కనే ఒక పోలీసు 'చౌకీ'ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

శ్రీనగర్ జిల్లా మేజిస్ట్రేటు వ్రాతమూలకంగా ఉత్తర్వు నిచ్చినప్పుడు మాత్రమే పవిత్ర శిరోజం వెలికి తీయడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, హోంశాఖ కార్యదర్శిపవిత్ర శిరోజం,అందుకు సంబంధించిన వారిచేత ఆచార, సంప్రదాయపద్ధతుల ప్రకారం ప్రదర్శించబడుతుందని తెలియజేశారు.

పవిత్ర శిరోజం అపహరణపై కేసు విచారణను నిర్ణయిస్తూ కోర్టు వారే దాని పరిరక్షణకై తుది ఉత్తర్వులు ఇవ్వగలరని ఆయన అన్నారు.

అపహరణ విషయంలో కేసు విచారణకు కొంత వ్యవధి పట్టగలదని తాను భావించడంచేత పవిత్ర శిరోజం పునః ప్రతిష్ఠించవలసిందిగా జిల్లా మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారని శ్రీ విశ్వనాథన్ వివరించారు.

మొన్న రాత్రి 9 గంటలకు సంప్రదాయ పద్ధతుల ప్రకారం పవిత్రశిరోజాన్ని పునఃప్రతిష్ఠించడం జరిగిందని ఈ సమయంలో పలువురు ప్రముఖులు, ప్రజలు హాజరైనారని ఆయన అన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, శ్రీ విశ్వనాథన్ అపహరణ వెనుకాల ఉన్న ఉద్దేశ్యం ఏమిటో కనుగొనటం కష్టంగా ఉన్నదని విచారణ జరిపే విషయంలో ఒక నిశ్చితమైన కాలవ్యవధి ఏర్పాటు చేసుకోవడం జరుగలేదని ఆయన వివరించారు.

కాశ్మీర్ లోయ అంతటా ఇప్పుడు మామూలుగా ప్రశాంత పరిస్థితి ఏర్పడిందని, తెలుపుతూ శ్రీవిశ్వనాథన్ వదంతులు నమ్మవద్దని,వదంతులు వ్యాపింపచేసేవారిని కఠినంగా శిక్షించగలమని ప్రజలను హెచ్చరించారు.

ఇండియాచే మూడవ రాకెట్ ప్రయోగం

ప్రాతఃకాల వాతావరణ పరిశీలనార్థం

త్రివేండ్రం, జనవరి 12 :— ఇండియా పాకిస్తాన్ దేశాలనుండి ఒకేసారి అంతరిక్షంలోకి రాకెట్లను ప్రయోగించాలనే ప్రతిపాదను ఓడ నాడవలసి వచ్చింది.

తుంబా స్థావరంనుంచి ఇండియా మూడవ రాకెట్‌ను నేటి ఉదయం ప్రయోగించింది.

నిన్న రాత్రి 12 గంటల వరకు భారత శాస్త్రజ్ఞులు పాకిస్తాన్ శాస్త్రజ్ఞులతో సంప్రతిస్తూనే ఉన్నారు. అయితే పాకిస్తాన్ శాస్త్రజ్ఞులు కలిసి రాలేదు. అందుచేత ఇండియా మూడవ రాకెట్‌ను నేటి ఉదయం అయిదు గంటల యాభై ఆరు నిముషాలకు ప్రయోగించింది.

నేటి ఉదయానికి సిద్ధంగా లేనని పాకిస్తాన్ తెలియజేసింది. ఒక రోజు వేచియుంటానని ఇండియా తెలియజేసింది. అప్పటికీ సిద్ధంగా ఉండలేనని పాకిస్తాన్ తెలియజేసింది.

నేటి ఉదయం జరిగిన ప్రయోగం ప్రశాంతంగా జరిగింది. ప్రజలు నిద్రనుండిమేల్కొనక పూర్వమే ఈ ప్రయోగం జరిగింది. అందువలన ఏ కొద్దిమందో దీనిని చూచి ఉంటారు. చాలామంది దీనిని గురించి సంభాషించడం లేదు.

ఉదయం వాతావరణం ఎలా ఉంటుందో పరిశీలించడానికి ఉదయం పూట ఈ ప్రయోగం జరిగిందని పత్రికా విలేఖరులకు ప్రధాన శాస్త్రజ్ఞుడు డాక్టర్ సి. వి. భాభా నెరిగుజేశారు.

కంబోడియాలో అమెరికన్ సిబ్బంది

సిహనౌక్ వైఖరిలో మార్పు

మనీలా, జనవరి 12:— కంబోడియాలోని అమెరికా సైనికసహాయ కార్యక్రమ నిర్వహణకు నియుక్తులైన అమెరికన్ ఉద్యోగులు దేశంనుంచి జనవరి 15 వ తేదీనాటికి వెళ్ళిపోవాలన్న తన నిర్ణయాన్ని ప్రిన్స్ నరోత్తమ్‌సిహనౌక్ రద్దుచేసుకొన్నారని ఫిలిప్పీన్స్ విదేశాంగమంత్రి శ్రీ లోపెజ నేడుయిక్కడ పేర్కొన్నారు.

ఈ సందర్భంలో కంబోడియా అధినేత తనవైఖరిని మార్చుకొనడానికి ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ మకాపగల్ విజ్ఞాపనే కారణమని ఆయన అన్నారు.

కంబోడియా, అమెరికాల వివాదంలో ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ మధ్యవర్తిత్వంనెరపుతున్నారు.

సర్వాంగ హోమ్‌కు ప్రారంభోత్సవం

తాడేపల్లిగూడెం, జనవరి 12 :— గూడ వీధులోని గిఫర్డు మెమోరియల్ ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ బి. ఆలివర్ యిక్కడ సౌభాగ్య మెమోరియల్ ఆస్పత్రికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు టి. విశ్వనాథం, డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు (మాజీ మంత్రులు) యీ సందర్భంలో ప్రసంగిస్తూ, గ్రామీణ ప్రాంతాలలో పరిపోయిన వైద్య సౌకర్యం లేకపోతున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు.

అయితే, డాక్టర్లున్న ఆస్పత్రులలో మందులు లేకపోవడం, మందు లుంటే, డాక్టర్లు లేకపోవడం, ప్రభుత్వ ఆస్పత్రులలో కొన్నిచోట్ల జరుగుతున్నదని వారు పేర్కొన్నారు.

నేపాల్‌లో భారతీయ విద్యార్థిబృందం సభ్యులు

ఖాట్మండూ, జనవరి 12:— అఖిలభారత విద్యార్థికాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రాజ్జిత్‌సేన్ నాయకత్వాన భారతీయ విద్యార్థి బృందం ఒకటి నిన్న ఇక్కడకువచ్చింది. ఈ బృందం సభ్యులు నేపాల్ మంత్రిమండలి ఉపాధ్యక్షుడు శ్రీ సూర్యబహదూర్‌థాపాను కలుసుకున్నారు.

శ్రీ శోభకృత్‌నామసంవత్సర

మార్గశిర-పుష్య బహుళ చతుర్దశి

1964 జనవరి 13, సోమవారం

బహుళ చతుర్దశి రా. 12—22 వరకు

మూల సా. 4—50 వరకు

వర్జ్యం: ప. 3—5 మొ 4—50 వరకు

లేఖలు:

ధాన్యం తూకంలో మిల్లర్ల అక్రమాలు

అయ్యా,

దివి 2—1—64 తేదీ ఆంధ్రప్రభలో ఆంధ్రప్రదేశ్ రైసుమిల్లర్సు అసోసియేషన్ సెక్రటరీ శ్రీ రోశయ్యగారు వ్రాసిన లేఖను చూసి ఆశ్చర్య పోయినాను. ఉభయ గోదావరి జిల్లాలలో రైసుమిల్లర్సు ధాన్యము బస్తా 1 కి 75 కి. గ్రా. మాత్రము తూచి కొంటున్నట్లు తెలియజేసినారు. అంతకన్న సత్య విదూరమైన విషయము మరియొకటియుండదు.

1963 డిశంబరు నెలలోనేను పశ్చిమగోదావరిజిల్లా ఆకివీడులోను, భీమవరంలోను ధాన్యము అమ్ముట జరిగినది.

రెండు సందర్భములలోను బస్తాకు 78 కి. గ్రా. చొప్పున తూచుకొనుట తటస్థించినది. గవర్నమెంటువారి ప్రకటన ప్రకారం బస్తాకు 75 కి. గ్రా. తూచుకొన వలసినదిగా కోరినప్పటికిన్నీ, మామూలుగా అందరూ ఏ విధముగా తూస్తున్నారు.అవిన్నీ ఆవిధంగా తూచుటకులంగీకరిస్తేనే కొంటామని అన్నారు. అందరుమిల్లర్లు అదే విధంగా తూచుకొంటున్నారు. యేమైనా అయినా75 కి. గ్రా. కన్న హెచ్చు తూచుటకు అంగీకరించకపోతే వారి ధాన్యము ఎవరూ కొనరు. కాబట్టి రైతులు మిల్లర్సు యిష్టానుసారం తూచవలసి వస్తున్నది.

కొన్ని సందర్భములలో "తారపు" సంచులు అని చెప్పి రెండు కొలసంచులు తూకము ధాన్యము అదనముగా తీసుకొంటున్నారు. బలవంతంగా రైతులవద్దనుండి ధర్మమువసూలు చేస్తున్నారు. ధర్మము మీ లాభాలనుండి చెయ్యండయ్యా మమ్మల్ని ఎందుకు బాధిస్తారు అని రైతులు అంటే అది రివాజు అంటారు. యింతకన్న అధ్వాన్నపు పరిస్థితి మరి యొకటి వుండదు. బస్తాకు 75 కి. గ్రా. ధాన్యము మాత్రము తూచుకొని గిట్టుబాటు ధరకు మిల్లర్సు కొనవచ్చును. అలా మిల్లర్సు ఎందుకు చేయరో తెలియదు.తాము యితరులకు అమ్మునపుడు మాత్రము ఒక్కగ్రాం ధాన్యము కూడా హెచ్చు తూచరు.

బస్తాకు 75కి.గ్రా.మాత్రము ధాన్యముతూచుకొని తమకు గిట్టుబాటైన ధరలకు ధాన్యము, రైతులవద్దనుండి మిల్లర్సు కొనవలసినదిగాను, రైతులవద్దనుండి అక్రమ తూకాలు ద్వారాను, బలవంతపు ధర్మాలు ద్వారాను లాభాలు చేయవద్దని తమ మిల్లర్సుకు సలహా యివ్వవలసినదిగా శ్రీ రోశయ్య గారిని కోరుచున్నాను.

కాబట్టి మిల్లర్సు అపాయకులైన రైతుల వద్దనుండి హెచ్చుతూకములు, సంచి తారవులు, బలవంతపు ధర్మములు, అని వివిధరూపములలో చేయుచున్న అక్రమ లాభార్జనలను అరికట్టవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

మంతెన రామలింగరాజు
అడ్వొకేటు, భీమవరం, ప. గో. జిల్లా.

అవినీతి నిర్మూలన

అర్యా,

ప్రతి చిన్న కార్యాలయంలోను, ప్రతి చిన్నపనిలోను లంచగొండితనం, అవినీతి విపరీతంగా పేరుకొనిపోతూ ఉన్నవి. కాగితాలు కదలడం లేదు. దోసిలిపట్టియిస్తే కిక్కిస్తామంటారుఅధికారులు. తీరా పట్టియిస్తే తన ప్రాణంమీదికి ఏమి తెస్తారో అని ప్రజ భయపడుతూ ఉంది. ఈ సమస్యాపరిష్కారానికి మార్గం మహామేధావులకూ తట్టడం లేదు.

పాపం, కేంద్రమంత్రి శ్రీనందా ఈ విషయంలో చాలా హృదయావేదన , నిస్పృహ వెళ్ళబోస్తున్నారు. బోలెడు డబ్బు ఖర్చుపెట్టి కమిటీలు నియమిస్తున్నారు. తుదకు తనమంత్రి పదవినైనా దీనికి పందెంగా ఒడ్డుతా నంటున్నారు. బాగానే ఉంది. కాని, యీ బహిరంగప్రకటనలవిసీతిపరులు బ్రహ్మరుద్రులకైనా పట్టువడకుండా తమ కార్యక్రమాన్ని యింకాచాకచక్యంగా, ఇంకా నేర్పుగా సాగించడానికిఎన్నెన్నో దొంగదారులు కనిపెట్టడానికే తోడవుతాయేమో అనిపిస్తున్నది. ఈలాటి విషయాలలో మంత్రగోపనం ఎంతో అవసరమని రాజనీతిశాస్త్రాలు చెబుతూ ఉంటాయి.

మేఘం ఉరిమినట్లు ఉరమడం కాక, పిడుగు పడినట్లు శిక్షాదక్షత చూపిస్తే, మంచిదని, వాక్శూరత్వంకంటె క్రియాశూరత్వం యీలాటి విషయాలలో చూపించతగునని ప్రభుత్వానికి సలహాయిస్తున్నాను.

కల్లూరి వెంకటసుబ్రహ్మణ్యదీక్షితులు,
విజయవాడ.

రెండవపంటకు నీరువదలితే కాల్వల మరమ్మత్తుకు ఆటంకం

ఆర్యా,

బుడమేటిప్రవాహంగురించి, మురుగుకాల్వల ప్రవాహంగురించి, శ్రీ యం.జి. కె. ఆచార్య వారి కొండరువ్రాతికలద్వారా ప్రభుత్వమునకు పెక్కుపర్యాయములు విజ్ఞప్తులు చేశారు. కొల్లేటి రైతురక్షణ సంఘాధ్యక్షులు శ్రీ యులమంచిలి భాస్కరరావు ప్రత్యేకముగ 15 పుటల కరపత్రమును అచ్చొత్తించి శ్రీ కె. ఎల్. రావు కైకలూరు వచ్చినప్పుడు వారికి సమర్పించియున్నారు. అందులో కొల్లేటి సమగ్రపథకము పూర్తికానందువలన ఇటు రైతులకు అటు ప్రభుత్వమునకు యెంతనష్టము కలుగుచున్నది చెప్పారు.

కె. బి. కెనాలు, క్రాస్‌కట్టు, ఈ వేసవిలో త్రవ్వుటకు కంట్రాక్టునకిచ్చియున్నట్లు తెలియచున్నది. బుడమేటి కట్టలుగాని, దోసపాడు కాలువగట్లుగాని, మురుగుకాలువల గట్లుగాని, మొన్నటి వరదదెబ్బకు ఎక్కడికక్కడ గళ్ళుపడి తూట్లుతూట్లు అయిపోయినవి. బుడమేటి కుడికట్టు 30 మైలువరకు 40' వెడల్పున పోసినారు. అక్కడినుండి 31/6 మైలువరకు 20' వెడల్పున మాత్రమే పోయుటచే వరద దెబ్బకు తట్టుకొనలేక గండ్లుపడినవి.

ఈ సంవత్సరము రెండవపంటకు అనుమతి నివ్వనున్నట్లు తెలియుచున్నది. రెండవపంటకు నీరును వదలినయెడల ఈ త్రవ్వకమునకు ఆటంకము కలుగును. ఒకప్రక్క త్రవ్వకం పనులకు టెండర్లను పిలిచి ఇటు రెండవపంటకు అనుమతి

నివ్వుటలోగల రహస్యమేమిటో అర్థమగుటలేదు. ఈ వేసవిలో ఈత్రవ్వకంపనులు పూర్తికానిచో రాబోవు వర్షాకాలములో మేము గ్రామములతో కూడ నిలువనీడ లేకుండును.

కాన ఈ సంవత్సరము చంద్రయ్య కాలువ, దోసపాడుకాలువ, బుడమేరుక్రింద రెండవ పంటకునీటి నివదలక, త్రవ్వుపనుల జేయించుట, ప్రజాక్షేమము దృష్ట్యాయెంతేని అవసరము.

ఈ రెండవపంటవలన రైతుకంటె షాహుకార్లు బాగుపడుటకు ఎక్కువఅవకాశమున్నదన్న రహస్యమును ప్రభుత్వముగుర్తించి ఈ సంవత్సరం రెండవపంటకు అనుమతినివ్వక పంటకాలువల వసర్లు, మురుగు కాలువల వసర్లు కల్పించి రైతులకు రక్షణ కల్పింప కోరుచున్నాను. ఈ వసర్లు కలిగిచినచో రెండుపంటలు మేమే పండించగలము.

బగాతి ఆంజనేయులు,
ప్రెసిడెంటు, యువజనసంఘం,
లక్ష్మీనరసింహాపురం, కృష్ణాజిల్లా

ఉపాధ్యాయ నియోజకవర్గాల రద్దు సమస్య

ఆర్యా,

రాజ్యాంగమునుండి ఉపాధ్యాయ నియోజక వర్గాలను రద్దుచేయవలెనన్న తలంపు ఎలెక్షన్ కమిషన్‌వారి కేల కలిగెనో తెలియకున్నది. ఉద్యోగులయినవారు రాజకీయాలతో సంబంధము కల్గియుండ రాదన్నదే వారి యభిప్రాయమైనట్లు కొంత కొంత వినబడుచున్నది. ఇదే నిజమైనచో, రాజ్యాంగము రూపొందించిన వారికి విషయములు తెలియవా! అని ప్రశ్నింపవలసి వచ్చును.అసలురహస్యమేమనగా పెద్దసభ్యులలో ఉపాధ్యాయ ప్రతినిధులుగా ఎన్నుకొనబడిన వారు ప్రభుత్వమువారి చెప్పుచేతలలో లేరు. స్వతంత్రులుగానుండి ఉపాధ్యాయులకొఱకు కనిలేని సేవ చేయుచున్నారు. ఉపాధ్యాయులకు కొంతకు కొంతమేలు చేకూరు మున్నది. ఈ ప్రయత్నములు ప్రభుత్వానికి గిట్టక, పోవచ్చును. వారికిది కష్టముగాదోచవచ్చును. ఆంధ్రప్రభుత్వము వారును రద్దుచేయుట కను కూలముగానే తమయభిప్రాయ మిచ్చారని కావున నుపాధ్యాయ లోకమీవిషయమునకమేల్కొని పూరార సభలు సమావేశములు—తీర్మానములు చేసి కేంద్ర ప్రభుత్వము వారి కంపవలెనని ప్రార్థన—

విద్వాన్ పల్లెకొండ రంగయ్య, ఫిరంగిపురం

రాజోలు తాలూకాలో టపా బట్వాడా

అయ్యా,

'తపాలా బట్వాడా' రెండు లక్షలు జనాభాగల జనాభాగల రాజోలుతాలూకాకు చిరకాలంగా పరిష్కారంకాని సమస్యగా నిలిచిపోయి వుంది.

రాజోలు పట్టణానికి ప్రత్యేకంగా చెప్పతగ్గ యిబ్బంది మరొకటికూడా వుంది. టపా అక్కడికి పుదయం గం. 9—30 నిలకి నర్సాపురంవైపు నుండి చేరుతుంది. బయలుదేరే టపామాత్రం గం. 7 లకి వెళ్ళిపోతుంది. టపా చూచుకొని జవాబు వ్రాయాలంటే నాటికి సాధ్యంకాదు. యింకొక అవసవపు పనికూడా జరుగుతున్నది. పట్టణంలో వివిధ వార్డులలోవున్న తపాలా పెట్టెలు సాయంకాలమే తెరుస్తారు. ఆఫీసుదగ్గర మాత్రం ఉదయం తీస్తారు. వ్రాసి పోస్టు చేయాలనుకున్న పుత్తరం వేదామనుకొనే దానికిముందే పెట్టెలో పుత్తరాలు తీసివేసి వుంటారు. ఉత్తరం ఆవేళ టపాకే వెళ్ళాలంటే ఆఫీసుకే వెళ్ళి పోస్టు చేయవలసిందే!

వచ్చిన పుత్తరాలకట్టను కొంచెం వేగంగా పనిజరిగేటట్లు చూచి రేవు దాటించే ఏర్పాటు చేస్తేచాలు. అంతర్వేదిపాలెం, మోరి సబ్ పోస్టాఫీసులకి నాలుగు గంటలకి రాజోలు నగరం సబ్ ఆఫీసులకి ఐదింటికి టపాకట్టలు చేరగలవు. ఆఫీసులకివచ్చిన వారికి అప్పటికప్పుడు పుత్తరాలు ఇచ్చే అవకాశముున్నది. మనియార్డర్లు, రిజిస్టర్లు మరునాటి పుదయమైనా సావధానమైన బట్వాడాతోపాటు చేయించవచ్చు.

ఈ లోపాలను వెనువెంటనే దర్యాప్తుచేసి యేరోజు టపా ఆరోజు రాజోలు చేరే ఏర్పాటు చేయవలసిందని తంతితపాలాశాఖ వారిని కోరుతున్నాను.

గోపరాజు సుందరరావు, మోరి, రాజోలు.

కొత్త డిప్లమాలు

పాఠ్యప్రణాళిక నిర్ణయకమిటీల ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 12 :—పాలిటెక్నిక్ సంస్థలలో కొత్త డిప్లమా కోర్సుల సందర్భంగా ఆచరణ సాధ్యమైన పాఠ్యప్రణాళిక, పద్ధతు పరీక్షల పథకాలను రూపొందించేందుకు, ప్రభుత్వం ఎనిమిది కమిటీలను నెలకొల్పింది.

సాంకేతిక విద్యాసంఘం చేసిన సిఫారసుల నాధారంచేసుకుని ప్రభుత్వం ఈ కమిటీలను ఏర్పాటుచేసింది.

ప్రయివేటు రంగంలో ఇంజనీర్లు ప్రత్యేకంగా కమిటీలలో నియమింపబడ్డారనీ, ఈ కమిటీలలో యాభైకొతంమేరకు వారు ఉన్నారనీ, అందువలన వినియోగదార్ల అవసరాలేమిటో ఈ కమిటీలవల్ల గ్రహించవచ్చునని 'ఆంధ్రప్రభ' విలేఖరికి రాష్ట్ర సాంకేతిక విద్యాసంఘ కార్యదర్శి శ్రీ టి. ఆర్. దాసు నిన్న తెలియజేశారు.

మెకానికల్ టెక్నాలజీ, ఎలెక్ట్రికల్ టెక్నాలజీ, సివిల్ కన్‌స్ట్రక్షన్‌లలో రెండు సంవత్సరాల సాంకేతిక కోర్సులను ఇప్పుడు సమావేశమైన కమిటీలు ఏర్పాటు చేస్తున్నాయి.

హైదరాబాద్, కాకినాడ, బాలికా పాలిటెక్నిక్ సంస్థలలో మూడు కోర్సులకు తుది రూపం దిద్దడం జరుగుతున్నది.

కమిటీలు రూపొందించిన నివేదికను సాంకేతిక విద్యాసంఘం పరిశీలించి, తుది నిర్ణయం చేస్తుంది.

సోషలిస్టు లక్ష్య సాధనలో సమైక్యకృషి

—: x :—

కామరాజ్ విజ్ఞప్తిని సమర్థిస్తూ యు. డి. ఎఫ్. నాయకుల ప్రకటన

హైదరాబాదు, జనవరి 12:— ప్రజాస్వామ్యం, సోషలిస్టు లక్ష్యాలను సాధించడంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు తన పార్టీ అన్నివిధాలా చేయూత నివ్వగలదని ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ కె. వి. నారాయణ రెడ్డి నేడు ప్రకటించారు.

శ్రీ నారాయణరెడ్డి నేడొక పత్రికా ప్రకటన గావిస్తూ ప్రస్తుతం భారతదేశాన్ని ఎదుర్కొంటున్న అనేక క్లిష్ట సమస్యలను తక్షణం పరిష్కరించుకోవలసిన ఆవశ్యకతను గురించి 68 వ కాంగ్రెసుమహాసభ గొంతెత్తి చాటిందని, ఈ సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని పరిష్కరించుకోవడం దేశ ప్రజలందరి తక్షణ కర్తవ్యమని, ఈ విషయంలో రెండో అభిప్రాయానికి తావులేదని ఉద్ఘాటించారు.

ప్రజాస్వామ్య సూత్రాల ప్రాతిపదికపై భారతదేశంలో నిజమైన సోషలిస్టు సమాజాన్ని స్థాపించడానికి శక్తికొద్దీ కృషిచేయగలమని భువనేశ్వర్ మహాసభలో కాంగ్రెస్ పార్టీ చేసిన తీర్మానంపట్ల సందేహాలు వెల్లడించడానికి కారణాలు కల్పించడంలేదని, కాంగ్రెస్ పార్టీ ఈసారి సోషలిస్టు లక్ష్య సాధనకు కృతనిశ్చయం చేసినట్టు ప్రత్యక్షమైన దాఖలాలు కనిపిస్తున్నవనే తమపార్టీ భావిస్తున్నదని శ్రీ నారాయణరెడ్డి అన్నారు.

ఉమ్మడి లక్ష్యాల సాధనకై కాంగ్రెస్ వాదులంతా ఒకరితో ఒకరు చేతులు కలిపి సమైక్య కృషి గావించాలని శ్రీ కామరాజ్ చేసిన విజ్ఞప్తికి తమపార్టీ హర్షం వెల్లడిస్తున్నదని కూడా శ్రీ నారాయణరెడ్డి ప్రకటించారు.

"జాతీయాభివృద్ధికి సంబంధించిన ఈ మహత్తరమైన లక్ష్యాన్ని సాధించడంలో నాపార్టీ అండదండలను ప్రకటించడానికి ఎంతమాత్రం నేను వెనుకాడడంలేదు. భారతజాతికి శ్రీ కామరాజ్ చేసిన విజ్ఞప్తిని ఎట్టి సంకోచం లేకుండా నేను సమర్థిస్తున్నాను" అని అన్నారు ఆయన.

అయితే నిజమైన ప్రజాస్వామ్య పద్ధతి సోషలిస్టు నవ సమాజాన్ని స్థాపించడంలో శ్రీ కామరాజ్, తదితర కాంగ్రెస్ నాయకులు వివిధ రాష్ట్రాలలో తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలలోను, ప్రభుత్వ విధానాల అమలు విషయంలోను మరింత కార్యదీక్ష, సమన్వయాన్ని సాధించడంతో పాటు పరిగణనపొందిన వివిధ ప్రజాప్రతినిధులను ఆకట్టుకొని రావడంలో ఎంతవరకు కృతకృత్యులు కాగలరో వేచిచూడాలని ఆయనఅన్నారు.

70 మంది సభ్యులతో కూడిన యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ కార్యవర్గం నేడు సమావేశమై వివిధ ప్రజా సమస్యలను గురించి చర్చించింది. శ్రీ నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.



కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ భువనేశ్వర్‌కు వెళ్ళేటప్పుడు ఆమదాలవలస స్టేషనులో ప్రజలు ఘనస్వాగతమిచ్చినప్పటి చిత్రం. పార్లమెంట్ సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు వారి ప్రక్కన నిలబడి ఉన్నారు.

పెనామాపై అమెరికా దురాక్రమణ

భద్రతాసంఘంలో రష్యా నిశిత విమర్శ

మిత్రరాజ్య సమితి, జనవరి 11:— పెనామా కాల్వ ప్రాంతంలో అమెరికా దురాక్రమణకు తలపడిందని నేటి రాత్రి అత్యవసరంగా ఏర్పాటుచేసిన భద్రతాసంఘం సమావేశంలో సోవియెట్ ప్రతినిధి తీవ్రంగా విమర్శించారు. పెనామా ప్రతినిధి అక్విలినో బోయడ్ ప్రసంగిస్తూ పెనామాకాల్వను జాతీయం చేయడం కాని, అంతర్జాతీయ పర్యవేక్షణ క్రింద వుంచడం కాని చేయాలని వాదించారు.

అమెరికన్ ప్రతినిధి స్టీవెన్సన్ సోవియెట్ ప్రతినిధి ఆరోపణలను తిరస్కరించారు. అమెరికన్ సాయుధ బలాలు అవసరమయినంత మేర బలప్రయోగానికి తలపడినవని, ఈ వివాదాన్ని అమెరికా ఖండ రాజ్యాల సంఘం పరిశీలించగలదని స్టీవెన్సన్ అన్నారు.

పెనామా ప్రతినిధి బోయడ్ ప్రసంగిస్తూ తమదేశం దురాక్రమణకు గురి అయినదని, పోరాటంలో మరణించిన తమదేశం పౌరులందరు వీరులని పేర్కొన్నారు. వెనుక ఎప్పుడో బలవంతంగా తమపై రుద్దిన ఒడంబడికలను పెనామాదేశం పాటించబోదని అందుచే పెనామా కాల్వను జాతీయం చేయడమో లేక అంతర్జాతీయ పర్యవేక్షణ క్రింద కాల్వను వుంచడమో చేయాలని సూచించారు.

తిరిగి కాల్పులు

న్యూయార్కు, జనవరి 11:— పెనామాలో కాలువ ప్రాంతంలో నేడు తిరిగికాల్పులు ప్రారంభమయినవని అమెరికా నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ ప్రకటించింది.

సరిహద్దు ప్రాంతంలో పెనామా వైపునుంచే కాల్పులు ప్రారంభమయినవని బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ తెలియజేసింది.

పెనామా కాల్వవివాదాన్ని పరిష్కరించే నిమిత్తం అమెరికాఖండరాజ్యాలసంఘానికి చెందిన శాంతిసంఘం ప్రతినిధులు పెనామాకువచ్చారు. వీరిలో అయిదుగురు సభ్యులు వున్నారు.

విజయవాడ డ్రెయినేజ్ పథకానికి రు. 7 లక్షలు

మంజూరుచేయాలని ప్లానింగ్ కమిషన్‌కు మునిసిపల్ కౌన్సిల్ అభ్యర్థన

విజయవాడ, జనవరి 11:— విజయవాడ డ్రెయినేజి పథకాన్ని పూర్తి చేయడానికి అవసరమైన రు. 7 లక్షలు మంజూరు చేయవలసిందిగా విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ నేడు ప్లానింగ్ కమిషన్‌ను కోరింది.

ఇప్పుడు తిరిగి అంచనా వేసిన ప్రకారం డ్రెయినేజి పథకానికి గాను రు. 37 లక్షలు అవసరం. ఈ మొత్తంలో రు. 30 లక్షలు జీవితభీమా కార్పొరేషన్ ఋణంగా మంజూరు చేసింది. మూడు, నాలుగు బ్లాక్‌లలో పథకం అమలుపరచడానికి ఈ సొమ్ము కావలసి ఉన్నది.

నీటి సరఫరా పంపిణి పద్ధతిని అభివృద్ధి పరచడానికి, జీవిత భీమా కార్పొరేషన్‌నుంచి వచ్చిన రు. 20 లక్షలు కాక, మునిసిపాలిటీ రు. 17 లక్షలు కేటాయించింది.

నేటి కౌన్సిల్ సమావేశానికి చైర్మన్ శ్రీ యస్. యం. ఎ. ఖుద్దుస్ అధ్యక్షత వహించారు.

డ్రెయినేజి పథకానికి అవసరమైన రు. 7 లక్షల అదనపువ్యయాన్ని కౌన్సిల్ ఆమోదించింది.

వార్ఫ్‌ను ప్రస్తుత స్థానం నుంచి బందరు కాలువపై మరొక స్థలానికి మార్చాలని కేంద్ర మంత్రి డాక్టర్ కె. యల్. రావు చేసిన ప్రతిపాదనను కౌన్సిల్ ఆమోదించింది.

శానిటరీ పర్యవేక్షకు, ఇంకా పబ్లిక్‌హెల్తు శాఖకు చెందిన సిబ్బందికి, ఖాకీ యూనిఫారాలు, ఆడపనివారికి చీరెలు, బ్లౌజులు సరఫరా చేయడానికి ఉద్దేశించిన ఒక తీర్మానాన్ని కూడా కౌన్సిల్ ఆమోదించింది.

కాశ్మీర్‌లోయలో ఆనందోత్సవాలు

శ్రీనగర్, జనవరి 11:— మహమ్మద్ ప్రవక్త పవిత్రశిరోజం పునఃప్రతిష్ఠ సందర్భంగా నేడు కాశ్మీరులోయ అంతటా ఆనందోత్సవాలను జరిపారు. లోయ అంతటా కన్నులు మిరుమిట్లు గొల్పేవిధంగా దీపాలంకరణ జరిపి, బాణసంచాలు కాల్చారు.

ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వ భవనా లన్నిటికీ మిక్కిలి ప్రకాశవంతంగా దీపాలంకరణ జరిపారు.

మహమ్మద్ ప్రవక్త శిరోజం పునఃప్రతిష్ఠింపబడినందుకు జాతీయమహాసభ కార్యకర్తలందరూ మసీదులలోను, దేవాలయాలలోను, చర్చిలలోను గురుద్వారాలలోను బౌద్ధమఠాలలోను భగవంతునికి కృతజ్ఞత తెల్పుతూ ప్రార్థనలు జరుపుతారని, కాశ్మీర్ జాతీయమహాసభ అధ్యక్షుడు శ్రీ బక్షీ గులాంమహమ్మద్ నేడుజరిగిన జాతీయమహాసభ సమావేశంలో తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ 4 వ వార్షిక మహాసభలు జరిపే విషయమై చర్చింపడానికి సదరు అసోసియేషన్ కార్యనిర్వాహకవర్గ సమావేశం ఈ నెల 15 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బాపట్లలో జరుగుతుంది.

ఢిల్లీకి నెహ్రూ రాక

(1 వ పేజీ తరువాయి)

తుందన్న దృష్టితో, శ్రీ నెహ్రూను స్నానం చేయవద్దని వైద్యులు సలహా ఇచ్చారని, అయితే ఆయన వారి మాటవినక స్నానాలగదిలో స్నానం చేయాలని పట్టుబట్టారని తెలుస్తున్నది.

జనసమూహం పోగుకాకుండా ఉండేనిమిత్తం ఆయన చర్బాటియాకు హెలికాప్టర్‌లోవెళ్ళి, అక్కడనుంచి కాన్‌స్టెలేషన్ విమానంలో ఢిల్లీ వెళ్ళే ఏర్పాట్లుచేయబడినాయి.

ప్రధాని నెహ్రూ భువనేశ్వర్‌నుంచి బయలుదేరడం ఎవరికీ అంతగా ఆశ్చర్యం కలిగించలేదు. కానీ ప్రధాని ఆంతరంగికవర్గాలవారు అవలంబించిన ఏదో రహస్యవైఖరి గతరాత్రి ఒకానొక అనిశ్చితపరిస్థితిని కల్పించినట్లు తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూ వెంట ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధి, ఆయన స్వంతవైద్యుడు ఉన్నారు. శ్రీ బి. పట్నాయక్ చర్బాటియా వరకు ప్రధానివెంట వెళ్ళారు.

ప్రధాని మామూలుగా తెల్లనిజుబ్బా, కాఫీ రంగువెయిస్ట్‌కోటుధరించి, ఎప్పటివలె జేబు రంధ్రంలో ఎర్రగులాబీపుష్పంతురుముకున్నారు. ఆయన వీలయునంత ఉల్లాసంగా అగుపించారు.

రాజభవన్‌వద్ద వీడ్కోలు

శ్రీ నెహ్రూ రాజభవన్‌నుండి బయలుదేరి వెడుతున్నప్పుడు హృదయాన్ని ద్రవింపజేసే దృశ్యాలు పొడగట్టాయి. శ్రీ నెహ్రూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, ఒరిస్సాముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిత్రా, ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డితో కరస్పర్శకావించారు. తమ స్వంతరక్షణ సిబ్బందికి, రాజభవన్ రక్షణసిబ్బందికి శ్రీ నెహ్రూ అభివందనంచేశారు. ఆయనవద్ద సెలవుపుచ్చుకోడానికి వారంతా వరసగా నిలుచున్నారు.

విమానంలో ఎక్కిన తరవాత శ్రీ నెహ్రూ ముకుళితహస్తాలతో, మందస్మిత వదనంతో వారందరికీ నమస్కారంచేశారు.

ప్రధాని బృందాన్ని మరొక హెలికాప్టర్, చార్బాటియాకు తీసుకుని వెళ్ళింది.

68 వ కాంగ్రెసుమహాసభ సందర్భంగా శ్రీ నెహ్రూ జనవరి 5 న భువనేశ్వర్‌కు విచ్చేశారు.

5, 6 తేదీలలో ఆయన అక్కడ సారథ్య సంఘం సమావేశాలకు, విషయనిర్ణయసభ తొలిసమావేశానికి హాజరైనారు. అంతట ఆయన విపరీతంగా అలసిపోయారు. 7 వ తేదీన ఆయనకురక్తపుపోటు హెచ్చినసూచనలు కానవచ్చాయి. ఎడమపార్శ్వం పట్టుకుని పోయినట్లనిపించింది. అంతట ఆయన కార్యక్రమాలన్నీ రద్దుచేయబడినాయి.

ప్రధాని నెహ్రూ ప్రయాణం హాయిగానే జరిగిందని ఆయన గృహంలోవారు ఒకరు తెలియజేశారు.

ఆయన ఇప్పుడు తమనివాసభవనంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

ప్రధాని డాక్టర్లు తిరిగి సాయంత్రంఆయనను పరీక్షచేసి, ఆయన ఆరోగ్యంపై ఒక ప్రకటన చేస్తారు.

తూర్పు గోదావరిలో పరిశ్రమల అభివృద్ధి

పరిషత్తుకు కలెక్టరు సూచన

(మన విలేఖరి)

కాకినాడ, జనవరి 10:— జిల్లా పరిషత్తు ఆఫీసు ఆవరణలో నిర్మింపబడిన అతిథి గృహానికి జిల్లా కలెక్టరు డాక్టర్ రాం. కె. వేపా బుధవారం ప్రారంభోత్సవం చేశారు.

పంజాబు రాష్ట్రంలో గ్రామీణ పారిశ్రామికాభివృద్ధి పథకాలు, విరివిగా అమలులోకి వస్తున్నాయనీ, తూర్పు గోదావరిలో కూడా వ్యవసాయ పారిశ్రామికాభివృద్ధి బాగా సాగి, లఘుపరిశ్రమలు పెద్దయెత్తున ప్రారంభం కావాలని, ఆయన వక్కాణించారు.

జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ తోట రామస్వామి కలెక్టరుకు స్వాగతం పలికారు. పరిషత్తు ఇంజనీరు శ్రీ సి. విశ్వేశ్వరరావు ఈ అతిథి గృహం అత్యంత ఆధునిక సౌకర్యాలతో నిర్మింపబడిందనీ, దీని నిర్మాణానికి రు. 37,000అయిందన్నారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును, సిబ్బందినీ, ఈ గృహాన్ని ఇంత చక్కగా నిర్మించినందుకు కలెక్టరు అభినందించారు.

ఈ అతిథిగృహ నిర్మాణం కంట్రాక్టరు శ్రీ సూర్యారావును, పరిషత్తు చైర్మన్ అభినందించారు.

తూర్పు గోదావరిలో జిల్లా వ్యాప్తంగా బాగా పరిశ్రమలు అభివృద్ధి చెందేందుకు అవకాశాలు వసతులు, వృద్ధిగా మున్నందున పథకాల ముసాయిదాలను తయారుచేయవలసిందని జిల్లా పరిషత్తుకు డాక్టర్ రాం. కె. వేపా సూచించారు.

అంతర్జాతీయ వివాదాల పరిష్కారం

—: x :—

తన సూచనకు కట్టుబడవలసినదిగా సోవియెట్ రష్యాకు డీన్ రస్క్ విజ్ఞప్తి

న్యూయార్క్, జనవరి 12:— అంతర్జాతీయ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న తన సూచనకు కట్టుబడి వ్యవహరించవలసినదిగా అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ సోవియెట్ యూనియన్‌ను నిన్న కోరారు.

సమితి ద్వారానే శాంతి స్థాపనకు సమిష్టి కృషి చెయ్యవలసిందని శ్రీ డీన్‌రస్క్ విజ్ఞాపన చేశారు కూడా.

కొలంబియా విశ్వవిద్యాలయంలో యివ్వడానికి సిద్ధం చేసుకున్న ప్రసంగంలోనే ఆయన పైవిధంగా కోరారు. ఈ ప్రసంగాన్ని ఉపమంత్రి శ్రీ హరియన్ క్లీవ్‌లాండ్ చదివారు.

పెనామాలోని పరిణామాలమూలంగా శ్రీ రస్క్ తన న్యూయార్క్ ప్రయాణం ఏర్పాట్లను రద్దు చేసుకున్నారు.

ప్రాంతీయ వివాదాల పరిష్కారానికి బలప్రయోగం సాధనంగా వినియోగించబోమని అంగీకరిస్తూ, అన్ని ప్రభుత్వాల అధినేతలు ఒక అంతర్జాతీయ ఒడంబడిక చేసుకోవాలని శ్రీ కృశ్చేవ్ యిచ్చిన నూతన సంవత్సర సందేశంపట్ల తొలిసారిగా అమెరికా వైఖరిని అధికారికంగా వివరించింది ఈయనే.

సమితి మనుగడలో మొదటి 25 వత్సరాలు అనే శీర్షికపై శ్రీ రస్క్ కొలంబియా విశ్వవిద్యాలయంలో ప్రసంగించనున్నారు. కీర్తిశేషుడైన సమితి సెక్రటరి జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ సంస్మృతి చిహ్నంగా ఈ ప్రసంగాలు ఏర్పాటు చెయ్యబడ్డాయి.

బ్రిటిష్ స్థావరంగా హాంగ్‌కాంగ్

రక్షణమంత్రి యోచన

హాంగ్‌కాంగ్, జనవరి 12:— ఆగ్నేయాసియాలోని కల్లోలిత ప్రాంతాలకు తన సేనలను తరలించగలుగుతూ ఉండడానికి వీలుగా హాంగ్‌కాంగ్ ను బ్రిటిష్ స్థావరంగా రూపొందించుకొనడానికి గల అవకాశాలను బ్రిటిష్ రక్షణమంత్రి శ్రీ పీటర్ థార్నిక్రాఫ్ట్ పరిశీలిస్తున్నారని రక్షణ శాఖ ఉపాధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ సర్ డెనిస్ వోకెర్ తెలుపుతున్నారు.

ఏలూరు వర్తకసంఘం కార్యవర్గం

ఏలూరు, జనవరి 10:— స్థానిక వర్తక సంఘం సమావేశమై కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకుంది:

శ్రీయుతులు కె. మునెయ్య (అధ్యక్షుడు), జి. కృష్ణాజీ (ఉపాధ్యక్షుడు), కె. రామారావు (కార్యదర్శి), ఎన్. రాజ సంయుక్త కార్యదర్శి.

శాసనసభ్యుడు శ్రీ ఎ. సర్వేశ్వరరావు అధ్యక్షతను సంఘం వార్షికోత్సవం జరిగింది. శ్రీయుతులు యం. వెంకటనారాయణ (జిల్లాకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి), కె. రామారావు, పి. నాగేశ్వరరావు, యం. వెంకటరావు ప్రసంగించారు. విందు జరిగింది.

జాంజిబారులో తిరుగుబాటు

(1 వ పేజీ తరువాయి)

యని, ప్రభుత్వ మంత్రులు, ప్రతిపక్ష నాయకుల పరిస్థితి ఏవిధంగా ఉన్నదీ తెలియడంలేదని అతడు అన్నాడు. పరిస్థితి అయోమయంగా ఉన్నది.

తీవ్రమైన గాయాలతో 12 మంది వ్యక్తులను ఇవాళ ఆసుపత్రిలో జేర్చారు.

సుల్తాన్, ప్రధానమంత్రి ఉనికి

జాంజిబార్, జనవరి 12:— జాంజిబార్ సుల్తాన్, ప్రధాన మంత్రి శ్రీ షెక్‌మహమ్మద్ షామటే హమదీ నేడు ఒక ఎగురులో జాంజిబార్‌ను వదలి వెళ్ళినట్టు వార్తలు వ్యాపించాయి.

తమకు తెలిసినంతవరకు పోలీసులు ప్రతిఘటన పోరాటాన్ని చాలించినట్టే కన్పిస్తున్నదని బ్రిటిష్ హైకమిషన్ కార్యాలయానికి చెందిన ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

అత్యవసరపరిస్థితి ప్రకటన

దేశం అంతటా అత్యవసర పరిస్థితి ప్రకటించబడింది. పూర్తి కర్ఫ్యూ విధించారు.

సుల్తాన్, ఆయన ప్రధాన మంత్రి బ్రిటిష్ స్టీమర్ 'స్యిమో'లో ఎక్కి జాంజిబార్ తీరానికి దూరంగా ఒకచోట నిలిచి ఉన్నారని, కల్లోలం సద్దుమణిగేవరకు అక్కడ తిరిగి వారు తీరానికి చేరుకోకపోవచ్చునని తెలుస్తున్నది.

పరిస్థితిని అదుపులో పెట్టే నిమిత్తం, కీన్యానుంచి అదనపు సేనలు రాగలవని భావింపబడుతున్నది.

తలుపులకు తాళాలు వేసుకొని ఇళ్ళలోనే ఉండి పోవలసినదిగా ప్రజలకు హెచ్చరికలు చేయబడ్డాయి.

జాంజిబార్‌లో ఏమి జరుగుతున్నదీ స్పష్టంగా తెలియడంలేదని టెలిఫోన్‌ద్వారా సంబంధాలు పెట్టుకొనడానికి వీలులేకపోతున్నదని నైరోబీ, మొంబాసాలలోని పోస్టల్ అధికారులు అన్నారు.

జాంజిబార్‌కు గత నెలలోనే స్వాతంత్ర్యం లభించింది. ఇంతలో హఠాత్తుగా ఈ అల్లర్లు చెలరేగినవి.

బ్రిటిష్ అధికారవర్గాలలో ఈ సంఘటన అమితాశ్చర్యాన్ని కలిగించిందని కామన్వెల్తు సంబంధాల కార్యాలయం అధికారి నేటి ఉదయం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జాంజిబార్‌కు వెళ్ళడానికి అమెరికన్ విధ్వంసకనౌక సంసిద్ధత

మొంబాసా, జనవరి 12:— అయిదురోజులు పర్యటన నిమిత్తం ఇక్కడికి వచ్చిన అమెరికన్ విధ్వంసక నౌక అవసరమైతే వెంటనే జాంజిబార్‌కు బైల్దేరి వెళ్ళడానికి సంసిద్ధంగా నిలిచి ఉన్నది. అధికారరీత్యా ఇంకా ఉత్తర్వులు అందలేదు.

విశాఖ జిల్లా పరిషత్తు అసెంబ్లీ హాలుకు ప్రారంభోత్సవం

—శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఉద్బోధ

విశాఖపట్నం, జనవరి 12:— పంచాయతీ సంస్థల నిర్వహణ సక్రమంగా, సమర్థవంతంగా కొనసాగడానికి అధికారులు, అధికారేతరుల మధ్య ఇతోధికమైన సమన్వయ సహకారాలు అత్యవసరమని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేటి రాత్రి ఇక్కడ ఉద్ఘాటించారు.

జిల్లా పరిపాలనలో అధికారేతరులు జోక్యం కల్పించుకొనడంవాంఛనీయం కాదనికూడాఆయన ఉద్బోధించారు.

మూడు లక్షల రూపాయలవ్యయంతోజిల్లా పరిషత్తు కార్యాలయ ఆవరణంలో నిర్మించిన అసెంబ్లీ హాలుకు శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేడు ఇక్కడ ప్రారంభోత్సవం జరిపారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా పరిషత్తు ఆవరణంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ విశాఖజిల్లా పరిషత్తు అత్యంత సమర్థవంతంగా పనిచేస్తున్నదనడానికి ఈనూతన భవనం ప్రత్యక్ష నిదర్శనమని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ప్రశంసించారు.

విశ్వవిద్యాలయంలో అధ్వాన పరిస్థితులు

ప్రభుత్వం సరిదిద్దాలని శ్రీ కె. వి. గోపాలస్వామి అభిభాషణ

ఏలూరు, జనవరి 9:— ఆంధ్ర విశ్వవిద్యాలయ వ్యవహారం బంధుజన పక్షపాతంతో, కులాభిమానంతో కలుషితమైన వని ఆరోపించి ప్రస్తుత అధ్వాన పరిస్థితులను చక్కబరచడానికి ప్రభుత్వం గట్టి చర్య తీసుకోడం అవసరమని ఆయన సూచించారు.

ఆయన మొన్న తనకిక్కడ వివిధ సంస్థలవారుచేసినసన్మానానికిసమాధానమిస్తూ పైని పేర్కొన్న విషయం అభిభాషించారు.

సభ వై. యం. సి. ఎ. హాలులో జరిగింది. ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ వి. సూరనారాయణ గోపాలస్వామికి శాలువ, చేతికర్ర బహూకరించారు.

సభకధ్యక్షత వహించిన డాక్టర్ వి. వి. జి. తిలక్ విద్యారంగంలో డాక్టర్ గోపాలస్వామి చేసిన సేవను ప్రశంసించారు.

త్యాగరాజగానసభ తరపున శ్రీ కె. వి. సుబ్బారావు, వై. యం. సి. ఎ. హాలు తరుపున శ్రీ ఎల్. శ్రీరామప్రసాద్, పూర్వవిద్యార్థిసంఘం తరపున శ్రీమోతేకృష్ణారావు, సాహితీ సమితి తరుపున శ్రీమోతేకృష్ణారావు, సాహితీస్రవంతితరపున శ్రీ టి. వెంకటేశ్వరరావు, కళానిలయం తరుపున శ్రీ జి. ప్రభాకరరావు, గోపాలస్వామికి సన్మానపత్రాలు సమర్పించారు.

పి. ఆర్. రెడ్డికాలేజి ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం, శ్రీమతి వి. విమలాదేవి యం.ఏ. శ్రీ వి. బాలకృష్ణారావు, శ్రీ ఎ. నాగగోపాలరావు ప్రసంగించి శ్రీ గోపాలస్వామి మునుపటికంటే ఉన్నత పదవిలో నియమించి ఆయన సేవలు ప్రజలకు కలిగే అవకాశం కలిగించాలన్నారు.

విద్యాభివృద్ధికి నాటక కళాభివృద్ధికి ఆయన చేసిన దోహదాన్ని ప్రస్తుతించారు.

శ్రీ గోపాలస్వామి తన సమాధానంలో విద్యాసంస్థలలో ఉత్తమ సంప్రదాయాలనెలకొల్పడానికి నిజాయితీ, బుజువర్తనం, సేవ అత్యంత ముఖ్యమని యివి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నానాటికి తగ్గిపోతున్నవని చెప్పారు. ఏలూరులో తను విద్యార్థిగా గడిపినకాలం జ్ఞప్తికితెచ్చారు. తనతండ్రి, ఉపాధ్యాయుల్లు తన్ను విశిష్టంగా సుశిక్షితుని చేశారన్నారు. చిననాటి ఆశిక్షణ తనకు తరువాత తరువాత చాలా ఉపయోగపడిందన్నారు.

తనకు వైస్ ఛాన్సలర్ పదవి కావాలనికోర్కెలేదని ఆయన చెప్పారు. విశ్వవిద్యాలయంలో వ్యవహారా లెలాజరుగుతున్నవో ఎటువంటి పరిస్థితుల కలుగుతున్నవో ప్రజలు తెలుసుకోడం, వాటిని సరిదిద్దేవిధంగా ప్రజాభిప్రాయం ఏర్పడ్డం చాలా అవసరమని ఆయన సూచించారు.

శ్రీ పి. రామజోగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

కుమారి కలగర వసుంధర (బి. ఎ. స్పెషల్) బృందం గానకచేరి, కుమారి వళిని (8) నృత్యప్రదర్శనం జరిగినవి.



దేశం అంతటా కోట్లాది ప్రజలు సురక్షితంగా, గంట్లు పడకుండా, పరిశుభ్రంగా క్షౌరంచేసుకోడానికి పనామా వాడతారు. మీరు పెట్టే డబ్బుకు మించిన ప్రతిఫలం పొందడానికి పనామా వాడకం ప్రారంభించండి.



B2/PNA-1 TEL.

మంచి చిక్కని కాఫీ
—ఎల్లప్పుడు తాజాయైనది
—పరిశుద్ధమైనదని హామీ!



ఎంచబడిన మంచి గింజలతో: సువాసన, రుచికొరకు బ్రూక్ బాండ్ నిపుణులచే మేలురకం గింజలు ఎంచబడును. అందువలననే మీకు బ్రూక్‌బాండ్ చాలా ఎక్కువ కప్పుల కాఫీ నిచ్చును.

శాస్త్రీయ పద్ధతిని వేచబడి: అధునాతన యంత్రములచే పరిమిత ఉష్ణోగ్రతల్లో గింజలు వేచబడును. అందువల్లనే బ్రూక్ బాండ్ ప్రతి ప్యాకెట్‌లోని కాఫీ ఒకే రకము. కమ్మదనము, చిక్కదనము కలిగియుండును.

గాలిచొరని సెలోఫేన్ సంచులలో భద్రపరచబడి: బ్రూక్ బాండ్ కాఫీ·చేరితో శాకబడక పరిశుభ్రముగ, గాలి చొరబడని ఇమిడికైన సెలోఫేన్ సంచులలో ప్యాక్ చేయబడినందున ఎంతో తాజాగా, కమ్మగా వుంటుంది.



JWTBB 7294

RAILWAY SERVICE COMMISSION, MADRAS

Employment Notice No. 1 64 2 10

APPLICATIONS in the prescribed form are invited upto 5-30 P.M. on 10-2-64 (upto 25-2-64 in the case of persons residing in Andaman and Nicobar Islands) for the following posts in the categories mentioned below:—

SOUTHERN RAILWAY

CATEGORY I—APPRENTICE SIGNAL MAINTAINER ELECTRICAL (BLOCK MAINTAINER)— *Scale: Rs. 130-212* (Stipend Rs 110-3-113 during training period of 24 months). 3 Posts. (2 Posts reserved for SCHEDULED CASTES and 1 post for SCHEDULED TRIBE). **Age:** Between 18 and 22 years (ie., candidates must not have been born earlier than 2-2-1942 and later than 1-2-1946) **Qualification** Passed Matriculation or equivalent examination with proficiency in Science Candidates must have either successfully completed an Electrical Mechanic's course of any one of the recognised Technical Institutions imparting Mechanics training **OR** should have at least 3 years experience as an Electrical Mechanic in a firm or Workshop of repute. Candidates must possess strong physique to withstand hard open air life. **Other Conditions:** Candidates selected should furnish a cash security deposit of Rs 25/-.

INTEGRAL COACH FACTORY

II APPRENTICE MECHANIC DIPLOMA HOLDER)—Stipend Rs 150/- p.m in the scale Rs. 150-5-170 during training period of 3 years. **11 Posts.** (3 Posts reserved for SCHEDULED CASTES). **Age:** Between 17 and 21 years (i.e., candidates must not have been born earlier than 2-2-1943 and later than 1-2-1947) **Qualification:** Passed Matriculation or its equivalent examination and must have obtained a Diploma in Mechanical or Automobile or Electrical Engineering **Other Conditions:** Candidates selected should furnish a cash security deposit of Rs. 50/-.

On successful completion of training, the Apprentices may be considered for appointment as Chargeman in scale of Rs. 205-280 to the extent vacancies are available.

NOTE:

(i) Candidates who have appeared for the Diploma Examination, the passing of which would render them eligible for Category II may also apply. Applications of such candidates, will, at the discretion of the Commission, be considered provisionally subject to their furnishing before 25-2-64, proof of having passed the examination.

(ii) The qualification and/or experience specified for each of the above categories is the minimum and the Commission may give preference to candidates having better qualifications and/or experience.

(iii) If SC/ST candidates with the requisite experience are not available for Category I, the same will at the Commission's discretion, be relaxed if the candidates are otherwise found suitable. If suitable reserved community candidates are not available for reserved vacancies, candidates belonging to 'OTHER' COMMUNITIES will be considered.

2. Candidates selected are eligible for allowances as admissible under the Rules.

3. The number of vacancies is provisional and may vary according to exigencies.

4. Free Railway Passes will be issued to SC/ST candidates for their journeys when called for Test/Interview.

5. The upper age limit is relaxable (a) by 5 years for (i) Scheduled Castes and Scheduled Tribe candidates and (ii) for candidates of the former French Settlements in India who have been receiving their education through the medium of French; (b) Upto 30 years for Reservists; (c) Upto the extent of War Service and subsequent military service in CONTINUATION of war service rendered but upto the age limit of 30 years only, if accompanied by certificates issued by Gazetted Officers or Magistrates, for War Service candidates; (d) by 3 years for (i) repatriates from Ceylon who are Indian Citizens, if accompanied by a certificate to that effect from the High Commission for India in Ceylon; and (ii) the residents of the former Portuguese Territories of Goa, Daman and Diu in India and (e) according to extant orders for serving Class III and Class IV Railway Employees (i.e. excluding service as CASUAL LABOURERS). Candidates entitled to any of these or other relaxation in age MUST indicate their claim to that effect against 'AGE' on the first page of the Application Form.

6. Selected apprentices will not be allowed to withdraw from training except for any reasons which are beyond their control and, if selected for appointment against working posts on completion of apprenticeship, will have to serve the Railway Administration for a minimum period of *5 years, if required by the Administration.* Failure to satisfy these conditions will entail the Apprentices refunding to the Administration the cost of apprenticeship. They will be required to produce an Indemnity Bond and one security to this effect before commencing apprenticeship.

7. The prescribed form (of any of the Railway Service Commissions) is obtainable in person, from important Railway Stations, on payment of Rupees TWO (FIFTY nP. for SCs/ST candidates). Candidates should ensure that the price (Re. 1 or 25 nP. printed in the existing stock) of application form available at the Railway Stations and purchased by them is duly corrected, initialled and stamped by the issuing Stations. Candidates who apply in the application form purchased at Re. 1/- MUST remit, along with their applications, the difference in price (i.e. Re. 1/-) by a crossed POSTAL ORDER drawn in favour of the Secretary, Railway Service Commission, Madras. SC/ST candidates who apply in the form purchased at 0.25 nP. must send, along with their applications, postal stamps to the value of 0.25 nP. Residents in Andaman and Nicobar Islands may apply on plain paper, remitting to the Secretary, the cost of the Application Form.

Application form is NOT stocked and sold in the Commission's Office at Madras.

8. Candidates must paste securely one untouched passport size copy of their recent photograph, duly signed by them, on the space provided in Annexure III of the application form. Where such annexure is not provided in the form, the photograph should be pasted on the right hand side of a blank quarter size paper, furnishing the name and date of birth of the candidate, with full signature and the paper fastened to the application. They must also attach to their applications (i) a statement showing details of present and previous service and experience, (ii) a self-addressed and stamped 15 nP. envelope for communicating the results of their candidature, (iii) another self-addressed unstamped envelope for despatch of admission certificates and (iv) all copies of the requisite certificates (including S.S.L.C. Matriculation Mark Sheet and certificate showing eligibility for College Course/Public Service in the case of Matriculates), duly attested by (a) (Gazetted Officers of Central/State Government; (b) M.Ps/M.L.As; (c) Sub-Divisional Magistrates/Officers; (d) Tahsildars or Naib/Dy. Tahsildars authorised to exercise magisterial powers; (e) B.D.Os; (f) Principals/Headmasters of recognised educational Institutions; (g) Postmasters;

(Continued on next col.)

(Continued from previous col.)

(h) Panchayat Inspectors; or (i) Senior 'Subordinates' of the Railway Department. The 'Identity Certificate' in the Attestation Form attached to the prescribed application also should be signed by any one of the above authorities.

NO POSTAL STAMP is required to be affixed on the printed card sheet provided in the Application Form nor is it required to be filled in, as one 15 nP envelope is to be sent for communicating the results vide (ii) above

9. Candidates who wish to apply for *more than one category* **must** submit separate applications complete in all respects for each category. The number of this Employment Notice and the particular Category for which the application is being sent **MUST** be superscribed on the Application as also on the COVER containing the application. The cover should be addressed to the SECRETARY, RAILWAY SERVICE COMMISSION, CATHEDRAL ROAD, MADRAS-6.

10. In supersession of the relevant instructions printed on the application form, persons already in Government (including Railway) Service, permanent or TEMPORARY should apply through proper channel. If they anticipate unavoidable delay in their applications submitted through proper channel reaching the Commission's Office before the closing date, they may submit their applications *on the prescribed form to the* Commission direct, so as to reach them BEFORE the closing date, *simultaneously bringing this fact to* the notice of their employers. Their applications will be considered provisionally by the Commission, **SUBJECT TO THE CONDITION THAT THEY WILL BE ADMITTED TO THE TEST/INTERVIEW ONLY ON PRODUCTION OF A 'NO OBJECTION CERTIFICATE' FROM THEIR EMPLOYERS, BEFORE 25-2-1964.**

11. Candidates are advised to study the instructions in this notice along with those printed on the Application form carefully before filling in the form. Applications (a) received without attested copies of the requisite certificates/photographs, (b) not properly filled in; (c) containing **erasures, alterations, overwritings** etc; (d) filled in **different** ink or (e) submitted not in compliance with any of the instructions **WILL BE REJECTED.**

12. *The result of final selection will* be intimated, in due course, to candidates who send self-addressed and *stamped envelope, vide para 8 (ii).* No correspondence with candidates will be entered into. ANY FORM OF CANVASSING WILL DISQUALIFY A CANDIDATE.

G-10429.

రీజినల్ ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజి, హైదరాబాద్

ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. కి చెందిన వర్కుషాపులో ఉద్యోగములకు [illegible] భారతీయులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఫోర్మన్: జీతము రు. 180—7½—210—10—320 (ఖాళీలు ఒకటి.)

అర్హతలు: (ఏ) ప్రింటింగు టెక్నాలజీలో [illegible] డిప్లొమా, (బి) [illegible]

2. సీనియర్ మెషిన్ మైండర్: జీతము: 80—2—90—3—120 (ఖాళీలు ఒకటి).

అర్హతలు: (ఏ) ఆటోమాటిక్ ఫీడర్సుతో [illegible] (బి) [illegible] 2000 [illegible] 3 సంవత్సరముల అనుభవము [illegible]

3. జూనియర్ మెషిన్ మైండరు: జీతము: 70—2—100 (ఖాళీలు రెండు).

అర్హతలు: (ఏ) ఆటోమాటిక్ ఫీడర్సుతో [illegible] 2000 [illegible]

4. హెడ్ కంపోజిటరు: జీతము రు. 100—4—120—[illegible] (ఖాళీలు ఒకటి).

అర్హతలు (ఏ) 8 వ తరగతి ప్యాసు, (బి) [illegible] 1200 [illegible]

5. కంపోజిటరు ఇంపోజిటరు: జీతము: రు 80—2—90—3—120 (ఖాళీలు నాలుగు):

అర్హతలు: (ఏ) [illegible] 1200 [illegible] (బి) అన్నివిధములైన మేకప్, ఇంపోజింగ్, [illegible] 8 వ తరగతి ప్యాసైనవారికి ప్రాధాన్యమివ్వబడును.

6. హెడ్ బైండరు: జీతము: రు. 80—2—90—3—120 (ఖాళీలు ఒకటి)

అర్హతలు: (ఏ) గాదరింగు, కొల్లేటింగు సర్కైరా అన్ని బైండింగు పనులలోను, బైండింగు [illegible] గిల్డింగులోను 5 సంవత్సరముల [illegible] అనుభవము (బి) పేపరు స్టైజులు, [illegible] (సి) అన్నిరకముల ఫోల్డింగ్, కటింగ్, స్టిచింగ్ తదితర మెషినుల [illegible] పనిచేయుగల శక్తి సామర్థ్యములు (డి) [illegible] రూలింగ్ మెషిన్లు, [illegible] (ఇ) సెక్షనులో పని డిస్ట్రిబ్యూట్ చేసి సూపర్‌వైజ్ చేయగల సామర్థ్యము.

విద్యార్హతలుగలవారికి ప్రాధాన్యమివ్వబడును.

7. బైండర్సు: జీతము రు. 70—2—100 (ఖాళీలు ఐయిదు).

అర్హతలు: (ఏ) గాదరింగు, కొల్లేటింగు సర్కైరా అన్ని బైండింగు పనులలోను, బైండింగు [illegible]

విద్యార్హతలు గలవారికి ప్రాధాన్యమివ్వబడును

8. బాయిస్ (మెషిన్ సెక్షన్): జీతము రు. 30—1—39—2—65 (ఖాళీలు ఒకటి)

అర్హతలు: అన్నిరకముల [illegible] మెషిన్లు గురించి బాగా తెలిసివుండవలెను.

9. బాయిస్ (బైండింగ్ సెక్షన్) జీతము: రు.30—1—39—2—65 (ఖాళీలు రెండు.)

అర్హతలు: బైండింగు సెక్షనులో బైండింగు [illegible] వాడబడే అన్నిమెషినులమీద పనిచేయగల పరిజ్ఞానము.

పై ఉద్యోగములకన్నిటికీ అభ్యర్థుల వయస్సు 1—7—64 నాటికి 30 సం. లు మించి వుండరాదు. షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థుల గరిష్ఠ వయఃపరిమితిలో 5 సం. లు సడలింపబడును. ఖాళీలలో 17 శాతం షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకున్ను, 38 శాతం వెనుకబడిన తరగతులకున్ను రిజర్వు చేయబడినవి.

దిగువ వివరములతో అభ్యర్థులు స్వదస్తూరీతో దరఖాస్తులు అర్జెన్టు చేయబడిన సర్టిఫికెట్ల, కాపీలతో లోకల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజికి 20—1—64 తేదీకి మించకుండ చేరునట్లు పంపవలెను.

(ఏ) పేరు (బి) అడ్రెసు (సి) పుట్టినతేది (డి) విద్యార్హతలు (ఇ) ఏవైనా సాంకేతిక అర్హతలు (ఎఫ్) లోగడ అనుభవము (జి) షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు, వెనుకబడిన తరగతులకుచెందివున్న ఎడల వరదు విషయము (అట్టి సందర్భములో కులము తెలియ జేయవలెను)

పూర్తిగా పైనియమ నిబంధనల ప్రకారము లేని దరఖాస్తులు వెంటనే నిరాకరింపబడును

అభ్యర్థులు హైదరాబాదులో తమ స్వంత ఖర్చులమీద ఇంటర్ వ్యూకు హాజరు కావలసి ఉండును. ఈ సందర్భములోను, ఉద్యోగములో చేరునప్పుడును, వారికి ప్రయాణఖర్చులు యివ్వబడవు. అభ్యర్థుల సెలెక్షను విషయములో ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు. ఏరూపంలోనైనా కాన్వాసు జరిగినచో అభ్యర్థులు అనర్హులుగా చేయబడుదురు.

రీజనల్ ఎంప్లాయిమెంటు ఆఫీసరు.

ఖుల్నా అల్లరులపై విచారణ అవసరం

పాకిస్తాన్ పత్రిక ప్రకటన

ఢాకా, జనవరి 11:— గతవారంఖుల్నాలో జరిగిన స్వాపాదనాలు [illegible] పాకిస్తాన్ ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేయాలని, "ఢాకాటైమ్స్" [illegible] వ్రాసింది.

ఖుల్నా ప్రాంతంలో [illegible] ప్రభుత్వాధికారులు ఈ సంఘటనలను తలెత్తకుండా ముందే నివారించడానికి అనేక అవకాశాలు కలవని, ఢాకా టైమ్స్ స్పష్టపరిచింది.

ఖుల్నాలో జరిగిన సంఘటనలను నిరసిస్తూ అవామీలీగ్ నాయకుడు [illegible] ఒక ప్రకటన కావించారు. [illegible] సంఘటనలను ఆణచకపోయినట్లయితే సంఘవ్యతిరేకులు, అభివృద్ధి నిరోధకులు, ఈ పరిస్థితులను స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటారని ఆయన హెచ్చరించారు.

లండన్, జనవరి 11:— విదేశ సముద్ర ప్రాంతాలలో ఉత్తర అట్లాంటిక్ కూటమి అణ్వస్త్ర నౌకల విన్యాసంలో పాల్గొనడానికి బ్రిటన్ అంగీకరించినదని నేడిక్కడ తెలియ వచ్చింది. దీనికి సంబంధించిన వివరాలు ఇంకా రూపొందించబడలేదు.

ఆంధ్రపత్రిక, విజయవాడ

ప్రకటనలు

నల్గొండజిల్లా, హుజూరునగరులో ఆంధ్రపత్రిక దినపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సన్‌డేస్టాండర్డు, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, స్క్రీన్, తన బాధ్యతమీద విక్రయించుటకు 10.1.64 నుంచి శ్రీ వై. ఎన్. కె. మూర్తి బదులు మిస్టర్ అహ్మద్ హుస్సేన్ మహ్మాన్ పేరను ఏజంటుగా నియమించబడినారు.

సర్క్యులేషన్ మేనేజరు, ఆంధ్రపత్రిక, విజయవాడ.

వేలం నోటీసు

పనికిరాని బస్సులు, లారీలు, (ఇంజన్లు లేనివి) షీటులు, గేర్‌బాక్సులు, టైర్లు వివిధములైన ఉపకరణాలు, తుక్కు ఇనుప వంటి కార్లు తుక్కు సరుకులు అమ్ముటకు తిరుపతి టి. టి. డి. ట్రాన్స్‌పోర్ట్ వర్కుషాపు కాంపౌండులో 1964, జనవరి 25 శనివారం ఉ. 10—30 గం. లకు బహిరంగవేలము జరుపబడును. వివరములకు, షరతు నిబంధనలకు— జనరల్ మేనేజర్, టి. టి. డి. ట్రాన్స్‌పోర్ట్, తిరుపతికి వ్రాయండి:

(సం) వి. నరసింగరావు,

తిరుపతి. టి. ఎ. టి. ఎల్,

8—1—64. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.



ఖమ్మంను రాష్ట్ర హోంమంత్రి శ్రీ మీర్‌అహ్మద్ అలీఖాన్ ఇటీవల సందర్శించినప్పటి చిత్రం శ్రీ జె. వెంగళరావు, శ్రీ కె. పున్నయ్య ప్రభృతులను చూడవచ్చు

కైరాన్ పై ఆరోపణలను ఖండించే ఆధారాలు

పత్రాలు, ఫైళ్ళు సమర్పించవలసిందిగా పంజాబ్ ముఖ్యమంత్రికి దాస్‌కమిషన్ ఆదేశం

న్యూఢిల్లీ, జనవరి 12:— పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్‌తరఫున దాఖలుచేయబడిన 102 అఫిడవిట్లలోను పేర్కొన్న అన్ని పత్రాలు, ఫైళ్ల తనిఖీనిమిత్తం దాఖలుపరచవలసిందిగా దాస్ కమిషన్ ఆయనను ఆదేశించినట్లు తెలుస్తున్నది.

స్వంత లెక్కల పుస్తకాలు ఏవైనా ఉన్నట్లయితే, అవికూడా అందజేయవలసిందని పంజాబ్ ముఖ్యమంత్రిని శ్రీ దాస్ కోరారు.

పత్రాలను తనిఖీ చేసే విషయంలో ఉభయ పక్షాల వాదనలు విన్న అనంతరం దాస్ కమిషన్ ఈ ఆదేశాలు ఇచ్చింది.

పత్రాలు, ఫైళ్ళు తనిఖీ చేయడానికి అడ్వకేట్లు, ప్లీడర్లను అనుమతించబడగలరని శ్రీ దాస్ తెలియజేశారు. తనిఖీ జనవరి 14 నుండి ప్రారంభం కాగలదని, జనవరి 31 నాటికి పూర్తి కాగలదని ఆయన వివరించారు.

ఢిల్లీలోని కమిషన్ కార్యాలయంవద్ద పనిచేసే అన్ని రోజులలోను మామూలు పనివేళల్లో ఈ తనిఖీ కార్యక్రమం కొనసాగగలదనికూడా శ్రీ దాస్ అన్నారు.

102 కౌంటర్ అఫిడవిట్లలో పేర్కొనబడిన పత్రాలు పంజాబ్ ప్రభుత్వానికి లేదా అందులో యితర శాఖకు చెందిన అన్ని పత్రాలు, ఫైళ్ళు దాఖలు చేయించవలసినదిగా కమిషన్ శ్రీ కైరాన్‌ను ఆదేశించింది.

ఫైళ్ళు, లేక పత్రాలలో ఏ భాగంలోనైనా సరే ఈ విచారణకు సంబంధించిన అంశమేదీ చేర్చకుండాలేదని కొరదుంపు [illegible] వాటిని తనిఖీ చేయుటకు అభ్యంతరం తెలిపేయెడల ఆ విషయం సరియైనదీ లేదో కాదో కార్యదర్శి, లేదా అదనపు బాధ్యతలుగల అధికారి సరిచూచి, ఆ విషయాన్ని ధృవపరుస్తూ [illegible] అలా ఆయా [illegible] జత పరచి పంపవలసి ఉంటుందని శ్రీ దాస్ ఉత్తర్వు చేశారు.

తనిఖీ నిమిత్తం పత్రాలన్నీ కమిషన్ కార్యాలయంవద్దనే దాఖలుచేయాలనికూడా ఆదేశించారు. కమిషన్ తుపాకి 'హియరింగ్' ఫిబ్రవరి 17 న జరుపగలదని, తనముందు దాఖలు చేయబడిన అఫిడవిట్లు అన్నింటినీ కమిషన్ పరిశీలించగలదని, ఈ అఫిడవిట్ల ఆధారంగా చేయబడిన ఆరోపణలకు అనుకూలంగా, లేదా, వ్యతిరేకంగా వాదనలు కూడా కమిషను వినగలదని శ్రీ దాస్ స్పష్టీకరించారు.

శ్రీ కైరాన్‌పై ఆరోపణ విచారణ నివేదిక

ఏప్రిల్ నాటికి సమర్పించబడే సూచన

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 11.—శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌పై ఆరోపణల విచారణ నివేదికను శ్రీ దాస్ సమర్పించడానికి కనీసం రెండునెలలైనా అవ్యవకాశముంది. ఫిబ్రవరి ఒకటినాటికి శ్రీ దాస్ తన నివేదికను అందజేయవలసివుండగా, అలా జరిగే అవకాశం కనిపించదు. ఫిబ్రవరి ఒకటిలోగా తనపని పూర్తి కావడం కష్టమని, కనీసం ఏప్రిల్‌వరకూ వ్యవధి కావాలని ప్రభుత్వానికి తెలియజేసినట్లు తెలుస్తున్నది.

సింహళంలో సమ్మె విరమణ నిర్ణయం

కొలంబో, జనవరి 12:—14,000మంది సభ్యులు కల సిలోన్‌మర్కెంటైల్ యూనియన్ 62 రోజులుగా సాగిస్తున్న సమ్మెను విరమించడానికి యూనియన్ కార్యవర్గం చేసుకున్న నిర్ణయాన్ని ధృవపరచడంకోసం రేపు సమావేశం జరుపుతున్నది.

భుట్టో బర్మా సందర్శన

కరాచి, జనవరి 12:— పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ జడ్. ఏ. భుట్టో జనవరి 8 నుంచి 21 వరకు బర్మాను అధికారరీత్యా సందర్శిస్తారని నిన్నయిక్కడ ప్రకటించబడింది.

బర్మీస్ నాయకులతో పరస్పర ప్రయోజనకరమైన సమస్యలను గురించి చర్చించి, ప్రస్తుత అంతర్జాతీయ సమస్యలపై ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకుంటారు.

ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఆవశ్యకత

తాడేపల్లిగూడెంలో రైల్వేల డిప్యూటీమంత్రికి విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, జనవరి 12:— లెవెల్ క్రాసింగుల స్థానే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ సందర్భంలో ఆ పనికి సంబంధించిన అన్ని వర్గాలు కలిసి వస్తే వాటి నిర్మాణ విషయంలో రైల్వే శాఖ ఎంతవరకైనా శ్రద్ధ వహించగలదని ఆ శాఖ కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి అన్నారు.

శ్రీ రామస్వామి భువనేశ్వర్ వెడుతూ, యిక్కడి స్టేషనులో ఆయనకు స్థానిక రైల్వే ప్రయాణికులసంఘం కార్యదర్శి చేసిన విజ్ఞాపనకు పై విధంగా మంత్రి సమాధానం చెప్పారు.

ఇక్కడ కొవ్వూరు, నల్లజర్ల రోడ్డు కడలెవెల్ క్రాసింగు ఆవశ్యకతను గురించి విజ్ఞాపన జరిగింది.

అయితే, యిటువంటి ఓవర్‌బ్రిడ్జి విషయమై ప్రభుత్వం, పి. డబ్ల్యు. శాఖకు దాని నిర్మాణ విషయంలో తమ శాఖకు ఎట్టి అభ్యంతరం లేదని, తమవంతు ధనంకూడా యివ్వడానికి సిద్ధంగా ఉంటామని మంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారావు [illegible] కార్యదర్శి పేర్కొన్నారు.

వెల్‌కం క్రికెట్ టోర్నమెంట్

విజయవాడ, జనవరి 10:— వెల్‌కం క్రికెట్ టోర్నమెంటులో 'సుంగంధాలం స్పోర్ట్సు క్లబ్' 'ఏ' ఎవ్వరు, యు. ఎస్. ఏ — 11 [illegible] పటులు జరిగిన హోరాహోరీ పోటీలో యు. ఎస్. ఏ —11 [illegible] కెప్టెన్ [illegible] కాబుంది (9 సిక్సర్లు, క్యాచ్ పట్టలేదు) 72 పరుగులు సాధించారు. [illegible] అన్నారు. [illegible] 6 వికెట్లకు 33 పరుగులు సాధించారు. [illegible]

[illegible] 'ఏ' :— స్కోరు 6 వికెట్లకు 168, (సి. రంగన్ 72 నాటౌట్, మహాదేవన్ 31, శంకర్ 30, నాటౌట్ [illegible] 2 కి 55, అప్పలరాజు 2 కి 23)

యు. ఎస్. ఏ. ×1: 160. (అప్పలరాజు 33, గోపాలం 29, జగ్గప్ప 30, జానకిరాం 23 నాటవుట్, చంద్రశేఖరన్ 4 కి 29, రంగన్ 3 కి 30).

కేంద్రప్రభుత్వానికి రైలు ప్రయాణికులసంఘం విజ్ఞప్తి

కాకినాడ, జనవరి 7:— రాజమండ్రి వద్ద గోదావరి వంతెనపై ఒక పరుసనే తేలిక వాహనాలు మాత్రమే నడిపించడానికి వీలుగా రోడ్డు నిర్మించాలని కేంద్రం ఆలోచిస్తున్నందుకు చాలా ఆశాభంగంకలిగిందని తూర్పు గోదావరిజిల్లా కాకినాడపట్టణ ప్రయాణికులసంఘంకార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజీ అన్నారు.

శ్రీ సుంకర అప్పారావు అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ కృష్ణాజీ ప్రసంగించిన సందర్భంలో పై పేర్కొన్న విషయాలు చెప్పారు. నిర్మించే వంతెనవల్ల ప్రయోజనం వుండదని, అట్టి వంతెనను నిర్మించడం ప్రజాధనం వృధాచేయడమేనని ఆయన అన్నారు. సమగ్రమైన రోడ్డు వంతెన నిర్మించవలసిందని ఆయన ప్రభుత్వానికి విజ్ఞాపన చేశారు.

శ్రీయుతులు పి. జగన్నాధరావు, జె.అప్పారావు, యం. శ్రీరామమూర్తి మరికొందరు మాట్లాడారు.

శ్రీ పి. వీరభద్రరావు వందన సమర్పణ చేశారు.

సెకండరీ విద్యావ్యాప్తికి రు. 40,75,000 లు మంజూరు

శ్రీకాకుళం పరిషత్తు తీర్మానం

శ్రీకాకుళం, జనవరి 10 :— శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఆయిదవ స్టాండింగు కమిటీ కలెక్టరు శ్రీ ఎస్. కె. మురళీధరరావు అధ్యక్షతను సమావేశమై 1964—1965 తాలూకు బడ్జటును ఆమోదించింది.

ఈ బడ్జట్టులో కొత్తగా పది మాధ్యమిక పాఠశాలలను ప్రారంభించడానికి సెకండరీ విద్య క్రింద కొంత కాపిటల్ పనులు జరుపడానికి రహదారులకు కొత్త వంతెనలు నిర్మించడానికి అవకాశం కల్పించబడింది.

1964—65 లో రు. 40.77 లక్షలు ఉన్నత విద్యావిధానం మీద, రు. 30 లక్షలు మైనరు ఇరిగేషను మీద, ఖర్చుపెట్టబడును, మంచినీటి నిమిత్తం ఎనిమిది లక్షలు రూపాయలు రహదారుల నిమిత్తం రు. 15.70 లక్షలు, సాంఘిక సేవకోసం రు. 6.21 లక్షలు కేటాయించబడినవి.

ఈకమిటీతమదాలవలస—గార—చెర్లాం—పాలకొండ—మెరకముడిదాం పంచాయితీ సమితుల బడ్జెట్టును ఆమోదించింది. 58 మైనరు ఇరిగేషన్ పనుల నిమిత్తం రు. 68175 లు ఖర్చుకుగాను అంచనా వేయబడింది. వీరఘట్టం సమితిలో భవన నిర్మాణానికి రు. 47000 లు మంజూరు చేయుడమైంది. పంచదార సెస్ ఫండు క్రింద ఎనిమిది కొత్త రోడ్ల నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు కేటాయించబడినాయి.

ఆంధ్రరాష్ట్ర బ్రహ్మోత్సవాలు

గుంటూరులో ప్రారంభం

గుంటూరు, జనవరి 12:— ఆంధ్రప్రదేశ్ 32 వ బ్రహ్మసమాజోత్సవాలు నిన్న యిక్కడ ప్రారంభమయ్యాయి. శ్రీ పాలపర్తి నరసింహం ఈశ్వర ప్రార్థన జరిపారు.

సమాజాదర్శాల గురించి శ్రీ ఆకురాతి చలమయ్య ఉపన్యసించారు.

సభకు శ్రీ పుట్టంగి జగ్గారావు అధ్యక్షత వహించారు. శ్రీ జి. వి. మాధవరావు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ తాడపర్తి సభాగతులకు స్వాగతం పలికారు.

ప్రజాసీకంలో శృంఖలాబద్ధ భావాలను సడలించి, స్వాతంత్ర్యేచ్ఛను పెంపొందించి అభ్యుదయ పంథాలో సంఘాన్ని సమాజం పురోగమింప చేయుగలిగిందని, అస్పృశ్యతవంటి సాంఘిక దురాచారాలను ప్రతిఘటింపగలిగిందని, శ్రీ జగ్గారావు పేర్కొన్నారు.

హరిజనోద్ధరణార్థం పీఠాపురంలో పాఠశాల [illegible] పేర్కొన్నారు.

శ్రీ అక్కుల కోటయ్య కూడా ప్రసంగించారు.

పురందరదాస, త్యాగరాజ వర్ధంత్యుత్సవాలు

విజయవాడ ప్రభుత్వ సంగీత కళాశాలలో

విజయవాడ జనవరి 12:— స్థానిక ప్రభుత్వ కళాశాలలో 13 వ తేదీనుంచి మూడు రోజులు శ్రీ పురందరదాసు వర్ధంతి, ఆపిమ్మట మరొక మూడురోజులు శ్రీ త్యాగరాజవర్ధంతి జరుగుతుంది.

13—1—64 ఉదయం 10 గం. లకు కుమారి వక్కలగానం, కుమారి ఎస్. మీనాక్షి వయొలిన్, శ్రీ ఎస్. రాఘవయ్య మృదంగం, సాయంత్రం గం 6 లకు పురందరదాస్ జీవితాన్ని గురించి శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి ప్రసంగం 6 గంటలకు: కుమారి వింజమూరి లక్ష్మి గాత్రపాట, శ్రీమతి కె. వి. రామకుమారి వయొలిన్, శ్రీ కె. సీతారామ్, మృదంగం.

14—1—64: సా.గం.6 లకు శ్రీ యం.వి. రమణమూర్తిచే పురందరదాస్ పదములగానం శ్రీ కె. వి. రెడ్డి వయొలిన్, శ్రీ యం. రాధాకృష్ణమూర్తి మృదంగం.

తర్వాత కార్యక్రమం క్రమంగా ప్రకటింపబడును.

మానవ నివాసయోగ్యం కాని అంటార్కిటిక్

తమ అనుభవాలపై సోవియట్ శాస్త్రజ్ఞుడు టెష్నికోవ్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 11:— అంటార్కిటిక్ ప్రాంతంలో ప్రజలు జీవితవ్యవహారం [illegible] కొంతకాలం మాత్రం అక్కడ [illegible] సోవియట్ అంటార్కిటిక్ పరిశోధకబృంద డైరెక్టర్ ప్రొఫెసర్ ఎ. యస్. టెష్నికోవ్ నిన్న ప్రకటించారు. అంటార్కిటిక్ పరిశోధకబృందానికి చెందిన [illegible] మొదలైన ప్రముఖ శాస్త్రజ్ఞులు మరి 31 మంది సభ్యులతో టెష్నికోవ్ ఢిల్లీకివచ్చారు.

అంటార్కిటిక్ నుండి మాస్కోకు ప్రయాణమై వెడుతూ దారిలో టెష్నికోవ్ ఢిల్లీలో దిగారు.

అంటార్కిటిక్ ప్రాంతం పరిశీలనలో అనేక విషయాలు వెల్లడయినప్పటికీ, ఇప్పటికీ పరిశోధించ వలసినది చాల కలదని, టెష్నికోవ్ ప్రకటించారు. టెష్నికోవ్ బృందంవారు 18 నెలలపాటు అంటార్కిటిక్ ప్రాంత పరిశోధనలో పాల్గొన్నారు.

శ్రీ టెష్నికోవ్ యింకా యిలా అన్నారు: "కొన్ని లక్షల సంవత్సరాల క్రిందట అంటార్కిటిక్ ప్రాంతం అడవులతో, జీవసంతతితో కలకలలాడుతూ వుండేదని అందరకు తెలుసు. అయితే అంటార్కిటిక్ స్వరూపం ఏవిధంగా మార్పులకు గురికాగలదను అంశాన్ని తెలుసుకోవలసి వుంది.

"అంటార్కిటిక్ ప్రాంతంలో 140 లక్షల చదరపు కిలోమీటర్ల ప్రదేశంలో కొన్నిచోట్ల నాలుగువేల మీటర్ల ఎత్తు వరకు మంచుగడ్డ వుంది. అంటార్కిటిక్‌పైనగల మంచుగడ్డను పూర్తిగా కరిగించే పక్షంలో ప్రపంచ మంతటా సముద్రమట్టం 60 మీటర్లు పెరుగుతుంది. ఇదే సంభవిస్తే ప్రపంచంలోని ప్రధాన రేవు పట్టణాలు, నగరాలు అన్ని నీటిలోమునిగిపోగలవు. ఆధునిక శాస్త్ర పరికరాలతో, సాధనాలతో అంటార్కిటిక్‌పై పేరుకొనిపోయిన మంచుగడ్డలను కరిగించవచ్చు. 1959 ఒడంబడికను అనుసరించి అంటార్కిటిక్ ప్రాంతాన్ని యుద్ధ సన్నాహాలకు వినియోగించరాదు."

అంటార్కిటిక్‌లో సోవియట్ యూనియన్ అనేక పరిశోధక కేంద్రాలను స్థాపించిందని అమెరికన్ శాస్త్రజ్ఞులతో తమకు దైనందిన సంబంధాలు కలవని టెష్నికోవ్ వివరించారు.

అంటార్కిటిక్‌లోని సోవియట్ శాస్త్రజ్ఞులు అంతరిక్షంలో పయనించిన సోవియట్ రోదసీ యాత్రికులతో సంబంధాలు పెట్టుకోగలిగారని టెష్నికోవ్ అన్నారు.

బోర్నియోలో పరిస్థితి

బ్రిటిష్, మలేసియాదళాలఅదుపులోనే ఉన్నట్లు శ్రీ థార్నిక్రాఫ్ట్ ప్రకటన

[illegible] జనవరి 11:— బోర్నియోలో [illegible] బ్రిటిష్, మలేసియా [illegible] బ్రిటిష్ రక్షణ మంత్రి శ్రీ పీటర్ థార్నిక్రాఫ్ట్ నేడు అన్నారు.

[illegible] హెలికాప్టర్‌లో [illegible] తిరిగి [illegible] ఇండొనేసియా మద్దతున్న గెరిల్లాలతో పోరాడుతున్న సైనికులు [illegible] అన్నారు.

బోర్నియో తిరుగుబాటుదారులతో పోరాడడానికి బ్రిటన్ [illegible] (వాస్కోజా) సైనికులను ఉపయోగిస్తున్నదనీ, ఖైదీలుగా పట్టుబడ్డ గెరిల్లాలను వారు 'క్రూరంగా' హింసిస్తున్నారనీ జకార్తాలోని ఇండొనేసియన్ న్యూస్ ఏజన్సీ 'అంటారా' ప్రకటించింది.

అమెరికన్ పిస్తోల్



ఆటోమేటిక్

6 షాట్లు మరియు 50 షాట్లు పిస్తోలు నచ్చకపోతే సొమ్ము తిరిగిఇచ్చి వేయబడును.

విరుగబడి-లైసెన్సుఅక్కర్లేదు. దొంగలు, మరియు వన్య మృగముల బారినుండి మిమ్ములను మీరే రక్షించుకోండి. వన భోజనాలకు, ప్రయాణాలకు, నాటకములకు మొదలైన వాటికి ఉపయుక్తం.

ధర, 6, షాట్ల పిస్తోల్సు:

నం. 333 ....రు. 8-00

నం. 444 ....రు. 10-00

నం. 555 ....రు. 15-00

50 షాట్ల పిస్తోల్సు:

నం. 666 ....రు. 10-00

నం. 777 ....రు. 15-00

నం. 888 ....రు. 20-00

100 షాట్లు ఉచితంగా ఇవ్వబడును.

అదనం 100 షాట్ల ధర......రు. 6-00

చర్మపు పర...... ,, ...రు. 6-00

ప్యాకింగ్ మరియు పోస్టేజి...రు. 2-00

BOMBAY COMPANY

23-A, Forjett St., BOMBAY-26.

ఫోన్: 226686 తంతి: LAMPWARE

రిపబ్లిక్ ట్రేడర్స్ (రిజిస్టర్డు)

సోల్ డిస్ట్రిబ్యూటర్లు

"రెపెక్స్", "రిపబ్లిక్" గాస్ స్టవ్‌లు

279, పోస్టాఫీసు సందు, సాదర్ బజార్,

ఢిల్లీ—6.



పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగనున్నదీ, మీ సరియైన చర్యము గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మాకు ఇష్టమైన ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు తెలియపరతుము. ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిర్ణేతములు, లాటరీ, ఆకస్మాత్ ద్రవ్యలాభము మొదలగువాని గురించి స్పష్టముగా మూడవారిగా వ్రాసి రు. 1—25 ఎ. పై. లు మా ఖర్చులు వి.పి.గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయుపధతినికూడా తెలుపగలము. వివరములు మాపూర్తిపై నిదపంపబడును. మేముపంపిన జోగట్టా మీకు తృప్తిగాలేని యెడల పైకం వాపసుచేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.P.V.)

P.B. 86, JULLUNDUR CITY.

కాల్గేట్ టూత్ బ్రష్

మీ దంతములను ఎక్కువ శక్తివంతముగా శుభ్రపరుచునట్లుగా

తయారైనది!



రేడియో

మంగళవారం-జనవరి 14
శక 1885 పుష్య 24

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ఈ మాసపుపాట: ఎమ్. కె. రావు. 7—30 సుగమ సంగీత్: గీత్ ఇనా సింగ్, 7—45 రాగమంజరి: బడేగులాం అలీఖాన్, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము ఉద్ది పరిశ్రమ పరిచయం, 1—30 అలీ. స్వాతివదన్, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ ఎ వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 6—20 సుగమ సంగీత్, 6—30 ... 7—00 తె. వా., 7—45 రేడియో వార్తావాహిని, 8—00 మీరు కోరిన పాటలు, 8—30 ... సంగీత రూపకం ... 10—45 సంగీత కచేరీ ఎమ్. ఎస్. సుబ్బలక్ష్మి (పురందరదాసు వర్ధంతి సందర్భంగా ... ఏర్పాటుచేయబడినది), 10—35 సంగీత కచేరీ ఎమ్. ఎస్. సుబ్బలక్ష్మి.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, ఉల్. స్వామినాథన్ సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 హైదరాబాద్ ఎ వలె, 9—25 విరామసంగీతం.

విజయవాడ - 357.1మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసారవిశేషాలు, 6—45 భక్తిరంజని: పురందరదాసు కృతులు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 చతురంగము కదంబం కార్యక్రమము, 7—30 విలాయత్‌ఖాన్: సితార్ 8—15 దేశభక్తి గేయాలు, 8—30 ఎ. వి. ఎస్. కృష్ణారావు, మధ్యాహ్నం: 1—00 వనితావాణి వచ్చింది వచ్చింది పచ్చసంక్రాంతి ... సీరియల్ కథ, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, లలిత సంగీతం, సాయంత్రం: 5—00 వనితావాణి స్త్రీల సంక్రాంతి ప్రత్యేక కార్యక్రమము కార్యదర్శి కళ్యాణి నాటిక, 6—00 స్థానికప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి (ద్రాక్షతోటలు: పెంపక విధానము సలహాలు, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము భోగి మంటలు కదంబ కార్యక్రమము, 7—30 సాహిత్యసందిని ... కార్యక్రమము ... (గ్రామీణ ... 8—00 ... పంచజన్యంరూపకం, 8—30 ఉభయకుశలోపరి (శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—45 ఫిల్మ్ సంగీతం, 9—25 విరామ సంగీతం, 9—45 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి (బెంగుళూరునుండి రిలే), 10—35 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి (బెంగుళూరునుండి రిలే).

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—55 విరామ సంగీతం, 8—0 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 మాదర్ నిగిష్ట స్త్రీలకు, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, సాయంత్రం: 5—30 జయసారంగ, కె. చంద్రనారాయణన్ 7—30 చిత్రగానం, 7—45 మద్రాస్ బి వలె, 8—55 విరామ సంగీతం, 9—00 సంగీతమాల, 9—30 హంపిలో పురందరదాసు నాల్గవ శత వార్షిక వర్ధంతి (ప్రత్యేక కచేరీ: ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి) బెంగుళూర్‌నుండి రిలే), 10—30 విరామ సంగీతం, 10—35 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి (బెంగుళూర్‌నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—40 ఆం. వా., 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమము, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రం: 6—35 జయసారంగ, కె. చంద్రనారాయణన్, 7—00 తె. వా., 7—15 వేణువు: నిలయ విద్వాంసుడు, 7—45 ఎమ్. ఎమ్. దండపాణి దేశికర్, 9—45 మద్రాస్ ఎ వలె, 10—35 మద్రాస్ ఎ వలె, 1—00 ప్రసారసమాప్తి.

నర్సాపురం, జనవరి 10:— సుంకంవిధింపు పద్ధతిని సులభతరం చేసే సంకల్పంతో ధృవపత్రాలివ్వగలందులకు యిక్కడ ఆలిండియా లేస్ ఎగుమతిదారుల సంఘానికి అధికారమివ్వడానికి యూనియన్ ప్రభుత్వం నిర్ణయించింది.

బందరులో ఇటీవల శ్రీ కుప్పా ఆంజనేయ శాస్త్రికి సన్మానం జరిగినప్పటి చిత్రం. శ్రీయుతులు అపుటపల్లి హనుమంతరావు, విశ్వనాథ సత్యనారాయణ, విద్యా శంకర భారతి స్వామి, బులుసు అప్పన్న శాస్త్రి, మండలీక వెంకట శాస్త్రి ప్రభృతులను ఇందులో చూడవచ్చు.

ఢిల్లీలో శ్రీ బందాకు సన్మానం

ఆంధ్రనాటక కళాసమితిలో

న్యూఢిల్లీ, జనవరి 6.— ఢిల్లీ ఆంధ్రులు డిసెంబరు 22 న, ప్రఖ్యాతనటుడు శ్రీ బందా కనకలింగేశ్వరరావుకు న్యూఢిల్లీ టాల్‌కటోరా గార్డెన్సులో ఆంధ్ర నాటక కళాసమితి, సన్మాన సభ వైభవోపేతంగా జరిపారు. ఈ సభకు పార్లమెంట్ సభ్యులు శ్రీ కోటపున్నయ్య, శ్రీ మండలి వెంకటస్వామి, శ్రీ వెంకటేశ్వర కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ రమణ, ఆల్ యిండియా రేడియో ప్రొడ్యూసర్ డైరెక్టర్ శ్రీ అయ్యగారి వీరభద్రరావు ఆంధ్రా ఎసోసియేషన్ మాజీ కార్యదర్శి శ్రీ టి. కోదండరామయ్య, ప్రస్తుత కార్యదర్శి శ్రీ కె. ఆర్. శేషగిరిరావు, శ్రీ నారాయణరావు మొదలగు ప్రముఖులు హాజరయ్యారు. అవరణ ఢిల్లీ ఆంధ్రులతో కిటకిట లాడుతూవుంది.

శ్రీ పూర్ణచంద్రరావు ప్రార్థనా గీతముతో సభ ప్రారంభమైనది. ఈ సన్మానసభకు పార్లమెంట్ సభ్యుడు శ్రీ కోట పున్నయ్య అధ్యక్షత వహిస్తూ యిలా ప్రసంగించారు. ఈ సన్మాన సందర్భములో ఢిల్లీలోని ఆంధ్రయువకులు ఉత్సాహంగాముందుకువచ్చినందుకు, వారినందరినీ ఆయన అభినందించారు. అధ్యక్షుడు నేటి నాటక కళాభివృద్ధిని గురించి, సంగీత సాహిత్యాన్ని గురించి ప్రసంగించారు. యిటీవల ముందుకు వచ్చిన ఈ ఆంధ్రనాటక కళాసమితిని, పలు రంగాలలో మెరుగులు దిద్దుకొనుటకు, తగిన సహకారము, ప్రోత్సాహము ఢిల్లీ ఆంధ్రులందరూ కలుగజేయాలన్నారు. ఢిల్లీ ఆంధ్రులకు ఆంధ్ర నాటక కళాసమితి తరుచు నూతన వినోదాత్మక కలుగజేస్తారని ఆశించారు. యిందుకు అవకాశంగా శ్రీ బందావారు కళాకు ఢిల్లీకి చేసిన సేవను కొనియాడారు. ఆయనకు లభించిన రాష్ట్రపతి బహుమానం ఆంధ్రులందరికి గర్వకారణమన్నారు.

శ్రీ అయ్యగారి వీరభద్రరావు, శ్రీ రమణ, శ్రీ నారాయణరావుగారు, పార్లమెంట్ సభ్యుడ శ్రీ మండలి వెంకటస్వామి, లలితకళలు, వైజ్ఞానిక రంగాలను గురించి శ్రీ బందావారి నాటక కళాసేవనుగురించి పలువిధములుగా ప్రసంగించారు.

అనంతరం శ్రీ బందాను ఆంధ్రనాటక కళా సమితి కార్యదర్శి శ్రీ బండారుపల్లి వెంకటేశ్వరరావు పుష్పమాలాంకృతులను చేసి, చంద్రునికొక నూలుపోగు అన్నట్లుగా ఆయన ఘనతనుకొనియాడుతు పట్టుశాలువతో అఖండంగా సన్మానించారు. కరతాళధ్వనులతో అవరణంతా మారుమ్రోగింది.

శ్రీ బందా ప్రసంగిస్తూ నేటి నాటకకళ హీన స్థితిని, లలితకళల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న న్యూనతను విరసించారు.

శాస్త్రీయోత్తముగా పరిగణింపబడిన కూచిపూడి భరతనాట్యము నేడు యెంత దిగజారి పోయిందో గుర్తుచేస్తూ, అంధకారంలోవున్న నాటక కళారంగాన్ని వెలుగులోకి తీసుకొని రావడానికి మనమంతా యేకదీక్షతో కృషిచేయాలని, అందుకు ప్రభుత్వ సహకారము కూడా తప్పకుండా పొందాలని శ్రీ బందా ఉగ్గడించారు.

అనంతరం అధ్యక్షుడు బాలబాలికల ఆటలపోటీలలో గెలుపొందినవారికి బహుమతి ప్రదానం గావించారు.

బండారుపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఢిల్లీలోవుండే ఆంధ్రులందరు వీలైనంత తరుచుగా సమావేశమవుతూ, పరస్పరం సహకరించి ఆంధ్ర సంస్కృతి వైశిష్ట్యాన్ని అన్యదేశీయులకు సైతం ఆకర్షణీయంగా నచ్చచెప్పటానికి అనువైన సమార్గాలకోసం జరిపిన అన్వేషణఫలితమే ''ఆంధ్రనాటక కళాసమితి అవతరణ'' అన్నారు.

అనంతరం కళాసమితి: అధ్యక్షుడుగా శ్రీ కోట పున్నయ్య ఉపాధ్యక్షుడుగా శ్రీ కె. నారాయణరావు ప్రధాన కార్యదర్శిగా శ్రీ బండారుపల్లి వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి, పి. నాగేశ్వరరావు 1963—64 కు ఎన్నుకబడ్డారు.

శ్రీ కుప్పా ఆంజనేయశాస్త్రి ప్రతిభకు జోహారులు

—బందరులో గొప్ప సన్మాన సభ

బందరు, జనవరి 10:—ఇక్కడి శ్రీ నాగేశ్వర స్వామి ఆలయమున 4, 5 తేదీలలో శ్రీ కుప్పా శ్రీ ఆంజనేయశాస్త్రిగారి సన్మానమును పురస్కరించుకొని విద్వత్సభలు, కవితా గోష్ఠులు నిర్వహింపబడ్డవి. గాయత్రీ పీఠాధిపతులు శ్రీ విద్యా శంకర భారతీ స్వాములవారి నారాయణస్మరణ పురస్సరాశీస్సులతో సభ ప్రారంభమైంది.

తర్కవేదాంత సార్వభౌమ, శాస్త్రరత్నాకర శ్రీ మండలీక వెంకటశాస్త్రిగారు శ్రీ ఆంజనేయ శాస్త్రిగారి వ్యాకరణ తర్క వేదాంత జ్యోతిష శాస్త్రములందుగల పాండిత్యమును, సంస్కృతాంధ్ర కవితా వైశిష్ట్యమును శ్లాఘించారు. శ్రీ ఆంజనేయ శాస్త్రిగారి సహాధ్యాయులు బాలవ్యాస శ్రీ నారాయణ సుబ్రహ్మణ్య శాస్త్రిగారు, శ్రీ దర్భ వనే శ్వర శాస్త్రిగారును, పీఠికాపురస్థాన విద్వాంసులు కె. ఎ. శ్రీ వేదుం సూర్యనారాయణ శాస్త్రిగారివద్ద తాము సతీర్థ్యులుగా నున్నప్పటి విశేషములను ప్రస్తావిస్తూ సన్మానితుల ప్రజ్ఞావిశేషాల పేర్కొన్నారు.

'దర్శనాలంకార' శ్రీ బులుసు అప్పన్నశాస్త్రిగారు వేదాంతాది దర్శనముల ప్రయోజనమును గూర్చి ప్రసంగించారు. శ్రీ ఆంజనేయ శాస్త్రి శిష్యులును నెల్లూరు కాలేజీలో ఆంధ్రోపన్యాసకులును అగు శ్రీ పిసుపాటి విశ్వేశ్వర శాస్త్రిగారు తా వాంగ్మీకరించిన ''నక్షత్రమాల'' కావ్యమును గురువులకు కృతిప్రదానము చేసిరి. ఇందు వ్యాకరణశాస్త్ర పరిభాషలను రాధామాధవ ప్రణయరూప కథాంశమున పొదిగిన కారణంగా కావ్యము విచిత్రమైనది. శ్రీ కుప్పా వీరరాఘవశాస్త్రిగారు హనుమత్సందేశ హరికథాగానము జరిపారు. శ్రీ జంధ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రిగారు సభ నలంకరించిన అపూర్వ సమ్మేళన మనదగు దిగ్దంతులవంటి పండితోత్తములను సభవారికి పరిచయం చేశారు.

మరుసటి ఉదయం కవిసామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి అధ్యక్షతను కవితాగోష్ఠి జరిగింది. సభనలంకరించిన పెక్కురు పండిత—కవుల నుద్దేశించి అధ్యక్షుడు ప్రాచీన పద్ధతిలో క్లుప్తముగా శాస్త్రాధ్యయనముచేసిన వారి గొప్పతనమును శ్లాఘించి, ప్రభుత్వము అట్టివారియెడల చూపుతున్న అనాదరణ, దానివలన నేర్పడిన దుస్థితిని వాకొన్నారు. 'విద్వత్కవిశేఖర' శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, కవిశేఖర శ్రీ గురజాడ రాఘవశర్మ, శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి (కరుణశ్రీ), శ్రీ యద్ధనపల్లి ఆదినారాయణ, శ్రీ కల్లూరి సుబ్రహ్మణ్య దీక్షితులు మున్నగువారు తమ కవిత్వాలను వినిపించారు. సన్మానితుల గుణగణాలను ప్రశంసించారు.

శ్రీ ఆంజనేయ శాస్త్రిగారింట దంపతులకు 'గురుపూజ' నిర్వహింపబడి వారిశిష్యులువిలువైన గురుదక్షిణ అర్పించిరి. సాయంకాలం సభకు శ్రీ మండలీక వెంకటశాస్త్రిగారు అధ్యక్షత వహించిరి. శ్రీయుతులు కల్లూరి సుబ్రహ్మణ్యశాస్త్రి, భాగవతుల కుటుంబశాస్త్రి, ముళ్ళపూడి నారాయణశాస్త్రి, ప్రతాప హనుమచ్ఛాస్త్రి, చావలి వామనమూర్తి శాస్త్రి, అద్దేపల్లి లక్ష్మణస్వామి, జమ్మలమడక మాధవరామశర్మ, కూచిభట్ల చంద్రశేఖరశర్మ, భమిడిపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి, పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి, వేమూరి సీతారామశాస్త్రి, పిసుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి, మారేమండ రామచంద్రమూర్తి మున్నగువారు శ్రీ ఆంజనేయ శాస్త్రిగారి పాండితీ ప్రతిభలను ఉగ్గడించుచు ప్రసంగించారు.

శ్రీ కామకోటి, శ్రీ శృంగేరి స్వాములు మంత్రాక్షతల నంపిరి. శ్రీ గాయత్రీ పీఠాధిపతులు శ్రీ గాయత్రీ రజత ప్రతిమను, శాలువ, మంత్రాక్షతలు అనుగ్రహించిరి. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ అపుటపల్లి హనుమంతరావు పౌరుల పక్షాన సన్మానపత్రం సమర్పింపగా, శ్రీ విశ్వేశ్వరశాస్త్రి శిష్యమండలి పక్షాన, శ్రీ కప్పగంతుల సుబ్రహ్మణ్యశాస్త్రి ఆంధ్రదేశ పక్షాన సన్మానపత్రాల నర్పించారు. ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ జంధ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రి తమ నివేదికను అర్పించి వచ్చిన పండితుల విశిష్టతను సభ్యుల కెరుకపరిచారు.

శ్రీ నాగేశ్వరాలయ దేవస్థానమువారిచే పండితసత్కారము జరిగెను.

శ్రీ ఆంజనేయశాస్త్రిగారు తమయెడగల ఆదరాభిమానాలతో తమకు జరిపిన యీ సన్మానమునకు కృతజ్ఞత చెప్పారు. తమ శిష్యుల నాశీర్వదించి శాలువలను పారితోషికములనుగా ననుగ్రహించారు. కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

శ్రీ ఆంజనేయశాస్త్రి విరచిత 'జయదేవ చరిత్ర'ను శ్రీ ములుకుట్ల సదాశివశాస్త్రిగారు హరికథాగానము చేశారు.

'నా గురుదేవులు'

కప్పురము పలుకు, భావవిప్పిన నెమలిపురి, మనసు వెన్నెల, పూవుం దప్పగదే దీవన మా
కుప్పా శ్రీ ఆంజనేయ గురుదేవులకున్.

ఫాలంబందు విభూతిరేఖలు, వయస్
పెట్టంచు దుశ్శాల్వ, ముం
గేలన్ బాష్యము, కుండలాలు చెవులన్
గిల్కొల్పు, వేమేమియో
ఆలాపించుచు, వెంట శిష్యతతి రా
గా పెద్ద బాజారునన్
కాళిదాసుని భంగి వత్తురు! సమ
స్కారంబులు మా మూర్తికిన్.

సాక్షాద్వాణి ఏయో పతంజలియో అస్మ
ద్దేశికస్వామియై
దాక్షిణ్యంబున చేరదీసి లలవ
ద్యంబైన విద్యాధనం
బక్షయ్యం బగు భిక్ష పెట్టితివి, ప్ర
త్యక్షంబు ప్రత్యక్షరం,
బక్షీణంబులు మీ కటాక్షములు మా
కాధేయ పాథేయముల్.

నవ్యత మోసులెత్తె, గుణ
సంపద తీగెలుసాగ, రాగవా
ల్లభ్యము పల్లవించె, సర
సత్వము పువ్వులు పూచె, భావసౌ
రభ్యము విండె, స్వీకృత పు
రాకృత పుణ్యఫలంబు పండె, మా
కభ్యుదయంబు చేకురె ద
యామయ యుష్మదనుగ్రహంబునన్.

ఆశాస్యంబుల కాగమంబు, ధృతి క
న్యాదేశ, మామ్రేడితం
బాశాజ్యోతికి, వీప్స నిర్మితికి, ప్ర
త్యాహార ముత్సాహ దీ
కౌశల్యంబులకెల్ల, సంహిత సమా
జ్ఞాశక్తికిన్, యుష్మదీ
యాశీర్వాద మొకండు పూజ్యగురుదే
వా! కౌముదీ వల్లభా!

శ్రీమ ద్వేదుల సూర్యకోవిదమణే
శ్శిష్యాగ్రణీ ర్దక్షిణా
మూర్తే రాత్తకళానిధేః ప్రియసుతః
ప్రజ్ఞా ప్రియంభావుకః
కుప్పావంశపయఃపయోనిధి విధుః
సాహిత్యవిద్వన్మణిః
శ్రీమాన్ తత్ర భవాన్ భవాన్ విజయతే
శ్రీ ఆంజనేయప్రభుః.

—"కరుణశ్రీ"

'డిపోల ప్రారంభంలో జాప్యం జరుగలేదు'

నెల్లూరు జిల్లా కలెక్టరు ప్రకటన

నెల్లూరు, జనవరి 10:— నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్ పత్రికా ప్రకటన చేస్తూ, యీ జిల్లాలో 19 వ డిసెంబరు నాటికి అన్ని చౌకడిపోలు ప్రారంభమయాయని, మెట్ట ప్రాంతాల్లోని కొన్నిచోట్ల మాత్రం కొంచెం ఆలస్యంగా వాటిని ప్రారంభించడం జరిగిందని అన్నారు.

ఈ విలంబనకు కారణం, తిమ్మంచర్ల, ఆవడి డిపోలనుంచి సరుకుల రవాణాలో జరిగిన ఆలస్యమే కారణమని కూడా ఆయన వచించారు.

జిల్లా రెవిన్యూ అధికార్లే యీ విలంబనకు బాధ్యులని వార్తా పత్రికలలో పడిన వార్త యదార్థం కాదని ఆయన ఖండించారు. (మ. వి.)

సహకారవేత్త షష్టిపూర్తి ఉత్సవం

భీమవరం, జనవరి 8:— ప్రముఖ సహకారవేత్త శ్రీ వేగేశ్న సత్యనారాయణరాజు షష్టిపూర్తి మహోత్సవం భీమవరం తాలూకా సహకారుల ఆధ్వర్యమున జరిగింది.

సభకు రిజర్వుబ్యాంకు సౌత్‌జోన్ డైరెక్టర్ శ్రీ ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య అధ్యక్షత వహించారు. శ్రీ పోలవరపు నాగేశ్వరరావు మంగళాచరణం చేశారు.

శ్రీ వీరరాఘవయ్య తన అధ్యక్షోపన్యాసంలో శ్రీ రాజుగారి సహకారసేవను కొనియాడారు. శ్రీయుతులు నాగేశ్వరరావు, శేషారావు, నాగభూషణం, వెంకట్రామయ్య, వెంకటసోమరాజు, అచ్యుతరామయ్య, వెంకటస్వామి, శ్రీరంగనాయకులు, జోగయ్య మాట్లాడారు.

శ్రీ వేగేశ్న వెంకట సోమరాజు వందన సమర్పణ చేశారు. (మ. వి.)

సంచార గృహాలలో అమెరికన్ల పర్యటన

హైదరాబాద్, జనవరి 12:— నూట అయిదు మంది అమెరికన్లు పలభై ఆరు సంచార గృహాలలో భారతదేశం సందర్శిస్తున్నారు. ఈ అమెరికన్ గృహాలకు చక్రాలు అమర్చబడ్డాయి. సిటీలో ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి వెళ్ళవచ్చు. ఈ గృహాలలో అన్ని సౌకర్యాలు ఉంటవి. సరికొత్త పద్ధతిలో వీరు ఇండియాలో పర్యటిస్తున్నారు.

మూడు నెలపాటు ఈ అమెరికన్లు ఇండియాలో పలు ప్రాంతాలలో ఈ సంచార గృహాలలో పర్యటిస్తారు. భారతదేశ ప్రజలను యథాతథస్థితిలో సందర్శించడానికి ఈ పర్యటన ఉద్దేశింపబడినది. ఒక్కొక్క సారి వీరు గ్రామాలకు వెడతారు. జాతీయ పరిసరాలలో భారతీయుల జీవిత విధానాలను తిలకిస్తారు.

ఇక పట్టణాలలో ప్రముఖులతో ఇష్టాగోష్ఠి సంభాషణలు జరుపుతారు. పత్రికావిలేఖరులతో చర్చలు జరుపుతారు.

ఈ బృందం అదిలాబాదుకు జనవరి 25 న వస్తుంది. మరునాడు హైదరాబాద్‌కు చేరుకుంటుంది.

మంగళగిరిలో నగలవర్తకుల హర్తాళ్

మంగళగిరి, జనవరి 10:— మంగళగిరిలోని బంగారు వెండినగల వర్తకులు నిన్న పూర్తిగా హర్తాళ్ చేశారు. ఈ సందర్భంలో శ్రీ డి. మార్కండేయులు అధ్యక్షతను సభ జరిగింది. బంగారం కంట్రోల్ ఉత్తరువును ఉపసంహరించుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ సభ తీర్మానించింది.

మీ జుట్టును నగలతో & పూలతో అలంకరించండి. అయితే దాన్ని కేశవర్ధినితో పోషించండి.
కేశవర్ధిని ఆరోగ్యకరమైన శిరోజాభివృద్ధికి తోహదపడుతుంది.
కేశవర్ధిని ప్రాడక్ట్స్,
9/110, పిరబోయన్‌కాలనీ క్రైస్ట్‌రోడ్,
GP

మొలలను అణచివేసే కొత్త విధానం

దురదను పోగొట్టి—త్వరితంగా నొప్పిని నివారించును

ప్రప్రథమంగా, విజ్ఞానం ఒక కొత్త విషయమును కనిపెట్టినది. దానికి నొప్పి లేని కొత్త విధంగా మొలలను అణచుటకు, దురదను వెళ్లకు కావలసి వలిచి, నొప్పిని పోగొట్టుటకు అత్యవసరమైన శక్తి గలదు. డాక్టర్ల పర్యవేక్షణయందు కొరలకు ఈ విధంగా జూజావు పరచినవి — నొప్పి, దురద త్వరలో నివారించబడి, మెల్లగా నొప్పి పోవుచున్నప్పుడు మొలలు అణగి పోవుట జరిపించెను.

అన్నిటిని మించిన ఆశ్చర్యకరమైన విషయమేమనగా 10-20 ఏళ్లనుంచి వీడివున్న వ్యాధుల సందర్భంలో ఈ నివారణ సిరిచియున్నది.

ఈ రహస్యం, ఒక కొత్త నివారణపదార్థం బయో-డైన్ ఒక లోకప్రసిద్ధమైన పరిశోధనా సంస్థ కనిపెట్టినది.

ఈ కొత్త నివారణ పదార్థం ఆయింట్ మెంటు రూపంలో సమర్పింప బడినది. దాని పేరు ప్రిపరేషన్ 'హెచ్' మొలలను పూర్తిగా అణచి వేయుటకు తోడు దానితో పాటు, ప్రిపరేషన్ హెచ్, త్వరితగతి వాటిని నొప్పి లేకుండా తొలగించివేస్తుంది.

మీరు మూలవ్యాధివల్ల బాధపడుతున్న యెడల ప్రిపరేషన్ 'హెచ్' గురించి ఉచిత చిన్న పుస్తకం కోసం (ఇంగ్లీషు, తెలుగు, భాషలలో లభించును.) నేడే ఈ చిరునామాకు వ్రాయండి: — డిపార్ట్‌మెంట్, 23 జ్యాఫ్రె మేనర్స్ అండ్ కం, లిమిటెడ్, పోస్టు బాక్సు నెం 976, బొంబాయి - 1

ప్రిపరేషన్ హెచ్ *ట్రేడ్ మార్కు

మద్రాసు ఆటో సర్వీస్‌వారు లభింపజేస్తారు

క్లెవైట్

ఇంజన్ బేరింగులు బుషింగులు త్రస్ట్ వాషరులు

క్లెవైట్ బేరింగులు అసలైన పరికరాలతో తులతూగుతూ కాతాదారుల సంతృప్తికి గారంటీ నిస్తాయి. అరిగిపోయిన ఇంజన్ బేరింగులను ఉపయోగించడంవల్ల అధికంగా ఫ్యూయల్ ఖర్చు, ఇంజన్‌లో శబ్దాలు, ఎక్స్‌హాస్ట్ పొగ, ఇంజను అధికంగా వేడెక్కిపోవడము, తిరుగుడలలో మందకొడితనము మొదలైనవి సంభవిస్తాయి. క్లెవైట్ పరికరాలను ఉపయోగించి దీర్ఘకాలపు మన్నిక కార్య నైపుణ్యాలతోపాటు పొదుపునుకూడా పొందండి.



తయారుచేయువారు: బైమెటల్ బేరింగ్ లిమిటెడ్, మద్రాసు
మద్రాసు, ఆంధ్రా, కేరళ మరియు మైసూరు రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు:
మద్రాస్ ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు — బెంగుళూరు

JWT/MAS/8476

నిశ్చలసేవకు క్షమాచిహ్నము



ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారి

పూర్తిగా ఎయిర్ కండిషన్ కావింపబడిన,
క్రొత్త అడ్మినిస్ట్రేటివ్ భవనమును మద్రాసు, మౌంటు రోడ్డులో
భారతీయ ప్రభుత్వపు ఉక్కు, గనులు మరియు భారీ పరిశ్రమల మంత్రి
గౌరవనీయులు శ్రీ C. సుబ్రహ్మణ్యముగారిచే
నేడు ప్రారంభింపబడును.
మద్రాసు ముఖ్యమంత్రి
గౌరవనీయులు శ్రీ M. భక్తవత్సలముగారు
అధ్యక్షత వహించుటకు దయతో అంగీకరించినారు.
మద్రాసు ప్రభుత్వపు పరిశ్రమల మంత్రి
గౌరవనీయులైన శ్రీ R. వెంకట్రామన్‌గారు
సంస్థాపకులు, ఛైర్మెన్ అగు కీ. శే. M Ct M చిదంబరం చెట్టియార్ గారి
చిత్రమును ఆవిష్కరిస్తారు.

కార్యనిర్వాహకము, సువిశాలము మరియు అధునాతనము అగు క్రొత్త I. O. B. భవనము అవలంబిత నైపుణ్య ప్రతిరూపము. సేవాప్రగతులకు పూనుకొనిన బ్యాంకు ప్రఖ్యాతి పునాదులకిది చిహ్నము.

బ్యాంకు స్థాపితమై 28 సంవత్సరములు గడిచినవి. మీ విశ్వాసమే ఆధారమై నిర్మింపబడిన I. O. B. నేడు బ్యాంకు వ్యాపారస్థులలో అగ్రగణ్యులై భారతదేశంలోను విదేశాలలోను సువ్యాపకమైన సేవను ప్రతిపాదించుచున్నది. అధునాతన దృష్టిలో ప్రగతికరమైన బ్యాంకు వ్యాపారమును కోరే వ్యక్తులకు ఉత్తమ రీతిని నూతన సేవా విధానములను అన్వేషించుటలో కల్గిన ప్రబోధముతోను ఉత్సాహముతోను I. O. B. భవిష్యత్కాలమును ఎదుర్కొనును.

ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు: మద్రాసు భారతదేశమంతటా 80 పైగా బ్రాంచీలు విదేశాలలో ఆఫీసులు: బాంగ్‌కాక్, కొలంబో, హాంగ్‌కాంగ్, ఇపో, క్లాంగ్, కులాలంపూరు, మలాకా, పెనాంగ్, సింగపూరు. ప్రపంచమంతటా వ్యాపారకేంద్రాలలో కరస్పాండెంట్లు గలరు.

JWT/IOB/7889

గుంటూరుజిల్లా, ఒంగోలుతాలూకా ఆయుర్వేద మహామండలుల వార్షిక మహాసభల సందర్భంగా తీసినచిత్రం

ఇండియా ఆతిథ్యానికి ప్రాచ్య విజ్ఞానవేత్తల కృతజ్ఞత

26 వ సమావేశం సమాప్తం

న్యూఢిల్లీ, జనవరి 11:— ప్రాచ్య విజ్ఞానవేత్తల ఇరవై ఆరవ అంతర్జాతీయ కాంగ్రెస్ సమావేశం నిన్న ఇక్కడ సమాప్తమయింది. నలభై ఆరుదేశాలనుంచి వచ్చిన ప్రాచ్యవిజ్ఞానవేత్తలు ఒకరికొకరు వీడ్కోలు సందేశాలు అందజేసుకున్నారు. గౌరవ మర్యాదలలో వారం రోజుల పాటు ఆతిథ్యమిచ్చిన భారతదేశానికి కృతజ్ఞత తెలిపారు.

ఈ కాంగ్రెసు సమావేశాన్ని ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ముగిస్తూ సమావేశానికి చాలా దేశాలనుంచి ప్రాచ్య విజ్ఞాన వేత్తలు హాజరయారనీ, ఇంతకు ముందెన్నడూ ఇన్ని దేశాలనుంచి రాలేదనీ, ఇంతమంది చర్చలలో పాల్గొనడంవల్ల భారతీయ పండితులకు సమావేశం సహాయకారిగా ఉన్నదనీ వక్కాణించారు.

ఆమోదించిన తీర్మానాలు

ఈ కాంగ్రెస్ భవిష్యత్ సమావేశాల కార్యక్రమాలను పరిశీలించేందుకు అంతర్జాతీయ సంస్థను నెలకొల్పాలని సలహా సంఘం చేసిన సిఫారసును సర్వసభ్యసంఘం ఆమోదించింది.

అంతర్జాతీయ సంస్థ ఇచ్చే సమావేశానికి నివేదికను అందజేయాలని సర్వసభ్య సమావేశం సిఫారసు చేసింది.

వారణాసిలోని అఖిల భారత కాశీరాజ్ట్రస్టుకు ప్రజలు, సంస్థలు సహాయం చేయవలసిందిగా సమావేశం విజ్ఞాపన చేసింది. అన్ని పురాణాలను విమర్శనాత్మకంగా వ్యాఖ్యానాలతో సహా ప్రచురించడానికి ఈ ట్రస్టు కృషి చేస్తున్నది.

1963 లో విమాన ప్రమాదాలు

మొత్తం 985 మంది మరణించినట్లు వెల్లడి

లండన్, జనవరి 11:— 1963 సంవత్సరంలో ప్రపంచమంతటా 39 విమాన ప్రమాదాలు జరిగాయని, ఈ ప్రమాదాలలో 985 మంది మరణించారని "ఫ్లైట్" పత్రిక ప్రకటించింది. ఈ ప్రమాదాలు అన్నీ మామూలు ప్రయాణీకుల విమానాలకు సంబంధించినవి. ఇతరరకాల విమానాల ప్రమాదాలలో 158 మంది మరణించారు.

మొత్తంమీద 1963 లో విమాన ప్రమాదాలలో మరణించిన వారిసంఖ్య తక్కువేనని అంగీకరించాలి. విమానాలలో ప్రయాణం చేసిన ప్రతి 13,30,00,000 మంది ప్రయాణికులకు ఒకరు వంతున మాత్రమే మరణించినట్లు పరిశీలించగా తేలింది. అనగా పదికోట్లమంది ప్రయాణికులకు ఒకరువంతునకూడా మరణించలేదు.

1962 లో ప్రతి పదికోట్లమందికి ఒకరు వంతున విమాన ప్రమాదాలలో మరణించారు.

1963 లో బ్రిటన్‌కు చెందిన ఏ విమానం ప్రమాదానికి గురికాలేదు.

మలయేసియాతో చర్చలకు ఫిలిప్పీన్స్, ఇండోనేసియాల సంసిద్ధత

మనీలా, జనవరి 11:— మలయేసియా వివాదాన్ని పరిష్కరించే నిమిత్తం టుంకూ అబ్దుల్ రహమాన్‌తో మరొక సమావేశంలో పాల్గొనే అవకాశం లభించ గలదన్న ఆశాభావాన్ని ఇండోనేసియా ప్రెసిడెంట్ సుకర్నో, ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ మాకపాగల్ ప్రకటించారు. ఫిలిప్పీన్స్‌లో ఇండోనేసియా ప్రెసిడెంట్ సుకర్నో పర్యటన అనంతరం సంయుక్త ప్రకటన వెలువడింది.

సాయుధబలాల వైద్య పరిశోధన కమిటీ

ఢిల్లీ, జనవరి 11:— సాయుధబలాల వైద్య పరిశోధన సంఘాన్ని ఒకదానిని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ కమిటీ అధ్యక్షుడుగా సాయుధ బలాల వైద్యశాఖ డైరక్టర్ జనరల్ నియమించబడ్డారు.

కమిటీలో అనధికార సభ్యులకు కూడా ప్రాతినిధ్యం ఇవ్వబడింది.

నేపాల్‌లో కొన్నిశాఖలు పంచాయతీలకుఅప్పగింత

ఖాట్మండూ, జనవరి 11.— నేపాల్ ప్రభుత్వం ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సహకారశాఖలను ఎన్నుకొనబడిన జిల్లాల పంచాయతీలకు అప్పగించింది.

వికేంద్రీకరణ విధానాన్ననుసరించి ఈవిధంగా అప్పచెప్పబడినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

హైదరాబాదలో సైగల్ స్మారక దినోత్సవం

హైదరాబాద్, జనవరి 12:— ఆంధ్రప్రదేశ్ ఆర్టిస్ట్స్ అండ్ కల్చరల్ కో-ఆర్గనైజేషన్ అధ్వర్యాన ఈనెల 18 వ తేదీన గన్‌ఫౌండ్రీవద్ద గల సెంట్రల్ కో-ఆపరేటివ్ యూనియన్ హాలులో సైగల్ స్మారకదినోత్సవం జరుగుతుంది. మాజీమంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ ఈ ఉత్సవాన్ని ప్రారంభిస్తారు.

రాష్ట్రం అంతటినుంచివచ్చే ప్రముఖకళాకారులు సైగల్ పాటలను పాడుతారు.

లాగోస్, జనవరి 11:— తూర్పు నైజీరియాలో నదిలో పడవ ప్రమాదంవల్ల 30 మంది మునిగిపోయారు. బ్రతికి బయటపడిన ఒక్క వ్యక్తి ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు.

Printed and Published by S. V. SWAMY B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

విజయవాడ ఐరన్ హార్డ్‌వేర్ వ్యాపారస్థుల సంఘం చతుర్థవార్షికోత్సవ సందర్భంగా తీసిన చిత్రం

మధ్యప్రదేశ్‌లో రోడ్ రవాణా పరిశ్రమ జాతీయకరణ

వచ్చే మూడుసంవత్సరాలలో అమలు జరుగగలదని ముఖ్యమంత్రి శ్రీ మిశ్రా ప్రకటన

రాయ్‌పూర్, జనవరి 12:— మధ్యప్రదేశ్‌లో రోడ్ రవాణా పరిశ్రమను జాతీయంచేయడానికి ఉద్దేశింపబడిన శాసనం వచ్చే బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టబడుతుందని ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా నిన్న ఇక్కడ జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

ఈ కార్యక్రమం మూడుసంవత్సరాలలో అమలు జరపడానికి అవసరమైన పథకం సిద్ధం చేయబడిందని రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక, అభివృద్ధి శాఖలు పరిశీలిస్తున్నాయని తెలియజేశారు.

రాష్ట్రప్రభుత్వం రోడ్డురవాణా పరిశ్రమను జాతీయంచేయడంలో బుద్ధిపూర్వకంగా ఆలశ్యం చేస్తున్నదనే విమర్శలకు ఆధారంలేదనీ వచ్చే మూడేండ్లకాలంలోనూ రోడ్డురవాణా పరిశ్రమను జాతీయం చేయడం పూర్తికాగలదనీ ఆయన అన్నారు.

శాసనసభ బడ్జెట్ సమావేశంలో 'గ్రామదాన్'ను చట్టబద్ధంచేసేందుకు అవసరమైన శాసనం, ప్రభుత్వపరిపాలనలో అవినీతి నిర్మూలనకు ఒకసంస్థను ఏర్పాటుచేసేందుకు అవసరమైన శాసనంకూడా ప్రవేశపెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసినపద్ధతిలోనే రాష్ట్రప్రభుత్వంకూడా అవినీతి నిరోధకసంస్థను ఏర్పాటుచేయగలదనీ, తాలు డివిజనల్‌స్థాయిలో కూడా ఇలాంటిసంఘాలను ఏర్పాటుచేయదలచామని శ్రీ మిశ్రా అన్నారు.

మద్యపాన నిషేధం నిబంధనలు సడలింపు విషయంలో శ్రీ టేక్‌చంద్ కమిటీనివేదిక వెల్లడి ఆయేవరకూవేచివుండవని ముఖ్యమంత్రులను కోరడంజరిగిందని మధ్యప్రదేశ్‌లో మద్య నిషేధవిధానంలో పెద్దమార్పు వుండగలదని తానుభావించడంలేదనీ ఆయన అన్నారు.

రేవుల అభివృద్ధి పథకాలు

చతుర్థ పంచమ ప్రణాళికలలో చేర్చే సూచన

మద్రాసు, జనవరి 11:— చతుర్థ, పంచమ ప్రణాళికలలో రేవుల అభివృద్ధి పథకాలు చేర్చబడతాయని కేంద్ర నౌకా నిర్మాణశాఖమంత్రి శ్రీ రాజ్ బహాదూర్ నిన్న ఇక్కడ వక్కాణించారు. ఆధునిక పద్ధతిలో రేవుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వబడుతుందని మంత్రి తెలియజేశారు.

మన రేవులనుండి ఇతరదేశాలతో వ్యాపారం, రాకపోకలు దినదినాభివృద్ధిపొందుతున్నందున వీటిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా కలదని మంత్రి చెప్పారు.

మద్రాసు రేవులో పదహారులక్షల రూపాయలఖర్చుతోనిర్మించిన రెండంతస్థుల ట్రాన్సిట్ షెడ్ —ఆఫీసుల నూతనభవనానికి నిన్న మంత్రి ప్రారంభోత్సవం జరిపారు. అవసరాలకు సరిపోయే రీతిలో ఈ రేవును అభివృద్ధిచేయాలన్నారు.

గుడివాడలో రాఘవ కళానిలయం చతుర్థ వార్షికోత్సవ సందర్భంగా ప్రఖ్యాతచలనచిత్ర నటుడు శ్రీ బి. యన్. రెడ్డి బహూకరించిన "మల్లీశ్వరి" ఛాయాచిత్రాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం స్టేజి డైరక్టరు శ్రీ కె. వెంకటేశ్వరరావు ఆవిష్కరించినప్పటిచిత్రం.

రాజేంద్రనగర్ వ్యవసాయ క్షేత్రం

పనివారల సమ్మె: కార్యదర్శి వివరణ

హైదరాబాద్, జనవరి 12:— రాజేంద్రనగర్ వ్యవసాయక్షేత్రంలోని పనివారు 500 లమంది తమకు కొత్తజీతాలస్కేళ్ళు అమలు జరుపనందుకు నిరసనగా మొన్నటిరోజున సమ్మె చేసినట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయక్షేత్ర పనివారలసంఘం కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. బాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

గత ఆగస్టునుంచి కొత్తజీతాలస్కేళ్ళు అమలు చేయమని హైదరాబాద్ జిల్లాకలక్టరు సిఫారసు చేశారు.

వ్యవసాయశాఖడైరెక్టరు పర్యటననుంచి తిరిగి రాగానే ఈ వ్యవహారాన్ని పరిష్కరించగలరని వ్యవసాయక్షేత్రం అధికారులు తెలియజేశారని ఆయన పేర్కొన్నారు.

అశోకమెహతాకు డాక్టర్ బిరుదు

అలీఘర్, జనవరి 12:— ప్లానింగ్‌కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతాకు భారత వాణిజ్యపరిశ్రమలమండలి అధ్యక్షుడు శ్రీ భరత్‌రామ్‌కు అలీఘర్‌విశ్వవిద్యాలయం నేడుఇక్కడ జరిగిన స్నాతకోత్సవంలో డాక్టర్ ఆఫ్ లాస్ గౌరవ బిరుదమిచ్చి సత్కరించారు.

"సత్యాగ్రహులుగా యువకులు చేరాలి"

శ్రీ గౌతు లచ్చన్న విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 12:— అదనపు భూమిశిస్తు, బంగారం కంట్రోలు ఉత్తర్వు 17 వ సవరణబిల్లు, వీటివిషయంలో రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు సక్రమంగా వ్యవహరించేటట్లు చేయడానికి సత్యాగ్రహంతప్ప మరొక ప్రత్యామ్నాయ మార్గంలేదనీ, అందువలన యువకులందరూసత్యాగ్రహం చేస్తామని ప్రతిజ్ఞ పట్టాలనీ గురువారంనాడు ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతులచ్చన్న శ్రీకాకుళంజిల్లా ఇచ్ఛాపురంలో విజ్ఞాపనచేశారు.

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో శ్రీ లచ్చన్న అనేక గ్రామాలను సందర్శించారు. వీరివెంట స్థానిక స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ బి. వెంకటేశంశర్మ, తదితరులు ఉన్నారు. ఆయా ప్రాంతాలలో జాలర్లు, రైతులు చాలామంది శ్రీ లచ్చన్నకు విజ్ఞాపనపత్రాలు సమర్పించారు.

జాలర్ల కష్టాలు

ఉపాధిలేక కోస్తాలో జాలర్లు ఆకలిబాధతో అలమటిస్తున్నారని తెలుస్తున్నది. ఈ సంవత్సరం చేపలు పట్టేకాలం అంత అనుకూలంగా లేదనీ, అదిగాక ఆహారపదార్థాలధరలు విపరీతంగా పెరిగాయనీ, తదితర అత్యవసరవస్తువుల ధరలు కూడా హెచ్చాయనీ, అందువలన జాలర్లు అధిక బాధలు పడుతున్నారనీ తెలుస్తున్నది.

ప్యాసువున్నకంధర ఒకరూపాయిఅయి ఉండగా గ్రామాధికార్లు అయిదురూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారని కొంతమందిరైతులు ఫిర్యాదుచేశారు.

బాహుదానది వరదలకుగురైన గ్రామాలకు ప్రభుత్వం ఇంతవరకు సహాయంచేయలేదనీ, వరదరోడ్లసట్ల శ్రద్ధవహించడంలేదనీ రైతులు ఫిర్యాదుచేశారు.

"దుర్భర జీవితాలు"

"దురదృష్టకరమైన", "దుబారా" పథకాల పేరిట రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు ప్రత్యక్ష పరోక్ష పన్నులను అదేపనిగా హెచ్చిస్తున్నాయనీ, సామాన్యమానవుని జీవితం దుర్భరంగా ఉన్నదనీ శ్రీ లచ్చన్న వివరించారు.

డిమాండు నోటీసులు, జప్తునోటీసులు రెవిన్యూ అధికారులు జారీచేసేవరకు భూమి శిస్తును రైతులు చెల్లించవద్దని శ్రీ లచ్చన్న విజ్ఞాపన చేశారు.

హైదరాబాద నుంచి కర్నూలు, కడప, అనంతపురంలకు ఆర్. టి. సి. బస్సు సర్వీసు

—జనవరి 15 నుంచి ప్రారంభం

హైదరాబాద్, జనవరి 12:— 1964 జనవరి 15 నుంచి ఆంధ్రప్రదేశ్‌స్టేట్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ హైదరాబాద్‌నుంచికర్నూలు అనంతపురం, కడప పట్టణాలకు బస్సు సర్వీసులను ప్రారంభిస్తుంది.

ఈ సర్వీసును ఏర్పాటు చేయడంతో అనంతపురం, కడప పట్టణాలనుంచి తక్కువ సమయంలో హైదరాబాద్ రావడానికి సౌకర్యం ఏర్పడుతుంది.

అనంతపురంలో ఉదయం 10 గంటలకు బస్సు ఎక్కితే సాయంత్రం 7—30 గంటలకు రాజధానికి రావచ్చును. అలాగే కడపలో ఉదయం 8—30 గంటలకు బయలుదేరితే సాయంత్రం 7—30 గంటలకు రాజధానికి చేరుకోవచ్చు. అనంతపూర్, కడపలకు వెళ్ళే ప్రయాణీకులు తమ తమ ప్రాంతాలకు సాయంకాలం 5—15, 6—30 గంటలకు చేరుకుంటారు.

హైదరాబాద్, కర్నూలులమధ్య రెండుబస్సులు నడుస్తాయి. మొదటి బస్సుహైదరాబాదులో ఉదయం 7—30 గంటలకూ, రెండవ బస్సు సాయంత్రం 4 గంటలకూ బయలుదేరుతాయి. కర్నూలుకు సాయంత్రం 1 గంటకు మొదటి బస్సు, రెండవ బస్సు రాత్రి 7—30 గంటలకూ చేరుతవి. దీనికి అందించడానికి అనంతపురం, కడపలలో బస్సులుఏర్పాటు చేశారు. కర్నూలులో ఉదయం 5 గంటలకు బయలుదేరే బస్సు హైదరాబాద్‌కు 10—15 గంటలకు చేరుతుంది. సాయంత్రం 2 గంటలకు బయలుదేరే బస్సు 7—30 గంటలకు హైదరాబాద్‌చేరుతుంది.

రు. 24,600 మంచినీటి పథకానికి మంజూరు

జనగాం మున్సిపాలిటీ

వరంగల్, జనవరి 10:— మంచినీటి సరఫరా రు 24,600—ఖర్చుతో వెంటనే ప్రారంభించడానికి జనగాం మున్సిపాలిటీ నిర్ణయించింది.

వృత్తిపన్నులను సవరించాలని, చేనేత నాడవరకు మున్సిపల్ హద్దులు పెంచాలని, రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌బస్సుస్టాండు నిర్మాణార్థం జనగాంలో స్థలం సేకరించాలని కూడ తీర్మానాలు జరిగాయి.

మరొక 100 వీధిదీపాలనుకూడా పట్టణానికి సమావేశం మంజూరుచేసింది. (మ. వి.)

కంబోడియాలో బ్యాంకులను జాతీయం చేసే సూచన

హాంగ్‌కాంగ్, జనవరి 11:— వచ్చే జూలై నాటికి కంబోడియాలోని బ్యాంకులు అన్నిటినీ జాతీయం చేయాలని కంబోడియా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు యిక్కడకువచ్చిన వార్త తెలిసింది.

జూలై నాటికి తమకున్న నిల్వలన్నిటిని తేలుండా చేసుకోవలసిందని విదేశ బ్యాంకులకు కంబోడియా ప్రభుత్వం సూచించినదని కూడా తెలుస్తున్నది.

మహాశివరాత్రికి రామేశ్వర యాత్ర

కన్యాకుమారి, కోయంబత్తూరు, ఊటీ, శృంగేరి, గోకర్ణం, మైసూరు, బెంగుళూరు, శ్రీశైలం వగైరా 54 క్షేత్రములు. 35 రోజులు రూ. 200/—

వివరములకు: సీతారామ యాత్రా స్పెషల్, తిరుపతి. చిత్తూరు జిల్లా.

అద్భుత హాస్య కథలు

అద్భుత హాస్యకథలు అనే తెలుగు పుస్తకంలో బ్రహ్మాండంగా నవ్వుపుట్టించే చక్కని కథలు కొన్ని వందలున్నాయి. ప్రపంచ అన్ని దేశాలలోని గొప్ప హాస్యకథలన్నీ యిందున్నాయి. రచన: వి. యస్. మూర్తి, యం.ఏ. సంతోషం సగం బలం. నవ్వేవారికి రోగాలు రావు. జీవితంలో ఎప్పుడూ యుద్ధ్యేలో గొప్ప ఆనందాన్ని యీపుస్తకం యిస్తుంది. సంతోషం లేని జీవితం వృథా. ఎవరైనసరే యీ చిన్న కథలు చెప్పి నవ్వించేవారికి పదిమంది చేరుతారు. పురుషులు, పలుకుబడి, స్త్రీలు ఎక్కువవుతారు. గిరాకీ గంటలకొందీ అవుతున్నది. వెంటనే కొనండి. వెల రూ. 3-50. పోస్టు ఖర్చులుచితం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకుమార్ స్ట్రీట్ సి.పి. పోస్ట్ లో మీకో పుస్తకం వస్తుంది.

టాటావారి ఒ డి కోలోన్ టాయిలెట్ సబ్బు

భారత దేశమంతటిలోనూ ఒడికోలోన్ సువాసనగల సబ్బు ఇది ఒకటి మాత్రమే



TESY-59 TEL



ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802632

Regd. No A-4

సంపుటి : 29 సంచిక : 14 విజయవాడ 14-1-1964 మంగళవారం 18 పేజీలు: 15 న. పై.

సంక్రాంతి కివే మా శుభాకాంక్షలు
మీ మోటారు కార్లకు, లారీలకు, ట్రాక్టర్లకు కావలసిన
రేడియేటర్సు
కొరకు ఎంక్వైరీ సంప్రదించండి.
ఎ. భాషా, రేడియేటర్ స్పెషలిస్టు.
రైల్వే స్టేషన్ రోడ్డు, విజయవాడ-1.
హెడ్డాఫీసు : మద్రాసు. బ్రాంచి : బెంగుళూరు, కలకత్తా.



నిన్నరాత్రినుండి కలకత్తా కల్లోలిత ప్రాంతాలలో పరిస్థితి మెరుగు

శాంతి, భద్రతలు కాపాడడానికి వివిధ పార్టీనాయకులతో హోంమంత్రి నందా సమాలోచనలు

పరిస్థితి స్వయంగా పరిశీలించె నిమిత్తం జనరల్ చౌధురి ఆగమనం

కొన్ని చోట్ల ఇప్పటికీ చెదురుగా లూటీలు, గృహదహనాలు

కలకత్తా, జనవరి 13:—

కలకత్తాలోని కల్లోలిత ప్రాంతాలపై నిన్నరాత్రి సైన్యం ఆధిపత్యం వహించిన లగాయతూ ఆ ప్రాంతాలలో పరిస్థితి నేటి ఉదయం కొంత మెరుగైంది.

భారత సైనిక ప్రధానతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ జె. యన్ చౌధురి, కలకత్తాలో పరిస్థితిని పరిశీలించడానికి నేటి ఉదయం ఢిల్లీనుంచి విచ్చేశారు.

శాంతి, భద్రతలు కాపాడడానికి ప్రభుత్వంతో సర్వవిధాల సహకరించవలసినదిగా కేంద్ర హోంమంత్రి శ్రీ నందా నేడిక్కడ వివిధ రాజకీయ పార్టీ నాయకులకు విజ్ఞప్తిచేశారు.

జనరల్ చౌధురితోపాటు కేంద్ర ప్రభుత్వపు మంత్రిమండలి కార్యదర్శి శ్రీ యస్. యస్. ఖేరా కూడా కలకత్తా వచ్చారు.

జనరల్ చౌధురి కేంద్ర హోంమంత్రి శ్రీ జి. యల్. నందాను, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌ను కలుసుకున్నపిదప, నగరంలోని కల్లోలిత ప్రాంతాలను తిరిగిచూచిరాగలరని తెలుస్తున్నది.

నిన్న ఇక్కడికి విచ్చేసిన కేంద్ర హోంమంత్రి శ్రీ నందా, నిన్నరాత్రి పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ సైనికశాసనం ప్రకటించడమేమీ లేదని అయితే సైన్యం కల్లోలిత ప్రాంతాలలో పరిస్థితిని అత్యంత త్వరితంగాను, సమర్థతతోను చక్కదిద్దేటందుకు వారుతమవిధ్యుక్త ధర్మాలను నిర్వర్తించేటందుకు న్యాయబద్ధమైన సర్వ సదుపాయాలు, పరిపాలనాధికారాలు వారికి కలిగించబడతాయని స్పష్టం చేశారు.

కర్ఫ్యూ విధించబడిన ప్రాంతాలపై నిన్న రాత్రి సైన్యం ఆధిపత్యం వహించిన తదాది నేటి ఉదయంవరకు అక్కడ కొత్తగా ఎట్టి సంఘటనలు జరిగినట్లు లేదని వార్తలుతెలుపుతున్నాయి.

కల్లోలిత ప్రాంతాలలో మాత్రం ట్రాముల, బస్సుల రాకపోకలు నేటి ఉదయం కూడా రద్దు చేయబడినాయి.

తక్కిన ప్రాంతాలన్నిటిలోను — అనగా టోలీగంజ్, కాళీఘాట్ ఆలీపూర్, జాలీగంజ్, కిద్దర్‌పూర్, బెహాలా, హౌరా,సిబ్‌పూర్, బంధాఘాట్, డల్హౌసీస్క్వేర్, ఎస్ప్లనేడ్‌లలో ట్రాముల, బస్సుల రాకపోకలు యధావిధిగా కొనసాగుతున్నాయి.

కల్లోలం చెలరేగిన ప్రాంతాలను కొన్నింటిని

(మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!

"ఏదో తొందర్లో మీ చొక్కా గుడ్డతో జాకెట్లు, జాకెట్టు గుడ్డతో చొక్కా కుట్టేశాను! ఈ రోజుల్లో ఆడా... మగా తేడా ఒకటి ఉందా ఏమిటి? పండగపూటా టైలర్ దగ్గర గుడ్డ ఉండిపోకుండా కుట్టిపెట్టాను! టైలర్ కిచ్చే కూలి మిగిల్చాను! అయినా మీకు సంతృప్తిలేదు!!..."

సౌండ్ ఎలెక్ట్రిక్కు
హిల్ స్ట్రీట్, రాణిగంజి,
సికింద్రాబాద్-3 (ఏ. పి.)
వారిని 9-1-64 నుంచి
మా ఆథరైజుడు డీలర్లుగా
నియమించితిమని తెలుప సంతోషిస్తున్నాము.
టెక్స్‌మో ఇండస్ట్రీస్
ఎలెక్ట్రికల్ మోటార్స్ అండ్ పంపుసెట్సు
మాన్యుఫాక్చరర్స్
హెడ్ ఆఫీసు : కోయంబత్తూరు-2.

భువనేశ్వర్ నుండి ఢిల్లీకి విచ్చేసిన కేంద్రమంత్రులు శ్రీ టి.టి.కె., శ్రీ నందా

జమ్ముసమీపగ్రామాలపై సాయుధ పాకిస్తానీల దాడి

గ్రామస్థులు వీరోచితంగా త్రిప్పికొట్టినట్లు వార్త

జమ్మూ, జనవరి 13:—

ఇక్కడికి సుమారు ముప్పయినాలుగు మైళ్లలోగల నౌనాథ్ ఖాన్ సుధార్సీ గ్రామాల ప్రజలు శుక్రవారంనాటి రాత్రి సాయుధ పాకిస్తానీ దాడులను జయప్రదంగా త్రిప్పికొట్టారు.

ఈ సమాచారం ఇక్కడికి ఆలస్యంగా అందిన వార్తల వల్ల తెలియ వచ్చింది.

ఇది ఇలా ఉండగా పాకిస్తానీ గూఢచారి అని అనుమానించబడుతున్న మహమ్మద్‌ఖాన్ అనే అతన్ని పోలీసులు జమ్ము—ఎరాన్‌కోట రహదారిపై సగల ఉమ్‌హా వంతెనవద్ద అరెస్టు చేశారు. ఇతను పాకిస్తాన్ లోనిబాగ్ తహశీల్ నుంచి వచ్చాడని తెలుస్తున్నది.

ఇతనివద్ద కొన్ని అనుమానాస్పదమైన వస్తువులు, వస్త్రాపులు ఉండగా పోలీసులు పట్టుకుని వాటిని స్వాధీన పరుచుకున్నారు.

సెలవు

సంక్రాంతి సందర్భంగా జనవరి 14 మంగళవారం మా కార్యాలయానికి సెలవు. జనవరి 15 వ తేదీ బుధవారం "ఆంధ్రప్రభ" వెలువడదు. పునర్దర్శనం జనవరి 16 వ తేదీ గురువారం.

-మేనేజర్

శ్రీ నెహ్రూ ఆరోగ్యం

న్యూఢిల్లీ, జనవరి 13:— ప్రధాని నెహ్రూ నేడు చాలా ఉల్లాసంగా గడిపారని, పరిపూర్ణ ఆరోగ్యం కోలుకొంటున్నారని నేటి సాయంకాలం ఆయన ఆరోగ్యం గురించి వెలువడిన ప్రకటనలో పేర్కొనబడింది.

నేడు జరిపిన ఎక్స్‌రే, రక్తపరీక్షలవల్ల ఆయనకు ఎట్టిదోషం లేదని తేలిందని ఆ ప్రకటన తెలుపుతున్నది.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పరామర్శ

న్యూఢిల్లీ, జనవరి 13:— రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుసేన్ నేడు ప్రధాని శ్రీ జవాహర్ లాల్ నెహ్రూను దర్శించి వారి ఆరోగ్యపరిస్థితిని గూర్చి తెలుసుకున్నారు. డాక్టర్ రాధాకృష్ణన్, డాక్టర్ జకీర్‌హుసేన్ విడివిడిగా ప్రధానిఇంటికు వెళ్లి ఆయనగదిలో కొద్దిసేపు గడిపారు.

మరెవ్వరూ నేడు ప్రధానిని కలుసుకొనలేదు. అయితే కేంద్ర మంత్రివర్గ సభ్యులు ప్రధాని ఇంటికువచ్చి ఆయన ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నారు.

శ్రీ నెహ్రూ ఇవాళ చాలాసేపు కుర్చీలో కూర్చుని వార్తాపత్రికలు, ఇతర పత్రికలు, పుస్తకాలు చదువుకున్నారు.

ప్రధాని పరిపూర్ణారోగ్యవంతులు కావాలని, త్వరితంగా కోలుకోవాలని దేశంలో పలుప్రాంతాలనుంచి, విదేశాలనుంచి కూడా పుంఖానుపుంఖంగా సందేశాలు వస్తూనేఉన్నాయి. నేడు వచ్చినవాటిలో ప్రెసిడెంట్ జాన్సన్, జపాన్ ప్రధాని శ్రీ ఇకేడాల సందేశాలు కూడా ఉన్నాయి.

'ఇటీవలి అనారోగ్యంనుంచి మీరు కోలుకుంటున్నారని విని నేను సంతోషిస్తున్నాను. నాలాగనే అనారోగ్యం మీకుకూడా కొంత చీకాకు కలిగించిందని నాకు తెలుసు. అతిత్వరలో మీరు

[మిగతా 3 వ పేజీలో]

జాంజిబార్‌లో నూతన ప్రభుత్వం

తిరుగుబాటులో కమ్యూనిస్టులకు ప్రధాన పాత్ర గలదని అమెరికా ఆరోపణ

జాంజిబార్, జనవరి 13:—

జాంజిబారు తిరుగుబాటులో కమ్యూనిస్టులు ప్రభుత్వాధికారాన్ని చేజిక్కించుకున్న సూచనలు కనిపిస్తున్నవని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి నిన్న ప్రకటించారు.

జాంజిబార్ నూతన రిపబ్లిక్ అధ్యక్షుడుగా ప్రతిపక్షపార్టీ నాయకుడు షేక్ ఒబీద్‌కరూమే ఎన్నికయినట్లు ప్రకటించబడింది.

ప్రభుత్వ సాయుధ బలాలు తిరుగుబాటుసేనలకు పూర్తిగా లొంగిపోయినవని జాంజిబార్ రేడియో ప్రకటించింది.

నూతన ప్రభుత్వంలో కమ్యూనిస్టు ఉమ్మా పార్టీకి ప్రాతినిధ్యం యిచ్చారు. ఉమ్మాపార్టీ గతవారమే నిషేధించబడింది. కొత్త ప్రభుత్వంలో కీలకమైన హోంశాఖ ఉమ్మాపార్టీ నాయకుడు షేక్ బాబూకు యివ్వబడింది.

తిరుగుబాటులో ముగ్గురు మాత్రమే మరణించారని, 24 మందికి గాయాలు తగిలినవని తెలుస్తున్నది.

వెనుకటి జాంజిబార్ ప్రభుత్వ ప్రధాని షేక్ మహమ్మద్ షాంతే, ఆయన అనుచరులు సముద్రంలో ఒక నౌకమీద ఉన్నారు. తమకు, తమ కుటుంబాలకు రక్షణ యివ్వగలమని హామీ యిచ్చేపక్షంలో లొంగిపోగలమని ప్రధాని మహమ్మద్ షాంతే ప్రకటించారు.

జాంజిబార్‌లో ఏర్పడిననూతన ప్రభుత్వం మిశ్రమ ప్రభుత్వమని రేడియో ప్రకటించింది. ఆఫ్రో షిరాజ్ పార్టీకి, అతివాద పక్షమయిన ఉమ్మాపార్టీకి నూతన ప్రభుత్వంలో స్థానం వుంది.

ప్రతిపక్ష పార్టీ అయిన ఆఫ్రోషిరాజ్‌పార్టీలో ఆఫ్రికనుల సభ్యత్వం ఎక్కువ. ఇంత వరకు జాంజిబార్‌లో అరబ్ జాతీయులకు అధిక ప్రాతినిధ్యం వున్న ప్రభుత్వం అధికారంలో వుండేది.

నూతన రిపబ్లిక్ ప్రెసిడెంట్ షేక్ కరూమే తన జీవితాన్ని మామూలు పడవకళాసీగా ప్రారంభించారు. 18 నెలలపాటు ప్రాథమిక విద్యను మాత్రమే అభ్యసించారు. తరువాత బ్రిటిష్ నౌకా కార్మికుల యూనియన్‌లో చేరి పనిచేశాడు. షేక్ కరూమే మంచి వక్త.

జాంజిబార్ సుగంధ ద్రవ్యాలకు పేరుపొందిన

[మిగతా 3 వ పేజీలో]

మా ఖాతాదారులకు హృదయపూర్వక సంక్రాంతి అభినందనలు



నూర్జహాన్
సెంట్, హెయిరాయిల్స్, ... టాల్కుంపౌడరు.

మెడికల్ రిజిస్ట్రేషన్
కొద్ది సమయం మాత్రమే గలదు.
GOVT. OF WEST BENGAL మెడికల్ రిజిస్ట్రేషన్, మా ద్వారా సులభంగా పొందుట్లు గలవు. వివరములకు రు. 2/- పంపండి. డాక్టర్ డి. హనుమంతరావు, ఆర్. ఎం. పి. 1767, మహంకాళీ స్ట్రీటు, సికింద్రాబాద్.

మహాశివరాత్రికి
రామేశ్వర యాత్ర
కన్యాకుమారి, కోయంబత్తూరు, నీలగిరి, శృంగేరి, గోకర్ణం, మైసూరు, బెంగుళూరు, శ్రీశైలం వగైరా 54 క్షేత్రములు. 35 రోజులు రూ. 200/—
వివరములకు: సీతారామ యాత్రా స్పెషల్, తిరుపతి చిత్తూరు జిల్లా.

ఆంధ్రప్రభ, విజయవాడ

ప్రకటన

కృష్ణాజిల్లా గన్నవరంలో ఆంధ్రప్రభ దినపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సన్‌డే స్టాండర్డు, ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక, స్క్రీన్ తన బాధ్యతమీద విక్రయించుటకు 10.1.64 నుండి శ్రీ కే. నాగభూషణం బదులు శ్రీ గారపాటి వెంకటసుబ్బయ్యచౌదరి ఏజెంటుగా నియమింపబడెను.

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, విజయవాడ.

తప్పిపోయినాడు

కృష్ణాజిల్లా, సిరంకిలాకు గ్రామమ్మందు శ్రీ వేమూరి సోమయాజులుగారు (65 సం.) ఫిట్సుతో బాధపడుతూ మతిస్థిమితములేక ది 18-12-1963 భుజ్జులవేరితి వెళ్ళినారు. జాడతెలిపినవారు దయయుంచి తెలుపగ రెదను.

వి. వి. సత్యనారాయణశర్మ, బి ఏ,
హెచ్ ఎం. 3-4-247, కాచిగూడ,
హైదరాబాదు 27

చెవిటివ్వారికి శుభవార్త

స్పెక్టకిల్ హియరింగ్ కరెక్టర్, సైంటిఫిక్ ఫిట్టింగులు.

-ఫిఫ్కురి వచీనమైన స్పెక్టకిల్ ఎయిడ్స్, చెవి వెనుక ఎయిడ్స్, ఇతర ట్రాన్సిస్టర్ నమూనాలతో మీ వినికిడి సమస్యలను అధిగమించండి. మా వినికిడి సాధన సలహాదారు శ్రీ వి. వి. రమేశ దిగువ పట్టణములలో ఆయా తేదీలలో వుండెదరు. మీ వినికిడి లోపాలను పరీక్షించుటకి వీరివద్ద ఆడియోమీటర్ ఒకటి ఉన్నది. ఇంకా వివిధమైన వినికిడి సాధనాలు ఉన్నవి. వీటి ఉపయోగాన్ని నిరూపించి చూపి మీకు సరిగ్గా అమిరేలకం సాధనాన్ని వీరు మీకు తెల్పెదరు.

మచిలీపట్టణం (కృష్ణాజిల్లా): ఇంద్రభవన్, బస్ స్టాండుకు ఎదురుగ, మచిలీపట్టణం, 1964 జనవరి, 16, 17, 18 (18 వ తేదీన మ. 12-30 గం.ల వరకు మాత్రమే).

ఏలూరు: (ప. గోదావరిజిల్లా) వసంతమహల్, జి. ఎస్. టి. రోడ్డు, ఏలూరు. 1964 జనవరి 19, 20, 21 (21 వ తేదీ మ. 12-30 గం. ల వరకు మాత్రమే)

మోడరన్ రేడియో కంపెనీ,
మద్రాసు-10.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

తేదీ పొడిగింపు

ఈ క్రింద సుదహరించిన పనికి టెండర్లు తీసుకొను ఆఖరి తేదీ 15-1-1964 నుండి 21-1-1964 వరకు పొడిగింపబడినది.

తదనుసారంగా టెండరు దస్తావేజుల ఫారములు తేదీ 17-1-1964 నుండి 20-1-1964 వరకు ఆఫీసు సమయములందు అమ్మబడును.

1. ఖమ్మంజిల్లా — మహబూబాబాద్ ఇల్లందు రోడ్డు 2 వ సెక్షన్‌లో 13 హ్యావ్ మైలు కల్వర్టులు మరియు 11 ఆర్. సి. సి. చిన్నది, మధ్యతరగతి, మరియు పెద్ద బ్రిడ్జీలు నిర్మించుట.

కంట్రాక్టు సొమ్ము: రు. 3,68,000-
టెండర్ల దస్తావేజులు ఫారములు ఖరీదు. రూ. 34-68 న. పై.

తదితర నిబంధనలు పూర్వపు ప్రకటన ప్రకారమే యుండును.

ఇ. జి. కే. మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీయరు,
పి. డబ్ల్యు. డి., వరంగల్ సర్కిల్,
హనుమకొండ.
Ad. 10/64-1.

శ్రీ శోభకృత్‌నామసంవత్సర
మార్గశిర-పుష్య బహుళ అమావాస్య
1964 జనవరి 14, మంగళవారం
బహుళ అమావాస్య రా. 1-45 వరకు
పూషా సా. 6-49 వరకు
వర్జ్యం: ప. 3-9 ను 4-51 వరకు

భగవద్భక్తి లక్షణాలు

భగవద్భక్తి కుదిరినవాడు ఎవ్వరినీ ప్రేమిస్తాడు. ఎవ్వరినీ ద్వేషించడు. నిత్యతృప్తుడై వుంటాడు. ఏ ఐహికప్రయోజనాలూ ఆ భక్తిని క్షీణింప చేయ జాలవు. ఏలనంటే, ఐహికవాంఛ లున్నంతకాలం ఆ రకమైన భక్తి కుదరనే కుదరదు.

—శ్రీ వివేకానంద

ఆంధ్రప్రభ
1964 జనవరి 14, మంగళవారం

పశ్చిమ బెంగాల్ పరిస్థితి

తూర్పు పాకిస్థాన్‌లోని ఖుల్నా, జెస్సూర్ ప్రాంతాలలో మైనారిటీ వర్గాలపై జరిగిన అత్యాచారాలకు ప్రతిక్రియగా, పశ్చిమ బెంగాలులోని కలకత్తా, ఇరువది నాలు పరగణాల ప్రాంతాలలో తీవ్రమైన అలరులు చెలరేగడం అత్యంత విషాదకరం. భయ విహ్వలులై తూర్పు పాకిస్థాన్ నుండి పశ్చిమ బెంగాలుకు పారిపోయివచ్చిన కుటుంబాల వారు అచటి దారుణ సంఘటనల గురించి చెప్పిన సమాచారాలే ఈ భయంకర పరిణామాలకు కారణమైనాయి.

కాని, దురదృష్టవశాత్తు ఎవ్వరో తూర్పు పాకిస్థాన్‌లో మైనారిటీవర్గం వారిని హింసలు పెట్టినారని, దానికి ప్రతిక్రియగా పశ్చిమ బెంగాలులోని మైనారిటీవర్గం వారిని హింసల పాలు చేయడం ఏ విధంగానూ సమర్థనీయం కాదు. తూర్పు పాకిస్థాన్‌లో జరిగిన అత్యాచారాలకు పశ్చిమ బెంగాలులోని మైనారిటీ వర్గం వారి బాధ్యత ఏ మాత్రమూ లేదు. ఇక్కడ వీరూ, అక్కడ దౌర్జన్యాల కొడిగటిన ఆ దుర్మార్గులూ, ఒకే మతానికి చెందిన వారన్న కారణంచేత నిరపరాధులైన వారిని బాధలు పెట్టడం ఏమి న్యాయం? దోషుల దుర్న్యాయాలకు ప్రతిక్రియ నిర్దోషులను హింసించడమా?

తూర్పు పాకిస్థాన్‌లో మైనారిటీవర్గాలపట్ల అచటి ప్రభుత్వ బాధ్యత ఏవిధంగావున్నా, మన భారతదేశంలోని మైనారిటీవర్గాల పట్ల మన ప్రభుత్వ బాధ్యత సుస్పష్టం. మత విభేదాలకు అతీతమైన మన రాజ్యాంగంలో అన్ని వర్గాలవారికీ సమానమైన రక్షణవున్నది. ప్రభుత్వమేగాక ప్రజలుకూడా అట్టే అన్నివర్గాల వారితోనూ సమభావంతో మెలగడం వారి విధ్యుక్తధర్మం. ఇతర రాజ్యాలలో జరిగే ఏ దుస్సంఘటనలూ వీరి యీ సామరస్యానికి భంగపాటు కలిగించ నివ్వరాదు.

తోటి మతస్థులు ప్రక్క రాజ్యంలో హింసించబడుతూ వుంటే రక్తం ఉడుకెత్తే మాట నిజమే. కాని, ఆ హింసలను నివారింపజెయ్యడానికి ప్రజలు, ప్రభుత్వం కలిసి ఆ రాజ్యాన్ని ఒత్తిడిపెట్టవలెనే కాని, మన రాజ్యంలో మనకు రక్షణబాధ్యత గల వర్గాన్ని హింసించడానికి పూనుకోరాదు. అలాచేసినందు వల్ల తూర్పుపాకిస్థాన్‌లోని మైనారిటీ వర్గాన్ని మనం రక్షించలేక పోగా మన ఉదాత్తప్రకృతిని భ్రష్టపరచుకొన్నవాళ్ళం మాత్రమే అవుతాము.

ఈ కారణంచేతనే పశ్చిమ బెంగాలులో చెలరేగిన అల్లరులను కఠినంగా అణచివేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయమయింది. ఈ విషయంలో పశ్చిమబెంగాలు ప్రభుత్వానికి అన్నివిధాలా సాయపడడానికి కేంద్రప్రభుత్వం సిద్ధంగా వున్నదని దేశ వ్యవహారాల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రకటించారు. అలరుల నణచడానికి సైన్యాలను కూడా పిలిపించవలసివచ్చింది. పెక్కు చోట్ల కర్ఫ్యూ అమలు జరుగుతున్నది. అయినప్పటికీ దుండగులు చీకటిలో ఛాటుమ్మాటుగా సందుగొందులలో తిరుగాడుతూ దోపిడీలూ, గృహదహనాలూ జరుపుతున్నారంటే, ఈ ఉద్రేకం ఎంతగా ప్రకోపించి పోయిందో ఊహించుకోవచ్చు.

ప్రభుత్వం గట్టిగా సంకల్పించుకొన్నది గనుక, అచిరకాలంలోనే పరిస్థితి అదుపులోకి రావచ్చు. వేలకొలదిగా అరెస్టులు జరిగాయి. పోలీసుదళాలు పెక్కు పర్యాయములు తుపాకులు ప్రయోగించవలసివచ్చింది. రాష్ట్రంలోని ప్రముఖపక్షాలవారు కూడా శాంతి స్థాపన ప్రయత్నంలో ప్రభుత్వానికి సహకరిస్తున్నారు. అల్లరుల నణచడానికై ఇంత చిత్తశుద్ధితో ఇక్కడ ఇట్టిప్రయత్నాలు జరుగుతూవుండగా, అవతల తూర్పు పాకిస్థాన్‌లో ఇందుకు భిన్నమైన పరిస్థితులు గోచరిస్తూ వుండడం అత్యంతగర్హ్యం.

మన కిది పరీక్షా సమయం. మనలను రెచ్చగొట్టి, మనలో కల్లోలాలు పుట్టించి, మైనారిటీవర్గాలకు భారతదేశంలో రక్షణ లేదని ఎదురుప్రచారం మరింతగా చేస్తూ కుత్సితమైన రాజకీయ ప్రయోజనాలు సాధించుకోవడానికై పాకిస్థాన్ పన్నుతున్న పన్నాగాలు ఇన్నన్నికావు. మైనారిటీవర్గానికి రక్షణలేకుండా పోతున్నది ఒక్క పాకిస్థాన్‌లోనేనని, భారతదేశంలోని మైనారిటీవర్గాలకు ఎట్టి పరిస్థితులలోనూ అభయం నిశ్చయమనీ ప్రపంచానికి మనం మన చేతలద్వారా రుజువుచేయవలసివున్నది. ప్రజలను ప్రశాంతచిత్తులను చేయడానికి సర్వోదయ కార్యకర్తలు చేయదగిన పని కూడా ఈ సందర్భంలో ఎంతో వుంటుంది. వారి శాంతిసేనలు పటిష్ఠంగా పనిచేయ వలసినది ఇట్టి సన్నివేశాలలోనే.

జర్మనీలో యథాతథ స్థితికి అమెరికా అంగీకరించబోదు

హారిమన్ స్పష్టీకరణ

వాషింగ్టన్, జనవరి 13:— జర్మనీలో ప్రస్తుత పరిస్థితిని ధ్రువీకరిస్తూ సోవియెట్ యూనియన్‌తో అమెరికా ఎన్నటికీ ఒడంబడికను కుదుర్చుకొనబోదని అమెరికా ఉప విదేశాంగ మంత్రి ఆవెరెల్ హారిమన్ నిన్న ఒక ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. జర్మనీ ఏకీకరణను తాము సమర్థించగలమని, ఈ లక్ష్య సాధనకై ఆయన అన్నారు.

సోవియెట్ యూనియన్‌తో సంప్రతింపులకు గల అవకాశాలన్నిటిని ఇటీవలనే చాన్సలర్ ఎర్హర్డు, ప్రెసిడెంట్ జాన్సన్ పరిశీలించారని, కాని జర్మనీ సమస్యా పరిష్కారానికై రష్యా సిద్ధంగా వున్న సూచనలు కనిపించడం లేదని హారిమన్ వివరించారు.

మద్రాసులో శ్రీ కామరాజ్‌కు ఘన స్వాగతం

మద్రాసు, జనవరి 13.— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్, భువనేశ్వర్‌లో జరిగిన 68వ కాంగ్రెసు మహాసభ [illegible] నిన్న ఇక్కడకు వచ్చినప్పుడు విమానాశ్రయంలో ఘనమైన స్వాగతం యివ్వబడింది.

ఆయన ప్రయాణంచేసిన ప్రత్యేకడకోటా విమానం నిశ్చితసమయంకంటె [illegible] విమానాశ్రయంలో ఉదయం 10-20గంటలకు దిగింది.

సుమారు 2 వేల మంది కాంగ్రెసు వలంటీర్లు, కాంగ్రెసు పతాకాలనుధరించి శ్రీకామరాజ్ విమానంనుంచి దిగుతుండగాఆనందంతో నినాదాలు చేస్తూ స్వాగతం చెప్పారు. విమానాశ్రయంవద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణస్వామి నాయుడుగారలు శ్రీ కామరాజ్‌కు పూలమాలలు వేశారు.

రాష్ట్రమంత్రివర్గం సభ్యులు కాంగ్రెసు నాయకులుపలువురు శ్రీ కామరాజ్‌కు స్వాగతం చెప్పడానికి విమానాశ్రయానికి వచ్చారు.

తాను నిన్న ఉదయం భువనేశ్వర్‌లో ప్రధాని నెహ్రూ ఢిల్లీ ప్రయాణమై వెడుతూవుండగా వీడ్కోలు చెప్పినప్పుడు ఆయన (శ్రీ నెహ్రూ) ఆరోగ్యం చాలా అభివృద్ధి చెందినట్లు కనిపించిందని శ్రీ నాడార్ పత్రికా విలేఖరులకుతెలియజేశారు. శ్రీ నెహ్రూకు కనీసం ఒక నెల రోజులకైనా పూర్తి విశ్రాంతి అవసరమని శ్రీ కామరాజు అన్నారు.

డాక్టర్ల సలహాపైన శ్రీ నెహ్రూకు కలకత్తా కల్లోలాల విషయం తెలియజేయలేదని శ్రీ కామరాజ్ చెప్పారు.

తాను మరొక కార్యదర్శిని త్వరలో నియమించుతానని ఆ వ్యక్తి హిందీ భాష మాట్లాడే ప్రాంతానికి చెందినవాడై వుంటారనీ శ్రీ నాడార్ తెలియజేశారు.

కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడైన శ్రీ జి. రాజగోపాలన్‌ను ఒక కార్యదర్శిగా శ్రీ కామరాజ్ నియమించారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీలోని ఇతర ఖాళీలు త్వరలో భర్తీ చేయబడగలవని ఆయన అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు ఈ నెల 17న ఢిల్లీ వెడతారు.

శతాగ్రహారదాత జీవితచరిత్ర ఆవిష్కరణ

16వ తేదీని

పొన్నూరు, జనవరి 10:— శతాధిక దేవాలయనిర్మాత, శతాగ్రహార ప్రదాత శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జీవిత చరిత్రను చిత్రించు "శ్రీ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు" అనే గ్రంథమును ఈ నెల 16 వ తేదీన శ్రీ భావనారాయణ స్వామి వారి ఆలయ ప్రాంగణములో రాష్ట్ర మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు గారు ఆవిష్కరిస్తారు. ఆరోగ్య శాఖామాత్యులు శ్రీ శివరామప్రసాదుగారు ఆవిష్కరణ సభకు అధ్యక్షత వహిస్తారు. మాజీమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి, దేవాదాయ కమిషనరు శ్రీ స్వైడి లక్ష్మయ్యగారలు కూడా సభకు హాజరవుతారు. (మ. వి.)

తొర్రిగడ్డ పంపింగ్ పథకం

రాజమండ్రి, జనవరి 13:— తొర్రిగడ్డ పంపింగ్ పథకానికి 14 వ మధ్యాహ్నం ఒంటి గంటకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. నిర్దేశితాశ్వీర్ విహార్‌కు మధ్యాహ్నం గం. 2-45 లకు ప్రారంభోత్సవం చేస్తారు. కలెక్టర్ శ్రీ వేపా అధ్యక్షతవహిస్తారు.

శ్రీ మాజేటి రామమోహనరావుకు పత్నీ వియోగం

విజయవాడ, జనవరి 13:— స్థానికప్రముఖ వస్త్రవ్యాపారులు శ్రీ మాజేటి రామమోహనరావుగారి భార్య శ్రీమతి రత్నమాల నేటిమధ్యాహ్నం అమెరికన్‌హాస్పిటల్‌లో మరణించారు. ఈమె వయస్సు 44 సంవత్సరాలు. వీరికి ఒకకుమారుడు గలడు.

కయిరోలో అరబ్ రాజ్యాధినేతల చర్చలు

కయిరో, జనవరి 13:— అరబ్‌రాజ్యాల శిఖరాగ్రసమావేశం గతరాత్రి కయిరోలో 11 గంటలకు ప్రారంభమయినదని మధ్యప్రాచ్య వార్తాసంస్థ ప్రకటించింది.

సమాలోచనలు ప్రారంభం కాకముందు జోర్డాన్ రాజు హుస్సేన్, ప్రెసిడెంట్ నాసర్ చర్చలు సాగించారు. ఇరాక్ ప్రెసిడెంట్ అరిఫ్, అల్జీరియా ప్రెసిడెంట్ బెన్‌బెల్లాను ప్రెసిడెంట్ నాసర్ స్వయంగా కలుసుకొని చర్చలు సాగించారు.

అంతకుముందు జోర్డాన్‌రాజు, కువాయిట్ షేక్, లిబియా యువరాజు ప్రిన్స్ హసన్‌ను, సూడాన్ ప్రెసిడెంట్ ఇబ్రహీం అబౌద్‌ను సిరియాకు చెందిన మేజర్ జనరల్ అమీన్ అల్ హఫీజ్‌ను కలుసుకొని మాట్లాడారు.

శిఖరాగ్రసమావేశంలో చర్చకు రానున్న అంశాలను గురించి జోర్డాన్ రాజు వీరితో వివరించారని తెలుస్తున్నది.

అస్వస్థత కారణంగా లెబనాన్ ప్రెసిడెంట్ షెహాబ్ 13 అరబ్ రాజ్యాల సమావేశంలో పాల్గొనడంలేదు. ప్రెసిడెంట్ బదులు లెబనాన్ ప్రధాని రషీద్ కరమ్‌హే నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం పాల్గొంటున్నది.

అరబ్ రాజ్యాల అధిపతులు అందరు నిన్నటికే కయిరో చేరుకున్నారు. వీరందరు జోర్డాన్ నదిని ఇజ్రాయిల్ మరల్చకుండా తీసికోవలసిన చర్యలు గురించి చర్చిస్తారు.

గోవాప్రజల శ్రేయస్సుకై అవిరళ కృషి

లెఫ్టినెంట్ గవర్నర్ ఉద్బోధ

పాంజిమ్, జనవరి 13:— ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు, సౌభాగ్యం దృష్టిలోనిడుకుని పనిచేయాలని గోవా అసెంబ్లీలో లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ సచ్‌దేవ్ సభ్యులకు ఉద్బోధించారు.

సమస్యలు లెక్కకుమించి ఉన్నమాటవాస్తవమేనని, అయితే వాటిని పరిష్కరించడానికి విజ్ఞతతో, సేవానిరతితో పనిచేయాలని అన్నారు. స్వాతంత్ర్య పరిరక్షకులుగా వ్యవహరించవలసి ఉన్న దన్నారు.

గోవా పరిపాలనా యంత్రాంగంలోసర్వతో ముఖాభివృద్ధిని సాధించడానికి ప్రభుత్వం అధికతర ప్రాధాన్యాన్ని ఇస్తున్నదని శ్రీ సచ్‌దేవ్ వివరించారు.

బొంబాయి, జనవరి 13:— ఎ. ఎ. సి. యజమానులు తన సిబ్బందికికరువుభత్యంలో ఇరవై అయిదు శాతం పెంచగలమని తెలియజేశారు.

సంక్రాంతి లక్ష్మి

మనసులో సంక్రాంతి
మహిలోన సంక్రాంతి
మహిలోన మనసులో
మధుర సంక్రాంతి
సంక్రాంతి లక్ష్మికీ
స్వాగతము పలకండి!

రైతులూ రాజులూ
కైతి చెప్పేవారు
కలువకన్నుల వారు
కల లెరుగని వారు
సంక్రాంతి లక్ష్మికీ
స్వాగతము పలికారు.

చిలుకమ్మ కిలకిలల
పలుకరించిన వేళ
చిగురాకు బూరాలు
చిన్ని బొజ్జల డోళ్లు
సంక్రాంతి లక్ష్మికీ
స్వాగతము పలికాయి.

వరి కుచ్చు లవిగో
వాకిటను గుచ్చారు
పిచ్చుకల సంతతి
అచ్చికము లాడేను
సంక్రాంతి లక్ష్మికీ
స్వాగతము పలికేను

పాలికాపులు కూడి
పశుజాతి కంఠఘా
పసుపు కుంకుమ పూసి
పూజలూ చేశారు
సంక్రాంతి లక్ష్మికీ
స్వాగతము పలికారు.

కన్నెపిల్లలు కూడి
కనుల పండువు గాగ
ముగులూ గొబ్బెలూ
ముంగిటను తీర్చారు
సంక్రాంతి లక్ష్మికీ
స్వాగతము పలికారు.

తలలంటి పోసుకొని
బాలలూ బాలికలు
కళ్లలో కలలతో
పూల దోసిళ్లతో
సంక్రాంతి లక్ష్మికీ
స్వాగతము పలికారు.

చలిమంట వెలుగులో
కిలికి కల్యాణి
తాళి గటినపాని
జాళి మీరా చూసి
సంక్రాంతి లక్ష్మినీ
సన్నుతించినదీ.

నేలలూ పులకించి
సిలుపురికి పర్వమై
నటింప సిరివెలయ
నరజాతి సర్వమూ
సంక్రాంతి లక్ష్మినీ
సన్నుతించినదీ.

మంచి ముత్యం వంటి
మంచు బిందువు రాలి
లేమావి ఆకొకటి
ఓమారు తూగింది
ఇటు చూచు సంక్రాంతి
ఇదె వచ్చెనోయంది:

—శ్రీమతి వ్యాడేవు భానుమతీదేవి

గ్రామోద్యోగుల అనిశ్చిత స్థితిని ప్రభుత్వం వెంటనే సవరించాలి

లేనిచో ప్రత్యక్ష చర్యకు దిగక తప్పదని రాష్ట్ర సంఘాధ్యక్షుని ప్రకటన

విజయవాడ, జనవరి 13:— "సుప్రీముకోర్టు తీర్పు అనంతరము గ్రామోద్యోగులలో యేర్పడ అనిశ్చిత పరిస్థితిని సరిదిద్ది వారి ప్రతిపత్తి భవిష్యత్తు వారి నియమ నిబంధనావళిని సమగ్రమైన చట్ట రూపములో నిర్వచించాలని ప్రభుత్వాన్ని మే మాటినుండి కోరుతున్నాము. కాని నేటివరకు ప్రభుత్వముమాత్రము ఆ ఉద్యోగుల పరిస్థితిని ఇదమిత్థమని తేల్చక యింకనూ వారిని అనిశ్చిత పరిస్థితులలోనే వుంచింది." అని రాష్ట్ర గ్రామోద్యోగసంఘం అధ్యక్షుడు శ్రీ కోరుమిల్లి వీరభద్రరావు ప్రకటిస్తున్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

'కాగా నేటి వరకు వారు ప్రభుత్వోద్యోగులుగా గాని, గౌరవోద్యోగులుగా గాని పరిగణించబడకపోవడము చాలా విచారకరము. సుప్రీము కోర్టు గ్రామోద్యోగులను ప్రభుత్వోద్యోగులుగా నిర్ణయించినపుడు ప్రభుత్వము ఆ నిర్ణయాన్ని అమలు చేయకపోవుటలో గల ఆంతర్య మేమిటో మాకు దురూహ్యముగా నున్నది. అయినా నిరంతరము అనేక విషమ పరిస్థితుల నెదుర్కొంటూ గ్రామోద్యోగులు వారి భవిష్యత్తు ఎప్పటికైనా ప్రభుత్వము తీర్చి దిద్దుతుందని ఆశించారు. వారికి యితర ప్రభుత్వోద్యోగుల వలె వేతనాభివృద్ధి, పింఛనులు, సెలవులు వగైరా సౌకర్యములు లభించునని పురాతన ఊగేరు. అందుకు భిన్నంగా వారికి సదుపాయాలకు మారు నూతన కష్టాలు ప్రభుత్వము కల్పించింది. వారికి కనీసము అనారోగ్య కారణాలు కల్గినప్పుడైనా జీతముస్థైన శలవుపొందే హక్కైనా ప్రభుత్వము కల్పించలేక పోయింది. మరి దీనిని ప్రభుత్వోద్యోగము అనడంలో గల అర్థం యేమిటో మాకు బోధపడుటలేదు.

అక్రమ శిక్షలు

'అయినా గ్రామోద్యోగులు విసుగు చెందక, వారి విధి నిర్వహణ మరువక ప్రజాస్వామ్య విధానాలద్వారా ప్రజాప్రతినిధుల ద్వారా పవిత్రమైన శాసనసభలో వారియొక్క పరిస్థితిని సరిజేయుమని, వారి అనిశ్చిత పరిస్థితిని తొలగించమని ప్రభుత్వాన్ని వేడుకొన్నాము. ఎన్ని విజ్ఞప్తులు పంపినా ఎన్ని రాయబారాలు పంపినా ప్రయోజనము ఏమియు చేకూరకపోగా మాకు విపరీతమైన అన్యాయాలే జరుగుచున్నాయి. ప్రభుత్వాధినేతలు యిచ్చిన వాగ్దానాలు, హామీలకు విరుద్ధముగా స్థానికాధికారులు అక్రమ చట్ట విరుద్ధ చర్యలు జరుపుచునే యున్నారు. చట్టవిరుద్ధముగా వారిని తొలగిస్తూనే యున్నారు. రాజ్యాంగము ప్రసాదించిన ప్రాథమిక హక్కులుకూడా గ్రామోద్యోగులు పొందలేక పోవుచున్నారు. ఈనాడు గ్రామోద్యోగిని తొలగించుటకు నూతన పద్ధతి ప్రవేశపెట్టబడ్డది. విచారణ చేయకుండా అతనుచేసిన నేరమేమిటో అతనికి తెల్పి వారి నిర్దోషిత్వాన్ని ఋజువు చేసుకునే అవకాశము వానికివ్వకుండా, కనీసము అతనికి విధించబడ్డ శిక్ష యేమిటో అతనికి తెలుపకుండా ఆతనిని తొలగించడం జరుగుతున్న దంటే మనకు రాజ్యాంగముగాని, వాటి సూత్రాలుగాని, వర్తిస్తాయా, వర్తించవా అనే సంశయము మాకే కాకుండా, వాస్తవాలను తెల్సుకున్న ప్రజా నాయకులకు కూడా కలుగకపోలేదు. ఈ అక్రమాలు, పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చినా ప్రభుత్వదృష్టి మారకుండుటలో గల భావమేమో దురూహ్యము. ఈ అక్రమాలు అరికట్టుటకు నిజముగా ప్రభుత్వానికి సంకల్పమేవుంటే, ఈసరికి కొన్ని వందల స్థానికాధికారులపై క్రమశిక్షణ చర్యలు జర్పి వుండరు. ఇట్టి అక్రమ చర్యలు యింకా పెచ్చు పెరుగునా! గ్రామోద్యోగులు యిటువంటి చర్యకు గడంగుదురా!

సాకులు - వాగ్దానభంగాలు

'గౌరవనీయ రివెన్యూశాఖామాత్యులు, పవిత్రమైన శాసనసభలో 'జాప్యం' అనే సాకుతో గ్రామోద్యోగులను తొలగించడము, సస్పెండు చేయుట అక్రమము. వాటిని సరిదిద్దుతామని యిచ్చిన వాగ్దానాన్ని ప్రజానాయకులతోపాటు మేమన్నాం. ఆనందించాం. కాని పరిస్థితులు తారుమారయినాయి. ఆ మరుక్షణము నుంచి వందలాది గ్రామోద్యోగులను అదే సాకుతో తొలగించుట, సస్పెండు చేయుట జరిగింది. ఇంతకన్న ప్రభుత్వ ఆంతర్యము సుస్పష్టముగా గ్రామోద్యోగుల కెలా అర్థమవుతుంది. వీరి జీతభత్యాలు పెంచక, వీరి తక్కువ జీతముకు ఉపవృత్తులు చేసుకొనే సౌకర్యములు లభింపజేయక దస్తావేజు వ్రాయుటకు లైసెన్సులు నిరాకరించి వీరి ఉపజీవన వృత్తిని కూడా రద్దుచేసింది. "అమ్మ పెట్టదు అడుక్కు తిన నివ్వదు" అనే సామ్యం అక్షరాల గ్రామోద్యోగులపై ప్రభుత్వము అనుసరించింది.

పన్ను వసూళ్లు

ప్రభుత్వం అదనపు వ్యయభారము లేని చిన్నపనులే పరిష్కరించక కాలయాపన, ఉదాసీనభావము చూపిస్తు వుంటే, వారి సమస్యలను శాశ్వతముగా పరిష్కరిస్తుందనే ఆశ గ్రామోద్యోగులలో పూర్తిగా సన్నగిల్లింది. గ్రామోద్యోగుల గురించి అదనపు నిర్ణయాన్ని భరించలేని ప్రభుత్వము ల్యాండు రివెన్యూ వసూళ్లకు అధిక వ్యయాన్ని భరించి ప్రత్యేక సిబ్బందిని వేయుట, పనిభారాన్ని, బాధ్యతను కలిగిన గ్రామోద్యోగులకు అదనపు సిబ్బందిని నియామకము చేయకపోవుటలో గల ఆంతర్య మేమి? ఎంత అదనపుసిబ్బందిని నియమించినా పనిచేయవలసిన వ్యక్తి గ్రామోద్యోగులే కదా, వారికి యీ సహకారము ఎందుకు యివ్వలేదు. వారికి సౌకర్యము కలిగిస్తేనే ప్రభుత్వానికి అదనపు వ్యయమవుతుందా? యింకా పనిచేసినా అది వ్యయభార మనిపించుకోదా? లేక ప్రత్యేక సిబ్బందినేగాని, గ్రామోద్యోగులను యీ వసూళ్లకు బాధ్యులుగా చేయరని ప్రభుత్వము ప్రకటిస్తుందా? దాని ఆంతర్య మేమిటి? వీరి పనిభారాన్ని తగ్గించి ప్రతిఫలము పెంచుటకు మారుగా పనిభారాన్ని మాత్రమే పెంచుట, విధి నిర్వహణలో గల చిక్కులు తొలగజేయుమని వారు కోరిన కోరికలు నిరాకరించి, వారిని బాధ్యులుగా చేసి, శిక్షించుట, వీరు సాఫీగా విధినిర్వహణ చేయు అవకాశము కూడా వీర్కి కలిగించక, స్థానికాధికారులు వీరిపై గైకొనే చట్టవిరుద్ధ చర్యలు అరికట్టక గ్రామోద్యోగులను చట్ట విరుద్ధ చర్యలద్వారా శిక్షించి ఉద్యోగులపై చర్య గైకొనక, యథేచ్ఛగా చట్టవిరుద్ధ చర్యలు చేస్తూ వుంటే మౌనమువహించి గ్రామోద్యోగుల వ్యవస్థను యేమి చేయదలచిందో తేల్చక ప్రతినిత్యము ఒక ఆందోళన కరమైన వాతావరణాన్ని సృష్టించుట మూలంగా గ్రామోద్యోగులలో వార్మి నశించి వారు యీ చర్యకు దిగవలసిన పరిస్థితులు యేర్పడినవి. మరి యితర గత్యంతరము వారికింకేమియు మిగుల లేదు. ఇప్పటికైనా ప్రభుత్వము వారి సమస్యల పరిష్కారానికి పూనుకొని పరిష్కరిస్తుందనే ఆశతో, చివరిసారిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయుచున్నాము.

యజమాని, కార్మికుల సామరస్య సంబంధాలు

పారిశ్రామికాభివృద్ధికి ఎంతైనా అవసరమని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వివరణ

విశాఖపట్టణం, జనవరి 13:— దేశంలో పారిశ్రామికాభివృద్ధికి యజమాని - కార్మికులమధ్య మరింతగా సామరస్య సంబంధాలు, పరిపూర్ణ సహకారం నెలకొల్పబడడం ఎంతైనా అవసరమని నేడిక్కడ శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నొక్కి వక్కాణించారు.

సెల్యులోస్ యసిటేట్ ప్రాజెక్టు ఫ్యాక్టరీ భవనాలకు ఈ ఉదయం శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి శంకుస్థాపన చేశారు. రెండవప్రపంచ యుద్ధంఫలితంగా బాగా నష్టపడిన జపాన్ త్వరితగతిని పారిశ్రామికాభివృద్ధిని సాధించిన సంగతిని జ్ఞప్తికితెచ్చారు. యుద్ధానికిపూర్వం సాధించిన ఉత్పత్తికి దాదాపు నాలుగురెట్లు అధికంగా ఈనాడు జపాన్ సాధిస్తున్నదన్నారు.

జపాన్‌లోని పారిశ్రామికవేత్తలు, కార్మికులు దేశభక్తితో నిరంతరం కృషిచేయడంద్వారా ఈ అభివృద్ధిని సాధించ గలుగుతున్నారన్నారు.

మనకూదేశభక్తి ఉన్నప్పటికీ, సామరస్యసాధన విషయంలో మనం జపాన్‌కంటె వెనుకబడి ఉన్నామని, అభివృద్ధిని సాధించవలసిన మనలాటి దేశంలో యజమానుల, కార్మికులమధ్యమరింత సంబంధాలు, పరిపూర్ణసహకారం అవసరమని మనం పూర్తిగా గుర్తించడం జరుగలేదని మన ఆర్థికాభివృద్ధి ప్రధానంగా పరిశ్రమల మీద, వ్యవసాయంమీద ఆధారపడి ఉన్నదన్నారు.

ప్లాస్టిక్‌పరిశ్రమ ప్రాముఖ్యాన్ని గురించి వివరిస్తూ ఈ పరిశ్రమాభివృద్ధికై ఇండియా ప్రభుత్వం అన్నిసౌకర్యాలను కలిగిస్తున్నదన్నారు. దేశంలో వాడకానికి, విదేశాలకు ఎగుమతి చేయడానికి తయారుచేసేసరకు నాణ్యంగా ఉండేటట్లు పారిశ్రామికవేత్తలు చూడాలన్నారు. ఈ పరిశ్రమ విషయంలో జపాన్ హాంగ్‌కాంగ్‌లనుంచి పంచిపోటీ ఉన్నసంగతిని మరచిపోరాదన్నారు.

ప్లాస్టిక్స్ ఎగుమతి 1962-63 లో కోటి రూపాయలకు పెరిగినందుకు శ్రీ శాస్త్రి తన హర్షాన్ని వెలిబుచ్చారు. 1963-64 లో రెండుకోట్ల యాభై లక్షలరూపాయల విలువగల ప్లాస్టిక్స్‌ను ఎగుమతి చేయదలిచారన్నారు.

రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపనకై ముఖ్యమంత్రి విజ్ఞప్తి

పారిశ్రామికాభివృద్ధికి ఎన్నో అవకాశాలుగల ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పరిశ్రమలను స్థాపించడానికి రావలసిందిగా రాష్ట్రేతర ప్రాంతాల పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆహ్వానించారు. కొత్త పరిశ్రమస్థాపన సందర్భంగా అవసర సహాయాన్ని ఇవ్వగలమని కంపెనీకి, రాష్ట్రప్రభుత్వం తరఫు శ్రీ రెడ్డి హామీ ఇచ్చారు.

ఈ ప్రాంతంలో కొత్తపరిశ్రమలను మరింతగా స్థాపనకువీలుగా, అన్నివిధాలా ఫ్యాక్టరీయజమానులతో సహకరించాలని స్థానిక ప్రజలకు, అధికారులకు కార్మికులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ఈ ఫ్యాక్టరీని స్థాపిస్తున్న కలకత్తా ఈస్టు ఆంగ్లియా ప్లాస్టిక్స్‌కంపెనీ డైరెక్టరులలో ఒకరైన శ్రీ చౌదరి స్వాగతపత్రం చదివారు.

ఈ ఉత్సవసభకు ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రభృతులు హాజరైనారు.

గుజరాత్‌కు యు. పి. నుంచి బెల్లం

లక్నో, జనవరి 13:—గుజరాత్‌కు కావలసినంత బెల్లాన్ని సరఫరాచేయడానికి ఉత్తరప్రదేశ్ సిద్ధంగాఉన్నదని నిన్న ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీ అన్నారు. కేంద్రంతో ఈ విషయమై చర్చించినపిమ్మట నిర్ణయం జరుగగలదని ఆమె చెప్పారు.

సభలు-సమావేశాలు

ఆంధ్రయోగవిద్యామహాసభ విజయవాడల్కా శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆర్యవైశ్య కళ్యాణ మందిరములో ఈ నెల 18, 19 వ తేదీలలో జరుగుతుంది. యోగవిద్యావేత్తలు, యోగసాధకులు, యోగవిద్యాభిమానులు ఎల్లరుసభకు రావచ్చునని డాక్టరు నంబూరి హనుమంతరావు వ్రాస్తున్నారు.

• • •

తాడేపల్లిగూడెం తాలూకా సెల్లజర్లలో సమితి ఆఫీసు భవనాలకు ముఖ్యమంత్రి డాక్టరు నీలం సంజీవరెడ్డి, సిబ్బంది భవనాలకు ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి, కృత్రిమ పశుసంపర్క కేంద్రానికి ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 15వ తేదీని సా. గం 4 లకు ప్రారంభోత్సవం చేస్తారు. జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ అల్లూరి బాపినీడు అధ్యక్షతవహిస్తారు. (మ. వి.)

చెరుకుకనీసధర నిర్ణయం

హైదరాబాద్, జనవరి 13:— రాష్ట్రంలో వివిధ చక్కెర ఫ్యాక్టరీలు చెరుకుగడలకు చెల్లించవలసిన కనీసధర నిర్ణయించబడినది.

క్వింటాల్ ధరలు: సామర్లకోట రు.5.37, అనకాపల్లి రు.4.93, ఏటికొప్పాక రు. 4.93, చోడవరం రు.5.21, సీతానగరం రు. 4.97, ఉయ్యూరు రు. 5.29, అముదాలవలస రు. 4.85, బొబ్బిలి రు. 5.21, పిఠాపురం రు. 5.13, తణుకు రు. 5.09, చల్లపల్లి రు. 5.42, వెల్లూరు రు. 4.97, చాగల్లు రు. 5.53, పాలకొల్లు రు. 4.96, పాయకరావుపేట రు.4.69, చక్కెరనగర్ రు.5.37, చిత్తూరు రు. 5.65.

'సత్య పథాన్ని విస్మరించరాదు'

శ్రీ థానుపిళ్లె ఉద్బోధ

అలెప్పీ, జనవరి 13:— స్వప్రయోజనాలనూ, అధికారాలనూ సాధించుకోడానికి మహాత్ముల సిద్ధాంతాలను, సత్యపథాన్ని విస్మరించరాదని నిన్న పంజాబ్ గవర్నర్ శ్రీ పట్టంథాను పిళ్లె అన్నారు.

స్వామి వివేకానంద, స్వామి బ్రహ్మానంద, స్వామి నిర్మలానంద శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా హరిపాడ్‌లోని శ్రీరామకృష్ణ ఆశ్రమంలో శ్రీథానుపిళ్లె మాట్లాడారు.

"ఉత్తమజాతి పశువులను [illegible] చేయాలి"

శ్రీ పుల్లారెడ్డి వివరణ

హైదరాబాద్, జనవరి 13:— నిరుపయోగమైన పశువులను విడిచిపెట్టి పాలు ఇచ్చే మేలురకాన్ని పోషించాలని రక్షణశాఖ మాజీ కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి నిన్నరాత్రి ఇక్కడ పేర్కొన్నారు. అయితే నిరుపయోగమైన పశువులను కసాయివాండ్రకు అమ్మవలసిందిగా చెప్పుతున్నానని అర్థంచేసుకోకూడదని ఆయన వివరించారు. ఆధునికపద్ధతిలో ఉత్తమజాతి పశువులను పోషించి అభివృద్ధిచేయాలన్నారు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో పశుప్రదర్శనకు శ్రీ పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రజల జీవనప్రమాణాలను అభివృద్ధిచేయడానికి శాయశక్తులా కృషిచేయాలన్నారు.

పశుగణ సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టరు డాక్టర్ ఏ. సూర్యప్రకాశరావు అంతకుముందు అతిథులకు స్వాగతంచెప్పారు. డాక్టర్ అహమ్మద్ ఉద్దీన్ మహమ్మద్ నివేదిక సమర్పించారు. శ్రీ రంజీర్‌సింగ్ అభినందనలు తెలిపారు. అరవై బహుమతులు ఉత్తమపశువులుగా ఎంచబడిన వాటి యజమానులకు శ్రీ పుల్లారెడ్డి పంచిపెట్టారు. స్టేట్ లెజిస్లేచర్ కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరికి ఒక బహుమతి వచ్చింది.

ఖమ్మం జిల్లాలో రాగి గనులు

హైదరాబాద్, జనవరి 13:— ఖమ్మం జిల్లాలో గత ఏప్రియల్‌నెలలో ప్రారంభించిన రాగిగనుల త్రవ్వకం కార్యక్రమం చాలా ప్రోత్సాహకరంగా వున్నది.

మొల్లంగ్రోలు, మైలారంలలో నాలుగు చోట్ల త్రవ్వారు. ఒకటి త్రవ్వబడుతున్నదని ఈ త్రవ్వకం పనులనిర్వహణాధికారి శ్రీ టి. వి. రావ్‌చౌదరి తెలియజేశారు.

సంగీత నాటక అకాడమీ రాయలసీమ సభ్యులు

హైదరాబాద్, జనవరి 13:— రాయలసీమలోఅనుబంధ సంస్థలనుంచి సంగీతనాటక అకాడమీకి దిగువ సుదహరించినవారు నామినేట్ చేయ బడ్డారు.

శ్రీయుతులు టి. రంగన గౌడ, ఎన్. సుబ్బరామిరెడ్డి, కె. సత్యరంగారావు, కె. భాష్యాచార్యులు, ఎన్. సచ్చిదానందం, కె. సుబ్రహ్మణ్యం, పి. నాగేశం, ఎం. సుబ్బారెడ్డి.

విజయవాడలో పంచదార చిల్లరధరపై వివరణ

విజయవాడ, జనవరి 13:— విజయవాడలో పంపిణీచేసే పంచదార కిలో చిల్లర ధరరు. 1.22 న. పై. అని ఆంధ్రప్రభ 12వ తేదీసంచికలో పేర్కొన బడినదనీ, ఆ ధరపుయ్యారు కె.సి.పి. లిమిటెడ్ సరఫరా చేసిన పంచదారకు మాత్రమే వర్తిస్తుందని బోధన్ పంచదారఫ్యాక్టరీనుండి సరఫరా చేయబడిన పంచదార చిల్లరధర రు 1-24న. పై. అని విజయవాడ తాసిల్దార్ వివరిస్తున్నారు.

బ్యాంకుల జాతీయకరణను హెచ్చరికగా భావించాలి

ఆర్థిక సంస్థలకు కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం హితవు

మద్రాసు, జనవరి 13:—

బ్యాంకుల జాతీయకరణకు సాగుతున్న ఆందోళనను ఆర్థిక సంస్థలు ఒక హెచ్చరికవలె భావించి, తమ వనరులను జాతీయ ప్రయోజనాలను వినియోగించాలని, కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిచ్చట ఇండియా విదేశ బ్యాంకు భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ సలహా ఇచ్చారు.

ఆర్థికసంస్థలు తమ వనరులను వినియోగించే ధోరణిపై, బ్యాంకుల జాతీయకరణ సమస్య ఆధారపడివుంటుందని కూడా ఆయన హెచ్చరించారు.

భారతదేశ స్వాతంత్ర్యానంతరం 16 ఏళ్ళు గడిచినప్పటికీ దేశంలో క్రిందితరగతి ప్రజల జీవనస్థాయి పెరగలేదని, నికృష్టమైన జీవితం గడుపుతున్న ప్రజల పరిస్థితిని బాగుపరచడానికి దేశంలో వనరులన్నింటినీ వినియోగించాలని ఆయన అన్నారు.

ప్రైవేటు బ్యాంకుల వనరులు కూడా ప్రజలకు చెందినవే కనుక అవి ప్రజలకు ఉపయోగపడాలని, ప్రైవేటురంగంలోని బ్యాంకులు, దేశక్షేమానికి కృషిచేసినట్లయితే, బ్యాంకులను జాతీయంచేయడంలో న్యాయం వుండదని ఆయన అన్నారు.

తమవద్దగల డిపాజిట్లను గురించి బ్యాంకులు గొప్పచెప్పుకొనక, తమ కార్యక్రమాలను గ్రామాలకుసైతం బాగా విస్తరింపచేయాలని ఆయన సలహా ఇచ్చారు.

రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ వెంకట్రామన్ ప్రసంగిస్తూ, ప్రైవేటు బ్యాంకులపై రిజర్వుబ్యాంకు విధించిన పరిమితులవల్ల బ్యాంకింగ్ విధానం దేశంలో అభివృద్ధికావడం లేదని ఆరోపించారు. దేశం పారిశ్రామికవంతం కావడానికి బ్యాంకులు స్వల్పవ్యవధి ఋణాలేకాక దీర్ఘకాలిక ఋణాలను ఇవ్వాలని ఆయన సూచించారు.

జాంజిబార్‌లో నూతన ప్రభుత్వం

(1 వ పేజీ తరువాయి)

దీని. ఆఫ్రికన్‌లు, అరబ్ జాతీయుల మధ్య జాతివిద్వేషం ఫలితంగా ఉద్రిక్త వాతావరణం నెలకొనివుంది.

జాంజిబార్ జనాభాలో అత్యధిక సంఖ్యాకులు ఆఫ్రికన్ జాతీయులు. అరబ్ జాతీయులు 15 శాతం వరకు దేశంలో వున్నారు. వీరు కాక కొన్ని వేలమంది భారతీయులు కూడా జాంజిబార్‌లో కాపురముంటున్నారు.

జాంజిబార్‌కు స్వాతంత్ర్యం వచ్చి నెలరోజులు మాత్రమే అయింది. ఈలోగా తిరుగుబాటు రావడం, నూతన ప్రభుత్వం ఏర్పడడం కనురెప్పపాటులో జరిగింది.

న్యూయార్కు ప్రతి

న్యూయార్క్, జనవరి 13:—

క్రితం క్లోజింగ్	33.68
నేటి ఓపెనింగ్	33.65

చి॥ యిన్నమూరి సుబ్బారావుకు—

నీవు వెళ్లగానే మీ అమ్మ మంచమెక్కినది. మీ నాన్న దిగులుతో కృంగిపోతున్నాడు. నీ యిష్టప్రకారం నడుచుకొనగలము. అందుకు బాధ్యత నాది. నీవు ఎచటవున్నా తక్షణమే రావలెను.

వేమూరు 13.1.64 — యిన్నమూరి గోవిందయ్య.

పెనుగొండ ప్రజలకు శుభవార్త



ప. గోదావరిజిల్లా పెనుగొండలో అధునాతన సౌకర్యములతో మాచే నిర్మింపబడిన

శ్రీ సుబ్బరాజా పిక్చర్ ప్యాలెస్

అతిత్వరలో ప్రారంభింపబడునని ప్రకటించుటకు మిక్కిలి సంతోషించుచున్నాము.

ప్రొప్రయిటరు: నూలి లక్ష్మీనారాయణ, పెనుగొండ

కలకత్తాలో పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

కేంద్రహోంమంత్రి శ్రీ నందా నిన్నరాత్రి సందర్శించారు.

తీవ్రమైన కల్లోలాలకు గురియైన ప్రాంతం ఎంటాలీ.

అక్కడ దుండగుల దోపిడీ, దౌర్జన్యాలకు గురియైన కొందరిని శ్రీ నందా స్వయంగా కలుసుకున్నారు. పరిస్థితి అతిత్వరలోనే చక్కబడగలదని, బాధితులకు సహాయసహాయం, రక్షణ సదుపాయాలు కలిగిస్తామని శ్రీ నందా వారికి హామీ ఇచ్చారు.

శ్రీ నందా నేడు కూడా నగరంలోనే ఉంటారు, అవసరమైతే మరోరోజు కూడా ఆయన ఇక్కడే ఉండవచ్చు.

విమాన సర్వీసులు నేటి ఉదయం ఇంచుమించు మామూలువేళలకు యథావిధిగా పనిచేయసాగాయి. అయితే గతరాత్రి నగరంలో రోడ్లపై రాకపోకలకు అంతరాయం కలిగినకారణంగా రాత్రి డ్యూటీలోవున్న వైమానిక సిబ్బంది విమానాశ్రయంవద్దనే నిలిచిపోవలసి వచ్చింది. నేటిఉదయం వారు తమవిధులను కొనసాగించారు.

నగరంలో పరిస్థితి కారణంగా దూరప్రాంతాలకు, పరిసరప్రాంతాలకువెళ్ళే రైలుబండ్ల రాకపోకలకు ఎట్టి అంతరాయం కలుగలేదు.

శ్రీ నందాతో వివిధ పార్టీల నాయకుల చర్చలు

వివిధరాజకీయపక్షాల నాయకులు, నగరంలోని సాంఘిక, సేవాసంస్థల ప్రతినిధులు నేటి ఉదయం అసెంబ్లీభవనంలో శ్రీ నందాతో ఒక సమావేశం జరిపారు.

కలకత్తాలోను, రాష్ట్రంలోని తదితర ప్రాంతాలలోను పూర్తిగా శాంతిభద్రతలు నెలకొల్పడానికి తీసుకోదగుచర్యలను గురించి, అనుసరించదగుమార్గాలనుగురించి శ్రీ నందా వారితో చర్చించారు.

నగరంలో మామూలుపరిస్థితులు ఏర్పడడానికై ప్రభుత్వం సాగించేకృషిలో సర్వవిధాల సహకరించవలసిందని, ప్రజలమధ్య తిరిగి పనిచేయడానికి కొన్నిబాధ్యతలు స్వీకరించవలసిందని శ్రీ నందా వారిని కోరారు.

కలకత్తాలోని కాశ్మీర్ జాతీయులసంఘం అధ్యక్షుడు శ్రీ అలీ అహమ్మద్‌వానీ నేడిక్కడ ఒకపత్రికా ప్రకటన చేస్తూ కలకత్తాలో నివసించే కాశ్మీరీలు అందరూ సురక్షితంగా ఉన్నారని తెలియజేశారు. దుండగులచర్యలను అరికట్టడంలో రాష్ట్రప్రభుత్వం గైకొన్నచర్యలపట్ల ఆయన తమకృతజ్ఞతలు ప్రకటించారు.

హోంమంత్రి శ్రీ నందా, న్యాయశాఖమంత్రి శ్రీ అశోకేసేన్, రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌లు నగరంలోని కాశ్మీరీలను నిన్నరాత్రి ఒకచోట కలుసుకున్నారు. పరిస్థితిని సాధ్యమైనంత త్వరలో చక్కదిద్దగలమని శ్రీ నందా వారికి హామీఇచ్చారు.

కొన్ని ప్రాంతాలలో ఇంకా ఉద్రిక్త పరిస్థితి

నిన్నరాత్రినుంచి మొత్తంమీదపరిస్థితి బాగా మెరుగైనట్లు కనుపించినప్పటికీ నగరంలో కర్ఫ్యూలేని కొన్నిప్రాంతాలలో ముఖ్యంగా కిడ్డర్‌పూర్, ఎక్బల్‌పూర్, ధరమ్‌తల్లా, మధ్యకలకత్తాలోని కొన్నిభాగాలలో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నది.

తిరిగి పోలీసు కాల్పులు

దోపిడులు, గృహదహనాలవంటి చర్యలలో పాల్గొంటున్న దుండగులమూకను చెదరగొట్టడానికి పోలీసులు ఆరుసార్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో సుమారు 8 మంది గాయపడినట్లు తెలుస్తున్నది.

24 పరగణాల జిల్లాలోని కల్లోలితప్రాంతాలలో కొత్తగా ఎట్టిసంఘటనలు జరగలేదని వార్తలువచ్చాయి.

కలకత్తా స్టాక్‌మార్కెట్ నేడుమూసివేయబడినట్లు కలకత్తాస్టాక్‌ఎక్స్ఛేంజ్ అసోసియేషన్ కార్యదర్శి ప్రకటించారు.

కలకత్తాలోని ఇతర మార్కెట్‌లు అన్నీ కూడా నేడు మూసివేయబడినాయి.

అఖిలపక్ష శాంతిసంఘం ఏర్పాటు

కలకత్తాలో అల్లరులను సద్దుబాటుచేసే నిమిత్తం కృషిచేయడానికి నేడిక్కడ వివిధ రాజకీయపక్షాల ప్రతినిధుల సమావేశంలో ఒక అఖిలపక్ష శాంతిసంఘం ఏర్పాటుచేయబడింది.

కేంద్ర హోంమంత్రి శ్రీ జి. యల్. నందా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ సంఘం నేటి సాయంత్రం తిరిగి సమావేశమై కల్లోలితప్రాంతాలలో వివిధపార్టీల వలంటీర్లు పనిచేయడానికి సంబంధించిన ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తుంది.

ఈ సంఘంలో కలకత్తా మేయరు, షెరీఫ్ కూడా ఉంటారు.

బాధితులైన అన్నివర్గాల ప్రజలకు సహాయసౌకర్యాలు కలిగించడానికి ఒక సహాయకసంఘం ఏర్పాటుచేయాలని కూడా నిర్ణయించబడింది.

సమావేశానికి కేంద్రన్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్, రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ కూడా హాజరైనారు.

తమతత్వాలతోకూడిన పార్టీలప్రతినిధులను సంఘంలో చేర్చడంపట్ల కొందరుసభ్యులు వ్యతిరేకత వెలిబుచ్చారు. అయితే శ్రీ నందా వారి అభ్యంతరాలను త్రోసిపుచ్చి ''అట్టివారికి ఇది ఒక పరీక్ష'' అనితెలియజేశారు.

జనవరి 16 వరకు కళాశాలలు మూసివేత

కలకత్తా విశ్వవిద్యాలయ అనుబంధకళాశాలలన్నీ జనవరి 16 వ తేదీ (గురువారం) వరకు మూసివేస్తున్నట్లు విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ప్రకటించారు.

నగరంలో కల్లోలాలకుగురియైన ప్రాంతాలలో బ్రాంచిపోస్టాఫీసులన్నీతిరిగితెలియజేసేవరకు మూసివేయబడినట్లు పశ్చిమబెంగాల్ పోస్టుమాస్టర్ జనరల్ నేడు ప్రకటించారు.

నదియాలో 144 వ సెక్షన్

కృష్ణనగర్, జనవరి 13:— నదియా జిల్లామేజిస్ట్రేట్, కృష్ణనగర్, రాణాఘాట్, చక్‌దహ, శాంతిపూర్, బీరనగర్‌ల మునిసిపల్ సరిహద్దులలో సభలు, సమావేశాలు, ఊరేగింపులు అయిదుగురు అంతకంటె ఎక్కువ మంది గుమికూడడం, ఆయుధాలు ధరించి తిరగడం నిషేధిస్తూ నేడు 144 వ సెక్షన్‌క్రింద ఉత్తర్వులు జారీచేశారు.

తక్షణం అమలులోకి వచ్చిన ఈ ఉత్తర్వు జనవరి 19 అర్ధరాత్రి వరకు అమలులో ఉంటుంది.

బౌబజార్, జోరా సంకోలలో కర్ఫ్యూ

కలకత్తా, జనవరి 13:— ముందుజాగ్రత్తకోసమని కలకత్తాలోని బౌబజార్, జోరాసంకో అనుమరిరెండు కొత్తప్రదేశాలలో నేడు కర్ఫ్యూ ఉత్తరువులు పొడిగించబడినాయి

క్యూబా అభివృద్ధిని నిరోధించజాలదు

కాస్ట్రోకు స్వాగతమిస్తూ కృశ్చేవ్ అభిభాషణ

మాస్కో, జనవరి 13:—

సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ అత్యవసర ఆహ్వానాన్ని పురస్కరించుకొని, క్యూబా ప్రధాని డాక్టర్ ఫిడల్ కాస్ట్రో నేడిచ్చటకు ఎకాఎకి విమానంలో చేరుకొన్నారు. ఆయన గౌరవార్థం 21 సార్లు తుపాకులు ప్రేల్చబడ్డాయి. పిమ్మట ఉభయనాయకులు క్రెమ్లిన్‌లో స్నేహపూర్వక వాతావరణంలో సంభాషణలు జరిపినట్లు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

సోవియెట్ ప్రధాని కృశ్చేవ్, కాస్ట్రోకు కబురంపినట్లు, ఆయన ఇచ్చటకు రానున్నట్లు నిన్ననే టాస్ ప్రకటించింది. కాస్ట్రో నిరుడు సోవియెట్ యూనియన్‌ను సందర్శించి 5 వారాలు పర్యటించారు.

ఆకుపచ్చని రంగుగల యుద్ధసైనికుని దుస్తులు ధరించిన క్యూబా నాయకుడు కాస్ట్రోకు తెల్లటిఓవర్‌కోటు ధరించిన కృశ్చేవ్ విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

విమానాశ్రయంలో స్వాగతమిస్తూ ''అమెరికాలో ప్రప్రథమంగా సోషలిజాన్ని వరించిన రాజ్యాధినేత కాస్ట్రోకు తాను సంతోషపూర్వకంగా స్వాగతమిస్తున్నా''నని కృశ్చేవ్ అన్నారు. ఆయనతోపాటు సోవియెట్ నాయకులుకూడా విమానాశ్రయంవద్ద స్వాగతమిచ్చారు. మాస్కోలోని చైనారాయబారి కూడా విమానాశ్రయానికి హాజరయారు.

క్యూబా శత్రువులు, సామ్రాజ్యవాదులు ఆర్థికంగా క్యూబాను దిగ్బంధంచేయాలని ఎంతగా ప్రయత్నించినప్పటికీ, క్యూబా ప్రజల పురోగమనాన్ని నిరోధించజాలరని కృశ్చేవ్ నొక్కివక్కాణించారు. సోవియెట్ యూనియన్, క్యూబా ప్రజల స్నేహసంబంధాలను మరింత పటిష్ఠం చేయడానికి క్యూబా నాయకుని ఆగమనం తోడ్పడగలదని ఆయన అన్నారు.

సోవియెట్ యూనియన్‌కు తాను ఏడాది క్రిందట వచ్చినప్పటికీ, నిన్నమొన్న వచ్చినట్లే వున్నదని కాస్ట్రో తనకు యిచ్చిన స్వాగతానికి కృతజ్ఞతచెబుతూ అన్నారు.

సోవియెట్ ప్రజలు తమ విప్లవదశలో అనుభవించిన కష్టాలవంటివే తమదేశ ప్రజలిప్పుడు ఎదుర్కొంటున్నారని, అయితే నాటికినేటికీ పరిస్థితులలో పోలికలేదని, కారణం ఇప్పుడు సోవియెట్ యూనియన్ తమ కష్టాలను ఆదుకొంటున్నదని ఆయన అన్నారు.

క్యూబాప్రజలనుమోకరిల్లజేయడానికై అమెరికా సామ్రాజ్యవాదం ప్రయత్నిస్తున్నదని అయితే క్యూబాప్రజలు, క్యూబాపార్టీ పూర్వంకంటె ఇప్పుడు ఎక్కువ ఐకమత్యం కలిగి ఉన్నారని, క్యూబా విప్లవం ఇతర దేశాలకు ఉత్తేజకరం కాగలిగినదని ఆయన అన్నారు.

పిమ్మట విమానాశ్రయంవద్దనుంచికృశ్చేవ్, కాస్ట్రో లిద్దరు కారులో క్రెమ్లిన్ చేరుకొన్నారు. కాస్ట్రో, క్రెమ్లిన్‌లోనే వుంటారు.

ప్రెసిడెంటు కెన్నెడీ మరణానంతరం అమెరికా రాజకీయాలు ముఖ్యంగా క్యూబాపట్ల అమెరికావైఖరి సోవియెట్—చైనాల వివాదం ఇవన్నీ చర్చకురాగలవని భావించబడుతున్నది.

బొంబాయిలో 'కర్ఫ్యూ'

కౌలుదార్ల సంఘర్షణలలో 42 మందికి గాయాలు

బొంబాయి, జనవరి 13:— సాగుబడిభూమికి సంబంధించిన తగాయిదాలలో భూఖామందులకు, కౌలుదార్లకు ఇక్కడ సంఘర్షణ జరిగిన కారణంగా పోలీస్ కమిషనర్ నేడిక్కడ మూడురోజులపాటు 'కర్ఫ్యూ' విధించారు. జోగేశ్వరి ప్రాంతానికి చెందిన నాలుగు గ్రామాలలో కొట్లాటలు జరిగాయి.

తమ భూములను ఇక కౌలుకివ్వరాదని భూఖామందులు నిర్ణయించుకొనగా కౌలుకుతీసుకుంటూవచ్చిన రైతులు దానిని ప్రతిఘటించారు. దానితో రాళ్ళురువ్వడం గురువారం ఉదయంనుంచి ప్రారంభమైంది. శుక్రవారం సాయంత్రం, తిరిగి నిన్న కూడా రాళ్ళురువ్వడం జరుగుతూనేవుంది.

శుక్రవారంనాడు 25 మంది, నిన్న 17మంది గాయపడ్డారు. 'శాంతికి భంగంకలిగించే కొట్లాటలు'గా పోలీస్‌శాఖ దీనిని అభివర్ణించింది.

అల్లరులు జరిగిన ప్రాంతంలో 200 మంది పోలీసులను గస్తీకోసం ఉంచారు. అయిదుగురికిమించి గుమికూడడంగాని, ఆయుధాలు తీసుకు తిరగడంగాని వారంరోజులపాటు నిషేధిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

మొంబాసా (కీన్యా), జనవరి 13:— పదవీచ్యుతుడు గావింపబడిన జాంజిబార్ సుల్తాన్ సయ్యిద్ జమ్‌షిద్‌బిన్ అబ్దుల్లా నేవౌకలో సపరివారంగా ఇక్కడకువచ్చారు. కాని కీన్యా మంత్రివర్గం ప్రత్యేక సమావేశంజరిపి కీన్యా భూభాగంపై ఆయన దిగడానికి అనుమతి నిరాకరిస్తూ తీర్మానించింది.

రాష్ట్ర ఆర్థికమంత్రిపై ఎన్నికల పిటిషన్

అప్పీలుకు సుప్రీంకోర్టు అనుమతి

న్యూఢిల్లీ, జనవరి 13:— 1962 లో ఫిరంగిపురం నియోజకవర్గంనుంచి శాసనసభకు ఎన్నుకోబడిన ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నిక చెల్లనేరదని, శ్రీ సి.హెచ్. సుబ్బారావు దాఖలు చేసిన పిటీషన్‌ను హైకోర్టు కొట్టివేయగా, ఆయన సుప్రీంకోర్టులో అప్పీలు చేశారు. సుప్రీంకోర్టు ఆయన అప్పీల్‌కు అనుమతించింది.

ఫిరంగిపురం నియోజకవర్గం వోటరైన శ్రీ సుబ్బారావు పిటీషన్ దాఖలుచేస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికలలో అక్రమమార్గాలను అనుసరించారని ఆరోపించారు.

పిటిషనర్ దాఖలుచేసిన పిటిషన్ ప్రతికలుకు ''టూకాపీ'' చేర్చబడలేదని, ఇది ప్రజాప్రాతినిధ్యం చట్టంలోని 81 వ సెక్షన్ 3 వ క్లాజుకు అనుగుణంగా లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికల ట్రిబ్యూనల్ అభ్యంతరం తెలియచేశారు. ఎలక్షన్ ట్రిబ్యూనల్ ఈ అభ్యంతరాన్ని త్రోసిపుచ్చగా, అపీలులో హైకోర్టు ట్రిబ్యూనల్ తీర్పును త్రోసిపుచ్చింది. ఎన్నికల పిటిషన్ ప్రజాప్రాతినిధ్యం 81 వ సెక్షన్ 3 వ క్లాజుకు అనుగుణంగాలేదని తీర్పుఇచ్చింది.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు, న్యాయమూర్తులు శ్రీ రఘుబార్‌దయాళ్, శ్రీ యన్. ఆర్. అయ్యంగార్, శ్రీ జె. ఆర్. ముధోల్కర్‌లు పిటిషనర్ పిటిషన్‌ను విచారణ చేశారు. ఉభయుల తరఫున వాదనలు విన్నపిమ్మట న్యాయమూర్తి శ్రీ అయ్యంగార్ తీర్పు ప్రకటించారు.

అవసరమున్న కాపీలను పిటిషనర్ దాఖలు చేశాడని, ప్రతికాపీమీద ఆయన సంతకం కలదని, కాపీలమీద ''టూకాపీ'' అని మాత్రమే లేదని, కాగా, 81 వ సెక్షన్ 3 వ క్లాజుకు ఇది అనుగుణంగానే ఉన్నదని సుప్రీంకోర్టు ప్రకటించింది.

పిటిషనర్ దాఖలుచేసిన పిటిషన్‌ను త్వరలో విచారణచేసి తీర్పు యివ్వవలసినదిగా ఎన్నికల ట్రిబ్యూనల్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది.

లండన్, జనవరి 13:— ఇండియా హైకమిషనర్ డాక్టర్ జీవరాజ్ మెహతా, నేడిచ్చట బ్రిటిష్ ప్రధాని డగ్లస్ హ్యూమ్‌ను కలుసుకున్నారు.

శ్రీ నెహ్రూ ఆరోగ్యం

(1 వ పేజీ తరువాయి)

పూర్తిగా కోలుకోవాలని మేమంతా ఎదురుచూస్తున్నాము' అని అమెరికన్ ప్రెసిడెంట్ శ్రీ లిండన్ జాన్సన్ తన సందేశంలో ఆకాంక్షించారు.

'ఇటీవల మీరు అస్వస్థులైనారన్న వార్త నాకు ఆందోళన కలిగించింది. క్రమంగా కోలుకుంటున్నారని విని ఆనందిస్తున్నాను. త్వరగా పూర్తిగా మీరు ఆరోగ్యవంతులై మీ ముఖ్య విధులను యథాపూర్వంగా నిర్వహించాలని ఆశిస్తున్నాను' అని జపాన్ ప్రధాని శ్రీ ఇకేడా ప్రధాని శ్రీ నెహ్రూకు ఒక సందేశం పంపారు.

వివిధదేశాల రాయబారులు, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, అనేకులు ఇతర ప్రజలనుంచి కూడా శ్రీ నెహ్రూకు అసంఖ్యాకంగా సందేశాలువచ్చాయి.

భారతమాతసేవలో చిరకాలం జీవించడానికై ప్రియతమప్రధానికి తమ ఆయుష్యాలనుంచి అనేక సంవత్సరాలు తీసి భగవంతుడు అనుగ్రహించాలని ప్రార్థనలు చేస్తున్నామని యువజనులు శ్రీ నెహ్రూకు లేఖలు వ్రాశారు.

దేవాలయాలలో, చర్చీలలో, మసీదులలో శ్రీ నెహ్రూ పరిపూర్ణారోగ్యంకోసం ప్రార్థనలు జరుగుతున్నట్లు సందేశాలు అనేకం వచ్చాయి.

తిరుపతివంటి పుణ్యక్షేత్రాలనుంచి ప్రసాదాలను కూడా కొందరు శ్రీ నెహ్రూకు పంపించారు.

లక్నో, జనవరి 13:—ఉత్తరప్రదేశ్ శాసనసభకు జరిగిన రెండు ఉపఎన్నికలలో కాంగ్రెస్‌వోటమిని ఎదుర్కొన్నది. శ్యామ్‌దీనువా, మోహన్‌లాల్ గంజి నియోజకవరాలలో ఇదివరకు కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపొందారు.

★

సంక్రాంతి శుభాకాంక్షలతో

ఎస్. వి. రంగారావు

సమర్పించు

శ్రీ వాణీ ఫిలిమ్సు వారి

(ఈస్ట్‌మన్ కలర్‌లో)

★ మైరావణ ★

ప్రముఖ తారాగణంతో

విజయ రిలీజ్

విజయ పబ్లిసిటీస్.

★

ప్రతి కుటుంబం సంతోష వాతావరణములో తేలియాడు ఈ శుభప్రదమైన సంక్రాంతి దినమున మీ కందరికి సుఖ సౌభాగ్యములు కలుగుగాక యని కోరుచున్నాము.

ది జగా బటన్ ఇండస్ట్రీస్, లిమిటెడ్
మేట్టుపాళయం రోడ్డు. కోయంబత్తూరు
PHONE-2632 GRAMS-IVRYNUTS P-BAG-519

ఆంధ్రప్రదేశ్ తెలంగాణా జిల్లాలకు ఏజంట్లు
ప్రభాకర్ ఏజన్సీస్, విజయవాడ.
తెలంగాణా జిల్లాలు మినహా ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు
విజయా ఏజన్సీస్, విజయవాడ.

చైనా — రష్యాల మధ్య మైత్రీ సంబంధాలు

దృఢతరం కాగలవని కృశ్చేవ్‌కు మావో సందేశం

మాస్కో, జనవరి 13:— మావో సే—టుంగ్ సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్‌కు తంతిద్వారా ఒక సందేశం పంపుతూ, చైనా ప్రజల, సోవియెట్ యూనియన్‌ల మధ్య మైత్రీ సంబంధాలు దృఢతరం కాగలవనే అభిలాషను వ్యక్త పరిచారు.

ఈవిషయాన్ని నిన్న సోవియెట్ వార్తాసంస్థ 'టాస్' తెలియజేసింది.

గత నెలలో మావో 70 వ జన్మదినోత్సవం సందర్భంగా సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ పంపిన శుభాకాంక్షలకు కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీ మావో సమాధానం పంపారు. ఈ సమాధాన సందేశాన్ని కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావడా' ప్రచురించింది.

హైదరాబాద్, జనవరి 13:— న్యూజిలెండ్ అనేక అంశాలలో స్వర్గతుల్యంగా ఉంటుందనీ, ప్రత్యేకించి విధుల నిర్వహణ దృష్ట్యా నర్సుల స్థితి చాలా బాగుగాఉంటుందనీ ఆ దేశములో ఇటీవల పర్యటించి వచ్చిన వైద్య సరీసుల (నర్సింగ్) అసిస్టెంటు డైరెక్టర్ మిస్. ఇ. డి. సీక్విరా శనివారం ఇక్కడ తెలియజేశారు.

చిన్నపిల్లలలో భిక్షుకవృత్తి నిర్మూలన

8 పెద్ద నగరాలలో కేంద్ర ప్రభుత్వ పథకం అమలు

న్యూఢిల్లీ, జనవరి 13:— చిన్న పిల్లలలో భిక్షుక వృత్తి అలవాటును నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త పథకం ఒకటి అమలు చేస్తున్నది. ఈ పథకం మొదట ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, మద్రాసు, కాన్పూరు, హైదరాబాద్, అహ్మదాబాదు, బెంగుళూరు నగరాలలోరాష్ట్ర ప్రభుత్వ సహకారంతోఅమలు జరుపుతారు.

ఈ నగరాలలో పిల్లల చట్టాలు అమలులో వున్నప్రాంతంలో నాన్‌ఇన్‌స్టిట్యూట్ సర్వీసెస్‌ను ఏర్పాటు చేస్తారు. ఇక్కడ శిక్షణ—ఉత్పత్తి కేంద్రాది, విశ్రాంతి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్‌కొత్తసభ్యులు

హైదరాబాద్, జనవరి 13:— డాక్టర్ పి. నారాయణరావు, శ్రీ వి. పుల్లపరాజు, శ్రీ ఎం. ఎం. అలోసియా— ఈ ముగ్గురు ఆంధ్రవిశ్వవిద్యాలయం అకడమిక్‌కౌన్సిల్ సభ్యులుగా కో—ఆప్ట్ అయారు. అనుబంధకళాశాలల అధ్యాపకసిబ్బందినుంచి వీరిని విశ్వవిద్యాలయం కో—ఆప్ట్ చేసింది.

పెనామా కాలువను అమెరికా విడనాడబోదు

—డీన్‌రస్క్ విస్పష్ట ప్రకటన

వాషింగ్‌టన్, జనవరి 13:— పెనామాకాలువనుకాని, పెనామాలోని సైనిక స్థావరాన్నికాని అమెరికా వదలుకొనజాలదని అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ నిన్న స్పష్టం చేశారు.

రేడియో టెలివిజన్‌గోష్ఠిలో ప్రసంగిస్తూ శాంతిభద్రతలు ఏర్పడిన మరుక్షణంలో అమెరికా, పెనామాదేశాలు తమ మధ్యగల విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనగలవని వివరించారు.

దౌర్జన్య చర్యలకు తావులేకుండా చేయడం ప్రథమ కర్తవ్యమని తమ రెండు దేశాలు ఈ సందర్భంలో గుర్తించినవని డీన్‌రస్క్ ప్రకటించారు.

పెనామా కాలువవద్ద మొదటిరోజున జరిగిన అల్లర్లలో కమ్యూనిస్టులు పాల్గొన్నారని, ఈ సంఘటనలతో క్యూబా ప్రధాని కాస్ట్రోకు సంబంధం కలదని తాము భావిస్తున్నామని డీన్ రస్క్ ఆరోపించారు.

సోవియెట్ యూనియన్‌కు అమెరికాగోధుమల విక్రయాన్ని ప్రస్తావించి, క్యూబాకు బ్రిటన్ బస్సులను అమ్మడానికి కుదుర్చుకొన్న ఒడంబడికతో పోలిక కలదని డీన్‌రస్క్ మరొక ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు. సోవియెట్ యూనియన్‌కు గోధుమలను అమ్మడం ద్వారా రష్యావద్దగల బంగారం నిల్వలను తగ్గించడానికి వీలుండగలదని అన్నారు.

దేశాల జాతీయ పతాకాలు ఎగురగలవని పెనామా అమెరికా దేశాలు అంగీకరించాయి.

పెనామా కాల్వకు కొంతదూరం వరకు ఉభయదేశాల సైనికులకు నిన్న కుదిరిన ఒడంబడిక అనుసరించి ఉపసంహరించ వలసి వుంది.

పెనామాలో శాంతి భద్రతల రక్షణకు తీవ్ర చర్యలు

పెనామాసిటీ, జనవరి 13:— పెనామా సరిహద్దులలో శాంతిభద్రతల రక్షణకు తీవ్ర చర్యలు తీసికొంటున్న సూచనలుకానవస్తున్నాయి. రెండు నౌకలలో 1200 మంది అమెరికన్ నౌకాదళం సైనికులు పెనామా కాల్వప్రాంతాన్ని చేరుకున్నారు.

నిన్ననే కాల్పుల విరమణకు పెనామా, అమెరికా సైనికుల మధ్య ఒడంబడిక కుదిరింది.

పెనామా కాల్వ ఒడంబడికను సవరించనిదే భవిష్యత్తులో కూడా తీవ్ర పరిస్థితి ఏర్పడగలదని పెనామా అధ్యక్షుడు రాబర్ట్ చియారీ ప్రకటించారు. పెనామా కాల్వ ప్రాంతంలో రెండ

ప్రవక్త శిరోజం అపహరించడంలో ప్రమేయంకల దోషులు

మధ్యపెటరాదని ప్రభుత్వానికి శ్రీ డోగ్రా హెచ్చరిక

జమ్మూ, జనవరి 13:— ప్రవక్త మహమ్మద్ పవిత్ర శిరోజాన్ని అపహరించడంలో ప్రమేయంగల దోషులను మధ్యపెట్టడానికి భారతప్రభుత్వం ప్రయత్నించినట్టుయితే తీవ్ర పరిణామాలు సంభవించక తప్పదని ప్రజా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ప్రేమనాథ్ డోగ్రా నిన్న భారత ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఇక్కడికి సమీపంలో గల హిర్నా వద్ద ఒక బహిరంగ సభలో నిన్న శ్రీ డోగ్రా ప్రసంగించారు.

జమ్మూ—కాశ్మీర్‌లో అక్రమ పరిపాలనను అంతమొందించడానికి ప్రస్తుత ప్రభుత్వం స్థానంలో రాష్ట్రపతిపరిపాలనను నెలకొల్పాలని ఆయన పునరుద్ఘాటించారు.

శ్రీ షంసుద్దీన్, శ్రీ బక్షీగులాం మహమ్మద్‌లకు వ్యతిరేకంగా కాశ్మీర్ ప్రజలుస్పష్టమైన తీర్పు ఇచ్చారని, వారు యింకా పదవులలో ఉండడం రాష్ట్రానికి తీవ్రమైన పరిస్థితులను తెచ్చిపెట్టగలదని శ్రీ డోగ్రా వక్కాణించారు.

కాశ్మీర్‌లో సదర్-ఇ-రియాసత్ పరిపాలన ఏర్పాటుకు అభ్యర్థన

శ్రీనగర్, జనవరి13:— కాశ్మీర్‌లోసదర్—ఇ—రియాసత్ పరిపాలనను నెలకొల్పాలని నిన్న సాయంత్రం ఇక్కడ కార్యాచరణసంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన ఒక బహిరంగసభలో గట్టిగా కోరడం జరిగింది.

ప్రవక్త పవిత్ర శిరోజం అపహరించబడిన అనంతరం ఈ కార్యాచరణసంఘం ఏర్పడింది.

ఇప్పుడు లభ్యమైన ప్రవక్త పవిత్ర శిరోజం సరిమైనది అవునో కాదో పూర్తిగా గుర్తించడం జరగాలని, ఈ విషయంలో జాగు చేసినట్లయితే ప్రజల మనస్సులలో అనుమానాలు రేకెత్తగలవని జాతీయ మహా సభ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ మౌలానా ఫరూక్ మసూదీ హెచ్చరించారు.

శ్రీ షేర్ ఫరూక్ అబ్దుల్లా మాట్లాడుతూ, ప్రజలను భయపెట్టడానికి అధికారంలోవున్న పార్టీ సభ్యులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

శ్రీనగర్‌లో పరిస్థితి నిన్న తిరిగి ఉద్రిక్త స్వరూపం తాల్చింది. ప్రవక్త శిరోజం అపహరించడంలో ప్రమేయంకల దోషుల పేర్లను వెల్లడించడంలో శ్రీ షంసుద్దీన్‌మంత్రివర్గం జాగు చేయడానికి ప్రయత్నిస్తున్నందుకు నిరసనగా నిన్న శ్రీనగర్‌లో పూర్తిగా హర్తాళ్ జరిగింది.

కేంద్ర ప్రభుత్వానికి చెందిన పోలీసు సీనియర్ అధికారి ఒకరు నిన్న, కేంద్రహోంశాఖ కార్యదర్శి శ్రీ వి. విశ్వనాథన్ నుండి, రహస్య పోలీసుశాఖప్రధానాధికారి శ్రీ బి. యన్.మల్లిక్ నుండి కొన్ని ముఖ్యమైన పత్రాలు తీసుకుని శ్రీనగర్‌నుంచి ఢిల్లీ వెళ్ళారని, వాటిని ఆయన హోంమంత్రి శ్రీ నందాకు అందజేయగలరని జమ్మూ నుంచి వచ్చిన వార్తలుతెలుపుతున్నాయి.

సదర్—ఇ—రియాసత్ కూడా కొన్నిముఖ్యమైన కాగితాలు రాష్ట్రపతికి అందజేయడానికి నిన్న సాయంత్రం ఒక ప్రత్యేక విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

సంక్రాంతి అభినందనలు



రిజిష్టర్డు నం. 136126
ఉత్పత్తిదార్లు:
ది నేషనల్ ఫ్లాగ్ పర్‌ఫ్యూమరీ వర్క్సు,
ఎ. ఎస్. చార్ వీధి, పో. బా. 641. బెంగుళూరు—2.
మే. అ. చింతామణి.

పంచాయతి సమితి ఆఫీసు, బంటుమిల్లి

టెండరు నోటీసు

ది 20—1—64 వ తేదీ సాయంత్రము 4—00గం.లవరకు ఈ దిగువ నుదహరించిన పనులకు టెండర్లు తీసుకొనబడి అదే రోజున 4—30 గం.లకు హాజరైన కంట్రాక్టర్ల సమక్షములో తెరువ బడును. టెండరు ఫారములు ది 16—1—64 తేదీ నుంచి కార్యాలయము పనిచేయు దినములలోమాత్రమే ఆయా పనులకు ఎదురుగా చూపబడిన ఖరీదునకు విక్రయించబడును. పనులకు ఎదురుగా చూపబడిన డిపాజిట్లను మచిలీపట్నం స్టేటు బ్యాంకులోగాని, బంటుమిల్లి పంచాయతీ సమితి కార్యాలయములోగాని బంటుమిల్లి పంచాయతీ సమితి ఫండ్సుకు జమకట్టి సదరు చలానులను ప్రతి ఒక టెండరుకు జతపరచవలెను. ఇదితర రకమైన డిపాజిట్లులు తీసుకొనబడవు. ఏ ఒక్క టెండరైనను, లేదా అన్ని టెండర్లను అయినను కారణము తెలుపకుండ నిరాకరించుటకు బ్లాక్ డెవలపుమెంటు ఆఫీసర్ వార్కి అధికారము కలదు. మిగిలిన వివరములన్నియు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ. నెం	పని పేరు	ఎస్టిమేటు మొత్తము	పనిపూర్తిచేయు కాలము	ఎర్నెస్టు డిపాజిట్టు	టెండరు షెడ్యూలుఖరీదు
1		2	3	4	5
1	బంటుమిల్లి పంచాయతీసమితి కార్యాలయము భవనమునిర్మించుట	రు. 46,000	25-3-64	రు. 1150	రు. 15—30
2	చినపాండ్రాక ప్రైమరీ హెల్తు సెంటరు ఆవరణలో జీపు గ్యారేజి నిర్మించుట	3000	25-3-64	75—	2—04
3	బంటుమిల్లి పంచాయతీసమితి నిర్మింప బడబోవు కార్యాలయము ఆవరణలో పశు శాఖకు సంబంధించిన ఒక కృత్రిమ గర్భోత్పత్తికేంద్రం నిర్మించుట	6,000	25-3-64	150—	4—08

(సం) ఏ. శ్రీనివాసరావు.
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్, బంటుమిల్లి.

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

రబ్బర్ స్టాంపులకు ఆర్డర్లు సేకరించి పంపుటానికి ఏజంట్లు కావలయును. వివరాలకు 0—50 న. పై. పంపించండి. జయంతి రబ్బర్‌స్టాంపువర్క్సు, గుడియాత్తం ఎన్. ఎ.

కావలెను

హెచ్. పి. ఎం. గరల్సు హైస్కూల్, ఒంగోలు.

ఒక ట్రెయిండు ఆడ సైన్సు అసిస్టెంటు కావలెను. దరఖాస్తులు కరస్పాండెంటుకు పంపుకొనండి.

మా లైట్ హౌస్ బ్రాండ్ జంపకానాలకు, సుడ్లకు, ఏజంట్లు కావలెను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి.
అలంకార్ టెక్స్‌టైల్సు,
కార్పెట్ అండ్ క్లాత్ మాన్యుఫాక్చరర్సు,
కొమరపాలయం పోస్టు, భవాని (వయా)

31, 301, 3001, జవ్వాది అగరుబత్తీలను అమ్ముటకు గుంటూరు, కృష్ణ, గోదావరి East & West విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో ముఖ్యమైన పట్టణములలో డిస్ట్రిబ్యూటర్లు కావలెను. సేల్సుటాక్సు ఆర్. సి. పొందినవారు మాత్రమే 25 న. పై పోస్టుస్టాంపు పంపి దరఖాస్తు చేయవలెను. మురుగన్ కంబైన్సు, అహ్మారం వీధి, విజయవాడ—1.

వేలం నోటీసు

టెక్కలి పంచాయతీ

టెక్కలి పంచాయితీ (శ్రీకాకుళంజిల్లా) 1964—65 సంవత్సరమునకు యీ పంచాయితీలో రోజువారి మార్కెట్టు, వారపుమార్కెట్టు, కార్టుస్టాండు, బస్సుస్టాండు, జట్కాస్టాండు మరియు కమేలారుసుములు వసూలుచేసుకొనే హక్కు తే 29—1—63 ది బుధవారము మధ్యాహ్నం 4 గంటలకు పంచాయతీ ఆఫీసువద్ద బహిరంగముగా యోగ్యిక్యూటివు ఆఫీసరువారిచే గాని, వారి అనుమతి పొందినవారిచేగాని బహిరంగ వేలం జరుపబడును. పాటసరతులు వగైరా ఆఫీసుపనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

(సం) ఎమ్. వి. గోపాలస్వామి,
కార్యనిర్వాహకోద్యోగి.

టెండరు నోటీసులు

పశ్చిమగోదావరి జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ ఆధీనములోనున్న గ్రంథాలయములలోని పాతపుస్తకములు బైండింగు చేయుటకు సీలు చేసిన టెండర్లు ఈ క్రింద సంతకముచేసిన వారిచే 24—1—'64 తేదిసాయంత్రం 6 గం.ల వరకు తీసుకొనబడును. టెండరుతోపాటు రు. 100—00 (అక్షరాల నూరురూపాయలు మాత్రం) ధరావత్తు చెల్లించవలెను. పూర్తి వివరములు, షరతులు ఆఫీసునుండి తెలుసుకొనవలయును.

సెక్రటరీ,
లోకల్ లైబ్రరీ అథారిటీ,
పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు.

మహేంద్రవాడ గ్రామ పంచాయతీ

(తూర్పు గోదావరి జిల్లా).

తూర్పు గోదావరి జిల్లా మహేంద్రవాడ పంచాయితీ పనులకొరకు సీలువేసిన టెండర్లు ది. 25—1—1964 సం. తేదీ శనివారం సాయంకాలం 4 గంటలు వరకూ తీసుకొనబడును. అదేరోజున హాజరైనవారి సమక్షమున 4—30 గంటలకు తెరువబడును. వివరములు దరఖాస్తులపై పొందవచ్చును.

రాయవరంరోడ్డును చేర్చిఉన్న పెద్దనూతుల వాడుక వర్షపునీరుపోవుటకు కొవ్వూరి లచ్చిరెడ్డిగారి యింటివద్దనుండి బయటి చేలపంట బోదివరకు సున్నము, ఇటుక, సిమ్మెంటు వగైరాలతో డ్రెయినుకట్టుట.

ఎస్టిమేటు రు. 3700—00
డిపాజిట్టు రు. 185—00

నత్తి నారాయణరెడ్డి,
ప్రెసిడెంటు,
పంచాయితీ—మహేంద్రవాడ.

ఏజంట్లు కావలెను

అడ్వర్టయిజింగ్ కాగితపు విసినికర్రల ఆకర్షణీయమైన డిజైన్లు అనేకరకాలలో లభిస్తున్నవి. ఆసక్తిగలవారు, అనుభవముగల ఏజంట్లు దయచేసి ఇంగ్లీషులో వ్రాయండి.
Chitralaya Printing Corporation, Sivakasi, S. India.

పుస్తకములు

తెలుగులో కొత్తకాటేజి ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్న తరహా లాభసాటి పరిశ్రమలు వివరించబడ్డవి. 854 పేజీలు. రు 13—ఇంగ్లీషులో రు 12—50పోస్టేజి రు. 1—61
COTTAGE INDUSTRY (P.N. 75)
P.B. 1262, Jumna Road, Delhi.

వైద్యము

ఉబ్బసం మందు

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలిక 28—1—64. పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం)తో తీసికొంటే ఉబ్బసం, రొమ్మునడిశం దగ్గు, పూపిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O., Chitrakot, U.P.

వేలం అమ్మకం

క్రాసిలివీధి (ఇప్పుడు నేతాజీ రోడ్డు), వార్డు నం. 16, డోర్ నం.351 ఇల్లు,జాగా—తిరుపతిటవున్, గోవిందరాజస్వామిరథంవీధియందు షాపు నం. లు. 52, 53, 53—ఎ, 54 1962 సం. పు. ఐ. పి. నం. 46 విషయమున, మద్రాస్ హైకోర్టు అఫీషియల్ అస్సైనీవారి నుండి ఇన్‌స్ట్రక్షన్ క్రింద 1964 జనవరి 17, శుక్రవారం సా. 4—30 గంటలకు ఆవరణవద్ద మెస్సర్స్ రైట్ అండ్ కంపెనీ, మద్రాసు-3 వారిచే అమ్మబడును.

నోటీసు

ప్రజలకు ఇందుమూలమున తెలియపరచున దేమనగా, ఏలూరు బ్రాంచి, కోఆపరేటివ్ జనరల్ ఇన్‌స్యూరెన్సు సొసైటీ లిమిటెడ్‌కు విజయవాడ 2 కాంగ్రెస్ ఆఫీసు రోడ్డులోని శ్రీ జిల్లెళ్ళ భాస్కరరావు యికనుండి ఏజంటుగాలేదు. అందువల్ల మోటారు బండ్లకు ఫైర్ ఇన్‌స్యూరెన్సు వగైరాలకు మా తరపున భీమా వ్యాపారము సంపాదించుటకు ఆయనకు హక్కు లేదు.

(సం) ఎస్. రామకృష్ణారావు,
బ్రాంచి మేనేజరు,
కోఆపరేటివ్ జనరల్ ఇన్‌స్యూరెన్సు సొసైటీ లిమిటెడ్., ఏలూరు. 9—1—64

ప్రకటన

విజయవాడ డి॥ మునసబు కోర్టులో
P. OS. 532/1963 I.A. 3040/1963
శ్రీ దుర్గామల్లేశ్వరమిల్లు పేరకలపూడి Represented by the మేనేజింగు పార్ట్నరు నూతుంపాటి వెంకటేశ్వరరావు, On behalf of itself and all other creditors of యీడ్పుగంటి కోటేశ్వరరావు. — వాది
1. యీడ్పుగంటి వెంకటనర్సమ్మ, వైఫ్ఆఫ్ నాయుడమ్మ 2. యీడ్పుగంటి కోటేశ్వరరావు సన్ఆఫ్ డిటో 3. యీడ్పుగంటి నాయుడమ్మ సన్ఆఫ్ శ్రీరాములు, సా. వల్లూరిపాలెం. ప్రతివాదులు:

పై నెంబరుగలవాని 2 వ ప్రతివాది బాకీదార్లు అందరితరపున రిప్రజెంటేటివు కెపాసిటీలో దాఖలుచేయుటకు పర్మిషను కోరుచూ దాఖలుచేసిన ఐ. ఏ. 3040—1963 రు పిటిషనుమీద ది 17—1—1964 తేదీకి నోటీసుకు వాయిదా అయియున్నది. కావున ఆక్షేపణలుగలవారు కోర్టునారికి వాయిదా రోజు ఉదయం 11 గంటలకుహాజరై తెలుపుకొననియెడల పరోక్షమందు విచార్యదేసి తీర్మానింపబడునని తెలియచేయడ మయినది.

గొట్టిపాటి వెంకటేశ్వరరావుచౌదరి,
అండ్ గొట్టిపాటి మురళీమోహన్
వాదితరపు అడ్వొకేట్లు, విజయవాడ.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీలో మూడు ఖాళీల భర్తీ

—జనవరి 16 ప్రాంతాన జరిగే సూచన

(మన విలేఖరి)

భువనేశ్వర్, జనవరి 13:— వర్కింగ్‌కమిటీలోని మూడు ఖాళీల భర్తీ సందర్భంగా మధ్యప్రదేశ్, కేరళ, పంజాబ్ రాష్ట్రాలకు శ్రీ కామరాజ్ ప్రాతినిధ్యం ఇవ్వగలరని తెలుస్తున్నది. అయితే, ఆ రాష్ట్రాల ప్రతినిధుల పేర్ల విషయంలో అక్కడగల ప్రత్యర్థి వర్గాల మధ్య అంగీకారం కుదరని కారణంగా, త్వరపడి శ్రీ కామరాజ్ నిర్ణయాన్ని తీసుకో దలచుకోలేదు.

మధ్యప్రదేశ్‌లో శ్రీ డి. పి. మిశ్రా, శ్రీ టి. జెయిన్‌ల మధ్య విభేదాలు ఇంకా సమసిపోలేదు. పంజాబ్ విషయంలో కూడా ప్రతినిధిని నిర్ణయించడం ఏమంత తేలికైన పనికాదు. కేరళ విషయం లో శ్రీ కె. ఎ. మాధవన్ నాయర్‌ను నియమించవచ్చని, అన్ని వర్గాలవారు హర్షిస్తారని ఆశిస్తున్నారు.

హిందీ మాట్లాడే ప్రాంతాలనుండి మరొక ప్రధాన కార్యదర్శిని శ్రీ కామరాజ్ నిర్ణయించుకుంటారు. ఒకప్పుడు శ్రీ పట్నాయక్‌పేరు పేర్కొనబడింది. కాని ఆయనకు మరింత ప్రాధాన్యంగల పని అప్పగిస్తారని భావిస్తున్నారు.

అతివాద శక్తులకు మార్గదర్శకుడుగాభావించే శ్రీ కృష్ణమీనన్ పేరు వర్కింగ్ కమిటీలో చేర్చకపోవడం గమనించదగ్గ విషయం. వర్కింగ్ కమిటీకి శ్రీ పట్నాయక్‌ను ఎన్నుకోవడంతో ఆ వర్గాలు సంతృప్తి చెందవలసి ఉంటుంది.

వర్కింగ్ కమిటీ సమావేశాలకు కొందరిని శాశ్వతపద్ధతిన ఆహ్వానించే ఆచారానికి స్వస్తి చెప్పడానికి శ్రీ కామరాజ్ నిర్ణయించారని తెలుస్తున్నది. అవసరాన్నిబట్టి అటు సమావేశాలకు కొందరిని ఆహ్వానించ దలిచారు.

కాంగ్రెసు అధ్యక్షుడు జనవరి 16ప్రాంతాన ఢిల్లీకి చేరుకుని, అక్కగ ఒక వారం గడుపుతారు. అప్పుడే శ్రీ నెహ్రూతో సంప్రదించిన మీదట వర్కింగ్‌కమిటీలోని మూడు ఖాళీలను భర్తీ చేయవచ్చు.

కొద్ది వారాలపాటు శ్రీ నెహ్రూ విశ్రాంతి తీసుకోడానికి వీలుగా ప్రభుత్వ వ్యవహారాల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లేమైనా ఉంటే వాటిని గురించి కూడా శ్రీ నెహ్రూతో ఆయన చర్చించవచ్చు. శ్రీ నెహ్రూ బాగా కోలుకొన్నప్పటికీ, మూడు నాలుగు వారాలపాటు విశ్రాంతి తీసుకోవడం మంచిదని వైద్యులు సలహా ఇచ్చారు.

"మద్రాసులో మద్యనిషేధాన్ని సడలించబోము"

ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం పునరుద్ఘాటన

మద్రాసు, జనవరి13:— తమిళనాడులో మద్యనిషేధాన్ని సడలించబోమని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం తమ వైఖరిని గూర్చి నిన్న ఇక్కడ పునరుద్ఘాటించారు.

పైగా టేక్‌చంద్ కమిటీ నివేదిక అందిన పిమ్మట మద్యనిషేధాన్ని రాష్ట్రంలో మరింత కట్టుదిట్టంగా అమలు జరుపగలమని ఆయన తెలియ జేశారు. కమిటీ నివేదిక మార్చి ప్రారంభం నాటికి సంసిద్ధం కాగలదని ఆయన అన్నారు.

శ్రీ భక్తవత్సలం భువనేశ్వర్‌నుంచి నిన్న ఇక్కడికి వచ్చారు.

మద్రాసులో మద్యనిషేధాన్ని సడలించే మాట ఆలోచనలో కూడా లేదని తాము హోంమంత్రి శ్రీ నందాకు తెలియజేసినట్లు వెల్లడించారు. పరిస్థితులు చక్కబడుతున్న తరుణంలో అట్టి మార్పులు చేయడం కార్యక్రమాన్ని తల్లక్రిందులు చేయగలదని ఆయన అన్నారు.

నాగభూమిలో ప్రశాంతంగా ఎన్నికలు

రాజధాని కోహిమాలో నేడేపోలింగ్

కోహిమా, జనవరి 12:— నాగభూమిలో ఎన్నికలు ప్రారంభమై నేటికి మూడవ రోజు. రాజధాని కోహిమాలో రేపు పోలింగ్ ప్రారంభమౌతుంది. మొకోక్‌ఛుంగ్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోను నిన్న పోలింగ్ ప్రశాంతంగాను, క్రమబద్ధంగాను జరిగిందని నాగభూమి ప్రధాన ఎన్నికల అధికారి ప్రకటించారు.

మొకోక్‌ఛుంగ్ పట్టణంలో నాటికి 61 వంతులు పోలింగ్ జరిగింది. నాటికి 38 వంతులనుంచి స్త్రీలు పోలింగ్‌లో పాల్గొన్నారు. మిగతా అన్ని నియోజకవర్గాలలో కూడా విశేషంగా పోలింగ్ జరిగింది. పోలింగ్ శాతం 62 వరకు ఉంటుందని ఎన్నికల అధికారి అన్నారు.

నాగభూమి రాజధాని కోహిమా పట్టణంలో రేపు పోలింగ్ జరుగుతుంది. నాగభూమి ఆరోగ్యశాఖామంత్రి శ్రీ జకోకీ ఇక్కడనుండే పోటీ చేస్తున్నారు. ముక్కోణపు పోటీని ఆయన ఎదుర్కొనవలసి ఉన్నది. కోహిమా పట్టణం నియోజకవర్గంలోమొత్తంవోటర్లసంఖ్య4737. నాగరాష్ట్రం అంతటిలోకీ ఇదే పెద్దసంఖ్య.

పట్టణ నియోజకవర్గంతోపాటు కోహిమా జిల్లాలోని 5 నియోజకవర్గాలలో రేపు పోలింగ్ జరుగుతుంది. ఈ నియోజకవర్గాలలోని మొత్తం వోటర్ల సంఖ్య 18,314.

కాంగ్రెసులో చేరడానికి పి.ఎస్.పి. అధ్యక్షుని అసమ్మతి

బొంబాయి, జనవరి 13:— కాంగ్రెసులో చేరాలని తమ పార్టీకి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ చేసిన సూచనను ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎమ్. జోషీ నిన్న ఇక్కడ తిరస్కరించారు.

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యకర్తల బలం మీద ఆధారపడి పనిచేస్తున్నదనీ, కవటోద్దేశంతోకాంగ్రెసు పన్నిన వలలో చిక్కుకొనబోదనీ ఆయన అన్నారు.

కేరళ సోషలిస్టు లీగ్‌తన గౌరవార్థంఏర్పాటు చేసిన సన్మాన సభలో శ్రీ జోషీ ప్రసంగించారు. లీగ్ వారు శ్రీ జోషీకి రు 1,001లు బహూకరించారు. ఈ సొమ్ము పార్టీకి ఉపయోగించబడుతుందని శ్రీ జోషీ చెప్పారు. ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్ష పదవిని స్వీకరించిన కారణంగా పి. ఎస్. పి. నుంచి రాజీనామా చేయమని ఇటీవల బొంబాయిలోజరిగిన కార్యవర్గ సమావేశంలో శ్రీ అశోక్ మెహతాపై చేసిన తీర్మానం పూర్తిగా అమలు జరుప బడుతుందని శ్రీ జోషీ అన్నారు. కాంగ్రెసు పార్టీలోగల సోషలిస్టువర్గం ప్రజాస్వామ్యం సోషలిజంపట్ల తమ నిర్దిష్టభావాలను సృష్టీ కరించడానికి గట్టిగా పట్టుబట్టి ఉండినట్లయితే కాంగ్రెసు సంస్థ భవిష్యత్తు అటో ఇటో తేలిపోయివుండేదని ఆయన అన్నారు.

కాంగ్రెసు, భువనేశ్వర్ సమావేశంలోఆమోదించిన ప్రజాస్వామ్యం—సోషలిజం తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ ఇరుపురు అతివాదులు సుదీర్ఘమైన చర్చలలో ఇది సుస్పష్టంగా కనిపించినదని ఆయన చెప్పారు. ప్రైవేటురంగాన్ని సమర్థించిన శ్రీ ఎస్. కె. పాటిల్‌ఒకవైపు, మరొకవైపు శ్రీ కె. డి. మాలవీయాప్రభుత్వరంగం జాతీయ జీవనంలో ఎక్కువ ప్రాధాన్యత వహించాలని వాదించారనీ, ఈ చర్చలు, ఏ. ఐ. సి. సి. లో జరిగిన వోటింగ్ సరళిచూస్తే ప్రైవేటురంగానికే ప్రభుత్వరంగాని కన్న ఎక్కువ బలం వున్నట్లు కనిపిస్తున్నదని ఆయన అన్నారు.

'శాంతియుత సహజీవనం'రెండు అతివాద వర్గాల మధ్య ఎంతోకాలం వుండలేదని ఆయన అన్నారు. కాంగ్రెసు సోషలిస్టులను లోగడ కాంగ్రెసు పార్టీలో నుంచి బయటకుపంపించింది క్రమశిక్షణ దృష్టితోకాదనీ, ధనవంతులను సంతృప్తి పరచడానికి మాత్రమేనని ఆయన అన్నారు.

గవర్నరు - మిలిటరీ సెక్రటరీ ఉద్యోగం రద్దు

హైదరాబాద్, జనవరి13:— గవర్నరు—మిలిటరీ సెక్రెటరీ ఉద్యోగం రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో నిన్న ఒక ప్రకటన వెలువడినది.

గవర్నరు — కార్యదర్శి (గృహ నిర్వహణ వ్యవహారాలు) ఉద్యోగం దీనికి బదులుగా ఏర్పాటు చేయబడుతుందని ఆ ప్రకటన తెలుపుతున్నది.

ఇండియా—పాకిస్తాన్ దేశాల సమస్యల పరిష్కారం

డాక్టర్ లోహియా సూచన

బరోడా, జనవరి 13:— మైనారిటీ ప్రజల ప్రాణాలను,ఆస్తులను రక్షించడంలో ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాలువిఫలమైనాయని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా నిన్న ఇక్కడ జరిగిన ఒకబహిరంగ సభలో విమర్శించారు.

దేశవిభజనవల్ల మైనారిటీల సమస్య మరింతగా అధ్వాన్నం అయిందని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చి 15 సంవత్సరాలు అయినప్పటికీ రెండు ప్రభుత్వాలూ మైనారిటీలకు రక్షణ కలిగించలేక పోయాయని ఆయన అన్నారు. ఖుల్నాలోనూ, కలకత్తాలోనూ జరిగిన మత కలహాలను ఆయన ఖండించారు.

రోజురోజుకూ ఇండియా, పాకిస్తాన్ల మధ్య విభేదాలు పెరిగిపోతున్నాయనీ, కాశ్మీర్ సమస్య ఒక్కటేగాక నదీజలాల సమస్య, సరిహద్దు తగాదాల సమస్య వంటివి ఎన్నో వున్నాయనీ డాక్టర్ లోహియా అన్నారు. వీటన్నింటినీ పరిష్కరించడానికి ఇండియా—పాకిస్తాన్ సమాఖ్య ఏర్పాటుచేయడం ఒక్కటేమార్గమనీ అయన అన్నారు.

ఆజంజాహి మిల్స్ కార్మికులకుఅదనపుబోనస్

హైదరాబాద్, జనవరి 13:— ఆజంజాహి మిల్స్ కార్మికులకు 1960—61 కి ఇంతక్రితం చెల్లించిన రెండువారాల బోనస్‌గాక అదనంగా మరొక వారం బోనస్ చెల్లించ వలసిందిగా హైదరాబాద్‌లో పారిశ్రామిక ట్రిబ్యునల్ న్యాయమూర్తి శ్రీ ఎం. ఎస్. ఖాన్ ఆదేశించారు.

రాష్ట్ర విద్యామంత్రి పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, జనవరి13:— విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు జనవరి 18న ఢిల్లీకి బయలు దేరుతారు. జనవరి 20 న ఢిల్లీ నుంచి అహమదాబాద్‌కు బయలుదేరుతారు. జనవరి 23న అహమ్మదాబాదునుంచి బొంబాయికి బయలు దేరుతారు. జనవరి 27న తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

హైదరాబాద్, జనవరి 13:— కరువు భత్యాన్ని హెచ్చించవలసిందిగా కోరుతూ, జనవరి 25 కార్మిక వ్యతిరేక విధానంపట్ల నిరసన దినంగా పాటించడానికి నగరంలో ఐ. ఎన్. టి. యు. సి. అనుబంధ ట్రేడ్‌యూనియన్లు అఖిలపక్షంగా, కార్య సమితులు నిర్ణయించారు.

ఇండియాకు రష్యా ట్రాక్టర్లు

మాస్కో, జనవరి 13:— ఖార్కోవ్—ట్రాక్టరు కర్మాగారంవారు ఇండియా నిమిత్తం ఈ ఏడాది ట్రాక్టరులను నిర్మిస్తారు.

ఆక్రా, జనవరి13:— చైనీస్‌ప్రధాన మంత్రి శ్రీ చౌ ఎన్—లై నిన్న ఇక్కడ ప్రెసిడెంట్ ఎన్‌క్రుమాతో చర్చించారు.

చిట్ టెండరు నోటీసు

దిగువ తెలిపిన వివిధ స్థలములవద్ద చెక్ పోస్టులు నిర్మించుటకు 24—1—64 మ. 3 గం.వరకు, అనంతపూరు, పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ యింజనీరుచే, అనంతపూరులో ఆయన ఆఫీసువద్ద సీల్డు టెండర్లు తీసుకొనబడునుః

1. కర్నూలుజిల్లాలో రూపనగూడి, పుయ్యాలవాడ మధ్య
2. కర్నూలుజిల్లాలో లింగాల, వల్లంపాడు మధ్య.
3. కర్నూలుజిల్లాలో గులదుర్తి, హరివరం మధ్య.
4. కడపజిల్లాలో నెమిళ్లదిన్నెవద్ద.
5. కర్నూలుజిల్లా పెద్దయామనూరువద్ద.
6. కర్నూలుజిల్లా మద్దూరువద్ద.
7. కడపజిల్లా పెద్దముడియంవద్ద.

2. టెండరు వివరములు, నిర్ణీతఫారములు, షెడ్యూల్సు వగైరా, దరఖాస్తు మీద అనంతపురంలోని, అనంతపురం సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ యింజనీరు ఆఫీసు మేనేజరుచే జారీచేయబడును. ఇందుకుగాను సదరు ఖరీదు క్రింద రు. 15— (పదిహేను రూపాయలు) ఎన్. టి. క్రింద 30 న.పై. (ముప్పయి నయాపైసలు) లేదా పైన తెలిపిన పనులలో ఒక్కొక్కదానికి సెట్టు 1 కి రు. 15—50 (పదిహేను రూపాయల యాభై నయాపైసలు) ఆఫీసు వేళలలో 17—1—64 నుంచి 23—1—64 వరకు, రెండురోజులుసహా, చెల్లించవలెను. డాక్యుమెంట్ల ఖరీదు ఒకసారి చెల్లించిన తరువాత తిరిగి ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

3. కాజువేసులో ఒక్కొకదానికి టెండరుతోపాటు చెల్లించవలసిన ధరావతుసొమ్ము దిగువ నిర్దేశింపబడింది.

1. రూపనగూడి—పుయ్యాలవాడ మధ్య—రు. 8100—(ఎనిమిదివేల నూరురూపాయలు
2. లింగాల, వల్లంపాడు మధ్య రు. 4500— (నాలుగువేల అయిదువందల రూపాయలు)
3. గులదుర్తి, హరివరం మధ్య రు. 6700— (ఆరువేల ఏడువందల రూపాయలు).
4. నెమిళ్లదిన్నెవద్ద—రు. 6,500— (ఆరువేల అయిదు వందల రూపాయలు).
5. పెద్దయామనూరువద్ద రు. 7500— (ఏడువేల అయిదువందల రూపాయలు).
6. మద్దూరువద్ద—రు. 5500— (అయిదువేల అయిదువందల రూపాయలు).
7. పెద్దముడియంవద్ద రు. 4000 (నాలుగువేల రూపాయలు).

ధరావతుసొమ్ము నగదుగా టెండరు డాక్యుమెంట్లతో జతపరచబడిన టెండరు నోటీసులో వివరించిన ప్రకారం గవర్నమెంటు ట్రెజరీలో చెల్లించవలెను. ధరావతు సొమ్ముక్రింద కాల్‌డిపాజిట్ రశీదులుగాని ఏరూపములోనున్న సేవింగ్సుసర్టిఫికెట్లుగాని సెక్యూరిటీలుగాని అంగీకరింపబడవు.

4. ఒక్కొక్క టెండరుతో 25—1—63 తేదికి ముందు కాకుండ సరైన ఇన్‌కంటాక్సు అధారిటీచే జారీచేయబడిన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు జతపరిచి పంపవలెను. లేనియెడల టెండరు వెంటనే నిరాకరింపబడును.

5. టెండరుఫారం, కంట్రాక్టు స్టాండర్డు స్పెసిఫికేషన్సుగాని, ఏ. పి. పి. డబ్ల్యు. డి. కే—2 ఫారముగాని అయివుండవలెను.

(సం.) ఎస్. గోపాలన్,
సూపరింటెండింగ్ యింజనీరు,
పి. డబ్ల్యు. డి., అనంతపూరు సర్కిల్, అనంతపూరు.
Ad/17/64

స్పీడ్ లివర్ బీడీ
రింగ్ SPEED LEVER లేబిల్
స్పీడ్ లివర్ బీడీలను ఉపయోగించే మా ఖాతాదారులకు, చిల్లర, టోకు వ్యాపారులకు, ఏజంట్లకు
మా సంక్రాంతి శుభాకాంక్షలు
స్పీడ్ లివర్ బీడీలు స్వచ్ఛమైన పుగాకుతోను ఆరోగ్యకరమైన వర్ణతులతోను తయారుచేయబడుచున్నవి.
ఉల్లాసమును •
ఉత్తేజమును •
ఆహ్లాదమును •
సువాసనను •
ఇచ్చేది ఒక్క స్పీడ్ లివర్ బీడీ మాత్రమే.
యస్. ఇదాయతుల్లా, ప్రొప్రయిటరు, స్పీడ్ లివర్ బీడీ కంపెనీ,
తిరువళ్లూరు, చెంగల్పట్టు జిల్లా, మద్రాసు.

రేడియో

బుధవారం. జనవరి 15
శక 1885 పుష్య 25

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, 6—45 భక్తిరంజని: పురందరదాస పదాలు, 6—55 సూక్తి ముక్తావళి: శతకపఠనం, ఎస్. టి. జి. వీరరాఘవాచార్యులు, 7—00 తె. వా., 7—15 ఎమ్. ఎల్. వసంతకుమారి 7—45 జ్యోత్స్నా పద్యే: ఖయాల్, 8—15 దేశభక్తి గీతాలు: బృందగానము, 8—30 సంగీత రూపకం, (పురందరదాస కృతుల నాధారంగా), 9—00 వాతావరణ సూచన. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 మహిళా సమాజం, 1—30 జ్యోత్స్నా పద్యే: ఖయాల్, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రసంగం, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె, 8—00 నాటిక, 8—45 హైదరాబాద్ బి వలె, 10—00 హైదరాబాద్ బి వలె, 10—35 హైదరాబాద్ బి వలె, 11—00 వాతావరణసూచన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి 89.42 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 వాతావరణ సూచన. మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, హెచ్. ఎస్. గురురాజాచార్. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 హెచ్. ఎస్. గురురాజాచార్, 8—00 హైదరాబాద్ ఎ వలె, 8—45 ఆంధ్రదేశపు జానపద గేయాలు, సమర్పణ: ఏ. సీతాదేవి, 9—25 విరామ సంగీతం, 10—00 డి. కె. పట్టమ్మాళ్, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తి రంజని, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 చతురంగం. 7—30 వింజమూరి లక్ష్మి, 8—15 దేశభక్తి గేయాలు. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 మహిళా సమాజం, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన. సాయంత్రం: 5—00 వనితావాణి స్త్రీల సంక్రాంతి ప్రత్యేక కార్యక్రమము, 6—00 స్థానిక ప్రకటనలు, 6—03 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 లలితసంగీతం, 8—00 దూతవాక్యం నాటిక (తెలుగు) రచన: అకిరాజు [illegible] శర్మ, 8—40 [illegible]

అం. వా., 9—25 సుజీవాల, 10—00 పురందరదాసు వార్షిక వర్ధంతి, 10—35 డి. కె. పట్టమ్మాళ్ (మద్రాసునుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 ఎ. రామస్వామి అయ్యంగార్: వీణ 8—00 మధురగీతం, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి: సాయంత్రం: 6—30 డి. కె. పట్టమ్మాళ్, 8—00 ఎస్. రాజం, 8—45 వాద్యగోష్ఠి, 9—00 ఎస్. రాజం, 9—45 నాదస్వరం, 10—00 పురందరదాసు నాలు శతవార్షిక వర్ధంతి కవేరి డి. కె. పట్టమ్మాళ్ 10—30 విరామ సంగీతం, 10. 35 డి. కె. పట్టమ్మాళ్, 11—00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—40 అం. వా., 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 6—50 కదంబం, 7—00 తె. వా., 7—15 బృందగానం, 7—30 ఇ. రామచంద్రన్ చెట్టియార్, 7—45, అంతు తెలియని హాస్యం: కథానిక, 8—00 దూతవాక్యం నాటిక, 8—30 ఇ. రామచంద్రన్ చెట్టియార్.

గురువారం - జనవరి
శక 1885 పుష్య 26

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తి రంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ఈమాసపుపాట, 7—30 లలితసంగీతం: జి. కృష్ణమూర్తి, 7—45 సుబద్ధ సంగీతం, 8—15 విజయవాడవలె, 8—30 విజయవాడ వలె, 9—00 వాతావరణ సూచన, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, రూపకం, రచన: వి. విశ్వం, 1—30 లలితసంగీతం, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రము: [illegible]క ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె వా., 7—30 హైదరాబాద్ బి వలె, 7—45 రాగం, తానం, పల్లవి, 8—40 విరామసంగీతం, 8—45 గంగూబాయ్ హంగల్ ఇందిరా ఖడిల్కర్, 9—30 అఖిలభారత సంగీత నాటక కార్యక్రమము, గురు పురందర. 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 డి. సీతాలక్ష్మి, 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 ప్రసంగం, 7—45 హైదరాబాద్ ఎ వలె, 8—45 అభ్యుదయ గేయాలు: బృందగానం, 9—25 విరామ సంగీతం 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 చతురంగం, 7—30 ద్వారం దుర్గాప్రసాదరావు వయొలిన్, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 దత్తాడ పాండురంగరాజు, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 ద్వారం దుర్గాప్రసాదరావు: వయొలిన్, 1—30 ఫిల్మ్‌సంగీతం, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 కర్ణాటక సంగీతం పురందరదాసు ప్రసంగం: రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, 7—40 విరామ సంగీతం, 7—45 రాగం, తానం, పల్లవి, 8—40 లలితసంగీతం, 9—25 లలితసంగీతం, 9—30 అఖిలభారత సంగీత నాటక కార్యక్రమము, గురు పురందర 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ 416 7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—30 పురందరదాసు వార్షిక శతవార్షికోత్సవము, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 మహిళా సమాజం, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రము: 5—30 కె. ఆర్. శివానందంపిళ్ళె: నాదస్వరం, 8—15 గీతమంజరి, 8—40 వాద్యసంగీతం, 9—00 డి. విమల, 9—30 గురు పురందర, 10—30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం. 6—45 మద్రాస్ వలె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమము, 12—30 మద్రాస్ ఎవలె, 1—00 కదంబం, 1—40 గీతమంజరి 1—50 తె. వా., 2—00 మధురగీతం, 2—10 మద్రాస్ ఎ వలె, సాయంత్రము: 6—35 ఈరోడ్ ఎస్. ఆర్. విశ్వనాథ అయ్యర్: వయొలిన్ 7—00 తె వా., 7—15 గోటువాద్యం, వేణువు 7—30 డి. విమల, 7—45 రాగం, తానం, పల్లవి, 8—30 శ్రోతలు కోరిన పాటలు, 9—30 మద్రాస్ ఎ వలె, 10—35 ప్రసార సమాప్తి.

మా ఖాతాదార్లకు హృదయపూర్వక సంక్రాంతి అభినందనలు

ఎలైట్ హల్లర్ జల్లెళ్లు
జత జల్లెళ్లు 1000 బస్తాలబియ్యం వరకు గ్యారంటీగా పనిచేయును.
అమెరికన్ కార్బన్ స్టీల్ షీట్లతో తయారుచేసి ఫుల్ టెంపర్ యివ్వబడినవి.
ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు విక్టరీ ట్రేడర్సు, కొత్తపేట, విజయవాడ 1

వైటాల్
వస్త్రాలను కన్ను చెదిరేటంత తెల్లగా చేస్తుంది
WHITOL
డిస్ట్రిబ్యూటర్లు: గుజరాత్ కెమికల్ ఇండస్ట్రీస్ ద్వారా (టి. వి రైట్స్)

ఫౌంటెన్ పెన్ ఇంకులలో నవీనత!
కృష్ణవేణి
"సూపర్ ట్రయో"
లేక్ బ్లూ
లారెల్ రోజ్
లాక్ బ్రౌన్
LAKE BLUE
LAUREL ROSE
LAC BROWN
వ్రాతయందలి ప్రత్యేకతకు శ్రేష్ఠమైన ముడి సరుకులతో తయారు కాబడినవి.
70ml గల బుడ్డి రు 1/- మాత్రమే.
స్టేషనరీ వ్యాపారులు అందరివద్దను దొరకును.
సోల్ సెల్లింగ్ ఏజంట్లు:
నేషనల్ ప్రోడక్ట్సు సిండికేట్
292, టి. హెచ్. రోడ్, మద్రాసు-21



గుంటూరులో ఆదివారంనాడు జరిగిన సభలో శ్రీ కె. వి గోపాలస్వామికి, శ్రీ వె. అబడయ్య సన్మానపత్రాన్ని అందజేశారు జిలా జడి శ్రీ ఏ డి వి. రెడి సభకు అధ్యక్షత వహించారు

ఉపాధ్యాయుల జీతాల పెంపు

రంగంపేట సమితి యూనియన్ అభ్యర్థన

రాజానగరం, జనవరి 7:— రంగంపేట పంచాయతీసమితి ప్రథమకోపాధ్యాయ యూనియన్ అధ్యక్షుడు శ్రీ జోగాడ వీర్రాజు అధ్యక్షతన సమావేశమై, ఉపాధ్యాయుల ప్రస్తుతస్థానాలను భాయ పరచవలసిందని, 1961 సెప్టెంబర్ నాటి హెచ్చు జీతాలను అమలు పరచవలసిందని, కంటిన్ జెన్సీలను హెచ్చుచేయ వలసిందని కోరుతూ రంగంపేట పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పుండవల్లి వీరవెంకట లక్ష్మీపతిరావు, బి. డి. ఓ. శ్రీ గొంటవర్తి సుబ్బారావుకు విజ్ఞాపన పత్రం సమర్పించారు.

ఇదే సభలో జిల్లా యూనియన్ అధ్యక్షుడు శ్రీ కొరిపెల్ల వీరన్న చౌదరి ప్రసంగిస్తూ, తమ జీతాలకు అగినవిధంగా కాక, ఉన్నత ఆశయ విద్యాసంస్థలను మహోజ్జ్వలం చేసుకొనే విధ్యుక్త ధర్మనిరతులనుగా బాల, బాలికలను ఉపాధ్యాయులు తయారు చేయాలని కోరారు.

సమితి యూనియన్ కార్యదర్శి శ్రీ చంద్రవోలి కామేశ్వరరావువందన సమర్పణ చేశారు.

హెచ్చు భూమిపన్నుకు వ్యవసాయదార్ల నిరసన

సత్యాగ్రహానికి రేపల్లెలో సన్నాహం

(మన విలేఖరి)

రేపల్లె, జనవరి 11:— రేపల్లె తాలూకా వ్యవసాయ కార్మిక సంఘసమావేశం మొన్న శ్రీ కోట పరమానందం అధ్యక్షతను జరిగింది. సమావేశానికి ఏలువై పులనుంచి కార్యకర్తలు హాజరైనారు.

శాసనసభ్యులు శ్రీ మండేపిప్పయ్య, శ్రీ కొరటాల సత్యనారాయణ, శ్రీ ముత్తిరెడ్డి శిరాములు (రేపల్లె సమితి ఉపాధ్యక్షుడు) రాష్ట్రంలోని బంజర్లు పేదలకు పంచడానికి ప్రభుత్వం ఎలా నిరాకరించింది, అలాగే అదనపు భూమిశిస్తు సద్దుచేయటానికి ప్రభుత్వం ఎలా వ్యతిరేకించినది వివరించి యీ పరిస్థితులలో ప్రజలకుగల హక్కుల రక్షణకు సత్యాగ్రహ పోరాటం తప్ప మరో గత్యంతరంలేదని ఉపన్యసించారు.

యీనెల ఆఖరులో గ్రామాల్లో సమావేశాలు జరిపి సత్యాగ్రహుల లిస్టులు తయారు చెయ్యాలని, సంఘ కార్యకర్తలు, నాయకులు విధిగా సత్యాగ్రహంలో పాల్గొనాలని తీర్మానించారు.

రేపల్లె పంచాయతీసమితి గ్రామస్థాయీ కార్యకర్తలు గ్రామ సేవికుల సమావేశంలో శ్రీకుతి నై. కనులావతి అధ్యక్షతనుసంఘానికి అధ్యక్షులుగా శ్రీ గుంట ముక్కల మల్లిఖార్జునరావును కార్యదర్శిగా శ్రీ పకుపులేటి సత్యనారాయణను ఎన్నుకొన్నారు.

కల్తీపాలు అమ్మినందుకు రు. 400 లు జుల్మానా

ఆకివీడు కేసు

ఆకివీడు, జనవరి 11:— ఇక్కడి పంచాయతీ శానిటరీ యినస్పెక్టరు శ్రీ యన్. శ్రీరామమూర్తి ఆహారకల్తీ నిరోధకచట్టంక్రింద భీమవరం ఎడిషనల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో కేసుపెట్టగా అంగడాల వెంకట్రావుకు, నీళ్ళు కలిపి పాలు అమ్మిన నేరానికి రు. 400 లును, బొర్రా ధనలక్ష్మికి కల్తీ వెన్న అమ్మిన నేరానికి రు. 100 లు జరిమానా విధించినారు. (మ. వి.)

నటుడు రఘురామయ్యకు తెనాలిలో సన్మానం

తెనాలి, జనవరి 8:— నటుడు శ్రీ కె. రఘురామయ్యకు స్థానిక 'నటలాయం'లో సన్మానం జరిగింది. సభకు శ్రీ పి. శ్రీహరిరావు (డి.ఎస్.పి) అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఆలపాటి వెంకట్రామయ్య (రాష్ట్ర మ్యునిసిపల్ శాఖా మంత్రి), కన్నెగంటి రెడ్డెమ్మ (గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు), ఈపూరు సుబ్బారావు (యం.యల్. ఏ). ఏ. నాగయ్యనాయుడు (సినీ దర్శకుడు), మాధవపెద్ది సత్యం, పిఠాపురం నాగేశ్వరరావు, వల్లం రామమూర్తి, చదలవాడ కుటుంబరావు (సినిమా నటులు), ఇంకా అనేకమంది ప్రముఖులు హాజరైనారు. శ్రీ మోదుకూరి జాన్సన్ ప్రార్థనచేశారు.

'నటనాలయ' దర్శకుడు శ్రీ కె. రాధ శ్రీ రఘురామయ్యకు సన్మానపత్రం సమర్పిస్తూ, త్వరలో తమ నటనాలయ ఆధ్వర్యాన నాటకకళలో తగిన శిక్షణ ఇవ్వటానికి పాఠశాలను ప్రారంభింపనున్నామని, దానికి తగిన సహాయం చేయవలసిందిగా మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యను కోరారు.

శ్రీ రఘురామయ్య తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత చెప్పారు.

శ్రీ వి. యస్. ప్రసాద్ (కార్యదర్శి) వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. (మ.వి)

ఉత్తరకంచిలో హరిజనదినోత్సవం

ఉత్తరకంచి, జనవరి 8:— ప్రత్తిపాడు పంచాయతీ సమితి ఉత్తరకంచి గ్రామంలో హరిజన దినోత్సవం జరుపబడింది. ఉదయంనుమారు 150 మంది కలసి శ్రమదానంతో హరిజన వాడలో 530 అడుగులపొడవుగల మట్టిరోడ్డును వేశారు. బహిరంగసభలో శ్రీయుతులు కె. నరసింహారావు శ్రీ ఎ. హెచ్. ఎస్. ఆర్. నాగేశ్వరరావు హరిజనవాడలో పారిశుధ్యంగురించి, శ్రమదానం గురించి, ప్రభుత్వం హరిజనులకు కల్పించిన వసతులనుగురించి ప్రసంగించారు. స్థానిక పంచాయతీ అధ్యక్షుడు శ్రీ రామిశెట్టి రామచంద్రరావు హరిజనులు కోరినటువంటి పాయిఖానా దొడ్డిని ఏర్పాటు చేయుటకు పంచాయతీద్వారా సత్వర చర్యలు తీసుకొనబడగలవనిఅన్నారు.

నెల్లూరులో సహకార నూలుమిల్లు స్థాపన

కో-ఆపరేటివు సొసైటీల రిజిష్ట్రారు ఆఫీసులో నమోదు

నెల్లూరు, జనవరి 10:— నెల్లూరు సహకార నూలు మిల్లు (లిమిటెడ్) ను దక్షిణ నెల్లూరు కో—ఆపరేటివ్ సొసైటల డిప్యూటీ రిజిష్ట్రారు శ్రీ ఎస్. వాలకొండయ్య నిన్న ఇక్కడ రిజిష్టరుచేశారు. చేనేతశాఖ రాష్ట్ర డైరెక్టరు యీ మిల్లులను అనుమతించారు.

మూడవ ప్రణాళికలో రాష్ట్రంలో ప్రారంభంకానున్న ఆరు నూలుమిల్లులలో యిదొకటి. సహకార రంగంలో ప్రారంభంకానున్న నాటిలో యిది రెండవది. రాజమండ్రి సహకారనూలు మిల్లు మొదటిది.

ఈ సందర్భంలో మొన్న యిక్కడ సభ జరిగింది. ప్రారంభింపనున్న మిల్లు ఆశయాల గురించి, నిబంధనలగురించి శ్రీ వాలకొండయ్య ప్రసంగించారు.

ఆంధ్రరాష్ట్రంలోని ఎనిమిదిజిల్లాలు యీ మిల్లు క్రింద చేరకలవని ఆయన వచించారు.

ఈ సభకు శ్రీ టి. రామకృష్ణయ్య అధ్యక్షత వహించారు.

ఈ మిల్లులో 12,000 కదుళ్లుండకలవని ప్రస్తుత పరిస్థితులనుబట్టి యీమిల్లు స్థాపనకు రు 60 లక్షలు ఖర్చు కాగలదని చేనేత శాఖ డైరెక్టరు శ్రీ సి. జోసెఫ్ రెడ్డి అన్నారు. ఇండస్ట్రియల్ ఫైనాన్స్‌కార్పొరేషన్‌నుంచిగాని, రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ నుంచిగాని దీర్ఘకాలిక ఋణంపద్ధతిపై యీ మిల్లు కవసరమైన మూలధనం లభింపకలదనీ, అవసరమైనమిగతధనం షేర్ కాపిటల్ రూపంలో ఏపెక్స్, ప్రముమరీ నేత పారిశ్రామిక సహకార సంఘాలనుంచి, ప్రభుత్వంనుంచి సేకరింపబడ కలదనికూడా ఆయన వచించారు. మూలధనం సేకరణ విషయంలో తాను మిల్లుకు పూర్తిగా సహకరింపకలనని ఆయన అన్నారు.

చీరాల సహకార నూలుమిల్లు చైర్మన్ శ్రీ ప్రగడకోటయ్య, రాజమండ్రి సహకార చేనేత నూలుమిల్లు డైరెక్టరు శ్రీ డి. రమాకాంతరావు, ఆంధ్ర చేనేత సహకారసంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. జగన్నాథరావు, నెల్లూరుసెంట్రల్ కో—ఆపరేటివ్‌బాంకు అధ్యక్షుడు శ్రీ ఆనం వెంకటరెడ్డి సభకు హాజరయ్యారు.

హోమియోపతి డాకర్ల అసోసియేషన్ రజతోత్సవ ఆహ్వానసంఘకార్యవర్గం

విజయవాడ, జనవరి 7:— ఆంధ్రప్రదేశ్ హోమియోపతిక్ మెడికల్ ప్రాక్టీషనర్ల అసోసియేషన్ రజతోత్సవ మహాసభ ఆహ్వానసంఘం 5 వ తేదీని విజయవాడలో అరండల్‌సత్రమున డాక్టర్ వావిలాల శ్రీనివాసమూర్తి అధ్యక్షతన సమావేశమై కార్యవర్గాన్ని, కొన్ని ఉపసంఘాలను ఎన్నుకొన్నది. ఆహ్వాన సంఘానికి అధ్యక్షుడు: డాక్టర్ జి. వీరభద్రాచార్యులు, ఉపాధ్యక్షురాలు: డాక్టర్ పి. మంగమ్మ, ప్రధానకార్యదర్శి: డాక్టర్ వి. ఆర్. సిహెచ్. సూర్యప్రకాశరావు, కార్యదర్శి: డాక్టర్ బిహెచ్. విశ్వేశ్వరశర్మ, కోశాధికారి: డాక్టర్ టి.వి. కృష్ణారావు, సభ్యులు డాక్టర్ ఎన్. హెచ్. సీతాపతిరావు, డాక్టర్ డి. చంద్రశేఖరశాస్త్రి, డాక్టర్ కె. ఎన్. ఆర్. శర్మ, డాక్టర్‌డి. సుబ్బరాజు, డాక్టర్‌జి. పార్థసారథి.

స్టీరింగ్ కమిటీ సభ్యులుగా డాక్టర్ వావిలాల శ్రీనివాసమూర్తి, డాక్టర్ గాదిరాజు వెంకటేశ్వరరావు, డాక్టర్ మంత్రవాది వెంకటసుబ్బయ్య సావనీర్ కమిటీ సభ్యులుగా డాక్టర్ ఎన్. హెచ్. సీతాపతిరావు, డాక్టర్ ద్వైత చంద్రశేఖరశాస్త్రి డాక్టర్ బి. హెచ్. విశ్వేశ్వరశర్మ, అడ్వర్టైజ్‌మెంటు కమిటీ సభ్యులుగా డాక్టర్ టి. కామేశ్వరరావు, డాక్టర్ జి. సుబ్బరాజు ఎన్నుకోబడ్డారు.

తాళ్లూరు సమితి కొత్త బడ్జెట్

పెదకూరపాడు, జనవరి 11:— తాళ్లూరు పంచాయతీసమితి ప్రత్యేక సమావేశంలో పంచాయతీ అధ్యక్షులు శ్రీ నెలకుదిటి వెంకట్రావు అధ్యక్షతను 4వ తేదీని జరిగింది. రహదార్లు పద్దు క్రిందరు. 69,000—లను, గ్రామీణ నీటి సరఫరా పథకానికి రు 30,000 లను ప్రాథమిక విద్య క్రిందరు. 1,89,000—లను తదితరపద్దు క్రింద కొన్ని మొత్తాలను మంజూరుచేస్తూ 1963—64 సంవత్సరం రివైజుడు బడ్జెటును ఏకగ్రీవముగా ఆమోదిస్తూ తీర్మానంచేశారు.

భీమవరం గ్రామమునసబుకు మాతృ వియోగం

భీమవరం, జనవరి 10:— భీమవరం గ్రామ మునసబు శ్రీ గంధి వెంకట్రావు తల్లి శ్రీమతి శీతమ్మ (80) యీట ం స్వర్గస్థులయినారు. ఈమెకు అయిదుగురు కుమాళ్ళు, యిద్దరు కుమార్తెలు గలరు. (మ. వి.)

సంక్రాంతి అభినందనలు:
పి. వి. రాజన్ & కో
శ్రేష్ఠమైన మ ధాప నెశ్యం శ్రీ ఆర్. ఎస్. సుగంధ ముక్కుపొడి తయారు చేయువారు.
REGD TRADE MARK
ఆర్కోణం (N. A. Dt.) & మద్రాస్—1.
SWASTIK

ఆంధ్రప్రభ, విజయవాడ
ప్రకటనలు
నల్లగొండజిల్లా, హుజూరునగరులో ఆంధ్రప్రభ దినపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సన్‌డేస్టాండర్డు ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, స్క్రీన్, తన బాధ్యతమీద విక్రయించుటకు 10. 1. 64 నుంచి శ్రీ వై. ఎస్. కే. మూర్తి, బదులు మిస్టర్ లహ్మద్ హుస్సేన్ మా న్యూస్ పేపరు ఏజంటుగా నియమింపబడెను
సర్క్యులేషన్ మేనేజరు, ఆంధ్రప్రభ, విజయవాడ.

అందరికీ మా సంక్రాంతి శుభాకాంక్షలు
MANI'S KNITTING COMPANY
TRADE MARK
MADE IN INDIA
ఎల్లప్పుడూ మణి బనియన్లు వాడండి
మణీస్ నిట్టింగ్ కంపెనీ
82/16, మంగళం రోడ్డు, తిరుపూర్ (ద. రైల్వే)
పరా ఆంధ్ర పదేశ్‌లో ఏజంట్లు. సాకీసులు కావలెను

కేశవర్ధిని
రెడీ మిక్సెడ్
హెయిర్ ఆయిల్
నిడుపాటి, నిగనిగలాడే కేశములను పెంచుతుంది.
కేశవర్ధిని ప్రాడక్ట్స్,
9/110, వీరపోయన్‌కాలనీ జైలురోడ్, కోయంబత్తూరు 1
GP





మా తండ్రిగారైన డాక్టరు జె ప్రకాశరావుగారు, ఎం. బి., బి. ఎస్., గుండెపోటు వలన 31—12—63 తేదీన స్వర్గస్థులైరి. పెద్దకర్మ 16-1-64 తేదీన నెల్లూరులో మా స్వగృహమునందు జరుపబడును.

నెల్లూరు, 10-1-64 — డాక్టర్ జె భక్తవత్సలరావు, ఎం. బి., బి. ఎస్.

అనాసిన్
జలుబులకు, జ్వరమునకు
చాలా మంచిది

అనాసిన్ నొప్పిని నివారించును-జ్వరమును తగ్గించి నరముల పోట్లను శమనపరచును మరియు నీరసమును తొలిగించును
అనాసిన్ సురక్షితమైన వైద్యుని ఔషధయోగము వంటిది, వీటిలో వైద్య శాస్త్రీయంగా ఆమోదించబడిన ఓషధి పదార్థములు కూడిక వున్నవి. అది తలనొప్పులు, జలుబులు, జ్వరం, పంటి నొప్పి పోట్లు నొప్పులను పూర్తిగాను, అతిశీఘ్రంగాను నివారించును.
అనాసిన్ చాలా మంచిది ఎందుకనగా అది నాలుగు విధాల దర్యజరుపును



ANACIN
2 బిళ్లలు 13 న పై. మాత్రమే
Registered User. GEOFFREY MANNERS & CO LTD.
T. 29 TEL

యం.జి.బ్రదర్సు లారీ సర్వీసు
పార్సెల్ రవాణా సంస్థ.
సరసంగా, సకాలంలో రవాణా చేయుటలో పేరెన్నిక గన్నది.
మీ తృప్తియే MGB మా ఆశయము



ఆంధ్ర ప్రదేశ్, మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో 200 లకు పైగా బుక్కింగు ఆఫీసులు గలవు.



ఆంధ్రులో రెండుజిల్లాల మనుషులకు విందుచేస్తోంది గోదావరి నిత్యం
జనవరి ముప్పైఒకటి నుండి అన్ని జిల్లాల మనసులకూ విందుచేస్తుంది మూగమనసులు సత్యం
నిండు గోదావరి మీద ఆదుర్తి దర్శకత్వాన బాబూమూవీస్ నిర్మించిన నిండైన చిత్రం
మూగమనసులు

నేడే విడుదల
చిరకాలం మీ హృదయాలయాలలో మారుమ్రోగే
RAJALAKSHMI PRODUCTIONS
రాజలక్ష్మీ ప్రొడక్షన్స్ వారి
గుడిగంటలు
దర్శకుడు వి.మధుసూదనరావు నిర్మాతలు సుందర్‌లాల్ నహతా - డూండీ
మాటలు ముళ్లపూడి వెంకటరమణ
పాటలు
ఆత్రేయ ఆరుద్ర సి.నారాయణరెడ్డి దాశరథి చిరంజీవి అనిసెట్టి
సంగీతం ఘంటసాల
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ సి.నాగేశ్వరరావు. కళ. కృష్ణారావు. ఎడిటింగ్ ప్రకాశం
రాజశ్రీ రిలీజ్

VIJAYA PUBLICITIES.

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

సంక్రాంతి సంచిక

భాగవత శిఖామణి పురందరదాసు కీర్తనల భక్తిభావ గాంభీర్యము

శాస్త్రపరిచయములేని సామాన్యులగూడ తరింపజేయు భక్తి ప్రథమమున ద్రవిడ దేశమున ప్రాదుర్భవించినదట. అనంతరము కర్ణాట దేశమున వికివృద్ధినందినదట. దీనికి పద్మపురాణోత్తరఖండమునందలి ''ఉత్పన్నా ద్రవిడే సాహం వృద్ధిం కర్ణాటకే గతా'' యను భక్తి కన్యావచనములే ప్రమాణములు. తమిళ దేశమును పవిత్రముగావించిన నాయనార్లు, ఆళ్వారులు, కర్ణాటక భూభాగమును పునీత మొనరించిన శరణులును, దాసులును జగత్ప్రసిద్ధులు. భక్తి జ్ఞాన వైరాగ్యముల కాస్పదము లైన వారి కృతులును విశ్వజనీనములు. వాని విశిష్టత, యుపనిషత్ వాఙ్మయముతో సమాన ప్రతిపత్తి నొసంగిన తత్త్వద్వేషీయుల యాదరాభి

శ్రీ టి. బి. యం. అయ్యవారు

మానములవలన మనకు విదితము కాగలదు. అచంచలమైన భగవద్భావనయే వారిచే సంగీత సాహిత్యములకు సంగమస్థానము లనదగిన తాదృశ్య శిష్టరచనల సృజింపజేసినది. ఆయా సాహిత్యములవారిని యుగపురుషుల గావించినది. దీనికి పురందరదాసే ప్రథమోదాహరణము. కర్ణాటక సాహిత్యమున వాయన యొక్క ప్రత్యేకయుగము నకే మార్గదర్శకుడైనాడు. అదియే దాస యుగము. ''దాసరెందరె పురందరదాసరయ్య''— అను ప్రశస్తి వహించిన యా మహానుభావుని దేశకాలములను, తత్కృతుల వైశిష్ట్యమును దిక్ప్రదర్శనగ తెలుపుటయే నా యీ వ్యాస లక్ష్యము.

దేశ కాలములు :— పురందరదాసుని యసలు పేరు శ్రీనివాసనాయకుడని కొంద రందురు. కృష్ణప్పనాయకుడని కొందరందురు. కన్నడ సాహిత్య చరిత్రకారులలోనే యెవ్వరును దీనిని గురించి యొక నిర్ణయమునకు రాలేకపోయిరి. ఈ వివాద మితని గురించియే కాదు, ఇతని భార్య పేరును గురించి కూడ జరిగినది. కొంద రా యిల్లాలి పేరు సరస్వతీబాయి యని చెప్పుదురు. మరికొందరు లక్ష్మీబాయి యని వచింతురు. ఆమె పేరేమైననేమి? లోభమున వ్యర్థజీవితము గడుపు నాతనికి భగవద్భక్తి యను దివ్యజ్యోతి ననుగ్రహించిన దా యుత్తమ గృహిణి. ఆమె లేకపోయినచో మన మీ నాడిట్లాతనిని స్మరించెడివారమే కాము. భగవంతుని తోడ్పాటు వలన భర్తలో నామె కలిగించిన పరివర్తన మహత్తరమైనది. దానిని కన్నడిగు లిట్లు కథగా జెప్పికొందురు. ఒకనాడు మహావిష్ణువు వృద్ధబ్రాహ్మణవేషమున పురందరదాసు కడకు (అతడు భక్తుడు కాకపూర్వము) వచ్చి తన కుమారుని యుపనయనమునకని కొంత ధనమిమ్మని యాచించెనట. పరమలోభియైన పురందరదా సాతని కసరి నిర్దాక్షిణ్యముగా బంపి వేసెనట. అంతట నాయాచకుడు డాతని భార్య కడకేగి, యామె నాసాభరణము నిప్పించుకొని పురందరదాసుకడ కేగి దానికి దగిన ధనమిమ్మని యడిగెనట. పురందరదాసు తనభార్య యాభరణముగా దానిని గుర్తించి, వెంటనే యింటికి పోయి యామె నాసాభరణమును చెప్పుమని కఠినముగ నడిగెనట. ఇతని స్వభావ మామెకు పూర్తిగా దెలియును. అతనిచేతిలో నవమానము నందుటకంటె నాత్మహత్య గావించుకొనుటయే మేలని యా యభిమానవతి తలంచినది. వెంటనే పూజామందిరమును కేగి భగవంతుడగు శ్రీహరిని ప్రార్థించి విషముత్రాగ సిద్ధపడినది. పరమేశ్వరుని యనుగ్రహమున నా విషపాత్రికా మధ్యమునందే యా యాభరణ మామెకు కనుపించినది. ఆమె యంతయును దైవానుగ్రహమని తలంచి యా యాభరణమును తన భర్తకు పోయి చూపించినది. అత డాశ్చర్యచకితుడై జరిగినదంతయును నామెకు చెప్ప, శ్రీమన్నారాయణుడే యిట్లు తమ యింటికి వచ్చి యనుగ్రహించెనని యాతని సందేహమును నివృత్తిగావించినది. ఈ యలౌకికసంఘటన మా పరమలోభిహృదయమును పూర్తిగా మార్చి వైచినది. అతడు తన వ్యర్థజీవితమునకు మిగుల నిర్వేదమందినాడు. తన దురితముల దలంచికొని పశ్చాత్తాపతప్తుడైనాడు. అశాశ్వతము ముశ్చైనయాయైహికవిషయములలంపటత్వమిక జాలు ననుకొన్నాడు. నారాయణుని సేవారాధనము వినా దేహధారులకు నిజమైన సౌఖ్య మెందుండెదను జ్ఞాని మాతని హృదయకుహరమున ప్రొత్త వెలుగుల ప్రసరించినది. ఆపుడందమైన వైరాగ్య మాతని వలచి వచ్చినది. వినికిడిని వ్యాసరాయలవంటి యోగిపుంగవుని గురుత్వ మదృష్టవశమున నాతని కబ్బినది. అయన నిగ్రహించెడి దాసకూటమును నితడు ప్రధానపాత్ర వహించినాడు. పురందరదాసు లేని దాసకూటమునకు శోభలేదు. కృష్ణదేవరాయల కాలమున ప్రజాసామాన్యపు హృదయ కేదారముల భక్తి సుధాభాగీరథీ పయఃపూరముల ప్రవహింప జేసిన యా దాసకూటమును గురించి కొంత చెప్పుకొనుట యావశ్యకము.

వ్యాసకూటము — దాసకూటము :— విజయనగర సామ్రాజ్యాధినేతయగు శ్రీ కృష్ణదేవరాయలు వైష్ణవమతాభిమాని. రామానుజ మార్గావలంబియైనను, ద్వైతమతాచార్యులలో నానందతీర్థుల తరువాత మరల సంతరించినాడగు వ్యాసరాయలను నొక యోగీశ్వరుని శిష్యత్వము

[మిగతా 2 వ పేజీలో]

"ధాన్యలక్ష్మి" —మారేమండ శ్రీనివాసరావు

సంక్రాంతి గీతి

దారుల నిండా పూవులూ - పూ
దారుల నిండా తేనెలూ,
తేనెలు చిందిన కోనల్లో - ఝుం
ఝుమ్మన వీచే గాలులూ - ఝుం
ఝుమ్మన పాడే తేటులూ.

గుమ్మడిపూవుల నవ్వులూ - అం
దమ్ముల నవహిమబిందువులూ,
బిందువుబిందువు మొగాలపై - కెం
పులు చిందే నవకిరణాలూ - క
న్నులమ్ము న్వెలసిన తిరణాలూ.

అలికిన చక్కని ముంగిళూ - ముం
గిళు అందున తెలి ముగ్గుల్లూ.

ముగ్గుల నిగ్గుల మధ్యల్లో - క
న్నె ల్లుంచిన గొబ్బిళ్లూ - పై
చల్లిన పసుపూ కుంకుమలూ.

బంతులు నింపిన వాల్లడలూ - చే
మంతులు తురిమిన కీల్లడలూ,
జడులుగ మురిసే లే కన్నెల - కెం
బెదవులపైనా వెన్నెల్లూ - కం
దుదలల్లోనా వెల్గుల్లూ.

విరియపండినా భూములూ - సం
బరాలు తెచ్చే పంటల్లూ,
పంటలు తెచ్చిన కన్నుల్లో - సం
స్పంది మనోహరకాంతుల్లూ - ఆ
నందవిలాసపు పొంగుల్లూ.

—శ్రీ సంపత్కుమార

ఆర్ష హేమంతము

శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి

హేమంత మొక-విచిత్రమైన ఋతువు. ఎంత చల్లనిదో అంత చురుకైనది. ఎంత భయదమో—అంత వరదము, సుఖదుఃఖముల రంగులువాచిన ఇంద్రధనువు వంటిది.

కొందరికి హేమంత మనగనే గుమగుమలాడు శామంతులు, వెచ్చవెచ్చని హసంతులు, కలకల నవ్వుకొను కాంతాకాంతులు కన్నులకు గట్టగా మరికొందరికి గడగడ వడకించు చలియును, కన్నులను నిష్ఫలముచేయు పొగమంచుపొరలును ప్రత్యక్ష మగును. ఇది కలవారికి ప్రసాదమైనచో లేనివారికి విషాదము కాబోలు.

కాని—

భగవంతునకు మార్గశిరమాసమన్న ఎంత ఇష్టమో మరి, గీతలో 'మాసానాం మార్గశీర్షోహం' అన్నాడు. అంతియేకాదు రామాయణమున 'ఋతూనాం ప్రవర్తతే' అని ఈ ఋతువును నకుణ్ణవిశేషణ మొకటి తగిల్చినాడు మహర్షి. శీతఘాతుకత్వ మొకప్రక్క నుంచినచో ఇంత సంపన్నమయిన ఋతువు వేరొకటి లేదు. కర్షకుడు నెలలకొలది కష్టించి కలలుగాంచిన సస్య సమృద్ధి కరతలామలక మగును. ఎట జూచినను ఒకతృప్తి, స్నిగ్ధత, ఉత్సవరుచి, పరచికొని కాన్పించును. పంటయేగాదు—పాడియును ఉచ్చస్థితిలో నుండును. ప్రజల కింత తుష్టిని, తృప్తిని కలిగించుటచేగాబోలు సర్వప్రజారూపుడయిన భగవంతునకు ఈ మార్గశిరమాసమే తా ననిపించినది.

ఇది 'ఇష్ట' ఋతువట! ఎవరికి? ఎందులకు?

మార్గశిరము వెన్నుదన్ని వచ్చు పుష్యము పుణ్యవాసనా—సుగంధిలము.

దేవ పితృ పూజా రూపమయిన ఆగ్రయణ వ్రతములతో పరమపవిత్ర మకర సంక్రాంతితో నిది పుణ్యభావప్రబోధకమగుటయేగాదు; నూత్నబంధు సమాగమ సంప్రీతితో, నవ నవోత్సవ కలకలములతో ఉత్తరంగిత మగుచుండును.

(మిగతా 6 వ పేజీలో)

A P PULVERISING MILLS

నేటికి ఒక సంవత్సరం క్రితం సంక్రాంతి శుభదినాన
మేము ఆరంభించిన అభ్యుదయ యాత్రలో
తొలి మజిలీ చేరుకున్న ఆనంద సమయంలో
మాకు చేయూతనిచ్చి అన్ని విధాలా ప్రోత్సహించిన
మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు
మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు
శుభాకాంక్షలు అందజేస్తున్నాము.

అన్నపూర్ణా పల్వరైజింగ్ మిల్స్
అగ్రో కెమికల్స్ & ఇండస్ట్రియల్ మినరల్స్
ఇండస్ట్రియల్ ఎస్టేటు - ఏలూరు, ఆంధ్రప్రదేశ్.



ప్రతి ఇంటిలోను ప్రఖ్యాతిగాంచినది.



పి.సి.పి.
కాఫీ (రిజిష్టర్డు)
తాజాతనానికి, శుభ్రతకు, నాణ్యమునకు
ప్లాంటర్సు కాఫీ ప్రాపగాండా, గుంటూరు 2
బ్రాంచీలు: అరండల్‌పేట, పట్నంబజారు, తెనాలి, బాపట్ల, చీరాల, పొన్నూరు, నరసరావుపేట, చిలకలూరిపేట, బెజవాడ, మచిలీపట్నం, గుడివాడ, రాజమండ్రి, ఏలూరు, అమరావతి.... డిస్ట్రిబ్యూటింగ్ సెంటర్— తుని.

శ్రుతిలయలు' —బి. ఏ. రెడ్డి

భాగవత శిఖామణి పురందరదాసు

(1 వ పేజీ తరువాయి)

భజించినాడు. వ్యాసరాయలు మన యాంధ్రభోజన కాధ్యాత్మికదేశికుడైనాడు. వ్యాసరాయలే కృష్ణరాయనికి మాత్రమే తన దివ్యబోధనల బరిమిత మొనరింపలేదు. విజయనగర సామ్రాజ్యవాసులగు ప్రజలనందర దరింపజేయు నెంచినాడు. తన్నిమిత్తమే యాతడీ కూటద్వయమును నిర్వహించినాడు. ఇందు తొలిదాని పేరు వ్యాసకూటము. మలిదాని పేరు దాసకూటము. వ్యాసకూటము పండిత ప్రకాండులకు జ్ఞానమార్గ ముపదేశింప, దాసకూటము సామాన్య ప్రజానీకమునకు సుగమమగు భక్తిమార్గము నుపదేశించినది. ఈ దాసకూటమున బురందరుని వలె ప్రముఖపాత్ర వహించిన మరియొక మహాభక్తుడు కనకదాసు. అతడును పురందరదాసుని వలె భక్తి జ్ఞాన వైరాగ్యములకు తావలములైన కృతుల ననేకముల రచించి రాణకెక్కినవాడే. అంతేగాక పురందరదాసునకు సమకాలికుడు. అతని గురించి మరియొక వ్యాసమున ముచ్చటింతును. అల్లమ ప్రభుని యనుభవమంటప మనువలె సాధకుల కాస్పదములైన యీ కూటముల గురించి యింతమాత్రము తెలిసికొనిన ప్రస్తుతమునకు చాలును.

వ్యాసరాయల శ్రీపాదముల సేవించుట వలన బురందరుని కృష్ణదేవరాయల సమకాలికునిగ కొందరు పేర్కొందురు. మరికొంద రచ్యుతరాయుల కాలమువానిగ జెప్పుదురు. కన్నడ సాహిత్య చరిత్రకారులగు ఇ. పి. రైస్‌గారి యభిప్రాయ మిది. వా రాతని కాలమును గురించి యిటుల వ్రాసిరి:

"The earliest, most prolific and most famous of the singers was Purandara Dasa who lived at Pandharpur and visited Vijayanagar at the time of Achyuta Deva Raya"—History of Kanarese Literature, Page 80
By E. P. Rice.

మరికొంద రితని వసవర్తి సంస్థానమున కొంతకాలము నివసించినవానిగా జెప్పుదురు. వారి యభిప్రాయము ననుసరించి యాతడక్కడనే నిర్యాణమునందెను దానికి నిదర్శనముగ "పురందర దాసర కట్టె" యని ప్రసిద్ధినందిన యొక స్థలమునుగూడ వారు చూపుదురు. క్రీ. శ. 1564 (రక్తాక్షి సంవత్సర పుష్యబహుళ అమావాస్య) యాతడు దివంగతుడైనాడని వారి యంచనా. యం. రామరావు నొక విమర్శకు డానాడు శనివారమని యీ విచారణలో మరికొంత ముందుకు పోయిరి. కాలమేదైననేమి? కర్ణాటక సంగీతము రసికుల శ్రవణపర్వము కావించు నంతవరకును నిలువగల మహావ్యక్తి పురందరదాసు. పండరిపురమున నవతరించినను, మరి యెక్కడనైన నవతరించినను కర్ణాటక సంగీతమునకు దివ్యఖ్యాతికగ నతడు దక్షిణాపథమున నంతట సంచారముచేయుచున్నాడు. ఇప్పటికిని కర్ణాటక సంగీతపు బూర్వరంగమును (పురందరదాసులవారు రవతరించక పూర్వము) కొంత ప్రస్తావించి, యాతడిట్టి పదనిర్మాణమునకు దొడంగుటకు దోహదమొనరించిన కన్నడ సాహిత్యస్వరూపమును వివరించుటయును కొంత యావశ్యకమని తలంతును. కర్ణాటక సంగీతమునకు పితామహుడని ప్రశంసింపదగిన మహాత్ముడసలు నిజగుణ శివయోగి. ఈ యోగివర్యుని కాలము నిదమిత్థమని యెవ్వరును నింతవరకు నిర్ణయింపలేకపోయినను, ఆయన రచనలనుబట్టి కన్నడ సాహిత్యవిదులు, వీరశైవ మత ప్రతిపత్తిని కన్నడనాడున నతివేలముగ విజృంభింపజేసిన బసవేశ్వరునకు బూర్వమువాడనియే భావించుచున్నారు. నిజము విచారించిన మనకు కూడ నంతే యని పించును. శివయోగి యంతటి శివయోగి నందీశ్వరుని యపరావతారముగా గీర్తింపబడి, జగత్ప్రసిద్ధుడైన బసవేశ్వరుని స్మరింపనైన స్మరింపకుండుటెట్లు పొసగును? అందుచే నిజగుణ శివయోగి బసవేశ్వరునకు బూర్వుడనుట సమంజసముగుచున్నది. ఆయన మరి కర్ణాటక సంగీతపద్ధతికి పితామహుడట్లయ్యెననిన పరశ్శతముల గీర్తనల రచించుటవలననని చెప్పవలయును. ఆయన కైవల్యపద్ధతి, అనుభవసార, పరమార్థగీత, పరమానుభవబోధ, పరమార్థ ప్రకాశిక యను నైదు గ్రంథముల రచించెను. వానినిండ కీర్తనలే. అవియన్నియు వీరశైవ సిద్ధాంతము ననుసరించి భక్తిజ్ఞాన వైరాగ్యములను మనోహరముగా బోధించును. వాని నిప్పటికిని కర్ణాటదేశపు గమక కళానిధులు పాడుట నేను స్వయముగా వినియుంటిని. నిజగుణ శివయోగి పోషించిన యీ కృతులను శాస్త్రములనియే వీరశైవ విద్వాంసులు వ్యవహరింతురు. అట్లే పురందరదాసు నధికముగా నభిమానించు మాధ్వపండితులు కూడా నాతని కృతిసంపుటమును 'పురందరోపనిషత్తు'ని సంభావింతురు. ఇది వారి వారి రుచులపై నాధారపడి యుండును. నిజగుణ శివయోగి యనంతరము బసవేశ్వరు డుదయించి కర్ణాటకమున వీరశైవమున కనిర్వచనీయ దీప్తి నొసంగినాడు. వర్ణవ్యవస్థకు వ్యతిరేకముగ విప్లవమును లేవదీసి పరమేశ్వరసాన్నిధ్య మందుటకు కులగోత్రాదులతోగాని, పాండిత్య పటుత్వములతోగాని నిమిత్తములేదనియు, భక్తియుండిన చాలుననియు నుచ్చైస్స్వరమున ఘోషించినాడు. ఆయన దివ్యప్రబోధ ఘంటానాదమున గర్ణాటకమే కైలాసమై తేజరిల్లినది. అధ్యాత్మికసాధనకనుపయుక్తమగు ననుభవమంటపము మల్లమప్రభువు నాధ్వర్యమున స్థాపితమై వెలుగొందినది. అక్కమహాదేవి, కిన్నెర బ్రహ్మయ వీరందరును ననుభవమంటపముతో సంబంధమున్నవారే. బసవేశ్వరుడు గూడ నా మంటపముతో సన్నిహిత సంబంధముకలవాడే వీరందరును తమ యాధ్యాత్మికానుభవములను వచనముల రూపమున సమాజోద్ధారణకై లోకమునకు ననుగ్రహించిరి. వచనము లనిన సాధారణముగా మనము చదువు వచనము (Prose) కాదు. వానికొక విలక్షణమైన గతి యున్నది. అవి యన్నియును గానయోగ్యములే వాలవరకు. కన్నడమున నిట్టి వచనము లసంఖ్యాకములు. భక్తి జ్ఞాన వైరాగ్యములను సాధారణ జనులకు గూడ నవగతమగునట్లు బోధించు నీవచన వాఙ్మయమే కన్నడ సాహిత్యమున "వీరశైవ సాహిత్య"మను ప్రత్యేక యుగముగా రూపొందినది. ఈ సాహిత్యానంతరము బ్రాహ్మణ సాహిత్యయుగమారుదేంచి, షట్పదులలో మహాకావ్యములను సృష్టించినది. కుమారవ్యాసుని భారతము, లక్ష్మీశకవి జైమినీ భారతము — ఈ యుగములో నుద్భవించిన కృతిరత్నములే. ఈ బ్రాహ్మణ సాహిత్యానంతరము దాససాహిత్యము బయలుదేరినది. ఈ యుగములోనివారే మన పురందరదాసు, కనకదాసు, శ్రీపాదరాయలు, విజయదాస ప్రభృతులు. వీరందరును వాగ్గేయకారులే జనసామాన్యమును తరింపజేయుటకై భక్తి జ్ఞాన వైరాగ్యముల భవ్యకృతుల రూపమున బ్రబోధించిన మహనీయులే. అయితే మన మొక్క విషయమును గమనింపవలయును మతప్రబోధమున వీరు వీరశైవ వచనకారుల మార్గమునే యనుసరించిరి. వారు విమర్శించిన దంభాచారములను, లౌకిక కుహనావద్ధతులను, సమాజస్థ దోషములను— వీరును విమర్శించిరి. ప్రధానములైన మత సిద్ధాంతముల బ్రతిపాదించు పట్టు నదెప్పు వీరి కీర్తనలకును, వారి వచనములకునుజాల సామ్యముకలదు. భక్తిపారవశ్యమున వారెంతో వీరంతవచన కర్తలు. పరతత్త్వమును హరుడన, వీరు హరి యందురు, ఇంతే భేదము. తమకు తోచిన భావములు, కృత్రిమములైన యలంకారములలో బనిలేకుండ సూటిగా జెప్పుటయే యీ యిరువురు తెగలవారును ప్రధానముగా నవలంబించిన రచనా పరిపాటి. అంతగా నవసరము వచ్చిన యుపమాలంకారములను మాత్రము వాడుదురు అదికూడా ప్రాచీన కావ్యజాలములనుండి దిగుమతియైనవి కావు. మన నిత్యజీవితమునుండి స్వీకృతములైనవే. అందుచేతనే అటు వచనములును, నిటు దాసరుల కీర్తనలును, లోకుల రసనాంచలములె యూతలుగ గన్నడనాడున నిలిచిపోయినవి గాయకులచే నాలపింపబడి ప్రజానీకాంతరంగముల ద్రవింపజేయుచున్నవి. ఇట్టి యుత్తమ సాహిత్యము మన తెలుగున నంతగా లేకపోవుట విచారింపదగిన విషయము. అది వేరు విషయము వచనముల ప్రభావము దాసరుల కీర్తనలపై నెట్లు ప్రసరించినదో చూడుడు.

''తందె తాయి నీను,
బంధు నీను, బళగ నీను,
నీ నల్లదె మత్తారు ఇల్లవయ్యా,
కూడల సంగమ దేవ!
హాల లద్దు నీర లద్దు''
—బసవేశ్వరుడు.

తండ్రివి నీవె! తల్లివి నీవె! బంధువు నీవె! బలగమువు నీవె! ఇంకెవరును లేరు. కూడలసంగమదేవ! పాలముంచెదవో! నీరముంచెదవో! యని దీని భావము. దీనిననుసరించియే "తందె తాయియు నీనె! బంధుబళగవునీనె" యను కీర్తనను పురందరదాసు వ్రాసినాడు. అసలు కొన్ని వచనముల గూడ నాతడు వ్రాసినాడు. ఉగాభోగములని వాని నందురు. ఇది యంతయును వచన వాఙ్మయమునకును, దాస సాహిత్యమునకునుగల సంబంధము నుగూర్చి చేసిన పరామర్శ. ఇక పురందరదాసు కీర్తనల భావగాంభీర్యమును వివరింతును.

పురందరదాసు మాధ్వసంప్రదాయమునకు జెందిన భక్తుడు. మాధ్వులందరును ద్వైతులు. జీవాత్మ పరమాత్మల యభేదభావమును వా రంగీకరింపరు. సోహంభావన వారికి సరిపడదు. దాసోహం భావనను వా రురరీకరింతురు. పరమేశ్వరుల కవిద్యాసంబంధమేమి యని వారద్వైతుల బ్రశ్నింతురు. నారాయణునే పరతత్త్వముగా విశ్వసించి సేవింపవలయునని వారి యాచార్యుల యాదేశము. వారి మతము ననుసరించి జీవగుణములు భిన్నములు. వీనికి స్వాతంత్ర్యములేదు. అందుచే జీవుడు స్వాతంత్ర్యరహితుడే. సర్వతంత్ర స్వతంత్రుడు నారాయణు డొక్కడే. భక్తితో భృత్యభావన నాతని నర్చించుటకంటె జీవునకు మోక్షసాధన మొండులేదు. ఈ పరపదమున గూడ నుచ్చనీచములు కలవు. లక్ష్మీదేవి, బ్రహ్మ, వాయువు, గరుడుడు, ఆదిశేషుడు, రుద్రుడు, విశ్వామిత్రాది మహర్షులు—వీరందరకు నచ్చు భావము కలదు. వైకుంఠమున వసించుచు నిజసుఖానుభవమందుటయేవీరి దృష్టిలో మోక్షము. మధ్వసిద్ధాంతము నంతయునీశ్లోకము సంగ్రహముగా జెప్పుచున్నది:

''శ్రీ మన్మధ్వమతే హరిః పరతరః
సత్యం జగత్ తత్త్వతో
భిన్నా జీవగణాః హరే రనుచరాః
నీచోచ్చ భావం గతాః
ముక్తిర్నైజ సుఖానుభూతి రమలా
భక్తిశ్చ తత్సాధనం
త్వక్షాది త్రితయం ప్రమాణమఖిలా
మ్నాయైక వేద్యోహరిః''

దీనివలన భక్తిమార్గము వీరి ప్రధానసాధనమని స్పష్టమగుచున్నది. ఈ మధ్వమతానుయాయులు నారాయణుని యనంతరము వాయుదేవుని, నాతని యవతారములనదగు హనుమద్భీమసేన పూర్ణప్రజ్ఞులను సేవింతురు. ఇది సంగ్రహముగా ద్వైతమత స్వరూపము. ఈ మత ధర్మములను, సంప్రదాయములను పురందరదాసు కృతులలో నెల్లెడ సర్వత్ర సాక్షాత్కరించును అన్నిటికంటె ముఖ్యముగా నచంచలమగు హరిభక్తియే బహుభంగుల శైలూషివలె నాతని కీర్తనల మధురలాస్య మొనరించుచుండును. పురందరదాసు కీర్తనల జదివిన నాతని జీవితమంతయు నీ విష్ణుమయమేయనిపించును. తుద కాతని యాహార విహారాదులు గూడ నవే యనిపించును. భోజనపదార్థములపేరుతో భగవంతుని నామ మాధుర్యమును స్ఫురింపజేయు నీ కీర్తన చూడుడు

''నిన్న నామవె ఎనగె అమృతాన్నవు
ఇన్ను హసిదిరలేకె ఎనగె నీ నోలిదిరలు
ఓంకార వెంబ నిన్న నామ ఉప్పినకాయి
శంఖ పాణియ నామ శాకాది సూప
సంకరుషణ ఎంబనామ దివ్య శాల్యన్నవు
పంకజాక్ష నిన్ననామ పళద్య సారు
కేశవ వెంబ నామ కరిద హోళిగె కడుబు
వాసుదేవ నామ పడెసేవిగె
సాసిర వెంబ నామ శావిగె పరమాన్న
దోష దూరన నామ సూపల కడుబు
నారాయణ నిన్ననామ నోరె హోలుసక్కరె
శ్రీరామనామ సరవళిగె పచ్చిగె
కారుణ్యనిధి నామ కరిద హప్పళ ఎండిగె
పారాయణ నామ పరిపరియ పరమాన్న...''

నారాయణుని దివ్య నామమే ఈమహాభక్తున కమృతాన్నము. ఓంకారమే ఉప్పినకాయ (ఊరగాయ). శంఖపాణి యను నామమే శాకాది సూపము, పంకజాక్షుని యభిధానము మజ్జిగ పులుసు. కేశవుని పేరు పూర్ణపుబూరె. వాసుదేవునియాఖ్య పేణీ. ఇట్లు భగవన్నామముల భక్ష్యములతో నుపమించుటవలన తన్మాధుర్యము ధ్వన్యమానమగుచున్నది. ఇట్టిదే యింకొక కీర్తన: "రామనామ పాయసక్కె కృష్ణనామ సక్కరె విఠలనామ తుప్పవకలిసి బాయ చప్పరిసిరో" యను నది. రామనామమును పాయసమునకు కృష్ణనామమును చక్కెర చేర్పవలయునట. దానికి విఠలనామమును నేతిని జోడించి చప్పరించవలయునట! అప్పుడే జీవికి బ్రహ్మానందాధి రాజ్యపదవి లభించునట. దివ్యములైన యుట్టి రుచుల మరగినవానికి పరిణామ నీరసములైన ప్రాపంచిక సుఖములపై నభిలాషయుండునా? నారాయణ మంత్రజప ప్రభావము నభివర్ణించిన యీ పదమును పరిశీలించిన పురందరదాసుని యనుపమ విశ్వాస మెట్టిదో మన కవగతము కాగలదు.

''నారాయణ వెంబోనాల్కు అక్షర దింద
ఘోర దురిత గళెల్ల కళెయ బహుదు
శ్రీరామ వెంబో సింగాడి తక్కొండు
వైరి షడ్వర్గ గళవ ఓవాడ బహుదు
శ్రీ కేశవ వెంబో సిద్ధ మంత్ర గళింద
శోకాద కర్మగళ కళెయ బహుదు.
వైకుంఠపతి యెంబ వజ్రవను తక్కొండు
నూకువ యమభటర నుగ్గ మాడలు బహుదు
హరి వాసుదేవవెంబో అమృతపానగళింద
జరెమరణ జనన గళ జయి సబహుదు
వరద శ్రీపురందర విఠల న స్మరణెయను
సరస సద్భక్తి యింద మాడబహుదు.''

నారాయణయను నాల్గక్షరములతో ఘోరపాతకములనెల్ల నమయించుకొనవచ్చును. శ్రీరామనామమను ధనుస్సును ధరించి యరిషడ్వర్గముల సంహరింపవచ్చును. వైకుంఠపతి యను వజ్రాయుధమును వేటూని యమభటుల నుగ్గొనరింపవచ్చును. "హరి, వాసుదేవ" యను నామామృత పానమున జన్మజరామరణముల జయింపవచ్చును. "శ్రీ కేశవ" యను సిద్ధమంత్రమున కర్మబంధముల నన్నిటిని త్రెంచివైచికొనవచ్చును పురందరవిఠలుని స్మరణమున నరుడు సద్భక్తి నలవరచుకొనవచ్చునని దీని భావము. ఇంతటి విశ్వాసముతో నిష్టదేవతా మంత్రమును జపించినాడు కావుననే దాసకోటిలో పురందరుడు ప్రథమ పరిగణనీయుడైనాడు. ఇంతటి విష్ణుభక్తుడైనను నాతనికి శివద్వేషము లేకుండుట మెచ్చుకొనవలయును. తనకు శివభక్తి లేదని విమర్శించువారి కత డేమని ప్రత్యుత్తరమిచ్చెనో చూడుడు:

''జంగమరు నావు లింగాంగి గళు
మంగళవంతరు భవిగళెం తెందిరి
హాగరుడై వ కేశవ నమ్మవానె దైవ
వరద మోహన గురు శాంతేశ
హర గురు ద్రోహమాడిద విరవాదియు
రౌరవ నరకది ముళుగువుదె సిద్ధ
విభూతిన మగుళటు విశ్వేశనమగుంటు
శోభనవాను ముద్రెగళుంటు
శ్రీ భాగీరథి యుగళీత మజ్జన వుంటు
సౌభాగ్య నీవ మహాంతన మఠ దవరు
విరక్తరు నావు శివవంతరు నావు
వీరభద్ర ప్రియ భక్తరు నావు
కాలన కర్త శ్రీ పురందర విఠలన
కారుణ్యకె ముఖ్య పాత్రరు నావు''

జంగములము మేము. లింగాంగులము. మమ్ము భవులని మీరందురేల? హరుడు మాకు గురు దైవము. కేశవుడు మా కులవేలుపు మాకు గురుదైవమైన హరునకు ద్రోహమాచరించిన పరవాది రౌరవాదినరకముల మునుగుట సిద్ధము. మాకు విభూతి కలదు. విశ్వేశ్వరుడు కలడు. అగణితమైన భాగీరథీస్నానము కలదు. శోభనముద్ర లున్నవి. మేమును విరక్తులమే. శివవంతులమే. వీరభద్రునకు ప్రియభక్తులమే—యని దీని భావము. అట్లే పార్వతుల దాంపత్య శోభను వర్ణించు నీ కీర్తన కూడ నాతనికి శివద్వేషము లేదని జాటును. శివు నధిక్షేపించిన ట్లున్నను నిది యాతనికి పురందరదాసునకు గల భక్తిభావమునే ప్రదర్శించును:

''ఎంథా చెలువగె మగళను కొట్టను
గిరిరాజను నోడమ్మ మ్మ
కంతుహర శివ చెలువ వెన్నుత
మెచ్చిదను నోడమ్మ మ్మ
మోర ఐదు మూరు కణ్ణ
విపరీతవ నోడమ్మ మ్మ
కొరళొళు రుండమాలెయ ధరిసిద
ఉరగభూషణన నోడమ్మ మ్మ
తలె యొంబొదు నోడిదరె జడె
హోళెయుతి దె నోడమ్మ మ్మ
హలవు కాలదతపసి రుద్రన
మై బూదియు నోడమ్మ మ్మ
భూత ప్రేత పిశాచ గళెల్ల
పరివారవు నోడమ్మ మ్మ
ఈతన నామవు ఒందే మంగళ
ముప్పుర హరన నోడమ్మ మ్మ
మనె యెంబుదు స్మశానవు నోడె
గజ చర్మాంబర వమ్మ మ్మ
హణవొందాద దూక్కె యోళగిల్ల
కప్పరవరు నోడమ్మ మ్మ
ఇందిరె రమణ శ్రీ పురందర విఠలన
పొందిదవన నోడమ్మ మ్మ.''

పర్వతేశ్వరుడగు హిమవంతుడు తన పిల్లనెంత యందగాని కిచ్చెనో చూడు డమ్మా యని దీని భావము. ఈ శివుని కైదు ముఖములును, మూడు కన్నులు ఉన్నవి. ఈ విపరీతము చూడుడు. కంఠమున గపాలమాలికలు వైచికొనినాడు. సర్ప భూషణముల ధరించినాడు. భూత ప్రేత పిశాచము లతని పరివారము. ఈతని యునికిపట్టు శ్మశానము. కరమున బునుకపాత్ర వినా యితనికి కాసులేదు. ఒడలంతయును భస్మము. శిరస్సున జడ. అయినను పురవైరియైన యీతనినామ మొక్కటే మంగళకరము. ఈ శివభక్తి సాధారణముగావిష్ణుభక్తులలో గనుపించదు. అందుచేతనే పురందరదాసునిపదములు కన్నడిగులందరకును ప్రీతిభాజనములైనవి.

నామసంకీర్తనమే కాక స్వచ్ఛశీలము కూడ నత్యంతావశ్యకమని జనసందోహమునకు సందేశమిచ్చినాడు పురందరదాసు. కామ క్రోధాదుల వర్జింపవలయు నన్న భావము నెంత కమనీయముగా నభివ్యక్తము చేసినాడో యవధరింపుడు.

''కాగద బందిదె నమ్మ
కమలనాభ నదు ఈ
కాగదవన్ను నోదికొండు
కాలవ కళెయ బేడా
కామ క్రోధవ బిడిరెందో
కాగద బందిదె

(మిగతా 6 వ పేజీలో)

బ్రహ్మశ్రీ మధిర
సుబ్బన్న దీక్షితకవి ప్రణీత
కాశీ మజిలీ కథలు
మొదటి నుండి 12 భాగములు కాదంబరిసహితము పునర్ముద్రితములైనవి.
ఇతర వివరములకు:
మధిర శివరామకృష్ణశాస్త్రి,
పుల్లితోటవీధి రాజమండ్రి—1.

మూసేంద్రకుమార్ అండ్ కంపెనీ
ఖోస్లా ఎలెక్ట్రికల్ పరికరాలకు
Kotakite CABLES

కాతాదార్లకు సంక్రాంతి అభినందనలు.



RADHA CORE DRILL
అనేక ప్రాజెక్టులకు ఇన్జనీయర్సు, కంట్రాక్టర్సు, నర్సింగులు, అవినాయిష పూనుకొనబడును.
ఉత్పత్తిదార్లు:
RADHA INDUSTRIES
COIMBATORE-12

ప్రెసిడెంట్ వారి సౌందర్య సాధనాలు

ప్రెసిడెంట్
వెజిటబుల్ హేర్ ఆయిల్
సొగసైన శిరోజములను ప్రసాదిస్తుంది
స్నో & టాల్కం
శరీర కాంతిని ఇనుమడింప చేస్తాయి
తయారీ:
శ్రీ లక్ష్మీ ట్రేడింగ్ కో
మద్రాసు.

ఇవి తాజావి. ఏమంటే, తమ స్వంత తోటనుండి పండిన అనాసలను తెచ్చి ఆధునిక పారిశుధ్య పద్ధతులతో తాజాగా నిలవచేయబడినవి.
Caico
PINEAPPLE SLICES
కాయికో అనాస ముక్కలు (సిరప్‌లో)
ది కానింగ్ ఇండస్ట్రీస్ కొచ్చిన్ లిమిటెడ్,
ట్రిచూర్ (కేరళ స్టేట్)
నిలవచేసినవస్తువులకు భారత ప్రభుత్వంవారి పోటీలో ప్రథమ బహుమతి పొందినవారు.
ఏజంట్లు: మెస్సర్స్. ప్రగతి ఏజన్సీస్,
పులిపాటివారి వీధి, విజయవాడ-1.

రిజిస్టర్డు
వైద్యరత్నం పి. ఎస్. వారియర్
ఆర్యవైద్యశాల
కొట్టాకల్ (కేరళ స్టేట్)
స్థాపితము: 1902
హెడ్డాఫీసు: కొట్టాకల్.
ట్రేడ్ మార్కు. ఫోన్ నం. 44. (తిరూర్ ఎక్స్చేంజి)
బ్రాంచీలు:
1. కోజికోడు (ఫోన్ నం. 2155) కల్లై రోడ్డు.
2. తిరూర్ (ఫోన్ నం 31) స్టేషన్ రోడ్డు.
3. పాల్‌ఘాట్ (ఫోన్ నం. 104) వడక్కాంతరా.
4. ,, సేల్సు డిపో జి. బి. రోడ్డు.
5. ఎర్నాకులం (ఫోన్ నం. 3026) మహాత్మా గాంధీ రోడ్డు.
వైద్యుని నివాసము ఫోన్ 674
6. తిరువనంతపురం (ఫోన్ నం. 3924) స్టాచ్యు రోడ్డు.
7. ఈరోడ్డు (ఫోన్ నం. 172) 45 కావేరి రోడ్డు.
8. ఆల్వాయి సేల్సు డిపో బ్యాంకు రోడ్డు.
కొట్టాకల్ హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను ఉన్నతమైన ప్రామాణికమగు ఆయుర్వేద ఔషధములు, అరితేరిన వైద్యసలహా లభించును. కొట్టాకల్‌లో మా చీఫ్ ఫిజీషియన్ పోస్టుద్వారా వైద్యసలహా యివ్వగలడు. తొట్టిస్నానం, శరీరమర్దనం మొదలైన ప్రత్యేక చికిత్సలు మా చీఫ్ ఫిజీషియన్ పర్యవేక్షణక్రింద మా
గోల్డెన్ జూబిలీ నర్సింగ్ హోంలో చేయబడును.
మిగతా వివరములకు:
మేనేజింగ్ ట్రస్టీ, ఆర్యవైద్యశాల, కొట్టాకల్.

మేనేజిమెంటు అండ్ స్టాఫ్
ది హేండ్లూం ప్రొడక్టివ్ సెంటరు, ఉప్పాడ, కొత్తపల్లి
(ఫర్ ఆర్టిస్టిక్, సిల్కు అండ్ హేండ్లూం)

హెడ్డాఫీసు:	బ్రాంచి:	బ్రాంచి:
ఉప్పాడ కొత్తపల్లి.	103 విక్టోరియా బిల్డింగు	317 కూచాగారోడ్డు
పిఠాపురం ఆర్. ఎస్.	పటేల్ రోడ్డు	చాందినీ చౌక్
తూర్పుగోదావరిజిల్లా.	బొంబాయి—4.	ఢిల్లీ నెం. 6.
టెలిగ్రాం: యర్రు,	టెలిగ్రాం: డాంబియా	టెలిగ్రాం: కోహినూర్
సెంటరు, ఉప్పాడ	ఫోను నెం. 72509	ఫోను నెం. 24831.

పార్టనర్సు: 1. దండా కామరాజు 2. జండా వెంకట్రావు 3. చిటాడ ముత్యాలు 4. దుఖాతుల సోమరాజు
మా వ్యాపారాభివృద్ధికి, సహాయ సంపత్తులొసగిన, బ్యాంకర్సుకు, మిత్రులకు, కాతాదార్లకు, చేనేత పారిశ్రామిక సోదరులకు
సంక్రాంతి శుభాకాంక్షలు, అభివందనములు

సంక్రాంతి శుభాకాంక్షలు!
ఆంధ్రా మెడికల్ హాల్
పోస్టాఫీసు రోడ్డు : : గుడివాడ
ఇంగ్లీషు మందులు, కండ్లజోళ్లు
అమ్మబడును.

మా కాతాదారులకు హృదయపూర్వక సంక్రాంతి అభినందనలు.



ప్రశస్తంగా పనిచెయ్యటంలో ప్రథమస్థానం పొందినవి
* దీర్ఘకాలం పనిచేస్తవి
* బలిష్ఠమైన నిర్మాణం
* ఎలెక్ట్రిసిటీ ఖర్చు బహు తక్కువ
BMF బాలసుబ్రమణ్యా పంపులు మోటార్లు మోనోబ్లాక్కులు
బాలసుబ్రమణ్యా ఫౌండ్రీ
పటేల్ రోడ్డు, కోయంబత్తూర్.
తంతి: "RUNWELL" ఫోన్: 4313.

మా కాతాదారులకు హృదయపూర్వక సంక్రాంతి అభినందనలు

Century
BANIANS



CENTURY KNITTING CO.
సెంచురీ బనియనులు
★ సరైన సైజువి.
★ గోపురంవలె బలిష్ఠమైనవి.
★ రోజాపువ్వువలె మృదువైనవి.
CENTURY KNITTING CO.,
POST BOX NO.10. TIRUPUR

గారాబం చేస్తున్నారా! ...

అతనికి అంబీస్
ఎంట దినుసులతో తయారుచేసిన
ఆహారం పెట్టండి
● సాంబారు పొడి
● రసం పొడి
● కూర పొడి
తయారుచేసేవారు
అంబీస్ కెఫే 6, బ్రాడ్వే, మద్రాసు—1.

ఆంధ్ర సాహిత్యంలో ఏకైక ధ్వని కావ్యప్రణేత తిక్కన సోమయాజి

"లలితాం పుష్పవతీం స్పృష్ట్వా ... విమల వారిషు పునస్సంస్పర్శ శంకిత మందం చలతి మారుతః" అని ఒక సుప్రసిద్ధమైన శ్లోకం ఉంది. వాయువేమో పుష్పవతి యైన ఒక లతను ముట్టుకొని నిర్మలోదకములో మునిగి, మళ్ళీ ముట్టుకుంటానేమో అని భయపడుతున్న వానివలె మెల్లమెల్లగా కదులుతున్నాడు అని తెలుగులో దీని అర్థం. ఇక్కడ— గాలి పూచిన తీగను ముట్టుకుంది, అందుచేత పరిమళభరితం అయింది, శుభ్రజలంలో మునిగింది, అందుచే చల్లదనాన్ని సంతరించుకుంది, మెల్లగా సంచరిస్తూ ఉంది. పరిమళ భరితత్వ, శీతలత్వ, కోమలత్వము అనే త్రివిధ ప్రధానలక్షణములచేత గాలి ఆహ్లాదకరంగా ఉందని సామాన్యార్థము. కానీ ప్రతిభావంతుడైన కవి కనుక, ఆ సామాన్య విషయాన్ని చెప్పడంలో అలౌకికమైన కొన్ని చమత్కారాలు చేశాడు, మారుతాన్ని సామాన్యంగా చేయలేదు. లత స్త్రీలింగము, పుష్పవతి

శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ

అన్నాడు, అందుచేత రజస్వలయైనదని తెలుస్తుంది. వెంటనే స్నానం విమలవారిషు అన్నాడు. ఈ భాగంలో స్నానంచేయడం రజస్వలను ముట్టుకున్నందుచేత. పునస్సంస్పర్శశంకిత మళ్ళీ ముట్టుకుంటానేమో అని భయపడుతున్నవానివలె మెల్ల మెల్లగా వెళ్ళుతున్నాడు. మారుతః అనే శబ్దం పుంలింగం. సామాన్యార్థము ఒకటి ఉండగా ఒక విశేషార్థస్ఫూర్తి కూడా కలుగుతూ ఉంది. అది పరమరమణీయంగా ఉంది. దీన్ని వ్యంగ్యం అంటారు. ఆ సందర్భంలో వ్యంగ్యం ప్రధానమైతే దాన్ని ధ్వని అంటారు, అప్రధానమైతే గుణీభూతవ్యంగ్యం అంటారు. ప్రధానమైనా అప్రధానమైనా వ్యంగ్యచమత్కారం ఉత్తమోత్తమమైన కవితాశోభాహేతువు అని మహానుభావులైన (అంటే పసికందులకు బుద్ధిమంతులైన) ఆలంకారికులు నిర్ణయించారు.

కొందరు కవులు కావ్యము వ్రాసేటప్పుడు, యమకాది శబ్దాలంకారాలు వాడి శబ్దచమత్కారం చూపిస్తారు. భాస్కరుడు, నాచన సోమన, పోతనాదులు ఈకోవవారు. మరికొందరు ఉత్ప్రేక్ష, అతిశయోక్తి, శ్లేష ఇత్యాది అర్థాలంకారాలు గుంభించి అర్థచమత్కారం చూపిస్తారు. అల్లసాని రామరాజభూషణాదులు ఈ మార్గంవారు. ఉత్తమోత్తమకావ్యలక్షణంగా రసజ్ఞులు పేర్కొన్న వ్యంగ్యచమత్కారం తెలుగుకవిత్వంలో చూపించినవారు నాకు తెలిసి యిద్దరే—తిక్కన సోమయాజి, తెనాలి రామకృష్ణుడు. [illegible] వంచేటట్లయితే ఆంధ్రసాహిత్యాభిమానులకు అంతకంటే సంతోషకరం ఏముంటుంది? వ్యంగ్యచమత్కారం చూపించే కవితాస్వభావం ఉన్నవారు పాండురంగ తిక్కనలైతే వ్యంగ్యచమత్కారం ప్రధానలక్షణంగా భాసించే ఏక కావ్యమే వ్రాయడం ఒక్క తిక్కనసోమయాజి మాత్రమే చేశాడు. సంస్కృతంలో ఈ లక్షణం కాళిదాసులో పుష్కలంగా కనిపిస్తుంది. ప్రకృతవ్యాపారంభశ్లోకం ఆ మహాకవిదే నిదర్శనం.

వ్యంగ్యచమత్కారానికే అగ్రస్థానం ఇచ్చారు. ధ్వని కావ్యనికషోపలం. దాన్ని ఆధారంచేసుకుని ఆలంకారికులు కావ్యాల తారతమ్యాలు నిర్ణయించారు. వ్యంగ్యం ప్రధానమైతే ఉత్తమకావ్యం, అప్రధానమైతే మధ్యమకావ్యం, అసలు లేకపోతే అధమకావ్యం అని అన్నారు. అందుచేత ఆలంకారిక సిద్ధాంతరీత్యా తెలుగుకావ్యాల్లో ఉన్న కావ్యాన్ని కొలిచినట్లయితే నిలిచేవి ఎన్నో లేవు. వ్యంగ్యచమత్కారవీరుడైన పాండురంగడుకూడ ఆగడు. (పాండురంగడంటే తెనాలిరామకృష్ణుడు). అందుచేత మహానుభావుడైన తిక్కనసోమయాజి ఆంధ్ర సాహిత్యరంగంలో ఏకైకధ్వనికావ్యప్రణేతగా భాసిస్తాడు. ఇది ఎట్లా? ఆయన వ్రాసిన ధ్వనికావ్య మేది? ఆ నామధేయానికి దాని అర్హత ఏమిటి? తద్ద్వారా తిక్కనయొక్క ఏకైకధ్వని కావ్యప్రణేతృత్వం సమర్థనీయం అవుతూఉందా?

తిక్కన విరాటపర్వం ధ్వనికావ్యం. "ప్రబంధమండలి" అన్నాడు కనుక విరాటపర్వాన్ని ప్రథమ ప్రబంధంగా తీసుకోవాలి. పాండవులు ప్రసిద్ధ పురుషులు. "మహిత సముజ్జ్వలాకృతులు మానధనుల్ జనమాన్యులు....." అట్టివారు అజ్ఞాతవాసం చెయ్యాలి అంటే, వారి సముజ్జ్వల కృతిని గర్భితం చేసి బహిర్గతంగా ఒక సామాన్యాకృతిని సంతరించుకుని సంచరించాలి— ఇది వస్తువు. బయటకు ఒక సామాన్యార్థము ద్యోతకం అవుతూ గర్భితంగా ఒక విశేషార్థం ఉండడమేగదా ధ్వనిలక్షణం. అందుచేత విరాటపర్వ కావ్యమండలి వస్తువు ధ్వనిలక్షణసంపన్నం. కురువిరాటాదులకు గోచరించే కంకభట్టవలలాద్యాకృతులు సామాన్యార్థము. "వచ్చెడివాడు ఫల్గుణుడు" అంటాలేని భీష్మద్రోణాది బుద్ధిమంతులకు గోచరించు సముజ్జ్వలాకృతులు గర్భితార్థము. ధ్వనికావ్యం బుద్ధిమంతుల చేతిలోమాత్రమే ప్రకాశిస్తుంది. ఇదీ విరాటపర్వకావ్యవస్తువులో ఉన్న పరమరహస్యము. ఇట్లాంటివస్తువు ప్రఖ్యాతవస్తువులందు న భూతో న భవిష్యతి. "మత్పురాకృత శుభాధిక్యంబు దా నెట్టిదో" అన్నట్లుగా అట్టి విలక్షణమైన కావ్యవస్తువును నన్నయభట్టారకాది మహాత్ములు తిక్కనకు వదలిపోవడం ఆయన భాగ్యవిశేషం. తిక్కన అనంతమనీషి. దానికి తగినంత వస్తువు లభించింది. ఇక కావలసిందేమిటి? ఇది ఆంధ్రసాహిత్యంలో ఒక అద్వితీయ సన్నివేశం.

ఒక పద్యంలో ధ్వని చూపించడం సామాన్య విషయం. ఒక ధ్వని కావ్యం వ్రాయడం ఎంతటి ప్రతిభావంతుడికైనా అనుకూలపరిస్థితులు లభించకపోతే అసాధ్యమైన కార్యం. కావలసిన అనుకూలపరిస్థితుల్లో వస్తువుకు మూడు వంతులు ప్రాధాన్యం ఉంది. మిగతావన్నీ కలసి నాలుగోవంతు. కారణం—వస్తువు కావ్యరచన వ్యవహారానికి హద్దు. వస్తువుకు అనుగుణంగా సన్నివేశాలు, పాత్రలసంభాషణలు, ప్రవృత్తులు మలచుకోవాలి. అవి ఎప్పుడు ఉద్దీప్తంగా ఉండాలో అప్పుడు వస్తువుయొక్క జీవ ప్రతిహతం అవుతుంది. అందుచేత వస్తువు కావ్యసామగ్రిలో ఉంత ప్రధానమయింది.

ప్రస్తుత వస్తువులో కొన్ని అనన్యమైన చమత్కారలక్షణా లున్నాయి. సముజ్జ్వలాకృతులను గుప్తంగా దాచుకోవలసినటువంటి దుస్థితి ఒకవైపు, ప్రచండ్య విఘాతక శక్తులు మరొకవైపు. సమయభంగం చేయడానికి కంకణం కట్టుకుని కాచుకున్నారు. ఇది ఇట్లా ఉండగా, ఆపదలు ఎవరికంటా పడకుండా పదునైదు వంచలలో తలదాచుకొని కాలంగడుపుతూవుంటే ద్రౌపదిని కీచకుడు కామించి బలాత్కరిస్తాడు. రహస్యనిఘాతానికి యిది ఎంతటి ప్రబలహేతువు! ద్రౌపది పాండవులు దొంగకు తేలుకుట్టినట్లు వ్యవహరించుకోవాలి. లేకపోతే అజ్ఞాతవాసదీక్ష భగ్నం అవుతుంది. అనుక్షణమూ పాండవులు సమయభంగ భయంతో ప్రవర్తిస్తూ ఉంటే, తర్వాతక్షణం ఎట్లా ఉంటుందో, కథ అర్థం తెలుగదు కదా, అని అనుమానిస్తూ ఉంటారు పాఠకులు. ఈ సంరంభంలో పాఠకులు ఉంటారు. ప్రసిద్ధ గాథకనుక సంశయం ప్రతీయమానం కావడం లేదుగాని క్రొత్తవారికిమాత్రం అనుక్షణం సంశయం రావచ్చు. ఈ లక్షణం కథ రక్తికట్టడానికి గొప్ప హేతువు. ఇంతశక్తిమంతమైన కథ ఇది! ప్రతిభావంతుడైన కవికి అనంతమైన సుక్షేత్రం. ఎంతవరకు వెళ్ళితే అంతవరకూ అవకాశం ఇచ్చేది.

కథ, అంటే వస్తువు, ధ్వని లక్షణసంపన్నం కావడమేకాక, కథయొక్క కీలకస్థానాలన్నీ వస్తుధ్వని భరితంగా ఉన్నాయి. "మహిత సముజ్జ్వలాకృతులు" అంటే లక్షమందిలోనైనా సరే కొట్టవచ్చినట్లు కనుపించే విస్ఫురన్మూర్తులు. అట్టి మూర్తులున్నా ఆ మూర్తి స్ఫురణ అనివార్యం అవడంచేత అజ్ఞాతంగా మసలడం అసాధ్యం అని ధ్వని. "మానధనుల్" అజ్ఞాతవాసంగనుక తెలియక ఎవరైనాసరే కించిదవమానం ఘటిల్లినట్లయితే వారు సహించలేరు. చేయవలసింది ఏమ్యన్న సంకోచం, అవజ్ఞకు అవకాశాలు ఎక్కువ. సహించలేని వారు రహస్యభేదం కలుగవచ్చు గనుక అజ్ఞాతవాసం అసాధ్యం అని ధ్వని. 'జనమాన్యులు' అనే పదంచేత పూజింపబడుతున్నవారు అంటే అతి ప్రసిద్ధులు, అందరికీ తెలిసినవారు. అట్టివారి అజ్ఞాతవాసం ఎంతో దుర్ఘటమని ధ్వని. అందులోనూ "అంగనాసహితము గాగ", పురుషులే అయితే ఎట్లాగయినా సర్దుకోవచ్చు, భార్యాసహితంగా అయితే మరింత బాధ. ఈవిధంగా రాబోవు అప్రభేద్యమగు అజ్ఞాతవాసం ఎంతో దుస్తరమైనదనీ, ఏతద్వృత్తాంతం అందుచేత అతి చమత్కారంగా ఉండగలదనీ తిక్కన "కవినిబద్ధవక్తృ"వైన జనమేజయుడి ప్రతి ఆగామికథా ప్రబంధపాఠిని ధ్వనింపజేశాడు. ఇది "కవినిబద్ధవక్తృప్రౌఢోక్తి సిద్ధార్థశక్తి మూలవస్తుకృత వస్తుధ్వని." ఇట్టివి గ్రంథంలో కొల్లలు. "మహనీయమూర్తి....." (ఆ—1.ప. 67) "కడిమిమై సౌగంధికము..." (ఆ—1.ప. 74) "ఇది కడుమొద్దరాలు......" (ఆ—1.ప. 103) ఇత్యాదులు కొన్ని ఉదాహరణలు. మరొకపద్యం—"కరచరణాద్యంగకంబు లేలాకొ రత్నభూషణప్రకరంబు పొందు దొరగె— ...... ధవళాతపత్రముల్ దరచుగా నేలకొ పట్టరు వాక్యత్రపభలు వెలుగ ..... ఇతడు రాజగు .... సార్వభౌమపదవికి దగియెడు భంగివాడు" (ఆ—1 ప. 186). ఇవి, వచ్చెడి కంకభట్టును చూచి విరటుడు చెప్పినమాటలు. ఇది సందేహానుప్రాణిత విభావనాలంకారము. ఇట్టి సందేహ విభావనలచేత కంకభట్టుయొక్క వాస్తవస్థితిని కవి విరటుని చేత ధ్వనింపజేశాడు—పాండవులు మారువేషాలతో విరటుని కొల్వుకు రావడంతో ఈ ప్రబంధం ప్రారంభిస్తుంది. జనమేజయుడికి వైశంపాయనుడు చెప్పిన మాటలు, ధౌమ్యోపదేశాది వృత్తాంతములు యిత్యాదులన్నీ, భారతంగనుక తదుచిత ఐతిహాసిక దోరణీవశంగావచ్చినవే. "ప్రబంధమండలి" అని కవి చెప్పినమాటప్రకారం కావ్యారంభాన్ని విరాటసభకు కపటవేషధారులై పాండవులు ప్రవేశించడంతో అనుసంధించుకోవాలి. అప్పుడు "కరచరణాద్యంగకంబులు" అనే పదంలో ఉన్న దని నేను చెప్పిన సాను గోచరిస్తుంది.

"సంక్రాంతి భిక్ష" —వారణాసి రామమూర్తి

ఈవిధంగా ఈపద్యం "కవినిబద్ధ వక్తృప్రౌఢోక్తి సిద్ధార్థ మూలాలంకారకృత వస్తుధ్వని". ఇట్లాగే "కొంకసేసిగాడు ద్విజగంబులు నొక్కట నెత్తిపచ్చినదేరు బృహన్నలాఖ్య నీతి జరియించిన ... ముసేరంగుడుం గరణజన్ముమై తను విరాటము ... 'పెంపుడప్పునే'" అని సైరంధ్రి ఉత్తరుడితో చెప్పిన పద్యంలో ఒకానొక అలంకారవిశేషం చేత బృహన్నల సాక్షాత్తు విజయుడే అనే వృత్తాంతాన్ని కవి వస్తుధ్వనిగా చెప్పాడు.

ఈవిధంగా కవి కథతో అనేక పర్యాయాలు తత్తదుచితస్థలములందు వస్తుధ్వనిని నిక్షేపించి రాబోవు వృత్తాంతాన్ని సూచించడమే గాక పాండవుల కలరూపును, వారి భావి జయాభ్యుదయాలను ధ్వనింపజేశాడు. విపులంగా ఉదహరించడం మొదలిడితే గ్రంథం పెరిగి వింధ్యం అవుతుంది. వస్తు ప్రవాహానికి అనుకూలంగా సన్నివేశ సంభాషణాదులు నడచాయని మనవి చేశాను. ఇందులో ప్రధానమైన సన్నివేశం కీచకశృంగారవృత్తాంతం. మహాసత్త్వ సంపన్నురాలైన పాండవుల సతి దుర్నిరీక్ష్య. అట్టిసతిని "దుర్విదగ్ధుండును", "సత్త్వహీనుండు" నగు కీచకుడు మోహించాడు. "వెరవక ననుజూచె వీ నని యెరుగలుపం" చిందట సైరంధ్రి. అసలు వాడికి "అందని మ్రాకుల పండ్లకు గోయదలచుట" వంటిదని సైరంధ్రియే చెప్పింది. తనశక్తికి మించిన పని చేయబూనడం అవివేకం, అందులోనూ శృంగారం. ఇందులో హాస్యరససృష్టికి ఎంత అవకాశం కనుపించింది, కవికి. అవకాశం దొరికిందిగదా అని విశృంఖలంగా వర్ణించడు, మహానుభావుడు గనుక. అందుచేత కీచకశృంగారాన్ని దర్పభల్లనాగ్రంతో సమానమైన హాస్యంగా రూపొందించాడు. ఆ హాస్యరసాన్ని కథలో రసధ్వనిరూపంలో నిక్షేపించి ప్రధానరసమైన శృంగారానికి పూడిగం చేయించాడు. ఇది అనన్యసామాన్యప్రతిభ. కీచకుడ్ని "రూపాభిమానియు, నానాభరణ ధరణ శీలుండును దుర్విదగ్ధుండును బలగర్వితుండును" అని వర్ణించాడు. తర్వాత "వాడును సత్త్వహీనుండుగావున" అన్నాడు. అంతా వాచ్యంచేయడం వాడిస్వభావం, నిగ్రహించుకోలేడు. నిగ్రహించుకోలేక పోవడం వాచ్యలక్షణం. నిగ్రహించుకోవడం ధ్వనిలక్షణం.

సమయభంగభయం చేతనూ ధీరోదాత్తలక్షణంచేతనూ ద్రౌపది నిగ్రహం చూపిస్తుంది. కీచకుడి అనుచిత ప్రవర్తనకు ద్రౌపది "కలుషించియు దుర్వారంబైన పరిభవ వికారంబుదోపకుండ దన్నుదాన యుపశమింపుకొని ...వేగిరపాటు పలుకు గాదు వెరవుతో తప్పించుకోవలయు" అని తద్విధంగా ప్రవర్తించింది. అందుచేత కీచకుడు వాచ్యం, ద్రౌపది ధ్వని. ఇరువురికీ పొత్తు కుదరదు. కనుక రసాభాస అయింది. రసాభాసంనుంచి హాస్యం ఉదయించింది. ఇకఈహాస్యం ఎంత సున్నితమో చూడండి—కీచకుడు సైరంధ్రిని పిలిచిన పిలుపు సహాయంతో అనేను పొంద కలిగాడు. ఇది అప్పగ్రహించి అనుచితమనిభావించి చతురగనుక వాడడిగిన సైరంధ్రీవృత్తాంత ప్రశ్నలు "గీటునంబుచ్చి యొండు పలుకులు జరిపిన" వాడును సత్త్వహీనుండు గావున "ద్రౌపది యున్న యెడకుంజని యాసవిపాలంబున నల్లాడుచు," ఇత్యాది. ఈ అల్లాడుచు అన్న ఒక్క ఒక్క సన్నని తెనుగుపదంతో కవి కీచకుడి పూర్వోక్త యావద్గుణగణ సామగ్రిని అమోఘంగా ప్రజ్వలితం చేశాడు. ఒక చిన్న పువ్వులో ఎంతో తియ్యని తేనెబిందువున్నట్లు, ఒక చిన్న వజ్రాంకురంలో ఎన్నో లక్షల రూపాయల విలువ గుప్తంగా ఉన్నట్లు, ఈ ఒక్క అల్లాడుచు అన్న పదంలో ఎంత అనంత హాస్యం ఉందో రసజ్ఞుల ఊహాకే వదిలివేస్తున్నాను. అల్లాడుతున్నాడు అనుటచేత ద్రౌపదీ దాయ వెరచుచున్నాడనీ మోహాతిరేకం ముందుకు త్రోస్తున్నదనీ ధ్వనింపడంలేదా? ద్రౌపదిని డాయ వెరచుచున్నాడనుటచే ఆమె గాంభీర్యము ఆమె దుర్నిరీక్ష్య సాధ్వీత్వమూ ధ్వనించడంలేదా? ప్రయోగించిన పదమెంత అల్పము? ధ్వన్యమానం అవుతున్న అర్థమెంత అనల్పము? చెప్పినదానికంటే చెప్పనిది అనంతము, అది రమణీయము.

ఇక ఈ సన్నివేశంలోని మరికొంత హాస్యం చూద్దాము. కీచకుడు తన వెంబడి పడడం సైరంధ్రి గుర్తించింది. ఇది ఒక మహావిపత్తు అని అనుకుంది. రక్షించేవారెవరు? భర్తలా సమయభంగ భయబద్ధులు. ఎట్లా! అప్పటి ఆ అవస్థలో ఆమె మీద కనుపించిన లక్షణాలు ఈ క్రింది పద్యంలో కవి చెప్పాడు. "వెరవక నను జూచె వీడని యెడగలుషించిన నొండొండ వేమటలొడము, అనుచిత కృత్యంబు లాచరించు విధాత్రు బలికి నెవ్వరపాటు దోప, ఇచ్చట దిక్కులేరెవ్వరు నాకను భయమునమేన గంపంబుపుట్ట, జేయంగనేమి యుపాయంబు లేమి నాననమున వెల్లనంబు గదుర, మున్న పాంచాలిగనుగొని ...వివేకహీనుడై ...మదన వికృతియకా...దలంచి....". ద్రౌపదికి కీచకుడి వర్తనము చూచి చెమట, నివ్వెరపాటు, భయము, కంపము, వెల్లదనము కలిగాయి. ఆమె యిది ఆపద అనుకొనడంచేత కలిగిన విభావాలు. కానీ భరతాద్యాలంకారికులు చెప్పిన అష్టవిధ సాత్త్వికభావాల్లో ప్రధానమైనవి. రతి అనే స్థాయీభావాన్ని శృంగారంగా అనుభూతం చేసే విభావానుభావాదులందు కొన్ని సాత్త్వికభావాలంటారు. ఇవి నాయికయొక్క వలపును తెలిపే శరీరజన్య బాహ్యలక్షణాలయిన రసకార్యములు. వీటికి కారణమైన భావాలు మనస్సులో అగోచరంగా ఉంటాయి. అందుచేత ప్రస్తుత సందర్భంలో ద్రౌపది మనస్సులో కలిగిన ఆపద అన్న భావం కీచకుడికి గోచరంకాదు. కానీ బాహ్యలక్షణాలైన స్తంభస్వేదకంపాదులు కనుపిస్తాయి. ఇవి వలపు చిన్నెలు కూడా కనుక, వాడు వలపే అని భ్రమించి వంచితుడవుతాడు. ఒకవైపు వాడ్ని ద్రౌపది ఏవగించుకుంటూ ఉంటే, వాడి వలపును మహావిపత్తుగా భావిస్తూ ఉంటే, వాడేమో తన్ను వలచిందని భావించి నన్ను చూడు నా అందంచూడు అని ఎగబడతాడు. "మన్మథుడు ఏమయించిన పుగుడనన్ను బడయవచ్చునె ఎన్ని యుపాయములనైన", అంటాడు సైరంధ్రితో సదర్పంగా! ఇది ఎంత చక్కటి హాస్యసన్నివేశం.

అయితే ఈసన్నివేశంచేత కవిసాధించిందేమిటి? ద్రౌపదికి నాయకునిపై నెలకొన్న వలపు, అనురాగము, ఎంతగాఢమో ఎంత నిబద్ధమో ఈ వృత్తాంతం వాచ్యంగా చెప్పక చెప్పుతుంది. అంటే ఈకావ్యమండలి శృంగారరసాన్ని వ్యంగ్యంగా చెప్పి, శృంగారాన్ని వాచ్యంచేస్తే సంభవించే మొరటుతనాన్ని కవి పరిహరించాడు. అంటే ఇది రసధ్వని అన్నమాట.

ఈ కావ్యంలో నాయకుడు భీమసేనుడని కవి నిర్దేశించాడు. అది ద్రౌపది చెప్పిన ఈ క్రింది పద్యంలో ఉంది— "కొలువుపురోపల నిన్న కోప ... ... చెరిచిన ధైర్యమహిమ,

(మిగతా 7 వ పేజీలో)

సంక్రాంతి

ఇదె క్రాంతి ఇదె క్రాంతి అదిగో సంక్రాంతి
అవని గగనానవోయి క్రొంగ్రొత్త కాంతి —
చిరు బంతిపన పాడి చినుకుముత్యాలతో
పసిమిచిందే ముద్దరాలూ — పడుచు
బంతిపు వ్వది చూడు మేలూ
కొమ్మదాసరిగాలి కొనకొమ్మలా రేగి
సీతు విది యని కొసరినాడూ — జువ్వి
సీల పాటలు విసరినాడూ—
శిరసు నతియపాత విరిబంతిపువుచెండు
చేత చిరుతలు దాల్చినాడూ — హరిని
సాతాని కీర్తించినాడూ—
తమసుమసకల దారి తప్పివచ్చినయటి
మిసిమితళ్కుల పిల యెండను — సీతు
కసిరేగి వణికించెను—
ఒగరుపొగతావితో హరి వేలుకొలుపుతో
శౌరి నిలయానిలము పులకించెను — దాన
సకిలప్రకృతియు పరవశించెను—
కిన్నె వలపుల ఇళ వెన్నెలురికే కళ్ళ
ఆడపిల్లలు, మూగువాకిళ్ళ — గొబ్బి
పాట పదముల మ్రోగు రణాళా—
అలుళ్ల మరదళ్ళ హాసాల హాస్యాల
వింత వెలుగుల వెలుగు ఇళా — సాగు
కొత్తగా మత్తుగ పళ్ళా—

—శ్రీ ఇంద్రగంటి భానుమూర్తి



భోగిపండుగ సంబరం —బి. ఏ. రెడ్డి

'పెద్దమనిషి ననిపించుకుంటే చాలు'

—కాటూరి మహాకవి జీవితాశయం

శ్రీ రావకొండ నరసింహమూర్తి

1938 నుంచి— నేను శ్రీ వేంకటేశ్వరరావు గారి చల్లని నీడకు చేరుకొన్నప్పటి నుంచి—పారిశుద్ధ్యమనకడి, ప్రత్యయమనండి— ఇవి 'ముక్తి నా కక్కరలేదు—పెద్ద మనిషిననిపించుకొంటే చాలు'—అని.

శ్రీ కాటూరి వేంకటేశ్వరరావుగారు చివరి క్షణాలలో వెలిబుచ్చిన అభిప్రాయం కూడా ఇదే. 'దేశం నన్ను కవినని అంటుంది. దీనికి నేనంతగా సంతోషించను. నేను పెద్దమనిషినని నలుగురూ అంటారు. నేను కోరుకునేది అదే. నా కవితాలు ఇక ముక్తి మోక్షాలనంగతి నాకు రుచించదు. ఆ మోక్షంలో ఏముందో మనకు తెలియదు. ఐనా అది—నేనే పరబ్రహ్మనై పోవటమనిగదా — మోక్షమంటే నేనే పరబ్రహ్మనై కూర్చుని నేను నన్నే అనుభవించిపోయి—ఇంకేమీలేనప్పుడు నాకుగా నేనుభవించే దేమున్నది? కాబట్టి మన కావ్యకర్తలందర్లో ఈలోకంలో నేపుట్టాలి—అందంగా పుట్టాలి—అక్కడ కలివిడిగా పుట్టాలి — ఈ జన్మలో లాగానే — విద్వాంసుణ్ణే కావాలి — అన్నీ ఆచరించదగిన శీలవంతుణ్ణే పుట్టాలి - ఇది లేకపోతే ఏమిటన్న ఏమీ ప్రయోజనం లేదు. ఈజన్మలో నే అనుభవించే జన్మే పుట్టలేదు—ముందుజన్మకన యీ ఉన్నవాటితోబాటు అందంకూడా ఇవ్వమని—ఆ జగదంబను ప్రార్థిస్తున్నాను. ఈ లోకంలో పుట్టాలి. సుఖం దుఃఖం—అన్నీ అనుభవించాలి. సుఖమెలాగల పేక్షించదగినదో దుఃఖము అలా సర్వథా అపేక్షించదగినదే. భోజనం ఒక్క రుచిగల పదార్థంతో రుచించదు. అన్ని రుచులూ వుండాలి. జీవితమూ అంతే—నవరసభరితమై వుండాలి — లేకుంటే చేదుమేయని బ్రతుకేం బ్రతుకు?

ఇది వారిమాటలకు తాత్పర్యం. ఏమాట పలికినా వారి రుచి ఇలా వుండేది. త్రోవనే పోతూ వుండేవాళ్లం—వా రేదో చెపుతూవుండేవారు—నేనుతలవంచుకొని వింటూవుండేవాడిని. మధ్యలో 'చూచావా? ఆ మనిషిని— ఆ నడకలో ఎంతశిల్పం ఉన్నదో, ఎంత ఒయ్యార ముందో' అనేవారు. నేను తలెత్తి చూచేసరికి ఆ మనిషి మమ్మల్ని దాటి వెళ్లిపోవడం జరిగేది. చూడలేనేవాడిని. 'ఏం చేస్తున్నావు మరి— త్రోవనబోయేటప్పుడు కళ్ళుమూసుకునడిస్తే ఆ క్షణం మళ్లీ తిరిగిరాదుగదా. ఇప్పుడైనా పోయి చూచిరమ్మ'నే వారు. వెళ్లి చూసివచ్చేవాడిని. 'మీరు చెప్పినట్లు నడక బాగా వుందిగాని, మనిషి చాలా అనహ్యముగా వున్నట్లు తోస్తున్నది.' అనేవాణ్ణి. 'అయితే అనవసరంగా శ్రమపడ్డావు. నే చెప్పినంతవరకు చూచిరాక, వ్యర్థంగా కంటినంతను ఎందుకు శ్రమపెట్టావు? ఇంకా నీ కన్ను సరిగా విచ్చుకోలేదు. పక్కగా చూడటం నేర్చుకోవాలి' అనే వారు. ఇంతలో బుర్రున ప్రళయంలాగా ఓ లారీ వచ్చిపడేది. ఆ డ్రైవర్ని చూచావా? నేనే యీ జగత్తుకంతకు ప్రభువు నన్నట్లు లారీ ఎలా తోలుకుపోతున్నాడో! అనేవారు. వెళ్లబోయేవాణ్ణి. నన్ను చూచి ఆయన జాలిగా నవ్వేవారు. ఇలా అడుగడుగునా అందాలుచిమ్ముకొనే లోకంలో వారు ప్రయాణంచేస్తూ 'ఏమరి ఉండటమనేది వారి జీవితంలో— అంటే యీ పాతికేళ్లలోనూ నే నెన్నడూ చూడలేదు. వారు నిద్రలోకూడా జాగరూకులై వుండేవారు. ఇది చాలా చిత్రమైన సంగతి — ప్రతినిత్యం ప్రొద్దుటే లేచి 'రాత్రి సరిగా నిద్రపట్టలేదు' అనేవారు. ఒకమారు మరి యింతకాలం నిద్ర లేకుండా ఎలా వుంటున్నారు అని అడిగాను. 'ఏమో ఎలాగ వుంటున్నానో, నిద్ర పట్టకపోతే చుట్టలున్నాయిగా మత్తుకి' అన్నారు.

నిద్రలేకపోతే ఈయనగారి ఆరోగ్యం సరిగా ఎలావుప్పదా అని ఆలోచన కలిగి నేను చాలా పర్యాయాలు అర్ధరాత్రివెళ్లి లేచి మేల్కొని చూస్తూవుండేవాణ్ణి. ఏం? మీకూ నిద్ర పట్ట లేదా?' అనేవారు. 'మీ దయవల్ల నాకు నిద్ర బాగానే పట్టింది లెండి' అనేవాడిని.' సరే లేచిన వాళ్లం ఎలాగూ లేచాం— చుట్టకాల్చుకుందాం పెట్టు' అని నాకో చుట్ట ఇచ్చేవారు. నాకు తెలిసినంతలో చుట్టకాల్చటం వారికి దుర్వ్యసనం కాదు. అలా చుట్టకాల్చుకొని మళ్లీ పడుకునే వాళ్లం. ఎన్నిసార్లలో వారు గుర్రుకొట్టి నిద్ర పోవటం నేను చూశాను. ఈయన నిద్రపోతున్నా 'నాకు నిద్రపట్టలేదు' అన్న భావం చిరకాలంగా వాటుకు పోయిందని నా కర్థమయింది. అది మనసులో పెట్టుకొని వూరుకొన్నాను. మరో సారి రాత్రి నిద్రలేదన్నారు. అప్పు డిక సహించి—'నిద్రపట్టకపోవట మేమిటి? గుర్రు కొట్టి నిద్రపోయారు— నేను చూశాను' అన్నాను. 'నిజమా, ఏమిటో మేల్కొని వున్నట్లే ఉండేది' అన్నారు.

నేను తెలుసుకోగలిగినంతలో వారు నిత్య జాగరూకులై వుండేవారు. నిద్రలోకూడా వారి మనస్సు పనిచేస్తూనే వుండేది. నిద్రలో మనస్సు పనిచేయుట మంటే కొందరికి చిత్రంగా తోచవచ్చు. ఆ మనస్సుకున్న అంతస్సునుబట్టి అస్థితి వుంటుంది. పగటివేళ ఆలోచించిన విషయాలు ఒక పరిష్కారానికి రాకపోతే రాత్రి పడుకొనేటప్పుడు ఆ పరిష్కారమార్గం — మనస్సుకు వదిలేసి నిశ్చింతగా పడుకోవాలి. మేలుకువగా ఉన్నప్పుడు — ఆలోచనకు ఇంద్రియ విషయమైన యీ జగత్తు — ఉపకరించినట్లే ఒకప్పుడు అడ్డుకూడా రావడం కద్దు. నిద్రలో ఈ అడ్డు వుండదు. అందుకని బాగా ఆలోచిస్తుంది. కొందరు నిద్రలోనే పద్యాలు అల్లుతారు— నిద్రలేచి వాటిని కాగితంమీద ఎక్కించుకొంటారు. మేల్కొని వ్రాసినప్పటి పద్యాలు కూడా కొన్ని నిద్రలో వ్రాసినట్లవిలాగే వుంటాయి. అంటే—పద్యం ఎత్తుకోవటం, వ్రాయటం—ఏమి వ్రాస్తున్నాడో వ్రాసేవానికే తెలియదు. వ్రాత పూర్తి అయ్యాక తనపద్యంతానూ పైవాడుచదివి తెలుసుకున్నట్టే వ్రాసినవ్యక్తికూడా చదువుకొంటాడు. శ్రీ వేంకటేశ్వరరావుగారు 'పౌలస్త్యహృదయం' యీ స్థితిలోనే వ్రాశారు. ఎవరో ఒక నవయువకుడు కొన్ని పద్యాలు వ్రాసి పంపాడట—కాస్త సరిచేసి పెట్టమని. మొదటిపద్యం ఆయువకుడి—సురుగుల్ గక్కుచు—అని ప్రారంభమైందిట. వేంకటేశ్వరరావుగారు ఆ పద్యాలు చదివారట. వాటిని దిద్దుదామని మొదలుపెట్టే — సురుగుల్ గక్కుచు— సూర్యుసుండడుల్ మిన్నుల్ ముట్ట నొక్కున్నమ్మడిన్ — అంటూ ఏదో క్రొత్తపద్యం ప్రారంభమైందట. ఇదేదో క్రొత్తపద్యం వస్తూవుందని వ్రాస్తే—నాలుగైదుపద్యాలువచ్చాయట. ఏమి టిలా వస్తున్నాయి? వీటికి కొన ఎలా తేలుతుందో చూదామని మళ్లీ కొన్ని పద్యాలు వ్రాశారట. అప్పటికీ రాబోయే కొన యేమిటో వారికి తెలియలేదట. సరే ఏవో మంచి పద్యాలే వస్తున్నాయిగదా వ్రాద్దాం—ఏంజరుగుతుందో చూద్దాం— అని వ్రాయటం మొదలుపెట్టారు. చివరికి ఇప్పుడు మన కందరకూ తెలిసిన ఉత్తమరచనఅనుకొంటున్న 'పౌలస్త్యహృదయం' ఉదయించింది. తీరా అన్నీ పద్యాలూ చదువుకొంటే వారికే ఆశ్చర్యం కలిగిందట. ఏమిటిది— ఇలా వచ్చింది? చిత్రంగా ఉన్నదే — అనుకొన్నారట.

ఈ రచనలో మరొక చిత్ర మేమంటే యీ పద్యాలు ఒక్కరోజున ఏకబిగిలో కూర్చుని వ్రాసినవి కావు. అప్పు డో నాలుగు, అప్పు డో నాలుగూ వ్రాసినవి. చివరి పద్యం వ్రాసేవరకు పూర్తి అయిందనిగానీ — ఇది ఇలా పూర్తి అవుతుందనిగానీ, ఇందులో ప్రతిపద్యం ఇది అనిగానీ— వారికీ తెలియదట.

మనం పగటివేళ మేల్కొని నిత్యకృత్యాలు సాగిస్తున్నప్పుడుకూడా మనస్సు మేల్కొని వుంటుందనే నమ్మకమేమీ లేదు. అది నిద్రపోతూనే వుండవచ్చు. కనుకనే మనం చేసే పనులలో యీ తబ్బిబ్బులు వస్తూఉంటాయి. నిద్రలో తనకు తాను మనసు మేల్కొని తన పనిని తాను చేసుకుపోయినట్లే మేల్కొని ఉన్నప్పుడు కూడా మనస్సు తనకు తాను మేల్కొనటమనే స్థితి ఉంటుంది. ఆ స్థితిలో మన మేమి చేయబోతామో — లేక మన మనస్సు ఏమి చేయబోతున్నదో మేల్కొనిఉన్న మనకే తెలియకపోవచ్చును. అలాంటిస్థితిలో ఉండి శ్రీ వేంకటేశ్వరరావుగారు పౌలస్త్యహృదయంరచించారు. ఇదిఉదాహరణకు పౌలస్త్యహృదయంనాటిసంగతి ముచ్చటించా ననుకోండి. కాని వా రెల్లప్పుడూ జాగరూకులై ఉండేవారు. నాకు నిద్రపట్టదు అని వా రనుకోవడానికి కిదే తాత్పర్యం. సదా జాగరూకులై ఉండే వేంకటేశ్వరరావుగారునిరహంకారులు కావడంచేత నాకు నిద్రపట్టదనే భ్రమలో ఉండేవారు. మనస్సు ఇంతగా పని చేసినా — నేను సోమరి — అనుకునేవారు. 'మా వేంకటేశ్వరావ్ సోమరి' అని ఒకరిద్దరు వారిమిత్రులు అంటూఉంటే కూడా నే విన్నాను. విని నవ్వుకొనేవాణ్ణే అంతకంటే నే నేమి చేయగలను?

వారి కప్పుడప్పుడు ఒక కల వస్తూఉండేది. వా రో మహాకావ్యం వ్రాశారట. అది అందరికీ వినిపించేవారట. ఒక్కొక్కనాడు తెల్లవారి లేచి చాలా బాధపడుతూ ఉండేవారు. ఏమి టలాఉన్నారని అడిగితే — మళ్లీ ఆ ప్రాతకల వచ్చిందయ్యా చాలా అద్భుతమైనపద్యాలు — చాలా గొప్ప కావ్యం — ఒక్క పద్యమైనా జ్ఞాపకం వస్తుందేమో అని మథనపడుతున్నాను. పోనీ ఆ కథ జ్ఞాపకం వచ్చినా చాలు — కావ్యం పూర్తిచేసే వాణ్ణి — మహాకావ్యం వంటి ఆ మధురస్మృతి తప్ప మరేమీ గుర్తు రావడం లేదు—అని బాధపడేవారు. ఇలా ఆ స్వప్నం ఎన్నిమార్లు వచ్చిందో కాని ఏం లాభం? అది రూపరహితమైన మధుర స్మృతిగానే వుండిపోయింది. బహుశః ఈ స్మృతి లేక ఈ స్వప్నం మనస్సుకు వెనకవుండి లేక మనస్సుయొక్క నిర్గుణస్థితిలోనిదై యుండాలి. అంతగా సదా జాగరూకులై వుండే ఆ వ్యక్తికి ఆ స్వప్నం బహిర్గత మెందుకు కాలేదు? అని ప్రశ్నించవచ్చు. నాకు అర్థమైనంతలో అది కావ్యముకాదు, ఏమీ కాదు. వారుకావ్యం కావ్య మన్నది — యీ జగత్తే — ఈ జగత్తే వారికలా మహాకావ్యమైందరిగా దర్శన మిచ్చేది. ఈ జగత్తంటే వారికుండే ప్రీతి అటువంటిది. ఈ జగత్తంటే మీ కింత ప్రీతిగదా మరి యీ జగదీశ్వరుడో, వాళ్లే గురించి ఏమీమాట్లాడరేం అని అడిగాను వో మారు. ఇదో వెర్రిప్రశ్న వేశావు? జగదీశ్వరుడూ, జగత్తూ అని రెండు వేరు వేరుగా లేవు. రెండూ ఒకటే. ఈ కనిపించేది ఇంకా వేరే ఎక్కడో, ఏదో వుందని అనుకొంటున్నావా? ఇంత సౌందర్యం —ఇంతరౌద్రం— ఇంత బీభత్సం — ఇదంతా భగవంతుడు కాకపోతే మరేమిటి?

ఒకప్పుడు శ్రీముట్నూరు కృష్ణారావుగారు మౌనముద్రలోంచి కళ్ళు విప్పి — వేంకటేశ్వరరావుగారూ, జగన్మోహిని అంటే ఏమిటి? అన్నారట. వెంటనే వేంకటేశ్వరరావుగారు—యీ జగత్తే మోహిని — అన్నారట. పంతులుగారు చాలా ఆనందపడి —అవును, అదే దాని కర్థం— అన్నారు. ఈ ప్రశ్న సమాధానాలు లిప్తలో జరిగిపోయాయి. ఇంతలో వేంకటేశ్వరరావుగారు తేరుకొని —తాము చెప్పిన అర్థానికి తామే తెల్లబోయి, తమలో తామే ఆశ్చర్యపడ్డారట. వారూ ఆ పదాన్ని యీ అర్థంతో ఎన్నడూ మననం చేయలేదట. నిజానికి పదానికి అర్థంచెప్పేది అనుభవంగాని, వ్యాకరణమూ నిఘంటువూ కాదుగదా! కనుకనే కొన్ని శబ్దాలకు మనం సరియైన అర్థం చెప్పలేము. నిజానికి ఏ శబ్దానికైనా అర్థం చెప్పడం కుదిరే పని కాదు. కనుక, మనస్సులో వున్న అనుభవాన్ని ఏదో కొంత స్ఫురించే మరో శబ్దాన్ని చెప్పి తృప్తిపడుతూ వుంటాము. ఇంతకూ శ్రీ వేంకటేశ్వరరావుగారి మనస్సులో ఈ జగత్తు ఎప్పుడూ మోహినిగానే దర్శనమిస్తూ వుండేది. కనుకనే 'ముక్తి నా కెందుకులే—పెద్దమనిషి ననిపించుకొంటే అంతే చాలు!' అనేవారు.

చివరి రోజులలో ఆప్తులు చూచిపోవడానికి వస్తే వారు రెండు మూడు పర్యాయాలు ఏడ్చిన సందర్భాలుకూడా వున్నాయి. వారు కంట తడి పెట్టుకోగా నే నెన్నడూ చూడలేదు. 'ఆ దేమిటండీ వేంకటేశ్వరరావుగారూ, అన్నీ తెలిసికూడా మీ రిలా భయపడుతున్నా రేమిటి?' అని ఎవరో అన్నారు. వారు కొంచెం తమాయించుకొని — ''నేను చనిపోతున్నానని భయం కాదు, మృత్యువంటే ఏమిటి? పరమేశ్వరుడే—ఆయన ఇప్పుడు మృత్యువై పరమభయంకరుడై నా దగ్గరకు వస్తున్నాడు — తండ్రి — నా తండ్రి — భయంకరమృత్యురూపుడై నన్ను సమీపిస్తున్నాడు — మరి భయంకాదా — ఆ రూపం చూడలేకుండా ఉన్నా' నన్నారు.

చివరి క్షణాల్లో ఇట్టి పరమభయంకరమైన మధురాతిమధురానుభవానికై శ్రీ వేంకటేశ్వరరావుగారు చాలా సాధనచేసినట్లు కనిపిస్తుంది. పౌలస్త్యహృదయంలోని యీ పద్యం గమనించండి.

''ప్రియదర్శనుడై శ్రితుల క
భయముద్ర ధరించు సర్వభద్రుని భయవి
స్మయకారి విలయనిమయూ
ద్భయభావ మ్మన్యదుర్లభము వే గెందున్.''

చుట్ట—శ్రీ వేంకటేశ్వరరావుగారికి దుర్వ్యసనం కాదని అన్నాను. దుర్వ్యసనం కాక మరేమిటని ఎవరైనా అనవచ్చు. శ్రీ వేంకటేశ్వరరావుగారి చెలిమి నెరపేతీరు చాలా చిత్రమైనది. ఏ కారణం చేతనైనా కానివ్వండి — ఒకమారు ఒకరితో స్నేహంచేయటమనేది తటస్థిస్తే ఆ స్నేహాన్ని ఆ చేసినప్పటిస్థాయికి తగ్గకుండా నిలుపుకొంటూ పోవటమే వారి కిష్టంగా ఉండేది. ఈ ఇష్టం వారి సహజగుణమో, సిద్ధాంతమో అది నేను చెప్పలేను. కొందరితో, లేక కొన్నిటితో వారు సాహచర్యం ఏర్పరచుకొన్నారు. అందులో చుట్ట ఒకటి. ఈ చుట్ట వారి కెలా అలవడిందో చెప్పినారు అలవడింది — చుట్టపెట్టె వేంకటేశ్వరరావుగారికి సలు మక్కువ ఎట్టిదో మనవి చేస్తాను:

నిద్ర పట్టనివని వా రనడం — ఇందుమూలంగా నిత్యమూ జరుగుతూ వుండేది. ఒకనాడు నేను—నిద్రపట్టదంటారుగదా, యీ చుట్ట కాల్చటంవల్లనేమో? 'పోనీ మా నేయరాదా?' అన్నాను. అనాలోచితంగా 'చుట్ట విడిచిపెట్టనా?'— అని నావేసి తీక్ష్ణంగా చూచారు. కనుబొమలు ముళ్ళుపడ్డాయి. అంతలో ఫక్కున నవ్వుతూ— 'విడిచిపెట్టి? ఆ తరువాత ఏం చెయ్యాలి? ఈ వయస్సులో ఏ సాహచర్యం చూసుకొని చుట్టను విడిచిపెట్టను? ఎవరైనా మంచి భోజనం పెట్టినా విశ్వనాథ సత్యనారాయణలాగా ప్రభువనై అనుభవించలేనుగదా — ఇహ భోజనమే సత్యంలాగా తినే నేను ఇంకొకటీ ఏ మనుభవించగలను?'—అన్నారు. మరెన్నడూ నేను చుట్టమానమని వారితో అనలేదు. అలా అనటం వారిపట్ల అపచారం చేసినట్లే అనుకొనేవాణ్ణి.

ఏనాడైనా చుట్ట లెక్కువ కాల్చాలని వారికి తోస్తే చుట్ట చుట్టుకొని చేప్పతో పట్టుకొని అలాగే గంటలతరబడి వుండిపోయేవారు. చుట్టతో వారు నెరపిన సాహచర్యం అట్టిది. చిట్టచివరి రోజుల్లో — జోగినాథంగారు లంకచుట్టలు పంపించారు కాకినాడనుంచి. రోజుకి రెండూ మూడూ అవి కాలుస్తూ వుండేవారు. మెల్లగా రోజుకి ఒకటి కంటె ఎక్కువ కాల్చలేని స్థితి వచ్చింది. చుట్ట ముట్టించుకొనే ఓపిక లేదు. నే నక్కడే వున్నాను — 'అయ్యో అంటులో మన జోగినాథం పంపిన చుట్ట లున్నాయి — ఒక టివ్వం' డన్నారు. ఇచ్చాను. ఇచ్చి, నిప్పుపుల్ల గీచి ముట్టించాను. సగంవరకు కాల్చేశారు. నిరసించుస్తుందేమోనని నేను లోలోపల భయపడుతున్నాను. ఇంట్లోవాళ్లకి భయం వేసింది. కాని మానమని చెప్పే సాహసం ఎవరికీ లేదు. నేను చివరికి—'ఇంకా కాలుస్తారా?'—అన్నాను. 'పారెయ్యనా అయితే —అని పారవేసి ఒక నిట్టూర్పు విడిచిపెట్టారు. ఇది జరిగిన నాలుగురోజులకే ఆ ఒక్కచుట్టా కాల్చే స్థితికూడా లేపోయింది. చివరిసారిగాచుట్టకాల్చిపారవేస్తూ డగ్గుత్తికతో— 'సలభై అయిదు సంవత్సరాల సాహచర్యం యీ నాటితో విడిచిపెట్టేస్తున్నాను' అని చుట్ట జారవిడిచి అటు తిరిగి పడుకొన్నారు. ఆ సమయంలో వారి మనస్సాగరంలో ఏ పోతుకదడు లేచిందో వారికే తెలియాలి — సుకుమార హృదయులకే తెలియాలి. జీవితంలోనైనా వారు నెరపే సాహచర్యం మట్టిది.

శ్రీ వేంకటేశ్వరరావుగారు ఏదైనా గంభీరమైన విషయం చెప్పినప్పుడు విని వూరుకోవటమే తప్ప వెంటనే ఉపప్రశ్నవేసి విషయాన్ని సాగదీయడమనే అలవాటు నాకులేదు. అంతేకాదు, ఇది వారి సమక్షంలో మాత్రమే. వా రేమి చెప్పినా దీన్ని ఇంతవరకు మననం చేసిగాని తరువాత సంగతి ఆలోచించగూడ దనుకొనేవాణ్ణి. వృథాగా వాగ్వ్యయం చేసే అలవాటు నాకు చాలా వుంది కాని, వారి సమక్షంలో మాత్రం సంయమంతో వుండేవాణ్ణి. అది వారి ప్రభావమే కావచ్చు. ఒకొక్కప్పుడు పదేసి నిమిషాలు నే నేదో చెప్పుకొనిపోతే వారొక్కమాటతో నాసుదీర్ఘప్రశ్నలోని సారం చెప్పి అదిమాటలో సమాధానం చెప్పివూరుకొనేవారు. నాకు సిగ్గు ముంచుకొచ్చేది. అది వారు కనిపెట్టి గురుముద్ర విడిచిపెట్టి మిత్రుడుగా మాటలు మొదలుపెట్టేవారు. ఆ స్థితి — సాగరుడు నదులకు తన హృదయంలో చోటు చూపించినట్లు వుండేది. అదొక విచిత్రమైన అనుభవం. నిత్యజీవితంలో వారు రుచిచూపే ఇట్టి మధురానుభవాలు క్షణికమైనవిగా వుండేవి కావు. వాటిని కొన్నిరోజులు నే నల్లాగే అనుభవిస్తూ వుండేవాణ్ణి — దీనివల్ల ఏం జరిగిందంటే జీవితంలోని జిడ్డుతీసి ఎలా ఉంటుందో తెలియుటమే కాక, ఆలోచనలో ఎడతెగని భావధార, తైలధార వంటిది ఏర్పడ్డది. అటువంటిదే ఒకానొక ధారణకూడా ఏర్పడింది. తత్ఫలితంగా జరిగిన ఉపకారం ఇంతని చెప్ప నలవికానిదైంది. రామాయణం వంటి బృహద్గ్రంథాలు ఒక్క నిమిషంలో చదువుకోవలసినవేగాని ఒక నిమిషంలో చదువుకొనేందుకు సాధ్యపడేవి కావు. నిష్ఠ వదలిపోతే అంతవరకు చదివిన కావ్యంలోనివిమాధుర్యం హృదయంలో స్పందనంగా నిలవక స్మృతిగానే నిలుస్తుంది. మధురస్పందనం రసానుభవానికి త్రోవచేస్తుందిగాని — స్పందన స్మృతికి ఆ శక్తి వుండదు. శ్రీ వేంకటేశ్వరరావుగారి అనుగ్రహం వల్ల నిరంతరానుభవధార నాలో ఏర్పడి, యీనాడు రామాయణం వంటి కావ్యం సగం చదివి తిష్ఠ కుదరక మిగిలినది ఏ నెలకో రెండు నెలలకో చదివినా ఆ అనుభవధార అలాగే నిలచివుంటూ వుండడమనేది జరుగుతున్నది. అయితే, చేతకాక, నేను నిష్ఠ విడిచిపెట్టుకొంటే పరమేశ్వరుడు కూడా నన్ను ఉద్ధరించలేడుగదా! ఇహ పోతే భావనాధారవల్ల మరొక పని జరుగుతూ వచ్చింది. ఈనాడు వేంకటేశ్వరరావుగారిని ఏదో అడిగి తెలుసుకొన్నా ననుకోండి. మళ్ళీ ఏ సంవత్సరానికో—అయితే ఆ తరువాయి ఏమంటారు?— అని నే నడగటం — ఆ విషయాన్ని ఆ క్షణం వరకూ మాటాడుతున్నట్లు వారు సమాధానం చెప్పటమూ కూడా జరుగుతూ వుండేది.

'జగన్మోహిని' అనే మాటకు వారు అర్థం చెప్పిన రెండుమూడుసంవత్సరాలకు నేను—సరే జగన్మోహిని అంటే ఏమిటో చెప్పారు. మరి మృత్యువుతరువాతఈజీవిసంగతిఏమవుతుందో— అన్నాను—'ఏముంది? స్వర్గ నరకాలకు పోవటమే' అన్నారు. స్వర్గానికో,నరకానికో పోతా డంటారా? అని నే నడుగుతూవుంటే — కాదు, స్వర్గనరకాలకే పోతాడు — అన్నారు. నా కర్థం కాలేదు. ఏమనాలో తోచక ఆలోచిస్తూ వుంటే మళ్ళీ వారే మొదలుపెట్టి — నా కర్థమైనంతలో స్వర్గనరకాలంటూ రెండులోకాలు ఎక్కడో లేవు. మన మనస్సులోనే వుంటాయి. ఎవరికి వారే సృష్టించుకొంటారు. పెద్దలు చెప్పినట్టు అవి మన సత్కర్మలకూ దుష్కర్మలకూ ఫలితాలే. మనం సదాలోచనలూ దురాలోచనలూ విడవిడిగా చేయటంలేదు గదా. అవి ఒకదానిలో ఒకటి పెనవేసుకొని తిలతండులన్యాయంగానో, క్షీరనీరన్యాయంగానో ఉంటాయి. శరీరం ఉన్నంతకాలం మన స్థితి యిది. ఈ శరీరం పోయిందంటే కుసంస్కారాలుగాని సుసంస్కారాలుగాని పెంచుకొనే ఆధారంపోతున్నది. వీటికి ఆలంబనమైన జగత్తూపోతుంది. ఇహ మిగిలేది మనస్సు. ఇది శరీర మున్నంతకాలం మనం ప్రోగుచేసి పెట్టుకొన్నమంచి చెడుల ముద్ద. దీన్నే మీరు పెద్దలు చెప్పిన సూక్ష్మశరీరస్థితి అని అంటే నా కేమీ అభ్యంతరం లేదు. యీ స్థితిలో అంటే — శరీరమూ, జగత్తూ లేని యీస్థితిలో కొత్తగా సంపాదించేది ఏమీ వుండదు. ఇదొక స్వప్నం వంటి స్థితి. స్వప్నంలో మనం అందులో ఉన్నదాన్ని మహాకావ్యమై అనుభవించి పూలుకోపడును అనుభవాతమనుభవిస్తున్నదన్న సుఖంగానీ లేదని తోసివేసేశక్తి ఉండదు. నాకొక్క అనుభవానికి తెచ్చుకొనే శక్తి వుండదు. అప్పటి ఆ నిస్సహాయ స్థితిలో శరీరంవున్నప్పుడు చేసిన పనులూ ఆలోచనలూ సమస్తమూ చివరికి భావమయములై నిలిచిపోతాయికదా. మనస్సంటే అదేగా — ఇంకేముంది? ఆ మనస్సు అంటే, ఆ సంస్కారాలన్నీ రూపెత్తి బొమ్మల్లాగ కదిలిపోతాయి — ఒక్కమాటలో శరీరం వుండగా మనం బ్రతికిన బ్రతుకంతా ఒకే ఒక మహాకారమై ప్రత్యక్షమవుతుంది. అది అనుభవించు నువ్వు. అంతే— అన్నారు.

అది విని కొయ్యబారిపోయాను నేను. కొంతసేపటికి తేరుకొని ఇంతకన్నా పురాణాల్లో చెప్పిన స్వర్గనరకాలే మంచివేమో — ఇది చాలా భయంకరమైన స్థితి — జీవితమంతా సత్కర్మమయమైతే బాధలేదుగాని— దుష్కర్మల ప్రోవయితే ఇహ నేనాలోచించలేకపోయాను. ముచ్చెమటలూ పోశాయి.

ఇప్పటికీ ఆ ప్రసంగం తలుచుకుంటే సర్వేంద్రియాలూ కంపించిపోతాయి. చివరికి వారే కల్పించుకొని —'కనుకనే బ్రతికిఉన్నంతకాలం మంచివాళ్ళమై బ్రతకాలి. శీలవంతులమై బ్రతికితే ఇక్కడా సుఖం అనుభవించవచ్చు. శరీరం

[మిగతా 6 వ పేజీలో]

'వీణావాణి' —కృపావతి

చేతి పనులు

ఈ క్రింది రోగాలకు, సులభంగా చేసే ఏర్పాట్లు చేతిపనులు పుస్తకంలో ఉన్నాయి.

ఉబ్బస్సు	ఆకరాలు	[illegible]	బలహీనతకు
సెగట్లు	గాబుకలు	రక్తాన్నాపేని	అతిమూత్రం
పోటేడు	[illegible]	దంతపెప్పులు	అజీర్ణానికి
హేరాయిలు	వాత్సీషులు	మూలశంఖకు	విషాల విరుగుళ్లు
అగరొత్తులు	పొడరుస్నోలు	గుండెజబ్బుకు	వాత పైత్యాలకు
సెరాలు	మొటిమలకు	శరీర నొప్పులు	ఇంకా చాలా రకాలు

చేతిపనులు ధర రూ. 3—50. పోస్టుఖర్చు ఉచితం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే వి. పి. పోస్టులో మీకో పుస్తకం పంపబడును.

దగ్గులు ధిక్కరింపజాలనిది
'ZEPHROL'
Trade Mark Brand
'జెఫ్రోల్' కాఫ్ సిరప్
నిర్మాతలు మే అండ్ బేకర్ లిమిటెడ్
డిస్ట్రిబ్యూటర్లు మే అండ్ బేకర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • గౌహతి • మద్రాస్ • న్యూ ఢిల్లీ

మీకు నమ్మకమైన నీలగిరితైలం కావాలంటే
కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది

స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు

లోధ్ర
కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

శూలహరిణి



పరిణామశూలలకు (లేక) కడుపు నొప్పులకు
వ్యాధి లక్షణములు: గర్భగోళములోను, పెన్నెముక యందును బిగిసిన రాని నొప్పి—గురిడెభాగములోమంట, పేగులుఅరుచుట-కడుపుబ్బరము - పులితేపులువెక్కిళ్ళు—వాంతులు —మలబద్ధకం ఈ లక్షణములు ఉండును. పై వ్యాధి ఎన్ని సంవత్సరాలనుంచి యున్ననూ, ఎంత సోడావుప్పు సేవించి యున్ననూ బాగు అగును. ఆపరేషను అవసరం లేదు. 15 రోజుల ఔషధం రు 20 లు అగును. ముందుగా రు 5—లు అడ్వాన్సు పంపవలెను.
పి. సుబ్రహ్మణ్యం,
అనుభవ వైద్యశాల,
నెల్లూరు - 2.
ఫోన్: 71



బ్రిందావన్
డబుల్ రిఫైన్డ్ ఎడిబుల్ ఆయిల్
రవి వెజిటబుల్ ఆయిల్ ఇండస్ట్రీస్
దావణగెరె

ఆల్కా
నల్ల టూత్ పౌడర్
— ఒక ఆయుర్వేద ఉత్పత్తి —
మెరిసే తెల్లని ఆరోగ్యవంతమైన పళ్ల కోసం
ఆల్కా నల్ల టూత్ పౌడర్ పళ్లను శుభ్రపరచి, మరకలను నిర్మూలించును. మీ పసుపుపచ్చని పళ్లు తెల్లబడి మీ నోరు రోజంతా తాజాగా పరిశుభ్రంగాను వుండును. ఆల్కా పెరిగే పిల్లలకు మంచిది—అది వారి పళ్లను గట్టిపరచును. మీ పిల్లలు ఆల్కాను విడువక వాడుచున్నారంటే వారు పెద్దవారైనప్పుడు వారికి పళ్ల చిక్కులు కొద్దిగానే వుండును. నేడే ఒక సీసా కొనండి. ఉదయం, రాత్రి వాడండి. మరి కొద్ది కాలంలోనే అద్భుతాలను గమనించండి.



ఆల్కా నల్ల టూత్ పౌడర్
— ఒక ఆయుర్వేద ఉత్పత్తి —
అఫారి ఫార్మసూటికల్స్ లిమిటెడ్
స్టేషన్ రోడ్, అహమదనగర్

నటుడుగా నేను

శ్రీ ఎస్. వి. కృష్ణమాచార్యులు

నాకు తెలిసి ఆవినటులకు మహోజ్జ్వల దినాలు! అంటే, నాకు ముందున్న వారింకా గొప్పదినాలు చవిచూచారు. నేను రంగస్థలాని కెక్కిన రోజులలో వీధిభాగవతాలలోతప్ప పురుషుడు స్త్రీపాత్ర ధరింపరాదని ఒక ఆంక్ష వుండేది. ఒకవేళ ఎవరైనా ఆ 'దుర్మార్గపు' పని చేశాడా, వాణ్ణి వెంటనే సంఘంలో వెలివేసినంత పని చేసేవారు. అతడితో సంక్తిభోజనానికి కూర్చోడానికి కెంతో సంకోచించేవారు కూడా!

అప్పట్లో నా జన్మస్థలమైన నెల్లూరులో మా మేనమామ కీ.శే. ఎస్. వరదాచార్యులు, శ్వశురవర్యులు, కీ.శే. ఎస్. సింగరాచార్యులు, బి.ఏ., బి.ఎల్.,—వీరలు శ్రీ ప్రోగ్రెసివ్ యూనియన్ తరపున కీ.శే. శ్రీ ధర్మవరం కృష్ణమాచార్యుల వారి నాటకాలను ప్రదర్శిస్తూ వుండేవారు. వారికి పోటీగా శ్రీ ఆంధ్ర భాషాభిమాని సమాజం వారు కీ.శే. శ్రీ వేదం వేంకటరాయశాస్త్రులవారి ప్రతాపరుద్రీయ, శాకుంతలాది నాటకాలను ప్రదర్శిస్తూ వుండేవారు. కీ.శే. కే. దొరస్వామి అయ్యంగారి వేషధారణ నన్ను ముగ్ధుణ్ణి చేసింది. కీ.శే. సరస్వతి రంగస్వామిఅయ్యంగార్ కూడా ఆ సమాజంలోనుంచే గొప్ప నటుడుగా ఉద్భవించారు.

ఇవన్నీ చూచినప్పుడల్లా నేనూ ఒక నటుణ్ణి కావాలని ఎంతో ఆశపడేవాణ్ణి. నా హైస్కూలు విద్యార్థి దశలో మూలంగనాయకులపేట యంగ్ మెన్స్ అసోసియేషన్ వారు 'మర్చెంట్ ఆఫ్ వెనిస్' వేశారు. ఆ నాటకంలో నేను గ్రేషియానో పాత్ర ధరించాను. బహుశా అదే ననుకుంటాను నా రంగస్థలనటజీవితానికి నాంది. సభాముఖాన అవకాశము దొరికినప్పుడల్లా ప్రార్థన పద్యాలు శ్రావ్యంగాచదువుతూవుండేవాణ్ణి. 1991—12 సం. లో మా అసోసియేషన్ వార్షికోత్సవ సందర్భంలో ప్రతాపరుద్రీయనాటకంలో 'విద్యానాథ' పాత్రను అభినయించి, మెప్పుబడశాను. తర్వాత 1912—13 సం. లో 'పారిజాతాపహరణం'లో 'రుక్మిణి'పాత్ర ధరించాను. 1913, 14, 15 సం.లలో నేను గుంటూరు ఏ. ఇ. ఎల్. ఎం. కాలేజీలో ఇంటర్‌మీడియట్ చదువుతుండేవాణ్ణి. అప్పట్లో కీ.శే. శ్రీ హరిప్రసాదరావు గారి 'హరిశ్చంద్ర' నాటకాన్ని చూచి మైమరచిపోవడం కద్దు. అంతేకాదు, ఆ నాటకంమీద ఒక రకమైన అభిమానం, హరిశ్చంద్ర పాత్రతో తాదాత్మ్యం ఏర్పడ్డాయి. నేనుకూడా హరిశ్చంద్ర పాత్ర ధరించి పేరు ప్రఖ్యాతులు గడించాలని ఎంతో ఉవ్విళ్ళూరుతూ వచ్చాను. నా సహాధ్యాయులైన కీ.శే. పిల్లలమర్రి సుందరరామయ్య విశ్వామిత్రుడుగా, కీ.శే. శ్రీ బెల్లంకొండ సుబ్బారావు నక్షత్రకుడుగా నా ఆశయాని కెంతో చేయూత నిచ్చారు. కాని, నా ఆశయం నెరవేరడానికి ఇంకా సమయం రాలేదు. ఆ రోజుల్లోనే గుంటూరులో మా ప్రిన్సిపాల్ కీ.శే. డాక్టర్ జె. రాయ్ స్టాక్‌గారి … 'జూలియస్ సీజర్'లో కేషియస్ పాత్ర ధరించి వారి ఆశీర్వాదానికేగాక పౌరులమన్ననలకు కూడా పాత్రుడనయ్యాను. ఆ కాలంలోనే బెజవాడలో బళ్ళారి వరద వినోదిని సభవారి 'ప్రహ్లాద, కృష్ణలీల' నుచూచాను. ఈ ప్రహ్లాద నాటకాన్నే నెల్లూరులో ఎండాకాలపు సెలవలకు వచ్చియుండి కీ.శే. శ్రీ రావిప్రోలు సుబ్రహ్మణ్యం, కీ.శే. శ్రీ కె. శ్రీనివాసాచార్యులు నటించగా చూచాను. శ్రీ రావిప్రోలు హిరణ్యకశిపుడు. శ్రీ శ్రీనివాసాచారి లీలావతి. వీరల నటన నన్ను విస్మయభ్రాంతుణ్ణి చేశాయి. నాటక కళాభ్యాసానికి నన్ను బాగా పురిగొల్పాయి.

రాఘవాచారి "పఠాన్"

గుంటూరులో ఇంటర్‌మీడియట్ పూర్తిచేసి నెల్లూరుకు వచ్చేశాను. వచ్చినప్పటినుంచి నా మనసంతా నాటకకళమీదనే సంపూర్ణంగా లగ్నమైపోయింది. అందులోనూ హరిశ్చంద్రుడి మీదనే. నా శరీరాన్నీ, ఆత్మనూ హరిశ్చంద్రుడు ఆవరించాడు. రంగస్థలంమీద అవతరించడానికి సమయం ఎదురుచూస్తున్నాను. ఇలాంటి సందర్భంలో నెల్లూరులో కీ.శే. కళాప్రపూర్ణ బళ్ళారి టి. రాఘవాచార్యులవారి 'విజయనగర పతనము' అనే నాటకాన్ని చూడటం తటస్థించింది. కడపటి రంగంలో 'పఠాన్'గా ఆచార్యులవారు చూపిన భావోద్రేక సంఘర్షణ చూచి, నేను ఒట్టి పిచ్చివాణ్ణైపొయ్యానడం అతిశయోక్తి కాదు. వారి నటన సామాన్యప్రేక్షకులకు బోధపడలేదు. భావోద్రేకసంఘర్షణ ఫలితంగా ఉన్మత్తత ఏర్పడటం ఒకటి, ఉన్మత్తుడై యుండికూడా ఉద్రేకపూర్వకంగా నటించడం మరొకటి. నెల్లూరువారు యుగంధరుడి పిచ్చికేలలవాటు పడినవారు. కాబట్టి ఆచార్యులవారి 'పిచ్చి' వారికి నచ్చలేదేమో! కానీ, షేక్‌స్పియర్ నాటకముల వాసన గలవారే యిట్టి నటనలో గొప్పతనాన్ని గ్రహించగలరు. ఆ అదృష్టం నాకు కాస్త అబ్బినందని చెప్పడానికి గర్విస్తున్నాను.

ఆ తర్వాత నెల్లూరు సుజన వినోదిని సభవారు ప్రదర్శించిన 'ఒథెల్లో' నాటకంలో నేను 'ఇయాగో' పాత్ర ధరించి రసికజనాభిమానం సంపాదించుకున్నాను. తెలుగు నాటకాలలో చిన్న చిన్న పాత్రలే దొరికితే మహాప్రసాదమని, వాటినే స్వీకరించేవాణ్ణి. ఇదిట్లు ఉండగా, ఉద్యోగరీత్యా నన్ను కావలికిమార్చారు. కావలిలో అచిరకాలంలోనే నాకు మిత్రులుగా మారిన కీ.శే. దొడ్ల రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి సోదరులు, కీ.శే. చివుకుల సీతారామయ్యగారు, శ్రీయుతులు కాకాని చిన్నసుబ్బన్నగారలు, చిత్రనళీయంలో 'నల'పాత్ర ధరించమని నన్ను చాలా దూరం ప్రోత్సహించారు. వారి ఆదేశానుసారం నేను 'నలుడు' గా రంగస్థలమెక్కి, ఆ పాత్రకు జీవం పోశాను. ప్రేక్షకుల మన్నన కెంతో పాత్రుణ్ణి అయ్యాను.

అప్పట్లో నేను 'సాల్టు అండ్ ఎక్సైజు డిపార్టుమెంటు'లో గుమాస్తాగా పనిచేస్తూండేవాణ్ణి. కావలికి వెళ్ళిన నలుగురితో పరిచయం చేసుకునే లోపలే నన్ను 'పాకాల'కు ఒదిలీచేశారు. నేనుగనుక ఆడిపార్టుమెంటులో నేవుద్యోగంచేస్తూవుండివుంటే కమీషనర్ గావుండేవాణ్ణి. కానీ, నాలోని కళాభిరతి నన్ను వెనుకకు లాగింది. ఉద్యోగ కళలు రెండూ నాలో హోరాహోరీగా పోట్లాడుకున్నాయి. చిట్టచివరకు కళకే విజయం లభించింది. వెంటనే ఉద్యోగానికి రాజీనామాయిచ్చేశాను. కృష్ణలమ్మైన నెల్లూరు చేరాను.

సుగుణ విలాస సభ

నెల్లూరుకు రాగానే కీ.శే. కె. దొరస్వామి అయ్యంగార్ స్థాపించిన సుగుణవిలాస సభలో చేరాను. వారు ప్రదర్శించిన హరిశ్చంద్రలో (గ్రంథకర్త ఆచార్యులవారే.) నేనుఒక స్త్రీపాత్రను ధరించాను. వారు నా కిచ్చిన శిక్షణ మాత్రం ముమ్ముందు నా కెంతో ఉపకరించింది. ఆ తర్వాత 'సావిత్రిలో' 'నారద' పాత్ర ధరించాను. ఒకప్పుడు సారంగధరలోనన్నురాజరాజు పాత్రధరించమన్నారు. కాని, నే నందుకు అంగీకరించలేదు. దానిపై కాస్త ఘర్షణలు చెలరేగాయి. నేను



మెల్లగా సమాజంలోనుంచి తప్పుకోవలసివచ్చింది. అట్లా తప్పుకున్నానన్నమాటేగాని, తప్పుకొని బైటికొచ్చాక కృష్ణవిలాస సభను స్థాపించి కొద్దిరోజుల్లోనే నా చిరకాలవాంఛితమైన కీ.శే. బలిజేపల్లివారి హరిశ్చంద్ర నాటకం ప్రదర్శించి దానిలో హరిశ్చంద్రుడిపాత్ర ధరించి కృతకృత్యుణ్ణి అయ్యాను!

ఈ లోపలే సెకండరీ గ్రేడ్ ట్రైనింగ్ స్కూలులోచేరి ట్రైనింగు పూర్తిచేసుకోవడం, కావలి బోర్డు హైస్కూలులో ఉపాధ్యాయవృత్తి నవలంబించడం జరిగాయి. ఆ రోజుల్లోనే నెల్లూరు పట్టణంలో హరిశ్చంద్ర నాటక పోటీలు ఏర్పాటు చేశారు. ఆ పోటీలకు కీ.శే. శ్రీయుతులు బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారు, శేకవూడి భగవంతరావు, శ్రీ కనుపర్తి సుబ్రహ్మణ్యం గారలు జడ్జీలుగా నియమింపబడ్డారు. ఇలాంటి మహామహుల సముఖాన నటించడం నవ్వులాటకాదు. అందులోను, ఆంధ్రదేశంలో ప్రఖ్యాతి పొందినటువంటి నాటకం! కాబట్టి నేనెంతో జాగ్రత్తగాను, భయభక్తులతోను దేవునిపైన భారంమోపి నటించాను. చివరకు విజయాన్ని సాధించాను. నా అభిమాన పాత్రమైన హరిశ్చంద్రుడికు సువర్ణపతకం బహూకరించారు. నిజంగా ఆనాటి నా అనుభవం విస్మరించరానిది.

మొట్టమొదటినుంచి నా ప్రక్కన నాయికపాత్ర ధరించే వ్యక్తి నాకు తృప్తికరమైనవారు లేకపోయారు. ఒకసారి నెల్లూరులో మోహినీ రుక్మాంగద నాటకం చూశాను. ఆడబోయినతీర్థం ఎదురైందన్నట్లు 'శ్రీ' స్థానం వార్ని మోహినీగా చూచి, వారి నటన కచ్చరువందాను. అప్పటినుండి మా సమాజంలో స్థానం వారిచేత నాయికపాత్రలు ధరించేలా చేయించవలెనన్న సంకల్పం నాలో దినదినాభివృద్ధి చెందసాగింది. ఈలాంటప్పుడే రోషనారను చూశాను. శివాజీగా కీ.శే. కళాప్రపూర్ణ రఘువాచార్యులవారు, రోషనారగా స్థానం—వీళ్ళని చూచి నిజంగా నాలోని కళాజీవి జన్మ తరించిం దనుకున్నాను. అనాటి నా ఆశ్చర్యం, ఆనందం వర్ణనాతీతం. తదనంతరం కావలిలో నా సమాజంవారిచేత 'కృష్ణలీలలు' వేయించే ఏర్పాట్లుచేయించి, నేను అందులో కంసపాత్ర ధరించి, నాటకాన్ని చక్కని రసవద్ఘట్టాలతో అఖండంగా రూపొందించాను.

నా యీ విజయపరంపరలు చూచి అంతటి మిత్రులు కీ.శే. అల్లూరి సర్వోత్తమరెడ్డి, రామచంద్రారెడ్డిగారు కూడా నా శత్రుకోటిలో ఒకరుగా మారారు. తత్ఫలితంగా సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుడుగా నున్న నన్ను అప్పట్లో కావలి నుండి ఆత్మకూరుకు బదిలీ చేయించారు. ఐతే శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి అభిమాన సహాయ ఫలితంగా నా బదిలీ తాకీదు రద్దయిపోయింది. కాని అప్పటి జిల్లాబోర్డు అధ్యక్షులైన కీ.శే. శ్రీ ఆమంచర్ల సుబ్బకృష్ణారావు పంతులుగారి క్రోధాన్నికి నేను గురికాక తప్పలేదు. ఉపాధ్యాయులు చదువు చెప్పవలసిందేగాని నాటకాలు వెయ్యగూడదని వీరి మతము. ఈ మతస్థులు ఆ రోజుల్లోనే చాలామంది వుండేవారు. ఏమైతేనేం, నేనుమాత్రం రంగాని కెక్కడం మానలేదు. మానలేకపోయేవాణ్ణనే చెప్పాలి.

తర్వాత శ్రీ స్థానం నరసింహారావుగారు నాయికగానూ నేను నాయకుడుగానూ మా నెల్లూరు కృష్ణవిలాస సభతో తులాభారం, సారంగధర, రోషనార ప్రదర్శనలెంతో జయప్రదంగా ఇవ్వగలిగాము. దానితో మా అంతస్తు కూడా పెరిగింది. అటుపైన శ్రీ తూములూరు శివరామయ్యగారు, కీ.శే. ముత్తరాజు సుబ్బారావుగారు నన్ను నాయకపాత్రల ధరించడానికి (కీ.శే. రావిప్రోలు, చిత్తూరు నాగయ్య ప్రభృతులచే తయారుచేయబడ్డ రామవిలాస సభకు చిత్తూరులో దర్శకుడుగా వెళ్ళాడు). నెల్లూరు ఆంధ్రసభలో చేరవలసిందిగా నన్ను ఆహ్వానించారు. శ్రీ తూములూరు ముత్తరాజు వారలమీద నాకుగల గౌరవముకొద్దీ అంటుల కంగీకరించాను.

నెల్లూరులో నేను తరిఫీదు యిచ్చిన వాళ్ళలో 1. శ్రీ వేగూరు వెంకటప్పయ్య బి.ఏ. బి.ఇడి., ఒకరు. (నక్షత్రకుడు) యీయన ఇటీవలనే వి. ఆర్. కాలేజీ హైస్కూలు హెడ్‌మాస్టరుగా పనిచేసి రిటైర్ అయినారు. 2. శ్రీ దువ్వూరు సుబ్రహ్మణ్యం (కామాటివీధి) — నేను వేసిన వేషములన్నీ వీరిచే వేయించాను. కొన్ని ప్రదర్శనములలో నేను పద్మశ్రీ స్థానం, కీ.శే. ఉప్పులూరు సంజీవరావు, శ్రీ గోవిందరావు, కీ.శే. సి. ఎస్. ఆర్. ఆంజనేయులు, శ్రీ ఆరణి, పులిపాటి వీరితో పాల్గొన్నాము. శ్రీ సుబ్రహ్మణ్యం మొన్నటివరకు పురపాలకసంఘసభ్యులుగాకూడావున్నారు. తర్వాత, మొదటినుండి నా రంగస్థల జీవిత విన్యాసము ననుతిలకించి నన్ను శ్లాఘించి అభినందించేవారిలో ఇప్పటి గౌ. ఆంధ్రప్రదేశ్ కాబినెట్ సభ్యులైన శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు ముఖ్యులు.

ఆంధ్రసభలో సభ్యుడైన పిమ్మట కృష్ణలీలలు, రణతిక్కన, హరిశ్చంద్ర నాటకములలో కంస, అన్నంభట్టు, హరిశ్చంద్ర పాత్రలు బాగుగా నటించి అందరి ప్రశంసలకు పాత్రుణ్ణి కాగలిగాను. అప్పటికి కీ.శే. శ్రీనివాసాచార్యులు నాయికగానూ, శ్రీ నేలనూతల రామకృష్ణయ్యగారు సపోర్టింగ్ కారెక్టరుగా వేషధారణ, కీ.శే. రావిప్రోలు వారి ప్రక్కనే! పై ప్రదర్శనములలో వీరు నాపైకి కారెక్టర్లుగా వేసి నా నటనా కౌశలమును సంపూర్తిగా బైటికి లాగి ప్రశంసార్హుణ్ణి చేశారు.

అప్పటికి నా ఉద్యోగం కావలి హైస్కూలులో.

'లాలన' (పాటన్ చెఱువు శిల్పం—హైదరాబాదు)
—మారేమండ శ్రీనివాసరావు

అక్కడే హరిశ్చంద్ర నాటకం వేయించడానికి కృషి ప్రారంభించాను. ఈ లోపలే బుచ్చిరెడ్డిపాలెం మిడిల్‌స్కూలు బీదవిద్యార్థినిధికి కీ.శే. నెల్లూరు నాగరాజారావుగారు నక్షత్రకుడుగా, హరిశ్చంద్ర నాటకమును ఆడించారు. నేను హరిశ్చంద్రుడు, కీ.శే. శ్రీనివాసాచార్యులు చంద్రమతి, శ్రీయుతులు బెజవాడ రామచంద్రారెడ్డిగారు, మేనమామ బలరామరెడ్డిగారూ, నా నటనా కౌశలమును పొగడి నన్ను గౌరవించారు. ఆ రోజుల్లో నాటక ప్రదర్శనలు నేను పాల్గొన్నవేగాక, ఇతర ప్రముఖులవికూడా చాలా ముమ్మరంగా జరుగుతూ వుండేవి. మైలవరం, మోతా, బళ్ళారి వారివి. కావలిలో చిత్రనళీయం నా సమాజంవారు అయ్యర్ స్టేజి చేశారు. ఆ రోజుకు ముందురాత్రి నెల్లూరులో కీ.శే. రఘువాచార్యులువారు నల విజయంలో బాహుకపాత్ర ధరించారు. వారి అభినయం చూచి ఆనందించాను. అప్పుడువారి లాగే కావలి నాటకంలో నటించాను. ప్రశంసకు పాత్రుడ్నయ్యాను.

1924 ప్రాంతంలో కీ.శే. శ్రీ సర్వోత్తమరెడ్డి గారివెంట ఓ నెలరోజులపాటు శెలవు పుచ్చుకొని సావిత్రిలో సత్యవంతుని పాత్ర ధరించడానికి బయలుదేరాను. మా హార్మోనిస్టు మైలవరం కంపెనీలోని కీ.శే. రామానుజులు నాయుడు. అప్పటి నా నాయిక కీ.శే. ఉప్పులూరి సంజీవరావు కడప, తిరుపతి, ప్రొద్దుటూరులలో సావిత్రి, రసపుత్రవిజయం, రామదాసు, చిత్రనళీయం నాటకాలాడాము.

ఈ పరిస్థితులలో అధికారులు నా ఉద్యోగముపైకే ఎసరు పెట్టటానికు ప్రయత్నాలు కొనసాగించారు. నన్ను ఆత్మకూరుకు మారీ చేయించారు. అది నాకొక శిక్షలా వున్నాను. ఆ సాగం నిలుపుకొనే ప్రయత్నాలునేనుచేసుకుంటూనేవున్నాను.

ఇట్లుండగా కీ.శే. బళ్ళారి రఘువాచార్యులవారి దర్శకత్వంక్రింద ది యునైటెడ్ అమెచ్యూర్స్ అను పేరునొక సంస్థ సర్కారు జిల్లాల పర్యటన ప్రారంభించింది. నన్ను కీ.శే. శ్రీనివాసాచార్యులను నాయిక పాత్రకు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఇందులో కీ.శే. సర్వోత్తమరెడ్డిగారికి కూడా ప్రధానపాత్రవుంది. వారి అనుచరులు వీరి అనుచరులు కలిసి ఎక్కువైంది. వీరందరూ బయలు దేరారు. రామదాసు, ప్రహ్లాద, చిత్రనళీయము, విజయనగరసామ్రాజ్యపతనము, రసపుత్ర విజయం మేము ప్రదర్శించవలసిన నాటకాలు. తెనాలి, బెజవాడ, రాజమండ్రి, కాకినాడ పురములలోమేము ప్రదర్శన లిచ్చాము. 1925 తుఫాను సంభవించిన సమయం అది. ఆ ప్రదర్శనలలో నేను రాజసింహ, నారద, నల భూమికలను నిర్వహించాను. ఈ విధంగా బళ్ళారి వారి సరసన నటించగల భాగ్యము నాకు లభించినందుకు నేనెంతో ఆనందిస్తూవుండగా, కరువులో అధికమాసం వలె నాదురదృష్టంకొద్దీ నాకు భార్య వియోగం సంభవించింది. నే నప్పుడొక సెకండరీగ్రేడ్ టీచర్ని; ఇంటర్‌మీడియట్ క్వాలిఫికేషన్ మాత్రమే. ఆర్థికంగా ఏలాటి బలములేని వాణ్ణి. నాటక ప్రదర్శనాల్లో రాగి దమ్మిడీ సంపాదించిన వాణ్ణి కాదు. పైగా నాకున్న సర్వస్వమూ నాటకకళకొన్నాదినిచ్చి పోగొట్టుకున్నాను. కానీ, కొద్ది రోజుల్లో నాకు మరో అవకాశం లభించింది. తెనాలి శ్రీరామవిలాస సభనుండి కీ.శే. మాధవపెద్ది వెంకట్రామయ్యగారు తొలగిపోవడంజరిగింది. ఆ లోటును పూర్తిచేయడానికి శ్రీ స్థానం నరసింహారావుగారు నన్ను ఆహ్వానించారు. అప్పటి మా హెడ్‌మాస్టరు కీ.శే. శ్రీ అంబార్‌ఖానా జయరామరావు పంతులు వారికి 'స్థానం'వారి మీద గల గౌరవ కారణంగా నాకు నెల రోజులు సెలవిప్పించి పంపారు. ఇక శ్రీ స్థానంవారి ప్రక్కన నాయకుడుగా నేను నటించగల భాగ్యం వారి సభలోనే లభించినందుకు ఎంతో సంతసించాను. బాపట్ల, గుడివాడ, కోయిలకుంట్ల, నంద్యాల మొదలైన పట్టణాలలో రోషనార, తులాభారం, సారంగధర ప్రదర్శనాలిచ్చి పౌరుల ప్రశంసాపుష్పహారాలలో సిక్తశరీరుడ్నైనాను. అప్పటికి నా ద్వితీయ వివాహం తిరుపతి వేంకటేశ్వరుల సన్నిధిలో జరుగవలసినట్లు నిశ్చయమైంది. నంద్యాలనుండి శ్రీయుతులు స్థానం, పిల్లలమర్రి, రంగారావుగార్లు రామవిలాస సభ తరఫున నాకు రు 400, నాలుగు వందలు రూపాయలను, బహూకరించి పెండ్లి కుమారుని చేసి నూతన ఖాదీ వస్త్రములు ధరింపజేసి వీడ్కోలు యిచ్చారు. ఆ రోజు ఆ స్థానంవారి సహాయం నేనెలా మరచిపోగలను? స్థానం వారి వంటి సహృదయుల ఆదరాభిమానాలే ఈనాటికి కూడా నా కెంతో అండగా ఉన్నాయి. అప్పటినుండి ఎప్పుడైనా ఒక్కొక్కసారి నాకు యీ నాటకాలవల్ల ద్రవ్య సహాయం జరుగుతూ వుండేది. ఒకసారి నెల్లూరులో శ్రీ దువ్వూరు సుబ్రహ్మణ్యం ప్రభృతులు కీ.శే. ఉప్పులూరి సంజీవరావునాయికగాహరిశ్చంద్ర, సావిత్రి, చిత్రనళీయ నాటకముల ప్రదర్శింపజేసిరి. అన్నిట నాయకుడుగా పౌరుల మెప్పునలకు పాత్రుడనయ్యాను. శ్రీ సుబ్రహ్మణ్యం నన్ను ఆరువందల రూపాయలతో సత్కరించారు. ఆ సహాయంతో నా ఆర్థిక బాధ కొంతతగ్గింది. అప్పటికి నా ఉద్యోగం ఇంకా ఆత్మకూరులోనే.

ఇట్లుండగా నేను బి. ఏ., రెండవ భాగంలో ఉత్తీర్ణుడయ్యాను. కీ.శే. పోతుకూచి సుబ్బయ్య (ఎం. ఏ.)గారి, శ్రీ కృష్ణదేవరాయలు నాటకంలో రాయలు వేషం ధరించాను. కీ.శే. నగరాజారావు తిమ్మరుసు. కందుకూరు, కనిగిరి, ఒంగోలు, చీరాల గ్రామాలలో ప్రదర్శనలు జరిగాయి. నాకు 400 రూపాయలు బహూకరించారు. 'నాటక కళానిధి' యను బిరుదుమొసంగబడినది. ఈ పార్టీ పర్యటనలోనే నేను మొదటిసారి స్త్రీ నాయికపాత్ర ధరింపగానాటకములో పాల్గొన్నది. అప్పటికి నాటకాలలో స్త్రీ పాత్రలు స్త్రీలే నిర్వహించాలన్న ఉద్యమం చాలా ప్రబలమైపోయింది. నాటకాలూ అలాగే జరుగుతూవుండేవి. ప్రేక్షకులు కూడా అందుకే యిష్టపడుతూ వచ్చారు. ఈ సమస్యమీద అభిప్రాయ భేదాలొచ్చాయి. స్త్రీలచే స్త్రీపాత్రలు వేయించాలని పట్టుపట్టాను. అది ఆంధ్రభాషాభిమానిలో జరుగనివ్వరు. ఇవతలికొచ్చాను. కొద్ది విద్యాగంధ మున్న కళావంతుల కొందరినిచేర్చి శిక్షణ నిప్పించి వారిచేత నాటకాలు వేయిస్తుండేవాణ్ణి. నా యీ ఉద్యమం ఒక సంఘ సంస్కరణలాంటిది. ఈ కృషిలో నామీద అసహ్యకరమైన దుష్ప్రచారములెన్నో రేగాయి. కానీ నే చలించలేదు. బి. ఏ., పూర్తిచేశాను. 1935—36 కు రాజమండ్రిలో బి. ఇడి. కోర్సుకు సీటు వచ్చింది. కానీ వెళ్ళడానికి చేతిలో చిల్లిగవ్వయైనా లేదు. ఇదే కళాకారుల, కళోపాసకుల దుస్థితి. అయితే యీ క్లిష్టపరిస్థితులలో సూళూరుపేటలోనినా పూర్వపు శిష్యుడు, మిత్రుడు అయిన శ్రీ బీరుక వెంకటకృష్ణమ్మ నా హరిశ్చంద్ర, శాకుంతల నాటకములను కంట్రాక్టు తీసుకొని తిరుపతి, కాళహస్తి, సూళూరుపేటలలో ప్రదర్శించి నా బి. ఇడి., చదువుకు కొంత ఆర్థికంగా సహాయపడ్డాడు.

'A Distinguished Artiste in the nature of the activities he indulges in is ever poor and cannot lay by anything for a wet-day!' అనికెంగ్రమం(?) శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు అన్నట్లుగానేవుండేది నా జీవితం. మొత్తంమీద బి. ఇడి., చదువు సాగడానికి నాటకాలే సహాయపడ్డాయి.

రాజమండ్రిలో మా కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ థాంసన్ దొరగారు నా బోధనా… గేనాక నటనా

(మిగితా 7 వ పేజీలో)



భాగవత శిఖామణి పురందరదాసు

(2 వ పేజీ తరువాయి)

నేను నిష్ఠ యెళిరి రెంబో
  కాగద బందిదె
తామస జనర కూడదిరె రెంబో
  కాగద బందిదె నమ్మ
కామ వయ్యను తానె బరెద
  కాగద బందిదె
హెణ్ణి నాసె బిడిరెంబో
  కాగద బందిదె
హొన్ని నాసె బిడిరెంబో
  కాగద బందిదె
మణ్ణినాసె బిడిరెంబో
  కాగద బందిదె
కమలనాభను తానె బరెద
  కాగద బందిదె
గజ్జె కాల్గెకట్టె రెంబో కాగదబందిదె
హెచ్చె హెచ్చెగె హరియన్నిరెంబో
  కాగద బందిదె
లజ్జెబిట్టు కుణియిరెంబో
  కాగద బందిదె
నమ్మ పురందర విఠల తానె బరెద
  కాగద బందిద.''

కమలనాభుడు తానే స్వయముగా లేఖ వ్రాసి పంపెనట! దానిలోని సంగతులు మనము నైచుకొను కుశల ప్రశ్నలు కావు. కామక్రోధములు విడువవలెననియును, నియమనిష్ఠలు వహింపవలెననియును, తామస జనుల గలియగూడ దనియును కాంతాకాంచనములపై భూమిపై నాస విడువవలెననియును, కాలికి గజ్జియలు కట్టి, యుచ్చైస్స్వరమున హరినామ కీర్తన చేయవలెననియును—ఇత్యాదులందలి సంగతులు. ఈ యలౌకికలేఖ నందికొను మహాభాగ్యము పురందరున కొక్కనికే దక్కినది. ''కాగద బందిద'' (లేఖ వచ్చినది)యను పునరుక్తివలన దానినందుకొనునప్పటి యాతని యానందోత్సాహములు వ్యంజితములైనవి. అయితే యీ కామక్రోధములు జీవుల కంత సులభముగా విడుచునా! విడిచిన వాని గొప్పయేమి యున్నది? మనస్సు నిల్వ దొక్కకొన్న గాని వానియాట కట్టదు. ''మనయేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః'' యనికదా పెద్దలమాట. మనశ్చాంచల్యమును గురించి పురందరదాసే మనుచున్నాడో చూడుడు:

''మనవనిలిసువుదు బహు కష్ట
  హరిదాదు వంథ
  మనవని లిసువుదు బహుకష్టు
  కాశిగ్హోహలు బహుదు
  దేశ తిరుగలు బహుదు
  ఆసె నుట్టంతె ఇర బహుదు
  జపవ మాడలు బహుదు
  తపవ మాడలు బహుదు
  ఉపవాస వ్రత దల్లిర బహుదు
  స్నాన మాడలు బహుదు
  మౌన మాడలు బహుదు
  ధ్యానది పురందర విఠలన
  చరణద హరిదాదు వంథ.''

కాశికి పోవవచ్చును. దేశమంతయును తిరుగాడవచ్చును. జపతపము లాచరించవచ్చును. స్నానము చేయవచ్చును. మౌనము వహింపవచ్చును. కాని పురందరవిఠలునిచరణధ్యానమున జలింపకుండ మనస్సు నిలుపుట చాల కష్టమని దీని భావము. లోకప్రతారణమునకు కొందరు దినమునకు ఐదిసారులుచేయు స్నానము నీతడు నిష్ప్రయోజనమని విమర్శించినాడు. చిత్తశుద్ధి లేని మడివలన చిన్నమెత్తు లాభమును కలుగబోదని హెచ్చరించినాడు. ఈ క్రింది కీర్తన నవలోకింపుడు:

''స్నా మాడిరో జ్ఞాన తీర్థదలి
  నాను నీనెం బహంకారవబిట్టు
  తందె తాయిగళ సేవె ఒందుస్నాన
  బంధన దవర బిడిన లొందు స్నాన
  ముందణ మార్గ తిలిద దొందు స్నాన
  ఇందిరేశన ధ్యాన గంగా స్నాన.
  పరసతియ బయ సదిద్దరె ఒందు స్నాన
  పరర నిందిస దిరువుదు ఒందుస్నాన
  పరలొడవె యపహరిస దిరె ఒందు స్నాన...''

నేను, నీవను నహంకారము నుత్సర్జించి జ్ఞాన తీర్థమున స్నానము చేయువలయునట. తల్లిదండ్రుల సేవ యొక స్నానము. కర్మబంధ విముక్తికి ప్రయత్నించుట యొక స్నానము. ముందు త్రోవ (ముక్తిమార్గము) తెలిసికొనుట యొక స్నానము. పరసతి జోలికి బోకుండుట యొక స్నానము. పరదూషణము ఒనరింపకుండుట మరి యొక స్నానము. పరులసొత్తు నపహరింపమి యొక స్నానము. వీని నన్నింటిని మించిన గంగా స్నాన మిందిరేశ్వరుధ్యానము. ఈ జ్ఞాన తీర్థము విడిచినవానికి బాహ్యతీర్థములవలన లాభమేమి? అందుచేతనే పురందరదా సింకొకచోట ''చర్మవ తొళెదరె కర్మవు హోగ్వదె?'' యని ప్రశ్న జేసినాడు. చర్మము కడిగిన కర్మముపోవునా— యని దీని యర్థము. ఇట్లే దంభాచారము లనేకములు మోమోటమిలేక ఖండించినాడు. వానినతి విస్తరభీతితో నిట నుదాహరింపనైతిని.

ఇంతటి జ్ఞానియైనను పురందరుని భక్తి శుష్కమైనదికాదు. మన పోతనగారివలె, సంస్కృతమున లీలాశుకునివలె బాలకృష్ణుని శైశవ లీలల బడి పదే పారవశ్యమున నభివర్ణించి మురిసిపోయినాడు. బాలకృష్ణుని దుండగములు యశోదతో మొరపెట్టుకొను గోపస్త్రీల యీ వాక్యములను వినుడు:

''గోకుల దొళగిర లారెవమ్మ
  గోపమ్మ కేళి
  సాకు సాకున మగే కీర్వజవు
  హాలు మొసరు కద్దరె కడిలి గోపమ్మ కేళె
  మేలిట్ట బెణ్ణె మెద్దరె మేలరి
  గోపమ్మ కేళి
  రేశు భువన దోళోలాడు త్తిరలి
  ఆలయవను పొక్కు బాళ సంభ్రమది
  బాలెయ రెల్లర బత్తలి మాడిసి
  శాలెగ కెళ్లవ మేలకె హారిసి
  ఆలింగిసి కొండు బరుతానమ్మ
  మనెగె తానాగి బందరె బాహావేశెయలి
  గెళెయర కూడికొండు ఇరలి కరెతందరె తరలి
  అనుబంధ నాగి ఇద్దరె ఇరలి
  అనువు నోడి కొండా వేశెయలి
  ఉణ బిట్టుణిసి ఆ కళ కరుగళ
  మనెయవ రెల్లర తానె ఎబ్బిసి
  మనె యొల్ల సూరాడిదనమ్మ...''

''నీ యశోదమ్మా! మా కీ వ్రజనివాసము చాలును. నీ కృష్ణుని పోరెక్కువైనది. మీద నున్న వెన్న, పాలు, పెరుగులను తెగదోచుకొను చున్నాడు. నీ కుమారున కాటలు కావలసిన నీ లోకనప్పకముతో గ్రీడింపనిమ్ము! నీ కుమారుడు మా యిండ్లలోని యాడువాండ్ర చీరలువిప్పి కౌగిలించుకొను చున్నాడు. తా నొక్కడేకాక తోడి బాలురతోగూడ వచ్చి చెప్పరాని దుండగములు చేయుచున్నాడు. కట్టివేసిన దూడలను, ఆవులను కట్లువిప్పి తోలివేయుచున్నాడు. మా సావడులను పిండ్లను చిందరవందర చేయుచున్నాడు. వీని బాధలతో మే మిక సంసారములు చేయలేమమ్మా!'' యని దీని భావము. శ్రీ కృష్ణుని శైశవక్రీడల నభివర్ణించు కీర్తనలు, కవితా సౌందర్యము తొణికిసలాడునట్టి వింకను నెన్నెని కలవు. విరలభక్తిని గర్నాటాంధ్ర దేశముల బ్రథమముగా బహుళ ప్రచారమునకు దెచ్చిన యీ పురందరదాసుని కీర్తనల నాంధ్రప్రదేశ సంగీత ఏకాడమీవారు చక్కని తెలుగు తాత్పర్యముతో బ్రచురింప జేసిన సంగీత ప్రియులకును, సాహిత్య రసికులకు గూడ నెంతో మేలుచేసినవా రగుదురనుకొందును. నిజముగా నిట్టిపనులే మనజాతీయనాయకు లనవరతమువాంఛించుభావైక్యతకు(Emotional Integration) సముచితముగ తోడ్పడువేమో!

'సంక్రాంతి రంగవల్లి'

ఆర్ష హేమంతము

(1 వ పేజీ తరువాయి)

జ్యోతిషరీతిగా నిది ధనుర్మాసము. శాస్త్ర పరిభాషలమాట నట్లుంచి—వీరులకు ధనువనిన ప్రాణ మాన ప్రదము గదా! శరత్తులో ప్రారంభించిన జైత్రయాత్రలను ప్రోత్సహించి వాని వేగమును పరాకాష్ఠ నందించు వీరప్రియ కాల మిది.

ఏ ఋతుశోభయైనను దర్శించువారి చిత్త సంస్కారమునుబట్టియు, రుచిప్రమాణమును బట్టియు సాక్షాత్కరించు చుండును.

ప్రకృతిలీలావిలాసమయిన ఋతుసౌందర్య చిత్రణమునకు ఒకకావ్యమునే వ్రాసిన కాళిదాసు దృష్టిలో హేమంతము శృంగారైక సామంతము!

'గాత్రాణి కాళేయక చర్చితాని
సపత్రలేఖాని ముఖాంబుజాని
శిరాంసి కాలాగురు ధూపితాని
కుర్వంతి నార్యః సురతోత్సవాయ'

ఒకవైపు లౌకికభోగలోలుపమును, వేరొక వైపు అపరిపక్వప్రథమకవితా వ్యగ్రమును అగు యువకాళిదాస హేమంతభావనము పూర్తిగా రెక్కలువిప్పక పరిమితపరిధిలోనే సుడులు తిరిగినది.

చురుకైన ప్రకృతిపర్యవేక్షణమునకుగాని, అపూర్వభావచిత్రణమునకుగాని శ్రద్ధవహింపక అది సామాన్యగ్రామీణదృశ్యములతో పునఃపునరుక్త శృంగారసామగ్రితో తృప్తిపడి యూరకొన్నది.

ఋతుసంహారమున చిత్రితమయిన సమగ్ర హేమంత చిత్రపట మిది.

'బహుగుణరమణీయో యోషితాం చిత్తహారీ
పరిణతబహుశాలివ్యాకులగ్రామసీమా
సతత మతిమనోజ్ఞః క్రౌంచమాలాపరీతః
ప్రదిశతు హిమయుక్తః కాల ఏష స్సుఖంవః.'

'బహుగుణరమణీయః' అనుమాటకు ప్రౌఢ—కాళిదా సయినచో ఎంత వ్యాఖ్యానము చేసి యుండెడివాడో యనిపించును.

వాల్మీకిమహర్షి ఆదికావ్యమున ఈ హేమంత దర్శనము బహుగుణరమణీయమై పటుతర భావనామయమై యొప్పారినది.

రామాయణమున ఆరణ్యకాండములో పదునారవసర్గమున చాలవరకు నీఋతువర్ణనమునకే ప్రత్యేకింపబడినది.

సీతారాములు అగస్త్యమహర్షి ఆదేశానుసారము పంచవటీప్రాంతమున గోదావరీతీరమున లక్ష్మణస్వామి నిర్మించిన పర్ణశాలలో స్థిరపడినారు. అప్పటికి వనవాసమున పదియేండ్లు గడచినవి. దినములు శాంతసుందరముగా నడచిపోవుచున్నవి. ఒక క్రొత్తసంఘటనము తటస్థించినగాని ఇక రామాయణకథ ముందుకు నడువదు. దానికి నాందిప్రస్తావ మన్నట్లుగా హేమంతర్తువు వచ్చినది.

మహాకవుల ఋతువర్ణనములు తీర్థమునకు తీర్థము ప్రసాదమునకు ప్రసాదముగా కాక ముఖ్యకథతో చక్కగా సమన్వితములై సాగిపోవుచుండును.

రామచంద్రుని వనవాసప్రయోజనము అప్పటికి స్తబ్ధప్రాయమై నిలిచిపోయినది. ప్రచండ తేజఃస్ఫూర్తితో వెలుగవలసిన ప్రభువు మెత్తబడి మునివృత్తి నవలంబించినాడు. దుష్టశక్తుల విజృంభణ మతిశయించుచున్నది. సౌజన్య సౌశీల్యములు అవమానతిరస్కారములకు పాత్రము లైనవి.

పరమేశ్వరు డిక మూడవకన్ను తెరువవలెను. శక్తిస్వరూపిణి ఆయత్తమై దుష్టసంహారమునకు సన్నద్ధము కావలెను.

నందికేశ్వరుడు ఈ కథావిధానమునకు త్రోవ చూపవలెను. ఈ ప్రధానకథాంశములు ఛాయామాత్రముగా నివట ప్రసక్తమయిన హేమంత వర్ణనమున ప్రతిఫలించి వింతగొలుపును.

ఒక తెల్లవారుజామున శ్రీరాముడు స్నానార్థమై సీతాలక్ష్మణులతో గోదావరికి బయలుదేరినాడు. లక్ష్మణుడు ఒక కలశమును బట్టుకొని వారి వెంటనడుచుచు నిట్లనెను.

'అయం స కాల స్సంప్రాప్తః
ప్రియో యస్తే ప్రియంవద
అలంకృత ఇవాభాతి
యేన సంవత్సరః శుభః'

ప్రియవాదీ, ఇదిగో నీ కిష్టమయిన కాలము వచ్చినది. దీనిచే సంవత్సర మంతయు శుభావహమై అలంకరింపబడును.

ఈ లక్ష్మణ వచనములలో ప్రకృతి హిమర్తు ప్రసక్తి వాచ్యమగుచున్నను వేరొకస్ఫూర్తి ఉల్లిపొరకాగితములో చుట్టిన వస్తువువలె దృశ్యాదృశ్యముగా దాగురుమూత లాడుచుండును.

ఇవి వ్యాఖ్యాతలు శ్రమించి తీసిన స్వారస్యములని ఎంత కొట్టివేసినను శ్రద్ధగా చదివినవారికి ఏదో వేరొకటి ప్రతీయమానమగుచుండుట అనుభవసిద్ధము.

ఈ హేమంతము శ్రీరామునకు ప్రియమట! ఎందులకు? దేశము సస్యసమృద్ధమై పుణ్యకార్యప్రేరకమై ఉండుటచేత—అంతియేనా? కాదు—ఇది హిమపరుషితమయిన కష్టకాలము. కష్టములను దుష్టులను ఎదిరించి నిలుచుట వీరపురుషలక్షణము. వీరులు సాహసప్రియులు. నీ ధైర్యస్థైర్యములను పరీక్షించ కాలము వచ్చినది. కనుక నీ కిది ప్రియము. కాబట్టియే ఇది నీ జీవితమునంతటిని అలంకరించును—అని లక్ష్మణుని హృదయము కావచ్చును.

మహర్షిచేసిన వర్ణనము లన్నింటివలెనే ఈ హేమంతవర్ణనముకూడ నిరాడంబరమై స్వభావోక్తిమధురమై ప్రారంభింపబడి క్రమముగా నెదిగి అద్భుత ప్రకృతిచిత్రములతో అద్వితీయ భావనముతో మెరుగెక్కినది. ఆయన మన కన్నులకు గట్టిన హేమంతపుబొమ్మలు ఏనాటికిని మరువరానివి.

'నీహారపరుషో లోకః పృథివీ సస్యమాలినీ
జలా న్యనుపభోగ్యాని సుభగో హవ్యవాహనః'.
'నవాగ్రయణపూజాభి రభ్యర్చ్య పితృదేవతాః
కృతాగ్రయణకాః కాలే సంతో విగతకల్మషాః'

మంచుచే లోకముక్లిష్టతరముగానున్నది. భూమి సస్యములచే కలకలలాడుచున్నది' నీళ్లు తాకరానివి. నిప్పు కణకణ వెలుగుచున్నది. సజ్జనులు క్రొత్తధాన్యముల హవిర్యజ్ఞములతో పితరులను పూజించి పునీతు లగుచున్నారు. —అని హేమంత ప్రారంభమును, తత్కాలీనమయిన వైదికకృత్యములను చెప్పి ఇక లోకము వైపు తిరిగినాడు.

'ప్రాజ్యకామా జనపదాః సంపన్నతరగోరసాః
విచరన్తి మహీపాలాః యాత్రాస్థా విజిగీషవః.'

జానపదులు పూర్ణకాము లగుచున్నారు. క్షీరాది సమృద్ధి సిద్ధించినది. విజిగీషువు లైన రాజులు జైత్రయాత్రలకు కడంగుచున్నారు.

ఇచట కామ శబ్దమునకు సామాన్యముగా కోరికయే అర్థమయినను స్త్రీపురుష శృంగార ప్రసక్తికూడ ధ్వనించును. జానపదులు క్షీరాది పుష్టికలిగి శృంగారప్రియులైన గావచ్చును. కాని విజయశీలురైన క్షత్రియులుమాత్రము ఆ భోగముల కాశింపక సమరయాత్రలకే సమాయత్తు లగుచున్నారు. కనుక నీవును నీ కర్తవ్యమునకు ఉన్ముఖుడ వగుము—అన్నది లక్ష్మణహృదయమునవచ్చును. మరియు 'ప్రాజ్యకామా' అనుచోట సంధి వశమున విసర్గము లోపించుటచే స్త్రీలింగస్ఫూర్తి గలిగి కాముకురాలగు శూర్పణఖ రాకయును పిమ్మట యుద్ధయాత్రయును స్ఫురించుట సహజము. ఈ అర్థమునే దీని తరువాతిశ్లోకమున ఆర్షకవీంద్రుడు వ్యక్త మొనర్చినాడు.

'సేవమానే దృఢం సూర్యే దిశ మంతకసేవితాం
విహీనతిలకేవ స్త్రీ నోత్తరాదిక్ ప్రకాశతే.'

సూర్యుడు దక్షిణదిశకు మరింత చేరువకాగా ఉత్తరదిక్కు బొట్టులేని స్త్రీవలె వెలవెలబోవుచున్నది.

శ్రీరాముడు సీతకు మిగులసన్నిహితుడై యుండగా శూర్పణఖ ఈర్ష్యచేముఖము మాడ్చుకొనుచున్న దనుట కాగా ఇది!

'మృదుసూర్యాః సనీహారాః
శపటుశీతా స్సమారుతాః
వాన్యారణ్యా హిమధ్వస్తా
దివసా భాన్తి సాంప్రతమ్.''

సూర్యుడు మెత్తబడినాడు. మంచు కురియుచున్నది. చలిగాలులు విసరుచున్నవి. హిమపాతము అరణ్యములను ధ్వంసము చేసినది. ఈ రోజు లిట్లున్నవి.

సూర్యసమతేజస్కుడ వైన నీవు మార్దవము నవలంబించితివి. రక్కసులు అరణ్యవాసులైన మునులను నాశనము చేయుచున్నారు. పరికించి చూడుము —అని ఇందలి ధ్వని.

వనవాసులైన మునులే కాదు. వైభవోపేతుడై వెలుగదగిన దేవేంద్రుడుకూడ శోభాహీనుడై ఉన్నాడని ఈ చంద్రవర్ణనములో స్ఫురింపజేసినాడు.

'రవిసంక్రాన్తసౌభాగ్యః తుషారారుణమణ్డలః
నిశ్వాసాంధ ఇవాదర్శః చంద్రమా న ప్రకాశతే.'

ఉన్న సంపత్తినంతయు సూర్యున కిచ్చి మంచుచే తన మణ్డల మంతయు ధూసరితమయిపోగా చంద్రుడు, నిట్టూర్పుగాలిచే మురికి అయిన అద్దపుబిళ్లవలె కాంతిహీనుడై ఉన్నాడు.

ఇచ్చట ఇంద్రసంపద రావణవశమగుటయు తత్ఫలితముగా అతడు తేజోహీను డగుటయు చెప్పవలసియున్నది. సముయోచిత మయిన ఈ ఉపవనములందలి సొగసులు పెజ్జులు చిరిమి గావింపబడెను.

'ఖర్జూరపుష్పాకృతిభిః
శిరోభిః పూర్ణతణ్డులైః
శోభన్తే కించి దానమ్రాః
శాలయః కనకప్రభాః'.

బంగారురంగువరిచేలు ఖర్జూరపుపూలగుత్తులవంటి బియ్యములతో నిండిన, తమ తలలను కొంచెము వంచుకొన్నవి.

బ్రహ్మవర్చస్సంపన్నులును తపఃపూర్ణులును అగు మహర్షులు దుర్జనపీడచే తలలు వంచుకొని కాలము వెళ్లబుచ్చుచున్నా రనుట ఇచటి స్ఫురణము.

''మయూఖై రుపసర్పద్భిః
హిమనీహార సంవృతైః
దూర మభ్యుదిత స్సూర్యః
శశాంక ఇవ లక్ష్యతే.
తుషారపతనాచ్చైవ
మృదుత్వా ద్భాస్కరస్య చ
శైత్యా దగాగ్రస్థ మపి
ప్రాయేణ రసవ జ్జలమ్.''
జరాజర్జరితైః పద్మైః
శీర్ణకేసరకర్ణికైః
నాళశేషై ర్హిమధ్వస్తైః
న భాన్తి కమలాకరాః.''

ప్రసరించుకిరణములు మంచుచే కప్పబడి సూర్యు డెంత పైకి వచ్చినను చంద్రునివలె తేజోహీనుడై ఉన్నాడు.

ఎడతెగని హిమపాతముచేతను సూర్యుని మెత్తతనమువలనను ఎత్తైన కొండపైనున్న నీరును విషమువలె నున్నది.

పద్మములు ముదివగ్గులైనవి. కేసరములును దుద్దులును చివికి జారిపోయినవి. మంచు ధ్వంసముచేయగా కాడలుమాత్రము మిగిలినవి. ఇట్లు కమలాకరములు వికృతము లైనవి.

ఈ వర్ణనముతో శ్రీరాముని ప్రతాపమాంద్యమును తత్కారణమున ఉన్నత తపోధనుల దుర్భర జీవనమును కంకాళావశిష్టములైన తాపసాశ్రమములును కొట్టవచ్చినట్లు స్ఫురించుచున్నవి.

స్పృశం స్తు విపులం శీత
ముదకం ద్విరద స్సుఖమ్
అత్యంతతృషితో వన్యః
ప్రతిసంహరతే కరమ్.
ఏతే హి సముపాసీనా
విహగా జలచారిణః
న విగాహన్తి సలిలం
అప్రగల్భా ఇవాహవమ్.

ఏనుగు మిక్కిలి దప్పిగొని తొండమును చల్లని నీటిపైకి చాచి చుర్రు మన్నట్లు చప్పునలాగి ముడుచుకొనుచున్నది.

ఈ నీటిపక్షులు చెరువుగట్టున గూర్చుండి పిరికివారు యుద్ధమున కురుకలేనట్లు నీటిలోనికి దూకుటకు వెరచుచున్నవి.

ఏమి, మహర్షి ప్రకృతి పర్యవేక్షణ చాతుర్యము! ఏమి గాఢహేమంత దృశ్యములు!

పాపము మహేంద్రుడు ఏనుగంతవాడు. భోగ సౌఖ్య తృష్ణ ఎంతైనను న్నది. కాని సాహస పరా... ములు మా తము లేవు.

ఇంద్రుడే అంత వెరచుచున్నప్పుడు ఇక తక్కిన ... ట చెప్పవలసిన దేమున్నది! వా రవలె సమరరంగమున దుముకలేక గుడ్లప్పగించి చూచుచుండురు. ఈ సందర్భమున సుగ్రీవవిభీషణులును, తదనుయాయులును మహర్షి మనసులో మెదలియుండురేమో!

ఇన్ని అనర్థములకును కారణమేమి? తేజోరాశి భాస్కరుని తీక్ష్ణతారాహిత్యము. అతడు విజృంభించినచో సర్వజనక్షేమము సంపన్న మగును. అట్లే రామచంద్రుడు విజృంభించినచో దుష్టశిక్షణమును శిష్టరక్షణమును వేరవేరు నను సిందితార్థము — ఈ ఋతువర్ణనములో నిక్షిప్తమై ఉన్నట్లు కాన్పించును.

అదేసమయమున లక్ష్మణునకు భరతుడు జ్ఞాపకము వచ్చుటయు రాముని కర్తవ్యోద్బోధమునకు తోడ్పడినది.

'అస్మింస్తు పురుషవ్యాఘ్రః
కాలే దుఃఖ సమన్వితః
తప శ్చరతి ధర్మాత్మా
త్వద్భక్త్యా భరతః పురే.'

భరతుని వ్రతదుఃఖము నివారింపదలచినచో అచిరకాలములో అప్తసమాగమము నభిలషించినచో అన్నా, నీ కర్తవ్యమును త్వరగా ముగింపవలసియున్న దని లక్ష్మణుడు చెప్పినట్లైనది.

శ్రీరామచంద్రుడును సీతాలక్ష్మణులతో గోదావరిలో స్నానముచేసి పితృదేవ తర్పణములు నిర్వర్తించి ఉదయసూర్యుని స్తుతించెను.

'కులాధిదేవ, నీవును నేనును ఇక లోకక్షేమమునకు విజృంభింపకతప్పదు. అట్టి బలమును ప్రసాదింపుము అని ప్రార్థించెనా ?

'కృతాభిషేకః సరరాజ రామః
సీతాద్వితీయః సహ లక్ష్మణేన
కృతాభిషేకో గిరిరాజపుత్ర్యా
రుద్ర స్సనందీ భగవా నివేశః.'

సీతాలక్ష్మణులతో కృతాభిషేకు డయిన రామచంద్రుడు, పార్వతీదేవితోకూడ అభిషేకము నంది నందికేశ్వరునితో కూడియున్న రుద్రదేవునివలె నుండెను. ఇట వాడిన శివపర్యాయమైన రుద్రశబ్దము సాభిప్రాయమైనది. శ్రీరాముడు రుద్రుడై సీత శక్తిస్వరూపిణియై లక్ష్మణుడు నందికేశ్వరునివలె తోడుపడగా ఇక దుష్టసంహారము జరుగవలసియున్న దని మహర్షి సూచన మనకెల్లను.

'ఋషీణాం పున రాద్యానాం
వాచ మర్థో నుధావతి.'

మహర్షి ప్రకృతమైన హేమంతమును హృద్యముగ కన్నులకు గట్టినట్లు వర్ణింపగా అప్రకృత సత్యార్థములు ఆయనమాటల నంటి పరువెత్తిన వనగా నాశ్చర్య మేమున్నది ?

ప్రళయ కరవాలము

క్షితిబటి కదలిరావోయి
చీనాపిశాచుల చిత్తుజేసి చీల్చగదవోయీ!
గుత్తికొండబిలాన యోగపుమత్తులో నిద్రించు బ్రహ్మన
పుత్రుడగు నెలబాలచంద్రుడు నల్లగొండల సానబట్టిన ॥కత్తి॥
పావజాతి విరోధినరుడోయి
మనదేశమునకై దాపులో వల పన్నినాడోయి
యేపుమీరిన వీరబొబ్బిలి పాపరాయడు
శత్రురాజుల రూపుమాపి తెలుంగుకీరితి
తోపులో నాటించిపోయిన ॥కత్తి॥
వేదకాలపు నేల మనదోయి! ధర్మంబు
నాలుగు పాదముల నడయాడు తలమోయి.
యాదవాన్వయుడైన కృష్ణుని బోధచే రోషించి కౌరవ
భేదనార్థంబై కిరీటిరణంబులోన బిరాన దూసిన ॥కత్తి॥
పరిభవంబను పదము లేదోయి! మన
దేహములలో పిరికికండకు చోటు లేదోయి
హరుని మూడవకంటి చిచ్చున
గరగబడి విజయమున మెరిగిన
మహిత మైలమభీమదేవునికరతలంబున తాండవించిన ॥కత్తి॥

—శ్రీ జాషువ

కాటూరి జీవితాశయం

(4 వ పేజీ తరువాయి)

పోయిన తరువాత యీ శిలమంతా సూక్ష్మసుఖమయి స్పష్టంగా అక్కడా అనుభవించవచ్చు—అన్నారు.

వెంకటేశ్వరరావుగారు శరీరం విడచిన పన్నెండవనాడు కాటూరులో తెనుగులెంక శ్రీ తుమ్మల సీతారామమూర్తిగారు ''వేను'' అనే పద్యకృతిని వెంకటేశ్వరరావు గారికి అంకితం చేశారు. వా రందులో యీ పద్యం వ్రాశారు:

ఒండొరులు చేరినపుడు కాటూరికులుడు
మిక్కిలిగ నన్నె నన్నె ప్రేమించు ననుచు
బెనగుదురు నీ ప్రసక్తిలో దెనుగువార
లెంత పండితుడవో వెంకటేశ్వర కవి.''

మా కాతాదారులకు సంక్రాంతి అభినందనలు.

''మీ కారు సర్వీసింగ్''
ప్రత్యేకమైన ఆధునాతన పరికరములతో, గొప్ప అనుభవము కల్గి సుశిక్షితులైన పనివారలచే 'ప్రత్యేక శ్రద్ధ'పై మీ మోటారువాహనముల కార్లు ''సర్వీసింగు'' చేయబడును.
బస్సులకు రు. 10.00 లు. కారు మరియు
లారీలకు రు. 8.00 లు. జీపులకు } రు. 7.00 లు.
ఒకసారి మా 'సర్వీసింగ్' పరీక్షించి, మా పనితనమును, నిపుణతను గుర్తించండి.
ఎల్లప్పుడూ మీ కార్లను మా బెంజ్ సర్వీసింగ్ స్టేషనుకు పంపండి.
బి. శేషగిరిరావు అండ్ సన్సు
ఫోను: టాటా మెర్సిడెస్ బెంజి డీలరు-బెంజ్ సర్వీసింగ్ స్టేషన్ గ్రామ్:
570 & 2481 బందరు రోడ్డు — విజయవాడ-2. TAMERBENZ.





తిక్కన సోమయాజి

[3 వ పేజీ తరువాయి]

ఓడిందు జనుదెంచి నిర్వికారత (బజ కన్నులు జెప్పిన గౌరవంబు,.......సంస్తుతి యోగ్యసర్వ సాదలంబె నీయుత్తమ నాయకత్వ మెరిగి విను గొనియాడ నే నెంతదాన....'' (అ—2. ప. 360) భీముడు భారతంలో ధీరోద్ధతుడుగా వర్ణింపబడినప్పటికీ ఈ ''ప్రబంధం''లో ధీరోదాత్తుడుగా వర్ణింపబడి ''ఉత్తమ నాయకత్వ'' సిద్ధి చెందాడు. కవి ఈ మార్పును ఉద్దేశపూర్వకంగా నొక్కివక్కాణించాడు. కారణం—ధ్వని కావ్యానికి ధీరోదాత్త నాయకుడే కావాలి. ధీరోద్ధతుడయితే అంతా వాచ్యంచేసి ధ్వనివిఘాతం కలిగిస్తాడు. లాక్షణికులు కూడా అందుచేతనే ధ్వని భరితమైన ఉత్తమ కావ్యానికి ధీరోదాత్త నాయకుడ్నే నిర్దేశించారు. ఈ పద్యం చాలా చిత్రమయింది. ఇందులో కవి కథలోని కొన్ని సంఘటనలు దృష్టాంతాలుగా చూపి అందుచేత నాయకుడు ధీరోదాత్తుడని నిరూపిస్తాడు. భీముడు ధీరోద్ధతుడుగా ప్రసిద్ధుడు కనుక అట్టి వాడ్ని ఇక్కడ ధీరోదాత్తుడిగా చేసినప్పుడు ఇట్టి నిరూపణ అవసరమయింది. మరి ఆ నిరూపణ ఎట్లాగంటె కవి సీసపద్యంలో పేర్కొన్న అన్ని సందర్భాల్లోనూ ఉత్తమ నాయకత్వానికి ప్రధానలక్షణమైన మనోనిగ్రహశక్తిని భీముడు ప్రదర్శిస్తాడు. కవివాడిన పదాలు చూడండి, ''తలక్క ...ధైర్యమహిమ, నిర్వికారత...గౌరవంబు, ఉత్సాహంబు.....'' ఇత్యాదులచేత ఉత్తమ నాయకత్వం నిరూపితం అయింది. ఈ విషయం ధీర అయిన ద్రౌపదిచేత చెప్పించటం చమత్కార విశేషం— నాయికా మనః ప్రీతికి ప్రధానమైన కీచకవధ పంచపాండవులలో భీముడే నెరవేర్చాడు. ధర్మకర్తవ్యమాత్రం అనుకోడానికి వీలులేదు. అంతమాత్రమే అయితే మిగతా నలుగురు భర్తలూ వూరుకోగా భీముడే ఈపనిచేయడం విశేష ప్రేమను సూచిస్తుంది. పైగా భర్త కర్తవ్యమాత్రమైతే భార్య అడుగకయే ఆ పని చెయ్యాలి. కాని ''కీచకు దురాచారంబు'' నెరిగిన వాడయ్యును భీముడు ''అత్తెరం గిత్తెరవ దానచెప్ప విందునని తలంచి'' ఏమీ ఎరగనట్లు నటించి ద్రౌపదిచేత ఆమె కోరికను విన్నవించవలెనుకొని ఆ తర్వాత వరమిస్తాడు. ఇదంతా నాయక నుంచి విశేష ప్రేమార్థమై నాయకుడు చేసిన ఉపాయము. తర్వాత కీచక వధానంతరం నాయకుడు పని ముగిసిన వెంటనే పూరక వెళ్ళిపోవచ్చును, కాని అట్లా వెళ్ళక ''ఆనలము గూఢయత్నమున అయ్యెడకుం గొనివచ్చి'' దాని వెలుగులో దృక్కొన్ని ద్రౌపదికి చూపించి ,''పూనిక నెరపితి సతి యువమానము పరితాపభారము మాన్పితి'' అని ''మదిబొంగి'' అన్నాడు. ఇట్లాచేసి నాయికచేత ప్రశంసలందుకొని తృప్తుడై వెళ్ళాడు భీముడు. ఇదంతా నాయికా నాయకుల విశేషానురాగ ప్రశక్తిగాక మరేమవుతుంది. ఈ విశేషానురాగరూపమైన కావ్యగత శృంగారరసము ఏ విధంగా పోషింపబడింది, అవి విహారిస్తే అదొక చిత్రమైన విషయం ...శృంగారరసం గోదావరి. ఇక్కడ విభావానుభావ సాత్త్విక వ్యభిచారి భావాలేవీ అని అడగవచ్చు. విభావానుభావాలున్నాయేగానీ సాత్త్విక వ్యభిచారీ భావాదులు లేవు. అవన్నీ స్పష్టంగా ఉంటే రసం వాచ్యం అవుతుంది. రసముయొక్క ఉత్తమ స్వరూపం వ్యంగ్యంగానే ఉంటుందని రసజ్ఞులు నిరూపించారు. తత్ప్రకారంగానే ఈ కావ్యంలో శృంగారరసం కీచకవధాది మధ్యర్తి పూర్వసన్నివేశాలచేత ధ్వన్యమానం అవుతుంది. రసధ్వని కవిచేత పరమ రమణీయంగా ఉదాత్త మార్గంలో సాధించబడింది అని తాత్పర్యం.

ఈవిధంగా మూడు ప్రధాన కావ్యాంగాలైన వస్తువు నేత రసము అనువాటిని వివరించాను. కావ్యంలో వస్తుధ్వని అలంకారధ్వని రసధ్వనులు స్థూలంగా ఎట్లా ప్రదర్శింపబడ్డాయో చూపించాను. ఇట్టి ధ్వని కావ్యనిర్మాణంలో కవిచూపించిన రచనా పద్ధతి ఏమిటి అని పరిశీలిస్తాను. అక్కడక్కడా కావ్యంలో ధ్వని చూపించడంవేరు, ధ్వనికావ్యమే వ్రాయడంవేరు. ఇది అందులో రెండవది కనుక శాస్త్రంలో చెప్పిన ధ్వని లక్షణాదులను జాగ్రత్తగా అన్వయించుకునే నేర్పు, రసజ్ఞత కావాలి. పాండిత్యం అయితే ఉండవచ్చును కానీ ఆరెండవలక్షణం ఉండడందుర్లభం. సూత్రాలు మక్కికి మక్కీ అప్పజెప్పడమే పాండిత్యం అని భ్రమపడే జీవులున్నారు. ఆ జీవులకు ''ఆ మూలసౌధంపు దాపల మందార వనాంత రామృత సరః ప్రాంతేందు కాంతోపలోత్పల పర్యంకంబో'' ఎక్కడో గర్భ కుహరంలో వెలిగే ఆరసబ్రహ్మాన్ని తిలకించి పులకించే భాగ్యంలేదు. ఏ లక్షణ గ్రంథాల్లోనూ ఒక పద్యం అర పద్యం తీసుకుని లక్ష్యవివరణ చేశారేకానీ ఒక ప్రసిద్ధ కావ్యం తీసుకోలేదు. అందుచేత ఒక ధ్వని కావ్య నిర్మాణంలో అవలంబించిన రచనాపద్ధతిలోని విశేషాలు పరిశీలించడంగానీ వాటిని చేపేతే అవగాహన చేసుకుని ఆనందించే రసజ్ఞతగానీ ఉండడం సామాన్యంకాదు, అపూర్వం కనుక.

ఒకధ్వని కావ్యాన్ని వ్రాస్తూ వస్తువు చెప్పడంలోనూ రసప్రతిపాదనలోనూ ధ్వనిని ప్రదర్శించేటప్పుడు, 'రచన కావ్యంలో సర్వత్రా తదభిముఖంగానే సాగాలి. విరాట పర్వప్రారంభంలో ఈ విషయం ప్రత్యక్షర సత్యం. ఒక్క కీచకుడు తప్ప తక్కిన తిక్కన పాత్రలన్నీ అతి సూక్ష్మప్రవర్తన కలిగి ఉంటాయి. వారి ప్రవర్తన ఎప్పుడూ నిగ్రహంతోనూ, నీటి వాచ్యం కానిరీతిగానూ, సర్మగర్భితంగానూ ఉంటుంది. పాండవులు ద్రౌపది సుదేష్ణ అట్టిపాత్రలు. గొప్పవిశేషం ఏమిటంటే ధీరోద్ధతుడైన భీమసేనుడు, కథకు ఆధారభూతమైన సమయపాలంగ భయంచేత నిగ్రహలక్షణం అలవరచుకొని ధీరోదాత్త నాయకుడుగా భాసిస్తాడు. భీముడు మల్లయుద్ధ సందర్భంలో ''ధర్మతనయుగమ నన్నగైకొనుమ.'' తన తమ్ముడు సైరంధ్రిని వలచుట సుదేష్ణ కిష్టము గాకపోయినా అతడు వచ్చినప్పుడు, ''ప్రియముచూడ్కి మునుగువడ' వానిని సంభావిస్తుంది. వాడు సైరంధ్రిని గూర్చి వలపుప్రసంగం తీసుకువిరాగా అది తన కయిష్టమయినప్పుడు, ఇది తప్పని చీకొట్ట గలిగి కూడా అట్టి వాచ్యపద్ధతి వదిలి వాడి ''మాటలు గేటునం బుచ్చి యొండుపలుకులు ఆరిపి''నది. (ద్రౌపది కీచకవర్తనపై ''కలుషించియు దుర్వారంబైన పరిభవ వికారంబు దోపకుండ తన్నుదాన యుపశమించుకొని......'' ఇత్యాది. ఇన్నె పాత్రల ప్రవర్తన భావగర్భితంగా ధ్వన్యభిముఖంగా ఉంటుంది. ఇంతెందుకు తిక్కన పాత్రలు పుంభావధ్వనులే. కడుపులో ఎంతో ఉంటుంది, పైకి ఏమీ కనుపించదు. ఇట్టివారు లోకంలో ఉంటారు. కానీ తక్కువవుంది. వారినే ఉదాత్తులనీ గంభీరులనీ అంటాము. ధ్వని ఒక్క శబ్దార్థములలోనే కాదు ప్రవర్తనలో కూడా ఉండవచ్చును. అట్లాగే సన్నివేశంలో కూడా ఉండవచ్చును. శబ్దార్థజనితధ్వనివిగూర్చే సాహిత్య శాస్త్రం చెపుతుంది. మిగితావి మనకు బుద్ధి ఉంచే అర్థమయ్యేవి. వాటికి శాస్త్రాలేవీ సిద్ధంగా లేవు. పాత్రసంభాషణలన్నీ వ్యంగ్యవైభవోపేతంగా నడిపాడు. ఏవని చెప్పగలను? అన్నీ ఉదాహరణలే. అతి ప్రౌఢమైనవి, అతి రమణీయమైనవి. కీచకునితోడి మొదటి సంభాషణలో ద్రౌపది చెప్పిన పద్యాల్లో ''పేయున్న'' ''అడుబుట్టువుల తోడ నీవు పుట్టినాడవు'' (అ.2ప.49, 50) అని తన వైరుద్ధ్యాన్ని ధ్వనింపజేసింది. ''ముడు చేడిన రావణాదుల వినియుఃఉగనె యున్నడును వివేకవిహీనా'' అని వాని చావు సూచించింది. ఇంకా సుదేష్ణచేత, 'పీని కెమ్మొయుంటావు నిజంబు మన్మధుని శాతశరంబులనైననక్కటా,'' అని (అ. 2. ప. 78) వాడి చావును రూఢం చేశాడు. కీచకుడి దుష్కార్యానికి కుపితుడైన భీముణ్ణి ధర్మజుడు నివారిస్తూ, ''విశ్రాంతిగాదింపగా గల యీ భుజము వంట కట్టె యుటకై ఖండింపనా నేటికిన్'' అని పక్కాటి ధ్వనివాక్యం చెప్పాడు (అ. 2. ప. 136) విరాట సభలో ఎతు అను విమర్శిస్తున్న ద్రౌపదిని ధర్మతనయుడు ''నాట్యంబు చూపువాడ్పున'' సభలలో కురిసితు లిట్లా ప్రవర్తించవద్దా అని ఆక్షేపించగా ద్రౌపది (అ.2.ప.152) ''నాదువల్లభుండు నటుడింత నిక్కంబు పెద్దవారియట్ల పిన్నవారు,'' అనీ ''వాకు నాట్యంబును వెరిచితంబ మత్పతి కైలూషుండకాదు కితవుండును'' అని పలికిన పలుకులు ధ్వనివిశిష్టంబులు.

ద్రౌపది భీముని పెంపున కీచకుడితో వలపు అభినయించినచోట (అ. 2. ప. 202) ''అడరు పీడుకొక్క కనుల్లావుమెట్టి యట్టి భోగభంగిననుభవింపు'',అవికీచకుడితో అంటుంది. వారి సంభాషణలు ముగిసే సంకేతస్థలంలో కలుసుకుందామని వెళ్ళిపోతూ సైరంధ్రి కీచకుడితో, ''ఈవును బో మ్మేమనుము నాదగుపతి నేనెవ'' అంటూ వెళ్ళుతుంది. నర్తనశాలాంధకారంలో భీముడు సైరంధ్రిగా నటించేటప్పుడు, కీచకుడు మోహావేశంతో ''నాదు రూపంబు మనంబున జిక్కిన తరుణి అక్కరునేం సరకుగొసేయు'' ఇత్యాది ఆత్మస్తుతి చేసినప్పుడు కపట సైరంధ్రి (భీముడు) ఇట్లా అంటుంది. ''ఇట్టివాడవు గావున నీవు నిన్ను బొగడికొనదగు. నకటు, నా పోల్కి యాడుదాని వేడకేయు నెయ్యేడనైన నీకు బడయవచ్చునే యెరుగక పలికి తిట్లు''—''నా యొడలు పేర్చినప్పుడ నీ యొడ లెట్లగునో దాని నీ వెఱిగెదు, తన్నేయబలల తోడిగా జేయదలంచితివి తప్పు సేసి తీగ రే''—''నను మెట్టి నీవు వెండి యు వనిత ల సంగతికి బోవుదావే, యెవ్వండును వేబడసిన పులుసే నినియెడ విడి చిత్తభవవికారములెల్లన్'' (అ. 2. ప. 337, 338, 339) చెప్పిన కీచకుడ్ని చూస్తూ ద్రౌపది ''దీనికై కీచకయింత సేసితి సుఖిత్వము బొందుడుగాక యురక, యన్నేచిన విట్లుగా కుడుగునే'', అంటుంది. ఇవన్నీ వ్యంగ్య శోభ వెలార్చు భాషలే. ఇవి మెచ్చు తునకలు మాత్రమే.

ధ్వని కావ్య నిర్మాణానికి వస్తువు,రసము, నేత, సన్నివేశము, ప్రవర్తన, సంభాషణలు—అన్నీ సుస్థితంగా గర్భితంగా ఉంటాయని చెప్పాను. ఇట్టి నిర్మాణంలో రచనాశైలి తప్పక విశిష్టంగా ఉంటుంది. అదేమిటంటే—శబ్ద అర్థ అలంకార బహుళ ప్రయోగం ఉండదు. అథవా క్వాచిత్కంగా వాడినా కోమలమైన ఉపమాలంకారాన్ని సూక్ష్మంగా వాడుతాడు. ఒక శృంగార సముద్రాన్ని ఒక చిన్న కందపద్యంలో ఇమిడ్చిన తిక్కనసోమయాజి, సముద్రాన్ని పుడిసిటబట్టిన అగస్త్యుడివంటివాడు. ఆ పద్యం ఇది— కీచకుడు సైరంధ్రి సౌందర్యాన్ని చూచి, ''ఈ నెలత గన్నమమ్మ ఘు డ్రైనజిగు రుగొడుగు బువ్వుటమ్ముల పాదులున్ లోనుగ సెజ్జ యుసే యందానియు మింపడె విరహ తాపము సేర్మిన్.''—అసలు కవి భావనే కుశాగ్ర సంకాశంగా ఉంటుంది. కీచకుడు సైరంధ్రితో విటుకుపాటుగదురుగా చెప్పినమాటలు,''మదినిగిర్చిన మాట మగువ నీపెంపున గదిసి నానాలుక ఉదికిడాదు.'' సైరంధ్రి ఉన్నత, కీచకుడు అధముడు, అది వాడి మనస్సులోని భావం. అట్టి సైరంధ్రి పెంపుచేత వీడు ఆమెను సమీపించను. మాట్లాడను భయపడుతున్నాడు, మదిలో మాట మదిలోనే నమసిపోతూవుంది. ఇక్కడ ''మది నిగిర్చినమాట'' అనుటలో ఇగిర్చిన అనడం, మాట అని ఏకవచన ప్రయోగం చేయడంలో ఎంతసొగసు ఉంది! బహు సూక్ష్మభావన ఇది—సుదేష్ణ కీచకుడి మనస్సును సైరంధ్రి నుంచి మరలింప ప్రయత్నించుచు, ఎందరో చక్కటిస్త్రీలు నీకు ఉండగా ఇదెందుకురా అని చెప్పిన పద్యం—''లలితంబులగు మట్టియందెలు డింపార సంచకై వడి నడనల్లవచ్చి, యొంమేని నెత్తావి మెడియంగ బయ్యెద సగముదూలించి సైముగుడ దిగివి......తెలికన్నుగవకు నెచ్చెలియైన లేత నవ్వోలయంగ సరసంపు పలుకు పలికి, నెరయు నెయ్యవులరాగంబు మెయికొనంగ, నిన్ను కొలువ నెలతలుండగా ఈ నీరసాకార ఏందుకురా అంటుంది. ఎంత సున్నితంగా నెలతల సొగసు వర్ణించాడు! అక్కడ సరసంపు పలుకుపలికి అనడంలో సూక్ష్మప్రవర్తనా శీలిని గొ చెప్పడం, పలుకు అని ఏకవచనం చెప్పడంచేత కవి ఎంత మధురిమ ఒలకబోశాడు! పలుకు ఒక్కటేనాలు సరసంగా ఉంటే. ఏమి పద్యం! చిగురాకులవంటి పదాలు దర్భకోసలవంటి భావన, పండు వెన్నెలవంటి రాగరసము—ఇన్నీ నిండారినకమ్మనిపద్యం

ఇట్లాంటి భావనకు జోడైన అలతిపలుకులు పూలదండలు గుచ్చినట్లు సుడిపోహణ చేస్తాడు కవి. ఇది ఆ మహానుభావుడి రచనావిశేషం. తిక్కనకు శబ్దాలమీద అనంతమైన అధికారం ఉన్నప్పటికీ వాటిమీద ఆధారపడడు. ''సీఘా పరిచ్ఛద స్యస్య ద్వయమేవార్థ సాధనం'' అని కాళిదాసు దిలీప మహారాజు సైన్యంమీద ఆధారపడక పోవడాన్ని గురించి చెప్పినట్లు తిక్కన తనశబ్ద సైన్యంమీద ఆధారపడడు. శబ్ద ప్రపంచంలో పట్టాభిషిక్తుడై కూర్చుని,అవిచుట్టూకొలుస్తూ ఉన్నా ఆయనమాత్రం ఏమీ అంటని రాజయోగి వలెనిర్లిప్తుడుగా ఉంటాడు. కాని యితర కవులు తమకు లభించిన శబ్దాధికారాన్ని వినియోగించి, శబ్దాలచేత ఎప్పుడూ వూడిగం చేయించుకుంటూ తమ అధికార బల ప్రదర్శన చూచి మురిసిపోతుంటారు, అదే సర్వస్వమనుకుని. రాజుల్లో వలెనే కవి రాజుల్లో కూడా యోగులు భోగులూ ఉన్నారు.

ఇంకా ఎన్నో చమత్కారాలు చూపించాడు. అవి ధ్వని ప్రకరణానికి సుప్రస్తుతం కాకపోయినా ఒకటి రెండు చెప్పుతాను. సైరంధ్రి తాను హీన వంశజాతనని బొంకి కీచకుడిబారినుంచి తప్పించుకో జూడగా వాడు అంటాడు: ''నీవు దుర్జాతి గామికి నీవ సాక్షి, పరసతి సంగమమున వచ్చు పాపమునకు వోరుతునుగాని సైరింపనోప ఐచ్చవిలుతు తూపులతాకున కలరుబోడి''— పాపమైనా విపత్కరమైనా సైరంధ్రి కపోలిని పట్టుపట్టిన తనుమ్మడ్ని ఉద్దేశించి సుదేష్ణ ''బ్రదుకు చవి ఎంతయైన నవత్యములకు వేడ్క సేయుదురయ్య వివేకులు?'' అంటుంది. బ్రదుకుచవి అన్నది ఎంత అనల్పార్థాన్ని చెప్పుతుంది! ఇక్కడ బ్రదుకుమీదిచవి అనడంకంటె బ్రదుకుయొక్క అని షష్ఠీతత్పురుషం చెప్పుకుంటే చాలా సొంపు ఉంది—మరొకటి కీచకుడు సుదేష్ణతో సైరంధ్రి సౌందర్యాన్ని వర్ణిస్తూ చెప్పిన ఈ క్రింది సీసపద్యానికి జోడైన పద్యం నాకు తెలిసిన మేరకు యావదాంధ్ర సాహిత్యంలోనూ ఎక్కడాలేదు! ''గండుమీలకు బుట్టి కాముబాణము తో కలసియాడెడునట్టి కన్నుగవయు.......చిగురులతో సందిసేసి యంబుజములపై నెత్తి చనునట్టి పదతలములు'' ఇత్యాది. రెండేసి ఉపమానాలు కలిపి 'పేనిన పట్టుదారా అల్లిక లాగుంది పద్యం. అందులోనూ చిగురులతో సందిచేయడం, పద్మాలమీదికి దండెత్తడని కవి చెప్పడం ఎంతో మనోహరంగా ఉంది,'' సైగా అంబుజములపై నెత్తిచనునట్టి పదతలములు'' అనడంలో ఎత్తిచనుట దండెత్తుటకేగాక పదతలములెత్తి చనుటఅనుటలో కాలెత్తి తన్నిపోవడమూ, కయ్యానికి కాలుదువ్వడమూ ఇన్నీ ధ్వనిస్తున్నాయి.

ఈవిధంగా మహానుభావుడైన తిక్కన సోమయాజి కావ్యాన్ని ధ్వనిలో ముంచివేశాడు. తిక్కన ఉద్దేశపూర్వకంగా ఈ ధ్వని కావ్య నిర్మాణంచేశాడే గాని ఏదో సహజ ప్రతిభా ధోరణిలో ఒక కావ్యం వ్రాస్తే అందులో యాదృచ్ఛికంగా ధ్వనిపడింది అనడానికి వీలులేదు. దీనిక బోలెడు నిదర్శనాలున్నాయి. అనేక స్థలాల్లో ''పాంచాలి సాభిప్రాయంబుగా నతని కిట్లనియె'' అని, ''ఉవిత నిగూఢభంగులగు భాషణముల్'' అని, ''అవిల వందనుండు నిగూఢవచన చాతుర్యదుర్యుండై యిట్లనియె'' అని, ''పాంచాలి అంతస్మిత కమనీయ కపోలయగుచు'' అనీ వాడాడు—గంభీరులు దురవగాహులు దుర్జ్ఞేయులు అయిన పాండవులను, వారి సతిని అత్యుచ్చస్థాయిలో ప్రతిష్ఠించి సత్త్వహీనుడు దుర్విదగ్ధుడు అయిన కీచకుడ్ని చులకనగా చూచి హేళనచేస్తాడు. పాండవులను దుర్నిరీక్ష్యతేజస్సంపన్నులుగా దీప్తిస్తాడు. కవి తద్వారా ధీరోదాత్త ప్రకృతిని గౌరవించి ఉద్ధత ప్రవృత్తిని ఈసడించాడు. అంటే ధ్వనినిగౌరవించి వాచ్యాన్ని నిరసించాడు అన్నమాట. ధ్వనిమార్గం ఉత్తమంగా భావించినట్లు రీత్యలంకారాది తదన్యమార్గములు హేయములని భావించినట్లు కవి సూచించాడు. కీచకుడ్ని 'రూపాభిమానియు నానాభరణధరణ శీలుండును దుర్విదగ్ధుండును బలగర్వితుండును,'' అన్నప్పుడు తిక్కన సోమయాజి రీతి అలంకారాలు ఇత్యాది ధ్వన్యన్యములను కావ్యాత్మగా భావించి రచనలుచేసే అట్టి క్షుద్రకృతులచేత దుర్విదగ్ధులు బలగర్వితులు అయిన సామాన్య కవులను విమర్శించినట్లు ధ్వనిస్తూ ఉంది. ఇది తథ్యము. అప్పటికే రీత్యాది మతాలు నమసిపోయి ధ్వనిసిద్ధాంతం రాజ్యం చేస్తూ ఉంది. ఆనందవర్ధనాచార్యులవారు తిక్కనకు పూర్వం సుమారు నాలుగువందల ఏండ్ల క్రింట తన ధ్వనిసిద్ధాంతం ప్రతిపాదించాడు. లోకమంతా దాన్నే శిరసావహించింది. దాన్ని అభినవగుప్తపాదులు ఆకాశమార్గాని కెత్తాడు. ఆచార్యులవారి ధ్వన్యాలోకానికి లోచనం వ్రాశాడు. రసస్వరూప నిరూపణకు అద్వైత సిద్ధాంత పద్ధతి అవలంబించాడు. ఇది తిక్కనాదులకెంత హృద్యమైన పద్ధతో చెప్పనక్కరలేదు. తర్వాత కతిపయ సంవత్సరాలకే విశ్వనాథ కవిరాజుయొక్క సాహిత్యదర్పణం వచ్చింది. ఇట్లాంటి యుగంలో పుట్టిన తిక్కన ధ్వనిమార్గగామియై కావ్యరచన చేశాడుగానీ, ఆయన కావ్యంలో అప్రతర్కిత రీతిగాను యాదృచ్ఛికంగానూ ధ్వనిరాలేదు.

ఇట్టి ధ్వనికావ్యాన్ని నాటకంగా నమన్వయించి చెప్పడం ఆధునిక పండితుల్లో ఒక ''ఫ్యాషన్'' అయింది. పంచ సంధులను అందులో సమన్వయం చేసి, పద్యాల్లో వ్రాసిన నాటకం అని ఒక క్రొత్త వింతగా చెప్పుకుంటున్నారు. కానీ అది తిక్కనహృదయం కాదు. తిక్కన సంభాషణా ధోరణి, వ్యావహారిక సహజ వచోరచనా చాతురి ఇత్యాది లక్షణాలు బాహ్యంగా కనిపిస్తూ ఉన్నందుచేత నాటకం అని భ్రమపడి ఈ పాట్లు పడుతున్నారేగానీ అసలు ఇది కావ్యంగానే ఉద్దేశించి వ్రాయబడింది. నాటకానికి కావ్యానికీ సంధుల వ్యవహారం మినహాయిస్తే వస్తునాయక రసాదులైన యితర లక్షణాలన్నీ సమానమే. అందుచేత భ్రాంతికి ఎక్కువ అవకాశం ఉంది. కాని ఆలంకారికులు ధ్వనిని, కావ్యానికి నికషోపలంగా చెప్పారు. గానీ, నాటకానికిగాదు. కనుక ''ప్రబంధమండలి'' అనడంచేత ధ్వనిభూయిష్ఠంగా చేయుడంచేత, కవి దీన్ని కావ్యంగానే ఉద్దేశించాడనాలి. కవి ఒక అపూర్వమైన ధ్వనికావ్యం నిర్మాణంచేస్తే దాన్ని ఆస్వాదించక, అందులో పంచసంధులున్నాయో లేవో, నాటకమో కాదో అని విచారించడం ''నీవు మోక్షణశాయాం వస్త్రమూల్య విచారణం'' అన్నట్లుంటుంది. ఇంతచేసినకూడా కవి ఏమీ చేయునివాడువలె కనుపిస్తాడు. కంకభట్టు ఒక సముజ్జ్వలాకృతిని గర్భితంగా దాచుకున్నవాడు, కానీ విరటుడు ఎవరునీవు అని ఇత్యాది ప్రశ్న లడిగితే ఇట్లా అంటాడు: ''ఉన్నరూపు పలుకు పన్నరులెక్కడగలరు, తోచినట్లు పలుకు పలుక, పైన చందమయ్యె నంతియకా, కంతి పట్టిచూడగలరె యొట్టివారు''— కంకభట్టే తిక్కన.

'పల్లె జీవితం' —కృపావతి

నటుడుగా నేను

(5 వ పేజీ తరువాయి)

శక్తిని కూడా చాలా పెంపుకున్నాను. మా సహాధ్యాయుడైన శ్రీ ఇ. వి. సుబ్బారావుగారు వ్రాసిన రాణాప్రతాపు నాటకములో రాణాకు చెబుదు విద్యార్థి నిధి సహాయార్థం వెయ్యాలని నిర్ణయించారు. శ్రీ థామస్‌గారు నేను రాణాప్రతాపు భూమిక నిర్వహించవలసిందిగా కోరారు. వారు నాటకప్రదర్శనానికిపూర్వమే నన్ను ప్రతాప్ అని పిలవడం మొదలెట్టారు. అంతేగాక, ట్రైనింగు కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు నన్నెంతగా గౌరవించారో నా యీ జన్మలో మరుపురాని విషయం. ఆ నాటకానికి రెండువేల రూపాయలు వసూలైంది. నా వేషానికిగాను తయారుచేసిన దుస్తులు, బ్లాకులు, ఒక బంగారుపతకము నాకు బహూకరించి నన్నెంతో గౌరవించారు. కె. శీ. జయంతి గంగన్నపంతులుగారు, శ్రీ కానేశ్వరరావు పంతులుగారు, ఇంకా కొందరు కళాభిమానులు నన్ను 'రెండవ రఘుపుడు' అని ప్రశంసించారు. శ్రీ థామస్‌గారు వెటరన్, బారన్ ఆక్టర్ అని ప్రశంసించారు.

ఇదంతా ఇట్లావుండగాబొంబాయిలో ద్రౌపది మానసంరక్షణము చలనచిత్రం తీసే ప్రయత్నాలు జరగడం మొదలెట్టాయి. శ్రీ బళ్ళారి రాఘవాచార్యులవారి ద్వారా నేను శ్రీకృష్ణుడి పాత్ర ధరించవలసిన నిర్ణయం జరిగింది. నన్ను తక్షణం బొంబాయికి రమ్మని ఆహ్వానంవచ్చింది. బొంబాయికి వెళ్ళాను. కానీ, కారణాంతరాలవల్ల నేను శ్రీకృష్ణపాత్ర ధరించడం జరగలేదు. నా బి. ఇ.డి. కోర్సు పూర్తికావడంతోనే రాజమండ్రి దుర్గా సినీటోన్‌వారు మా అప్పటి ప్రిన్సిపాల్ శ్రీ విస్సా అప్పారావుగారిద్వారా నన్ను వారిసంపూర్ణ రామాయణ చలనచిత్రంలో రావణ పాత్రకు బుక్‌చేశారు. ఇక మండోదరిపాత్రకు నాయిష్టానుసారం ఇదివరలో అనేకమార్లు నాతో అనేక నాయిక పాత్రలు ధరించి పేరుగాంచిన శ్రీమతి మద్దెల వెంకటలక్ష్మిని బుక్‌చేసుకున్నారు. మేము మా భూమికలను నిర్వహించి, చిత్రనిర్మాతలనేక సన్మానితులమై కాశీలికి మరల వచ్చాము.మళ్ళీ నా ఉద్యోగ జీవితం యథాప్రకారం సాగిపో సాగాభించింది. కానీ, నాకు ఋణబాధలు జాస్తియానాయి. వాటినుండి బైటపడడానికి నాటకాలే శరణోపాయమనుకుని, శ్రీ స్థానం నరసింహారావుగారివి వేడుకున్నాను. దయార్ద్ర హృదయులైన స్థానంవారు కాశీలో చింతామణి నాటకం ఆడి—మా ఉప్పునుంగురుడు—దానిలో వచ్చిన నాలుగువందల రూపాయలను నాకు విరాళంగా ఇచ్చారు. ఇది శ్రీ స్థానం నాకు చేసిన రెండవ సహాయం. దానిలో మా ఋణ విముక్తుడనయ్యాను.

నామిత్రుడు కే.వే. కాశీచెంచు సుబ్రహ్మణ్యం—గొప్ప కామెడియన్—సహాయార్థం నెల్లూరులో రాజమండ్రి శ్రీ జగన్నాయకులు చింతామణి వేయగా నేను బిల్వమంగళుడుగా, దానిలో నటించాను. శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు అధ్యక్షత వహించారు. నాకు ఒక గొప్ప ఆశయం ఉండేది. అది యీ జగన్నాయకులతో నటించడంతో తీరింది. ఆరోజుల్లో ప్రఖ్యాతిగాంచిన అందరి స్త్రీ పాత్రధారులతోను నేను నాయకుడుగా వెలిగాను. ఆ వెలుగు స్పైర్‌పర్సన్ వెలుగు మాత్రమే! ముప్పిడి జగ్గరాజు, కోటరాజు లక్ష్మీకాంతం, కె. శ్రీనివాసాచార్యులు, జగర్లపూడి నృసింహారావు,పారుపల్లి, ఉప్పులూరు, పద్మశ్రీ స్థానం గారలు నాతో నాయికపాత్రలు వహించి నా అంతస్తును పెంచారు. నెల్లూరుజిల్లాలో వేసిన నాటకాలలోనాకు నాయికగా నటించిన క్రి.శే. అ.ఆదిశేషయ్య, నేను తయారుచేసుకున్న చి. బి. వి. రమణాచార్యులు, మ్యూజిక్ డైరెక్టరు ఆసిస్టెంట్—వీరునాకుచేసిన సహాయంమరువరానిది.

ఆటుపిమ్మట చాలాలగౌరవమైన వృత్తులలో బ్రతుకుతుండిన స్త్రీలకు సద్బోధచేసి నాట్యకళ నేర్పించాలని కొంతకాలం కృషిచేశాను. ఒకానొక సందర్భంలో ఇట్లా శిక్షణనిస్తూ ఒక కుటుంబ బాధ్యతనే కొంతకాలం పోషించవలసిన భారం నామీదపడ్డది. ఆడపిల్లలను తయారుచేసుకొని రాణా ప్రతాప్‌ను చలనచిత్రంగా తీయించవలెనని ఆశపడ్డాను. అప్పుడు నా మిత్రుడూ, నా ప్రక్కన సత్యకీర్తి భూమికను దాల్చియుండిన ప్రసిద్ధ చలన చిత్ర దర్శకుడూ శ్రీ వై. వి. రావు వెలుగుచుండెడివాడు. అతని ఆదరణలతో ఆకాశమునకు ఎగురవలెనని ఆశించాను. గొర్రెకు తోక బెత్తెడే. నా ఆర్థిక పరిస్థితిని ఆలోచించలేదు. ఈ క్రొత్త ప్రయత్నంలో కొందరి వ్యక్తుల కోపతాపాలకు గురియైనాను.

కొంత ఈ పట్టానికి వెంబడిన కీ.శే.బత్తైన రామకృష్ణారెడ్డిగారి ఇమణ్మలు ఆల్లూరులో రణాప్రతాప్ నాటకంవేసి వారి మెప్పును బడశాను. నే ఉద్ధరింప బూనుకున్న ఆ బీదకుటుంబీకులకు కొంత ధనసహాయం చేయబడింది. నా కొక బంగారు పతకం బహూకరించారు. షైక కుటుంబంవారు నాటకములలో పాల్గొని కొంతకాలం ఉదరపోషణ గావించుకొనుమా ప్రస్తుతం గౌరవనీయులైన గృహిణులుగా వారి కావలి, గూడూరు, రాపూరు ప్రాంతములలో సుఖముగా నున్నారని తెల్పుట కెంతో సంతోషిస్తున్నాను.

నేను ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ నాటకాలు ఆడటం మానుకోలేదు. అవకాశం లభించినపుడల్లా నాటకాలు ఆడుతూనే వుండేవాణ్ణి. కానీ, నా ఆరోగ్యం క్రమంగా కుంటుబడటం ప్రారంభించింది. ఆర్థిక చిక్కులు ఆకాశాన్ని అంటుతున్నాయి. రక్తపుపోటు వ్యాధి నన్ను వరించింది. కండ్లు పొరలుగమ్మి చూపు మట్టగించింది. ఇంతకు నా నాటక కళద్వారా కీర్తి ఒకటే మిగిలింది. భగీరథ ప్రయత్నంచేస్తే నాకిప్పుడు 1963—64 సం.కు నెలకు రూ 75 లు కళాకార వేతనము కేంద్ర ప్రభుత్వంవారు మద్రాసు ప్రభుత్వంవారు కలసి ఇచ్చుచున్నారు. దీనిని నా జీవిత పర్యంతం పొడిగించగల్గితే ధన్యుణ్ణి. నా యిప్పటి వయస్సు ఇంచుమించు 70 సం. ఇంకా ఎన్ని రోజులు యీ దుఃఖ భాజన జీవితం!

నాతో కథాపిపాస యింకా చల్లారలేదు. కొండలు పిండిచెయ్యాలన్నంతఉత్సాహంనన్నికపైపుడిహించి వేస్తుంటుంది:కానీ, కాలగతినన్ను భౌతికంగా అశక్తుణ్ణి చేసింది. నాకిక మిగిలినవి మధురస్మృతులే. అప్పుడప్పుడు హరిశ్చంద్ర, రాణాప్రతాప్ మొదలైన దివ్యపురుషులు నన్ను ఆవహిస్తుంటారు. ఆ మధురబాధలోసంతృప్తి నాకేఅనుభవైకవేద్యం!

శీఘ్రంగాను ! భద్రంగాను ! పొదుపుగాను !
మీ సరుకులు రవాణా అయేందుకు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్
ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారి
రాత్రి పార్సెల్ సర్వీసులో మీ పార్శెల్సు బుక్‌చేయండి.
ఈ రోజు బుక్‌చేస్తే - మరునాడు ఉదయం బట్వాడా.
దిగువ చోట్ల బుకింగు, డెలివరీ : హైదరాబాద్, విజయవాడ, నిజామాబాద్, నరసాపూర్, తాడేపల్లిగూడెం, మచిలీపట్టణం
అన్ని రోజులలో ఉ॥ 9 గం॥ నుంచి రాత్రి 7 గం॥ వరకు
రేట్లు: కి. గ్రా. 0.08 న. పై; 80 నుంచి 100 కి. గ్రా. రు. 6.40 న. పై.
100 అంతకుపై కి. గ్రా. లకు బేసిక్ రేటుమీద 20% కన్సెషన్.

ఎందువల్ల సిగరెట్లు బర్కిలీ* బహు మంచివి?
కఠిన క్రమంలో తయారవుతాయి



బర్కిలీ సిగరెట్లను తలవెంట్రుక ప్రమాణం కూడా వ్యత్యాసం లేకుండా చేసేటట్టు తూకంవేసి చూస్తాము. ఇందువల్ల ప్రతి బర్కిలీ సిగరెట్టు, లోను సరిసమానంగా పొగాకు వుంటుంది.
ఈ విధంగా సర్వదా నాణ్యత తనిఖీ వుంటున్నందున ప్రతి బర్కిలీ సిగరెట్టు కమ్మని రుచి కలిగి, ధారాళమైన పొగ నిస్తుంది.
కమ్మని రుచి ధారాళమైన పొగ
* ప్రతి బర్కిలీ సిగరెట్టుపైనున్న నక్షత్రం మార్కు, ఇవి ప్రఖ్యాతమైన డబ్ల్యు డి & హెచ్. ఓ. విల్స్ వారి నాణ్యత కలిగివున్నవనడానికి గ్యారంటీ.
BKC-17 TE



ఏజంట్లు: శ్రీ యన్ వి. సుబ్బారావు, శ్రీనివాసా టెక్స్‌టైల్స్, పెడన, కృ. జిల్లా



వాహనము పెద్దదైనా చిన్నదైనా... మీకు అనువైన స్టాండర్డ్ బ్యాటరీ లభిస్తుంది!
చిన్న మోటారు సైకిలు మొదలుకొని పెద్ద కారు లేక ట్రైలర్ జోడింపబడిన మోటారు ట్రక్కుల వరకు, ఏ ఆకారము 'మేక్' లేక సంవత్సరపు వాహనమునకైనా,అనువైన స్టాండర్డ్‌బ్యాటరీ లభిస్తుంది. భారతదేశములో అన్నిటిలోకి ఎన్నోరకముల బ్యాటరీలను తయారుచేసేది - ఒక్క 'స్టాండర్డ్' మాత్రమే!
స్టాండర్డ్ బ్యాటరీస్ లిమిటెడ్
బొంబాయి - కలకత్తా - న్యూ ఢిల్లీ
JWT-STB-1922


భరణీ వారి...
వివాహబంధం
ఈనాటి యువతీయువకుల
మనస్తత్వాల మనోజ్ఞ రూపకల్పన
యన్.టి.రామారావు * భానుమతి.
కన్నాంబ...నాగయ్య... పద్మనాభం...వాసంతి...హేమలత...ప్రభాకరరెడ్డి
నిర్మాత..దర్శకుడు : రామకృష్ణ


వస్తూంది!
శ్రీ వాణీ ఫిల్మ్స్ వారి
నాదీ ఆడజన్మే
నిర్మాత: S.V.రంగారావు B.Sc.
దర్శకుడు: A.C.త్రిలోక్‌చందర్ M.A.
విజయ రిలీజ్
స్టూడియో: AVM
సంగీతం : సుదర్శనం
మాటలు : D.V.నరసరాజు
పాటలు : దాశరథి
కేమెరా : T.ముత్తుస్వామి
కళ : శేఖర్

సంక్రాంతి అభివందనలు
పద్మశ్రీ వారి
మురళీకృష్ణ
నిర్మాత వి. వెంకటేశ్వర్లు, బి.ఏ
దర్శకుడు పి. పుల్లయ్య, బి.ఏ
కథ..పి.రాధ B,Sc · రచన .. ఆత్రేయ
పాటలు..ఆత్రేయ. నారాయణరెడ్డి. దాశరధి
సంగీతం..మాష్టర్ వేణు · ఫొటోగ్రఫీ..మాధవ బుల్‌బులే
కళ.. జి.వి. సుబ్బారావు. నృత్యం..వెంపటి సత్యం
ఎడిటింగ్..ఆర్. హనుమంత రావు
ఆంధ్ర,సీడెడ్ విజయ రిలీజ్ * నైజాం ప్రమోద్ పిక్చర్స్ * మైసూరు వీనస్ మూవీస్
స్టూడియో.. శ్రీ సారధి (హైదరాబాద్)
లెస్సీస్ నాగార్జున ఫిలింస్ P.Ltd.
VIJAYA PUBLICITIES

భారత వంశవృక్షమునకు సన్న్యాసియే మూలపురుషుడు

అతి ప్రాచీన కాలమునుండియు భారతదేశము ఉత్తమ జీవిత నిర్వాహణమునకును, సంఘ నిర్మాణమునకును, పటిష్ఠములైన పునాదులను నిర్మించుకొనియున్నది. అందు వర్ణాశ్రమ వ్యవస్థ ఒకటి.

సృష్టియంతయు విభిన్నతత్త్వములతో గూడియున్నట్లు ప్రస్ఫుటమగును. ఈ సృష్టికి సహజసిద్ధమనియు స్పష్టమగుచున్నది. మన మహర్షులు ఈ భిన్నత్వమును సంపూర్ణముగా గుర్తించి, మానవుడు సులభముగా గమ్యస్థానము చేరుటకు నాల్గువర్ణములను సూచించియున్నట్లు మనము గ్రహింపవచ్చును. అవియే వర్ణాశ్రమధర్మములు. చతురాశ్రమములలో తుతీయాశ్రమము (సన్న్యాసాశ్రమము) పరమపవిత్రమై పరమాత్మసాక్షాత్కారమునకు సాధనభూతమై సంశోభించుచున్నది.

కాలము గడచిన కొలదియు, ఇందు కొన్ని దురాచారములు దుర్వ్యాప్తమగుటవలన ప్రాముఖ్యము తగ్గినది. తత్ఫలితముగా — వర్ణాశ్రమవ్యవస్థకు హాని చేకూరినది. ఉత్తమాశయములుగల ఈ వర్ణాశ్రమ వ్యవస్థయు అల్పమతులు, సంకుచిత స్వభావులునైన స్వార్థపరులవలన గతమునకు తట్టుకొలదినది. ఈ వ్యవస్థకు వారు అపార్థములు గల్పించి తత్ఫలము మనకు — తారుమారు దోషములుయును సంభవించెను. ఇట్టి కుత్సితులు తమ స్వార్థమును సాధించుటకై సత్యమును మరుగుపరచి, ఈ వ్యవస్థకు దుర్వ్యాఖ్యానమును కల్పించి, దీని ఆశయమును మరుగుపరచిరి. తాము చెపి, ప్రజలకు చేటు చేకూర్చిరి.

శ్లో॥ హత్యాం తమస్యపనీత ప్రవేక్ష్య మోహశోకౌ
సానం ప్రదీపమివ కారుణికో దదాతి,
తే నావలోక్య కృతినః పరిభుంజతే తం
తత్త్వైవ కే చిదపరా శలభా భవన్తి.
(ప్రసన్నరాఘవ భాస్కరం)

కరుణాసముద్రుడైన పరమాత్ముడు అజ్ఞానాంధకారమును పారద్రోలుటకును, సదసద్వివేకము కల్గించుటకును కరుణతో విజ్ఞానదీపమువలె శాస్త్రమును ప్రసాదించి యున్నాడు. అట్టి శాస్త్రమును సుకృతులు అవలోకించి, దానిచే జనమునకు మంచి ఆనందమిచ్చు సత్ఫలములను పొందుచున్నారు. మరికొందరు మాత్రము శాస్త్రమును ఈ దీపమునబడి మిడుతలవలె మ్రగ్గుచున్నారు.

ఇది సామాన్యముగా ప్రత్యక్షముగ గన్పట్టుచునే ఉన్నది. కాని, సదాచారసంపన్నులైన సద్భావములు మాత్రము, ఈ వర్ణాశ్రమవ్యవస్థయందుగల విశాలభావములను, విశ్వకల్యాణకాంక్షను విస్పష్టముగ గ్రహించి, దీనిని భక్తివిశ్వాసములతో ప్రవాచరించుచునే ఉన్నారు. ఇందలి శిష్టత్వము విశ్వమున విశేషముగ వెల్లడించుచునే ఉన్నారు. అయినను, అంతమాత్రము చాలదు. ఈ వర్ణాశ్రమవ్యవస్థను భగ్నమొనర్చు శలభములవంటి చపలచిత్తుల యాగడములను పైతము అరికట్టుట అత్యావశ్యకము. ఇట్లే — ఇంకను ఈ దురాచారుల దుండగములను కొనసాగనిచ్చినచో — ఈ వర్ణాశ్రమ వ్యవస్థ అచిరకాలమునందే అంతరింపగలదనుట అత్యుక్తి కానేరదు. ఇది ప్రాజ్ఞులు సహింపరానిది.

వివేకముకలవారు ప్రతివిషయమునందును ఆప్రమత్తతతో యథార్థమును గుర్తింపవలెను. ఈ వర్ణాశ్రమ వ్యవస్థకు సంబంధించిన సత్ఫలితములను సహృదయముతో, సాకల్యముగ గ్రహింపవలెను. ఈ వర్ణాశ్రమవిధానము విశాలభావ సంపన్నము. సదాశయములకు నిలయము. మానవప్రగతికి ఉత్తమమైన మార్గము. ఇహపరసుఖములకు ఆలవాలము. ఇది నేటి కుటిలసంకుచితకులతత్త్వములవంటిది కాదు. మానవజీవితవికాసమునకు మహత్తరమైన ప్రక్రియ. ఇందు — హెచ్చు తగ్గులకు తావులేదు. ఉచ్చనీచములకు ఉనికి లేదు. కనుక, పవిత్రమైన ఈ వ్యవస్థలో ప్రవేశించిన దోషములను ప్రాజ్ఞులు దూరమొనరించి, ఈ వ్యవస్థను భద్రముగా సంరక్షించుట అత్యావశ్యకము. ఇందలి దోషములను దూరమొనర్చు ఉత్సాహావేశములతో — యథార్థమగు సత్యమునకు ఎట్టి యిక్కట్టులను వాటిల్లచేయరాదు. శరీరములో ఒక అవయవమున వ్రణమేర్పడి, బాధ కల్గినప్పుడు తన్నివారణకై తగిన చికిత్స చేయించి, ఉపశాంతిని పొందుదురు, తదితర అవయవములకు ఎట్టి విపత్తును సంక్రమింపచేయకుండుట సముచితమైన విధానము. ఇట్టి చికిత్సకులు — శాస్త్రజ్ఞానము, అనుభవజ్ఞానము కల్గియుండుట ఎంతయు అవసరము. ఇందు ఏ ఒక్కటి లోపించినను, చికిత్సలో ఏమాత్రము అజాగ్రత వహించినను, ఆ వ్రణము నివారణకాకపోవుటయేగాక, తుదకు ఆ వ్రణరోగికి ప్రమాదపరిస్థితులుకూడ సంభవింపవచ్చును. కనుక, ఈ వ్యవస్థయందలి దోషములను నిర్మూలించుటకై సమర్థులైన విజ్ఞానవేత్తలే అర్హులు.

మానవజీవితము ఆరోగ్యభాగ్యములతో — సుఖశాంతులతో — విజ్ఞాన వివేకములతో తులతూగుటకై మనమహర్షులు విశాలదృష్టితో నాల్గుమార్గములను చూపెట్టిరి. మానవుడు పశుత్వమునుండి మానవత్వమును, మానవత్వమునుండి దివ్యత్వమును పొందుటకై నాల్గువిధానములను సూచించిరి. మనోవాక్కాయములకు పవిత్రత చేకూర్చుటకు సహృదయమును వికసింపజేయుటకు, నైతిక ఆధ్యాత్మిక చైతన్యమును కల్గించుటకు ఆశ్రమవిధానము లేర్పరుపబడినవి. ఇవి — బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ, సన్న్యాసాశ్రమములుగా సుప్రసిద్ధములు. ఇందు బ్రహ్మచర్యము జీవితమునకు బలవత్తరమైన పునాది. ఇది మానవునియందుగల సర్వశక్తులను కేంద్రీకరించి, పరిశుద్ధ మొనర్చి ఉద్దీపింపచేయును. నీతి రీతుల నేర్పును. శీలసదాచారముల నలవరచును. భగవదనుభూతిని గల్గించును.

★ రసరాజ్యము ★

తెలుగుమనమ్ములన్ వినువు తీయని స్వప్నముగా వినూత్నరోచుల పరియించి - జానపదపు సుధన్ బొరలించి - పలె సీమల నవలాస్యభంగిమల మంజులతన్ బురుడించి - యెలపాలిల మురియించి మించె రసరాజ్యము పౌష్యము రాగిప్పట్టెమై.

బసవ దేవుని కొలువు బలము కతన
సెలతలి అనుగ్రహానిరయమున
హాలికుని సేము వెన్ దరిహాసదేశ
తత్కాఝయేను సంక్రాన్తి తనుమసంచు

వెలపు లంపు ఉజ్జ్వలశుభంకరి పైభవ భాసితమ్మ లై
వెలుగులజీలలన్ దెసల పేయపధాల హింపజేసె. నీ
లలితమనోజపరి మున రాజులు పేదలు నొక్క తీరుగా
గులికెడి భాగ్యదీపి సముకిరాలెను సరిప్రబదాల సత్తువన్.

బొమ్మకొలువుల పాటలు - బోగిపళ్ళ
సంబరమ్ములు - సరదాల సౌరభములు
గబ్బిగోయాలు - హరిదాసకోకిలములు,
మంజుగానాలు - సంక్రాన్తి మధురరుచులు.

పకపకలాడెడి పౌష్యేందిరమ్మకు
దాన రాసులు సాగతాలు పాడ;
తెల్లవారకమున్నె దివ్యోర్ధ్వపుండ్రాల
హరిదాసు పరమశుభస్మరణ సలుప;
పావడా పాదాల పారాడ తెలుగు క
న్నెయ గొబ్బిదులు కిన్నెరగ నిలువ;
భోగించు తనుగుదమ్ములశిరమ్ములమీఁ ద
బోసి. అక్కలు ముద్దుజేసి పొంగ;

పలికి పలకెడి అవ్వపెద్దకులు చిగుర్ప;
దేవదేవునిగూర్చి గీతికల జదువ;
సర్వమానందపారవశ్యాన దేలు
సంక్రమణదివ్యసౌవర్ణ సమయమందు.

ఆ చతురోక్తి సంపదిల కామహనీయకాకలాప సం
సూచకి చారువేషరికి శ్రోతృజనప్రియగానవాహిని
పీచికి - నేత్రపర్వమగు విశ్వసుశంకరలీల కానవా
లోచని కాత్మలో మురిసి లుబ్ధతజూపనివాడు లేడిలన్.

—శ్రీ బృందావనం రంగాచార్యులు

రచన:

శ్రీ కల్లూరి చంద్రమౌళి

గురుకులమున విద్య నభ్యసించుకాలమున బాలబాలికలందరును బ్రహ్మచర్యమును విధిగా నాచరింపవలెను. భిక్షాటనము గావించి, తమ గురువుకు అవసరమైనంతవరకు ఆహార పదార్థములను సమకూర్చి, శేషించిన పదార్థములను తామందరును కలిసి మెలిసి భుజింపవలెను. ఇట్టి భిక్షాటనములో — భాగ్యవంతులమనిగాని, భాగ్యహీనులమనిగాని, కులీనులమనిగాని, కులహీనులమనిగాని భావింపరాదు. అట్లు భావించుట గురుకులాశ్రమనియమములకే విరుద్ధము. ఇట్లు భిక్ష సేయు సత్సంప్రదాయమును బ్రహ్మచారులు తప్పక పాటించవలెను. ఇందువలన చిరకాలమువరకును విద్యాభ్యాసము నిరాటంకముగా నెరవేరుటకు అవకాశ మేర్పడును. సహనసభ్యము లలవడును. నిత్యజీవితము నిరాడంబరమై, విరతిశయమై విరాజిల్లును. ఇట — హెచ్చుతగ్గులకు తావు లేదు. దురహంకారమునకు ఆస్కారము లేదు. గురువుకు వేతనము ఈయవలసిన యవసరము లేదు. విద్యాలయములలో ఆశ్రమములోను విద్య యాచించుకొనుట. గురువు శిష్యుల ఆత్మీయత. గురువులు విద్యార్థులకు ఆకలి తీర్చెదరు. ప్రాచీన కాలమున బ్రహ్మచారులు, గురువులు, అతిథులు కలిసి భుజింపవలయును.

[illegible]

విద్యయుజ్ఞానము లేదు. వర్ణాశ్రమ ధర్మము ఆశ్రమములలో వ్యాపారదృష్టి యుండదు. బ్రహ్మచారులందరిలో — వినయము, విజ్ఞానము, వివేకము విశిష్టముగ వృద్ధినందును. గురువుకు శిష్యులయందు వాత్సల్యము, శిష్యులకు గురుభక్తి భావము ఏర్పడి, అది నానాటికి అభివృద్ధి నంది, పుష్పించి ఫలించును. బ్రహ్మచారి స్నాతకుడై, గురుకులాశ్రమమును వీడి, స్వస్థానమున కేగునపుడు, గురువు శిష్యుని ఇట్లు ఉపదేశించును—

"సత్యంవద. ధర్మంచర. స్వాధ్యాయాన్మా ప్రమదః. ఆచార్యాయ ప్రియం ధనమాహృత్య ప్రజాతన్తుం మా వ్యవచ్ఛేత్సీః."

—(తైత్తిరీయ ఉపనిషత్)

సత్యమును పలుకుము, ధర్మము నాచరింపుము, అధ్యయనమును గూర్చి ప్రమాదమును పొందకుము. ఆచార్యుని కొరకు ప్రియమైన ధనమును తెచ్చియిచ్చి (ఆతనిచే సమనుజ్ఞాతుడవై) సంతానరూపము తంతువును తెంపకుము (గృహస్థుడవై సంతానమును బడయుము)."

ఇట్లు గురువు నానతిని శిరసావహించి, శిష్యుడు గురుదక్షిణ సమర్పించి, గురువునకు తనకుగల భక్తివిశ్వాసములను ప్రదర్శించి, స్వగృహమేగి, వివాహమాడి, గృహస్థజీవితమును ఆదర్శముగా కొనసాగించును. సహాధ్యాయిలు గురుపుత్రుల వలె సహాయాన్ని పొందినవారు, ఒకరినొకరు బాగుగా గుర్తించుకొని, కలసి మెలసి, తదితర ఆశ్రమవాసులకు ఆధారభూతులై యుందురు.

బ్రహ్మచర్యాశ్రమములో ఆర్జించిన విద్యాశక్తిని, సుగుణసంపద, గృహస్థాశ్రమములో లౌకిక సేవకై ఉపకరించును. నిత్యజీవితమును ఏకాశింపజేయును. వినయ విధేయతలను, సత్యశౌచములను సర్వమానవ సౌభ్రాతృత్వమును, సేవాశక్తిని సంపాదింపచేయును.

"యతిశ్చ బ్రహ్మచారీ చ
పక్వాన్న స్వామినా పుభౌ."

సన్న్యాసియు, బ్రహ్మచారియు గృహస్థుని యింట భుక్తికి భాగస్వాములుగా మహర్షులు నిర్ణయించిరి. కాబట్టియే — వీరిని గృహస్థులు సంపూర్ణహృదయముతో ఆదరించుట పరిపాటియైనది. వారిని అతిథులుగ భావించి, పూజించి భిక్ష నిచ్చుట నిత్యాచారమైనది.

శ్లో॥ సానందం సదనం సుతాశ్చ సుధియః
కాన్తా న దుర్భాషిణీ
సన్మిత్రం సుధనం స్వయోషితరతి
శ్చాజ్ఞాపరాః సేవకాః
ఆతిథ్యం హరిపూజనం ప్రతిదినం
మృష్టాన్నపానం గృహే
సాధోః సంగ ముపాసతే హి సతతం
ధన్యో గృహస్థాశ్రమః.

—(సుభాషిత రత్న భాండాగారము)

ఆనందదాయకమైన గృహము, బుద్ధిమంతులైన పుత్రులు, దుర్భాషలాడని కళత్రము, ఉత్తములైన మిత్రులు, మేలైన ద్రవ్యము, అర్ధాంగితో సంసారసుఖము, ఆజ్ఞను పరిపాలించు సేవకులు, అతిథిసేవ, భగవదారాధనము, అనుదినము అభ్యాగతులకు మృష్టాన్నపానము, సాధుసజ్జనసంసర్గము యిట్టి లక్షణములు గలిగిన గృహస్థాశ్రమము ధన్యమైనదని ప్రశంసింపబడుచున్నది.

ఆశ్రమములలో సన్న్యాసాశ్రమము ముకుటాయమానము. సన్న్యాసి యనగా — సర్వసంగపరిత్యాగి యని యర్థము. ఇతడు తన సర్వస్వమును సంపూర్ణముగా త్యాగము చేయువలెను. విరాగియై తిరుగాడవలెను. దేహపోషణకై భిక్షాటనము గావించి, తనకు లభించిన ఆహారముతో సంతృప్తి చెంది సంతోషముగ జీవితయాత్రను కొనసాగింపవలెను. ఇట్టి యోగిపుంగవుడే సన్న్యాసి యని నుడువబడును.

నిస్సంగుడై, నిష్కామకర్మతత్పరుడై తన సొంతము ఐన కల్యాణము పొందుట. కర్మయోగి యని నన్యాసి.

సర్వమును సమదృష్టితో సమాలోకించును, సర్వత్ర సర్వదా పరమేశ్వరుని సందర్శించు విజ్ఞానవేత్త యీ సన్యాసి.

అస్పృశ్యత నిర్మూలించి సమరసభావము భగవత్సామ్రాజ్యము నంతటా వ్యాపింపజేయు భక్తశిఖామణియే సన్న్యాసి.

త్యాగమూర్తియై, ఈ ప్రపంచమంతటను తన కుటుంబముగా భావించి, సర్వమును భగవత్స్వరూపముగా సంభావించు మహాపురుషుడే సన్న్యాసి.

ఏ వ్యక్తికాని, ఏ సంఘముకాని, త్యాగము చేయుటకు సాహసించుట సంకల్పించి ఏ కార్యము లైనను సఫలము కానేరవు.

మన భారతదేశములో — శంకరాచార్యులు, మధ్వాచార్యులు, రామానుజాచార్యులు, అరవిందమహర్షి, రమణమహర్షి, దయానందసరస్వతి, రామకృష్ణపరమహంస, వివేకానంద, స్వామి రామతీర్థస్వామి, శివానంద సరస్వతి, గాంధీమహాత్ముడు మున్నగువారెందరో త్యాగమూర్తులై లోకకల్యాణమునకు తమ సర్వశక్తులను ఏకోన్ముఖముగా వినియోగించి, విఖ్యాతినందిన విషయము సర్వవిదితము.

"న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వ మానశుః పరేణ నాకం నిహితం గుహాయాం విభ్రాజతే యద్యతయో విశన్తి — వేదాన్త విజ్ఞాన సునిశ్చితార్థాః సన్న్యాసయోగాద్యతయశ్శుద్ధసత్వాః — తే బ్రహ్మలోకేషు పరాంతకాలే పరామృతాత్ పరిముచ్యన్తి సర్వే."

— (నారాయణోపనిషత్)

కర్మల వలనగాని, సంతానమువలనగాని, ధనమువలనగాని దివ్యత్వము సిద్ధింపదనియు, దివ్యమైన ఆ అమృతమువలన ఒక్క త్యాగము వలననే సాధ్యమగుననియు, అట్టి త్యాగమూర్తులు వేదాంతవిజ్ఞానవేత్తలై, శుద్ధసత్త్వసంపన్నులై సన్న్యాసయోగము వలన దేహాంతమందు బ్రహ్మలోకమును పొందగలరనియు ఈ ఉపనిషద్వాక్యమువలన స్పష్టమగుచున్నది.

ఇట్టి త్యాగమూర్తులు లోకమున దివ్యజ్యోతివలె ప్రకాశించుచు, తమ త్యాగఫలముగా లభించిన దివ్యశక్తులను విశ్వకల్యాణమునకై వినియోగించుచుందురు. ఇట్టి త్యాగము లేనిజీవితము నిరర్థకము. త్యాగబుద్ధి నలవరచుకొనని మానవులు మానవులుగా పరిగణింపబడజాలరు. కనుక, మానవజీవితవికాసమునకు త్యాగమే దివ్యదీపిక.

సన్న్యాసి సర్వదా ఏకాకిగా సంచరించుచుండును. ఆతనికి ఇల్లు, ఇల్లాలు ఇత్యాది ప్రతిబంధములెవ్వియు నుండవు. కనుక, సన్న్యాసులకు సంఘములు కూడ ఉండవు. ఉండకూడదు. ఒంటరిగా జీవితమును గడుపుటయే సన్న్యాసాశ్రమనియమము.

ఎంతటి ఉత్తమాదర్శములతో స్థాపింపబడిన సంఘములైనను చీడపురుగులవంటి స్వార్థపరులు, అల్పబుద్ధులు కొందరు అందుచేరి, ఆ సంఘములను సమూలముగా నశింపజేయుచుందురు. అది వారిసహజస్వభావము కాబట్టి, ఇట్టి దుష్టులను దృష్టిలో నుంచుకొని, ఆ యా సంఘములందు గల వ్యక్తుల నందరను విమర్శించ బూనుట కేవలము దుశ్చర్యము. ఇది వివేకవంతుల లక్షణము కాదు. సంఘసంస్కరణమునకు సంఘసేవకు సముచిత విధానము కాదు.

(మిగతా 2 వ పేజీలో)

అఖిలగిరా పాలమిచే ఓ లుచుండు
దుష్ప్రతికముల నివారణార్థము
భారతదేశ కల్యాణార్థము

"శ్రీ లక్ష్మీకోటి హోమ మహాయజ్ఞము" శ్రీశ్రీ సద్గురు సద్గుణనారాయణ మహారాజవారి అధ్యక్షమున హరిహర క్షేత్రము (స్వామిపురి క్షేత్రము) నారాయణాశ్రమమున 29—1—'64 నుండి జరుగును. ఆస్తిక మహాశయులెల్లరు విచ్చేసి భగవదనుగ్రహమునకు పాత్రులు కాగలరు.

మా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు
కిషా వారి
* న్యూ షర్లాక్ (ఇంటర్ లాక్)
* కెంగ్ పే ..
* మార్వెల్ ..
* ఒమేగా (హౌదా)
బనియన్లు ధరించండి.
మేలైన బనీనులకు అత్యధికంగా కోరబడుతున్నది.
కిషా నిట్టింగ్ కంపెనీ,
తిరుపూర్.

భారత్ మోటార్ పార్శెల్ సర్వీస్ (రిజిష్టర్డు)
హెడ్ ఆఫీసు - రాజమండ్రి

మా ఖాతాదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు

ఈ సంస్థ మద్రాసు నుండి బరంపురం వరకు 40 బ్రాంచీల ద్వారా వ్యాపారస్తులకు సరుకుల రవాణాలో సేవ చేయుచున్నది. త్వరితముగాను, భద్రముగాను, సరసమైన చార్జీలో సకాలములో మీ సరకులను రవాణా చేయుటయే యీ సంస్థయొక్క ప్రత్యేకత.

అతి జాగ్రతగా సకాలములో రవాణా చేయుటకు మీ సరకులను
భారత్ మోటారు పార్శిల్ సర్వీసు ద్వారా పంపండి.

బ్రాంచిలు:

మద్రాసు ఫోన్—32368	నర్సాపురం	పిఠాపురం	పొందూరు
గుంటూరు ,, 1014	పాలకొల్లు ఫోన్ P.P. 4	గొల్లప్రోలు	శ్రీకాకుళం
విజయవాడ 1 2268	పెనుగొండ	తుని	ఆముదాలవలస
విజయవాడ—2	మార్టేరు	అనకాపల్లి ఫోన్ 164	నరసన్నపేట
ఏలూరు ఫోన్ — 235	రాజోలు	విశాఖపట్నం ఫోన్ 1049	టెక్కలి
నిడదవోలు ఫోన్ P.P.60	అమలాపురం	విజయనగరం ఫోన్ 180	పలాస
తణుకు ఫోన్ P.P.48	ద్రాక్షారామ	గరివిడి	సోంపేట
తాడేపల్లిగూడెం ఫోన్ 85	అనపర్తి	చీపురుపల్లి	ఇచ్ఛాపురం
రాజమండ్రి H.O ,, 180	సామర్లకోట	రాజాం	బరంపురం
భీమవరం	కాకినాడ		

మా అసోసియేట్స్: M/s యం. జి. బ్రదర్స్ లారీ సర్వీసు
H.O. ఎమ్మిగనూరు, ప్రకాష్ రోడ్ లైను — బొంబాయి.

ఖాన్ సాహెబ్ బడేగులాం అలీఖాన్

ప్రసిద్ధ హిందూస్తానీ గాయకుడైన ఉస్తాద్ బడేగులాం అలీఖాన్ పేరు వినని తెలుగుదేశపు సంగీతప్రియులు ఉండరనుకుంటాను. విలంబిత, ద్రుత ఖయాల్ గానంలో ఆయన అసమాన ఖ్యాతి నార్జించుకున్నారు, ఠుమ్రీలు పాడటంలో తనకు తనే సాటి అనిపించుకున్న అపరగంధర్వుడు.

దైవవశంచేత పక్షవాతంతో మంచమెక్కి సుమారు రెండు సంవత్సరాలు తీసుకుని ఇటీవలనే తమ ప్రాణమైన సంగీతాన్ని తిరిగి ఆరాధించ నారంభించారు.

బొంబాయి మలబార్ హిల్ పైనున్న ఆయన ఇంటికి ఈ మధ్య వెళ్లాను. పాతటపంలోనే పాప

రచన:

'ప్రజాపతి'

తున్నారు గాని, ఆయన పూర్తిగా తేరుకోనలేదు. ఆ బృహత్కాయుణ్ని ఇద్దరు సాయంపట్టి లేవదీస్తేనే ఆయనకు కాలవిధులు జరుగుతాయి. ఇప్పటికీ ఎడమపార్శ్వం పూర్తిగా స్వాధీనంలో లేదు.

"సంగీతం నాకు ఆహారం. సంగీతమే నాకు సర్వస్వమూను. సంగీతమే లేకపోతే నాజీవితం దుర్భరమౌతుంది. పెదిమల మీద సరిగమల పలుకుతూ ప్రాణం విడవడానికయినా ఇష్టపడతాను గాని, సంగీతసాధనను మాత్రం విడువలేను" అన్నారు ఖాఁ సాహెబ్.

ఆయనకు దాపురించిన ఈ రోగాన్నుంచి ఎప్పటికైనా తేరుకుని, మనమధ్యకు వచ్చి, ఆపాటి సంగీతరసికులమధ్యకు వచ్చి తనకు ప్రీతిపాత్రమైన భైరవ్‌ఖయాల్ ఆలాపించగలరా, "ఆయేన బాలం, క్యా కరూ సజనీ" అనే ఖంగ్లా భైరవి ఠుమ్రీ పాడగలరా, పాడిరసజ్ఞులను సైతం మంత్రముగ్ధులను చేయగలరా అని భయపడినవారికి, ఆందోళన వెలిబుచ్చిన వారికి ఆయన తిరిగి సభామధ్యానికి రావడం అందరికూ ఆనందం కలిగించింది.

"ఊళ్లోవున్న సంగీతసభలవారు అప్పుడే నన్ను బుక్‌చేయడానికి వచ్చారు. అదే నాకు కొండంత ఉత్సాహాన్నిచ్చింది." ఆయన కళ్ళల్లో కొత్తవెలుగు కనపడింది.

శారీరకంగా అస్వస్థులయినా ఆయన ఉత్సాహం సడలలేదు. 62 ఏళ్ల వయస్సున ఆ మహాగాయకుడు ఒక వృద్ధ సింహంలా కూర్చున్నారు. వాటిలీవి పోలేదు. దర్పం తరగలేదు. మీసం మెలిపెడుతూ, కాళ్లు ముడుచుకొని బాలీసుకి చేర్లబడ్డారు.

ఆయన తేరుకోవడం నిజంగా ఒక అద్భుతం!

"నేను పూర్వంలా పాడగలనో లేనో చూస్తారా?" అని కొంటెగా నవ్వుతూ కొడుకు మునవర్ అలీఖాన్‌కి సైగచేశారు. మరు నిమిషంలో అతడు తాన్‌పూరాలో ప్రత్యక్షమయ్యాడు.

రెండు సంవత్సరాల సాధక లోపంవల్ల కాబోలు కంఠం కొద్ది జీర వినిపిస్తుండగా ఆయన ఆలపించసాగారు. బహుప్రచలితమైన భైరవి ఠుమ్రీ "బాజూ బంద్ ఖుల్ ఖుల్ జా" అనేది అరగంటసేపు పాడారు. ఆయన మధురగంభీర గాత్రం మోడువారిన క్షేత్రాలపైన లంకమొలక లెత్తించగల మహత్తరశక్తి గలది. ఉస్తాద్ ఫయ్యాజ్‌ఖాఁ ఈ ఠుమ్రీకి పెట్టింది పేరని మా నాన్నగారు ఒకసారి చెప్పగా విన్నాను. బడే గులాం అలీఖా మాపేరుకే నిలిపారని అనిపించింది. మధ్యమధ్య ఒకటి రెండు చోట్ల ఆపి, రాగభావం దాని విశిష్టత వివరించి వెంటనే అందుకొనేవారు.

ఆయన సంగీతానికి అతీతమైన శక్తులు ఉన్నాయి. అవే ఆయన స్వాస్థ్యానికి దోహదం చేసినవని ఆయన విశ్వాసం. మనకు నమ్మిక కలగడానికి ఆయనను ఈ నాడు తిరిగి చూస్తే చాలును.

సంగీత జగత్తులో, అకుంఠిత దీక్షతో సాధన చేసి సరస్వతీసాక్షాత్కారం పొందిన బడే గులాం అలీఖాఁ వంటి సజీవసంగీతజ్ఞులను వేళ్లపై లెక్కించ వచ్చు. వారిలోనూ ప్రసిద్ధులైన సంగీతవిద్వాంసులు బహు అరుదు. సంగీతశాస్త్రజ్ఞానాన్ని తన స్వజనాత్మకశక్తితో కొత్త కొంగ్రొత్త రూపాలతో, నూతన అలంకారాలతో ప్రదర్శించగల అపూర్వప్రతిభావంతు డాయన. శ్రావ్యమైన మృదు మధురమైన కంఠమెత్తి తొలుత సెలయేటిజాలులా, పిదప ఉధృత జలపాతంగా గానకళా రహస్యాలను అద్భుతంగా చిలకరించగల మహా

(మిగతా 3 వ పేజీలో)

ముక్కోటి ఆంధ్రులకు సంక్రాంతి శుభసమయాన
ఆంధ్రాట్రావెల్ సర్వీస్‌వారి శుభవార్త!



ఈ రోజుల్లో రైలు ప్రయాణం అంటేనే పెద్దబాధ! రైల్లో చోటు దొరుకుతుందా? పడుక్కోడానికి ఎలాగూ దొరకదు! నించోడానికి దొరికితే చాలు! ఇదీ వరస....

ఇప్పుడు మీ కా భయమే అక్కరలేదు! ఇంతకీ... మీ ప్రయాణం ఫస్టుక్లాసులోనా? సెకండుక్లాసులోనా? థర్డుక్లాసయినా ఫర్వాలేదు...మాతో సంప్రదించండి! మీ సీటు రిజర్వు చేసి పెడతాం. సుఖంగా ప్రయాణంచేసి మీ పనులు శుభంగా నెరవేర్చుకోవడమే మాకు కావాలి!

వచ్చే మహాశివరాత్రికి రామేశ్వరం వెళ్లాలి తీరాలి! హాయిగా జనవరి 20న విజయవాడనుంచి బయలుదేరాలి. 35 రోజులు ప్రయాణం... 30 క్షేత్రాల దర్శన భాగ్యం! ఇందుకు టిక్కెట్టు 225 రూపాయలు మాత్రమే! రెండుపూటలా భోజనం ఖర్చు మాదే! టిక్కెట్లు తక్కువగా ఉన్నాయి! త్వరపడండి!

విన్నారా? మార్చి 5 నుండి కాశీలో గంగా పుష్కరాలు! ఇప్పుడు కాశీకి వెళ్లడం యమ సులువు! మార్చి 5న మద్రాసు నుంచి విజయవాడమీదుగా యాత్రా స్పెషల్ పెట్టెలు బయలుదేరి మార్చి 14న వారణాసి చేరుతాయి. 45 రోజులు, 7500 కిలోమీటర్ల ప్రయాణం! 30 క్షేత్రాల దర్శనం!! ఒక టిక్కెట్టు రెండుపూటలా భోజనంతోసహా 325 రూపాయలే! మరోమాట! మే నెలలో కాశ్మీర్, బదరీ యాత్రలకు మీలో ఎవరు సిద్ధంగా వున్నారు? గొప్ప ఛాన్స్! మీరు వెళ్లాలనుకుంటే మాకు చెప్పండి! వివరాలు పంపిస్తాం!

రైతులేని రాజ్యమే లేదు. తెలుగురైతులకు ప్రభుత్వానుమతితో మేమిచ్చే అపూర్వ అవకాశం! మే నెలలో విజయవాడనుండి కిసాన్‌యాత్రాస్పెషల్ ఉత్తరదేశయాత్రకు బయలుదేరుతుంది. అక్కడి రైతుల వ్యవసాయపద్ధతులు, ఫాక్టరీలు, సుందర ప్రదేశాలు చూసే అవకాశం, జార విడువకండి: తగ్గింపు ఛార్జీలు! వివరాలకోసం వెంటనే రాయండి! ఆలస్యం వద్దు!

ఆంధ్రాట్రావెల్ సర్వీస్
గాంధీనగరం: విజయవాడ-3.

ప్రయాణీకులకు, యాత్రీకులకు అన్ని సదుపాయాలూ కలుగచేసి వారికి సంతృప్తినివ్వటమే మా లక్ష్యం!

ROW...
విజయా పబ్లిసిటీస్...

మీ కెల్లరకును సంతోషకరమైన సంక్రాంతి నాకాంక్షిస్తున్నాము:



నిర్దుష్టమైన ఆరోగ్యానికి బుహారీస్ వారి ఆహారాలు, మాంసాహార వంటకాలను భుజించండి. బుహారీస్ వారి రుచికరాలు ఉత్తమ తరగతి ఆహారపదార్థాలు దివ్యమైన ఆరోగ్యానికీ, బలానికి తోడ్పడతాయి, మరి, బుహారీ హోటళ్లు ఉత్తమ రుచికరము, ఆరోగ్యకరములయినవి వంటకాలకు పేర్గన్న సీయమైనవి. బుహారీస్ వారి వంటకాలను కోరుకుని మీ ఆరోగ్యాన్ని,ఆనందాన్ని ఇనుమడింపజేసుకోండి.

BUHARI HOTELS
MADRAS

ఎయిర్-కింగ్ ట్రాన్సిస్టర్

జపానుచే కనుగొనబడిన జేబు రేడియో. పెద్ద రేడియోలాగ పలుకుతుంది. అన్ని ట్రాన్సిస్టర్సు, లౌడ్‌స్పీకర్లు గ్యారంటీ, జపాను తయారీ. మీ



ఇష్టప్రకారం ఎక్కడినైనా సంగీతం, వార్తలు వగైరా వినండి. ప్రపంచమందలి ప్రతి స్టేషను స్థానికంగా వినబడునట్లు గ్యారంటీ. వినటానికి సిద్ధంగా పంపబడును. టార్చి సెల్సుతో పనిచేస్తుంది. అనువైనది, అందమైనది. తేలిక పది. పట్టుసెంపు మారిరి చిన్న షైజు. 3 సం॥ల గ్యారంటీ. ఓలక్ రకం సెం. AM 55 - సెం: రు. 45/50. వి. పి. పి. ఖర్చులు: రు. 4. రేడియోకు లెదర్ కేసు రు. 5.

INDOJAP ARTS (A-49)
P.O. Box 1248 DELHI-6.

మా హృదయపూర్వక సంక్రాంతి అభివందనములు

BIJLEE LAMPS



Every lamp is tested!

• ప్రకాశవంతమైన కాంతి
• తక్కువ ఖర్చులు
• జీవితాంతరము

బిజ్‌లీ బల్బులు వాడండి

దక్షిణ ఇండియాకు సోల్ ఏజెంట్లు:
రేవతీ ఏజెన్సీస్
4, స్ట్రింగర్ వీధి, జి. టి. మద్రాసు—1.
ఫోన్: 23879 తంతి: "Bijbulb"
Chari

సామాన్య మానవుని ఊహాలు

శ్రీమతి అడివికొలను పార్వతి

ఏల్లాసదీతీరంనుంచి గంగానదిదాకా నడచిన జీవితచరిత్ర చూస్తే ఆనాటికన్న యీనాడు మానవుని నైతిక విలువలు ఏమి పెద్దమార్పు పొందలేదని చెప్పవచ్చు. ఆనాడు ఏలాపులే ఆహారానికి తన మతా సంరక్షణకి యుద్ధాలు చేసేవారు యీనాడూ అలాగే జాతి మతం పేరిట యుద్ధాలు చేస్తున్నారు. డార్విను సిద్ధాంతం ప్రకారం మనిషిలోనుంచి "మహాపురుషుడు"గా ఎందుకు మారలేదు — అంటే ప్రకృతి వైద్యం వారు మానవుడు తన సహజ ఆహార విహారనియమాలను ఉల్లంఘించి కృత్రిమంగా జీవనం గడపడమే అంటున్నారు. అంటే మనం శారీరకంగా మార్పు చెందేము. గాని మానసికంగా జంతు స్థితిలోనే ఉన్నాము. ఇంకా అవే నయం. తిండికోసంతప్ప ప్రాణహింసచేయవు. చిత్రమేమిటంటే అన్నిమతాలు అహింస,సత్యం, దయ బోధిస్తాయి. కాని మనుష్యులు జాత్యహంకారం పెట్టుకొని మతాన్ని ఎంకగా తీసుకొని దారుణమైన హత్యలుకూడా చేస్తున్నారు. ఒకసారి భారతదేశచరిత్రలో మనం యేలా నాశనమయ్యామో చదివినవారికి ప్రత్యక్షంగా నేటి "నవకాళి" దురంతాలు చూసినవారికి ఇంకా "ఆనాటి దానవులే" నయం అని కనిపించేలా వుంది. మానవులలో ద్వేషం, స్వార్థబుద్ధి అనేవి మారనంతవరకు ఆతనికి శాంతి లేదు, ప్రపంచానికీ శాంతి లేదు. యిప్పుడు మనదేశంసంగతి చూద్దాం. ఇప్పుడు మనకు కావలసినది ఏ ఇజం అవనివ్వండి, ఆఖరుకి గాంధీగారి ధర్మకర్తృత్వ సిద్ధాంతంమీద నడుస్తున్న సర్వోదయమైనా సరే—అన్నిటి లక్ష్యం మానవునికి సుఖంగా జీవితం గడిపేలా చేయడమేకదా. సుఖం అంటే ముందు తిండి, గుడ్డ, విద్యా, వైద్యసదుపాయం లాంటి ప్రధానావసరాలు. వీటికి మూలమైన వస్తువులు వ్యక్తులపరంగా ఉన్నంతకాలం సంఘశ్రేయస్సు కోసం కాక, తన స్వార్థం కోసమే చూస్తారు. ఈవేళ నే నొక పరిశ్రమ స్థాపించా ననుకోండి, అందులో ప్రతి యేటా నాకు అధిక లాభాలు రావాలని కోరుతాను. అదే జాతీయతవుతే ప్రభుత్వ సమష్టి క్షేమంకోసం హియిపడుతుంది. ఉదా: ఇప్పుడు పోస్టలు డిపార్టుమెంటు జాతీయం అవటం కద మనం ఎంతదూరానికైనా తక్కువ ఖర్చుతో ఉత్తరాలను పంపగలుగుతున్నాం. అలాగే పరిశ్రమలు, వడ్డీవ్యాపారాలు, గవర్నమెంటు తీసుకున్న రోజున ప్రజలందరికి సరసమైన రేటు కమ్మవచ్చు. ముందు యీ విధానం రావాలంటే దేశంలో అన్ని రంగాలలో ఉత్పత్తి పెరగాలి. ఇప్పుడు ధనమైనా మనం ఎందుకు కూడబెడుతున్నామంటే మన కుటుంబ భవిష్యత్తుకు. మనకి రోగాలూ, ముసలితనం వచ్చినప్పుడు సుఖంగా గడపడానికి. అలాంటి అవసరాలలో ప్రభుత్వం మనని ఆదుకుంటుందంటే.మన కనీస అవసరాలన్నీ న్యాయంగా జరిగిపోతూంటే ధనం అంత కూడబెట్టవలసిన అవసరం ఉండదు. పూర్వం రఘువంశ రాజులు అలా చేశారు. వారి కాలంలో "పితరః తేషాం కేవలం జన్మహేతవః" అంటే కనడమే తల్లిదండ్రుల వంతుగాని, తర్వాత వారిని పైకి తీసుకువచ్చే బాధ్యత అంతా రాజే వహించేవాడు. ఇప్పుడు దేశంలో చాలాభాగం బీదలు, కొద్ది ధనవంతులు ఉన్నారు. అలాంటప్పుడు యీ ధనవంతులకి సుఖం లేదు. అనునిత్యం వాళ్ళ ధనాన్ని, వస్తువులను జాగ్రత్త పెట్టుకోలేక బాధపడుతున్నారు. అమెరికాలో సూపర్ మార్కెట్టులోకి వెడితే కొన్నిచోట్ల వస్తువుల ధరలు వ్రాసిఉంటాయి.డబ్బు డబ్బీలాంటిదానిలో పడేసి మనం తెచ్చుకోవచ్చు. అంటే అక్కడ మనుష్యులమీద మనుష్యులకు అంత నమ్మకమన్నమాట. దొంగతనం కూడా చాలమట్టుకు లేమివల్ల వస్తుంది. అందరికీ ప్రధానావసరాలు తీరుతున్నప్పుడు సాధారణంగా అంతరోగాలు జరగవు.

ఇప్పుడు మన దేశంలో ఇంట్లో వనమనిషి పెట్టుకుని పనులకు పోవడం చేస్తే, పెద్దపెద్దమనుష్యులు అందరూ దొంగతనం చేస్తున్నారు. ఈ ఆర్థిక వ్యత్యాసాలవల్ల బంధుత్వాలుకూడా నశిస్తాయి. అందుకే శ్రీ రామకృష్ణ పరమహంస "మాతా పుత్ర విరోధాయ హిరణ్యాయ నమో నమః" అన్నారు. చిన్నప్పుడు ఎంతో ప్రేమతో ఆడుకొన్న అన్నా చెల్లెళ్ళు ఉన్నారనుకోండి, పెద్దయ్యాక వారి ఆర్థిక వ్యత్యాసాలవల్ల బంధుత్వాలు పేరుకుకూడా చెప్పుకోలేకుండా ఉన్నారు. అందుకే ధనవంతులల్లో పోట్లాటలు లెక్కువ. ఇంకా రాజవంశచరిత్రలు చూస్తే మరీ ఘోరం. రాజ్యం కోసం తండ్రీ, కొడుకులూ హత్యలు చేసుకొంటారు. ధనవంతులకన్నా బీదవారిలో ఒకరి అవసరాలకి ఒకరు ఎక్కువ అనుకుంటారు. అందుకే ఒక రాజుగారు దారిమ్మట వెళ్ళుతూ పచ్చిక బీళ్ళలో ఆవులని మేపుతూ మురళి వాయిస్తున్న గొల్లపిల్లవాడినిచూసి, "నాకిన్ని వున్నాయి. ఏమీ ఆనందం లేదు. కేవలం గోవుపెట్టుకునివున్న యీ కుర్రవాడికి ఎంత నిశ్చింత" అనుకున్నాడు. డబ్బు ఉన్నందువల్ల మనిషికి శారీరక సుఖాలు ఉండొచ్చునుకాని, అది మానసిక శాంతి యిస్తుందనడానికి వీలులేదు. అది మనిషియొక్క నిర్మలత్వంబట్టి వస్తుంది. గీతలో చెప్పినట్లు అసుర సంపద, దైవీసంపద మనలోనే ఉన్నాయి. అయితే యీ కాలంలో అసుర సంపదను వ్యక్తంచేసి అంతర్యామిని అణచివేస్తున్నారు. ప్రతివారూ ఆచరించవలసిన ధర్మాలు కొన్ని ఉన్నాయి. అవి వరుసగా—భయస్తులకు అభయమిచ్చుట, ఆకలైనవారికి అన్నము, దప్పికైనవారికి దాహము, అనాథ రోగికి ఉచితవైద్యం చేయించుట, ఆశ్రయం లేనివానికి ఆశ్రయం యివ్వడం, అవమానం పొందినవానిని ఆదరించుట, ధర్మవిహీనులకు, విద్యావిహీనులకు అవి నేర్పించుట. ఇప్పుడీ రోజుల్లో ఒకరిని చూస్తే ఒకరికి అసూయ అవడం మూలాన్ని ఒకళ్ళు తెలివిగా పైకివస్తే యింకొకళ్ళు చూడలేరు. పూర్వం తనకు తెలిసిన విద్య యింకొకరికి నేర్పకపోతే బ్రహ్మరాక్షసి అయి పుడతా రనేవారు. ఇప్పుడు కాస్త చిన్న రచయితలు కాస్త పెద్ద రచయితలవద్దకు సలహాకు వెళ్ళితే తన స్థానం ఏ క్కడ ఆక్రమిస్తారో అని వాళ్ళను పైకి రానివ్వరు. యింకా ఆరోగ్యానికే యీ క్రింది సూత్రాలు అందరు అవలంబిస్తే మంచిది. అధికముగా తినక సాత్వికాహారము సేవించవలెను. ఇల్లు గాలి, వెలుతురు బాగా వచ్చేలాగ శుభ్రముగా యుండవలెను. పదిరోజుల కొకసారి ఉపవసించుట. దీనివలన కొంత ఆహారధాన్యములు కూడా మిగులుతాయి. దైవప్రార్థన, సంతుష్టిగల జీవనం, మానసికాందోళన కోపములేకుండా యుండవలెను. ఛాతీవిముందుకు నిగడించి బాగుగా గాలిపీల్చవలెను. అంటువ్యాధులన్నీ యీరోజుల్లో చాలామట్టుకు యాంటిబయాటిక్సు మందులవల్ల నిరోధించగలుగుతున్నాము. కాని, దేశంలో కాలిక వ్యాధులు, అకాల మరణాలు ఎక్కువై పోతున్నాయి. ఎరువులు వేసిన వస్తువులు తినుటవల్ల, ఎక్కువ మానసికాందోళనవల్ల నేడు దేశంలో హృద్రోగాలు, యింకా తదితర వ్యాధులు ఎక్కువవగుతున్నాయి. కనుక, ప్రభుత్వం ఎన్ని ఆస్పత్రులు పెట్టించినా, ప్రజలకు సరియైన విటమినులతో కూడిన తిండి ఫలాలు లభ్యమయ్యేటట్లుచేసి, ప్రతివారికీ శారీరక విజ్ఞానం, ప్రాథమిక ఆరోగ్య సూత్రాలు డాక్యుమెంటరీలద్వారా, సంచార వైద్యశాల ద్వారా బోధ చేయిస్తేనేకాని మూలకారణాలు పోవు. ఇప్పుడు దేశంలో ఏ కొద్దిమందికోతప్ప రాజకీయపు విషయాలు,నేడు వైజ్ఞానిక లోకంలో జరుగుతున్న మహత్తర పరిణామాలు తెలియవు. ప్రతి పల్లెటూరు మంచి పట్నందాకా యిలాంటి విషయాల మీద ఫిల్ము డాక్యుమెంటరీ చిత్రాలు ప్రభుత్వం అందరికీ ఉచితంగా చూపించాలి. ఏ దేశపు అభివృద్ధి అయినా "ఆ స్త్రీల జీవితపు ప్రతిబింబంవల్ల" తెలిసికోవచ్చు అని అన్నారు. కనుక ముందు స్త్రీలకు ఆర్థిక అవకాశాలు, విజ్ఞానావకాశాలూకల్పిస్తేనే గాని దేశం బాగుపడదు. శాసనసభా చట్టాలు ఎన్ని అమలుజరిపినా ప్రజలలో సంస్కారం రానిదే ఏమీ ప్రయోజనం లేదు. ప్రస్తుతం ధనవంతులు, ఆఫీసర్ల భార్యలు కొంతమంది సమాజాలని పెట్టడం, వాళ్ళలో వాళ్లే కార్యదర్శులు, అధ్యక్షులు అయి, టెన్నిసు ఆడటం, వాళ్ళ పిల్లలచేత నృత్యాలుచేయించడం, యింకా పోతే ఎవరైనా పెద్దమనుష్యులు వచ్చినప్పుడు వారితో కలిసి ఫోటోలు తీయించుకొని పేపరులో ప్రకటించుకోవడంగా ఉంది. అక్కడ బీదవారికి, నిష్కల్మషంగా సేవచేసేవారికి స్థానం లేదు. ఇప్పుడు యించుమించు దేశ పరిస్థితి అంతా యిలాగే ఉంది. నేటి ప్రభుత్వ యంత్రాంగంలో కులాలనుబట్టి, డబ్బునుబట్టి శాసనసభ్యులక్రింద ఎన్నిక అవుతున్నారు. మునుపు బ్రిటిషువారు మన రాజ్యం పరిపాలించినపుడు యీ గొడవలన్నీ మరిచిపోయి అందరూ ఏకంగా కలసి పనిచేశాం. ఇప్పుడు పదవీ అహంకారంవల్ల తోటి కార్యకర్తలను మరచిపోయి కొందరు ప్రవర్తిస్తున్నారు. రష్యాలో జాతీయ వీరులు ఎవరైతే స్టాలిను గౌరవసూచకంగా తన కారు పిలిచేవాడట. మనకు స్వాతంత్ర్యం వచ్చి పదహారు సంవత్సరాలకు పైన అయినా మన సమస్యలు అన్నీ అలాగే ఉన్నాయి. చాలా తరాలబట్టి బానిసత్వంలో మునిగిపోయి వున్నందువల్ల మన మతం లోని ప్రధానాంశాలైన అస్తేయము, క్షమ, అహింస, సత్యము—యివన్నీ మరచిపోయి, యేవరిమట్టుకు వారు నేను బాగుంటే చాలని చూసుకుంటున్నారు. ఈ కారణంచేతే మనకన్న అనాగరికంగావున్న జాతులు స్వరాజ్యం సంపాదించుకొన్నాక ఎంతో అభివృద్ధి సాధించినా మనం యింకా నిదో పార్టీ, నాదో పార్టీ అనే పోట్లాటే కాని నా గ్రామం, నా దేశంకోసం అంతరం కలిసి పనిచెయ్యాలనే సంగతి మరచిపోయాము. ప్రతివారికి చిన్నతనంనుంచి తల్లిదండ్రులు విద్యాలయాలు సత్ప్రవర్తన గురించి, మన రాజ్యాంగం గురించి, వోటు విలువను గురించి మనం ఏలాంటి వ్యక్తులను శాసనసభ్యులక్రింద ఎన్నుకోవాలో, వారి అర్హతలనుగూర్చి,అవి తెలుసుకోకపోతే వచ్చే కష్టనష్టాలుగూర్చి బాగా వివరించాలి. నేటి బాలురే రేపటి పౌరులుగదా! ప్రజాస్వామికమంటే ఎవరు బడితేవారు ఎవరిని బడితే వారిని ఎన్నుకోవచ్చునని బెర్నార్డ్‌షా చక్కగా చమత్కరించారు.

ముఖ్యంగా వైద్యం ప్రయివేటు డాక్టరర చేతుల్లో ఉండడంవల్ల వాళ్ళు ప్రజల దగ్గర ధనం బాగా గుంజుతున్నారు. పుచ్చుకొన్నా వాళ్ళందరి దగ్గరా వైద్య పరీక్షకు కావలసిన ఆధునిక పరికరాలు కొనే స్తోమతు లేకపోవడంవల్ల కేసు వాళ్ళ వూహనుబట్టి రోగనిదానం చేసి, రోగాలు ముదరబెట్టడం, కొందరి విషయంలో ప్రాణాలు తీయడం కూడా చేస్తున్నారు. ఇక, గవర్నమెంటు ఆస్పత్రిలో అసలే అతి గతి ఉండదు. ఎదుటివాళ్ళ ప్రాణాలతో చెలగాటమాడుతున్న నరహంతకు లనాలో, తామే మత్తుపెట్టుకో చూస్తున్నారు గనుక ఆత్మహంతకు లనాలో తెలియడం లేదు. అందుకని గవర్నమెంటు వైద్యుల ప్రయివేటు ప్రాక్టీసు నిషేధించి, యింత జీతం అని వాళ్లే ఏర్పాటు చెయ్యాలి. అప్పుడు లంచాలు పుచ్చుకోవడం మానుతారాలని కొంతమంది ప్రశ్న వేయవచ్చు. మన ఉత్పత్తి పెరిగి మన కనీస అవసరాలు చౌకగా లభ్యమయ్యేటప్పుడు, డబ్బును యింకా ఏ పరిశ్రమలు స్థాపించడానికి వినియోగించకూడదన్నప్పుడు, ప్రజలలో సంస్కారం పెరిగినప్పుడు యీ అలవాట్లు పోతాయి. అలాగే ప్లీడర్ల విషయంలో కూడా. ఇప్పుడు గ్రామస్తులలో చాలామంది చిన్న విషయాలలో కూడా తగాయిదాలు పెట్టుకొని సివిల్ కోర్టులకు వెళ్ళుతున్నారు. ఇప్పుడు ప్లీడర్లు ఎవరు అబద్ధాన్ని ఎక్కువ నిజంగా నిరూపించి వాదం చెయ్యగలిగితే వారికి ప్రాక్టీసెక్కువవుతున్నది. వ్యాజ్యానికి వెయ్యేళ్ళు, మనిషికి నూరేళ్ళు—అన్నసంగతి మనకందరకూ తెలిసిందే. ఒక క్రిమినల్ కేసులు తప్ప తక్కినవన్నీ గ్రామాలలో నిష్పక్షికమైన పంచాయతి సభ్యులద్వారా పరిష్కరింపబడవలసినదే. ఆర్థిక అసమానత్వమే అన్నిటికీ మూలకారణమని ఒక రన్నారు. అందుచేత నేడు ధనం లేకపోవడంచేత, డాక్టర్లు అవవలసినవాళ్ళు గుమాస్తాలు, గొప్ప సైంటిస్టు లవవలసినవాళ్ళు, బడిపంతుళ్ళు, గొప్ప మేధావిఅయి రచనలు చేసి, జాతికి ఉపకారం చేయగలిగినవాళ్ళు పెద్దల ప్రోద్బలంవల్ల ఆశయాలు చంపుకొని వాళ్ళకు నచ్చని చదువులు చదువుతున్నారు. చిన్నతనంనుంచి,పిల్లలకు వాళ్ళకు ఏ విద్యమీద ఆసక్తి ఉందో దానినిబట్టి నేర్పిస్తే మనదేశం యింకా వృద్ధికి వస్తుంది. వాళ్ళు చేసేపని ఉత్సాహంగా చేస్తారో, ప్రతివారికీ పొద్దున పదినుంచి సాయంత్రం అయిదు దాటాక ఉండకూడదు. తక్కిన సమయం వారి వినోదకాలక్షేపానికి ఉపయోగపడాలి. అలాకాకుండా యింట్లో భార్యా పిల్లలైనా కనుక్కునే దిక్కులేక (శ్రమలేని) గుమాస్తాలు సరియైన తెలివి లేకపోయినా పై అధికారి ప్రాపకంవల్ల పైకి వచ్చిన ఆఫీసర్లు ఉన్నంతకాలం మనం గుమాస్తాల రోగిష్టి పిల్లల, చాలీచాలని జీతం గురించి యెన్ని కథలు వ్రాసినా లాభం లేదు. మన రచయితలు ఆరోగ్యం, విజ్ఞానం గురించి, దేశాభ్యుదయానికి పనికివచ్చే కథలు నాటికలు విరివిగా వ్రాయాలి. ఇంటగెల్చి రచ్చ గెల్వమన్నారు. మన పేదర్ల హృన్నని కావ్యాలు, ఆయన వ్రాసినవా,ఇంకోళ్ళు ఆయన పేరుతో వ్రాశారా? ఆ కవి ఏ కాలానికి చెందినవాడు? మార్లిన్ మన్రో విషాదగాథ, క్రిస్టీన్ కీలరు జీవితం పరీక్షగా చూస్తాం, వ్రాస్తాం. అంతర్జాతీయ విషయాలు తెలుసుకోవద్దని కాదు, కాని ముందు మన అభ్యుదయ వ్యాసాలు, రచనలు అయ్యాకే తరువాత సంగతి.

ఇంకా ప్రభుత్వం యీమధ్య అనాథులకు, వికలాంగులకు, ముసలివారికి రెండుకోట్లు ఖర్చుచేసి శరణాలయాలు స్థాపిస్తున్నదని చదివాం. నేటి సమష్టి కుటుంబ వ్యవస్థ ప్రేమలూ తగ్గిపోతున్న యీ కాలంలో యిలాంటివి ఏర్పాటు చేయడం ఎంతో ముదావహం. మన గ్రామాల్లో ఆర్థిక సౌకర్యాలు లేకపోవడంవల్ల చాలామంది పట్టణాలకు వస్తున్నారు. మన దేశంలో మొత్తం భూమి 81,08,09,100 యకరాలు. సాగయ్యే భూమి 26,84,28,904. సాగులేకుండ వున్నది 19,60,00,000 యకరాలు. కనుక మనం ఆధునిక పరికరాల సహాయంతో సమర్థులైన వ్యవసాయం తెలిసినవారి సహాయంతో ఎక్కువ పంట పండించవచ్చు. నేడు సాగయ్యే భూమిలో అయినా డబ్బు వస్తుందని సాగుకు అక్కర లేనివి వేయుటవల్ల కరెన్సీ(ధనం) ఎక్కువ ఉత్పత్తి అయింది. సరుకులు తగ్గిపోయాయి. అందుకే యీ కరువు. నేడు పల్లెలలో రైతులకు ఆస్పత్రులు, విద్యాలయాలు కూడా లేవు. కొంతమంది రైతులు పొలాల్లో పనిచేస్తుండగా పాములు కరచి నిస్సహాయంగా చనిపోవడం నేను ఎరుగుదును. అసలు మన మధ్యతరగతి గ్రామాల ఆస్పత్రిలో పాముకు విషహరమైన 'సీరం' ఉండుట లేదు. అందుకని మన దేశంలో రైతులకు యీలాంటి ఈతిబాధలు కలుగకుండా చూడాలి. అమెరికాలో లాగ మనదేశంలోకూడా ప్రతివారికి యిళ్ళు, రేడియో (లేక టెలివిజను)కార్లు సరఫరాఅయితే మరీ మంచిది. కార్లు అన్నప్పుడు ఒకమాట జ్ఞాపకం వస్తున్నది. ఏ రోజా రేడియోలో, పత్రికలలో బస్సు ప్రమాదాలవల్ల, రైళ్ళు, విమానాలు, నౌకలు కూలుటవల్ల చాలామంది మరణించారని మనం వింటున్నాము. కొన్ని ప్రమాదాలకు వ్యక్తుల అశ్రద్ధ కారణం. కొన్నిటిని నివారించడం మనకు సాధ్యంకాకపోతే ఆ వివరాలు తెలుసుకొనేదాకా వాటిని వాడటం మానివెయ్యాలి. సృష్టిలో ఒక ప్రాణిని తీయడం సులువుగాని, పోయడం యింకా ఎవరూ కనిపెట్టలేదుగదా! ఇంకా యేటా వరదలవల్ల చాలా గ్రామాలు, భూములు నాశనమై పోతున్నాయి. ఎక్కడో ఒక్కచోట యీ సమస్యలన్నీ పరిష్కరింపబడవలసినంత త్వరలో పరిష్కరింపబడుట లేదు. ఇంకా మనలో ప్రతి కుగ్రామానికి కూడా సినిమా హాలు, ప్రాథమిక విద్యాలయాలు, ఆసుపత్రులు స్త్రీల ప్రసూతికేంద్రాలు, విద్యుచ్ఛక్తి నీటిసరఫరాలు ఉండుట ఎంతైనా అవసరం. ఈ సమస్య లన్నిటికీ దేశంలో ఆడ, మగ విచక్షణ లేకుండా ప్రభుత్వంతో కలిసి అందరూ పనిచెయ్యాలి. ముఖ్యంగా ఆడవాళ్ళు పూసుపోక కాలక్షేపాలు మాని తమ క్లబ్బులలో స్త్రీలకు గ్రంథాలయాలు స్థాపించి ఆసక్తి ఉన్నవారికి చదువులు కివ్వడం, లేనివారికి ఆసక్తి గలిగింపచెయ్యడం చెయ్యాలి. 'సహి జ్ఞానేన సదృశం' అన్న ఆర్యోక్తి ప్రకారం జ్ఞానం అందరికీ కలిగి నాడు దేశం అభ్యుదయంలోకి వస్తుంది. ఇంకా మన స్త్రీలు అనాథులకు దేశంలో వున్న శరణాలయాల గురించి తెలియ చేసి చేర్పించడం, వయోజన విద్య, శిశుపోషణ, మొదలైన విషయాలు గురించి తెలియచెప్పాలి. నేడు ప్రతి స్త్రీ తను ఏదో వృత్తిలోగాని, విద్యలోగాని ప్రవీణురాలై వుండాలి. ధరలు పెరుగుటవల్ల ఒక్క పురుషుడు సంపాదించుట, పదిమంది తినేవాళ్ళు అవుటవల్లకూడా గృహాలలో తగవు లొస్తున్నాయి. (దాంపత్య జీవితంలో సామరస్యం లేకపోవడంవల్ల భార్యాభర్తల మధ్య తగవు లొస్తాయని ఫ్రాయిడ్ సిద్ధాంత మన కొండి) కనుక కట్నంకోసం జరిగే వివాహాలు పోయి స్త్రీయొక్క వ్యక్తిత్వానికి, మాతృత్వానికి గౌరవం యిచ్చే వివాహాలు జరుగాలి. నేడు గృహిణీత్వం,పిల్లలను కనటం, కొందరు దురదృష్టవంతులైన స్త్రీలకు శాపంక్రింద పరిణమిస్తున్నాయి. నేడు నామమాత్రంగా వున్న విడాకుల చట్టాలు, మనోవర్తులు, స్త్రీలకు న్యాయం కలిగించడం లేదు. తను కన్న పిల్లలమీద తనకే హక్కు లేదు స్త్రీకి. అందుకే నేడు ప్రగతి చెందిన కొంతమంది స్త్రీలు వివాహంలో భయపడుతున్నారు. అలా కాకుండా స్త్రీని గౌరవించి పూజించే మన మాతృప్రధానమైన నాగరకత రావాలి. స్త్రీ పురుషులు దేశాన్ని రక్షించుకునేటందుకు ప్రాథమిక సైనికశిక్షణ అభ్యసించి ఉండాలి. ఇందులో స్త్రీ, పురుష బేధం లేదు. మనం దేవిని "గుణాశ్రయే, గుణమయే, శక్తిభూతే, సనాతని" అనేకదా ఉపాసిస్తున్నాము. స్త్రీలు అవసర సమయాలలో అసురులను కూడా నిర్మూలించుకోవాలి. రెండవ ప్రపంచ యుద్ధానంతరం పుత్రశోకంలో కుములిపోతున్న ఒక వృద్ధమాత యిలా అంది: తల్లులైన స్త్రీలే గనుక యిప్పుడు యుద్ధానికి కారణభూతులైన నియంతల స్థానంలో ఉంటే ఏ తల్లీ యుద్ధాలను ప్రోత్సహించదు. ప్రపంచములో కొన్నాళ్ళు స్త్రీలు యీ రాజకీయ నాయకుల స్థానంలో ఉంటే, యీ యుద్ధాలు యింత రావనిపిస్తున్నది. కనుక మనం అందరంకూడ పూర్వపు కళా వైభవములతో కూడిన మన రామరాజ్యాన్ని ఆశిద్దాం. పూర్వము మన ఉపనిషద్వాణిని అంటూ యీ వ్యాసం ముగిద్దాం. ఈశ్వరునిచేత వ్యాప్తమైన యీ విశ్వమంతయు ఈశ్వరుడే. అందుకని ఒకరి ధనము ఒకరు దొంగిలించకుండా ఈ విశ్వంలోని సంపద అంతా సమానంగా అనుభవించండి.

ఆశ్చర్యం!



ఆఫీసులో అందరికి ఆశ్చర్యమే!
యీ వయస్సులో రామానందంలో ఇంత ఉత్సాహం ఎక్కణ్ణించి వచ్చిందా అని!
బండెడు ఫైల్సు సునాయాసంగా పుచ్చుకొని, ఫ్లాస్కు భుజాన వేసుకొని - చిరునవ్వుతో పది గంటలు అయ్యేసరికి ఆఫీసులో అడుగుపెట్టే రామానందం అదే చిరునవ్వుతో సాయంత్రంవరకూ పనిచేసి - తిరిగి ఫైల్సు తీసుకొని వెళ్లిపోతాడు.
ఓనాడు మిగతా గుమాస్తా లందరూ రామానందాన్ని నిలేసి - ఇదే ప్రశ్న అడిగితే -
మూడుపూటలా సిరిటోన్ తాగుతా' అని సగర్వంగా చెప్పాడు.
నిజమే!

సిరిటోన్
విటమిన్లు కలసిన బలకరమైన రుచికర పానీయం
SIRITONE
సిరిఫార్మా - సిరినగర్ - విజయవాడ-7.
ROW-SI-11 TL

డిస్ట్రిబ్యూటర్లు
1. గుంటూరు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరుజిల్లాలకు
పి. వి. రాజు అండ్ కంపెని, వైలుపేట, గుంటూరు.
2. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు
వరలక్ష్మి మెడికల్ స్టోర్సు, భీమవరం, ప.గో. జిల్లా.

సన్యాసియే మూలపురుషుడు

(1 వ పేజీ తరువాయి)

సన్యాసులలో కాషాయదండమాత్రధరులైన స్వార్థపరులుకూడ లేకపోలేదు. ఇట్టివారు కేవలము సన్యాసినామధారులే గాని, నిజముగు సన్యాసులుమాత్రము కారు. ప్రచ్ఛన్నవేషధారులైన ఇట్టి సన్యాసులను సమాదరము చేయుడని ఏ శాస్త్రము కాని, ఏ మతము కాని వక్కాణింపదు. ఇట్టి కపటసన్యాసులను జాగరూకతతో, పసిగట్టవలెను. కాకున్నచో, ఇట్టి వంచకులవలన హాని సంభవించుట నిశ్చయము.

"ధర్మ మధర్మ మంచు బహు
ధా ప్రవచింతురు కొందరుర్వి, ఆ
ధర్మము సుంతయేని తమ
దాపున నుండదు చిత్ర మేమొ! ఈ
మర్మ మెరుంగజాలని య
మాయకమానవలోకమెల్ల దు
ష్కర్మముచే నగాధమగు
గర్తమునం బడిపోదు రక్కటా!
— (లోకాలోకము.)

ఇది నేటి అనుభవజ్ఞుల భావనము. ఇట్టి భావనమును మనమంతటను చేయరాదు. సన్యాసుల నందరను నిరసింపకూడదు. పంటపొలములో కలుపుమొక్క లుండుట సహజము. ఆ కలుపు మొక్కలను తీసివేయగా, పండిన పంట వలన ప్రయోజనమును పొందుట ప్రాజ్ఞుల లక్షణము. కాని, కలుపు మొక్కలను తీసివైచి, పంటవలన ప్రయోజనమును పొందదలచినవారు పైరు దుబ్బులను సైతము పెరికివైచుట మతిమంతుల లక్షణము కాదు.

సన్యాసులు సంఘములను స్థాపించుకొనుట సమంజసము కాదనియు, అది వారి నియమములకే విరుద్ధమనియు ముందే పేర్కొనబడినది. సంఘ జీవితము, ఆ సంఘమున గల సభ్యులతో పరిచయమును కల్గించును. ఆ పరిచయము కాలక్రమమున పతిష్ఠమై పతనహేతు వగును. సర్వమును సమభావముగా సమాలోకింపవలసిన సన్యాసి, సంఘ సభ్యుడైనచో అతనికి సంకుచిత స్వభావ మేర్పడవచ్చును. కొందరిపై అభిమానము, మరికొందరిపై దురభిమానము సామాన్యముగా నేర్పడవచ్చును.ఇట్టి అభిమాన,దురభిమానములు సన్యాసాశ్రమమునకు అనర్థములను వాటిల్లజేయును. సన్యాసులు సకలజీవులను సమదృష్టితో చూడవలెను. కనుక, వీరికి యితరులతో విశేషపరిచయము తగనిపని. ఏకాకియై, నిత్యసంచారియై, గ్రామైకరాత్రముగ జీవింపవలెను. కౌపీనధారులై, దండకమండల సమపేతులై, నిరాడంబరులై, నిష్కామకర్మ తత్పరులై, ప్రేమమూర్తులై, త్యాగపురుషులై విలసిల్లు ఇట్టి సన్యాసులు సంఘమునకు అపకారు లనుట అపచారము.

మహనీయులైన ఇట్టిసన్యాసులొక్కచో జేరి లోక కల్యాణార్థమై, వివిధ విషయములను చర్చించి, అందుపయుక్తములైన విశేషములను నిష్కామముగా లోకమున కథించుట పరిపాటి. అదియునుగాక, అట్టి సన్యాసులు ఆశ్రమవాసులై, క్రమశిక్షణతో అనేకులను వివిధ విద్యలలో సుశిక్షితుల గావించి, వారిలో ఆధ్యాత్మిక చైతన్యమును ఉద్దీపింపజేయుచుందురు. మరియును, తమ యనంతరము తమతమ ఆశయములు చిరకాలము మనుటకును, వానిమూలమున ప్రజానీకమునకు సేవలు కల్గుటకును, మఠములలో, పీఠములలో, ఆశ్రమములలో బ్రహ్మచారులను కొందరిని సర్వ సమర్థుల గావించి, నియోగించుచుండుటయు అట్టివారు పరంపరగా సనాతన ధర్మప్రబోధము చేయుచుండుటయు మనము కాంచగలము. ఈ సంఘములు, ఇట్టి సమావేశములు లౌకికములైన సంఘ సమావేశములవంటివి కావు. కేవలము లోక కల్యాణదాయకములు.

మఠములు, పీఠములు, ఆశ్రమములు, మున్నగునవి మానవోద్ధరణకై గావించు ప్రచార ప్రబోధములు అందించు నిష్కామసేవలు అమూల్యములు.

రామకృష్ణ మఠములు, శంకర మఠములు, రామానుజ పీఠములు, అరవింద, రమణాదుల ఆశ్రమములు, మున్నగునవియే ఇందుకు తార్కాణములు.

ఈ సంస్థలచే బహుముఖములుగా గావింపబడు సేవలు, నేటికిని ఎల్లరిచేతను ప్రశంసింపబడుచున్నవి. అందరి మన్ననలకు పాత్రములై ప్రదీపించుచున్నవి.

"సన్యాసులు సోమరులు,పరాన్న భుక్కులు, అభివృద్ధి నిరోధకులు ..." అని వేగిరపాటుతో విమర్శింపబూనుట వివేకదూరము. వినయము, వివేకము, విశ్వకల్యాణకాంక్ష, భగవదనురక్తి ఇత్యాదులు సన్యాసులలో సర్వకాల సర్వావస్థలయందును సంశోభిల్లు సల్లక్షణములు. దేశమున ఇట్టి సన్యాసుల సంఖ్య నేడు అల్పముగనే ఉండవచ్చును. ఉన్మత్తులవలె ఏకాకులై వీరు అటనట సంచరించుచునే ఉండవచ్చును. భిక్షమెత్తుకొని జీవించు దరిద్రులవలెను కన్పట్టవచ్చును. కాని, ఇట్టి మహనీయులే అమతమ యంతఃకరణములను పరిశుద్ధ

(మిగతా 3 వ పేజీలో)

మీకు మా సంక్రాంతి శుభాకాంక్షలు

హంస బీడి
బహుశ్రేష్ఠమైనవి
ది.రోషన్ ఖుస్లామియా బీడి ఫ్యాక్టరీ. గుంటూరు

సంక్రాంతి శుభాభినందనలు!

...కొఠారీ సూపర్ ఫాస్ఫేటు పుణ్యాన భూమిలో దాగి ఉన్న సారం బయట పడింది...చేను అద్భుతంగా పండింది... నవ సౌభాగ్యవంతమైన సంక్రాంతిని శాశ్వతంగా జ్ఞాపకముండేట్టు చేసింది.

మొక్కలకు పుష్టి కలిగించే సుగుణాలూ పుష్కలంగా ఉన్న కొఠారీ సూపర్ ఫాస్ఫేటు వేళ్ళకు బలం కలిగించి, చేను ఆరోగ్యంగా, ఏపుగా పెరగటానికి తోడ్పడి, పంటలను అద్భుతంగా పెంచుతుంది.

కొఠారీ సూపర్ ఫాస్ఫేట్

వర్ధిల్లుతూవున్న భారత పరిశ్రమలకు అవసరమైన సల్ఫ్యూరిక్ ఆసిడ్ కూడా

తయారీ. బ్లూ మౌంటెన్ ఎస్టేట్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
ఓరియంటల్ బిల్డింగ్స్, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు-1
JWT/KS/BM/2572

అమెరికాలో వివేకానందుడు

— శ్రీ వాత్సవ —

భారతదేశానికి, వేదాంత తత్త్వానికి కీర్తిని దిగంతరాలలో ప్రఖ్యాతితెచ్చిన మహనీయుడు స్వామి వివేకానందుడు. ఆయనలో కొంత విజ్ఞాన వివేచనకలిగిన తరువాత, దేశభక్తిని దివ్యశక్తిని ప్రబోధిస్తూ భారతదేశం నలుమూలలా పర్యటించి-దక్షిణదేశానికి అగ్రగణ్యంలోఉన్నకన్యాకుమారి వద్దకు చేరి సముద్రములోనున్న శిలాఖండము మీద కూర్చుండి తపస్సుచేశాడు. ఆ నిర్వికల్ప సమాధిలో ఉండగా ఏదోయొక దివ్యశక్తి ఆతనిని పురికొల్పి అమెరికా వెళ్లాలని ఉద్బోధించింది. స్థిరసంకల్పుడై లేచి మద్రాసువచ్చాడు. మద్రాసులో ఆయనశిష్యులు, భక్తులు అఖండస్వాగత మిచ్చారు. స్వామి—చికాగోలో జరుగుతున్న సర్వమత సమ్మేళనానికి వెళ్లతీరాలని నిశ్చయం చేసి తగినదన్నపునాలుచేశారు. అమెరికాకు బయలుదేరేముందు ఖేత్రిమహారాజా పిలుపునివిని వారివద్దకువెళ్లారు. ఆ మహారాజా స్వామిజీకి వివేకానందుడు అనే నూతన నామకరణంచేశారు. ఈ నూతన నామంతో స్వామిజీ 1893—మే 31 వ తేదీని బయలుదేరి బొంబాయినుండి అమెరికా ఓడమీద ప్రయాణమై వెళ్లారు. ఆనాడు భారతచరిత్రలో మరువరాని దినము.

స్వామిజీ సింహళం, పెనాంగ్, సింగపూర్, హాంగ్‌కాంగ్ మీదుగా కాంటాన్ — నాగసాకి నగరాలు, తరువాత జపానులోని యోకోహామా, టోకియో పట్టణాలను చూచాడు. చైనాలోను జపానులోనుగల బౌద్ధదేవాలయాలు ఆయనను ఆశ్చర్యచకితుల్ని చేశాయి. చైనాలో కొన్ని ప్రాచీన సంస్కృతగ్రంథాల వ్రాతప్రతులు, జపానులో బెంగాలీలిపిలో రచించినసంస్కృతమంత్రాలు ఆయన దృష్టినాకర్షించాయి.

జపానునుండి ఆయన కెనడాలోని వాంకోవర్ రేవు చేరి—తరువాత ట్రెయిన్‌మీద చికాగో నగరం చేరుకొన్నాడు. అయితే—అక్కడ జరుగబోయే సర్వమత సమ్మేళనములో పాల్గొనడానికి యోగ్యతాపత్రాలు కావలసివచ్చాయి. అలాంటి వేవీ వివేకానందుడు తీసికొని పోలేదు. అందుచేత ఆయనప్రాతినిధ్యంసమ్మేళనంవారు అంగీకరించలేదు. తనతో మద్రాసునుండి తీసికొనిపోయిన సొమ్ము ఖర్చయిపోయింది. అంతలో చికాగో నగరంలో ఉండటం తన తలకుమించినపని అయింది. స్వామిజీ అక్కడనుండి బోస్టన్ నగరం రైలులో వెళ్తూఉంటే మార్గంలో ఒక ధనికురాలితో పరిచయం అయింది. ఆమె—తనకుతెలిసిన ప్రొఫెసర్ జె. హెచ్. రైట్‌తో పరిచయం చేసింది. ఆయన హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో గ్రీకువేదాంతంమీద కృషిచేశాడు.

ఆయన వివేకానందునితో చర్చలు చేసిన తరువాత ఆయనప్రతిభకు, భక్తికి, వాగ్ధాటికి ముగ్ధుడై చికాగో మతముల పార్లమెంటు కార్యదర్శికి లేఖవ్రాశాడు.

స్వామిజీ చికాగోస్టేషన్‌కి రాగానే, ఆ కమిటీ అడ్రెస్ పారవేసుకొన్నాడు. ఎక్కడికిపోవాలో తెలియలేదు. అర్ధరాత్రి, అమితమైనచలి. ఆ స్టేషనులోనే ఒక ఖాళీపెట్టెలో తలదాచుకొని కాలక్షేపంచేసి, తెల్లవారంగానే ఇంటింటికి తిరిగి పెట్టుకోసం బయలుదేరాడు. ఎవ్వరూ ఆదరించలేదుసరికదా, తిట్టిసాగనంపారు. అలసిపోయి, విసుగుదలతో రోడ్డుప్రక్క ఒకచోట ఆగి—అన్నింటికీ ఆ దైవమేభారమని స్వామి కూర్చున్నాడు. ఎదురుగా ఒక పెద్దభవంతినుండి ఒక యువతివచ్చింది. "మీరుపార్లమెంట్ ఆఫ్ రెలిజియన్సులో పాల్గొనడానికి వచ్చారా? స్వామీ!" అని ఆమె అడిగింది. స్వామిజీ తనసంగతి సందర్భాలు విశదపరిచారు. ఆమె స్వామిజీని తన యింటికి తీసికొనివెళ్లి భోజనంపెట్టి, తానే స్వయంగా ఆ మహాసభ జరిగేచోటికివెళ్లి పరిచయంచేసింది. ఆమెపేరు శ్రీమతి బర్జిహేల్. ఆమె, ఆమెభర్త, పిల్లలు స్వామిజీకి మంచి స్నేహితులయ్యారు.

శ్రీమతి హేల్ పరిచయంచేసినమీదట స్వామిజీని ప్రతినిధిగా ఆనందంతో స్వీకరించారు.

1893 సెప్టెంబరు 11 వ తేదీని ఈ సర్వమత సమ్మేళనం ప్రారంభమయింది. దానికి భారతదేశప్రతినిధులుగా ప్రతాపచంద్రమజుందార్ నగర్‌కర్ బ్రహ్మసమాజంతరఫునవెళ్లారు. సింహళంనుండి బౌద్ధప్రతినిధిగా ధర్మపాల్, జైనులప్రతినిధిగా గాంధి (మహాత్మాగాంధిగారి దూరపు బంధువు,) దివ్యజ్ఞాన సమాజప్రతినిధులుగా శ్రీమతి అనీబిసెంట్, శ్రీ చక్రవర్తి హాజరవుతున్నారు.

ఆ సభలో వివేకానందుడు లేచి హృదయపూర్వకంగా సోదర సోదరీమణులారా! అని ప్రబోధించి గంభీరమైన ఉపన్యాసం చేసేటప్పటికి సభాసదులు నిర్విణ్ణులయిపోయారు. ఆ మహోపన్యాసంలో స్వామిజీ సర్వమానవ సమానతగూర్చి పలికి, దేవునిముందు — క్రైస్తవులు, బౌద్ధులు, హిందువులు, ముస్లిములు— అందరూ సమానమే యనిచెప్పి, ఎవ్వరైతే భక్తిశ్రద్ధలతో భగవంతుని ప్రార్థిస్తున్నారో వారికి పరమేశ్వర వరప్రసాద లబ్ధి కలుగుతుందని ఆదేశించారు.

ఆసందేశానికి సభలోని వారందరూ చకితులయ్యారు. ఆనాటినుండి అమెరికాలో పలుతావులలో స్వామి వివేకానందుడుఉపన్యసించి భారతీయవేదాంతంగూర్చి, సంస్కృతిగూర్చి, విజ్ఞానంగూర్చి యెన్నో అపూర్వవిషయాలు తెలియపరిచి, అట్టిదేశం పరులపరిపాలనలో బానిసగా ఉండటం మానవజాతికేసిగ్గుచేటు అని అమెరికన్లకు భారతదేశంమీద సానుభూతి కలిగించారు. 1894 నాటికి తిరిగి న్యూయార్కునగరం చేరుకుని స్వామిజీ ఎంతోమందిమిత్రుల్ని సంపాదించి వారికి జ్ఞానయోగము, కర్మయోగము, రాజయోగముగూర్చి ఉపన్యసించారు. ఇక్కడ వీరికి మిస్ డచర్, మిస్‌వెల్డో అనేకమంది లభించారు. మిస్ డచర్‌కి సెంటులారెన్సు నదీముఖంలో వెయ్యిదీపాలవనంలో ఒక చక్కని కుటీరం ఉన్నది. అక్కడకు స్వామిజీవెళ్లి తొలి ఆశ్రమం స్థాపించి—వేదాంత చర్చలు జరిపారు. అవి తరువాత పుస్తకాలుగా వచ్చాయి. ఆవిధంగా రాజయోగము, భక్తియోగము, కర్మయోగము గూర్చిన గ్రంథాలుగా వెలువడ్డాయి. ఇవి విని హార్వర్డు కొలంబియా విశ్వవిద్యాలయాలలో వేదాంత సంస్కృత విద్యలపీఠాధిపతిగా పనిచేయవలసిందని స్వామిజీకి ఆహ్వానం వచ్చింది. అది నిరాకరించి స్వామిజీ స్వదేశానికి తిరిగివచ్చారు. త్రోవలో ఇంగ్లాండులోఆగి మరికొందరి మిత్రులకు తమసందేశం వినిపించారు.

ఇంగ్లాండులో ఉండగా సేవియర్ దంపతులతోను, మిస్‌మార్గరెట్‌నోబెల్ (సోదరినివేదిత) తోను పరిచయమయింది. వారు మనభారతదేశం వచ్చి యిక్కడ శిష్యులుగా ఉండి స్వామిజీ ఉపదేశాలను అనుసరించారు.

స్వామిజీ భారతదేశం తిరిగివచ్చిన తరువాత ఉపనిషత్‌సారములతో గ్రహించిన వేదాంత తత్త్వాన్ని తనదేశస్థులకు బోధిస్తూ హిమాలయముల నుండి కన్యాకుమారివరకు, సింధునది నుండి బ్రహ్మపుత్రవరకుసర్వనదులు, సర్వపుణ్యతీర్థాలు దర్శించి —ఉపన్యసించి, ఉద్బోధనలుచేసి ఉపన్యాసాల్చి పర్యటనలు చేశారు. దేశంలోతన గురువుశ్రీరామకృష్ణ పరమహంసపేరున 1897 మే 1 వ తేదీని రామకృష్ణమఠముస్థాపించి, దానిలో వేదాంత తత్త్వప్రచారము దేశవిదేశాలలో విరివిగా ప్రచారం సాగించాలని మొదలుపెట్టి 1897 మేనెలనుండి 1898 జనవరివరకు మనదేశం నలుమూలలలో ప్రచారంచేశారు.

మనదేశంలో తన ఉద్యమాన్ని చిరస్థాయిగా నెలకొల్పి అది స్వామి శారదానందకు వప్పగించి 1899 జూన్ 20 వ తేదీని అమెరికా యాత్రకు స్వామిజీ బయలుదేరారు. ఈసారి ఆయనవెంట సోదరినివేదిత,స్వామితురీయానందలోడువెళ్లారు. అమెరికావెళ్తూ—ఇదివరలో నాలోని క్షాత్రధర్మం అమెరికావాసులు చూచారు. ఈసారి నాలోని బ్రాహ్మణధర్మాన్ని చూపిస్తాను—అని చలోక్తిగా అన్నారు. ఈసారి అమెరికాలో సంవత్సరంపైగా ఉండి వివిధకేంద్రాలలోవేదాంత సంస్థలు స్థాపించారు. న్యూయార్క్, కాలిఫోర్నియా, శాన్‌ఫ్రాన్సిస్కో,ఓక్‌లాండ్,ఆలమెడా నగరాలవద్ద యువిస్థాపించి అక్కడ బ్రహ్మచారులను, సాధువులను మఠాధిపతులుగా నియమించారు. అట్టివారిలో అభేదానంద, తురీయానంద ముఖ్యులు. నేటికి స్వామిప్రభవానంద, క్రిష్టఫర్ ఇషర్‌వుడ్‌వంటి శిష్యులు అమెరికాలోని హాలీవుడ్ కేంద్రంలో అద్భుతసేవచేస్తున్నారు. నేడు అమెరికాలో ఈ వేదాంత కేంద్రాలలో పూజ, సంకీర్తన, హోమములు, యజ్ఞములు, హారతులు యథావిధిగా భారతదేశంలో జరిపినంత నిష్ఠగా అమెరికనులు జరుపుతూ ఉన్నారంటే స్వామివివేకానందుని కృషి ఎంతగా ఫలించినదీ గ్రహింపవచ్చును.

స్వామిజీ 1900 లో ప్యారిస్‌వచ్చి, అక్కడనుండి వియన్నా, ఏథెన్సుమీదుగా ఈజిప్టువెళ్లి తిరిగి భారతదేశంవచ్చారు.

ఇక్కడ సేవియర్ అనేశిష్యుడు హిమాలయాలలోని ఆశ్రమంలో జబ్బుగా ఉన్నాడు. ఆయన ఈ వేదాంతసేవలోనే తనశరీరం అర్పించడం తెలిసికొని అక్కడకు పోయి పరామర్శ చేశాడు. ఈసారి అమెరికా వెళ్లినపుడు—ఆ దేశీయులు భౌతికసుఖాలకోసంఎంతగా తమజీవితాలను వెచ్చించేదీ గమనించాడు. ఆయన ఒకసారి సోదరి నివేదితతో తన అభిప్రాయం తెలియపరచాడు— "పాశ్చాత్యదేశాలలో సాంఘికజీవనం పైపై నవ్వుల విరగబాటులుగా కనిపిస్తుంది.

ఈ పకపకలక్రింద చెప్పరాని ఆక్రందనం మూలుగుతూ ఉంటుంది. ఈ నవ్వులు, విరగబాటులు పైపై ఆడంబరాలే. నిజానికి అంతరంగంగా చెప్పలేని ఆవేదన—విచారము—దుఃఖము పిలుచుకొని ఉన్నవి. భారతదేశంలో అలాగ లేదు. పైకి దుఃఖము, ఆవేదన కనిపించినా అంతరంగంలో ఒక జాగ్రత్త, ఆనందము గోచరిస్తూ ఉన్నది". ఆ మాటలు నేటికి నాటికి నిజమే. ఈ దేశంలోని వేదాంతం ప్రజల హృదయాలలోజీర్ణించిపోయింది. ఎంతకష్టదశలోఉన్నా ఒక నమ్మిక, ఒకవిశ్వాసం, ఒక చిదానందం. కలిగి జీవించ గలిగేశక్తి భారతదేశంలో ప్రజలకు వారికి మతవిశ్వాసము, భక్తిజీవనము కలిగించాయి.

ఈ విషయాన్నే అమెరికానుండి మనదేశం యిటీవలవచ్చిన ఒక అమెరికన్ సన్యాసిని శారదా ప్రాణ్ అనే ఆమెగ్రహించింది. ఈమె 1950లో ఒకసారి భారతదేశం వచ్చింది. స్వామివివేకానందుడు అమెరికా వెళ్లినపుడు, హాలీవుడ్‌పాఠశాలలో విద్యార్థినిగా ఉండి ప్రథమపరిచయం పొందింది. ఇప్పుడామెవయస్సు డెబ్బదివర్షములు. నేడు తన అనుభవాలను సమీక్షచేసికొని భారతదేశం తనలో కలిగించిన చైతన్యాన్ని గుర్తుపెట్టుకొన్నది. ఆమె బేలూరులోని రామకృష్ణమఠం దర్శించినదట. అక్కడ — కట్టడాలు, భవనాలు కంటె, ఆనాటి శ్రీరామకృష్ణపరమహంస వెలిగించిన వేదాంతజ్యోతి ఆమెను ఆకర్షించిందట. సచ్చిదానందస్వరూపమైన ఈ మహాసముద్రములోని తరంగాలనే—నిరాకార అద్వైతవాదులు పరబ్రహ్మము అంటారు. శైవులు శివ—శివ యని పిలుస్తారు. వైష్ణవులు కృష్ణ—రామ యని పలవిస్తారు. క్రైస్తవులు దేవుడులేక జహూవా అనిప్రార్థిస్తారు. ముస్లిములు అల్లా అంటారు"

ఈ సత్యాన్ని శారదాప్రాణదేవి స్వానుభవం వలన తెలుసుకొన్నది. ఆమె—కాశీవెళ్లి అక్కడి విశ్వనాథ మందిరంలో రుద్రాభిషేకం జరగడం చూచింది. బృందావనంవెళ్లి విష్ణుదేవాలయంలో సహస్రనామార్చన జరిపినపిమ్మట — శ్రీకృష్ణ దివ్యదర్శనం చేసుకొన్నది. తరువాత సెంట్ పీటర్‌చర్చిలో వర్జిన్‌మేరీ విగ్రహం ముందువిలిచి దీనముగా మౌనప్రార్థనలో ఉన్నప్పుడు అదే దివ్యదర్శనం అదే ఆత్మసాక్షాత్కారంపొంది ఆనందము అనుభవించింది.

ఎన్నోయేండ్లక్రితం చిన్నబాలికగా హాలీవుడ్ వేదాంతమందిరంలో ప్రవేశించినపుడు, ఆ చిన్న ద్వారంప్రక్క పాశ్చాత్యనాగరికత లోపల విజ్ఞాననిధిమేళవించినట్లు గ్రహింపలేదు. ఈనాడు ఒక మహోన్నతశిఖరముపైన అధివసించి ఉచ్చకోటిభావనలతో ఆలోచిస్తూ అవతారపురుషులు పైగంబరులు, భక్తులు, సాధువులు చెప్పిన సుభాషితాలలో ఒకేసత్యము ప్రతిఫలిస్తున్నది. ఆ మహాత్ముల ఆహ్వానంలోని శీతలచంద్రికలలో తరంగితమైన భక్తకోటి మనస్సులయందు చిదానందపూరితమైన విశాలసముద్రము ఉరకలు వేస్తూ ఉంటే పైనచిగిర్చి, పుష్పించి, ఫలించిన నయనాభిరామమైన సుందర వనములో పరివర్తన పొందిన బ్రహ్మాండగోళము ప్రత్యక్షమవుతున్నది."

ఇట్టిస్వానుభవముపొందిన అమెరికన్‌స్త్రీ వంటి శిష్యులు స్వామి వివేకానందునికి ఎందరెందరో లభించారు. వివేకానందుని 102 వ జయంతి సందర్భములో ఆయన దివ్యవాణి భారతీయులనేకాక—ప్రపంచ వాసులనే ప్రబోధిస్తూ ఉన్నది. నిజానికి ఆతడు హిందువుకాడు, బంగాలీ కాడు, భారతీయుడు కాడు, వేదాంతి కాడు. క్రైస్తవులలో క్రైస్తవుడు, దేశభక్తులలో దేశభక్తుడు, వేదాంతులలో వేదాంతి, బైరాగులలో బైరాగి. ప్రపంచపౌరుడైన ఈ మహనీయుడు వెలిగించిన దివ్యజ్యోతి భగవంతుని సాన్నిధ్యం పొందడానికి సమర్పించిన భవ్యకాంతిగా నేటికి ప్రకాశిస్తూ వెలుగుబాటలు ప్రసరింపజేస్తూ ఉన్నది. అది భారతదేశంలోనేకాదు. ఖండ ఖండాంతరాలలో దేశదేశాంతరాలలో అఖండ కాంతులతో ప్రజ్వరిల్లుతున్నది. అమెరికాలోని—వివిధమతములు పీఠములువివేకానందుడు వెలిగించిన విశ్వశాంతిజ్యోతుల కిరణప్రసార లేశములు మాత్రమే.



ఖజురహో శిల్పానికి రేఖా చిత్రరువు

—ఉదయగిరి

బడేగులాం అలీఖాఁ

(1 వ పేజీ తరువాయి)

త్తరగాయకు డాయన. ఖయాల్ విస్తారంలో, ఠుమ్రీ ఆలాపనలో, ఘజల్ గానంలో ఆయన నేర్పు, ఆయన కంఠమాధుర్యం ద్యోతక మవుతాయి. ఆయన గానం వినడం జీవితానికి ఒక మధురానుభూతి అనడం అతిశయోక్తి గాదు.

పసితనంలోనే స్వరసప్తకమంటే ఆసక్తి కలిగింది. చక్కని శిక్షణ, తీవ్రమైన సాధన ద్వారా అతిత్వరలోనే "పటియాలా ఘరానా"కి చెందిన మహాగాయకులలో ఒకరని అనిపించుకున్నారు. గురువులైన ఫతేఅలీ, అలీబక్ష్ గార్ల విద్యాఋణాన్ని తన అసమాన ఠుమ్రీ గాయనానైపుణి ద్వారా తీర్చుకున్నారు. ఉస్తాద్ అలీ బక్ష్ ఠుమ్రీలు వినడానికి ఉత్తరదేశ సంగీతరసికులు విరగబడేవారట. తమపేరు నిలుపగల శిష్యుడు లభించడం కంటె గురువు కోరదగిన దేమున్నది.?

ఈ శతాబ్దపు ద్వితీయదశాబ్దంలో ప్రిన్స్ ఆఫ్ వేల్స్ దర్బారులో సంగీతకచేరీ చేయడంతో బడేగులాం ఆలీఖాఁ బహుశా మొదటిసారిసర్వులకూ తెలిశాడు. అదిగో. నాడుమొదలు వందలాది కచేరీలలో తమప్రతిభను ప్రదర్శించారు. దక్షిణాదిన అనేకపర్యాయాలు కచేరీలు చేసి సంగీత రసికులను ముగ్ధులను చేశారు.

అయితే ఆయన గానంలో మాధుర్యమేగాని విద్వత్తు అంతగా గోచరించదనే వారూ ఉన్నారు. ఆయన సర్‌గమ్‌లూ, తాన్‌లూ శ్రద్ధతో వినినవారెవ్వరూ ఆమాట అనలేరు. పోతే ఒక్కమాట: ఒకప్పుడు ఖయాల్ గాయకునిగా దేశవిఖ్యాతి పొందిన ఖాసాహెబ్‌తరువాత తరువాత ఠుమ్రీల మీదనే దృష్టి కేంద్రీకరించడం ఆయన అభిమానులకు కూడా కొంత నిరాశ కలిగించింది. ఈ మధ్య రెండు మూడు నెలల్లో ఆయన చేసిన కచేరీల్లో ఖయాల్ వైపు మొగ్గుచూపడం శుభసూచకం.

శాస్త్రీయంగా బరువైన రాగాలను సైతం అతి టాక్‌గా ఆలాపించి తేల్చివేస్తారని మరొక ఫిర్యాదు. దీనికి ఆయన సమాధానం: ఈ నాటి శ్రోతలు సుదీర్ఘమైన ఆలాపనలను అర్థంచేసుకొని, ఆనందించలేరని నానమ్మకం. వారి ముఖాలలో ఏ మాత్రం విసుగుదల గోచరించినా ఆ రాగాన్ని తొందరగా తేల్చివేసి, శ్రోతృరంజకమైన మరో లాలిత్యమైన రాగాన్ని అందుకుంటాను.

ఆయన రాష్ట్రపతి సంగీతమహాకృతిని అందుకున్నారు. 'పద్మభూషణ' బిరుదు పొందారు. పూర్తిగా తేరుకుని, నాటివలె నేడు కూడా సంగీతప్రియుల్ని మధురానుభూతుల్లో ముంచెత్తగలరని ఆశిద్దాము.

సన్యాసియే మూల పురుషుడు

(2 వ పేజీ తరువాయి)

మొనర్చుకొని, జీవితములను పవిత్ర వంతముగ గావించుకొని, పరులకు మేలొనరించుచు పరమార్థమును సైతము ప్రసాదింపగల సాధుపుంగవులు.

"ఉత్తమకీర్తులైన మును జోత్తము
లాత్మహితంబు లెన్నడున్
చిత్తములందు గోరరు — హ సింపి
చియు, లోకులకెల్ల సర్ఖ సం
పత్తియు భూతియున్
సుఖము భద్రము గోరుదురు"
— (భాగవతము)

ఇట్టి మనుజోత్తములే సన్యాసులు. వీరు ఉత్తమ కీర్తిని పొందగలరు. పరార్థప్రాపకులైన ఇట్టి సాధుపుంగవులను కూడుగుడ్డలకై కృషి గావించి, బ్రతుకుడని పల్కుట అర్థరహితము. అర్థరహితములైన ఇట్టి పలుకులు, దేశమునకు అనర్థహేతువులు. భారత వంశవృక్షమునకు సన్యాసియే మూలపురుషు డను సత్యమును మన మెన్నడును మరువకుందుముగాక!

నేటి సంఘసంస్కర్తలవలె, రాజకీయ చతురులవలె, సంఘములను స్థాపించి స్వార్థమునకై ప్రాకులాడుచున్నట్లే,నిస్స్వార్థులైన సన్యాసులను సైతము సంఘముల నేర్పరచుకొని స్వార్థపరులై జీవించుడనుట భారతీయ సంప్రదాయమునకు గొడ్డలిపెట్టు. ఇట్టి సంకుచిత తత్త్వములకు అతీతుడే సన్యాసి.

మానవు లందరును ఒకే విధముగ నుండ వలెను. ఒకేవృత్తి నవలంబించవలెను. ఒకేవిధముగా జీవింపవలెను. ఇది జాతీయవిధానము అనుట సృష్టివిధానమునకే విరుద్ధము. కనుక, బ్రహ్మచారియు, సన్యాసియు భిక్షాటనము గావింపకుండుట దోషము. సంఘమున జీవించు సామాన్యప్రజలు భిక్షాటన మొనరించుట దోషము. ఇది భారతీయసంప్రదాయము. ఈ సత్సంప్రదాయము పరంపరాగతమైనది. సనాతనమైనది. కనుక, ఈ సంప్రదాయమును సంరక్షించవలసిన బాధ్యత నేటి భారతీయులపైనున్నది.

దేశములో దారిద్ర్యము రెండు విధములుగా గోచరించుచున్నది. బలవంతముగా నిర్బంధముగా వ్యక్తులపై ప్రబలున దొకటి. ఐచ్ఛికముగ, హృదయపూర్వకముగ స్వీకరింపబడునది మరియొకటి. పరిసరపరిస్థితుల ప్రభావమున, వ్యక్తులపై నిర్దాక్షిణ్యముగ ప్రబల జేయునది మొదటిది. లోక కల్యాణార్థమై తాము స్వయముగ సంకల్పించి, అవలంబించి, ఆచరించునది రెండవది. ఒకడు దుర్బలుడైన పామరుడు, మరియొకడు దివ్యశక్తిసంపన్నుడైన సన్యాసి. ఒకడు అజ్ఞాని, మరి యొకడు సుజ్ఞాని.

ఒకవైపున స్వార్థపరులై, తమ జీవితప్రమాణములను పెంపొందించుకొననెంచి, ఆశాపాశబద్ధులై పరులను పీడించు పరాన్నభుక్కులను, మరియొకవైపున తాము బుద్ధిపూర్వకముగ సర్వమును త్యజించి, పరులకు మేలు ఒనరించుచు, నిత్యసంతృప్తులైన సజ్జనులను మనము ప్రత్యక్షముగ పరిశీలించుచునే ఉన్నాము.

నేటి నవనాగరికులు చూపెట్టునది—సంపన్న జీవితము కావచ్చును. భోగజీవితము కావచ్చును. కాని, ప్రసన్న జీవితము,త్యాగజీవితము మాత్రము కాజాలదు. అతడు భోగి, ఇతడు విరాగి. ఈ ఇరు తెగలయందును గల భేదముహస్తిమశకాంతరము వంటిది. కనుక, బ్రహ్మచారులకు, యతులకు భిక్షాటన మెంత యావశ్యకమో, ఇంత కంటెను విశేషముగా స్పష్టము చేయనక్కరలేదు. వీరిని అతిథులుగా భావించి, సమాదరించి, సత్కరించి, వారి సేవలను పొందుట గృహస్థ ధర్మము.

తమ సర్వస్వమును త్యజించి, కఠిన నియమములలో కడతేరి, కడగండ్ల నెదుర్కొని, జీవితములను వికసింపజేసుకుని, సర్వాంతర్యామి యైన పరమేశ్వరుని సాక్షాత్కరింపజేసుకుని, దివ్యశక్తిసంపన్నులై, తమ సర్వశక్తులను విశ్వశ్రేయమునకై వినియోగించు సన్యాసులను నిండుహృదయముతో, నిశ్చల భక్తితో సేవించి, పూజించి, వారి యడుగుజాడలలో పయనించి, మనము ధన్యుల మగుదుముగాక!

ఓం శాంతిశ్శాంతి శ్శాంతిః.

మా ఖాతాదార్లకు, ఏజంట్లకు ఎల్లరకు
శుభప్రదమైన సంక్రాంతి నాకాంక్షించుచున్నాము

గోల్డన్ బ్రిక్స్ అండ్ టైల్స్ కంపెనీ
నెర్కున్ద్రం, (వయా) విల్లివాక్కం.

మిక్కిలిశ్రేష్ఠమైన పైకప్పుపెంకులు, పెన్నగాడి పెంకులు, సీలింగుపెంకులు, నేలపరుగుడుగట్టి పెంకులు, మైరుకోత ఇటుకలు, మా ఆధునికమైన ఫ్యాక్టరీలో తయారుచేయుచున్నాము అమ్మకమునకుసిద్ధముగా నున్నవి.

ఫోన్ నెంబరు: 61646.

"సావరిన్"
శ్రేష్ఠమైన సైకిల్ చైన్
మన్నికకు - మెత్తగా పనిచేయడానికి - బలానికి - పేరొందినది.
మీ అవసరములకు మీ లోకల్ డీలరును అడగండి.
తయారు చేసినవారు :
పాండి సైకిల్ పార్ట్సు మాన్యుఫాక్చరర్సు,
పాండిచేరి.
ఆంధ్ర ప్రదేశ్ ఏజంటు :
సి. హెచ్. ఆర్. కే. శర్మ
అమలాపురం (తూ. గో. జిల్లా)

★ దీర్ఘకాల మన్నిక ★ అందము ★ పొదుపు
మీకు ఇవన్నీ
కాలికో
బనియన్లలో లభిస్తాయి
మా ఖాతాదారులకు
శ్రేయోభిలాషులకు అందరికీ
హృదయపూర్వక
సంక్రాంతి అభినందనలు
తయారుచేసినవారు :
కాలికో నిటింగ్ కంపెనీ
17/24 బిగ్ బజార్ వీధి, తిరుపూర్ (ద.ఇ.)
(ఫోన్ : 345)





డిస్ట్రిబ్యూటర్స్ : ఆంధ్ర, సీడెడ్ : ఎస్. ఎ. డి., విజయవాడ, గుంతకల్   నైజాం : శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్, సికింద్రాబాద్.

ఆంధ్ర చలన చిత్ర చరిత్రలో
అపూర్వ ఆదరం పొంది
15. కేంద్రములలో రజతోత్సవములు
25. కేంద్రములలో శత దినోత్సవములు
జరుపుకొని...
ఆంధ్ర రాజధానియైన
హైదరాబాద్ నగరంలోని రూప్‌టాకీసులో
42వ వారం ప్రదర్శింపబడుచున్న
అద్వితీయ చిత్రం!

లలితా శివజ్యోతి ఫిలింస్‌వారి (సంపూర్ణ గేవాకలర్ చిత్రం)

లవకుశ

నిర్మాత: ఎ. శంకరరెడ్డి దర్శకులు: సి. పుల్లయ్య, సి.యస్.రావు
రచన సదాశివబ్రహ్మం సంగీతం: ఘంటసాల

ఈ దిగువ కేంద్రములలో కూడా ప్రదర్శింపబడుచున్నది!

త్రిలోక్ .... రేపల్లె
లక్ష్మి .... పర్లాకిమిడి
సోమరాజు .... నర్సీపట్నం
పూర్ణా .... చోడవరం
రీగల్ .... సుంటకోట
లక్ష్మి .... హిందూపురం
విజయ .... కదిరి
భారత్ .... కరీంనగరం
కృష్ణా .... సూర్యాపేట
ఓటీ .... రేయమారు
రామకృష్ణ .... నంద్యాల
రామచంద్ర .... కాళహస్తి
వెంకటేశ్వర .... కావలి
శారద .... నరసాపురం
మూర్తి .... పొన్నూరు
వెంకటరమణ .... అల్లూరు
సీతారామ .... జగ్గంపేట
ఎస్.ఆర్.ఎ .... గూడూరు
సోమరాజు .... ఏలేశ్వరం
భాస్కర్ .... వల్లగొడెం
రాధాకృష్ణ .... సామర్లకోట

ఆంధ్ర ప్రేక్షక మహాశయులకు
రామకృష్ణా ఫిలింస్...
సమర్పించు
సంక్రాంతి శుభాకాంక్షలు
ఫిబ్రవరి నెలలో సమర్పించు మా చిత్రం
హిందీలోతార సాధనా నటించిన పృథ్వీపిక్చర్స్‌వారి

వో కౌన్ థీ?

(ఆమె ఎవరు?)
కవిసామ్రాట్ ధ్రువ భటర్జీరచన, రాజ్‌ఖోస్లా దర్శకత్వం
మధురమైన మదన్ మోహన్ సంగీతం గల చిత్రం!
సాధనా..మనోజ్‌కుమార్..కె.ఎన్.సింగ్..ప్రవీణ్‌చౌదరి హెలెన్.
త్వరలో రాబోవు మా ఈస్ట్‌మన్‌కలర్ చిత్రాలు!

సుభాష్ ఫిల్మ్స్	యస్.యస్.వి.ఫిలిమ్సు
ఏప్రిల్ ఫూల్	సాజ్ ఔర్ ఆవాజ్
సయిరాబాను..బిశ్వజిత్	సయిరాబాను..జాయ్‌ముఖర్జీ
సంగీతం: శంకర్ జైకిషన్	సంగీతం: నౌషాద్

హాంగ్‌కాంగ్ ప్రఖ్యాత పాటల సమర్పణ
ఎరౌండ్ ది వరల్డ్ ఇన్ రుపీస్ 75/-
సాధనా..రాజ్‌కపూర్..1000 మంది ప్రాచ్య దేశాల సుందరీమణులు...
సంగీతం: శంకర్ జైకిషన్
రామకృష్ణా ఫిలింస్
విజయవాడ; గుంతకల్

ఇంక్ అనకండి...
క్వింక్
అని అడగండి
ఎప్పుడూ ప్రకాశమాన రంగులలో ... సోల్వ్-ఎక్స్ గల ఇంక్ ఇది ఒక్కటే.
పెన్ కంపెనీ లిమిటెడ్ మద్రాసు
ఈ ఉత్పత్తి ది పార్కర్ పెన్ కంపెనీ వారిది
ప్రపంచంలో ఎక్కువగా కోరే పెన్‌ల నిర్మాతలు

ఆంధ్ర రైతాంగానికి, మా హితైషులకు,
స్టాకిస్టులకు
సంక్రాంతి శుభాశీస్సులు!
శ్రీ భాస్కర ఆటో మొబైల్స్ అండ్
జనరల్ ఏజన్సీస్
"శ్రీ రామదాస్ బిల్డింగ్స్", పోస్టుబాక్స్ నెం. 72,
కాకినాడ --1

మా స్టాకిస్టులు:
రాజమండ్రి :— 1. కాకి సన్యాసిరాజు అండ్ శ్రీ రామకృష్ణారావు
,, 2. హనుమాన్ స్టోర్సు
,, 3. సత్యనారాయణ ఎజన్సీస్
అమలాపురం:- 4. శ్రీ భవాని శంకర కమర్షియల్ కార్పొరేషన్,
S R M T. పార్శెలు ఏజంట్లు
కొత్తపేట :— 5. శ్రీ రామకృష్ణా ఎంపోరియం
గొల్లప్రోలు :— 6. పోతుల సుబ్బారావు, S.R.M.T పార్శెలు ఏజెంటు
అనకాపల్లి: — 7. రాజా (డేడర్), S R.M.T. పార్శెలు ఏజంట్లు

ఆంధ్ర ప్రేక్షక లోకానికి
మా సంక్రాంతి శుభాకాంక్షలు

రాబోవు తెలుగు చిత్రాలు

M.K.N. ప్రొడక్షన్స్ వారి
దారాసింగ్ నటించిన
కలియుగ భీముడు
క్లైమాక్స్ కలర్‌లో
మాటలు పాటలు అనిసెట్టి
సంగీతం పామర్తి

గౌరీ ప్రొడక్షన్స్ వారి...
బంగారు తిమ్మరాజు
కాంతారావు, రాజనాల, రాజశ్రీ, అనూరాధ, మాలతి, బాలకృష్ణ, వాణిశ్రీ, గీతాంజలి, A.V.సుబ్బారావు(జూ)
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ S. భావనారాయణ

విశాల్ ప్రొడక్షన్స్ వారి
నవగ్రహ పూజామహిమ
నిర్మాత-దర్శకుడు విఠలాచార్య

శ్రీదేవి ప్రొడక్షన్స్ వారి
దొంగను పట్టిన దొర
B.సరోజాదేవి M.G.రామచంద్రన్ S.V.రంగారావు కన్నాంబ. M.R.రాధా
రచన పినిశెట్టి సంగీతం కె.వి.మహదేవన్

విఠల్ ప్రొడక్షన్స్ వారి
ప్రొడక్షన్ నెం.10
N.T.రామారావు..రాజశ్రీ..కృష్ణకుమారి
నిర్మాత-దర్శకుడు విఠలాచార్య

అంజలి పిక్చర్స్ వారి..
ప్రొడక్షన్ నెం.13.
N.T.రామారావు... అంజలీదేవి
రేలంగి... గిరిజ... రమణారెడ్డి...
వాసంతి... హరనాథ్
డైరెక్షన్ వేదాంతం రాఘవయ్య

అనుపమ ఫిలిమ్స్ వారి..
ఉయ్యాల జంపాల
జగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం
నిర్మాత, దర్శకుడు: తిలక్
సంగీతం: పెండ్యాల

రాబోవు హిందీ చిత్రాలు
(ఆంధ్ర, రాయల సీమకు మాత్రం)
లీడర్ పంచరంగుల చిత్రం... ఫిల్మాలయా సమర్పణ
దిలీప్ కుమార్, వైజయంతిమాల... సంగీతం నౌషద్
లవ్ అండ్ గాడ్ పంచరంగుల చిత్రం సినిమాస్కోపు
ప్రొడ్యూసర్: కె. ఆసిఫ్ సంగీతం నౌషద్
షెహనాయ్ ఈస్ట్‌మన్ కలర్‌లో
బిస్వజిత్..రాజశ్రీ..జానీవాకర్..నిరూపారాయ్..లలితాపవార్..రాజేంద్రనాథ్
ప్రొడ్యూసర్: S.D.నారంగ్ ... సంగీతం రవి
ఫిల్మాలయా వారి
ఆవో ప్యార్ కరేఁ (కొంత భాగము కలర్‌లో)
జాయ్‌ముఖర్జీ..సైరాబాను సంగీతం: ఉషా ఖన్నా
జోహార్ ఫిలిమ్స్ వారి
గోవా I.S.జోహార్..మహమూద్..సిమి
దర్శకుడు: I.S.జోహార్ సంగీతం: కల్యాణ్‌జీ-ఆనంద్‌జీ
ప్రసాద్ ప్రొడక్షన్స్ వారి..
బేటీ-బేటే • సునీల్‌దత్, బి.సరోజాదేవి
జమున..సుధేష్‌కుమార్..మహమూద్..సుభాకోటే
నిర్మాత. దర్శకుడు L.V.ప్రసాద్ సంగీతం శంకర్ జైకిషన్

FILM BUSINESS PP
ది పూర్ణా పిక్చర్స్ (ప్రైవేట్) లిమిటెడ్
(H.O.) విజయవాడ
బ్రాంచీలు సికింద్రాబాద్, గుంతకల్, మద్రాసు, విశాఖపట్నం

చిత్రాలు మిమ్ములను ఆనందపరుస్తాయి! ఆకర్షిస్తాయి!!
ఈ చిత్రం మీలో శాశ్వతంగా నిలిచి పోతుంది!!!

3 వ. వారం

శ్రీ శంభు ఫిలింస్

పూజాఫలము



నిర్మాత. దగ్గుబాటి లక్ష్మీనారాయణ చౌదరి
దర్శకత్వం. బి.యన్.రెడ్డి

ఈ చిత్రంలోని 'మధు' పాత్ర మరపురానిది.
క్రొత్తదనంతో, భారత సంస్కృతిని ప్రతిబింప చేసే చిత్రం.
మృదుమధురమైన పాటలతో, ఆనందపరచే సంగీతంతో నిండిన చిత్రం.
ఉత్తమ దర్శకునిచే మేటి నటీనటులతో నిర్మింపబడిన చిత్రం.
మీరు చూడండి! మీవారలకు చూపించండి!!
27 కేంద్రాలలో విజయవంతముగా
ప్రదర్శింపబడుచున్నది!!!

A.K.GOPAL నవయుగ

SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802634

సంపుటి : 29 సంచిక : 15 విజయవాడ 16-1-1964 గురువారం 6 పేజీలు: 8 న. పై.

* * Regd. No A-4

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

రోజుకు కోటిరూపాయిలు దానం

న్యూయార్కు, జనవరి 15.— అమెరికాలో అనేక ధర్మసంస్థల నిర్వహణకు విరాళాలు యిస్తున్నవారి సంఖ్య చాలా ఎక్కువ. ప్రతిరోజు షుమారు కోటిరూపాయల మేరకు ఉదారులయిన దాతలు విరాళాలు యిస్తున్నట్లు ఇటీవల పరిశీలనలో తేలింది.

ఫిబ్రవరి 15 నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికలు సమాప్తం

పి.సి.సి. కార్యవర్గం 17 న సమావేశమై కార్యక్రమాన్ని నిర్ణయించగలదని శ్రీ బ్రహ్మయ్య ప్రకటన

ప్రదేశ్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ గా మైసూరు మంత్రి శ్రీ కృష్ణప్ప నియామకం

విజయవాడ, జనవరి 15 — రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల కార్యక్రమం ఫిబ్రవరి 15 వ తేదీకి పూర్తికాగలదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నిన్న ఇక్కడ ప్రకటించారు.

హైదరాబాద్‌లో శుక్రవారం 17 సాయంకాలం సమావేశం కానున్న ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం ఈ విషయాన్ని గురించి చర్చించి తుదిఏర్పాట్లు చేస్తుంది.

ఇలా కాంగ్రెస్ ఎన్నికల కార్యక్రమం ఫిబ్రవరి 15 వ తేదీకి పూర్తి అయితే రాష్ట్ర శాసనసభలో, శాసనమండలిలో కాంగ్రెస్‌సభ్యులు బడ్జెట్ సమావేశానికి స్వేచ్ఛగా హాజరవడానికి వీలుగా ఉంటుందని శ్రీ బ్రహ్మయ్య వివరించారు.

భువనేశ్వర్‌లో కాంగ్రెస్‌మహాసభలకు హాజరై శ్రీ బ్రహ్మయ్య తిరిగివచ్చారు.

ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించడానికి మైసూరు ప్రభుత్వ రెవిన్యూమంత్రి శ్రీ కృష్ణప్పను ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరుగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నియమించారు కొత్త ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరుకూడా పి సి సి కార్యవర్గం సమావేశానికి హాజరవుతారని అనుకుంటున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికలు ప్రశాంతంగా స్నేహపూర్వకవాతావరణంలో జరుగగలవనే ఆశాభావాన్ని శ్రీ బ్రహ్మయ్య వ్యక్తంచేశారు

కాంగ్రెస్‌వ్యవస్థకు సంబంధించిన ఎన్నికలు వర్గప్రాతిపదికపై జరగాలనేఎవ్వరి ఉద్దేశం కాదు. చాలా కాలంక్రిందటే వర్గవిభేదాలకు కాంగ్రెస్‌సంస్థలో స్వస్తిచెప్పబడిదని చెప్పారు.

శ్రీ డి సంజీవయ్య పి. ఆర్ ఓ గా నియమించిన శ్రీ తులసీదాస్‌జాధవ్ తమపదవికి రాజీనామా యిచ్చినసంగతి పాఠకులకువిదితమే

కాంగ్రెస్‌చరిత్రలో భువనేశ్వర్‌సమావేశాన్ని ఒకనూతనాధ్యాయంగా పరిగణించవచ్చునని, సోషలిస్టుసమాజస్థాపనకు ఆవడిలో చేసిన తీర్మానానికి భువనేశ్వర్ సమావేశం తుదిరూపాన్ని తీర్చిదిద్దినదని శ్రీ బ్రహ్మయ్య అభివర్ణించారు

కాంగ్రెస్‌చరిత్రలో ప్రతిదశలోను జాతీయాశయం క్రమవిధానంలో పురోగమిస్తున్నదని ఆయన వక్కాణించారు.

డాక్టర్ టి. వి ఎస్ చలపతిరావు, శ్రీ చెన్నుపాటిశేషగిరిరావు, శ్రీ గుత్తా రాజారావు, శ్రీ వి పూర్ణచంద్రరావు ప్రభృతులు శ్రీ బ్రహ్మయ్యను సందర్శించారు.

శ్రీ చొక్కారావు ప్రకటన

హైదరాబాద్, జనవరి 15.— "ఆంధ్ర ప్రదేశ్‌కాంగ్రెస్ రిటర్నింగ్‌ఆఫీసరుగా మైసూరు రెవిన్యూమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప నియమింపబడ్డారు. క్రిందటిసంవత్సరం రాష్ట్రంలో జరగవలసిన కాంగ్రెస్ వ్యవస్థ ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఆ ఎన్నికలు ఫిబ్రవరి మూడవవారంలోపల పూర్తి కాగలవు అంటే రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశం ప్రారంభమయ్యేలోపల ఆ ఎన్నికలు పూర్తి కాగలవు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం జనవరి 17 వ తేదిన "గ్రీన్‌లాండ్స్"లో సమావేశమయి ఎన్నికల కార్యక్రమాన్నినిర్ణయిస్తుంది. ప్రదేశ్‌రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ ఎం. వి. కృష్ణప్ప ఈ సమావేశానికి హాజరవుతారు" అని ఎ పి. సి సి. ప్రధాన కార్యదర్శి శ్రీ జె చొక్కారావు నేడు ఇక్కడ ప్రకటించారు. భువనేశ్వర్‌నుంచి శ్రీ చొక్కారావు ఇక్కడికి తిరిగివచ్చారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి

[మిగతా 3 వ పేజీలో]

కంకిపాడు ఉపఎన్నిక

నామినేషన ప్రారంభం

విజయవాడ, జనవరి 15 — కంకిపాడు నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసనసభకుజరిగే ఉపఎన్నికలో [illegible] పోటీ చేసేందుకు శ్రీ గన్నే బసవారావు ఎదురు రిటర్నింగ్ ఆఫీసర్ ఎదుట తన నామినేషన్‌పత్రం దాఖలు చేశారు.

కలకత్తానగరంలో ప్రశాంత పరిస్థితి

కలకత్తా, జనవరి 15.— కలకత్తాలో పరిస్థితి ఈఉదయం దాదాపు మామూలుస్థాయికివచ్చింది. అన్ని ప్రాంతాలలో ట్రాములు, బస్సులు నడవడం ప్రారంభించినవి. కర్ఫ్యూ ఉత్తర్వు పదిగంటలు మాత్రమే అమలులో ఉంటుంది.

కలకత్తా నగరంలో, పరిసర ప్రాంతాలలో పరిస్థితిబాగా మెరుగైనందున కర్ఫ్యూను కొంత వరకు సడలిస్తూ పోలీసు కమిషనర్ గత రాత్రి ఉత్తర్వు చేశారు.

అల్లరి జరిగిన ప్రాంతా లన్నిటిలో ఇంకా సైనికులు, పోలీసులు కాపలా కాస్తున్నారు.

బొంగావ్ సబ్‌డివిజన్‌లో, 24 పరగణాల జిల్లాలోని ఇతర ప్రాంతాలలో మామూలు పరిస్థితి ఏర్పడిందని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఈ ఉదయం తెలియజేశారు.

నిన్న సాయంకాలంనుంచి ఎట్టి సంఘటనలు జరిగినట్టు ఎక్కడనుంచి వార్తలు రాలేదు పోలీసుల కాపలామాత్రం అల్లరులు జరిగిన ప్రాంతాలలో కొనసాగు తున్నది

గత రాత్రి సంభవించిన ఒకటి రెండు చిన్న సంఘటనలు మినహా, హౌరా పట్టణంలో, పారిశ్రామిక ప్రాంతంలో పరిస్థితి దాదాపు మామూలు స్థాయికి వచ్చింది. ఆ ప్రాంతంలో పెక్కుచోట్ల పోలీసులు గతరాత్రి దాడిచేసి, అయిదు తుపాకులను, కొన్ని చిన్న బాంబులను క్రాకర్లను, ఇతర మారణాయుధాలను స్వాధీనపర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎనిమిదిమందిని అరెస్టు చేశారు దాడులు జరిగే సమయంలో పోలీసు గస్తీవాన్‌పై ఒక క్రాకర్‌ను విసిరి వేయడం సంభవించింది. ఆస్తి నష్టంగాని, ప్రాణనష్టంగానీ ఏమీ కలుగలేదు. ఈ సంద

(మిగతా 3 వ పేజీలో)

కేంద్ర మంత్రివర్గంలో తిరిగి శ్రీ శాస్త్రి చేరిక?

ప్రధాని నెహ్రూ బాధ్యతలను తగ్గించవలసిన అవసరం దృష్ట్యా సంభవమని వార్త

న్యూఢిల్లీ జనవరి 15 — కేంద్ర మంత్రివర్గంలో తిరిగి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి చేరగలరనే వార్త యిక్కడ బహుళ ప్రచారం పొందుతున్నది. అయితే ప్రధాని నెహ్రూ ఈ విషయంలో ఇంకా ఏవిధమైన నిర్ణయము తీసుకోలేదని తెలుస్తున్నది.

నిన్న రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌తో శ్రీ శాస్త్రి సంప్రదింపులు జరిపారు నేడు శ్రీ శాస్త్రి ప్రధాని నెహ్రూను కలుసుకోవలసి ఉంది. విచారించి చూడగా ప్రధానిని శ్రీ శాస్త్రి నేడు కలుసుకోలేదని తెలియవచ్చింది.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి తిరిగి మంత్రిత్వం స్వీకరిస్తే ఈతూరి ఆయన లోకసభలో సభా నాయకుడు కాగల అవకాశాలున్నాయి

మూడునెలలపాటు కొనసాగనున్న పార్లమెంటు బడ్జెట్ సమావేశాలలో ప్రధాని నెహ్రూపైనున్న గురుతర బాధ్యతలను కొంత తగ్గించవలసిన అగత్యం ఉండడం దృష్ట్యా శ్రీ శాస్త్రి నియామకంఅత్యంతసంభవమనితెలియవస్తున్నది

శుక్రవారంనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె కామరాజు ఢిల్లీ వస్తున్నారు

కేంద్ర హోంమంత్రి శ్రీ నందా, విద్యాశాఖ మంత్రి శ్రీ ఛాగ్లా నేడు శ్రీ నెహ్రూను చూచి వచ్చారు

ఉత్తర బోర్నియోలో నలుగురు తిరుగుబాటుదార్ల వధ

జెసల్టన్, జనవరి 15 — ఉత్తరబోర్నియోలో తవావ్ ప్రాంతంలో నలుగురు ఇండోనీసియన్ తిరుగుబాటుదార్లను మలేసియాకు చెందిన గూర్ఖాసైనికులు వధించారు. ఈ సందర్భంలో 13 మంది తిరుగుబాటుదారులను నిర్బంధించడం జరిగింది.

తిరుగుబాటుదార్లనుండి పెద్దఎత్తున ఆయుధసామగ్రినిమలేసియన్‌సైనికులుస్వాధీనం చేసుకొన్నారని తెలుస్తున్నది

ప్రధాని నెహ్రూ విశ్రాంతి

ఆయన త్వరగా కోలుకోవాలని కెనడా ప్రధాని సందేశం

న్యూఢిల్లీ, జనవరి 15 — ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నేడు పూర్తిగా విశ్రాంతి తీసుకున్నారు రోజంతా ఆయన వార్తా పత్రికలు, ఇతర పత్రికలు, పుస్తకాలు చదువుతూ గడిపారు.

దేశం నలుమూలలనుంచి శ్రీ నెహ్రూ కోలుకోవాలని ఆకాంక్షిస్తూ అసంఖ్యాకంగా ఉత్తరాలు, సందేశాలు వస్తున్నాయి

కెనడా ప్రధాని శ్రీ లెస్టర్ పియర్సన్ ఒక సందేశం పంపుతూ శ్రీ నెహ్రూ శీఘ్రంగా ఆరోగ్యవంతులు కావాలని తాము, తమ మంత్రివర్గ సహచరులు చాలా ఖిన్నులయ్యామని, కెనడా ప్రజల పక్షాన, తమపక్షాన త్వరితంగా కోలుకోవాలని హృదయపూర్వకంగా కోరుతున్నామని పేర్కొన్నారు

శ్రీ నెహ్రూ ఆరోగ్య పరిస్థితిని గూర్చి అడిగి తెలుసుకొనడానికి విదేశ దౌత్యాధికారులు, కేంద్ర మంత్రులు పలువురు నేడు ఆయన గృహానికి వచ్చి వెళ్లారు

ప్రధానికిపూర్తి విశ్రాంతి కలిగించే నిమిత్తం ఆయనను చూడడానికి ఎవరికీ అనుమతి నివ్వలేదు

ప్రధాని శ్రీ నెహ్రూకు, అమెరికా ప్రెసిడెంట్ సందేశం

న్యూ ఢిల్లీ, జనవరి 15 — శ్రీ నెహ్రూ ఆరోగ్యం త్వరలో కోరుకోగలదని ఆశిస్తున్నానని అమెరికా ప్రెసిడెంట్ శ్రీ జాన్‌సన్ మొన్న ప్రధానమంత్రికి ఒక సందేశం పంపారు

చిత్రజగత్తు!

'మనలాంటి పిల్లల్ని ముష్టెత్తుకోకుండా గవర్నమెంటువాళ్లు ఏదో ప్రణాళిక చేస్తున్నారట!... ఇక మన పని...'

'అది అమలు జరిగేనాటికి మనం పెద్దవాళ్ళం అయిపోతాములే!...'

కృశ్చేవ్ ప్రకటనలో సూచనలు

ప్రెసిడెంట్ జాన్సన్‌తో చర్చించగలనని బ్రిటిష్ ప్రధాని ప్రకటన

లండన్, జనవరి 15 — సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ యిటీవల చేసిన ప్రకటనలో ఉదహరించిన కొన్ని అంశాలను గురించి ప్రెసిడెంట్ జాన్సన్‌తో తాను జరుపబోయే సంభాషణలలో చర్చించగలననే ఆశిస్తున్నట్లు బ్రిటిష్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్‌హ్యూమ్ కామన్సుసభలో నిన్న పేర్కొన్నారు

లేబర్‌పార్టీ సభ్యుడు శ్రీ ఆర్థర్ హిండర్సన్ అడిగిన ప్రశ్నకు జవాబిచ్చిన సందర్భంలోనే బ్రిటిష్ ప్రధాని పైవిధంగా అన్నారు

బియ్యం ప్రొక్యూర్‌మెంటు ధరల హెచ్చింపు సమస్య

కేంద్రం పరిశీలించవచ్చునని రాష్ట్రమంత్రి శ్రీ బలరామిరెడ్డి ప్రకటన

హైదరాబాద్, జనవరి 15.— బియ్యం ప్రొక్యూర్‌మెంటు ధరలను ఎక్కువచేసే సమస్యను కేంద్ర ప్రభుత్వం పరిశీలించడానికి అవకాశం కలదని, వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడిచ్చట సూచించారు.

తా నిటీవల కేంద్రమంత్రి శ్రీ థామస్‌ను కలుసుకొన్నప్పుడు బియ్యం ప్రొక్యూర్‌మెంటు ధరను బస్తా ఒక్కంటికి కనీసం 3 రూపాయలైనా ఎక్కువ చేయవలసినదిగా కోరానని, లేకపోతే 1964 లో అనుకొన్న ప్రకారం 25 లక్షల టన్నుల బియ్యాన్ని ప్రొక్యూర్ చేయడం కష్టమని ఆయనకు తెలియచేశానని శ్రీ బలరామిరెడ్డి చెప్పారు

ఈ విషయాన్ని తాను కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ముందుంచుతాననీ, దీనిపై మంత్రివర్గం నిర్ణయం తీసుకోవలసి ఉంటుందని కేంద్ర మంత్రి శ్రీ థామస్ తనకు చెప్పినట్టు శ్రీ బలరామిరెడ్డి ఎరుకపరిచారు

ఇంతవరకు ఇస్తున్న బోనస్ విరమింపబడినది కనుక, ఇటీవల కావించిన ప్రొక్యూర్‌మెంటు ధరల నిర్ణయంవల్ల ప్రయోజనం లేకపోయినది. వ్యవసాయోత్పత్తులకు ఖర్చులు ఎక్కువవుతున్నందువల్ల ప్రొక్యూర్‌మెంటు ధరలు ఎక్కువ కావలసి ఉన్నవని శ్రీ బలరామిరెడ్డి అన్నారు.

ప్రొక్యూర్‌మెంటు ధరను హెచ్చించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని చాలాసార్లు అభ్యర్థించినదని, దీనిని హెచ్చించినట్లయితే, కొరత ప్రాంతాలలో ధరలు పెరిగిపోగలవని కేంద్రం సమాధానం చెబుతూ వచ్చిందని ఆయన అన్నారు

కాని ఇప్పుడీ అభ్యర్థనను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి కావించినప్పుడు దీనిని ఆర్థికశాఖ పరిశీలనకు ప్రతిపాదించగలదని కేంద్ర ఆహార మంత్రి అంగీకరించారని ఆయన తెలియజేశారు

ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడు పంటల పరిస్థితి బాగున్నదని, ప్రొక్యూర్‌మెంటుకు నిర్దేశించబడిన 25 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించడం కష్టంకాదని, డిసెంబరు 19 వ తేదీనుంచి మిల్లు యజమానుల వద్దనుంచి 50 వేల టన్నుల బియ్యం సేకరింపబడినదని, దీనిలో 15 వేల టన్నుల బియ్యం కేంద్ర ప్రభుత్వ గిడ్డంగులకు తరలింపబడినదని ఆయన తెలియచేశారు

అనుకున్న ప్రకారం పంచదార ఉత్పత్తి పెరగగలదని, పాలకొల్లు ఫ్యాక్టరీ తప్ప ఉత్పత్తిలో బాగా పాల్గొంటున్నవని ఫ్యాక్టరీలో సైతం ఈ ఏడు 30 చెరకును ఆడడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇప్పటికి 20 వేల టన్నులు ఆడబడినవని, ఏ ఫ్యాక్టరీ అయినా కనీసం లక్ష టన్నుల చెరకును ఆడాలని, ఆయన అన్నారు

పంచదార ఉత్పత్తి పెరుగనున్నందువల కేంద్రం కేటాయింపు హెచ్చినందువల రాష్ట్రంలో పంచదార సప్లయ్ బాగా జరుగుతుందని ఆయన అన్నారు

అరబ్ రాజ్యాల మధ్య విభేదాలు: పరిష్కారానికి కయిరో సమావేశంలో కృషి

కయిరో, జనవరి 15 — జోర్డాన్ నదినీటిని ఇజ్రాయల్ మరలించకుండా నిరోధించడానికై రెండురోజులనుంచి సంభాషణలుజరుపుతున్న 13 అరబ్‌దేశాల అధిపతులు నిన్న రహస్యసమావేశం జరిపారు, ఉమ్మడి శత్రువైన ఇజ్రాయల్‌ను ఎదుర్కొనుటకుముందు తమమధ్యగల ఆంతరంగిక విభేదాలను పరిష్కరించుకోడానికి వీరు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇజ్రాయల్ విధానాలను ప్రతిఘటించుటలో అపూర్వ సమైక్యతను ప్రదర్శించే అరబ్ దేశాలమధ్య తీవ్ర విభేదాలు వున్న విషయం అందరకు తెలిసినదే. జోర్డాన్ అరబ్ రిపబ్లిక్‌ల మధ్య, మొరాకో, ఆల్జీరియాలమధ్య ఇరాక్, సవూదీ అరేబియా దేశాల మధ్య విభేదాలు సాయుధ సంఘర్షణలకు కూడా దారితీయవలసిన సందర్భాలు వున్నయి

మొరాకోరాజు హసన్, ఆల్జీరియా ప్రెసిడెంట్ బెన్‌బెల్లా నిన్న సమావేశమయి తమ దేశాల సంబంధాలను గురించి చర్చించారు ఆల్జీరియా మొరాకో దేశాలమధ్య సరిహద్దు వివాదంపై రెండు నెలల క్రిందట తీవ్రమైన సంఘర్షణలు జరిగిన విషయం తెలిసిందే

ప్రెసిడెంట్ నాసర్, ఇరాక్ ప్రెసిడెంట్ అరీఫ్‌ను కలుసుకున్నారు. అంతకుముందు జోర్డాన్‌రాజు హుసేన్‌ను నాసర్ చాలాసార్లు కలుసుకున్నారు

జోర్డాన్ నదీ జలాలకు సంబంధించిన వివాదం స్థానిక సమస్య కాదనీ, మొత్తం పాలస్తీనా వివాదంలో ఇది అంతర్భాగం మాత్రమే నన్న సరళ సత్యాన్ని అరబ్ రాజ్యాధినేతలు గుర్తించారు. పాలస్తీనాలో ఇజ్రాయిల్ సృష్టించి, అక్కడ శతాబ్దాలుగా నివసిస్తున్న అరబ్ జాతీయులను బయటికి గెంటివేయడం వల్లనే జోర్డాన్ నదీజలాల వివాదం ఉత్పన్న మయిందని అరబ్ రాజ్యాధిపతులు గుర్తిస్తున్నారు

ఇది యిలా ఉండగా, అరబ్ దేశాలతో ప్రవహించే హస్‌బని నదీ జలాల వినియోగానికై అరబ్ రాజ్యాలు సమష్టిగా కృషిచేయాలన్న ధోరణి కయిరో చర్చలలో కనిపిస్తున్నది హస్‌బనీ జోర్డాన్ నదికి ఉపనది ఈ నదీజలాల వినియోగానికి 19 కోట్ల డాలర్ల పథకం తయారయి ఉన్నది.

జోర్డాన్ నది నీటిని నెగెవ్ ఎడారిపైకు మరలించి అక్కడ 50 లక్షల యూదులకు స్థిర నివాస మేర్పరచాలని ఇజ్రాయల్ ప్రయత్నిస్తున్నది. ఇజ్రాయల్ ప్రయత్నం నెరవేరిననాడు ఆ దేశం మరింత శక్తివంతమయ్యే అవకాశం వుంది

ఒకవైపు సమావేశం జరుగుతున్న సమయములో ప్రెసిడెంట్ నాసర్ యితర అరబ్ నాయకులు చర్చలు కొనసాగిస్తున్నారు

అరబ్ రిపబ్లిక్ జోర్డాన్ సంబంధాల పునరుద్ధరణ

అరబ్ రిపబ్లిక్, జోర్డాన్ దేశాలమధ్య సంబంధాలను పునరుద్ధరించుకోవాలని ప్రెసిడెంట్ నాసర్, హుసేన్ రాజు అంగీకరించినట్లు కయిరో పత్రిక 'అల్ అహ్రామ్' ప్రకటించింది

ఈ రెండు దేశాలమధ్య చాలకాలంగా దౌత్య సంబంధాలు లేవు

1957 తరువాత జోర్డాన్ రాజు హుసేన్ ప్రెసిడెంట్ నాసర్‌ను కలుసుకోవడం యిదే మొదటి సారి

(మిగతా 2 వ పేజీలో)

హైద్రాబాద్‌లో శ్రీ సంజీవయ్య మకాం

రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చొక్కారావు ప్రకటన

హైదరాబాద్, జనవరి 15 — కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య జనవరి 17 వ తేదీ ఇక్కడకు వచ్చి ప్రస్తుతానికి ఇక్కడే వుండిపోగలరని రాష్ట్ర కాంగ్రెస్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జె చొక్కారావు ప్రకటించారు

ఢిల్లీలోకంటె ప్రస్తుతం హైదరాబాద్‌లోనే ఉండడానికి శ్రీసంజీవయ్య తమ సుముఖతను తెలియజేశారని శ్రీ చొక్కారావు వివరించారు

కేంద్ర మంత్రిమండలిలో చేరడానికిగాని కాంగ్రెస్ సంస్థ తాలూకు ఏనిపైగాని అవసరమైనప్పుడు శ్రీ సంజీవయ్య ఢిల్లీ వెళ్లిరాగలరని తెలుస్తున్నది

భువనేశ్వర్‌లో రాష్ట్ర కాంగ్రెస్‌లోని అసంతృప్తివర్గ నాయకులు శ్రీ వి బి రాజు, ఎస్ బి పి పట్టాభిరామారావు, పిడతల రంగారెడ్డి ప్రభృతులను కలుసుకుని చర్చలు జరిపామని, రాష్ట్ర కాంగ్రెస్ వర్గాలలో వైమనస్యాలు తొలగిపోగలవనే ఆశ తమకు కలిగిందని శ్రీ చొక్కారావు వివరించారు

ప్రావిడెంటు ఫండుపై 4¼ శాతం వడ్డీ

న్యూఢిల్లీ, జనవరి 15 — ఉద్యోగుల ప్రావిడెంటుఫండుపై 1964—65 లో నూటికి నాలుగురూపాయల ఇరవై అయిదుపైసలు వడ్డీ చెల్లించబడుతుంది

కేంద్రట్రస్టీలబోర్డు సోమవారం ఇక్కడ సమావేశమయింది. ఆ సమావేశంలో ఈ నిర్ణయంజరిగింది. కేంద్ర కార్మిక, ఉద్యోగశాఖ సంయుక్తకార్యదర్శి శ్రీ చటర్జీ అధ్యక్షత వహించారు.

సిమెంటు

ఆకర్షణీయమైన కట్టడముల ఉపయోగమునకు

U. C. C. H. S.

సిమెంటు

ఉత్తమమైన గ్యారంటీ ఇవ్వబడిన సరుకు—ఏజన్సీకొరకు ఇంగ్లీషులో వ్రాయండి

యునైటెడ్ కెమికల్ కార్పొరేషన్ (రిజిష్టర్డు)

25/25, ది మాంటివీధి, తిరుపూరు ద ఇండియా

తంతి .CEMENT. Regd No 3314/63 పి. బి నం. 66



పేరొందిన సర్వోదయా వారి

ప్రూఫ్ మాస్టర్

రోలింగ్ షటర్లు

మాత్రమే వాడండి.

శ్రేష్ఠమైనవి, నమ్మకమైనవి, వాంఛనీయమైనవి,

ఆఫీసు: అప్నాఘర్, రిలీఫ్‌రోడ్డు, అహమ్మదాబాద్-1.

Gram STEELROLL Phone Office 20861 Resi 78529

ఫ్యాక్టరీ రఫియాల్ రోడ్డు, అజిత్ మిల్లువద్ద, అహమ్మదాబాద్.

డిస్ట్రిబ్యూటర్లు: శ్రీనివాస్ యింజనీరింగ్ కార్పొరేషన్

పవర్ పేట, స్టేషన్ రోడ్డు, ఏలూరు.



ప్రత్యేకతతో చేయువారు

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 58

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT (P) 632 TL Greens Advtg

ఉచితము ఉచితము !!

తెల్ల మచ్చలు

1000 మంది రోగులకు ఒక సీసామందు ఉచితంగా యివ్వబడును. త్వరపడి యింగ్లీషులో వ్రాయండి.
Shri Nath Chikitsalaya (G) P.O. Lal Bigha (Gaya).

అష్టగ్రహ కూటమిచే కలుగుచుండు దుష్ఫలితముల నివారణార్థము భారతదేశ కల్యాణార్థము

శ్రీ రామతారక తేరాకోటి మహాయజ్ఞము' శ్రీశ్రీ సద్గురు సమర్థనారాయణ మహారాజావారి ఆధ్వర్యమున హరిహర క్షేత్రము (మైసూరు స్టేటు) నారాయణాశ్రమమున 29—1—'64 నుంచి జరుగును. ఆస్తిక మహాశయు లెల్లరు విచ్చేసి భగవదనుగ్రహమునకు పాత్రులుకావల యును.

కావలెను

కుట్టుదారము, షూలు, దోమతెరలు, వగైరాలకు దక్షిణఇండియా ఏరియాలో ట్రావెలింగు సేల్సు రిప్రజంటేటివులు కావలెను. అభ్యర్థులు కనీసము ఇంటర్మీడియట్లు అయి వుండి, విరివిగా ప్రయాణం చేయడానికి అంగీకరింపవలెను. తెలుగులోగాని, కన్నడంలోగాని ధారాళంగా మాట్లాడగలగడం వాంఛనీయం. ఫీల్డు సెల్లింగు అనుభవ మున్నవారికి ప్రాధాన్య మివ్వబడును. వివరములకు:
Personnel Deparment, Gujarat Nets Ltd., Calico Mills Premises, Outside Jamalpur Gate Ahmedabad.

ఆంధ్రప్రభ, విజయవాడ.

ప్రకటన

మా ఆంధ్రప్రభ దినపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సన్‌డేస్టాండర్డు, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలు, స్క్రీన్, తనబాధ్యతమీద విక్రయించుటకు 16—1—64 నుంచి శ్రీ ఎం. కోటేశ్వరరావుబదులు గుంటూరు జిల్లా ఒంగోలులో శ్రీ అచ్యుతుని వెంకట సుబ్బారావు మా సెల్లింగ్‌ఏజంటుగా నియమింప బడెను.

సర్క్యులేషన్ మేనేజరు, ఆంధ్రప్రభ, విజయవాడ.

ఆంధ్రప్రభ, విజయవాడ.

ప్రకటన

మా ఆంధ్రప్రభ దినపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సన్‌డేస్టాండర్డు, ఆంధ్రప్రభ సచిత్రవారపత్రికలు, స్క్రీన్ తనబాధ్యతమీద విక్రయించుటకు 12—1—64 నుంచి శ్రీ పి. సుబ్బేశ్వరరావు బదులు ఖమ్మంమెట్టులో శ్రీ డి. కోటేశ్వరరావు మా ఏజంటుగా నియమింపబడెను.

సర్క్యులేషన్ మేనేజరు, ఆంధ్రప్రభ, విజయవాడ.

విజయవాడ లయన్సుక్లబ్ సమావేశం

విజయవాడ, జనవరి 15:— పుసేవర్ (పశ్చిమజర్మనీ) వై.ఎం.సి.ఎ. కి, చెందిన శ్రీ స్పైమన్, శ్రీమతి స్పైమన్‌ల గౌరవార్థం స్థానిక లయన్సుక్లబ్ విందుచేసింది. వారు తూర్పుదేశాల వై. ఎం. సి. ఎ. సంస్థలకు పరిశీలించేందుకు పర్యటిస్తున్నారు.

క్లబ్‌తరపున డాక్టర్ ఎస్. ఎన్. చారి బుద్ధ విగ్రహం, వివేకానంద విగ్రహాలను స్పైమన్ దంపతులకు బహూకరించారు.

క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె సీతారామన్ స్వాగతం చెప్పారు.

కార్యదర్శి శ్రీ బి. జె. ప్రభాత త్వరలో ఏర్పడనున్న కొత్తలయన్సుక్లబ్ వివరాలు తెలియజేశారు.

శ్రీ పి. భోజారావు గతసమావేశం వివరాలను తెలియజేశారు.

శ్రీ స్పైమన్ తన పర్యటనానుభవాలు వివరించి, క్లబ్‌కృషిని శ్లాఘించారు.

శ్రీ శోభకృన్నామసంవత్సర మార్గశిర-మాఘ శుద్ధ విదియ
1964 జనవరి 16, గురువారం
విదియ రా. 1—18 వరకు
శ్రవణం రా 9—36 వరకు
వర్జ్యం: రా. 1—42 ను 3—20 వరకు

భక్తిమార్గం మంచిచెడ్డలు

భక్తిమార్గంలో ఉన్న మంచి ఏమంటే — సంపూర్ణ సిద్ధికి అది అత్యంత సులభము, అత్యంత సహజము అయిన సాధనం. అయితే, ఒక గొప్ప చిక్కు కూడా దానిలో ఉన్నది. అవర భక్తిరూపములు కొన్ని తరచుగా ఘోరమైన మతోన్మాదంగా పరిణమించడం కద్దు. హిందూ, ముస్లిం, క్రైస్తవ సంఘాలలో కానవచ్చెడి మతోన్మాదులిదిఖువంటి అవరభక్తి యే.

— శ్రీ వివేకానంద

ఆంధ్రప్రభ

1964 జనవరి 16, గురువారం

పశ్చిమాసియా సుడిగుండం

చూస్తూ చూస్తుండగానే పశ్చిమాసియాలో పరిస్థితులు చాలా తీవ్రరూపందరించాయి. ఈ ప్రాంతంలోని అరబ్‌రాజ్యాల మధ్య నిన్న మొన్నటి వరకూ సుళ్లతిరుగుతూవచ్చిన అంతర్విభేదాలన్నీ ఏమైనాయో, ఇప్పుడా రాజ్యాధినేత లంతా ఏకమై పశ్చిమాసియాలో ఒక పెద్ద తుఫాను లేవదీయడానికి సన్నద్ధులౌతున్నారు. ప్రెసిడెంటు నాసర్ ఆహ్వానంపై నేడు కెయిరోలో జరుగుతున్న పదమూడు అరబ్ రాజ్యాధిపతులసమావేశపుముఖ్య లక్ష్యం ఇదే.

ఇజ్రాయెల్ రాజ్యం పట్లగల విరోధభావమే వీరినందరినీ ఈ విధంగా ఏకంచేసింది. ఈ ఇజ్రాయెల్ రాజ్యం పూర్వపు పాలస్తీనాలోనుంచి ద్వితీయ మహాసంగ్రామానంతరం పశ్చిమ రాజ్యాల మద్దతుతో అరబ్‌జాతుల కెంతమాత్రం ఇష్టంలేకపోయినా క్రొత్తగా యూదు జాతీయుల కోసం నిర్మాణమైనదనే సంగతి ఎల్లరకూ తెలిసినదే. ఈ రాజ్య నిర్మాణాన్ని ప్రతిఘటించడానికి అప్పట్లో అరబ్ జాతులవారంతా ఒక పర్యాయం ఏకంకావడం జరిగింది కాని వారి ప్రయత్నాలేవీ సాగిరాలేదు. ఇజ్రాయెల్ స్థిరపడి క్రమంగా బలపడుతూ వచ్చింది.

అరబ్ రాజ్యాల కిది కొత్తగా సమ్మతం కాకపోయినా వారి ప్రతిఘటన క్రమంగా సడలడం సంభవించింది. ఏవేవో అంతర్విభేదాలతో ఇవి తమలో తాము సతమతమౌతూ వచ్చాయి. ఇంతలో ఇప్పుడు వీటన్నటినీ తిరిగి ఏకం చేసే పరిస్థితి ఒకటి తయారయింది. ఇజ్రాయెల్ రాజ్యంలోని నెగెవ్ ఎడారిని సారవంతం చేసే నిమిత్తమై జోర్డన్ నదీ జలాలను మళ్లించే పథక మొకటి రూపొందించుకొని దాని నమలు జరుపుకోడానికై ఇజ్రాయెల్ ప్రభుత్వం తీవ్ర సన్నాహాలు చేయసాగింది. జోర్డన్‌నదీజలాలపై లెబనాన్, సిరియా, జోర్డాన్‌ల హక్కులకు ఇది భంగకారి కనుక దీనిని ఎంతమాత్రం అమలు జరపరాదని అరబ్‌రాజ్యాలవాదం.

జోర్డన్ నదిలో ప్రవహించే నీటిలో 77 శాతం అరబ్‌రాజ్యాల నుంచి, 23 శాతం ఇజ్రాయెల్ నుంచి లభిస్తూవున్నది. అయితే ఈ మొత్తంనీటిలో 7 శాతం మాత్రమే ప్రస్తుతం ప్రాజెక్టుల ద్వారా వినియోగానికి వస్తున్నది. తక్కినదంతా సముద్రం పాలే. క్రొత్త ప్రాజెక్టుల ద్వారా ఈ నీటి నింకా సద్వినియోగపరచుకోడానికి ఆ యా రాజ్యాలమధ్య ఒడంబడిక లేవీ ఇంతవరకూ జరగలేదు. లోగడ ప్రెసిడెంటు ఐసెన్‌హోవరు హయాములో అతని ప్రతినిధి ఎరిక్ జాన్‌సన్ ఈవిషయంలో కొంతప్రయత్నం చేసి, 60 శాతం నీరు అరబ్ రాజ్యాలు, 40 శాతం నీరు ఇజ్రాయెల్ రాజ్యం వాడుకునే పద్ధతిలో ఒక పథకం సిద్ధంచేసి, ప్రాజెక్టుల నిర్మాణానికి మూడింట రెండు వంతుల పెట్టుబడి అమెరికా సమకూర్చే ఏర్పాటు కూడా సూచించాడు గాని అరబ్‌రాజ్యాలు దానికి అంగీకరించలేదు.

ఇజ్రాయెల్ ఇప్పుడు ప్రపంచ ఒడంబడికతోనూ నిమిత్తం లేకుండానే జోర్డన్‌నదీజలాలను టైబీరియాస్ సరస్సునుంచి పంపు చేసి నెగెవ్ ఎడారికి వినియోగించుకోవాలని గట్టిపూన్కి వహించడంతో అరబ్‌రాజ్యాలకు చాలా తొందరపుటింది. ఇజ్రాయెల్ సంకల్పించిన పథకంవల్ల జోర్డన్ నదీజలాలలో తమ హక్కులకు భంగం కలుగడమే కాక ఇజ్రాయెల్ ప్రభుత్వం విదేశాల నుంచి యూదులను విరివిగా దిగుమతిచేసి నెగెవ్‌ఎడారిని నింపుతుందన్న భయం కూడా అరబ్‌రాజ్యాలకు లేకపోలేదు.

దీనికి ప్రతిక్రియ ఆలోచించడానికే కెయిరోలో పైన పేర్కొన్న అరబ్‌రాజ్యాధినేతల సమావేశం జరుగుతున్నది. ప్రెసిడెంటు నాసర్ ఇందు ప్రముఖపాత్రధారి. వివిధ అరబ్‌రాజ్యాల మధ్య గల తగాదాలను సర్దుబాటు చేయడానికి అత డిప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించాడు. అరబ్‌రాజ్యాలలోని రాజులను కూలద్రోసి రిపబ్లిక్కులను స్థాపింపజెయ్యడానికి అతడు లోగడ చేస్తూ వచ్చిన కృషి బహిరంగ రహస్యమే కాని. అరబ్ రాజ్యాలన్నీ కలిసి ఇజ్రాయెల్‌పై కత్తి కట్టవలసిన అవసరాన్ని పురస్కరించుకొని ఇప్పుడా పద్ధతి మార్చివేశాడు. ఆ యా అరబ్ రాజులు కూడా అందుకు అనుగుణంగానే వెనుకటి సంకోచాలన్నీ వదలుకొని కెయిరో విచ్చేసి ప్రెసిడెంటు నాసర్‌తో మంతనాలు సాగిస్తున్నారు.

ఈ సంప్రతింపుల ఫలితంగా జోర్డన్‌నదీజలాలసమస్య ఇంకా విస్తృతరూపం తాల్చింది. అరబ్ ఆధిపత్యాన వెనుకటి పాలస్తీనా రాజ్యాన్ని తిరిగి స్థాపించాలనే సంకల్పానికి ప్రాముఖ్యం వచ్చింది. పోరాటం సాగించడానికై తాత్కాలికంగా పాలస్తీనా ప్రభుత్వ మొకటి నిర్మాణంచెయ్యబోతున్నారు. ఇది గాక, సిరియా, లెబనాన్, జోర్డాన్ లలో జోర్డన్‌నదికిగల ఉపనదులపై త్వరితగతిని ప్రాజెక్టులనిర్మాణం చేయడంకోసం 19 కోట్ల డాలర్ల బృహత్పథక మొకటి సిద్ధం చేయబడుతున్నది. అరబ్ రాజ్యాలన్నీ ఇందుకు సహకరిస్తాయట. ఈ సరంంభమంతా చూడగా పశ్చిమాసియా పరిస్థితులు అచిరకాలంలోనే విషమించేటట్టు కనుపిస్తున్నాయి. ఈ ప్రాంతంలో శాంతినికాపాడవలసివున్న మిత్రరాజ్య సమితి కిది పరీక్ష సమయం.

గుడ్లూరుసమితి అధ్యక్షునిగా శ్రీ లింగారెడ్డి రామకృష్ణారెడ్డి ఎన్నిక

నెల్లూరు, జనవరి 13.— కందుకూరు తాలూకాలోని గుడ్లూరు పంచాయతీ సమితి అధ్యక్షుడుగా మొన్న శ్రీ లింగారెడ్డి రామకృష్ణారెడ్డి ఎన్నికయారు.

ఆయనకు 28 వోట్లును, ఆయనతో పోటీ చేసిన శ్రీ పులివాటి బసవయ్యకు 17 వోట్లు వచ్చాయి.

కందుకూరు ఆర్. డి. ఓ. శ్రీ సి. హెచ్. వెంకట్రామయ్య ఎన్నికలు జరిపారు.

రెండు సంవత్సరాలనుంచి యీ అధ్యక్షుని యెన్నిక వివాదంలో పడింది.

ఎన్నిక సమయంలో పోలీసు బందోబస్తు వుంది. (మ. వి.)

పెరూలో సోవియెట్ నౌకల బహిష్కరణ

లిమా, జనవరి 15:— సోవియెట్ యూనియన్‌కు చెందిన రెండు నౌకలను వెంటనే తమ తీరాన్ని వదలిపెట్టి పోవాలని పెరూ ప్రభుత్వం ఉత్తరువు చేసింది. పంచదారను తీసికొని వెళ్ళడానికి ఈ రెండు నౌకలను పెరూకు చెందిన కంపెనీ రప్పించినదట.

ఇటలీకి పంచదారను పంపడానికై పెరూ కంపెనీ ఈ రెండు సోవియెట్ నౌకలను రప్పించిందని తెలుస్తున్నది.

వైద్య విద్యార్థులకు గ్రామీణ సేవాసౌకర్యం

కల్పించడం అవసరమని విశాఖసభలో మంత్రిణి డాక్టర్ సుశీలానయ్యర్ సూచన

విశాఖపట్నం, జనవరి 15:— ''పల్లెపట్టులలోను, పట్టణాలలోను ఆరోగ్య పథకాలు అధికాధికంగా అమలు జరుగుతున్న ఈ రోజులలో రుగ్మతల స్వరూపం, ప్రజలకు సరిగా కావలసిన వైద్య సహాయం ఎటువంటివో నిర్ణయించడం కష్టంగా వుంది. ఇందుకు సంబంధించిన విషయ సేకరణ చాలా అవసరమని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చి భావిస్తున్నది'' అని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖా మంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ యిక్కడ చెప్పారు.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చి వార్షిక సమావేశానికి ఆమె ప్రారంభోత్సవం చేశారు.

సభకు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామ ప్రసాద్ అధ్యక్షత వహించారు.

మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నరసింహారావు సదస్యులకు స్వాగతం చెప్పారు.

సభకు వివిధ ప్రాంతాలనుంచి 54 మంది డెలిగేట్లు వచ్చారు.

డాక్టర్ సుశీలానయ్యర్ హైదరాబాద్‌లోని న్యూట్రిషన్ రిసెర్చి లేబరేటరీల కృషిని అభినందించారు. ఈ సమావేశం యిక్కడ ఏర్పాటు చేసుకోవలసిందని ఆహ్వానించి నందుకు ఆమె ఆంధ్రప్రభుత్వానికి, ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్‌కు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌కు, కాలేజీ సిబ్బందికి, విద్యార్థులకు, మెడికల్ కౌన్సిల్ తరపున కృతజ్ఞత తెలియజేశారు. తరువాత ఆమె ఇండియన్ కౌన్సిల్ చేసిన కృషిని సమీక్షించారు.

గ్రామీణ సమస్యలకు ప్రాధాన్య మివ్వబడుతున్న ఈ రోజులలో గ్రామాలలో వైద్యసేవ ప్రాముఖ్యం వహించినదని, ఈ సందర్భంలో ప్రతి మెడికల్ కాలేజీకి రూరల్ అవుట్ పోస్టులు ఉండడం అవసరమని ఆమెసూచించారు.

వైద్య విద్యార్థులలో స్వతంత్రంగా అన్వేషించే ప్రవృత్తిని, ప్రామాణికతను ప్రేరేపించడం అవసరమని కూడా మంత్రిణి సలహా యిచ్చారు. మెడికల్ కౌన్సిల్‌కు ఆర్థిక సహాయాన్ని ఎక్కువ చేయవలసిందిగా తాను కేంద్ర ప్రభుత్వాన్ని కోరి ఒప్పించానని ఆమె చెప్పారు.

సీనియర్‌రిసెర్చి ఫెలోషిప్ అవార్డు నిమిత్తం డాక్టర్ పి. ఎస్. రాజు (విజయనగరం) కౌన్సిల్‌కు కల్పించిన నిధి లక్షరూపాయల భూరి విరాళం డాక్టర్ నయ్యర్ స్వీకరించారు.

మంత్రి శ్రీ శివరామప్రసాద్ తన అధ్యక్షోపన్యాసంలో వైద్య చికిత్స శాస్త్రమూ, కళకూడా నన్నారు. 43 కోట్ల జనాభా గలిగిన భారత దేశంలో యిప్పుడున్న వైద్య, పరిశోధక సంస్థలు చాలా తక్కువన్నారు.

ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ మేజర్ కె. యస్. రావు వందన సమర్పణచేశారు.

సిరియా ఇజ్రాయల్ సరిహద్దులలో కాల్పులు

డమాస్కస్, జనవరి 15:— సిరియా, ఇజ్రాయల్ సరిహద్దుల్లో రెండు దేశాల సైనికులమధ్య కాల్పులు కొనసాగినట్లు సిరియా ప్రతినిధి ప్రకటించారు. నిర్యుద్ధ మండలంలోకి ఇజ్రాయెల్‌కు చెందిన ఒక ట్రాక్టర్ ప్రవేశించడంవల్ల కాల్పులు కొనసాగ వలసి వచ్చింది.

సమితి పరిశీలకులకు సిరియా ప్రభుత్వం ఫిర్యాదు చేసింది.

కాల్పులలో జరిగిన నష్టం వివరాలు తెలియడంలేదు.

నాగభూమిలో ప్రజా ప్రభుత్వం

జనవరి 24 న అధికారం స్వీకరించగల సూచన

కోహిమా, జనవరి 15:— నాగభూమిలో ఎన్నికల తర్వాత మొట్టమొదటిసారిగా ఏర్పడే ప్రజా ప్రభుత్వం ఈ నెల 24 వ తేదీన అధికారాన్ని స్వీకరించగలదని తెలుస్తున్నది.

కొత్తగా శాసనసభ సమావేశం ఫిబ్రవరి 12 వ జరుగగలదని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇంతవరకు ప్రకటించిన ఎన్నికల ఫలితాలను బట్టిచూస్తే నాగాభూమి ముఖ్యమంత్రి శ్రీ షిలూఆవో నాయకత్వానగల వర్గానికి ఎక్కువబలం లభించింది. మొత్తం 46 మంది సభ్యులుగల శాసనసభలో ఈ వర్గానికి చెందిన 20 మంది సభ్యులు ఎన్నికైనారు.

శ్రీ షిలూఆవో, ఆయనసహచరులు ముగ్గురు పోటీ లేకుండా ఎన్నికైనారు.

అగ్నిప్రమాదంలో 125 పూరిళ్లు నష్టం

విశాఖపట్నం, జనవరి 15 :— ఇక్కడకు దమారు 11 మైళ్ళ దూరంలోవున్న అగనంపూడి గ్రామంలో 12 వ తేదిని అగ్నిప్రమాదం సంభవించగా, 125 పూరిళ్ళు తగులబడిపోయినవి.

పదివేలరూపాయల నష్టం సంభవించినట్లు అంచనా వేయబడింది.

భువనేశ్వర్, జనవరి 15:— ఐ. ఏ. ఎస్. ఆఫీసర్ శ్రీ సోమనాథ్ మిశ్రా కేసు సందర్భంగా కావలసిన కొన్నిపత్రాలను త్వరలో పంపాలని కేంద్రప్రభుత్వాన్ని ఒరిస్సాప్రభుత్వం కోరినట్లు తెలుస్తున్నది.

ఫ్రాన్సునుండి నూనె దిగుమతికి చైనా ప్రయత్నాలు

లండన్, జనవరి 15:— ఫ్రాన్సునుండి తనకవసరమైన నూనెను దిగుమతి చేసుకోడానికి కమ్యూనిస్టు చైనా శతవిధాలా ప్రయత్నిస్తున్నది. ప్రతి ఏటా 40 లక్షల టన్నుల నూనెను తమ దేశానికి ఎగుమతి చేయవలసిందిగా చైనా ఫ్రాన్సును కోరుతూ వుంది.

సోవియెట్ యూనియన్ నుండి నూనె దిగుమతులు తగ్గిపోయినందున చైనా పాశ్చాత్య దేశాలనుండి నూనెనుసంపాదించుకోడానికి ప్రయత్నాలు సాగిస్తూ వుంది. ఫ్రాన్సు కూడా చైనాకు నూనెను అమ్మడానికి అంగీకరించే సూచనలు కనిపిస్తున్నాయి.

న్యూఢిల్లీకి శ్రీ మల్లిక్ పునరాగమనం

న్యూఢిల్లీ, జనవరి 15:— కేంద్ర సి. ఐ. డి. శాఖ డైరెక్టరు శ్రీ మల్లిక్ శ్రీనగర్‌నుండి నిన్న ఢిల్లీకి తిరిగి వచ్చారు.

మహమ్మద్ ప్రవక్త పవిత్ర శిరోజాపహరణం సందర్భంగా అపరాధ పరిశోధనల అజమాయిషీ జరపడానికి శ్రీ మల్లిక్ శ్రీనగర్ వెళ్లారు.

హోం మంత్రి శ్రీ నందా తో శ్రీ మల్లిక్ కొద్ది సేపు నిన్న రాత్రి సంభాషించారు. పరిశోధన ఫలితాలు సవివరంగా తెలియజేయడానికి శ్రీ మల్లిక్ నేడు కూడా హోం మంత్రిని సందర్శిస్తారు.

శ్రీ కె. సి. నియోగి రాజీనామా

న్యూఢిల్లీ, జనవరి 15:— రవాణా విధానం, సమన్వయం కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. సి. నియోగి అస్వస్థత కారణంగా అధ్యక్ష పదవికి ఇచ్చిన రాజీనామా అంగీకరింపబడినదని తెలుస్తున్నది.

అదనపుభూమిశిస్తుకు వ్యతిరేకంగా సత్యాగ్రహం

పెక్కుమంది రైతులు బలపరచగలరని శ్రీ విశ్వనాథం ప్రకటన

హైదరాబాద్, జనవరి 15:— అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా తాము తలపెట్టిన సత్యాగ్రహ ఉద్యమాన్ని అసంఖ్యాకులైన రైతులు బలపరచగలరని శాసనసభలోని నేషనల్ డెమోక్రాటు పక్షం నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం మొన్న ఇక్కడ అన్నారు.

ఈనెల 16 వ తేదీన తాను ప్రతిపక్షాల నాయకుల సమావేశం ఏర్పాటుచేశాననీ, ఆ సమావేశం తాము తీసుకోదలచిన చర్య విషయంలో ప్రభుత్వానికి 'నోటీసు' ఇవ్వగలదని ఆయన అన్నారు.

శ్రీ విశ్వనాథం ఇటీవల అఖిలపక్ష కార్యాచరణ సంఘంలోని ఇతర సభ్యులతో కలసి కోస్తా జిల్లాలలో విస్తృతంగా పర్యటించి వచ్చారు.

రైతులు తమ ఉద్యమంపట్ల ఏవిధంగా ఆసక్తి చూపుతున్నదీ ఆయన తెలియజేస్తూ తాము ప్రసంగించిన బహిరంగ సభలకు వేలాది ప్రజలుహాజరైవారనీ, రైతులు ఎక్కువసంసిద్ధతను తెలియజేశారని శ్రీ విశ్వనాథం అన్నారు.

ఆయన విశాఖపట్నం నుంచి ఈనెల 13 న ఇక్కడకు తిరిగివచ్చారు.

అదనపు భూమిశిస్తు బిల్లును శాసనసభ అత్యధిక మెజారిటీతో ఆమోదించినదని, ఈ సమస్యను తిరగతోడే ప్రశ్న లేదనీ ముఖ్యమంత్రి ఇటీవల చేసిన ప్రకటనను గురించి అడగ్గా, శాసనసభలోని 300 ల మంది సభ్యులకూ 180 మంది మాత్రమే ఈ బిల్లును బలపరిచారనీ ప్రతిపక్షాలు వాకౌటు చేశాయనీ ఈ 180 మంది, వోటర్లలో 47 శాతం మందికి మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారనీ, మిగిలిన 120 మంది, 57 శాతం వోటర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఆయన వివరించారు.

తాము తలపెట్టిన సత్యాగ్రహం శాంతియుతంగా జరిగే ప్రదర్శన మాత్రమేనని శ్రీ విశ్వనాథం తెలియజేశారు.

బర్మాలో పడవ ప్రమాదం

30 మంది మరణం

రంగూన్, జనవరి 15:— బర్మాలో టుయుంగ్‌జిల్లాలోని పెకోనదిలో పడవప్రమాదం సంభవించి 30 మంది ప్రయాణీకులు మరణించినట్లు వార్త చేరింది. పడవలో ఎందరు ప్రయాణం చేసినదీ నిర్దిష్టంగా యింతవరకు తెలియదు.

నే నెరిగిన పెద్దలు:

శ్రీ ప్రభాకరశాస్త్రి

మహాపండితులెందరో ఉన్నారు, మహాకవులూ చాల మందే ఉంటారు, మహా పరిశోధకులూ కొందరైనా ఉంటారు. కాని, మహా మనుష్యులెంతమంది ఉంటారు?

అందులోను అవన్నీ కలగలుపుగా కలవా రెందరుంటారు?

అలాంటి దండివేలు శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు.

ఆ రోజుల్లో మన సాహిత్యం చాల వరకు లిఖిత రూపంలోనే ఉన్నది. ఒక్కొక్క కవి కాలదేశములనుగూర్చి అన్నీ అతుకుల బొంతలుగా నున్న అంశాలే వెలువడి ఉండినవి.

ఆ దొరికిన వ్రాతప్రతులైనా శిలమై పోయిన తాటాకుల కట్టలుగా కొన్ని, లేఖక ప్రమాదాలతో నిండినవి కొన్ని, అప్పటికే అచ్చు వేసినవైతే మరిన్ని సంస్కరణలపేర జరిగిన మార్పులతో చేర్పులతో నిండినవి కొన్ని—అంతా గందరగోళంగా ఉంటూ వచ్చింది.

అలాంటి సమయంలో అందుకై అన్నిటినీ వదలుకొని, వాటి పరిశోధనే పరమావధిగా పనిచేసి, ఎన్నెన్ని అపురూపమైన విషయాలనో తెలుగు లోకానికి అందించిన మాదొడ్డపండితులు ప్రభాకర శాస్త్రిగారు.

ఆయన స్వయంగా అవేలమైన భావనకల కవి కూడా కనుక పరిశోధనే పరమావధిగా కల వ్యాసాలనూ, గ్రంథాలనూ కూడా పరమ రమణీయంగా రచించగలిగినారు.

శృంగార శ్రీనాథం లాంటి రచన పూరకే అందరతో అయ్యేవనా?

ఆయన అతి వినీతులు, సచ్ఛీలమే జీవితసర్వస్వంగా భావించేవారు. అయితేనేం, సాహిత్యం సాహిల్యమే. అందువల్లనే క్రీడాభిరామం లాంటి అపూర్వ గ్రంథం దొరికినప్పుడు ఎంత విసిగింపు ఆ విషయంపైనున్నా దానినెంత చక్కగానో పరిష్కరించి ఆమోఘమైన పీఠికతో ప్రచురించగలిగారు.

ఆయన పీఠికలే మహాగ్రంథాల వంటివి. అంత విషయ ప్రపూర్ణంగా, అంత చిక్కగా వ్రాయడం గొప్ప విశేషం. అలాంటివానిలో చర్విత చర్వణాలతో గ్రంథం పెంచేవారు పలువురున్నారు మరి.

సంస్కృత నాటకాలకూ వానికి చేసిన అనువాదాలూ అవీ సరే సరి!

ఇవన్నీ కాక మరొక గొప్పదనం ఆయనలో వున్నది.

ఆయన యోగి, జ్ఞాని.

మాస్టర్ సి. వి. వి. పరంపరకు చెందిన ఒక యోగశాఖ దక్షిణాదిన ప్రబలంగా పాదుకొన్నది. ఆ శాఖలో వీరు గొప్పసాధకులు.

నేను 1936 లో కాశీ నుంచి వచ్చినతర్వాత మదరాసు వచ్చాను. తొలిదొలుత చూచింది వారినే.

అలా నిమీలిత నేత్రాలతో బుద్ధమూర్తిలా ఆయన కూచొని వున్నారు. చాపలమైనై పలువురు వరుసగా కూచున్నారు. దీపం చిన్నదిగా చేశారు. సాయంకాలం దాటింది. అందరూ కనులు మూసుకునే ఉన్నారు. నేనూ అలా కూచున్నాను.

కాసేపటికి వారు కనులు తెరచి ఏవేవో ఆ పాథనకు చెందిన ఫోటోలు చూట్లాడుకున్నారు.

తర్వాత నా పరిచయం జరిగింది.

ఆ నిమిషం నుండి తుది రోజుల దాకా వారు నన్నెంత వాత్సల్యంతో చూచారో చెప్పనలవి గాదు.

చేతిలో దమ్మిడి లేదు. మదరాసు విశ్వవిద్యాలయం వారు తెలుగు పరిశోధనశాఖలో చేర్చుకుంటారనుకుంటే అది కుదరలేదు.

అప్పు డాయన ''పరిశోధనకు ఒకరి ఆమోదం ఏమిటి? నీకు నీవే అన్వేషించుకోవాలి కానీ''— అని ఏదో ఆ నుళువులూ ఒళువులూ చెప్పారు.

భారతికి పరిచయం చేసి ఏవో వ్రాయమన్నారు. శ్రీ సుబ్బరామయ్యగారికి పరిచయం చేశారు. ఏవో పుస్తక సమీక్షలు వ్రాయ నారంభించాను. అప్పుడే మరీ పాడుగాటి పేరు వదలి పొట్టిపేరు పెట్టుకున్నాను— కాదు పెట్టించుకున్నాను.

ఆ తర్వాత నాగేశ్వరరావు పంతులు గారికి పరిచయం చేశారు. అప్పుడు వారు చాలా జబ్బుతో నున్నారు. యోగ చికిత్సకోసం ప్రభాకరశాస్త్రి గారింటికో సాయంసమయం వచ్చారు. నేనూ ఉన్నాను.

ఎంతో జిజ్ఞాసా ప్రజ్ఞఉన్న కుర్రవాడు—మీరేదో సాయపడాలి అన్నారు శాస్త్రిగారు. ఆయన జేబులో చేయిపెట్టి మువ్వయ్యో నలభైయ్యో చేతికి వచ్చినంతా ఇచ్చారు.

అదప్పటికి చాలా పెద్దమొత్తంలోకే లెక్క. గదికో అయిదూ, భోజనానికో అయిదూ అయితే ఆనాడు నెలకు నాకుకోకొల్లలు. ఏరే అలనాటూ లేదప్పటికి.

ఆ తర్వాత వా రెన్నెన్నిటిపైనో అభిరుచి కల్పించి, దారి చూపించి, నడిపించి అన్నివిధాలా నాకు ఆసరా అయ్యారు. జబ్బు ఎడితే ఆయన తన యోగచికిత్సా చేశారు. తర్వాత కొంత కాలానికి అదే పరంపరకు చెందిన ఉన్నవ లక్ష్మీనారాయణగారు నాకా యోగపద్ధతిలోనూ ప్రవేశం కల్పించారు.

ఇలాంటి అనుబంధం ఎలా తెగిపోతుంది? సోషరిజం అదీ ఆరోజుల్లో మరి పూర్తిగా గాంధీయం కాదు కనుకా, తాను అచ్చంగా గాంధీయులు గనుకా నా రచనలూ అవీ చూచి ఎన్నిసారులో కస్సుబుస్సు మనేవారు. కాని మరు నిమిషం నీ మనస్సాక్షికే నీవు బాధ్యుడవు—దానికేంలే అనేవారు. అతివాత్సల్యంతో ఎక్కుడున్నా ఉత్తరాలు వ్రాసేవారు.

అంతగా మానవతా దృష్టికల మనిషులు చాలా తక్కువ. ఆయనకున్న సర్వజన యోగక్షేమచింత రాటుదేరిన రాజకీయ నాయకులలోనూ కానము. ఎందుకైనా అదే గీటురాయి అనేవారు.

పండితులుగా, పరిశోధకులుగా, రచయితలుగా వారెంత మూర్ధన్యులైనా అని కాదు నన్ను మురిపించినవి, మరి వారి మానవతా దృష్టీ, సచ్ఛీలం, ఆ నిష్కామయోగసాధనా—అవే నన్ను యినకు నిత్యం నమస్కరించేటట్లు చేస్తున్నవి, ఆయన ఉన్నప్పుడు లేనప్పుడూ కూడా. ఆయన దండి మనిషి.

— విద్వాన్ విశ్వం

కలకత్తా అల్లరులలో 150 మంది మరణం

వేలమందికి పైగా అరెస్టయినట్లు కేంద్ర హోమ్ మంత్రి శ్రీ నందా వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 15:— పశ్చిమబెంగాల్‌లో సంభవించిన అల్లరులు, వాటిని నివారించడానికి జరిగిన పోలీసుచర్యఫలితంగా కలకత్తా, ఇతర ప్రాంతాలలో మొత్తం 150 మంది అసువులను కోల్పోవడం సంభవించిందని నిన్నరాత్రి ఇక్కడ కేంద్రహోమ్‌మంత్రి శ్రీ నందా తెలియజేశారు.

వీరిలో ఎనభైమంది ముస్లింలు, మిగతా డబ్భైమంది ఇతరులు ఉన్నారన్నారు.

అల్లరులు, పోలీసుచర్యలో హిందూ, ముస్లింలకు చెందిన 600 గాయపడ్డారని, పోలీసుచర్యవల్ల గాయపడిన 162 మందిలో చాలామంది హిందువులేనని అన్నారు.

పశ్చిమబెంగాల్‌లో పరిస్థితి అదుపులోకి రావడంవల్ల, వారి నివాసాలను విడిచివెళ్లిన అల్పసంఖ్యాకవర్గాలవారు మొన్నటినుంచి తిరిగి వారి ఇళ్లకువస్తున్నారని, అట్టివారికి సహాయపడడానికి వెంటనే చర్యలుతీసుకుంటున్నారని శ్రీ నందా పేర్కొన్నారు.

కలకత్తాలో అల్లరులపరిస్థితిని అదుపులోకి తేవడానికి చేసిన ఏర్పాట్లు తృప్తికరంగా పనిచేస్తున్నవని నిన్నరాత్రి ఇక్కడకు కలకత్తా నుంచి తిరిగివచ్చిన కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ నందా వక్కాణించారు.

న్యాయశాఖమంత్రి శ్రీ ఏ. కె. సేన్ కూడా వారితోపాటు తిరిగివచ్చారు.

ఈ అల్లరుల సందర్భంగా కలకత్తాలో యాభైఇద్దరు, జిల్లాలలో యాభైఏడుగురు హతులైనారని శ్రీ నందా అన్నారు. కలకత్తాలో మరణించినవారిలో తొమ్మిదిగురూ, జిల్లాలలో మరణించినవారిలో యాభైఇద్దరూ ముస్లింలు అనిచెప్పారు.

పోలీసుచర్యఫలితంగా పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో నలభైఒక్కరు మరణించారని వారిలో ముప్పైఆరుగురు కలకత్తాలోనే మరణించారని, తొమ్మిదిమంది మాత్రమే ముస్లింలని వివరించారు.

పోలీసుచర్యఫలితంగా 162 మంది గాయపడ్డారని, వీరిలో చాలామంది హిందువులేనని శ్రీ నందా అన్నారు.

అల్లరులలో 438 గురుగాయపడ్డారని, అందులో 325 గురు కలకత్తా నగరంలోనే గాయపడ్డారని శ్రీ నందా పేర్కొన్నారు.

ప్రాణనష్టంలనుగురించి తక్కువ అంచనా వేయడబడుకోలేదని, అల్లరులఫలితంగానూ, వాటిని నివారించడానికి తీసుకున్న పోలీసుచర్య ఫలితంగానూ ప్రాణనష్టం సంభవించిందన్నారు.

అల్లరులు నివారించడానికి తీసుకున్న ఫలితంగా, కలకత్తా పరిసర ప్రాంతాలలోనూ పైగా వ్యక్తులను అరెస్టుచేయడ వారిలో నాలుగువేలమేరకు కలకత్తానగరంలోనే అరెస్టుచేశారని, అరెస్టయిన వ్యక్తులలో దాదాపు అందరూ ముస్లిమేతరులేనని శ్రీ నందా వివరించారు.

కర్ఫ్యూ ఉత్తర్వు సడలింపు

కలకత్తా, జనవరి 15:— కలకత్తాలో పరిస్థితి మెరుగైన కారణంగా నిన్న ఇక్కడ అన్ని ప్రాంతాలలో కర్ఫ్యూను పోలీసుకమిషనర్ సడలించడం జరిగింది. సాయంత్రం అయిదు గంటలనుంచి ఉదయంఏడుగంటలవరకూ కర్ఫ్యూ అమలులో ఉంటుంది.

కేంద్ర నిఘాసంఘం సహాయం

కలకత్తా, జనవరి 15:— కలకత్తా నగరంలో అల్లరులవల్ల నష్టపడిన ప్రాంతాలలో మొన్న రాత్రినుంచి కేంద్ర నిఘాసంఘం పనిచేస్తున్నది. అల్లర్లు జరిగిన ప్రాంతంలో పాలు, ఆహారపదార్థాలను స్వాఛ్ఛికపోలీసులు, సైనికుల సహాయంతో పంచారు.

పునిటివ్ పన్ను

కలకత్తా, జనవరి 15:— తెహట్టా, కొట్వాలి, శాంతిపూర్, రణఘట్, చాక్‌డా, హరింఘటా, పోలీసుస్టేషనులకు సంబంధించిన అల్లర్లుజరిగిన ప్రాంతాలలో బాగా పునిటివ్ పన్నును నాడియా జిల్లామేజిస్ట్రేట్ విధించారు. విడివిడిగా నష్టపడినవారినుంచి వివరాలను సేకరించి, నష్టం అంచనా వేయాలని ఆయా ప్రాంతాల బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసర్లను కోరారు. ఆయాప్రాంతాలలో సంభవించిన మొత్తం నష్టాన్ని ఆయాప్రాంతాలవారు ఉమ్మడిగా చెల్లించవలసిన సాముదాయికపన్నుగా పరిగణిస్తారు. ఆయాప్రాంతాలలోని మెజారిటీ మతస్థులపై ఈ పునిటివ్ పన్నువిధిస్తారు.

పశ్చిమబెంగాల్‌లో తక్షణ కర్తవ్యం

కలకత్తా, జనవరి 15.— కలకత్తాలో, పరిసరాలలో పరిస్థితి క్రమేపీ చక్కబడుతున్నదని నిన్న ఇక్కడ శ్రీ నందా చెప్పారు. అల్లర్లు జరిగిన ప్రాంతాలలో త్వరగా మామూలుపరిస్థితిని పునరుద్ధరించడమే తక్షణకర్తవ్యమన్నారు.

ఆ ప్రాంతాలలో నివసించే ప్రజలకు విశ్వాసం కలుగజేయడానికి సర్వప్రయత్నాలు జరిగితీరాలన్నారు. అల్లరులు జరిగిన ప్రాంతాలలో శ్రీ నందా పర్యటించివచ్చారు.

దుండగీడులను శిక్షించితీరవలసిందేనన్నారు.

శాంతిభద్రతలరక్షణ కృషిలో అధికారులకు పూర్తిసహకారం ఇవ్వాలని రాష్ట్రప్రజలకు శ్రీ నందా విజ్ఞప్తిచేశారు.

ప్రజల సహకారావశ్యకత

కలకత్తా, జనవరి 15:—రాష్ట్రంలో త్వరితగతిని మామూలుస్థాయికి పరిస్థితులను తేవడానికి ప్రజల నైతికబలం, దృఢనిశ్చయం, అధికారులకువారిచ్చే సహకారం ఎంతగానో దోహదం కాగలవని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నిన్నరాత్రి ఇక్కడచెప్పారు. ఆకాశవాణి కలకత్తా కేంద్రంనుంచి శ్రీ సేన్ ప్రసంగిస్తూ కొన్నివర్గాల ''విస్సహాయ' వైఖరిపట్ల విచారాన్ని వ్యక్తపరిచారు. ఈ ధోరణి, సామరస్యసాధనకు ఏమాత్రం ఉపకరించదన్నారు.

తూర్పుపాకిస్తాన్‌లో జరిగిన సంఘటనలనా దృష్టిలో విడుకొనడానికి ఇదిసమయంకాదని అట్టిప్రధాన అంతర్జాతీయ సమస్యలనుసరైన స్థాయిలో సక్రమపద్ధతులలో పరిష్కరించుకోడానికి యత్నించాలని, అట్టిచర్యలకు ప్రతీకారం తగినపద్ధతికాదని, దీనివల్లపరిస్థితులు మరింత క్లిష్టతరం కాగలవని శ్రీ సేన్ వివరించారు. ఈ వ్యవహారాన్ని సక్రమపద్ధతిలో తగినసమయంలో పరిష్కరించడానికి పూనుకోగలమని శ్రీ నందా హామీ ఇచ్చారన్నారు.

కలకత్తాకువచ్చి, తగుఏర్పాట్లుచేసిన శ్రీ నందాను అభినందించారు.

ఈ అల్లర్లనివారణ సందర్భంగా తోడ్పడిన సైనిక అధికారులకు, బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలకు కృతజ్ఞత వెలియపర్చారు.

రాష్ట్రంలో శాంతి, భద్రతలను నెలకొల్పడానికి ప్రజలందరూ తోడ్పడాలని శ్రీ సేన్ విజ్ఞప్తిచేశారు.

ప్రెసిడెంట్ అయూబ్ లేఖ

కరాచి, జనవరి 15:— కలకత్తా, పరిసర ప్రాంతాలలో అల్లరుల ఫలితంగా ఉత్పన్నమైన పరిస్థితిపై రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్‌కు, ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ లేఖ వంపారు.

పాకిస్తానీ విదేశీకార్యాలయంవారు మొన్న రాత్రి ఈ లేఖను ఇండియా హైకమిషనర్ శ్రీ పార్థసారథికి అందజేశారు.

మంత్రిమండలి అత్యవసర సమావేశానంతరం ఈ లేఖ పంపబడింది.

కామన్‌వెల్త్ కార్యదర్శితో పాకిస్తాన్ హైకమిషనర్ చర్చ

న్యూఢిల్లీ, జనవరి 15:— ఇండియాలో పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ హుస్సేన్, నిన్న కామన్‌వెల్త్‌కార్యదర్శి శ్రీ జాను కలుసుకున్నారు. ఖుల్నాలో అల్లరులు జరిగినతర్వాత, కామన్‌వెల్త్ కార్యదర్శిని నాలుగవసారి పాకిస్తాన్ హైకమిషనర్‌కలుసుకోవడం జరిగింది.

ఖుల్నా, కలకత్తా సంఘటనలనుగురించి వారు భయలు చర్చించారని విదేశీవ్యవహారాలశాఖ ప్రతినిధి చెప్పారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఒకలేఖను పంపారనే సంగతిని ప్రతినిధి ధ్రువపర్చారు. నిన్ననే ఆ లేఖచేరిందన్నారు.

పశ్చిమబెంగాల్ హింసాచర్యలను నిలుపుదల వెంటనే చర్యలుతీసుకోవాలని రాష్ట్ర సేహార

కిస్తాన్ ముస్లింలీగు అధ్యక్షపదవి

ఖ్వాజా నజీముద్దీన్ తిరిగి ఎన్నిక

ఢాకా, జనవరి 15:— జనవరి 12 వ తేదీన యిక్కడ జరిగిన పాకిస్తాన్ ముస్లింలీగ్ (కౌన్సిల్ గ్రూపు) కేంద్రవర్గ ప్రారంభసమావేశంలో ఖ్వాజానజీముద్దీన్ అధ్యక్షుడుగాను, సర్దార్ బహదూర్‌ఖాన్ జనరల్ సెక్రెటరీగాను తిరిగి యెన్నుకోబడ్డారు.

తమ పార్టీకార్యక్రమాన్ని, లక్ష్యాలను వివరిస్తూ శ్రీ నజీముద్దీన్ తమ అధ్యక్షోపన్యాసంలో యిలా అన్నారు:

''ప్రాథమికహక్కుల ప్రాతిపదికమీద ఆధారపడిన ప్రజాస్వామ్యసంస్థాపన, వయోజనులందరికీ ఓటింగుహక్కులు, పరిపాలనకు సంబంధించి నిర్ణయాలు చేయడంలో శాసనసభలకే పూర్తి ప్రాధాన్యం ఉండేటట్లు చూడడం యివి మా లక్ష్యాలు. మా ఆశయాలలో నమ్మకంఉండి, అందుకొరకు కృషిచేసే యితరసంస్థలతో సహకరించడానికి మా కెట్టి అభ్యంతరములేదు.''

యు. పి. శాసనసభకు ప్రజాసోషలిస్టు ఎన్నిక

లక్నో, జనవరి 15:— ఉత్తరప్రదేశ్ విధాన్ సభకు మోహన్‌లాల్ గంజ్ నియోజకవర్గం నుంచి ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ ఖ్యాలిరామ్ ఎన్నికైనట్టు మొన్న ప్రకటించబడింది. ఇక్కడ జనసంఘం అభ్యర్థితో సహా మొత్తం అయిదుగురు పోటీచేశారు.

అరబ్ రాజ్యాల మధ్య విభేదాలు

(1 వ పేజీ తరువాయి)

అరబ్ రాజ్యాల ప్రయోజనాలను రక్షించుకోవడానికి నిర్దిష్టమైన చర్యలు అవసరమని సమావేశంలో ప్రసంగించిన వారందరు కోరినట్లు తెలుస్తున్నది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి అరబ్ దేశాల అధిపతులు సమావేశం కావాలని జోర్డాన్‌రాజు సూచించారు.

కాని, శిఖరాగ్రసమావేశం బదులు ప్రత్యేకంగా ఒకకమిటీని నెలకొల్పి సమావేశం నిర్ణయాలను అమలు జరిపే బాధ్యతను అప్పగించాలని మొరాకో రాజు హసన్ సూచించారు.

జోర్డాన్ నది నీటిని ఇజ్రాయెల్ మరల్చకుండా తీసుకోవలసిన చర్యలపై స్థూలంగా అరబ్ రాజ్యాలమధ్య మొదటి రోజున సంభాషణలలోనే ఒడంబడిక కుదిరినట్లు తెలుస్తున్నది.

సభలు - సమావేశాలు

తెలుగు బాప్టిస్టు చర్చి 65 వ వార్షికోత్సవం ఖాజీపేటలో 16 వ తేదీ మొదలు నాలుగురోజులు శ్రీ జె. ఎడ్వర్డు (నెల్లూరు) అధ్యక్షతను జరుగుతుంది.

1964-65 లో వ్యవసాయపథకాలకు రు. 150 కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, జనవరి 15:— **1964-65** సంవత్సరానికి వ్యవసాయ పథకాలకు ప్లానింగ్ కమిషన్ రు. 150 కోట్లు కేటాయించింది. ఈ సొమ్ము వర్తమాన సంవత్సరం కన్న రు. 35 కోట్లు ఎక్కువగా వుంటుంది.

ఇక్కడ జరిగిన ఉత్తర ప్రాంతీయ రాష్ట్రాల ముఖ్యమంత్రుల, వ్యవసాయ, సమాజాభివృద్ధి శాఖ, సహకారశాఖ మంత్రుల ప్రథమ సమావేశంలో ఈ వార్తను మొట్టమొదటిసారిగా ప్లానింగ్ కమిషన్‌సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ వెల్లడించారు. ఈ సొమ్ము వివిధ రాష్ట్రాల వ్యవసాయ పథకాలు ఏమాత్రం కుంటుపడకుండా అమలు చేసేందుకు సరిపోగలదనే హామీని ఆయన ప్రకటించారు.

ప్రతి రాష్ట్రం వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని వినియోగ పరచుకోవలసిన ఆవశ్యకతను గురించి కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ తన ప్రసంగంలో నొక్కి చెప్పారు.

ఈ సమావేశంలో ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్ ముఖ్యమంత్రులు వ్యవసాయం, ఇరిగేషన్ శాఖల మంత్రులు హాజరైనారు. వీరుగాక జమ్ము — కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల మంత్రులు కూడా హాజరైనారు.

వ్యవసాయమంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ మాట్లాడుతూ పంట తెగుళ్ళ నివారణకు ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

ముఖ్యమంత్రి విమర్శ ధోరణికి శాసనసభ్యుల తీవ్ర నిరసన

హైదరాబాద్, జనవరి 15:— రాజమండ్రి పేపర్‌మిల్లును విక్రయించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను విమర్శించేవారిలో కొందరు పది రూపాయలిస్తే తమను తాము తెగనమ్ముకునేవారని కాకినాడలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్న నిందావాక్యాలు అత్యంత గర్హ్యమైనవని శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ ఎన్. సోమయాజులు, శ్రీ వి. పి. రాఘవాచారి నేడొక సంయుక్త ప్రకటన చేస్తూ తీవ్రంగా ఖండించారు. వీరిలో తొలి యిరువురూ శాసనసభా సభ్యులు, తక్కిన ఇద్దరు శాసనమండలి సభ్యులు.

ముఖ్యమంత్రి అవిధంగా యుక్తాయుక్తాలెరుగక మాట్లాడడం న్యాయంకాదని, ఇది [illegible] వాక్యాలను వారు తమ [illegible] పేర్కొన్నారు.

కోపోద్రేకంలో ముఖ్యమంత్రి ఈ మాటలు అన్నారని తమకు తెలుసునని, అయినప్పటికిన్ని ఉన్నతపదవికి, శాసనసభా గౌరవ ప్రతిష్ఠలకు కూడా ఇట్టిమాటలు భంగకరమైనవని వారు నిరసించారు. ప్రజాస్వామ్యానికి అపకారం కలిగేరీతిని పేపర్‌మిల్లువంటి సమస్యలను ఆ సమస్యల బాగోగులనుబట్టే నిర్ణయించాలని వ్యక్తిగత విమర్శలు వైయక్తిక బలహీనతలవేపె ళ్ళగూడదని వారు హెచ్చరించారు.

పాకిస్తాన్‌కు చైనా "రక్ష"

డాన్ పత్రిక వింతధోరణి

కరాచీ, జనవరి 15:— చైనాను మిత్రుడుగానూ, ఇరుగుపొరుగు దేశంగానూ మాత్రమే పాకిస్తానీయులు పరిగణించడంలేదని, హిందువుల భారత్‌నుంచి తమను కాపాడే 'రక్షకుడు'గా చైనా రూపొందవచ్చని పాకిస్తానీయులు భావిస్తున్నారని మొన్న ప్రముఖ పాకిస్తానీ దినపత్రిక 'డాన్' పేర్కొన్నది.

డాన్ తన సంపాదకీయంలో, పాకిస్తాన్ — భారత్ వివాద సందర్భంగా పాకిస్తాన్‌కు కంటె, ఇండియాకే అమెరికా ఎక్కువ సహాయపడగలదని పేర్కొనడం జరిగింది.

అమెరికా, పెనామాల ఒడంబడిక దౌత్యసంబంధాల పునరుద్ధరణకు

పెనామా, జనవరి 15:— పెనామా, అమెరికాల మధ్య దౌత్య సంబంధాలు పునరుద్ధరించడానికి రెండు దేశాలు అంగీకరించినట్లు అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

వెంటనే తమ రెండుదేశాల మధ్య సంభాషణలు ప్రారంభించాలని, పెనామా కాల్వ ఒడంబడికను సవరించే విషయమై కూడాపరిశీలించాలని ఈ రెండు దేశాలు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

మొరాకో రాజు ఆహ్వానానికి నాసర్ సమ్మతి

కయిరో, జనవరి 15:— ఈ ఏడాది వేసవి కాలంలో సకుటుంబంగా మొరాకో దర్శించవలసిందన్న మొరాకో రాజు హసన్ ఆహ్వానాన్ని ప్రెసిడెంట్ నాసర్ (యునైటెడ్ అరబ్ రిపబ్లిక్) అంగీకరించారని నేడు యిక్కడ జరుగుతున్న 13 రాజ్యాల అరబ్ శిఖరాగ్ర సమావేశానికి సన్నిహితులైన వర్గాలవారు అన్నారు.

అవతార్ మెహర్‌బాబా

ప్రపంచంలో శాంతిని నెలకొల్పడానికి ఉద్భవించారని వివరణ

హైదరాబాద్, జనవరి 15:— ప్రపంచంలో ఉద్రిక్తతను తగ్గించి, శాంతిని నెలకొల్పడానికి అవతార్ మెహర్‌బాబా ఉద్భవించారని ప్లానింగు మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అప్పారావు నిన్న రాత్రి ఇక్కడ ప్రసంగించారు.

హిమాయత్‌నగర్‌లో మెహర్ విహార్‌లో "దివ్యవాణి" అనే ఆంగ్ల పక్షపత్రికకు డాక్టర్ చెన్నారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. మెహర్‌బాబాకు ఈ పత్రికను అంకితం చేశారు. మెహర్‌బాబా రచనలు ఈ పత్రికలో ప్రకటింపబడతాయి. మెహర్‌బాబా సందేశాన్ని దేశమంతటా వ్యాపింపజేయాలనీ, ఆ ప్రయోజనాన్ని ఈ పత్రిక సాధించగలదనీ డాక్టర్ చెన్నారెడ్డి పేర్కొన్నారు.

మెహర్‌బాబాను తాను దర్శించే అదృష్టం లభించినదనీ, ఆయన నిజంగా అవతారమూర్తేననీ శ్రీ అప్పారావు వక్కాణించారు. మెహర్‌బాబా కేంద్రాలు చాలా నెలకొల్పబడ్డా యన్నారు.

శ్రీ ఎన్. రాజేశ్వరరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ పైడి లక్ష్మయ్య, స్వామి నిత్యప్రకాశ్, ఉదాసీన్ ప్రసంగించారు.

శ్రీ ఆర్. ఎస్. ప్రకాశరావు అభినందనలు తెలిపారు.

యు.పి. అసెంబ్లీకి శ్రీ సాక్సేనా ఎన్నిక

శ్యామ్‌బెరువా నియోజకవర్గంలో ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ సిబ్బన్‌లాల్ సాక్సేనా, 19,944 వోట్లు తెచ్చుకొని తన సమీప ప్రత్యర్థులను వోడించారు. ఆయనతో పోటీచేసినవారిలో ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ బక్షిష్ ఆలీకి ఎక్కువవోట్లు వచ్చాయి. ఆయనతెచ్చుకొన్న వోట్లు 6,788, ఆలిండియా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్‌నారాయణ [illegible] 3,996 వోట్లు తెచ్చుకొని ధరావతు పోగొట్టుకొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని శ్రీమతి సిద్ధేశ్వరీదేవికి 4,769 వోట్లు వచ్చాయి. ఆమె భర్త మరణించడంవల్ల ఇప్పుడీ ఉపఎన్నిక జరిగింది. కాంగ్రెస్, జనసంఘం అభ్యర్థులకు కూడా ధరావత్తు పోయింది.

మోహన్‌లాల్‌గంజి - రిజర్వుడు స్థానానికి ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ క్యాలీరామ్ 1,317 వోట్ల తేడాతో తన సమీప అభ్యర్థి శ్రీ ప్రభుదయాల్‌ను వోడించి గెలుపొందారు.

జాంజిబార్ సుల్తాన్‌కు టాంగన్యీకాలో ఆశ్రయం

నైరోబి, జనవరి 15:— పదచ్యుతుడు కావించబడిన జాంజిబార్ సుల్తాన్ తన నౌకలో నేడు దార్ ఎస్ సలాంకు వచ్చారు.

సుల్తానుకు తాము ఆశ్రయమిస్తున్నామని టాంగన్యీకా నిన్నరాత్రి ప్రకటించింది.

7 వ ఫారం వరకు మగ పిల్లలకు ఉచిత విద్యాబోధన

ప్రభుత్వ యోచన

కాకినాడ, జనవరి 15:— మగపిల్లలకుసైతం ఏడవఫారంవరకు ఉచితంగా విద్యాబోధన సౌకర్యం కలుగజేయుడానికై రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు నిన్న కరపలో బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి 50 వేల రూపాయల ఖర్చుతో నిర్మింపబడిన కరప సమితి కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. అదనపు భూమిశిస్తును రద్దుచేయాలని సమితి మహిళామండలి అందజేసిన విజ్ఞప్తిపత్రానికి సమాధానం చెబుతూ ఎవరేమిచెప్పినా, తాను తన అభిప్రాయాన్ని మార్చుకోబోనని ముఖ్యమంత్రి స్పష్టీకరించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికకు రు. 4 కోట్లు సేకరించకపోయినట్లయితే, ప్రణాళిక విజయంకాదని కనుక ప్రణాళికాభారాన్ని ప్రజలు స్వీకరించకతప్పదని ఆయన అన్నారు.

మహిళామండలి తరపున శ్రీమతి వి. లక్ష్మినారాయణమ్మ, సమితి ప్రెసిడెంటు శ్రీ డి. వి. సూర్యనారాయణరావు మంత్రులకు స్వాగతపత్రం అందచేశారు.

శాసనసభ్యుడు శ్రీ ఆర్. తిరుపతిరావుమాట్లాడుతూ, పెద్దపూడి—వేట్లపాలెం బ్రిడ్జి నిర్మాణానికి పెద్దపూడి గ్రామస్థులు 7 ఏండ్లక్రితం కొంత డబ్బును గవర్నమెంటు ట్రెజరీలో డిపాజిటు చేశారని, కాని ఇంతవరకు ప్రభుత్వం ఏమీచేయలేదని, ఇప్పుడు ఆ గ్రామ ప్రజలను చూడడానికే తాను భయపడుతున్నానని చెప్పారు.

ఇది నిజంగా చాల అసంగతమని, బ్రిడ్జి నిర్మాణం వెంటనే ప్రారంభింపబడగలదని ముఖ్యమంత్రి హామీఇచ్చారు.

స్పాసీ—కాకినాడ రోడ్డుకు సంబంధించిన ఫైలు, ఆరేళ్ళనుంచి ప్రభుత్వంవద్ద అలాగే వున్నదని వ్యవసాయదారుడు శ్రీ డి. సత్యం తెలియచేశారు.

కరప పంచాయతీబోర్డు సమితి ఉపాధ్యాయుల సంఘం ముఖ్యమంత్రికి స్వాగతపత్రం సమర్పించింది.

కలకత్తానగరంలో

(1 వ పేజీ తరువాయి)

ర్భంగా పోలీసులు సుమారు ఆరుగురిని అరెస్టు చేశారు ఈ మధ్యాహ్నం ఒంటిగంటవరకూ నగరంలోగానీ, పరిసరాలలోగానీ ఎట్టి సంఘటన జరిగినట్లు వార్త తెలియరాలేదని ముఖ్యమంత్రి శ్రీ సేన్ తెలియజేశారు.



గుంటూరులో రాష్ట్ర టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటున్న రష్యన్ ఆటగాండ్రు సివోకిన్, సెర్గాయ్‌లికాచెన్

యం. సి. సి - ఇండియా క్రికెట్ టెస్టు డ్రా

మద్రాస్, జనవరి 15:— ఇచ్చట కార్పొరేషన్ స్టేడియంలో గత ఆరురోజులనుంచి, ఇండియా—యం. సి. సి. క్రికెట్ జట్టుల మధ్య జరిగిన మొదటి టెస్టు డ్రా అయింది.

ఆఖరురోజు ఆట ఈ ప్రొద్దున ప్రారంభమయ్యేసరికి, ఇండియా జట్టు ఇంకా బాటింగు చేస్తునే ఉంది. 70 నిముషాల తర్వాత తన రెండవ ఇన్నింగ్సులో 9 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసిన తర్వాత, ఇండియా బాటింగు ఆపుచేసింది. 250 నిముషాలలో 293 పరుగులు చేస్తే యం. సి. సి. జట్టు గెల్వవచ్చు.

యం.సి.సి.జట్టు బోలసు, స్మిత్ (కెప్టెన్)తో తన రెండవ ఇన్నింగ్సు ప్రారంభించింది. స్మిత్ దూకుడుగానే పరుగులు చేయటం ప్రారంభించాడు. కాని, ఇండియన్ బౌలర్లు తగ జాగ్రత్తతో బౌలింగ్ చేయడంతో పరుగులను వేగంగా చేయటం సాధ్యంకాలేదు. ఆట పోనుపోను నిర్జీవం అయింది. లంచ్, టీ విరామ సమయాల మధ్య, యం. సి. సి. జట్టు 4 వికెట్లు కోల్పోయింది. అయినను, పేరెన్నికగన్న బాట్స్‌మన్, బారింగ్టన్, స్టీవర్ట్, షార్పేలు మిగిలి ఉండటంతో, ఇండియా గెల్చు అవకాశమే కనపడలేదు. ఆట పూర్తయ్యేసరికి, ఇంగ్లండ్ (యం. సి. సి.) జట్టు తన రెండవ ఇన్నింగ్సులో 5 వికెట్ల నష్టానికి 241 పరుగులు చేయటంతో, మొదటి టెస్టు డ్రా అయింది.

ఇంగ్లండ్ రెండవ ఇన్నింగ్సులో స్మిత్ (57) కాక, మార్టిమెర్ 2, సిక్సర్లు, 6 బౌండరీలు సాధించడంతో, అందరి మన్ననలందుకొన్నారు.

ఇండియా జట్టు, విజయావకాశాన్ని రెండవరోజునే కోల్పోయారు. మొదటిరోజున ఆటను రసవంతంగా నడిపిన కుందేరన్ (పేరులో మార్పు అతను సూచించాడు) దీనికి ముఖ్యకారకుడు. తన రికార్డుకోసం, ఆటను చాల నిదానంగా నడిపాడు. దీనికి మంజ్రేకర్ దోహదమిచ్చాడు. వీరిద్దరూ, మొదటిరోజు ఆట గమనం సాగించినట్లయితే, ఈ టెస్టు ఫలితము వేరుగా ఉండేదని చెప్పవచ్చు.

స్కోరు వివరం :

ఇండియా : 457 (7 వికెట్లకు ముగింపు), 152 (9 వికెట్లకు ముగింపు).

యం. సి. సి. : 317, 241 (5 వికెట్లకు).

ఆస్ట్రేలియా - దక్షిణాఫ్రికా క్రికెట్ టెస్టు డ్రా

సిడ్నీ, జనవరి 15:— ఇచ్చట జరిగిన ఆస్ట్రేలియా, దక్షిణ ఆఫ్రికాల మధ్య మూడవ క్రికెట్ టెస్టు డ్రాలయింది.

ఈరోజున ఆట ప్రారంభమయ్యేసరికి దక్షిణ ఆఫ్రికా గెల్వడానికి 9 వికెట్లు ఉండగా, 348 పరుగులు చెయ్యాలి. కాని, ఆట చివరిరోజున అందులో ఆస్ట్రేలియన్ బౌలర్లమీద — ఇన్ని పరుగులు ఒకరోజు ఆటలో చేయుట అసాధ్యం. ఆట ప్రారంభమయిన మొదటి 120 నిముషాలలో దక్షిణ ఆఫ్రికా జట్టు 80 పరుగులు మాత్రమే చేయడంతో, పోటీ సమవుతుందని తేలింది.

ఈ టెస్టు సమమయినప్పటికి దక్షిణఆఫ్రికా మొదటి ఇన్నింగ్సు ఆధిక్యత సంపాదించటంచెప్పతగ్గ విశేషం. ఇట్టి ఇరుకు పరిస్థితిలో పడటం నాటినుంచి నేర్పుతోనూ, దూకుడుగానూ, తప్పించుకోవటం ఆస్ట్రేలియన్ ఆటగాళ్లకు పరిపాటి. తమ రెండవ ఇన్నింగ్సులో, 450 పరుగులు 9 వికెట్లకు కొద్దికాలంలో చేసి డిక్లేరు చేయటం దీనికి తగు నిదర్శనం.

స్కోరు వివరం :

ఆస్ట్రేలియా : 260, 450 (9 వికెట్లకు ముగింపు).

దక్షిణఆఫ్రికా : 302, 325 (5వికెట్లకు).

రోవర్స్ కప్పులో ఆంధ్రప్రదేశ్ పోలీసుజట్టు విజయం

బొంబాయి, జనవరి 15:— ఈరోజున ఇచ్చట పూర్తయిన రోవర్సు కప్పు ఫుట్‌బాల్ టోర్నమెంటులో, ఆంధ్రప్రదేశ్ పోలీసుజట్టు గెల్చింది. ఫైనల్సులో, వీరు తూర్పు బెంగాల్ జట్టును 1—0 స్కోరుతో ఓడించారు. ఆంధ్రప్రదేశ్ జట్టు ఫైనల్సుకు రావటం ఇది ఎనిమిదవసారి; గెల్వటం ఆరవసారి. ఇదొక కొత్త రికార్డు.

ఈరోజు పోటీ ఎంతో రమణీయంగాఉంది. ఉభయ జట్టులు, నేర్పుతో ఆడటంతో, వీరిమధ్య తేడా ఏమిలేదనిపించింది. మొదటి విరామ సమయానికి ముందు, కజఫార్, ఆంధ్రప్రదేశ్ పోలీసు తరపున మొదటి గోలు చేశాడు. ప్రేక్షకులదృష్ట్యా ఇదిఅనుమానాస్పదంగా కన్పించింది. విరామం తర్వాత తూర్పు బెంగాల్ జట్టు గోలు చేయటానికి తన శాయశక్తులా ప్రయత్నించింది. లాభంలేకపోయింది. ఆట కొద్దిసేపట్లో అయిపోయేముందు, ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు తిరిగి దాడులు చేయగల్గింది. కాని ఒక్క గోలు చేయలేకపోయింది.

జట్టుల పేర్లు :

ఆంధ్ర పోలీసు : సలీం, అజాం (సీనియర్) కలీం, సయీద్, సాలే (జూనియర్) అఫ్జల్, యూసఫ్‌ఖాన్, ఎడ్వర్డు, జుల్ఫికర్, మహమ్మద్ యూసఫ్.

తూర్పు బెంగాల్ : సర్కార్, దేబ్‌నాద్, కుండు, బెనర్జీ, సిన్హా, యస్. బెనర్జీ, సమాజ్‌పతి, రామ్ బహదూర్, పహాలిక్, రమణ.

ఆంధ్రస్టేట్ టెన్నిస్: భూపతి ఘన విజయం

గుంటూరు, జనవరి 15:— ఇచ్చట జరుగుతున్న, ఆంధ్ర స్టేట్ టెన్నిస్ చాంపియన్‌షిప్పులో జూనియర్ ఫైనల్సులో సి. జి. కె. భూపతి ఘన విజయం సాధించాడు. ఫైనల్సులో ఇండియా నెం. 2 అయిన బలరాం (ఢిల్లీ) ను 3—6, 7—5, 6—4 స్కోరుతో ఓడించటం జరిగింది.

ఆటలో బలరాందే పైచెయ్యి. ఇతనికి ఆటలోగల అన్ని హంగులు కలవు. తగు శిక్షణ పొంది ఉన్నాడు. అట్టి దిట్ట మీద భూపతి సాధించిన విజయం మెచ్చతగ్గది. ఆటలో భయపడక, ప్రతిపాయింటుకు పాటుపడి ధీరోధాత్తత, చూపిన భూపతి ప్రశంసనీయుడు.

కమ్యూనిస్టు పార్టీలో అతివాదుల భవిష్యత్

కొందరు నాయకులు బహిష్కరింపబడేసూచన

న్యూఢిల్లీ, జనవరి 15:— కమ్యూనిస్టుపార్టీ కార్యనిర్వాహకవర్గం రూపొందించిన ముసాయిదా తీర్మానంతో పార్టీ నూతన రాజకీయ విధానంగా ఆమోదింపబడటానికేకాక శ్రీరామమూర్తి, బసవపున్నయ్యలతోసహా అతివాద వర్గానికి చెందిన పెక్కుమంది సభ్యులను పార్టీనుంచి బహిష్కరింపబడడానికి అవకాశం గలదని ఊహింపబడుతున్నది.

ఇప్పటి సంఘర్షణలో అతివాదులు వోడిపోవచ్చునుకాని, ఈ తీర్మానాన్ని నేషనల్ కౌన్సిల్ ఆమోదించవలసి వుంటుంది కనుక, అప్పుడు తిరిగి అతివాదులు గట్టిగా డాంగేవర్గాన్ని ప్రతిఘటించనున్నట్లు చెప్పబడుతున్నది.

ప్రధాని నెహ్రూ ప్రభుత్వాన్ని కొన్ని విషయాలతో బలపరచాలని శ్రీ డాంగేవర్గం పేర్కొంటున్నది. ప్రభుత్వంతో ఎట్టి పరిస్థితులలోను ఏవిధంగానూ సహకరించరాదని అతివాదవర్గం వాదిస్తున్నది.

నేడిచ్చట పార్టీ కార్యనిర్వాహకవర్గం 5 గంటలసేపు చర్చించింది. చర్చ రేపుకూడా కొనసాగుతుంది. ఇటీవల ఇండొనేసియా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు తనదేశంలో ఒక ప్రసంగంకావిస్తూ "భారత కమ్యూనిస్టుపార్టీలో డాంగేవర్గం ప్రధాని నెహ్రూకు పంచమాంగదళంగా పనిచేస్తున్నదని భారతదేశంలో నెహ్రూ—డాంగే జైళ్ళు ఏర్పడ్డాయని అసలుసిసలైన కమ్యూనిస్టులను నెహ్రూ డాంగేలుమూటా అరెస్టు చేయుస్తున్నదని కనుక భారత కమ్యూనిస్టు పార్టీని రెండుముక్కలుచేసి అందులోని అతివాదులు ఖచ్చితమైన కమ్యూనిస్టుపార్టీని స్థాపించాలి" అని ప్రకటించారు.

బదిత్‌కావిస్తున్న నీచఆరోపణలు ధూర్త ప్రచారంపట్ల భారత కమ్యూనిస్టుపార్టీ కార్యనిర్వాహకవర్గం తన తీర్మానంలో తీవ్రనిరసన ప్రకటించింది. భారత కమ్యూనిస్టుపార్టీపై చైనాకావిస్తున్న విషప్రచారానికి ఇండోనేసియా కమ్యూనిస్టు పార్టీనాయకుడు వల్లవి అందుకొంటున్నాడని అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి ఈ ధోరణి చేటు పురుగువంటిదని కార్యనిర్వాహకవర్గం తన తీర్మానంలో నిశితంగా ఖండించింది.

పార్టీ కార్యనిర్వాహకవర్గం సమావేశంలో ఈ తీర్మానం చర్చకువచ్చినప్పుడు అతివాద నాయకులైన శ్రీ ఏ. కె. గోపాలన్, శ్రీ నంబూద్రిపాద్ ప్రభృతులు తాము భారతదేశ వ్యతిరేకులమని ఎక్కడ ముద్రవేయబడతామో అని ఇండొనేసియా పార్టీనాయకుని వైఖరిని స్పష్టంగా బలపరచలేకపోయారు. కాని ఇండియా కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వంపట్ల కాంగ్రెస్‌పట్ల అనుసరించవలసిన విధానంపట్ల మాత్రం డాంగేవర్గాన్ని గట్టిగా ప్రతిఘటించారు.

మహారాష్ట్ర శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థి ఎన్నిక

నాసిక్, జనవరి 15:— మహారాష్ట్ర శాసనసభకు భాగూరు నియోజకవర్గంనుంచి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అప్పులెరావు తులసీరాం కాలే ఎన్నికైనారు.

ఢాకాలో అనేకచోట్ల గృహదహనాలు, లూటీలు

కలకత్తా, జనవరి 15:— **ఢాకానగరంలోని నవాబ్‌పూర్, వారి ప్రాంతంలో నిన్నరాత్రి అనేక గృహదహనాలు, దోపిళ్లు జరిగాయి. నవాబ్‌పూర్ వద్ద ఒక లెవెల్‌క్రాసింగ్‌వద్ద అల్లరిమూకపై పోలీసులు ఒకసారి కాల్పులు జరిపారని ఢాకానుంచి విమానంలో ఇక్కడకు నేటి ఉదయం వచ్చిన ప్రయాణీకులద్వారా తెలిసింది.**

దుండగులు ధాకేశ్వరిలక్ష్మీనారాయణ్ మిల్లు సిబ్బంది నివసించే గృహాలకు నిన్న రాత్రి నిప్పు అంటించారు.

పోలీసులు వెంటనే వచ్చి కాల్పులు జరిపి అల్లరి మూకలను చెదరగొట్టారు. ఈ కాల్పులలో ఎంతమంది చనిపోయిందీ తెలియలేదు.

ఢాకా చేరువనగలనారాయణగంజ్‌లో లూటీలు, గృహదహనాలు జరిపిన దుండగులపై పోలీసులు నిన్న కాల్పులు జరిపారు. 'కొందరు' దుండగులు చనిపోయారనీ, 'మరికొందరు' గాయపడ్డారనీ అధికారరీత్యా ప్రకటించబడింది.

పరిస్థితి అదుపులో వున్నదనీ, ముందు జాగ్రత్తకోసం తీసుకోవలసిన చర్యలు తీసుకోబడ్డాయనీ పోలీసులు, సైనికులు గస్తీ తిరుగుతున్నారనీ ఆ ప్రకటన తెలియజేసింది.

స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం నాలుగు గంటలనుంచి 20 గంటలసేపు కర్ఫ్యూ విధించబడింది. ఈ కర్ఫ్యూ ఢాకాలోని కొన్ని ప్రాంతాలలోనూ, నారాయణ్‌గంజ్ తదితర ప్రాంతాలలోనూ అమలు జరుగుతుంది.

ఇక్కడ అల్లరులలో ఎంతమంది చనిపోయిందీ వివరంగా తెలియలేదు.

కొన్ని మిల్లులపై కూడా దాడి జరుపడానికి దుండగులు ప్రయత్నించారనీ, పోలీసులు సమయానికి జోక్యం చేసుకున్నందువల్ల ప్రమాదం ఎక్కువగా జరగలేదనీ ఆ ప్రకటన తెలియజేస్తున్నది.

రాష్ట్రంలో ఇతర ప్రాంతాలలో పరిస్థితి మెరుగ్గా వున్నది.

కాంగ్రెస్ ఎన్నికలు సమాప్తం

(1 వ పేజీ తరువాయి)

బ్రహ్మయ్య ఈవిషయాన్ని గురించి శ్రీ వై. బి. చవన్‌తో చర్చించారని శ్రీ చొక్కారావు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ వ్యవహారాలను చూచేందుకు ఏ. ఐ. సి. సి. ప్రతినిధిగా శ్రీ చవన్ వ్యవహరిస్తున్న విషయం పాఠకులకు విదితమే.

ఉపఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

కాంగ్రెస్ అభ్యర్థులుగా అసెంబ్లీ ఉప ఎన్నికలలో వాయల్‌పాడు నియోజకవర్గంనుంచి శ్రీ పి. తిమ్మారెడ్డి, కంకిపాడు నియోజకవర్గంనుంచి శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు, కల్వకుర్తి నియోజకవర్గంనుంచి శ్రీమతి శాంతాబాయ్ పోటీచేయడానికి కేంద్ర పార్లమెంటరీబోర్డు అంగీకరించినదని ఆయన ప్రకటించారు.

ఎన్నికలు వాయిదా పడ్డ ప్రాంతాలలో పాత నిబంధనలే అమలులో ఉంటాయనీ, 1961 వోటర్ల జాబితాలే ప్రాతిపదికగా తీసుకోబడతాయనీ, ఈ సంగతి కాంగ్రెస్‌వారు అందరూ జ్ఞాపకం ఉంచుకోవాలనీ శ్రీ చొక్కారావు స్పష్టీకరించారు.

జాంజిబార్‌లో ప్రశాంత పరిస్థితి

సుల్తాన్‌ను దేశంనుండి బహిష్కరించాలని నూతన ప్రభుత్వ నిర్ణయం

దార్ ఎస్ సలామ్, జనవరి 15:— **జాంజిబార్‌లో తిరుగుబాటు అనంతరం పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి.**

జాంజిబార్ నూతనప్రభుత్వం మాజీసుల్తాన్‌ను జీవితాంతం దేశంనుండి బహిష్కరించాలని నిర్ణయించింది.

ఇదే సమయంలో సుల్తాన్ ప్రభుత్వ హయాములో పాలకపక్షాలయిన నేషనలిస్టుపార్టీ, పెంబా పీపిల్స్ పార్టీలనుని షేధించాలని కూడా నూతన ప్రభుత్వం నిర్ణయించింది.

జాంజిబార్ రాజధానిలో ప్రభుత్వకార్యాలయాలన్నిటిని తెరచారు. తిరుగుబాటులో ఎందరు మరణించినదీ యిప్పటికీ తెలియడంలేదు.

కాని మొత్తం 200 మందికి గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది.

జాంజిబార్‌లో నెలకొన్న నూతన ప్రభుత్వాన్ని గుర్తించడానికి తాము నిర్ణయించినట్లు కీన్యా ప్రభుత్వం అధికారరీత్యా ప్రకటించింది. జాంజిబార్ దీవిలో విదేశాల జోక్యానికి తాము పూర్తిగా వ్యతిరేకమని ఈ సందర్భంలో కీన్యా ప్రభుత్వం స్పష్టం చేసింది.

జాంజిబార్ మాజీసుల్తాన్‌కు తమ దేశంలో ఆశ్రయం యివ్వడానికి టాంగనికా ప్రభుత్వం సంసిద్ధతను తెలియజేసింది. సుల్తాన్‌కు స్వాగతం యివ్వడానికి సిద్ధంగా వున్నామని బ్రిటిష్ ప్రభుత్వానికి టాంగనికా ప్రభుత్వం తెలియజేసింది.

జాంజిబార్ నూతన ప్రభుత్వం పట్ల అమెరికాలో యిప్పటికీ అనుమానాలు సమసిపోలేదు. నూతన ప్రభుత్వంలో కమ్యూనిస్టుపార్టీకి ప్రాతినిధ్యం కలదని తిరుగుబాటు జరిగిన మరుసటి రోజున అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటించారు.

జాంజిబార్ నూతన ప్రభుత్వంలో విదేశాంగ మంత్రి అయిన షేక్ బాబుకు పెకింగ్ మద్దతు కలదని, చైనానుండి అతనికి ఆర్థిక సహాయం కూడా లభించిందని కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ ప్రకటించింది.

అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా పెనామా ప్రజల పోరాటం

చైనీస్ ప్రజలు పూర్తిగా బలపరచగలరని మావో ప్రకటన

పెకింగ్, జనవరి 13:— పెనామాలో అమెరికా దురాక్రమణ జరిపిందని చైనీస్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ మావోసే—టుంగ్ ఆరోపించారు.

పెనామా కాలువమండలంలో సర్వసత్తాక ప్రతిపత్తిని చైనా సమర్థిస్తున్నదని ఆయన హామీ ఇచ్చారు.

చైనీస్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'పీపుల్స్ డెయిలీ'కి ఒక ప్రకటన అందజేస్తూ శ్రీమావో అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచప్రజలకు ప్రబలశత్రువని అభివర్ణించారు. అమెరికా సామ్రాజ్యవాదులు లాటిన్ అమెరికా, క్యూబా, కాంగో, వియత్నాం, జపాన్, లావోస్, కంబోడియా, హిందూమహాసముద్రాలలో కుట్రలు పన్ని దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు.

అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా పెనామా ప్రజలు ఇప్పుడు వీరోచితపోరాటం కొనసాగిస్తున్నారని, పెనామా ప్రజల తరపున చైనీస్ ప్రజలు గట్టిగా నిలబడి, వారి న్యాయమైన చర్యను, పెనామా కాలువ మండలంలో వారి సర్వసత్తాక ప్రతిపత్తిని పూర్తిగా సమర్థించగలరని శ్రీ మావో వివరించారు.

వాణిజ్యవర్గాలకర్తవ్యం

కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య వివరణ

గ్వాలియర్, జనవరి13:— ఈనాటి క్లిష్ట పరిస్థితిని ఎదుర్కోడానికి వాణిజ్యవర్గాలు దేశభక్తి ప్రధానంగామాత్రమే పనిచేయాలని అధిక లాభాపేక్ష దృష్టితో వ్యవహరించరాదని నిన్న కేంద్రమంత్రి శ్రీ కె. రఘురామయ్య చెప్పారు.

మధ్యప్రదేశ్ వాణిజ్యమండలి ఏర్పాటు చేసిన సన్మానసభలో కేంద్రమంత్రి ప్రసంగించారు. ఈనాడు అతిప్రధానంగా రూపొందిన రక్షణ ఉత్పత్తులను ఇతోధికంగా కొనసాగించడానికి ప్రయివేటు, ప్రభుత్వ రంగాల మధ్య సహకారం అవసరమన్నారు.

ఎయిర్ ఇండియా చెక్ విమాన సంస్థలు

ఒప్పందంపై సంతకాలు

బొంబాయి, జనవరి 13:— ఎయిర్—ఇండియా, చెకోస్లోవేకియా ఎయిర్ లైన్సు సంస్థల మధ్యబొంబాయిలో సోమవారంనాడు ఒక ఒడంబడికపై సంతకాలు జరిగాయి. శ్రీ బి. ఆర్. పటేల్, కరేల్ స్టెకల్‌తమ తమ సంస్థలకు ప్రాతినిధ్యం వహించారు.

1959 ఆగస్టు నుంచి సంవత్సరంనుంచి ఇండియా చెకోస్లోవేకియాదేశాలు 'పూల్—ఏ' ఒడంబడిక క్రింద విమాన సర్వీసులు నడుపుతున్నాయి.

ఎయిర్—ఇండియాసంస్థ ఇప్పుడు వారానికి ఒకసారి ప్రేగ్ ద్వారా న్యూయార్కుకు ఒక సర్వీసును నడుపుతున్నది. చెకోస్లోవేకియా దూర ప్రాచ్యానికి వారానికి రెండుసార్లు బొంబాయిమీదుగా విమాన సర్వీసు నడుపుతున్నది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, జనవరి 15:—

నిన్నటి క్లోజింగ్	33.59
నేటి ఓపెనింగ్	33.58

జైపూర్, జనవరి13:— రాజస్థాన్‌లోని ఒక వెయ్యి ఎనిమిదివందలతొమ్మిది గ్రామాలను క్షామ ప్రాంతాలుగా ప్రకటించినట్లు అధికారరీత్యా తెలియజేయబడింది.

హిందూమహాసముద్రంలో సప్తమ నౌకాదళం

ఏదేశానికి ప్రమాదకరం కాజాలదని అడ్మిరల్ ఫెల్ట్ ప్రకటన

సింగపూర్, జనవరి 15:— అమెరికన్ పసిఫిక్ నౌకాదళాధికారి అడ్మిరల్ హారీడిఫెల్ట్ నేడు యిక్కడ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, హిందూమహాసముద్రంలో అమెరికన్ సప్తమ నౌకాదళం విన్యాసాలు ఏదేశానికీ ప్రమాదకరం కాబోదని అన్నారు. హిందూమహాసముద్రంలో సప్తమనౌకాదళం ప్రవేశం ఇండోనేసియాకు ప్రమాదకరమనీ, మలేసియాకు వ్యతిరేకంగా అనుసరించదలచిన 'ప్రతిఘటన విధానాన్ని' వదులుకొనేటట్లు చేయడం కోసమే ఈ చర్య గైకొనబడుతున్నదనీ ఆలోచిస్తూ జకార్తా ప్రభుత్వం చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించిన సందర్భంలోనే అడ్మిరల్ ఫెల్ట్ పైవిధంగా అన్నారు.

'సప్తమ నౌకాదళం ఏ ప్రదేశాలకు ప్రమాదం వుండబోదు—అది 'మిత్రబలం' అని ఆయన అన్నారు.

పంజాబ్‌లో భద్రతా చర్యలు

చండీఘర్, జనవరి 15:— కలకత్తాలో అల్లరుల ఫలితంగా పంజాబ్‌ప్రభుత్వం మరింత కట్టుదిట్టంగా భద్రతా చర్యలను తీసుకున్నదని అధికారవర్గాలద్వారా తెలిసింది.

ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, హైదరాబాద్.

(పూర్తిగా స్టేట్ యాజమాన్యముక్రిందనున్న సంస్థ)

Tender Notice No. 1/63-64. dated 8-1-64.

కృష్ణాజిల్లా, గంప్రాయి ముడియినుము గనులనుంచి ముడియినుము ఎత్తుకొని రవాణాచేసి, షిప్‌మెంటు చేయుటకుగాను టెండరు నోటీసు.

గత 12 సంవత్సరములలో స్టేటులో మొత్తం 50,000 టన్నుల ముడి యినుము ఎత్తుకొని, రవాణా చేసినవారినుంచి దిగువ పనులకు సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

పనిపేరు. 1	డిపాజిట్ మొత్తం 2	డాక్యుమెంట్ల ఖరీదు 3	కంట్రాక్టు కాల పరిమితి 4
పనుల వివరములు దిగువ తెలుపబడినవి: కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట సబ్ తాలూకాలో రామచంద్రునిపేట, తక్కెళ్ళపాడు తదితర గ్రామములలోను చుట్టుప్రక్కలను ముడి యినుము డిపాజిట్లు కలవు. ఈ ముడి యినుము ఎత్తుకొని, రవాణాచేసి, షిప్పింగు చేసేసందర్భంలో దిగువ దశలలో పనులు విస్పష్టముగా నిర్దేశింపబడినవి. 1. లారీలలో మలభంగా లోడింగు చేయడానికి ముడి యినుము ఎత్తుకొని, కుప్పలుగా పేర్చుట. 2. ట్రక్కులలో లోడింగుచేసి, గనుల ఏరియా నుంచి విజయవాడవద్ద కెనాలు స్థలమునకు రవాణాచేసి, అచట అన్‌లోడింగుచేయుట. 3. ట్రక్కులలోకి లోడింగుచేసి, గనుల ఏరియా నుంచి గన్నవరం రైల్వే స్టేషనుకు రవాణా చేయుట, రైల్వే సైడింగువద్ద అన్‌లోడింగు చేయుట. 4. పడవలలో లోడింగుచేసి కాకినాడ లేదా మచిలీపట్టణం పోర్టు వరకు కెనాలులో రవాణా — పోర్టు వద్ద అన్‌లోడింగు. 5. రైల్వే వాగనులలోకి లోడింగుచేసి, కాకినాడ పోర్టు వద్ద అన్ లోడింగు చేయుట. 6. పెద్ద పడవలలోకి, పోర్టుపడవలలోకి లోడింగ్, వర్షారాసహా కాకినాడ,మచిలీపట్టణం పోర్టులలో స్టైవడోరింగ్, ట్రిమ్మింగ్ వగైరాపనులు. లోడింగు కనీసంరేటు రోజుకుమచిలీపట్టణం వద్ద 600 టన్నులకు, కాకినాడవద్ద 1500 టన్నులకు తెలుపవలెను. ఈ రేటు మించి అర్జించిన పీడినా డిస్పేచ్, యానత్తు డెమ్మరేజీ, టెండరు దారులు భరించవలెను. సుమారు 10,000 నుంచి 15,000 టన్నుల వరకు ముడి యినుము గనుల వద్ద ఎత్తుకొని, లారీలలో, వివిధ పాయింట్ల వద్దకు రవాణా చేయవలెను. 1—4—64 తేదీ నాటికి వివిధ మధ్య పాయింట్ల వద్దను రేవులలోను వున్నమైనింగు కార్పొరేషను తాలూకు ముడి యినుము కుప్పలు కూడ రేవులవద్దకు రవాణాచేసి నెలకు కనీసము 10,000 టన్నుల రేటులో 20,000 టన్నుల వరకు షిప్పింగు చేయవలెను.	గెలుపొందిన టెండరు దారు కంట్రాక్టు ప్రకారం పనులు సక్రమంగా చేయుటకు గాను సెక్యూరిటీ డిపాజిట్టు క్రింద రు. 50,000 చెల్లింప వలెను.	రు. 5 లున్ను సేల్సు టాక్సు 10న.పై	రెండు సంవత్సరములు

1. టెండరు షెడ్యూల్సు సప్లయికి దరఖాస్తులు 23—1—64 వరకు తీసుకొనబడును.
2. టెండరు ఫారములు ఆఫీసు వేళలలో 16—1—64 నుంచి 23—1—64వరకు (టెండరు రోజులు సహా) పైన తెలిపిన ఖరీదు నగదుగా చెల్లించి పొంద వచ్చును. వదరు సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.
3. టెండర్లు 10—2—64 సా. 5 గం. వరకు తీసుకొనబడును.
4. టెండర్లు 11—2—64 తేదీ ము. 3 గం. లకు తెరవబడును. టెండర్లు తెరచు సమయమున టెండరుదారులుగాని వారి ప్రతినిధులుగాని హాజరు కావచ్చును.
5. ఇన్‌కంటాక్సు, సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లు దాఖలు చేసినవారే ఈపనికి టెండరు పెట్ట అర్హులు.
6. టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా కావలసినచో, అవసరమైనంత పోస్టేజి ముందుగా టెండరుదారులు దరఖాస్తుతో జతపరిచి పంపవలెను.
7. టెండరు దారులు ఒక్కొక్క దశకు విడివిడిగా పైన తెలిపిన అన్ని దశలకు రేట్లు తెలుపవలెను.
8. డ్రాఫ్టు కంట్రాక్టు కార్పొరేషను ఆఫీసులో 24—1—64 నుంచి తనిఖీ చూచుకొన వచ్చును.
9. ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ టెండరునైని అన్ని టెండర్లు కాని నిరాకరించుటకు కార్పొరేషనుకు హక్కు కలదు.

జి. వి. రామకృష్ణ.
మేనేజింగ్ డైరెక్టరు,
ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,
బి—1—174 నిజాం షుగర్ ఫ్యాక్టరీ బిల్డింగు,
ఫతే మైదాన్ రోడ్డు, హైదరాబాద్—4.

పేకాట
సమయమునకు
దివ్యమైన పాప్యులర్



పేకాటకు నలుగురూ కలుసుకొన్నపుడు!
చారిమధ్య మీరు పాప్యులర్ పేకను
తప్పక చూస్తారు, ఎందుకంటె, ఆరుటకు,
మురావుగా ఉండే పాప్యులర్ పేకలు,
మేలు రకపు బోర్డులతో తయారు
చేయబడినవి మరియు వీటి పిపిప్,
ఆకర్షణీయమైన డిజైనులు
శిక్షమెగా ఉంటాయి.

కొనే ఒక పాప్యులర్ పేకను కొనండి

POPULAR
పాప్యులర్ ఫైన్ ఆర్ట్ లిటో వర్క్స్
ప్రైవేట్ లిమిటెడ్
133.ఎ, శకోలా, శాంతక్రూజ్, (వెస్ట్)
బొంబాయి.54

సర్వమతాల ప్రజల శ్రేయస్సుకై కృషి

శ్రీ నందా విజ్ఞప్తి

కలకత్తా, జనవరి 15:— దేశంలోని అన్ని మతాలవారి శ్రేయస్సుకు అనుకూలంగా ప్రజా స్వామ్యం ఏలష్యం కావలసి ఉన్నదని, ఈ సందర్భంగా భారత ప్రజలు నిర్విరామ కృషి చేయవలసి ఉన్నదని నిన్న ఇక్కడ కేంద్ర హోంమంత్రి శ్రీ నందా పత్రికా విలేఖరులతో అన్నారు.

ప్రవక్త పవిత్ర శిరోజం తాత్కాలికంగా శ్రీనగర్‌లోమాయమాయంకావడంతో,ఉద్రేకరతో ప్రారంభమైన ప్రచార ఫలితంగా ఖుల్నాలో అల్లరులు జరిగినవని అన్నారు. తత్ఫలితంగా కలకత్తాలో తలెత్తిన అల్లరులు దేశ శ్రేయస్సుకు ఏవిధంగానూ తోడ్పడవని, బాధ్యతా రహితమైన పద్ధతిలో మసం వ్యవహరించరాదని, సంకుచిత దృష్టితో సమస్యలను పరిశీలించడానికి యత్నించరాదని శ్రీ నందా అన్నారు.

శ్రీనగర్‌లో ప్రవక్త శిరోజం పునః ప్రతిష్ఠకై అక్కడి ప్రజలందరూ ఏకోన్ముఖంగా కృషిచేశారన్నారు.

పార్లమెంట్ సమావేశం ఏర్పాటుకై

శ్రీ చటర్జీ సూచన

న్యూఢిల్లీ, జనవరి 15:— తూర్పుపాకిస్తాన్ పశ్చిమబెంగాల్‌లో సంభవించిన అల్లరులను గురించి చర్చించడానికి పార్లమెంట్ సమావేశాన్ని ఏర్పాటుచేయాలని శ్రీ ఎన్. సి. చటర్జీ కోరారు.

ప్రజలు ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేయాలని అన్నిపక్షాలనాయకులను శ్రీ చటర్జీ కోరారు.



14 వ తేదీన తొర్రిగడ్డ పంపింగ్ పథకం నీటిసరఫరాకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ చిత్రంలో 'పంపుహౌస్'ను చూడవచ్చు

భూములకు పుష్కలంగా తొర్రిగడ్డ నీరు సరఫరా

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిచే స్కీము పంపుల పనికి ప్రారంభోత్సవం

(మనవిలేఖరి) రాజమండ్రి, జనవరి 15:—

ఇక్కడికి 20 మైళ్ల దూరంలోవున్న పురుషోత్తపట్నంలో నిన్న మధ్యాహ్నం గం. 1-30 లకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాకర్ నీలం సంజీవరెడి 42 లక్షలరూపాయల ఖర్చుతో 5 సంవత్సరాల్లో నిర్మించిన "తొర్రిగడ్డ పంపింగ్ స్కీము"కు లాంఛనప్రాయంగా విద్యుత్ బొత్తాం నొక్కటంద్వారా కాలువలోకి నీళ్లువదలి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

విద్యుత్‌శాఖ, నీటిపారుదలమంత్రి శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి సదస్యులకు స్వాగతం చెబుతూ, "ఈ స్కీమువల్ల 15 వేల యకరాల పంట భూమికి, గ్యారంటీగా నీరు లభిస్తుందనీ, ముందు ముందు ఇంకా యకరాలసంఖ్య పెరుగవచ్చునీ అన్నారు. ఈ చుట్టుప్రక్కల యింతవరకూ పొగాకుపంట పండుతున్న ఆరు వేల యకరాలలో కూడా ఈ స్కీమువల్ల వరి పండించే అవకాశం ఉన్నదనీ, ఇక్కడ రైతాంగంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలూ, రాయలసీమలోనే జరుగుతున్నట్లు, సర్కారుజిల్లాల అభివృద్ధి విషయం సంజీవరెడ్డి మంత్రివర్గం పట్టించుకొనుట లేదన్నట్లు ప్రచారం జరిగిందని తెలుసుకుని చాలా విచారించామనీ, మైనర్ ఇరిగేషన్ పథకాలు తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో అమలు జరిగినంత ఎక్కువ మరెక్కడాకూడా జరుగలేదని అన్నారు. ఇక్కడ పెరకల్లోని మామిడితోట పేసినా పాముపు వస్తుండగా, రాయలసీమలో గడ్డికూడా మొలవటం లేదని, రాష్ట్రాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చెయ్యాలని, నిరంతరం కృషిచేస్తున్న సంజీవరెడ్డిమీద ఆయనకు ఈ జిల్లా అన్నా, ఈజిల్లా వాసులన్నా కిట్టనట్లు ప్రచారం చెయ్యడం బాగాలేదనీ, అధికేపించారు.

పంద సంవత్సరాలక్రితం కాటన్‌దొర నిర్మించిన ధవళేశ్వరం ఆనకట్టకు ఏ ప్రమాదమూ జరుగకముందే అక్కడ బ్యారేజి కట్టడం చాలా అవసరమనీ, దానికి ఈ ప్రాంతంలోని రైతాంగం ముందుకొచ్చి తమ విరాళాలిస్తే మూడవ ప్రణాళిక అంతమయ్యే లోపుగా నే సంజీవరెడ్డిగారి చేతనే శంకుస్థాపనచేసుకోవచ్చునని, కోస్తాజిల్లాలు రాయలసీమ అనే భేద, సంకుచితభావాలను పెట్టుకొనడం మంచిది కాదనీ, యథార్థాన్ని మభ్యపెట్టి ప్రజలలో ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ఇక్కడ ప్రచారం జరగడం అరికట్టడం మంచిదని చెప్పారు.

మేజర్ ఇర్రిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీపి. టి. మల్లారెడ్డి ఈ స్కీముపై నివేదిక సమర్పిస్తూ, 42 లక్షల రూపాయల ఖర్చుతో అయిదు సంవత్సరాల కాలంలో నిర్మించిన స్కీమువల్ల 5,400 ఎకరాలకు అవ్యాహతంగా నీరు లభిస్తుందనీ, అయితే, దీనివల్ల లబ్ధిపొందే రైతాంగం 20 ఏళ్ళ వరకు బెటర్‌మెంటు పన్నులు ప్రతి సంవత్సరమూ పంపింగ్ ఛార్జెస్ ఇవ్వవలసి ఉంటుందని చెప్పారు.

తూర్పుగోదావరిజిల్లా స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ పెండ్యాల సత్యం, శాసనసభా సభ్యుడు శ్రీ కాంద్రు వీరన్న, సీతానగరం పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ చిట్టూరి దుర్గాప్రసాద రావు, ముఖ్యమంత్రికి, తదితర మంత్రివర్యులకు స్వాగతపత్రాలు సమర్పించారు. శ్రీ దుర్గాప్రసాదరావు పంచాయతీ సమితి తరఫున సమర్పించిన పత్రంలో "ఈ ప్రాంతంలో యిటీవల వరదలవల్ల విపరీతమైన దెబ్బతిన్న రైతాంగానికి ఫిబ్రవరి నెలాఖరువరకూ కూడా పన్నుల చెల్లించే అవకాశం ఇప్పించవలసింది'' గా అభ్యర్థించారు.

అధ్యక్షత వహించిన శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, "దీనికి యిప్పటివరకు 41 లక్షలు మాత్రమే ఖర్చు అయినట్లు కనబడుతున్నా, సరిగా లెక్కలు తేలేసరికి 50 లక్షలు ఖర్చు తేలుతుందీ అన్నారు. గత 12 సంవత్సరాలనుంచి నాయకత్వం వహించి, ఆంధ్రదేశాన్నంతటి ఈ జిల్లా, ఆ జిల్లా అనే భేదభావం లేకుండా సమానంగా వృద్ధి చెయ్యాలని పాటు పడుతున్న శ్రీ సంజీవరెడ్డి తూర్పుగోదావరి జిల్లాకూ, ఆ జిల్లా వాసులకూ వ్యతిరేకి అనే దుష్ప్రచారం ఇక్కడసాగుతున్నదంటే నిజంగా చాలా విచారంగా తమ కున్నదనీ, ఆయన ఎల్లప్పుడూ ఆంధ్రప్రదేశ్ సమగ్రంగా అభివృద్ధి కావాలనే ప్రయత్నిస్తున్నారనీ, 37 కోట్ల రూపాయల ఖర్చుతో పోచంపాడు ప్రాజెక్టు నిర్మించు కుంటే ఆరులక్షలఎకరాలు సాగులోకి వస్తాయనీ రాయలసీమ అభివృద్ధికీ, తెలంగాణా అభివృద్ధికీ, కొంచెం ఎక్కువే ఖర్చుపెట్టినా, అక్కడి ప్రజల దుస్థితి నెరిగినవా రెవ్వరూ బాధపడరనీ, అన్నారు. రాజమండ్రికి, గోదావరికి ప్రక్కనే ఉన్న చాగల్నాడులో మంచినీళ్ళకే నిత్యమూ కరువుగా ఉన్నందున కొంచెం ముందో, వెనకో ఆ స్కీమును మూడుకోట్లు ఖర్చయినా సరే ఏలేరు పథకాన్ని అమలు చెయ్యవలసిందనేదే ప్రభుత్వ ధ్యేయమని, రైతుల సంక్షేమం కోసం ప్రజా క్షేమం కోసం ప్రజలు 10 రూపాయలిస్తే ప్రభుత్వం 300 రూపాయలను ప్రజలు 10 కోట్లు ఇస్తే ప్రభుత్వం 300 కోట్ల రూపాయలనూ ఖర్చుపెట్టి దేశాన్ని ఒక మూలనుంచి అభివృద్ధి చేసుకవస్తుంటె, ఒక్కతృణం పన్నులఅధికము యాయనేవంకని సత్యాగ్రహాలుచేస్తారట? దేనికి ఈ సత్యాగ్రహం ? మే మేమన్యాయాలూ, దుర్మార్గాలూ చేస్తున్నామనా ? ఎందుకి సత్యాగ్రహాలు? దేశాన్ని బాగుచేసుకునేందుకు కొంచెం ఖర్చు భరించుకోవాలి. గత పది సంవత్సరాలనుంచి ఆంధ్రప్రజలు ఎవ రేం చెప్పినా వారిమాట వినక ప్రభుత్వంతో బాగానేసహకరిస్తున్నారని అనవసర ఆందోళనలు, ప్రసంగాలు, సత్యాగ్రహాలూ కట్టిపెట్టి క్రమ శిక్షణతో ఐకమత్యంతో ప్రజలు వ్యవహరిస్తే రాబోయే పది సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి పల్లెకీ విద్యుచ్ఛక్తి వచ్చేయ్యడమేకాక ఆంధ్రప్రదేశ్ అంతటి సమగ్రంగా తాము అభివృద్ధి చేస్తామనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి వాక్కు ఏక్కాణించారు.

ప్రారంభోత్సవంచేస్తూ, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి యిలా ప్రసంగించారు.

"పదవులకై ప్రయత్నించి విఫలులైనవారూ 'బిజి పాలిటిషియన్లు' 'డీఫీటెడ్ పీపుల్లూ' నాపై ఏ ఏడెండ్లక్రితమో గుసగుసలా దుష్ప్రచారాలా చేస్తే ఎవరైన నమ్మేవారేమోకాని, ఇప్పుడు గత 10 సంవత్సరాలనుంచి ప్రజాప్రతినిధిగా ఉండి, నేచేస్తున్న కార్యక్రమాలను చూస్తున్నవా రెవరూ నమ్మరు. నిజానికి నేనేమీ ఇప్పుడు అవి పట్టించుకోవడం లేదు. నే నిప్పుడు ఎంతసేపూ భారతదేశం పరిస్థితి ఏమవుతుంది ? అనే ఆలోచిస్తున్నాను. నెహ్రూ ఆరోగ్యం దెబ్బతింది. ఇప్పుడు బాగానేఉం దనుకోండి, ఎంతసేప భారతదేశానికి ఆయన చేశారో నిర్విరామంగా అదే నేను ఆలోచిస్తాను. ఒరిస్సా—ఆంధ్ర మద్రాసు—ఆంధ్ర, మైసూరు — ఆంధ్రలకు ఉన్న గొడవలను తగ్గించి దేశంలో అన్ని రాష్ట్రం ప్రజలు సుఖశాంతులతో ఉండాలనే నేను కోరుకుంటాను. చాలాభాగం యితర రాష్ట్రాలవారితో మన వైమనస్యం తగ్గేట్లు చేశాను. ఆంధ్రులు స్వార్థపరులు కారని రుజువు చెయ్యడానికై మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలవారిని ఆంధ్రలోని నదులనీరు వారికి కావలసింది తీసుకొమ్మంటున్నాను. రాష్ట్రాలు అన్నీ ఐకమత్యంగా ఉంటే దేశాభివృద్ధి జరిగినట్లు. కీచులాటలతోఉంటే జరగదు. అలాగే రాష్ట్రంలోని జిల్లాలన్నీ, సఖ్యత, ఐకమత్యంగా ఉండి, సమగ్రమైన రాష్ట్రాభివృద్ధిని సాధించాలేగానిఒజిల్లాలకుఎక్కువ ఖర్చుపెట్టారు.ఈజిల్లాకువీమీఖర్చుచెయ్యలేదు. అనే సంకుచితభావా లుండకూడదు.

"తూర్పు గోదావరి జిల్లాకు సంజీవరెడ్డి ఏమీ చెయ్యడం లేదనే దుష్ప్రచారాలకు నే భయపడేవాడినయితే 30 సంవత్సరాలు రాజకీయాలలో ఉండేవాడినే కాను.

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఈపథకం అమలుకు కృషిచేసిన ఇంజనీర్లనూ, పనివారలనూ ప్రశంసించారు. ఇచట పనిపాటలు చేసిన 12 మంది పనివారికి(అందులో 4మంది ఆడవారు), నూతనవస్త్రా లిచ్చారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీపి. ఎఫ్. మోసెస్ -జూనియర్ ఇంజనీరు శ్రీ బి. వి. ఎస్. రామారావుగార్లు ఈ పథకాన్ని నిర్మాణాన్నిగూర్చి ప్రసంగించారు.

సూపరింటెండింగ్ యింజనీరు శ్రీ టి. సి. కృష్ణారావు వందన సమర్పణ చేశారు.

అనంతరం సీతానగరం శాసనసభ్యుడు శ్రీ కాంద్రు వీరన్న మంత్రులకు తదితర అతిధులకు సీతానగరం హైస్కూలులో విందుచేశారు.

ప్రధానిబాధ్యతలనుండి నెహ్రూని విముక్తుని చేయాలట

శ్రీ లోహియా సూచన

అహమ్మదాబాద్, జనవరి 15:— శ్రీ నెహ్రూ అస్వస్థతతో వున్నందున ప్రధాని పదవి బాధ్యతలనుండి ఆయనను విముక్తి చేయడం క్షేమకరమని సోషలిస్టునాయకుడు శ్రీ లోహియా నిన్న యిక్కడ సూచించారు. ప్రధాని బాధ్యతల నుండి శ్రీ నెహ్రూను విడుదల చేయడం ఆటు దేశానికి ఆయనకు కూడా క్షేమకరమని శ్రీ లోహియా సెలవిచ్చారు.

ప్రధాని పదవిలో శ్రీ నెహ్రూను వుంచడం ద్వారా శారీరకంగా ఆయనను "నాశనం చేయడానికి" కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని శ్రీ లోహియా ఈ సందర్భంలో ఆరోపించారు. శ్రీ నెహ్రూ విషయంలో ఎట్టి సూచన చేయకుండా అందరు మవునం వహిస్తున్నారని, తాను ఈ సందర్భంలో బాహాటంగా ఈ సూచన చేయదలచానని శ్రీ లోహియా అన్నారు. దేశంలో వున్నపరిస్థితి "మొగల్ చక్రవర్తులు చివరరోజులతో" పోలిస్తు నాయకుడు పోల్చాడు. కలకత్తా అల్లర్లను ప్రస్తావించి, ఇండియా, పాకిస్తాన్ రెండు దేశాలు కూడా దీనికి బాధ్యత వహించవలసి వుంటుందని ఆరోపించారు.

రెండవ బాండుంగ్ సభకై ఇండోనీసియా, చైనా ప్రయత్నాలు

తటస్థరాజ్యాలసభకు ముందుగా జరపడానికి ఎత్తు

కయిరో, జనవరి 13:— తటస్థ రాజ్యాల మహాసభకు ముందుగానే రెండవ బాండుంగ్ సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి ఇండోనీసియా, చైనా దేశాలు తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నవని విశ్వసనీయమైనదొత్యవర్గాలద్వారాతెలుస్తున్నది.

బాండుంగ్ సమావేశాన్ని ఏర్పాటు చేయుటకు ఇండోనీసియా అనేకదేశాలను సమ్మతింపచేసింది. ఇది యిలా వుండగా, చైనా ప్రధాని చౌ ఎన్—లై ఆఫ్రికన్ దేశాలలో పర్యటిస్తూ ఆదేశాలను తనవైపు ఆకర్షించడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు.

నైజీరియాతో సహ అనేక ఆఫ్రికన్ దేశాలను బాండుంగ్ సమావేశం విషయమై ఆదేశాల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది.

బాండుంగ్ సమావేశం ఏర్పాటు చేయడానికి ఇది సరియైన సమయం దని అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం ఇప్పటికే భావిస్తున్నది. బెల్‌గ్రేడ్‌లో గత సంవత్సరం జరిగిన తటస్థ రాజ్యాల మహాసభ పద్ధతిలో సమావేశాన్ని ఏర్పరచాలని ఇండియా, సింహళం, యుగోస్లావియా, అరబ్ రిపబ్లిక్ మొదలైన దేశాలు భావిస్తున్నాయి.

హైదరాబాద్, జనవరి 13:— అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవం జనవరి 23న ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో ప్రారంభమయి నాలుగు రోజులపాటుసాగుతుంది.

హంగరీలోని సోవియెట్ సైన్యం

ఉపసంహరించాలనే ప్రతిపాదన

లండన్, జనవరి 15:— హంగరీనుండి సోవియెట్ సాయుధబలాల ఉపసంహరణపై రష్యన్ నాయకులమధ్య వాదోపవాదాలు కొనసాగుతున్న సూచనలు కనిపిస్తున్నవని పాశ్చాత్య వర్గాలవారు భావిస్తున్నారు. ప్రస్తుతం హంగరీలో 60 వేల సోవియెట్ సైనికులు వున్నారు.

1956 లో తిరుగుబాటు వచ్చినప్పుడు హంగరీలో సోవియెట్ సాయుధ బలాల సంఖ్య గరిష్ఠస్థాయి నందుకొన్నది. అప్పటినుండి రష్యన్ సైన్యాల ఉపసంహరణ క్రమేణా కొనసాగుతూనే వుంది. 1958 లో పెద్దఎత్తున సోవియెట్ బలాల ఉపసంహరణ జరిగింది.

ప్రస్తుతం హంగరీనుండి తమ సైన్యాన్ని తగ్గించి వేయడంపట్ల సోవియెట్ నాయకులు అనుకూలంగా వున్నారు. మాస్కోలోని సైనిక వర్గాలు ఈ సూచనకు వ్యతిరేకమని వార్తలు వస్తున్నాయి. హంగరీలోని సోవియెట్ సైనికాధికారులను బదిలీచేసి వారి స్థానంలో యువకులను నియమించారని కూడా తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్ కు అదనపు పోలీసు దళాలు

న్యూఢిల్లీ, జనవరి 13:— పశ్చిమ బెంగాల్‌లో అల్లర్లు జరుగుతున్న ప్రాంతాలలోశాంతి భద్రతల పరిరక్షణకై ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ నుంచి పోలీసు దళాలను పంపడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

మహారాష్ట్రకు కావలసిన నీరంతా యివ్వాలట

అప్పుడే నదీజలాల వివాదం పరిష్కారం కాగలదని శ్రీ నాయక్ ప్రకటన

బొంబాయి, జనవరి 15:—

కృష్ణా-గోదావరి నదీజలాల విషయంలో అంతర్రాష్ట్రీయంగావున్న తగాదా త్వరలోనే పరిష్కరింపబడగలదనే ఆశాభావాన్ని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. నాయక్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఈ తగాదా బహుకాలంగా వుంటూ వున్నదని, కేంద్ర ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసిందని, తనకన్న ముందు మహారాష్ట్ర ముఖ్యమంత్రులుగా వున్న ఇరువురు వ్యక్తులు సూచించిన పరిష్కార మార్గాలు ఏఫలం అయినాయనీ శ్రీ నాయక్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో వివరించారు.

మహారాష్ట్రకు వ్యవసాయానికి కావలసిన నీటినీ విద్యుచ్ఛక్తినీ ఇస్తామని హామీ ఇచ్చిన ట్లయితే పడమరవైపుకు కృష్ణానదీ జలాలను మళ్లించమని తాము పట్టుబట్టబోమని ఆయన అన్నారు.

కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుతో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇటీవల ఈ సమస్యను చర్చించి జాగ్రత్తగాపరిశీలించమని రెండు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేసినట్లుగా శ్రీ నాయక్ తెలియజేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని కొయినా ప్రాజెక్టుద్వారా అభివృద్ధిచేసేందుకు నదీజలాలను పశ్చిమానికి మళ్లించమని ప్రతిపాదించింది.

కొత్త ప్రతిపాదనలు ఇవి: (ఎ) మహారాష్ట్ర సరిహద్దుల అవతలనుంచి విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడం. (బి) ఈ తగాదాలో భాగస్వాములైనఆంధ్రప్రదేశ్,మైసూరురాష్ట్రాలు మహారాష్ట్రలో ధర్మల్, లేదా అణుశక్తితో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసేందుకు అవసరమైన ఖర్చును భరించాలి.

డాక్టర్ కె. ఎల్. రావు మహారాష్ట్రకు కావలసిన నీరు ఇవ్వబడుతుందని హామీ ఇచ్చారు. మహారాష్ట్రకు 400 టి. ఎం. సి. ల నీరు హాఫీజ్‌మహ్మద్ ఇబ్రహీం తయారుచేసిన సూత్రంప్రకారం 'సాధ్యం అయిన నీటిపారుదల ప్రాజెక్టుల'కు అవసరం కాగలవులని శ్రీ నాయక్ అన్నారు.

"ఈ విషయాలు ఒక సమావేశంలోగాని, ఒప్పందంద్వారాగాని తేలినట్లయితే నాకు ఎవరితోనూ తగాదా పెరడవలసిన పని లేదు అని శ్రీ నాయక్ అన్నారు.

సప్తమ నౌకాదళం ప్రవేశానికి నిరసన

కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం తీర్మానం

న్యూఢిల్లీ, జనవరి 13.— హిందూమహాసముద్రంలో అమెరికా సప్తమ నౌకాదళం ప్రవేశించే ప్రతిపాదనపట్ల భారత ప్రభుత్వం నిరసన తెలియచేయాలని కోరుతూ నేడిచ్చట కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం తీర్మానించింది.

శాంతి స్వాతంత్ర్యాలకోసం నిలబడిన మహత్తరదేశమైన ఇండియా ఇట్టి వైఖరిని అనుసరించాలని ప్రజలు వాంఛిస్తున్నారని తీర్మానం పేర్కొన్నది.

చైనాతో వాణిజ్య సాంస్కృతిక సంబంధాలు

అవసరమని కెనడా విదేశాంగమంత్రి ప్రకటన

అట్టావా, జనవరి 13:— చైనాతోను, ఇతరకమ్యూనిస్టురాజ్యాలతోను వాణిజ్య,సాంస్కృతిక సంబంధాలను అభివృద్ధిపరచడం వాంఛనీయమని తాము భావిస్తున్నట్లు కెనడా విదేశాంగమంత్రి పాల్‌మార్టిన్‌నేడు ప్రకటించారు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ఆసియాలో కాని, మరెక్కడ అయినా కమ్యూనిస్టు దేశాన్ని ఏకాకిగా చేయడంవల్ల ప్రమాదాలు కలవన్న సంగతిని గుర్తించాలని మార్టిన్ అన్నారు.

పెకింగ్‌లో కెనడాకు చెందిన వార్తాసంస్థ కార్యాలయాన్ని ఏర్పరచడం మంచిదని ఈ సందర్భంలో మార్టిన్ సూచించారు.

మెడికల్ రిజిస్ట్రేషన్
కొద్ది సమయం మాత్రమే గలదు.
GOVT. OF WEST BENGAL మెడికల్ రిజిస్ట్రేషన్, మా ద్వారా సులభంగా పొందు ర్పాట్లు గలవు. వివరములకు రు. 2/- పంపండి.
డా॥ డి. హనుమంతరావు, ఆర్. ఎం. పి. 1767, మహంకాళీ స్ట్రీటు, సికింద్రాబాద్.

మోటారిస్టులు
హాయిగా పయనించుటకు
KAP AUTO-PARTS
కే ఏ పి మోటార్ భాగములు
A-3.

ఉన్మాద చికిత్స
ఒక రోజు మందు వెల రు. ...
పది రోజుల మందు వెల రు. 25/—
ఆయిల్ వెల రు. 8/—
రాజవైద్య పం. మనోహర్‌లాల్ మిశ్రా
హాస్పైనియలం, ఉస్మాద్ చికిత్సాలయం,
చౌక్ మైదాన్ ఖాన్, దారుషిఫా
హైదరాబాద్—ఆం. ప్ర.

శాంతముగా ప్రాఉతున్నది
శాంతమైన నది



ఎండ మండే మిట్ట మధ్యాహ్నములో బీద గొల్లవాడు పశువులకు నీరు పెట్టును. వాని జీవితము ... యిచ్చు తింది. నీళ్ళు, ఇల్లు, కుటుంబము ... కోరడు.

భారతదేశపు గ్రామస్థులు దేశానికి వెన్నెముక వంటివారు. శ్రమపడు వీరు వినయము సరళపు స్వభావముతోకూడిన వారౌదురు.

దేశమంతయు అనేక శాఖలుగల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వీరికి సేవచేయుటకు గర్వపడుతోంది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారతదేశపు ప్రముఖ బ్యాంకు

TEL. SISTA'S-SB-61A

సంగ్రహ ప్రకటనలు

అప్పులు

మేము తాకట్టు లేకుండా వెలసరి వాయిదాలతో తీర్చుదగునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయండి
CITIZEN TRADERS (A.P), BOMBAY-54.

పుస్తకములు

స్వయం శ్రమలను స్థాపించండి. 300 జపనీస్ గృహపరిశ్రమల పుస్తకం చదవండి. ధర రు 10.
K. MANUBHAI & CO., Anand (S.G.)

వైద్యము

ఉబ్బసం మందు

దీక్షార్లు చిత్రకూట కొండ మూలిక 28—1—64. పూర్ణిమనాడు శైలపాయనం (క్షీరం)తో తీసికొంటే ఉబ్బసం. రొమ్మునడికం దగ్గు, పూసిరాడకపోవటం మొదలైనవి నివారణ నుగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O., Chitrakot, U.P.

పుస్తకములు, స్టేషనరీ

విద్యార్థులకు పోటుబుక్కులు, ఆటల్లసు (ఆకర్షణీయమైన డిజైన్లలో — సరసమైన ధరలు)
వివరములకు: Subbanna Trading Corporation, New Road, Sivakasi.

టెండరు నోటీసు

పెద్దాపురం పంచాయతీ

పెద్దాపురం పంచాయతీ సమితి యాజమాన్యము క్రింది ఆసుపత్రులకు కావలసిన మందులు వగైరా 1963—64 సం.రం. లో పెద్దాపురం పంచాయతీ సమితి ఆఫీసువద్ద వప్పలు చేయుటకు సీలువేసిన టెండర్లు పిలువబడుచున్నవి.

సదరు టెండర్లు ది. 30—1—64 తేదీ సాయంత్రం 4 గం. ల వరకు తీసుకొనబడి, గం. 4—30 లకు బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరు గారిచేగాని, వారి అధికారము పొందిన మరి యొకరిచేగాని తెరువబడును. సదరు టెండరు షెడ్యూలు వివరములు ఒకరూపాయి పెద్దాపురం పంచాయతీ సమితి నిధికి చెల్లించి పొందవచ్చును.

వి. గోపాలరావు,
బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరు, పెద్దాపురం.

ప్రకటన

వరంగల్ ప్రిన్సిపల్ డి॥ మున్సిఫ్‌కోర్టులో

O.S. No. 156/63

వాది:— ఓరుగంటి సంపత్కుమార్,

ప్రతివాదులు : 1. కొంకిపర్తి వెంకటనరసింహారావు, వ. వంగయ్య, వ్యాపారము . జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా.
2. ఓరుగంటి వెంకటేశ్వర్లు వ. గోపాలం, వ్యాపారం, వరంగల్.
3. ఓరుగంటి లక్ష్మీనారాయణ వ. గోపాలం, వ్యాపారం, వరంగల్.

పై నెంబరులో ప్రతివాదులకు దావాసమన్సుల నిమిత్తం 27—1—64 తేదీకి వాయిదా వేసినారు. ప్రతివాదులకు యీ దావాలో ఆక్షేపణలు వున్నయెడల సదరు తేదీ పగలు 11 గం. లకు పై కోర్టువారి ఎదుట హాజరై తెలియపరచుకొనవలెను. లేనియెడల పరోక్షముగా కేసు విచారించి తీర్మానించబడును. కాన యిందు మూలముగా ప్రచురణ చేయడమైనది.

కె. లింగమూర్తి,
వాది అడ్వకేటు.

అమ్మకము

ఇంగ్లీషు హెవీడ్యూటీ, లేతు 6½ అ. ఎంచి కండిషన్‌లో యున్నది. కావలసినవారు సంప్రదించవచ్చును.

శ్రీ జానకి ఇంజనీరింగ్ వర్క్సు,
రాజంపేట, కడపజిల్లా.

ప్రకటన

నాగులపాలెం పంచాయతీ

గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకా, నాగులపాలెం పంచాయతీకి ఈ క్రింద తెల్పిన సైజులగల సిమెంటు తూములను సప్లై చేయుటకు గవర్నమెంటు అప్రూవల్ పొందిన కంపెనీలనుండి 1—2—64 తేదీ సాయంత్రం 4 గంటలవరకు సీలువేసిన కొటేషన్లు కోరబడుతున్నవి. ఈ కొటేషనుతోబాటు రు. 25 లు (యిరువదియైదు రూపాయలు) డిపాజిట్టు చెల్లించవలయును. ఒదేతేదీన సాయంత్రము 4 గం. 30 ని మిషములకు ఈ పంచాయతీ ప్రెసిడెంటుగారిచేగాని, లేక వారి అనుమతి పొందినవారిచేగాని సీలువేసిన కొటేషనులు తెరువబడును.

నెం.	సైజు డయామీటరు పొడవు		కావలసిన మొత్తం
1.	2 అడుగులు	6 అడుగులు	5
2.	1 న్నర అడుగులు	6 అడుగులు	10
3.	1 అడుగు	6 అడుగులు	15

(సం. దూలిపలి వెంకటేశ్వర్లు,
ప్రెసిడెంటు, నాగులపాలెం పంచాయతీ

టెండరు నోటీసు

చంద్రగిరితాలూకా, పాకాల పంచాయతీలో ఈ దిగువ పదహారించిన పనులు చేయుటకు గాను పంచాయతీ కార్యనిర్వాహకోద్యోగిచేగాని లేక వారివలన అధికారముపొందినవారిచేగాని ది. 20—1—64 తేదీ సాయంత్రము 4 గం. ల వరకు సీలువేయబడిన టెండర్లు తీసుకొనబడి అదేరోజు సాయంత్రము 5 గంటలకు హాజరైయున్న టెండరుదార్ల సమక్షములో తెరువబడును. వివరములు ఆఫీసు పనివేయు కాలములో తెలుసుకోవచ్చును.

నెం.	పనుల వివరము	ఎస్టిమేటు మొత్తం రు.	చెల్లించవలసిన ధరావత్తు రు.
1.	స్లాటరు హౌసు కట్టుపని	3400	170
2.	వారపుసంతలో మార్కెట్ కంపౌండుగోడ కట్టుపనికి	3700	185
3.	బజారువీధికి తారు రోడ్డు చేయుపనికి	2830	141
4.	జిల్లాపరిషత్ హైస్కూలు ప్రక్కపోవు వీధికి ''	1350	67.50
5.	సత్యమ్మగుడివీధి సందుకు మెటలింగు తారురోడ్డు చేయుట	440	22.00
6.	కొత్తకోట రోడ్డులో పడమరతట్టు డ్రైనేజికాల్వ రిమాడలింగుపనికి	1800	90.00
7.	కొత్తకోట రోడ్డులో తూర్పుతట్టు డ్రైయినేజికాల్వ రిమాడలింగు పనికి	1870	93.50
8.	కొత్తకోట రోడ్డులో పడమరతట్టు పోస్టాఫీసు మొదలు డ్రెయినేజికాల్వ రిమాడలింగు పనికి	1370	68.50

(సం.) యం. లక్ష్మయ్యనాయుడు,
ప్రెసిడెంట్, మరియు, ఇ. ఒ., ఇన్‌ఛార్జి
పాకాల పంచాయతీ

పాకాల పంచాయతీ ఆఫీసు ది. 2—1—64.

పంచాయతీ సమితి కార్యాలయము - రంగంపేట

చిట్ టెండరు నోటీసు

తూర్పుగోదావరిజిల్లా రంగంపేట పంచాయతీ సమితిలో యీ దిగువ కనపరచిన పనులకు సీలువేసిన టెండర్లు నియమితమైన ఫారములో తూర్పుగోదావరి జిల్లా పరిషత్తులో రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్ల వద్దనుండి, రంగంపేట పంచాయతీ సమితి బ్లాకుడెవలెప్‌మెంటు ఆఫీసరుచే ది. 31—1—64 తేదీ సాయంత్రం 4 గంటలవరకు వారి ఆఫీసులో స్వీకరించబడి, అదేరోజున సాయంత్రము గం. 4—30 ని.లకు టెండరుదార్లుగాని, వారి ఏజంట్లుగాని హాజరుయున్నవారి సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు వేయదలచినవారలకు టెండరు షెడ్యూలు ఫారములు రంగంపేట పంచాయతీ సమితి ఆఫీసులో ది. 24—1—64 నుండి 30—1—64 వరకు ఆఫీసు పనిచేయు కాలమున పనికి ఎదురుగా చూపబడిన టెండరు షెడ్యూలు ఖరీదు, రంగంపేట పంచాయతీ సమితి ఫండ్సుకు, స్టేటుబ్యాంకులో జమకట్టి సదరు చలానుతోసహా దరఖాస్తు దాఖలుచేసి పొందవచ్చును. సదరు సొమ్ము ఎట్టిపరిస్థితులంలోను వాపసు యివ్వబడదు.

ఎ. టెండరు పిలువబడు తేదీ ఏ కారణముచేతగాని గవర్నమెంటువారిచే శలవు దినముగ పరిగణింపబడినయడల మరుచటిరోజున అదేవేళ మునకు టెండర్లు తీసుకొనబడును.

బి. ఏవిధమైన కారణములు తెలియజేయకుండగనే కొన్ని టెండర్లుగాని, అన్ని టెండర్లు గాని రద్దుచేయు అధికారము బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరు కలిగియుండును. టెండరుదార్లు తెలియజేయు రేట్లు అన్నియూ, రూపాయలలోను, నయాపైసలలోను వ్రాతమూలకముగాను, అంకెలలోను వేయవలెను.

సి. ఇన్‌కంటాక్సు లేక సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు తప్పక జతపర్చవలెను. ప్రతి పనికి ప్రథమ ధరావత్తుసొమ్ము కట్టి చలానా టెండర్లుతో జతపరచి వేర్వేరు కవర్లలో పెట్టి పని పేరు కవరుపై వ్రాసి దాఖలుచేయవలెను. బ్యాంకు డ్రాఫ్టులు, క్యాషురూపములో ధరావతు సొమ్ము ఎట్టిపరిస్థితులలోను తీసుకొనబడవు.

వ. నం.	పనిపేరు	టెండరు డాక్యుమెంటుఖరీదు	ప్రథమ ధరావత్తు సొమ్ము	పనిపూర్తిచేయుటకు కాలం	కాంట్రాక్టు వివరం
1.	స్పెషల్ రిపేర్సు టు రంగంపేట — దొడ్డిగుంట రోడ్డు మైలు 2/3 నుండి 4/3 వరకు ఎస్టిమేటు మొత్తం రు. 10,600—	రు. 5—10	రు. 265—00	31—3—'64	శెడ్యూల్ పద్ధతి
2.	స్పెషల్ రిపేర్సు టు రంగంపేట —గండేపల్లి రోడ్డు మైలు 1/2 నుండి 4/1 వరకు ఎస్టిమేటు మొత్తం. రు. 17,500—	5—10	438—00	31—3—'64	డిట్టో.

[సం] గొడవర్తి సుబ్బారావు.
బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరు, రంగంపేట, తూ. గో. జిల్లా.

బరంపురంలో శ్రీ స్వామి లింగస్వామికి సన్మానం

బరంపురం, జనవరి 13:— బరంపురంలోని బాపురం పస్తుమిలటరీస్టేషనులో చాంద్రోజులుగా శ్రీ స్వామి లింగస్వామిగారు కొనసాగిస్తున్న యదార్థకాలజ్ఞాన శ్రవణం జనవరి అయిదవ తేదీన పూర్తి అయింది. ఆరోజురాత్రి ఎనిమిది స్వరగంటలకు వేలాది దీపములను వెలిగించి అఖండ దీపదర్శనం చేయించిరి. చివరిరోజున వేలాది ప్రజలు ఉత్సవంలో పాల్గొన్నారు.

జనవరి ఏడవతేదీన బాపురం ప్రముఖులు శ్రీ స్వామి లింగస్వామిజీకి అయిదువందలపద హారురూపాయలు యిచ్చి సన్మానం జరిపించారు. ఈ సన్మానమును ఏర్పాటుచేసిన కమిటీకి చెందిన శ్రీయుతులు రామమూర్తి, రామలింగపట్నాయక్‌గారు ఈ డబ్బును సమర్పించి స్వామిజీని పూలమాలలతో అలంకరించారు. శ్రీ బి. కృష్ణమూర్తి పట్నాయక్ ప్రసంగించారు. ఆ సమయమున బాపురం అకులనీధి వాస్తవ్యులు శ్రీ గొన్నాబత్తుల కామేశ్వరరావుగారు 20 తులముల వెండినందిని పూజాభిషేకములతో సమర్పించారు.

శిల్పసిద్ధాంతులు శ్రీ బైటారు సీపద్రాచార్యులవారు, శ్రీ స్వామిజీ లింగస్వామి ప్రసంగించారు.

బరంపురంలో వేంచేసిన శ్రీ నీలకంఠేశ్వరు నిపై శ్రీ స్వామి లింగస్వామి రచించిన నక్షత్ర మాల అనుగ్రంధమును మార్మాపేటవాస్తవ్యులు శ్రీ వ్యాయసతి వెంకటేశ్వరులు లచ్చాత్తించి నిభాసుఖమును సమర్పించారు. ఈ సందర్భమున కౌన్సిలర్ శ్రీ నరసింహమూర్తి లర్ధ్యమాటపదహార్లు సమర్పించారు.

అభివృద్ధి పనులకు రు. 90 వేలు మంజూరు

కొయ్యలగూడెం, జనవరి 12:— కొయ్యలగూడెం పంచాయతీ సమితి స్థాయీ సంఘం సమావేశాలు శ్రీ పోతన అప్పారావు (సమితి అధ్యక్షుడు) అధ్యక్షతను జరిగాయి. శ్రీ సుంకర దశరథరామయ్య (బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసరు, వ్యవసాయ) రంగాలలో సాధించిన అభివృద్ధిని వివరించారు. వ్యవసాయ అభివృద్ధికి 40 వేల రూపాయలను, రహదారులు నిమిత్తం 50 వేల యలను మంజూరు చేశారు.

గోపాలపురం సమితి

ఇచ్చటకు ఎనిమిది మైళ్ళదూరంలో ఉన్న గోపాలపురం సమితి అధిక-ఆహార ఉత్పత్తికిగాను బాపులకు నిమిత్తం రైతులకు 44 వేల రూపాయలు మంజూరు చేసినట్టు శ్రీ పి. భద్రాచలం (బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు) తెలియజేశారు.

గోపాలపురం సమితికి హోంమంత్రి అభినందన

కొయ్యలగూడెం, జనవరి 13:— శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ (హోంమంత్రి) గోపాలపురం సమితి సందర్భమున శ్రీ బి. జె. వి. రమణారెడ్డి (జమిందారు) అధ్యక్షతను బెనిఫిట్ విందు జరిగింది.

మంత్రి అభివృద్ధి కార్యక్రమాలను గురించి సంభాషించారు.

సభకు శ్రీ వెంకట రమణారెడ్డి (జిల్లాపోలీసు సూపరింటెంటు), శ్రీ పి. భద్రాచలం (బి.డి.ఓ), శ్రీ పులకంటి వెంకట రమణారెడ్డి (మునసబు) పలువురు అధికారులు అనధికారులు కూడా వచ్చారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

అడ్వర్‌టైజ్‌మెంట్ నం. (33) 1963-64

ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ అండ్ స్టాటిస్టికల్ సబార్డినేట్ సర్వీసులో డైరెక్టు రిక్రూటమెంటు ద్వారా భర్తీచేయబడు దిగువ ఉద్యోగములకు నియామకం నిమిత్తం 13—2—64 సా. 5 గం. వరకు దరఖాస్తులు కోరబడుతున్నవి.

ఉద్యోగం పేరు		జీతం స్కేలు	ఉద్యోగముల ఖాళీలు
1. సీనియర్ ఇన్‌వెస్టిగేటర్సు	రు.	180—7 స్వర—210—10—320	16
2. జూనియర్ ఇన్‌వెస్టిగేటర్స్	రు.	125—5—150—7 స్వర— 180	60
3. జూనియర్ కంప్యూటర్స్	రు.	80—4—100—5—150	4

అర్హతలు: (1) సీనియర్ ఇన్వెస్టిగేటర్సు: ఎం. ఏ., ఎం. కాం., ఎం. ఎస్‌సి., బి. ఏ., (ఆనర్సు), బి. ఎస్‌సి. (ఆనర్సు), లేద బి.కాం, (ఆనర్సు), డిగ్రీ, లేదా సెకండ్‌క్లాస్ బి. ఏ., బి. ఎస్. సి., లేదా స్టాటిస్టిక్సు, లెక్కలు, ఎకనమిక్సులో బి. కాం డిగ్రీ, లేదా యూనివర్శిటీలో కామర్సు, లేదా వాటికి సమానమైన అర్హత **(2) జూనియర్ కంప్యూటర్:** బి.ఏ.,బి.ఎస్‌సి., లేదా స్టాటిస్టిక్సు, లెక్కలు, ఎకనమిక్సులో బి. కాం. డిగ్రీ, లేదా యూనివర్శిటీలో కామర్సు లేదా వాటికి సమానమైన అర్హత.

వయస్సు: **(1) సీనియర్ ఇన్వెస్టిగేటర్సు**—1—7—64 నాటికి 18 సం. పైన, 30 సం. లోపు.

2. జూనియర్ ఇన్వెస్టిగేటర్సు: జూనియర్ కంప్యూటర్సు. 1—7—64 తేదీకి 18 సం. పైన 2

నిర్ణీత వయఃపరిమితిలో సడలింపు ఇవ్వబడిన వ్యక్తుల తరగతులు కమిషన్‌వారి "Instructions, etc, to candidates" లో నిర్దేశింపబడినవి.

రుసుము: చెల్లించవలసిన రుసుము రు. 10. యుద్ధం సర్వీసు (ఐ. ఎన్. ఏ. ఉద్యోగులు సహా), చేసినవారు, షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు, వెనుకబడిన తరగతులకు, ఏజెన్సీ ఏరియాలలోని ఆనాది జాతులకు చెందిన అభ్యర్థులు రుసుము చెల్లింప నవసరం లేదు.

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారము, హైదరాబాద్—దక్కన్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ సెక్రటరీనుంచి పొందవచ్చును. ఇందుకుగాను ఉద్యోగం పేరు తెలుపుతూ, లిఖిత పూర్వకముగా రిక్విజిషన్ పంపవలెను. స్వంత అడ్రసు వ్రాసి 20 న. పై. పోస్టేజి అంటించిన 25×10 సె. మీ. సైజు కవరున్నూ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అసిస్టెంట్ సెక్రెటరీకి చెల్లింపబడేటట్లు 50. న. పై. కు క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరున్నూ రిక్విజిషనుకు జతపరచి పంపవలెను. సరైన ఫారములోలేని రిక్విజిషన్లు గమనింపబడవు.



ఎక్సైడ్ బ్యాటరీలు మిగతావి ఆగిపోయిన తరువాత కూడా పనిచేస్తూనే వుంటాయి

ప్రపంచం మొత్తంలో సిల్వర్ ఎక్సైడ్ బ్యాటరీలు అతిశక్తివంతమైనవి. అత్యంత విశ్వసనీయమైనవి. వాటిని తయారు చేసేటప్పుడు ప్రతి ఘట్టంలోను సునిశితంగా పరీక్షలు జరుపబడగలవు.... అందుచేతనే, అవి తిప్పలు పెట్టకుండా చిరకాలం పనిచేయగలవు. సిల్వర్ ఎక్సైడ్ బ్యాటరీలు ప్రతి పేటగల డీలర్ల వద్ద లభించగలవు. అందుచేత అశ్రద్ధ చేయక వెంటనే వాటిని తీసుకోండి. అప్పుడు మిగతావన్నీ ఆగిపోయినప్పటికీ అవి ఇంకా పనిచేస్తూనే వుండగలవు.

సిల్వర్

ఎక్సైడ్

క్లోరైడ్ మరియు ఎక్సైడ్ వారి ఉత్పత్తి

ESSC-44 TE

మీ స్థానిక ఏజంటు:

జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్, మద్రాసు.

బ్రాంచీలు: బెంగుళూరు, కోయంబత్తూరు, సికింద్రాబాద్.

'బ్లీడింగ్ మద్రాస్' వస్త్రాల నిలువలు

ఆంధ్ర సహకార సంఘాల ఆందోళన

(మన విలేఖరి)

నెల్లూరు, జనవరి 11:— ఇక్కడి 'ఎపెక్స్' చేనేత సహకార సంఘాలలో అమ్ముడు కాకుండా మురిగిపోతున్న 'బ్లీడింగ్ మద్రాస్' వస్త్రాలను గురించి జిల్లాలలోని చేనేత సహకార సంఘాలు యిక్కడ సమావేశం జరిపి తమ ఆందోళనను ప్రకటించాయి.

ఈ సరకు నెల్లూరు, చిత్తూరు,గుంటూరు జిల్లాలలో విపరీతంగా మిగిలి పోయాయి.

ప్రభుత్వం యేర్పరచిన చేనేత వస్త్ర రవాణా సంస్థద్వారా యీ నిలువలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

ఈ సమావేశానికి ఆంధ్ర చేనేత సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. జనార్దనరావు అధ్యక్షత వహించారు. మద్రాస్ 'బ్లీడింగు' వస్త్రాలు నాలుగు లక్షల రూపాయల ఖరీదైన సరకు సహకార సంఘాలలో మరొకపదిలక్షల ఖరీదైనది సహకారేతర షాపులలోను నిలువలోవుండిపోయిందని ఆయన వక్కాణించారు.

ఈ సరకు విడుదల కాకపోతే చివరకు అసుఖ పరిణామాలకు తోవతీసి చేనేత పరిశ్రమకే ముప్పు రాగలదని ఆయన ఆందోళన ప్రకటించారు. కాగా యీ చేనేత వస్త్రాల ఎగుమతికే దెబ్బతగల కలదని కూడా ఆయన వాకొన్నారు.

విదేశీల గిరాకీననుసరించి చేనేత వస్త్రాల తయారీ వుంటూ వుండాలని, 'మద్రాస్‌బ్లీడింగ్' వస్త్రాల గిరాకీ విదేశాలలో ఒకేవిధంగా వుండదని శ్రీ యం. మదురనాయగం ఉగ్గడించారు.

చేనేత పరిశ్రమకు రక్షణ అవసరమనీ, మిల్లు వస్త్రాలతో సమానమైన ప్రతిపత్తి చేనేత వస్త్రాలకుకూడా కల్పించడం ఆత్యావశ్యకమనీ ఆయన అన్నారు.

ముందుగా శ్రీ టి. రామకృష్ణయ్య స్వాగతం పలికారు.

చేనేత పరిశ్రమల రాష్ట్ర డైరెక్టరు శ్రీ జోసెఫ్‌రెడ్డి, శ్రీ బి. సూర్యం (బిజినెస్ మేనేజరు, ఆంధ్రచేనేతసంఘం), చీరాల కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లుల చేర్మన్ శ్రీ ప్రగడ కోటయ్య శ్రీ డి. రామకృష్ణరావు (యం. ఎల్. ఏ.) సమావేశంలో పాల్గొన్నారు.

జిల్లా చేనేత కార్మికుల సమావేశం జరిగింది. ప్రజలందరకు బట్టలేందుకు సరిపడే వేతన సౌలభ్యం లేకపోతే 'ప్రజాస్వామ్యం, సోషలిజం' అనేపదాలకే అర్థం వుండదని శ్రీ ప్రగడకోటయ్య అన్నారు.

వస్త్రాల మిల్లులకు లభించే ధరలకే చేనేత కార్మికులకు కూడా నూలు సరఫరా చేయించాలని శ్రీ కోటయ్య ప్రభుత్వాన్ని గట్టిగా అభ్యర్థించి తమ ఆందోళనను యీ సందర్భంలో వ్యక్తం చేశారు.

జిల్లా చేనేత సహకార సంఘాలు నెల్లూరు సెంట్రల్ కోఆపరేటివు బ్యాంకు మాతనాధ్యక్షుడు శ్రీ ఆనం వెంకటరెడ్డికిని, శ్రీ టి. గోపాలకృష్ణయ్య (డైరెక్టరు) కును జిల్లా చేనేత సంఘాల ప్రతినిధులు విందు చేశారు. పలువురు శ్రీ వెంకటరెడ్డిని అభినందించారు.

'కేంద్రం అధిక పన్నులే ఆర్. టి. సి.కి నష్టకారణం'

తెనాలి సభలో విమర్శ

తెనాలి, జనవరి 8:—తెనాలిలోని ఆర్. టి. సి. కార్మికుల సమావేశం బస్సు గ్యారేజిలో గుంటూరు బ్రాంచియూనియన్ కార్యదర్శి శ్రీ జె. సుధాకర్ అధ్యక్షతన జరిగినది.

సభలో ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ మగ్దుం మొహిద్దీన్ మాట్లాడారు.

మనరాష్ట్రంలో బస్సుల కండిషను సరిగా లేనందున ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారనీ, తెనాలి డిపోలో 47 బస్సులున్నప్పటికి అందులో దాదాపు 16 బస్సులు చెడిపోయి ఉన్నట్లు తెలుస్తున్నదని ఆయన అన్నారు. కార్మికులసంఖ్య గూడ ఉండవలసినదానికన్న తక్కువ ఉన్నట్లు లెక్కలనుబట్టి తెలుస్తున్నదన్నారు. అవసరమైన స్పేరు పార్టులు సరైన సమయంలో సప్లయికానందున బస్సులుతిరగక ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు.

బస్సులు సక్రమంగా తిరగక పోవటానికి కార్పొరేషనుదే పూర్తి బాధ్యతఅనీ పర్మనెంటు బస్సుడిపోలు, అవసరమైన స్పేరుపార్టులు,సిబ్బంది సకాలంలో సమకూర్చుకోకుండా బస్సులుజాతీయకరణ చేయుడంవలన వచ్చిన అసౌకర్యమని ఆయన విమర్శించారు.

ప్రైవేటు యజమానులు తమకు నాల్గయిదు బస్సులు మాత్రమే ఉన్నందున వాటి రిపేరు తేలికగా చేయించగలిగేవారనీ, ప్రస్తుతం డిపోలలో బస్సులు కడిగేదానికి నీరు సప్లయి లేదనీ, టాంకులుమాత్రం కట్టిఉంచారనీ, ప్రతి చిన్నవిషయంలోగూడ తగిన జాగ్రత్త తీసుకోనందున బస్సులు త్వరగా చెడిపోతున్నాయని శ్రీ మొహిద్దీన్ విమర్శించారు.

ఆంధ్రప్రభుత్వ బడ్జెట్ 70 కోట్లయితే కార్పొరేషన్ బడ్జెట్ 12 కోట్లున్నది. దీనిలో 13 వేలమంది కార్మికులు పనిచేస్తున్నారు. రోజుకు 6 వేల మైళ్ళకు పైగా బస్సులను త్రిప్పుతూ సంవత్సరానికి 14 లేక 15 కోట్లమంది ప్రజలను అటూ ఇటూ చేరవేయటం జరుగుతున్నది అని కూడా ఆయన వక్కాణించారు.

కార్పొరేషన్‌కు గతసంవత్సరం 36 లక్షలు లాభం వచ్చినది. కాని కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం బస్సులపై అదనంగా పన్ను విధించినందున కోటిరూపాయల నష్టం కనబడుతున్నదనీ, ఈలోటును పూడ్చుటానికి కార్పొరేషన్ వారు తక్కువమంది పనివారితో ప్రస్తుతమున్న బస్సులతోనే పనిచేయించాలని చూస్తున్నారనీ ఆయన విమర్శించారు.

ఒక్క హైదరాబాద్ నగరంలో 240 బస్సులున్నాయనీ, వాటిలో 19 మాత్రం కొత్తవనీ, మిగిలినవి చాలా పాతవని అందులో రోజా కనీసం 30 కి పైగా చెడిపోవటం జరుగుతున్నదనీ ఆయన ఉగ్గడించారు.

రాష్ట్ర కార్యదర్శి శ్రీ వై. వి. రావు గూడ ప్రసంగించారు. (మ. వి.)

"కళారంగంలో రాజకీయాలు తగవు"

శ్రీ పసల సూర్యచంద్రరావు సలహా

తాడేపల్లిగూడెం, జనవరి 7:— "ఇటీవల ఆంధ్రదేశంలో సంగీతం స్థాయి హెచ్చిందని దాక్షిణాత్యులు ప్రశంసించుట ముదావహం. శాస్త్రీయసంగీతం హృదయానందం కలిగిస్తుంది కాని అవిద్యలో పరిచయం అవసరం అని శ్రీ నేదునూరి కృష్ణమూర్తి (ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్) అన్నారు. యిక్కడి సిద్ధిబుద్ధి సమేత శ్రీ విఘ్నేశ్వరస్వామిఆలయప్రాంగణంలో జరుగుతున్న శ్రీ త్యాగరాజ పుత్సవాల సందర్భంగాఆయనకుసన్మానం జరిగింది. పై విధంగా ఆసభలో ఆయన ప్రసంగించి కృతజ్ఞత చెప్పారు.

సభకు శ్రీ పసల సూర్యచంద్రరావు (ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ కార్యదర్శి) అధ్యక్షత వహించారు. కళారంగంలో రాజకీయాలు ప్రవేశించడం సహించరానిదని ఆయన వక్కాణించారు.

సంగీత విద్వాంసులు ఎదిసర ప్రభావాలు అతీతంగా వుండాలని విశ్వకళ్యాణానికి కృషి చేయడం సంగీత విద్వాంసుల కర్తవ్యం అని శ్రీ సూర్యచంద్రరావు వచించారు.

అంతకుముందు శ్రీ సపుడూరి ముసలయ్య సదస్యులకు స్వాగతం చెప్పారు. శ్రీ పి. శివరావు (సర్కిలు యిన్‌స్పెక్టరు) కార్యక్రమం ప్రారంభించారు. శ్రీయుతులు నేదునూరి కృష్ణమూర్తి అన్నవరపురామస్వామి (ఆకాశవాణి) దండమూడి రామమోహనరావు (ఆకాశవాణి, విజయవాడ) లను శ్రీ యాళ్ళబండి తాతారావు పరిచయం చేశారు. శ్రీ పాలేటి వెంకటస్వామి (శివాలయం కమిటీ కార్యదర్శి) శ్రీత్యాగరాజ మందిర నిర్మాణ అవసరాన్ని గురించి ప్రస్తావించారు.

శ్రీ ఈలి ఆంజనేయులు కళాకారులు ముగ్గురకు సన్మానపత్రం సమర్పించి, చందన తాంబూల పురస్సరంగా నూతన వస్త్రాలతో సత్కరించారు. శ్రీ కందుకూరి గంగరాజు కర్రమీద చెక్కిన శ్రీ త్యాగరాజ విగ్రహాన్ని శ్రీ నేదునూరి కృష్ణమూర్తికి బహూకరించారు.

అనంతరం శ్రీయుతులు అన్నవరపు రామస్వామి, దండమూడి రామమోహనరావు, పెమ్మరాజు సూర్యారావు వయొలిన్, మృదంగం, తంబూరాలమీద సహకరించగా శ్రీ నేదునూరికృష్ణమూర్తి సంగీత కచ్చేరి జరిపారు.

య: 7,000లకు దాళ్వా సౌకర్యం రద్దు

పశ్చిమగోదావరి రైతులఆందోళన

తాడేపల్లిగూడెం, జనవరి 12:—ప్రతిసారి రొటేషను పద్ధతిలో వుంటూన్న సుమారు 7,000 యకరాలు పశ్చిమ గోదావరిజిల్లాలోని పొలాలకు దాళవా సాగులేదని ప్రభుత్వం యీమధ్య గెజెటులో ప్రకటించింది.

మామూలుగా దాళవా వుంటుందని, ఆకు పోసుకుని పొలాలన్నీ దమ్ముచేసుకుని వూడ్చుకు సిద్ధంగావున్న తరుణంలో ఈవార్త వ్యవసాయదార్ల పాలిటికి ఆశనిపాతంలా పరిణమించింది. యింతవరకు ఎకరానికి రు 100— పెట్టుబడి పెట్టడం జరిగింది. గణపవరం పంచాయతీ సమితిలోనే యు3,000లవరకుదాళ్వాకుసిద్ధంగా వున్నట్లు తెలుస్తున్నది. గణపవరం, వరదరాజపురం,అర్ధవరం,ముగ్గుర్ల అగ్రహారం,వల్లూరు, వాకపల్లి,వీరేశ్వరపురం, జల్లికాకినాడ గ్రామాలు భూములుయీమార్పువలనబాగాదెబ్బతింటాయి. ఈ ప్రాంతాల రైతులు విపరీత ఆందోళనచెందుతున్నారు.

ఈ విధమయిన చర్యకు కారణం మురుగు కాల్వలు మరమ్మతు చేయుటంఅని విచారించగా తెలిసింది. (మ. వి)

గాంధీ మెమోరియల్ ఆస్పత్రిలో టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీ ప్రారంభం

వరంగల్, జనవరి 12:—స్థానిక మహాత్మాగాంధీమెమోరియల్ ఆస్పత్రిలో 20 లైనులున్న టెలిఫోన్ ఎక్సేంజికి టెలిగ్రాఫుల డివిజనల్ ఇంజనీరు శ్రీ వి. బాలసుబ్రహ్మణ్యం గురువారం ప్రారంభోత్సవంచేశారు. రాష్ట్రంలో టెలికమ్యూనికేషన్ ఎక్స్ఛేంజీలు విరివిగా ప్రారంభం కాగలవని ఆయనఅన్నారు.

ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టరు బి. ధర్మారావు శ్రీ ఎస్. నాగేశ్వరరావు (ఐ.ఎస్.పి), శ్రీ పి. అప్పారావు (ఫోన్ ఇన్‌స్పెక్టరు) సమావేశానికి వచ్చారు. (మ. వి.)

చెరకు కేంద్రానికి కేంద్రాధికారి ప్రశంస

శ్రీ ఎల్. జి. రాజవాడే యలమంచిలి సందర్శన

యలమంచిలి, జనవరి 11:— ఇక్కడి చెరకు ప్రచార క్షేత్రాన్ని మొన్న కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎల్. జి. రాజవాడే (ఐ. సి. ఎస్.) దర్శించారు.

ఇక్కడి క్షేత్రం యెలా నడుస్తుందో చూచి యితర రాష్ట్రాలలో కూడా యిలాంటి క్షేత్రాలను ప్రారంభించడానికి యిక్కడి ఆయనరాక ముఖ్యకారణం.

ఇక్కడి యీ చెరకుక్షేత్రం ఏటికొప్పాక కోఆపరేటివు అగ్రికల్చర్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ సహాయంతో పని చేస్తుంది.

రాష్ట్ర వ్యవసాయ డైరెక్టరు శ్రీ డి. వి. రెడ్డి, చెరకు డిప్యూటీ కమిషనరు (హైదరాబాద్) శ్రీ యం. లక్ష్మీకాంతం కూడా శ్రీ రాజవాడేతో వున్నారు.

ఏటికొప్పాక సహకార చక్కెర ఫ్యాక్టరీ డైరెక్టరు శ్రీ సి.బంగరరాజు, చెరకుఅభివృద్ధి కొఆర్డినేషన్ అధికారి (అనకాపల్లి) శ్రీ ఇ. జగన్నాథరావు, ఆగంతకులకు స్వాగతం చెప్పారు.

ఫారం సూపరింటెండెంట్ శ్రీ జె. వి. వి. సూర్యనారాయణ అభ్యాగతులకు ఫారంలో జరుగుతున్న కార్యకలాపాలను చూపారు.

జరుగుతున్న కార్యకలాపాలను సంయుక్త కార్యదర్శి అభినందించారు.

ఆయుర్వేదబోర్డుసభ్యునికి సన్మానం

విజయవాడ, జనవరి 8:— ఆంధ్ర ఆయుర్వేద బోర్డు సభ్యుడు డాక్టర్ మజ్జి వెంకటరమణయ్య (పాత్రుడు(విశాఖపట్నం)కు ఇక్కడి క్రియాకల్ప ఫార్మసీ అండ్ స్టోర్సు అధ్వర్యంలో సన్మానం జరిగింది. బోర్డు అధ్యక్షుడు డాక్టరు గుర్ల నారాయణరావు సన్మాన సభకు అధ్యక్షత వహించారు.

సన్మానితులను బోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ కవిరాజ మోహనన్ సభకు పరిచయము చేసి ఆయన ఆయుర్వేద సేవను ప్రశంసించి పుష్పమాలాలంకృతులను చేశారు.

శ్రీ రమణయ్య పాత్రుడు తనకు చేసిన సన్మానానికి కృతజ్ఞత చెప్పారు.

డాక్టర్ డి. యల్. నారాయణ శె. వి. ఎస్. అవధానులు, యం. వి. కృష్ణమూర్తి, ఎ. నాగభూషణం మొదలైన వైద్య ప్రముఖులు హాజరైనారు.

రేడియో

శుక్రవారం-జనవరి 17
శక 1885 పుష్య 27

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, పురందరదాస పదగళు,6.55 సూక్తిముక్తావళి:ఖురాన్—ఎ—షెరీఫ్, 7—00 తె. వా., 7—15 గాంధి మార్గము, 7—40 విరామసంగీతం, 7—45 అంబాదాస్ ఆప్టే: ఖయాల్, 8—15 దేశభక్తి గీతాలు, 8—30 వి. లక్ష్మి, 9—00 వాతావరణ సూచన, మధ్యాహ్నము: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వనితావాణి: స్త్రీల కార్యక్రమము, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వశె, 2—20 హైదరాబాద్ బి వశె, సాయంత్రము 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రసుత్తాంశం, 7—00 తె. వా., 7—15 విరహి వృందావన్, 7—30 హైదరాబాద్ బి వశె 7—45 కర్నాటక సంగీతకచేరీ, అరియక్కుడి టి. రామానుజఅయ్యంగార్, 9—30 పురందరదాసు, హరికథ, 10—35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ – బి 89.42 మీ

ఉదయం. 6—30 హైదరాబాద్ ఎ వశె, మధ్యాహ్నము: 12—30 హైదరాబాద్ ఎ వశె, 2—00 వాతావరణసూచన, వి. లక్ష్మి, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వశె, 6—20 గ్రామస్తుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్తుల కార్యక్రమం, 7—30 జయభేరి రూపకం, 7—45 హైదరాబాద్ ఎ వశె, 9—25 విరామసంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వశె, 10—35 వాతావరణ సూచన., ప్రసార సమాప్తి.

విజయవాడ – 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, 1—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా, 7—15 గాంధి మార్గము, 7—40 ఎం. గోపాలాచారి, 8—15 హైదరాబాద్ ఎ వశె, 8—30 హైదరాబాద్ వశె, మధ్యాహ్నము: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్తుల కార్యక్రమం, 7—00

(6 వ కాలం తిరువాయి)

(మిగతా 5 వ కాలంలో)

తె. వా., 7—15 గ్రామస్తుల కార్యక్రమం, 7—30 జయభేరి రూపకం, 7—45 పురందరదాసు వర్ధంతి కచేరి, అరియక్కుడి టి. రామానుజఅయ్యంగార్, 9—25 స్వరలహరి, 9—30 పురందరదాసు కథాకాలక్షేపం, 10—35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—00 గాంధి అంజలి, 8—00 మధురగీతం, మధ్యాహ్నము: 1—00 హిందూస్తానీ సంగీతం, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—40 విరామ సంగీతం, పాఠశాలలకు(తెలుగు),సాయంత్రము: 5—40 కమాలా కైలాసనాథన్,(7—00 నుండి7—30 వరకు షార్ట్ వేవ్‌పైకూడా) 7—45 మద్రాసు బి వశె, 8—55 విరామసంగీతం, 9—00 వాద్యగోష్ఠి, 9—15 కదంబం, (9—30 నుండి 10—30 వరకు షార్ట్‌వేవ్‌పై గూడ) 9—30 పురందరదాసు నాల్గవ శతవార్షికోత్సవము, 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ – బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాసు ఎవశె, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, మధ్యాహ్నము: 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంత్రము: 5—30 పాశ్చాత్య సంగీతం, 6—35 పాఠశాల పిల్లమాళ్, 7—00 తె. వా., 7—15 సంగీత మాల, 7—30జయభేరి (రూపకం),7—45 పురందరదాసు శతవార్షిక వర్ధంతి కచేరి, అరియక్కుడి టి. రామానుజఅయ్యంగార్, 9—40 విరామ సంగీతం, 10—35 ప్రసార సమాప్తి.



జర్మెక్స్

చర్మ వ్యాధులకు

ఎగ్జిమా, ఏనుగు ధురద, తామర, మొటిమలు, ఉడుకు బొబ్బలు, పుండ్లు నివారించగలదు.

లిటిల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు.

బిలియర్డ్స్

మెంథాల్ వేయబడిన

సిగరెట్లు

...శీవి చల్లదనము నిచ్చును

ఫిల్టరులు వుండికాని లేక కాని

తయారుచేయువారు:
డి. మేక్రోపోలో అండ్ కంపెనీ, లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . న్యూఢిల్లీ



ఇదుగో మీకు

కొత్త విధంగా తయారైన

సన్‌లైట్

అధిక కాంతిగా-ఉతుకుతుంది

- కొత్త రూపం మరియు కాగితపు మూత
- కాంతిగాచేసే కొత్త శక్తి

అధిక తెల్లగాను, అధికకాంతిగాను ఉతుకుతుంది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి   S.48.21074



అందరికి

బహుమతులు మరియు ప్రైజులు

ముడీస్ టీ స్టాల్‌లో

ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్, హైదరాబాద్

తప్పక బహుమతిని పొందండి

గృహిణికి ఆనందం కావలసినంత తీరిక గృహంచూస్తే దర్జా, కంటికింపైన సొంపు. భర్తను చూచుకుని గర్విస్తుంది...

తన పట్ల కూడాను డెట్‌తో ఆమె ఉతికిన బట్టల సందర్భంలో కూడా గర్వమే.

డెట్ బట్టలను ఉతుకుటయే గాక...అది వాటిని మెరయుచుండునట్లు శుభ్రపరుస్తుంది.

సవనాగరీకంగా వుండండి.., సగర్వంగా ఉతుకగలిగించేది డెట్-సింథెటిక్ డిటర్జెంట్ !

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి

shilpi som I tel

క్రీడాలోకం

దక్షిణఆఫ్రికా-ఆస్ట్రేలియా క్రికెట్ టెస్టు

సిడ్నీ, జనవరి 13:— ఇచ్చట జరుగుతున్న దక్షిణ ఆఫ్రికా—ఆస్ట్రేలియాలమధ్య మూడవ క్రికెట్‌టెస్టులో, 3 వ రోజు ఆట అఖరు అయ్యేసరికి, ఆస్ట్రేలియా 201 పరుగులు ఎక్కువలో ఉన్నారు. ఇంకా 6 వికెట్లు ఉన్నాయి.

మొదటి ఇన్నింగ్స్‌మీద, దక్షిణఆఫ్రికా 42 పరుగుల ఆధిక్యత సంపాదించారు. బెనా, ఒనీల్, ఫావెల్‌చేరికతో, బలీయమైన ఆస్ట్రేలియన్‌జట్టు మీద వీరు సాధించిన ఆధిక్యతకు ప్రశంసార్హులు.

ఆస్ట్రేలియా 260, 243 (4 వికెట్లకు)
దక్షిణఆఫ్రికా 302 పరుగులు.

వర్షంవల్ల ఈరోజుసాయంత్రం ఆటకొంత పోయింది.

ఆస్ట్రేలియన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్స్‌లో ఎమర్సన్ విజయం

జనవరి, 13:—

ఈ రోజున ఇచ్చట పూర్తయిన ఆస్ట్రేలియన్ టెన్నిస్‌ఛాంపియన్‌షిప్స్‌లో, ఆస్ట్రేలియా మేటి ఆటగాడు ఎమర్సన్ గెల్చాడు. ఫైనల్సులో లింబుల్డన్ ఛాంపియన్‌షిప్స్ ఫైనలిస్ట్, స్టాలీ 6—4, 6—2, 6—3 స్కోరుతో తేలికగా గెల్చాడు.

స్త్రీల సింగిల్సులో స్మిత్, టర్నర్‌ను 6—2, 6—1, స్కోరుతో ఓడించి ఛాంపియన్‌షిప్స్ సాధించింది. ఈమె ఇట్లు చేయుటవరుసగా ఇది ఆయిదవసారి—కొత్త రికార్డును స్థాపించింది

డబుల్స్‌లో స్టాలీ, హూవిట్‌లు ఎమర్సన్. ఫ్లెచర్‌లను 5 సెట్లలో ఓడించారు. పోటీ ఎంతోబాగుంది.

తూర్పుపాకిస్తాన్‌లో హిందువులకు రక్షణ

ప్రెసిడెంట్ ఆయూబ్‌ఖాన్ ప్రకటన

కరాచీ, జనవరి 15:— తూర్పుపాకిస్తాన్ లోని హిందువులను రక్షించాలని, శాంతిభద్రతలకు భంగంవాటిల్లకుండా చూడాలని ఆప్రాంతం ముస్లింలకు మొన్న ప్రెసిడెంటు ఆయూబ్‌ఖాన్ విజ్ఞప్తిచేశారు.

పశ్చిమబెంగాల్‌లో పరిస్థితిని అదుపులో తేవడానికి దృఢచర్యలనుతీసుకోవాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఆయన విజ్ఞప్తిచేశారు.

బొంబాయి రాష్ట్రంలో 17 గురు డిటెన్యూల విడుదల

బొంబాయి, జనవరి 15:— రక్షణ నిబంధనల క్రింద డిటెన్యూలుగా తీసుకోబడిన పదిహేడు మందిని విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని మొన్న మహారాష్ట్ర హోం మంత్రి శ్రీ దేశాయ్ ప్రకటించారు. వీరిలో ఏడుగురు కమ్యూనిస్టులు ఉన్నారు.

ఇంకా జైళ్లలో ఉన్న 36 మంది డిటెన్యూలు సమస్య పునః పరిశీలించబడగలదని, వీరిలో 16 గురు కమ్యూనిస్టులు కలరని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

న్యూఢిల్లీ, జనవరి13:—రక్షణశాఖ పరిశోధక, అభివృద్ధిసంస్థ ఒక అంతర్జాతీయ గోష్ఠిని ఈనెలలో ఢిల్లీ, కాన్పూర్‌లలో ఏర్పాటుచేస్తున్నది. జనవరి 20 న ఇక్కడ రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తారు.

పురందరదాసు కీర్తనలు భక్తి, ధర్మ ప్రబోధములు

మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజ వడయార్ ప్రశంస

బళ్ళారి, జనవరి 15:—

"పురందరదాసు రచించిన కీర్తనలు తత్త్వ ప్రబోధములు మాత్రమే కాదు, అవి సమాజాన్ని సంస్కరించడానికికూడా ఉద్దేశింపబడ్డాయి. సమాజంలో ఉండే దుర్మార్గాలను, అధర్మాలను నిర్మూలించి ప్రజలను సజ్జనులుగా, ధర్మాత్ములుగా, భక్తిపరులుగా చేయడానికి పురందరదాసు ప్రయత్నించారు. అందువలన సామాన్య మానవుడు తేలికగా అర్థంచేసుకునే సులభశైలిలో ఆయన కీర్తనలను రచించారు" అని మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజ వడయార్ వక్కాణించారు.

ఇక్కడికి సమీపంలో వున్న హంపీలో శ్రీ పురందరదాస చతుర్థ శతజయంతి పుణ్యతిథి ఉత్సవాలకు మైసూరు గవర్నరు నిన్న సాయంకాలం ప్రారంభోత్సవం జరిపారు.

కన్నడ సాహిత్యాభివృద్ధికి శ్రీ పురందరదాసు రచనలు ఎంతగానో తోడ్పడ్డాయనీ, ఒక హరిదాసు వర్గానికి శ్రీ పురందరదాసు అధినాయకుడనీ ఆవర్గం వీరి రచనలవల్ల విశేష అభివృద్ధి పొందగలిగినదనీ మైసూరు గవర్నరు పేర్కొన్నారు.

ప్రఖ్యాత కర్నాటక వాగ్గేయకారకులు శ్రీ త్యాగరాజుకు స్వప్నంలో ఒకరోజున శ్రీ పురందరదాసు ప్రత్యక్షమయి భక్తి కీర్తనలు రచించవలసినదిగా వారిని ఉత్సాహపరిచారని, తద్వారా కర్నాటక సంగీతం మరింతగా వికసించ గలిగినదనీ ఆయన వివరించారు.

సంగీత ప్రభావాన్ని గురించి ప్రస్తావిస్తూ సాహిత్యంతో కూడిన సంగీతం మానవాళిని తన్మయులుగా చేయగలదని ఉద్ఘాటించారు.

వేదాలకు సామగానం ఎట్టిదో సంగీతం సాహిత్యానికి అట్టిదేననీ అప్పుడు బంగారానికి తావి అబ్బినట్లు ఉంటుందనీ మైసూరు గవర్నరు అభివర్ణించారు.

స్వామినాధన్ కమిటీ తాత్కాలిక నివేదిక

న్యూఢిల్లీ, జనవరి 15:— ఒక పారిశ్రామికుడు ఏదైనా కొత్త పరిశ్రమను మనదేశంలో స్థాపించడానికి దరఖాస్తు చేస్తే ఒక నెలరోజుల లోగా ప్రభుత్వం తన 'ఉద్దేశాన్ని' తెలియజేసే లేఖ ఒకటి వ్రాయాలని స్వామినాధన్ కమిటీ చేసిన సిఫారసును కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

ఈ లేఖలో ప్రభుత్వం ఆ దరఖాస్తును అనుకూలంగా పరిశీలించ గలనని తెలియజేస్తే ఆ పరిశ్రమకు కావలసిన విదేశీ ద్రవ్య మారకం, పెట్టుబడి వస్తువులు, విదేశీయుల సహకారం సంపాదించుకొనేందుకు తగిన ప్రయత్నాలు చేసుకోవడానికి ఉపయోగించగలదు.

ఎగుమతి, దిగుమతుల సలహాసంఘం సమావేశాలలో లైసెన్సులు ఇవ్వడంలో జరుగుతున్న జాప్యం గురించి అనేకసార్లు విమర్శలు చేయబడ్డాయి. ఈ ఆలస్యాలను తొలగించడానికి తగిన సూచనలు ఇమ్మని ప్రభుత్వం, సాంకేతిక అభివృద్ధిశాఖ కార్యదర్శి శ్రీ టి. స్వామినాధన్ అధ్యక్షతన పదిమంది సభ్యులతో ఒక ఉపసంఘం నియమించింది.

ఈ కమిటీ తాత్కాలిక నివేదిక దానిమీద ప్రభుత్వం నిర్ణయాలు మొన్న ఇక్కడ విడుదల చేశారు.

సోమాలియా సందర్శనకు చౌ సమ్మతి

మొకాదిషూ, జనవరి 15.— సోమాలీ ప్రభుత్వ ఆహ్వానంపై ఫిబ్రవరి రెండవ తేదీ సోమాలియాను దర్శించడానికి చైనా ప్రధాని చౌ ఎన్—లై అంగీకరించారు.

సోమాలియా పర్యటన అనంతరం చౌ ఎన్—లై సూడాన్‌కు వెడతారు.

సియోల్, జనవరి 15:— దక్షిణ కొరియా రాజధాని సియోల్ సమీపంలో ఒక ప్రయాణీకుల బస్సుకు నిప్పంటుకొన్నందున 14 మంది మరణించారని తెలుస్తున్నది. సోమవారంనాడు ఈ సంఘటన జరిగింది.

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, జనవరి 15:—

వెండి 1 కిలోగ్రాం	253—00
" చిల్లర 10 గ్రాములు	2—56

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ కెర్నల్సు కోరమండల్ వాంటర్‌సీజన్సు	73—00
వేరుశనగనూనె ఎక్స్ట్రా పన్నుతో మద్రాసు గోడవును వద్ద	175—00
రుపుత్తూరు ఆముదముఎక్సు మద్రాసు గోడవున్	140—00
కొబ్బరినూనె (16.06 కె.జి.ఎస్)	49—75
రాజా ఆరోన్	48—75
వేరుశనగ కేక్	28—00

శ్రీ టి.టి. కృష్ణమాచారితో శ్రీ బి. కె. నెహ్రూ చర్చ

న్యూఢిల్లీ, జనవరి 13:— ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు విదేశవ్యవహారాలమంత్రిత్వశాఖ కార్యాలయానికి విచ్చేసి, కొన్ని ముఖ్యమైన పనులు చూచుకొన్నారు. విదేశవ్యవహారాల కార్యదర్శి శ్రీ గుణదేవియా ఆయన్ని కలుసుకున్నారు.

అమెరికాలో ఇండియా రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ అమెరికా—ఇండియా సంబంధాలను గురించి, అమెరికా సహాయం గురించి ఆయనతో చర్చించారు. శ్రీ బి. కె. నెహ్రూ త్వరలోనే వాషింగ్టన్ చేరుకొంటారు.

అఖిలపక్ష కార్యాచరణసంఘం

హైదరాబాద్, జనవరి 15:— రాష్ట్ర అఖిలపక్ష కార్యాచరణసంఘం జనవరి 16న ఇక్కడ సమావేశమవుతుంది. జిల్లా కార్యాచరణసంఘాల అధ్యక్షులు, కన్వీనర్లు కూడా ఈ సమావేశానికి హాజరవుతారు. సత్యాగ్రహం ఏ తేదీన ప్రారంభించవలసిందీ ఈ సమావేశం నిర్ణయిస్తుంది.

గృహనిర్మాణ పథకాలకు కేటాయించిన సొమ్ము

ఏవిధరాష్ట్రాలు పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితి

న్యూఢిల్లీ, జనవరి 15:—

గృహనిర్మాణ పథకాలకు ఎక్కువ సొమ్ము కేటాయించాలని కోరుతున్నప్పటికీ, రాష్ట్రాలు ఇందుకు తమకు కేటాయించిన సొమ్మును పూర్తిగా తృతీయప్రణాళికా కాలంలో వినియోగించుకోలేదని ఇక్కడ తెలుస్తున్నది.

రాష్ట్రాలు, గృహనిర్మాణ పథకాలకు కేటాయించిన సొమ్మును వ్యవసాయం, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల విషయంలో మాదిరిగా ఇతరపనులకు మళ్లించరాదని ప్లానింగ్‌కమిషన్ ఆదేశించాలని కేంద్రగృహనిర్మాణశాఖ విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రాలు, గృహనిర్మాణ పథకాల విషయంలో అనుసరిస్తున్న విధానంపట్ల కేంద్ర గృహనిర్మాణశాఖ ఆందోళన పడుతున్నది. ఇందుకు అవసరమైన నివారణచర్యలు వెంటనే తీసుకోవాలని నిర్ణయించింది.

ఇప్పటిసూచనల ననుసరించి రాష్ట్రాలలో ఇందుకు కేటాయించినసొమ్ములో నాల్గవవంతు కన్నపైగా ప్రణాళికా కాలంముగిసేనాటికి మిగిలి వుంటుందని భావించబడుతున్నది. ఇదేప్రకారం పనిసాగితే మొత్తం రు. 80 కోట్లు ఇందుకు కేటాయించగా రు55 కోట్లుమాత్రం రాష్ట్రాలు ఖర్చుచేయుగలవని భావించబడుతున్నది.

ఈ విషయమై కేంద్ర గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ మెహర్‌చంద్‌ఖన్నా కొద్దినెలల క్రిందట వివిధరాష్ట్రాలకు వ్రాశారు. ఇతర అభివృద్ధిపనులు ఎక్కువగా వున్నందున గృహనిర్మాణ పథకాలకు ఎక్కువసొమ్ము కేటాయించాలని ఆనుకున్నాకూడా కేటాయించ లేకుండా వున్నట్లు కొన్ని రాష్ట్రాలమంత్రులు జవాబులు వ్రాశారు.

ఆంధ్రప్రదేశ్ సంక్షిప్త లేఖకుల సంఘం

హైదరాబాద్, జనవరి 13:— ఆంధ్రప్రదేశ్ సంక్షిప్త లేఖకుల సంఘాన్ని నిన్న ఇక్కడ ఏర్పాటుచేశారు సమావేశానికి సాంఘిక సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ గవ్‌రాజ్ అధ్యక్షత వహించారు.

ప్రొఫెసర్ ఎస్. వి. అయ్యర్ సభకు ప్రారంభోత్సవం చేశారు.

పరిపాలనా రంగంలో సంక్షిప్త లేఖకులు వారి వృత్తికి గల ప్రాముఖ్యాన్ని గుర్తించాలని ప్రెస్ రిపోర్టర్ల గిల్డ్ చైర్మన్ శ్రీ సి. వి. హెచ్. రావు సూచించారు. జర్నలిజంలో వారికి చాలా ప్రముఖస్థానం కలదన్నారు.

ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు చేయబడింది. కన్వీనర్ శ్రీ డి. హెచ్. రుకాజీరావు స్వాగతం చెప్పారు.

గాంధి ఆశ్రమ ట్రస్టీపదవికి శ్రీ నెహ్రూ రాజీనామా ఇచ్చినట్టు వార్త

లక్నో, జనవరి 13:— జనవరి 22, 23, 24 న జరిగే గాంధీ ఆశ్రమంపాలకసంఘ సమావేశంలో ట్రస్టీపదవికి శ్రీ నెహ్రూ రాజీనామా విషయం చర్చకురాగలదు.

ఆచార్యకృపలానీని ఆశ్రమపనివారలులోకసభ ఉపఎన్నికలలో బలపర్చినఫలితంగా ప్రధానమంత్రి తన ట్రస్టీపదవికి రాజీనామాను సమర్పించారట. ఈ రాజీనామాను అంగీకరించడానికి ధర్మకర్తలబోర్డులో కొందరు సుముఖంగా లేరట. —నాఫెన్.

రాష్ట్రంలో సమాజాభివృద్ధి బ్లాకుల పునర్వ్యవస్థీకరణ

ఉన్నతాధికారసంఘం సూచనలు

హైదరాబాద్, జనవరి 15:—రాష్ట్రంలో ఇప్పుడు పనిచేస్తున్న 440 సమాజాభివృద్ధి బ్లాకుల సంఖ్యను, ఖర్చు తగ్గించే దృష్టితో, 285 కు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ అధ్యక్షతన నియమించిన ఉన్నతాధికార సంఘం ఇటీవల ఇక్కడ సమావేశమై నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రతిపాదన అమలు జరిగితే సంవత్సరానికి రు. 2.5 కోట్లు మేరకు ప్రభుత్వానికి ఆదా అవుతుంది.

రాష్ట్ర ప్రభుత్వంసమాజాభివృద్ధి కేంద్రాల సంఖ్యను తగ్గించి పునర్విభజించడానికి గల అవకాశాలను పరిశీలించమని ఈ సంఘాన్ని నియమించింది. ఈ కమిటీ ఒక ప్రశ్నావళిని జారీచేసింది. వివిధ జిల్లాలలో పర్యటించి జిల్లా పరిషత్తుల చైర్మన్‌లను . పంచాయతీ సమితుల అధ్యక్షులను, శాసనసభ్యులను, బ్లాకు డెవలప్‌మెంటు అధికారులను, పార్లమెంటు సభ్యులను పంచాయతీరాజ్ వ్యవస్థలో ఆసక్తిగల పలువురు ప్రముఖులను కలుసుకుని సాక్ష్యం సేకరించింది.

బ్లాకుల పునర్విభజనకు సంబంధించినవ్యవహారాన్ని ఈ కమిటీపూర్తి చేసింది. చిత్తు నివేదిక తయారయేలోగా తిరిగి ఒకసారి వీరు సమావేశం అవుతారు. ఈనెలలో ప్రభుత్వానికి ఈ నివేదిక అందగలదు.

శ్రీయుతులు కె. ఎస్. అనంతరామన్ (రెవెన్యూబోర్డు ప్రథమసభ్యుడు) పి. నరసింహం (ప్లానింగ్ శాఖ కార్యదర్శి) జలగం వెంగళరావు (పంచాయతీరాజ్ రాష్ట్రమండలి అధ్యక్షుడు) సభ్యులు, (శ్రీ బి. కె. రావు పంచాయతీరాజుశాఖ డిప్యూటీ కార్యదర్శి) ఈనెల 12 వ తేదీన జరిగిన సమావేశంలో పాల్గొన్నారు పంచాయతీరాజ శాఖ కార్యదర్శి, ఈ సంఘం సభ్యుడూఆయిన శ్రీ కృష్ణస్వామి అయ్యంగార్ ఆరోజున ఇక్కడ లేనందున ఈ సమావేశంలో పాల్గొనలేదు.

చతుర్థ ప్రణాళికలో ట్రాక్టర్ల వుత్పత్తి

పెంచాలని నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 15:— చతుర్థప్రణాళిక కాలంలో ప్రతి ఏటా 20 వేల ట్రాక్టర్లు కావలసి వున్నందున, చిన్నరకం ట్రాక్టర్ల ఉత్పత్తిని పెంచడానికై లైసెన్సులు యివ్వాలని భారతప్రభుత్వం నిర్ణయించింది. 10 నుండి 18 హార్స్‌పవర్స్‌గల ట్రాక్టర్లవుత్పత్తిని పెంచాలని నిర్ణయించారు.

ట్రాక్టర్ల పరిశ్రమ ఉత్పాదకశక్తి పూర్తిగా వినియోగించడంలేదని ఇటీవల పరిశీలనవల్ల తేలింది. తృతీయప్రణాళిక కాలంలో ప్రతి ఏటా 10 వేల ట్రాక్టర్లు అవసరం కాగలదని భావించారు. కాని దీనినిమించి ట్రాక్టర్లగిరాకీ పెరిగింది.

శ్రీ జి. హనుమంతరావునాయుడు మృతి

విజయవాడ, జనవరి 15:— స్థానిక రేటుపేయర్ల సంఘం కార్యదర్శి శ్రీ గుంటెపెన హనుమంతరావునాయుడు ఈనెల పదవతేదీ రాత్రి మరణించారు. ఆయన కొద్దికాలంగా అస్వస్థులై వున్నారు. ఆయన మృతికి రేటుపేయర్ల సంఘం వారు సంతాపం తెలియజేశారు

చైనాతో అమెరికా వాణిజ్యానికై సూచన

న్యూయార్కు, జనవరి 13:— చైనాతో వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలను అమెరికా పునరుద్ధరించుకోవాలని నిన్న న్యూయార్క్ టైమ్సు పేర్కొన్నది.





Printed and Published by S. V.SWAMY, B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at Andhra Prabha Press and Published atVijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

★ ★ Regd. No A-4

సంపుటి : 29 సంచిక : 16 విజయవాడ 17-1-1964 శుక్రవారం 6 పేజీలు: 8 న. పై.



ఇండియాలో శతాధిక వృద్ధులు 77 వేలు

ఆగ్రా, జనవరి 16:—భారతదేశంలో శతాధిక వృద్ధులను ఎక్కువగా కలిగిఉన్న ఘనత ఉత్తర ప్రదేశ్‌కు దక్కింది. ఇండియా రిజిస్ట్రార్-జనరల్ జరిపిన పరిశీలనవల్ల దేశంలో గల మొత్తం శతాధిక వృద్ధులసంఖ్య 77 వేలు అని. ఇందులో 23,258 మంది ఉత్తర ప్రదేశ్‌లో ఉన్నారని తేలింది.

నదీజలాల సమస్యపై త్వరలో మహారాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చలు

పరస్పర సంప్రదింపులద్వారా వివాద పరిష్కారానికి అవకాశంకలదని శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

—: x :—

మద్యనిషేధంపై దేశమంతకూ ఒకేవిధానాన్ని రూపొందించడం మంచిదని సూచన

హైదరాబాద్, జనవరి 16:—

సాధ్యమైనంత త్వరలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్‌ను కలుసుకుని, అంతర్రాష్ట్ర నదీజలాలను ఆయా రాష్ట్రాలన్నీ సక్రమంగా సద్వినియోగ పర్చుకోడానికి గల అవకాశాలను గురించి చర్చించగలనని నేడిక్కడ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తెలియజేశారు.

భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభలకు హాజరై శ్రీ సంజీవరెడ్డి ఇక్కడకు వచ్చారు రాష్ట్రాల నాయకులలో సన్నిహిత సంబంధం పెంపొందితే అనేక సమస్యలు శాంతియుతంగా పరిష్కారం కావడానికి వీలున్నదని పత్రికా ప్రతినిధులతో ముఖ్యమంత్రి అన్నారు.

అపరిష్కృతంగా ఉన్న పెక్కు సమస్యలు ముఖాముఖీ సంప్రదింపులద్వారా తేలగలవని తమ అనుభవమని, అన్నారు. ఈ సందర్భంగా బలిమెల ప్రాజెక్టు సమస్య ఎలా పరిష్కారమైనదీ వివరించారు. పరస్పర సంప్రదింపులద్వారా ఆంధ్ర ప్రదేశ్, మైసూరు, మద్రాసులమధ్య సమస్యలు పరిష్కరించబడిన వన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు మైసూరు, మద్రాసు, ఒరిస్సాలు ఎంత ఇరుగు పొరుగు రాష్ట్రాలో మహారాష్ట్రకూడా అంతేనని, నదీజలాల సందర్భంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రితో తాను జరిపే సంప్రదింపులు దేశానికి ప్రయోజనాన్ని సమకూర్చే సత్ఫలితాలను ఇవ్వగలవని విశ్వసిస్తున్నానని, ముఖ్యమంత్రి అన్నారు.

కృష్ణానదీ జలాలను విశేష ముఖంగా విద్యుదుత్పాదనకై మళ్ళించడం శుష్కదండగని, మహారాష్ట్రకు కావలసిన విద్యుచ్ఛక్తి విషయంలో ప్రత్యామ్నాయ పద్ధతులను కనుగొనడం మంచిదని, మహారాష్ట్ర విద్యుచ్ఛక్తి ఇబ్బంది నివారించే కృషిలో మైసూరు, ఆంధ్రప్రదేశ్ సంతోషంగా తోడ్పడగలవని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

నదీజలాలను దుబారాగా ఖర్చుచేయని ఎట్టి పథకాలనైనా శ్రీ నాయక్ అమలు పరచుకోవచ్చని ఆయనకు తాను తెలియజేశానని ముఖ్యమంత్రి చెప్పారు.

నదీజలాల సమస్యపై సంయుక్త సంప్రదింపులు జరగాలని భువనేశ్వర్‌లో తనకు శ్రీ నాయక్ సూచించగానే, అందుకు వెంటనే తాను తన అంగీకారాన్ని తెలియపర్చానని, పరస్పర సంప్రదింపులద్వారా రాష్ట్రాలు వాటి సమస్యలను పరిష్కరించుకోవడం ఉత్తమమైన మార్గమని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఇండియా సౌభాగ్యవంతమయితే, రాష్ట్రాలు అభివృద్ధి చెందగలవని జాతీయ పురోభివృద్ధే అందరి లక్ష్యం కావాలని చెప్పారు.

సంయుక్త సంప్రదింపులు జరగాలని శ్రీ నాయక్ సూచించినందుకు హర్షిస్తున్నా నన్నారు. నదీ జలాల సమస్య త్వరలో ఉభయ రాష్ట్రాలకు సంతృప్తి కలిగే పద్ధతిలో పరిష్కారం కాగలదని విశ్వసిస్తున్నానని ముఖ్యమంత్రి వక్కాణించారు.

జాతి సంపద కొద్దిమంది చేతులలో కేంద్రీకృతం కావడం దేశానికి ప్రమాదకరమే నని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఈ ప్రమాదాన్ని గుర్తించి దేశంలో ప్రజాస్వామ్యం—సోషలిజం స్థాపనకు తగు మార్గాన్ని రూపొందించి, భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభ మహావిజయాన్ని సాధించగలిగిం దన్నారు.

ప్రజాస్వామ్యం—సోషలిజంపై సభ్యులు వారి అభిప్రాయాలను స్వేచ్ఛగా ప్రకటించడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ మంచి అవకాశం ఇచ్చా రన్నారు.

మద్యనిషేధం సమస్య

మద్యనిషేధ సందర్భంగా, దేశమంతకూ ఒకే విధానాన్ని రూపొందించడం మంచిదని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఇటువంటి అతి ప్రధానమైన సమస్యను వ్యక్తుల ఇష్టాయిష్టాలకు వదలరాదని అన్నారు. దేశంలోని ఒక ప్రాం

(మిగతా 2 వ పేజీలో)

ఆఫ్రికా—ఆసియా—లాటిన్ అమెరికా దేశాల సభ

ఎన్‌క్రుమా, చౌఎన్-లై ల ప్రకటన

ఆక్రా, జనవరి 16 — ఆఫ్రికా—ఆసియా, లాటిన్ అమెరికా దేశాల, సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజల మహాసభను జరపడం ''వాంఛనీయ''మని ఘనా ప్రెసిడెంటు ఎన్‌క్రుమా, చైనా ప్రధాని చౌ ఎన్—లై సంయుక్త ప్రకటన చేశారు.

చైనా ప్రధాని చౌ ఎన్—లై ఘనాలో 5 రోజులు పర్యటించి, నే డిచ్చటనుంచి మాలీ బయలుదేరారు ఆయనఇచ్చటఉన్నసమయంలో మొత్తం 10 గంటలసేపు ఎన్‌క్రుమాతో చర్చించారు.

ఆయుధాలను ధ్వంసంచేసే, అన్నిరకాల అణ్వస్త్రాలను నిషేధించడానికై ఒక ఒప్పందంపై సంతకం పెట్టడానికి అంగీకరించేటట్లు యితే, ప్రపంచరాజ్యాల అధినేతల సమావేశం ఫలప్రదంగా వుంటుందని ఉభయులు ప్రకటించారు. ఇండియా—చైనాల సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కరింపబడడానికి అవకాశముప్పట్లు తాము విశ్వసిస్తున్నామని, అట్టి శాంతియుతప్రయత్నాలు కావించిన కొలంబో మహాసభ కృషిని తాము బలపరుస్తున్నామని ఉభయనాయకులు ప్రకటించారు.

లకత్తా నగరంలో ప్రశాంత పరిస్థితి

—: x :—

ముఖ్యమంత్రి నాయకత్వాన శాంతియాత్ర: కర్ఫ్యూలో ఒక గంట తగ్గింపు

కలకత్తా, జనవరి 16.—

నగరంలో 24 పరగణాలజిల్లా, నాడియా, హౌరాహుగ్లీలలో పరిస్థితి కుదుటబడినదని, గత 24 గంటలలోను ఎటిదుస్సంఘటన జరగలేదని, నిర్వాసితులైన ప్రజలు చాలామంది నేడు తమ గృహాలకు చేరుకున్నారని కేంద్ర ప్రభుత్వం, 20 వేల పౌనుల పాలపొడి, 50 వేల దుప్పట్లు సహాయంగా పంపడానికి అంగీకరించిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సేన్ నేటిరాత్రి పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

కలకత్తానగరంలో 8 పోలీసు స్టేషన్లవద్ద విధించబడిన 14గంటల కర్ఫ్యూ 13 గంటలకు తగ్గించబడింది. నేడు కలకత్తాలో, కలకత్తా పరిసరాలలో పరిస్థితి చెప్పుకోదగినంతగా కుదుటబడినందున, కర్ఫ్యూవ్యవధి ఈవిధంగా తగ్గింపబడినదని లెఫ్టినెంటు జనరల్ హాండర్సన్ బ్రూక్ ప్రకటించారు.

పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని, నేడెట్టి దుస్సంఘటన జరగలేదని ఆయన తెలియజేశారు. తానీరోజు నగరంలో పర్యటించాననీ, చాలామంది ప్రజలు నిత్యవ్యవహారాలు మామూలుగా చూచుకొంటున్నారని, నగరంలో మామూలుగా బస్సులు, ట్రాములు నడయాడుతున్నవని ఆయన అన్నారు.

అల్లరులు జరిగినప్పుడు సురక్షిత ప్రాంతాలకు తరలించబడిన 5 వేలమంది పౌరులు, నేడు స్వగృహాలకు చేరుకొన్నారని, ఇక పూర్తిగా గృహాలు కోల్పోయి ప్రభుత్వ రక్షణలోఉన్న పౌరులకు సైనిక ఇంజనీర్లు మోడల్ గృహాలను నిర్మిస్తున్నారని, నిర్వాసితులు ప్రభుత్వం యిచ్చే వస్తుసామగ్రితో గృహాలు కట్టుకొనగలరని ఆయన తెలియచేశారు

పశ్చిమబెంగాల్‌లో త్వరలోనే శాంతిని నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం దీక్షగా అన్ని ప్రయత్నాలు చేసినందుకు నాకోడా మసీదు ఇమామ్‌సాహెబ్ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఎట్టిపరిస్థితులలోనైనాసరే శాంతిని కాపాడవలసినదిగా ఆయనముస్లిములకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ సేన్ నేడు రేడియోలో ప్రసంగిస్తూ నగరంలో ఇదేవిధంగా ప్రశాంతత కొనసాగగలదనీ, కర్ఫ్యూ చాలత్వరగానే రద్దు కాగలదని తాను ఆశిస్తున్నట్లు ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ సేన్ నాయకత్వాన నేడు నగర కల్లోలితప్రాంతాలలో శాంతియాత్ర జరుపబడింది ఊరేగింపు పెద్దదికావడంవల్ల

(మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!

'ఇదివరకు సెన్సారింగ్ లేనప్పుడు సినిమాల్లో ఎక్కడో అవసరమైనచోట లవ్ సీనులు వుండేవి; ఇప్పుడు సెన్సారింగ్ వచ్చాకా సినిమా మొత్తం లవ్ సీన్‌లతో నింపేస్తున్నారు; ....'

ప్రధాని నెహ్రూ ఆరోగ్యం అభివృద్ధి

న్యూఢిల్లీ, జనవరి 16 — ప్రధాని నెహ్రూ ఆరోగ్యం అభివృద్ధిచెందుతున్నది నే డిచ్చట ఆచార్య కృపలానీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతాకృపలానీ ప్రధాని [illegible] సందర్శించారు.



సంఘ వ్యతిరేకుల చేజిక్కిన సాంఘిక సామరస్య పేటిక

ఇండియాకు అమెరికా సైనిక సహాయం

ఆరు వారాలలో తుది నిర్ణయం

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 16:— ఇండియాకు అమెరికా దీర్ఘకాలిక సైనిక సహాయం చెయ్యడం విషయంలో అమెరికన్ ప్రభుత్వం తన తుది నిర్ణయాన్ని ఆరువారాలలో చెయ్యగలదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

భారత సాయుధ బలాలకు, విమానబలానికి సంబంధించినంతవరకుగల అవసరాలను అమెరికన్ ప్రభుత్వం సమాన ప్రాధాన్యమిచ్చి పరిశీలిస్తున్నదనీ, దీనిలో హెచ్చుతగ్గులు లేకుండా

(మిగతా 3 వ పేజీలో)

గ్రామోద్యోగుల శ్రేయస్సుకై ప్రభుత్వం కృతనిశ్చయం

—: x :—

రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వివరణ

హైదరాబాద్, జనవరి 16:—

గ్రామోద్యోగులపట ప్రభుత్వం ఎంతో సానుభూతి కలిగిఉన్నదని వారి ఇబ్బందులను తగ్గించడానికి శాయశక్తులా కృషిచేస్తూనే ఉన్నదని రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రకటించారు.

రేపటినుంచి తూర్పుగోదావరిజిల్లాలో పర్యటించనున్న రెవిన్యూబోర్డు ప్రథమసభ్యుడు శ్రీ కె. యన్. అనంతరామన్ గ్రామోద్యోగుల కష్టనిష్ఠూరాల విషయంకూడా పరిశీలన జరుపగలరని శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడించారు.

నేడిక్కడ 'ఆంధ్రప్రభ'విలేఖరితో మాటాడుతూ గ్రామోద్యోగులవల్ల జరుగుతున్న 'దుర్వినియోగం' ఒక్కటే ప్రభుత్వం సహించజాలదని శ్రీ రామచంద్రారెడ్డి స్పష్టీకరించారు. కాగా ఇతరకారణాలవల్ల జరిగిన గ్రామోద్యోగుల తొలగింపులు, వారి ఇతర కష్టనిష్ఠూరాలు సరిదిద్దగలమని సానుభూతితో పరిశీలించగలమని ఆయన వివరించారు. స్వల్పవిషయాలపై గ్రామోద్యోగులను ఇబ్బందిపెట్టవలదని స్థానికఅధికారులను ఆదేశించగలమని రెవిన్యూమంత్రి చెప్పారు.

గ్రామోద్యోగుల వంశపారంపర్యపదవి, నిర్వహణపద్ధతిని రద్దుచేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా తలయెత్తే సమస్యలను ఇప్పుడే పరిష్కరించజాలమని, ప్రభుత్వం వాటిని పరిశీలించవలసిఉన్నదని ఆయన వెల్లడించారు.

ఈ పరిస్థితులలో గ్రామోద్యోగులు ప్రత్యక్ష చర్యలకు పూనుకోవలసిన అవసరమేమిటో తనకు అర్థంకావడంలేదని ఆయన అన్నారు.

వరంగల్ జిల్లాలో మూడుతాలూకాలలోపంటలు దెబ్బతినడంవల్ల కొంత రెమిషన్‌లు యిచ్చినట్లు శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడించారు. మెట్ట ప్రాంతాలలో మామూలుగా రెమిషన్‌లు యిచ్చే పద్ధతి లేదని, మాగాని ప్రాంతాలలోను దాదాపు [illegible] మంత్రి వివరించారు.

బమాకో, జనవరి 16:— చైనా ప్రధాని చౌ ఎన్—లై మాలిలో 5 రోజులు పర్యటించడానికి నే డిచ్చటకు ఘనానుంచి వచ్చారు. 60 మంది సిబ్బందిగల చైనా ప్రధానికి, విదేశాంగ మంత్రికి మాలీ ప్రెసిడెంటు మోడిబొకైటా స్వాగతమిచ్చారు.

కాంగ్రెసు సంస్థల ఎన్నికల కార్యక్రమం

అధిష్ఠానవర్గంచే త్వరలోనే నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 16:— ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్‌లలో కాంగ్రెస్‌సంస్థ ఎన్నికల కార్యక్రమాన్ని త్వరలోనే కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నిర్ణయిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల నిర్వహణకై రిటర్నింగ్ ఆఫీసరుగా మైసూరుమంత్రి శ్రీ కృష్ణప్ప నియమింపబడినట్లు మా పాఠకులకు విదితమే.

ప్రాథమికసభ్యుల వోటింగ్ హక్కును రద్దు చేయాలనే సమస్యపై నిర్ణయం వాయిదా వేయబడినందువల్ల ఇప్పు డీ రాష్ట్రాలలో జరుగనున్న ఎన్నికలు, 1961 లోని సభ్యత్వం ప్రాతిపదికగా జరుగుతాయి.

వర్కింగ్‌కమిటీ ప్రథమ సమావేశం వచ్చేనెల ప్రారంభంలో జరుగుతుంది. అప్పుడు మిగిలిన రాష్ట్రాలలో ఎన్నికల కార్యక్రమం నిర్ణయింపబడుతుంది. బినామీ సభ్యత్వం కలదనే ఆరోపణ వచ్చినందున భువనేశ్వర్ కాంగ్రెస్‌కు ముందు ఎన్నికలు జరగడానికి వీలులేకపోయింది.

రాజమండ్రి పేపరు మిల్లు వ్యవహారం

తనప్రకటనపై అపోహలనుతొలగిస్తూ ముఖ్యమంత్రి స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 16:—రాజమండ్రి పేపరు మిల్లును బదలాయింపు చేసేవిషయంలో ప్రతిపక్షాల వైఖరిని గురించి తాను ఇటీవల చేసిన ప్రకటనపట్ల అపోహలను ముఖ్యమంత్రి శ్రీ యన్. సంజీవరెడ్డి నేడు స్పష్టీకరించారు.

ప్రతిపక్ష నాయకులంటే తమకు మిక్కిలి గౌరవమని, వారిని కించపరచడం, నొప్పించడం తమ అభిమతం కాదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

''రాజమండ్రి పేపరు మిల్లును అమ్మివేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనను కొందరు విమర్శిస్తున్నారని, అట్టివారు ఎందుకూ కొరగానివారని, పదిరూకలకు అమ్ముడుపోయేవారని నేను చెప్పినట్లు జనవరి 14వ తేదీ పత్రికలలో ప్రచురింపబడింది. సందర్భాన్ని పాటించకుండా నా ప్రకటనకు అపార్థాలు కల్పించడం దురదృష్టకరమైన విషయం. 'ఎందుకూ కొరగానివారన్ని నేను అన్నప్పుడు—ప్రభుత్వ చర్యలకు ఏవో ఉద్దేశాలు అంట కట్టేవారిని గురించి, ఏవేవో లేనిపోని చిక్కులు కల్పించే వారిని గురించి నేను ఆ మాట అన్నాను.''అని ముఖ్యమంత్రి వివరించారు.

ఆయన ఇంకా ఇలా తెలియ జేశారు:

''ఆ సందర్భంలో నేను చాలా విపులంగా మాట్లాడాను. పార్టీలోని అంతరంగిక కలహాలనుగురించి, విభేదాలనుగురించి కూడా నేను ప్రస్తావించాను. అవి కేవలం గృహకలహాలని కూడా పేర్కొన్నాను. వాస్తవానికి సభకు శ్రీ రావులింగరాజు అధ్యక్షత వహించారు. శ్రీ పట్టాభిరామారావు నావెనకాలే కూచుని ఉన్నారు.

''నా బాధ్యత ఎట్టిదో నాకు తెలిసి కూడా ప్రతిపక్షాలవారందరూఎందుకు కొరగానివారని నేను ఎలా అనగలుగుతాను? కమ్యూనిస్టు

(మిగతా 2 వ పేజీలో)

ప్రజాశ్రేయస్సే పత్రికల పరమావధి కావాలి

—మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన

హైదరాబాద్, జనవరి 16:

పత్రికా విలేఖరులు ప్రభుత్వ ఉద్యోగులవలె నెలనెలా జీతాలు పొందకపోయినా ప్రజాసేవకులేనని, వారిపై అతిసున్నితమైన గురుతర బాధ్యతలెన్నో కలవని, ప్రజాశ్రేయస్సు పరమావధిగా వారు జీవికసాగించడం అత్యవసరమని రాష్ట్ర ఆర్థిక సహకార, సమాచారశాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ వక్కాణించారు

భావప్రకటనలోనేమి వార్తాప్రకటనలోనేమి పత్రికావిలేఖరి ప్రజాశ్రేయస్సునే దృష్టిలో పెట్టుకొనవలసిఉంటుందని ఆయనవివరించారు.

పత్రికా విలేఖరుల సంఘం తమ గౌరవార్థం జరిపిన విందులో మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్నప్పటికీ పత్రికా విలేఖరులు అనంతప్రజావిశ్వాసానికి పాత్రులై వున్నారని అందువల్ల వారు తమ ధర్మాన్ని నిజాయితీతో, విశ్వసనీయంగా నిర్వహించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు.

తమకు, తమతోటి మంత్రులకు అనేకవిధాల పురోగమిస్తున్న మన రాష్ట్రానికి ఉత్తర భారతంలోతగినంతప్రచారం లేదనేఅభిప్రాయం కలదని ఆయన వివరించారు.

ప్రజకు కళ్ళు, చెవులుకూడా పత్రికలేనని, సర్వవిధాల పురోగతి, ప్రజాసమైక్యత రాష్ట్రంలోను, దేశం మొత్తంమీదను పత్రికలు సాధించవలెనని శ్రీ రెడ్డి అన్నారు.

'పత్రికా స్వాతంత్ర్యంలో జోక్యం చేసుకోవాలనే ఉద్దేశ్యం నాకు లేదు. పత్రికలవారి బాధ్యతలు, అవసరాలు నాకు తెలుసు. పునఃపరిశీలన ముఖ్యమైన సమాచారానికి అవసరమైతే నేనగాని, సమాచారశాఖ డైరెక్టరుగాని వారికిఎప్పుడూ అందుబాటులోనే వుందాము. దీనివల్ల పూహాపోహజనితమైన వార్తలు, వదంతులకు ప్రాముఖ్యం లభించకుండాపోతుంది' అని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

విలేఖరులు తమపట్ల ఎప్పుడు సద్భావం, సానుభూతి కలిగే వున్నారని, లోగడ సమాచార శాఖను అత్యంతసమర్థంగా నిర్వహించిన మిత్రుని వద్దనుండి తానిది పొంది ఆశ్చర్యపడ్డానని,ఎప్పుడూ తన ప్రకటనకు సవరణ అంటూ రావలసిన అగత్యం ఏర్పడలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

సహేతుకమైన విలేఖరుల అవసరాలన్నీ వారి సమావేశాలకు వీలుగా ఒక భవననిర్మాణం కూడా తాము సానుభూతితో పరిశీలించగలమని శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీయిచ్చారు.

పేదరికం ప్రాతిపదికగా విద్యార్థి స్కాలర్‌షిప్పులు

—మంత్రి శ్రీ చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాద్, జనవరి 16 :—

విద్యార్థులకు ఇకపై 'స్కాలర్‌షిప్' లను ప్రభుత్వం కులప్రాతిపదికపై కాక ఆయా విద్యార్థుల కుటుంబాల పేదరికాన్ని దృష్టిలో వుంచుకుని యివ్వడం జరుగుతుందని రాష్ట్ర ప్రణాళికా, పంచాయతీ రాజ్య శాఖల మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నేడు ప్రకటించారు.

ఈ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు ధృవీకరించినందుకు ఆయన హర్షం ప్రకటించారు.

చతుర్థ ప్రణాళికకాలంలో ఉన్నతవిద్యాభ్యాసానికి ఇతోధికంగా పేదవిద్యార్థులను ప్రోత్సహించే నిమిత్తం ప్రభుత్వం 'స్కాలర్ షిప్' ల సంఖ్యను పెంచనున్నదని డాక్టర్ రెడ్డి వివరించారు. కొత్తసబ్సిడీపల్లిలో [illegible] కాలేజీవార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ ప్రజాస్వామ్యం సక్రమంగాపనిచేయడానికి పంచాయతీ రాజ్యలేకుండా ప్రజాసహకారం ఇతోధికంగా లభించగలదన్నారు.

ప్రణాళికా పథకాలు జయప్రదంగా కృషి [illegible] ఇతోధికంగా కృషికి [illegible] ఒకటి [illegible] అయినదన్నారు.

పెనామాకు పక్షిణ అమెరికా రాజ్యాల మద్దతు

శాన్ సాల్వడార్, జనవరి 16:—

పెనామాకాలువ ప్రాంతంపై పెనామా దేశానికి కల న్యాయమైన హక్కులను బలపరుస్తూ అమెరికా ఖండ రాజ్యాల సంఘ కార్యవర్గం నిన్న ఒక ప్రకటనచేసింది. కోస్టారికా, నికరాగ్వా, గౌటమాలా, హాండూరాస్, సాల్వడార్ దేశాలకు ఈకార్యవర్గంలో సభ్యత్వం వున్నది.

పెనామా కాలువ ప్రాంతంలో కొద్దిరోజుల క్రిందట జరిగిన దౌర్జన్య చర్యల పట్ల అమెరికా ఖండ రాజ్యాల సంఘం నిరసన తెలియజేసింది. అమెరికా, పెనామా దేశాల మధ్య వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించ వచ్చునన్న ఆశాభావం ఈ ప్రకటనలో వ్యక్తం చేయబడింది.

పెనామా కాలువ ప్రాంతంలో అమెరికా, పెనామా దేశాల జాతీయ పతాకాలు రెండింటిని ఎగురవేశారు. పెనామా జాతీయ పతాకం ఎగరవేసిన ఫలితంగానే దౌర్జన్య చర్యలు చెలరేగిన విషయం తెలిసిందే.

పెనామా కాలువ ప్రాంతంలో శాంతి భద్రత నెలకొల్పడం చాలముఖ్యమని అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ ప్రకటించారు. త్వరలోనే తమ రెండు దేశాల మధ్య దౌత్యసంబంధాలుపునరుద్ధరించ బడగలవని ఆయన అన్నారు.

పెనామా, అమెరికాల మధ్య ప్రారంభం కానున్న సంప్రతింపులలో 1903 లో కుదుర్చుకున్న పెనామా కాల్వ ఒడంబడిక సమస్యను పరిశీలించే మాట నిజమేనని అమెరికా అధికారరీత్యా ప్రకటించింది.

ఈ ఒడంబడిక బలవంతంగా తమపై రుద్దబడిందని, అందుచేత రద్దుచేయాలని పెనామా ప్రభుత్వం యిటీవల ప్రకటించింది.

అయితే పెనామా కాల్వ ఒడంబడికపై 'సంభాషణలు ప్రారంభించాలన్న సూచనని' తిరిగి 'సంప్రదింపులు జరపాలన్న' దానికి తేడా గలదని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటించారు.

వినే సుఖానికి

బుష్ రేడియో!



మోడల్ నెం ETR 91 టేబుల్ ట్రాన్సిసర్ రేడియో రు. 415-00 సేల్సుటాక్సు అదనము. ఇంటికి అందంతెచ్చే చక్కని మోడల్. హాయి అయినధ్వని. 6 టార్చిలైటు బ్యాటరీలుచాలు. ఎక్కడకైనా వీలుగా తీసుకొని వెళ్ళవచ్చును.

ఈ రోజుననే మీకు దగ్గరగానున్న బుష్ డీలరువద్ద చూడండి!

ఆంధ్ర (సర్కారు, రాయలసీమ) జిల్లాల డిస్ట్రిబ్యూటర్లు:

నారాయణ్ రేడియో స్టోర్సు

ఫోన్: 689 బిశెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2

ఈ బుష్ రేడియోలు అమ్ముటకు డీలర్లు లేనిచోట్ల డీలర్లు కావలెను.

అంతర్వేది శ్రీ లక్ష్మీనృసింహస్వామి

కళ్యాణ మహోత్సవం

దక్షిణకాశీయని పేరుగాంచిన అంతర్వేది క్షేత్రంలో శ్రీలక్ష్మీనృసింహస్వామివారి కళ్యాణ మహోత్సవములు ది. 22—1—64 నుండి 29—1—64 వరకూ నిత్యం అభిషేకములు, పూజలతో వైభవంగా జరుగును.

ది. 24—1—64 న కళ్యాణం. ది. 25—1—64 న రథోత్సవం ప్రతిరోజు హరికథలు, భజనలు, పురాణ కాలక్షేపములు, నాటకములు, బుర్రకథలు ఉండును.

భక్తులు విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించ ప్రార్థన

ప్రతినిత్యం నర్సాపురంనుండి అంతర్వేదికి ప్రత్యేకం యాజమాన్యమున లాంచీ నడుపబడు చున్నది.

వి. వెంకటనారాయణ,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.
అంతర్వేది, 16—1—64.

యేసుక్రీస్తు నిన్న, నేడు నిరంతరము ఒకే రీతిగా నున్నాడు! ఆత్మ శరీరసుఖ మనుగ్రహించు సువిశేష సమావేశములు (కోట్లకొలది ప్రజలు ప్రపంచ మంతటిలో సుఖము పొందియున్నారు.)

మాట్లాడువారు : సహోదరుడు. ఆర్. పాల్ ఆశీర్ లారీగారు.

స్థలము: చిత్తూరు కొంగారెడ్డిపల్లి మైదానము (రిడ్స్ పెట్)

తేది : 1964 సం. జనవరి 15 వ తేదీ మొదలు 25 వ తేదీ వరకు

కాలము : ప్రతిరోజు సాయింకాలము 6 గం. ప్రారంభము.



సెంటినల్ రోలింగ్ షట్టర్లు అండ్ ఇంజనీరింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.
96, బోరాబజార్ వీధి, ఫోర్టు,
బొంబాయి-1. Gram: "DARWAJA"
డిస్ట్రిబ్యూటర్లు :
రవీంద్రనాథ్ సింగ్ అండ్ కంపెనీ,
ప్రకాశంరోడ్డు, గవర్నరుపేట,
విజయవాడ-2. ఫోన్ : 707.

పెన్షన్‌కోసం టీచర్ల దరఖాస్తుల దాఖలు

శ్రీ పి. శ్రీరామమూర్తి ప్రకటన

విజయవాడ, జనవరి 11:— ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి (ఎం. ఎల్. సి.) యిలా వ్రాస్తున్నారు:

"ఉపాధ్యాయుల ఆందోళన ఫలితంగా 1—4—61 వ పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు పెన్షను సౌకర్యమును కలుగజేస్తూ రాష్ట్రప్రభుత్వం జి. ఓ. 3372/ 31—10—61 జారీ చేసిన విషయం పాఠకులకు తెలిసినదే. అయితే ఇంతవరకు ఈసౌకర్యం ఏఒక్కరూ పొందలేదన్నది అనుభవయోగ్యం. పై జి. ఓ. కు అనుబంధంగా నిబంధనలు తయారు కావాలనే కారణంపై ఈ విలంబన జరిగింది. ఉపాధ్యాయ ప్రతినిధులు, సంఘాలు ఈ ఆలస్యానికి నిరసన తెలుపుతూ, పెన్షను సౌకర్యాన్ని ఈ జి.ఓ. ఆధారంగా అమలు జరపాలని కోరుతూ వచ్చారు.

"విద్యాశాఖ డైరెక్టరు ఆఫీసుపై జి. ఓ. ను పరిశీలించి దానిలోని 27 వ నిబంధన ననుసరించి యాంటిసిపేటరీ పెన్షనును మంజూరు చేయవచ్చునని, 28 వ నిబంధనమనుసరించి పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు ఆయా జిల్లా విద్యాశాఖాధికారికి సాధారణ దరఖాస్తు చేసిన పరిపోవునని తెలుపుతూ ఆర్. సి. నెం. 642—బి 1—4/ 63/ 10—12—63 ఉత్తర్వులను జారీచేసింది.

"కాని 1—4—61 న గాని, ఆ తర్వాతగాని పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు తమ సర్వీసు (అప్రెంటిస్‌మెంట్లలోను, వివిధ హోదాలలోను గలవారిటీచరువర్వీసు) జీతంవివరాలతో పెన్షన్ మంజూరు చేయవలసిందిగా ఆయా జిల్లా విద్యాశాఖాధికారులకు దరఖాస్తు వెంటనేపంపుకోవాలని కోరుతున్నాను."

"శ్రీ శంకరకృప" పత్రికకు రు. 578 లు విరాళం

తెనాలి, జనవరి 12:— శ్రీ శృంగేరీశారదా పీఠం యాజమాన్యాన తెనాలిలో నడుపబడుచున్న ఆధ్యాత్మికమాస పత్రిక శ్రీ శంకరకృపకు శ్రీధారా సత్యనారాయణ (విజయాపిక్చర్సు విజయవాడ) తెనాలి శ్రీ వెంకటేశ్వరటాకీసులో ఒక ఉచితసినిమా ప్రదర్శన ఏర్పాటు చేశారు.

వసూలైన మొత్తం షుమారు రు 578లు 'శ్రీ శంకరకృప'కు విరాళముగానిచ్చారు.

విజయవాడ నేషనల్ లిథో ప్రెస్, గాయత్రి ప్రెస్ ఉచితముగా పబ్లిసిటీ వర్కు చేసి ఇచ్చి తోడ్పడ్డారు.

ప్లానింగ్ కమిషన్ ఆర్థిక సలహా సంఘం సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 16:— ప్లానింగ్‌కమిషన్ ఆర్థికసలహాసంఘం ఇక్కడ ఫిబ్రవరి 10, 11 తేదీలలో సమావేశమవుతుంది. ప్రొఫెసర్ గాడ్గిల్ రూపొందించిన "ఇండియా ప్లానింగ్ మైలురీ"కి సంబంధించినవ త్తాన్ని వారుచర్చిస్తారు

శ్రీ శోభకృత్ నామసంవత్సర
మాఘ శుద్ధ తదియ
1964 జనవరి 17, శుక్రవారం
శుద్ధ తదియ రా. 2—57 వరకు
ధనిష్ఠ రా. 10—00 వరకు
వర్జ్యం: తె. 5—03 ను 6—39 వరకు

భక్తుని త్యాగం

అన్ని త్యాగాలలోకీ భక్తియోగి చేసే త్యాగం అత్యంత సహజం. ఇందులో బలాత్కారం ఏమీ లేదు. బాధపడుతూ వదలుకోవలసినది ఏమీ వుండదు. చాల అవలీలగా భక్తుడు సమస్తమునూ త్యాగంచేయుగలుగుతాడు. — శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1964 జనవరి 17, శుక్రవారం

అయూబ్ ఖాన్ ఆరోపణ

పశ్చిమ బెంగాలులోని కల్లోల పరిస్థితులను అదుపులోకి తేవడానికి గటిచర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఒకలేఖవ్రాసినటు తెలుస్తున్నది. పశ్చిమబెంగాలులో ప్రశాంతికై అతడు పడే ఈ ఆరాటం తమతూర్పుపాకిస్తాన్‌లో ప్రశాంత పరిస్థితులు కల్పించడం పట్ల ఏల అతనికి లేకపోయిందో అర్థం కాదు.

పశ్చిమ బెంగాలులో ఈ కల్లోలం పుటడానికి కారణం తూర్పు పాకిస్తాన్‌లోని ఖుల్నా దుస్సంఘటనలే కదా? తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం వెంటనే తీవ్రచర్యలు తీసుకొని అచటి మైనారిటీ సంఘానికి అభయం కల్పించివుంటే, పశ్చిమబెంగాలులో ఈ వైపరీత్యాలు సంభవించి వుండేవే కావుగదా! మత వైషమ్యాలను రెచ్చగొట్టి తే దాని దుష్పరిణామాలు చాల భయంకరంగా వుండగలవని తమకు తెలియదా?

కాశ్మీరులో మహమ్మదు ప్రవక్త పవిత్రకేశం చోరీని పురస్కరించుకొని పెద్దయెత్తున మత విద్వేషాగ్నిని ప్రజ్వరిల్లజేయ జూచినదెవరు? చోరీ జరిగిన కాశ్మీరులో హిందూ ముస్లిములు పరస్పర విద్వేషానికి లోనుగాకుండా సఖ్యభావంతోనే ఉండి ఆ పోయిన వస్తువుఆచూకీ తీయడానికి కలిసి పని చేశారు. కాని, ఎక్కడలేని మతోన్మాదం పాకిస్తాను నావహించింది. పాకిస్తాన్ ప్రభుత్వాధికారులు ఆ సందర్భంలో బాధ్యతారహితంగా చేసిన ప్రకటనలు ఇన్నన్నికావు.

వాటి దుష్ఫలితాలు కాశ్మీరులో కనిపించడానికి వీలులేకపోయినా ఖుల్నాలో కనిపించాయి. హిందూ మైనారిటీపై హత్యాకాండ విచ్చలవిడిగా కొనసాగింది. పాకిస్తాన్ ప్రభుత్వం వెంటనే వారికి రక్షణ ఇవ్వగలిగిందా? అచట ఉన్న హిందూ సంఘమే చాల స్వల్పం. ప్రభుత్వానికా, వారి రక్షణపట్ల అభినివేశం లేదు. ఈ పరిస్థితులలో వారెటి యమయాతనలపాలై వుంటారో తేలికగా వూహించుకోవచ్చు.

పశ్చిమ బెంగాల్‌లోని ముస్లిం మైనారిటీ సంఘం పెద్దది.తమకు రక్షణ ఇచ్చేవిషయంలో ఇచటి ప్రభుత్వంపట్ల వారికిగల విశ్వాసం మెండు. కాని, ఖుల్నాలో పాకిస్తాన్ స్వయంగా సృష్టించిన విపరీత పరిణామాలకు ప్రతిక్రియగా ఇచట కొందరు మతోన్మాదుల దుశ్చేష్టితాలకు అది బలి కావలసివచ్చింది. అయినా ప్రభుత్వం ఎంత త్వరితంగా వారిరక్షణకు పూనుకొవహించిందో లోకానికి తెలుసు. ఈ విషయంలో పాకిస్తాన్‌చేత చెప్పించుకోవలసినంత దుస్థితి ఏమీ భారతప్రభుత్వానికి పట్టలేదు.

అల్లరుల నణచడంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి బాసటగా నిలిచింది భారత ప్రభుత్వం. దేశ వ్యవహారాల మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా స్వయంగా పశ్చిమ బెంగాలుకు వెళ్లి చేయవలసిన ఏర్పాటులన్నీ చేశారు. కొన్ని కల్లోలిత ప్రాంతాలు సైనికదళాలకు అప్పగించబడాయి. అయితే, అల్లరుల విస్తృతినిబట్టి, ప్రశాంత పరిస్థితులు ఏర్పడడానికి నాలుగురోజులు పట్టింది. ఈ మాత్రపు కాలవిలంబానికే ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ భారత ప్రభుత్వంపై నిందారోపణ చెయ్యడానికి సిద్ధమౌతున్నట్టున్నాడు. కాని, ఈ అల్లరులకు మూల కారణం తామే అనే సంగతి అంతరాత్మలో అతనికి తెలియదా?

దొమ్మీల ఫలితంగానేమి, పోలీసువారి తుపాకీ కాల్పుల ఫలితంగానేమి, పశ్చిమ బెంగాలులో 163 గురు మరణించగా, అందులో 49 మంది హిందువులనీ; తక్కినవారు ముస్లిములనీ పశ్చిమబెంగాలు ముఖ్యమంత్రి లెక్కచెప్పారు. అల్లే గాయపడ్డవారిలో హిందువులసంఖ్య 218 గాను, ముస్లిములసంఖ్య 400 గానూ ఉన్నది. పరిస్థితి నదుపులోకి తేవడానికి ఎంత గటిచర్యలు ప్రభుత్వం తీసుకొన్నదో దీనినిబటి తెలుసుకోవచ్చు. అంతటితో వూరుకోక, బాధితుల పునరావాస కల్పనకై కూడా ప్రభుత్వం విపులమైన ఏర్పాట్లు చేస్తూవున్నది. ఇటువంటి దుస్సంఘటనలు ఇకమీద మరల జరగకుండా ఉండేలాగున తగిన కట్టుదిట్టాలనుసైతం శ్రీ నందా చేయ సంకల్పించారు.

పశ్చిమబెంగాల్‌లో జరుగుతున్నదానికి తూర్పుపాకిస్తాన్‌లో జరుగుతున్నదానికీ ఎంత వ్యత్యాసం! మైనారిటీలకు రక్షణ కల్పించడంలో పాకిస్తాన్ ప్రభుత్వానికి ఈ చిత్తశుద్ధి యేదీ! పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్నదానికి ప్రతిక్రియగా ఢాకాలోను, నారాయణగంజిలోనూ హింసాకాండ చెలరేగింది. ఇలాంటి ప్రతిక్రియలు అంతులేకుండా కొనసాగితే అది ఉభయసంఘాలకూ హానికరమే అనేసంగతి ఇప్పటికైనా గ్రహించి పాకిస్తాన్ ప్రభుత్వం ప్రజలను రెచ్చగొటకుండావుండడం నేర్చుకుంటే, అందరికీ అది శుభదాయకమే.

కంకిపాడు ఉపఎన్నిక

గురువారంనాడు మరి ఆరు నామినేషన్లు దాఖలు

విజయవాడ, జనవరి 16:— కంకిపాడు నియోజకవర్గంలో ఉపఎన్నికకు నేడు మరి ఆరు నామినేషన్లు దాఖలయినాయి.

శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు (కాంగ్రెస్), శ్రీమతి చెన్నుపాటివిద్య (కాంగ్రెసు), శ్రీమన్నె నేని లక్ష్మణస్వామి (కమ్యూనిస్టు), శ్రీ భీమవరపు వెంకటరెడ్డి (కమ్యూనిస్టు), శ్రీ జి. నాగేశ్వరరావు (ఇండిపెండెంట్), శ్రీ దొంతిరెడ్డి సుబ్బారెడ్డి (ఇండిపెండెంట్).

వీరు నేడు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

మత్స్య పరిశ్రమశాఖ పనివారల సంఘం ఎన్నికలు

హైదరాబాదు, జనవరి 16:— ఆంధ్రప్రదేశ్ మత్స్యపరిశ్రమశాఖసిబ్బంది సంఘం (ఐ. ఎన్. టి. యు. సి.) కార్య వర్గం అధ్యక్షుడుగా శ్రీ జి. వెంకటస్వామి ఎన్నికైనారు డాక్టర్ జి. ఎస్. మేలోటే సలహాదారుగా ఎన్నికైనారు. కె. ఎం. ఖాన్, ఎం. ఎ. రషీద్‌గారలు ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు. ఎస్. ఎ. బసీత్ రజాకీ ప్రధాన కార్యదర్శిగానూ, బహుద్దీన్ కోశాధికారిగానూ ఎన్నికైనారు.

పరిశ్రమల అవసరాల దృష్ట్యా రైల్వే సౌకర్యాల ఏర్పాటు

పరిశీలించడానికి కమిటీ నియామకం

హైదరాబాద్, జనవరి 16:— పరిశ్రమల అవసరాల దృష్ట్యా సనత్‌నగర్, మౌలాఅలీ, తదితర ప్రాంతాలలో "రైల్వే సైడింగ్స్" ఏర్పాటు సమస్యను పరిశీలించి సమగ్ర కార్యక్రమాన్ని సూచించడానికి ఒక కమిటీ నెలకొల్పబడినది.

మధ్యరైల్వే జనరల్ మేనేజరు శ్రీ రతన్‌లాల్ నిన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్యసభ్యులకు ఈ విషయం తెలియజేశారు. సికింద్రాబాద్‌లోని డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు ఈ కమిటీ కన్వీనరుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

ఈ కమిటీ మొట్టమొదటి సమావేశానికి సికింద్రాబాద్‌లోని డివిజనల్ సూపరింటెండెంటు, చీఫ్ ఇంజనీరుకూడా హాజరవుతారని, ఈ సమస్యను ఎలా పరిశీలించాలో వారుసమావేశంలో వివరిస్తారనీ శ్రీ రతన్‌లాల్ తెలియజేశారు.

పరిశ్రమల అభివృద్ధి దృష్ట్యా ప్రత్యేక సైడింగ్స్‌కు సంబంధించిన వివిధపథకాలను రైల్వే అధికారులు పరిశీలిస్తున్నారని ఆయన తెలియజేశారు.

హైదరాబాద్, ఢిల్లీ మధ్య, హైదరాబాద్ మద్రాసుమధ్య అదనపురైళ్ళు నడిపేవిషయం అదనపు "లైన్‌కెపాసిటీ" లభ్యమయినప్పుడు పరిశీలింపబడుతుందని చెప్పారు.

1964 ఏప్రిల్ ఒకటవతేదీనుంచి మద్రాసు ఢిల్లీమధ్య వారానికి రెండుసార్లు ఎక్స్‌ప్రెస్ రైలు నడుస్తుందని శ్రీ రతన్‌లాల్ తెలియజేశారు.

ఆదిలాబాద్‌కు వ్యాగన్లసరఫరా, రైళ్ళలో ప్లాట్‌ఫారాలపైన బిచ్చగాండ్ర, అక్రమ అమ్మకందార్లబెడద మొదలగు విషయాలపై కూడా చర్చజరిగింది.

ఎగుమతుల పరపతి కార్పొరేషన్

నెలకొల్పుతూ ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 16:— ఎగుమతి ప్రమాద భీమా కార్పొరేషన్‌ను ఎగుమతుల పరపతి, హామీ సంస్థగా రూపొందిస్తూ ప్రభుత్వం నిర్ణయించిందని అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్ షా నిన్న ప్రకటించారు. ఎగుమతుల రంగంలో ఇప్పుడున్న పరపతుల సంస్థలను పటిష్టంచేయడానికిఇన్సూరెన్సు కార్పొరేషన్‌ను నెలకొల్పు తున్నట్లు శ్రీ మనూభాయ్ షా వివరించారు.

శ్రీ కె. పి. మాల్‌రాణి అధ్యక్షతన ఏర్పరచిన పరిశీలక సంఘం సిఫార్సును ఆమోదిస్తూ ఈ సంస్థను ఏర్పరచామని శ్రీ మనూభాయ్‌షా అన్నారు. అయిదుకోట్ల రూపాయల పెట్టుబడిని ఈ సంస్థకు సమకూర్చడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రధాని నెహ్రూ మార్చిలో విశ్రాంతి కోసం నందికొండలకు రాక

మైసూరు ముఖ్యమంత్రి ప్రకటన

బెంగుళూరు, జనవరి 16:— ప్రధాని నెహ్రూ విశ్రాంతి కోసం మార్చినెలలో మైసూరులోని నందికొండలకు రానున్నారు.

ఈ విషయం మైసూరు ముఖ్యమంత్రి శ్రీ యస్. నిజలింగప్ప నిన్నసాయంత్రం ఇక్కడ వెల్లడించారు.

ప్రస్తుతం అస్వస్థతగా ఉన్న ప్రధాని నెహ్రూను నందికొండల ఆరణ్యప్రాంతానికి రావలసినదిగా తాము ఆహ్వానించామని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంలో రాష్ట్రప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయగలదని కూడా ఆయన వివరించారు.

ప్రధాని నెహ్రూ అస్వస్థతనుండి త్వరగా కోలుకుంటున్నందుకు శ్రీ నిజలింగప్ప తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

బొంబాయిలో అంతర్రాష్ట్రీయ దొంగలముఠా అరెస్టు

బొంబాయి, జనవరి 15:— దేశంలోని పలు ప్రాంతాలకు సంబంధించిన అనేక దొంగతనాలతో సంబంధంకలిగివున్నారనే ఆరోపణపై బొంబాయి నేరపరిశోధకశాఖ పోలీసులు గత వారాంతంలో ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేశారు. వీరు పంజాబుకు చెందినవారు.

పోలీసులు వీరివద్దనుంచి రు. 10,000 లు విలువగల దొంగ ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

టిబెట్‌లో నేపాలీ వర్తకులు విడిచిపెట్టివచ్చిన ఆస్తులు

రు. 50 కోట్లు నష్టపరిహారం చెల్లించాలని చైనాకు నేపాల్ ప్రభుత్వం అభ్యర్థన

ఖాట్మండూ, జనవరి 16:— నేపాలీవర్తకులు లోగడ టిబెట్‌లో విడిచిపెట్టివచ్చిన రు. 50 కోట్లవిలువగలఆస్తిని తిరిగితమకు అప్పగించవలసిందిగా నేపాల్‌ప్రభుత్వం చైనాను అభ్యర్థించినట్లు తెలుస్తున్నది.

నేపాల్ ప్రతిపాదనకు చైనా ఇంతకుముందే అంగీకరించినట్లున్నూ, టిబెట్‌లో ఉన్న నేపాలీ వర్తకుల ఆస్తికిగాను నేపాల్ ప్రభుత్వానికి నష్టపరిహారం చెల్లించడానికి అంగీకరించినట్లున్నూ తెలుస్తున్నది.

నేపాల్ ప్రభుత్వం తాజాగా పంపిన వర్తమానంలో, నష్టపరిహారం కొంత వస్తురూపంలోను, కొంత స్టెర్లింగ్‌రూపంలోను తమకు చెల్లించవలసిందిగా చైనాకు సూచించింది.

బొంబాయినగర కార్మికులకు కరువు బత్తెం

కార్మికనాయకులలో అభిప్రాయ భేదాలు

బొంబాయి, జనవరి 15:— మహారాష్ట్ర ప్రభుత్వం బొంబాయినగరం నిమిత్తం తలపెట్టిన క్రొత్త జీవన వ్యయ సూచీసంఖ్యనిర్ణయాన్ని బొంబాయిలోని ట్రేడ్‌యూనియన్ సంస్థలన్నీ ప్రతిఘటిస్తున్నాయి.

ఈ మార్పుకు ఆధారభూతమైన కుటుంబ ఖర్చుల పరిశీలనకు ఉపక్రమించేముందు ప్రభుత్వం తమతో సంప్రతించవలసిన ఉంటుందని వారి వాదము. బొంబాయినగరంలో వివిధ పరిశ్రమలకు చెందిన కార్మికుల కరువుబత్తెం జీవన వ్యయసూచిసంఖ్యలనుబట్టి మారుతూవుంటుంది

మహారాష్ట్ర కార్మికమంత్రి శ్రీ ఎస్. ఎం. డి. జేల్ యీ విషయమై ఐ.ఎన్.టి.యు. సి (కాం) ఏ. ఐ. టి. యు సి. హెచ్. ఎం.ఎస్. (పి. ఎస్. పి.) హింద్ మజ్దూర్ పంచాయతీ (సోషలిస్టు) భారతీయ మజ్దూర్‌సంఘ్ (జనసంఘ్) నాయకులతో విడివిడిగా మొత్తం ఆరు గంటల సేపు చర్చలు జరిపారు.

ట్రేడ్‌యూనియన్ సంస్థలన్నీ పాత జీవన వ్యయ సూచి సంఖ్యకే తాము సూచించిన కొలది మార్పులతోఅమలులో వుండాలని కోరుతున్నట్లు మహారాష్ట్ర కార్మికమంత్రి సంభాషణల అనంతరం పత్రికా విలేఖరులతో అన్నారు.

శ్రీ టిడేజీ రేపుఎంప్లాయర్స్ సంస్థలతో సంభాషణలు జరుప నున్నారు. వచ్చేవారం యిక్కడ జరుగనున్న త్రైపాక్షిక సమావేశం అనంతరం యీ విషయమై నిర్ణయం చేయబడుతుందని శ్రీ టిడేజీ అన్నారు.

కాశ్మీర్‌లో శాంతి భద్రతల రక్షణ

ప్రజలకు షంసుద్దీన్ విజ్ఞప్తి

శ్రీనగర్, జనవరి 16:— కాశ్మీర్ రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడవలసిందని ప్రజలకు ప్రధాని షంసుద్దీన్ నిన్న విజ్ఞప్తి చేశారు.

శ్రీనగర్‌కు 30 మైళ్ళ దూరంలో అనంతనాగ్ వద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ, రాష్ట్రంలో దౌర్జన్య చర్యలను ప్రేరేపించే శక్తులపై తీవ్ర చర్యలు తీసుకోగలమని హెచ్చరిక చేశారు.

ప్రవక్త శిరోజం అపహరణలో నేరస్థులపై త్వరలో విచారణ ప్రారంభం కాగలదని ప్రధాని షంసుద్దీన్ ప్రకటించారు. ప్రవక్త శిరోజం అపహరణ సమయంలో అన్నిమతాల వారు సమైక్యతతో వ్యవహరించినందుకు కృతజ్ఞత ప్రకటించారు.

గాజా ప్రాంతంలో సమితి సేనల ఆధిపత్యం

గాజా, జనవరి 16 — గాజా ప్రాంతంలో సమితి అత్యవసరసేనల ఆధిపత్యాన్ని భారతసేనాని లెఫ్టినెంట్ జనరల్ గియానీ, బ్రాజిల్‌కు చెందిన మేజర్‌జనరల్ కార్లోస్‌ఫ్లోరిస్‌పైవాచావెస్‌కు నిన్న అప్పగించాడు.

ఈ సందర్భంలో మాట్లాడుతూ సమితి సైనికులు తమ బాధ్యతలను నిర్వహించినందుకు సైనికులను శ్రీ గియానీ అభినందించారు.

కంచికామకోటి పీఠానికిరు40వేలువిరాళం

కుంభకోణం, జనవరి 16:— శ్రీ టి. కె. బి. సంతాన రామస్వామి (ఒడియార్), ఆయన సతీమణి శ్రీమతి నిత్యానందవల్లి (నిడమంగళం, తంజావూరుజిల్లా) కంచికామకోటిపీఠంలో ప్రతి పక్షమూ ప్రదోషపూజలు, ఏటా వైకుంఠ ఏకాదశి, ద్వాదశిపూజలు నిర్వహించడానికి 40 వేలరూపాయలతోనిధి ఏర్పాటుచేశారు.

ఈ మొత్తం పీఠం ఏజెంటుదగ్గర గత మాసం కామకోటిపీఠాధిపతి మరుదవల్లూరు మకాంలో డిపాజిట్టు చేయడమైనది.

ఈ దంపతులు యిదివరలో 25 వేల రూపాయలువిలువచేసే మాణిక్యపీఠాను పురంలో దేవికిజరిగే ఆరాధన నిమిత్తం విరాళమిచ్చారు.

రిపబ్లిక్ దినోత్సవాలలో నటరాజ రామకృష్ణబృందానికి ప్రాతినిధ్యం

హైదరాబాద్, జనవరి 16:— నృత్యనికేతన్ డైరెక్టర్ నటరాజరామకృష్ణ బృందాన్ని ఢిల్లీలో జరిగే రిపబ్లికన్ ఉత్సవాలలో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధిగా పాల్గొనడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిక చేసింది. ఈ బృందంలో ఎనిమిది మంది బాలికలు, అరుగురు పురుషులు, ఏది మంది సంగీత కళాకారులు వుంటారు.

ఈ బృందంవారు "భారత దేశంలో వివిధ బుతువులు" ప్రదర్శిస్తారు. జనవరి 18న ఈ బృందం ఢిల్లీ బయలు దేరి వెడుతుంది.

నేషనల్‌స్టేడియంలోజనవరి 27, 28 తేదీలలో నృత్యప్రదర్శనలు జరిపి జనవరి 31న వీరు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

గోరక్షణకు అవిసె చెట్లు పెంచండి

శ్రీ కామకోటిస్వామి హెచ్చరిక

శ్రీ కంచి కామకోటి పీఠం శంకరాచార్య స్వాములవారు ఈరీతిగా హెచ్చరికచేస్తున్నారు: "ప్రతి గ్రామంలోను, ప్రతి పట్టణంలోను మెట్టభూములలోను, ఎవరి ఆక్రమణక్రిందనూ లేని స్థలాలలోను, ఇండ్ల పెరటి తోటలలోను అవిసెచెట్లను వీలైనంతవరకు పెంచడం మంచిది. ప్రతిఒక్కరు కనీసం పది అవిసె చెట్లనైనా పెంచాలి.

"మన దేశంలో పచ్చికబీళ్ళు నానాటికీ తగ్గిపోతూ వున్నాయి. కనుక, గోరక్షణార్థమున్నూ, గోజాతిద్వారా ధాన్య సమృద్ధి కోసమున్నూ మనం అవిసె చెట్లను పెంచడం అత్యంతావశ్యకం."

ప్రపంచంలో ముడినూనె ఉత్పత్తి

పదేండ్లలో రెండురెట్లు అభివృద్ధి

లండన్, జనవరి 16:— ప్రపంచంలో ముడినూనె ఉత్పత్తి గతపదిసంవత్సరాలలోనూ రెట్టింపు పెరిగినదని ఇటీవల విడుదల అయిన వివరాలు తెలియజేస్తున్నాయి.

1963 లో ఈ ఉత్పత్తులు 1962 కన్న నూటికి 7 శాతం పెరిగింది. ఈ ఉత్పత్తి 1,300,000,000 టన్నులు. ఇది 1963 కు పదిసంవత్సరాలకు కొద్దిగా సగటున ఎక్కువగా వుంటుంది.

గతసంవత్సరంలో ఆఫ్రికాలో నూనె ఉత్పత్తి త్వరితగతిన అభివృద్ధి చెందింది. దానికి కారణం లిబియాలో నూనెగనులు అభివృద్ధి కావడమే. ఆఫ్రికాలో 1962 లో 50,000,000 టన్నులకుపైగా నూనె ఉత్పత్తి అయింది.

ఉత్తర అమెరికా ప్రపంచంలో నూనె ఉత్పత్తిచేసే దేశాలలో ప్రథమస్థానం ఆక్రమిస్తున్నది. గతసంవత్సరం 409,400,000 టన్నుల నూనె ఉత్పత్తి అయింది. దాని తర్వాత మధ్యప్రాచ్యదేశాలు వస్తాయి. అక్కడ 343,900,000 టన్నులు ఉత్పత్తి అయింది. సోవియెట్ యూనియన్, తూర్పుయూరోపుదేశాల, చైనాల ఉత్పత్తి 227,100,000 టన్నులు

పెనామాకాల్వ జాతీయం చేసే ప్రతిపాదన

ఇండియా బలపరచాలని శ్రీ వావిలాల విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 16:— పెనామా కాల్వను జాతీయం చేయాలనే వాదాన్ని బలపరచవలసినదిగా శాసనసభ్యుడూ, ఆంధ్రప్రదేశ్ శాంతి సమితి అధ్యక్షుడూ అయిన శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య నిన్న కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సూయజ కాల్వను జాతీయం చేసే సందర్భంలో భారతప్రభుత్వం ప్రదర్శించినశక్తినీ చొరవనూ ఇప్పుడు కూడా ప్రదర్శించాలని ఆయన కోరారు.

సమితి విజ్ఞానశాస్త్ర సలహాసంఘం

మరి ముగ్గురి నియామకం

మిత్రరాజ్య సమితి, జనవరి 16:— విజ్ఞాన, సాంకేతిక శాస్త్ర రంగాల అభివృద్ధిపై నియమించిన సలహాసంఘానికి మరిముగ్గురు నిపుణులను సమితి కార్యదర్శి ఉథాంట్ నామినేట్ చేశారు. ఇంతవరకు ఈ సంఘంలో 15 మంది సభ్యులు వుండేవారు.

సలహాసంఘం సభ్యత్వాన్ని 18 మంది వరకు విస్తృతం చేయాలని సమితి ఆర్థిక సాంఘిక వ్యవహారాల సంఘం సిఫార్సు చేసింది.

తటస్థ దేశంగా కంబోడియాకు రక్షణ

అంతర్జాతీయ ఒడంబడిక ముసాయిదాను బ్రిటన్ రూపొందించినట్టు వార్త

లండన్, జనవరి 16:— కంబోడియా తాటస్థ్యవిధాన రక్షణకు ఒక అంతర్జాతీయ ఒడంబడిక ముసాయిదాను బ్రిటన్ తయారుచేసి సోవియెట్ యూనియన్, కంబోడియా దేశాలకు అందజేసింది.

ప్రిన్స్ సిహనౌక్ ప్రతిపాదనపై బ్రిటన్ ఒడంబడికముసాయిదాను తయారుచేసింది.

కొచ్చిన్‌లో నూనెశుద్ధికర్మాగారం

న్యూఢిల్లీ, జనవరి 16:— 25 లక్షల టన్నుల నూనెశుద్ధి కర్మాగారం కొచ్చిన్‌లో 1965 నుంచి పనిని ప్రారంభించగలదని కొచ్చిన్ రిఫైనరీస్ మేనేజింగ్ డైరెక్టర్ తెలియజేశారు.

మిత్రరాజ్యసమితి, జనవరి16:— స్పెయిన్‌కు మిత్రరాజ్య సమితి నుండి ఒక పరిశీలకుని పంపాలన్న విషయంలోసూత్రప్రాయంగా నిన్న రాత్రి అంగీకారం కుదిరినట్లు తెలుస్తున్నది.

హైదరాబాద్‌లో కేంద్ర లైబ్రరీ

గ్రాంటు పెంచడానికి ప్రభుత్వ సంకల్పం

హైదరాబాద్, జనవరి 16.— హైదరాబాద్‌లోని కేంద్ర గ్రంథాలయానికి పుస్తకాలు కొనేందుకు పాలినాగ్రాంటును లక్ష రూపాయలకు హెచ్చించడానికి రాష్ట్రప్రభుత్వం సంకల్పించింది.

రాష్ట్ర గ్రంథాలయ పుస్తకాల సెలెక్షన్‌కమిటీ సాంఘికసంక్షేమశాఖమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షతను నిన్న ఇక్కడ సమావేశమయింది. వివిధ అంశాలపై ఇటీవల వెలువడిన దాదాపు ఆరువందల గ్రంథాలను ఈ సంవత్సరం కొనడానికి ఎన్నుకున్నది.

ఆంగ్లం, తెలుగు, సాంఘికసైన్స్, బాలసాహిత్యానికి చెందిన గ్రంథాలను ఎన్నుకునేందుకు నాలుగు ఉపసంఘాలు నిన్న ఇక్కడ ప్రత్యేకంగా సమావేశ మయాయి.

సెలెక్షన్‌కమిటీ కార్యదర్శి, స్టేట్‌లైబ్రరీ లైబ్రేరియన్ శ్రీ పి. వెంకటరమణయ్య ఆంధ్రప్రభ విలేఖరితో మాట్లాడుతూ పాఠకుల అభిమాన గ్రంథాలు కొనడమే ప్రభుత్వవిధానమని తెలియజేశారు. ప్రముఖ వార్తాపత్రికలలో సమీక్షలు ప్రకటింపబడిన గ్రంథాలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందని చెప్పారు.

ఈ సంవత్సరం కొనదలచిన దాదాపు వెయ్యి గ్రంథాలతో కలిసి స్టేట్‌లైబ్రరీలో గ్రంథాల సంఖ్య లక్షాడెబ్బది అయిదువేలకు హెచ్చగలదని వివరించారు.

నదీజలాల సమస్యపై శ్రీ నాయక్‌తో చర్చలు

(1 వ పేజీ తరువాయి)

తంలో మద్యనిషేధం మేలు చేకూర్చగలిగినప్పుడు ఇతర ప్రాంతాలకుకూడా దానివల్ల ప్రయోజనం కలుగగల దన్నారు.

తెలంగాణా ప్రాంతంలో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడం ఏమంత కష్టమైనపని కాదని, అయితే, టేక్‌చంద్ కమిటీ నివేదిక వెలువడే వరకు తాను వేచి ఉంటానని అన్నారు.

మద్యనిషేధానికి సంబంధించిన విధానంపై కాంగ్రెస్ ఉన్నత స్థాయిలో నిర్ణయం జరుపడం అవసరమని పునరుద్ఘాటించారు.

రాష్ట్రాలమధ్య ఈనాడు మరింత సన్నిహిత సంబంధాలు, సమైక్యతనెలకొల్పబడడం ఎంతైనా అవసరమని శ్రీ సంజీవరెడ్డి నొక్కి వక్కాణించారు. "ఎవరికి వారే..." అనే ధోరణిలోఈనాడు రాష్ట్రాలు వ్యవహరిస్తే ప్రజలు నష్టపడగలరని, ఆ పద్ధతివల్ల ప్రజా సమస్యలు పరిష్కారం కావని స్పష్టీకరించారు. ప్రజల శ్రేయస్సు ఏ ఒక రాష్ట్ర సమస్యా కాదని, యావద్భారత సమస్య అని, క్రమంగా సమస్యలను ఆకళింపు చేసుకోలేకపోతే అనైక్యతకు ఆ స్థితి దారితీయగలదని హెచ్చరించారు.

మంత్రివర్గ విస్త[illegible]

మంత్రివర్గ విస్తరణను [illegible] సంజీవరెడ్డి ప్రస్తావిస్తూ, శ్రీ పెళ్ళూరరాజు మరణం వల్ల ఏర్పడిన ఖాళీని భర్తీ చేయవలసి ఉన్నదని అంగీకరించారు. ప్రస్తుత మంత్రివర్గంలో కొత్తవారిని చేసుకొనడంవల్ల సమైక్యత, బలం పెరిగేపక్షంలో మంత్రివర్గ విస్తరణకు ఎట్టి అభ్యంతరం లేదని అయితే, ఈ విషయమై తానింకా ఏమీ యోచించలేదని,పార్లమెంటరీ బోర్డుతో తాను చర్చించగలనని అన్నారు.

నెహ్రూ ఆరోగ్యం

భువనేశ్వర్ మహాసభను గురించి ప్రస్తావిస్తూ అందరి భావాలు పండిట్ నెహ్రూ ఆరోగ్యం పైనే కేంద్రీకృతమైనవని, అందరికీ నిరుత్సాహం కలిగిందని, దీని పరిణామాలను గురించి ఆలోచించడానికే భయపడ్డామని, కాని, ప్రధాన మంత్రి ఆరోగ్యం నానాటికి అభివృద్ధి అయినందుకు సంతోషం పొందామని పేర్కొన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇక ఏమాత్రం శ్రమపడరాదనే అభిప్రాయం అందరికి కలిగిందని, వారికి విశ్రాంతిఎంతైనాఅవసరమనిఅన్నారు.

ప్రశ్న : కాంగ్రెసు అగ్రనాయకుల అభిప్రాయం ?

జవాబు : అందరికీ విచారం, ఆందోళన కలిగింది. అనేక రకాల వూహాగానాలు బయలుదేరాయి. ప్రత్యామ్నాయ మార్గం లేదు. ఎవరి పేరైనా చెప్పడం చాలా కష్టం.

కాంగ్రెసుసభలకుశ్రీనెహ్రూ హాజరుకానిలోటు ప్రత్యక్షంగా కనుపించింది. ఎట్లా నడవాలో ఎవరికీ తోచనట్లు కనుపించింది. ఆయన సభలో కూర్చున్నంతమాత్రంలోనే అందరికి ఎక్కడలేని ప్రోత్సాహం, ఉత్సాహం కలిగేది. అంతకు మించి ఏమి చెప్పగలను ?

బలిమెల కంట్రోలుబోర్డు సమావేశాన్ని గురించిపేర్కొంటూ, ఈఏడాది బోర్డు చైర్మన్‌ తాను కావడం తటస్థపడినందున సమావేశానికి అధ్యక్షత వహించడానికి సిద్ధంగా ఉండాలని తనను కోరారని, అయితే, మరో అరగంటలో ఈ సమావేశం ముగిసినట్లు తెలియజేయబడిందని, సమావేశ అంశాలను ఆంధ్రమంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి, ఒరిస్సా ముఖ్యమంత్రి సామరస్య ధోరణిలో ముగించడం జరిగిందనీ, ఇది చాలా బాగున్నదని అన్నారు.

పరిపాలనలోని రెడ్ టేప్ పద్ధతిని నిశితంగా ముఖ్యమంత్రి విమర్శించారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలో కరప మురుగుకాల్వ నిర్మాణం సందర్భంగా జరిగిన వ్యవహారాన్ని వివరించారు.

పరిపాలనలో సుస్థిరత

పరిపాలనలో సుస్థిరతను గురించి, అధికారులలో అనధికారులలో జాగృతి పెరిగిన సంగతిని గురించి ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ ఈ స్థితి చాలా సంతోషదాయకమైన దన్నారు. ప్రభుత్వ నిర్ణయాలను కట్టుదిట్టంగా అమలుపర్చే సుపరిపాలన,యంత్రాంగం ఎంతైనా అవసర మన్నారు.

ప్రశ్న : మీరు రాష్ట్రాన్ని వదలి వెడతారని కొంద రనుకొంటున్నారు ?

జవాబు : ఎల్లప్పుడూ కొందరు అలా అనుకొంటూనే ఉంటారు. ఏపదవిపట్ల ఇష్టంగాని, అయిష్టంగాని, కాంగ్రెసువాదిగా నాకు లేదు. మరికొంతకాలం ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి పదవిని నిర్వహించాలనుకొంటున్నాను. మన పెద్ద ఇరిగేషన్, విద్యుత్ పథకాల అమలుకు చాలా అవసరమనుకొంటున్నాను. ఈనాడు రాష్ట్రంలో కావలసింది సుస్థిరత. శాంతియుత పరిస్థితులు.

ఎకరానికి 42 బస్తాలు

పొరుపల్లి గ్రామంలో రైతు కృషి

మహబూబ్‌నగర్, జనవరి16:— మహబూబ్‌నగర్ బ్లాక్ పొరుపల్లి గ్రామంలో రైతు శ్రీకృష్ణంపల్లి రాంరెడ్డి ఈ సంవత్సరం "ఆబీ" పంటలో ఎకరానికి నలభై రెండు బస్తాల వంతున ఎనిమిది ఎకరాల చేలో ధాన్యం పండించగలిగారు.

ఈజిల్లాలో ఎకరానికి ఇంతపంట మరెక్కడా పండలేదు. జిల్లావ్యవసాయాధికారి శ్రీ పిచ్చేశ్వరరావు ఈ గ్రామానికి వెళ్ళి ఇంతపంట పండించగలిగిన రైతును కొనియాడారు.

శ్రీ సంజీవయ్య

ఇప్పట్లో హైదరాబాద్ రారట

హైదరాబాద్, జనవరి16:— శ్రీ దామోదరం సంజీవయ్య 17న ఇక్కడకు రావడంలేదని నేడిక్కడతెలిసింది. ఆయన ప్రస్తుతం ఢిల్లీలో వుంటున్నారు. ఇక్కడకు ఎప్పుడువచ్చేదీ ఇక్కడ కాంగ్రెసు వాదులకు త్వరలో తెలియ జేస్తారు.

ఒకవేళ శ్రీ సంజీవయ్య కేంద్రప్రభుత్వంలో చేరేటట్లయితే ఇప్పుడప్పుడే ఆయన ఇక్కడకు రాకపోవచ్చును.

ఢాకాలో కొన్ని సంఘటనలు

ఢాకా, జనవరి16:— గత 12గంటల కాలంలోనూ ఢాకాలో కొన్ని గృహదహనాలు, దోపిళ్ళు, కత్తిపోటు సంఘటనలు మాత్రం జరిగినట్లు నేటి మధ్యాహ్నం అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

సైనికులు నగరంలోనూ, పరిసరాలలోనూ, కీలక ప్రాంతాలలో కావలా కాస్తున్నారు.

మోటారు శకటాలమీద పోలీసులు సంఘటన జరిగిన ప్రాంతంలో గస్తీ తిరుగుతున్నారు.

సాంఘిక వ్యతిరేక చర్యలు జరుపుతున్నవ్యక్తులను పలువుర్ని పోలీసులు అరెస్టు చేశారు

ఢాకాలోనూ, రావల్పిండి ప్రాంతంలోనూ అనేక సహాయ కేంద్రాలు ఏర్పాటు అయినాయి.

రాష్ట్ర మంత్రుల పర్యటన కార్యక్రమం

హైదరాబాదు, జనవరి 16 :— రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి జనవరి 17 న గుంటూరుకు బయలు దేరుతారు. జనవరి 20కి తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సుబ్బారెడ్డి జనవరి 17న విమానంలో [illegible] బయలు దేరుతారు. మరునాడు [illegible] నిరోధక బోర్డు సమావేశానికి హాజరవుతారు. జనవరి 21న తిరిగి హైదరాబాద్‌కు వస్తారు.

పరిశ్రమల మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య జనవరి 17న రాజమండ్రికి బయలుదేరుతారు. మరునాడు ఆంధ్రాపేపరు మిల్స్ తనిఖీ చేస్తారు. తరువాత కాకినాడవెళ్లి లఘుపరిశ్రమలపై సెమినారుకు ప్రారంభోత్సవం జరుపుతారు.

జనవరి 18 న కాంగ్రెసు పార్లమెంటు సభ్యుల సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 16 :— యిటీవల జరిగిన అల్లరులను గురించి [illegible] చెందుకు జనవరి 18 న కాంగ్రెసు పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు.

సమావేశంలో హోం మంత్రి శ్రీ నందా ప్రసంగిస్తారు.

ముఖ్యమంత్రి స్పష్టీకరణ

(1 వ పేజీ తరువాయి)

పార్టీకి సంబంధించినంతవరకు, వారెప్పుడూ జాతీయకరణను గురించినొక్కి చెపుతుంటారు. అది కమ్యూనిస్టుల విధానానికి సంబంధించిన విషయం. మనం వారి అభిప్రాయాన్ని, దాంతోపాటు వారి విధానాన్నికూడా మన్నిస్తాం. అయితే అన్నిటినీ జాతీయం చేయాలన్న విషయాన్ని మేం అంగీకరించజాలని స్థితిలో ఉన్నంత మాత్రాన , అసలు జాతీయ కరణకే మేం వ్యతిరేకులమని భావించడం పొరబాటు. ఆచరణలో చిక్కులు, అనేక సమస్యలు, ప్రస్తుత పరిస్థితులు, ఇంకా అనేక ఇతర అంశాలు ఇందుకు కారణమై ఉండవచ్చు.

"అర్థంలేకుండా లేనిపోని ఆరోపణలుచేసే వారిని నేను దృష్టిలో పెట్టుకున్నమాటవాస్తవమే. కాని ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్య, శ్రీ తెన్నేటి విశ్వనాథంగార్లకు లేనిపోని ఉద్దేశాలు నేను ఎంతమాత్రం అంట గట్టజాలను. వారిపట్లనాకు ఎల్లప్పుడూ ఎంతో గౌరవం. వారు ఆక్రమించుకున్న స్థానాలవల్లమాత్రమే కాదు, వారిదృక్పథాలవల్ల కూడా వారంటే నాకు అమిత గౌరవం."

ఈ స్పష్టీకరణవల్ల తమ ప్రసంగంలోని ఉద్దేశ్యం ఏమిటో, తాము చెప్పినమాటల లోని అంతరార్థమేమిటో ఇప్పుడు సుబోధకమై అపోహలుతొలగగలవనే తాము ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి తెలియ జేశారు.

టోకియో, జనవరి 16:— అమెరికా అటార్నీ జనరల్ రాబర్ట్ కెన్నెడీతో చర్చల నిమిత్తం ప్రెసిడెంట్ సుకర్నో నిన్న టోకియో చేరుకున్నారు.

...శ్మీరులో రాజకీయ స్థితి పరిశీలన

షంసుద్దీన్ ప్రభృతులతో ...లో హోంమంత్రి సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 16:— ...జకీయ పరిస్థితిని గురించి తిరిగి అంచనా వేయడం సంభవమని తెలుస్తున్నది.

ఇందుకుగాను పరిస్థితినిగురించి నిష్పక్షికంగాను, స్వేచ్ఛగాను చర్చలు జరపడానికి కేంద్ర హోంమంత్రి శ్రీ జి. యల్. నందా, కాశ్మీర్ ప్రధానిని, ఇంకా ఇతర నాయకులు కొందరిని న్యూఢిల్లీకి ఆహ్వానించగలరని తెలుస్తున్నది.

ప్రభుత్వం మరింతగా ప్రజల ఆదరాభిమానాలను చూరగొనేటట్లు, పరిపాలనా యంత్రాంగం మరింతపటిష్ఠంగా, శక్తివంతంగా ఉండేటట్లు చేయడమే ఈ చర్చలలోని ముఖ్యోద్దేశం.

శ్రీనగర్‌లో 13 రోజులు గడిపిన అనంతరం హోంమంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ వి. విశ్వనాథన్ నిన్న ఇక్కడికి తిరిగివచ్చారు. కాశ్మీర్‌లోని పరిస్థితినిగురించి ఆయన ద్వారా సమగ్రమైన సమాచారం శ్రీ నందాకు అందినట్లు తెలుస్తున్నది.

శ్రీ విశ్వనాథన్ హోంమంత్రిని కలుసుకోడానికి ముందు, కేంద్ర రహస్యపోలీసుశాఖ డైరెక్టర్ శ్రీ బి. యన్. మల్లిక్‌ను కలుసుకున్నారు. వారిరువురూ ఒకరి అభిప్రాయాలు ఒకరికి స్పష్టంగా తెలియజేసుకోడం జరిగింది.

ప్రవక్త మహమ్మద్ పవిత్రశిరోజాన్ని కనుగొనడంలో శ్రీ మల్లిక్ ప్రముఖపాత్రవహించిన విషయం పాఠకులకు విదితమే.

పవిత్రశిరోజాన్ని అపహరించడంలో ప్రమేయుంకల దోషులను విచారించడంలో, ఆ విచారణ ఏరూపంలో ఉండవలసిందీ, అందుకుసంబంధించిన ఇంకా ఇతరవివరాలు ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

శ్రీ విశ్వనాథన్ ఇక్కడికివచ్చిన వెంటనే ఆయనతో ఇంటర్వ్యూ జరపగా, దోషులను తాముస్పష్టంగానూచించగలమని ఆయన తెలియజేశారు.

కేంద్రప్రభుత్వ ఉద్యోగులలో చాలమందిని అక్కడనుంచి ఉపసంహరించడం జరిగిందని, ఇంకా అక్కడున్నవారిని కూడా క్రమంగా ఉపసంహరించడం జరుగుతుందని ఆయన సూచిం...

...రత ప్రభుత్వంపట్ల జమ్ము—కాశ్మీర్ ...పూర్తివిశ్వాసం కలదని కూడా ఆయన ...రు.

పాక్ ...్ చర్చ గురించి

...ని)
...:— పాకిస్తాన్ ...హుస్సేన్ నేతు...తి శ్రీ జి. ఎల్. ...సమావేశం జరిపి ...మ బెంగాల్‌లోని ...భద్రతలను తిరిగి ...కున్న చర్యలను

...స్తా, నారాయణ ...న మామూలు ...్ ప్రభుత్వం ...దనే తాము

...్టబడడానికి ...ంటున్నదని ...రు.
...న్నాకూడా

...బు

విజయవాడలో గురువారంనాడు అరుణోదయ సంగీత నాట్యమండలివారి 18 వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రసంగిస్తున్నప్పటి చిత్రం.

అధునాతన రీతులలో ఆంధ్ర నాటకరంగం

—డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి సూచన

విజయవాడ, జనవరి 16:— ఆంధ్ర నాటక రంగస్థలం అర్ధశతాబ్దంగా పాతపద్ధతులనే అనుసరించి నూతన నాటక ప్రదర్శన రీతులను అలవరచుకొనలేక గర్వకారణమైన ప్రగతిని సాధించలేకపోయిందని నే డిక్కడ అరుణోదయ సంగీత నాట్యమండలి 18 వ వార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి వివరించారు.

రంగస్థల నిర్వహణంలో అనేక నూతన ప్రక్రియల ననుసరించిదేశంలో—ముఖ్యంగా బెంగాల్, మహారాష్ట్ర ప్రాంతాలలో క్రొత్త ప్రయోగాలు చేయబడుతున్నవని మనరాష్ట్రంలో మాత్రం అర్ధశతాబ్దంగా పాతపద్ధతులే అనుసరించడం జరుగుతున్నదని డాక్టర్ గోపాలరెడ్డి పేర్కొన్నారు. కొన్ని సాంస్కృతిక, కళా సంస్థలలో మాత్రం అప్పుడప్పుడు నాటక ప్రదర్శనాశిల్పంలో క్రొత్తపుంతలు అనుసరించడం జరుగుతున్న దన్నారు.

'జీవితంలో శాశ్వతానురక్తిని పెంపొందించి మనస్వభావ సంప్రదాయాలను ప్రతిబింబించే రంగస్థలాన్ని ఈనాడు మనం నిర్మించుకోవాలి అని డాక్టర్ గోపాలరెడ్డి వక్కాణించారు.

నాటకకళాపరిషత్తు, నాటక అకాడమీవంటి సంస్థలు నాటకకళాభిరుచిని పునరుద్ధరించడానికి తీవ్రకృషిచేస్తున్నా ప్రదర్శనయోగ్యమైన మంచి నాటకాలు రావడంలేదని, నాటక ప్రదర్శనం కష్టతరమవుతున్నదని డాక్టర్ రెడ్డి అంగీకరించారు.

ఆంధ్రదేశంలో ఎప్పుడైనా వీధినాటకం బహుళ వ్యాప్తప్రదర్శనలో ఉన్నదా? ఉంటే దాని స్వరూప స్వభావా లెటువంటివి? అనే విషయం పరిశోధించదగినదని దేశీయ నాట్యరీతులలో ఉన్నతశ్రేణికి తిరిగి ఈనాడు కూచిపూడి రీతి నాట్యాన్ని సముద్ధరించడం తమకు అమితానందం కలిగిస్తున్నదని డాక్టర్ గోపాలరెడ్డి వివరించారు.

కాగా 'తోలుబొమ్మలు' నాట్యరీతిని పునరుద్ధరించి స్వతంత్రభారతసందేశాన్ని గ్రామసీమలకు వ్యాప్తంచేయడంలో దానిని ప్రబల సాధనంగా వినియోగించగల సమయం రాగలదనే ఆశాభావం ఆయన ప్రకటించారు.

వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ మద్యనిషేధ శాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నాటక ప్రదర్శనం వృత్తిగా స్వీకరించినవారు నేడు లేనందున నాటక కళాప్రవాహం నిమ్నస్థాయికి దిగజారిందని చాలవరకు కలుషితమైపదని వివరించారు. నాటక ప్రదర్శనా ప్రతిభను ప్రోత్సహించడానికి నాటక అకాడమీ, నాటక కళాపరిషత్తు చేసిన కృషిని ఆయన సమీక్షించారు.

ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు స్వాగతంచెప్పారు. శ్రీ ఇవటూరి కోటేశ్వరరావు శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు స్వాగత పత్రాలను చదివారు. ఉత్సవాలు జయప్రదంకావాలని అనేక సందేశాలు వచ్చాయి.

కార్యదర్శి శ్రీ సుంకర కనకారావు తమ నివేదికలో సంగీత నాటక అకాడమీనుంచి వారి నంత ఆర్థిక సహాయం అందనందున మండలి కార్యకలాపాలను సంగ్రహించవలసి వస్తున్నదన్నారు. మండలిఆధ్వర్యాన ఇతరసంస్థలు చేసేనాటక ప్రదర్శనలు ఇకపై తగ్గించవలసి ఉంటుందన్నారు.

చలనచిత్ర సంగీత దర్శకుడు శ్రీ పెండ్యాల నాగేశ్వరరావుకు, నృత్య దర్శకుడు శ్రీ డి. వేణుగోపాల్‌కు సన్మానపత్రాలు సమర్పించి నూతన వస్త్రాలతో సత్కరించారు.

ఆంగ్ల ప్రభావంతో నాటక కళ కలుషితమవుతున్నందుకు శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ విచారం ప్రకటించారు. సాంప్రదాయిక రీతులలో, నట, ప్రదర్శక, రచయితలకు శిక్షణ శాలలు స్థాపించాలన్నారు. శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి 'కరుణశ్రీ' మండలిని ఆశీర్వదించారు. నాటకం కుటీర పరిశ్రమ అని శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావు అభివర్ణించారు.

...ఖ్‌స్థాన్‌వద్ద చైనా ...షచారుల అరెస్టు

సరిహద్దులో మాస్కో బందోబస్తు

లండన్, జనవరి 15:— కజ్‌ఖ్‌స్థాన్‌వద్ద తన సరిహద్దులలో సోవియెట్ ...లంటీర్లను కాపలా వుంచినదని చైనా గూఢ... అరెస్టు చేసినదని తెలియవస్తున్నది.

...ోద్బాటుతో ...ద్దులవద్ద ...టున్నదని, ...్రచుతున్న ...చొరబడ ...టున్నదని, ...జ



...్ 67వ జయంతి ...భారత ప్రభు... ...నయా...

నల్గొండ జిల్లాపరిషత్ బడ్జెట్ అంచనాలు

ఆర్థిక స్థాయీసంఘం ఆమోదం

నల్గొండ, జనవరి 16:— నల్గొండ జిల్లా పరిషత్ ఆర్థిక సన్ను నిధింపుస్థాయీ సంఘం 1964—65 బడ్జెట్టు అంచనాలను ఆమోదించింది.

పరిషత్ ఆదాయం రు. 63.49 లక్షలు. ఖర్చు రు. 63.33 లక్షలు.

సెకండరీ విద్యకు రు. 25.90 లక్షలు, రోడ్ల నిర్మాణానికి రు. 8 లక్షలు చిన్న నీటి వనరుల పనులకురు. 5—98 లక్షలు ఖర్చుచేయడానికి అంచనా వేశారు.

...రకా ...య్యం

...6:— 75 లక్షల ...1.56 కోట్లరూపా... ...వ్యకు అవసరానికి ఆమో... ...న్ను అనుమతి యిచ్చింది. ...కే అమెరికా విద్యావ్య... ...న్ను యివ్వడం ఇదేమొదటి

విశాఖపట్టణంలో స్వామి చిన్మయానంద

విశాఖపట్టణం, జనవరి 13:— స్వామి చిన్మయానంద గౌరవార్థం లయన్స్ క్లబ్బు ఆదివారంరాత్రి ప్రత్యేక విందు ఏర్పాటుచేసింది. డిసెంబరు 28 వ తేదీనుంచి స్వామిజీ గీతాజ్ఞాన యజ్ఞ మిక్కడ జరుపుతున్నారు.

డాక్టర్ ఎస్. సూర్యనారాయణ స్వామిజీకి స్వాగతం చెప్పారు. శ్రీ టి. ఎస్. ఎన్. రాజా టొకక్క రూపాయలు స్వామిజీకి సమర్పించారు.

ఢాకాలో కర్ఫ్యూ

కరాచీ, జనవరి 16:— తూర్పుపాకిస్తాన్ రాజధాని ఢాకాలోను, పరిసరాలలోను గృహదహనాలు, లూటీలు పెద్దఎత్తున జరిగిన అనంతరం ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చినదని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

పోలీసులు నగరంలో 24 గంటలపాటు అప్రమత్తతతో వ్యవహరిస్తున్నారు.

ఈ సందర్భంలో చాలమంది అరెస్టయినట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ఢాకా సమీపంలోని నారాయణ్‌గంజ్ ప్రాంతంలో కర్ఫ్యూప్రవేశపెట్టిన అనంతరం ప్రశాంతపరిస్థితి నెలకొనింది. ఈ ప్రాంతంలో కర్ఫ్యూను ప్రవేశపెట్టడం ఇది రెండవసారి.

ప్రజలు ప్రశాంతంగా వ్యవహరించాలని కోరుతూ వివిధనాయకులు చేసినవిజ్ఞప్తిని ఢాకా పత్రికలు ప్రకటించాయి.

స్వాధీనపరచుకోడానికి అల్లర్లు జరిగిన ప్రాంతాలలో పునరావాస ఏర్పాట్లు చేయడానికి నేడు పోలీసులు ఉపక్రమించారు. దోపిడీ చేయబడిన ఆస్తులను పెద్దయెత్తులకొన్ని ప్రాంతాలనుంచి స్వాధీనపరచుకున్నారు. ఇంకా పోలీసులు సోదాలు చేస్తున్నారు.

దుండగీండ్రు ఎట్టి దుష్టచర్యలకు పాల్పడకుండా ఉండేందుకై పోలీసులు నగరమంతటా గస్తీతిరుగుతున్నారు. నిషేధించిన ఆయుధాలను తీసుకుపోతున్న కొందరిని ఈ ఉదయం అరెస్టుచేశారు. ఒకని చేతిలో బాకు కనిపించిందట.

పరిస్థితి చాలా ప్రశాంతంగానే ఉన్నదని ఈ మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీ సేన్ తెలియజేశారు. కలకత్తానుంచిగానీ, 24 పరగణాల జిల్లానుంచిగానీ, ఒంటిగంట వరకు ఎట్టి సంఘటనలు జరిగినట్లు తెలియరాలే దన్నారు.

ఈ రోజున ప్రారంభమయ్యే రంజాన్ పండుగకు ముస్లిములు యథోచితంగా జరుపుకోడానికి అనువుగా ప్రత్యేక ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తున్నదనిముఖ్యమంత్రి చెప్పారు.

కలకత్తా ప్రశాంతపరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

ముందు అనుకొన్నమార్గంలోకాక, మరొక మార్గంద్వారా శాంతియాత్ర సాగింది.

శాంతియాత్రలో ముఖ్యమంత్రి శ్రీ సేన్, శ్రీ చిత్తరంజన్ ఛటర్జీ, కేంద్రమంత్రి శ్రీ హుమయూన్‌కబీర్, అనేక రాష్ట్ర ముఖ్యమంత్రులు లెఫ్టినెంటు జనరల్ హెండర్సన్ బ్రూక్స్, వివిధ రాజకీయపక్షాల ప్రతినిధులు, అనేక మతనాయకులు, విద్యార్థులు, సర్వోదయ కార్యకర్తలు, మహిళలు, సినిమా కళాకారులు, రచయితలు పాల్గొన్నారు.

ఊరేగింపు మైలుపొడవున వుంది. ఊరేగింపులో నిర్ణీతస్థలం ఎస్ప్లనేడ్ మైదానం వద్దకు చేరుకొన్నప్పుడు ముఖ్యమంత్రి శ్రీ సేన్ ప్రసంగిస్తూ శాంతిభద్రతలను కాపాడవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కేంద్రమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ ప్రసంగిస్తూ నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జన్మదినమైన 23 వ తేదీన ఇదేవిధంగా శాంతియాత్ర జరుగగలదని ప్రకటించారు.

నేడు ప్రారంభమైన రంజాన్ పండుగ ఏర్పాటును గురించి లెఫ్టినెంటు జనరల్ బ్రూక్స్ నేడిచ్చట నగరంలోని అల్పసంఖ్యాకవర్గ ప్రజల ప్రతినిధులతో సమాలోచించారు. నగరంలో ప్రశాంతపరిస్థితి ఏర్పడినప్పటికీ రంజాన్ ప్రార్థనలకొరకు కర్ఫ్యూను రద్దుచేయడం మంచిదికాదని అందరు ఏకాభిప్రాయానికి వచ్చారు.

తొలివార్తలు

కలకత్తా, జనవరి 16:— కలకత్తానగరంలో, పరిసరాలలో పరిస్థితి ఈ ఉదయం ఇంకా మెరుగైనది. అన్ని ప్రాంతాలలో ట్రాములు, బస్సులు నడవడమే కాకుండా, అల్లరి జరిగిన ప్రాంతాలలో దుకాణాలు, బజారులు, ఇతర వ్యాపారసంస్థలు క్రమేపీ తెరుస్తున్నట్టు ద్యోతకమవుతున్నది.

అల్లరుల సందర్భంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన నగరవాసులలో చాలా మంది తిరిగి స్వగృహాలకు చేరుకుంటున్నారు. అట్టి గృహాల వద్ద రక్షణ నిమిత్తం పోలీసులను కాపలా పెట్టారు.

24 పరగణాల జిల్లాలో అల్లరులు జరిగిన ప్రాంతాలలో పరిస్థితి గత నలభై ఎనిమిది గంటలలో మెరుగయిందని అధికారరీత్యా సమాచారం అందింది. ఆ జిల్లాలో కొత్తగా సంఘటనలు ఏవీ జరిగినట్టు తెలియరాలేదు.

ఈ నగరంలో, పరిసరాలలో పరిస్థితి బాగా మెరుగు కావడంతో, దోపిడీ చేయబడిన ఆస్తిని...

గాయపడిన ముస్లింలకు సౌకర్యాలు

కలకత్తా గవర్నర్ ఏర్పాటు

కలకత్తా, జనవరి 16:— కలకత్తా అల్లరుల సందర్భంగా గాయపడిన ఏడుగురు ముస్లింలను నిన్న ఆసుపత్రినుంచి విడుదల చేశారు. వారు గవర్నర్‌కుమారిపద్మజానాయుడు ''అతిథులు''గా ఉంటున్నారు.

అన్ని సౌకర్యాలు గల ఒక విశాలమైన గదిని వారికై కేటాయించారని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సేన్ నిన్న రాత్రి ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు. పూర్ణారోగ్యంపొందిన తర్వాత వారిని స్వగృహాలకు పంపు తారని అన్నారు.

గవర్నర్ ప్రకటన

ఇటీవల రాష్ట్రంలో సంభవించిన దుస్సంఘటనలను పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజానాయుడు నిన్న ఖండించారు. పొరుగుదేశంలో సంభవించిన దుస్సంఘటనలు వీటికి దోహదంచేసి ఉండవచ్చని, అయితే ఇట్టి చర్యలు ఇండియా ప్రతిష్ఠనే కించపరచగలవని ఆమె పేర్కొన్నారు.

ఈ దుస్సంఘటనల ఫలితంగా ఎందరో అమాయకులు వారి జీవితాలను కోల్పోవడం, ఎందరో గాయపడడం సంభవించిం దన్నారు.

గాయపడినవారిని కొన్ని ఆసుపత్రులలో, కాందిశీకులను తాత్కాలిక శరణాలయాలలో తాను సందర్శించానని గవర్నర్ చెప్పారు. అట్టి వారికి అన్ని సదుపాయాలు కలుగ జేయుడానికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నదని, తాను ప్రారంభిస్తున్న ''గవర్నర్ సహాయక నిధికి'' ప్రజలు విరివిగా విరాళాలను ఇవ్వాలని కుమారి పద్మజా నాయుడు విజ్ఞప్తి చేశారు.

అరబ్ రాజ్యాలకు సమష్టి సైనిక నాయకత్వం

కయిరో, జనవరి 16:— లెబనాన్, సిరియాలనుండి ప్రవహించే నదుల నీటిని మరలించడానికి చేసే ప్రయత్నాలను ఇజ్రాయల్ నిరోధించే పక్షంలో ప్రతిఘటించడానికై సమష్టి సైనిక నాయకత్వాన్ని ఏర్పరచాలని 13 అరబ్ దేశాల నాయకులు నిన్న అంగీకరించారు.

ఇజ్రాయల్ జోక్యం కలుగజేసుకునే పక్షంలో ఏ ఒక్క అరబ్‌దేశం స్వయంగా ప్రతిఘటించే స్థితిలోలేనందున శాశ్వత ప్రాతిపదికపై సమష్టి సైనిక నాయకత్వం ఏర్పరచాలని సూత్రప్రాయంగా వీరు ఆమోదించారు. జోర్డాన్‌నదీ నీటిని మరలించడానికి ఇజ్రాయల్ సాగిస్తున్న ప్రయత్నాలను నిరోధించే నిమిత్తం తీసికోవలసిన చర్యలు గురించి కయిరోలో మూడు రోజులుగా అరబ్ రాజ్యాల నాయకులు సంభాషణలు సాగిస్తున్నారు.

నిన్నటిరోజున అరబ్ రాజ్యాధిపతులు రహస్య సమావేశం జరిపి సైనిక పరిస్థితిని సమీక్షించారు. జోర్డాన్ నదీజలాల వివాదం మొత్తం పాలస్తీనా సమస్యలో ఒక భాగంగా పరిగణించాలని అరబ్ నాయకులు అంగీకరించినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

అరబ్ దేశాలన్నిటికీ సమష్టి సైనిక నాయకత్వాన్ని ఏర్పరచే విషయమై గత మూడు సంవత్సరాలుగా అప్పుడప్పుడు కొనసాగుతున్న సంభాషణలు ఫలించలేదు. జోర్డాన్ నదీజలాలను నెగెవ్ ఎడారికై మళ్లించడానికి ఇజ్రాయల్ సన్నాహాలు ప్రారంభించడంలో అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనడానికి అరబ్‌దేశాలు సమష్టి సైనిక నాయకత్వాన్ని ఏర్పరుచుటకు చివరకు అంగీకరించినవని పరిశీలకులు భావిస్తున్నారు.

కయిరోలో సమావేశాన్ని అవకాశంగా తీసుకొని తమ సంబంధ విభేదాలను పరిష్కరించుకోడానికి అరబ్ నాయకులు ప్రయత్నిస్తున్నారు. ఈ సందర్భంలో యింతవరకు వున్న అంతరంగిక విభేదాలు చాలవరకు సమసిపోయినట్లు తెలుస్తున్నది.

యెమెన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ సలాల్ సమావేశంలో ప్రసంగిస్తూ తమ దేశాన్ని గుర్తించవలసిందిగా యితర అరబ్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. యెమెన్ దేశాన్ని దర్శించి అక్కడ వాస్తవపరిస్థితులను స్వయంగా పరిశీలించవలసిందని కూడా ప్రెసిడెంట్ సలాల్ విజ్ఞప్తి చేశారు.

జోర్డాన్ సైన్యాన్ని పటిష్ఠం చేయడానికి అవసరమైన నిధులను సమకూర్చాలన్న ప్రతిపాదనను కూడా కయిరో సమావేశంలో చర్చించారు.

బహుశా మరిరెండు రోజులవరకు అరబ్ రాజ్యాల సంభాషణలు కొనసాగే అవకాశం వుంది.

యెమెన్, సవూదీ అరేబియాల మధ్య ప్రతిష్టంభనను తొలగించడానికి గట్టి ప్రయత్నాలు కొనసాగుతూ వున్నాయి.

అరబ్ రాజ్యాల జోక్యాన్ని ప్రతిఘటించక తప్పదు

ఇజ్రాయల్ ప్రధాని హెచ్చరిక

జోర్డాన్ నది నీటిని వినియోగించడానికి తాము రూపొందించిన పథకంలో అరబ్ రాజ్యాలు జోక్యం కల్పించుకునే పక్షంలో తాము ప్రతిఘటించగలమని, అట్టి ప్రయత్నాలను వమ్ము చేయగలమని ఇజ్రాయల్ ప్రధాని లెవీ ఎష్కోల్ నిన్న ప్రకటించారు.

అమెరికా రాయబారి ఎరిక్ జాన్‌స్టన్ పథకం ననుసరించి ఇజ్రాయల్‌కు కేటాయించిన జోర్డాన్, యార్మూక్ నదుల నీటిని తాము వినియోగించుకొన గలమని ఇజ్రాయల్ ప్రధాని అన్నారు.

క్రీడాలోకం:

ఆంధ్రస్టేట్ టెన్నిస్: కృష్ణన్ ప్రభృతుల రాక



ఆర్. కృష్ణన్

గుంటూరు, జనవరి 16:— ఇచ్చట పోలీసు స్టేడియంలో నిర్వహింపబడుచున్న ఆంధ్ర స్టేట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్పులో పాల్గొనడానికి భారత ఛాంపియన్ ఆర్. కృష్ణన్‌వచ్చారు. వీరుకాక, ఇద్దరు రష్యన్లు, మిశ్రా సోదరులు పాల్గొనుచున్నారు. రేపు (శుక్రవారం) ఉదయం కృష్ణన్, ఎస్. ఎస్. మిశ్రాపైద ఆడవలసి ఉంది.

మిశ్రా సోదరులు, మినోత్రా, గోపాల గుప్తాల మధ్య జరిగిన డబుల్స్‌పోటీ నేడు జరిగిన పోటీలలో ముఖ్యంగా చెప్పతగ్గది. ఈ పోటీలో వీరు సమఉజ్జీలుగా భావింపబడ్డారు. కాని, మిశ్రా సోదరులకుగల నిబ్బరం,నిలకడ మినోత్రా వద్దగాని, గుప్తలోగాని లేవు. మిశ్రా సోదరులు 6—3, 6—2 స్కోరుతో తేలికగా గెల్చారు. ఒకటిరెండు గేములలో, మినోత్రా యుక్తి చూపినను, మిశ్రా సోదరులకుగల ''వాలీ''శక్తి లేదు. ఈరోజు జరిగిన పోటీ ఫలితాలు (విజేతల పేర్లు మొదటివి):

సివోంకిన్ (రష్యా)—విజయ్ ధావన్ 8—6, 6—2, వికబావ్ (రష్యా)—ఎస్. పి. మిశ్రా, 6—2, 3—6, 6—3, బన్వారిలాల్, ధావన్—రామమూర్తి, రెడ్డి 6—1, 7—5, మిశ్రా సోదరులు—గోపాల్‌గుప్తా, మినోత్రా 6—3, 6—2.

రెండవ క్రికెట్ టెస్టుకు ఇండియా జట్టు

మద్రాస్, జనవరి 16:— మొదటి క్రికెట్ టెస్టు పూర్తయిన వెంటనే, రెండవ క్రికెట్ టెస్టుకు ఇండియా జట్టును ఎన్నిక చేసినట్లు భారత క్రికెట్‌బోర్డు ప్రెసిడెంట్ బరోడా మహారాజ వెల్లడిచేశారు.

జట్టులోనివారి పేర్లు: పటౌడీనవాబ్ (కెప్టెన్), బోర్డే, మెహ్రా, మంజ్రేకర్, సర్దేశాయి, జయసింహా, సలీం దురానీ, నాద్కర్ణి, కుందేరన్, రాజేంద్రపాల్, చంద్రశేఖర్, ఆర్. సుర్తి (12 వ ఆటగాడు).

రిజర్వులు: ఇంజినీర్, హనుమంత్‌సింగ్, పి. సి. పోడార్.

మొదటి టెస్టుజట్టులో పాల్గొన్న కృపాల్‌సింగ్, రంజానే బదులు చంద్రశేఖర్, రాజేంద్రపాల్‌ను ఎన్నిక చేశారు. చంద్రశేఖర్ మైసూరు టీములోని ''గుగ్లీ'' బౌలరు. ఇతనికిప్రోత్సాహమివ్వడం శ్లాఘనీయం. రాజేంద్రపాల్‌తో బాటు, రమాకాంత్‌దేశాయిని కూడా ఎన్నిక చేసినట్లయిన బాగుండేది.



ఎమ్మిగనూరు పంచాయతి సమితి అధ్యక్షుల

శ్రీ కె. ఆర్. హనుమంతరెడ్డిగారికి

పితృవియోగము

వీరి తండ్రి కె. ఆర్. నర్సిరెడ్డిగారు (88) వారిస్వగ్రామము కడివెళ్ళ యందు 8—1—64 తేదీ రాత్రి 1—15 గంటలకు పరమపదించిరి. వీరికి భార్య, ముగ్గురు కుమార్లు, ఒక కుమార్తె 12 గురు మనుమలు, 17గురు మనుమరాండ్రు 6 గురు మునిమనుమలు, 5 గురు ముని మనుమరాండ్రు ఉన్నారు. 23—1—64 తేదీ దినము జరుపబడును.

దండకారణ్య – బొలంగిర్ – కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

7.12.63 తేదీ నం. కేబి/50/63

టెండర్లు నోటీసుకు సవరణ

కొత్తవలస—కైలాడిల్లా న్యూ రైల్వేలైన్ నిర్మాణం సందర్భంలో 7—12—63 తేదీ నం. కే బి/50/63 టెండరు నోటీసులో వివరించిన ప్రకారం బ్రిడ్జిలకు ప్రీస్ట్రెస్డ్ కాంక్రీట్ డెక్ పై 80', 60', 40' మరియు 30' క్లియర్ గర్డర్ స్పాన్ తయారుచేసి, సప్లయి చేసి, అమర్చుటకున్ను, డిజైన్లు, డ్రాయింగుల కున్ను, టెండర్లు తీసుకొను తేదీ 21—1—64 మ. 3 గం.నుంచి, 13—2—64 మ. 3గం. వరకు పొడిగించబడినది. కంట్రాక్టు షరతులతో టెండరు ఫారముల ఆఫీసురోజులలో 12—2—64 వరకు రు. 10 (పది రూపాయలు) నగదు చెల్లించి పొందవచ్చును. ఈ సొమ్ము వాపసుచేయబడదు.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు,
దండకారణ్య—బొలాంగిర్—కిరిబురు రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరు ఆర్. ఎస్.

దండకారణ్య – బొలాంగిర్ – కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

టెండరు నోటీసు నం. కేబి/55/64
తేది 10—1—64.

కొత్తవలస, సింహాచలం మధ్య 1, 2 సెక్షన్లలో ఫార్మేషన్‌లోని మట్టిపని, మైనర్, మేజర్ బ్రిడ్జిల నిర్మాణము, చిల్లర పనులు నిర్వహించుటకు నిర్ణీతఫారములలో సీల్డు టెండర్లు అనుభవముగల కంట్రాక్టరులనుండి కోరబడుచున్నవి.

టెండర్లు 3—3—64 మ. 3 గం.వరకు తీసుకొనబడి అదేరోజు సా. 3—30 గం.కు దిగువ సంతకందారు ఆఫీసులో తెరవబడును.

1. డిపాజిట్టు చేయువలసిన ధరావతు సొమ్ము 1 వ సెక్షనుకు రు. 4,288.
   2 వ సెక్షనుకు రు. 3,827.
2. టెండరుతో చెల్లించవలసిన సెక్యూరిటి డిపాజిట్టు: 1 వ సెక్షనుకు రు. 12,865
   2 వ సెక్షనుకు రు. 11,483.

టెండరు డాక్యుమెంట్లు రు. 10 (పది రూపాయలు) 2—3—64 వరకు చెల్లించి ఆఫీసు వేళలలో దిగువ సంతకందారు ఆఫీసు నుండి పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు చేయబడదు. పదరు మొత్తము వాల్తేరు ఆర్. ఎస్., డి. బి. కే. రైల్వే ప్రాజెక్టులు, చీఫ్ కాషియరుకు స్వీకరుగాగాని మణిఆర్డరుద్వారాగాని చెల్లించి సదరు రసీదు టెండరు డాక్యుమెంట్లు సప్లయికి ఈ ఆఫీసుకు పంపవలెను.

చీఫ్ ఇంజనీర్.
దండకారణ్య, బొలాంగిర్, కిరిబురు రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరు. ఆర్. ఎస్.

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్

చిట్ టెండరు నోటీసు

హైవేస్ డిపార్టుమెంటు

కర్నూలు హైవేసు డివిజనల్ ఇంజనీయర్ గారిచే 64—65 సంవత్సరములో గవర్నమెంటు రోడ్ల మెయింటెనెన్సు పనులకుగాను సీలు టెండర్లు కర్నూలు డివిజను ఆఫీసులో 25-2-64 వ తేదీ 3 గం.కు అంగీకరింపబడును. సదరు టెండర్లు అదే దినము మధ్యాహ్నము 3 గంటలకు డివిజనల్ యింజనీయరు వారిచే బహిరంగపరుపబడును.

టెండరు డాక్యుమెంట్లు, కర్నూలు డివిజనల్ యింజనీయరు హైవేసు పేర పనుల వివరములు తెలిపే చిట్ టెండరు నోటీసుమీద తెలుపబడిన సైకము "హైవేసు పస్సెన్సు III అదర్ రెవిన్యూలు" పద్దుకు ఏ ట్రెజరీలో నైనా చెల్లించగా పొందిన చలానాను డివిజనల్ యింజనీయరు వారి ఆఫీసు పనిచేయు కాలములో 18—2—64 నుండి 22—2—64 వరకు దాఖలుచేసి, మేనేజరువారివద్దనుంచి 18.2.64 నుండి 24—2—64 వ తేదీ వరకు పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లు నిమిత్తము చెల్లించిన సైకము ఏ పరిస్థితిలోను వాపసు చేయబడదు.

ఆ యా పనులయొక్క జాబితాను చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము పనిపూర్తిచేయుకాలము మొదలైన వివరములను డివిజనల్ యింజనీయరు వారి ఆఫీసునుండిగాని, లేక అసిస్టెంటు ఇంజనీయర్లు, సెక్షను ఆఫీసులనుండిగాని తెలుసు కొనవచ్చును. ఉదహరింపబడిన సొమ్మును రెవిన్యూ ఖాతాకు చెల్లించి చలానును జతపరచబడని టెండర్లు అంగీకరింపబడవు. రొక్కరూపముగాను, బ్యాంకు డ్రాఫ్టుగాను, నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లుగాని, అంగీకరింపబడవు.

(సం) యస్. సత్యనారాయణయ్య,
బి. ఎస్‌సి., బి. ఇ.
డివిజనల్ యింజనీయరు.
హైవేసు, కర్నూలు.

సంగ్రహ ప్రకటనలు

బహిరంగ వేలం

రెగ్యులేటింగ్ మరియు కాంప్లిమెంటరీ రెసిస్టెన్స్. విశాఖపట్నం పోర్ట్ స్టోర్ డిపోవద్ద 24—1—64 ఉ. 10—30 గం. లకు
మద్రేస్, మద్రాసు—1.

ఏజంట్లు కావలెను

అడ్వర్టయిజింగ్ కాగితపు విసనికర్రల ఆకర్షణీయమైన డిజైన్లు అనేకరకాలలో లభిస్తున్నవి. ఆసక్తిగలవారు, అనుభవముగల ఏజంట్లు దయ చేసి ఇంగ్లీషులో వ్రాయండి.
Chitralaya Printing Corporation, Sivakasi, S. India.

EDUCATIONAL

నెలకు 120 రూ. నుండి 220 రూ. జీతములుగల టెలిఫోను ఆపరేటర్లుగను, టెల్గ్రిఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లుగను, P.U.C. S.S.L.C; H.S.C; and Matric passed or failed (boys & girls) శిక్షణ పొందుటకు కావలెను. 50 nP., M.O. పంపిన ప్రాస్పెక్టస్ పంపబడును. Principal B. T. & T. T. College, 6/17, line, Brodipet, Guntur-2.

ఉబ్బసం మందు

చిత్రకూట్ అస్తమాబూతి

దీనిని 28—1—64 పౌర్ణమినాడు క్షీరపాల పాయసముతో తీసుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, దగ్గు, పూపిరాడకపోవుట, గొంతుపట్టు కొనుట మొదలైనవి తొలగి పోవును. వెంటనే దిగువ అడ్రసుకు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager Shri Mahatma Jogi Baba Ayurvedashram P.O. Chitrakut, U.P.

కావలెను

శ్రీ శరభయ్యగుప్త హిందూ హైస్కూలు నత్తెనపల్లి ఒక తెలుగు రెండవగ్రేడు పండితుడు, ఒక హయ్యర్‌గ్రేడు డ్రాయింగుమాస్టరు టి. టి. సి. తో కావలెను. గవర్నమెంటుస్కేల్సు 22—1—1964 తేదీలోగా అప్లికేషన్లు కరస్పాండెంటుగార్కి పంపుతూ, కాపీలు శ్రీ నర్సరావుపేట జిల్లా విద్యాశాఖాధికారిగారికి పంపవలెను. దరఖాస్తుతోపాటు సర్టిఫికేట్లు నకలును కూడ కరస్పాండెంటుగార్కి పంపవలెను.

టెండరు నోటీసులు

గిద్దలూరు పంచాయతి

27—1—64 తేదీ సాయంత్రం 4 గంటల వరకు యీ క్రింద కనుపరచిన వస్తువులు 1963—64 సం. నకు సప్లయి చేయుటకు పంచాయితి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే సీల్డు టెండర్లు తీసికొనబడును. యితర వివరములు ఆఫీసులో తెలిసికొనవచ్చును.

1. స్టేషనరీ సామానులు సప్లయి చేయుట
2. ఆరోగ్య పరికరములు సప్లయి చేయుట
3. పంచాయితీ సిబ్బంది బట్టలు సప్లయి చేయుట

(సం) వై. వీరారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కలవపాముల పంచాయతి

కృష్ణాజిల్లా, కలవపాముల పంచాయితీ యేరియాలోని ఈ క్రింద చూపబడిన పనికిగాను సదరు పంచాయితీకి అధ్యక్షులవారిచే ది. 31—1—64 తేదీ సాయంత్రము 4—30 గంటల వరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేసమయమున టెండర్లు తెరువబడును.

హరిజనవాడలో మెటలురోడ్డు రిపేరు చేయుట
పనియొక్క విలువ: రు. 2,000
టెండరు డిపాజిట్టు రూ. 100

(సం) కలపాల శిఖామణి,
ప్రెసిడెంటు
కలవపాముల పంచాయితీ.

గణపవరం పంచాయతి

ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు చేయుటకు యీ పంచాయితీ రిజిష్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి నిర్ణీత నమూనాలో సీలు వేయబడిన టెండర్లు యీ పంచాయితీ కార్యాలయం వద్ద యీ పంచాయితీ కార్యనిర్వాహకోద్యోగిచే గాని, వారివల్ల ఆర్డరు పొందిన మరియొకరిచే గాని ది. 27—1—1964 వ తేదీ సాయంత్రపు గం. 4—00 వరకు తీసుకొనబడి అదేరోజు సాయంత్రము గం. 4—30 లకు హాజరులోనున్న టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు నమూనా ధర ఒక రూపాయి మాత్రం ముందుగా చెల్లించి పొందవలెను. ప్రతి టెండరుదారు ప్రతి పనికి ఎస్టిమేటుమొత్తం లో 5 శాతము ప్రాథమిక ధరావతు చెల్లించి టెండరు దరఖాస్తుతోపాటు జతపరచవలెను. రోగ యీ పంచాయితీలో కంట్రాక్టరు జాబితాలో చేరని వారు టెండరు దాఖలు చేయుటకు ముందుగా నిర్ణీత రుసుము రు. 5 లు చెల్లించి తమపేరు సదరు జాబితాలో రిజిష్టరు చేయించు కొనవచ్చును. టెండరు షరతులు, తదితర ఎస్టిమేటు వివరములు ఆఫీసు పనిచేయు దినములలో ఉదయము గం. 10—30 లకు సాయంత్రం గం. 5—00 లకు మధ్యకాలములో తెలిసికొన వచ్చును.

షెడ్యూలు
గణపవరం పంచాయితీ ఏరియాలోని
వివిధ రోడ్డుపనులు, మట్టిపని
వగైరా మొత్తం 14 పనులు
మొత్తం విలువ రు. 30,040

లంక భాస్కరరామమూర్తి,
కార్యనిర్వాహకోద్యోగి,
పంచాయితీ కార్యాలయము, గణపవరం
తాడేపల్లిగూడెం తాలూకా
ప. గో. జిల్లా ది. 15—1—1964

ప్రజాసమస్యలపరిష్కారానికి 'సమష్టి చర్యలు'

సోషలిస్టు, రైతు కార్మికపక్ష నాయకులమధ్య సంభాషణలు

బొంబాయి, జనవరి 15:—ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అనువైన 'సమష్టి చర్యలు' కైకొనేనిమిత్తం యివ్వగల అవకాశాలను పరిశీలించే నిమిత్తం బొంబాయిలో గురువారం నుండి రెండుమూడురోజులపాటు సోషలిస్టుపార్టీ, పెజంట్సు అండ్ వర్కర్సుపార్టీనాయకులమధ్య సంభాషణలు జరుగనున్నవి

అహమ్మదాబాదునుండి నేడు బొంబాయి వచ్చిన సోషలిస్టుపార్టీనాయకుడు డా. రామమనోహరలోహియా తమ అనుచరులైన శ్రీ మధులిమాయె, జార్జి ఫెర్నాండజుగార్లతోసంప్రతింపులు జరిపారు.

పి.డబ్ల్యు. పార్టీకార్యదర్శి శ్రీ జి. డి. లాడ్ ఉభయపార్టీనాయకులమధ్య యీ సంభాషణలు కొన్నిరోజులపాటు జరుగగలవన్నారు.

భారతకమ్యూనిస్టుపార్టీ దక్షిణపక్షీయులు కూడ యీ 'సమష్టిచర్యల' సంభాషణలలో పాల్గొనడానికిప్రయత్నిస్తున్నట్టు తెలుస్తున్నది. కమ్యూనిస్టు ఎం. ఎల్. ఏ. శ్రీ ఎస్. జి. పట్కర్ మంగళవారంనాడు శ్రీ లాడ్‌ను కలుసుకొని యీ విషయమై సంభాషణలు జరిపారు.

మైసూరులోని కళాశాలల ట్యూషన్ ఫీజు

1960–61 పద్ధతిని అమలుజరపడానికి మంత్రివర్గ నిర్ణయం

బెంగుళూరు, జనవరి 16:— పూర్వపు మైసూరురాష్ట్రం కళాశాలలలోని ట్యూషన్ ఫీజు పెంపుదలకు సంబంధించిన గతసంవత్సరపు ప్రభుత్వఉత్తర్వులనురద్దుచేయడానికి మైసూరు మంత్రివర్గం నిర్ణయించినదని ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించారు.

1960—61 సంవత్సరపు ట్యూషన్‌ఫీజు అమలుజరపాలని పూర్వపు మైసూరుప్రాంతంలోని కళాశాలల విద్యార్థులు గతనెల 12 వ తేదీ నుంచీ సమ్మెచేస్తున్నారు.

మైసూర్ విద్యార్థుల సమ్మె విరమణ

బెంగుళూరు, జనవరి 16:— మైసూర్ ప్రాంతంలో విద్యార్థులసమ్మెను, ఇతర ఆందోళనలను విరమిస్తున్నట్టు నిన్నరాత్రి మైసూర్ యూనివర్సిటీ విద్యార్థుల కార్యాచరణసంఘం ప్రకటించింది.

సాహిత్య అకాడమీ విషయంలో శ్రీ గోపాలరెడ్డి బాధ్యత

డాక్టరు ప్రకాశచంద్రశతపథి ప్రకటన

విజయవాడ, జనవరి 11 విశాలాంధ్ర మహాసభ కార్యదర్శి డాక్టరు ప్రకాశచంద్ర శతపథి యిలా ప్రకటిస్తున్నారు:

'గౌరవనీయులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీ అధ్యక్షులుగా ఇటీవల చేసిన ప్రకటన చాలా ఆశ్చర్యాన్ని కల్గించింది. శ్రీ రెడ్డిగారు తమ ప్రకటనలో ఎకాడమీ పాతకార్యవర్గంవారి పేరులు కొన్ని చెప్పి, ప్రక్కనే కొంతమంది ప్రముఖులు వచ్చారని చెప్పడంచేత, పాతవారి స్థానంలో అప్రముఖులను కార్యవర్గంలోకి తీసుకునే అభిప్రాయం సూక్ష్మంగా వ్యక్తం చేశారేమో అనిపిస్తున్నది. ఎకాడమీ ఎన్నికలకు ముందుగానే సభ్యులహక్కులకు భంగకరముగా "మీరు కార్యవర్గమును ఎన్నుకొనవలదు. అధ్యక్షుడికే ఆ హక్కు నిచ్చివేయండి" అని ప్రకటన చేయడం సముచితంగా లేదు. ఈ మాటలు బయట, చెప్పకుండా సభాసమావేశంలోనే చెప్పియుంటే నిజంగా వారుచెప్పినట్లు ఉత్తమసాంప్రదాయాల్ని నెలకొల్పడానికి చేసిన అభ్యర్థనగా భావింప వీలుండేది.

"నైతికముగా మాత్రమే తనకు బాధ్యత వున్నదని ఎకాడమీ వ్యవహారాలు మున్నగు విషయములను గూర్చి వివరించవలసినదని, విద్యామంత్రికి సలహా యిచ్చానని శ్రీ గోపాలరెడ్డిగారు చేసిన ప్రకటనకూడా అంతయుక్తంగా లేదు. రెండు తరములుగా అధ్యక్షుడుగా వున్న రెడ్డిగారు ఆ బాధ్యతలను సంపూర్ణంగా స్వీకరింపక, ఏదో అంటీ ముట్టనట్టుగా వుండి, యితరులమీద విచారణ జరిపిస్తాము అనే ధోరణిలో వ్యవహరించడము న్యాయముగాదు. అసలు ఎకాడమీలో అలాంటి లోపాలు వుంటే బహిరంగంగా చెప్పడం, సరిదిద్దుకుంటామని హామీ యివ్వాలి, లేదా సమర్థించుకోవాలి.

తెలుగు - హిందీ సాహిత్య పరిషత్తు ప్రారంభోత్సవం

విశాఖపట్నం, జనవరి 8:— విశాఖ గాంధీ తత్త్వ ప్రచార కేంద్రంలో తెలుగు హిందీసాహిత్య పరిషత్తుకు ప్రారంభోత్సవం 5 వ తేదీని జరిగింది. సభకు శ్రీ ప్రతాప్‌సింగ్ జీ రాథోర్ అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వసంత సుబ్బారావు, తెలుగు విభాగ కార్యదర్శి శ్రీ కల్యాణం వీరాస్వామి సంస్థ ఆశయములు, భావి కార్యక్రమాలను తెలియజేశారు.

హిందీలో సూరదాసు, తులసీదాసు, మీరాబాయి కృతులు కుమారి పి. ఆర్. కృష్ణవేణి, మూలా వెంకటలక్ష్మి గానం చేశారు. "ఆచార్య" దిగుమర్తి రామస్వామి విశాఖలో హిందీప్రచారసభ హైదరాబాద్‌తరపున శ్రీ కె. వసంత సుబ్బారావు చేస్తున్న హిందీ ప్రచారమును ప్రశంసించి తెలుగు—హిందీ సాహిత్య పరిషత్తు ఆవశ్యకతను తెలియజేశారు. ఆచార్య దిగుమర్తి రామస్వామి వివిధహిందీ పరీక్షలయందుత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు ప్రమాణపత్రాలు యిచ్చిన తరువాత శ్రీ మంధామల్లికార్జునస్వామి. శ్రీ వి. డి. గౌడ్ తెలుగు—హిందీ సాహిత్యపరిషత్తు అభివృద్ధిని అభినందించారు.

గోదావరిపై బ్యారేజి నిర్మాణానికి అభివృద్ధి పన్ను

—చెల్లించాలని ముఖ్యమంత్రి సూచన

కొవ్వూరు, జనవరి 16:—

"ఉభయ గోదావరి జిల్లాలలోని రైతులనుంచి అయిదేళ్ళపాటు యకరాకు పంద రూపాయల చొప్పున బెటర్ మెంటు టాక్సు వసూలు చేస్తూ గోదావరి నదిపై బ్యారేజి నిర్మించడానికి ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆలోచిస్తున్నారు. ఇందునిమిత్తం జూన్-జులై మాసాలలో ఆయన అసెంబ్లీ సమావేశంలో బిల్లు ప్రవేశపెటనున్నారు" అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గూటాల పంపింగ్‌స్కీముకు నిన్న శంకుస్థాపన చేస్తూ చెప్పారు.

ఇక్కడికి రమారమి 20 మైళ్ళదూరంలో పట్టిసీమ దేవాలయానికి ఎదురుగా గోదావరినది మధ్య నిన్న శంకుస్థాపన జరిగింది.

తొమ్మిదిలక్షల తొంబది తొమ్మిదివేలరూపాయల ఖర్చుతోకూడిన ఈ పథకంవల్ల అదనంగా అయిదువేలయకరాలు సాగుకాగలవు.

సభకు ఆర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవరెడ్డి తనప్రసంగంలో ఇలా చెప్పారు:

"రైతులకు లాభదాయకమైన, అదనంగా అయిదువేలయకరాలలో ఆహారోత్పత్తికి ఉపయోగపడగల ఈ పథకానికి శంకుస్థాపన చేయడం నాకు చాలా సంతోషంగావుంది.

"ఈ పథకం మైనర్‌ఇరిగేషన్‌స్కీముకింద అమలుజరుపబడుతున్నది. మన ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గోదావరినదిపై బ్యారేజి నిర్మించేనిమిత్తం ఉభయగోదావరిజిల్లాల రైతుల దగ్గరనుంచి బెటర్‌మెంటుటాక్స్ వసూలు చెయ్యడానికి జూన్, జులై నెలలలో బిల్లు ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్నారు. ఈ విషయం నేనింతకుముందేస్టేట్‌ప్లానింగ్‌లో తూర్పుగోదావరి జిల్లా శాసనసభ్యులతో సంప్రతించాను.

"ఈ బెటర్‌మెంటుటాక్స్ అయిదేళ్ళవరకు మాత్రమే యకరాకు పందరూపాయలచొప్పున వసూలుచేయబడుతుంది. బ్యారేజికి 20 కోట్ల రూపాయలు కావలసివుంది. రైతులు, తదితరులు విశేషపన్నులభారం మోస్తున్నారని నాకుతెలుసు. కాని, రైతులు పన్నులబెూయడానికి శ్రమపడుతున్నప్పటికీ నేనెక్కడికివెళ్ళినా ఈ పథకమో, ఆస్కీమో, యిక్కడ హాస్పిటలో, అక్కడ స్కూలోఏర్పాటుచెయ్యవలసిందని కోరుతున్నారు. వారు ఓర్మిచూపుతున్నారు.

"కనుక ప్రజలకు ఇతోధికంగా సౌకర్యాలు కల్పించేనిమిత్తం పథకాలు అమలుపరచేటప్పుడు పన్నులెక్కువ అనేమాట కవకాశంలేదు.

రాజకీయ సుస్థిరత్వం

"పథకాలద్వారా ప్రజల సుఖాభివృద్ధికి, జాతియసంపద పెంపునకు శీఘ్రంగా స్కీములు అమలుపరచడానికి రాజకీయసుస్థిరత్వం చాలా అవసరం. ప్రజలు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ అభివృద్ధిపథకాలలో పాల్గొనగలరనిఆశిస్తున్నాను. ప్రజాస్వామ్యప్రభుత్వమైన కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని బలపరచి ప్రజలు సౌకర్యాలుపొందవలసిందిగా కోరుతున్నాను. ప్రజలు, ప్రభుత్వం ఒక్క కుటుంబంగా కలిసిమెలిసి పనిచేయాలి.

"నా పోర్టుఫోలియోలన్నిటిని యితరులకు పంచిపెట్టాను. నేను అజమాయిషీమాత్రమే చేస్తున్నాను. ప్రజల కష్టనిష్ఠురాలేవో తెలుసుకోడానికి నేను గ్రామాలలో పర్యటించ దలచాను. అదిలాబాద్‌లో పర్యటన ప్రారంభిస్తాను. అది చాలా వెనుకబడినప్రాంతం."

స్కీములో నాలుగు భాగాలు

ఇంతకుముందు పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ముఖ్యమంత్రికి, ఆర్థికమంత్రికి స్వాగతవాక్యాలు పలుకుతూ ఇలా అన్నారు:

"గూటాల పంపింగ్‌స్కీము నాలుగుభాగాలుగా విభజింపబడింది: గూటాల, వేగేశ్వరం, కుమారదేవం (కొవ్వూరు), ఔరంగాబాద్. ఈవిధంగా గూటాల పంపింగ్‌స్కీము మైనర్ ఇరిగేషన్‌స్కీముక్రిందికి చేర్చబడింది. అవలయిది మధ్యరకం ఇరిగేషన్‌స్కీము. రైతులు యకరాకు పందరూపాయలచొప్పున బెటర్‌మెంటుటాక్స్ చెల్లించేపక్షంలో ఇతరస్కీములు కూడా కాలక్రమేణా అమలుపరచబడగలవు. ప్రభుత్వం ఈ ప్రాంతంలో వరదనిరోధక పథకం గూర్చి ఆలోచిస్తున్నది.

"ఇరిగేషన్ సౌకర్యాలులేనిచోట్ల బావుల ద్వారా ఇరిగేషన్ వసతులు కల్పించబడుతున్నవి. అటువంటిచోట్లకు విద్యుత్‌సరఫరాకు ప్రాధాన్య మివ్వబడుతున్న'ది.'

శ్రీమతి వీరమాచనేని విమలాదేవి (యం. పి.) పశ్చిమగోదావరిజిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ అల్లూరి బాపినీడు (యం. యల్. ఏ), శ్రీ టి. వి. రాఘవులు, శ్రీ బాబురావు (శాసనసభ్యులు), శ్రీ పి. కోదండరామయ్య కూడా మాట్లాడారు.

చీఫ్‌ఇంజనీర్ శ్రీ యం. ఏ. రహ్మాన్ గూటాల స్కీమునుగూర్చి సవివరాలు తెలియజేశారు.

ఇంతకుముందు శ్రీయుతులు బొమ్మిరెడ్డి వెంకన్న, బి. సత్యనారాయణ, వేగిరన్న, ఎ. బాపన్న ప్రభృతులు ముఖ్యమంత్రికి ఔరంగాబాద్ ఘాట్‌దగ్గర స్వాగతమిచ్చారు. ఔరంగాబాద్—గూటాల మార్గంలో ఆరికరేవులదగ్గర కుమారదేవం రైతులు కొవ్వూరు పంచాయతీసమితి ఉపాధ్యక్షుడు శ్రీ కె. సూర్యచంద్రరావు ముఖ్యమంత్రికి పూలమాలలువేశారు. పంపింగ్‌స్కీము నమలుపరచవలసిందని, విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసిందని వారుకోరారు. శంకుస్థాపనోత్సవానికి అధికార అనధికారప్రముఖులు చాలామంది హాజరైనారు.

లారీ ఢీకొనగా స్త్రీ మృతి: కొందరికి గాయాలు

వరంగల్, జనవరి 15:— ఇక్కడి మండీ బజారులో నిన్న ఒక ముదుసలిని మరొక ముగ్గురను, పగం సరకుతోవున్న లారీ ఢీకొన్నది. వృద్ధురాలు వెంటనే మరణించింది. మిగతా వారికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

పోలీసులు లారీ డ్రయివరును అరెస్టుచేశారు. గాయాలు తగిలిన వారిని ఆస్పత్రికి చేర్చి కేసు దర్యాప్తు చేస్తున్నారు. (మ. వి.)

సుగంధ ద్రవ్యాలకు కనీసధరల నిర్ణయం

అవసరమని కేంద్రమంత్రి శ్రీ థామస్ సూచన

ఎర్నాకులం, జనవరి 16:— మిరియాలు, కొంరి మున్నగు సుగంధద్రవ్యాలను పండించే వారికి, వాటితో వ్యాపారం చేసేవారికి తోడ్పడే నిమిత్తం ఆవస్తువులకు కనీసధరలు నిర్ణయించాలని కేంద్ర ఆహారశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. యం. థామస్ నిన్న ఇక్కడ సూచించారు.

వ్యవసాయదారులకు కనీస ఆదాయం తప్పకుండా చేకూర్చాలన్నదృష్టితో వ్యవసాయ ఉత్పత్తులకు కనీసధరలను నిర్ణయించాలని కేంద్రప్రభుత్వం విధానంగా పెట్టుకున్నదని ఆయన తెలియజేశారు. ఇలా జనపనార, ప్రత్తి, బియ్యం మున్నగువాటికి కనీసధరలు నిర్ణయించబడినవని ఆయన అన్నారు.

కొచ్చిన్‌లో భారత సుగంధద్రవ్య వర్తకసంఘంవారు ఏర్పాటుచేసిన స్వాగతసత్కారసభలో శ్రీ థామస్ ప్రసంగించారు.

టెక్కలితాలూకాలో శ్రీ గౌతు లచ్చన్న పర్యటన

హైదరాబాద్, జనవరి 16:— రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న టెక్కలి తాలూకాలో ఇటీవల పర్యటించి అనేక బహిరంగ సభలలో స్వతంత్రపార్టీ తలపెట్టిన సత్యాగ్రహఉద్యమ స్వరూపాన్ని గురించి ఉపన్యసించారు.

ఆయన సీతాపురం, తెర్లంగి, నరసింగబిల్లి, తమలపురం, నౌపడా, పెల్లడ గ్రామాలలో పర్యటించారు.

స్థానిక స్వతంత్రపార్టీ, కిసాన్ సమ్మేళన్ నాయకులు శ్రీయుతులు డి. ఎస్. రెడ్డి, బి. నారాయణస్వామి, జి. సూర్యనారాయణ, గారలు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.

రాజ్యాంగం 17 వ సవరణవల్ల కలిగే దుష్ఫలితాలను వివరించారు. బంగారం కంట్రోలు నిబంధనలు అదనపు భూమిశిస్తు మొదలైనవాటిని విమర్శించారు.

పి. పి. శాస్త్రి మృతి

విజయవాడ, జనవరి 16:— ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లినోఆపరేటరు శ్రీ పి. పి. శాస్త్రి (56) సోమవారంనాడు ఇక్కడ హృద్రోగంతో మరణించారు.

విశాఖపట్టణంలో ఆరోగ్య కేంద్రాల సదుపాయం

వాంఛనీయమని సుశీలానయ్యర్ సూచన

విశాఖపట్నం, జనవరి 15:—"విశాఖపట్టణ సహజ సౌందర్యానికి తోడు యిక్కడ ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటు చేయడం చాలా ఉపయోగకరం. ఈ నగరం అభివృద్ధికి ఋణం కోరేపక్షంలో ఆ ప్రతిపాదనను కేంద్రం సానుభూతితో పరిశీలించగలదు." అని యూనియన్ ప్రభుత్వఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ నిన్న సాయంకాల మిక్కడ చెప్పారు.

మునిసిపాలిటీల అవసరాలనుగురించిన విషయాలలో కేంద్రం రాష్ట్రప్రభుత్వాలమీద ఆధారపడి ఉన్నదని ఆమె అన్నారు.

విశాఖపట్టణంలో పరిశ్రమలు అధికాధికంగా నెలకొల్పబడుతున్నందున ఈ పట్టణానికి ఐశ్వర్యాభివృద్ధి కలుగగలదన్నారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ టి. ఎస్. ఎన్. రాజ ఆరోగ్యమంత్రిణికి, యిక్కడ జరుగుతున్న ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చి సమావేశానికి వచ్చిన డెలిగేట్లకు స్వాగత మిచ్చారు. స్వాగతానికి డాక్టర్ సుశీలానయ్యర్ సమాధానమిస్తూ, పైని పేర్కొన్న విషయాలు చెప్పారు.

పారిశ్రామికంగా విశాఖపట్టణం వేగ అభివృద్ధి చెందుతున్నందున ఈ పట్టణాభివృద్ధికి యితోధిక సౌకర్యాలుకలుగజేయవలసిందిగాఆయన మంత్రిని కోరారు. ఇక్కడ జీవనవ్యయ ప్రమాణం హెచ్చుగా ఉన్నందున ఈపట్టణాన్ని 'బి'క్లాసు నగరంగా ప్రకటించవలసిందని కూడా ఆయన అర్థించారు.

శ్రీ ఆర్. కె. రావు ఏకపాత్రాభినయం ప్రదర్శన

హైదరాబాద్, జనవరి 16:— 'ఏకపాత్రాభినయం' చేసేవారు భారతదేశంలో చాలా కొద్దిమంది మాత్రమేవున్నారని అందులో శ్రీ ఆర్. కె. రావు ప్రముఖులని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే వై. ఎం. సి. ఎ. లో శ్రీ రావు నిర్వహించిన 'ఏకపాత్రాభినయం' సభకు అధ్యక్షతవహిస్తూ ప్రశంసించారు.

శ్రీ రావుకు ఆంధ్రవిశ్వసాహితివారు 116 రూపాయలు బహూకరించారు.

పి.ఎస్.పి.లో చీలికలు తేవడానికి శ్రీ మెహతా ప్రయత్నిస్తున్నారట

లోకసభలో ప్రజాసోషలిస్టు నాయకుడు ద్వివేది ఆరోపణ

న్యూఢిల్లీ, జనవరి 16:— శ్రీ అశోక్ మెహతా ఇంకా మరి కొందరు ప్రజాసోషలిస్టు పార్టీలో చీలికలు తేవడానికి ప్రయత్నిస్తున్నారని లోకసభలో పి. యస్. పి. నాయకుడు శ్రీ సురేంద్రనాథ్ ద్వివేది ఆరోపించారు.

ఈవిషయమై శ్రీ ద్వివేది నిన్న ఇక్కడ ఒక ప్రకటన చేశారు.

శ్రీ ద్వివేది శ్రీ మెహతాను బలపరచే వ్యక్తులలో ఒకరని, అయితే వ్యక్తికంటె పార్టీ గొప్పదన్న భావనతో ఆయన శ్రీ మెహతాను సమర్థించడం మానుకున్నారని తెలుస్తున్నది.

శ్రీ మెహతాను పార్టీనుంచి బహిష్కరించాలనే నిర్ణయం అకస్మాత్తుగా చేసిన నిర్ణయం కాదని శ్రీ ద్వివేది తెలియజేశారు.

దేశంలో సోషలిస్టు సమాజ స్థాపనకు కాంగ్రెస్ తగిన సాధనం కాదన్న విషయం భువనేశ్వర్ మహాసభ స్పష్టపరిచిందని, అంచాత శ్రీ మెహతా ప్రయత్నిస్తున్నట్లుగా కాంగ్రెస్‌తో పొత్తు కుదుర్చుకోడం తమకు సాధ్యం కాదని శ్రీ ద్వివేది తమ ప్రకటనలో వివరించారు.

కెన్నెడీ పేరిట గ్రంథాలయం

వాషింగ్‌టన్, జనవరి 15:— బోస్టన్ నగరంలో ప్రెసిడెంట్ కెన్నెడీ పేరిట గ్రంథాలయాన్ని స్థాపించడానికై 80 లక్షల డాలర్లను సేకరించే నిమిత్తం కెన్నెడీ కుటుంబ సభ్యులు నిర్ణయించారు. కెన్నెడీ తండ్రి జోసెఫ్ కెన్నెడీ ఏర్పరచిన ట్రస్టువారు పదిలక్షల డాలర్లు విరాళంగా యివ్వడానికి నిర్ణయించారు.

కార్మికసంస్థల ప్రతినిధుల సంయుక్త సమావేశం

హైదరాబాద్, జనవరి 16:— మునిసిపల్ సహకార మజ్దూర్‌సభ, ప్రభుత్వ తోటలలో పనిచేసే మాలీలు, జాతీయరవాణా పనివారు, ఆయుర్వేద ఔషధాల ఉత్పత్తిసంస్థల కార్మికుల సంఘం ప్రతినిధులు ఇటీవల సమావేశమై కరువు భత్యం, జీవనవ్యయసూచికతో సమానంగా ఇవ్వాలని తమ తమ సంస్థల యజమానులకు విజ్ఞప్తిపత్రం సమర్పించడానికి నిర్ణయించారు.

కమ్యూనిస్టు ట్రేడ్‌యూనియన్లు అనుసరిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలను ఈ సంయుక్త సమావేశం నిరసించింది.

జంటనగరాలలో చౌకధర దుకాణాలు ప్రారంభించవలని కోరుతూ తీర్మానించారు.

మునిసిపల్ సహకార మజ్దూర్‌సభ అధ్యక్షుడు శ్రీడి. గోవిందసింగ్ అధ్యక్షత వహించారు.

వ్యాసరచన పోటీలు

హైదరాబాద్, జనవరి 16:— 'యువకులకు స్వామి వివేకానందుని సందేశం' అనేవిషయం మీద బేగంపేటలోని శ్రీ రామకృష్ణమఠ్ నిర్వాహకులు ఈ నెల 19 న హైస్కూలు కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీలలో 12 వ తరగతిచదివే నగరంలోని విద్యార్థులు అందరూ పాల్గొనవచ్చును.

మద్రాసు ...
ఎన్ని ...

క్షుడు,
కె. నరసింహ
(కార్యదర్శి),
పి. జె. లారెన్స్
(సలహాదారు),
శ్రీమతి గాడ్‌గ్రే
వి. వెంకటేశ్వర్లు,

ప్రజాపార్టీ కార్య

హైదరాబాద్, జన
ప్రజాపార్టీ కార్యవర్గసమా
తేదీన తూర్పుగోదావరిజిల్లా
జరుగుతుంది.
శ్రీ తెన్నేటివిశ్వనాథం

బెల్లం రవాణాపై నిర్బంధాలు

తొలగించే ప్రసక్తి లేదని అధికారవర్గాల వివరణ

న్యూఢిల్లీ, జనవరి 16:— బెల్లం, ఖండసారి రవాణా, ఉత్పత్తిపై నిర్బంధాలు కొనసాగుతాయి. వీటిని తొలగించే యోచన ప్రభుత్వానికి లేదు.

ఈ సందర్భంగా కొంతసడలింపు ఉండవచ్చన్న అభిప్రాయానికి అవకాశంలేదని అధికారవర్గాలు రాష్ట్రం నుంచి ప్రధానంగా ఉత్తరప్రదేశ్‌నుంచి వెలువడుతున్న కారణంగా పై అధికారవివరణ అవసరమైనది.

చెరకుధరలుపెంచే అవకాశంలేదని కూడా స్పష్టీకరించబడింది. ఈ సందర్భంగా ప్రభుత్వం చేయగలిగినదంతా చేసిందని అధికారవర్గాలు భావిస్తున్నాయి.

విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణ ప్రతిపాదనలు

చీఫ్ ఇంజనీరు ఆమోదం

హైదరాబాద్ జనవరి 16:— భువనగిరిలో మండలంపల్లి, రామన్నపేట తాలూకా (నల్గొండ)లో రామన్నపేట గ్రామానికి, మాడికొండ (వరంగల్)కువ్యవసాయ ప్రయోజనాలకు విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణకు ఉద్దేశించిన ప్రతిపాదనలను విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు ఆమోదించారు.

మహబూబ్‌నగర్ పట్టణంలో ప్రభుత్వ గొర్రెల పోషక క్షేత్రంలో గృహాలకు, తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో గంగ్రేడు గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరాకు ఉద్దేశించిన ప్రతిపాదనలను కూడా చీఫ్ ఇంజనీరు ఆమోదించారు

కళాకారుల కర్తవ్యం

శ్రీ ఎమ్. పి. పాయ్ ఉద్బోధ

హైదరాబాద్, జనవరి 16:— కళాకారులు తమ చిత్రాలద్వారా ప్రజలలో కళాభిరుచిని కలిగించడానికికృషిచేయవలసిన అవసరం ఎంతైనా కలదని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ నిన్న ఇక్కడ అన్నారు.

అఖిలభారత పారిశ్రామిక వస్తు ప్రదర్శనలో 'మహారాష్ట్ర' చిత్రాల ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రదర్శనను ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ, ఎగ్జిబిషన్ సొసైటీలు ఏర్పాటు చేశాయి.

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ అధ్యక్షుడు శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి స్వాగతం చె

ఈ ప్రదర్శనలో బొంబాయి హెబ్బర్ ఆర్ట్సు సొసైటీవారి 66 ప్రదర్శించారు.

ఆనంద్ పాల ఉత్పత్తి సహాయం

న్యూఢిల్లీ, జనవరి 16:
లోని ఆనంద్‌లో పాల
ప్రాజెక్టు సహాయానికి
బడికపై నిన్న ఇండి
కార్యక్రమునందన్నారు

వే

వేటి
టెండర్లు
గాని, వారి
గంటలకు
కొనబడవు.
వ. నెం.
1

మహారాష్ట్ర గోవా విలీనం

గోవా ముఖ్యమ

పాంజిమ్, జనవరి
రాష్ట్రంలో విలీనం చే
యాలనిన్నటిసమావేశం
గుండు గోవా ముఖ్య
సంద్‌బండోద్కర్ అ
ఈ విలీనం
అనుకూలమైనదని,
ఒడ్డుపెట్టజాలరని అం
శాసనసభను
గవర్నర్‌చేసిన ప్రసం
జరిగిన చర్చకుముగ
గోవాను విలీన
సందేహాలనుముం
ద్రహా తమకు
తెలియజేశారు.
గోవాకు ప్రతే
సభ్యుడు జేసిన ప
ముఖ్యమంత్రి
అంటూ లేదు. మ
భారతసంస్కృతి"
కొంకణిభాషన
ప్రసుత్తప్రభుత్వం
కాదని ఆయన న

సెలబెస్

జకార్తా,
దీనిపో సిస్
దవ తేదీన
యినవని,
రని అంటా
భూకం
తగిలాయి

రేడియో

శనివారం-జనవరి 18
శక 1885 పుష్య 28

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 బృందగానం: సంప్రదాయ భక్తిసంగీత్, 7—45 భజన్. కసులాబాయ్ బరోడేకర్, 8—15 విజయవాడ వలె, 8—30 విజయవాడ వలె, 9—00 వాతావరణ సూచన. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 రేడియో కళాశాల, 1—30 నివేదిక: వాద్యచిత్రం విలయవిద్వాంసులు, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, 3—30 బాలానందం. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె, 7—40 చిత్రసీమ, 8—10 హైదరాబాద్ బి వలె, 8—40 వినావు సంగీతం, 8—45 పరిచయ పత్రం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, పురందరదాసువర్ధంతికచేరీ, 11—05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి 89.42 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె. మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, టి. జి. ఎస్. వీరరాఘవాచారి, 3—30 హైదరాబాద్ ఎ వలె. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 ప్రసంగం, 7—40 హైదరాబాద్ ఎ వలె, 8—00 టి. జి. ఎస్. వీరరాఘవాచారి, 9—35 వినావు సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె, 11—05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ-357.1మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 వాద్యబృందము, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 శ్రీరంగం గోపాలరత్నం. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—30 ప్రకటింపబడును, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, బావగారి కబుర్లు, 7—30 పురందరదాసు ప్రసంగం, కాశీ కృష్ణాచార్య, 7—40 నాద సుధ, 8—00 కల్పలత, 8—45 లలిత సంగీతం, 9—25 ప్రకటింపబడును, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం, వంతకుమారి, వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 నాద్య సంగీతం, 7—30 సుందరవల్లి (శ్రీనివాసన్, 8—00 మధుర గీతం. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 గానమంజరి, 2—10 వాద్యగోష్ఠి, 2—25 కవతూర్ ఎ. మహాదేవన్. సాయంత్రం: 5—30 టి. ఆర్. లక్ష్మణన్: క్లారినెట్, 7—30 విమల కృష్ణమూర్తి. ఎన్. నటరాజన్: వయొలిన్, ఫల్ఘాట్ వి. రామనాథన్: మృదంగం, 8—40 వాద్యగోష్ఠి, 9—00 చిత్రగానం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము పురందరదాసు నాల్గవ శతకోత్సవ వర్ధంతి కచేరీ, ఎమ్. ఎల్. వసంతకుమారి, తిరువళ్ళూర్ సుబ్రహ్మణ్యం: వయొలిన్, ఆర్. ఎస్. కృష్ణమూర్తిరావు: మృదంగం, పాల్ఘాట్ వి. ఎ. సుందరం: ఘటం (ఢిల్లీనుండి రిలే).

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సుప్రభాతం, సంస్కృత కార్యక్రమము, 7—30 మద్రాస్ ఎ వలె. మధ్యాహ్నం: 1—00 మద్రాస్ ఎ వలె, 1—40 గీతమంజరి, 1—50 తె. వా. సాయంత్రం: 6—35 టి. ఆర్. లక్ష్మణన్: క్లారినెట్, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 కర్ణాటక సంగీత పితామహ సంగీత రూపకం (తిరుచ్చినుండి రిలే), 8—00 మద్రాస్ ఎ వలె, 8—30 సుందరవల్లి (శ్రీనివాసన్, 9—40 వినావు సంగీతం.

సర్వోదయ నర్సింగ్ హోమ్ వార్షికోత్సవం

నర్సాపురం, జనవరి 10:— సర్వోదయ నర్సింగ్ హోమ్ తొమ్మిదవవార్షికోత్సవండాక్టర్ తోలేటి కనకరాజు అధ్యక్షతన వైభవంగా జరిగింది.

డాక్టర్ ఆచంట కేశవరావు అతిథులకు స్వాగతం చెప్పారు. డాక్టర్ ఆచంట పెదగోపాలం వార్షిక నివేదిక సమర్పించారు. పలువురు సర్వోదయ నర్సింగ్ హోమ్ పేద ప్రజానీకానికి ముఖ్యంగా సర్వోదయ ఆశయాలకు అనుగుణంగా నడుస్తున్నందుకు హర్షం ప్రకటించారు.

డాక్టర్ కనకరాజు డాక్టర్ల సేవలను ప్రశంసించారు. డాక్టర్ జానకిరామారావు శుభసందేశాలు చదివి వందనసమర్పణ చేశారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పశ్చిమ గోదావరిజిల్లా బ్రాంచి సమావేశం డాక్టర్ కనకరాజు అధ్యక్షతన జరిగింది.

ప్రముఖ డాక్టర్లు ఓ. హోరిరాజన్, జి. పి. మెసెస్, వి. బాలగోపాలరాజు (మద్రాసు) వివిధ సాంకేతిక విషయాలపై చర్చలు జరిపారు.

డాక్టర్ కె. ధర్మారావు ఆహూతులకు స్వాగతం ఇచ్చారు.

డాక్టర్ కేశవరావు విందుచేశారు.

పాలకొల్లు మున్సిపల్ కమీషనర్గా శ్రీ పి. వి. శంకరరావు నేడు చార్జి తీసుకొన్నారు. మ. వి.

హెచ్చు భూమి పన్నుకునిరసనసభలు

తూర్పు గోదావరిలో సత్యాగ్రహ సన్నాహాలు

రాజోలు, జనవరి 11:— భూమిశిస్తు హెచ్చింపు సమస్యపై సత్యాగ్రహోద్యమం పుత్సాహపూరితంగా జరుగుటకు ప్రతి ఒక్కరూ సంసిద్ధులు కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాధం మొన్న పుదయం మల్కిపురం సినిమాహాలులో జరిగిన సభలో వక్కాణించారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రచారం పూర్తి చేసుకొని శ్రీ విశ్వనాథం ప్రభృతులు మొన్న యీ జిల్లా పర్యటన ప్రారంభించారు. మొట్ట మొదటగా మల్కిపురంలో జరిగిన సభలో శ్రీ కనుమూరి రంగరాజు నాయకులను పూలదండలు వేసి గౌరవించారు. శ్రీ బోడపాటి నరసింహారావు స్వాగతవాక్యాలు చెప్పారు. శ్రీ ఆకుల బులిస్వామి అధ్యక్షతను సభ జరిగింది.

శ్రీ తెన్నేటి తమ ప్రసంగంలో "ఆంధ్రప్రదేశ్" ప్రభుత్వ వెలసరి పత్రికలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి లేఖద్వారా అధికపన్నుల పుద్యమాన్ని అణగార్చుటకు చేసిన హెచ్చరికను గర్హించారు. సుసంఘటితమైన పుద్యమాన్ని యేప్రభుత్వమూ ప్రతిఘటించలేదని ఆయన ప్రతి హెచ్చరిక చేశారు. మూడువేల కోట్ల రూపాయలు ప్రభుత్వముడబ్బు పద్దు పాయా లేకుండా గల్లంతైనదని యిటీవల ఒరిస్సాముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ వెల్లడిచేసిన అంశాన్ని గుర్తుకు తెచ్చారు. పాదునరితనం అలవర్చుకొంటే అధికపన్నుల అవసరమే పుండదని ఆయన నొక్కి వక్కాణించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య పుపన్యసిస్తూ మూడువేలమంది సమరయోధులకు ముందుండి సత్యాగ్రహోద్యమమునకు సారధ్యం వహించిన సర్జీయ శ్రీ బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం దేశసేవ చిరస్మరణీయమైనదన్నారు. అట్టి పుత్తేజితులైన తూర్పుగోదావరి వాసులు యీ పుద్యమం ఉద్దీప్తమగుటకు మార్గదర్శకులు కావాలన్నారు.

శ్రీ వై. వి. కృష్ణారావు మాట్లాడుతూ పుద్యమమప్పుడి హేతువాదంలో చేస్తున్న కృషిగాని ప్రభుత్వ పుదాసీనత, పుదారత అన్న భావాలపై ఆధారపడినది కాదన్నారు. ఉద్యమంలో పాల్గొనండని అభ్యర్థించారు. మల్కిపురం హైస్కూలు గౌరవకార్యదర్శి శ్రీ మంగెన సత్యనారాయణమూర్తి మొదలగు రైతులనేకమంది సభలో పాల్గొన్నారు.

రాజోలులో

రాజోలు శ్రీ వీరభాను పురమందిరంలో శ్రీ అల్లూరి వెంకటపతి (నాన్న) రాజు అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ నున్న నాగేశ్వరరావు పరిచయ వాక్యాలు చెప్పారు. శ్రీయుతులు తెన్నేటి, వావిలాల, కృష్ణారావు, బులిస్వామి ప్రసంగించారు. (మ. వి.)

కాకినాడ వెనుకబడినతరగతుల సంఘం కార్యవర్గం

కాకినాడ, జనవరి 6.— శ్రీ మల్లాది స్వామి అధ్వర్యాన కాకినాడ శ్రీ అన్నదాన సమాజం హాలులో పట్టణ వెనుకబడిన తరగతుల సంఘం కార్యకర్తల సమావేశం జరిగింది. సభకు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లం మాణిక్యాలరావు అధ్యక్షత వహించారు. ప్రస్తుతం వెనుకబడిన తరగతులకు ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని, వెనుకబడిన తరగతుల ప్రజల కర్తవ్యాన్ని వివరిస్తూ ముందుతరాల కోసం మనం త్యాగాలుచేసి అయినా, మన అభివృద్ధికోసం కృషిచేయవలసిన అవసరం వుందని హెచ్చరించారు.

శ్రీయుతులు కోటిపల్లి సత్యనారాయణరావు (కౌన్సిలరు) కాలెపు గంగయ్య, గరికిన సత్తిరాజు, పెన్నమండ రామచంద్రరావు (కౌన్సిలరు) కిలిం నరసింహరెడ్డి (కౌన్సిలరు) పిల్లి నారాయణమూర్తి, తాడుతూరి అప్పారావు ప్రభృతులు ఉపన్యసించారు.

తూర్పు గోదావరిజిల్లా వెనుకబడిన తరగతుల మహాసభ కాకినాడలో జరుపుటకు, రాష్ట్ర సంఘమునకు తగిన ఆర్థికసహాయం సమకూర్చుటకు విరాళముల సేకరణకు విశ్వయిస్తూ, ముప్పది మంది గల కార్యవర్గంతో ఆహ్వానసంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీయుతులు గరికిసత్తిరాజు (అధ్యక్షుడు), గానాల రాధాకృష్ణయ్య కాలెపు గంగయ్య కేసన కుర్తి వీరన్న, నరగడ శ్రీరాములురెడ్డి (ఉపాధ్యక్షులు), శ్రీ మల్లాది స్వామి (ప్రధాన కార్యదర్శి), కోటిపల్లి సత్యనారాయణ, పంపన వెంకట్రావు (కార్యదర్శులు), శ్రీ పెన్నమండ రామచంద్రరావు (కోశాధికారి). (మ. వి.)

నాటకపోటీ దరఖాస్తుల తేదీ

గుడివాడ, జనవరి 11:— అనంతపురంలో ఏప్రిల్ 1964లో జరుగనున్న ఆంధ్రనాటక కళాపరిషత్తు 23 వ వార్షికమహాసభల సందర్భములో నాటిక, నాటక 'రాముదాసు' ప్రత్యేక పాత్రాభినయముల పోటీదరఖాస్తులు తీసుకొనుటకు 1964 ఫిబ్రవరి 1 వ తేదీ వరకు పొడిగించబడింది. ఉత్తర ప్రత్యుత్తరములు, దరఖాస్తులకు కార్యస్థానం, గుడివాడ, కృష్ణాజిల్లాకు వ్రాయాలని శ్రీ పసల సూర్యచంద్రరావు (ప్రధానకార్యదర్శి వ్రాస్తున్నారు.

చోరీ ఆస్తి విక్రయం: ఇద్దరి అరెస్టు

అనకాపల్లి, జనవరి 11:— ఈ గ్రామంలో విజయనగరం కో—ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ బ్రాంచియందు డిశంబరు 22 తేదీని జరిగిన చోరీ సందర్భమున రు.334 లు విలువగల బట్టలలో కొన్నిటిని యీ నెల అయిదవతేదీని సబ్బవరం సంతలో యర్రంశెట్టి నారాయణ, యీ కృష్ణ అనువారలు అమ్ముచుండగా పోలీసులు వారిని అనుమానంపై అరెస్టుచేసి అనకాపల్లి పోలీసుస్టేషనులో రిమాండ నందుంచిరి.

క్రైమ్బ్రాంచివారు దర్యాప్తు చేస్తున్నారు. ఈ చోరీలో రు. 1,781 లు పగదుపోయినట్లు పోలీసుకు తెలిసినది



తెలుగునాడు

యలమంచిలి

యలమంచిలి తాలూకా, వెండి, బంగారు వర్తక సంఘమువారు గోల్డు కంట్రోలునకు నిరసనగా తమ దుకాణాలను మూసివేసి హర్తాల్ చేసి, నల్లజండాలను ఎగురవేశారు. మధ్యాహ్నం తాలూకా సంఘాధ్యక్షులు శ్రీ నవర వెంకటరమణాచారి నాయకత్వమున నల్లజండాల పూరేగింపు జరిగింది. తాలూకా తహసీల్దారుకు మెమోరాండం సమర్పించారు. శ్రీ వీరభద్రస్వామి ఆలయంవద్ద శ్రీ వీసం సన్యాసి నాయుడు (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ పెంటకోట సూర్యనారాయణ, అప్పల్ల వీరభద్రం, ఆకెళ్ళ శ్రీహరి, రాంపల్లి సుబ్రహ్మణ్యం, మాట్లాడారు. బంగారం కంట్రోలు తీసివేయవలసినదిగా తీర్మానము గావించారు.

అమలాపురం

అమలాపురంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయములోకల్యాణోత్సవములుజయప్రదముగా జరిగినవి ఈఉత్సవములలో శ్రీమతివాలతిపద్మనాభరావు, శ్రీ నూకల చిన సత్యనారాయణ, శ్రీ ఎస్. కల్యాణరావు, శ్రీ కర్ణపాలెం చంద్రమౌళి, శ్రీ రేకపల్లి శ్రీనివాసరావు, శ్రీమతులు పి. సరోజ, పి. లలిత, ఎం. ఎల్. వసంతకుమారి గానకచేరీలును, శ్రీయుతులు కూచిభొట్ల కోటేశ్వరరావు, గొర్తి కొండయ్యశాస్త్రి, రాజశేఖరం లక్ష్మీపతిరావు, కోట సచ్చిదానందశాస్త్రి హరికథా కాలక్షేపములును ముఖ్య విశేషములు.

అన్నదేవర పేట

పశ్చిమ గోదావరిజిల్లా కొవ్వూరు తాలూకాలోని అన్నదేవరపేట కో—ఆపరేటివ్ రూరల్ బ్యాంకునకు శ్రీ అల్లూరి సర్వారాయుడు ప్రెసిడెంటుగాను, శ్రీ కొచ్చర్లకోట వెంకటేశ్వరరావు (యం. ఏ., బి. ఎల్. వైస్. ప్రెసిడెంటుగాను ఏకగ్రీవంగా ఎన్నికయారు.

నిడదవోలు

చిరకాలం కొవ్వూరులో అడ్వొకేటుగా ఉంటూ ఉద్యోగరీత్యా బొంబాయి తరలివెళ్తున్న శ్రీ పోడూరి కృష్ణమూర్తిగారికి అనేకమంది మిత్రులు నిడదవోలు రైల్వేస్టేషన్లో ఘనమైన వీడ్కోలు యిచ్చారు. శ్రీ ఎన్. వి. వి. ఆర్ ఆంజనేయులు, శ్రీ పి. హనుమంతరావు లడ్వకేటు) లయనకు శుభాకాంక్షలు చెప్పారు. (మ. వి.)

భీమవరం

భీమవరంలో సప్తగిరి ఆలయ నిర్మాణావశ్యకతనుగురించి చర్చించినపిమ్మట, శ్రీనండూరి గుప్తేశ్వరరావు అధ్యక్షుడుగా శ్రీ యువుజాల నరశింహమూర్తి కార్యదర్శిగా 13 గ్గురు సభ్యులతో కమిటీ యేర్పాటు చేశారు. ఈ విరాళములు ప్రోగుజేసి ఆలయంకట్టించి తయారుగాఉన్న విగ్రహాలను ప్రతిష్ఠించుటకు తీర్మానించారు శ్రీ వేలూరి సోమేశ్వరరావు అభివందనములతో సభముగిసింది (మ. వి)

విజయవాడ

ఆంధ్రప్రదేశ్ 'ఆల్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణాజిల్లాశాఖ సాధారణ సమావేశం ఇక్కడి గాంధిమునిసిపల్ హైస్కూలులో 5 వ తేదీని సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నది. అధ్యక్షుడు శ్రీ ఎన్. చింపిరయ్య, (శానిటరీ యిన్స్పెక్టరు విజయవాడ) ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. ఎస్ సుబ్బారావు, శానిటరీ యిన్స్పెక్టరు (విజయవాడ) కార్యదర్శి శ్రీ పి. వీరన్న (హెల్త్ యిన్స్పెక్టరు, గుడివాడ) కోశాధికారి శ్రీ వి. యస్ నారాయణరావు (హెల్త్ యిన్స్పెక్టరు, గుడివాడ సమితి).

ఆకివీడు

ఆకివీడు గ్రామములో శ్రీ జగజ్జనని జలదుర్గాదేవి అనే పెద్దింట్లమ్మవారి ఆలయ ఆవరణలో శ్రీ అమ్మవారికి ఒకటవతేదీనుండి ఎనిమిదవ తేదీవరకు లక్షకుంకుమపూజ, అనుదినము వేదపారాయణ, ఈశ్వరునికి మహాన్యాసపూర్వక అభిషేకము, లక్షబిల్వార్చన, వేదస్వస్తి జరిగాయి. శ్రీ అమ్మవారి పీటములకు పూజలు, సహ్హామహోత్సవము జరిగింది. (మ. వి)

నాగార్జునసాగర్లో నాటికల పోటీలు

నాగార్జునసాగర్, జనవరి 8 :— స్థానిక హిల్ కాలనీ క్లబ్ అధ్వర్యాన 4, 5 తేదీలలో నాటికల పోటీలు జరిగినవి. మొత్తం ఆరు నాటికలు ప్రదర్శనలో ఎన్నుకోబడినవి. అవి యివి:

నటరాజ కళా సమితి "గోన గన్నారెడ్డి", కెవ్వాల్స్ రిక్రియేషన్ క్లబ్ వారి "వేషం చేసిన మోసం", పద్మా ఆర్ట్సు ప్రొడక్షన్సువారి "పశ్చాత్తాపం", అజంతా ఆర్ట్సు అసోసియేషన్వారి "కళాకార్", కళాప్రియ వారి "అనంతం" శ్రీ ఆదర్శ నాట్యమండలి వారి "ఆత్మార్పణం"

శ్రీ పి. ఎ. శేషన్ (డిప్యూటీ చీఫ్ ఎక్కౌంట్సు ఆఫీసరు) ఆధ్యక్షత వహించారు. శ్రీ ఘట్టి ఆంజనేయశర్మ (అసిస్టెంట్ ఇంజనీర్) డాక్టర్ ఎస్. ఆంజనేయులు (హెల్త్ ఆఫీసరు), శ్రీ ఆర్. వి. చింతామణిరావు (పే అండ్ అక్కౌంట్సు ఆఫీసరు), జడ్జీలుగా నియమింపబడ్డారు.

జడ్జీల నిర్ణయం ప్రకారం మొదటి ఉత్తమ ప్రదర్శనకు గాను ఉత్తమ నాటికగాను డాక్టర్ కొర్రపాటి గంగాధరరావుగారు రచించిన కళాకార్ నాటికను నిర్ణయించిరి. ఉత్తమ ప్రదర్శనకు రోలింగ్ కప్పు బహూకరించారు.

ఉత్తమ ద్వితీయ నాటికగా కళాప్రియ సమర్పించిన 'అనంతం' ను నిర్ణయించారు.

ఉత్తమ నటుడుగా "కళాకార్" నాటికలోని 'తాత' పాత్ర ధారుడగు శ్రీ ఆర్. వి. సూర్యారావును, ఉత్తమ ద్వితీయ నటుడుగా 'అనంతం' నాటికలోని 'అనంతం' పాత్రధారుడగు శ్రీ జి. కె. రామనాథ్ గారిని నిర్ణయించారు.

అధ్యక్షత వహించిన శ్రీ పి. ఎ. శేషన్ బహుమతి ప్రదానం చేశారు.

గుండాల మహిళామండలి కార్యవర్గం

గుండాల, జనవరి 12:—గుండాల పంచాయతీ మహిళా మండలి శ్రీమతి బాట బూనమ్మ అధ్యక్షతన సమావేశమైరి. గ్రామసేవికలు శ్రీమతి పి. హెచ్. వెంకుబాయి, కె. లక్ష్మీకాంతమ్మ ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో స్త్రీలపాత్రనుగూర్చి విశదీకరించారు.

అనంతరం నూతన సంవత్సర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. శ్రీమతి బాటబూనమ్మ (అధ్యక్షురాలు) వానపల్లి అన్నపూర్ణమ్మ (కార్యదర్శిని) గోసుల వీరమ్మ (కోశాధికారిణి)

రాయని పేట

రాయనిపేట మహిళా మండలి శ్రీమతి పాలువాయి కన్నాంబ అధ్యక్షతన సమావేశమైరి. యం. అనంతరాములు (గ్రామ అభివృద్ధి అధికారి) పి గోపయ్య (పంచాయితీ అధ్యక్షులు) శ్రీమతి సి. హెచ్. వెంకుబాయి (గ్రామసేవికనేటి గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో మహిళల పాత్రనుగూర్చి ఉపన్యసించారు.

నూతన సంవత్సర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. శ్రీమతి పాలువాయి కన్నాంబ (అధ్యక్షురాలు) దుద్దుకూరి అచ్చమ్మ (కోశాధికారిణి) పడాలలక్ష్మి (కార్యదర్శిని) మరి ఆరుగురు సభ్యురాండ్రు.

తాడికొండ పంచాయతీ బడ్జెట్

తాడికొండ, జనవరి 11 :— గుంటూరు తాలూకా తాడికొండ పంచాయితీ సమావేశం ఇటీవల అధ్యక్షులు శ్రీ కె. చినపాపయ్య అధ్యక్షతన జరిగింది. 1963—64 సంవత్సరం రివైజుడు బడ్జెట్టును, 1964—65 సంవత్సరం అంచనా బడ్జెట్టు ఆమోదించారు.

1963—64 సంవత్సరం ప్రారంభనిల్వ తోకలుపుకొని, ఆదాయ వ్యయాలు వరుసగా రు 64,885 లు, రు 59,868లు.

1964—65 అంచనావేసిన ఆదాయ వ్యయాలు రు 1,57,681. లు,రు1,42,900

ప్రజారోగ్యము, పారి శుద్ధ్యములకు: 1964—65లో రు 8,800లు కేటాయించబడినవి. మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల సౌకర్యాలకు, వరుసగా రు 23,000 లు రు. 15,000లు మంజూరుచేయబడింది. 1964—65 సం. కు ఇండ్లపన్నులమీద రు 26,000లు వృత్తిపన్నుమీద రు 4,000 లు, లాండ్సెస్సు రు 2,000 లు స్టాంపుడ్యూటిపై సర్ చార్జి రు 15,000 లు వినోదపుపన్ను రు 5000లు రావచ్చునని అంచనా వేయబడింది.

విజ్ఞాన దినోత్సవాలు

కొయ్యలగూడెం, జనవరి 7 :— ఇచ్చటికి 12 మైళ్ళ దూరంలోఉన్న బుట్టాయగూడెంలో విజ్ఞాన దినోత్సవములు వైభవంగా జరుపబడినవి. శ్రీ కరాటం కృష్ణమూర్తి జండా ప్రతిష్ఠ చేశారు.

విజ్ఞాన వస్తుప్రదర్శనానికి శ్రీమతి కాకాని సీతామహాలక్ష్మి ప్రారంభోత్సవం చేశారు.

డాక్టర్ కె. గోపాలరావు అధ్యక్షతను జరిగింది. సభను శ్రీ కరాటం బాబూరావు (ఎం. ఎల్. ఎ.) ప్రారంభించారు. శ్రీ కె. శ్రీరాములు (ఇన్చార్జి బి. డి. ఒ.) శ్రీ ఎం. వి. నారాయణరావు ఉపన్యసించారు. ఎస్. రామచంద్రరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

రాత్రి నాటికలు విచిత్రవేషములు జరిగినవి. గోపాలపురంలో శ్రీ పి. వెంకట్రామారెడ్డి (మునసబు) అధ్వర్యాన సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవములు వైభవంగా జరిగినవి.

శ్రీ తుమ్మల శ్రీరాములు చిత్రపటం ఆవిష్కరణ

పిఠాపురం, జనవరి 8:— పిఠాపురం పంచాయతీ సమితి కార్యాలయములో పిఠాపురం శాసనసభ్యుడు శ్రీ రావుభావన్న, సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ తుమ్మల శ్రీరాములు చిత్రపటాన్ని 3 వ తేదీని ఆవిష్కరించారు. సమితి ఉపాధ్యక్షులు శ్రీ చెలికువాడ వెంకటరత్నం, శ్రీ రావుభావన్న మాట్లాడుతూ శ్రీరాములు పరిపాలనా దక్షతను కుశాగ్రబుద్ధిని ఆదర్శమైత్రిని గురించి శ్లాఘించారు. (మ. వి.)

ఖమ్మంలో భారత సాహిత్య కళాపరిషత్ పక్షాన ప్రదర్శించిన 'కళాజీవితం' నాటకానికి జిల్లా సెషన్సు జడ్జి శ్రీ డి. గోవిందరాజులు నాయుడు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. అనదుల్లా సయిద్ అధ్యక్షత వహించారు. రచయితలు శ్రీ రాజా శివానంద్ దర్శకుడు శ్రీ పి.వి. రమణ నిర్వాహకుడు శ్రీ జె. సత్యంలను చిత్రంలో చూడవచ్చును

అభ్యుదయ రచయితకు సత్కారం

శ్రీ తుమ్మల వెంకటరామయ్య

విజయవాడ, 8:— సమతా సాహితీ సమితి ఆధ్వర్యమున 5 వ తేదీని స్థానిక దివ్యజ్ఞాన సమాజ మందిరములో అభ్యుదయ రచయిత శ్రీ తుమ్మల వెంకటరామయ్యకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యులైనసందర్భ అభినందనసభ జరిగింది. సభకు శ్రీ కందుకూరి రామచంద్రరావు అధ్యక్షత వహించారు. సభను డాక్టరు త్రిపురనేని వెంకటేశ్వరరావు ప్రారంభించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ కప్పగంతుల మురళీకృష్ణ శ్రీ తుమ్మలవారికి అభినందనపత్రం సమర్పించారు.

అతర్వాత శ్రీ తుమ్మలవారిని ప్రశంసిస్తూ శ్రీయుతులు మహీధర రామమోహనరావు, రెంటాల గోపాలకృష్ణ, ఏటుకూరి బలరామమూర్తి, అవసరాల సూర్యారావు, శశాంక, మాధవపురికవి, కొవ్వురావూరి సత్యనారాయణ, పిళ్ళా వెంకటరత్నకవి, శ్రీనివాసచక్రవర్తి, చిత్తజల్లు వరహాలరావు, అయ్యంకి వెంకటరమణయ్య, అడ్డుమిల్లి, పైడిపాటి సుబ్బరావు శాస్త్రి ప్రసంగించారు.

అనంతరం సమితి ఉపాధ్యక్షుడు శ్రీ తంగెళ్ళ పాండురంగశర్మ సమితి ఆశయాలను చదివారు.

తనకు జరిపిన సత్కారానికి శ్రీ తుమ్మల వెంకట్రామయ్య ఉచితరీతిని కృతజ్ఞత చెప్పారు. సమితి కార్యదర్శి శ్రీ రాయల్ వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

'శాసనసభలో ఉపాధ్యాయ ప్రాతినిధ్యం రద్దు కూడదు'

రేపల్లె, జనవరి 11:— రేపల్లె తాలూకా ప్రాథమికోపాధ్యాయ సభ ఇచ్చట జడ్. పి. హైస్కూలులో మునిసిపల్ చైర్మన్ శ్రీ నేతి వెంకటరమణ అధ్యక్షతను జరిగింది. జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ భట్టిప్రోలు లక్ష్మీనారాయణ సభను ప్రారంభించారు.

రేపల్లె సమితిఅధ్యకులు శ్రీ ఉన్నవ చింపయ్య ఉపాధ్యక్షులు శ్రీ ముల్తిరెడ్డి శ్రీరాములు, మున్సిపల్ వైస్—చైర్మన్ శ్రీ మేకా రామకోటేశ్వరరావు, శాసనసభ్యులు శ్రీ ఈవూరు సుబ్బారావు, శ్రీ కొరటాల సత్యనారాయణ, శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య, శ్రీ యం. సుబ్రహ్మణ్యం ప్రభృతులు విద్యాప్రబోధంలో ఉపాధ్యాయుల పాత్రను గూర్చి ప్రసంగించారు.

శ్రీ బి. రామలింగయ్య సభాభిప్రాయములు వివరించారు. అనంతరం శాసనమండలికి ఉపాధ్యాయుల ప్రాతినిధ్యాన్ని రద్దుచేయు ప్రయత్నం విరమించమని, జీవనవ్యయ సూచిక నాధారం చేసుకొని రు. 10—లు కరువుభత్యం పెంచమని కోరుతూ తీర్మానించారు. ఈ సభలో ఒకవర్గం ఉపాధ్యాయులు పాల్గొనలేదని తెలిసింది.

సమితి ఉపాధ్యాయుల వినతి

రేపల్లె పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ ఉన్నవ చింపయ్య అధ్యక్షతన సమితిప్రాథమికోపాధ్యాయసభ జరిగింది. సమితి బి.డి. ఓ. శ్రీ యన్. జానకిరామయ్య సభను ప్రారంభించారు. శ్రీయుతులు చెన్నుపాటి లక్ష్మయ్య (యం. ఎల్. సి.,) నుండే పిచ్చయ్య (యం. ఎల్. ఏ.) కొరటాల సత్యనారాయణ (యం. ఎల్. ఏ.) సమితి విద్యాశాఖాధికారి బి. వి. కృష్ణమూర్తి, ముల్తిరెడ్డి శ్రీరాములు ప్రభృతులు ఉపన్యసించారు. కార్యదర్శి శ్రీ కె. సాల్మన్రాజు నివేదికను సమర్పించారు.

అనంతరం రేపల్లెసమితి ప్రాథమికోపాధ్యాయుల సంఘంను రాష్ట్ర ఫెడరేషనుతో అనుబంధించాలని, కరువుభత్యం రు. 10లు పెంచాలని, కోరుతూ తీర్మానించారు.

శ్రీ గోపాలరాజు కృతజ్ఞత చెప్పారు.

రామచంద్రపురంలో ప్రజాపార్టీ కార్యవర్గ సభ

విజయవాడ, జనవరి 11:— ఆంధ్రప్రజాపార్టీ సంయుక్తకార్యదర్శి డాక్టర్ప్రకాశచంద్ర శతపధిగారిలా వ్రాస్తున్నారు.

"ఆంధ్ర ప్రజాపార్టీ కార్యవర్గ సమావేశం 21 వ తేదీ సాయంత్రం 3 గంటలకు తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురంలో శ్రీ కాకర్లపూడి రామచంద్రరాజు (రాజబాబు) గారి బంగళాలో శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతను జరుగును. ఈ సమావేశంలో ప్రభుత్వం విధించిన అదనపు భూమిశిస్తును గూర్చి యితర అత్యవసర సమస్యలను గూర్చి పార్టీ వ్యవహారములను గూర్చి చర్చించబడును.

'22 వ తేదీ మధ్యాహ్నం 1 గంటలకు అఖిలపక్ష కార్యాచరణసంఘం సమావేశం జరుగును.

"రామచంద్రపురమునకు — కాకినాడ నుండి, రాజమండ్రినుండి బస్సులు గలవు."

సెంట్రల్ డెల్టాలో రవాణా సౌకర్యాలు

ఆలోచనలోవున్నటు మంత్రి శ్రీ గురుమూర్తి వివరణ

రాజోలు, జనవరి 8:— సెంట్రల్డెల్టాలో యితోధికంగా ప్రయాణ సౌకర్యాలు కలిగించి, వర్తక—వ్యాపారాల పురోభివృద్ధికై రవాణా వసతులను పెంపొందింప జేయాలని ప్రభుత్వం అభిలషిస్తున్నదని శ్రామిక సంక్షేమ, రవాణా శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి మొన్నరాత్రి యిక్కడ రాజోలు పంచాయతీ సమర్పించిన సన్మానపత్రమునకిచ్చిన సమాధానంలో పేర్కొన్నారు.

ఇక్కడకు యెనిమిది మైళ్ళలో కేశనపల్లివద్ద రోడ్డు—వంతెనకు శంకుస్థాపన చేసి విచ్చేసిన మంత్రి శ్రీ గురుమూర్తికి రాజోలు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ నేదునూరి గౌరీపతిరావు సన్మానపత్రం సమర్పించారు. శాసనసభ్యుడు శ్రీ గెడ్డం మహాలక్ష్మి, పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ మంగెన వేణుగోపాలం, రాజోలుతాలూకా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ పెచ్చెట్టి సూర్యనారాయణ ప్రభృతులు మంత్రికి స్వాగతమిచ్చారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజు (ఎం. ఎల్. ఏ.) రాజోలు బజారు మధ్యగావుండే బస్స్టాండ్ను మరొకచోటికి మార్చి నందువల్ల కలిగిన యిబ్బందులను పేర్కొని యథాస్థానంలో యెప్పటియట్లు బస్సులు నిలుపుకొనుటకు అనుమతినిచ్చే చర్యలు గైకొనవలసినదని అభ్యర్థించారు.

గవర్నమెంట్ చీఫ్ విప్ శ్రీ ఎం. వి. యస్. సుబ్బరాజు రాజోలు పట్టణ ప్రజల మంచినీటి సమస్య యీనాటిది కాదంటూ యిటీవల పంచాయతీ అధ్యక్షుడు శ్రీ నేదునూరి గౌరీపతిరావు ప్రణాళికాశాఖామంత్రి ని కలిసికొని యీ పథకమునకు లక్షరూపాయలు అప్పుకోరిన విషయం ఎరుగుదురన్నారు. నాలుగవ ప్రణాళికా కాలంలో యీ పని పూర్తి అగుటకు అప్పు మంజూరు కాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

మోరినుండి వేరు వేరుగ ముక్తేశ్వరం, బొబ్బర్లంక, పల్లంకుర్రు, మురమళ్ళ, పెదపట్నం రేవులకు నడిపే బస్సుమార్గాలను ప్రకటించవలసినదని తానింతకుపూర్వం ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అంశమును అగ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ముప్పర్తి సత్యనారాయణ మూర్తి పునరావృతం చేశారు. సఖినేటిపల్లి రేవుకి చేరేవి, అచ్చటినుండి బయలుదేరే బస్సులు కూడా మోరి చేరి, తిరిగి వెళ్ళడం కూడా శ్రేయోదాయకముగా వుండగలదన్నారు. మంత్రి పరిశీలించగలనన్నారు. రాత్రి నగరం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ బోళ్ళ వెంకట సత్యనారాయణమూర్తి స్వగ్రామమైన పెదపట్నం అగ్రహారంలో మంత్రి బృందానికి విందు చేశారు. (మ. వి.)

శ్రీ డి. వి. సుబ్బారావు వర్ధంతి

బందరు, జనవరి 12:— నటరాజశేఖర డి. వి. సుబ్బారావు వర్ధంత్యుత్సవము బందరు పురమందిరమున మున్సిపల్ చైర్మన్ శ్రీ నన్నాల వేణుగోపాలరావు అధ్యక్షతను జరిగింది.

శ్రీయుతులు కాశీనాధుని పూర్ణమల్లికార్జునుడు, కొడాలి ఆంజనేయులు, కొల్లపర్తి నరసింహారావు, గురజాడ రాఘవశర్మ, పువ్వాడ శేషగిరిరావు, భావరాజు నరసింహారావు, ఏ ఎస్. అవధాని, విడియాల చంద్రశేఖరరావు శ్రీ సుబ్బారావు ప్రతిభావిశేషాలను గూర్చి ప్రసంగించారు.

డాక్టరు పి. ఎస్. చలపతిరావు (ఇండియన్ డమెటిక్కంపెనీ కార్యదర్శి) వందన సమర్పణ చేశారు. పై కంపెనీవారు 'హరిశ్చంద్ర' నాటక ప్రదర్శన జరిపారు. శ్రీ సుబ్బారావు రెండవ కుమారుడు శ్రీ సుబ్రహ్మణ్యం హరిశ్చంద్ర పాత్ర ధరించారు.

గుడివాడ మున్సిపల్ కమిషనర్కు సత్కారం

గుడివాడ, జనవరి 12:—మునిసిపల్ కమీషనరు శ్రీ సి. వి. శంకరరావు ఇక్కడనుండి బదిలీయైన సందర్భంగాను, శ్రీ యన్. రంగారావు నూతనముగా కమీషనరుగా విచ్చేసిన సందర్భంగాను వారిరువురి గౌరవార్థం పట్టణకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కటారి సత్యనారాయణరావు తేనీటివిందుచేశారు.

శ్రీ సత్యనారాయణరావు మాట్లాడుతూ శ్రీ శంకరరావు యిక్కడ ఉన్నది స్వల్పకాలమైనా ప్రజాహిత కార్యక్రమాలుచేసి పట్టణాభివృద్ధికి తోడ్పడి, పట్టణప్రజల మన్ననలకు పాత్రులయ్యారనీ, అలాగే నూతనముగా వచ్చిన కమీషనరు శ్రీ రంగారావుకూడా ప్రజాక్షేమమునుదృష్టిలో నుంచుకొని పనిచేయగలరనీ ఆశాభావం వ్యక్తపరచారు.

శ్రీ సి. ఆర్ దాసు వందనసమర్పణగావించారు.

శ్రీ రమణజయంతి

శ్రీ రమణమహర్షుల 84 వ జయంతిసర్వమత సహనమునకు సూచనగా శ్రీ గపూర్ షరీఫ్ ఖురాన్, శ్రీ యం. సింహాచలం 'బైబిల్' శ్రీ గుడిపాటి శర్మ వేదము పఠించారు. డా: కాళ్ళకూరి శీతారామయ్య శ్రీ రమణుల ప్రశస్తినిగూర్చి మాట్లాడిరి. శ్రీ హంఫ్రీస్ రచించిన 'శ్రీ రమణ మహర్షి' అను గ్రంథమును ఆవిష్కరించారు. (మ. వి)

రాజమండ్రిలో త్యాగరాజోత్సవం

రాజమండ్రి, జనవరి 11:— సంగీత విద్వన్మండలివారి ఆధ్వర్యమున సద్గురు శ్రీ త్యాగరాజస్వామి వారి ఆరాధనోత్సవాలు యిక్కడ జరిగాయి.

సభకు శ్రీ చిలుకూరి రామభద్రశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు అవసరాల కామరాజు సంతులు, మొక్కపాటి రామకృష్ణమూర్తి, చెళ్ళా కృష్ణమూర్తి శాస్త్రి, బుగ్గా పాపయ్యశాస్త్రి, షేక్మదీనా సాహెబ్ (అనకాపల్లి) కార్యక్రమాలలో పాల్గొన్నారు.

కుమారి గోవిందలూరి సోదరీమణులు గానం చేసినారు. శ్రీ ధర్మాల వెంకటేశ్వరరావు మృదంగం వాయించారు. (మ. వి.)

ఎన్. జి. ఓ.ల కఱవుభత్యం పెంపు

వెంకటగిరిలో రాష్ట్ర సంఘం అధ్యక్షుని వినతి

వెంకటగిరిటవున్, జనవరి 8:—యన్.జి.జి.వో.ల రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఏ. శ్రీరాములు యిక్కడకు వచ్చిన సందర్భంగా, వెంకటగిరి తాలూకా యన్. జి. జి. వోం సంఘం కార్యదర్శి యీమధ్య యిక్కడి అఫిషియల్క్లబ్బు ఆవరణలో జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. సభకు వెంకటగిరి పంచాయతీసమితి పి. ఎ. శ్రీ బి. వేణుగోపాల్నాయుడు అధ్యక్షత వహించారు. జిల్లా సంఘకార్యదర్శి శ్రీ ఆర్. శివరామమూర్తి పరిచయ వాక్యాలు పలికారు.

ప్రస్తుతం దేశంలో విపరీతంగా పెరిగిపోతున్న ధరల కనుగుణంగా ప్రభుత్వము జీతాలు కరువు భత్యములు పెంచాలనీ ఆయన వక్కాణించారు.

1960 లో ఉన్న ధరల ప్రకారము ఆహార పదార్థాలు యన్. జి. జి. వో.లకు సహకార సంస్థలద్వారానైనా సరఫరా చేయబడాలనికూడా ఆయనఅన్నారు. పై అధికార్లు అనౌచితపురీతిగా ప్రవర్తించుచున్నారనిన్ని ఆంధ్రరాష్ట్రంలో ఉద్యోగులమధ్య వున్న గరిష్ఠ కనిష్ఠ వేతనముల వ్యత్యాసములను సవరించాలని శ్రీ శ్రీరాములు కోరారు. ప్రణాళికలవల్ల—బ్యాంకీలవల్ల ఏకొద్ది కుటుంబాలవారు మాత్రమే బాగుపడుచున్నారు కాని, భోజనానికి చాలని వేతనాలతో కృంగి రక్తమేలేక పాండువ తేలిపోతున్న ఎన్.జి.వో.లకు వినియోగపడడంలేదని ఆయన విమర్శించారు.

మన సైనికుల కొరకు కొంతమంది ఉద్యోగులు రక్తదానం చేయగా ఆరక్తంలో హిమోగ్లోబిన్ లోపించిన కారణంగా ఆరక్తం నిరాకరింపబడిందని శ్రీ శ్రీరాములు ఉగ్గడించారు.

సంఘ సభ్యులాయనకు నూట పదారు రూపాయల నిధిసమర్పించారు. స్థానికసంఘ కార్యదర్శి శ్రీ యం. వెంకట స్వామి వందనసమర్పణ చేశారు.

సభకు జిల్లా కార్యకర్తలు శ్రీయుతులు కృష్ణమూర్తి వెంగమ నాయుడు, ఆర్. శివరామమూర్తి, లక్ష్మయ్య, ఖాదర్ ఆయనతో వున్నారు. (మ. వి)

డాక్టరు కంచి శేషగిరిరావుమృతి సంతాపం

విజయవాడ, జనవరి 12:— విజయవాడ, వి. ఏ. డి. అసోసియేషన్ సభ్యులు పూర్ణానందంపేటలోని తమ కార్యాలయమందు సమావేశమై నాటకరచయిత, శాస్త్రవేత్త అయిన డాక్టర్ కంచి శేషగిరిరావు లేబరేటరీలో పరిశోధన జరుపుతూ ప్రమాదానికి గురియై దుర్మరణం పొందినందుకు సంతాపం ప్రకటించారు.

తాటిబెల్లం పరిశ్రమ అభివృద్ధికి కృషి

వినయాశ్రమం సభలో ప్రబోధం

వినయాశ్రమం, జనవరి 7:— "తాటి బెల్లం పరిశ్రమ వినయాశ్రమంలో ఆదర్శప్రాయంగా నిర్వహింపబడుచున్నది. స్వయం పోషకంగా గూడ నడుపబడుచున్నది. గీతపారిశ్రామికులు, కార్యకర్తలు యీ కార్యనిర్వహణ తీరును గమనించి ప్రేరణ పొందవలె" అని ఆంధ్రరాష్ట్ర తాటిబెల్లం సహకార పరిషత్ డైరెక్టరు శ్రీ జన్ను పోతరాజు నీరాకార్యక్రమమును ప్రారంభిస్తూ చెప్పారు.

వార్షికసమావేశమునకు అధ్యక్షత వహించిన శ్రీ పోతరాజు మహాత్మాజీ, రాజేంద్రప్రసాద్జీ, స్వామిసీతారాంజీ వంటి మహనీయుల ప్రోత్సాహముతో నిర్వహింపబడిన యీ సంస్థకు తాటిబెల్లం పరిశ్రమ పితామహుడు శ్రీ గజానన్ నాయక్జీచే ఆశీర్వదింపబడి, శ్రీ తుమ్మల బసవయ్య, దుర్గాంబ దంపతులచే కొనసాగింపబడుచున్న యీ పరిశ్రమకు ప్రజల, ప్రభుత్వ సహకారము లభించునని ఆశిస్తున్నా నన్నారు.

ఆయన పరిషత్ కార్యక్రమమును సమీక్షించి ఆంధ్రలో 800 నీరా సహకారసంఘము లుండగా 300 మాత్రమే పరిషత్ నిర్వహించుచున్నవని, అందునను గుంటూరుజిల్లాలో 108 సంఘములుండగా 18 సంఘములు మాత్రమే పరిషత్ నిర్వహించుచున్నవని, యీ పరిస్థితిమిక్కిలి విచారకరముగా నున్న ఆంధ్రలోని అన్నిసంఘాలు పరిషత్ కార్యక్రమము జయప్రదమగుటకు దీక్షబూనాలని విజ్ఞప్తి గావించారు.

రేపల్లెలో పంచదార ఫ్యాక్టరీ

నీరా బహిరంగ పాటలవలన పరిషత్ కార్యక్రమమునకు అవరోధము కల్గుచున్నదని వివరిస్తూ 1½ లక్షలవ్యయంతో త్వరలో రేపల్లెలో స్థాపింపబడనున్న తాటి పంచదారఫ్యాక్టరీ కార్యక్రమము సమర్థవంతంగా సాగవలెనన్నచో యీ ప్రాంతములోని నీరా సహకార సంఘములన్నీ బెల్లం, పంచదార ఉత్పత్తికి పూనుకోవలెనని హెచ్చరించారు. ప్రజా ధనంతో స్థాపించబడనున్న యీ ప్లాంటుకు చుట్టుప్రక్కల కనీసం యీ తాలూకాలోనైనా నీరా బహిరంగపాటలను ప్రభుత్వం వాయిదావేసిన బాగుండెడిదని సూచించారు.

శ్రీయుతులు తుమ్మల బసవయ్య, గొల్లపూడి వెంకటసుబ్బయ్యశాస్త్రి, తాటిబెల్లం పరిశ్రమ కార్యక్రమం వివరించారు. శ్రీ వనచర్లగంగన్న ప్రధాన తాటిబెల్లం పరిశ్రమ కార్యకర్త అధ్యక్షులకు నూతన వస్త్రములిచ్చి సత్కరించారు. మంగళగీతములతో కార్యక్రమం సమాప్తమైనది.

వైటాల్

వస్త్రాలను కన్ను చెదిరేటంత తెల్లగా చేస్తుంది

WHITOL

GUJARAT

తయారీదారులు:
గుజరాత్ కెమికల్ ఇండస్ట్రీస్
ద్వారా (టి. వి. రైతే



ఖర్చు తక్కువతో తిరిగేది...

డిజైనులో అందమై, నిశ్శబ్దంగా తిరుగుతూ గణేష్ డిలైట్ ఫానులు తక్కువ ఖర్చుతో ఎట్టి ఒడుదుడుకులు లేకుండా ఏళ్ళ తరబడి బాగా తిరుగుతాయి. గణేష్ ఫాన్ బ్లేడ్ పతీది కూడా అత్యధికంగా గాలి కలిగించడానికి శాస్త్రసమ్మతమైన కోణంలో తగిలించబడినది.

గణేష్
డిలైట్ ఫాన్స్

గణేష్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్
64.65 నజాఫ్గర్ రోడ్, న్యూఢిల్లీ-15
మద్రాసు డిపో: నం 2 తంబుచెటి వీధి (ఫోన్: 21680)

ఆంధ్రప్రదేశ్ కు సోల్ ఏజంట్లు:
మధుర సౌత్ ఇండియా కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్,
విజయవాడ అండ్ సికింద్రాబాద్.
గణేష్ ఫ్లోర్ మిల్సు కంపెనీ లిమిటెడ్,
సేల్సు డిపో: సామారంగం చౌక్, విజయవాడ.
కృష్ణా జిల్లాకు సోల్ ఏజంట్లు:
సన్రైజ్ ఎలక్ట్రికల్సు, కాన్వెంటు వీధి, విజయవాడ—1.
పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, శ్రీకాకుళం జిల్లాలకు:
మారుతి ట్రేడర్సు, 25—1—15, ఆత్మకూరివారి వీధి, విశాఖపట్నం—1.
తెలంగాణా ప్రాంతం:
మధుర సౌత్ ఇండియా కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్,
6—సి, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్. ఏ. పి.
గుంటూరు టౌనుకు డిస్ట్రిబ్యూటర్లు:
శ్రీ అన్నపూర్ణ ఎలక్ట్రిక్ అండ్ ఫ్యాన్సీ స్టోర్సు.
11 వ లైను, బ్రాడీపేట, గుంటూరు—2.
తెనాలికి డిస్ట్రిబ్యూటర్లు:
అన్నవరపు రామసుబ్బారావు అండ్ బ్రదర్సు, మెయిన్ రోడ్డు, తెనాలి.
తిరుపతి అండ్ నెల్లూరుకు డిస్ట్రిబ్యూటర్లు:
యునైటెడ్ ఎలక్ట్రికల్ ట్రేడింగ్ కంపెనీ, 294—బి, గాంధిరోడ్డు, తిరుపతి.
చిత్తూరుకు డిస్ట్రిబ్యూటర్లు:
ఆంధ్ర రేడియో అండ్ ఎలెక్ట్రిక్ కంపెనీ, హైరోడ్డు, చిత్తూరు.
ఎమ్మిగనూరు అండ్ ఆదోనికి డిస్ట్రిబ్యూటర్లు:
క రె మల్లప్ప. ఎమ్మిగనూరు.
డీలర్షిప్కు, ఎలెక్ట్రికల్ అప్లయన్సెస్ అండ్ రేడియో డీలర్లకూ తమ ఏరియాలనుంచి దరఖాస్తులు పెట్టుకోవచ్చును.

మంత్రులపై అవినీతి ఆరోపణల దర్యాప్తుకు యంత్రాంగం: కేరళ ప్రభుత్వం యోచన

త్రివేండ్రం, జనవరి 16:— మంత్రులపై వచ్చే అవినీతి ఆరోపణలను గురించి విచారించడానికి ఒక శాశ్వత యంత్రాంగాన్ని ఏర్పాటుచేసే విషయం కేరళప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నది.

అయితే ఈ యంత్రాంగం ఇంకా తుది రూపం తాల్చవలసి ఉన్నది.

ఇప్పుడు లభ్యమైన సమాచారాన్నిబట్టి ఈ పథకం స్థూల స్వరూపం ఇది: రాష్ట్ర మంత్రివర్గంలోని ప్రతి మంత్రి తాను పదవిని స్వీకరిస్తున్నప్పుడు, తిరిగి ఆ పదవిని త్యజిస్తున్నప్పుడు కూడా తనకు గల ఆస్తులు — అప్పులు తాలూకు సమగ్ర వివరాలను అందజేయవలసి ఉంటుంది.

ఈ ప్రతిపాదన ఇప్పటికే 8 మంది కేరళ మంత్రులకు విడివిడిగా అందజేయడం జరిగింది. ఈవిషయంలో తమ వైఖరి ఏమిటో మంత్రులు, ముఖ్యమంత్రికి తెలియజేస్తారు. దానిమీదట ముఖ్యమంత్రి ఒక తుదినిర్ణయం తీసుకుంటారు.

శాసనసభ్యులను కూడా తక్షణమే ఈ పథకం క్రిందికి తీసుకోవాలనే ఉద్దేశం లేదు.

ప్రభుత్వ అధికారులపై ఇలాంటి అవినీతి ఆరోపణలను గురించి విచారించే నిఘా సంఘం విషయంలో కేంద్ర సంఘం ఎట్టి రూపం తాల్చేదీ, ఎలా పనిచేయసాగేదీ రాష్ట్ర ప్రభుత్వం వేచి ఉండి గమనిస్తుంది.

సంఘానికి అధ్యక్షుడుగా బయటగల ఒక ప్రసిద్ధ వ్యక్తిని గాని, లేదా నీతి, నిజాయితీలు గల ఒక ఒక హైకోర్టు న్యాయమూర్తినిగాని నియమించాలని ప్రభుత్వం భావిస్తున్నది.

ఈ సంఘాన్ని పబ్లిక్ సర్వీస్ కమిషన్ లాగా స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థగా రూపొందించాలంటే ఇందునిమిత్తం ఒక శాసనాన్ని ప్రవేశపెట్టవలసి ఉంటుంది.

ఏమైనప్పటికీ ఈ పథకానికి సంబంధించిన అన్ని విషయాలను ఇప్పుడు న్యాయశాస్త్ర నిపుణులు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.

అమెరికా పిల్లల చిత్రకళా ప్రదర్శనం

పారిశ్రామిక వస్తుప్రదర్శనశాలలో ప్రారంభం

హైదరాబాద్, జనవరి 15:— అమెరికా ప్రభుత్వం భారతీయబాలలకు బహూకరించిన బాలల చిత్రకళా ప్రదర్శనకు నేటి ఉదయం రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు, అఖిలభారత పారిశ్రామిక వస్తుప్రదర్శనశాల ఆవరణలో ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్రవిద్యాశాఖకార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త స్వాగతంచెప్తూ, చిత్రకళకు చతుర్థ ప్రణాళికలో ఎక్కువప్రాధాన్యతఇవ్వాలనీ, చిత్రకళ విద్యావ్యవహారాల పరిశీలకసంఘం ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని సిఫారసుచేసిందని అన్నారు. ఉన్నతపాఠశాలలలోనూ, కళాశాలలలోనూ కూడా చిత్రకళకుస్థానం ఇవ్వాలని సూచించబడింది. హైదరాబాద్‌లో శాశ్వతప్రాతిపదికపై పిల్లల చిత్రకళా ప్రదర్శనను ఏర్పాటుచేసేందుకు తగిన వసతిసౌకర్యం చేకూర్చవలసినదిగా మంత్రికి విజ్ఞప్తిచేశారు.

మంత్రి శ్రీ అప్పారావు తమప్రసంగంలో మన విద్యావిధానంలో లోపాలు వున్నాయనీ ఇది అప్పరకాల విద్యలకు వ్యాపమై వున్నదనీ అన్నారు. కిండర్‌గార్టన్‌స్థాయినుంచి, కళాశాలస్థాయి వరకూ మంచిపద్ధతులకొరకు అన్వేషణ జరుగుతున్నదని ఆయన అన్నారు.

అమెరికా ఇచ్చిన ఈ బహుమతి చాలా విశిష్టమైనదని శ్రీఅప్పారావు ప్రశంసించారు. ఆయన తనప్రసంగంలో పిల్లల చిత్రకళ ఆధునిక చిత్రకళకన్న బాగుంటుందన్నారు.

బాలభవన్ డైరెక్టరు డాక్టర్ ప్రభా సహస్రబుద్ధే కార్నివల్ వివరాలు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ శిశుసంక్షేమసమితి కార్యదర్శి శ్రీ పి. ఎస్. ఆర్. ఆంజనేయులు అభినందనలు తెలిపారు.

నెల్లూరు, గుంటూరు, విజయవాడ వాల్తేరులలో అమెరికా కాన్సల్-జనరల్ కార్యక్రమం

మద్రాసు, జనవరి 15 :— మద్రాసులోని అమెరికన్ కాన్సల్ జనరల్ డాక్టర్ ఆల్బర్ట్ బి. ఫ్రాంక్లిన్ ఈ నెల 18 న బయలుదేరి నెల్లూరు గుంటూరు, విజయవాడ, వాల్తేరు నగరాలు సందర్శిస్తారు. ఆంధ్రలో వీరి పర్యటన వారం రోజులపాటు జరుగుతుంది.

డాక్టర్ ఫ్రాంక్లిన్ జనవరి 18 వ తేదీన నెల్లూరు వచ్చి సాయంత్రం 5 గంటలకు స్థానిక ఇండో-అమెరికన్ సొసైటీ సభ్యులను కలుసుకుంటారు. రాత్రి 8—30 గంటలకు స్థానిక రోటరీక్లబ్బు వారి విందు సమావేశంలో పాల్గొంటారు.

ఆదివారం (జనవరి 19)నాడు డాక్టర్ ఫ్రాంక్లిన్ గుంటూరు వచ్చి సాయంత్రం 6 గంటలకు స్థానిక అమెరికన్‌సంస్కృతీకేంద్రంలోగుంటూరు కళాశాలల అధ్యాపకుల సమావేశంలో ప్రసంగిస్తారు. ఈ సమావేశంలో ఆ యా కళాశాలల ప్రధానఅధ్యాపకులు (ప్రిన్సిపాల్) కూడాపాల్గొంటారు. సోమవారం ఉదయం 9—45 గంటలకు ఆయన ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో ప్రసంగిస్తారు. అనంతరం విజయవాడ వెళ్తారు.

సోమవారం జనవరి 20 వాడు డాక్టర్ ఫ్రాంక్లిన్ విజయవాడలో స్థానిక ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ ఏఫైర్స్ ఆధ్వర్యాన సాయంత్రం 6 గంటలకు మెడికల్ అసోసియేషన్ హాలులో శాంతి అన్వేషణ అనే అంశం గురించి ప్రసంగిస్తారు.

డాక్టర్ ఫ్రాంక్లిన్ బుధవారం (జనవరి 22) నాడు సాయంత్రం 5 గంటలకు ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తారు.

గురువారం (23వ తేదీ)నాడు విశాఖపట్నంలో కాల్టెక్సు తైలశుద్ధి కర్మాగారం చూస్తారు. శుక్రవారంనాడు తిరిగివస్తూ, దారిలో వుయ్యూరు వెళ్ళి కె. సి. పి. షుగర్ ఫ్యాక్టరీ చూస్తారు.

సైనికుల శ్రేయస్సుపట్ల భారతీయుల శ్రద్ధ

సైనిక దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, జనవరి 15:— సైనిక దళాల శ్రేయస్సుపట్ల భారతజాతి యావత్తూ శ్రద్ధాసక్తులు కలిగి ఉన్నదనే నిశ్చయంతో సాయుధ సైనిక దళాలన్నీ నిశ్చింతగా ఉండవచ్చునని నేడు 'సైనిక దినోత్సవం' సందర్భంగా ఒక సందేశ మిస్తూ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వివరించారు.

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ ఒక సందేశ మిస్తూ ఎట్టి దురాక్రమణనైనా తుడిచిపెట్టడంలో తమ సాయుధ సైనికులు అత్యంత సమర్థులనే విశ్వాసం భారతీయులకు కలదని వక్కాణించారు. ప్రశా విశ్వాసానికి అనుగుణంగా వారి ఆశయాలను సైనిక దళాలు సఫలం చేయగలవనే విశ్వాసాన్ని శ్రీ చవన్ ప్రకటించారు.

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.



గుంటూరు బ్రాడీపేట కేంద్రంలో ''ప్రకాశం చౌక్''ను ప్రారంభించిన సందర్భంలో శ్రీ మురార్జీ దేశాయ్‌కి సన్మానం చేసినప్పటి చిత్రం. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ వై. అబద్దయ్యప్రభృతులను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

అభివృద్ధి సాధనకు పన్నులు అనివార్యం

నల్లజెర్లలో ముఖ్యమంత్రి ఉద్ఘాటన: పంచాయతీసమితి భవనానికి ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం

(ఆంధ్రప్రభ విలేఖరి) తాడేపల్లిగూడెం, జనవరి 16:— దేశంలో రైతులకు తగిన రక్షణలేదని. అందుచేతనే వ్యవసాయాన్ని వదలిపెటి ఇతర వృత్తులలో ప్రవేసిస్తున్నారని, వీలయినంత త్వరలో పంటల భీమా పథకాన్ని అమలు జరపడం అవసరమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్నరాత్రి నల్లజెర్లలో మాట్లాడుతూ విశదం చేశారు.

రైతుల యిబ్బందులు గురించి భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభకూడ యిదేవిధంగా అభిప్రాయపడింది అని ఆయన అన్నారు.

సర్వతోముఖాభివృద్ధి సాధనకు పన్నులు అనివార్యమనిఈసందర్భంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులన్ని వసూలయ్యేపక్షంలో అభివృద్ధి పథకాలన్నింటినీ త్వరితగతిని అమలు జరపడం సాధ్యం కాగలదని అన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన రాష్ట్రంలో పటిష్టమైనప్రభుత్వం వున్నదని, అభివృద్ధి పథకాలను అమలు జరుపుటలో తీవ్రకృషి కొనసాగుతున్నదని వివరించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి నల్లజెర్ల పంచాయితీ సమితి భవనానికిఉద్యోగుల నివాసగృహాలకుకృత్రిమవశుగర్భోత్పత్తి కేంద్రానికి ప్రారంభోత్సవం జరిపారు.

గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధిని సాధించే నిమిత్తం పంచాయితీ సమితులు కృషిచేయాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ, విద్యుచ్ఛక్తి ఎక్కువయిన వెంటనే మెట్టప్రాంతాలలో రైతులకు విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో ప్రాధాన్యం యివ్వగలమని హామీ యిచ్చారు. రెండు సంవత్సరాలలో పూర్తికాగల మేజర్ ఇరిగేషన్ పథకాలను అమలు జరుపడం రైతులకు ఉపయోగకరమని అన్నారు.

అంతకు ముందు జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ విజయ నరసింహరాజు పతాకావిష్కరణ కావించారు. నల్లజెర్ల పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ అల్లూరి కృష్ణారావు మంత్రులను పూలమాలాలంకృతులను చేశారు. తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ అధ్యక్షులు డాక్టర్ కె. వెంకటరావు మంత్రులకు పూలమాలలను సమర్పించారు.

ముఖ్యమంత్రి రాక సందర్భంగా 52 ఎడ్ల జతలతో పెద్ద వూరేగింపు జరిగింది. వూరేగింపు సంరంభం ఫలితంగా రోడ్డుపై రాకపోకలు రెండు గంటలపాటు నిలిచిపోయాయి.

నల్లజర్ల పంచాయితీ సమితి గ్రామాలకు చెందిన రైతుల వినతిపత్రాలను సమితి అధ్యక్షుడు శ్రీ అల్లూరి కృష్ణారావు మంత్రులకు చదివి వినిపించారు. బ్రిటిష్ ప్రభుత్వం 30 సంవత్సరాల కాలంలో ఒకసారిమాత్రమే భూమిశిస్తు రేట్లను పెంచగా, కాంగ్రెస్ ప్రభుత్వం యిప్పటికే మూడుసార్లు శిస్తులు పెంచినదని శ్రీ కృష్ణారావు వినతిపత్రంలో పేర్కొన్నారు. పోతవరం సమీపంలో ఎర్రకాల్వపై వంతెన అవసరమని, నల్లజెర్ల ప్రాంతాన్ని క్షామప్రాంతంగా ప్రకటించాలని, రైతులకు ఋణాలను మంజూరు చేయాలని కోరడం జరిగింది.

కొవ్వూరునుండి తాడేపల్లిగూడెమునకు అడిషనల్ జిల్లా మునిసిఫ్ కోర్టును తరలించాలని విజ్ఞప్తి చేశారు. పెంటపాడువద్ద ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న బేసిక్ ఎడ్యుకేషన్ పోస్టు గ్రాడ్యుయేటు ట్రయినింగు కళాశాల భవనాన్ని పంచాయితీ సమితికి అప్పగించాలని ఇక్కడ కాలేజీని ఏర్పాటు చేయుటకు అనుమతించాలని కోరారు.

చక్కెర అధికోత్పత్తికి ప్రభుత్వ కృషి

కేంద్ర మంత్రి శ్రీ థామస్ వివరణ

ఎర్నాకుళం, జనవరి 15:— 1965—66 వ సంవత్సరంలో నలభైలక్షల టన్నుల చక్కెర 1970—71 కి యాభైలక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించినదని కేంద్ర ఆహారశాఖ స్టేట్ మంత్రి శ్రీ థామస్ సోమవారం ఇక్కడ ప్రకటించారు.

పాండలంలో మన్నం సహకార చక్కెర మిల్లుకు మంత్రి ప్రారంభోత్సవం జరిపారు..

ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల ఫలితంగా ఈ సంవత్సరం అంటే 1964 జనవరి ఏడవ తేదీనాటికి తొమ్మిది లక్షల టన్నుల పైచిలుకు చక్కెర ఉత్పత్తి అయినదనీ, క్రిందటి సంవత్సరం ఇదే కాలంలో ఏడులక్షల టన్నులకు పైగా మాత్రమే ఉత్పత్తి అయినదనీ మంత్రి వివరించారు.

''ఈ సంవత్సరం చక్కెర ఉత్పత్తి చాలా మెరుగుగాను, ప్రోత్సాహకరంగాను, ఉన్నప్పటికీ మనం అశ్రద్ధగా ఉండకూడదు. నిర్ణయించిన లక్ష్యాన్ని సాధించడానికి అవిరళ కృషి చేయవలసి ఉంటుంది. అధికోత్పత్తికి తగిన కార్యక్రమాన్ని ముందుగానే నిర్ణయించాలి. అప్పుడే మనం లక్ష్యాన్ని సాధించగలం'' అనిమంత్రి వివరించారు.

కేరళలో ప్రప్రథమంగా నెలకొల్పిన రైతుల సహకార చక్కెర ఫ్యాక్టరీ ఇదే. సాలుకు ఈ ఫ్యాక్టరీకి లక్షన్నర టన్నుల చెరుకు గడలు కావలసివస్తాయి.

సోషలిస్టు, పి.ఎస్.పి. పార్టీల విలీనం

అవసరమని లోహియా విజ్ఞప్తి

అహమ్మదాబాదు, జనవరి 15:— సోషలిస్టు ప్రజాసోషలిస్టుపార్టీలు విలీనంకావాలని శ్రీ రామమనోహర్‌లోహియా విన్నవిజ్ఞప్తిచేశారు. రెండు పార్టీలు విలీనంకావాలని తాను ఎంతోతపించిపోతున్నానని, కాని రెండింటిని దగ్గరగా చేర్చడానికి మార్గం కానరావడంలేదని శ్రీ లోహియా విలేఖరులగోష్ఠిలో పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటికే రెండుపార్టీలు కలిసిపనిచేస్తున్నవని శ్రీ లోహియా వివరించారు.

సహాయక కార్యక్రమాలకు తోడ్పాటు అవసరం

శ్రీ అతుల్యఘోష్ విజ్ఞప్తి

కలకత్తా, జనవరి 15:— పశ్చిమ బెంగాల్‌లోని అల్పసంఖ్యాక వర్గాలపై ప్రతీకార కార్యక్రమాలకు దిగడంద్వారా, తూర్పు పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాక వర్గాలకు మనం సహాయపడడంగానీ, మన లక్ష్యాన్ని సాధించుకోవడంగానీ సంభవం కాదనే సంగతిని ప్రజలు విస్మరించరాదని నిన్న ఇక్కడ శ్రీ అతుల్యఘోష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అల్లర్లు జరిగిన ప్రాంతాలలో నష్టపడిన ప్రజల నిమిత్తం సహాయక కార్యక్రమాలను పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ చేపట్టిందని, కాంగ్రెసు ఆఫీసుకు రొక్కరూపంలోగానీ, వస్తు రూపంలోగానీ విరాళాలు పంపాలని విజ్ఞప్తి చేశారు.

రు 1.8కోట్లవ్యయంతో హైద్రాబాద్‌కు మురుగునీటి పారుదల సౌకర్యాల పథకం

హైదరాబాద్, జనవరి 15 :— ఒక కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో నగరవ్యాప్తమైన మురుగునీటి పారుదల పథకాన్ని అమలు పరచాలని హైదరాబాద్ పురపాలకసంఘం ఆలోచిస్తున్నది.

కార్పోరేషన్ డ్రైనేజి శాఖకు చెందిన ఎక్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ బి. వెంకటరత్నం పాత, కొత్త హైదరాబాదు నగరాలు రెండింటికి మురుగునీరు పారుదల సౌకర్యాలు యితోధికంగాపెంపొందించ నుద్దేశించిన యీ ప్రణాళిక పని యీ సంవత్సరంకు ప్రారంభం కాగలదని, నాలుగవ ప్రణాళిక రెండవ సంవత్సరంలోపుగ పూర్తి కాగలదని అన్నారు.

'సేవ, విశిష్టసేవ' పతకాలు

42 మంది సైనికోద్యోగులకు ప్రదానం

న్యూఢిల్లీ, జనవరి 15:— లడక్, నీఫా, గోవా, కాంగో, నాగాలాండ్ మున్నగుచోట్ల స్వధర్మపరాయణులై అచంచల ధైర్యము, గొప్ప చొరవ ప్రదర్శించినందుకుగాను 42 మంది సైనికోద్యోగులకు నేడు సైనిక దినోత్సవం సందర్భంగా భారత యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ జె. యన్. చౌధురీ 'సేవ' 'విశిష్టసేవ' పతకాలు బహూకరించారు.

ఏడుమంది సైనికోద్యోగులు బహుమానాలు స్వీకరించడానికి హాజరు కాలేకపోయారు.

సూర్యకాంతి తళతళలాడుతుండగా జనరల్ చౌధురి పతకాలు వారికి బహూకరించినప్పుడు అక్కడ గల 25 వేలమంది జనం హర్షధ్వానాలు చేశారు.

గారిసన్ పేరేడ్‌గ్రౌండ్‌లో అంతకుముందు 2 వేల సైనికదళాల విన్యాసాన్ని జనరల్ చౌధురి తిలకించారు. సరిగా పదమూడేండ్లక్రితం ఈ రోజునే సర్వసేనాని బాధ్యతలను తొలిసారిగా భారతీయుడు స్వీకరించారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ జనరల్ చౌధురి ఆత్యయిక పరిస్థితిపల్ల ఉత్పన్నమైన బాధ్యతలను సైనిక దళాలుధైర్యంతో, కృతనిశ్చయంతో స్వీకరించగలవని నమ్ముతున్నామని వక్కాణించారు.

లరవై ఒకటవ అశ్వికదళం ముందుసాగగా పర్వత సైనికదళం, గ్రెనేడియర్ దళం, జెట్, పారాచూట్ దళాలు, ప్రాంతీయ సైనికదళాలు, మిగతా అన్నిరకాల సాయుధ దళాలు 'మార్చ్ పాస్ట్' లో పాల్గొన్నాయి.

విదేశయాత్రికులను ఆకర్షించడానికి కేంద్రప్రభుత్వ యోచన

శ్రీ ఏ. ఎం థామస్ ప్రకటన

ఎర్నాకులం, జనవరి 15:— ''విదేశయాత్రికులద్వారా భారతదేశం సాలీనా 20 కోట్లరూపాయల విదేశమారకద్రవ్యాన్ని మాత్రమేసంపాదించ కలుగుతున్నది. విదేశయాత్రికులకు మనం సరియైన వసతిసౌకర్యాలను సమకూర్చలేకపోవడమే యింత తక్కువరాబడికి కారణ''మని కేంద్ర ఆహార ఉపమంత్రి శ్రీ ఏ. ఎం. థామస్ అన్నారు.

''విదేశయాత్రికులకువలసిన వసతిసౌకర్యాలను యితోధికంగా పెంపొందించి వారివల్లవచ్చే రాబడినికనీసం సాలీనా 50 కోట్లరూపాయలకు పెంచాలని భారతప్రభుత్వం ఆలోచిస్తున్నది'' అని కూడా శ్రీ థామస్ అన్నారు.

కొచ్చిన్‌లోని విదేశయాత్రిక గృహానికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ థామస్ పైవిధంగా అన్నారు. శ్రీ థామస్ తమప్రసంగంలో మనదేశంలోని పరమరమణీయ ప్రకృతిదృశ్యసంపన్నములైన రాష్ట్రాలలో కేరళది అగ్రతాంబూలమని కూడా అన్నారు.

సమైక్యతాసాధనకు భిన్న భాషలతో పరిచయం

అవసరమని శ్రీ చాగ్లా వివరణ

కలకత్తా, జనవరి 15:— జాతీయ సమైక్యత సాధనకు వివిధ్న భాషలు నేర్చుకోవడం అవసరమని నిన్న ఇక్కడ కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా అన్నారు.

నిఖిల్ భారత్ వంగభాషా ప్రచార సమితి కొత్త భవన ఆఫీసు విభాగానికి శ్రీ చాగ్లా ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర మంత్రి శ్రీ హరేంద్రనాథ్ రాయ్ చౌధురి అధ్యక్షత వహించారు.

నరేంద్రపూర్‌లో రామకృష్ణ మఠం ఆశ్రమ విద్యార్థుల సభలో కూడా కేంద్ర విద్యామంత్రి మాట్లాడారు.

రైల్వే అప్పీళ్లకు హైకోర్టు ఆమోదం

హైదరాబాద్, జనవరి 16:— రాష్ట్రంలో వివిధ కోర్టులు ఇచ్చిన తీర్పులపై రైల్వేపాలకవర్గంచేసిన అప్పీళ్లను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ కుమరయ్య అంగీకరించారు.

శ్రీ పొట్టి శ్రీరాములు మరణానంతరం సంభవించిన దోపిడీలలో తమవస్తువులను కోల్పోయినందుకు చాలామంది ప్రయాణీకులు నష్టపరిహారం చెల్లించవలసిందిగా కోరుతూ దావాలు దాఖలుచేశారు.

ముప్పది నలుబదివేలమందిచేసిన అల్లర్ల కారణంగా ఈ నష్టం సంభవించినదనీ, రైల్వే అధికారులు అప్రమత్తులై మెలగినా ఈ నష్టం సంభవించినదనీ, అందువలన ఈ నష్టానికి రైల్వే అధికారులు బాధ్యులుకారనీ న్యాయమూర్తులు పేర్కొన్నారు.

యు పి. పరిస్థితిపై శ్రీమతి సుచేత కృపలానీ ప్రకటన

లక్నో, జనవరి 14:— తూర్పుపాకిస్తాన్‌లో, కలకత్తాలో సంభవించిన సంఘటనలపట్ల ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ మొన్న ఆందోళనను వ్యక్తపరిచారు. యు. పి. లో మతసామరస్యం యథాతథంగా కొనసాగగలదని విశ్వసిస్తున్నానన్నారు. ఈ సామరస్యాన్ని విఫలం చేయడానికిజరిగే ఎట్టిదుష్టచర్యలనైనా నిర్దాక్షిణ్యంగా అణచివేయడానికి ఉత్తర్వులు చేయబడిన వన్నారు.

జాతీయరక్షణమండలి సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 15:— జాతీయ రక్షణ మండలి ఏడికొండవ సమావేశం ఈ మధ్యాహ్నం ఇక్కడ విజ్ఞానభవన్‌లో జరిగింది. ఇటీవలి అస్వస్థత కారణంగా ప్రధాని నెహ్రూ సమావేశానికి హాజరుకాలేదు. శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షతవహించారు.

క్రితం నవంబర్ 9 వ తేదీన జరిగిన సమావేశం తరువాత జరిగిన సంఘటనలను శ్రీ నందా సమీక్షించారు. ప్రెసిడెంట్ కెన్నెడీ దారుణ హత్య ప్రపంచంలో శాంతిస్థాపన ప్రవీణుడైన మహాపురుషుని లేకుండా చేసినదని, హెలికాప్టర్ ప్రమాదంవల్ల భారత రక్షణ వ్యవస్థ తీరని నష్టం కలిగించిందని శ్రీ నందా వివరించారు. జాతీయ రక్షణమండలి సభ్యుడు జనరల్ రాజేంద్రసింహజీ మృతి మండలికి తీరనిలోటన్నారు.

కలకత్తాలో అల్లరుల అణచివేతకు అతిసమర్థంగా కృషిచేసిన సైనిక దళాలను ఆయన ప్రశంసించారు.

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ సైనిక వ్యవహారాల సంఘం నిన్న జరిపిన సమావేశం వివరాలను వెల్లడించారు.

పాక్ ఆరోపణకు ఇండియా నిరాకరణ

న్యూఢిల్లీ, జనవరి 15:— డాక్టర్ రాధాకృష్ణన్‌కు, ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ వ్రాసిన లేఖ చేరినదని అధికారరీత్యా తెలియజేయబడింది.

కరాచీలో సోమవారం నాడు ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ చేసిన ప్రకటనను పరికిస్తే, ఖుల్నాలోనూ, తూర్పుపాకిస్తాన్‌లోనూ ఇతరప్రాంతాలలోనూ తలెత్తిన పరిస్థితులకు ఇండియాపై నేరారోపణ మోపడానికి యత్నించినట్లు కనిపిస్తుంది.

తూర్పుపాకిస్తాన్‌లో తలెత్తిన సంఘటనలే కలకత్తాలో దురదృష్టకరపరిణామాలకు దారి తీసినవన్నదే అసలు యదార్థవిషయం.

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి ఖుల్నాలో పర్యటించవచ్చుని, తనకు కలకత్తా పర్యటించడానికి అట్టిసదుపాయాలు కలుగజేయాలని పాకిస్తాన్ కమ్యూనికేషన్లమంత్రి ప్రకటన ఫక్కు ప్రచారానికి ఉద్దేశించ బడిందేనని విదేశవ్యవహారాల శాఖ ప్రతినిధి అభివర్ణించారు.

కలకత్తాలోని పాకిస్తాన్ అసిస్టెంట్ హైకమిషనర్ ఇక్కడ పరిస్థితులను తమప్రభుత్వానికి నివేదించుకోడానికి వీలున్నదని ప్రతినిధి పేర్కొన్నారు.

ఖుల్నాలో, తూర్పుపాకిస్తాన్‌లోని ఇతర ప్రాంతాలలో పర్యటించడానికి అనుమతిని ఢాకాలోని ఇండియా డిప్యూటీహైకమీషనర్ కోరారు.

పాకిస్తాన్ తృతీయ ప్రణాళిక

రు 4900 కోట్లు ఖర్చుపెట్టాలని నిర్ణయం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) కరాచీ, జనవరి 15:— 4950 కోట్ల రూపాయల పెట్టుబడితో రూపొందించిన తృతీయ పంచవర్ష ప్రణాళికను పాకిస్తాన్ జాతీయార్థికమండలి నేడు ఆమోదించింది. ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ అధ్యక్షతన రెండురోజులు నుండి జరుగుతున్న ఆర్థికమండలి ఈ నిర్ణయాన్ని చేసింది.

1965 లో ప్రారంభమయి 1970 నాటికి తృతీయ ప్రణాళిక అమలు జరపడం పూర్తి అవుతుంది. తృతీయ ప్రణాళిక పథకాలన్నిటిని అమలు జరిపినప్పుడు పాకిస్తాన్‌లో జాతీయాదాయం 30 శాతం ఎక్కువ కాగలదని అంచనా వేయబడింది.

4950 కోట్ల రూపాయలలోను, తూర్పు పాకిస్తాన్ వాటా2550 కోట్లు పశ్చిమపాకిస్తాన్ వాటా 2400 కోట్లు రూపాయలు వుండగలదని నిర్ణయించారు.

తృతీయ ప్రణాళికనాటికి 50 లక్షల మందికి ఉద్యోగాలను కల్పించాలని పాకిస్తాన్ ఆశయం.

ఇంతవరకు పాకిస్తాన్ ప్రభుత్వం ప్రణాళికకు నిర్ణయించిన పెట్టుబడి తాత్కాలికం మాత్రమే. వచ్చే 18 నెలలలోను తృతీయ ప్రణాళిక స్వరూపంలో ఎన్నో మార్పులు ప్రవేశపెట్టే అవకాశం వుంది.

పాకిస్తాన్ ద్వితీయ ప్రణాళిక పెట్టుబడి మొత్తం2300 కోట్ల రూపాయలుమాత్రమే. రెండవ ప్రణాళిక పథకాలు దాదాపు అమలు జరుగుతున్నాయి. తృతీయ ప్రణాళిక పెట్టుబడిలో విదేశీమారకం భాగం 30 శాతం మించి వుండబోదని పాకిస్తాన్ ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ హసన్ ప్రకటించారు.

తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌లలో ఆర్థికవ్యత్యాసాలను తొలగించడంపాకిస్తాన్ ప్రభుత్వంయొక్క దీర్ఘకాలిక లక్ష్యం.

పాకిస్తాన్‌లో హిందువుల హక్కుల సంరక్షణ

శ్రీ భుట్టో వింత వాదం

కరాచి, జనవరి 15:— ఇండియా సంఘటనలు ఎంతగా ఉద్రిక్తపరుస్తున్నప్పటికీ, హిందు అల్పసంఖ్యాకవర్గాల హక్కులను శ్రేయస్సును పాకిస్తాన్ రక్షించి తీరుతుందంటూ పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో పేర్కొన్నారు.

బహుమతి ప్రదానోత్సవం సందర్భంగా మొన్న ఇక్కడ జరిగిన ఒకసభలో శ్రీ భుట్టో పై ప్రకటన చేశారు. దేశంలో శాంతిభద్రతల కొనసాగింపునకై పాకిస్తాన్ ప్రజలు వ్యక్తపరుస్తున్న సహనం, ఓర్పును వారిని అభినందించారు.

కలకత్తా సంఘటనలు గురించి ప్రస్తావిస్తూ, కలకత్తా అల్లరులకు దోహదంచేసిన తూర్పు పాకిస్తాన్‌లో ముప్పైమంది అల్పసంఖ్యాక వర్గ సభ్యుల మరణాన్ని గురించి ఆయన ప్రస్తావించనే లేదు.

మైసూరులో హర్తాళ్

మైసూరు, జనవరి 15:— విద్యార్థులు జరుపుతున్న సమ్మెకు సానుభూతిగా ఈ నెల 13 వ తేదీన మైసూరు అంతటా హర్తాళ్ జరిగింది. టాక్సీలు, జట్కాలు, టాంగాలు కూడా సమ్మెలో చేరినందున మైసూరు సందర్శించడానికి వచ్చిన యాత్రికులు ఎక్కడివారక్కడే నిలిచిపోవలసివచ్చింది.

30 లక్షల టన్నుల చక్కెర

న్యూఢిల్లీ, జనవరి 16— ఈ ఏడాదిలో దాదాపు ముప్పై లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి కాగలదని ఇంతవరకూ జరిగిన ఉత్పత్తి వివరాలు స్పష్టపరుస్తున్నవి. జనవరి ఏడు వరకూ 9.13 లక్షల టన్నులు ఉత్పత్తయింది.

రంగూన్, జనవరి 15:— బర్మాలో ఉత్తర షాన్ రాష్ట్రంలో కొమింటాంగ్ దళాలకు చెందిన 40 మంది సైనికులు ప్రభుత్వ సాయుధ బలాలపై ఆకస్మాత్తుగా దాడిజరిపిన సందర్భంలో ఏడుగురు మరణించారు. ముగ్గురకు గాయాలు తగిలాయి.

విపణి వీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, జనవరి 16:—

వెండి 1 కిలోగ్రాం	256—00
" చిల్లర 10 గ్రాములు	2—60

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ కెర్నల్సు కోరమండల్	73—00
వాంటర్‌పీనట్సు	
వేరుశనగనూనె ఎక్స్ప్రెస్ మిల్లు మద్రాసు గోడవును వద్ద	175—00
రుపుత్తూరు ఆముదముఎక్సు మద్రాసు గోడవున్	140—00
కొబ్బరినూనె (16.06 కి.జి.ఎస్)	49—75

యువతీ యువకులను విశేషంగా ఆకర్షించుచున్న సంగీత హాస్య రస ప్రధాన చిత్రం

2 వ వారం

ఫిర్ ఓహీ దిల్ లాయా హూఁ

కావలెను

విజయవాడ మధ్యభాగములో, సువిశాలమైన గదులు, లోపలి వైశాల్యము దాదాపు 5,000 చ॥అ॥లు కల్గియున్న బిల్డింగ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్సువారికి అద్దెకు కావలెను. గాంధీనగరం లేదా గవర్నరుపేట ఏరియాలో వున్న బిల్డింగులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

అద్దెకు ఇవ్వదలచిన ఇంటి యజమానులు, ఇతర వివరములకు శ్రీ టి. కె మూర్తి, డివిజనల్ రేడియో ఇంజనీర్ డిపార్టుమెంట్ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్సు, విజయవాడ వారిని సంప్రదించండి.

డైరెకర్,
డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్.



ఆర్యన్ షేవింగ్ బ్రష్ ఎన్నుకో దగినది. ఎందుకనగా అది నున్నటి క్షౌరం నిమిత్తం ఎక్కువ నురుగును ... షేవింగ్ బ్రష్‌ను నిర్మించుటలో ఎన్నికైన శ్రేష్ఠమగు నైలన్ ఈకెలు ఉపయోగించబడినవి. గుణమునుబట్టి అమ్మకమగుచున్న బ్రష్

ఆర్యన్ షేవింగ్ బ్రష్

మీ పళ్లను అతి తెల్లగాను, అతి కాంతిగాను శుభ్రపరచుకొనుటకు ఆర్యన్ టూత్ బ్రష్ వాడండి

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

Regd. No. A-4

సంపుటి : 29 సంచిక : 17 విజయవాడ 18-1-1964 శనివారం 8 పేజీలు: 8 న. పై.

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD

802636

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	రూ. న.పై.	పోస్టుద్వారా రూ. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

సిగరెట్ పొగలో ప్లుటోనియమ్

బోస్టన్, జనవరి 17:— సిగరెట్ పొగలో రేడియో ధార్మికపదార్థమైన ప్లుటోనియమ్ కలదని దీనివల్ల పూపిరితిత్తులకు కాన్సర్‌వ్యాధి సంక్రమించే అవకాశాలు కలవని హార్వర్డ్ యూనివర్సిటీకి చెందిన ఇద్దరు శాస్త్రజ్ఞులు ప్రకటించారు. వీరిద్దరు సిగరెట్ పొగపై పరిశోధనలు జరిపి అందులో ప్లుటోనియమ్ వున్నట్లు కనుగొన్నారు.

మతసామరస్య సాధనకై మంత్రులస్థాయిలో ఇండో-పాక్ చర్చలు

దీనికి అంగీకరించవలసినదిగా కోరుతూ కరాచీకి భారత ప్రభుత్వం ప్రతిపాదన

—: x :—

శాంతి సంస్థాపననిమిత్తం ఉభయదేశాలప్రజలకు సమష్టిగా విజ్ఞప్తి చేయాలని అయూబ్ ఖాన్‌కు రాష్ట్రపతి రాధాకృష్ణన్ లేఖ

న్యూఢిల్లీ, జనవరి 17 :—

ఇండియా, పాకిస్తాన్‌లలో మత కల్లోలాలను నిరోధించి ప్రశాంత పరిస్థితులు నెలకొల్పడానికి అవసరమైన మార్గాలనుగురించి చర్చించే నిమిత్తం, ఉభయదేశాల హోంమంత్రుల పశ్చిమబెంగాల్, తూర్పుపాకిస్తాన్‌ల ముఖ్యమంత్రుల సమావేశాన్ని మూడు నాలుగు రోజులలో ఏర్పాటుచేయడానికి అంగీకరించవలసినదిగా ఇండియా ప్రభుత్వం పాకిస్తాన్‌ను అభ్యర్థించింది.

భారతదేశానికి లేనిపోని దురుద్దేశాలున్నట్లు ఆరోపిస్తూ పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ అయూబ్‌ఖాన్ కావించిన ప్రకటనకు సమాధానంగా రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఒకలేఖ వ్రాస్తూ నిర్మాణాత్మకమైన సూచనలు కావించారు.

మతసామరస్యాన్ని, శాంతిని కాపాడవలసినదిగా ఉభయదేశాల ప్రజలకు సంయుక్తంగా విజ్ఞప్తికావించాలని సూచిస్తూ, సంయుక్త ప్రకటన ముసాయిదాను రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ పాకిస్తాన్ ప్రెసిడెంటుఆమోదం కోసం, సంతకంకోసం ఆయనకు పంపించారు.

ఈ ప్రకటనను, ఉత్తరాన్ని కరాచీలోని మన హైకమిషనర్ శ్రీ పార్థసారథి పాకిస్తాన్ ప్రెసిడెంటుకు అందచేయవలసినదని కోరుతూ, పాక్ విదేశాంగమంత్రికి ఇచ్చారు.

రాష్ట్రపతి వ్రాసిన లేఖ రేపు పత్రికలకు విడుదల కానున్నది.

శాంతిని కాపాడవలసినదిగా రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, పాకిస్తాన్ ప్రెసిడెంటు శ్రీ అయూబ్‌ఖాన్‌లు కావించనున్న సంయుక్త ప్రకటన చాల సంక్షిప్తంగా ఉంటుంది. ఉభయ దేశాల మధ్య మంత్రులస్థాయిలో సమావేశం జరగాలన్న ప్రతిపాదనతోపాటు రాష్ట్రపతి పాకిస్తాన్ ప్రెసిడెంటుకు వ్రాసిన లేఖను, భారత ప్రభుత్వ విదేశవ్యవహారాలశాఖ ప్రత్యేకదూత నిన్న కరాచీకి స్వయంగా తీసుకువెళ్ళారు.

మత కల్లోలాలను నివారించి, శాంతిని నెలకొల్పడం అత్యంత ఆవశ్యకమేకాక, ఇది కొన్ని కోట్ల ప్రజల జీవన్మరణసమస్యకనుక, ఈ ప్రతిపాదనకు పాకిస్తాన్ ప్రభుత్వం వెంటనే సమాధానమివ్వవచ్చును. అయితే సమస్యను పరిష్కరించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఎంతవరకు చిత్తశుద్ధితో ఉన్నదీ, అది యిచ్చే సమాధానంపై ఆధారపడి వుంటుంది.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ వ్రాసిన లేఖ దీర్ఘమైనదని, బహుశా టైపులో నాలుగు పేజీ లుండవచ్చునని వూహింపబడుతున్నది.

మతసమస్యపట్ల ఇండియా వైఖరిక విధానాన్ని వివరిస్తూ, మత సామరస్యానికి ఇండియా ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను గురించి ఆయన తన లేఖలో వివరించారని, మైనారిటీలపట్ల ఇండియావైఖరిని విమర్శిస్తూ పాకిస్తాన్ ప్రెసిడెంటు కావించిన ఆరోపణలకు రాష్ట్రపతి సమాధానమిచ్చారని భావింపబడుతున్నది. ఇటీవల కలకత్తాలోను, పశ్చిమబెంగాల్‌లో కొన్నిప్రాంతాలలోను తలఎత్తిన మతకల్లోలాలను అణచడానికి ఇండియా ప్రభుత్వం తీసుకొన్న నిర్దుష్ట చర్యలను గురించి రాష్ట్రపతి తన లేఖలో వివరించారు.

తూర్పుపాకిస్తాన్‌లోని ఖుల్నా, జెస్సూర్, నారాయణగంజ్ మొదలగు ప్రాంతాలలో మత కల్లోలాలు జరిగిన పిమ్మటనే కలకత్తాలో అల్లరులు తలఎత్తినవని, ఇప్పటి కింకా తూర్పు పాకిస్తాన్‌తో మతకల్లోలాలు నివారింపబడలేదని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తన లేఖలో పేర్కొన్నట్లు తెలియవచ్చింది.

కలకత్తాలో ప్రశాంతపరిస్థితులను నెలకొల్పడానికి ఇండియా ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసుకొన్నట్లుగానే, పాకిస్తాన్ ప్రభుత్వం తూర్పుపాకిస్తాన్‌లో పరిస్థితులను అదుపులో పెట్టడానికి తగుప్రయత్నాలు చేయగలదని డాక్టర్ రాధాకృష్ణన్ తమలేఖలో ఆశాభావం ప్రకటించారు.

పరస్పరం ఆరోపించుకోవడం దాటిపోయినదని, ఉభయదేశాల ప్రభుత్వాలు, ప్రజలు మతసామరస్యానికై శాంతిస్థాపనకై తమ దృష్టిని ఆలోచనను కేంద్రీకరించాలని ఆయన తనలేఖలో పేర్కొన్నట్లు చెప్పబడుతున్నది.

దుండగులకు తూర్పు పాకిస్తాన్ హెచ్చరిక

ఢాకా, జనవరి 17:— కలకత్తాలో జరిగిన అల్లరులను గురించి పుకార్లు పుట్టించి వ్యాపింపజేసేవారిని కఠినంగా శిక్షించగలమని తూర్పుపాకిస్తాన్ జిల్లా అధికారులు హెచ్చరించారు. ఢాకాలో అల్లరులను లేవదీయడానికి ప్రయత్నించేవారిని కూడా అధికారులు హెచ్చరించారు.

రాష్ట్రంలో శాంతిని కాపాడడానికి ప్రభుత్వం కృతనిశ్చయమైనదని పోలీసు డిప్యూటీ కమిషనర్ ప్రకటించారు.

పెకింగ్‌కు ఫ్రాన్సు గుర్తింపు?

పారిస్, జనవరి 17:—

కమ్యూనిస్టు చైనాను తాము గుర్తించనున్నట్లు ఫ్రాన్సు, అమెరికాకు తెలియజేసిందని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

మూడవ రోజు కూడా కలకత్తా నగరంలో ప్రశాంత పరిస్థితి

ప్రజల దైనందిన జీవితం యథావిధిగా కొనసాగుతున్నట్లు వార్త

కలకత్తా, జనవరి 17 —

కలకత్తానగరంలోను, పరిసరప్రాంతాలలోను పరిస్థితి నిన్న, మొన్నటి వలెనే నేడుకూడా ప్రశాంతంగా ఉన్నది.

కర్ఫ్యూ అమలులో వున్న నగరంలోని ప్రాంతాలలోను, 24 పరగణాలు, నడియాజిల్లాలలోను నేటి మధ్యాహ్నంవరకు ఎట్టి దుస్సంఘటనలు జరగలేదని తెలియవచ్చింది.

నగరంలో విధించబడిన 14 గంటల కర్ఫ్యూ నిన్ననే 13 గంటలకు తగ్గించ బడినది. నేడు కూడా నగరంలో బస్సులు, ట్రాములు మామూలుగానే నడుస్తున్నాయి.

వ్యాపారస్థులు, ఉద్యోగస్థులు మామూలుగా తమ పనులలోనికి పోతున్నారు. మొత్తంమీద నగరమంతటా ప్రజాజీవితం ఎట్టి ఆటంకం లేకుండా యథావిధిగా కొనసాగుతున్నది.

పరిస్థితిలో సర్వత్రా బాగా అభివృద్ధికను పిస్తున్నది.

నేటి ఉదయం అన్ని మార్గాలకు వెళ్ళే బస్సులు, ట్రాములు నిర్ణీతవేళలకు బయలు దేరివెళ్ళాయి. ఇటీవల అల్లర్లుప్రారంభమైన తదాది ఇలా సరైనవేళకు అన్ని బస్సులు, ట్రాములు బయలు దేరి వెళ్ళడం ఇదేమొదటి సారి. దీని ఫలితంగా ప్రభుత్వ కార్యాలయాలలోను, వ్యాపార సంస్థలలోను ఉద్యోగులు, పనివారు అందరూతమ పనులకు హాజరైనారు.

పాక్ హైకమీషనర్‌తో శ్రీ రఘు సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 17:— కామన్వెల్తు వ్యవహారాల కార్యదర్శి శ్రీ సి. యస్. రఘు నిన్న ఇక్కడ పాకిస్తాన్ హైకమీషనర్ శ్రీ ఎ. హుస్సేన్‌ను కలుసుకుని, ఇటీవల కలకత్తా అల్లర్లను గురించి పశ్చిమ పాకిస్తాన్ పత్రికలు పెద్ద పెద్ద శీర్షికలు పెట్టి అసత్యాలు ప్రకటించిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

కలకత్తాలో అల్లర్లనుగురించి పాక్‌పత్రికలు అభ్యంతరకరమైన శీర్షికలు పెట్టాయి. "పశ్చిమ బెంగాల్‌లో ముస్లింలందరినీ వధించడానికి భారత సైన్యం గూండాలకు ఆయుధాలు సరఫరాచేసింది" మున్నగునవి ఆ శీర్షికలు.

వీటిని గురించి పాకిస్తాన్ హైకమీషనర్‌తో శ్రీ రఘు వివరంగా చెబుతూ, ఇందుకుతీవ్రమైన ఆక్షేపణను తెలియజేశారు. ఇట్టి అసత్య వార్తల ద్వారా పాకిస్తాన్ ప్రజలలో ఉద్రేకాలు రెచ్చగొట్టడానికి పాక్ ప్రభుత్వం ప్రయత్నించడం శోచనీయమని ఆయన, పాక్ హైకమీషనర్‌కు తెలియజేశారు. ప్రజలలో భయోత్పాతాలను కలిగించి, వారిలో ఉద్రేకాలను రెచ్చగొట్టే ఇట్టి అసత్య వార్తలను ప్రకటించడం ఉభయ దేశాల ప్రభుత్వాలు రూపొందించుకొన్న పత్రికా నిబంధనలకుపూర్తిగావిరుద్ధమని శ్రీరఘుస్పష్టం చేశారు.

తూర్పుపాకిస్తాన్‌లోని కల్లోలితప్రాంతాలను సందర్శించడానికి తనకు అనుమతి ఇవ్వవలసినదిగా ఢాకాలోని భారత హైకమీషనర్ కోరారని, అయితే ఇంతవరకు ఆయనకు అలా చేయడానికి అనుమతి ఇవ్వలేదని తెలుస్తున్నది.

కలకత్తాలో తమ కార్యాలయం ఒకటి ఉన్నప్పటికీ కూడా పాకిస్తాన్ హైకమీషనర్ కలకత్తాను సందర్శించాలని కోరుతున్నారని, ఏమైనప్పటికీ ఆయన అభ్యర్థనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలుస్తున్నది.

బాధితులకు రెడ్‌క్రాస్‌సంస్థ సహాయం

న్యూఢిల్లీ, జనవరి 17:—కలకత్తాలో ఇటీవల జరిగిన అల్లరులకు దౌర్జన్యాలకు గురియైన ప్రజలకు భారతరెడ్‌క్రాస్ సంస్థ దుప్పట్లు, స్వెట్టర్లు, ఇంకా ఇతర దుస్తులు, బలవర్ధక ఆహార పదార్థాలు తక్షణ సహాయంగా పంపింది.

బాధితులకు అందజేయవలసినదిగా కోరుతూ రెడ్‌క్రాస్ సంస్థ, పశ్చిమ బెంగాల్‌రాష్ట్ర శాఖకు వీటిని పంపించింది.

మూడు ప్రాంతాలు సివిల్ పరిపాలనకు అప్పగింత

కలకత్తా, జనవరి 17 — మతకల్లోలాల కారణంగా సైనికులు అజమాయిషీ వహించిన

(మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!

'బ్రదర్! సంక్రాంతికి బోనస్ యిస్తారు...బాకీ తీర్చేస్తానని నువ్వేగా చెప్పావ్!'

'బోనస్ మాట దేవుడెరుగు! మూణ్నెళ్ళయింది! ఇంతవరకూ జీతాలే లేవురా బాబూ!...'

బుధవారంనాడు సైనిక దినోత్సవ సందర్భంగా ఢిల్లీలో జరిగిన సైనిక విన్యాసాలలో ఒంటెలపై స్వారీ చేస్తూ వెడుతున్న గ్రెనేడియర్లను చిత్రంలో చూడవచ్చు

ఫిబ్రవరి 26కు కాంగ్రెసు ఎన్నికలు సమాప్తం

—: x :—

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గంచే కొత్త కార్యక్రమం ఆమోదం

హైదరాబాద్, జనవరి 17:—

ఈ రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థ ఎన్నికల నిర్వహణ కార్యక్రమాన్ని ఈ రాత్రి ఇక్కడ 'గ్రీన్ ల్యాండ్స్'లో సమావేశమైన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం ఆమోదించింది. దీని ప్రకారం పి. సి. సి. అధ్యక్షుని ఎన్నికతోసహా అన్నిస్థాయిలలో ఎన్నికలు ఫిబ్రవరి 26 నాటికి పూర్తి కాగలవు.

ఈనాటిసమావేశానికి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ ఎమ్. వి. కృష్ణప్పకూడా హాజరైనారు.

ఎన్నికల కార్యక్రమాన్ని కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇదివరకుపి ఆర్ ఒ శ్రీ తులసీరామ్ జాదవ్ నియమించిన డి.ఆర్.ఒ.లనియామకందాసంతటదే రద్దుపడడంవల్ల, జిల్లా రిటర్నింగ్ ఆఫీసరులను శనివారంనాడు కొత్తగా తాను నియమించగలనని శ్రీ కృష్ణప్ప తెలియజేశారు.

కొత్త ఎన్నికల కార్యక్రమంప్రకారం మండల కాంగ్రెసు సభ్యులను ప్రాథమికసభ్యులు ఎన్నుకోవడం జనవరి 31 నాటికి పూర్తి కాగలదు. మండల కాంగ్రెసు సభ్యులచే పి. సి. సి., డి. సి. సి. సభ్యుల ఎన్నిక ఫిబ్రవరి 10కి పూర్తి కాగలదు. డి. సి. సి. కార్యవర్గాల ఎన్నికలు ఫిబ్రవరి 18కి పూర్తి కాగలవు. పి. సి. సి. కార్యవర్గం ఎన్నిక, అధ్యక్షుని ఎన్నిక, ఏ. ఐ. సి. సి. సభ్యుల ఎన్నిక ఫిబ్రవరి 26 నాటికి పూర్తి కాగలవు.

ఈ నాటి సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ వి. బి. రాజు, శ్రీ పెండెకంటి వెంకటసుబ్బయ్య, శ్రీ చొక్కారావు, శ్రీ పి. వెంకటరావు, శ్రీ శీలం సిద్దారెడ్డి, ఇతర మంత్రులు, ఇతర నాయకులు హాజరైనారు.

హైద్రాబాద్‌కు శ్రీ కృష్ణప్ప రాక

హైద్రాబాద్, జనవరి 17:— కాంగ్రెసు సంస్థ ఎన్నికల కార్యక్రమాన్ని ఖరారు చేయడానికి ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గ సమావేశానికి హాజరవడానికై ఈరాత్రి ఇక్కడకు మైసూర్ రెవిన్యూమంత్రి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప వచ్చారు.

బేగంపేట విమానాశ్రయంలో ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రణాళిక మంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ జె. చొక్కారావు, అర్గనైజర్ శ్రీ సిద్దారెడ్డి ఆయనకు స్వాగతమిచ్చారు.

'గ్రీన్‌ల్యాండ్స్'లో విందు జరిగిన అనంతరం రాత్రి 9—30 గంటలకు పి. సి. సి. కార్యవర్గ సమావేశం ప్రారంభమైనది.

జాంజిబార్ ప్రభుత్వానికి చైనా పరిగణన

పెకింగ్, జనవరి 17:— జాంజిబార్ నూతన ప్రభుత్వాన్ని చైనా దేశం గుర్తించినట్లు అధికారరీత్యా ప్రకటించబడింది.

ప్రధాని నెహ్రూ ఆరోగ్యంలో అభివృద్ధి

న్యూఢిల్లీ, జనవరి 17.— ప్రధాని నెహ్రూ నేడు ప్రశాంతంగా గడిపారని ప్రధాని భవనానికి సన్నిహితంగావున్నవారిద్వారా తెలియవచ్చింది. ప్రధాని నెహ్రూ త్వరలో తన ఆరోగ్యాన్ని కోలుకోవాలని కాంక్షిస్తూ అనేకమంది మంత్రులు సందేశాలుపంపిస్తున్నారు. వీరికి శ్రీమతి ఇందిరా గాంధి సమాధానాలు పంపుతున్నారు.

సింహళం ప్రధాని, ఇథోపియా చక్రవర్తి, లెబనాన్ ప్రెసిడెంటు, కంబోడియా రాజు, సోమాలి, బర్మా ప్రధానులు పంపించిన సందేశాలను ఇచ్చటగల ఆ యా దేశాల రాయబార కార్యాలయోద్యోగులు ప్రధాని నెహ్రూకు అందజేశారు.

భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభ సమయంలో ప్రధాని నెహ్రూ అస్వస్థతగా ఉన్నట్లు తెలిసినదానితో విచారించామని, ఆయన త్వరలోనే తమ ఆరోగ్యాన్ని కోలుకోవాలని బర్మా ప్రజలు, తాను భగవంతుని ప్రార్థిస్తున్నామని బర్మా ప్రధాని నెవిన్ తమ సందేశంలో తెలియచేశారు.

అదనపు భూమిశిస్తు రద్దుకై ఫిబ్రవరి 3న సత్యాగ్రహం

—: x :—

ఈనెలాఖరులోగా ప్రభుత్వం తగుచర్య తీసుకోని పక్షంలో

హైదరాబాద్, జనవరి 17:—అదనపుభూమిశిస్తు చట్టాన్నిరద్దుచేయడానికి,బంజరుభూములపంపిణీ పథకం అమలుకు అవసరమైన చర్యలను జనవరి 31 లోగా ప్రభుత్వం ప్రకటించని పక్షములో, ఫిబ్రవరి మూడవ తేదీన సత్యాగ్రహాన్ని ప్రారంభించడానికి నిన్న, నేడు ఇక్కడ సమావేశమైన అఖిలపక్ష కార్యాచరణ సంఘం నిర్ణయించింది.

ఈ సమావేశానికి ప్రజాపార్టీ చైర్మన్ శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు. అదనపు భూమిశిస్తు చట్టం రద్దు, బంజరు భూముల పంపిణీ సమస్యలపై ముఖ్యమంత్రికి సమర్పించవలసిన నోటీసును సమావేశంలో ఖరారు చేశారు.

అదనపు భూమిశిస్తు విధింపు ఫలితంగా రాష్ట్రంలోని రైతులు, పట్టాదారుల ఇబ్బందులను వివరిస్తూ అందజేయబడిన విజ్ఞాపనలను, నివేదికలను ముఖ్యమంత్రి పట్టించుకోవడం జరుగలేదని, ప్రతిపక్షాల ఆందోళనగా మాత్రమే నాటిని త్రోసిపుచ్చడం జరిగిందని ముఖ్యమంత్రికి సమర్పించే మూడు పేజీల నోటీసులో ప్రకటించబడింది.

అదనపు భూమిశిస్తు చట్టాన్ని రద్దుచేయడానికి, బంజరు భూముల పంపిణీ పథకాన్ని రూపొందించడానికి అవసరమైనచర్యలను జనవరి 31 లోగా ప్రభుత్వం ప్రకటించని పక్షంలో, శాంతియుతమైన ప్రత్యక్షచర్యకు పాల్పడడం తప్ప, మరొక మార్గం ఏమీ కనిపించడంలేదని నోటీసులో పేర్కొనబడింది.

దాదాపు అన్నిరకాల భూముల శిస్తులు నూరు నుంచి నాలుగువందల శాతంకు పెరిగినవని, బడ్జెట్ సమావేశం జరుగబోతుండగా బిల్లు ప్రవేశించబడి, ప్రతిపక్షాలన్నీ కాంగ్రెసువాదులలో కొందరు నిరసనలు తెలిపినప్పటికీ, ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా ఉన్నప్పటికీ లెక్కగొనకుండా బడ్జెట్ అవడం తడవుగా బిల్లునుఆమోదించడం జరిగిందని నోటీసులో వివరించబడింది.

అయిదుకోట్ల రూపాయల అదనపు ఆదాయాన్ని సంపాదించడానికి బిల్లు ఉద్దేశించబడిందని చెప్పబడినప్పటికీ, అంతకుమించే ఆదాయం రాగలదని, ప్రస్తుత చట్టంక్రింద సాలీనా ఆదాయానికి సంబంధించిన వివరాలు అసెంబ్లీకి అందజేయబడలేదని పేర్కొనబడింది.

1962 లో భూమి శిస్తుపై విధించిన సర్చార్జీని, ఆత్యయికపరిస్థితి కొనసాగుతున్నప్పటికీ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు రద్దుచేసినవని, అభివృద్ధిపనులకు సొమ్ము అవసరం అనే వాదాన్ని, మోహన్ లోలీవ్ కమిటీ నివేదిక దృష్ట్యా పరిశీలించాలని పేర్కొనబడింది.

నిరుపేదలకు బంజరుభూముల పంపిణీని ప్రభుత్వం అపుచేయడంవల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారని, ఈ పర్యవసానంగా ఆహారోత్పత్తికి దెబ్బతగులుతున్నదని వివరించబడింది.

ఈ నోటీసుపై శ్రీ విశ్వనాథం, శ్రీ టి. నాగిరెడ్డి, శ్రీ మక్దూమ్ మొహియుద్దీన్, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ బద్దం యెల్లారెడ్డి సంతకాలు చేశారు.

జాంజిబార్‌లో అమెరికన్‌ల నిర్బంధం

వాషింగ్టన్‌తో దౌత్య సంబంధాల రద్దు

జాంజిబార్, జనవరి 17:— జాంజిబార్ దీవిలో నివసిస్తున్న అమెరికన్ పౌరు లందరినీ గృహ నిర్బంధంలో వుంచడానికి ఉత్తరువు చేసినట్లు అమెరికా దౌత్య ప్రతినిధి ఫ్రెడరిక్ పికార్డ్‌కుజాంజిబార్ ప్రెసిడెంట్ అబీద్ కరూమే తెలియజేశారు.

అమెరికా దౌత్య ప్రతినిధి స్వయంగా కలుసుకొన్నప్పుడు జాంజిబార్ ప్రెసిడెంట్ కరూమే కోపోద్రేకంతో పిడికిలి బిగించి అమెరికన్ పౌరులందరు గృహనిర్బంధంలో వుండితీరాలని స్పష్టం చేశారని తెలిసింది. అమెరికా దౌత్య ప్రతినిధి పికార్డు, కార్యాలయంలోని మూడవ కార్యదర్శి డొనాల్డ్ పెటర్సన్‌ను అరెస్టు చేసినట్లు తమకు వార్త అందినదని వాషింగ్టన్‌నుండి వార్త వచ్చింది. టాంగనీకాలోని అమెరికన్ రాయబారి ఈవిషయాన్నివాషింగ్టన్‌కు తెలియపరిచారట.

అమెరికా దౌత్య సంబంధాలను తాము రద్దు చేసుకొన్నామని, త్వరలోనే ఈవిషయాన్ని తెలియజేయ గలమని జాంజిబార్ ప్రెసిడెంట్ అమెరికా దౌత్య ప్రతినిధికి స్పష్టం చేశారట. అమెరికా ప్రభుత్వం, తమదేశ వ్యవహారాలలో [illegible] ఆరోపించారు. [illegible] విదేశాంగమంత్రి షేక్ బాబు ఈవిషయాన్ని తెలియజేశారట.

"ఈ అమెరికన్‌లతో వృథా కాలయాపన ఎందుకు? వీళ్ళతో మాకు ఎలాంటి సంబంధం లేదు" అని షేక్‌బాబు అమెరికన్ దవుత్య ప్రతినిధి ఎదుటనే జాంజిబార్ ప్రెసిడెంట్‌తో అన్నారట.

వాషింగ్టన్, జనవరి 17:— జాంజిబార్‌లో నిన్న అరెస్టుచేయబడిన అమెరికన్ దౌత్య ప్రతినిధి శ్రీ ఫ్రెడరిక్ పికార్డ్ విడుదల చేయబడినారని, సురక్షితంగా ఆయన దార్ ఎస్-సలామ్‌కు చేరుకున్నారని విదేశాంగశాఖ నేడు ఇక్కడ ప్రకటించింది.

బొమాకోకు చౌ ఎన్-లై రాక

బొమాకో, జనవరి 17:— చైనా ప్రధాని చౌ ఎన్-లై [illegible] ఘనస్వాగతం [illegible] చైనా ప్రధాని [illegible] సంభాషణలు జరిపారు.

బొమాకో విమానాశ్రయంలో చౌ ఎన్—లైకు, మాలీ రిపబ్లిక్ ప్రెసిడెంట్ కైతా స్వాగతం చెప్పారు.

మాలీకి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆదేశానికి రెండుకోట్ల డాలర్ల వరకు చైనా ఆర్థిక సహాయం చేసింది. రష్యా యిచ్చినదానిలో ఇది సగం వంతుమాత్రమే.

మాలీ, అల్జీరియా దేశాలను కలుపుతూ ఒక రోడ్డు నిర్మాణంలో తోడ్పడగలమని చైనా ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనపై సంభాషణలు జరుగనున్నాయి.

నర్తనశాల

శత దినోత్సవ సందర్భమున మాచిత్రనిర్మాణానికి మనఃపూర్వకంగా సహాకరించి, విజయవంతమొనర్చిన నటీనటులకు సాంకేతిక ప్రముఖులకు, స్టూడియో యజమానులకు డిస్ట్రిబ్యూటర్లకు నియేటరు యజమానులకు ప్రత్యేకించి విశేషాదరాభిమానాలు చూపించిన సహృదయ ప్రేక్షక ప్రజానీకానికి మనఃపూర్వక కృతజ్ఞతాభివందనాలు అర్పిస్తున్నాము.

ఈ శుభ సందర్భమున మద్రాసు త్యాగరాయనగరు కేసరి తెలుగు హైస్కూలుకు రు. 5000/- విరాళమొసంగుటకు సంతసించుచున్నారము.

ఇట్లు
రాజ్యం పిక్చర్స్ నిర్మాతలు
శ్రీధరరావు రాజ్యం

నోటిఫికేషన్

1962—63 సంవత్సరమునకు వడ్డీని ప్యాసు బుక్కులలో ఎక్కించుటకుగాను పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకి డిపాజిటర్లు తమ ప్యాసు బుక్కులను ఆయా పోస్టాఫీసులలో యిచ్చివేయవలసిందిగా కోరబడుతున్నారు. DA-XVII (698)/63.

అష్టగ్రహ కూటమిచే కలుగుచుండు దుష్ఫలితముల నివారణార్థము భారతదేశ కళ్యాణార్థము

'శ్రీ రామతారక తేరకోటి మహాయజ్ఞము' (శ్రీశ్రీ సద్గురు సమర్థ నారాయణ మహారాజువారి ఆధ్వర్యమున హరిహర క్షేత్రము (మైసూరు స్టేటు) నారాయణాశ్రమమున 29—1—'64 నుంచి జరుగును. ఆస్తిక మహాశయు లెల్లరు విచ్చేసి భగవదనుగ్రహమునకు పాత్రులుకావలయును.

ఆర్థిక విధానంపై అశోక మెహతా హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 17:—ఆగ్నేయ ఆసియా దేశాలు కొన్ని విప్లవాత్మకమైన ఆర్థిక విధానాలు అవలంభించడంవల్ల అవి త్వరితగతిని పురోగమించజాలకుండా ఉన్నవని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా నిన్న ఇక్కడ వ్యాఖ్యానించారు.

శ్రీ మెహతా నిన్న సాయంత్రం ఇక్కడ ప్లానింగ్ కమిషన్ క్లబ్బులో ప్రసంగించారు.

బర్మా అనేక పరిశ్రమలను జాతీయం చేసిందని, అయితే దాని ఫలితంగా వారి ఆర్థిక స్తోమత ఏమాత్రం అభివృద్ధి గాంచలేదని, శ్రీ మెహతా పేర్కొన్నారు. ఇండోనేసియా కూడా విప్లవాత్మకమైన ఆర్థిక విధానాలు అవలంభించిందని, కానీ అక్కడకూడా ఫలితం అదే అయినదని తెలియజేశారు. విప్లవాత్మకమైన విధానాలు అనుసరించినంతమాత్రాన సత్ఫలితాలు చేకూరజాలవని, వాటికి కావలసిన పరిస్థితులు, సాధనాలు నిర్మాణంచుకోవడం మాత్రమే ముఖ్యమని ఆయన వివరించారు. బర్మాలో సాయుధ దళాలను ఉపయోగించుకొనడానికి వారు ప్రయత్నించారని, కానీ ఫలితం అంతగా లేదని, ఇక కొంత సాయుధ సైన్యాలు, కొంత ప్రజాస్వామ్యం నడుపుతున్న ఇండోనేసియాలో కూడా ఫలితాలు సంతృప్తికరంగాలేవని శ్రీ మెహతా విశదపరిచారు.

పాకిస్తాన్ అనుసరించిన విధానాలు కూడా విఫలమైనవని ఆయన పేర్కొన్నారు.

ఇండియా ఇప్పుడు ఈ సమస్యలన్నిటికీ సమాధానం చెప్పడానికి యత్నిస్తున్నదని, ఒక ప్రత్యేకమైన పద్ధతితో అది కృషిచేస్తున్నదని, దేశం నిర్మించుకున్న మార్గం సఫలమైనది అవునా కాదా అనేది పెద్దఎత్తున చర్చిస్తున్నదని శ్రీ మెహతా తెలియజేశారు. వచ్చే 15 సంవత్సరాలలో దేశం గతంలో కంటె కూడా కఠినమైన పరీక్షలకు లోనుకావలసి ఉంటుందని, దేశం ఆర్థికంగా పూర్తి అభివృద్ధిని సాధించేముందు ఇంకా ఎక్కువ కష్టాలకు గురి కావలసి వస్తున్నదని ఆయన హెచ్చరించారు.

తాడేపల్లిగూడెంలో ధరవరలు

తాడేపల్లిగూడెం, జనవరి 15:— రాష్ట్ర ప్రభుత్వఆదేశ ప్రకారం తమవద్దవున్న సరకులలో (డిసెంబరు 19 వ తేదీ నాటికి) 40 శాతం ప్రభుత్వానికి కంట్రోలురేటుకు డెలివరీ యిచ్చివున్నారు. కాని, ప్రభుత్వం మిగిలిన 60 శాతం సరుకును రాష్ట్రంలోపల వినియోగదారులకు గాని, వెలుపలి వినియోగదారులకుగాని రవాణాకు అనుమతించుట లేదు. అందుచే రాష్ట్రంలోని తరుగు జిల్లాలోని వినియోగదారులకుకూడ బియ్యం కరువు ఏర్పాటు ఆయ్యేందుకు అవసరం కల్గించింది. అందుచే వెంటనే ఈ విషయంలో ఒక సముచిత నిర్ణయం తీసుకోవలసిన అవసరం వుంది.

ఆదికాక, రెండవ పంటకు పనికివచ్చే రకాలలో గరిక సన్నము (మామూలు ప్రజలు తినే రకం) చాలావరకు మానేసి సన్నరకాలు (యీప్రాంతంలో వినియోగం కానివి), లేటు ప్రభుత్వం ఎక్కువగా నిర్ణయించడంవల్ల పండించడంలో ఈసంవత్సరం విపరీతమైన కరవు, కొరత ఏర్పడుతుందని ప్రజలు ఆందోళన చెందుచున్నారు.

బెల్లం ఎగుమతికి యింతవరకు పర్మిట్లు యివ్వకపోవడంవల్ల బెల్లం మార్కెట్టు మందంగానే ఉంది.

ధాన్యం: (స్వర్ణకం) అక్కుళ్ళు (75 కె. జి.) రు. 26—25, పాతవి రు. 32, కృష్ణకాటుకలు (కొత్తవి) రు. 29—50, పాతవి రు. 34, పచ్చి బియ్యం (అక్కుళ్ళు కొత్తవి 75కె.జి.) రు. 40, కృష్ణకాటుకలు (కొత్తవి) రు. 44, జిల్లా నుండిగాని, రాష్ట్రంనుంచిగాని బయటకు రవాణా నిషేధంవల్ల రేట్లు లేవు.

అపరాలు: పెసలు (160 కె. జి.) రు. 64 నుండి 66లు, మినుములు రు. 70 నుండి 75, కందులు రు. 50 నుండి 55, పాతవి రు. 70, ఉలవలు రు. 34 నుండి 37, కుంకుళ్ళు రు. 57 నుండి 58, ధనియాలు (40 కె. జి.) రు. 31 నుండి 35, జొన్నలు (100 కె. జి.) రు. 34, పునాసమువ్వులు (77 కె.జి) రు. 74 నుండి 80, వేరుశనగ (44 కె. జి.) రు. 22—50 నుండి 23, బెల్లం (3 వుళ్ళ బుట్ట) రు. 21 నుండి 27—50.

హైదరాబాదులో రా. స్వ. సేవకుల శిబిరం ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 17:— రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం రాష్ట్ర శిబిరం ఫిబ్రవరి 2వ నల్లకుంటలో ఏర్పాటు చేస్తున్నారు.

రాష్ట్రంలోని 200 శాఖలనుంచి 4 వేల మంది ప్రతినిధులు ఈ సమావేశానికి వస్తారు. శ్రీ గోల్వాల్కర్ ఫిబ్రవరి 1వ ఇక్కడకు వస్తారు.

శ్రీ శోభకృత్ నామ సంవత్సర మాఘ శుద్ధ చవితి

1964 జనవరి 18, శనివారం

శుద్ధ చవితి రా. 2—19 వరకు
శతభిషం రా. 10—04 వరకు
వర్జ్యం: తె. 4—12 ను 5—46 వరకు

భక్తిజ్ఞానాలు

బ్రహ్మము సచ్చిదానందాత్మకము. అనగా సత్, చిత్, ఆనంద లక్షణములు గలది. త్రికాలాబాధ్యమైన ఉనికియే సత్. జ్ఞానమే చిత్. భక్తునికి, దీనివిషయమై వేరే ఏమీ లేదు. ఇక బ్రహ్మము యొక్క చిత్స్వరూపానికి అనగా జ్ఞానస్వరూపానికి జ్ఞాని ప్రాధాన్య మివ్వగా, భక్తుడు ఆనందస్వరూపానికి ప్రాధాన్య మిస్తున్నాడు. ఆనందమే ప్రేమ. నాస్వానికి ఏది జ్ఞానమో అదే ఆనందం కూడ.

— శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1964 జనవరి 18, శనివారం

పరిష్కారం సుసాధ్యం

కేంద్ర మొక్కటేకాదు, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా యావద్భారత జాతిని దృష్టిలో పెట్టుకునే ప్రజాక్షేమానికి సంబంధించిన ఏ ప్రధాన సమస్యకైనా పరిష్కారాన్ని యోచించవలసి వుంటుంది.

అది నదీజలాల పంపిణీ కావచ్చు; ఖారీఫర్టిలైజర్ సపల స్థాపన కావచ్చు; విద్యుదుత్పాదన పథకాలు కావచ్చు; ఇరిగేషన్ ప్రాజెక్టులు కావచ్చు; మద్యపాన నిషేధం కావచ్చు; మరేసమస్య అయినాకావచ్చు. ఇరుగుపొరుగు రాష్ట్రాలనూ, మొత్తం దేశాన్నీ విస్మరించి 'ఎవరికి వారే' అన్న ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధానాలను రూపొందించుకొనడం ఎన్నటికీ సమంజసం కాదు.

ఏరాష్ట్రానికా రాష్ట్రం, ఏప్రాంతానికా ప్రాంతం సర్వతోముఖంగా అభివృద్ధిచెందవలసిందే. అయితే, ప్రాంతీయ ప్రయోజనాలతో పాటు ఇరుగుపొరుగువారి క్షేమాన్నికూడా గమనించిన పక్షంలో ఎటువంటి జటిలసమస్యలకైనా పరిష్కారం సుకరం కాగలదు.

ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలమధ్య దురదృష్టవశాత్తు వివాదాంశంగా పరిణమించిన కృష్ణా, గోదావరీ నదీజలాల సమస్యను ఇదే దృక్పథంతో పరికించవలసిందని కోరడంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉదాత్తతను ప్రదర్శించడమేగాక, యావద్భారతీయులను ఏకసూత్రంతో బంధిస్తున్న జాతీయతనూ, దేశభక్తినీ ప్రబోధించినవారైనారు.

అందుబాటులోవున్న రాష్ట్రాలవారంతా అనుభవించవలసిందే తప్ప, కృష్ణా గోదావరుల నీరు ప్రజలకు వినియోగపడకుండా సముద్రంపాలు కావడం ఆంధ్రులకు మాత్రం సంతోషదాయకమా? అయితే, శుష్కప్రయోజనాలకు వృథాకాకుండా, వున్న నీటిని సద్వినియోగంచేసే విధానాలనే రూపొందించడం అవసరం.

ఈ సామాన్య సూత్రాన్ని అంగీకరించిన పక్షంలో విద్యుదుత్పాదనకై కృష్ణనీటిని పశ్చిమముఖంగా మరలించవలసిందన్న పట్టుదలను వదులుకొని మహారాష్ట్రప్రభుత్వం తనకుకావలసిన విద్యుచ్ఛక్తికై ప్రత్యామ్నాయ విధానాలను అన్వేషించవచ్చు.

నదికి ఎగువభాగంలో నీటిని వృథా చేయవలసిన అవసరం లేకుండా, దిగువనున్న రాష్ట్రాల లోనే విద్యుదుత్పాదన పథకాలను అమలుజరిపి, కావలసిన విద్యుచ్ఛక్తిని యావత్తూ సృషించుకొనవచ్చు. ఆంధ్రప్రదేశ్, మైసూరురాష్ట్రాలు తమ అక్కరలకు పోగా మిగిలిన విద్యుచ్ఛక్తిని మహారాష్ట్రకు సరఫరా చెయ్యవచ్చు. అన్ని రాష్ట్రాల ప్రజలకూ న్యాయం కలుగజేసే ఇటి ఏర్పాటుకు మహారాష్ట్ర ప్రభుత్వం ఆక్షేపణ తెలపవలసిన పనిలేదు.

తమ అక్కరలకు సాయపడినట్లయితే కృష్ణనీటిని పశ్చిమదిక్కుకు మళ్లించవలసిందని తాము కోరబోమని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి పి నాయక్ నిన్న బొంబాయిలో పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించడంచేత, స్థూలంగా ఈ సమస్యకు పరిష్కారం కుదిరినట్టే ఎంచవచ్చు.

ఇక, శ్రీ సంజీవరెడ్డిగారు సూచించినట్లు ఆంధ్ర, మహారాష్ట్ర ముఖ్యమంత్రులిద్దరూ సమావేశమై ముఖాముఖి సంప్రతింపులు జరిపినప్పుడు పరిష్కారానికి అవసరమైన ఇతర వివరాలను గురించి చర్చించుకొనవచ్చు.

జాతీయభావోపేతులైన ఇరువురు ముఖ్యమంత్రులు పటుదలతో ప్రయత్నించినప్పుడు పరిష్కారం కాని సమస్య ఉంటగలదా?

సనత్‌నగర్ పారిశ్రామిక ఎస్టేట్

హైదరాబాద్ మునిసిపల్ ప్రాంతంలో వుంచాలని నిర్ణయం

హైదరాబాద్, జనవరి 17:— సనత్‌నగర్ పారిశ్రామిక ఎస్టేట్‌ను హైదరాబాద్ మునిసిపల్ ప్రాంతంలో వుంచడానికి నిన్న నిర్ణయించబడింది.

రాష్ట్ర పరిశ్రమల మంత్రి డాక్టర్. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్యగారి ఆఫీసులో జరిగిన ఉన్నతాధికారుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోబడింది. ఈ సమావేశంలో మునిసిపల్ వ్యవహారాలమంత్రి శ్రీ అలపాటి వెంకటరామయ్య, పరిశ్రమల శాఖ డైరెక్టరు శ్రీ బి. ఎల్. ఓబుల్, సనత్‌నగర్ పారిశ్రామిక ఎస్టేటు పారిశ్రామికుల సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి, మునిసిపల్ కమిషనర్ శ్రీ ఆజిత్‌సింగ్‌లు పాల్గొన్నారు.

పారిశ్రామిక ఎస్టేటును మునిసిపల్ ప్రాంతం నుంచి మినహాయించాలనిఅప్పుడు, తాము మునిసిపల్ ఆదనపు పన్నులు చెల్లించవలసిన అవసరం వుండదని, పరిశ్రమాభివృద్ధికిఅప్పుడు ఎక్కువ ప్రోత్సాహం వుండగలదనీ పారిశ్రామికులు కోర్తారు.

కాని మునిసిపలు అధికారులు ఇందుకు అంగీకరించలేదు. ఇటీవల కుక్కట్‌పల్లి ప్రాంతం వరకూ మునిసిపల్ ప్రాంతంగా పరిగణించాలని చేసిన నిర్ణయం అమలులో వుండగలదని వాదన్నారు.

సమావేశం తరువాత పరిశ్రమల మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ పారిశ్రామిక ఎస్టేట్ రోడ్లు మునిసిపల్ కార్పొరేషన్‌కు త్వరలో బదిలీచేయబడగలవని చెప్పారు.

కార్పొరేషన్, ఆప్రాంతంలో పారిశుధ్య సౌకర్యాలు కలుగజేస్తుంది.

అష్టోత్తర శత ఆలయ నిర్మాత రాజా వేంకటాద్రి నాయుడు

"శ్రీ రామచంద్ర... (బ్రహ్మ: యాసద్భశాగమః, ... అన్న మహాకవి కాళిదాసోక్తి శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయనియందు అక్షరాల వర్తిస్తున్నది. ఈయన సంస్కృతాంధ్రములందు, దుష్టశిక్షణ—శిష్టరక్షణయందు, సపుత్రుడైన పాలకుడైనాక, శుద్ధాద్వైతవాది, పారమార్థిక చింతనాపరుడు. శివ, కేశవులయందు అభేదవాద్యసాయ బుద్ధితో జీవితమును అరిథవ జేసుకొన్న ధన్యజీవి. పంచాక్షరీ మంత్ర జపపరాయణుడు, పండితుడు, రసికుడు, పండిత పోషకుడు, గో, బ్రాహ్మణపూజా పరాయణుడు. తాను సంతాన దూయుడయ్యా, సన్తసంతానములను బడయగలిగిన బృహత్కుటుంబి.

కారణజన్ముడుగా జన్మించి, 35 సంవత్సరములు గుంటూరు—కృష్ణా మండలములలోని 1,000 గ్రామముల కధిపతియై, ఇటు బ్రిటిష్ పాలకులతోనటు హైదరాబాదు అసఫ్‌జాహివంశజులతోనూ, ఎన్నో అవాంతరములను, ఇక్కట్టులను యెదుర్కొని, తన స్వాతంత్ర్యమును నిలుపుకొని, అభిమానధనుడుగా జీవితమును సార్థకము చేసుకొన్న శ్రీ నాయుడు వృష సంవత్సర చైత్ర బహుళదశమి సోమవారం ది 27—4—1761న సూర్యాది పంచగ్రహము లుచ్ఛస్థితిలో నుండగా జన్మించారు. వీరి జనకజనకులు అచ్చమాంబా, జగ్గభూపాలురు.

4వ ఏటనే జననీజనకులను పోగొట్టుకొన్న శ్రీ వేంకటాద్రినాయుడు పెదతండ్రి రామన్న పోషణలో పెరుగుతున్నా, 18 సం: ప్రాయమునకే సకల విద్యాపారంగతుడై, రాజనీతి, ధనుర్విద్య, అశ్వారోహణము, శత్రు సంహారము, దుష్టశిక్షణ, ఆలయ నిర్మాణము, తులాదానము, కళత్రయోగము, బ్రాహ్మణపూజ, వర్ణాశ్రమ ధర్మపాలనతో ఆంధ్రభోజుడు, శ్రీ కృష్ణదేవరాయలను జ్ఞప్తికి తెచ్చినాడు.

1778వ సం. మేనెలలో, చంద్రద్ధ పోట్ల జమీందారు శ్రీ చేప వెంకయ్యగారి పుత్రిక పోతీషాంబను పరిణయమై అమేయుండు ఒక కుమారుని పొందినారు. పుత్ర సంతాన భాగ్యమునకై నాయుడు, చింతపల్లిని వీడి అమరావతి పట్టణమును రాజధానిగా చేసుకొని, అచ్యుత 1797లో ప్రవేశించాడు. పెద్దభార్య అనుమతితో పార్వతమ్మను ద్వితీయ కళత్రముగా స్వీకరించారు. సర్వలక్షణ కుడుకను తావున్న సమదాశాంతరం 1783—శోభకృతు మార్గశిర శు. 15 నాడు పట్టాభిషిక్తుడైనాడు.

1783లో పట్టాభిషిక్తుడైన శ్రీనాయుడు బ్రిటిష్‌వారి పరమైన నందిగామ పరగణాను, నైజాం ప్రభువుల అధీనములోగల చింతపల్లి ఫిరంగులను వారికి ఏజంటుగా, స్వతంత్రపాలకుడై రాజ్యపాలన ప్రారంభించాడు. అమేయమైన ఆత్మశక్తి, అచంచలమైన ధైర్యసాహసములు, అకుంఠితమైన శక్తి, సామర్థ్యములతో, ప్రచురమైన ప్రజా ప్రాభవములతో ప్రజా తంజకముగా పరిపాలన సాగించినాడు.

1790—92 సం.రములలో దేశంలో మహాక్షామం విజృంభించి ప్రజలు అన్నార్తులై విలపించుచుండ, దీనిని అదనుగా తీసుకొని దోపిడీలు, దొంగతనాలు చెలరేగినవి. ఒక ప్రక్క చెంచులవాండ్రు కల్లోల కారకులు కాగా, మరొక ప్రక్క దోపిడీముఠా ప్రజా కంటకముగా తయారుకాగా, నాయుడు దొంగలను సైన్యముతో రూపుమాపి, చెంచులను మాయోపాయముతో మట్టుపెట్టి ప్రజానురంజకుడైనాడు. నైజాం నవాబు నాయని ఈ సాహస కృత్యమునకు మెచ్చి

అమరావతిలోని శ్రీ వేంకటాద్రి నాయుని శిలావిగ్రహం

ఒక్క పరహాలను కానుకగాను, మదిర, కంభంమెట్టు సీమలను జాగీర్లుగా సవదుయిస్తూ, ఈయనకు "మాన్యసుల్తాన్" (మన్నె సుల్తాను) అను బిరుదముతో సత్కరించిపంపినాడు. 1791 లో నాయుడు మాన్య సుల్తానయ్యెను.

1795 నాటికి శ్రీ నాయునికి అప్పటికి, రాజ్యములో పలుకైన మార్పులు, వివాదములు దావాలు—పుత్రికామరణము — పుత్రసంతాన భావము—చెంచుల వధ మొదలగు ఘటనలతో, చిత్తశాంతి రిత్తకాగా, తిరుపతియాత్ర సంకల్పించి, 1796 ఫిబ్రవరి 20 వ తేదినాటికి స్వసంస్థానముచేరి, చింతపల్లిలో కోటలో బ్రిటిష్ సైన్యపుటునికికి, కిరిసి, తాను అమరావతిలోనే స్థిరనివాసం యేర్పాటు చేసుకొన్నాడు.

1796 నుండి 1816 వరకు నాయని జీవితములో మహోజ్జ్వలయోగము. ఈ కాలములోనే నాయుడు చరిత్రలో శాశ్వతమైన కీర్తి ప్రముఖార్జన చేసుకొన్నాడు. ఈ కాలములోనే నాయుడు 108 దేవాలయములను ప్రతిష్ఠించారు. శత గ్రామాలను అగ్రహారములుగా ధారాదత్తం చేశారు. శ్రీ నాయుని ఔదార్యమునకు, రసికతకు, ఆధ్యాత్మికచింతనకు ఆలవాలమైన అనేక ఘట్టములు ఈ కాలములోనే జరిగినవి. అందు కొన్నింటిని మాత్రము ఉదహరింతును:

"అపుత్రస్యగతిర్నాస్తి" అన్న ఆర్యోక్తి ననుసరించి నాయుడు ప్రథమ కళత్రముతో జగన్నాథబాబును, ద్వితీయ సహధర్మచారిణితో రామనాథబాబును 1798—1807లో దత్తస్వీకారము చేసుకొన్నాడు ... రంగమ్మలతో ...

లార్డు క్లైవు సన్మానము

1804లో సంభవించిన ఘోర మహామ్మారి బారినుండి ప్రజలను కాపాడుటకు బ్రిటిష్‌పాలకుల టీకాల ఉద్యమమునకు ప్రోత్సాహమిచ్చిన కారణంగా, అనాటి మద్రాస్ గవర్నరు లార్డు క్లైవు స్వయముగా నాయని నాహ్వానించి, 500 తులములవెండిపళ్లరము, పాన్‌దాన్, అత్తరుదాన్, పన్నీరుదాన్‌లను బహూకరించి, సత్కరించారు (ఈ వస్తువులు యిప్పటికి నున్నవి).

పండిత, కవి సమ్మేళనము

శ్రీ నాయుడు శ్రీ కృష్ణరాయల వలె కవి, పండితమిత్రుడై, ఆప్తుడై, సహృదయుడై గోష్ఠులు సలుపుతూండేవాడు. ఈయన ఆస్థానములో ములుగు పాపయ్యారాధ్యులు, వక్కెలంక విరూపాక్షకవి, బుచ్చి వెంకట, దిట్టకవి రామచంద్రకవి మొ. ఉండేవారు. "సరస హృదయానురంజనము, వేమనారాధ్యచరిత్ర, దేవీభాగవతము— మొదలగు మహాగ్రంథములు శ్రీ నాయుని ఆస్థానమున ప్రభవించినవి.

శ్రీ వేంకటాద్రినాయుడు జీవితంలో, తాను రాజకార్య నిమగ్నుడయ్యా, మహాభోగి అయ్యుండీన్నీ, అనిత్యమైన ఐహికానందానుభూతిని కోరక, నిత్య విభూతి వైభవ ప్రాప్తికే యెక్కువ ప్రాధాన్యమిచ్చినట్లు స్పష్టంగా, ఆయన సత్కర్మాచరణ చాటుచున్నది. ఆయన చేసిన ధర్మకార్యములు, ప్రజాహితకార్యక్రమములు, ఆయనలో పారమార్థిక చింతనాసక్తిని, ఆస్తిక్యబుద్ధిని చాటుచున్నవి. ఆముష్మిక సుఖాకాంక్షితో ఆయన చేసిన కొన్ని కార్యక్రమములు:

సువర్ణ గోగర్భ ప్రవేశము: మయూర వాహనము

గోగర్భ ప్రవేశము మోక్ష సామ్రాజ్య ప్రాప్తిహేతువు అనే న్యాయమునుసనుసరించి, 1797 ఫిబ్రవరిలో ఆయన సామంతుల సమక్షములో స్వర్ణగోవును తయారు చేయించి సకుటుంబముగా వందు ప్రవేశించి, ఆ స్వర్ణమయగోవును బ్రాహ్మణోత్తములకు దానం చేశాడు. అదే సందర్భంలో ఒక ధర్మ నిర్ణయాన్ని కోరిన హరిజనుల వాదాన్ని అంగీకరించి, ఆ గోవు విలువగల ద్రవ్యాన్ని హరిజనులకు పంచి యిచ్చారు.

మయూర వాహన యోగము మరణ బాధా విముక్త హేతువనే విశ్వాసంతో, తాను మయూర వాహనమునధిష్ఠించి, అమరావతి నగర వీధులలో ఊరేగినాడు. పూర్వం కుమారస్వామి మయూర వాహనుడై ప్రపంచమును చుట్టుముట్టి, పుణ్యఫలం పొందినట్లు ఐతిహ్యము కలదు.

ధర్మకార్యములు

అమరావతి పట్టణములోనూ, మంగళగిరిలోనూ శ్రీ నాయుడు అత్యద్భుతమైన, ఆలయ గోపుర, ప్రాకార నిర్మాణం చేయించి, వాటికి బంగారు పూత పెట్టించినాడు. సుప్రసిద్ధమైన మంగళగిరిలో గాలిగోపురము ఈయనదే. ఇంతేకాక, అమరావతికి సమీపంలో వైకుంఠపురమును నిర్మించి అచట వేంకటేశ్వరాలయమును కట్టించారు. చేబ్రోలులో శిథిలమైయున్న ఆలయములను పునఃప్రతిష్ఠ చేసి, పాపనాశనులోని చతుర్ముఖ బ్రహ్మ విగ్రహమును చేబ్రోలులో ప్రతిష్ఠ చేసి, పలుమాన్యములను మంజూరు చేశారు. ఇవికాక గుంటూరు, కృష్ణా, గోదావరి మండలములలోని ... అల్లూరు, ... చల్లపల్లి, ... తాళ్ళూరు, ... మల్లాది, అగ్రహారం, అత్తలూరు, తుళ్లూరు మొదలగు పనేక గ్రామములలోని శివ, కేశవదేవాలయములను పునర్నిర్మించి, మాన్యములిచ్చి, అగ్రహారము లిచ్చినారు. ఇటా నాయుడు 108 దేవాలయములను పునరుద్ధరించి ధన్యజీవియైనాడు. ఎన్నో గ్రామములను క్రొత్తగా నిర్మించినారు. 100 కి పైగా అగ్రహారములను బ్రాహ్మణోత్తములకు దానం చేశారు.

అమరావతిలో 108 శివలింగములను ఒకే ముహూర్తములో ప్రతిష్ఠించి, తనకు గల శివభక్తితత్వాన్ని ప్రదర్శించారు. అలాగే విష్ణుపంచాయతనములను క్రొత్తగా నిర్మాణము చేసి, శివ—కేశవ తాదాత్మ్యతను నిరూపించుకొన్నారు. అంతటితో నాయని ధర్మ కార్యాచరణ కాంక్ష తగ్గలేదు. ఆయన దృష్టి పొన్నూరు శ్రీ భావనారాయణస్వామిపై ప్రసరించింది. శ్రీ సాక్షి భావనారాయణగారి చరిత్ర ప్రసిద్ధి నిగన్న శ్రీ స్వామి ఆలయమును తనదిగా చేసుకొనవలయుననే ఆకాంక్ష ఆయనలో ప్రస్ఫుటమైనది ఈదేవాలయ సంపాదనలో నాయనికి పనేక చిక్కులెదురైనవి. ఇది రాచూరు జమీందారులు రాజా మాణిక్యారావు వంశీకులది. నేడు శ్రీ వేంకటాద్రి నాయుడు కీర్తికి జయపతాకగా, వాసిరెడ్డి వంశమునకు మణిభూషగా, నాయని అద్వైత సిద్ధాంతమునకు నిర్ణయముగా, పొన్నూరు దేవస్థానము విరాజిల్లుతున్నది. దీని సంపాదనలో నాయనికి గల అనురక్తి, భక్తి ప్రపత్తులు అజరామరములు.

పొన్నూరు దేవస్థానము

క్రీ.శ. 1109 కుళోత్తుంగ చోళదేవుని శాసనము ననుసరించి, అవుకు సీమాధిపతి (అకివీడు)నంద్యాల వారపరాజు ఈ పొన్నూరు ఆలయమును నిర్మించారు 1270 లో గోడ గోపాలదాను కొంతమాన్యం యిచ్చినాడు. తరువాత 1393లో అక్కనపల్లి భావన్న కొంత, 1416లో కూచిపూడి అనపోతనాయుడు కొంత, 1437శా.శలో కందన రామరాజయ్యదేవ మహారాజు కొంత తోట, 1555లో గుంటుపల్లి ముత్తరాజయ్య కొంతభూమిని ఈ ఆలయమునకు సమర్పించారు. తరువాత రాచూరు జమీందారులు శ్రీ రాజా మాణిక్యారావు, జగ్గన్నా రావుగార్లు ప్రాకారాదులు కట్టించారు. 1772 నిత్యనైమిత్తికైంకర్యముల నిమిత్తం 12½ కుచ్చెళ్ళ భూమి యిచ్చారు. వారి అనంతరం రాజా భావయ్యరాయణంగారి వలన శ్రీ వేంకటాద్రినాయుడు శ్రీ భావదేవుని ఆలయాన్ని విక్రయాన్ని పొందారు. (1804).

వాసిరెడ్డి వారి పాలనతో శ్రీ భావనారాయణ దేవస్థానం దినదినాభివృద్ధి గాంచ సాగినది. హరిహర ప్రసాదుగారి హయాము వరకు దేవస్థానము రంగరంగ వైభవములతో నలరారినది. ఇప్పుడు ఈ దేవాలయ పాలనలో ఒక ప్రాచ్య భాషాకళాశాల, ఒక ఉన్నత పాఠశాల, ఒక గ్రంథాలయము నెలకొల్పబడి నడుచుచున్నవి. ప్రతి సంవత్సరము వైశాఖ మాసములో బ్రహ్మోత్సవములు జరుప బడతాయి.

1935 సం.లో నాటి ధర్మకర్తలు శ్రీ హరిహర ప్రసాద్‌వారి తోడియల్లుడు ... అనంతపద్మనాభ చౌదరిగారు మేనేజరుగానియమింపబడిన నాటినుండి, ఈ ఆలయ ప్రాభవము వెల్లివిరిసినది. ఆదాయము పెరిగినది. తూర్పు వైపున శ్రీ వేంకటాద్రినాయని జయపతాక యన చంద్రగోపురము తయారగుచున్నది.

18, 19 శతాబ్దాలలో పుట్టి, అద్వైతిగా, మహారాజుగా, ధార్మికుడుగా, భక్తుడుగా, వీరుడుగా తన జీవితమును వివిధరంగములలో ప్రదర్శించి, ప్రఖ్యాతి గొన్న శ్రీ రాజా వేంకటాద్రినాయుడు అజరుడు, అమరుడు, ధన్యజీవి. ఓం. శం.

— అ. రామకృష్ణమూర్తి.

ఆహారోత్పత్తి సాధనకు కృషి

శ్రీ స్వరణ్‌సింగ్ విజ్ఞప్తి

లక్నో, జనవరి 16:— వ్యవసాయిక కార్యక్రమాలను శీఘ్రగతిని అమలుజరిపి ఆహారోత్పత్తిని వెంటనే పెంపొందించ వలసిన అవశ్యకతను కేంద్ర ఆహార, వ్యవసాయశాఖా మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నొక్కి వక్కాణించారు.

1960—61 సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తిలో నూటికి 23 వంతులు అత్యధిక పెంపుదలకు సాధించినందులకు ఉత్తరప్రదేశ్‌ను అభినందించి, బహూకరించుటకు ఏర్పాటు చేయబడిన సభలో మాట్లాడుతూ ఆహారమంత్రి పై విధంగా అన్నారు.

శ్రీ స్వరణ్‌సింగ్ తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు: "గత పాలు వ్యావసాయికోత్పత్తి చాలా అసంతృప్తికరంగా వుంది. ఇందుకు ప్రకృతి వైపరీత్యాలు చాలవరకు కారణమన్నమాట నిజమే. కాని యిందులో మన లోపం కూడ కొంత ఉన్నదని మనం అంగీకరించక తప్పదు.

నీటిపారుదల సౌకర్యాల వినియోగం, ఎరువుల సంపకం, సస్యరక్షణ, క్షేత్ర, జల సంపద్వినియోగం మున్నగు ప్రముఖ రంగాలలో లోట్లు, లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వాలు తమంత తామే బాహాటంగా ఒప్పుకుంటున్నాయి. లక్ష్యసాధనకు అనేక ఇబ్బందులు వున్నమాట వాస్తవం. వచ్చే సంవత్సరాలలో గతంలో వచ్చిన లోటును పూరించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా యోచిస్తున్నవి.

ఆహారోత్పత్తి కార్యక్రమాలను సమర్థంగా అమలు జరిపేందుకు మునుముందు మరింత శ్రద్ధా భక్తులతో, మెలకువతో వ్యవహరించాలి. వ్యవసాయోత్పత్తికి సంబంధించిన అధికారిక, అనధికార సంస్థలు రెండూ పరస్పరం సహకార ప్రతిపత్తులతో సామరస్యాలతో మెలగడం నేర్చుకోవాలి. వివిధ శాఖలమధ్య ఇతోధికంగా సమన్వయం కుదరాలి.

వ్యవసాయ కేంద్రాలకు కావలసిన ఉత్పత్తి సాధనాలను పుష్కలంగా అందించడమే కాక, వ్యవసాయ రంగంలో అమలులోకి వచ్చిన క్రొత్త పద్ధతులను అనుసరించడం వల్ల వచ్చే లాభ ప్రయోజనాలను గురించి రైతులకు నచ్చచెప్పాలి.

అత్యధిక విస్తీర్ణం భూమి సాగులోగల ఉత్తరప్రదేశ్ అనుదినం పెరుగుతున్న జనాభాకు సరిపోయే ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయడమే కాక, అచిరకాలంలో ప్రజలు యీ ఆహార ధాన్యాలను వాడుకొనే విషయంలో సైతం అభివృద్ధి మార్గాలను అవలంబించేటట్లు చూడవలసి వుంటుంది.

తృతీయ ప్రణాళికాంతానికి ఉత్తర ప్రదేశ్‌కు నిర్ణయించిన 70 లక్షల అదనపు ఆహార ధాన్యాలలోను నూటికి 37 వంతులు మాత్రమే సంగ్రహించడం మిగుల శోచనీయం.

లేఖలు

శ్రీశైల దేవస్థానసత్రంలో అసౌకర్యాలు

అర్యా,

శ్రీశైల దేవస్థాన సత్రమునందు దిగు యాత్రికుల యిక్కట్లుదులు విపరీతంగా యున్నవి. ఉదాహరణకు: దూరప్రాంతములనుండి వచ్చి గదులలో ప్రవేశించునప్పటికి కక్కసు దొడ్డిలో నీటి పంపుగాని, నీరు పోసుకుని వెళ్ళుటకు చిన్న డబ్బాలువంటివిగాని లభ్యముగుట లేదు. స్నానము చేయవలయునప్పుడు పంపుల క్రింద కూర్చొనుట కంటె గత్యంతరము లేదు. పంపులు తక్కువ ఎత్తున ఉండుటవలన అట్టి అవకాశముకూడ లేదు. ఎంతదరకైనా మట్టిముంతకైనా నప్పైచేయమని అడుగగా సత్రపు ఉద్యోగులు నిస్సహాయుల మనుచున్నారు.

ఒక్క మాటలో చెప్పవలెనన్నచో శ్రీశైల దేవస్థాన సత్రములో దిగిన యాత్రికులు తిరుపతి దేవస్థాన సత్రమునకు గదులకొరకు తప్పని సరిగా వెళ్ళవలసివచ్చుచున్నది. అచట వసతులు కలవు. కానీ, గదులు ఖాళీలుండవు.

ప్రతి గదియందును చిన్న డబ్బాలనైన నభ్యుంచుట, వంట చేసుకొనుటకు పాత్రసామగ్రినిస్సైన చేయుట, ... అందు రమ్ముంలో నీరు యుండునట్లు చూచుట తమ విద్యుక్తధర్మమని ప్రభుత్వమువారు గుర్తించగలరనియు, పై యిబ్బందులకు గురి అగుచున్న యాత్రికుల బాధ ... రనియు కోరుచున్నాను.

కారంచేటి విశ్వనాథం,
దేవరపల్లి, వయా పరచూరు
గుంటూరుజిల్లా.

ఏటూరునాగారం—బూర్గంపాడు ప్రాంతంపై ప్రభుత్వం శీతకన్ను

అర్యా,

వరంగల్ జిల్లా ఏటూరునాగారంనుండి ఖమ్మంజిల్లా బూర్గంపాడు వరకు 70 మైళ్ళు ప్రాంతం వెనుకబడినది. ఇది ఏవిధంగాను అభివృద్ధి చెందని ప్రాంతం.

రెండవ ప్రణాళికలో యీ రోడ్డు ఎస్టిమేటు వేయబడి చేయబడినది. ఇంతవరకు 10 మైళ్ళు మాత్రం (యీ ప్రక్క అయిదు—ఆ ప్రక్క అయిదు మైళ్ళు రోడ్డు) వేయబడినది. ఇంకనూ 60 మైళ్ళ రోడ్డు (వంతెనలు) పూర్తికావాలి.

ఈ ప్రాంతం గోదావరి నదీతీరం, సారవంతమయిన భూమి. ఇక్కడ అన్ని పైరులు, పంటలు వర్జీనియాపొగాకు పండుచున్నవి. అంతేకాదు చాలా చోట్ల ప్రకృతిసిద్ధమైన నీటివనరులు వున్నవి ఈ వీటిని రైతులు వుపయోగించే అవకాశం కలుగజేయవలసివున్నది.

ప్రాంతంలో డాక్టరులు లేని ఆరోగ్య కేంద్రం పినపాకలో వున్నది.

ఈ ప్రాంతంలోని పంటలు కొత్తగూడెం లేదా వరంగల్ (70మైళ్ళ, ఎగువని) వెయ్యాలి. ఇందుకు బస్సుకు 5 రూపాయలు బాడుగ చెల్లించాలి అయిదవ రోజుకు మార్కెట్టుకు చేరుతున్నది.

ఈ ప్రాంతంలో లక్ష జనాభా గలదు. నూటికి 30 మంది గిరిజను లున్నారు. పశువృద్ధి వున్నది. సాలీనా 40 అంగుళాలు వర్షపాతం వుంటుంది. ఇక్కడ ఇనుపరాయి, సున్నపురాయి దొరకగలదు. ప్రకృతిసిద్ధంగా వున్న వనరుకు ప్రభుత్వం శ్రద్ధ వహించనందువ ఈ యేరియా అట్టడుగున పడి వున్నది.

జిల్లా అధికారిగాని, మంత్రులుగాని చూడని ప్రాంతం (రాష్ట్రంలో) యిది ఒక్కటేనేమో! ముఖ్యమంత్రి ఈ ప్రాంతం ఒక్కసారి దర్శించినచో ప్రజలకష్టాలు తెలియగలవు.!

వి. జి. కె. చౌదరి, మల్లవరం.

రిటైర్డు టీచర్ల సమస్య

అర్యా,

కాలనిర్ణయం లేకుండా రిటైర్డు ఉపాధ్యాయులకు పెన్షన్ సౌకర్యం వర్తింపచేయాలనే ఉపాధ్యాయుల తీర్మానం ప్రభుత్వం నిరాకరించి నట్లు వింటున్నాము. ఉపాధ్యాయవృత్తి చాల పవిత్రమయిందని, గౌరవనీయమయినదని శ్లాఘిస్తూ ఆవృత్తినుండి విరమించాక వారికి జీవనాధారం చూపక భిక్షమెత్తుకొని బ్రతకండని విడిచిపెట్టడమేగాదు, ఉపయోగంలేని వీరు ఎంతత్వరగా చస్తే అంత మంచిదన్నట్లుగ రిటైరై మూడు నాలుగేండ్ల కాలం జరిగిన గాని యింకను వీరిలో కొందరికి శాంక్షనుగాని యింక్రిమెంట్లుగాని, యివ్వబడని గ్రాట్యుటీ పూర్తిగా యివ్వని ప్రావిడెంటుఫండు బాకీ సొమ్ములు యింకా వారికి ముట్ట చెప్పవలసినది యివ్వడంలేదు. వీటికై ఎన్నిసార్లు వ్రాసుకున్నా విచారించేవారు లేరు. ఈ జాప్యం లంచాలు యివ్వనందుననే జరుగుతున్నదా? లంచాలు యివ్వడం నేరమంటారు. ఇవ్వకపోతే జరిగే ఈ జాప్యాన్ని ఎవరూ పట్టించుకోరు. రిటైర్డు టీచర్లను యిట్లాంటి బాధలకు గురిచేయడం ధర్మమా?

ఈ రిటైర్డు వృద్ధ ఉపాధ్యాయులఎడల్ల, ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సోషలిజమే లక్ష్యమంటున్న ప్రభుత్వానికి న్యాయంగాదు. వీరి సమస్యను తిరిగి ఆలోచించి, వీరి భవిష్యత్తుకు ఆధారం చూపించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాము.

లోలభట్టు సీతారామరాజు,
(రాపోలు తాలూకా రిటైర్డు టీచర్లు సంఘ కార్యదర్శి)

శ్రీ ఏకా ఆంజనేయులు కాంస్యవిగ్రహం

అర్యా,

శ్రీ ఏకా ఆంజనేయులుగారు భోగి, త్యాగి, నిరాడంబరయోగి, కళాభిమాని, పరోపకారపరుడు, దేశభక్తుడు వీరి స్మారక చిహ్నంగా కంచువిగ్రహం, కళామందిరం నిర్మించదగునని గుంటూరు పురవాసులను ప్రార్థిస్తున్నాను.

పురిపాటి వెంకటేశ్వర్లు, (తెనాలి)



అమ్మమ్మా! సాయంత్రం తీవ్రంగ్‌వాలీ...

డిసెంబరు, జనవరి మాసాల్లో, హైదరాబాదు నగరంమీద అంతులేకుండాగాలిపటాలు ఎగురుతూ వుంటాయి. ప్రతి వీధిన ఒక పతంగుల దుకాణం వెలుస్తుంది. మూడు పైసలు మొదలు రూపాయి వరకూ వాటి ఖరీదు వుంటుంది. ఇంచుమించుగా ప్రతి పిల్లవాడిచేతులో ఒక గాలిపటం ఉంటుంది.

గాలిపటాలు వున్నంతకాలం పిల్లలు డబ్బులిస్తే ఏమీ కొనుక్కోలేరు వాటికోసం పరుగెత్తటం తప్ప. అసలు రోజూబిస్కట్ల కోసం, బిళ్ళలకోసం ఏడ్చేవాళ్ళు వాటిని అడగరు. "నా కేమీ వద్దు గాని ఒక్క గాలిపటం కొనిపెట్టవే అమ్మ" అని పిల్లలు బ్రతిమాలడం వింటూవుంటాం.

"ఒరేయ్ బాబూ! కొంచెం సేపు చదువుకోరా" అంటే "ఇప్పుడు చదువుకుంటే సాయంత్రం గాలిపటం ఎగురవేసుకోనిస్తావా?" అని బేరపెడుతూ వుంటారు. మొత్తం గాలిపటం స్మరణ పిల్లలు వదల రీ రెండునెలలూ.

పిళ్ళూ, వాళ్ళూ అనకుండా అందరూ ఎగురవేస్తారు. చిన్నలు, పెద్దలు అనే తారతమ్యం కూడ లేదు. ఆదివారం మధ్యాహ్నం ఒక ఆఫీసరుగారు మేడపై భాగం నుంచి గాలిపటం ఎగరవేసి, దానివంకచూస్తూ తనలోతనే నవ్వుకుంటూ వుంటాడు. కాలేజీ విద్యార్థి అంతే. రిక్షావాలా కొంచెంసేపు రిక్షాను చెట్టుక్రింద వదలి ప్రక్కనున్న మైదానంలో పతంగులను ఎగురవేసి, పల్టీలు కొట్టించి, పకపకలాడుతూ వుంటాడు. ఇలా ఎన్నెన్ని దృశ్యాలో కనిపిస్తాయి ప్రతినిత్యం—

పిల్లలు నిద్రల్లోకూడా 'పతంగ్' 'డీల్ వదులు' 'పోతోంది పైకి'...'బెలూన్ పూచ్‌కాట్' అని కలవరిస్తూ ఉంటారు. ఆకాశమంతా పతంగుల మయమై కనిపిస్తుంది వారికి. మొన్న ఒక ముసలమ్మ మనవణ్ణి పిలిచి "ఒరే! బాబూ! కొంచెం వీపు గోకుతావురా!" అంటే అతగాడు "సాయంత్రం తీవ్రంగ్‌వాలీ" అన్నాడు. "అలా గేరా బాబూ... కొంచెం గోకరా... చేతికి అందడంలేదు" అని ఆవిడ బ్రతిమాలుకొంటోంది.

తర్వాత తెలిసింది "తీవ్రంగ్‌వాలీ" అంటే మూడు రంగులుగల గాలిపటం అని. గాలిపటాలకు ఇక్కడ అనేక పేర్లున్నాయి. తీవ్రంగ్‌వాలీ, చార్‌రంగ్‌వాలీ, దొరగానాలీ... ఇత్యాదులు రంగుల్ని బట్టి వచ్చినాయి. వీటిపేర్లు తెలుసుకున్నతరువాత — వీటిని అక్కడక్కడ ఎలా ఉపయోగిస్తూ వుంటారో తెలుసుకునే అవకాశం వచ్చింది. కోఠి బస్సుస్టాండులో ఒక యువకుడుంటున్నాడు. "అహహ! తీవ్రంగ్‌వాలి" అని. ఇంతలో ఒక అమ్మాయి బస్సులో ఎక్కేసింది. వెంటనే ఆయన అన్నాడు "తీవ్రంగ్‌వాలీ నెంబరు సెవెన్‌లో పోయిందిరా" అని. గాలిపటాలమీదపెట్టి యిలా హాస్యాలు చేయడానికి బోలెడంత అవకాశం చిక్కుతుం దీ రోజుల్లో.

అదుగో చూడరా.. ఆంకేదార్. డోరేదార్..

రంగులనుబట్టే కాకుండా గాలిపటాలకు పేర్లు చాలా వున్నాయి. ఏచిస్, చౌకసీ, గిలేర్, చాంద్ పడగా, ఆంకేదార్, డోరేదార్ మొదలైనవి ఎక్కువగా వాడబడుతూ వుంటాయి. అంతేకాదు ఈ సమయంలో వాటిని విరివిగా హాస్యానికి ఉపయోగిస్తూ ఉంటారు. మొన్న ఎగ్జిబిషన్‌లో ఒక యువకుడు భార్యను వెంట వేసుకుని నడిచిపోతున్నాడు. వాళ్ళనుచూచి వెనుకనుంచి "ఆంకేదార్, డోరేదార్‌లు ఎలా ఎగిరిపోతున్నాయో చూడండి" అని నవ్వడం ప్రారంభించారు. ఒకరిద్దరు నిజమనుకొని ఆకాశంవంక చూచారు. తక్కినవారు నోళ్ళకు జేబురుమాళ్ళు అడ్డంపెట్టుకుని నవ్వడం సాగించారు.

చౌకసీ రకం గాలిపటం అతి తేలిగ్గా పైకి ఎగురుతుంది. అందంగా కనుపిస్తుంది కూడా! అందువల్ల చౌకసీ అనే పేరు చాలా చలాకీగా ఉపయోగిస్తూ వుంటారు. ... ఒక ముసలావిడ ఎక్కడికో వెళ్ళాలని రిక్షా దగ్గరకువచ్చి బేరమాడటం ప్రారంభించింది. బేరం కుదరలేదు. ఆవిడ వెళ్ళిపోతున్నది. ఇంతలోమరో రిక్షా దారుడు వచ్చాడు. అతనితో వెనుకటిఅతడు చెపుతున్నాడు: "విద్యానగర్‌కు చార్ అణా బోలే! ఇస్ లియే డీఫో తాతిహై 'చౌకసీ' అంటున్నాడు. రెండోవాడు చౌకసి క్యా! చాంద్ పడగ" అని నవ్వడం ప్రారంభించాడు.

గాలిపటాల దారం చుట్టేందుకు పంటి లాటిది ఒకటి ఉంటుంది. వీటిలో మళ్ళీ చాలా పైజు అంటాయి. పిల్లలకు ఆశ తీరక ఎంతెంతో దారం చుటుతూ వుంటారు. ఆకాశందాకా పోవాలి పతంగ్ అని. ఉబలాటపడుతూవుంటారు. దారాల్లో మళ్ళీకొన్ని రంగులవి వుంటాయి.... రంగులదారాలంటే సరదా. ఈ దారాలు చుట్టే పంటెల్ని చరఖ్ అంటారు.

పాపం! చరఖ్‌నిండా దారం ఉంది!

చరఖ్‌ను నిత్యజీవితంలోకూడా అనేక విధాలుగా వాడవచ్చు... సరుకులేని మనిషి అనడానికి ఖాళీచరఖ్ అనవచ్చు. ఆశఎక్కువుండి అవకాశాలు తక్కువవున్న జీవిని "ఉరికితే ఏం లాభం? చరఖ్‌లో దారంలేదు" అనవచ్చు. అనవసరంగా తక్కువ విషయాలకు ఎక్కువ ఖర్చుపెడుతున్నాడని చెప్పడానికి "గువ్వంత గాలిపటానికి కుంచమంత చరఖ్ దేనికి" అనడం కూడా బాగానే వుంటుంది. బాగా చదువుకొని ఉద్యోగంలేక నిరుద్యోగంగా పడివున్న వాళ్ళను... "పాపం! చరఖ్ నిండా దారం ఉంది. పతంగ్ లేక అలా పడివుంది అంటూ వుంటారు.

లేనిపోని హైహాశంతా ఇంట్లోనే చూపించేవుంగవాళ్ళుంటారు. వాళ్ళను గురించి చెపుతూ, "ఆ ఎగరేసేగాలిపటాలు బైటఎగరెయ్యకూడదూ వంటింట్లో, సావిట్లో ఎగరేస్తే ఏం లాభం? అనడం కద్దు.

"బైట ఎగరెయ్యడానికి దారమేది? ఇంట్లో అయితే చెయ్యో దారం ... వారే గాలి ... పైగా ఇంట్లో అయితే వేరే పతంగ్ లుండవు ... అడ్డాయి లుండవు" అని దానికి సమాధానం చెప్పడం కూడ కద్దు.

చక్కటి అవకాశాలుండి సంసారాన్ని సరిగా దిద్దుకోలేక, హాయిగా జీవించలేక, అవస్థ పడేవారిని గురించిన ప్రస్తావన వచ్చినప్పుడు "అన్ని వసతులూ ఉన్నాయి. పటం మంచిదే. దారం మంచిదే కాని, సమయం తెలియకుండా ఎగరేస్తాడు...." గాలివానలో గాలిపటా లెగురుతాయా? ఉన్నది కాస్తా నాని మన్నులో పడుతుందిగాని" అంటూ వుంటారు.

ఊడిగిన గాలిపటం ఎగురుతుందా?

గాలిపటాన్ని వేదాంత పరిభాషలో కూడా వాడుతూ వుంటారు. "ఏ గాలికి పడితే ఆ గాలికి ఎగిరే రంగుల గాలిపటంకాదు నా జీవితం" అన్నాడు చింతామణిలో బిల్వమంగళుడు. ఆవిడ చెలిమి సంపాదించకముందు.

చెడిపోయిన జీవితం తిరిగి బాగుపడుతుందా? అని చెప్పడానికి 'పునర్జన్మ' సినిమాలో చిరిగిపోయి ఒక చెట్టుమీద పడ్డ గాలిపటాన్ని చూపించి, "చిరిగిపోయినగాలిపటం మళ్ళీ ఎగురుతుందా?" అని ఒకామె ఎత్తిపాడుతున్నది (ప్రక్కనున్న ఆవిణ్ణి).

ఈ సమయంలో ఏ చెట్టుమీద పడితే ఆ చెట్టుమీద, గోడలమీద, టెలిగ్రాఫ్ తీగలమీద ఎన్నెన్నో చిరిగిన గాలిపటాలు వ్రేలాడుతూ వుంటాయి. ... శిథిల హృదయాలులాగా ... కొందరు ఖాసాల చివర ముళ్ళకంచెలు కట్టి వాటితో పడిపోయిన పటాల్ని తీయడానికి అటూ ఇటూ పరుగెత్తుతూ వుంటారు సంఘోద్ధారకుల్లాగా. కాని, ఏ కొద్దివాటిని మాత్రమే తియ్యకలుగుతారు. తక్కినవి ఆ రాపిడికి జల్లెడలై పోతూ వుంటాయి. ఇలా పతంగులను తీయడాన్ని ఇక్కడ లూట్‌లేనా అంటారు.

పతంగులతో పందాలు వేస్తుంటారు. ఒకటి వెళ్ళి మరోదాన్ని తెగగొట్టే రావాలి. అందుకుదారానికి గాజుముక్కలు మెత్తగామారి అది పిండిలో కలిపి రాస్తారు. దాన్ని 'మాంజా' అంటారు. "మాంజా" దారాలు ప్రత్యేకం అమ్ముతారు. వాటి పదునుబట్టే పందాల్లో విజయాలు సాధిస్తున్నారు.

ఈ మాంజా గాలిపటానికి దగ్గరగానుంటుంది. సామాన్యంగా కొందరు దారం మధ్యలో రాస్తారు. అవతలవాళ్ళకు తెలియకుండా ఆ దారాన్ని దగ్గరకు పోనిచ్చి దూసి పారెయ్యవచ్చునని. ఈ మాంజాలలో అనేకరకా లున్నాయి. గందన్, డూబ్‌మారీ, పీలీసఫెద్, లాల్ — అని —

పిల్లలు వీటి నన్నిటినీ తలోరోజు సంపాదిస్తూ వుంటారు. "ఇవ్వాళ నాదగ్గర డూబ్‌మారీ వుంది— పందానికి సవాల్" అంటూ బయలుదేరుతూ ఉంటారు. "సి సందన్, నా పీలీ" సంఠం అంటూ కొందరు బయలుదేరతారు. ఈ పందాలలో గెలిచిన పిల్లల సంతోషం వర్ణించడానికి వీల్లేదు.

"కాట్ — కాట్" అని ఎగిరి గంతులువేస్తూ వస్తూ వుంటారు వీధుల్లో. ఓడినవాళ్ళలో పౌరుషంఎక్కువై మళ్ళీ పతంగ్‌కోసం, మాంజా కోసం పరుగెత్తుతుంటారు.

సాయంత్రం అయ్యేసరికి "ఇవాళ ఆరు కాట్‌లు, ఏడుకాట్లు" అని చెప్పుకొని ఆనందపడుతూ వుంటారు. ఈ పతంగుల పరిభాష మరికొంత ఉంది.

—దావూరు

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు

23 దేశాలలో చైనాచే పోటీ సంస్థల స్థాపన

లండన్, జనవరి 17.— అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలపై చైనా సాగిస్తున్న ప్రయత్నాలు కొంతవరకు నెరవేరుతున్నవని, ఇప్పటికి 23 దేశాలలో పెకింగ్‌కు అనుకూలమైన పార్టీలు ఏర్పడినవని 'డెయిలీ టెలిగ్రాఫ్' పత్రిక జరిపిన సర్వేలో వెల్లడయింది.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చైనా పలుకుబడి క్రమంగా పెరుగుతున్న సూచనలు కానవస్తున్నాయి. పెకింగ్‌కు అనుకూలంగా పోటీ పార్టీలు ఏర్పడిన దేశాలు అన్ని కమ్యూనిస్టు దేశాలు కాదు. పెకింగ్ ప్రయత్నాలను నిరోధించడానికి రష్యా, దాని మిత్ర రాజ్యాలు తీవ్ర ప్రయత్నాలు సాగించే అవకాశం వుంది.

ఇటీవల పోలెండు నాయకుడు గోముల్కా, తూర్పు జర్మనీ నాయకుడు ఉల్‌బ్రిక్‌తో కృశ్చేవ్ ఆకస్మిక సంభాషణలు సాగించడంలో అంతరార్థ మిదేనని పరిశీలకులు భావిస్తున్నారు.

క్యూబా ప్రధాని క్యాస్ట్రో హఠాత్తుగా మాస్కోకు రావడంలో అంతరార్థ మిదేనని అందరు వూహిస్తున్నారు.

పశ్చిమ యూరప్ దేశాలలో కూడా చైనా తన ప్రయత్నాలను విరమించలేదు. ఇటీవల స్పెయిన్ కమ్యూనిస్టు పార్టీలో కూడా పెకింగ్ చీలికలను సృష్టించ గలిగింది.

ప్రపంచ మంతటా వున్న 72 కమ్యూనిస్టు పార్టీలలోను మూడవ వంతు పార్టీలలో చైనా పోటీ సంస్థలను సృష్టించ గలిగింది. కొన్ని పార్టీలకు చైనా ఆర్థికసహాయాన్ని అందజేసింది.

ఆఫ్రికన్ దేశాలలో చౌ ఎన్—లై పర్యటన ఫలితంగా చైనా మరింత పుంజుకొని పనిచేయగలదు. జాంజిబార్ వంటి దేశాలలో చైనాకు అనుకూలంగా వున్న నాయకులు అధికారంలోకి వచ్చారు. చాల సంవత్సరాలుగా చైనాకు పలుకుబడిని అనేక దేశాలలో వ్యాప్తం చేయడానికి ప్రయత్నిస్తూ ఉంది. (నాఫెన్)

అసెంబ్లీ ఉపఎన్నికలకు నామినేషన్లు

వాయల్పాడులో

హైదరాబాద్, జనవరి 17:— చిత్తూరు జిల్లా వాయల్పాడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జరిగే ఉప ఎన్నిక సందర్భంగా నలుగురు నామినేషనులను దాఖలు చేశారు. ఒక కాంగ్రెసు అభ్యర్థి, ఒక కాంగ్రెసు డమ్మీ అభ్యర్థి, ఒక కమ్యూనిస్టు అభ్యర్థి, ఒక స్వతంత్రపార్టీ అభ్యర్థి వీరిలో ఉన్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ కృష్ణారెడ్డి, శ్రీ సి. హెచ్. రెడ్డప్ప, శ్రీ ఆర్. వెంకటాద్రి నాయుడు.

కల్వకుర్తిలో

మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి నుంచి పోటీచేయడానికి అయిదుగురు నామినేషనులు దాఖలుచేశారు. శ్రీమతి శాంతాబాయ్ (కాం.), శ్రీమతి ప్రమీలాబాయ్ (కాం—డమ్మీ), శ్రీ మన్‌పాల్‌రెడ్డి (కమ్యూ), శ్రీ కె. ఇమామ్‌ఖాన్ (ఇండి), శ్రీ మల్లయ్య (ఇండి). నామినేషనులు దాఖలుచేయడానికి ఈరోజే ఆఖరురోజు.

కంకిపాడులో

విజయవాడ, జనవరి 17:— కంకిపాడు నియోజకవర్గంనుంచి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరుగుతున్న ఉపఎన్నికలో నామినేషన్లు దాఖలు చేయడానికి నేడు ఆఖరురోజు.

నేడు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ తన నామినేషన్ దాఖలుచేశారు. వీరినామినేషన్‌తో కలుపుకుని ఇంతవరకు మొత్తం 8 మంది అభ్యర్థులు ఈ ఉపఎన్నికలో పోటీచేయడానికి తమ నామినేషన్లను దాఖలు చేశారు.

చైనా ఆర్థిక విధానంలో మార్పురాగల సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి)

లండన్, జనవరి 17:— చైనా తన ఆర్థిక విధానాన్నిమార్చుకునే సూచనలు కనుపిస్తున్నవని ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నాయి. 1959 లో పెడివాద ధోరణిలో ఆర్థిక పథకాలను అమలు జరిపినప్పుడు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించిన, చెన్‌యున్‌కు పెకింగ్‌లో ప్రాధాన్యం యివ్వడంవల్ల పరిశీలకులు పై విధంగా వూహిస్తున్నారు.

చెన్‌యున్ ప్రస్తుతం డిప్యూటీ ప్రధాని. ఆఫ్రికాలో చౌఎన్—లై పర్యటిస్తున్నందున చెన్‌యున్ ప్రధాని పదవిని తాత్కాలికంగా నిర్వహిస్తున్నారు.

1959 లో చైనా తొందరపడి ఆర్థిక రంగంలో ఇతర దేశాలను మించిపోగలమనే ధీమాతో, పెడివాద ధోరణిలో వ్యవహరించింది. చెన్‌యున్ ఈ విధానాలను ఆ సమయంలో వ్యతిరేకించాడు. ఫలితంగా తాత్కాలికంగా పెకింగ్ అగ్రనాయకుల ఆగ్రహానికి గురిఅయ్యాడు.

కాని, గత సంవత్సరం నవంబరు నుంచి చెన్‌యున్ దశ మారింది. తిరిగి అతనికి ప్రధాన బాధ్యతలను యివ్వడం జరిగింది. ప్రస్తుతం తాత్కాలికంగా ప్రధాని బాధ్యతలను నిర్వహించడమే ఇందుకు సాక్ష్యం.

ఆర్థిక రంగంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించడంమంచిదని చెన్‌యున్ మొదటినుంచి వాదించారు. చైనా విధానాలను అశాస్త్రీయమైనవని సోవియట్ యూనియన్ అపహాస్యం చేసిందని చెన్‌యున్ బాహాటంగా పేర్కొన్నారు.

చైనా ప్రజా ప్రతినిధుల సభలో చెన్‌యున్ వాదాన్ని చాలామంది బలపరిచారు.

పెకింగ్, షాంగై, నగరాలలో జపాన్ ఏర్పాటు చేసిన పారిశ్రామిక ప్రదర్శనలను చెన్‌యున్ ప్రత్యేకంగా ఉదహరించాడు. చెన్‌యున్ ప్రకటన అనంతరం, జపాన్ పారిశ్రామిక ప్రదర్శనలోని వస్తువులను చైనీస్ అధికారులు జాగ్రత్తగా పరిశీలించారు.

రాజమండ్రి పేపరుమిల్లు వ్యవహారంపై ముఖ్యమంత్రి వివరణ

శ్రీ తెన్నేటి విశ్వనాథం కృతజ్ఞత

హైదరాబాద్, జనవరి 17:— వ్యక్తిగత విమర్శలకు దిగడం ఎవరికీ మంచిదికాదనీ, అట్టి విమర్శ అసలు విషయాలను మరుగుపుచ్చుతుందని నే డిక్కడ శ్రీ తెన్నేటి విశ్వనాథం వక్కాణించారు.

రాజమండ్రి పేపర్ మిల్లును ప్రయివేట్ రంగానికి బదిలీచేసే ప్రభుత్వ ప్రతిపాదనను విమర్శించేవారిపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యను వారు విపులీకరించడం బాగున్నదని, ఈ సందర్భంగా తనన్నూ శ్రీ సుందరయ్యను, మరి కొందరిని ఉద్దేశించి అలా అనలేదని ముఖ్యమంత్రి విపులీకరించినందుకు వారికి కృతజ్ఞతను తెలియజేస్తున్నానని ప్రకటించారు.

అయితే, ముఖ్యమంత్రి చేసిన విమర్శ ఏ ఒక శాసనసభ్యుని ఉద్దేశించి చేయబడినా, శాసనసభ్యుని హోదాకు, ప్రతిష్ఠకు భంగకరమైనదేనని, అంటే శాసనసభ ప్రతిష్ఠకే దెబ్బ అని, అనుభవం ఆధారంగా పార్లమెంటరీ సాంప్రదాయం రూపొందించబడుత 'వచ్చిందని పేర్కొన్నారు. వ్యక్తిగతవిమర్శలకు దిగడం ఎవరికీ మంచిదికాదన్నారు.

వారి వాదాన్ని సమర్థించుకునే సందర్భంగా ముఖ్యమంత్రి ఏ సభ్యునిపైనా ఇకముందు వ్యక్తిగత విమర్శకు దిగకుండా ఉండగలరని విశ్వసిస్తున్నానన్నారు.

కలకత్తాలో

(1 వ పేజీ తరువాయి)

కలకత్తాలోని 8 ప్రాంతాలలో 3 ప్రాంతాలను సివిల్ అధికారులకు తిరిగి అప్పగించడానికి నిర్ణయింపబడింది. గార్డెన్‌రీచ్, ఎక్బల్‌పూర్, వాట్‌గంజిలు సైనికుల అజమాయిషీ నుంచి సివిల్ అధికారులు స్వీకరించనున్నారు.

సైనికుల అజమాయిషీలో ఉన్న ప్రాంతాలలో ఎట్టి దుస్సంఘటన జరుగలేదని, శాంతి భద్రతల పరిస్థితి చెప్పుకోతగినంతగా అభివృద్ధి అయినదని, లెఫ్టినెంట్ జనరల్ బ్రూక్స్ అన్నారు.

సైనికులు ఈ ప్రాంతాలనుంచి నిష్క్రమించబోరని, కాని వారు పోలీసుల అజమాయిషీ క్రింద పనిచేస్తారని ఆయన తెలియచేశారు. కర్ఫ్యూకూడా మరికొన్నిగంటలు తగ్గింపబడగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో అకౌంటెంట్ పరారీ

హైదరాబాద్, జనవరి 17:— హైదరాబాద్ జిల్లాకలెక్టర్ కార్యాలయంలో పనిచేసే ఒక అకౌంటెంట్, ప్రభుత్వానికి చెందిన రు. 35,000 లకు పైగా సొమ్ముతో పెలమంచి పరారీలో ఉన్నట్లు తెలియజేయబడింది.

శ్రీ ఆర్. కె. మునిస్వామి, శ్రీ ఆర్. వి. సుబ్బారావుల పర్యవేక్షణక్రింద ఇన్‌స్పెక్టర్ శ్రీ రఘువీర్‌సింగ్ ప్రభృతులు దర్యాప్తు చేస్తున్నారు.



విజయవాడలో శుక్రవారంనాడు స్థానికమున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ ఎన్. ఎమ్. ఖుద్దూస్ రాష్ట్ర హోమ్‌మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్‌కు పౌరసన్మాన పత్రం సమర్పిస్తున్న దృశ్యం

అవినీతి నిర్మూలనకు ప్రభుత్వ యంత్రాంగం

ఇక 3 నెలలలో కఠినచర్యలు తీసికోగలదని కేంద్ర హోం మంత్రి శ్రీ నందా హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 16:— ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేయనున్న అవినీతినిర్మూలన యంత్రాంగం ఇక మూడునెలలో తన కృషిని ప్రారంభించగలదని, కనుక ఈ వ్యవధిలోనే, పారిశ్రామికవేత్తలు తమసంస్థలను చక్కదిద్దుకోవాలని, అటుపిమ్మట అవినీతిచర్యలకు పాల్పడువారిపట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించగలమని కేంద్ర హోంమంత్రి శ్రీ నందా నేడిచ్చట ప్రకటించారు.

అవినీతికి కారణమైన ప్రభుత్వపనులను, జాప్యం చేసే పద్ధతిని పూర్తిగా తొలగించడానికి ప్రభుత్వం అన్నివిధాల ప్రయత్నించగలదని ఆయన తెలియజేశారు.

అఖిలభారత వాణిజ్య పరిశ్రమ మండలి అధ్యక్షుడు శ్రీ భరత్‌రామ్‌నాయకత్వాన పారిశ్రామికవేత్తల ప్రతినిధివర్గం, కేంద్ర హోం మంత్రి శ్రీ నందాను నేడిచ్చట కలుసుకొని, అవినీతి నిర్మూలనకృషిలో తాము శ్రీ నందాకు అన్ని విధాల సహకారమివ్వగలమని తెలియచేసింది.

వాణిజ్యమండలి త్వరలోనే బొంబాయిలో సమావేశమైనప్పుడు ఈకృషికిసంబంధించి స్పష్టమైన పథకాన్ని రూపొందించగలదని, అవినీతి మూల కారణాలను అన్వేషించి, వాటి నిర్మూలన మార్గాలను సూచించగలదని శ్రీ భరత్‌రామ్ తెలియజేశారు.

సమావేశానికి హాజరైనవారిలో ప్రముఖపారిశ్రామిక వేత్తలు శ్రీ జైన్, శ్రీ కె. పి.గోయెంకా అన్నారు.

దేశఆర్థిక వ్యవస్థలో ప్రైవేటు రంగం ఒక భాగంగా అంగీకరించినప్పుడు, దాని అభివృద్ధికి తగు సౌకర్యాలు కలుగజేయడం ప్రభుత్వ కర్తవ్యమని శ్రీ నందా అన్నారు.

కేంద్ర ఉద్యోగ శాఖలలో, వ్యాపారస్థలలో, ఉన్నతపదవులను స్వీకరించినవారిలో అవినీతి సమస్యతో వ్యవహరించడానికి ఏర్పాట్లు చేయబడుతున్నాయని ఆయన వివరించారు.

ఫిర్యాదులను స్వీకరించడానికి, వాటిని పరిశీలించడానికి ప్రతి మంత్రిత్వశాఖలోను తగు ఏర్పాట్లు చేయబడగలవని, దీనికి ప్రత్యేకంగా ఒక ఉద్యోగిని నియమించగలమని, అవినీతి ఏ విధంగా ఎంతవరకు కొనసాగుతున్నదీ పరిశీలించి వాటికారణాలను అన్వేషించి నివారణోపాయాలను సూచించడానికి సమగ్ర పరిశీలన జరుగగలదని ఆయన చెప్పారు.

అవినీతినిర్మూలనకు ప్రభుత్వం రెండు పద్ధతులను అనుసరిస్తుందని, పరిపాలన సంస్కరణలవల్ల, సంస్కారం కలిగించడంవల్ల అవినీతికి సాహసించజాలని పరిస్థితులను కల్పించడమేకాక, అవినీతిచర్యలకు సాహసించినవ్యక్తులు, ఉద్యోగులైనాసరే, ఉన్నతపదవులను ఆక్రమించినవారైనాసరే, ఎట్టిసంకోచంలేకుండా వారిపై కఠినచర్యలు తీసుకోగలమని ఆయన ఎరుకపరిచారు.

అవినీతినిర్మూలన కార్యక్రమాన్ని అమలుపరచడానికి తగిన వాతావరణం కల్పించే లక్ష్యంలో ఇటీవల సాంఘిక సేవాసంస్థల ప్రతినిధులకు సమావేశం ఏర్పాటుచేయబడినదని, సార్థక్యసంఘం నెలకొల్పబడినదని, యంత్రాంగాన్ని రూపొందించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన వివరించారు.

అవినీతి నిరోధక చర్యలను అమలుపరచడం గురించి శ్రీ నందా నేడిచ్చట ఏర్పాటు చేసిన పారిశ్రామికవేత్తల సమావేశంలో కొన్ని అంశాలు అంగీకరింపబడ్డాయి. కంట్రోలుఉన్న వస్తువుల పంపిణీకిసంబంధించి, క్రమంతప్పకుండా దర్యాప్తు జరగాలని పారిశ్రామికవేత్తలు కావించిన సూచనను శ్రీ నందా అంగీకరించారు. ప్రభుత్వ శాఖలలో పనుల నిర్వహణపద్ధతి చక్కబరచాలని, అవసరమైనచోట్ల పరిమితులు ఆంక్షలు సడలించాలని పారిశ్రామికదారులు సూచించారు. దీనికి మంత్రి అంగీకరించారు.

అరుదుగా లభించే వస్తువులను, వాటిని నిజంగా వినియోగించేవారికి సప్లయ్ చేయడానికి, యథార్థవినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేయాలనే సూచనకు మంత్రి సమ్మతించారు.

కావేరిలో పడవ ప్రమాదం

ముగ్గురు పోలీసుఅధికారుల మరణం

కోయంబత్తూరు జనవరి 17:— ఈరోడ్ పోలీసు స్టేషన్‌కు 60 మైళ్ల దూరంలో కావేరి నదిపై ప్రయాణం చేస్తున్నపడవబోల్తాపడిన సందర్భంగా ఒక సబ్—ఇన్‌స్పెక్టర్, ఇద్దరు పోలీసులు మరణించారు. ఇంతవరకు ఒక పోలీసు శవాన్ని మాత్రమే గాలించి స్వాధీనం చేసుకో గలిగారు.

ముఖ్యమంత్రికి నోటీసు ఇవ్వాలని కార్యాచరణ సంఘం నిర్ణయం

సత్యాగ్రహానికి సన్నాహాలు

హైదరాబాద్, జనవరి 16:— అదనపు భూమిశిస్తు రద్దుకు, సత్వరంగా బంజర్ల పంపిణీకి సత్యాగ్రహం, ఆందోళన సాగించే నిమిత్తం ఏర్పడిన అఖిలపక్ష కార్యాచరణసంఘం నేటి సాయంకాలం ఇక్కడ సమావేశమై ఈ విషయాలపై ముఖ్యమంత్రికి 'నోటీస్' ఇవ్వాలని తీర్మానించింది.

ఇవ్వదలచిన నోటీసును గురించి కార్యాచరణ సంఘం నేడు చర్చలు జరిపింది. రేపు తిరిగి సమావేశమైనప్పుడు 'నోటీసు'ను ఖరారు చేయడం జరుగుతుంది.

ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం సమావేశానికి అధ్యక్షతవహించారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రధాన కార్యదర్శి, అఖిలపక్ష కార్యాచరణసంఘం కన్వీనర్ శ్రీ వై. వి. కృష్ణారావు సత్యాగ్రహానికై చేసిన సన్నాహాలను సమీక్షించారు.

శ్రీయుతులు తరిమెల నాగిరెడ్డి, మక్దూం మొహియుద్దీన్, వావిలాల గోపాలకృష్ణయ్య, గిరిప్రసాద్, పర్వతరెడ్డి, పి. శ్రీకృష్ణ, అరుట్ల రామచంద్రారెడ్డి, కె. యల్. నరసింహారావు, వెల్లంకి విశ్వేశ్వరరావు, బద్దం ఎల్లారెడ్డి, ఇ. భవానీప్రసాద్, డి. గోవిందరాజులు (ఎం.ఎల్.సి) వై. స్వామినాయుడు, డాక్టర్ ఎల్. వి. యస్. శర్మ సమావేశానికి హాజరయినారు.

సోషలిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీప్రతినిధులు రేపటి సమావేశంలో పాల్గొనగలరని సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు.

హైదరాబాద్, జనవరి 17:— రాష్ట్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డి ఈనెల 21 న కర్నూలు వెడతారు. కడప జిల్లాలో పర్యటించి 25 వ తేదీన తిరుపతి వెళ్లి అచ్చటనుండి రాజధానికి తిరిగి వస్తారు.

ఢాకా, నారాయణ్ గంజ్ ప్రాంతాలలో 5 గురి మృతి

అల్లరిమూకలపై పోలీసులు కాల్పులు జరిపిన సందర్భంగా

కరాచీ, జనవరి 17:— ఢాకా, నారాయణ్‌గంజ పారిశ్రామిక ప్రాంతంలో పోలీసులు, దుండగులపై జరిపిన కాల్పులలో ఐదుగురు చనిపోయారని ఇక్కడ తెలిసింది.

నారాయణ్‌గంజ ఢాకాకు 12 మైళ్ళదూరములో వున్నది.

ఢాకాలో కొన్ని చోట్ల లూటీలు, గృహ దహనాలు జరిగాయి.

నారాయణ్‌గంజ్‌లో కొందరు ఒకమిల్లును కొల్లగొట్టడానికి ప్రయత్నించారు.

ఈ రెండు ప్రాంతాలలోనూ సైనికులు, పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

కర్ఫ్యూను నిన్న మరికొన్ని ప్రాంతాలలో కూడా విధించారు.

కరెన్ తిరుగుబాటుదార్ల దాడిలో 11 మంది మృతి

రంగూన్, జనవరి 17:— ఈనెల 12 వ తేదీ రాత్రి కరెన్ తిరుగుబాటుదార్లు 80 మంది మియన్ మంగే పట్టణంలోని ఒక పోలీసు గస్తీ కేంద్రంపై తిరుగుబాటు జరిపిన సందర్భంగా 11 మంది పోలీసులు మరణించారు. మరొక 11 మంది గాయపడ్డారు.

విశ్వాంతరాళంలో కొత్త నక్షత్ర కుటుంబాలు

పరిణామదశలో వున్నట్లు వెలడి

లండన్, జనవరి 17:— భూమికి 300 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో విశ్వాంతరాళంలో బ్రహ్మాండమైన నక్షత్ర కుటుంబాలు రూపొందుతూ వున్నట్లు ఆస్ట్రేలియా లోని పార్కెస్‌వద్ద రేడియో టెలిస్కోపు కేంద్రంలో పనిచేస్తున్న అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటిష్ ఖగోళ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు.

అనంత విశ్వంలో ఇప్పటికే కొత్త నక్షత్రాలు పుట్టుకొని వస్తున్నవన్ని శాస్త్రజ్ఞులు యింత వరకు విశ్వసిస్తున్న సిద్ధాంతాలను ఈ పరిశోధనలు బలపరుస్తున్నాయి.

అనేక కోట్ల నక్షత్ర కుటుంబాలు విశ్వాంతరాళంలో వున్నాయి. మనం చూస్తున్న జగత్తుకు తుది మొదలులేదనే సిద్ధాంతాన్ని కూడా ఈ పరిశోధనలు బలపరుస్తున్నాయి. (నాఫెన్)

ప్రపంచంలో బంగారం వుత్పత్తి

1963 లో 3.9 కోట్ల ఔన్సులు

న్యూయార్క్, జనవరి 17:— 1963 లో ప్రపంచమంతటా 140 కోట్ల డాలర్ల విలువగల 3.9 కోట్ల ఔన్సుల బంగారంవుత్పత్తి అయింది. చైనా, తూర్పు యూరప్ రాజ్యాలలో వుత్పత్తి అయిన బంగారం కూడా ఇందులో చేరివుంది.

1962 తో పోల్చినప్పుడు 1963 లో బంగారం వుత్పత్తి అయిదుశాతం హెచ్చింది. 1953 తో పోల్చినప్పుడు 60 శాతం వరకు వుత్పత్తి పెరిగింది.

బంగారం ఉత్పత్తిలో యిప్పటికీ దక్షిణాఫ్రికాదే అగ్రస్థానం. ప్రపంచంలో వుత్పత్తి అయ్యే బంగారంలో దక్షిణాఫ్రికాలో 70 శాతం వుత్పత్తి అవుతూ వుంది. 1963 లో దక్షిణాఫ్రికాలో కూడా బంగారం వుత్పత్తి హెచ్చింది.

దక్షిణాఫ్రికా తరువాత కెనడా, అమెరికాలలో బంగారం వుత్పత్తి హెచ్చుగా జరుగుతూవుంది.

న్యూయార్క్ ప్రతి

న్యూయార్క్, జనవరి 17:—

నిన్నటి క్లోజింగ్	34.04
నేటి ఓపెనింగ్	34.04

ఇజ్రాయిల్ దేశంపై బలప్రయోగంతగదు

అరబ్ రిపబ్లిక్‌కు అమెరికా, బ్రిటన్‌ల తీవ్ర హెచ్చరిక

కయిరో, జనవరి 17:— జోర్డాన్ నదీజలాల వివాదంలో ఇజ్రాయిల్‌పై సైనికచర్యలకు దిగడం తీవ్రపరిణామాలకు దారితీయగలదని కయిరోలోని అమెరికా, బ్రిటన్ రాయబారులు అరబ్ రిపబ్లిక్‌ప్రభుత్వానికి హెచ్చరిక చేసినట్లు తెలుస్తున్నది.

అరబ్‌దేశాల చర్యలు తమ ప్రయోజనాలకు భంగం కలిగించే పక్షంలో తాము బలప్రయోగానికి పూనుకొనగలమని టెలిఅవీవ్‌లో ఇజ్రాయిల్ ప్రభుత్వం ప్రకటించింది.

అరబ్ దేశాలకు, ఇజ్రాయిల్‌కు మధ్య సంఘర్షణలు చెలరేగే పక్షంలో అమెరికా, బ్రిటన్‌లు ఇజ్రాయిల్‌ను సమర్థించ గలవని భావిస్తున్నారు.

ఇది యిలా వుండగా జోర్డాన్, సిరియా, లెబనాన్ దేశాలలో ప్రవహించే నదుల నీటిని మరలించాలని అరబ్ దేశాలు నిర్ణయించాయి. ఈ పథకాన్ని అమలుజరపడానికి నిర్ణయిస్తూ ఇజ్రాయిల్‌నుండి వచ్చే ప్రతిఘటనను ఎదుర్కొనుటకు సమష్టి సైనిక నాయకత్వాన్ని అరబ్ దేశాలు ఏర్పరచడానికి అంగీకరించాయి. నెలరోజులలోనే సమష్టి సైనిక నాయకత్వాన్ని ఏర్పరచాలని నిర్ణయించారు.

సమష్టి సైనిక నాయకత్వాన్ని ఏర్పరచుటకు అవసరమైన నిధిని సమకూర్చుటకు ప్రయత్నాలు సాగుతున్నాయి. సైన్యానికి అవసరమైన అంగబలం తమవద్ద లేదని, కావలసిన ఆర్థిక సహాయాన్ని అందజేయగలమని కువాయిట్, సవూదీ అరేబియాదేశాల ప్రతినిధులు కయిరో సమావేశంలో హామీయిచ్చినట్లు తెలుస్తున్నది.

ఇప్పటికే అనవసర ప్రసంగాలు జరిగినవని, ఇక వెంటనే తీవ్రచర్య తీసుకోవలసిన అవసరం కలదని సిరియావిప్లవమండలి అధ్యక్షుడు అమీన్ హఫీజ్ ప్రకటించారు.

కయిరో సమావేశాన్ని అవకాశంగా తీసికొని అరబ్‌దేశాల మధ్యగల విభేదాలను పరిష్కరించడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొరాకో, అల్జీరియా విదేశాంగ మంత్రులు త్వరలోనే సమావేశమై సంభాషణలు కొనసాగించడానికి అంగీకరించారు.

'మతసామరస్యాన్ని కాపాడడమే మన లక్ష్యం'

అలీఘర్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ఉద్ఘాటన

అలీఘర్, జనవరి 17:— పాకిస్తాన్‌లో సంభవించిన సంఘటనలకు తాము సిగ్గుపడుతున్నామని, కలకత్తాలో జరిగిన సంఘటనలను కూడా తాము గర్హిస్తున్నామని అలీఘర్ ముస్లిం విశ్వ విద్యాలయ వైస్ చాన్సలర్ శ్రీ బదరుద్దీన్ త్యాబ్జీ నిన్న ఇక్కడ వక్కాణించారు.

మత సామరస్యాన్ని కాపాడే నిమిత్తం ఇక్కడ ఏర్పాటైన ఒక బహిరంగ సభలో శ్రీ బదరుద్దీన్ ప్రసంగించారు. సభకు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ యస్. సి. గోయల్ అధ్యక్షతవహించారు.

పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితిని అదుపులో పెట్టడానికి హోంమంత్రి శ్రీ జి. యల్.నందా, పశ్చిమ బెంగాల్ అధికారులు చేసిన కృషినిగురించి ఆయన ప్రశంసించారు. మత సామరస్యాన్ని కాపాడడమే మన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

జిల్లా మేజిస్ట్రేట్ ప్రసంగిస్తూ అలీఘర్ నగరంలో 144వ సెక్షను క్రింద ఉత్తర్వులు జారీచేయడం కేవలం ముందు జాగ్రత్తకోసం తీసుకొన్నచర్య తప్ప మరొకటి కాదని, నగరంలో ఎట్టి ఉద్రిక్తతకాని, కల్లోలం కాని ఏంతమాత్రం లేదని పరిస్థితి పూర్తిగా మామూలుగానే ఉన్నదని తెలియజేశారు.

లఘు పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సరఫరా

తక్కువరేట్లు వసూలుచేయాలని నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, జనవరి 17:— 20 హార్స్ పవర్‌కంటె తక్కువ విద్యుచ్ఛక్తిని వినియోగించే లఘు పరిశ్రమలకు సబ్సిడీ యివ్వడానికై రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకాన్ని మంజూరు చేసింది.

1963 సెప్టెంబరు 21 నుండి ఈ సబ్సిడీ రేట్లు అమలులో వస్తాయి. మూడు సంవత్సరాలపాటు సబ్సిడీ రేట్లు అమలులో వుంటాయి.

ఇథియోపియాకు సోమాలియా నిరసన

మొగాదిషూ, జనవరి 17:— ఇథియోపియాకు చెందిన మూడు ఫైటర్ విమానాలు సోమాలియా సరిహద్దు దాటి రెండు పోలీసు స్టేషన్లపై దాడిని సాగించాయి. ఈ సంఘటనపై తాము ఇథియోపియాకు తీవ్ర నిరసన తెలియజేసినట్లు సోమాలీ విదేశాంగశాఖ ప్రకటించింది.

ఇథియోపియా సైనికదురాక్రమణకుపూనుకొన్నదని సోమాలియా రిపబ్లిక్ ఆరోపించింది.

నిజాం ధర్మనిధి అప్పీలు కొట్టివేత

హైకోర్టు డివిజన్ బెంచి తీర్పు

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, జనవరి 17:— నిజాం ధర్మనిధి తరపున దాఖలు చేసుకొన్న అపీలును హైకోర్టు డివిజన్ బెంచి కొట్టివేస్తూ తీర్పు యిచ్చింది. ఈ సందర్భంలో ధర్మనిధి కార్యదర్శిని తొలగిస్తూ సికిందరాబాదు సివిల్‌కోర్టు జడ్జి యిచ్చిన తీర్పును డివిజన్ బెంచి ఖాయం చేసింది.

ఇతర ధర్మకర్తలు మాత్రం ధర్మనిధి సంస్థ నిర్వహణ వ్యవహారాల బాధ్యత లేకుండా పదవులలో ఉండడానికి మాత్రం డివిజన్ బెంచి అనుమతించింది.

సివిల్‌కోర్టు తీర్పుపై ధర్మనిధి కార్యదర్శి ధర్మకర్తలు అప్పీలు చేసుకున్న సందర్భంలో హైకోర్టు డివిజన్ బెంచి ఈ ఉత్తర్వు నిచ్చింది.

అపీలుకు అయిన ఖర్చులను ధర్మనిధినుండి యివ్వడానికి హైకోర్టు అనుమతించింది. న్యాయమూర్తులు శ్రీ పి. సత్యనారాయణరాజు, శ్రీ అనంతనారాయణ్‌అయ్యర్ ఈ తీర్పు చెప్పారు.

సికిందరాబాదు సివిల్‌కోర్టు జడ్జి, ఉత్తర్వు ఫలితంగా ధర్మనిధి కార్యదర్శి శ్రీ సి. బి. తారాపోర్‌వాలా తన పదవిని వదులుకోవలసి వచ్చింది. ధర్మకర్తలయిన శ్రీ వి. పి. మీనన్, శ్రీ ఎస్. ఎ. జాన్, నవ్ నయ్యద్ అలీఖాన్‌లు కూడా అపీలు చేసుకున్నారు.

తాత్కాలికంగా ధర్మకర్తల పదవుల నిర్వహణను నిలుపుదల చేస్తూనే ధర్మనిధి తాత్కాలిక రిసీవర్లుగా ప్రిన్స్ ముఖరంజా రెవిన్యూబోర్డు ప్రధాన సభ్యుడు శ్రీ అనంతరామన్‌ను డివిజనల్ బెంచి నియమించింది.

ఎన్. ఇ. ఐ.
ఎలెక్ట్రికల్ మోటార్లకు, గ్రైండర్లు వగైరాలకు డీలర్‌షిప్పులు ఖాళీగావున్నవి
NEI
కావలసినవారు దయచేసి వ్రాయండి:
నేషనల్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
ఇండస్ట్రియల్ ఎస్టేట్, లాల్‌బాగ్,
బొంబాయి-12

గుండె జలుబును పోగొట్టుకోండి ఇదుగో
అమృతాంజనము
శమనం కల్గించే పది రకాల ఔషధాలు చేరిన మందు కాబట్టి అమృతాంజన్ అమోఘమైన శ్రమ నివారిణి, అతి కొంచెమే చాలు కాబట్టి ఒకే సీసా నెలల తరబడి వస్తుంది మీకు. 70 ఏళ్లు పేరుమోగిన నమ్మకమైన ఇంటి మందు, అమృతాంజన్ కండల నొప్పులకు, బెణుకు, తలనొప్పి, ఇతరనొప్పులు, జలుబులు బాధలకు కూడా అమోఘమైనది. వాతావరణంలో మార్పు సంసార తాపత్రయాలు నొప్పులు, జలుబులు ఇతర బాధలు కలిగిస్తాయి. అవసరానికి అందుబాటుగా అమృతాంజన్ సీసా ఒకటి ఇంట్లో ఉంచండి.
అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు

అమృతాంజన్ క్రొత్తగా అట్ట పెట్టెలో వస్తుంది. సీసా 'అలూ' క్యాప్‌తో సీలు చేయబడి ఉంటుంది.
అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ
JWT/AM 2328

సులభ పద్ధతిని కొత్త
ఫార్గో
కొనండి



కొత్త ఫార్గో లారీ ఛాసీలను కొనేందుకు సుందరమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు రూ. 25,000/-లు వరకు ముదరానిచ్చి సహకరిస్తారు. ఆ సొమ్ము 30 మాసాలలో చెల్లించవచ్చు. మొదటి చెల్లుబడి ఇన్‌వాయిసింగ్ తేదీనుంచి 60 దినాల తరువాత ప్రారంభమౌతుంది. మిగతా సొమ్ము 28 మాసవారీ వాయిదాలుగా చెల్లించవచ్చు. ఈ 60 దినాల గడువు ఒక అదనపు సౌకర్యము. ఇదివరకుముందు ఇది 30 దినాలే ఉండేది.
ఇతర వివరాలకు వ్రాయండి.
టి. వి. సుందరమ్ అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మదురై - తిరుచ్చి - తిరునల్వేలి - పుదుక్కోటై - శేలం - కోయంబత్తూరు - తివేండ్రమ్
సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు - బెంగుళూరు
JWT TVS F 2443

నాగారాష్ట్రంలో ఎన్నికలు సమాప్తి

కోహిమా, జనవరి 16:— కోహిమాటిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో నేడు వోటర్లు తమ వోటింగు హక్కు వినియోగించుకొనడంతో నాగారాష్ట్రంలో ఎన్నికలు పూర్తి అయాయి. ఈ నాల్గు నియోజకవర్గాలలోను వోటర్లు ఎక్కువగా పాల్గొన్నారు. పాల్గొన్నవారిలో మగవారికంటె స్త్రీలు ఎక్కువ.

36 గురు సభ్యులుగల శాసనసభకు జనవరి 9వ తేదీన ఎన్నికలు మొకోక్‌ఛంగ్ జిల్లాలోని 9 నియోజకవర్గాలలో ప్రారంభమై నిన్ననే ఎన్నికలు పూర్తి అయాయి.

'గర్భనిరోధం' మాత్రలు

పరిశోధనలద్వారా బాగా పనిచేసినట్లు లండన్ వైద్యుని ప్రకటన

లండన్, జనవరి16:—నోటిద్వారా లోనికి తీసుకునే మాత్రలు గర్భనిరోధం విషయంలో మేధావంతులలోనూ, చదువు రాని వారిలోనూ కూడా బాగా పనిచేశాయని లండన్ యూనివర్సిటీ కాలేజీ ఆస్పత్రి సంబంధాలు డాక్టర్ జి. సావిర్ నిన్న తెలియజేశారు.

గర్భనిరోధానికి ఈ మాత్రలు వరుసగా వాడితే ప్రపంచంలోని ఏప్రాంతంలోని వారైనా సరే, ఏ పరిస్థితులలో వాడినప్పటికీ బాగా పనిచేశాయని డాక్టర్ సావిర్ అన్నారు.

'మెడికల్ వరల్డ్' అనే పత్రికలో ఆయన ఈ మాత్రలు పనిచేస్తున్న తీరును వివరించారు.

రష్యాపై చైనా 'రేడియో' యుద్ధం

అల్బేనియాలో క్రొత్త ఏర్పాట్లు

లండన్, జనవరి 15:— సోవియట్ రష్యాతో రేడియో, వార్తాపత్రికలద్వారా చైనా జరుపుతున్నయుద్ధం ఉధృతమయ్యేటూచనలు బాగా కనబడుతున్నవి.

మాస్కో వార్తాప్రసారాలలో పోటీగా పెకింగు వార్తలను తూర్పుయూరపురాజ్యాలకు ప్రసారం చేయగల గొప్పశక్తివంతమైన రేడియోటార్ని స్టరును అల్బేనియాలో ఏర్పాటుచేయడానికి రెండుదేశాలమధ్య ఒక ఒప్పందం కుదిరింది. చైనాప్రధాని చౌ ఎన్—లై యిటీవల అల్బేనియాలో జరిపిన పర్యటన ఫలితాల్లోయిది ఒకటి.

రుమేనియా, బల్గేరియా, యుగోస్లోవియా, హంగరీ, చెకోస్లోవేకియా, పోలండు, చిట్టచివరకు సోవియట్ రష్యానుకూడ అల్బేనియానుండి పెద్దయెత్తున రేడియో ప్రసారాలు చేయడానికి ఏర్పాట్లు జరుగుచున్నవి.

తూర్పుయూరపురాజ్యాలకు కమ్యూనిజాన్ని గురించి వివరంగా తెలియచెప్పేందుకు చైనా న్యూస్‌ఏజన్సీసంస్థ తూర్పుయూరపియన్‌బ్యూరో స్థాపనకుసన్నాహాలను చేస్తున్నట్లు తెలుస్తున్నది. (వాషిన్).

శ్రీ క్రోవి సత్యనారాయణగారికి ఆంధ్ర సంసత్‌వారు సన్మానించినప్పటి చిత్రం ఇందులో ఆస్థానకవి శ్రీ కాశీ కృష్ణాచార్య, కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి, మునిసిపల్ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య. శ్రీ సత్యనారాయణగా ర్లున్నారు

నాగభూమిభవిష్యత్తుపై చర్చలకు ఫిజో షరతు

తనకుపూర్తిరక్షణ చేకూర్చగలమనిహామీ ఇస్తే ఇండియాకు రాగలనని లండన్‌లో ప్రకటన

లండన్, జనవరి 17:— తనకు అన్నివిధాల స్వేచ్ఛ, రక్షణ కల్పిస్తూ భారతప్రభుత్వం కనుక వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చినట్లయితే తాను వెంటనే బయలుదేరి నాగభూమి భవిష్యత్తువిషయమై శాంతిసంభాషణలు జరపడానికి షిల్లాంగ్ వెళ్లగలనని నాగా తిరుగుబాటు నాయకుడు శ్రీ ఎ. జడ్. ఫిజో నిన్న ప్రకటించారు.

శ్రీ ఫిజో ఇప్పుడు లండన్‌లో ఉన్నారు.

శ్రీ ఫిజో ఇండియాకు తిరిగి రావడం తాత్కాలికంగా వాయిదాపడినట్లు న్యూఢిల్లీనుంచి వచ్చిన ఒక వార్తపై వ్యాఖ్యానించవలసిందని కోరగా అందుకు శ్రీ ఫిజో, తనకు పూర్తి రక్షణ ఇస్తూ వ్రాతపూర్వకంగా హామీ ఇవ్వవలసిందని తాను భారత ప్రభుత్వాన్ని కోరానని, అయితే న్యూఢిల్లీనుంచి దానికి ఇంతవరకు సమాధానం రాలేదని తెలియజేశారు.

''సమాధానం అందిన వెంటనే నేను బయలుదేరి షిల్లాంగ్ వెడతాను'' అని శ్రీ ఫిజో స్పష్టం చేశారు.

భారత విదేశాంగశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జమీర్‌తో తాను లండన్‌లో సమగ్రంగాను, నిష్పక్షికంగాను చర్చలు జరిపానని, ఆతరవాతనే నాగభూమి భవిష్యంపై సంభాషణలు జరపడానికి అంగీకరించానని శ్రీ ఫిజో వివరించారు.

శ్రీ జమీర్ ఆగస్టు 1 వ తేదీన లండన్ వచ్చారని ఆయనఅన్నారు. తనకు, తన ప్రతినిధి వర్గానికి అన్నివిధాల రక్షణ ఇచ్చినట్లయితే శాంతియుతమైన పరిష్కారానికి చర్చలు జరిపే నిమిత్తం తాను ఎక్కడికైనా రాగలనని ఇదివరకే స్పష్టం చేశానని ఆయన చెప్పారు. అయితే గౌరవప్రదంగా సమస్య పరిష్కారం అయేంత, వరకూ ఈ పోరాటం కొనసాగుతూనే ఉండగలదని, ఈ విషయం తాను డిసెంబరు 5 న ఒక ప్రకటనలో స్పష్టంగా తెలియజేయడం జరిగిందని ఆయన వివరించారు.

మలేసియాపై సుకర్నోతో చర్చలకై టోక్యోకు రాబర్ట్ కెన్నెడీ రాక

టోకియో, జనవరి 16:— మలేసియాపట్ల 'ప్రతిఘటన' విధానాన్ని కొనసాగించడానికి సంకల్పించుకొన్న ఇండోనేసియా ప్రెసిడెంట్ ఇప్పుడు సామరస్యపూర్వక పరిష్కారానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియవచ్చినందున ఆయనతో సంభాషణల నిమిత్తం అమెరికా అటార్నీ జనరల్ శ్రీ రాబర్ట్ కెన్నెడీ నేడు యిక్కడకు విమానంలో వచ్చారు.

సంభాషణలద్వారా ఆసియా రాజ్యాలు స్నేహపూర్వక వాతావరణంలో మలేసియా సమస్యను పరిష్కరించుకొనగలవనే తాను ఆశిస్తున్నానని శ్రీ కెన్నెడీ అన్నారు.

ఈ సమస్యను ఆసియా రాజ్యాలు విదేశాల జోక్యంతో నిమిత్తంలేకుండా పరిశీలించుకోవాలని ఆయన అన్నారు.

ప్రెసిడెంట్ సుకర్నోను రేపు యిక్కడ ఇంపీరియల్ హోటల్‌లో కలుసుకోనున్న శ్రీ కెన్నెడీ ఇండోనేసియాపట్ల అమెరికా స్నేహభావం కలదని, ప్రస్తుత పరిస్థితి అమెరికాకు ఆందోళన కలిగిస్తున్నదని అన్నారు.

ప్రెసిడెంట్ సుకర్నో నేడు జపాన్ ప్రధాని శ్రీ హయాటో ఇకేడా, విదేశాంగమంత్రి శ్రీ మసయోషి ఒహిరాలతో కలిసి విందారగించారు.

పెనామాలో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు

పెనామాసిటీ, జనవరి 16:— సుమారు వెయ్యిమంది పెనామా విద్యార్థులు యిక్కడి కేంద్ర విశ్వవిద్యాలయం, ప్రెసిడెంట్ ప్రాసాదాల వెలుపల అమెరికాకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపారు.

ప్రెసిడెంట్ రాబర్టో చియారీ తన ప్రాసాదం డాబానుంచి విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు.

అమెరికన్ దౌత్య మంత్రులను దేశంనుంచి వెళ్లిపోవలసినదిగా పెనామా ప్రభుత్వం కోరిందన్న వార్తలు నిజంకావని అమెరికన్ రాయబారి కార్యాలయం ప్రతినిధి అన్నారు.

కొత్తకాలవ ఒడంబడిక జరగగలదని హామీ యిచ్చేవరకు పెనామా అమెరికాతో దౌత్య సంబంధాలను ఏర్పాటుచేసుకొనబోదని పెనామా ప్రభుత్వం నిన్నరాత్రి ప్రకటించింది.

గుజరాత్ నాచురల్ గ్యాస్‌ధర నిర్ణయం

మధ్యవర్తి తీర్పుకు ముఖ్యమంత్రి సౌముఖ్యం

అహమ్మదాబాదు, జనవరి 15 :— గుజరాతులో ఉత్పత్తిఅయ్యే నాచురల్ గ్యాసు ధరను నిర్ణయించే విషయమై ప్రభుత్వానికి ఓ. ఎన్. జి. సి. కి మధ్య ఏర్పడిన తగాదాలో మధ్యవర్తి పరిష్కారానికి ప్రభుత్వం సుముఖంగా ఉన్నదని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్‌మెహతా యిచ్చట జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. మధ్యవర్తుల్ద్వారా తగాదా పరిష్కారించడం మన సంప్రదాయం కూడా అని శ్రీ మెహతా అన్నారు.

శ్రీ వి. టి. కృష్ణమాచారిని మధ్యవర్తిగా నియమించినట్లు పత్రికలలో వెలువడిన వార్తలను వారి దృష్టికి తేగా తమకు ఆ విషయమై ఏమీ తెలియదని శ్రీ మెహతా అన్నారు.

కేంద్రప్రభుత్వం ఈ విషయమై ఎట్టి సూచన చేసినా రాష్ట్రప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించగలదని, ఈతగాదా మూలంగా గుజరాతులో నూనె అన్వేషణ పని ఆపబడినట్లు తమకు తెలియదనికూడా శ్రీ మెహతా అన్నారు.

ఒక విలేఖరి ప్రశ్నకు సమాధానమిస్తూ, ''ఈ తగాదా పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం యెంత తొందరపడుతోందో ఓ.ఎన్.జి.సి కూడ అంత తొందరపడుతోందని గుజరాతు ముఖ్యమంత్రి అన్నారు.

మద్రాసురాష్ట్రంలో వినియోగదార్ల స్టోర్స్

గవర్నర్ శ్రీ మేధి వివరణ

మద్రాసు, జనవరి 16 :— తృతీయ ప్రణాళిక కార్యక్రమాలు నిర్ణీత ప్రకారం అమలు జరుగుతున్నవని, కొన్ని సందర్భాలలో లక్ష్యాలకు మించి సాధించడం జరుగుతున్నదని నేడిక్కడ మద్రాసు శాసనసభల సంయుక్త సమావేశంలో గవర్నరు శ్రీ భిష్ణురాం మేధి వక్కాణించారు.

ఈ ఏడాది అరవై ఎనిమిది కోట్ల రూపాయల మేరకు పథకాలకు ఖర్చు కావచ్చునీ, ప్రస్తుత కార్యక్రమం ప్రకారం తృతీయ ప్రణాళికమొత్తం రు. 291 కోట్లనుంచి రు. 325 కోట్లకు పెరగవచ్చని గవర్నరు పేర్కొన్నారు.

జీవితావసర వస్తువుల విక్రయానికి వీలుగా రాష్ట్రంలో వినియోగదార్ల సహకార స్టోర్సును నెలకొల్పుతున్నారని, యాభై వేలు ఆపైన జనాభా గల మరి పందొమ్మిదిపట్టణాలకు ఈ కార్యక్రమం వర్తింపజేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని గవర్నర్ అన్నారు.

శ్రీ కామరాజ్ సేవలకు గవర్నర్ ప్రశంస

కాంగ్రెస్ అధ్యక్షుడు, మద్రాసు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కామరాజు సేవలను గవర్నరు ప్రస్తుతించారు.

ట్రెజరీ బెంచ్‌లో తొలి స్థానంలో శ్రీ కామరాజు కూర్చుని గవర్నరు ప్రసంగాన్ని విన్నారు.

దాదాపు దశాబ్దంపాటుసమర్థవంతంగా రాష్ట్ర వ్యవహారాలను నిర్వహించిన శ్రీ కామరాజు 1963 లో తన పదవిని పరిత్యజించడం సంభవించిందని, ఇది ప్రముఖ సంఘటనయని, శ్రీ మేధి అన్నారు. నిరుపేదలపట్ల ఆయనకు గల సానుభూతి, జీవిత సమస్యల పరిష్కారం పట్ల ఆయనకు గల నేర్పు, పరిపాలనా దక్షత, నీతి నిజాయితీలు ఆయనకు అన్ని వర్గాల ఆదరాభిమానాలను సమకూర్చిపెట్టగలిగా అన్నారు. ప్రస్తుతం ఆయన మహోన్నత పదవిని నిర్వహిస్తున్నప్పటికీ మనకు మార్గదర్శకంగా ఉండగలరని విశ్వసిస్తున్నా మన్నారు. రాష్ట్ర పరిపాలనలో సుస్థిరతను సాధించడంలో కృతకృత్యులైన శ్రీ కామరాజుకు శాసనసభ్యులు కృతజ్ఞులై ఉండవలసి ఉంటుందన్నారు.

మతసామరస్యసాధన: ఇండియా పథకం

మిత్రరాజ్యసమితి ఉపసంఘంలో ప్రతిపాదన

మిత్రరాజ్యసమితి, జనవరి 17:— మత సంబంధమైన అసహనం ఏ రూపంలో ఉన్నా సరే, దానిని పరిహరించడానికి, మత విచక్షణను ప్రోత్సహించి, దౌర్జన్య చర్యలకు పురికొల్పే సంస్థలను నిషేధించడానికి ఉద్దేశించిన ఒక ముసాయిదా తీర్మానాన్ని భారతీయ నిపుణుడు ఒకాయన మిత్రరాజ్య సమితి ఉపసంఘంలో ప్రతిపాదించారు.

భారత పార్లమెంటులో మాజీ సభ్యుడు శ్రీ ఆర్కాట్‌కృష్ణస్వామి ఈ ముసాయిదాతీర్మానాన్ని ప్రతిపాదించారు. జాతి, వర్ణ, మత, విశ్వాసాలను ప్రాతిపదికగా చేసుకుని మానవుల మధ్య విచక్షణను చూపడం మానవ హోదాకు, గౌరవానికి ఒక మహాపరాధమని ఆయన అభివర్ణించారు.

అల్ప సంఖ్యాకులైన ప్రజల రక్షణకు, జాతి, మత విచక్షణను విరోధించుకు ఉద్దేశించినసమితి ఉపసంఘానికి శ్రీ ఆర్కాట్‌కృష్ణస్వామి ఈ ముసాయిదా తీర్మానాన్ని సమర్పించారు.

''ఒక మతానికి, లేక విశ్వాసానికి కట్టుబడివుండడానికి కాని లేదా ఉండకపోవడానికి గాని ప్రతి ఒక్కరికి హక్కు ఉన్నది. అది అతని ఆత్మ అంగీకారానికి సంబంధించిన విషయం. అంతేకాని ఇందులో ఎవరి బలవంతము, ఒత్తిడి ఉండరాదు'' అని ఆయన తన తీర్మానంలో వివరించారు.

ఉప సంఘంలో తక్కిన 13 మంది సభ్యుల వలెనే శ్రీ కృష్ణ స్వామి కూడా తన ప్రభుత్వంచే నామినేట్ చేయబడిన ప్రముఖుడు కాదు.

ఏ దేశమూ కూడా మత సంస్థలపై మత విచక్షణను సూచించే పన్నులను విధించరాదని కూడా తీర్మానంలో పేర్కొనబడింది.

ఒక మతానికి సంబంధించిన ప్రజలు వారు ఏ మతానికి చెందినవారైనా సరే—వారిపై వ్యక్తులుకాని లేదా సంస్థలు కాని, విద్వేషాన్ని, హింసను, దౌర్జన్యాన్నిరెచ్చగొట్టే ఎట్టి చర్యలకు పూనుకున్నా అది సమాజంపట్లమహాపరాధంగా పరిగణించబడుతుందని, అట్టివారు చట్ట రీత్యా దండనకు అర్హులని తీర్మానం స్పష్టపరిచింది.

మధిర సమితి అధ్యక్షుని ఎన్నిక

మధిర, జనవరి17:—మధిర పంచాయతీ సమితి అధ్యక్షుడుగా శ్రీ ఎ.వి. శాస్త్రి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

ఎన్నిక నిన్న జరిగింది. ఖమ్మం రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఎ. రాజారెడ్డి ఎన్నిక నిర్వహించారు.

శ్రీ ఎ.వీరాంజనేయశాస్త్రి పేరు శ్రీ దుగ్గినేని వెంకయ్య ప్రతిపాదించారు. శ్రీ ఎ. రామారావు బలపరచారు.

శ్రీ శీలం సిద్ధారెడ్డి (యం. ఎల్. సి.) పరిశీలకుడుగా ఎన్నిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ డి. వెంకయ్య (యం. యల్. ఏ.) రాబీ నామా కారణంగా ఈ ఎన్నిక అవసరమైంది.

డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య

హైదరాబాద్, జనవరి 17:— రాష్ట్ర పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ఈనెల 19 న విమానంలో బయలుదేరి మద్రాసు వెడతారు.

క్రీడాలోకం

శివశంకర్ మిశ్రాపై కృష్ణన్ విజయం

గుంటూరులో రాష్ట్ర టెన్నిస్ చాంపియన్‌షిప్పు పోటీలు

గుంటూరు, జనవరి 17:— గుంటూరులో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ చాంపియన్‌షిప్పు పోటీల సందర్భంగా నేటి ఉదయం శ్రీ రామనాథన్ కృష్ణన్, హైదరాబాదు ఆటగాడు శ్రీ శివశంకర్ మిశ్రాపై పురుషుల సింగిల్స్ పోటీలో విజయాన్ని సాధించాడు.

టెన్నిస్ క్రీడలో ఇండియాకు అఖండ కీర్తి ప్రతిష్ఠలను సంపాదించిపెట్టిన శ్రీ రామనాథన్ కృష్ణన్ అతి సులభంగా శ్రీ మిశ్రాను ఓడించగలిగారు. రెండు ఆటలలోనే 6—0, 6—1 పాయింట్లతో ఆయన గెలుపును సాధించారు.

రైల్వే ఆటగాండ్రు, శ్రీ భగవాన్‌దాసు, శ్రీ కృష్ణరావుపై రష్యన్ ఆటగాండ్రు సెర్గాయ్ లికచేవ్, సివోకవ్ పురుషుల డబుల్సు క్వార్టర్ ఫైనల్సులో గెలుపును సాధించారు. రెండు ఆటలలోను 6—1, 6—0 పాయింట్లతో వారు గెలిచారు.

జూనియర్ సింగిల్సు సెమీ ఫైనల్సులో పోటీలో గుంటూరు యువక్రీడాకారుడు శ్రీ సి. ప్రభాకర్ శ్రీ టి. జె. భాస్కర్‌పై మూడు ఆటలలోను 5—7, 6—2, 6—3 పాయింట్లతో గెలిచారు.

గోపాలగుప్తాపై స్పియర్ విజయం

గుంటూరు, జనవరి 17:— నేటిసాయంత్రం జరిగిన ఆంధ్ర స్టేట్ టెన్నిస్ పోటీలలో యుగోస్లేవ్‌ఆటగాడుస్పియర్, గోపాలగుప్తా పై (ఢిల్లీ) 6—3, 6—2 స్కోరుతో ఘనవిజయం సాధించాడు. పోటీ రెండుసెట్లలో అంతమైపోయినను, ఆట ఎంతో రమణీయంగాఉంది. వేగంగా సర్వీసు చేయటంలో గుప్త నిపుణుడు. దీనిని అందుకొనుటకు స్పియర్ మొదట్లో తంటాలు పడవలసివచ్చింది. డ్రైవింగులో ఒకరికొకరు తీసిపోనందున, ప్రతిపాయింటు చాలసేపు జరిగింది. స్పియర్ కోర్టులో వేగంగా తిరగగల్గడం, ఎక్కువ నిలకడ చూపించటంవల్ల అతడు రెండుసెట్లలోనే విజయం సాధించగల్గాడు.

డబుల్స్‌పోటీలో యువకులయిన, బలరాం (ఢిల్లీ), లీలాప్రసాద్‌లు ప్రతిభావంతులయిన కృష్ణన్, స్పియర్లమీద ఆడారు. 1—6, 6—8 స్కోరుతో వోడిపోయినప్పటికీ ఈ పోటీలో ప్రశంసలన్నియు బలరాంకే చెందాయి. సర్వీసుచేయటంలో బలరాం చూపినధాటి గర్వింపతగ్గది. పోటీ మొత్తంమీద 17 సర్వీసు 'ఏసు'లు చేశాడు—అందులో కృష్ణన్, స్పియర్లమీద ఇతని పార్ట్నర్ లీలాప్రసాద్ కృష్ణన్‌ను చూచి జంకాడు. అతని సహజమైన ఆట మాయమయింది. బంతులను నెట్టులోకి గాలిలోకి వేశాడు. దాంతో కృష్ణన్, స్పియర్ల విజయం తేలికయింది.

పోటీఫలితాలు : (విజేతలపేర్లు మొదటివి) స్పియర్—గోపాలగుప్త 6—3, 6—2. కృష్ణన్, స్పియర్—బలరాం, లీలాప్రసాద్ 6—1, 8—6.

అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ ఫైనల్

న్యూఢిల్లీ, జనవరి 17.—ఇచ్చట మద్రాసు, బొంబాయి విశ్వవిద్యాలయాల మధ్య జరుగుచున్న క్రికెట్ ఫైనల్సులో బొంబాయి జట్టు గెల్చుటకు అవకాశాలు ఎక్కువ. మద్రాసు విశ్వవిద్యాలయం జట్టు తన మొదటి ఇన్నింగులో 119 పరుగులు మాత్రమే చేయగల్గింది. దివేకో 64 పరుగులకు 5 వికెట్లు, మోరె 17 పరుగులకు 3 వికెట్లు పడగొట్టారు. సత్వేందర్‌సింగు 50పరుగులుచేసి ఔటు కాలేదు. ఇతనికి సహాయంగా మరే మద్రాసు బాట్సుమన్ నిల్వలేకపోయాడు.

బొంబాయిజట్టు తన మొదటి ఇన్నింగ్సులో 457 పరుగులు చేశారు. అశోక్ మన్కడ్ 152 పరుగులు చేశారు. ఎం. సి. సి జట్టుకు ఎదురుగా ఆడు పశ్చిమ మండలం జట్టుకు ఇతనిని ఎన్నిక చేశారు. ఇట్లు ఇతని ప్రతిభ గుర్తించిన సందర్భంలో తన శక్తిని రుజువు చేసుకొనగల్గటం ముదావహం. ఇతనికి మంచి భవిష్యత్ కలదు.

మద్రాసు తమరెండవ ఇన్నింగ్సులో 5 వికెట్ల నష్టానికి 316 పరుగులు చేశారు. ఇన్నింగ్సు వోటమి తప్పించుకోటానికి మరి 22 పరుగులు చెయ్యాల్సి ఉంది. ఇది తెలిక. బొంబాయి విశ్వవిద్యాలయం గెల్వడం మాత్రం తప్పదని తేలింది.

యం. సి. సి. పశ్చిమ మండలం పోటీ

అహమ్మదాబాదు, జనవరి 17 :—ఎం. సి. సి. పశ్చిమమండలాలమధ్య క్రికెట్‌పోటీ నేడు ప్రారంభమయింది. ఎం. సి. సి. జట్టు విమానంలో ఇచ్చటకు వచ్చారు. రెండవ టెస్టుపోటీ ముందు విశ్రాంతికొరకు కొంతమంది ఆటగాళ్ళను ఉంచి 11 మంది మాత్రమే వచ్చారు. ఇండియాలో పశ్చిమమండలంజట్టు బలీయమైనది.అందుచే ఈ పోటీ రసవత్తరంగా ఉండగలదు.

జట్టులోనివారి పేర్లు : పశ్చిమ మండలం : కంట్రాక్టరు (కెప్టెన్), ఇందర్‌జిత్‌సింగ్, మర్ఫీ, భోస్లే, దేశాయి, బి. పి. గుప్తే, అధికారి, గైక్వాడు, కులకర్ణి, వదేకరు, అశోక్ మన్కడ్, ఎం. సి. సి. : స్టీవర్ట్ (కెప్టెన్), బోలస్, ఎడ్రిచ్, సెర్వా, పార్క్స్, మార్టిమోర్, బారింగ్టన్, టింక్లే, ప్రైస్, జోన్సు, లార్టర్.

ఎం. సి. సి. ఫాస్టు బౌలర్లు ఈ పోటీలో తమ తమ శక్తిని రుజువు చేసుకొనుటకు పాటుపడాల్సి వుంది. ఈ పోటీలో వారి ప్రదర్శనంబట్టి వారిలో ఎవరిని ఎన్నిక చెయ్యాలో నిర్ణయమవుతుంది

తాజావార్త : మొదటిరోజు ఆటపూర్తయ్యే సరికి, పశ్చిమమండలం క్రికెట్‌జట్టు తమ మొదటి ఇన్నింగ్సులో 208 పరుగులుమాత్రం చేయగల్గారు.

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు సంఘంవారి క్రీడోత్సవం

హైదరాబాద్, జనవరి 17 :— జనవరి 20 నుండి 25 వ తారీఖువరకు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు సంఘంవారు రాష్ట్ర క్రీడోత్సవం జరుపుతున్నారు. వివిధ ప్రాంతాలనుంచి జట్టుల పాల్గొంటున్నాయి.

సికింద్రాబాద్, హైద్రాబాద్, వాలీబాల్, బాస్కట్‌బాల్ జట్టులను ఎన్నిక చేశారు. వారి పేర్లు :

వాలీబాల్ :

హైదరాబాద్: గోపాల్, అశదుల్లా హుస్సేన్, రియాజ్ అహమ్మద్, హస్సన్ అలీ, జానకిరాం, యాసిం అలి, అరిఫ్, శ్రీనివాసరెడ్డి, జమీల్, యాదగిరి, హసీబ్, అన్వర్, అహమ్మద్.

సికింద్రాబాద్ : బలరాం, ముత్తన్న, ఖలీద్, సహదేవ్, అహమ్మద్, మొహిద్దీన్, కృష్ణారెడ్డి, ఆసద్, శంకర్, వెంకటయ్య, మార్కండయ్య, రమేష్‌చందర్, రవీంద్ర.

బాస్కట్‌బాల్:

హైదరాబాద్ : ముస్తాఫా కమల్, అలియప్ప సయ్యద్, మహమ్మద్, ఓంప్రకాశ్, అరిఫుద్దీన్, తాక్వే, షంసుద్దీన్, రాజ్ గోపాల్, వసంత్‌కుమార్, భూషణం, నందా, అగస్టీన్.

సికింద్రాబాద్ : లక్ష్మణ్, విలియం లల్, శామలల్, గోవర్ధన్, రమణారావు, వహీద్ పాషా, సామ్యూల్‌డాసన్, లాజరస్, గౌరీశంకర్, హెప్ అంజయ్య.

వెల్‌కం క్రికెట్

విజయవాడ, జనవరి 17:— నేడు జరిగిన వెల్కం క్రికెట్ టోర్నమెంటులో విజేతలగు కాకినాడ జట్టు, సదరన్‌రైల్వే ఇన్‌స్టిట్యూట్ విజయవాడ వారిపై ఘనవిజయం సాధించి ఫైనల్సు చేరారు. విజేతలలో రాష్ట్ర ఆటగాడు కె. భావన్న ప్రచండముగా బౌలుచేసి ప్రత్యర్థుల వోటమికి ముఖ్యకారకులైనారు. బ్యాటింగులో సత్యదేవ్, ప్రభాకర రామమూర్తి, రాధారమణ, భావన్న చక్కగా బ్యాట్‌చేశారు. సోమాలో టి. ఆర్. పటేల్ బాగా బౌలు చేశారు.

స్కోరు : కాకినాడ 8 వికెట్లకు 184 (45 వోవర్లలో) భావన్న 32, సత్యదేవ్ 38, ప్రభాకర రామమూర్తి 29 వాటపుట్, రాధారమణ 22, పటేల్ 5 కి 77, వ్యాగీ 2 కి 57.

సదరన్‌రైల్వే : 63 (భావన్న 5 కి 22 ప్రభాకరరాజా 3 కి 25.)

కౌన్సిలర్లకు ప్రయాణ బత్తెం నిర్ణయించే జి. వో.

హైదరాబాద్ కార్పొరేషన్ సమావేశంలో చర్చ

హైదరాబాద్, జనవరి 17:— కార్పొరేషన్ కౌన్సిలర్లకు ఇచ్చే ప్రయాణపు ఖర్చులను నిర్ణయిస్తూ రాష్ట్రప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులపట్ల కౌన్సిలర్లు తీవ్రంగా విమర్శించారు. కాని ప్రతిపక్షంలోని మెజారిటీ సభ్యులు ఈ జి. వో. ను హర్షించారు.

నిన్న జరిగిన కార్పొరేషన్ సమావేశంలో కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ జయాచారి ఒక తీర్మానం ప్రవేశపెట్టారు ప్రభుత్వం ఈ జి.వో.ను హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం సవరింపబడే టంతవరకూ అమలులో పెట్టవద్దని ఈ తీర్మానంలో ఆయన పేర్కొన్నారు. కార్పొరేషన్ సమావేశం ఈ తీర్మానం ఆమోదించింది.

గుడివాడలో వివేకానంద జయంతి

గుడివాడ, జనవరి16:—గుడివాడ హోమియోపతి కాలేజీలోని వివేకానంద బిల్డింగ్సులో స్వామి వివేకానంద జయంత్యుత్సవములు వేదపఠనంతో శ్రీ ప్రణవానందస్వామి ఆధ్వర్యాన జరిగినవి. ఉదయంపూజానంతరం జరిగిన సభలో శ్రీ కటారి సత్యనారాయణరావు, శ్రీ జి.వి. అప్పారావు, శ్రీ పెయ్యేటి వెంకట్రావు శ్రీ వివేకానందుని బోధనలనుగూర్చి ఉపన్యసించారు.

కన్యాకుమారివద్ద శ్రీ స్వామివారి శిలాఫలక స్థాపన విషయంలో భారత ప్రభుత్వం తమ సర్వశక్తులు ఉపయోగించి పునః ప్రతిష్ఠగావించి హిందూధర్మాన్ని నిలపాలని తీర్మానించారు. పట్టణకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కటారి సత్యనారాయణరావుబాలలకు పండ్లు, బిస్కట్లు పంచిపెట్టారు. శ్రీ సి. ఆర్.దాస్ వందన సమర్పణతో సభ ముగిసింది.

కోనసీమ అభివృద్ధిసంఘం జరిపిన వ్యాసరచన పోటీఫలితాలు

అమలాపురం, జనవరి 15 : శ్రీ కోనసీమ అభివృద్ధిసంఘం ఆంధ్రప్రదేశమునందలి అన్ని కళాశాలల విద్యార్థులకు జరిపిన, భారతదేశము నందలి గోరక్షణ అను వ్యాసరచన పోటీలో యీ దిగువ బహుమతులు ఒసంగబడినవి:

మొదటి బహుమతి (రు. 50 లు) శ్రీ పి. శ్రీమన్నారాయణ, పి. ఆర్. (గవర్నమెంటు) కాలేజి, కాకినాడ. రెండవబహుమతి: (రు.40లు) శ్రీ ప్రకాశ్ శివరామన్ యూనివర్సిటీ ఇంజనీరింగు కాలేజి, హైదరాబాదు. (మ. వి.)

గుంటూరు మార్కెట్ కమిటీ, గుంటూరు

టెండరు నోటీసు

దిగువ పనికి సీల్డు టెండర్లు దిగువ సంతకముదారుచే 28—1—64 మ. 2 గం. వరకు ఈ ఆఫీసులో తీసుకొనబడును. టెండర్లు అదేరోజు సాయంత్రము 4 గం. లకు హాజరైన కంట్రాక్టర్ల యెదుట తెరువబడును.

టెండరు షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లు, డ్రాయింగులు వగైరా మార్కెట్ కమిటీ ఆఫీసులో రు. 6 లు చెల్లించి ఆఫీసు రోజులలో ఉ. 10—30 గం., సాయంత్రం 5 గం. మధ్య పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు చేయబడదు.

పనిపేరు	ధరావతు సొమ్ము	సెక్యూరిటీ డిపాజిట్టు	పనిపూర్తి చేయుకాలము
చిలకలూరుపేటలో రోడ్లకు పైపు కల్వర్టుల నిర్మాణము	రు. 400	రు. 400	3 నెలలు

షరా:—(1) పి. డబ్ల్యు. డి., మునిసిపాలిటీలు, లేదా హైవేస్‌లో రిజిస్టరు అయిన కంట్రాక్టర్లు మాత్రమే పై అయిటములు పనికి టెండరు పెట్టుటకు అర్హులు. (ఏ లేదా బి తరగతి కంట్రాక్టర్లు మాత్రమే)

2. కంట్రాక్టు స్వభావం — మార్కెట్ కమిటీలకు నిర్ణయించిన ఫారములో

3. టెండరు ఫారములు 22—1—64 తరువాత గుంటూరు మార్కెట్ కమిటీ ఆఫీసునుంచి పొందవచ్చును.

(4) ధరావతు సొమ్ము "Deposit of Local Funds—Other Funds—Oother Misc. Funds—Market Committee Funds" జమక్రింద గుంటూరు జిల్లాలో ఏ గవర్నమెంటు ట్రెజరీలోగాని, గుంటూరు సందలి స్టేట్ బ్యాంకులోగాని చెల్లింపవచ్చును.

గుంటూరు, 15—1—64 — సెక్రటరి, గుంటూరు మార్కెట్ కమిటీ, గుంటూరు

సంగ్రహ ప్రకటనలు

ఏజెంట్లు కావలెను

మా శాలువలు అమ్ముటకు ఏజంట్లు కావలెను. ఉచితపు శాంపిళ్ళ కొరకు వ్రాయండి. MON FABRICS MILLS, Ludhiana (Punjab).

కావలెను

మా ఆకర్షణీయమైన ప్లాస్టిక్ మరియు నైలాన్ Name Boards కు ఆర్డర్లు బుక్ చేయుటకు 25% కమీషను మీద ఏజంట్లు కావలెను. వివరములకు: GENERAL PLASTICS, Ambattur, Madras-53.

కావలెను

కుట్టుదారము, పూలు, దోమతెరలు, వగైరాలకు దక్షిణఇండియా ఏరియాలలో ట్రావెలింగు సేల్సు రిప్రజెంటేటివులు కావలెను. ఇంటర్మీడియటు విద్యార్హతలు కలిగిఉండి, విరివిగా ప్రయాణం చేయుడానికి అంగీకరించవలెను. తెలుగులోగాని, కన్నడంలోగాని ధారాళంగా మాట్లాడగలగడం వాంఛనీయం. ఫీల్డు సెల్లింగు అనుభవ మున్నవారికి ప్రాధాన్య మివ్వబడును. వివరములకు : Personnel Deparment, Gujarat Nets Ltd., Calico Mills Premises, Outside Jamalpur Gate Ahmedabad

పుస్తకములు

తెలుగులో కొత్తకాటేజి ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్న తరహా లాభసాటి పరిశ్రమలు వివరించబడ్డవి. 854 పేజీలు. రు 13— ఇంగ్లీషులో రు 12—50 పోస్టేజి రు. 1—61 COTTAGE INDUSTRY (P.N. 76) P.B. 1262, Jumna Road, Delhi.

వైద్యము

ఉబ్బసం మందు

రిజిస్టర్డ్ ఉబ్బసం హిమాలయన్ మూలికలతో తయారు 28—1—64 పౌర్ణమినాడు పుచ్చుకుంటేఉబ్బసం, రొమ్ముపడిశం, పూపిరాడక పోవటం మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి. Manager, Shri Mahatma Sidh Baba Seva Ashram, P.O., Chitrakot, U.P.

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు. 2—50, A Dictionary of Idioms & Phrases Rs. 1.50. పోస్టేజి అదనం. A. S. MONEY & Co. (P), 24, Veerasami Pillai St., Madras-1.

ప్రకటన

మదనపల్లి మునిసిపాలిటీలో పనిచేయు సిబ్బందికికావలసినకాకీడ్రిల్లు (Khaki Drill), కాకీ మ్యాటీ (Khaki Matty), హాండ్‌లూమ్ చీరలు, చీటేరవికెగుడ్డలు, చెప్పులు మొదలగునవి సప్లైచేయుటకు 25—1—1964 సాయంత్రం 4—00గంటల వరకు కమీషనరు వారిచే సీలు వేయబడిన టెండర్లు తీసుకొనబడును. చెల్లించవలసిన ధరావతు, కండిషన్లు మొ. విషయములు ఆఫీసు పనిచేయువేళలందు వచ్చి తెలుసుకొనవచ్చును.

(సం) సి. ఎస్. రాజశేఖరన్, కమిషనర్, స్పెషల్ ఆఫీసర్, 9—1—64. మదనపల్లి మునిసిపాలిటి.

టెండరు

వేల్పూరు పంచాయతీ

గన్నవరంతాలూకా, (వయా) కపిలేశ్వరపురం.

ఈ దిగువ పనికి సీల్డు టెండర్లు పంచాయితీ రిజిష్టర్డు కాంట్రాకర్ల నుండి మాత్రమే 22—1—64 తేదీ సా. 3 గం. వరకు తీసుకొనబడి అదేరోజు సా. 4 గం. కు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

పంచాయితీ ఆఫీసు బిల్డింగు నిర్మాణము :

ఎస్టిమేటు	రు. 4,750—
ధరావతు	రు. 250—

టెండర్లు సాదా కాగితంమీద పంపవచ్చును. నిర్మాణం పని 1964 మార్చి 20 వ తేది లోగా పూర్తిచేయవలెను.

రత్నం రామచంద్రవరప్రసాదరావు, ప్రెసిడెంటు.

టెండరు నోటీసు

మంగళగిరి పంచాయతి గుంటూరు జి.

మంగళగిరిపంచాయతి తాలూకా యీదిగువ చూపబడిన పనులు చేయుటకు సీలు వేయబడిన టెండర్లు యీ దిగువ సంతకము చేయబడిన వారిచే ది 24—1—64వ తేదీ శుక్రవారము సాయంత్రము 5 గం. వరకు తీసుకొనబడి 25—1—64వ తేదీ శనివారం11గం.కు తెరువబడును. టెండరు షరతులు ఎస్టిమేటు వగైరా యితర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. 8 వ వార్డు చింతక్రింది కనకయ్యగారి వీధిలో కట్‌స్టోన్ శ్లాబ్ రోడ్డు వేయుట

ఎస్టిమేటు మొత్తం	రు 4500.00—
టెండరు ధరావతు	రు 225.00—

2. పంచాయితీ సిబ్బందికి 1963—64 సం. నకు డ్రస్ సప్లయి చేయుట

టెండరు ధరావతు	రు 50.00—

ఏ. సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

బహిరంగ వేలం

తిరుమల తిరుపతి దేవస్థానం, కో-ఆపరేటివ్ స్టోర్సు లిమిటెడ్.

నెం. U, 344 తిరుపతి, చిత్తూరు జిల్లా

ఈ క్రింది సంతకందారుచే ఖాళీ గోనెలు, టిన్నులు, డీల్‌వుడ్ కేసులు బహిరంగవేలంలో జనవరి 19, 1964వ కో—ఆపరేటివ్‌స్టోర్సు ఆవరణలో ఉదయం 10గంటలకు అమ్మబడును.

వేలం అమ్మకం నిబంధనలు, షరతులు కావలసినవారు స్టోర్సునుండి పొందవచ్చును.

సెక్రెటరీ, టి. టి. డి. కో—ఆపరేటివ్‌స్టోర్సులిమిటెడ్, తిరుపతి.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

గూడూరు, చీరాల (బిట్రగుంట), తెనాలి, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, భీమవరం, మచిలీపట్నం, తాడేపల్లి, మాచెర్ల, దొనకొండ షెడ్డులవద్ద 1—4—64 నుండి 31—3—66 వరకు 24 నెలలపాటు ప్యూయల్ హాండిల్‌చేసే పనికి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

2. సీల్డు కవర్లలో టెండర్లు నిర్ణీత ఫారములలోనే పంపవలెను. సదరు ఫారములు డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్) విజయవాడ నుండి పొందవచ్చును. ఇందుకుగాను టెండరు ఫారము ఖరీదు క్రింద విజయవాడ, దక్షిణ రైల్వే, డివిజనల్ పే మాస్టరుకు రు. 5 (ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు) చెల్లించి, సదరు రశీదు చూపించవలెను.

3. సదరు షెడ్డులలో ఒక్కొక్కదాని కంట్రాక్టుకు చెల్లింపవలసిన ధరావతుసొమ్ము దిగువ తెలుపబడింది.

గూడూరు	రూ. 3,000
బిట్రగుంట	రూ. 5,000
తెనాలి	రూ. 1,300
విజయవాడ	రూ. 5,000
రాజమండ్రి	రూ. 5,000
కాకినాడ	రూ. 1,600
భీమవరం	రూ. 1,400
మచిలీపట్నం	రూ. 1,600
తాడేపల్లి	రూ. 3,000
మాచెర్ల	రూ. 1,700
దొనకొండ	రూ. 3,000

సదరు సొమ్ము 10—2—64 మ. 3 గం. లోగా విజయవాడ, దక్షిణరైల్వే, డివిజనల్ పే మాస్టరుకు చెల్లించవలెను.

4. టెండర్లు విజయవాడ, దక్షిణరైల్వే, డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్) కు 12—2—64 మ. 3 గం. లోగా దాఖలు చేయవలెను.

5. పోస్టుద్వారా పంపవలసిన టెండరు ఫారములకు మణిఆర్డరు 7—2—64 తరువాత డివిజనల్ పే మాస్టరుచే తీసుకొనబడదు. అయినా ఫారము స్వయముగా కొనదలచిన టెండరుదారులు టెండరు ఫారము ఖరీదు డివిజనల్ పే మాస్టరుకు 10—2—64 మ. 12 గంటల వరకు చెల్లించవచ్చును.

6. టెండర్లతో ప్రస్తుతపు ఇన్‌కంటాక్సుక్లియరెన్సు సర్టిఫికెట్లు జతపరచి పంపవలెను. లేనియెడల టెండర్లు పరిశీలించబడవు.

7. టెండరుదారులు షెడ్యూలులో అన్నిఆపరేషన్లకు రేటు తెలుపవలెను. టెండరుదారులు ఏ అయిటమైనను ఖాళీగావదిలిపెట్టినచో సదరు టెండరు చెల్లదు.

8. టెండరుదారులు దిగువ అంశములకు సాక్ష్యాధారము దాఖలు చేయవలెను.

(ఏ) కూలీలమీద తగినంత యజమాయిషీకలిగివుండి కాంట్రాక్టు తృప్తికరంగా నిర్వహించగల శక్తిసామర్థ్యములు.

(బి) ఈ రైల్వేమీద ఏ డిపో వద్దనైనా ఫ్యూయల్ పనిలో వారికిగల అనుభవము, వారు చేసిన పనితృప్తికరంగా యున్నదా ?

9. టెండర్లు 12—2—64 మ. 3—30కు అచట హాజరైన టెండరు దారుల లేదా వారి అధికారం పొందిన ప్రతినిధుల సమక్షమున విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్) ఆఫీసులో తెరువబడును.

10, ఏ టెండరునుగాని, ప్రతి టెండరునుగాని, ఎట్టి కారణములు తెలుపకుండానే నిరాకరించుటకు విజయవాడ, దక్షిణరైల్వే డివిజనల్ సూపరింటెండెంటుకు అధికారము కలదు.

డివిజనల్ సూపరింటెండెంట్, (మెకానికల్)

విజయవాడ, 10—1—64

అణ్వస్త్ర వ్యాప్తిని నిరోధించే ఒడంబడిక

కుదుర్చుకోవడం అవసరమని పాశ్చాత్య రాజ్యాల భావన

లండన్, జనవరి 17:—

అణ్వస్త్రపరీక్షల నిషేధంపై ఒడంబడిక కుదిరినందున, ఇక ముందు అణ్వస్త్రవ్యాప్తిని నిరోధిస్తూ ఒడంబడిక కుదుర్చుకోవడం సమంజసం కాగలదని పాశ్చాత్యదేశాలు భావిస్తున్నాయి. జెనీవాలో 21 వ తేదీన ప్రారంభం కానున్న నిరాయుధీకరణసభలో అణ్వస్త్రవ్యాప్తిని అరికట్టడానికై ఒడంబడికను సాధించడానికి అమెరికా, బ్రిటన్, కెనడా, ఇటలీదేశాలు గట్టిగా ప్రయత్నించే అవకాశం వుంది.

హఠాత్తుగా దండయాత్రలు జరుగకుండా నిరోధించడానికై తనిఖీ కేంద్రాలను ఏర్పాటుచేసే విషయమై పరిశీలించాలని కూడా పాశ్చాత్య దేశాలు భావిస్తున్నాయి.

ఇదికాక సమగ్రమైన అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికకొరకు ప్రయత్నించాలనే అభిప్రాయం కూడా పాశ్చాత్యవర్గాలలో కనిపిస్తున్నది. గత సంవత్సరం ఆగస్టులో అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికను రష్యా, బ్రిటన్, అమెరికాదేశాలు కుదుర్చుకున్నాయి.

అణ్వస్త్ర వ్యాప్తిని నిరోధించే ఒడంబడిక, మొదలైన పాక్షిక ఒడంబడికలతోపాటు, సమగ్ర నిరాయుధీకరణ సాధనపైన కూడా పాశ్చాత్య రాజ్యాలు ఆసక్తిని ప్రదర్శిస్తున్నాయి.

నిరాయుధీకరణకు అమెరికా కృషి

ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 17:— మారణాస్త్రాలను అదుపులో పెట్టడానికి అవసరమైన ప్రతిపాదనలను జెనీవాసభలో అమెరికా చేయగలదని ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న ప్రకటించారు.

అమెరికా నిరాయుధీకరణ సంస్థ డైరక్టర్ విలియమ్ పోస్టర్‌తో సంప్రతించిన పిమ్మట ప్రెసిడెంట్ జాన్సన్ ఈ ప్రకటన చేశారు.

జెనీవా నిరాయుధీకరణ సభలో పాల్గొననున్న అమెరికా ప్రతినిధి వర్గానికి విలియమ్ పోస్టర్ నాయకత్వం వహిస్తారు.

సైప్రస్‌లో సమితి పరిశీలకుడుగా జనరల్ గ్యాని నియామకం

ఉ థాంట్ ఉత్తర్వు

న్యూయార్క్, జనవరి 17:— సైప్రస్‌లో మిత్రరాజ్యసమితి పరిశీలకుడుగా లెఫ్టినెంట్ జనరల్ ప్రేమ్‌సింగ్ గ్యానిని వెళ్ళవలసిందిగాను, అక్కడ ఆరువారాలపాటు ఉండి తన కార్యాన్ని నిర్వహించవలసిందిగాను సెక్రెటరీ—జనరల్ ఉ థాంట్ నిన్న రాత్రి ఉత్తర్వులు పంపారు.

వెంటనే విమానంలో బయలుదేరి నికోసియాకు వెళ్ళవలసిందిగా ఉ థాంట్ ఉత్తర్వులు జారీచేశారు.

సమితిలో సైప్రస్ ముఖ్యప్రతినిధి శ్రీ జినన్ రోసిడ్స్, జనరల్ గ్యాని పరిశీలకుడుగా నియమింప బడడానికి అంగీకరించిన వెంటనే సమితి సెక్రెటరీ—జనరల్ ఈ ఉత్తర్వును జారీచేసినట్లు అధికారవర్గాలవారికి చెందిన ఒకరు వెల్లడించారు.

శివరాత్రికి శ్రీశైలంవెళ్ళే యాత్రీకులకు సౌకర్యాలు

విరివిగా కల్పింపబడుతున్నాయని కలెక్టర్ ఖురేషీ ప్రకటన

మహబూబ్‌నగర్, జనవరి 16:— శివరాత్రికి శ్రీశైలంవెళ్ళదలచిన యాత్రీకులకు ఎట్టికష్టం లేకుండా ప్రయాణం చేయడానికివీలుగా సౌకర్యాలు విరివిగా ఏర్పాటుచేయబడుతున్నాయి.

అధికారులు, అనధికారులతో కూడిన సమావేశం శుక్రవారంనాడు జరిగింది. ఈ సమావేశానికి కలెక్టరు శ్రీ దస్తగిరిఖురేషి అధ్యక్షత వహించారు. ఏ యే ఏర్పాట్లు చేయాలో సమావేశంలో చర్చించారు.

నగర్‌కర్నూలు, అచ్చంపేట, మన్ననూర్, పర్వాబాద్‌నుండి శ్రీశైలానికి వేలకొలది యాత్రీకులు వెడతారనీ, వీరికి కావలసినచ్చేబస్సులు, తాత్కాలిక పాకలు చాలినన్ని ఏర్పాటుచేయబడతాయనీ కలెక్టరు ప్రకటించారు.

బంగారం పెట్టుబడికోటా 300 గ్రాములకు పెంచాలి

స్వర్ణకారుల అభ్యర్థన

బడదవోలు, జనవరి 18:— కొవ్వూరు తాలూకా స్వర్ణకారుల కార్యవర్గం సంఘాధ్యక్షుడు శ్రీపిప్పాడ రమణ అధ్యక్షతను ఇటీవల సమావేశమై ఈ దిగువతీర్మానాలు చేసింది.

తల్లి దండ్రులను కోల్పోయిన స్వర్ణకారుల బిడ్డలకు కూడా, తల్లిదండ్రులు గల స్వర్ణకారులబిడ్డలతోపాటు ఉచిత విద్య, ఉచితభోజన సౌకర్యములు ప్రభుత్వం కల్పించాలి.

స్వర్ణకారులకు పెట్టుబడిగా కేటాయించిన 100 గ్రాముల బంగారంలోను కొంత కోతలలో రద్దుపోవును గాన 100 గ్రాములను 300 గ్రాములకు పెంచాలి.

స్వర్ణకారులు లైసెన్సుపొందుటకు గడువు విధించుటవలన, అందుబాటులోలేని పల్లెటూరివారు లైసెన్సులు పొందలేక, ఎక్సైజ్‌వారిచే అపరాధులుగా భావింపబడి అనేక కష్టములకు గురి కావలసివచ్చును. కావున లైసెన్సులకు 'గడువు' అనునది తొలగించాలి. స్వర్ణకారులకు లైసెన్సుల నిచ్చే అధికారుల కార్యాలయాలను పత్రికాముఖంగా అందరికీ తెలియునట్లుగా ప్రకటించాలి. (స. వి.)

సైప్రస్‌పై విదేశాంగ మంత్రుల సమావేశం

లండన్‌కు సమితి ప్రతినిధి ప్రయాణం

మిత్రరాజ్య సమితి న్యూయార్క్, జనవరి 16:— సైప్రస్ సమస్యా పరిష్కారం నిమిత్తం లండన్‌లో జరుగుతున్న బ్రిటిషు, గ్రీస్, టర్కీ, విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి మిత్రరాజ్యసమితి కార్యదర్శి శ్రీ ఉథాంట్ సెనర్‌రోల్జ్ బెన్నెట్‌ను తమ ప్రతినిధిగా పంపుతున్నారు. ఆ సమావేశంలో సైప్రస్‌కు మిత్రరాజ్యసమితిపర్యవేక్షకునిపంపేవిషయమై చర్చలు జరుగ గలవు. సెనర్‌రోల్జ్ బెన్నెట్ నేటి రాత్రి లండన్‌కు బయలుదేరుతున్నారు. వీరు తిరిగి శనివారంనాటికి న్యూయార్క్ చేరగలరు.

బ్రిటిషు, సైప్రస్, గ్రీక్, టర్కీ ప్రభుత్వాల అభ్యర్థనపై శ్రీ రోల్జ్‌బెన్నెట్ లండన్ సమావేశంలోహాజరు కాబోతున్నారని మిత్రరాజ్య సమితి ప్రకటన తెలియ జేస్తున్నది.

సైప్రస్‌లో జరుగుతున్న శాంతి సంస్థాపన ప్రయత్నాలను పర్యవేక్షించేందుకు మిత్రరాజ్య సమితి కార్యదర్శి తమ ప్రత్యేక ప్రతినిధిని సైప్రస్‌కు పంపాలని ఆ ప్రభుత్వం చేసిన అభ్యర్థన విషయమై శ్రీ రోల్జ్‌బెన్నెట్ విదేశాంగమంత్రులతో సంప్రతింపులు జరుపుతారు.

యూరోపియను రాజకీయ సమైక్యతాసాధనకు బ్రిటన్‌తో సత్సంబంధాలు

అవసరమని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ ఉద్ఘాటన

లండన్, జనవరి 17:— (ఫ్రాన్స్) — జర్మనీలమధ్య సామరస్యం యూరోపియను రాజకీయాలలో అత్యంత ప్రధానమైనదని పశ్చిమ జర్మనీ ఛాన్సలరు డాక్టర్ ఎర్హార్డ్ నిన్న ఇక్కడ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ వక్కాణించారు.

యూరోపియన్ రాజకీయ సమైక్యతా సాధనలో బ్రిటన్‌తో మొదటినుండి సత్సంబంధాలు పెట్టుకొనవలెనంచాలి అవసరమనిఆయన అన్నారు. ఇట్టి సత్సంబంధాలను కాపాడుకోడానికి పశ్చిమ యూరోపియన్ యూనియన్ ఎంతో దోహదం చేయగలదనిఆయన పేర్కొన్నారు.

ఈ సంబంధాలను మరింతగా బలపరచుకుని, విస్తృతం చేసుకోడానికి ఇందుకు సంబంధించిన అన్ని దేశాలు ముమ్మరంగా సంప్రదింపులు జరుపుకోవలసిన అగత్యం కలదని ఆరు, లేక అంతకంటె ఎక్కువ దేశాలు సమావేశమై సంప్రదింపులు జరపాలని ఆయన వివరించారు.

అమేఠి ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి

న్యూ ఢిల్లీ, జనవరి 17:— గుజరాత్‌లోని అమేఠి నియోజకవర్గం ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ గోండియాను నియమించడానికి కాంగ్రెస్‌హైకమాండు నిర్ణయించింది. బ్రిటన్‌లో భారత హైకమిషనర్‌గా శ్రీ జీవరాజ మెహతా నియమించబడినందున ఈ ఉపఎన్నిక జరుగుతున్నది.

పశ్చిమ బెంగాల్‌కు రు. 50 వేలు కాశ్మీర్ ప్రభుత్వ సహాయం

శ్రీ షంసుద్దీన్ ప్రకటన

శ్రీనగర్, జనవరి 17:— పశ్చిమబెంగాల్‌లో ఇటీవల జరిగిన అల్లరులలో బాధలకు గురిఅయిన వారికి సహాయం చేసే నిమిత్తం కాశ్మీర్ ప్రభుత్వము రు 50 వేలు విరాళం యిస్తున్నదని కాశ్మీర్ ప్రధానమంత్రి శ్రీ షంసుద్దీన్ నిన్న ఇక్కడకు 35 మైళ్ళ దూరంలోని వారాముల్లాలో జరిగిన బహిరంగ సభలో ప్రకటించారు.

తూర్పు పాకిస్తాన్‌లో జరిగిన మతకలహాలు ఈ అల్లరులకు కారణమని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ప్రజా స్వామిక సూత్రాలకు కట్టుబడివుండవలెనందుకు తూర్పు పాకిస్తాన్‌లో జరిగిన మతకలహాలే నిదర్శనమని శ్రీ షంసుద్దీన్ అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితిని పోరుగు పరచడంలో చాకచక్యంతో నిర్వహించిన కేంద్ర ప్రభుత్వాన్ని, ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశంసించారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ నందా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ల కృషిని ఆయన అభినందించారు.

కాశ్మీర్‌లోని దేవాలయాలనూ, మసీదులనూ రక్షించడానికి ఒక శాసనాన్ని త్వరలో ప్రవేశపెట్టనున్నట్లుగా ఆయన చెప్పారు. ప్రతి దేవాలయానికీ, మసీదుకూ ప్రత్యేకంగా ఒక కమిటీని నియమించనున్నట్లుఆయన చెప్పారు.

హజరత్‌బల్ మసీదుకు త్వరలోనే ఇట్టి ఏర్పాటు చేయబడుతుందని ఆయన అన్నారు.

1947 నవంబరులో పాకిస్తానీల చేతులలో మరణించిన మక్బూల్ షేర్వాణికి ఆయన జోహార్లర్పించారు. షేర్వాణి హిందూ ముస్లిం ఐక్యతకు విశేషంగా కృషి చేశారు.

పశ్చిమ బెంగాల్‌కు మహారాష్ట్ర సహాయం

బొంబాయి, జనవరి 17:— కలకత్తాలోనూ పశ్చిమ బెంగాల్‌లోని ఇతర ప్రాంతాలలోనూ ఇటీవల జరిగిన అల్లరులలో బాధలకు గురిఅయిన ప్రజల సహాయం నిమిత్తం బొంబాయి ప్రజల తరపున 5 వేల దుప్పట్లు, 5 వేల చీరెలు, 5 వేల ధోవతులు అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నిన్న రాత్రి ప్రకటించారు.

పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి శ్రీసేన్ తనతో టెలిఫోన్‌లో మాట్లాడుతూ 700 ల కేసుల విగాడపాలు పంపమని కోరారనీ ఇతర సహాయం కూడా ఏదైనా చేయమన్నారనీ శ్రీ నాయక్ చెప్పారు.

దక్షిణ ఇండియాలోని దేవాలయాలఉద్ధరణకు ఆర్థిక సహాయం

ప్రపంచవిజ్ఞానసమితినుంచి లభించేఅవకాశం

మద్రాసు, జనవరి 17:—

దక్షిణ భారతదేశంలో సుప్రసిద్ధమైన దేవాలయాల పునరుద్ధరణకు ముఖ్యంగా శ్రీరంగం దేవాలయోద్ధరణకు ప్రపంచ విజ్ఞానసమితి వారు ఆర్థికసహాయాన్ని చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

చారిత్రిక శిథిలాల రక్షణకై 1966 నాటికి ఒక అంతర్జాతీయ శాసనాన్ని ప్రపంచ విజ్ఞానసమితి రూపొందించ గలదని, అప్పటివరకు ఆర్థిక సహాయం లభించబోదని కూడా తెలుస్తున్నది.

ప్రపంచ విజ్ఞాన సమితి డిప్యూటీ డైరక్టర్ జనరల్ శ్రీ మాల్కమ్ ఆదిశేషయ్య కామన్వెల్తు పార్లమెంటరీ అసోసియేషన్ మద్రాసు శాఖ సమావేశంలో ప్రసంగిస్తూ అంతర్జాతీయ శాసనాన్ని రూపొందించే ముందుగానే దక్షిణ భారతంలోని దేవాలయాల పునరుద్ధరణకు సహాయం లభించే అవకాశం వున్నదని చెప్పారు. ప్రపంచ విజ్ఞాన సమితినుండి ఆర్థిక సహాయం లభించే అవకాశం లేకపోలేదని అన్నారు. భారత ప్రభుత్వం ప్రపంచ విజ్ఞాన సమితిని అర్థించే పక్షంలో సహాయం లభించే అవకాశం కలదని అన్నారు.

1966 నాటికి రూపొందించే అంతర్జాతీయ శాసనం ఫలితంగా ప్రత్యేక నిధిని వసూలు చేయ గలమని, ఈనిధినుండి దక్షిణ భారతంలోని దేవాలయాల ఉద్ధరణకు సహాయం రాగలదని అన్నారు.

శ్రీరంగంలోని రంగనాథస్వామి దేవాలయాన్ని, కాంచీపురంలోని వరదరాజస్వామి దేవాలయాన్ని, శ్రీ ఆదిశేషయ్య ఇటీవలనే దర్శించినవ్వారు.

శ్రీరంగం దేవాలయ పునరుద్ధరణకు 50 లక్షల రూపాయలు ఖర్చుకాగలదని అంచనా వేయబడింది.

వాణిజ్య మండలుల ప్రాంతీయ సమావేశం

విజయవాడలో జనవరి 19 న ఏర్పాటు

విజయవాడ, జనవరి 17:— ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్యవారు ఏర్పాటుచేసిన ప్రాంతీయ వాణిజ్య పరిశ్రమల మండలుల సమావేశం విజయవాడ మండలి ఆధ్వర్యాన ఈనెల 19 వ తేదీ ఉదయం 9 గంటలకు కృష్ణాజిల్లా రైసుమిల్లర్ల సంఘం భవనంలో జరుగుతుంది. ఈ సమావేశానికి శ్రీ కె. ఎస్. దత్తు అధ్యక్షత వహిస్తారు.

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

పాకిస్తాన్‌కు చెందిన మందుగుండుసామగ్రి ఖాళీ పెట్టెలు

ఇంఫాల్ రోడ్ మీద భారత సైనికులకు దొరికినట్లు వార్త

కోహిమా, జనవరి 17:— మందుగుండు సామగ్రి వుంచడానికి ఉపయోగించే నాలుగుఖాళీ పెట్టెలు మొన్న సాయంత్రం మన సైనికులకు దొరికాయి.

ఇవి పాకిస్తాన్‌కు చెంది వుండవచ్చునని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది. ఇక్కడకు నాలుగుమైళ్ళదూరంలోగల ఇంఫాల్‌రోడ్డుమీద ఒక సైనికదళంపై దాడిచేసిన నాగ విద్రోహులను గాలించడానికి మన సైనికులు వెళ్ళిన సందర్భంగా ఈ ఖాళీ పెట్టెలు దొరికాయి.

నాగ విద్రోహులు మన సైనిక దళంపై మెషిన్ గన్‌ను, ఫిరంగులను ప్రేల్చారు. ఇరువురు సైనికులు మరణించారు.

మన రక్షణ దళాలపై నాగ విద్రోహులు గత రెండు రోజులుగా జరిపిన దాడులలో ఇది మూడవది.

రాష్ట్రంలో బియ్యం సేకరణ

రెండులక్షల టన్నులు మించి సాధ్యంకాదని శ్రీ రోశయ్య ప్రకటన

హైదరాబాద్, జనవరి 17:— వర్తమాన సంవత్సరంలో మన రాష్ట్రంలో 3.5 లక్షల టన్నుల కన్న అదనంగా బియ్యం నిల్వలు లభించవని ఆంధ్రప్రదేశ్ రైసుమిల్లర్ల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రోశయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ అదనపు నిల్వలను కేంద్రప్రభుత్వం సేకరించినట్లయితే, కేరళ, మైసూరు, మద్రాసు రాష్ట్రాలు దక్షిణఆహార మండలంలోని ఆంధ్రప్రదేశ్‌తోబాటు చిక్కులు పడవలసి రాగలదని ఆయన అన్నారు.

1964 సంవత్సరంలో ముందు అనుకున్నట్లు 34 లక్షల టన్నులు గాక, 30 లక్షల టన్నులు వరిపంట మాత్రమే వుండగలదని స్టేట్‌బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ సర్వే ప్రకటించిన వివరాలను బట్టి తెలుస్తున్నదని అందులో రాష్ట్ర అవసరాలకు 26.5 లక్షల టన్నులు పోతే అదనంగా మిగిలేది 3.5 లక్షల టన్నులకన్న ఎక్కువగా ఏ పరిస్థితులలోను వుండబోదని ఆయన వివరించారు.

1964 లో కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో 2.5 లక్షల టన్నులు సేకరించాలని నిర్ణయించింది. ఇదిగాక, 1963 లో సేకరించకుండా మిగిలిపోయిన లక్ష టన్నులను కూడా ఇప్పుడు సేకరించాలని నిర్ణయించింది. 1963 లో సేకరించకుండా మిగిలిన నిల్వను ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే సేకరించాలని నిర్ణయించి, మద్రాసు, మధ్యప్రదేశ్, రాష్ట్రాలను ఎందుకు వదిలివేశారో ఆశ్చర్యంగా ఉన్నది అని శ్రీ రోశయ్య ప్రశ్నించారు.

1964 లో రెండు లక్షల టన్నుల బియ్యం మించి సేకరించబడకుండా రాష్ట్రప్రభుత్వం చూడాలనీ లేకపోతే తన అవసరాలకే భారతదేశపు ధాన్యాగారమని పేరుమోసిన ఆంధ్రప్రదేశ్ ఢిల్లీని ప్రాధేయపడి అడగాల్సి వస్తుందనీ, శ్రీ రోశయ్య తెలియజేశారు.

గతనెల 19 నుంచి అమలులోకి వచ్చిన బియ్యం ధరల కంట్రోలు ఉత్తర్వు బియ్యం సేకరణకు సంబంధించినంతవరకు మాత్రమే వర్తించేలాగున సవరించబడాలనీ, స్వేచ్ఛా వాణిజ్యానికివర్తించరాదనీ,ఆయ నకోరారు.

ప్రభుత్వానికి బియ్యం సరఫరా చెయ్యడంలో తమకు వచ్చిన నష్టాన్ని వర్తకులు స్వేచ్ఛావ్యాపారంలో భర్తీ చేసుకునేందుకు అనుమతించాలని ఆయన కోరారు.

తాము సేకరణ పథకం క్రింద నిల్వలను సరఫరా చేస్తున్న మిల్లర్లపై 'చెమ్మ' పేరుతో అనేక కోతలను విధిస్తున్నారని, 'చెమ్మ' అనేది స్వాభావికంగా వుంటుందనీ, దానిని తొలగించడం సాధ్యం కాదనీ, ఆయన అన్నారు.

ఇందువల్ల మిల్లర్లకు ఎక్కువ నిరుత్సాహం కలుగుతున్న దన్నారు.

కేంద్రప్రభుత్వం బియ్యం సేకరణ ధరలు పెంచే విషయం ఆలోచిస్తున్నదనీ, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి చేసిన సూచనను శ్రీ రోశయ్య హర్షించారు.

అదనపు పన్నుల నిరసన ప్రచారం

పిఠాపురంలో సభ

పిఠాపురం, జనవరి 15:— ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష శాసనసభ్యులు శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ వై. వి. కృష్ణారావు యిక్కడికి యిటీవల వచ్చిన సందర్భంలో పిఠాపురం మునిసిపల్ బహిరంగ నాటకశాలలో శ్రీ వాడ్రేవు వెంకటరమణారావు అధ్యక్షతను బహిరంగసభ ఏర్పాటు చెయ్యబడింది. వారు అదనపు పన్నుల శాసనమును రద్దుచేయవలసిన ఆవశ్యకతనుగూర్చి ప్రసంగించారు.

రాజమండ్రి పేపరు మిల్లుకు రెండుకోట్ల రు.30లక్షలసామానులు తెప్పించి,రెండు సంవత్సరాలనుండి బాధ్యత లేకుండాఆల్ కార్పొరేషన్లో ఎండ. వానలకు కొపానుచేసిన ఈ ప్రభుత్వానికి ఇంకా అధికపన్నులు యిచ్చి ప్రజలు ఎల్లా సహకరిస్తారో అర్థం కావటము లేదని శ్రీ విశ్వనాథం అన్నారు.

రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావుగారు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వము వల్లించే ధర్మపన్నాలకు ఆచరణకు చాలా వ్యత్యాస మున్నదన్నారు.

శ్రీకాకుళంజిల్లా అఖిలపక్ష కార్యాచరణ కన్వీనరు శ్రీ తన్నా నిధి సుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ పన్నుల విధానమును తీవ్రముగా నిరసించారు.

కిర్లంపూడి చక్కెర కార్మికుల సమావేశం

ఈ సందర్భంలో కిర్లంపూడి షుగర్‌మిల్సు స్టాఫ్ అండ్ వర్కర్సు యూనియన్ సమావేశం శ్రీ ఎం. భావనాచారిఅధ్యక్షతనుజరిగింది. బోనస్ కమిషను నివేదికను వెంటనే ప్రకటించి అమలు జరిపించాలని, ధరలను తగ్గించి కరువు భత్యము హెచ్చించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. కార్మికవాణిని ప్రభుత్వము పెడచెవిని పెట్టినచో ''భారత్‌బంద్'' కార్యక్రమము అమలు జరుగు పరిస్థితులకు ప్రభుత్వము నెట్టుచున్నదని తెలియజేశారు. అదనపు పన్నుల వ్యతిరేకంగా రైతాంగము సాగించు సత్యాగ్రహోద్యమాన్ని బలపరుస్తూ తీర్మానించి, నాల్గు వందల కార్మికులు పట్టణవీధులలో వూరేగుతూ, ప్రతిపక్షశాసనసభ్యులు జరుపు సభకు వెళ్ళి శ్రీ తెన్నేటి విశ్వనాథం, వై. వి. కృష్ణారావు, వావిలాల గోపాలకృష్ణయ్యలను మాలాలంకృతులను చేశారు. అనేక యితరసంస్థలై తరఫున కూడా అసంఖ్యాకముగా వారికి పుష్పమాలలు సమర్పించారు.

త్యాగరాజ సంగీత కళాపరిషత్ వార్షికోత్సవం

విజయవాడ, జనవరి 15:— ఇక్కడి రామమోహనలైబ్రరీహాలులో 12 వ తేదీని శ్రీత్యాగరాజ సంగీతకళాపరిషత్ 16 వ వార్షికోత్సవ సభ రావుబహద్దూర్ లక్కరాజు లక్కరాజు ఎంతమాలు అధ్యక్షతన జరిగింది. డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు సభను ప్రారంభిస్తూ యీ పరిషత్ యాజమాన్యాన నడుపుచున్న శ్రీ రామకృష్ణ గాంధర్వవిద్యాలయకృషిని మెచ్చుకొని, యిటువంటి సంస్థలచేత మన ఆంధ్రదేశమున శాస్త్రీయసంగీతము అభివృద్ధికాగలదని అందుకు అందరు తోడ్పడాలని చెప్పారు.

పిమ్మట సదరువిద్యాలయస్థాపకులలో వొకరగు శ్రీ యం. వి. శివశర్మ మాట్లాడుతూ కీర్తిశేషులైన గాయకసార్వభౌమ శ్రీ పారుపల్లి రామకృష్ణయ్యపంతులు స్థాపించిన యీ పరిషత్ యొక్క ఆశయములను కొన్నిటిని యథాశక్తిగా నిర్వర్తిస్తున్నామనీ, దాతల ఆర్థికసహాయంచేత యింకా గొప్పకార్యక్రమాలు జరుపగలమనీ, సదరువిద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీ మద్దులపల్లి లక్ష్మీనృసింహ శాస్త్రి సాంప్రదాయమైన సంగీతంనేర్పి అనేకమందివిద్యార్థులను డిప్లమా మొదలగుపరీక్షలయందు ఉత్తీర్ణులుగాతయారు చేశా రన్నారు. అనేకమంది వీరివద్దనేర్చుకొని విద్వాంసులై రేడియోమొదలగుసంస్థలయందు గానసభలు చేస్తున్నా రన్నారు.

పరిషత్ కార్యదర్శి శ్రీ పి.సూర్యనారాయణ వార్షికనివేదికను చదివారు. శ్రీయుతులు దివి నరసింహాచార్యులు, పుచ్చా సుబ్రహ్మణ్య శాస్త్రి,పోలవరపురామచంద్రరావు శ్రీ త్యాగరాజ స్వామిని గురించి, సంగీతకళావిశిష్టతనుగురించి పరిషత్ సేవనుగురించి ఉపన్యసించారు.

ప్రిన్సిపాల్ శ్రీ మద్దులపల్లి, లక్ష్మీనృసింహ శాస్త్రి మాట్లాడుతూ విద్యాలయానికి శ్రీ శ్రీరాం భీమశంకరరావు సాలీనా రు. 60 లు విరాళంగా యిచ్చిసహాయపడుతున్నారనీ, శ్రీ విడుముక్కల శ్రీరామమూర్తి, వారిభార్య స్వర్గీయ అన్నపూర్ణ శేషగిరమ్మ జ్ఞాపకార్థం రు1,400లు విరాళంగా యిచ్చారని వచించారు.

శ్రీ రంగం గోపాలరత్నం గానసభ జరిగింది. శ్రీ ఎస్. సిహెచ్. కృష్ణమాచార్యులు, యల్లా వెంకటేశ్వర్లు యంత్రవాద్యంతో సహకరించారు.

సమగ్ర స్వాతంత్ర్య సిద్ధికి రోగ దారిద్ర్యాల నిర్మూలన

అత్యంత అవసరమని విశాఖ సభలో డాక్టర్ సుశీలనయ్యర్ ఉద్బోధ

(మనవిలేఖరి) విశాఖపట్టణం, జనవరి 17:—

పెద్దలంతా పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించినమాట యథార్థమే. అయితే దేశంలో దారిద్ర్యం, రోగం, వైతొలగే వరకు మరొకరూపంలో యీ పోరాటం నడపవలసిందే అని డాక్టరు సుశీలానయ్యర్ నిన్న యిక్కడ అన్నారు.

స్థానిక ఆంధ్ర మెడికల్ కళాశాల విద్యార్థుల సభలో కేంద్ర ఆరోగ్య మంత్రిణి అలా ప్రసంగించారు.

మెడికల్ విద్యార్థులకు లత్యంత ఆకర్షణీయమైన వృత్తి లభ్యం కాగలదనీ, యీ వృత్తి ఆధారంగా ప్రజానీకం హృదయాలను చూరగొనే అవకాశం లభింపకలదనీ, తాము నేర్చిన విద్య సద్వినియోగం కాగలదనీ ఆమె అన్నారు.

కేవలం విజ్ఞానార్థమే వైద్య విద్య అనేమాట నేడు బూజుపట్టిన వినాదం, విద్య వినియోగపడాలనే దృష్టితో విద్యార్థులు ఆలోచించాలి అనీ దేశ సమస్యలను విద్యార్థులంతా చక్కగా అవగాహన చేసుకోవలసిందనీ డాక్టరు సుశీలానయ్యర్ హితవుచెప్పారు.

ఈ సభకు కేంద్ర ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టరు జనరల్ మేజరు కె. ఎన్. రావు, రాష్ట్ర మెడికల్ డైరెక్టరు డాక్టరు ఎ. టి. యం. ఖాదర్ హాజరయారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టరు షి. నరసింహరావు స్వాగతం పలికారు.

విద్యార్థిసంఘం కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఆదినారాయణరావు నివేదిక చదివారు.

విద్యార్థి సంఘం కృషిని డాక్టరు నయ్యర్ విరివిగా అభినందించారు. కొంత నిధిని సంఘం వినియోగార్థం సంపకలవుని కూడ ఆమె అన్నారు.

డాక్టరు కె. కృష్ణమూర్తి (అధ్యాపకుడు, సంఘం ఉపాధ్యక్షుడు), వందన సమర్పణ కావించారు.

గృహ నిర్మాణ పథకాలకు జీవిత భీమాసంస్థ నుంచి రు. 2 కోట్లు ఋణం

రాష్ట్ర ప్రభుత్వం కోరగలదని మంత్రి శ్రీ ఆలపాటి ప్రకటన

హైదరాబాద్, జనవరి 17:—

గృహనిర్మాణ కార్యక్రమాలను కొనసాగించడానికి రాష్ట్రహౌసింగ్ బోర్డుకు, జీవితభీమా కార్పొరేషన్ నుండి రు. 2 కోట్లు ఋణం కావాలని రాష్ట్రప్రభుత్వం ఒత్తిడి చేస్తుంది.

రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాలు, గృహనిర్మాణ శాఖల మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య ఢిల్లీలో జరిగే గృహనిర్మాణశాఖల మంత్రుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం నిన్న ఇక్కడనుంచి బయలుదేరి వెళ్ళారు.

వర్తమాన సంవత్సరంలో హౌసింగ్‌బోర్డుకు జీవితభీమా కార్పొరేషన్ రు. 75 లక్షలు మంజూరు చేసిందనీ, కాని ఇంకా ఆ సొమ్ము విడుదల కాలేదనీ ఆంధ్రప్రభ విలేఖరికి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య చెప్పారు.

ఈ సొమ్మును ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేయమని తాను అందుకు సంబంధించిన అధికారులను కోరగలనని శ్రీ వెంకటరామయ్య తెలియజేశారు.

రాష్ట్రంలో తలపెట్టిన బృహత్తరమైన గృహనిర్మాణ పథకాలకు కనీసం రు. 2 కోట్లు కావలసివుంటుందని ఆయన అన్నారు.

మున్సిపల్ వ్యవహారాలశాఖ నిర్వహించే వివిధ రాష్ట్రాల మంత్రులసంఘం సమావేశంలో ఈనెల 19,20 తేదీలలో ఢిల్లీలో జరిగినప్పుడు మున్సిపాల్టీల ఆదాయం అభివృద్ధి చేయడానికి తగిన మార్గాలను పరిశీలిస్తారు.

ఈ ఉపసంఘంలో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాల మంత్రులు సభ్యులుగా వున్నారు.

ప్రభుత్వోద్యోగులపై క్రమశిక్షణా చర్యలు

న్యాయస్థానాలజోక్యం తగ్గాలని శ్రీ నిజలింగప్ప సూచన

బెంగుళూరు, జనవరి 17:— 'ప్రభుత్వోద్యోగులకు శిక్ష విధించే విషయంలో న్యాయస్థానాల జోక్యం చాలవరకు తగ్గాలి' అని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప పరిపాలన సంస్కరణల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (మైసూరు శాఖ) వారి ఆధ్వర్యమున నేడు, రేపు జరుగుచున్న యీ సభలకు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళ మైసూరులనుంచి పలువురు ఉద్యోగులు విచ్చేశారు.

''ప్రభుత్వోద్యోగి ఎంత అవినీతిపరుడైనా అతణ్ని శిక్షించడం చాలా కష్టమవుతోంది. ఇందుకు సంబంధించిన న్యాయశాస్త్ర ప్రక్రియ ద్రావిడ ప్రాణాయామంగా ఉండటమే యీ యిబ్బందికి మూలకారణం. శిక్షాస్మృతి పెద్దయెత్తున సవరిస్తేనేగాని నారిని తగువిధంగా శిక్షించడం సాధ్యం కాదు. మంత్రుల యిష్టానిష్టాలనుబట్టి క్రింది ఉద్యోగులను శిక్షించాలని నేననడం లేదు. నిందితునకు అపీలు చేసుకునే హక్కు ఉండవలసిందే. అతనికి న్యాయం జరుగవలసిందే. అది నేను కాదనను. కాని యీ విషయంలో న్యాయస్థానాలు వేలుపెట్టకూడదు'' అని తాను అభిప్రాయాన్ని శ్రీ నిజలింగప్ప విశదీకరించారు.

బూట్సుప్యూర్ డ్రగ్ కంపెనీ
(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
సంతోషపూర్వకముగా తెలియపరచునదేమన
ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కు
ఆంధ్ర మర్కంటైల్ ఏజన్సీ
"ఆర్నిటా", చాపెల్ రోడ్డు
గన్‌ఫాండ్రి, హైదరాబాద్
టెలిఫోన్: 35818
Telegrams: DRUGLAND.
మా సోల్ డిస్ట్రిబ్యూటర్లుగా
నియమింపబడియున్నారు.



మీ రిలాగే ఉంటే నిరుత్సాహపడకండి
రూపాయను నయాపైసాను కూడ
జాగ్రత్త చెయ్యగలుగు తయారయేందుకు
సలహాకై స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూరును సంప్రదించండి.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్
హెడ్డాఫీసు: అవెన్యూరోడ్డు, బెంగుళూరు-9.
ముఖ్యమైన కేంద్రాలలో బ్రాంచీలు
జనరల్ మేనేజరు: ఆర్. పి. నంజా
SB 6

ప్రకాశవంతమైన తెలుపుకి
విక్టోరియా బ్లూ
OOB

ఉత్తమమైన
అల్ట్రా మెరిన్
బ్లూ
పెస్టు జర్మనీవారి సహాయముతో
ఇండియాలో తయారుచేయువారు
అల్ట్రామెరిన్ అండ్ పిగ్‌మెంట్సు లిమిటెడ్
అంబత్తూర్ - మద్రాసు సమీపమున.
ఆంధ్ర, మద్రాసు, కేరళకు ఏజంట్లు:
ఎస్. రమన్‌లాల్ బ్రదర్స్,
416, మింటువీధి, మద్రాసు-1.
shanta UP/63-1 TG

మెస్సర్స్ టి. టి. క్రిష్ణమాచారి అండ్ కం.,
331/333, తంబుచెట్టి స్ట్రీట్, మద్రాస్-1
సంతసమున ప్రకటించునది; తాము
మెస్సర్స్ కేంఫర్ అండ్ ఎల్లయిడ్ ప్రోడక్ట్సు లి.,
జహంగీర్ బిల్డింగ్, 133 మహాత్మ గాంధి రోడ్ బొంబాయి-1 వీరివల్ల
డ్యూపాంట్ విధానమున తయారుచేయబడిన కర్పూరమునకు
మద్రాస్, కేరళ, మైసూర్,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములందు
ఏకైక పంపిణీదారులుగా నియమింపబడిరి.
నియమిత నిలవదారుల ద్వారా సరకు త్వరలో
లభించగలదు.

ఆంధ్ర వాఙ్మయంపై చలనచిత్రాల ప్రభావం

అంచనా వేయడం అవసరమని డాక్టర్ గోపాలరెడ్డి సూచన

విజయవాడ, జనవరి 16:— ఆంధ్ర వాఙ్మయంపై చలనచిత్రాల ప్రభావం ఎంతటిదో, ఎటువంటిదో అంచనా వేయతగిన సమయం ఆసన్నమైనదని నేడిక్కడ 'ఆత్మబలం' చిత్ర నిర్మాతకు, సాంకేతిక నిపుణులకు జరిగిన విందు సందర్భంలో మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి వివరించారు. తెలుగులో చలనచిత్రాలు ప్రారంభమై ముప్ఫైయేండ్లు గడచినవని, అనేకమంది అభ్యుదయ రచయితలు, సనాతన పండితులు చిత్రరచన ద్వారా సారస్వతంపై తమ ముద్రను విడచినారని డాక్టర్ గోపాలరెడ్డి అన్నారు.

కథల విషయం ప్రస్తావిస్తూ బెంగాల్, మహారాష్ట్రలలో జయప్రదంగా చిత్రించిన కథానువాదులు తెలుగులోకి వచ్చేసరికి వాటి బిగువును కోల్పోతున్నా యన్నారు. ఆ రాష్ట్రాలలో నాటక, చలనచిత్ర రంగాలు సాధిస్తున్న సత్వరప్రగతిని శ్రీ రెడ్డి శ్లాఘించారు.

[illegible] డిస్ట్రిబ్యూటర్స్, శ్రీ కాం[illegible] రేషన్ పక్షాన శ్రీ సుబ్బారావు అతిథులకు స్వాగతం చెప్పారు. నిర్మాత శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్, దర్శకుడు శ్రీ వి. మధుసూదనరావు, రచయిత ఆచార్య ఆత్రేయ, సంగీత దర్శకుడు శ్రీ కె. వి. మహదేవన్, ఛాయాదర్శకుడు శ్రీ సి. నాగేశ్వరరావులను సన్మానించారు. శ్రీ రామచంద్ర కాశ్యప, శ్రీ ఎన్. లక్ష్మణరావు సన్మానపత్రాలు సమర్పించారు. 'ఆత్మబలం' చిత్రనిర్మాణాన్ని శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు ప్రశంసించారు. శ్రీ గోపాలరెడ్డికి ఉదయం 'ఆత్మబలం' చిత్రం చూపించారు.

భీమవరానికి మంచినీటి పథకం

రు 31½ లక్షలతో నిర్మాణానికి కౌన్సిల్ నిర్ణయం

భీమవరం, జనవరి 15:— భీమవరం పురపాలకసంఘం బడ్జెట్ సమావేశం చైర్మన్ శ్రీ గాదిరాజు జగన్నాథరాజు అధ్యక్షతను జరిగింది. కమిషనర్ శ్రీ పర్యుద్‌హుస్సేన్ 1963—64 సవరింపబడిన బడ్జెట్ ఎస్టిమేటు 1964—65 బడ్జెటు ఎస్టిమేటు కౌన్సిల్‌కు సమర్పించారు. మురుగునీటిపారుదలకు లక్ష రూపాయలు, రోడ్ల నిర్మాణానికి లక్షాఏబదివేలు కేటాయించబడ్డవి. నాలుగు ప్రాథమిక పాఠశాల భవనాలు నిర్మించేడానికి 60 వేలు, రోడ్ల నిర్వహణకు 30 వేలు, స్టీమ్‌రోలర్ నిమిత్తం 30 వేలు లౌడ్‌స్పీకరులనిమిత్తం రు. 2500లు, పార్కులు బావులకు అయిదువేల రూపాయలు వంతున కేటాయింపు జరిగింది. మంచినీటి పన్నులు పథకానికి, ధర్మాసుపత్రి కట్టడానికి లక్ష రూపాయలు కేటాయించారు. పునరుద్ధరింపబడిన బడ్జెటులో నిర్ధారించిన రోడ్లకు లక్షా 60 వేలు, మార్కెట్లకు 18 వేలు, ట్రాక్టరుకు పదివేల రూపాయలు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ సంవత్సరం బడ్జెట్ రు. 6,11268లు ప్రారంభనిల్వతో ప్రారంభింపబడింది.

మంచినీటిసరఫరా పథకమునకు ఆయ్యేమొత్తం ఖర్చు రు. 31.51 లక్షల రూపాయలకు— రు. 20న్నర లక్షల రూపాయలు జీవితభీమా సంస్థ వారు విధించిన షరతులకులోబడి అప్పు తీసుకొనుటకు మిగతా 11 లక్షల రూపాయలు మునిసిపాలిటీ భరించుటకు తీర్మానించారు.

ఇంతకుముందుగా జరిగిన మరొక అత్యవసర సమావేశంలో, ఈ పురపాలకసంఘంలో చాల కాలంగా పనిచేస్తూ అక్కౌంటెంటుగా ప్రమోటు కాబడిన శ్రీ ఆకుల శేషారావు అకస్మాత్తు మరణానికి తమ సంతాపాన్ని వెలిబుచ్చుతూ కౌన్సిల్ తీర్మానించింది.

పురపాలకసంఘం సిబ్బంది కూడా యీమధ్య సమావేశం జరిపి శ్రీ శేషారావుమృతికి తమ గాఢ సంతాపాన్ని తెలియచేసి ఆయన భార్యకు, ఏకైక కుమారునకు తమ సానుభూతిని తెలియచేస్తూ తీర్మానించింది.

అభివృద్ధి సాధనకు అధిక పన్నుల ఆవశ్యకత

గ్రామ కాంగ్రెస్ సభలో ప్రసంగం

ఖమ్మం, జనవరి 16:—ఖమ్మం తాలూకా ముదిగొండ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ పక్షాన శ్రీ వట్టెం పిచ్చయ్యగారి అధ్యక్షతను సభ జరిగింది. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తూ కాంగ్రెసు ప్రభుత్వము 17 సంవత్సరాలకాలంలో దేశంలో ఎన్నో అభివృద్ధికరమైన పనులను చేసిందనీ, ప్రణాళికల కొరకు ప్రభుత్వం ధనం వెచ్చిస్తున్నప్పుడు ప్రజలకు పన్నులు విధింపబడడం సహజమని, తప్పని సరి అని కనుకనే విధించవలసివచ్చిందని అన్నారు.

రాజ్యసభ సభ్యుడు శ్రీ కోట పున్నయ్య ప్రసంగిస్తూ ''కమ్యూనిస్టులు తమను తామే'' అభ్యుదయకాముకులుగా చెప్పుకుంటున్నారనీ ఆచరణరీత్యా వారి వెనుకబాటుతనం, సంకుచితత్వం యెప్పటికప్పుడు బుజావవుతూనే వున్నవన్నారు. వెనుకబడ్డ హరిజనుల విషయమై ప్రభుత్వం చేస్తూన్న సహకార కృషిని శ్రీ పున్నయ్య ఉగ్గడించారు.

శ్రీ హీరాలాల్ మోరియా ప్రస్తుత గ్రామీణ స్థితిగతులను సమస్యలను పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలవిషయం ప్రస్తావిస్తూ కాంగ్రెసును బలపరచవలసినదిగా విజ్ఞప్తిచేశారు. శాసనసభ్యులు శ్రీయుతులు కత్తుల శాంతయ్య, దుగ్గినేని వెంకయ్య, పెండ్యాల సత్యనారాయణరావు, ఆర్. భువన సుందరరెడ్డి, మొహమ్మద్ ఇస్మాయిల్, అడపా గోపాలకృష్ణమూర్తి కూడా ప్రసంగించారు.

బహిరంగసభకు ముందు శ్రీ ఆర్. భుజంగరెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. సభానంతరం శ్రీ ప్రసాద్‌దళంవారిచే బుర్రకథ, వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. కళాకారులను శ్రీ చంద్ర సుబ్బయ్య పరిచయం చేశారు. (స. వి.)

పొదుపు విధానం అందరికీ అవసరం

మంత్రిణి సదాలక్ష్మి హితవు

శ్రీకాకుళం, జనవరి 11:— మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి జిల్లా పరిషత్తు భవనంలో ఏర్పాటుచేయబడిన అధికార అనధికారుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు తమంతట తామే వచ్చి పొదుపుచేయడంకోసం సేవింగ్సు పత్రాలలో మదుపుపెట్టాలని సలహా యిచ్చారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎన్. కె. మురళీధరరావు మాట్లాడుతూ శ్రీకాకుళంజిల్లాఆర్థికంగావెనుకబడినజిల్లా అయినప్పటికీ ప్రభుత్వం నిర్ణయించిన రు. 40 లక్షల మించి 57 లక్షల వరకు సేవింగ్సు పథకంక్రింద ప్రజలు మదుపుపెట్టారన్నారు. అత్యవసర పరిస్థితులలోకూడా జనాభా 23లక్షలకున్నూ,23లక్షలరూపాయలు డిఫెన్సు ఫండు యిమ్మంటే 27 లక్షల రూపాయలు నగదు రూపంలోను, బంగారం — డిఫెన్సు బాండ్ల ద్వారాను ప్రజలు విరాళ మిచ్చారు అనీ, శ్రీకాకుళం జిల్లా ప్రజలు ఎన్నడూ ఏవిషయంలో ఎప్పుడూ ముందంజే వేస్తుంటారనీ ఆయన వాకొన్నారు.

మంత్రిణి సదాలక్ష్మి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి ఎంత బాధ్యతుందో ప్రజలకూ అంతే బాధ్యతుందనీ, అది గుర్తించి నవభారతనిర్మాణానికి ప్రతిఒక్కరు కృషిచేయాలనీ అన్నారు. ఒక్కొక్కప్పుడు అమాయకులైన బీదప్రజలమీద ఖర్చులు రుద్దుతుంటారనీ, అలాటప్పుడుచదువుకొన్నవారుదానినిసరిదిద్దాలనీ, పొదుపు విధానం ప్రతి ఒక్కరూ అలవాటుచేసుకోవాలని, అది వంటికీ యింటికీ కూడా ఆరోగ్యప్రదమనీ ఆమె వచించారు.

శ్రీ జి. విజయకుమార్ వందన సమర్పణ చెప్పారు. శ్రీమతి వంగ చిట్టెమ్మ జనగణమన పాడారు.

లలితకళాసమితి

శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో లలితకళాసమితి,సాహిత్య జ్యోత్స్నా పరిషత్ మంత్రిణికి స్వాగతమిచ్చాయి. శ్రీ కూర్మాచారి(ఎం.ఎల్.సి.) అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీమతి తిమ్మరాజు హైమావతి పరిషత్ తరఫున సన్మానపత్రం చదివారు. సమితి తరఫున శ్రీ టి. వి. శివరావు రచించిన గేయాన్ని బెనర్జీ చిట్టి గానం చేశారు.

శాసనసభ్యులు శ్రీ కొత్తపల్లి పున్నయ్య, అడ్వకేటు శ్రీ పుల్లె సీతారామయ్య ఆలయాభివృద్ధి గురించి మాట్లాడుతూ దేవునిక్రింద ఉన్న భూములకు జమీందారీయినాం భూములఆక్టు వర్తించకుండా—వాటిని సంరక్షించుకొనగలిగితే దేవాలయాలు మరింత అభివృద్ధిలోకి వస్తాయని చెప్పారు.

మంత్రిణిమాట్లాడుతూహిందూమతమును సంరక్షించుకొనడం నేటి కర్తవ్యమని హెచ్చు మంది హిందువులు క్రైస్తవమతంలోనికి, ఇస్లాం మతములోనికి కలిసిపోతున్నారు, ఆ కలిసిపోవడం పెద భవిష్యత్తుకు గొడ్డలిపెట్టు. అలాగని ఇతర మతములను నేను దూషించమని చెప్పలేదు. మన సనాతన హైందవ సాంప్రదాయము కాపాడుకోవాలని అంటున్నాను— అని ఆమె వక్కాణించింది.

శ్రీ బరాటం వెంకటరమణయ్యచెట్టి వందన సమర్పణ చేశారు.

అరసవిల్లి

మంత్రిణి అరసవిల్లి శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయమునకు రాగానే అసిస్టెంటు కమిషనరు శ్రీ భాస్కరరావు, మేనేజరు శ్రీ డి. సీతారామస్వామి, ఆలయ ధర్మకర్త శ్రీ ఇప్పిలి జోగారావు, లక్ష్మీ నరసింహం స్వాగత మిచ్చారు. ఆలయ లాంఛనాలతో మంత్రిణి దేవుని దర్శించారు. శ్రీ అరవెల్లి లక్ష్మీనారాయణాచార్యులు సంస్కృతంలో శ్లోకములు చదివి మంత్రిణికి సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ కూర్మం

మంత్రిణికి ఆలయమర్యాదలతో యిక్కడ ఆలయంలో స్వాగత మిచ్చారు. శ్రీ కూర్మనాథుని ఆమె దర్శించారు. అక్కడ పెద్ద బహిరంగసభ జరిగింది. పరిషత్ అధ్యక్షుడు శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ కూర్మాచారి స్వాగతం చెప్పారు. మంత్రిణి కామన్ గుడ్ ఫండ్‌లోంచి శ్రీ కూర్మం సత్రముకు రు. 10,000 యిస్తామని వాగ్దానం చేశారు.

శ్రీ కిష్టప్ప ధన్యవాదాలు సమర్పించారు.

సభలు-సమావేశాలు

విశాఖజిల్లా ప్రాథమికోపాధ్యాయసంఘ విద్యా వైజ్ఞానిక ఆరవమహాసభలు ఈ నెల 19, 20 తేదీలలో విశాఖపట్టణంలో శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య (యం. యల్. సి.) అధ్యక్షతను జరుగుతవి. శాసనసభ్యులు శ్రీ ఎ. వి. భానోజీరావు సభలను ప్రారంభిస్తారు.

* * *

గుంటూరునగర అభ్యుదయ రచయితల సమావేశం గుంటూరులోని జ్యోతి ట్యుటోరియల్ కాలేజీ (3 వ లైను, బ్రాడీపేట)లో ఈనెల 19 వ తేదీ ఉదయం 11 గంటలకు జరుగుతుంది. శ్రీ కొండ్రగుంట కృష్ణయ్య అధ్యక్షత వహిస్తారు. శ్రీ కారుమంచి వెంకటేశ్వరరావు సభను ప్రారంభిస్తారు.

* * *

పెద్దాపురంలోని శివాలయప్రాంగణంలో శ్రీరామనామసప్తాహయజ్ఞ మహోత్సవం ఈ నెల 25 వ తేదీనుంచి 31 వ తేదీవరకు జరుగుతుంది. ఈ ఉత్సవంలో పూజలు, ఉపన్యాసాలు, వేదపారాయణాది కార్యక్రమాలు ఏర్పాటు చెయ్యబడినవి.

* * *

నాల్గవ హనుమజ్జయంతి వ్యాయామమహోత్సవాల సందర్భంలో కాకినాడలో 1964వసంవత్సరం జనవరి 18, 19వ తారీఖులలో తూర్పుగోదావరిజిల్లా వెయిట్ లిఫ్టింగ్, శరీర అంగ సౌష్టవపోటీలు, ఆంధ్ర రాష్ట్ర వెయిట్‌లిఫ్టింగ్ శరీర అంగ సౌష్టవ పోటీలు జరుపబడతవి. తూర్పు గోదావరిజిల్లావాసులు మాత్రమే పోటీ చేయవలెను.



గోపన్నపాలెంలో నిర్వహింపబడిన రీజినల్ పంచాయతీరాజ్ 20 వ శిక్షణశిబిరం సందర్భంలో తీయబడిన చిత్రం

ప్రజల సాయంతో అవినీతి నిర్మూలన

అత్యంత సులభసాధ్యమని మంత్రి అహమ్మదాలీఖాన్ సూచన

(మన విలేఖరి)

ఖమ్మం, జనవరి 16:— ఖమ్మంజిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఇక్కడ గత 4 వ తేదీన జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షన ఏర్పాటుచేయబడింది.

జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా హోంమంత్రి శ్రీ అహ్మద్ అలీఖాన్‌కుస్వాగతంచెబుతూ జిల్లా పరిస్థితులను సంక్షిప్తంగా వివరించారు. జిల్లాలో కమ్యూనిస్టులు పలుచోట్ల జరుపుతూన్న అరాజక చర్యల గురించితమ సమీక్షలోవిపులంగా శ్రీ మోరియా పేర్కొంటూ రానున్న పంచాయతీ ఎన్నికల దృష్ట్యా గ్రామ ప్రాంతాలలో శాంతి భద్రతల పరిరక్షణ సన్నాహాలు ఏర్పాటు చేయవలసిన అవసరాన్నిగురించి వివరించారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ వెంగళరావు మంత్రిని కార్యకర్తలకు పరిచయంచేస్తూ కాంగ్రెస్ సంస్థలోఆయనమిక్కిలి అనుభవంగడించినవారని పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో ప్రతిచోట అవినీతి, లంచగొండితనం స్వచ్ఛంద విహారంచేస్తున్న సందర్భాలు వినవస్తున్నవనీ ఈ దుస్థితిని తక్షణమే అదుపులోకి తీసుకు రావడానికి చర్యలు గైకొనాలని పేర్కొన్నారు. లంచగొండితనం ప్రభుత్వ ధ్యేయాన్ని, ప్రజాసమస్యల పరిష్కారకృషిని దెబ్బకొడుతున్నదనీ, అది ఈనాడు ముఖ్యసమస్యగా పరిణమించిందనీ, అందువల్ల తగిన కఠిన చర్యలు తప్పనిసరిగా గైకొనాలని మరొకసారి మంత్రికి విజ్ఞప్తిచేస్తున్నా మన్నారు.

మంత్రి తమప్రసంగంలో ''తమ దృష్టికి తీసుకురాబడిన అంశాలనుగురించి తప్పనిసరిగా తగు చర్యలుగైకొనగలననిఅవినీతి లంచగొండితన నిర్మూలనలో ప్రజలు, ప్రజాప్రతినిధులు విశేషంగా ప్రభుత్వానికి తోడ్పడాలనీ, అట్టిపక్షంలో అనతికాలంలో తప్పక ఈ దుస్థితినిర్మూలింపబడగలదని'' అన్నారు.

పరిషత్తు కభినందనలు

ఖమ్మం జిల్లాపరిషత్ సర్వసభ్యసమావేశం పరిషత్ భవనంలో శ్రీ జలగంవెంగళరావుఅధ్యక్షతనజరిగింది. శ్రీ మీర్అహ్మద్ ఆలీఖాన్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.

మంత్రి తమ ప్రసంగంలో ''పంచాయతీరాజ్యంలో ప్రజలకు ఎన్నో బాధ్యతలు అప్పగించబడ్డాయనీ, ప్రజల్లోని నిర్మాణాత్మకమైన శక్తియుక్తులు ఈ పంచాయతీ రాజ్య సమగ్ర నిర్మాణానికి ఎక్కువగా ఉపయోగపడే అవకాశాలు కల్పించబడ్డాయనీ'' అన్నారు. ఖమ్మంజిల్లాలో జిల్లా పరిషత్‌కృషి ఎంతో ప్రశంసించ దగినవిధంగా సాగుతున్నదనీ, ఈరంగం అత్యంతఅనుభవంగల శ్రీ వెంగళరావు ముఖ్యంగా అభినందించ దగినవారని, వీరే రాష్ట్ర పంచాయతీ సమాఖ్యకు అధ్యక్షుడుగాఉండడం సంతోషకరమైన విషయమనీ'' అన్నారు. ప్రతి గ్రామపంచాయతీ అధ్యక్షుడు తన గ్రామంయొక్క అభివృద్ధికి బాధ్యుడనీ ప్రభుత్వచట్టం పంచాయతీ అధ్యక్షునికితగిన అధికారాలను ఇచ్చి ఉన్నదనీ గ్రామాభ్యుదయ కృషిలో పంచాయతీ అధ్యక్షుడు విశేషంగా కృషి చేయడం అవసరమనీ మంత్రి పేర్కొన్నారు.

మంత్రిని శ్రీ జలగం వెంగళరావు పరిచయం చేశారు. అనతికాలంలో జిల్లాపరిషత్ శక్తివంచన లేకుండాఎన్నో కార్యక్రమాలను నిర్వహించినదనీ ప్రతిపనిలోను ప్రభుత్వం ఉదారంగా తమకు తోడ్పడ్డదనీ ఆయనఅన్నారు. పరిషత్ కృషిని ఆయనవిపులంగాసమీక్షించారు.

జిల్లాకలెక్టరు శ్రీ అసదుల్లా సయీద్ మంత్రికి స్వాగతంచెబుతూ చిరకాలసేవానుభవం కలిగిన శ్రీ అహ్మద్ఆలీఖాన్ మొదటి సారిగా జిల్లాపరిషత్ సమావేశంలో పాల్గొంటున్నందుకు ఎంతో ఆనందంగా ఉన్నదనీ,తమకు జిల్లా కార్య నిర్వహణలో పరిషత్ అధ్యక్షుడు శ్రీ వెంగళరావు ఇంకాతదితరఅనధికార ప్రముఖులతోడ్పాటు పుష్కలంగాలభిస్తున్నదనీ,పరస్పరసహకారంతో ఎన్నో సమస్యలను దూరంచేసుకోగలుగు తున్నామనీ'' అన్నారు.

మంత్రి జిల్లా పరిషత్ కార్యాలయంకురాగానే పరిషత్ అధ్యక్షుడు శ్రీ వెంగళరావు కలెక్టరు, పార్లమెంటు సభ్యుడు శ్రీ కోట పున్నయ్య, శ్రీ జలగం కొండలరావు, శాసనసభ్యుడు శ్రీ కత్తుల శాంతయ్య, జిల్లా పరిషత్ కార్యదర్శి, ఇంకాఇతర బ్లాకుసమితులఅధ్యక్షులుస్వాగతంచెప్పారు.

శంకర విద్యాలయ వారికోత్సవం

బాపట్ల, జనవరి 15:— బాపట్లలోని శంకర విద్యాలయ 47వ వార్షికోత్సవం, దత్త జయంత్యుత్సవం మూడురోజులు శ్రీ శంకరవిద్యాలయావరణలో శ్రీ కుప్పా లక్ష్మణావధాని అధ్యక్షతన జరిగింది. శ్రీ అవధాని వేదార్థంపై ఉపన్యసించారు. శ్రీ మల్లవరపు రంగారావు దేవీతత్వము మోక్షసాధనగూర్చిఉపన్యసించారు. శ్రీచల్లా చంద్రమౌళిశాస్త్రి దత్తపురాణ ప్రవచనము గావించారు. నిత్యము ఏకాదశ రుద్రాభిషేకాలు, వేదపారాయణ గావించబడినవి.

మైనర్ ఇరిగేషన్ పనులకు రు 2,90,000 మంజూరు

భీమడోలు పంచాయతీ బడ్జెటు

(మన విలేఖరి)

తాడేపల్లిగూడెం, జనవరి 16:— భీమడోలు పంచాయతీ సమితి 1964—1965 బడ్జెట్ అంచనాలు సవరించబడిన 1963—1964 బడ్జెట్ అంచనాలు ఆమోదించింది.

ఆదాయం (ప్రారంభ నిలవతోసహా) రు. 9,24,726—63 లు కాగా ఖర్చు రు. —9,55,480—00 అంచనా వేయబడింది. అందుచే లోటుగావున్న మొత్తం రు. 30,753—37 లు ప్రభుత్వం అదనపు గ్రాంటు రూపంలో రు. 45,000—లు విడుదల చేయడంతో భర్తీచేయవలసిందని కోరారు.

1961—1962, 1962—1963సంవత్సరాలకి యిచ్చిన తక్కువ విడుదలదృష్ట్యా ఈలోటు భర్తీచేయు వీలుంటుందని తెలియ చేశారు.

20 నయాపైసల గ్రాంటుక్రింద రహదార్ల నిమిత్తం 20,000— సామాజికాభివృద్ధి కార్యక్రమ రహదార్ల నిమిత్తం 10,000—మైనర్ ఇరిగేషన్ పయిలెట్ స్కీము క్రింద రు. 2,90,000, ఆరోగ్య, పారిశుద్ధ్య పద్దుక్రింద రు. 10,000—, మాజీ జిల్లాబోర్డు గ్రాంటుల నుండి 10,000 లు జనరలు నిధునుండి రు. 34,000— రోడ్ల మరమ్మత్తులు పాఠశాలల మరమ్మత్తులక్రింద మంజూరు చేస్తూ తీర్మానించింది. (స. వి.)

శ్రీ త్యాగరాజ వర్ధంతి

గుడివాడ, జనవరి10:— స్థానిక శ్రీరామవిలాస సభ ఆధ్వర్యాన త్యాగరాజస్వామి వర్ధంత్యుత్సవాలు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రారంభింపబడినవి. ఉదయం స్వామివారి పూజాకార్యక్రమం జరిగింది. సాయంత్రం వక్ఫ్ జడ్జి శ్రీ కె. హెచ్. భూషణరావు అధ్యక్షతను స్వర్గీయ డాక్టర్ గుర్రాజ స్మారక సభ జరిగింది.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ కార్యదర్శి శ్రీ పసల సూర్యచంద్రరావు సభను ప్రారంభిస్తూ సంగీత పుట్టు పూర్వోత్తరాలు, ఈ సభల విశిష్టతనుగురించి మాట్లాడారు. పలువురు స్వర్గీయ డాక్టరు గుర్రాజును గురించి మాట్లాడుతూ ఆయన బహుజనప్రియుడనీ, ఆయన స్థాపించిన హోమియో కళాశాల ఆయనను నిత్యమూ జ్ఞాపకంచేసే శాశ్వత చిహ్నమనీ అన్నారు.

ఉత్సవ కార్యక్రమాలలో శ్రీయుతులు నేదునూరి కృష్ణమూర్తి, అన్నవరపు రామస్వామి, ఆట్లూరి వెంకటేశ్వరరావు, దత్తాడ పాండురంగరాజు, హోలేటి వెంకటేశ్వర్లు, క్రొవ్విడి హనుమంతరావు, దండమూడిరామమోహనరావు, యం. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ, టి. ఆర్. సుబ్రహ్మణ్యం, శ్రీమతి కోకా సత్యవతి, శ్రీరంగం గోపాలరత్నం మున్నగువారు న్నారు.

బాపట్లకాలేజీ నూతన భవన శంకుస్థాపన

బాపట్ల, జనవరి 15:— డాక్టర్ యార్లగడ్డ శ్రీకృష్ణమూర్తి (బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటి అధ్యక్షులు) 'ఆంధ్రప్రభ' విలేఖరితో మాట్లాడుతూ, బాపట్ల కాలేజీ ఆఫ్ ఆర్ట్సు అండ్ సైన్సు నూతన భవన నిర్మాణానికి ఈ నెల 29 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శంకుస్థాపన చేస్తారని, సభకు వ్యవసాయ అటవీశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి అధ్యక్షత వహిస్తారని చెప్పారు.

లెవీ పద్ధతిని బియ్యం సేకరణ

విరమించాలని ప్రభుత్వానికి విజయవాడ వర్తకసంఘం అభ్యర్థన

విజయవాడ, జనవరి 15:— విజయవాడ ఛేంబరు ఆఫ్ కామర్సు అండ్ యిండస్ట్రీ వారి నూతన కార్యనిర్వాహకవర్గము సమావేశము శ్రీయుత పచ్చిపులుసు వెంకటసుబ్బారావు అధ్యక్షతన నిన్న జరిగింది. ఈ క్రింది సభ్యులు ఛేంబరు గౌరవోద్యోగులుగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షుడు : శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు, ఉపాధ్యక్షులు : శ్రీయుతులు చెరుకూరి అంజయ్య, గ్రంధి లక్ష్మణస్వామి, కార్యదర్శి : శ్రీ సోమరాజు ఆంజనేయులు, సహాయ కార్యదర్శి : శ్రీ జొన్నవిత్తుల సీతారామాంజనేయులు, కోశాధికారి : శ్రీ మాజేటి రామమోహనరావు.

''విజయవాడలో 19 వ తేదీని ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపుపన్ను సవరణచట్టము యొక్క నిబంధనలను గూర్చి చర్చించి తగు నిర్ణయములు చేయుటకుగాను గాంధీనగరంలోని కృష్ణాజిల్లా రైస్ అండ్ ఆయిల్ మిల్లర్సు అసోసియేషన్‌వారి భవనమందు సర్కారు జిల్లాలలోని వాణిజ్యమండలులు తదితర వర్తక సంఘ ప్రముఖులతో ఒకమండలి సమావేశాన్ని జరుపుటకు తీర్మానించడమైంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రవేశపెట్టిన బియ్యం లెవీని గురించి పరిశీలించడమైంది. ఇప్పుడు ప్రవేశపెట్టిన సేకరణపద్ధతి యొక్క ముందు ప్రవేశపెట్టబోతున్న 'లెవీ' పద్ధతివలన ఆంధ్రప్రదేశ్‌లోని రైసుమిల్లు పరిశ్రమ పూర్తిగా స్థంభించిపోవునని దానివలన అన్ని రకముల బియ్యం వ్యాపారస్థులు చాలబాధలకు, తీరనినష్టములకు గురియగుదురని అందువల్ల సదరు పద్ధతులు ప్రస్తుత పరిస్థితులలో రద్దుపరిపించి వర్తక ప్రతినిధులతో సంప్రదించి తగు మార్గమును నిర్ణయించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచూ ఏకగ్రీవముగా తీర్మానించడమైంది.''

'సిటిక్లబ్' వజ్రోత్సవసన్నాహాలు

విజయనగరం, జనరి 15:— ఇక్కడి ''సిటిక్లబ్'' వజ్రోత్సవం వచ్చేనెల 8, 9 తేదీలలో ఘనంగా చేయడానికి సన్నాహాలు జరుగుచున్నాయి.

ఈ క్లబ్‌కు గతంలో శ్రీయుతులు కిళాంబి రామానుజాచార్యులు, మామిడిపూడి వెంకటరంగయ్య, గుండాలరామావతారంలాంటి ప్రముఖులు అధ్యక్షులుగా ఉండినారు. కార్యదర్శులుగా శ్రీ బొడ్డు రంగారావుదొర, శ్రీ కైబరు వెంకటరత్నంవంటి ప్రముఖులు ఈ క్లబ్ అభ్యున్నతికి కృషిచేశారు. శ్రీయుతులు ఆదిభట్లనారాయణ దాసు, గురజాడ అప్పారావు ఈ క్లబ్‌లో ఆమరణ సభ్యులు.

ప్రస్తుతకార్యదర్శి శ్రీ బొడ్డు నారాయణరావుదొర ప్రత్యేకకృషిలో 10 సంవత్సరాలనుంచి ఈ సంస్థ అఖిలభారతస్థాయిలో టెన్నిస్ టోర్నమెంట్లు నిర్వహిస్తోంది.

ఈ వజ్రోత్సవంలో పాల్గొనడానికి అమాత్యులు శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి, పి. వి. జి. రాజు, ప్రముఖులు శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, కె. వి. గోపాలస్వామి, పి. వి. రాజమన్నార్, నటరాజరామకృష్ణ అంగీకరించారు. పద్మశ్రీ ద్వారం ఈ ఉత్సవం మొదటిదిన సంగీతకచేరి చేస్తారు. విజయనగరం పురపాలకసంఘం ఈ వేదికమీదే శ్రీ ద్వారంవారికి పౌరసన్మానం జరిపేసంకల్పంకూడా ఉన్నట్లు తెలియవచ్చింది.

అద్వైత సిద్ధాంత ప్రాశస్త్యం

విజయనగరం రాజకుమార్ శ్రీ విశ్వేశ్వర గజపతి ప్రసంగం

విజయనగరం, జనవరి 16 — మహామహోపాధ్యాయ స్వర్గీయ శ్రీ తాతాసుబ్బరాయశాస్త్రి నిర్మించిన ''శంకరమఠం'' లో ఇటీవల రోజులనుంచి అద్వైతతత్వ ప్రబోధం జరిగింది, ఎక్కడ విజయనగరం రాజకుమార్ — శ్రీ పి. వి. జి. రాజు సోదరులు శ్రీ పూసపాటి విశ్వేశ్వర గజపతి. వివిధ ఉపనిషత్తులనుంచి సంస్కృతమూలం ఉటంకిస్తూ అద్వైత పరంగా, సరళమైన తెలుగులో జనసామాన్యానికి అవగాహన కావాలనే ఆశయంతో ఆయన వ్యాఖ్యానిస్తున్నారు.

శ్రీ విశ్వేశ్వర గజపతి యిటీవల కొన్ని సంవత్సరాలనుంచి శాఖాహార నియమంతోబాటు ఉప్పు పులుపు, కారం పూర్తిగాని సర్జించి కఠోర జిహ్వానిగ్రహం సాధన చేస్తున్నారు. వీరి సహధర్మచారిణి కూడా ఈవ్రతం పాటించి భర్త అడుగుజాడలు అనుసరిస్తున్నారు. శ్రీ విశ్వేశ్వర గజపతికి ప్రకృతి వైద్యంలో అచంచల విశ్వాసం వుంది.

శ్రీ తాపీ ధర్మారావుకు సన్మాన సన్నాహం

కాకినాడ, జనవరి 16:—సుప్రసిద్ధ విమర్శకుడుగా, ప్రఖ్యాత సినిమా రచయితగా, బహుముఖప్రజ్ఞా ధురంధరుడైన పత్రికా సంపాదకుడుగా, విశాలాంధ్ర ప్రజల హృదయాలలో పవిత్ర పీఠం ఏర్పరచుకున్న శ్రీ తాపీ ధర్మారావుకు, కాకినాడలో ఏప్రిల్ మాసంలో ఘనసన్మానం చేయాలని, యీ సందర్భంగా నాటక, నాటిక పోటీ ప్రదర్శనలు, కవితాగోష్ఠి, సంగీతపు పోటీలు (సినిమా సంగీతం) నిర్వహించి, సినీమారంగంలోని ప్రముఖ దర్శకులను, అగ్రశ్రేణి నటీనటులను పోటీ ప్రదర్శనములకు న్యాయ నిర్ణేతలుగా నిర్ణయించుటకు ఆంధ్రదేశంలోని అన్ని జిల్లాల నాటకసమాజాలవారికి (జిల్లా మొత్తముమీదఒకనాటకము, ఒకనాటిక) ప్రాధాన్యం కల్పించి ప్రోత్సహించుటకు శ్రీ తాపీ ధర్మారాయ ఆర్ట్సు (కాకినాడ) వారు సంకల్పించారు.

ఈ సన్మాన మహోత్సవానికి అధ్యక్షుడుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని, పోటీ ప్రదర్శనముల ప్రారంభకుడుగా సుప్రసిద్ధ సినిమా దర్శకులైన శ్రీకె. వి. రెడ్డిని ఆహ్వానించుటకు ధర్మరాయఆర్ట్సువారుతీర్మానించారు.

సన్మానసంఘం అధ్యక్షుడుగా శ్రీ తోట రామస్వామి (యం. ఎల్. ఏ. జిల్లాపరిషత్‌అధ్యక్షుడు) ను ఎన్నుకొనుటకు తీర్మానించారు. కవులను, గాయకులనుకళాకారులను ప్రోత్సహించి నానాటికి దిగజారిపోతున్న ప్రజల కళాతృష్ణను ద్విగుణీకృతం కావించుటకు శ్రీ తాపీధర్మరాయా ఆర్ట్సు సంకల్పించి, అశేష ఆంధ్రప్రజల అండదండలు అవసరమని విజ్ఞప్తిచేస్తూ, ధర్మరాయా ఆర్ట్సు ప్రధాన కార్యదర్శి శ్రీ తోట రామమోహనరావు (ధనుస్సు) విజ్ఞప్తి చేస్తున్నారు.

భాస్కరవిద్యాలయ వార్షికోత్సవం

సామర్లకోట, జనవరి 16 :— సామర్లకోట భాస్కర విద్యాలయం ఆరవ వార్షికోత్సవ కార్యక్రమాలు యిటీవల సామర్లకోటలోని కొత్తూరు పాణుగుపాటి వీధి కేంద్రములో శ్రీ యక్కేరాల రామస్వామి ఆధ్వర్యంలో జరుపబడినది.

విద్యాలయాధిపతులు శ్రీ దామిసెట్టి పార్థసారథి నూతనసంవత్సరాభివందనములు అందజేశారు. శ్రీ రామస్వామి ఆచార్యులు, శ్రీ దుద్దుంపూడి రంగారావు, శ్రీ నడింపల్లి సీతారామరాజు, శ్రీ సందే సూర్యప్రకాశరావు, శ్రీ రామానుజులు విద్యాలయములు విద్యకేగాక శీలమును పెంపొందించగల కేంద్రాలు కావాలని సలహానిచ్చారు. శ్రీ త్రిమూర్తి బుర్రకథదళమువారి చైనా దురాక్రమణ, గాంధీతాత బుర్రకథలు, నృత్యగేయ ప్రదర్శనలు జరిగినవి.

వ్యాయామ, విజ్ఞాన, వినోద కార్యక్రమాలు, జరిగినవి. శ్రీ త్రిమూర్తి బుర్రకథ దళంవారు బాలికల శోభవారి బుర్రకథలు, నృత్యములు, శ్రీ నిమ్మకాయల లక్ష్మణరావు ఆధ్వర్యంలో శ్రీ కృష్ణంరాజు ఆసనములు, వ్యాయామ భంగిమలు, శ్రీ నగిరెడ్డి అప్పారావు అంగ సౌష్ఠవ ప్రదర్శనలు జరిపారు.

శ్రీ లక్కి సర్వేశ్వరశర్మ (సుబోధిని పత్రికా సంపాదకులు), శ్రీ దొంతుకుర్తి దివాకరపద్మ (తత్వవేత్తలు యిటీవలనే కీర్తిశేషులైరి) భాష్పాంజలి శ్రీ సారథి సమర్పించారు.

''అల్లూరిసీతారామరాజు బుర్రకథ'' గానం చేయబడింది. (స. వి.)

ఆహారకల్తీ నేరానికి జుల్మానాలు

పిఠాపురం, జనవరి 1[illegible]:— ఆహారకల్తీ నిరోధకచట్టంక్రింద కాకినాడ అడిషనల్ జిల్లామునిసిఫ్ మేజిస్ట్రేటు శ్రీ వి. కృష్ణమోహనరావు [illegible] క్రిందివిధంగా జుర్మానాలు విధించారు.

శ్రీ దేవ తాతయ్యకు పాలలో నీరుకలిపి అమ్మినందుకుగాను 100—లు, శ్రీ కొలమంచి వీర్రాజుకు రు.40లు, శ్రీ కొత్తెం నారాయణమూర్తికి రు 40—లు, శ్రీ గుత్తుల కాంతిమ్మకు రు. 50—లు. ఈకేసును పిఠాపురం మునిసిపల్ ఫుడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. రాధాకృష్ణమూర్తి దాఖలు చేశారు.

పండిత డి గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మదరాసు-17

ఆ అధిక తెలుపును చూడండి!
మెక్లీన్స్ వల్లనే



ఇట్లు శోధించి చూడండి



1. మీ నాలుక కొనతో మీ పళ్లమీద తడమండి, జిగటగా అంటుకున్న పొర తగులుతున్నదా?
2. ఇప్పుడు బ్రష్‌తో తోమండి, మీరు చవిచూచు నట్టి జలదరించే పరిశుభ్రతగల రుచి మెక్లీన్స్ పనిచేయుచున్నదనుటకు నిదర్శనం.. మీ పళ్లను శుభ్రపరచుచున్నది.
3. అధిక శుభ్రతను గమనించండి...అధిక తెలుపును చూడండి! మెక్లీన్స్ వల్లనే.



మెక్లీన్స్ పసుపురంగుగా వుండే పళ్లను తెల్లగా జేయును.

MTP/1/P/3/63 TEL

Firestone

ఫైర్ స్టోన్ ట్రాన్స్‌పోర్టు ట్రక్ టైరు

ఎంత బరువునైనా - ఎప్పటికైనా గొనిపోవును

ఫైర్‌స్టోన్ ట్రాన్స్‌పోర్టు ట్రక్ టైర్లను ట్రక్‌లు నడిపేవారు ఎల్లచోట్లా ఎన్నుకుంటారు - ఖర్చు తక్కువయగు పట్టణాలందు, పల్లె ప్రాంతాలందు సర్వీస్‌కు అనుకూలం. అభివృద్ధికరమైన ట్రెడ్ నమూనాకు ఆరుగని నిరాఘాటంగా నడువగల దారపుబాడీతో నిర్మితం తొడుగుట అనగా అసలైనదిగాని రీ ట్రెడ్ చేయబడినదిగాని అధిక మైలేజీ నడకను సమకూర్చును . అదే మీ సొమ్మును ఆదా చేస్తుంది.



ఫైర్ స్టోన్ - శ్రేష్ఠతకు, సేవకు మీ గుర్తు

రేడియో

ఆదివారం-జనవరి 19
శక 1885 పుష్య 29

హైద్రాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—30 అమరవాణి, సంస్కృత కార్యక్రమం, భావభారతి ప్రసంగం బి. ఆర్. శాస్త్రి, 7—45 ఎస్. వి.పాటనేకర్: వయొలిన్, 8—15 దేశభక్తి గీతాలు: బృందగానం, 8—30 ఎస్.వి. పాటనేకర్: వయొలిన్, 8—45 పిల్లలకుపాటలు, 12—30 చిత్రజగతి, 1—00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము భాగ్యవతి: నాటిక మహిళావాణి, 1—50 తె.వా., 2—00 వాతావరణ సూచన, ప్రాదేశిక సుగం సంగీత్, 2—20 బాలానందం, పొలసరఫరా కేంద్రము రూపకం, 3—00 తరుణ భారతి కదంబ కార్యక్రమము, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—15 ప్రసుత్తాంశం, 6—20 నగరవాణి: నగర శ్రోతలకు, నవనాగరికత—హైద్రాబాద్ వస్తుప్రదర్శన గోష్ఠి లలిత సంగీతం, 7—00 తె.వా., 7—30 నాగార్జునసాగర్ ప్రాజెక్టు రూపకం, 7—45 చిత్రపీఠ, 8—25 విరామ సంగీతం, 8—30 ఎస్.వి. పాటనేకర్: వయొలిన్, 9—45 హైదరాబాద్ బి వలె.

హైదరాబాద్ - బి 89.42 మీ

12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 అరియక్కుడి రామానుజ అయ్యంగార్, 2—20 హైదరాబాద్ ఎ వలె: సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 8—30 భారతీయ గ్రామీణ చిత్రం: సంగీత రూపకం, 9—25 విరామ సంగీతం, 9—45 సంగీతామృతం: నేదునూరి కృష్ణమూర్తి.

విజయవాడ - 357 మీ

ఉ: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, వెంకటాద్రి సంకీర్తనలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 పంసీక్షణ, 7—30 అమరవాణి సంస్కృత కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 7—45 ప బద్ధ సంగీతం టి. వి.రత్నం, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 పాలవెల్లి, 12—30 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి, 1—50 తె. వా., 3—00 హైదరాబాద్ వలె, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—15 నేటి విశేషము, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, ప్రణాళికా పురోగతి: గ్రామాలలో కార్య కలాపాలు రూపకం 7—00 తె.వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం 7—45 రామనరావు సుబ్బారావు వీణ, 8—40 ~~[illegible]~~ ఈ వెల స్వామి, 9—45 లలిత సంగీతం, ఎ. వర ప్రసాద్ 10—00 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం. 6—45 మంగళగానం, 7—30 చిత్రగానం, 12—30 శీర్షవనూల, 1—00 హిందూస్థానీ సంగీతం, 1—30 గానమంజరి, 2—10 దేశభక్తి పాటలు, సాయంత్రం— 5—30 మైథిలీ శ్రీనివాసన్, 7—30 ఆర్. పట్టమ్మాళ్ వీణ, 8—00 ట్రిచీ ఆర్. ఎస్ మణి, 8—55 విరామ సంగీతం, 9—00 మైథిలీ శ్రీనివాసన్, 9—45 సంగీతామృతం, ఎన్ వి పార్థసారథి, టి కె రంగాచారి

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 1—00 వాద్య గోష్ఠి, 1—40 గీతమంజరి, 1—50 తె.వా., 2—00 మధురగీతం, సా: 6—35 శ్రోతల కోరిన పాటలు, 7—00 తె. వా., 7—15 వేణువు, క్లారినెట్: నిలయవిద్వాంసులు, 7—45 మద్రాస్ ఎ వలె, 8—30 ఆర్. పట్టమ్మాళ్, వీణ.

రేపల్లె యంగ్‌మెన్స్ ఆర్ట్సు ఎకాడమీ వార్షికోత్సవం

రేపల్లె, జనవరి 15:—శ్రీ మిత్ర యంగ్ మెన్స్ ఆర్ట్సు ఎకాడమీ దశమ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించారు. ఎకాడమీ ఉపాధ్యక్షుడు శ్రీ అంబటిపూడి ఆంజనేయులు గత పదిసంవత్సరాలలోను ఎకాడమీ చేసిన సాంఘిక, సారస్వత, కళాత్మక సేవను వివరించారు. కార్యదర్శి శ్రీ తుమ్మపూడి బ్రహ్మానందశాస్త్రి ఎకాడమీ కార్యక్రమాలలో అందరూ సహకరించాలని కోరారు.

నూతన సంవత్సరం కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడు డాక్టరు మిత్రా, ఉపాధ్యక్షులు శ్రీ అంబటిపూడి ఆంజనేయులు, ప్రధానకార్యదర్శి శ్రీ తుమ్మలపూడి బ్రహ్మానంద శాస్త్రి, సహాయకార్యదర్శులు: శ్రీయుతులు పడతల ఉదయ భాస్కరరావు, పొన్నూరు సత్య నారాయణ, ఆయిదుగురు సభ్యులు కూడా ఎన్నుకోబడ్డారు.

శ్రీ గాయత్రి శివరామకృష్ణ శాస్త్రి కృతజ్ఞత చెప్పారు. (మ. వి.)

ఒంగోలు న్యాయవాదసంఘానికి కొత్త కార్యవర్గం

ఒంగోలు, జనవరి 15:— ఒంగోలు న్యాయవాదసంఘానికి శ్రీయుతులు నవులూరి సత్యనారాయణ అధ్యక్షులుగా, శ్రీ దాసరి వెంకటేశ్వర్లు కార్యదర్శిగా, శ్రీ కె. పట్టాభిరామారావు లైబ్రేరియన్‌గా, శ్రీ లదిపూడి వెంకటసుబ్బారావు, శ్రీ చెరుకూరి వెంకటేశ్వర్లు కార్యవర సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ జయంతి వెంకట్రామశాస్త్రి ఆడిట్ రిపోర్టు చదివారు. అందులో, సభ్యులనుండి వసూలైన రు 4000లు వసూలుచేయబడి, అందులో పెద్దమొత్తము ఒంగోలు న్యాయవాదులసంఘ గ్రంథాలయమునకు వుపయోగించునట్లు తెలిపారు.

శ్రీ పెద్దిభొట్ల రామచంద్రరావుగారు సభ కధ్యక్షత వహించారు.

నిరంకుశంగా హిందీ ఆధిపత్య ప్రయత్నం లక్ష్యానికే భంగకరం

రాజమండ్రి సభలో సూచన

రాజమండ్రి, జనవరి 15:— ఇక్కడ మునిసిపల్ మ్యూజియము హాలులో శ్రీ ఎస్. రాఘవాచార్యులు (ప్రిన్సిపాల్ గవర్నమెంటు ఆర్ట్సు కాలేజి) అధ్యక్షతను హిందీ ప్రేమీమండలి 23వ వార్షికోత్సవం జరిగింది. డాక్టరు ఏ. బి. నాగేశ్వరరావు (అధ్యక్షుడు హిందీ ప్రేమీ మండలి) స్వాగతం చెప్పారు. శ్రీ విదమర్తి వెంకట నరసింహం (మునిసిపలు చైర్మను) ప్రారంభోత్సవం చేశారు.

పిమ్మట హిందీ ప్రేమీ మండలివారి ఆచారం ప్రకారం మునిసిపల్ హైస్కూల్సు తెలుగు పండితులు శ్రీ చేబోలు చిన్నయ బ్రహ్మము, టవును హైస్కూల్సు హిందీ పండితులయిన కుమారి బారు పద్మజను ఖద్దరు శాలువలతో సన్మానించారు.

అటుపిమ్మట శ్రీ మురళిధరసింహ్ (గవర్నమెంటు ట్రెయినింగ్ కాలేజి అధ్యాపకుడు) ప్రాంతీయ భాషలు సమర్థములయినవి కానంతవరకు ఇంగ్లీషును తొలగింపరాదని, హిందీ సమృద్ధమయిన భాషకాదుగనుక దానిని తొలగింప రాదని జరుగుతున్న వాదన సరియైనది కాదని వక్కాణించారు.

శ్రీ గణపతిరామ్ దేవశంకర త్రివేది (హిందీ ప్రేమీ మండలి కార్యాధ్యక్షుడు) (శ్రీ కప్పగంతుల సత్యనారాయణ (హిందీ పండిత ప్రశిక్షణ మహావిద్యాలయం ప్రిన్సిపాలు) కూడా ప్రసంగించారు.

హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకును, పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులయినవారికి సభాధ్యక్షుడు బహుమతులు, ప్రశంసాపత్రములు అందజేశారు.

హిందీ చాలా సరసమయినభాష. అయితే కొందరు హిందీ సామ్రాజ్యవాదుల ఒత్తిడివల్ల హిందీభాషను వ్యాప్తి చేయజూస్తున్నారని, ఆట్లు చేసేవాడు హిందీభాషకు అపకారమే జరుగగలదని సభాధ్యక్షుడు హెచ్చరించారు.

తదుపరి తుల డాక్టరు ఏ. బి. నాగేశ్వరరావు ప్రసంగిస్తూ, ఇరువది మూడు సంవత్సరములకిందట ఈ ప్రేమీమండలి స్థాపించబడి దినదినాభివృద్ధి పొందుచున్నదనీ, రాజమండ్రిలో ఎక్కడైనా మునిసిపాలిటీవారు స్థలమిప్పించిన యెడల భవనం కట్టుకోగలదని అన్నారు. ఆయన వచ్చిన అతిథులందరకు తమ కృతజ్ఞతాభివందనాలర్పించారు.

పిమ్మట శ్రీ కామావఝుల సంపూర్ణచంద్రిక గానసభ జరిగింది. శ్రీ చల్లా కృష్ణమూర్తి పిడేలును, శ్రీ వారణాసి యజ్ఞనారాయణశాస్త్రి మృదంగమును వాయించారు. (మ. వి.)

చీరాలలో శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు

చీరాల, జనవరి 13:— "పరమేశ్వర సంకీర్తనమే పరమలక్ష్యంగా అన్నమాచార్యులవారిచే సమారంభమై గావించబడిన, గేయకవితా రచనోద్యమం క్షేత్రయ్య రచనలలో చిగురించి, త్యాగయ్యలో పూర్ణరూపాన ఫలించింది ఆ సంగీత తపస్వికి తెలుగుజాతి చేసే నివాళులర్పణ ఆరాధనోత్సవాలు భక్తిప్రపత్తులతో జరుపు కొంటున్నది" అని — స్థానిక సంగీత విద్వాంసులు శ్రీ పోలూరి లక్ష్మీనరసింహారావు ఆయన, శిష్యులు, మిత్రులు కలసి శ్రీ వీరరాఘవస్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన ఆరాధన సభలో శ్రీ బృందావనం రంగాచార్యులు, శ్రీ వల్లూరి శంకరశాస్త్రి ప్రసంగించారు. శ్రీ యనమండ్ర వెంకటప్పయ్య సభకు అధ్యక్షత వహించారు. శ్రీ చోడవరపు కామేశ్వరరావు గృహంలో శ్రీ త్యాగరాజ చిత్రానికి పూజలు జరిగాయి.

అదే దేవాలయంలో శ్రీ దేవువుకొండ సుబ్బారావు పంతులు శిష్యులు శ్రీ బొమ్మరాజు కృష్ణమూర్తి (మద్రాసు) త్యాగరాజ కృతులు గానంచేశారు. పిడేలు— శ్రీ పూసపాటి సుబ్రహ్మణ్యం, మృదంగం— శ్రీ బిరుదరాజు గోవిందరాజు నిర్వహించారు. సభానంతరం— శ్రీ ప్రతాప వెంకట సుబ్రహ్మణ్యం అభినందన సమర్పణ చేశారు.

శ్రీరామ సప్తాక్షరి మంత్రయజ్ఞం

రేపల్లె, జనవరి 12:— అద్దేపల్లిలో 13వ శ్రీరామ నామస్మరణకోటి మహోత్సవాలు, శ్రీ సామ్రాజ్య పట్టాభిషేక సహిత అష్టోత్తర శత కోటి శ్రీరామ సప్తాక్షరీ మంత్రయజ్ఞ క్రతువు ఆరు రోజులు మహోత్సాహంగా జరిగాయి.

ఈ యజ్ఞ నిర్వహణకు పండిత జ్యోతిష విద్వాన్ ఆగమ విశారద శ్రీ తంగిరాల సుబ్రహ్మణ్య శాస్త్రి బ్రహ్మత్వం వహించారు. వేద పండితులు వేద పారాయణ, హోమశాంతులు జరిపినారు.

ప్రత్యేకంగా పూజ్యశ్రీ ప్రభుదత్త బ్రహ్మచారి మహారాజువారు, శ్రీ అవధూతేంద్రఈ సరస్వతీ స్వాములవారు రామనామ సంకీర్తన గావించి భక్తులను తన్మయులను గావించినారు.

ఇంకను ప్రతినిత్యం హరికథలు, పురాణములు ధర్మోపన్యాసములు జరిగాయి.

ఈ కార్యక్రమములకు వేలాది స్త్రీ, పురుషులు హాజరై భగవత్ తీర్థప్రసాదములు స్వీకరించి ఆనందించారు.

శ్రీమతి తాడిమళ్ల లక్ష్మీనరసమాంబ జన్మదినోత్సవం

భీమవరం, జనవరి 15:—కవయిత్రి స్థానిక పతనాలయ మహిళాసంఘాలస్థాపకురాలు, మాజీ పురపాలక సంఘ సభ్యురాలు అయిన శ్రీమతి తాడిమళ్ల లక్ష్మీనరసమాంబ 65 వ జన్మదిన ఉత్సవం రామమందిరంలో స్థానికకళాశాల ప్రిన్సిపాలు అధ్యక్షతను వైభవంగా జరిగింది. శ్రీయుతులు వి. రాజేశ్వరశాస్త్రి, మంగళంపల్లి సూర్యనారాయణ దర్భాసంగమేశ్వరశాస్త్రి పద్య పఠనం చేశారు. శ్రీమతులు పులుగుర్తి మాణిక్యాంబ, ఎస్. జయమ్మ, మోచర్ల సుబ్బలక్ష్మి, శ్రీయుతులు పి. వి.నరసింహరాజు, వి. గంగాధర శాస్త్రి విస్సాల సంగయ్య నాయుడు, ఆర్కా సోమయాజులు, రాజారావు, జోగయ్య, నాగఫణీంద్రరావు ఆమె గుణగణాలను శ్లాఘిస్తూ మాట్లాడారు. వరసవమాంబ మహిళాసంఘ భవనాలకు కావలసిన స్థలందానం యిచ్చుటకు వాగ్దానాలు జరిగాయి. (మ. వి.)

కళాపోషకునికి సన్మానం

శ్రీ గన్నాబత్తుల నారాయణమూర్తి

భీమవరం, జనవరి 16:— "బంగారాన్ని అలంకారాలక్రిందమార్చినచో అవి ప్రకాశిస్తాయి. కళలనుపోషించే దాతవుంటే అవిరాణిస్తాయి" అని కళాపోషకుడు శ్రీ గన్నాబత్తుల నారాయణమూర్తిని ఇక్కడ జరిగిన సన్మాన సభలో ఆశీర్వదిస్తూ పద్మశ్రీ డాక్టరు ద్వారం వెంకటస్వామి నాయుడు ఆయనను అభినందించారు.

ప్రముఖ కళాకారులు వర్తకసంఘంభవనంలో ఈ సభ ఏర్పాటుచేశారు. సన్మానితుని బ్యాండు వాద్యములతో పురవీధులలో ఊరేగిస్తూ సభాస్థలికి తీసుకొనివచ్చి శోభాయమానంగా అలంకరింపబడిన వేదిక మీదాలసీనులను చేశారు.

ఆహ్వానం సంఘం తరపున శ్రీయుతులు బుగ్గాప్రసయ్య శాస్త్రి చిరంజీవి వెంకట సూర్యనారాయణరావు స్వాగతం చెప్పారు.

సన్మాన సభకు శ్రీ సుహావాది వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత వహించారు. కార్యక్రమం వేదపఠనముతో ప్రారంభింపబడింది.

సన్మానితుడు శ్రీ నారాయణమూర్తికి వివిధ సంఘాలవారు పూలమాలలు, సన్మాన పత్రాలు కానుకలు సమర్పించారు. సన్మాన సంఘం నటరాజ షీల్డును పట్టు వస్త్రాలను శ్రీ నారాయణ మూర్తికి సమర్పించారు. తరువాత కనకాభిషేకం జరిగింది.

అధ్యక్షుడు శ్రీ వెంకటప్పయ్యశాస్త్రి సన్మానితుని అభినందిస్తూ, కళాకారులు కళాపోషకుని సన్మానించి నూతన సాంప్రదాయం సృష్టించారని, ఇట్టి మహత్తరమైన రోజు కళాకారులకు వచ్చుట అరుదన్నారు.

శ్రీ క్రోవి సత్యనారాయణశాస్త్రి ఈ సభకు మంగళాభరణం చేశారు.

ప్రభుత్వ సంగీతకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నేదునూరి కృష్ణమూర్తి సన్మాన సంచికావిష్కరణ చేశారు. శ్రీ సూర్యనారాయణరాజు సందేశాలను చదివారు.

శ్రీయుతులు నాజరు, సూర్యనారాయణ రాజు, వింజమూరి శ్రీనివాసచారి, జగన్నాథస్వామి, ఎద్దనపూడి సత్యనారాయణ, ఆయాళ్లబండి తాతారావు, నారాయణరావు, ముదునూరి మల్లేశ్వరరావు, కారుమూరి వెంకటేశ్వరరావు, జటావళ్ల భుల పురుషోత్తం శ్రీ నారాయణమూర్తి కళాపోషణాసక్తిని, పేఘను అభినందించారు.

శ్రీ భూపతిరాజు రాఘుకృష్ణంరాజు సంగీత కళాపోషక' అనుబిరుదును శ్రీ నారాయణమూర్తికి ప్రసాదించారు.

శ్రీ నారాయణమూర్తి ఉచితరీతిని సమాధానంచెప్పి కళాకారుల నందరిని నూతన వస్త్రాలతో సత్కరించారు. ఈ కళాకారులసంఘం శ్రీ ద్వారంవెంకటస్వామినాయుడుగారికి "విద్యన్మణిసునాద వాయులీనప్రవీణ" అనుబిరుదును ఇచ్చారు.

తరువాత శ్రీ నాయుడుగారి పాటకచేరి ఏర్పాటుచేయబడింది. శ్రీ వి. కమలాకరం మృదంగం, శ్రీ అన్నవరపు గోపాలం ఘటం, కుమారి ద్వారం మంగతాయారు సహకారవాద్యం నిర్వహించారు.

రామన్నగూడెం స్కూలు వార్షికోత్సవం

కొవ్వూరు, జనవరి 15:—భారతీయ ఆదిమ జాతి సేవాసంఘ (ఢిల్లీ) అనుబంధసంస్థ అయిన ఏజెన్సీ సేవాసంఘం ఆధ్వర్యాన పోలవరంతాలూకా రామన్నగూడెంలో నిర్వహింపబడుతున్న ప్రాథమిక పాఠశాల ప్రథమవార్షికోత్సవం యుటీవల డాక్టరు పి. మీరాఖాన్ అధ్యక్షతను జరిగింది.

ఢిల్లీ సంఘ ప్రతినిధి కుమారి ఎన్. పి. లక్ష్మి జాతీయపతాకం ఎగురవేశారు. కన్నాపురం పంచాయితీసమితి ఉపాధ్యక్షులు శ్రీ జి.అప్పలరాజు ప్రారంభోత్సవం చేశారు.

ఏజన్సీ సేవాసంఘ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. నందా తమ వార్షికనివేదిక చదివారు.

గిరిజన ప్రాంతంలో శిక్షణ పొందుచున్న ఇటాలియన్ దంపతులు (శ్రీ సిరినారట్టజ్జి శ్రీ కస్తూరి సుబ్బారావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ మీరాఖాన్ శ్రీ యస్. యస్. నందా సేవ కొనియాడుచూ వారికి వచ్చు నెలజీతం వందరూపాయలలోను పదిహేను రూపాయల మాత్రమే ఖర్చుపెట్టుకొని మిగిలిన జీతం యావత్తు సంఘ కార్యకలాపములకు ఖర్చుపెట్టుచున్నందుకు హర్షం ప్రకటించారు.

ఒక గ్రీక్ కుటుంబం మూడు నెలలపాటు పోలవరంలో వుండ జూచికి విన్నవించింది. (మ. వి.)

కాకినాడలో స్వామి చిన్మయానంద ప్రసంగం

కాకినాడ, జనవరి 16:—స్వామి చిన్మయానంద యుటీవల యిక్కడ కర్మవిధానాన్ని గూర్చి ప్రసంగించారు. జీవితమే క్రియాశీలం కలదన్నారు. సభ సూర్యకళామందిరంలో జరిగింది.

కర్మచేసేవారు మూడువిధాల వారన్నారాయన: (1) ఉద్యోగులు, కేవలం జీతంకోసం పనిచేసేవారు. (2) సంఘసేవకులు, రాజకీయ సేవకులు, మతతత్వంగంలో పనిచేసేవారు. రెండవ తరగతివారు కేవలం భోజనంకోసం పనిచేయడంతో పాటు సంఘాన్ని తమ భావాలకనుగుణంగా ఉన్నత స్థితిలో నడపాలని, ఉత్కృష్ణ పద్ధతిని సంఘాన్ని నడిపించాలని వీరు ప్రయత్నిస్తారు. 3, బుద్ధుడు, క్రీస్తు, రాముడు, గాంధి వంటి మహాత్ములు. వీరు తమ ఆశయాలకోసం జీవిస్తారు. సంఘాన్ని అమాంతంగా ఉదాత్తస్థాయికి తీసుకువెడతారు.

కలెక్టర్ డాక్టర్ రాం. కె. వేపా స్వామిజీకి స్వాగతమిచ్చారు.

డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సి. రాఘవేంద్రరావు స్వామిజీకి రు. 1,116 బహూకరించారు.

ఉషా ఎంబ్రాయిడరీ ప్రదర్శన

తణుకు, జనవరి 15:— తణుకులోని మెసర్సు ఉషా సేల్సుకంపెనీవారి కుట్టు, ఎంబ్రాయిడరీ ఎగ్జిబిషను 10 వ తేదీని డాక్టర్ కె. ఝుండితాదేవిచే ప్రారంభించబడినది. తణుకు బ్రాంచి మేనేజరు శ్రీ జె. సుబ్బారావు అతిథులకు స్వాగతంచెప్పారు. ఉషాకంపెనీ స్త్రీలకు గావిస్తున్న సేవను శ్రీమతి పి. లక్ష్మీ శకుంతలమ్మ మెచ్చుకొన్నారు. కుట్టుపనిలో ప్రావీణ్యము సంపాదించిన స్త్రీలకు బహుమతులు పంచారు. (మ. వి)

కొవ్వూరి వాస్తవ్యుడు శ్రీ వెలమాటి శ్రీమన్నారాయణమూర్తి, తాను వ్రాసిన 'కాంగ్రెస్ అధినేతకామరాజ్' అనే గ్రంథాన్ని ఇటీవల ఏలూరు రైల్వే స్టేషన్‌లో శ్రీ కామరాజ్‌కు సమర్పించినప్పటి చిత్రం. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

శ్రీకాకుళం జిల్లా సంగీత నాటక పోటీలు

బహుమతి ప్రదానం

శ్రీకాకుళం, జనవరి 16:— శ్రీకాకుళం జిల్లా ఆరవ సంగీత నాటకపోటీలు నరసన్నపేట పరిషత్ హైస్కూల్ సెకండరీ స్కూలు ఆవరణలో యుటీవల రెండు రోజులు నిర్వహింప బడ్డాయి.

మొదటి రోజు శ్రీ పాట్నూరి స్వామిబాబు అధ్యక్షత వహించారు. పరిషత్ అధ్యక్షులు శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు ప్రారంభోత్సవము చేశారు. జిల్లా పౌరసంబంధ సమాచార శాఖ ఆఫీసరు శ్రీ వెంకటరమణ స్వాగతం చెబుతూ ఈ గోష్ఠి లక్ష్యాలను తెలియజేశారు.

రెండవ రోజున కలెక్టర్ శ్రీ ఎన్. కె. మురళీధర్ రావు అధ్యక్షత వహించారు. శ్రీమతి విజయలక్ష్మి మురళీధరరావు బహుమతి ప్రదానం చేశారు.

పార్వతీపురం హైస్కూలువారిచే ప్రదర్శింపబడిన నాటిక దేశభక్తులకు మొదటి బహుమతి లభించినది. ఈ నాటిక ప్రాంతీయ పోటీలకు పంపబడుతుంది. రెండవ బహుమతి శ్రీకాకుళం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలవారికి లభించినది. వి. ప్రభాకర్ (పార్వతీపురం) ఉత్తమ నటుడుగా—కుమారి సుమిత (శ్రీకాకుళం గరల్స్ స్కూలు) ఉత్తమ నటిగా బహుమతులు ఇవ్వబడ్డాయి.

సంగీత యూనిట్ పోటీలలో — గవర్నమెంట్ గరల్సు హైస్కూలు శ్రీకాకుళం వారు ప్రదర్శించిన ప్రణాళికాశబ్దము (నృత్యం) నకు మొదటి బహుమతి వచ్చినది. ఇదికూడా ప్రాంతీయ పోటీలకు పంపబడుతుంది. ప్రణాళికా శబ్దము రచించినవారు శ్రీ టి. వి. శివరావు. ఇందులో పాల్గొన్నవారు కుమారి ఉష, వసుంధర, లక్ష్మి. నరసన్నపేట ప్రజల తరపున షీల్డు దేశభక్తులు నాటికకు బహూకరింపబడినది.

శ్రీ వెంకటరమణధన్యవాద సమర్పణచెప్పారు. తత్పూర్వం శ్రీ మురపాక గంగాధరం వేదితో మురళీ వాద్య ప్రదర్శన యిచ్చారు. వారికి నరసన్నపేట వాస్తవ్యులు ఒక శాలువ రు. 116—లు యిచ్చి సత్కరించారు.

జిల్లా చదరంగపోటీలకు జిల్లా వాణిజ్య పారిశ్రామికాధికారి శ్రీ కృష్ణన్ ప్రారంభోత్సవం చేశారు. కార్యదర్శి శ్రీ తిమ్మరాజు సుందర శివరావు కార్యదర్శి నివేదిక సమర్పించారు— జిల్లా నలుమూలలనుండి చదరంగ పోటీలలో పాల్గొన్నారు. మొదటిరోజు ఫలితం: టి. వీరభద్రయ్యకు, కె. విశ్వనాథంకు పోటీ. విశ్వనాథం గెలిచారు.

పామర్రులో నాటకపోటీల కార్యక్రమం

పామర్రు, జనవరి 16:— డాక్టరు శ్రీ ఫి. ఆర్. కె. శర్మ అధ్యక్షతన యిక్కడ లలితకళాసమితి కార్యనిర్వాహక వర్గ సమావేశం జరిగింది.

పామర్రు ప్రగతి యువజన ఆర్ట్సు థియేటరు లలితకళాసమితికి అనుబంధ సంస్థగా నుండుట కంగీకరించారు.

మార్చి మూడవవారంలో లలితకళా సమితి తరపున ఆంధ్రప్రదేశ్ నాటికలపోటీలను జరపడానికి నిర్ణయించారు.

రాబోవు సంవత్సరమునకు పామర్రు హిందీ ప్రేమీమండలికి ఎన్నికలు జరిగాయి. శ్రీయుతులు తమ్మా కోటిరెడ్డి (అధ్యక్షుడు) శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావు, (ఉపాధ్యక్షుడు), గడియారం సుబ్రహ్మణ్యం, కార్యదర్శి మిక్కిలినేని సుబ్బారావు, కాకరాల రాధాకృష్ణమూర్తి, రొంపిచర్ల సింగరాచార్యులు, మూర్తి కుటుంబరావు— (సభ్యులు). (మ. వి.)

గోకివాడలో హరిజన దినోత్సవం

పిఠాపురం, జనవరి 15:—ఇచ్చటకు సమీపములోగల గోకివాడ గ్రామములో హరిజన దినోత్సవం అతివైభవంగా జరిగింది. పిఠాపురంపంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ తుమ్మల శ్రీరామమూర్తి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. అధ్యక్షులు, అధికార్లులు, అధికారేతరులు హరిజనోద్ధరణ, ఆరోగ్యము, పాడుపు, విద్యల ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు. ఆరోగ్యనిధులను పాటించవలసినదనీ, పాడుపరితనము అలవరచుకోవలసినదనీ కూడా సెలవిచ్చారు. పిల్లలను సక్రమముగా బడికి పంపవలసినదిగా హెచ్చరించారు.

వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకును ఆరోగ్యముగానున్న చిన్న పిల్లలకును, శుభ్రముగా యుంచబడిన యిండ్లకును బహుమతులు యివ్వడమైనది. బహుమతులకు విరాళమిచ్చిన గ్రామ పంచాయితీ అధ్యక్షులు శ్రీ శ్రీ నావూ గంగరాజుకు, సభకు విచ్చేసిన యితర పెద్దలకు అభివందనములు యిచ్చిన అనంతరము 'జనగణమన' జాతీయగీతముతో సభముగిసినది. (మ. వి.)

కళ, విజ్ఞాన సమన్వయం

సమగ్రతకు అవసరమని భీమాసంస్థ వార్షికోత్సవంలో సూచన

మచిలీపట్నం, జనవరి 15:— లైఫ్ ఇన్సూరెన్సు కార్పరేషన్ (మచిలీపట్టణం డివిజన్) ఎంప్లాయీస్ ఫైన్ ఆర్ట్సు అసోసియేషన్ వార్షికోత్సవాలు 3, 4, 5 తేదీలలో స్థానిక హిందూ కాలేజి ఆడిటోరియంలో జరిగాయి.

మొదటిరోజున ఆర్ట్సు ఎగ్జిబిషన్‌ను, రావూనాయుడుపేటలోని జార్జికారనేషన్ భవనంలో ప్రారంభమయింది. దేశీయ, విదేశీయ ద్రాయింగులు, పెయింటింగులు 200 పైగా సేకరింపబడ్డవి. శ్రీ పి. వి. కృష్ణమూర్తి (అసిస్టెంట్ డివిజనల్ మేనేజరు) ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

కాలేజీ ఆడిటోరియంలో 4వ తేదీని వార్షికోత్సవాలు ప్రారంభమైనాయి. కృష్ణాజిల్లా జడ్జి శ్రీ బి.ఆర్. చలపతిరావు అధ్యక్షత వహించారు. కళ, సంస్కృతుల ప్రయోజనాన్ని గూర్చి సమీక్షించారు. బ్రిటిష్ మ్యూజియములో భద్రపరుపబడిన వివిధ తరగతుల కళా ఖండాలు పరిశీలిస్తే, కళాహృదయాలుకరగిపోతాయన్నారు.

ఉత్సవ సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్. కె. నరసింహారావు, స్వాగతం చెప్పగా, శ్రీ డి. వి. సుబ్బారావు, (కనీ వరు) వందనసమర్పణ చేశారు. శ్రీ యన్. సుందర్రామయ్య ప్రసంగించారు.

శ్రీ ఎ. ఎఫ్. త్యాగరాజు, (గుడివాడ ఎ. ఎన్. ఆర్. కాలేజి ప్రిన్సిపాలు) వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధపోటీలకు ప్రారంభోత్సవం జరిపారు. ఈ పోటీలంశాలు. విచిత్రవేషాలు, జంత్రగాత్రాలపై సుగమ సంగీతం, ఇంగ్లీషు తెలుగు భాషలలో ప్రసిద్ధపాత్రల ఏకపాత్రాభినయం మరిపెక్కు నాటికలు. ఏకాంకికానాటకాల ప్రదర్శనలు జరుపబడ్డాయి. వానిలో స్థానిక డివిజనల్ యూనిట్‌తోపాటు, రాజమండ్రి, విజయవాడ, గుడివాడ, బ్రాంచి కార్యాలయాలయూనిట్లు కూడా పాల్గొన్నాయి.

మొదటిరోజు ప్రధానాతిథి శ్రీ విశ్వనాథ సత్యనారాయణ భారతీయ కళా సంస్కృతులు ఆధ్యాత్మిక ప్రధానమైనవని వక్కాణించారు.

4వ తేదీని శ్రీ జి. జగన్నాథర్, (అసిస్టెంటు డివిజనల్ మేనేజరు) అధ్యక్షతవహించారు. శ్రీ బసవరాజు సుబ్బారావు—(ప్రఖ్యాత ఇంగ్లీషు తెలుగు నటకులు) ప్రధానాతిథిగా ప్రసంగించారు.

మాస్టరు వేణు (సినీ మ్యూజిక్ డైరెక్టర్ మద్రాసు అసలు బందరు వాస్తవ్యుడు) వాద్య సంగీత విశేషాలనుగూర్చి ప్రసంగించారు. శ్రీ పి. వి.కృష్ణమూర్తి అసిస్టెంటు డివిజనల్ మేనేజరు ప్రసంగించారు.

5వ తేదీ కార్యక్రమానికి శ్రీ భాస్కర్ల గోపాల కృష్ణమూర్తి (రిజైర్డు అసిస్టెంటు డివిజనల్ మేనేజరు), అధ్యక్షత వహించారు. శ్రీ విన్నకోట ఉదయభీమరాజు, (ఔత్సాహిక నటుడు) తన అనుభవాలగూర్చి ప్రసంగించారు.

బహుమతి ప్రదానం

ఆదివారం సాయంత్రం సభకు శ్రీమాగంటి అంకినీడు, (ఎం.పి.) అధ్యక్షత వహించారు. ఎల్. ఐ. సి. సిబ్బంది. అభ్యుదయ పథంలో కళారంగంలో యింతగా కృషి చేస్తున్నందుకు అభినందించారు. శ్రీమతి వల్లభనేని కమలకుమారి (ఎం.ఎల్.సి.) బహుమతి ప్రదానం గావించారు. ప్రధానాతిథి శ్రీ కె. జగ్గయ్య (ప్రసిద్ధ సినీనటుడు.) ఇన్సూరెన్సు గొడవలో మెలిగే ఎల్. ఐ. సి. సిబ్బంది యింతగా కళారాధన జరుపుతున్నారంటే స్థానబలం కొంతపని చేసిందను కుంటాను అని చమత్కరించారు.

మాస్టరువేణు (సినీ ఆర్టు డైరెక్టరు) శ్రీ వి. వెంకటేశ్వర్రావు, శ్రీ సుంకర కనకారావులతో కలసి, వాద్య సంగీత ప్రదర్శనము జరిపారు. శ్రీ వేదాంతం రామచంద్రరావు ప్రసంగించారు. శ్రీ కాకాని నరసింహారావు పద్యపఠన జరిపారు.

శ్రీ బసవరాజు సుబ్బారావు, షేక్స్పియర్, 'కింగ్ లియర్' పాత్రాభినయం చేశారు.

పోటీ ప్రదర్శనాలు ఉత్సవ సంఘ నిర్వహించిన వివిధపోటీ ప్రదర్శనాలకు శ్రీ బసవరాజు సుబ్బారావు శ్రీ కొడాలి ఆదిశేషయ్య, శ్రీ విన్నకోట ఉదయ భీమరాజు, విర్ణేతలుగా వ్యవహరించారు. విచిత్రవేషాలు, జంత్రగాత్ర సంగీతం, ఇంగ్లీషు, తెలుగులో ఏకపాత్రాభినయం, నాటికలు నాటక ప్రదర్శనలు జరిగాయి.

నల్గొండజిల్లాలో ఉత్తమ పాఠశాలలకు బహుమతి

ఇవ్వడానికి జిల్లాపరిషత్ నిర్ణయం

నల్గొండ, జనవరి 16:— నల్గొండజిల్లాలో ఉత్తమ పాఠశాలలకు, ఉత్తమ ఉపాధ్యాయునకు ఉత్తమ విద్యార్థికి, బహుమతులివ్వడానికి జిల్లా పరిషత్ వెయ్యిరూపాయలను మంజూరుచేసింది.

ఈ విషయాన్ని పరిశీలించడానికి న్యాయ నిర్ణేత కమిటీ నెలకొల్పబడింది.

జిల్లా యువజనోత్సవాలు నిర్వహించడానికి జిల్లా యువజన సంక్షేమ సంస్థకు రెండువేల రూపాయలను కూడా జిల్లా పరిషత్తు మంజూరు చేసింది.

పల్లెలలో వైద్యసేవకు ఆయుర్వేదమే శ్రేష్ఠం

ఒంగోలు సభలో సూచన

ఒంగోలు, జనవరి 16:— ఒంగోలు పి. వి. ఆర్ మునిసిపల్ సెకండరీ స్కూల్ భవనమునందు తాలూకా ఆయుర్వేదమండల వార్షిక మహాసభ ఆయుర్వేద విశారద శ్రీ చక్రవర్తుల నరసింహాచార్యులు అధ్యక్షతను జరిగింది.

ప్రభుత్వాదరణ లేకపోయినా ఆయుర్వేద వైద్యం నేటికినీ గ్రామసీమలలో నూటికి 80 మందికి శరణ్యమై ప్రజారోగ్యాన్ని కాపాడుతున్నదనిఅన్నారు. ఆయుర్వేదమందు అనేక అమూల్య విషయములు కలవని అధ్యక్షులన్నారు. ఆయుర్వేదాభివృద్ధికి, ప్రభుత్వం బాగా శ్రద్ధవహించే లాగ ఆయుర్వేద వైద్యులెల్లరు సమైక్యతో కృషిచేయాలని ఆయన వక్కాణించారు.

సభాప్రారంభకుడు ఆయుర్వేదాచార్య, పండిత వి. టి. వి. రామానుజస్వామి, కొన్ని ఆయుర్వేద యోగములగురించి ప్రసంగించారు. ప్రజలకు ఆయుర్వేద వైద్యసేవ చేయవలసినదని ఉత్సాహపరచారు.

కార్యదర్శి శ్రీ నారాయణం వెంకటాచార్యులు నివేదిక చదివారు.

డాక్టరు డి. ఏ. ఏ. ఆచార్య మాట్లాడుతూ, ఆయుర్వేదము యుగ యుగాలుగా, ఇతర వైద్యములకంటే, ప్రజలకు సులభముగా చౌకగా లభించగలదని వక్కాణించారు.

డాక్టరు గంటా సుబ్బారావు మాట్లాడుతూ, అన్నివైద్యసారములులు ఆయుర్వేదములో కలవన్నారు. అసద్ధర్మముగా ఆధునిక పరికరములగు స్టెతస్కోపు, థర్మామీటరు మొదలగునవి ఉపయోగించు అవసరమును గూర్చి ముచ్చటించారు. డాక్టరు చందుసుబ్బారావు ఆయుర్వేదము ఉన్మాద చికిత్స మొదలగు విషయములగూర్చి వైద్యశ్రీ ప్రకాశచంద్ర శతపథి, ఆయుర్వేదమునందలి ఆరోగ్యసూత్రములు మానసికముగా కూడా ఆచరించవలయునను విషయమును గూర్చి, జిల్లా మండలి అధ్యక్షుడు డాక్టరు వేదాంతం శ్రీనివాసాచార్యులు మండలి విషయములను గురించి, డాక్టర్లు పేపేటి లక్ష్మణశర్మ త్రిదోషములను గురించి, శ్రీ యన్. సత్యనారాయణాచార్యులు, ఆరోగ్యవిషయములను గూర్చి ప్రసంగించారు.

నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి: శ్రీయుతులు తూములూరి సుబ్బయ్య అధ్యక్షులు, గంటా సుబ్బారావు, పేపేటి లక్ష్మణశర్మ ఉపాధ్యక్షులు, టి. సత్యనారాయణ మూర్తి కార్యదర్శి, నారాయణం వెంకటాచార్యులు, రంగు రామాచారి సహాయ కార్యదర్శులు యింకా తొమ్మిదిమంది సభ్యులు.

ఈ తీర్మానాలు సభలో జరిగాయి:— ప్రతి గ్రామములోను ఓపదీవనమును ప్రభుత్వం యేర్పాటు చేయాలి రిజిస్ట్రేషన్‌లో ఏ. బి. తరగతుల విభేదవిధానం తొలగించాలి

రంగంపేట పంచాయతీ కృషికి ప్రశంస

రాజానగరం, జనవరి 16.— ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా ప్రచార శాఖాధికారి శ్రీ పి. ఎస్. వి. రావు, గతవారం రంగంపేటవచ్చి, ఆంధ్రప్రదేశ్‌లో రంగంపేట ఉత్తమపంచాయతీగా ఎందుకు ఎన్నుకోబడిందో తెలుసు కొనేందుకు అనేక వివరాలను సేకరించారు.

రంగంపేట గ్రామ పంచాయతీ, సమితి అధ్యక్షుడు శ్రీ వుండవిల్లి వీర వెంకట లక్ష్మీపతిరావు బి. డి. ఓ., శ్రీ గోదావర్తి సుబ్బారావు వివిధ విస్తరణాధి కారులతో గ్రామ పంచాయతీ పంచాయతీ సమితి సాధించిన ప్రజాభ్యుదయాన్ని గురించి శ్రీ రావు చర్చించారు.

రంగంపేట, చంద్రేడు, పెదరాయవరం, కోటపాడు హరిజన వాడలను సందర్శించి, హరిజనాభివృద్ధికి ఈ సమితి చేస్తున్న ప్రత్యేక కృషిని ప్రశంసించారు.

మొత్తం ఖర్చులో నూటికి 83 వంతులు విరాళాన్ని ఇచ్చి, పంచాయితీ రాజ్య లక్ష్యాన్ని పరిరక్షిస్తూ, ప్రగతి పథంలో పురోగమించి, రాష్ట్రస్థాయి ప్రప్రథమ బహుమతిని పొందినందుకు రంగంపేట పౌరులను సమగ్ర—సర్వతోముఖాభివృద్ధికి, వెనుక బడిన తరగతుల, హరిజన సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధవహించినందుకు అధ్యక్షులు శ్రీ వీర వెంకట లక్ష్మీపతిరావును ప్రచారాధికారి అభినందించారు.

మహిళా సంక్షేమ కార్యకలాపాలను కొనసాగించేందుకు, పంచాయితీ సమితి ఏరియాలోని మారుమూల గ్రామాలకు సైతం, ఎన్నో కష్టాలకు సహిస్తూ, సైకిలుపైన, కాలినడకన తిరిగి, విశేష కృషి చేస్తున్న రంగంపేట సమితి ముఖ్యసేవిక కుమారి సూరపునేని విమల సేవా—త్యాగనిరతిని శ్రీ రావు ప్రత్యేకంగా అభినందిచారు. సైకిల్‌పై పల్లె మహిళాభ్యుదయానికి తీవ్ర కృషి సల్పుతున్న ముఖ్య సేవిక, మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుమారి విమల తప్ప మరొకరు లేరేమోనని కూడా ఆయన తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.

ప్లాన్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీ పి. ఎస్. వి. రావు వెంట ఆయన సతీమణి శ్రీమతి పి. విశాలాక్షి వి. రావు, విశాఖపట్నం ఫీల్డ్ పబ్లిసిటీ యూనిట్ ఇన్‌చార్జి శ్రీ వి. పి. శాస్త్రి వున్నారు.

శ్రీ గోరాకు సన్మానం

మంగళగిరి, జనవరి 15:—సర్వోదయ ప్రచారకులు శ్రీ గోపరాజు రామచంద్రరావు (గో. రా.) షష్టిపూర్తి సందర్భమున సన్మానసభ హైస్కూలు కళా మందిరంలో నిన్న శ్రీ డి. రమాకాంతరావు (ఎం. ఎల్. సి.) అధ్యక్షతను జరుపబడింది.

ఆహ్వానసంఘం తరపున శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు గో. రా. దంపతులకు, అధ్యక్ష, ఉపన్యాసకులకు ఖాదీమాలలు వేసి స్వాగతం చెప్పారు. శ్రీ పూరే కోటేశ్వరరావు శుభాశీస్సులుపలికినభికులకు గో. రా. ను పరిచయం చేశారు.

శ్రీయుతులు తాటిపర్తి శ్రీకంఠం (అడ్వకేటు గుంటూరు), యల్. చిరంజీవిరావు (విజయ ట్యుటోరియల్ కాలేజీ ప్రిన్సిపాల్ విజయవాడ), సాహిత్య విశారద మహీధర రామమోహనరావు, (విశాలాంధ్ర సహాయ సంపాదకులు), జనాబ్ ఆదం శ్రీ గోరా త్యాగము, ప్రజాసేవనుగూర్చి ప్రసంగించారు.

శ్రీ గోరా దంపతులకు ఖాదీ నూతనవస్త్రాలు బహూకరింపబడినవి. శ్రీ గోరా సతీమణి శ్రీమతి సరస్వతి, శ్రీమతి పూరే శేషగిరి మాట్లాడారు.

మద్రాసులో నూనెశుద్ధి కర్మాగార నిర్మాణం

తక్కువవాటా తీసికొనుటకు "ఎస్సో" సంస్థ సంసిద్ధం

బొంబాయి, జనవరి 15:— భారత ప్రభుత్వానికి మద్రాసులో నూనెపరిశుద్ధి కర్మాగారాన్ని నిర్మించి పెట్టేందుకు సూచనలు చేసిన ఎస్సోవారు తాము అందులో నూటికి 49 వంతుల వాటానుతీసుకొనుటకు సమ్మతిని తెలియజేసినటుల విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

గతంలో బర్మాషెల్‌వారుచేసిన సూచనలకు యిదిభిన్నంగావున్నది.

సాలీనా 25 లక్షలటన్నులగ్యాలన్లనూనెను శుద్ధిచేసేకర్మాగారంతోపాటు ఇంటిగ్రేటెడ్ అమోనియాప్లాంట్, ల్యూబ్రికేటింగ్ఆయిల్ ప్లాంట్, అస్ఫాల్టుప్లాంటులనుకూడా నిర్మించాలని ఎస్సోవారి ఆశయం. వీనికి అనుబంధంగా ఒకఫెర్టిలైజరు ప్లాంటు, 100 మెగావాట్ల థర్మల్ జనరేటింగ్‌స్టేషన్‌కూడా నిర్మించబడవచ్చును.

ఎస్సోవారి సూచనలలో ఫెర్టిలైజర్‌ప్లాంట్ లేకపోయినప్పటికీ, దీని నిర్మాణానికి అవసరమైన సహాయమంతా అందించడానికి వారుసిద్ధంగా వున్నారు. వారి యీ సహాయంవల్ల పెట్టుబడి మొత్తంతగ్గవచ్చును. అట్లేథర్మల్ జనరేటింగ్ స్టేషన్ నిర్మాణంలో కూడ సహకరించడానికి వారు సిద్ధపడుతున్నారు. ఈ రెండిటిలోనూ వారికి లాభదృష్టి యేమాత్రము లేదు.

ఇంత తక్కువఖర్చుతో భారతదేశంలో యింతవరకు ఏరిఫైనరీ నిర్మింపబడ లేదు.

ఇంటికి వచ్చేటప్పుడు
Parry's పారీస్
మిఠాయిలు మరచిపోవద్దు

మీరు రుచి చూచారా?
పారీస్
లాక్టో బాన్ బాన్స్
తయారీ:
పారీస్ కన్‌ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు
JWT/PRS-228

భారతదేశముయొక్క
మొట్టమొదటి
ఎలెక్ట్రిక్ గ్యాస్
లైటర్!

గ్యాస కంపెనీ సరఫరా చేసే గ్యాస్‌తో లేక సిలెండర్లలో దొరకే గ్యాసుతో వెలిగే స్టవులను అగ్గిపుల్ల అక్కరలేకుండా అంటించుటకు యీ గ్యాస్ లైటరు ఎంతో అనువుగా ఉంటుంది! దీనితో వెల్డింగ్ టార్చిని కూడ అంటించవచ్చును. దీనితో శుభ్రముగా, నిపుణముగా మరియు పొదుపుగా పని అవుతుంది. దీనికి ఒక సంవత్సరము గ్యారంటీ కలదు.



బజాజ్-కేసి
ఎలెక్ట్రిక్ గ్యాస్ లైటర్
230 వోల్టుల ఏసి కరంటు మీద మాత్రమే పనిచేస్తుంది

బజాజ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్
3/3త, మౌంట్ రోడ్, మద్రాసు.
BE-146

మీకు నిజంగా మంచి
టీ కావలెనంటే-కొనండి



ముడీస్ రాణి సుపీరియర్ డస్ట్ టీ
కమ్మని రుచిగలిగినది మరియు, ప్రతి
ప్యాకెట్ కొనుంచి ఎక్కువ కప్పులు టీ తయారగును
ముడీస్ టీ త్రాగండి - సొమ్మును ఆదాచేసుకోండి

సాంకేతిక విద్యా సంస్థలలో విద్యార్థుల పాఠ్య ప్రణాళిక

కాలదోషం పట్టినందున సవరించడం అవసరమని కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం సూచన

న్యూఢిల్లీ, జనవరి 17:—

ప్రపంచంలో నేడు సాంకేతికరంగంలో త్వరితగతిని మార్పులు వస్తున్నవని, ఆ దృష్ట్యా సాంకేతికవిద్యలో ఎప్పటికప్పుడు పాఠ్య ప్రణాళికను మార్చుకుంటూ రావలసిన అగత్యం కలదని కేంద్ర ఉక్కు, గనుల, భారీ ఇంజనీరింగ్ శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ నొక్కి వక్కాణించారు.

ఇంజనీర్లు, శాస్త్రవేత్తల స్థాయి వారు అభ్యసించిన విద్యపై ఆధారపడి ఉంటుందని ఆయన తెలియజేశారు.

ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్సు (ఇండియా) ఢిల్లీ కేంద్రం 37వ వార్షిక సమావేశానికి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న యిక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సమావేశానికి దాదాపు 300 మంది ఇంజనీర్లు హాజరైనారు. కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు కూడా సమావేశానికి విచ్చేశారు.

అనేక విశ్వవిద్యాలయాలలో పాఠ్య ప్రణాళిక చాలా పురాతనమైపోయిందని, కొన్ని సంస్థలలో నయితే, 20 సంవత్సరాలనుంచి కూడా పాఠ్య ప్రణాళికను సవరించడం జరుగలేదని తెలియజేస్తూ, శ్రీ సుబ్రహ్మణ్యం ఇందుకు తమ విచారాన్ని వ్యక్తం చేశారు. ఇది చాలా ఆందోళనకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు.

తాము కొన్ని విదేశాలలో పర్యటించినప్పుడు అక్కడ విశ్వవిద్యాలయాలను సందర్శించి, వారితో సంప్రదించడం జరిగిందని, అక్కడ ప్రతి రెండు సంవత్సరాలకు పాఠ్య ప్రణాళికను సవరించడం జరుగుతున్నదని ఆయన తెలియజేశారు. సాంకేతికంగా ఎప్పటికప్పుడు వస్తున్న మార్పుల దృష్ట్యా, ఆధునిక ప్రక్రియలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి ఇట్టి చర్య అత్యవసరమని ఆయన ఉద్ఘాటించారు.

పాఠ్యప్రణాళిక విషయంలో ఇంజనీర్లు, విద్యావేత్తలు ఇతోధికంగా శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు.

పారిశ్రామికీకరణ వైపు దేశం పురోగమించడంలో రైల్వే ఇంజనీర్లు ప్రముఖపాత్ర వహించారని పేర్కొంటూ శ్రీ సుబ్రహ్మణ్యం వారికి జోహార్లు అర్పించారు. ప్రభుత్వ రంగంలోను, ప్రయివేటు రంగంలోను కూడా పారిశ్రామిక సంస్థలు, రైల్వే ఇంజనీర్లు చేసిన సేవకు వారికెంతో ఋణపడి ఉన్నవని ఆయన అన్నారు.

గత సంవత్సరంలో రైల్వేలు సాధించిన పురోభివృద్ధిని గురించి మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రశంసించారు. ఇప్పుడు వాగన్ల కొరతలేదని తెలియజేశారు.

ఆధునిక సమాజంలో అగ్రస్థానం వహించవలసినవారు ఇంజనీర్లు, విజ్ఞానవేత్తలేనని, రాజకీయవేత్తలు కారని, స్వాతంత్ర్య పోరాటం సాగిన కాలంలో రాజకీయవేత్తలు ప్రముఖస్థానం వహించి ఉండవచ్చునని ఆయన వక్కాణించారు.

రాజకీయవేత్తలు భవిష్యత్తును గురించి కలలుకంటారని, ఆ స్వప్నాలను సఫలంచేసేవారు ఇంజనీర్లు, విజ్ఞానవేత్తలేనని ఆయన వివరించారు.

అంతకుముందు కేంద్రానికి అధ్యక్షుడుగా ఎన్నిక అయిన రైల్వే బోర్డు చైర్మన్ శ్రీ డి. సి. బైజల్, స్వాతంత్ర్యం సిద్ధించిన తదాది రైల్వేలు సాధించిన అభ్యున్నతిని గురించి విపులంగా తెలియజేశారు.

కమ్యూనిస్టు యూనియన్‌పై ఐ. ఎస్. టి. యు. సి. నాయకుని విమర్శ

హైదరాబాద్, జనవరి 17:— ఆర్. టి. సి. పనివారలకరువుభత్యం పెంచాలని, కమ్యూనిస్టుల ఆధిపత్యంలో ఉన్న ట్రేడ్ యూనియన్లు చేస్తున్న వివాదం కేవలం ప్రచారం కోసంచేసేదేనని, ఆ యూనియన్ సభ్యులు ఆర్. టి. సి. పాలకవర్గంలో 5 సంవత్సరాల వరకు కరువు భత్యం పెంచనవసరం లేదని ఒప్పందం కుదుర్చుకున్నారని ఆర్. టి. సి. జాతీయ పనివారల సంఘం కార్యదర్శి శ్రీ వేదుల జగన్నాథరావు నిన్న ఇక్కడ అన్నారు.

ఆర్. టి. సి. జాతీయ కార్మికుల సంఘం ముషీరాబాద్‌లోని ఆఫీసు వద్ద జరిపిన విన్నాదాల సందర్భంగా శ్రీ జగన్నాథరావు ప్రసంగించారు.

శాసనసభ్యుడు శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

ప్రాంతీయ వర్క్‌షాపును ఆంధ్ర ప్రాంతానికి తరలించడంద్వారా ఆ ప్రాంతంలోని బస్సు సర్వీసు లను సమర్థవంతంగా నిర్వహించనగునని ఆయన సూచించారు.

శ్రీ జి. వాగేశ్వరరావుకూడా ప్రసంగించారు.

జాన్ గ్లెన్ రాజీనామా

హేస్టన్, (టెక్సాస్), జనవరి 16 —జాతీయ రోదసీ సంస్థనుంచి అమెరికన్ రోదసీయాత్రికుడు జాన్ గ్లెన్ నేడు రాజీనామా యిచ్చారు

సాహిత్య అకాడమీ వ్యవహారాలు

రాజధాని సభలో సూచనలు

హైదరాబాద్, జనవరి 16:— నిన్న సాయంత్రం హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వ్యవహారాలను గురించి చర్చించడానికి ఒక సభ ఏర్పాటు చేయబడింది. డా. కె. వి. రామకోటీశాస్త్రి గారు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులూ మారాలి

రామకోటి శాస్త్రిగారు ప్రసంగిస్తూ — "చాలామంది కార్యనిర్వాహకవర్గం మారాలనుకొంటున్నారు. అలాటప్పుడు అధ్యక్షులు కూడా మారడం మంచిది. కొందరికే ఈ వ్యవహారం పరిమితం కావడం అంతమంచిది కాదు. పరిషత్ వ్యవహారాలను చర్చించడం — ఇలాటి సభలు ఎప్పుడూ జరుగుతూ వుండాలి. అందువల్ల చాలా మేలు కలుగుతుంది" అన్నారు. సభవారు దీనికిగాను ఒక కార్యవర్గం ఏర్పాటు చేయడానికి కూడా తీర్మానించారు.

ప్రాతినిధ్యంలో పక్షపాతం

పోతుకూచి సాంబశివరావుగారు ప్రసంగిస్తూ "ప్రభుత్వంచేసిన నామినేషన్లలో కొన్నిసారస్వత సంస్థలకు రెండుసీట్లు, కొన్నిటికి ఒకటి ఇవ్వడం సమంజసంగా లేదు. క్రిందటిసారి ఆంధ్ర సాహిత్య పరిషత్తు, ఆంధ్ర సారస్వత పరిషత్తులకు రెండేసిసీట్లు ఇచ్చారు. ఈ సంవత్సరం ఒక్క ఆంధ్ర సారస్వత పరిషత్తుకే రెండు సీట్లు ఇచ్చారు. సంస్థలలో ఇలాటి తారతమ్యం చూపడం మంచిది కాదు.

"ఉపసంఘాలు నియమించడంలో — కార్యవర్గంవారితోనే నియమిస్తున్నారు. అలాకాక జనరల్ కౌన్సిలునుంచి కూడా సభ్యుల్ని ఎన్నుకోవడం మంచిది. సభ్యుల నియామకం విషయంలో సమర్థులైనవారిని వుంచి — తక్కినవారిని క్రొత్తవారిని వేయడం అవసరం. అకాడమీ ఎక్కువగా విమర్శగ్రంథాలు ప్రచురించడం, సారస్వత ప్రగతికి ఎంతో దోహదం కల్పిస్తుంది" అన్నారు.

సాహిత్యవేత్తలే అధ్యక్షులు

బైరాగిగారు మాట్లాడుతూ "అకాడమీలో రాజకీయ వేత్తల ప్రమేయం లేకుండా వుండటం చాలా మంచిది. అధ్యక్షస్థానం ప్రముఖులైన సారస్వత వేత్తలు అధిష్ఠించడం వల్ల అకాడమీ గౌరవం పెంపొందుతుంది. శ్రీ గోపాలరెడ్డి అధ్యక్షపదవిని కృష్ణశాస్త్రి, శివశంకరస్వామి, విశ్వనాథ గార్లలో ఏ ఒకరికో అప్పగిస్తే ఎంతో బాగుంటుంది" అన్నారు.

హైదరాబాదులోనే 20 మంది

ఉషశ్రీగారు ప్రసంగిస్తూ—"పత్రికలలో అకాడమీ మీద ఎన్నో విమర్శలు వెలువడినా, కార్యవర్గంవారు జవాబు చెప్పకుండా మిన్నకుండటంవల్ల — వారు లోపాల్ని అంగీకరించినట్లే భావించే అవకాశం లభించింది. ప్రభుత్వంవారు అందర్నీ క్రొత్తవారిని నామినేటు చేయవలసింది ఒకసారి సభ్యులుగా వున్నవాళ్ళు మళ్లీ వుండటం మంచిది కాదు. దానివల్ల క్రొత్తవారికి చోటేవుండదు.

ఈ నామినేషన్లలో ఆంధ్ర విశ్వవిద్యాలయం పక్షాన వేసినవారు తెలుగుతో పరిచయంలేనివారు

జయంతి షిప్పింగ్ సంస్థచే వాణిజ్య నౌకల నిర్మాణం

కేంద్రం అనుమతించినట్లు శ్రీ తిరుమలరావు ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 17:—

ముడిఖనిజాన్ని, నూనెను రవాణా చేయడానికి అనువైన వాణిజ్య నౌకల నిర్మాణానికి భారతప్రభుత్వం జయంతి షిప్పింగ్ కంపెనీకి అనుమతి నిచ్చిందని శ్రీ తిరుమలరావు నిన్న ప్రకటించారు. జపానులో తమ సంస్థ అనేక వాణిజ్య నౌకలను నిర్మింపచేస్తున్నదని కూడా ఆయనఅన్నారు.

జయంతి సంస్థ వైస్ చైర్మన్ శ్రీ ఎం. తిరుమలరావు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ యింకా యిలా అన్నారు:

"ముడి లోహాలు, నూనె యీ రెండింటి రవాణాకు అనువైన వాణిజ్య నౌకలను నిర్మించడానికి భారత ప్రభుత్వం జయంతి షిప్పింగ్ కంపెనీకి అనుమతి నిచ్చింది. జయంతి షిప్పింగ్ కంపెనీ యిట్టి నౌకలు మూడింటిని 1964 సంవత్సరంలో నిర్మించగలదు. జపానులోని మిత్సుబిషి నౌకా నిర్మాణ కేంద్రంలో నిర్మింపబడుతున్న యీ నౌకలు ఒక్కొక్కటి 21,000 టన్నుల బరువును మోయగలవు."

'కనిష్క జయంతి' నేడే జపాను మిత్సుబిషి కంపెనీవారిచే జయంతి కంపెనీవారికి అప్పగించబడింది. నాగసాకిలో జయంతి కంపెనీవారి నిమిత్తం నిర్మించబడుతున్న 8 నౌకలలో యిది ఆరవది అని శ్రీ తిరుమలరావు అన్నారు.

జపాను నౌకానిర్మాణ కేంద్ర ప్రతినిధి శ్రీ కోదామా మాట్లాడుతూ యీ నౌకలు విదేశాలకు భారతీయ వస్తూత్పత్తి సామగ్రులను పరిచయం చేయడమే కాక, భారతదేశానికి అపారమైన విదేశీమారక ద్రవ్యాన్ని కూడా ఆర్జించి పెడుతున్నా యన్నారు.

వచ్చే నెలలో 54,000 టన్నుల పెద్ద ట్యాంకరు కంపెనీవారి చేతుల్లోకి రాగలదని, దాంతో జయంతికంపెనీవారి మొత్తం టన్నేజి 4 లక్షలు కాగలదని శ్రీ తిరుమలరావు అన్నారు.

జయంతివారి ప్రతి వాణిజ్య నౌకా సాలీనా సగటున 40, 50 లక్షల విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జిస్తున్నదని శ్రీ తిరుమలరావు వెల్లడించారు.

రియోడిజెనీరియో, జనవరి 17:— అర్జెంటీనా రాజధాని సమీపంలో కొందరు రైతులు, పోలీసులమధ్య జరిగిన సంఘర్షణలలో 12 మంది మరణించారు. 25 మందికి గాయాలు తగిలాయి.

తిరుపతి విశ్వవిద్యాలయం నుంచి కూడా ఇద్దరే! పోతే ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన వారు 12 మంది వున్నారు. మొత్తం హైదరాబాదు వారు 20 మంది వున్నారు. మరి తక్కిన ఆంధ్రదేశం మాట ఏమిటి? — ఓహరినాహరిగా, వున్న సాహిత్యవేత్తల నందర్నీ వదిలి వేయవలసిందేనా? ఇది న్యాయం కాదు" అన్నారు

క్యూబాకు చైనా బియ్యం, మాంసం

ఉభయదేశాలమధ్య వాణిజ్య ఒప్పందం

హవానా, జనవరి 16 :— 15 రోజుల సంభాషణలు,సంప్రదింపుల అనంతరం 1964 వ సంవత్సరానికి కమ్యూనిస్టు చైనా క్యూబా దేశాలమధ్య ఒక ముఖ్యమైన వాణిజ్య ఒప్పందం కుదిరింది. గతరాత్రి జరిగిన యీ ఒప్పందం ఉభయ దేశాలమధ్య పెద్ద యెత్తున వర్తక వాణిజ్యాలకు అవకాశం కల్పిస్తుంది.

ఈ ఒడంబడిక క్రింద కమ్యూనిస్టు చైనా, క్యూబాకు బియ్యము, సోయాతైలము, విలవ మాంసము, వస్త్రాలు, కాగితము, యంత్ర సామగ్రి, రసాయనిక ద్రవ్యాలు, ఔషధములు, సరఫరా చేయడానికి ముందుగా క్యూబానుండి ఎక్కెర, పొగాకు, కొన్ని ఖనిజాలను దిగుమతి చేసుకుంటుంది.

రు.55 వేలు విలువగల దొంగ వస్తువుల స్వాధీనం

బొంబాయి సెంట్రల్ ఎక్సైజ్ అధికారులచే

బొంబాయి, జనవరి 17 :— సెంట్రల్ ఎక్సైజ్ అధికార్లు గత బుధవారంనాడు రు. 55 వేలు విలువగల సిగరెట్ లైటర్లు, కుంకుమపువ్వు, చెకుముకిరాళ్ళు మొదలైన వస్తువులు దొంగతనంగా మద్రాసునుండి ఇక్కడకు రవాణా అయినవనే అనుమానంతో పట్టుకున్నారు. ఈ వస్తువులు హాంకాంగ్, సింహళంలనుంచి దొంగతనంగా చేరవేశారని తెలియజేయబడింది.

ఈసందర్భంగాఇద్దరువ్యక్తులను అరెస్టు చేశారు.

"ధర్మసాధని" స్వర్ణోత్సవం

ఆంధ్రప్రదేశ్ బ్రహ్మసమాజ వార్షిక సమ్మేళనంలో

గుంటూరు, జనవరి 14 :— ఆంధ్రప్రదేశ్ బ్రహ్మసమాజ వార్షిక సమ్మేళన సందర్భమున, జనవరి 11 వ తేదీ ఉదయం శ్రీ పెండెం కృష్ణయ్య పతాకోత్సవం చేశారు. సాయంకాలము గుంటూరు ప్రార్థన సమాజ మందిరమున ధర్మసాధనీ స్వర్ణోత్సవ మహాసభ శ్రీ తల్లాప్రగడ ప్రకాశరాయుడు (ధర్మసాధని ఎడిటర్) అధ్యక్షతను జరిగినది. ధర్మసాధనీ సంపాదకులు శ్రీ తారకం, ధర్మసాధని పత్రికను నలుబదియైదేండ్లు శ్రీ పాలపర్తి నరసింహం నడుపుకొనివచ్చిన విధమును వివరించారు. వారి సమక్షములోనే యీ పత్రిక స్వర్ణోత్సవము జరుగుట మిక్కిలి ముదావహమని, ఉదార ధర్మవ్యాప్తికి వారు చేసినసేవ మిక్కిలి శ్లాఘనీయమని చెప్పారు.

గవర్నమెంటు ట్రెయినింగ్ స్కూలు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కామరాజు సరోజిని దేవి, ధర్మసాధని పత్రిక తమకు జ్యేష్ఠ సోదరి అని స్వర్ణోత్సవసంచికనువిష్కరిస్తూ చెప్పారు.

శ్రీ పున్నావజ్జల సీతారామబ్రహ్మం సభను ప్రారంభిస్తూ, మానవత, ధర్మము, మతము అను విషయముపై చక్కని ప్రసంగము కావించి సభికుల నుత్తేజపరిచారు. పరిశుద్ధమైన అస్తిక్యమే మానవజాతికి ఏడుగడ అన్నారు. దైవచింత లేని మానవత దుర్బలమైనదన్నారు.

ఇంకా యిలా చెప్పారు:

"ఐడియలిజం ప్రతి పదికపైగాని మానవతాది ఉత్కృష్టధర్మాలు జీవితరంగంలో సుప్రతిష్ఠం కాజాలవు. ఏకేశ్వర విశ్వాసమే సమగ్రమైన ఐడియలిజం. అదే ఆస్తిక్యం. ఇట్టి ఆస్తిక్యాన్ని నాస్తిక్యం ఒకచెంప నిరాకరిస్తున్నది. మరొక చెంప మతం మరుగుపరుస్తున్నది. ఆస్తిక్యానికి నాస్తిక్యంతోపాటు మతంకూడా శత్రువే. ఈ రెండు విరోధ శక్తులను ప్రతిఘటించి ఆస్తిక్యాన్ని కాపాడాలి"

'ధర్మసాధని' పూర్వ సంపాదకులు శ్రీ నరసింహంకు శ్రీ మాచిరాజు సీతాపతిరావు ఇద్దరు వస్త్రాలు బహూకరించారు.

శ్రీ ఎస్. బి. సుబ్బారావు, శ్రీ డి. అప్పారావు కూడా ప్రసంగించారు.

12 వ తేదీ ఆదివారమున ఉషఃకీర్తన పిమ్మట ప్రార్థనమందిరమున శ్రీకె. తారకంఈశ్వరోపాసన కావించారు. మధ్యాహ్నం శ్రీపాలపర్తి నరసింహం ఆధ్వర్యాన ధర్మసాధన, బ్రహ్మోపాసన మున్నగు విషయములపై గోష్ఠి జరిగింది. శ్రీ ప్రకాశరాయుడు, శ్రీ తారకం, శ్రీ సీతారామబ్రహ్మం, శ్రీ బాపయ్య, శ్రీ చలమయ్య గోష్ఠిలో పాల్గొన్నారు. గోష్ఠి సామాజికులలో మంచి సంచలనముతెచ్చినది. ఈశ్వరోపాసన విషయమై శ్రీ సీతారామబ్రహ్మం వినూతన ప్రణాళికను సూచించారు.

భారతప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారు త్వరలో సంపూర్ణారోగ్యము కలుగవలెనని భగవంతుని ప్రార్థిస్తూ తీర్మానం చేశారు.

మహారాష్ట్ర ఆర్.టి.సి. ఉద్యోగుల సమ్మె

నాగపూర్,జనవరి17:—మహారాష్ట్ర స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఉద్యోగులు, డ్రైవర్లు, కండక్టర్లలో సుమారు దాదాపు 1500 మంది బాబూరావు పేర్కొన్నదే అనే కండక్టరును పని నుంచి తొలగిస్తూ, జారీచేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ నేటి ఉదయం సమ్మె ప్రారంభించారు.

కండక్టరు బాబూరావు జనవరి 11 నుంచి ఇక్కడ కార్పొరేషన్ డిపో ముందు నిరశనవ్రతం చేస్తున్నారు.

ఉద్యోగుల సమ్మె ఫలితంగా కార్పొరేషను బస్సులు, ఏవీ నేడు డిపోలనుండి బయటికి కదలలేదు.

ఇతర ప్రదేశాలనుంచి నాగపూర్‌కు వచ్చే బస్సులు ఆ బస్సుల డ్రైవర్లు,కండక్టర్లు కూడా సమ్మెలో పాల్గొంటారు. కనుక అవి తిరిగి తమ తమ ప్రదేశాలకు వెళ్ళవని సమ్మెచేస్తున్న ఉద్యోగుల ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

బాబూరావు అనే కండక్టరును పనినుంచి తొలగించి, నాలుగేండ్లయిందనీ,తరవాత అతను కోర్టులో వ్యాజ్యం తెచ్చాడనీ, అది నాలుగు సంవత్సరాలుగా నడిచిందనీ, కార్పొరేషన్ డివిజనల్ కంట్రోలర్ శ్రీ మిరాండా నిన్నఇక్కడ పత్రిక విలేఖరులకు తెలియజేశారు.

విపణి వీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, జనవరి 17:—

వెండి 1 కిలోగ్రాం	256—00
" చిల్లర 10 గ్రాములు	2—60

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ కెర్నల్సు కోరమండల్ వాంటెడ్ పీనట్సు	74—00
వేరుశనగనూనె ఎక్స్ట్రా పన్నుతో మద్రాసు గోడవును వద్ద	178—00
రుపుత్తూరు ఆముదముఎక్సు మద్రాసు గోడవున్	140—00
కొబ్బరినూనె (16.06 కె.జి.ఎస్)	49—75
రాజా ఆరోస్	48—75
వేరుశనగ కేక్	28—00

అలీపూర్, జనవరి16:— అలీపూర్‌జిల్లాలో 144వ సెక్షన్‌ను నిన్న అదనపు జిల్లా మేజిస్ట్రేట్ అమలుపరచారు.

Printed and Published by S. V.SWAMY, B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at AndhraPrabha Press and Published atVijayawada-3, Editor: NEELAMRAJUVENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 801248

సంపుటి : 29 సంచిక : 26 విజయవాడ 28-1-1964 మంగళవారం 8 పేజీలు : 8 న. పై.

★ ★ Regd. No. A-4

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రు. న.పై.	రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

నిలువుగా ఎగిరే జెట్ విమానం

బ్రిటన్ (లండన్) జనవరి 27:— ప్రస్తుతం వేగంగా ప్రయాణించగల విమానాల నిర్మాణం నేడు చాలా సులభమే. అయితే ఈ విమానాలు ఎగరడానికి పెద్దపెద్ద 'రన్‌వే' రోడ్లు నిర్మించవలసి ఉంటుంది. దీనికి ఎంతో ఖర్చు అవుతుంది కూడా. ఈ వ్యయభారాన్ని తప్పించడానికి బ్రిటన్‌లోని విమాన నిర్మాణ సంస్థ ఇటీవల ఒక కొత్తరకం జెట్ విమానాన్ని నిర్మించింది. పది నిమిషాలలో 18 వేల అడుగుల ఎత్తుకు తీసుకు వెళ్ళగల యంత్రాలు ఈ విమానం రెక్కలలో అమర్చబడ్డాయి. మామూలుచిన్న విమానాశ్రయం రోడ్డుమీదుంచి ఈ విమానం సరాసరి నిలువుగా పైకి ఎగిరిపోగలదు.

ఆసేతు శీతనగం అతివైభవంగా భారత రిపబ్లిక్ దినోత్సవాలు

రాజధానిలో లక్షలాది ప్రజల సమక్షంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ సైనిక వందన స్వీకారం

త్రివిధ రక్షణ దళాలు జరిపిన కవాతు ప్రదర్శనలకు ప్రధాని నెహ్రూ హాజరు

చిత్రజగత్తు!

'ఏమిటి బ్రదర్! మీ ఆఫీసులో కొందరికి ఫ్యానులున్నాయి! కొందరికి లేవు... ఎందుకని?'

'మా ఆఫీసరు పొదుపుచేస్తున్నారు. కిటికీలకి దగ్గరగా వున్నవాళ్ళకి ఫేన్‌లు సాంక్షన్ చెయ్యలేదు...'

న్యూఢిల్లీ, జనవరి 26:— భారత పద్నాలుగవ రిపబ్లిక్ దినోత్సవాలు నిన్న రాజధానినగరంలో ప్రశాంత, గంభీర వాతావరణం మధ్య మహావైభవంగా జరిగాయి.

దాదాపు పది లక్షలమంది ప్రజలు ఈ ఉత్సవాలను కన్నుల పండువుగా తిలకించారు.

రాజపథ్‌వద్ద ప్రత్యేకంగా సర్వాలంకారశోభితమైన వేదికపై నుండి రాష్ట్రపతి డాక్టర్ యస్. రాధాకృష్ణన్ సంప్రదాయసిద్ధంగా సైనికవందనం స్వీకరించారు.

రాష్ట్రపతి భవనాన్ని, ఇండియా గేట్‌ను కలిపే మైదాన ప్రాంతంలో మహావైభవంగా జరిగిన ఈ ఉత్సవాలను ఆరు మైళ్ళ పొడవున బారులు తీరి నిల్చున్న దాదాపు 10 లక్షలమంది ప్రజలు కళ్ళారా తిలకించారు.

అంగరక్షకులు పరివేష్టించి ఉండగా బ్యాండు వాయిద్యాలు కర్ణపేయంగా వినిపిస్తూవుండగా రాష్ట్రపతి సైనిక వందనం స్వీకరించారు.

చలి విపరీతంగా ఉన్నప్పటికీ లెక్కచెయ్యక ప్రధాని నెహ్రూ, ఈ ఉత్సవాలకు హాజరై దాదాపు రెండు గంటలసేపు తిలకించారు.

ఇటీవల జబ్బు పడిన పిమ్మట ప్రధాని బహిరంగ సభలో ప్రజలకు కనుపించడం ఇదేమొదటిసారి. ఉత్సవాలు జరగడానికిముందు ఆయన కారులో వస్తుండగా రాజపథ్ పొడవునా ప్రజలు మహోల్లాసంతో హర్షధ్వానాలు చేస్తూ ఆయనకు స్వాగతం పలికారు.

మిలమిలలాడే సూర్య కాంతులు విరజిమ్ముతున్న మైదానంలో రాష్ట్రపతి వేదికకు సమీపంగా తమకు ఏర్పాటు చేయబడినస్థానంలో ప్రధాని ఆసీనులైనారు. ప్రధానితోపాటు ఎరల్ మౌంట్‌బాటన్, ఆయన కుమార్తె లేడి బ్రాబరన్ కూడా ఆసీనులైనారు. ప్రధాని తమ మామూలుదుస్తులైన షెర్వాణీ ధరించి కోటు ముందుభాగంలో ఒక ఎర్ర గులాబీ పుష్పాన్ని అలంకరించుకున్నారు. ఆయన ఎంతో ఉల్లాసంగా అగుపించారు.

త్రోవ పొడుగునా, మైదానం ఆవరణ చుట్టూనూ వేలమంది ప్రజలు నిలుచున్నారు. అంతటా జనసందోహంతో ప్రదేశంయావత్తూ కిటకిటలాడిపోయింది.

మరొక విదేశ ప్రముఖుడు—పశ్చిమజర్మనీ శాస్త్ర పరిశోధకశాఖ మంత్రి శ్రీ హాన్స్‌లెంజ్ కూడా ఈ ఉత్సవాలకు హాజరైనారు.

1962లో చైనీస్ దాడి సందర్భంగా నేఫా, చుసూల్ ప్రాంతాలలో శత్రువులతో వీరోచితంగా పోరాడి స్వర్గధామం అలంకరించిన సిక్కురెజిమెంటు కమాండరు జోగీందర్‌సింగ్ సతీమణికి, మరొకపదాతిదళం కమాండర్ మేజర్ షైతాన్ సింగ్ సతీమణికి రాష్ట్రపతి పరమ వీర చక్ర అవార్డులను బహూకరించారు. లడక్ రంగంలో శత్రుబలాలను ఎదిరించడంలో అప్రతిమపరాక్రమాన్ని ప్రదర్శించిన మేజర్ ధనసింగ్‌థాపాకుకూడా రాష్ట్రపతి పరమవీరచక్రాన్ని బహూకరించారు.

ప్రధాని నెహ్రూ కారులోవచ్చే టప్పుడు, వేదిక సమీపానికి వచ్చి తమస్థానంలో ఆసీనులైనప్పుడు ప్రజలు దిక్కులు పిక్కటిల్లేటట్లు హర్షధ్వానాలుచేశారు. వేదికవద్ద మంత్రులు, పార్లమెంటు సభ్యులు, దౌత్య ప్రతినిధులు, ప్రత్యేక ఆహ్వానితులు హర్షధ్వానాలతో ఆయనకు స్వాగతం పలికారు. రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ ప్రధానిని ఆహ్వానించి, మెల్లగాఆయనను పట్టుకుని నడిపించుకుంటూ వేదికవద్దకు తీసుకుని వెళ్ళారు. ఈ కార్యక్రమంజరిగిన రెండు గంటలసేపు ప్రధాని అక్కడే ఆసీనులై ఉండి ఉత్సవాలను తిలకించారు.

ప్రధాని నెహ్రూ విచ్చేసిన కొద్ది నిమిషాల తరవాత ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ అక్కడికి వచ్చారు. జాతీయ పతాకాలతో శోభాయమానంగా అలంకరింపబడిన రాజపథ గుండా రాష్ట్రపతి ఆరు గుర్రాలు పూన్చిన శకటాన్ని అధిరోహించి సైనికవందనం స్వీకరించవలసిన వేదికవద్దకు విచ్చేశారు. శకటం వెంట సాయుధులైన అశ్వికులతో రాష్ట్రపతి అంగరక్షకులు నడిచారు.

ప్రధాని నెహ్రూ తరవాత రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్, రాష్ట్రపతికిస్వాగతంఇచ్చారు. సంప్రదాయసిద్ధంగా జాతీయపతాక ఆవిష్కరణోత్సవం జరిగింది. రాష్ట్రపతి అంగరక్షకులు బ్యాండు వాయిద్యాలతో సైనిక వందనం సమర్పించారు. దాంతో పాటు గౌరవసూచకంగా 31 ఫిరంగులు పేలాయి. అంతట బ్యాండువాయిద్యాలతో జాతీయగీతం

(మిగతా 3 వ పేజీలో)

శుక్రవారంనాడు పాలం విమానాశ్రయంలో బ్రిటిష్ రక్షణబలాల అధిపతి లార్డ్ మౌంట్ బాటెన్‌కు రక్షణమంత్రి శ్రీ చవన్ స్వాగతం ఇచ్చారు.

కమ్యూనిస్టు చైనాకు ఫ్రాన్సు గుర్తింపు

ఇది దురదృష్టకరమైన చర్య అని అమెరికా ప్రకటన

లండన్, జనవరి 27:— కమ్యూనిస్టు చైనాను ఫ్రాన్స్ గుర్తించినట్లు నేడు ఒకేసారి పారిస్, పెకింగ్ నగరాలలో ప్రకటించబడింది. చైనా ప్రభుత్వాన్ని ఫ్రెంచి ప్రభుత్వం గుర్తించడం కేవలం దురదృష్టకరమైన చర్య అని, తైవాన్‌లోవున్న చైనా జాతీయ ప్రభుత్వాన్ని తానెప్పటివలె బలపరచగలనని, అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

ఫ్రాన్స్, చైనాలు పరస్పరం దౌత్యసంబంధాలు నేర్పరుచుకొనడానికి మూడు నెలలలో ఉభయ దేశాలు పరస్పరం రాయబారులను నియమించుకొనగలవని, ఫ్రెంచి విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

త్వరలోనే పారిస్ నుంచి చార్జిడిఎఫైర్స్, పెకింగ్‌కు చేరగలరని మంత్రిత్వశాఖ ప్రతినిధి తెలియచేశారు.

కమ్యూనిస్టు చైనాను ఫ్రాన్స్ గుర్తించడం కేవలం దురదృష్టకరమైన చర్య అని, తాము తైవాన్‌లోవున్న జాతీయ ప్రభుత్వాన్ని బలపరచగలమని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

కమ్యూనిస్టు చైనా ప్రభుత్వాన్ని పశ్చిమ రాజ్యాలలో మొదట గుర్తించినది, బ్రిటిష్ ప్రభుత్వం, ఫ్రాన్స్ రెండవది. ఇంతవరకు చైనాను 27 రాజ్యాలు గుర్తించాయి.

కమ్యూనిస్టు చైనాను ఫ్రాన్స్ గుర్తించినట్లు నేడు పారిస్‌నుంచి అధికారపూర్వకంగా ప్రభుత్వ ప్రకటన వెలువడింది. ఫ్రెంచి రిపబ్లిక్, చైనా పీపుల్సు రిపబ్లిక్‌ను గుర్తించున్నదని, ఉభయదేశాలు మూడునెలలలో రాయబారులని నియమించుకొనడానికి అంగీకారం కుదిరినదని ఫ్రెంచి ప్రభుత్వం ప్రకటించింది.

ఉభయదేశాల మధ్య దౌత్య సంబంధాలను నెలకొల్పుకొనడానికి అంగీకారం కుదిరినదని, ఉభయదేశాలు రాయబారులను మూడు నెలలలో నియమించుకొనగలవని, చైనా—ఫ్రాన్సులు కావించిన సంయుక్త ప్రకటన నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది. పారిస్‌కు ప్రసారం చేయబడింది.

1949 లో చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన పిమ్మట, అంతకుముందు నుంచి వుంటున్న ఉభయదేశాల దౌత్య సంబంధాలు తెగత్రెంపులు చేసుకోబడ్డాయి. ఇప్పుడు కమ్యూనిస్టు చైనాను ఫ్రాన్స్ గుర్తించడం ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు. ఫ్రాన్స్, చైనాను గుర్తించగలదని రెండువారాలనుంచి అందరూ భావిస్తూనే వున్నారు.

14 సంవత్సరాలనుంచి ఫ్రాన్స్, చైనాల మధ్య ఏర్పడివున్న వైమనస్యం, చైనాను, ఫ్రాన్స్ గుర్తించడంతో తొలగిపోయినట్లు ఫ్రెంచి దౌత్యవర్గాలు వ్యాఖ్యానిస్తున్నవి.

ఉత్తర అట్లాంటిక్ కూటమికి చెందిన

[మిగతా 3 వ పేజీలో]

కాంగ్రెస్ ఎన్నికల నిర్వహణకు ఎ. ఆర్. ఓ. ల జాబితా

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చొక్కారావు ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాదు, జనవరి 28:— రాష్ట్రంలో కాంగ్రెస్‌సంస్థ ఎన్నికలను నిర్వహించడానికై అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితాను ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జె. చొక్కారావు నేటి సాయంత్రం ప్రకటించారు.

ఆయా జిల్లాల రిటర్నింగ్ ఆఫీసర్లు నియమించిన ఈ అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితాను రాష్ట్రంలో ఎన్నికలను నిర్వహిస్తున్న ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ యం. వి. కృష్ణప్ప ఆమోదించారు.

గుంటూరు, కర్నూలు, మెదక్ జిల్లాలలో మాత్రమే అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించలేదు. ఈ మూడు జిల్లాలలోను కాంగ్రెస్ ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేసినందున జాబితాను ప్రకటించలేదు.

ఈ మూడు జిల్లాలలోను సభ్యత్వ జాబితాకు సంబంధించిన వివాదాలు వున్నందున, కొందరి సభ్యత్వం రద్దుచేసివున్నందున, ఎ. ఐ. సి. సి. నుండి ఆదేశం వచ్చేవరకు ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేయడానికి నిర్ణయించారు.

వివిధ జిల్లాలలో ఎన్నికలను నిర్వహించడానికి ఈ క్రిందివారిని అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమించడం జరిగింది. ఎన్నికలు నిర్వహించవలసిన నియోజక వర్గాలను ఎ. ఆర్. ఓ. ల పేర్లముందు పేర్కొనడం జరిగింది.

శ్రీకాకుళం జిల్లా :—

ఇచ్ఛాపురం: శ్రీ ప డ్డి విశ్వనాథం, సోంపేట : శ్రీ డి. గణపతిరావు, పలాస : శ్రీ ఐ. వెంకటప్పరావు, టెక్కలి : శ్రీ యాగళ్ళ సీతారామమూర్తి, పాతపట్నం : శ్రీ డి. రాజారావురెడ్డి, హీరమండలం : శ్రీ ఇప్పిలి సత్యనారాయణ, కోడూరు : శ్రీ కృష్ణ కనకయ్య, నరసన్నపేట: శ్రీ యస్. సూరయ్య, శ్రీకాకుళం: శ్రీ టి. పి. వి. అప్పలాచార్యులు, ఆముదాలవలస: శ్రీ కల్లేపల్లి చిరంజీవులు, తొగరము : శ్రీ కె. జగన్నాథాచారి, బూర్జ : శ్రీ కసుమంచి జానకిరామయ్య, పాలకొండ : శ్రీ యు. రాజారావు, నగరు : శ్రీ వెలమ కోటేశ్వరరావు, పార్వతీపురం: శ్రీ బి. లక్ష్మీనారాయణ, బొబ్బిలి: శ్రీ అయ్యగారి నారాయణమూర్తి, పిరిడి : శ్రీ కె. కూర్మనాయుడు, పొందూరు : శ్రీ యు. సత్యనారాయణ, రణస్థలం : శ్రీ పిరివల్లి రామకృష్ణారావు, సుద్దాడ : శ్రీ జి. యస్. నాయుడు, సాలూరు : శ్రీ జె. నీలకంఠం.

విశాఖపట్టణం జిల్లా :

విజయనగరం : శ్రీ బులుసు నారాయణమూర్తి, నెల్లిమర్ల : శ్రీ ఎ. అప్పన్నదొర, దేవుపల్లి : శ్రీ అప్పారావు, శృంగవరపుకోట : శ్రీ టి. సన్యాసినాయుడు, రేవడి : శ్రీ చింతల సత్యనారాయణ, కొట్టం : శ్రీ యస్. ఆర్. ఎ. యస్. అప్పలనాయుడు, భోగాపురం: శ్రీ పిన్నమరాజు సూర్యనారాయణ పంతులు, భీమునిపట్నం : శ్రీ బి. సత్యనారాయణ, పరపీపట్నం : శ్రీ వి. మంగరాజు, గొలుగొండ . శ్రీ బి. సోమేశ్వరరావు, ఎలమంచిలి : శ్రీ మంత్రిప్రగడ బాపిరాజు, గూడెమ్ : శ్రీ జానకిరామయ్య, పాయకరావుపేట శ్రీ కోట గంగరావు, అనకాపల్లి : శ్రీ యస్. శ్రీరామమూర్తి, కసిలి : శ్రీ వై. వి. నరసింహమూర్తి, విశాఖపట్టణం : యస్. జెడ్. బాబాహల్, కొండకర్ల : శ్రీ పై. అప్పన్న, మాడుగుల: శ్రీ డి. చంద్రమౌదొర, చోడవరము : శ్రీ డి. చంద్రశేఖరరాజు, పరవాడ : శ్రీ ఎ. వీరభద్రరావు.

తూర్పు గోదావరి జిల్లా :

అంతర్వేదిపాలెము : శ్రీ కె. ఉదయభాస్కరమూర్తి, నరేంద్రపురము : శ్రీ యస్. వెంకటరాజాచౌదరి, కొత్తపేట : శ్రీ ధర్మరాజు, అమలాపురము : శ్రీ కె. సుబ్రహ్మణ్యం, తొట్ట రాముడి : శ్రీ గోపరాజు సుందరరావు, రామచంద్రపురం : శ్రీ సి. చిన్ననారాయణమూర్తి, పామర్రు : శ్రీ కె. తమ్మయ్య, తిక్కవోలు : శ్రీ పి. లక్ష్మీనారాయణ, పల్లెపాలెము : శ్రీ వై. సూర్యారావు, కాకినాడ పట్టణము : శ్రీ ఆర్. పి. జగన్నాథస్వామి, సామర్లకోట : శ్రీ పి. నాగేశ్వరరావు, యండమూరు : శ్రీ పి. ఉమామహేశ్వరరావు, రాజమండ్రి పట్టణం : శ్రీ పాద బాలశివకుమార ప్రసాద్ : బూరుగుపూడి : శ్రీ బండారు వెంకటరాజు, రఘుదేవపురము : శ్రీ బండారు వెంకటరాజు, తుని : శ్రీ వై. శ్రీరాములు, పిఠాపురము : శ్రీ పేరిసెట్టి సన్యాసిరావు, గొల్లప్రోలు: శ్రీ జ్యోతుల పాపారావు, పెద్దాపురము : శ్రీ కూచిమంచి సోమసుందరరావు, ఎల్లేశ్వరము : శ్రీ జి. సన్యాసిరావు, ప్రత్తిపాడు : శ్రీ కె. సుబ్బారావు,

పశ్చిమ గోదావరి జిల్లా :

కొవ్వూరు : శ్రీ బి. ఆర్. శాస్త్రి, పోలవరము : శ్రీ యస్. రామచంద్రరావు, గోపాలపురము : శ్రీ కె. వీరరాజు, చింతలపూడి : శ్రీ కె. వేణుగోపాలరావు, ఏలూరు : శ్రీ యస్. సుబ్బారావు, పెదపాడు : శ్రీ పి. సుందరరామయ్య, తాడేపల్లిగూడెము : శ్రీ యస్. వెంకటరాజు, పెంటపాడు : శ్రీ వి. రామరాజు, ఉండి : శ్రీ కె. అప్పలరాజు, భీమవరము : శ్రీ వి. మంగరాజు : ఆచంట : శ్రీ సి. హెచ్. గణపతి, పాలకొల్లు : శ్రీ వై. సత్యనారాయణరాజు, నరసాపురము : శ్రీ యస్. శ్రీ రామరావు, తణుకు : శ్రీ యస్. వెంకటరామయ్య, అత్తిలి : శ్రీ బి. నరసింహమూర్తి, పెనుగొండ : శ్రీ యస్. సత్యప్రకాశరావు.

కృష్ణా జిల్లా :

అవనిగడ్డ : శ్రీ వి. వెంకటేశ్వరరావు, పల్లిపల్లి : శ్రీ గుత్తా వెంకటేశ్వరరావు, బందరు :

(మిగతా 3 వ పేజీలో)

తుంబావద్ద రెండవ రాకెట్ ప్రయోగం

త్రివేండ్రం, జనవరి 27:— తుంబావద్దగల రాకెట్ ప్రయోగకేంద్రంనుంచి నేటి ఉదయం రెండవరాకెట్ ప్రయోగించబడింది.

మూడవ రాకెట్‌ను శుక్రవారం సాయంత్రం ప్రయోగించగలరని తెలుస్తున్నది.

గ్రామోద్యోగులకు ప్రభుత్వ సహాయం

—రెవిన్యూ మంత్రి హామీ

హైదరాబాద్, జనవరి 27:— ఆంధ్ర గ్రామోద్యోగుల చిన్నచిన్న కోరికలనన్నిటిని వెంటనే ప్రభుత్వం తీర్చగలదని రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నేడు ఆంధ్ర గ్రామోద్యోగుల సంఘం ప్రతినిధివర్గానికి హామీయిచ్చారు.

ఇక గ్రామోద్యోగుల వ్యవస్థ భవిష్యత్తును గురించి ఉన్నిథన్ కమిటీ నివేదికకు సంబంధించిన పెద్ద పెద్ద సమస్యలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవని మంత్రి తెలియజేశారు.

ఆంధ్ర గ్రామోద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వీరభద్రరావు, కార్యదర్శి శ్రీ బి. వి. రత్నం, కోశాధికారి శ్రీ భాష్యం శ్రీరామమూర్తి నిన్న, నేడు మంత్రిని సందర్శించారు. గ్రామోద్యోగుల సమస్యలనన్నిటిని సమగ్రంగా చర్చించారు. రెవిన్యూబోర్డు మొదటి సభ్యుడు శ్రీ కె. ఎన్. అనంతరామన్ కూడా ఈ చర్చలకు హాజరయ్యారు.

ఫిబ్రవరి 7 వ తేదీనుంచి ప్రత్యక్షచర్య ప్రారంభించడానికి చేసిన నిర్ణయాన్ని రెవిన్యూ మంత్రి ఇచ్చిన హామీలదృష్ట్యా పునరాలోచన చేసేనిమిత్తం కార్యవర్గ సమావేశాన్ని ఫిబ్రవరి 5 వ తేదీన రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేయనున్నామని, రెవిన్యూమంత్రితో జరిపిన చర్చల అనంతరం, శ్రీ వీరభద్రరావు తెలియజేశారు.

గ్రామోద్యోగుల భవిష్యత్తును నిర్ణయించవలసిందిగా ప్రతినిధివర్గ సభ్యులు రెవిన్యూ మంత్రికి విజ్ఞాపనచేశారు.

భూమిశిస్తు బకాయీల వసూళ్ళలో గ్రామోద్యోగులకు సహాయపడేటందుకు కొంతమంది అసిస్టెంట్ గ్రామమునసీఫ్‌లను, అదనపు గ్రామమునిసిఫ్‌లను నియమించవలసినదిగా చేసిన సూచనను కూడా మంత్రి ఆమోదించారు. గ్రామోద్యోగులను బాధించవద్దని జిల్లాకలెక్టర్లందరినీ ఆదేశిస్తామని మంత్రి వాగ్దానంచేశారు.

గ్రామోద్యోగులు మునసబ్బులుగా వ్యవహరించవచ్చునని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేస్తున్నదని మంత్రి తెలియజేశారు. అయితే ఫీజు తగ్గుతుందని పేర్కొన్నారు.

నియామకాలలో అక్రమాలు, పరిపాలనలో అంటే అక్కౌంట్స్ మొదలగువని వ్రాయడంలో ఎటువంటి కష్టాలను ప్రభుత్వం విచారించి, సర్దుబాటు చేస్తుందని మంత్రి తెలియజేశారు.

పని తొందరగా జరగకుండేవేనే కారణంగా గ్రామోద్యోగులను శిక్షించడం, సస్పెండు చేయడం, డిస్మిస్ చేయడం, ఆపదల చేస్తే పని కూడా మంత్రి హామీయిచ్చారు.

అయితే ద్రవ్యాపహరణం జరిగే సందర్భాలలో ప్రభుత్వం సహించబోదని మంత్రి ఆంధ్రప్రభ విలేఖరికి సంభాషణల అనంతరం తెలియచేశారు.

కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘం చర్చ

వచ్చే గురువారం ప్రారంభం కాగల సూచన

ఐక్యరాజ్యసమితి, జనవరి 27:— పాకిస్థాన్ అభ్యర్థనను పురస్కరించుకుని, కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘం చర్చ వచ్చే గురువారం మధ్యాహ్నం నుంచీ ప్రారంభం కాగలదని భిజ్ఞవర్గాలవారు నిన్న పేర్కొన్నారు.

భద్రతా సంఘం చర్చ ప్రారంభం కాగానే ముందు పాక్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో కాశ్మీర్ సమస్యపై తమ దేశం వైఖరిని వివరిస్తారు. ఆ తరువాత బహుశః వచ్చేవారంలో భారత ప్రతినిధి తమ వాదాన్ని సమావేశంలో వివరిస్తారు.

ఇండియా వ్యతిరేకిస్తున్నప్పటికీ, కాశ్మీర్ సమస్యను చర్చించడానికి భద్రతాసంఘం సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి ముఖ్యకారణం అమెరికా మొదలైన పశ్చిమ రాజ్యాలు, ఇండియా పట్ల సానుభూతి కలిగి ఉన్నట్లు కనుపిస్తున్నప్పటికీ, సైనికరీత్యా తమకు మిత్రదేశమైన పాకిస్థాన్‌ను బహిరంగంగా కాదనలేకపోవడమే.

అమెరికా, బ్రిటన్‌లతో సంప్రతించిన పిమ్మటనే, భద్రతా సంఘం సమావేశం ఏర్పాటు చేయాలని పాకిస్థాన్ కోరిందని ఇప్పుడు స్పష్టమవుతున్నది.

అమెరికా, మొదలైన పశ్చిమ రాజ్యాలు ఈ సమావేశం ఏర్పాటుపట్ల మొదట్లో అంత ఉత్సాహకరమైన వైఖరిని ప్రదర్శించలేదు. కాని, ఆ దేశాలు ఈ సమావేశం ఏర్పాటు చేయాలనే అభ్యర్థనను బహిరంగంగా వ్యతిరేకించ లేదు కూడా. భద్రతా సంఘంలో కాశ్మీర్ చర్చ అనగానే దానితోపాటు కృష్ణమీనన్ పేరుకూడా జ్ఞాపకం రావడం కూడా మామూలు. ఎందుకంటే నంబే లోగడ రెండు పర్యాయాలు భద్రతా మండలిలో కాశ్మీర్‌పై చర్చ జరిగినప్పుడు కృష్ణమీనన్ భారతప్రతినిధిగా హాజరై చర్చలో పాల్గొన్నారు. ఈ పర్యాయం కూడా కృష్ణమీనన్ భద్రతాసంఘం సమావేశానికి హాజరు కాగలరని, గతవారంలో, పశ్చిమ రాజ్యాల దౌత్యవర్గాలలో గాలివార్తలు కూడా బయలుదేరినవి.

కృష్ణమీనన్ కనుక హాజరయ్యే పక్షంలో సమావేశం ఏర్పాటునే పశ్చిమరాజ్యాలు వ్యతిరేకించే అవసరం కూడా ఏర్పడి వుండేది.

కర్నూలులో బస్సురూట్ల జాతీయకరణ

సుప్రీం కోర్టుచే మూడు పథకాల రద్దు

న్యూఢిల్లీ, జనవరి 27:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై సి. ఎస్. రావుజీ, మరికొందరు దాఖలు చేసిన అపీళ్ళను సుప్రీంకోర్టు నేడు అంగీకరిస్తూ తీర్పు చెప్పింది.

మోటారు శకటాల చట్టంక్రింద రోడ్డు రవాణాను జాతీయం చేస్తూ కర్నూలు జిల్లాలో రాష్ట్రప్రభుత్వం రూపొందించిన మూడు పథకాలను కోర్టు రద్దుచేసింది.

ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాలో ఒక ప్రాంతంలో అప్పీలుదార్లు మోటారు రవాణా ఆపరేటర్లు. ఈ ఆపరేటర్లు నిర్వహిస్తున్న రోడ్డురవాణా సర్వీసు మార్గాలను జాతీయం చేస్తూ ప్రభుత్వం పథకాలను రూపొందించింది.

మోటారు వాహనాలచట్టం నిబంధనల కనుగుణంగా ఈ పథకాలు లేవని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది.

వ్యక్తిగత ద్వేషంతో, పక్షపాతంతో ముఖ్యమంత్రి ఈ సందర్భంలో వ్యవహరించినట్లు పిటీషనర్లు చేసిన ఆరోపణ అంగీకరింపతగినది కాదని కూడా సుప్రీంకోర్టు వివరించింది.

ఇరాన్‌లో మంచుతుఫాను

17 మంది మృతి

టెహరాన్, జనవరి 27:— ఇరాన్‌లో హిమపాతం, తుపాను ఫలితంగా 12 మంది మరణించారు. ఇరాన్ ఈశాన్య భాగంలో ఆరుగురు మంచులో చిక్కిపోయారు. వీరుకాకమరి ఆరుగుర్ని రోడ్‌కార్మికులు మరణించారు.

కృతజ్ఞతలు

1964 రిపబ్లిక్ దినోత్సవమునాడు హైదరాబాద్ బసంత్ టాకీస్‌లో ఏర్పాటు చేయబడిన బాబుమూవీస్‌వారి "పునాగ మనసులు" ప్రివ్యూకు విచ్చేసిన ఆహ్వానితులందరికీ మా కృతజ్ఞతలు. మా ఆహ్వానాన్ని పురస్కరించుకొని విచ్చేసిన గౌ॥ శ్రీ సంజీవరెడ్డి గారికి, మంత్రులకు, నటీనటులకు, సాంకేతిక నిపుణులకు మా కృతజ్ఞతాభివందనములు.

భవదీయులు
బాబు మూవీస్,
(శ్రీ ఫిలిము)

స్థా : 1962) **సేల్సుటాక్సు పత్రిక** (రిజిష్టర్డు)
ఎడిటరు : యం ఉదయభాస్కరరావు

సేల్సుటాక్సు సూత్రాలు, ఇతర వ్యాపారవిషయాలలో వెలువడు తెలుగు పక్షపత్రిక నేడే చందాదారుగా చేరండి. సం: రు 5—50, అర్ధసం: రు 3—00. మిత్రుల కోరికపై సేల్సుటాక్సు (కొత్త రిజిష్టర్లు తెలుగు, ఇంగ్లీషులో (పూర్తి చేయు విధానములతో) ముద్రించబడి సిద్ధముగా నున్నవి. రైస్ హోల్‌సేల్ డీలర్లకు 4 రిజిష్టర్లు, సెలసరి ఫారాలు రు 8—00, రైస్ రిటెయిల్ డీలర్లకు 1 రిజిష్టరు నెలసరి ఫారాలు రు 2—50. ఆర్డరుతో డబ్బు పంపవలెను.
అన్నివివరములకు : సేల్సుటాక్సు పత్రిక ఆఫీసు,
4 వ లైను, బ్రాడీపేట, గుంటూరు—2.

సమస్యను అర్థం చేసుకోండి

అభివృద్ధికి, దేశరక్షణకు అవినాభావ సంబంధం వుంది.

ఫ్యాక్టరీలలోనూ, వ్యవసాయ క్షేత్రాలలోనూ ఎక్కువగా పండించిన కొలదీ దేశరక్షణకు మరింత బలాన్ని చేకూర్చుతూన్నారన్నమాట.

రక్షణశక్తి పెంపొందాలంటే స్థిరవిశ్చయముతో పనిచేయండి

DA 63EF 17

ఇంటికి వచ్చేటప్పుడు

Parry's పారీస్

...లాయిలు మరచిపోవద్దు

మిఠాయిలైనా ఆనందిస్తారు

పారిస్

ఆర్చర్డ్ ఫ్రూట్స్

తయారీ:

...పారిస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు

JWT/PRS-2269

హైవేస్ డిపార్టుమెంటు
చిట్ టెండరు నోటీసు

1964—65 వ సంవత్సరమునకు అనంతపురముజిల్లా గవర్నమెంటు రహదారులకు పోషించుటకుగాను అనంతపురము జిల్లా హైవేస్ డివిజనల్ ఇంజనీరువారిచే 28—2—64 వ తేదిన సాయంత్రము 3—00 గంటలవరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. టెండర్లు అదేనా సాయంత్రము 3—15 గంటలకు తెరువబడును.

టెండరుఫారములు ఆఫీసు పనిదినములలో 24—2—64 వ తేదీ నుండి 27—2—64 వ తేదీవరకు టెండరుఫారము యొక్క నిర్ణీత ధరయును హైవేస్ III Other remittance"కు అనంతపురము హైవేస్ డివిజనల్ ఇంజనీరువారివద్దకు జమకట్టి చలానాను దరఖాస్తుతో జతపరచి వారి ఆఫీసులో పొందవచ్చును.

పనులయొక్క వివరములు, ధరావత్తుసొమ్ము టెండరుఫారములఖరీదువగైరా 14—2—64 వ తేదీనుండి ఆఫీసుపనివేళలలో తెలుసుకొనవచ్చును.

(సం) జె వి ప్రసాద్,
డివిజనల్ ఇంజనీరు, హైవేస్,
అనంతపురము.
AD 84/64-1.

సౌత్ ఈస్టర్న్ రైల్వే
Tender Notice No. NK/5/64

విశాఖపట్నం—ఖుర్దారోడ్డు ... మధ్య నిర్మాణం ఏలదర్బుములో ఖుర్దారోడ్డుపెద్ద శ్రీ రైల్వేమార్కెటులో 17 షాపులు నిర్మించుటకు అనుభవంగల కంట్రాక్టరులనుంచి నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. ధరావతుసొమ్ము రు 750/—.

టెండర్లు 18—2—64 మ. 3 గం. వరకు తీసుకొనబడి అదేరోజు మ. 3—30 గం. కు దిగువ పంతకందారు ఆఫీసులో తెరవబడును.

కంట్రాక్టు షరతులు వగైరాలతో టెండరు ఫారములు ఆఫీసు రోజులలో 17-2-64 వరకు రు 5/—వగరు చెల్లించి (వాపసుచేయబడదు) దిగువసంతకముదారు ఆఫీసునుంచిపొందవచ్చును. వదరు సొమ్ము ఈ రైల్వేచీఫ్ క్యాషియర్, గార్డెన్ రీచ్, కలకత్తా—43కుగాని, ఈ రైల్వేతాలూకు ఏ స్టేషన్ మాష్టరుకుగాని స్వయంగాగాని మనీ ఆర్డరు ద్వారాగాని చెల్లించి పదరురశీదు డాక్యుమెంట్లు న్నులుకి ఈ ఆఫీసుకు పంపవలెను.

ఇంజనీర్-ఇన్-చీఫ్, వాల్తేరు
A-1

వాల్తేరులో రైల్వే ఆస్పత్రికి 1—4—64 నుంచి 31—3—65 వరకు ఆస్పత్రి ఆహార దినుసులకు స్టోర్సుసప్లయిచేసే నిమిత్తం నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

కంట్రాక్టుకు టెండర్లు వాల్తేరు, ఆగ్నేయ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంటు (మెడికల్) ఆఫీసువద్ద ఇందుకుగాను ఏర్పాటుచేయబడిన సీల్డుబాక్సులో 24—2—64 ఉ. 11 గం. కు దాటకుండా వేయువలెను. పదరు టెండర్లు అప్పుడు బహిరంగంగా తెరవబడును. సీల్డు కవర్లపైన "Tender for Stores for Hospital Diets" అని సూపర్ స్క్రైబ్ చేసి టెండరు బాక్సులో వేయువలెను.

టెండరు షరతుల వివరములతో టెండరు ఫారములు ఒక్కొక్క కంట్రాక్టు పెట్టుకు రు 2 — చెల్లించి (వాపసు చేయబడదు) 25—1—64 నుంచి దిగువసంతకందారు ఆఫీసునుంచి పొందవచ్చును. వాల్తేరు, ఆగ్నేయ రైల్వేస్టేషన్ మాష్టరుకు డిపాజిట్టు రు 200 లు నగదుచెల్లించి పదరు రశీదు ప్రతి టెండరుతో జతపరచి పంపవలెను. గెలుపొందని టెండరుదారులకు ధరావతుసొమ్ము వాపసుచేయబడును.

డివిజనల్ సూపరింటెండెంటు.
(మెడికల్), వాల్తేరు.
A-2

అమ్మకం నోటీసు

బెల్పొండా నుంచి బాలాంగిర్కు 26-9-63 తేదీ నం. 13 ఇన్వాయిస్ క్రిందబుక్ చేయబడిన వం. సి. ఆర్ 22569 వాగన్ తాలూకు ఎక్సెస్ లోడు 80 క్వింటాల్సు ప్లెస్ స్టోన్ 900 ఉరువులు డెలివరీ తీసుకొనబడక 13—11—63 నుంచి బెల్పొండా రైల్వే స్టేషన్లో పడియున్నవి టిటిలాఘర్ రైల్వేస్టేషను వద్ద 16—2—64 ఉదయం 10 గం. వేలమునకు పెట్టబడును.

వేలం షరతులు నిబంధనలు టిటిలాఘర్ స్టేషన్ మాష్టరు నుంచి తెలుసుకొనవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంటు
(కమర్షియల్).
A-3

శ్రీ శోభకృతునామసంవత్సర
మాఘ శుద్ధ పౌర్ణమ
1964 జనవరి 28, మంగళవారం

శుద్ధ పౌర్ణమి తె. 4—56 వరకు
పుష్యమి 9—27 వరకు
వర్జ్యం: సా. 5—08 నుండి 6—40 వరకు

మనో జయం

మానవాంతఃకరణము మనస్సులో బయలుదేరే చిత్త వృత్తులనుండి వేరుపడి, పైనిలో జరిగే సంఘటనలను చూచినట్లుగా వాటిని చూడడం నేర్చుకో. ఆరీతిగా చేయగలిగే పర్యంతం మనోజయం సాధించడం కష్టం. — శ్రీ అరవింద.

ఆంధ్రప్రభ

1964 జనవరి 28, మంగళవారం

రిపబ్లిక్ దినోత్సవాలు

భారత రిపబ్లిక్ 14 వ వార్షికోత్సవం జనవరి 26 వ తేదీన దేశమంతటా వైభవోపేతంగా జరపబడింది. విదేశాలలోకూడా పెక్కు తావులలో భారతీయులు శ్రద్ధాభక్తులతో ఈ ఉత్సవాన్ని జరుపుకున్నారు.

భారతరిపబ్లిక్ మన చిరతపః ఫలితం; మన ఉదాత్తాశయాల ప్రతిరూపం; మన అభ్యుదయ సాధనకు ఆశ్రయస్థానం; మన కెంతెనా గర్వకారణం. అట్టి ఈ రిపబ్లిక్కును మనం శ్రద్ధగా పోషించి రక్షించుకున్నప్పుడే అదికూడా మనలను అనేకవిధాల పోషించి రక్షించగలుగుతుంది.

రిపబ్లిక్ వార్షికోత్సవాల ప్రయోజనం ఈ బాధ్యతను మనకు గుర్తుకు తెచ్చి, దాని నిర్వహణకై మనలను మరింతగా దృఢదీక్షితులను గావించడమే. నాడు జరిగే కవాతులు, వేడుకలు, సభలు, ప్రసంగాలు—అన్నిటికీ పరమలక్ష్యం ఇట్టి ఉత్సాహాన్ని మనలో ఉద్దీపింపజెయ్యడమే. ఏడనేడ ఇట్టి ఉత్సవాలే రాకపోతే మన లక్ష్యాన్ని మనం విస్మరించే ప్రమాదం కూడా సంభవించవచ్చు.

భారత రాజధానియైన న్యూఢిల్లీలో ఈ ఉత్సవ సందర్భాన జరిగిన పెరేడుకు ప్రధాని నెహ్రూ ఇటీవల కలిగిన అస్వస్థతనుండి కోలుకొని హాజరై ప్రజానీకానికి దర్శనమిచ్చి వారి నుత్సాహభరితులను చెయ్యడం ముదావహం. ఆయన నాయకత్వం భారతదేశానికి ఇంకా కావలసి వున్నది. రాష్ట్రపతి డాకరు రాధాకృష్ణన్ తన రిపబ్లిక్ దినోత్సవ సందేశంలో పేర్కొన్నట్టు, జాతీయ సమైక్యసాధనలో క్రమబద్ధమైన పురోగతికి సరియైన మార్గం చూపగలిగిన నాయకోత్తము డాతడు.

దైవకృపచే నెహ్రూ నాయకత్వభాగ్యం మన కింకా దీర్ఘకాలం ఉండితీరుతుంది. అయితే, ఆయన కార్యభారాన్ని తగ్గించి, బాధ్యతలను మనం మరింతగా వహించవలసిన సమయంకూడా ఆసన్నమయింది. కేంద్ర మంత్రివర్గంలో ముఖ్యులు కొందరా బరువును పంచుకోడమే కాదు. అశేష భారత జాతికీ అందు భాగస్వామ్యం ఉండవలసినదే. ఎవరిబాధ్యతలు వారు సరిగా గుర్తించినడుచుకోడమే ఆ భాగస్వామ్యంలో పాల్గొనడం.

శ్రీ నెహ్రూ అస్వస్థత కూడా ఈ రీతిగా భారతజాతిని సుశిక్షిత మొనర్చేది కావలసివుంది. శిక్షణ లేనిదే ఏ మహత్కార్యం సాధించవలనుపడదు. ప్రజాస్వామ్యం, సోషలిజం—ఇవి అప్రయత్నంగా, అలవోకగా సిద్ధించే లక్ష్యాలా? ఎంతమాత్రం కావు. ఎంతో లక్ష్యశుద్ధి, సాధనశుద్ధి, గురుతర ప్రయత్నం ఇందుకు చాలా అవసరం.

కత్తిమీది సాము వంటిది ప్రజాస్వామ్యసోషలిజం సాధన. ప్రపంచంలో ఎక్కడా జరగని అపూర్వసాధనకు మనం పూనుకొన్నాము. అతిచారం ఎక్కడ జరిగినా ప్రజాస్వామ్యం, సోషలిజం ఒండొంటికి శత్రువులుగా తయారై విపరీతఫలితాలను కలిగించవచ్చు. రెండింటికీ సమన్వయం సాధించి తద్వారా దేశశ్రేయస్సును ఫలింపజేయాలంటే, సమన్వయశక్తి సాధకుల కు ముందు అలవడాలి.

భారతజాతినంతా ఈ సాధన నిష్ఠం చేయవలసిన గురుతర బాధ్యత వివిధ అంతస్థులలోని నాయకులపై ఉన్నది. వారు ఆదర్శప్రాయులై నడుచుకోడం నేర్చినప్పుడు, వారి ననుసరించి ప్రభుత్వ యంత్రంలోని వారు, వ్యాపార రంగంలోని వారు సక్రమ మార్గంలో నడచుకొనేటట్టు చేయడం ఏమంత కష్టం కాబోదు. నడచుకోకపోతే కఠినంగా శిక్ష చేయడం కూడా సులభసాధ్యమే.

ప్రజాస్వామ్యం వ్యక్తి స్వేచ్ఛకు ప్రాధాన్యమిస్తే, సోషలిజం సామాన్యమానవుని శ్రేయస్సుకు ప్రాధాన్యమిస్తుంది. మొదటి దానికి భంగం లేకుండా రెండవ దానిని సాధించవలసి వున్నది. అయితే సామాన్య మానవుని శ్రేయస్సుకు భంగకరమైన వ్యక్తి స్వేచ్ఛ కూడా నిషిద్ధమే. కనుక, బుధ సమ్మతమైన కొన్ని పరిమితులకులోబడి వ్యక్తి స్వాతంత్ర్యం సామాన్య జనాభ్యుదయానికి వినియోగపడేటట్టు చూడాలి. ఇదొకగొప్ప శిక్షణ; విశిష్ట జీవనపద్ధతి.

దురదృష్టవశాత్తూ ఈ సాధనలో చైనా పాకిస్తానులవలన మనకు అంతరాయా లేర్పడాయి. మన సరిహద్దులలో చైనా దురాక్రమణం మన దేశరక్షణశక్తిని విస్తారంగా పెంచుకోవలసిన అవసరాన్ని గుర్తింపజేసింది. కాశ్మీరు సమస్య పేరట మత కల్లోలాలను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తూ, పాకిస్తాన్ తద్వారా తన దుస్స్వార్థం సాధించుకోవాలని చూస్తున్నది. ఈ రెండు విషమ పరీక్షలకూ మనం నిబ్బరంగా నిలిచి దృఢదీక్షతో విజయం సాధించడం అవసరం.

రాష్ట్రపతి నుడివినట్లు, రాజకీయాలలో ముఠాలు, గ్రూపులు, కుల మత తత్వాలు మొదలైన నిక్షేపశక్తులను నిర్వీర్య మొనర్చి, అమోఘమైన ఐకమత్యాన్ని పెంపొందించుకుంటూ, సంయమం కలిగి, దృఢదీక్షతో సామాన్య మానవుని శ్రేయస్సంపాదకమైన ప్రజాస్వామ్య సోషలిజంను సాధించి ప్రపంచానికి మార్గదర్శకం కావలసిన బాధ్యత ఇప్పుడు మనపై నిలిచివున్నది. రిపబ్లిక్ దినోత్సవాలు ఈ బాధ్యతా నిర్వహణకు ఉత్తేజకములై వెలయడానికి ఏర్పడినవే.

పార్లమెంటు వచ్చే సమావేశ కార్యక్రమం

న్యూఢిల్లీ, జనవరి 26:— వచ్చే నెల 10వ తేదీన ప్రారంభం కానున్న పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి చేయనున్న ప్రసంగంపై నాలుగు రోజులపాటు ఉభయ సభలలోను చర్చ జరుగుతుంది. వచ్చే నెల 12 వ తేదీనుండి రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ ప్రారంభమవుతుంది.

వచ్చేనెల 11 వ తేదీన లోకసభకు రైల్వే బడ్జెట్ సమర్పించబడుతుంది. ఆ తరువాత ఆరువారాలలో వివిధపద్దుల మంజూరు, తదితర కార్యక్రమాలు జరుగుతాయి.

గోదావరిలో శాంతి రామమూర్తిగారి అస్తికల నిమజ్జనం

హైదరాబాద్, జనవరి 27:— జనవరి 19 వ తేదీన యిచట మరణించిన కె. వి. శాంతి వెంకట రామమూర్తిగారి అస్తికలు నేడు వారి యిరువురు కుమారులచే కూనవరం, భద్రాచల ప్రాంతములోని గోదావరి నదీజలాలలో నిమజ్జనమొనరింపబడినవి. ఈ ప్రాంతంలోనే రామపాదసాగర్ ప్రాజెక్టును నిర్మించాలని శ్రీ రామమూర్తి యావజ్జీవము కలలు కన్నారు. ఈ ప్రాజెక్టువల్ల యీ పద్ధరతానికి ఆహారసమస్య శాశ్వతంగాపరిష్కారంకాగలదని ఆయన విశ్వాసం. కాని అనేక కారణాలవల్ల ఆయన కలలు పగటి కలలుగానే మిగిలిపోయినవి. తుంగభద్ర, హారా ఖండ్, అరకులోయ, దండకారణ్య ప్రాజెక్టుల నిర్మాణానికి సైతం శ్రీ రామమూర్తిగారు ఆల వరకు బాధ్యులు.

★ రాజధాని విశేషాలు ★
— మా ప్రత్యేక ప్రతినిధి

ఈ రిపబ్లిక్ దినోత్సవంనాడు —గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం మొదటి జన్మదినోత్సవం జరుపు కొంటున్నది— గత రిపబ్లిక్ దినోత్సవం నాడు, ప్రభుత్వం —చైనా దండయాత్ర తర్వాత ఈ దళాల అవశ్యకత గుర్తించబడింది. దీనితో బాటు — లేబర్ బ్యాంకులు కూడా స్థాపించబడ్డాయి.

ఈ స్కీము ప్రకారం పద్ధెనిమిది నుంచి యాభై ఏళ్ళలోపువారందరూ ఈ దళంలో చేరాలి. గ్రామంలో కార్యక్రమాలన్నీ వీరి ఆజమాయిషీ క్రిందనడుస్తూ వుండాలి. వ్యవసాయోత్పత్తి, విద్య, గ్రామరక్షణ వీరి ముఖ్యకర్తవ్యాలు. లేబర్ బ్యాంకు కూడా ఈ దళంలో ఒకభాగం. ప్రతివారూ నెలకు ఒక్కరు చెప్పున ఉచితంగా సేవ చెయ్యాలి. ఎక్కువ చేస్తే పరిమించిది.

పోరంబోకు భూముల్ని బాగుచెయ్యడం, ఎరువుల పెంపకాన్ని గురించి కృషిచెయ్యడం, పండ్లు కూరగాయలు పండించడం, గ్రామరక్షణ—ఇలాటి కార్యక్రమాలనేకం లేబర్ బ్యాంకు చేయవలసిన విధులు. సేవాదళాలకూ ప్రమదాన సంఘాలకూ 'దళపతి' ఆధిపత్యం వహిస్తాడు. ఇరవై నలభై మధ్యవయస్కు డుండాలితడు. ఇతడు పోలీసుశాఖపట్ల అర్హుడు పొందాలి.

అత్యాయిక పరిస్థితి ననుసరించి. అభివృద్ధి కార్యక్రమాలు సత్వర నిర్వహణకోసం—పంచాయితీలద్వారా నడుపాలు ఇవ్వబడ్డాయి. ప్రతి గ్రామంలో యువజనసంఘం, మహిళా మండలులు ఏర్పరిచారు. మహిళాసంఘం పెక్కాన ఒక వర్గం — పొదుపు, కుట్టుపనులు, పరిపతి సంఘాలకు సహాయం, వస్తువుల పంపిణీలో సహకారం మొదలైన కార్యక్రమాలు ఏర్పాటు చెయ్యబడ్డాయి. యుద్ధంలోకి వెళ్ళిన వారి కుటుంబాలెవ్వైనా ఆ ప్రాంతంలోవుంటే వాటి క్షేమం తెలుసుకోవడం మహిళా సంఘాల విధిగా వియమింపబడింది.

గ్రామాభివృద్ధికి .... సేవాదళాలు చెయ్యతగిన పనులెన్నో వున్నాయి. ఒక్క నెలరోజుల్లో చెరువులు త్రవ్వవచ్చు. పంట కాల్వలు లోతు చెయ్యవచ్చు— పోరంబోకుల్ని పంటభూగాణులుగా మార్చవచ్చు— పాఠశాలలు, స్కూళ్ళు, బస్సుస్టాండులు కట్టవచ్చు— తోటలు వెయ్యవచ్చు—బాటలు సరిదిద్దవచ్చు— గ్రామాన్ని ఆదర్శ ప్రాయంగా తయారు చెయ్యవచ్చు.

ఆంధ్రప్రదేశ్లో ఈ ఉద్యమం 13 జిల్లాలలో విజయవంతంగాఅమలు జరుపబడుతున్నది. అన్నిటిలో అగ్రతాంబూలం శ్రీకాకుళం జిల్లాది. మూడున్నర లక్షలమంది పురుషులు, లక్ష కుమించి స్త్రీలూ ఈ దళంలో చేరారు. రెండో స్థానం పశ్చిమగోదావరి జిల్లాకు లభించింది. సుమారు లక్షమంది పురుషులు, పద్నాలుగువేలమంది స్త్రీలు ఈ దళంలోచేరారు. ఎక్కువమంది స్త్రీలు శ్రీకాకుళంజిల్లాలోనే చేరారు. రెండవ స్థానం కృష్ణాజిల్లాకు వచ్చింది. అయినా శ్రీకాకుళం జిల్లాలో మూడోవంతే! స్త్రీలు కూడా ఎక్కువగా ఈదళాలలో పాల్గొనే అవకాశాలు లేకపోలేదు. ఇతర రాష్ట్రాలలో ఈ దళంలో స్త్రీలు అమితంగా చేరి తర్ఫీదును పొందుతున్నారు. మహారాష్ట్ర ఈ సందర్భంలో పేర్కొనాలి.

శ్రమదాన సంఘాలలో సభ్యత్వం కర్నూలు జిల్లాలో అధికం. రెండున్నర లక్షలమంది పురుషులూ— లక్ష, ఇరవై నాలుగువేలమంది స్త్రీలు సమోదయ్యారు. తర్వాత స్థానం అనంతపూర్ జిల్లాకు వచ్చింది. అన్ని జిల్లాలలో తక్కువమంది సభ్యులు కడపలో చేరారు. ఇక్కడ జరిగిన మరో తమాషా ఏమంటే —కడపలో పురుషుల కంటే స్త్రీలు ఎక్కువ చేరడం. వారితోపోల్చైనా జేరకపోవడం ఏమిటో మరి!

ఈ పదమూడు జిల్లాలలో ఎంతెంత శ్రమదానం జరిగిందో గమనిద్దాం.

జిల్లా...	శ్రమదానం. (మనిషికి ఒకరోజు లెక్కలో)
1. తూర్పు గోదావరి	1,71,602
2. కృష్ణా	2,02,662
3. అనంతపురం	25,790
4. నిజామాబాద్	12,231
5. కరీంనగర్	3,08,275
6. శ్రీకాకుళం	4,51,193
7. వరంగల్	4,04,575
8. చిత్తూరు	28,997
9. ప. గోదావరి.	5,35,485
10. కర్నూలు.	3,76,524
11. గుంటూరు.	1,41,243
12. కడప.	97,006
13. నల్గొండ.	1,11,273

శ్రమదానంలో పశ్చిమ గోదావరి ముందడుగు వేసింది. తక్కిన జిల్లాలవారు కూడాసమధికోత్సాహంతో పనిచేసి ఎక్కువ ఫలితాలు పొందగలుగుతారని ఆశించవచ్చు. ఈ ప్రథమ వార్షికోత్సవ సమయం — కార్యక్రమ సింహావలోకానికెంతో ఉపకరిస్తుంది. తక్కిన జిల్లాల్లోకూడా ఈ ఉద్యమం ప్రారంభిస్తారని తెలుస్తున్నది. ఆత్యాయికపరిస్థితిననుసరించి దేశాన్ని సేవించడానికి ఆర్థికరీత్యా గ్రామాలను అభివృద్ధి పరుచుకోవడానికి ఈ ఉద్యమాలు ఎంతో ఉపకరిస్తాయి. ప్రజాస్వామ్యంలో ఇలాటి త్యాగం, సేవా ప్రదర్శించడం ముఖ్యఅవసరం. రెండవ సంవత్సరంలో ఈ ఉద్యమం ద్విగుణీకృతం కాగలదని ఆశించవచ్చు.

గోదావరి డెల్టాలో పెట్రోలు

ఈ ఆధునిక యుగంలో పెట్రోలు అత్యుత్తమమైన స్థానం ఆక్రమిస్తున్నది. దీని వుపయోగం రోజు రోజుకీ పెరిగిపోతోంది. ప్రస్తుతం 90 కోట్ల విలువగల పెట్రోలు ఏటా దిగుమతి అవుతుంది. పరిశ్రమలు అభివృద్ధి చెందినకొద్దీ ఈ విలువ పెరిగే సూచనలున్నాయి. అందుకు గాను ప్రభుత్వం దేశంలో పెట్రోలు ఉత్పత్తిని గూర్చి పరిశోధనలు ఎక్కువగా జరుపుతున్నది. దీనికిగాను 1959 లో ఆయిల్ ఎండ్ నాచురల్ గ్యాస్ కమిషన్ ఏర్పడింది.

బీరు—అస్సాం, బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, గుజరాత్, మద్రాసు రాష్ట్రాలలో భూగర్భ పరిశోధనలు జరిపారు. కొన్ని ప్రాంతాల్లో పెట్రోలు గనులున్నాయని తేల్చుకొన్నారు. కాంబే, అంకాలేశ్వర్, కాలోక్, అహమ్మదాబాదుల్లో ఆయిల్ వెల్లు ఏర్పాటు చేశారు. అంకాలేశ్వర్ నుంచి రోజుకు రెండువేల టన్నుల క్రూడ్ ఆయిల్ వస్తున్నది.

ఈ శుభవారం హైదరాబాద్ ఆల్ ఇండియా ఎగ్జిబిషన్లో ఒక స్టాల్ ఏర్పాటుచేసి, మాపెఉత్పత్తిని గురించి వివరాలు చార్టులలో మోడల్ విషయాలతో ప్రజలకు తెలియచేస్తున్నారు. 'మూనె ఉటుల ద్వారాగాని, ఇతర పద్ధతుల వల్లగాని దేశంలో మాటిక ఒల్లై ఎంతులు మాత్రమే ఉత్పత్తి అవుతున్నది. ఇంకా ఎంతో కావాలి. దానికిగాను కమిషన్ ఎంతో కృషి చేస్తుంది'' అన్నాడక్కడున్న ఒక అధికారి.

ఆంధ్రదేశంలో మూనె నిల్వలకు అవకాశం లేదా? అని ప్రశ్నించగా ''ఉండవచ్చు. వాని వ్యయంగా ఈ గనులు సముద్ర ప్రాంతాలలో ఉంటాయి. గోదావరి డెల్టాలో పెట్రోలు లభించవచ్చు. అక్కడ సర్వే జరిగింది. డ్రిల్లింగ్ కార్యక్రమం ప్రారంభించడానికి కొంతకాలం పడుతుంది. బహుశః ఒకటి రెండు సంవత్సరాలు'' అన్నాడాయన.

ఆంధ్రప్రదేశ్ బొగ్గు ఉత్పత్తిలో ప్రసిద్ధి చెందింది. మూనె కూడా లభిస్తే— ఆధునిక యుగానికి సంబంధించిన సంపదలు గల రాష్ట్రమవుతుంది.

మహారాష్ట్ర చిత్రకళా ప్రదర్శనం

గతవారంలో ఇక్కడ మహారాష్ట్ర చిత్రకళా ప్రదర్శనం జరిగింది. హెబ్బార్, షివాక్స్ చావడా, చెంద్రీ, పాల్గోంకర్, డలాక్, వాలి ప్రభృతుల చిత్రాలు ప్రదర్శింపబడ్డాయి. వీరిలో కొంతమంది ప్రపంచఖ్యాతినందుకొన్నవారున్నారు. కొందరు ఇప్పుడే పైకి వస్తున్నవారూ వున్నారు.

ఈ రోజుల్లో చిత్రకళకూడా విచిత్రమైన పరిణామం పొందుతున్నది. పాతను వదలి క్రొత్తదనం కోసం పరుగులెత్తుతున్నది. సహజత్వం నుంచి వూహాగానంలోకి ఉరుకుతున్నది. 'ఇంప్రెషనలిజం'' ''అబ్స్ట్రాక్టిజం''—ఇలాటి పేర్లతో చిత్రాలు వస్తున్నాయి. సామాన్య మానవులు ఈ చిత్రాల్ని చూసి అర్థంచేసుకోలేరు. ఒకప్పుడు వివరించి చెప్పినా అర్థంకాదు. అతనిలోకూడ వూహాశక్తి వుండాలి. అది చిత్రకారుని వూహతో సరిపోవాలి...అప్పుడు సంతృప్తి చెందితే చెందవచ్చు.

పూర్వంనుంచీ మనకు చిత్రకళలో అనేక ఒరవళ్ళున్నాయి. అజంతా, ఎల్లోరాలు ప్రపంచ ఖ్యాతి చెందినాయి. ఆంధ్రలో అనేకపట్టణాలలో చిత్రకళా కేంద్రాలు వెలిశాయి. లేపాక్షి, అమరావతి, ఘంటసాల, జగ్గయ్యపేటలవంటి తావుల్లో శిల్పాలు చిత్రకళకు ఉద్దీపన కల్పించాయి. వీటికి ప్రతులుగా, ప్రతిబింబాలుగా చిత్రరచనలు జరుగుతూ వుండేవి. మానవులు వూహకు అందే చిత్రాన్నే మనోజ్ఞంగా చిత్రించడం చిత్రకారుని ధర్మం, కవిత్వంలో ప్రజా కవిత్వం వెలయాలన్నారు. అలాగే చిత్రకళలో కూడా ''ప్రజా చిత్రాలు'' యుగంరావాలి.

ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్ర చిత్రకళా ప్రదర్శనలో చాలా చిత్రాలు క్రొత్త పోకడలకు చెందినవే. ఎక్కడోతప్ప పాత పద్ధతిలో చిత్రాలు లేవు. ఒక చిత్రంలో భగీరథుడు భగీరథుడుగా కనిపించారు. ఆవులు, ఆవులుగా, పల్లెవారులు వలలతో కనిపించారు. తక్కినవన్నీ పూహను పరీక్షించేవే. సహ్యతకు స్థానం లేదనడం సాహసం. కాని అమూల్యమైన ప్రాచీనతను వదులుకోవడం మంచిదికాదు. అందుతో చిత్రకళ హృదయానికి హత్తుకొనేదిగా వుండాలి.

కనుక సహజత్వంలో మున్నతత్వం భావబలంతో తొంగిచూచే చిత్రాలు ప్రజలకు అందుబాటులో వుండగలవు. ఇదికాక ఈ ఆధునిక చిత్రాలలో—వర్ణసమ్మేళనకుకూడా ప్రాధాన్యతఇవ్వబడుతున్నది. రంగులలో భావాలు దాగివుంటాయంటున్నారు. రూపాలు—సహజంగా వుండవు. ఇది ''సింబాలిజం'' అంటున్నారు. వీటిలో కూడా సిద్ధహస్తులు బయలు దేరారు. బహుమతులందుకొంటున్నారు. కాని సహజత్వాన్ని రూపించే చిత్రాలు కూడా అవసరం. కావాలంటే వస్తువును నిత్య జీవనంలో నుంచి స్వీకరించవచ్చు.

మహారాష్ట్ర ప్రదర్శనలో సహజత్వాన్ని నిరూపించే చిత్రాలే ఎక్కువున్నాయి. కాకపోతే వీటిలో చిత్రకారుని ప్రతిభ కొన్ని నగిషీలు పంతరించుకొంది. ఇవి హృదయానికి దగ్గర అవుతాయి. చిత్రకళలో శక్తినీ, ధర్మాన్నీ పోషించుకొంటాయి. హెబ్బార్ గారి ''సంగీతం'' సహజంగా వుండి ఎంతో ఆకర్షించింది. చావడాగారి జోగేశ్వరి ఆలయం — ప్రాచీన శిల్పాలకు ప్రతిబింబం, అలాగే దలాల్ గారి ''బుద్ధుని నిష్క్రమణం'' మాలిగారి ''సజీవమైననేల''— చెంద్రీగారి ''సమ్మేళన''—

ఇలాటి చిత్రాలద్వారా భారత సంస్కృతిని కాపాడటం జరుగుతుంది. ఇది ఎంతో అవసరం. చిత్రకళలో ఏర్పడిన ఈ మలుపును, మార్పునూ, సమన్వయించడం విషయం ఉభయభిజ్ఞలు యోచించాలి.

హైదరాబాదు చిత్రాలకు 50 వేలు

హైదరాబాద్లో నిర్మించే ప్రతి చిత్రానికీ—భాషా విభేదం లేకుండా రు. 50,000 లు గ్రాంటు ఇవ్వబడుతుందనీ, ప్రతిసంవత్సరం విడుదలయ్యే తెలుగు చిత్రాలలో ఉత్తమమైన దానికి — అది ఎక్కడైనా నిర్మించబడనివ్వండి రూ. 50,000 బహూకరింపబడుతుందనీ, ఇటీవల మంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ప్రకటించారు. స్టూడియోలకు అప్పులు ఇవ్వడం, సినిమా స్టూడియోలు వగైరాలకుగాను కొంతస్థలం ప్రత్యేకించి ఇవ్వడం—ఇవన్నీ ఇదివరకే ప్రకటించబడ్డాయి. ఈ ప్రకటనల ఫలితంగా ప్రభుత్వం చేయదలచిన సహాయం సంతృప్తికరంగా వున్నదని ఫిలింవర్గాలవారు భావిస్తున్నారు. స్టూడియోల నిర్మాణానికికూడా చాలామంది ఉత్సాహపడుతున్నట్లు తెలుస్తున్నది. వసతిపుంటే చిత్రాలు కొన్నిటిని ఇక్కడ తయారు చెయ్యాలనే అభిలాష ప్రొడ్యూసర్లలో కూడా వున్నట్లు వినికిడి. కొందరు నటులు కూడా —మద్రాసునుంచి రావాలడానికి ఆయత్త పడుతున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి.—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారి నీ సదుపాయాలు కల్పించినందుకు ప్రజలు, పరిశ్రమవేత్తలు అభినందించాలి.

నే నెరిగిన పెద్దలు:
శ్రీ ఉన్నవవారు

ఒక్కొక్క సమయంలో ఒక్కొక్క ఉద్యమం జాతి జీవన పునర్వికసనంలో ప్రముఖపాత్ర వహిస్తుంది.

అలాగే ఒక్కొక్కప్పుడు, ఒక్కొక్క వాడుకుడు జాతి భాగ్య విధాతగా ముందుకువస్తాడు.

అట్టే ఒక్కొక్కవారు ఒక్కొక్కగ్రంథం కూడా జాతీయ జీవన సమున్నతికి ప్రధాన దోహదకారి అవుతుంది.

అలాంటి సమయాలు విశిష్టమైనవి.

మన జాతీయోద్యమ విజృంభణంలో అట్టి బంగారుకాలం వికసించింది.

మహాత్ముని నాయకత్వంతో జాతీయ మహాసంగ్రామ సంరంభం తెనుగునాట మిన్నుముట్టుతుండగా వెలువడిన మాలపల్లె ఆ సువర్ణయుగోదయంలో వేగుచుక్కవంటిది.

అనాటి సమాజ స్థితి, చంచలనం, సంరంభం సమగ్రంగా ఆ నవలలో ప్రతిబింబించినవి.

అంతే అయినా అదేమంత గొప్పకాదు అనుకోండి. ఏ ఉత్తమ రచన అయినా సమకాలీన స్థితిగతులకు ముకురప్రాయం ఎలాగూ అవుతుంది.

అంత మాత్రంతో ఆగక, అద్దంలా ఆనాటి తెనుగు బ్రదుకును చూపడమేకాక, పునర్వికసనోద్యమం మరింత ముంముందుకు నడిచేలా అందుకు దోహదకారిగా, మార్గదర్శకంగా, కరదీపికగా పనిచేసిన గ్రంథం మాలపల్లె. ఆనాటి జనమునఃపరివర్తనంలో అదెంతో పనిచేసింది.

అలాంటి నవలను రచించినవారు శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారు.

అనాటి సమాజంలోని మంచి చెడూ కూడా అందులో ఎంత సూక్ష్మంగానో ప్రదర్శితమైనవి. అనాటి జాతీయోద్యమ ప్రభావం ఎలా, ఎందరిని ప్రభావితులను చేసిందో నిరూపితమైనది.

ఒక్కొక్క పాత్ర అందులో జీవిస్తారు. వారి జీవితాలను పరిశీలిస్తూ చదువుకొనిపోతున్న పాఠకులకు తమ దేశం, తమ జనం, తమ స్థితి ఎలా ఉన్నదో అప్రయత్నంగా ఉన్మీలితమవుతూ పోతుంది.

ఆ నవలను మాతాలి రోజులలో మా తరిమెలలో పురాణంలా చదివేవారం. రాత్రి భోజనాలయింతర్వాత అపూర్వ నాటిటవో, చావిడిలోనో ఏదోఒకచోట లాంతరు పెట్టుకొని కూర్చోవడం, పదిమందీ చేరాక వరుసగా చదువుకొనిపోవడం మధ్య మధ్య వ్యాఖ్యానాలు—అదొక రాజకీయ విద్యాభ్యాసం. జాతీయోద్యమ ప్రచారం, సాంఘిక చరిత్ర సమధ్యయనం. మనోవికసన ప్రక్రియ—ఇలా ఒకసేమిటి, ఎన్నింటికో అది మారుపేరుగా అనాడు మాకు పనికివచ్చింది.

అలాంటి నవల వ్రాశారే ప్రాయగల్గారా ఆయన? ఆ ఉద్యమంలో తలమున్కలుగా మునిగి, అందుకే జీవితం అంకితం చేసుకొని, అదే బ్రదుకుగా బ్రతికినవారు మరి!

ఆయనను కలుసుకోవడం అపోచితంగానే జరిగింది. వారి ఆశ్రమం కోసం వాటి కోసం ఏవో విరాళాలకని వారు అనంతపురం జిల్లాకే వచ్చారు. నరే వారితోపాటే నేనూ మరికొందరు మిత్రులు చాలావూళ్ళు తిరుగవలసి వచ్చింది.

అనాడు—ఈనాడైనా మరీ మారిపోలేదులెండి—ఎద్దుల బళ్ళమీదనే దాదాపు పూర్తిగా తిరుగక తప్పలేదు. కాబట్టే సవాలక్ష విషయాలు మేం కలిసి చర్చించుకుంటూ పయనించేవారం. వారు తమ అపూర్వానుభవాల నెన్నింటినో—ఐర్లాండులో పెద్ద చదువులకు వెళ్ళినదాది—అనాటిదాకా ఎన్నింటినో వారాసమయంలో చెప్పూవచ్చారు.

అయితే అప్పటికే ఆయన మాలపల్లి వ్రాసిన నాటి భావాలు చాలా మారిపోయి ఉన్నవి. ఆ మార్పుమరీపూర్వవిరుద్ధంఅనలేముగానిఅందుకు సూచనప్రాయంగా వున్నవి కొన్ని మరీ విడిగి విప్పారడం, మరి అప్పుడు కొట్టవచ్చేట్టు కనిపించేవి కొన్ని కాస్త లోనికి వెడిపోవడం అలాంటివేవో జరిగినవి.

వారప్పుడే నాకు కుంభకోణం యోగపద్ధతిని గురించివాలాచాలాచెప్పారు. ఆ పద్ధతిలో ప్రయోగ ప్రక్రియలతో నన్ను ప్రవేశింప జేశారు.

ఆనాటివారిలో అంతగా పాశ్చాత్య విద్యలలో ఆరితేరినవారికైనా మన సాంప్రదాయ సాహిత్య దర్శనాదులపై తృణీకారభావం లేదు. వానితో వారు విడివడిపోయి జనదూరులు కానూలేదు.

మరింత జనమంటే పెరిమకూ, మరింత సాంఘికసంస్కరణేచ్ఛకూ, మరింత స్వతంత్రాభిలాషకూ, మరింత దేశభక్తికీ ఆ విద్య దోహదకారి అయినది.

అదేవారికీ తరువాతి వారిలోని చాలామందికీ మధ్య విపరీతమైన విభిన్నత కల్పించింది.

ఆయన జాతీయోద్యమంలోపనిచేశారు. కారాగారక్లేశం అనుభవించారు. సాంఘిక సంస్కరణకు కంకణం కట్టుకున్నారు. పైగా ఆనేవో మాటలకు వదిలివేయక శారదా నికేతన స్థాపన నిర్వహణలలో ఆయనా, ఆయన సతీమణి వానికొక సమగ్ర సంపూర్ణ రూపం కల్పించారు.

వారితో నాలుగు మాటలు, నాలుగు నిమిషాలు నడచినా ఎన్ని సంగతులో తెలిసేవి. ఆ కొన్నాళ్ళ అనుబంధమే వారిని నాకెంతో సన్నిహితువిగా చేసింది.

ఆతర్వాత చాలా కాలానికి ఆంధ్రప్రభ మద్రాసు కార్యాలయంలోనే వారిని కలుసుకున్నాను. ''విద్వాన్ విశ్వంజీ'' అన్న తనుపెట్టిన ముద్దు పేరనే నన్ను పలకరించారు. నా ప్రాతలూ కోతలూ చూసి ఎంతో సంతోషించారు. అవన్నీ చూస్తూనే ఉన్నా అన్నారు.

అమాట నన్నెంత ఉప్పొంగి పోజేసిందో వేరే వ్రాయవలసిన పనిలేదు.

రాను రాను ఆయనలో కొంత హిందూ మతాభిమానంలాంటి దేదో గట్టిపడి, కొన్ని మాట అనిపించినా, వారి విశాల హృదయం అదీ అన్నిటా కనబడుతూనే ఉండినది.

గోర్కీ అమ్మతోపాటూ ఆయన మాలపల్లి ఎందరు యువకులలో ఎంతగా చైతన్య స్ఫూర్తి కలిగించిందో నికరంగా చెప్పలేము.

ఈ నాటికైనా అలాంటివాని పఠన పాఠ నాదులెంతైనా ఉపయోగకారి కాగలవు. కానీ అలాంటి వారినీ, అలాంటి గ్రంథాలనూ కూడా మనం క్రమంగా మరచిపోతున్నామే ఏంకర్మమో! చెప్పలేం.!

—విశ్వం

లేఖలు:
భూమిశిస్తు సత్యాగ్రహం: దాని స్వరూప స్వభావాలు

ఆర్యా,

భూమిశిస్తు నిరసన సత్యాగ్రహానికి అఖిలపక్ష కార్యాచరణ సంఘ నాయకులు ఫిబ్రవరి 3 వ తేదీనుంచి జరుపుతామని రాష్ట్ర ముఖ్యమంత్రికి నోటీసు జారీచేశారు. అఖిలపక్ష సమితి తరపున జరిగిన సభలలో మాత్రం పన్నులు లేదా శిస్తు చెల్లింపరాదనీ, అధికారుల ఆజ్ఞలను ఉల్లంఘించాలనీ అక్కడా అక్కడా చెప్పారు. ముఖ్యమైన సభలలోమాత్రం సత్యాగ్రహంచేయాలని ముఖావంగా అనేసి పూరుకొన్నారు.

ఈ సత్యాగ్రహుల సంఘానికి అఖిలపక్ష కార్యాచరణ సమితి అని నామకరణం చేశారు. ఇందులో కమ్యూనిస్టు పార్టీలో 'వామపక్ష' వాదుల మనే సుందరయ్య వర్గంవారూ, శ్రీ తెన్నేటితో సహా వారి అనుయాయులైన కొందరు ప్రజాపార్టీ నాయకులూ, నిర్పక్షవాదులైన శ్రీ వావిలాలవారూ తప్ప వేరెవ్వరూ లేరు. కమ్యూనిస్టులు ఏ ఒక్క కమ్యూనిస్టేతరులతో కలిసినా అఖిలపక్ష మంటూ ముద్రవేయడం వారికి పరిపాటే. ఈ అలవాటుతోనే దీనికి అఖిలపక్ష కార్యాచరణ సమితి అని పేరుపెట్టారు. జనసంఘం, శాసనసభలో సుమారు 70 మంది నల ఐక్యప్రజాతంత్ర సంఘటన స్వతంత్రపార్టీ, సోషలిస్టులూ, ప్రజాసోషలిస్టులూ ఈ అఖిలపక్ష సమితిలో చేరలేదు. కమ్యూనిస్టులతో పొత్తు—విశేషించి ప్రజాఉద్యమాలలో — ధృతరాష్ట్ర కౌగిలి అన్నది సుప్రసిద్ధ రాజకీయవాదులంతా నేర్చుకున్న గుణపాఠం. శ్రీ తెన్నేటివారికి మాత్రం ఈమాత్రం తెలియదా అనుకోవచ్చు. కాని, ఇది కోతి మొసలిమీద నదిదాటే కథవంటిది. నది దాటనవ్వని కోతి అనుకుంటే నదిలోనికి దిగాక ముంగవమేనని మొసలి అభిప్రాయ వవ పొత్తు కమ్యూనిస్టులలో శ్రీ తెన్నేటివారి పొత్తు!

అసలు సమస్య

భూమిశిస్తుల పెంపకానికి వ్యతిరేకంగా ఈ సత్యాగ్రహోద్యమాన్ని రూపొందించారు. ఈ విషయంపై శాసనసభలో, శాసనమండలిలో గవర్నరు పరిసముఖంగా ఇంకా డీనికి సంబంధించిన సెలెక్టు కమిటీ వగైరా వేదికలపై తగినంత చర్చ జరిగింది. ప్రజాస్వామ్యబద్ధమైన శాసనసభలలో అత్యధిక సంఖ్యాకులు ఆమోదించిన పిదప ఇది శాసనంగా వచ్చింది. ఆ శాసనసభలలో సభ్యులైనవారే బయట శాసనసభానిర్ణయాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్మించుట, శాసనసభ ప్రజాస్వామ్యంపై వారికి నమ్మకం లేదన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నది. అనగా, ప్రజాస్వామ్యంపైన ఈ అఖిలపక్షసమితికి నమ్మకం లేదని అర్థం. ఈవిధానం కమ్యూనిస్టు అపట్ల సహజమే. కమ్యూనిజానికి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదు.

ప్రజాస్వామ్యవాదులైన ప్రజలూ, రైతాంగమూ ఇట్టి సంఘవిద్రోహకర, సంఘవిచ్ఛిన్నకర ఉద్యమాలను లెక్కచేయక కమ్యూనిస్టులకు అనేకసార్లు గుణపాఠం చెప్పుతూనే వచ్చారు. అందులోనూ ఈ ఉద్యమాన్ని ప్రారంభించినది అందరూ కమ్యూనిస్టులూ కారు. దక్షిణ పక్ష కమ్యూనిస్టులు (డాంగేవర్గం) ఈ ఉద్యమంతో ఎట్టి సంబంధమూ పెట్టుకొనలేదు. డాంగే వర్గాన్ని నెహ్రూ సామ్రాజ్యవాదుల కనుకూలురనీ, తాము అనగా చైనాపక్షం లేదా వామపక్ష కమ్యూనిస్టులు విప్లవశక్తులనీ, పార్టీ కేడరులో బలం సంపాదించుటకు ఈ కమ్యూనిస్టులు లేవనెత్తిన ప్రచారోద్యమమే ఈ సత్యాగ్రహోద్యమం. ఈ కుటిలయత్నాన్ని ఆంధ్ర రైతాంగం, ప్రజలూ గ్రహించారు. సత్యాగ్రహానికి వలంటీరులుగా నియమించినవారంతా ఈ వామపక్షవర్గానికి వందిమాగధులే. అయితే ఈ కృతకప్రయత్నాన్ని ఆంధ్రరైతాంగం భగ్నం చేయక తప్పదు.

ఇది సమయం కాదు

సిద్ధాంతరీత్యా కమ్యూనిస్టులకు గాని, కమ్యూనిజానికిగాని శ్రీ తెన్నేటి బద్ధవైరి. జాతీయ ప్రమాదం, ప్రణాళికా నిర్వహణ ఈ రెంటితో జాతీయ రాష్ట్ర ప్రభుత్వాలు సతమతమైపోతున్నాయి. ప్రణాళికా నిర్వహణకయే ఖర్చును అధికపన్నుల రూపేణా రాబట్టుటకు శ్రీ తెన్నేటి వ్యతిరేకులు కారు. అర్థికమంత్రిగా పనిచేసిన శ్రీ విశ్వనాథంగారి కిది తెలియని సిద్ధాంతం కాదు. అయితే పన్నులు చెల్లించే రైతాంగానికి ప్రణాళికాలాభాలు పూర్తిగా లభ్యంకావటంలేదనే వారి ఆవేదన సమంజసమే. పాలుకోసం పొదుగును కోయడం వివేకమైన పని కాదు. ప్రణాళికాంతర్గతమైన లాభాలను అనుభవైకవేద్యం చేసుకొనడానికి రైతులను సంఘటితపరచి బలమైన నాయకత్వం ద్వారా ఆ లాభాలను లభ్యం చేసుకొనడానికి నిరంతరమూ, అవిచ్ఛిన్నమూ కృషి సాగాలి. ఈ దృష్టితో రైతులను వారు సంఘటితపరుచుట సమర్థనీయం. సంఘటిత పరచిన పిదప ఈవిధమైన విధ్వంసాత్మకకృషికి బదులు రైతాంగాన్ని విచ్ఛిన్నకరమైన ప్రత్యక్ష చర్యకు పురికొల్పడం బాధ్యత గలిగిన నాయకత్వానికి లక్షణం కాదు. ఇట్టి విచ్ఛిన్నకర సత్యాగ్రహం వల్ల వ్యవసాయోత్పత్తి కుంటుపడడమేకాక, శాంతిభద్రతలకు గండరగోళం ఏర్పడి ప్రజాశాంతికి, రాష్ట్ర పురోగమనాపిక్కి, జాతీయ రక్షణ కృషికి అంతరాయం కలుగుతుంది. చివరికి ఫలితం శూన్యమే. మేజారిటీ నిర్ణయాన్ని, మైనారిటీ ప్రత్యక్ష చర్యల ద్వారా తిరగతోడటం అనేది ప్రజాస్వామ్య సాంప్రదాయం కాదు. సంఘ విచ్ఛిన్నకర శక్తులైన కమ్యూనిస్టులతో పొత్తుకూడి ఉద్యమాన్ని నిర్వహించడంవల్ల శ్రీ తెన్నేటివారు తమకు తాము ప్రజాస్వామ్య సాంప్రదాయాలను భగ్నం చేస్తున్నవా రవుతున్నారు. ముఖ్యమంత్రిచేసిన విజ్ఞప్తిని స్వీకరించి శ్రీ విశ్వనాథంగారి పార్టీ కుట్రతో కూడిన కలితోనుండి తప్పుకొని, రైతాంగానికి నిర్మాణాత్మకమైన నాయకత్వం వహిస్తే వారి సేవ చరితార్థమూ, కృతార్థమూ అవుతుంది.

కాంగ్రెసువాదుల కర్తవ్యం

భూమిశిస్తుల విధానం మన రాష్ట్రంలో సమగ్రమూ, సమన్వయాత్మకమూ అయిన పద్ధతిలో లేదు. ప్రణాళికల నిర్వహణ వలన లాభం పొందని రైతాంగంపైన కూడ పన్నులభారం నిష్కారణంగా పెరిగింది. పట్టణ ప్రజలలో ఏపన్నూ చెల్లించనివారున్నా, గ్రామీణ ప్రజానీకంలో సుమారు 60 శాతం ఏ ఆర్థికాభివృద్ధీ లేక నెలకు ఎనిమిది రూపాయలు ఖర్చుతో జీవిస్తున్నా పన్నులు చెల్లిస్తూ ఉన్నారు. గ్రామీణ ప్రజానీకంపై ఉన్న పన్నుల విధానాన్ని తిరుగతోడాలి. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు అవలంబించినట్ల పన్నుల విధానాన్ని కొంతవరకూ ఆలోచించుట సముచితం. రెండు మొదలు అయిదెకరాల లోపు కమతందారులకు కొంత నియమితాయును కల్పించుట ఆలోచించవలసిన సమస్య! ఇప్పటి ఈ సత్యాగ్రహాన్ని గూర్చి కాకపోయినా, సామ్యవాద బద్ధమైన పన్నుల విధానాన్ని దృష్టిలో నుంచుకొని, ఇదొక ఎన్నికల సమస్య కాకుండా గ్రామీణ జీవనానికి కొంత సర్దుబాటు చేయాలి. ఇది అధిక సంఖ్యాకులైన కాంగ్రెసువాదుల కర్తవ్యం.

రైతాంగానికి విజ్ఞప్తి

ప్రజాస్వామ్య బద్ధమైన శాసనసభా సాంప్రదాయాలకు స్వస్తి చెప్పి, సంఘ విద్రోహకరమైన ఉద్యమానికి అవకాశమిచ్చి, ఆంధ్ర రైతాంగం, ఆంధ్రప్రజల సుఖ జీవనానికి విచ్ఛిన్నకారులు కారాదు. రైతులు ప్రజాస్వామ్య వాదులు. పట్టుబద్ధమైన, నిర్మాణాత్మకమైన ఆందోళన, కార్యక్రమాలద్వారా రైతులు తమకు రావలసిన ప్రణాళికా లాభాలను చేజిక్కించుకోవాలి. రైతాంగం పేరిట తెలంగాణలో కమ్యూనిస్టులు సాగించిన హింసా కాండను రైతాంగం ఇంకా మరచిపోలేదు. రైతులకు కమ్యూనిస్టులు బద్ధ శత్రువులు. కమ్యూనిస్టులు నియంతృత్వ, మత, పీడవాదులు. రైతులు ప్రజాస్వామ్య స్వేచ్ఛా జీవనులు. ఈ పార్టీ కుట్ర అయిన పాక్షిక ప్రజా వ్యతిరేకమైన సత్యాగ్రహ ప్రయత్నాన్ని భగ్నంచేసి, సంఘ విచ్ఛిన్న శక్తులకు రైతాంగంగుణపాఠంనేర్పాలి.

ఇట్లు,
పేదుల జగన్నాథం

విజయవాడకు విమాన సౌకర్యం

ఆర్యా,

ఇండియన్ ఎయిర్లైన్సు కార్పొరేషన్వారి విమానసర్వీసు కలకత్తానుంచి విశాఖపట్టణం మీదుగా హైదరాబాద్కు, మద్రాసు 1964 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి క్రొత్త టైంటేబిల్ ప్రకారం నిర్వహింపబడగలదని తెలుస్తున్నది. క్రొత్త టైంటేబిల్ ప్రకారం వారంలో రెండురోజులుమాత్రమే విజయవాడలో ఆగుతుందట. వారంలో మూడు రోజులు విశాఖపట్టణంనుంచి మద్రాసుకు విజయవాడలో ఆగకుండా విమానం వెడుతుందట. రెండురోజులుచేరుగా విశాఖపట్టణం నుంచి హైదరాబాద్కు పయనిస్తుందట.

విజయవాడకు విమానయానసౌకర్యం చాలా అవసరమని చిరకాలంగా ప్రకటిస్తున్నకోర్కె. విజయవాడకు, ఈ చుట్టుప్రక్కల పట్టణాలకు మద్రాసుతో వాణిజ్యసంబంధం మునుపటికంటె ఏమాత్రం తగ్గలేదు. రైళ్ళలో రద్దీ చాలా హెచ్చుగా వుండడంచేత ప్రయాణాలు దుస్తరమవుతున్నవి. ఇందువల్ల ముఖ్యంగా వ్యాపారస్థులు చాలా కష్టనష్టాలకు గురి అవుతున్నారు. విశాఖపట్టణంనుంచి మద్రాసుకు విమానం సర్వీసువున్నా, మధ్యలోవున్న విజయవాడకు ఆ సౌకర్యం లేకపోవడం చాలా అన్యాయం. విజయవాడనుంచి మద్రాసు విమానసౌకర్యం కలుగచేయవలసిందిగా కోరుతున్నాము.

ఒక పౌరుడు, విజయవాడ.

కరణకర్మలకు, మధ్యులకు విజ్ఞప్తి

ఆర్యా,

ఆంధ్రప్రదేశమునందలి వివిధ ప్రాంతములలో నివసించెడి కరణకర్మ వ్యాపారులు, వైదికులు, మధ్యులకు సంబంధించిన ఇంటిపేర్లు, గోత్రములు, ఋషులు, సూత్రములను సేకరించి, పిలువెంబడి ప్రచురించుటకు యత్నించుచున్నాము. ఇందుగూర్చి ఆ యా శాఖలకు చెందిన మహాశయులు తమవద్దనున్న యావత్తు వృత్తాంతమును యీ దిగువ చిరునామాకు పంప ప్రార్థితులు.

జిల్లెళ్ళ రామకృష్ణారావు, బుచ్చెమ్మగ్రహారం,
అమలాపురం.

దొంగసొత్తు స్వాధీనం

యలమంచిలి, జనవరి 24:— ఈ గ్రామంలో 7 వ తేదీని రిక్రియేషను క్లబ్బులో దొంగిలింపబడిన రేడియోసెట్, పెట్రోమేక్సులైటు, నాలుగు టేబిల్ క్లాత్సు—రు. 750 లు విలువగల ఆస్తిని స్థానిక పోలీసు సబిన్స్పెక్టరు శ్రీ ఎం. కృపావర్మ కాకినాడలో క్రైంశాఖ సబిన్స్పెక్టరు శ్రీ డి. రామారావు సహాయంతో తూర్పు గోదావరిజిల్లా అన్నవరం వాస్తవ్యుడు పాతనేరస్థుడు చిట్టిబత్తుల రామకృష్ణ వద్ద ఉండగా స్వాధీనం చేసుకున్నారట. అతనిని చోరీఆస్తితో యెక్కడకు తీసుకొని వచ్చారు. సబ్ జైలులో అతనిని రిమాండునం దుంచారు. త్వరలో అతనిపైని స్థానిక రెండవక్లాసు మేజిస్ట్రేటు కోర్టులో చార్జిషీటు దాఖలు చెయ్యబడగలదట.

భారత రాజధానిలో రిపబ్లిక్ దినోత్సవాలు

(1 వ పేజీ తరువాయి)

ఆలపించబడింది. ఆహ్వానితులు తమతమ స్థానాల నుండి లేచి నిలుచున్నారు.

అంతకుముందు రాష్ట్రపతి రానున్న సమయానికి ఒక హెలికాప్టర్ విమానం ఆకాశంలో విహరిస్తూ బంతిపూలు, గులాబీరేకులు ప్రజా సమూహంపై వెదజల్లి వెళ్ళింది.

ఢిల్లీ, రాజస్థాన్ ప్రాంతాల ప్రధానసేనాని మేజర్ జనరల్ కె. భగవతిసింగ్, అశ్వారూఢులై సాయుధదళాల విన్యాసాలను నడిపించారు.

సందర్భోచితంగా అలంకరించబడిన ఏనుగులు ముందు నడుస్తూ ఉండగా, పౌర విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు వైభవంగా కొనసాగాయి.

చిట్టచివరకు భారత వైమానిక దళాలకు చెందిన అనేక రకాల విమానాలు ముప్పయిబకటే గగనసీమలో చిత్ర విచిత్రంగా విహరిస్తూ విన్యాసాలు జరపడంతో కార్యక్రమం పరాకాష్ఠనందుకొని, ప్రజలను, ప్రేక్షకులను ముగ్ధులను కావించింది.

అంతట జాతీయ పతాక చిహ్నంగా, త్రివర్ణాలతో వెలుగొందుచున్న గాలిబుడగలు గగన వీధులలోనికి ఎగురవేయ బడినాయి. భారత రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా రాజధాని నలుమూలల నుండి, ఆ పరిసర ప్రాంతాలనుండి ప్రజలు నిన్న తెల్లవారుజామునుండే సైనిక విన్యాసాలు జరిగే ప్రదేశానికి గుంపులు గుంపులుగా చేరుకో సాగారు. రాజపథ్ పొడుగునా ప్రజలతో కిటకిటలాడింది. ఇండియా గేటు, కర్జన్ రోడ్, కన్నాట్ ప్లేస్, మింటోరోడ్, అజ్మీరుగేట్, జి. బి. రోడ్, ఖారీబావలి, చాందినీచౌక్, చర్చి ప్రాంతాలన్నీ ఎర్రకోట—మున్నగు ప్రాంతాలలో ఏర్పాట్లన్నీ కుతూహలురాలైన జనంతో నిండి పోయాయి.

రాష్ట్రపతి సైనిక వందనం స్వీకరించిన అనంతరం అశ్విక దళాలు, అనేక రకాలసాయుధ సైనిక దళాలు ఆయనకు అభిముఖంగా సాగాయి. వీటిలో అశ్వికదళం, గంగా—జైసల్మేర్ ఒంటెల దళం, పర్వతసైనికదళం, టాంకుదళం, మున్నగునవి ఉన్నాయి.

వీటి వెనకాల సాయుధకవచదళం, ఫిరంగి దళం, పారాషూట్ దళం, జెటదళం, జోర్హట్ రైఫిల్ దళం, నౌకా, విమాన దళాలు, ప్రాంతీయ సైనికదళం, గూర్ఖాదళం, సముద్రసైనిక దళాలు మొదలయినవన్ని నడిచి వెళ్ళాయి.

జాతీయ క్రమ శిక్షణపథకం క్రిందశిక్షితులై రంగు రంగుల దుస్తులు ధరించిన వందలాది బాలబాలికలు, బాలభటసంఘాలు, బాలికా సంఘాలు కూడా రాష్ట్రపతికి అభిముఖంగా నడిచాయి.

ఈ ప్రదర్శనలో ఢిల్లీమేయర్ శ్రీ నూరుద్దీన్ అహమ్మద్ ఆధ్వర్యాన స్త్రీ, పురుషులతో కూడినఒక పౌరబృందం కూడాపాల్గొనింది.

అప్పటికంటె సీనియర్ సర్వీస్ అయిన రక్షణ సర్వీస్ వారు రిపబ్లిక్ దినోత్సవ విన్యాసాలలో పాల్గొనేనిమిత్తం 3000 మందినైనికులను పంపారు. అలాగే వైమానిక దళంవారు 200మందిని సీనియర్ నాన్—కమిషన్ ఆఫీసర్లను, వైమానికోద్యోగులను పంపార్డు. ఈ సంవత్సరం ఉత్సవాలలో కొంత పొదుపును పాటించేనిమిత్తం పోకాదళ అధికారులు, నావికుల సంఖ్య తగ్గించబడింది.

పది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు జాతీయ సాంస్కృతిక జీవితాన్ని ప్రతిబింబింపజేసే వివిధ రకాల 'ప్రదర్శకాలను' పంపారు.

ఈ ప్రదర్శకాలలో ప్రధానమైన ఆకర్షణ శాంతి చిహ్నమైన ఒక పెద్ద పావురం. పృచ్ఛభవకాంతిలో అతిసుందరంగా తయారుచేయబడిన ఈ 'ప్రదర్శకము' హిమాచల్ ప్రదేశ్ వారు పంపారు. ఇది ప్రజలను ఎంతోఆకర్షించింది.

1962లో చైనీస్ దురాక్రమణకు పెద్ద పెట్టున గురియైన నేఫా, లడఖ్ ప్రాంతాలకొండ జాతి ప్రజలు తమ జీవితాన్ని ప్రతిబింబింపజేసే టులుంది ప్రదర్శకాన్ని తయారుచేసి పంపారు. శత్రువు ఈ సారి దాడిచేస్తే తప్పి కొట్టడానికి తాము సిద్ధంగా ఉన్నట్లువారు తమ ప్రదర్శిక ద్వారా సూచించారు.

పుష్పాలాపికల పండుగను చిత్రించేదిగ ఉన్నది ఢిల్లీవారు తయారు చేసిన 'ప్రదర్శిక'. అలాగే, రాజస్థాన్ వారు సైలు నిర్మించిన తాప్పి, మైసూర్ రాష్ట్రంవారు పోర్సునాన్ని, మధ్యప్రదేశ్ వారు కుటీర పరిశ్రమలను, ఉత్తరప్రదేశ్ వారు తమ రాష్ట్ర గ్రామ జీవితాన్ని, మద్రాసు రాష్ట్రంవారు సముద్రంఎండమున్నె లను సేకరించవలసి గురించి చిత్రించే వివిధ రకాల ప్రదర్శకలను లేక పేపారణలోకూడా ప్రజలకును పంపారు.

కేంద్రపు పుష్పోద్యానవన డైరెక్టరేట్ వారు మహాకవి కాళిదాసు విరచిత శాకుంతలనాటకంలోని ఒక దృశ్యాన్ని చిత్రించే, 'ప్రదర్శనం' అందజేశారు.

భారత వైమానిక దళ జెట్ విమానాలు గగన సీమలో విహరిస్తూ విన్యాసాలుజరిపిన అనంతరం జాతీయగీతం ఆలపించబడింది. అంతట రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని అక్కడనుండి తమ తమ నెలవులకు వెళ్ళారు.

మూడవ టెస్టుకు ఇండియా క్రికెట్ జట్టు

బొంబాయి, జనవరి 27:— నిన్న, రెండవ క్రికెట్ టెస్టు అనంతరం, సెలక్టర్లు సమావేశమయి, మూడవ క్రికెట్ టెస్టుకు ఇండియా జట్టును ఎన్నికచేశారు. కలకత్తాలో 29 వ తారీఖునుంచి మూడవ టెస్టు జరుగును.

ఈ సెలక్టర్ల సమావేశంలో పటౌడీనవాబును మిగతా మూడు టెస్టులకు కెప్టెన్ గా నియామకం చేయడం ముఖ్యవిశేషం. బాట్స్ మన్ గా మొదటి రెండు టెస్టులలోనూ రాణించకపోయినప్పటికీ, "ఫీల్డింగ్" లోనూ, నాయకత్వంలోనూ పెక్కు మన్నన అందుకోవటమే దీనికి కారణమని చెప్పవచ్చు.

3 వ టెస్టుకు ఎన్నిక చేయబడిన ఆటగాళ్ల పేర్లు

పటౌడి (కెప్టెన్), మంజ్రేకర్, బోర్డే, సర్టీ, కుందేరన్, జయసింహ, దురానీ, సర్దేశాయి, చంద్రశేఖర్, 12 వ ఆటగాడు : హనుమంతసింగ్, రిజర్వు : ఇంజనీర్, కృపాల్ సింగ్.

స్వాతంత్ర్య పరిరక్షణకు ప్రతిజ్ఞా స్వీకారం

వివిధరాష్ట్రాలలో రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు

న్యూ ఢిల్లీ, జనవరి 26:— ఆసేతు శీతనగం భారతదేశం 14 వ రిపబ్లిక్ దినోత్సవ వేడుకలను అపూర్వఆనందోత్సాహాలతో పరమ కోలాహలంగా జరుపుకుంది. విదేశాలలో భారత రాయబార కార్యాలయాలు, వివిధ సాంస్కృతిక సంస్థలు ఏర్పాటు చేసిన రిపబ్లిక్ దినోత్సవ వేడుకలలో స్థానిక భారతీయులు మాతృభక్తిపట్ల తమకుగల అమోఘ భక్తి గౌరవ అనురాగ వాహినులు వెల్లివిరియునట్లుగా పరమోత్సాహంతో పాల్గొని వేడుకలను అపూర్వంగా జయప్రదం చేశారు. సాయుధ బలములు, సైనిక పోలీసు సిబ్బంది, ఎన్. సి. సి. హోమ్ గార్డ్సు వలంటీర్లు, వేలాది పాఠశాలా బాలబాలికలు ఈ సందర్భములో ఏర్పాటు చేయబడిన పూరేగింపులలో విన్యాసములలో, పతాకవందన కార్యక్రమాల్లో పాల్గొని యీ ఉత్సవాలకు అపూర్వమైన శోభా రమ్యతలను సంపాదించారు. ఈ మహోత్సవాలలో పాల్గొన్న ప్రతి పౌరుడు మాతృభూమి యొక్క సమైక్యతను ఎంత త్యాగమునకైనను సిద్ధపడి పరిరక్షించుటకు, శపథం తీసుకున్నారు. వివిధ రాష్ట్ర గవర్నరులు తమతమ నగరాలలో సైనిక వందన స్వీకారం చేశారు.)

ఏనుగులు కొలువుకుదిర్చి చలిని ప్రేక్షకులు లెక్క చేయకుండా ఢిల్లీ పౌరులు 10 లక్షలమందికి పైగా ఆరుమైళ్ల పొడవున బారులు తీర్చి సాయుధ బల విన్యాసాలను, సాంస్కృతిక ప్రదర్శనలను పరమోత్సాహాలతో తిలకించారు.

రాజపథంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన ఉన్నత వేదికపైనుండి రాష్ట్రపతి రాధాకృష్ణన్ మనీషి తన అంగరక్షక బలంవారు సమర్పించిన వందనాన్ని స్వీకరించారు.

ఢిల్లీ మేయరు శ్రీ నూరుద్దీన్ అహమ్మద్ అనేకమంది స్త్రీ పురుషులతో పూరేగింపులో పాల్గొన్నారు.

వివిధ రాష్ట్రములు, కేంద్రపాలిత ప్రాంతములు భారతజాతి బహుముఖ సాంస్కృతిక విశిష్టతా రమ్యతను ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శన సమ్మేళనములను యీ ఉత్సవాల్లో పాల్గొనే నిమిత్తం పంపినవి. సాయంత్రం రాష్ట్రపతి రాధాకృష్ణన్ మనీషి మొగల్ గార్డెన్సులో ఆరువేలమంది అతిథులకు స్వాగతసత్కారం ఏర్పాటు చేశారు.

శ్రీనగర్

శ్రీనగర్ లో బక్షీ స్టేడియం వద్ద ఏర్పాటు చేయబడిన ఉత్సవాలలో వేలాది కాశ్మీరు పౌరులు కాశ్మీరు గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ మహమ్మద్ అయూబ్ ఖాన్ స్వీకరించిన సైనిక వందనాన్ని తిలకించారు. కాశ్మీర్ లోయలోని వివిధ ప్రాంతాలలోను పౌరులు అత్యంత ఆనందోత్సాహాలతో యీ వేడుకలలో పాల్గొన్నారు.

జమ్ము ఉత్సవాలలో సదర్—ఇ—రియాసత్ కరణ్ సింగ్ వివిధ శాఖలవారు సమర్పించిన సైనిక వందనం స్వీకరించారు. జమ్ము ఉత్సవ కార్యక్రమాల్లో సంగీత, నృత్యాలు కూడ ఏర్పాటు చేయబడినవి.

మహారాష్ట్ర

మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ రక్షణ దళాలు, పోలీసులు, హోంగార్డ్సు దళం, ఎన్. సి. సి. వారు శివాజీ పార్కులో ఏర్పాటు చేసిన సైనిక వందనాన్ని స్వీకరించారు. ఈ ఉత్సవాలకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, ఆయన మంత్రివర్గము, ఉన్నత సైనిక, పోలీసు ఉద్యోగులు, బొంబాయి నగర మేయర్, శ్రీ ఇ. ఏ. బందూక్ వాలా, బొంబాయి షెరీఫ్ శ్రీ ఎ.టి. నాయర్ మున్నగు ప్రముఖులు హాజరైనారు. ప్రజలంతా ఐకమత్యంగా ఉండి పరస్పర సహకారంతో మెలగి దేశంయొక్క కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప చేయవలెనని శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ ఉద్బోధించారు.

మహారాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ వి. ఎస్. పాయి కౌన్సిలు హాలువద్ద అనేకమందిఉన్నతోద్యోగుల సమక్షంలో పతాకం యెగురవేశారు. బొంబాయి మునిసిపల్ సంఘ భవనాలవద్ద మేయర్ శ్రీ ఇ. ఏ. బందూక్ వాలా జెండా ఎగురవేశారు. వెస్టర్న్, సెంట్రల్ రైల్వేవారి చేతను, వివిధ రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక, విద్యాసంబంధ సంస్థలవారిచేతను నగరంలో అనేకచోట్ల పతాక వందనోత్సవములు ఏర్పాటు చేయబడినవి. సాయంత్రం గవర్నరు రాజభవన్ లో ఏర్పాటుచేసిన స్వాగత సత్కారానికి అనేకమందిఆహూతులుహాజరైనారు. బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వారిచే ఏర్పాటు చేయబడిన ఉత్సవంలో శ్రీ ఎస్. కె. పాటిల్ జెండా యెగురవేస్తూ ప్రజలంతా ఐకమత్యంతో ఉండి, భారత స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిందని ఉద్బోధించారు.

పంజాబు

చండీగఢ్ లో యేర్పాటైన సైనిక వందన స్వీకారాన్ని వేలాది ప్రజలు తిలకించారు. పంజాబు సైనిక దళము, ఎన్. సి. సి. హోమ్ గార్డ్సు దళం, గ్రామరక్షా దళము మున్నగువానికి చెందినవారు వెయ్యిమందికి పైగా యీ సైనిక విన్యాసంలో పాల్గొన్నారు. పంజాబు గవర్నరు యీ ఉత్సవం సందర్భంలో ప్రసంగిస్తూ "కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు గల విశాల భారత ఖండంలోని ఏ పౌరుడైనా తాను అన్నిటికన్న ముందుగా భారతీయుడనని గుర్తించాలని, చైనా దురాక్రమణవల్ల ఏర్పడిన ప్రమాదం తొలగిపోవడానికి ఏ త్యాగానికైనా సిద్ధపడి ఉండాలని ప్రజలకు ఉద్బోధించారు.

మద్రాసు

మద్రాసు మెరీనాబీచిలో ఏర్పాటైన ఉత్సవానికి పదివేలమందికి పైగా పౌరులు హాజరైనారు. గవర్నరు శ్రీ విష్ణురామ్ మేధి పతాకావిష్కారం జరిపి, మూడు రక్షణ దళాలవారు ఎన్. సి. సి., ఏ. సి. సి., పోలీసు, హోమ్ గార్డ్సు దళాలు కలిసి ఏర్పాటుచేసిన సైనిక వందనాన్ని స్వీకరించారు. రాష్ట్రం వ్యవసాయ పారిశ్రామిక రంగాల్లో సాధించిన ప్రగతిని సూచిస్తూ 9 విశిష్ట ప్రదర్శనలు జరిగినవి. విల్లింగ్డన్ థియేటరులో పిల్లలకు ప్రత్యేకసినిమా ప్రదర్శనలు ఏర్పాటుచేయబడినవి. పతాకవందనానంతరం నగరంలోని వివిధవిద్యాసంస్థలలోని విద్యార్థులు భారతదేశ సమైక్యతను పరిరక్షించడానికి ప్రతిజ్ఞా ప్రమాణస్వీకారంచేశారు. రాత్రి రాజభవనంలో ఏర్పాటైన స్వాగత సత్కారంలో పెక్కుమంది ఆహూతులు హాజరైనారు. ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ప్రభృతులు నగరంలోని వివిధప్రాంతాలలో ఏర్పాటైన బహిరంగ సమావేశాల్లో ప్రసంగిస్తూ రిపబ్లిక్ దినోత్సవ ప్రాముఖ్యాన్ని ప్రజలకు వివరించారు.

పశ్చిమబెంగాల్

నిన్న మొన్నటి వరకు మత కల్లోలాలతో, కొట్లాటలతో ఉడుకెత్తిపోయిన కలకత్తానగర పరిసర ప్రాంత ఉత్సవాలలో ప్రజలు అంత ఉత్సాహంగా పాల్గొనలేదు. పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీమతిపద్మజానాయుడుసైనికవందనస్వీకారం చేశారు. దుర్గాపూర్ లోని ఉక్కు యంత్రాగార కార్మికులు, పౌరులు కూడా దేశంలో వికట తాండవం చేస్తున్న అజ్ఞాన దారిద్ర్యాంధకారమును తొలగించుటకు ప్రతిజ్ఞ కైకొన్నారు. శ్రీమతిపద్మజానాయుడు తమ రిపబ్లిక్ దినోత్సవ సందేశాన్ని రేడియోద్వారా ప్రజలకు అందించారు.

ఒరిస్సా

ఒరిస్సా గవర్నర్ శ్రీ ఎ. ఎన్. ఖోస్లా భువనేశ్వర్ లో సైనికవందన స్వీకారం చేశారు. కటక్ లో ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బీరేన్ మిత్రా సైనికవందన స్వీకారం చేశారు. అన్ని జిల్లా కేంద్రాలలోనూ ఏర్పాటైన యీ ఉత్సవ కార్యక్రమాల్లో మంత్రులు ఉపమంత్రులు పాల్గొన్నారు. శ్రీ ఎ.ఎన్. ఖోస్లా రాష్ట్ర పోలీసు శాఖకు చెందిన శ్రీ సోమనాథ దాసును ఇండియన్ పోలీసు పతకంతో అలంకరించారు.

బీహార్

పాట్నా గాంధీ మైదానంలో జరిగిన పెరేడును 50 వేలమంది పౌరులు తిలకించారు. బీహారు గవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగారు పతాకవందనస్వీకారం చేశారు. సదాకత్ ఆశ్రమవాసులు తమ ఆశ్రమ ప్రాంగణాన్ని తామే శుభ్రపరచుకున్నారు. పిల్లలకు మిఠాయిలు పంచబడినవి. జాతి, కుల, మత, వర్గ, వర్ణ విభేదాలకు దాసులై తమ శక్తియుక్తులను వ్యర్థపరచుకోవలదని గవర్నరు ప్రజలకు హితబోధ చేశారు.

రాష్ట్రంలోని కసాయిఖానాలు, కల్లుపాకలు, సారా అంగళ్లు నేడు మూసివేయబడినవి.

త్రిపుర

త్రిపుర చీఫ్ కమిషనర్ శ్రీ ఎస్. పి. ముఖర్జీ అగర్తలాలో సైనికవందన స్వీకారం చేశారు. జనవరి 23 న నేతాజీ జన్మదినోత్సవంతో ప్రారంభమైన ఉత్సవాలు నేటితో పరిసమాప్తమైనవి.

చైనాకు ఫ్రాన్సు గుర్తింపు

(1 వ పేజీ తరువాయి)

రాజ్యాలలో చైనాను గుర్తించిన దేశాలు, బ్రిటన్, నార్వే, నెదర్లండ్, డెన్మార్క్, పశ్చిమరాజ్యాలతో సైనికకూటమిలో చేరిన పాకిస్తాన్ కూడా చైనాను గుర్తించింది.

చైనాను ఫ్రాన్సు గుర్తించడంపట్ల బ్రిటిష్ విదేశాంగశాఖ ఏమీ వ్యాఖ్యానించలేదు. అయితే ఇది కేవలం ఫ్రెంచి ప్రభుత్వానికి సంబంధించిన విషయమని, తాము వ్యాఖ్యానించవలసినది లేదని మాత్రం బ్రిటిష్ విదేశాంగశాఖ సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి.

ఫ్రాన్సు చైనాల మధ్య దౌత్యసంబంధాలు పునఃప్రారంభం కావడం, ప్రపంచశాంతిని పటిష్ఠంచేయుడానికి, ముందడుగు అని సోవియట్ విదేశాంగశాఖ ప్రతినిధి మాస్కోలో పేర్కొన్నారు.

ఫ్రెంచి ప్రభుత్వం చైనాను గుర్తించడం నిర్మాణాత్మకచర్య అని, యుగోస్లేవియా ప్రభుత్వం చైనాను 1949 లోనే గుర్తించినదని, చైనా విదేశాంగ విధానంలో కొన్ని విషయాలు నిర్మాణాత్మకంగాకాక విచ్ఛిన్నకరధోరణిలో ఉన్నప్పటికీ చైనాను అన్నిదేశాలు గుర్తించడం అవసరమని యుగోస్లేవియా చెబుతూనే వున్నదని, యుగోస్లేవియా విదేశాంగ ప్రతినిధి బెల్గ్రేడ్ లో ప్రకటించారు.

తైవాన్ తో దౌత్యసంబంధాలు కలిగివున్నా సరే, కమ్యూనిస్టు చైనాను ఫ్రాన్సు గుర్తించడంలో జయప్రదమైనట్లయితే, తాము కూడా అదేపద్ధతి అనుసరించగలమని మలయా విదేశాంగశాఖ ప్రకటించింది.

పెకింగ్ ను పోర్చుగల్ గుర్తించే సూచన

లండన్, జనవరి 7:— పోర్చుగల్ కూడా చైనీస్ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గుర్తించబోతున్నట్లుగా ఇక్కడ పత్రికలు వెల్లడిస్తున్న వార్తలు సూచిస్తున్నాయి.

ఈవారం మొదట్లో 'డియోరియో—డి—లిస్బన్' అను ఒక వార్తాపత్రిక ప్రచురించిన సంపాదకీయమే ఈ వార్తలలో కొన్నింటికి ఆధారమైనట్లు అగుపిస్తున్నది.

చైనీస్ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని పోర్చుగల్ గుర్తించేటటువంటి పరిణామం రావడానికి ప్రధానంగా మూడుకారణాలు కనుపిస్తున్నాయి. మొదటిది చైనీస్ ప్రాంతంలోని మకావోపై పోర్చుగల్ కు అపేక్ష ఉండడం. రెండవది గోవా విషయాన్ని పురస్కరించుకుని ఇండియాపై ప్రతీకారం తీర్చుకోవాలనే ఉద్దేశం. మూడవది అమెరికాపట్ల తమకుగలవ్యతిరేకతను ఈవిధంగాప్రదర్శించడం.

ఆఫ్రికన్ వ్యవహారాలలో పోర్చుగల్—అమెరికాలకు ఏమాత్రం సరిపడడంలేదు.

ఏమైనప్పటికీ పోర్చుగీసు విదేశాంగమంత్రి డాక్టర్ ఫ్రాంకో నొగేరా త్వరలో పోర్చుగీసు విధానాన్ని గురించి ఒక ప్రకటన చేయగలరని ఊహించబడుతున్నది.

ఎ.ఆర్.ఓ. ల జాబితా

(1 వ పేజీ తరువాయి)

శ్రీ బి. కృష్ణమూర్తి, గుడివాడ : శ్రీ పి. దేవయ్య, బంటుమిల్లి : శ్రీ సుబ్రహ్మణ్యము, ముదినేపల్లి : శ్రీ రామదాసురెడ్డి, కైకలూరు : శ్రీ వల్లూరి వీరబ్రహ్మయ్య, తిరువూరు : శ్రీ గోగినేని బాలకృష్ణమూర్తి, గన్నవరము : శ్రీ టి.పున్నారెడ్డి, విజయవాడ పట్టణము—1 : శ్రీ తిరివేల రామచంద్రారెడ్డి, విజయవాడ—2 : శ్రీ నందా నారాయణప్ప, ఉయ్యూరు : శ్రీ టి. వెంకటస్వామి, నూజివీడు : శ్రీ కె. రామారావు, విజయవాడ తాలూకా (తూర్పు) : శ్రీ వి. మాధవరావు, విజయవాడ తాలూకా (పడమర) : శ్రీ ఆలపాటి సత్యనారాయణ, నందిగామ : శ్రీ విస్సకోట రామలింగము, జగ్గయ్యపేట : శ్రీ యర్రగుంట్ల పాపారావు.

నెల్లూరు జిల్లా :

వెంకటగిరి : శ్రీ ఎ. కృష్ణయ్య, సూళూరుపేట : శ్రీ ఇ. కుమారస్వామిరెడ్డి, గూడూరు : శ్రీ సి. సి. ఆర్. గోపాలరెడ్డి, రాపూరు : శ్రీ కొవ్వూరు వినాదయ్యనాయుడు, నెల్లూరు పట్టణం : శ్రీ పట్టాభిరామరెడ్డి, ఇందుకూరుపేట : శ్రీ యల్. వి. కృష్ణారెడ్డి, వరేపల్లి : శ్రీ యస్. చంద్రశేఖరరెడ్డి, ఆత్మకూరు : శ్రీ ఇ. వెంకటయ్య, కోవూరు (పశ్చిమ) : శ్రీనివాసులురెడ్డి, కోవూరు (తూర్పు) : శ్రీ యమ్. మారుతీరావు, దర్శి : శ్రీ జి. శ్రీరాములు, కావలి : శ్రీ వి. అయ్యపురెడ్డి, ఉదయగిరి : శ్రీ వి. రామయ్య చౌదరి, వెలిగండ్ల : శ్రీ జి. తిరుపతినాయుడు, కనిగిరి : డాక్టర్ వి. యమ్. భాస్కరరావు, పొదిలి : శ్రీ యలమంచిలి, పెంచలయ్య : సింగరాయకొండ : జి. పట్టాభిరామ చౌదరి.

చిత్తూరు జిల్లా :

కాళహస్తి : శ్రీ కె. గంగరాపురెడ్డి, ఏర్పేడు : శ్రీ కె. వి. గోపాలనాయుడు, తిరుపతి : శ్రీ చెంచురామిరెడ్డి, పాకాల : శ్రీ నాగులనాయుడు, వడమాల్ పేట : శ్రీ వి. లక్ష్మయ్య, పుత్తూరు : శ్రీ బి. జనార్దనమ్, నగరి : శ్రీ ఎ. మునిఎల్లప్ప చెట్టి, సత్యవేడు : శ్రీ పి. శ్రీనివాసులుచెట్టి, పెనుమూరు : శ్రీ మునికృష్ణమ్మనాయుడు, చిత్తూరు : శ్రీ కె. రాజగోపాలచారి, తవణంపల్లె : శ్రీ యమ్. కె. నరసింహారెడ్డి, పలమనేరు : శ్రీ పి. అమరనాథ్, కుప్పమ్ : శ్రీ కె. యస్. వెంకటరామ్, పుంగనూరు : శ్రీ ఆర్. ఓబులరెడ్డి, మదనపల్లి : శ్రీ ఎ. సుబ్బన్న, తంబళ్లపల్లి : శ్రీ జి. నరసింగరావు, వాయల్పాడు : శ్రీ కృష్ణరెడ్డి, పీలేరు : శ్రీ బి. యస్. నరసింహారెడ్డి.

అనంతపురం జిల్లా :

అనంతపురము : శ్రీ సత్యనారాయణగుప్త, తాడిపత్రి : శ్రీ పి. రంగారెడ్డి, పెనుగొండ : శ్రీ డి.కె. అశ్వత్థప్ప, గుత్తి : శ్రీ బి. చౌడప్ప, కల్యాణదుర్గము : శ్రీ పి. సుబ్బారావు, రాయదుర్గము : శ్రీ పి. హనుమంతరెడ్డి, హిందూపురము : శ్రీ కె. వెంకటరావు, కదిరి : శ్రీ యస్. సుబ్బరాయుడు. పెల్లమాడ : శ్రీ పి. వెంకటరమణ, ధర్మవరము : శ్రీ జి. రామకృష్ణ, పుట్టపర్తి : శ్రీ యమ్. అనంతగిరి శెట్టి, ఉరవకొండ : శ్రీ పుల్లా గోవిందప్ప, మడకశిర : శ్రీ కె. వెంకటరావు, గోరంట్ల : శ్రీ పి. వెంకటరమణప్ప.

కడప జిల్లా :

బద్వేలు : శ్రీ పి. వెంకటప్ప, కమలాపురము : శ్రీ జి. సుబ్బనాయుడు, మైదుకూరు : శ్రీ కె. నారాయణరెడ్డి, పులివెందుల : శ్రీ డి. ద్వారకనాథరెడ్డి, జమ్మలమడుగు : శ్రీ యల్. జగన్మోహన్ రెడ్డి, రాజంపేట : శ్రీ జి. హనుమంతరెడ్డి, కడప : శ్రీ కె. రామసుబ్బారెడ్డి. కోడూరు : శ్రీ యమ్. వెంకటసుబ్బారెడ్డి, లక్కిరెడ్డిపల్లి : శ్రీ యస్. నారాయణ, రాయచోటి : శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి, ప్రొద్దుటూరు : శ్రీ ఆర్. సీతారామయ్య.

మహబూబ్ నగర్ జిల్లా :

మహబూబ్ నగర్ : శ్రీ అబ్దుల్ ఘని, నారాయణపేట : అబ్దుల్ ఖయ్యూమ్, మఖ్తల్ : శ్రీ పి. రాజమల్లయ్య, ఆత్మకూరు : శ్రీ కె. పూర్ణధరరెడ్డి, కల్వకుర్తి : శ్రీ అర్జునరావు, కొడంగల్ : శ్రీ కె. లింగప్ప, గద్వాల్ : శ్రీనివాసరావు, కొల్లాపురం : శ్రీ యమ్. వి. భగవాన్ దాసు, షాద్ నగర్: అబ్దుల్ హమీద్ ఖాన్, వనపర్తి : శ్రీ ఎ. రామరెడ్డి, నాగర్ కర్నూల్ : శ్రీ నరసింహారెడ్డి, ఒడ్డెర్ల : శ్రీ తిరుపతిరెడ్డి, అలంపూర్ : శ్రీ కె. గోవిందగౌడ్, అద్దకుల్ : ఇబ్రహీం అలీ.

వరంగల్ జిల్లా :

డోర్నకల్ : శ్రీ కె. గోపాలరావు, చిల్లమచెర్ల : శ్రీ టి. పుల్లారెడ్డి, వర్ధన్నపేట : శ్రీ టి. రామారావు, కొడకండ్ల : శ్రీ జె.లక్ష్మారెడ్డి, జనగామ : శ్రీ వి. వెంకటనరసింహారెడ్డి, నరసంపేట : శ్రీ పి. జనార్దనరెడ్డి, పరకాల : శ్రీ బి. నరోత్తమరెడ్డి, హసన్ పర్తి : శ్రీ టి. తిరుపతిరెడ్డి, వరంగల్ పట్టణం : శ్రీ కె. విఠల్ రావు, హనమకొండ : శ్రీ జె. లింగమూర్తి, చెరియాల్ : శ్రీ వెంకటేశ్వరరావు.

నిజామాబాద్ జిల్లా :

నిజామాబాద్ పట్టణం : డాక్టర్ చక్రధర్, నిజామాబాద్ తాలూకా : శ్రీనివాసరావుకాలె, బోధన్ : శ్రీ లక్ష్మణశాస్త్రి, బాన్సువాడ : డాక్టర్ నారాయణరావు, ఎల్లారెడ్డి : శ్రీ బి. నరసింహులు, ముదుమారు : శ్రీ కృష్ణారావు, కామారెడ్డి : శ్రీ అంజనేయులు, ఆర్మూర్ : శ్రీ రామకృష్ణారావు, బాలకొండ : శ్రీ మురళీధర్ శర్మ.

హైదరాబాద్ జిల్లా :

వికారాబాద్ : శ్రీధరరావు, తాండూరు : శ్రీశంకర్ మోహన్ లాల్, పరిగి : శ్రీ కె. కృష్ణారెడ్డి, చెవెళ్ల : శ్రీ కె. ప్రతాపరెడ్డి, మేడ్చల్: శ్రీ యస్. జనార్దనరెడ్డి, ఇబ్రహీంపట్నమ్ : శ్రీ అరుట్ల రామచంద్రారెడ్డి.

హైదరాబాద్ తూర్పు : శ్రీ అంజయ్య.

ఆదిలాబాద్ జిల్లా :

ఆదిలాబాదు పట్టణం : శ్రీ రింగారెడ్డి, బోథ్—ఉట్నూరు : డాక్టర్ భాస్కరరావు, నిర్మల్ : శ్రీ పి. గంగారెడ్డి, ఖానాపూర్—లక్సెట్టిపేట : జాఫర్ ఖాన్, చెన్నూరు : శ్రీ విశ్వనాథరావు, సిర్పూరు : శ్రీ లక్ష్మయ్య, ఆసిఫాబాద్ : శ్రీ ప్రకాశరావు, ముధోల్ : శ్రీ రాజేశ్వరరావు.

ఖమ్మం జిల్లా :

ఖమ్మం పట్టణం : శ్రీ డి. వెంకయ్య, పాలేరు : శ్రీ ఆంజనేయశాస్త్రి, మధిర : శ్రీ యమ్. ప్రభాకరరావు, వెంసూరు : శ్రీ సి. రంగారెడ్డి, కొత్తగూడెము : శ్రీ వి. సుబ్బారావు, ఇల్లెందు : శ్రీ డి. దేవపతిరావు, బూర్గంపాడు : శ్రీ యస్. వెంకటేశమ్, భద్రాచలము : శ్రీ చల్లా లక్ష్మీనారాయణ.

కరీమ్ నగర్ జిల్లా :

మేడారామ్ : శ్రీ బి. జోగయ్య, మెటపల్లి : శ్రీ యశ్వంతరావు, బుగ్గారమ్ : శ్రీ బి. కిషన్ రావు, జగిత్యాల్ : శ్రీ మల్లారెడ్డి, కరీమ్ నగర్ : శ్రీ సీతారామరావు, సుల్తానాబాద్ : శ్రీ సీతారామరావు, హుజూరాబాద్ : శ్రీ ఎ. శ్రీనివాసరావు, జమ్మికుంట : శ్రీ వి. శ్రీనివాసరావు, సిరిసిల్ల : శ్రీ జోగారావు, చొప్పదండి : శ్రీ టి. చొక్కారావు, ఇందుర్తి : శ్రీ రాజేశ్వరరావు, పెద్దపల్లి : బాపయ్య, బంబిరావుపేట : శ్రీ హనుమంతరావు, మంథెన : శ్రీ యమ్. నరసింహారావు.

నల్లగొండ జిల్లా :

నల్లగొండ పట్టణం : శ్రీ సి. వెంకటరామరెడ్డి, మునుగోడ్ : పి. మల్లారెడ్డి, చిన్నకోడూరు : శ్రీ బి. శేషయ్య, రామన్నపేట : శ్రీ వెంకటేశ్వరులు, భువనగిరి : సయ్యద్ చంద్ నవాబ్, ఆలేరు : శ్రీ సర్వారెడ్డి, మిర్యాలగూడెము : శ్రీ రఘుపతిరెడ్డి, దేవరకొండ : శ్రీ డి. సుబ్బారెడ్డి, పెదముంగాల : శ్రీ యమ్. రామచంద్రారెడ్డి, గోరంట్ల : శ్రీ ఎ. రాములు, సూర్యాపేట : శ్రీ మనోహర్.

హైదరాబాద్ నగరంలో మాత్రం అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్లు వుండరని జంటనగరాలలో నామినేషన్ పత్రాలన్నిటిని తమవద్దకు నేరుగా పంపవచ్చునని పి. సి. సి. కార్యదర్శి శ్రీ చొక్కారావు ప్రకటించారు. జనవరి 29 నాటికి నామినేషన్లు అందాలని ఆయన అన్నారు.

నల్లగొండ జిల్లాలో శ్రీ ఎ. ఆర్. ఓ. జాబితాను శ్రీ బ్రహ్మానందరెడ్డి, అదితరులతో సంప్రతించిన పిమ్మట ప్రకటించారు.

విజయవాడలో ఎన్నికల వాయిదా

విజయవాడ పట్టణం రెండు నియోజకవర్గాలలోను ఎన్నికల కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు పి. సి. సి. కార్యాలయం ప్రకటించింది. విజయవాడలో మండల సంఘాలనుండి నామినేషన్ల స్వీకరణకు ఆఖరు తేదీ ఫిబ్రవరి నాలుగవ తేదీ. ఉపసంహరణకు గడువు ఫిబ్రవరి 5. ఫిబ్రవరి ఆరవతేదీ ఎన్నికలు.

డి. సి. సి., పి. సి. సి. ఎన్నికలకు నామినేషన్లు వేయుడానికి ఆఖరుతేదీ ఫిబ్రవరి 10. ఉపసంహరణకు గడువు ఫిబ్రవరి 11. ఎన్నికలు ఫిబ్రవరి 12.

భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభ అనంతరం రాష్ట్రమంతటా ఎన్నికల విషయంలో సానుకూల్య వాతావరణం నెలకొన్న సమయంలో విజయవాడలో మార్పు రాకపోవడం విచారకరమని శాసనసభ్యుడు డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు వ్యాఖ్యానించారు.

హిందీ విరోధి ఆత్మాహుతి

మదురాయి, జనవరి 27:— హిందీ భాషను బలవంతంగా దక్షిణ దేశంపై రుద్దుతున్నందుకు నిరసన తెలుపుతూ, డి. యమ్. కె. పార్టీకి సంబంధించిన చిన్నస్వామి అనే వ్యక్తి గత శనివారం ఉదయం, తిరుచి రైల్వే జంక్షన్ ముందు తన శరీరానికి నిప్పు అంటించుకొని ఆత్మాహుతి చేసుకున్నాడు.

ఆస్పత్రికి చేర్చిన తరువాత కొంతసేపటికి అతడు మరణించాడు.

ఇక్కడి పోలీసు కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి ఈ సంఘటనను గురించి ఈ క్రింది వివరాలు తెలుస్తున్నవి:

"27 సంవత్సరాల వయస్సు చిన్నస్వామి రెండు గ్యాలన్ల పెట్రోలు కొనుక్కుని, రైల్వే స్టేషన్ సమీపంలో కూర్చుని ఉండగా కొందర్ని చూచాడు. తెల్లవారు ఝామున నాలుగు గంటలకు అతను పెట్రోలు ఒంటిమీద పోసుకుని నిప్పు అంటించుకున్నాడు. ఆ తరువాత అతను శరీరం కాలిపోయి ఆస్పత్రికి చేర్చగా కొంతసేపటికి మరణించాడు.

చిన్నస్వామి ఒక సంచి వదలివెళ్లాడు. ఆ సంచిలో రెండు ఉత్తరాలు దొరికాయి. అందులో ఒకటి పోలీసులకు వ్రాసిన ఉత్తరం. మరొకటి అతను తన భార్యకు వ్రాసినది. హిందీ భాషను బలవంతంగా ప్రవేశపెట్ట చూస్తున్నందుకు నిరసనగా తను తన శరీరాన్ని కాల్చుకుని మరణిస్తున్నానని అతను పోలీసులకు ఉద్దేశించిన ఉత్తరంలో వ్రాసాడు.

న్యూయార్కు ప్రతి

న్యూయార్క్, జనవరి 27:—

క్రితం క్లోజింగ్	34 15
నేటి ఓపెనింగ్	34.20

హైద్రాబాద్ లో కాంగ్రెస్ ఎన్నికల వ్యవహారం

పరిష్కరించడానికి శ్రీ బ్రహ్మానందరెడ్డికి అధికారం

హైదరాబాద్, జనవరి 27:— కాంగ్రెస్ అగ్రనాయకులు నేటి సాయంకాలం గాంధిభవన్ లో సమావేశమయారు. వీరితో పలుగురు మంత్రులు కూడా ఉన్నారు. హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ వ్యవస్థ ఎన్నికలకు సంబంధించిన సమస్యను నిర్ణయించడానికి ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి అధికారం ఇవ్వబడినది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి, హోంమంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్, కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, శ్రీ వి. బి. రాజు, శ్రీ జె. వి. నరసింగరావు, శ్రీ జె. చొక్కారావు, శ్రీ ఎస్. సిద్దారెడ్డి ప్రభృతులు ఈ సమావేశానికి హాజరయారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ నివాసగృహంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను తరువాత కలుసుకున్నారు.

భద్రతాసంఘంలో కాశ్మీర్ సమస్య

న్యూయార్క్ కు 30 వ తేదీన శ్రీ చాగ్లా పయనం

న్యూఢిల్లీ, జనవరి 27:— కాశ్మీర్ సమస్యను చర్చించడానికి భద్రతాసంఘం ఈనెల 30 వ తేదీన సమావేశం కాగలదని ప్రకటింపబడినప్పటికీ, చర్చ భారత ప్రతినిధివర్గం న్యూయార్క్ కు వెళ్లనవిమ్మట వచ్చేవారం జరగగలదని వూహింపబడుతున్నది.

అయితే భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ చాగ్లా, ఈనెల 30 వ తేదీన బొంబాయి నుంచి న్యూయార్క్ కు బయలుదేరుతారు. ప్రతినిధివర్గ సభ్యులు శ్రీ ఓ.సి. ఝా, శ్రీ బి. యల్. శర్మ ఆయనవెంట అదేరోజున న్యూయార్క్ చేరుకొంటారు.

ప్రతినిధివర్గంలోవున్న మరి ఇద్దరు సభ్యులు శ్రీ బి. యన్. చక్రవర్తి, శ్రీ నరేంద్రసింగ్ లు ఇప్పటికే న్యూయార్క్ లో వున్నారు.

పాకిస్తాన్ లోని ఇండియా కమిషనర్ శ్రీ జి. పార్థసారథి నేడిచ్చట శ్రీ చాగ్లాను కలుసుకొని ఆయనతో కాశ్మీర్ సమస్యను గురించి 45 నిముషాలసేపు చర్చించారు. ఆయన కామన్వెల్తు కార్యదర్శి శ్రీ జానును కూడా కలుసుకున్నారు.

లండన్ కు శ్రీ భుట్టో రాక

లండన్, జనవరి 27:— పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో కరాచీనుండి నేడు లండన్ చేరుకున్నారు. విమానాశ్రయంలో మాట్లాడుతూ రేపు ఉదయం బ్రిటిష్ ప్రధాని హ్యూమ్ ను, డంకన్ శాండీస్ ను కలుసుకొనగలనని శ్రీ భుట్టో అన్నారు.

కాశ్మీర్ పై భద్రతా సంఘం సమావేశంలో పాల్గొనడానికై శ్రీ భుట్టో రేపు న్యూయార్కుకు బయలుదేరి వెడతారు.

నెహ్రూ ఆరోగ్యం

డాక్టర్ల పరీక్ష

ఢిల్లీ, జనవరి 27:— ప్రధాని నెహ్రూ ఆరోగ్యాన్ని నేడు ఆలిండియా మెడికల్ ఇన్స్టిట్యూట్ లో డాక్టర్లు పరీక్షించారు. భువనేశ్వర్ మహాసభ సమయంలో సుస్తీచేసిన తరువాత ఆస్పత్రికి వెళ్లి డాక్టర్లతో ప్రధాని నెహ్రూ పరీక్షించుకోవడం ఇది మొదటిసారి.

ఇన్నాళ్లు ఇంటిలోనే డాక్టర్లు ప్రధానిని పరీక్షిస్తూ వుండేవారు.

మద్రాసు మెయిల్ రాకలో ఆలస్యం

విజయవాడ, జనవరి 27:— ఖర్గపూర్ సమీపంలో గూడ్సురైలుకు సంభవించిన ప్రమాదంవల్ల, మద్రాసుకు వచ్చే మెయిల్ తొమ్మిది గంటలు ఆలస్యంగా వస్తున్నది.

గామన్ ఇండియా లిమిటెడ్

గామన్ ఇండియా లిమిటెడ్ వారి నిర్మాణస్థలాలలో, నిర్మాణ స్థలాలలో పనిలో అనుభవంగల సిబ్బందికి ఈ క్రింది ఖాళీలు ఉన్నాయి:—

ఫోర్మన్:— పబ్లిక్ వర్క్సు కంట్రాక్టులలో 10 సంవత్సరాల అనుభవంకలిగి ఉండాలి. ఈ క్రింది వాటిలో ఒక పనిలో బాగా అనుభవం ఉండాలి—

పైలింగ్
బావి త్రవ్వకం
క్యారీయింగ్
మెకానికల్ త్రవ్వకం
మెరైన్ వర్క్
ఫౌండేషను

అనుభవాన్ని, సామర్థ్యాన్నిబట్టి జీతం. దరఖాస్తుల పై 'ఫోర్మన్' అని వ్రాయాలి.

మేస్త్రీలు:— పైలింగ్ లోనూ, షట్టరింగ్ మిస్త్రీలుగానూ అనుభవం ఉండి, ఉత్పత్తిలోనూ, కాంక్రీట్ ఫ్రేం వర్క్ ను ప్లేసింగ్ చేయటంలో బాధ్యతతో వ్యవహరించగలగాలి. రీయిన్ఫోర్స్మెంట్, ప్రీస్ట్రెస్డ్ కాంక్రీటు—స్టీలు ఫాబ్రికేషన్ల, ఎరెక్షన్ లలో మిస్త్రీల ఉద్యోగాలకు కొన్ని ఖాళీలున్నాయి. దరఖాస్తుల పై "మిస్త్రీ" అని వ్రాయాలి.

దరఖాస్తులను పూర్తి వివరాలతో వ్రాసి క్రింది చిరునామాకు పంపాలి:—

పర్సనల్ ఆఫీసర్
గామన్ ఇండియా లిమిటెడ్
135, డాక్టర్ అనీ బెసెంట్ రోడ్డు,
వర్లి, బొంబాయి—18 W.B.





లండన్ మీదుగా భుట్టో న్యూయార్క్ పయనం

కరాచీ, జనవరి 27:—కాశ్మీర్ సమస్యపై భద్రతా సంఘం చర్చలో పాల్గొనే నిమిత్తం పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో నేటి ఉదయం లండన్‌మీదుగా న్యూయార్కు బయలుదేరి వెళ్ళారు. పాకిస్తాన్ అభ్యర్థనను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన ఈ చర్చలు గురువారంనాటినుండి ప్రారంభం కావచ్చునని పిక్‌రేడియో విన్న రాత్రి ప్రకటించింది.

ఢాకాలో పూర్తి ప్రశాంతి

ఢాకా, జనవరి 27:—ఢాకా—నారాయణ్ గంజలలో పరిస్థితి విన్న ప్రశాంతంగా ఉన్నది.

ఎక్కడా ఎట్టి సంఘటనలు జరగ లేదు. అయినప్పటికీ ఢాకాలో నేటిరాత్రి 11 గంటల నుండి రేపు ఉదయం 6 గంటల వరకు కర్ఫ్యూ అమలులో ఉంటుంది.

కృష్ణాజిల్లాలో శ్రీ బ్రహ్మయ్య పర్యటన

హైదరాబాద్, జనవరి 27:— కంకిపాడు నియోజకవర్గంలో పర్యటించుటకొరకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య జనవరి 29వ తేదీన విజయవాడకు బయలుదేరుతున్నారు.

శ్రీ బ్రహ్మయ్య దివితాలూకాలోని బర్లపూడిలో పాఠశాలా భవనానికి ఫిబ్రవరి 2వ తేదీన శంకుస్థాపన చేయు గలరు.

కలకత్తాకు సిక్కిం మహారాజా రాక

కలకత్తా, జనవరి 27:—సిక్కింమహారాజా, మహారాణిగారితోకలిసి నేడు గాంగ్టక్ నుండి యిచటకు విమానంలో వచ్చారు. అనతికాలంలో ప్రసవించనున్న మహారాణీ పురుడు పోసుకొనుటకు వలయు ఏర్పాట్లు చేయడానికి మహారాజా ఇక్కడకు వచ్చారని సిక్కిం ప్రభుత్వంప్రతినిధి ఒకరు అన్నారు.

శ్రీ కామరాజ్‌తో జయప్రకాశ్ చర్చలు

దేశంలో సోషలిస్టు సమైక్యత విషయమై సంభాషణలు జరిగినట్లు వార్త

న్యూఢిల్లీ, జనవరి 27:— సోషలిజంవైపు దేశం సత్వరంగా పురోగమించడానికి సహాయపడునట్లు దేశంలోని సోషలిస్టు శక్తులను సమైక్య పరచడానికి గల అవకాశాలను గురించి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్, సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌లు విన్న ఇక్కడ సమావేశమై చర్చలు జరిపారు.

నేటి మధ్యాహ్నం ఉదయపూర్‌నుంచి ఇక్కడికి వచ్చిన సర్వోదయనాయకుడు శ్రీ జయప్రకాశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజుతో 45 నిమిషాలపాటు సంభాషణలు జరిపారు.

సోషలిస్టుసమైక్యతకై కాంగ్రెస్ అధ్యక్షుడు చేసిన ప్రతిపాదనను గురించి వారు ప్రధానంగా చర్చించినప్పటికీ, దేశంలోగల రాజకీయపరిస్థితిని గురించి, తూర్పుపాకిస్తాన్, కలకత్తాలలో ఇటీవల జరిగిన అల్లరులనుగురించి కూడా వారిరువురూ చర్చించినట్లు తెలుస్తున్నది.

తమచర్చలను గురించి వ్యాఖ్యానించడానికి శ్రీ కామరాజు నిరాకరించారు. అయితే శ్రీ జయప్రకాశ్ మాత్రం పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ దేశంలో సోషలిస్టుసమైక్యత ఏర్పడినట్లయితే తాము ఎంతో ఆనందిస్తామని తెలియజేశారు.

ఈ విషయంలో ముమ్ముందు కూడా కాంగ్రెస్ అధ్యక్షునితో చర్చలు సాగిస్తారా అని విలేఖరులు ప్రశ్నించగా శ్రీ కామరాజు తనకు చిరకాల మిత్రుడని, తాను ఇక్కడికి వచ్చినప్పుడు అవకాశం చిక్కినప్పుడల్లా ఆయనను కలుసుకోడానికి ప్రయత్నిస్తానని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

ఈ ప్రతిపాదనకు సంబంధించిన పూర్తి వివరాలను గురించి కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ పరిశీలించిన అనంతరం, ఈ విషయమై తాము ప్రజాస్వామ్యం—సోషలిజాలపై విశ్వాసంకల వివిధవర్గాల, పక్షాల ప్రతినిధులను కలుసుకుని ప్రాథమికసంభాషణలు జరపగలమని శ్రీ జయప్రకాశ్ శ్రీ కామరాజుకు సూచించారని తెలుస్తున్నది.

ఈ సంభాషణల ఫలితంగా ఈ విషయం యావత్తూ, వచ్చేనెలప్రారంభంలో ఇక్కడ జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశం ముందు చర్చకురావచ్చు. ఫిబ్రవరి 4 న శ్రీ జయప్రకాశ్ ఢిల్లీ రానున్నారు. కనుక ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆయన తిరిగి శ్రీ కామరాజును కలుసుకోవచ్చు.

కాంగ్రెసు అధ్యక్షునితో సంభాషణలు జరిపిన అనంతరం శ్రీ జయప్రకాశ్, పి.యస్.పి. నాయకులు శ్రీ యస్. యం. జోషిని, శ్రీ సురేంద్రనాథ్ ద్వివేదీని కలుసుకుని, సోషలిస్టుసమైక్యతను గురించి, ఇంకా ఇతరవిషయాలనుగురించి వారితో చర్చించారని తెలుస్తున్నది.

కాంగ్రెస్‌కు బలమైన ప్రతిపక్షంగా నిలుచోవాలన్న దృఢసంకల్పంతో భోపాల్ తీర్మానంలో తమపార్టీ ఒకవిధానాన్ని రూపొందించుకున్నదని, దానికే కట్టుబడి ఉంటుందని, కనుక ఈ ప్రతిపాదనకు తమపార్టీ మొగ్గుచూపడానికి ఎంత మాత్రం అవకాశంలేదని పి. యస్. పి. నాయకులు శ్రీ జయప్రకాశ్‌కు స్పష్టపరిచారని భావించబడుతున్నది.

అంతేకాక భువనేశ్వర్‌సభ కాంగ్రెస్‌విధానంలో ఎట్టిమార్పు తెచ్చిందని తాముభావించడం లేదని కూడా పి. యస్. పి. నాయకులు చెపుతున్నారని తెలుస్తున్నది.

శ్రీ ద్వివేదీ తరవాత పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్‌సంస్థ అవకతవకలతో నిండిఉన్నదని, ప్రస్తుతం ఇట్టిదశలో కాంగ్రెస్‌తో విలీనం అయ్యే అవకాశం ఎంతమాత్రం లేదని స్పష్టంచేశారు.

అయితే ప్రస్తుత కాంగ్రెస్ స్థానంలో సోషలిస్టుసమైక్యత ఏర్పడడం తమకు ఇష్టమే నని కూడా ఆయన అన్నారు.

కానీ అధికారపక్షంతో అత్యంతసన్నిహిత తత్వాన్ని పెంపొందించుకోవలసిన సమయం ఆసన్నమైందని భావించే ఒకవర్గం పి. యస్. పి.లో ఉన్నది. శ్రీ అశోకమెహతా ప్లానింగ్ కమిషన్‌లో చేరడాన్ని సమర్థించినవర్గమే ఇది.

మైనర్ ఇరిగేషన్ స్కీముల ప్రాధాన్యం

మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి వివరణ

నెల్లూరు, జనవరి 27:— అనుమసముద్రం దగ్గర మైనర్ ఇరిగేషన్‌స్కీముకు ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి గతగురువారం శంకుస్థాపనచేశారు. ఈ స్కీమువల్ల నూరెకరాల భూమికి నీరు పుష్కలంగా లభించగలదు. ఈ సందర్భంలో పెద్దసభ జరిగింది.

సభకు ఆత్మకూరు పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ గంగవరపు తిరుపతినాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీ పెరుమాళ్‌చెట్టి మంత్రికి స్వాగతమిచ్చారు.

మంత్రి తన ప్రసంగంలో ప్రభుత్వ ఇరిగేషన్ ప్రణాళికలో మైనర్‌ఇరిగేషన్‌స్కీముకు ప్రాధాన్యం కలదని, నూటికి ఒకటిన్నరవంతులు లాభం వచ్చేపక్షంలో ఆంధ్రప్రదేశ్‌లో 30 కోట్ల రూపాయలవరకు ఇరిగేషన్‌స్కీములకు ఖర్చు చెయ్యబడగలదన్నారు. ప్రతి మైనర్ ఇరిగేషన్ స్కీము అమలుపరచబడగలదన్నారు.

మాస్కోలో అత్యల్ప ఉష్ణోగ్రత

మాస్కో, జనవరి 27:—మాస్కో పౌరులు మంచుకు గడ్డకట్టుకుపోయారని, మాస్కో నగరం అత్యల్పఉష్ణోగ్రతకు —21 సెంటిగ్రేడ్ డిగ్రీలకు గురియైనదని మాస్కోరేడియో తెలియచేస్తున్నది.



రిపబ్లిక్ దినోత్సవంనాడు సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్సులో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సైనికవందనం స్వీకరిస్తున్న దృశ్యం.

చైనా దౌత్యాధికారుల వాకౌట్

న్యూ ఢిల్లీ, జనవరి 26:— విన్న ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఏర్పాటైన పెరేడ్‌లో రాష్ట్రపతి బహుమతి ప్రదానం చేస్తూ ఉండగా, చైనీస్ దౌత్యాధికారులు కొందరు వాకౌట్ చేసారు.

మేజర్ ధన్‌సింగ్ థాపాకు అత్యుత్తమ శ్రేణికి చెందిన సైనిక బహుమతి, పరమ వీరచక్రాన్ని రాష్ట్రపతి ప్రదానం చేసారు.

స్వర్గీయ, జోగీందర్‌సింగ్, షైతాన్‌సింగ్‌ల సతీమణులను రాష్ట్రపతి యథోచితరీతి బహుమతి ప్రదానం చేసి సత్కరించారు.

దేశ పరిరక్షణకై శత్రుసైన్యాలతో వీరోచితంగా పోరాడుతూ రణరంగంలో అసువులొడ్డిన భారతవీరుల అసమాన ధైర్య సాహసాల ప్రశంస చేస్తూ ఉన్నప్పుడు, చైనా దౌత్యాధికారి, అక్కడే ఉన్న ప్రొటోకాల్ ప్రధానాధికారి శ్రీ యస్. కె. బెనర్జీ వద్దకు వెళ్లి తన నిరసన తెలిపారు.

చైనా దౌత్యాధికారికి శ్రీ బెనర్జీకి మధ్య కొంత వాగ్వివాదం జరిగిన పిదప, చైనా అధికారి నిరసనను శ్రీ బెనర్జీ తిరస్కరించారు.

ఆ తరువాత, చైనా దౌత్యాధికారి, తన సహచరులతోసహా అక్కడినుండి వాకౌట్ చేసారు.

కాంగ్రెస్ ఎన్నికలు:

విజయవాడలో పోటీ తప్పని పరిస్థితి

గుంటూరు, కర్నూలు, మెదక్ జిల్లాలలో పార్టీ ఎన్నికలు తాత్కాలికంగా వాయిదా

హైదరాబాద్, జనవరి 27:— సభ్యత్వ జాబితాల విషయంలో వివాదం ఉన్నటువంటి గుంటూరు, కర్నూలు, మెదక్ జిల్లాలలో కాంగ్రెస్ ఎన్నికలు తాత్కాలికంగా వాయిదా వేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ యం. వి. కృష్ణప్ప నేడిక్కడ తెలియజేశారు.

ఈ వివాదం విషయంలో కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంనుండి ఒక ఆదేశం అందినపిదప తాము బెంగుళూరునుండి ఈవిషయాన్ని ఒక లేఖద్వారా తెలియజేయగలమని ఆయన అన్నారు.

ఏమైనప్పటికీ ఇంతకు ముందు కాంగ్రెస్ సంస్థ ఎన్నికల విషయంలో తీవ్రమైన పరిస్థితి ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఎంతో సామరస్యపూర్వకమైన, సుహృద్భావ పూర్వకమైన వాతావరణం మధ్య ఎన్నికలు జరుగుతున్నందుకు శ్రీ కృష్ణప్ప తమ హర్షాన్ని ప్రకటించారు.

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లచే నియమితులైన అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితాలను ఆమోదించిన అనంతరం శ్రీ కృష్ణప్ప ఇక్కడనుంచి బయలుదేరి బెంగుళూరు వెళ్లారు. జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లు కూడా తమతమ జిల్లాలకు వెళ్ళిపోయారు.

బెంగుళూరుకు బయలుదేరేముందు శ్రీ కృష్ణప్ప ముఖ్యమంత్రి శ్రీ యన్. సంజీవరెడ్డితోను, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యతోను, ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, ఇంకా ఇతరులతోను సమాలోచనలు జరిపారు.

కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇంతటి సామరస్యపూర్వకమైన వాతావరణం నెలకొనడం చాల అరుదు అని, ఇట్టి పరిస్థితి తమ స్వంత రాష్ట్రమైన మైసూరులో కూడా తమకు కనిపించలేదని శ్రీ కృష్ణప్ప 'ఆంధ్రప్రభ' విలేఖరికి తెలియజేశారు.

అగ్రస్థాయిలో చర్చలు జరపడం ద్వారా ఎన్నికలు నిర్వహించడాన్ని గురించి ప్రశ్నించగా ఇలా జరగడం ప్రతి ప్రజాస్వామిక దేశంలోను అభ్యాసమేనని, శ్రీ కృష్ణప్ప పేర్కొన్నారు. ఇద్దరు, ముగ్గురు అగ్రనాయకులు కూర్చుని వ్యవహారాలను నిర్ణయిస్తారని చెప్పారు. ఇక్కడ అన్నిరకాల అభిప్రాయాలుకల జిల్లా నాయకులను ఒకచోట సమావేశమై తమ అభిప్రాయాలను గురించి చర్చించుకోవలసింది గాను, ఎన్నికలలో ఒకానొక ఐక్యతను సాధించవలసిందిగాను కోరడం జరిగిందని ఆయన వివరించారు. ఈవిధానంలో దోషమేమీ లేదని ఆయన స్పష్టం చేశారు.

విజయవాడ ఒకటి, విజయవాడ రెండు విషయంలో పోటీ తప్పనిపరిస్థితి ఏర్పడిందని శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య 'ఆంధ్రప్రభ' విలేఖరికి తెలియజేశారు.

విజయవాడ పట్టణ నాయకులు (శ్రీ జి. యస్. రాజు, శ్రీ మరుపిళ్ల చిట్టి) ఈ సందర్భంలో ముఖ్యమంత్రిని కలుసుకుని, ఎన్నికలు న్యాయంగా జరిగేటట్లు చూడవలసిందిగా కోరారు.

మాజీ పి. ఆర్. ఓ. శ్రీ తరిమెల రామచంద్రారెడ్డి, విజయవాడ—1 కి, శ్రీ సందా నారాయణప్ప విజయవాడ—2 కు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమితులైనారు.

నామినేషన్లు దాఖలు చేయవలసింది రేపే అయినప్పటికీ న్యాయంగాఎన్నికలుజరిగేనిమిత్తం ఫిబ్రవరికి వాయిదా వేయడం జరిగింది.

విజయవాడ కాంగ్రెస్ నాయకులు ఇష్టపడేటట్లయితే వారిమధ్య రాజీ సాధించడానికి ఇప్పటికీ తాము సంసిద్ధంగానే ఉన్నామని ఆయన తెలియజేశారు. ఒక ప్రాంతంలోని నాయకుల మధ్య పరస్పర సంప్రతింపులద్వారా సమైక్యతను సాధించే అవకాశం లేనప్పుడు అక్కడ న్యాయంగా ఎన్నికలు జరిగేటట్లు చూడడమే ప్రదేశ్ కాంగ్రెస్ విధానమని శ్రీ బ్రహ్మయ్య స్పష్టం చేశారు.

ఒక్క విజయవాడ పట్టణ నియోజకవర్గంలో తప్ప అన్ని జిల్లాలలోను సమైక్యతను సాధించామని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజరు శ్రీ శీలం సిద్దారెడ్డి తెలియజేశారు. ఎన్నికలు వాయిదా వేయబడిన గుంటూరు, మెదక్, కర్నూలు జిల్లాలలో కూడా సమైక్యతను సాధించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

నిన్న సాయంత్రం మెదక్‌లో మెదక్ తాలూకా కాంగ్రెస్ కమిటీ కార్యాలయభవనానికి శ్రీ బ్రహ్మయ్య శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో ప్లానింగ్ మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి మాట్లాడుతూ అన్ని జిల్లా, తాలూకా కాంగ్రెస్ సంఘాలకు స్వంత కార్యాలయ భవనాలను నిర్మించుకోవలసిన అగత్యాన్ని గురించి నొక్కి చెప్పారు.

మెదక్‌జిల్లా కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ లక్ష్మారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. రు. 50 వేల వ్యయంతో ఈ భవనం నిర్మింపబడుతున్నదని ఆయన తెలియజేశారు. శ్రీ యం. బాగారెడ్డి యం. యల్. ఏ. కూడా ప్రసంగించారు.

టర్బైన్లతో విద్యుదుత్పత్తికి ముఖ్యమంత్రి సంజీవరెడ్డిచే ప్రారంభోత్సవం

ఉమ్మడి విద్యుచ్ఛక్తి గ్రిడ్‌లో చేరవలసిందిగా మహారాష్ట్రానికి ఆహ్వానం

హైదరాబాద్, జనవరి 24:— దక్షిణ రాష్ట్రాల ఉమ్మడి విద్యుచ్ఛక్తి గ్రిడ్‌లో చేరవలసిందిగా ముఖ్యమంత్రి సంజీవరెడ్డి మహారాష్ట్రను ఆహ్వానించారు.

ఉమ్మడి విద్యుచ్ఛక్తి గ్రిడ్‌నుఏర్పాటు చేసుకొనడంవల్ల, ఆంధ్రప్రదేశ్, మదరాసు, మైసూరు, కేరళరాష్ట్రాలకు లాభించినట్లుగానే ఈ గ్రిడ్‌లో చేరడం మహారాష్ట్రానికి కూడా లాభదాయకం కాగలదని ఆయన అన్నారు.

ఉమ్మడి విద్యుచ్ఛక్తి గ్రిడ్‌లో మహారాష్ట్రం చేరడానికి దక్షిణ రాష్ట్రాలనుండి అభ్యంతరమేదీ ఉండబోదని కూడా ఆయన అన్నారు.

20 రోజుల అతిస్వల్పకాలంలో ఎర్రగూడ సబ్ స్టేషను వద్ద నెలకొల్పబడిన 120టన్నుల గాస్‌టర్బైన్‌లకు ప్రారంభోత్సవం జరుపుతూ ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు. దేశంలో నెలకొల్ప బడిన తొలి టర్బైన్లు ఇవి.

11.25 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల ఈ టర్బైన్‌లను నెలకొల్పడంవల్ల, జంట నగరాలలో విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి చాలా వరకు మెరుగుపడే అవకాశం ఉన్నది.

రాష్ట్ర ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రసంగిస్తూ, ఉమ్మడి విద్యుచ్ఛక్తి గ్రిడ్‌ను సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చేసుకోవడం మంచిదని, ఇందువల్ల దక్షిణ రాష్ట్రాలకు ఎంతో లాభం చేకూరగలదని అన్నారు.

ఇప్పుడు నెలకొల్పిన టర్బైన్లవంటివే మరి రెంటిని రెండు నెలల్లో నెలకొల్పటానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు సంకల్పించింది.

ఈ టర్బైన్లనురాష్ట్ర రాజధానికి చేరవేయడానికి మధ్యలో అనేక రవాణాఇబ్బందులను ఎదుర్కొన వలసివచ్చింది కూడా. ఇండియాలో టర్బైన్లద్వారా విద్యుదుత్పాదనకు ఇదేప్రథమం. రెండు టర్బైన్ సెట్లు నెలకొల్పడానికిమైసూర్ రాష్ట్రం కూడా సంకల్పిస్తున్నది.

టర్బైన్ల ద్వారా చేసే విద్యు దుత్పాదన వ్యయం, థర్మల్ యంత్రాల ద్వారా, జలప్రాజెక్టులద్వారా చేసే విద్యుదుత్పాదనవ్యయంకంటె మూడురెట్లు అధికమైనప్పటికీ, అత్యవసర పరిస్థితిలో వినియోగానికి వీలుగా విద్యుత్తును రిజర్వులో ఉంచేఅవకాశం టర్బైన్లవల్లఉన్నది.

ఇంతే కాకుండా చాలా తక్కువ సిబ్బందితో, అనగా అరుదుగురు పనివారితోనే టర్బైన్ల ద్వారావిద్యుదుత్పాదనచేసే అవకాశంకూడాఉన్నది.

విద్యుచ్ఛక్తి సరఫరా పెంపుదల ఆవశ్యకత

తృతీయ ప్రణాళికాకాలంలో, విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితిని మెరుగు పరచడానికిఅవసరమైన చర్యలను గైకొనడంతోపాటు, చతుర్థ ప్రణాళికాకాలంలో నిర్వహించడానికి సంకల్పించిన విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు కూడాఇప్పుడే ప్రాతిపదికను ఏర్పాటు చేసుకోవలసిన ఆవశ్యకత ఉన్నది.

విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో, మదరాసుమొదలైన రాష్ట్రాలతో మన రాష్ట్రం కూడా సమాన స్థాయికిరావాలంటే, ఇప్పుడున్న ప్రాజెక్టులు కాక మరెన్నో ప్రాజెక్టులను మన రాష్ట్రంలో నిర్వహించడం అవసరమవుతుంది.

దేశంలోని ఇతర ప్రాంతాలకు చెందిన పారిశ్రామికులు, మన రాష్ట్రానికివచ్చి పరిశ్రమలు నెలకొల్పడానికి ఉత్సాహంతోముందుకురాకుండా ఉన్నారంటే అందుకు ముఖ్యకారణం, మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి తగినంతతృప్తి కరంగా లేక పోవడమే.

ఈ కారణాన్ని పురస్కరించుకునే, రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితినిఅభివృద్ధి చేయడానికి ప్రభుత్వం శత విధాలా యత్నిస్తూ ఉన్నది. ప్రభుత్వ యత్నాలతోపాటు, రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు కూడా ఈ లక్ష్య సాధనకై నిర్మాణాత్మక చర్యలు గైకొనడం అవసరం.

శ్రీశైలం ప్రాజెక్టు విషయంలో పరిశోధనలూ పరిశీలనలూ దాదాపు పూర్తి అయినట్టే. ఇప్పుడుకేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం ఈ ప్రాజెక్టును గురించి పరిశీలన చేస్తూఉన్నది. తృతీయ ప్రణాళిక కడపటి సంవత్సరంలోనో గానే శ్రీశైలం ప్రాజెక్టుపనికూడా ప్రారంభమవుతుంది. ఇంతేకాకుండా రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితిని అభివృద్ధిచేయడానికి మరికొన్ని చర్యలు కూడా గైకొనబడుతున్నవి. భారత ప్రభుత్వం సహకారంతో, ప్రపంచ బ్యాంకు ఋణసహాయంతో, కొత్తగూడెంలో 60 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల మూడు యూనిట్లను నెలకొల్పుతారు.

ఎగువ సీలేరు ప్రాజెక్టు నిర్మాణ కృషిని కూడా చురుకుగా కొనసాగించవలసి ఉంటుంది.

అతి స్వల్పకాలంలోటర్బైన్లనునెలకొల్పడంలో విజయం సాధించిన చీఫ్ ఇంజనీర్‌ను ఆయన సహాయక బృందాన్ని ముఖ్యమంత్రి అభినందించారు.

రామగుండం థర్మల్ కేంద్రం స్థాపన విషయంలో డాక్టర్ ధర్మ తేజతో కుదుర్చుకున్న ఒప్పందానికి వచ్చే రెండు మూడు వారాలలో ఒక నిర్దిష్ట స్వరూపం ఏర్పడగలదని, రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు ఈ సందర్భంలో ప్రసంగిస్తూ తెలియ జేశారు.

రామగుండం థర్మల్ కేంద్ర స్థాపనకు17 లేక 18కోట్లు వ్యయం కాగలదని, ఈ ప్రాజెక్టును నెలకొల్పడం ద్వారా 200మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నదని ఆయన అన్నారు.

డాక్టర్ ధర్మతేజతో ఒప్పందం కుదుర్చుకున్నాటినుండి 36 నెలలకాలంలోగా ఈప్రాజెక్టుమ విద్యుదుత్పాదన ప్రారంభించగలదని శ్రీ జె. వి. నరసింగరావు తెలియ జేశారు.

అంతకుముందు విద్యుచ్ఛక్తిశాఖచీఫ్ ఇంజనీరుసభ్యులకు స్వాగతం చెప్పారు. సూపరింటెండెంటు ఇంజనీరు శ్రీ చొక్కనాథన్ వందన సమర్పణ చేసారు.

'నా రాజీనామా వార్త నిజంకాదు'

కేంద్రమంత్రి శ్రీ తారకేశ్వరీసిన్హా ప్రకటన

న్యూ ఢిల్లీ, జనవరి 25:— కేంద్ర మంత్రివర్గంనుండి తాను రాజీనామా చేసినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు కేవలం నిరాధారమైనవని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా నేడు అభివర్ణించారు.

శ్రీమతి సిన్హా నేడొక పత్రికా ప్రకటన చేస్తూ, తాను తన మంత్రిపదవికి రాజీనామా ఇవ్వలేదని, పత్రికలలో వచ్చిన వార్తలుపూర్తిగా ఆధారరహితమైనవని స్పష్టం చేశారు.

బడ్జెట్ ప్రతిపాదనలపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చ

హైదరాబాద్, జనవరి 27:— రాష్ట్ర మంత్రివర్గం నేడు సమావేశమై బడ్జెట్‌పై చర్చ జరిపి బడ్జెట్ ప్రతిపాదనలలో చాలావాటిని ఆమోదించినది. వచ్చే నెల 6 వ తేదీన రాష్ట్ర మంత్రివర్గం తిరిగి సమావేశమై ఈ ప్రతిపాదనలపై తుదినిర్ణయాలు గైకొంటుంది.

రాజమండ్రి పేపరుమిల్లు సివిల్ వర్క్స్ అనుకున్న విధంగా కొనసాగుతూ ఉన్నవి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షలమేరకు నిధులను కేటాయించింది.

రాజమండ్రి పేపరుమిల్లును ప్రైవేటు రంగానికి బదిలీ చేసేవిషయంలో రాష్ట్ర ప్రభుత్వం గైకొనగల తుదినిర్ణయం ప్రణాళికా సంఘం సలహాపై ఆధారపడి ఉంటుంది. ప్రణాళికా సంఘం ప్రస్తుతం ఈ సమస్యను పరిశీలిస్తూ ఉన్నది.

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు వచ్చేనెల 20 వతేదీనుండి ప్రారంభమవుతాయి.

ఖాట్మండూ, జనవరి 25:— అమెరికా శాంతిదళం డైరెక్టరు ఆర్. సార్జెంట్‌ష్రివర్ విన్న ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు. ఆయన ఇక్కడ నాలుగురోజులు వుంటారు.

ఆయన ఇక్కడకు వచ్చినవెంటనే నేపాల్ రాజా మహేంద్రను కలుసుకుని అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌నుంచి తీసుకువచ్చిన ఒక సందేశాన్ని అందచేశారు.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

సిమెంట్ రోడ్‌మీద హిమాయత్ నగరులో 175 చ. గ. భూమి అమ్మబడును. వివరములకు ముస్తఫా, 3—5—699, గోల్డెన్‌త్రెష్ హోల్డు లేను, హిమాయత్‌నగర్, హైదరాబాద్.

కావలెను

రికార్డు గుమాస్తా ఉద్యోగమునకు తే 3—2—1964 దిలోగా "సెక్రటరీ, మాన్సాస్, ఫోర్టు, విజయనగరం—2" నకు పూర్తివివరములతో దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము విద్యానుభవములపై నిర్ణయింపబడును.

మెషినరీ అమ్మకం

'బేర్స్ ఫోర్డ్' ఇంగ్లీషు తయారీ మోనోబ్లాకు డొమెస్టిక్ పంపుసెట్, మోడల్‌బి—20 సరసమైన ధరకు దొరకును. వ్రాయండి.

పోస్టుబాక్సు నెం. 1738, మద్రాసు—1.

A-1

టెండరు

నరసాయపాలెం పంచాయతి

భాపట్లతాలూకా నరసాయపాలెం పంచాయతీలో ఈ క్రింది పనిచేయుటకు సీల్డు టెండర్లు ది 4—2—64 సాయంత్రం 3 గంటలవరకు పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారికేగాని లేక వారిచే అనుమతించబడిన వారికేగాని టెండర్లు తీసుకొనబడును. అదే తేదీ 4 గంటలకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. ధరావత్తులేని టెండర్లు అంగీకరింపబడవు. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పనివివరము.

1. హరిజనవాడ లైబ్రేరి బిల్డింగు కట్టుటకు. ఎస్టిమేటుమొత్తం. రు. 5000—00 ధరావత్తు రు. 250—00

(సం) టి. రాజకుమార్, బి.ఏ. ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

టెండరు నోటీసులు

భీమవరం మునిసిపాలిటి

1963—64 వ సంవత్సరమునకు మున్సిపల్ సిబ్బందికి యూనిఫారం సప్లయిచేయు నిమిత్తము యీ క్రింది వివరించిన వివరములతో చీరలు, జాకెట్టుగుడ్డలు సప్లయిచేయుటకుగాను ది 31—1—'64 వ తేదీ సాయింకాలము గం. 4—0 ల వరకు సీలువేసిన టెండర్లు మున్సిపలు కమీషనరుగారిచే తీసుకొనబడును. టెండరు దాఖలుచేయువారు యీ మున్సిపల్ ట్రెజరీలో రు. 50— లు ధరావత్తు చెల్లించి టెండరు దాఖలుచేయవలెను.

1. 60×60 నెం. 7 గ. పొడవు, 45'' పన్నాగల పక్కారంగు నేతచీరలు. 158.
2. 60×60 నేత జాకెట్టుగుడ్డ (పన్నాతెలుపుతూ రేటుయివ్వవలెను). 158 గజములు.

సయ్యద్ హుస్సేన్.

ది. 24—1—'64. మున్సిపల్ కమీషనరు.

తిరుపతి మునిసిపాలిటి

రూ 70,070 లు కిమ్మత్తుగల, తారు రోడ్లు, సిమెంటు కాంక్రీటు రోడ్లు, మరియు కాలువలుకట్టు పనులకు సీల్డు టెండర్లు 3—2—'64 తేదీ సాయంత్రం 4 గం. వరకు మునిసిపల్ కమీషనరు గారికి ఇచ్చుకొనవచ్చును. సదరు వచ్చిన టెండర్లు ఆ రోజు సాయంత్రం 4—30 గం.లకు హాజరులోఉన్న టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ప్రతి టెండరు డాక్యుమెంటు ఖరీదు రూ. 2—సదరు డాక్యుమెంట్లు ఆఫీసు పనిచేయు వేళలందు మునిసిపల్ ఖజానాలో ఖరీదు చెల్లించి 1—2—'64 తేదీలోగా పొందవచ్చును.

ఇతర వివరములు టెండరు కండిషన్లు వివులముగా తెలియగోరువారు మునిసిపల్ ఇంజనీరు ఆఫీసులో ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. ఏ కారణము తెలుపకనే ఏ టెండరైనను త్రోసివేయుటకు కమీషనరు లేక కౌన్సిల్ వారికి అధికారము కలిగియున్నది.

ఎం. రామకృష్ణరావు, కమీషనర్ ఇన్‌చార్జి.

ప్రకటన

రూ. 116 బహుమానము

శుక్ల కేరళ జ్యోతిష్కుని అడ్రెసు కావలయును— వి. రాఘవయ్య. కంచెర్లపాలెం, తెనాలి తాలూకా.

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతి డాక్టర్ల రిజిస్ట్రేషన్‌కు హిందీలోగానీ, ఇంగ్లీషులో గాని వ్రాయండి.

Board of Homoeopathic Practitioners Punjab, Fazilka (Punjab)

పుస్తకములు

రైల్వే సర్వీసు కమీషన్ పేపర్లు జవాబులతో 1964 ముద్రణ. లెక్కలన్నియు మెట్రిక్ పద్ధతిలోనికి మార్చబడినవి. మూడు రూపాయలు పంపిన రిజిస్టర్డు పోస్టులో పంపెదము. స్వస్తిక్ బుక్ డిపో, రాజమండ్రి—2.

రేడియో

ట్రాన్సిస్టర్ రు. 68/— లకే

అన్ని ట్రాన్సిస్టర్లు గ్యారంటీగా జపాన్‌లో తయారు చెయ్యబడినవి. మీరు రోడ్డుమీద నడుస్తూ సంగీతం వినండి. పెద్ద రేడియోలాగ పలుకుతుంది. ఉచితమైన క్యాటలాగుకు ఇంగ్లీషులో వ్రాయండి: బాక్సు నం. 289, ఆంధ్రప్రభ, మద్రాసు—2.

అప్పులు

మేము తాకట్టు లేకుండా నెలసరి వాయిదాలలో తీర్చుదగునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయండి

CITIZEN TRADERS (A.P.), BOMBAY-54.

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్, గుంటూరు-4 పి. బి. నెం. 334.

సిమెంటు కాంక్రీటు ఫ్రేమ్డ్ (స్ట్రక్చరల్ బిల్డింగ్సులో అనుభవం గల కేంద్ర పి. డబ్ల్యు. డి. మరియు రాష్ట్రీయ పి.డబ్ల్యు.డి. లేక రాష్ట్రీయ హైవేసులిస్టులోని మేజరుకంట్రాక్టర్లవద్దనుంచి'' గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగు సొసైటి''వారిచే నిర్మింపబడియున్న గోడౌను—కం—ఆఫీసు బిల్డింగుపైన షుమారు రు 77,000 లు విలువ గలిగిన అంతస్తును కట్టుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. టెండరు ఫారములు ఈ సొసైటి పని చేయు వేళలందు 1-2-64 మొదలు 17-2-64 వరకు (సెలవు దినములు మినహా) అమ్మకం పన్నుతో సహా రు 15—30 నయాపైసలు చెల్లించి పొందవచ్చును. సదరు సొమ్ము ఎట్టి పరిస్థితులలోనైనను వాపసు యివ్వబడదు.

3. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్ సాల్‌వెన్సీ సర్టిఫికెట్ రు 5000 (అయిదువేల రూపాయలు) మా ఆఫీసులో ఎర్నెస్టుమనీక్రింద చెల్లించిన చలానాలతో టెండరు ఫారము పంపవలెను. టెండరు ఫారములు 17—2—64 సా. 2 గం. ల వరకు తీసుకొనబడును. ఆ తేదీ సాయంత్రము 4 గంటలకు సంఘప్రెసిడెంటుగారిచే తెరవబడును. సకాలములో చేరని టెండర్లు పరిగణింపబడవు. అందులకు సొసైటీ ఎంతమాత్రము బాధ్యతవహించదు. అంగీకరించుటకుగాని, నిరాకరించుటకుగాని సర్వహక్కులు ప్రెసిడెంటు గారు కలిగియున్నారు. ఒకరి టెండరు ఫారములు మరి ఒకరికి ట్రాన్స్‌ఫర్ చేయకూడదు.

4. ఆమోదింపబడిన టెండరరు అదనముగా రు 5000 (అయిదువేల రూపాయలు) క్యాష్ డిపాజిట్టు చెల్లించి అగ్రిమెంటును తెలియ పరిచిన వారములోగా వ్రాసి యివ్వవలెను.

అలా చేయుని యెడల మొదట చెల్లించిన ''ఎర్నెస్టుడిపాజిట్టు''ను కోలుపోవలసియుండును.

(Sd.) V. S. VENKATESWARLU, Business Manager.

గుంటూరుజిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్—గుంటూరు—4 పి. బి. నెం 334

నెర్విటాల్

నరముల బలహీనతకున్నూ, రక్త పోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.

8 ఔ సీసా 5—75 పోస్టేజి 1—75

ఇండియన్ మెడిసిన్ హౌస్, విజయవాడ-2.

టెండరు నోటీసు

1964—65 సం. ము నందు కడపజిల్లా ప్రభుత్వ కోళ్ల ఫారమునకు కావలసిన ఆహార పదార్థములు సరఫరా చేయుటకుగాను సీలువేసిన టెండర్లు కడపజిల్లా పశువైద్యశాఖాధికారి ఆఫీసునందు 25—2—64 సాయంత్రము 3 గం. లోపల అందజేయవలెను.

టెండరు షరతులు, ఆహార పదార్థముల వివరములు, టెండరుఫారములు సెట్టు ఒకటికి రూ. 5—10 చొ. న డబ్బు చెల్లించి పై ఆఫీసు నుండి పొందవచ్చును. టెండరు ఫారములు ఒకరి నుండి మరొకరికి మార్చుట, చెల్లనేరదు. చెల్లించిన డబ్బు వాపసు ఇవ్వబడదు.

జిల్లా పశువైద్య శాఖాధికారి, కడప.

Ad. 103/64-1

నోటిఫికేషన్

కృష్ణా జిల్లా, విజయవాడ టవున్, తాలూకా, "వేద విద్యాసంస్థ" అని వ్యవహరింపబడే ధర్మాదాయ నిర్వహణలో అవక తవకలు కలవని ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటుకు నివేదించబడినందువల్లనున్నూ దాని మేనేజిమెంటును తీసుకొనవలసిందని ట్రస్టీలు విజ్ఞప్తి చేయడం వల్లను,

సదరు ధర్మాదాయసంస్థ సక్రమంగా నిర్వహింపబడటంలేదని, ప్రభుత్వం అభిప్రాయపడుటకు తగిన కారణములున్నందువల్లనున్నూ,

సదరు ధర్మసంస్థ నిర్వహణ శ్రేయస్సుదృష్ట్యా 1951 ఆంధ్రప్రదేశ్(ఆంధ్రఏరియా)హిందూ మతాదాయ దేవాదాయముల ఆక్టు (ఆక్టు 19 ఆఫ్ 1951) నిబంధనలన్నింటినీ, దానిక్రింద చేయబడిన రూల్సును వర్తింపచేయుటం అవసరమని ప్రభుత్వం సంతృప్తిచెందినందువల్లనున్నూ,

సదరు చట్టం సెక్షను 3, సబ్‌సెక్షన్ (1) మూలంగా సంక్రమించిన అధికారం అనుసరించి పైన తెలిపిన ధర్మసంస్థకు పై చట్ట నిబంధనలను, దానిక్రింద చేయబడిన రూల్సును, వర్తింపచేయుటకు ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఉద్దేశించి ఉన్నందువల్లనున్నూ,

సదరు సబ్ సెక్షన్ (1) నిబంధనలక్రింద ఇందుమూలమున తెలియ పరుచునదేమనగా, సదరు ధర్మాదాయ సంస్థకు సదరు ఆక్టును దానిక్రింద చేయబడిన రూల్సును, వర్తింపజేసే నిమిత్తం ఉద్దేశించిన నోటిఫికేషన్ ఎందుకు జారీచేయకూడదో, సదరు ధర్మాదాయ సంస్థలో ఆసక్తిగల వ్యక్తులు ఈ నోటిఫికేషన్ తేదీనుంచి 2 నెలలలో కారణములు తెలుపవలసినది.

సదరు తేదీలోగా హైదరాబాద్, హిందూ (ఎండోమెంట్సు) డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ రెండవ సెక్రటరీకి చేరు విజ్ఞప్తులు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుచే సక్రమంగా పరిశీలింపబడును.

Ad. 110/64-1

ఆంధ్రప్రదేశ్ జైళ్ళ డిపార్టుమెంటు

టెండరు నోటీసు

ఈ క్రింద సుదహరింపబడిన జైళ్ళకు ది. 1—4—1964 నుండి 31—3—65 వరకు ఆహార పదార్థములు యితర కిరాణా సరుకులు సప్లయి చేయుటకు సీలువేయబడిన టెండర్లు, సదరు జైళ్ళకు ఎదురుగా వ్రాయబడిన తేదీలలోగా అంగీకరింపబడును.

వ. నెం.	జైలు పేరు	టెండరు అంగీకరించుటకు ఆఖరు తేదీ
1.	సెంట్రల్ జైలు, రాజమండ్రి	25—2—1964
2.	ప్రిజనర్స్ ఓపెన్ ఎయిర్ వర్కుక్యాంపు, బాధోలు, నల్గొండజిల్లా	26—2—1964
3.	జిల్లా జైలు, మహబూబ్‌నగర్	26—2—1964
4.	జిల్లా జైలు, సంగారెడ్డి	26—2—1964
5.	సెంట్రల్ జైలు, వరంగల్లు	28—2—1964
6.	గ్రేడ్ 2 సబ్‌జైలు గుంటూరు	26—2—1964
7.	జూనియర్ సర్టిఫైడు స్కూలు, (బాలురు), ఏలూరు	26—2—1964
8.	స్పెషల్ సబ్‌జైల్, నెల్లూరు.	26—2—1964
9.	జిల్లా జైలు, కరీంనగర్	28—2—1964
10.	జిల్లా జెయిల్, నల్గొండ	26—2—1964
11.	సెంట్రల్‌జైలు హైదరాబాద్, జిల్లా జైలు, సికింద్రాబాద్, జూనియర్ మరియు సీనియర్ సర్టిఫైడు స్కూళ్ళు (బాలురు) హైదరాబాద్, బాలికల సర్టిఫైడు స్కూలు, బాలికల రిమాండు హోము మరియు బాలుర ఆఫ్టర్‌కేర్ హోము, హైదరాబాద్	29—2—1964
12	సెంట్రల్ జెయిలు విశాఖపట్టణము, బోర్స్టల్ స్కూలు విశాఖపట్టణము	29—2—1964
13.	జిల్లా జైలు, నిజామాబాదు,	26—2—1964
14.	రిమాన్డ్ హోము, విజయవాడ	26—2—1964

(పై తేదీలు మాన్యుఫాక్చరీ సెక్షనులకుకూడా అన్వయించును)

2. హైదరాబాదు, సికింద్రాబాదులలోని అన్ని జైళ్ళకు, సంస్థలకు, సరుకులు సప్లయి చేయుటకు హైదరాబాదు సెంట్రలుజైలు సూపరింటెండెంటువారు కామన్ టెండర్లు అంగీకరించెదరు.

3. సెంట్రలు జైలు విశాఖపట్టణము, బోర్స్టల్‌స్కూలు విశాఖపట్టణము రెండింటికి విశాఖపట్టణము సెంట్రలుజైలు సూపరింటెండెంటువారు కామన్ టెండర్లు అంగీకరించెదరు.

4. పూర్తి వివరములు సదరు జైలు సూపరింటెండెంట్లకు వ్రాసుకొని పొందవలయును.

యస్. యం. హస్సన్,

ఆంధ్రప్రదేశ్ జైళ్ళ ఇన్‌స్పెక్టరు జనరల్ హైదరాబాద్.

Ad. 64/64-1.

దేశ సమైక్యతా పరిరక్షణకు దృఢదీక్ష

రిపబ్లిక్ దినోత్సవం పెరేడ్‌వద్ద సైనికవందనం స్వీకరిస్తూ ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ఉద్బోధ

హైదరాబాదు, జనవరి 27:— **ప్రజలు స్వల్పవిభేదాలను విస్మరించి, దేశసమైక్యతా పరిరక్షణకు, కృషి కావించడం అత్యంత అవసరమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి నిన్న ఇక్కడ రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన పెరేడ్‌లో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.**

దేశ ఐక్యతకు భంగం కలగజేసే యత్నాలను ప్రభుత్వం సహించబోదని కూడా ముఖ్యమంత్రి హెచ్చరించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో విభేదాలు ఏవైనా ఉత్పన్నమవుతే వాటిని ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారానే పరిష్కరించుకోవాలని ప్రజలు పట్ట విరుద్ధంగా ప్రవర్తించడం సమస్యల పరిష్కారానికి మార్గంకాదని, ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి చైనా దురాక్రమణనుగురించి ప్రస్తావించి, చైనా దండయాత్ర ప్రమాదం పూర్తిగా తొలగిపోయినట్టు భావించరాదని, ఈ సమయంలో దేశ ఐక్యతా పరిరక్షణ అత్యంత అవశ్యకమని అన్నారు. దేశ శాంతి భద్రతలకు హానికరమైన ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులు మన శత్రువుకు మాత్రమే తోడ్పడతాయని, అట్టి ధోరణులను ప్రభుత్వం సహించబోదని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు.

చైనా మన దేశంపై తిరిగి దండయాత్ర చేసే ప్రమాదం ఇంకా తొలగిపోలేదని, ఎప్పటికప్పుడు మనం శత్రువులను ఒక కంట కనిపెట్టి ఉండడం అవసరమని ముఖ్యమంత్రి హెచ్చరించారు. భారత భూభాగానికి చెందిన అనేకవేల చదరపుమైళ్ళు ఇప్పటికీ శత్రు హస్తగతమై ఉన్నదని, ఒకనాటికి ఈ ఆక్రమిత భూభాగాన్ని యావత్తూ మనం పునరాక్రమించుకో గలమని ఆయన అన్నారు. ఇండియా మిత్రదేశాలనుండి సహాయాన్ని స్వీకరిస్తూ ఉన్నప్పటికీ, తన కాళ్లపై తను నిలబడగల శక్తిని చేకూర్చడం అవసరమని ఆయన అన్నారు. దేశ స్వాతంత్ర్య పరిరక్షణకు సర్వసన్నద్ధంగా ఉన్న భారతసేనలకు ప్రజల అండదండలు అవసరమని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

శ్రీ నెహ్రూ ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురి అయినారని అంటూ, ఆయన త్వరగా ఆరోగ్యాన్ని తిరిగి కోలుకొంటున్నందుకు ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని త్వరగా పూర్ణారోగ్యాన్ని పొంది, భవిష్యత్తులో చాలా కాలం వరకు దేశనాయకత్వాన్ని కొనసాగించ గలరని ముఖ్యమంత్రి తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

నిన్న ఇక్కడ, రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన సైనిక విన్యాసోత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరిగినవి. సైన్యం, విమానదళం, పోలీసు, యన్. సి. సి. తదితర శాఖలకు చెందిన దళాలు పెరేడ్‌లో పాల్గొన్నవి.

వేలాదిమంది ప్రజలు, స్త్రీలు, పురుషులు, బాల బాలికలు సైనిక విన్యాసాన్ని ఉత్సాహంతో తిలకించారు.

పెరేడ్‌కు ముందు, ముఖ్యమంత్రి సైనిక వందనాన్ని స్వీకరించారు.

'మార్చ్‌పాస్ట్'తో సైనిక విన్యాసం పరిసమాప్తమైంది.

రాష్ట్ర రాజధానిలో రిపబ్లిక్ వేడుకలు

హైదరాబాద్, జనవరి 27:— ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నిన్న రిపబ్లిక్ దినోత్సవసందర్భంగా, ఇక్కడగాంధీభవనంలో జాతీయ పతాకాన్నిఎగురవేశారు. ఆంధ్రప్రదేశ్‌కమ్యూనిస్టుపార్టీ కార్యాలయములో జరిగిన రిపబ్లిక్ దినోత్సవంలో, శాసనమండలి సభ్యుడు శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి జాతీయ పతాకారోహణం చేశారు.

నగర కాంగ్రెసు కమిటీ కార్యాలయంలో, కమిటీ అధ్యక్షుడు శ్రీరామ్‌దేవ్ జాతీయపతాకాన్ని ఎగుర వేశారు. దేశంలో మతసామరస్యాన్ని కాపాడడానికి నాయకులు కృషిచేయాలని ఆయన ఉద్బోధించారు.

మలక్‌పేట,వెంచల్‌గూడలలో నగరకాంగ్రెస్ కమిటి మాజీఅధ్యక్షుడు శ్రీనరసింగరావుప్రసాద్ జైస్వాల్ జాతీయ పతాకావిష్కరణంచేశారు.

ఉస్మానియా యూనివర్శిటీ కళాశాలలభవనాలన్నింటిపైన నిన్న జాతీయ పతాకాలు కన్నుల పండుగగా రెపరెప లాడినవి.

ఆర్ట్సు కాలేజీవారు జరుపుకున్న రిపబ్లిక్ దినోత్సవంలో ఉస్మానియా యూనివర్శిటీవైస్ చాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి, జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. వివిధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, యూనివర్శిటీ రిజిస్ట్రార్ శ్రీ బి. పి. ఆర్. విఠల్ ప్రభృతులు ఉత్సవానికి హాజరైనారు.

వైస్ చాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి ఈ సందర్భంలో మాట్లాడుతూ, విద్యార్థులు వైజ్ఞానికంగా అభివృద్ధి చెందడం అత్యంత అవసరమని, దేశనాయకత్వ బాధ్యతలను స్వీకరించడానికి తగినట్టుగా వారు తమ జీవితాలను మలచుకోవాలని ఉద్బోధించారు.

విద్యార్థి నాయకులలో ముఖ్యులైనవారు కూడా సభలో ప్రసంగించారు.

భారతీయ దళితజాతుల సంఘంప్రధానకార్యదర్శి శ్రీ అర్జున్‌కుమార్‌తమ సంఘం కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

ఐ. ఎన్. టి. యు. సి. కార్యాలయంలో, కార్మిక నాయకుడు శ్రీ జి. సంజీవరెడ్డిజాతీయ పతాకారోహణచేశారు. వివిధ రంగాలలో ఉత్పత్తిని పెంపొందించడానికి కార్మికులు కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు.

నగర మేయర్ శ్రీ బన్సీలాల్‌గుప్తా, కార్పొరేషన్‌కార్యాలయంపై జాతీయ పతాకాన్నిఎగురవేశారు. కార్పొరేషన్ కమిషనర్ శ్రీ అజిత్ సింగ్, వైద్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రామచంద్రన్, అడిషనల్ కమిషనర్ శ్రీ ధర్మరాజ మమ్మల్ పతాకావిష్కరణోత్సవానికిహాజరైనారు.

చౌక ధరలకు మందులు విక్రయించే రెండు కొత్త డిపోలకు కూడా రిపబ్లిక్ సందర్భంలో ప్రారంభోత్సవం జరిగినది.

భారత, పాకిస్తాన్‌లలో మత సామరస్య సాధనకు కృషి

ఉన్నతస్థాయిలో చర్చలు జరుగుతున్నటు తూర్పుపాకిస్తాన్ గవర్నర్ ప్రకటన

ఢాకా, జనవరి 25:— భారత, పాకిస్తాన్‌లలో శాంతియుత వాతావరణాన్ని సృష్టించే నిమిత్తం ఒక పరిష్కారమార్గాన్ని కనుగొనడానికి భారత — పాకిస్తాన్‌ల మధ్య ఉన్నత స్థాయిలో సంభాషణలు కొనసాగుతున్నవని తూర్పు పాకిస్తాన్ గవర్నర్ శ్రీ ఎ. బి. ఖాన్ నిన్న జెస్సోర్‌లో మాట్లాడుతూ తెలియజేశారు.

ఈ ముఖ్యమైన సమస్యకు ఏదో ఒక పరిష్కారమార్గం కనుగొనడం చాలా అవసరమని, మైనారిటీ సమస్య పరిష్కారం కానిచో అది భారత, పాకిస్తాన్‌లు రెంటికీ ఆత్మహత్యా సదృశమే కాగలదని ఆయన వివరించారు.

మైనారిటీల విషయంలో ఉభయ దేశాల మధ్య ఏర్పడిన వివాదాలు భారత, పాకిస్తాన్‌లు రెంటికీ అపరిమితమైన హాని కలిగించగలవని తూర్పు పాకిస్తాన్ గవర్నర్ పేర్కొన్నారు.

అస్సాం త్రిపురలనుండి ముస్లిం ప్రజలను పంపివేయడంపై ఇప్పుడు ఇండియా, పాకిస్తాన్‌లు పరస్పరం అభిప్రాయాలను వెల్లడించుకుంటూపరిష్కారమార్గాన్నియోచించడం జరుగుతున్నదని ఈ కృషి సఫలం కాగలదనే తాము ఎంతో ఆశిస్తున్నామని ఆయన తెలియజేశారు.

సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి

ఉరూకవిగోష్ఠిలో శ్రీ శాస్త్రి సూచన

న్యూఢిల్లీ, జనవరి 25:— "రిపబ్లిక్ దినోత్సవంనాడు యుతోధిక ధైర్యంతో, స్థిరనిశ్చయంతో దేశాన్ని యెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రజలు శపథం తీసుకోవా"లని పోర్టుఫోలియోలేని కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న ఎర్రకోటలో రిపబ్లిక్‌దినోత్సవ సందర్భంగా ఏర్పాటైన ఉర్దూ కవిగోష్ఠిలో ప్రసంగిస్తూ అన్నారు. ఈ సమావేశానికి దేశంలోని వివిధ రాష్ట్రాలనుండి సుమారు 50 మంది ఉర్దూకవులు విచ్చేశారు.

తూర్పుపాకిస్తాన్, కలకత్తాలలోని మత కల్లోలాలను గురించి ముచ్చటిస్తూ శ్రీశాస్త్రి యిలా అన్నారు: "భారతదేశం ఉభయదేశాల మధ్య శాంతి సౌహార్ద వాతావరణాన్ని సృష్టించడానికి చేసే ప్రయత్నాలన్నీ పాకిస్తాన్ విపరీత ధోరణివల్ల బూడిదలో పోసిన పన్నీరై పోతున్నవి. కాని భారత ప్రభుత్వంమాత్రం తన సౌహార్ద పూర్వక విధానానికి స్వస్తిచెప్పదు. ఉభయ దేశాలమధ్య, ప్రజల మధ్య స్నేహబాంధవ్యాలను పెంపొందించడంలో కవులు చేయగలిగింది చాలా ఉన్నది. రిపబ్లిక్‌అన్నా, ప్రజాస్వామ్యమన్నా ఒక జీవితవిధానానికి సంకేతంగా వెలసిన పదాలు కాని కేవలం ప్రచారనినాదాలు కాదు. ప్రజాసహకారంలేనిదే పార్లమెంటు కాని, శాసనాలుకాని దేశంలో రిపబ్లిక్‌ను నెలకొల్పలేవు.

"దేశంలోని అన్నిభాషల అభివృద్ధిని తాను ఎంతవరకు కోరుతున్నానని ప్రతిమనిషి కామనిషి ఆత్మపరిశోధన చేసుకోవాలి. ప్రజలు శక్తిమంతము మధురమునైన ఉర్దూభాషను అభ్యసించి, అందువల్ల ప్రయోజనంపొందాలి" అని శ్రీశాస్త్రి తమ ప్రసంగంలో వివరించారు.

ఈ కవితాగోష్ఠిని ఆలీఘర్ విశ్వవిద్యాలయ మాజీ ఉర్దూశాఖా ప్రధానాచార్యుడు శ్రీ రషీద్ అహమ్మద్ సిద్దిక్ ప్రారంభించారు.

'జాంజిబార్‌లో బ్రిటన్ జోక్యం సహించడం కల్ల'

సాయుధ దురాక్రమణయత్నాలు తీవ్రపరిణామాలకు దారితీయగలదని మాస్కో విదేశాంగశాఖ హెచ్చరిక

లండన్, జనవరి 27:— జాంజిబార్ నూతన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏవైనా బల ప్రయోగ చర్యలకు బ్రిటన్ తలపడినపక్షంలో అటి చర్యలను సహించబోమని రష్యా నిన్న హెచ్చరించినది.

ఇది ఇలా వుండగా, సైనిక తిరుగు బాటు యత్నాలను అణచి వేయడానికి బ్రిటన్ సిస్సు సత్వర చర్యలు సైకొన్న ఫలితంగా, కీన్యా, ఉగాండా, టాంగన్యికాలలో తిరిగి ప్రశాంతి నెలకొన్నది.

బ్రిటిష్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్‌హ్యూమ్ ఒక టెలివిజన్ గోష్ఠిలో విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, తూర్పుఆఫ్రికన్ రాజ్యాలలో చెలరేగిన ఈ కల్లోలాలకు ముఖ్యకారకులు కమ్యూనిస్టులేనని ఊహించవలసివుంటుందని అన్నారు.

బ్రిటిష్ ప్రధాని చేసిన ప్రకటనపై విధంగా ఉండగా, మాస్కోనుండి బ్రిటన్‌ను హెచ్చరిస్తూ మరొక ప్రకటన వెలువడింది.

జాంజిబార్ నూతన పరిపాలనకు హానికరమైన బలప్రయోగచర్యలకు తలపడిన పక్షంలో తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసివుంటుందని రష్యా విదేశాంగశాఖ బ్రిటన్‌ను హెచ్చరించింది.

జాంజిబార్ ప్రాంతంలో బ్రిటిష్ సేనలను అప్రమత్తం కావించినట్లు వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ, జాంజిబార్‌లో బ్రిటిష్‌వారి సంఖ్య వ్రేళ్ళమీద లెక్కపెట్టవచ్చునని, వీరి భద్రతను కాపాడుతున్నాననే సాకుతో సార్వభౌమ ప్రతిపత్తిగల ఒక ఆఫ్రికన్ రాజ్యంపై సాయుధ దండయాత్ర సాగించడానికి బ్రిటన్ తలపడిందని మాస్కో విదేశాంగశాఖ పేర్కొన్నది.

ప్రతి పట్టణంలో నాటకశాల, శిక్షణకేంద్రం

అవసరమని శ్రీ కనకలింగేశ్వరరావు సూచన

గుంటూరు, జనవరి 22.— ఆంధ్రవిజ్ఞాన లలితకళాపరిషత్ ఆధ్వర్యాన 19 వ తేదీన శ్రీ ఏకాదండయ్యపంతులుహాలులో "విజయదుర్గా నాట్యమండలి" (విజయవాడ) "మైరావణ" నాటకం ప్రదర్శించింది. పట్టణంలోని కళాప్రియులు, కళాకారులు అనేకులు ప్రదర్శనం తిలకించారు. ప్రదర్శన ప్రారంభంలో పరిషత్ కార్యదర్శి శ్రీ మందపాటి రామలింగేశ్వరరావు సదస్యులకుస్వాగతంచెబుతూ పరిషత్తుకు అనేక రీతుల తోడ్పడుతున్న దాతలకు తమ కృతజ్ఞత చెప్పారు.

శ్రీ బందా కనకలింగేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. ఆయన ఆంధ్ర నాటకరంగం ఆనాటికానాటికి దిగజారిపోవటానికి కళాప్రియులైన నటులు ఆర్థికస్తోమతులేక, సరియైన పోషణలేక కేవలం వ్యాపారదృష్టితో నాలుకలు జాచుకొనివున్న కంట్రాక్టర్లకు బానిసలుకావడం సమాజాలలో ఐకమత్యం, సుశిక్షణ లేకపోవడం కారణా లన్నారు. ప్రతి పట్టణంలో సర్వాంగ శోభితమైన ఒక నాటకశాల, నాటక శిక్షణ కేంద్రం చాలా అవసరమన్నారు. పరిషత్ కృషిని అభినందిస్తూ నాటకశాల నిర్మాణంవిషయంలో, నాట విద్యాలయంవిషయంలో పురప్రముఖులెల్లర ఉచితరీతిన తోడ్పడవలసినదిగా విజ్ఞప్తిచేశారు. శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ ప్రసంగించారు.

పరిషత్‌వారు శ్రీ వేమవరపు శ్రీధరరావు, సి రామమోహనరావు, బండికోటేశ్వరరావు గారలను పుష్పమాలలతో సన్మానించారు.

పరిషత్‌సభ్యులు శ్రీ తాడికొండ కోటేశ్వరరావు, అన్నాలింగయ్య 300 — చొప్పున శాశ్వత సభ్యత్వ విరాళములు నొసంగిరి. పరిషత్ కార్యదర్శి వందన సమర్పణ గావించారు.

రష్యాకు వెడుతున్న ఆంధ్ర ఇంజినీరింగ్ లెక్చరర్

బొబ్బిలి, జనవరి 24:— ఆంధ్ర విశ్వవిద్యాలయపు ఇంజనీరింగు కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న శ్రీ వి. బంగారేశ్వరశర్మ(బి. ఇ.) ను కేంద్ర విజ్ఞాన వ్యవహారాల మంత్రిత్వశాఖవారు వంతెనల నిర్మాణములో పరిశోధన చేయడానికి రష్యన్ స్కాలర్‌షిప్పు ఇచ్చి పంపుతున్నారు.

భారతదేశంనుంచి పంపబోతున్న ముగ్గురిలో వీరు ఒకరు. వీరు ప్రస్తుతం టాష్కెంట్‌లో రష్యన్‌భాషను నేర్చుకొనుటకు వెళ్ళారు. అచట నుండి మాస్కో వెడతారు. (మ. వి)

కందిమల్లయ్యపల్లె మఠంలో మహాశివరాత్రి కళ్యాణోత్సవాలు

ఆనందాశ్రయం, జనవరి 23:— కందిమల్లయ్యపల్లె మఠం ఏజంటు శ్రీ బండికట్ల కోటేశ్వరరావు ఇలా వ్రాస్తున్నారు.

"జగద్గురు శ్రీ విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారికి ఫిబ్రవరి 10 వ తేదీనుంచి 14 వ తేదీ వరకు మహాశివరాత్రి కళ్యాణోత్సవములు జరుగును. ప్రతి దినము హరికథలు, ఉత్సవాలు, వేదాంతోపన్యాసాలు, విజ్ఞాన వినోద కాలక్షేపములు జరుగుతవి.

విశాఖపట్టణ ప్రాంతీయులు, విజయవాడ మార్గమున గిద్దలూరు రైల్వేస్టేషనులో దిగి, బస్సులో మఠం చేరవచ్చును.

హైదరాబాదు ప్రాంతీయులు కర్నూలు రైల్వే స్టేషనులో దిగి మఠం చేరవచ్చును.

మద్రాసు, తిరుచ్చి ప్రాంతీయులు కడప రైల్వే స్టేషనులో దిగి, బస్సులో మఠం చేరవచ్చును.

బెంగుళూరు ప్రాంతీయులు కడప, ఎర్రగుంట్ల రైల్వేస్టేషనులో దిగి మైదుకూరు మార్గమున బస్సులో మఠం చేరవచ్చును.

'విద్యార్థుల అవిధేయత సమస్య కాదు'

సమాజంలో క్రమశిక్షణ ముఖ్యమని వివరణ

ఏలూరు, జనవరి 24:— "విద్యార్థుల అవిధేయతను, క్రమశిక్షణారాహిత్యాన్ని కొంతకాలంగా గొంతులు కొండంతలు చేయడం జరుగుతున్నది. ఇదెంతమాత్రం న్యాయంకాదు. అవిధేయత, క్రమశిక్షణారాహిత్యం విద్యార్థులకు మాత్రమే పరిమితమై లేవు" అని పశ్చిమగోదావరి జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ యం. వి. రమణారెడ్డి యిక్కడ వక్కాణించారు.

గతమంగళవారం యిక్కడ రోటరీక్లబ్‌లో జరిగిన వక్తృత్వపోటీలకు జడ్జిగా వ్యవహరించిన సందర్భంలో శ్రీ రమణారెడ్డి పైని పేర్కొన్న అభిప్రాయం ప్రకటించారు.

వక్తృత్వ పోటీలు కాలేజీ విద్యార్థులకుఏర్పాటు చెయ్యబడినవి.

శ్రీ రమణారెడ్డి విద్యార్థుల వక్తృత్వపటిమను ప్రశంసించారు. సమాజజీవితంలో క్రమశిక్షణ వుంటే విద్యార్థుల అవిధేయత పెద్దసమస్య కాదన్నారు.

సెయింట్‌థెరీసా కాలేజీ విద్యార్థిని కుమారి యం. మీనాక్షికి మొదటిబహుమతి వచ్చింది భీమవరం కాలేజీవిద్యార్థి ఆర్.వ్యాఘేశ్వరరావుకు రెండవబహుమతి వచ్చింది పి. ఆర్. ఆర్. కాలేజీ విద్యార్థి యం. యస్. చౌదరికి మూడవ బహుమతి వచ్చింది.

శ్రీమతి వెంకటరమణారెడ్డి బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ యం. సీతారామయ్య వందన సమర్పణ చేశారు.

గుల్బర్గాలో ప్రాంతీయ మ్యూజియం

గుల్బర్గా, జనవరి 25:— ప్రాంతీయ మ్యూజియ మొకదానిని ఇక్కడ నెలకొల్పడానికిగాను రాష్ట్రప్రభుత్వం రు. 22 వేలను మంజూరు చేసిందని రాష్ట్రపురాతత్వశాఖకు చెందిన శ్రీ ముజాబార్ నేడిక్కడ తెలియజేశారు.

హైదరాబాద్—కర్ణాటక ప్రాంతానికిచెందిన మూడు జిల్లాలకు సంబంధించిన సాంస్కృతిక విద్యాసాంఘిక సంబంధమైన వస్తువులను ఇక్కడ ప్రదర్శిస్తారు.

యువ శాస్త్రజ్ఞుల సేవ దేశానికి అవసరం

ఢిల్లీ సమావేశంలో శ్రీ చాగ్లా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 24:— విదేశాలలో పనిచేస్తున్న మన యువ శాస్త్రజ్ఞులను భారతదేశంలో కృషికొనసాగించేటట్లు చేయడం అవసరమని కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా నేడిచ్చట జాతీయ ప్రయోజనాల డైరెక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో మదుపు పెట్టడం అవసరమని, అందువల్ల జాతీయ పునర్నిర్మాణం త్వరితగతిని ముందంజ వేయగలదని ఆయన వక్కాణించారు.

జాతీయ పునర్నిర్మాణ శాఖాభివృద్ధికి విదేశాలలోవున్న మన యువశాస్త్రజ్ఞులు తమ మాతృదేశంలో పరిశోధనలు కావించడానికి ఆకర్షించడం అత్యంత ప్రధానమని ఆయన పేర్కొన్నారు.

సీనియారిటీ మున్నగు సమస్యలు అడ్డురాకుండా పరిశోధనలకు అవకాశాలను కలిగించవలసి ఉంటుందని, ఇట్టి సదుపాయాలు ఉన్నప్పుడు విదేశాలలోపనిచేస్తున్నమనయువకులు భారతదేశంలో పరిశోధనలు కావించడానికి ఉత్సాహం చూపగలరని ఆయన అన్నారు.

శాస్త్రజ్ఞులను ప్రమోటు చేయడంలో వారి సీనియారిటీని కాక, వారి ప్రతిభా వ్యుత్పత్తులను మాత్రమే పరిగణనలోనికి తీసుకోవాలని ఆయన స్పష్టీకరించారు.

పరిశోధనాలయాలు, పరిశ్రమలు సహకరించుకొని దేశీయ వస్తువులను ఉత్పత్తి చేయాలని ఆయన సలహా యిచ్చారు.

అంతకు ముందు శాస్త్ర పరిశోధనమండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ హుస్సేన్ జహీర్ ప్రసంగిస్తూ, లేబరేటరీలలోని పరిశోధనా ఫలితాలను పరిశ్రమలు చక్కగా వినియోగించుకుంటున్నవని తెలియజేశారు.

నెహ్రూపై సింహళ సెనేట్ సభ్యుని విమర్శపట్ల నిరసన

కొలంబో, జనవరి 24:— సింహళం సెనేటులో ప్రముఖ సభ్యుడు శ్రీ పి. డి. యస్. సిరివర్ధనే గత మంగళవారంనాడు సెనేట్‌లో ప్రసంగిస్తూ భారత ప్రధాని నెహ్రూను విమర్శించినందుకు సెనేట్‌లో పలువురుసభ్యులు తమ అసమ్మతిని తెలియజేశారు.

శ్రీ సిరివర్ధనే వైఖరిని పలువురు సెనేట్ సభ్యులు విమర్శించారుకాని ఆసమయంలో ఆయన హాజరుకాలేదు.

శ్రీ నెహ్రూ ఆవేశపూరితుడని ఇంకా ఏవేవో శ్రీ సిరివర్ధనే తమ ప్రసంగంలో ఆయనను విమర్శించారని,ఇది ఎంతమాత్రం సబబుకాదని సెనేటర్ యస్. నదేశన్ పేర్కొన్నారు.

సభా నాయకుడు శ్రీ ఎ. పి. జయసూర్య మాట్లాడుతూ శ్రీ సిరివర్ధనే వెలిబుచ్చిన అభిప్రాయాలు ఆయన స్వంత అభిప్రాయాలేకాని ప్రభుత్వదృక్పథంకాదని అన్నారు.

జాతీయ పురోభివృద్ధి సాధనలో రచయితల బాధ్యతలు

అతి ప్రధానమైనవని శ్రీ బూర్గుల అభిభాషణ

హైదరాబాద్, జనవరి 25:— జాతీయసమైక్య సాధనకు సోషలిజం, సెక్యులరిజం లక్ష్యాల సాధనకు రచయితలూ, మేధావులూ కృషి కావించాలని డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్య పోరాటంలో రచయితలు నిర్వహించిన పాత్ర ప్రశంసనీయమైనదని ఆయన అన్నారు. భారతీయరచయితలజాతీయ మండలి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాలు

డిబేటింగ్ కాంపిటిషన్‌లో విజేతలు

హైదరాబాద్, జనవరి 25:— అంతర్విశ్వవిద్యాలయాల యువజనోత్సవాల సందర్భంగా నిన్న ఇక్కడ జరిగిన చర్చల పోటీలో (డిబేటింగ్ కాంపిటిషన్) ఉస్మానియా విశ్వవిద్యాలయానికి మొదటి బహుమతి వచ్చింది. వర్గ చర్చలలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి మొదటి బహుమతి వచ్చింది.

చర్చకు నిర్ణయించిన అంశం: "భారతదేశంలో ప్రజాస్వామ్యం విఫలమైనదని ఈ సభ అభిప్రాయం". ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రెండవ బహుమతి వచ్చింది. ఉస్మానియా ఆర్ట్సు కాలేజీ విద్యార్థిని కుమారి డి. మనోరేఖరావు, ఉస్మానియా ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థి శ్రీ ఆర్. శేషాద్రి "టెంప్రైజ్", వ్యక్తి బహుమతులు సంపాదించుకోగలిగారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థి శ్రీ ఆర్. కృష్ణన్‌కు రెండవ బహుమతి వచ్చింది. వర్గ చర్చలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రెండవ బహుమతి వచ్చింది. నిర్ణయించిన అంశం: "జాతీయ భాషగా ఆంగ్లం."

కుమారి జయశ్రీ నృత్యప్రదర్శన

హైదరాబాద్, జనవరి 25:— ఆంధ్రప్రదేశ్ అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవాల సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థిని కుమారి సి. జయశ్రీ నిన్నరాత్రి కూచిపూడిబాణీలో నృత్యప్రదర్శన జరిగింది. ఈమె నృత్యం ప్రేక్షకులను రంజింప జేసింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఔత్సాహికబృందం "శాన్ ఈజ్ ది బెస్ట్ డాక్టర్" అనే ఆంగ్ల నాటకాన్ని చక్కగా ప్రదర్శించారు.

శశికాంత్ ఆప్టే గానం, శ్యామసుందర్ బాపీ నాద్యం సభికులను ఆనందింప జేశాయి.

మద్రాసు ఆటో సర్వీస్‌వారు లభింపజేస్తారు

క్లెవైట్

ఇంజన్ బేరింగులు బుషింగులు థ్రస్ట్ వాషరులు;

క్లెవైట్ బేరింగులు అసలైన పరికరాలతో తులతూగుతూ కాల దారుల సంతృప్తికి గారంటీ విస్తాయి. అరిగిపోయిన ఇంజన్ బేరింగులను ఉపయోగించడంవల్ల అధికంగా ఫ్యూయల్ ఖర్చు, ఇంజన్‌లో కష్టాలు, ఎక్సాస్ట్ పొగ, ఇంజను అధికంగా వేడెక్కిపోవడము, తిరుగుడులో మందకొడితనము మొదలైనవి సంభవిస్తాయి. క్లెవైట్ పరికరాలను ఉపయోగించి దీర్ఘకాలం మన్నిక కార్య నైపుణ్యంతోపాటు పొదుపునుకూడా పొందండి.



తయారుచేయువారు: బైమెటల్ బేరింగ్ లిమిటెడ్, మద్రాసు.

మద్రాసు, ఆంధ్రా, కేరళ మరియు మైసూరు రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు:

మద్రాస్ ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు — బెంగుళూరు

ఇప్పుడు

స్కైయ్‌టోన్

కేబిల్సుకు, వైర్లకు



సర్టిఫికేషన్ మార్కు

IS: 434 —రబ్బరు ఇన్సులేటెడ్ కేబిల్సు మరియు

IS: 694-P.V.C. ఇన్సులేటెడ్ కేబిల్సు......అనగా మూడవ పార్టీచే నాణ్యత గ్యారంటీ చేయబడింది.

స్కైయ్‌టోన్ ఎలెక్ట్రికల్స్ (ఇండియా)

2655, సాదర్ తానారోడ్డు, ఢిల్లీ-6.

Grams: 'SKYTONECO'

Phone: 228770

PRATAP-SE 64

ఉద్దేశించిన మూలధనము జారీచేయుటకు ఇది ప్రకటన మాత్రమే. ప్రాస్పెక్టస్ కాదు. ఆసక్తిగలవారు ప్రాస్పెక్టస్ కాపీకొరకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

యెమ్మిగనూరు స్పిన్నింగు మిల్సు లిమిటెడ్

(ఇండియాలో స్థాపింపబడినది) రిజిస్టర్డు ఆఫీసు:

డోర్ నెం. 326/1, యెమ్మిగనూరు పి. ఒ. (కర్నూలుజిల్లా, ఆంధ్రప్రదేశ్)

చందాల జాబితా 6—2—64 తేదీన బ్యాంకింగ్ పనివేళల ప్రారంభమున తెరవబడి, 14—2—64 తేదీ బ్యాంకింగు వేళల ముగింపు సమయముసగాని, ప్రజలకు జారీచేయ దలచిన దిగువ మొత్తమునకు రమారమి చందాలు చేరినచో డైరెక్టర్ల యిష్టానుసారము యీలోపుగాగాని, ఎటులైనను, 10—2—64 తేదీ బ్యాంకింగు వేళల ముగింపు సమయమునకు ముందు కాకుండ నిలిపివేయబడును.

అవకాశములు, ఉద్దేశించిన కార్యకలాపములు

స్టేటులో కొత్తగా టెక్స్‌టైల్ పరిశ్రమలు స్థాపించే నిమిత్తం మూడవ పంచవర్ష ప్రణాళికక్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకు కేంద్ర ప్రభుత్వం 2.5 లక్షల కదుళ్లను మంజూరుచేసింది. నూలు వడకటానికి కంపెనీకి 22—5—62 తేదీ నం. ఎల్ 23 (1) 364/62— టెక్స్ (బి) క్రింద 12,000 కదుళ్లకు ఇండస్ట్రియల్ లైసెన్సు మంజూరు చేయబడింది.

కంపెనీ 13—7—62 తేదీన స్థాపింపబడి, మీడియం కౌంట్సులో ప్రతి నూలు వడికే నిమిత్తం 12,000 కదుళ్ల ఇన్‌స్టాల్డ్ కెపాసిటీతో ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, యెమ్మిగనూరులో ఒక కాటన్ స్పిన్నింగ్‌మిల్ స్థాపించుటకు పూనుకున్నది.

యెమ్మిగనూరుకు సుమారు రెండు మైళ్ల దూరములో ఆదోని — యెమ్మిగనూరు రోడ్డు ఆనుకొని వెంకటాపురం గ్రామ హద్దులలో ఫ్యాక్టరీ నెలకొల్పబడుతుంది.

విద్యుచ్ఛక్తి సరఫరా కావలసిన స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు సబ్ స్టేషనుకు సమీపములో వుండటంవల్లను, ముడిసరుకులభ్యమయ్యే సౌకర్యం దృష్ట్యాను, నీటివసతి వుండటంవల్లను ఈ ప్రదేశం ఫ్యాక్టరీకి యోగ్యమైనదిగా నిర్ణయింపబడింది.

డైరెక్టర్ల బోర్డు

1. శ్రీ ఎం. సోమప్ప (చైర్మన్) యెమ్మిగనూరు.
2. శ్రీ బి. పి. శేషారెడ్డి, బేతంచర్ల.
3. శ్రీ టి. ఎస్. సుందరం, మద్రాసు.
4. శ్రీ జి. ఇందర్‌చంద్, ఆదోని.
5. శ్రీ ఎం. రామప్ప (ఎక్సు—అఫిషియో) యెమ్మిగనూరు

మేనేజింగు ఏజంట్లు

ఎం. జి. ఏజన్సీస్

సిర్కిల్ రోడ్, యెమ్మిగనూరు పి. ఒ. (కర్నూలు జిల్లా).

వాటా మూలధనము

అధికారము పొందినది

25,000	9.3% క్యుములేటివ్ రిడీమబుల్ ప్రిఫరెన్సు షేర్లు ఒక్కొక్కటి రు. 100.	రు. 25,00,000
75,000	ఈక్విటీ షేర్లు, ఒక్కొక్కటి రు. 100.	రు. 75,00,000
	మొత్తం	రు. 1,00,00,000

చందా వేసినది

10,200 ఈక్విటీ షేర్లు, ఒక్కొక్కటి రు. 100. రు. 10,20,000

సరికి సరి ప్రజలకు ఇవ్వచూపినవి

సరికిసరి నగదుకు ప్రజలకు చందాల నిమిత్తం యివ్వచూపినవి.

1. 10,000	— 9.3% క్యుములేటివ్ రిడీమబుల్ ప్రిఫరెన్సు షేర్లు — ఒక్కొక్కటి రు. 100.	రు. 10,00,000
2. 9,800	ఈక్విటీ షేర్లు — ఒక్కొక్కటి రు. 100.	రు. 9,80,000
	మొత్తం	రు. 19,80,000

ప్రస్తుతము జారీచేయబడు షేర్లకు సొమ్ము దిగువ విధముగా చెల్లించవలెను.

1. దరఖాస్తుతో	షేరు 1 కి రు. 50—
2. అలాటుమెంటుమీద	షేరు 1 కి రు. 25—
3. మిగతా సొమ్ము	షేరు 1 కి రు. 25—

అలాటుమెంటు పిదప ఒక సంవత్సరంలోపల రెండు తరగతుల షేర్లకు, ఒకేసారి, అడిగినప్పుడు చెల్లించవలెను.

దరఖాస్తు మరియు చందా

ప్రాస్పెక్టస్ కాపీలనూ, దరఖాస్తు ఫారములను కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునుంచిగాని, దిగువ అండర్ రైటర్లనుంచిగాని, బ్యాంకర్లనుంచిగాని, బ్రోకర్లనుంచిగాని పొందవచ్చును. ప్రిఫరెన్సు, ఈక్విటీ షేర్లకు కనీసము అయిదు షేర్లకుగాని వాటి గుణిజములలోగాని చందాలు వేయవలెను.

షేర్ల తరగతి.	అండర్ రైటర్లు	అండర్ రైట్ చేయబడిన మొత్తము.
ప్రిఫరెన్సు	1. కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగు సిండికేట్ లిమిటెడ్, ఉడిపి.	రు. 5,00,000
ప్రిఫరెన్సు	2. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లిమిటెడ్, బి. 1—174 ఫతే మైదాన్ రోడ్, పో. బా. నం. 13, హైదరాబాద్. ఏ. పి.	రు. 5,00,000

బ్యాంకర్లు

1. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, యెమ్మిగనూరు.
2. కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్, ఆదోని.
3. బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్, నం. 3 ఎర్రబాలు చెట్టివీధి, పో. బా. నం. 1668, మద్రాసు—1.
4. కెనరా బ్యాంక్ లిమిటెడ్, ఆదోని.

బ్రోకర్లు

1. పి. ఆర్. సుబ్రహ్మణ్యం, 70—ఎ, స్టాక్ ఎక్స్‌చేంజి బిల్డింగు, అపోలో వీధి, పోర్టు, బొంబాయి—1.
2. పి. ఆర్. సుబ్రహ్మణ్యం, "శ్రీశివ" 24 వాల్లపవీధి, లిన్నన్ క్రాస్‌రోడ్డు, బెంగుళూరు—2
3. మెకానోకి అండ్ కంపెనీ, పో. బా. నం. 291, మర్కంటైల్ బ్యాంక్-బిల్డింగ్సు, మద్రాసు—1.
4. లోకుర్ అండ్ కంపెనీ, కెంపెగౌడ రోడ్డు, బెంగుళూరు—9.
5. పండరినాథ్ భగవంత్ అఫ్‌జల్ పుర్‌కార్, 790. సుల్తాన్‌బజార్, హైదరాబాద్. ఏ. పి.
6. బద్రినారాయణ్ రాఠి, హష్మత్‌గంజ్, సుల్తాన్ బజార్, హైదరాబాద్. ఏ. పి.



సెంటినల్
రోలింగ్ షట్టర్లు
అండ్ ఇంజనీరింగ్ కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్.
96, బోరాబజార్ వీధి, ఫోర్టు,
బొంబాయి-1. Gram: "DARWAJA"
డిస్ట్రిబ్యూటర్లు :
రవీంద్రనాథ్ సింగ్ అండ్ కంపెనీ,
ప్రకాశంరోడ్డు, గవర్నరుపేట,
విజయవాడ-2. ఫోన్ : 707.

ప్రెసిడెంట్
వెజిటబుల్ హేర్ ఆయిల్
సొగసైన శిరోజములను ప్రసాదిస్తుంది
స్నో & టాల్కం
శరీర కాంతిని ఇనుమడింప చేస్తాయి
తయారీ,
శ్రీ రాథోడ్ ట్రేడింగ్ కో.
మద్రాసు.

తలనొప్పి
పోగొట్టుకోండి ఇదుగో
అమృతాంజనము

అమృతాంజన్‌లో 10 రకాల శమనం కల్గించే ఔషధాలు చేరడంచేత ఇది శీఘ్రంగా అమోఘంగా నివారణను కలిగిస్తుంది. ప్రతిసారి పిసరంత చాలు కాబట్టి ఒకే సీసా నెలల తరబడి వస్తుంది. 70 ఏళ్ళ ప్రశస్తినిగన్న ఇంటి మందు. అమృతాంజన్ కండల నొప్పి, బెణుకు, గుండె జలుబు అంతా ఇతర నొప్పులు, జలుబులు మరియు ఇతర బాధలకు అమోఘమైనది.

కాలావరణం మార్పు సంసారంలో తాత్కాలికములు, నొప్పులు, జలుబులు మరియు బాధలు కలిగిస్తాయి. ఎప్పుడూ అవసరానికి అందుబాటుగా అమృతాంజన్ ఉంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజని క్రొత్తగా అట్ట పెట్టెలో వస్తోంది. పేపా 'అలా' క్యాప్‌తో సీలు చేయబడింది.
అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు • బొంబాయి • కలకత్తా • ఢిల్లీ

ప్రభుత్వాన్ని సరిదిద్దవలసినది ప్రజలే

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రభృతుల ప్రచారం

రాజమండ్రి, జనవరి 23:— అఖిలపక్ష కార్యాచరణసంఘం, ఆధ్వర్యాన నిన్న సాయంకాలం ఇటీవలే 35 మైళ్ల దూరంలోనున్న రామచంద్రపురంలోని రాజగోపాల్ సినిమాహాలులో పెంకశాసన సభ్యులు శ్రీ పాలచర్ల పనిరాజు అధ్యక్షతను ఆ రాత్రి 8 గంటలకు ద్రాక్షారామలో శ్రీ ఆకులబుల్లిస్వామి అధ్యక్షతను సభలు జరిగాయి. శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, వావిలాల గోపాలకృష్ణయ్య రెండుచోట్ల ప్రసంగించారు.

శ్రీ గోపాలకృష్ణయ్య ఇలాచెప్పారు. ''1963 నాటికి ఆరు కోట్ల పైచిలుకు పంచవర్ష ప్రణాళికలో భూమిశిస్తు వసూలౌతోంది. 63—64 లో 19కోట్లకు మించింది. రైతుల నుంచి పన్నుల రూపంలోను ఇతరవిధాల పూరికేవసూలు చేద్దామనేకాని — అది సరిగా సద్వినియోగం అయేటట్లు చూద్దామనిగాని, రైతులకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేద్దామని కాని ప్రభుత్వానికి కేకోశానాఉన్నట్లు కనబడదు.''

అఖిలపక్ష కార్యాచరణ కమిటీ ఛైర్మన్ శ్రీ తెన్నేటి విశ్వనాథం రామచంద్రపురంలోనూ ద్రాక్షారంలోనూ కూడా ఈ క్రింది విధంగా ఉపన్యసించారు.

''మంత్రులు ప్రగామానికి ఎప్పుడు ప్రజలు వందలాదిగా చేరి వారికి నమస్కరించి అయ్యా మేమీ పన్నుల భారాన్ని మోయలేము. మాకు మీ పరిపాలనలో సుఖశాంతులు కరువై పోయాయని స్పష్టంగా చెప్పాలి. ఎప్పుడైనాలో అధిక పన్నులకు అధిక ధరలకు వ్యతిరేకంగానూ బంజరుభూములను భూములులేని పేదవారికి పంచటంకోసము జరగబోయే సత్యాగ్రహాన్ని మీరంతా బలపర్చాలి. రాష్ట్రంలోని 2 కోట్ల పైచిలుకు రైతులలోనూ ఏ పదిలక్షలమందో, ఐదులక్షలమందో లవ్వ కుశాసాగా లేరు. ఏమందరికీ భూమిపైనే ఆధారము. ప్రస్తుత మంత్రివర్గం ఐక్కమిక్కిన పన్నుకారులైతులపై మోయలేని భారాన్ని మోపప్రయత్నిస్తున్నది. మంత్రులవల్ల ఉపకారాలు పొందినవారు ఈ పన్నులు మహా బాగున్నాయి అంటున్నారు. కనుక దీనివల్ల ఇబ్బందులకులోనైన వారంతా 'ఈ పన్నులు మేం భరించలేము' అని చెప్పాలి.

''అవినీతి పరులకు ప్రభుత్వానికి ఇవ్వవలసిన లక్షలాది రూపాయలను ఎగగొట్టిన వారికి మంత్రిపదవులు 'పద్మభూషణ' బిరుదులు ఇవ్వటానికి ప్రజలు ఎక్కువపన్ను చెల్లించవలెనా?

''ప్రణాళికల కవసరమైన సరుకుల ధరలు ప్రజోపయోగానికి అవసరమైన సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయంటే సర్వాధికారాలు చేతిలో ఉన్నవారి విధానాలలోపం వల్లే అని అర్థం కాదా?

''స్వరాజ్యం వచ్చిన 15 ఏళ్ల అనంతరంకూడా విదేశాలనుంచి మనం దిగుమతిచేసుకునే ఆహార పదార్థాలరవాణా ఖర్చులు ఓడ కేవులే 30కోట్లకు పైగా ఏటా కడుతున్నాం. అంటే అధికారంలో వున్నవారు ఏ సమస్యను పరిష్కరిస్తున్నట్లు?

''అందుచేత ప్రజలంతా ముక్తకంఠంతో ఈ అధిక పన్నులు మేం కట్టలేము. మోయలేని భారం మామీద పెట్టవద్దు— అని చెబితే మంత్రులు తప్పక వింటారు. వారెక్కడికి వచ్చినా ప్రజలు వారిని పిలిచి నమస్కరించి మీకష్టాలు చెప్పుకోండి. భయాన్ని విడి కార్యాన్వితులు చైతన్యవంతులుకండి'' (మ.వి.)

శ్రమదానంతో మిడిల్ స్కూలు భవన నిర్మాణం

గరికపాడులో

వైరా, జనవరి 21:— వైరాబ్లాకు గరికపాడు గ్రామంలో మాధ్యమిక పాఠశాలా భవనానికి ఖమ్మం జిల్లా పరిషత్తు ఛైర్మన్ శ్రీ జలగం వెంకటరావు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో లోకసభ సభ్యులు శ్రీ కోట పున్నయ్య, గ్రామస్థులు శ్రమదానం చేస్తున్నందులకు అభినందించారు. జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ టి. వెంకటస్వామి పర్యవేక్షణ క్రిందవాల చురుకుగా జరుగుతున్నందులకు, ఇంజనీరింగు సిబ్బందిని అభినందించారు.

సాయంకాలం బహిరంగ సభకు శ్రీ శీలం వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. సభలో జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ ఆర్. వి. ప్రసాదరావు, డిప్యూటీ కార్యదర్శి శ్రీ పి. వి. ఆదినారాయణ శాస్త్రి ప్రాథమిక విద్యనుగురించి, గ్రామపాఠశాల సంరక్షక సంఘము వారు ఉపాధ్యాయసంఘ సిబ్బందితో సహకరించి, పాఠశాలల పురోభివృద్ధికి పాటు పడాలని సుడివారు.

మద్రిర శాసన సభ్యులు శ్రీ దుగ్గినేని వెంకయ్య ఉపాధ్యాయ సంఘ సభ్యులు, శ్రీ యస్. వి. నారాయణ, శ్రీ రామబ్రహ్మముగూడ ప్రసంగించారు.

కాంగ్రెసు కార్యకర్తల సమావేశం వైరా మండల కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ కాజా నాగభూషణము అధ్యక్షతన జరిగినది. ఇందులో కాంగ్రెసు కార్యకర్తలు ప్రభుత్వ ప్రణాళికలను దేశ అత్యాయిక పరిస్థితిని ప్రజలకు నచ్చచెప్పి పురోభివృద్ధి కొరకు, అధికపన్నులు చెల్లించవలెనని, కొన్ని రాజకీయ పక్షాలుచేస్తున్నవ్యతిరేక ప్రచారమునకు మోసపోక, రామన్న పంచాయితీ ఎన్నికలలో కాంగ్రెసు సంస్థకు అఖండవిజయం చేకూర్చవలసిందిగాను, దిగజారిపోయిన కమ్యూనిస్టుల గ్రామములలో జరుపుచున్న విధ్వంసక చర్యలను కాంగ్రెసు వాదులు ఒక కంట కనిపెట్టుచు తగు మెళకువతో ఉండవలసిందిగా శ్రీ నాగభూషణము కోరారు.

15 మందికి మశూచి

రేపల్లె, జనవరి 23:— అడవులదీవి సివారు చంద్రమోళి పురంలో 15 మందికి మశూచి వ్యాధి సోకినట్లు తెలుస్తున్నది. రేపల్లె, నిజాంపట్నం ఆరోగ్యశాఖవారు వ్యాధి నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నారు. (మ.వి.)

అధిక సౌకర్యాలకు అదనపు పన్నులు

గుంటూరు పౌరసన్మానంలో మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి వివరణ

గుంటూరు, జనవరి 22:— రివిన్యూ శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు కౌన్సిల్ అధ్యక్షుడు, శ్రీ నూకల రామచంద్రారెడ్డి తమకు గుంటూరు పురపాలకసంఘం సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానం చెబుతూ— హక్కులు చెలాయించాలని, సౌకర్యాలు ఎక్కువ కావాలని కోరే ప్రజలు పన్నులు సక్రమంగా చెల్లించడానికి, అవసరమైతే పట్టణాభివృద్ధికి త్యాగంచేసి, అధిక పన్నులు కూడ చెల్లించడానికి పుత్సాహించాలసి పోవడం విచారకరం అన్నారు. ప్రజలందరూ ఈ పురపాలకసంఘం మనది, దీనిని సౌందర్యవంతం, సౌకర్యవంతం చేసే బాధ్యత మనందరిది అని భావించినప్పుడే పౌరపరిపాలన విజయవంతమై పట్టణప్రజలకు సౌకర్యాలు చేకూరగల వన్నారు.

పురపాలకసంఘంవారు శ్రీ రామచంద్రారెడ్డి, మద్యనిషేధ శాఖామాత్యులు శ్రీ ఎం. ఆర్. అప్పారావులకు, భారతదేశ ఉత్తమ టెన్నీసు ఆటగాడు శ్రీ రామనాథన్ కృష్ణన్‌కు సన్మానపత్రాలు సమర్పించారు.

పురపాలకసంఘం అధ్యక్షులు శ్రీ చేబ్రోలు హనుమయ్య స్వాగతవచనములు పలికారు. శ్రీ దేశిరాజు వెంకటరావు శ్రీ నూకల రామచంద్రారెడ్డికి, శ్రీ ఎం. ఆర్. అప్పారావుకు సన్మానపత్రాలు చదివి సమర్పించారు. శ్రీ పిడపర్తి సీతారామయ్య శ్రీ రామనాథన్‌కృష్ణన్‌కు సన్మానపత్రం చదివి సమర్పించారు.

శ్రీ రామచంద్రారెడ్డి సతీమణి శ్రీమతి భారతీదేవి పురపాలకసంఘ పాకీపని స్త్రీ కార్మికులకు చీరెలు, జాకెట్లు పురపాలకసంఘం తరఫున బహూకరించారు.

ప్రజలు నైతికస్థాయిని పౌరసత్వబాధ్యతలు తమవిధులను విస్మరించకుండా నిరంతరం జాగరూకతతో ప్రజాపాలనలోని లోపాలను ప్రకటిస్తూ, ప్రజాస్వామ్యం సక్రమప్రయోజనసాధనకు దోహదం చేస్తూ, మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడానికి కృషి చేయాలి అని ప్రబోధించారు.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఆటలు దేహదార్ఢ్యాన్ని కలిగిస్తాయని, మంచి శరీరపుష్టివుంటే గాని దేశాన్ని రక్షించుకోజాలమని, లేనియెడల స్వరాజ్యానికి అనర్థమని ప్రకటించారు.

ఎన్.సి.సి.ఏర్పాటుచేసిన తరువాత విద్యార్థుల క్రమశిక్షణలో ఎంతో మార్పు, అభివృద్ధి వచ్చిందని, ప్రభుత్వం అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించడానికి కృషిచేస్తున్నదని, బాలికలకు స్కూలుఫైనల్ వరకు పుచితవిద్య గరపుటకు నిశ్చయించిందని, రాష్ట్రక్రీడాసంఘం ఏర్పడి ప్రాంతీయసంఘాలు కూడా త్వరలో ఏర్పడి ప్రతి జిల్లాలో ఆటలు, స్పోర్ట్సు, కార్యక్రమాలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడుతున్నవి.

గుంటూరులో త్వరలోనే స్టేడియం థియేటరు నిర్మాణం జరుగగలదని, విజయవాడవారితో పోటీపడి, వారికన్న ముందే యీ సౌకర్యాలు సాధించగలరని ఆశించారు.

శ్రీ ఎం. వి. సలాం వందన సమర్పణ చేశారు.

కల్తీ ఆహార దినుసులు అమ్మినందుకు జరిమానాలు

రాజమండ్రి, జనవరి 22:— రాజమండ్రి అడిషనల్ జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ శంకరప్ప—మునిగా రామయ్యకు కల్తీ బెల్లం అమ్మినందుకు నూరు రూపాయలు హరికిషన్‌కు కల్తీ మందులు అమ్మినందుకు నూరు రూపాయలు సిక్కోల్లు జనార్దనరావు మాణిక్యాలరావులకు కల్తీ కొబ్బరినూనె అమ్మినందుకు 60 రూపాయలు, కర్రి అప్పన్నకు దుమ్ము, ఈగలు ముసిరిన తినుబండారములు అమ్మినందుకు 30 రూ. లు జరిమానాలు విధించారు.

పర్సనల్ మేనేజిమెంటు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ కొత్త కార్యవర్గం

భద్రాచలం, జనవరి 24:— పర్సనల్ మేనేజిమెంటు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ రాష్ట్రశాఖ సర్వసభ్య సమావేశం కొత్తగూడెంలో యిటీవల జరిగింది. కొత్త కార్యవర్గానికి దిగువ పేర్కొన్న సభ్యులు ఎన్నుకోబడ్డారు. శ్రీ ఎస్. భాస్కరాచారి (సింగరేణి గనుల పర్సనల్ మేనేజరు) అధ్యక్షుడు. శ్రీ బి.ఎన్. వ్యాఘ్రె (రాష్ట్ర డిప్యూటీ లేబరు కమిషనరు) శ్రీ పి. హెచ్. రావు (వజీయర్ సుల్తాన్ (టుబాకో కంపెనీ పర్సనల్ ఆఫీసరు) ఉపాధ్యక్షులు, శ్రీ ఎం.పి. రామకృష్ణారావు (సింగరేణి బొగ్గుగనుల కంపెనీ సంక్షేమ శాఖాధికారి) గౌరవ కార్యదర్శి, కోశాధికారి. శ్రీ కె. రామారావు (పర్సనల్ మేనేజరు, హైదరాబాద్ లామినేటెడ్ (ప్రొడక్ట్సు)) అడిషనల్ కార్యదర్శి.

సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. కె. నర్గుండ్కర్ కూడా సమావేశానికి హాజరైన వారిలో కలరు.

గుంటూరు నియోజకవర్గంలో మంత్రి శ్రీ రఘురామయ్యపర్యటన

గుంటూరు, జనవరి 24:— ఇండియా ప్రభుత్వ రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖలో స్టేట్‌మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య జనవరి 29 వ తేదీనుంచి అయిదురోజులు గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఆయనకు గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ పౌరసన్మానం చేయగలదు.

శ్రీ టి. వీరయ్య ప్రచురించిన ''గుంటూరు మండల సర్వస్వం'' ఫిబ్రవరి 2 వ తేదీని మంత్రి ఆవిష్కరిస్తారు.

బాపట్ల, జనవరి 23:— బాపట్ల కళాశాల నూతన భవనానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి లోగడ నిర్ణయించినట్లు జనవరి 29 న గాక, 30 వ తేదీన శంకుస్థాపన చేయగలరని బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు శ్రీ యార్లగడ్డ కృష్ణమూర్తి తెలియజేస్తున్నారు. నాటి సభకు వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి అధ్యక్షత వహించగలరట

తెలుగునాడు

జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం పంచాయితీ ఆఫీసు భవనంలో శ్రీ పరిటూ వెంకన్న (ప్రెసిడెంటు) అధ్యక్షతను సభ జరిగినది. సభను శ్రీ ఆర్. జనార్దనరావు (ఎగ్జిక్యూటివ్‌ఆఫీసరు) ప్రారంభించారు. పశువుల ఆసుపత్రిభవనం, ప్రజల పదిమంది పాయల విరాళంతో మూడు నెలలో నిర్మించడానికి నిర్ణయించబడింది. మొగలపు పేరన్న ప్రెసిడెంటుగా ఏనుగుల సత్యం కార్యదర్శిగాను మరి 25 మంది తో కమిటీ ఎన్నుకో బడింది. ఆర్గనైజరు గా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును ఎన్నుకొన్నారు. పలువురు ప్రసంగించారు. వెటర్నరీ డాక్టర్ కూడా మాట్లాడారు.

రేపల్లె

ఎల్లూరులో శ్రీ కొల్లి వెంకటరామయ్య ఇంటికి దొంగలు కన్నంవేసి లోపల ప్రవేశించి, రు. 1,000 లు వెండి, బంగారం వస్తువులు ఎత్తుకు పోయినారని ఆరోపిస్తూ, రేపల్లె పోలీసువారు పెట్టిన కేసును ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ జి.ఎస్. ఆనందరావువిచారించి, కట్టుపల్లి ఆనందరావుకు ఏడు నెలలు, గాలి యేసూబు, గాలి సుబ్బయ్యలకు చెరి నాలుగు నెలలు శిక్ష విధిస్తూ, తీర్పు చెప్పారు.

చిలకలూరిపేట

ఇండియన్ యిూనియన్ డ్రైవర్సు ఏసోసియేషన్ వారు—ట్యాక్సీ, బస్సు ఏజన్సీస్ ఆఫీసులో సమావేశమై—కారు ప్రమాదంలో మరణించిన శ్రీ వాసిరెడ్డి సీతాపతికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంలో ప్రధానకార్యదర్శి శ్రీ అప్పం వెంకటేశ్వరరావు ప్రసంగించారు. వారి కుటుంబమునకు సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి ప్రసాదింపవలసిందిగా భగవంతుని ప్రార్థిస్తూ తీర్మానించారు.

రాజమండ్రి

సదానంద థియోసాఫికల్ లాడ్జి ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా దానవాయి పేటలో శ్రీ పిడపర్తి హనుమంతరావు ఇంట్లో 13 వ తేదీ నుండి 19 వ తేదీ వరకు ప్రతిరోజూ ఉపన్యాసాలు జరిగాయి. ప్రతిరోజూ శ్రీ కత్తుల కృష్ణారావు భాగవతార్ కృష్ణరాయబారం, నందనార్, రామదాసు, సీతారామకల్యాణం, రుక్మిణీకల్యాణం, హరికథాగానం చేశారు. శ్రీ ఎస్. జి. వెంకటరమణ (అడయార్) ప్రారంభోత్సవం చేశారు. శ్రీ జనాబ్ అబ్దుల్ హైసాహెబ్ ఇస్లాము—ముస్లిముల పండుగలు, అనే విషయం పైన, శ్రీ తాడిమేటి కుటుంబశాస్త్రి, డా. టి. కనకరాజు, శ్రీ అవసరాల రామారావు ప్రభృతులు ''థియాసఫీ'' మీద ఉపన్యాసాలిచ్చారు. సినీ ఆర్టిస్టు శ్రీ ఎం. వి. ఎస్. చారి కూడా ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

య.లమంచిలి

యలమంచిలి బ్లాకు ఎలిమెంటరీ ఉపాధ్యాయ యూనియన్ ఎన్నికలు గత వారాంతంలో జరిగినవి. దిగువ పేర్కొన్నవారు ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షుడు : శ్రీ ఎన్. వెంకటరావు, ఉపాధ్యక్షుడు : వై. బి. గణపతిశర్మ, కార్యదర్శి : ఎస్. సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి : జి. నరసింహమూర్తి.

* * *

యలమంచిలి తాలూకా సాహితీ సమితి గోష్ఠి సమితి అధ్యక్షుడు శ్రీ గుంటూరు శ్రీహరి అధ్యక్షతను కుంటేవల జరుపబడింది. గోష్ఠిని శ్రీ వీసం సన్యాసినాయుడు (ఎం.ఎల్.ఏ.) ప్రారంభించారు. గుంటూరు శ్రీ రామమోహన ఆయుర్వేద కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టరు వి. సుబ్బారావు గోష్ఠిలో పాల్గొని సాహిత్యమునకు ఆయుర్వేదానికి గల సంబంధం గూర్చి మాట్లాడారు. పలువురు పండిత సభ్యులు ఉపన్యసించారు. శ్రీ పండిత కె. టి. వి. నరసింహాచార్యులు ఆనే అంధస్వామిని ఆహ్వానించుటకు తీర్మానించారు.

బాపట్ల

శ్రీ సి. ఎస్. జనార్దనం (గుంటూరు అమెరికన్ కల్చరల్ సెంటరు డైరెక్టరు) శ్రీ సరస్వతి మెమోరియల్ పాఠశాలలో జరిగిన రోటరీ సమావేశంలో ''ప్రపంచశాంతి'' గూర్చి ప్రసంగించారు. మరొక ప్రపంచ యుద్ధము వచ్చే యెడల సర్వమానవ నాశనం జరుగగల దన్నారు. రెండవ ప్రపంచయుద్ధ పరిణామాలను చూసిన తరువాత ప్రపంచ దేశాలు ఈ సత్యాన్ని గ్రహించాయన్నారు. భారత అమెరికా దేశాలు ప్రపంచ శాంతి సాధనకు చేస్తున్న కృషిని విశదీకరించారు. సమావేశానికి శ్రీ వెలగపూడి దక్షిణామూర్తి అధ్యక్షత వహించారు. ప్రెసిడెంట్ జాన్సన్ పున్యాటము, ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ అమెరికా పర్యటన చిత్రాలను ప్రదర్శించారు.

ఒంగోలు

ఒంగోలు కబాడీ పాలెం సి. యి. సొసైటీకి శ్రీ పూలా జోసెఫ్ అధ్యక్షులుగా శ్రీ ఎం. శేషయ్య ఉపాధ్యక్షులుగా శ్రీ డి. ఎస్. బెంజిమన్ కార్యదర్శిగా శ్రీ పి. వెంకటేశ్వర్లు సంయుక్త కార్యదర్శిగా, శ్రీ పి. బెంజిమన్ కోశాధికారిగా, ఎం. కృష్ణన్‌ఫర్ ప్రార్థన కమిటీ ఛైర్మన్‌గా మరి ఏడుగురుని సహాయకులుగాను, యిద్దరను ఆడిటర్లుగా ఒకరు ప్రయివేటు కమిటీ ఛైర్మన్‌గా ఎన్నుకోబడ్డారు.

బందరు

స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానములో గతవారం తమున భక్తులచే పెక్కు నూతన విగ్రహ ప్రతిష్ఠలు వైభవోపేతముగా జరుపబడినవి. జనవరి 16న శ్రీ యర్రంసెట్టి ధనపతిరావు శ్రీ సహస్ర లింగేశ్వరస్వామిని, శ్రీ సామా వెంకటరామబ్రహ్మం శ్రీ వల్లీ దేవసేనలను, జనవరి 17న శ్రీ సంబారి మాణిక్యాలరావు శ్రీ అనంత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని, శ్రీ నంబూరి నాగమల్లేశ్వరరావు శ్రీ సంతాన వేణుగోపాలస్వామిని ప్రతిష్ఠించారు. 17 వ తేదీపూర్ణాహుతిసాయంత్రం జరిగెను. 18 వ తేదీన పేదలకు అన్నదానం జరిగింది.

గుడివాడ

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు కాలేజీ సాంస్కృతికోత్సవ సందర్భమున ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక ఏకాడమీ ఆంధ్రనాటక కళాపరిషత్తు వారిచే నిర్వహించబడుతున్న నాటక కళా తరగతులకు చెందిన విద్యార్థులు 'మహారధి కర్ణ' నాటకం ప్రదర్శించారు. రచయిత శ్రీ విడుమోలు వెంకటసుబ్బారావు, తదితర అధ్యాపక శ్రేష్ఠులు, పెద్దలు, ఇతరులు, నాటక ప్రదర్శనమును శ్లాఘించారు

బల్లిపాడు

బల్లిపాడు గ్రామంలో ప్రజల సహకారముతో నూతనంగా నిర్మింపబడిన శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కల్యాణ మహోత్సవములు శ్రీ ఓంకారస్వామి వారి ఆధ్వర్యమున వైభవంగా జరుపబడినవి. ప్రతినిత్యం ప్రముఖుల ఉపన్యాసములు, భగవద్గీతా పారాయణము, హరికథా కాలక్షేపములు, రాత్రి శ్రీ హ భజనలు జరిగాయి.

ఉచిత సంగీత శిక్షణ పాఠశాల ప్రారంభోత్సవం

నవయుగ ఆదర్శ కళాసమితి ఆధ్వర్యాన

విజయవాడ, జనవరి 23:— నవయుగ ఆదర్శ కళాసమితి ఆధ్వర్యమున విజయవాడ సమితి కార్యాలయంలో 21 వ తేదీ సాయంత్రం ఉచిత సంగీతశిక్షణపాఠశాల ప్రారంభోత్సవం ''రసమురళి'' శ్రీ కంచర్ల సుబ్బనాయుడుచే జరుపబడినది.

సభ శ్రీ యాదిఅప్పలస్వామి ఆడిటోరియంలో జరిగింది. సమితి ఉపాధ్యక్షులు శ్రీ చిప్పాడ నారాయణరావు సమితి ఆశయాలను తెలియజేశారు. 1958 లో శ్రీ కోటేశ్వరరావు ప్రారంభోత్సవం చేసిన నాటినుండి నేడు ఉచిత సంగీత పాఠశాల నిర్వహణ వరకు సవిమర్శిస్తూ, సమితిచే నిర్వహింపబడు సంగీత పాఠశాలను పెద్దలూ, కళాకారులూ, కళాభిమానులూ, ఆశీర్వదించి, ప్రోత్సహించాలని కోరారు.

సభకు శ్రీ దండమూడి రాజగోపాలరావు అధ్యక్షత వహించారు.

శ్రీ సుంకర కనకారావు (ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ సభ్యులు) మాట్లాడుతూ, నవయుగ ఆదర్శ కళాసమితి వారు యిలాంటి పాఠశాల నిర్వహించడం హర్షించదగిందంటూ సభకు దండమూడి రాజగోపాలరావు అధ్యక్షత వహించడం ఆనందదాయకమనీ, యిలాంటి పెద్దల కనుసన్నలలో మన కార్యక్రమాలు జయప్రదమౌతాయని అన్నారు.

శ్రీ దాశరథి భావనారాయణ మాట్లాడుతూ కళల అభివృద్ధిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలనీ, సంగీత పాఠశాల అభివృద్ధికి తనసహాయపడగలననీ అన్నారు.

శ్రీ మాధవపురి వెంకటరత్న కవి మాట్లాడుతూ, సంగీత సాహిత్యాలు రెండూ ఒక తల్లి బిడ్డలేననీ, పెద్దలైనవారు వీటిని ప్రోత్సహించాలనీ, పాఠశాల దినదినాభివృద్ధి చెందాలని అన్నారు.

శ్రీ గిడుతూరి శ్రీనివాసభాగవతార్ పాఠశాల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.

శ్రీ దండమూడి రాజగోపాలరావు తన అధ్యక్షోపన్యాసం యిస్తూ, ప్రతిసంస్థ మొదట చిన్నదిగానే ప్రారంభింపబడి, క్రమశిక్షణ, పట్టుదల, పరిశ్రమవల్ల పెద్దవౌతాయనీ, పాఠశాలను విస్తృతపరచి ఎక్కువమంది యువకులను సుశిక్షితులను చేయాలనీ, శ్రీ సుంకర కనకారావు సంగీత నాటక అకాడమీ సభ్యులు కనుక, ప్రభుత్వంద్వారా వారు పాఠశాలకు ఇతోధికమైన సహాయం చేయాలని కోరుతూ పాఠశాల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.

శ్రీ సుంకర కనకారావు పాఠశాల నిర్వహణ, అభివృద్ధిని పెంపొందించేందుకు సమితి సభ్యులు ఎక్కువ కృషి చెయ్యాలనీ, తనూ ఆ మేరకు సహాయపడగలననీ హామీ యిచ్చారు.

సమితి కార్యదర్శి, సంగీతపాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ అల్లూరి రామారావు సభకు పరిచయం చేసిన తరువాత పెద్దలకూ, ఉపన్యాసకులకూ, కృతజ్ఞత తెలియజేస్తూ, పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారా లందించిన పెద్దలు, అభిమానుల పేర్లను వెల్లడిస్తూ వందన సమర్పణ చేశారు.

విద్యాభివృద్ధికి శ్రీకాకుళం పరిషత్ శ్రద్ధ

కొత్త బడ్జెటులో సొమ్ము కేటాయింపు

శ్రీకాకుళం, జనవరి 22:— శ్రీకాకుళం జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం 19 వ తేదీ శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు (ఎం.ఎల్.ఏ.) అధ్యక్షతను జరిగింది. సమావేశం ఏకగ్రీవంగా 1963—64 బడ్జెట్ అంచనా రు. 1,47,22,763 లు 1964—65 కు రు. 1,61,24,724 లు ఆమోదించినది.

ఛైర్మన్ శ్రీ కృష్ణమూర్తినాయుడు మాట్లాడుతూ, ఈ బడ్జెట్టు ఎందుకు పెరిగిందంటే పది మాధ్యమిక బడులు తెరచుటకు, ఉన్నత విద్యావిధానమును కొంత మెరుగు పర్చుటకు, రహదారులమధ్య వంతెనలు నిర్మించుటకు, పైవిధంగా ఇదీ రీతిగా స్కీములు హెచ్చుగా అమలు చేయుటకని తెలియపర్చిరి.

సభ్యుల నుద్దేశించి కలెక్టరు శ్రీ ఎస్. జె. మురళీధరరావు గారు యిలా అన్నారు.

మార్చిలోపున పనులన్నీ పూర్తి అయ్యేటట్లు మీ కిచ్చిన ధనం పూర్తిగా వినియోగించేటట్లు చూడాలని కోరుతున్నాను. జిల్లా డాక్యుమెంటరీ చిత్రం తీస్తే బాగుంటుంది. పరిషత్ రు. 20,000 లు భరించవలసి ఉంటుంది.

సమావేశం ముందర శ్రీ కూర్మాచారి (ఎం. ఎల్. సి.) సుమారు 20 ప్రశ్నలు వేశారు. దానిలోని సారాంశం ఏమిటంటే ఉపాధ్యాయులు తదితర పరిషత్తులో పని చేస్తున్న ఉద్యోగులు వారి ఉద్యోగములు రెగ్యులరైజ కావడానికి పోలీసు రిపోర్టు అవసరం. అతడి పుట్టుపూర్వోత్తరాలు తెలియచేయబడాలి.

కాని, పోలీసు రిపోర్టులు రావడం చాలా ఆలస్యం జరుగుతున్నది. అందుచేత చేస్తున్న ఉద్యోగానికి కొంత ఆటంకాలు కలుగుతున్నవి. తర్వాత సెలవుమంజూరుచేయడంలో జీతాలు పెంపుదల చేయడంలో సెకండరీ స్కూల్సులో హెడ్ మాస్టరుకు అధికారాలు జిల్లాపరిషత్ విద్యాశాఖ డిప్యూటీ కార్యదర్శి మంజూరు చెయ్యాలి.

పరిషత్ ఆధీనంలో వున్న స్కూళ్ళ సమితి ఆధ్వర్యం క్రింద వున్న స్కూళ్ళలో ఆరు నెలల వరకు వేయబడిన ఉద్యోగములు సంవత్సరాంతం వరకు పొడిగించవలెను. ఎందుకంటే శిక్షణ యివ్వబడే అధ్యాపకులు కొరత అయినందున ఈ పొడిగింపు ప్రభుత్వం ఆమోదింపవలసిందిగా కోరుతూ తీర్మానించడమైనది.

గౌరీదేవిపేట పోస్టాఫీస్ అప్ గ్రేడ్

భద్రాచలం, జనవరి 24:— గౌరీదేవిపేటలోని బ్రాంచి పోస్టాఫీసు సబ్ ఆఫీసుగా అప్‌గ్రేడ్ చేయబడింది. దీనికి డాక్టర్ యం. ఎస్. రావు ప్రారంభోత్సవం చేశారు.

సాయంకాలం డిప్యూటీ కలెక్టర్ శ్రీ జి. వెంకటరెడ్డి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. ఈ ప్రాంతంలో టెలిగ్రాఫ్ ఆఫీసు ఏర్పాటు చెయ్యవలసిందిగా శ్రీ నరసింహారావు కోరారు. పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీ సిహెచ్. వాసుదేవాచారి కూడా ప్రసంగించారు. పోస్టాఫీసు ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. శేషగిరిరావు కూడా సభలో పాల్గొన్నారు.

ఒంగోలు తాలూకా ఆయుర్వేద మండలి కార్యవర్గ సమావేశం

ఒంగోలు, జనవరి 23:—ఒంగోలుతాలూకా ఆయుర్వేద మండలికార్యవర్గ సమావేశం డాక్టర్ తూములూరి సుబ్బయ్య అధ్యక్షతన జరిగింది. రాష్ట్రమహాసభలు జరిగి మూడు సంవత్సరాలైనా యింతవరకూ జమా ఖర్చులు చెప్పనందుకు, ఆందోళన ప్రకటించారు. రాష్ట్ర సభ్యత్వ రుసుము రెండు రూపాయలనుంచి ఒకరూపాయికి తగ్గించవలసిందిగా రాష్ట్ర మండలిని కోరుతూ తీర్మానించారు.

డాక్టరు ఘంటా సుబ్బారావు వందనములతో సమావేశము ముగిసింది. (మ. వి.)

నెల్లూరు మార్కెటింగ్ సొసైటీచే ధాన్యం కొనుగోలు

నెల్లూరు, జనవరి 24:— నెల్లూరుజిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ విస్తారంగా ధాన్యంకొనుగోలు చెయ్యడం ప్రారంభించింది. ఈ విధంగా ధాన్యం ఉత్పత్తి సన్నకారు దారులకు బోనస్ రూపంలో ఎక్కువ సొమ్ము ముట్ట చెప్పడానికి సొసైటీ ప్రయత్నిస్తున్నది.

మూడవ పంచవర్ష ప్రణాళికలో కో ఆపరేటివ్ మార్కెటింగుకు ప్రాధాన్య మివ్వాలని ప్రభుత్వం ప్రకటించిన విధానానికి అనుసరించి ఈ ధాన్యం కొనుగోలు కార్యక్రమం ప్రారంభించడమైనది.

సొసైటీ అధ్యక్షుడు శ్రీ గువ్వల వెంకట సుబ్బారెడ్డి 'ఆంధ్రప్రభ' ప్రతినిధితో ఇలాచెప్పారు

''సొసైటీ తనకు ధాన్యం వెలపై (టర్నోవర్) నూటికిఒకవంతు మాత్రమే లాభంవుంచుకుంటుంది. మిగిలిన వకరలాభం బోనస్‌గా ఉత్పత్తిదారునికి యివ్వబడగలదు.

''ఈ పథకంక్రింద ఉత్పత్తి సన్నయిదారులు ఈ సొసైటీలో గాని దీని అనుబంధ సంస్థలలో దేనిలోనయిన గాని సభ్యులుకావాలి.

''మార్చి 31వ తేదీవరకు సొసైటీకి ధాన్యం విక్రయించిన రైతులకు ఈ పథకం అన్వయం కాగలదు.'' ఈ మార్కెటింగ్ సొసైటీకి సొంత రైస్‌మిల్లు గిడ్డంగి సౌకర్యాలు వున్నవి.

షేక్స్పియర్ మహాకవి ప్రతిభావిశేషాలు

విజయపురిసభలో ప్రముఖుల ప్రశంస

విజయపురి, జనవరి 20:— నాగార్జున సారస్వత సాంస్కృతిక సమితి ఆధ్వర్యాన షేక్స్పియర్ మహాకవి చతుర్థ శతజయంత్యుత్సవం ఇటీవల డిప్యూటీ అక్కౌంటెంట్ జనరల్ శ్రీ జె. గనేషన్, అధ్యక్షతన జరిగింది.

శ్రీ గనేషన్ తన అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు. ''షేక్స్పియర్ మహాకవి నాటకాలు మానవ జీవితానికి సరియైన ప్రతిబింబాలు. ఆ జీవితపు విభిన్నతల్ని సమగ్రంగాచిత్రిస్తాయి. షేక్స్పియరు నాటకాలు కలకాలం నిలుస్తాయి. జీవితాన్ని మథించి, సత్యాలను వెలుగులోనికి తీసుకు రావటంలోనే షేక్స్పియర్ గొప్ప దిట్ట''

డిప్యూటీ చీఫ్ ఎక్కౌంట్సు ఆఫీసర్ శ్రీ శేషన్ ''షేక్స్పియరు నాటకాలలో కొన్ని ఘట్టాలు'' అను అంశం మీద ప్రసంగించారు. వివిధ నాటకాలలోని ముఖ్యమైన కొన్ని ఘట్టాలను చదివి వినిపించి, వాటి ప్రాముఖ్యాన్ని వివరించారు. శ్రీ యస్. జె. నరసింహారావు ప్రసంగిస్తూ షేక్స్పియర్ మహాకవి తన సమకాలీన నాటక కర్తలను అధిగమించుటకు గల కారణాలను వివరించారు.

ఉపాధ్యక్షుడు శ్రీ యం. రంగాచారి వందన సమర్పణ చేశారు.

మొలలను అణచివేసే కొత్త విధానం
దురదను పోగొట్టి—త్వరితంగా నొప్పిని నివారించును.

ప్రపంచములో, విజ్ఞానం ఒక కొత్త విషయమును కనిపెట్టినది. దానికి నొప్పి లేని కొత్త విధంగా మొలలను అణచుటకు, దురదను నెత్తురు కారుటను నిలిపి, నొప్పిని పోగొట్టుటకు ఆశ్చర్యకరమైన శక్తి గలదు. డాక్టర్ల పర్యవేక్షణయందు శోధనలు ఈ విధంగా జరిగాయి. నరచినవి — నొప్పి, దురద త్వరలో నివారించినవి. మెల్లిగా నొప్పి పోవుచున్నప్పుడు మొలలు అణగి పోవుట జరిగినది.

అన్నిటిని మించిన ఆశ్చర్యకర విషయమేమనగా 10-20 ఏళ్లనుంచి బాధపడుచున్నవారు ఈ నివారణ పొందియున్నారు.

ఈ రహస్యం, ఒక కొత్త నివారణపదార్థం బయో-డైన్ ఒక లోకప్రసిద్ధమైన పరిశోధనా సంస్థ కనిపెట్టినది. ఈ కొత్త నివారణ పదార్థం ఆయింట్‌మెంట్ రూపంలో సమర్పించబడినది. దాని పేరు ప్రిపరేషన్ హెచ్. మొలలను పూర్తిగా అణచి వేయుటకు కోత లేకుండా, ప్రిపరేషన్ హెచ్, తత్ఫలము నొప్పి లేకుండా తొలగించివేస్తుంది.

మీరు మూలవ్యాధివల్ల బాధపడుచున్న యెడల ప్రిపరేషన్ హెచ్ గురించి అధిక వివర పుస్తకం కోసం (ఇంగ్లీషు, తెలుగు, తమిళంలో లభించును.) నేడే ఈ చిరునామాకు వ్రాయండి :— డిపార్ట్‌మెంట్ 38 ... మేనర్స్ అండ్ కం, లిమిటెడ్, పోస్టు బాక్సు నం 978, బొంబాయి - 1.

ప్రిపరేషన్ హెచ్ (రిజి. మార్కు)
PH-3-TEL



ప్రీమియర్ పంపులను కొనుకోనండి
''ప్రీమియర్''
శ్రేయోవంతమైన

Grams: "PREMIERCO" COIMBATORE Phone: 2630
PREMIER CORPORATION PRIVATE LIMITED.
262, AVANASHI ROAD, COIMBATORE-1.

ప్రీమియర్ ఎలక్ట్రిక్ మోటార్లు
3 ఫేజ 1 నుంచి 20 హెచ్. పి.
సింగిల్ ఫేజ $\frac{1}{4}$ నుంచి 2 హెచ్. పి.
ప్రీమియర్ పంపులు 1" నుంచి 6".
ప్రీమియర్ స్టార్టర్లు, స్విచ్‌లుకూడ మావద్ద ఉన్నవి.

ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ ఏస్

'నోవో సోనిక్' విశిష్ట లక్షణాలు
- మార్పులేని వాల్యూము కలిగించడానికి రెండు హై ఎఫిషెన్సీ లౌడ్‌స్పీకర్లు.
- హై మరియు లో నోటులను గ్రహించడానికి వీలుగా సౌలభ్యమైన పుష్ బటన్ విధానము.
- దానంతటదే పడల్చుకోగల పొదుపైన స్విచ్‌తో డయల్ లైటు.
- అతి తక్కువ బ్యాటరీ ఖర్చుతో ఎక్కువ పనితనము.
- ఇంటర్‌ఫెరెన్స్ ఎంతమాత్రములేని గ్రహణ శక్తికి బిల్ట్-ఇన్-ఏరియల్స్.
- పాలీస్టరిన్ ప్రక్కలు కలిగిన ఆధునిక 'లోలైన్' కొయ్య క్యాబినెట్.



దగ్గర ఫిలిప్స్ డీలరువద్ద చూచి పెట్టించి వినండి.

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో
PHILIPS
ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

మోడల్: బి 5 సి ఎ 29 టి
9 వోల్టుల బ్యాటరీ, 7 ట్రాన్సిస్టర్లు
2 వరూడులు, 4 వేవ్ బాండులు పీకప్ కనక్షను.
వెల: రూ 695/లు. ఎక్సైజు సుంకంతో సహ ఇతర పన్నులు అదనము.
JWT PHR 1050

స్వచ్ఛమైన శబ్దగ్రహణానికి ఫిలిప్స్ ఆంటెన్నా ఔట్‌డోర్ ఏరియల్
వెల: రూ. 12.95లు (స్థానిక పన్నులు అదనము)

అధికారం పొందిన ఫిలిప్స్ రేడియో వర్తకులు ఆంధ్ర

చంద్రమోహన్ అండ్ కో., ట్రంక్ రోడ్డు, కడప.
సేని ఆర్ట్ ఎంటర్ ప్రైజెస్, రేడియో సేల్స్ & సర్వీసు, మదనపల్లి.
సిటీ ఎంపోరియం, రేడియో డీలర్లు, రాష్ట్రపతి రోడ్డు, ఏలూరు (ప. గో. జిల్లా)
సిటీ ఎంపోరియం పవర్‌పేట, స్టేషన్ రోడ్డు, ఏలూరు (ప. గో. జిల్లా)
కె. యస్. కోసిగి అండ్ సన్స్ చౌక్ బజార్, కర్నూలు
మాడరన్ ఆటో స్టోర్సు, కాన్వెంట్ వీధి, విజయవాడ
వైజాగ్ రేడియో కంపెనీ, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం.
సాయినాథన్ అండ్ కో., ట్రంక్ రోడ్డు, నెల్లూరు.
విజయ అండ్ కో., మెయిన్ రోడ్డు, గుంటూరు.
వాసవి జనరల్ ట్రేడర్స్, పోస్టు బాక్సు నెం. 22 తిమ్మంచర్ల (పి. ఒ.) గుంతకల్లు.
నేషనల్ సౌండ్ ఇంజనీరింగ్ వర్క్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ.

రేడియో

మంగళవారం-జనవరి 29
శక 1885 మాఘ 9

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం:6—30సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45భక్తిరంజని:వాల్మీకి..., 6—50సూక్తిముక్తావళి:కామందక,7—00 తె. వా., 7—15 పసారేసుదం అయ్యర్ ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్:వయొలిన్‌యుగళం, 7—45 యశోదానంద:ఖయాల్, 8—15 దేశభక్తిగీతాలు:బృందగానము, 8—30పరూర్ సుందరం అయ్యర్ ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్ యుగళం, మధ్యాహ్నము:11—40 ఉన్నతపాఠశాలలకు: కృష్ణుడు పాండవ పక్షపాతి ... పరిస్థితి, 1—00మహిళా సమాజం (స్త్రీల కార్యక్రమము), 1—30యశోదానంద:ఖయాల్, 1—50తె. వా., 2—00హైదరాబాద్ బి వలె,2—20 హైదరాబాద్ బి వలె; సాయంత్రము:6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం.వా., 6—15ప్రస్తుతాంశం, 7—00తె. వా., 8—00నాటిక(మద్రాసు నుండి రిలే), 8—30 సంగీత కచేరి, 10—35వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నము: 12—10 లయవిన్యాసం, 2—00వాతావరణసూచన, ... సాయంత్రము:6—00హైదరాబాద్ ఎ వలె, 6—20గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 8—00హైదరాబాద్ ఎ వలె, 9—25నిరామసంగీతం, 9—45సంగీతామృతం, ఎమ్. బాల మురళీకృష్ణ, 10—35వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ-357.1మీ

ఉదయం:6—30శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00తె. వా., 7—15చతురంగం: కదంబ కార్యక్రమము, 7—30పాకాల సావిత్రీదేవి, 12—10ప్రకటింప బడును. 12—20గాన సుధ, 12—30కార్మికుల కార్యక్రమము, కుటుంబ నియంత్రణ ప్రసంగం, 1—00 ఫిల్మ్‌సంగీతం, 1—50తె.వా., సాయంత్రము: 6—00స్థానిక ప్రకటనలు, 6—05ప్రాం.వా., 6—15నేటి విశేషం, 6—20గ్రామస్థులకార్యక్రమము (గ్రామీణ అభ్యున్నతి—...) భాస్కరరామాయణం నుండి పురాణ కాలక్షేపం, 7—00తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30వాగానందం! పంచస్కృతనాటిక,8—00నాటిక(మద్రాసునుండి రిలే), 8—30ప్రకటింపబడును,9—25 మణిమాలం, 9—45లలితసంగీతం: ఎస్.గోపాలరత్నం, 10—00పాకాల సావిత్రీదేవి,10—35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం:6—45మంగళగానం, 7—05 వాద్య సంగీతం,7—30మదురై మణిఅయ్యర్, 8—00మధుర గీతం, 12—30మాధ్యమిక పాఠశాలలకు, 1—30గానమంజరి,సాయంత్రం: 5—30జయా కృష్ణన్, 8—00జయా కృష్ణన్, 8—30వాద్య గోష్ఠి, 8—55విరావు సంగీతం, 9—00చిత్తూరు సుబ్రహ్మణ్యపిళ్లై (9—30 నుండి 10—30వరకు షార్ట్‌వేవ్‌పై కూడా), 9—45వల్లలార్ చరిత్రం, సాహిత్యోపన్యాసం-కృపానందవారి, 10—30వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం:6—45మద్రాసు ఎ వలె, 7—00 తె. వా., 7—15 మద్రాసు ఎ వలె, 7—30 మద్రాసు ఎ వలె, మధ్యాహ్నము:12—30 మద్రాస్ ఎ వలె, 1—00కదంబం, 1—40 గీతమంజరి, 1—50తె. వా., 2—00మధుర గీతం, సాయంత్రము:6—50కదంబం,7—00 తె. వా., 7—15బృందగానం, 7—30విలాంగుడి ఆర్. వెంకటరామన్, 7—45రాధాకృష్ణని భారత దర్శనము ప్రసంగం, డా.బూర్గుల రామకృష్ణారావు, 8—00వీరతిలకం నాటిక, రచన:రూపాకుష్ మోతీలాల్, 8—30ఎస్. పి. సౌందరవల్లి, 10—35ప్రసారసమాప్తి.

భద్రాచలం-రాజమండ్రి రోడ్డు నిర్మాణం

భద్రాచలం, జనవరి 24:— భద్రాచలం నుంచి చింతూరు, మారేడుపల్లి గ్రామాలమీదుగా రాజమండ్రికి మారుమూళ్ళ రోడ్డు నిర్మాణం 1970 వ సంవత్సరం నాటికి పూర్తికాగలదని ఖమ్మం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలియజేశారు.

భద్రాచలం—చింతూరుమధ్య 132తూములు నిర్మించడానికి నిర్ణయింపబడగా 50 తూములు నిర్మాణం పూర్తి అయింది. 46 తుఏడు నిర్మింపబడగలవు. వీటికి ఖర్చు లక్షా 50 వేల రూపాయలు. మిగిలినవి 1964—65 నాటికి పూర్తికాగలవు.

తురుబాక వాగుపై వంతెన నిర్మించడానికి 45 వేల రూపాయలు మంజూరు చేయబడింది. తరువాత కూనవరం—వెంకటాపురం కాల్వలపై మరికొన్ని వంతెనలు నిర్మింపబడగలవు.

రేపల్లె తాలూకాలో సత్యాగ్రహ సన్నాహం

రేపల్లె, జనవరి 22 :— కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ కొరటాల సత్యనారాయణ, శ్రీ పంజె పిచ్చయ్య, స్వతంత్ర సభ్యుడు శ్రీ యాపూరు సుబ్బారావు, రేపల్లె సమితి ఉపాధ్యక్షులు శ్రీ ముప్పరెడ్డి శ్రీరాములు ఇంకను మరి కొందరు కార్యకర్తలు గ్రామాలలో సభల ద్వారా సత్యాగ్రహం చేయుటకు ప్రజలను ప్రోత్సహిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఇంకా సత్యాగ్రహంలో పాల్గొన్నవారినే రానున్న పంచాయతీ ఎన్నికలలో ఎన్నుకోవలసినదని ప్రబోధం చేస్తున్నారు.

భూమిపన్ను తగ్గకపోతే సత్యాగ్రహం తథ్యం

ప్రభుత్వానికి అఖిలపక్ష కార్యాచరణసంఘం నోటీసు

(మన విలేఖరి)

రాజమండ్రి, జనవరి 22:— ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ కార్యనిర్వాహకవర్గ సమావేశం ఇవాళ సాయంత్రం ఇచటికి 35 మైళ్ళ దూరంలోవున్న రామచంద్రపురంలో స్టేట్ ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతను జరిగింది. డాక్టర్ ప్రకాశచంద్ర ఆటపటి, శ్రీ ఆకుల బుల్లిస్వామి, శ్రీ ఎస్. సీతాపతి, శ్రీ పి. తమ్మిరాజు, శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ ఎం. దేవేంద్రరావు, శ్రీ ఎస్.సత్యాఖి, శ్రీ ఎం. వెంకటస్వామి నాయుడు, శ్రీ ఎం. సుబ్బారాయుడు, డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు హాజరయ్యారు.

నిజాయితీ, పరువు, ... కల పరిపాలకునిగా పేరొందిన శ్రీ శొంఠి వెంకట రామమూర్తి మరణించుట పట్ల ఈ కమిటీ తన గాఢసంతాపాన్ని ప్రకటించింది.

పండిత జవహర్‌లాల్ నెహ్రూ ప్రస్తుత అనారోగ్యస్థితిపట్ల కమిటీ తనఆందోళనను తెలియజేస్తూ శ్రీ నెహ్రూ త్వరలోసంపూర్ణారోగ్యస్వస్థతినందాలని పరమేశ్వరుణ్ణి ప్రార్థించింది.

ఈనెల 31 వ తేదీలోపుగా అదనపు భూమిశిస్తులను రద్దు చేయటం, బంజరు భూములను భూమిరహిత పేదలకు, రివాయి జమీదార్లకు పంచియిచ్చుట మొదలయిన కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చకపోతే ఫిబ్రవరి మొదటి నుండి సత్యాగ్రహం ప్రారంభమవుతుందని ఆంధ్రముఖ్యమంత్రికి ప్రజాపార్టీ స్టేట్ ఛైర్మన్ శ్రీ తెన్నేటి విశ్వనాథం, అఖిలపక్ష కార్యాచరణ సంఘం ఛైర్మన్‌గా జారీచేసిన ఈ నోటీసును ఈ సంఘం పరిపూర్ణంగా ఆమోదిస్తూ, రాష్ట్రంలోని రైతులను తదితరులను ఉద్యమానికి అండదండలుగా నిలువవలసిందని ఈ కమిటీ ప్రజాపార్టీని అర్థిస్తున్నది.

'అమ్మకం పన్ను చట్టం సవరించాలి'

విజయవాడసభలో అభ్యర్థన

విజయవాడ, జనవరి 22:— విజయవాడ గ్రెయిన్ మర్చంట్ అసోసియేషన్ తృతీయ వార్షికోత్సవం శ్రీ గజవల్లి కోటయ్య అధ్యక్షతను జరిగింది. సంఘ కార్యదర్శి శ్రీ భాస్కరుని నరసింహారావు వార్షిక నివేదిక చదివారు. ప్రభుత్వానికీ,వర్తకలోకానికి మధ్యవర్తిగావుండి న్యాయమైన హక్కులకొరకు పోరాడే పవిత్ర సంస్థల స్థాపనావశ్యకతను గురించి ఆయన ప్రసంగించారు.

ఇటీవల ప్రభుత్వం అమ్మకంపన్ను చట్టమును గురించి చేసిన సవరణలు, రూల్సును అనుసరించి వ్యాపారం చెయ్యాలంటే కనీసం ఆరునెలలైనా వస్త్రాన్నిలంతావదివిఉత్తీర్ణుడై తేనేగాని, వ్యాపారంపెట్టటానికి అవకాశం కలగటంలేదు.అని శ్రీ కోటయ్య వక్కాణించారు. ఎంతచిన్న వ్యాపారమైనా ఒక సేల్సుటాక్సు ప్రాక్టీషనరునుపదా తన వద్ద పెట్టుకొంటేగాని వ్యాపారం అసేబోర్డును తొలించటానికి అర్హత లేకుండావుందని విమర్శించారు. ప్రభుత్వ నేడు వర్తకలోకాన్నిమాత్రం గుర్తింటటం లేదంటే, సత్యదూరంకాదనవర్తకలోకం మాట అన్నా, మొరఅన్నా ప్రభుత్వానికి చాలా ఉదాసీనంగా వుందనికూడా ఆయన అన్నారు వర్తకానికి, వర్తకునికి ప్రభుత్వం పెట్టిన ట్టుబాట్లతో ప్రస్తుతం వర్తకం కృంగిపోతూవుందనీ ప్రభుత్వం వర్తకలోకాన్ని యిప్పటికైనా గుర్తించి, ఆచరణయోగ్యమైన చట్టాన్ని, రూల్సును తయారుచేసి, అమలు పరచాలని కోరుతున్నావనీ అన్నారు.

ఈక్రిందివారు కార్యనిర్వాహకవర్గం ఎన్నుకోబడినది: అధ్యక్షుడు: శ్రీ గజవల్లి కోటయ్య, ఉపాధ్యక్షుడు: శ్రీ బూర్లె వెంకటసుబ్బయ్య, కార్యదర్శి: శ్రీ భాస్కరుని నరసింహారావు, సహాయకార్యదర్శి: శ్రీ వాళం వెంకటేశ్వర్లు, కోశాధికారి: శ్రీ పోకూరి వెంకట సుబ్బారావు, సభ్యులు: శ్రీయుతులు దోసపాటి రంగనాయకులు, కాజా కుటుంబరావు, పొత్తూరి భోగేశ్వరరావు, గాదంసెట్టి సూర్యనారాయణ, కొలిపాకల గురుస్వాములు, దేమ వెంకట వీరరాఘవయ్య.

నెల్లూరుకలెక్టర్‌కు వీడ్కోలు

నెల్లూరు, జనవరి 24:—ప్రజాసామ్యంతో సాన్నిహిత్యం కలిగినతరువాత ప్రజయందు, పంచాయతీరాజ్ యందు తన విశ్వాసం దృఢతరమైనదని నెల్లూరు జిల్లాకలెక్టర్ శ్రీ యం. వి. రాజగోపాల్ తనకిక్కడ జరిగిన వీడ్కోలు సన్మానంలో చెప్పారు.

కో—ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకి, జిల్లా కో-ఆపరేటివ్‌మార్కెటింగ్ సొసైటీ,కొనుగోలు దారుల సహకార సెంట్రల్ స్టోర్సు అధ్యక్షులు, డైరెక్టర్ల సంయుక్త యాజమాన్యాన ఈ సభ కో—ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకిలో ఏర్పాటు చెయ్యబడింది.

బ్యాంకి ప్రెసిడెంట్ శ్రీ ఆనం వెంకటరెడ్డి, జిల్లా కో—ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ జి. వెంకటసుబ్బారెడ్డి సభికులకు స్వాగత వాక్యాలు పలికారు.

శ్రీ రాజగోపాల్ ఇలా చెప్పారు: "బహుకాలం కలెక్టర్ అంటే, అధికార కాఠిన్యం, జనసామాన్యానికి అందుబాటులో లేని కృత్రిమమైన వాతావరణం, ఆడంబరం ఆవహించివుండేవి. కాని,దేశం స్వతంత్రమైన తరువాత కలెక్టర్ వహించవలసిన పాత్ర మారిపోయింది. ఆయన యిప్పుడు సంక్షేమ రాజ్యంలో విధినిర్వాహకుడు".

సభకు శ్రీ ఆర్. ఎల్. రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన ఈ జిల్లాకు కలెక్టర్ చేసిన సేవను ప్రస్తుతించారు.

శ్రీ టి. గోపాలకృష్ణయ్య(కొనుగోలు దారుల కో—ఆపరేటివ్ సెంట్రల్‌స్టోర్సుఉపాధ్యక్షుడు) శ్రీ రాజగోపాల్ "ప్రజా కలెక్టర్" అన్నారు.

శ్రీ ఎస్. వెంకట్రామయ్య శ్రీ రాజగోపాల్‌ను ప్రస్తుతిస్తూ పద్యాలు చదివారు.

బందరు కౌన్సిల్ సీట్ల పెంపు, వార్డుల పునర్విభజన

బందరు, జనవరి 24:— బందరు జనాభా లక్షదాటుటచే మున్సిపల్ కౌన్సిలర్ల సంఖ్య 32 నుండి 36 కు పెంచాలని, తదనుగుణంగా వార్డుల పునర్విభజన జరుపవలసిందని ప్రభుత్వం కౌన్సిల్‌ను కోరివున్నది.

ఇద్దరు హరిజనులు, ఇద్దరు స్త్రీలతో సహా 36 మందికి 36 ఏకసభ్య నియోజకవర్గాలను కౌన్సిల్‌వారు నిర్ణయించి పంపాలి. అది సరికాదని రిజర్వుసీట్లు జనరల్‌సీటుతో జతకలిసి ఉండాలనీ, అందుకు అనుకూలంగా నాలుగు రిజర్వుసీట్లు ఉన్నచోట్ల ద్విసభ్య నియోజకవర్గాలను సూచిస్తూ సవరించవలసిందని, లోగడ ప్రతిపాదనలను ప్రభుత్వం త్రిప్పిపంపింది.

మొన్న శ్రీ చెన్నూరి వేణుగోపాలరావు ఛైర్మన్ అధ్యక్షతను జరిగిన కౌన్సిల్ సమావేశంలో కోరిన మేరకు సవరణలు చేస్తూ మొత్తం 32 వార్డులు అందు నాలుగు ద్విసభ్య, 28 ఏకసభ్య నియోజకవర్గాలుగా నిర్ణయిస్తూ తమ ప్రతిపాదనలను పంపారు. అంతే యీ వార్డుల విభజనలో, ప్రభుత్వం సూచించిన సిద్ధాంతాలను పరిపూర్ణంగా అనుసరించలేదని ప్రతిపక్షులు ఆరోపణ చేస్తూ వచ్చారు.

మంచినీటి సరఫరా పథకం యింకా అభివృద్ధి చేయాలని కౌన్సిల్ సంకల్పించింది. లోగడ ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీ నుండి నాలుగున్నర లక్షలు అప్పుచేసి అభివృద్ధి పథకం అమలు జరిపి, మెయిన్‌లు వ్యాప్తిచేసి, వీధి పంపులతో పాటు పెక్కు గృహాలకు కూడా పంపులు ఇచ్చిన సంగతి విదితమే. ఆఅప్పుచాలావరకు తీర్చబడింది.

ప్రస్తుతం బందరులో లక్షను మించిన జనాభావుండడమేగాక,క్రమేపీపారిశ్రామికంగాఅభివృద్ధి చెందుతున్నది. ఈదృష్ట్యా మంచినీటి సరఫరా పథకం యింకా విస్తృతం చేయవలసివుంది. రెండు స్టోరేజి ట్యాంకులు చాలటంలేదు. మూడవ స్టోరేజిట్యాంకు త్రవ్వటకును, దాదాపు 40 ఏండ్ల క్రితం వేసిన ప్రధాన వాటర్ మెయిను మార్చి క్రొత్తవి వేయుటకు యింకా యితర అభివృద్ధులకూ రు. 14 లక్షల 55 వేల ఖర్చు అంచనా వేయబడింది.

తాము నిర్ణయించిన షరతులకు అంగీకరిస్తే లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌వారు పై మొత్తములో రు. 8.73 లక్షలు అప్పుగా యివ్వటానికి అంగీకరించారు.

మొన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఎల్. ఐ. సి. వారి షరతులకు లోబడి పై మొత్తం అప్పుగా తీసుకొనుటకును, మిగతా రు. 5.82 లక్షలు కౌన్సిల్‌వారే భరించుటకునూ అంగీకరిస్తూ తీర్మానించారు. ఇంకా ఈ తీర్మానాలు చేశారు.

ప్రస్తుతం సర్క్యులేషన్‌లో నున్న ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల బిల్లులో కొన్ని మార్పులు సూచించారు. కొద్దిరోజుల క్రితం వారు నియమించిన ఉపసంఘం సిఫార్సులను యీ తీర్మాన రూపంలో ఖాయపరిచారు. అందు ప్రధానమైనవి: కౌన్సిలర్లకు పిట్టింగు ఫీజు ఉండరాదు. కార్యనిర్వాహణకుగాను నియమించావలసిన ఎగ్జిక్యూటివ్ కమిటీ ఉండరాదు. అది అనవసరము. ప్రస్తుతము వలెనే వివిధ ఉపసంఘాలు అమలులో వుండవలెను.

అపాయింట్‌మెంట్ కమిటీ పరిధిలోలేని అన్ని ఉద్యోగాలలో నియామకాధికారం ఛైర్మన్‌కు ఉండాలి.

మున్సిపల్ ఆదాయము పెంపుదలకు అమవు గానుల్లై పెన్సింగ్‌చట్టము క్రిందికి రాగలవృత్తి వ్యాపారాలపై ఇతోధికంగా కంట్రోలు ఉంచుకునేందుకుగాను మున్సిపల్ హెల్త్ ఆఫీసరు శ్రీ గోపాలరావు పెక్కు ప్రతిపాదనలు చేశారు. వానిని కౌన్సిలు వారు శ్రీ తుర్లపాటి వెంకటేశ్వరరావు సూచనపైన్యాయవాది సలహాకు పంపారు. అనంతరం 1962—63 ఆడిట్ రిపోర్టులు పరిశీలనకు రావడమూ, కోరంలేక సభ వాయిదా పడటమూ జరిగినది. (మ.వి.)

మేలైన పశువులకు బహుమతులు

అలూరు ప్రదర్శనంలో

ఒంగోలు, జనవరి23:— దొడ్డవరప్పాడు కీలక గ్రామ పశుగణాభివృద్ధి కేంద్ర అధ్వర్యాన అల్లూరు గ్రామంలో పశు ప్రదర్శనంజరుపబడింది.

150 ఒంగోలు జాతిమేలు పశువులుప్రదర్శనంలో వుంచబడినవి. పరిసరప్రాంత రైతాంగం ప్రదర్శనానికి వచ్చారు. బహిరంగ సభకు శ్రీ జె. శంభూరెడ్డి అధ్యక్షతవహించారు. ఉత్తమ పశువులుగా నిర్ణయింపబడిన వాటికి శ్రీ యన్. బసిరెడ్డి బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ పి. హెచ్. వెంకటేశ్వరరావు వందన సమర్పణగావించారు. (మ.వి.)

నరుకుళ్లపాడులోస్కూలు భవన ప్రారంభోత్సవం

తాడికొండ, జనవరి 21:— తాడికొండ సమితిలోని నరుకుళ్లపాడు గ్రామమందు సమితి పాఠశాలకై నూతనంగా నిర్మింప బడిన శాశ్వత భవనానికి గుంటూరు కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి 16 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

గుంటూరుజిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీకాసు వెంగళరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభకు, శాసన సభ్యుడు శ్రీ గణపారావుస్వామిరెడ్డి అధ్యక్షతవహించారు. సమితి అధ్యక్షుడు శ్రీ గోగినేని కనకయ్య,శ్రీ యు. వెంకట్రామయ్య "ప్రాథమిక విద్య" "తలిదండ్రుల బాధ్యత"లను గురించి మాట్లాడారు. పాఠశాల భవన నిర్మాణమునకు యం. 31 సెంట్ల స్థలాన్ని దానమిచ్చిన శ్రీ సూర్యదేవర వీరరాఘవయ్యను భవన నిర్మాణమునకై అవిరళ కృషి చేసిన నరుకుళ్లపాడు పంచాయతీ ప్రెసిడెంటు శ్రీ యార్లగడ్డ జయరామయ్యను అభినందించారు. ఈ భవన నిర్మాణమునకు రు25,400లు ఖర్చు అయిందని చెప్పారు.

బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసరు, శ్రీపి. సత్యనారాయణరావు వందన సమర్పణ చేశారు.

శ్రీకాకుళం మున్సిపల్ సిబ్బందికి గృహవసతి

క్రొత్త బడ్జెటులో అవకాశం

శ్రీకాకుళం, జనవరి 24:— శ్రీకాకుళం మునిసిపల్ క్రొత్త బడ్జెట్ వివరాలివి:

1963—64సంవత్సరం బడ్జెట్ ప్రారంభం రు. 2,73,800— 60 శాతం బాకీలు ఉన్నవి. కొత్తస్కీముల ప్రకారం యిచ్చుటకు 50,000 రు.లు— 25,000 రు.లు బడ్జెట్‌లో చేర్చబడినవి. రహదార్లు, పిల్ల పనులు నిరుటి సంవత్సరం లాగే.

విద్య(ప్రాథమికకాదు) కోసం రు. 46,000 కేటాయించబడినది.

ఆరోగ్యం విషయంలో యథాతథంగా వే ఉంచబడినది. కొత్త పన్నులు కలపబడలేదు. మాతా శిశు కేంద్రానికి ఎట్టిఖర్చు కోరబడలేదు.

మార్కెట్టు, బస్సునిలుపుస్థలం మొదలగునవి మ్యునిసిపాలిటీవారే నిర్వహిస్తూ ఫీజు వసూలు చేస్తున్నారు.

ఎలక్ట్రిక్ దీపాల విషయంలో ఎలక్ట్రిక్ డిపార్టుమెంటుకు కౌన్సిల్‌వారు కొంత అప్పుగా యిచ్చుటకు తీర్మానించారు.

ప్రాథమిక విద్యావ్యాప్తికి క్రొత్తభవనము నిర్మించుటకు అవకాశంలేదు. ప్రభుత్వం ఆర్డరు అనుసరించి రు. 4,230 లు జనరల్ అకౌంటు నుండి ఖర్చుచేయవలసి ఉంటుంది.

మంచినీటి, డ్రెయినేజి క్రింద కౌన్సిల్‌వారు 25,000 రు. లు ఖర్చుచేయుటకు నిశ్చయించారు. ప్రస్తుతం రు. 10,000 లు వచ్చే ఏడాది రు. 13,000 ఖర్చు చేయుటకు నిశ్చయించింది. న్యూయేజ ఫారమ్‌కురు. 25,000.

చిన్న గృహనిర్మాణ పథకం క్రింద— మ్యునిసిపాలిటీలో పనిచేసేపాకీ పనివారికి ప్రత్యేకమైన గృహములు కట్టుటకుగాను అప్పు యిప్పించవలసిందిగా ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టబడినది.

రోడ్ల నిర్మాణానికి రు. 25000 లు కేటాయించబడినది. అప్పుడే 17,000 రూపాయలు పనులకు కౌన్సిల్ మంజూరు చేసినది.

గ్రంథాలయాభివృద్ధికి రు. 2,000 అంచనా వేయబడినది.

రు. 50,000 లతో మ్యునిసిపాలిటి ఆఫీసుకు యిల్లు కొనుటకు,ఆయిల్లు చక్కదిద్దుకొనుటకు మరొకరు.20,000లు బడ్జెట్‌లో ప్రవేశపెట్టబడినది. మ్యునిసిపల్ ఉద్యోగులకు యిళ్ళు కట్టుటకు కొంత అవకాశం కలిగించబడినది.— రహదారిబంగళాఅభివృద్ధికి 8,000రు.లు కేటాయించబడి ఖర్చు చేయబడినది.

రోడ్ల గురించి 17,8000 రూపాయలు అంచనా ఖర్చు మార్చిలోపున రు. 22,000లు ఖర్చు కాగలదు.

కూరగాయలఅమ్మకానికి షెడ్లు—ప్రస్తుతం బస్ స్టాండ్‌దగ్గర చిన్న షాపులు నిర్మించడం— బస్ స్టాండ్ మార్కెట్టుకు మారేపక్షంలో క్రొత్త షాపుల్ని కూడా ఖర్చుచేయుటకు అవకాశం కల్పించబడినది.

సెకండరీ విద్యావిధానంలో మున్సిపాలిటి జనరల్‌ఫండ్‌లోనుంచి ఎట్టి ఖర్చు పెట్టరాదు. కమీషనర్‌వారు — ప్రజలపై ఎట్టిపన్నులు విధించరాదనీ ఇప్పుడున్న పన్నులే అధికంగా ఉన్నాయని తెలియజేశారు. (మ. వి.)

శ్రీ సున్నం వీరరాజకవి షష్టిపూర్తి సన్మానం

శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతను

విశాఖపట్టణం, జనవరి24:— శ్రీసున్నం వీరరాజకవి షష్టిపూర్తి సన్మానం 19వ తేదీన శ్రీ జగన్నాథస్వామిఆలయ ఆవరణలో శ్రీ లలితకళా సుజనరంజనీసభవారి అధ్వర్యమున ఘనంగా జరుప బడినది. సభకు పలువురు విద్యావేత్తలు, వర్తకులు, కవులు, పండితులు వచ్చారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం సభకు అధ్యక్షత వహించారు.

సభను శ్రీ గంటి జోగిసోమయాజి ప్రారంభించి, సన్మాన సంఘం తరఫున పట్టువస్త్రాలు కవిగారికి బహూకరించి ఆశీర్వదించారు.

లలితకళా సుజన రంజనీ సభవ్యవస్థాపకులు కర్రి అచ్యుతరామారావుసన్మాన పత్రంసమర్పించారు. పలువురు కవివర్యులు పద్య పుష్పాలు సమర్పించారు.

డాక్టరు బెండపూడి పేరరాజురు. 116లు చదివించారు. శ్రీ మొసలికంటి సంజీవరావు శ్రీ టి. ఎస్. ఎన్.రాజు(చెయిర్‌మెన్), శ్రీ వాజ్‌దేవు చలమయ్య కవి ప్రభృతులు నూతన వస్త్రాలు బహూకరించారు. పలువురుఖద్దరు శాలువలు కప్పి కవిగారిని ఆశీర్వదించారు.శ్రీవివేకానంద ట్యుటోరియల్‌కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వివేకానంద చిత్రపటాన్ని,ప్రొఫెసర్ శ్రీకె. వి. అప్పారావుసెట్టి వెండి కాళీ విగ్రహాన్ని, శ్రీ కోమూరు రామారావు శేదర్ సంచినీ, శ్రీ పొడుగు విశ్వనాథాచారి పసుపుకొమ్ముపై చెక్కిన శ్రీ వినాయక విగ్రహాన్ని బహూకరించారు. శ్రీకోమూరు రామారావు కవిగారిచే రచింప బడిన చైనా"దుర్గాక్రమణ "అనే పద్యాలను అచ్చొత్తించి సభలో పంచి పెట్టారు.

శ్రీ రాంభట్ల లక్ష్మీనారాయణశాస్త్రీ, శ్రీ కాళూరి వెంకటనరసింగరావు శ్రీ జె. బాపురెడ్డి(ఆర్. డి. ఒ.) శ్రీ దివాకర్లరామమూర్తి, శ్రీ బి. వి. ఎస్. పాత్రుడు)లెక్చరర్ ఆంధ్రయూనివర్సిటీ), శ్రీ చేబ్రోలు సోమయాజులు (లాయరు), ప్రొఫెసర్ కె. వి. అప్పారావుచెట్టి మొదలైన విద్యావేత్తలు కవిగారి జీవిత విశేషాలు గూర్చి, కవితామాధుర్యాన్నిగూర్చి ప్రశంసించారు.

పలువురు పంపిన సందేశాలు శ్రీ బండారు సత్యనారాయణ చదివారు. శ్రీ వీరరాజు కవిత కృతజ్ఞతను పద్య రూపకంగా ప్రకటించారు. శ్రీ ఆర్. ఆర్. మోహనరావు(కార్యదర్శి)వందన సమర్పణతో సభ సమాప్తమైనది.

శ్రీ వీరరాజకవిగారికి వారి కుమారుళ్ళు వేదోక్తంగా అనాటి ఉదయం వారి స్వగృహమున షష్టిపూర్తి మహోత్సవం గావించారు.

వాన్‌డిన్‌బర్గ్, జనవరి 25:— ఎకో 2 రోదసికక్ష్యలో ప్రవేశించినట్లు నేడు ప్రకటించబడింది.

గుడివాడలో పరిషత్తు భవనాలకు ప్రారంభోత్సవం

శ్రీ మాగంటి అంకినీడు పేరిట

(మన విలేఖరి)

గుడివాడ, జనవరి 21:— గుడివాడలో కృష్ణా జిల్లా పరిషత్‌వారిచే నూతనముగ నిర్మింపబడిన "శ్రీ మాగంటి అంకినీడు జిల్లా భవనము"లను ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పరిషత్తు వారిచే నిర్మింపబడిన రెండవ అతిథిగృహానికి పరిషత్ అధ్యక్షుడు శ్రీ మాగంటి అంకినీడు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షతవహించారు. పరిషత్తు రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కె. శ్రీరామమూర్తి పతాకోత్సవం జరిపారు.

సాలీనా షుమారు రూ 20,000లు అద్దెల రూపంలో వచ్చే యీపరిషత్తు భవనాలు రూ 1,10,000 ల వ్యయంతో నిర్మింపబడినవనీ, ఇవి పరిషత్తుకు చాలా లాభదాయకమైనవనీ శ్రీ అంకినీడు అన్నారు. కృష్ణాజిల్లాలో గుడివాడ వ్యాపార రీత్యా, రాజకీయంగా కూడ ప్రాముఖ్యముగల పట్టణమగుటచే ఇక్కడరెండవ అతిథి గృహ నిర్మాణావశ్యకతను గుర్తించి రూ 60,000 ల వ్యయంతో ఆధునిక పద్ధతులలోయీ రెండవ అతిథి గృహం నిర్మింపబడినదనీ, లలిత కళలకునిలయమైన యీ గుడివాడలో ఒక నాటకశాల నిర్మాణావసరం గలదనీ, అదికూడ త్వరలో నిర్మింప బడగలదనీ ఆశిస్తున్నామన్నారు. ప్రజాహితకార్యక్రమాలలో ఎంతో ఆసక్తితో జిల్లా పరిషత్తుతో సహకరించుచున్న జిల్లా కలెక్టరు శ్రీ సుబ్రహ్మణ్యంను శ్రీ అంకినీడు అభినందించారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ జిల్లా పరిషత్తు అధ్యక్షుడుగా విద్య, రహదార్లు, భవన నిర్మాణములు మున్నగుఅభివృద్ధి కార్యక్రమాలపట్ల శ్రీఅంకినీడు చూపుతున్న శ్రద్ధ శ్లాఘనీయమన్నారు. స్వరాజ్యం సంపాదించి 16 సంవత్సరాలయినా ఫలితాలు తృప్తికరంగా లేవనే విమర్శలు గలవనీ, అందువల్లనే బ్లాకులు సమితులు ఏర్పాటు చేసి ఆయా గ్రామాల అవసరాలను గ్రామస్థులే శ్రద్ధతో తీర్చి దిద్దుకొనేటట్లు చేయబడిందన్నారు. 500జనాభా గల గ్రామాలలో సైతం పంచాయతీలుఏర్పాటు చేసి రివెన్యూ అధికారాలు కూడ వారికే అప్పగించాలనేఆలోచన కలదనీ, పరిపాలనా నిర్వహణ సులభ సాధ్యంగా ఉండేందుకు అవసరమయితే తాలూకాలను కూడ విభజించవచ్చునన్నారు. పట్టణాలు, పల్లెలను పాలించే రోజులు పోయావనీ, పల్లెలే వాటి పరిపాలన బాధ్యత స్వీకరించి, స్వయం సమృద్ధిగా ఉండాలనీ, అదే మహాత్ముడు ఆశించిన సంపూర్ణగ్రామ స్వరాజ్యమనీ, తద్వారానే మన కాంగ్రెసు నూతన అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్ ప్రతిపాదించిన ప్రజాస్వామ్యవాద సాధనసాధ్య మవుతుందన్నారు. గ్రామ సీమలలో నిరక్షరాస్యత నిర్మూలనకై పరిషత్తులు, పంచాయతీసమితులు వారి కృషిని ద్విగుణీకృతం చేసి పల్లె ప్రజలను చైతన్య వంతులుగాచేయాలన్నారు.

'సువర్ణ మాల' కృతిసమర్పణ

శ్రీ కాకాని నరసింహారావుచే రచించిన 'సువర్ణమాల' కావ్యమునుజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ అంకినీడుకును, 'బాలప్రబోధం' శ్రీఅంకినీడు కుమారుడు శ్రీ మోహన్‌దాస్‌కును ప్రదేశ్‌కాంగ్రెసుఅధ్యక్షుడు(శ్రీ బ్రహ్మయ్యఅధ్యక్షతను జరిగిన సభలో కృతి సమర్పణ జరిగింది. ఆంధ్రనలంద అధ్యక్షుడు డాక్టరు అద్దేపల్లి నారాయణరావు కావ్యములనుఆవిష్కరించి వాటి విశిష్టతను వివరించారు.

డాక్టరు నారాయణరావు, శ్రీ బ్రహ్మయ్య, శ్రీ నరసింహారావులకు శ్రీ అంకినీడు నూతన వస్త్రములను బహూకరించారు.

వారి కుమారుడు మోహన్‌దాస్ జ్ఞాపకార్థం ఆతనిపేర స్కాలర్‌షిప్ ఏర్పాటుకై స్థానిక ఎ యన్. ఆర్. కళాశాలకు రూ 1000లుఆయన విరాళ మిచ్చారు.

శ్రీ జి. యస్. ఆర్. ఆంజనేయులు, శ్రీ కావూరి కామేశ్వరరావు, శ్రీ గుదిమెళ్ల రామానుజాచార్యులుకవిని ప్రశంసిస్తూ మాట్లాడిన పిదప అధ్యక్షుడు మాట్లాడుతూ శ్రీ కాకాని సంఘ శ్రేయస్సుకు పనికివచ్చే మరికొన్ని గ్రంథాలను వ్రాయ వలసినదిగా కోరారు.

శ్రీ డి. నరసింహారావు వందన సమర్పణ గావించారు.

* * *

గుడివాడ, జనవరి17:—స్థానిక లాయర్ల సంఘ సర్వ సభ్య సమావేశం శ్రీ జి. గౌరీపతిరావు అధ్యక్షతను జరిగింది. శ్రీ మోటూరి వెంకటేశ్వరరావు అధ్యక్షుడుగను,శ్రీ గురజాడ నరసింహారావుకార్య దర్శిగను, శ్రీయుతులుజి.వి.అప్పారావు, జి. గౌరీపతిరావు, ఉప్పలపాటి వీరభద్రరావు కార్యవర్గ సభ్యులుగా నూతన సంవత్సరమునకు ఎన్ని కయ్యారు.

ఖర్గపూర్ కౌన్సిల్ ఎన్నికలు

ఖర్గపూర్, జనవరి 23 :— 19 వ తేదీన జరిగిన స్థానిక మునిసిపల్ ఎన్నికలలో మొత్తం 19 సీట్లలోను యునైటెడ్ సిటిజన్స్ కమిటీ తొమ్మిది సీట్లును, కాంగ్రెసుకు6సీట్లును,స్వతంత్రులకు నాలుగు సీట్లును,వచ్చినవి. శ్రీ ఎన్.సన్యాసిరావు యునైటెడ్ సిటిజన్సు కమిటీఅభ్యర్థిగను శ్రీ పెంటయ్య స్వతంత్రులుగాను ఎన్నికైనారు.

వయోజన వోటింగు పద్ధతిలో ప్రప్రథమంగా ఈ ఎన్నిక జరిగింది. ఖర్గపూర్ మున్సిపల్ ఏరియాలోని మొత్తం 60 వేలవోటర్లలో 20 వేలవరకూ తెలుగువారు. ఈసారి యునైటెడ్ సిటిజన్స్ పార్టీవారు యేర్పాటు చేయనున్న మున్సిపల్ కమిటీకి ఆంధ్రుడు ఛైర్మన్ కావచ్చునని ప్రజ లనుకుంటున్నారు.

వెయ్యిమంది పేదలకు వస్త్రదానం

వీరవాసరం, జనవరి 23:—

వీరవాసరం జిల్లా పరిషత్తు హయ్యర్ సెకెండరీ పాఠశాలా భవన భూరి విరాళ కర్తలు, దేవాలయముల ధర్మకర్త శ్రీ మద్దాల రామకృష్ణమ్మనాయుడు సంక్రాంతిరోజున మమారు వెయ్యిమంది పేదలకు వస్త్రాలు పంచిపెట్టారు.

'ప్రతి హైస్కూలులో సీనియర్ హిందీ పండితుని నియమించాలి'

జనగాము, జనవరి 22 :— వరంగల్లు జిల్లా హిందీ ప్రచారక మండలి సర్వసభ్య సమావేశం కాజీపేట లో శ్రీ బి. భీమసేన్ నిర్మల్ అధ్యక్షతను జరిగింది.

శ్రీ పయ్యావ్ అన్వరుల్లా, శ్రీ వి. లక్ష్మణాచారి, శ్రీ బి.భీమసేన్ నిర్మల్, శ్రీ డి.లక్ష్మణరావు దక్షిణ భారత హిందీ ప్రచార సభకు ప్రతినిధులుగా ఎన్నికైనారు.

గౌరి పెద్ద రామకృష్ణారావు కార్యదర్శి సందేశములను వినిపించారు. కార్యదర్శి నివేదిక,మండలి ఆదాయ వ్యయము ఆమోదింపబడినవి.

హెచ్. ఎస్. సి. పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని ప్రవేశిక పరీక్షలో కూర్చునుటకు అనుమతించవలసిందిగా దక్షిణభారత హిందీ ప్రచార సభవారిని కోరుతూ తీర్మానించడమైనది.

4వ తరగతి కేంద్రప్రభుత్వోద్యోగులకు తమ తమ మాతృభాషలద్వారా హిందీ నేర్చుకొనుటకు తగు వీలును కల్పించవలసిందిగా కేంద్రప్రభుత్వమువారిని కోరుతూ తీర్మానించడమైనది.

ప్రతి హైస్కూలునందు ఒక సీనియర్ హిందీ పండితుని నియమించవలసినదిగా ఆంధ్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

శ్రీ ఎమ్. రవీంద్ర శ్రీ గౌరి పెద్ద రామకృష్ణారావు, శ్రీ అంబడిపూడి హనుమయ్య, శ్రీ పి. రామచంద్రుడు, ప్రచారావశ్యకతను, ప్రచారకుల స్థితిగతులను గూర్చి ప్రసంగించారు.

అధ్యక్షులు శ్రీ నిర్మల్ వరంగల్లు నగరమందు హిందీ ప్రచార కార్యమును ప్రచారకుల సంఘము, నిర్వహించుటకు ఒక ఆర్గనైజరును నియమించవలసిన అవసరమునుగూర్చి చెప్పారు.

శ్రీ రవీంద్రనాథ్ వరంగల్లు నగర ఆర్గనైజర్‌గా నియమించుతూ తీర్మానించడమైనది.

అమూల్యమైన వస్తువులను రక్షించుకోండి



తమ అమూల్యమైన వస్తువు లన్నింటిని కొయ్య బీరువాలలోను, ఇతర గుప్త ప్రదేశాలలోను దాచుకొన్నప్పటికీ, దొంగలు పడడంతో అవి అన్నీ ఒకే ఒక రాత్రి పోగొట్టుకొని దరిద్రులైనవారు లెక్కకు మిక్కుటంగా వున్నారు

కరెన్సీనోట్లు దస్తావేజులు మొదలైన ముఖ్యమైన పత్రాలు చెదలుపట్టియో, ఎలుకలు, ఇతర కీటకాలు తినడం వల్లనో సర్వస్వం కోల్పోయిన వారు కూడా వున్నారు

ఇలాంటి ఘోర విపత్తుల బారి పడకుండా రక్షించుకోవాలంటే దానికై మీ ఇనుప బీరువాలో గాని, కొయ్య బీరువాలో గాని గోద్రెజ్ నగదు పెట్టెలో లేదా నగల పెట్టెలో బిగించుకోండి

బీరువాలో చిన్న ఇనుపపెట్టెవలె ఇది పూర్తి రక్షణ నివ్వగలదు

ఆఫీసులకు, దుకాణాలకు ఇది అత్యావశ్యకమైనది



గోద్రెజ్ నగల పెట్టె
గోడలో అమర్చుకోవడానికి వసతి



గోద్రెజ్ నగదు పెట్టె
తీసివేయడానికి వీలుగా అరుగు భాగం తయారుచేయబడివుండున మేజాబల్లలకు, కౌంటర్లకు, లేదా బీరువాలోని షెల్ఫులకు కూడా దీనిని బిగించుకోవచ్చు

తీయడానికి వీలులేని గోద్రెజ్ తాళం
దాని తాళపు చెవి తప్ప, మరొక తాళంచెవితో తీయడానికి వీలులేనట్టిది.
రెండు తప్పుటగం గోర్డియన్ తాళాన్ని నగదుపెట్టెకు అదనంగా వేసుకోవచ్చు.

వీటి ధరకంటె ఇవి రక్షించే అమూల్యమైన వస్తువుల ధర అత్యధికం

సచిత్రమైన కరపత్రంకోసం నేడే వ్రాయండి
గోద్రెజ్ & బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కం. ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • ఢిల్లీ • మద్రాసు • కాన్పూర్ • హైదరాబాద్
ఇండియా అంతటా, విదేశాలలోను కూడా స్టాకిస్టులు గలరు.

Godrej గోద్రెజ్ అంటే శ్రీరామరక్ష
రిజిస్టర్డ్ స్థాపితం: 1897

C & CB-1/12-63 (48x3C) TEL.

విదేశాలలో అతి వైభవంగా భారత రిపబ్లిక్ దినోత్సవాలు

ఖాట్మండూ, జనవరి 27:— వివిధ దేశాలలో భారత రిపబ్లిక్ దినోత్సవాలు నిన్న అతివైభవంగా జరిగాయి.

పెక్కు విదేశాలలోగల భారతీయులు ఎంతో ఉత్సాహంతో, ఉల్లాసంతో ప్రశాంతగంభీర వాతావరణంమధ్య రిపబ్లిక్ దినోత్సవాలను జరుపుకున్నారు.

ఈ సందర్భంలో ఖాట్మండూలోని భారతీయులు వందలాదిగా భారత దౌత్యకార్యాలయం వద్ద సమావేశమైనారు. భారత రాయబారి శ్రీ హరీశ్వరదయాళ్ త్రివర్ణ పతాకాన్నిఆవిష్కరించి, రాష్ట్రపతి రాధాకృష్ణన్ సందేశాన్ని చదివి వినిపించారు.

తరువాత ఆయన, తమ తమ విధులను విశిష్టంగా నిర్వహించిన దౌత్య కార్యాలయ ఉద్యోగులు పలుగురికి నగదురూపంలో బహుమతులుఇచ్చారు.

రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా రాయబారి శ్రీ హరీశ్వర దయాళ్ ఏర్పాటు చేసిన ఒక స్వాగతసత్కార సభకు రాణి రత్నాదేవి, ఇతర రాజకుటుంబీకులు అతిథులుగా విచ్చేశారు. పలువురు మంత్రులు, అధికారులు, దౌత్యప్రతినిధులు కూడా హాజరైనారు.

పతాకావిష్కరణానంతరం ప్రసిద్ధ భారతీయ వర్తకి కుమారి దమయంతీజోషి, ఆమె బృందం జాతీయ గీతాన్ని గానం చేశారు. ప్రజలు కూడా ఈ బృందగానంలో పాల్గొన్నారు.

ప్రధాని నెహ్రూకు ఇప్పుడు పూర్తిగా స్వస్థత చేకూరిందని, న్యూఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవాలలో ఆయన పాల్గొంటున్నారని భారత రాయబారి ప్రకటించగానే ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

గాంగ్‌టాక్‌లో

గాంగ్‌టాక్, జనవరి 27:— నిన్న ఉదయం ఇక్కడ నగరమంతటా పొగమంచు దట్టంగా కమ్ముకుని ఉన్నప్పటికీ భారత రిపబ్లిక్ దినోత్సవాలు అతివైభవంగా, ఉల్లాసంగా జరిగాయి.

బజారు ప్రాంతంలో దుకాణాలముందు త్రివర్ణ పతాకాలతో అలంకరించారు.

రెసిడెన్సీ ప్రాంతంలో జరిగిన ఒక ఉత్సవంలో తాత్కాలికరాజకీయోద్యోగి శ్రీ జగదీష్‌లాల్ మల్హోత్రా, త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. సైనికులు బ్యాండు వాయిద్యాలతో జాతీయ గీతాన్ని ఆలపించారు.

భారత సైనికాధికారులు, పౌరఉద్యోగులు పలువురు హాజరైనారు. శ్రీ జగదీష్‌లాల్ వారందరికీ స్వాగతం పలికి రాష్ట్రపతి రాధాకృష్ణన్ పంపిన రిపబ్లిక్ దినోత్సవ సందేశాన్ని చదివి వినిపించారు.

సిక్కిం-[illegible] పర్వతమయ సరిహద్దు ప్రాంతంలో ఒక కొత్త ఇనుప వంతెనకు ప్రారంభోత్సవం జరిగింది. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ యస్. విశ్వనాధన్ దీనికి ప్రారంభోత్సవం జరిపారు. సైనికులు, కార్మికులు, భారత మాతాకూ జై!' అను నినాదాలు ఇస్తుండగా ఈ ప్రారంభోత్సవం జరిగింది.

గాంగ్‌టాక్‌లోను, దాని పరిసరప్రాంతాలలోను భారత ప్రభుత్వ భవనాంపై భారత త్రివర్ణ పతాకాలు రెపరెపలాడుతూ కాంతులు విరజిమ్మాయి.

రంగూన్‌లో

రంగూన్, జనవరి 27:— రంగూన్ భారతీయులు అతి వైభవంగా నిన్న ఇక్కడభారత రిపబ్లిక్ దినోత్సవాలను జరుపుకున్నారు.

ఈ సందర్భంలో నిన్న ఉదయం భారత రాయబారి భవనంవద్ద భారతీయులందరూ సమావేశమైనారు.

అఖిలబర్మా భారతకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కులదీప్‌సింగ్ ప్రజలను ఉద్దేశిస్తూ రిపబ్లిక్ దినోత్సవాల ప్రాధాన్యతనుగురించి తెలియజేశారు.

ఈ సందర్భంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అందజేసిన రిపబ్లిక్ దినోత్సవ సందేశాన్ని భారత చార్జి—డీ—అఫైర్స్ శ్రీ ఇ. గోన్సాల్వస్ చదివి వినిపించారు.

ప్రజలు శాంతి సామరస్యాలను కాపాడుకుంటూ ప్రధానినెహ్రూకు సత్వరం స్వస్థత చేకూరాలని ప్రార్థించవలసిందిగా ఆయన ప్రజలను కోరారు.

స్వాతంత్ర్యంపొందిన తదాది భారతదేశం వివిధ రంగాలలో సాధించిన అభ్యున్నతిని గురించి కూడా ఆయన వివరించారు.

సింహళంలో

కొలంబో, జనవరి 27:—భారత రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ఇక్కడ భారతహైకమిషనర్ శ్రీ బి. కె. కపూర్ నిన్న సాయంత్రం ఇక్కడ ఏర్పాటు చేసిన స్వాగత సత్కారానికి పలువురు అతిథులు విచ్చేశారు.

నిన్న ఉదయం భారత హైకమిషన్ సభ్యులు సమావేశమై ఒక చిన్న సభ ఏర్పాటు చేశారు. ఆ సభలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మున్నగువారు పంపిన సందేశాలు చదవబడినాయి.

భారత రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా సింహళంలో అనేక పత్రికలు ఇండియా సాధించిన అభివృద్ధిని గురించిన వ్యాసాలతో ప్రత్యేకవ్యాసానుబంధాలను ప్రచురించినవి.

మాస్కోలో

మాస్కో, జనవరి 27:—మాస్కోనగరంలో కూడా భారత రిపబ్లిక్ దినోత్సవాలు అతి వైభవంగా జరిగాయి.

ఈ సందర్భంలో ఇండియాను గురించిన పెక్కు వ్యాసాలతో మాస్కో పత్రికలు అనేకం ప్రత్యేక అనుబంధాలను ప్రచురించాయి.

గత పదేండ్లలోను ఇండో—సోవియెట్ సంబంధాలు అంతర్జాతీయ సంబంధాలలో అనుపమానమైనపాత్ర వహించినవని ఈ సందర్భంలో ఇక్కడ పరిశీలకులు అభివర్ణించారు.

సోవియెట్ దూరప్రాచ్యంలోను, సోవియెట్ మధ్యఆసియాలోను, అల్మా—అటా, తాష్కెండులలోను, లెనిన్‌గ్రాడ్‌లాంటినగరాలలోను భారత రిపబ్లిక్ దినోత్సవాలు వైభవంగా జరిగినట్లు ఇక్కడికి వార్తలు వచ్చాయి.

సోవియెట్ ప్రజలు సోవియట్ యూనియన్ అంతటా భారత రిపబ్లిక్ దినోత్సవాలు జరుపుకున్నారని ఒక సోవియట్ అధికారి పి. టి. ఐ. విలేఖరికి తెలియజేశారు.

అకాలీ సంభాషణల వైఫల్యం

మాస్టర్ తారాసింగ్‌పై సంత్ ఫతేసింగ్ ఆరోపణ

భటిండా, జనవరి 25:— ఇటీవల అమృతసరంలో జరిగిన అకాలీ ఐకమత్య సంభాషణలు విఫలమవడానికి మూలకారణం మాస్టర్ తారాసింగ్ అని అకాలీనాయకుడు శ్రీ సంత్ ఫతేసింగ్ ఆరోపించారు.

శ్రీ సంత్ సింగ్ ఒక ప్రకటన చేస్తూ యిలా అన్నారు.

"ఉభయవర్గ ప్రతినిధులైన శ్రీ జతేదార్ మోహన్‌సింగ్‌టర్, జతేదార్ అచార్‌సింగుల మధ్య రాజీసంభాషణలు చక్కగా, సరసంగా సాగిపోతూండగా మధ్యలో తారాచంద్ ఆచార్‌సింగ్ వెనక్కు పిలిపించి, అతనిస్థానంలో భూపేంద్రసింగును యిరికించడం యీ ప్రతిష్టంభనకు కారణమైంది."

"అన్ని విషయాలలోను వారికి స్వేచ్ఛ నిచ్చియుండాల్సింది. సంభాషణలు ఫలించవచ్చుననే ఆశతో నేను చివరిదాకా మౌనంగావే వుండిపోయాను. కాని శ్రీ తారాసింగ్ అనుచితప్రసంగాలకు హద్దుపద్దు లేకుండాపోయింది" అని శ్రీ సంత్‌సింగ్ ఆరోపించారు.

బీహార్‌లో శీతల పవనాలు

పాట్నా, జనవరి 27:— బీహార్‌లోని దర్బాంగా, బరావుని, ముజాఫర్‌పూర్, మొదలైన వివిధ ప్రాంతాలలో శరీరం గడ్డకట్టిపోయేటంత చలిబాధను ప్రజలు అనుభవిస్తున్నారు. ఉత్తర చాంపేరన్ జిల్లాలో శీతలపవనాలవల్ల రాబి పంట, కూరల పంటలు బాగా దెబ్బతిన్నవి.

ఢాకా అల్లరులలో మృతుల సంఖ్య

వెయ్యికిమించి ఉండవచ్చునని వార్తలు

న్యూఢిల్లీ, జనవరి 25:—తూర్పుపాకిస్తాన్ అల్లరులలో మృతులసంఖ్య వెయ్యికిదాటవచ్చునని ఇప్పుడు వస్తున్న వార్తలవల్ల స్పష్టంగా తెలుస్తుంది.

ఈ అల్లరులలో వెయ్యిమందివరణించినట్లు మొన్న ఒక విదేశవార్తాసంస్థ తెలియజేసింది.

ఈ వార్తనిజంకాదని ఇక్కడ పాకిస్తాన్ ఖండించింది. అయితే పాకిస్తాన్ హైకమిషన్ ఈ ప్రకటనలో మరికొంత సమాచారాన్ని అందజేసింది. ఈ కల్లోలాలు, కేవలం ఢాకా, నారాయణగంజ్‌లకు మాత్రమే పరిమితం కాలేదని, యిమెన్‌సింగ్, కోమిల్లాలాంటి ఇతర జిల్లాలకు కూడా ఇవి వ్యాప్తి చెందినవని తెలియజేసింది.

కాశ్మీర్ సమస్యపట్ల ఇండియా వైఖరి

శ్రీ సి. ఎస్. ఝూతో రాయబారుల చర్చ

న్యూఢిల్లీ, జనవరి 25:—భద్రతాసంఘములో సభ్యత్వంగల ఐదు దేశాల రాయబారులు నేడు కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝూను విదేశాంగ కార్యాలయంలో కలుసుకొన్నారు.

పాకిస్తాన్ కోరికపై కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘం చర్చించినప్పుడు ఇండియా ఎటువంటి వైఖరిని అవలంబించగలదో తెలుసుకోవడానికే వీరు ఈ సమావేశం జరిపారు.

శ్రీ ఝూను కలుసుకొన్నవారు సోవియెట్ యూనియన్, అమెరికా, మొరాకో, బ్రెజిల్, చెకోస్లోవేకియాల రాయబారులు.

ఇదే సమయంలో పాకిస్తాన్‌లోని ఇండియా హైకమిషనర్ శ్రీ బి. పార్థసారధి కాశ్మీర్ సమస్యపై ఇండియా వాదాన్ని సిద్ధం చేసుకొనడంలో తోడ్పడడానికి యిక్కడకు వచ్చారు.

శంకర్స్ వీక్లీబాలలపోటీలో విజేతలకు బహుమతులు

న్యూఢిల్లీ, జనవరి 25:— 'శంకర్స్ వీక్లీ' పత్రిక నిర్వహించిన 1962 అంతర్జాతీయ బాలల పోటీలో గెలుపొందిన వారికి కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా నిన్న సాయంత్రం ఇక్కడ వైభవంగా జరిగిన ఒక సభలో బహుమతులు పంచిపెట్టారు.

ఈ సందర్భంలో శ్రీ చాగ్లా ముక్తసరిగా మాట్లాడుతూ స్నేహ, సౌభ్రాత్రుత్వాలకు బాలలే అత్యుత్తమరాయబారులని అభివర్ణించారు. కళాదృష్టితో బాలలంతా ఏకమైనట్లయితే అంతర్జాతీయ ప్రేమ, సౌభ్రాత్రుత్వాలకు అంతకంటె ఉత్తమ సంస్థ ఉండబోదని ఆయన వక్కాణించారు.

వర్ణచిత్రాల, సాహిత్యవ్యాసాల పోటీలలో పాల్గొన్న వివిధదేశాల బాలలు దాదాపు 400 మందికి బహుమతులు ఇవ్వబడినాయి.

పాకిస్తాన్‌లో అవామీలీగ్ పునరుద్ధరణకు నిర్ణయం

ఢాకా, జనవరి 27:— అవామీలీగ్‌ను పునరుద్ధరించడానికి పశ్చిమ పాకిస్తాన్‌లో జరిగిన నిర్ణయాన్ని పురస్కరించుకుని, తూర్పుపాకిస్తాన్‌లోకూడా ఈ పార్టీని తిరిగి నెలకొల్పడానికి పార్టీకార్యవర్గం నిశ్చయించింది.

అవామీ లీగ్ మాజీకార్యదర్శి శ్రీముజిబూర్ రహమాన్‌గృహంలో 17 జిల్లాలకు చెందిన లీగ్‌శాఖల ప్రతినిధులు సమావేశం జరిపి పై నిర్ణయం చేసారు.

పాకిస్తాన్‌లో అవామీలీగ్‌ను తొలుత శ్రీ సుహ్రావర్దీ స్థాపించారు.

1958వ సంవత్సరంలోపాకిస్తాన్‌లో సైనిక శాసనం ప్రవేశపెట్టినప్పుడు, అన్ని రాజకీయ పక్షాలతోపాటు దీనిని కూడా నిషేధించడం జరిగింది.

అతార్ రహమాన్ మొదలైనవారు, పార్టీ పునరుద్ధరణ ప్రస్తుతదశలో అవసరమని భావిస్తున్నారు. అవామీలీగ్‌ను ప్రస్తుత దశలో పునరుద్ధరించడంవల్ల ప్రజాస్వామిక వర్గాల ఐక్యత దెబ్బతినగలదని ఆయన అన్నారు.

పాకిస్తానీలచే పశులకాపరి అపహరణ

కలకత్తా, జనవరి 27:—తూర్పుపాకిస్తాన్ రైఫిల్‌దళానికి చెందిన సాయుధ సైనికుల మద్దతుతో, పాకిస్తానీలు అనేకమంది మొన్న భారతభూభాగంలోని తేతూలియా సమీపంలోని పచ్చిక బీడులలో అక్రమంగా ప్రవేశించి, ఒక పశువుల కాపరిని, 378పశువులను, గొర్రెలను అపహరించి తమ ప్రాంతంలోనికి తీసుకుని వెళ్ళినట్టు కలకత్తా పోలీసు కార్యాలయానికి మొన్న రాత్రి అందిన ఒక వార్తను బట్టి తెలుస్తున్నది.

తేతూలియా మాల్దా జిల్లాలో ఉన్నది.

పాకిస్తానీయులు భారతభూభాగంలోనికి అక్రమ ప్రవేశించడంపట్ల, మాల్దాజిల్లా మాజిస్ట్రేటు, రాజషాహిలోని డిప్యూటీ కమిషనర్‌కు తీవ్ర నిరసన తెలియజేశారు.

పాక్ ప్రతిపక్షాలపై నిర్బంధ విధానం

రావల్పిండి, జనవరి 25:— పాకిస్తాన్ ప్రభుత్వం ప్రతిపక్షాలు ఏర్పరచిన జాతీయ ప్రజాస్వామిక ఐక్యసంఘటన నాయకులపై తీవ్రనిర్బంధవిధానాన్ని అవలంబించింది. ఐక్యసంఘటన నాయకులు జాతీయ వ్యతిరేక చర్యలలో పాల్గొంటున్నారని, పాకిస్తాన్ వార్తాసంబంధాలమంత్రి అబ్దుల్‌ఖాన్ విమర్శించారు.

బీహార్ రాష్ట్రంలో యురేనియమ్ ఖనిజం నిధులు

సెరాయ్‌కేలా (బీహార్) జనవరి 27:— ఇక్కడికి 40 మైళ్ళ దూరంలో ఉన్న భాటిన్ ప్రాంతంలో ఉత్తమశ్రేణికి చెందిన యురేనియమ్ ఖనిజాన్ని భారతప్రభుత్వ అణుశక్తిశాఖవారు కనుగొన్నారు. ఈ ప్రాంతంలో యురేనియమ్‌ఖనిజంఫ్యాక్టరీనెలకొల్పే అవకాశంఉన్నది.

రేడియో, వ్యవసాయ కార్యక్రమాలపై గోష్ఠి

న్యూఢిల్లీ, జనవరి 25:— ఇచట జరుగుతున్న ఫారమ్ బ్రాడ్‌కాస్టింగ్ సెమినారు నిన్న ఉదయం భారత్ వ్యవసాయరంగంపై గోష్ఠి జరిపింది. 12 దేశాలనుండి యీ సభకు హాజరైన ప్రతినిధులు కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలు, విస్తరణ సేవా కేంద్రాల విషయమై రైతులు చూపుతున్న శ్రద్ధ, గ్రామస్వామ్య సేవకసంస్థ మున్నగువాని విషయంలో విశేషమైన ఆసక్తిని కనబరచారు.

కేంద్ర వ్యవసాయశాఖా కార్యదర్శి శ్రీ జి. ఆర్. కామత్ యీ గోష్ఠిలో పాల్గొంటూ యిలా అన్నారు :

"గత పదిసంవత్సరాలలోనూ భారతదేశ వ్యవసాయోత్పత్తి పెరిగింది. ఈ పెరుగుదల తృప్తికరంగా లేకపోయినప్పటికీ ఉత్పత్తి పెరుగుతున్నమాట సత్యం."

శ్రీ కామత్ అధికతర వ్యవసాయోత్పత్తికి, ఫారమ్ బ్రాడ్‌కాస్టింగుకూ సంబంధించిన వివరాలను యిచ్చారు.

బావిపై పలకకూలి ఇద్దరు బాలికల మృతి

మధురై, జనవరి 27:—ముగ్గురు బాలికలు, ఒక బావిపైన కప్పిన జింక్ పలకపై కూర్చుని ఉండగా, పలకకుఆధారంగాఉన్నదూలం కూలి జరిగిన ప్రమాదంలో బాలికలలో ఇద్దరు మరణించారు. ఒక బాలిక తీవ్రంగా గాయపడింది. ప్రమాదానికి గురియై మరణించిన బాలికలలో ఒకరి వయస్సు ఆరుసంవత్సరాలు, మరొకరి వయస్సు 17 సంవత్సరాలు.

క్రీడాలోకం :

రెండవ క్రికెట్ టెస్ట్ డ్రా

బొంబాయి, జనవరి 27:—గత అయిదు రోజులనుంచి ఇచ్చట బ్రాబోర్న్ స్టేడియంలో ఇండియా—ఇంగ్లండ్‌మధ్య జరిగిన రెండవ 'క్రికెట్‌టెస్టు' సమాప్తమయింది.

మొదటిరోజున ఇండియా 99 పరుగులకే 6 వికెట్లు కోల్పోయినను, బోర్డే— దురానీలవల్ల 300 పరుగులు మొదటి ఇన్నింగ్సులోచేయగల్గారు.

ఇంగ్లండ్ తన మొదటి ఇన్నింగ్సులో 233 పరుగులు మాత్రమే చేయగల్గింది. దీనివల్ల ఇండియా జట్టుకు పరుగుల ఆధిక్యతవచ్చింది.

ఇంగ్లండ్ జట్టులోని కొంతమంది ముఖ్యులకు దెబ్బలవల్లగాని, జబ్బువల్లగాని ఆడలేకపోవటం దీనికి ముఖ్యకారణం. మైసూర్‌కు చెందిన యువకుడైన చంద్రశేఖర్ (18 సం.)ఇంగ్లండ్ ఇన్నింగ్సులో 67 పరుగులకు 4 వికెట్లు పడగొట్టాడు. ఇది ముఖ్యవిశేషం. ఇండియా తరపున విజయ మెహ్రా 17 సంవత్సరముల వయస్సులో ఆడిన పిన్న వయస్కుడు. అతని తర్వాత చంద్రశేఖర్‌కు యీ ఘనత వచ్చింది.

రెండవ ఇన్నింగ్సులో, ఇండియా త్వరగా పరుగులుచేసి, విజయానికి పాటుపడ గలదని ఆశించారు. 3వ రోజు ఆఖరున, ఒక వికెట్టు నష్టానికి 91 పరుగులు చేయగల్గడంతో ఇది సాధ్యమని భావించబడ్డది. కాని 4వ రోజున 2 నిమిషాలకు ఒకపరుగుచొప్పున చేయడంతో ఇండియా విజయావకాశాన్ని కోల్పోయింది. 4వ రోజు ఆట ఇంకా 25 నిమిషాలకు ముగిసేముందు, ఇండియా కెప్టెన్ పటౌడీ 249 పరుగులకు రెండవ ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించాడు. దీంతో ఇంగ్లండ్ 345 నిమిషాలలో 317 పరుగులు విజయానికిచేయవలసిఉంది. ఇది సాధ్యముకాదా.

ఆఖరిరోజున లంచ్ సమయానికి ఇంగ్లండ్ ఒకవికెట్ నష్టపోకుండా 125 పరుగులుచేసింది. అటుతర్వాత వేగంగా పరుగులు చేయవచ్చును. కాని లంచ్ విరామసమయం తర్వాత 3 వికెట్లు త్వరగా పడిపోవటంతో ఇంగ్లండ్ పరుగులను నెమ్మదిగా చేయసాగింది. దాంతో ఆట నిర్జీవమైన "డ్రా" గా అంతమయింది.

స్కోరు వివరాలు:—

ఇండియా: 300, 249 (8 వికెట్లకు ముగింపు).

ఇంగ్లండ్: 233 (3 వికెట్లకు).

దక్షిణఆఫ్రికా-ఆస్ట్రేలియా క్రికెట్ టెస్టు

అడిలెయిడ్, జనవరి 27:— ఇచ్చట జరుగుచున్న దక్షిణ ఆఫ్రికా—ఆస్ట్రేలియాలమధ్య జరుగుచున్న మూడవ క్రికెట్ టెస్టు పోటీలో ఆస్ట్రేలియా తమ మొదటి ఇన్నింగ్సులో 345 పరుగులు చేశారు.

రెండవరోజున ఆఫ్రికాజట్టు ఉద్రేకంతో పరుగులు చేయుడంతో వారు విజయానికి బ్రహ్మాండంగా పాకులాడుచున్నారని తేలింది. ఈ కారణంగా ఆట మంచి రసదాయంలోపడింది.

స్పోర్ట్సు సంఘంవారి క్రీడోత్సవం

హైదరాబాద్, జనవరి 27:— అయిదు రోజులపాటు ఇచ్చట నిర్వహింపబడిన క్రీడోత్సవంలో అనంతపూర్ ఈదళం (70 పాయింట్లు) మొదటి స్థానం సంపాదించింది. దీనికి సత్యనారాయణ, ఖాసింలాంటి ప్రథమశ్రేణి క్రీడాకారులు ఆ జట్టులో ఉండటమే ముఖ్యకారణం.

విశాఖపట్నం జట్టుకు 65 పాయింట్లతో ద్వితీయస్థానం, సికింద్రాబాద్ జట్టుకు 61 పాయింట్లతో తృతీయస్థానం వచ్చాయి. రెండు మూడు స్థానాలకు విశాఖపట్నం, సికింద్రాబాద్ జట్లమధ్య తీవ్రంగా పోటీ జరిగింది. ఆఖరి రోజు ఆటలలో 4—100 రిలేలవల్ల, 800 మీటర్ల పరుగులో విజయంవల్ల విశాఖపట్నం ద్వితీయస్థానం సంపాదించింది.

విద్యుచ్ఛక్తి ఉపయోగంపై నిర్బంధాలు

జూన్ నెలనాటికి తొలగించే సూచన

హైదరాబాద్, జనవరి 24:—విద్యుచ్ఛక్తిని ఉపయోగించడంలో ఇప్పుడు అమలులోగలనిర్బంధాలు, కోతలు, జూన్ నెల నాటికి తొలగించబడగలవని విద్యుచ్ఛక్తి శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ ఎస్. ఎ. కాదిర్ నేడు ఇక్కడ అన్నారు.

ఇప్పుడు రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న విద్యుచ్ఛక్తికి తోడుగా మరొక 88 మెగావాట్ల విద్యుచ్ఛక్తి అప్పటికి అదనంగాఉత్పత్తి కాగలదని ఆయనపత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఫిబ్రవరినెల మొదటివారంలో తుంగభద్రా హైడ్రో యూనిట్‌ను నెలకొల్ప నున్నట్లు ఆయన చెప్పారు. అక్కడ 9 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదు. అలాగే రెండు మూడు రోజులలో అదేఉత్పత్తి శక్తికల హంపీ హైడ్రో యూనిట్ కూడా నెలకొల్ప బడుతుంది.

హంపీవద్ద రెండవ సెట్టును మార్చి నెల మొదటి వారంలో నెలకొల్పుతారు. ఈ యూనిట్లు నాలుగూ 36 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తాయి. ఇదికాక, హైదరాబాద్‌లో నెలకొల్పబడే రెండు టర్బైన్‌సెట్లు 22.50 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తాయి.

జూన్ నెల మొదట్లో మరొక 30 మెగావాట్ల విద్యుచ్ఛక్తి నెల్లూరు థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రంనుండి లభిస్తుంది.

అమెరికన్ నిపుణుడు జి. కె. కుందెర్టు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన రెండు సెట్లను నెలకొల్పే నిమిత్తం ఇక్కడకు వచ్చారు.

ఆయన నేటి సాయంత్రం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ హైదరాబాద్ గ్యాస్ టర్బైన్‌సెట్లు స్థాపించినంత స్వల్పవ్యవధిలో తాను ఎక్కడా కూడా సెట్లను నెలకొల్పలేదని ఇది చాలా గొప్ప విషయమని అన్నారు. ఆయన బ్రెజిల్ మొదలైన దేశాలలో అనేక సెట్లను నెలకొల్పారు.

ఆయన ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్ల నైపుణ్యాన్ని మెచ్చుకున్నారు.

ఎర్రగడ్డలో నెలకొల్పిన గ్యాస్ టర్బైన్ సెట్టును నేడు విలేఖరులకు చూపించారు.

శ్రీ శాస్త్రి నియామకం: శ్రీ మురార్జీ సమర్థన

అహమ్మదాబాద్, జనవరి 24 :— కేంద్ర మంత్రివర్గంలో శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి పునర్నియామకం పట్ల ఆందోళన పడవద్దని మాజీ కేంద్రమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడిచ్చట గుజరాత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ హితవు చెప్పారు.

నేడిచ్చట కాంగ్రెసు భవనంలో నగర కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగినప్పుడు ఒక కాంగ్రెస్ కార్యకర్త, కేంద్రమంత్రివర్గంలో శ్రీ మురార్జీని చేరవలసినదిగా ఆహ్వానించబడకుండా శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని తిరిగి నియమించినందుకు గుజరాత్ కాంగ్రెసు కార్యకర్తలు తమ నిరసన ప్రకటించవచ్చా అని ప్రశ్నించాడు. ఈ ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఈ ప్రశ్న, నాయకునిపట్ల విశ్వాసం లేదనే ధోరణిని వ్యక్తం చేస్తున్నదని, తన మంత్రివర్గ సహచరులను ఎన్నుకొనడంలో నాయకునికి పూర్తి విచక్షణాధికారాన్ని ఇవ్వడం అవసరమనీ, శ్రీ మురార్జీదేశాయ్, వివరించారు.

తనకు అనారోగ్యం ఉన్నసమయంలో ప్రధాని తనకు నచ్చిన తన సహచరుని సహాయాన్ని, సేవను కోరడానికి అధికారం కలదని, ప్రధాని ఎవరిని యెంచుకొన్నప్పటికీ దానిని గురించి చర్చించడం కాంగ్రెస్ వాదులకు సముచితం కాదని ఆయన స్పష్టపరిచారు.

కాంగ్రెస్ పార్టీలోని మిత, అతివాదుల పేరిట జరుగుచున్న వాద ప్రతివాదాలను కాంగ్రెసు వాదులు పట్టించుకొనరాదని ఆయన సలహా యిచ్చారు.

జనపనార ధరల స్థిరీకరణకై క్రొత్త పథకం

న్యూఢిల్లీ, జనవరి 25:— జనపనార ధరలు పడిపోకుండా నివారించేందుకు ఉద్దేశించిన కొత్తపథకం క్రింద జనుము పండించే అస్సాము, పశ్చిమ బెంగాలు, బీహారు, ఒరిస్సా, త్రిపుర, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 89 సెకండరీ మార్కెట్లలోను, దాదాపు 300 జనపనార సరఫరా కేంద్రాలలోనూ జనపనార కొనుగోలు చెయ్యడానికి 96 సహకార సంఘాలు అవసరమైనఏర్పాట్లుచేశాయి. సహకారసంఘాలు ఇటువంటి ఏర్పాట్లుచెయ్యడం మూలంగానూ, ఈపథకంక్రింద ఆసంఘాలు రంగంలోకి వచ్చి జనుము కొనుగోలు చెయ్యడానికి సంసిద్ధం కావడం మూలంగానూ ప్రస్తుత సంవత్సరపు జనుము పంటకాలంలో జనపనారధరలు స్థిరంగా ఉండడానికి కొంతవరకు కారణభూతమైందని తెలుస్తున్నది.

దేశంలో ఉత్తర ప్రాంతాలలో కొన్ని మార్కెట్లలో జనపనార ధరలు కనీసపు స్థాయి కంటె తగ్గిన సందర్భాలలో సహకార సంఘాలు ముందుకు వచ్చి జనుము కొనుగోలు చేశాయి.

భారత సైనికులకు ట్రాన్స్‌వాల్‌లోని భారతీయ పౌరుల విరాళం

బొంబాయి, జనవరి 25:— భారత సైనికులకు ఉపయోగించే నిమిత్తం దక్షిణాఫ్రికాలోని ట్రాన్స్‌వాల్‌కు చెందిన భారతీయులు రు 5 లక్షలు విలువగల 20 వేల ఉన్ని దుప్పట్లను మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు నిన్న భారత సహాయ సంస్థ కేంద్ర సంఘం ప్రతినిధి శ్రీ జి. మెహతా అందచేశారు.

శ్రీమతి విజయలక్ష్మిపండిట్ ఈ బహుమానాన్ని అందుకుంటూ దక్షిణాఫ్రికన్ దాతలకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

చేతి పనులు

ఈ క్రిందివి చౌకగా, సులువుగా చేసే పద్ధతులు చేతిపనులు పుస్తకంలో ఉన్నాయి.

అత్తర్లు	తిలకాలు	పంటిపోటుకి	బలహీనతకు
సెంట్లు	కాటుకలు	రక్తస్రావానికి	అతిమూత్రం
పోమేడ్లు	సబ్బులు	దంతపేస్టులు	లబ్ద్వానికి
హేరాయిల్సు	వార్నీషులు	మూలశంఖకు	విషాల విరుగుళ్ళు
అగరొత్తులు	పౌడరుస్నోలు	గుండెజబ్బుకు	వాత నైర్యాలకు
సిరాలు	మొటిమలకు	శరీర నొప్పులు	ఇంకా చాలా రకాలు

చేతిపనులు ధర రూ. 3—50. పోస్టుఖర్చు ఉచితం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరంవ్రాస్తే వి. పి. పోస్టులో మీకో పుస్తకం పంపబడును.



ఎక్కువ గిరాకీ ఉన్న నూలు బట్టలన్నీకూడా మంచి విశిష్ట రకపు నూలుతో నేయబడినవేనని-అందుచేతే పేరు పడిన నేత పనివారు లేసులు అల్లేవారు ప్రపంచంలో పేరు పడి విశిష్టతలో ఎంత మాత్రము తీసిపోని హార్వే నూలును ఉపయోగిస్తారు....ఇది అధునాతనమైన మెషినరీమీద సాంకేతిక జిజ్ఞాసతో భారతదేశంలో ఎక్కువగా ఉత్పత్తి కావింపబడే ముడి నూలునుండి తయారైనది.

హాండ్‌లూమ్, పవర్‌లూమ్, మరియు లేసు పరిశ్రమలకు రక రకాల నూలులు ఉన్నాయి.

తయారుచేయువారు:
మధుర మిల్స్ కంపెనీ లిమిటెడ్.
మధురై

మ్యానేజింగ్ ఏజెంట్స్: ఎ. & యఫ్. హార్వే లిమిటెడ్.

మధురకు చేరిన హార్వేస్



VIJAYA PUBLICITIES.

Printed and Published by S. V.SWAMY B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at AndhraPrabha Press and Published Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

★ ★ Regd. No. A-4

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

LIBRARY ... JAN 1968 ... GUNTUR

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 801249

సంపుటి : 29 సంచిక : 27 విజయవాడ 29-1-1964 బుధవారం 6 పేజీలు : 8 న. పై.

ఫొటోలకు కొత్త యంత్రం

హేగ్, జనవరి 27.— హాలెండ్‌లోని ఒక కంపెనీవారు ఫొటోల నెగెటివ్‌లు ప్రింట్ చెయ్యడానికి తెలుపు నలుపు రంగులలో స్లయిడ్‌లు తయారుచెయ్యడానికి ఒక చిన్న ప్లాస్టిక్ ప్రింటర్ యంత్రాన్ని తయారుచేశారు. ఈ ప్రింటర్ పొడవు 15 సి.ఎం.లు. వెడల్పు 12 సి.ఎం.లు. ఎత్తు 3.7 సి.ఎం.లో విద్యుచ్ఛక్తితో నడిచే ఈ ప్రింటర్ ఫొటోను 15 సెకెన్‌లలో ప్రింట్ చేసి ఇస్తుంది.

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో ఒకేవిధమైన పాఠ్య ప్రణాళిక

అమలు జరిపే విషయమై ఆంధ్ర, వేంకటేశ్వర, ఉస్మానియా వైస్-ఛాన్సలర్ల అంగీకారం

స్కూలుఫైనల్ పరీక్షలకు ప్రైవేటుగా బాలికలు హాజరుకావడానికి అనుమతించాలని నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, జనవరి 28:—

రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలలోను ఒకేవిధమైన పాఠ్యప్రణాళికను అమలు పరచేవిషయమై ఆంధ్ర, ఉస్మానియా, వేంకటేశ్వర యూనివర్శిటీల వైస్ ఛాన్సలరు అంగీకరించారు.

విద్యాశాఖ మంత్రి కార్యాలయంలో ముగురు వైస్ ఛాన్సలర్లు సమావేశమై మూడు విశ్వవిద్యాలయాలలోను ఒకేవిధమయిన ప్రమాణాలను పాటించడానికి అంగీకరించారు.

స్కూల్ ఫైనల్ పరీక్షలకు బాలికలు ప్రైవేట్‌గా కూర్చొనడానికి, ప్రైవేట్‌గా పరీక్ష ప్యాసయిన బాలికలను కాలేజీలలో చేర్చుకొనడానికి కూడా వీరు ఆమోదించారు.

రాష్ట్ర విద్యామంత్రి కార్యాలయంలో ముగ్గురు వైస్ ఛాన్సలర్లు తమ తమ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన అనేక సమస్యలను చర్చించారు.

నేటి సమావేశానికి విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహించారు. విద్యాశాఖ కార్యదర్శి శ్రీ యల్. యస్. గుప్త, విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ వి. సి. ...రావు, ఉస్మానియా యూనివర్శిటీ రిజిస్ట్రార్ శ్రీ బి. పి. ఆర్. విఠల్ సమావేశంలో పాల్గొన్నారు.

ఆంధ్ర, వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్స్‌లర్లయిన డాక్టర్ ఎ. యల్. నారాయణ డాక్టర్ గోవిందరాజులు, డాక్టర్ డి. యస్. రెడ్డి చర్చలలో పాల్గొన్నారు.

చిత్రజగత్తుం!

'పద పద!... అటుకేసి వెళ్ళకు! జనం చచ్చేలా కొట్టుకుంటున్నారు! తన్నుకోటం పూర్తయ్యాకా వెళ్ళి... తేసురాసుకుందాం!...'



బోధన్, నిజాం పంచదార ఫ్యాక్టరీ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ కె. దేవిడ్‌కు ఆదివారంనాడు రాష్ట్రపతి పోలీసుపతకాన్ని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి బహూకరిసున్న దృశ్యం

తైవాన్‌తో ఫ్రాన్స్ దౌత్యసంబంధాలు రద్దుచేసుకోగలదట

ఈమేరకు అంగీకారం కుదిరినట్లు పెకింగ్ ప్రకటన

పెకింగ్, జనవరి 28:— పెకింగ్ ప్రభుత్వంలో దౌత్య సంబంధాలను ఏర్పరుచుకొనే ముందు తైవాన్ ప్రభుత్వంతో తన దౌత్య సంబంధాలను తెగ్రతెంపులు చేసుకోగలనని ఫ్రాన్స్ అంగీకరించినట్లు నేటిరాత్రి ఇచ్చట చైనా విదేశాంగశాఖ ప్రతినిధి ఒక ప్రకటనలో సూచించారు.

... ప్రకటనను నేడిచ్చట విలేఖరులకు అందజేశారు. అవి పునరుద్ఘాటించుతూ ఆయన వ్రాతమూలకమైన ఒక ప్రకటనను నేడిచ్చట విలేఖరులకు అందజేశారు.

చైనానుంచి తైవాన్‌ను వేరుచేసే ప్రయత్నం, అనగా రెండు ''చైనాల సృష్టి'' ప్రయత్నం, చైనా ప్రభుత్వం ఎంతమాత్రం అంగీకరించబోదని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

న్యాయశాస్త్ర ప్రకారం పూర్తిగా చైనా ప్రజలందరికి ప్రాతినిధ్యం వహించగల అర్హత గల చైనా ప్రభుత్వం ఫ్రాన్స్‌తో సంప్రతింపులు ప్రారంభించినదని ఆయన వివరించారు.

ఒక దేశాన్ని పరిపాలించుతున్న ఒక ప్రభుత్వాన్ని ఆ దేశ ప్రజలు తొలగించగా కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పుడు, అధికార భ్రష్టమైన పరిపాలకవర్గాన్ని గుర్తించడం విరమించి, కొత్త ప్రభుత్వాన్ని గుర్తించడం అంతర్జాతీయ సూత్రాల ప్రకారం అనుసరింపబడుతున్న విధానమని ఆయన తన ప్రకటనలో స్పష్టీకరించారు.

దీనిఫలితంగా ఇదివరకు పరిపాలించినవర్గం తన దేశానికి ప్రాతినిధ్యం వహించజాలదని, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వ ప్రతినిధులతోపాటు అంతర్జాతీయ సంస్థలలో పాత పరిపాలకవర్గానికి చెందిన ప్రతినిధి వుండడానికి వీలులేదని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ అవగాహనతోనే చైనా ప్రభుత్వం ఫ్రెంచి ప్రభుత్వంతో దౌత్య సంబంధాలను ఏర్పరుచుకొనడానికి, పరస్పరం రాయబారులను నియమించుకొనడానికి ఒక అంగీకారానికి వచ్చినదని ఆయన వివరించారు.

ఇండియా రక్షణకు ఇతోధిక సహాయం

తమ శ్రేయస్సు దృష్ట్యానే అవసరమని అమెరికా కాంగ్రెస్‌లో మాక్నమరా ఉద్ఘాటన

వాషింగ్టన్, జనవరి 28:—

చైనా దండయాత్రా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికై భారతరక్షణ బలాల సైనికపాటవాన్ని అభివృద్ధి చేయడానికి తోడ్పడడంవల్ల అమెరికాకే మేలు చేకూరగలదని రాబర్ట్ మాక్నమరా నిన్న అమెరికన్ పార్లమెంటులో ఉద్ఘాటించారు.

భారత రక్షణ బలాల సైనిక పాటవాన్ని పటిష్ఠతరం చేయడానికి బ్రిటన్ మొదలైన కామన్వెల్తు దేశాలు తమ సహాయం కొనసాగించగలవని అమెరికా రక్షణమంత్రి రాబర్ట్ మాక్నమరా తమ ఆశాభావం వ్యక్తం చేశారు.

అమెరికా రక్షణశాఖ బడ్జెట్ అంశాలను శ్రీ మాక్నమార్ అమెరికా పార్లమెంటు సైనిక ఉపసంఘానికి నివేదించారు.

చైనా దండయాత్రా ప్రమాదం పూర్తిగా తొలగిపోయిందని భావించడానికి ఆస్కారం లేకపోయినప్పటికీ, అద్యతనభావిలో ఇండియా చైనాలమధ్య తిరిగి సంఘర్షణ ప్రజ్వరిల్లగలదని భావించడానికి అవకాశమేమీలేదని ఆయనఅన్నారు.

అయితే, చైనీస్‌కమ్యూనిస్టులు తమరాజకీయ ప్రచారాన్ని మాత్రం ఉపఖండంలో ముమ్మరంగా సాగించగలరని ఆయన అన్నారు.

ఇండియా పొరుగు దేశాలతో ముఖ్యంగా పాకిస్తాన్‌తో తమ రాజకీయ సంబంధబాంధవ్యాలను పెంపొందించుకోవడంతో చైనా తీవ్రకృషి చేస్తున్నదని, రాజకీయ ప్రచారంద్వారా చైనా ప్రాబల్యం హెచ్చగలదని మాక్నమరా హెచ్చరించారు.

నాగవిద్రోహులు, తదితర గిరిజనుల అసంతృప్తిని అవకాశంగా తీసుకుని చైనా తన రాజకీయ ప్రచారం సాగిస్తూ ఉన్నదని, ఆయన అన్నారు.

ఇండియాలో వార్తాసంబంధాల అభివృద్ధికి, విమాన రవాణా అభివృద్ధికి అమెరికా ఇకముందు కూడా తన సహాయం కొనసాగించగలదని మాక్నమరా హామీ ఇచ్చారు. ఇండియా కోరినపక్షంలో సైనిక, వైమానిక యుద్ధంలో శిక్షణ యివ్వడానికి కూడా అమెరికా సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు. రక్షణ సామగ్రుల ఉత్పత్తిలోకూడా సహాయం చేయడాన్ని గురించి అమెరికా పరిశీలిస్తూ ఉన్నదని ఆయన అన్నారు.

అమెరికా ఇండియాకు సహాయం చేయడం పాకిస్తాన్‌కు కొంత గిట్టనిమాట నిజమే అయినా దురాక్రమణనుంచి ఇండియా ఆత్మరక్షణ చేసుకోవడం పాకిస్తాన్ భద్రతకేకాక, యావత్ స్వేచ్ఛాప్రియ రాజ్యాల భద్రతకు అత్యంత అవశ్యకమనే విషయాన్ని గుర్తించవలసి ఉంటుందని ఆయన అన్నారు.

వైట్హాల్ శాఖామంత్రి శ్రీ డంకన్ శాండ్స్, భద్రతాసంఘంలో బ్రిటిష్ ప్రతినిధి వర్గం ఒక నిర్మాణాత్మక పాత్ర నిర్వహించడానికి ఈయన సుముఖంగా ఉన్నారు.

ఇక రెండవ వర్గానికి నాయకుడు విదేశాంగ మంత్రి శ్రీ ఆర్.ఎ. బట్లర్. ఇండియాకు ఆందోళన కలిగించే విధంగాను, లేదా, చైనాకు వ్యతిరేకంగా ఆసియా రాజ్యాలను నడిపించాలన్న అమెరికా, బ్రిటన్‌ల 'తంత్రాన్ని' తారుమారు చేసేదిగాను ఉండే ఎట్టి చర్యను భద్రతాసంఘంలో బ్రిటన్ గైకొనరాదని ఈ వర్గంవారు అభిప్రాయపడుతున్నారు.

కాశ్మీర్ సమస్యను అంత తేలికగా అలక్ష్యం చేయరాదనే శ్రీ బట్లర్ అభిప్రాయపడుతున్నారనికూడా 'డాన్' పత్రిక లండన్ విలేఖరి పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ఏమైనప్పటికీ మంత్రివర్గంలో ఇలా భిన్నాభిప్రాయాలు ఏర్పడినందువల్ల మొత్తంమీద కాశ్మీర్ సమస్యపై బ్రిటిష్ విధానం అగమ్యంగానే ఉన్నట్లు అగుపిస్తున్నది.

ఫిబ్రవరి 10 న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

ఢిల్లీ, జనవరి 28:— కాంగ్రెస్ నూతన వర్కింగ్ కమిటీ సమావేశం ఫిబ్రవరి 10 వ తేదీన ఏర్పాటుచేయడానికి నిర్ణయించారు. కేంద్ర పార్లమెంటరీబోర్డు, క్రమశిక్షణావర్యల సంఘం సభ్యుల గురించి ఈ సమావేశంలో పరిశీలిస్తారు.

పార్లమెంటరీబోర్డులో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, ప్రధాని నెహ్రూతోపాటు మరి ఏడుగురు సభ్యులకు స్థానం వుంటుంది. వర్కింగ్‌కమిటీనుండి ఏడుగురు సభ్యులను నామినేట్ చేస్తారు.

నెహ్రూతో మౌంట్‌బాటెన్ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 28:— ప్రధాని నెహ్రూను నేటి ఉదయం మౌంట్‌బాటెన్ కలుసుకుని కొంతసేపు చర్చించారు. రేపు తిరిగి మౌంట్‌బాటెన్ ప్రధానిని 'కలుసుకొనున్నారు.

కాశ్మీర్‌లో ప్రస్తుత మంత్రివర్గం రాజీనామాయివ్వాలట

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 28:— కాశ్మీర్‌లో ప్రస్తుత మంత్రివర్గం రాజీనామా యివ్వాలని, ప్రజలందరి విశ్వాసాన్ని చూరగొన్న మంత్రివర్గాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పరచాలని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సమావేశం నేడొక తీర్మానం ప్రకటించింది.

ఈ విషయాన్నితెలియచేస్తూ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే, ప్రధాని నెహ్రూకొక లేఖ వ్రాశారు. అంతకుముందు కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్త, కేంద్ర హోంమంత్రి శ్రీ నందాను కలుసుకొని, కార్యదర్శివర్గం అభిప్రాయాన్ని తెలియచేశారు.

ఏ పేరుతోనైనప్పటికీ, కాశ్మీర్‌లో ప్రభుత్వాధికారాన్ని నెరపుతున్నది మాజీ ముఖ్యమంత్రి శ్రీ బక్షీ గులాం మహమ్మదే అని, కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గం ప్రకటించింది.

నిన్న ఇచ్చట సమావేశమైన కార్యదర్శివర్గం, శ్రీనగర్‌లోని కమ్యూనిస్టు పార్టీ శాఖ కాశ్మీర్ పరిస్థితులపై అందచేసిన నివేదికను పరిశీలించింది.

కర్నూలు బస్సురూట్ల జాతీయకరణ :

సుప్రీంకోర్టు తీర్పుపై త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ పరిశీలన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, జనవరి 28:—

కర్నూలు జిల్లాలో బస్సురూట్లను జాతీయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పథకాలను రద్దుచేస్తూ సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పును త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలించగలదని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రస్తుతం కర్నూలుజిల్లాలో పర్యటిస్తున్నారు.

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇవ్వాలి

సుప్రీంకోర్టు తీర్పుపై శ్రీ తెన్నేటి వ్యాఖ్య

హైదరాబాద్, జనవరి 28:— కర్నూలు జిల్లాలో బస్సురూట్ల జాతీయకరణపై కొందరు ఆపరేటర్లు దాఖలుచేసిన అప్పీళ్లను అంగీకరిస్తూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యానాల దృష్ట్యా రాజ్యాంగరీత్యా ఆయన రాజీనామా చేయవలసివుంటుందని శాసనసభలో నేషనల్ డెమోక్రాట్స్ పక్షం నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రభృతులు ఒక ప్రకటన చేశారు. భారతదేశంలో ప్రధానన్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఏ మంత్రిపైన అయినప్పటికీ పరిపాలనలో 'పక్షపాతం' ప్రదర్శించినట్లు ప్రకటించినట్లయితే ఆయన అధికారం విడిచి పెట్టవలసివుంటుందని వారు అన్నారు.

ముఖ్యమంత్రి విషయంలో సుప్రీంకోర్టు ఈ విధమైన విమర్శలు చేసింది కాబట్టి, ఆ ఎడ్ హాక్ శ్రీ సంజీవరెడ్డి పుండటాన్ని నైతికంగా సమర్థించే అవకాశంలేదని వారు పేర్కొన్నారు.

ఈ ప్రకటనపై ప్రజాపార్టీ జాయింటు కార్యదర్శి శ్రీ ఇ. భవానీప్రసాద్, శాసనసభ్యులు శ్రీ పి.వి.కృష్ణారెడ్డి, శ్రీ టి.కె.ఆర్. శర్మ సంతకాలు చేశారు.

వారీ విధంగా పేర్కొన్నారు :

''రాజ్యాంగాన్ని శాసనాలను అనుసరించి, రాగద్వేషాలు, పక్షపాతం లేకుండా, ప్రజలందరికీ న్యాయం చేకూరుస్తాను'' అని ఒక మంత్రి అధికారాన్ని స్వీకరించినప్పుడు ప్రమాణం చేస్తాడు.

కర్నూలు బస్సురూట్ల జాతీయకరణం కేసులో సుప్రీంకోర్టు జనవరి 27 వ తేదీన చెప్పిన తీర్పులో ఇలా ఉదహరింపబడినది:— ''అప్పీలుదార్లపట్ల ముఖ్యమంత్రి పక్షపాతం, ద్వేషంతో వ్యవహరించారని చేసిన ఆరోపణ సత్యనిదారమని, నిరాపణ లేక అలా నింబడి ఉన్నదని మేము అప్పనిసరిగా అభిప్రాయపడవలసి వచ్చింది.''

కార్పొరేషన్‌ల స్వాతంత్ర్యం మిథ్య

ప్రభుత్వం ఏర్పాటుచేసిన కార్పొరేషన్ల స్వాతంత్ర్యం మిథ్యయని ఈ తీర్పు నిర్ధారణ చేస్తున్నది. తద్వారా ముఖ్యమంత్రి పదవిని స్వీకరించినప్పుడు న్యాయమైన పరిపాలన జరుపుతానని చేసిన వాగ్దానం కూడా మిథ్యయని పిస్తున్నది.

(మిగతా 3 వ పేజీలో)

ఢిల్లీనుండి సుప్రీంకోర్టు తీర్పు పూర్తి పాఠంకొరకు రాష్ట్ర రోడ్డురవాణా కార్పొరేషన్ ఎదురుచూస్తున్నది. ప్రస్తుతం జాతీయం చేయబడిన బస్సురూట్లను ఖాళీగా వుంచడం ఎంతమాత్రం జరుగదు. ఇలాచేయడం సంభవిస్తే ప్రజలకు చాల యిబ్బంది కలిగించినట్లవుతుంది.

ఇప్పటికే ప్రైవేట్ యజమానులు తమ బస్సులన్నిటిని అమ్మివేశారు.

సుప్రీంకోర్టు తీర్పును గురించి, దీనివల్ల రాదగు పరిణామాలు గురించి అధికారులు యోచింపవహిస్తున్నారు.

కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిని కలుసుకొనగా, తీర్పుపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

ప్రస్తుతం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కర్నూలుజిల్లాలో పర్యటిస్తున్నారు.

సైప్రస్‌పై లండన్ సమావేశంనుండి టర్కీ ఉపసంహారణ

లండన్, జనవరి 28:— సైప్రస్ సమస్యపై లండన్ సమావేశంనుండి ఉపసంహరించుకోడానికి టర్కీ నిర్ణయించిందని టర్కీ విదేశాంగమంత్రి ఫెరిడన్ ఎర్కిన్ నేడు ప్రకటించారు.

తటస్థరాజ్యాల రెండవ మహాసభ సన్నాహాలు

ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంటు శ్రీ నాసర్‌కు ప్రధాని నెహ్రూ లేఖ: కయిరోలో శ్రీ దినేష్ సింగ్ సంప్రదింపులు

కయిరో, జనవరి 28:—

బెల్గ్రేడ్ పద్ధతిని ద్వితీయ తటస్థ రాజ్యాల సమావేశాన్ని ఏర్పరచే విషయమై ప్రధాని నెహ్రూ ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌కు వ్రాసిన సందేశాన్ని ఇండియా విదేశాంగ ఉపమంత్రి దినేష్‌సింగ్ నేడిచ్చట శ్రీ నాసర్‌కు అందజేశారు.

తటస్థరాజ్యాలద్వితీయ మహాసభ ఏర్పాటును గురించి ప్రధాని నెహ్రూ యుగోస్లేవియా ప్రెసిడెంటు టిటోకు వ్రాసిన లేఖను అందచేయడానికి శ్రీ దినేష్‌సింగ్ ఇచ్చటనుంచి కయిరోకు వెళ్లనున్నారు.

శ్రీ దినేష్‌సింగ్ ఇచ్చట మూడురోజులుండి, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ మంత్రిమండలి అధ్యక్షుడు శ్రీ అలీ సబ్రీ, విదేశాంగమంత్రి డాక్టర్ మహమ్మద్ ఫౌజీ, ఇతర ప్రధానోద్యోగులను కలుసుకొని తటస్థరాజ్యాల ద్వితీయ మహాసభకు అవసరమైన ప్రాథమిక ఏర్పాటులను గురించి వారితో చర్చిస్తారు.

ప్రధానసభ కయిరోలో జరగాలని శ్రీ అలీ సబ్రీ సూచించినటు ఈజిప్షియన్ వార్తాసంస్థ ప్రకటించింది. మహాసభకు అవసరమైన సన్నాహాలను వారంరోజులలోనే ఐక్య అరబ్ రిపబ్లిక్, ప్రారంభించగలదని కూడా పై వార్తాసంస్థ తెలియచేసింది.

అయితే ప్రాథమికసభకాని, లేదా ప్రధానసభకాని ఎప్పుడు జరుగనున్నదో మాత్రం ఈజిప్షియన్ వార్తాసంస్థ సూచించలేదు.

ఇండియా ఉపవిదేశ వ్యవహారాలశాఖమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడిచ్చట కయిరోలో విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, చాలదేశాలు ద్వితీయ తటస్థరాజ్యాల మహాసభ జరగవలెనని వాంఛిస్తున్నవని, మహాసభ జయప్రదం కాగలదని, తటస్థరాజ్యాల మహాసభ జరగడానికి ఇది తగిన సమయం అని పేర్కొన్నారు.

చైనాను ఫ్రాన్స్ గుర్తించడం సరియైన మార్గాన్నే వున్నదని ఆయన వ్యాఖ్యానించారు. చైనాను ఏకాకిని చేయడం విరమించబడవలసి వున్నదని ఇండియా చెబుతూనే వున్నదని ఆయన వక్కాణించారు.

కయిరోలో ఇటీవల జరిగిన శిఖరాగ్ర సమావేశాన్ని గురించి విలేఖరులు ప్రశ్నించగా, అరబ్‌ల పట్ల భారతదేశానికి సానుభూతి కలదని, మధ్యప్రాచ్యంలో శాంతిని తల్లక్రిందులు చేయగల ఎట్టిచర్యను ఇజ్రాయల్ తనకు తానుగా ఏకపక్షంగా తీసుకోబోదనే తాము ఆశిస్తున్నామని ఆయన సమాధానమిచ్చారు.

శ్రీ దినేష్‌సింగ్ ఈ నెల 31 వ తేదీన బెల్గ్రేడ్‌కు పయనమవుతారు.

శ్రీ దినేష్‌సింగ్ ఇచ్చటకురాగానే, ఐక్యఅరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రిత్వశాఖకు చెందిన ఆసియా విభాగపు డైరెక్టర్ శ్రీ అహమ్మద్ రియాద్, అరబ్ రిపబ్లిక్‌లోని ఇండియా రాయబారి శ్రీ అలీమ్ హుస్సేన్, ఇతర ఉద్యోగులు విమానాశ్రయంవద్ద స్వాగతమిచ్చారు.

రాష్ట్రానికంతటికీ ఒకే గ్రామోద్యోగుల సంఘం

ప్రాంతీయ సంఘాల విలీనానికి సన్నాహాలు

హైదరాబాద్, జనవరి 28:— రాష్ట్రంలోని ... గ్రామోద్యోగ సంఘాలన్నిటిని విలీనంచేసి ఒకేసంస్థగా రూపొందించడానికి ప్రయత్నాలుజరుగుతున్నవని ఆంధ్రప్రాంత గ్రామోద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వీరభద్రరావు నేడు ప్రకటించారు. రాయలసీమ, తెలంగాణాలలోని రెండు గ్రామోద్యోగ సంఘాలు రాష్ట్రమంతటికీ ఒకేసంస్థ ఏర్పరచి, అందులో విలీనం కావడానికి అంగీకరించినవని ఆయన అన్నారు.

రాజమండ్రిలో ఫిబ్రవరి అయిదవ తేదీన జరిగే ఆంధ్ర గ్రామోద్యోగుల సంఘం సమావేశానికి తెలంగాణా, రాయలసీమల గ్రామోద్యోగుల సంఘాల కార్యకర్తలను ఆహ్వానించామని శ్రీ వీరభద్రరావు తెలియజేశారు.

రెవిన్యూమంత్రి యిచ్చిన హామీ దృష్ట్యా భవిష్యత్తులో అనుసరించవలసిన కార్యక్రమం గురించి చర్చించే నిమిత్తం తాలూకా స్థాయిలోని గ్రామోద్యోగుల సంఘాల కార్యకర్తలను కూడా సమావేశానికి రావలసిందని ఆహ్వానించామని శ్రీ వీరభద్రరావు అన్నారు.

గ్రామోద్యోగుల సమస్యలు అన్నీ ఒకటే అయినందువల్ల రాష్ట్రానికంతటికీ ఒకే సంఘాన్ని ఏర్పరచవలసిన అవసరం కలదని శ్రీ వీరభద్రరావు అన్నారు.



రిపబ్లిక్ దినోత్సవంనాడు పద్మభూషణ బిరుదునందుకొన్న కాకాసాహెబ్ కలేల్కర్

కలకత్తాకు హోంమంత్రి శ్రీ నందా రాక

కలకత్తా, జనవరి 28:— హోంమంత్రి శ్రీ నందా, ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, పునరావాసశాఖమంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా, పెట్రోలియమ్‌శాఖమంత్రి శ్రీ హుమయూన్ కబీర్‌లతోకలసి నేడు కలకత్తా చేరుకున్నారు.

డమ్‌డమ్ విమానాశ్రయంలో, పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ ..., ముఖర్జీ, రాష్ట్ర వాణిజ్య ... శ్రీ టి. కె. ఘోష్ కేంద్ర మంత్రులకు స్వాగతం చెప్పారు.

కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘం చర్చలు

సోమవారంనాటికి వాయిదా

మిత్రరాజ్యసమితి, జనవరి 28:—

పాకిస్తాన్ అభ్యర్థనపై కాశ్మీరు సమస్యను గురించి చర్చించే నిమిత్తం భద్రతాసంఘం వచ్చే వారంలో - బహుశః సోమవారంనాడు సమావేశం కాగలదని తెలుస్తున్నది.

జనవరిలో భద్రతాసంఘానికి అధ్యక్షత వహించుచున్న శ్రీ కార్లోస్ జస్టినియానో (బొలీవియా ప్రతినిధి) నెలనెలా ఆచారంగా జరిగే విందుసందర్భంలో, సమావేశం జరిపేవిషయమై సభ్యులతో సంప్రతింపులు జరిపారు.

భద్రతాసంఘం సమావేశం మొదట గురువారంనాడు జరగాలని నిర్ణయించు కున్నప్పటికీ, పలువురుసభ్యులు చేసిన సూచనపై సమావేశం వచ్చేవారంలోనే జరపడానికి నిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్‌విషయంలో ఇండియా వాదాన్ని వినిపించడానికి భారతప్రతినిధిగా కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా ఢిల్లీనుంచి రాకముందే సమావేశం జరపడం సముచితంకాదని ఇక్కడ భావిస్తున్నారు.

శ్రీ జస్టినియానో నేడు పాకిస్తాన్ ప్రతినిధివర్గాన్ని కలుసుకుని సంప్రతించ వచ్చునని, తరవాత నేడుకాని లేదా రేపుకాని ఒక అధికార ప్రకటన వెలువడగలదని తెలుస్తున్నది.

ఫిబ్రవరి మాసంలో భద్రతాసంఘానికి బ్రెజిల్ ప్రతినిధి శ్రీ కార్లోస్ ఆల్ఫ్రెడో బెర్నార్డెస్ అధ్యక్షత వహించనున్నారు.



పప్‌కొలైట్
ప్లాస్టిక్ ఎమల్షన్

* ఒక గంటలో ఆరిపోవును
* సుందరమగు మఖమల్ ముగింపు
* కడుగ దగినది
* రంగువేసిన తరువాత వాసనవుండదు
* 39 వివిధ రకముల గాఢమైన మరియు లేత రంగులలో లభించును.

తయారు చేయువారు:
ఏషియన్ ఆయిల్ అండ్ పెయింట్ కం., (ఇం.) ప్రై. లి.,
25. దలాల్ స్ట్రీట్, బొంబాయి-1.



Aiyars AP. 379-TEL

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సు (ప్రాజెక్ట్సు)
డిపార్టుమెంటు

టెండరు నోటీసు నెం. 1/63-64

ఈ దిగువ సుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు (శ్రీ నాగార్జునసాగర్ కెనాల్సు) సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరువారిచే గుంటూరులో వారి ఆఫీసునందు 2—3—'64 సాయంత్రం 4 గం. వరకు తీసుకొనబడును.

1. నాగార్జునసాగర్ కుడికాల్వ (త్రవ్వకం), మై 45/6 నుండి 46/0.
ధరావతు రు. 3,300 —
కంట్రాక్టు కాలపరిమితి 1 సంవత్సరం.
2. డిటో మై 46/4 నుండి 46/6.
ధరావతు రు. 5,000 —
కంట్రాక్టు కాలపరిమితి 1 సంవత్సరం.

గమనిక: (శ్రీ నాగార్జునసాగర్ కెనాల్సు చీఫ్ ఇంజనీరు వారియొద్ద రు. 50,000 —లం సవ్ డిపాజిట్‌చేసి నిర్ణీతమైన బాండు వ్రాసినవారు పై సుదహరించిన ధరావత్తులో 2/5 వంతుమాత్రమే చెల్లించవచ్చును.

2. టెండరుఫారములు ఒక్కొక్కపనికి సేల్సు టాక్సుతోసహా రు 30—60 (ముప్పది రూపాయల అరువది పయాసాలు మాత్రం) చొప్పున సూపరింటెండింగు ఇంజనీరు వారి ఆఫీసునుండి 24—2—64 తదుపరి పొందవచ్చును.

3. టెండరు ఫారములకు దరఖాస్తులు 21—2—64 లోపుగా పంపవలయును.

4. కంట్రాక్టుఫారం—ఎల్. ఎస్. (లంప్సమ్)

5. టెండరు ఫారముల ఖరీదు (శ్రీ పే అండ్ అకౌంట్సు ఆఫీసరు, నాగార్జునసాగరు ప్రాజెక్టు మాచెర్ల వారికేగాని స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, స్టేటుబ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ లోగాని చెల్లించి సదరు డిమాండుడ్రాఫ్టు టెండరుఫారములకొరకు దరఖాస్తుతో పంపవలెను.

(సం) బి. సత్యనారాయణ,
సూపరింటెండింగు ఇంజనీరు,
నాగార్జునసాగర్ కెనాల్సు, సర్కిల్,
24—1—64, గుంటూరు—4.

అస్సాం సరిహద్దులలో పాక్ కాల్పులు

షిల్లాంగ్, జనవరి 27:— గారో కొండలు (అస్సాం) పై సెక్టరు (తూర్పు పాకిస్తాన్) లోనుండి తూర్పు పాకిస్తాన్ రైఫిల్‌దళం, నిన్న కాల్పులు జరిపిన ఫలితంగా మన పరిపాలన ప్రాంతానికి చెందిన ఇద్దరు గాయపడ్డారని, అధికార ప్రకటన తెలుపుతుంది.

అల్లరులవల్ల తమ ఇళ్ళనువీడిచి, ఇండియా ప్రాంతానికివస్తున్న హిందువులను వెంబడిస్తూ పాకిస్తాన్ రైఫిల్‌దళం ప్రయత్నించగా ఈ సంఘటన జరిగింది. ఇండియా ప్రాంతానికి చెందిన వారిని వెంటాడుతూ తూర్పుపాకిస్తాన్ రైఫిల్‌దళం ఇండియా సరిహద్దువరకు వచ్చింది.

అస్సాం ప్రభుత్వం తూర్పుపాకిస్తాన్ అధికారులకు తన తీవ్రనిరసన తెలియచేసి నష్టపరిహారం ఇవ్వాలని, దోషులను శిక్షించాలని కోరింది.

బ్రిటన్‌లో భారత హై కమిషన్ కార్యాలయంలో రిపబ్లిక్ దినోత్సవం

ఇంతకుముందెన్నడూ లేనంత ఉత్సాహంగా జరిగిన వైభవం

లండన్, జనవరి 28:—ఇండియాహౌస్‌లో నిన్న రాత్రి ఇక్కడ భారత రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఇంతకు ముందెన్నడూ లేనంత ఉత్సాహంగా, అత్యంత వైభవోపేతంగా విందు జరిగింది.

ఆనందోత్సాహంగా వచ్చిన అతిథులకు భారత హైకమీషనరు శ్రీ జీవరాజ మెహతా ఆయన సతీమణి శ్రీమతి హన్సా మెహతా ఆదరంతో స్వాగతం ఇచ్చారు.

చైనా దురాక్రమణ కారణంగా గతయేడాది ఇక్కడ ఈ ఉత్సవం జరుగలేదు.

ఉత్సవానికి విచ్చేసిన పెక్కుమంది రాయబారులు, హైకమిషనరులు, తదితర ప్రముఖులు హాజరైనారు. సోవియెట్‌రాయబారి సోల్డాటోవ్ అందరికంటె ముందు వచ్చారు. పాకిస్తాన్ దౌత్య వర్గాలవారెవరూ ఉత్సవానికి హాజరుకాలేదు.

ఉత్సవానికి హాజరైన ప్రముఖులలో లార్డ్ అట్లీ, ఆయన సతీమణి, శ్రీ డంకన్‌శాండ్సు తదితర బ్రిటిష్ మంత్రులు ఉన్నారు.

కామన్వెల్తు సంబంధాల కార్యాలయం అతిథులుగా ప్రస్తుతం బ్రిటన్‌లో పర్యటిస్తున్న భారతీయ సంపాదకులు శ్రీ చలపతిరావు, శ్రీ ఎ. డి. మణి, పి. టి. ఐ. వార్తాసంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ థామస్ పెర్నాండెజు కూడా ఉత్సవానికి హాజరైనారు.

వివాహ మహోత్సవం

విజయవాడ, జనవరి 27:—

కృష్ణాజిల్లా, యద్దనలంక వాస్తవ్యులు శ్రీ యలమంచి రాఘవయ్య అన్నగారు కీ: శే: లావు చంద్రయ్యగారి జ్యేష్ఠపుత్రుడు చి: శంకరరావు (వెటర్నరీ డాక్టరు, పిరంకిలాకు) కు అవిాన్‌పురం గ్రామస్థులు శ్రీ కామినేని భూషయ్య తమ్ముడు కీ: శే: వెంకటేశ్వరరావు ద్వితీయ పుత్రిక చి: సౌ: కస్తూరిబాయికి అవిాన్‌పురంలో కన్యాదాతగారి స్వగృహంలో జనవరి 25 తేది రాత్రి అతి వైభవంగా వివాహంజరిగింది.

శ్రీ శోభకృత్‌నామసంవత్సర
మాఘ బహుళ పాడ్యమి
1964 జనవరి 29, బుధవారం
బహుళ పాడ్యమి రాత్రి 3—41 వరకు
పుష్య ఉ. 8—30 వరకు
వర్జ్యం: రా. 9—00 నుండి 10—34 వరకు

బ్రహ్మానుభూతి

ఆత్మానుభూతి బ్రహ్మానుభూతికి ప్రారంభము. బ్రహ్మానుభూతిలో సకలభూతములందు ఆత్మను, ఆత్మయందు సకలభూతములను దర్శించడం జరుగుతుంది. ఆధ్యాత్మిక సంసిద్ధికి, పూర్ణపరిణతికి అది పునాది.
—శ్రీ అరవింద.

ఆంధ్రప్రభ

1964 జనవరి 29, బుధవారం

బలప్రయోగ విసర్జన

ప్రాదేశిక వివాదాల పరిష్కారానికి బలప్రయోగ పద్ధతి ననుసరించకుండా ఉండేటందుకై అంతర్జాతీయ ఒడంబడికలు జరగాలని సూచిస్తూ రష్యాప్రధాని కృశ్చేవ్ క్రిందటి డిసెంబరు 31 వ తేదీన వివిధ రాజ్యాధినేతలకు వ్రాసిన లేఖకు భారత ప్రధాని నెహ్రూ మొన్న జనవరి 20 వ తేదీన పంపిన సమాధానం వివరాలు తెలియవచ్చాయి.

శ్రీ కృశ్చేవ్ ప్రతిపాదన భారత దేశానికి పూర్తిగా ఆమోదకరంగా వుండడం సహజం. ఏ వివాదమైనా బలప్రయోగం ద్వారాకాక శాంతియుతంగా పరిష్కారం కావాలనే భారత దేశం మొదటినుంచీ కోరుతూ వున్నది. బలప్రయోగం వివాదాన్ని పెంచుతుందేకాని చంపదు. పైపెచ్చు అది విస్తరించి, అంతర్జాతీయ శాంతిసౌఖ్యాలకు భంగకరంగా కూడా పరిణమించవచ్చు. కనుక శాంతిప్రియులెవ్వరూ ఈ బలప్రయోగ పద్ధతిని హర్షింపజాలరు.

శ్రీ కృశ్చేవ్ తన లేఖలో పేర్కొన్నట్టు, ఏవేవో మిథ్యాహేతువులను కొన్నిటిని పురస్కరించుకొని కొన్ని రాజ్యాలవారు ప్రాదేశిక వివాదాలు బయలుదేరదీసి బలప్రయోగానికి దిగడం సంభవిస్తూవున్నది. చైనా భారత దేశంపై చేసిన దురాక్రమణం అట్టిదే. కనుకనే శ్రీ కృశ్చేవ్ ప్రతిపాదనకు భారతదేశదృష్టిలో విశేషప్రాముఖ్యం వున్నది. సర్వత్రా ఇది ఆమోదించబడి అమలులోకివస్తే నిజంగా అంతకంటె కావలసినదేమున్నది?

ఆసియాలోనేమి, తదితర ప్రాంతాలలో నేమి, ఆర్థికంగా చాల వెనుకబడిన దేశాలెన్నో ఉన్నాయి. వాటి అభివృద్ధికై అభ్యుదయ ప్రణాళికలెన్నో అమలు జరుగవలసివున్న తరుణమిది. కాని, అలా అమలు జరగడానికి వీలులేకుండా అవరోధాలు కల్పిస్తూ ఈ దురాక్రమణలు ప్రపంచానికి ఒక విషమసమస్యగా దాపురించాయి. తగిన పరిష్కారం దీనికి కనుక్కోకపోతే పరిస్థితులు మరింత విషమించడం తథ్యం.

ప్రాదేశిక వివాదాల పరిష్కారానికి బలప్రయోగం చేయబోమంటూ రాజ్యాలమధ్య అంతర్జాతీయ ఒడంబడిక ఒకటి జరగడం అత్యంతావశ్యమే. కాని, అంతమాత్రాననే చాలదు. ఆ ఒడంబడిక త్రికరణశుద్ధిగా సర్వామోదం పొంది చక్కగా అమలు జరిగేటట్టు చూడడం కూడా అవసరం. త్రికరణశుద్ధి లేకపోయినా, కార్యరూపందరింపజేసే యంత్రాంగం లేకపోయినా సమస్య సమస్యగానే నిలిచిపోతుంది.

బలప్రయోగంద్వారా ప్రాదేశిక వివాదాల పరిష్కారం కూడదని అంగీకరించబడినప్పుడు, ఆయా దేశాలవారు బలప్రయోగంద్వారా ఇటీవలి సంవత్సరాల్లో చేసిన ఆక్రమణల నుపసంహరించుకొని పూర్వపు చారిత్రిక సరిహద్దులకు తమంతటతామే మరలిపోవడం అవసరం. అలా చేసినప్పుడే, బలప్రయోగం వర్జించే ఒడంబడికలో త్రికరణశుద్ధి వున్నట్టు రుజువౌతుంది.

అంతేకాదు; ఇక్కడ మరొక ముఖ్యవిషయంకూడా గమనించవలసి వున్నది. ఈ అంతర్జాతీయ ఒడంబడికకు విరుద్ధంగా ఎక్కడైనా బలప్రయోగంద్వారా ప్రాదేశిక వివాదాల పరిష్కారానికి ప్రయత్నాలు జరిగేటట్టుంటే, అట్టివాటిని నివారించడానికి అంతర్జాతీయ వ్యవస్థ ద్వారా తగిన కృషి జరగడం కూడా అవసరం. అలా జరిగినప్పుడే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కుదురుతుంది.

ప్రధాని నెహ్రూ శ్రీ కృశ్చేవ్‌కు వ్రాసిన లేఖలో ఈ విషయాలన్నీ చర్చించారు. బలప్రయోగ త్యాగాన్ని ప్రతిపాదించే ఒడంబడిక ఫలప్రదం కావడానికి ఇంకా ఎన్ని అడుగులు ముందుకు వేయవలసివుంటుందో సూచించడమే ఈ చర్చ ప్రయోజనం. ఇంతమాత్రాన శ్రీ కృశ్చేవ్ చేసిన ప్రతిపాదనకు బలం తగ్గదు. ఆ మొదటి అడుగు ఎలాగూ తప్పక వేసి తీరవలసినదే.

ప్రపంచంలో దేశదేశాల మధ్య ప్రాదేశిక వివాదాలనేవి ఉండడం సహజమే. ప్రపంచశాంతి సామరస్యాలకోసం అవి పరిష్కారం కావడం అవసరమనేది కూడా వాస్తవమే. కాని, బలప్రయోగమే పరిష్కారమార్గం కారాదు. సామరస్యపూర్వకమైన సంప్రతింపులద్వారా మాత్రమే వాటిని పరిష్కరించుకోవలసివుంటుంది. ఒకవేళ, ఇరుతెగలవారికీ అట్టి పరిష్కారం కుదరనప్పుడు అంతర్జాతీయన్యాయస్థానం చెప్పే న్యాయాన్ని అనుసరించడం అపేక్షణీయం.

ఏతావతా, శ్రీ కృశ్చేవ్ ప్రతిపాదించిన ఒడంబడికకు గట్టి ప్రయత్నం జరగడం ప్రస్తుత పరిస్థితులలో ఎంతైనా అవసరం. పెద్ద రాజ్యాలు ముందు దారితీస్తే, క్రమేణా అన్ని రాజ్యాలు ఈ ఒడంబడికకు అంగీకరించి తీరుతాయి. ప్రపంచంలోని రాజ్యాలమధ్య సంఘర్షణలు తగ్గుతాయి. సమస్యలు శాంతియుతంగా పరిష్కారం కాగలవన్న విశ్వాసం రాజ్యాలలో కుదురుకుంటుంది. అచిరకాలంలోనే నిరాయుధీకరణ సమస్యాపరిష్కారానికి కూడా ఇది చక్కని దోహదమై పరిణమించవచ్చు.

పదేళ్ళలో సంపూర్ణ నిరాయుధీకరణ ఒప్పందం

: x :

అణ్వాయుధాల వ్యాప్తి నిరోధానికి మార్గమని 'పుగ్వాష్' మహాసభలో డాక్టర్ భాభా సూచన

ఉదయపూర్, జనవరి 28:—

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన చిన్న దేశాలలో అణ్వస్త్రాల వ్యాప్తిని అరికటాలంటే, పదేళ్ళ కాలంలో అగ్రరాజ్యాలు సంపూర్ణ నిరాయుధీకరణ ఒప్పందాన్ని కుదుర్చుకోవడం అత్యంతఅవసరమని అణుశక్తి సంస్థ చైర్మన్ డాక్టర్ భాభా సూచించారు.

ప్రపంచ భద్రతకై సైనికాధికార వినియోగ విస్తరణకు, చిన్నరాజ్యాల భద్రతకై హామీల పరిరక్షణకు సంబంధించిన విషయాలపై ఒక పత్రాన్ని శాస్త్ర, ప్రపంచ వ్యవహారాలసభకు (పగ్వాష్) సమర్పిస్తూ శ్రీ భాభా పైసూచన చేశారు.

ఆ తరువాత నిన్నరాత్రి ఆయన ఒక పత్రికా విలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ, అణుశాస్త్ర విజ్ఞానంలో ఇతరరాజ్యాలు మరింత ప్రమాదకరమైన పరిశోధనలుసాగించకుండా ఉండవలెనంటే, ముఖ్యంగా రెండు అగ్రరాజ్యాలు ఈ విషయంలో నిర్దిష్టమైన చర్యలు గైకొనడం అవసరమని అన్నారు.

మసాచుసెట్స్ సాంకేతికసంస్థకు చెందిన ప్రొఫెసర్ బి. టి. ఫెల్డ్ సమావేశంలో ఒక పత్రాన్ని చదువుతూ, మధ్యయూరప్ దేశాలలో ఒకరాజకీయ పరిష్కారం కుదిరినట్లయితే, అది, ప్రాక్పశ్చిమరాజ్యాలమధ్య నిరాయుధీకరణ ఒప్పందం కుదరడానికి ఎంతో దోహదకారి కాగలదని అన్నారు.

భవిష్యత్తులో కూడా నిరాయుధీకరణకు తగిన వాతావరణం కల్పించవలెనంటే, ప్రాక్పశ్చిమరాజ్యాలలో ఆత్మనిగ్రహం అవసరమని ఆయన అన్నారు.

సైనిక బడ్జెట్‌ను తగ్గించడానికి అమెరికా, రష్యాలు నిర్ణయించడంపట్ల ప్రొఫెసర్ ఫెల్డ్ హర్షంవ్యక్తంచేశారు.

రష్యాప్రతినిధి ప్రసంగం

రష్యాప్రతినిధి మిలాన్ షికోవ్ ఒకపత్రం చదువుతూ, గతసంవత్సరంలో జరిగిన మాస్కో ఒడంబడిక నిరాయుధీకరణసాధన కృషిలో ఒక ప్రధానఘట్టమని అన్నారు. సరిహద్దు వివాదాలను బలప్రయోగంద్వారా పరిష్కరించుకోరాదని కృశ్చేవ్ చేసిన సూచన అనేక ప్రపంచ రాజ్యాలు సమర్థించినవని కూడా ఆయన అన్నారు.

కాలిఫోర్నియా ప్రతినిధి ప్రొఫెసర్ బ్రౌన్ మధ్యాహ్నం జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రపంచ భద్రత పరిరక్షణను గురించిన వివిధసమస్యలను సమావేశంలో చర్చించారు.

నాగపూర్‌లో 11 మంది నిర్బంధం

కార్మికుల సమ్మె సందర్భంగా

నాగపూర్, జనవరి 28:—ఇక్కడకు దగ్గరలోగల కంప్టీ ప్రాంతంలో గల ఒకఫ్యాక్టరీ ముందు సమ్మెచేస్తున్న కార్మికులు పనిలోకి వెళ్ళుతున్నవారిని అటకాయించినారనే ఆరోపణపై పోలీసులు నేడు 11మంది వ్యక్తులను నిర్బంధంలోనికి తీసుకున్నారు.

సమ్మెచేస్తున్న కార్మికులలో కొందరు రాళ్ళ రువ్వడంవల్ల ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్‌తో సహా ముగ్గురుపోలీసులకు గాయాలు తగిలాయి.

ఆంధ్ర బాలికకు అవార్డు

న్యూఢిల్లీ, జనవరి 28:—జాతీయవిద్యార్థి సైనిక దళానికి చెందిన సీనియర్ అండర్ ఆఫీసరు రేణుకా రెడ్డికి (సీనియర్ బాలికల విభాగం) ఈ ఏడాది ఉత్తమ కాడెట్ బహుమతి లభించింది. ఈ అవార్డును నిన్న ఇక్కడ జరిగిన అఖిల భారత ప్రదర్శనలో ప్రకటించారు.

వచ్చేనెలలో చౌ ఎన్-లై పాకిస్తాన్ పర్యటన

అధికారస్థాయిలో చర్చలు జరుగనున్నట్టు పాక్ పత్రికల వార్తలు

రావల్పిండి, జనవరి 28:— వచ్చేనెలమధ్యలో చైనాప్రధాని చౌ ఎన్—లై పాకిస్తాన్‌లో పర్యటించనున్న సందర్భంలో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌తో రెండు పర్యాయాలు అధికారపూర్వకమైన చర్చలు జరుపగలరని, స్థానిక పత్రికలు నిన్న ప్రకటించాయి. వచ్చేనెల 15 వ తేదీకాని, లేక 16 వ తేదీకాని, చౌ ఎన్—లై రావల్పిండికి రాగలరని తెలుస్తున్నది.

మునిసిపాలిటీల పన్ను విధానం

రాష్ట్ర రేట్ పేయర్ల సంఘం కార్యవర్గం సూచనలు

విజయవాడ, జనవరి 27:— ఆంధ్రప్రదేశ్ రేటు పేయర్ల సంఘ కార్యవర్గం నిన్న సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వి. శివశర్మ గృహంలో శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు (గుంటూరు) అధ్యక్షతన జరిగింది.

సమావేశానికి ఏలూరు, గుడివాడ, గుంటూరు మున్నగు ప్రదేశాలనుండి సభ్యులు వచ్చారు. ప్రత్యేకాహ్వానంపై డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు (ఎం. ఎల్. ఏ.) వచ్చారు.

దీర్ఘచర్చ జరిగిన తరువాత లైబ్రరీ సెస్, విద్యాపన్ను, నీటిపన్ను, డ్రెయినేజి పన్నుతోసహా ఆస్తిపన్ను నూటికి 25 వంతులకంటె ఉండకూడదని సమావేశం నిర్ణయించింది.

డిప్యూటీ కార్యదర్శుల నియామకానికి వ్యతిరేకిస్తూ, మరొక నిర్ణయం చేసింది.

రేటు నిర్ణయించే అధికారం కౌన్సిల్‌కే ఉండాలని కౌన్సిలు నిర్ణయం తుది నిర్ణయం కావాలని సూచిస్తూ, మరొక నిర్ణయం చేసింది.

ఆస్తి విలువపై పన్ను విధించడం రాజ్యాంగానికి, పన్నుల విధింపు సూత్రాలకు విరుద్ధమని, ఈ విధానం మితిమీరిన భారం కలిగిస్తున్నదని, పలువురు సభ్యులు వ్యతిరేకిస్తూ మాట్లాడారు. అద్దె విలువను మాత్రమే పన్నుల విధించడంలో గణనకు తీసుకోవాలనే అభిప్రాయం వారు ప్రకటించారు.

సెలక్టు కమిటీ యెదుట ఈ సంఘం తన అభిప్రాయం నివేదించుకోడానికి అవకాశం యివ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. ఈ సంఘం అభిప్రాయానికి ప్రాధాన్యం యివ్వాలని అర్థించింది.

ఈ బిల్లుపై మాజీ జడ్జి శ్రీ పి. సత్యనారాయణరావు అధ్యక్షతను లా కమిషన్ సిద్ధంచేసిన నివేదికను ప్రచురించవలసిందని కోరింది.

మునిసిపాలిటీల బిల్లులోని యితర ముఖ్యాంశాలపై చర్చ ఫిబ్రవరి 16 వ తేదీకి వాయిదా వేసింది.

చర్చలలో శ్రీయుతులు ఎం. వి. శివశర్మ, ఎన్. వి. ఎల్. నరసింహారావు, మల్లెల శ్రీరామమూర్తి, డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, శ్రీ కాకరపర్తి భావనారాయణ, పి. లక్ష్మీ నారాయణ, బి. సుబ్బారావు, కె. విష్ణు (అడ్వకేటు, ఏలూరు) కె. హరినారాయణ పాల్గొన్నారు.

సభ్యులకు శ్రీ ఎం. వి. శివశర్మ తేనీటివిందు చేశారు.

స్వర్ణకారులపట్ల ప్రభుత్వ వైఖరి

స్వర్ణకార్మిక సంఘాధ్యక్షుని విమర్శ

హైదరాబాదు, జనవరి 28:— నష్టవృత్తులైన స్వర్ణకారులకు మరొకజీవనోపాధి చూపించటంలోగాని, మరొక జీవికను ప్రారంభించడానికి వీలుగా అప్పులను మంజూరు చేయడంలోగాని, ఋణకేవిధమైన సహాయం చేసేవిషయంలోగాని రాష్ట్రప్రభుత్వం చాలా ఉదాసీనంగా ఉంటోందనీ, దాని ధోరణి చాలా నిరాశాజనకంగా వున్నదనీ స్వర్ణకార్మికసంఘ అధ్యక్షులు శ్రీ ఎం. గోవిందాచారి పీల్‌ఖానా వైశ్యభవనంలో ఏర్పాటైన స్వర్ణకార్మికసంఘ సర్వసభ్యసమావేశానికి అధ్యక్షతవహిస్తూ అన్నారు.

ఈ సమావేశానికి జంటనగరముల నుండి సుమారు 1500 మంది స్వర్ణకారులు హాజరైనారు. "రాష్ట్రప్రభుత్వంచే యేర్పాటుచేయబడిన స్వర్ణకార పునరావాససంఘం గత ఎన్నెండు నెలలలోనూ పటిష్ఠమైన చర్యలేవీ తీసుకోలేదు. 14 క్యారెట్లకు మించిన స్వచ్ఛతగల బంగారంతో నగలు చేయడానికి సర్టిఫికెట్లకోసం దరఖాస్తు చేయండి'' అని శ్రీ గోవిందాచారి స్వర్ణకారులను హెచ్చరించారు. పోస్టుఆఫీసులలో దరఖాస్తు ఫారములు దొరకుట లేదుకనుక కాలపరిమితిని ఫిబ్రవరి చివరితేదీవరకు పెంచవలసినదని కూడా శ్రీ ఆచారి గోల్డుకంట్రోలర్‌కు విజ్ఞప్తి చేశారు.

ఏడెన్‌కు సమీపంలో 34 మంది బ్రిటిష్ సైనికుల వధ

వార్తల ఖండన

ఏడెన్, జనవరి 28:—ఇక్కడికి ఉత్తరంగా 60 మైళ్ళ దూరంలో రాడ్‌ఫన్ అనే ప్రాంతములో జరిగిన సంఘర్షణలో కొండజాతి ప్రజలు 34 మంది బ్రిటిష్ సైనికులను చంపివేసినట్టు, ఒక హెలికాప్టరును కూల్చివేసినట్టు మధ్య ప్రాచ్య వార్తాసంస్థ ప్రచురించిన వార్తలను దక్షిణ అరేబియా ఫెడరేషన్ రక్షణ మంత్రిత్వ శాఖ ఖండించింది.

యెమెన్ ప్రభుత్వంసహాయంతో దాదాపు ఒక యేడాదినుంచి రాడ్‌ఫన్ ప్రాంతంలో విధ్వంసకచర్యలు సాగిస్తున్న 12మంది కొండజాతి తిరుగుబాటుదార్లను అణచివేయడానికి ఇటీవల సైనికచర్యలు గైకొనబడినవని, ఈ సందర్భంగా జరిగిన సంఘర్షణలలో ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన సైనికులుగాని, మరే ఇతర సైనికులుగాని చనిపోవడం జరుగలేదని రక్షణమంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వివరించింది.

శ్రీనగర్‌లో తిరిగి ప్రశాంత పరిస్థితి

శ్రీనగర్, జనవరి 28:— శ్రీనగర్‌లో నిన్న తిరిగిమామూలు పరిస్థితి ఏర్పడింది.

నగరంలోని వివిధప్రాంతాలలో మామూలుగా దుకాణాలన్నీ తెరిచారు. నగరంలోను, పరిసర ప్రాంతాలలోను ప్రభుత్వఆఫీసులు ఎప్పటిలా నడుస్తాయి.

అయినప్పటికీ నిన్న ఒక చిన్నసంఘటన జరిగిందని జిల్లామేజిస్ట్రేట్ తెలియజేశారు. అంతకుముందు అరెస్టుచేయబడిన ఒక వ్యక్తిని విడుదల చేయాలని కోరుతూ వందమంది ప్రజలు ఒక ప్రదర్శన జరిపారని ఆయన వివరించారు. 144వ సెక్షన్ అమలులో ఉన్నందున ఇట్టి ప్రదర్శన చట్టవిరుద్ధమని మేజిస్ట్రేట్ వారిని హెచ్చరించారు. వెంటనే ప్రదర్శకులు చెదిరిపోవడం జరిగింది.

ఇంతకుతప్పితే మరెక్కడా సంఘటనలు జరిగినట్టు వార్తలేవీ రాలేదని జిల్లామేజిస్ట్రేట్ తెలియజేశారు. పరిస్థితిపూర్తిగా ప్రశాంతంగా ఉన్నదని, నగరంలోనేకాక అనంతనాగ్, సోపూర్, బారాముల్లాలలో కూడా యథాతథ పరిస్థితి నెలకొన్నదని ఆయన పేర్కొన్నారు.

కొత్తగా ఎవరిని అరెస్టుచెయ్యడం జరగలేదనికూడా ఆయన తెలియజేశారు.

నేపాల్ చైనాల వాణిజ్య ఒడంబడిక

వచ్చే నెలలో సంతకాలు జరిగే అవకాశం

ఖాట్మండూ, జనవరి 28:— నేపాల్, చైనాలు ఒక వాణిజ్య ఒడంబడికపై వచ్చే నెలలో సంతకాలు జరుపనున్నట్టు స్థానిక దిన పత్రిక ఒకటి నేడు పేర్కొన్నది. ఉభయ దేశాలమధ్య వాణిజ్యావకాశాలు పెంపొందించ చేసే విషయంపై చర్చలు పరిసమాప్తమైనవి.

మలేసియా, ఇండోనీసియా వైరం ఆగ్నేయాసియా భద్రతకే ప్రమాదకరం

వాషింగ్టన్, జనవరి 28:— ఇండోనీసియా, మలేసియాల పరస్పరవైరాన్ని పరిష్కరించని పక్షంలో ఆగ్నేయాసియాలోని అనేక ప్రాంతాలలో యుద్ధజ్వాలలు చెలరేగే ప్రమాదం ఉన్నదని అమెరికా అటార్నీ జనరల్ రాబర్ట్ కెన్నెడీ హెచ్చరించారు. రాబర్ట్ కెన్నెడీ నిన్నరాత్రి లండన్‌నుండి వాషింగ్టన్‌కు తిరిగివచ్చారు.

మిత్రరాజ్యసమితి, న్యూయార్కు, జనవరి 27: సమితి సెక్రెటరి జనరల్ శ్రీ ఉథాంట్ తన ఆఫ్రికాదేశాల పర్యటన కార్యక్రమంనుంచి లిబియా సందర్శనను రద్దుచేసుకొన్నట్టు నేడు ప్రకటించబడింది.



రాష్ట్రపతి పోలీస్, ఫైర్‌సర్వీసెస్‌పతకాన్ని పొందిన ఆంధ్రప్రదేశ్ జిల్లాపోలీసు అధికారి శ్రీ గూటి హనుమంతనాయ్డు, ఐ. పి. ఎస్.

యుద్ధ తంత్రశాస్త్రంలో ఇండియాకుతోడ్పాటు

అవసరమని కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య సూచన

న్యూఢిల్లీ, జనవరి 27:— యుద్ధతంత్రశాస్త్రరంగంలో భారతదేశానికి అభివృద్ధిచెందిన కామన్వెల్తుదేశాలనుండి ఇతోధిక సహాయం అవసరమని రక్షణపరికరాల ఉత్పత్తి శాఖా మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు ప్రకటించారు.

కామన్వెల్తుదేశాల యుద్ధతంత్రశాస్త్ర సంస్థ కార్యవర్గ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ యుద్ధతంత్ర శాస్త్రాభివృద్ధికి, కామన్వెల్తుదేశాల మధ్య సమన్వయ సాధనకు ఇండియా అధిక ప్రాధాన్యం యిస్తున్నదని శ్రీ కొత్త రఘురామయ్య అన్నారు.

ఢిల్లీలో జరుగుతున్న ఈ సమావేశానికి కామన్వెల్తు దేశాలయిన బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజీలాండు, ఘనా, నైజీరియా—మొదలైనదేశాలశాస్త్రజ్ఞులు హాజరవుతున్నారు.

రెండురోజులపాటు జరిగే ఈ సమావేశంలో యుద్ధతంత్ర శాస్త్రానికి చెందిన అనేక అంశాలను పరిశీలిస్తారు.

చైనీస్ దురాక్రమణ అనంతరం యుద్ధతంత్ర శాస్త్రాభివృద్ధికి సంబంధించిన పరిశోధనలపట్ల ఇండియా ప్రాధాన్యం యిస్తున్నదని శ్రీ రఘురామయ్య పేర్కొన్నారు.

మిషనరీలపై కాంగో గెరిల్లాల హింసా చర్యలు

లియోపోల్డ్‌విల్, జనవరి 27:—క్విలూ రాష్ట్రంలోని ఇదియోఫా ప్రాంతీయకేంద్రాన్ని కాంగో గెరిల్లాలు కైవసం చేసుకున్నారని, అక్కడి యూరోపియన్ల గృహాలపై వారు దాడి జరిపారని, ఇక్కడి బెల్జియన్ దౌత్య కార్యాలయానికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

కాంగో గెరిల్లా దళాలకు చెందినవారు, మిషనరీలను భయపెట్టడం, వారి గృహాలపై దాడి చేయడం మొదలైన దుశ్చర్యలను ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారు. మిషనరీగా ఉన్న ఒక అమెరికన్ మహిళ కాంగో గెరిల్లాల బాణానికి గురియై మరణించింది.

శ్రీ మనూభాయ్ షా

ఇకముందుకూడా అంతర్జాతీయ వాణిజ్యశాఖ నిర్వహిస్తారట

ఢిల్లీ, జనవరి 27:— శ్రీ మనూభాయ్ షా ఇకముందు కూడా అంతర్జాతీయ వాణిజ్య మంత్రి పదవిని నిర్వహిస్తారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

అంతర్జాతీయ వాణిజ్యశాఖనుండి వస్త్ర పరిశ్రమను విడదీసినందుకు నిరసనగా శ్రీ మనూభాయ్ షా రాజీనామాయివ్వనున్నట్లు ఇటీవల వదంతులు వ్యాపించాయి. తనకు వేరొక శాఖను యివ్వాలని శ్రీ మనూభాయ్ షా కోరినట్లు తెలుస్తున్నది.

శ్రీ మనూభాయ్ షాకు వేరొక శాఖను అప్పగించే విషయమై తరువాత పరిశీలిస్తారు.

సోషలిస్టు సమాజ స్థాపనకు సమైక్య దీక్ష

: x :

నవభారత నిర్మాణ లక్ష్యసాధనకు ప్రజలు పునరంకితం కావాలని శ్రీ శాస్త్రి ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 28:—

ప్రస్తుతం మన సమాజంలో ఉన్న ఆర్థికవ్యత్యాసాలను ఇదేవిధంగా కొనసాగనిస్తే, దేశసుస్థిరతకు, ప్రగతికి ప్రమాదం ఏర్పడగలదని కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నిన్న ఇక్కడ హెచ్చరించారు.

ప్రజాస్వామ్యపద్ధతులద్వారా సోషలిస్టుసమాజస్థాపనా లక్ష్యసాధనకై కాంగ్రెస్‌పార్టీ దీక్షాకంకణధారణచేసినదని శ్రీ శాస్త్రి పునరుద్ఘాటించారు.

సోషలిజంలక్ష్యసాధనకై కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను రూపొందించ చేసిందని కూడా ఆయన అన్నారు.

రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా, స్థానిక శంకర్ మార్కెట్ వర్తకులసంఘంవారు ఏర్పాటు చేసిన ఒక సభలో మాట్లాడుతూ శ్రీ శాస్త్రి పైవిధంగా అన్నారు.

రిపబ్లిక్ దినోత్సవంనాడు భారతప్రజలందరూ ఆత్మపరిశీలన చేసుకొని, సౌభాగ్య సమున్నతమైన నవభారత నిర్మాణ లక్ష్యానికి పునరంకితం కావాలని ఆయన ఉద్బోధించారు.

భారతప్రజలు, అహింసాత్మక పోరాటంద్వారా స్వాతంత్ర్యసముపార్జన చేయడం ప్రపంచ చరిత్రలోనే ఒక అపూర్వసంఘటన అని శ్రీ శాస్త్రి అభివర్ణించారు. స్వాతంత్ర్యసముపార్జనానంతర కాలంలో కూడా, మనదేశంలో ఏర్పడిన రాజకీయ సుస్థిరత, ప్రజాస్వామ్య జీవితవిధానం, ఇతరదేశాలతో పోల్చిచూస్తే చాలా ప్రశంసనీయమైనవని ఆయన పేర్కొన్నారు.

భారతప్రజలు ప్రజాస్వామ్య జీవితవిధానాన్ని బాగా అవగతం చేసుకోగలరనే నమ్మకం వచ్చిందని ఆయన అన్నారు. తమ హక్కులతోపాటు బాధ్యతలను కూడా గుర్తించగల వివేచనాశక్తి వారికి ఉన్నదని ఆయన అన్నారు.

తోళ్ళ ఎగుమతులకు ఇతోధికంగా కృషి

వ్యాపారస్తులకు కేంద్రమంత్రి శ్రీ షా అభ్యర్థన

మద్రాసు, జనవరి 28:— తోళ్ళ ఎగుమతి వర్తకులు తమ ఎగుమతులను మరింతగా అభివృద్ధి పరచడానికి కృషిచేయాలని, ఈ సంవత్సరం కనీసం రు. 5 కోట్లవిలువగల తోళ్ళ ఎగుమతి చేయడానికి ప్రయత్నించాలని కేంద్ర అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్‌షా కోరారు.

నిన్న ఇక్కడ తోళ్ళ ఎగుమతుల అభివృద్ధి మండలి సమావేశంలో శ్రీ షా ప్రసంగించారు.

తోళ్ళ ఎగుమతిద్వారా ఏటాదికి సుమారు రు. 30 కోట్ల విదేశీమారకద్రవ్యాన్ని సంపాదించుకో గలుగుతున్నామని ఆయన తెలియజేశారు. ఇది నిజంగా గణనీయమైన కృషి అని, అయినప్పటికీ ఈ విషయంలో ఇంకా మనం ఎంతో సాధించవలసి ఉన్నదని ఆయన తెలియజేశారు. ఇంకా వివిధరకాల చర్మాలు, మేకచర్మాలు, పాదరక్షలు, ఆడవాళ్ళ చేతిసంచీలు మొదలగు వస్తువులు ఎక్కువగా ఎగుమతి చేయడానికి వ్యాపారస్తులు ప్రయత్నించవలసి ఉన్నదని అన్నారు. ఇతోధికంగా ఎగుమతులు అభివృద్ధిపరచడానికి వారుగట్టిగా కృషిచేయాలని కోరారు. ఈ సమావేశానికి మద్రాసుపరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ అధ్యక్షత వహించారు. ప్రముఖ తోళ్ళవ్యాపారస్థుడు శ్రీ ఎ. నాగప్పన్, నగరంలోని కేంద్రచర్మపరిశోధకసంస్థలో ఒక 'మ్యూజియం'ను నెలకొల్పడానికిగాను రు. 1 లక్ష విరాళంగా ఇవ్వనున్నట్టు ప్రకటించారు.

సప్తమ నౌకాదళ కార్యరంగ విస్తరణ పట్ల పాక్ వైఖరి

: x :

చిటగాంగ్, కరాచీ రేవులలో ప్రవేశానుమతి నిరాకరణసంభవమని 'పాకిస్తాన్‌టైమ్స్' వార్త

రావల్పిండి, జనవరి 27:— అమెరికా సప్తమ నౌకాదళానికి చెందిన నౌకలకు, చిటగాంగ్, కరాచీ రేవులు సందర్శించడానికి పాక్‌ప్రభుత్వం అనుమతి నిరాకరించడం సంభవమని 'పాకిస్తాన్ టైమ్స్' పత్రిక నిన్నటి సంచికలో పేర్కొన్నది.

అమెరికా సప్తమనౌకాదళ కార్యరంగ విస్తరణ కార్యక్రమాన్ని వచ్చే మార్చినెలలో ప్రారంభించడానికి సంకల్పించిన విషయం పాఠకులకు విదితమే.

సప్తమనౌకాదళ కార్యరంగ విస్తరణ విషయంలో, పాకిస్తాన్ ప్రభుత్వం ఇంతవరకు అధికారరీత్యా ప్రకటన ఏదీచేయకపోయినప్పటికీ ఈ విషయంలో పాక్‌వైఖరిలో మార్పులేదని 'పాకిస్తాన్ టైమ్స్' పత్రిక పేర్కొన్నది.

మహబూబ్‌నగర్‌లో టౌనుహాలు, రహదారిబంగళాలు నిర్మించాలని మున్సిపాలిటీ పథకం

మహబూబ్‌నగర్, జనవరి 28:— మహబూబ్‌నగర్‌లో రహదారిబంగళాను రు 20 వేలు ఖర్చుచేసి నిర్మించాలని సిటీమున్సిపాల్టీ యోచిస్తున్నది.

రు. 95 వేలు ఖర్చుచేసి ఒకటౌనుహాలును నిర్మించాలని కూడా అంచనా వేయబడింది.

ఢిల్లీలో ఋతునాట్య ప్రదర్శన

రిపబ్లిక్ వారోత్సవాల సందర్భంగా

న్యూఢిల్లీ, జనవరి 28:— రిపబ్లిక్ వారోత్సవాల సందర్భంగా నిన్న సాయంత్రం ఇక్కడ జాతీయస్టేడియంవద్ద ''ఋతు నాట్యప్రదర్శన' జరిగింది.

రెండుగంటల కార్యక్రమమిది. దీనిని తిరిగి నేడు కూడా ప్రదర్శిస్తారు. నిన్న జరిగిన ప్రదర్శనానికి రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్, శ్రీమతి ఇందిరాగాంధి, లార్డ్ మౌంట్‌బాటన్, ఆయన కుమార్తె లేడీ బ్రాబరన్ మున్నగువారు హాజరైనారు.

దేశంలోని వివిధప్రాంతాలనుండి వచ్చిన ఈ నాట్యప్రదర్శకులు మనసంప్రదాయసిద్ధంగా పేర్కొనే షడ్రుతువులు—వసంత, గ్రీష్మ, వర్ష, హేమంత, శరద్, శిశిరఋతువులను చిత్రిస్తూ మనోహరంగా నృత్యప్రదర్శన కావించారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఈ సందర్భంతో ఈ ప్రదర్శన ఏర్పాటుచేసిన వారికి ఒక సందేశం పంపారు. మనకు శాస్త్రీయ, జానపద నృత్యాలు రెండూ కూడా పూర్వకాలంనుంచి వస్తున్నవేనని, ఇవి మనకు అమూల్యసంపద అన్న విషయం ప్రజలు విస్మరించరాదని రాష్ట్రపతి తమసందేశంలో పేర్కొన్నారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ కూడా మరొక సందేశం పంపుతూ ఈ నాట్యప్రదర్శన విజ్ఞానాత్మకంగాను, వినోదాత్మకంగాను కూడా ఉండగలదని పేర్కొన్నారు.

* * *

న్యూఢిల్లీ, జనవరి 28 :— వివిధ రాష్ట్రాల రాజధానులలోను, ఇతర ప్రాంతాలలోనూ రిపబ్లిక్ దినోత్సవం అతి వైభవంగా జరిగినట్లు వార్తలు అందాయి.

నెహ్రూ, రాధాకృష్ణన్‌లకు ప్రపంచ నాయకుల సందేశాలు

హాంగ్‌కాంగ్, జనవరి 28:— భారత రిపబ్లిక్ 14 వ వార్షికోత్సవ సందర్భంగా చైనా ప్రెసిడెంట్ లియూ—షావో—చీ, ప్రధాని చౌ ఎన్—లై, ఉభయులు రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు, ప్రధాని నెహ్రూకు సందేశాలు పంపించినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

లియూ—షావో—చీ తన సందేశంలో భారతదేశం సుఖసంపదలతో వర్ధిల్లాలని శుభాకాంక్షలు తెలియజేయగా, చౌ ఎన్—లై తన సందేశంలో ఉభయదేశాల ప్రజల మధ్య సాంప్రదాయసిద్ధమైన స్నేహసంబంధాలు దిన దిన ప్రవర్ధమానం కాగలవని ఆశాభావం వెల్లడించారు.

కృశ్చేవ్ సందేశం

మాస్కో, జనవరి 28:— భారత రిపబ్లిక్ 14 వ వార్షికోత్సవ సందర్భంగా సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ ప్రధాని నెహ్రూకు ఒక తంతివార్త పంపుతూ ఉభయ దేశాలమధ్య స్నేహసహకారాలు మరింత దృఢతరం కాగలవన్న విశ్వాసం ప్రకటించారు.

ఈ మైత్రి ఉభయదేశాల ప్రజలకుమేలు చేకూర్చగలదని, శాంతియుత సహజీవనసిద్ధాంతాలకు విజయం చేకూర్చడానికై జరుగుతున్న పోరాటంపై దీనిప్రభావం సుస్పష్టంగా కనిపించగలదని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

జాన్సన్ సందేశం

వాషింగ్టన్, జనవరి 28:— అమెరికా ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఒక సందేశంపంపిస్తూ ఇలా పేర్కొన్నారు:

'భారత రిపబ్లిక్ 14 వ వార్షికోత్సవ సందర్భంలో అమెరికా ప్రజలు యావన్మంది, వారి తరఫున నేను భారత ప్రజలకు, మీకు, హృదయపూర్వకమైన శుభాకాంక్షలుతెలియజేస్తున్నాము.'

రాజధానిలో రిపబ్లిక్ దినోత్సవాలు

హైదరాబాద్, జనవరి 28 :— రాష్ట్రరాజధానిలో రిపబ్లిక్ దినోత్సవం అన్ని విద్యాసంస్థలూ రాజకీయ సాంస్కృతిక సంస్థలూ, ఉత్సాహంతో జరిపాయి.

అన్ని ప్రభుత్వ భవనాలపైన ఇతర సంస్థలపైనా జాతీయ పతాకాలు ప్రతిష్ఠించబడ్డాయి.

సర్ఫ్ కాన్ (గ్రౌండ్సు) వద్ద రాష్ట్ర హోం మంత్రి మీర్ అహమ్మదాలీఖాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ కార్యకర్తల సభలో ప్రసంగించారు. చంచల్‌గూడాలోని పూల్‌బాగ్ వద్ద కూడా ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. చంచల్‌గూడా శిశు సంక్షేమ కేంద్రం వద్ద ప్రజారోగ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు డాక్టర్ బి. సీత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

విజయవాడ

విజయవాడ, జనవరి 27:—ఇక్కడి విద్యాధరపురం ఇండస్ట్రియల్ వెల్‌ఫేర్ సెంటరులో రిపబ్లిక్ ఉత్సవం జరిగింది. లేబరు ఆఫీసరు శ్రీ జి. శ్రీవాన్‌గారు ఉదయం జాతీయ జండా ఎగురవేశారు. పిల్లలకు, పెద్దలకు మిఠాయి పంచిపెట్టారు.

సాయంత్రము ఇండస్ట్రియల్ హౌసింగ్ కాలనీ, రామరాజ్యనగర్, ఆర్. టి. సి. కాలనీ ప్రజలు హాజరవగా వెల్‌ఫేర్ సెంటరులో సభ జరిగింది. కాలనీ ప్రెసిడెంట్ శ్రీ జి. జె. ఆల్‌ఫ్రెడ్, సెంటరు ఆర్గనైజరు శ్రీ హరనాద్, రిపబ్లిక్‌దినాన్నిగురించి మాట్లాడారు.

తరువాత ఆంధ్రా ప్రొఫెసర్ శ్రీ సి. హెచ్. కృష్ణారావు మాజిక్ ప్రదర్శన జరిపారు. వీరు చేసిన ముఖ్యమైన పనులు: నాడిని విరుచుట, ముఖము స్తంభింపజేయుట, మనిషిని పెట్టెలో పరుండబెట్టి, రంపముతో మధ్యకుకోయించి మరల మనిషిని బయటకుతీయుట, ఒక మనిషిని సంచిలో బిగించికట్టి, ఒక పెట్టెలోపెట్టి తాళమువేసి, ఆతనిబదులు వేరొకస్త్రీని బయటకుతీయుట, బొగ్గుమసితో మిఠాయిలు చేయుట మొదలగు అద్భుతమైన పనులు చేసినారు.

కాలనీ తరుఫున శ్రీ ఆల్‌ఫ్రెడ్‌గారు శ్రీ కృష్ణారావుగార్కి ఒక వెండికప్పును బహూకరించారు. కాలనీ సెక్రెటరీ శ్రీ పి. కోదండపాణిరెడ్డి గారి వందన సమర్పణతో సభముగిసింది.

పెకింగ్‌ను గుర్తించడం స్వతంత్రదేశాలకు ముప్పు

ఫ్రాన్స్‌కు ఫార్మోజా అధిక్షేపణ

తైపే, జనవరి 28:— **పెకింగ్ ప్రభుత్వాన్ని ఫ్రాన్సు గుర్తించడం 'అమిత్ర చర్య' అని ఆరోపిస్తూ ఫార్మోజా ప్రభుత్వం నేడు తిరిగి అధిక్షేపణ తెలియ జేసింది.**

అయితే లోగడ హెచ్చరించినట్లు ఫ్రాన్స్‌తో దౌత్యసంబంధాలను మాత్రం త్రెంచుకోలేదు. పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించినట్లయితే, ఫ్రాన్సుతో దౌత్యసంబంధాలు త్రెంచుకోవాలని ఫార్మోజా లోగడ నిర్ణయించింది. కాని, ఈ నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేసింది.

ఫ్రాన్స్‌చర్యకు అధిక్షేపణ తెలియజేస్తున్న అధికారపత్రాన్ని నేటి ఉదయం ఇక్కడి ఫ్రెంచి దౌత్యప్రతినిధి శ్రీ పియరీసాలేడ్‌కు అందజేశారు. ఫ్రెంచిప్రభుత్వం చేసిన ఈ అవివేకమైన చర్య ఫలితంగా చైనీస్ కమ్యూనిస్టులు తమప్రజలపై మరింత తీవ్రస్థాయిలో రాక్షస పరిపాలన సాగించడానికి అవకాశం చిక్కిందని ఫార్మోజా ప్రభుత్వం తన ప్రకటనలో ఆరోపించింది.

ఈ చర్యవల్ల ఫ్రాన్స్, చైనా రిపబ్లిక్ దేశాల ప్రజలమధ్య మామూలు సంబంధాలకు తీరని నష్టం సంభవించడమేగాక, స్వేచ్ఛాప్రపంచంలోని దేశాలకు ముందు ముందు తీరనిప్రమాదాలు సంభవించగలవని ఫార్మోజా ప్రభుత్వం హెచ్చరించింది.

దీని ఫలితంగా సంభవించగల అన్నిపరిణామాలకు ఫ్రాన్స్ బాధ్యత వహించవలసి ఉంటుందని ఫార్మోజా ప్రభుత్వం ప్రకటించింది.

ఫ్రాన్స్‌తో దౌత్యసంబంధాలు త్రెంచుకోవద్దని విజ్ఞప్తిచేస్తూ ప్రెసిడెంట్ డిగోల్ ప్రెసిడెంట్ చాంగ్‌కై షేక్‌కువ్యక్తిగతంగా ఒక లేఖపంపినట్లు వెలువడిన వార్తలను విదేశాంగశాఖ నిన్న ఇక్కడ ఖండించింది.

సైప్రస్‌కు నాటో దళాలు

శాండిస్ సూచన

ఏథెన్స్, జనవరి 27:—(రాయిటర్)సైప్రస్‌లో శాంతి భద్రతలను పరిరక్షించేనిమిత్తం నాటో దేశాల సాయుధ దళాలను అక్కడికి పంపడము అవసరమని, బ్రిటన్‌కామన్వెల్త్‌వ్యవహారాలమంత్రి శ్రీ డంకన్‌శాండిస్ గ్రీస్, టర్కీలకు సూచించినట్టు అభిజ్ఞవర్గాలకు చెందిన ఒకరు గత శనివారంనాడు, ఇక్కడ అన్నారు.

సైప్రస్ సమస్యాపరిష్కారార్థం లండన్‌లో జరుగుతున్న సమావేశంలో శ్రీ శాండ్స్ ఈ ప్రతిపాదన చేశారని తెలుస్తున్నది.

సైప్రస్‌లో శాంతి రక్షణకు పోలీస్ దళం

బ్రిటన్ ప్రతిపాదనపై అమెరికా వ్యాఖ్య

వాషింగ్టన్, జనవరి 28:— సైప్రస్‌లో శాంతిభద్రతలరక్షణకు అంతర్జాతీయ పోలీసు దళాన్ని పంపడానికిగల అవకాశాలనుగురించి ఒకప్రతిపాదన చేసినమాట నిజమేనని అమెరికన్ విదేశాంగశాఖ నిన్న ధ్రువపరిచింది.

ఈ అంతర్జాతీయ పోలీసుదళంలో బ్రిటిష్ బలాలు, ఉత్తర అట్లాంటిక్ రక్షణవ్యవస్థలోని కొన్ని రాజ్యాలబలాలు వుండగలవని బ్రిటన్ సూచించిందట.

విదేశాంగశాఖప్రతినిధి శ్రీ రిచర్డ్‌ఫిలిప్స్ ఈ ప్రతిపాదనమూలంగానే జరిగిందని,సైప్రస్ పరిస్థితిని చక్కబరచడానికి బ్రిటన్, మరికొన్ని రాజ్యాలుచేసిన సూచనలలో యిది ఒకటి అన్నారు.

'మేము సైప్రస్‌పరిస్థితితో సంబంధంగల మరికొన్నిరాజ్యాలు అక్కడి పరిస్థితికి సంబంధించినసాధకబాధకాలను పరిశీలిస్తున్నాయని అని కూడా ఆయన అన్నారు.

శ్రీ తెన్నేటి వ్యాఖ్య

(1 వ పేజీ తరువాయి)

సుప్రీంకోర్టు చేసిన ఈ విమర్శ దృష్ట్యా ముఖ్యమంత్రి తమ విధుల నిర్వహణనుండి తప్పుకోవడం రాజ్యాంగరీత్యా సముచితం. ఇదిగాక రాజ్యాంగ మర్యాదలను సంరక్షించవలసిన ప్రధాన మంత్రి, కాంగ్రెస్‌వాదుల గౌరవప్రతిష్ఠలను నిలబెట్టవలసిన భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ సందర్భంగా సముచితరీతిని వ్యవహరించవలసిందిగా ముఖ్యమంత్రికి సలహా ఇవ్వవలసి ఉంటుంది.

అలా సలహా ఇచ్చి ప్రజాస్వామ్యాన్నివారుబలపరాలి. ప్రజాస్వామ్యంపట్ల, ప్రజాస్వామ్య సాంప్రదాయాలపట్ల భక్తిశ్రద్ధలు ప్రకటించేవారికి ఇదొక ఆదర్శ ప్రవర్తనగా రాణించేటటుల చేయాలి.

ఈ సందర్భంగా గోచరించే మరొక అంశం: పక్షపాతంతో, ద్వేషంతో ఈ సమస్య బయలుదేరినట్లు కోర్టుకు కనుపించినదిగనుక ఈ లావాదేవీలకయే ఖర్చు, ప్రభుత్వానికి వచ్చే నష్టం సహజంగా దీనికి బాధ్యులైనవారే భరించవలసి ఉంటుంది.''

పెకింగ్‌కు వాషింగ్టన్ పరిగణన అసంభవం

రస్క్ స్పష్టీకరణ

టోక్యో, జనవరి 28:— ఫ్రాన్సును ఆదర్శంగా తీసుకుని, అమెరికా పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించబోదని డీన్‌రస్క్, జపనీస్ అధికారులకు తెలిపినట్టు కియోడోవార్తాసంస్థ నిన్న పేర్కొన్నది. పెకింగ్ ప్రభుత్వంశాంతియుత సహజీవన సూత్రానికి విరుద్ధమైన విధానాన్ని అనుసరిస్తూ ఉన్నదనీ, తన ఒంటెత్తు విధానానికే అంతిమ విజయం చేకూరగలదని విశ్వసిస్తూ ఉన్నదని, డీన్‌రస్క్, జపనీస్ విదేశాంగ శాఖ అధికారులతో ముచ్చటిస్తూ వివరించినట్టు ఈ వార్తాసంస్థ పేర్కొన్నది.

న్యూఢిల్లీ అధికారవర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 27:—చైనాను ఫ్రాన్స్ గుర్తించడంపట్ల ఇంతవరకు అధికారికంగా ఏమీ ప్రకటింపబడలేదు. అయితే అననుకూల సమయంలో జరిగిన ఈ గుర్తింపు దురదృష్టకరమని అధికారవర్గాలు వ్యాఖ్యానించాయి.

ఇండియాపట్ల దురాక్రమణ విధానాన్ని అనుసరిస్తున్న చైనాకు ఈ గుర్తింపువల్ల సైనికబలం హెచ్చబోదనేతాము ఆశిస్తున్నట్లు అధికారవర్గాలు పేర్కొన్నాయి.

ఏప్రెల్‌లో ఇండియాకు ఉథాంట్ రాక

మిత్రరాజ్యసమితి, జనవరి 27:— మిత్రరాజ్యసమితి కార్యదర్శి ఉథాంట్ ఏప్రెల్‌లో భారతదేశాన్ని దర్శించవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

'అజాద్ స్మారకోపన్యాసాలు' యివ్వడానికై భారత ప్రభుత్వ ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఉథాంట్ ఇండియాకు వస్తున్నారు. పాకిస్తాన్‌నుకూడా ఉథాంట్ దర్శించే అవకాశం వుంది.

ప్రాగాటూల్స్‌ను రక్షణశాఖ నిర్వహించే అవకాశం

శ్రీ రఘురామయ్య ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, జనవరి 28:— ఆంధ్రప్రదేశ్‌లో మిగ్ విమానాల ఫ్యాక్టరీ యూనిట్‌తో పాటు లోహ పదార్థాల ఫ్యాక్టరీ నెలకొల్పబడగలదని రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీకొత్త రఘురామయ్య నేడిక్కడ ప్రకటించారు. మిగ్ విమానాల ఫ్యాక్టరీ విభాగం స్థాపనకు కేంద్రం అప్పుడే అనుమతించిందని ఆయన అన్నారు.

హైదరాబాద్ కిరాణా వర్తకుల సంఘం వారు ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీని రక్షణశాఖ స్వీకరించగలదని ఈ సందర్భంలో శ్రీ రఘురామయ్య వెల్లడిచేశారు. రక్షణశాఖ స్వీకరించినంతమాత్రాన ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీలో రక్షణ పరికరాలు మాత్రమే పుత్పత్తి కాగలవని భావించరాదని, ఇతర పరికరాలు కూడా అందులో తయారు కాగలవని ఆయన అన్నారు.

దేశంలో ఆయుధాల వుత్పత్తిని, అయిదారు రెట్లు పెంచడం భారత ప్రభుత్వ అభిమతమని, శ్రీ రఘురామయ్య పేర్కొన్నారు.

రక్షణశాఖలో మంత్రిగా వుంటూ ఆంధ్రరాష్ట్రానికి తాను ఎంతమాత్రం సహాయం చేయలేదని కొందరు సాగిస్తున్న విమర్శలను ఖండించారు.

పరిపాలనలో వున్నవారు తమ అధికారాలను అవకాశంగా తీసికొని ఇతరులను అణచడానికి ప్రయత్నించడం మంచిదికాదని, అన్నికులాల వారిని సమానంగా చూడాలని శ్రీ రఘురామయ్య విజ్ఞప్తి చేశారు.

శ్రీ వి. బి. రాజు శ్రీ రఘురామయ్యకు స్వాగతం చెప్పారు.

తూర్పు పాకిస్తాన్ నుండి అస్సాంకు శరణార్థులు

షిలాంగ్, జనవరి 28:— తూర్పు పాకిస్తాన్ ఇటీవల జరిగిన మత కల్లోలాల అనంతరం మైమెన్‌సింగ్, రంగ్‌పూర్ జిల్లాలనుంచి అస్సాంలోని గారో కొండల ప్రాంతాలకు 20 వేలమంది హిందువులు వలస వచ్చారని అధికారవర్గాలు ప్రకటించారు.

అవినీతి నిర్మూలనలో అధికారుల తోడ్పాటు

అత్యంత అవసరమని సీనియర్ ఆఫీసర్ల సమావేశంలో శ్రీ నందా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 28:— **అవినీతి నిర్మూలన కృషిలో అధికారులు తనతో సహకరించాలని కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నేడు విజ్ఞప్తిచేశారు.**

నేటి ఉదయం యిక్కడ అధికారుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ నందా పైవిధంగా విజ్ఞప్తి చేశారు.

వివిధ ప్రాంతాల నుండి అధికారులు అధిక సంఖ్యలో సమావేశానికి హాజరై వివిధ ప్రభుత్వ శాఖలలోఅవినీతిని నిర్మూలించే సమస్యను గురించి చర్చలు జరిపారు.

వివిధ మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, వివిధ శాఖల అధిపతులూ, విజిలెన్స్ ఆఫీసర్లు, ప్రభుత్వ రంగ పరిశ్రమల అధికారులూ, రెండు వందల మందికి పైగా సమావేశానికి హాజరైనారు.

పరిపాలనా నిర్వహణ నిర్దుష్టంగా ఉండవలెనంటే, అవినీతిని పూర్తిగా తుడిచిపెట్టివేయాలంటే, ఇందుకు అధికారుల తోడ్పాటు అత్యంత అవసరమని శ్రీ నందావిజ్ఞప్తిచేశారు.

'ఇకో' ఉపగ్రహం

కలకత్తాలో కనిపించిందట

కలకత్తా, జనవరి 28:—అమెరికా ప్రయోగించిన ఉపగ్రహం ఇకో—2 కలకత్తా అంతరిక్షమార్గంలో నిన్న, మొన్న సాయంత్రం కనిపించినట్టు సెయింట్‌క్జేవియర్స్ కళాశాల అబ్జర్వేటరీకి చెందిన ప్రొఫెసర్ ఎల్. హెన్ నేడు వెల్లడించారు.

దక్షిణదిశనుంచి ఆకాశంలో ఉత్తరదిశకు ప్రయాణంచేస్తూ 13 నిమిషాల సేపు ఈ ఉపగ్రహం కనిపించిందట.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్క్, జనవరి 28:—

క్రితం క్లోజింగ్	34.17
నేటి ఓపెనింగ్	34.15

చక్కెర కంట్రోలు విధానం

ఫ్యాక్టరీలకు అనుకూలించేవిధంగా రూపొందించాలని సూచన

న్యూఢిల్లీ, జనవరి 28:— చక్కెర ఫ్యాక్టరీ ప్రాంతాంనుండి చెరుకుగడలను భారీ ఎత్తున బెల్లం, ఖండసారి ఉత్పత్తికి మళ్ళించడంతో చక్కెర ఉత్పత్తి తగ్గుతున్న ధోరణి గోచరిస్తున్నదని భారత చక్కెర మిల్లుల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. ఎం. మోడీ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

పంచదారపై పరిమితమైన కంట్రోలు విధించే విధానాన్ని రూపొందించవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించారు. క్రిందటి సంవత్సరం ఉత్పత్తికి మించి ఉత్పత్తి అయ్యే చక్కెరను స్వేచ్ఛగా బహిరంగ మార్కెట్‌లో అమ్ముకునేందుకు ఫ్యాక్టరీలకు ఈ విధానంవల్ల అవకాశాన్ని కల్పించాలని ఆయన సూచించారు. ఈ విధానంవల్ల హెచ్చుధరపెట్టి చెరుకు కొనడానికి ఫ్యాక్టరీలకు వీలుకలుగుతుందనీ, బెల్లం, ఖండసారి పరిశ్రమలతో చక్కెర ఫ్యాక్టరీలు పోటీకి నిలబడి చెరుకు రైతులను ఆకర్షించగలవనీ ఆయన వివరించారు.

అప్పుడు చక్కెర ఉత్పత్తి తగ్గుదల ధోరణిని కొంతవరకు అరికట్టడానికి అవకాశం చిక్కగలదని ఆయన పేర్కొన్నారు.

హైదరాబాద్, జనవరి 28:—హైదరాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ నిర్వహించే వార్షికఆటలపోటీలు ఈఏడాదిమార్చి 12 మంచి 15 వరకూ విక్టరీ గ్రౌండ్సులో జరుగుతాయి,

టక్కావి అప్పులు

భారతదేశం అంతటా

కూపర్ సివిఆర్-5 డీసెల్ ఇంజన్



కొనుటకు ఇప్పుడు లభించుచున్నవి

మీ సమీప వ్యాపారిని కలుసుకోండి

WALCHAND COOPER GROUP

కూపర్ ఇంజనీరింగ్ లిమిటెడ్

mas-CE-3556-T64

అధికారము పొందిన డిస్ట్రిబ్యూటర్లు:
మెస్సర్స్. హింద్ ఆటో ఇంజనీరింగ్ కం.,
రాష్ట్రపతి రోడ్డు, పో. బా. నం. 83 సికింద్రాబాద్

ఇండియాకు అదనంగా రష్యా ఆర్థిక సహాయం

చతుర్థ ప్రణాళికా కాలంలో లభించే అవకాశం

మాస్కో, జనవరి 27:— **భారతదేశ చతుర్థ ప్రణాళికకు అదనంగా సహాయం చేయడానికై సోవియెట్ యూనియన్ తన సహాయ వివరాలను తుదిసారిగా రూపొందించుకొన్నట్లు విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలియవస్తున్నది. భారతదేశం ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొనడానికై భారీపరిశ్రమలను నెలకొల్పడం అవసరం కనుక, వాటి నిర్మాణానికి, సోవియెట్ యూనియన్ ఎక్కువ సహాయం చేయగలదనికూడా ఎరుకపడుతున్నది.**

సోవియెట్ యూనియన్‌లో అమలు జరుగుతున్న సప్తవర్ష ప్రణాళిక ఇక రెండేళ్ళలో పూర్తి కానున్నది. పిమ్మట సోవియెట్ యూనియన్‌లో పంచవర్ష ప్రణాళిక ప్రారంభమౌతుంది. ఇండియాకు చేయవలసిన ఆర్థికసహాయం ''తగినంత పరిమితి''లో నాల్గవ ప్రణాళికలో చేర్చబడింది.

ఇండియా నాలుగవ ప్రణాళికకు మామూలుగా సహాయం చేయడమేకాక, ఇండియాలో భారీపరిశ్రమల నిర్మాణానికి రష్యా అదనంగా సహాయం చేస్తుంది. ఇండియా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించుకొనడానికి భారీపరిశ్రమలు అవసరమని సోవియెట్ ఆర్థికవేత్తలు అభిప్రాయపడడమే దీనికి మూలకారణం.

పబ్లిక్ రంగంలో ప్రాతిపదిక పరిశ్రమలను నెలకొల్పడానికై సోవియెట్‌యూనియన్ ఇండియాకు మొదటినుంచి సహాయం చేస్తూనే వున్నదని, సోవియెట్‌యూనియన్ ఆర్థిక సహాయ పద్ధతి ఇట్టిదే అని సోవియెట్ వర్గాలు పేర్కొన్నాయి. భారతదేశంలో ప్రభుత్వ యాజమాన్యం క్రింద జల విద్యుత్ కేంద్రాలు, బొగ్గు పరిశ్రమ, ఉక్కు కర్మాగారాలు—మున్నగు ప్రధాన పరిశ్రమలు సోవియెట్ సహాయంతో నిర్మింపబడుతూనే వున్నాయి.

ఇండియాలో పబ్లిక్‌రంగంలో ఇంతవరకు సోవియెట్ ఆర్థిక సహాయంతో నిర్మించబడిన, నిర్మించబడుతున్న ఫ్యాక్టరీలు తదితర ఉత్పాదక కేంద్రాలవల్ల పబ్లిక్‌రంగం శక్తిని పుంజుకొన్నది. పబ్లిక్‌రంగంలో ఉత్పత్తి అవుతున్న విద్యుచ్ఛక్తిలో పాతికశాతం, నూనెల ఉత్పత్తిలో నూటికి నూరుపాళ్ళు, ఉక్కు, ఇనుము ఉత్పత్తిలో నూటికి పాతికవంతులు, సోవియెట్ సహాయంవల్ల నిర్మించిన కర్మాగారాలవల్ల లభిస్తున్నాయని సోవియెట్ ఆర్థికవేత్త తెలియచేశారు.

భారతదేశ చతుర్థ ప్రణాళికకుపబ్లిక్‌రంగంలో ప్రధాన పరిశ్రమలు ఎక్కువకావడానికి కూడా సోవియెట్ యూనియన్ సహాయం చేస్తున్నదని సోవియెట్ వర్గాలు తెలియజేశాయి.

భారతదేశం తన స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్న పిదప ఆర్థికాభివృద్ధిలో కొంతవరకు విజయం సాధించినమాట నిస్సందేహమేకాని, అది, ఆర్థికంగా వెనుకబడి ఉన్నదని, ఉత్పత్తిలో ముందంజవేయలేదని, కనుక, ప్రస్తుతకాలంలో సాధించబడిన సాంకేతిక శాస్త్ర సాధనాలన్నిటినీ వినియోగించుకొని తన పరిశ్రమలను అభివృద్ధి చేసుకొని తీరాలని, లేకపోతే, ఆర్థికాభివృద్ధి సత్వరంగా చేకూరదని, సోవియెట్ ఆర్థికవేత్తలు నొక్కివక్కాణిస్తున్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంకోసం రాంచీలో, దుర్గాపూర్‌లో సోవియెట్ యూనియన్, జకొస్లావేకియాల సహాయంతో నిర్మించబడిన ఇంజనీరింగ్ పరికరాల ఫ్యాక్టరీలు ఎంతో సహాయం చేయగలవని, ఇది పెద్ద ముందంజ అని రష్యన్ ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు.

ఇక సోవియెట్ యూనియన్, ఇండియాల మధ్య వాణిజ్యం పెంపొందడానికి కూడా అనేక ఏర్పాట్లు చేయబడనున్నాయి. మాస్కో, కీవ్, లెనిన్‌గ్రాడ్, తాష్కెంట్‌లలో ఇండియా వాణిజ్య కేంద్రాలను ఏర్పరచడానికి సూత్రప్రాయంగా అంగీకరించింది. ఈ కేంద్రాలతో పాటు, సోవియెట్‌యూనియన్ తనకు తానుగా దేశంలో అనేక కేంద్రాలలో 'గమ్', జుమ్ స్టోర్సులలో ఇండియా వస్తువులను అమ్మకానికి ప్రదర్శిస్తుంది.నిరుడువేసవికాలంలో మాస్కోలో ఇండియా వస్తుప్రదర్శన జరిగినపిమ్మట ఈ అవసరం గుర్తింపబడింది.

మాస్కోలో ప్రదర్శితమైన ఇండియా వస్తువులపట్ల సోవియెట్ ప్రజలకు మోజు ఏర్పడింది. కనుక ఒక్క మాస్కో, మాస్కో చుట్టుప్రక్కల ప్రజలకే కాక, ఇండియా వస్తువులను కొనుక్కునే అవకాశం ఇతర ప్రాంతాల ప్రజలకు కూడా కలిగించాలని సోవియెట్ ప్రభుత్వం నిశ్చయించుకొన్నది.గత కొన్నేండ్లలో ఉభయదేశాలమధ్య వాణిజ్యం పెరిగినమాట నిజమేకాని, ఇది ఏమంత చెప్పుకోతగ్గది కాదనే అభిప్రాయం ఏర్పడింది. కనుక ఇకముందు వాణిజ్యం ఎక్కువగా జరుగాలని నిర్ణయింపబడింది.

1963 లో ఇండియా విదేశాలతో చేసిన వ్యాపారంలో నూటికి 5 వంతులు మాత్రమే సోవియెట్‌యూనియన్ తదితర సోషలిస్టు దేశాలలో కావించినదని సోవియెట్ ఆర్థిక ప్రవీణులు లెక్కకట్టారు.

ఇండియాలో తయారవుతున్న మామిడిపళ్ళ రసాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకోవాలని సోవియెట్‌యూనియన్ దిగుమతులసంస్థ అభిప్రాయపడుతున్నది. కాని దానిని ఇండియా ఎక్కువగా సప్లయి చేయలేకపోయింది. మామిడిపళ్ళ రసానికేకాక, మామిడికాయలకు కూడా సోవియెట్ యూనియన్‌లో మార్కెట్టు చూపగలమని సోవియెట్ యూనియన్ పేర్కొన్నది. మామిడి పండ్లను, కాయలను ఇంతవరకు సోవియెట్ చూడలేదు కనుకే వీటికి చాల గిరాకీ ఏర్పడుతుంది. వీటికేకాక నాగపూర్ నారింజకు, ఇండియా ఆపిల్ పళ్ళకు సోవియెట్ ప్రజలు ఎగబడతారు.

ఇండియా, తన దేశంలోని పండ్లను సోవియెట్ యూనియన్‌కు ఎక్కువగా ఎగుమతి చేయడానికి ఎందుకు శ్రద్ధ తీసుకోవడంలేదో, సోవియెట్‌యూనియన్ వాణిజ్య వర్గాలు ఆశ్చర్యపడుతున్నాయి.

THY-51-TEL



హెచ్చు మెరిగె కోసం కుటుంబము వాంఛించే సబ్బు-హమామ్ — టాటా ఉత్పత్తి



Andhra Pradesh





29—1—1964
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ ఎన్. సంజీవరెడ్డిచే
ప్రారంభోత్సవము
జరుపబడును.

అల్యూమినియం కేబుల్ తయారీలో అగ్రగణ్యులైన అల్యూమినియం ఇండస్ట్రీస్ లిమిటెడ్‌వారు అల్యూమినియం బిల్డింగు వైర్లు, వెదర్ ప్రూఫ్ వైర్లు తయారుచేసే నిమిత్తం, హైదరాబాద్, రామచంద్రపురం సమీపంలో లింగంపల్లివద్ద ఒక కొత్త ఫ్యాక్టరీని నెలకొల్పుతున్నారు.

రామచంద్రపురం త్వరితగతిలో బృహత్కరమైన పారిశ్రామిక కేంద్రంగా రూపొందుతున్న విషయం అందరికి తెలిసినదే. ఇచట భారత ప్రభుత్వం తమ హెవీ ఎలెక్ట్రికల్సు ప్రాజెక్టులను నెలకొల్ప ఉద్దేశించి ఉన్నారు.

యూనియన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముల సహాయ సహకారములతో అనేకరకముల కండక్టరను తయారు చేయడానికి అతి త్వరలోనే ఈ ఫ్యాక్టరీని విస్తరించుటకు అలింద్ ఆశిస్తున్నది.

ALIND

THE ALUMINIUM INDUSTRIES LIMITED
• India's largest manufacturers of aluminium conductors and accessories
Registered Office: Kundara (Kerala)
Works at: Kundara • Hirakud • Hyderabad
Mg. Agents: SESHASAYEE BROS. (TRAV.) PRIVATE LIMITED

AL/6577

ఖోస్లేంద్రకుమార్ అండ్ కంపెని

ఖోస్లా ఎలెక్ట్రికల్ పరికరాలయ

Kotakite CABLES

1959లో ఇదే రోజున మమ్ము విడిచియున్న
శ్రీ కె. వి. కనకయ్యనాయుడు
(...—నేటుండి స్మృతిలో వెలిగే
ఉదారుడు, పవిత్రాత్ముడు.

ఆగ్నేయ రైల్వే

TENDER NOTICE NO. NK/3/64

షిప్పింగ్ (ప్రాస్పెక్ట్ ఏరియా సిగ్నల్ వారికు అను భవంగల కంట్రాక్టరులనుండి నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

మై. 268.97 నుండి మై. 269.35 (చైనేజి 46170 నుండి చైనేజి 48300)
మై. 269.99 నుండి మై. 270.12 (చైనేజి 51700 నుండి చైనేజి 52300)
మై. 270.183 నుండి మై. 270.47 (చైనేజి 52700 నుండి చైనేజి 54220)
మై. 270.54 నుండి మై. 270.66 (చైనేజి 54590 నుండి చైనేజి 55300)

వెర్నండి—ఖుర్దారోడ్డు జంటమార్గములX A సెక్షనులో మరియు మై. 270.81 నుండి మై. 271.45 (చైనేజి 56000 నుండిచైనేజి 59400) మహానది రివర్ ఉత్తర గట్టుమీద స్టేషనుయొద్ద కటింగ్ స్లోపులమీద.

ధరావత్తు సొమ్ము : రూ. 6,800

టెండర్లు 6—2—64 మ. 3 గం. వరకు తీసుకొనబడి అదేరోజు మ. 3—30 గం. కు దిగువ సంతకందారు ఆఫీసులో తెరువబడును.

కంట్రాక్టు షరతులు వగైరాలతో సహా టెండరు ఫారములు దిగువ సంతకముదారు ఆఫీసునుండి ఆఫీసు వేళలలో 5—2—64 వరకు రు. 5 వాపసు చెల్లించి (వాపసు చేయబడదు) పొందవచ్చును. సదరు సొమ్ము ఈ రైల్వే చీఫ్ కాషియర్, గార్డెన్ రీచ్, కలకత్తా 43 కు గాని, ఈ రైల్వే తాలూకు ఏ స్టేషను మాస్టరుకు గాని, స్వయముగాగాని మనీఆర్డరు ద్వారా గాని చెల్లించి సదరు రశీదు డాక్యుమెంట్లు సప్లయి కొరకు ఈ ఆఫీసుకు పంపవలెను.

డివిజనల్ ఇంజనీర్-I, ఆర్.ఎస్.

TENDER NOTICE NO. NK/4/64

వాల్తేరు రైల్వే బిల్డింగు ఆవరణలో మహానది ఉత్తరపు గట్టుమీద సుమారు సైజు 2'×1.75'×1.5' లో 1:4:8 (సిమెంటు కాంక్రీటు బ్లాకులు సప్లయి చేయుటకు, నదియొడ్డున అవసరమైనచోట 2''మందు మెటల్ సప్లయిచేయుటకున్నూ, కాంక్రీటు బ్లాకులతో స్లోప్ పావకాలు నిర్మించుటకున్నూ, అనుభవముగల కంట్రాక్టరుల నుంచి నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

ధరావత్తు సొమ్ము రు. 1,025.

టెండర్లు 13—2—64 సా. 3 గం. వరకు తీసుకొనబడి అదేరోజు సా. 3—30 గం. కు దిగువ సంతకముదారు ఆఫీసులో తెరువబడును.

కంట్రాక్టు షరతులు వగైరాలతో టెండరు ఫారములు దిగువ సంతకముదారు ఆఫీసునుంచి ఆఫీసువేళలలో 12—2—64 వరకు రు. 5 వాపసు చెల్లించి (వాపసు చేయబడదు) పొందవచ్చును. సదరు సొమ్ము ఈ రైల్వే చీఫ్ కాషియర్, గార్డెన్ రీచ్, కలకత్తా 43 కు గాని, ఈ రైల్వే తాలూకు ఏ స్టేషను మాస్టరుకుగాని, స్వయముగాగాని,మనిఆర్డరుద్వారాగానిచెల్లించి సదరు రశీదు డాక్యుమెంట్ల సప్లయికి ఈ ఆఫీసుకు పంపవలెను.

ఎంజనీర్-ఇన్-చీఫ్, వాల్తేరు.

ఆగ్నేయ రైల్వే

వాల్తేరులో రైల్వే ఆస్పత్రికి 1—4—64 నుంచి 31—3—65 వరకు ఆస్పత్రి ఆహార దినుసులకు సప్లయిచేసే నిమిత్తం నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

కంట్రాక్టుకు టెండర్లు వాల్తేరు, ఆగ్నేయ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంటు (మెడికల్) ఆఫీసువద్ద ఇందుకుగాను ఏర్పాటుచేయబడిన సీల్డుబాక్సులో 24—2—64 ఉ. 11 గం. కు దాటకుండా వేయవలెను. సదరు టెండర్లు అప్పుడు బహిరంగంగా తెరవబడును. సీల్డు కవర్లపైన "Tender for Stores for Hospital Diets" అని సూపర్‌స్క్రయిబ్ చేసి టెండరు బాక్సులో వేయవలెను.

టెండరు షరతుల వివరములతో టెండరు ఫారములు ఒక్కొక్క కంట్రాక్టుసెట్టుకు రు 2 — చెల్లించి (వాపసు చేయబడదు) 25—1—64 నుంచి దిగువసంతకందారు ఆఫీసునుంచి పొందవచ్చును. వాల్తేరు, ఆగ్నేయ రైల్వేస్టేషన్‌మాస్టరుకు డిపాజిట్టు రు 200 లు వగదుచెల్లించి సదరు రశీదు ప్రతి టెండరుతో జతపరిచి—పంపవలెను. గెలుపొందని టెండరుదారులకు ధరావతుసొమ్ము వాపసుచేయబడును.

డివిజనల్ సూపరింటెండెంటు (మెడికల్), వాల్తేరు.

A-2

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ప్రైవేటు నర్సింగ్ హోముకు థియేటర్ (ట్రైనింగు పొందిన ఆడనర్సు కావలెను.
లక్ష్మి మెడికల్ స్టోర్స్,
చిట్టిప్రోలు, గుంటూరు జిల్లా.

ప్రెసిడెంట్ (పోడక్ట్సు) డిస్ట్రిబ్యూషనుకు కమీషన్‌మీద పనిచేయుటకు (గ్రాడ్యుయేటు) అయివుండి అనుభవముగల సేల్సుమెన్ నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పై ప్రాడక్ట్సుల కు ఏజన్సీలు తీసుకొన దలచినవారు పూర్తి వివరములతో దిగువ అడ్రసుకు వ్రాయండి.
SHRI RATHOD TRADING CO.
8/105, E. Mount Road, Madras-18

ప్రకటనలు

రూ. 116 బహుమానము

శుక్ల కేరళ జ్యోతిష్కుని అడ్రసు తెలుపవలెను— **వి. రాఘవయ్య.**
కంచెర్లపాలెం, తెనాలి తాలూకా.

విజయవాడ తాలూకా విజయవాడ—1 లో గులాబ్‌చంద్‌వీధిలో శేట్ హకీమ్ మహమ్మద్ యాకూబ్‌గారి తాలూకు వారసుడు ఎస్. ఎమ్. అబ్దుల్‌రషీద్‌గారి కుమారుడు అబ్దుల్ అజీజ్ సాహెబ్‌గారి నుండి సంక్రమించిన ఆస్తి కొనదలచుచున్నాము. ఈ ఆస్తికి తాకట్టుగాని, ఏవైనా ఇతర బాధ్యతలుగాని వున్నయెడల 30—1—64 లోపల ఈ క్రింది అడ్రసుకు తెలియపరచవలెను.
శ్రీ మురళీ అండ్ కో,
పార్కు రోడ్, విజయవాడ—1,
ఫోన్ నం 1405.

నోటీసు

ది ఆదవాని హిందూ ఫండు లిమిటెడ్డు, ఆదవాని. 1956 కంపెనీస్‌ఆక్టు సెక్షన్ 412 (2) ప్రకారం షేరుదార్లకు నోటీసు— 1956 కంపెనీస్ ఆక్టుసెక్షను 269 ప్రకారం 17—8—63 తేది డైరెక్టరుల మీటింగు తీర్మానము అమలు జరిగిన శ్రీ జె. పాంపణ్ణ ఆక్టింగు సెక్రటరి పదిని మంజూరుకు కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు చేయడమైనది.
జె. పాంపణ్ణ,
ఆ సెక్రెటరి.

నోటిఫికేషన్

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం.

ఈ విశ్వవిద్యాలయపు మెట్రిక్యులేషన్, ప్రీ యూనివర్సిటీ, ప్రీ ప్రొఫెషనల్, మూడుఏళ్ల డిగ్రీ, మాస్టర్ డిగ్రీ పరీక్షలకు పాఠ్యగ్రంథాలుగాగాని, రిఫరెన్సు గ్రంథాలుగాని, తమ పుస్తకాలను నిర్ణయించవలెనని కోరే రచయితలు, గ్రంథ ప్రకాశకులు, వారి ప్రచురణలను 1964 ఏప్రిల్ 30 లోగా రిజిస్ట్రారుకు పంపుకొనవలెను. ఈ పుస్తకాలు దాఖలు చేసే పద్ధతిగల నిబంధనలు కావలసినవారు తగు స్టాంపులువేసి, సొంత చిరునామా వ్రాసిన కవరు తోపాటు దరఖాస్తు పెట్టుకుంటే నిబంధనావళి పంపుతారు.
వి. సుబ్బారావు,
ఆక్టింగ్ రిజిస్ట్రార్.

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్, గుంటూరు-4
పి. బి. నెం. 334.

సిమెంటు కాంక్రీటు (ఫేమ్డ్ (స్ట్రక్చరల్ బిల్డింగ్సులో అనుభవం గల కేంద్ర పి. డబ్ల్యు. డి. మరియు రాష్ట్రీయ పి.డబ్ల్యు.డి. లేక రాష్ట్రీయ హైవేసులిస్టు ఆలోని మేజరుకంట్రాక్టర్లవద్దనుంచి'' గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగు సొసైటి''వారిచే నిర్మింపబడియున్న గోడౌను—కం—ఆఫీసు బిల్డింగుపైన షుమారు రు 77,000 లు విలువ గలిగిన అంతస్థును కట్టుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. టెండరు ఫారములు ఈ సొసైటి పని చేయు వేళలందు 1-2-64 నుండి 17-2-64 వరకు (సెలవు దినములు మినహా) అమ్మకంపన్నులతో సహా రు 15—30 నయాపైసలు చెల్లించి పొందవచ్చును. సదరు సొమ్ము ఎట్టి పరిస్థితులలోనైనను వాపసు యివ్వబడదు.

3. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్ సాల్వెన్సీ సర్టిఫికెట్ రు 5000 (అయిదువేల రూపాయలు) మా ఆఫీసులో ఏర్పాటు మనీ క్రింద చెల్లించిన చలానాలతో టెండరు ఫారము పంపవలెను. టెండరు ఫారములు 17—2—64 సా. 2 గం. ల వరకు తీసుకొనబడును. ఆ తేదీ సాయంత్రము 4 గంటలకు సంఘపు ప్రెసిడెంటుగారిచే తెరవబడును. సకాలములో చేరని టెండర్లు పరిగణింపబడవు. అందులకు సొసైటి ఎంతమాత్రము బాధ్యతవహించదు. అంగీకరించుటకుగాని, నిరాకరించుటకుగాని సర్వహక్కులు ప్రెసిడెంటు గారు కలిగియున్నారు. ఒకరి టెండరు ఫారములు మరి ఒకరికి ట్రాన్స్‌ఫర్ చేయకూడదు.

4. ఆమోదింపబడిన టెండరరు అదనముగా రు 5000 (అయిదువేల రూపాయలు) క్యాష్ డిపాజిట్టు చెల్లించి అగ్రిమెంటును తెలియ పరిచిన ఫారములోగా వ్రాసి యివ్వవలెను.

అలా చేయని యెడల మొదట చెల్లించిన ''ఎర్నెస్టుడిపాజిట్టు'' నుకోలుపోవలసియుండును.
(Sd.) V. S. VENKATESWARLU,
Business Manager.
గుంటూరుజిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్—గుంటూరు—4
పి. బి. నెం 334

విశాఖపట్టణంలో మాంగనీసు పరిశ్రమ

యంత్రాగార స్థాపనకు కేంద్రం అనుమతి

హైదరాబాద్, జనవరి 27:—మాంగనీస్, ఫెర్రోసిలి, మాంగనీస్ ఉత్పత్తుల ఉత్పత్తి చేసే రెండు కర్మాగారాలు విశాఖపట్టణజిల్లాలో స్థాపించుటకు నిమిత్తం భారత ప్రభుత్వం వారిచే ఫెరోయ్ అల్లాయ్‌కార్పొరేషన్ లిమిటెడ్ వారికి, ఎ. వి.స్వామి అండ్‌కోవారికి లైసెన్సు యివ్వబడింది.

కాకినాడ సర్వారాయ టెక్స్‌టైల్సువారు తమ మిల్లులో 500 ఆటోమాటిక్ మగ్గాలను నెలకొల్పడానికి కూడ కేంద్రం అనుమతించింది. నేతపనులు పెంపకపు కార్యక్రమం క్రింద జరిగిన ఈ యేర్పాటు ప్రకారం అయిదేళ్ళవరకు మిల్లు ఉత్పత్తిలో నూటికి 75వంతులు ఎగుమతులకు కేటాయించాలి.

మున్సిపాలిటీ ఉపాధ్యాయునిగౌరవవేతనం

విజయవాడ కౌన్సిల్ సూచన

విజయవాడ, జనవరి 27:—పురపాలక సంఘాధ్యక్షునికు ఇప్పుడు గౌరవవేతనంలో నెలసంతు ఉపాధ్యక్షునికు గౌరవవేతనంగా ఇచ్చేందుకు ఏర్పాటు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ సూచించింది.

కౌన్సిలర్ అలవెన్సు నెలకు ఇరవై అయిదు రూపాయలనుంచి వందరూపాయలకు హెచ్చించవలసిందిగా కూడా కౌన్సిల్ ప్రభుత్వాన్ని కోరింది.

కొత్త మునిసిపాలిటీల బిల్లును చర్చించడానికి కౌన్సిల్ శనివారం సమావేశమయింది. ప్రభుత్వానికి తగు సవరణలను సూచించడానికి, తీర్మానాన్ని రూపొందించడానికి కౌన్సిల్ ఒక ఉపసంఘాన్ని నెలకొల్పింది. చైర్మన్ శ్రీ ఖుద్దూస్, డాక్టర్ జె. దక్షిణామూర్తి, శ్రీ సి. వి. రాఘవయ్య, శ్రీ సుబ్బరామయ్య, (వైస్—చైర్మన్) శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ బి. అప్పలస్వామి, శ్రీ పి. చిన్నా, శ్రీ ఎస్. తాతబ్బాయి సభ్యులు.

కౌన్సిల్ చేసిన తీర్మానాన్ని నిలుపుదల, లేక రద్దుచేయడానికి ఉద్దేశించిన సెక్షన్‌ను సవరించవలసిందిగా కమిటి ప్రభుత్వానికి సూచించింది. అలా చేయడానికి ముందు అడ్వొకేటు జనరల్ అభిప్రాయాన్ని తీసుకోవాలనే సవరణ చేయాలని కమిటి సూచించింది.

కౌన్సిల్‌ను రద్దుచేయడానికి లేక చైర్మను, లేక వైస్—చైర్మనును తొలగించడానికి ప్రభుత్వానికి అధికారాలు కలుగజేసేచోట్ల ''ప్రభుత్వ అభిప్రాయంలో'' అనేచోట ''హైకోర్టు అభిప్రాయంలో'' అనే మార్పు చేయవలసిందిగా కమిటి సూచించింది.

ఎగ్జిక్యూటివ్ కమిటీ అధికారాలను నిర్వచిస్తూ ఒక అదనపు సూచనను కమిటీ చేసింది. చట్టానికి వ్యతిరేకంగా నిర్మించిన భవనాలను పడగొట్టించడానికి ఈ సూచన కమిటీకి అధికారాన్ని కలుగజేస్తుంది.

ఇరవై అయిదు లక్షల రూపాయలకుపైగా సాలుసరి ఆదాయంవచ్చే (ప్రతి మునిసిపాలిటీకి ఒక ''లా ఆఫీసరును'' నియమించే అవకాశం కల్పించాలని, పదిహేను లక్షల రూపాయలకుపైగా ఆదాయంవచ్చే మునిసిపాలిటీలకు ఉన్నతతరగతి ఆఫీసర్లు ఉండాలని కమిటీ సూచించింది.

అరవై రూపాయల సాలీనా రెంటల్ వాల్యూ ఉండే భవనాలపైన ఆస్తిపన్ను మినహాయించాలని కమిటి సూచించింది.

ఎగ్జిక్యూటివ్ కమిటీ అనుమతి ముందుగా పొందకుండా ఆఫీసర్లను బదలాయించరాదని కౌన్సిల్ అభ్యంతరం తెలిపింది.

కేంద్ర విద్యాశాఖలో 50 ఉపసంఘాల రద్దు

వ్యయకర్తనందృష్ట్యా శ్రీ చాగ్లా చర్య

న్యూఢిల్లీ, జనవరి 28:—పరిపాలనా నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించేసి అనవసర వ్యయాన్ని తగ్గించే దృష్ట్యా, కేంద్ర విద్యాశాఖకు చెందిన యాభై ఉపసంఘాలను,మండలులను శ్రీ యమ్. సి. చాగ్లా రద్దుచేశారు.

అనేక సంవత్సరాల క్రితం ఈ ఉపసంఘాలు ఏర్పాటు చేయబడినవి.

ప్రభుత్వం స్వయంగా, నేరుగా నిర్ణయాలు గైకొనే అవకాశం ఉన్న సందర్భాలలో, సమస్యలను వివిధకమిటీల పరిశీలనకు సమర్పించడంవల్ల అనవసరమైన ఆలస్యం జరగడం అనివార్యమనే ఉద్దేశంతో శ్రీ చాగ్లా ఈ ఉపసంఘాలను రద్దుచేశారు.

సార్వమెంటు నిర్ణయాలపట్ల విశ్వాసం దృఢతరం కావడం అవసరమని, అనవసరంగా ఉపసంఘాలసంఖ్యను పెంచడంవల్ల, సమస్యలు ఆపరిష్కృతంగా ఉండిపోతాయేకాని, ప్రయోజనమేమీసాధించలేమని భావించి శ్రీ చాగ్లా ఈ చర్య గైకొన్నారు.

రెండునెలలక్రితం కేంద్ర విద్యామంత్రిగా పదవిస్వీకారంచేసిన కొద్దిరోజుల తరువాత, విద్యాశాఖ ఉపసంఘాలను గురించిన వివరాలు తెలుపవలసిందిగా శ్రీ చాగ్లా కోరారు. విద్యాశాఖకు సంబంధించిన ఉపసంఘాలు మొత్తం 120 ఉన్నవి. వెయ్యిమంది ఉద్యోగులు ఈ ఉపసంఘాలలో పనిచేస్తూ ఉన్నారు.

ఈ ఉపసంఘాల సంఖ్యను తగ్గించడంవల్ల ఇప్పుడు ఉద్యోగుల ప్రయాణభత్యాలకు, మరి ఇతర కార్యక్రమాలకు అనవసరంగా ఖర్చవుతూవున్న లక్షలరూపాయలు మిగలగలవని భావిస్తున్నారు.

కామన్వెల్త్ దేశాల గౌరవ మాజిస్ట్రేట్‌ల మహాసభ

ఫిబ్రవరినెలలో ఢిల్లీలో ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 28:—వచ్చే నెల4, 5 తేదీలలో కామన్వెల్త్ దేశాల గౌరవ మాజిస్ట్రేట్‌ల మహాసభ ఢిల్లీలో జరుగుతుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి గజేంద్రగడ్కర్ ఈ మహాసభకు అధ్యక్షత వహిస్తారు.

జాతీయం చేయబడిన కర్నూలు బస్సురూట్లలో మూడు పథకాల రద్దు

ముఖ్యమంత్రి ప్రవర్తనపై సుప్రీంకోర్టు విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 28 :— కర్నూలుజిల్లాలో బస్సురూట్లను జాతీయంచేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన మూడు పథకాలను సుప్రీంకోర్టు రద్దు చేసింది.

మోటారు రవాణా ఆపరేటర్లు కొందరు దాఖలుచేసిన 11 అప్పీళ్ళను నిన్న సుప్రీంకోర్టు అంగీకరిస్తూ తీర్పుచెప్పింది. బస్సురూట్లను జాతీయంచేస్తూ రూపొందించిన పథకాలు మోటారుశకటాల చట్టానికి అనుగుణంగా లేవని కోర్టు తెలియజేసింది.

వ్యక్తిగత ద్వేషంతో, పక్షపాతబుద్ధితో ముఖ్యమంత్రి ఈ సందర్భంలో వ్యవహరించినట్లు పిటిషన్‌దార్లుచేసిన ఆరోపణలను తాము అంగీకరించవలసి వస్తున్నదని కూడా సుప్రీంకోర్టు స్పష్టంచేసింది.

పై మూడుపథకాల ప్రకారం కర్నూలు జిల్లాలోని పశ్చిమభాగంలో 64 బస్సురూట్లు జాతీయంచేయడం జరుగుతుంది.

మూసాయిదా పథకాలు మొదట 1962 నవంబరు 29 వ తేదీ గజెట్‌లో ప్రకటించబడినాయి. ఈ పథకాలకు వచ్చిన అభ్యంతరాలనుగురించి, రాష్ట్ర రవాణా శాఖామంత్రి, మోటారుశకటాల చట్టం, 4—ఎ. అధ్యాయం, 68 డి. (2) సెక్షన్ క్రింద జనవరి 11 వ విన్నారు. పథకాలను ఆమోదిస్తూ మంత్రి 1963 ఫిబ్రవరి 12వ తేదీన ఒక ఉత్తర్వు ఇచ్చారు. పథకాలు ఆ మరుసటిరోజే గజెట్‌లో ప్రకటించబడినాయి.

వెనువెంటనే ఈ పథకాలను రద్దుచేయవలసిందని కోరుతూ మోటారు రవాణా ఆపరేటర్లు పలువురు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్లు దాఖలుచేశారు. కానీ హైకోర్టు పిటిని కొట్టివేసింది.

అప్పీలుదార్ల వాదం

బస్సురూట్లను జాతీయం చేయడానికి ఉద్దేశించిన పథకాలు చట్టంలోని 68—సి సెక్షన్ ప్రకారం స్టేట్ రోడ్‌ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ అభిప్రాయానికి అనుగుణంగా రూపొందించవలసి ఉన్నది. అయితే అలా జరగలేదని, ముఖ్యమంత్రి అభిప్రాయానుసారం అవి రూపొందించబడినవని అప్పీలుదార్ల వాదం. పైగా ముఖ్యమంత్రి తనకు లేక తనస్నేహితులకు, తనవారికి 1962 ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికలలో వ్యతిరేకంగా పనిచేసిన వారిని దెబ్బకొట్టాలనే తలంపుతో పక్షపాతంతోను, వ్యక్తిగత ద్వేషంతోను వ్యవహరించారని అప్పీలుదారు ఆరోపించారు.

ఏపైన్నప్పటికి 68—సి సెక్షన్ ప్రకారం ఈ పథకాలు స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ వారి అభిప్రాయానుసారం రూపొందించబడలేదని అప్పీలుదార్లు ప్రధానంగా పేర్కొంటున్నారు. అలాకాక వ్యక్తిగత ద్వేషంతో పక్షపాతంతో వ్యవహరించినట్టి ముఖ్యమంత్రి అభిప్రాయానుసారం ఇవి రూపొందించడం జరిగిందని ఇవి అక్రమము, చట్టవిరుద్ధము అని వారు అంటున్నారు.

న్యాయమూర్తి శ్రీ యస్. రాజగోపాల అయ్యంగార్ తీర్పునిస్తూ, తనపైవచ్చిన ఆరోపణలను ఖండిస్తూ ముఖ్యమంత్రి ఎట్టి అఫిడవిట్‌ను దాఖలుచేయలేదని పేర్కొన్నారు. అయితే మరొక అధికారిచే అఫిడవిట్ దాఖలు చేయబడిందని ఆయన అన్నారు. అంచాత ముఖ్యమంత్రి వ్యక్తిగత ద్వేషంతో, పక్షపాతంతో ఈ సందర్భంలో వ్యవహరించారని అప్పీలుదార్లు చేసిన ఆరోపణలను తాము అంగీకరించవలసి వస్తున్నదని న్యాయమూర్తి తమ తీర్పులోస్పష్టం చేశారు.

స్వతంత్రాధికారాలు గల కార్పొరేషన్ ముఖ్యమంత్రి ఆదేశాన్ని పాలించిందా లేక పథకాలు కార్పొరేషన్ స్వంత అభిప్రాయానుసారమే రూపొందించబడినవా అన్న సమస్యనుగురించి పేర్కొంటూ న్యాయమూర్తి తమతీర్పులో అత్యంగీకరమైన ఈ పథకాలు ముఖ్యమంత్రి అభిమతానుసారమే రూపొందించబడినట్లు కేసులో సాక్ష్యాధారాలనుబట్టి స్పష్టమవుతున్నదని వివరించారు.

ముఖ్యమంత్రి ఆదేశానుసారం తాను ప్రవర్తించడంలేదని కార్పొరేషన్ అప్పటికీ, పిరి కర్నూలులో పశ్చిమభాగంలో మాత్రమే ఈ జాతీయకరణను ఎందుకు ప్రవేశపెట్టడం జరిగిందని ప్రశ్నిస్తే దానికి సంజాయిషీ కనుపించడంలేదని న్యాయమూర్తి తమతీర్పులో విస్పష్టం చేశారు.

''అంచాత ఈ పథకాలు 88—సి సెక్షన్‌కు అనుగుణంగాలేనందున, ఇవి సక్రమమైనవి కావనేమేం నిర్ణయిస్తున్నాం'' అని న్యాయమూర్తి తమ తీర్పు ముగించారు.

(ఈ వార్తను 'ఆంధ్ర ప్రభ' నిన్ననే సంగ్రహంగా ప్రకటించింది. —ఎడిటర్.)

కొలంబో ప్రతిపాదనలు యథాతథంగా అంగీకరిస్తే చైనాతో చర్చలు

శ్రీలాల్ బహదూర్ శాస్త్రిపునరుద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 28 :— సరిహద్దు వివాద పరిష్కారానికై ఇండియా చైనాలమధ్య చర్చలు పునః ప్రారంభం కావాలంటే ఇండియా వలెనే చైనా కూడా కొలంబో ప్రతిపాదనలను యథాతథంగా అంగీకరించడం అవసరమని, కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నిన్న ఇక్కడ, నేపాల్ పత్రికల ప్రతినిధి వర్గమ్యులతో ముచ్చటిస్తూ అన్నారు. కొలంబో ప్రతిపాదనల పట్ల భారత ప్రభుత్వ వైఖరిలో ఎట్టి మార్పు లేదని కూడా ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్యపై బ్రిటన్ వైఖరి

అగమ్యంగాఉన్నట్లు కరాచీ పత్రిక 'డాన్' లండన్ విలేఖరి కథనం

కరాచీ, జనవరి 28 :— పాకిస్తాన్ అభ్యర్థనపై కాశ్మీర్‌సమస్య తిరిగి భద్రతా సంఘంలో చర్చకు రానున్న సందర్భంలో ఈ విషయమై బ్రిటిష్ ప్రభుత్వంవైఖరి కొంత అగమ్యంగాను, అభిప్రాయ భేదాలతో కూడినదిగాను ఉన్నట్లు కనుపిస్తున్నదని కరాచీ దినపత్రిక 'డాన్' తెలియజేసింది.

ఈ విషయమై బ్రిటిష్ ప్రభుత్వంలో అభిప్రాయభేదా లున్నవని, రెండు వర్గాలు ఏర్పడినవని 'డాన్' పత్రిక లండన్ విలేఖరి నిన్న తెలియజేశారు. వీరిలో ఒక వర్గానికి నాయకుడు కామ.

ఇండియాకు చేస్తున్న సహాయంవల్ల పాకిస్తాన్ భద్రతకు ఏమాత్రం హాని కలుగబోదని పాకిస్తాన్ ప్రభుత్వానికి నచ్చచెప్పడానికి అమెరికా శాయశక్తులా యత్నించిందని అమెరికా యుద్ధతంత్ర సంయుక్త కార్యాలయ మండలి అధ్యక్షుడుమాక్స్‌వెల్ టైలర్ ఇటీవల పాకిస్తాన్‌లో, పర్యటన జరిపిన సందర్భంలో కూడా ఈ విషయాన్ని తిరిగి పాక్ ప్రభుత్వానికి నచ్చచెప్పారని మాక్మిలన్ అన్నారు.

చైనీస్ కమ్యూనిస్టులవల్ల నేపాల్‌కుకూడా తీవ్రప్రమాదంఉన్నదని ఆయనఅన్నారు. టిబెట్‌లో నిలిపి ఉంచిన తమ సేనలతో చైనా నేపాల్‌ను అతి సులభంగా కబళించి వేయవచ్చునని ఆయన అన్నారు.

అయితే, ప్రత్యక్షంగా దండయాత్ర చేయడం ద్వారా కాకుండా, నేపాల్‌లో రహస్య విద్రోహకర చర్యలను రెచ్చగొట్టడంద్వారా ఆ దేశాన్ని కబళించడం చైనా ఉద్దేశ్యమై ఉండవచ్చునని ఆయన అన్నారు.

నేపాల్ రక్షణకుకూడా విదేశ సహాయం కొంతవరకు అవసరమని ఆయన అన్నారు.

సమితిలో పెకింగ్ సభ్యత్వానికి ఇప్పటికీ అమెరికా ప్రాతికూల్యం

విదేశాంగశాఖ వివరణ

పెకింగ్, జనవరి 28:— మిత్రరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వ మివ్వడానికి అమెరికా యిప్పటికీ వ్యతిరేకంగానే వున్నదని అమెరికన్ విదేశాంగశాఖ నిన్న పేర్కొన్నది.

పెకింగ్ ప్రభుత్వాన్ని తాము గుర్తించినట్లు ఫ్రాన్సు ప్రకటించడానికి వెంబడినే అమెరికన్ విదేశాంగశాఖ ఈ ప్రకటన చేసింది.

విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ రిచర్డ్ ఫిలిప్స్ ఈవిధంగా అన్నారు.

''మిత్రరాజ్య సమితిలో పెకింగ్‌కు ప్రాతినిధ్యమీయడం విషయమై నాకు తెలిసినంత వరకు అమెరికా వైఖరి మారలేదు. గత సంవత్సరం అక్టోబర్ నెలలోనే అమెరికా వైఖరి స్పష్టీకరించబడింది.

''ఈవిషయంలో పారిస్‌నుంచి ఏదేదో ప్రజా పూహాగానం సాగుతున్నందున మావైఖరిని మున్ముందుగా గుర్తించవలసినదని అక్టోబర్ మాసమధ్యంలో ఫ్రాన్సును కోరాము''.

ఫ్రాన్సు నిర్ణయం ఎందుకు అవివేకమైనదని ప్రశ్నించగా అది ఆగ్నేయ ఆసియాలోను,యితర ప్రాంతాలలోనూ చైనాదురాక్రమణవేచ్చను ప్రోత్సహించగలదని శ్రీ ఫిలిప్స్ అన్నారు.

కెనడాకూడా ఫ్రాన్సు వలెనే పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించడం దమకొనడానికి తగినంత కారణం కనిపించడంలేదని కూడా ఆయన అన్నారు.

రైలుపెట్టెలో ఆస్ట్రియా దేశస్థుని మృతదేహం

జయపూర్, జనవరి 28:— ఢిల్లీ—అహమ్మదాబాద్ మెయిలు రెండవతరగతి పెట్టెలో ఒక ఆస్ట్రియా దేశస్థుని మృతదేహం పడి ఉండగా నిన్న ఉదయం జయపూర్ స్టేషన్‌వద్ద కనుగొనబడింది.

ఈ రైలుపెట్టెలోనే రెండు సూట్‌కేసులు, మరొక తోలుసంచి, రు 850—60 లు డబ్బు, ఒకప్యాస్‌పోర్టు, ఢిల్లీనుండి జయపూర్‌కు టికెట్టు ఒక రైలుటికెట్టు, పీటిని పోలీసులు స్వాధీనపరుచుకున్నారు.

ప్యాస్‌పోర్టు మీద మార్టిటిన్ జాన్ నిలియమ్స్ అనుపేరు ఉన్నది.

శవాన్ని, శవపరీక్ష నిమిత్తం స్థానిక ఆస్పత్రికి పంపారు.

నిలియమ్స్‌తోపాటు ప్రయాణంచేస్తున్న మరొక ప్రయాణీకుడు బందికేస్టేషన్ దాటగానే నిలియమ్స్ తనకేదోబాధగా ఉన్నదని చెప్పాడని, పోలీసులకు తెలియజేశాడు.

ఈ విషయం భారత విదేశాంగశాఖవారికి తెలియజేయబడింది.

టెహరాన్‌వద్ద పడవ ప్రమాదం

టెహరాన్, జనవరి 27:— పదిరోజుల క్రితంబాహ్రేన్‌నుంచిబయలుదేరినఒకమోటారు పడవ పర్షియన్ సింధుశాఖలో పయనిస్తూ తుఫానులో చిక్కుకొని బుషిర్‌రేవుకు కొట్టుకుపచ్చిన సందర్భంలో 22 మంది మునిగిపోయారని వార్తా పత్రికలు ప్రకటించాయి.

క్రీడాలోకం

సర్వీసెస్ హాకీలో దక్షిణమండలంఓటమి

న్యూఢిల్లీ, జనవరి 27 :— ఇచ్చట కార్పొరేషన్ స్టేడియంలో జరుగుచున్న సర్వీసెస్ హాకీ చాంపియన్‌షిప్పులో గత సంవత్సరం చాంపియన్లయిన దక్షిణ మండలంజట్టు, నౌకాదళం జట్టుపై 2—3 గోల్సుతో వోడిపోయింది.

మొదటి 45 నిముషాలలో రెండు గోలు దక్షిణమండలం చేయడంతో వీరి విజయం తేలికని భావించబడ్డది. కాని, గోల్‌కీపర్ లక్ష్మణ్ పెద్ద పొరపాటుచేయడంతో నౌకాదళంజట్టు స్కోరు సమంచేసి ఆట దూకుడుగా సాగించింది. చివరి మూడునిమిషాలవరకు దక్షిణ మండలం జట్టు ఈ దాడులను తట్టుకొంది. కాని, పెనాల్టీ కార్నర్‌వల్ల నౌకాదళం మొహిందర్‌సింగ్ గోలుచేయడంతో దక్షిణ మండలం జట్టు వోడిపోయింది.

దక్షిణ ఆఫ్రికా—ఆస్ట్రేలియా క్రికెట్ టెస్టు

అడిలెయిడ్, జనవరి 28 :— ఇచ్చట జరుగుతున్న నాల్గవ క్రికెట్ టెస్టుపోటీలో నాల్గవ రోజు టీ విరామసమయానికి ఆస్ట్రేలియా, తన రెండవ ఇన్నింగ్సులో 5 వికెట్లు నష్టానికి 226 పరుగులు చేసింది. ఇన్నింగ్సు వోటమి తప్పించుకోడానికి మరి 25 పరుగులు చేయాల్సి ఉంది. చివరి బాట్స్‌మన్ కాలం గడుపుతూ రేపటి మధ్యాహ్నంవరకు ఆడగలిగి ఇంకా 200 పరుగులు చేస్తే, తప్ప ఆస్ట్రేలియా వోటమి తప్పించుకోలేదు.

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా 345, 226 (5 వికెట్లుకు)
ద. ఆఫ్రికా 595.

వస్త్రాల ఎగుమతికి కార్పొరేషన్

అవసరమని శ్రీ టి.టి.కె. సూచన

ఢిల్లీ, జనవరి 27:— వస్త్రాల ఎగుమతులను నిర్వహించడానికై ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ అవసరమని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి సూచించినట్లు తెలుస్తున్నది. వస్త్ర పరిశ్రమ యజమానులు కొందరు నేడు ఆర్థిక మంత్రిని కలుసుకొన్నప్పుడు ఈ సూచన చేశారు.

ఆర్థిక మంత్రిని నేడు కలుసుకొన్న వారిలో భారత వాణిజ్య మండలి ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ భారతరామ్ శ్రీ ధాకర్‌ఫా, శ్రీ రామనాథ్ పోటాదారీ వున్నారు.

ముడిఖనిజం ఎగుమతికి ప్రత్యేకంగా కార్పొరేషన్ వున్నట్లే వస్త్రాల ఎగుమతికి విడిగా ఒక సంస్థ అవసరమని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

మదరాసు హైకోర్టున్యాయమూర్తి శ్రీ జగదీశన్ మృతి

మద్రాసు, జనవరి 27:—మదరాసు హైకోర్టున్యాయమూర్తి శ్రీ జి. ఆర్. జగదీశన్ నేడు స్వల్ప అస్వస్థత కారణంగా మరణించారు.

వైటాల్
వస్త్రాలను కన్ను చెదిరేటంత తెల్లగా చేస్తుంది
WHITOL
తయారుచేయువారు: గుజరాత్ కెమికల్ ఇండస్ట్రీస్ ద్వారా (టి. వి. శైర్వే)



ఆ దగ్గును నిలుపునది
'ZEPHROL'
'జెఫ్రోల్' కాఫ్ సిరప్
...మే అండ్ బేకర్ లిమిటెడ్



మరింత రాజాగావుంచినది. కుటుంబము వాంఛించే సబ్బు - హమామ్ టాటా ఉత్పత్తి



మీకు ఉల్లాసం ఉత్తేజం కలిగించే కాఫీ యిదే ... కాఫి లాంటిది మరొక పానీయము లేదు ... వెచ్చనిది, స్నేహపూర్వకమైనది. ఎనలేని దాని సువాసన సంపూర్ణ ఆనందాన్నిస్తుంది. త్రాగదలచు కొన్నపుడల్లా కాఫీనే త్రాగండి.

మీ మనస్సు ఎలా వున్నప్పటికీ కాఫీ తృప్తినిస్తుంది

మంచి కాఫీ తయారుచేయుటకు అతి తేలిక. ఉచిత కరపత్రం కోసం మాకు వ్రాయండి మీకు ఏ భాషలో కరపత్రం కావాలో కూడా వ్రాయండి.



కాఫీ బోర్డు, బెంగుళూరు.

మీకు నమ్మకమైన
నీలగిరితైలం
కావాలంటే
కేమిల్ బ్రాండ్‌వాడండి
అది కల్తీలేనిది

టెండరు నోటీసు

Roc. No. 253/63 Dated 20-1-64

కృష్ణాజిల్లా, దివితాలూకా, కోసూరు పంచాయితీ ఏరియాలో ఈ దిగువ పనులు చేయుటకు సదరు పంచాయితీ కార్యనిర్వహణాధికారి గారిచే 3—2—64 సాయంత్రము 3 గం. లకు లోపుగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. దాఖలు కాబడు టెండర్లు ఆరోజే సాయంత్రము గం. 3—15 ని॥లకు హాజరుగానున్న టెండరుదార్ల సమక్షమున తెరువబడును. సదరు పనుల కెదురుగా పేర్కొనబడిన టెండరు డిపాజిట్టు చెల్లించి సదరు రసీదు టెండరుతో జతపరచి దాఖలు చేయవలెను. డిపాజిట్టు చెల్లించని టెండర్లు అంగీకరింపబడవు. మిగతా వివరములు షరతులు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

	ఎస్టిమేటు	డిపాజిట్టు
1. బుసుకపని చేయుటకు (రోడ్లు)	రూ. 9600—	రూ. 480—
2. తురకపాలెంలో రోడ్లకు మన్ను, ఇసుక తోలుటకు	రూ. 4700—	రూ. 235—
3. దక్షిణ మాలపల్లిలోని నూతికి ప్లాట్‌ఫారం కట్టుట	రూ. 500—	రూ. 25—

జి. గోపాలరావు.
(ప్రెసిడెంటు — ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇన్—ఛార్జి, కోసూరు పంచాయితీ, దివితాలూకా, కృష్ణాజిల్లా.

ఖోస్లా ఇంజనీరింగ్ కంపెనీ
కపుర్తాలా
సంతోషపూర్వకముగా తెలియపరచునదేమన
ఖోస్లా పానులకు
ఆంధ్రప్రదేశ్ అంతటికి
మా సోల్ డిస్ట్రిబ్యూటర్లుగా
శ్రీ రామా కార్పొరేషన్
ఏలూరు రోడ్డు, విజయవాడ
వారు నియమింపబడి యున్నారు.
KEC-NPJ

విక్రయ వేలం ప్రకటన

గుంటూరు జిల్లా, గుంటూరు తాలూకా, గుంటూరు టవును రామచంద్రపుర అగ్రహారంలో వేంచేసియున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామివారి దేవస్థానం తాలూకు ఈ క్రింద కనుపరచిన ఖాళీస్థలములు గవర్నమెంటువారి మెమో నెం. 34642 ఇ1/58—7 ది 27—6—59 గల పుత్తర్వు ప్రకారం 22—2—64 మొదలు 24—2—64 వరకు ఉదయం 8 గం. నుండి 11 గంటల వరకు శ్రీ స్వామివారి దేవస్థానం ఆఫీసులో గుంటూరు డివిజన్ హిందూమత దేవాదాయ ధర్మాదాయముల అసిస్టెంటు కమీషనరుగారి సమక్షమున బహిరంగ వేలములో విక్రయింపబడును. వేలం షరతులు మరి యితర విషయములు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారినుండి తెలుసుకొనవచ్చును.

ఆస్తి వివరం

మునిసిపల్ అసెస్మెంటు నెం.	విస్తీర్ణం	పట్టా నెం.	టవున్‌సర్వే నెం.	వార్డు నెం.	బ్లాకు నెం.	స్థలమున్న ప్రదేశము
6412 6413	1000 చ.గ.	1053	536	17	19	రామకోటి మందిరము దగ్గర.
4315	1293 చ.అ.	1053	310	17	12	మస్తాన్ దర్గా దగ్గర అనగా శ్రీ నాయుడు కోటేశ్వరరావు గారి ఇంటి ప్రక్కన.

పి. నాగిరెడి.
ఎగ్జిక్యూటివు ఆఫీసరు, గుంటూరు.

ప్రకటన
1964 ఫిబ్రవరి 1వ తేదీనుంచి
ట్రంకు రూట్లపై కారవెల్లీస్
వినియోగం ఫలితంగా
రాకపోకల
వేళల మార్పు
వివరాలకు దయచేసి మీ సమీపంలోగల ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసులో కనుక్కోండి.
ఇండియన్ ఎయిర్‌లైన్స్
IAC.183D-78

మద్యనిషేధశాఖ వైఖరికి నెల్లూరు ప్రజల నిరసన

లంచాలు తీసుకొని, చట్టం ఉల్లంఘనను బాహాటంగా ప్రోత్సహిస్తున్నట్టు ఆరోపణ

నెల్లూరు, జనవరి 27:— మద్యనిషేధ శాఖోద్యోగులు కొందరు బాహాటంగా లంచాలు తీసుకుంటూ అవినీతికి పాల్పడుతూ మద్యనిషేధం ఉల్లంఘనకు ప్రోత్సాహమిస్తున్నారని ఆరోపిస్తూ అందుకు నెల్లూరు పట్టణంలో పెద్ద నిరసన ప్రదర్శనం చేశారు.

నెల్లూరు పౌరులు 200 మంది పూరేగింపు జరిపారు. వీరివెంట పెక్కుమంది సైకిళ్లపై వెళ్లారు. పూరేగింపు పట్టణ మధ్యవీధులలో సాగింది. నిరసన ప్రదర్శనంలో భాగంగా కరపత్రాలు పంచిపెట్టారు. జిల్లా అధికారిపైన, టౌన్ ఇన్‌స్పెక్టర్‌పైన, పెట్టీఆఫీసర్‌పైన మద్యనిషేధశాఖ కానిస్టేబిల్స్‌పైన ఆరోపణలు చేయబడినవి.

మద్యపానాన్ని, బహిరంగంగా సారా విక్రయాన్ని మద్యనిషేధశాఖసిబ్బంది పోత్సహిస్తున్నారని, ఉద్యోగులపై ఖరిని ప్రశ్నించి, నిగ్గదీసి అడిగినవారిపై తాగుబోతులను ఉసికొల్పుతున్నారని కూడా ఆరోపింపబడింది. తత్ఫలితంగా శాంతికి భంగం కలుగుతున్నదని చెప్పబడుతున్నది.

మద్యనిషేధంశాఖ జిల్లా అధికారి ఎదుటనే బాహాటంగా దొంగసారాఅమ్ముతున్నారట, అదేమని ఎందరో విజ్ఞప్తులు చేసుకున్నా కార్యంలేకపోయిందట. మామూలు 50 రూపాయల నుంచి 100 రూపాయలవరకు వసూలుచేస్తూ ఇతర ప్రాంతాల నుంచి దొంగసారా ఈ పట్టణంలోకి రవాణా చేయ్యడానికి అధికారులు అనుమతిస్తున్నారని కూడా ఆరోపణలలో పేర్కొన బడింది.

ప్రజలను దుర్వ్యసన వ్యసనం నుంచి కాపాడటానికి, దొంగసారా రవాణాను, బాహాటంగా సారా విక్రయాన్ని అంతమొందించడానికి వెంటనే గట్టి చర్యతీసుకోవలసిందని ప్రభుత్వానికి పురజనుల తరఫున విజ్ఞప్తి చేయడమైనది. (ప. వి)

పన్నుల నిర్వహణలో మునిసిపాలిటీ అశ్రద్ధ

రాజమండ్రి మీటింగ్‌లో తీవ్ర విమర్శ

(మన విలేఖరి)

రాజమండ్రి, జనవరి 7:— 1963—64 రివైజ్డు బడ్జెట్టు, 1964—65 బడ్జెట్టు అంచనాల పరిశీలనకుగాను 23వ తేదీని మునిసిపల్ కౌన్సిల్ హాల్‌లో చైర్మన్ శ్రీ నిడమర్తి వెంకటనరసింహం అధ్యక్షతను మునిసిపల్ కౌన్సిలు సమావేశమైనది. మున్సిపల్ కమిషనర్ శ్రీ టాకూర్‌లాల్ సమావేశంలో ఉన్నారు. ఇంజనీరు హాజరు కాలేదు.

ప్రారంభంలోనే శ్రీ బేరి ముత్యాలరెడ్డి, శ్రీ వంకాయల సుబ్బారావు, శ్రీ జి. ఎస్. బాలాజీదాసు, శ్రీ కుందుం వీరభద్రస్వామి బడ్జెట్ కాపీలు అజెండాతో పత్రికా విలేఖరులకు ఎందుకు ఇవ్వబడలేదు. 10, 15 సంవత్సరాలుగా ఇస్తున్నది ఇప్పుడెందుకు ఆపారు? అని ప్రశ్నించారు. "కౌన్సిలు ఆమోదంతో నిమిత్తంలేకుండా ఈ బడ్జెట్టు గవర్నమెంటుకి ముందే పంపించేశారా?" అని కూడా అడిగారు శ్రీ బేరి ముత్యాలరెడ్డి.

చైర్మన్ 'పంపాము' అని జవాబు చెప్పారు. చైర్మన్ పత్రికలవారికి బడ్జెట్ అంచనాల కాపీలు ఇవ్వకపోవడం ఆఫీసు తప్పని ఇకముందు ఎప్పుడూ అలా జరగదని చెప్పారు. చైర్మన్, కమిషనర్ల ఆదేశంపై ఉద్యోగులు పత్రికా ప్రతినిధులలో కొంతమందికి బడ్జెట్ కాపీలు అప్పటికప్పుడు యిచ్చారు.

సభలో కూర్చుని ఉండగా తమకు అందించిన 20వ వార్డులోని ఒక స్కూలు నూతనభవన ప్రారంభోత్సవ ఆహ్వానంలో ఆ వార్డు సభ్యులిద్దరిలోను పురుషసభ్యునిపేరు మాత్రం ఉదహరించి ఆవార్డుకు మహిళాసభ్యురాలి పేరెందుకు ఉదహరించలేదు? అని శ్రీ అమ్మిన వీరభద్రుడు అడిగారు. చైర్మన్ గారి ఆమోదంతో అంతవరకు కౌన్సిలర్లకు ఇచ్చిన ఆహ్వానాలను తీసేసుకున్నారు. మరల ఇద్దరి కౌన్సిలర్ల పేరుతో ఆహ్వానాలు అచ్చువేయిస్తామని అన్నారు చైర్మన్.

బడ్జెట్‌పై చర్చను ప్రారంభిస్తూ శ్రీ జి. ఎస్. బాలాజీదాస్ (స్వతంత్ర) గతంలో జరిగిన కట్టడపుపనులు ఎంత అధ్వాన్నంగా నాసిరకంగా ఉన్నాయో తీవ్రంగా విమర్శించారు. కంట్రాక్టర్లు చేసే పనులను ఇంజనీరింగు డిపార్టుమెంటు సరిగా అజమాయిషీ చేయటం లేదనీ, బాధ్యతారహితంగా జరిగేపనుల మూలాన కొన్నాళ్లకే రోడ్లు అధ్వాన్నస్థితిలో ఉన్నాయనీ, స్కూళ్ళల్లో పిల్లలు క్రింద కూర్చోవలసి వస్తున్నదనిపిల్లలుచాలాస్కూళ్ళలో చదువుకునే బిడ్డలకు కావలసిన పరికరాలు ఎందుకు కొనరో వూహించలేకపోతున్నావనీ పిల్లతల్లిదండ్రులు ప్రజలు కౌన్సిలుసభ్యులను రోడ్లమీద బహిరంగంగానే విమర్శిస్తున్నారని అన్నారు. 'ఏదెడ్డ పేరొచ్చినా కౌన్సిలర్లకే వస్తుంది కాని మాకేం' అన్నట్లు మునిసిపల్ అధికారులు ఉండరాదనీ అన్నారు. ఇంజనీరింగుశాఖ ఏ కొంచెం శ్రద్ధ వహించినప్పటికీ ఇన్నీసుపేట ప్రజలకు మురికికాల్వలబాధ ఉండేదికాదనీ అధికార్లకు ఇష్టమొచ్చినపనులనేచేస్తూ తక్కినవాటిని కాలదోషంపట్టించేస్వభావాన్ని తాముతీవ్రంగావిమర్శిస్తున్నామని కూడా శ్రీ దాసు అన్నారు.

శ్రీ బేరి ముత్యాలరెడ్డి ఆర్యాపురం మిడిల్ స్కూలును జనరల్ హైస్కూలుగా వెంటనే చేసి గోదావరిబ్రిడ్జి దగ్గర పుష్కరాలరేవులోని మునిసిపల్ హైస్కూలును పెద్ద గరల్స్ హైస్కూలుగా సర్వ హంగులతో సమర్చాలని అన్నారు.

ఏలూరి సూర్యారావు మంచినీటి పథకం అమలుచేయ్యటంలో మురుగుకాల్వల అభివృద్ధి చెయ్యాలన్నారు.

కౌన్సిల్ పెకెజేస్తే పనులను వ్యర్థపరిచిన ఇంజనీరు మీటింగులో లేకుండా చర్చకు సమావేశం వాయిదా వేయ్యాలని శ్రీ బేరిముత్యాలరెడ్డి ప్రతిపాదించగా శ్రీ ఏలూరి సుబ్బారావు ఇతర సభ్యులు బలపర్చటంచేత కౌన్సిల్ బడ్జెట్ సమావేశం వాయిదా వేశారు.

దక్షిణరైల్వే జనరల్ మేనేజరుకు నెల్లూరు ప్రయాణీకులసంఘం విజ్ఞప్తి

నెల్లూరు, జనవరి 27:— దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ హెచ్. జి. సింగ్ శుక్రవారం నెల్లూరు రైల్వే స్టేషన్ తనిఖీచేశారు. పెన్నానదిపై నిర్మింపబడుతున్న రెండవ రైల్వే బ్రిడ్జి, జంటరైలుమార్గం ఆయన చూశారు.

నెల్లూరు రైల్వే ప్రయాణీకుల సంఘం తరఫున జనరల్ మేనేజర్‌కు మెమొరాండం సమర్పింపబడింది. నెల్లూరులోని సబ్ — వే దగ్గర పారిశుద్ధ్యం విషయమై తగు ఏర్పాట్లు చెయ్యవలసిందని, మద్రాసుకు నేరుగా టెలిగ్రాఫ్ ఏర్పాట్లద్వారా నెల్లూరులో రిజర్వేషన్ వసతి కల్పించవలసిందని కోరడమైనది. రైలుస్టేషన్‌లోని ఆహార ఫలహారశాలలోని అపరిశుభ్ర పరిస్థితులను గూర్చి తెలియజేశారు. వారు తెలిపిన కోర్కెలవిషయమై తప్పక చర్య తీసుకోగలనని ఆయన హామీనం చేశారు.

శ్రీ జి. యస్. రాజు గ్రంథాలయ ప్రారంభోత్సవం

విజయవాడ, జనవరి 24:— విజయవాడ లోని బాప్టిస్టునగర్—పెజ్జోనిపేటలకుసంయుక్తంగా నెలకొల్పిన శ్రీ జి. యస్. రాజు గ్రంథాలయానికి మొన్న సాయంత్రం మునిసిపల్ కౌన్సిలర్ శ్రీమతి ఆర్. శుభాకరి ప్రారంభోత్సవం చేశారు.

సభకు ఏడవమండల కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ వై. వి. రాఘవులు అధ్యక్షత వహించారు. సభాధ్యక్షులు ప్రసంగిస్తూ ఈ గ్రంథాలయం విజ్ఞానవ్యాప్తికి కృషిచేయగలదన్నారు.

లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ జి. యస్. రాజు ప్రసంగిస్తూ ప్రజలలో భావసమైక్య సాధనకు గ్రంథాలయోద్యమం పనిచేయగలదన్న ఆశాభావాన్ని ప్రకటించారు.

శ్రీయుతులు పొట్లూరి సుందరరావు, కొడవటి జోసెఫ్ కూడా ప్రసంగించారు.

శ్రీ పి. బెంజమిన్ అభినందనలతో సభ ముగిసింది. సభలో పెక్కుమంది స్త్రీ, పురుషులు పాల్గొన్నారు. సభారంభంలో శ్రీ జి. యస్. రాజు పతాక ప్రతిష్ఠాపన చేశారు.

దక్షిణభారత తెలుగు బాప్టిస్ట్ చర్చల సభ

వరంగల్, జనవరి 24:— అమెరికన్ క్రైస్తవ మత ప్రచారకులు విద్యాసంస్థలు, వైద్యశాలలు, ప్రచారక సంస్థల పరిపాలనకు ఆటంకం కలిగిస్తున్నారని కాజీపేటలో జరిగిన దక్షిణ భారత తెలుగు బాప్టిస్టు చర్చిల 6వ మహాసభకు శ్రీ జె. ఎడ్వర్డ్స్ విమర్శించారు.

ఈ సభ నాలుగు రోజులు జరిగింది. శ్రీ ఎడ్వర్డ్స్ అమెరికన్ తెలుగు బాప్టిస్టు చర్చి పరిస్థితిని సమీక్షించారు.

1871వ సంవత్సరంలో కెనడియన్‌బాప్టిస్టు మిషనరీలసభ ఏర్పాటుఅయింది. దీనిలో కొంతమంది భారతీయ ప్రతినిధులుకూడా ఉన్నారు. భారతీయులు తమ అనుభవాలు తెలియ జేయుటానికి మాత్రమే అనుమతింపబడేది. కాని, సంస్థల పరిపాలనలో వారికి స్థానంలేదు.

రేడియో

గురువారం - జనవరి 30
శక 1885 - మాఘ 10

హైదరాబాద్-ఎ 405.4మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, సైన్యవ జనతో, భజన్ కార్యక్రమ వివరణ, 6—55 భక్తిముక్తావళి, 7—00తె. వా., 7—15 ఈ పూటపు పాట, 7—30లలితసంగీతం, సి. ఎరలక్ష్మి, 7—45 ఎస్. సి. వసంతకోకిలం. మధ్యాహ్నము:12—30కార్మికుల కార్యక్రమం కార్మిక పేటలో ఒక రోజు రూపకము, 1—30 లలితసంగీతం:సి. ఎరలక్ష్మి, 1—50తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, సాయంత్రము: 6—00స్థానిక ప్రకటనలు, 6—05ప్రాం.వా., 6—15 ప్రస్తుతాంశం, 7—00తె. వా., 7—30హైదరాబాద్ బి వలె, 7—45రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే), 8—40 వీరావసంగీతం,8—45ఓంకార్‌నాథ్10—00 ఎస్. జి. రావు:వీణ, 10—35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి 89 42 మీ

ఉదయం:6—30హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నము: 12—10 కదంబం, 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00షేక్ హుస్సేన్: క్లారినెట్, 1—30హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణసూచన, షేక్ హుస్సేన్: క్లారినెట్, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20గ్రామస్థుల కార్యక్రమం, 7—00తె. వా., 7—15గ్రామస్థుల కార్యక్రమం, 7—30ప్రపంచ సమస్యలు:సర్వోదయ తత్వము ప్రసంగము, 7—40వీరావసంగీతం, 7—45 హైదరాబాద్ ఎ వలె 8—45 ఎమ్. బాలమురళీకృష్ణ యెంకి పాటలు, 9—25వీరావ సంగీతం,10—35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ - 357.1మీ

ఉదయం:6—30శుభోదయం: 6—35 ప్రసార విశేషాలు,6—45భక్తిరంజని: ఆశ్రమ భజనావళి, 6—55సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15చతురంగం కదంబకార్యక్రమం, 7—30పావని కృష్ణమూర్తి, 8—15దేశభక్తిగేయాలు, 8—30 ఎస్. రమణి: వేణువు. మధ్యాహ్నము: 11—40మాధ్యమిక పాఠశాలలకు విద్యార్థిగోష్ఠి, 12—10 ప్రకటింపబడును, 12—20 లలితసంగీతం, 1—00 పావని కృష్ణమూర్తి, 1—30 ఫిల్మ్‌సంగీతం, 1—50తె. వా., సాయంత్రము:6—00స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం.వా., 6—15 నేటి విశేషం, 6—20గ్రామస్థులకార్యక్రమం, సర్వోదయము బుర్రకథ, 7—00 తె. వా., 7—15గ్రామస్థుల కార్యక్రమం,రాష్ట్రవికాసవేదిక చర్చ, 7—40వీరావసంగీతం, 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే), 8—40లలితసంగీతం, 9—25 లలితసంగీతం, 9—30అఖిలభారత రూపక కార్యక్రమము, సర్వోదయ పరికల్పన, హిందిమహాకవి:నరేంద్ర శర్మ, 10—00 సంగీత రూపకములనుండి పాటలు, హరికథ, 10—35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్-ఎ 416.7మీ

ఉదయం:6—45మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—30రామగానం సుధర్శనం:బాలమురళీకృష్ణ, 8—00మధురగీతం, మధ్యాహ్నం, 12—30మాధ్యమిక పాఠశాలలకు, 1—00 మహిళామంజరి, సర్వోదయ తత్త్వము ప్రసంగము, వనితాలోకము—వార్తాసమీక్ష, 1—30 గానమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రము:5—30వి.మాణిక్యం:నాదస్వరం, 8—15గీతమంజరి, 8—40 వాద్యసంగీతం, 9—00 రాజ్యలక్ష్మి సంతానం, 10—00 సంగీతామృతం, 10—30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్-బి 211.8మీ

ఉదయం:6—45మద్రాస్ ఎ వలె,7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాస్ ఎ వలె. మధ్యాహ్నము:12—30 మద్రాస్ ఎ వలె, 1—00కదంబం, 1—40 గీతమంజరి, 1—50తె. వా., 2—00మధురగీతం, 2—10మద్రాసు ఎ వలె. సాయంత్రం: 6—35ఆర్. ఎస్. గోపాలకృష్ణన్:వయొలిన్, 7—00తె. వా., 7—15వీణ, క్లారినెట్, 7—30రాజ్యలక్ష్మి సంతానం, 7—45రాగం, తానం, పల్లవి, లాల్గుడి కృష్ణన్, 8—30 శ్రోతలు కోరిన పాటలు, 9—30 అఖిలభారత రూపక కార్యక్రమము సర్వోదయ పరికల్పన (తెలుగు), 10—00 మద్రాస్ ఎ వలె, 10—35 ప్రసారసమాప్తి.

ఒంగోలు - విజయవాడ డీసెల్ రైలు కార్ల సౌకర్యం

త్వరలో కలుగజెయ్యడానికి అధికారుల ఆలోచన

ఒంగోలు, జనవరి 27:— ఒంగోలునుండి విజయవాడకు డీసెల్‌కార్లు నడిపే విషయం రైల్వే అధికారుల ఆలోచనలో నున్నదనీ, డీసెల్ కారులు లభ్యముకాగానే ఈ పని పూర్తి చెయ్యబడుతుందని దక్షిణరైల్వే జనరలు మేనేజరు శ్రీ హెచ్. డి. సింగ్ యిక్కడ అన్నారు.

ఏప్రిల్ 1వ తేదీనుండి మద్రాసు—ఢిల్లీకి అడిషనల్ ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్ నడుపబడుతుందని, ఈ బండి వారంలో రెండు రోజులు డీలక్స్ వేళలలో రాగలదనికూడా ఆయన అన్నారు.

మద్రాసునుండి హైదరాబాద్‌కు అడిషనల్ ట్రెయిన్ నడుపుట యెప్పుడూ సాధ్యపడదని, జంటరైల్వేలైను నిర్మాణము పూర్తిఅయిన పిదప ఆయా విషయము ఆలోచింపబడగలదని ఆయన వక్కాణించారు. ఒంగోలునుండి హైదరాబాద్‌కు జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో కొన్ని సీట్లు రిజర్వుచేసే విషయము ఆలోచించుటకు ఆయన హామీనంచేశారు.

ఒంగోలు రైల్వే ప్రయాణీకులసంఘం సమర్పించిన మెమొరాండంకు సమాధానమొసంగుతూ ఆయన పై విధంగా తెలియ జేశారు.

శ్రీ ఘోష్ (డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణరైల్వే) కూడా సమక్షంలో ఉన్నారు.

శ్రీయుతులు ఆర్. యల్. నరసింహారావు, జి. యస్. స్వామి, మన్నా వున్నారావు (ఒంగోలు రైల్వే ప్రయాణీకుల సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు) మెమొరాండంను సమర్పించారు.

పురాణోపన్యాసాలు

విజయవాడ, జనవరి 27:— విజయవాడ కొత్తగుళ్లలో నిత్యము రా. గం. 7—30 నుండి శ్రీ మల్లాది చంద్రశేఖరశాస్త్రిగారిచే మహాభారతము "శాంతిపర్వము" ప్రవచనము జరుగును. వీరు లోగడ భారతము పట్టాభిషేక పర్యంతము యిక్కడ కాలక్షేపము చేసినది ఎల్లరకు విదితమే.

శీఘ్రంగానూ! భద్రంగానూ! పొదుపుగానూ!
మీ సరుకులు రవాణా అయేందుకు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ వారి
రాత్రి పార్సెల్ సర్వీసులో మీ పార్శెల్సు బుక్ చేయండి.
ఈ రోజు బుక్ చేస్తే - మరునాడు ఉదయం బట్వాడా.
దిగువ చోట్ల బుకింగు, డెలివరీ: హైదరాబాద్, విజయవాడ, నిజామాబాద్, నరసాపూర్, తాడేపల్లిగూడెం, మచిలీపట్టణం
అన్ని రోజులలో ఉ॥ 9 గం॥ నుంచి రాత్రి 7 గం॥ వరకు
రేట్లు: కి. గ్రా. 0.08 న. పై; 80 నుంచి 100 కి. గ్రా. రు. 6.40 న. పై.
100 అంతకుపై కి. గ్రా. లకు బేసిక్ రేటుమీద 20% కన్సెషన్.

మెర్రిట్* కుట్టు యంత్రములు
తరతరాలా, మీ సేవ చేసేందుకు నిర్మించబడింది
■ దృఢమైనది — ప్రత్యేకంగా కుట్టుపనే జీవనాధారమైన వారికి తగినట్టిది. ■ సన్నని లేక ముడుగు గుడ్డలను పటిష్టంగా, చక్కగా కుట్టును. ■ క్రమమైన విగుళ్ళ ఏర్పాటుకలిగి దిట్టమైన యంత్రాలు... ■ వీపైన ఆకారము... చక్కని ముగింపు. ■ నిర్వహణ ఖర్చులు... అతి తక్కువ మరమ్మతులు. ■ తయారుదారు లోపములకు ఒక సంవత్సరము సింగర్ వారంటీ.
...సింగర్* వారి మద్దతుతో గుణ నియంత్రణకు మరియు ఖచ్చితమైన అమ్మకము తరువాత చేసెడి సర్వీసు
శ్రేష్ఠమైన సింగర్ షాపులో, సూదులుకొనకు అతడగంది.

"సింగర్ వాయిదాల పద్ధతి" మీద ఒక మెర్రిట్ కొనండి
* ఒక, సింగర్ కంపెనీ వారి ట్రేడ్ మార్కు.
మెర్రిట్ మీ సమీపంలో ఉన్న అధరైజ్డ్ సింగర్ సెంటర్‌లో దొరుకును.



టెలిఫోన్ ద్వారా టెలిగ్రాములు
త్వరితముగా బట్వాడా చేయబడతాయి.
చిరునామాదారుని టెలిఫోన్ నంబరుకు మీ టెలిగ్రాములను పంపిండండి.
పిన్నింటి వేణుగోపాలరావు
టెలి. ఎఫ్. 47939
న్యూఢిల్లీ
మీ సందేశం టెలిగ్రాఫ్ ఆఫీసుకు చేరగానే దానిని వారికి టెలిఫోన్ ద్వారా అందజేస్తారు. ఈ పద్ధతి వలన మనిషి ద్వారా అంద జేసే టప్పుడు జరిగే ఆలస్యం ఇకవుండదు.
ఈ పద్ధతి కొత్తదేమీ కాదు! ఎందుచేతనంటే టెలిఫోను నంబరు చివర ఉండే టి.ఎఫ్. అనే అక్షరాలతో సహా —.ఒకే మాట క్రింద లెక్క వేస్తారు.
స్థానికముగా టెలిఫోన్ సౌకర్యం వుండే అన్ని చోట్లా ఈ సహాయం వుంటుంది.
మీరు పంపే సందేశపు కాపీని కూడా చిరునామాదారునికి వెంటనే పోస్టు ద్వారా అందజేస్తారు.
ఫోను ద్వారా మీ టెలిగ్రాము అందుకోండి
ఒక వేళ మీ టెలిఫోన్ నంబరును టెలిగ్రాం పంపేవారు ఇవ్వక పోయినా టెలిఫోన్ ద్వారా టెలిగ్రామును అందజేసే సౌకర్యం కొన్ని నగరాలలో వున్నది. అందుచేత మీ ఫోన్ నెంబరును టెలిగ్రాఫ్ ఆఫీసులో రిజిష్టరు చేసుకోండి.
మీకు ఇతోధికముగా సేవ చేయడానికి మాతో సహకరించండి
తపాలు తంతి శాఖ
DA 63/381

దక్షిణభారత 'కాఫీక్లబ్‌లో' ఆంధ్రకు స్థానం

మొదటిసారిగా 13 టన్నుల కాఫీగింజల ఉత్పత్తి

హైదరాబాద్, జనవరి 28:—విశాఖపట్నం జిల్లాలో కాఫీపంటలను పండించడంతో సౌత్ ఇండియన్ కాఫీక్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇప్పుడు సభ్యత్వం లభించింది.

1961 వ సంవత్సరంలో విశాఖపట్నంలో 170ఎకరాలలోవేసిన కాఫీతోటలలో 13టన్నుల కాఫీగింజలు పండాయి.

మద్రాసు, కేరళ, మైసూరు రాష్ట్రాలలో కాఫీతోటలు విస్తారంగా ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వ అటవీశాఖ వారు ప్రభుత్వానికి అరపౌను కాఫీగింజలను 'శాంపిల్'గా పంపించారు.

ఈ గింజలు రంగులోనూ, బరువులోనూ, నాణ్యతలోనూ, ఇతర రాష్ట్రాలలో వాటికి సమానంగా ఉన్నాయి.

ఆంధ్రలో 1961 లో 170 ఎకరాలలోను 1962 లో 130ఎకరాలలోను,1963లో 100 ఎకరాలలోను కాఫీ తోటలను వేశారు.

ఇండియా కాఫీబోర్డు మామూలుగావేసే వేలంద్వారా ఈ గింజలను అమ్ముతారు.

హైదరాబాద్‌లో హాలెండ్ దేశస్థులచే తోలుబొమ్మల ప్రదర్శన

హైదరాబాద్, జనవరి 28:— హాలెండ్ దేశస్థులు శ్రీ డాన్, శ్రీమతి వి. వెర్మెర్‌లు రిపబ్లిక్ దినోత్సవంనాడు రవీంద్రభారతిలో తోలుబొమ్మలాట ప్రదర్శించారు. ఆ ప్రదర్శనను ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఏర్పాటుచేసింది.

ఈ ప్రదర్శకులు జనవరి 24 న ఇక్కడకు వచ్చారు. రెండుప్రదర్శనలు ఏర్పాటుచేశారు.

పాలెంలో చింతామణి నాటకప్రదర్శన

మహబూబ్‌నగర్, జనవరి 28:— మహబూబ్‌నగర్‌జిల్లా పాలెంలో శ్రీ రేలంగి వెంకట్రామయ్య అండ్‌పార్టీ ఇటీవల చింతామణి నాటకం ప్రదర్శించారు. ఈ ప్రదర్శనద్వారా లభించిన రు 15 వేలు పాలెం శ్రీ వెంకటేశ్వర [illegible] ఇస్తారు.

హృద్రోగాలబారినుంచి కార్మికులకు రక్షణ

పరిస్థితి విషమించకముందే తగు చర్యలు గైకొనాలని డాక్టర్ సుశీలానయ్యర్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 28:—

పారిశ్రామికీకరణఫలితంగా సంభవించే అనరాలనుంచి ప్రజలను రక్షించేనిమిత్తం కటుదిటమైన చర్యలు గైకొనాలని,పరిశ్రమల అభివృద్ధి, సాంఘికాభివృద్ధి రెండూ చేదోడువాదోడుగా జరగాలని కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ఒక ఫ్యాక్టరీ, లేదా ఒక పారిశ్రామిక కేంద్రాన్ని నెలకొల్పడానికి పథకం రూపొందించేముందు దాని నిర్మాణం ఫలితంగా ప్రజల ఆరోగ్యానికి సంభవించగల నష్టాలను గురించి నిపుణులతో ముందుగావే సంప్రదించి తగు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు.

హృద్రోగాలకుసంబంధించిన భారతీయసంస్థ నాల్గవవార్షికసమావేశానికిడాక్టర్ సుశీలానయ్యర్ నిన్న యిక్కడ ప్రారంభోత్సవం జరిపారు. దేశం నలుమూలలనుంచి దాదాపు 50 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు.

పట్టణాలలో ఫ్యాక్టరీ-గొట్టాలనుంచి వెలువడే పొగనుంచి,పారిశ్రామిక ప్రాంతాలలో పేరుకుపోయే మురికి, దుర్గంధంనుంచి ప్రజల రక్షణకు తగిన ఏర్పాట్లు లేకపోయినట్లయితే వచ్చే పది సంవత్సరాలలో, లేక ఇరవై సంవత్సరాలలో హృద్రోగాలు, బోదకాళ్ళు, మొదలైన వ్యాధులు మరింత పెచ్చుపెరిగిపోయే ప్రమాదం కలదని డాక్టర్ నయ్యర్ హెచ్చరించారు.

వ్యావసాయిక, వ్యవస్థనుండి భారతదేశం పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థలోకి పరిణితిచెందుతున్న ఈ సంధికాలంలో ప్రజల ఆరోగ్యం అనేక విధాల దెబ్బతిని రకరకాల వ్యాధులు, ప్రత్యేకించి హృద్రోగాలు తీవ్రరూపం ధరిస్తున్నవని, గతంలో ప్రజల్ని పీడించిన పెద్ద పెద్ద వ్యాధులను చాలవరకు అరికట్టగలిగినప్పటికీ, క్షయవ్యాధి ఇంకా కొరుకుడు పడని సమస్యగానే ఉన్నదని ఆమె అన్నారు.

క్షయవ్యాధి- నిర్మూలనకు దేశవ్యాప్తంగా తీవ్రస్థాయిలో భారీయెత్తున కృషి జరగాలి. పరిశ్రమల అభివృద్ధితో కొత్తగా తలయెత్తే అంటువ్యాధులు, విషవ్యాధులు ఇప్పుడు మరింత తరుచుగా విజృంభించి ప్రజల ఆరోగ్యాన్ని కొల్లకొడుతున్నాయి. పరిశ్రమలలో పనిచేసే కార్మికులను హృద్రోగాల బారినుంచి రక్షించే విషయంలో ఇంతవరకు తగినన్ని కట్టుదిట్టమైన చర్యలు గైకొనకపోవడం విచారకరమైన విషయమని డాక్టర్ సుశీలా నయ్యర్ అన్నారు.

పరిస్థితి చేయిదాటి పోకుండానే ఈ విషయంలో తక్షణమే తగు చర్యలు గైకొనాలని, హృద్రోగపీడితులకు చికిత్సాసదుపాయాలు కల్పించాలని ఆమె సూచించారు.

హృదయానికి సంబంధించిన వివిధ రకాలైన వ్యాధులకు చికిత్స చేసి, వాటిని అరికట్టగల నిపుణుల కొరత దేశంలో నేడు చాలా ఎక్కువగా ఉన్నదని ఈ అవరోధాన్ని అధిగమించడానికిగాను అనుభవజ్ఞుల సహాయ సహకారాలను గరిష్ఠస్థాయిలో వినియోగించుకుంటూ వీలైనంత ఎక్కువమందికి ఈ రంగంలో కొత్తగా శిక్షణ యివ్వాలని ఆమె సూచించింది.

హృద్రోగాల విషయంలో మరింత హెచ్చుస్థాయిలో పరిశోధనలు సాగించడానికి, కొత్తగా వచ్చే యువకులకు కట్టుదిట్టమైన శిక్షణ ఇవ్వడానికి ఈ సమావేశం ద్విగుణీకృతమైన కృషి జరుపగలదని ఆమె ఆశాభావం వెల్లడించారు.

డాక్టర్ ఎస్. కె. సేన్ అధ్యక్షోపన్యాసం గావిస్తూ, స్వాతంత్ర్య సముపార్జనానంతరం దేశంలో ఉత్సాహంకొద్దీ కొత్తగా అనేక వైద్య కళాశాలలు అవతరించడంతో సుశిక్షితులైన అధ్యాపకుల కొరత ఎక్కువైపోయిందని, పాత కళాశాలల్లోను, కొత్త కళాశాలల్లోను కూడా ఈపరిస్థితి ప్రత్యక్షంగా కనుపిస్తున్నదని అన్నారు.

తగినంత హెచ్చుజీతాలిచ్చి హోల్‌టైమ్ ప్రొఫెసర్‌లను నియమించడం ద్వారా ను, ప్రైవేటుగా ప్రాక్టీసు చేసుకోనడానికి అవకాశం యిస్తూ పార్ట్‌టైం అధ్యాపకులను నియమించడం ద్వారాను, వైద్యవృత్తిలో సుప్రసిద్ధులైనవారిని గౌరవ అధ్యాపకులుగా నియమించడం ద్వారాను ఈ కొరతను నివారించుకోవచ్చునని ఆయన సూచించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఆసుపత్రులలోని వైద్యులు ప్రైవేట్ ప్రాక్టీస్ చేయకుండా నిషేధించడం ప్రమాదకరమైనదని ఆయన హెచ్చరించారు.

ఆహ్వానసంఘం అధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి డాక్టర్ డి. ఎస్. రాజు ప్రసంగిస్తూ, ఈ సంఘంలో 200 మంది నిపుణులు సభ్యులుగా ఉన్నారని, గుండెజబ్బులు, పుపుసతిత్తులకు సంబంధించిన వ్యాధులను అరికట్టడంలో నిపుణులను తయారు చేయడం ఈ సంఘం ప్రధాన లక్ష్యమని వివరించారు.

ఫిలిం పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి

త్వరలో సంభవమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆశాభావం

హైదరాబాదు, జనవరి 28:—

హైదరాబాద్ నగరం త్వరలోనే సినిమా పరిశ్రమకు కీలకస్థానం కాగలదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

ప్రభుత్వం ఫిలిం పరిశ్రమను ప్రోత్సహించటానికి ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించిన చిత్రాలకు 50 వేలు సహాయం చేయగలవని ప్రకటించినదనీ, ఇది తెలుగుసినిమాలకేగాక, హిందీ, తమిళం,కన్నడం, మరి ఏయితర భాషల చిత్రాలకైనా లభించగలదని ఆయన స్పష్టీకరించారు.

బాబూ మువీస్‌వారి 'మూగమనసులు' [illegible] సందర్భంగామాట్లాడుతూ శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి డాక్టర్ చెన్నారెడ్డి, పి. వి. నరసింహారావుగార్లు సభ్యులుగా వున్న మంత్రివర్గ ఉపసంఘం రాష్ట్రంలో ఫిలిం పరిశ్రమను ప్రోత్సహించడానికి అవసరమైన కొన్ని సిఫారసులను చేసిందనీ, వారి సూచనలు మంత్రివర్గం ఆమోదించి, నిర్ణయాన్ని ప్రకటించనదనీ, ముఖ్యమంత్రి అన్నారు.

ఫిలింపరిశ్రామికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఫిలిం పరిశ్రమను అభివృద్ధి చేయాలనిఆయనఅన్నారు. స్టూడియో సౌకర్యాలు అభివృద్ధి కావాలి అన్నారు.

ప్రభుత్వ నిర్ణయంపట్ల అందరూ హర్షం ప్రకటించడం తనకు సంతోషిన్ని కలిగించిన దన్నారు.

''మూగమనసులు'' చిత్రంలో కథానాయకుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు మాట్లాడుతూ తాము కోరిన విషయాలకు ప్రభుత్వం ఆంగీకరించినదని అన్నారు. ఫిలిం నిర్మాతలు, కళాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

శ్రీ కె. జగ్గయ్యకూడా హైదరాబాద్‌కు మకాం మారుస్తానని ప్రకటించినందుకు శ్రీ నాగేశ్వరరావు సంతోషం తెలియజేశారు.

బొంబాయి, మద్రాసు, కలకత్తా నగరాల తర్వాత హైదరాబాద్ ఫిలిం పరిశ్రమలో నాల్గవ స్థానం ఆక్రమించగలదని ఆయన అన్నారు.

మూగమనసులు డైరెక్టరు శ్రీ ఆదుర్తి సుబ్బారావు అభినందనలు తెలిపారు.

సావిత్రిగణేశన్, సూర్యకాంతం, పద్మనాభం, జెమినీ గణేశన్, మైసూరు రెవిన్యూమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జె. బ్రహ్మయ్య, ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి ప్రభృతులు హాజరయ్యారు.

నెహ్రూనాయకత్వానికి సోవియెట్ పత్రికల ప్రశంస

మాస్కో, జనవరి 27:— ప్రధాని నెహ్రూ నాయకత్వాన ఇండియా ప్రశంసనీయమైన అభివృద్ధి సాధించినదని, సోవియెట్ పత్రికలు భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ప్రచురించిన వ్యాసాలలో జోహార్లు సమర్పించినవి. అంతర్జాతీయంగా ఇండియా ప్రతిష్ఠ నానాటికీ హెచ్చుతూ ఉన్నదని సోవియెట్ పత్రికలు ప్రశంసించాయి.

సోవియెట్ యూనియన్, ఇండియాకు విశ్వాసపాత్రమైన మిత్రదేశంగా ఈ పత్రికలు పేర్కొన్నవి.

రిపబ్లిక్‌గా అవతరించిన తరువాత, ఇండియా ప్రతిష్ఠ అంతర్జాతీయంగా ఉన్నతస్థాయి అందుకున్నదని, సోవియెట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' వ్రాసింది.

భారతప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకోవడానికి రష్యన్ ప్రజలు సర్వదా సంసిద్ధులుగా ఉన్నారని, ప్రావ్దా పత్రిక వ్రాసింది.

భారత - నేపాల్ మధ్య మైత్రీ సంబంధాలు

మరింత దృఢతరం కాగలవని రాష్ట్రపతికి మహేంద్రరాజుసందేశం

ఖాట్మండూ, జనవరి 28 :— యుగయుగాలుగా భారత — నేపాల్ దేశాలమధ్య నెలకొనిఉన్న స్నేహ సంబంధాలు ఉభయదేశాల ప్రయోజనాలకోసం మరింత దృఢతరం కాగలవని తాము భావిస్తున్నామని నేపాల్ రాజా మహేంద్ర తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

భారత పద్నాలుగవ రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా నేపాల్‌రాజా రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు ఒక సందేశం పంపుతూ, పైవిధంగా పేర్కొన్నారు.

రాజా మహేంద్ర తమ సందేశంలో ఇంకా ఇలా అన్నారు:

భారత రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా నేపాల్ ప్రభుత్వం తరఫున, ప్రజల తరఫున నా తరఫున కూడా మీకు, మీద్వారా భారత ప్రభుత్వానికి, భారతప్రజలకూ, హృదయపూర్వకమైన శుభాకాంక్షలు అందచేస్తున్నాను. మీ దేశమూ మీ దేశప్రజలు, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని కోరుతున్నాను. మన రెండు దేశాలమధ్య నెలకొని ఉన్న మైత్రీ సంబంధాలు సహకారమూ, ముందుముందు ఇంకా దృఢతరం కాగలవని ఆశిస్తున్నాను.''

ఢాకాలో భారత దౌత్యోద్యోగుల నివాసం మార్పు

ఇండియా పత్రికల వార్తపై తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం ఖండన

కలకత్తా, జనవరి 28 :— ఢాకాలోని భారత హైకమిషన్ కార్యాలయానికి చెందిన ఉద్యోగులు, డిప్యూటీ హైకమిషనరుతో సహా, గత కొద్దిరోజులుగా హైకమిషన్ కార్యాలయాన్ని వదలి ధాన్మరీ భవనంలో నివసిస్తున్నట్లు కొన్ని ఇండియా పత్రికలలో ప్రచురించబడిన వార్తలో నిజం లేదని తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వం నిన్న ఖండించింది.

ఇండియా డిప్యూటీ హైకమిషనర్ ఇతర సిబ్బంది ఉద్యోగులు తమస్వగృహాలలోనేనివసిస్తున్నారని, వారి భద్రతకై పోలీస్ కాపలానుకూడా ఏర్పాటు చేయడం జరిగిందని తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం స్పష్టీకరించింది.

ప్రధాని నెహ్రూతో శ్రీ పార్థసారధి చర్చ

పాకిస్తానలోని పరిస్థితుల వివరణ

న్యూఢిల్లీ, జనవరి 27:— పాకిస్తాన్‌లోని ఇండియా హైకమిషనర్ శ్రీ జి. పార్థసారధి నేడిచ్చట ప్రధాని నెహ్రూను సందర్శించి పాకిస్తాన్‌లోని పరిస్థితిని వివరించారు.

సమావేశం గంటన్నరసేపు జరిగింది.పిమ్మట శ్రీ పార్థసారధి కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకుని పరిస్థితిని వివరించారు.ఉభయులు రేపు కూడా కలుసుకొంటారు. కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి, శ్రీ మెహర్‌చంద్ ఖన్నా రేపు కలకత్తాకు వెళ్ళి తూర్పుపాకిస్తాన్‌నుంచి వలసవచ్చిన ప్రజల పునరావాస సౌకర్యాలను పరిశీలిస్తారు.

మద్రాసు, జనవరి 28:— కుటీర, గ్రామీణ పరిశ్రమల కమిషన్ అధ్యక్షుడు శ్రీ యు. యన్. దేబర్, నిన్న ఉదయం బొంబాయినుండి ఇక్కడికి వచ్చి కోయంబత్తూరు వెడ్డారు.

అద్భుత హాస్య కథలు

అద్భుత హాస్యకథలు అనే తెలుగు పుస్తకంలో బ్రహ్మాండంగా నవ్వుపుట్టించే చిన్న కథలు కొన్ని వందలున్నాయి. ప్రపంచ అన్ని దేశాలలోని గొప్ప హాస్యకథలన్నీ యిందులున్నాయి. రచన :- ఏ. యస్. మూర్తి, యం. ఏ. సంతోషం సగం బలం. నవ్వేవారికి రోగాలు రావు. జీవితంలో ఎవ్వరూ యివ్వలేని గొప్ప ఆనందాన్ని యీపుస్తక మిస్తుంది. సంతోషం లేని జీవితం వృధా. కబుర్లమధ్య యీ చిన్న కథలు చెప్పి నవ్వించేవారిచుట్టూ పదిమంది చేరుతారు. మరుపురారు, పలుకుబడి, స్నేహితులు ఎక్కువగుతారు. ప్రతికథ గంటలకొండి నవ్విస్తుంది. వెంటనే కొనతగ్గది. వెల రూ. 3-50. పోస్టు ఖర్చులుచితం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకువ్రాస్తే వి.పి. పోస్టులో మీకో పుస్తకం [illegible].

THY-52



తావి సువాసన మనోహరమైనది కుటుంబమంతటికి వాడదగిన సబ్బు -హమామ్- టాటా ఉత్పత్తి



నేను అదృష్టవంతుడను

గోపాల్ నా ప్రాణమిత్రుడు. అన్ని కార్యాలు మెము కలిసే చేసే వాళ్లము. ఇప్పుడు వాడు వెళ్లిపోయాడు. తిరిగి రాడు. నేను అదృష్టవంతుడను; కొద్దిగాయముతో బ్రతికాను.

ఇంతకూ, మనం రోడ్డు ప్రమాదాలను తప్పించవచ్చు. అయితే, తప్పించం. అదే అసలు విషాదకరమైన విశేషం. ఈ ప్రమాదాలు వాటంతటవి జరగవు. వాటికి కారణం వేరే వుంటుది. ఏదో పొరపాటునో, అజాగ్రతవల్లనో, స్వార్థం మూలంగానో అవి జరుగుతాయి. వాటిని సాధ్యమైనంతవరకు తగ్గించ దానికి మనం ఎంత స్వల్ప ప్రయత్నం చేసినా చాలు. ఖచ్చితంగా ఆ పని చేయవచ్చు. చాలా ప్రాణాలను కాపాడవచ్చు. బహుశా అది మీ ప్రాణం కూడా కావచ్చునేమో !

రోడ్డు భద్రత... జీవన్మరణ సమస్య

రోడ్డు ప్రమాదాల నివారణ దృష్ట్యా బర్మా షెల్ వారిచే జారీ చేయబడినది.

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, MADRAS
SIMULTANEOUSLY PUBLISHED From MADRAS, VIJAYAWADA.

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ ★ Regd. No. M-7796

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 801250

సంపుటి: 29 సంచిక: 28 మద్రాసు 30-1-1964 గురువారం 6 పేజీలు: 8 న. పై. (విమానంద్వారా 11 న. పై.)

'ఆంధ్ర ప్రభ' చందా వివరాలు

ఏజంట్లద్వారా ఇంటింటికి వచ్చును ప్రవేశాతో	రూ. న.పై.	పోస్టుద్వారా రూ. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

విద్యార్థిగా మహాత్ముడు

రాజకోట, జనవరి 29 — గాంధీమహాత్ముని విద్యార్థిదశకు సంబంధించిన చిత్రాలతో, వస్త్రాంతో రాజకోటలోని ఆల్‌ఫ్రెడ్ హైస్కూలులో విద్యార్థులు సాంస్కృతికవారోత్సవసందర్భంగా ఒక ప్రదర్శనం ఏర్పాటు చేశారు. ఈ స్కూలులోనే గాంధీజీ సెకండరీ విద్య నభ్యసించారు. ఈ ప్రదర్శనంలో గాంధీజీ విద్యార్థిదశకు సంబంధించిన విశేషాలు, ఆయన సహాధ్యాయులు, ఉపాధ్యాయుల చిత్రాలు వున్నవి.

ముఖ్యమంత్రిపదవి రాజీనామాకు శ్రీ నీలం సంజీవరెడ్డి సంసిద్ధత

కర్నూలుజిల్లాలో బస్సు సర్వీసుల జాతీయకరణంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఫలితం

కర్నూలుబస్సులజాతీయం పునః పరిశీలన

హైదరాబాదు, జనవరి 29—

కర్నూలుజిల్లా బస్సుల జాతీయకరణపై సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు ఫలితంగా పై కార్యక్రమంపై తిరిగి పరిశీలన జరుగనున్నట్లు అధికారవర్గాల వల్ల తెలుస్తున్నది.

సుప్రీంకోర్టు తీర్పు పూర్తిపాఠం అందిన లోడనే రాష్ట్ర రవాణా మండలి అంతిమ నిర్ణయాలు చేయవచ్చు. పరిస్థితులు ఎట్లావున్నా ప్రజలకు ఏలాటి అసౌకర్యం లేకుండా, మధ్య మధ్య అవరోధాలకు ఆస్కారం యివ్వకుండా నూతన చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే చాలమంది ప్రైవేటు బస్సు యజమానులు తమ బస్సులను అమ్ముకొన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుని అనుమతిని అభ్యర్థించినట్లు ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, జనవరి 29—

కర్నూలు బస్సుల జాతీయంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుఫలితంగా తన పదవికి రాజీనామా యివ్వడానికి అనుమతి యివ్వవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్షునికి ఒక విజ్ఞప్తి పంపారు.

"దేశంలో ప్రధాన న్యాయస్థానమైన సుప్రీంకోర్టు కొన్ని అనుమానాలు వ్యక్తపరచినందున పై తీర్పును గౌరవిస్తూ నా పదవికి రాజీనామా యివ్వడం ఉచితమని వ్యక్తిగతంగా భావిస్తున్నాను" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ సంజీవ రెడ్డి ఈ క్రిందివిధంగా అన్నారు. నా పదవికి రాజీనామా యిచ్చే విషయమై నేను ఇంతవరకూ ఎవరితోగాని సంప్రదించడం, తోడి మంత్రుల సలహాలు తీసుకోవడం జరుగలేదు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించడమే నా ప్రథమ నిర్ణయం. బస్సుల జాతీయకరణపై యోగ్యమైన అంశాల ప్రాతిపదికగానే నిర్ణయాలు జరిగినా, నేను ఇంతవరకూ సుప్రీంకోర్టు తీర్పును వ్యాఖ్యానా చూడకపోయినా, ఇందుకు సబంధపడిన సాంకేతిక, శాసన సంబంధమైన అంశాలతో నిమిత్తం లేకుండా సత్సంప్రదాయాలు బలపడే వుద్దేశంతో రాజీనామా చేయ తలపెట్టాను.

నేను ఒక వ్యక్తినేకాకుండా, ఒక పార్టీకి సంబంధపడి ఉన్నాను. కావున రాజీనామా ఇచ్చేదుకు పార్లమెంటరీ బోర్డు అనుమతి తీసుకోవలసి ఉన్నది. నా వ్యక్తిగత అభిప్రాయం ఎట్లాఉన్నా, సంప్రదాయం చాల ఉన్నతమైనదిగా ఉండాలి.

ఈ విషయమై నేను ప్రధాని నెహ్రూను యిబ్బంది పెట్టదలచుకోనందున, వారికి ఈ విషయమై ఏమిగానీ తెలియజేయలేదు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీనెహ్రూతో ఈ విషయమై సంప్రతిస్తారని ఆశిస్తున్నాను.

నేను కర్నూలులో పర్యటిస్తున్నప్పుడు పత్రికలను చూడలేదు. కానీ ఈ విషయమై నాకు కొందరు తెలియజేశారు. నేను రాత్రికల్లా హైదరాబాదు చేరుకుని, స్థానిక పత్రికల్లో సుప్రీంకోర్టు తీర్పుకు సంబంధించిన వార్తలను చదివాను. ఉదయమే పదవికి రాజీనామా యివ్వడానికి అనుమతి యివ్వవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుని కోరుతూ ఒక లేఖ వ్రాశాను.

బస్సుల జాతీయకరణ కార్యక్రమం కేవలం ఉన్నతమైన, ప్రయోజనకరమైన అంశాల ప్రాతిపదికగానే జరిగింది. సుప్రీంకోర్టు తీర్పులో కూడా "ముఖ్యమంత్రిపై ఆరోపణలు వాస్తవం కాదని రుజువు కాలేదు" అని ఉన్నది. ఈ విషయమై పత్రాలుకానీ, ధృవపత్రాలుకానీ దాఖలు చేయాలని నాకు ఎవ్వరుగానీ సలహా ఇవ్వలేదు.

ఇందుపై రాష్ట్ర శాసనసభ కాంగ్రెసు [illegible] ఎదురుచూస్తున్నాను. ఇందుకు మినహా సత్సంప్రదాయాలను నెలకొల్పడం తప్ప రాజ్యానికి సంబంధించిన వాదోపవాదాలను గురించి విచారించడం ఉచితం కాదని అభిప్రాయపడుతున్నాను.

నాకు ఎవ్వరుగాని నీతిబోధ చేయనక్కరలేదు. అటువంటి ఆస్కారం నేను ఎవ్వరికిగానీ యివ్వలేదు. నాకు సంబంధపడిన విషయాలన్నీ నాకు క్షుణ్ణంగా తెలుసును. ఇందుకు సంబంధించిన

(మిగత 2 వ పేజీలో)

చిత్ర జగత్తు!

ఏద పద !... అటుకేసి వెళ్ళకు : ...నం చచ్చేలా కొట్టుకుంటున్నారు : ...న్నుకోటం పూర్తయ్యాకా వెళ్ళి... ...కేసు రాసుకుందాం:...'



ఢిల్లిలో రిపబ్లిక్ దినోత్సవాలలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో 'హేమంత' నృత్యం చేసిన ఆంధ్రప్రదేశ్ బృందం

తూ. పాక్ అల్పసంఖ్యాకులను బహిరంగంగా ఆహ్వానించడం జరగదు-శ్రీ నందా విశదీకరణ

కలకత్తా, జనవరి 29—

భారతదేశానికి రావలసిందని తూర్పు పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకులను బహిరంగంగా ఆహ్వానించడం జరగదని, కాని వారిలో ఎవరైనా అచ్చట ఉండడం ప్రమాదకరమని భావించిన ఎడల వారు భారతదేశానికి వచ్చేందుకు సౌకర్యాలు కల్పించవచ్చునని దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా మంగళవారం రాత్రి కలకత్తా పౌరుల ప్రతినిధివర్గానికి చెప్పినట్లు తెలుస్తున్నది.

ఇచ్చట రాజభవన్‌లో పౌర ప్రతినిధివర్గం శ్రీ నందాను కలుసుకున్నారు.

అలాంటివారు భారతదేశానికి వచ్చినప్పుడు వారి సంరక్షణ బాధ్యత ఇచ్చట ప్రభుత్వంపై పడుతుందనికూడా దేశీయాంగ మంత్రి పౌర ప్రతినిధులకు చెప్పారని తెలుస్తున్నది.

ఒక నిర్ణయానికి వచ్చే ముందు తీవ్రమైన ఈ సమస్యను గురించి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంతో మళ్లీ చర్చిస్తామని శ్రీ నందా చెప్పారట.

నగరంలో శాంతిపునరుద్ధరణలో ప్రభుత్వానికి వివిధ రాజకీయ పార్టీల సహకారానికి ఆయన మెచ్చుకున్నారని తెలుస్తున్నది.

ప్రతినిధి వర్గానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. సి. ఛటర్జీ నాయకత్వం వహించారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ త్రిదీబ్ చౌదరీ, పశ్చిమ బెంగాల్ శాసన సభలో [illegible] నాయకుడు —శ్రీ జ్యోతిబాసు మొదలగువారు ప్రతినిధివర్గంలో పాల్గొన్నారు.

శ్రీ నందాతో ప్రతినిధివర్గ సమావేశానికి కేంద్ర మంత్రులు శ్రీ టి. టి. కృష్ణమాచారి, శ్రీ హుమయూన్ కబీర్, శ్రీ ఎం. సి. ఖన్నా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ కూడా హాజరైనారు.

ముఖ్యమంత్రితో కేంద్ర మంత్రుల చర్చలు

నిన్నరాత్రి ఇచ్చట జరిగిన సమావేశంలో దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, పునరావాసశాఖ మంత్రి శ్రీ యం. సి. ఖన్నా పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల కల్లోలం మూలాన ఏర్పడిన వివిధ సమస్యలను గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌తో చర్చించారు. శరణార్థులకు శాశ్వత ప్రాతిపదికపై పునరావాస సౌకర్యాలు కలిగించే ప్రశ్నను కూడా చర్చించారు.

90 నిముషాల అసంపూర్ణ చర్చమీదట, సమావేశం మరునటిరోజుకు వాయిదా పడింది.

సమావేశం ముగిసిన వెంటనే శ్రీ నందా రాజభవన్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, అల్ప సంఖ్యాకుల ప్రశ్నను పరిష్కరించడంపై వివిధ సూచనలను తాము తెలుసుకొనడం సమావేశ ఉద్దేశమని పేర్కొన్నారు.

వార్తా పత్రికలలో ఇతరంగా చేసిన వివిధ సూచనలు ఎంతవరకు ఆచరణ సాధ్యమో తెలుసుకోవాలని తను కోరుతున్నట్లు శ్రీ నందా చెప్పారు. ఒకరికి సహాయ పడేందుకు ఏదైనా చేయడం పిలుపడిన ఎడల అపని చేయవలెనని అన్నారు. ప్రజల్లో వివిధ భావాలు ఉన్నవి. మేము వాటిని తెలుసుకొన గోరుతున్నాము— అని శ్రీ నందా వివరించారు.

కలకత్తా పరిపాలనను గురించి [illegible] వచ్చినట్లు కొన్ని స్థానిక పత్రికలు చేసిన వ్యాఖ్యానం ఉదాత్తమైనది కాదని వర్ణించారు. ఆ విధంగా చెప్పేవారు పశ్చిమ బెంగాల్ శ్రేయస్సుకాని, భారతదేశ శ్రేయస్సుకాని కోరడం లేదని అన్నారు.

క్రిందటిదఫా తను కలకత్తాకు వచ్చినపుడు తన్ను అనేక ప్రశ్నలు అడిగారని, అందుకు తను సమాధానమిస్తూ తను పారిపోవడంలేదని, మళ్ళీ ఒక దఫా వచ్చి పునరావాస సమస్యను గురించి చర్చిస్తామని అపుడుచెప్పామని శ్రీ నందా వివరించారు. సమస్యను అవగాహన చేసుకొని, ఇచ్చటి ప్రజల అభిప్రాయాలు తెలుసుకునే నిమిత్తం కేంద్ర మంత్రులు వచ్చారు. పశ్చిమ బెంగాల్‌కు సహాయం చేయడం మా ఉద్దేశం. అంతా ఒకదేశం. మనం ఒకరికొకరు తోడ్పడాలి అని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి అలాంటి సహాయం కోరిన ఎడల, రాష్ట్రానికి సహాయ పడడం కేంద్ర ప్రభుత్వ విధ్యుక్త ధర్మం అని శ్రీ నందా చెప్పారు. చర్చలు కొనసాగగలవని కూడా చెప్పారు.

సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ సేన్‌గాక, పార్లమెంటు సభ్యుడు శ్రీ అతుల్య ఘోష్, పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎల్. సిన్హా, కేంద్ర మంత్రి శ్రీ హుమయూన్ కబీర్, పశ్చిమ బెంగాల్ మంత్రులు అనేకమంది కూడా హాజరైనారు.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా, త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎల్. సింగ్ కూడా కేంద్ర మంత్రులను కలుసుకుంటారు.

ఉత్తరాదిలో భూకంపం

ఢిల్లీ, జనవరి 28— ఉత్తర దేశంలో ఢిల్లీ, [illegible] నగరాలలో నిన్న సాయంత్రం 7 గంటల 40 నిమిషాల సమయంలో 10 నుంచి 40 సెకండ్లసేపు భూమి తీవ్రంగా కంపించినది. ప్రాణహాని కానీ, ఆస్తులకు హానికానీ లేదు.

శ్రీనగర్‌లో భూకంపం చాలా తీవ్రమైనదిగా వర్ణించారు.

అమృతసర్‌లో భూమి ఏమంత తీవ్రంగా కంపించలేదు.

భూకంపం విద్యుచ్ఛక్తి స్తంభాలను కదల్చివేయడంతో ఇళ్ళ తలుపులు, కిటికీలు రణగొణ ధ్వని చేయడంతో ప్రజలు ఇళ్ళలో నుంచి బయటకు పరుగులు తీశారు.

పఠాన్‌కోట, గురుదాస్‌పూర్, అంబాలాల నుంచీ కూడా ఇటువంటి వార్తలే వచ్చాయి.

రావల్పిండిలో భూమి 20సెకన్లసేపు కంపించగా ప్రజలు భయకంపితులై ఇళ్ళలోంచి ఆరుబయటకు పరుగెత్తారు.

పెషావర్‌లో కూడా భూమి కొద్దిగా కంపించినది. కొన్ని ఇళ్ళు బీటలు వారినాయి.

పెనామా కాలువ సమస్యపై సామరస్యకృషి వైఫల్యం

వాషింగ్టన్, జనవరి 28— పెనామా కాలువ ఒడంబడిక విషయమై పెనామా అమెరికాల మధ్య ఒక అంగీకారాన్ని కుదిరించే నిమిత్తం ఉభయదేశాల ప్రతినిధులతో నిన్న ఇక్కడ అమెరికా దేశాల అంతర్జాతీయ శాంతి సంఘం జరిపిన నాలుగున్నరగంటల సంప్రదింపులు ఫలించలేదని తెలిసింది.

'తైవాన్ చైనాలో భాగమే'

రెండు చైనాల వాదాన్ని హర్షించబోమని పెకింగ్ వెల్లడి

పెకింగ్, జనవరి 29—

పెకింగ్ ప్రభుత్వంతో సంబంధాలు నెలకొల్ప నిశ్చయించకముందే ఫ్రాన్సు, తైవాన్‌తో సంబంధాలు త్రెంచుకున్నదని చైనా విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటన చేశారు.

వారు పత్రికా ప్రతినిధులకు ఇచ్చిన ప్రకటనలో ఇలా వున్నది: ''తైవాన్ చైనాలో భాగమే అని చైనా ప్రభుత్వం భావిస్తున్నది. తైవాన్‌ను చైనానుండి విడదీసి, రెండు చైనాలు చేయాలనే ప్రయత్నాన్ని చైనా ప్రభుత్వమూ, ప్రజలు హర్షించరు. చైనా ప్రజలందరి తరఫున ప్రభుత్వం ఫ్రాన్సుతో సంప్రతింపులు జరిపింది. ఒకదేశంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వాన్ని గుర్తించడం అంటే పాత ప్రభుత్వాన్ని విస్మరించడమే. అది అంతర్జాతీయంగా వస్తున్న ఆచారం.

కనుక పాత ప్రభుత్వ ప్రతినిధులు ఆ దేశానికి నిజమైన ప్రతినిధులుకారు. కొత్తవారి ప్రక్కన పాతవారికి స్థానం వుండడానికి వీల్లేదు. దేశంలోగాని, అంతర్జాతీయంగా కాని అలా జరగడానికి వీలులేదు. అందువల్లనే చైనా ప్రభుత్వం ఫ్రాన్సుతో సంప్రతింపులు జరిపి, రెండుదేశాల మధ్య దౌత్యసంబంధాలు నెలకొల్పుకోవాలని నిర్ణయించింది.

ఫ్రాన్సుతో దౌత్యసంబంధాలను తైవాన్ ప్రస్తుతం వదులుకోనవసరంలేదనే ప్రభుత్వ నిర్ణయ[illegible] తైవాన్ పార్లమెంటు, యువాన్ శాసనసభ ఆమోదించాయి.

ఫ్రాన్సు కమ్యూనిస్టు చైనాను గుర్తించిన విషయం ప్రధాని సి. కె. యెన్ నిన్న శాసన సభకు తెలియజేశారు. ఫ్రాన్సుతో ముందు ముందు దౌత్యసంబంధాల కొనసాగింపుపై విదేశాంగ మంత్రి శ్రీ షెన్‌జంగ్ హుయన్ మాట్లాడారు. సమావేశం అతి రహస్యంగా జరిగింది. వివరాలు బయటపడలేదు. అయితే ప్రభుత్వ నిర్ణయాన్ని సభ్యులందరూ ఆమోదించారని మాత్రం ఒక ప్రతినిధి అన్నారు.

మద్దిపట్లపల్లిలో పోలీసు కాల్పులవల్ల ముగ్గురి మృతి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)
తాడిపత్రి, జనవరి 29—

ఇక్కడికి సుమారు 16 మైళ్ల దూరంలోని మద్దిపట్లపల్లి గ్రామంలో రెండు కక్షలవారు మొన్న దెబ్బలాడుకుంటూ ఉండగా, వారిని చెదరగొట్టడానికి పోలీసులు ప్రయత్నించి, చివరకు తప్పనిసరిగా తుపాకి కాల్పులు జరుపగా ముగ్గురు మరణించారు.

చాలాకాలంగా మద్దిపట్లపల్లి గ్రామంలో గ్రామకక్షలున్నాయి. అప్పుడప్పుడు కలహించుకుంటూ ఉంటారు. అందువలన ప్రభుత్వం అక్కడ రిజర్వు పోలీసులను పెట్టారు. మొన్న హఠాత్తుగా ఉభయ పార్టీలు విజృంభించినవి. తుపాకులు మారణ ఆయుధాలు తీసుకుని రంగంలోకి దూకారు. రాళ్లు రువ్వుకున్నారు. ఒక పార్టీవారు తుపాకులను కాల్చినట్లు చెప్తున్నారు.

పోలీసులు ఈ కొట్లాటను ఆపలేకపోయారట. రాళ్ళు రువ్వటం అధికమై, పోలీసులకు కూడా దెబ్బలు తగిలినవి. వారిని భయపెట్టి చెదరగొట్టటానికి పోలీసులు 7 రౌండ్లు ఖాళీతూటాలు కాల్చినారు. తగాదా లాడుకునేవారు ఈ ఖాళీతూటాల శబ్దంవలన ఏమీ భయపడలేదు. తగాదా సాగింది. పైగా మరింతమంది తగాదాలోకి వచ్చిపడ్డారు. పోలీసులు అప్పుడు 7 రౌండ్లు కాల్చారని తెలియవస్తున్నది. ఈ కాల్పులలో ముగ్గురు వెంటనే చనిపోయినారు. ఒకనిని ప్రాణాపాయస్థితిలో ఆసుపత్రికి తెచ్చినారు. డిప్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కల్యాణరావు, జిల్లా సూపరింటెండెంటు శ్రీ సల్‌డానా, ఇన్‌స్పెక్టర్ శ్రీ అశ్వర్థరెడ్డి ఆ గ్రామానికి వెళ్లి విచారించుతున్నారు.

తూర్పు జర్మనీలో అమెరికా సైనిక విమానం కూల్చివేత

బాన్, జనవరి 29—

నిన్న తూర్పు జర్మనీ ఆకాశంలో ఒక అమెరికా సైనిక విమానాన్ని కూల్చివేసినట్లు ఇచ్చటి అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధి ప్రకటించారు.

తూర్పు జర్మనీ ప్రాంతంలో విమానం కూలిపడినట్లు కాని, లేదా కాల్పుల వల్ల కూలిపోయినట్లు కాని తాము వినలేదని అచ్చటిఅధికార వార్తా సంస్థ 'ఎడియన్' పేర్కొన్నది.

బెర్లిన్‌లోని నాలుగు రాజ్యాల వైమానిక రక్షణ కేంద్రానికి అందిన సమాచారాన్నిబట్టి, అమెరికా విమానం సరిహద్దు దాటి తూర్పు జర్మనీలో ప్రవేశిస్తుండగా, ఆఖరుసారి రాడార్ యంత్రం తెరపై దానిని చూచినట్లు మిత్ర రాజ్య వర్గాలు చెప్పినవి.

తూర్పుజర్మనీలోని అనేక ప్రాంతాలలో ఆ విమానాన్ని కాల్పులద్వారా కూల్చివేసినట్లు వివిధ వర్గాల నుండి వార్తలు అందినట్లు అమెరికా వైమానిక దళ ప్రతినిధి వియస్‌బాడన్‌లో చెప్పారు.

యుద్ధం తర్వాత ఒకేఒక దఫా అమెరికా సైనిక విమానాన్ని బలవంతంగా తూర్పు జర్మనీలో క్రిందకు దింపినట్లు కూడా ఆ ప్రతినిధి తెలియచేశారు.

అది డకోటారకం రవాణా విమానం. 1960 మేనెలలో అది కోపెన్‌హాగన్‌నుండి హాంబర్గ్‌కు వస్తుండగా, రష్యా 'మిగ్' రకం యుద్ధ విమానాలు హెచ్చరికగా మరతుపాకులుకాల్చి దానిని దోవనుండి ప్రక్కకు తప్పించి, బలవంతంగా ఒక స్థలంలో క్రిందికి దింపారని వివరించారు. కాని, తర్వాత ఆ విమానం పశ్చిమ జర్మనీకి తిరిగిపోయేందుకు అనుమతించారు.

అమెరికా వైమానికశాఖ ప్రకటన

వియస్‌బాడన్, జనవరి 29— అమెరికా వైమానిక దళానికి చెందిన జెట్ రవాణా విమానం ఒకటి నిన్న తూర్పు జర్మనీలో ప్రవేశించిన మీదట 11 నిమిషాలకు రాడార్ యంత్రం తెరమీది నుండి అది అదృశ్యమైనట్లు అమెరికా వైమానికదళం నేడు ఇచ్చట ప్రకటించింది. విమానంలో ముగ్గురు ఉద్యోగులు ఉండినారు. విమానం అదృశ్యం కావడానికి ముందు, అమెరికా రాడార్ యంత్రచోదకులు మరో రెండు 'బ్లిప్' విమానాలను గమనించారు. అనగా గుర్తుతెలియని విమానాలు రెండు అమెరికా జెట్ విమానానికి సమీపంలో ఎగురుతుండినవి.

ధూమపానమునకు, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి పనామా



పనామా

ఇవి చివరి పీల్పువరకూ మంచివి

ప్రత్యేకతతో చేయువారు:
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT. (P) 634 TL Greens' Advtg.

స్థా: 1962) సెల్యుటాక్కు పత్రిక (రిజిష్టర్డు

ఎడిటరు: యం. ఉదయభాస్కరరావు

సెల్యుటాక్కు మార్పులు, యితర వ్యాపార విషయాలతో వెలువడు తెలుగు పక్ష పత్రిక, నేడే చందాదారుగా చేరండి. సం: రు. 5—50, అర్ధసం: రు. 3—00. మిత్రుల కోరికపై సెల్యుటాక్కు (క్రొత్త రిజిష్టర్లు తెలుగు ఇంగ్లీషులో (పూర్తి చేయు విధానములతో) ముద్రించబడి సిద్ధముగా నున్నవి. రైస్ హోల్‌సేల్ డీలర్లకు 4 రిజిష్టర్లు, నెలసరి ఫారాలు రు. 8—00 రైస్ రిటైల్ డీలర్లకు 1 రిజిష్టరు నెలసరి ఫారాలు రు. 2—50. ఆర్డరుతో డబ్బు పంపవలెను.

అన్నివివరములకు: సెల్యుటాక్కు పత్రిక ఆఫీసు, 4 వ లైను, బ్రాడీపేట, గుంటూరు—2.

కృతజ్ఞతలు

1964 రిపబ్లిక్ దినోత్సవమునాడు హైదరాబాద్ బసంత్ టాకీస్‌లో ఏర్పాటు చేయబడిన బాబుమూవీస్‌వారి "మూగమనసులు" ప్రివ్యూకు విచ్చేసిన ఆహ్వానితులందరికీ మా కృతజ్ఞతలు మా ఆహ్వానాన్ని పురస్కరించుకొని విచ్చేసిన గౌ॥ శ్రీ సంజీవ రెడ్డి గారికి, మంత్రులకు, నటీనటులకు, సాంకేతిక నిపుణులకు మా కతజ్ఞతాభి వందనములు.

భవదీయులు,
బాబు మూవీస్.
శ్రీ ఫిలిము

KAP AUTO PARTS

కేఏపి ఆటో భాగములు భద్రతకు మీ నిరంతర సహచరులు

A-1.

మహేంద్రకుమార్ అండ్ కంపెనీ

ఖోస్లా ఎలెక్ట్రికల్ పరికరాలకు

Kotakite CABLES

ఉచితము! ఉచితము!!

తెల్ల మచ్చలు

1000 మంది రోగులకు ఒక సీసామందు ఉచితంగా యివ్వబడును. తెలుగు... ఇంగ్లీషులో వ్రాయండి.

Shri Nath Chikitsalaya (G)
P.O. Lal Bigha (Gaya).

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా మా బనియనకు ఏజెంట్లు, స్టాకిస్టులు కావలెను. వివరాలకు తమిళంలో గానీ, ఇంగ్లీషులో గానీ వ్రాయండి.

రాయల్ నిట్టింగ్ కంపెనీ
(స్థాపితం 1954)
పి.బి.నెం. 6- తిరుపూరు (ద.రైల్వే)

ఆగ్నేయ రైల్వే

వాల్తేరు రైల్వే ఆస్పత్రికి 1—4—64 నుంచి 31—3—65 వరకు ఆస్పత్రి ఆహార దినుసులకు సప్లయి చెయ్యుటకు నిమిత్తం నిర్ణీత ఫారంలో సీలు టెండర్లు కోరబడుచున్నవి.

కంట్రాక్టర్లకు టెండర్లు వాల్తేరు, ఆగ్నేయ రైల్వే, డివిజనల్ మెడికల్ సూపరింటెండెంట్ (మెడికల్) ఆఫీసువద్ద ఇందుకుగాను ఏర్పాటు చేయబడిన సీలు బాక్సులో 24—2—64 ఉ. 11 గం.లకు [illegible] వేయవలెను. సదరు టెండర్లు [illegible] బహిరంగంగా తెరువబడును. [illegible] "Tender for Stores for Hospital Diets" అని మార్క్ చేసి టెండరు బాక్సులో వేయవలెను.

టెండరు షరతుల వివరములతో టెండరు ఫారములు ఒక్కొక్క కంట్రాక్టు సెట్టుకు రు. 2— చెల్లించి (వాపసు చేయబడదు) 3—1—64 నుంచి దిగువ సంతకందారు ఆఫీసునుంచి పొందవచ్చును. వాల్తేరు, ఆగ్నేయ రైల్వే స్టేషన్‌మాస్టరుకు డిపాజిట్టు రు.200లు నగదు చెల్లించి సదరు రసీదు ప్రతి టెండరుతో జతపరచి పంపవలెను. గెలుపొందని టెండరుదారులకు ధరావతు సొమ్ము వాపసు చేయబడును.

డివిజనల్ సూపరింటెండెంటు.
(మెడికల్) వాల్తేరు.
A-2

అమ్మకం నోటీసు

బెల్‌కొండ నుంచి బారింగీర్‌కు 26-9-63 తేది నం. 13 ఇన్‌వాయిస్ క్రింద బుక్ చేయబడిన నం. పి. ఆర్. 22569 వాగన్‌లోనికి ఎక్సెస్ తోడు 80 క్వింటాల్సు స్లేగ్‌స్టోన్ 900 ఉడుపుడులెవరీ తీసుకొనబడక 13—11—63 నుంచి బెల్‌కొండ రైల్వే స్టేషన్‌లో పడివున్నవి టిట్లాఘర్ రైల్వేస్టేషన్ వద్ద 16—2—64 ఉదయం 10 గం.లకు వేలమునకు పెట్టబడును.

వేలం షరతులు నిబంధనలు టిట్లాఘర్ స్టేషన్‌మాస్టరునుంచి తెలుసుకొనవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంటు,
(కమర్షియల్)
A-3

ఆగ్నేయ రైల్వే

Tender Notice No. NK/5/64

బెర్హంపూర్—ఖుర్దారోడ్డు జంటమార్గముల నిర్మాణ సందర్భంలో ఖుర్దారోడ్డువద్ద రైల్వే మార్కెటులో 17 షాపులు నిర్మించుటకు అనుభవంగల కంట్రాక్టరుల నుంచి నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

ధరావతు సొమ్ము రు. 750/—

టెండర్లు 18—2—64 మ. 3 గం.వరకు తీసుకొనబడి అదేరోజు మ. 3—30 గం.కు దిగువ సంతకందారు ఆఫీసులో తెరువబడును.

కంట్రాక్టు షరతులు వగైరాలతో టెండరు ఫారములు ఆఫీసు రోజులలో 17—2—64 వరకు రు. 5/— నగదు చెల్లించి (వాపసు చేయబడదు) దిగువ సంతకముదారు ఆఫీసునుంచి పొందవచ్చును. సదరు సొమ్ము ఈ రైల్వే చీఫ్ క్యాషియర్, గార్డెన్ రీచ్, కలకత్తా—43కుగాని, ఈ రైల్వే లోని ఏ స్టేషన్‌మాస్టరుకుగాని స్వయముగాగాని మనియార్డరుద్వారాగాని చెల్లించి పత్రము రసీదు డాక్యుమెంట్ల సప్లయికి ఈ ఆఫీసుకు పంపవలెను.

ఇంజనీర్_ఇన్-చీఫ్, వాల్తేరు.
A-1

శోభకృతునామ సంవత్సరం
మాఘ బహుళ విదియ
1964 జనవరి 30, గురువారం
బహుళ విదియ: రా. 1—40 గంటలవరకు
ఆశ్లేష: ఉ. 7—24 గం॥ వరకు
వర్జ్యం: సా. 6—56 ల 8—28 వరకు

ధ్యానావశ్యకత

రోజులో ఒక్క అరగంటసేపైనా ధ్యానం చేయవద్దా? వేరేదేమీ చేయలేకపోయినా, అందువల్ల ఏకాగ్రత అలవాటై కర్మక్షేత్రంలో బాహ్యప్రవృత్తి క్రమంగా తగ్గడానికి సహాయకారి అవుతుంది. చేతనలో గ్రహణశక్తి పెంపొంది, దాని ఫలితాలు, కర్మలో స్థైర్యం ద్యోతకం కాగలుగుతాయి.

—శ్రీ అరవింద.

ఆంధ్రప్రభ

1964 జనవరి 30, గురువారం

శ్రీ చాగ్లా నిర్ణయం

కేంద్ర విద్యామంత్రిత్వ శాఖచే లోగడ నియమించబడిన సుమారు 50 కమిటీలను ఒక్క కలంగీటుతో రద్దుచేసి కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా సెహబాస్ అనిపించుకున్నారు. ఈ చర్యమూలంగా ప్రభుత్వానికి లక్షలకొలది రూపాయలు ఖర్చు కలిసిరాగలదు.

విచారించి చూడగా కేంద్ర మంత్రిత్వ శాఖచే నియమితమైన కమిటీలు దాదాపు 120 వరకూ యిప్పుడు అమలులో ఉన్నటు తేలినదట. వీటి అన్నింటిలోను గల సభ్యుల సంఖ్య యించుమించు 2,000. ఇందులో ప్రభుత్వోద్యోగులకు గల స్థానాలు 700. ఒక్కొక్క శాఖలో కమిటీల తతంగం ఎంతగా విస్తరించుకొని ఉంటుందో దీనినిబట్టి ఊహించుకోవచ్చు.

కమిటీలవలన ప్రయోజనం ఉండదనికాదు. కొన్ని సందర్భాలలో కమిటీల నియామకం ఎంతో అవసరమే. కాని, చీటికి మాటికి ఒక కమిటీని నియమించడం మాత్రం అనుచితమే. కార్య నిశ్చయం వాయిదా వెయ్యడానికి, లేదా బుట్టదాఖలు చెయ్యడానికి సామాన్యంగా యివి ఉపయోగపడుతూ ఉంటాయి. ఇదికాదు ప్రభుత్వాన్ని నడపవలసిన పద్ధతి.

కనుకనే శ్రీ చాగ్లా తమ శాఖలోని కమిటీలో ఏది అవసరం, ఏవి అనవసరం అనేది విచారించి సుమారు 50 కమిటీలను రద్దుచేశారు. ఖర్చు కలిసిరావడమేగాక ఆయా కమిటీలు విచారించే పనులు చురుకుగా కొనసాగే అవకాశం కూడా యిందువలన ఏర్పడుతుంది. తగిన నిర్ణయాలు ప్రభుత్వమే ఆలస్యం చేయకుండా గైకొంటుంది.

దేశానికి ఇప్పుడు ముఖ్యంగా కావలసినది పనులు చురుకుగా కొనసాగడంకాని, మీనమేషాలు లెక్కపెట్టుతూ కూర్చోవడంకాదు. అయితే తొందరపాటు పనికి రాదనేది కూడా వాస్తవమే. అందువల్లనే ప్రత్యేక విచారణ జరగవలసిన కొన్ని ప్రత్యేక విషయాలలోతప్ప సామాన్య సందర్భాలలో సెంట్రల్ అడ్వైజరీ బోర్డు సలహాల ననుసరించి తగు నిర్ణయాలు వెంటనే గైకొనడానికి యిప్పుడు నిశ్చయించబడింది.

సాంకేతిక విషయాలలో తగిన సలహా లివ్వడానికి విజ్ఞాన విషయిక పరిశోధనలు శిక్షణ పరిశీలనచే నేషనల్ కౌన్సిల్ ఉన్నది. విద్యా విషయాలను ఎప్పటి కప్పుడు సమీక్ష చేసుకుంటూ అమలు జరపడానికి రాష్ట్రీ విద్యామంత్రుల మహాసభ ఉన్నది. ఇటి సందర్భంలో ప్రతి స్వల్ప విషయానికి కూడా కమిటీతో కాలయాపన చెయ్యడం అనవసరమే.

రాష్ట్రాల ఆమోదం కావలసి ఉన్న విషయాలలో రాష్ట్ర ముఖ్యమంత్రులతోనూ, విద్యామంత్రులతోనూ స్వయంగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ, అవసరాన్నిబట్టి తరుచుగా వారిని కలుసుకుంటూ, నిర్ణయాలు నిరాలస్యంగా గైకొనడానికి శ్రీ చాగ్లా నిశ్చయించారు. నిర్ణయాలు త్వరగా అమలుజరగడానికి కూడా ఇదే ఉత్తమోపాయం.

కమిటీల తతంగం పెరిగిపోయినందువల్ల ఈ కమిటీలకు కావలసిన విషయ సేకరణ కోసమైతేనేమి, వాటి సమావేశాలకు ఏర్పాట్లు వగైరాలు చేయడం కోసమైతేనేమి ప్రభుత్వశాఖలలోని ఉద్యోగులకు బోలెడు పని తగులుతూ ఉన్నది. కమిటీల పని తగితే, ఉద్యోగులు యితర బాధ్యతలు శ్రద్ధగా చూచుకోగలుగుతారు.

అవసరమైన కమిటీలను మాత్రమే ఉంచి తక్కినవాటిని రద్దుచేసూ, విద్యాశాఖకు సంబంధించిన నిర్ణయాలను త్వరితపరచడానికి శ్రీ చాగ్లా గైకొన్న ఈ చర్య యితర మంత్రిత్వ శాఖలకు కూడా అనుసరణీయమే. అలసత్వం ఎంతమాత్రం తగదు. ప్రణాళికలు త్వరితగతిని అమలు జరగవలసిన తరుణమిది. వృధా కాలక్షేపాలు దేశంపట్ల మహాపచారా లనడానికి సందేహంలేదు.

సైప్రస్‌లో అట్లాంటిక్ కూటమి జోక్యం

బ్రిటిష్ ప్రతిపాదనకు సైప్రస్ ప్రతినిధుల ఆక్షేపణ

వాషింగ్టన్, జనవరి 28—సైప్రస్‌లో శాంతి సంరక్షణ కార్యక్రమాన్ని బ్రిటన్ ఒక్కటే నిర్వహించకుండా, అట్లాంటిక్‌కూటమి దేశాలన్నీ కలిసి నిర్వహించాలని బ్రిటన్ చేసిన ప్రతిపాదనను అమెరికా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు, నిన్న ఇక్కడ ఉద్యోగులు చెప్పారు.

అయితే సైప్రస్ రాజ్యాంగ సంప్రదింపులకై ఇక్కడికి వచ్చి ఉన్న గ్రీకు—సైప్రస్ ప్రతినిధివర్గంవారు నిన్న ఈ ప్రతిపాదనను తీవ్రంగా ఖండిస్తూ సైప్రస్ దీనికి అంగీకరించదని అన్నారు.

రాష్ట్రపతితో కామరాజ్ సమావేశం

ఢిల్లీ, జనవరి 28— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్ నిన్న రాష్ట్రపతి డా: రాధాకృష్ణన్‌ను కలుసుకొన్నారు.

మార్చినెలలో శ్రీ కామరాజు దేశ మంతటా పర్యటించనున్నారు. తన తమిళ ప్రసంగాలు సరిగ్గా హిందీలోకి అనువదించటానికి వెంట ఒక దుబాసీని కూడా ఉంచుకొంటారట.

గురువారంనాడు ప్రెస్ అసోసియేషన్‌వారు శ్రీ కామరాజుకు విందు ఏర్పరుస్తున్నారు.

కేంద్ర బడ్జెట్టులో ముఖ్యమైన మార్పులు

మధ్యతరగతివారిపై భారం తొలగించాలని శ్రీ కృష్ణమాచారి సంకల్పం

ఢిల్లీ, జనవరి 29—

ప్రత్యక్ష, పరోక్షపన్నుల విధానంలో ముఖ్యమైన మార్పులను ఆర్థిక మంత్రి శ్రీ టి. టి కృష్ణమాచారి 1964-65 బడ్జెట్ సమావేశంలో ప్రతిపాదించగలరని తెలుస్తున్నది.

తిరిగి ఆర్థిక మంత్రి అయిన తర్వాత శ్రీ కృష్ణమాచారి ఇదే తొలిసారి బడ్జెట్ ప్రతిపాదించడం. ఉత్పత్తి కార్యక్రమాలకు వినియోగించే పెట్టుబడిపై అధికంగా పన్నులువేసే ఏర్పాటు జరుగుతున్నది.

1957 లో శ్రీ కృష్ణమాచారి సంపదపై, ఖర్చుపై, బహుమతులపై పన్నులు విధించాలని ప్రతిపాదించారు. కాని ఈమధ్యకాలంలో ఆ ప్రతిపాదనలు పూర్తిగా నీరిపోయాయి. డబ్బు నిల్వలను సత్కార్యాలకు వినియోగించాలని అప్పుడు శ్రీ కృష్ణమాచారి ఆశయం. నేడు ఆర్థికాభివృద్ధి దృష్ట్యా వారు అలాంటి ప్రతిపాదనలనే చేయగలరని తెలుస్తున్నది.

భువనేశ్వర్ తీర్మానాల దృష్ట్యా నగరాలలో పెద్ద ఆస్తులు, ఆదాయాలు కలవారిపై ఎక్కువ పన్నులు పడవచ్చు. నగరాలలో ఆదాయాల విభేదం కొంతవరకు తగ్గిపోవచ్చు. క్రమేపీ ఆదాయాభివృద్ధి కావడమే ఆశయం. ప్రత్యక్ష పన్నులద్వారా మధ్యతరగతి ఆదాయాల వారికి అధిక భారం వుండదు. పైగా వారికి కొంత అనుకూలత ఏర్పడుతుంది. ఆదాయపు పన్ను చెల్లించేవారికే నిర్బంధ పొదుపు ఉద్యమం నేడు అనువర్తిస్తున్నది. దానిని పూర్తిగా తొలగించకపోయినా మరికొన్ని మార్పులు జరిగే అవకాశం వున్నది. ఆర్థికమంత్రి ప్రవేశపెట్టబోయే సామాజిక భద్రత చర్యలవల్ల మధ్య తరగతివారికి కొంత లాభం కలుగుతుంది.

అధికలాభాల పన్నులను తొలగించడం మాత్రం జరగదు. ఒకవేళ జరిగితే అలాటివే మరికొన్ని పన్నులు విధించడం జరుగుతుంది.

రాజకీయంగా చూచినా, ఇది అవసరమేనని పిస్తుంది. అధిక లాభాల పన్నును అలాగే కొనసాగించినా, తక్కువ ఆదాయంగల పెద్ద సంస్థలపై భారం కొంత తగ్గించడం జరుగుతుంది.

పరోక్ష పన్నులు సడలించడంవల్ల పేదవారి కష్టాలు తొలగించడమేకాక, పారిశ్రామికంగా ఉన్న చిక్కులను, ఆటంకాలను తొలగించడం జరుగుతుంది. ఉదాహరణకు చిన్న చిన్న పరిశ్రమలపై పన్నులు పూర్తిగా తొలగించడం జరుగుతుంది. ఇప్పుడు ముడి పదార్థాలపై, తయారైన వస్తువులపై అధికంగా పన్నులు విధించడం జరుగుతున్నది.

దేశంలో గణనకు రాని డబ్బు ఎంతో వున్నది. దానిని బయటకుతీసే ప్రయత్నం కూడా జరుగుతుంది. అదే దేశ ఆర్థిక ప్రగతికి అడ్డుగా వుంటున్నది. ఈ ఏడు ఆదాయం తగ్గింది. బడ్జెట్ అంచనాలు నూరుకోట్లు రూపాయలు పెరిగాయి. కనుక కొన్ని పన్నులు విధించి, ఆదాయం అభివృద్ధిచేయక తప్పదు.

ప్రజలపై అధికంగా పన్నులు విధించరాదన్నది ఒక సిద్ధాంతం. 1963—64 సంవత్సరం అంచనా రు.1700 కోట్లు. వచ్చే ఏడాదికి మరో రూ. 200 కోట్లు పెరగాలి. కనుక ఆర్థిక మంత్రి ఏదోవిధంగా పన్నులు విధించారు. ఆదాయం పెంచడం జరుగుతుంది. వచ్చే ఏడాది రక్షణ వ్యయం తగ్గడానికి లేదు. 1963—64 కు కేటాయించిన రూ. 860 కోట్లు పూర్తిగా వినియోగం కాలేదు. అయినా బడ్జెట్‌లో అంచనా తగ్గదు. ఉత్తర సరిహద్దులలో చైనా బెదిరింపులు సమసిపోలేదు గనుక, రక్షణబలాన్ని పెంచుకోక తప్పదు. కనుక 1964—65 లో రక్షణకు సంబంధించిన ఖర్చు తగ్గడానికి వీలులేదు.

కెనడా మైసూరు ఆహార సంస్థ పథకం

ఉపాధ్యక్షుడుగా కెనడా ప్రధాని శ్రీ పియర్సన్

అట్టావా, జనవరి 28— ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ప్రారంభించిన క్షుద్బాధా నివారణ పథకానికి కెనడా చేసే సహాయంలో ముఖ్యమైనదిగా ఉన్న కెనడా మైసూరు పథకానికి ఉపాధ్యక్షుడుగా ఉండడానికి కెనడా ప్రధాని శ్రీ లెస్టర్ పియర్సన్ అంగీకరించారని నిన్న ఇక్కడ ప్రకటించారు.

ప్రతిపక్ష నాయకుడు, మాజీ ప్రధాని శ్రీ జాన్ డీఫెన్ బెకర్, కెనడాలోని ఇంకా మూడు ముఖ్య రాజకీయ పక్షాల నాయకులు శ్రీయుతులు ఆర్. థంప్సన్, టి. సి. డగ్లస్, రియల్ కోవెట్టే కూడా ఈ పథకానికి ఉపాధ్యక్షులుగా ఉండడానికి అంగీకరించారు.

ఆగ్నేయాసియాలో క్షుద్బాధా నివారణకై ఈ పథకం క్రింద మైసూరులో ఒక శిక్షణ కేంద్రాన్ని స్థాపించడం జరుగుతుంది. ఈ కేంద్రంలో ఆగ్నేయాసియా దేశాల విద్యార్థులకు ఆహారాన్ని పొదుపు చేయడం, సక్రమంగా పంచిపెట్టడంలో ఆచరణ యోగ్యమైన విధానాలను బోధించడం జరుగుతుంది. ఈ కేంద్రాన్ని మైసూర్ ఆహార విజ్ఞాన పరిశోధనాల సంస్థకు ప్రక్కనే స్థాపిస్తారు.

మూడవ క్రికెట్ టెస్టు: తొలి ఇన్నింగ్సులో టీ వేళకు ఇండియా 8 వికెట్లకు 170

కలకత్తా, జనవరి 29—ఇండియా—ఇంగ్లాండుల మధ్య నేడిక్కడ ప్రారంభమైన మూడవ టెస్టు క్రికెట్ మాచిలో టీవేళకు భారతజట్టు మొదటి ఇన్నింగ్సులో 8 వికెట్లు నష్టానికి 170 పరుగులు చేసింది.

కాంగ్రెసులో శ్రీ చీకటి పరశురామనాయుడుచేరిక

క్రియాశీలక సభ్యుడుగా ప్రవేశం

హైదరాబాదు, జనవరి 29—పూర్వపు స్వతంత్రపార్టీ సభ్యుడు, శాసన మండలి అధ్యక్షుడు అయిన శ్రీ చీకటి పరశురామనాయుడు కాంగ్రెసు సంఘ క్రియాశీలక సభ్యుడుగాచేరారు. శ్రీ నాయుడు స్వతంత్రపార్టీకి రాజీనామా యిచ్చి, కాంగ్రెసు సభ్యత్వానికి దరఖాస్తు చేసుకొన్నారు. వారు రిపబ్లిక్ దినోత్సవంనాడు కాంగ్రెసులో చేరారు.

జాతీయ భవనంపై ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనలను పురస్కరించుకొని చైనా, పాకిస్తాన్ అకృత్యాలను అరికట్టడానికి కాంగ్రెసు తోనే ఐకమత్యంతో పని చేయటం అవసరమని తాను భావిస్తున్నట్లు శ్రీ నాయుడు తెలియజేశారు. ఈ పరిస్థితుల దృష్ట్యా స్వల్ప విభేదాలను విడనాడి కాంగ్రెసు సంస్థ శ్రేయస్సుకు కృషి చేయాలని వారన్నారు.

శాస్త్ర పరిశోధనకు ఆర్థిక సహాయం

ఢిల్లీ, జనవరి 28—శాస్త్ర పరిశోధన విద్యార్థులు పరికరాలు, రసాయనాలు, గ్రంథాలు మొదలైనవి కొనుక్కోవడానికి యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ తలకు రూ. 5 వేల వరకు మంజూరు చేయ నిశ్చయించింది. విద్యాలయాల పరిశోధనా గారాలలో లభించిన వస్తువులు, గ్రంథాలు పరిశోధనా విద్యార్థులు కొనుక్కోవచ్చు. దీనివల్ల విశ్వవిద్యాలయాలలో కళాశాలల అధ్యాపకులు పరిశోధనలు చేసుకొనడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది.

తారాపూర్ అణుశక్తి కేంద్ర నిర్మాణ వ్యయం అత్యధికం: అమెరికా పార్లమెంటరీ సంఘం భావం

వాషింగ్టన్, జనవరి 28—

అమెరికాలో న్యూజెర్సీ వద్ద స్థాపించనున్న అణుశక్తి కేంద్రానికి అమెరికా సహాయంతో భారతదేశంలో తారాపూర్‌వద్ద నిర్మించిన అణుశక్తి కేంద్రానికి నిర్మాణవ్యయం విషయంలో దాదాపు రెండున్నర రెట్లు వ్యత్యాసం కనిపిస్తూ ఉండడం తనకు చాలా "విచారాన్ని" కలిగిస్తున్నదని అమెరికా పార్లమెంటరీ సంయుక్త అణుశక్తి వ్యవహారాల సంఘం అధ్యక్షుడు సెనెటర్ చెట్ హోలీఫీల్డ్ చెప్పారు.

నిన్న పార్లమెంటరీ సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ చెట్‌హోలీఫీల్డ్, ఈ వ్యత్యాసం "ఆశ్చర్యాన్ని" కలిగించడమేగాక ఉత్సుకతను రేకెత్తిస్తున్నదని చెబుతూ, తమ బృందం, ఈ విషయమై జాగ్రత్తగా పరిశీలిస్తుందని ప్రకటించారు.

అమెరికాలో న్యూజెర్సీ రాష్ట్రంలోని ఆయిస్టర్ క్రీక్ వద్ద కిలోవాట్ ఒకటికి 132 డాలర్ల ఖర్చుతో ఒక అణుశక్తి కేంద్రాన్ని స్థాపించడానికి జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఒక కంట్రాక్టును పొందినట్లు తనకు తెలిసిందని, అదే కంపెనీ భారతదేశంలో అమెరికా ఆర్థిక సహాయంతో తారాపూర్‌వద్ద నాలుగు లక్షల కిలోవాట్ల అణుశక్తి కేంద్రాన్ని నిర్మించడానికి కిలోవాట్ ఒకటికి 302 డాలర్లు తీసుకొన్నదని, ఈ వ్యత్యాసం చాల ఆశ్చర్యకరంగా ఉన్నదని శ్రీ హోలీఫీల్డ్ చెప్పారు.

తారాపూర్ అణుశక్తి కేంద్రం నిర్మాణ వ్యయానికి గాను అమెరికా దాదాపు 850 లక్షల డాలర్లు, భారత దేశం దాదాపు 350 లక్షల డాలర్లు భరించడం జరిగింది. అంటే మొత్తం దాదాపు 12 కోట్ల డాలర్లు చెల్లించడం జరిగింది.

న్యూజెర్సీలో నిర్మించే ధరల ప్రకారమైతే తారాపూర్ కేంద్రాన్ని మొత్తం 528 లక్షల డాలర్లకే నిర్మించవలసి ఉండేది.

ఫిబ్రవరి 10 న అధిష్ఠాన వర్గ సమావేశం

పార్లమెంటరీబోర్డు పునర్వ్యవస్థీకరించే ప్రయత్నం

ఢిల్లీ, జనవరి 29—ఫిబ్రవరి 10 న ప్రధాని శ్రీ నెహ్రూ నివాస గృహంలో కేంద్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశం జరుగుతుందని అధికారరీత్యా ప్రకటించటం జరిగింది. ఈ సమావేశంలో మూడు ప్రధాన అంశాలపైన చర్చలు జరుగగలవు. భువనేశ్వర్ సమావేశాలలో తీర్మానించిన ప్రజాస్వామ్య సామ్యవాద సిద్ధాంతాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించేటట్లు చూచే 8 మంది సభ్యులుగల పార్లమెంటరీ బోర్డును పునర్వ్యవస్థీకరించనున్నారు.

ముగ్గురు సభ్యులతో కొత్తగా క్రమశిక్షణ కార్యాచరణ సంఘాన్ని నియమించనున్నారు.

రాబోవు కాంగ్రెసు ఎన్నికల్లో ప్రాథమిక సభ్యులు పాల్గొనకుండా వుండాలన్న ప్రతిపాదనలపై రాష్ట్ర కాంగ్రెసు సంఘాలు పంపే నివేదికలను పరిశీలించేందుకు ప్రత్యేక ఉపసంఘాలను ఏర్పాటుచేస్తారు.

ఇందుకు పార్టీ నియమావళిని మార్చవలసి వుంది. లేకపోతే పాత పద్ధతులనే బ్లాకులవరకూ మాత్రం పరిమితం చేయాలి.

నూతన పార్లమెంటు బోర్డులో ప్రస్తుతం సభ్యులుగావున్న ఈ క్రిందివారిలో చాలమంది తిరిగి నియుక్తులు కావచ్చని తెలుస్తున్నది. శ్రీయుతులు కె. కామరాజు, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ మురార్జీ దేశాయ్, శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ జగజీవన్‌రాం, శ్రీ డి. సంజీవయ్య, శ్రీ హఫీజు మహమ్మద్ ఇబ్రహీం.

ఒకవేళ శ్రీ హఫీజు మహమ్మద్ ఇబ్రహీం, గవర్నరుగా నియుక్తులయ్యే సూచనలు వుండటంవల్ల వారిస్థానే శ్రీ సాదిక్ అలీ నియుక్తులు కావచ్చని తెలుస్తున్నది.

కాశ్మీర్ విషయంలో సమితి లోగడ తీర్మానాలు భారతదేశం అంగీకరించదు

ఢిల్లీ, జనవరి 29—

కాశ్మీర్ లో ప్రజాభిప్రాయ సేకరణకై లోగడ సమితిచేసిన తీర్మానాన్ని ఆచరణలో పెట్టడం భారతదేశం ఆమోదించదు. భద్రతామండలి చర్చలో శ్రీ భుట్టో వాదానికి సమాధానంగా భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ చాగ్లా ఈ విషయాన్ని స్పష్టం చేయగలరని తెలుస్తున్నది. కాశ్మీర్ సమస్యను పునఃపరిశీలించవలసిన అవసరం కలుగలేదని భారతదేశం నిశ్చితాభిప్రాయం.

పాకిస్తాన్—భారతదేశాల స్నేహిత దృష్ట్యా కాశ్మీర్ విషయంలో రాజీకుల పరిష్కారం కావాలని భారతదేశం భావిస్తున్నది. అందుకు పాకిస్తాన్‌తో సహకరించడానికి సిద్ధంగా వున్నదని శ్రీ చాగ్లా స్పష్టం చేస్తారు. పాకిస్తాన్ ఎంత ఉద్రేకపూరితంగా ప్రవర్తించినా, భారతదేశం సత్సంబంధాలనే వాంఛిస్తున్నది.

ఈమధ్య మంత్రివర్గ స్థాయిలో జరిగిన చర్చలు విఫలం కావడానికి పాకిస్తాన్ మొండివాదమే కారణం.

పాకిస్తాన్ పత్రికలద్వారా ప్రభుత్వం చేసిన రెండు సూచనలను భారతదేశం వ్యతిరేకిస్తుంది. హజరత్‌బాల్ మసీదులో పవిత్రావశేష చౌర్యంపై సమితి ఏ పరిశీలన జరపదలచినా భారతదేశం వ్యతిరేకిస్తుంది. అది ఆధారంగా పాకిస్తాన్ రాజకీయపు ఎత్తులు వేస్తున్నది. కాని, కాశ్మీర్ ప్రజలలో దానివల్లనే విశ్వాసం పెంపొందింది.

భారతదేశంలోని పాకిస్తాన్ ప్రజలను తిరిగి పాకిస్తాన్ పంపాలని సమితికి సూచించనున్నది. అది కూడా భారత ప్రభుత్వం ఆమోదించదు. మన రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో అన్ని వర్గాలవారికి రక్షణ, హక్కు ఉన్నాయి. అయితే అక్రమంగా భారతదేశంలో ప్రవేశించినవారిపై చర్య తీసుకునే హక్కు ప్రభుత్వాని కున్నది. పైగా ఈ విషయాన్ని మంత్రివర్గ స్థాయిలో చర్చించి పరిష్కరించుకోడానికి భారతదేశం సిద్ధంగా వున్నది.

శ్రీ చాగ్లా, ప్రధాని నెహ్రూ, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని నిన్న కలుసుకుని సంప్రదింపులు జరిపారు. శ్రీ చాగ్లా ఈ రోజు బొంబాయినుండి బయలుదేరి న్యూయార్క్ వెడుతున్నారు.

కెన్నెడీ హత్యానేరం

విచారణలో మొదటిసాక్షిగా శ్రీమతి అస్వాల్డ్

డల్లాస్, టెక్సాస్, జనవరి 28—అమెరికా అధ్యక్షుడు కీ.శే. కెన్నెడీపై తన భర్త దారుణమైన కాల్పులు జరిపినట్లు తనకు నిశ్చయం కుదిరిందని శ్రీమతి మెరీనా ఆస్వాల్డ్ నిన్న రాత్రి ఇక్కడ చెప్పారు.

కెన్నెడీ హత్యానేరంపై ఇక పక్షంరోజులలో అధికారుల విచారణ ప్రారంభంకాగానే శ్రీమతి ఆస్వాల్డ్ (22 ఏళ్ల) మొదటి సాక్షిగా ఉంటారు.

నిన్న రాత్రి ఇక్కడ ఒక టెలివిజన్‌గోష్ఠిలో పాల్గొని ప్రసంగిస్తూ శ్రీమతి అస్వాల్డ్ తనకు, తన ఇద్దరు కుమార్తెలకు 10 వేల డాలర్లు విరాళంగా ఇచ్చిన అమెరికా ప్రజల "విశాల హృదయాలకు" తన కృతజ్ఞతను ప్రకటించి, ఇంగ్లీషు నేర్చుకోగానే తాను అమెరికా పౌరసత్వం స్వీకరించదలచినట్లు చెప్పారు. (అమెరికా పౌరసత్వం పొందడానికి కావలసిన యోగ్యతలలో ఇంగ్లీషు మాట్లాడగలిగి ఉండడం కూడా ఒకటి).

అధ్యక్షుడు కెన్నెడీని తన భర్త చంపినట్లు విశ్వసించడం తనకు ఇష్టంలేదని, అయితే (తన భర్త) శ్రీ కెన్నెడీని కాల్చినట్లు చాలా విషయాలు తనకు తెలియజేస్తున్నాయని శ్రీమతి ఆస్వాల్డ్ చెప్పారు.

అధ్యక్షుడు కెన్నెడీ హత్యానేరం, ఆటు పిమ్మట నిందితుడు లీ అస్వాల్డ్ హత్యలను గురించి విచారిస్తున్న అమెరికా అధ్యక్ష నిర్మిత సంఘం అధ్యక్షుడు ముఖ్య న్యాయమూర్తి శ్రీ ఎర్ల్ వారెన్ ప్రసంగిస్తూ మొదటి సాక్షిగా శ్రీమతి అస్వాల్డ్ వాఙ్మూలాన్ని తీసుకోవడం జరుగుతుంటుందని అన్నారు.

సంజీవరెడ్డి సంసిద్ధత

(1 వ పేజీ తరువాయి)

సిరి, విజయమేకూడా నాకు తెలుసు.

[illegible] చాల ఉన్నతమైన నైతిక సంప్రదాయాలను పాటిస్తున్నట్లుగా గర్వంగా చెప్పగలను. ఈ సంప్రదాయాలను [illegible] తీర్మానాలకు, నిర్ణయాలకు త్యాగం చేయను.

సుప్రీంకోర్టు తీర్పురీత్యా జాతీయ రవాణా కార్యక్రమాలను సంబంధించినంతవరకూ రాష్ట్ర రవాణా మండలి అందించిన నిర్ణయాలు చేస్తుంది. జాతీయం చేసిన బస్సులను తిరిగి ఏవిధంగా రద్దు చేయాలి? [illegible] నిర్ణయాలు చేస్తుంది. ఇందుకుగాదుగా పై మార్గాలన్నింటిలోనూ ప్రభుత్వోద్యోగసంస్థలు తిరిగి బస్సులను ప్రవేశపెట్టే విషయం కూడా ఆలోచించవలసి ఉంది. ఈ సమస్యలన్నింటిపైన త్వరలోనే రాష్ట్ర రవాణా మండలి అంతిమ నిర్ణయాలు చేయగలదని ఆశిస్తున్నాను.

మన రాష్ట్ర పాలనకు సంబంధించినంతవరకూ అన్ని పరిస్థితులు చాల కుదుటపడినవని సగర్వంగా చెప్పగలుగుతున్నాను. [illegible] స్వల్ప విభేదాలు ఉన్నప్పటికీ, అవంత ప్రధానమైనవి [illegible] పూర్తిగా నివారించటం [illegible] రాష్ట్రపాలన [illegible] తోడుగా [illegible] సన్నిహిత సంబంధం [illegible]. నేను ముఖ్యమంత్రి పదవిని స్వీకరించి రెండేండ్లు అయినా, ఇంత స్వల్పకాలంలో సంతృప్తికరంగా అన్ని పరిస్థితులు కుదుటపరచగలిగినందుకు గర్విస్తున్నాను.

నా నిర్ణయం భారతదేశానికే ఆదర్శప్రాయం కాగలదు. పదవికి రాజీనామా చేయాలని దమేఏమినా నా ప్రథమ నిర్ణయం. ఇదే నా వ్యక్తిగత నిర్ణయం కూడా.

ఈ విషయమై కొందరు వ్యక్తులు క్రమశిక్షణ లేకుండా తొందరపడుతుండడానికి విచారిస్తున్నాను. వీరందరూ పైకి చాలా పెద్దగా అగపించినా, చాల స్వల్ప విషయాలను గురించి మాట్లాడుతూ ఉన్నారు.

ముఖ్యమంత్రి రాజీనామా యివ్వాలని నిన్న శ్రీ తెన్నేటి విశ్వనాథం, తదితరులు చేసిన సమష్టి ప్రకటనను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి పై మాటలు అన్నారు.

జమ్మూలో శాసనసభ్యుల అరెస్టు

జమ్మూ, జనవరి 29— మొన్న శుక్రవారం జరిగిన అల్లర్లలో పోలీసులు మొత్తం నూరు మందిని అరెస్టు చేశారు. కొందరు జాతీయ సంఘం కార్యకర్తలు, శాసన సభ్యులు కూడా అరెస్టయినారు. జాతీయ సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎం. సాదిక్ నిన్న ఢిల్లీనుండి శ్రీ నందా సలహాపై శ్రీనగర్ వెళ్లారు. శాంతి భద్రతలు నెలకొల్పడానికి వీరు కేంద్ర ప్రభుత్వ అధికారులకు సహాయం చేస్తారు. బక్షీ గులాం మహమ్మద్ నిన్న శ్రీనగర్ ప్రయాణం వాయిదా వేసుకున్నారు. కార్యదర్శి రషీద్ కూడా యిక్కడే వున్నారు.

ఢిల్లీలో లార్డ్ మౌంట్‌బాటెన్ కార్యక్రమం

ఢిల్లీ, జనవరి 29—నిన్న లార్డ్ మౌంట్‌బాటన్ ప్రధాని శ్రీ నెహ్రూతో అరగంటకాలం సమాలోచనలు జరిపారు. ఆ తర్వాత వారు చండీఘర్‌కు విహారం వెళ్లారు. చండీఘర్‌లో వారికి పౌరసన్మానం జరిగింది. తిరిగి సాయంకాలానికి ఢిల్లీ చేరుకున్నారు. రాత్రి వారి గౌరవార్థం బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్ గోర్ బూత్ ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు.

మార్కెట్ ధరలు

మద్రాసు

మద్రాసు, జనవరి 29—

వెండి 1 కిలో గాము	రు. 269—00
బంగారం 10 గ్రాములు	రు. 2—72
వేరుసెనగ పెద్ది 80 కిలోగ్రాముల బస్తా	
[illegible]	రు. 75—00
[illegible] ఒక క్వింటాల్	
[illegible]	రు. 181—00
1964 జనవరి వాయిదా	రు. —
ఆముదం బజారురేటు తిరుపత్తూర్ సరకు లకు మద్రాసువద్ద క్వింటాల్ చిల్లర ధర	
	రు. 140—00
సేలం కవలము, హంసమార్కు	
16.5 కిలోగ్రాములడబ్బా	1 కి 25—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06
కిలోగ్రాముల డబ్బా పన్నులతోసహా	
ఎస్. ఎస్	రు. 50—50
రాజా ఆంధ్	రు. 49—00
సెనగపట్టు 72 కిలోగ్రాముల బస్తా	
ఎక్స్‌పెల్లర్ రకం	రు. 28—25

బొంబాయిమార్కెట్

బొంబాయి, జనవరి 29—

వెండి రెడీ ఒక కిలోగ్రాము	రు. 267—00
ఆముదాలు మార్చి	172—87
జూన్	173—87
వేరుసెనగఎక్స్‌పెల్లర్‌కిటో ఏప్రిల్	384—00
వేరుసెనగ జనవరి	—
ఏప్రిల్ ఎయుడా	236—50
వేరుశనగ నూనె రెడీ	19—00
వేరుసెనగ రెడీ	47—50
అవిశగింజలు మార్చి	37—56
జూన్	38—81
అవిశగింజలు రెడీ	37—62
అవిసె నూనె రెడీ	15—25
ఆముదాలు రెడీ	34—00
జర్కిల్లీ పత్తి మార్చి	759—00
మే	747—50

న్యూయార్క్ ప్రత్తి ధర

(మార్చి)

న్యూయార్క్, జనవరి 28—

నేటి ప్రారంభ ధర	34—15
నేటి ముగింపు ధర	34—19

జెనీవా నిరాయుధీకరణ సభలకు రష్యా నవసూత్ర ప్రణాళిక

మాస్కో, జనవరి 29—

అన్ని దేశాలకోను బాంబులను వేసే విమానాలనుకూడా విచ్ఛిన్నం చేయాలని కోరుతూ జెనీవా నిరాయుధీకరణ మహాసభలకు రష్యా తొమ్మిది సూత్రాలు కల ఒక ప్రణాళికను అందజేసిందని సోవియట్ వార్తా సంస్థ 'టాస్' ప్రకటించింది.

ఇటువంటి షరతులను పూర్వం అమెరికా రష్యాకు సూచిస్తూ వచ్చినా, ప్రథమంగా రష్యా కూడా ఈ పర్యాయం బాంబులువేసే విమానాలను విచ్ఛిన్నం చేయడానికి తమ సమ్మతి తెలియజేసింది.

రష్యా నవసూత్ర ప్రణాళికలో బాంబులు వేసే విమానాలు విచ్ఛిన్నానికి సంబంధించిన షరతు చాల బాగున్నదని బ్రిటన్ ప్రతినిధి శ్రీ పీటర్ థామస్ జెనీవా మహాసభలో అన్నారు.

ఈ విమానాలను విచ్ఛిన్నం చేయడం చాల ప్రయోజనకరమని, ఈవిధంగా మారణాయుధాలను నాశనం చేయంవల్ల ప్రపంచ దేశాల మధ్య మానసిక సంతృప్తి కలుగజేయవచ్చని స్వీడన్ ప్రతినిధి శ్రీమతి ఆల్వా మైర్డల్ అన్నారు.

ఈవిధంగా బాంబులు వేసే విమానాలను అన్నిదేశాలవారు విచ్ఛిన్నంచేస్తే ప్రపంచంలో యుద్ధభయం తగ్గడమేకాకుండా, అన్నిదేశాల ప్రజలకు భద్రత చేకూరగలదని రష్యా తమ ప్రతిపాదనలలో పేర్కొన్నది.

రష్యా ప్రతిపాదనలలో అన్ని దేశాలకు సంబంధించిన అన్నిరకాల యుద్ధ విమానాలను చేర్చాలని సోవియట్ ప్రతినిధి శ్రీ జారాప్కిన్ తెలియజేశారు. రష్యా ప్రతిపాదనలన్నింటిలోనూ పశ్చిమ దేశాల అభిప్రాయాలను కూడా హెచ్చుగా పొందుపరిచి వున్నందున అందరికీ ఆమోదయోగ్యం కాగలవని తాను ఆశిస్తున్నట్లు వారన్నారు.

ఉథాంట్ ఇండియా ప్రయాణం

వచ్చే ఏప్రిల్ నెలలో సంభవం

మిత్రరాజ్యసమితి కార్యాలయం, జనవరి28— మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ వచ్చే ఏప్రిల్ నెలలో ఇండియాకు రాగలరని తెలుస్తున్నది.

ఆజాద్ స్మారక ఉత్సవాల సందర్భంగా ఉపన్యాసాలివ్వడానికి భారత ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఉథాంట్ ఇక్కడకు వస్తారు.

ఆయన ఏప్రిల్‌లో పాకిస్తాన్, నేపాల్, ఆఫ్ఘనిస్తాన్‌లకు కూడా వెళ్లగలరని తెలుస్తున్నది.

సూడాన్‌లో చౌ ఎన్-లైకి స్వాగతం

భారత అమెరికాదేశాల రాయబారుల వైముఖ్యం

ఖార్టూం, జనవరి 28—సూడాన్‌లో మూడు రోజులు పర్యటించే నిమిత్తం చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్—లై గినియా నుండి నిన్న ఇక్కడికి వచ్చినప్పుడు, వారికి స్వాగతమిచ్చే నిమిత్తం విమానాశ్రయానికి రాని ప్రముఖ దేశాల దౌత్యోద్యోగులలో అమెరికా భారతదేశాల దౌత్యోద్యోగులు కూడా ఉన్నారు.

విమానాశ్రయంలో ఫ్రెంచి రాయబారి శ్రీ పెర్రీ రోయెరీతో శ్రీ చౌ ఎన్—లై కులాసాగా మాట్లాడారు. రెండుగంటల తర్వాత రిపబ్లిక్ భవనంలో ఏర్పాటుచేసిన విందుకు కూడా ఫ్రెంచి రాయబారి హాజరయ్యాడు.

కొత్తగూడెం గనిప్రమాదంలో ముగ్గురి మరణం

కొత్తగూడెం, జనవరి 29—కొత్తగూడెం లోని [illegible] గని నెం. 8 పైకప్పు కూలి నిన్న ముగ్గురు మరణించారు. 4 గురికి గాయాలు తగిలినవి. సింగరేణి గనుల్లో [illegible] గని నెం. 8 ఒక విభాగంగా వున్నది.

ఆదోనిలో ఆంధ్రా బ్యాంకు

ఆదోని, జనవరి 29— ఇక్కడ ఆంధ్ర బ్యాంకు శాఖా కార్యాలయానికి, వ్యవసాయ మంత్రి శ్రీ వి. [illegible] మొన్న ప్రారంభోత్సవం చేశారు. (సు. వి.)

అమెరికా అధ్యక్షపదవికి ఒక స్త్రీ అభ్యర్థిత్వం

వాషింగ్టన్, జనవరి 28— ఈ సంవత్సరంలో జరుగనున్న అమెరికా అధ్యక్షుడు ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వానికి తాను కూడా పోటీ చేయనున్నానని సెనేటర్ శ్రీమతి మార్గరెట్ చేస్‌స్మిత్ ప్రకటించారు.

66 సంవత్సరాల వయసుగల ఈమె నిన్న జాతీయ మహిళా ప్రచురణల క్లబ్బు సమావేశంలో ప్రసంగిస్తూ ఈ ప్రకటన చేశారు.

కేంద్ర విద్యాశాఖలో 50 సంఘాల రద్దు

సామర్థ్యాభివృద్ధికోసం మంత్రి శ్రీ చాగ్లా నిర్ణయం

ఢిల్లీ, జనవరి 28— గత కొన్ని ఏండ్లలో తనశాఖ నెలకొల్పిన దాదాపు 50 సంఘాలను, మండలాలను పొదుపు-సామర్థ్యం చర్యగా కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా రద్దుచేసినట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వం అనుకుంటూ నేరుగా నిర్ణయాలు తీసుకోకలిగిన విషయాలు సంఘాలకు నివేదించరాదనే సూత్రం ప్రకారం శ్రీ చాగ్లా వ్యవహరించినట్లు తెలుస్తున్నది. ఈ సంఘాల్లో వాటి పనిని పూర్తిచేసేందుకు చాలాకాలం తీసుకుంటాయి.

పార్లమెంటులో ఎక్కువగా విశ్వాసం ఉంచాలని, సంఘాల సంఖ్య మితిమీరడంవల్ల ఆలస్యం లేదా సమస్యలు మూలనబడడం తప్ప ప్రయోజనం ఉండదని విద్యామంత్రి అభిప్రాయపడుతున్నట్లు భావిస్తున్నారు.

రెండునెలల క్రిందట శ్రీ చాగ్లా విద్యామంత్రి పదవిని స్వీకరించిన వెంటనే, విద్యాశాఖ నెలకొల్పిన సంఘాలు—మండళ్లను గురించి పరిశీలన జరపాలని ఉత్తర్వు చేశారు. ఈ పరిశీలన ద్వారా దాదాపు 120 సంఘాలు కలవని, వాటి సభ్యుల మొత్తం 2 వేలు అని తెలిసింది. ఈ సంఘాలలో అధికారులకు 700 స్థానాలు ఉండేవి.

ఇకముందు ప్రత్యేక శ్రద్ధ అవసరమైన కొన్ని ఫైళ్ల విషయం మినహా, కేంద్ర విద్యా సలహామండలి తన శాఖకు ప్రధాన సలహా మండలిగా ఉంటుందని శ్రీ చాగ్లా నిశ్చయించినట్లు తెలుస్తున్నది. రాష్ట్ర విద్యామంత్రుల మహాసభ అత్యున్నత స్థాయిలో సమీక్ష—ఆచరణసంఘంగా ఉంటుంది. సాంకేతిక స్వభావంతో కూడిన విషయాలను జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలికి నివేదిస్తారు.

రాష్ట్రాల సమ్మతి అవసరమైన విషయాలను గురించి తను స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రులతో లేదా విద్యామంత్రులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని లేదా వారిని కలుసుకోవాలని కూడా శ్రీ చాగ్లా నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

సంఘాలు—మండలాల సంఖ్యను గణనీయంగా తగ్గించడం మూలాన, సాలీనా వాటి సభ్యుల ప్రయాణ ఖర్చులు—భత్యం క్రింద అయ్యే ఖర్చులో కొన్ని లక్షల రూపాయలు మిగులుతాయని ఆశిస్తున్నారు. అంతేగాక, సంఘాలకోసం కార్య నిర్వహణను గురించి పత్రాలు తయారుచేసే పని, సమావేశాల ఏర్పాట్లు సభ్యుల మకాం ఏర్పాట్లకోసం అధికారులు వ్యయించేసే కాలం కూడా తగ్గుతుంది.

ఇపుడు రద్దుచేసిన సంఘాలలో కొన్నింటికి నివేదించిన అంశాలు, క్రిందటివారం, శ్రీ చాగ్లా అధ్యక్షత క్రింద ఏర్పాటుచేసిన కేంద్ర విద్యా ప్రణాళికా బృందం పరిశీలనలో చేరి ఉన్నవి. ఈ బృందం వచ్చే 15 ఏండ్లకు విద్యాభివృద్ధిని గురించి సమగ్ర ప్రణాళికను తయారుచేస్తుంది. రద్దు చేసిన సంఘాలలో ఒకటి ఠాకర్‌సంఘం. విద్యావంతులకు ఉద్యోగ అవకాశాలను పరిశీలించే నిమిత్తం ఈ సంఘాన్ని నెలకొల్పారు. ప్రణాళికా బృందం ఈ సంఘం విధులను స్వీకరిస్తుంది.

ఇకముందు నెలకొల్పే సంఘాలకు నివేదన అంశాలను అత్యంత స్పష్టంగా అందజేయాలని, నిర్ణీత వ్యవధిలో వారి నివేదికలను సమర్పించాలని కోరవలెనని శ్రీ చాగ్లా ఉత్తర్వులు జారీచేసినట్లు కూడా తెలుస్తున్నది.

మద్రాసు వార్తలు

అయూబ్‌తో కామరాజ్ చర్చలు జరపాలని సూచన

మద్రాసు, జనవరి 29— మతసామరస్యం కుదిరి, భారతదేశం, పాకిస్తాన్ సంబంధాలు మెరుగు కావడానికై తీసుకోదగిన చర్యలను గురించి భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ సమావేశమై చర్చలు జరపాలని, ఈ సమావేశానికి ఉభయ దేశాలలో అల్పసంఖ్యాక వర్గాల ప్రతినిధులుకూడా హాజరు కావాలని అఖిలభారత ముస్లిం లీగ్ సమావేశకర్త శ్రీ మహమ్మద్ రజాఖాన్ నిన్న ఇక్కడ సూచించారు.

రంజాన్ పండుగ ఖర్చు తగ్గించుకొని కల్లోల బాధితులకు సహాయం చేయాలని కోరారు.

అల్పసంఖ్యాక వర్గాల శ్రేయస్సును కాపాడేందుకై కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో శాశ్వతమైన, తాత్కాలికమైన ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు.

స్వర్గీయ జగదీశన్

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జోహార్లు

మద్రాసు, జనవరి 28—మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సి. ఆర్. జగదీశన్ అకాల మరణానికి సంతాపం తెల్పుతూ నేడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ యస్. రామచంద్రయ్యర్, శ్రీ జగదీశన్ న్యాయమూర్తిగా ప్రశస్తంగా వ్యవహరించారని జోహారు తెలిపారు.

ప్రధాన న్యాయమూర్తి ఛేంబర్సులో సమావేశమై న్యాయమూర్తులందరు రెండవ కోర్టు హాల్ వరకు నిశ్శబ్దంగా నడిచి వెళ్లారు. కోర్టు హాల్ అంతా క్రిక్కిరిసి పోయింది. శ్రీజగదీశన్ సుగుణ విషయమై ప్రధాన న్యాయమూర్తి వివరిస్తూ ఇలా చెప్పారు.

శ్రీ జగదీశన్ గత డిసెంబరులో గురువాయూర్ తీర్థయాత్ర సంకల్పించుకొని సెలవు పెట్టి ఎందుకైనా మంచిదని ముందొకసారి వైద్యపరీక్షకు ఆస్పత్రికి వెళ్లారు. ఆస్పత్రినుంచి త్వరలోనే బయటికి వచ్చారు. పెద్దజబ్బు ఏమీ లేదని త్వరలోనే తిరిగి పనిలో ప్రవేశిస్తారనే అందరం అనుకొన్నాం.

అప్పుడప్పుడు వారిని చూడడానికి వారి యింటికి వెళ్లేవాడిని. ఎప్పుడూ భగవద్గీతో, లా జర్నలో చదువుతూ వుండేవారు. గత మంగళవారంకూడా ఫోన్‌లో మాట్లాడాను. ఫిబ్రవరి మొదటివారం నుంచి కోర్టుకు వస్తానన్నారు. ఇంతలో ఇలా జరుగుతుందని ఆయనగాని ఎవరంగాని అనుకోలేదు. నిన్న ఉదయం పిడుగువంటి మరణవార్త విన్నాం" అంటూ సంతాపం ప్రకటించారు.

న్యాయవాదిగా పట్టాపుచ్చుకొన్నప్పటినుంచి శ్రీ జగదీశన్‌ను తానెరుగుదుననీ, శ్రీ కృష్ణస్వామి అయ్యంగార్‌తో కలిసి లాయిర్సురూ పనిచేసినవారమేననీ శ్రీ రామచంద్ర అయ్యర్ తెలిపారు. తర్వాత ఇద్దరూ ఇరుపక్షాల న్యాయవాదులుగా వాదించిన సందర్భాలను ఉటంకించారు. కేవలం స్వశక్తివల్ల స్వయంకృషివల్ల నిత్యదీక్షతో శ్రీ జగదీశన్ తన వృత్తిలో అగ్రస్థానం వహించారని శ్రీ రామచంద్రయ్యర్ ప్రశంసించారు. తనకు న్యాయమూర్తులలో కుడిభుజంగా ఉండి ఎంతో సహాయం చేశారని చెప్పారు.

శ్రీ జగదీశన్ స్మృతి గౌరవార్థం న్యాయస్థానంలో అందరు ఒక నిముషం నిశ్శబ్దంగా నిలిచారు.

న్యాయస్థాన సంతాప సానుభూతి సందేశాన్ని శ్రీ జగదీశన్ కుటుంబానికి అందజేయవలసిందిగ రిజిస్ట్రార్‌ను కోరారు.

మద్రాసులో అన్ని న్యాయస్థానాలకు, ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కు కూడా నేడు సెలవు ఇచ్చారు.

మద్రాసు అడ్వకేటు సంఘం, మద్రాస్ బార్ అసోసియేషన్లు సమావేశమై సంతాప తీర్మానాలు చేశాయి. (మ.వి.)

మద్రాసు నగరంలో ప్రమాదాలు

మద్రాసు, జనవరి 28— కందస్వామి దేవాలయ రథ చక్రం క్రిందపడి సోమవారం గాయపడ్డ 13 ఏండ్ల పార్కు టౌన్ నివాసి సోమసుందరం జనరలు ఆసుపత్రిలో యీ ఉదయం చనిపోయాడు.

నుంగంబాకం రైల్వే స్టేషను వద్ద విద్యుచ్ఛక్తి రైలు తగిలి గాయాలు కలిగిన 13 ఏండ్ల బాలుడు వెంటనే మరణించాడు.

పార్కుటవును రాసప్పచెట్టి వీధి టాక్సీ డ్రైవరు వి. ఆళవందార్‌నాయుడు (38) సోమవారం నాడు గాయాల చికిత్సకై జనరలు ఆసుపత్రిలో చేరాడు. పోలీసులు యీ సందర్భాన బొంబాయి వాస్తవ్యుడు మణిభాయి అను అతనిని అరెస్టు చేశారు.

రాకపోకలు

మద్రాసు, జనవరి 28— పశ్చిమ జర్మనీ అణుశక్తి పరిశోధన శాఖమంత్రి శ్రీ హాన్సు లెంజి, సతీసమేతంగా ఢిల్లీనుండి గురువారం నగరానికి వస్తారు. ఆ మధ్యాహ్నం వారు టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌ను దర్శించి శుక్రవారం మహాబలిపురం వెళ్లి తరువాత బొంబాయి వెడతారు.

రైల్వే బోర్డు సభ్యుడు శ్రీ జి. సి. సహానే ఢిల్లీనుండి వచ్చారు.

మద్రాసు ఎగువ శాసన సభాధ్యక్షుడు డా. పి. వి. చెరియన్ బొంబాయి వెళారు.

మంగళూరు శాఖ మంత్రి శ్రీ వి. రామయ్య ధుర్రై వెళ్లారు.

కేంద్ర కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ ఢిల్లీనుండి యిక్కడికి వచ్చి చిదంబరం వెళ్లారు.

దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ హెచ్. డి. సింగ్ ఢిల్లీ వెళ్లారు.

మద్రాసు నగర ఎన్నికలలో శ్రీ ఖాదర్ పోటీ విరమణ

మద్రాసు, జనవరి 28— మాజీ మద్రాసు మేయరు, డి. ఎం. కె. సభ్యులు శ్రీ ఎం. ఎస్. అబ్దుల్ ఖాదర్ మద్రాసు నగర పాలక సంఘ పోటిలో పుదుప్పేట నియోజకవర్గంలో తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొన్నారు.

పుదుప్పేటలో ముస్లింలీగ్ సభ్యునికి అనుకూలం ఇవ్వాలన్న పార్టీ ఆదేశానికి వ్యతిరేకంగా శ్రీ ఖాదర్ ముందు అభ్యర్థిత్వ పత్రం దాఖలు చేశారు. కాని తర్వాత పార్టీ నాయకుల మాటప్రకారం ఉపసంహరించుకోదలచుకున్నట్లు తెలిపారు.

కంపాలా, జనవరి 28— గత గురువారం నాడు టెంజా స్థావరంలో తిరుగుబాటు చేసిన సేనాపతికిగాను ఉగాండా మొదటి రైఫిల్ దళానికి చెందిన రెండు పటాలాల సైనికులను 500 మందిని బర్తరఫ్ చేసి ఇళ్ళకు పంపివేసినట్లు ఉగాండా ప్రధాని శ్రీ మిల్టన్ ఒబోటే నిన్న ఇక్కడ ప్రకటించారు.

భారత సైనికులకు దక్షిణాఫ్రికావారి కానుక

బొంబాయి, జనవరి 25—దక్షిణ ఆఫ్రికాలోని భారతీయులు రూ. 5 లక్షల విలువగల 20 వేల దుప్పట్లను మహారాష్ట్ర గవర్నరు ద్వారా సైనికుల కొరకు పంపేటందుకు ఏర్పాటుచేశారు. రాజభవన్‌లో జరిగిన ప్రత్యేకోత్సవంలో శ్రీమతి పండిట్ నమూనా దుప్పటిని స్వీకరించి, దక్షిణాఫ్రికాలోని భారతీయుల ఔదార్యాన్ని అభినందించారు. దక్షిణాఫ్రికా భారతీయుల ప్రతినిధి శ్రీ ఎ. యు. మహారాజ్ ఈ దుప్పటిని అందజేశారు. వీటిని సైనికులకు పంపిస్తారు.

జిల్లాలలో కాంగ్రెసు ఎన్నికల సహాయ ఉద్యోగులు

(మిగతా జిల్లాల జాబితా నిన్ననే ప్రచురించబడినది)

అనంతపురం జిల్లా:— అనంతపురం—శ్రీ సత్యనారాయణగుప్త, తాడిపత్రి—సి. రంగారెడ్డి, పెనుగొండ—శ్రీ డి. కె. అశ్వర్థప్ప, గుత్తి—శ్రీ బి. చౌడప్ప, కళ్యాణదుర్గం—శ్రీ పి. సుబ్బారావు, రాయదుర్గం—శ్రీ పి. హనుమంతరెడ్డి, హిందూపూర్—శ్రీ కె. వెంకటరావు, కదిరి—శ్రీ సాకూరి సుబ్బానాయుడు, నల్లమాడ—శ్రీ పెల్లూరి వెంకటరమణ, ధర్మవరం—శ్రీ జి. రామకృష్ణ, పుట్లూరు—శ్రీ ఎం. అనంతగిరిరెడ్డి, ఉరవకొండ శ్రీ పుల్లా బొజ్జన్న, మడకశిర—శ్రీ కె. వెంకటరావు, గోరంట్ల—శ్రీ పి. వెంకటరమణప్ప.

కడపజిల్లా: బద్వేలు—శ్రీ పి. వెంకటప్ప, కమలాపురం—శ్రీ జి. సుబ్బానాయుడు, మైదుకూరు—శ్రీ కె. నారాయణరెడ్డి, పులివెందుల—శ్రీ డి. ద్వారకనాథరెడ్డి, జమ్మలమడుగు—శ్రీ ఎల్. జగన్మోహనరెడ్డి, రాజంపేట—శ్రీ బి. హనుమంతరెడ్డి, కడప—శ్రీ ఆర్. రామసుబ్బారెడ్డి, కోడూరు—శ్రీ ఎం. వెంకటసుబ్బారెడ్డి, లక్కిరెడ్డిపల్లి—శ్రీ ఎస్. నారాయణ, రాయచోటి—శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి, ప్రొద్దుటూరు—శ్రీ ఆర్. సీతారామయ్య.

మహబూబ్‌నగర్ జిల్లా : మహబూబ్‌నగర్—శ్రీ అబ్దుల్ ఘనీ, నారాయణపేట—శ్రీ అబ్దుల్ ఖయ్యూం, మఖ్తల్—శ్రీ పి. రాజమల్లయ్య, ఆత్మకూరు—శ్రీ కె. పూర్ణాధరరెడ్డి, కల్వకుర్తి—శ్రీ అర్జునరావు, కొండంగల్—శ్రీ కె. లింగప్ప, గద్వాల్—శ్రీ శ్రీనివాసరావు, కొల్లాపూరు—శ్రీ ఎం. వి. భగ్వాన్‌దాస్, షాద్‌నగర్—శ్రీ అబ్దుల్ హమీద్‌ఖాన్, వనపర్తి—శ్రీ వి. రామారెడ్డి, నాగర్‌కర్నూలు—శ్రీ నరసింహారెడ్డి, జడ్చెర్ల—శ్రీ తిరుపతిరెడ్డి, అలంపుర్—శ్రీ కె. గోవిందగౌడ్, అచ్చంపేట—శ్రీ ఇబ్రహీం అలీ.

వరంగల్లు జిల్లా:— డోర్నకల్—శ్రీ కె. గోపాలరావు, చిల్లంచర్ల—శ్రీ టి. పుల్లారెడ్డి, వర్ధన్నపేట—శ్రీ టి. రామారావు, కొడకండ్ల—శ్రీ బి. లక్ష్మీరెడ్డి, జనగామ—శ్రీ వెన్నం వెంకట నరసింహారెడ్డి, నరసంపేట—శ్రీ పి. జనార్దనరెడ్డి, పర్కాల—శ్రీ బి. నరోత్తమరెడ్డి, హసన్‌పర్తి—శ్రీ టి. తిరుపతిరెడ్డి, వరంగల్లు పట్టణం—శ్రీ కె. విట్టల్‌రావు, హనుమకొండ—శ్రీ బి. లింగమూర్తి, చేరియాల్—శ్రీ వెంకటేశ్వరరావు.

నిజామాబాద్ జిల్లా:—నిజామాబాద్‌నగరం—డాక్టర్ చక్రధర్, నిజామాబాద్‌తాలూకా—శ్రీ శ్రీనివాసరావు ఖతే, బోధన్—శ్రీ లక్ష్మణశాస్త్రి, బాన్సువాడ—డాక్టర్ నారాయణరావు, ఎల్లారెడ్డి—శ్రీ బి. నరసింహులు, మద్నూరు—శ్రీ కృష్ణారావు, కామారెడ్డి—శ్రీ అంజనేయులు, ఆర్మూరు—శ్రీ రామకృష్ణారావు, బాలకొండ—శ్రీ మురళీధర్ శర్మ.

హైదరాబాద్ జిల్లా:— వికారాబాద్—శ్రీ శ్రీధరరావు, తాండూరు—శ్రీ శంకర్ మోహన్‌లాల్, పరిగి—శ్రీ కె. కృష్ణారెడ్డి, చేవెళ్ల—శ్రీ కె. ప్రతాపరెడ్డి, మేడిచర్ల—శ్రీ ఎస్. జగన్నాథరెడ్డి, ఇబ్రహీంపట్నం—ఆరుట్ల రామచంద్రాచారి, హైదరాబాదు తూర్పు—శ్రీ అంజనయ్య.

ఆదిలాబాద్ జిల్లా—ఆదిలాబాద్—శ్రీ లింగారెడ్డి, (బోథ్—ఉట్నూరు)—డాక్టర్ భాస్కరరావు, నిర్మల్—శ్రీ పి. గంగారెడ్డి, (ఖానాపుర్—లక్సెట్టిపేట)—శ్రీ జాఫర్‌ఖాన్, చెన్నూరు—శ్రీ విశ్వనాథరావు, సిర్పూరు—శ్రీ లక్ష్మయ్య, ఆసిఫాబాద్—శ్రీ ప్రకాశరావు, ముధోల్—శ్రీ రాజేశ్వరరావు.

శిస్తు వసూళ్లకై గ్రామ రెవిన్యూ సిబ్బందిని పెంచే సంకల్పం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, జనవరి 28— రాష్ట్రప్రభుత్వ బకాయిలు, శిస్తుపన్నులు చకచకా సాగడానికి సహాయ గ్రామోద్యోగులను, అదనంగా గ్రామ బంట్రోతులను నియమించాలన్న ప్రతిపాదనకు రెవిన్యూ శాఖమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి తమ సమ్మతి తెలియజేశారు. సిబ్బంది తక్కువగా వున్నందున గ్రామోద్యోగులను తొందర పెట్టరాదని జిల్లా కలెక్టర్లను ఆదేశిస్తున్నామని కూడా వారన్నారు.

గ్రామోద్యోగుల సమస్యను గురించి నిన్న ఆంధ్ర గ్రామోద్యోగులసంఘం తరఫు సబకరాయవారం వెళ్లి మంత్రికి విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించడం జరిగింది. ఉద్యోగులకు సంబంధించిన స్వల్ప సమస్యలన్నీ త్వరగా పరిష్కరించటం జరుగుతుందని, భారీ సమస్యలకు సంబంధించినంతవరకు ఉన్నితన్ సంఘ సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి రాయబారవర్గానికి సమాధానం చెప్పారు.

రాష్ట్ర గ్రామోద్యోగుల సమస్యలను గురించి మంత్రితో శ్రీయుతులు కె. వీరభద్రరావు (అధ్యక్షుడు), శ్రీ బి. వి. రత్నం, (కార్యదర్శి), శాసనసభ్యుడు శ్రీ బొట్టం శ్రీరామమూర్తి నిన్న చర్చలు జరిపారు. రెవిన్యూబోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ కె. ఎన్. అనంతరామన్ కూడా హాజరైనారు.

గ్రామోద్యోగుల సమస్యంపై రెవిన్యూమంత్రి కొన్ని హామీలు యిచ్చినందన ఫిబ్రవరి 7 నుంచి ప్రత్యక్ష చర్యలకు పూనుకోవాలన్న తీర్మానాలపై తిరిగి నిర్ణయాలు చేసే నిమిత్తం ఫిబ్రవరి 5న రాజమండ్రిలో కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటుచేయనున్నామని అధ్యక్షుడు శ్రీ వీరభద్రరావు తెలియజేశారు.

డాక్యుమెంటు రైటర్లుగా గ్రామోద్యోగులు

రాష్ట్రంలోని గ్రామోద్యోగులందరూ దస్తావేజులు వ్రాయడానికి అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీచేసిందని, ఇందుకు సంబంధించిన సుంకాన్ని తగ్గించామని, గ్రామ లెక్కలకు సంబంధించిన లోపాలు, తదితర సమస్యలను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

పని సక్రమంగా జరగలేదన్న కారణంగా గ్రామోద్యోగులను తాత్కాలికంగా తొలగించే కార్యక్రమాలకు స్వస్తి చెప్పనున్నామని, కాని ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగపరచే చర్యలను ఏవిధంగానూ సహించడానికి వీలులేదని, మంత్రి అన్నారు.

పాకిస్తాన్ నిరసన విచారకరం

భారత ముస్లింలీగు అధ్యక్షుని ప్రకటన

మద్రాసు, జనవరి 28— భారత పాకిస్తాన్ ప్రభుత్వాధినేతలు ప్రజల మతసామరస్యానికై సమష్టి విజ్ఞప్తి చేయాలని భారత రాష్ట్రపతి ప్రతిపాదనను పాకిస్తాన్ త్రోసివేయడం విచారకరమని భారత ముస్లిం లీగు యూనియన్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ అన్నారు.

లీగు అధ్యక్షుడు ఒక పత్రికా ప్రకటనలో ఇలా అన్నారు "రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రతిపాదన, అల్ప సంఖ్యాక సమస్యా పరిష్కారానికి చక్కని మార్గం. అలాచేసే రెండు దేశాల ప్రజలు శాంతిగా జీవిస్తారు. అదేరెండు దేశాలకు మంచిది. అయూబ్‌ఖాన్ మరొకసారి ఆలోచించి, మానవ సహజమైన సానుభూతితో పరిస్థితిని అర్థం చేసుకోవాలి. స్నేహం వల్లనే అందరికీ మేలుకలుగుతుంది. అల్ప సంఖ్యాకుల సమస్య పరిష్కరించడానికి దేశీయాంగ మంత్రుల సమావేశం అవసరం దాన్ని కూడా పాకిస్తాన్ త్రోసివేయడం విచారకరం."

పాకిస్తాన్ పత్రికల అవిరళ ప్రచారాన్ని కూడా శ్రీ ఇస్మాయిల్ ఖండించారు.

ఢిల్లీ, జనవరి 28—శ్రీ మనూభాయ్ షా, భారత అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాల శాఖ మంత్రిగా ఇకముందుకూడా పనిచేయగలరని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల్లో ఒకే పాఠ్య ప్రణాళిక

హైదరాబాదు, జనవరి 28—ఆంధ్రప్రదేశ్‌లోని మూడు విశ్వవిద్యాలయాలలో ఒకే పాఠ్య ప్రణాళిక అమలులో పెట్టవలసిన అవసరం ఉన్నదని ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు ముగ్గురూ నిన్న ఏకగ్రీవంగా అంగీకరించారు.

విద్యామంత్రి కార్యాలయంలో మంత్రి గదిలో నిన్న ముగ్గురు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు సమావేశం అయి మూడు విశ్వవిద్యాలయాలకు సంబంధించిన విద్యా విషయాలను చాలావాటిని చర్చించారు. మూడు విశ్వవిద్యాలయాలలోనూ విద్యా ప్రమాణాలు ఒకే స్థాయిలో ఉండాలని కూడా అంగీకరించారు.

బాలికలకు ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు ప్రైవేటుగా చదివే అవకాశం ఉండాలనీ, అందులో ఉత్తీర్ణులైన బాలికలకు కళాశాలల్లో ప్రవేశం ఉండాలనీ కూడా ముగ్గురూ అంగీకరించారు.

సైప్రస్‌లో శాంతి సంరక్షణ యత్నం

వాషింగ్టన్, జనవరి 28— సైప్రస్‌లో శాంతి భద్రతలను కాపాడే నిమిత్తం అంతర్జాతీయ పోలీసుదళం ఒక దానిని పంపే అవకాశాన్ని పరిశీలించాలని బ్రిటన్ సూచించినమాట నిజమేనని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి శ్రీ రిచర్డ్ ఫిలిప్స్ నిన్న స్పష్టీకరించారు.

ఉత్తర అట్లాంటిక్ కూటమి దేశాల నుంచి ఈ అంతర్జాతీయ దళానికి పోలీసులను ఎన్నుకొంటారు.

సైప్రస్ సమస్య పరిష్కారానికై బ్రిటన్, తదితర రాజ్యాలు చేసిన అనేక ప్రతిపాదనలలో ఇది ఒకటని ప్రతినిధి తెలిపారు. ఈ పథకంలో అమెరికా కూడా పాల్గొనేది లేనిదీ తెలియజేయలేదు. కాని అమెరికా, సైప్రస్ శ్రేయస్సును కోరే ఇతర రాజ్యాలు కొన్ని కలిసి సైప్రస్‌కు చెందిన సమస్యలన్నిటిని పరిశీలిస్తున్నట్లు వెల్లడి చేశారు.

దక్షిణాఫ్రికాలో వర్ణ విచక్షణ

సమితి, న్యూయార్క్, జనవరి 28— దక్షిణాఫ్రికాలో జాతి విచక్షణ పరిణతిని పరిశీలించే నిమిత్తం ఏర్పాటు చేసిన ఐక్యరాజ్య సమితి ప్రత్యేక సంఘంలో మరొక సభ్యుడుగా మొరాకో ప్రతినిధి శ్రీ డేహిల్ సిదీ బాబాను సమితి కార్యదర్శి శ్రీ ఉథాంట్ నిన్న ప్రకటించారు. దీనితో ఈ సంఘం ఏర్పాటు పూర్తి అయినట్టే.

సంఘంలోని ఇతర సభ్యులు: సర్‌హ్యూ ఫూట్ (బ్రిటన్), సర్ ఎడ్వర్డ్ ఓకియర్ (ఘనా), శ్రీమతి ఆల్వామైర్డాల్ (స్వీడన్), శ్రీ జోసిప్‌జెర్జా (యుగోస్లావియా).

శ్రీమతి మైర్డాల్ అధ్యక్షురాలుగా ఎన్నికైనారు. ఈమె ప్రస్తుతం జెనీవా నిరాయుధీకరణ సమావేశంలో స్వీడన్ ప్రతినిధివర్గ నాయకురాలుగా పాల్గొంటున్నారు. వచ్చే మాసం మధ్యలో ఇక్కడకు తిరిగి వస్తారు.

బీహార్‌లో మరొక యురేనియం కేంద్రం

సెరైకెలా (బీహార్), జనవరి 27— ఇక్కడకు 40 మైళ్ళ దూరంలో భాతిన్ ప్రాంతంలో యూరేనియం లోహం ఎక్కువగా లభిస్తుందని 'భారత అణుశక్తి శాఖ' కనుగొన్నది. దీనివల్ల ఈ ప్రాంతంలో మరొక యూరేనియం కర్మాగార స్థాపనకు అవకాశం ఏర్పడుతుంది. ఇప్పుడు జాదూగూడాలో ఒక యూరేనియం కర్మాగారం వున్నది. తారాపూర్ అణువిద్యుత్ కేంద్రానికి ఇంధనం యిక్కడినుండే సరఫరా అవుతున్నది. భాతిన్ గనుల త్రవ్వకంవల్ల రోజుకు వేయి టన్నుల యూరేనియం లభిస్తుందని అంచనా వేస్తున్నారు.

విందు

మద్రాసు, జనవరి 28— జీవన్‌లాల్ కంపెనీ (1929) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హీరాచంద్ కె. షా, కమాని పరిశ్రమల కూటమి అధ్యక్షుడు శ్రీ ఆర్. హెచ్. కమానీల గౌరవార్థం ఆంధ్ర వాణిజ్య సంఘాధ్యక్షుడు శ్రీ జయంతిలాల్ సి. పంఘార్కా సోమవారం సత్కారవిందు ఏర్పాటు చేశారు.

జీవన్‌లాల్ కంపెనీ మద్రాసులో ఒక అల్యూమినియం రేకుల మిల్లును స్థాపించినందుకు ఆంధ్ర వాణిజ్య సంఘాధ్యక్షుడు కంపెనీని అభినందించారు. విందుకు అల్కాన్ ఆసియా లిమిటెడ్ ప్రాంతీయ మేనేజరు శ్రీ హెచ్. ఇ. గ్రిఫిత్ శ్రీ కేశవలాల్ కె. షా, శ్రీ దినేశ్చంద్ర హెచ్. షాలు కూడా హాజరైనారు.

కరాచీ, చిటగాంగ్ రేవులకు అమెరికా సప్తమ నౌకాదళం

పాకిస్తాన్ అనుమతి నిరాకరించ వచ్చు

రావల్పిండి, జనవరి 28— వచ్చే మార్చి నెలలో అమెరికా సప్తమ నౌకాదళం హిందూ మహాసముద్రంలో విహారం చేసే సందర్భంలో కరాచీ చిటగాంగ్ రేవులలో ఆగడానికి పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతి యివ్వక పోవచ్చునని 'పాకిస్తాన్ టైమ్స్' పత్రిక వ్రాసింది.

అధికార ప్రకటన వెలువడకపోయినా, అధికారుల దృష్టి, సప్తమ నౌకాదళ విన్యాసాలకు వ్యతిరేకంగా ఉన్నట్లు తోస్తున్నది.

అయూబ్‌ఖాన్, భుట్టోలు కలసి చర్చించిన మీదటనే ఒక నిర్ణయం చేయరట. కరాచి, చిట్టగాంగ్‌లలో అమెరికా నౌకలు ఆగడానికి ప్రభుత్వ అనుమతి కోరినట్లు 'డాన్' పత్రిక వ్రాసింది. కాని అధికార పూర్వకంగా ఏలాంటి విజ్ఞప్తి తమకు అందలేదని శ్రీ భుట్టో అన్నారు.

అమెరికా రాయబారి శ్రీ భుట్టోతో గత వారం చర్చలలో ఆ ప్రస్తావన చేసినట్లు పాకిస్తాన్ టైమ్స్ వ్రాసింది.

అమెరికా నౌకలు కరాచి, చిట్టగాంగ్ రావాలనుకోవడంలో ఏదో ఆంతర్యం ఉండి ఉంటుంది. కనుక, పాకిస్తాన్ ప్రభుత్వం అభ్యంతరం చెప్పడం కొన్ని వర్గాల వారు ఊహిస్తున్నారు. నిన్న పాకిస్తాన్ నేషనల్ సంస్థ సమావేశంలో అమెరికా సప్తమ నౌకాదళ విన్యాసాలను గురించి చర్చించి జనవరి 31న నిరసనదినంగా ప్రకటించాలని తీర్మానించారు.

మొన్న శనివారం అమెరికా ప్రభుత్వం, లాంఛనంగా తమ రేవులకు రావడానికి తమ నౌకలకు అనుమతి యివ్వవలసింది భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలను కోరినట్లు 'డాన్' వాషింగ్టన్ ప్రతినిధి పేర్కొన్నారు. ఈ నౌకాదళంలో ఒక ఎయిర్‌క్రాఫ్ట్ కారియర్, రెండు యుద్ధ నౌకలు, ఒక టాంకరు ఉంటాయట. పాకిస్తాన్ రేవులు చిట్టగాంగ్, కరాచీలకు, భారతదేశంలోని విశాఖపట్నం రేవుకు ఈ అమెరికా విన్యాస సప్తమ నౌకాదళం వస్తుందట.



కొత్త విధంగా తయారైన సన్‌లైట్
అధిక కాంతిగా-ఉతుకుతుంది
* కొత్త రూపం మరియు కాగితపు మూత * కాంతిగాచేసే కొత్త శక్తి
అధిక తెల్లగాను, అధికకాంతిగాను ఉతుకుతుంది
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

WELLWORTHY
వెల్‌వర్దీ పిస్టనులు మరియు లైనరులు, పవర్-ప్యాక్ రింగులు మరియు పిన్నులు
ఆటోమొబాయిల్ ఇంజనులకు విశిష్టకరమైన పరికరాలు

తయారుచేయువారు:
ఇండియా పిస్టన్స్ లిమిటెడ్, మద్రాసు
మద్రాసు, ఆంధ్రా, కేరళా మరియు మైసూరు రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు
మద్రాసు ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు - బెంగుళూరు

వాళ్ళకేమి కావాలో తెలిసిన జనులు వాళ్ళు కొనేముందు ఈ గుర్తు కొరకు చూచుదురు!

విపిన్
నయలాన్ జార్జెట్ చీరలు, టెరిలీన్ షర్టింగులు
విపిన్
శిల్క్ మిల్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
12 దాదర్ రోడ్, బొంబాయి-14
రోహిత్ గ్రూప్ ఎంటర్‌ప్రైజ్



ఫ్రెంచి కాఫీ తయారు చేయువారికి
సంతోష వార్త

మీచే తయారు కాబడు ఫ్రెంచి కాఫీకి ప్రతి వారం మీకు కావలసిన చికోరీ ఎంతో తెలిపి, సంవత్సరం పొడుగునా వారం తప్పక మీకు కావలసినంత సరకును T.V.S లారీ ద్వారా బుక్ చేసి L/R ను బ్యాంకిద్వారా డెలివరీ తీసుకొనుటకు వివరాలు తెలిపిన శ్రేష్ఠతకు ప్రఖ్యాతి గాంచిన మా సరకు

ఉడుత మార్కు అసలైన చికోరి

(25 కిలో ప్లాస్టిక్ సంచి ప్యాకింగ్)
59 కిలో తూత్తుకుడి డెలివరీకి రు. 130/- వంతున సప్లయిచేయబడును.
వాస్తవంగా ఫ్రెంచి కాఫీ తయారు చేయువారికి మాత్రమే సప్లయి చేయదలచినాము.

మీకు కావలసిన వాటికి వ్రాయండి
నూర్జహాన్ టీ సప్లయింగ్ కంపెనీ,
తపాలు పెట్టె. నెం-21. తూత్తుకుడి.

అతని ప్రాణము కాపాడిన కబురు

ఆయన చాలా ప్రమాదకరంగా గాయపడ్డాడు. ఆస్పత్రి ఎంతో దూరంలో వున్నది. బెల్ (BEL) వై. ఫ్రీక్వెన్సీ ట్రాన్సు రిసీవరుమీద కబురు పంపబడింది. వెంటనే సహాయం అందింది. మరొక ప్రాణం రక్షింపబడింది. బెల్ (BEL) పాయింటునుంచి పాయింటుకు బేసునుంచి హెడ్‌క్వార్టర్సుకు, నేలమీదనుంచి ఆకాశమునకు రేడియో సంబంధములను చేకూర్చుటద్వారా రక్షణ దళాలను బలిష్ఠం చేస్తోంది.

జాతీయ అవసరములను తీర్చుటకు సిద్ధపరుపబడింది.
భారత్ ఎలెక్ట్రానిక్సు లిమిటెడ్,
జలహళ్లి, బెంగుళూరు.

పనుచిగుళ్ల బాధలు మరియు దంతక్షయం సందర్భాలలో ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు యొక్క ఆశ్చర్యకరమైన ఫలితాలు



*అయాచితమైన యోగ్యతా పత్రముల వల్ల ఋజువైనవి**

* "ఈ యోగ్యతా పత్రములను జ్యాఫ్రే మేనర్స్ అండ్ కం., లిమిటెడ్ వారి ఏ ఆఫీసులోనైనా చూడవచ్చును.

నాకు వ్యక్తత కలిగినప్పటినుంచి ఫోర్‌హాన్స్ వాడు చున్నాను. ఇది మంచిది, నిజంగా, నిత్యం దానిని వాడుచున్న నా తలిదండ్రుల నుంచి పిత్రార్జితంగా. దాని మంచి దివ్యమైన సుగుణాన్ని తెలుసుకున్నాను. మెరయుచుండే నా పళ్లను కనపరచుట నాకెంతో సరదా. ఈ ఫలితం ముఖ్యంగా ఫోర్‌హాన్స్‌ను విడువకుండా నిరంతరం వాడుచుండుట వల్ల కలిగినదే అని నొక్కి వక్కాణించ గలను.
జె.ఎమ్. కలకత్తా

మీ ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును వాడుట వల్ల ఘోరమైన పనుచిగుళ్లబాధా విముక్తుడనైతినని మీకు తెలుపుట నా విద్యుక్తధర్మం అని భావించుచున్నాను. ఇప్పుడు నేను మీ ఫోర్‌హాన్స్‌ను నిత్యంవాడుచున్నాను. ఇంతకుముందు నేను ఎంతో బాధ పడినటువంటి పనుచిగుళ్ల నొప్పులు, ఉబ్బిన పను కురుపులు, అసహ్యకరమైన నోరు, ఈ అవస్థలు ఇప్ప మాత్రమూ లేవు అని ఎంతో సంతస తో తెలుపుచున్నాను. భగవతానుగ్ర వల్ల ఫోర్‌హాన్స్ సర్వదా వర్ధిల్లుగాక అని నా కోరిక.
హెచ్.ఆర్.ఎస్ బొంబాయి

అనేక టూత్ పేస్టులనువాడి చూచిన తరువాత నా 60 వ. ఏట, ఫోర్‌హాన్స్ అత్యుత్తమమైనదని గ్రహించి గత 20 ఏళ్ల నుంచీ దానిని వాడుచున్నాను. ఫలితం. అత్యద్భుతం. నా 72 వ. ఏట చక్కని వరుసతో నా పళ్లు గట్టిగాను ఆరోగ్య వంతంగాను వుండుటకు కారణం ఫోర్‌హాన్స్ మహిమయే.
జి.ఎస్. మద్రాస్

ఫోర్‌హాన్స్
ఒక దంత వైద్యునిచేత తయారు చేయబడిన టూత్‌పేస్టు



'సంపూర్ణ సమ్మేళనం కోసం
ఫోర్‌హాన్స్
ద్విగుణచర్యగల
టూత్ బ్రష్



T. 33 TEL

దేశంలో ఆర్థిక వ్యత్యాసాలకు స్వస్తి

కాంగ్రెసు కృషికి ప్రజా సహకారం అవసరమని శ్రీ శాస్త్రి విజ్ఞప్తి

ఢిల్లీ, జనవరి 27—

భారత సమాజంలో విస్తృతంగా నెలకొన్న ఆర్థిక వ్యత్యాసాలను తొలగించకుండా కొనసాగనిచ్చే పక్షంలో అవి దేశ సుస్థిరత్వానికి, అభ్యుదయానికి తీవ్రమైన ఆఘాతంగా పరిణమించగలవని కేంద్ర మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిన్న ఇక్కడ హెచ్చరించారు.

నగరంలో శంకర్ మార్కెట్ వర్తక సంఘం రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా నిన్న ఏర్పాటు చేసిన సభలో అధ్యక్షోపన్యాసమిస్తూ శ్రీ శాస్త్రి ఇంకా ఇట్లా అన్నారు: "ప్రజాస్వామ్య విధానంలో సామ్యవాద సరళి సమాజాన్ని స్థాపించాలని కాంగ్రెసు పార్టీ దీక్షా కంకణధారి అయినది. కాంగ్రెసు ప్రభుత్వం ప్రారంభించిన, ప్రారంభించి కొనసాగిస్తున్న వివిధ కార్యక్రమాల లక్ష్యం ఇదే. ప్రజలుకూడా కృషిచేస్తూ ప్రభుత్వంతో సహకరిస్తేనే కాని, సోషలిస్టు సమాజం సర్వథా సాధన సాధ్యం కాదు. సంతృప్తికరమైన ఫలితాలు కనిపించవు.

ఆత్మ పరిశోధన చేసుకోవలసిన సమయం

"ఈ రిపబ్లిక్ దినోత్సవ శుభసమయంలో దేశంపట్ల మనమంతా మన విద్యుక్తధర్మాన్ని నెరవేరుస్తున్నది, లేనిది ఆత్మ పరిశోధన చేసుకోవాలి. సర్వబల సర్వసౌభాగ్య సమన్విత నవభారత నిర్మాణ భగీరథ కార్యక్రమానికి మనసా పునరంకితం చేసుకోవాలి.

"దౌర్జన్యరహితమైన సమరంతో స్వాతంత్ర్యాన్ని సంపాదించి మానవ చరిత్రలో భారతదేశం అపూర్వమైన ఒక కొత్తసంధానం చూపినది. స్వాతంత్ర్య సిద్ధి అనంతరంకూడా భారతదేశం రాజకీయంగా సుస్థిరమై, ప్రజాస్వామ్య బద్ధమైన జీవనవిధానాన్ని ఏర్పరచుకొని, ఆసియా, ఆఫ్రికాలలో కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించుకొన్న పెక్కు దేశాలకు లేని హక్కులను అనుభవిస్తున్నది. ప్రజలు ప్రజాస్వామ్య విధానాన్ని ఆమోదించారు. హక్కులకోసం ఆందోళన చేయడమేగాక దేశ శాంతి భద్రతల సంరక్షణ దృష్ట్యా తమ బాధ్యతలను గుర్తించడం కూడా నేర్చారు.

ఆలస్యాల నివారణ

"కాని జన బాహుళ్యానికి సాంఘిక, ఆర్థిక న్యాయాలను సమకూర్చడంలో ఆలస్యం జరిగితే ప్రజాస్వామ్య మర్యాదల పట్ల గౌరవంలేని కొత్త శక్తులు తలయెత్త వచ్చును.

"సుస్థిరమైన అభ్యుదయ సమాజ స్థాపనకై బృహత్తర ప్రణాళికలో వర్తకుల బాధ్యత ధరలు పెంచకుండా సహకరించడం. కాని, ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పైగా సరకులలో కల్తీ లుకూడా.

"ప్రభుత్వ వ్యవస్థకూడా లోపరహితమయినది కాకపోవచ్చును. ఈ నేపథ్యంలో వర్తకులు తమ విద్యుక్తధర్మాన్ని తాము సరిగా నెరవేర్చక పోవడు క్షంతవ్యం కానేరదు" అన్నారాయన.

వర్తక సంఘం శ్రీ శాస్త్రికి జాతీయరక్షణ నిధి క్రింద రు. 3470 సమర్పించారు.

అయిదు టన్నుల ఇసుకను రోదసిలోకి పంపే రాకెట్

కేప్‌కెన్నెడీ, జనవరి 27— నేడు అమెరికా రోదసీశాఖ, మహాప్రమాణంలో ఉన్న ఒక పెద్ద రాకెట్ ద్వారా 5 టన్నుల ఇసుకను రోదసిలోకి పంపే ప్రయోగం జరుపుతున్నది.

ఒక దశాబ్దంలో మానవుని చంద్రలోక యాత్రకు వాడవలసిన రాకెట్లకు నాందిగా ఈ పెద్ద రాకెట్‌ద్వారా చంద్రమండల యాత్రకు అవసరమయ్యే సామగ్రికి సరితూకం గల అయిదు టన్నుల ఇసుకతో నిండిన ఉపగ్రహాన్ని నేడు రోదసిలోకి పంపుతున్నారు. ఇంత వరకూ అమెరికా తయారు చేసిన రాకెట్లలో కల్లా ఇది అతి శక్తివంతమైనది.

164 అడుగుల పొడుగుండి 562 టన్నుల బరువుతూగే ఈ రెండు అంచెల రాకెట్‌ను వి—2 రాకెట్‌ను సృష్టించిన డాక్టర్ వెర్నర్‌వాన్‌బ్రౌన్ తయారు చేశారు: 1970లోగా ఒకేసారి ముగ్గురు అమెరికన్లు చంద్ర మండలానికి పంపే బృహత్పరిణామపు 'సాటర్న్' రాకెట్‌కు నేటి రాకెట్ ప్రాథమిక స్వరూపం కాగలదట.

ఈ ప్రయోగం విజయవంతం అయితే ప్రపంచ రాకెట్ శక్తి ఆధిక్యంలో అమెరికా తాత్కాలికంగానైనా కాస్త ముందుకు ఉండగలదని శాస్త్రజ్ఞులు ఆశిస్తున్నారు.

ఈ ఉపగ్రహం వెళ్ళనున్న కక్ష్య ఏదో, ఎంత కాలం రోదసిలో నిలుస్తుందో శాస్త్రజ్ఞులు సరిగా చెప్పలేకున్నారు. కాని అమెరికా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, పసిఫిక్ ప్రాంతలో కొన్ని ప్రదేశాల వారికి ఈ ఉపగ్రహం సంధ్యా నక్షత్రంవలె వెల్తుతూ కనబడగలదని శాస్త్రజ్ఞులు చెప్పుతున్నారు.

చంద్ర మండలం ఛాయా చిత్రాలు

చంద్రగోళం ఉపరితలం వివరంగా కన్పించే ఛాయాచిత్రాలు తీసిపంపే నిమిత్తం, ఆరవసారిగా అమెరికా మరొక రాకెట్‌ను గురువారంనాడు చంద్రమండల సమీపానికి పంపనున్నది. చిన్న కీటకం ప్రమాణంలో ఈ రాకెట్‌లో అమర్చిన టెలివిజన్ కెమెరా యూనిట్ దాదాపు 3000 ఛాయా చిత్రాలు తీస్తుందని అంచనా వేశారు.

10 అడుగుల పొడుగు 804 పౌనుల బరువు ఉండి 15 అడుగుల వెడల్పున సూర్యరశ్మి గ్రాహక పక్షాలతో ఉండే ఈ ఉపగ్రహంలో మొత్తం 375 పౌనులు బరువుగల ఆరు టెలివిజన్ కెమెరాలు తదవసర పరికరాలూ అమరుస్తారు. అట్లాస్—ఏజీనా రాకెట్‌తో వీనిని పంపుతారు.

చంద్రమండల ఛాయాచిత్రాలకోసం ఇంతకు ముందు అమెరికా అయిదు సార్లు విఫల ప్రయత్నాలలో పదికోట్ల డాలర్లు వ్యయం పరిచింది. 1959 అక్టోబరులో రష్యా లూనిక్ 111 ఉపగ్రహం ద్వారా చంద్రగోళం అవతలివైపు ఛాయా చిత్రాలను సేకరించి ప్రకటించింది.

ఇన్స్‌బ్రక్, జనవరి 28—టోకియో ఒలింపిక్ ఆటల పోటీలలో పాల్గొనవలసిందిగా కోరుతూ దక్షిణాఫ్రికాకు ఆదిలో పంపిన ఆహ్వానాన్ని లాను ఉపసంహరించుకొన్నట్టు అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం నిన్న ప్రకటించింది.

రక్షణ విజ్ఞానంలో విదేశీ సహాయం

శ్రీ కె. రఘురామయ్య విజ్ఞప్తి

ఢిల్లీ, జనవరి 27— అభివృద్ధి చెందిన కామన్వెల్తు దేశాలు, భారతదేశం వంటి దేశాల రక్షణ విజ్ఞానాభివృద్ధికి అధికంగా సహాయం చేయాలని రక్షణ ఉత్పత్తుల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అన్నారు.

కామన్వెల్తు రక్షణ విజ్ఞాన సంస్థ కార్యవర్గ సమావేశంలో శ్రీ రఘురామయ్య ప్రసంగిస్తూ, 'భారతదేశం రక్షణ విజ్ఞానాభివృద్ధికి ఇతర కామన్వెల్తు దేశాల సహకారం అభిలషిస్తున్నది, అన్నారు.

బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, ఘనా, నైజీరియా దేశాల ప్రముఖ శాస్త్రజ్ఞులు ఈ సమావేశానికి హాజరై చర్చించనున్నారు. శ్రీ రఘురామయ్య ఇలా అన్నారు:

"చైనా భారత దురాక్రమణ జరిపిన నాటి నుండి రక్షణ విజ్ఞానాభివృద్ధికి కృషి జరుగుతున్నది. ఇప్పుడు భారతదేశం ఎదుర్కోవలసిన సమస్యలు అనేకం వున్నాయి. దేశంలో లభ్యం కాని ముడిపదార్థాలు సేకరించుకోవాలి. ఆ విషయంలో భారత శాస్త్రజ్ఞులు ఆసక్తి చూపిస్తున్నారు. చైనా దండయాత్ర కాలంలో మనకు సహాయం చేసిన దేశాలకు కృతజ్ఞత తెలియజేసు కుంటున్నాం. కాని, అభివృద్ధి చెందుతున్న దేశాల, భారతదేశంతోసహా విదేశీసహాయాన్ని కోరుకొంటున్నాయి. పరిశోధనా రంగంలో ఈ కామన్వెల్తు రక్షణ విజ్ఞాన సంఘం కార్యవర్గ సమావేశం తగు సూచనలు యివ్వగలదని ఆశిస్తున్నాను."

ఆస్ట్రేలియా ప్రతినిధి డాక్టర్ బుటేమెంట్ భారత సైనికీకరణ పట్ల సంతృప్తిని వెల్లడించారు. "కెనడా ప్రతినిధి డాక్టర్ జమ్మట్‌మన్ ప్రసంగిస్తూ, కెనడా వైజ్ఞానిక సహాయం పూర్తిగా వుంటుందని హామీ యిచ్చారు.

తలసరి రాబడి హెచ్చింపు అతి ముఖ్య విషయం

—డాక్టర్ రావు సూచన

ఢిల్లీ, జనవరి 25—జాతీయ ఆదాయం పెరుగుదలతోబాటు తలసరి రాబడిని ఎలా పెంచడం అనేది దేశంముందున్న సమస్య అని ప్రణాళికా సంఘ సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నిన్న ఇచట చెప్పారు.

భారతీయ ఆర్థికాభివృద్ధి సంస్థలో 'భారతీయ ప్రణాళికలలో ముందున్న బాధ్యతలు' అనే విషయంపై డాక్టర్ రావు ప్రసంగిస్తూ, మొత్తం ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకన్నా తలసరి ఆదాయానికి ప్రాధాన్యతకమైన లక్ష్యాలు నిర్ణయించడం ఎక్కువ ముఖ్యమని పేర్కొన్నారు.

దేశ ఆర్థిక శక్తిని పెంచినంతవరకు ప్రణాళికలు విజయవంతం కాజాలవు. యంత్రసామగ్రి ఉత్పత్తి కర్మాగారాలమీద, భారీ ఆనకట్టలమీద పెట్టిన పెట్టుబడివల్ల లాభాలు సిద్ధించడం ఇంకా ప్రారంభంకాలేదు. అందువల్లనే పురోగతి తీరు సంతృప్తికరంగా కనుపిస్తున్నదని వివరించారు.

పారిశ్రామిక—వ్యావసాయక రంగాలలో ఉపయోగానికి రాకుండా ఉన్న శక్తిని వినియోగించుకోవాలని, దిగుమతులు ఇతర విషయాలలో ప్రభుత్వ సంబంధమైన అడ్డంకులను తక్షణం తొలగించివేయాలని చెప్పారు.

వ్యవసాయరంగంలో భారీ పెట్టుబడులు పెట్టినప్పటికీ, ఫలితాలు ఆశించినట్టు లేవు. రసాయనిక ఎరువులు, ఇతర ఆధునిక పనిముట్లు ఉపయోగించడంపై ప్రబోధం ద్వారా ప్రణాళికలను ప్రజలు గుర్తించునట్లు చేయాలి. ప్రజలు ఉత్సాహం చూపనిదే ఉత్పత్తి పెరుగదు. కనీసం 5 ఏండ్లపాటు పంటలకు నిర్ణీత ధరపై హామీ, దున్నేవానికి భూమి, యజమానిగా చేసే భూసంస్కరణలు మొదలగునవి వ్యవసాయదారులను అధికోత్పత్తికి ప్రోత్సహించగలవని డాక్టర్ రావు పేర్కొన్నారు.

బడుగు దేశాలలోని వాణిజ్యానికి రక్షణ

అంతర్జాతీయ ద్రవ్యపరిహార విధానం ఉండాలని షా వివరణ

బొంబాయి, జనవరి 28—

బడుగుదేశాల సరకు ఎగుమతుల వ్యాపారంలో, అంతర్జాతీయ ద్రవ్యపరిహార విధానం ఒకటి రక్షగా ఏర్పరచాలని, మరికొన్ని బడుగు దేశాల ప్రోత్సాహంతో భారతదేశం ఒక ప్రతిపాదనను రాబోయే అంతర్జాతీయ వాణిజ్య మహాసభకు సూచించినట్లు భారత అంతర్జాతీయ వాణిజ మంత్రి శ్రీ మనుభాయ్ షా నిన్నిచట వెల్లడించారు.

అఖిల భారత ఎగుమతిదారుల సంఘ అర్ధ సంవత్సర మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ షా గత కొద్ది సంవత్సరాలుగా బడుగుదేశాల ఎగుమతి వాణిజ్యం చాల దెబ్బతింటూ వచ్చినట్లు తెలిపారు.

ఎక్కువ అభివృద్ది చెందని దేశాల ఎగుమతులలో ముడిసరకులు, పిధ్యరకం వస్తువులు, వ్యవసాయోత్పత్తులు, ఫలసంపద, ఖనిజాలు, ఇత్యాది ఎగుమతులన్నిటా ధరలు చాల తగ్గిపోయినవనీ, తత్కారణంగా విదేశీ మారకం లావాదేవీలలో ఈ దేశాలు నష్టపోయి, ఆర్థికంగా చాల దెబ్బతింటున్నవని శ్రీ షా వివరించారు.

ఈ పరిస్థితిని ఎదుర్కోవాలంటే, ముడిసరకుల ఎగుమతికి పెట్టుబడులు, పరిహార రూపంలో డబ్బు ఇచ్చే విధానం ఏదైనా ఒకటి అవలంబించే అఖిల భారతీయ సంస్థ అవసరమని షా అన్నారు. భారతదేశం ఇట్టి విధానం ఒకటి సూచించినదనీ, అయితే, ఏ సరకు కానసరకు వాణిజ్యంలో బాగా అభివృద్ధిపొందిన దేశాలూ, అభివృద్ధి తక్కువ దేశాలూ పరస్పరం సంప్రదింపులవల్ల పరిష్కారమార్గాలు ఆలోచించి, ప్రస్తుత ప్రపంచ వాణిజ్యంలో ధనిక దేశాలకే ఎక్కువ అనుకూలంగా ఉన్న వ్యత్యాసాలను తొలగించవలసి ఉంటుందని శ్రీ షా వివరించారు.

"బడుగుదేశాల వాణిజ్య అభివృద్ధికై సర్వదేశాల టారిఫ్ సుంకాలు, వాణిజ్యాల ఒడంబడికలలో మార్పులు ప్రకరణాన్ని ఒకదానిని భారతదేశం సూచించింది. బడుగుదేశాల వాణిజ్యం పెంపొందించడానికి ధనికదేశాలు ఈ పద్ధతి అవలంబించవలసి ఉంటుంది.

ప్రపంచం బజారులలో ధనిక దేశాలనుండి వచ్చే తయారైన సరకుల ధరలు పెరిగేపక్షంలో బడుగుదేశాలు ఉత్పత్తి చేస్తున్న ముడిసరకుల ధరలను కూడా తగిన నిష్పత్తిలో పెంచవలెనని ఈ ప్రకరణంలో భారతదేశం చేసిన సూచన నొకదానిని, ప్రపంచ వాణిజ్య సమావేశంలో తీర్మానంగా భారతదేశం ప్రవేశపెట్టనున్నది.

స్వదేశావసర వస్తువుల ఉత్పత్తుల్లు పెరిగి, వైవిధ్యం కల్పించుకొనేరీతిగా, అభివృద్ధి సాధనలో ఉన్న దేశాల ఎగుమతులలో కూడా వైవిధ్యం కల్పించాలనేది భారతదేశం చేసిన సూచనలలో మరొకటి. ధనిక దేశాలు ఈ లక్ష్యసాధనకై ప్రతిఫలాపేక్షరహితంగా చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే బడుగుదేశాలు ఇలా అభివృద్ధి చెందితే భాగ్యవంతమైన దేశాలనుండి యంత్రాలు మొదలైనవి ఎక్కువగా కొనగలుగడం అన్న ప్రతిఫలం ఈ విధానంలోనే ఇమిడి ఉన్నది" అని షా వివరించారు.

ప్రపంచ వాణిజ్య సమావేశంలో భారత ప్రతినిధివర్గం ఇతర బడుగుదేశాల ప్రతినిధి వర్గాల వత్తాసుతో, ఈ దేశాల ఎగుమతులపై నిర్ణయించిన కోటాలను, టారిఫ్‌లను తొలగించడమో లేక సాధ్యమైనంత తగ్గించడమో చేయుంచేందుకు ప్రయత్నిస్తుందని శ్రీ షా వివరించారు.

భారతదేశం ఎగుమతుల పెరుగుదల

1963 లో భారతదేశం ఎగుమతుల విలువ దాదాపు తొంభై కోట్ల రూపాయలు ఎక్కువగా పెరిగినదనీ, ఈ సంవత్సరం మార్చినాటికి అపూర్వంగా రు. 800 కోట్ల వరకూ పెరుగగలవని అనుకొంటున్నామని శ్రీ షా వివరించారు. ఇక ఐదు లేక ఏడు సంవత్సరాలలో రు. 1400 కోట్లకు పెంచాలన్న లక్ష్యసాధనతో ఈ మెట్టుకు రావడం శుభసూచకమని అన్నారు.

భారతీయ వ్యాపారం నికరమైనదన్న గౌరవ ప్రతిష్ఠలు విదేశాలలో తిరిగి పెంపొందించుకోవాలని చెప్తూ, ఎగుమతి కంట్రాక్టు లెలా ఉండాలో చట్టబద్ధంగా ఒక ఆదర్శపత్రాన్ని యావద్భారతసరంగా బోర్డు ఆఫ్ ట్రేడ్‌వారు తయారు చేయనున్నట్లు షా తెలిపారు. ఎగుమతి వాణిజ్య మండలి ప్రభుత్వంతో సహకరించి భారతీయ వస్తువులకు సరియైన ధర వచ్చేటట్లు చూడాలని, ఆర్డరపడి చౌకగా అమ్మివేయడం పనికిరాదని శ్రీ షా హెచ్చరించారు. ఎగుమతిదారులు ఒక సమాఖ్యగా ఏర్పడి వాణిజ్య నీతిని ఎగుమతుల అభివృద్ధిని పెంపొందించగల యావద్భారతసంస్థగా అల్లుకొని పెరగాలని శ్రీ షా హితవు చెప్పారు.

సంప్రతింపులు విఫలమైతే బోర్నియోలో పెద్ద యుద్ధం

రాబర్ట్ కెన్నెడీ వివరణ

వాషింగ్టన్, జనవరి 28—

మలేసియా సమస్యపై పరిష్కారం విషయమై ఏర్పాటుచేసిన సంప్రతింపులు విఫలమైతే. ఆగ్నేయాసియాలో పెద్ద యుదం చెలరేగవచ్చునని నిన్నరాత్రి లండన్‌నుండి ఇక్కడికి తిరిగివచ్చిన అమెరికా అటార్నీ జనరల్ శ్రీ రాబర్ట్ కెన్నెడీ చెప్పారు.

అమెరికా అధ్యక్షుని ప్రత్యేక దూతగా మలేసియా సమస్య పరిష్కారానికై కృషిచేసే నిమిత్తం టోక్యోకు వెళ్లి అక్కడ పర్యటనజరిపే ఇండొనీసియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నోను కలుసుకొని అటుపిమ్మట మనిలాకు వెళ్లి ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు శ్రీ మెకపగాల్‌ను, కౌలాలంపూర్‌కు వెళ్లి మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్‌ను ఆయన కలుసుకున్నారు. థాయ్‌లాండ్‌కు వెళ్లి అక్కడి నాయకులతో సంభాషణలు జరిపి, జకర్తాకు వెళ్లి మళ్లీ డాక్టర్ సుకర్నోను కలుసుకొని, బోర్నియో ప్రాంతంలో యుద్ధ విరమణకు ఉభయ పక్షాలు అంగీకరించేటట్టుచేసి, శాంతియుతంగా ఈ సమస్య పరిష్కారానికై సంప్రదింపులు జరపడానికి "సుఫిలిండో" వ్యాలవారిని ఒడంబరకు, లండన్‌కు వచ్చి బ్రిటిష్ అధికారులతో సంప్రదింపులు జరిపి శ్రీ రాబర్ట్ కెన్నెడీ నిన్న రాత్రి ఇక్కడికి తిరిగి వచ్చారు. తన పర్యటన విశేషాలను వీరు అధ్యక్షుడు జాన్సన్‌కు నివేదించవలసి ఉంది.

వాషింగ్టన్‌కు బయలుదేరడానికి ముందు నిన్న లండన్ విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ శ్రీ కెన్నెడీ, ప్రస్తుతం జరుగవలసినదున్న సంప్రతింపులు విఫలమైతే మలేసియా సమస్య కనీసం ఇప్పుడిప్పుడే పరిష్కారం కాజాలదని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అప్పుడిక దీనికి శాంతియుత పరిష్కార మార్గం లభిస్తుందన్న ఆశాభావం కూడా తనకు ఉండదని అన్నారు.

మలేసియా, ఫిలిప్పైన్స్, ఇండొనీసియాల మధ్య ప్రతిపాదనలో ఉన్న సమావేశాన్ని గురించి ప్రసంగిస్తూ శ్రీ కెన్నెడీ, "ఈ ప్రయత్నం చేయడం ప్రయోజనకరమని నేను భావిస్తున్నాను. ఇది పనిచేయకపోతే అప్పుడు ఇంగ్లీషు వారు, గూర్ఖాలు, మలేసియావారు తిరిగి అడవులలో జొరబడి కాల్పులు ప్రారంభించుకోవచ్చు. అది ఏమంత మంచిపనిగా నేను భావించడం లేదు" అని అన్నారు.

ప్రతిపాదనలోని ఈ సమావేశం ద్వారా ఈ సమస్యను పరిష్కరించడానికై కృషిచేయడం ఎవ్వ నష్టపోయేదేమీ లేదని తాను భావిస్తున్నట్టు చెప్పారు.

యుద్ధ విరమణానంతరం రెండ వారాల్లోగా ఈ సమావేశం జరుగ గలదని తెలిపారు.

'ఉప్పరగడ్డ డ్రెయినేజి స్కీము వెంటనే అమలుపరచాలి'

రైతులు 'బెటర్ మెంటుటాక్స్' చెల్లించగలరని ప్రభుత్వానికి కోడూరు సభ స్పష్టీకరణ

యలమంచిలి, జనవరి 24—యలమంచిలి తాలూకాకు చెందిన 10 గ్రామాల రైతులు వెయ్యిమంది రాజకోడూరు గ్రామంలో శ్రీపసం సన్యాసినాయుడు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షతను 21 వ తేదీని సమావేశమై సదరు గ్రామాలు ప్రతి సంవత్సరం శారదానది వరదల ముంపునకు గురిఅయి వరిపంట పూర్తిగా నష్టమౌతున్నదని, తొమ్మిది లక్షల ఖర్చుతో ప్రభుత్వం అంచనావేసిన వుప్పరగడ్డ డ్రెయినేజి స్కీమును అమలుజరిపే ఎడల యకరానికి రు. 100 ల నుంచి 150 ల వరకు బెటర్‌మెంటు పన్ను 20 సమాన వాయిదాలుగా రైతులు యివ్వగలరని ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు.

ఆయా గ్రామాల పంచాయితీలు కూడా ఈవిధంగా తీర్మానాలుచేసి తీర్మానాల నకళ్లు పబ్లిక్ వర్క్సుశాఖామంత్రికి, చీఫ్ ఇంజనీరుకు, జిల్లా కలెక్టరుకు పంపినందున సదరు స్కీమును వెంటనే అమలుపర్చవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించడమైనది.

సభలో శ్రీ వి. ప్రభాకరరావు, శ్రీ సుబ్బారావు ఉపన్యసించారు. (మ. వి.)

సంగ్రహ ప్రకటనలు

కావలెను

రికార్డు గుమాస్తా ఉద్యోగమునకు తేదీ 3—2—1964 లోగా "సెక్రటరీ, మాన్సాస్, ఫోర్టు, విజయనగరం—2" నకు పూర్తి వివరములతో దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము విద్యానుభవములపై నిర్ణయింపబడును.

టెండరు నోటీసులు

భీమవరం మునిసిపాలిటీ

1963—64 వ సంవత్సరమునకు మునిసిపల్ సిబ్బందికి యూనిఫారం సప్లయి చేయు నిమిత్తము యీ క్రింద వివరించిన వివరములతో చీరలు, జాకెట్టు గుడ్డలు సప్లయి చేయుటకుగాను 31—1—'64వ తేదీ సాయంకాలము గం.4—00ల వరకు సీలువేసిన టెండర్లు మునిసిపల కమిషనరుగారిచే తీసుకొనబడును. టెండరు దాఖలు చేయువారు యీ మునిసిపల్ ట్రెజరీలో రు. 50-లు ధరావత్తు చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

1. 60 x 60 నెం. 7గ. పొడవు, 45" పన్నా గల పక్కారంగు నేతచీరలు. 158.
2. 60 x 60 నేత జాకెట్టుగుడ్డ (పన్నా తెలుపుతూ రేటు యివ్వవలెను). 158 గజములు.

సయ్యద్ హుస్సేన్,
24—1—64. మునిసిపల్ కమీషనరు.

గుంటూరుజిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ గుంటూరు—4
పి. బి. నెం. 334

సిమెంట్ కాంక్రీట్ (ఫ్రేమ్ స్ట్రక్చరల్) బిల్డింగ్సులో అనుభవంగల కేంద్ర పి. డబ్ల్యు.డి. మరియు రాష్ట్రీయ పి. డబ్ల్యు. డి. లేక రాష్ట్రీయ హైవేసు లిస్టులలోని మేజరు కంట్రాక్టర్ల వద్దనుంచి "గుంటూరు జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ" వారిచే నిర్మింపబడియున్న గొడౌను—కం—ఆఫీసు బిల్డింగు స్కైన సుమారు రు. 77,000లు విలువగలిగిన అంతస్తును కట్టుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. టెండరు ఫారములు ఈ సొసైటీ పని చేయు వేళలందు 1—2—64నుండి17.2.64 వరకు (సెలవు దినములు మినహా) అమ్మకం పన్నుతో సహా రు. 15—30 వయాపైసలు చెల్లించి పొందవచ్చును. సదరు సొమ్ము ఎట్టి పరిస్థితులలోనైనను వాపసు యివ్వబడదు.

3. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్ సాల్వెన్సీ సర్టిఫికెట్ రు. 5000 (అయిదువేల రూపాయలు) మా ఆఫీసులో ఎర్నెస్టుమనీక్రింద చెల్లించిన చలానాలతో టెండరు ఫారము పంపవలెను. టెండరు ఫారములు 17—2—64 సా. 2 గం.ల వరకు తీసుకొనబడును. ఆ తేదీ సాయంత్రము 4 గంటలకు సంఘపు ప్రెసిడెంటు గారిచే తెరువబడును. సకాలములో చేరనీ టెండర్లు పరిగణింపబడవు. అందులకు సొసైటీ ఎంతమాత్రమూ బాధ్యత వహించదు. అంగీకరించుటకుగాను, నిరాకరించుటకుగాని సర్వహక్కులు ప్రెసిడెంటుగారు కలిగియున్నారు. ఒకరి టెండరు ఫారములు మరి ఒకరికి ట్రాన్సఫర్ చేయకూడదు.

4. ఆమోదింపబడిన టెండరరు అదనముగా రు. 5000 (అయిదువేల రూపాయలు) క్యాష్ డిపాజిట్టు చెల్లించి అగ్రిమెంటును తెలియపరిచిన నాళ్ళములోగా వ్రాసి యివ్వవలెను.

ఆలా చేయని ఎడల మొదట చెల్లించిన "ఎర్నెస్టు డిపాజిట్టు"ను కోల్పోవలసియుండును.

(Sd.) V. S. VENKATESWARLU,
Business Manager.
గుంటూరుజిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్—గుంటూరు—4.
పి. బి. నెం. 334

అమ్మకము

సిమెంట్ రోడ్డుమీద హిమయత్ నగర్‌లో 175 చ. గ. భూమి అమ్మబడును. వివరములకు ముస్తఫా, 3—5—699, గోల్డెన్ త్రెషోల్డు లేను, హిమయత్‌నగర్, హైదరాబాద్.

ప్రకటన

రెడీ స్టాకునుండి దొరకును. $\frac{1}{4}$ H.P. మోటారుతో సెంట్రిఫ్యూగల్ పంపు $\frac{3}{4}" \times \frac{3}{4}"$ పంపు పూర్తి ఎత్తు 35'. వెల రు. 295/— $\frac{1}{4}$ H.P. మోటారుతో $\frac{3}{4}" \times \frac{3}{4}"$ పిస్టనుపంపు పూర్తి ఎత్తు 80'. నాన్ ఆటోమేటిక్ రు. 395 ఆటోమేటిక్ రు. 850/— సంప్రదించండి. షా ఇంజనీరింగ్ కో, 334/1, తంబుచెట్టి వీధి, మద్రాసు— 1.

తెల్లబెల్లము మందు

రైతు బిడ్డలారా! చెరుకుగాని, బెల్లముగాని చెడిపోయినదని మోసపోకూడదు. అమెరికా డాక్టరుచేత కనిపెట్టబడినది. బెల్లము తెల్లగాను, గట్టిగాను అగుటకు మందు క్రొత్తగా తెప్పించినాము. తెప్పించుకొని పరీక్ష చేయండి.
రత్నస్టోర్సు,
మందుల షాపు, హిందూపురం,
(ఆంధ్ర).

పుస్తకములు

పరిశ్రమలను స్థాపించండి. 300 జపానీస్ గృహపరిశ్రమల పుస్తకం చదవండి. ధర రు. 10.
K. MANUBHAI & CO.
Anand (S.G.)

ప్రకటన

రూ. 116 బహుమానము

స్వర్గస్థ కేరళ జ్యోతిష్కుని అడ్రెసు కావలయును— వి. రాఘవయ్య,
కంచెర్లపాలెం, తెనాలి తాలూకా.

అప్పులు

వేలము తాకట్టు లేకుండ నెలసరి వాయిదాలలో తీర్చుబడునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి.
Citizen Traders (A.P.) Bombay-54.

టెండరు

నరసాయపాలెం పంచాయతీ

బాపట్ల తాలూకా, నరసాయపాలెం పంచాయతీలో ఈ క్రింది పనిచేయుటకు సీలు టెండర్లు 4—2—64 సాయంత్రం 3 గంటల వరకు పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని, లేక వారిచే అనుమతించబడిన వారిచేగాని టెండర్లు తీసుకొనబడును. అదే తేదీ 4గంటలకు టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. ధరావత్తులేని టెండర్లు అంగీకరింపబడవు. మిగతా వివరములు ఆఫీసు పనివేళలో కాలములో తెలుసుకొనవచ్చును.

పని వివరము
1. హరిజనవాడ లైబ్రరీ బిల్డింగు కట్టుటకు.
ఎస్టిమేటు మొత్తం. రు. 5000 —
ధరావత్తు రు. 250 —
(సం) టి. రాకుమార్, బి. ఏ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

దక్షిణ రైల్వే

గుంతకల్ డివిజన్

టెండరు నోటీసు నం XEN/21.

దిగువ పనికి సీల్డు టెండర్లు గుంతకల్లు, దక్షిణ రైల్వే, డివిజనల్ ఫెసిలిటీస్, ఎగ్జిక్యూటివ్ యింజనీరుచే కోరబడుతున్నవి.

వ. నెం.	పని వివరణ	కాంట్రాక్టు సుమారు విలువ	చెల్లించవలసిన ధరావతు సొమ్ము
1.	గుంతకల్లు ఎం. జి. డీసెల్ లోకో షెడ్డుకు రాతి డ్రైనేజి గొట్టాలు సప్లయి చేయడానికి, వేయుటకు	15,000ల—	375/—

టెండరు ఫారములు జారీచేయుటకు కడపటి తేది	7—2—64 మ. 12 గం.
గుంతకల్ దక్షిణ రైల్వే డివిజనల్ అకౌంట్సు ఆఫీసర్‌కు ధరావతు సొమ్ము డిపాజిట్టు చేయవలసిన కడపటి తేది	10—2—64 మ. 3—0 గం.
టెండర్లు పుచ్చుకొనుటకు కడపటి తేది	12—2—64 మ. 2—30 గం.
టెండర్లు తెరుచు తేదీ	12—2—64 మ. 3—00 గం.

మిగతా వివరములు, టెండరు ఫారములు గుంతకల్, దక్షిణ రైల్వే, డివిజనల్ ఫెసిలిటీస్ ఎగ్జిక్యూటివ్ యింజనీర్ ఆఫీసునుంచి పొందవచ్చును. ఇందుకుగాను పై పనికి టెండరు ఫారము ఖరీదు క్రింద రు. 10 — గుంతకల్, దక్షిణ రైల్వే, డివిజనల్ అకౌంట్సు ఆఫీసరుకుగాని దక్షిణ రైల్వే తాలూకా ఏ స్టేషన్‌మాస్టరుకుగాని చెల్లించి సదరు రసీదు చూపించవలెను. టెండరు ఫారములు ఒకరివి మరియొకరికి మార్చుకొనకూడదు.

టెండరు నోటీసు

1964-65 [illegible] (కాగితం, కవర్లు [illegible]) సప్లయి చేయుటకు టెండర్లు కోరుచున్నాము. [illegible] 25-2-64 [illegible] గం. లోగా అందవలెను.

టెండరు [illegible] ఫారములు [illegible] రూ. 5-10 [illegible] చెల్లించి [illegible] పొందవచ్చును. టెండరు ఫారములు [illegible] మార్పులు చేర్పులు చేయుటకు హక్కు కలదు.

జిల్లా ఆరోగ్య వైద్య అధికారి, [illegible]

Ad. 103/64-1

నోటిఫికేషన్

కృష్ణా జిల్లా, విజయవాడ టౌన్, తాలూకా, "వేద విద్యాసంస్థ" అని వ్యవహరింపబడే ధర్మాదాయ నిర్వహణలో లోపములకు కలవని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకు నివేదింపబడినందువల్లను, దాని మేనేజిమెంటును తీసుకొనవలసినదని (టక్కీలు) విజ్ఞప్తి చేయడం ఎందుకన్నా,

సదరు ధర్మాదాయ సంస్థ సక్రమంగా నిర్వహింపబడటం లేదని ప్రభుత్వం అభిప్రాయపడుటకు తగిన కారణములు ఉన్నందువల్లనున్నూ,

సదరు ధర్మసంస్థ నిర్వహణ శ్రేయస్సునుదృష్ట్యా 1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రదేశ్)హిందూ మతధర్మాదాయ దేవాదాయముల చట్టం (చట్టం 19 ఆఫ్ 1951) నిబంధనలన్నింటినీ, దాని క్రింద చేయబడిన రూల్సును వర్తింపచేయడం అవసరమని ప్రభుత్వం సంతృప్తి చెందినందువల్లనున్నూ,

సదరు చట్టం సెక్షన్ 3, సబ్‌సెక్షన్ (1) మూలంగా సంక్రమించిన అధికారం అనుసరించి పైన తెల్పిన ధర్మసంస్థకు పై చట్ట నిబంధనలను, దాని క్రింద చేయబడిన రూల్సును వర్తింపచేయుటకు ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఉద్దేశించి ఉన్నందువల్లనున్నూ,

సదరు సబ్‌సెక్షన్ (1) నిబంధనల క్రింద ఇందుమూలమున తెలియపరచునదేమనగా, సదరు ధర్మాదాయ సంస్థకు సదరు చట్టమును, దాని క్రింద చేయబడిన రూల్సును వర్తింపచేసే నిమిత్తం ఉద్దేశించిన నోటిఫికేషన్ ఎందుకు జారీ చేయకూడదో సదరు ధర్మాదాయ సంస్థలో ఆసక్తిగల వ్యక్తులు ఈ నోటిఫికేషన్ తేదీనుంచి 2 నెలలలో కారణములు తెలుపవలెను.

సదరు తేదీలోగా హైదరాబాద్, హిందూ (ఎండోమెంట్సు) డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ రెండవ సెక్రటరీకి చేరు విజ్ఞప్తులు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ చే పక్కగా పరిశీలింపబడును.

Ad. 110/64-1

ఆగ్నేయ రైల్వే

TENDER NOTICE NO. NK/3/64

[illegible] సప్లయికి [illegible] ఫారములో సీల్డు టెండర్లు కోరుచున్నారు.

మైలు 268.97 నుంచి మైలు 269.35 (చైనేజి 46170 నుండి చైనేజి 48300)

మైలు 269.89 నుంచి మైలు 270.12 (చైనేజి 51700 నుండి చైనేజి 52300)

మైలు 270.183 నుంచి మైలు 270.47 (చైనేజి 52700 నుంచి చైనేజి 54220)

మైలు 270.54 నుంచి మైలు 270.66 (చైనేజి 54590 నుంచి చైనేజి 55200)

[illegible] మైలు 270.81 నుంచి మైలు 271.45 చైనేజి 56000 నుంచి చైనేజి 59400 [illegible]

ధరావత్తు సొమ్ము : రూ. 6,800

టెండర్లు 6-2-64 మ. 3 గం. వరకు [illegible] అదే రోజు మ. 3-30 గం. కు [illegible] తెరువబడును.

కంట్రాక్టు షరతులు వగైరాలలో సహా టెండరు ఫారములు [illegible] 5-2-64 వరకు రూ. 5 [illegible] చెల్లించి [illegible] కార్యాలయములో [illegible] పొందవచ్చును. [illegible] కొరకు [illegible].

డివిజనల్-ఇన్-చీఫ్-వాల్తేరు.ఆర్.ఎస్.

TENDER NOTICE NO. NK/4/64

[illegible] 2'×1.75'×1.5' లో 1:4:8 [illegible] 2" [illegible] సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

ధరావత్తు సొమ్ము రూ. 1,025.

టెండర్లు 13-2-64 మ. 3 గం. వరకు [illegible] అదే రోజు మ. 3-30 గం. కు [illegible] తెరువబడును.

కంట్రాక్టు షరతులు వగైరాలలో [illegible] 12-2-64 వరకు [illegible] కార్యాలయములో [illegible].

డివిజనల్-ఇన్-చీఫ్, వాల్తేరు.

రేడియో

(శుక్రవారం, జనవరి 31)

ఢిల్లీ వార్తలు:

ఉదయం 7; మధ్యాహ్నం 1-50; సాయంత్రం 7 గం.

ఆంధ్రవార్తలు:

ఉదయం 8; మధ్యాహ్నం 1-30; రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6-30 [illegible], 6-40 ఆం. వా. 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె. వా. 7-15 గాంధీ మార్గము, 7-40 టి. ఎస్. రాజరత్నంపిళ్ళై నాదస్వరం, 7-45 కుమార్ పిళ్ళై: ఖయాల్, 8-00 ఆం. వా. 8-15 భక్తిగీతాలు [illegible], 8-30 [illegible], 9-00 వాతావరణ సూచన. మధ్యాహ్నం: 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1-00 వనితావాణి (స్త్రీల కార్యక్రమము) (విజయవాడనుండి రిలే), 1-40 హిం. వా. 1-50 తె.వా. 2-10 ఇం. వా. సాయంత్రం 6-00 స్థానిక [illegible], 6-05 ప్రాం. వా. 6-15 [illegible], 6-20 మహాత్మా గాంధీ [illegible], 7-00 తె. వా. 7-15 రుక్మిణీ కళ్యాణం [illegible] రుక్మిణీ కళ్యాణ సంగీత నాటికనుండి [illegible], 7-45 కర్ణాటక సంగీత కచేరి (మద్రాసునుండి రిలే), 9-45 కుమార్ పిళ్ళై: ఖయాల్, 10-30 ఆం. వా. 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప

252.1 మీటర్లలో (1190 కిలోసైకిల్స్)

విశాఖపట్టణం

322.6 మీటర్లలో (930 కిలోసైకిల్స్) సా. 6-00 నుండి రా. 9-30 వరకు

39.42 మీటర్లలో ఉదయం: 9-00 వాతావరణ సూచన. మధ్యాహ్నం: 12-10 వేణువు: నిలయ విద్వాంసుడు, 2-00 వాతావరణ సూచన. సాయంత్రం: 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జయభేరి రూపకం (విజయవాడనుండి రిలే), 9-25 విరామ సంగీతం, 9-45 కర్నాటక సంగీతం, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (సి)

245.9 మీటర్లలో: వివిధభారతి (రిలే).

విజయవాడ

357.1 మీటర్లలో: ఉదయం: 6-30 శుభోదయం, 6-35 ప్రసారములు, 6-40 ఆం. వా. 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె. వా. 7-15 గాంధీ మార్గము (హైదరాబాద్‌నుండి రిలే), 7-40 బి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, 8-00 ఆం. వా. 8-15 దేశభక్తి గేయాలు (హైదరాబాద్‌నుండి రిలే), మధ్యాహ్నం: 11-30 [illegible], 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 [illegible], 12-20 వాద్య సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వనితావాణి (స్త్రీల కార్యక్రమం), 1-40 హిం. వా. 1-50 తె. వా. 2-00 వాతావరణ సూచన. సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా. 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జయభేరి రూపకం 7-45 సంగీత కచేరి (మద్రాసు నుండి రిలే), 9-00 ఆం.వా. 9-25 పరంపారి, 9-30 బంగారి పాపడు నాటిక రచన: జి. కృష్ణ (సహదేవరావు), 9-45 జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం, 10-30 ఆం.వా. 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ (బి)

200 మీటర్లలో వివిధ భారతి (రిలే).

మద్రాసు- (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6-45 మంగళవాద్యం, 7-00 గాంధీ అంజలి, 7-10 నేటి కార్యక్రమ వివరణ, 8-00 మధుర గీతం, మధ్యాహ్నం: 12-30 మాధ్యమిక పాఠశాలలకు, 1-00 హిందుస్థానీ సంగీతం, విలాయత్ హుస్సేన్ ఖాన్: ఖయాల్, 1-30 గానమంజరి, 1-40 హిం. వా. 1-50 వాతావరణసూచన, గీత మంజరి, 2-10 ఉన్నత పాఠశాలలకు, 2-40 విరామ సంగీతం, 2-45 పాఠశాలలకు (తెలుగు), ప్రసంగం, సాయంత్రం: 5-40 ఎస్. బి. సింగమ్మ, 8-55 విరామ సంగీతం, 9-00 వాద్యగోష్ఠి, 9-15 కదంబం, 9-45 సంగీతామృతం, మదురై ఎస్. రాజం 10-00 చిత్రగానం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు- (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6-40 ఆం. వా. 7-00 తె. వా. 7-15 సంగీత మంజరి, 8-00 ఆం. వా. మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమం, 1-30 ఆం. వా. 1-40 గీత మంజరి, 1-50 తె.వా. 2-00 మధుర గీతం, సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం, 6-00 ఆం. వా. 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6-35 ఎం. ఎ. సింగమ్మ, 7-00 తె. వా. 7-15 [illegible] 7-30 [illegible] రూపకం (తెలుగు), 7-45 ఎ. ఎస్. కృష్ణన్ నమోజీస్, ఉ. ఎస్. [illegible], 9-00 ఆం. వా. 9-45 పాశ్చాత్య సంగీతం, 10-30 ఆం. వా. 10-35 ప్రసార సమాప్తి.

మద్రాసు- (సి)

193.5 మీటర్లలో వివిధ భారతి (రిలే).

బెంగుళూరు

491.8 మీటర్లలో: ఉదయం: 6-30 సుప్రభాత, వివరదీప్తి, కార్యక్రమ వివరణ, [illegible] 6-40 ఆం. వా. 6-45 వార్తా వివరణ, 6-50 [illegible], 7-05 [illegible], 7-15 గాంధీ స్మృతి, 7-40 వాద్య సంగీతం, 7-45 కన్నడంలో వార్తలు, 8-00 ఆం.వా. 8-15 మార్గదర్శక, 8-30 బజారు ధరలు, 8-35 జి. [illegible]. మధ్యాహ్నం: 12-00 ఎన్. నారాయణమూర్తి, 12-30 [illegible], 1-10 కన్నడంలో వార్తలు, 1-20 శారదాహంకల్, 1-30 ఆం. వా. 1-40 హిం. వా. 1-50 గాన సౌరభం, 2-00 వాతావరణ సూచన, 3-00 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రం: 6-00 ఆం.వా. 6-05 ప్రాంతీయ వార్తలు, వాతావరణ సూచన, (ఆంగ్లం), 6-10 ఉర్దూ పాటలు, 6-20 ఎ. రుక్మిణి, 6-35 [illegible] సమావార, 6-45 [illegible], 7-45 కన్నడంలో వార్తలు, 9-00 ఆం. వా. 9-15 [illegible], 9-30 సంధ్యావందనం (శివానందరావు), 10-00 పాశ్చాత్య సంగీతం, 10-30 ఆం. వా. 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సంపూర్ణ నిరాయుధీకరణకు పదేళ్ల గడువు

— డాక్టర్ భాభా సూచన

ఉదయపూర్, జనవరి 28—

ఇతర దేశాలు, కొత్త దేశాలలోకూడా అణ్వాస్త్రాలు వ్యాపించకుండా జాగ్రత్తపడే నిమిత్తం సంపూర్ణ నిరాయుధీకరణకై పెద్ద రాజ్యాల మధ్య పదేళ్లలోగా ఒప్పందం కుదరాలని అణుశక్తి సంఘాధ్యక్షుడు డాక్టర్ హెచ్. జె. భాభా నిన్న ఇక్కడ సూచించారు.

వైజ్ఞానిక శాస్త్రం—ప్రపంచ వ్యవహారాలపై 12వ పగ్వాష్ మహాసభలో డా. భాభా చదివిన ఒక వ్యాసంలో పై సూచన చేశారు.

అగ్రరాజ్యాలు నిర్ణయించుకోవాలి

నిన్న రాత్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అణ్వస్త్ర నిర్మాణంలో ప్రవేశించకూడా ఇక కొత్త పరిశోధనలు చేయకుండా జాగ్రత్తపడడానికై తీసుకోవలసిన చర్యలను గురించి అగ్రరాజ్యాలు రెండూ నిర్దిష్టమైన కొన్ని నిర్ణయాలు చేయాలని డాక్టర్ భాభా వివరించారు.

అణ్వస్త్రం విషయంలో అగ్ర రాజ్యాల మధ్య ఒక అంగీకారం కుదరడానికై తను నిర్దిష్టమైన ప్రతిపాదనలు ఏవీ చేయలేదని డాక్టర్ భాభా తెలిపారు.

నిరాయుధీకరణ, ఆర్థికాభివృద్ధి, రోదసీతో నిష్ప్రయోజనీకరణ, పగ్వాష్ మహాసభల పాత్ర అనుగురించి నాలుగు వ్యాసాలపై నిన్నటి సమావేశంలో చర్చించారు. సమావేశం నాలుగు వర్గాలుగా చీలి ఈ నాలుగు అంశాలపైన చర్చించినది.

నిరాయుధీకరణ కృషిలో శ్రీ పగ్వాష్ సభల పాత్రను గురించి ఆచార్య బి. టి. ఫెల్డ్ ఒక వ్యాసం చదివారు. ముందు మధ్య యూరప్‌లో రాజకీయ పరిష్కారం కుదిరితే ప్రాక్ పశ్చిమాల మధ్య నిరాయుధీకరణ ఒప్పందం కుదరడం సాధ్యమని ఆచార్య ఫెల్డ్ అన్నారు. నిరాయుధీకరణకు అనుకూలమైన వాతావరణం ఏర్పడటానికై ప్రాక్‌పశ్చిమ రాజ్యాలలో అర్థం చేసుకోవడం అత్యావసరమని విజ్ఞప్తి చేశారు. రష్యా అధికారులు సైనిక బడ్జెట్‌ను, అణ్వస్త్రాల విజయం తగ్గించడానికి నిశ్చయించుకొన్నందుకు హర్షం వెలిబుచ్చారు.

రష్యా ప్రతినిధి శ్రీ ఎం. డి. జలిన్‌స్కీకోవ్ నిరాయుధీకరణ—భద్రత—ఆర్థికాభివృద్ధిపై వ్యాసం చదివారు. అణ్వస్త్ర పరీక్షల విరమణకై మాస్కోలో గత సంవత్సరం కుదిరిన ఒప్పందం నిరాయుధీకరణకు శుభప్రదమైన నాంది ప్రస్తావన—అని వర్ణించారు. ఈ విషయంలో రష్యా తీసుకొంటున్న చర్యలను వివరించారు.

నిరాయుధీకరణవల్ల మిగిలే నిధులు

ప్రశ్న: నిరాయుధీకరణ అనంతరం ఎంత ధనం పొదుపు అయిందంటారు?

రష్యా ప్రతినిధి: ఇది చాలా క్లిష్టమైన ప్రశ్న. సుమారుగా చూచినా కోట్ల కొలది డాలర్లు మిగులవచ్చును.

సాయంత్రపు సమావేశానికి కాలిఫోర్నియా ప్రతినిధి ఆచార్య హారిసన్ బ్రౌన్ అధ్యక్షత వహించారు. అంటార్కిటికా ఒప్పందం నమూనాలో భవిష్యత్తులో ఒప్పందాలు కుదుర్చుకొంటే శాస్త్రీయ పరిశోధనలకు స్వేచ్ఛా మండలాలు ఏర్పడతాయని పగ్వాష్ మహాసభకు భారతీయ సమావేశకర్త ఆచార్య విక్రంసారాభాయ్ చేసిన సూచనతో తమ ఏకీభవిస్తున్నట్లు అధ్యక్షుడు ప్రకటించారు.

సభ మొత్తం ఆరు రోజులు జరుగుతుంది. డాక్టర్ భాభా ప్రారంభోత్సవం చేశారు. ఈ సమావేశం భారతదేశంలో జరగడం ఇదే ప్రథమం. 30 దేశాల నుంచి మొత్తం 77 మంది ప్రతినిధులు పరిశీలకులు హాజరయినారు.

బోర్నియోలో యుద్ధవిరమణ

మలేసియా పాటించినంతకాలం ఇండొనీషియా గౌరవిస్తుందట

జకార్తా, జనవరి 27— "అవతలి పక్షం" గౌరవించినంతకాలం బోర్నియో ప్రాంతంలో యుద్ధ విరమణను ఇండొనీషియా గౌరవిస్తూ ఉంటుందని అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో చెప్పారు.

నిన్న ఇక్కడ కాంబోడియా ప్రధాని శ్రీ నరోత్తమ్ సిహనూక్‌కు స్వాగతం చెబుతూ శ్రీ సుకర్నో రెండు రోజుల క్రితం పరస్పర అంగీకారంపై ఈ యుద్ధ విరమణ అమలులోనికి వచ్చిందని, "మలే జాతీయులు" (మలేసియా) కూడా దీన్ని పాటించవలసి ఉన్నదని అన్నారు.

మలేసియాను తాము అంగీకరించడంలేదని అయినా ఈ సమస్యను తాము సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకొనగలమని చెప్పారు.

మనిలా నుండి మూడురోజుల పర్యటన కార్యక్రమంపై ఇక్కడికి వచ్చిన శ్రీ నరోత్తమ్ సిహనూక్ ప్రసంగిస్తూ, తాను మలేసియా సమస్య పరిష్కారంలో మధ్యవర్తిగా ఉన్నానని చెప్పలేదని అన్నారు. ఆసమస్యను దానికి సంబంధించినవారే "సోదరభావంతో" పరిష్కరించుకోవలసి ఉన్నదని అన్నారు.

ఇకపోతే మలేసియా వివాద పరిష్కారానికై తాను చేస్తున్న కృషిని గురించి డాక్టర్ సుకర్నోకు చెప్పడానికై తాను ఇక్కడికి వచ్చానని, మనిలాలో తాను జరిపిన సంప్రతింపులలో ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు శ్రీ మెకాపగల్ వద్దే నెంపో స్నేహంతో మలేసియా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్‌ను కలుసుకొనడానికి అంగీకరించారని, ఆ సమావేశం "త్రైరాజ్య అగ్రనాయక సమావేశానికి మొదటి సోపానం" కాగలదని అన్నారు.

పాక్‌మంత్రి శ్రీ భుట్టో లండన్‌కు పయనం

కరాచీ, జనవరి 27— పాకిస్తాన్ విదేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ జడ్. ఎ. భుట్టో ఈ రోజు లండన్‌కు వెళ్లారు. అక్కడినుంచి వారు న్యూయార్కుకు వెళ్లి, కాశ్మీరు సమస్యపై భద్రతా మండలిలో జరిగే చర్చల్లో పాల్గొనే పాకిస్తాన్ బృందానికి నాయకత్వం వహిస్తారు.

పాకిస్తాన్ విజ్ఞప్తిని పురస్కరించుకొని జరిగే ఈ సమావేశం రాబోవు సోమవారం నుంచి ప్రారంభం కావచ్చునని పాకిస్తాన్ ప్రభుత్వ రేడియో ఒక ప్రకటన చేసింది.

నిన్న శ్రీ భుట్టో రావల్పిండి 20 మైళ్ల దూరంలోవున్న తక్షశిలలోనికి బౌద్ధ విహారంలో రావి మొక్కను నాటి వచ్చారు. ఈ మొక్కను శ్రీ అయూబ్‌ఖాన్ గత డిసెంబర్ మాసంలో సింహళానికి వెళ్లినప్పుడు సింహళ ప్రధాని సమర్పించారు.

ఈ ఉత్సవానికి సింహళ హైకమీషనర్ ఇరానీ విదేశాంగ మంత్రి శ్రీ అబ్బాస్‌ఆరం కూడా హాజరైనారు.

ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ, పాకిస్తాన్‌కి సింహళంపై ప్రేమ పుష్పించి, ఈ బోధి మొక్క పాకిస్తాన్, సింహళదేశాల స్నేహ సంబంధాలకు శాశ్వతమైన నిదర్శనంగా ఉంటుందనీ, పాకిస్తాన్‌లో అల్ప సంఖ్యాకులుగా వున్న బౌద్ధుల పట్ల పాకిస్తాన్ బాధ్యతకు ప్రబల నిదర్శనమనీ, బౌద్ధమత ప్రచారం పట్ల కూడా పాకిస్తాన్‌కి గౌరవభావం చూపుతున్నట్లు కాగలదనీ శ్రీ భుట్టో అన్నారు.

బౌద్ధుడు ప్రబోధించిన శాంత సందేశం పట్ల పాకిస్తాన్‌కి ప్రగాఢ విశ్వాసం వున్నదనీ ప్రపంచదేశాల మధ్య స్నేహాన్ని కోరే దేశాన్ని తమ పొరుగు దేశాలతో శాంతియుతంగా వుండడానికి ప్రథమంగా సర్దుకోవాలని శ్రీ భుట్టో అన్నారు.

ఢక్కాలోని భారత దౌత్యాలయోద్యోగులు

భద్రతకై కుటుంబాలను దౌత్యాలయానికి మార్పు

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఢిల్లీ, జనవరి 24— ఢక్కాలో పెద్ద పెట్టున మతకలహాలు ప్రజ్వరిల్లి, రక్షణావకాశాలు, ధైర్యం సరిగా లేనందున, ఢక్కాలోని భారత డిప్యూటీ హైకమిషనర్ కార్యాలయోద్యోగులను వారి కుటుంబాలతో పూర్తిగా నివాస గృహాల నుండి తరలించి, దౌత్యాలయానికి చేర్చారు. ఇన్ని కుటుంబాలవారు కలిసి ఇప్పుడు దౌత్యాలయం ఆవరణలో మూడు ఇళ్లల్లో క్రిక్కిరిసి నివసిస్తున్నారు. అయితే అందరూ క్షేమంగా ఉన్నారని, వీరిపై ఎట్టి దాడులూ జరగలేదని ఇక్కడి అధికారుల వల్ల తెలుస్తున్నది. నారాయణగంజు, ఢక్కాలలో కర్ఫ్యూ అమలులో ఉండడంవల్ల, అల్లరులలో అల్ప సంఖ్యాక వర్గాలకు మొత్తంగా ఎంత నష్టం జరిగింది సరిగా అంచనా వేయడానికి భారతీయ దౌత్యోద్యోగులకు ఇంకా అవకాశం చిక్కలేదు. తూర్పు పాకిస్తాన్ పత్రికలు సెన్సార్ అదుపులో ఉండి నిజమైన వార్తలను ప్రకటించలేదు. ఒక విదేశీ వార్తా సంస్థ నిన్న అంచనా వేసిన "వేయిమంది"కన్నా కూడ ఎక్కువే ప్రాణనష్టం జరిగి ఉంటుందని తూర్పు పాక్‌నుండి చెదురుగా వస్తున్న వార్తలవల్ల రూఢిగా తెలుస్తున్నది.

ఇప్పటికైనా భారత అధ్యక్షునిమాట వింటే తూర్పు పాకిస్తాన్ అధికారులు అల్లరులను ఆణచి అమాయకులు ప్రాణాలు గోల్పోకుండా ఆపవచ్చునని ఇచటి అధికారులు భావిస్తున్నారు. భారత ప్రభుత్వం తాను చేసిన సూచనలకు ఇప్పటికే కట్టుబడి ఉన్నది.

ఢిల్లీలోని పాకిస్తాన్ రాయబారి ప్రాణ నష్టాల విషయంలో పత్రికల వార్తలను ఖండించారుగాని, అల్లరులు కేవలం ఢక్కా, నారాయణగంజులకు మాత్రమే పరిమితంకాక మైమెన్‌సింగ్, కొమిల్లాలకు కూడా ప్రాకినట్లు బయటపెట్టి మరింత ఆందోళన కల్పించారు.

భద్రతా సంఘానికి పాకిస్తాన్ చేసిన ఫిర్యాదు పూర్తి పాఠం ఢిల్లీ ప్రభుత్వానికి అందింది. జవాబు తయారు చేస్తున్నారు. భారత ప్రభుత్వ ప్రత్యుత్తరాన్ని భద్రతాసంఘ సమావేశం అవసరమని విశ్వసించే పక్షంలో భద్రతా సంఘానికి పంపుతారు.

కామన్వెల్త్ తంతివార్తా ప్రసారాల సంస్థ సమావేశం

ఢిల్లీ, జనవరి 27— కామన్వెల్తు దేశాల తంతి వార్తా ప్రసారాల సంస్థ సమావేశానికి భారత తంతి తపాలా శాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు. ఈ సమావేశం మూడు వారాల కాలం కొనసాగుతుంది.

కామన్వెల్తులో పది దేశాలు— బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సింహళం, ఘనా, నైజీరియా, మలేసియా, సైప్రస్, భారత దేశాల నుండి దాదాపు 50 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

ఈ సమావేశంలో కామన్వెల్తు దేశాల మధ్య ప్రస్తుతం అమలులో ఉన్న విదేశీ తంతి సంబంధాల ఖర్చుల పంపకం విధానాన్ని పునఃపరిశీలించడం జరుగుతుంది.

ఈ ఖర్చుల విషయంలో మొత్తంమీద భారతయ్యం దృష్ట్యా తాను చాలా ఎక్కువ భారాన్ని మోస్తున్నట్లు భారతదేశం భావిస్తూ ఉండడం వల్లనే ఈ ఖర్చుల పంపకం విధానాన్ని పునఃపరిశీలించవలసి వచ్చిందని శ్రీ సేన్ తమ ప్రారంభోపన్యాసంలో చెప్పారు.

ఇంతకు మునుపు జరిగిన సమావేశం వలెనే ఈ సమావేశం కూడా తంతి వార్తా ప్రసారాలకు సంబంధించిన సమష్టి సమస్యలను మరింత బాగా అర్థం చేసుకొనడానికి, మరింత ఉపయోగకరమైన యోజనలను పరస్పరం వ్యక్తం చేసుకొనడానికి ఉపయోగపడుతుందని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు.

ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ డి. డోనాల్డ్‌సన్ (న్యూజిలాండ్) ప్రసంగిస్తూ, దేశాల ఆర్థిక సాంఘికాభివృద్ధికి, ప్రపంచంలోని వివిధ దేశాల ప్రజల మధ్య పరస్పరాభిప్రాయాల సదవగాహనను పెంపొందించడానికి సమర్థమైన తంతి వార్తా ప్రసారాల విధానం అవసరమని అన్నారు.

బొంబాయి హైకోర్టుకు కమ్యూనిస్టుల అర్జీలు

బొంబాయి, జనవరి 29—భారత రక్షణ నిబంధనల క్రింద తమ నిర్బంధంపై ఆక్షేపణ తెలియజేస్తూ, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ బి. టి. రణదివే, మరి 11 మంది న్యాయస్థానానికి పెట్టి వాదించుకొనేందుకు అనుమతిని కోరుతూ దాఖలు చేసిన దరఖాస్తులను హైకోర్టు న్యాయమూర్తులు శ్రీయుతులు బల్కుండే, పాటేకర్ విచారించడానికి అంగీకరించారు.

ఆరోగ్యవంతులయిన శిశువులకు బహుమతులు

—కాకినాడ ప్రదర్శనలో

కాకినాడ, జనవరి 24— ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యాన ఇక్కడ శిశు ప్రదర్శనం జరిగింది. మెసర్స్ హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్స్ వారు ఈ ప్రదర్శనను నిర్వహించారు.

డాక్టర్ ఎ. రమణ, డాక్టర్ విశ్వేశ్వరరావు, డాక్టర్ పిమ్మె, శ్రీమతి ఎ. సన్యాసి ఫుడ్ జడ్జీలుగా వ్యవహరించారు.

ఆరు నెలలనుంచి ఏడాది వరకు వయస్సుగల శిశువులకు శ్రీమతి నిర్మల, నారాయణరావు, డాక్టర్ కమలాదేవి, శ్రీమతి జ్యోతి, శ్రీమతి శ్యామల జడ్జీలుగా వ్యవహరించారు.

ఏడాదినుంచి రెండు సంవత్సరాల వరకు వయస్సుగల శిశువుల విషయంలో డాక్టర్ ఎన్. ఇందిరాదేవి, డాక్టర్ కె. రామచంద్రరావు, డాక్టర్ పి. పి. వర్మ జడ్జీలుగా వ్యవహరించారు.

(గ్రూప్ 1— ప్రత్యేక బహుమతి రోమిక్కి (శ్రీ సంతోష్ కుమార్తె), (గ్రూప్ 2— బహుమతి మంగాయమ్మకు (శ్రీమతి సూర్యకాంతం కుమార్తె), (గ్రూప్ 3— బహుమతి బుజ్జికి (శ్రీ కె. ఎ. రమణమూర్తి కుమారుడు) ఇవ్వబడినవి.

ఈ బహుమతులు రామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ నిరాళమిచ్చింది.

ఫలితాలు ఇలా ప్రకటింపబడినవి:

(గ్రూప్ 1: మొదటి బహుమతి— జనిగాం నిర్మల, రెండవ బహుమతి— సీతామహాలక్ష్మి, మూడవ బహుమతి— వెంకటరమణ.

(గ్రూప్ 2: మొదటి బహుమతి వెంకట శ్రీనివాసన్. రెండవ బహుమతి నాగేంద్రరావు. మూడవ బహుమతి శ్రీనివాసన్.

(గ్రూప్ 3: మొదటి బహుమతి— వి. రామమూర్తి, రెండవ బహుమతి— విజయ. మూడవ బహుమతి— బి. తిరుమల శ్రీనివాసరావు.

జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. ఎస్. రావు బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ బి. వి. సత్యమూర్తి (హైదరాబాద్ కెమికల్స్ ఫర్మసిటీ అసిస్టెంటు) వందన సమర్పణ చేశారు.

పగటి వెలుతురును విద్యుచ్ఛక్తిగా మార్చే కొత్తపద్ధతి

లండన్, జనవరి 24—పర్ఫెక్టుల్ సోలార్ సెల్స్ (బ్రిటన్‌లో తయారు కావడంతో సూర్యునినుంచి వచ్చే వెలుతురును భారీ ఎత్తున విద్యుచ్ఛక్తిగా మార్చవచ్చుననే ఆశ ఫలించే అవకాశాలు ఎక్కువైనవి. ఎట్టి వాతావరణమునకైనా తట్టుకుని పనిచేయగలవు ఈ సోలార్ సెల్స్.

కృత్రిమ ఉపగ్రహంలోని ఎలెక్ట్రానిక్ పరికరాలకు కావలసిన విద్యుచ్ఛక్తిని సూర్యుని వెలుతురునుంచి తయారుచేసే బ్యాటరీలలో నిలవచేయడంతో సోలార్ సెల్స్ పద్ధతి లోకానికి తెలిసినది. ఇంతవరకు అమలులో ఉన్న పద్ధతులలోకంటె తక్కువ ఖర్చుతో, ఎక్కువ సమర్థవంతంగా పనిచేసే సోలార్ సెల్స్‌ను తయారు చేయడమే బ్రిటిష్ సంస్థ ఇప్పుడు చేసిన పని. సముద్రంమీద, లేదా దూర ప్రదేశాలలో విద్యుచ్ఛక్తిని తయారుచేయడానికి ఉపయోగపడుతుంది ఎం. ఎస్. 40 రకం పరికరమంటారు దీనిని.

పశ్చిమ సింధుశాఖ తీరాన నూనె బావుల ప్రత్యేకం పరికరములకు కావలసిన విద్యుచ్ఛక్తిని తయారు చేసేందుకు ఎం. ఎస్. 40 పరికరములను పంపినారు. అక్కడ ప్రయోగంగా వీటిని ఉపయోగించి చూస్తారు. ఈ కొత్త పద్ధతిలో గంటసేపు (వాట్) విద్యుత్‌ను తయారు చెయ్యడానికి అయ్యే ఖర్చు పెన్నీ మాత్రమే.

భారత్ విదేశీ వ్యాపారాభివృద్ధి

రెండేండ్లలో రు. 28 కోట్లనుండి రు. 155 కోట్ల పెరుగుదల

మద్రాసు, జనవరి 27—రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేసిన వ్యాపార సంస్థల కృషి ఫలితంగా భారతదేశం విదేశీ వ్యాపారం గత రెండేండ్లలో రు. 28 కోట్లనుండి రు. 155 కోట్లకు పెరగడానికి కారణమైందని కేంద్ర అంతర్జాతీయ వర్తకపు మంత్రి శ్రీ మనుభాయి షా నేడు చెప్పారు.

పలు విదేశాల ప్రతినిధులు హాజరైన భారత తోళ్ల ప్రదర్శనను కేంద్రమంత్రి ప్రారంభిస్తూ విదేశీ వ్యాపారం విషయంలో ప్రభుత్వ రంగం, ప్రైవేటురంగాల మధ్య వివాదం వైరభావం లేదని మనదేశపు విదేశీ వ్యాపారం ఇతోధికంగా వృద్ధి చెందడానికి ఇలాంటి ప్రభుత్వ వ్యాపార సంస్థ ఇంకా ఎంతైనా అవసరమనీ ఆయన అన్నారు.

రష్యా ప్రధానిపై అల్బేనియా ఆరోపణలు

పెకింగ్, జనవరి 27— అల్బేనియాతో రష్యాకుగల అన్ని ఆర్థిక ఒడంబడికలను, ఋణాలను రద్దుచేసి, అల్బేనియాపై సైనిక దిగ్బంధనం ప్రయోగించాడని రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌ను నిందిస్తూ అల్బేనియా ప్రభుత్వ వార్తాపత్రిక జనవరి 18న వ్రాసిన సంపాదకీయాన్ని చైనా ప్రభుత్వ వార్తా సంస్థ "హ్సిన్హువా" నిన్న ప్రచురించింది.

కొలంబో ప్రతిపాదనలను చైనా ఆమోదించి తీరాలి

చర్చలు జరగాలంటే భారతదేశం షరతు: శ్రీ శాస్త్రి స్పష్టీకరణ

ఢిల్లీ, జనవరి 28—

భారతదేశంవలెనే చైనా కూడా కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదిస్తేనే కానీ సరిహద్దు వివాదంపై ఉభయ దేశాలమధ్య సంప్రతింపులు పునఃప్రారంభంకావని కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిన్న ఇక్కడ నేపాల్ పత్రికా ప్రతినిధి వర్గంతో మాట్లాడుతూ స్పష్టీకరించారు.

భారత—చైనా సంబంధాలపై వ్యాఖ్యానించవలసిందిగా శ్రీ శాస్త్రిని నేపాల్ పత్రికా ప్రతినిధివర్గం కోరింది.

కొలంబో ప్రతిపాదనలను చైనా ఆమోదించే విషయంపై భారతదేశ వైఖరిని ప్రధాని శ్రీ నెహ్రూ కూడా చాలాసార్లు స్పష్టం చేసినట్లు శ్రీ శాస్త్రి తెలిపారు.

ప్రశ్న: భారత—నేపాల్ సంబంధాలపై మీ అభిప్రాయం?

శ్రీ శాస్త్రి: చాలా దృఢమైనవని అనుకుంటాను.

నేపాల్ పత్రికా ప్రతినిధులలో ఒకరు: (పరరాష్ట్ర మంత్రిగా నేపాల్‌కు) మీరాక వాతావరణాన్ని పూర్తిగా మార్చివేసింది. ఉభయ దేశాల మధ్య సంబంధాలు చాలా మెరుగుపడినాయి.

నేపాల్‌కు భారతదేశం ఇస్తున్న సహాయం చాలా విలువైనదని ప్రతినిధివర్గం తెలియజేసింది. నేపాల్ ప్రారంభించిన ప్రాజెక్టులను త్వరితంగా పూర్తి చేస్తారనే ఆశాభావం వెలిబుచ్చి, ఈ కార్యక్రమం ప్రకారం భారత ప్రభుత్వం తప్పక సహాయం చేస్తుందని శ్రీ శాస్త్రి హామీ ఇచ్చారు.

అల్లరుల విషయంలో భారత, పాకిస్తాన్ల వైఖరి

శ్రీ చక్రవర్తి పరిశీలన

సమితి, జనవరి 27— బెంగాల్, పాకిస్తాన్ అల్లరుల విషయంలో భారత, పాకిస్తాన్ ప్రభుత్వాల వైఖరిపై తారతమ్య పరిశీలన జరిగింది. పాకిస్తాన్ ప్రభుత్వానికి సమాధానం పంపుతూ 'భద్రతా మండలికి పాకిస్తాన్ చేసిన విజ్ఞప్తిలో, తూర్పు పాకిస్తాన్ తీవ్ర పరిస్థితిని పేర్కొన్నదని' సూచించింది.

సమితి భారత ప్రతినిధి శ్రీ బి. ఎన్. చక్రవర్తి లేఖలో ఇలా పేర్కొన్నారు: "కలకత్తాలోను, పశ్చిమ బెంగాల్‌లోను అల్లరులు సమసిపోయాయి. ఇప్పుడు భారత ప్రభుత్వం పునరావాస కార్యక్రమం కొనసాగిస్తున్నది. కలకత్తాలోని హిందువులు, మహమ్మదీయులు ప్రభుత్వంతో సహకరిస్తున్నారు.

"తూర్పు పాకిస్తాన్ హిందువులపై అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. సమసిపోవలసిందిపోగా, మరీ ఎక్కువైనాయి. ఢక్కా, నారాయణగంజ, చిట్టగాంగ్ మొదలైన ప్రదేశాలలో జనవరి 14 నుండి పరిస్థితి తీవ్రంగా వుంటున్నది. తూర్పు పాకిస్తాన్ అల్లరుల వార్తలు ప్రచురించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం నిషేధించింది. పాకిస్తాన్‌లోని మత విద్వేషం వల్ల వందలాది హిందువులు చనిపోయారు. హిందువులు ఉండే గ్రామాలు తగులబడిపోయాయి. ఒక్క ఢక్కాలోనే 50 వేల మంది నిర్వాసితులైనారు. కానీ పాకిస్తాన్ విదేశాంగ మంత్రి లేఖలో ఈ విషయాలు లేవు.

"అంతకు ముందు ఖుల్నాలో హత్యలు, గృహ దహనాలు విపరీతంగా జరిగినాయి. అనేక మంది శరణార్థులు పాకిస్తాన్ నుండి బెంగాల్ వలస వస్తున్నారు. అవే కలకత్తాలోను, ఆ పరిసరాలలోను అల్లరులకు కారణమైనాయి.

రహదారుల అభివృద్ధి

అధిక పెట్టుబడి అవసరం

మద్రాసు, జనవరి 28— నాల్గవ ప్రణాళికా కాలంలో రహదారుల అభివృద్ధి నిమిత్తం రు. 1700 కోట్లు వ్యయపరచడం అవసరమని భారత రోడ్డు రవాణా అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు డా. ఎస్. పి. ఆంటియా విజ్ఞాపనచేశారు.

మద్రాసు ప్రాంతీయ సంఘ త్రైమాసిక సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ 20 యేండ్ల రోడ్ల పథకం క్రింద అభివృద్ధి పనులకై ఇంజనీర్లు యిదివరకు సూచించిన రు. 1065 కోట్ల పెట్టుబడి మొత్తం యీ పనులకు చాలదనీ, రు. 1700 కోట్ల పెట్టుబడి అవసరమై ఉంటుందని చెప్పారు. నాగపూరు పథకం పనులు త్వరగా సాగడానికి అనుకూలించదని, అందులో అంచనాల కూడా తక్కువగా ఉన్నాయని, కొన్ని ప్రాంతాలలో అసలే రోడ్లులేని చోట్లు ఉన్నాయనీ ఆయన అన్నారు.

రైల్వేలు ఒకవేళ శక్తివంతంగా పూర్తిగా సామగ్రి రవాణా సాగిస్తే కూడా 2600 లక్షలు నరుకు మోయగలదు. 3750 లక్షల టన్నుల నరుకు మొత్తంపైన రవాణా కావలసిఉంటుంది. రోడ్డు రవాణా పథకాల ద్వారా 200 లక్షల టన్నుల నరుకుమాత్రం రవాణా అవుతూ ఉంది. రోడ్డును అభివృద్ధిపరచి 1040 లక్షల టన్నుల దాకా రవాణా అవటానికి సదుపాయం చేయాలని ఆయన అన్నారు.

తూర్పు పాకిస్తాన్ పరిస్థితులు

నెహ్రూతో పార్థసారథి సంప్రతింపులు

ఢిల్లీ, జనవరి 28— పాకిస్తాన్‌లో భారత హైకమీషనర్ శ్రీ జి. పార్థసారథి నిన్న ప్రధాని నెహ్రూను సందర్శించి ఒక అర్జంటు చర్చ సంప్రదించారు. తర్వాత కేంద్ర మంత్రి శ్రీ శాస్త్రిని కూడా కలుసుకొన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో ఇప్పటికీ సాగుతున్న మత కలహాల పరిస్థితులు, వేలాది మంది హతులైన ఉదంతం ప్రస్తుతం అక్కడివారి స్థితి ఎట్టి విషమంగా, శ్రీ శాస్త్రి ప్రధాని నెహ్రూకు శ్రీ పార్థసారథి తెలిపినట్లు భావిస్తున్నారు.

శ్రీ పార్థసారథి సంప్రదింపులకై శనివారం ఢిల్లీ వచ్చారు. నేడు మరలా తిరిగి శ్రీ శాస్త్రిని కలుసుకొంటున్నారు.

శ్రీ శాస్త్రి ఇటీవల తూర్పు పాకిస్తాన్ పరిస్థితులను గురించి విదేశాంగ శాఖ ఉద్యోగ వర్గాల ద్వారా కూడా తెలుసుకొంటున్నారు. (ప.ఐ.)

దక్షిణ భారత తెలుగు బాప్టిస్టు చర్చిల సభ

వరంగల్, జనవరి 24— అమెరికన్ క్రైస్తవ మత ప్రచారకులు విద్యాసంస్థలు, వైద్యశాలలు, ప్రచారక సంస్థల పరిపాలనకు అవరోధం కలిగిస్తున్నారని కాజీపేటలో జరిగిన దక్షిణ భారత తెలుగు బాప్టిస్టు చర్చీ 65 వ మహాసభలో శ్రీ జె. ఎడ్వర్డ్ విమర్శించారు.

ఈ సభ నాలుగు రోజులు జరిగింది. శ్రీ ఎడ్వర్డ్ అమెరికన్ తెలుగు బాప్టిస్టు వర్కి చరిత్రను సమీక్షించారు

1871 వ సంవత్సరంలో కెనడియన్ బాప్టిస్టు మిషనరీలసభ ఏర్పాటు అయిందనీ దీనిలో కొలదిమంది భారతీయ ప్రతినిధులు కూడా ఉన్నారు. భారతీయులు తమ అభిప్రాయాలు తెలియ చేయడానికి మాత్రమే అనుమతి ఇవ్వబడేది. కాని, సంస్థల పరిపాలనతో వారికి స్థానంలేదు.

శీఘ్రంగాను! భద్రంగాను! పొదుపుగాను!

మీ సరుకులు రవాణా అయేందుకు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ వారి

రాత్రి పార్శెల్ సర్వీసులో మీ పార్శెల్లు బుక్ చేయండి.

ఈ రోజు బుక్ చేసే - మరునాడు ఉదయం బట్వాడా.

దిగువ చోట్ల బుకింగు, డెలివరీ: హైదరాబాద్. విజయవాడ, నిజామాబాద్, నరసాపూర్, తాడేపల్లిగూడెం, మచిలీపట్టణం

అన్ని రోజులలో ఉ॥ 9 గం॥ నుంచి రాత్రి 7 గం॥ వరకు

రేట్లు: కి. గ్రా. 0.08 న. పై; 80 నుంచి 100 కి. గ్రా. రు 6.40 న పై.

అంతకుపై కి. గ్రా లకు బేసిక్ రేటుమీద 20% కన్సెషన్.

మలేసియా వివాద పరిష్కార కృషికి ఈజిప్ట్ సహాయం

కైరో, జనవరి 27— మలేసియా ఇండొనేసియాల మధ్యగల విభేదాలను పరిష్కరించి వాటి మధ్య సత్సంబంధాల పునస్థాపనకై అరబ్ రిపబ్లిక్ శక్తి వంచన లేకుండా కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నదని నేడిక్కడ ప్రకటించారు.

12 మంది సభ్యులతో కూడిన మలేసియా సౌహార్ద ప్రతినిధివర్గం సింగపూర్ ప్రధాని శ్రీ లీ కువాన్‌యూ నాయకత్వాన ఇక్కడికి వచ్చి, తన పర్యటనను ముగించుకొన్న సందర్భంలో చేసిన ఈ సంయుక్త ప్రకటనలో, మలేసియా ఇండొనేసియాల మధ్య ఏర్పడిన విభేదాలు విని అరబ్ రిపబ్లిక్ "ఆందోళన" చెందిందని కూడా తెలిపారు.

మలేసియా సందర్శనకు రావలసినదిగా మలేసియా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్ పంపిన ఆహ్వానాన్ని అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ అంగీకరించారనీ, దీనికి తేదీని తరువాత నిర్ణయిస్తారనీ, ఆ పర్యటన కాలంలో శ్రీ నాసర్ ఆ ప్రాంతంలోని ఇతర దేశాలను కూడా సందర్శిస్తారనీ ఈ ప్రకటనలో తెలిపారు.

మలేసియా ప్రతినిధివర్గం నేడు ఇక్కడి నుండి ట్యునీషియాకు వెళ్ళింది.

పరిశ్రమల వృద్ధితో సామాజికాభివృద్ధి

జాతి ఆరోగ్యం దృష్ట్యా అవసరమని డాక్టర్ సుశీలా నయ్యర్ విజ్ఞప్తి

ఢిల్లీ, జనవరి 28—

పట్టణాలు, పరిశ్రమల వృద్ధి దుష్పరిణామాల వల్ల ప్రజలు ఇబ్బందుల పాలుకాకుండా ఉండాలంటే పారిశ్రామికాభివృద్ధితో పాటు సామాజికాభివృద్ధి కూడా కుంటువడకుండా కొనసాగాలని కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

గుండె జబ్బులపై భారతీయ సంఘ చతుర్థ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ డాక్టర్ సుశీలానయ్యర్ ఇంకా ఇట్లా అన్నారు: "ఒక కొత్త ఫ్యాక్టరీనికానీ, పరిశ్రమను కానీ నెలకొల్పేటపుడు వాటిలో సిబ్బంది కాని, ఆ ప్రాంతంలోని ప్రజలుకాని వాటివల్ల ఆరోగ్యానికి హాని కలుగకుండా ప్రారంభ దశనుంచీ నిపుణుల సలహాలు తీసుకోవాలి.

"ఫ్యాక్టరీల పొగ, చెత్త, మురుగు బయటకు పోయే ఏర్పాట్లు సక్రమంగా లేకపోతే ఒకటి రెండు దశాబ్దాలలోనే గుండె జబ్బులు, ఇంకా తీవ్రమైన బోరకాలు వ్యాధి ఎక్కువై పోయి జాతి అంతా అనారోగ్యంతో నిర్వీర్యమై పోగల ప్రమాదం ఉంటుంది.

"దేశం వ్యావసాయిక ఆర్థిక వ్యవస నుంచి పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థలోకి మారే సంధి కాలంలో ఈ గుండె జబ్బులు సమస్యకు చాలా ప్రాముఖ్యం ఇవ్వాలి. గతంలో విపరీతంగా ప్రాణహాని కలిగించిన పెద్ద వ్యాధులను చాలా వరకు అదుపులో పెట్టుకోగలిగాము. క్షయ వ్యాధిమాత్రం ఇంకా పెద్ద సమస్యగా ఉన్నది.

"పరిశ్రమలలో పనిచేసే కార్మికులలో గుండెవ్యాధుల నివారణకు ఇంకా తగినన్ని చర్యలు తీసుకొనకపోవడం విచారకరమైన విషయం. విరికి వైద్య సదుపాయాలు విస్తృతం చేయాలి.

"ప్రజలు మనగ పూర్వికులవలె నిరాడంబరమైన జీవితం గడపడం అలవరచుకొంటే ఉబ్బసం మొదలయిన గుండె జబ్బులు చాలా వరకు నివారించుకొన వచ్చును.

"గుండె వ్యాధులకు వైద్యం చేసే నిపుణులు కూడా మనకు చాలా తక్కువ."

ఈ సమావేశానికి డాక్టర్ ఎస్. కె. సేన్ అధ్యక్షత వహించారు. వైద్యులు తక్కువగా ఉన్న ఈ సమయంలో ప్రభుత్వ వైద్యులు, వైద్య కళాశాలలో కొద్దికాలంమాత్రం పని చేసే అధ్యాపకులు విడిగా వైద్యం చేసేందుకు అనుమతించాలని డాక్టర్ సేన్ సూచించారు. కనీసం పెద్దపట్టణాలలోనైనా అత్యాధునికమైన వైద్యసామగ్రి తెప్పించాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ఆరోగ్య ఉపమంత్రి డాక్టర్ డి. ఎస్. రాజా కూడా మాట్లాడారు.

ఆచార్య జె. డి. ఎస్. కెమెరన్ ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ పొగ త్రాగరాదనే ఉద్యమాన్ని సాగించాలని సూచించారు.

ఉపాధ్యాయులే జాతికి విజ్ఞానదాతలు

డాక్టర్ జాకీర్‌హుసేన్ ప్రశంస

తిరుచునాపల్లి, జనవరి 24— ప్రజలకు ఉన్నతమైన జీవిత సంప్రదాయాలు, విజ్ఞానాన్ని ప్రసాదించేవారు ఉపాధ్యాయులని, మానవ జీవితంలోని వాస్తవిక విలువను విద్యార్థులకు అందజేయగలరనీ, ఉపాధ్యాయులకు పై విధులను నెరవేర్చే నైపుణ్యం, అనుభవం లేనిపట్ల వారు అపమార్గంలో పై స్థానాలను అలంకరించినట్లు భావించాలని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ అన్నారు.

జమాల్ మహమ్మద్ కళాశాలలో నిర్మించనున్న పోస్టు గ్రాడ్యుయేట్ బ్లాకుకు ఉపరాష్ట్రపతి శంకుస్థాపన చేశారు.

ఉపాధ్యాయు లెప్పుడూ వ్యక్తిగతంగా స్వంత బాధ్యతలు కలిగిఉండడమే కాకుండా, సంఘంపై కూడా సమాన బాధ్యత కలిగివుండాలని, ఉపాధ్యాయుల వృత్తి జీవితం సమగ్ర అనుభవాన్ని గడించాలని యువకులకు సంబంధ పడినదని, అనుభవంలేని వారందరికి విజ్ఞాన భిక్ష పెట్టడమే ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యమని వా రన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను సక్రమ మార్గంలో నడిపించడానికి సలహాలు యివ్వడంతో సరిపోదనీ, ఉపాధ్యాయుల సేవను సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత విద్యార్థులపై ఉన్నదని వా రన్నారు.

ఈ ఉత్సవ సందర్భంలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఏ. లక్ష్మణస్వామిమొదలియార్, తదితరులు శుభసందేశాలు పంపారు.

క్రీడాలోకం

రైల్వేల హాకీ పోటీ డ్రా

మద్రాసు, జనవరి 28—రైల్వేల హాకీ క్వార్టరు ఫైనలులో ఇంటెగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీ జట్టుతో ఈశాన్య రైల్వే జట్టు గోలు లేక డ్రా చేసుకుంది. అదనముగా ఆట సాగినప్పటికీ ఫలితం మారలేదు.

ఐ. సి. ఎఫ్. జట్టు ఆటగాళ్లు సమర్థంగా ఆడారుగాని గోలు సమీపాననున్నపుడు సాహసించి గోలు సాధించలేకపోయారు. ఈశాన్య జట్టు ఆటకాడు సురేందర్ ఐ. సి. ఎఫ్. ముట్టడులను చక్కగా ప్రతిఘటిస్తూ వచ్చాడు.

త్రిలోకికర్ హాకీ

మదనపల్లి, జనవరి 28—ఆంధ్ర హాకీ సంఘం యాజమాన్యమున మదనపల్లిలో జనవరి 29 వ తేదీనుండి త్రిలోకికర్ గోల్డుకప్ హాకీ వార్షిక పోటీలు జరుగుతాయి.

14 జట్లు బెంగుళూరు, అనంతపురం, మద్రాసు, కర్నూలు, చిత్తూరుజిల్లాలనుంచి పాల్గొంటున్నవి.

ప్రారంభ పోటీ జనవరి 29 న అనంతపురం జిల్లా హాకీ జట్టు (బి) కిని బిసెంటు జట్టుకును జరుగుతుంది.

వైమానికదళం విజయం

న్యూఢిల్లీ, జనవరి 28— ఇక్కడ సర్వీసెస్ హాకీ ఛాంపియన్‌షిప్‌లో కార్పొరేషన్ స్టేడియంలో వైమానికదళం పశ్చిమ సైనిక జట్టును 2—1 గోలులతో గెలిచింది. వైమానికదళం యిప్పటివరకు ఆడిన మొత్తం మూడు పోటీలలో విజయం సాధించింది.

అంతకుముందు సెంట్రల్ జట్టు తూర్పు మండలం జట్టును 1—0 గోలుతో సులభంగా గెలిచింది.

మద్రాసు యూనివర్సిటీ టెన్నిస్

మద్రాసు, జనవరి 28—మద్రాసు యూనివర్సిటీ టెన్నిస్ సింగిల్సు కడపటి పోటీలో లా కాలేజి విద్యార్థి మహ్మదాలి, కోయంబత్తూరు నివాసి వి. వెంకటేశ్వరన్‌ను ఎదుర్కొంటాడు.

సెమీఫైనల్సులో నేడు మహ్మదాలి, ఆంతోని రాజును (తిరుచి సెంట్ జోసెఫ్స్ కాలేజి) 6—1, 6—1 తో గెలిచాడు. వి. వెంకటేశ్వరన్, చంద్రశేఖరన్‌ను (విరుధునగర్ కాలేజి, మధుర) 6—2, 6—4 తో ఓడించాడు.

డబుల్సు సెమీఫైనల్సులో ఎస్. రామమూర్తి, ఎస్. లక్ష్మణన్ (ఇంజనీరింగ్ కాలేజి) వెంకటేశ్వరన్, బాలసుబ్రహ్మణ్యం జట్టును (కోయంబత్తూరు టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్) 6—2, 6—3 తో గెలిచారు.

దక్షిణాఫ్రికాకు ఆహ్వానం

ఒలింపిక్ కమిటీ ఉపసంహారణ

ఇన్సుబర్గ్, జనవరి 28—టోకియో ఒలింపిక్ పోటీలలో పాల్గొనమని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం దక్షిణాఫ్రికాకు యిదివరకు అందజేసిన ఆహ్వానము ఉపసంహరించి వేసినట్లు పై కమిటీ యిక్కడ ప్రకటించింది.

క్రీడలలో రంగు వివక్షతను పాటించరాదనే తీర్మానాన్ని దక్షిణాఫ్రికా గౌరవించకపోయినందున యీ ఆహ్వానం రద్దుచేయడమైందని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘాధ్యక్షుడు శ్రీ అవెరె బ్రుండేజ తెలియజేశారు.

ఆసియాలాన్ టెన్నిస్ పోటీలు

కలకత్తా, జనవరి 28—ఇక్కడ జనవరి 30 వ తేదీనుండి ప్రారంభం కాగల ఆసియా లాన్ టెన్నిస్ సింగిల్సు పోటీలలో 8 మంది భారతీయులకు 4 గురు విదేశీ ఆటగాళ్లకు ఆధిక్యం యివ్వబడింది. రామనాథ కృష్ణన్‌కు యీ అధికతలో సహా అగ్రస్థానం యిచ్చి ఉన్నారు. విదేశీ ఆటగాళ్లలో ఏ. ఆర్. మిల్సుకు (బ్రిటన్) అగ్రస్థానం లభించింది. స్త్రీల సింగిల్సులో శ్రీమతి జీల్ మిల్సుకు అధికతనొసంగి ఉన్నారు. ఢిల్లీనుండి రావలసిన రష్యన్ ఆటగాళ్లు వచ్చాక పోటీల కార్యక్రమం నిర్ణయమవుతుంది.

మద్యనిషేధశాఖవైఖరికి నెల్లూరు ప్రజల నిరసన

నెల్లూరు, జనవరి 29—

మద్యనిషేధ శాఖోద్యోగులు కొందరు బాహాటంగా లంచాలు తీసుకుంటూ అవినీతికి పాల్పడుతూ మద్యనిషేధం ఉల్లంఘనకు ప్రోత్సాహమిస్తున్నారని ఆరోపిస్తూ అందుకు నెల్లూరు పట్టణంలో పెద్ద నిరసన ప్రదర్శనం చేశారు.

నెల్లూరు పౌరులు 200 మంది ఊరేగింపు జరిపారు. వీరివెంట పెక్కుమంది సైకిళ్లపై వెళ్లారు. ఊరేగింపు పట్టణ మధ్య వీధులలో సాగింది. నిరసన ప్రదర్శనంలో భాగంగా కరపత్రాలు పంచిపెట్టారు. జిల్లా అధికారిపైన, టౌన్ ఇన్‌స్పెక్టర్‌పైన, పెట్టీ ఆఫీసరుపైన మద్యనిషేధశాఖ కానిస్టేబిల్సుపైన ఆరోపణలు చేయబడినవి.

మద్యపానాన్ని, బహిరంగంగా సారా విక్రయాన్ని మద్యనిషేధశాఖ సిబ్బంది ప్రోత్సహిస్తున్నారని, ఉద్యోగుల వైఖరిని ప్రశ్నించి, నిగ్గదీసి అడిగినవారిపై త్రాగుబోతులను ఉసికొల్పుతున్నారని కూడా ఆరోపింపబడింది. తత్ఫలితంగా శాంతికి భంగం కలుగుతున్నదని చెప్పబడుతున్నది.

మద్యనిషేధంశాఖ జిల్లా అధికారి ఎదుటనే బాహాటంగా దొంగసారా అమ్ముతున్నారట. అదేమని ఎందరో విజ్ఞప్తులు చేసుకున్నా కార్యంలేకపోయిందట. మామూలు 50 రూపాయలనుంచి 100 రూపాయలవరకు వసూలు చేస్తూ ఇతర ప్రాంతాలనుంచి దొంగసారా ఈ పట్టణంలోకి రవాణా చెయ్యడానికి అధికారులు అనుమతిస్తున్నారని కూడా ఆరోపణలలో పేర్కొనబడింది.

ప్రజలను మద్యపాన వ్యసనం నుంచి కాపాడడానికి, దొంగసారా రవాణాను, బాహాటంగా సారా విక్రయాన్ని అంతమొందించడానికి వెంటనే గట్టి చర్య తీసుకోవలసిందని ప్రభుత్వానికి పురజనుల తరపున విజ్ఞప్తి చేయడమైనది. (మ. వి.)

మద్రాసు, జనవరి 28—ఇండియాలోని బ్రిటిష్ హైకమీషనర్ సర్ పాల్ గోర్—బూత్ ఈ నెల 30 వ తేదీకి సతీసమేతంగా మద్రాసుకు వచ్చి రెండురోజులు వుంటారు.

ఆనందరావుకు బిలియర్డ్సు బిరుదు

మద్రాసు, జనవరి 28—సుకృత లక్ష్మీ విలాస్‌సభవారు నిర్వహించిన బిలియర్డ్సు టోర్నమెంటులో వి. వి. ఆనందరావు, సి. ఏ. మజీద్‌ను 1072—902 పాయింట్లతో ఓడించి వనుమర్తి కుప్పురెడ్డి రోలింగ్ షీల్డును గెలుచుకున్నాడు.

శ్రీ సి. రామస్వామి అధ్యక్షత వహించి బహుమతులు పంచిపెట్టారు.

పట్టణాలలో అక్ట్రాయ్ సుంకాల తొలగింపు

రాష్ట్ర పురపాలక సంఘాల అధ్యక్షమండలి విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 28—

పట్టణాలన్నింటిలోనూ అక్ట్రాయ్ సుంకాన్ని రద్దుచేయాలని, రాష్ట్ర సమగ్ర పురపాలక సంస్థల చట్టంలో యిందుకు సంబంధపడిన అంశాలను తొలగించాలని రాష్ట్ర పట్టణ పాలక సంఘాల అధ్యక్షుల సమావేశంలో తీర్మానించారు.

ఈ విషయమై ప్రస్తుతం సమగ్ర పట్టణ పాలక సంఘాల చట్టాన్ని పరిశీలిస్తున్న సమష్టి పరిశీలన సంఘానికి ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించాలని కూడా తీర్మానించుకొన్నారు.

నిన్న జరిగిన ఈ సమావేశానికి ఉపాధ్యక్షుడు శ్రీ మహమ్మద్ రహ్మతుల్లా అధ్యక్షత వహించారు.

ఆస్తి, గృహంపై విధించే పన్నులన్నీ బాడుగల ప్రాతిపదికగా జరగాలని, పురపాలకసంఘాలు అధ్యక్షులకు పర్యవేక్షణాధికారాలు యిస్తేనేకాని పాలకరంగంలో సమన్వయ సహకారం సాధించడానికి వీలుకాదని, పురపాలక సంఘాల సమావేశాలలో అధికార వియుక్త సభ్యులుగా శాసన సభ్యులు హాజరైనప్పుడు వారికి వోటింగు హక్కు వుండరాదని తీర్మానించుకొన్నారు.

ఈ విషయమై సమష్టి పరిశీలక సంఘానికి విజ్ఞప్తి పత్రాలు పంపాలని రాష్ట్ర పట్టణ పాలక శాఖ మంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య సూచించారు.

ఈ సమావేశంలో సమగ్ర పట్టణ పాలక సంఘాల శాసనంలోని అన్ని అంశాలపైన సుదీర్ఘంగా చర్చలు జరిపారు.

ఎల్లప్పుడు
సౌత్ ఇండియా విస్కోస్ రేయాన్ యారన్‌నే కోరండి
మన్నిక, నాణ్యత, స్థిరత్వము గలది
రెడీ స్టాకు లభించును
క్వాలిటీ ఏజెన్సీస్
462, మింట్ స్ట్రీట్, మద్రాసు - 3.
మద్రాసు, చెంగల్పట్, ఉత్తర ఆర్కాట్, తంజావూరు మరియు ఆంధ్రప్రదేశ్‌కు డీలరు

జర్మెక్స్
చర్మ వ్యాధులకు

ఎగ్జిమా, ఏనుగు దురద, తామర, మొటిమలు, ఉడుకు బొబ్బలు, పుండ్లు నివారించగలదు.
వెటిల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు.

కార్బొరండమ్ యూనివర్సల్ అబ్రేసివ్‌ల
అమ్మకపు ఏర్పాట్లలో
మార్పు
ఈ సుప్రసిద్ధమైన ... అబ్రేసివ్‌లు
1964 ఫిబ్రవరినెల 1 వ తేదినుండి మదరాసు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాలలో తామే అమ్మకపు ఏర్పాటు చేసుకున్నామని తెలుపుటకు కార్బొరండమ్ యూనివర్సల్‌వారు సంతోషంతో తెలుపుతున్నారు. ఇదివరకే మైసూరు రాష్ట్రంలో తామే అమ్మకపు ఏర్పాటు గావించుకున్నారు. అన్ని భోగట్టాలకు (వ్యాపారం — వినియోగం) దయచేసి ఈ చిరునామాకు వ్రాయండి.
కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్,
నేషనల్ ఇన్సూర్యెన్సు బిల్డింగ్సు (2 వ అంతస్తు)
362, ఎస్ప్లనేడ్, మద్రాసు—1. టెలిఫోను: 21437
ఈ ప్రాంతాలలో ఇన్ని సంవత్సరాలుగా కోటెడ్ అబ్రేసివుల పంపిణీలో అమూల్యసహాయము చేసిన మెస్సర్స్ ఆర్. సుబ్బరామన్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసువారికి కార్బొరండమ్ యూనివర్సల్ వారు ఎంతో కృతజ్ఞులు.
కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: 52/53 జహంగీర్ స్ట్రీటు, మద్రాసు-1 టెలిఫోను: 29141 (8 లైనులు) కార్ఖానా: తిరువత్తియూరు

ఆ అధిక తెలుపును చూడండి!
మెక్లీన్స్ వల్లనే

ఇట్లు శోధించి చూడండి

1. మీ నాలుక కొనతో మీ పళ్లమీద తడమండి, జిగటగా అంటుకున్న పొర తగులుతున్నదా?
2. ఇప్పుడు బ్రష్‌తో తోమండి, మీదు చవిచూచు నట్టి జలదరించే పరిశుభ్రతగల దది మెక్లీన్స్ పనిచేయుచున్నదనుటకు నిదర్శనం.. మీ పళ్లను శుభ్రపరచుచున్నది.
3. అధిక శుభ్రతను గమనించండి...అధిక తెలుపును చూడండి! మెక్లీన్స్ వల్లనే.


మెక్లీన్స్ పసుపురంగుగా వుండే పళ్లను తెల్లగా జేయును.
MTP/1/P/2-63-TL



Printed and published on behalf of Andhra Prabha Ltd., by S. V. SWAMY B.A., at the Dinamani Press, Express Estates, Madras-2 Editor: NILAM RAJU VENKATASESHAIAH

ANDHRA PRABHA, MADRAS
[SIMU]LTANEOUSLY PUBLISHED From MADRAS, VIJAYAWADA.

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ ★ Regd. No. M-7796



ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 80/251

సంపుటి: 29 సంచిక: 29 మద్రాసు 31-1-1964 శుక్రవారం 6 పేజీలు: 8 న. పై. (విమానంద్వారా 11 న. పై.)

తాగుడులో ఫ్రాన్సు ఆధిక్యం

పారిస్, జనవరి 30— యూరప్ వారల్లా బాగా తాగే వారిలో, ఫ్రెంచి వారు అగ్రగణ్యులు. ఫ్రాన్సు తర్వాత గణనకు వచ్చేదేశం ఇటలీ. ఫ్రాన్సులో ఒక్కొక్కరూ సాలుకు సరాసరిన 180 సీసాల ద్రాక్ష సారాయి తాగుతారు అని జాతీయ గణాంకశాఖ తేల్చింది. బ్రిటన్‌లో సరాసరి 7 పింట్లు, అమెరికాలో పది పింట్లు.

(నాఫెన్)

స్వాతంత్ర్యోద్యమంలో ఆత్మబలి దానంచేసిన వీరులకు శ్రద్ధాంజలి

బాపూజీ సమాధివద్ద రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రభృతులచే భగవన్నామ సంకీర్తనం

ఉదయం 11 గంటలకు దేశంలో ఎల్లెడలా ప్రజల మౌన ప్రార్థన

ఢిల్లీ, జనవరి 30— స్వాతంత్ర్యోద్యమంలో ప్రాణత్యాగం చేసిన వీరులకు భారతదేశం నేడు జోహారు లర్పించింది. నేడు మహాత్మాగాంధి వర్ధంతి. బాపూజీ సమాధి (రాజఘాట్) పై రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉదయం 11 గంటలకు పుష్పాంజలి సమర్పించారు. అక్కడ చేరిన ప్రజానీకం రెండు నిముషాలు మౌనంవహించి బాపూజీకి, అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

ఉదయం 7 గంటలనుంచి బాపూజీ సమాధి వద్ద రెండు గంటలు భజన చేశారు. డాక్టర్. రాధాకృష్ణన్, డాక్టర్ జకీర్ హుస్సేన్, శ్రీ కామరాజ, శ్రీమతి ఇందిరాగాంధి, ఇతర ప్రముఖులు హాజరైనారు. 9 గంటలనుంచి ఒక గంటసేపు సూత్రయజ్ఞం చేశారు.

ఉదయం 11 గంటలకు దేశంలో ఎల్లెడలా రవాణాలు, ఇతర కార్యకలాపాలు రెండు నిముషాలు ఆగిపోయినాయి. ప్రజలు మౌనంగా నిలిచారు.

ఉదయం 11 గంటలకు తుపాకులు పేల్చారు. వెంటనే మౌన ప్రార్థనలు ప్రారంభమైనాయి. గాంధీజీకి ప్రియమైన 'రఘుపతి రాఘవరాజారాం' సంకీర్తన జరిగింది. సూత్రయజ్ఞం చేశారు.

బొంబాయిలో అన్ని కచేరీలలో, కర్మాగారాలలో, విద్యాలయాలలో ప్రార్థనలతోపాటు, రేవులోని ఓడలు సరిగా 11 గంటలకు ముందు, తుపాకులు పేల్చినాయి. పని స్తంభించిపోయింది.

కలకత్తాలో జరుగుతున్న భారత—ఇంగ్లండ్ జట్ల క్రికెట్‌పోటీ, సరిగా 11 గంటలకు ఆపి, బాపూజీకి శ్రద్ధాంజలి ఘటించారు. బ్యారక్‌పూర్‌లో గాంధీఘాట్‌వద్ద అశేష జనం చేరి మౌన ప్రార్థనలు చేశారు. 16 ఏళ్ల క్రితం ఇక్కడ గంగానదిలో బాపూజీ అస్తికలను నిక్షిప్తంచేశారు. చౌరంగీ—పార్క్ వీధికి కూడలిలో ఉన్న గాంధీజీ విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించారు.

పాట్నాలో గాంధీ స్మారక ఘాట్ (గాంధీవేది) వద్ద గవర్నరు శ్రీ అనంతశయనం పూలమాలలు సమర్పించారు. రెండు పోలీసు దళాలు, ఆయుధాలు తలక్రిందులుచేసి, కీర్తిశేషులకు అభివందనం చేశారు. ఆరుగురు బాకాలు ఊదారు.

పాంజింలో (వాస్కోడిగామా వద్ద) అమరవీరుల స్మారక మందిరానికి ముఖ్యమంత్రి శ్రీ దయానంద్ బండోడ్కర్ ప్రారంభోత్సవం చేశారు. గోవా స్వాతంత్ర్యోద్యమంలో ప్రాణాలు విడిచినవారికోసం మరొక స్మారక మందిరం నిర్మించనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఇదిగాక పాంజిం సమీపంలోని గాస్పర్‌డియాస్ వద్ద ఉన్న అల్‌బుకర్క్ విగ్రహాన్ని [illegible] మహాత్మాగాంధీ విగ్రహాన్ని త్వరలో నెలకొల్ప నున్నట్లు కూడా ప్రకటించారు.

భారత జట్టు తొలి ఇన్నింగ్సు 241 పూర్తి

కలకత్తా, జనవరి 30—ఇంగ్లాండుతో మూడవ టెస్టు క్రికెట్ పోటీలో యీ దిన రెండవ రోజు ఉదయం భారతీయులు తమ తొలి ఇన్నింగ్సును సాగించి నిన్న 9 వికెట్లకు 230 పరుగులకు మరి 11 పరుగులు చేర్చి 241 పరుగులకు అందరూ చెంగిపోయారు.

ఇంగ్లాండుజట్టు ఆ పైన తమ 1 వ ఇన్నింగు ప్రారంభించి టీవేళకు 3 వికెట్లు నష్టపోయి వంద పరుగులు సంపాదించింది.

ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్
ఓటర్లకు విజ్ఞప్తి

1964 ఫిబ్రవరిలో జరుగు ఫార్మసీ కౌన్సిల్ ఎలెక్షనలో మాకు తమ పవిత్రమైన ఓట్లు నిచ్చి గెలిపించ ప్రార్థన.

1. ఎం. అచ్చయ్య
2. ఎం. క్వె. వి. గుప్త
3. టి. వి. గుప్త
4. ఆర్. సి. సుబ్రమణ్యం
5. టి. వి. సూర్యనారాయణ

తూర్పు పాకిస్తాన్ హిందువుల వలస

కేంద్రంచే నిబంధనల సడలింపు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)
కలకత్తా, జనవరి 30— తూర్పు పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాక ప్రజలు భారతదేశంలోకి రాదలిస్తే సానుభూతితో వలస నిబంధనలు సడలించాలని కేంద్రప్రభుత్వం నిశ్చయించినది. తూర్పు పాకిస్తాన్‌లో హిందువులు చాలా విపత్కరమైన, శోచనీయమైన పరిసితిలో ఉండడంవల్ల మానవ మర్యాదల దృష్ట్యా ఈ నిర్ణయం జరిగినట్లు దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న యిక్కడ ప్రకటించారు.

వలస నిబంధనల సడలింపుతో ఇంకా ఎక్కువమంది శరణార్థులు అస్సాంలోకి వస్తారు. ఈ విషయంలో ప్రభుత్వ విధానాన్ని రూపొందించడానికై అస్సాం త్రిపురా ముఖ్యమంత్రులు [illegible] కేంద్రమంత్రులు శ్రీ నందా, శ్రీ టి. టి. కృష్ణమాచారి, శ్రీమెహర్‌చంద్ ఖన్నా చర్చలుజరిపారు. అస్సాం గవర్నర్ శ్రీ విష్ణుసహాయ్‌తో కేంద్ర మంత్రులు ప్రత్యేక సంప్రతింపులు జరిపారు.

అయితే శరణార్థులు అనంతంగా రావచ్చు దీనివల్ల చిక్కులు ఉన్నవని శ్రీ నందా హెచ్చరిస్తూ ఈ విషయంలో కనీస పరిమితులు కొన్నిటిని దృష్టిలో పెట్టుకోవలసి వస్తుందని అన్నారు.

శ్రీ నందా ఇంకా ఇట్లా అన్నారు: "కాందిశీకుల సమస్య జాతీయ సమస్య. పశ్చిమ బెంగాల్‌కు కానీ, ఇతర రాష్ట్రాలకుకానీ భూమి లేదు, నిధులూ లేవు.

"కాందిశీకుల పునరావాసం బాధ్యతను కేంద్రప్రభుత్వం స్వీకరించినది. పునరావాస వసతులకు డబ్బు విషయంలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారితో సంప్రతించే నిమిత్తం అస్సాం త్రిపురా మంత్రులు ఫిబ్రవరి మొదటివారంలో ఢిల్లీకి వెళ్ళుతారు.

"పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాక ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు భద్రత కల్పించే బాధ్యత అసలు పాకిస్తాన్‌ది. భారత సహకారమూ ఉంటుంది.

"ఢక్కా, నారాయణగంజ కల్లోలాలలో మృతుల సంఖ్యపై విదేశ వార్తాసంస్థల ప్రకటన [illegible] కానీ అక్కడి సంఘటనలు ఆదేశానికి గౌరవప్రదమైనవి కావని మాత్రం చెప్పగలను.'

చిత్ర జగత్తు!

'ఏమిటోయ్ కిహాకప!... బండెడు పుస్తకాలు మోసుకొస్తున్నావ్? పుస్తకాల షాపు పెట్టావా ఏమిటి?

'లేదండీ! పబ్లిషరు డబ్బులు ఎగ్గొడితే ... పుస్తకాలన్నా వీశెల లెక్కన అమ్ముకోవచ్చని తెచ్చుకుంటున్నా!...'

ప్రధాని నెహ్రూ ఆరోగ్యం మెరుగు

ఢిల్లీ, జనవరి 30— ప్రధాని శ్రీ నెహ్రూ ఆరోగ్యం బాగా మెరుగవుతున్నట్లు వైద్యులు ప్రకటించారు.

వైద్యులందరి ఆమోదంతో రిపబ్లిక్ దినోత్సవం ఊరేగింపులో ప్రధాని పాల్గొన్నారు. అప్పటి [illegible] వ్యాధిపై గాని స్వస్థతపై గానీ ఎటువంటి ప్రభావం చూపలేదు.

దక్షిణ వియత్నాంలో మరొక సైనిక విప్లవం

ప్రధాని నిర్బంధం అయోమయ పరిస్థితి

సైగాన్, జనవరి 30— సూర్యోదయానికి ముందు రక్తపాత రహితంగా విజయవంతంగా నెరవేర్చినట్లు కనుపిస్తున్నా తిరుగుబాటు మీదట నేడు పారచూట్ సైనికదళాలు, టాంకులు సైగాన్ను ఆక్రమించినది.

తిరుగుబాటు నాయకులు రాజధాని నగరంపై ఆధిపత్యాన్ని స్వాధీనపరచుకొని, సైనిక మండలి నాయకులను గత నవంబరునుండి పరిపాలన సాగిస్తున్న ప్రధాని ఎన్ గుయెన్ ఎన్ గాక్ థోను నిర్బంధించినట్లు తొలి వార్తలు సూచిస్తున్నవి.

తిరుగుబాటుకు జనరల్ ఎన్ గుయెన్ ఖాన్ నాయకత్వం వహించినట్లు కూడా ఆ వార్తలు చెబుతున్నవి. ఆయనను అమెరికావట్ల అభిమానంకల వ్యక్తిగా, దక్షిణ వియత్నాంకు తటస్థ రాజ్యాంగం చేయదలచిన ఫ్రాన్స్ ప్రతిపాదనలకు ప్రబల విరోధిగా పరిగణిస్తున్నారు.

[illegible] జనరల్ ఎన్ గుయెన్ ఖాన్ ఒక రాష్ట్రానికి సేనాపతి. 3 నెలల క్రిందట దీం పరిపాలనను అంతం చేసినప్పటినుండి దక్షిణ వియత్నాంను పాలిస్తున్న సైనిక మండలిని ఆయన టాంకులదళం, పారాచూట్ సైనిక దళం మద్దతుతో నేడు అధికారంనుండి తొలగించారు.

సైనిక మండలి నాయకుల ఇండ్లను సైనిక దళాలు చుట్టు ముట్టడంతో రక్తపాత రహితమైన తిరుగుబాటుకు దోవ ఏర్పడింది.

నిర్బంధించిన సైనిక మండలి నాయకులలో రక్షణమంత్రి, దేశీయాంగమంత్రి కూడా ఉన్నారు.

ఫ్రాన్స్ పరిపాలనలో మధ్య వియత్నాం గవర్నర్‌గా పనిచేసిన ట్రాన్‌వాన్ హో కొత్త ప్రధాని అవుతారని అభిజ్ఞవర్గాలు చెప్పినవి. ఆయన అమెరికావట్ల ప్రగాఢమైన అభిమానం కలిగిన వ్యక్తి.

నేడు సైగాన్ వీధుల్లో పారాచూట్ సైనిక దళాలు, టాంకులు, కవచ శకటాలు [illegible] నప్పటికీ, రాకపోకలకు స్వల్పమైన ఆటంకం మాత్రం కలిగింది. పౌరులలో అనేకమందికి ఏమి జరుగుతున్నదీ తెలియని ఆశ్చర్యంతో మామూలు పనులకు వెళ్ళారు.

బాంగ్‌కాక్: దక్షిణ వియత్నాం [illegible] సైగాన్ రేడియో ప్రకటించింది.

నిండైన తెలుగుకథ, మధురమైన సంగీతం, మరువరాని పాత్రలు, నటన మేళవించి నిర్మించిన ఒక అపూర్వచిత్రాన్ని ఈనాడు మీ రసహృదయాలకు సమర్పిస్తున్నాము

BM బాబూ మూవీస్
మూగమనసులు
నిర్మాత సి. సుందరం. దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు
కథ, మాటలు ఆత్రేయ, ముళ్ళపూడి వెంకటరమణ. సంగీతం కె.వి.మహదేవన్. ఛాయాగ్రహణ దర్శకత్వం పి.ఎల్.రాయ్. పాటలు ఆత్రేయ, దాశరథి, కొసరాజు
2nd యూనిట్ కెమెరా ఎం.కె.రాజు. 2nd యూనిట్ డైరెక్టర్ కె.విశ్వనాథ్. కళ జి.వి.సుబ్బారావు. నృత్యాలు హీరాలాల్, గోపాలకృష్ణ. ఎసోసియేట్ డైరెక్టర్ టి.కృష్ణ. శ్రీ ఫిలిమ్స్ రిలీజ్

ఈ చిత్రం ప్రారంభమునుండి తప్పక చూడవలెను. వెండితెరనవల ఒక రూపాయి. పోస్టేజి 20 న. పై. మధుబుక్స్-విజయవాడ-2.

శుభవార్త

కడుపులో నొప్పి లేక పుండు, తలనొప్పులతో తీవ్రబాధనుండి బాధపడువారికి ప్రత్యేకచికిత్స. వెం రోజులలో గుణము విచ్చును. ఆపరేషన్ అక్కర లేదు. వాడిపరీక్షతో వ్యాధి నిర్ణయింతురు. సంవత్సరాల తరబడి బాధపడుతూ లేక అర్థం కాని మొండివ్యాధులకు నమ్మకమైన చికిత్సలు, డాక్టర్ N.S. రావుగారు ఈ క్రింది విధముగా బస చేయుదురు. ఉదయం 7 గంటల నుంచి సా. 3 గంటలవరకు సంప్రదించవచ్చును.

1వ తేదీ: ఒంగోలు: కృష్ణాలాడ్జి, సంతపేట.
2వ తేదీ: మద్రాసు: మైసూర్ కేఫ్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, 182.183 చైనా బజార్‌రోడ్, మద్రాస్—1.
3వ తేదీ: బెంగుళూరు: తాజ్‌మహల్‌హోటల్ గాంధీనగర్, ఫోన్: 2422.
4వ తేదీ: అనంతపురం: శాంతి విహార్ రిఫ్రెషింగ్ రూమ్సు.
5వ తేదీ: కడప: మైసూర్ మోడరన్ కేఫ్, మెయిన్ రోడ్.
6వ తేదీ: నెల్లూరు: గార్డెన్ హోటల్, ఆదవాని బస్సు స్టాండు వద్ద.
8వ తేదీ: కర్నూలు: ఉడ్‌లాండ్స్ హోటల్, మెయిన్ రోడ్.
10వ తేదీ: హైదరాబాద్: మైసూర్ కేఫ్.
11వ తేదీ: వరంగల్: లక్ష్మి లాడ్జింగ్, MBT లారీ ఆఫీసు పైన.
12వ తేదీ: ఖమ్మంమెట్టు: మైసూర్ కేఫ్.
14వ తేదీ నుండి 28వ తేదీవరకు { గుంటూరు: హెడ్డాఫీసు.

చూపింగు ఫీజు రు. 5లు. మందుకు వేరే డబ్బు తీసుకుంటే, వెంటనే మందు తీసుకోవచ్చును.
రావూస్ ప్రోడక్ట్సు, ఫోన్: 598
పిట్టూరివారి తోట, గుంటూరు - 1.

ఆగ్నేయ రైల్వే

Tender Notice No. SER|MYD|7|64

సింహాచలం—వాల్తేరులమధ్య 156యూనిట్లు టైపు 1 (రెండు అంతస్తులు), 41 యూనిట్లు టైపు 2 (రెండు అంతస్తులు), 2 యూనిట్లు టైపు 3 (రెండు అంతస్తులు), 2 యూనిట్లు టైపు 4 (ఒక అంతస్తు), 1 యూనిట్ టైపు 5 (ఒక అంతస్తు) పర్మనెంట్ స్టాఫ్ క్వార్టర్స్, 2 బారక్స్ నిర్మించుటకు అనుభవంగల కాంట్రాక్టరులనుంచి నిర్ణీత ఫారమ్‌లో సీల్డు టెండర్లు తిరుగ వంతకందారు చే కోరబడుతున్నవి.

ధరావత్తు సొమ్ము రు. 14,660. సుమారు కాంట్రాక్టు విలువ రు. 7.33 లక్షలు

టెండర్లు 22—2—1964 మ. 3 గం. వరకు తీసుకోనబడి అదేరోజు మ. 3—30 గం. కు తిరువ వంతకందారు ఆఫీసులో తెరువబడును.

కాంట్రాక్టు షరతులు వగైరాలతో టెండరు ఫారములు ఆఫీసు రోజులలో 21—2—64 వరకు రు. 5 —నగదు చెల్లించి (వాపసు చేయబడదు) తిరువ వంతకందారు ఆఫీసునుంచి పొందవచ్చును, వదరు సొమ్ము ఈ రైల్వే చీఫ్ క్యాషియర్, గార్డెన్ రీచ్, కలకత్తా—43 కు గాని, ఈ రైల్వే శాఖకు ఏ స్టేషన్ మాస్టరుకు గానిస్వయంగా గాని, మనీయార్డరు ద్వారా గాని చెల్లించి వదరు రసీదు డాక్యుమెంట్ల పత్రముకై ఈ ఆఫీసుకు పంపవలెను.

ఇంజనీర్—ఇన్—ఛీఫ, వాల్తేరు.

నోటిఫికేషన్

1962—63సంవత్సరమునకు వడ్డీని ప్యాను బుక్కులో ఎక్కించుటకుగాను పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకి డిపాజిటర్లు తమ ప్యాసు బుక్కులను ఆయా పోస్టాఫీసులలో యిచ్చివేయవలసిందిగా కోరబడుచున్నారు. DA-XVII(698)/63.

గ్రామోద్యోగుల సంఘాల విలీనం
రాష్ట్రంలో జరుగనున్నట్లు ప్రకటన

హైదరాబాదు, జనవరి 29—రాష్ట్రంలోని 4 గ్రామోద్యోగుల ప్రాంతీయ సంఘాలను త్వరలోనే విలీనం చేయనున్నామని ఆంధ్ర గ్రామోద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ క. వీరభద్రరావు తెలియజేశారు. ఈ విధంగా విలీనంచేసే నిమిత్తం తెలంగాణాలోని రెండు సంఘాలు, రాయలసీమలోని ఒక సంఘం యిదివరకే తమ సమ్మతి తెలియజేసినవనీ, ఈ ప్రాంతీయ సంఘాల కార్యకర్తలనందరినీ ఫిబ్రవరి 5 వ తాడేపల్లిగూడెంలో జరిగే కార్యవర్గ సమావేశాలకు ఆహ్వానించామని వారన్నారు.

ఈ కార్యవర్గ సమావేశాలకు అన్ని తాలూకా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు కూడా ఆహ్వానాలు పంపామనీ, రెవిన్యూమంత్రి యిచ్చిన హామీల ఫలితంగా పార్టీ భవిష్యత్తు చర్యలను గురించి తిరిగి నిర్ణయాలు జరుగుతవని వారన్నారు.

పై విధంగా 4 ప్రాంతీయ సంఘాలను విలీనం చేయటంవల్ల గ్రామోద్యోగుల సమస్యలపై సమిష్టిగా పోరాటం సాగించవచ్చని వారన్నారు.

ఎం.సి.యస్.సి. కార్యదర్శి తాత్కాలిక బర్తరఫ్

మద్రాసు, జనవరి 29—మద్రాసు పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యదర్శిని మరి యిద్దరు ఉద్యోగులను ఏవో కొన్ని లోపాల ఆరోపణలకై విచారిస్తుంటినుంచి తాత్కాలిక బర్తరఫులో ఉంచి ఉన్నారు. ఈ విషయమై దర్యాప్తు సాగుతున్నది.

మద్రాసు, జనవరి 29—ప్రభుత్వ ముద్రణాలయంనుంచి అచ్చు అక్షరాలను దొంగిలించుకొనిపోయిన ముగ్గురు పనివారిని పట్టుకున్నందుకు చెరి రు. 50 బహుమతి యివ్వడం జరిగింది.

శోభకృతునామ సంవత్సరం
మాఘ బహుళ విదియ
1964 జనవరి 31, శుక్రవారం
బహుళ విదియ: రా. 12—56 గంటలవరకు
పుబ్బ: వేకువ. 6—26 గం॥ వరకు
వర్జ్యం: మ. 2—28 ల 4—4 గంటల వరకు

కర్మయోగంలో కర్మ

అజ్ఞాన లక్షణాలైన అహంకారం, రజస్సు, కామం—వీటిని వదలించుకొనే యిచ్ఛలేకపోతే కర్మయోగం లేదు. రాజసిక కామంతో, అహంకార పరితృప్తికోసం, అహంభావపూర్వకంగా చేసేపని కర్మయోగం కానేరదు. మానవసేవ మొదలైన నైతిక లక్ష్యాలతో చేసేది కూడా అంతే!

—శ్రీ అరవింద.

ఆంధ్రప్రభ
1964 జనవరి 31, శుక్రవారం

ఉత్తమాదర్శం

కొందరి జాతక ప్రభావమది. వారేమిచేసినా ప్రజల నాకర్షిస్తుంది. పదుగురి ప్రశంసలనూ, అభిశంసలనూ పొందితీరుతుంది.

అటి తెగకు చెందిన యోగజాతకుడు మన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర మంత్రివర్గానికి సంబంధించి ఆయన ప్రవేశ విష్క్రమణలు రెంటికీ అంత ప్రాముఖ్యమున్నది.

ముఖ్యమంత్రి పదవిని చేపటినప్పుడు ఆ సంఘటన ప్రజల దృష్టి నెంతగా ఆకర్షిస్తుందో దాని మించి ఆయన తప్పుకొనదలచినప్పుడుకూడా అంతకు రెండింతలు ఆ సమస్యపై తరచ భర్జనలు జరిగితీరవలసిందే.

కర్నూలు జిలాలోని బస్సు రూట్ల జాతీయకరణ విషయంలో ముఖ్యమంత్రి జోక్యమెంత వరకు అది పాక్షికమా, నిష్పాక్షికమా అన్నవి ప్రస్తుత మంత్రి ప్రధాన సమస్యలుకావు.

దేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఒక రాష్ట్ర పరిపాలనకు ప్రధాన బాధ్యతగల ముఖ్యమంత్రి ప్రవర్తనపై అభిశంసన పూర్వకంగా ఒకానొక అభిప్రాయాన్ని వెల్లడించింది.

సుప్రీంకోర్టు వారిచ్చిన తీర్పు పూర్తి పాఠంగాని, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి ప్రతివాదం కాని మనకిప్పుడు లభ్యంకానందున సుప్రీంకోర్టు అభిప్రాయమెంతవరకు విరుద్ధమో, దానిని పూర్వపక్షం చెయ్యగల సాక్ష్యాధారమేమున్నదో మన మిప్పుడా చర్చకు పూనుకొనడం సాధ్యం కాదు.

తమ ప్రవర్తన అనిందితమని తమకు స్పష్టమైన పరిసితులలో కూడా, లోకుల కది అనుమానాస్పదంగా తోచినప్పుడు, బాధ్యతాయుత పదవులను నిర్వహించేవారి కర్తవ్యం ప్రజాభిప్రాయపాలనమే. ప్రజాస్వామికాలలో యిది సర్వసామాన్య సూత్రం. కాగా, ఇది కేవల ప్రజాభిప్రాయమే కాదు. అత్యున్నత న్యాయస్థానానికి చెందిన అయిదుగురు న్యాయాధిపతులు వెల్లడించిన అభిప్రాయం.

ప్రజామోదాన్ని పొందదలచిన ఏ వ్యక్తిగాని అట్టి అభిప్రాయానికి కటుబడక విధిలేదు. విశేషించి, ఒకటికి రెండుసారులు రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని నిర్వహించడమే గాక కాంగ్రెస్ మహాసభ అధ్యక్షత వహించి యావద్భారత రాజకీయ రంగంలోకూడా పేరు ప్రతిష్ఠలు గడించిన శ్రీ సంజీవరెడ్డివంటి ప్రముఖ నాయకుడు సుప్రీంకోర్టు అభిప్రాయాలను చులకన చేసారని గాని, అధికార లాలసకు దాసులైనారనిగాని ఊహించడానికి వీలులేదు.

సుప్రీంకోర్టు అభిప్రాయానికి కట్టుబడి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా పెట్టవలెనన్న నిర్బంధం లేకపోవచ్చు. అయినా, నైతిక కారణాలను పురస్కరించుకొని తామట్టి ఆదర్శాన్ని పాటించదలచినట్లు శ్రీ సంజీవరెడ్డి ప్రకటించడం యింతవరకు ఆయన సముపార్జించుకున్న అకళంకచరిత్రకూ, విలక్షణమైన కాంగ్రెస్ సంప్రదాయాలకూ, కామరాజ్ పథకంచే ద్విగుణీకృతంగా పునరుద్ధరింపబడినదని ప్రతిష్ఠకూ అనుగుణమైనదని చెప్పవచ్చు.

గత రెండు సంవత్సరాలలో శ్రీ సంజీవరెడ్డిగారు బహుముఖంగా రాష్ట్రాభ్యుదయానికి కృషిచేసిన మాటను ప్రతిపక్షులు నైతం కాదనలేరు. కాని, శ్రీ సంజీవరెడ్డివంటి ప్రముఖ వ్యక్తులు ఏరంగంలో పనిచేసినా అధికార పదవులలో ఉన్నా, లేకున్నా కూడా దేశ క్షేమాన్ని సాధించగలరు.

అవశ్య కర్తవ్యం

తూర్పు పాకిస్తాన్‌లోని మైనారిటీ వర్గమైన హిందువులు అత్యంత విపత్కర పరిసితులలో జీవిస్తున్నారు. ఏ క్షణంలో ఏ ఆపత్తువచ్చి పడుతుందోనన్న భయమే. కేంద్ర హోం మంత్రి శ్రీ నందాసైతం విషయం గుర్తించారు. ఈ పరిసితులలో అచట నివసించజాలక భారత దేశానికి వచ్చివేయగోరే ఆ నిర్భాగ్యులవట్ల భారతప్రభుత్వం కర్తవ్యం ఏమిటి?

మామూలు పరిస్థితులలోనైతే ఎక్కడివా రక్కడే ఉండిపోవాలనేమాట వాస్తవమే. ఒకరాజ్యం పౌరులు ఇంకొక రాజ్యంలోకి పెద్ద ఎత్తున వలస రావడం అనేక విషమ సమస్యలను కల్పిస్తుంది. అందుచేతనే ఈ రాకపోకలకు ప్రభుత్వాలు పెక్కు షరతులు విధించడం సామాన్యంగా జరుగుతూ ఉంటుంది. కాని, అసాధారణ పరిస్థితులు కొన్ని ఏర్పడినప్పుడు ఆ షరతులన్నీ ప్రభుత్వమికా జరుపబూనడం చాల ఘోరమే అనిపించుకుంటుంది.

ప్రస్తుతం తూర్పు పాకిస్తాన్‌లో ఏర్పడినది అట్టి అసాధారణ పరిస్థితే అత్యంత భయావహులై అచటి హిందువులు జీవిస్తున్నారు. ఏమైనా కాని, మీరచట క్రుగ్గిపోవలసినదేకాని భారత దేశానికి రాగూడదనడంకంటే అమానుషత్వం మరొకటి ఉండదు. నిబంధనలను సడలించి, కనికరంతో వారిని భారతదేశానికి రానివ్వడం ముఖ్య కర్తవ్యం. మన భారత ప్రభుత్వం ఇప్పడీ బాధ్యతను గుర్తించి తూర్పు పాకిస్తానీ హిందువుల నివటికి రానిచ్చే విషయంలో పూర్వమున్న నిబంధనలను సడలింప నిశ్చయించడం ముదావహం.

కేంద్రమంత్రులు శ్రీ గుల్జారీలాల్‌నందా, శ్రీ టి. టి. కృష్ణమాచారి, శ్రీ మెహర్‌చంద్ ఖన్నా కలకత్తాలో పశ్చిమబెంగాల్ మంత్రివర్గంతోను, అస్సాం ముఖ్యమంత్రితోను జరిపిన సంప్రతింపుల ఫలితంగా ఈ నిర్ణయం జరిగింది. అనుకంపయే ఈ నిర్ణయం చేయడానికి కారణమైనదని ప్రకటించారు. దీని ఫలితంగా భారతదేశానికి వచ్చి సిరపడగోరిన తూర్పు పాకిస్తాని హిందూ కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాలా సహాయ సంపత్తులందివ్వగలదనే విశ్వసించవచ్చు. వచ్చినవారిని గాలికి వదిలివేయడానికి వీలులేదు గదా.

తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం యిప్పటికైనా అంటి హిందువులకు అభయం కల్పించ గలిగితే యీ సమస్య అవలీలగానే పరిష్కారమౌతుంది. కాని, తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం యీ విషయంలో ఎంతవరకు చిత్తశుద్ధితో ప్రవర్తించ గలుగుతుందో చెప్పలేము. దుండగుల బారి నుండి తోటి హిందువులను రక్షించబోయి తాముకూడా బలియైపోయిన కొందరు తూర్పు పాకిస్తానీ ముస్లిములను గురించి వింటున్నాము. హిందువుల రక్షణపట్ల అపాటి ఆసక్తి ప్రభుత్వానికికూడా ఉంటే యింక కావలసిన దేముంటుంది?

రాకెట్ల రంగంలో అమెరికా ఆధిక్యం
"శాటరన్-" రాకెట్టు ప్రయోగ సాఫల్యం

కేప్ కెన్నెడీ, ఫ్లారిడా, జనవరి 30—

ఇంతవరకు రష్యా అమెరికాలలో ఎవరూ ప్రయోగించి ఉండనంతటి పెద్దదైన, 562 టన్నుల బరువుగల శాటర్న్-1 అనే రాకెట్టును నిన్న ఇక్కడినుండి అమెరికావారు రోదసిలోనికి ప్రయోగించారు.

ఈ ప్రయోగం విజయవంతమయిందని, ఈ రాకెట్టు ప్రస్తుతం భూమికి 162-నుండి 467 మైళ్ల దూరంలోగల ప్రాంతంలో గంటకు 16650 మైళ్ల వేగంతో సంచరిస్తూ, ప్రతి 94.8 నిమిషాల కొకసారి భూమిని చుట్టి వస్తున్నదని రోదసిలో ప్రవేశించిన ఆ రాకెట్టు నుండి వచ్చిన సంకేతాలవల్ల తెలుస్తున్నది.

అయితే, ఈ రాకెట్టు సంచారమార్గంలోని అత్యల్పదూరం భూమికి 162 మైళ్ళుగా ఉన్నందున, ఇది భూమికి చాలా సమీపంలో ఉంది. అందువల్ల ఇది రోదసిలో ఒక వారం రోజుల కంటె ఎక్కువకాలం ఉండదని, అటుపిమ్మట అది మెల్లగా భూమి వాతావరణంలోనికి లాగబడి అక్కడ గాలిలో అత్యనితవేగంతో సంచరించడంవల్ల ఏర్పడే అత్యధిక ఉష్ణంవల్ల కాలిపోతుందని తెలుస్తున్నది.

ఇక 10 ఏళ్లలో మానవుని చంద్రమండలానికి మోసుకొని వెళ్లడానికై తయారు చేయ నుద్దేశించిన బూస్టర్ రాకెట్టుకు ముందుదశ రాకెట్టుగా ఉన్న ఈ శాటరన్ రాకెట్టు ప్రయోగం విజయవంతం కావడంతో అమెరికా రాకెట్ల విషయంలో రష్యాపై కనీసం కొంత ఆధిక్యాన్ని సంపాదించుకుంది.

ఈ రాకెట్టు ప్రయోగాన్ని వాషింగ్టన్‌లో అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్‌తో సహా, అమెరికాలోని వివిధ ప్రాంతాలలోని లక్షలాది ప్రజలు టెలివిజన్ తెరలపై సందర్శించారు.

రోదసీ పరిశీలన కేంద్రాలలోని రాడార్ల వల్ల కొంత ఇబ్బంది ఏర్పడి ఈ రాకెట్టు ప్రయోగానికి సంకేతాల నివ్వడం 90 నిమిషాలు ఆలస్యమయింది.

సంకేతా లివ్వగానే ఈ రాకెట్టు మొదట కొంత మెల్లగా గభీరంగా పైకిలేచి, దాని మొదటి దశకు చెందిన పారాఫిన్ ఆక్సిజన్ (ప్రాణవాయువు) ద్రవాలతో నడిచే యంత్రాలు ఎనిమిదీ పనిచేయడం ప్రారంభించి తమ 475 టన్నుల ఇంధనంతో కూడిన శక్తితో పైకి నెట్టడంతో వేగాన్ని పుంజుకొని రోదసివైపుగా బయలుదేరి వెళ్లింది.

మొత్తం 164 అడుగుల పొడవుగల ఈ రాకెట్టు మొదటిదశ మొత్తం 15 లక్షల పౌనుల శక్తిని ఉత్పత్తి చేసింది. అటుపిమ్మట ఉదజనిద్రవంతో కూడిన దీని రెండవదశ 90 వేల పౌనుల శక్తిని ఉత్పత్తిచేసి ఈ రాకెట్టును రోదసిలో ప్రవేశపెట్టింది.

ఈ రాకెట్టుతో పంపిన 37700 పౌనుల ఉపగ్రహంలో అంతా ఇసుకే. ఒక చిన్నరేడియో తప్ప ఇంకేమీ లేదు. ఈ రేడియోనుండి ఈ రాకెట్టు సంచారానికి సంబంధించిన సంకేతాలు వస్తున్నాయి.

రష్యావారు ఇంతవరకూ పంపిన ఉపగ్రహాలలో స్పుత్నిక్—8, స్పుత్నిక్—9వాలా పెద్దవి. అవి ఒక్కొక్కటి 14292 పౌనుల బరువు మాత్రమే ఉండినవి.

ఈ రాకెట్టు ప్రయోగం అమెరికా రోదసీ పరిశోధనలలో "ఒక గొప్ప ముందడుగు"గా ఉన్నదని వరిస్తూ అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్, దీనికై కృషిచేసిన వైజ్ఞానికులకు, సాంకేతిక నిపుణులకు, తదితర సిబ్బందికి తమ అభినందనలు తెలియజేశారు.

రాష్ట్రంలో వ్యాపారులచే సారాబట్టీల స్థాపన
ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, జనవరి 30—రాష్ట్రంలో సారా తయారుచేసే బట్టీలు, తదితర కేంద్రాలను వ్యాపారుల యాజమాన్యంలోనే స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం, తీర్మానించుకొన్నది. ఇందుకు సంబంధించిన లైసెన్సు ధరఖాస్తులను ఫిబ్రవరి 20 లోగా ప్రభుత్వానికి పంపాలి. దరఖాస్తులతోటి పరిశ్రమకు సంబంధించిన అన్ని వివరాలు తెలియజేయాలని ప్రభుత్వ ప్రకటన వల్ల తెలుస్తున్నది.

సంయుక్త విద్యాశాఖాధికారి మృతి

మద్రాసు, జనవరి 29—మద్రాసుసంయుక్త విద్యాశాఖాధికారి శ్రీ ఎస్. పళనిస్వామి రక్తపుపోటు వ్యాధి చికిత్సకై జనరలు ఆస్పత్రిలో జనవరి 25న చేరి ఉదయం అక్కడ చనిపోయారు. ఆయన వయస్సు 52 ఏండ్లు.

శ్రీ పళనిస్వామి 1952 నుండి రెండేళ్లపాటు తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఆర్ట్సు కాలేజి ప్రిన్సిపాలుగా పనిచేశారు. ఆయనకు భార్య, 6 గురు కుమార్తెలు ఉన్నారు.

రాజ్యసభ ఎన్నికలు
75 స్థానాలకు ఏప్రిల్‌లో ఎన్నికలు

ఢిల్లీ, జనవరి 29—రెండేండ్ల కొకసారి రాజ్యసభలోని సభ్యులలో మూడింట ఒకవంతు మారడం జరుగుతుంది. ఆ సూత్రం ప్రకారం వచ్చే ఏప్రిల్‌లో 79 మంది రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయవలసి ఉన్నది.

వారిలో రెండు ప్రతిపక్షాల నాయకులు శ్రీ భూపేశ్ గుప్తా (కమ్యూనిస్టు), శ్రీ దయాభాయ్ పటేల్ ఉన్నారు. కాంగ్రెసువారిలో రాజకుమారి అమృత్‌కౌర్, శ్రీ జి. రాజగోపాలన్, శ్రీ సాదిక్‌ఆలీ ఉన్నారు. వీరు తిరిగి ఎన్నికలలో పోటీ చేస్తారా అన్నది అస్పష్టం. వీటిలో 75 స్థానాలకు రాష్ట్ర శాసనసభలు ఎన్నికలు జరిపి భర్తీ చేస్తాయి. నలుగురిని రాష్ట్రపతి నియమిస్తారు. వీరిలో 57 మంది కాంగ్రెసువారు, 17 ప్రతిపక్ష సభ్యులు, ఒక్కరు స్వతంత్రులు ఉంటారు.

1962 ఎన్నికలలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లాంటి రాష్ట్రాలలో ప్రతిపక్షాల బలం పెంపొందటంవలన ఈసారి రాజ్యసభలో ప్రతిపక్షాలకు ఎక్కువ స్థానాలు లభించవచ్చునని భావిస్తున్నారు. గత ఎన్నికలలోనే కాంగ్రెసు పది స్థానాలు కోల్పోయింది. ఈసారి జనసంఘ్, స్వతంత్రపార్టీలకు ఎక్కువ స్థానాలు లభించవచ్చు. కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీ స్థానాలు యథావిధిగానే వుంటాయి.

పార్లమెంటు కాంగ్రెస్ పక్ష సమావేశం

ఢిల్లీ, జనవరి 30—పార్లమెంటు కాంగ్రెసు పక్ష సర్వసభ్య సమావేశం ప్రధాని శ్రీ నెహ్రూ గృహంలో ఫిబ్రవరి 9 న జరుగుతుంది. ఆ మర్నాటినుంచే పార్లమెంటు బడ్జెట్‌సమావేశ ప్రారంభమవుతుంది.

న్యూయార్క్‌కు చాగ్లా పయనం

బొంబాయి, జనవరి 30—కాశ్మీర్ వివాదంపై భద్రతా మండలిలో జరిగే చర్చకు భారత ప్రతినిధివర్గ నాయకుడుగా హాజరయ్యే నిమిత్తం కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా న్యూయార్క్‌కు గత రాత్రి బయలుదేరారు.

శ్రీ చాగ్లా ఎక్కిన ఎయిర్ ఇండియా బోయింగ్ విమానం శాంతాక్రజ్ విమానాశ్రయంలో రాత్రి 2—10 నిమిషాలకు బయలుదేరింది.

కొండవాగు వరదలో ప్రయాణీకుల బస్సు అంతర్భాగం

అల్జీర్స్, జనవరి 30—గత మంగళవారం టింగాడ్ గ్రామ సమీపంలో ప్రయాణీకుల బస్సు ఒకటి కొండవాగు వరదలో చిక్కుకొని అదృశ్యం అయింది. దానిలోని ప్రయాణీకులు 25 మంది నిన్నటి వరకు కనుపించలేదు. ముగ్గురు మాత్రం ప్రమాదం నుండి తప్పించుకోగలిగారు.

ఆ ప్రాంతంలో విపరీతంగా వర్షాలు కురిసినందువల్ల వందలాది ప్రజలు నిరాశ్రయులైనారు.

బ్రెజిల్ వరదలవల్ల 50 వేలమందికి నష్టం

రియోడిజనీరో, జనవరి 30—బ్రెజిల్ దేశంలోని బాహియా ప్రాంతంలో వరదలవల్ల ఇంతవరకు 50 వేల మంది ప్రజలు కష్టనష్టాలకు గురి అయినట్లు అంచనావేశారు. క్రిస్మస్‌పండుగ రోజుల నుండి ఎడతెరిపి లేని వర్షం కురుస్తున్నది.

దాదాపు 23 లక్షల పౌన్ల విలువ గల ఆస్తి కూడా నష్టమైనట్లు ప్రభుత్వ అధికారులు అంచనా వేశారు.

బాహియా ప్రాంతం బ్రెజిల్ తూర్పు కోస్తాలో ఉన్నది. వరద బాధితుల కోసం సత్వర సహాయం ఏర్పాట్లు చేస్తున్నారు.

బస్సుపై బందిపోట్ల దాడి: 16 మంది హత్య

బొగోటా (కొలంబియా), జనవరి 30—గత మంగళవారం జీసెస్ మేరియా వద్ద బందిపోట్లు ఒక బస్సుపై దాడిచేసిన సందర్భంలో కనీసం 16 గురిని హతమార్చి, మరో 9 మందిని గాయపరచారు.

బందిపోట్లు మరతుపాకులు బాంబులు ఉపయోగించినట్లు, తప్పించుకున్న వారు చెప్పారు.

ఫరీద్‌కోట గోడ పతనం

ఫరీద్‌కోట, జనవరి 29—నిన్నరాత్రి తొమ్మిది గంటలకు ఇక్కడ భూమి కంపించగా నగరంలో గోడ చాలాభాగం కూలిపోయినది.

కడపజిల్లా సహాయ ఎన్నికోద్యోగుల జాబితా
జిల్లా కాంగ్రెసు కార్యవర్గ ఏకగ్రీవ నిర్ణయాలను అగౌరవపరిచారని శ్రీ సుబ్బారెడ్డి విమర్శ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) కడప, జనవరి 30—

కడప జిల్లాలో కాంగ్రెసు ఎన్నికలను నిర్వహించడానికి, రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల నిర్వాహకుడు, జిలా ఎన్నికల నిర్వాహకుడు చేరి, సహాయ ఎన్నికోద్యోగులను నియమించటాన్ని బట్టి చూస్తే, జిల్లా కాంగ్రెసు కార్యవర్గ ఏకగ్రీవ నిర్ణయాలను అగౌరవపరచినట్లుగా కనిపిస్తున్నదని శాసనసభుడు, జిలా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి ఒక ప్రకటన చేశారు.

వారీ క్రింది విధంగా తమ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు: జిల్లా సహాయ ఎన్నికోద్యోగుల జాబితా చాల అసంతృప్తికరంగా వున్నందున, ఇందుపై చర్చించటానికి జిల్లా కాంగ్రెసు కార్యవర్గ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ జాబితా దృష్ట్యా ఏర్పడిన పరిస్థితులను గురించి చర్చించటం జరిగింది.

జిల్లా ఎన్నికోద్యోగుల నియామకాలకు సంబంధించినంతవరకూ జిల్లా కార్యవర్గాల ఏకగ్రీవ నిర్ణయాలకు అనుగుణంగానే జరిగినవని రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల నిర్వాహకుడు శ్రీ ఎం. వి. కృష్ణప్ప ఒక పత్రికా ప్రకటన చేశారు. సహాయ ఎన్నిక నిర్వాహకుడు కూడా ఈ విధానాన్నే అనుసరించారు. జిల్లా కాంగ్రెసు కార్యవర్గం శ్రీ పి బాలిరెడ్డి పేరును ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది. వారిని మాజీరాష్ట్ర ఎన్నికలనిర్వాహకుడుగానియమించారు ఈవిధంగా జిల్లా సంఘాల ఏకగ్రీవ సిఫార్సు ప్రకారం నియుక్తులైనవారిలో శ్రీ బాలిరెడ్డి కూడా ఒకరు.

కాని, ప్రస్తుత రాష్ట్ర ఎన్నికల నిర్వాహకుడు తన పత్రికా ప్రకటనలోను, పూర్వపు సంప్రదాయాలకు భిన్నంగా గుంటూరు వాస్తవ్యులు శ్రీ వి. సి. కేశవరావును కడపజిల్లా ఎన్నికల నిర్వాహకునుగా నియమించారు. ఈ విషయంలో వారు జిల్లా కాంగ్రెసు కార్యవర్గంతో ఏ విధమైన సంప్రతింపులు జరుపలేదు.

జిల్లాలో సహాయ ఎన్నికోద్యోగులను నియమించే నిమిత్తం స్థానిక కాంగ్రెసు నాయకులతో చర్చలు జరుపుటానికి శ్రీ వి. సి. కేశవరావు విజ్ఞప్తి ఫలితంగా జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జనవరి 23 న ఏర్పాటు చేశాను. శ్రీ వి.సి. కేశవరావు సమక్షంలోనే జిల్లా కార్యవర్గం 11 మందిని సహాయ ఎన్నికల నిర్వాహకులుగా సిఫార్సు చేసింది. ఈ సిఫార్సులు ఏకగ్రీవంగా జరిగినవి. ఈ ఏకగ్రీవ తీర్మానంపై వర్తమానియంలోని పుస్తకంలో శ్రీ కేశవరావు సంతకం కూడా చేశారు. కానీ యిటీవల హైదరాబాదునుంచి వెలువడిన సహాయ ఎన్నికోద్యోగుల జాబితానుబట్టి చూస్తే, జిల్లా కాంగ్రెసు ఏకగ్రీవంగా సిఫార్సుచేసినవారిలోఒక్క పేరు కూడా కన్పించలేదు.

హైదరాబాదునుంచి వెలువడిన జాబితాలోని సహాయ ఎన్నికోద్యోగులలో కొందరు ప్రాథమిక సభ్యులు కూడా కారు. ఇదంతా మతాల ప్రాతిపదికనా జరిగినది. ఈ సహాయ నిర్వాహకులందరూ తమ వర్గానికి సంబంధించినవారి అభ్యర్థి పత్రాలను స్వీకరించి, వారందరూ గెలిచినట్లుగా ప్రకటించనున్నామని అంటున్నారు.

పై విషయాలు, రాష్ట్ర, జిల్లా ఎన్నికల నిర్వాహకుల పై ఆరోపణలు పరిశీలనకు అనంతరం జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో తీర్మానించటం జరిగింది. ఇందుకు తోడుగా పై జిల్లా ఎన్నికల నిర్వాహకుని, సహాయ నిర్వాహకులను రద్దు చేయాలని, జిల్లా సంఘ ఏకగ్రీవ నిర్ణయాలకు అనుగుణంగా పై నియామకాలు జరుగాలని కాంగ్రెసు అధ్యక్షుని కోరుతు తీర్మానాలు చేశారు. ఈ వ్యవహారంపై అంతిమ తీర్పు ఇచ్చేంతవరకూ ఎన్నికలను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని కూడా కోరటం జరిగింది.

శ్రీ ముళ్లపూడి వెంకటరమణ వివాహం

మద్రాసు, జనవరి 30—రచయిత శ్రీ ముళ్లపూడి వెంకటరమణ వివాహం కృష్ణాజిల్లా [illegible] కాపురస్తులు శ్రీ [illegible] కుమార్తె శ్రీదేవితో ఈనెల 26 న [illegible] జరిగింది. పలువురు సినిమా రచయితలు, పత్రికా రచయితలు వివాహానికి వచ్చారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి రాజీనామా విషయంపై అధిష్ఠానవర్గ వైఖరి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, జనవరి 30—

కర్నూలుజిల్లా బస్సుల జాతీయం తగాదాపై సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు ఫలితంగా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రాజీనామా యివ్వాలని తలపెట్టినందున యిటువంటి సత్సంప్రదాయాలపట్ల అధిష్ఠానవర్గం తమ హర్షాన్ని వెలిబుచ్చనున్నది. ఈ విషయమై ముఖ్యమంత్రి పంపిన వర్తమానానికై కేంద్ర కాంగ్రెసు సంఘం నిరీక్షిస్తున్నట్లు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి తమ పదవికి రాజీనామా యిచ్చేందుకు కాంగ్రెసు అధ్యక్షుని అనుమతి కోరుతూ నిన్న ఒక లేఖ పంపిన విషయం పాఠకులకు విదితమే.

ఈ వ్యాజ్యానికి సంబంధించినంతవరకు ముఖ్యమంత్రిపై రాజకీయాల దృష్ట్యా జరిగిన ఆరోపణలు వాస్తవం కావని రుజువు కానట్లు సుప్రీంకోర్టు అభిప్రాయపడుతున్నది.

రాజీనామా పరిస్థితులకు సంబంధించినంతవరకు ముఖ్యమంత్రి గాని, లేక మంత్రి గాని కాంగ్రెసు అధ్యక్షుని అనుమతి తీసుకొనవలసిన అవసరం వున్నది.

ఈ విషయమై కాంగ్రెసు అధ్యక్షుడు పార్లమెంటరీ బోర్డుతో సంప్రతించడం లేక తానే అంతిమ నిర్ణయం చేయుడానికి పూనుకోవడం జరగగలదని కేంద్ర కాంగ్రెసు ప్రతినిధి ఒకరన్నారు. భవిష్యత్తు చర్యలన్నీ రాజా పరిస్థితులపై ఆధారపడివున్నా, పత్రికలలో వెలువడిన వార్తలనుబట్టి చూస్తే ఈ విషయమై త్వరపడి ఒక నిర్ణయానికి రావలసిన అవసరం ఏమి గానీ కన్పించనట్లు తెలుస్తున్నదని వారన్నారు.

కాని శ్రీ సంజీవరెడ్డి పంపిన లేఖలోని విషయాలు ఇంకా అవగతం కాలేదు.

ఈ వ్యవహారంలో రెండు ప్రధాన అంశాలు కన్పిస్తున్నవి. బస్సుల జాతీయానికి సంబంధించిన విషయంపై ముఖ్యమంత్రి అంతిమ నిర్ణయాలు చేయబోయేముందు రవాణాసంస్థ ప్రధాన అధికారితో సంప్రతించలేదని ఆర్జీదారులు ఆరోపించారు. బస్సులను జాతీయం చేసే ప్రాంతంలో హెచ్చుగా ప్రతిపక్షాలకే ఓటు చేసినందున బస్సు యజమానులపై కసి తీర్చుకోవాలని ముఖ్యమంత్రి ప్రయత్నించినట్లు ఆర్జీదారులు ఆరోపించారు.

ముఖ్యమంత్రిపై గల ఆరోపణలకు సంబంధించినంతవరకు సుప్రీంకోర్టు ఒక విభరమైన నిర్ణయానికి రాలేకపోయినా, పదవికి రాజీనామా యివ్వాలని ముఖ్యమంత్రి చేసుకొన్న నిర్ణయం చాల సబబుగా వున్నదని ఇక్కడి కాంగ్రెసు వర్గాలవారు అంటున్నారు.

ముఖ్యమంత్రి ఆరోపణలను గురించి సుప్రీంకోర్టు [illegible] ఆధారాలను ప్రథమంగా పరిశీలించవలసి వుండునని కొన్ని వర్గాలు అంటున్నారు.

ముఖ్యమంత్రి రాజీనామాకు కాంగ్రెసు సంస్థ తీసుకోవలసిన చర్యలను గురించి అంతిమ నిర్ణయాలు చేయబోయేముందు కేంద్ర కాంగ్రెసు సంఘం పై తీర్పును క్షుణ్ణంగా పరిశీలించాలని వారంటున్నారు. ఇందుకు సంబంధించినంతవరకూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది సుప్రీంకోర్టు తీర్పు [illegible] సమయాలకు హెచ్చు రూపం కన్పించడంలేదు.

రెండు చైనాల వాదం
ఫ్రాన్సు ఖండన

పారిస్, జనవరి 30—"అంతర్జాతీయ న్యాయశాస్త్రరీత్యా రెండు చైనాల వాదం అర్థంలేనిది. ఒక దేశానికి రెండు ప్రభుత్వాలు—రెండు ప్రభుత్వాల ప్రతినిధులు మరొక దేశ రాజధానిలో ఉండడం ఎక్కడా లేదు." అని ఫ్రాన్సు విదేశాంగ కార్యాలయ ప్రతినిధి వ్యాఖ్యానించారు.

చైనా విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ప్రకటనపై ఫ్రాన్సు వ్యాఖ్యానిస్తూ, యిలా తెలియజేసింది: "పారిస్‌లో రెండు చైనాల ప్రతినిధులు లేరు. ముందు ముందు ఎలాంటి మార్పులు వస్తాయో చూడాలి. పెకింగ్ ప్రభుత్వమే చైనా ప్రభుత్వమన్న విశ్వాసంతో, ఫ్రాన్సు పెకింగ్‌తో దౌత్యసంబంధాలు నెలకొల్పుటకు నిశ్చయించింది."

లిబియా అల్లర్లు
పోలీసులతో ఘర్షణలో 20 మంది మృతి

ట్రిపోలి, జనవరి 30—నెలరోజులుగా లిబియాలో పోలీసులకు, విద్యార్థులకు మధ్య జరుగుతున్న సంఘర్షణ నిప్పు రెచ్చిపోయింది. ఇంతవరకు 11 మంది చనిపోయారని అధికార ప్రకటన వెలువడింది. జావియాలో జరిగిన ఘర్షణలో ఇద్దరు విద్యార్థులు చనిపోయారు. కనీసం ఇరవైమంది అయినా చనిపోయి వుంటారని అనధికారరీత్యా అంచనా. ఫెడరల్ ప్రభుత్వ అధికారులు పోలీసు కార్యాలయాలపై దాడి జరుపడంతో ఘర్షణ ప్రారంభమైంది. బెంఘాజిలో ఏడుగురు, టునీసియా సరిహద్దులో జెబెల్ వద్ద ఇరువురు ప్రదర్శకులు చనిపోయినట్లు అధికార ప్రకటన వెలువడింది.

కేరళమంత్రి శ్రీ చాకో రాజీనామా చేయరు

తిరువనంతపురం, జనవరి 30—గురువారు నాడు డిసెంబరు 8 న తన కారు ప్రమాదం విషయంలో తాను న్యాయాన్ని వ్యతిరేకించానని ప్రతిపక్ష కమ్యూనిస్టు సభ్యులుచేసిన ఆరోపణలను న్యాయమంత్రి శ్రీ పి. టి. చాకో ఖండించారు. ఆ కారణంగా శ్రీ చాకో రాజీనామా చేయాలని కమ్యూనిస్టు సభ్యులు కోరారు.

[illegible]

"నేను రాజీనామాకు [illegible] రాజీనామా చేయను. [illegible] కాదు. [illegible] లేదు." అన్నారు శ్రీ చాకో. వారు మాట్లాడుతుండగా కమ్యూనిస్టు సభ్యులు ఆటంకపరచారు.

"ఆ ప్రమాదం విషయం పరిశీలన కూడా జరగవని, ఆ సమయంలో కారు ఎవరు నడిపిందీ పరిశీలన జరపాలన్నారు. ప్రమాదం జరిగినప్పుడు [illegible] ఒప్పుకున్నాను" అన్నారు శ్రీ చాకో.

ఉస్మానియా పరీక్షలకు ప్రైవేటుగా కూర్చునే వసతి
సైనిక శిక్షణ అధ్యాపకులకు మినహాయింపులు మంజూరు

హైదరాబాదు, జనవరి 29—ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంతంలో జాతీయ విద్యార్థి సైనిక శిక్షణ అధ్యాపకులుగా పనిచేస్తున్నవారు, ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షలన్నింటికీ ప్రైవేటుగా హాజరు కావడానికి వీలుగా తరగతులకు హాజరు అయిన నిబంధనలకు మినహాయింపు జారీచేశారు.

ప్రస్తుతం ఉపాధ్యాయులుగా వున్న వారందరికి కనీసం 2ఏండ్లు సర్వీసులు వుండవలెనన్న నిబంధన కూడా సైనిక శిక్షణ అధ్యాపకులకు సడలించారు. ఈవిధంగా ప్రాక్టికల్సుకు సంబంధించిన బి. యు. సి., బి.ఏ., ఎం. ఏ., పరీక్షలకు ప్రైవేటుగా హాజరు కావడానికి అనుమతి యివ్వడం జరిగింది.

అమెరికా పనామా సంప్రతింపుల ప్రతిష్టంభం

వాషింగ్టన్, జనవరి 30—"పనామా కాలువ ప్రాంతం విషయంలో అమెరికా పనామా ప్రభుత్వాల చర్చలు విఫలమైనట్లు పనామా రాయబారి తెలియజేశారు. అమెరికా రాష్ట్ర మండలి విదేశాంగ మంత్రుల అత్యవసర సమావేశం ఒకటి ఏర్పరచ బోతున్నట్లు వారు ప్రకటించారు.

అమెరికా కాంగ్రెసు ఉభయ పక్షాల నాయకులను నిన్న ప్రభుత్వం పిలిపించి చర్చించింది. రిపబ్లిక్ పక్ష నాయకుడు ఎవరెట్ డర్క్‌సన్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ "పనామా" విషయమై చర్చ జరిగిందని తెలియజేశారు.

రాష్ట్రంలో మంత్రుల పర్యటన కార్యక్రమం

హైదరాబాదు, జనవరి 30—రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఫిబ్రవరి 1న విజయవాడకు వెళ్తారు. ఫిబ్రవరి 3న రామవరప్పాడులో జరిగే విద్యుద్దీపాల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. ఏలూరు పరిషత్తు అతిథి గృహాలకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత తాడేపల్లిగూడెం వెళ్తారు. ఫిబ్రవరి 4 న అంగరలో పాఠశాల భవనాలకు ప్రారంభోత్సవం చేస్తారు. ఆ రోజు తల్లాడేవులో స్థాపించనున్న ఆరోగ్య కేంద్ర భవనాలకు శంకుస్థాపన చేస్తారు. ఫిబ్రవరి 5 న పోలవరం తాలూకా కునకాల రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేస్తారు. సాయంకాలం సంగారెడ్డిగూడెంలో స్థాపించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేస్తారు. రాత్రి హైదరాబాదు చేరుకుంటారు.

ఈ రోజు రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విజయవాడకు వెళ్తారు. ఆ తర్వాత గుంటూరుకు వెళ్ళి యిలా పబ్లిక్ పాఠశాల భవనాలకు శంకుస్థాపన చేస్తారు. ఫిబ్రవరి 1 న హైదరాబాదుకు వస్తారు.

ఫిబ్రవరి 2 న దుగ్గిరాలలో స్థాపించనున్న కేంద్ర గిడ్డంగులకు రక్షణమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య శంకుస్థాపన చేస్తారు.

నగరాలలో అస్పృశ్యత అంతరించినట్టే
మంత్రి శ్రీ కక్కన్ భావం

తిరుచిరపల్లి, జనవరి 27—నగరాలలో అస్పృశ్యత అంతరించిందని, గ్రామప్రాంతాలలో సహా తొందరగా నిర్మూలన మవుతుందని మద్రాసు హోం మంత్రి శ్రీ పి. కక్కన్ నేడిక్కడ చెప్పారు.

ఇక్కడ హరిజన వారోత్సవాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీ కక్కన్ హరిజనులు తమ హక్కులను సంరక్షణ చేసుకునేందుకు ప్రయత్నించాలని కోరుతూ వాళ్ళ శ్రేయోభివృద్ధికి పాటుపడడానికి యితరులు కూడా ఉన్నారన్న విషయాన్ని వాళ్ళు జ్ఞప్తి ఉంచుకోవాలని కోరారు. హరిజనుల పిల్లల విద్యాభ్యాసం కోసం ప్రభుత్వం దాదాపు రెండు కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి రాజీనామా అవసరంలేదు

—శ్రీ బ్రహ్మయ్య అభిప్రాయం

హైదరాబాదు జనవరి 29—

ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా ఇవ్వనున్నట్లు వార్తలు తెలిసిన తోడనే రాజకీయ వర్గాలు తమ అభిప్రాయాన్ని ప్రకటించినవి. ఈ విషయమై నిన్న శ్రీ తిమ్మారెడ్డి నర్సింగరావు, తదితరులు చేసిన ప్రకటనపట్ల ముఖ్యమంత్రి తమ విచారం వెలిబుచ్చారు.

ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలోని కాంగ్రెసు కార్యకర్తలు వారి విభేదములను మానుకుని వారు మరి కొంతకాలం పెద్దపుల్లో వుండాలని పలువురు కాంగ్రెసు నాయకులు అభిప్రాయపడ్డారని విజ్ఞప్తి చేయబడ్డారు.

ముఖ్యమంత్రి చేసిన అభిప్రాయపడుతున్న చర్య పట్ల, కమ్యూనిస్టుల్లో పలు రాష్ట్రాలలోని అన్ని రాజకీయ పక్షాల వారు అభినందించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చర్య ప్రజాస్వామిక విలువలకు దాని అనుగుణంగా ఉన్నది, వారు రాజీనామా ఇవ్వవలసిన అవసరమేమీ లేదని తెలంగాణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అన్నారు.

కానీ ముఖ్యమంత్రి తన నిర్ణయాన్ని పెద్దలు ఎదుట తెలియజేసినప్పుడు, వారు ముఖ్యమంత్రి పదవిలోనే వుండాలా? లేక రాజీనామా ఇవ్వాలా అన్న విషయం, పార్టీ పెద్దగా ఉన్న అధ్యక్షుడు శ్రీ కామరాజు నిర్ణయించవలసి ఉన్నదని శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

"భారతదేశంలోని ప్రజలు ప్రజాస్వామ్య విలువల సుప్రీంకోర్టు తీర్పు విషయంలో గౌరవించినట్లు వారి వ్యవహారం గౌరవనీయమైనది. ఇది వారి తీర్పుకు సంబంధించిన విషయం. రాజీనామా ఇవ్వాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చాలా ఉచితమైనదే. కాని ఈ సంకటంలో ధారిణికుల నిజాయితీని గుర్తించకుండా చాలామంది పదవులు కాపాడుకుంటున్నారు" అని రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

"రాజీనామా ఇవ్వాలని ముఖ్యమంత్రి చేసిన నిర్ణయం చాలా విచారకరమైన పరిస్థితి. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు నేపథ్యంలో ఈ సంకటం ఏర్పడింది. రాష్ట్రంలో పాలక కాంగ్రెసు చాలా వైఫల్యంగా సాగుతున్నది. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పై అభిమానం వ్యక్తం చేసేవారు ఉన్నారు" అని శాసన సభ్యుడు శ్రీ ఎ. వి. ఎం. రెడ్డి అన్నారు.

ఒకవేళ ముఖ్యమంత్రి రాజీనామా ఇచ్చినట్లయితే శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వారికి వారసులుగా ఎన్నికయ్యే అవకాశం ఉన్నదని పలువురు భావిస్తున్నారు.

"ఈ చర్యలు, నిర్ణయాలు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి సంబంధించినవే కావున వారు చేసిన త్యాగం విశేషమైనది, కాని ఇక్కడ ప్రజలు వారిని దూరం చేస్తారు" అని శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు అన్నారు.

"సుప్రీంకోర్టు తీర్పులో కర్నూలు జిల్లా ముఖ్యమంత్రి గౌరవానికి భంగం కలిగించినట్లు, ఆలస్యం లేకుండా రాజీనామా ఇవ్వడం చాలా ఉచితం. ఇది ప్రజాస్వామ్య సాంప్రదాయం" అని శ్రీ డి. ఎస్. మహాదేవసింగ్ అన్నారు.

ఈ పరిస్థితుల్లో రాష్ట్ర శాసనసభ మంత్రి మండలి రాజీనామా చేయాలని కూడా కోరుతున్నారు.

"ముఖ్యమంత్రి దృష్టిలో చూస్తే, వారి రాజీనామాకు సుప్రీంకోర్టు తీర్పు ఎంతవరకు కారణం కాదు. కానీ ఈ రాజీనామా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పడిన ప్రజా ప్రతినిధుల ఆర్థికంగా ఉండే ఒక కొత్త ప్రయోగం" అని శ్రీ బొడ్డేపల్లి రామకృష్ణరావు అన్నారు.

"ముఖ్యమంత్రి నిర్ణయం పార్లమెంటరి సంప్రదాయాలకు అనుగుణంగా వుంది" అని ప్రజాస్వామ్య పక్ష నాయకుడు శ్రీ కె. వి. నారాయణరావు అన్నారు.

"ఈ విషయం పార్టీ చర్చకు వచ్చిన తరువాత నిర్ణయం కాంగ్రెసు అధ్యక్షునికి వదలి వేయాలి".

రాష్ట్ర 3వ ప్రణాళిక ఖర్చు రు.315కోట్లకు పెంపు

ఈ ఏడు పథకాలకు రు.72 కోట్లు మంజూరు: శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 29—

రాష్ట్ర తృతీయ ప్రణాళికా పెట్టుబడులను రూ. 315 కోట్లకు పెంచడమైనది, ఈ ఏడు కార్యక్రమాలకు రూ. 72 కోట్ల కేటాయించటం జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తెలియజేశారు.

ఈ విధంగా తృతీయ ప్రణాళికా పెట్టుబడులు రూ. 305 కోట్లనుంచి రూ. 315 కోట్లకు పెరిగాయి. పై రూ. 10 కోట్లు ప్రణాళికేతర పద్దుగా పేర్కొంటామని, రాష్ట్రం లోని అన్ని శాఖలవారు తమ తమ అంచనాలను పూర్తి చేయగలిగినందుకు సంతోషిస్తున్నామని, మరికొన్ని శాఖల్లో పని నాలుగుమడుగులుగా సాగుతున్నందున పొదుపుగా వచ్చే నిధులను ఖర్చుచేయగలమని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ ఏడు కేటాయించిన పద్దుల్లో నీటి పారుదల విద్యుచ్ఛక్తి పథకాలకు రూ. 28 కోట్లు మంజూరు చేశారు. ఇందులో కేంద్రం ఇచ్చిన రూ. 7 కోట్లు తనఖాయేగాక పథకాలు పురోగతికి ఇవ్వడం జరిగింది. ఈ పథకాలన్నీ కేంద్ర అనుమతితో నిమిత్తం లేకుండా రాష్ట్ర స్థాయిలోనే జరుగుతున్నవి. ఇవి పురోగతి సాధించిన కార్యక్రమాలు అని ఆయన చెప్పారు.

పాక్.-యుగోస్లావియా వాణిజ్యపు ఒడంబడిక

రావల్పిండి, జనవరి 29—పాకిస్తాన్, యుగోస్లావియా లు నిన్న ఒక సంవత్సరం కాలంలో పూర్తి అయ్యే ఒక వాణిజ్య ఒడంబడికను కుదుర్చుకున్నాయి. దీని ఫలితంగా ఉభయ దేశాల మధ్య మూడు కోట్ల రూపాయల విలువ గల వస్తువుల వ్యాపారం జరుగుతుంది.

ఇందుకు, పాకిస్తాన్ అభివృద్ధి పథకాల అమలుకై యుగోస్లావియా ఒక కోటి రూపాయల ఋణం యిస్తుందని తెలిసింది.

పారిశ్రామిక సిబ్బంది ఆరోగ్య సంరక్షణ కోర్సు

మద్రాసు, జనవరి 29— పారిశ్రామిక ఆరోగ్య శాస్త్రవేత్తలకు శిక్షణ ఇచ్చేందుకు నాగిండీలో త్వరలో ఒక విభాగం ప్రారంభమవుతుందని కేంద్ర కార్మికశాఖ సలహాదారు (శ్రీ టి. ఆర్. శ్రీనివాసన్) తెలియజేశారు. ఇది ఈ తరహా ప్రథమ కోర్సు.

"జాతీయ ప్రాధాన్యత" అని రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వెంకటరావు అన్నారు.

"ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడే పూనికతో ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలను అభినందిస్తాను" అని రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావు అన్నారు.

"వ్యక్తుల స్థానాలకు పెద్ద గౌరవం ఇచ్చిన వ్యక్తి మన ముఖ్యమంత్రి. ఇది అందరికి గర్వకారణమైన విషయం" అని శ్రీ వేముల కూర్మయ్య అన్నారు.

శౌలిస్బరీలో పోలీసు కాల్పులు

ఇద్దరి మృతి

శాలిస్బరీ, జనవరి 29— నిన్న రాత్రి ఇద్దరు తెల్లవారు కారులో ఒకకారులో వెడుతున్న వారిని చుట్టుముట్టి దాడిజరిపిన జనం గుంపుపైకి పోలీసులు తుపాకీలు కాల్చారు. దీని ఫలితంగా ఇద్దరు ఆఫ్రికనులు మరణించారు. మరొక ఆఫ్రికన్ గాయపడ్డాడు. కారులోవున్న వారు మాత్రం సురక్షితంగా వున్నారు.

శాలిస్బరికి చుట్టూవున్న శివార్లల్లో వు జరిగిన అల్లర్లలో 68 మంది ఆఫ్రికన్లు అరెస్టు చేయబడినట్టు పోలీసులు తెలియజేశారు.

తమ నాయకుడు శ్రీ జోషువా ఎన్కోమా కోర్టులో హాజరు పెట్టబడుతున్న సందర్భంలో నిరసన చేయవలసిందిగా పీపుల్స్ కేర్‌టేకర్ కౌన్సిల్ అనుయాయులు నిన్న ఉదయం ప్రచారం చేసిన సందర్భంలో అల్లర్లు ప్రారంభమైనాయి.

శ్రీ ఎన్కోమాకు నిన్న ఆరుమాసాలు జైలు శిక్ష విధించబడింది. కాని, ఆయన బెయిలుపై విడుదల చేయబడ్డారు. ఆయనకు స్వాగతమివ్వడానికి చేరిన జనం గుంపులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించవలసి వచ్చింది.

పోలీసులను అవమానపరచడానే నేరాన్ని శ్రీ ఎన్కోమాపై మోపి జైలుశిక్ష విధించారు.

అవినీతి నిర్మూలన నిబంధనల తయారీ

ఉన్నతోద్యోగుల చర్చలు

ఢిల్లీ, జనవరి 28—నేటి ఉదయం ఉన్నతోద్యోగుల సమావేశంలో 75 నిమిషాలపాటు ఉద్యోగుల అవినీతిని గురించి తీవ్రంగా చర్చించారు. మార్గాలను, నిబంధనలను క్రమబద్ధం చేయడానికి తగు సూచనలు స్వీకరించడం జరిగింది. నిన్న సాయంత్రం చర్చలు జరిపి, పూర్తి అవినీతి నిర్మూలనకు సూచనలు చేస్తారు. దాదాపు రెండు వందల మంది ఉద్యోగులు, సచివాలయ కార్యదర్శులు, శాఖాధిపతులు, వివిధ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉన్నతోద్యోగులు హాజరైనారు. సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ గుల్జారీలాల్ నందా ఇలా అన్నారు: "పరిపాలనలో అవినీతిని తొలగించడానికి ఉద్యోగుల సహకారం అవసరం. ఎవరినీ ప్రత్యేకించి నిందించడం లేదు. మొత్తంమీద పరిపాలనా రంగంలో అవినీతి పెరిగింది. ఉద్యోగులు తీరా ప్రవర్తిస్తున్నారని ప్రజలు అనుకోవాలి. ఆర్థికాభివృద్ధికి పరిపాలనా సామర్థ్యం అవసరం. కనుక, అన్ని రంగాలలో అవినీతి తొలగడమేకాక, పరిపాలనా సామర్థ్యం పెంపొందాలి.

ఖాట్మండు, జనవరి 29— భారతదేశం నుంచి ఉత్తర ప్రదేశ్, బీహార్‌లలో నాలుగు ప్రదేశాలగుండా నేపాల్‌లో విదేశీయ పౌరులు ప్రవేశించ వీల్లేదానికి భారత ప్రభుత్వం అంగీకరించింది.

ఫిబ్రవరి 3 న రెవిన్యూ కార్యాలయం ముందు సత్యాగ్రహం

హైదరాబాదు, జనవరి 29—ఆదనపు భూమిశిస్తు శాసనాన్ని ఉపసంహరించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 31 లోగా ఏలాటి ప్రకటనలు చేయనిపక్షంలో ఫిబ్రవరి 3 న అన్ని రెవిన్యూ కార్యాలయాలముందు శాంతియుత సత్యాగ్రహం ప్రారంభం కాగలదని సర్వపక్ష కార్యాచరణ సంఘం సహావేశకర్త శ్రీ వై. వి. కృష్ణారావు తెలియజేశారు.

ఈ విషయమై జిల్లా సంఘాలన్నీ త్వరగా సమావేశమై నిర్ణయాలు చేయాలనీ, సత్యాగ్రహం చేయదలచిన కేంద్రాలను గురించి కూడా నిర్ణయాలు జరుగాలనీ కోరారు.

సత్యాగ్రహం చేయబోయేముందు స్థానిక కార్యాచరణ సంఘాలవారు జిల్లా, తాలూకా రెవిన్యూ ఉద్యోగులకు తాఖీదులు జారీ చేస్తారని కూడా వారన్నారు.

భయంకర భూగర్భయాత్ర

మద్రాసు, జనవరి 29—శ్రీ ఏ. వి. కృష్ణమూర్తి వ్రాసిన 'భయంకర భూగర్భయాత్ర' అనే 'సైన్సు—ఫాంటసీ' నవల మా కార్యాలయం చేరినది. (ప్రాప్తిస్థానం: చిత్రలేఖ గ్రంథమాల, 8, సింగరమొదలివీధి, మద్రాసు—17. వెల రూ. 1—25 న.పై.

1951 తీర్మానాలు అమలుపరచడమే పాకిస్తాన్ కోరిక

—భద్రతామండలి అధ్యక్షుని వెల్లడి

సమితి, జనవరి 29—భద్రతామండలి సోమవారం సమావేశమై కాశ్మీర్ విషయం చర్చిస్తుందని సమితి నేడు ప్రకటించింది. కాశ్మీర్‌ను భారతదేశంలో కలపాలనే భారత ప్రభుత్వ వాదాన్ని, కాశ్మీర్ ప్రజల వాదాన్ని భద్రతా మండలిలో చర్చించాలని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో ఈ సమావేశాన్ని కోరారు.

ఫిబ్రవరి నెలలో భద్రతామండలి అధ్యక్షత వహించే కార్లోస్ బెర్నార్డెస్ రేపు శనివారం అధికార స్వీకారం చేస్తారు. సోమవారంనాడు 11 మంది సభ్యులు సమావేశమై కాశ్మీర్ విషయం చర్చిస్తారని వారు తెలిపారు.

శ్రీ బెర్నార్డెస్ మాట్లాడుతూ యిలా అన్నారు: "ఇంకా ఏర్పాట్లు పూర్తికాలేదు. శుక్రవారమే సమావేశం జరపాలని పాకిస్తాన్ పట్టుబడుతున్నది. సోమవారం మంచిదని మేం భావించాం. ఈ వారంతంలోగా భారత ప్రతినిధులు వస్తారా, అప్పటివరకు ఆగాలని కొందరు సభ్యులు సూచించారు. 1951 లో సమితి తీర్మానాలు ఆచరణలో పెట్టాలని పాకిస్తాన్ కోరిక. వాటికి భిన్నంగా భారతదేశం ప్రవర్తిస్తున్నదట. అయితే ఈ తీర్మానాలను భారతదేశం అసలు గుర్తించలేదు. వారి కారణాలు వారు చెబుతున్నారు."

సమితి నిర్ణయాలు తమకు వ్యతిరేకమైతే పాకిస్తాన్ ఏంచేస్తుంది?

—అక్కడి పరిశీలకుల ఊహాగానం

రావల్పిండి, జనవరి 29—

ఒకవేళ సమితి నిర్ణయం తమకు అనుకూలంగా లేకపోతే పాకిస్తాన్ సరిహద్దులలో కాల్పులకు దిగ వచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

"కాశ్మీర్ వివాదం హద్దులు దాటిపోతున్నది. అందుకు సమితి, భద్రతా మండలి శాశ్వత సభ్యులు బాధ్యత వహించవలసి వస్తుంది" అని 'పాకిస్తాన్ టైమ్స్' పత్రిక హెచ్చరించింది.

ఈ పత్రిక పాకిస్తాన్ ప్రభుత్వానికి ప్రతినిధి. పాకిస్తాన్ అధికారపక్ష కార్యదర్శి అదీనంలో ఉన్న పత్రిక. ఆ పత్రిక ఇంకా యిలా పేర్కొన్నది: "రానున్న ప్రమాదాన్ని అరికట్టడానికి ఇంకా వ్యవధి వున్నది. భారతదేశం వలస విధానాన్ని అనుసరిస్తున్నది. యాభై లక్షల మంది కాశ్మీర్ ప్రజలు ప్రత్యేకంగా వుండలేరు. కనుక అది స్వతంత్ర ప్రియులైన పొరుగు దేశాలకు అపకారం చేస్తుంది."

కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ అనవసరంగా జోక్యం కలిగించుకుంటున్నట్లు స్పష్టంగా తెలుస్తున్నది. అయితే కాశ్మీర్ విషయంలో ఇంకా ఏ యితర పొరుగు దేశాలవారికి ఉత్సాహంగా ఉన్నదో చెప్పలేదు.

భారతదేశంతో పోరాడడానికి చైనా సహాయాన్ని పాకిస్తాన్ కోరుతున్నట్లు పాకిస్తాన్ కాశ్మీర్ ప్రజా సంబంధాలశాఖ ప్రకటించింది. గత జూలైలో భుట్టో శాసనసభలో ప్రసంగిస్తూ భారతదేశం పాకిస్తాన్‌పై దౌర్జన్య చర్యలు జరుపుతుందని చైనా భయపడుతున్నట్టు చెప్పారు. ఒకవేళ భారతదేశం పాకిస్తాన్‌పై దండయాత్ర జరిపితే చైనా సహాయం చేయడానికి అంగీకరించినట్లు ఆయన స్పష్టపరిచారు.

ప్రపంచంలో ఎక్కడైనా పాకిస్తాన్ రక్షణకు చైనా పూనుకుంటుందని చైనా ప్రధాని స్పష్టంగా అంగీకరించినట్లు చైనా దర్శించి వచ్చిన పాకిస్తాన్ పత్రికా రచయితల ప్రతినిధి వర్గం తెలియజేసింది.

ఒకవేళ సమితి నిర్ణయం తమకు అనుకూలంగా లేకపోతే పాకిస్తాన్ సరిహద్దులలో కాల్పులకు పూనుకోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

రైలుపెట్టెలో ఆస్ట్రియా జాతీయుని శవం

జయపూర్, జనవరి 28— నిన్న ఉదయం ఢిల్లీ— అహ్మదాబాద్ మెయిల్‌లో రెండవ తరగతి కంపార్టుమెంటులో పడిఉన్న ఒక ఆస్ట్రియన్ జాతీయుని మృతదేహాన్ని, జయపూర్ రైల్వే స్టేషను వద్ద కనుగొని స్టేషన్‌లో దింపి దేహాన్ని శవ పరీక్షకు స్థానిక ఆస్పత్రికి పంపారు.

రెండు సూట్‌కేసులు, ఒక అటాచీకేసు, రు. 850.60 నయా పైసలు ఇండియా కరెన్సీ, ఒక పాస్‌పోర్టు, ఢిల్లీనుంచి జయపూర్‌కు రైల్వే టికెట్టు కంపార్టుమెంట‌లో పోలీసులకు లభించాయి. పాస్‌పోర్టుపై మాక్స్ బిర్న్‌బామ్ విలియమ్సు అని పేరు ఉన్నది.

పార్లమెంటు సభ్యత్వానికి ప్రొఫెసర్ దిన్‌కర్ రాజీనామా

ఢిల్లీ, జనవరి 29— పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ సభ్యుడు హిందీకవి అయిన ప్రొఫెసర్ ఆర్. డి. సిన్హా దిన్‌కర్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

భాగల్పూర్ విశ్వవిద్యాలయానికి వైస్—ఛాన్సలర్‌గా నియమితులైన కారణంగా ఈయన తన పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్టు తెలుస్తున్నది.

ఉపసంహరణకు రాష్ట్ర ప్రభుత్వ రవాణా సంస్థ నిర్ణయం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 29—రోడ్డు రవాణా జాతీయకరణ పథకం క్రింద కర్నూలుజిల్లాలో ప్రవేశపెట్టిన బస రవాణా సర్వీసులను ఫిబ్రవరి 6 తేదీనుండి ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రవాణా సంస్థ నిర్ణయించింది.

ప్రభుత్వ రవాణా అధికారులకు, కర్నూలులోని ప్రాంతీయ రవాణా అధికారులకు ఆ విధంగా తెలియచేయడం జరిగింది.

రవాణా సంస్థ నేడు ఒక పత్రికా ప్రకటనలో ఈ విషయం వెల్లడిస్తూ, సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా పై నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పారు.

శ్రీనగర్‌లో ప్రశాంత పరిస్థితి

శ్రీనగర్, జనవరి 29— నిన్న శ్రీనగర్‌లో పరిస్థితి ప్రశాంతంగా వున్నది. దుకాణాలు దాదాపు అన్నీ యథాప్రకారం తెరిచారు.

ప్రజలు తమ నిత్యకృత్యాలలో యథేచ్ఛగా నిమగ్నులైనారు. ప్రభుత్వ కార్యాలయాలకు, తదితర సంస్థలకు సిబ్బంది మామూలుగా హాజరైనారు.

మూడు రోజులుగా నిలిచిపోయివున్న బస్సు సర్వీసులు నిన్న ఉదయం నుంచి తిరిగి ప్రారంభమైనాయి.

ప్రస్తుతం, కాశ్మీర్ లోయలో చలి విపరీతంగా వున్నది. పెక్కు సరస్సులలోను, వాగులలోను నీరు గడ్డకట్టి వున్నట్టు వార్తలు వస్తున్నవి.

ఢిల్లీ, జనవరి29—స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు ఆచార్య ఎన్.జి. రంగా ప్రధాని నెహ్రూకు శుభాకాంక్షలను అందజేస్తూ ఒక సందేశం పంపారు.

సజీవ చారిత్రక స్మృతి

తాజ్ మహల్ వంటి చిత్తాకర్షణీయమైన భవనముల పూర్వగాధ లిఖితప్రమాణముల వల్ల అతి సులభముగా గ్రహించవచ్చు. నిశ్శబ్దముగా నిశ్చల గంభీరముతో నిల్చియున్న స్మారక చిహ్నములనుగూర్చి వాక్పాటవముతోకూడిన గ్రంధరాజములు సాక్ష్యమై వక్కాణించుచున్నవి. అనుస్యూతమైన సంతతికి చరిత్ర ఎచ్చట ఎట్లు అవినశ్వరమై ప్రకాశించుచుండునో నిరూపించుటకు, పూర్వ చరిత్ర ఉద్గ్రంథములలో లిఖిత ప్రమాణములలోను సురక్షితములై యున్నది.

ఆధునిక కాగితపు తయారీ మహత్తరమైన సంఘటనలనుగూర్చిగాని గొప్ప గొప్ప చారిత్రక నిర్మాతలనుగూర్చిగాని వ్రాయుట చదువుట అతి సుకరమైన పనిగా చేయుచున్నది. నేడు శేషశాయి పేపర్ & బోర్డ్స్‌వారు ఉత్పత్తిచేసే కాగితము వాస్తవముగా సజీవ చారిత్రక స్మృతి పరిశీలనకు తోడ్పడుచున్నది.

శేషశాయి పేపర్ అండ్ బోర్డ్స్ లిమిటెడ్

పళ్లిపాళెం, సేలం జిల్లా. దక్షిణ ఇండియా

మేనేజింగ్ ఏజెంట్స్:

శేషశాయి, పార్సన్స్ & వైట్ మోర్ (ప్రైవేట్) లిమిటెడ్

విశిష్టతా చిహ్నము





పద్మశ్రీ వారి

మురళీకృష్ణ

కథ..పినిశెట్టి.బి.ఎ. · రచన..ఆత్రేయ

పాటలు..ఆత్రేయ·నారాయణరెడ్డి·దాశరధి·సంగీతం..మాస్టర్ వేణు

ఫొటోగ్రఫీ..మాధవబుల్‌బులే·కళ..టి.వి.సుబ్బారావు

నృత్యం..వెంపటి సత్యం·ఎడిటింగ్..ఆర్.హనుమంతరావు

స్టూడియో శ్రీ సారధి (హైదరాబాద్)

నిర్మాత..వి.వెంకటేశ్వర్లు,బి.ఏ. * దర్శకుడు..పి.పుల్లయ్య,బి.ఏ.

VIJAYA PUBLICITIES

-ఆంధ్ర,సీడెడ్..విజయ పిక్చర్స్.· నైజాం..ప్రమోద్ పిక్చర్స్· మైసూర్..వీనస్ మూవీస్

సూళూరుపేట తాలూకా అభ్యుదయసంఘం

నాయుడుపేటలో సభ

వెంకటగిరి, జనవరి 24—సూళూరుపేట తాలూకా అభ్యుదయ సంఘంవారు నాయుడుపేట పడమరవీధిలోని మహాత్ముని మందిరం నుంచి గాంధిజీ పటాన్ని 73 కాడెద్దుల రథం మీద పూన్చి మేళతాళాలతో, భజనలతో, జానపద నృత్యాలతో బాణసంచావేడుకలతో ఊరేగించారు. పరిసర గ్రామ రైతులు, అభ్యుదయ సంఘాధ్యక్షుడు శ్రీ బద్దెపూడి పేరారెడ్డి, కార్యదర్శి శ్రీ ఇంటి కృష్ణారావు, శాసన మండలి సభ్యుడు శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి, వరికుంటపాడు సమితి అధ్యక్షుడు శ్రీ ధనేకుల నరసింహం, శ్రీ వరగలి రామచంద్రారెడ్డి, శ్రీ వాకాటి రమణారెడ్డి, శ్రీ అర్వభూమి బలరామరెడ్డి, తదితరులు ఊరేగింపులో పాల్గొన్నారు. తర్వాత దర్గా మైదానంలో బహిరంగ సభ శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. శ్రీ ఇంటి కృష్ణారావు స్వాగతంచెప్పారు.

శ్రీ పేరారెడ్డి ఇట్లా ప్రసంగించారు:—సూళూరుపేట తాలూకా జమీన్‌దారీప్రాంతంగా ఉండి అనేక కష్టనష్టాలకు గురి అయినది. ఆ కారణంగా జమీన్‌రైతు ఉద్యమం ప్రారంభమయినది. కాంగ్రెసువారు అధికారంలోకి వచ్చి జమీన్‌దారీలను రద్దు చేశారు. జమీన్ రైతులకు శిస్తులు తగ్గించడం—శాసన సభలో ప్రాతినిధ్యం, బకాయి బాకీలు తోసివేయడం, పీటివసరులు అభివృద్ధి చేయుడల మొదలుగాగల సదుపాయాలు కలుగ చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వాగ్దానాల విషయం మరచిపోయినారు. బకాయి బాకీలు నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. విల్లా జప్తులకు పూనుకున్నారు. శిస్తులు జాస్తి చేసినారు. రైతుల పట్ల అక్రమాలు జరుపకుండా తాలూకా అభ్యుదయ సంఘం నెలకొల్పి తద్వారా రైతులకు అన్నివిధాల సహాయం కలిగించటం అవసరమయింది. రైతులు, కార్మికులు, ప్రజలందరూ సహకరించి తాలూకా అభివృద్ధికి తోడ్పడాలి."

శ్రీ ధనేకుల నరసింహం జిల్లాలోని పంచాయతీ సమితులపై అధికార పార్టీ నిరంకుశత్వం చూపుతున్నదన్నారు. ప్రతిపక్షంవారు నడిపే సమితులమీద కువిమర్శలు చేస్తున్నారన్నారు. లంచగొండితనం ప్రబలిందనీ, శిస్తులు అధికం చేసినారనీ, రాజ్యాంగానికి 17 వ సవరణ—ఉమ్మడి సహకారసేద్యం తలపెట్టినారనీ, ఇవి అన్యాయమనీ అన్నారు. సూళూరుపేట తాలూకాకు ఏలాటి అభివృద్ధి పనులు చేసినట్లు కనబడడంలేదనీ, ప్రజలకు అవసర వస్తువులు, చక్కెర, ఎరువులు, గుడ్డకూడా సరిగా దొరకటం దుర్లభమవుతున్నదనీ అన్నారు.

శ్రీ ఇంటి కృష్ణారావు మాట్లాడుతూ స్వరాజ్య పోరాటంలో త్యాగంచేసినవారు ప్రస్తుతం ఏ కొద్దిమంది కూడా మంత్రులుగాగని, శాసనసభలలోగాని కనబడడంలేదనీ, వారికి అనుకూలమైన చట్టాలు చేసికొని, రైతులకు అందులో జమీన్‌రైతులకు ఎంతో ఇబ్బంది కలిగిస్తున్నారనీ అన్నారు.

శ్రీ అర్వభూమి బలరామరెడ్డి మనకు స్వరాజ్యం వచ్చి 16 సంవత్సరాలయినా ఇంకా పేదస్థితిలోనే ఉన్నామనీ, అనుకొన్న ఆశలు అడుగంటిపోయినవనీ అన్నారు.

శ్రీ వాకాటి రవణారెడ్డి స్వరాజ్య పోరాటంలో పాల్గొన్న అనేక పార్టీలు నశించిపోయాయనీ, సహకార శాఖలద్వారా సహాయం జరగకపోవడం గాకుండా, అక్రమాలుసాగిపోతున్నాయనిఅన్నారు.

శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ సూళూరుపేట తాలూకాలో శ్రీ బద్దెపూడి పేరారెడ్డి జమీన్‌రైతు ఉద్యమంలో ఎంతో త్యాగం చేశారనీ, కాంగ్రెసులో ఎంతో ముఖ్యమైనవారుగావుండి నేడు సూళూరుపేట తాలూకా అభివృద్ధికై తాలూకా అభ్యుదయ సంఘాన్ని స్థాపించి తద్వారా ప్రజలకు సేవ చేయాలని సంకల్పించుకొన్నందుకు వారిని అభినందించాలనీ అన్నారు.

ఉప్పలమర్తి డి. వెంకయ్య, నాయుడుపేట సమితిలోని అక్రమాలను గురించి తొలుత విమర్శించారు.

శ్రీ ఏ. బలరామరెడ్డి వందన సమర్పణ చేశారు. (మ. వి.)

భారతదేశ తాటస్థ్య విధానం: రష్యా ఉపప్రధాని ప్రశంస

మాస్కో, జనవరి 29— భారతదేశం సామ్రాజ్యవాదం నుంచి విముక్తి పొందిన పిదప శాంతి— శాంతియుత సహజీవన విధానం అనుసరించడం ద్వారా గొప్ప విజయాలు సాధించిందని రష్యా ప్రథమ ఉప ప్రధాని శ్రీ డి. యస్. పొల్యాన్‌స్కీ చెప్పారు.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఇచ్చట భారత రాయబారి ఏర్పాటుచేసిన విందులో శ్రీ పొల్యాన్‌స్కీ ప్రసంగిస్తూ, ఈ విషయంలో గౌరవ నీయుడైన ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నిర్వహించిన పాత్రను గురించి తను నొక్కి చెప్పదలచినట్లు పేర్కొన్నారు.

రష్యా—భారత దేశాల మధ్య ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో సంబంధాలు దినదినం దృఢపడుతున్నవని అన్నారు.

భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ మాట్లాడుతూ, శాంతి—స్నేహం— సుహృద్భావం— ప్రపంచదేశాలతో ప్రజలతో సహకారం కోసం మానవుడు పెట్టుకున్న ఆశలకు చరిత్ర అంతటా భారతదేశం చిహ్నంగా ఉంటున్నదని చెప్పారు. అందువల్లనే భారతదేశం తన విదేశాంగ విధానానికి తాటస్థ్యం—శాంతియుత సహజీవనం పునాదిగా అంగీకరించిందని అన్నారు.

కొన్ని వర్గాలనుండి బెదిరింపులు, ఒత్తిడులు ఉన్నప్పటికీ భారతదేశం ఈ శాంతి—తాటస్థ్య పథంనుండి ప్రక్కకు తొలగదని వినయపూర్వకంగా చెప్పదలచినట్లు శ్రీ కౌల్ వెల్లడించారు.

రష్యా, ప్రపంచంలోని ఇతర రాజ్యాలలో అనేకం తాటస్థ్యాన్ని గౌరవిస్తున్నందుకు, శాంతియుత సహజీవనంకోసం కృషి చేస్తున్నందుకు భారతదేశం సంతోషిస్తున్నదని చెప్పారు.

వారు విజయం పొందాలని భారతీయులు కోరుతున్నారని చెబుతూ సంపూర్ణ నిరాయుధీకరణ సాధనకు వారి ప్రయత్నాలలో భారతదేశం సంపూర్ణంగా సహకరిస్తుందని శ్రీ కౌల్ ప్రకటించారు.

కచేరీలలో వృధా వ్యయం

శ్రీ ఎం. వి. రాజు విమర్శ

మద్రాసు, జనవరి 29—

భారతీయ కార్యాలయాలలోని వ్రాతపనిలో 25 శాతం అనవసరమైనవి. మరి 25 శాతం పని ఇంకా త్వరితంగాను సులభంగాను, తక్కువ వ్యయంతోను పూర్తి చేయవచ్చును. మిగతా పనిని 50 శాతం సామర్థ్యంతో మాత్రమే చేస్తున్నారు.

అమెరికాలో ఇటీవల జరిగిన ఉత్పత్తుల సమ్మేళనానికి భారతీయ ప్రతినిధిగా హాజరయిన శ్రీ ఎం. వి. రాజు 'పరిపాలనా వ్యయం అదుపు'పై నిన్న ఇక్కడ జరిగిన మరొక సమ్మేళనంలో అభిప్రాయపడుతూ, భారతీయ పరిశ్రమలలో ముడిసరుకుల వ్యయం 32 శాతం కార్మిక వ్యయం 14 శాతం కాగా మిగతా 54 శాతం వ్యయం గుమాస్తాలు, తదితర అధికారులకు, ఇతర పర్యవేక్షకులకు అవుతున్నదని, ఈ ఉద్యోగివర్గం ఒక వాహినిలా తయారవుతున్నదనీ శ్రీ రాజు వివరించారు.

మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, అమెరికన్ పారిశ్రామికవేత్త శ్రీ ఫ్రాంక్‌నాక్స్, మద్రాసు ఉత్పత్తుల మండలి కార్యదర్శి శ్రీ ఎ. వి. శ్రీనివాసన్ కూడా మాట్లాడారు.

ప్రభుత్వోద్యోగుల విచారవారం

భత్యాలు పెంచనందుకు

మద్రాసు, జనవరి 29—కేంద్ర ప్రభుత్వోద్యోగులతోపాటు సమానంగా తమ నగర భత్యాలను, యింటి అద్దెల భత్యాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచనందుకు తమ అసంతృప్తిని సూచించేందుకు ఫిబ్రవరి 14 నుండి 27 వరకు ప్రభుత్వోద్యోగులు నల్ల పతాకాలను ధరించి విచార వారం జరపడానికి తమిళనాడు సెక్రెటేరియట్ సంఘం అవసర సభలో నిన్న తీర్మానించారు. తమిళనాడు ఎన్. జీ. ఓ. ఉద్యోగుల నగర కేంద్రం కూడా యీ విచార వారాన్ని అనుసరించడానికి సమ్మతించి ఉంది

మౌంట్‌బాటన్-చవన్ సంప్రతింపులు

ఢిల్లీ, జనవరి 28— మౌంట్‌బాటన్ ప్రభువు నిన్న రక్షణమంత్రి శ్రీ చవన్‌ను కలుసుకొని సంప్రదింపులు జరిపారు. సేనా ముఖ్యులు ముగ్గురు రక్షణశాఖ కార్యదర్శి కూడా సంప్రదింపుల సమయంలో అక్కడ ఉన్నారు.

[illegible] రాజ్యాధినేత శ్రీ నొరొదొం సిహనౌక్‌కు ఫిలిప్పీన్స్ రాజధాని మనిలాలో సత్కారం చేసినప్పుడు-కుడిపక్కన శ్రీమతి సిహనౌక, ఎడమప్రక్కన శ్రీమతి మెఃపాగల్

ఉపన్యాసాలు చేయడంలో శ్రీ కామరాజ్ ఆదర్శం

హైదరాబాదు, జనవరి 30— నిన్న లింగంపల్లిలో స్థాపించిన కేబుల్ కర్మాగారాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 5 నిమిషాలు మాత్రము ఉపన్యసించారు. ఢిల్లీలో జరిగిన ఒక సమావేశంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు 1 నిమిషం మాత్రమే మాట్లాడినట్లు పత్రికలలో వెలువడిందనీ, తనకు హెచ్చు పనులు వున్న కారణంగానూ, బాపట్లకు ప్రయాణమై వెళ్ళుతున్న కారణంగానూ ఈ విధంగా, చేయదలచుకున్నాననీ ఇతరులు కూడా కొద్ది కాలమే మాట్లాడడం తన అభిమతమనీ ముఖ్య మంత్రి అన్నారు.

శ్రీ మొక్కపాటి నాగేశ్వరరావు వీణా కచ్చేరి

మద్రాసు, జనవరి 29—అజంతా చిత్రాలతో అలంకృతమైన మాక్స్‌ముల్లర్ గ్రంథాలయ మందిరంలో, శ్రీ మొక్కపాటి నాగేశ్వరరావు మంగళవారం సాయంత్రం వీణా కచ్చేరీ చేశారు. ఇక్కడి అమెరికా యూరపియన్ ప్రముఖులలో సంగీతాసక్తులు, స్థానిక సంగీత శాస్త్రజ్ఞులు హాజరైనారు. విదేశీ వనితలు కొందరు భారతీయ దుస్తులలో హాజరైనారు. శ్రీ కారైకుడి ముత్తుఅయ్యర్ మృదంగ వాద్యం నిర్వహించారు. శ్రీ నాగేశ్వరరావు 'ఆభోగి' రాగవర్ణంతో కచేరీ ప్రారంభించినప్పటినుంచి కచేరీ రక్తికట్టిందని చెప్పవచ్చు. 'వాతాపి గణపతింభజే హం' హంసధ్వనిరాగంలో దీక్షితుల వారి కీర్తన విన్యాసం ముచ్చటగాను రంజకంగాను వుంది. నళినకాంతి రాగంలో త్యాగరాజు కీర్తన "మనవి ఆలకింపరాదటే' ఘన నయాలు ఉట్టిపడుతూ మధురంగా వుంది. విజయశ్రీరాగంలో "వరనారద నారాయణ' వీరి అభిమాన కీర్తన రాగం, తానం, కీర్తన కూడ రసస్ఫూర్తిగా వున్నాయి. ఇది అపూర్వరాగం. విద్వాంసుల ప్రతిభా నైపుణ్యం యిటువంటి రాగవిన్యాసంలోనే వ్యక్తం అవుతుంది. కర్ణాటక శుద్ధం, భావపటిమ, కల్పనాశక్తి మధుమధురం వ్యక్తం అయినాయి. ఈ రాగంలో 'తానం' యీ కచేరీకే మకుటంలా వుంది. కీర్తన కూడ అంత చక్కగాను ఉంది. 'రఘువంశ సుధాంబుధి' కదన కుతూహలరాగ కీర్తన వాయించడంతో పాశ్చాత్య ప్రేక్షకులు దిగ్భ్రమచెందారు. ఖరహర ప్రియ రాగంలో 'పక్కలనిలబడి, కీర్తన, ఆ రాగం అంటే వీరికి అభిమానం. వీణయే ఆ కీర్తనకోసం ఎదురు చూస్తోందా అనిపించేలా వాయించారు. 'పక్కల నిలబడికొని చెలిమిపులు, చాల విని ముచ్చటగా వుంది. మెత్తని వాయిద్యంవీరిది. ఈ రెంటితో గంభీరం కలిసి ముగ్ధుల్ని చేసింది. ఫరజురాగం తిల్లానాలో కచేరీ ముగిసింది. ఈ రెండుగంటల వ్యవధిలో సుస్వరం, లయబద్ధంతో ప్రేక్షకులు పరవశం పొందారు.

శ్రీ నాగేశ్వరరావు కచేరీ కార్యక్రమం చక్కగా అమర్చుకున్నారు. వింటున్నంతసేపు విశిష్ట సంప్రదాయబలంతో నవీన పంథాలో కచేరీ సాగింది. కారైకుడిముత్తుఅయ్యర్ వీరికి అనుసరించి వాయించడంలో వారికి వారే సాటి. అని ఆ వృత్తంలో వారు చక్కగా మిశ్రచాపు తాళంలో వాయించారు.

బంగారు గాజుల అపహరణ

మద్రాసు, జనవరి [illegible] 26 వ తేదీని ఒక ముప్పదియేండ్ల స్త్రీ, 7 ఏండ్ల బాలిక చేతులలోని నాలుగు బంగారు గాజులు అపహరించిన నేరానికై అరెస్టు అయింది. ఈమె ఒక సత్రంలో వివాహం జరుగుతున్నప్పుడు అక్కడ యీ చౌర్యం చేసింది. బంగారు గాజులు యింతవరకు పట్టుబడలేదు. పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు.

మద్రాసు నగర పాలక ఎన్నికలు

పోటీనుంచి మాజీ మేయర్ ఉపసంహరణ

మద్రాసు, జనవరి 29—నగరపాలక సంస్థకి 68 వ డివిజన్ (పుదుప్పేట) నుంచి పోటీని ద్రావిడ మున్నేట్రకజగం పార్టీకిచెందిన మాజీ మేయర్ శ్రీ ఎం. ఎస్. అబ్దుల్ ఖాదర్ ఉపసంహరించుకొన్నారు.

ఈ స్థానంనుంచి ముస్లింలీగ్ పోటీచేసే అవకాశం కల్పించేనిమిత్తం కజగం పార్టీ పోటీని విరమించుకొన్నది. ఈ రెండు పార్టీలమధ్య ఎన్నికల ఒప్పందంక్రింద జరిగిన ఈ ఏర్పాటుపై నిరసనగా మాజీ మేయర్ అభ్యర్థిపత్రాన్ని దాఖలు చేశారు.

పార్టీ నాయకుల అభ్యర్థనపై ఇప్పుడు ఉపసంహరించుకొంటున్నట్లు శ్రీ ఖాదర్ తెలిపారు.

నిన్న మధ్యాహ్నం 3 గంటలలోగా మొత్తం 100 మంది అభ్యర్థులు పోటీని ఉపసంహరించుకొన్నారు. ప్రస్తుతం 100 డివిజన్లలోనూ మొత్తం 408 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ఫిబ్రవరి 22 వ పోలింగ్ జరుగుతుంది. నగరంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నిటికీ ఆ రోజున సెలవు ఇస్తూ ప్రభుత్వం ఒక ప్రకటన చేసినది.

బియ్యంధరల కంట్రోలు

25 క్వింటాల్సు వరకు మినహాయింపు

మద్రాసు, జనవరి 29—బియ్యం అమ్మకానికి ధరలు కంట్రోలు విధిస్తూ ప్రభుత్వం చేసిన ఉత్తరువులో యిదివరకు 10 క్వింటాల్సు వరకు మినహాయింపు యిచ్చారు. ఆ పరిమితిని యిప్పుడు 45 క్వింటాల్సువరకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

దేశంలో లభ్యంకాని ముడిసరుకులు

బదులుగా కొన్నిటిని ఉపయోగించే ప్రయత్నం

మద్రాసు, జనవరి 29—దేశంలో లభ్యంకాని పారిశ్రామిక ముడిసరుకులకు బదులుగా దేశంలో దొరికే ఇతర ముడిసరుకులను వినియోగించుకొనడానికై పరిశోధనలు జరపాలని మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

దీనివల్ల విదేశద్రవ్యం పొదుపు అవుతుందని పారిశ్రామిక—వైజ్ఞానిక శాస్త్రీయ సమ్మేళన కార్యక్రమాన్ని వివరిస్తూ మంత్రి తెలిపారు.

సమ్మేళనం ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 9 వరకు జరుగుతుంది. ఆచార్య తేకర్ ప్రారంభోత్సవం చేస్తారు. మద్రాసు గవర్నర్ మేరీ అధ్యక్షత వహిస్తారు.

శ్రీయుతులు ఎ. లక్ష్మణస్వామి ముదలియార్, సారంగపాణి, ఎ. ఎం. ఎం. మురుగప్ప చెట్టియార్, ఎస్. కె. ఎస్. అయ్యంగార్ ప్రభృతులు పాల్గొంటారు.

మోసంనేరానికి అరెస్టు

మద్రాసు, జనవరి 29—అంబత్తూరులో ఒక తాకట్టు కొట్టులో గుమాస్తాయైన చిన్నయ్య అను నతనిని మోసం, నమ్మక ద్రోహం నేరాలకై పోలీసులు అరెస్టు చేశారు. అతడు తన స్నేహితుల ద్వారా చౌకబారు నగలను కొనిపించి ఆ తాకట్టు కొట్టులో కుదువపెట్టించి సుమారు రు. 13 వేలవరకు ఆ నకిలీ నగలపై డబ్బు యిప్పించినట్లు తెలుస్తున్నది.

మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 30—

వెండి 1 కిలోగ్రాము	రు. 270—00
విల్లధర 10 గ్రాములు	రు. 2—75
వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా వరాకాల్పుంట	రు. 76—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ మద్రాసువద్దపంపు తోనూరుకిర.	183—00
1964 జనవరి వాయిదా రు.	—
ఆముదం బజారురేటు తిరుపతి వరకు మద్రాసువద్ద క్వింటాల్ చిల్లర ధర	రు. 140—00
సేలం కమలము, హంపమార్కు 16.5 కిలోగ్రాములదబ్బా	1 కి 25—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06
కిలోగ్రాముల డబ్బా వన్మరోవా ఎస్. ఎస్	రు. 50—50
రాజా, ఆంప్	రు. 49—00
సెనగపిట్టు 72 కిలోగ్రాముల బస్తా ఎక్స్‌పెల్లర్ రకం	రు. 28—00

బొంబాయిమార్కెట్

బొంబాయి, జనవరి 30—

వెండి రెడీ ఒక కిలోగ్రాము	రు. 268—00
ఆముదాలు మార్చి	171—25
జూన్	172—50
వేరుసెనగఎక్స్‌పెల్లర్‌డెటో ఏప్రిల్	383—00
వేరుసెనగ జనవరి	—
ఏప్రిల్ వాయిదా	235—37
వేరుసెనగ నూనె రెడీ	18—75
వేరుసెనగ రెడీ	47—12
అవిశగింజలు మార్చి	37—31
జూన్	38—50
అవిశగింజలు రెడీ	37—50
అవిసెనూనె రెడీ	15—20
ఆముదాలు రెడీ	34—00
జెర్సీ పత్తి మార్చి	757—00
మే	745—50

న్యూయార్కు ప్రత్తి ధర

(మార్చి)

న్యూయార్కు జనవరి 29—

నేటి ప్రారంభ ధర	34—15
నేటి ముగింపు ధర	34—13

ఫ్రాన్సు చైనాలతో నేపాల్ సంబంధాలు

ఖాట్మండు, జనవరి 30— ఫ్రాన్సు, చైనాలతో దౌత్యసంబంధాలు నెలకొల్పుకోవడానికి నేపాల్ నిర్ణయించినట్లు ప్రకటించింది. నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ కీర్తినిధిబిస్తా ఆ విషయమై చేసిన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు: "ఫ్రాన్సు చైనాను గుర్తించడం ఐక్యరాజ్యసమితిలో చైనా స్థానానికి [illegible] ఏర్పర్చింది. చైనాకు సమితి ప్రవేశానికి ఎలాంటి ప్రతిపాదన వచ్చినా నేపాల్ బలపరుస్తుంది."

తుంబాపర్థ 3-వ రాకెట్ ప్రయోగం

తిరువనంతపురం, జనవరి 29— [illegible] రాకెట్ [illegible] యంత్రం [illegible] ప్రయోగించారు.

404 [illegible] రాకెట్ [illegible] ప్రయోగించారు.

[illegible] 6 గంటల [illegible] రాకెట్ల ప్రయోగాలు [illegible]

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసులు

ధూళిపూడి వార్డు పంచాయతీ

గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకా, ధూళిపూడి వార్డు పంచాయతీ ఏరియాలోని [illegible] వారి హాలులో పంచాయతీ రేడియో రూము నిర్మించుటకు ది 12—2—64 వ ఉదయము 10గంటలవరకు ధూళిపూడిలో పంచాయతీ ఆఫీసునందు పరరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే సీలువేయబడిన టెండర్లు స్వీకరించబడి అదేరోజున సాయంత్రం 4 గంటలకు వచ్చిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. తదితర వివరములు, షరతులు ఆఫీసు పనివేళలందు తెలిసికొనవచ్చును.

ఎస్టిమేటు మొత్తం రు. 4800—

ధరావతు చెల్లించవలసినది రు. 240—

(సం) తురగవేని ప్రసాదరావు బి. ఏ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పొదిలి పంచాయతీ సమితి

ఈ దిగువ వరుచారించిన పనికి నెల్లూరు జిల్లా పొదిలి పంచాయతీ సమితి బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని 14—2—64 తేదీ సాయంత్రము 4 గంటల వరకు నెల్లూరు జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగారిచే రిజిస్టరు చేయబడిన కంట్రాక్టర్ల వద్దనుండి సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదే రోజు సాయంత్రం 4—30 గం.లకు పొదిలి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు వారిచే హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు డాక్యుమెంట్లకు నిర్ణయించిన వెలకు పొదిలి సబ్ ట్రెజరీలో యీ క్రింది హెడ్ ఆఫ్ అకౌంట్సుకు డబ్బు చెల్లించి, టెండరు దరఖాస్తు ఫారములు 3—2—1964 తేదీ నుండి 12—2—64 వరకు సమితి ఆఫీసు హెడ్‌క్వార్టర్సు నుండి ఆఫీసు పనివేళల కాలములో పొందవచ్చును.

పొదిలి పంచాయతీ సమితి జనరల్ ఫండ్సు: రు. 15—00

XII సేల్సుటాక్సు (సెంట్రలు) రు. 0—30

మొత్తము రు. 15—30

పొదిలి పంచాయతీ సమితి కార్యాలయ భవనము కట్టించుట.

ఎస్టిమేటు మొత్తం రు. 46,000

టెండరు డిపాజిట్టు రు. 1,150

టెండరు డాక్యుమెంటు ఖరీదు రు.15—30

పని పూర్తి చేయవలసిన కాలము 6 మాసములు.

క్యాష్, బ్యాంకు డ్రాఫ్టులు, చెక్కులు అనుమతించబడవు. టెండరు డిపాజిట్టు పొదిలి సబ్ ట్రెజరీలో "పొదిలి పంచాయతీ సమితి నిధి" చెల్లించి, చలానా టెండరుకు జతపరచవలెను. ఏ విధమైన కారణము చూపకయే టెండర్లను నిరాకరించు అధికారము పొదిలి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరువారికి కలదు. టెండరు కవరుపై "పొదిలి పంచాయతీ సమితి కార్యాలయపు కట్టడమునకు టెండరు" అని స్పష్టముగా వ్రాయవలెను. మిగిలిన వివరములు పొదిలి పంచాయతీ సమితి కార్యాలయములో తెలుసుకొనవచ్చును.

సం) కె. వి. రంగయ్య.
బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు, పొదిలి.

గుంటూరుజిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ గుంటూరు—4

ఏ. బి. నెం. 334

సిమెంట్ కాంక్రీట్ [illegible] బిల్డింగ్సులో అనుభవంగల కేంద్ర పి. డబ్ల్యు. డి. మరియు రాష్ట్రీయ పి. డబ్ల్యు. డి. లో రాష్ట్రీయ హైవేసు లిస్టులోని [illegible] కంట్రాక్టర్ల వద్దనుంచి "గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ" వారిచే నిర్మించబడియున్న గొడౌను—కం—ఆఫీసు బిల్డింగుపైన సుమారు రు. 77,000లు విలువగలిగిన అంతస్తును కట్టుటకు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. టెండరు ఫారములు ఈ సొసైటీ పని చేయు వేళలందు 1—2—64నుండి17.2.64 వరకు (సెలవు దినములు మినహా) అమ్మకం వున్నట్లు ఫారం రు. 15—30 చెల్లించి పొందవచ్చును. పరరు ఫారము ఎట్టి పరిస్థితులలోనైనను వాపసు యివ్వబడదు.

3. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్ సాల్వెన్సీ సర్టిఫికెట్ రు. 5000 (అయిదువేల రూపాయలు) మా ఆఫీసులో ఎర్నెస్టుమనీక్రింద చెల్లించిన చలానాలతో టెండరు ఫారము పంపవలెను. టెండరు ఫారములు 17—2—64 సా. 2 గం.ల వరకు తీసుకొనబడును. ఆ తేదీ సాయంత్రము 4 గంటలకు సంఘపు ప్రెసిడెంటు గారిచే తెరువబడును. [illegible] తెరచిన టెండర్లు పరిగణించబడవు. అందులకు సొసైటీ ఎంతమాత్రమూ బాధ్యత వహించదు. అంగీకరించుటకుగాను, నిరాకరించుటకుగాని సర్వ హక్కులు ప్రెసిడెంటుగారు కలిగియున్నారు. ఒకరి టెండరు ఫారములు మరి ఒకరికి ట్రాన్సుఫర్ చేయకూడదు.

4. ఆమోదించబడిన టెండరుదారు అదనముగా రు. 5000 (అయిదువేల రూపాయలు) క్యాష్ డిపాజిట్టు చెల్లించి అగ్రిమెంటును తెలియపరచిన వారములోగా వ్రాసి యివ్వవలెను.

ఆలా చేయని ఎడల మొదట చెల్లించిన "ఎర్నెస్టు డిపాజిట్టు"ను కోల్పోవలసియుండును.

(Sd.) V. S. VENKATESWARLU,
Business Manager.
గుంటూరుజిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్—గుంటూరు—4.
ఏ. బి. నెం. 334

నోటీసు

విజయనగరం మునిసిపాలిటీ

1964—65 సం.నకు చెందిన మునిసిపల్ [illegible] తాలూకు [illegible] మహాత్మా [illegible] దుకాణములపై రుసుము వసూలు చేసుకొనే హక్కు, మాయాబజారు [illegible] హక్కు, [illegible] హక్కు, మరియు [illegible] దుకాణములపై రుసుము వసూలు చేసుకొనే హక్కు గుత్తలు 25—2—64 తేదీ శుక్రవారం ఉ. 9 గం. నుండి [illegible] మున్సిపల్ ఆఫీసులో శ్రీ కమిషనరు వారిచే బహిరంగముగా వేలం వేయబడును.

పాట షరతులు వగైరాలు వివరములు ఆఫీసు పనివేళల కాలములో తెలుసుకొనవచ్చును.

మ్యునిసిపల్ ఆఫీసు, **కె. ఎల్. కాంతారావు,**
విజయనగరం. కమీషనరు.

కావలెను

హైదరాబాదు కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, విజయవాడ

స్టాకిస్టులు: జిల్లాలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేసే నిమిత్తం అనుభవముగల [illegible] కావలెను. ఎస్. ఎస్. ఎల్. సి. [illegible] దరఖాస్తులు ఫిబ్రవరి 4 తేదీలోపల పై ఎడ్రసుకు పంపవలెను.

ప్రైవేటు ప్రాక్టీసు [illegible]
ఆంధ్ర మెడికల్ స్టోర్సు,
బట్టిప్రోలు, గుంటూరు జిల్లా.

కృతజ్ఞత

నా కుమారుడు [illegible] 21—1—64 తేదీన "శ్రీ వెంకటేశ్వర [illegible]" ప్రారంభించినందుకు [illegible] మిత్రులకు, శుభాకాంక్షలు పంపిన [illegible] నా కృతజ్ఞతా వందనములు. [illegible]
పరిరెడ్డి సుబ్రహ్మణ్యం.
మద్రాసు; [illegible]

వేలం ప్రకటన

[illegible] పంచాయతీ

ఆర్. ఒ. పి. నెం. 30/64.ది25—1—64

[illegible] తాలూకా [illegible] పంచాయతీ ఏరియాలో జరుగు సంతలు [illegible] 1964—65వ సంవత్సరమునకు రుసుము వసూలు చేసుకొనే హక్కును 7—2—64 తేదీ [illegible] వారము ఉదయము 11 గంటలకు పంచాయతీ ఆఫీసు వద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే బహిరంగముగా వేలం వేయబడును. పాట షరతులు ఆఫీసు పనివేళల కాలములో [illegible]

(సం) కె. [illegible]
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వేలం నోటీసు

మండపేట మునిసిపాలిటీ

1964—65 సం. [illegible] (1) [illegible] (2) [illegible] మునిసిపల్ ఆఫీసులో 25—2—64 తేదీ మంగళవారం (అవసరమైతే తరువాత రోజు కూడ) పగలు 2 గంటలకు [illegible] కమీషనరు వారిచే [illegible] బహిరంగముగా వేలం వేయబడును. వేలము షరతులు, వివరములు మున్సిపల్ ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

(సం) వై. [illegible]
కమీషనరు.

నోటిఫికేషన్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం.

ఈ విశ్వవిద్యాలయపు వైస్-ఛాన్సలర్, శ్రీ [illegible] యూనివర్శిటీ, [illegible] డిగ్రీ, మాస్టర్ డిగ్రీ పరీక్షలకు [illegible] 1964 ఏప్రిల్ 30 లోపల [illegible]

[illegible]
ఆక్టింగ్ రిజిస్ట్రార్.

ప్రకటన

రూ. 116 బహుమానము

[illegible]
వి. రాఘవయ్య.
[illegible]

విద్యావిషయములు

హోమియోపతి పోస్టు ద్వారా నేర్చుకొని ఎం. డి. హెచ్. డిప్లొమా పొందండి. ఉచిత ప్రాస్పెక్టసుకు వ్రాయండి.

Hind Homoeopathic College, Sonepat, (Punjab)



'సాన్ఫొరైజ్‌డ్' గుర్తువస్త్రాల ఎగుమతిని ఎలా ఇతోధికం చేస్తుంది

విదేశ ద్రవ్య మారక సౌలభ్యాన్ని విశేషంగా ఆర్జిస్తున్నవి భారతీయ వస్త్రాలు. 1961-62లో నూలువస్త్రాల ఎగుమతివల్ల భారతదేశ ఖజానా 48 కోట్ల 39 లక్షల రూపాయలు వరకు పెరిగింది. కొత్త విదేశపు మార్కెట్లు లభించిన కొలదీ ఎగుమతులు పెరుగుతూ ఉండగలవు. ధర పరంగా ఉండడమేగాక నాణ్యత శ్రేష్ఠంగా వున్నప్పుడే [illegible] వున్న విదేశపు మార్కెట్లలో భారతీయ వస్త్రాలు అమ్ముడు పోగలవు. భారతీయ మిల్లులు రోజు రోజుకు నాణ్యమైన వస్త్రాలను వృద్ధి చేస్తున్నవి. ఇలా ఉత్పత్తి పెరగడానికి 'శాన్‌ఫరైజ్‌డ్' గుర్తు చీటీ వాటికి సహాయం చేస్తున్నది. అంతర్జాతీయ సాహిత్యరంగంలో ప్రమాణస్థాయికి, బట్ట కృంగదనడానికి ఈ ట్రేడ్ మార్కు చిహ్నం. 49 దేశాలలోగల కోట్లాది కొనుగోలు దారులు ఈ గుర్తుకోసం చూస్తారు. ప్రతి ఖండంలోను ఈ గుర్తు విశ్వాసానికి కారణమైనది. నాణ్యతకు ప్రపంచమంతటా చిహ్నమైన ఈ గుర్తు భారతీయ నూలు వస్త్రాల ఎగుమతులు పెరగడానికి దోహద కారి కాగలదు. వస్త్రాల ఎగుమతి పెరిగిన కొలదీ విదేశ ద్రవ్య మారక సౌలభ్యం వృద్ధి గాంచగలదు. రిజిస్టరు చేయబడిన "శాన్‌ఫరైజ్‌డ్" ట్రేడ్ మార్కునకు అధికారులైన క్లూయెట్ పీబాడి అండ్ కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఏలో సంస్థాపితము) వారిచే ప్రచురింపబడినది. ఈ కంపెనీ యొక్క ఖచ్చితమైన ప్రమాణములకు తగినట్లు ముడుచుకుండా ఉండే బట్టలమీదనే "శాన్‌ఫరైజ్‌డ్" ట్రేడ్ మార్కు వేయుటకు అంగీకారము యిస్తాము.

వివరములకు : 'సాన్ఫొరైజ్‌డ్' సర్వీస్, 95, మెరీన్ డ్రైవ్, బొంబాయి-2

INB. SAN. 3245 TEL

రాయలసీమ దారిద్ర్య నిర్మూలన

పారిశ్రామికాభివృద్ధిద్వారా మాత్రమే సాధ్యం

కర్నూలు, జనవరి 29— రాయలసీమలో దారిద్ర్యం, కరువు కాటకాలను నిర్మూలించాలంటే ఆ ప్రాంతంలో పరిశ్రమలను అభివృద్ధి చేయటం ద్వారానే సాధ్యమని [illegible] శ్రీ [illegible] అన్నారు. [illegible]

వివిధ పారిశ్రామిక సంస్థలు శ్రీ [illegible] ప్రతినిధులు [illegible] శ్రీ [illegible] అధ్యక్షత వహించారు. శ్రీ రాఘవస్వామి, శ్రీ [illegible] మాట్లాడారు. (న. వ.)

సవరణ

ఆంధ్రప్రభ 5—1—64 3వ పేజీలో 8వ కాలములో ప్రచురించబడిన ప్రకటనయందు సవరణ: శ్రీ రామమోహన్ అయిదు [illegible] శ్రీ [illegible] ఆదుర్తి వల్ల [illegible] అని చదువుకొనవలెను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు (ప్రాజెక్టు) డిపార్టుమెంటు

టెండర్ల నోటీసు నం. 1/63—64

ఈ దిగువ సుదహరించిన పనులకుగాను [illegible] శ్రీ నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్లుగారిచే గుంటూరులో వారి ఆఫీసునందు 2—3—64 వ తేదీ సాయంత్రం 3 గం. వరకు టెండర్లు తీసుకొనబడును.

1. నాగార్జునసాగర్ [illegible] కాలువ మైలు 45/6 నుండి 46/0 వరకు [illegible] ధరావతు రు. 3,300— కట్టవలసిన గడువు 1 సంవత్సరం.

2. [illegible] మైలు 46/4 నుండి 46/6 వరకు [illegible] ధరావతు రు. 5,000— కట్టవలసిన గడువు 1 సంవత్సరం.

[illegible] 50,000 [illegible] 2/5 [illegible]

2. టెండరు ఫారములు ఒక్కొక్కదానికి సేల్సు టాక్సుతో సహా రు. 30—60 (ముప్పది రూపాయలు అరవై నయాపైసలు) [illegible] 24—2—64 వ తేదీ వరకు [illegible]

3. టెండర్లు [illegible] 21—2—64 వ తేదీ లోపుగా పంపవలయును.

4. కట్టవలసిన ఫారం—ఎల్. ఎస్. (లంప్సమ్)

5. [illegible] నాగార్జునసాగర్ (పొరెక్టు) [illegible] స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా [illegible] హైదరాబాదులో [illegible] టెండరు ఫారములకొరకు దరఖాస్తుతో పంప వలెను.

(సం) శ్రీ. సత్యనారాయణ,

సూపరింటెండింగ్ ఇంజనీరు,

నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్,

24—1—64. గుంటూరు—4.

టెండరు నోటీసు

Roc. No. 253/63 Dated 20-1-64

కృష్ణాజిల్లా, దివిలాలూకా, కోసూరు పంచాయితీ ఫిష్ణియార్లో ఈ దిగువ వస్తువులు చేయుటకు కోసూరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి 3—2—64 సాయంత్రము 3 గం. లకు లోపుగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. [illegible] టెండర్లు ఆదేరోజు సాయంత్రము గం. 3—15 ని. లకు [illegible] టెండరుదార్ల సమక్షమున తెరువబడును. [illegible] టెండరు డిపాజిట్టు చెల్లించి [illegible] టెండర్ల అంగీకరింపబడవు. మిగతా వివరములు షరతులు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

	ఉజ్జాయింపు మొత్తము	డిపాజిట్టు
1. [illegible]	రు. 9600—	రు 480—
2. [illegible]	రు. 4700—	రు. 235—
3. [illegible]	రు. 500—	రు. 25—

జి. గోపాలరావు,

ప్రెసిడెంట్—ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇన్—ఛార్జి,

కోసూరు పంచాయితీ, దివిలాలూకా, కృష్ణాజిల్లా.

విక్రయ వేలం ప్రకటన

గుంటూరుజిల్లా, గుంటూరుతాలూకా, గుంటూరు టవును [illegible] శ్రీ [illegible] దేవస్థానం వారి [illegible] 34642 [illegible] 1/58—7 ది 27—6—59 [illegible] 22—2—64 మొదలు 24—2—64 వరకు ఉదయం 8 గం. నుండి 11 గంటల వరకు శ్రీ స్వామివారి దేవస్థానం ఆఫీసులో గుంటూరు డివిజన్ హిందూమత ధర్మాదాయ [illegible] కమీషనరు ఆర్డరు ప్రకారం బహిరంగ వేలములో విక్రయించబడును. వేలం షరతులు మరి యితర విషయములు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారినుండి తెలుసుకొనవచ్చును.

ఆస్తి వివరం

మునిసిపల్ అసెస్మెంటు నెం.	విస్తీర్ణం	పట్టా నెం.	టవున్ సర్వే వార్డు నెం.	బ్లాకు నెం.	స్థలము ప్రదేశము
6412, 6413	1000 చ.గ.	1053	536	17 19	రామకోటి మందిరము దగ్గర
4315	1293 చ.గ.	1053	310	17 12	[illegible] ఇంటి ప్రక్కన

పి. నాగిరెడ్డి,

ఎగ్జిక్యూటివు ఆఫీసరు, గుంటూరు.

రేడియో

(శనివారం, ఫిబ్రవరి 1)

తెలుగులో వార్తలు :

ఉదయం 7; మధ్యాహ్నం 1—50; సాయంత్రం 7 గం.

ఇంగ్లీషులో వార్తలు :

ఉదయం 8; మధ్యాహ్నం 1—30; రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 [illegible] కార్యక్రమ వివరణ, 6—40 [illegible], 6—45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6—50 సూక్తిముక్తావళి 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 [illegible], 7—45 [illegible] పాటలు (హిందీ), 8—00 ఇం. వా., 8—15 [illegible], 8—30 విజయవాడ [illegible], 9—00 వాతావరణ సూచన, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 [illegible] (విజయవాడనుండి రిలే), 1—00 [illegible], [illegible] 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—10 ఇ. వా., సాయంకాలం; 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 [illegible], 6—20 [illegible], 7—00 తె. వా., 7—15 [illegible], 7—25 [illegible], 7—40 [illegible], 8—00 ప్రసంగం (ఢిల్లీ), 8—40 [illegible], 8—45 [illegible], 9—00 ఇం. వా., 9—15 ఇ. వా., 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం [illegible] (ఢిల్లీనుండి రిలే), 11—05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప

252.1 మీటర్లలో (1190 కి.సై.)

విశాఖపట్టణం

322.6 మీటర్లలో (930 కి.సై.) [illegible] 6—00 నుండి రా. 9—30 వరకు

42.02 మీటర్లలో మధ్యాహ్నం 2—00 [illegible], 3—30 [illegible], 4—00 [illegible] సంగీతం, [illegible], 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—0 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 [illegible], 8—00 [illegible], 9—25 [illegible], 11—05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (సి)

245.9 మీటర్లలో: వివిధభారతి (రిలే).

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార వివరణ, 6—40 [illegible], 6—45 భక్తిరంజని, [illegible], 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 [illegible], 7—40 [illegible], 8—00 ఇం. వా., 8—15 [illegible], 8—30 [illegible], మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, [illegible], 1—00 [illegible]

సమాచార కార్యక్రమం, 1—30 వార్తల వ్యాఖ్యానములు, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, [illegible] కార్యక్రమం, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 నేటి అధ్యయన [illegible], 7—40 గానసుధ, 8—00 [illegible] సంగీతం, 8—40 లలిత సంగీతం, 9—00 ఇం. వా., 9—15 [illegible], 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం [illegible] (ఢిల్లీనుండి రిలే), 11—00 ఇం. వా., 11—05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ (బి)

200 మీటర్లలో వివిధభారతి (రిలే)

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 [illegible], 7—05 [illegible] సంగీతం, 7—10 నేటి కార్యక్రమ వివరణ, 7—30 [illegible], 8—00 [illegible], మధ్యాహ్నం: 1—00 [illegible], 1—30 [illegible], 1—40 హిం. వా., 1—50 [illegible], 2—10 వాద్యగోష్ఠి, 2—25 [illegible], సాయంకాలం: 5—30 [illegible], 7—30 [illegible], 8—40 [illegible], 9—00 [illegible], 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం [illegible] (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 ఆం. వా., 7—00 తె. వా., 7—15 [illegible], 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—30 ఆం. వా., 1—40 గీతాంజలి, 1—50 తె. వా., సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతం, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6—35 [illegible], 7—00 తె. వా., 7—15 సంగీతవాద్యాలు, 8—30 [illegible], 9—00 ఆం. వా., 9—40 [illegible] సంగీతం, 9—45 పాశ్చాత్య సంగీతం, 11—05 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

బెంగుళూరు

491.8 మీటర్లలో ఉదయం: 6—30 [illegible], 6—40 ఆం. వా., 6—45 వార్తా వివరణ, 6—50 గీతారాధన, 7—05 [illegible], 7—15 [illegible], 7—45 [illegible] వార్తలు, 8—00 ఆం. వా., 8—15 [illegible], 8—30 [illegible], 8—35 [illegible], మధ్యాహ్నం: 12—05 [illegible], 12—30 [illegible], 1—10 [illegible] వార్తలు, 1—20 [illegible], 1—30 ఆం. వా., 1—40 [illegible], 1—50 [illegible], 2—00 వాతావరణ సూచన, 3—50 వినోద సంగీతం, సాయంకాలం: 6—00 ఆం. వా., 6—05 ప్రాంతీయ వార్తలు వాతావరణ సూచన, (ఆంగ్లము), 6—10 [illegible], 6—20 [illegible], 6—35 [illegible], 6—45 [illegible], 7—45 [illegible] వార్తలు, 8—00 [illegible], 8—45 [illegible], 9—00 ఆం. వా., 9—15 [illegible]; 9—25 వాద్య సంగీతం, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే); 11—00 ఆం. వా., 11—05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సరిహద్దు తగాదాలలో సైనికబలాలకు స్వస్తి

శ్రీ క్రుశ్చేవ్ ప్రతిపాదనలపై ప్రధాని శ్రీ నెహ్రూ హర్షం

ఢిల్లీ, జనవరి 26— ప్రపంచ దేశాల మధ్యగల సరిహద్దుల సమస్యలను పరిష్కరించుటలో బల ప్రయోగాలకు దిగకుండా ఒడంబడిక కుదుర్చుకోవాలని రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ చేసిన ప్రతిపాదనలను ప్రధాని శ్రీ నెహ్రూ ఆహ్వానించారు.

ఈ విషయమై గత డిసెంబర్ 31 న శ్రీ క్రుశ్చేవ్ పంపిన లేఖకు సమాధానం తెలియజేస్తూ శ్రీ నెహ్రూ ఈ క్రిందివిధంగా వర్తమానం పంపారు:— "కేవలం బల ప్రయోగం వల్ల ఏలాటి సమస్యలు పరిష్కారం కావని మేము అభిప్రాయపడుతున్నాము. సరిహద్దు సమస్యం పరిష్కారం కానంత వరకు బలప్రయోగాన్ని వాడుకోకుండా వుండటమేకాకుండా, బలప్రయోగం ద్వారా ఇంతవరకు జరిగిన ఆక్రమణలను [illegible] వరకు సైన్యాలను ఉపసంహరించుకోవాలని భారతప్రభుత్వం విశ్వసిస్తుంది.

ఈ విషయమై ప్రపంచదేశాలమధ్య ఒడంబడిక కుదిరినప్పుడు ప్రపంచంలోని ప్రస్తుత తీవ్ర పరిస్థితులు చాలవరకు కుదుటపడగలవని నేను ఆశిస్తున్నాను. దీనివల్ల అంతర్జాతీయ ఒడంబడికలను కూడా చేసుకొనడానికి అవకాశం వుంటుంది.

ఇందుకు ప్రపంచంలోని అగ్రదేశాలు ఈ ఒడంబడికలకు నాందిగీతంగా ప్రయోజనకరమైన ప్రాథమిక పరస్పర చర్చలకు పూనుకోవాలి. ఈ చర్చల ద్వారా అన్నిదేశాలవారికి అమోదయోగ్యమైన కొన్ని షరతులు రూపొందించ దానికి వీలువుంటుంది.

ప్రస్తుత కాశ్మీర్ మంత్రివర్గం రాజీనామా ఇవ్వాలి- కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

(ఆం. ప్ర. ప్రతినిధి)

కాశ్మీర్‌లో శ్రీ షంసుద్దీన్ నాయకత్వం క్రింద ప్రస్తుత మంత్రివర్గం రాజీనామా ఇవ్వాలని కోరుతూ, ప్రజా విశ్వాసం చూరగొన్న వారి ఆధ్వర్యం క్రింద నూతన ఆమోదయోగ్యమైన ప్రభుత్వం నెలకొల్పాలని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యాలయపు నిర్వాహక బృందం భారత ప్రభుత్వాన్ని కోరింది.

ఇక్కడ ఇచ్చిన ఒక ప్రకటనలో ఈ సమస్యను అధిగమించుకున్నప్పటికీ, పార్టీ సంక్షోభంపోలిన పరిస్థితి అంతం కావాలని నిర్వాహక బృందం కోరింది.

శ్రీనగర్‌లో ఇటీవల సమావేశమైన బృందం, శ్రీనగర్ పార్టీ శాఖ నేతృత్వం నుండి అందిన నివేదికను పరిశీలించినట్లు తెలుస్తున్నది. కాశ్మీర్‌లో అన్ని పక్షాలకు మాజీ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నాయకుని పార్టీ శాఖ ప్రవేశిస్తున్నది. ప్రస్తుత ప్రభుత్వ విధానం విరోధి అయిన శ్రీ జి. యం. సాదిక్ కూడా ఇటీవల కమ్యూనిస్టు పార్టీ బృందంలోని కొందరు సభ్యులను కలుసుకొని, కాశ్మీర్ పరిస్థితిని గురించి వివరించినట్లు తెలుస్తున్నది.

బక్షీ గులాం మహమ్మద్, అతని సోదరుడు బక్షీ అబ్దుల్ రషీద్ నాయకత్వం క్రింద జాతీయ మహా సభలో అధిక సంఖ్యాకులతో శ్రీ సాదిక్ పాల్గొంటున్న రాజకీయ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ సాధారణంగా అతనిని బలపరుస్తున్నది.

కాశ్మీర్‌లోని నేటి విచారకర పరిస్థితికి, పదేండ్లకాలం సాగిన ప్రజాస్వామ్య విరుద్ధమైన అనీతికర పరిపాలన కారణమని, ఈ పరిపాలనలో ఆశ్రిత పక్షపాతం అవినీతి మొదలగు దురాచారాలు అన్నీ దాదాపు నిరాటంకంగా సాగినవని కార్యాలయ నిర్వాహక బృందం పేర్కొన్నది.

ఇటీవలి కల్లోలంలో పాకిస్తాన్ అనుకూలురు గొప్పపాత్ర వహించినట్లు అంగీకరించినప్పటికీ, ప్రజలు అసంతృప్తిని గురించి ప్రభుత్వాన్ని ప్రకటనలో హెచ్చరించారు కూడా.

పవిత్ర కేశపహరణంపై ముమ్మరమైన దర్యాప్తు జరిపించి, దర్యాప్తు నివేదికను ప్రచురించాలని కూడా కోరారు. కేవలం కొద్ది మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులను పంపడం ద్వారా లేదా పోలీసు చర్యల ద్వారా క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రయత్నించడం వల్ల పరిస్థితి మరింత విషమించగలదనే భయాందోళనలు కూడా వెలిబుచ్చారు.

విదేశీ ఆస్తులకు పరిహారాలు

మధ్యవర్తి జోక్యం సాధ్యంకాదని భారతప్రభుత్వ వివరణ

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఢిల్లీ, జనవరి 25—భారతదేశంలోని పశ్చిమ జర్మనీ ప్రైవేటు కంపెనీల పెట్టుబడులను, ఆస్తులను వేటినైనా భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే సందర్భంలో చెల్లించవలసిన నష్టపరిహారాల విషయంలో పైనారి మధ్యవర్తిత్వాన్ని ఒప్పుకోవడం భారత పార్లమెంటు సార్వభౌమత్వానికి భంగం కలిగించడం అవుతుందని, భారతీయ చట్టాల క్రింద ఆస్తిపాస్తులను స్వాధీనం చేసుకొన్నప్పుడు అన్ని నష్టపరిహారాల మొత్తాలను నిర్ణయించే అధికారం భారత పార్లమెంటుకు మాత్రమే కలదని, అందుచేత పశ్చిమ జర్మనీ ప్రభుత్వం చేసిన మధ్యవర్తిత్వ సూచనను అంగీకరించజాలమని భారత ప్రభుత్వం పశ్చిమ జర్మనీ ప్రభుత్వానికి తెలిపింది.

విదేశాల ఆస్తిపాస్తుల విషయంలో భారత ప్రభుత్వం ఇంతవరకు వ్యవహరించిన విధానం సర్వోత్కృష్టంగా ఉన్నందున విదేశీ పెట్టుబడిదారు లెవరు ఎట్టి భయాలు పొందవలసిన అవసరంలేదని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులొకరు వివరించారు. విదేశీ కంపెనీల ఆస్తిపాస్తులకు తగు పరిహారాలివ్వకుండా భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే అగత్యం ఎప్పుడూ రాదని వివరించారు.

భారతదేశంలో పశ్చిమ జర్మనీ పెట్టుబడుల విషయంలో భారత, పశ్చిమ జర్మనీల మధ్య ఒడంబడిక కుదురకపోవడానికి పశ్చిమ జర్మనీ ప్రభుత్వం "కంపెనీ ఆస్తులు" స్వాధీనపరచుకొన్నప్పుడు పరిహారాల విషయంలో మధ్యవర్తి పరిష్కారం కావాలని పెట్టిన షరతు ముఖ్య అభ్యంతరంగా ఉండడమే కారణమట.

అశోక్ మెహతా ఒత్తిడిని పార్టీ ప్రతిఘటిస్తుంది

పాట్నా, జనవరి 24—శ్రీ అశోక్ మెహతా పై జాతీయ కార్యవర్గం ఏ చర్య తీసుకున్నప్పటికీ, దానినిమూలంగా బీహార్ పార్టీ శాఖలో చీలిక ఏర్పడేందుకు ఏమాత్రం అవకాశంలేదని ప్రజా సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేంభాసిన్ నేడు ఇక్కడ చెప్పారు.

ప్రజాసోషలిస్టు పార్టీలోని తన స్నేహితుల సహాయంతో, కాంగ్రెసులోని తన మిత్రుల మద్దతుతో శ్రీ అశోక్ మెహతా, ప్రజా సోషలిస్టు పార్టీని కాంగ్రెస్ కాగిలిలోకి నెట్టేందుకు ఎంత ఒత్తిడి ప్రయోగించినప్పటికీ దానిని ప్రతిఘటించేందుకు పార్టీకి స్వాభావికమైన శక్తి వుందని కూడా స్పష్టం చేశారు.

ప్రజాశక్తి సంఘ ఉపాధ్యక్ష పదవికి తన సమ్మతిని, ప్రజా సోషలిస్టుపార్టీని కాంగ్రెసు విలీనం చేసే తన నిర్ణయంతో శ్రీ అశోక్ మెహతా బుద్ధిపూర్వకంగా ముడిపెట్టారని శ్రీ ప్రేంభాసిన్ వివరించారు. అందువల్ల జాతీయ కార్యవర్గానికి రెండు దోవలు మాత్రమే మిగిలివున్నవని చెప్పారు. శ్రీ మెహతా విధానాలను అనుసరించడం లేదా ఎంత బాధాకరమైనప్పటికీ ఆయనతో సంబంధాలు తెగతెంపులు చేసుకోవడం ఆ మార్గాలని పేర్కొన్నారు.

సోషలిస్టుల ఐకమత్యానికి జయప్రకాశ్ సూచన

ఉదయపూర్, జనవరి 25— సోషలిస్టు పార్టీ నాయకులతో, సోషలిస్టు వర్గాల నాయకులతో గట్టి సంభాషణలు ప్రారంభించవలెనని, సోషలిస్టులను కూడదీసేందుకు కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రస్తుత పంథా నిష్ఫలం అవుతుందని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చెప్పారు.

గత బుధవారం ఆయన ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ప్రజాస్వామిక సోషలిస్టులను అందరిని కూడగట్టుకొని వచ్చేందుకు శ్రీ కామరాజ్ ప్రణాళిక గురించి తాను చెప్పదలచినది ఆయన సమాధానం తనకు ఆశాభంగం కలిగించిందని అన్నారు.

ప్రస్తుతం వివిధ రాజకీయ పార్టీలకు చెందినవారుగా ఒకేవిధమైన భావాలుగల సోషలిస్టులను కూడదీసే కార్యక్రమం, భువనేశ్వర్ కాంగ్రెస్ సభలో తాను చేసిన విజ్ఞప్తికి లభించే సమాధానంపై ఆధారపడి ఉంటుందని శ్రీ కామరాజ్ గత సోమవారం ఢిల్లీలో చెప్పినట్లు తెలుస్తున్నదని శ్రీ నారాయణ్ పేర్కొన్నారు.

ఆత్మగౌరవం కలిగిన సోషలిస్టు బృందం అలాంటి ఆహ్వానానికి సుముఖమైన సమాధానం ఎలా ఇవ్వగలదో తన ఊహకు అందడంలేదని అన్నారు.

స్వాతంత్ర్యసిద్ధి తర్వాత సోషలిస్టులను కూడదీసే ఉద్దేశంతో ఒకే ఒక దఫా గట్టి ప్రయత్నం జరిగింది. ఆ ప్రయత్నం విఫలం అయింది. కాని, తను (ప్రధాని నెహ్రూకు) సమర్పించిన 14 అంశాలలో అనేకం ఇప్పుడు కాంగ్రెస్ విధానంలో చేరి ఉన్నవని శ్రీ నారాయణ్ వివరించారు.

శ్రీ కామరాజ్, కాంగ్రెస్ పార్టీ నిజంగా సోషలిస్టుల సమైక్యం కోరినయెడల రెండు సూచనలు ఉన్నవి. కాంగ్రెస్ కార్యవర్గం, పార్లమెంటరీ సంఘం ఈ విషయాన్ని క్లుప్తంగా చర్చించాలి. రెండు సంఘాలతో అధికసంఖ్యాకులు సుముఖత చూపినప్పుడుమాత్రమే ఆయా సోషలిస్టు పార్టీల నాయకులతో, వర్గాల నాయకులతో గట్టిగా చర్చలు ప్రారంభించాలని శ్రీ జె. ప్రకాశ్ చెప్పారు.

పరిమిత ఆహ్వానం కూడదు : అరుణ ఆసఫాలీ సూచన

ఢిల్లీ, జనవరి 25— సోషలిస్టు కార్యక్రమ అనుష్ఠానంలో పార్టీకి నిలువనున్న సోషలిస్టులను కాంగ్రెస్ ఆహ్వానించడం ఆనేది ప్రజాసోషలిస్టు పార్టీకి లేదా సోషలిస్టు పార్టీకి పరిమితం కారాదని శ్రీమతి అరుణా అసఫాలీ నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ కామరాజును కలుసుకున్నప్పుడు ఆమె పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, సోషలిస్టు రాజ్యంకోసం' కాంగ్రెస్ కృషి చేస్తుందని శ్రీ కామరాజు భువనేశ్వర్‌లో చేసిన ప్రకటనను నిజమైన సోషలిస్టులు అందరూ హర్షించినట్లు చెప్పారు.

సోషలిస్టు విధానాల అమలుకోసం కాంగ్రెస్ తీసుకునే అన్ని చర్యలను బేషరతుగా శ్రీ కామరాజుకు మద్దతు లభిస్తుందని కూడా ప్రకటించారు.

అంతర్ విశ్వవిద్యాలయ వక్తృత్వపు పోటీలు

శ్రీ సత్యప్రకాష్‌కు ప్రథమ బహుమతి

హైదరాబాదు, జనవరి 27— అంతర్ విశ్వవిద్యాలయ యువజనోత్సవాల సందర్భంలో ఏర్పాటైన వక్తృత్వ పోటీలలో ఉస్మానియా విద్యార్థి శ్రీ సత్యప్రకాష్‌కు ప్రథమ బహుమతి దక్కింది. ఆంధ్ర విద్యార్థి శ్రీ రామబందర్‌కు ద్వితీయ బహుమతి దక్కింది. "పశ్చిమ దేశాల సంస్కృతి భారతీయులకు ప్రయోజనకారి కాగలదు" అన్న అంశంపై వక్తృత్వపు పోటీలు జరిగినవి. ఈ పోటీలు తెలుగు భాషలో నిర్వహించారు.

హిందీ భాషలో జరిగిన వక్తృత్వపు పోటీ లలో ఉస్మానియా విద్యార్థి శ్రీ రఘునాధరావు ఘాటేకు ప్రథమ బహుమతి, శ్రీ వేంకటేశ్వర విద్యార్థిని కుమారి ఎన్. సీతకు ద్వితీయ బహుమతి దక్కింది. "భారతీయ విశ్వవిద్యాలయాల్లో ప్రాంతీయ భాషల్లోనే బోధనలు జరుగాలి" అన్న అంశంపై వక్తృత్వపు పోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంలో ఏర్పాటైన నాదస్వరం, సంగీతం, నాట్యం పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి బహుమతులు పంచి పెడతారు.

చిత్తూరుజిల్లా పండిత పరిషత్తు

నూతన కార్యవర్గం ఎన్నిక

చిత్తూరు, జనవరి 29—జిల్లా పండిత పరిషత్తు సర్వసభ్య సమావేశం తూంగుండ్రం ఉన్నత పాఠశాలలో పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి అధ్యక్షతన ఇటీవలు జరిగినది.

నూతన కార్యవర్గానికి శ్రీ గజేంద్రనాయుడు అధ్యక్షుడుగానూ, విద్వాన్ శ్రీ కె. రామకృష్ణ కార్యదర్శిగానూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీ రామకృష్ణ మాట్లాడుతూ, పండితుల బాగోగులను సరిచేయుటందుకు అందరూ సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

అవినీతినివారణపై పార్లమెంటరీ సంఘం తుది నివేదిక

—2 నెలల్లో సమర్పణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

బొంబాయి, జనవరి 25— అవినీతి నివారణపై పార్లమెంటరీ సంఘం తుది నివేదికను రెండు నెలల్లో కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తారు.

పార్లమెంటరీ సంఘాధ్యక్షుడు శ్రీ కె. సంతానం, ఇతర సభ్యులు శుక్రవారం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, తమ సూచనలు రాజకీయ, పరిపాలనా రంగాలు రెండింటిలో అవినీతికి సంబంధించినవిగా ఉండగలవని చెప్పారు.

ఈ సంఘం బొంబాయిలో 3 రోజులు సమావేశం జరిపింది.

ఇంతవరకు వీరు 5 తాత్కాలిక నివేదికలు సమర్పించారు.

అవినీతి విస్తృతంగా వ్యాపించి ఉన్నదని, దానివల్ల అందరికీ ఇబ్బందిగా ఉన్నదని అంగీకరిస్తున్నట్లు శ్రీ సంతానం చెప్పారు. కాని అందువల్ల 20 లక్షల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు, సిబ్బంది అవినీతిపరులని అర్థం కాదు. కాని కస్టమ్సుశాఖ, రైల్వేలు, లైసెన్సులు జారీకి సంబంధించిన శాఖలలో అవినీతి ఎక్కువగా ఉన్నదని పేర్కొన్నారు.

పార్లమెంటరీ సంఘం తుది ప్రతిపాదనలను సిద్ధం చేయలేదు కాని, ప్రభుత్వోద్యోగులు ఆస్తులు వారి రాబడికి మించినదిగా ఉండినప్పుడు, వారి రాబడిని గురించి దర్యాప్తు చేయవలసి ఉంటుందని శ్రీ సంతానం చెప్పారు. అందరు ఉద్యోగుల రాబడి పన్ను లెక్కలను కూడా బహిరంగం చేయాలని అన్నారు.

కేంద్ర విజిలెన్సు సంఘం నియమించాలని 2వ తాత్కాలిక నివేదికలో చేసిన సూచనను ప్రభుత్వం ఆమోదించింది. రాజకీయ పరమైన అవినీతిని విజిలెన్సు సంఘం పనిలో కలపడం పార్లమెంటరీ సంఘానికి ఇష్టంలేదని శ్రీ సంతానం చెప్పారు. విజిలెన్సు సంఘం పరిపాలనలో అవినీతిని గురించి మాత్రమే చర్యలు తీసుకుంటుంది.

అవినీతిని తగ్గించేందుకు సహాయంగా, ఉద్యోగ నిబంధనలను, డిపార్టుమెంటు విచారణలను సవరించాలని పార్లమెంటరీ సంఘం సూచించింది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విజిలెన్సు సంఘాలు నెలకొల్పినయెడల, అవినీతి కనీసం 50 పాళ్ళు తగ్గిపోతుందని తను ఖచ్చితంగా నమ్ముతున్నట్లు శ్రీ సంతానం పేర్కొన్నారు.

విజిలెన్సు సంఘం న్యాయ శాఖవలె స్వతంత్రమైనదిగా ఉంటుందని, నిజాయితీపరులుగా బుజువు అయిన వారిని మాత్రమే దానిలో నియమిస్తారని చెప్పారు. అంతేగాక కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోని ఎడల, విజిలెన్సు సంఘం తనవద్ద ఉన్న అవినీతి సందర్భాలను పార్లమెంటుకు సమర్పించే వీలున్నదని కూడా చెప్పారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఆర్థిక పరిస్థితుల వల్ల అవినీతికి పాలుపడడం సమర్థనీయం కాదని పేర్కొన్నారు.

అవినీతికి పాల్పడిన వారిని కాల్చివేయడం, కొరడాలతో కొట్టడం మన ప్రజాస్వామ్యంలో పొసగని పద్ధతి అని, అందుకు అవకాశం లేదని వివరించారు.

పార్లమెంటరీ సంఘం బొంబాయిలో సమావేశం జరిపినప్పుడు పారిశ్రామికులను, కార్మిక సంస్థల కార్యకర్తలను, ఇతరులను కలుసుకున్నారు.

17వ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సత్యాగ్రహం

స్వతంత్రపార్టీ బలపర్చగలదని ఆచార్య రంగా ప్రకటన

హైదరాబాదు, జనవరి 24—రాజ్యాంగం 17వ సవరణ బిల్లు, ఆదనపు భూమిశిస్తు బిల్లులకు వ్యతిరేకంగా అఖిలభారత కిసాన్ సమ్మేళనం తలపెట్టిన 'వ్యక్తి సత్యాగ్రహ' ఉద్యమానికి తన పార్టీ పూర్తి సహకారం ఇస్తుందని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగా నేడిక్కడ ప్రకటించారు.

ఆయన గుజరాత్, ఒరిస్సా రాష్ట్రాలలో 11 రోజులపాటు పర్యటించిన తర్వాత ఇక్కడకు తిరిగి వచ్చారు.

ఈ రెండు రాష్ట్రాలలోనూ, తాను ఇదివరలో పర్యటించిన పంజాబ్, ఉత్తరప్రదేశ్, మద్రాసు, మైసూరు, ఆంధ్ర రాష్ట్రాలలోనూ సత్యాగ్రహ ఉద్యమం ప్రారంభించడానికి సిద్ధం అవుతున్నారని ఆయన చెప్పారు.

రాజ్యాంగం 17వ సవరణ బిల్లు ఆమోదించబడకముందే సత్యాగ్రహం ఎందుకు ప్రారంభిస్తున్నారని అడగ్గా ప్రభుత్వం బిల్లును ఉపసంహరించుకునేటట్లు చేసేందుకే ఈ ఉద్యమం ఉద్దేశించబడినదని ఆయన అన్నారు. ఈ బిల్లు వల్ల కలిగే నష్టాలను గురించి ప్రజలకు తెలియచెప్పడం కూడా ఈ ఉద్యమం ఉద్దేశమని ఆయన అన్నారు.

ప్రాథమిక హక్కుల రక్షణకు జరుగుతున్న ఉద్యమంలో ప్రజాస్వామిక రాజకీయ పక్షాలన్నీ సహకరించాలని ఆయన అన్నారు.

జనసంఘం, స్వతంత్ర పార్టీతో సహకరించగలదని శ్రీ వాజపేయి ఇచ్చిన హామీకి శ్రీ రంగా హర్షం ప్రకటించారు.

నదీజలాల వివాదాన్ని ప్రస్తావించి పర్ని హానికి నదీజలాలను మళ్ళించడం పట్ల తీవ్ర అభ్యంతరాన్ని ప్రకటించారు.

మద్యనిషేధ చట్టం నిబంధనలు సంతృప్తికరంగా అమలు జరగకపోవడంపట్ల తమ పార్టీ ఆందోళన పడుతున్నదని ఈ నిబంధనలు త్వరగా కట్టుదిట్టం చేయాలని శ్రీ రంగా హెచ్చరిక చేశారు. దొంగసారా బట్టీలు పెరిగిపోవడం ప్రభుత్వం అసమర్థతకు ఉదాహరణమని ఆయన అన్నారు.

స్వతంత్రపార్టీ అధికారంలోకివస్తే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను 'పెద్ద పిల్లాపోర్షన్ల' స్థాయికి తీసుకువచ్చే విధానాన్ని నిరోధించగలదని అన్నారు.

కెనడా-మైసూరు ప్రాజెక్టు

ఒట్టావా, జనవరి 28— కెనడా—మైసూరు ప్రాజెక్టును కెనడా ప్రధాని లెస్టర్ పియర్సన్ ఉపాధ్యక్షులుగా ఉండటానికి అంగీకరించారు. ఆహార, వ్యవసాయ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ సహాయార్థం కెనడా అంగీకరించిన ప్రణాళికలలో ఇది పెద్దది. ప్రతిపక్ష నాయకుడు శ్రీ జాన్‌డిఫెన్‌బేకర్, ఇతర రాజకీయ నాయకులు శ్రీ ఆర్. థాంప్సన్, శ్రీ టి. సి. డగ్లస్, శ్రీ రేల్‌కామెట్లు కూడా ఉపాధ్యక్షులుగా వ్యవహరించడానికి అంగీకరించారు.

ఆగ్నేయాసియాలో ఆహార సమస్యను పరిష్కరించడానికి మైసూరులో ఒక శిక్షణాలయాన్ని స్థాపిస్తారు. ఆగ్నేయాసియా దేశాల విద్యార్థులకు ఈ విద్యాలయంలో ప్రవేశం లభిస్తుంది. మైసూరు ఫుడ్ టెక్నలాజికల్ రీసర్చి సంస్థకు సమీపంలో దీనిని నిర్మిస్తారు.

భాయిసట్లోత్తాన్ సంఘటన

భారత-నేపాల్ అధికారుల భేటీ

ఖాట్మండు, జనవరి 30—భాయిసట్లోత్తాన్ ప్రదేశంలో జరిగిన సంఘటనను గురించి చర్చించేందుకు నేపాల్‌లోని బుంటవల్ ప్రాంతీయ కమిషనరు, భారతంలోని చంపారన్ జిల్లా కలెక్టరు సోమవారం సమావేశం అవుతారు. ఈ సంఘటనలో కొందరు భారతీయులకు, నేపాలీలకు సంబంధం ఉన్నది.

సమావేశ ఏర్పాట్లకోసం భారతీయ, నేపాలీ అధికారులు ఎదురుచూస్తున్నారు.

ఈ సంఘటనలో ఇద్దరు భారతీయులు మరణించినట్లు, దర్బిలా పోలీసులు నేపాలీలు [illegible] ప్రతిక్రియ [illegible]

ఈ సంఘటనపై వివరణలు [illegible] అధికారులు [illegible] అభ్యర్థించినట్లు తెలుస్తున్నది.

చిత్తూరు మునిసిపాలిటీ

ప్రకటన

1964—65 వ సంవత్సరమునకు చిత్తూరు మునిసిపాలిటీకి సంబంధించిన ఈ దిగువ కనపరచిన నాటికి ఫీజులు వసూలుచేయు హక్కును నోటిఫికేషన్‌లోని నిబంధనలకు లోబడి చిత్తూరు మునిసిపల్ ఆఫీసునందు 10—2—64 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ వేలము జరుగును మునిసిపల్ ఆఫీసు పనిచేయు వేళలలో నోటిఫికేషన్ నకలు పొందవచ్చును.

ఫీజు వసూలుచేయు స్థలముల వివరములు	చెల్లించవలసిన ధరావతు రు. న. పై.
1. చిత్తూరు కూరగాయల మార్కెట్టు	300—00
2. గిరింపేట కూరగాయల మార్కెట్టు	20—00
3. చిత్తూరు మాంసము చేపల మార్కెట్టు	100—00
4. మునిసిపల్ స్లాటర్ హౌస్	100—00
5. మునిసిపల్ కార్టుస్టాండు	20—00
6. సంతపేట కూరగాయల మార్కెట్టు	20—00
7. శేషపీరాన్ వీధిలో యుండు పాతమార్కెట్టు నకు చేర్చబడియుండు నాలుగు అంగడి కటడములు ఒక్కొక్క అంగడికి ఒక్కొక్కరికి	30—00

మునిసిపల్ ఆఫీసు, (సం) ఆర్. రామాంజులునాయుడు

చిత్తూరు, 28—1—64. కమీషనర్.

ఫోటోటైప్ ప్రొడక్షన్ అండ్ ట్రెయినింగు సెంటర్

నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ సంస్థ)

ఒఖ్లా ఇండస్ట్రియల్ ఎస్టేటు,

న్యూఢిల్లీ-20

సాంకేతిక శిక్షణ కోర్సులు ప్రారంభము 1-4-64

దిగువ కోర్సులలో సాంకేతిక శిక్షణకు ఈ సెంటరుచే దరఖాస్తులు కోరబడుచున్నవి:

ఏ. వర్కుమెన్ ట్రెయినీస్ (ఇంటర్మీడియేట్) దిగువ పనులలో

కమ్మరపని	మెకానికల్ మెయింటెనెన్సు
ఎలెక్ట్రోప్లేటింగ్	మౌల్డింగ్ (ఫౌండ్రీ షాప్)
ఎలెక్ట్రికల్ మెయింటెనెన్సు	పాటర్న్ మేకరు
మెషిన్ ఫిట్టర్	షీట్ మెటల్ వర్కర్
హీట్ ట్రీట్‌మెంటు	టూల్ మేకర్
[illegible]	టర్నరు
[illegible]	వెల్డర్
[illegible]	[illegible]
మెకానికల్ [illegible]	

బి. డ్రాఫ్ట్స్‌మెన్ మెకానికల్ (అడ్వాన్సుడు)

షరతులు	"ఏ" వర్కుమెన్ ట్రెయినీస్ (ఇంటర్మీడియేట్)	"బి" డ్రాఫ్ట్స్‌మెన్ మెకానికల్ (అడ్వాన్సుడు)
1) అర్హతలు	ఏ. [illegible] లేదా దానికి సమానమైన [illegible]	ఏ. మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన అర్హత. ఇంకనూ డ్రాఫ్ట్స్‌మెన్ మెకానికల్‌గా 18 నెలలు ఏ ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్సులో గాని కోర్సు పూర్తి చేసి వుండవలెను.
బి. అనుభవము	స్మాల్ స్కేల్, లేదా లైట్ ఇంజనీరింగు కర్మాగారములో 1 నుండి 3 సంవత్సరములు పని అనుభవము [illegible] ప్రాక్టికల్ అనుభవము కలిగి యుండవలెను.	ఒక ఫ్యాక్టరీలో 1 నుంచి 2 సంవత్సరముల అనుభవమున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సి. వయస్సు	17 నుండి 30 సం. లు.	18 నుండి 22 సం. లు.
స్టైఫండు	నెలకు రు. 50	నెంకు రు. 50
కోర్సు పరిమితి	12 నెలలు	1 నెల బేసిక్ ట్రెయినింగుతో సహా 13 నెలలు. అధారిటీస్‌కు అవసరమని తోచినచో ఈ పరిమితి 12 నెలలకు తగ్గించబడవచ్చును.

3) సౌకర్యములు: (1) 1948 ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు ఆక్టు ప్రకారం వైద్య, ఇతర సౌకర్యములు కల్పించబడును.

(2) ఇతర స్టేషన్ల నుండివచ్చే ట్రెయినీలకు లభ్యమైవున్న కెపాసిటీకి లోబడి ఉచితంగా హాస్టలు వసతి ఏర్పాటు చేయబడును.

దరఖాస్తులు అభ్యర్థుల స్వదస్తూరితో నిర్ణీతఫారములో పంపవలెను. ఫారములు సదరు స్టేటు డైరెక్టరు, స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్‌నుంచి ఈ కేంద్రమునుంచి పొందవచ్చును. దరఖాస్తు ఫారముల నిమిత్తం పంపే దరఖాస్తులతో 4"×9" సైజు కవరు మీద తగినంత పోస్టేజీ అంటించి స్వంత అడ్రసు వ్రాసి దానిని జతపరచి పంపవలెను.

"ఏ" అయిటముకు సంబంధించిన దరఖాస్తులు అభ్యర్థి పనిచేస్తున్న యజమానిద్వారా స్టేట్ స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరుచే సిఫార్సు చేయబడి పంపవలెను. (బి) దరఖాస్తులను స్టేట్, స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరుకు పంపవలెను.

"బి" అయిటముకు సంబంధించిన దరఖాస్తులు అభ్యర్థి శిక్షణపొందిన ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాలుచే సిఫార్సు చేయబడవలెను. (బి) అభ్యర్థి పనిచేస్తున్న యజమానిద్వారా పంపవలసియుంటది. (సి) దరఖాస్తులను మేనేజర్-ప్రిన్సిపాల్, ఫోటోటైపు ప్రొడక్షన్ అండ్ ట్రెయినింగు సెంటరు, ఒఖ్లా ఇండస్ట్రియల్ ఎస్టేటు, న్యూఢిల్లీ 20 అడ్రసుకు పంపవలెను.

"ఏ" అయిటముకు దరఖాస్తులు స్టేట్ స్మాల్ ఇండస్ట్రీసు సర్వీస్ ఇన్‌స్టిట్యూటు డైరెక్టరు ఆఫీసుకును "బి" అయిటముకు మేనేజరు-ప్రిన్సిపాల్, ఫోటోటైప్ ప్రొడక్షన్, అండ్ ట్రెయినింగ్ సెంటర్ ఆఫీసు, ఒఖ్లా ఇండస్ట్రియల్ ఎస్టేటు, న్యూఢిల్లీ 20 అడ్రెసుకును 15-2-64 లోగా చేరవలెను.

DA-XXIII(1119)/63.

తక్కువ ధరలో హెచ్చు నాణ్యమైన

నేషనల్ ఎక్కో రేడియోలు

నేషనల్-ఎక్కోవారు అందచేసే ఎంతో తక్కువ ధరవైన యీ రేడియోలు మీ యింట్లో ఆనందపు వాతావరణమును సృష్టిస్తాయి. ఇవి ఖరీదైన రేడియోలవలె శ్రేష్ఠమైనవిగా తయారుచేయబడినవి కనుక తక్కువ ధరలో మీకు ఎంతో మంచి రేడియోలు లభిస్తున్నాయి.



మోడలు యు-756: ఏసి/డిసి సెట్. షార్ట్ మరియు మీడియమ్ వేవ్ బ్యాండులు. తద్రూపమైన ధ్వనికి 5" స్పీకరు. చక్కని ప్లాస్టిక్ క్యాబినెట్. ఒక సంవత్సరము గ్యారంటీ. రు. 125.00



మోడలు యు-764: ఏసి/డిసి సెట్. 5 వాల్వులు, 3 బ్యాండులు. బంగారు రంగు కాపడములలో అందమైన ప్లాస్టిక్ క్యాబినెట్.

మోడలు బి-764: డ్రై బ్యాటరీ సెట్. 4 వాల్వులు, 3 బ్యాండులు. రు. 270.00

ధరలలో ఎక్సైజ్ డ్యూటీ చేర్చబడినది; పన్నులు అదనము

జనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్

బొంబాయి . కలకత్తా . ఢిల్లీ . మద్రాసు . బెంగుళూరు . సికింద్రాబాదు . పాట్నా

JWT-GRA-2078

12 సుప్రసిద్ధిన నేషనల్-ఎక్కో మోడలులు రు. 125.00 నుండి యింకా ఎక్కువ ధరలకు లభిస్తున్నాయి

నేడే చూడండి!

మద్రాసు క్రౌనులో

రోజూ 3 ఆటలు

2-15, 6-15, 9-45

బొకారో మరొక ముందడుగు

లిమిటెడ్ కంపెనీ నమోదు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, జనవరి 30—ప్రభుత్వరంగం క్రింద బొకారో స్టీల్ లిమిటెడ్ పేరిట నిన్న ఒక కొత్త కంపెనీ నమోదుతో బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణ కార్యక్రమంలో మరొక ముందడుగు వేసినట్లయినది.

ఈ కంపెనీ బొకారో నిర్మాణం ఏర్పాట్లు చేస్తుంది. కంపెనీ పెట్టుబడి రూ. 100 కోట్లు. కంపెనీ కార్యాలయం ప్రస్తుతం ఢిల్లీలోనే ఉంటుంది. ఉక్కు—భారీ పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. వాంఛూను ఈ కంపెనీకి అధ్యక్షునిగా నియమిస్తారని తెలుస్తున్నది. వీరు ప్రస్తుత కార్యదర్శి పదవిని వదలిపెట్టే వీలులేకపోవడంవల్ల, కంపెనీ అధ్యక్షుని బాధ్యతలను రోజూ కొంతకాలం మాత్రమే నిర్వహిస్తారు.

హిందూస్థాన్ ఉక్కు కంపెనీ కేంద్ర ఇంజినీరింగ్—నమూనాలశాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ కె. ఎం. జార్జ్‌ని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమిస్తారని కూడా తెలుస్తున్నది.

స్థల సేకరణ, ముడి సరుకుల సరఫరా, విద్యుచ్ఛక్తి, నీరు సరఫరా, సిబ్బందిని చేర్చుకోవడం, దేశంలోని, విదేశాలలోని కంపెనీలనుంచి బొకారో కర్మాగారానికి అవసరమైన సామగ్రిని తెప్పించడానికై కంట్రాక్టులు కుదుర్చుకోవడం ఈ కంపెనీ పనులు.

ప్రాజెక్టు నివేదిక పరిశీలనార్థం ఏర్పాటయిన సాంకేతిక నిపుణుల సంఘం వచ్చే మాసంమధ్యలో తుది నిర్ణయాలు చేస్తుంది.

కర్మాగారం సామగ్రికై టెండర్లను జూన్—అక్టోబర్ నెలమధ్య జారీ చేస్తారు.

రక్షణశాఖ కంట్రాక్టర్‌చే పన్నుల ఎగవేత

రహస్యాలను దాచినందుకు ప్రధాన సైనికోద్యోగిపై చర్యలు

జయపూరు, జనవరి 29—రక్షణ శాఖకు సంబంధించిన కంట్రాక్టర్లు, ఉద్యోగుల సహాయంతో క్రయవిక్రయాలకు సంబంధించి కొన్ని రహస్యాలను దాచివుంచి రాబడి పన్ను, అమ్మకంపన్నును ఎగవేయడానికి చేస్తున్న కుట్రలను రాజస్థాన్ సైనిక కేంద్రంలో పట్టుకొన్నారు.

ఈ సందర్భంలో ప్రత్యేక పోలీసుశాఖవారు కొన్ని నేరాలను పట్టుకొని, కంట్రాక్టర్, లెఫ్టినెంట్ కల్నల్‌పై నేరం రిజిష్టరు చేశారు. ఈ సైనికోద్యోగి, కంట్రాక్టరువద్ద కొంత లంచంపుచ్చుకొని, అతనికి అనుగుణంగా వ్యవహరిస్తూ కొన్ని రహస్యాలను దాచివుంచి, రాబడి పన్ను, అమ్మకంపన్ను ఎగవేతలో సహాయపడినారని ఆరోపించడం జరిగింది.

ఈ కంట్రాక్టర్ రక్షణశాఖ కేంద్ర గిడ్డంగుల ద్వారా పెద్దగా లాభాలు గడించి రూ. 1 లక్షవరకు పన్నులను ఎగవేయడానికి ప్రయత్నించినట్లు తెలుస్తున్నది.

ఈ నేరంలోని దర్యాప్తు పూర్తిగా జరిగిన తర్వాత, దేశం మొత్తంమీద జరుగుతున్న ఇటువంటి చర్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడం జరుగుతుంది.

క్రీడాలోకం:

కడపటి ఆటగాళ్ల ప్రజ్ఞవల్ల భారత్‌కు మళ్లీ జీవం

ప్రైస్ బౌలింగ్‌కు 5 గురు బలి

కలకత్తా, జనవరి 29— ఇక్కడ ఈడెన్ గార్డెన్సులో ఇంగ్లాండు భారత జట్ల మధ్య యీవాళ ప్రారంభమైన మూడవ టెస్టు క్రికెట్ పోటీలో భారతజట్టు మొదట తొలి ఇన్నింగును ప్రారంభించి ఆదిలో వైఫల్యానికి గురికావడం జరిగినప్పటికీ తరువాత కడపటి ఆటగాళ్ళ ప్రజ్ఞ మూలాన సాయంత్రం ఆట ముగిసేవేళకు కొంతవరకు మళ్ళీ జీవం వచ్చింది.

భారతజట్టు లంచివేళకు 2 వికెట్ల నష్టానికి వంద పరుగులు సాధించి తరువాత టీ వేళకు 70 పరుగులకే మరి 6 వికెట్లను నష్టపోయింది. భారతీయులు టీ అనంతరం ఒక్క వికెట్టు మాత్రమే నష్టపోయి కడపటి ఆటగాళ్ళు అసమాన ప్రజ్ఞ పట్టుదలతో ఆడి మొత్తానికి మరి 60 పరుగులుదాకా చేర్చగలిగారు. ఈ ఇన్నింగులో సర్దేశాయ్ 54, మంజ్రేకర్ 25, సి. జి. బోర్డే 21 పరుగులు సంపాదించారు. ప్రారంభ ఆటగాళ్ళు జయసింహ 33, కుందెరాం 23 పరుగులు చేశారు.

సాయంత్రం ఆట ముగిసే వేళకు భారత జట్టు 9 వికెట్ల నష్టానికి 230 పరుగులు చేసి కొంత ఆశాజనకమైన స్థితిని చేరుకుంది. అప్పటికి నందకర్ని 33 పరుగులతో చంద్రశేఖర్ 15 పరుగులతో అవుటుకాక ఉండినారు. ఇంగ్లాండు బౌలరు ప్రైస్ విశేష ప్రజ్ఞతో బౌలుచేసి 63 పరుగులకు 5 వికెట్లను పడగొట్టాడు.

ఐ.సి.ఎఫ్., పశ్చిమ రైల్వేలకు గెలుపు

రైల్వేల హాకీ పోటీలు

మద్రాసు, జనవరి 29— ఇక్కడ రైల్వే హాకీ పోటీలలో ఉద్దండ క్రీడాకారులు ఉన్న సెంట్రల్ రైల్వే జట్టు బెనారస్ డీసిల్ లోకో వర్క్సు జట్టుతో చెరి ఒకగోలుతో డ్రా అయింది.

అంతకు పూర్వం ఇన్‌సైడ్ లెఫ్ట్ సిద్దిక్ సాధించిన ఒకే గోలుతో పశ్చిమ రైల్వే జట్టు రైల్వేబోర్డు జట్టును ఓడించింది.

ఉదయాన ఐ. సి. ఎఫ్ జట్టు పునఃపోటీలో ఈశాన్య రైల్వే జట్టును 2—0 గోలులతో గెలిచి సెమీఫైనలు ప్రవేశించింది.

స్టేట్‌బ్యాంక్‌తో పోటీ డ్రా

జింఖానా ఫుట్‌బాల్

మద్రాసు, జనవరి 30— జింఖానా క్లబ్ ఫుట్‌బాల్ పోటీలలో నిన్న సాయంత్రం వెలింగ్డన్ గ్రౌండ్సులో స్టేట్‌బ్యాంకి జట్టుకు పార్కు టవున్ను స్పోర్టుల్ క్లబ్బుకు జరిగిన రెండవ సెమీఫైనలు ఉభయ పక్షాలూ చెరి ఒక గోలు సాధించడం వల్ల డ్రా అయింది.

తొలిసగంలో స్టేట్‌బ్యాంకి అవుట్‌సైడ్ రైట్ మెనార్డు రాజాబాదర్ అందిచ్చిన బంతిని అందుకొని ఒక గోలును సాధించగా పార్కు టవును జట్టు తరఫున దేవదాస్ విరామ సమయానికి ముందే ఒక గోలు సాధించి సమమైనారు. తరువాత రెండవ అరగంటలో ఎవరూ గోలు వేయలేకపోయారు.

మహమ్మదాలీకి సింగిల్సు బిరుదు

మద్రాసు, జనవరి 30— లా కాలేజికి చెందిన ఎస్. మహమ్మదాలీ కోయంబత్తూరు టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన వి. వెంకటేశ్వరన్‌ను నిన్న 9—7, 6—3, 6—2 తో ఓడించి మద్రాసు యూనివర్శిటీ టెన్నిస్ సింగిల్సు బిరుదును గెలుచుకున్నాడు.

ఎస్. రామమూర్తి ఎస్. లక్ష్మణన్ (ఇంజనీరింగ్) జట్టు తిరుచి సెంట్‌జోసెఫ్స్‌కు చెందిన ఆంతోనీరాజా, శ్రీనివాస రాఘవన్ జట్టును 6—3, 6—0, 6—3 తో ఓడించి డబుల్స్ బిరుదు గెలుచుకున్నారు—

భారత పాకిస్తాన్ సమస్యా పరిష్కారం

మధ్యవర్తుల జోక్యం అక్కర్లేదని రష్యాభిప్రాయం

మాస్కో, జనవరి 29—కాశ్మీర్ భారత దేశంలో అంతర్భాగమేనని, రష్యా విధానంలో మార్పులేదని రష్యా పాకిస్తాన్‌కు స్పష్టంగా తెలియజేసింది.

కాశ్మీర్ విషయమై భద్రతా మండలి ఎదుట తమను బలపరచమని ఆయూబ్‌ఖాన్ అన్ని దేశాల అధినేతలకు లేఖలు వ్రాశారు. దానిపై రష్యా ఇచ్చినటువంటి సమాధానం వ్రాసింది. ప్రశ్న భారతదేశంతోపాటు వివాదాలు శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, మూడవ పక్షంవారి జోక్యం అనవసరమని కూడా సలహాయిచ్చింది. పాకిస్తాన్ పాత మిత్రులు గాని, కొత్త మిత్రులుగాని ఈ విషయంలో జోక్యం కలిగించుకోవలసిన అవసరం లేదని రష్యా స్పష్టంగా చెప్పడంతో అటు అమెరికా బ్రిటన్ దేశాలుగాని, ఇటు చైనాగాని భారత—పాకిస్తాన్ వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడం అనవసరమని స్పష్టం చేసినట్లయింది.



విజ్ఞప్తి

13—1—1964 వ తేదీరాత్రి కాకినాడ ఇంజనీరింగు కాలేజీ పోస్టాఫీసు (కాకినాడ—3) లోని రికార్డు అగుపడకపోయినది. ముఖ్యముగా 13—1—64వ తేదీపై పోస్టాఫీసులో సేవింగ్సు బ్యాంకులో కట్టిన, తీసిన సొమ్ములయొక్క, బట్వాడా తీసిన కొన్ని మనియార్డర్లయొక్క వివరాలు కావలసియున్నవి. ఆ తేదీన సదరు ఇంజనీరింగు కాలేజీ పోస్టాఫీసులో డబ్బు కట్టినవారు, తీసుకొన్నవారు, పోస్టు మేసుల ద్వారా మనియార్డర్లు బట్వాడా తీసుకున్నవారు వాటి వివరములు ఈ క్రింది చిరునామాకు వెంటనే తెలియ బరచవలెనని కోరడమైనది.

సీనియరు పోస్టలు సూపరింటెండెంటు,
తూర్పుగోదావరి డివిజన్ రాజమండ్రి-1



ప్రజాసోషలిస్టుపార్టీలో లోహియాపక్షం చేరిక

శ్రీ అశోక్ మెహతా లేని లోపాన్ని పూరించడానికని రాజకీయవర్గాల భావం

ఢిల్లీ, జనవరి 30— సోషలిస్టుపార్టీ నిర్నిబంధంగా ప్రజాసోషలిస్టుపార్టీతో చేరిపోవడానికి డాక్టర్ రామమనోహర్ లోహియాచేసినసూచనను సోషలిస్టుపార్టీ నాయకత్వం ప్రతిపాదించింది.

"అలా నిబంధనలులేకుండా ప్రజాసోషలిస్టు పార్టీతో చేరడానికి డాక్టర్ లోహియా అప్పుడప్పుడు ప్రకటనలు చేస్తూనే వుంటారు. కాని, పార్టీ తీర్మాన రూపంలో ఆ ప్రతిపాదన అందితే తప్ప, దానికి తగిన విలువ యివ్వడం జరగదు" అని ప్రజాసోషలిస్టు పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

సోషలిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీల లక్ష్యాలు భిన్నంకావు. వాటి అనుబంధాన్ని ఎవరూ తొలగించలేరు అని డాక్టర్ లోహియా అన్నారు. "సోషలిస్టు పార్టీ ప్రత్యేకించి సాధించేది ఏమీ లేదు. ప్రస్తుత ప్రభుత్వాన్ని తొలగించడానికి ప్రజాసోషలిస్టు పార్టీతోనో, తదితర ప్రతిపక్షంతోనో చేరిపోవాలి. అది నేడు ప్రతిపక్షం ప్రధాన రాజకీయ కార్యక్రమం. ఆదర్శాలు వాటి తర్వాతనే" అన్నారు డాక్టర్ లోహియా.

ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎం. జోషీ ఇలా అభిప్రాయం ప్రకటించారు: "నాకు ప్రధాన సమస్య సోషలిజం ఆదర్శమే. దేశంలో సోషలిస్టు సమాజ నిర్మాణానికి ముఖ్యమైన కొన్ని ప్రభుత్వ చర్యలు సత్యదూరం కావడంతో కాంగ్రెసుతో పోటీపడవలసి వస్తున్నది. కనుక స్వతంత్ర పార్టీ, జనసంఘ్ పార్టీలతో మాకు సామ్యంలేదు."

సోషలిస్టు పార్టీ, జనసంఘ్, స్వతంత్ర, కమ్యూనిస్టు పార్టీలతో కలవడంపై డాక్టర్ లోహియా అభిప్రాయాలను శ్రీ జోషీ ఖండించలేదు. "లోగడ డాక్టర్ లోహియా చేసిన ప్రకటనలకు, నేటి ప్రకటనకు పొత్తు కుదరడంలేదు" అన్నారు శ్రీ జోషీ.

ప్రజాసోషలిస్టు పార్టీతో లీనంకావాలనే సోషలిస్టు నాయకుని అభిప్రాయాన్ని కొందరు ప్రజాసోషలిస్టు నాయకులు విశ్వసించలేకపోతున్నారు. అదొక ప్రచార సాధనమని, ప్రజాసోషలిస్టు పార్టీలో చీలిక ఏర్పరచడానికి అదొక ఎత్తుగడ అని వారి భావన.

ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికలో సోషలిస్టు పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ రాజనారాయణ్ సింగ్ ఓడిపోవడంతో పార్టీకి పలుకుబడి తగ్గిపోతున్నట్టు సోషలిస్టు నాయకులు భావించి ఉండవచ్చు. శ్రీ అశోక్ మెహతాను పార్టీనుండి తొలగించడంవల్ల ఏర్పడిన భర్తీ పూరించడానికే డాక్టర్ లోహియా పక్షం ప్రజాసోషలిస్టు పార్టీతో చేరనున్నట్టు రాజధాని రాజకీయ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

మద్రాసు, జనవరి 29— తనదికాని సైకిలును అమ్మటానికి యత్నించినట్టు వర్తమానం తెలిసి 24 ఏండ్ల వానిని పోలీసులు అరెస్టు చేశారు. ఈయన నగరంలో పలు స్థలాలనుండి 7 బైసికిళ్లను అద్దెకు తీసుకొని వాటిని కుదువ బెట్టడం, పోలీసు దర్యాప్తు సాగుతోంది.

Printed and published on behalf of Andhra Prabha Ltd., by S. V. SWAMY B.A., at the Dinamani Press Express Estates, Madras-2 Editor: NILAM RAJU VENKATASESHAIAH.